Regd. No. A-4 THE LARGEST CIRCULATED TELUGU DAILY ANDHRA PRABHA, CHITTOOR.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 328 ★ చిత్తూరు: బుధవారం 4-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

అపిలాతే బొమ్మపెళ్లి

పారిస్, డిసెంబరు 3— మాస్కోలో ప్రాణముగల పెళ్లితో అన్నివిధాలా సమానం[illegible]ంటూ పెళ్లాడుకోవేందుకు ఒక్క పెళ్లి బొమ్మ నొకదానిని ఫ్రాన్సులో తయారుచేశారు. "ఈ పెళ్లిబొమ్మ, పెళ్లి కూతురిలాగే అన్ని పనులు చేస్తుంది. అన్ని పనులూ చేస్తుంది. ఏమైనా పొరపాటైతే స్క్రూడ్రైవర్‌తో ఒక్క మరలిప్పితే చాలు దాని ప్రాణం ఆగిపోయినట్లే తిరుగుతుంది" అని సోవియట్ వార్తాసంస్థ తెలిపింది. ఈ పెళ్లిబొమ్మను విద్యుత్తుతో తయారు చేశారు.

రంగుజాతుల పిల్లల దత్తతకు బ్రిటిష్ పౌరుల ఉత్సాహం

లండన్, డిసెంబరు 3— ఇతర రంగుజాతుల వారి పిల్లలను దత్తత చేసుకొని శ్వేతజాతీయులలాగే తాము పెంచుకోవాలనుకుంటున్న చాలా మంది బ్రిటిష్ దంపతులు ఉత్సాహం చూపుతున్నట్లు బ్రిటిష్ అంతరంగిక శాఖ కార్యదర్శి శ్రీ హెన్రీ బ్రూక్ నిన్న ప్రకటించారు. పెంచుకోదలచిన తల్లిదండ్రులు, పెంపకానికి ఇచ్చే పిల్లలు కూడా వర్ణ వివక్ష ఎంతమాత్రమూ పాటించటం లేదని బ్రూక్ అన్నారు.

సహకార ఎన్నికల్లో రహస్య ఓటింగు పెద్ద సంస్థలకు పరిమితం

రద్దు ఐనవాటికి ఏడాది లోగా విధిగా ఎన్నికలు

ప్రభుత్వ నియమిత సంఘాల కాలపరిమితి 2 ఏళ్లు మాత్రమే

సహకార బిల్లులో అధికార సవరణలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 3—

సహకార సంఘా లన్నింటిలోనూ రహస్య ఓటింగు అమలుజరపడం వీలు కానందున పెద్దపెద్ద సంస్థలకు, హెచ్చుగా కొలతలుగల సంస్థలకు మాత్రమే పరిమితం చేశామని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన సభలో అన్నారు.

రద్దు అయినసంస్థలకు విధిగా ఏడాదిలోగా ఎన్నికలు జరిపించాలనీ, ప్రభుత్వం నియమించే సంఘాలకు 6 మాసాల కన్నా హెచ్చుగా కాలం తీసుకోరాదనీ, ఆటువంటి సంఘాల కాలపరిమితి 2 ఏండ్లకన్నా హెచ్చుగా వుండరాదనీ మంత్రి అధికార పూర్వకమైన సవరణలో ప్రతిపాదించారు.

రాష్ట్ర శాసనసభలో ఈ రోజు సహకార సంఘాల చట్టంపై చాల తీవ్రంగా చర్చలు సాగినవి. ప్రతిపక్ష సభ్యులు చట్టం స్వరూపాన్ని క్రమబద్ధం చేయడానికి అడుగడుగునా సవరణలు ప్రతిపాదిస్తూ వచ్చారు. కానీ పై సవరణలన్నీ వీగిపోయినవి. ఈ విధంగా 250 అనధికార సవరణలు ప్రతి పాదించడం జరిగింది.

ఈ శాసనంలో ఇంకా 20 క్లాజులపై చర్చ సాగవలసి ఉన్నది. ఈ రోజు 30 క్లాజులపై చర్చ పూర్తయినది. ఈ విధంగా ఇంతవరకూ 70 క్లాజులపై చర్చ ముగిసింది.

సహకార సంఘాలలో ఎవరికిగానీ హెచ్చుగా వాటాలు ఉండరాదని శ్రీ టి. కె. ఆర్ శర్మ, ఏక కుటుంబీకులకు గానీ, ఒక వ్యక్తి పేర గానీ రూ 5 వేలకన్నా హెచ్చుగా వాటా ధనం ఉండరాదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఉపన్యసించారు.

సహకార సంస్థల్లో వాటాల ప్రాతిపదికగా కాకుండా వ్యక్తుల ప్రాతిపదికగా వోట్లు ఉంటవన్న ఎన్నివాటాలు ఉన్నా ఒక సభ్యునికి ఒక వోటు మాత్రమే ఉంటుందని మంత్రి అన్నారు.

సహకార సంఘాల వాటాలు, పక్షీలు ఉపసంహరించుకోటానికి స్వేచ్ఛ ఉండాలని, శ్రీ ఎ. వెంకటేశ్వరరావు మరొక సవరణ చేశారు. ఈ విధంగా చేస్తే సంస్థల ఆర్థిక స్తోమతుకు స్థిరత్వం ఉండదని మంత్రి అన్నారు.

సహకార సంస్థల యాజమాన్యంలోనిసంఘాల ఏర్పాటులో రిజిస్ట్రారుకు ఏలాటి హక్కు లేకుండా, సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగే లాగు శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ పి. బాలిరెడ్డి, ఎస్. వెంకటస్వామి, ఆదితరులు సవరణలు ప్రతిపాదించారు. ఇందుకుతోడుగా ప్రభుత్వ నియామక సంస్థల విధానానికి సంబంధించిన

(మిగత 2 వ పేజీలో)

8 మంది కుటుంబ నాశనం

బంగారు పనివాడైన తండ్రి ఘోరచర్య

క్యాలికట్, డిసెంబరు 3— ఒక కుటుంబంలోని మొత్తం 8 మంది సభ్యులు—కుటుంబ పెద్ద, ఆతని భార్య, ఆరుగురు బిడ్డలు—సిన్న మూరు సమీపంలో చొవ్వఅనే చోట ఒక ఇంట్లో నిన్న చనిపోయి పడి ఉండినారు.

ఆ కుటుంబ పెద్ద తన ప్రాణాన్ని తీసే ముందు కుటుంబం ఇతర సభ్యుల ప్రాణాలను అంతమొందించినట్లు ఆతనొక లేఖ వదిలినట్లు ఈ విషాద సంఘటనను దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలియజేశారు. ఈ కుటుంబం పెద్ద 50 ఏండ్ల వయస్సుగలవాడు. బంగారు కంట్రోలు ఉత్తర్వుకు ముందు ఆయన కష్టకాలంలో సామాన్య బంగారు పనివాడుగా ఉండి ఆ తరువాత [illegible] సులోచనాల వ్యాపారం చేస్తూ వచ్చాడు.

బట్లర్ జర్మనీ పర్యటన

లండన్, డిసెంబరు 3— బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ రిచర్డు బట్లర్, డిసెంబరు 9 నుండి 11 వరకు అధికారరీత్యా పశ్చిమ జర్మనీ సందర్శిస్తారని నిన్న ఇచ్చట ప్రకటించారు.



నూతన గార్హస్థ్యం

రాజమండ్రి కాగితం కర్మాగార భవితవ్యం

పార్టీ నిర్ణయంపై కాంగ్రెసువారి సంతకాల ఉద్యమం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 3—

రాజమండ్రిలోని కాగితం మిల్లు కర్మాగార యాజమాన్యం వ్యాపారులకు బదిలీ చేయాలని నవంబర్ 29 న శాసనసభ కాంగ్రెసుపక్షం సమావేశంలో జరిగిన ఏకగ్రీవ తీర్మానం సరి కాదనీ, ఈ వ్యవహారాన్ని తిరిగి చర్చకు ప్రతిపాదించాలనీ కొందరు కాంగ్రెసు శాసన సభ్యులు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ వ్యవహారంపై శాసనసభ కాంగ్రెసు పక్షం ఇంతవరకు అంతిమ నిర్ణయం చేసినట్లు భావించరాదని కొందరు శాసనసభ్యులు అంటున్నారు. ఈ వ్యవహారాన్ని గత సమావేశంలో చర్చనీయాంశంగా చేర్పించడం చాల ఆశ్చర్యకరంగా ఉన్నదని వారన్నారు. ఈ సంతకాల ఉద్యమానికి మాజీమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నాయకత్వం వహిస్తున్నారు.

గత సమావేశం చర్చనీయాంశాలలో సహకార సంఘాల బిల్లు మాత్రమే ఉన్నదనీ, పార్టీ నాయకుడు అభిప్రాయపడే ఇతర అంశాలపై కూడా చర్చ జరగగలదన్న అంశం ఉన్నా, హెచ్చు ప్రాముఖ్యంగల యిటువంటి విషయాన్ని చర్చనీయాంశాలలో చేర్పించక పోవటం చాల విచారకరమనీ వారన్నారు.

ఈ విషయాన్ని అందరికీ ముందుగా తెలియజేసి ఉంటే, గత సమావేశంలో చాలమంది సభ్యులు హాజరై చర్చలలో పాల్గొనేవారనీ, ఈ సమస్యకు సంబంధించిన విధానం చాలా ప్రమాదమైనదిగా ఉన్నందున, పార్టీ నాయకుడు తిరిగి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సంతకాలు చేసినవారు కోరుతున్నారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై ఇంతవరకూ శ్రీయుతులు ఎస్. బి. పి. పట్టాభిరామారావు, జి. సి. కొండయ్య, జి. రాజారాం, పి. రాజమల్లు, దశావతారం, నరసప్ప, పి. సీతారాం, లక్ష్మీనరసింహారావు సంతకాలు చేశారు.

53 వ ఏట కొత్తగా పైపళ్ళు వస్తున్న అవ్వ

క్లీవ్‌లాండ్, డిసెంబరు 3—

శ్రీమతి అన్నా కావులిష్ అనే 53 సంవత్సరాల వృద్ధురాలికి మూడవసారి కొత్తగా పై పళ్ళు రావటం ప్రారంభించాయి. గత మార్చిలో, ముందు వరుసపైపళ్ళు కదిలి బాధపడుతున్నందున ఈమె వాటిని పీకి వేయించుకొంది. ఇప్పుడు మళ్ళీ పళ్ళు మొలుచుకొని వస్తున్నాయి.

పర్వత సైనిక దళాల తయారీ

1964కు పూర్తి కాగలదని లోక్‌సభలో మంత్రి వివరణ

ఢిల్లీ, డిసెంబరు 3—భారత సైన్యంలో నాలుగు పర్వత దళాలు తయారుచేసే కృషి నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగుతున్నదని, 1964 జూలై నాటికి పూర్తి అవుతుందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ లోక్‌సభలో తెలిపారు.

ఐదవ పర్వత దళ నిర్మాణం 1964 డిసెంబరు మాసాంతంలోగా జరుగుతుందని శ్రీ పి. సి. బారూహా తెలిపారు.

ఆకాశవాణి విదేశ ప్రసారాలలో తెలుగు

అవకాశంలేదని రాజ్యసభలో సమాచారమంత్రి సిన్హా వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 3—

ఆకాశవాణి విదేశ ప్రసారాలలో తెలుగు భాషా కార్యక్రమాలను పొందుపరిచేందుకు ఎంతమాత్రం అవకాశం లేదని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు రాజ్యసభలో స్పష్టంగా చెప్పివేశారు.

శ్రీ పి. ఎల్. కురిల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బర్మాలోని తెలుగువారు ఆకాశవాణి విదేశీ ప్రసారాలలో తెలుగు కార్యక్రమాలకు కూడా స్థానం ఇవ్వవలసినదని కోరారనీ, కాని ఆచరణలో అడ్డంకులు చాల ఉన్నందున తెలుగు భాషా ప్రసారాలను విదేశీ ప్రసారాలలో పొందు పరచటానికి ఎంతమాత్రం వీలులేదని శ్రీ సిన్హా స్పష్టంగా చెప్పారు.

ఆకాశవాణి విదేశ ప్రసారాలలో, ప్రస్తుతం హిందీ, తమిళం, గుజరాతీ, కొంకణి భాషలలో ప్రసారాలు జరుగుతున్నట్లు సమాచార మంత్రి వివరించారు.

కైరోలో పాకిస్తాన్ చే భారత్ పై దుష్ప్రచారం

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో పాకిస్తాన్ రాయబారి శ్రీ ఎస్. కె. డెహ్లవీ భారతదేశంపై సాగిస్తున్న దుష్ప్రచారం విషయం నేడు రాజ్యసభలో పెక్కురు సభ్యులు ప్రశ్నల వర్షం కురిపిస్తూ, ఈ దుష్ప్రచారానికి ప్రతికూలంగా భారత ప్రభుత్వం ఏట్టి చర్యలు తీసుకొన్నదీ వివరించవలసిందిగా కోరారు.

కైరోలోని భారత రాయబారి పాక్ రాయబారి దుష్ప్రచారంపై వెంటనే పర్యటిసుకుంటూ అరబ్ ప్రభుత్వ విదేశాంగ మంత్రిని కలుసుకొని తమ అభ్యంతరాన్ని నోటి మాటలతోనూ వ్రాత మూలకంగానూ కూడా తెలిపారని, భారత విదేశాంగ శాఖల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలిపారు. అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రికి భారత రాయబారి లిఖిత మూలకంగా అందించిన ఆక్షేపణలో, అరబ్ విదేశాంగ శాఖ దౌత్యాలయాల వారికి అంతకు ముందు తమ మిత్ర దేశాలపై ఏ దేశపు దౌత్యోద్యోగులు కు విమర్శలు చేయరాదని ఇచ్చి ఉన్న ఆదేశాలకు విరుద్ధంగా పాక్ రాయబారి వ్యవహరించినట్లు చూపి చెప్పారని శ్రీ సింగ్ వివరించారు.

భారత విదేశాంగ శాఖ ప్రత్యేక కార్యదర్శి కూడా ఢిల్లీలోని అరబ్ రాయబారిని పిలిపించి, డెహ్లవీకువిమర్శలపై "భారత ప్రభుత్వ వ్యాఘాతనువివారాన్ని" అరబ్ రాయబారికి తెలిపారని కూడా శ్రీ దినేశ్‌సింగ్ వివరించారు.

శ్రీ భూపేశ్‌గుప్తా, పాకిస్తాన్ చర్యలను గూర్చి ఒక పత్రిక వార్తను చదివి వినిపించి, ఈ విషయంలో భారతదేశం స్తబ్ధంగా పడి ఉన్నదా అని అడిగారు. ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ, అరబ్ యూనియన్‌లోని భారతరాయబారి, తగు రీతిగా చేయవలసినవన్నీ,

(మిగత 2 వ పేజీలో)

మసానీ తైవాన్ పర్యటనతో ప్రభుత్వానికి సంబంధంలేదు

చైనా ఆరోపణలు కుత్సితబుద్ధితో చేసినవని భారత ప్రభుత్వం జవాబు

ఢిల్లీ, డిసెంబరు 3—

"స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ యం. ఆర్. మసానీ ఇటీవల తైవాన్ వెళ్ళటంలోనూ కమ్యూనిస్టు చైనాకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయడంలోనూ భారతప్రభుత్వం తోడ్పాటు ఉన్నదని" చైనాప్రభుత్వం ఆరోపిస్తూ పంపిన అభ్యంతర లేఖకు, చైనా వాదం, కుత్సితబుద్ధితో చేసిన కల్పన అంటూ భారత ప్రభుత్వంతిరస్కారపూర్వకంగా సమాధానమిచ్చింది.

చైనా లేఖను భారత ప్రభుత్వం జవాబును నేడు రాజ్యసభలో శ్రీ ఎన్. రామిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం సభకు సమర్పించింది. చైనా వ్రాసిన లేఖకు జవాబులో, "శ్రీ మసానీ, భారత పార్లమెంటులో ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న స్వతంత్రపార్టీ సభ్యులలో ప్రముఖులు.

శ్రీ మసానీ వివిధ దేశాలలో ఉపన్యాసాల పర్యటనలో చెప్పిన అనేక విషయాలు భారత ప్రభుత్వ అభిప్రాయాలతో ఏకీభవించేవికావు. కాని భారత పౌరులు తమ అభిప్రాయాలను దేశ చట్టాల ననుసరించి స్వేచ్ఛగా వెలిబుచ్చేందుకు అధికారం కలదని గమనించవలసింది. భారత జాతీయులందరికి గల వాక్స్వాతంత్ర్యం హక్కు శ్రీ మసానీకి కూడా ఉన్నది. మా రాజ్యాంగ చట్టాల నతిక్రమించినంతకాలం వాటికేమీ భంగం లేదు" అని భారత ప్రభుత్వం కమ్యూనిస్టు చైనా ప్రభుత్వానికి యిచ్చిన జవాబులో తెలిపారు.

చైనా తన ఆక్షేపణలను తెలిపిన అక్టోబరు 31 లేఖను, అందుకు నవంబరు 13న భారత ప్రభుత్వం యిచ్చిన సమాధానాన్ని రెంటినీ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

నెల్లూరుజిల్లా రైతులకు భూమిశిస్తు మినహాయింపు

ప్రభుత్వానికి కలెక్టరు సిఫార్సులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నెల్లూరు, డిసెంబరు 3—

నెల్లూరు జిల్లాలో ఈఏడు వాతావరణం ఎగుడు దిగుడుగా మారినందున 4 అణాల పంటపై పూర్తిగా శిస్తు మినహాయింపు, 6 అణాల పంటపై సగభాగం శిస్తు మినహాయింపు యివ్వాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ తెలియజేశారు.

జిల్లారక్షణ ప్రచార ఉపసంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాజగోపాల్ ఈ క్రింది విధంగా అన్నారు:—జిల్లాలో క్షామ పరిస్థితులు మరీ విపరీతంగా ఉన్నచోట్ల తక్కావి ఋణాలు యివ్వడానికి, పనులు కల్పించే నిమిత్తం క్షామనివారణ పనులు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నాను.

జిల్లాలో గత 15 రోజులుగా బియ్యం ధరలు కొంత పెరిగినవి. మొలగొలుకులు మధ్యరకం సేరు 73 నయాపైసల నుంచీ 90 నయాపైసలకు పెరిగింది. రెండవరకం 62 నయాపైసలనుంచి 81 నయాపైసలకు పెరిగింది. ఉప్పుడు బియ్యం 56 నయాపైసల నుంచి75 నయాపైసలకు పెరిగింది. ఈ ధరలను అరికట్టే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 105 చౌకదుకాణాలను ఏర్పాటు చేయనున్నది. అవసరమైతే అదనంగా మరికొన్ని చౌకదుకాణాలు ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

ఈ జిల్లాలో తరచుగా క్షామం సంభవిస్తున్నందున శాశ్వత కరువు నివారణ పనులకు ప్రభుత్వం పూనుకొన్నది. ఈ జిల్లాకు మంజూరు అయిన 750 బావుల సబ్సిడీలలో మెట్ట ప్రాంతాలకు హెచ్చుగా సబ్సిడీలు యివ్వడం జరిగింది.

ఈ జిల్లాలో 20 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని తీర్మానించుకొన్నా, 4463టన్నులను మాత్రమే సేకరించడం జరిగింది. ఈ సరకు యిదివరకే రవాణా చేయటం జరిగింది. సాగుబడి విస్తీర్ణాన్ని బట్టి రాబోవు సంవత్సరం ఈ జిల్లానుంచి 2½ లక్షల టన్నుల బియ్యం సేకరించాలని తీర్మానించింది.

మద్యపానం

నెల్లూరుజిల్లా, మరీ ప్రత్యేకించి నెల్లూరు, గూడూరు ప్రాంతాలలో విపరీతంగా మద్యాన్ని సేవిస్తున్న విషయం తాను కాదనలేనని శ్రీ రాజగోపాల్ అన్నారు. జిల్లాలో 26 మద్య నిషేధకేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సిబ్బందిని యిచ్చినా కూడా మద్యనిషేధ శాసనాలు సక్రమంగా అమలు జరుగక పోవడం చాల విచారకరమని వారన్నారు.

జిల్లాలోని తీపికల్లు దుకాణాలలో చాల వరకూ పులిసిన కల్లు అమ్ముతున్నట్లు తాను అభిప్రాయపడుతున్నానని వారన్నారు.

జిల్లాలో హోంగార్డుల సంఖ్య 220కి పెంచామనీ ఇందుకు ఒక జిల్లా సలహాసంఘాన్ని ఏర్పాటుచేసుకొన్నామనీ వారన్నారు.

మైకా కార్మికులకు గృహాలు

మైకా కార్మికులకు గృహవసతి ఏర్పాటు చేయడానికి కేంద్రం నియమించిన పరిశీలక సంఘం ఇటీవల నెల్లూరు ప్రాంతాన్ని సందర్శించిందనీ, 'స్వతంత్రంగా గృహాలనిర్మాణం' అన్న పథకాన్ని ఒక దానిని ఈ సంఘం సిఫార్సుచేసిందనీ, దాని ఫలితంగా ఈ పథకాన్ని అమలు జరుపడానికి త్వరలోనే ఒక ఇంజినీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయగలదనీ శ్రీ రాజగోపాల్ అన్నారు.

బియ్యం ధరల పెంపుకు నిరసన ప్రదర్శనలు

నెల్లూరు జిల్లాలో బియ్యం ధరలు హెచ్చుగా పెరుగుతున్నందున, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చి నెల్లూరులోని ప్రతివార్డుకు, జిల్లాలోని ప్రతి గ్రామంలో చౌక ధాన్యపు దుకాణాలను ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన, 2 వేలమంది ప్రజలు పెద్ద వూరేగింపు జరిపి, జిల్లాకలెక్టరు నివాస గృహానికి వెళ్ళారు.

ఈ రాయబార వర్గంలో శ్రీయుతులు ఎం. శంకరయ్య, వి. అనంతరామయ్య, ఎస్. కాశిరెడ్డి, బి. శంకరయ్య, జె. వెంకయ్య, ఎస్. కాంతారావు, శ్రీమతి పి. రాజ్యలక్ష్మి ఉన్నారు. జిల్లాలోని ఆహార ధాన్యాల ధరలు, క్షామ పరిస్థితులను గురించి వారు కలెక్టరుకు ఎరుకపరిచారు.

ఇందుకు అవసరమైన చర్యలు తీసుకొంటామనీ, హెచ్చుగా చౌకదుకాణాలు ఏర్పాటు చేస్తామనీ, జిల్లాకలెక్టరు అన్నారు.

బియ్యం ధరల పెరుగుదలను గురించి జిల్లా జనసంఘం ప్రతినిధులు శ్రీయుతులు డి. జయప్రదరావు, వి రాధాకృష్ణారెడ్డి, జె. ఎస్. ఆర్ మూర్తి అర్ రమణయ్య జిల్లాకలెక్టరును కలుసుకొని విన్నవించారు

చిత్రజగత్తు!

'మనవాడు యీ మధ్య పుస్తకాలు రాస్తున్నట్టు లేదే:...'

'ఇంకేం రాస్తాడు? మొన్న సన్మానం చేసి దుశ్శాలువ కప్పేశారుగా:...'

భారత-చైనా సరిహద్దు వివాదం

ఆఫ్ఘన్‌తో పోల్చరాదని డాక్టర్ కయ్యూం వివరణ

హాంకాంగ్, డిసెంబరు 3—

భారత చైనాల సరిహద్దు వివాద పరిష్కారానికి చైనా ఆఫ్ఘనిస్తాన్‌ల సరిహద్దు ఒడంబడికను ఆదర్శంగా చూపడం "తప్పు" అని ఆఫ్ఘనిస్తాన్ అంతరంగిక మంత్రి డాక్టర్ అబ్దుల్ కయ్యూం చెప్పారు.

40 మైళ్ళ నిడివిగల చైనా ఆఫ్ఘనిస్తాన్‌ల సరిహద్దు నిర్ణయం విషయమై పెకింగ్‌లో ఒక ఒడంబడికపై సంతకాలు చేసిన అనంతరం నిన్న ఇక్కడికి వచ్చిన డాక్టర్ కయ్యూం, తమ పరిస్థితికీ భారతదేశ పరిస్థితికీ తేడా ఉన్నదనీ, అందువల్ల రెండింటికీ ఒకే మార్గం అనుసరణీయంగా చూపడం సరికాదనీ అన్నారు.

చైనా నాయకులు తమ దేశానికి రావాలని తాను ఆహ్వానించాననీ, అయితే పేరుపెట్టి ఎవరినీ సూచించలేదనీ అన్నారు.

చైనాతో తాము కుదుర్చుకున్న సరిహద్దు ఒడంబడిక ఎవరికీ ఏలాటి అదనపు భూభాగాలను లభింపచేసేదిగా లేదనీ, తాము పెకింగ్‌లో జరిపిన సంప్రదింపులు ఈ ఒడంబడికకు మాత్రమే పరిమితమై ఉండినాయని అన్నారు.

అమెరికా అధ్యక్ష భవన ఉద్యోగులు

వాషింగ్టన్, డిసెంబరు 3—అధ్యక్షుడు కెన్నెడీ కాలంలో అమెరికా అధ్యక్ష భవనం ఉద్యోగులుగా పనిచేసిన శ్రీ పీర్‌శాలింజర్, మరి ఇద్దరు పూర్వఉద్యోగులూ, జాన్సన్ అధ్యక్షతకాలంలోకూడా పూర్వఉద్యోగాలలో తప్పక ఉంటామని, శ్రీ శాలింజర్ నిన్న విలేఖరులకు తెలిపారు.

దయాళ్బాగు వస్తుప్రదర్శనము

గోదావరి టింబర్ అండ్ ఫర్నిచర్ కంపెనీవారి దుబాష్‌పాలస్ మేడలో
లక్ష్మీటాకీస్ బస్ స్టాప్‌వద్ద
విశాఖపట్నం
టెలిఫోన్ నెం. 111 రు
1-12-63 మొదలు 10-12-63 తేదీ వరకు

ఈ ప్రదర్శనములో దయాళ్బాగు వస్తువు లనేకము ప్రదర్శింపబడును. పలురకముల కోటింగులు, షర్టింగులు, పంచెలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు, కండువాలు, జేబురుమాళ్లు, జంబుఖానాలు, తివాసీలు, వూలురగ్గులు, శాలువలు, వూలుస్వెట్టర్లు, మఫ్లర్లు, వూలుసాక్సు, టోపీలు, బనియనులు, సబ్బులు, హెయిర్ ఆయిల్స్, సూటుకేసులు, హోల్డాల్సు, సంచులు జోళ్ళు, ఎలెక్ట్రిక్ స్టౌలు, ఇస్త్రీపెట్టెలు, కుట్టు మిషనులు, కత్తులు, చాకులు, చెంబులు, పళ్లెములు, వాటర్ బాటిల్స్, ఫౌంటెన్‌పెనులు, సిరాలు, పెన్సిళ్ల డబ్బాలు, ఆయుర్వేద మందులు, కొమ్ముసామానులు, బొమ్మలు, దువ్వెనలు, లంగరపట్టీలు, చేనేతచీరలు, దుప్పట్లు తువ్వాళ్లు మొదలుగాగల దయాళ్బాగు, ఇతర దేశీయ పరిశ్రమల వస్తువులు విరివిగా ప్రదర్శించబడును. ఎల్లరును దయచేసి దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించ ప్రార్థితులు.

తెరచియుండు కాలము: ఉదయము 8నుండి 12 గం.ల వరకు.
సాయంత్రం 3 నుండి 8 గం.ల వరకు.
ప్రవేశము ఉచితము.

సౌత్ ఇండియా సత్సంగస్టోర్సు ప్రైవేట్ లిమిటెడ్.,
రిజిస్టర్డు ఆఫీసు : కాకినాడ.
Telegrams: "Satsang". Phone: 264.

తంతి : CEMENT. పో. బా. నెం. 66
యునైటెడ్ కెమికల్ కార్పొరేషన్
25/25, డిపాంటివీధి, తిరుపూర్ (కోయంబత్తూరు జిల్లా)
తమ
U.C.C. హైడ్రాలిక్ సూపర్ సిమెంటును
ఆంధ్ర మార్కెటులో ప్రవేశపెట్టుచున్నారు.
ఉత్తమమైన, మన్నికైన, పొదుపైన, చౌకయైన కట్టడముల నిర్మాణమునకు
ప్రాతినిధ్యములేని ప్రాంతములకు ఏజన్సీకి ఇంగ్లీషులో వ్రాయండి.

కస్టమ్‌హౌస్ నాగపట్నం వేలం అమ్మకము

ఇందుమూలముగా తెలియపరచునదేమన, నాగపట్నం కస్టమ్‌హౌస్ ఎద్ద 6—12—'63న ఒక బహిరంగ వేలము జరుపబడును, పోకచెక్కలు, జాసిక్కాయలు, లవంగములు, కర్పూరం, వవోరి ఆకులు వగైరా సరకులు వేలంలో అమ్మబడును.

(సం) కె. ఎస్. ధర్మరాజన్,
సూపరింటెండెంట్
DA-XVIII(253|63

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

హోం(ఎండోమెంటు I)డిపార్టుమెంటు

మెమో నం. 213/ఇ1/63/4
తేదీ 19—10—63.

విషయము: ధర్మాదాయములు— కృష్ణా జిల్లా, విజయవాడ తాలూకా అండ్ టవున్— "శ్రీ వేంకట జానకిరామ ధర్మసత్రం" ప్రిలిమినరీ నోటిఫికేషన్—ప్రకటింపబడింది—సవరణ జారీ చేయడమైనది

రిఫరెన్స్ (1) జి. ఓ. మిస్ నం 2196హోం (ఎండోమెంట్స్—1) తేదీ 3—12—62
2 శ్రీ సి హెచ్ విశ్వేశ్వరరావునుంచి అప్లికేటు, విజయవాడ, పిటిషన్ తేదీ—12—1—'63.
3 శ్రీ సి. హెచ్. కృష్ణారావునుంచి పిటిషన్ తేదీ 12—1—'63.
4 కమీషనరునుంచి, హెచ్. ఆర్. అండ్ సి.ఇ. (ఏ) డిపార్టుమెంటు—జాబు నం 4835/61/1 తేదీ 12—3—63
5. రివిన్యూ బోర్డునుంచి, రిఫరెన్సు నం 1933/63/6 తేదీ. 8—8—63.

పైన తెలిపిన జి. ఓ తో ప్రకటింపబడ్డ నోటిఫికేషనుకు దిగువ సవరణ జారీ చేయబడింది.

నదరు జి. ఓ. 1వ పేరాలో ఉన్న "ఆయన ఏకైక కుమారుడు మతిస్థిమితము లేకుండా వున్నాడు" అనే మాటలు తీసివేయవలెను.

జి. ఎం. జాకోబ్,
గవర్నమెంటు అసిస్టెంట్ సెక్రటరీ,
(అసలు కాపీ)
సూపరింటెండెంటు.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

స్కూలువారు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రూ 500— వరకు రాబడి. బహుమతులు ఆర్డరం. కాంపిల్సు ఉచితం.
JINDALS, LUDHIANA.

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి: Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

ఆంధ్రవిశ్వవిద్యాలయ వ్యవహారాల దర్యాప్తు

రిటైర్డ్ హైకోర్టు జడ్జిని నియమించాలని సూచన

కాకినాడ, డిసెంబరు 3—ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించే నిమిత్తం రిటైర్డు హైకోర్టు జడ్జిని నియమించడానికి తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి తన పలుకుబడి వినియోగించవలసిందని ఇటీవల గవర్నర్ వచ్చినప్పుడు ఆయన కిక్కడ శ్రీ లక్కరాజు సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ మునిసిపల్ రహదారి బంగళాలో శ్రీయుతులు లక్కరాజు సుబ్బారావు, మండలీక సత్యనారాయణ, వి. వివేకానంద మూర్తి, సుంకర అప్పారావు, లక్కరాజు సత్యనారాయణలకు మంగళవారం ఇంటర్వ్యూ యిచ్చారు.

ఇంతకుముందు గవర్నర్‌కు శ్రీ లక్కరాజు సుబ్బారావు తన యింటిలో విందు చేశారు.

శ్రీ లక్కరాజు సుబ్బారావు గవర్నర్‌కు చేసిన విజ్ఞప్తిలో విశ్వవిద్యాలయంతో సంబంధంలేని వారయితే దాని వ్యవహారాలను నిష్పక్షికంగా దర్యాప్తు చేయడానికి వీలు కలుగగలదని వివరించారు. కనుక అటువంటి వారిని నియమించడం ఉచితమన్నారు.

బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మండలీక సత్యనారాయణ సివిల్ కోర్టుల జ్యూరిస్‌డిక్షన్ అద్దె కంట్రోలుకు, కౌలు శాసనాలకు వర్తించే లాగ విస్తృతం చెయ్యవలసిందిగా కోరారు.

రిటైర్డు పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ శ్రీ వివేకానందమూర్తి కాకినాడ రైలుస్టేషన్‌ను మెయిన్ లైనుతో వెంటనే కలుపవలసిందని అర్థించారు.

గవర్నర్‌కు ప్రముఖుల సంఘం విందు చేసింది. శ్రీ దంటు భాస్కరరావు (ఎం.ఎల్.ఏ.), శ్రీ లక్కరాజు సత్యనారాయణ (గవర్నమెంటు ప్లీడర్) గవర్నర్ దంపతులకు స్వాగత మిచ్చారు.

గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి బుధవారం పల్లవరం వెళ్లి సుబ్రహ్మణ్యేశ్వరునికి పూజలు చేశారు. దేవాలయంలో ఆయనకు శ్రీ పారుపూడి వెంకట్రావు స్వాగత మిచ్చారు సర్వం సాధువుగా వుండడం ఆధునిక యుగంలోని మహిమా విశేషమని గవర్నర్ అన్నారు. తరువాత శ్రీ చంద్రారెడ్డి అన్నవరం వెళ్లి సత్యనారాయణమూర్తిని సేవించారు. అక్కడ ఆయనకు దేవస్థానం వంశపారంపర్యం ధర్మకర్త శ్రీ ఐ. వి. గోపాలరావు స్వాగతమిచ్చారు.

ఆక్టింగ్ గవర్నర్ సామర్లకోటనుంచి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లారు.

శోభకృతునామ సంవత్సరం
నిజ కార్తీక బహుళ చవితి
1963 డిసెంబరు 4 బుధవారం
బహుళ చవితి ము 3—58 గం వరకు
పునర్వసు ము 12—8 గం. వరకు
వర్జ్యం: రా 7—51 ల 9—23 గం. వరకు

ఘోర అసత్యం

'మనకు ఏది ప్రస్తుతమో అదే సంభవిస్తుంది మనం మంచివారమని, లోకం చెప్పదని చెప్పేస్తున్నాము, అసత్యం చెప్పినామన్నమాటే అట్లుండుట ఎన్నటికీ పొసగదు అది మనకు మనమే చెప్పుకొనే ఘోరమైన అసత్యం

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబరు 4, బుధవారం

సముచిత పరిష్కారం

లోక్‌సభలోని వివిధ వరాల నాయకులు సభాపర్చం విషయంలో భాషా సమస్యపై ఒక సమాధానానికి రావడం సంతోషించదగ్గ విషయం.

సభాధ్యక్షులు శ్రీ హుకుంసింగ్ నిన్న చేసిన ప్రకటననుబట్టి లోక్‌సభ సభ్యుల ప్రసంగాలను ఒకేసారి హిందీ, ఇంగ్లీషు భాషలలోకి తర్జుమా చెయ్యడానికి త్వరలోనే ఏర్పాట్లు జరుగుతవి.

ఎవరి మాతృభాష పట్ల వారికి అభిమానం ఉండడం సహజమే గాక, సమంజసం కూడా. అయితే, పలుభాషలు మాట్లాడే ప్రజలు గల భారత దేశంలో ప్రతిఒక్కరూ స్వభాష పట్ల అభిమానం కలిగిఉండడం తోపాటు, పరభాషలయెడ అసహనాన్ని ప్రదర్శించకుండా ఉండడం కూడా చాలా అవసరం.

ఇటీవల లోక్‌సభ సమావేశాలలో ఇంగ్లీషు వాడుకపై హిందీ మాతృభాషగా గల సభ్యులు కొందరు చేసిన ఆందోళన యితర భాషా ప్రాంతాలవారినెంతో నొప్పించడమేగాక, భారత పార్లమెంటు గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా లేదనడం సత్యదూరంకాదు.

రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలవలె అఖిల భారత స్థాయిలో ఏనాటికైనా హిందీ అధికార భాషగా ఏర్పాటు కావడమే మన భాషా సమస్యకు సవ్యమైన పరిష్కారం. అయితే, దానికి సుముహూర్తాన్ని నిర్ణయించవలసినవారు హిందీ మాతృభాష కానట్టి యితర రాష్ట్రాల ప్రజలే గాని హిందీ భాషావాదులుమాత్రం కారు.

అంతవరకు హిందీభాషావాదులు ఓర్పు వహించడం తప్ప యిందుకు గత్యంతరం లేదు. ఒక్క మద్రాసురాష్ట్రంలో ద్రావిడ మున్నేట్ర కజగంవంటి కొన్ని వర్గాలను మినహాయిస్తే, ఆంధ్ర, కేరళ, మైసూరు మొదలైన దక్షిణ రాష్ట్రాలలో సైతం ప్రజలు సామాన్యంగా హిందీ భాషకు వ్యతిరేకులు కారు.

అయితే, ద్రావిడ మున్నేట్ర కజగంవంటి తీవ్రవాదుల పట్లనైనా యీ భాషా విషయంలో అసహనం చూపడంకంటె అన్యోన్యానురాగంతో, పరస్పర విశ్వాసంతో వారిని కూడా హిందీకి సుముఖులను చేసుకొనడమే సముచితమైన విధానం.

హిందీలో తమకు తగిన ప్రావీణ్యం లేని కారణంగా పార్లమెంటులోగాని, ప్రభుత్వోద్యోగాలలోగాని తమకు ఏవిధంగానూ నష్టం కలగబోదని దక్షిణ దేశ ప్రజలకు నమ్మకం కుదిరేటంతవరకు, కొంతకాలం హిందీతోపాటు ఇంగ్లీషుకుకూడా సమాన ప్రతిపత్తి ఉండడం తప్పనిసరి.

వివిధ పార్టీల నాయకుల అంగీకారంతో ప్రస్తుతం లోక్‌సభాధ్యక్షులు ప్రకటించిన పరిష్కారం యిందుకు అనుగుణమైనదే.

ఆదర్శప్రాయుడైన ఇంజనీరు

"మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల విభజన సందర్భంలో ఆస్తులు, అప్పులకి సంబంధించిన విభాగాన్ని నేను నిర్వహిస్తుండేవాణ్ణి. ఆంధ్ర రాష్ట్రానికి సంక్రమించిన ఆస్తులలో పెద్ద ఆస్తి సుప్రసిద్ధులైన శ్రీ వెంకటకృష్ణయ్యరు."

పై మాటలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 50 సంవత్సరాలు ప్రభుత్వోద్యోగిగా పని చేసి, ఆంధ్రప్రదేశానికి ఎనలేని సేవ చేసిన చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ పట్ల ఆంధ్ర ప్రజల కృతజ్ఞతను ప్రకటించారు.

ఉద్యోగంవల్ల తనకి లభించే వేతనాదికంకంటె దేశాభ్యుదయమే ప్రధాన లక్ష్యంగా పాటించి, అర్ధశతాబ్దకాలం నిర్విరామంగా ప్రజాసేవ చేసిన శ్రీ వెంకటకృష్ణయ్యర్ వంటి ప్రతిభావంతుని చీఫ్ ఇంజనీరుగా బడయడం ఆంధ్రరాష్ట్ర అదృష్టమే.

హైదరాబాదులో నిన్న తనకు జరిగినసన్మానానికిసమాధానమిస్తూ శ్రీ వెంకట కృష్ణయ్యర్ నుడివినట్టు కృష్ణ, గోదావరులు లేని ఆంధ్ర దేశాన్ని సహారా ఎడారితో పరిపోల్చవచ్చు. కృష్ణ, గోదావరి నదులపై నిర్మింపబడే ప్రాజెక్టు లెంత అమూల్యమైనవో వాటికి ప్రణాళికలను తయారు చెయ్యడంలో, అనతికాలంలో వాటిని అమలు జరపడంలో మన ఇంజనీరు చూపే ప్రావీణ్యం గాని, భక్తి శ్రద్ధలు గాని అంత విలువ గలిగినవే.

ప్రభుత్వోద్యోగంలో ఉండి కూడా నిస్స్వార్థమైన సేవ చెయ్యడానికి అవకాశ మున్నదనడానికి శ్రీ వెంకటకృష్ణయ్యర్ జీవితమే నిదర్శనం. ఆంధ్రులు వీరి సేవలను చిరకాలం స్మరించగలరు.

1957 బాంబు కుట్రలో ఇద్దరు ముద్దాయిల పరారీ

శ్రీనగర్, డిసెంబరు 2—1957 బాంబు కుట్రలో ముద్దాయిలుగాఉండి, బెయిల్‌పై విడుదలైన ఇద్దరు సరిహద్దు దాటి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రవేశించారు. 1957లో పాకిస్తాన్ నుండి కాశ్మీర్‌కు బాంబులు తెచ్చి, రాష్ట్రంలో కల్లోలం లేవదీయుటానికి చేసిన కుట్రలో పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. ఒక సహకార సంఘంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులుకూడా రూ. 25 వేల నగదుతో పాకిస్తాన్ చేరుకున్నట్లు తెలుస్తుంది.

ఆకాశవాణి విదేశీ ప్రసారాలు

(1 వ పేజీ తరువాయి)

పెస్తూనే ఉన్నారని ఎవాదాయిస్తారు.

శ్రీ కామత్ ప్రశ్నకు శ్రీ దినేశ్‌సింగ్ సమాధానమిస్తూ, కేంద్రం రెండు చిన్న పత్రికలు మాత్రమే పాక్ రాయబారి విలేఖరి గోష్ఠిని ప్రకటించాయని చెప్పగా శ్రీ ఎ డి మణి వెంటనే లేచి, కైరోలో చైనా రాయబార్యాలయంకూడా భారతపై దుష్ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచిపెట్టినటని తెల్పి, కైరోలో భారత వ్యతిరేక దుష్ప్రచారం సాగించటంలో పాకిస్తాన్, చైనాలు కలిసి కట్టుగా పనిచేస్తున్నందుకు భారత రాయబారులు ఏమీ చేయటం లేదా అని అడిగారు.

చైనా, పాకిస్తాన్‌లు భారతదేశంపై దుష్ప్రచారం సాగించటంలో నిమగ్నమయి ఉన్నమాట నిజమేనని, అయితే ఇద్దరూ కూడబలుకుకొని, దుష్ప్రచారం సాగిస్తున్నట్లు లేదని చెప్పలేమని శ్రీ దినేశ్ సింగ్ జవాబిచ్చారు

భారతవిదేశ ప్రచారం చాలా నత్తినత్తిగా ఉంటున్నదని శ్రీ పి. ఎల్. కురీల్ విమర్శించగానే ప్రధాని నెహ్రూ లేచి, ఆ ఆరోపణలో నిజం లేదని ఖండించారు.

శ్రీమతి విజయలక్ష్మి లేఖలు వారికెలా అందాయి?

శ్రీ భూపేశ్‌గుప్త వెంటనే విషయం మార్చి భారతదేశానికి ఆయుధాల సరఫరా విషయంలో అమెరికావారికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు మధ్య నడిచిన లేఖలు పాకిస్తాన్ రాయబారికి ఎలా అందుబాటు అయ్యాయని అడుగుతూ "అంటే అమెరికా వారే ఈ లేఖలను పాకిస్తాన్‌కు అందించినట్లు స్పష్టం అవటం లేదా" అని అడిగారు.

శ్రీ దినేశ్‌సింగ్ తనకు ఆ విషయం స్వయంగా తెలియదని, పరిస్థితులేమిటో తెలుసుకొన ప్రయత్నిస్తానని అన్నారు. అమెరికా భారత దేశాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలను అమెరికా వారు పాకిస్తాన్‌కు అందిస్తారని తాను భావించజాలనన్నారు.

ఇంతలో ప్రధాని నెహ్రూ కలుగజేసుకొని, ఉత్తర ప్రత్యుత్తరాల విషయం సభ్యులు చేసిన నూతన మనం అవలంబించిన విధానానికంతకూ వ్యతిరేకంగా అనుసరించ వీలులేదని అభ్యంతరం తెలిపారు.

పాకిస్తాన్‌చే భారత్ లేఖ తిరస్కారం

అక్టోబరు 25న భారత ప్రభుత్వం ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనరుకు అందజేసిన లేఖను, ఆయన తిరస్కరించి తిప్పిపంపటంపై భారతదేశం తదుపరి చర్యలు ఏవీ తీసుకొనవసరం లేదని భావించినట్లు ప్రధాని నెహ్రూ శ్రీ వాజపాయ్ ప్రశ్నకు లిఖిత సమాధానంలో తెలిపారు.

భారత ప్రభుత్వం ఇచ్చిన జవాబులు పత్రికలిప్పటికే ప్రచురించాయని, వానికి తగినంత విస్తృత ప్రచారం కల్గినదని నెహ్రూ అన్నారు.

అక్టోబరు 16న పాక్ ప్రభుత్వం వ్రాసిన లేఖకు జవాబుగా భారత ప్రభుత్వం అందించిన లేఖను ఢిల్లీలో పాక్ రాయబారి కొన్ని గంటలు తమ వద్ద ఉంచుకొని భారత లేఖలో గల కొన్ని పదాలు సమాసాలు తమకు అభ్యంతరంగా ఉన్నందున తామాలేఖను స్వీకరించజాలమని చెప్తూ తిప్పిపంపినట్లు ప్రధాని నెహ్రూ వివరించారు.

కైరాన్‌పై ఆరోపణలు

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై పంజాబు కాంగ్రెసు శాసనసభా పక్ష సభ్యులు కొందరు పంపిన ఆరోపణల వ్యవహారం కాంగ్రెసు అధ్యక్షుడు చూస్తున్నారని శ్రీ మణి అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు

ఈ ఆరోపణలను కూడా శ్రీ దాస్‌సంఘానికి నివేదిస్తారా అని శ్రీ మణి అడిగారు.

సిక్కిం మహారాజు మరణానికి ఉభయసభల సంతాపం

విమానాశ్రయంలో శవపేటిక వద్ద ప్రార్థనలు శాంతి విన్యాసాలు

ఢిల్లీ, డిసెంబరు 3—సిక్కిం మహారాజు మరణానికి నేడు లోక్ సభలో సంతాపం ప్రకటించింది సభాపతి శ్రీ హుకుం సింగ్, సిక్కిం మహారాజు ప్రస్తావన చేయగా సభ్యులు నిలబడి, మౌనం పాటించారు. "మహారాజా పరిపాలనలో సిక్కిం ఎంతో అభివృద్ధి సాధించింది. సభతరపున మహారాజు కుటుంబానికి, సిక్కిం ప్రజలకు నా సంతాపం ప్రకటిస్తున్నాను" అని సభాపతి అన్నారు.

రాజ్య సభలో ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరెడ్డి అధ్యక్షతన సమావేశమై సిక్కిం మహారాజు గుణగణాలను ప్రస్తుతించి సంతాపం ప్రకటించింది

సిక్కిం మహారాజు శవాన్ని నేడు కలకత్తా నుండి బాగ్‌డోగ్రా విమానంలో తీసుకువెళ్లారు అక్కడనుండి హెలికాప్టర్‌లో గాంగ్‌టాక్ చేర్చుతారు. సిక్కిం సింహాసనానికి వారసుడు, లామా ముఖ్యుడు అయిన మహారాజ కుమార్ నంగ్యాల్, మహారాజు శవం వెంట ఉన్నారు.

మరొక విమానంలో రాజకుటుంబం బయలుదేరింది అందులో మహారాజకుమార్ అమెరికన్ భార్య కుమారి హోప్ సంగ్యాల్, ఇతర సిక్కిం ప్రభుత్వోద్యోగులు ఉన్నారు మహారాజు శవపేటిక విమానాశ్రయం సింహద్వారంలో ప్రవేశించగానే భారత సైనికులు ఆయుధాలు వెనక్కు త్రిప్పి శాంతి విన్యాసం చేశారు. శవపేటిక వెంట మహారాజు కుమార్, సిక్కిం ప్రధాని శ్రీ జిగ్మే దోర్జి, భారత ఉద్యోగులు, సైన్యాధికారులు ఉన్నారు. శవపేటికను విమానంలో భద్రపరచే లోగా భారత సైనికోద్యోగులు గౌరవాభివందనం చేశారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు, రాష్ట్ర మంత్రి శ్రీ దాస్ గుప్తా, ఇతర ఉద్యోగులు, బౌద్ధభిక్షువులు విమానాశ్రయానికి వచ్చారు. గవర్నర్, శ్రీ దాస్‌గుప్తా విమానంలోకి వెళ్లి చివరిసారిగా అభినందన చేశారు. విమానం బయలుదేరేలోగా మహాబోధి సంఘబౌద్ధ భిక్షువులు విమానంలోనికి వెళ్లి ప్రార్థనలు జరిపారు. నేడు ఉదయం గవర్నర్ కుమారిపద్మజానాయుడు,వెళ్లి మహారాజశవంపై పూలచక్రాన్ని కప్పి వచ్చారు.

సిక్కింమహారాజు నిర్యాణం

ప్రధాని నెహ్రూ ప్రభృతుల సానుభూతి సందేశాలు

గాంగ్‌టక్, డిసెంబరు 3—నిన్న మధ్యాహ్నం కలకత్తా నర్సింగ్ హోంలో మరణించిన సిక్కిం మహారాజు అంత్యక్రియలు, లామా పెద్దలు నిర్ణయించిన రోజున జరుగగలవని తెలుస్తున్నది. బహుశా ఒక వారం రోజుల తర్వాత జరిగే అంత్యక్రియల వరకు మహారాజు శరీరాన్ని సిక్కింలో భద్రం చేస్తారు.

మహారాజా వారి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు, రాజ్య వారసుడు పాల్డెన్ తొండప్‌నాయ్‌గ్యాల్ వయస్సు 40 సంవత్సరాలు. రాష్ట్ర సంతాప దినంగా ఏ రోజు నిర్ణయించేదీ, ప్రస్తుతం కలకత్తాలో ఉన్న సిక్కిం ప్రధాన అధికారి శ్రీ ఆర్. ఎస్. హర్డిస్సూర్ తిరిగి వచ్చినతర్వాత నిర్ణయం జరుగుతుంది. మహారాజు కార్యదర్శి శ్రీ పూర్ణకుమార్ ప్రధ్వాన చెప్పారు. సిక్కిం జాతీయ పతాకంపై పెద్ద ధర్మచక్రం ఎరుపు, సువర్ణంతో చెక్కినది. మహారాజు దేహంపై కప్పడానికి ప్రత్యేకంగా పంపారు. మహారాజు శవాన్ని అంతఃపుర మైదానానికి విమానంలో తీసుకు వచ్చే సందర్భంలో పూజలు జరిపించవలసిందిగా సిక్కిం ఆస్థాన మతాధికారిని శ్రీ హర్డిస్సూర్ కోరారు భారత సైనిక శాఖ అన్ని ఏర్పాటుచేస్తున్నది వీరి శవాన్ని ఎప్పుడు విమానంలో ఎక్కించేది బౌద్ధలామా అధికారులు నిర్ణయిస్తారు

సంతాపాలు—ప్రధాని నెహ్రూ

ప్రధాని నెహ్రూ సిక్కిం మహారాజు మరణంపై తన సంతాప సందేశాన్ని మహారాజ కుమార్ పల్డేన్, తొండప్‌నాయ్‌గ్యాల్‌కు పంపారు.

"మా నాన్నగారు శ్రీ తసేనంగ్యాల్ మరణానికి విచారిస్తున్నాం. వారు మరణించటంతో మేమొక మిత్రుని కోల్పోయినట్లయింది. నేను, భారత ప్రభుత్వంలోని నా మిత్రులు, మీకు, మీ కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాం.

ఢిల్లీలో

పార్లమెంటు కాంగ్రెసు పక్షం ప్రధాని నెహ్రూ అధ్యక్షత సమావేశమై సిక్కిం మహారాజ మరణానికి సానుభూతి ప్రకటించింది. శ్రీ నెహ్రూ మరణవార్తను తెలియజేయగానే సభ్యులు లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం వహించారు.

"మహారాజా మరణానికి పార్లమెంటుకాంగ్రెస్ పక్షం ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నది" అంటూ తీర్మానం చేశారు.

ఆహార పరిస్థితి, మూడవ ప్రణాళికా మధ్యంతర చర్చకొరకై సమావేశమై పార్లమెంటు కాంగ్రెసు పక్షం రేపటికి వాయిదా వేసుకుంది

గాంగ్‌టిక్‌లో

సిక్కిం మహారాజు మరణవార్త కలకత్తా నుండి ఇక్కడకు చేరగానే మిత్రులు సానుభూతులలోని ఈ పట్టణం ఒక్కసారిగా విచారంలో మునిగిపోయింది జాతీయ పతాకాలను సగంవరకు దించారు. వీధులలోని అంగళ్లు, సినిమాలు మూసివేశారు. సిక్కిం భూటాన్‌లలోని భారత అధికారి శ్రీ ఇంద్రజిత్ బహదూర్‌సింగ్ ఇలా అన్నారు, "ఇది చాలా విషాద సంఘటన" మహారాజు మరణం సిక్కిం, భారతదేశాలకునష్టం. ఆయన మన అందరికీ మిత్రుడు. మనం వారిని ఎంతగానో ప్రేమిస్తున్నాం, గౌరవిస్తున్నాం.

మహారాజు శవాన్ని నేడు ప్రత్యేక హెలికాప్టర్ విమానం ద్వారా బాగ్‌డోగ్రా నుండి తరలించడానికి ఏర్పాటు పూర్తి అయ్యాయి, మహారాజు శవం బాగ్‌డోగ్రా చేరగానే లాంఛన మర్యాదలు జరుపడానికి శ్రీ ఆర్. కె. మనుకాబాగ్‌డోగ్రా వెళ్లారు.

మహారాజు మరణసూచకంగా ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాలను సగం దించారు. అంత్యక్రియలు జరిగేరోజు కూడా ఇలాగే పతాకం మర్యాద జరుపవలసిందని భారత ప్రభుత్వం ఆదేశించింది.

కడపజిల్లా ఆయుర్వేద మండలి సమావేశం

కడప, డిసెంబరు 3—కడపజిల్లా ఆయుర్వేద మండలి సర్వసభ్య సమావేశం డిసెంబరు 8న శారదానిలయం ఉన్నత పాఠశాలలో జరుగుతుంది. రాష్ట్ర ఆయుర్వేద మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్, చిత్తూరుజిల్లా ఆయుర్వేద మండలి అధ్యక్షుడు డాక్టర్, వి. రామారావు, నెల్లూరుజిల్లా ఆయుర్వేద మండలి అధ్యక్షుడు డాక్టర్. ఎం. సుబ్బరామయ్య,కర్నూలు జిల్లా ఆయుర్వేదమండలి కార్యదర్శి డాక్టర్. వి. ఎస్. సిద్ధేశ్వరం ఉపన్యసిస్తారు.

సహకార ఎన్నికల్లో రహస్యంగా ఓటింగ్

(1 వ పేజీ తరువాయి)

16 అనధికార సవరణలు కూడా వీగిపోయినవి.

సహకార సంఘాలు రద్దు అయినప్పుడు సంస్థ వ్యవహారాలను నిర్వహించే నిమిత్తం మూడుమాసాలకన్నా హెచ్చుగా రిజిస్ట్రారు సంస్థలను ఏర్పాటు చేసే హక్కు తొలగించేయాలని శ్రీ వి విశ్వేశ్వరరావు కోరారు.

సంఘాలు రిజిస్టరు అయిన తర్వాత 3 మాసాలలోగా రిజిస్ట్రారుయాజమాన్య సంస్థను ఏర్పాటు చేయాలని శ్రీ ఎన్. వెంకటస్వామి కోరారు

సహకార సంస్థలు ఎన్నికలు రద్దు అయిన తర్వాత ఎన్నికలు తిరిగి 1 సంవత్సరంలోగా పూర్తి కావాలనే మరొక అధికార తీర్మానం ప్రతిపాదించడం జరిగింది.

తెలంగాణా ప్రాంతీయ సంఘ సిఫారులమేరకు మంత్రి అధికారపూర్వకమైన సవరణ ప్రతిపాదనలు చేశారు.

సహకార చక్కెర కర్మాగారాలు సర్వసభ్య సమావేశాలు పని ప్రారంభానికి పూర్వం తర్వాత రెండు పర్యాయములు సమావేశం కావాలని శ్రీ కె. గోవిందరావు (స్వ) ఒక సవరణ ప్రతిపాదించారు ఈ తీర్మానాన్ని మంత్రి అనుమతిస్తూ సహకార సంవత్సరంలో రెండు పర్యాయాలు సమావేశం కావాలని బిల్లు సవరించారు.

సహకార సంఘాలను రద్దు చేయుటంలో రిజిస్ట్రారుకు హెచ్చుగా అధికారాలు యివ్వరాదని శ్రీ ఎ వెంకటేశ్వరరావు కోరారు.

సహకార సంఘాల్లో అవకతవకలు ఉన్నప్పుడు తిరిగి ఎన్నికలు జరిపించాలని శ్రీ పి. సుబ్బయ్య కోరారు

అవకతవకలు ఉన్న సంఘాలను రద్దు చేయటం పెద్ద హక్కుగానే ఉన్నా, పరిస్థను పూర్తిగా ఎత్తివేయటం మరీ తీవ్రమైన చర్య కాగలదని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ

తిరిగి 21న ఢిల్లీలో చర్చలు

హైదరాబాదు, డిసెంబరు 2— రాష్ట్రంలోని శాసనసభ, పార్లమెంటు నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణకై వచ్చిన సంఘం నవంబర్ 25 నుంచి నిన్నటి వరకూ చర్చలు జరిపింది. చాలవరకూ అన్ని ప్రతిపాదనలపైన ఏకాభిప్రాయం కుదిరింది సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరని నియోజక వర్గాలపై తమ నిర్ణయాలు వాయిదా వేసుకుంటున్నారు. ఇందుకు డిసెంబరు 21,22న తిరిగి చర్చలు ప్రారంభించనున్నారు

ఆయా ప్రాంతాల జనాభా లెక్కల ప్రాతిపదికగా ఈ నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ తర్వాత ప్రజాభిప్రాయాన్ని సేకరించే నిమిత్తం ప్రచురించి వివిధ ప్రాంతాలలో సమావేశాలు జరిపి ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నారు

సహకార సంఘాలు వ్యవసాయ పనిముట్లు, పంటలు, పశువులు, ధాన్యంజప్తు చేయుటం చాల విచారకరంగా ఉంటుందని శ్రీ పి. సుబ్బయ్య ఒక సూచన చేశారు.

ఈ సూచనకు మంత్రి సమ్మతిస్తూ అత్యవసర సరుకులు, మహిళలు ధరించిన మత సంబంధమైన ఆభరణాలు జప్తు చేయరాదని మరొక సవరణ ప్రతిపాదించారు.

క్షామబాధిత ప్రాంతాలుగాఉండి, శిస్తు మినహాయింపులు మంజూరు చేసిన ప్రాంతాలలో ఋణాలవసూళ్లను వాయిదా వేసుకోవాలని, జప్తులకు పూనుకోరాదనీ శ్రీ పి సుబ్బయ్య, శ్రీ జి సి వెంకన్న సూచించారు.

సహకార సంస్థలో తమ అవసరాలకై కొనే ఆస్తులకు విధిగా రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా చేయాలని శ్రీ వావిలాల సూచించారు.

పూర్వపు అడుమానాలను రిజిస్ట్రేషన్ చట్టం నుంచి మినహాయిస్తూ మంత్రి ఒక సవరణ ప్రతిపాదించారు. అధికార సవరణ లన్నీ నెగ్గినవి.

తక్కువ ఆదాయాలవారికి ప్రభుత్వ పెట్టుబడి సంస్థ

వాటాధనం రు. 100గా నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 3— ప్రభుత్వం ఏర్పరచ నిశ్చయించిన 'పెట్టుబడి సంస్థ' ముఖ్యంగా మధ్య తరగతి, తక్కువ తరగతివారికోసం వారి వారి చిన్న పెట్టుబడులకోసం నిర్దేశించబడింది. దీనికి సంబంధించిన వివరాలు అధికారయుతంగా లభిస్తాయని తెలుస్తున్నది.

ఈ పెట్టుబడి సంస్థ నిర్వాహకులుగా 9 మంది సభ్యులు గల ఒక సంఘం ఉంటుంది. అధ్యక్షుని, పాక్షికంగా నియమించే పక్షంలో, రిజర్వు బ్యాంకుపక్షాన ఒక కార్యవర్గ సభ్యుడు ఉంటారు. తొమ్మిదిమందికాక, ఈ సంఘ నిత్య కార్యక్రమాలలో తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవచ్చు. మొదట ఈ సంఘం వ్యక్తుల కొరకని నిర్దేశించడం జరిగినా, సంస్థలు, కంపెనీలు తదితర సంఘాలు కూడా వీటిలో పెట్టుబడులు పెట్టవచ్చునని మార్పు చేయటం జరిగింది. ఒక్కొక్కవాటా విలువ సాధారణంగా రూ 100 ఉంటుంది. మధ్య తరగతి, తక్కువ ఉద్యోగుల సౌలభ్యం కోసం ఇంత చిన్న మొత్తాన్ని వాటాధనంగా నిర్ణయించారు. ఒక్కొక్కవ్యక్తి ఎన్నివాటాలైనా తీసుకోవచ్చు. వీన్ని బ్యాంకుల ద్వారా ఇచ్చి పుచ్చుకోవటం జరుగుతుంది. అవసరమైతే సంస్థ వాటాలను కొంటుంది. ఎవరికైనా వాటాలను అమ్మదలిస్తే, వ్యక్తుల పేర్ల మార్చదలిస్తే మార్చవచ్చు. అయా పేర్ల మార్చదలిస్తే మార్చవచ్చు, అయా వాటాల విలువను సంస్థ ప్రకటిస్తూ ఉంటుంది.

వాటాల విలువ పెరిగేటట్లయితే ఆ విషయం సంస్థ తెలియజేస్తుంది. ఈ సంస్థపై ఏలాంటి పన్నుల విధింపు ఉండదు గనుక, ఖర్చులుపోగా మిగిలిన ఆదాయాన్ని అప్పులపై వడ్డీపోగా మిగిలిన ధనాన్ని వాటాదార్లు, వాటాలకు కలిపి వేస్తారు. వాటాదార్లు పొందే లాభంపై ఆదాయం పన్ను వెయ్యి రూపాయల వరకూ ఉండదు. అయితే సూపర్‌టాక్సు మినహాయింపుమాత్రం ఉండదు. ఈ మార్పులు ముఖ్యంగా మధ్య తరగతి తక్కువ తరగతి ఆదాయం కలవారి కోసమై చేయడం జరిగింది

భారతదేశంపై దండయాత్ర తటస్థదేశాలపై దండయాత్ర

యుగోస్లావియా రాయబారి డాక్టర్ రదివో ఉవాలీ విశ్వాసం

అలహాబాదు, డిసెంబరు 3— "భారత — చైనా పరిహద్దు వివాదం సాయుధ పోరాటంగా పరిణమించినందుకు తన దేశం ఎంతో కలతచెందిందని భారత దేశంలోని యుగోస్లావియా రాయబారి డాక్టర్ రదివోఉవాలీ అన్నారు.

అలహాబాదు విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన భారత—యుగోస్లావియా సాంస్కృతిక వారోత్సవాలకు డా. ఉవాలీ ప్రారంభోత్సవం చేస్తూ ఇలా ప్రసంగించారు: "యుగోస్లావియా భారతదేశానికి మిత్రదేశం కావటం వల్ల మాత్రమే కలతచెందలేదు. తటస్థ విధానాన్ని అమలుపరిచే దేశాలలో భారతదేశం అగ్రగామి కావటం అందుకు కారణం. యుగోస్లావియా విధానం కూడా అదే. చైనా భారతదేశంపై దండెత్తటం అంటే, తటస్థ విధానాన్ని అనుసరించే అన్ని దేశాలపై దండెత్తడమే. దౌర్జన్య చర్యవలన విశ్వశాంతి సాధించడం దుస్తరమని యుగోస్లావియా విశ్వాసం"

అలహాబాదు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ బలభద్రప్రసాద్ యుగోస్లావియా చిత్రాలు, ఫోటోలు, గ్రంథాలు, పత్రికలు (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, యుగోస్లావియా ప్రజాజీవన సంబంధమైనవి) సేకరించి ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రారంభించారు.

స్త్రీ ఆత్మహత్యాయత్నం

కోయంబత్తూరు, డిసెంబరు 2—తనను లక్ష్యంచేయకుండా అవమానించి హింసిస్తున్న భర్త చర్యలమూలంగా తాను గన్నేరుగింజలు మింగి ఆత్మహత్యకు సిద్ధపడ్డట్టు ఒక స్త్రీ యిక్కడ పోలీసులకు చెప్పింది.

గాంధీపురం నివాసురాలైన 30 యేండ్ల రైవన్నై అనే స్త్రీ ఆత్మహత్యకు తలపెట్టి గన్నేరుగింజలు తినివేసినందున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకై చేర్చబడింది. కొంతకాలం నుండి ఆమెను తన భర్త నిరాదరణచేస్తూ అవమానించి హింసించిన కారణంచేత ఆ బాధలను సహించలేక తను ఆత్మహత్య చేయ నిశ్చయించి శనివారం గన్నేరు గింజలు మింగినట్లు తెలియజేసింది ఆమె భర్తయే ఆమెను ఆసుపత్రికి తీసుకు వచ్చి చేర్పాడు.

గోడకూలి విపత్తు

ఇద్దరు పిల్లల మృతి

మధురై, డిసెంబరు 3—ఇక్కడికి సమీపంలో ఉత్తమపాళయంలో అమిత వర్షం మూలాన గోడ కూలి ఇద్దరు పిల్లలు మరణించడం మరి ఇద్దరు పెద్దవారికి గాయాలు తగలడం జరిగింది. గాయాలు తగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చి ఉన్నారు.

నాలిక తాటాకైపోయేది

దంపతుల్లో ఒకేరకం వృత్తి లున్నవారు కొంతమంది లేకపోలేదు. ఒకేరకం అంతస్థులున్నవారుకూడా కొద్దిగా వుండకపోరు.. ఒకేరకం వృత్తుల్లో వున్నవారి జీవితాలు కొంచెం తమాషాగానే వుంటాయి.

ఉదాహరణకు ఇద్దరూ డాక్టర్లే ననుకొందాం చెరోవైపూ వెడతారు రోగుల్ని చూడటానికి ఏదోవేళను ఇంటికి చేరతారు. ఇద్దరి మెళ్లల్లోనే వుండే స్టెతస్కోపులూ ఒక వంకకే తగిలిస్తారు ఒకేరకంగా ఆలోచిస్తూ వుంటారు. ఒకే పద్ధతిలో భోజనం చేస్తూవుంటారు. భార్యాభర్తలైన తర్వాత ఒకేరకం తిండి తినక ఏం చేస్తారు? అనుకోవచ్చు. సామాన్యంగా అలాగే జరుగుతూ వుంటూంది కాని కొందరు చెరో రకం తినడంకూడా కద్దు

భర్తలు ఆదరాబాదరా తిని ఆఫీసుకి పోతారు. భార్యలు తీరుబడిగా ఆలోచిస్తారు ఏం తిందామా? అని. కొందరికి బుద్ధి ఆవకాయమీదకు పోతుంది వారికి ఆకాయ సుద్ధ లేందే ముద్ద ఎత్త బుద్ధిపుట్టదు. కొందరికి గోంగూర, కొందరికి కందిపొడి— ఇలాటి రుచు లుంటాయి కనుక ఒకేరకం తిండి అనడానికి వీల్లేదు.

ఒక ఇల్లాలంది "చెరోసారి తింటూన్నాం గనుక సరిపోయిందిగాని, లేకపోతే— ఈపాటికి నాలిక తాటాకై పూరుకొనేది. కాస్త కారం వుండకూడదు కూరల్లో.. పచ్చడిలోనూ అంతే— తొట్టెస్నానం భోజనం ఆయనగారి కిష్టం. ఆదేనన్ను తినమంటారు .

ఆఫీసుకుపోతూ తలుపు వెయ్యమని పిలిచి "ఆకారం, ఈకారం వేసుకుతినేవుసుమా, రోగం వస్తుంది" అని చెప్పిపోతారు. ఆయన చెపుతుంటేనే వికారం పుడుతుంది ఇక తినేదెట్లా? అని ఇలా చాలామంది వేరువేరు ఆహారాలు సేవిస్తూవుంటారు.

అసలు విషయంలోకివస్తే— ఇద్దరూ డాక్టరు వృత్తి అవలంబించినవారి సంభాషణలు చాలా విచిత్రంగా వుంటాయి— భోజనం దగ్గిర కూర్చుంటూ రనుకోండి. అప్పుడు వస్తాయి ఇద్దరూ చేస్తూన్న వైద్యాల ఆరాలు...

ఇంతకీ మీ బోదకాలేమైంది?

ఆయనగారు అడుగుతాడూ తిండి మధ్యలో "ఏవన్ని "టైఫాయిడులు" అని. అవిడగారు చెపుతుంది "నిన్నటివరకూ ఆరు, ఇవ్వాళ ఎనిమిది" మరి మీవి?" "రెండు తక్కువ ఇవ్వాళ ఆరైనాయి అందులో రెండు "రిలాప్సు" ఒకటి ఇరవైమూడు రోజులు'లాప్సు' అని..

ఆవిడ అడుగుతుంది "మీ బోదకాలేమైంది" అని.

"ఇంకా ఏం కాలేదు... ముప్పయిమూడో ఇంజక్షనివ్వాళ, యాభై అని చెప్ప. తగ్గినట్లుంది కొంచెం, ఇవ్వాళ పెరిగింది— అది 'డయిట్ ఎల్ల' అని దబాయించా'

"నాకీ వారంలో 'డిసెంట్రీ' ఎక్కువగా వుంది. "

"ఏం వాడుతున్నావు?"

"వెనుకటి పిల్సే... కొందరికి ఇంజక్షను కూడా. "

"అదీ ఇదీకూడా వాడెయ్యి ఏదో ఒకటి పని చేస్తుంది. ఉగ్గు ముఖంపడితే 'మిక్చర్'తోకి దిగు "

"రేపటినుంచి అంతే చేస్తా"

"ఇవ్వాళ, నీ టెంప రెంత?"

"ఇన్ అరవైమూడు— బౌట్ ఇరవై ఒక్కటి— మీది?"

"ఇన్ డెబ్బయి దాటింది— అవుట్ ముప్పయి దాటింది "

"మగవాళ్లకు రోగా లెక్కువ మొత్తం మీద"

"నిజమే! కాని అవన్నీ ఆడవాళ్ల అశ్రద్ధ వల్ల . "

ఎల్ల .. హోటల్ స్టఫ్, మాటిమాటికీ, సిగరెట్ పఫ్, వీటితో అంతులేని కాఫ్, ఆరోగ్యం మాఫ్".

కొంచెం 'సిక్'—అదే క్రానిక్!

"నిజమే? ఈరోజుల్లో ఆడవాళ్లక్కూడా ఎక్కువవుతున్నాయి రోగాలు.. ఒక్క కాన్పుతో ఎనిమిక్, కాస్త కష్టపడిపనిచేస్తే.. సిక్ కొన్నాళ్లకదే క్రానిక్, దాంతో మెంటల్ బ్రేక్, రెస్ట్ టేక్..."

"అది సరే! ఈ వారంలో ఎంత సంతానాన్ని నిరోధించావు?—"

"ఆపరేషన్లు ఎనిమిది — నలపోలు పది.... అన్నట్టు ఒకగమ్మత్తు విన్నారా?... ఏడాది క్రింద ఆపరేషన్ చేసుకొన్నాడొకాయన. ఆవిడకూడా అంతేట... మరి, ఇప్పుడావిడకు ప్రెగ్నెన్సీ వచ్చిందట. ఆశ్చర్యంగా వుంది".

"ఆపరేషన్ ఫైలయిందన్నమాట ...

"ఆయన కోసంగా వచ్చాడు డాక్టర్ల కోపరేషన్ ఇలావుంటే, ఎలాగండీ ప్లాను విజయవంతమయ్యేది?" అన్నాడు

"మాటికో రెండు మూడు ఇలా పోతూ వుంటాయి .. కొంత బయోలాజికల్ ఎఫెక్టు కూడా వుంటుంది ఈసారి తప్పకుండా విజయవంతమవుతుంది" అన్నాను.

గర్భస్రావానికో "డోస్" ఇస్తే పోలా

"అయితే— ఈ అక్కరలేని అతిథిని (పుట్టబోయే బిడ్డను) కాపాడే బాధ్యతా, పోషించే ఖర్చూ ఎవరు భరించాలి? ఆపరేషన్ చెడగొట్టిన మీరా? . మీ వంటి డాక్టరు వద్దకు వచ్చిన నేనా?. " అని అడిగా డాయన జవాబు ఏం చెప్పాలో తోచలేదు,

"తోచే దేమిటండీ! గర్భస్రావానికో "డోస్" ఇచ్చి పంపించక! మీరు మరీ ఆలోచిస్తారు ఎందు లుండగా మాటలతో ఏం పని?" అని ఆవిడ గంభీరంగా మాట్లాడుతుంది.

"అవును—అదే మంచిది ఇవ్వాళ కబురం పించి, మందిచ్చి పంపిస్తా"నని ఆయన కొంచెం ధైర్యంగా చూస్తా డామెవంక.

ఆవిడగారు అంతటితో సంభాషణ కొంచెం మార్చి "అన్నట్టు మీరు నిన్న సాయంకాలం ఆయిదున్నరకు మళ్లీ టీ త్రాగారుటగా!... కాంపౌండరు చెప్పాడు.... కడుపు చెడిపోదూ! నాకు 'క్రమబద్ధం' మీద ఉపన్యాసా లిస్తారు గదా!.., ప్రతిదానికీ ఒక 'పీరియడ్'— ఒక 'టైం' అంటారుగా... ఈలోగా ఏలాటి అభిలాషలు కలిగినా, అణచుకోవాలంటారు గాని"— అంటుంది.

"నిజమే! నిన్నసాయంకాలం.. కొంచెం నిద్రమత్తు వచ్చింది. మరి నిన్న మధ్యాహ్నం రెన్ను తీసుకొంటుండగా నువ్వు 'బెస్ట్ ఐడియా' అంటూ ఏదో చెప్పుకొచ్చావుగా! దాని ఎఫెక్టు అలా కొట్టింది. ఆ టీ త్రాగినందుకు రాత్రి భోజనంలో కరం తగ్గించి వేశానుగా.."

నీ ప్రేమ నన్ను గామా చెయ్యాలని....

"అలావుండాలి మరి.. అన్నట్టూ ఇవ్వాళ బరువు తూచుకొన్నారా?..."

"ఆ సూటనలకై పాయింట్ ఆరు "

"వారంనుంచి పాయింటు ఆరే వుంటోంది" ఎందువల్ల?..."

"మరి, ఈమధ్యమనం షికారువెళ్లడంలేదు.. ఆషామాషీ కబుర్లు చెప్పుకొని కాసేపు నవ్వుకోవటంలేదు. అందువల్ల అలాగే నిలిచిపోయింది బరువు"

"నవ్వు లేని లోటున కాస్త టానిక్ ఏదైనా తీసుకోండి.. మీరు కనీసం మాట అరవైఅన్నాకావాలి... డాక్టర్లయ్యుండి, శరీరాన్ని పోషించుకో లేకపోతే ఎలా?"—

"నిజమే! మరీ స్థూలమైతే?"

"అయితే ఏం?.."

"కారుడోర్‌లు పట్టవనిగాని .."

"అంతగా అయితే మార్చేద్దాం— మీరు మాత్రం తగ్గిపోవద్దు"

"నీ ప్రేమనన్నుగా మామచెయ్యాలని చూస్తోంది" అని ఆయన నవ్వుకొంటాడు,

"అవును నా కంత ధీమా వుంది"—

"చాలు... భామా కలాపంలోకి దిగకు".

—ఒకటే వృత్తులో వున్నవారిసంభాషణ ఇలా చాలావరకు అనుగుణంగానే నడుస్తూ వుంటాయి. ఇలాటివి మరికొన్ని ఈసారి వ్యాసంలో....

—రావూరు.

భారతదేశంమీదుగా చైనా నాయకుల ప్రయాణం

అనుమతికోసం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబరు 3—

డిసెంబరు నెల మధ్యలో చైనా ప్రధాని చౌ ఎన్ లై, విదేశాంగ మంత్రి చెన్‌యీలు వేర్వేరుగా భారతదేశం మీదుగా విమానాలలో ప్రయాణం చేయడానికి అనుమతి నివ్వవలసినదిగా చైనా ప్రభుత్వం భారతదేశాన్ని కోరిందని తెలిసింది.

పెకింగ్‌నుంచి కైరోకు వెళ్లడానికై చౌ ఎన్‌లై భారతదేశం మీదుగా వెళ్లదలచుకున్నాడనీ, డిసెంబరు 12 న కెన్యా స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరయ్యే నిమిత్తం చెన్‌యీ భారతదేశంమీదుగా నైరోబీకి వెళ్లదలచుకున్నాడనీ తెలిసింది.

వీరిద్దరూ డచ్చి బ్రిటన్‌ల బాడుగ విమానాలలో ప్రయాణం చేయదలచుకున్నారు.

భారతదేశంలో గత అక్టోబరులో అత్యవసర పరిస్థితిని ప్రకటించినప్పటినుంచీ, భారత వ్యోమ మార్గంలో చైనా విమానాల ప్రయాణాలను నిషేధించడం జరిగింది. అందువల్ల, భారతదేశం మీదుగా మామూలుగా నడిచే విమానాలు తప్ప ఇతర విమానాలు ప్రయాణం చేయాలంటే ముందుగా భారత ప్రభుత్వ అనుమతిని పొందవలసి ఉంటుంది.

చైనా ప్రభుత్వ విజ్ఞప్తి విషయమై భారత ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలుస్తోంది. అయితే ఈ ప్రయాణాలలో చైనా విమానాలు గానీ, చైనా సైనికోద్యోగులు గానీ లేనందున భారత ప్రభుత్వం దీనికి అనుమతి నివ్వవచ్చునని భావించడం జరుగుతూ ఉంది. అంతేకాకుండా అనుమతి నిచ్చే సందర్భంలో ఈ విమానాలు భారతదేశంమీదుగా ఏ మార్గాలలో వెళ్లాలో కూడా భారతదేశం ముందుగానే నిర్దేశిస్తుందని కూడా తెలుస్తోంది.

భారత వ్యతిరేక ప్రచారం పర్యటన లక్ష్యాలలో ఒకటి

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాలలో తమ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవడం, రెండవ బాండుంగ్ (ఆసియా-ఆఫ్రికా దేశాల) సమావేశాన్ని ఏర్పాటు చేయడానికిగల అవకాశాలను పరిశీలించడం, భారత చైనా సరిహద్దు వివాదం విషయంలోనూ, రష్యా చైనా సిద్ధాంత విభేదాల విషయంలోనూ భారతదేశానికీ రష్యాకూ వ్యతిరేకంగా తమ వాదాలను ప్రచారం చేసుకొనడం—చైనా నాయకుల ఈ పర్యటన లక్ష్యాలుగా ఉన్నాయని తెలుస్తోంది.

ఈ లక్ష్యాలతో చైనా ప్రధాని తన పర్యటనను మంచి అదను చూసుకొని ప్రారంభించబోతున్నారని ద్యోతకమవుతూ ఉంది.

వచ్చే సంవత్సరం తటస్థ రాజ్యాల అగ్ర నాయక సమావేశాన్ని ఏర్పాటుచేసే విషయమై స్వతంత్ర ఆఫ్రికా దేశాలతో ఇప్పుడిప్పుడే సంప్రదింపులు ప్రారంభమవుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో కమ్యూనిస్టు చైనాకు స్థానం ఉండదు. అందువల్ల చైనా ప్రధాని ఆశయం ఇప్పుడు ఈ సమావేశానికి మారుగా కమ్యూనిస్టు చైనాకు ముఖ్యపాత్ర నిర్వహించడానికి వీలుండే రెండవ ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనకు ఆఫ్రికా దేశాల మద్దతును సంపాదించుకొనడానికై ప్రయత్నించడంగా ఉంది. ఈ ప్రతిపాదనకు ఆఫ్రికా దేశాలనుండి సంతృప్తికరమైన మద్దతులభిస్తే చైనావారు బహుశా తటస్థ దేశాల అగ్రనాయక సమావేశం జరగడానికి పూర్వమే ఆసియా-ఆఫ్రికా దేశాల రెండవ సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తోంది.

చైనావారి ఈ ప్రతిపాదనను ఇండొనీషియా లప్పుడే అధికారరీత్యా ఆమోదించి, తటస్థ రాజ్యాల అగ్రనాయక సమావేశానికి తాను వ్యతిరేకంగా లేకపోయినప్పటికి ఆసియా-ఆఫ్రికా దేశాల రెండవ సమావేశంకోసం తాను కృషిచేస్తానని ప్రకటించింది.

అరబ్ రిపబ్లిక్ తటస్థ రాజ్యాల అగ్ర నాయక సమావేశంకోసం తీవ్రంగా కృషి చేస్తున్నప్పటికీ ఆసియా-ఆఫ్రికా దేశాల రెండవ సమావేశాన్ని కూడా తాను వ్యతిరేకించడం లేదని తెలుస్తూ ఉంది. సింహళం కూడా చాలామటుకు ఇటువంటి అభిప్రాయాన్నే వెల్లడించింది.

ఇకపోతే ఈ విషయంలో ప్రస్తుతం తాను కైరోతో ప్రారంభించి జరిపే అల్జీరియా, ఘెనియా, మాలి, టాంగనైకా, సొమాలియా దేశాల పర్యటనలో చైనా ప్రధాని ఎంతటి మద్దతును సంపాదించుకోగలుగుతుందో వేచి చూడవలసి ఉంది.

కైరో వీధులలో భారత వ్యతిరేక ప్రచార సాహిత్యం

కైరో, డిసెంబరు 3—ఈనెలలో జరుగనున్న చైనా ప్రధాని కైరో పర్యటనను పురస్కరించుకొని అప్పుడే కైరో వీధులలోనికి భారత చైనా సరిహద్దు వివాదానికీ, ఆఫ్రికా ప్రజలకై చైనా కొనసాగించే పోరాటానికీ సంబంధించిన చైనా ప్రచార సాహిత్యం ప్రవేశించింది.

ఈ ప్రచార సాహిత్యానికి సంబంధించిన పుస్తకాల ప్రతులు వేలసంఖ్యలో ఇక్కడికి వచ్చి చేరాయి.

చైనా ప్రధాని డిసెంబరు 10 న ఇక్కడికి వస్తారని భావించడం జరుగుతూ ఉంది. అయితే అధికారులు మాత్రం ఏ తేదీ నవచ్చేదీ చెప్పడంలేదు.

"భారత చైనా సరిహద్దు సమస్య" అనే పేరుగల ఒక పెద్ద పుస్తకం ఇక్కడ ప్రచారంలో ప్రవేశించింది. అందులో చైనావారు తమ భూభాగంపై భారతదేశం దురాక్రమణ జరిపినట్లు సూచించే పటాలనూ, పశ్చిమ, కేంద్ర, ఈశాన్య సరిహద్దులలో తమకు చెందిన ప్రాంతాలుగా తాము చేసేవాదనకు సంబంధించిన పటాలనూ మొత్తం 13 పటాలను ప్రచురించారు.

అంతేకాకుండా ఈ సమస్య విషయమై చైనా అధికారులు చేసిన చాలా ప్రకటనలనూ, భారత ప్రధాని నెహ్రూ విధానాలను దూషించే ఒక వ్యాసాన్నీ ఇందులో ప్రచురించారు.

ఇంకొక ప్రచార పుస్తకం ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా దేశాల ప్రతినిధులతో కలిసి చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మావో సెటుంగ్ తీయించుకున్న ఫోటోలతో నిండినదిగా ఉంది.

డల్లాస్‌లో కెన్నెడీతోపాటు తుపాకిగుండ్ల వల్ల గాయపడి ఆస్పత్రిలో చికిత్సవల్ల తేరుకొంటూన్న టెక్సాస్ గవర్నరు జాన్. బి. కొన్నల్లే, గాయపడిన తర్వాత వీరి మొదటి ఛాయాచిత్రం ఇదే

నాగపూర్ ప్రమాద కారణం పెట్టెల మార్పిడిలో లోపం

లోక్‌సభలో రైల్వేమంత్రి శ్రీ దాసప్ప ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 3—

రైల్వే మంత్రి శ్రీ హెచ్.సి. దాసప్ప నేడు లోక్‌సభలో శ్రీ మణిరాం బాగ్రే, తదితరులు ప్రవేశ పెట్టిన తీర్మానాలకు సమాధానం చెబుతూ ఇలా అన్నారు.

"నిన్న నాగపూర్‌లో అగ్నివద్ద జరిగిన వాగన్ను ప్రేలుడు విషయంలో పరిశీలన జరిగి ఫలితాలు తెలిసేంతవరకూ ఏవీ నిర్ణయించడానికి వీల్లేదు. మందుసామానువాగనుకు ఎక్కించడంలో చట్ట విరుద్ధమైన పని జరిగి ఉంటుంది. ఈ ప్రమాదం విషయం పరిశీలించడానికి ఉన్నతోద్యోగులను నియమించడం జరిగింది. వారికి మందుగుండుసామాను ఇన్‌స్పెక్టరు, రాష్ట్ర పోలీసు ఉద్యోగి సహకరిస్తారు. నిన్న రాత్రి ఒకరైల్వేబోర్డు సభ్యుడు విమానంలో వెళ్లి పరిశీలన ప్రారంభించారు.

ప్రేలుడు వలన ఎవరికీ ప్రమాదకరమైన గాయాలు తగలలేదు. గాయపడ్డ 32 మందిలో ఎక్కువమంది రైల్వే ఉద్యోగులే. ప్రాథమిక చికిత్సానంతరం 24 మందిని విడుదలచేశారు. మిగిలిన 8 మందిని ఆసుపత్రిలో చేర్చారు. వారి విషయం మెరుగ్గానే ఉన్నది. ఒకటి రెండు రోజుల్లో వారినీ విడుదల చేయడం జరుగుతుంది.

ఈ ప్రమాదం వల్ల రైల్వే సొత్తు రూ. 160 వేలకు నష్టం జరిగింది. 20 వాగన్లు దెబ్బతిన్నాయి. మూడు పూర్తిగా చెడిపోయాయి. రైల్వేలైను దెబ్బ తిన్నది. టెలిఫోన్ తీగలు టెలిగ్రాఫ్ తీగలు తెగిపోయాయి. రైల్వే ఉద్యోగుల వసతి గృహాలకు, వైద్య కళాశాల సిబ్బంది గృహాలకు నష్టం వాటిల్లింది.

ప్రేలిన వాగనులో ప్రేలుడు పదార్థాలు ఉన్నాయి. నవంబరు 29 న అగ్నిలో మార్చడం జరిగింది. ఇటార్సీకి వెళ్లే వాగనులో 64 పెట్టెలున్నాయి. 43 కేసులు ఇత్వారిలో రైల్వే అధికారులు తీసుకున్నారు. 41 పెట్టెలు తానక్‌పూర్‌కి నమోదైనాయి. మిగిలిన రెండు పెట్టెలు వేరే స్టేషనుకు నమోదైనాయి. పాల్టుకోటార్స్ నుండి కాన్పూరుకు వెళ్లే పాటాషియం క్లోరెట్ పెట్టెలు 20, చండీఘర్‌కు వెళ్లే పెట్టె ఒకటి ఉన్నాయి అందులో. అగ్ని స్టేషను బయట ఉండగా ఈ ప్రేలుడు సంభవించింది."

రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి రాజ్య సభలో శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇలా అన్నారు: "నిన్నటి వాగను ప్రమాదంలో దుష్టచర్య ఉన్నదని నేను చెప్పలేను. మొత్తం మీద పరిశీలన జరుగుతున్నది.

శ్రీ మణి: అగ్ని స్టేషనులో తిరిగి-పాకింగ్ జరిగినప్పుడు, తీసుకోవలసిన రక్షణ చర్యలన్నీ తీసుకున్నారా.... అవి తుపాకి మందు, ప్రేలుడు పదార్థాలు కదా!

శ్రీ రామస్వామి: ఈ వివరాలన్నీ పరిశీలనలో బైటకు వస్తాయి.

కర్నాటక పత్రికా రచయితల సంఘ ఎన్నికలు

హుబ్లీ, డిసెంబరు 3—కర్నాటక పత్రికా రచయితల సంఘం అధ్యక్షుడుగా గాంధీ స్మారక నిధి అధ్యక్షుడు, 'సంయుక్త కర్నాటక్' పత్రిక మేనేజింగ్ ఎడిటర్ అయిన డాక్టర్ ఆర్. ఆర్. దివాకర్ ఎన్నికైనారు.

భారతదేశమే జోర్డాన్ ఆదర్శం

తన పర్యటనానుభవాలతో జోర్డాన్‌ను తీర్చి దిద్దగలనని హసన్‌రాజు ఆశాభావం

ఢిల్లీ, డిసెంబరు 3—జోర్డాన్ రాజు హసన్ ఢిల్లీ వచ్చిన సందర్భంలో గౌరవ పురస్సరంగా 21 తుపాకులు కాల్చి స్వాగతం చెప్పడం జరిగింది. 12 రోజుల పాటు భారత పర్యటన నిమిత్తం శ్రీ హస్సన్ ఇక్కడికి వచ్చారు. రాష్ట్రపతి, ప్రధాని, మొదలైనవారు ఘనంగా స్వాగతం చెప్పారు. ఈ రుతువులో పశ్చిమ ఆసియానుండి భారత పర్యటన చేస్తున్నవారిలో ప్రథముడు శ్రీ హసన్. వారికి ఢిల్లీ మేయర్ పూలమాల వేశారు. వారికి శ్రీ ఎం. సి. చాగ్లాను, శ్రీ అశోక్‌సేన్‌ను ప్రభుత్వ ఉన్నతోద్యోగులను పరిచయం చేశారు. ఆ తర్వాత శ్రీ హసన్ సైనిక వందనం స్వీకరించారు.

తర్వాత షామియానాకు వెళ్లగా అక్కడ రాయబారులు, ప్రత్యేక అతిథులు అభివందనం చేశారు. ఒకచిన్నపిల్లనాడు పూలమాల వేయగా శ్రీ హసన్ అతన్ని ముద్దు చేశారుట.

చైనా దండయాత్ర జరిపినప్పుడు చేసిన సహాయానికి కృతజ్ఞత వెల్లడిస్తూ రాష్ట్రపతి స్వాగతం చెప్పారు. ప్రపంచ పాలకులలో శ్రీ హసన్ చిన్నవాడని, మారుతున్న ప్రపంచంలో ప్రతిదేశం మార్పు చెందక తప్పదని, జోర్డాన్ విద్యా, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందడం తనకు సంతోషదాయకమని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

శ్రీ హసన్ సమాధానం చెప్తుతూ, రాష్ట్రపతి, భారతీయులు తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. "భారతదేశం ఆదర్శాలు, శాంతి వాంఛ, గౌరవం, జోర్డాన్‌కు గర్వకారణాలు. భారతదేశం జోర్డాన్‌కు మార్గదర్శకమైంది. భారతదేశంలో నేను చూచే విషయాలు ఆధారంగా జోర్డాన్ దేశాన్ని తీర్చిదిద్ది సుఖవంతం చేస్తాను" అన్నారు శ్రీ హసన్.

రాష్ట్రపతితో సహా శ్రీ హసన్ రాష్ట్రపతి భవనానికి కారులో వెళ్లారు.

భోజనానంతరం శ్రీ హసన్ రాజఘాట్ వెళ్లి మహాత్మా సమాధిపై పూలమాలలు వేశారు. తిరిగి రాష్ట్రపతి భవనానికి వచ్చి లాంఛనంగా డా. రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. ప్రధాని నెహ్రూ శ్రీ హసన్‌ను కలుసుకున్నారు.

జోర్డాన్ రాజుతోపాటు ప్రధాన న్యాయమూర్తి శ్రీ భజత్ అల్—తల్‌హోని, డా. హాజీంను స్పేజే, అమిల్ యూనిస్ అల్—హుస్సేన్, శ్రీ నసూన్‌అల్—తహార్ ఉన్నారు. హసన్ రాజుతోపాటు పర్యటనలో ఉపమంత్రి శ్రీ ఒ. ఎస్. సక్కర్ పాల్గొంటారు.



కృత్రిమ గర్భోత్పత్తి వలన కలిగిన సిందీఆవుల పెయ్యలు (6 నెలలనుండి) ఒక సం॥ వయస్సు ఇటీవల మదనపల్లెలో జరిగిన పశు సంవర్ధక ప్రదర్శనలో బహుమతులు పొందినవి

కొన్ని భారతీయ వస్తువులపై సమష్టి విపణి సుంకం రద్దు

వ్యాపార సంబంధాల అభివృద్ధికి సౌజన్యంతో మరికొన్ని సదుపాయాలు

బ్రస్సెల్స్, డిసెంబరు 3—

భారతదేశం ఎగుమతిచేసే చాలా వస్తువులపై దిగుమతి సుంకాన్ని రద్దుచేయడం లేదా చాలా తగ్గించివేయడంద్వారా ఐరోపా సమష్టి విపణి మంత్రి మండలివారు నిన్న తమ విపణితో భారతదేశ వ్యాపారం అభివృద్ధి చెందడానికి చాలా సదుపాయాలు కల్పించారు.

నిన్న ఈ మంత్రి మండలి భారతదేశం ఎగుమతి చేసే ఎర్రమిరియాలు, అల్లం, మరికొన్ని మసాలాలపై రెండు సంవత్సరాలవరకు ఏలాటి సుంకం లేకుండా చేసింది. అలాగే భారతదేశంలో తయారయ్యే హాకీ, క్రికెట్ ఆటల పరికరాలపైన కూడా సుంకాలను కొంతకాలం రద్దు చేయడం జరుగుతుంది. ఆముదం విషయంలో సుంకాన్ని నూటికి ఎనిమిది వంతుల నుండి ఏడు వంతులకు తగ్గించారు.

భారతదేశపు ఎగుమతులకు ఐరోపా సమష్టి విపణి కల్పించనున్న చాలా సదుపాయాలలో ఇవి ప్రారంభదశకు చెందినవి.

సమష్టి విపణితో తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని భారతదేశం వ్యక్తం చేసిన కోరికకు అనుగుణంగా సమష్టి విపణివారు ఈ సదుపాయాలు కల్పించడం జరిగింది. ఇవికాకుండా ఇంకా భారతదేశపు ఎగుమతి వస్తువులపై సాధ్యపడే సుంకాల తగ్గింపు లేదా రద్దులను గురించి సమష్టి విపణి కార్యవర్గం భారత ప్రతినిధులూ సంయుక్తంగా పరిశీలించడం జరుగుతుంది.

ఈ సదుపాయాలను గురించి సమష్టి విపణిలో సభ్యత్వం పొందడానికై బ్రిటన్ సంప్రదింపులు జరుపుతూ ఉన్నకాలంలో చాలా కాలం క్రిందటనే చర్చించడం జరిగింది. అయితే బ్రిటన్ జరిపిన సంప్రదింపులు విఫలం కావడంతో ఈ సమస్య నంతటినీ కొంత కాలం మూసి పెట్టడం జరిగింది

ఆటుపిమ్మట గత ఏప్రిల్‌లో భారత ప్రభుత్వ విజ్ఞప్తిపై ఈ సదుపాయాల సమస్యను మళ్లీ పైకితీసుకొనిరావడం జరిగింది.

ఈ సదుపాయాల విషయంలో సమష్టి విపణివారు తమ విపణిలో సభ్యత్వం గల ఆఫ్రికాదేశాలను సంప్రదించడం జరిగింది. ఈ సందర్భంలో మడగాస్కర్ సమష్టి విపణిలోనికి భారత జీడిపప్పును స్వేచ్ఛగా ప్రవేశించ నివ్వవలదని కోరిందని, ఈ కోరికను మన్నించడం జరిగిందనీ తెలిసింది.

ఢిల్లీ, డిసెంబరు 3—తంతి తపాలాశాఖ ప్రపంచ మానవ హక్కుల వార్షికోత్సవ సందర్భంగా డిసెంబరు 10న ప్రత్యేక తపాలాబిళ్లలను విడుదలచేస్తుంది. ఈ కొత్త బిళ్లలు 15 న. పై. లవి. దీనిలో శ్రీమతి ఎలీనార్ రూజ్వెల్టు రాట్నం త్రిప్పుతున్నట్లు ఉంటుంది 1952 ఫిబ్రవరిలో ఆమె భారతదేశం వచ్చినప్పుడు తీసిన ఫోటో ఆధారంగా ఈ తపాలా బిళ్ల నమూనా తయారు చేశారు.

రాష్ట్ర వడ్డీ వ్యాపారుల సమగ్ర శాసనం

ఋణగ్రస్తులకు ప్రత్యేక రక్షణ: మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 3—

రాష్ట్రంలో వడ్డీవ్యాపారులకు సంబంధించిన సమగ్ర శాసనాన్ని ఒకదానిని రూపొందిస్తూ ఋణగ్రస్తులకు హెచ్చుగా రక్షణ కల్పించనున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో అన్నారు.

రాష్ట్రంలోని వడ్డీ వ్యాపారులు ప్రస్తుతం అమలులో ఉన్న శాసనాలను ఉల్లంఘిస్తున్నారనీ, వడ్డీవ్యాపార సమగ్ర శాసనాన్ని శాసనపరిశీలన పరిషత్తు పరిశీలించిందనీ, ఇందుపై రెవిన్యూ బోర్డు అభిప్రాయాలు కోరామనీ, సాధ్యమైనంత త్వరలో ఈ శాసనాన్ని శాసనసభలో ప్రవేశపెట్టనున్నామనీ మంత్రి అన్నారు.

శ్రీ జి. సి. కొండయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తుతూ రాబోవు సమగ్ర శాసనం వడ్డీ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయుటమే కాకుండా, రాష్ట్రం మొత్తానికి అన్వయిస్తుందనీ, చాలామంది వడ్డీవ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధనంకన్నా హెచ్చు భాగం వడ్డీలను కాగితాలపై వ్రాయకుండా ముందుగానే తీసుకొంటున్నారనీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో ఉన్న శాసనాలలోని లోపాలు ఈ సమగ్ర శాసనంలో నివారించడం జరుగుతుందనీ, సహకార సంఘాల వల్ల హెచ్చుగా ఋణాలు ఇవ్వటం వల్ల వడ్డీ వ్యాపారులను కొంత అదుపులో పెట్టవచ్చునీ సహకార సంఘాలు ప్రస్తుతం అవసరమైన ఋణాలలో 1/5 భాగం మాత్రం ఇవ్వగల్గుతున్నవనీ ఆర్థిక మంత్రి అన్నారు.

కర్నూలులోని జనరల్ ఆసుపత్రిని గురించి యిదివరకే కొన్ని ఫిర్యాదులు వచ్చి ఉన్నవనీ, ఈ విషయాలన్నిటిపైన దర్యాప్తులు జరిపిస్తాననీ శ్రీ తెన్నేటి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తుతూ ఆరోగ్యమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం గనులశాఖ వారిచేనియుక్తులైన కంట్రాక్టర్లు చేసిన అక్రమాలను గురించి కృష్ణా జిల్లా కలెక్టరు దర్యాప్తు చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

విద్యామంత్రి తెలుగులోనే ఉపన్యసించాలని విజ్ఞప్తి

విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి రాజు శాసనసభలో తెలుగులో ఉపన్యసించే విషయమై పలువురు సభ్యులు ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రి సాధారణంగా సమాధానాలన్నీ ఆంగ్లంలోనే చదువుతూ ఉంటారు. విద్యాశాఖమంత్రి తెలుగులో బాగా మాట్లాడ గలరనీ, ఆంగ్లభాష పలువురు సభ్యులకు అర్థంకాకపోవచ్చునీ శ్రీ జె. మల్లారెడ్డి అన్నారు.

ఈ ప్రశ్నకు కూడా సమాధానం చెప్పాలని సభాపతి మంత్రిని కోరారు

తాను తెలుగులో కన్నా ఆంగ్లంలో ధాటిగా ఉపన్యసించగలనని మంత్రి అన్నారు.

శాసనసభలో పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మధ్య ప్రశ్నోత్తరాలు ఎడతెరిపి లేకుండా సాగుతూ వచ్చాయి. దాన్ని చూచి, "నేను ఇక్కడ ఉన్న విషయం వారు మరిచిపోయినట్లున్నది" అని సభాపతి అన్నారు.

"మంత్రిని 'అమ్మా,' అని పిలువవచ్చా?" అని శ్రీ ఎం. పిచ్చయ్య (క) ఒక ప్రశ్న వేశారు. అదెంలా పొరపాటు అని సభాపతి అన్నారు. ఇప్పుడు శ్రీ పోతుల గున్నయ్య, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి 'అమ్మగారు' అని సంబోధించిన కారణంగా శ్రీ పిచ్చయ్య ఆ ప్రశ్న వేశారు.

డి. ఎం. కే. సభ్యుల రెండో జట్టు అరెస్టు

హిందీ ప్రతికూలోద్యమం

మద్రాసు, డిసెంబరు 3—హిందీ ప్రతికూలోద్యమంలో ఒక భాగంగా యీ ఉదయం మద్రాసు టెలిఫోన్ భవనం ముందర ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులు 5 గురు గల రెండో జట్టు పికెటింగ్ చేసి నేరానికి అరెస్టు అయ్యారు.

ఒక శాసన సభ్యునితో సహా 5 గురు కలిగిన తొలిజట్టు నిన్న పోస్టు మాస్టరు జనరల్ ఆఫీసువద్ద పికెటింగ్ చేసినందుకు అరెస్టు అయినారు.

హిందీ సామ్రాజ్యతత్వం నశించాలి అని కేకలు వేస్తూ యీ జట్టు సభ్యులు నేటి ఉదయం దాదాపు 10 గంటలకు టెలిఫోన్ భవనంముందు సమావేశమై ముఖద్వారం అడ్డంగా పడుకొన్నారు. ఆఫీసులో పోవలసిన ఉద్యోగులు వెళ్లకుండా ఆటంకపరచారని వారిని పోలీసులు అరెస్టు చేశారు.

రోడుకు ఎదురుపైపున కాలి బాటపైన గుమిగూడి పార్టీ నినాదాలు సాగిస్తూ వచ్చిన డి. యం. కే. అభిమానులను పోలీసులు చెదరగొట్టారు.

టెలిఫోన్ భవనం ఆఫీసు, ఎదురుగా ఉన్న హైస్కూలు యింకా ఆ సమీపంలోని యితర పోలీసులు వ్యాపారహోటళ్లు అన్నీ మామూలుగాపని చేశాయి. కేంద్ర కార్యాలయాల పికెటింగు డి. యం. కే. వారి హిందీ ప్రతికూలోద్యమంలో రెండవదశ. తొలిదశలో ఆ పార్టీవారు రాజ్యాంగ చట్టం 17 వ నియమావళి దహనం చేసే ఉద్యమాన్ని 17వ తేదీని ప్రారంభించగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి నిషేధ ఉత్తరవులు అమలు పరచడం మూలాన ఆ ప్రయత్నాన్ని భగ్నం చేశారు.

నిన్నా నేడూ జరిగిన అరెస్టులన్నీ ఐ. పి. సి. సెక్షన్ 131 క్రింద (ఉద్యోగులు పనులు చేయటాన్ని ఆటంకపరిచిన నేరం) జరిగాయి. అరెస్టు అయినవారిని 15 రోజులు రిమాండులో నుంచి ఉన్నారు.

ఏడెన్, డిసెంబరు 2— నిన్న లోడార్ వద్ద దక్షిణ అరేబియా సమాఖ్య వ్యోమ సరిహద్దులను ఉల్లంఘించిన ఒక ఇల్యూషన్—14 రవాణా విమానంపై బ్రిటన్ వైమానిక దళానికి చెందిన రెండు హంటర్ జెట్ విమానాలు కాల్పులు జరిపాయనీ, అయితే ఇల్యూషన్ విమానం దెబ్బ తినకుండా ఎమెన్‌లోనికి పారిపోయిందనీ దక్షిణ అరేబియా సమాఖ్య ప్రభుత్వోద్యోగి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

డా॥ త్రిపాఠీకి తిరిగి ఉద్యోగం

కాశీ విశ్వవిద్యాలయం చర్యపై హైకోర్టు ఉత్తర్వు

వారణాశి, డిసెంబరు 3—కాశీ విశ్వవిద్యాలయం టెక్నాలజీ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ గోపాల్ త్రిపాఠీ, మూడున్నర సంవత్సరాల అనంతరం తర్వాత నేడు తిరిగి పదవీ స్వీకారం చేశారు. పరిశీలనా సంఘం 1960 మార్చి 15 చేసిన సూచనల ప్రకారం విశ్వవిద్యాలయ అధికారులు వారిని పదవినుండి తొలగించారు.

డాక్టర్ త్రిపాఠీ పై చర్య తీసుకున్న విశ్వవిద్యాలయ ఉత్తర్వులను అలహాబాదు హైకోర్టు ఎప్పుడో కొట్టివేసింది. దానిపై సుప్రీంకోర్టు, అలహాబాదు హైకోర్టు తీర్పునే బలపరచింది. నవంబరు 29న సుప్రీంకోర్టు నిర్ణయం జరిగింది.

సమితి ఆహార సంస్థకు భారత పాకిస్తాన్‌ల ఎన్నిక

రోం, డిసెంబరు 3—1963 నవంబరు నుండి 1966 డిసెంబరు వరకు ఆసియా దూరప్రాచ్య ప్రాంతాల తరఫున సమితి ఆహార వ్యవసాయ మండలికి భారత పాకిస్తాన్‌లను సభ్యులుగా ఎన్నుకొనడం జరిగింది.

ఈ రెండు స్థానాలకు జరిగిన ఎన్నికలో భారతదేశం, పాకిస్తాన్, జపాన్‌లు పోటీచేయగా భారత్‌కు 62 వోట్లు, పాకిస్తాన్‌కు 69 వోట్లు, జపాన్‌కు 52 వోట్లు వచ్చాయి.

JUST OUT! JUST OUT!

EVERY BODY'S GUIDE TO CORRECT LETTER WRITING (Enlarged 8th Edn.)



A thoroughly rewritten new book on practice and theories of commercial, private and personal correspondence Contains more than 500 specimen letters illustrating all sorts of correspondence relating to Import, Export Customs, Railways, Postal Dept., Court, Bank, Income Tax, Mercantile firms, Municipality & Dist. Board, Newspapers etc. Employment & Applications, Resignation, Landlord & Tenant, Invitations, Condolence, Congratulations etc. Also Family letters, Love letters, Friendly letters, & Forms of Will, Deed of Gift, Lease Agreement, simple Mortgage Bond, General Power of Attorney etc. A most complete and comprehensive guide to the art of letter writing Rs 4.50.

How to speak & write English correctly — A very helpful manual which will correct all your errors in writing & speaking English Rs 3.50.

Books sent by V P P. Postage extra.

జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ, 228 మహాత్మాగాంధిరోడ్డు, కలకత్తా—7.

CASTOPHENE
CHOCOLATE LAXATIVE

మీ మలబద్ధ జబ్బులన్నింటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.

కాస్టోఫోన్ మాన్యుఫాక్చరింగ్ కం., వర్లి, బొంబాయి—18.

తిరుపతి, ఇత్తడి, రాగి పనివాంద్ర పారిశ్రామిక సహకార సంఘము లిమిటెడ్,
6-369, గాలి వీధి, తిరుపతి.

ఆంధ్రప్రభుత్వ ఆదరాభిమానములతో, పనివారిచే తయారుచేయబడుచున్న ప్రఖ్యాతిగాంచిన తిరుపతి ఇత్తడి, రాగి పాత్రలు.

బిందెలు, కళాయి అడుకులు. కళాయి తగరం దోసిత పెల, సాదా దోసిత పెల. మెరుగుతట్టిన గుండా. మెరుగుతట్టిన బానతట్టి. కళాయి దేకిసా బానలు. కళాగుండు దేకిసాలు. ఇత్తడి గ్రమ్మ. చెంబులు, ఇడ్లీ పాత్రలు, పరాతాలు.

నాణ్యతకు, నైపుణ్యతకు పేరుగాంచినవి. సరసమైన ధరలకు లభించును. చేతికళానైపుణ్యతను, బీద పనివాండ్ర పరిశ్రమను ఆదరింపుడు.

N.B: వ్యాపార వివరములకు పై విలాసమునకు వ్రాయుడు. సంఘము ప్రెసిడెంటు.

అతి తేలిక మీకు కావలసిందల్లా రు. 5/-లు మాత్రమే

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌లో సేవింగ్సు బ్యాంక్ అక్కౌంట్ ప్రారంభించడానికి

1863 1963

ఇండియాలో బ్యాంకింగ్ వ్యాపారంలో నిండిన 100 సంవత్సరాలు

బ్యాంక్ ఛార్జీలు లేవు - పైగా సాలీనా నూటికి రు. 3/-లు వడ్డీకూడా మీకు లభిస్తుంది.

నేడే మీకు సమీపంలోవున్న బ్రాంచికి వెళ్లండి:

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

(యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది. మెంబర్ల బాధ్యత పరిమితం) NGB/61TEL

బ్రాంచిలు: మద్రాసు: 3. నార్త్ బీచ్‌రోడ్డు: 378 నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు. (లాయెడ్స్ బ్రాంచి) 8. ఆర్మీనియన్ స్ట్రీట్: 168. మౌంట్ రోడ్డు. హైదరాబాద్: ఆబిద్ రోడ్.

ప్రకటన

1963 డిశంబరు 2 సోమవారంనుంచి

కెనరా బ్యాంక్ లిమిటెడ్

వారు

పాండ్యన్ బ్యాంక్ లిమిటెడ్

అప్పులు, ఆస్తులను తీసుకొన్నారు

పై తేదీ నుంచి

పాండ్యన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచీలు

కెనరా బ్యాంకు లిమిటెడ్ బ్రాంచీలుగా

వ్యవహరింపను.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము : 1906)

రిజిష్టర్డు ఆఫీసు: మంగుళూరు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

ఇండియాలో 235 బ్రాంచీలు పైగా	ప్రపంచ వ్యాపంగా కరెస్పాండెంటులు

బెంగుళూరు కార్పొరేషన్
టెండరు నోటీసు

No. A5 Pr./63-64.

దిగువ తెల్పిన పనులకు వాటికి సంబంధించిన తరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుంచి విర్ణీత ఫారముతో సీలుచేసిన టెండర్లు 1963 డిసెంబరు 18 సా. 4 గం.ల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	ప్రదేశము	అంచనా ఖరీదు రు.	బయానా సొమ్ము ప్రారంభ డిపాజిటు రు.	బయానా సొమ్ము పూర్తి డిపాజిటు
1.	బెంగుళూరు సిటీలో రోడ్లకు $1\frac{1}{2}$" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట	10,74,535/—	5,000/—	అంచనా ఖరీదు పందు 2%
2.	బెంగుళూరు సిటీలో రోడ్లకు హాట్ మిక్స్ పద్ధతితో $1\frac{1}{2}$" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట	2,82,902/—	5,000/—	—డిటో—
3.	1" మందపు (గట్టిపరచబడిన) షెల్ షీట్ పరుపు ఏర్పరచుట	2,68,000/—	5,000/—	—డిటో—

టెండరు కవర్లమీద "బెంగుళూరు సిటీలోని రోడ్ల షెల్ క్రీటింగ్" అని వ్రాయవలెను. పనికి నిర్ణయింపబడిన బయానా సొమ్ము ప్రారంభ డిపాజిటు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి అందుకు పొందినరసీదును టెండరుతో చేర్చి పంపవలెను. మిగిలిన బయానా సొమ్ము డిపాజిటు టెండరు అంగీకరింపబడి అగ్రిమెంటు చేసుకొనుటకు పూర్వము చెల్లించవలెను. టెండర్లు అదే రోజు సా. 4—30 గం.లకు తెరువబడును.

రేట్లు వివరపు స్పెసిఫికేషన్ (షెడ్యూల్ 'బి') యొక్క 6వ సెక్షనుతో తెల్పబడిన పని ఐటెములకు కోట్ చేయవలెను. ఇది, ఇతర వివరములు రు. 10/—లు చెల్లించి ఈ ఆఫీసునుంచి అన్ని ఆఫీసు దినములలోను ఆఫీసు వేళలలో పొందవచ్చును.

పనిని విభాగించి అంగీకరింపబడిన రేట్ల పద్ధతిమీద ఎక్కువమంది కంట్రాక్టర్లకు పంచు హక్కును కార్పొరేషన్ ఇంజనీరుగారు రిజర్వు చేసికొనియున్నారు.

బెంగుళూరు కార్పొరేషన్,
28—11—1963

(సం) హెచ్. ఎస్. నారాయణశెట్టి,
కార్పొరేషన్ ఇంజనీర్.

ఇది ఆఖరి తరుణం
భారత ప్రభుత్వపు
1963
ప్రీమియం ప్రైజ్ బాండ్లు

ఇవి 1963 డిసెంబరు 31 వరకు మాత్రమే
విక్రయింపబడతాయి.

1964 లో ఆకర్షణీయమైన బహుమతులను
పొందడానికి రెండు 'డా' లు

ఇతర వివరాలను ఈ క్రిందిచోట్లనుండి పొందవచ్చును.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని కార్యాలయాలు,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు,

వాటి సబ్సిడియరీ బ్యాంకులు

అన్ని హెడ్ పోస్టాఫీసులు మరియు

డిపార్టుమెంటుకు చెందిన సబ్-పోస్టాఫీసులు.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA 63/403

ఉభయ పాకిస్తాన్‌ల ఆర్థిక వ్యత్యాసాలు

ప్రచారం చేయవలదని ప్రజలకు అయూబ్ విజ్ఞప్తి

ఢాకా, డిసెంబరు 2— ఉభయ పాకిస్తాన్ ల మధ్య ఏర్పడిన ముఖ్య సమస్యల విషయంలో తాను తూర్పు పశ్చిమ పాకిస్తాన్ ల మధ్యగల ఆర్థిక వ్యత్యాసాన్ని గురించి ఏమీ దాచిపెట్టదలచలేదనీ, ఇకపోతే ఈ రెండు ప్రాంతాల మధ్య తప్పక అనైక్యతలు సృష్టించేటటువంటి ఆర్థిక వ్యత్యాసాల "ప్రచారం" దానికి ఇప్పుడు "ప్రాముఖ్యం అనే ఆందోళన కలిగిస్తున్నా"యనీ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇక్కడ చెప్పారు.

పాకిస్తాన్ రేడియో నుండి ఈ నెలలో 350 ఎవాలతో కూడిన తన మొదటి ప్రసంగంలో శ్రీ అయూబ్‌ఖాన్, తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్యగల ఈ ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలనకు తాను దృఢంగా విశ్వసించుకున్నానని ప్రకటించారు.

అయితే ఈ సమస్యను అదేపనిగా ప్రతిరోజూ, ముఖ్యంగా విదేశీయుల ఎదుట, పైకి తీసుకొని రాకుండా ఉండాలని శ్రీ అయూబ్‌ఖాన్ పాకిస్తానీయులను కోరారు. ఈ ఆర్థిక వ్యత్యాసాలకు బాధ్యత ప్రభుత్వానిదికాదని అన్నారు.

ఆయినప్పటికి తూర్పు పాకిస్తాన్ ఆర్థికంగా వెనుకబడి ఉన్నందుకుగాను ప్రభుత్వాన్ని నిమర్శించే ప్రతిపక్ష నాయకులపై అన్యాయంగా దాడిచేస్తూ శ్రీ అయూబ్‌ఖాన్, ఈ వ్యక్తులు నిజాయితీ పరులుగానీ, దేశభక్తులుగానీ కాదని అన్నారు.

విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని కూడా శ్రీ అయూబ్‌ఖాన్ కోరారు

మతతత్వంతో ఐకమత్యం

పాకిస్తాన్ తూర్పు పశ్చిమ భాగాలను వాటికి గల ఒకే రాజకీయ సమర చరిత్రా, ఒకే ఆశయాలూ కలిసికట్టుగా ఉండేటట్లు చేశాయనీ, ముస్లింమతం, హేతువాదానికి దారితీస్తూ, ముస్లింలను అన్నిటికంటే ఎక్కువగా సమైక్యం చేస్తున్నదనీ, అందువల్ల ముస్లింలను సమైక్యపరిచే ఈ ఇస్లాం శక్తిని మరింత వృద్ధి చేసుకోవడం అవసరమనీ శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పారు.

ఈ ఉద్దేశంతోనే తాము మత బోధనను కూడా విద్యా బోధనలో ఒక భాగం చేశామని విశదం చేశారు.

భారతదేశానికి బెదరకుండా ఎదుర్కోవాలి

తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య నిలిచి ఈ రెండిటికీ శత్రువుగా ఉన్నదేశం ఈ రెండు పాకిస్తాన్ ప్రాంతాలకూ ప్రమాదకరంగా ఉన్నదనీ, ఈ ప్రమాదం కూడా ఈ రెండు ప్రాంతాలనూ కలసికట్టుతనంతో మసల దానికి పత్తిడి చేస్తున్నదనీ శ్రీ అయూబ్ చెప్పారు.

పాకిస్తాన్‌ను రెండుగా విభజిస్తూ "మధ్యన నిలిచిఉన్న ఈ శత్రుదేశాన్ని" చూసి బెదిరిపోకూడదనీ, ఇలా రెండుగా చీలి ఉండడం లోటుగా భావించకుండా ఈ ప్రమాదాన్ని ఒక సవాలుగా భావించి ఎదుర్కోవాలనీ, ఈ రెండు ప్రాంతాల సమైక్యతకూ ఇస్లాం బావ సమైక్యతను చేకూరుస్తున్నదనీ అన్నారు.

రక్షణ నిధి కేంద్రం పద్దు

ఢిల్లీ, డిసెంబరు 1—జాతీయ రక్షణనిధి కేంద్ర పద్దుక్రింద నిన్నటివరకూ రూ 5766 లక్షలు వసూలయినది. ఇందులో బ్రిటన్ విరాళం రూ. 28 లక్షలు. ఇతర దేశాల నుంచి విరాళాలు రూ. 62 లక్షలు.

కేంద్ర పద్దుక్రింద ఇదికాక 195200 తులాల బంగారం కూడా వచ్చినది.

శనివారంనాడు ప్రధాని నెహ్రూ మద్రాసు వచ్చినప్పుడు అంధ బాలబాలికల బృందం ఒకటి రోడ్డు ప్రక్కన నుల్చుని నెహ్రూను చూద్దామనుకొన్నారు. కాని వారిని సరాసరి అబ్బట్సుబరీ భవనంలో సమావేశానికి లోనికి రానిచ్చి నెహ్రూ మాటలను సన్నిహితంగా వినేందుకు అవకాశ మిచ్చారు. నెహ్రూకై వేచి ఉన్న అంధబాలిక

క్రీడాలోకం:

కేరళపై హైదరాబాదు ఇన్నింగు విజయం

దక్షిణమండల రంజీ క్రికెట్ పోటీ

క్యాలికట్టు, డిసెంబరు 2—ఇక్కడ దక్షిణ మండలం రంజీ క్రికెట్ పోటిలో నేడు హైదరాబాదు జట్టు కేరళ జట్టును ఒక ఇన్నింగు 102 పరుగుల తేడాతో వోడించింది. కేరళ వైఫల్యానికి ముఖ్య కారకులు మహేంద్రకుమార్, హబిబ్ ఖాన్‌లు. మహేంద్రకుమార్ 7 వికెట్లు హబిబ్ ఖాన్ 8 వికెట్లను యీ దినం పడగొట్టారు.

ఈ పోటీలో విజయం వల్ల హైదరాబాదుకు 9 పాయింట్లు లభించాయి.

స్కోరు హైదరాబాదు 1వ ఇన్నింగు 348 (జయసింహ 101 హబిబ్ అహ్మద్ 74) కేరళ 139. మళ్లీ 107.

క్రికెట్ కుగాను మద్రాసులో సెలవు

మద్రాసు, డిసెంబరు 2—ఎం సి సి భారత్ జట్ల మధ్య జరిగే టెస్టు మొదటిరోజైన 1964 జనవరి 10వ తేదీని మద్రాసు నగరంలోను, చెంగల్పట్టు జిల్లాయందును ప్రభుత్వ కచ్చేరీలకు స్థానిక సెలవు రోజుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనికిబదులు ఫిబ్రవరి రెండవ శనివారం ఆఫీసులు పనిచేస్తాయి.

మధ్యప్రదేశ్‌పై విదర్భ జట్టు గెలుపు

నాగపూరు, డిసెంబరు 2—సెంట్రల్‌జోను రంజీ క్రికెట్ పోటీలో నేడిక్కడ విదర్భ జట్టు మధ్యప్రదేశ్ జట్టును పడగొట్టి ఆట ముగియుటానికి 10 నిముషాలు ముందుగా ఒక వికెట్ తేడాతో వోడించింది.

స్కోరు: మధ్యప్రదేశ్ 1వ ఇన్నింగు 201 (వి. జగ్దలె 67 యస్ సక్సేనా 31 హెచ్. గైక్వాడ్ 41 సిద్ధికి 74 పరుగులకు 7వికెట్లు)

విదర్భ తొలి ఇన్నింగు 173 (కె యస్ వాలి 67 యస్. ఎ రహీం 31 సిద్ధికి 30 లకు 3 వికెట్లు.)

మధ్యప్రదేశ్ 2వ ఇన్నింగు 143 (వి జగ్దలె 64).

విదర్భ రెండవ ఇన్నింగు 9 వికెట్లకు 172 (ఎ. ఎం. బావె 57 ఎ. యస్. ఫోటే 54.)

శేఖర్‌కు బదులు రాజారాంకు స్థానం

మద్రాసు, డిసెంబరు 2—కార్పొరేషన్ స్టేడియంలో డిసెంబరు 6వ తేదీనుండి మద్రాసు, హైదరాబాదు జట్ల మధ్య ప్రారంభం కానున్న రంజీ క్రికెట్ పోటీలో మద్రాసు జట్టులో అదనపు ఆటగాడుగా ఎన్నికైన బి ఎస్. శేఖర్ పోటీలో ఆడజాలనని తెలియజేసినందున ఆయనబదులు ఎస్సో క్లబ్బుకు చెందిన పి. రాజారాం నియమితులైనారు

టేబిల్ టెన్నిస్ రజతోత్సవ పోటీలు

ఢిల్లీ, డిసెంబరు 2—జాతీయ టేబిల్ టెన్నిస్ 25వ సంవత్సరిక రజతోత్సవ పోటీలో ఢిల్లీలో ఫిబ్రవరి 15 నుండి 23వ తేదీవరకు జరుగుతవి

ప్రపంచ చాంపియన్ జపాన్, స్వీడెన్, హంగరి, జెకోస్లావేకియా, పశ్చిమ జర్మనీ దేశాల వారు యీ పోటీలలో పాల్గొంటారు. టేబిల్ టెన్నిస్ జాలయి వారం 25 యేండ్ల

చరిత్రలో యీ పోటీలు ఢిల్లీలో జరగడం యిది రెండవసారి.

డిసెంబర్ 10 నుండి జింఖానా ఫుట్‌బాల్

మద్రాసు, డిసెంబరు 2—మద్రాసుజింఖానా ఫుట్‌బాల్ పోటీలు డిసెంబరు 10 నుండి ప్రారంభం కాతాయి. మద్రాసులో యీసారి జాతీయ ఫుట్‌బాల్ పోటీలు కూడా జరిగేదానివల్ల సీనియర్ డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ పోటీలు జాతీయ పోటీలు ముగిసిన పిదప ఫిబ్రవరి 8 నుండి సాగుతాయి. మద్రాసు ఫుట్‌బాల్ సంఘం యింతర లీగ్ పోటీలు జనవరిలో జరుగుతవి. దరఖాస్తులు అందచేయుటకు ఆఖరు రోజు డిసెంబరు 14.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలు మళ్లీ సమం

ఢిల్లీ, డిసెంబరు 2—ఇక్కడ డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలలో కలకత్తా మహ్మడన్‌స్పోర్టింగ్ జట్టుకు న్యూఢిల్లీ హీరోస్ జట్టుకు జరిగిన పునః పోటీ మళ్లీ గోలులు లేక డ్రా అయింది.

బెంగాల్ నాగపూర్ రైల్వే (కలకత్తా) జట్టుకును మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగళూరు) జట్టుకును నేడు జరిగిన పునః పోటీ కూడా గోలులు లేక సమమైంది.

అల్జీరియా ఫ్రెంచి ఒడంబడికలు

పునఃపరిశీలన అవసరమని బెన్‌బెల్లా ప్రకటన

అల్జీర్స్, డిసెంబరు 2—అల్జీరియాలోని సహారా గనుల విషయంలో ఫ్రాన్సు అల్జీరియాల మధ్య గల ఎవియన్ ఒడంబడికను పునః పరిశీలించాలని అల్జీరియా అధ్యక్షుడు అహ్మద్‌బెన్‌బెల్లా నిన్న ఇక్కడ చెప్పారు.

విద్యుచ్ఛక్తి విషయంలో ప్రస్తుతం ఇట్టి చర్చలు జరుగుతున్నాయనీ, త్వరలోనే భూముల విషయంలో కూడా ఇట్టి చర్చలు ప్రారంభం కానున్నాయనీ శ్రీ బెన్‌బెల్లా చెప్పారు.

సామ్యవాద మార్గంలో అల్జీరియా పురోగమనానికి వీలు కల్పిస్తూ ఈ చర్చలు త్వరలోనే అంతం కాగలవని తాను ఆశిస్తున్నానని కూడా శ్రీ బెన్‌బెల్లా అన్నారు

అంగమనహళ్ళిలో అటవీశాఖ సిబ్బందిపై దౌర్జన్యం

రాయదుర్గం, డిసెంబరు 3—అంగమనహళ్ళి అడవి ప్రాంతంలో ఒనుమతి లేకుండా 130 ఎకరాలను సాగుచేస్తున్నందుకు రాయదుర్గం ఫారెస్టర్ శ్రీ జయచంద్రన్, గార్డు శ్రీ గురునాయుడు, వాచర్ ఉన్నప్పుడు పై ఏటవు గ్రామ లోపల కారణంగా ఆ ప్రాంత ప్రజలు కర్రలతో కొట్టినట్లు తెలుస్తున్నది. దాని ఫలితంగా ఆస్పత్రికు ప్రమాదకరమైన గాయాలు తగిలినందున అనంతపురం ఆసుపత్రిలో చేర్పించారు. మిగిలినవారు దేహంలో స్వల్పగాయాలతో బాధపడుతున్నారు. స్థానిక పోలీసులు ఏలాటి ఆసక్తి చూపుతున్నట్లు కన్పించదు. (మ. పి)

బియ్యం సేకరణకై ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో మంత్రి వివరణ

ఢిల్లీ, డిసెంబరు 3—

బియ్యం నిలవల సేకరణను పెంచడమే కాక బియ్యం సేకరిణ జరగని ప్రాంతాలలో, ఉత్పత్తిదారు ధాన్యాన్ని అమ్మని ప్రాంతాలలో కూడా ధాన్యాన్ని కొనడానికై ఒక కొత్త విధానాన్ని అమలు జరపాలని ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ లోక్‌సభలో తెలిపారు.

దేశంలో ఆహారం, చక్కెర పరిస్థితిపై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టుతూ శ్రీ థామస్ ఇంకా ఇట్లా అన్నారు: "ఈ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన దిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు పంపడం జరిగినది. చాలా రాష్ట్రాలలో అప్పుడే ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

"వచ్చే సంవత్సరం దేశమంతటా పంట బాగుంటుందని తెలుస్తున్నది. ఆహారధాన్యాలు సమృద్ధిగా లభిస్తాయి కాబట్టే ఈ ఏడు వచ్చే ఏడు కూడా ధరలను అదుపులో పెట్టడం తేలిక కావచ్చును. ప్రభుత్వం భారీ ఎత్తున బియ్యం నిల్వలను సేకరించడం ఈ కార్యక్రమంలో అంతర్భాగమే"

మహారాష్ట్ర మంత్రుల సంఖ్య కుదింపు

శ్రీ వి. పి. నాయక్ సమ్మతి

ఢిల్లీ, డిసెంబరు — మహారాష్ట్రమంత్రుల సంఖ్యను 30 నుంచి 25 కు తగ్గించటానికి ముఖ్యమంత్రిగా నియుక్తులు కానున్న శ్రీ వి. పి. నాయక్ సమ్మతించారు. రాష్ట్ర మంత్రివర్గాన్ని చాలవరకూ తగ్గించుకోవాలని కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సలహా యిచ్చిన ఫలితంగా, మంత్రుల సంఖ్య 25 కు తగ్గించుకొంటానని శ్రీ నాయక్ పై సమావేశంలో తెలియజేశారు.

రాష్ట్ర మంత్రివర్గాన్ని 20 కి తగ్గించాలని పార్లమెంటరీ బోర్డు చేసిన సూచనలను అమలు జరుపటానికి గల యిబ్బందులు, రాష్ట్ర ప్రత్యేక పరిస్థితులను గురించి శ్రీ నాయక్ వివరించారట.

ఈ ప్రకటన పట్ల చూస్తే, ప్రస్తుతి మంత్రుల్లో 6 గురిని తీసేసి, గిరిజన జాతులకు సంబంధించినవారిని ఒకరిని మంత్రివర్గంలోనికి తీసుకోవచ్చు. నూతన మంత్రివర్గంలోమంత్రులు ఉపమంత్రులు తప్ప పార్లమెంటరీ కార్యదర్శులు వుండరని తెలుస్తున్నది.

నాసిక్‌నుంచి లోక్‌సభకు జరుగనున్న ఉప ఎన్నికలలో శ్రీ వై. బి. చవన్ అభ్యర్థిత్వాన్ని పార్లమెంటరీబోర్డు ఆమోదించింది. ఈ స్థానం నుంచి ఎన్నికైన శ్రీ జి. హెచ్. దేశపాండే మృతిఫలితంగా ఈ ఉపఎన్నిక జరుగనున్నది.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశం నుంచి రాజ్యసభకు జరుగనున్న ఉపఎన్నికలకు కూడా అభ్యర్థుల నియామకం పూర్తి అయినది. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. కె. పాటిల్ తప్ప మిగితా అందరు సభ్యులు హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానంపై ప్రధాని శ్రీ నెహ్రూ కూడా వచ్చారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా నియుక్తులుకానున్న శ్రీ పి నాయక్ కూడా ప్రత్యేక ఆహ్వానంపై వచ్చారు.

కడప జిల్లా మద్యనిషేధ మండలి సమావేశం

కడప, డిసెంబరు 2— కడప జిల్లా మద్య నిషేధమండలి సర్వ సభ్య సమావేశము, బద్వేలు పట్టణములో, శ్రీ గోపవరం బొమ్మిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ ఏ. రామక్రిష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ బి. చెన్నప్ప, కోశాధికారి: శ్రీ ఆర్. సుబ్బరాయులు గుప్త, కార్యనిర్వాహక సభ్యులు: శ్రీయుతులు గోపవరం బొమ్మిరెడ్డి, మన్నెం సుబ్బారెడ్డి, బలపనూరు గంగులు, శ్రీమతి డి. లక్ష్మమ్మ, పి. బాలచన్నయ్య, కె. సుబ్బయ్య. వి. వెంకటయ్య, జి. వెంకటయ్య.

అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సమ్మేళనమునకు ఈ సంస్థ తరపున విధులను పంపుటకు తీర్మానించిరి

జిల్లాలో మద్యనిషేధ కార్యక్రమం జయప్రదముగా కొనసాగుటకు అందుకుగాను తగు ప్రచారము కావించుటకు తాత్కాలికంగా నియమితులైన శ్రీ వి. రాజరత్నం స్థానే జిల్లా ఆర్గనైజర్‌గా శ్రీ యస్. కొండయ్యను నియమించారు.

జిల్లా మద్యనిషేధ కార్యాలయమును బద్వేలి పట్టణమునుండి కడప పట్టణమునకు మార్చుటకు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రచార కార్యక్రమం

కడపజిలాలో మద్యనిషేధం సఫలీకృతం కావించుటకు అందుకుతగు కార్యక్రమం జరిపించి ప్రచారము చేయుటకుగాను, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ మండలి అధ్యక్షులకు, సర్వోదయ నాయకులును అగు శ్రీ సాధు సుబ్రమణ్యం కడప జిల్లాలో నాల్గు రోజులు పర్యటించి సభలు సమావేశము జరిపించిరి.

కడప జిల్లా కాంగ్రెసు కార్యాలయములో జిల్లాలోని తొమ్మింది మద్యపాన నిషేధ కార్యకర్తలను సమావేశపరచి-హరిమద్దేశించి ఉపన్యసించుచూ దేశములో అంటరానితనము సంఘమునకు ఏ విధముగా చీడ పురుగుగా మారినదో. అదే విధముగా, త్రాగుడు దురలవాటు, ప్రజల రక్త మాంసములను ఏగాన మర్యాదలను కుటుంబ గౌరవాలను ధన ధాన్య సంపత్తి నాశనము చేయునని నుడివిరి. సంజీవి లాంటి తీపుకల్లును, మనవారు పుల్లటి కల్లుగా మార్చివేసినారని తెలిపిరి. ఈ విధానాన్ని పురస్కరించుకొని గ్రామగ్రామాన, సారాయి బట్టీలు తయారు అయినవని, వీటిని అరికట్టి మద్యనిషేధ కార్యక్రమమును జయప్రదంగా కొనసాగించుటకు కార్య కర్తలు శ్రద్ధతో క్రుషి చేయాలని కోరిరి. శ్రీయుతులు ఏ. రామక్రిష్ణారెడ్డి, బి చెన్నప్ప, రంతుగోపాల్, శ్యామల్‌రావు, యస్ కొండయ్య, జి. వెంకటయ్య నారివారి అనుభవాలను వివరించిరి.

తరువాత శ్రీ సాధు సుబ్రమణ్యం కార్యకర్తలు జిల్లా కలెక్టరు శ్రీ వి సుందరేశంను కలుసుకొని మద్యపాన నిషేధ కార్యక్రమాన్ని గూర్చి చర్చించిరి. మద్యపాన నిషేధానికి ప్రభుత్వం ఎప్పటికీ సిద్ధముగా నుంటూ యున్నదని, కార్యకర్తలు, ప్రజలు తమ సంపూర్ణ సహకారములు అందజేసిన, మద్యపాన నిషేధము జయప్రదంగా కొనసాగునని జిల్లా కలెక్టరు అన్నారు.

తరువాత శ్రీ సాధు సుబ్రమణ్యం, కార్యకర్తలు, ప్రొద్దుటూరు, నరసన్నపల్లె, కందిమల్లాయపల్లె, పాపిరెడ్డిపల్లె మరికొన్ని గ్రామాలు తిరిగి, ప్రచారము గావించి హరిజనులను, వెనుకబడిన జాతులను ఉద్బోధిస్తూ మద్యపాన నిషేధమువల్ల కలుగబోయే మేళ్లను వివరిస్తూ, మద్యపాన నిషేధము కడప జిల్లాలో ఫలప్రదం గావించుటకు అందరు శాయశక్తులా పని చెయ్యాలని అంటరానితనమును పోగొట్టాలని, మహాత్మా గాంధీగారి ఆత్మకు శాంతి కలుగునట్లు వారి బోధనలను స్మరించుకొని, వారు ఏర్పరచిన కార్యక్రమాన్ని తూచ తప్పకుండా కొనసాగించాలని కోరిరి. (మ వి.)

సింహళంలో భారత కార్యాలయోద్యోగి మరణం

కొలంబో, డిసెంబరు 3—భారత రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీ కె. శ్రీనివాసన్ నిన్నరాత్రి హఠాత్తుగా మరణించారు. వారు 18 సంవత్సరాలుగా రాయబార కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నారు.

సాంకేతిక విద్యాసంస్థకు బ్రిటన్ ఇతోధిక సహాయం

ఢిల్లీ, డిసెంబరు 3—ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి బ్రిటన్‌నుంచి ఈ సంవత్సరం వచ్చే సహాయమును ఎక్కువ చేస్తారు. 1967 నాటికి పరికరములూ, అధ్యాపకుల రూపంలో యీ 'సంస్థ అభివృద్ధికి బ్రిటన్ 10,00,000 పౌన్ల సహాయం అందజేస్తుందని ఇటీవల ఈ సంస్థను చూచేందుకు వచ్చినప్పుడు బ్రిటిష్ సాంకేతిక సహకార శాఖ మంత్రి శ్రీ రాబర్ట్ కార్ హామీ ఇచ్చారు.

సంస్థ పాలకవర్గం అధ్యక్షుడు ఆచార్య ఎమ్. ఎస్. థాకర్ ఆదితరులు స్వాగతంచెప్పారు బ్రిటిష్ మంత్రికి. బ్రిటిష్, భారత ప్రభుత్వములూ, బ్రిటిష్ పరిశ్రమల కృషి ఇంత త్వరగా ఫలించడం చాలా సంతోషం కలిగించినదంటూ శ్రీ కార్ ఇట్లా చెప్పినారు: "సంస్థ డైరెక్టరు ఇటీవల కోరిన ఏనిమిదిమంది అధ్యాపకులనూ, సహోదార్లనూ, సూపర్‌వైజర్లనూ వచ్చే సంవత్సరం సప్లయి చేయగలుగుతుంది బ్రిటన్. ఆచార్య థాకర్, ఇంపీరియల్ కాలేజి రెక్టార్ సర్ ప్యాట్రిక్ లిన్‌స్టేడ్‌ల కృషి ఫలితంగా యీ సంస్థకూ, లండన్‌లోని ఇంపీరియల్ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకీ ప్రత్యేక సంబంధములు ఏర్పడినవి. ఇంపీరియల్ కాలేజీ సిఫారసు ననుసరించి పైన వివరించిన నిపుణుల నియామకం జరుగుతుంది.

"ఈ సంస్థ పట్ల మా ఆసక్తికి దాఖలాగా మొదట అనుకున్న దానికంటే ఎక్కువమొత్తం 1963—64 లో ఇవ్వనున్నది బ్రిటిష్ ప్రభుత్వము. వీలైనంత త్వరగా ఈ సంస్థ అభివృద్ధి చెందేట్టు సహాయపడాలని మా అభిలాష. ఈ సంవత్సరం మేము ఇచ్చే సహాయమును పౌ. 50,000 లు ఎక్కువచేసి పౌ 1,35,000లు ఇస్తున్నాము. అంటే వచ్చే నాలుగు సంవత్సరాలలో బ్రిటన్‌నుంచి సప్లయి అయ్యే పౌ 6,50,000 లు విలువగల పరికరములు కూడా ఎక్కువవవుతవని భావించరాదు. 1964—65 కార్యక్రమానికి సంబంధించిన పరికరములను వచ్చే సంవత్సరం మార్చి 31 లోగా కొంచెం త్వరగా యీ సంస్థ అభివృద్ధి కావడానికి దోహదమేర్పడుతుంది. ఈ సమస్యను డైరెక్టరూ, పాలకవర్గమూ త్వరగా పరిష్కరించాలి"

సహాయానికి విజ్ఞప్తి —ఈ సంస్థకు కావలసిన పరికరములు కొనేందుకు ఇంకా కొంత విరాళం ఇవ్వవలసినదిగా బ్రిటన్‌లోని పరిశ్రమలకు విజ్ఞప్తి చేయనున్నారు. విరాళములు బాగా వచ్చే అవకాశం కనిపించుచున్నది

ఈ సంస్థకు లండన్ ఇంపీరియల్ కాలేజీతో గల ప్రత్యేక సంబంధం ఇకముందు ఈ సంస్థ ఇంకా అభివృద్ధిచెందడానికిదోహదపడుతుందన్నారు శ్రీ కార్. అధ్యాపకులను సప్లయి చేయడంతో ఇతోధిక పరిశోధనలు చేయడానికి వీలుగా వారికి ఉపకార వేతనములను ఏర్పాటు చేస్తున్నది ఇంపీరియల్ కాలేజీ. అంతేకాదు—తన అధ్యాపకులు ఈ సంస్థలో ప్రత్యేక ఉపన్యాసాలు ఇచ్చే ఏర్పాటుకు కూడా చేస్తుంది ఇంపీరియల్‌కాలేజి

1967 నాటికి ఈ సంస్థలో బ్రిటిష్ ప్రభుత్వం వెచ్చించనున్న పౌ. 10,00,000ల సంగతిని ప్రస్తావించి ఆ సంవత్సరాలలో అంతకు నాలుగురెట్లు మొత్తమును భారత ప్రభుత్వము వెచ్చించనున్నదని తనకు తెలిసినదన్నారు బ్రిటిష్ మంత్రి. నిర్మాణంలో ఉన్న చక్కటి భవనములను ప్రశంసిస్తూ "ఈ ప్రాజెక్టులో బ్రిటన్‌లోని మేము పాల్గొంటున్నందుకు సంతోషపడుతున్నాము. మన ఉభయదేశముల మధ్యగల సద్భావమునకు ఇది మరొక చిహ్నము. కామన్‌వెల్త్ దేశానికి, ఆచరణలో సహకారమునకూ మంచిక ఉదాహరణ ఈ సంస్థ" అని మంత్రి అన్నారు

సంగ్రహ ప్రకటనలు

ప్రకటనలు

విజయవాడ మునిసిపల్ 17వ వార్డు, రెవిన్యూ 8వ వార్డు, బ్లాక్ 14 ఎస్. టి. ఎస్. నెం. 521—ఎ, సబ్‌డివిజన్, ప్లాట్ 1235 నెం. 115 చ. గ. $2\frac{1}{2}$ చ.అ గల నివేశనస్థలం, అందులోని కట్టడములు, పడమట దిశయందు లర భాగం పచ్చిగొళ్ళ పిచ్చయ్య అనేజక్రయ్య, యితరులకు విక్రయపరచుటకు ప్రయత్నించుచున్నారు. సదరు ఆస్తికి నేను పట్టాదారునై యున్నాను. అతను విక్రయించుటకు ఎట్టిహక్కున్నూ లేదు. ఇందుకు విరుద్ధముగా ఎవరైనా సదరు ఆస్తిని క్రయపరచుకొనినచో, అట్టివారికి సదరు ఆస్తియందు ఎట్టి హక్కులు ఏర్పడజాలవని యిందు మూలకముగా తెలియపరచడమైనది.

పల్లెపోగు మంగమ్మ నికాని,

బాస్టిన్పుపాలెం, విజయవాడ.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా ట్రంక్‌రోడ్, కావలిలోనున్న 'విర్కో' రేడియోలు, ట్రాన్సిస్టర్లు, మరియు ఇతర పరికరములు తయారుచేయు "విజయా రేడియో మాన్యుఫాక్చరింగ్ కంపెనీ" భాగస్వాములయిన 1 శ్రీ వి చెంచురామయ్య, 2 శ్రీ నేతి రెడ్డి రాధాకృష్ణారెడ్డి, మరియు 3. శ్రీ కె శేషాచార్యులు అనువారలు వారి వ్యాపారమును 13/264 నెల్లూరు వాస్తవ్యులు శ్రీ చునీలాల్ కుమారుడు అయిన శ్రీ వాస్తీమల్ అనువారికి వ్యాపారములో ఉన్న సరుకు, ట్రేడ్‌నేం, ఆస్తులు, అప్పులు, తయారీలో ఉన్న సరుకు, గుడ్‌విల్, ట్రేడ్‌నేం, ఎగుమతి, దిగుమతికోటా హక్కులు ఆక్చుయల్ యూసర్ లైసెన్సులు వగైరా సర్వహక్కులను 18—5—1963 తేదీన రిజిస్టరు విక్రయ పత్రము మేరకు విక్రయించినారు. పై విధముగా సదరు వాస్తీమల్ అనువారు పై వ్యాపారమునకు సంబంధించిన సర్వ హక్కులను వశపరచుకొని తె సెయిలు మంజూరు చేయుటకై Controller of Exports and Imports వారికి దరఖాస్తులు పెట్టుకొని యున్నారు. పై విషయములో ఏ. పార్టీకిగాని, వ్యక్తికిగాని అభ్యంతరమున్న యెడల వారి అభ్యంతరములను "Controller of Exports and Imports: Madras-1" వారికి ఈ ప్రకటన జరిగిన 21 రోజులలోగా వ్రాతపూర్వకముగా తెలుపవలెను.

వా స్తీమల్,

SOLE PROPRIETOR,
M/s. Vijaya Radio Manufacturing Co.
Nellore.

టెండరు నోటీసులు

మోటుపల్లి పంచాయతీ

బాపట్ల తాలూకా, మోటుపల్లి పంచాయతీలో ఈ క్రింద వుదహరించిన పనికిగాను సీల్డుటెండర్లు 15—12—63 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సదరు పంచాయతీ కార్యనిర్వాహకాధికారిచే తీసుకోనబడును. ఆదే రోజు సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. ధరావతు సదరు టెండర్లు దాఖలు చేయునప్పుడు నూటికి రు. 5—లు చొప్పున కట్టనిదే టెండర్లు తీసుకొనబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసు కొనవచ్చును.

1. మోటుపల్లి పంచాయతీ ఆఫీసు భవనము కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 4,700—
   చెల్లించవలసిన ధరావతు రు. 235—

(సం) పంద్రాజు వెంకటరెడ్డి,
ప్రెసిడెంట్,
పంచాయతీ, మోటుపల్లి.

తెనాలి తాలూకా, యామిని గ్రామ పంచాయతీ ఈ క్రిందిపనులు చేయుటకుగానుయామిని పంచాయతీ ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌చార్జిగారిచే 10—12—63 తేదీ మంగళవారం సాయంత్రం 3-30 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. హాజరైన టెండరుదార్ల సమక్షమున అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరువబడును. అన్ని విషయములు ఆఫీసు పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

1. యామిని పంచాయతీ ఏరియాలోని మెటల్ రోడ్డు రిపేరు చేయుటకు ఎస్టిమేటు మొత్తం. రూ. 10,400.
   చెల్లించవలసిన ధరావతు: రూ. 520.

(సం) కన్నెగంటి జానకిరామయ్య.
ప్రెసిడెంట్, మరియు
ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నోటీసు

నర్సరావుపేట సబ్‌కోర్టులో

O S. 8/63

వాది. తోట లచ్చయ్య,

ప్రతివాదులు 1. దాదిరెడ్డి సాంబశివరెడ్డి, 2 జి. ఎం. ఆంజనేయులు రెడ్డి, 3. ఎస్. ఎల్. నారాయణరెడ్డి సన్ ఆఫ్ తిమ్మారెడ్డి, ఎం ఏ. (బారెట్లా) 4 జి మునిరెడ్డి, 5. ది నోబుల్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ కడప టవున్ మేనేజింగ్ పార్టనర్ డి. 1 దాదిరెడ్డి సాంబశివరెడ్డి సా.కడప.

వాది పేర 13—2—60 తేదీ 1వ ప్రతివాది వ్రాయించి ఇచ్చిన ప్రాంసరీ నోటునుబట్టి దావా వేయగా 3 వ ప్రతివాది దావా నోటీసుకు 3—12—63 తేదీ ఉ. 10. గం.లకు వాయిదా వేసినారు. మీ ఆక్షేపణలు తెలుపుకోనియెడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

లంక రామనాథం, వాది తరపు అడ్వొకేట్.

కావలెను

తణుకు, విజయలక్ష్మి షుగర్ మిల్లులో షిఫ్టులుగా 5,000 చ.అ.ల హీటింగ్ సర్ఫేస్ వాటర్‌ట్యూబు బాయిలరును జాగ్రత్తగా చూచుకునే నిమిత్తం 'ఏ'క్లాసు సర్టిఫికెట్టు హోంయ కావలెను. యోగ్యతా పత్రముల కాపీలు పంపుతూ దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపండి.

త్యాగరాజార్ చారిటీస్,
కేరాఫ్ ఎల్. ముత్తయ్య,బి.ఏ.,బికాం.,
పో.బా. నం. 12, తణుకు.

రేడియో

(గురువారం, డిసెంబరు 5)

తెలుగులో వార్తలు :
ఉదయం 7, మధ్యాహ్నం 1—50;
సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1—30,
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం వా, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా, 7—15 ఈనాటిపాట సాకాల సావిత్రీదేవి, 7—20 సంగీత శిక్షణ (హిందీ), 7—30 లలిత సంగీతం: ఎస్. లక్ష్మీ నరసింహాచారి, 7—45 గేయనాటిక చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్లె, 8—00 ఆం వా, 8—15 విజయవాడ పలె, 8—30 విజయవాడ పలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీలకు (ఉర్దూ), 1—30 సితార్ వాద్య చిత్రం నిలయవిద్వాంసులు, 1—40 హిం. వా., 1—50 తె వా, 2—10 ఉ వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సమ్మతాంతం, 6—20 యూత్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతము, 8—45 కుమార్ గంధర్వ బసవరాజ రాజగురు, 9—00 ఆం. వా, 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత రూపక కార్యక్రమం (మద్రాసు నుండి రిలే), 10—00 డి ఆర్ పార్వతీకర్ దత్తాత్రేయ: వీణ, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీటర్లలో (1190 కిలోసై.)
విశాఖపట్టణం
322.6 మీటర్లలో (930 కిలోసై)
సా 6—00 నుండి రా. 9—30 వరకు
(హైదరాబాదు మాత్రమే)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 కదంబం, 1—00 ఎస్. జె రావు: వీణ, 2—00 వాతావరణ సూచన, ఎస్. జె రావు: వీణ, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 మన కర్తవ్యం ప్రసంగం జి సి. వి. మల్హారావు, 7—40 విరామ సంగీతం, 8—45 లలిత సంగీతం. వి. వసంత, 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన,

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని త్యాగరాజ కీర్తనలు ఎస్. రామనాథన, బృందం, 6—55 సూక్తిముక్తావళి 7—00 తె వా, 7—15 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 ఎస్. డి. ఖాసింసాహెబ్, క్లారినెట్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఎస్. వి. రమణమూర్తి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం: చైనాభూతం, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 ఎస్ డి. ఖాసింసాహెబ్: క్లారినెట్, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం వా, 1—50 తె వా. 2—00 వాతావరణ సూచన, సాయంకాలం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే), 7—40 విరామ సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా, 9—25 లలిత సంగీతం, 9—30 అఖిల భారత రూపక కార్యక్రమం (మద్రాసు నుండి రిలే), 10—00 సంగీత రూపకముల నుండి పాటలు, నవశక్తి, 10—15 నవరసాధికార్ల వరసింగరావు, చతుష్షష్టి కళాశ్రయే ధన్యాసి (రూపకం) బోపన్న—షణ్ముఖప్రియ (చాపు), 10—30 ఆం. వా, 12—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 వి రంగనాయకి వయొలిన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి బృందావనస్య సీరియల్ నవల (3 వ భాగం) రచన జి సుందరమ్మ, వనితాలోకము—వార్తా సమీక్ష, ఎస్. సుశీల, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నతపాఠశాలలకు, సాయంకాలం 5—30 వి. కృష్ణస్వామి: నాదస్వరం, 7—40 పాడియయుగాహం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం 9—00 సి సరోజ, సి. లలిత (9—30 నుండి 10—30 వరకు షార్ట్ వేవ్ పై గూడా), 10—00 సంగీతామృతం కె ఎస్. నారాయణ స్వామి వీణ, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 6—40 ఆం. వా., 7—00 తె వా, 7—15 సంగీత మంజరి, 8—00 ఆం వా, మధ్యాహ్నం 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం వా, 1—40 గీతమంజరి, 1—50 తె వా, 2—00 మధుర గీతం, సాయంకాలం. 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా, 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 వి రంగనాయకి వయొలిన్, 7—00 తె వా, 7—15 వీణ, క్లారినెట్ నిలయవిద్వాంసులు, 7—30 సి. సరోజ, సి లలిత, 7—45 రాగం, తానం, పల్లవి. కె. వి. నారాయణస్వామి ఆర్. కె వెంకటరామశాస్త్రి వయొలిన్, ఉమయాళ్పురం శివరామన్. మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం వా, 9—30 అఖిల భారత రూపక కార్యక్రమం. సైనిక పాఠశాలలు (తెలుగు), 10—35 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, వివారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 రాష్ట్ర వందన, 7—15 డి. బి హరీంద్ర, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా, 8—15 సన్నద్ధ భారత రూపకం, 8—30 బజారు ధరలు, 8—35 చిత్రగీతి, మధ్యాహ్నం 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 వనితావిహార, 1—00 సుగం సంగీత్, 1—10 కన్నడములో వార్తలు, 1—20 శారదా హంగల్, 1—30 ఆం వా, 1—40 హిం. వా, 1—50 చిత్రధ్వని, 2—00 వాతావరణ సూచన, 3—00 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం. 6—00 ఆం వా, 6—05 ప్రాంతీయవార్తలు, వాతావరణ సూచన, (ఆంగ్లం), 6—10 గానామృత, 6—20 కావ్యవచన, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 డి బి హరీంద్ర, 8—45 డి కె. పట్టమ్మాళ్, 9—00 ఆం వా, 9—25 వాద్య సంగీత, 9—30 సమరాంగణ నాటిక, 10—00 ఎస్ వి వరాహస్వామి, 10—35 వాతావరణ సూచన.

ఆస్వాల్డ్ పై రష్యన్ అధికారుల ఫైలు

హత్యల దర్యాప్తులో బయట పడుతున్న విషయాలు

వాషింగ్టన్, డిసెంబరు 3—సోవియట్ రాయబారి అందజేసిన ఫైలును వెంటనే ఫెడరల్ రహస్య పరిశోధనశాఖ అధికారులకు అందజేశామని విదేశాంగశాఖ ప్రతినిధి తరువాత ప్రకటించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ హత్య, తరువాత ఆస్వాల్డ్ ను ఏ పరిస్థితులలో రెండు రోజుల డల్లాస్ నైట్ క్లబ్ యజమాని జాక్ రూబీ తుపాకి గుళ్లతో మట్టుపెట్టినదీ ఈ సంఘటనపై ఫెడరల్ అధికారులు పరిశోధిస్తున్నారు.

ఈలోగా లీ హార్వే ఆస్వాల్డ్ కు సంబంధించిన వివరాల సేకరణను దాదాపు అమెరికన్ అధికారులు పూర్తిచేశారు. 1959 నుండి కెన్నెడీ హత్య జరిగేనాటివరకు ఆస్వాల్డ్ ఏయే ప్రాంతాలలో వున్నదీ, అతని రాజకీయాభిప్రాయాలు గురించి అధికారులు చాలా వివరాలు సేకరించారు.

అమెరికన్ అధికారులు పరిశోధన పట్టిచూడగా లీహార్వే ఆస్వాల్డ్ రష్యాలో రెండు సంవత్సరాలు గడిపినా సోవియట్ కమ్యూనిజంపై వ్యామోహం తగ్గిన వ్యక్తిగా కనిపిస్తాడు. రష్యా కమ్యూనిస్టు విధానంపై కొంత విశ్వాసం కలిగి, చివరకు క్యూబా ప్రధాని కాస్ట్రో ఉద్యమం సానుభూతిపరుడుగా ఆస్వాల్డ్ తయారయ్యాడు.

ఆస్వాల్డ్ "ఆవేశపూరితుడయిన యువక మార్క్సిస్టు" అని అమెరికన్ అధికారుల పరిశీలనలో తేలింది.

యువకుడైన ఆస్వాల్డ్ తన రష్యన్ భార్య, పిల్లలపట్ల అభిమానంగల వ్యక్తి. కెన్నెడీ హత్య జరిగిన వారంరోజులలో ఏదో అవాంతర కారణాల వల్ల 10 మైళ్లదూరంలో వున్న భార్యవద్దకు ఆస్వాల్డ్ వెళ్లలేదు.

1959 లో అమెరికన్ నౌకాబలంనుండి విడుదల అయిన తరువాత ఆస్వాల్డ్ మాస్కోకు వెళ్లాడు. సోవియట్ రాజధానిలో గడిపిన కొద్ది రోజులలోనే సోవియట్ జీవిత విధానంపై ఆస్వాల్డ్ అంతకుముందు వూహించినది పూర్తిగా అబద్ధమని గుర్తించాడు. రష్యాలో రెండుసంవత్సరాలు వుండడానికి యిచ్చిన 'వీసా'పత్రం వ్యవధి ముగిసినా, ఒక సోవియట్ సైనికాధికారి కూతురును పెళ్లిచేసుకొని వుండిపోయాడు. మొత్తం మీద ఆస్వాల్డ్ రష్యాలో రెండున్నర సంవత్సరాలు గడిపాడు.

1962 జూన్ నాటికి ఆస్వాల్డ్ అమెరికా చేరుకున్నాడు. సోవియట్ యూనియన్ లో తాను గడిపిన రోజులు గురించి గ్రంథరచనకు అతడు పూనుకొన్నాడు. రష్యాలో కార్మికుల పనిగంటలు, సెలవులు గురించి ఆస్వాల్డ్ విమర్శించాడు. సోవియట్ యూనియన్ లో సెలవులు తక్కువని పాలు తాజా కూరలు దొరకడం కష్టమని, మంచి ఆహారం లభించదని ఆస్వాల్డ్ పేర్కొన్నాడు.

రూబీ నిజస్వరూపం

ఆస్వాల్డ్ ను పోలీసుల సమక్షంలో హత్యచేసిన నైట్ క్లబ్ యజమాని రూబీ నిజస్వరూపం క్రమంగా బయటపడుతూవుంది. ఆస్వాల్డ్ ను అంతమొందించిన రూబీ కేవలం ఆవేశపూరితుడైన అమెరికన్ దేశభక్తుడని అతని మిత్రులు చిత్రించడానికి చేసిన ప్రయత్నం నెరవేరడం లేదు.

అమెరికా ప్రెసిడెంట్ పట్ల రూబీకి విపరీతమైన అభిమానమని, ఇదే అతనిలోని బలహీనత అని రూబీ సోదరి ఎవ్వా గ్రాంట్ అధికారులముందు చెప్పింది. కెన్నెడీని ఆస్వాల్డ్ హత్య చేసినట్లు తెలియగానే రూబీ కంపించిపోయాడని ఆమె పేర్కొన్నది.

కాని రూబీతో పరిచయంవున్నవారు అతడు దౌర్జన్యచర్యలకు చీటికిమాటికి దిగే వ్యక్తిఅని, అయినా ఏ సమయంలో ఏమిచేస్తున్నదీ అతనికి తెలుసునని అన్నారు.

రూబీతో పరిచయంవున్న ఒకరు యిలా అన్నారు :

"రూబీ దేశభక్తి అందరకు తెలిసినదే. బ్యాంకునోట్లపై మాజీ అధ్యక్షుల బొమ్మలు చూపినప్పుడే అతనిలో దేశభక్తి ఉప్పొంగుతూ వుంటుంది. రూబీతో పరిచయంవున్నవారందరు ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తారు"

ఆస్వాల్డ్ కేవలం కొందరు నిగూఢవ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మగా ఉపయోగపడి, చివరకు వారి చేతుల్లోనే అంతమొందాడనే అభిప్రాయం డల్లాస్ నగర ప్రజలలో వ్యాప్తిచెందుతూవుంది

రూబీ దేశభక్తి

ఆస్వాల్డ్ హత్యతరువాత జరిగిన దర్యాప్తులో అనేక ప్రశ్నలు ఎదురయ్యాయి. వీటన్నిటికి సరియైన సమాధానం లభించడంలేదు.

ప్రెసిడెంట్ కెన్నెడీ ఎట్ల రూబీ అంత వల్లమాలిన అభిమానం వున్నవాడయితే, డల్లాస్ నగరానికి ప్రెసిడెంట్ కెన్నెడీ వచ్చిన రోజున అందరితోపాటు వీధుల్లోకిరాకుండా, ఆ రోజు ఒక పత్రికా కార్యాలయంలో ఎందుకువున్నట్లు? కెన్నెడీ హత్యతరువాత కూడా రూబీ పత్రికా కార్యాలయంలోనే వుండిపోయాడని చూసినవారు చెపుతున్నారు.

కెన్నెడీ డల్లాస్ కు వచ్చేరోజున "డల్లాస్ మార్నింగ్ న్యూస్" పత్రికలో కెన్నెడీ వ్యతిరేక ప్రకటన ఒకటి ప్రచురించబడింది. అమెరికా వాస్తవ విషయాల సేకరణ సంఘం పేరుతో పత్రికలో కెన్నెడీని విమర్శిస్తూ అడ్వర్టయిజుమెంటు పడింది. బెర్నార్డ్ వీస్ మన్ అనువ్యక్తి పేరుతో ఈ అడ్వర్టయిజుమెంట్ అచ్చయింది. ఈ బెర్నార్డ్ వీస్ మన్ ఎవరో పోలీసులు ఎంత దర్యాప్తు జరిపినా ప్రయోజనం లేకపోయింది.

కనెక్టికట్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ ప్రతినిధులు ఈ అడ్వర్టయిజుమెంటు గురించి దర్యాప్తు జరపాలని ప్రకటన చేశారు. ప్రెసిడెంట్ కెన్నెడీ డల్లాస్ నగరానికి వచ్చే రోజున ఆయనను దూషిస్తున్న అడ్వర్టయిజుమెంటును డల్లాస్ పత్రిక ప్రకటించడం అసహ్యంగా వున్నదని వీరు భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ డల్లాస్ నగరంలో ప్రయాణంచేసే మార్గాన్ని చూపుతున్న మ్యాపు ఆస్వాల్డ్ కు ఎలా లభించింది? పోలీసులకు మిత్రుడయిన రూబీమాత్రమే మ్యాపును సంపాదించి వుంటాడు.

ఆస్వాల్డ్ ఎటువైపు వెడుతుండగా పోలీసులు అరెస్టు చేశారు? రూబీ ఇళ్లువున్న ప్రాంతంవైపు ఆస్వాల్డ్ వెడుతుండగా అరెస్టు జరిగిందని దర్యాప్తులో తేలింది.

గత మార్చినుండి అక్టోబరు 14 వరకు ఆస్వాల్డ్ నిరుద్యోగి. ఈ నాలుగునెలలు ఆస్వాల్డ్ తన భార్య, ఇద్దరు పిల్లలను ఎలా పోషించగలిగాడు? క్యూబాకు, సోవియట్ యూనియన్ కు వెళ్లడానికై అనుమతి పత్రాలను సంపాదించుకోడానికి సరిహద్దువద్ద కారులో దాటి మెక్సికోసిటీకి ఆస్వాల్డ్ ఎలా వెళ్లగలిగాడు? ఆతనికి కారు ఎవరు యిచ్చారు? సెప్టెంబరు 26 వ తేదీనాడే ప్రెసిడెంట్ కెన్నెడీ డల్లాస్ నగరాన్ని దర్శించడానికి నిశ్చయించినట్లు పత్రికలు ప్రకటించాయి.

డల్లాస్ లో ఆస్వాల్డ్ ఉద్యోగాన్వేషణ

డల్లాస్ నగరానికి అక్టోబరు మూడవతేదీన ఆస్వాల్డ్ వచ్చాడు. ప్రెసిడెంట్ కెన్నెడీ డల్లాస్ నగరంలో ప్రయాణంచేసే దారిలో ఏదైనా కంపెనీలో ఉద్యోగం సంపాదించడానికి ఆస్వాల్డ్ శతవిధాలా ప్రయత్నించాడు. చివరకు డల్లాస్ పాఠ్యగ్రంథాల డిపోలో పనికి కుదిరాడు. ఈ మేడనుండి కెన్నెడీపై కాల్పులు జరిగాయి.

కొంతకాలం "యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్" వారు నడిపే "క్లబ్బుహోటల్"లో ఆస్వాల్డ్ వున్నాడు. ఈ క్లబ్బుకి తరుచు రూబీ వచ్చిపోయేవాడట.

రూబీకి ఏమీ తెలియదట

పోలీసుల సమక్షంలో, టెలివిజన్ కెమెరాల ముందు ఆస్వాల్డ్ ను హత్యచేసిన రూబీకి అసలు జరిగింది ఏమీ జ్ఞాపకంలేదని రూబీ లాయర్ హోవర్డు ప్రకటించాడు. డల్లాస్ పోలీసు కార్యాలయంవరకు వచ్చినది జ్ఞాపకం వున్నదని, ఆ తరువాత ఏమి జరిగిందీ రూబీకి తెలియదని తనతో చెప్పినట్లు హోవర్డు విలేఖరులతో అన్నాడు.

పోలీసు కార్యాలయంవద్ద ఇద్దరు పోలీసులు మాట్లాడుతూ వుండగా రూబీ చూశాడట. ఆ తరువాత ఏమి జరిగిందీ జ్ఞాపకంలేదని రూబీ వాదిస్తున్నారు.

జైలులో రూబీతో మాట్లాడిన తరువాత విలేఖరులతో మాట్లాడుతూ హోవర్డు ఈ విషయాన్ని తెలియజేశారు.

హిమాలయాల్లో 14000 అడుగుల ఎత్తున ఒక సైనిక శిబిరం వంటగదివద్దకు రోజూ వచ్చి వంటవానిని భయపెట్టి, ఆహారం గొనిపోతూవచ్చిన ఒక మంచుఎలుగుబంటిని, మేజర్ గాజ్ సింగ్ కాల్చి చంపారు

ఢిల్లీ, డిసెంబరు 1—భారత సంఘం భవనానికి ప్రధాని శ్రీ నెహ్రూ డిసెంబరు 21న శంకుస్థాపన చేస్తారు. సాహిత్యంద్వారా భారతదేశ భావసమైక్యతకు సంఘం కృషి చేసినది.

గుంతకల్లు నూలు మిల్లులో అపకతవకలు

ప్రభుత్వ చర్యలపై కార్మికమంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 2—గుంతకల్లు నూలుమిల్లులో కార్మిక చట్టాలకు విరుద్ధంగా యజమానులు ప్రవర్తించినందున చట్టరీత్యా చర్యలు తీసుకున్నామని కార్మిక మంత్రి శ్రీ బి వి గురుమూర్తి శాసనసభలో అన్నారు.

శ్రీ సి కె నారాయణరెడ్డి (క) అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, కర్మాగారాల చట్టాలను గుంతకల్లు నూలుమిల్లు మేనేజరు ఉల్లంఘించినట్లు ఫిర్యాదు చేశారని, మధ్యస్థ సర్పంపై కార్మికశాఖవారు ఏర్పాటు చేసిన సమావేశాలకు కర్మాగార మేనేజరు హాజరు కాకుండా పోయారని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరిగిందని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో యానాముల రద్దు, రైత్వారీ మార్పు చట్టం ఫలితంగా 1037532 యానాములను రద్దుచేయటం జరిగిందనీ, ఈ యానాముల రద్దు ఫలితంగా ఉత్పన్నమైన వ్యాజ్యాలు ప్రస్తుతం హైకోర్టులో 82 ఉన్నవని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అన్నారు.

రామగుండంలో స్థాపించ తలపెట్టిన థర్మల్ కేంద్రానికి రూ 4 లక్షల వరకూ రూపాయల రూపంలో విదేశీ ఋణాలు సంపాదించవలసి ఉన్నందున కొంత ఆలస్యం జరుగుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఇక్కడ మూడు విభాగాలు స్థాపించడానికి డాక్టర్ ధర్మతేజ్ సహాయం చేస్తున్నారని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. వ్యక్తులచే విదేశీ మారకద్రవ్యం సంపాదించడం ఎట్లా సాధ్యమని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి, పబ్లిక్ వర్క్సు శాఖలకు సంబంధించిన సూపర్ వైజర్ల వేతనాలను చాలవరకు క్రమబద్ధం చేయనున్నామనీ, అత్యవసర పరిస్థితులు తొలగిన తోడనే ఈ కార్యక్రమానికి పూనుకుంటామనీ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. సూపర్ వైజర్లందరికీ ఒకేవిధమైన వేతనాలను నిర్ణయించనున్నామని కూడా మంత్రి అన్నారు.

చిత్తూరు జిల్లా అడవులలోని భూసారాన్ని ఎట్టి రక్తచందనం, యూకలిప్టస్, నిమ్మ, చింత, చందనం చెట్లను విరివిగా నాటుతున్నామని శ్రీ పి రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి అన్నారు.

దియెం కుటుంబం ఆస్తులు స్వాధీనం

సైగాన్, డిసెంబరు 3—దక్షిణ వియత్నాం మాజీ అధ్యక్షుడు ఎంగో దిన్ దియెం కుటుంబ సభ్యులకూ, వారితో సంబంధం గల యితర వ్యక్తులకూ చెందిన బ్యాంకు నిధుల నన్నిటినీ ప్రభుత్వపరం చేయవలసిందిగా నూతనప్రభుత్వం అన్ని బ్యాంకులకూ ఆదేశించిందని "హాంగ్ వాయ్" అనే వార్తాపత్రిక తెలియజేసింది.

ఇంతవరకూ దియెం కనిష్ఠ సోదరుడు ఎంగో దిన్ కాన్, దియెం మరదలు శ్రీమతి ఎంగో దిన్ న్హూ, ఆమె కూతురు ఎంగోదిన్ లీతుయ్ లకు చెందిన బ్యాంకు నిధులతోబాటు మొత్తం 50 బ్యాంకు నిధులను నూతన ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం జరిగిందని కూడా ఈ వార్తాపత్రిక తెలిపింది.

బళ్ళారి సన్మార్గ తత్వజ్ఞాన సంఘం

బళ్ళారి, డిసెంబరు 3—బళ్ళారి, సన్మార్గ, తత్వజ్ఞాన సమాజ సర్వసభ్య సమావేశం శ్రీ ఎ సంజుండయ్య అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ టి హనుమప్పచౌదరి తమ నివేదికను సమర్పించినారు. నూతన సంవత్సరానికి శ్రీయుతులు ఎ సంజుండయ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కె పి మరేగౌడ, కార్యదర్శి టి హనుమప్పచౌదరి, సహాయ కార్యదర్శి జి నాగరాజశెట్టి, కోశాధికారి శ్రీ ఎస్ మాణిక్యం శెట్టి, కమిటీ మెంబర్లు కనగోలు మరెప్ప, శివపురం నారాయణశెట్టి, కె. క్రిష్ణశాస్త్రి, శ్రీ పి. కృష్ణమూర్తులను ఎన్నుకొన్నారు.

డాక్టర్ పుట్టపర్తి ప్రతిభా వ్యుత్పత్తులు

డాక్టర్ నేలటూరు వెంకటరమణయ్య జోహార్లు

హైదరాబాద్, డిసెంబరు 3—ప్రసిద్ధ చరిత్రకారులు డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్యగారు యిలా తెలుపుతున్నారు:

"శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారిగారు గొప్ప చరిత్రకారులు ఆయన గొప్ప విద్యావేత్త కూడా కొంతకాలం ఆయన విజయవాడలోని ఎస్ ఆర్ ఆర్. సి. వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గాను, రంగూన్ విశ్వవిద్యాలయంలో చరిత్ర అధ్యాపకులుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్ గాను ఉన్నారు. పురాతత్వశాఖ డైరెక్టరుగా వుండగా ఆయన తెలంగాణా శాసనముల సంకలనం "తెలంగాణా జిల్లాలలోని శ్వేత శాసనములు" అను రెండు గ్రంథాలను ప్రచురించారు. తెలంగాణా చరిత్రకు ఆయన పునాదివేశారు. కానీ, దాని నిర్మాణం పూర్తికాకముందే ఆయన నిర్యాణం చెందారు. ఆయన మృతి ఆంధ్రదేశానికి ముఖ్యంగా చారిత్రక పరిశోధనకు అపారనష్టం."

శ్రీ తెన్నేటి విశ్వనాథం

నేషనల్ డెమాక్రెట్స్ నాయకులు, శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇలా తెలియజేస్తున్నారు:

"మనం ఒకగొప్ప పండితుని కోల్పోయాం. ఆయన గొప్ప చరిత్రకారులు, విద్యావేత్త, ఆయన మృతి తీరని లోటు."

మంత్రి శ్రీ ఎం. అప్పారావు

ఎక్సైజుశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇలా ప్రకటించారు:

"శ్రీ శ్రీనివాసాచారిగారు బహుకాలంగా నాకు తెలుసును ఆయన గొప్ప పండితుడు విద్యావేత్త. చరిత్రలో ఆయన పాండిత్యం, ప్రతిభ నిరుపమానం 1938 లో నేను ఆయనను విజయవాడలోని ఎస్ ఆర్ ఆర్. కళాశాలలో అధ్యాపకులుగా నియమించాను. తరువాత ఆయన ఆ కళాశాలకు ప్రిన్సిపాల్ అయినారు. గొప్ప చరిత్రకారుని, వక్తను మనం కోల్పోయాము"

డాక్టర్ గిడుగు సీతాపతి

డాక్టర్ గిడుగు సీతాపతి ఇలా ప్రకటిస్తున్నారు.

"శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారి ఆకస్మిక మరణవార్త విని నిర్ఘాంతపోయాను. ఆయన దృఢకాయుడు సంకల్పబలంకల వ్యక్తి. అలాంటి వ్యక్తి 53 వ ఏటనే పరమపదించడం నిజంగా ఆశ్చర్యం. ఆయన మందహాసవదనం ఇంకానా కనులముందు పొడగట్టుతూనే ఉంది. అద్భుతమైన ప్రజ్ఞాశాలి ఆయన గొప్ప కళాప్రియుడు విద్యావేత్త ఆయన విదేశ డిగ్రీలను లభించినా పాశ్చాత్య సాంస్కృతికం కంటే భారతీయ సంస్కృతి విశిష్టమైనదని ఆయన దృఢ విశ్వాసం. ఆయన ఆత్మకు శాంతి ప్రసాదించుగాక"

ఆచార్య లక్ష్మీరంజనం

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ఇలా తెలియజేస్తున్నారు

"ఆంధ్ర చరిత్రకారులలో శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారిగారు అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమించారు పరిశోధనారంగంలో ఆయన నిపుణులు ఆయన చేసిన సేవ అమూల్యమైనది దేవాలయ వాస్తుకళపై ఆయన చేసిన కృషి పాటిలేనిది పురాతత్వశాఖ డైరెక్టరుగా ఆయన ఎన్నో శాసనాలను పరిశోధించి నూతన విషయాలను ఎన్నిటినో వెలుగులోనికి తీసుకుని వచ్చారు. తెలంగాణా శాసనములు అను గ్రంథాన్ని ఆయన ప్రచురించాడు. ఇటీవల మరో గ్రంథాన్ని కూడా ప్రచురించారు. మా "సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశం" తో ఆయనకు సన్నిహిత సంబంధం ఉన్నది ఆంధ్ర చరిత్రకు ఆయన చేసిన సేవ మరువరానిది.

శ్రీ శ్రీనివాసాచారి మృతికి విజయవాడలో సంతాప సభ

స్వర్గీయ శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారి మరణానికి నేడిక్కడ ఎస్ ఆర్. ఆర్ సి. వి ఆర్. ప్రభుత్వ కళాశాలలో సంతాపసభ జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ రామారావు, శ్రీ సి ఎస్ నరసింహం గార్లు, శ్రీనివాసాచారి సేవకు జోహార్లర్పించారు.

సభలో సానుభూతి తీర్మానాన్ని ఆమోదించారు సంతాపసూచకంగా ఈరోజున కళాశాల మూసివేశారు.

హైదరాబాదులో

పురావస్తుశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ పి శ్రీనివాసాచారి మరణానికి నేడిక్కడ పురావస్తుశాఖ డైరెక్టర్ ఆఫీసు సిబ్బంది సంతాపాన్ని వ్యక్తపరిచారు సభలో సానుభూతి తీర్మానాన్ని ఆమోదించారు.

నేపాల్-పాకిస్తాన్ వాణిజ్యం

భారతదేశం సహకారం

ఖాట్మండు, డిసెంబరు 3—నేపాల్ పాకిస్తాన్ తో వాణిజ్యం కొనసాగించడానికి అస్సాంలోని రాధికాపూర్ రైల్వే స్టేషనులో తనిఖీ ఏర్పాటు, తదితర సౌకర్యాలు కలిగించడానికి భారతదేశం అంగీకరించింది ఆ ఒడంబడిక మేరకు ఈ ఏర్పాట్ల, కయ్యే ఖర్చు విషయమై నేపాలీ ప్రభుత్వానికి ఒక అంచనా నివేదికను అందజేయడం జరిగింది నేపాలీ ప్రభుత్వం ఈ అంచనాలను ఆమోదించిన ఆరు నెలలలో ఈ వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని భారతదేశం తెలియజేసింది. ఈ ఏర్పాట్లదృష్ట్యా రాధికాపూర్ స్టేషనులో కొన్ని మార్పులు చేయవలసి ఉంటుంది కొన్ని భవనాలు కొత్తగా నిర్మించవలసి ఉంటుంది

ఇప్పుడు నేపాల్, కలకత్తా, బొంబాయి రేవులలో ఉన్న వసతులను వినియోగించుకొని పాకిస్తాన్ తో వాణిజ్యం కొనసాగించవచ్చు. భారత నేపాల్ వాణిజ్య ఒడంబడికలో, నేపాల్ మరోదేశంతో వాణిజ్యం చేసుకోవడానికి అభ్యంతరం లేదు.

ఎ. ఆర్. కళాశాలలో అధికంగా విద్యార్థులు

విశ్వవిద్యాలయ విచారం

తిరుపతి, డిసెంబరు 3—నెల్లూరులో వి. ఆర్ కళాశాల తరగతుల్లో విద్యార్థులను పరిమితిని దాటి అధికంగా చేర్చుకుంటే విశ్వవిద్యాలయ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు పలు ఫిర్యాదులు వచ్చినా లాభంలేకుండా వున్నది, ఈ విషయమై కళాశాల యాజమాన్యాలు చాల జాగ్రత్త వహించాలని సిండికేట్ కోరింది

కళాశాలవారు విశ్వవిద్యాలయ నిబంధనలను పాటించనిచో క్రమశిక్షణ చెడిపోతుందనీ, భవిష్యత్తులో నియమాల ఉల్లంఘనకన్నా హెచ్చు విద్యార్థులను చేర్చుకొంటే, అదనంగా చేర్చుకున్న విద్యార్థులకు పరీక్షల్లో కూర్చోటానికి అనుమతి నిరాకరించటం జరుగుతుందని సిండికేట్ సమావేశంలో తీర్మానించారు.

విశ్వవిద్యాలయం అనుమతించిన దానికన్నా 40 మంది విద్యార్థులను కళాశాలలు అదనంగా చేర్చుకున్నందుకు సిండికేట్ ప్రత్యేకంగా హెచ్చరించవలసి వచ్చింది.

3 వ తరగతి విద్వాంసులు డిగ్రీ తరగతులకు బోధించే వసతిలేదని తిరుపతి, తిరుమల దేవస్థానం వారికి తెలియజేశారు

అవసరమైన తర్వాత, అర్హత లేనివారిని అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలిక నియామకాలకు కూడా ముందుగ విశ్వవిద్యాలయ అనుమతి అవసరమని తెలియజేశారు

1962 అక్టోబరులో జరిగిన ఎస్ ఎస్ ఎల్. సి, హై ఎస్ ఎస్. ఎల్ సి పరీక్షల విద్యార్థులకు హిందీలో 2 శాతం మార్కులు వచ్చినా, ఉన్నత తరగతులకు ప్రమోషన్ యివ్వవచ్చనే మాడరేషన్ కమిటీ చేసిన సిఫార్సులను సిండికేట్ ఆమోదించింది. ఇటువంటి సిఫార్సులకు భవిష్యత్తులో ఆస్కారం వుండరాదని కూడా తెలియజేయటం జరిగింది. (స వి.

పంచముఖ శిక్షణ

బనస్థలి విద్యాపీఠ వార్షికోత్సవం

జైపూర్, డిసెంబరు 2—బనస్థలి విద్యాపీఠం వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి డా: జకీర్ హుస్సేన్ 'నూతన విద్యావిధానాలతో ప్రయోగాలు జరుపుతున్న బనస్థలి విద్యాపీఠంవంటి వాటికి తగుప్రోత్సాహం, అవకాశం ఉండాలి' అన్నారు.

ఇక్కడకు 45 మైళ్లలో బనస్థలిలో ఉన్న ఈ విద్యాలయం బాలికలకోసం ప్రత్యేకించినది నర్సరీ తరగతులనుండి విశ్వవిద్యాలయ తరగతుల వరకు, శారీరక, ప్రయోగ, నైతిక, న్యాయ, విద్యావిషయాలలో 'పంచముఖశిక్షణ, ఇవ్వటం జరుగుతోంది.

ఇక్కడి విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత అధ్యాపక శిక్షణ పొందవలసిందిగా బాలికలకు డా: జకీర్ హుస్సేన్ హితవు చెప్పారు.

వారు ఇలా అన్నారు : "ప్రాథమిక విద్య సరైన వయసులో, సరైన మార్గంలో ప్రారంభించాలి. దేశంలో ప్రాథమిక విద్యాబోధనకు చక్కని పాఠశాలలు అవసరం శారీరక శిక్షణ ద్వారా మానసిక శిక్షణ కూడా ప్రాథమిక వయస్సులోనే లభించాలి

ఉపరాష్ట్రపతి విద్యార్థినుల విన్యాసాలు, ప్రదర్శనలు చూచారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 3—

వెండి 1 కిలోగ్రాము	రు. 244—00
విల్లర ధర 10 గ్రాములు	రు. 2—50

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా నానాకాల పంట	రు. 68—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద మంకంతోసహా రెడీ	రు 163—00
1964 జనవరి హాయిదా	రు 161—50
(నామకం	
ఆముదం బజారు రేట్లు, తిరుపత్తూరు పరకు మద్రాసువద్ద క్వింటాల్ విల్లర ధర	రు. 142—00
సేలం కమలము, హొసపల్లూరు 16-6 కిలోగ్రాముల డబ్బా	1 కి 26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గోగ్రాముల డబ్బా పన్నుతో సహా ఎస్. ఎస్.	రు. 51—75
రాజా, ఆపిల్	రు. 50—50
పెసగపిటు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్ పెల్లర్ రకం	రు. 26—75

బొంబాయి

బొంబాయి, డిసెంబరు 3—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 241—50
ఆముదాలు	163—87
మార్చి 1964	—
వేరుశనగ ఎక్స్ పెల్లర్ రకం జనవరి	364—00
ఏప్రిల్	214—12
వేరుశనగ "	220—75
జనవరి 1964	—
వేరుశనగ నూనె రెడీ	16—80
అవిశగింజలు మార్చి	35—62
	36—37
పత్తిగింజలు	96—00
వేరుసెనగ రెడీ	42—25
అవిశగింజలు రెడీ	37—50
ఆముదనూనె రెడీ	15—25
ఆముదాలు రెడీ	32—00
వెండి విత్తనాలు రెడీ	—
జిల్లా పత్తి మార్చి	703—50

న్యూయార్క్ పత్తిధర

(మార్చి)

న్యూయార్కు, డిసెంబరు 2—

నేటి ప్రారంభ ధర	33—45
నేటి ముగింపు ధర	33—48

బాధగా అసహ్యంగా వుండే
గజ్జి నుంచి
త్వరగా బయటపడండి



గజ్జి అంటువ్యాధి. అది మీ కుటుంబంలోని యితరులకు వ్యాపించకుండా వుండేందుకు ముందుగానే, మీరు అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటును వాడి త్వరగా, పూర్తిగా ఉపశమనం పొందండి. మళ్లీ ఆ అంటువ్యాధి రాకుండా వుండాలంటే, మీరు తగిన జాగ్రత్త తీసుకోవడం అవసరం అమృతాంజన్ డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది హానికరం కాదు. పసిపిల్లలకు కూడా పనికివస్తుంది.



అమృతాంజన్
లిమిటెడ్ వారి
డెర్మల్ ఆయింట్మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
14/15, ఆర్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1. కలకత్తా-1. న్యూఢిల్లీ-1

వేలం నోటీసు

రాజభవనము ఆవరణలో యున్న ఎండిపోయినచెట్లు, ఆయిదు, 15—12—63 తేదీ ఉదయం 10 గంటలకు వేలము వేయబడును. వివరములకు 33521 extn 29

గవర్నరు డిప్యూటీ సెక్రటరీ.

వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1930 షెడ్యూల్డు బ్యాంకు
ప్రకటన — స్థలం మార్పు
మా హిందుపూర్ బ్రాంచి
1963, డిసెంబరు 5 నుంచి
నం. 18/287, మార్కెట్ పేట రోడ్డు, హిందుపూర్ కు మార్చబడును.
కె. సూర్యనారాయణశెట్టి, ఏజంట్ మేనేజరు

చిట్ టెండరు నోటీసు

నం 3534 ఎం. తేది 23—11—63.

దిగువ పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి విడివిడిగా సీలువేసిన టెండర్లు అచ్చు ఫారములో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., టి బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూరుచే 27—12—63 మ. 3 గం వరకు కోరబడుతున్నవి.

వ. నం.	పని పేరు	ధరావతుసొమ్ము డిపాజిట్టు. రు	సెక్యూరిటీ డిపాజిట్టు రు	షెడ్యూలు ఖరీదు రు.	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది	దిగువ తేదీలోగా షెడ్యూల్సు ఇవ్వబడు	టెండర్లు తీసుకొనుటకు కడపటితేది	కంట్రాక్టు ఫారం	పూర్తి చేయ వలసిన కాలము
1.	హైలెవెల్ కెనాలుకు 77/7 నుంచి 78/0 మైలువరకు ఒక అండర్ టన్నెల్ నిర్మాణము.	5,250	5,250	20-40	13-12-63	18-12-63	27-12-63	లంప్సం	18 నెలలు.
2.	హైలెవెల్ కెనాలుకు అంగలవంక మీద 84/6 నుంచి 84/7 మైలువరకు ఒక అండర్ టన్నెల్ నిర్మాణము.	3,880	3,880	20-40	13-12-63	18-12-63	27-12-63	లంప్సం	18 నెలలు.
3	హైలెవెల్ కెనాలుకు నం. 2 గవిగెర వంక మీద 88/4 నుంచి 88/5 మైలువరకు ఒక అండర్ టనల్ నిర్మాణము.	4,400	4,400	20-40	13-12-63	18-12-63	27-12-63	లంప్సం	18 నెలలు.
4.	హైలెవెల్ కెనాలుకు నం. 1 యర్రగుంట వంకమీద 89/0 నుంచి 89/1 మైలువరకు ఒక అండర్ టన్నెల్ నిర్మాణం.	3,150	3,150	20-40	13-12-63	18-12-63	27-12-63	లంప్సం	18 నెలలు
5.	హైలెవెల్ కెనాలుకు నం. 2 యర్రగుంటవంక మీద 89/7 నుంచి 90/0 మైలువరకు ఒక అండర్ టన్నెల్ నిర్మాణము.	4,450	4,450	20-40	13-12-63	18-12-63	27-12-63	లంప్సం	18 నెలలు

2. టెండర్లు 27—12—63 మ. 3—30 గం. కు తెరవబడును. ఆ సమయమున టెండరుదారులు [illegible] వారి అధికారము పొందిన ప్రతినిధులు గాని హాజరుకావచ్చును.

3. టెండర్లు నిర్ణీతఫారములో ఉండవలెను. సదరు ఫారములు దరఖాస్తుమీద పొందవచ్చు, ఇందుకుగాను సెట్టు 1 కి రు 20—40 చొప్పున [illegible] other remittances in favour of the executive engineer, special division, Rayadrug" పద్దుకు జమ్మ చేయవలెను. టెండరు డాక్యుమెంట్లు [illegible] సి. సర్కిల్, పి డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసువద్ద పైన తెలిపిన కాలములో [illegible] పరిశీలించవచ్చును.

4. టెండర్లతో [illegible] ధరావతుసొమ్ము [illegible] సదరు సొమ్ముకు డిమాండు డ్రాఫ్టు గాని, చెక్కుగాని సొమ్ము "రివిన్యూ డిపాజిట్టు" హెడ్ క్రింద జమకట్టవలెను. స్పెషల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర పంపవలెను. అవి "మంచి" అని ఆయా బ్యాంకుచే సర్టిఫై చేయించి [illegible] టెండరుకు జతపరిచి పంపవలెను. లేనియెడల టెండర్లు

5. టెండరుదారులు [illegible] నిరాకరించబడవచ్చును.

6. టెండరులో భాగం [illegible] ఆమోదించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరుకు హక్కుకలదు.

[సం] పి ఆర్. గోపాలకృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి,
టి బి. పి. హెచ్ ఎల్ సి, సర్కిల్, అనంతపూర్.
Ad 1765/63-1

అదనపు భూమిశిస్తు రద్దుకు సత్యాగ్రహం

అఖిలపక్ష కార్యాచరణసంఘ తీర్మానాలు

హైదరాబాదు, డిసెంబరు 3— **రాష్ట్ర అదనపు భూమిశిస్తు శాసనాన్ని త్వరగా రద్దుచేస్తూ రాష్ట్రంలోని బంజర్లన్నీ త్వరగా పంపిణీ చేయకుండా ప్రభుత్వం అలక్ష్యం చేసే రాష్ట్రం మొత్తంపైన సత్యాగ్రహం చేయవలసి వస్తుందని ప్రభుత్వానికి తెలియజేస్తూ అఖిలపక్ష కార్యాచరణ సంఘ సమావేశంలో తీర్మానించారు.**

ఆమోదయోగ్యమైన అదనపు భూమిశిస్తు శాసనాన్ని రద్దుచేయాలని భూములులేని పేద లందరికి బంజర్లు పంపిణీ చేయాలనీ, ఇందుకు ప్రభుత్వం ఇంకా విముఖత్వం చూపుతూ ఉన్నట్లయితే శాంతియుత త్యాగనిరతికి పూనుకోవటం తప్ప వేరే గత్యంతరంలేదనీ పై సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు శాసనమండలిలో ప్రతిపక్షం నాయకుడు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ఎన్. ప్రసాదరావు, పలువురు శాసనసభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హాజరైనారు.

అదనపు భూమి శిస్తును రద్దుచేస్తూ బంజర్లను పంపిణీ చేయటానికి 10 లక్షల మంది వ్రాలు చేసిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించాలని సమావేశకర్త శ్రీ వై. వి. కృష్ణారావు అన్నారు.

ఇదివరకే హెచ్చుగా పన్నులతో సతమతమవుతున్న రైతులపై అదనపు భూమిశిస్తు భారం భరించరానివిధంగా ఉన్నదనీ, ఇందుకు నిరసనగా హెచ్చుగా సత్యాగ్రహాన్ని ప్రారంభించాలన్న సంకల్పంతో వేలాది కార్యకర్తలను నమోదు చేయటం కూడా జరిగిందనీ, అత్యవసర పరిస్థితులవల్ల ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవలసి వచ్చిందనీ, ఈ విజ్ఞప్తులపట్ల ప్రభుత్వం ఖాతరు చేయకుండా అత్యవసర పరిస్థితులపేర జాగు చేస్తున్నదనీ పై సమావేశంలో తీర్మానించుకొన్నారు.

గత రెండు ఏండ్లకన్నా రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాల దారుణంగా వున్నదనీ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు అదనపు భూముల శిస్తు శాసనాలను రద్దుచేసుకొన్నవనీ ప్రభుత్వ రాబడి పెంచటానికి ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయ మార్గాలను హెచ్చుగా చూపి కూడా ప్రభుత్వం ఖాతరు చేయలేదని, ఈవిధంగా సామాన్య ప్రజానీకంపై ప్రభుత్వం హెచ్చుగా పన్నులు విధించే పద్ధతిని అరికట్టాలని కార్యాచరణ సంఘ సమావేశంలో తీర్మానించారు.

బెల్లం ఎగుమతికి పర్మిట్లు

వర్తకులకు శ్రీ బలరామరెడ్డి హామీ

హైదరాబాదు, డిసెంబరు 3—తొంబది వేల టన్నుల బెల్లం క్రిందటి సంవత్సరంవలెనే ఎగుమతి చేసుకోడానికి ప్రభుత్వం పర్మిట్లు జారీ చేస్తుందని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి గత శనివారంనాడు పశ్చిమ గోదావరి జిల్లా బెల్లం పరిశ్రమదార్ల ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

రాష్ట్ర చెరుకు రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు, శాసనసభ్యుడు శ్రీ వి సత్యనారాయణ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

బెల్లం ఎగుమతి చేసుకోడానికి తాడేపల్లిగూడెం కేంద్రానికి కూడా ప్రభుత్వం పర్మిట్లు జారీ చేస్తుందని మంత్రి ఆ ప్రతినిధివర్గానికి తెలియజేశారు. ''డబుల్ పర్మిట్'' పద్ధతిని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఇంతకు క్రితమే తెలియజేసినదని మంత్రి చెప్పారు

''డబుల్ పర్మిట్'' పద్ధతిని రద్దుచేయవలసిందిగాను, క్రిందటి సంవత్సరం లెక్కలను ఆధారంచేసుకుని వివిధ ఎగుమతి కేంద్రాలకు విరివిగా పర్మిట్లు జారీ చేయవలసిందిగాను విజ్ఞాపనపత్రంలో సూచింపబడింది

ఫ్యాక్టరీ ''జోనల్'' ప్రాంతాలలో బెల్లం పరిశ్రమపై విధించిన నిషేధాన్ని తొలగించవలసిందిగా ప్రతినిధివర్గం అభ్యర్థించింది

అరబ్ తో భారత వైజ్ఞానిక సహకారం

కైరో, డిసెంబరు 2—శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డా హుస్సేన్ జహీర్, అరబ్ ... శాస్త్ర పరిశోధనశాఖ మంత్రి డా ... కలుసుకుని రెండు దేశాల ... చర్చించారు. ... ఉద్యోగులతో ఈ ... సంప్రదిస్తారు ఏ ఏ రంగాలలో పరస్పర సహకారం అవసరమో ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించి తెలుసుకొంటారట.

ఉత్తర కనరా జిల్లాలో అడవి ఏనుగుల బెడద

కార్వార్, డిసెంబరు 2— ఉత్తర కనరా జిల్లా సుపాతాలూకాలో, పంజలి తదితర పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు రోజూ రాత్రిళ్ళు అడవిలోనుంచి వచ్చి పంట నాశనం చేసిపోతున్నవని, ఏనుగుల బెడదనుండి తమను రక్షించవలసిందనీ అధికారులకు అక్కడి రైతులు విజ్ఞప్తిచేసుకున్నట్లు తెలుస్తున్నది.

చైనా కూటమిలో కాంబోడియా చేరదు

అమెరికా బ్రిటన్ లకు సిహనౌక్ లేఖ

లండన్, డిసెంబరు 3—కాంబోడియా కమ్యూనిస్టు చైనా కూటమిలో చేరదని కాంబోడియా ప్రధాని రాకుమారుడు నరదోం సిహనౌక్ బ్రిటన్ అమెరికాలకు తెలియజేశారు.

లావోస్ వలెనే కాంబోడియా తటస్థ్యానికి హామీ చేకూర్చడానికై జెనీవా మహాసభను ఏర్పాటు చేయాలని కూడా కోరారు

అమెరికా విధానాన్ని తెలుసుకొని ప్రస్తుతం పేరు కాంబోడియా సరిహద్దులకు హామీ ఇవ్వాలన్న తమ పాత కోరికను విడుచున్నారు. ఈ సరిహద్దు వివాదాన్ని ప్రత్యేకంగా శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

దీన్నిబట్టి చైనాతో కాంబోడియా సంబంధ వ్యవహారాలు ముగిసినాయని స్పష్టమవుతూ ఉంది

కెన్నెడి హత్య దర్యాప్తులో రష్యన్ల సహకారం

ఆస్వాల్డ్ రికార్డు అప్పగింతపై పరిశీలకుల వ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబరు 2—అనుమానిత హంతకుడు ఆస్వాల్డ్ (కెన్నెడీని హత్యచేసిన వ్యక్తి) రికార్డును రష్యావారు సుహృద్భావ సూచకంగా అమెరికా విదేశాంగ శాఖకు అప్పగించడంలోని ఉద్దేశం కెన్నెడీ హత్యానేర పరిశోధనలో తోడ్పడటమేనని ఇక్కడి పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు

రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఆదేశాలపైనే రష్యా రాయబారి ఇలా చేసి ఉంటారని ఊహాగానాలు కూడా కొనసాగుతున్నాయి

తాను మార్క్సిస్టునని చెప్పుకొన్న ఆస్వాల్డ్ తమకు ఏలాటి సంబంధం లేదని రుజువు చేసుకొనడానికి కూడా రష్యా వారికి ఈ చర్య తోడ్పడుతుంది

వీరు అప్పజెప్పిన రికార్డులో పది పన్నెండు పత్రాలున్నాయని అమెరికా అధికారులు సూచించారు

మంత్రి శ్రీ జెట్టిపై ఎన్నికల దావా త్రోసివేత

బీజాపూరు, డిసెంబరు 3—జంఖండి నియోజకవర్గంనుంచి మైసూరు శాసనసభకు ఎన్నికైన ఆర్థికమంత్రి శ్రీ బి డి జెట్టి ఎన్నిక సరికాదని శ్రీ మహదేవప్ప దాఖల్ చేసిన ఎన్నికల దావాను బీజాపూరు జిల్లాజడ్జి శ్రీ మీర్ మహమ్మద్ ఆలీ త్రోసిపుచ్చారు. ఈ వ్యాజ్యంలో కోర్టుఖర్చుల క్రింద రూ. 851 శ్రీ జెట్టికి చెల్లించాలని కూడా పై తీర్పులో పేర్కొన్నారు.

కెన్నెడీని హత్యచేశాడన్న ఆరోపణకు గురైన తర్వాత రూబీ చేతుల్లో హతుడైన ఆస్వాల్డ్ భౌతిక దేహాన్ని ఖననంచేసి అంత్యక్రియలు జరుపుతున్న సమయంలో, అతనిభార్య శ్రీమతి మెరీనా ఆస్వాల్డ్, కుమార్తె జూనీ, సమాధివద్ద శోకతప్తులై కన్నీళ్ళు కారుస్తున్న దృశ్యం

శ్రీ కె. పి. మాధవన్ నాయర్

కేరళ రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ఫలితం

ముఠాతత్వం ప్రబలిందని శ్రీ ఛాకో విమర్శ

కొట్టాయం, డిసెంబరు 3— **కేరళలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలు జరిగిన తర్వాత పూర్వంకన్నా హెచ్చుగా ముఠాతత్వం ప్రబలిందని అధ్యక్ష స్థానానికి పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి శ్రీ ఎం. సి. ఛాకో అన్నారు.**

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షస్థానానికి శ్రీ పి మాధవన్ నాయర్, కార్యదర్శులుగా శ్రీ టి. ఒ భావా, శ్రీ కె. ఎం. చాండీ పేర్ల ప్రతిపాదించటాన్ని బట్టిచూస్తే ముఠాతత్వం హెచ్చుగా ప్రబలిందనడానికి వేరే నిదర్శనం అవసరం లేదని శ్రీ ఛాకో అన్నారు.

తన అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి శ్రీ శంకర్ అంతరంగికశాఖ మంత్రి శ్రీ పి. టి. చాకో బలపరచినా, ఇతరమంత్రులను ప్రత్యర్థులను పరోక్షంగా బలపరచారని, ఆఖరు గడియ ఈ విధంగా చేయడాన్ని బట్టిచూస్తే, మంత్రి వర్గంలో ఇతరమంత్రులకు సమిష్టి బాధ్యత కొరవడుతున్నదని వారన్నారు.

శ్రీ మాధవన్ నాయర్ పోటీనుంచి విరమించుకున్నట్లు ... ఏలాటి మార్పులు ... ఈ నిర్ణయంలో తర్వాతనే తాను పోటీచేస్తానని తెలియజేసిన కొన్నానని, ఆ పరిస్థితుల్లో ... తీర్మానించు ... తాను చాల నైపుణ్యంగా బలపరచగల ... మాత్రం పలువురి సలహాకూడా యిచ్చారని శ్రీ ఛాకో అన్నారు ! ఈ కారణంగానే ఆఖరు క్షణంలో తాను పోటీచేయ తీర్మానించుకొన్నానని కూడా వారన్నారు.

ఎన్నికలకు రెండు రోజులు ముందుగా పోటీ చేయనని శ్రీ మాధవన్ నాయర్ చెప్పిఉంటే అసలు ఈ పోటీ ఉండేదికాదని ముఖ్యమంత్రి శ్రీ శంకర్ కూడా ప్రకటన చేశారు.

శ్రీ మాధవన్ నాయర్ పోటీనుంచి విరమించుకొని ఉండినా, లేక ఏలాటి ప్రకటనలు చేయకుండా ఉండినా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిపోతవని శ్రీ శంకర్ అన్నారు.

శ్రీ ఛాకో అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్టు తనతో హెచ్చుమంది శాసనసభ్యులు చెప్పిన కారణంగానే వారిని పోటీ పెట్టించాననీ, ఎన్నికలు ఇక రెండు గంటలకు జరుగుతున్నాయనగా శ్రీ మాధవన్ నాయర్ పోటీని గురించి ... తెలిసిందనీ ముఖ్యమంత్రి అన్నారు

దాక్షిణాత్య భాషల బోధన

ఉత్తరప్రదేశ్ లో తెలుగు ఉపాధ్యాయుల నియామకం

లక్నో, డిసెంబరు 3—ఉత్తర ప్రదేశ్ లోని దక్షిణ భారత రాష్ట్ర భాషలను బోధిస్తున్న కేంద్రాలలో నలుగురు పూర్తికాలపు తెలుగు ఉపాధ్యాయులను నియమించనున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో తెలుగు, కన్నడ, తమిళభాషలను బోధించే కేంద్రాలు 10 ఉన్నవి. ఈ కేంద్రాలలో ప్రస్తుతం ... ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

మీరట్, ఆగ్రా, బరైలీ, అలహాబాద్, వారణాసి, గోరఖ్‌పూర్, లక్నో, కాన్పూరు, ఝాన్సీలలోని ఈ కేంద్రాలలో సుమారు 400 మంది విద్యార్థులను చేర్చుకొంటున్నారు

కాశ్మీర్ అధ్యక్షుని ఢిల్లీ ప్రయాణం

బొంబాయి, డిసెంబరు 3— కాశ్మీర్ సదర్ ... ఢిల్లీ వెళ్ళారు.

మహిళా విద్యాభివృద్ధికి హెచ్చు కేటాయింపులు

చతుర్థ ప్రణాళికలో సంభవమని మంత్రి శ్రీ పి. వి. జి. రాజు వివరణ

హైదరాబాదు, డిసెంబరు 3— మహిళా విద్యాభివృద్ధికి చతుర్థ ప్రణాళికలో హెచ్చు మొత్తం కేటాయింపబడగలదనే ఆశాభావాన్ని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు వ్యక్తం చేశారు.

నారాయణగూడా బాలికా బహుళార్థసాధక హయ్యర్ సెకండరీ పాఠశాల వార్షికోత్సవానికి మంత్రి అధ్యక్షత వహించారు.

ప్రణాళిక పెట్టుబడి మొత్తంలో పదిశాతం, అంటె దాదాపు రు 45 నుంచి రు 50 కోట్ల వరకు విద్యకు కేటాయింపబడుతుందని భావిస్తున్నామని మంత్రి చెప్పారు

ఈ మొత్తంలో పదిశాతం మేరకు మహిళా విద్యకు కేటాయిస్తామని మంత్రి ప్రకటించారు

ప్రస్తుతం పదిశాతం మేరకే కేటాయింపబడుతున్నదనీ, ఈమొత్తం సరిపోదనీ, 30 లేక 35 శాతం వరకు మహిళావిద్యకు కేటాయించాలనీ తాను ఆరోగ్యమంత్రిగా వ్యవహరించినప్పుడు వైద్య కళాశాలలో ఈ ఆదర్శాన్ని సాధించగలిగాననీ మంత్రి వివరించారు

మహిళా విద్యా విషయంలో ప్రభుత్వం ప్రస్తుతం అంత శ్రద్ధవహించనందుకు మంత్రి క్షమాపణ వేడుకున్నారు

మహిళా విద్యాభివృద్ధికి నెలకొల్పబడిన కేంద్ర సంఘం తృతీయ ప్రణాళిక కేటాయింపు నిర్ణయానికి పూర్వం రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను సేకరించి ఉన్నట్లయితే ఆ పదిశాతాన్ని ప్రభుత్వం జారవిడిచేది కాదని చెప్పారు.

బాలికల విద్యాభివృద్ధికి ఉద్దేశించే పదిశాతం అదనపు కేటాయింపు సెకండరీ, హయ్యర్ సెకండరీ, కళాశాలలకు వెచ్చింపబడుతుందని మంత్రి తెలియజేశారు. ఏదో ఒక దశలో మహిళా విద్య విభజింపబడాలనీ, ఈ అభిప్రాయాన్ని వెల్లడించినందుకు మరో విధంగా భావించకూడదనీ, పురుషుల విద్యలో మహిళావిద్య జత పరిస్తే మహిళావిద్య అభివృద్ధి కాజాలదనీ మంత్రి వివరించారు.

బాలికలను వేధించే బాలురపై చర్య తీసుకోబడుతుందని మంత్రి హెచ్చరించారు. వీరిని అదుపులో పెట్టడానికి ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను శ్రీమతి మాధురిరాజు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ వి. వి. ఇటాలియా అతిథులకు స్వాగతం చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డి. కస్తూరి ప్రసాద్ వార్షిక నివేదికను సమర్పించారు. శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ సమావేశానికి హాజరయారు.

సాబూ మృతి

హాలీవుడ్, డిసెంబరు 3—హాలీవుడ్ లో ప్రఖ్యాత సినీనటుడుగా పేరు తెచ్చుకున్న భారతీయ నటుడు సాబూ 39వ ఏట నేడిచట అకస్మాత్తుగా మరణించాడు. ఏనుగులను మచ్చిక చేయుటలో ఇతని నైపుణ్యం చూచి, అలెగ్జాండర్ కోర్డా ... సాబూను భారతదేశంనుంచి హాలీవుడ్ కు సినిమాలలో నటించేందుకై అతను చిన్నప్పుడే తీసుకొని వెళ్ళారు.

హిందీ వ్యతిరేక ఉద్యమం

5 గురు ద్రవిడ మున్నేట్ర కజగం కార్యకర్తల అరెస్టు

మద్రాసు, డిసెంబరు 3—మద్రాసులోని పోస్టుమాస్టరు జనరల్ కార్యాలయం ముందు 5 గురు ద్రవిడమున్నేట్ర కజగం కార్యకర్తలు నేడు హిందీ వ్యతిరేక ఉద్యమానికి పూనుకున్నారు వారి నందరినీ పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు ఈ వ్యతిరేక ప్రదర్శనల బృందానికి శాసనసభ్యుడు శ్రీ కె ఎ మత్తియ్యజగన్ నాయకత్వం వహించారు.

ఈ కార్యకర్తలందరూ మౌంట్ రోడ్డులోని పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం ముందు నల్లజెండాలు పుచ్చుకొని ఉదయం 10 గంటలనుంచీ 'హిందీగుత్త పెత్తనం నశించాలి' అని నినాదాలు చేశారు అక్కడున్న పోలీసులు వారిని పోలీసు శకటంలో తీసుకు వెళ్లారు ఈ కార్యకర్తలు 4 గురు ఉద్యోగులను పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయానికి వెళ్లకుండా నిరోధించారని పోలీసులు అంటున్నారు

ఈ విధంగా ద్రవిడమున్నేట్ర కజగం ప్రారంభించిన హిందీ వ్యతిరేక ఉద్యమం వల్ల రెండవ జట్టు కార్యకర్తలు నిన్న అరెస్టు అయినారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగంలోని 17వ అధ్యాయాన్ని కాల్చే ప్రయత్నంలో అరెస్టులు జరిగినవి.

డి. ఎం. కె. కార్యకర్తలు ప్రదర్శనలపక్కనే ... పేవ్‌మెంటుపై ఉన్న సానుభూతిపరులు వారిని ఆహ్వానిస్తూ, వారితో పాటు నినాదాలు చేశారు.

ఈ ప్రదర్శనలు హెచ్చుగా కొనసాగకుండా సాయుధులైన పోలీసులు కాపలాఉంటున్నారు. ఈ ప్రాంతంలో హెచ్చుగా ప్రజలు గుంపుచేరి ... శకటాల ప్రయాణం మరొకవైపు మళ్ళించుకొన్నారు. ఈ కార్యక్రమం వల్ల ప్రమాదం జరుగుతుందనే భయంతో చాల మంది ఉద్యోగాలు ... స్వస్తి చెప్పి వస్తున్నారు. ఈ అరెస్టులు 143 సెక్షన్ క్రింద జరిగినవి.

నిన్న అరెస్టయిన వారికి 15 రోజులు ... నిర్బంధంలో ఉండేలాగు ఉత్తర్వులు జారీఅయినవి.

చౌ ఎన్ లై కరాచీ రాక

పాక్ అధ్యక్షుని కలిసే ఆస్కారం ఉండదట

లండన్, డిసెంబరు 2— చైనా ప్రధాని త్వరలో కరాచీ మీదుగా ప్రయాణం చేయనున్నారనే వార్తలు నిజమవ్వవచ్చనీ, అయితే ఆ సమయంలో తాను సింహళంలో పర్యటిస్తూ ఉంటానని, ... పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ... చెప్పారు. చైనా ప్రధాని ... కరాచీ చేరుకుంటారనీ అన్నారు.

నాగపూర్ 'వాగన ప్రమాదం' వివరాలు

మొత్తం 32 మందికి గాయాలు

నాగపూర్, డిసెంబరు 3—నిన్న ఉదయం నాగపూర్‌లోని అజ్నీ స్టేషనులో మందుగుండు సామానుల వాగను ఒకటి ప్రేలడం వల్ల మొత్తం 32 మంది గాయపడ్డారు పరిసరాలలోని ఇండ్లకు, స్టేషను ఆవరణలోని వాగన్లకు, ... బాగా నష్టం ఏర్పడ్డాయి

ఆస్పత్రిలో చేర్చిన వారిలో రాత్రికి 25 మంది విడుదలచేశారు. ఈ వాగనులో సైనిక సంబంధమైన ప్రేలుడు పదార్థాలు ఉన్నాయట వాగను పూర్తిగా నామరూపాలు లేకుండా పోయింది ఇతర వాగన్లు బాగా దెబ్బతిన్నాయి 14 వాగన్లకు కొద్ది నష్టం జరిగింది రైళ్ళ రాకపోకలు ఆటంకం లేకుండా రైల్వే అధికారులు తగు మరమ్మత్తులు చేయిస్తున్నారు కేంద్ర రైల్వే అధికారులు చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ లాహిరీ సహాయంతో ప్రేలుడు కారణాన్ని పరిశీలిస్తున్నారు

అజ్నీ స్టేషను కొంత పాడైపోయింది. కిటికీలకు, తలుపులకు ఉన్న అద్దాలు పగిలిపోయాయి పరిసరాల యిండ్లకు కొంత నష్టం జరిగినా, ఒక్క యిల్లుకూడా కూలిపోలేదు ప్రేలిన వాగను ఇనుప పలక ఒకటి పోయి మూడు ఫర్లాంగుల దూరంలో వున్న సెంట్రల్ జైలు ఆవరణలో పడ్డది. దయంపదిగంటల సమయంలో వాగనులో నుండి పొగలు వస్తుండగా ఒకతను చూచి, ఇంటి నుండి హడావుడిగా స్టేషను ప్లాటుఫారం మీదికి వచ్చాడట వాగను ఎర్రగా మారిపోయిందట తర్వాత పది నిమిషాలలో పెద్ద ధ్వనితో ప్రేలిపోయింది. ప్లాటుఫారంపై నున్నవారందరూ భయపడిపోయారు నిమిషాలలో వందల మంది జనం పోగైనారు.

దోపిడీ సొత్తు పోలీసుల స్వాధీనం

జైపూర్, డిసెంబరు 3—నవంబరు 21 రాత్రి నగరానికి రెండు మైళ్ళ దూరంలో తమ కారులో విశ్రాంతి తీసుకుంటున్న ముగ్గురు ఇంగ్లీషువారిని దొంగలు దోచుకొన్నారు దాన్ని నిన్నరాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టు చేశారు. బ్రిటన్ పౌరులు శ్రీ ఎ ఎం బలివంత్, శ్రీ పి ఎ యు స్కాట్, శ్రీ విలియం జవెన్, జైపూర్ ప్రాంతంలో ప్రకృతి పరిశీలనార్థం వచ్చారట

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల విడుదల

మధురై, డిసెంబరు 3—తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు 11 మంది, అధ్యక్షుడు శ్రీ సురేంద్రన్, కార్యదర్శి, కోశాధికారితో సహా, నవంబరు 30న 151 చట్టం ప్రకారం అరెస్టయి, నిన్న విడుదల అయినారు వీరు ప్రధాని శ్రీ నెహ్రూ డిసెంబరు 1 న ... పర్యటించినప్పుడు, ప్రభుత్వ విదేశీ విధానం దేశీయ వ్యవహారాలకు నిరసనగా ప్రదర్శనలు జరిపి, నెహ్రూ ప్రభుత్వం రాజీనామా యివ్వాలనిఅలజడిచేయ నిశ్చయించారు ఫలితంగా కార్యకర్తలు ముగ్గురితో సహా మొత్తం 11 మంది అరెస్టయినారు.

ఫినిక్స్ బట్టలను కొంటే మంచి బట్టలను కొంటున్నారు!
సూటింగులు వాయిల్స్ పాప్లిన్లు

ఫినిక్స్ మిల్స్ ఒక రుయా సంస్థ

వస్మోల్

వస్మోల్ను ప్రతి రోజూ వాడండి అది నెరసిన జుట్టును నల్లగా ఉండేలా చేయును మీరు యవ్వనవంతముగా కనపడతారు మరియు ఆ అనుభవమును పొందుతారు
జ్ఞాపకముంచుకోండి, కేశములను నల్లగాచేసే వస్మోల్ ఒక్కటే అన్నప్రకారము పనిచేస్తుంది.
నూనె మరియు పోమేడ్ రూపములో అన్ని దుకాణములలోను లభిస్తోంది
ఎన్నో చోట్ల లక్షలాదిమంది వాడుతున్నారు

దగ్గులు ధిక్కరింపజాలనిది
'ZEPHROL'
Trade Mark Brand
'జెఫ్రోల్' కాఫ్ సిరప్
నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాసు • న్యూ ఢిల్లీ

ఎంతో రుచిగా ఉంటుంది లాక్టవిటా
లాక్టవిటా ఎంతో రుచిగావుండే ఆదర్శమైన ఆహార పానీయము. ఇది పుష్టికరమైనదేకాక, ఆరోగ్యమును పెంపొందించి, హాయిగా నిద్రపట్టించును.
VITALONE RESEARCH INSTITUTE PRIVATE LTD. MADRAS-21
దిగువ ఏరియాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను : అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మంమెట్టు, మహబూబ్‌నగర్, మేదక్, నల్గొండ, వరంగల్, హైదరాబాద్.

ఈనాడు దేశానికి ఇంతకుమునుపెన్నడూ లేనంత ఎక్కువ ఆహారం కావలెను. ఈ దేశపు రైతులకు ఇదొక సవాలు. ఈ సవాలుకు సమాధానం కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్.
ప్రతీ కిర్లోస్కర్ ఇంజన్ నమ్మకమైనది. నడుపుట సులభం. అమ్మకానంతరం సామర్థ్యమైన సర్వీస్ దీనికి మరింత లాభసాటియైన సదుపాయం. అది నమ్మకమైనది కూడా!
కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్‌లను అమర్చుకొని ప్రజలకు ఎక్కువ ఆహారమును పండించండి.
భారతదేశపు పొలముల నుంచి ఎక్కువ ఆహారంకోసం...!
కిర్లోస్కర్
డీసెల్ ఎంజిన్‌లు
3 హార్సు పవర్ నుంచి 15 హార్సు పవర్ వరకు


టైపు AV 1 అండ్ JV 1 5 నుంచి 7.5 హార్సుపవర్ వరకు
టైపు I M 10 నుంచి 12 హార్సుపవర్ వరకు
టైపు AV 2 అండ్ JV 2 10 నుంచి 15 హార్సుపవర్ వరకు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)
తెలంగాణాకు అధికారముపొందిన డిస్ట్రిబ్యూటర్లు: గుంటి అండ్ కం, ప్రైవేట్ లిమిటెడ్, 128, మహాత్మాగాంధి రోడ్డు ఉత్తరం, సికిందరాబాదు, హైదరాబాద్—3 (ఆం.ప్ర.) నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: పారీ అండ్ కం, లిమిటెడ్, సికిందరాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.) తెలంగాణా, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు మినహా ఆంధ్రప్రదేశ్‌కు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/2 అండ్ 3, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్—3. (ఆం. ప్ర.)

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802621

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 328 ★ చిత్తూరు: గురువారం 5-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

పాలస్తీనాలో అరబ్‌ల పునరావాసం

సమితి, డిసెంబరు 4— "పాలస్తీనాలో అరబ్బులకు పునరావాసం కల్పించేట్లు నిరంతర కృషి సాగిస్తూనే ఉండాలి" అని సమితి సర్వసభ్యసంఘం నిన్న 81-14 ఓట్ల మెజారిటీతో తీర్మానించింది. ఇజ్రెల్ ప్రతికూలంగా ఓటువేస్తూ, "అరబ్బుల యుద్ధోన్మాద[illegible] ప్రచారించేందుకు ఇది అనుమతి ఈయుటమె" అని తీర్మాన[illegible]ఖండించింది.

కవల దంపతుల ఏకానుభవాలు

ప్యారిస్, డిసెంబరు 4— మార్గరెట్ ఫెంచ్, ఎలిజబెత్ ఫెంచ్ అను ఇద్దరు కవల సోదరీమణులు ఎల్విన్ దమెరీ, మెర్విన్ దమెరీ అను ఇద్దరు కవల సోదరులను 1950 లో ఒక సమావేశంలో కలిసి ప్రేమించి పెండ్లిండ్లు చేసుకొన్నారు. ఉభయ కవల జంటల పెండ్లిండ్లూ 1953 జూన్‌లో ఒకే చోట జరిగాయి. ప్రక్క ప్రక్క ఇళ్లల్లోనే కవల కుటుంబాలు రెండూ నివసిస్తున్నాయి. ఇద్దరు ఇప్పటివరకు ఇళ్లకూ సమానంగా నల్గురిద్దరు పిల్లలు జన్మించారు. క్రితం ఏడు ఇద్దరూ ఒకేసారి తమ భర్తలతో విడాకులకు దావాలు వేశారు. గత అక్టోబరు న్యాయమూర్తి మార్గరెట్ ఇద్దరికీ పిల్లలను తల్లుల వద్ద ఉంచాలన్న షరతుపై విడాకులు అనుమతించారు.

రాష్ట్ర శాసనసభచే సహకారసంఘాల నూతన చట్టం ఆమోదం

పారిశ్రామిక సంస్థలకు అనుభవజ్ఞుల సహకారం

ఉద్యోగుల పెత్తనం తక్కువే ఉంటుందని మంత్రి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 4—

నూతన సహకార సంఘాల చట్టంలో స్వేచ్ఛాయుతమైన సభ్యత్వాన్ని కలుగజేయటమేకాకుండా పెద్ద పెద్ద సహకార పారిశ్రామిక సంస్థలకు అనుభవజ్ఞులైన ఉద్యోగుల సహాయం కూడా అందజేయటానికి నూతన వసతులు ఏర్పాటు చేశామని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర సమగ్ర సహకార శాసనంపై 3 పర్యాయాలు చర్చ జరిపినతర్వాత రాష్ట్ర శాసనసభ తన ఆమోదాన్ని తెలియజేసింది.

ఈ చిత్తు శాసనంపై పలువురు సభ్యులు చేసిన విమర్శలకు సమాధానం చెప్తూ మంత్రి ఈ క్రింది విధంగా అన్నారు: ఈ శాసనంలోని అంశాలన్నీ సహకార ఉద్యమం అభివృద్ధి చెందేలాగు అమలుజరుపటం జరుగుతుంది. ఈ శాసన రీత్యా రిజిస్ట్రారుకు ఇచ్చిన అధికారాలు సహకార సంస్థల లోపాలను సవ్యం చేయటానికే వినియోగించటం జరుగుతుంది.

రాష్ట్రంలో సహకార సంఘాల ఆధ్వర్యాన ప్రస్తుతం పెద్ద పెద్ద భారీ నూలు మిల్లులు, చక్కెర కర్మాగారాలు ఏర్పాటు అవుతున్నందున ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తగు విధంగా కట్టుదిట్టాలు చేసే నిమిత్తం అనుభవజ్ఞులైన ఉద్యోగుల సహకారాన్ని తీసుకోవటానికి హెచ్చుగా వసతులు కల్పించటం జరిగింది.

సహకార సంఘాలలో అందరికీ స్వేచ్ఛగా సభ్యత్వం ఏర్పడేట్లు చేసినందున, ఈ ఉద్యమం బలపడటమేకాకుండా సంఘాలపై పలుకుబడిగల వ్యక్తుల ప్రాధాన్యం తగ్గిపోతుంది. 1 సంవత్సరం తర్వాత స్వేచ్ఛాయుత సభ్యత్వాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది. నిరాకరించిన దరఖాస్తులపైన ప్రత్యేక పరిశీలన జరిపిస్తుంది. సహకార సంస్థలు సరిగా పనిచేయకుండా యాజమాన్య సంఘాలను రద్దు చేయటానికి ప్రత్యేక వసతులు కల్పించటం జరిగింది.

సహకార ఉద్యమాన్ని హెచ్చుగా బలపరచాలని అందరు సభ్యులు చెప్తున్నందున, ఈ ఆశయం సిద్ధించటానికి ఉద్యోగులకు కొంత వరకూ హెచ్చుగా అధికారం అవసరమై వున్నది.

సహకార ఉద్యమంలో ప్రజాస్వామ్య విధానాలను ప్రవేశపెట్టాలని పలువురు సభ్యులు ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభం లేకుండా పోయిందని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (క) అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల అధికారాలు తమ ఉద్యోగులకు పరిమితం చేసినందున ఉద్యమ విజయానికి ప్రత్యేక బాధ్యత వహించవలసి ఉంటుందని వారన్నారు.

(మిగత 2 వ పేజీలో)

బాండుంగ్ సమావేశ తయారీసంఘం

భారతదేశంతో సహా ఆరు దేశాల ప్రతినిధులతో ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

కైరో, డిసెంబరు 4— రానున్న తటస్థ రాజ్యాల సమావేశానికి తయారీ సంఘంలో ఏయే దేశాలను సభ్యులుగా చేర్చుకోవాలో సూచించవలసి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే అరబ్ ప్రధాని అలీసబ్రీని కోరారు. ఆయా దేశాల పేర్లను త్వరలో సూచిస్తానని అలీసబ్రీ సమాధానం పంపారు.

ఈలోగా అరబ్ రిపబ్లిక్ ముఖ్యులు సమావేశంపై తయారీ సంఘం విధులను గురించి చర్చిస్తారట. ఏ యే దేశాలను ఉంచితే బాగుంటుందో కూడా ఆలోచిస్తారు. బహుశా ఆసియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా, దేశాల విదేశాంగ మంత్రులు అందరికీ సమావేశంలో పాల్గొనటానికి ఆహ్వానాలు పంపుతారు. తయారీ సంఘంలో ఘనా, యుగోస్లావియా, భారతదేశం, ఇండొనీషియా ప్రతినిధులు ఉండగలరని తెలుస్తోంది. అరబ్, సింహళ ప్రతినిధులు ఎటువుగాడి ఉంటారు.

ఈమధ్య యుగోస్లావియాలో పర్యటించిన మాలి ప్రతినిధి వర్గం మాలీని కూడా సంఘంలో చేర్చుకోవాలని సూచించింది. త్వరలోనే కావలసిన ఏర్పాట్లు జరుగుతాయి. సమావేశాలలో పాల్గొనడానికి ఆయా దేశాల ముఖ్యులతో ఈలోగా సంప్రదింపులు జరుగుతుంటాయి. 1961 బెల్‌గ్రేడ్ సమావేశాలలో పాల్గొన్న దేశాలన్నీ కూడా ఈసారి సమావేశాలలో పాల్గొంటాయి. ఈలోగా ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో యూరపు నుండి స్వదేశం వెళ్తూ అరబ్ దర్శిస్తారని తెలుస్తోంది.



మహారాష్ట్రలో 25 మంది మంత్రుల నియామకానికి, శ్రీ వి. పి. నాయక్‌కు ప్రత్యేక అనుమతి ఇచ్చారు

నాగార్జునసాగర్‌కు హెచ్చుగ ధన మంజూర్లు

కేంద్రాన్ని ఒత్తిడిచేస్తున్నామని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 4—

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఇప్పుడిస్తున్న ధనం పాలీనా రూ. 10 కోట్లు కాకుండా అదనంగా మరింత ధనం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శాసనసభలో అన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు:— కేంద్రం రాబోవు 5,6 సంవత్సరాలపాటు అదనంగా కొంత ధనం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మంజూరుచేస్తూ వస్తే, మనం హెచ్చుగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాచేసుకోవచ్చు. ఈ ప్రాజెక్టు క్రింద ప్రస్తుతం కేంద్రం ఇచ్చిన ఋణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తున్నది. ప్రథమ 20 సంవత్సరాలు ప్రాజెక్టు ఋణాల క్రింద వడ్డీలు చెల్లించటం, ఆ తర్వాత 20 సంవత్సరాలలో ఋణాలు తీర్చివేయాలని ఒప్పందం కుదుర్చుకున్నాము. ఈ ప్రాజెక్టు క్రింద కేంద్రం ఇంతవరకూ రూ. 54.90 కోట్ల ఋణం మంజూరుచేసింది. కేంద్ర ఋణాల వడ్డీల క్రింద రూ. 3.83 కోట్లు చెల్లించటం జరిగింది. భాక్రానంగల్ ప్రాజెక్టు వలె ఈ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలని చాల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థిస్తున్నది. ఇందుకు కేంద్రం సమ్మతించకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం సెట్టుదల ఒదలకుండా హెచ్చుగా ఒత్తిడి చేస్తున్నది.

స్థానిక ప్రాజెక్టులకు ప్రజలు ఇయ్యవలసిన విరాళాలకు సంబంధించినశాసనం ఒకటి ప్రభుత్వం రూపొందించింది. ఈ చిత్తు శాసనాన్ని శాసనసభలో ప్రతిపాదించాలా? లేక వదలుకోవాలా? అన్న విషయమై ఇంకా అంతిమ నిర్ణయానికి రాలేదు.

నెల్లూరు జిల్లా రాళ్లపాడు ప్రాజెక్టు విడుదభాగంలో ఉన్న భూములకు నీటి పారుదల వసతులు మంజూరు చేశాము. ఇందుకు దిగువ భాగంలో ఒక కాల్వను కూడా త్రవ్వించాలని నిర్ణయించాము.

చిన్న నీటి పారుదల కార్యక్రమాలపై ప్రధాన ఇంజనీరు అనుమతి లేకుండా జిల్లా కలెక్టర్లు అనుమతిస్తే పని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మన రాష్ట్రం నుండి అరటిపండ్లు ఎగుమతి చేసేవిషయమై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని, ఇందుకు సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీర్మానించినా, ఎవరుగాని ముందుకు రావటంలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామిరెడ్డి అన్నారు.

రాష్ట్రంలో మెట్టపంటలకు సంబంధించిన వ్యవసాయ పరిశోధన కేంద్రాలకు ప్రథమంగా అదిలాబాదు, అనంతపురం జిల్లాలలో ప్రవేశపెట్ట దలచామనీ, ఈ పథకాన్ని ప్రస్తుతానికి ఒక్క జొన్న పంటకు మాత్రమే పరిమితం చేశామని మంత్రి అన్నారు.

గ్రామంలో రస్తాలు వేయడానికి ప్రభుత్వేతర వాణిజ్య సంస్థలను ఆహ్వానించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ బలరామరెడ్డి అన్నారు.

రూబీ విచారణ ఫిబ్రవరిలో ప్రారంభం

డల్లాస్, డిసెంబరు 4— అధ్యక్షుడు కెన్నెడీని హత్య చేశాడన్న లీ అస్వాల్డును ప్రత్యక్షంగా కాల్చి చంపిన జాక్ రూబీ విచారణ, ఇప్పట ఫిబ్రవరి 3వ తేదీన ప్రారంభం కాగలదని న్యాయమూర్తి జో బ్రౌన్ నిన్న ప్రకటించారు. రూబీ విచారణ న్యాయమూర్తి బ్రౌన్ అధ్యక్షతనే జరుగుతుంది.

నిజాం నిధుల ధర్మకర్తల బర్తరఫ్

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 4— నిజాం నవాబు ధర్మసంస్థల నిధి ధర్మకర్తలు శ్రీయుతులు వి. పి. మీనన్, సాక్సినాలాల్‌లను, ధర్మకర్తృత్వ సంఘ కార్యదర్శి శ్రీ సి. బి. శారాపూర్వాలాను పదవులనుండి తొలగిస్తూ హైదరాబాదు ప్రిన్సిపల్ సెషన్సు న్యాయమూర్తి శ్రీ ఎస్. ఓబుల్‌రెడ్డి నేడు ఉత్తరువు చేశారు.

ముకరంజా రాకుమారుని ధర్మసంస్థ అధ్యక్షునిగానూ, రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యులు శ్రీ అనంతరామన్‌ను నిజాం ధర్మసంస్థకు రిసీవరుగానూ నియమిస్తూ కూడా న్యాయమూర్తి నేడు ఉత్తరువు చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చాగ్లా

ఢిల్లీ, డిసెంబరు 4—కేంద్ర నూతన విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను నిన్న కాంగ్రెసు పార్లమెంటు శాసనసభా పక్ష సభ్యునిగాచేర్చారు.

బంగారం నగలపై గరిష్ఠ పరిమితి

సాధ్యంకాదని 'స్వర్ణనియంత్రణ' పరిశీలకసంఘ నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 4—

వ్యక్తులవద్ద ఉంచుకోదగ్గ బంగారునగల మొత్తాలపై, మేలిమిని బట్టికాక విలువనుబట్టి గరిష్ఠ ప్రమాణ పరిమితి ప్రభుత్వం ఏర్పరచాలన్న సూచనను ఆచరణసాధ్యం కాదని, స్వర్ణ నియంత్రణ ఎలా అమలుజరుగుతున్నదీ పరిశీలించటానికి తాను నియమించిన ప్రత్యేక సంఘం త్రోసిపుచ్చిందని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్‌సభలో వారి నివేదికను సమర్పించి తెలిపారు.

కొందరు ప్రభుత్వోద్యోగులతో ఈ సంఘాన్ని అనధికార సలహా పాయిదాలోనే ఆర్థిక మంత్రి ఏర్పరిచారు.

"నగలపై ఇట్టి పరిమితి నొకదానిని ముఖ్యంగా అతి తక్కువ పరిమితిని, ఏర్పరిచితే, అట్టి పరిస్థితిని స్వీకరించగల్గినంత స్థితిలో ప్రస్తుతం దేశ ప్రజలులే" అని నివేదికలో వెల్లడించారు.

బంగారు నగలపై మోజు తగ్గించాలంటే మేలిమిని తగ్గించటం కాక, మొత్తం ఒక వ్యక్తి వద్ద ఉంచుకోగల బంగారునగల గరిష్ఠ ప్రమాణాన్నే తగ్గించటం మంచిదని ప్రభుత్వానికి వచ్చిన సూచనపై పరిశీలక సంఘం ఈ అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆర్థిక మంత్రి నియమించిన ఈ సంఘానికి, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా అధ్యక్షులు. రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య, శ్రీ ఈ. భూతలింగం, డా. ఎల్. కె. ఝా, శ్రీ వి. టి. దేహేజియా (ఆర్థిక శాఖలో కార్యదర్శులు) సభ్యులుగానూ, డా. ఐ. జి. పటేల్ (ఆర్థిక శాఖ ముఖ్య ఆర్థిక సలహాదారు) సంఘ కార్యదర్శిగాను ఏర్పరచి సంఘాన్ని ఆర్థిక మంత్రి నియమించారు.

అసలు ప్రస్తుతం ప్రజల వద్ద నున్న బంగారం నగలను 14 కారట్ల మేలిమిని మించిన బంగారు నగలుగా తయారు చేయించుకోటానికి ప్రభుత్వం అనుమతి ఇయ్యటాన్ని ఈ సంఘం సభ్యులు తీవ్రంగా ఖండించారు. స్వర్ణ నియంత్రణ దీక్షకాల వివాదంలో 14 క్యారెట్ల బంగారం నిబంధన అతి ముఖ్యమైనదని, దీని నుంచి ఏ మాత్రం వెనుకకు తగ్గినా, బంగారు గిరాకీ మరింత ఎక్కువవయి, దొంగరవాణాకు కూడా తిరిగి కొంత అవకాశం పెరుగుతుందని ఈ పరిశీలక సంఘ సభ్యులు వాదించారు. తర్వాత శ్రీ కృష్ణమాచారి సూచనమీదట ఈ నిర్ణయ విషయం తిరిగి ఆలోచించటానికి అంగీకరించి, ప్రస్తుతం వ్యక్తులవద్ద ఉన్న బంగారం నగలు 14 క్యారెట్లకు మించిన బంగారు నగలుగా చేయించుకొనటానికి అనుమతి ఉండవచ్చునని, దీనివల్ల బంగారుపనివారి ఇబ్బందులు కొంత తగ్గించటానికి అవకాశం ఉంటుందని అంగీకరించారు.

స్వర్ణకారుల పునరావాసం

స్వర్ణకారుల పునరావాస సమస్య విషయం నివేదికలో ప్రస్తావించి అనుకొన్నంత విస్తృతంగా గాని ఉదారంగాగాని ఇంతవరకు స్వర్ణకారుల పునరావాస కృషి జరగలేదని విమర్శించారు.

రాష్ట్రాలతో సంప్రదించి కేంద్రమే ఈ విషయంలో ఒక సమగ్ర పథకం తయారు చేయా

(మిగత 2 వ పేజీలో)

చిత్రజగత్తు!

'నీకు ఉద్యోగం ఇప్పించడానికేం.... ఇప్పిస్తాను; కాని, మన్నా నామతంలో చేరి... ఆర్నెల్లు నాతో పాటు ప్రార్థనలలో పాల్గొనాలి;... ఇష్టమేనా'

దహోమీ మాజీ అధ్యక్షుని గృహ నిర్బంధం

మరి ఇద్దరు మాజీ మంత్రులనుకూడా అరెస్టు

కొటోనూ, డిసెంబరు 4— దహోమీ మాజీ అధ్యక్షుడు హ్యూబర్టుమాగాను గృహనిర్బంధంలో ఉంచనున్నట్లు నిన్న ఇచట అధికారరీత్యా ప్రకటించారు.

అధ్యక్షుడు మాగాను, రాజధాని కొటనూకు 120 కిలో మీటర్ల దూరంలో బోహికాన్ వద్ద గృహ నిర్బంధంలో ఉంచేందుకై నిన్న సాయుధ పోలీసుల పహరాతో తీసుకొని వెళ్ళారు.

అధ్యక్ష పదవి నుండి గత అక్టోబరు 29న భ్రష్టుడయిన అనంతరం, మాగా నిన్నటి వరకూ ప్రభుత్వ మంత్రులలో ఒకరుగా ఉంటూ నిన్ననే మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు.

దహోమీ నూతన ప్రభుత్వం ప్రధాని కర్నల్ క్రిస్టఫ్ సోగ్లో నాయకత్వాన నడుస్తున్నది. అంతరంగిక, రక్షణ శాఖలను కూడా ప్రధాని క్రిస్టఫే స్వయంగా నిర్వహిస్తున్నారు. కాని మాగా నిర్బంధం విషయంలో ఈ శాఖల ఉద్యోగులెవ్వరూ కారణాలేవీ వివరించలేదు.

క్రిస్టఫ్ ప్రభుత్వం మాజీ ప్రభుత్వ చర్యలను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించిన అనంతరమే ఈ అరెస్టులు జరిగినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

అరెస్టయిన అక్కడి యిద్దరు మాజీ మంత్రులలో ఒకరు పూర్వం అంతరంగిక మంత్రిగాఉన్న శ్రీ అరుణామాహూ. మరొక మంత్రి శ్రీ వాలెంటిన్ జాస్సౌగ్బ. శ్రీ మాగాను ఉత్తరాన టోగో సముద్రతీరంలో పోపోకు, ఆస్థానం కొటొనూకు 180 మైళ్ళ దూరంలో ఉన్న హోవెనగరానికి ఖైదులో ఉంచేందుకు పంపుతున్నారు. వీరి అరెస్టులకు కూడా అధికారులు కారణాలు వివరించలేదు. ఇంతవరకూ క్రిస్టఫ్ ఐదుగురిని గృహ నిర్బంధంలో ఉంచటమో లేక అరెస్టు చేయటమో జరిపింది. ఇంతకు ముందు జస్టిన్ ఓర్మా, పాల్‌డార్బూ (ఇద్దరు మాగా ప్రభుత్వంలో మంత్రులే) లను ప్రస్తుత ప్రభుత్వమే అరెస్టు చేసింది.

దయాల్బాగు వస్తుప్రదర్శనము

గోదావరి టింబర్ అండ్ ఫర్నిచర్ కంపెనీవారి దుబాష్ హౌస్ మేడలో

లక్ష్మీటాకీస్ బస్ స్టాప్‌వద్ద

విశాఖపట్నం

టెలిఫోన్ నెం. 111 ఋ

1-12-63 మొదలు 10-12-63 తేదీ వరకు

ఈ ప్రదర్శనములో దయాల్బాగు వస్తువు లనేకము ప్రదర్శింపబడును. వెలురకముల కోటింగులు, షర్టింగులు, పంచెలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు, కండువాలు, జేబురుమాళ్ళు, జెంబుకానాలు, తివాచీలు, ఫ్లాయిరగ్గులు, శాలువలు, పుల్లోవర్లు, మఫ్లర్లు, ఫ్లాయిసాక్సు, టోపీలు, బనియనులు, సబ్బులు, హెయిర్ ఆయిల్స్, సూటుకేసులు, హోల్డాల్సు, సంచులు జోళ్ళు, ఎలెక్ట్రిక్ స్టౌలు, ఇస్త్రీపెట్టెలు, కుట్టు మిషనులు, కత్తులు, చాకులు, చెంబులు, పళ్లెములు, వాటర్ బాటిల్స్, ఫౌంటెన్ కలములు, సిరాలు, పెన్సిలుడబ్బాలు, ఆయుర్వేద మందులు, కొమ్ముపస్తువులు, బొమ్మలు, దువ్వెనలు, అగరవత్తులు, చేనేతచీరలు, దుప్పట్లు తువ్వాళ్లు మొదలుగాగల దయాల్బాగు, ఇతర దేశీయ పరిశ్రమల వస్తువులు విరివిగా ప్రదర్శించబడును. ఎల్లరును దయచేసి దేశీయ పరిశ్రమలను ప్రోత్సహింప ప్రార్థితులు.

తెరచియుండు కాలము: ఉదయము 8గం.డి 12 గం.ల వరకు.
సాయంత్రం 3 నుండి 8 గం.ల వరకు.

ప్రవేశము ఉచితము.

సౌత్ ఇండియా సత్సంగస్టోర్సు ప్రైవేట్ లిమిటెడ్.,

రిజిస్టర్డు ఆఫీసు : కాకినాడ.

Telegrams: "Satsang". Phone 264.

చైనా ప్రధాని ఉపప్రధాని భారతదేశంగుండా ప్రయాణం

ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు లోక్‌సభలో ప్రధాని ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 4— చైనా ప్రధాని ప్రయాణం చేసే విమానం భారతదేశం గుండా పోవటానికి అనుమతించవలసిందని చైనా ప్రభుత్వం అనుమతి కోరింది. దాన్ని జాగ్రత్తగా పరిశీలించినమీదట భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వటానికి నిర్ణయించిందని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రధాని ఇలా అన్నారు: "ఈ విషయం చేసినందుకు ఒక విషయం ఆలోచించటం జరిగింది. చైనా ప్రధాని, ఉపప్రధాని ప్రయాణం చేసే విమానాలు చైనా విమానాలుకావు. అవి అంతర్జాతీయ విమాన సంస్థకు చెందినవి. భారతదేశానికి, అంతర్జాతీయ విమాన సంస్థకు సంబంధాలు ఉన్నవి గనుక అనుమతి నిరాకరించటం జరగలేదు. వారు ప్రయాణం చేసే విమానాలు నిర్ణీత సమయాలలో, నిర్ణీత మార్గాలలోనే యానించే నిబంధన ఉన్నది. ఏ దేశానికి సంబంధించిన ప్రముఖ వ్యక్తులైనా విమాన ప్రయాణంలో భారతదేశంమీదుగా పోవచ్చు. వారు ఎవరి విమానంలో ప్రయాణం చెయ్యనున్నారన్న ప్రశ్న లేదు. భారతదేశంలోని విమానాశ్రయాలలో వారి విమానాలు ఆగనూవచ్చు."

చైనా ప్రధాని, ఉపప్రధాని భారతదేశం గుండా కైరో, నైరోబీలకు వెళతారు. చైనా ప్రధాని ఈ నెలాఖర్లో కైరో వెడతారు. ఉపప్రధాని అంతకుముందుగా డిసెంబరు 9, 10 తేదీలలో నైరోబీ చేరుకుంటారు. ఏ మార్గంలో వారి విమానాలు ప్రయాణం సాగించవలసింది భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తెలియజేసింది.

ధూమపాన ఆచారం

ఎదటివారికి యిచ్చిన తర్వాతే...

మిత్రులతో గూడియున్నప్పుడు సిగరెట్లను మీరు ఒకటి ముట్టించేముందు ఇతరుల కిచ్చుట పరోపకార మర్యాద. మీ ప్యాకెట్ తెరచి నాజూకుగా ముందు కందించుట సరియైన విధానం. ఇతరులు తాముచాడే రకముల మీ కిచ్చునప్పుడు వాటిని ఆక్షేపించకుండుట మంచి మర్యాద.

ధూమపానమునకు ఆహారమునకు మంచి ఆహ్లాదకరమైనవి **పనామా**



ఇవి చివరి దమ్మువరకూ మంచివి

ప్రత్యేక పంపిణీదారు కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 414 TEL.

సూర్యహన్
సెంట్స్, హెయిరాయిల్స్
బ్రిలియన్టైన్ & టాల్కం పౌడరు

KAP
AUTO-PARTS
కే ఏ పి ఆటో భాగములు
భద్రతకు మీ నిరంతర
సహచరులు

A-1.

అమ్మకం నోటీసు

ప్రజలకు ఇందుమూలముగ తెలియపరచునది ఏమనగా మైనరు ఫారెస్టు ప్రొడ్యూసు (బొగ్గు, రెంజి, ఆవుల ఉదీని పిరిసెలోను, ఇతర ఫలసాయం...) ఇది వరకు సెంటుతో గుంటూరు డివిజన్, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు చేయాలి. ఆయన నామినిగాని 7-12-63 సా. 3 గం. కు గుంటూరు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసులో అమ్మబడును. మిగతా వివరములు పాట పెట్టదలచినవారు గుంటూరు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరునుండి వ్రాయటంగాగాని, స్వయంగాగాని పొందవచ్చును.

(సం) టి. సి. కేశవరావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్,
గుంటూరు.

Ad|1785|63-1

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

దిగువ తెల్పిన సిబ్బంది క్వార్టర్సు నిర్మాణము పను అనుభవముగల కంట్రాక్టర్లనుండి సీల్డుటెండరు ఫారములో సీలువేసిన టెండర్లు దిగువ తెల్పినవారిచే కోరబడుచున్నవి:

(1) వాల్తేరువద్ద 15 యూనిట్లు టైపు 1 (రెండు అంతస్థులవి), (2) 47 యూనిట్లు టైపు 2 (రెండు అంతస్థులవి). దరావతు సొమ్ము రు. 9,000/—

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసునందు 30—12—63 సా. 3 గంటలవరకు తీసికొనబడి తరువాత కొద్దిసేపటిలో బహిరంగముగ తెరువబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరివి మరొకరికి మార్చుకొనరాదు) దిగువ తెల్పినవారినుంచి సెట్టు 1 కి రు 5/-లు చొప్పున (వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారములు టెండర్లు తెరువబడు తేదీని జారీచేయబడవు. ధరావతు సొమ్ము లేకుండ పంపబడు ఏ టెండరుగాని విరాకరింపబడవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్,
(ఇంజనీరింగ్),
వాల్తేరు.

అమ్మకం నోటిఫికేషన్

ఇందుమూలముగ తెలియపరచునది ఏమనగా "లారీ ఏ. డి. ఇ. 1576" (ఫోర్డు 1942 మోడలు) ఈ డిపార్టుమెంటుకు చెందినది బహిరంగ వేలములో అసిస్టెంటు ఇంజనీర్ — హైవేస్, ట్రాన్సుపోర్టు అండ్ మెషినరీ సబ్ డివిజన్, రాజమండ్రి వారిచే 30—12—63 ఉ. 11 గం. కు రాజమండ్రి, టి. అండ్ ఎం. సబ్ డివిజన్, హైవేస్, అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసు ఆవరణలో (పేపర్ మిల్లు సమీపమున) అమ్మబడును.

సర్కారుపాట లారీకి రు. 500— లతో ప్రారంభింపబడును. పాట పెట్టదలచినవారు రు. 125-- అసిస్టెంట్ ఇంజనీర్, హైవేస్ వద్ద వేలంలో పాల్గొనేముందు డిపాజిట్ చేయవలెను. గెలుపొందని పాటదారుల డిపాజిట్లు వేలం అయిపోయిన వెంటనే వాపసు చేయబడును.

సదరు లారీని పై ఆవరణలో ఆఫీసు రోజులలో ఉ. 7—30 గం. నుంచి 11—30 గం. వరకును, మ. 1 గం. నుంచి సా. 5 గం. వరకును బహిరంగంగా తనిఖీ చూచుకొనవచ్చును.

గెలుపొందిన పాటదారు వెంటనే పాట మొత్తములో 25 పర్సెంట్ సొమ్ము చెల్లించి మిగతా సైకము అమ్మకం ఖాయపరచిన 30 రోజులలో చెల్లించవలెను. సదరు విషయము ఆతనికి తెలియజేయబడును.

ఇతర వేలం షరతులు Appendix X of A.P.W.D. code రాజమండ్రి టి.అండ్ ఎం. సబ్—డివిజన్, హైవేస్, అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసులోని నోటీసు బోర్డుమీద చూడ వచ్చును.

"లారీ ఏ.డి.ఇ., 1576 ఫోర్డు 1942 మోడల్"

డివిజనల్ ఇంజనీర్ (హైవేస్),
టి. అండ్ ఎం. డివిజన్, విజయవాడ.

Ad|1777|63-1

శ్రీమతి ఇందిరాగాంధి ఆఫ్రికా పర్యటన

ఢిల్లీ, డిసెంబరు 4— ఆఫ్రికా దేశాలలో మూడు వారాలపాటు మైత్రి పర్యటన జరుపడానికి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 8 వ తేదీన బయలుదేరి వెళ్ళుతున్నారు. కెన్యా, టాంజిబార్ స్వాతంత్ర్యోత్సవాలలో భారతదేశం తరఫున పాల్గొంటారు.

శోభకృతునామ సంవత్సరం
మార్గశిర బహుళ పంచమి
1963 డిసెంబరు 5, గురువారం
...

మొట్టమొదటి పాఠం

నీవు మొట్టమొదట నేర్చుకొనవలసిన పాఠమిదే: బయటనుండి దేనిచేతను నీవు అశక్తుడవు కాకుండా నిశ్చయము చేసుకో. ... నీ కాళ్ళమీదనే నిలబడు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబరు 5, గురువారం

దేశభాషాధ్యాపకుల జీతాలు

దేశభాషాధ్యాపకుల జీతాల స్కేళ్ళను సవరించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు రాష్ట్ర అసెంబ్లీలో వాక్రుచ్చారు. ఈ పరిశీలన ఫలితంగా రాష్ట్రంలో దేశభాషాధ్యాపకుల వేతన ప్రమాణం సముచిత స్థాయికి పెరగగలదనే ఆశిస్తున్నాము.

స్వరాజ్యం సిద్ధించిన తరువాతకూడా దేశభాషలను, వాటిని బోధించే ఉపాధ్యాయులను చిన్నచూపుచూచే అలవాటు తప్పకపోవడం విచారకరమే. కట్టుబడి భాషాశాస్త్రాలను సాధించుకొన్న పిమ్మట సైతం యీ పాతగాడిలోనే దేశభాషాబోధ కొనసాగుతూ ఉండడం మరింత హాస్యాస్పదం.

ఉగ్గుపాలతో నేర్చుకొనే తల్లిభాషకైనప్పటికీ సుశిక్షణ అవసరమే. మాతృభాషేకదా అని అశ్రద్ధచేస్తే, ఆ భాషలో బాలుర పరిజ్ఞానం కడుశోచనీయంగా తయారవుతుంది. భాషాశుద్ధి ఎరిగిన పండితులు బోధిస్తే తప్ప, వారి మాతృభాషాజ్ఞానమైనా సమ్యగ్వికాసం చెందనేరదు.

ఉన్నత స్థాయిలో కూడా సకల శాస్త్రాలు మాతృభాషలో బోధించబడాలని ఒకప్రక్క మనం అభిలషిస్తున్నాము. కాని, ఆ భాషను మంచి కట్టుదిట్టంగా చిన్నప్పటినుంచీ నేర్పటానికి మాత్రం తగిన ఏర్పాటులు చెయ్యడంలేదు. పునాది గట్టిది పడకపోతే అపైన అంతస్థులతో సౌధం ఎలాలేస్తుంది?

యోగ్యులైన ఉపాధ్యాయుల ద్వారా మన పాఠశాలలలో బాలురకు భాషాబోధ చేయించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. జీతాల స్కేళ్లుగిడస బారిఉంటే యోగ్యులైన వారిని యీ వృత్తిలోనికి ఆకర్షించడం పొసగదు. దేశభాషాధ్యాపకులకు తక్కువ వేతనా లివ్వడం మనలను మనం అగౌరవించుకోవడమే కాక మనకు మనం అపకారం చేసుకోడం అవుతుందని కూడా అనాలి.

మన సంస్కృతికి మూలకందమైన సంస్కృతం, మన భారతజాతీయ భాషగా చలామణి కావలసిఉన్న హిందీ,— వీటిని బోధించే ఉపాధ్యాయులకు కూడా తుల్య గౌరవమే యివ్వాలి. మన జాతి సుసంపన్నం కావడానికి వీరందరి సహకారమూ అవసరమే. ప్రతి విద్యాలయంలోనూ ఈ రెండింటినీ బోధించే ఏర్పాట్లు కూడా విధిగా చేసితీరాలి. ఈ అధ్యాపకుల కిచ్చే జీతాలుసైతం ఆకర్షణీయంగా ఉండడం అవసరం.

పాఠశాలలకు భవనాలు, ఇతర పరికరాలు ఉండడం అవసరమనే మాట వాస్తవమే. కాని, అంతకంటె అవసరమైనవారు అధ్యాపకులు తగిన వేతనాలిచ్చి సరియైన అధ్యాపకులను ఏర్పాటు చేసుకోడానికి ప్రాధాన్య మీయకుండా, భవనాలకూ ఇతర పరికరాలకూ వెచ్చించేదంతా వృథా వ్యయమే అవుతుంది. విద్యానిధులలో విశేషభాగం అధ్యాపకులకొరకు వినియుక్తం కావడమే అపేక్షణీయం. తగిన వేతనాలతో వారి నుత్సాహపరచి, విద్యావ్యాప్తికి పూనుకునే పక్షంలో పర్యవసానాలు సైతం అందుకు చక్కగానే ఉపయోగపడగలవు.

దేశభాషాధ్యాపకులకు జీతాలు పెంచడమనే సమస్య వచ్చేసరికి, డబ్బు చాలదనే మాటే మొట్టమొదటగా అడ్డువస్తుంది. ఇందుకొరకు విద్యానిధులను పెంచగలిగితే మంచిదే. కాని, అలా వాటిని పెంచలేకపోయినంత మాత్రాన అధ్యాపకుల జీతాలను పెంచే సమస్య అటుగున పడిపోవడానికి వీలులేదు. భవన నిర్మాణాదికంపై ఖర్చులను తెగగోసైనా వారి జీతాలను వృద్ధిచేయడం అత్యంతావశ్యకం. పుష్కలంగా ధనం ఒనగూడినప్పుడు, గొప్ప గొప్ప భవన నిర్మాణ ప్రయత్నాలు అటుమీద చేయవచ్చు.

భారత భాగ్య సంపదకు భాష, కార్య సమైక్యత అవసరం

ప్రచారకుల శిక్షణా శిబిరంలో ప్రచారమంత్రి శ్రీ సిన్హా హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 4— "ప్రజల జాతీయ దృక్పథం అభివృద్ధి చెందాలంటే, ప్రచార ఉద్యోగులు సదా ప్రజలకు బోధ చేస్తూ ఉండాల" ని రేడియో సమాచారమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా అన్నారు.

ఉత్తర మండల ప్రచారకుల శిక్షణ శిబిర సమావేశాలను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సిన్హా ఇలా అన్నారు: "భారతదేశం విభిన్నంగా, సౌభాగ్యవంతంగా ఉండాలంటే భాష సమైక్యత అనే అంశాలను విస్మరించి నేర్చుకోవాలి. చైనా దురాక్రమణ యుద్ధంలో ... దేశ రక్షణ బాధ్యత ప్రముఖంగా సైన్యానిదే అయినా, ఈ యుద్ధప్రపంచంలో ... ప్రతి ఒక్కరూ చేయుతగు సహాయం ఉంటోంది.

"ముఖ్యంగా ఉత్పత్తి పెరగాలి. సైనికులతో సమానంగా కృషిచేసి ఎక్కువ ఉత్పత్తి చేయాలి. ప్రజల ధర్మమంతటా పెరగాలి. ... ప్రజల కర్తవ్యాలను ... ప్రచారం అవసరం.

"ప్రచారం అనేది తోటకు ఒక తరహాగా ఉండాలి. ... కేవలం ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు తెలియజేయడమే ప్రచారకుల విధి కాదు. వారికి తెలియజేయటం, వారిని విద్యావంతుల చేయుటం రెండూ అవసరమే. వృత్తుల దృక్పథమే మారాలి. వినరి బాధ్యత వారు గమనించి, దేశ అవసరాలను తృప్తి చేయాలి. అందుకు ప్రచారం అత్యవసరంకదా ?"

ఈ సందర్భంలో రాష్ట్రీక శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. ... ప్రచారకులకు ఇలా హితబోధ చేశారు. "ప్రజలలో ... ప్రజాశీకులు ప్రచారం చేయండి. అప్పుడే ప్రజాశీకును సత్వరం అమలు పరచటం సాధ్యం అవుతుంది. ... అలాగే వ్యవసాయాభివృద్ధి అవసరం. ప్రజలను చైతన్య వంతులను చేయడం మీ బాధ్యత."

ఆహారమంత్రి పదవీకాలం

శ్రీ జైన్ చమత్కారం

ఢిల్లీ, డిసెంబరు—4 భారత దేశంలో ఆహార మంత్రి పదవీకాలం సరాసరిని మూడు సంవత్సరాలకు కొద్ది తక్కువ. బ్రిటన్‌లో రెండుంబాతిక సంవత్సరాలు అని ఆహారశాఖ మాజీ మంత్రి శ్రీ ఏ. పి. జైన్ లోక్ సభలో నిన్న తెలిపారు.

తను ఆహార మంత్రిగా ఉన్నప్పుడు బ్రిటన్ ఆహార మంత్రి శ్రీ హీత్‌తో ఈ సంభాషణ జరిగిందని శ్రీ జైన్ వివరించారు.

శ్రీ హీత్: మంత్రివర్గ దేశంలోకెల్లా అత్యధికంగా చిక్కులు వచ్చిపడ్డ శాఖ మీదే అనుకొంటాను.

శ్రీ జైన్: భారతదేశంలో స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ఆహార మంత్రులు నలుగురు మారారు. భారతదేశంలో ఆహార మంత్రి పదవీకాలం సరాసరి మూడు సంవత్సరాలకంటే కూడా తక్కువ.

శ్రీ హీత్: బ్రిటన్‌లో రెండుంబాతిక సంవత్సరాలు మాత్రమే.

శ్రీ పాటిల్ అయినా కొంతకాలంపాటు ఆహార శాఖ మంత్రి పదవిలో ఉంటారనుకొన్నాను (శ్రీ జైన్ అన్నారు. కాని వారు సరాసరి పదవీకాలం లోగానే తొలగిపోవలసి వచ్చింది.

శ్రీ త్యాగి:— ప్రస్తుత మంత్రికి (సర్దార్ స్వరణ్ సింగ్) ఇది వర్తింపదనుకొంటాను.

శ్రీ జైన్: వారు దీర్ఘకాలం ఉండాలని ఆశిస్తున్నాను. వారు ఈ పదవిలో చేసిన పద్ధతి శుభ సూచకంగా ఉన్నది.

చైనా నాయకులతో డా॥ బెనర్జీ సమావేశం

పెకింగ్, డిసెంబరు 4—పెకింగ్‌లో దౌత్యోద్యోగం ముగించుకొని వస్తున్న భారత కౌన్సలర్ డా: పి. కె. బెనర్జీ నిన్న చైనా ప్రధాని చౌ ఎన్ లై ను కలుసుకొని గంటసేపు సంభాషించారని దౌత్యాలయోద్యోగులు తెలిపారు.

చైనానుంచి వచ్చేస్తున్నందున, మామూలు మర్యాదగా డా: బెనర్జీ, ప్రధాని చౌ ఎన్ లై ను కలుసుకొన్నారే తప్ప పెద్ద విశేషమేమీ లేదని అనుకొంటున్నారు. దౌత్యోద్యోగులు వివరాలేమీ తెలుపలేదు. ఉభయులకూ సంబంధిత విషయాలపై సంభాషించారని మాత్రం తెలిపారు.

డా: బెనర్జీ డిసెంబరు 13 న వాషింగ్టన్ భారత రాయబార కార్యాలయ మంత్రిగా కొత్త ఉద్యోగంలో చేరుతున్నారు.

గతవారం డా: బెనర్జీ చైనా విదేశాంగ మంత్రి శ్రీ చెన్‌యీ విశ్రాంతి తీసుకోడానికి దక్షిణ చైనాకు వెళ్ళేముందు ఆయనను కలుసుకొని వీడ్కోలు చెప్పి ఉన్నారు.

తెలుగు-కన్నడ ద్విభాషా నిఘంటువు

మైసూరు, డిసెంబరు 4— తెలుగు-కన్నడ ద్విభాషా నిఘంటువును తయారు చేయడానికిగాను విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ మండలివారు మైసూరు విశ్వవిద్యాలయ తెలుగు భాషాశాఖాధ్యక్షులు విద్వాన్ కె. సుబ్బరామప్పకు రు. 1500 ఆర్థిక సహాయం చేశారు.

ఇళ్ల కేటాయింపులో ప్రభుత్వ విధానం

రాజ్యసభలో విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 4—వ్యక్తులకు ఇళ్ల కేటాయింపులో ప్రభుత్వ విధానాన్ని గురించి రాజ్యసభలో అన్ని వర్గాల సభ్యులు నేడు తీవ్రంగా విమర్శించారు.

కాశ్మీర్ ప్రస్తుత ప్రధానికీ, మాజీ ప్రధానికీ న్యూఢిల్లీలో ఇళ్ళు కేటాయించినట్లు సభలో ప్రకటించారు.

ఫిరోజ్‌ఖాన్ ప్రకటనపై ప్రతిపక్షాల కోపం

ప్రతిపక్షాలు శ్రీ నెహ్రూకు వ్యతిరేకంగా విదేశాలలో ప్రచారం చేస్తున్నాయని ఫిరోజ్‌పూర్‌లో పంజాబ్ మంత్రి శ్రీ మోహన్‌లాల్ చేసిన ప్రకటన ప్రతిపక్షాలకు కోపాన్ని తెప్పించినది.

కేంద్ర ఉద్యోగులకు కరువుభత్యం పెంచే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

భార్యను చంపి పోలీసు స్టేషన్‌కు వెళ్ళిన వైనం

కాళహస్తి, డిసెంబరు 4— కాళహస్తి వద్ద వున్న అగ్రహారంలోని లోహపు కర్మాగార కార్మికుడు తన భార్యమునెమ్మను కత్తితో పొడిచి రక్తం చూచిన తోడనే దిగ్గున చెంది పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

స్థానిక పోలీసులు ఆతనిని ఆరెస్టుచేసి, కత్తిని స్వాధీనపరచుకొని దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. (మ. వి.)

చైనా ప్రధాని పాక్ అధ్యక్షుని పర్యటనల అసలు కీలకం

తమ నాయకత్వంలో బాండుంగ్ సమావేశాన్ని జరపటానికి ప్రయత్నాలు

కొలంబో, డిసెంబరు 4— ఒకే సమయంలో పాకిస్తాన్ అధ్యక్షుని సింహళ ప్రయాణం చైనా ప్రధాని అరబ్ ప్రయాణం ఏర్పాటు చేసుకోవడంవల్ల, ఈ ప్రయాణాలకు, సింహళ ప్రధాని, అరబ్ అధ్యక్షుడు కలిసే ఏర్పాట్లు చేసిన బాండుంగ్ సమావేశాలకు సంబంధం ఉన్నట్లు తోస్తున్నది. చైనా పాకిస్తాన్ దేశాలు రెండూ బాండుంగ్ సమావేశాలలో పాల్గొంటాయి, బహుశా ఆ సందర్భంలోనే ఈ ప్రయాణాలు ఏర్పాటు చేసుకొని ఉంటారని తెలుస్తున్నది.

సింహళ, అరబ్ దేశాలు నడుస్తున్నా, రెండో బాండుంగ్ సమావేశం పంటితమయ్యే దేశాలసమావేశంపై పోటీ ఏర్పాటు చేయాలని ప్రయత్నించాయి. అందులో చైనా, పాకిస్తాన్ దేశాలు హిల్గానిక పోషిస్తున్నట్లు మొదట భావించటం జరిగింది.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విదేశ వ్యవహార నిపుణులతో సహా సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకేతో ముఖ్యంగా బాండుంగ్ సమావేశాన్ని గురించే చర్చిస్తారని తెలుస్తున్నది. అయూబ్ బండారునాయకేలు సమావేశంలో చర్చించవలసిన విషయాలు రాజకీయ నిపుణులు నిర్ణయిస్తున్నారు.

అయూబ్‌ఖాన్ తాను శ్రీమతి బండారునాయకేతో జరిపే చర్చలలో కాశ్మీర్ విషయం కూడా ప్రస్తావిస్తారట. ఇంతవరకు సింహళం ఆ విషయంలో తటస్థంగా ఉంటున్నది.

ఒక పక్షం రోజుల క్రితం కొలంబోలో జరిగిన కామన్వెల్తు సమావేశాలకు హాజరైన పాక్ ప్రతినిధివర్గం రేడియో సింహళంలో ఆగ, భారతదేశం చేస్తున్న యుద్ధసన్నాహాలు, పాకిస్తాన్‌కే కాకుండా, సింహళం వంటి చిన్న చిన్న దేశాలకు కూడా ఆసియాలో ప్రమాదమేనని అన్నారు. పాకిస్తాన్ అధ్యక్షునితోపాటు, విదేశాంగ మంత్రి భుట్టోకూడా, అనేక విషయాలు అధ్యక్షుని తరపున చర్చిస్తారు. కార్యక్రమం ఇంకా నిర్ణయం కాలేదు. డిసెంబరు 15న అయూబ్ వెళ్ళిపోయినా భుట్టో మాత్రం మరికొంతకాలం సింహళంలోనే ఉంటాడట.

కెయిరోలో భారత రాయబారి శ్రీ అలిం హుస్సేన్ అరబ్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ హుస్సేన్ జుల్ఫికార్‌సాబ్రీని కలుసుకుని మాట్లాడారు. ఈ మధ్యనే శ్రీ అలిం హుస్సేన్ ఢిల్లీ నుండి తిరిగి వెళ్ళారు. రెండవ తటస్థ దేశాల సభ్య భారతదేశం వైఖరినిగురించి శ్రీ జుల్ఫికార్ సాబ్రీ చెప్పివుంటారని తెలుస్తోంది.

ఇండొనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో త్వరలో కెయిరో రానున్నట్లు తెలిసింది. బహుశా శ్రీ సుకర్నో, రెండవ ఆసియా ఆఫ్రికా దేశాల సమావేశం విషయమై నాసర్‌ను ఒప్పించడమో ఒత్తిడిచేయడమో జరుగుతుందని రాజకీయ వర్గాల ఊహ.

చంద్రుని జన్మ రహస్యం

స్పుత్నిక్‌లు తెలిపిన విశేషాలు

మాస్కో, డిసెంబరు 4— మన భూమికి "ఉపగ్రహం"గా ఉన్న చంద్రుని గురించి తెలుసుకోవలసిన రహస్యాలు చాలా వున్నాయి. సోవియట్ స్పుత్నిక్‌లు, లూనిక్‌ల ద్వారా ఇటీవలి కొన్ని రహస్యాలు తెలిశాయి. శాస్త్రజ్ఞులు ఇదమిత్థమని చెప్పజాలని విషయాలింకా కొన్ని వున్నాయి. అందులో చంద్రుని పుట్టుకను గురించిన దొకటి. ఈ సోవియట్ శాస్త్రజ్ఞుడు యూరియాకోవ్‌లేవ్ తెలిపారు.

సూర్య కుటుంబానికి చెందిన కొన్ని గ్రహాలకు వాటి స్వంత ఉపగ్రహాలున్నాయి. కాని చంద్రుడు అలాంటివాడు కాడు. మొదటిది: చంద్రుడు భూమికి చాల దగ్గరలో వున్నాడు. తరువాతది: ఇతర గ్రహాలతోనూ ఉపగ్రహాలు వాటి అర్ధీగ్రహాలకు వున్న సంబంధంలో భూమికీ చంద్రునికీ వున్న సంబంధాన్ని పోల్చిచూస్తే, చంద్రునిలో వున్న పదార్థమూ, దాని పరిమాణమూ ఎక్కువే. మరో విషయం ఏమిటంటే, చంద్రునిలో ఒకవైపే ఎప్పుడూ భూమికేసి తిరిగి వుంటుంది.

చంద్రుడు ఒకప్పుడు భూమిలో ఒక భాగమేనని, అది విడిపోయి వేరే ఉపగ్రహంగా ఏర్పడిందని, ఆ విడిపోయినచోట ఏర్పడిన గుంటే పసిఫిక్ సముద్రం ఉండని చెప్పే పాత సిద్ధాంతం ఒకటి వుంది. ఇది సరికాదనడానికి కొన్ని తిరుగులేని గణిత శాస్త్ర అభ్యంతరాలు ఉన్నాయి.

స్వతంత్రంగానే ఏర్పడివున్న చంద్రగ్రహాన్ని భూమి ఆకర్షించి "పట్టుకుంది" నే సిద్ధాంతం కూడా వుంది. ఇది జరగాలంటే ఖగోళశాస్త్రం ప్రకారం మూడు గ్రహాలుండాలి. అంటే, భూమితోపాటు మరో ఇద్దరు చంద్రులుండాలి. ఆ రెండు చంద్రులలోను ఒకరు తమ ఇష్టం వచ్చినట్లు అడ్డదిడ్డంగా తిరగకుండా ఒక నిర్దిష్ట వర్తులం ఆర్బిట్ లోకి ప్రవేశించాలి. ఒక స్వతంత్ర గ్రహాన్ని భూమి తన ఉపగ్రహంగా చేసుకోవాలంటే ఇలాగే జరగాలి.

అలా అయినప్పటికీ, చంద్రుడసలు ఎక్కడి నుంచి వచ్చాడు? ఈ సమస్య సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్ర ఏకాడమీకి చెందిన భూగోళ భౌతికశాస్త్ర సంస్థవారిని ఆకర్షించింది. ఆ సంస్థలో పని చేసే యూజెనియా రస్కోల్ అనే శాస్త్రవేత్త చెప్పే సిద్ధాంతం ప్రకారం, భూమి చుట్టూ తిరిగే బుల్లిబుల్లి ఉపగ్రహాల గుంపునుంచే చంద్రుడు ఏర్పడి వుండాలి. ఆ గుంపులో కొన్ని కలిసి ఒకటై మిగతావాటిని కూడా తనలోకి ఆకర్షించుకుంటూ క్రమంగా చంద్రునిగా తయారై వుండాలి.

దీని ప్రకారం భూమి ఏర్పడిన కొంతకాలం తరువాతనే చంద్రుడు ఏర్పడి వుండాలి. శాస్త్రజ్ఞుల అంచనాల ప్రకారం భూమి, ఇప్పుడున్న పరిమాణంలో సగం వున్నప్పుడు చంద్రుడు జన్మించాడు. ఇది సరియైతే చంద్రుడునికి భూమికి వయస్సులో తేడా 20 కోట్ల సంవత్సరాలు వుండి వుండాలి. పుట్టినప్పుడు చంద్రుడు భూమికి ఇప్పుడున్న దూరంకంటే పదింతలు దగ్గరగా వుండాలి. అప్పుడు చంద్రుడు భూమిమీద కలిగించే సముద్రపు పోటు పాట్లూ ఆ పోటుపాట్ల మూలంగా కలిగే రాపిడి, వీటన్నిటి ఫలితంగా శక్తి కొంత తగ్గి చంద్రుడు క్రమంగా భూమికి దూరమైపోయాడు.

ఈ సిద్ధాంతానికి కూడా కొన్ని అభ్యంతరాలున్నాయి. ఇదే సరియైతే చంద్రుడు భూమి కూడా ఒకే రకమైన నిర్మాణం కలిగి వుండాలి. కాని అలా లేదు. రెండింటి మూల పదార్థాలలోని వ్యత్యాసం వుంది. అందుమూలంగా వాటి కేంద్రాలలో వుండే వత్తిడి కూడ వేరుగా వుంది. దీనినిబట్టి భూమియొక్క నిర్మాణం రీత్యా, దానిచుట్టూ వుండే సహజమైన ఉపగ్రహాల నిర్మాణంలోనూ తేడా వుండని చెప్పవచ్చు.

చంద్రుని పుట్టుకను గురించిన యీ సిద్ధాంతం ఇంకా రుజువు కావలసి వుంది. ముందు ముందు జరిగే పరిశోధనలు దాని రుజువుచేయాలి.

మంత్రిమండలి సమావేశాలకు సభాపతికూడా హాజరుకావాలి

అవసరకాలంలో ప్రభుత్వం సాగించే నిమిత్తం అమెరికా అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 4— అమెరికా ప్రతినిధిసభ సభాపతి, ప్రభుత్వ మంత్రాలోచన సమావేశాలలో ముఖ్యమైనవాటికన్నిటికీ హాజరుకావాలనీ, అలా అయితే అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వం ఆగకుండా కొనసాగించే వీలుంటుందనీ అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ నిన్న ప్రకటించారు.

అమెరికా రాజ్యాంగ చట్ట రీత్యా ఉపాధ్యక్షుడు లేని సమయంలో అధ్యక్షుడు జాన్సన్ ఏకారణం చేతనైనా అధ్యక్ష విధులు నిర్వహించే ఆస్కారం లేని సమయంలో, ప్రతినిధుల సభ సభాపతి అధ్యక్ష పదవిని నిర్వహించవలసి ఉంటుంది.

అమెరికా ఉపాధ్యక్షుడుగా ఉంటూ వచ్చిన శ్రీ లిండన్ జాన్సన్, కెన్నెడీ మృతివల్ల, స్వయంగా అమెరికా అధ్యక్షుడు కావటం వల్ల, ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి ఉపాధ్యక్షులు లేకపోవటం తటస్థించింది. అందుచేత సభాపతియే ప్రభుత్వ మంత్రుల ముఖ్య సమావేశాలన్నిటిలోనూ పాల్గొని స్వయంగా వ్యవహారాలతో సన్నిహితత్వం కల్గిఉండటం మంచిదని అధ్యక్షుడు జాన్సన్ ఈ ప్రకటన చేసినట్లు వాషింగ్టన్ అధ్యక్ష భవన ఉద్యోగులు అధ్యక్ష ప్రకటన చదివి వినిపించారు. జాతి భద్రత సమస్యలు, ఇతర ముఖ్య ప్రభుత్వ విధానాలతో సభాపతికి పరిచయం ఏర్పడేందుకు సభాపతి మంత్రివర్గ సమావేశాల్లో ఉండటం ఉచితమేనని అధ్యక్షుడు జాన్సన్ వివరించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరా

నార్వే ప్రతిపాదనపై భద్రతా సంఘంలో ఓటు

సమితి, డిసెంబరు 4— ఏర్పడ ప్రపంచ రాజ్యాలూ, దక్షిణాఫ్రికాకు ఆయుధాలను ఆయుధోత్పత్తికి ఆయుధ నిర్వాహణకు పరికరాలను తదితర సైనిక సరంజామాను సంపిరా చేయటం ఆపివేయ వలసిందిగా కోరుతూ నార్వే చేసిన తీర్మానంపై 'నేటి రాత్రి భద్రతా సంఘంలో వోటింగ్ జరుగనున్నది.

ఈ తీర్మానం కేవలం సలహా మాత్రమే. దక్షిణాఫ్రికాలో ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను తప్పించి, ప్రజలందరికీ మానవ హక్కులను సమకూర్చకలిగేందుకు సమితి ఏమి చేయవలసి ఉంటుందో పర్యాలోకించేందుకు ఒక నిపుణుల 'స్టడీ' సంఘాన్ని ఏర్పరచాలని కూడా ప్రతిపాదనలో తెలిపారు. దక్షిణాఫ్రికాలో శాంతంగా సమితి మానవ హక్కుల చట్టం అమలులోకి రాగలిగేందుకై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, ఈ పరిశీలక సంఘంతో సంప్రదించాలని నార్వే ప్రతిపాదనలో ఆహ్వానాన్ని కూడా పొందుపరిచారు.

నిన్నటి భద్రతా సంఘ సమావేశాలు రెండింటిలోనూ ప్రతిపాదనలో ప్రత్యేక సంఘ నియామకం ఏర్పాటు, ఘనా, మొరాకో, సోవియట్ రష్యా ప్రభృతులు ఏ మాత్రమూ ఆసక్తి చూపక ఊరకున్నారు.

సోవియట్ ప్రతినిధి మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా పౌరులే, తమ తమ అభిప్రాయాలను తెంచి, జాతి విద్వేష నిర్మూలన అనంతరం తమ కెట్టి సంఘ పరిస్థితి కావాలో స్వయంగా నిర్ణయించుకోవలసి ఉంటుందనే, సమితి ఏ సంఘ స్వరూపాన్ని తానే భావించి వారిపైకి పెట్టరాదని, శాంతి సౌఖ్యం కల్పించుకొని ఆ విషయంలో సలహానీయటంగాని భావ్యం కాదని అన్నారు.

ప్రతిపాదనకు మొత్తంమీద అనుకూలంగా వోటు చేస్తామన్న మొరాకో, పరిశీలక సంఘ నియామకం విషయంలో తమకు అభ్యంతరాలు కొన్ని ఉన్నవి. ఒకవేళ పరిశీలక సంఘమే దక్షిణాఫ్రికా విధానము జరగాలని సూచించినా అట్టి సూచనకు యిటువంటి వానికి తాము అంగీకరించజాలమని స్పష్టపరిచారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధులు, పాశ్చాత్య వర్గాలు చాలవరకు ఆపును అనుకూలంగానే ఉంటుందని భావిస్తున్నారు.

సహకార చట్టం

(1 వ పేజీ తరువాయి)

ఈ శాసనంవల్ల ప్రభుత్వ వర్గాల ఇష్టాయిష్టాల మేరకు సహకార సంస్థల రిజిస్ట్రేషను కాపాడుకోవటానికి వీలు కల్పించుకోవటం జరిగిందని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు. సహకార సంస్థలపై ఉద్యోగుల అదుపు ఉండరాదని ప్రధాని శ్రీ నెహ్రూ కూడా విమర్శించినా, ఈ శాసనంలో హెచ్చుగా అధికారాలు యివ్వటం చాల విచారకరంగా వున్నదని వారన్నారు.

సహకార సంస్థలకు సంబంధించిన హెచ్చు అవకతవకలను ఎదురిస్తూ మంత్రి త్వరగా విచారణ జరిపించాలని శ్రీ పంకా సత్యనారాయణ (క) అన్నారు.

ఈ చట్టంలోని అంశాలను ప్రజలపై రుదిబండవలె మోపకుండా, అమలు జరుపటంలో ప్రభుత్వం చాల ఉదారభావాలను చూపాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

సహకార సంఘాలపై పర్యవేక్షణ ఉద్యోగుల నియమించే హక్కు రిజిస్ట్రారుకు కలుగజేయటంకన్నా, ప్రభుత్వమే సహకారంలో అనుభవజ్ఞులైన వారిని ఒక ప్రత్యేక వర్గంగా ఏర్పాటు చేయాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఒక సవరణ తీర్మానం చేశారు.

సహకార సంస్థలకు సహాయకారులుగా ఉండేందుకు పర్యవేక్షణ సిబ్బందిని నియమించేందుకు అంశాన్ని పొందుపరచాలని మంత్రి సమాధానం చెప్పారు.

సహకార సంస్థల రికార్డులు, లెక్కలు తనిఖీ చేసే అధికారం విస్తరింపజేయాలని కోరుతూ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈ విధంగా చేయటం సరికాదని, తనకు సంబంధించిన లెక్కలు తప్ప, ఇతరుల లెక్కలను చూచే అధికారం సభ్యులకు ఉండరాదని మంత్రి అన్నారు.

సహకార సంఘాలపై కోర్టు లకు అధికారం లేకుండా చేసే మరొక అంశాన్ని తీసివేయాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం కోరారు. సహకార సంస్థలతో అనవసర వంతులు ఉత్పన్నమవకుండా చేయటానికి ఈ విధంగా చేశామని మంత్రి అన్నారు.

ఈ విధంగా ప్రతిపక్షాల సభ్యులు సమర్పించిన సవరణ తీర్మానాన్ని వీగి పోయాయి.

రాష్ట్ర పరిశ్రమల మండలి పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, డిసెంబరు 4— రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. దాని ఫలితంగా ఈ క్రింది డైరెక్టర్ల కాలపరిమితి మరొక సంవత్సరం పొడిగించారు.

అధికారులయిన డైరెక్టర్లు:— రాష్ట్ర పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. కె. రావు (ఉపాధ్యక్షుడు). ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. అబ్బాస్, పారిశ్రామిక వాణిజ్య శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎల్. పోద్దార్.

అనధికారులు:— శ్రీ ఎ. రామస్వామి, శ్రీ మట్టి మురారి, శ్రీ రాజారామభగత్, శ్రీ జయచంద్ లోకనాథ్.

శాసనసభలో వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లు

తెలంగాణా ప్రాంతానికి $\frac{2}{3}$ భాగం సీట్లు కేటాయింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 4— తెలంగాణా ప్రాంతం వారికి 2/3 సీట్లు కేటాయిస్తూ రాజేంద్రనగర్‌లో స్థాపించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును వ్యవసాయశాఖామంత్రి శ్రీ అనూరి బలరామరెడ్డి శాసనసభలో ప్రతిపాదించారు.

రాష్ట్రంలోని రైతుల ఆర్థిక స్తోమతు పెరుగుటానికి వీలుగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే నిమిత్తం ఈ శాసనాన్ని రూపొందించామనీ పలువురు సభ్యులు చేసిన సూచనలను సెలెక్టు సంఘం స్థాయిలో పొందుపరచటం జరిగిందనీ మంత్రి అన్నారు.

బిల్లు సంగ్రహస్వరూపం

విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం, ఇతర విశ్వవిద్యాలయాలవద్ద ఋణాలు తీసుకోవచ్చు. ఈ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షుడు విధిగా యాజమాన్య సంఘం సభ్యుడుగా ఉండాలి. అవసరమైనప్పుడు విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షుని తొలగించే వసతి వుంటుంది. యాజమాన్య మండలి సభ్యుల సంఖ్య 18కి విస్తరించారు. ఇందులో 4 శాసనసభ్యులు, ఇద్దరు శాసన మండలి సభ్యులు ఉండేలాగు నియమించారు.

ఈ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌లో వున్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికీ ప్రాతినిధ్యం కల్పించారు. తెలంగాణా ప్రాంతం వారికి 2/3 భాగాలస్థానాలను కేటాయిస్తూ, మిగత స్థానాలను ఆంధ్ర ప్రాంత విద్యార్థులకుయిస్తున్నప్పటికీ సూచనలకు తెలంగాణా ప్రాంతీయ సంఘం తమ సుముఖత తెలియజేసింది.

ఈ విద్యార్థుల ప్రవేశ నిబంధనలు ఈ విధంగా పున్నందున ఈ సంస్థ రాష్ట్రానికంతటికీ సంబంధించినదిగా భావించరాదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

సభాపతి: మధ్యలో జోక్యం కల్పించుకోరాదు. చర్చల సందర్భంలో మీకుతోచిన సూచనలు చేయండి.

ఈ విశ్వవిద్యాలయానికి అవసరమైన రు. 1½ కోట్లకు కేంద్రం రు. 1 కోటి మాత్రమే మంజూరు చేసింది. మిగత ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చుకోవాలి. అవసరమైన సామగ్రి సరఫరా చేయుటానికి అమెరికా సమ్మతించింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తూ ఆర్థిక సహాయాన్ని తీసుకోవటానికి గ్రామీణ విశ్వవిద్యాలయమని పేరుపెట్టడం నిరాధారమైన చర్యగా ఉంటుంది.

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుని నియామకాని గురించి అన్ని రాష్ట్రాలలోనూ విధానాలు ఒకే విధంగా ఉండేలాగు కేంద్రం శాసనంచేయనున్నది కేంద్ర సూచన మేరకు ఈ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకం జరుగుతుంది.

ఈ విశ్వవిద్యాలయంలో నియుక్తులుకానున్న ఉపాధ్యాయులకు ఎన్నికలలో కాకుండా ప్రభుత్వం నియమిస్తుంది. విశ్వవిద్యాలయం ఇప్పుడు ప్రారంభిస్తున్నందున ఎన్నికలు జరిపిస్తే ఇదే తత్వం ప్రబలుతుందని మంత్రి సమర్థించుకొన్నారు.

ప్రస్తుతానికి రాష్ట్రంలోని పశువైద్య వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మాత్రం అనుబంధంచేస్తున్నారు. పరిశీలన ప్రయోగ కేంద్రాలను భవిష్యత్తులో అనుబంధ సంస్థలుగా చేయనున్నారు.

ఈ విశ్వవిద్యాలయాన్ని స్థానిక విశ్వవిద్యాలయంగా చేయాలని శ్రీ శ్రీకృష్ణ (క) అన్నారు.

మిగతా దేశంతో భావసమైక్యత

గోవా వారికి శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

పాంజిం, డిసెంబరు 4—గోవా ప్రజలు మిగతా దేశప్రజలతో పూర్తి భావసమైక్యత కుదుర్చుకోవాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

మార్గోలో ఎనికల సభ ఒకదానిలో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఇంకా ఇట్లా అన్నారు: 'మిగతా దేశంతోపాటు సమంకావడానికై గోవా ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలి.'

"ఈ కృషినుంచి గోవా ప్రజల దృష్టిని మరొకవైపుకు మరల్చడానికై ఎవరు ప్రయత్నించినా క్షమించరాని నేరమే అవుతుంది.

"దేశం ప్రస్తుతం ఇద్దరు శత్రువులను ఎదుర్కొంటున్నది. మొదటిది దారిద్ర్యం. రెండవది సరిహద్దులో విరోధి. ఈ రెండు శత్రువులనూ ఎదుర్కొనడానికై ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి.

"మహారాష్ట్రలో గోవా విలీనం చేసే విషయమై గోవా ప్రజల అభీష్టం ప్రకారమే పరిష్కరించడం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు హామీ ఇచ్చారు.

బంగారం నగలపై పరిమితి

(1 వ పేజీ తరువాయి)

లని సూచించారు. అధికోత్పత్తులకు ప్రోత్సాహకరంగా పునరావాస కృషిలో ఋణాలు ఇవ్వటం పథకంలో ముఖ్యాంశంగా ఉండాలనీ, సాధ్యమైనంతవరకు స్వర్ణకారులకు ప్రస్తుతమున్న ప్రాంతాలలో గాని లేక అతి సమీపంలో గాని వృత్తుల కల్పనకు ప్రయత్నించాలనీ సూచించారు.

పునరావాస కృషికి కావలసిన ఆర్థిక మొత్తాలను సరిగా అంచనా వేయగల్గటం చాలా కష్టమయినా, దాదాపు రు. 20 కోట్లు, పరిమితవరకైనా ప్రభుత్వం ఖర్చుచేయవలసి ఉంటుందని, పరిస్థితులను గమనించుకొంటే, ఫలితాల దృష్ట్యా ఈ ఖర్చు ఒక లెక్కలోనిదికాదని న్యాయమే ఆ నివేదికలో తెలిపారు.

స్వర్ణకారులకు ఇతర వృత్తులు కల్పించటానికి ప్రాముఖ్యం ఇయ్యటమే సమస్యకంతకూ కీలకప్రాయమని అభిప్రాయం వెలిబుచ్చారు. స్వర్ణనియంత్రణవల్ల చెందిన అసంతృప్తిని తీర్చేందుకు ఇది ముఖ్యవిధానమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉదారంగా, సజావుతీతో శీఘ్రవ్యవహారం జరపటం అత్యవసరమని తెలిపారు.

నగలుకాని ఇతర బంగారం కలవారివద్దనున్న బంగారం బయటికి తీయించటంలో ప్రభుత్వం ఇంకా తీవ్ర చర్యలతో కృషిజరపాలని నివేదికలో సూచించారు. బంగారం బయటపెట్టని ఇతర వ్యక్తులను కూడా వెంటనే శోధించి శిక్షించటం జరగాలన్నారు.

ఒక పరిమితిని మించని వ్యక్తులవద్ద బంగారు నగలుఉంచుకొనే విషయంలో, ప్రస్తుతంతలా వారిసందరినీ బంగారు మొత్తాలు ప్రకటించమని కోరవలసిన ఆవశ్యం లేదని నివేదికలో అభిప్రాయపడ్డారు.

పల్లెటి సీమలలో గ్రామస్థుల ఋణ సరఫరాకు స్వర్ణనియంత్రణ ప్రభావం వివరిస్తూ, బంగారం కుదువపై దీర్ఘకాల ఋణాలు బ్యాంకు లియ్యటంపై నిషేధాలను సడలించటం వాంఛనీయం కాదుకాని, కుదువ బంగారంపై ఋణపరిమితులు విధ్యించుకోవటంలో బంగారు బజారు ధరలనుబట్టి బ్యాంకులు తాము స్వయంగా నిర్ణయం తీసుకొనే అవకాశాలు ఉంచటం మంచిదని సూచించారు.

క్రీడాలోకం

ఢిల్లీ జట్టు 7 వికెట్లకు 103

రైల్వే జట్టుతో రంజీ క్రికెట్ పోటీ

ఢిల్లీ, డిసెంబరు 3—ఇక్కడ ఉత్తరమండల రంజీ క్రికెట్ పోటీలో రైల్వేస్ జట్టుతో ఢిల్లీ క్రికెట్ జట్టు వాళ్ళు తొలి ఇన్నింగులో సాధించిన 192 పరుగులను అందుకునేందుకు సహా రెండు వికెట్లు మాత్రమె మిగిలివుండి యింకా 91 పరుగులు సాధించవలసిన కష్టస్థితిలోఉండినారు.

ఢిల్లీ జట్టు రైల్వేస్ జట్టును 192 పరుగులకు తొలి ఇన్నింగులో హోడించి సాయంత్రం ఆట ముగిసే సమయానికి 7 అమూల్యమైన వికెట్లను నష్టపోయి 103 పరుగులు మాత్రమే సంపాదించారు.

దక్షిణాఫ్రికా జట్టుకు ఇన్నింగు ఓటమి

బ్రిస్బేన్, డిసెంబరు 3—రాబోవు ఒత్తర వారం ఆస్ట్రేలియాతో తొలి టెస్టును ఆడవలసి ఉండే దక్షిణాఫ్రికా జట్టు యీవాళ క్వీన్సులాండు జట్టుతో పోటీలో ఒక ఇన్నింగు 73 పరుగుల తేడాతో వోడిపోయింది. ఇన్నింగు వోటమి తప్పుకోవటానికి 313 పరుగులు సాధించవలసిన దక్షిణాఫ్రికా ఆటగాళ్లు తమ 2వ. ఇన్నింగులో 240 పరుగులకే అందరూ చెంగిపోయారు. క్వీన్సులాండు జట్టు యింకా 2½ గంటలసేపు ఆట మిగిలియుండగా పోటీని గెలిచారు.

స్కోర్లు:—క్వీన్సులాండు: 480 (పి. జే. బర్గ్ 129, టి. వీవర్సు87) దక్షిణాఫ్రికా 167 (వీవర్సు 75 పరుగులకు 5 వికెట్లు) మళ్లీ 240 (ఆలెన్ 47 పరుగులకు 4 వికెట్లు)

ఢిల్లీ హీరోస్ జట్టుపై మహమ్మడన్స్ గెలుపు

డ్యురాండ్ పుట్ బాల్

ఢిల్లీ, డిసెంబరు 3—ఇక్కడ నేడు జరిగిన మూడు డ్యురాండ్‌కప్ పుట్‌బాల్ పోటీలలో రెండు ఆటలు గోలులు లేక సమం కావడం మరొక దానిలో ఢిల్లీ హీరోస్ జట్టును కలకత్తా మహ్మడన్ స్పోర్టింగ్‌జట్టు 5—1 గోలులతో వోడించడం జరిగింది.

ఈస్టు బెంగాలు బొంబాయి మఫత్ లాల్ మిల్స్ జట్ల మధ్య జరిగిన క్వార్టరు ఫైనల్సు పున: పోటీ గోలులు లేక డ్రాఅయింది.

ఆ తరువాత మోహన్ బాగన్_భారత నౌకా జట్ల మధ్య జరిగిన క్వార్టరు ఫైనలు పున: పోటీ సహా గోలులు లేకనే సమమయింది.

బొంబాయి డబుల్స్ జట్టుకు ట్రోఫీ

5 వ జాతీయ కాంట్రాక్టుబిడ్జి

మద్రాసు, డిసెంబరు 4—ఇక్కడ అబట్సు బరీలో నిన్న రాత్రి 5—వ జాతీయ కాంట్రాక్టు బ్రిడ్జి టోర్నమెంటులో బొంబాయి డబుల్సు జట్టు యస్. హెచ్. దస్తూర్, యం. తయాబ్జి 343½ పాయింట్లను గెలిచి హోల్కార్ ట్రోఫీని గెలుచుకున్నారు. కే. డి. ఏన్వాసరీ, ఆస్పాల్ జట్టు (మహారాష్ట్ర) 342½ పాయింట్లు సంపాదించారు.

డబుల్సులో పాల్గొన్న వారి పరుసక్రమం ఈ రీతిగా ఉంది.

1 (యస్. హెచ్. దస్తూర్ ఎం. తయాబ్జి (బొంబాయి) 343½ పాయింట్లు (2) కే.డి. కిన్వాసరా, ఆస్పాల్ (మహారాష్ట్ర) 342½ ఎస్. ఘోష్, జి. సిన్హా (కలకత్తా) 340. డా. ట్రిజేవాలా, తవ్‌కర్ (బొంబాయి) 335½: డా. యం. డి. చెర్, పి. ఎస్. ఆతవలె 329½.

ముస్లింలపై ఇంపీరియల్ టుబాకో జట్టు గెలుపు

బెంగుళూరు, డిసెంబరు 3—ఇక్కడ జూనియర్ హాకీ లీగ్ పోటీలో ఇంపీరియల్ టొబాకో కంపెనీ జట్టు బెంగుళూరు ముస్లిముల జట్టును ఈ దినం సాయంత్రం బి. ఆర్. ఏ. గ్రౌండులో ఏకైకగోలుతో వోడించింది.

అంతకుపూర్వం రాయల్ హాకీ క్లబ్ జట్టు (సి) డివిజను పోటీలో పయనీర్సు జట్టును 4—0 గోలులతో గెలిచింది. ఎవ్వర్సు (2) అన్నామలై, మోహన్‌వేలు చెరి ఒక గోలు విజేతల తరపున వేశారు.

చిత్తూరు జిల్లా పాఠశాలల ఆటల పోటీలు

పాకాల, డిసెంబరు 1—చిత్తూరు జిల్లా సెకండరీ పాఠశాలల అంతర మండల ఆట పోటీలు పాకాల ఉన్నత పాఠశాల ఆధ్వర్యాన్న 30—11—'63 శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి చేత ప్రారంభింపబడినది. చిత్తూరు, పుత్తూరు, తిరుపతి, మదనపల్లె మండలములు యీ పోటీలలో పాల్గొంటున్నాయి.

పాకాల టి. ఐ. ఆటస్థలంలో ప్రారంభింపబడిన యీ ఉత్సవంలో గౌరవనీయులైన విద్యాశాఖాధికారిని పోటీలను ప్రారంభింపవలసినదిగా కోరుతూ జిల్లా పాటశాలల ఆట పోటీల సంఘం జనరల్ సెక్రటరీ. పాకాల ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. టి. రంగారెడ్డి ఈ క్రింది విధంగా పలికారు. "పిల్లలలో దేహ దారుఢ్యమును, క్రమశిక్షణ, సహన సమరస భావాలు, పట్టుదల, పెరుగుదలకు తోడ్పడు ఆటల పోటీల నిర్వహణ వ్యయముతో కూడుకొన్న దయినప్పటికీ, నేటి అత్యవసర పరిస్థితిలో యీ విషయాలపట్ల ధనం వ్యయ పరచడము న హేతుకమయినదే."

శ్రీ వై. కృష్ణమూర్తి పోటీలను ప్రారంభిస్తూ—"పోటీలు ఉత్తమ దృశ్యాన్ని ప్రేక్షకులకుయివ్వాలి. అంతేగాని న్యాయం, ధర్మం అతిక్రమించి బహుమానముకోసం విపరీత పంథాలో నడవడం మంచిది కాదు. గెలుపు వోటముల మీద ధ్యాసను తగ్గించుకొని చూపరులకు మంచి ఆటను చూచే అవకాశం కలిగించాలి. పోటీలలో పాల్గొనటానికి ఇతోధిక ఉత్సాహం అవసరం. ఆటగాళ్లలో ఈ ఉత్సాహం ఒకరు కల్పిస్తే వచ్చేది మాత్రంకాదు. ఇందుకు పరులు చేయగలిగిందల్లా అందుకు అనువైన వాతావరణాన్ని కలిగించడమే. ఆటల పోటీలలో ఉత్సాహం జీవనోత్సాహానికి కారణ మవుతుంది. సక్రమ పద్ధతిలో ఉత్తమ ప్రదర్శనం యివ్వవలసిందిగా ఆశిసున్నాను" అన్నారు. పోటీల కార్యదర్శి, పాకాల పాఠశాల వ్యాయామశాఖాధిపతి శ్రీ టి. ముత్తుసామి నాయుడు వందన సమర్పణ చేశారు.

ధన దుర్వినియోగం చేయకుంటే గ్రామోద్యోగుల బర్తరఫ్ వుండదు

రాజంపేటతాలూకా విషయమై రెవిన్యూబోర్డు సభ్యునితో చర్చ

ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 4—

ధన దుర్వినియోగానికి పూనుకున్న గ్రామోద్యోగులను మాత్రమే ఉద్యోగంనుంచి బర్తరఫ్ చేస్తున్నామనీ, పని చురుకుగా సాగకుంటే ప్రభుత్వం హెచ్చరించటంతప్ప ఉద్యోగాలనుంచి తీసివేయటం జరగదనీ గ్రామోద్యోగులను పంచాయతీలలో కలిపివేసే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసనసభలో అన్నారు.

కడప జిల్లా రాజంపేట తాలూకా గ్రామోద్యోగుల విషయమై రెవిన్యూబోర్డు సభ్యునితో సంప్రదిస్తున్నామనీ, పని సరిగా లేదన్న కారణంగా తీసివేసిన గ్రామోద్యోగులను తిరిగి ఉద్యోగాలు యిస్తామనీ మంత్రి హామీ యిచ్చారు.

శాసనసభలో పలువురు సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తుతూ మంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు: ఉన్నితన్ సంఘ సిఫార్సులు అమలు జరుపటంలో గ్రామోద్యోగుల ఉద్యోగ వ్యవస్థలో నూతన మార్పులు రాగలవు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అంతిమ నిర్ణయం చేయబోయేముందు రాష్ట్ర శాసనసభలో సంప్రతించవలసి వున్నది. అత్యవసర పరిస్థితులు తొలగిపోయినతోడనే ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకొంటుంది. గ్రామోద్యోగుల పరిపాలనలో ప్రాథమిక స్థాయిలో వున్నందువల ఈ సమస్య చాల ప్రధానమైనదిగా కన్పిస్తున్నది.

ఉన్నితన్ సంఘ సిఫార్సులలో హెచ్చు అంశాలు వున్నవి. గ్రామోద్యోగులకు పరిహారం యిచ్చే విషయమై ఈ సంఘ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఏమ్మతించింది. మిగత సిఫార్సు లన్నిటిపైన ఇంకా ఏలాటి నిర్ణయాలు చేయలేదు. అన్ని సిఫార్సులపైన అంతిమ నిర్ణయాలు జరిగినతోడనే శాసన సభకు సమర్పిం పనున్నారు.

గ్రామోద్యోగులు ధన దుర్వినియోగానికి పూనుకోకుంటే, పని ఆలస్యంగా జరుగుతున్నదన్న కారణంగా ఎవరినిగానీ బర్తరఫ్ చేయటం జరుగదు. రాష్ట్రంలో కడపజిల్లా, రాజంపేట తాలూకా మినహాయించి యిటువంటి పిర్యాదులు ఎక్కడగానీ కానరావటంలేదు. రాజంపేట తాలూకా గ్రామోద్యోగుల విషయమై ప్రభుత్వం రెవిన్యూబోర్డు సభ్యులతో సంప్రతిస్తున్నది. బర్తరఫ్ అయిన గ్రామోద్యోగులు ధన దుర్వినియోగానికి పూనుకోనిపట్ల వారికి తిరిగి ఉద్యోగాలు యివ్వటం జరుగుతుంది.

రాష్ట్రం మొత్తంపైన అన్ని గ్రామాలకు పట్టా పుస్తకాలు మంజూరు చేయటం జరిగింది. కాని ఈ పుస్తకాలు తీసుకోవటానికి రైతులు ముందుకురావటంలేదు.

అత్యవసర పరిస్థితులకు, ఉన్నితన్ సంఘ సిఫార్సులకు సంబంధంలేదని పలువురు సభ్యులు విమర్శించారు. ఈ సమస్యను ప్రభుత్వం రెండ సంవత్సరాలుగా ఆలస్యం చేస్తున్నదనీ, అంతిమ నిర్ణయాలకు కాలనిర్ణయందేయగా శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు. ఈ సమస్యను కనీసం 1965 లోగానైనా పరిష్కరించాలని మంత్రి అన్నారు.

అత్యవసర పరిస్థితులు 20 ఏండ్ల వరకూ కొనసాగవచ్చునీ, చైనా సమస్య తీరని వ్యవహారంగా వున్నందున గ్రామోద్యోగుల భవిత్వమై అంతిమ నిర్ణయాలు చేయటానికి మంత్రి కాలనిర్ణయం చేయాలని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

మంత్రి : 20 ఏండ్లవరకూ అత్యవసర పరిస్థితులు వుంటవని నేను ఆశించటం లేదు. ఈ విషయంలో నేను కాలనిర్ణయం చేయలేను.

తుంగభద్ర ఆయకట్టుపై ఈ ఏడు రూ. 13,91,946 అభివృద్ధి పన్ను రాబట్టనున్నామనీ, ఈ పన్నులో ఒక ప్రాంతానికి, మరొక ప్రాంతానికి చాల తేడావున్నదనీ మంత్రి అన్నారు.

కర్నూలుజిల్లా పాఠశాలల ఆటల పోటీలు

పి. హెచ్. ఎస్‌కు ఛాంపియన్ షిప్

1963—'64వ సంవత్సరం కర్నూలుజిల్లా సెకండరీ స్కూల్సు అథెలిటిక్ అసోసియేషన్ తరపున కోవెలకుంట్ల ప్రాంతీయపు ఆటలపోటీ కేంద్రంగా బనగనపల్లి పరిషత్తు ఉన్నత పాటశాల నిర్ణయింపబడిన బనగనపల్లెలో 22—11.63 తేదీనుండి 27—11—'63వ తేదీ వరకు ఆటల పోటీలు విజయవంతముగ జరుపబడెను. ఈ కేంద్రమునకు 27 సెకండరీ పాటశాలలు కేటాయింపబడి దాదాపు అన్ని పాటశాలలు ఉత్సాహవంతముగ ఆటలపోటీలలో పాల్గొనెను. బ్యాడ్మింటన్, సాఫ్టుబాల్, వాలీబాల్, కో కో, పుట్‌బాల్, క్రికెట్, త్రో బాల్, టెన్నికాయిట్ మొదలైన ఆటలలో సీనియర్సు, ఇంటర్సు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనిరి.

22—11—'63వ తేదీన ఉదయం 8—0 గంటలకు పాటశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ పి. సత్యనారాయణ (బి.ఎ.బి.ఇ.డి.,) గారు ఆటలకు ప్రారంభోత్సవం చేశారు. 26.11.63 తేదీ సాయంత్రం 3—0 గంటలకు స్థానిక న్యాయవాదియగు శ్రీ ఎం. బలరామిరెడ్డి పోటీ పందెములకు ప్రారంభోత్సవం చేశారు. పోటీల ఫలితములీక్రింది విధముగా నిర్ణయింపబడెను.

ఆట	పాటశాల— గెలిచినవారు	పాటశాల— రన్నర్సు
1. సీనియర్సు బ్యాడ్మింటన్	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.	పి.హెచ్.ఎస్. చాగలమర్రి.
2. సీనియర్సు సాఫ్టుబాల్	పి.హెచ్.ఎస్. డోను.	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.
3. సీనియర్సు సాఫ్టుబాల్	పి.హెచ్.ఎస్. సంజామల.	పి.హెచ్.ఎస్. చాగలమర్రి.
4. సీనియర్సు కోకో	పి.హెచ్.ఎస్. డోను	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.
5. సీనియర్సు పుట్‌బాల్	పి.హెచ్.ఎస్. బనగనపల్లి	— —
6. సీనియర్సు క్రికెట్	పి.హెచ్.ఎస్. డోను	— —

ఆట	పాటశాల— గెలిచినవారు	పాటశాల— రన్నర్సు
	బాలికలు	
1. త్రోబాల్	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.	పి.హెచ్.ఎస్. కోవెలకుంట్ల
2. టెన్నికాయిట్	డిటో	డిటో
1. పుట్‌బాల్ డ్రా మ్యాచ్	పి.హెచ్.ఎస్. ఆళ్లగడ్డ	పి.హెచ్.ఎస్. చాగలమర్రి.
2. కోకో	పి.హెచ్.ఎస్. డోను	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.
3. బ్యాడ్మింటన్	పి.హెచ్.ఎస్. ఆళ్లగడ్డ	పి.హెచ్.ఎస్. బనగనపల్లి.
4. సాఫ్టుబాల్	పి.హెచ్.ఎస్. కోవెలకుంట్ల	పి.హెచ్.ఎస్. చాగలమర్రి.
5. సీనియర్సు ఛాంపియన్‌షిప్ స్పోర్టుసు అండ్ గేమ్సు		పి.హెచ్.ఎస్. బనగనపల్లి.
6. ఇన్‌డివిజ్యుయల్ ఛాంపియన్‌షిప్ సీనియర్సు	ఎస్. అజాయబ్ ఆలీ, బనగనపల్లి.	
7. ఇన్టర్ ఛాంపియన్‌షిప్	— పి.హెచ్.ఎస్. బనగనపల్లి.	
8. గరల్సు ఛాంపియన్‌షిప్	— పి. హెచ్. యస్. బనగనపల్లి.	

27—11—63వ తేదీ సాయంత్రం 4—0 గంటలకు అతిథులకు తేనీటి విందు గావించబడెను. 5—0 గంటలకు శ్రీ జి. గురునాథరావు పోలీసు సూపరింటెండెంట్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగెను. శ్రీ పి. సత్యనారాయణ (హెడ్ మాస్టర్) జోనల్ స్పోర్టుసు రిపోర్టు చదివారు. శ్రీ ఎం. నాగభూషణరావు పవలు) ఆటల పోటీల ప్రాముఖ్యతను వివరించారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో విద్యార్థుల బాధ్యతలు—ఉపాధ్యాయుల కర్తవ్యములుగూర్చియు, సేవాభావము—ఏకాగ్రతను గూర్చియు, నేటి ప్రపంచ సమస్యలు—వాని నెదుర్కొనుటలో విద్యార్థుల బాధ్యతలను గూర్చియు, బ్రహ్మచర్యము—శ్రవణము పూర్చియు వివరముగ తెలిపారు.

తదనంతరం వ్యాయామోపాధ్యాయులు శ్రీ వి. సుబ్బరాయుడు విజేతల పేర్లు చదివారు. స్థానిక జిల్లా మునసబ్ శ్రీ సి. సుబ్బారెడ్డి విజేతలకు రజిత వస్తువులు, షీల్డులు, మెరిట్ సర్టిఫికెట్‌లు పంచారు.

రాత్రి 7—0 గంటలకు బాలబాలికలచే నాటిక ప్రదర్శనము గావింపబడెను.

తదనంతరం శ్రీ సి. వెంకటసుబ్బయ్య వందన సమర్పణ చేశారు. జాతీయగీతముతో సభ ముగిసెను.

స్వర్ణకారులకు లైసెన్సు గడువు

జనవరి 31 వరకు పెంపు

ఢిల్లీ, డిసెంబరు 3—నగలు తయారీయే వృత్తిగాగల స్వర్ణకారులు 14 క్యారెట్లకు మించిన పాత బంగారంతో నగలు చేయదలస్తే, డిసెంబరు 31 లోగా అందుకు అవసరమైన అనుమతి పత్రాలు సంపాదించవలసి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులు పెట్టుకోడానికి ఎక్కువ వ్యవధి కావాలంటూ స్వర్ణకారులు పలువురు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఆ విషయం పరిశీలించి ప్రభుత్వం ఈ గడువును జనవరి 31 వరకూ పెంచింది.

మద్రాసులో వనభోజన మహోత్సవం

మద్రాసు, డిసెంబరు 4—తెలుగు బాల ప్రాజంవారి ఆధ్వర్యమున 1వ ఆదివారం ఎప్పిక్కొటులోని మైదాన రంగం నిర్మా వాడలో ... పనసంత బంధుమిత్రుల ... సంతోషంగా జరిగినవి. ఆరోజంతా పుర ప్రముఖులు వారివారి బంధుమిత్రులతో కార్యక్రమంలో పాల్గొనిరి. ఉదయం 8 గం. లకు అల్పాహారం అయిన తరువాత సంగీత విద్వాంసులైన శ్రీ మున్నాలాల్ ఘోష్, ముకుందేశ్వర్‌నాథ్ ప్రియ శిష్యుడయిన జోగయ్య పంతులు చాలా అమోఘముగా వాయించి ప్రేక్షకులను ఆనందభరితులను చేశారు. సమాజ సభ్యులయిన శ్రీయుతులు ఎ. వి. ఎల్. నరసింహరావు, విఠల్, కళావర్తిని ఆర్కెస్ట్రాతో లలిత సంగీతాన్ని వినిపించారు.

భోజనానంతరం 2 గంటలకు సినీనటులు శ్రీ కాశీనాథ్ తాతామిత్రి. మరియు సమి టేషన్సు సుపహారు ఒకటిన్నర గంటసేపు చేసి ప్రేక్షకులను అలరిస్తి పరుపుల్ని పవ్వించి ఆనంద పర్చినారు.

సాయంకాలం అల్పాహారవిందు జరిగింది. కార్యదర్శి శ్రీ జి. ఎ. నారాయణ వందన సమర్పణ చేశారు.

ధరలపై ప్రభుత్వం బుకాయింపు కూడదు

ఆహారపరిస్థితిపై లోక్‌సభలో మాజీమంత్రి విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 4—

ధరలు పెరగలేదని, నల్ల బజారు వర్తకం సాగడంలేదనీ ప్రభుత్వం ఎంత బుకాయించినా ప్రయోజనం లేదనీ, ఎవ్వరూ నమ్మరనీ ఆహార పరిస్థితిపై లోక్‌సభలో నిన్న చర్చా కాలంలో కేంద్ర ఆహార మాజీ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ విమర్శించారు.

శ్రీ జైన్ ఇంకా ఇట్లా అన్నారు: "మా రాష్ట్రంలో బియ్యం ధర మణుగు రూ. 20. ఢిల్లీలో రూ. 40 నుంచి రూ. 50 వరకూ అమ్ముతున్నది.

"దొంగరవాణా, నల్లబజారు వర్తకులను తీవ్రంగా శిక్షించి వర్తకులు ఇటువంటి అవినీతికి పాల్పడకుండా బుద్ధిచెప్పాలి.

ధరలను స్థిరపరచే మండలి

"ధరలను స్థిరపరిచే మండలిని ఏర్పాటు చేయాలనీ శ్రీ అశోక్ మెహతా సంఘం సూచించింది. నేను ఆహార మంత్రిగా ఉన్నపుడు ఈ పని చేయలేకపోయాను. శ్రీ మెహతా (ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుని హోదాలో) ఇపుడు ఆ సూచనను అమలు చేస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ మెహతా: ఆ పని నాదికాదు.

శ్రీ జైన్ : అయితే ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ ఈ బాధ్యతను స్వీకరించాలి.

చక్కెర ఎగుమతి కూడదు

చక్కెర నిల్వలు దేశంలో వాడకానికే సరిపోవడంలేదు కాబట్టి విదేశాలకు ఎగుమతి చేయరాదని శ్రీ జైన్ కోరారు.

చెరకు మేలిమిపై చక్కెర శాతం ఆధారపడి ఉండదనీ చక్కెర శాతానికీ ధరకూ లంకె పెట్టకూడదనీ గ్రామస్థాయినుంచి ఉత్పత్తి వృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాలని కూడ శ్రీ జైన్ అన్నారు.

బెల్లంతో దొంగసారా

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాం—ఆంధ్ర) సంఘ వ్యతిరేక వర్గాలు బెల్లంతో దొంగసారా కాచి దుర్వినియోగం చేస్తున్నారు. బెల్లం ఉత్పత్తికై చెరకు కేటాయింపుపై పరిమితి, గట్టి నిబంధనలు అవసరం. సైర్య భీమా పథకం అమలు ఆలస్యమవుతోంది. వ్యవసాయోత్పత్తి వృద్ధి కృషిలో గ్రామంనుంచి రాష్ట్రంవరకూ వివిధ స్థాయిలలో సామరస్యం అవసరం.

శ్రీ శివమూర్తిస్వామి (స్వతంత్రుడు—మైసూరు): చక్కెర ఫ్యాక్టరీల ఏర్పాటుకై లైసెన్సులు మరింత విరివిగా ఇవ్వాలి. చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలి. వ్యవసాయోత్పత్తి విషయంలో సహకార మార్కెటింగ్ రంగాన్ని పటిష్ఠవంతం చేయాలి.

శ్రీ చెరియన్ జె. కప్పన్ (కాం—కేరళ): వ్యవసాయ సరకుల ధరలు పెంచి, ఉత్పత్తిదారులకు న్యాయంచేకూర్చాలి. వ్యవసాయోత్పత్తులు గ్రామం, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయీలలో లక్ష్యాలను నిర్ణయించి చేయాలి. వ్యవ

శ్రీ పి. సి. బారువాహ్ (కాం—అస్సాం): ఆహారం, వ్యవసాయం, సహకారవిస్తరణ, సహకారం, చిన్ననీటిపారుదల—వీటన్నిటినీ ఒకేశాఖలో చేర్చాలి.

శ్రీ సరోజంపాండే (కమ్యూ—ఉ.ప్ర.): ఆహార ధాన్యాలలో దొంగరవాణా, నల్లబజారు వర్తకాలను నివారించాలి.

శ్రీ ఆర్. ముత్తు గౌండర్(కళగం — మద్రాసు): వ్యవసాయదారుని (తియ్యని) దృష్ట్యా బియ్యం ధర మణుగు రూ. 16 నుంచి కనీసం రూ. 21 కి పెంచాలి.

శ్రీ మణిరాం బాగ్రీ (సోష—పంజాబ్): ప్రభుత్వ చక్కెర విధానంవల్ల పెద్ద పరిశ్రమలు చిన్న చిన్న బెల్లం, కండచక్కెర పరిశ్రమలపై దెబ్బ తీస్తున్నాయి.

రాజస్థాన్‌లో క్షామం

శ్రీ కరణ్‌సింగ్ (స్వతంత్రుడు—రాజస్థాన్) రాజస్థాన్‌లో రెండున్నర లక్షలమంది ప్రజలు క్షామంవల్ల బాధపడుతున్నారు.

శ్రీ కె. జి. పంత్ (కాం—ఉ. ప్ర.): ప్రభుత్వం తగినంత ఆహార ధాన్యాలను నిలవ చేయాలి.

శ్రీ తులసీదాస్ జాధవ్ (కాం—మహా): రాష్ట్రాల మధ్య బెల్లం, కండచక్కెర రవాణాను క్రమబద్ధం చేయాలి.

అఖిలభారత జనసంఘ్ కార్యవర్గ సమావేశం

ఢిల్లీ, డిసెంబరు 2— అఖిల భారత జనసంఘ్ కార్యవర్గం డిసెంబరు 3, 4 తేదీ లలో ఇక్కడ సమావేశం అవుతున్నది. ఈ సమావేశంలో దేశీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను గురించి, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సహకారం గురించీ చర్చిస్తారుట. డిసెంబరు 28 నుండి అహమ్మదాబాదులో జరిగే అఖిలభారత జనసంఘ్ సమావేశ కార్యక్రమం కూడా రూపొందిస్తారు. కాశ్మీర్ ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా, రాష్ట్ర పరిస్థితులను సమీక్షిస్తారని పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

పంచెపు గుర్రానికి ప్రాణవాయు చికిత్స

లండన్, డిసెంబరు 4— లండన్ రాయల్‌వెస్ట్‌మినిస్టర్ హాస్పిటల్, వేలు జాతి గుర్రాల పెంపక ... గుర్రం ... ప్రాణవాయువు ... "ప్రాణ వాయువు పెట్టెను" ఉపయోగించి చికిత్స చేసి ... 12 నెలలలోపలి ... ఆరోగ్యం ... చేకూర్చగలిగారు. జంతువులకు ప్రాణవాయువు చికిత్స ఇలా చేయడం ప్రపంచంలో-ఇదే మొదటిసారి అని తెలుస్తున్నది.

డా॥ మోడీ నేత్ర చికిత్సా కేంద్రం

తిరుపతిలో జనవరి 20 నుండి ప్రారంభం

తిరుపతి, డిసెంబరు 4—సుప్రసిద్ధ నేత్ర వైద్యులు పద్మశ్రీ డాక్టర్. ఎం. సి. మోడి తిరుపతిలో ఉచిత నేత్ర చికిత్స రాబోవు జనవరి 20 వ తేదీనండి 15 రోజులు జరుగును. మొదటి 4, 5 రోజులే శస్త్ర చికిత్సచేయుదురు. మిగత రోజులలో నేత్ర పరీక్ష చేయుదురు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆపరేషన్ చేసుకొనే వారికి ఉచిత ఆహారం, వసతి కల్పిస్తున్నారు. (మ.వి.)

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 4—

వెండి 1 కిలోగ్రాము	రు. 244—00
బంగారం ధర 10 గ్రాములు	రు. 2—50

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలో గ్రాముల బస్తా వానాకాల పంట	రు. 68—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహారెడీ	రు. 163—00
1964 జనవరి వాయిదా	రు. 162—00
(నాసికం	
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 142—00
సేలం కమలము, హాంసమార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గ్రాముల డబ్బా వన్నలో సహా ఎస్. ఎస్.	రు. 51—75
రాజా, ఆంధ్ర	రు. 50—50
పెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రు. 26—75

బొంబాయి

బొంబాయి, డిసెంబరు 4—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 241—25
ఆముదాలు	164—25
మార్చి 1964	—
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం: జనవరి	364—00
ఏప్రిల్	373—50
వేరుశనగ "	216—00
జనవరి 1964	222—00
వేరుశనగ నూనె రెడీ	16—90
అవిశగింజలు మార్చి	35—69
	36—37
పత్తిగింజలు	98—00
వేరుసెనగ రెడీ	42—75
అవిశగింజలు రెడీ	37—37
అవిశనూనె రెడీ	15—25
ఆముదాలు రెడీ	32—25
నైగర్ విత్తనాలు రెడీ	—
జరిల్లా ప్రత్తి మార్చి	706—00

న్యూయార్కు పత్తిధర

(మార్చి)

న్యూయార్కు, డిశంబరు 3—

నేటి ప్రారంభ ధర	33—45
నేటి ముగింపు ధర	33—44

ప్రపంచంలో గొప్ప కేబుల్ మార్గం

ఆస్ట్రేలియా న్యూజిలాండ్ ఫిజి ఐరోపాల మధ్య ఏర్పాటు

లండన్, డిసెంబరు 3—ఆస్ట్రేలియా, న్యూజీలాండు, ఫిజి దేశాలను బ్రిటన్ ఐరోపా దేశాలతో కలిపే ప్రపంచంలోని అన్నింటికంటే పెద్దదైన ఒక టెలిఫోన్ కేబుల్ జంట మార్గానికి బ్రిటన్ రాణి ఎలిజబెత్ నే డిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ జంటమార్గం మొత్తం 16 వేలమైళ్ల పొడవు గలిగి వుంది. 350 లక్షల పౌన్ల ధనం ఖర్చయింది. ఈ జంట మార్గంలో ఒక్కొక్క మార్గాన్నీ 22 టెలిప్రింటర్ మార్గాలకు ఉపయోగించుకోవచ్చు. వీటిమీదుగా సంగీతాన్నీ, రేడియోప్రసారాలనూ ఫోటోలనూపంపించవచ్చు.

ఈ మార్గం మీదుగా లండన్, ఒట్టావా, సిడ్నీ, వెల్లింగ్టన్, సువా నగరాలలోని వారు నేరుగా ఇందులోని ఏ ఇతర నగరంలోని వారితో నైనా టెలిఫోనుపై పిలిచి మాట్లాడడానికి తగు సదుపాయం ఏర్పాటుచేశారు.

సిక్కిం మహారాజు ఆత్మశాంతికి ఏడు వారాల పూజలు

మహాయాన సాంప్రదాయంలో అంత్యక్రియల నిర్ణయం

గాంగ్‌టక్, డిసెంబరు 4—సిక్కిం మహారాజు శవపేటిక నిన్న మధ్యాహ్నం భారత హెలికాప్టర్‌లో ఇక్కడకు వచ్చింది. హెలికాప్టర్ విమానాశ్రయంలో దిగే సమయంలో ప్రజలు హృదయ విదారకంగా విలపించారు. అక్కడ చేరిన అశేష ప్రజానీకంలో సిక్కింలోని భారత రాయబారి శ్రీ ఇంద్రజిత్ బహదూర్, భారత, సిక్కిం ఉన్నతోద్యోగులు, సైనికోద్యోగులు, పెక్కుమంది లామాలు ఉన్నారు.

సిక్కిం ఆచారం ప్రకారం మహారాజా శవపేటికను 30 మంది హెలికాప్టర్‌లో నుండి క్రిందికి దించారు. భారత సైనికులు, ప్రత్యేక రక్షక భటులు దారి ఇరుప్రక్కల పహరాఇవ్వగా, శవపేటికను 30 మంది వాహకులు పట్టుబట్టలపై నడిచారు. శవాన్ని కనీసం ఒక వారం రోజులపాటు బౌద్ధమఠంలోఉంచడానికినిర్ణయం జరిగింది.

గాంగ్‌టక్ భారత కార్యాలయం, ఇతర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, నిన్నటిరోజున మహారాజా సంతాప చిహ్నంగా మూసివేశారు. మహారాజా ఫోటోతో జీవిత విశేషాన్ని ప్రకటించిన పత్రం నిమిషాలలో ఖర్చయిపోయాయి. భారత రాయబారి కార్యాలయంపై జెండా సగం దించారు. నిన్నటి కార్యక్రమాలన్నీ వాయిదా వేశారు.

బౌద్ధమఠంలో భద్రంచేసిన మహారాజాఅంత్యక్రియలు 49 రోజులు లోగా జరుగుతాయని అధికార ప్రకటన వెలువడింది. మహాయాన టిబెట్ ఆచారం ప్రకారం, జీవాత్మ పరలోక ప్రాణిలో ప్రవేశించటానికి 7వారాలు పడుతుంది. ఈ ఏడు వారాలపాటు ప్రార్థనలు, పూజలు జరుపుతుంటారు. మహారాజా జాతక చక్రం పరిశీలించి ఏ రోజున అంత్యక్రియలు జరపాలో ఈలోగా నిర్ణయిస్తారట. సిక్కిం న్యాయస్థానం ఒక సంవత్సరంపాటు, ప్రభుత్వం ఒక వారంపాటు అనగా డిసెంబరు 9 వరకు జాతీయ సంతాప దినాలుగా పరిగణిస్తారు.

కాపలెను

... ఆంధ్రప్రభలో ...

బాక్సు నెం. 1956,

కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3.

ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

ట్రేడ్‌మార్కు రిజిస్ట్రేషను విషయమున

ట్రేడ్ **Century** మార్కు

రిజిస్ట్రేషను నం. 201883

ఇందుమూలముగ ప్రజలకు, ప్రత్యేకించి హోస్యెరీల ఉత్పత్తిదార్లకు, పేటి ఏజంట్లకు, స్టాకిస్టులకు, టోకు మరియు చిల్లర డీలర్లకు తెలియబరుచునదేమన, హోస్యెరీలకు (బనియన్ రకములకు) సంబంధించిన మా సరకులకు పైన ముద్రింపబడిన మా ట్రేడ్ మార్కు 'సెంచురీ'

రిజిస్టరు చేయబడి, 25 వ తరగతి క్రింద చేర్చబడి, రిజిస్ట్రేషను నం. 201883 పొందియున్నదై, పైన ముద్రింపబడిన యదార్థమైన నమూనా ప్రకారము మా 'సెంచురీ' ట్రేడ్ మార్కుకు బొంబాయిలోని భారత ప్రభుత్వపు రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్‌మార్కు రిజిస్ట్రీవారిచే మాకు ట్రేడ్‌మార్కు ఆక్టు, 1958 యొక్క సెక్షన్ 23 (2), రూలు 65 (1) క్రింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు ఇవ్వబడియున్నది.

ఇందుచే సదరు 'సెంచురీ' ట్రేడ్‌మార్కును, పైన ముద్రింపబడిన అసలు ఫొటోకాపీయందు కనపడు దాని ఇతర అంశములను ఉపయోగించు గుత్త అధికారము, ఏకైక హక్కు మాకు చెందియున్నది. కావా, ఇండియన్ రిపబ్లిక్‌లో ఎవరుగాని, ఎక్కడగాని, వ్యక్తిగాని, ఫరముగాని మా 'సెంచురీ' ట్రేడ్‌మార్కును పూర్తిగాగాని కొంత భాగమునుగాని, దానిని భ్రమింపజేయునట్టి అనుకరణమునుగాని తమ సరుకులకు ఉపయోగించుచు ఉత్పత్తిదారుగాగాని, ఏజంటుగాగాని, స్టాకిస్టుగాగాని, టోకు లేక చిల్లర డీలరుగా గాని హోస్యెరీ (బనియన్) వ్యాపారము చేయువారు పైన తెల్పిన మా హక్కును, వ్యాపార ప్రయోజనమును భంగపరచిన వారవ్వెదరు. కాబట్టి అట్లు చేయువారు నష్ట పరిహారమునకు క్లెయిముతోసహా క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

ప్రాసిక్యూషను పొందకుండుటకుగాను మా హక్కును, వ్యాపార ప్రయోజనమును భంగపరచు ఇట్టి వ్యక్తుల, లేక ఫరములతో వ్యవహరించవలదని ప్రజలను కూడ హెచ్చరించడమైనది.

సెంచురీ నిట్టింగ్ కంపెనీ

నం: 192, కుమారన్ రోడ్డు :: తిరుపూర్.

కోయంబత్తూరు జిల్లా, మద్రాసు స్టేటు

తంతి: 'CENTURY' పోస్టుబాక్సు: 10 ఫోన్: 349

S.S.S.



భవిష్యత్తుయొక్క సవాళ్ళను ఎదుర్కొనేందుకు తగినటు

ఆతణ్ణి తయారు చెయ్యండి

తన బిడ్డకు తానిచ్చిన జీవితమనే బహుమతికి తోడు భవిష్యత్తు యొక్క సవాళ్ళని విశ్వాసంగా ఎదుర్కొనగలిగేట్లు చెయ్యటానికి ఇతర బహుమతులు కూడ ఇవ్వవలసి యుంటుందని యోచనాపరురాలైన ప్రతి తల్లి కీ తెలుసును. ఆమె తన బిడ్డ యొక్క అభివృద్ధి, వికాసాలను అదృష్టానికి వదిలిపెట్టజాలదు. సాధారణంగా పుష్టినిచ్చే ఇతరవాటికి తోడు పటువైన పెరుగుదలకు, అంటువ్యాధుల నిరోధకశక్తికి, మంచి నేత్రదృష్టికి విటమిన్ ఏ, ఆరోగ్యవంతమైన దంతాలకు, బలిష్టమైన ఎముకలకు విటమిన్ డి అత్యవసరమైనవి.

ద్రవరూపంలో లేక కాప్సూల్ రూపంలో ఉండే అడమిన్ లో ఈ ఏ విటమిన్లు, డి విటమిన్లు సరైనపాళ్ళలో ఉన్నవి. దినసరి కావలసిన ఈ విటమిన్లను పొందటానికి 10 న. పై. ల కన్న తక్కువ ఖర్చవుతుంది.

మీ ప్రేమాస్పదులైనవారికి మీరు గడించి పెట్టదగిన అమూల్యసంపద ఆరోగ్యం

Adamin liquid & capsules అడమిన్ ద్రవము & కాప్సూల్సు

విటమిన్ ఏ & డి చేరి ఉన్నవి

ద్రవం 15 ఎం.ఎల్., 40 ఎం.ఎల్. & 125 ఎం.ఎల్.ల్లో ప్యాక్ చెయ్యబడినవి కాప్సూల్సు 25, 50, & 100 ల ప్యాక్ చెయ్యబడినవి.

గవర్నమెంట్ ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్-1

విటమిన్ నూనెలు తయారుచేయువారిలో అగ్రగాములు

(ఒక కేరళ ప్రభుత్వ సంస్థ)

SISTA'S-GOF.623

దగ్గును అశ్రద్ధ చేయవద్దు

ఆధారపడదగ్గది



బి.ఐ. కాఫ్ సిరప్

• శోషను పోగొడుతుంది

• గుండె నాళాల్లో కఫమును సడలిస్తుంది.

• శ్వాసను సుంభవరుస్తుంది.

• ఈ మందు ఎటువంటి వ్యాధులకు హాని చేయదు.

బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు.

అనుమానరహితంగా సత్వర నివారిణి



టెండరు నోటీసు

నున్న పంచాయతీ

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా, నున్న పంచాయతీలో ఈ క్రింద ఉదహరించిన పనుల చేయుటకుగాను 11—12—63 వ తేదీ బుధవారం సాయంత్రము 3 గంటల వరకు నున్న పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని, ఆయనచే అధికారము పొందినవారిచేగాని యీ క్రింది 1, 2 అయిటములలో పనులకు సీలువేసిన టెండర్లున్నూ, 3 వ అయిటములోని పనికి సీలు వేసిన కొటేషన్లున్నూ స్వీకరించబడును. అదేరోజ సాయంత్రము 3—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు విలువ రూ.	ధరావతు రూ.
1.	నున్న గ్రామముకో గల చిన్నవాగులో మట్టిరోడ్డుపోయుట.	3660—	185—
2.	నున్న గ్రామములో గల కాటుమూరివారి వీధిలో గల బావి రిపేరు చేయుట.	1100—	55—
3.	పాయకాపురంలో గల మంచినీటి బావికి బోరింగు వేయుట.	కొటేషన్లు కోరబడుచున్నవి.	

నోటు:—రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి మాత్రమే టెండర్లు, కొటేషన్లు స్వీకరించబడును.

(సం.) సి. హెచ్. వెంకటస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

బెంగుళూరు కార్పొరేషన్

టెండరు నోటీసు

No. A5. Pr./63-64.

దిగువ తెల్పిన పనులకు వాటికి సంబంధించిన తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి నిర్ణీత ఫారముతో సీలువేసిన టెండర్లు 1963 డిసెంబరు 18 సా. 4 గం.ల వరకు తీసికొనబడును.

వరుస నెం.	ప్రదేశము	అంచనా ఖరీదు రు.	బయానా సొమ్ము (ప్రారంభ డిపాజిటు) రు.	బయానా సొమ్ము పూర్తి డిపాజిటు
1.	బెంగుళూరు సిటీలో రోడ్లకు 1½" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట	10,74,535/—	5,000/—	అంచనా ఖరీదు యందు 2%
2.	బెంగుళూరు సిటీలో రోడ్లకు హాట్ మిక్స్ పద్ధతితో 1½" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట	2,82,902/—	5,000/—	—డిటో—
3.	1" మందపు (గట్టిపరచబడిన) షెల్ షీట్ పరుపు ఏర్పరచుట	2,68,000/—	5,000/—	—డిటో—

టెండరు కవర్లపైన "బెంగుళూరు సిటీలోని రోడ్ల షెల్ క్రీటింగ్" అని వ్రాయవలెను. పనికి నిర్ణయింపబడిన బయానా సొమ్ము (ప్రారంభ డిపాజిటు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి అందుకు పొందినరసీదును టెండరుతో చేర్చి పంపవలెను. మిగిలిన బయానా సొమ్ము డిపాజిటు టెండరు అంగీకరింపబడి అగ్రిమెంటు చేసుకొనుటకుపూర్వము చెల్లించవలెను. టెండర్లు ఆదే రోజ సా. 4—30 గం.లకు తెరువబడును.

రేట్లు వివరపు స్పెసిఫికేషన్ (షెడ్యూల్ 'బి') యొక్క 6వ సెక్షనులో తెల్పబడిన పని అయిటములకు కోట్ చేయవలెను. ఇది, ఇతర వివరములు రు. 10/—లు చెల్లించి ఈ ఆఫీసునుంచి అన్ని ఆఫీసు దినములలోను ఆఫీసు వేళలలో పొందవచ్చును.

పనిని విభాగించి అంగీకరింపబడిన రేట్ల పద్ధతిమీద ఎక్కువమంది కంట్రాక్టర్లకు పంచు హక్కును కార్పొరేషన్ ఇంజనీరుగారు రిజర్వు చేసికొనియున్నారు.

బెంగుళూరు కార్పొరేషన్, 28—11—1963 (సం) హెచ్. ఎస్. నారాయణసెట్టి, కార్పొరేషన్ ఇంజనీర్.

టెండరు కాల్ నోటీసు

నం. 1803 :— చిత్రకొండ, బలిమెల డాం ప్రాజెక్టు పర్మనెంటు కాలనీలో క్వార్టర్సు నిర్మాణములకు, దరిమిలా పి. డబ్ల్యు. ఫారం ఎఫ్. 2 లో ప్రొ చేయబడు డిటైల్డు కాల్ నోటీసు ననుగుణంగా, క్రింది పనులకు దిగువ పంతకందారుచే 19-12-63 మ. 3 గం. వరకు సీల్డు టెండర్లు తీసుకోబడును. వివరములు దిగువ తెలిపిన ప్రకారం ఆయా పనుల కెదుట యివ్వబడినవి. (ఏ) అంచనా ఖరీదు (బి) ధరావతు సొమ్ము (సి) కంట్రాక్టర్ల తరగతి (డి)పూర్తి చేయవలసిన తేది. టెండర్లు ఆదేరోజ మ. 3—30 గం. కు దిగువ పంతకందారు ఆఫీసులో హాజరైన టెండరుదారుల లేదా అధికారము పొందిన వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

మొత్తముల షెడ్యూలు సెట్టు 1 కి రు. 5—(అయిదు) 1—12—63 లగాయితు ఆఫీసు వేళలలో చెల్లించి (వాపసు చేయబడదు.) దిగువ పంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

దిగువ పంతకందారు పేర ప్రత్యేకముంగా తనఖా పెట్టిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ రూపేణా ధరావతు సొమ్ము జతపరచని టెండర్లు అంగీకరించబడవు.

ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకు దిగువ పంతకందారుకు హక్కుకలదు.

పనుల జాబితా

ఇ-టైపు క్వార్టర్సు నిర్మాణము

1. 5 బ్లాకులు ఒక్కొకటి 15 క్వార్టర్సు (ఏ) రు. 1,50,000 (బి) రు. 1500 (సి) ఏ. (డి) ఆరునెలలు.
2. 5 బ్లాకులు ఒక్కొకటి 15 క్వార్టర్సు (ఏ) రు. 1,50,000 (బి) రు. 1500 (సి) ఏ, (డి) ఆరునెలలు.
3. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
4. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
5. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
6. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
7. 2 బ్లాకులు ఒక్కొకటి 10 క్వార్టర్సు (ఏ) రు. 40,000 (బి) రు. 400 (సి) సి (డి) నాలుగునెలలు.

డి. టైపు క్వార్టర్సు నిర్మాణము

1. 3 బ్లాకులు ఒక్కొకటి 8 క్వార్టర్సు (ఏ) రు. 91,200 (బి) రు. 912 (సి) బి (డి) ఆరునెలలు.
2. 2 బ్లాకులు ఒక్కొకటి 8 క్వార్టర్సు (ఏ) రు. 60,800 (బి) రు. 608 (సి) బి, (డి) ఆరునెలలు.
3. 2 బ్లాకులు ఒక్కొకటి 6 క్వార్టర్సు (ఏ) రు. 45,600 (బి) రు. 456 (సి) సి, (డి) నాలుగునెలలు.
4. 2 బ్లాకులు ఒక్కొకటి 6 క్వార్టర్సు (ఏ) రు. 45,600 (బి) రు. 456 (సి) సి (డి) నాలుగునెలలు.

ఎం. సి. తిరునారాయణ,
ఎగ్జిక్యూటివు ఇంజనీర్, ఆర్ అండ్ బి. డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు.

పాఠశాలల్లో పండితుల వేతనాలు మార్చే సంకల్పం

శాశ్వత సిబ్బందిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 3—

పాఠశాలల్లో తాత్కాలిక సిబ్బందిగా పనిచేస్తున్న భాషాబోధకులను శాశ్వత ఉద్యోగులుగా వర్గీకరిస్తూ వేతనాలను పునర్వ్యవస్థీకరించాలని రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు శాసనసభలో ఒక ప్రకటన చేశారు.

ఈ విషయమై ఏలుపురు సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానం చెప్తూ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ క్రింది విధంగా అన్నారు:—పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా బోధకుల (విద్వాన్‌లు) భవితవ్యాన్ని గురించి ఎలుపురితో సంప్రదించటం జరిగింది. సంస్కృత పండితులకు సంబంధించినంతవరకూ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో సంప్రతించాము. తెలుగు పండితుల వేతనాలకు సంబంధించినంతవరకూ సమగ్రమైన పరిశీలనలు జరుగుతున్నవి.

హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలల్లో హిందీ పండితులకు రూ. 30 వేతనం ఎలవెన్సు నియమించవచ్చని స్థానిక సంస్థలకు ప్రభుత్వం యిదివరకే సూచించింది. ఈ ఉపాధ్యాయులు ప్రతి తరగతికి వారంలో 2 పీరియడ్లు చదువు చెప్తున్నారు. వారందరినీ వేసవి సెలవుల్లో తీసివేయటం జరుగుతున్నది. ఇటువంటి ఉపాధ్యాయులు మన రాష్ట్రంలో 446 మంది ఉన్నారు.

సమితుల ఆధ్వర్యంలో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాలు రాష్ట్ర పంచాయతీ రాజుశాఖ, విద్యాశాఖ నిర్ణయిస్తుంది. విద్యాశాఖ ధన మంజూర్లు చేస్తుంది. సమితులచే బట్వాడా జరుగుతున్న కొన్నిచోట్ల ఈ ధనాన్ని మరి కొన్ని కార్యక్రమాలకు కేటాయించుకోవటం జరుగుతున్నది.

స్థానిక సంస్థల ఆధ్వర్యంలో వున్న పాఠశాలలపై విద్యాశాఖకు ఎలాటి అదుపు వుండరాదని ఒత్తిడి చేయటం జరుగుతున్నది.

రాష్ట్రంలోని బహుళార్థసాధక పాఠశాలల్లో, పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంఘం నిర్ణయించిన వేతనాలను యివ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

స్థానిక ప్రజలు హెచ్చుగా విరాళాలు యిస్తామని హామీ యిస్తే నివాస వసతి గల ఆంగ్ల భాషా బోధకపాఠశాలలు ఏర్పాటుచేయటానికి ప్రభుత్వం హెచ్చుగా సహాయం చేస్తుంది. ఇటువంటి పాఠశాలల స్థాపనకురూ. 20 లక్షలు ఖర్చు కాగలదు. ఇందులో రూ. 10 లక్షలు మంజూరు చేస్తుంది. మిగతా రూ. 10 లక్షలు స్థానిక ప్రజలు భరించాలి.

బుచ్చిరెడ్డిపాలెంలో ఇటువంటి పాఠశాలను ఒకదానిని స్థాపించటానికి శ్రీ బి.సి.పాపిరెడ్డి రూ. 2 లక్షలు విరాళం యిస్తానని హామీయిస్తూ, ఇందులో రూ. 1,20,000 డిపాజిట్టు చేశారు. మిగతా ధనాన్ని కూడా త్వరలో డిపాజిట్టు చేస్తానని చెప్పారు. కాని ఈ కొద్దిధనం చాలదు. ఈ విధంగా గుంటూరు జిల్లాలో కూడా హెచ్చుగా పెట్టుబడి పెట్టుతామని చాలామంది కోరారు.

ఇంటర్‌మీడియట్ చదువుతూవుండి ఉత్తీర్ణులు కాకపోయిన విద్యార్థులు, తమ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసే విషయమై ప్రభుత్వం యోచిస్తూ ఉంది. ఈ వ్యవహారం పూర్తిగా విశ్వవిద్యాలయాలకు సంబంధించినది. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాటి సంబంధం లేదు. విశ్వ విద్యాలయాలు సమ్మతిస్తే ప్రభుత్వానికి ఏలాటి అక్షేపణ లేదు.

సంపూర్ణాహార శాస్త్రంలో ఉన్నత శిక్షణ

హైదరాబాదు, డిసెంబరు 4— హైదరాబాదులోని న్యూట్రిషన్ పరిశోధనాలయంలో సంపూర్ణాహారానికి సంబంధించిన ఉన్నత శిక్షణ కార్యక్రమాన్ని ఈ మాసం నుంచి ప్రారంభించనున్నారు. ఈ తర్ఫీదు రాష్ట్రంలోని వైద్య, శాస్త్రీయ విజ్ఞాన పట్టభద్రులకు మాత్రం పరిమితం చేశారు. ప్రథమంగా భారత ఆగ్నేయాసియా దేశాలకు సంబంధించిన 20 మంది అభ్యర్థులను చేర్చుకుంటున్నారు.

ఆగ్నేయాసియా దేశాల వారికి ఉన్నత విద్యలో శిక్షణ యిచ్చే నిమిత్తం హైదరాబాదు సంస్థను ఏర్పాటు చేయటం జరిగిందని డైరెక్టర్ శ్రీ కె. ఆర్. సి. గోపాలన్ అన్నారు.

ప్రస్తుతం ఈ ఉన్నత శిక్షణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సింహళం, ఆఫ్ఘనిస్తాన్, బర్మా, ఇండోనీషియా దేశాల అభ్యర్థులకు సిఫార్సు చేసింది.

ఈపరిశోధనాలయంలో గుజరాత్, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సా, కేరళ, మైసూరు రాష్ట్రాలకు సంబంధించిన వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సహాయకారులుగా పనిచేస్తున్నారు.

ఈ తర్ఫీదు కాలంలో ఉపన్యాసాలు, సదస్సులు, కార్యాచరణ ప్రదర్శనలు. తదితర అంశాలు బోధనా కార్యక్రమంలో ఉన్నవి.

ఆహార పదార్థాలలో కల్తీలను నివారించే నిమిత్తం ఈ శిక్షణ వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

కెన్యా స్వాతంత్ర్యోత్సవానికి భారత ప్రతినిధివర్గం

ఢిల్లీ, డిసెంబరు 3—ఈ నెల 12వ తేదిన జరిగే కెన్యా స్వతంత్రోత్సవాలలో పాల్గొనే నిమిత్తం శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం బయలుదేరి వెడుతుంది. ఈ ప్రతినిధి వర్గంలో విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్, విదేశాంగ శాఖలో ఆఫ్రికా, పశ్చిమ ఆసియా వ్యవహారాల డైరెక్టర్ శ్రీ కె. ఆర్. పి. సింగ్ ఉంటారు. వీరు డిసెంబరు 8న ఢిల్లీనుండి బయలుదేరి వెడుతారు.

రష్యాతో మరింత సన్నిహితసంబంధాలు

త్వరలో ఏర్పడనున్నాయని బ్రిటన్ ప్రధాని విశ్వాసం

లండన్, డిసెంబరు 3—రష్యాతో మరింత నిర్మాణాత్మకమైన సంబంధాలు కలిగివుండే పరిస్థితి వైపుగా తాము పురోగమిస్తున్నట్లు తనకు బాగా విశ్వాసం కుదిరిందని బ్రిటన్ ప్రధాని శ్రీ అలెక్ డగ్లస్ హెూం చెప్పారు.

నిన్న ఇక్కడ జరిగిన పార్లమెంటులోని విలేఖరుల బృందం తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ప్రసంగిస్తూ శ్రీ హెూం, చాలావరకు ఇక త్వరలోనే కమ్యూనిస్టు చైనా స్వయంగా అణ్వస్త్రాలను తయారు చేసుకొనడం జరుగుతుందని కూడా అన్నారు.

నేడు రష్యాకు ఏర్పడి వున్న ఆర్థిక సమస్యల దృష్ట్యా కాకుండా, రష్యా నాయకులకు అణ్వస్త్రయుద్ధంపై గల ఏహ్యభావాన్ని, అటుపిమ్మట త్వరలోనే అణ్వస్త్రాలు సంపాదించుకోనున్న చైనా వల్ల రష్యా సరిహద్దులకు ఏర్పడనున్న ప్రమాద పరిస్థితినీ దృష్టిలో పెట్టుకొని తాను రష్యా పాశ్చాత్య దేశాల సంబంధాల అభివృద్ధిని గురించి విశ్వాసం పెట్టుకొనడం జరిగిందని అన్నారు.

ప్రస్తుతం రష్యా చైనా సిద్ధాంతాల వివాదం ఎంత చెడుగా ఉండాలో అంతచెడుగానూ ఉన్నదని ఇక పోతే ఆ రెండు దేశాల మధ్య నిజంగా ఘర్షణ జరిగితే అది ఎలాఉంటుందో ఊహించడానికికూడా సాధ్యంకాదనీ అన్నారు.

నేడు తాము తమ రక్షణ విధానాలను మార్పులను గురించి ఆలోచించుటంకంటే రష్యాతో సామరస్యానికి రాగల అవకాశాలను అన్వేషించడం సమంజసమని అన్నారు.

ఓపెన్ హేమర్‌కు ఎన్రికోఫెర్మీ పతకం

వాషింగ్టన్, డిసెంబరు 3—భౌతికశాస్త్రవేత్త, రాబర్టు ఓపెన్ హేమర్‌కు నిన్న అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అధ్యక్ష భవనంలో 'ఎన్రికో ఫెర్మీ' బంగారు పతకాన్ని, 500000 డాలర్ల చెక్కును యిచ్చి బహూకరించారు. వైట్ హౌస్‌లో అధ్యక్షుడు జాన్సన్ పాల్గొన్న మొదటి అధికార పూర్వకమైన ఉత్సవం ఇదే.

ఈ బహుమతి ప్రదాన ఉత్సవం నెలరోజుల క్రితమే అధ్యక్షుడు కెన్నెడీ తలపెట్టారు. 1954లో అమెరికా అణుశక్తి సంఘం అణుశక్తి రహస్యాలు ఓపెన్‌హేమర్‌కు అందనీయకుండా అతనిపై ఆంక్ష ప్రకటించింది. ఇప్పుడా ఆంక్షను తొలగించేందుకు కెన్నెడీ ఈ బహూకరణోత్సవం తలపెట్టారు.

సెనగాల్ ఎన్నికల్లో అధికార పక్షం గెలుపు

డాకర్, సెనెగాల్, డిసెంబరు 3—మొన్న సెనెగాల్‌లో జరిగిన అధ్యక్ష శాసనసభా ఎన్నికలలో అధ్యక్షుడు లియోపోల్డ్ సెంఘోర్, వారి నాయకత్వం క్రింద గల అధికార పక్షం ప్రోగ్రెసివ్ యూనియన్‌పార్టీ అత్యధిక సంఖ్యాబలంతో గెలుపొందినట్లు సెనెగాల్ రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

అధ్యక్ష ఎన్నికలో శ్రీ సెంఘోర్‌కు ఎవరూ పోటీ నిలువ లేదని వివరించింది.

సమితిలో ఆసియాఫ్రికా ప్రాతినిధ్యం సమస్య

ఆసియాఫ్రికా ఉపసంఘంచే సంప్రదింపుల బృందం ఏర్పాటు

సమితి, డిసెంబరు 3—సమితి సంస్థల సభ్యత్వాలను అభివృద్ధిచేయాలనీ, వాటిలో ఆసియా ఆఫ్రికా దేశాలకు తగినంత ప్రాతినిధ్యం చేకూర్చాలనీ కోరే ఆసియాఫ్రికా వర్గాల ఉప సంఘం ఈ సమస్యల విషయమై సమితిలో ఇతర బృందాలతో సంప్రదింపులు జరిపే నిమిత్తం ముగ్గురు సభ్యులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది.

తొమ్మిదిమంది సభ్యులతో కూడిన ఈ ఆసియాఫ్రికా ఉపసంఘం యిదివరకుమైన చర్చల అనంతరం నైగెర్, నేపాల్, సిరియాలతో నిన్న ఈ సంప్రదింపుల బృందాన్ని ఏర్పాటుచేసింది.

ఈ బృందం భద్రతా సంఘం సభ్యత్వసంఖ్యను 13 కు పెంచడం ద్వారా ఆసియాఫ్రికా శాఖకు ఇంకా రెండు స్థానాలనూ, సమితి ఆర్థిక సాంఘిక మండలి సభ్యను 24 కు పెంచడం ద్వారా ఆసియాఫ్రికా దేశాలకు ఇంకా ఆరు స్థానాలనూ పొందడానికై ప్రయత్నిస్తుంది.

అంతేకాకుండా భద్రతా సంఘ సభ్యత్వ సంఖ్యను పెంచిన పిమ్మట అందులో ఉండే ఎన్నిక ద్వారా పొందే స్థానాలను భౌగోళిక ప్రాతిపదికపై విభజించాలని కూడా ఆసియాఫ్రికాబృందం కోరుతూ వుంది. అలాచేస్తే అందులో నాలుగు స్థానాలు ఆసియాఫ్రికా బృందానికీ, రెండు స్థానాలు ప్రస్తుత మున్నట్లే దక్షిణ అమెరికా దేశాలకూ, ఒకటి పశ్చిమ ఐరోపాకూ, ఒకటి తూర్పు ఐరోపాకూ లభిస్తాయని వీరు చెబుతున్నారు.

సమితి సాధారణ సంఘం విషయంలో కూడా సభ్యత్వ స్థానాలలోని ఉపాధ్యక్షుల సంఖ్యను 16 కు పెంచడం ద్వారా ఏడు స్థానాలను ఆసియాఫ్రికా బృందానికి లభింపజేయాలని వీరు కోరుతున్నారు

ఇక పోతే సమితిలోని ఏడు సంఘాల అధ్యక్ష పదవులలో ప్రస్తుతం తమకు రెండుమాత్రమే లభిస్తున్నాయని, ఇకమీదట అలా కాకుండా తమకు మూడు పదవులు లభించాలనీ వీరు అంటున్నారు.

ఇది ఇలా ఉండగా సమితిలో కమ్యూనిస్టు చైనాకు దాని న్యాయమైన స్థానాన్ని చేకూర్చే పరకూ తాము ఈ సమితి సంఘాల అభివృద్ధిని అంగీకరించబోమని రష్యా వారు అంటున్నారు.

బి. ఎస్ సి. (అగ్రికల్చర్) ఫలితాలు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి, డిసెంబరు 4— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 1963 అక్టోబరు మాసంలో నిర్వహించిన 2 వ బి. ఎస్‌సి. (అగ్రికల్చర్) పరీక్షలలో ఈ క్రింది నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించటం జరిగింది.

అగ్రానమీ: 234 37 41 44.
అగ్రికల్చరల్ బాటనీ: 241 43 44.
అగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 233 నుండి 41 43 45
అగ్రికల్చరల్ జువాలజీ, ఎన్‌టమోలజీ 237 41 43 44.
అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సివిల్): 234 37 41 42 44.
అనిమల్ హస్ బెండ్రీ, హైజీన్ 244 మాత్రం.

ప్రపంచ న్యాయస్థానంలో కేమరూన్ ఫిర్యాదు నిరాకరణ

హేగ్, డిసెంబరు 3—1946వ సంవత్సరపు ధర్మ కర్తృత్వ ఒడంబడిక క్రింద బ్రిటన్ తనపై విధించిన కొన్ని బాధ్యతలను నిర్వహించకుండా ఉండిందని పశ్చిమ ఆఫ్రికా రాజ్యమైన కేమరూన్ చేసిన ఫిర్యాదును తాము విచారించడానికి వీలులేదని ప్రపంచ న్యాయస్థానం నిన్న తెలియజేసింది.

ఈ సమస్య ప్రపంచ న్యాయస్థానం అధికారాల క్రిందకు రాదని బ్రిటన్ అభ్యంతరం తెలుపగా దీనిపై ప్రపంచ న్యాయస్థానంలో వోట్లు తీసుకొనగా బ్రిటన్‌కు అనుకూలంగా 10 వోట్లు ప్రతికూలంగా అయిదు వోట్లు వచ్చాయి.

బొగ్గుగనులను జాతీయం చేయాలి

ఆదాయం పన్ను బిల్లు సవరణపై చర్చలో విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబరు 3—ప్రైవేట్ బొగ్గుగనులను జాతీయం చేయాలని ఆదాయం పన్ను బిల్లుపై చర్చా కాలంలో శ్రీ బి. కె. పి. సిన్హా (కాం) విజ్ఞప్తి చేశారు.

బొగ్గుగనులను ఆధునిక పద్ధతులలో విస్తరింప దానికై కొనే కొత్త యంత్రాలపై 35 శాతం మినహా ఇచ్చే నిమిత్తం ఆదాయం పన్ను బిల్లు 33 వ నిబంధనను సవరిస్తున్నారు. ప్రస్తుతం 20 శాతం మినహా మాత్రం ఇస్తున్నారు.

జాతీయం చేయడం సాధ్యం కానప్పుడు చిన్న చిన్న బొగ్గుగనుల సంస్థలను విలీనం చేయాలని శ్రీ సిన్హా సూచించారు

ప్రపంచ బ్యాంకు 350 లక్షల డాలర్ల అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దానికి తగిన రూపాయలను బొగ్గు గనుల వర్తక సంస్థలు సమకూర్చలేకపోతున్నాయని శ్రీ సిన్హా విచారం వెలిబుచ్చారు.

చర్చలో శ్రీయుతులు రోహిత్‌దేవ్, బి. ఆర్. భగత్ ప్రభృతులు పాల్గొన్నారు.

విమానప్రమాదంలో పైలట్ అధికారి మరణం

ఢిల్లీ, డిసెంబరు 4— నిన్న ఉదయం కురుక్షేత్ర వద్ద విమాన ప్రమాదంలో పైలెట్ అధికారి శ్రీ కె. ఎస్. దేవారా మరణించారని తెలియజేయడానికి విచారిస్తున్నాం. రక్షణ శాఖ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ప్రమాదం విషయంలో న్యాయ విచారణ జరుగుతుందని తెలియజేశారు.

నూలు నెంబర్లలో మెట్రిక్ విధానము

కడపజిల్లా చేనేతసంఘ అధ్యక్షుల వివరణ

కొనిరెడ్డిపల్లి, డిసెంబరు 3—ఈ అక్టోబరు నుండి మిల్లులో తయారు కాబడు నూలు పూర్వపు నెంబర్లలో కాక ఫ్రెంచి పద్ధతిలో వుండాలని భారత ప్రభుత్వం ఆదేశించినట్లుగా దక్షిణ యిండియా మిల్లు యజమానుల సంఘం సెప్టెంబరు నెలలో ఒక ప్రకటన చేసింది. అదేవిధంగా నూలు తయారయిన కొద్ది రకాలు యీనాటికి మార్కెట్టులోకి వచ్చాయి. ఎన్నో సంవత్సరాలుగా అలవాటులో వున్న నెంబర్లను మరచి చేనేత పారిశ్రామికులు, ప్రజలు అంత సులభంగా కొత్త నెంబర్లకు అలవాటు పడలేరు. అంతేకాక నూలు పెట్టె తూకంలో కూడా మార్పు వస్తుంది. ప్రస్తుతం 5 పౌన్లు, 10 పౌన్లు పెట్టెలుగా వస్తున్న నూలు యికమీదట 2.5 కిలోగ్రాములు, 5 కిలోగ్రాములలో వస్తుంది. అందువల్ల కొంత రేటు పెరగడం సహజమౌతుంది. యిప్పటికే నూలు ధరలుచాలా పెరిగాయి—పెరిగిపోతున్నాయి. ఈ మార్పు పేరుతో మిల్లు యజమానులు, నూలు వ్యాపారస్తులు లాభాల ఆశతో మరీ విపరీతంగా రేట్లు పెంచకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది.

ప్రస్తుతం 10 పౌన్ల కట్టకు (పెన్నె అని కూడా కొన్ని ప్రాంతాల్లో అంటారు, "బండిల్" అని ఇంగ్లీషులో అంటారు) ఏ నెంబరు నూలయితే అన్ని లడ్డీలు (పిల్లు అని కొన్ని ప్రాంతాల్లో అంటారు, ఇంగ్లీషులో 'నాట్' అని అంటారు) వుంటవి. ఉదాహరణకు 20 నెంబరు నూలయితే 20 లడ్డీలు, 40 నెంబరు నూలయితే 40 లడ్డీలు—ఈ విధంగా వుంటాయి. ఏ నెంబరు నూలయినా లడ్డీ ఒకటింటికి 10 చిలపలు (పిచ్చెలు అని కొన్ని ప్రాంతాల్లో అంటారు, ఇంగ్లీషులో 'హాంక్సు' అని అంటారు) చిలప ఒకటింటికి 7 కట్లు (గుల్లెలు అని కొన్ని ప్రాంతాల్లో అంటారు, ఇంగ్లీషులో "లీ" అని అంటారు) చిలప ఒకటింటికి 840 గజాల పొడవు కలిగిన దారం వుంటుంది. అనగా యిప్పటి లెక్కప్రకారం 840 గజముల పొడవు దారము కలిగిన చిలపలు పౌనుకు ఎన్ని తూగునో ఆ చిలపలసంఖ్యే ఆ దారముయొక్క నెంబరు—మెట్రిక్ పద్ధతిలో 1000 మీటర్ల పొడవు దారముకు ఒక్కొక్క చిలపగా చేస్తారు. (అయితే చిలపకు మాత్రం 7 కట్లే వుంచుతారు). అలాంటి చిలపలు ½ కిలోగ్రాముకు (500 గ్రాములకు) ఎన్ని తూగునో ఆ చిలపలసంఖ్యే ఆ దారముయొక్క నెంబరుగా వుంటుంది. ఉదాహరణకు 20 నెంబరు నూలు 16 చిలపలు మాత్రమే తూగును. 10 పౌన కట్టకు 20 నెంబరు నూలు 168000 గజాలు వుంటుంది. ఫ్రెంచి పద్ధతిలో 5 కిలోగ్రాముల కట్టకు అదే 20 నెంబరు నూలు 160000 మీటర్లు వుంటుంది. అనగా 174978 గజాలు వుంటుంది. అనగా తూకం 1.02 పౌన్లు. దారములో 6978 గజాలు ఎక్కువ వుంటుంది. ఇంకోరకంగా చెప్పాలంటే 10 పౌన్ల కట్టనుండి 50 గజములు వుత్పత్తి అయితే 5 కిలోగ్రాముల కట్టనుండి 50 మీటర్లు ఉత్పత్తి చేయవచ్చును. ముతక రకముల నూలు అనగా యిప్పటి 6 నెంబరు నుండి 40 నెంబరు వరకు ప్రస్తుతం 10 పౌన్ల కట్టలుగాను, ఆపైన నెంబర్లు అనగా 60 నెంబరునుండి పై నెంబర్లు 5 పౌన్ల కట్టలుగాను తయారు చేస్తారు. ఫ్రెంచి పద్ధతిలో ముతక రకములు 5 కిలోగ్రాముల కట్టలుగాను, ఆపైన నెంబర్లు 2.5 కిలోగ్రాముల కట్టలుగాను తయారు చేస్తారు.

చిలపయొక్క చుట్టుకొలత (1½ గజము) లోను, చిలపకుండేటట్లు (లీస్) లోను ఏమీ తేడాలేదు.

కొన్ని తేడాల వివరణ

	ఇప్పటి పద్ధతి ప్రకారం	ఫ్రెంచిపద్ధతి ప్రకారం
1. చిలపలో కట్లు	7	7
2. 1కట్టులో వున్న పోగులు	80	104
3. 1 చిలపకు వున్న పోగులు	560	728
4. 1 చిలపలో వున్న పోగు పొడవు	840 గజాలు	1000 మీటర్లు లేక 1092 గజాలు
5. 1 చిలపలో వున్న పోగులు (ఎనికలలో)	140	182

(ఎనిక అనగా నాలుగు పోగులు)

ఇప్పటి పద్ధతి ప్రకారం 10 పౌన్లకట్టకు ఏనెంబరు నూలయితే అన్ని లడ్డీలు వున్నట్లుగానే ఫ్రెంచి పద్ధతిలో ఫ్రెంచి పద్ధతి నెంబరు ప్రకారం అన్నిలడ్డీలు 5 కిలోగ్రాములు కట్టకు ఉంటవి. వుదాహరణకు:

ఇప్పటి 20 నెంబరు ఫ్రెంచి పద్ధతిలో 16 నెంబరు అవుతుంది. ఆ ప్రకారం 5 కిలోగ్రాముల పెట్టెలో 16 లడ్డీలు వుంటవి—

ఇప్పటి పద్ధతికి—మెట్రిక్ పద్ధతికి నూలు నెంబర్ల మార్పు:

ఇప్పటి పద్ధతి ప్రకారం నూలు నెంబర్లు	ఫ్రెంచి పద్ధతి ప్రకారం నూలు నెంబర్లు	ఇప్పటి పద్ధతి ప్రకారం చిలపలకు	ఫ్రెంచి పద్ధతి ప్రకారం చిలపలకు
		కొంచెం ఇంచుమించు సమానం	
10	8	10	8
20	16	20	15
24	20	30	23
26	22	40	31
30	26	50	38
40	34	60	46
60	52	70	54
80	68	80	62
100	84	90	69
		100	77

ఇప్పటి పద్ధతి ప్రకారం 20 నెంబరు నూలుకు 20s యిలా గుర్తు పెట్టేవారము. ఫ్రెంచిపద్ధతిలో "ఎన్.ఎఫ్./16" అనివేయవలసి వుంటుంది. ప్రతి ఫ్రెంచి పద్ధతి నూలు నెంబరు ఎదురుగా "ఎన్. ఎఫ్." (అనగా ఫ్రెంచి కౌంట్) వేస్తారు.

చేనేత సోదరులు యీ మార్పు క్రమేణా సులభంగా అర్థం చేసుకోగలరని ఆశించవచ్చు.

ప్రణాళిక అమలుపరచటంలో కొత్త పద్ధతులు అవలంబించాలి

నిర్వాహకుల లోపంకన్నా రాష్ట్రాల జాప్యం ఎక్కువని ప్రధాని నెహ్రూ విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 4— **ప్రణాళికను అమలుపరచటంలో రాష్ట్రాల జాప్యం ఎక్కువని, ఆ లోపాలను సవరిస్తే ప్రణాళిక సక్రమంగా అమలుజరుగుతుందని ప్రధాని నెహ్రూ అన్నారు. కాంగ్రెసు పార్లమెంటు సంఘ సర్వసభ్య సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. మూడవ ప్రణాళికపై మధ్యంతర చర్చల నిమిత్తం సంఘం సమావేశమైంది.**

ప్రధాని నెహ్రూ ఇలా ప్రసంగించారు: ప్రణాళికను అమలుజరిపే కార్యనిర్వాహకులలో లోపంలేదు అయితే పాత పద్ధతులను అనుసరించటం జరుగుతూవుంది పోతే వాటి స్థానే కొత్త పద్ధతులను ప్రవేశపెట్టితే అంతా ఒక్కబడుతుంది.

ప్రణాళికచర్చలో జాప్యం కలగడంపై చాలామంది సభ్యులు విచారం ప్రకటించారు. పార్లమెంటు సంఘ సమావేశంలో శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ప్రణాళికలు అమలు జరపటంలోగల లోపాలను నిశితంగా విమర్శించారు. వారు ఇలా అన్నారు:

ప్రణాళికలంతా ప్రారంభించి ఒక పుష్కరం అయినా వ్యవసాయ ఉత్పత్తులపరంగా 3 శాతం మాత్రం పెరుగుదలలేదు. క్రిందటి దశాబ్దంలో ఎలా వున్నదో ఇప్పుడూ అలాగే ఉన్నది. ప్రణాళికలు అమలుపరచటంలో ప్రభుత్వ శక్తి హీనమైంది. దీనికి ఉదాహరణ, నీటిపారుదల బాగా వున్నచోట కూడా పంటల అభివృద్ధి లేకపోవటమే.

మూడవ ప్రణాళిక లక్ష్యసాధనకు ఒక ప్రత్యేక సంఘం ఏర్పరచి సూచనలు తీసుకోవాలని కాంగ్రెసు పార్లమెంటరీ సంఘ కార్యవర్గ సమావేశంలో చర్చకు వచ్చిన విషయం ప్రధాని సూచించలేదు.

ప్రధాని ఇలా అన్నారు: ఈమధ్యంతర పరిశీలనవల్ల మూడవ ప్రణాళికలో ఇంతవరకు సాధించింది ఏమిటి? సాధించలేనిది ఏమిటి తెలుస్తుంది. కొన్ని ఇబ్బందులను ప్రభుత్వం తొలగించలేకపోతున్నది. మరికొన్ని అమలు పరచటంలో లోపాలవల్ల ఏర్పడుతున్నాయి.

ప్రతి రైతు పనిచేస్తే తప్ప తలసరి ఆదాయం పెరిగే అవకాశంలేదు. మనిషికి రోజు సగటున ఒక అణా అధికంగా సంపాదించినా, ఎంతో సంపాదన పెరిగినట్లు అవుతుంది. గ్రామాలలో ఆదాయం పెరగాలి. కాని పరిశ్రమలు స్థాపించటంవల్ల అందరి జీవిత విధానాలూ మారుతాయని అనుకోరాదు.

ప్రధాని నెహ్రూ పరిశ్రమల గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు :

భారీ పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు దేశ ప్రగతికి అవసరమే. కాని ఇతర విషయాలపై కూడా శ్రద్ధ వహించాలి. దేశంలో సాగుకాని ప్రాంతాలున్నాయి. అవి శుద్ధ దండుగ. అభివృద్ధి, ఉత్పత్తి పెరగాలంటే సత్వర ఫలితాలిచ్చే మార్గా అన్వేషించి అనుసరించాలి. సామాజికాభివృద్ధిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. భారీ వ్యవసాయంవల్ల దిగుబడి ఎక్కువవుతుంది. ఆ పద్ధతి ఉత్తరప్రదేశ్‌లోనూ, తూర్పు రాష్ట్రాలలోనూ ప్రవేశపెట్టటం పొరపాటు. అవి చాలా వెనుకబడ్డ ప్రాంతాలు. పైగా విదేశీ నిపుణులు సూచించినట్లు ఫలసాయమైన భూములపై పెట్టుబడి పెట్టాలిగానీ చవిటి పర్రలపై కాదు. ఆ సలహా పాటిస్తే వెనుకబడ్డ ప్రాంతాలను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. బెంగాల్, బీహార్, ఒరిస్సా ఇత్యాది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వెయ్యికోట్ల రూపాయలు ఖర్చుపెట్టాం. అయినా అక్కడి ప్రజల తలసరి ఆదాయం, ఉత్తరప్రదేశ్‌తో పోల్చితే సరితూగటంలేదు.

పారిశ్రామిక అభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఎక్కువగా కావాలి. ఈ విషయంలో మద్రాసు, పంజాబు రాష్ట్రాలు ప్రశంసనీయమైన కృషి చేశాయి. అక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి తగినంత విద్యుచ్ఛక్తి ఉన్నదనేది స్పష్టం.

వ్యవసాయాభివృద్ధిలో పాటు పశుపోషణ కూడా పెరగాలి.

రెండురోజులలోగా ప్రణాళికను బాగా పరిశీలించి సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత వివరాల చర్చ జరుగుతుంది.

కార్యవర్గం ప్రణాళికా పరిశీలనకు ఒక పార్లమెంటు సంఘాన్ని నియమించాలని సూచించింది. దీనిని శ్రీ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ పాటిల్, శ్రీ చక్రవర్తి, శ్రీమతి రేణుకారే సూచించారు.

కాంగ్రెసు కార్యవర్గం డిసెంబరు 29, 30, 31 తేదీలలో సమావేశమై ప్రజాస్వామ్య సోషలిజం, కామరాజు పథకంపై తీర్మానాలు చేస్తుంది.

ఈ రెండు అంశాలను జైపూర్ కాంగ్రెసులో ప్రవేశపెట్టటం జరిగింది. పార్లమెంటు సంఘం జనవరిలో జరిగే భువనేశ్వర్ కాంగ్రెస్ సమావేశాల కార్యక్రమం నిర్ణయించారు.

కార్యవర్గం భువనేశ్వర్ జనవరి 5 సాయంత్రం, జనవరి 6 ఉదయం సమావేశం అవుతుంది. జనవరి 7, 8, 9 తేదీలలో విషయ నిర్ణయ సంఘం సమావేశం జరుపుకుంటుంది. జనవరి 10, 11 తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుంది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ పార్లమెంటరీ సలహా సంఘ సభ్యులతో ప్రసంగిస్తూ ఇలా అన్నారు : "వ్యవసాయ ఉత్పత్తి మండలి స్థాపన చాలా సహాయకారిగా ఉంటుంది. ఆ మండలి సలహాలను ప్రభుత్వం వెంటనే అమలు జరపవచ్చు. కేంద్ర ఆహార మంత్రి అధ్యక్షతన ఉత్పత్తిమండలి స్థాపన ఈమధ్యనే జరిగింది. ఈ మండలిలో ప్రణాళికా మంత్రి, అభివృద్ధి, నీటిపారుదల మంత్రులు సభ్యులుగా ఉన్నారు.

రాష్ట్రాల స్థాయిలో, అంతకు తక్కువ స్థాయిలో కూడా సలహా సంఘాలను ఏర్పరచటం జరిగింది. వీరు వ్యవసాయ కార్యక్రమాలను రూపొందిస్తూ ఉంటారు.

గడ్డి లేక రాజస్థాన్‌లో పశువుల మరణాలను గురించి వదంతులు బయల్దేరాయి. కేంద్ర ప్రభుత్వం రాజస్థాన్ ప్రభుత్వాన్ని ఈ విషయం ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చింది. కేంద్రం పైగా తగినంత సాయం చేస్తూనే ఉన్నది. పంజాబు విషయంచూస్తే, ముఖ్యమంత్రి హిస్సార్, గుర్గాన్, మొహిందర్ ఘర్ జిల్లాలలో కరవును గురించి అంచనా వేయిస్తున్నట్లు తెలుస్తోంది

పంజాబు ముఖ్యమంత్రిపై అవినీతి, దుష్పరిపాలనా ఆరోపణలను చేసిన పంజాబులోని ప్రతికూలవర్గ ప్రతినిధులతో చర్చించటానికి తాము సిద్ధమేనని అవినీతి నిర్మూలన సంఘం సభ్యులు అన్నారు. ఈ అవినీతి నిర్మూలన సంఘం శ్రీ కైరాన్‌పై ఫిర్యాదులను నిన్న పరిశీలించింది. వారు తీసుకోవలసిన చర్యలు, నిర్ణయాలను గురించి కాంగ్రెసు కార్యదర్శి సూచన చేస్తారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రాపై వచ్చిన ఆరోపణలను పరిశీలిస్తూ, ఈ విషయాలు రాష్ట్ర లెక్కల సంఘం పరిశీలించిందో లేదో తెలుసుకోవాలని ఉత్తర్వులు పంప నిశ్చయించుకుంది అవినీతి నిర్మూలన సంఘం.

అవినీతికి సంబంధించిన ఆరోపణలు రుజువు కావటం కష్టంగా ఉన్నదని, శ్రీ పట్నాయక్ విషయం మూడు మాసాలలో నిర్ణయించటం జరుగుతుందని సూచించారు. అవినీతి ఆరోపణలలో నూటికి 30 వంతులు అంతుదొరకటం లేదు.

శ్రీ బిరేన్ మిత్రా నియోజకవర్గం ఎన్నికల విజయం సబబుకాదని, ఆయన ఎన్నిక చెల్లదని ఒక వోటరు పెట్టుకున్న దరఖాస్తును ఒరిస్సా గవర్నరు హైకి పంపకపోవటంపై ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది తీవ్రంగా విమర్శించారు. శ్రీ ద్వివేది చెప్పిన విషయం: శ్రీ నరసింగచరణ్ మహంతి అనే వోటరు సెప్టెంబరు 13 న దరఖాస్తు పెట్టారు. కాని తాను ప్రశ్నించగా, ఎన్నికల సంఘం ఆమెకు అలాంటి అర్జీ రానేలేదని తెలిపింది. అంటే గవర్నర్ ఇంతవరకూ దాన్ని పంపలేదన్నమాట. "శ్రీ మిత్రా ప్రభుత్వంలో ఉంటూ, అక్రమ సంబంధాలు కలిగి ఉండడం వలన వారి ఎన్నిక రద్దు చేయవలసిందిగా" శ్రీ మహంతి కోరారట

నిన్న పార్లమెంటులో కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటు సభ్యుల భత్యంపెంచే విషయం చర్చించింది. ఈ తీర్మానానికి 125 అనుకూలంగా సంతకాలు చేశారు. వారిలో 12 మంది ప్రతిపక్ష సభ్యులూ ఉన్నారు. కార్యవర్గం ఈ తీర్మానానికి సుముఖంగా ఉన్నా అది కార్యరూపం దాల్చలేదు.

పార్లమెంటు సభ్యులు తమ సౌకర్యాలకోసం జాతీయ నిధులను ఖర్చుపెట్టటం అన్యాయమని శ్రీ జె. బి. ముత్యాలరావు విమర్శించారు. ప్రధాని నెహ్రూ కూడా ఈ తీర్మానం పట్ల అంత సుముఖులుగా లేరు. అయినా ఆర్థికమంత్రితో చర్చించటం మంచిదని సూచించారు పార్లమెంటు సభ్యుల జీతం విషయంలో ఈ ప్రస్తుత సమావేశంలో తీర్మానం ప్రతిపాదించడం జరుగుతుంది.

పార్లమెంటు సభ్యులకు ఇప్పుడు రోజుకు రూ. 21 ఇస్తున్నారు. దాన్ని రు. 31 కి పెంచాలని సూచన. రెండవది సభ్యులు విమానంలో ప్రయాణం చేయడానికి వసతి ఉండాలి. ప్రస్తుతం వారికి 1 వ తరగతి రైలు ఖర్చులు ఇస్తున్నారు. అస్సాం, కేరళ మొదలైన దూర ప్రాంతాలనుండి వచ్చేవారికి విమానం అయితే సౌకర్యంగా ఉంటుంది. అంటే ఈ అదనపు ఖర్చులు ప్రభుత్వం భరించాలి.

పోర్చుగీస్ వలసల స్వాతంత్ర్య సమస్య

భద్రతా సంఘంచే వెంటనే పరిశీలనకు సమితి తీర్మానం

సమితి, డిసెంబరు 4— పోర్చుగీస్ పరిపాలనలో ఉన్న వలసదేశాల ప్రజలకు, స్వాతంత్ర్యం స్వయం నిర్ణయ హక్కుల విషయమై సమితి పూర్వ తీర్మానాలను అమలు చేయటం సమస్యను భద్రతా సంఘం వెంటనే పరిశీలించవలసిందిగా కోరుతూ నిన్న సమితి సర్వసభ 91—2 వోట్ల మెజారిటీతో తీర్మానించింది. 11 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ఖండదేశాల ప్రతినిధులు ప్రతిపాదించిన ఈ తీర్మానంలో, పోర్చుగీసు వలసల సమస్యను సమితి సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో చేర్చవలసిన అవసరమని తోస్తే సభవారు ఈ విషయంకూడా చర్చించేందుకు అవకాశం ఉంటుందనీ కూడా ప్రతిపాదించారు.

సమితి ధర్మకర్తృత్వసంఘం ఇంతకు ముందే ఈ తీర్మానాన్ని 87—3 వోట్లతో ఆమోదించింది. అప్పుడు 12 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు.

నిన్న సమితి చర్చలో వోటింగుకు పూర్వం పోర్చుగీస్ ప్రతినిధి వాస్కోవీరాగారిన్, ఈ తీర్మానం సమితి నిబంధనావళికి వ్యతిరేకమయినందున చట్టరీత్యా చెల్లదని చెప్తూ తిరిగి లాంచన పూర్వకంగా తీర్మానంలో ఏదాలకు తమ అభ్యంతరాన్ని తెలిపారు. పోర్చుగల్ ప్రభుత్వం, ఇటీవల ఆఫ్రికన్ ప్రతినిధులతో "స్వయం నిర్ణయాన్ని" గురించి జరిపిన సంప్రదింపుల ఫలితే వాటిద్వారా తమ నిజాయితీని ప్రకటించినట్లేనని వాదించారు.

రేడియో

(శుక్రవారం, డిసెంబరు 6)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1—50;
సాయంత్రం 7 గం.

ఇంగ్లీషులో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1—30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో, ఉదయం: 6—30 ప్రభాతం. కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని: ప్రార్థనాగానం (నారాయణి ఉండండి), 6—55 సూక్తి ముక్తావళి: ఖాన్—ఇ—షేక్, 7—00 తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 కొటుకూరి అరుణాచలం: నాదస్వరం, 7—45 దొంతుశాస్త్రి కుష్టాపూర్కర్: ఖయాల్. 8—00 ఆం వా., 8—15 దేశభక్తి గీతాలు: ప్రసంగం, 8—30 కమలా రాఘవన్, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 హిం. వా. 1—50 తె. వా. 2—10 ఇం. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 ప్రస్తుతాంశం, 6—20 మరాఠీ శ్రోతలకు; 7—00 తె. వా. 7—15 గాంధీ దర్శన (ఉర్దూ), 7—45 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 ఇం. వా. 9—30 నాటిక (విజయవాడనుండి రిలే), 9—45 దొంతుశాస్త్రి కుష్టాపూర్కర్: ఖయాల్, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కిలోసై).

విశాఖపట్టణం

322.6 మీటర్లలో (930 కిలోసై).
సా. 6—00 నుండి రా. 9—30 వరకు
(హైదరాబాదు మాత్రమే)

42.02 మీటర్లల్లో, మధ్యాహ్నం: 12—10 బాలమురళీకృష్ణ, 2—00 వాతావరణ సూచన, గ్రామకదంబం, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—30 జయభేరి రూపకం, 9—25 విరామ సంగీతం, 9—45 కమలా రాఘవన్, 10—35 వాతావరణ సూచన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 గాంధీ మార్గము, 7—30 ఎస్. వి. ఐ. జగన్నాథాచార్యులు, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం: చైనాభూతం, 12—20 వాద్యసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి—స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం, (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—25 స్వరలహరి, 9—30 ధర్మమిత్ర నాటిక, రచన: ఎస్. టి. పి. రామకృష్ణమాచార్యులు, 9—45 చెలికి సుబ్బారావు: వేణువు. 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన,

మద్రాసు (ఎ)

416.7 మీటర్లల్లో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 గురాలీ అంజలి: 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం భీమ్‌సేన్ జోషి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు), వీరుచేసే ఎవి విందు: శస్త్ర చికిత్స డాక్టరుతో పరిచయము దక్షిణ భారత ఒక్కల: కాకరీయులు ప్రసంగం, డా: ఆర్. సుబ్రహ్మణ్యం, సాయంత్రం:5—40 సీతాలక్ష్మి నరసింహన్, 8—55 విరామ సంగీతం, 9—0 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతామృతం, రాధ, జయలక్ష్మి, 10—00 చిత్రగానం, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లల్లో, ఉదయం: 6—40 ఆం వా. 7—00 తె. వా. 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధుర గీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6—35 సీతాలక్ష్మి నరసింహన్, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం, 7—45 వోలేటి వెంకటేశ్వర్లు అన్నవరపు రామస్వామి:వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, అన్నవరపు గోపీ:ఘటం. 9—00 ఆం. వా. 9—40 విరామ సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ఆం. వా. 10—35 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లల్లో, ఉదయం: 6—30 సుప్రభాత, విచారదీప్తి కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 రాష్ట్ర వంచన, 7—15 ఎ. పి. నారాయణప్ప: ముఖవీణ, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా. 8—15 మార్గదర్శన, 8—30 బజారు ధరలు, 8—35 టి. శారద, మధ్యాహ్నం: 12—00 ఎ. వి. నారాయణప్ప: ముఖవీణ, 12—30 వనితా విహార, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 బృందగానం, 1—30 ఆం. వా. 1—40 హిం. వా. 1—50 గాన వైవిధ్య, 2—00 వాతావరణ సూచన, 3—00 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 6—00 ఆం. వా. 6—05 ప్రాంతీయ వార్తలు, వాతావరణ సూచన (ఆంగ్లం), 6—10 ఉర్దూ పాటలు, 6—20 గాంధీ స్మృతి, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 9—00 ఆం. వా. 9—15 సినీవార దర్శన, 9—25 వాద్య సంగీతం, 9—30 కె. జె. జోన్: దిల్రుబా 10—00 పాశ్చాత్య సంగీతం, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన,

గ్రామ పంచాయతీలు-ఆర్థికవనరులు పన్నులు

నవంబరులో జరిగిన శాసనసభ సమావేశంలో తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు రెండింటికి సమన్వయము చేయుటకు గ్రామ పంచాయతీ శాసనం అసెంబ్లీ ఆమోదం పొందింది. కొన్ని ఆమోదంతో, సవరణలతో శాసనం వాపోతున్నది. శాసనంలో పంచాయతీ నిర్వాహణకు సంబంధించి సంతపడవా కొన్ని వివరాలు ఉదహరిస్తాను.

ఇక్కడ అందులోవున్న పన్నుల అదాయముకు సంబంధించిన వివరాలు ఈ క్రింద ఇస్తాను :

1. గ్రామాలలో వున్న చిన్న అగసులు పంచాయతీల కివ్వబడును.

2. ధర్మసంస్థలు ఆదాయాలు వుంటే వాటిని వాటికొరకు ఆదాయాలు వుంటే వాటిని స్వాధీనం చేయబడును.

3. పోరంబోకులు ప్రభుత్వానికి అవసరం లేని తలంపు వాటిని పంచాయతీలకు స్వాధీనం చేస్తారు. ఉదా: పచ్చిక బయళ్లు, శ్మశానాలు, తోపులు, బండ్లస్థలాలు వగైరాలు.

4. గ్రామాలలో వినాయాచేసిన కనుపు, పెంట, పేడ వగైరాలు వసూలు చేసుకొన్నప్పటి నారిపరం అవుతాయి.

5. గ్రామసముదాయానికిచెందిన భూములు, సాముదాయక నీటిపారుదల క్రిందవున్నభూములు పంచాయతీకి సంక్రమింపబడును.

6. గ్రామంలో వున్న మైనర్ ఇరిగేషన్ చెరువుల పంపకమ్మకాలు, అజమాయిషీ, నీటిపారుదల పంపిణీలు అంతటి చాపల హక్కులతో సహా సంక్రమించును.

గ్రామ పంచాయతీలు ఈ క్రింది పన్నులు విధించుకోవచ్చును:

1. ఇంటిపన్ను.
2. వృత్తిపన్ను.
3. ప్రభుత్వం ఆదేశించే మరేదైనా పన్ను.
4. కొలగారం పన్ను (మార్కెట్ కమిటీ యాజమాన్యం వున్నచో విధించకూడదు).
5. బండ్లపైపన్ను (మోటార్లు మినహా)
6. భూమిశిస్తు (ఇండ్లులేని ఖాళీ భూములపై ఉద్దే విలువపై రూపాయికి రెండు నయాపైసలవంతున వసూలు చెయ్యవచ్చు).
7. పోరంబోకులు, సాముదాయక భూములు వాడుకున్నందుకు రుసుము.
8. పంచాయతీ స్వాధీనంలోవున్న చావడులు, సత్రాలు వగైరా వాడుకొన్నందుకు రుసుము.
9. ప్రభుత్వం వసూలుచేసే సేనరేజిపై సర్‌చార్జి వసూలు చేయవచ్చు.

ఈ పై పన్నులలో ఒక్కొక్కదానిక్రింద విధించిన పన్ను ఆమోదించిన వివరాలు ఈ క్రిందివిధంగా వున్నవి:

1. ఇండ్లపన్ను అద్దెకుఇచ్చినగాని, లేక పెట్టుబడిఇచ్చినగాని, అర్ధసంవత్సరం లేక సంవత్సరానికి అంచనావేసి దానిపై నిర్ణయం చేసి వసూలు చేయాలి.

2. వృత్తిపన్ను వృత్తిదారుల ఆదాయాన్ని బట్టి ఈ క్రిందితరగతులుగా నిర్ణయించేశారు:

	వార్షిక ఆదాయం:	గరిష్ఠం	కనిష్ఠం
1.	రు. 30000 కు పైగా	రు. 250	200
2.	24000 నుండి 30000 వరకు	200	150
3.	18000 నుండి 24000 వరకు	150	100
4.	12000 నుండి 18000 వరకు	100	50
5.	9600 నుండి 12000 వరకు	50	24
6.	6000 నుండి 9600 వరకు	24	12
7.	3600 నుండి 6000 వరకు	12	8
8.	2400 నుండి 3600 వరకు	8	4
9.	1200 నుండి 2400 వరకు	4	2
10.	600 నుండి 1200 వరకు	2	1

సంవత్సర ఆదాయం నిర్ణయించడం కష్టంగా వున్న వ్యాపారస్థులకు వారి లావాదేవీ (టరన్‌వోవర్) ని బట్టి ఈ క్రిందివిధంగా నిర్ణయించారు :

లావాదేవీ	శిస్తు	కనిష్ఠం
12 లక్షల రూపాయలు మించితే	1	రు. 18,000
6 లక్షలు మించి 12 లక్షలు వరకూ	1 5	12,000
3 లక్షలు మించి 6 లక్షలు వరకూ	2	9.000
1,50,000 మించి 3 లక్షల వరకు	3	6,000
1,50,000 మించి 3 లక్షల వరకు	3	6,000
1,50,000 మించకపోతే	4	——

బండ్లపైపన్ను—ఒండి అంటే మోటారు సైకిల్ తప్ప క్రింది అన్వయించబడే మోటారు వాహనం తప్ప లేడ్లు మినహాయించి. రైలులోబడిగాని నడపబడే బండి, వాహనం, నాగా, ఎద్దుబండి, ట్రక్కు, సైక్లిల్, రిక్షా, రిక్షా వగైరాలు.

ప్రత్యేక పన్ను:—పంచాయతీ సౌకర్యం, మురుగు కాల్వలు, బజారులో దీపాలు వెలిగించడం, నిర్వహించడం వగైరా ప్రత్యేక పనులకు వీటికన్నా ప్రత్యేకపన్ను ఇండ్లపన్నుమీద పంచాయతీ వేయవచ్చు (74).

ఆస్తి మార్పిడికి రుసుము—గ్రామంలో ఒకరి ఆస్తి ఇంకొకరికి మార్పిడి చేసుకున్నట్లు రిజిస్టరు చేయకుంటే అందువల్ల పంచాయతీకి ఆదాయం వస్తుంది (అది ప్రభుత్వం నిర్ణయిస్తుంది).

ఇవేకాక ఆసిపేధులు సిఫార్సులు పంచాయతీ 219 క్లాజుల క్రింద అనేక రకాలయిన మొత్తాలు (బల్లాసాలు) విధించవచ్చు. ఇవి అన్నీ పంచాయతీ ఆదాయంలోకే వస్తాయి.

ఆంధ్రదేశంలో ఉండగా బండ్లపైపన్ను ఏటేటి ఆర్యల ప్రజల ఆందోళన ఫలితంగా ముఖ్యంగా రైతాంగం వ్యవసాయానికి ఉపయోగించే బండ్లమీద కూడా పన్నులు విధించడం ఇకపై తగదని తీర్మానించి తొలగించడం—సర్వోన్నతమైన పర్యవసానం వివాదాలు కొనసాగడం—జరుగునై పంచాయతీ ఆర్థికానికి గొడ్డలిపెట్టుగా ఉండడం జరిగిన తర్వాత చివరకు బండ్లపై పన్నులు ముఖ్యంగా చిన్న పంచాయతీలలో తీసేశారు. చివరకు పెద్ద (మేజరు) పంచాయతీలలో కూడా చూపించకుండా ఎదిరించడం జరిగింది. ఫలితంగా వ్యవసాయదారుల బండ్లపై పన్ను తొలగిపోయింది. కాని ఈనాడు ఎరల వేయబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

ఇదే సమయంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఆర్థిక వనరులు పరిశీలన చేయుటకు కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి వర్గం నియమించిన సంతానం కమిటీ తన సిఫారసులలో పంచాయతీలకు ఆదాయాలు సమకూర్చేందుకు క్రిందటినెల ఈ క్రింది సూచనలు చేసింది :

1. ఇంటిపన్ను. 2. వృత్తిపన్ను. 3. బండ్లపన్ను విధిగా విధించాలి.

(1) ఇండ్ల పన్నులు పెట్టుబడి విలువమీద నిర్ణయించవలెనని, ఆ విధింపులు ఈ క్రింది విధంగా గరిష్ఠ, కనిష్ఠ రేట్లు యేర్పరచవలెనని అన్నారు:

ఇంటిపన్ను పెట్టుబడి విలువ	కనిష్ఠ రు.	గరిష్ఠ రు.
రు. 250 మించినచో	0.25	1.00
రు. 251 నుండి 500	0.50	2.00
రు. 501 నుండి 1000	1.00	5.00
రు.1000 అంతకుపైనా		

ప్రతి 500 లేక అందులో భాగంకు గరిష్ఠ పరిమితి రు. 2—50, కనిష్ఠ పరిమితి 0.50.

పట్టణ పంచాయతీలకు ఇంకా హెచ్చుగా పెంచవలెనన్నారు.

(2) వృత్తిపన్ను ఆంధ్రప్రదేశ్ పంచాయతీలోవలెనే ఉండవలెనన్నారు.

(3) బండ్లపన్ను, సైకిలుపన్ను పంచాయతీ సమితి నిర్ణయించవలెనని, తన ఏరియా అంతటిలోను ఒకరేటు వుండేటట్లు చూడవలెనని అన్నారు. బండ్లపన్ను సంవత్సరానికి బండికి తక్కువరేటు రెండు రూపాయలు, సైకిలుకు నాలుగు రూపాయలు, ఎద్దులబండికి హెచ్చు రేటు పదిరూపాయలు వుండవలెనని సూచించారు.

(4) కొలగారంపన్ను తప్పకుండా వేయవలెనని, అక్ట్రాయ్ పన్ను వేసివున్నచోట దానిబదులు మరొకపన్ను ఆలోచించవలెనని సూచించారు.

(5) యాత్రికుల పన్ను వేయాలని, దానిని పంచాయతీ సమితియో, జిల్లాపరిషత్తో విధించి, అందులో కొంతభాగం పంచాయతీలకు చెల్లించవలెనని, మిగతా పైకం సమితి ప్రయోజనానికి వాడాలన్నారు. ఈ సందర్భంగా అయిన ఖర్చు ముగ్గురు—గ్రామపంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తు సమానంగా భరించవలెనన్నారు.

(6) జంతువులపై పన్ను—జంతువులపై పన్నువేసే విషయం ఆలోచించవలసివదిగా పంచాయతీలకు సలహా యిచ్చారు.

(7) మంచినీటి సరఫరా, మురుగు పారుదల, బజార్ల దీపాల యేర్పాటులకు పంచాయతీలు పన్ను తమ యిష్టమైతే వేయవచ్చునన్నారు. ఈ పన్ను ఆ పనివల్ల ప్రయోజనం పొందేవారి పెద్ద వసూలుచేసే హక్కు వుండవలెనన్నారు.

(8) న్యాయపంచాయతీల నిర్వహణకు అయ్యే ఖర్చు ప్రభుత్వం ఇవ్వకోవలెనన్నారు.

(9) పబ్లిక్ భూములు, చెట్లు, చెరువులు కుంటలు, వాటిలోని చేపల హక్కులతో పంచాయతీలకు యివ్వవలెనని, ఫెర్రీ, అన్‌రిజర్వుడు ఫారెస్టు, సత్రాలు, విశ్రాంతిగృహాలు, పంచాయతీలో వున్న పబ్లిక్ భవనాలు పంచాయతీలకే సంక్రమింపచేయాలెనన్నారు.

(10) ఆబాదీ భూములలో వచ్చే 'ఆదాయం' శాశ్వత ఆస్తిని సమకూర్చే పనులకై పంచాయతీ వినియోగించవలెనన్నారు.

(11) పంచాయతీ తమవున్న స్థిరాస్తిని వివరికిన్నా సంక్రమింపచేయదలిచితే విధిగా అధికారుల అనుమతితో చేయడం అవసరం అన్నారు.

(12) పంచాయతీ ఆవరణలో స్థానికులు లాయుకు అయిన భూములు పంపకం కాకుండా వుంటే గ్రామజనాభాలో తలకొక సెంటు చొప్పున లెక్కగట్టి పంచాయతీకి స్వాధీనపరచి, మిగతా భూమిని భూమిలేనివారికి పంచిపెట్టవలెను ప్రభుత్వం ఈ సిఫార్సులలో వీటిని అంగీకరించి ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ బిల్లులో వీటినిన్నింటిని గ్రామపంచాయతీలకె స్వాధీనపరచుటకు విలు కలుగజేశారు.)

(13) ప్రభుత్వ భూములులేని గ్రామాలలో ప్రభుత్వం అయిదు ఎకరాలు అగ్రహారం స్వాధీనపరచుకొని ఆ గ్రామంలో ఇండ్ల స్థలాలు ఏవియల స్వీకారానికి, చెట్లు పెంపకానికి, మొక్కలు పెంపకానికి పంచాయతీకి యివ్వవలెనన్నారు.

(14) చేపల చెరువులు, సంప్రదాయసిద్ధముగా స్థానికంగా చేపలుపట్టేవారికి చేపలుపట్టే హక్కులు సంక్రమింపచెయ్యాలి, ఆ హక్కులతో సహా పంచాయతీలకు స్వాధీనం చేయాలి.

(15) సందిరివేరేడ్ల పంచాయతీలకు సంక్రమింపచేసే వాటిపై రుసుము కూడా పంచాయతీలే నిర్ణయించే హక్కు వుండాలి.

(16) పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తు మార్కెట్టుగా నిర్దేశించబడిన సంతలు — మార్కెట్టులలో వచ్చిన నికర ఆదాయంలో దాదాపు తలకు ఒక రూపాయి మించకుండా పంచాయతీకి యివ్వాలి.

(17) మార్కెట్టు కమిటీలు నిర్వహించే మార్కెట్టుల ఆదాయం పంచాయతీరాజ్ సంస్థలకుకూడా భాగం లభించేందుకురాష్ట్ర ప్రభుత్వం యోచన చేయాలి. పంచాయతీలు, సమితులు, పరిషత్తులు ఈ మార్కెట్టులలో చొరవతో పాల్గొనేటట్టు చేయాలి.

(18) ఆస్తి విలువపై స్టాంపుడ్యూటీ మీద అయిదు శాతంమించకుండా సర్‌చార్జీ విధించి ప్రభుత్వం వసూలు చేయాలి. సమితి ఆవరణలో సమితికి, పంచాయతీకి మధ్య సమానంగా పంచాలి.

(19) పంచాయతీసమితి, పంచాయతీ ప్రాంతాల్లో ప్రభుత్వం వినోదపుపన్ను విధించాలి. ఈ రాబడి అంతాకాని, కొంతకాని సమితి, పంచాయతీలకు అందజేయాలి. దీనికి అదనంగా సమితి పంచాయతీలు తమ ప్రాంతాల్లో ప్రదర్శన (షో) పన్ను విధించుకోవాలి.

(20) పంచాయతీ సమితి కార్యదర్శి జీతం ఒక ప్రయోజనకరమగు పనికి యిచ్చే గ్రాంటుగా యివ్వాలి. సమితి తమ కార్యదర్శికి సరాసరి తామే జీతం చెల్లించాలి. (ఇప్పుడు బి. డి. వో. కు ప్రభుత్వమే జీతం యిస్తుంది. ప్రభుత్వ తాబేదారుగా వుంటున్నారు. పంచాయతీ సరాసరి చెల్లించితే సరాసరి సమితి తాబేదారు అవుతారు).

(21) గ్రామ పంచాయతీ— బకాయిలు మినహా వసూలు చేసిన పన్నులనుబట్టి ప్రభుత్వం విరాళం యివ్వాలి. ఈ వసూలు పంచాయతీ ఆదాయంలో 75 శాతం వుంటే 15 శాతం ప్రభుత్వం విరాళంగా యివ్వాలి. ఆదనంగా వసూలు అయిన ప్రతి అయిదు శాతంకు ఒక శాతం విరాళంగా యివ్వాలి. వెనుకబడిన ప్రాంతాలలోని పంచాయతీలకు ప్రభుత్వం యిచ్చే విరాళం ఉదారంగా ఉండాలి.

(22) కుందుఅనువల్ల ఏ యే రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయం పొందుతున్నవో ఆ ప్రభుత్వాలు ఆయా సమితులు, పంచాయతీలు కూడా సమానంగా భాగం యిచ్చే విషయం ఆలోచించాలి.

(23) ప్రతి పంచాయతీకి నిర్వహణ వ్యయాల క్రింద జనాభా ననుసరించి తలకు ఒక రూపాయి విరాళం యివ్వాలి. ఈ విరాళం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం యివ్వాలి.

(24) ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు భూమిశిస్తుపైన, ఇండ్లపన్ను పైన అదనంగా కొంతపన్నువేసే అధికారం కలిగి వుండాలి. (ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ బిల్లులో ఈ అవకాశం కలిగింపబడివుంది. అయితే యింటిపన్ను— ఇతర పన్నుల మీద మాత్రమే అదనంగా పన్నువేసే అవకాశం వుంది. ఆంధ్ర (అంటే మద్రాసు) శాసనంలో భూమిపన్నుపైన అదనపుపన్ను వేసే అవకాశం వుండేది. ఈనాడు పంచాయతీరాజ సంస్థల నిర్వహణలకంటూభూమిశిస్తుపై,ఇండ్లపన్నుపై, వృత్తి పన్నుపై 25 శాతం అదనపు పన్ను వేసుకుండే హక్కు పంచాయతీ సమితులకు యిప్పటికే ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల శాసనం క్రింద వుంది. వీరి సూచన పంచాయతీల కివ్వవలెనని, భూమిశిస్తుపై కూడా సర్‌చార్జీ వేసే అధికారం వుండవలెనని అంటున్నారు.)

(25) ఐచ్ఛికంగా వచ్చిన ధనంగాని, శ్రమగాని ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు చాలినచో శ్రమపన్నును డిఫెన్సు లేబర్ బ్యాంకు లేక ప్రత్యేక పన్నును ధనరూపంలోగాని, శ్రమ రూపంలోగాని వేయవలెనని వుంటుందని కూడా సూచించారు. ఈ అవకాశం పంచాయతీ బిల్లులో మొదట వుంచారు. కాని చివరకు చర్చల సందర్భంలో ఎత్తివేశారు.

గ్రామాభివృద్ధికి అదనపువనరులు సూచించిన మాట యెంత నిజమో ప్రజానీకం ఇప్పటికే పన్నులబాధతో క్రుంగివున్నమాట అంత నిజమే. ప్లానింగులో జరిగే దుబారా ముఖ్యంగా ప్రజానీకానికి కండ్లయెదుట గ్రామసీమలో, జస్తీలలో అధికార పరంపరయేమి, పనులలో ఆనువర్తనంతంగా జరిగించయేమి, ఎస్టిమేటులు ఊరక పెంచడమేమి, నిర్మాణాలు, పెట్టడాలు సంవత్సరం దాటక పూర్వమే పడిపోవడం, నెర్రెలుబాయుటం, ఉపయోగం లేకుండా పోవడం, లేకుండావుంటే ప్రజానీకం తమ గ్రామాల అభివృద్ధి సాముదాయక ప్రయోజనానికి అప్పు కోవడం— పెట్టుబడులతో అత్యంతరం వుండదు. పంచాయతీరాజా ఆచరణలో అయిదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతాల అనుభవిస్తున్న ప్రజలు పేట విషయంలో దీర్ఘంగా ఆలోచించగలరని ఆశిస్తూ వారికి నివేదిస్తున్నాను.

బెల్లం ఎగుమతులకు దిగుమతి పర్మిట్లతో ముడిలేదు

విరివిగా పర్మిట్లు యిస్తామని మంత్రి బలరామరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 3—

బెల్లం ఎగుమతి పర్మిట్లు జారీ చేయటంలో దిగుమతి పర్మిట్లపై ఆధారపడి వుండాలని కేంద్రం చేసిన ఆదేశాలను సవరించుకోమని రాష్ట్రప్రభుత్వం ఒక విజ్ఞప్తి చేసిందనీ, రాష్ట్రంనుంచి హెచ్చుగా ఎగుమతి పర్మిట్లు జారీచేయనున్నామనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి శాసనసభలో అన్నారు.

శాసనసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ మంత్రి ఈ క్రింది విధంగా అన్నారు: రాష్ట్రంలో ఉత్పత్తిదార్లు, వినియోగదార్లు (శ్రేయస్సు దృష్ట్యా) బెల్లం ధరలను కొంత క్రమబద్ధం చేయవలసి ఉన్నది. పూర్వం బెల్లం ధరలను పెంచాలని పెద్దగా విజ్ఞప్తులు, ఆందోళన జరిగిందనీ, ఇప్పుడు బియ్యం ధరలను తగ్గించాలని విమర్శలు వింటున్నామనీ అంతా ఆశ్చర్యంగా ఉన్నదని మంత్రి అన్నారు.

కేవలం బెల్లం రవాణాపై ఆదుపు ఉంచిన కారణంగా ధరలు చాల వరకూ పడిపోయినట్టు భావించరాదనీ,రాష్ట్రంలో చెరుకుసాగు విస్తీర్ణం అదనంగా 3 వేల ఎకరాలకు పెరిగిన విషయం మరువరాదనీ మంత్రి అన్నారు. ఇందుకు తోడుగా సారా దుకాణాలు హెచ్చుగా పెరిగిన విషయం జ్ఞాపకం ఉంచుకోవాలనీ మంత్రి అన్నారు.

దిగుమతి పర్మిట్లు జారీ చేయటంలో కేంద్రం తెలియజేసిన విధానం ఆచరణీయంగా లేదనీ దిగుమతి చేసుకుంటున్న రాష్ట్రాలు జారీచేసే దిగుమతి పర్మిట్ల ఆధారంగా దిగుమతి పర్మిట్లు జారీ చేయాలని కేంద్రం సూచించిందనీ, దీనివల్ల హెచ్చు ఆలస్యం జరుగుతున్నదనీ మంత్రి. అన్నారు దిగుమతి పర్మిట్లు వారి ఆలస్యంగా జారీ చేయటం వల్ల రైతులకు, వ్యాపారులకు కూడా నష్టం కలుగుతుందనీ, అంతేకాక దిగుమతి వ్యాపారులకు గుత్తపెత్తనం ఏర్పడగలదనీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎరుకపరిచినట్లు మంత్రి తెలియజేశారు.

ఈ వ్యవహారాన్ని దిగుమతి చేసుకుంటున్న రాష్ట్రంతో సంప్రతించి పరిష్కరించుకోవచ్చని కేంద్రం సూచించిందనీ, మైసూరు రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లభ్యం కావటానికి ఆరాష్ట్రం దిగుమతి లైసెన్సులు యివ్వలేదనీ, ఈ కారణంగా తిరిగి ఈ వ్యవహారం కేంద్ర పరిశీలనకు వెళ్ళిందనీ మంత్రి అన్నారు.

బెల్లం ధరల పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తూ ఉండి అవసరమైతే హెచ్చుగా పర్మిట్లు జారీ చేయగలదని మంత్రి బెల్లం ధరలను క్రమబద్ధంలో ఉంచటానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు తారుమారులు కాగలవని పలువురు సభ్యులు అన్నారు.

నెల్లూరు జిల్లాకు ధాన్యం సరఫరా

ఆకాడి గిద్దంగి మంచి (మద్రాసు) నెల్లూరు జిల్లాకు 1000 టన్నుల మొలకొలుకుల బియ్యం రవాణా కావటానికి కేంద్రం అనుమతి ఇచ్చిందనీ, ఈ సరకుతో నెల్లూరు జిల్లా సమస్య కుదుట పడగలదనీ, మన రాష్ట్రం నుంచి బెల్లం ఎగుమతులు 4500 టన్నులకు కేంద్రం అనుమతి యిచ్చిందనీ, ఇందులో 1500 టన్నులు మహారాష్ట్రకు, 1000 టన్నులు మధ్యప్రదేశ్‌కు, 1000 టన్నులు ఒరిస్సా, 1000 టన్నులు పశ్చిమ బెంగాలుకు పంపనున్నామని మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు

1963-64 లో చక్కెర ఉత్పత్తి

33 లక్షల టన్నులకు పెంచాలని యత్నం

ఢిల్లీ, డిసెంబరు 3—1963—'64 లో 33 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయాలని ప్రభుత్వ నిర్ణయం. గత సంవత్సరంలో ఈ కాలంలో కంటే ఈ సంవత్సరం ఈ కాలంలో ఎక్కువ ఫ్యాక్టరీలు చక్కెరను ఉత్పత్తి చేస్తున్నాయి. నవంబరు మొదటి మూడు వారాలలో ఫ్యాక్టరీలు అప్పుడే 155 వేల టన్నుల చక్కెర ఉత్పత్తి చేశాయి. అంటే గత సంవత్సరంలో ఇదేకాలంలో కంటే 57 వేల టన్నులు అధికం.

చెరుకు ఉత్పత్తిదార్లకు ప్రోత్సాహం యివ్వాలని చర్చాకాలంలో సభ్యులు కోరారు.

డాక్టర్. రాంమనోహర్ లోహియా (సో): చక్కెర ఉత్పత్తి ఖరీదు శేరు 9 అణాలుమాత్రమే. ప్రభుత్వ చౌక దుకాణాలలో ఒక రూపాయి మూడు అణాలకూ, బైట దుకాణాలలో 1—8—0 లకు అమ్ముతున్నారు. అత్యవసర వస్తువు దేనిని కూడా ఉత్పత్తి వ్యయం కంటే 150 శాతం ఎక్కువ ధరకు అమ్మ కూడదు.

రాష్ట్రాలకు చక్కెర కోటా 109 వేల టన్నులు పంతున సరఫరా చేస్తున్నట్లు ఆహార మంత్రి శ్రీ థామస్ తెలిపారు.

ట్రాన్స్కీ ఎన్నికలో విక్టర్ పోటో గెలుపు

ఉంతాతా, ట్రాన్స్కీ, డిసెంబరు 3—దక్షిణాఫ్రికా జాతి విభక్తిత విధానానికి వ్యతిరేకి గాను, బహు జాతీయ వాదుల నాయకుడుగాను ఉన్న ట్రాన్స్కీ సర్వాధికారి విక్టర్ పోటో (65 సం) నిన్న ట్రాన్స్కీ జాతీయ ఎన్నికలలో నెగ్గారు. వీరు ఇక దక్షిణాఫ్రికాలోని మొదటి "బంటూస్థాన్" కు ముఖ్యమంత్రి కాబోతున్నారు.

శ్రీ వివేకానంద శత జయంత్యుత్సవాలు

విజయవాడలో జరపడానికి పౌరుల సన్నాహాలు

విజయవాడ, డిసెంబరు 4— ఈ నెల 25 వ తేదీన ఇక్కడ జరుగనున్న స్వామి వివేకానంద 102 వ జన్మదినోత్సవ కార్యక్రమం నిర్వహణకు నేటి ఉదయం శ్రీ రామమోహన గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో శత జయంతి సంఘం ఏర్పడింది. నేటి సమావేశాన్ని రామకృష్ణ సమితి ఏర్పాటు చేసింది.

స్వామి తపస్యానంద ఈ సంఘాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఈ ఉత్సవానికి మద్రాసులోని రామకృష్ణ మఠానికి చెందిన స్వామి శుద్ధ సత్వానంద హాజరుకాగలరు. ఈ ఉత్సవం కృష్ణాజిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాలులో జరుగుతుంది.

శ్రీ రామకృష్ణ సమితి,పుష్పమ్మ తోటలోని రామకృష్ణ మిషన్‌కు ఒక భవనం, ఉచిత హోమియో డిస్పెన్సరీ బ్లాకు, విజ్ఞాన మందిరం నిర్మించాలని యోచిస్తున్నది. ఒక గ్రంథాలయాన్ని మహిళలకు, పిల్లలకు నిర్మించాలని కూడా అనుకుంటున్నది.

జయంతి ఉత్సవాలకు విరివిగా విరాళమిచ్చి జయప్రదం చేయమని స్వామి తపస్యానంద విజ్ఞప్తి చేశారు.

జయంతి సంఘం ఉపాధ్యక్షులలో ఒకరుగా 'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ఎన్నికైనారు. ఎ. ఐ. ఆర్. స్టేషన్ డైరెక్టరు శ్రీ డి. కె. సేన్‌గుప్త కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

కాంగ్రెస్ పట్ల మాజీ జమీందార్ల శ్రద్ధ

వెంకటగిరి ప్రాంతంలో ప్రచారం

వెంకటగిరిటవున్, డిసెంబరు 4— ఇటీవల కాంగ్రెస్ సంస్థలో చేరిన వెంకటగిరి రాజకుమారులకు 25 వ తేదీన యిక్కడకు సమీపమందున్న మొగళ్ళగుంట గ్రామస్థులు,గొల్లగుంట గ్రామస్థులు, హరిజనులు, పాపిరెడ్డి పల్లె గ్రామస్థులు, పెట్లూరు హరిజనులు, అరుంధతీయులు వారిని తమ గ్రామాలకుఆహ్వానించి సన్మానించారు.

పెట్లూరు గ్రామంలో

పెట్లూరు గ్రామం పొలిమేరవద్దకు రాగానే శ్రీయుతులు ఇనుగంటి రామానాయుడు, పూతుకోట కృష్ణయ్య, నక్కల నారాయణస్వామి, పైసిరు కృష్ణయ్య, ఇనుగంటి రంగయ్య నాయుడు, ఉదయగిరి నారాయణరావు వారిని పూరేగింపు చేశారు.

శ్రీ ఉదయగిరి నారాయణరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు పెట్లూరి రాఘవరెడ్డి, (జయంపు) మల్లు రమణారెడ్డి, భద్రయ్య, వెంకటగిరి రాజకుమారులు కాంగ్రెస్‌లో చేరి తాలూకా ప్రజలకు సేవచేయాలనే సత్ సంకల్పమునకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వెంకటగిరి రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ యాచేంద్ర "తమకు పెట్లూరు గ్రామస్థులు ఇంత గొప్ప సన్మానం చేసినందుకు కృతజ్ఞతను తెలుపుతూ, కాంగ్రెస్‌లో చేరడం వారి స్వలాభానికి ఎంతమాత్రము కాదని, ఈ తాలూకా వెనుకడి యున్నదని, తాలూకా ప్రజల అభివృద్ధికి సహాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామాన్ని స్వయంగా చూచి, ప్రజలతో సన్నిహిత సంబంధం కలుగజేసుకొను చున్నామని, సంస్థానమునకు, రైతులకు కొన్ని వందల సంవత్సరాలుగా సంబంధ బాంధవ్యములు ఉన్నవని, కూడా తెల్పారు. అందరిని కాంగ్రెస్‌లో చేరవలసిందిగా కోరారు."

శ్రీ వీరయ్య వందన సమర్పణతో సభ ముగిసినది. ఈ సభకు పెట్లూరు, మొగళ్లగుంట, పాపిరెడ్డిపల్లె, దొట్లగుంట, గ్రామాల హరిజనవాడ, అరుంధతి పాలెములకు సంబంధించిన సుమారు 1000 మంది హాజరైనారు.

ఆహూతు లందరికీ శ్రీ ఇనుగంటి వీరాస్వామి నాయుడు విందు చేశారు. (మ.వి).

సలోనికా, గ్రీసు, డిసెంబరు 3—పదిరోజుల క్రితం బల్గేరియా నుండి సరిహద్దులు దాటి గ్రీసులోనికి ప్రవేశించిన ఆరుగురు బల్గేరియా వస్లింలకు రాజకీయ శరణు ప్రసాదించడం జరిగిందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

బల్గేరియా ప్రభుత్వంబహిష్కరించగా తాము ఇలా వచ్చామని ఒకే కుటుంబానికి చెందిన ఈ ఆరుగురు బల్గేరియా ముస్లింలు తెలియజేశారు.

సింధియా సంస్థకు పది కొత్త నౌకలు

బొంబాయి, డిసెంబరు 3—సింధియా నౌకా వాణిజ్య సంస్థ పది వాణిజ్య నౌకలను కొనడానికి ఏర్పాటు పూర్తిచేసింది. ఇప్పటికే ఆ సంస్థ క్రింద 49 నౌకలున్నాయి. ఈ విషయాన్ని సంస్థ డైరెక్టర్ శ్రీమతి సుమతి మొరార్జీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఇవికాక, హిందూస్థాన్ నౌకా కేంద్రం వీరికొరకు మూడు మోటారు నౌకలను తయారు చేస్తున్నది. వాటిలో మొదటిది వచ్చే సంవత్సరం మధ్యలో సిద్ధం అవుతుంది.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

1964

'తమ్మారావ్స్' డైరీలు

లాయర్స్ డైరీ	4—00
ప్రీమియర్ డైరీ	2—50
మీడియం డైరీ	1—75
పాకెట్ డైరీ	1—25
జేబు డైరీ	1—00
ఇంగ్లీషు రీఫిల్	1—25

తెలుగు పంచాంగముతో అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి.
వర్తకులకు 20% కమీషన్.
వలయువారు
కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్
బుక్ పబ్లిషర్స్: రాజమండ్రి.

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా, లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13—ఇంగ్లీషులో రు.12—50 పోస్టేజి రు.1—61.
COTTAGE INDUSTRY (P.N. 65)
P.B. 1262, Jumna Road, Delhi.

ఏజెంట్లు కావలెను

అదర్శ పెన్సిలకులన్నిచోట్లా ఏజంట్లు కావలెను రు. 150—ల వరకు జీతము మరియు అలవెన్సు. నిబంధనల ప్రకారం కమిషను ఇవ్వబడుతుంది. Adarsh Chemical Works, P.B. 87 (APV), Jullundur City.

మా 75 సం. ములు గల క్యాలెండరులకు సమర్థులైన ఏజెంట్లు కావలెను.

"ఒకేముద్దు" అను వర్ణచిత్రములతో ప్రచురింపబడిన నవల పుస్తకము మావద్ద సిద్ధముగా ఉన్నది.

ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. మరియు 75 సం.ములు గల క్యాలెండరు ఉచితంగా ఇవ్వబడును. వివరములకు :
ఎం. వేణుమనోహర్,
No. 14, E.S.M. Street, Vellore, N.A.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.
No. AA2|408|62 Dated 28-11-63

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ జే. వి. డి. కాలేజి, తూర్పు భాగం నేల అంతస్తుకు నీటి సప్లయి ఏర్పాట్లు చేయడానికి సీల్డు టెండర్లు వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 11—12—63 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదుక్రింద రు. 2/- చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.
ఏ. ఎస్. సీతారామయ్య.
అసిస్టెంట్ రిజిస్ట్రారు,
(అకౌంట్సు) యూనివర్సిటీ ఆఫీసు,
వాల్తేరు.

వేలం నోటీసు

శ్రీసింహాచలం దేవస్థానంలో 31—5—63 తేదీనుంచి 25—12—63 తేదీ. ఆఖర వరకు యాత్రవాసుల మొక్కుబడుల ద్వారా జమవచ్చిన సుమారు 1625 కె.జీలు తూకమగు జుత్తును శ్రీ సింహాచలం దేవస్థానం ఆఫీసులో 25—12—63 తేదీ మధ్యాహ్నం 4 గంటలకు దేవస్థానం కార్యనిర్వాహకాధికారిచే బహిరంగవేలం వేయించబడును. గాన కావలసినవారు వేలంలో పాల్గొనవచ్చును. వేలం షరతులు వగైరా విషయములు కావలసినవారు స్వంత ఎడ్రసు వ్రాయబడి రు. 0—15 న.పైసలు పోస్టేజి స్టాంపులు అంటించిన కవరు దిగువ చిరునామాకు పంపవచ్చును.
డి. ఎల్. ఎన్. రాజు, బి.ఏ.,
కార్యనిర్వహణాధికారి, సింహాచలం,
గోపాలపట్నం (ఎస్. ఓ.) ఎస్. ఇ. రైల్వే.

ప్రకటన

డిసెంబరు 6, 7 తేదీలలో ఏర్పాటు చేయబడిన అక్కినేని బాబూరావు మెమోరియల్ కృష్ణాజిల్లా చెడుగుడు పోటీలు వాయిదా వేయబడినవి
తాతినేని కృష్ణారావు,
సెక్రటరి, గోపువానిపాలెం,
గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

రాష్ట్ర వరద పనులకు రు. 568800 మంజూరు

వివిధ పథకాలపై మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబరు 3—

రాష్ట్రంలోని వివిధ వరద నివారణ కార్యక్రమాల క్రింద రూ 568800 రాష్ట్ర వరద నివారణ మండలి మంజూరు చేసిందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

గత నవంబరు 30న జరిగిన రాష్ట్ర వరద నివారణ మండలి సమావేశంలో ఈ క్రింది పథకాలు మంజూరు అయినవని మంత్రి అన్నారు:—గుంటూరు జిల్లాలోని అన్నపర్రు గ్రామం నక్కవాగు పథకానికి రూ 11 వేలు నెల్లూరుజిల్లా ఇరక్కం వరద పథకానికి రూ. 223800. శ్రీ హరికోట (నెల్లూరు జిల్లా) లోని వరద గండ్లు ఎత్తు పెంచే నిర్మాణం రూ. 127000.

శ్రీకాకుళం జిల్లా ఎరద వలస గ్రామంలోని వంశధార నదికి కుడిప్రక్క ఎరద గట్టు వేయటానికి రూ 63 వేలు.

ఖమ్మంజిల్లా పర్ణశాల గ్రామం వద్ద గోదావరి నది ఎడమభాగంలో వరదగట్లు వేయటానికి రూ 98200. శ్రీకాకుళం జిల్లా నాగావళి నదికి వరదగట్లు వేయటానికి రూ. 45700.

మరొక 5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

రెండునెలల్లో కర్మాగారాలకు లైసెన్సులు మంజూరు

ఢిల్లీ, డిసెంబరు 2— చక్కెర ఉత్పత్తిని మరొక 5 లక్షల టన్నులమేరకు పెంచే నిమిత్తం రెండు నెలల్లో కొన్ని కర్మాగారాలకు ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేయనున్నట్లు ఆహార శాఖలో మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు రాజ్యసభలో శ్రీ సీతారాం జైపూరియా ప్రశ్నకు సమాధానంలో తెలిపారు.

"చక్కెర కర్మాగారాల స్థాపనకు పెట్టుకొన్న దరఖాస్తుల వడపోత జరుగుతున్నది. ఈ నెలాఖరులోగా పూర్తి కావచ్చును. వచ్చిన దరఖాస్తులు అన్నిటినీ కలిపితే ఉత్పత్తి 18.89 లక్షల టన్నుల పెరుగుదలకు వస్తాయి. కాని 5 లక్షల టన్నులకే ప్రభుత్వం లైసెన్సు లిస్తుంది. సాధ్యమైనంత వరకు ఉన్నవాటినే పెంపుదలకు, ఇతర విషయాలన్నీ తృప్తికరంగా ఉంటే సహకార సంఘ కర్మాగారాలకే ప్రాధాన్యమిచ్చేందుకు ప్రభుత్వం చూస్తుంది" అని థామస్ వివరించారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశం

వారణాసి, డిసెంబరు 2— విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల, పాలక వర్గ ప్రతినిధుల సమావేశాలు అంతర్ విశ్వవిద్యాలయ మండలి ఆధిపత్యాన డిసెంబరు 29 నుండి 31 వరకు జరుగనున్నాయి.

కాశ్మీర్ — సదర్ — ఇ — రియాసత్ డా. కరణ్ సింగ్ కాశీ విశ్వవిద్యాలయ అధ్యక్షుని హోదాలో సమావేశాలు ప్రారంభిస్తారు. యాదవ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సేన్ అధ్యక్షత వహిస్తారు. విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘ సభ్యులు కూడా హాజరు కాగలరని తెలుస్తుంది. సింహళ విశ్వవిద్యాలయ ప్రతినిధి కూడా వస్తారు.

ఈ సమావేశాలలో లనేక అంశాలతో బాటు, ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో పార్యవిషయ నిర్ణయం బోధనా భాష, మొదలైన అంశాలు చర్చిస్తారు.

తిరుపతిలో నల్లమందు పొడి ఇప్పు

ముగ్గురు వ్యక్తుల అరెస్టు

తిరుపతి, డిసెంబరు 4— తిరుపతిలో నల్లమందు (నోపియం) పొడి రెండు డబ్బాలు పుంచుకొని వున్నందుకు క్రైం బ్రాంచి పోలీసులు షేక్ మహబూబ్, మహిద్దీన్, కపూర్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు.

వారివద్దనుంచి రెండు డబ్బాలు నల్లమందు పొడి స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తున్నది. క్రైంబ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. జయరాం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ గోపాలకృష్ణన్ వీరిని పట్టుకున్నారు.

అరెస్టు అయినవారిని ప్రభుత్వ దర్యాప్తు జరిగేంతవరకు నిర్బంధంలో వుంచుకొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లిమిటెడ్,
(రిజిస్టర్డు ఆఫీసు : మహాత్మా గాంధి రోడ్డు, ఫోర్టు, బొంబాయి-1)

ప్రకటన

మా ఆదోని సబ్-ఆఫీసు 1963 డిసెంబరు 9, సోమవారం నుంచి ఆదోని, శ్రీ కృష్ణదేవరాయ కాలనీ రోడ్డుమీద మెస్సర్స్. నిర్మల్ టాకీస్ బిల్డింగు సమీపమున తన కొత్తచోటు నుంచి పనిచేయ నారంభించునని ప్రకటింప సంతసించుచున్నాము.

పి. ఎ. డీమ్రెల్లో
చీఫ్ ఏజంటు,
హైదరాబాద్ ఆఫీసుల గ్రూపు.

భారత జోర్డానుల స్నేహ సంబంధాలు పెరగాలి

విందులో రాష్ట్రపతి రాధాకృష్ణన్ హసన్‌రాజుల శుభాశయ ప్రకటనలు

ఢిల్లీ, డిసెంబరు 4—

భారత-జోర్డాన్ దేశాలమధ్య ఇప్పుడున్న స్నేహ సంబంధాల కన్నా పటిష్ఠమైన సంబంధాలు నెలకొనాలని భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, జోర్డాన్ రాజు హుసేన్ నిన్న తెలియ జేశారు.

జోర్డాన్‌రాజు హుసేన్

శ్రీ హుసేన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ఇలా అన్నారు "సాంస్కృతిక, వాణిజ్య రంగాలలో మన దేశాల మధ్య సత్సంబంధాలున్నాయి. క్రమేణ పెరుగుతున్నాయి. మా ఏర్పాటు వలన, మన ఉభయదేశాల మధ్య నెలకొన్న సంబంధాలు ఇనుమడించాలని నా వాంఛ. మాకు చైనా బెడద ఎదురైనప్పుడు, సానుభూతి తెలియచేసిన ప్రథములలో మీరు ఒకరు. మేము, మా భారతీయులు కలతచెందిన సమయంలో మా ప్రోత్సాహం మాకు ధైర్యాన్ని ఎన్నో ఇచ్చారు. అందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాం"

జోర్డాన్ రాజు తన సమాధానంలో నిరుడు చైనా దండయాత్ర చేసినప్పుడు భారతదేశానికి జోర్డాన్ అండగా ఉన్నదని చెబుతూ ఇలా అన్నారు: "ఈ దేశం లక్ష్యాన్ని ఆశయాన్ని ఈ దాడులు మార్చలేవు. భారతదేశం తన ఆదర్శం ద్వారా ఇతర దేశాలను ప్రోత్సహిస్తోంది. అందువల్లనే మేమూ భయపడి, మా అండన నిలబడ్డాం. ప్రపంచంలోని స్వతంత్ర రాజ్యాల కుటుంబంలో జోర్డాన్ ఒక భాగం మాత్రమే. ఆ విశ్వకుటుంబానికి చెందిన వారమే మేము. మా ఆదర్శాలను అర్థం చేసుకుంటే మిమ్మల్ని అభినందించ వచ్చు."

రాష్ట్రపతి రాధాకృష్ణన్ తన ప్రసంగంలో ఇలా అన్నారు: "యుద్ధం మనకు ప్రబల శత్రువు. శాంతి సాధనలో మనం అందరం భాగస్వాములమై ఒకరి నొకరు నిలబడాలి, అంటే శత్రువులుగా కాదు, ఆయుధాలు పెంచుకుంటూ కాదు, మా ఎల్లప్పుడు రక్షించే నిమిత్తం నిలబడాలి. ఆ ఆశయాలే చివరకు నిలిచేవి. వాటిని మనం కాపాడు కొనగలిగితే ఉత్తమ మానవ సమాజాన్ని నెలకొల్ప గలం."

డాక్టర్ రాధాకృష్ణన్, జోర్డాన్ రాజుతో ప్రసంగిస్తూ, నేను మాతో కొద్ది సేపే మాటాడాను. మా ప్రజల హితవుకోసం మాలో ఉన్న ఉత్సుకత ఎక్కువగా ఉన్నది" అన్నారు.

శ్రీ హుసేన్ ఇలా సమాధానం చెప్పారు "జోర్డాన్, భారతదేశాలమధ్య అనేక సారూప్యాలు ఉన్నాయి మా సమస్యలు, మా ఆశయాలు అలాంటివి. మేముకూడా మా ప్రాచీన చరిత్రను ఆధారంగా ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నాం. ఇతరుల మంచిని గ్రహిస్తున్నాం. అదే ఇక్కడా జరుగుతున్నది. మన ఉభయ దేశాల మధ్య ఉన్న స్నేహం గొప్పది. కాలక్రమేణా ఈ స్నేహ సంబంధాలు పెంపొందగలవు.

నేను ఎంతో తెలుసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీతో సంభాషించటం వల్లనే ఎంతో నేర్చుకోగలుగుతున్నాను. మీరు నాకు ఉత్సాహాన్ని ఇచ్చి, నాకు కొత్త బలాన్ని ప్రసాదిస్తున్నారు 'ఎన్ని కష్టాలు వచ్చినా ఎవరి ఆశయాలు వారు నెరవేర్చుకోవాలి. అదే నా నమ్మకం. అవకాశాలు లభించక పోవచ్చు. ఎంత సాధించామనేది చిన్న విషయం. లక్ష్యం గొప్పది కావాలి. 'అన్నారు. మీరు, మేము జోర్డాన్‌లో ఏకకుటుంబంగా కృషి చేస్తున్నాం. మీకు విజయంపై నమ్మకం ఉన్నది.

"ప్రధాని నెహ్రూను కలుసుకోవటం నాకు చాల గర్వంగానూ, ఎంతో సంతోషంగానూ ఉన్నది. వారు ప్రపంచ వ్యాప్తంగా మానవ నాయకుడుగా గుర్తించ బడ్డారు"

ప్రధాని నెహ్రూ నిన్న సాయంకాలం రాష్ట్రపతి భవనంలో జోర్డాన్ రాజును కలుసుకున్నారు ఒక గంటసేపు రెండు దేశాల పరస్పర సహకారం విషయమై చర్చించారు. చర్చ స్నేహపూర్వకంగా జరిగింది. ప్రధాని చర్చలు జరిపేటప్పుడు విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్, కార్యదర్శి శ్రీ రాజేశ్వర్‌దయాళ్, జోర్డాన్‌లో భారత రాయబారి శ్రీ ఎ. ఎస్. చోప్రా హాజరైనారు.

విందు సందర్భంలో డా. రాధాకృష్ణన్ 'యువకుడైన శ్రీ హుసేన్ నాయకత్వంలో జోర్డాన్ ప్రగతిసాధిస్తున్నందుకు' అభినందించారు

"జోర్డాన్‌లో క్రైస్తవ వర్గాలకు, ఇతర అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ ఉన్నది. భారతదేశంలోగాక, ఇతర దేశాలలో గానీ 14000 మంది జోర్డాన్ విద్యార్థులు చదువుతున్నారు. వారంతా స్వదేశం వస్తే, పునర్నిర్మాణ కార్యక్రమం అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది" అని శ్రీ హుసేన్ చెప్పారు.

"ప్రపంచంలో ఎక్కడైనా దారిద్ర్యం ఒక్కటే అలజడికి కారణం. పాలనా బాధ్యత వహించేవారెవరైనా, ప్రభువుగానీ, ప్రజా ప్రతినిధికానీ, ప్రజలతో తాదాత్మ్యం పొందాలి. మీరు మా దేశం కోసం ప్రజల అభివృద్ధి కోసం ఆహాతహలాడుతున్నారంటే నిజంగా మీరు ఉత్తమ పాలకులే" అన్నారు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్.

అమెరికా అభివృద్ధి సంస్థ ఉద్యోగి రాజీనామా

వాషింగ్టన్, డిసెంబరు 3—అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలోని దూరప్రాచ్య వ్యవహారాల సహాయ ఉద్యోగి శ్రీ సెమోర్ జె. జానో రాజీనామాను అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అంగీకరించారు.

వ్యక్తిగత కారణాలవల్ల శ్రీ జానో నవంబరు 20 న తమ రాజీనామాను అప్పటి అధ్యక్షుడు కీ. శే. కెన్నెడీకి సమర్పించి ఉండినారని అభిజ్ఞ వర్గాల వారు చెప్పారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం

రాష్ట్రపతి పొగడ్త

ఢిల్లీ, డిసెంబరు 3—మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టరు రాజేంద్రప్రసాద్ శాంత స్వభావం నిరాడంబరత మూర్తీభవించి ఉండినదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు వర్ణించారు.

డాక్టర్ ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా చిత్ర కళా సంఘం వారు రాష్ట్రపతి భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్రపతి పై రీతిగా మాట్లాడారు.

ఉపాధ్యక్షుడు డా. జకీర్ హుసేన్ పైసంఘం తరపున రాష్ట్రపతి భవనంలో ఉంచటానికి డా. ప్రసాద్ కంచు విగ్రహాన్ని బహూకరించారు.

రాష్ట్రపతి ఈ బహూకృతిని స్వీకరిస్తూ ఆ శిలావిగ్రహం డా ప్రసాద్ మహోన్నత జీవితానికి స్మృతిచిహ్నంగా ఉండగలదని అన్నారు స్వర్గీయ మాజీ రాష్ట్రపతి, శాంత స్వభావానికి ఎటువంటి ఆదరాభిమానాలకు పేరుపొందినవారని డా. రాధాకృష్ణన్ చెప్పారు.

ప్రధాని నెహ్రూ కూడా ఈ సందర్భంలో మాట్లాడుతూ డా ప్రసాద్ ఈ యుగంలో పవిత్రాత్ములని, ఆయన భారతదేశ రాజకీయ ఆర్థిక అభ్యుదయం విషయంలో చిరస్మరణీయ మగు తన ముద్రను విడలినారని అన్నారు.

రాష్ట్రపతి ఆ విగ్రహాన్ని స్వీకరించిదానికి పూర్వం పూల వేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి డా. ప్రసాద్ గొప్ప గుణ సంపన్నుడని అన్నారు.

ఈ సందర్భమున వెలువరించిన డా. ప్రసాద్ జీవిత చరిత్ర ప్రతులు రాష్ట్రపతికి ఉపరాష్ట్రపతికి ప్రధానికి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి కానుకలుగా యిచ్చారు.

కొత్త నౌకా నిర్మాణ కేంద్రం

ఏర్పాటుకు సిద్ధాంత రీత్యా ప్రభుత్వ సమ్మతి

ఢిల్లీ, డిసెంబరు 4—ఫిలిప్స్ [illegible] కంపెనీ సహకారంతో [illegible] కొత్త నౌకా నిర్మాణ కేంద్రం స్థాపించటానికి ప్రభుత్వం సిద్ధాంతరీత్యా సమ్మతించిన దని నౌకాయానాల మంత్రి శ్రీ రాజ్ బహదూర్ లోక్‌సభలో తెలిపారు.

విమాన ప్రమాదాల నివారణకై విమానయాన సంస్థలు నిరంతరంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పౌరవిమానయానాల మంత్రి శ్రీ అహమ్మద్ మొహియద్దీన్ తెలియజేశారు.

వాల్కాట్‌ను శిక్షించడానికై అమెరికా సహకారం

సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంనుంచి పారిపోయిన అమెరికన్ వాల్కాట్ పై భారతీయ చట్టాలు, అమెరికా చట్టాల క్రింద కూడ చర్యలు తీసుకొనడానికై భారతీయ ఉద్యోగులతో సహకరించడానికి అమెరికా ఉద్యోగులు హామీయిచ్చినట్లు ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ తెలిపారు

అలితాలియా విమాన ప్రమాదంపై దర్యాప్తును గురించి ఆక్షేపణ తెలియజేస్తూ అలితాలియా ఎయిర్‌లైన్స్ హైకోర్టులో దావా వేసినదని కూడా మంత్రి ప్రకటించారు.

వ్యవసాయ పంటల సలహా సంఘం ఏర్పాటును గురించి ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకొంటుందని శ్రీయుతులు యశపాల్ సింగ్, పి. వెంకటసుబ్బయ్యలకు వ్యవసాయ మంత్రి డా రాంసుభాగ్‌సింగ్ జవాబిచ్చారు.

కొలంబో, డిసెంబరు 3—డిసెంబరు 8వ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ ప్రారంభించే సింహళ పర్యటనలో వారి వెంట విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో, పాకిస్తాన్ విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ ఉంటారని తెలిసింది.

దీనిమూలంగా శ్రీ ఆయూబ్‌ఖాన్ తమ పర్యటనలో ఆర్థిక, వాణిజ్య వ్యవహారాలకంటే, అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ఎక్కువగా చర్చించడం జరుగుతుందని ద్యోతకమవుతూఉంది.

పరిశ్రమలకై స్థలాల సేకరణకు రూ. 1 కోటి

విద్యుచ్ఛక్తిరేట్లు మార్పు: మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 4—

భారీపరిశ్రమలకు అనుబంధంగా పనిచేసే కర్మాగారాలకై స్థలాలు సేకరించిపెట్టే నిమిత్తం రూ. 1 కోటితో ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటుచేయటం జరిగిందనీ, మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రేట్లు ఇతర రాష్ట్రాలకన్నా చాల హెచ్చుగా వున్నందున త్వరలోనే మార్చనున్నామనీ రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అన్నారు.

హైదరాబాదు వద్ద ప్రస్తుతం భారీ విద్యుత్ కర్మాగార, ఔషధాలు, హెచ్. ఎం. టి యాంత్రిక పనిముట్లు, ఎలెక్ట్రానిక్సు కర్మాగారాలు స్థాపించబడుతున్నవని, ఈ పరిశ్రమలకు సంబంధించిన అనుబంధ కర్మాగారాలకు హెచ్చు స్థలాలు అవసరమనీ మంత్రి అన్నారు.

భారత ఉత్పత్తిదార్ల మండలి అధ్యక్షుడు శ్రీ ప్రథు పి. మెహతా గౌరవార్థం జరిపిన అల్పాహార విందులో ఉపన్యసిస్తూ మంత్రి ఈ క్రింది విషయాలు తెలియజేశారు: మన రాష్ట్ర ప్రభుత్వం మిశ్రమ ఆర్థిక వ్యవస్థకై హెచ్చు విశ్వాసం కల్గి ఉన్నదనీ, ప్రభుత్వేతర పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందినదే రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నాననీ మంత్రి అన్నారు.

ఇతర రాష్ట్రాలవారు మన రాష్ట్రంలో హెచ్చుగా పరిశ్రమలు స్థాపించటానికి ప్రోత్సహించే నిమిత్తం నూతన పరిశ్రమలకు విరివిగా విద్యుచ్ఛక్తి, నీరు, ఇతర వసతులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్ర వ్యవసాయ వ్యవస్థ పారిశ్రామిక అభివృద్ధికి దోహదకరంగా అభివృద్ధి చెందరాదనీ, ఇందుకు వ్యాపారులను హెచ్చుగా ప్రోత్సహిస్తున్నామనీ మంత్రి అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో 110 పారిశ్రామిక లైసెన్సులు మంజూరు చేసినా ఇందులో కొన్ని పరిశ్రమలు మాత్రమే స్థాపింపటం జరిగిందనీ, చాల వరకూ లైసెన్సుదార్లు ఏలాటి చర్యలు తీసుకోలేదనీ మంత్రి తెలియజేశారు. ఇందుకు భిన్నంగా లైసెన్సులు పొందినవ్యక్తులు తమ లైసెన్సులను ఇతరులకు అమ్ముకుంటూ ఉన్నారనీ, రాష్ట్రంలో 18-నూలు మిల్లులకు లైసెన్సులు యిచ్చి కూడా చాల మంది ఆలస్యంగా వున్నారనీ, ఈ విషయంతో లైసెన్సుదార్ల అలక్ష్యం చేసే పట్ల వారి లైసెన్సులు రద్దు చెయ్యాలని కేంద్రానికి సిఫార్సు చేయనున్నామనీ మంత్రి తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో కూడా హెచ్చుగా పరిశ్రమలు అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదనీ, జిల్లాలలో పరిశ్రమలలో కార్మిక తగాదాలు హెచ్చుగా లేవనీ మంత్రి అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ఉత్పత్తిదార్ల సంఘం సంపూర్ణమైన సహకారాన్ని అందచేయగలదని రాష్ట్ర వాణిజ్య మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. రామాచార్ అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి హెచ్చుగా వీలున్నదని శ్రీ పి. ఎల్. బండారి అన్నారు.

టర్కీలో ఇనానూ ప్రభుత్వం రాజీనామా

అంకారా, డిసెంబరు 3—టర్కీ మిశ్రమ ప్రభుత్వ ప్రధాని శ్రీ ఇస్మత్ ఇనానూ నిన్న తమ ప్రభుత్వ రాజీనామాను టర్కీఅధ్యక్షుడు కెమాల్ గుర్సెల్‌కు సమర్పించారు.

నవంబరు 7న టర్కీలో జరిగిన ప్రాంతీయ ఎన్నికలలో ప్రతిపక్షమైన జస్టిస్‌పార్టీ అధ్యధిక సంఖ్యాబలంతో గెలుపొందడమే దీనికి కారణం.

ఇంతకూ నూతన మంత్రివర్గం ఏర్పడేవరకూ అధికారంలో వుండవలసిందిగా శ్రీ ఇనానూను అధ్యక్షుడు కెమాల్ గర్సెల్ కోరారు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి రష్యా కృషి

ఏ మాత్రమూ తగ్గేదిలేదని ప్రధాని కృశ్చేవ్ హామీ

మాస్కో, డిసెంబరు 4—

"సోవియట్ రష్యా అమెరికాతోసహా ఇతర పర్య ప్రపంచ దేశాలతో తన స్నేహ సంబంధాలను బలపరచుకొనే విధానాన్నే ఇకముందుకూడా సాగిస్తుంది. ముఖ్య ప్రపంచ సమస్యల పరిష్కారానికై సోవియట్ రష్యా తీవ్ర కృషి ఎంత మాత్రమూ విడలదు" అని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ఇచట మరొకసారి వెల్లడించారు.

మాస్కోలోని ఫిన్నిష్ రాయబార కార్యాలయంలో ఫిన్నిష్ అధ్యక్షుడు శ్రీ ఉర్హో కెక్కొనెన్ ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ సోవియట్ రష్యా శాంతి సాధన కృషి అవిచ్ఛిన్నంగా యథారీతిని సాగుతుందని హామీ యిచ్చారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ మృతికి మరొకసారి తన గాఢ సంతాపాన్ని అంటిటి విచింగా కెన్నెడీని హత్య చేసినందుకు తీవ్ర క్రోధాన్ని వెలువరుస్తూ, "అధ్యక్షుడు కెన్నెడీ అంతర్జాతీయ విధానం, అనేక ముఖ్య సమస్యలపై అంతర్జాతీయ విభేధాలను సమసింపచేసేందుకు, సోవియట్ రష్యాతో మైత్రి నెలకొల్పేందుకు అవకాశం ఇస్తూ అతి ఉదారంగా సాగినదని ప్రశంసించారు" అని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

"నూతన అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ కూడా, అధ్యక్షుడు కెన్నెడీ విధానాన్నే అవలంబిస్తానని చెప్పిన మాటలను గమనించి మేము తృప్తిపడ్డాం. శ్రీ జాన్సన్ అంతర్జాతీయ సమస్యలపై శాంతియుత పరిష్కారానికై కృషి చేస్తామనీ, సోవియట్ రష్యా తదితర అన్ని దేశాలతో కూడా ఇతోధిక స్నేహ సంబంధాలకై ప్రయత్నిస్తామనీ చెప్పటం మమ్మల్ని సంతోష పరిచింది.

"ఇక సోవియట్ యూనియన్ విషయం చూచుకుంటే, సోవియట్ యూనియన్ ముఖ్య ప్రపంచ సమస్యల పరిష్కారానికై తన అన్వేషణలను అమెరికాతోసహా ఇతర దేశాలతో మైత్రి సంబంధాల అభివృద్ధికి తన కృషిని ఎంతమాత్రం సడలించదు" అని కృశ్చేవ్ అన్నారు.

'మురుగు ప్రాంతాల' సవరణ బిల్లు

పరిశీలక సంఘానికి నివేదనకై సమ్మతి

ఢిల్లీ, డిసెంబరు 4—నగరాలలో జీర్ణ నివాస ప్రాంతాల పరిశుద్ధ్యపు సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల పరిశీలక సంఘానికి నివేదించ డానికై లోక్ సభలతోపాటు రాజ్యసభకూడా ఆమోదించింది.

భూమి లేనివారికి తృతీయ ప్రణాళిక అంతంలోగా 20 లక్షల ఎకరాలు పంచిపెట్టడం పూర్తి చేయాలని ఆశిస్తున్నట్లు వ్యవసాయశాఖ సహాయ మంత్రి డా. రాంసుభాగ్‌సింగ్ తెలిపారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలపై పార్లమెంటరీ సంఘం ఏర్పాటు ప్రతిపాదనను గురించి మాట్లాడుతూ ఈ సంఘం పార్లమెంటుకు సహాయపడుతుందని పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో హామీ యిచ్చారు.

ప్రణాళికా సంఘాన్ని సంస్కరించాలి

రాజ్యసభలో విజ్ఞప్తి

ఢిల్లీ, డిసెంబరు 4—

ప్రణాళికా సంఘాన్ని సంస్కరించి, ప్రయోజనకరంగా రూపొందించాలని శ్రీ భూపేశ్ గుప్తా (కమ్యూ), శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి (ప్రజా సోషలిస్టు) రాజ్యసభలో నిన్న కోరారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రు 1133 లక్షల మేరకు అదనపు ఖర్చుల బిల్లుపై చర్చా సమయంలో ఈ విజ్ఞప్తి చేశారు.

శ్రీ గుప్తా: ప్రణాళికా సంఘం ప్రతిదాన్ని గురించి ప్రణాళికలు తయారు చేసిందికానీ తన్ను గురించి తాను ఏ ప్రణాళికనూ రూపొందించుకోలేదు.

శ్రీ గురుపాదస్వామి: ప్రణాళికా సంఘం ఆర్థిక వ్యవహారాల సిబ్బందివలె పనిచేసి రాష్ట్ర మండలులతోపాటు బాధ్యతలను పంచుకోవాలి.

అటార్నీ జనరల్ చే ప్రైవేట్‌గా వృత్తికూడదు

నూనె పరిశ్రమను జాతీయం చేయాలి. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్, అడిషనల్ సొలిసిటర్ జనరల్‌లకు అవసరమైతే ఎక్కువ వేతనాలు ఇవ్వాలిగానీ ప్రైవేటుగా వృత్తి సాగించుకొనడానికి అంగీకరించరాదు."

పార్లమెంటు ముందు కమ్యూనిస్టుల ప్రవర్తనను గురించి తీసిన వార్తాచిత్రంలో ప్రవర్తకుల సంఖ్య ఎక్కువగా కనుపించి ఉండే విధించకుండా వ్యాఖ్యను మార్చి ఉండాల్సింది ఈ విషయంలో సమాచారమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వైఖరి అనుచితంగా ఉన్నదని శ్రీ గుప్తా నమ్రగర్వితంగా విమర్శించారు.

శ్రీ బి. ఎన్. భార్గవ, శ్రీ ఎ. ఎం. తారిక్ (కాం): హోటల్ సదుపాయాలు చౌకగా కల్పించే ఏర్పాటు చేయాలి.

దక్షిణాఫ్రికాపై ప్రభుత్వ విధానం

ఐక్యరాజ్య సమితి నుంచీ దక్షిణాఫ్రికాను బహిష్కరించాలనీ, సమితిలో చైనాను చేర్చుకోవాలనీ ప్రభుత్వం వాదించడం అనుచితంగా ఉన్నదని ప్రతిపక్ష సభ్యులు పలువురు విమర్శించారు.

ఎక్కువ కాలంలో ప్రధాని నెహ్రూ జవాబిస్తూ సమస్య సమితిలో చైనా ప్రవేశాన్ని గురించి కాదనీ, సమితిలో ప్రాతినిధ్యాన్ని చైనాకు ఇవ్వాలా లేక ఫార్మోజాకు ఇవ్వాలా అన్నది మాత్రమేననీ తెలిపారు.

సరిహద్దులో కొత్త అతిక్రమణలు లేవు

ఉత్తర సరిహద్దులో చైనా సైనిక కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, 1963 సెప్టెంబర్ 22 తర్వాతకొత్త అతిక్రమణలు ఏవీ లేవనీ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలిపారు.

కాన్పూరులో రక్షణ పరిశోధన లేబొరేటరీని విస్తరింపజేయడానికై ఒక పథకాన్ని అమలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు రక్షణోత్పత్తుల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాజ్యసభలో తెలిపారు.

అమెరికా రష్యాల చంద్రమండల యాత్ర

కెన్నెడీ ప్రతిపాదనలో మార్పులేదని ప్రకటన

సమితి, డిసెంబరు 3—చంద్రమండల యాత్ర విషయంలో రష్యా అమెరికాలు సంయుక్తంగా కృషిచేయాలని రెండు నెలల క్రితం అప్పటి అమెరికా అధ్యక్షుడు కీ. శే. కెన్నెడీ చేసిన ప్రతిపాదన విషయంలో ఇప్పటికీ అమెరికా ప్రభుత్వం అభిప్రాయం ఏమాత్రం మారలేదని సమితి రాజకీయ సంఘంలో అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ నిన్న మళ్లీ ధృఢపరిచారు.

ఈ ప్రతిపాదనను మళ్లీ దృఢపరచ వలసినదిగా అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తనను కోరారని కూడా శ్రీ స్టీవెన్‌సన్ చెప్పారు.

మాండలేలో విద్యార్థుల ఆందోళన

పోలీసులతో ఘర్షణలో 17 గురికి గాయాలు

రంగూన్, డిసెంబరు 4—రంగూన్‌లో విద్యార్థులపై సైనికులు చర్య తీసుకున్నందుకు నిరసనగా నిన్న ఉదయం మాండలేలోని విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆందోళన ప్రారంభించి పోలీసులపై రాళ్లు రువ్వారనీ, పోలీసులు ప్రతికారంగా బాష్పవాయువును ప్రయోగించారనీ, ఇందులో 15 మంది విద్యార్థులూ, ఇద్దరు పోలీసులూ గాయపడ్డారనీ, 23 మంది విద్యార్థులను అరెస్టు చేయడం జరిగిందనీ తెలిసింది

ఇదికాక మౌల్మీన్‌లోని విద్యార్థులు కూడా సమ్మె చెయగా అధికారులు తమ కళాశాల మూసివేసుకున్నారనీ, అక్కడ 17 గురు విద్యార్థులను అరెస్టు చేశారనీ తెలిసింది.

మాండలేలో కర్ఫ్యూ

నిన్న ఉదయం మాండలేలో విద్యార్థులు జరిపిన తిరుగుబాటు ఫలితంగా అక్కడ విశ్వవిద్యాలయ ప్రాంతంలో సాయంత్రం చీకటి పడినప్పటినుంచి ఉదయం వరకు అమలులో ఉండే కర్ఫ్యూ విధించడం జరిగింది.

శాంతిసభలో చైనా తీర్మానం పరాజయం

వార్సా, డిసెంబరు 3—కమ్యూనిస్టుల ఆధిపత్యం క్రింద గల ప్రపంచ శాంతిమండలి నాయకత్వాన్ని రష్యా నుండి తాను కైవసం చేసుకొనడానికై చైనా చేసిన ప్రయత్నం నిన్న ఈ మండలి సమావేశంలో విఫలమయింది.

చైనా ప్రబోధించే ఆశయాలకు పరాజయం కలిగిస్తూ రష్యా ఆశయాలను ప్రతిబింబించే నాలుగు నివేదికలను ఈ మండలి సర్వసభ్య సమావేశం ఆమోదిస్తూ ఉండగా చైనా ప్రతినిధులూ, కొన్ని ఆసియా దేశాలకు చెందిన వారి అనుయాయులూ నిశ్శబ్దంగా అవలోకించడం జరిగింది.

జాతీయ విముక్తి ఉద్యమం విషయంలో చైనా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నిరాకరించి అధిక సంఖ్యాకుల తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది.

ఈ రోజు ఉదయం పాశ్చాత్య దేశాల విషయంలో "శతీబంగా" వ్యవహరించాలని కోరే చైనా తీర్మానం తీరని పరాజయాన్ని పొందింది. మొత్తం 320 వోట్లలో 280 వోట్లు దీనికి వ్యతిరేకంగా వచ్చాయని తెలిసింది.

మీరు పూజలో మనసు చెయ్యలేరా? మీ మనసు పూజపై లగ్నంకాదా? అలా అయితే...
ఇంద్రధనస్సు అగరు వత్తిని వాడండి. దివ్య పరిమళ సువాసన మీ మనసును పూజలో నిమగ్నం చేస్తుంది
అనుపమ్ ఇండస్ట్రీస్,
12-14, కాజీ సయ్యద్ వీధి, బొంబాయి-9
ప్రతి పట్టణంలోను సోలేజెంట్లు నియమింపబడుదురు.

ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వలన బాధను కనుగొని, పది రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా, ఉన్మాద చికిత్సాలయం, చౌక్ మైదాన్ ఖాన్, హైదరాబాద్—ఆం. ప్ర.

మలబద్ధకాన్ని
సురక్షితంగా, నిశ్చయంగా నివారించగలదు
బై-కోలెట్స్
మిమ్ము సముత్సాహంగా వుంచడంలో ప్రకృతికి సాయపడగలవు
మలబద్ధకం చికాకు పరచటమేగాక తగు సమయంలో నివారించబడకపోతే తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీయగలదు
శక్తిమంతమైన విరేచనకారిని ఏదే ఏదే ఉపయోగిస్తే, జీర్ణకోశానికే అపకారం జరుగగలదని సర్వులకు తెలిసిన విషయమే.
నిరపాయంగా మలబద్ధకాన్ని నివారించుకొనడానికి బై-కోలెట్స్‌ను సేవించండి. సాటిలేనిది. మీ లివర్ మీద పనిచేసి మలకోశాన్ని శక్తిమంతంచేసి ప్రకృతి సహజమైన విధంగా మలబద్ధకాన్ని మీరే నివారించుకోగలిగేటట్లు చేస్తుంది.



ఇండియాలో ఉత్పత్తిచేసి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నవారు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రై) లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజార్, కలకత్తా-1.
బొంబాయి — న్యూఢిల్లీ — మద్రాసు. BP16 TE



మీ ఇంటిని సంగీతముతో, వినోదముతో కలకలలాడేలా చేయుటకు
ఈ సొగసైన
నేషనల్ ఎక్కో
రేడియోలలో ఒక దానిని ఎంచుకోండి

నేడే ఒక నేషనల్-ఎక్కో రేడియోను కొనండి—మీ యిల్లు సంగీతము, వినోదము, అహ్లాదముల ఒక క్రొత్త ప్రపంచముగా మారుతుంది! రేడియోల నిర్మాణములో అనేక అభివృద్ధులను మొట్టమొదటగా కని పెట్టిన ఇంజినీర్లచే తయారుచేయబడే నేషనల్-ఎక్కో మోడలులు శక్తివంతముగా పనిచేస్తాయి, నమ్మదగ్గవిగా ఉంటాయి. వీటితో అన్ని స్టేషనులను సులభముగా పెట్టుకొనవచ్చును. నేడే మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో డీలరును యీ రేడియోలను ఉచితముగా పెట్టమని వినండి!

మోడలు ఎ-779: ఏసి సెట్. 6 వాల్వులు, 9 బ్యాండులు. సొగసైన క్యాబినెట్. మోడలు బి-779: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు మరియు 3 ట్రాన్సిస్టర్లు. రు. 395.00
మోడలు యు-755: ఏసి/డిసి సెట్. 6 వాల్వులు, 3 బ్యాండులు. రు. 375.00



మోడలు యు-764: ఏసి/డిసి సెట్. బంగారు రంగు కావడముతో అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు.
మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు రు. 270.00
అన్ని ధరలూ ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము
అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు దేశమంతటా 1000 మందికి పైగా అధికారముపొందిన డీలర్లు ఉన్నారు.
GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . పాట్నా
బెంగుళూరు . సికిందరాబాదు
IWTGRA 1997

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802622

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 329 ★ చిత్తూరు: శుక్రవారం 6-12-1963 ★ 8 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

భారతీయుల సగటు ఆయుః ప్రమాణం

ఢిల్లీ, డిసెంబరు 5— 1951-1961 సంవత్సరాల మధ్య జనాభా లెక్కల పరిశీలనలనుబట్టి జనాభా గణాంక నిపుణుడు శ్రీ ఎస్. పి. జైన్ భారతదేశంలో పురుషుల ఆయుఃప్రమాణం పుటకతో 41.2 సంవత్సరాలనీ, స్త్రీల ఆయుఃప్రమాణం పుటకతో 40.6 సంవత్సరాలు మాత్రమేననీ గుణించి చెప్పారు. స్త్రీల కన్నా పురుషుల ఆయురవకాశం ఎక్కువ సంఖ్య వచ్చినది ప్రపంచంలో భారత, సింహళదేశాలలో మాత్రమేనట.

రాష్ట్ర ప్రణాళిక 1964-65 కు కేంద్రంచే రు. 72 కోట్లు మంజూరు

ఢిల్లీలో సంప్రదింపులపై శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

అందుబాటునుబట్టి పథకాలను పునర్వ్యవస్థీకరిస్తారని వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5—

రాష్ట్ర తృతీయ ప్రణాళికకు సంబంధించిన 4 వ సంవత్సరానికి (1964-65) ప్రణాళికామండలి రూ. 72 కోట్లు మాత్రం మంజూరు చేసిందనీ. ఈ మంజూర్ల ప్రాతిపదికగా వివిధ కార్యక్రమాలు రూపొందించుకోవలసి వస్తున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి, ప్రణాళికా మండలి సమావేశాలకు హాజరై తిరిగి వచ్చారు. 4వ సంవత్సర కార్యక్రమాలకు రూ. 75 కోట్లు కావాలని కోరాననీ, రూ. 72 కోట్లు మాత్రమే మంజూరు అయినందువల్ల, చిన్ననీటి పారుదల పథకాలపద్దుల్లో రూ. 6.7 కోట్లు తగ్గించుకోవలసి వస్తున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విధంగా పద్దులను తగ్గించుకోవటం హెచ్చుగా సాంఘిక సంక్షేమ కార్యక్రమం పైన పడకుండా చూడాలని ప్రణాళికామండలి సూచించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. నాగార్జునసాగర్‌ను కేంద్రం చేపట్టాలని అభ్యర్థించడం జరిగిందని [illegible] రాష్ట్రాలకు సంబంధించిన యితర సమస్యలతో ముడిపడివున్నందువల్ల కొంత ఆలస్యం జరుగుతున్నదనీ, ఈలోగా పై ప్రాజెక్టుకు కేంద్రం అదనంగా ధనం మంజూరు చేయగలదని తాను ఆశిస్తున్నాననీ ముఖ్యమంత్రి అన్నారు.

పై ధనాన్ని ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలుగా ఉప్పు వ్యవసాయంక్కు రు.13.30 కోట్లు, పెద్ద పారుదల, విద్యుచ్ఛక్తికి రు. 36 కోట్లు, పరిశ్రమలు గనులకు రూ. 3.5 కోట్లు కేటాయించటం జరిగింది.

నెహ్రూతో హుసేన్ రాజు చర్చలు

ఢిల్లీ, డిసెంబరు 5—జోర్డాన్ రాజు హుసేన్ నిన్న ప్రధాని నెహ్రూను ఇంటివద్ద సందర్శించి 45 నిమిషాలసేపు సంప్రదింపులు జరిపారు.

హుసేన్ రాజువెంట జోర్డాన్ సాంఘిక సంక్షేమ మంత్రి, అభివృద్ధిమండలి ఉపాధ్యక్షుడు, రాజ్యసభ ముఖ్యోద్యోగులు ఉన్నారు.

జోర్డాన్‌లో భారత రాయబారి శ్రీ జె. ఎస్. చోప్రా కూడా సమావేశంలో పాల్గొన్నారు.

సంభాషణల అనంతరం జోర్డాన్ రాజు ప్రధానితో అల్పాహారవిందు సేకరించారు.

అంతకుముందు జోర్డాన్ రాజు గుర్గాన్‌వద్ద సమష్పూర్ డెవలప్‌మెంట్ బ్లాకును సందర్శించారు.

గుర్గాన్ గ్రామస్థులు ఇచ్చిన స్వాగతానికి జవాబుచెప్తూ రాధాకృష్ణన్, నెహ్రూల నాయకత్వం లభించటం భారతపౌరుల అదృష్టమని ప్రశంసించారు.

చిత్రజగత్తు!



'ఏమయ్యా! మీ పత్రికవాళ్లు నేను ఏదిచెప్పినా చిన్న చిన్న హెడ్డింగులతో అచ్చేస్తారు కదా .... ఏమిటి మీ ఉద్దేశం?'

'ఎబ్బే...దురుద్దేశం ఏం లేదండీ! మీరు చెప్పినవి చేసినప్పుడు పెద్ద పెద్ద అక్షరాలతో వెయ్యొచ్చునని! అంతే!!'



విందు ఏర్పాటు—(ప్రధాని ప్రసంగాలు)

లావోస్‌లో మరొక రాజకీయ హత్య

తటస్థవర్గం ఉద్యోగి కర్నల్ ల్యూవాంగ్

వియంటైన్, డిసెంబరు 5— లావోస్ తటస్థ వర్గం గూఢచారిశాఖ ముఖ్యోద్యోగి కర్నల్ ల్యూవాంగ్‌ను నేడు ఎవరో హత్య చేశారు.

కర్నల్ ల్యూవాంగ్ కారులో తన ఇంటికి వెళ్తూండగా దారిలో హంతకులు మర తుపాకి గుళ్ళను నిరుకు లేకుండా ప్రయోగించి వారిని హత్య చేశారు. హంతకుల ఆచూకీ ఇంకా తెలియలేదు.

సిక్కిం రాజుగా నంగ్యాల్ పట్టాభిషేకం

గాంగ్‌టక్, డిసెంబరు 5— **మహారాజకుమార్ పాల్డెన్ తోండేవ్ నంగ్యాల్‌ను నేడు సిక్కింరాజుగా ప్రకటించారు. సిక్కిం ముఖ్యపాలకాధికారి శ్రీ రామదాస్ నారాయణ హర్దీపూర్ సంతకంతో ప్రకటన వెల్వడింది.**

యువరాజును సిక్కిం రాజుగా ప్రకటిస్తూ జరిపిన ఉత్సవం అతి విరాడంబరంగా జరిగింది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలకు ఆయుధాల సరఫరా

20 వేల రైఫిళ్లు పంచుతున్నట్లు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ వెల్లడి

రావల్పిండి, డిసెంబరు 5— **పాకిస్తాన్ ఆక్రమణ క్రింద ఉన్న కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖను అనుకొని ఉన్న ప్రాంతాలలోని పౌరులకు 10 వేల రైఫిళ్లను పంచిపెట్టడం జరిగింది. ఇంకొక 10 వేల రైఫిళ్లను కూడా పంచి పెట్టడం జరుగుతుంది.**

కరాచీనుండి వెలువడే ఉర్దూ దినపత్రిక "అజాం" విలేఖరితో జరిపిన ఒక గోష్ఠిలో "అజాద్ కాశ్మీర్" అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ ఈ సంగతిని వెల్లడించారు.

అయితే ఈ రైఫిళ్ల పంపిణీ ఎప్పుడు జరిగిందీ శ్రీ ఖుర్షీద్ వెల్లడించకపోయినప్పటికీ దాదాపు మూడు నెల్ల క్రితం చాక్‌నాట్ పరిసరాలలో మొదలుపెట్టి యుద్ధ విరమణ రేఖ పొడువునా పాకిస్తాన్ ప్రభుత్వం పరిస్థితిని తీవ్రతరం చేసిన సందర్భంలోనే ఈ రైఫిళ్ల పంపిణీ జరిగిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

పశువులనూ స్త్రీలనూ ఎత్తుకొని వెళ్ళడానికై భారత సైనికులు పాకిస్తాన్ లోని గ్రామాలపై దాడిచేస్తే వారిని ప్రతిఘటించడం కోసం ప్రజలకు ఈ ఆయుధాలు పంచిపెట్టడం జరిగిందని శ్రీ కుర్షీద్ చెప్పారు. ఈ ఆయుధాలను తీసుకున్న వ్యక్తుల నుండి పాకిస్తాన్ ప్రభుత్వం వీటిని స్థానిక ప్రజలపై ఉపయోగించకుండా ఉండేటట్లు ప్రమాణం చేయించుకున్నదని కూడా శ్రీ కుర్షీద్ తెలిపారు.

పాకిస్తాన్ ఆక్రమణ క్రింద ఉన్న కాశ్మీర్ ప్రాంతంలో ఇలా ఆయుధాలు పంపిణీ జరిగిందనే సంగతి రావల్పిండిలోని కేంద్ర కార్యాలయంలోనూ, యుద్ధ విరమణరేఖ ప్రాంతంలోనూ ఉన్న సమితి పరిశీలకులకు అందరికీ తెలుసునని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

మామూలు సైనికదళాలు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించ కుండా జాగ్రత్తపడడానికి తమ కార్యాలయం క్రింద ప్రస్తుతం పని చేస్తున్నమంది సరిపోతారనీ, అయితే పాకిస్తాన్‌లో క్రొత్తగా శిక్షణ పొందుతున్న గెరిల్లాలు ఎప్పుడైతే అక్కడ ఈ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించడం ప్రారంభిస్తే వారిని అరికట్టడానికి ప్రస్తుత మున్న సిబ్బంది చాలదనీ, సమితి పరిశీలకులు చెబుతున్నట్లు అభిజ్ఞవర్గాల వారు తెలిపారు.

పాకిస్తాన్ ఆక్రమణ క్రింద ఉన్న కాశ్మీర్ వ్యవహారాలు బాగా తెలిసిన వారు చెప్పేమాటల ప్రకారం ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ఆయుధాలను మాజీ సైనికులకు మాత్రమే పంచిపెట్టి, రెండు వారాలపాటు "పునరధ్యయన శిక్షణను కూడా యిచ్చిందని తెలుస్తోంది.

ఈ మాజీ సైనికులపై ఒక అదుపు, ఒక నాయకత్వం అనేవి ఏవీ లేవనీ, చాలా కాలానికి మళ్లీ చేతికి ఆయుధాలు రావడంతో వీరు (మిగత 5 వ పేజీలో)

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాపై నిషేధం

భద్రతా సంఘం ఆమోదం

సమితి, డిసెంబరు 5— **దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని అరికట్టడానికై ప్రపంచ దేశాలన్నీ దక్షిణాఫ్రికా మందు గుండు పరిశ్రమలకు కావలసిన పరికరాలను సరఫరా చేయకుండా నిషేధించాలని కోరే ఒక తీర్మానాన్ని నిన్న భద్రతా సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.**

అంతేకాకుండా దక్షిణాఫ్రికాలోని ప్రస్తుత పరిస్థితి పరిశీలించి, అక్కడ అన్నిజాతులవారికీ సమానహక్కులు ఉండే పరిస్థితిని నెలకొల్పడానికి దారితీసే కొన్ని సిఫారసులను చేయడానికిగాను "గుర్తింపుపొందిన నిపుణులతో" ఒక బృందాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కూడా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌ను భద్రతా సంఘం ఏకగ్రీవంగా కోరింది.

ఈ కర్మాగారాన్ని నార్వే ప్రతినిధి భద్రతా సంఘంలో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ తీర్మానంలోని ప్రతిభాగంపైనా విడివిడిగా వోట్లు తీసుకోవాలని బ్రిటన్. [illegible] మొదట విజ్ఞప్తి చేసి, ఆటుపిమ్మట ఘనా, నార్వేల విజ్ఞప్తిపై ఉపసంహరించుకొనడం జరిగింది.

అయితే అగస్టు 7 వ దక్షిణాఫ్రికాపై సమగ్ర ఆయుధ నిషేధాన్ని విధించాలని కోరుతూ ఈ సంఘంలో చేసిన తీర్మానాన్ని అన్నిదేశాలూ పాటించాలని కోరుతూ ఈ తీర్మానంలో చేర్చిన ఒక భాగం విషయంలో బ్రిటన్ తన నిర్ణయాన్ని అట్టిపెట్టుకొంటున్నదని బ్రిటన్ ప్రతినిధి శ్రీ పాట్రిక్ డీన్ చెప్పారు.

దక్షిణాఫ్రికా తన జాతివిచక్షణ విధానాన్ని అమలు జరుపుకొనడానికి ఉపయోగించుకోగల ఆయుధాలను మాత్రమే బ్రిటన్ దక్షిణాఫ్రికాకు సరఫరా చేయకుండా నిషేధిస్తున్నదని క్రితంలో ప్రకటించడం జరిగింది.

ప్రస్తుతం ఆమోదించిన తీర్మానంలో, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ దక్షిణాఫ్రికా పరిస్థితిని గమనిస్తూ ఉండి, 1964 జూన్ 1 లోగా అక్కడి పరిణామాలను గురించి ఒక నివేదిక సమర్పించాలని కోరడం కూడా జరిగింది.

అంతేకాకుండా క్రితంలో చేసిన తీర్మానాలను పాటించనందుకు దక్షిణాఫ్రికాను ఖండిస్తూ, ఇకనైనా జాతివిచక్షణ విధానాన్ని వెంటనే రద్దు చేయవలసినదిగా ఈ తీర్మానంలో దక్షిణాఫ్రికాను కోరారు. ఈ జాతివిచక్షణ విధానాన్నివ్యతిరేకించిన నేరానికిగాని నిర్బంధించిన ఆంక్షల క్రింద ఉండిన వ్యక్తులనందరినీ వెంటనే విముక్తులను చేయాలని కూడా కోరారు.

సుహ్రావర్దీ మృతి

బీరూట్, డిసెంబరు 5— పాకిస్తాన్ మాజీప్రధాని హుస్సేన్ షాహీద్ సుహ్రావర్దీ నేడిచట గుండె జబ్బువల్ల మరణించారు. శ్రీ సుహ్రావర్దీ వయస్సు 70 సంవత్సరాలు. గత కొద్ది మాసాలుగా చికిత్స పొందుతూ వీరు లెబనాన్‌లో విశ్రాంతి తీసుకొంటూ ఉన్నారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, డిసెంబరు 5—బంగాళాఖాతంలో సంభవించిన వాయుగుండం ఫలితంగాతంజావూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో వర్షాలు పడినవి. నాగపట్నం, అభిరామపట్నం ప్రాంతాలలో గత 9 గంటల్లో 22 సెంటిమీటర్ల వర్షం పడింది. నిన్న సాయంకాలం 5 గంటలకు ఈవాయుగుండం కడలూరుకు ఆగ్నేయంగా 100 కిలోమీటర్ల దూరంలో నిలిచింది.

ఈ వాయుగుండం పశ్చిమంగా పయనిస్తున్నది. దానివల్ల చంగల్‌పట్టు, దక్షిణఆర్కాడు జిల్లాలలోహెచ్చుగా వర్షం పడవచ్చునని భావిస్తున్నారు.

నాగపట్నం ప్రాంతంలో హెచ్చుగా వర్షం పడినందున పాఠశాలలు, దుకాణాలు మూసివేయవలసి వచ్చింది.

టోకు చిల్లరవ్యాపారుల లాభాలు పరిమితం

రక్షణచట్టం అమలుకు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

ఢిల్లీ, డిసెంబరు 5— **ఆహార ధాన్యాల టోకు, చిల్లర వ్యాపారంలో లాభాలను రక్షణ చట్టంక్రింద పరిమితం చేయాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కోరింది. ఈ విషయాన్ని లోక్‌సభలో ఆహార మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వెల్లడి చేశారు. ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని క్రమబద్ధం చేయటం, అవసర పరిస్థితులలో ఆహార పదార్థాలు లభ్యంకావటం ఒకటి—దీని లక్ష్యాలు.**

మూడు రోజులుగా జరిగిన ఆహార పరిస్థితిపై చర్చకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెప్పారు. రాష్ట్రాలలో వ్యాపారుల వద్దనున్న నిల్వలు, లెక్కలు ఎప్పటికప్పుడు తనిఖీచేయటం జరుగుతుంది. ఇందుకు కేంద్ర ఆర్థిక సహాయం చేసే ఆలోచన కూడా ఉన్నది. అయితే చర్చలో సభ్యులు సూచించిన విషయాలకు ఆహార మంత్రి ఏమీ ప్రాధాన్యం ఇవ్వలేదు. వ్యవసాయ పరిశోధక సంఘాన్ని నియమించాలని, ధరల అదుపు సంఘాన్ని నియమించాలని చేసిన సూచనలను వారు త్రోసివేశారు.

దేశం మొత్తం మీద పంచదార చెరకు ధర మణుగుకు రెండు రూపాయలుగా నిర్ణయించాలని సభ్యులు చేసిన సూచనలను వారు అంగీకరించ లేదు. అధిక సంఖ్యాకులు బలపరచిన దాన్ని అంగీకరించాలని శ్రీ మహావీర్‌త్యాగి కోరగా, ఆ వివరాలన్నీ తాను గుర్తించుకొన్నాననీ, తరవాత పరిశీలించటం జరుగుతుందని అన్నారు శ్రీ సింగ్. పంచదార మార్కెటింగ్ బోర్డు విషయంలో చేసిన సూచన మాత్రం వారికి నచ్చింది. దాని విషయం త్వరలోనే నిర్ణయిస్తామన్నారు. బోర్డు ఏర్పాటుగాగానే మూడు లక్షల టన్నుల పంచదార ఎగుమతి వ్యవహారం దానికి అప్పగిస్తారు.

ధరల స్థిరీకరణ సంఘాన్ని ఏర్పాటుచేయాలని కమ్యూనిస్టులు చేసిన సూచన కాదనటంతో వారికి కోపం వచ్చి బయటకు వెళ్లిపోయారు. వెడుతూ వెడుతూ శ్రీమతి రేణుకాచక్రవర్తి ఏదో విసురు విసిరారు.

ఆహారమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చర్చకు సమాధానం ఇస్తుండగా సభలో కొద్ది నిమిషాలు కలకలం బయలుదేరింది. కారణం బెంగాల్ మహిళా సభ్యురాండ్రు ఇద్దరు శ్రీమతి చక్రవర్తి, శ్రీమతి రేణుకారే కలకత్తా [illegible]. కేంద్రం ఆహార సరఫరా చేయగానే కలకత్తాలో ఆహార [illegible] తీరిందని శ్రీమతి రే [illegible] కాదని శ్రీమతి చక్రవర్తి వాదన.

"అవసరాలకు తగినంత [illegible] దేశంలో అభివృద్ధి చెందాలి. ఎక్కడైనా తరుగు కనిపిస్తే దిగుమతి చేసుకోవచ్చు. మరొక [illegible] మండలం నుండి సరఫరా చేయవచ్చు. గోధుమల ధర కూడా పెరిగింది నిజమే. అయితే త్వరలోనే వాటిని అదుపులో పెట్టవచ్చు. పంట లక్ష్యం కావటం వల్ల పంజాబులోనూ, ఉత్తరప్రదేశ్ లోనూ ధర పెరిగింది. ఇప్పుడి ప్రాంతాలకు ఇతర (మిగత 5 వ పేజీలో)

ఆలయ బహుమతులుగా విలువగల సరకులు

రాష్ట్ర ప్రభుత్వ నిషేధాజ్ఞలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 5— **రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలోవున్న దేవాలయ యాజమాన్య సంస్థలు, గొప్పవారు ఆలయాలను సందర్శించటానికి వచ్చినపుడు విలువగల సుంకాలను బహుమతులు యివ్వకుండా రాష్ట్రప్రభుత్వం ఒక నిషేధాజ్ఞ జారీచేసింది.**

ఆలయాలకు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఆదితర ప్రముఖులు దర్శనానికి వచ్చినప్పుడు దేవాలయ యాజమాన్య సంస్థలు చేస్తున్న సన్మాన సత్కారాలు ఉండవలసిన ప్రమాణాన్ని మించిపున్నవని ప్రభుత్వం తమ ప్రకటనలో తెలియజేసింది.

ఇటువంటి సందర్భాలలో అల్ప ఆదాయం గల దేవాలయాలు కూడా హెచ్చుగా ధనం ఖర్చు చేయటానికి సాహసిస్తున్నారని, ఇటువంటిచర్యలు సమర్థనీయంగానూ, సంతృప్తికరంగానూ లేనందున ఈ ఉత్తర్వు చేయవలసి వచ్చిందని ప్రభుత్వం తెలియజేసింది.

ఈ ఉత్తర్వును రాష్ట్రంలోని అన్ని దేవాలయ సంస్థలు పాటించవలసిందిగా కోరుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనరును, డైరెక్టరును ప్రభుత్వంకోరింది. ఇందుకు అన్ని సంస్థలకు తాఖీదులు జారీ చేయాలని కూడా కోరటం జరిగింది.

రాజషాహి దౌత్యాలయం మూసివేతకు ప్రతిక్రియ

పాకిస్తాన్ జవాబుపై ఆలోచించాలని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5— **"రాజషాహిలో భారత అసిస్టెంటు హైకమీషనర్ కార్యాలయం మూసివేయించటం విషయం తిరిగి ఆలోచించవలసిందిగా పాక్ ప్రభుత్వాన్ని కోరాలి. మన కోరికను వారు తిరస్కరించినట్లు జవాబు అందితే ఆ తర్వాత ఏంచేసేదీ ఆలోచిస్తాం" అని ప్రధాని నేడు రాజ్యసభలో తెలిపారు.**

కరాచీలోని భారత రాయబారి నిన్న ఈ సందర్భంలో భారత ప్రభుత్వం లేఖను పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కార్యాలయానికి అందజేశారనీ, మూడు నాల్గు రోజులలో పాకిస్తాన్ జవాబుకై ఎదురుచూస్తున్నామని శ్రీ నెహ్రూ వివరించారు. ఆ తర్వాత ఉత్తర ప్రత్యుత్తరాలను రెండింటినీ సభకు నివేదించగలమని నెహ్రూ అన్నారు.

"రాజషాహిలో పాకిస్తాన్ చేసిన దానికి ప్రతిక్రియ ఏమైనా చెప్తారా అని అడుగగా, డిసెంబరు మాసాంతంలోగా రాజషాహి భారత దౌత్యాలయం విషయం తన ఉత్తర్వును ఉపసంహరించకపోకుంటే పరిస్థితులను సమీక్షించి ఏమి చెయ్యవలసిందీ మనం ఆలోచించుకోవలసిన అవసరం ఏర్పడుతుందని నెహ్రూ అన్నారు. ఈ స్థితిలో మనం ఏమి చేసేది నేను చెప్పటం భావ్యంకాదేమో [illegible] పాకిస్తాన్ జవాబులో ఏంచెప్తారో చూడాలి అని నెహ్రూ అన్నారు.

శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ పాక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను భారత రాయబారి ఖండించారనీ రాజషాహి భారత దౌత్యకార్యాలయం మూసివేస్తే, భారతదేశం సందర్శించ దలచిన తూర్పు పాకిస్తాన్‌లో జనానికి చాలా ఇబ్బంది కలుగుతుందని కూడా చూపిస్తారనీ ప్రధాని నెహ్రూ వివరించారు.

"పాకిస్తాన్ తన చర్యను పునరాలోచించాలని పక్షంలో భారతదేశం ఏ చర్య తీసుకొన్నా పాకిస్తాన్ లోకక, భారతదేశంలోనే తీసుకోవలసి ఉంటుందని స్పష్టంగా కనబడుతూనే ఉన్నది అని నెహ్రూ అన్నారు.

అఫ్గనిస్థాయిలో అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌తో ప్రధాని నెహ్రూ ఈ విషయం సంప్రదించవున్నారా అని ప్రశ్నించగా, పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు కాదని పై స్థాయికి వెళ్లటం ఇప్పుడు అవసరంకాని భావ్యం కానికాదేమోనని చెప్తూ, అయినా పరిస్థితులు ఎలా పరిణమిస్తే మాలి ఆ విషయం ఆలోచించుకోవచ్చును. అని ప్రధాని నెహ్రూ అన్నారు.

రాజషాహిలో భారత దౌత్యోద్యోగి, అల్ప సంఖ్యాకవర్గాలవారు వలసపోవటాన్ని ప్రోత్సహించారని పాక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు నిజంలేదని ప్రధాని నెహ్రూ గత శుక్రవారం లోక్‌సభలో తాను వివరించిన విషయాలు, నేడు లోక్‌సభలో కూడా వివరించారు.

ఆత్మగౌరవానికీ హద్దులుంటాయి

చైనా ప్రధాని ప్రయాణం: రాజ్యసభలో విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 5— "చైనా ప్రధాని ప్రయాణంచేసే విమానం భారతదేశంగుండా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతించటం [illegible] స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎ. డి. మణి నిన్న రాజ్యసభలో విమర్శించారు.

అధ్యక్షునికి అనుమతితో [illegible] శ్రీ మణి విమర్శించగా, ప్రభుత్వపక్షం వారెవరూ జోక్యం కలిగించుకోలేదు. "నిరుడు యుద్ధంలో చనిపోయిన భారత సైనికులకు దహన సంస్కారం చేయడానికి కూడా చైనా అంగీకరించనప్పుడు, చైనా ప్రధాని విమానం భారతదేశం గుండా వెళ్ళటం నిరాకరించవలసింది. ఆత్మ గౌరవానికికూడా హద్దులున్నాయి. మనం ఆ హద్దు [illegible]" అన్నారు శ్రీ మణి.

పాలనలో అవినీతి చర్యల అచూకీ

సమాచారం అందజేసిన ఉద్యోగులకు బహుమతులు

హైదరాబాదు, డిసెంబరు 5— **పాలక రంగంలో అవినీతి చర్యలకు పూనుకుంటున్న వారిని గురించి ప్రభుత్వానికి సమాచారం తెలియజేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా ధన రూపంలో బహుమతులు యిస్తారు. అవసరమైతే అన్ని అర్హతలు వుండే పక్షంలో ప్రమోషన్ కూడా యిస్తారు.**

కేంద్ర ప్రభుత్వం నియమించిన అవినీతి నివారణ ఉపసంఘం సిఫార్సుల ఫలితంగా ఈ ఉత్తర్వు జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పై సిఫార్సులకు సమ్మతించింది.

రాజషాహిలోని భారత దౌత్య కార్యాలయం

పాక్ విదేశాంగ కార్యదర్శితో భారత రాయబారి సమావేశం

కరాచీ, డిసెంబరు 5— పాకిస్తాన్‌లోని భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి నిన్న ఇక్కడ పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్ళి, కార్యదర్శి శ్రీ అజీజు అహ్మద్‌ను కలుసుకున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని రాజషాహివద్ద ఉండిన భారత సహాయ రాయబారి కార్యాలయాన్ని మూసివేసుకోవలసినదిగా డిసెంబరు 15న పాకిస్తాన్ ప్రభుత్వం జారీ చేసిన కోరిక విషయమై శ్రీ పార్థసారథి భారత ప్రభుత్వాన్నుండి వచ్చిన ఒక పత్రాన్ని పాక్ అధికారులకు అందజేయడం జరిగిందని. విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

రాజషాహిలోని భారత కార్యాలయం మూసివేసే విషయమై మళ్ళీ ఒకసారి పరిశీలించవలసినదిగా తాము పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరుతామనీ, దానికి పాకిస్తాన్ నిరాకరిస్తే అప్పుడు తాము ఆ విషయమై మళ్ళీ పరిశీలించడం జరుగుతుందనీ ప్రధాని నెహ్రూ గత శుక్రవారంనాడు లోక్‌సభలో చెప్పి ఉన్నారు.

ఫిబ్రవరిలో పాకిస్తాన్‌కు చైనా ప్రధాని పర్యటన

కరాచీ, డిసెంబరు 5—వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో చైనా ప్రధాని చౌ ఎన్ లై ఒక వారంరోజుల పర్యటన కార్యక్రమంపై పాకిస్తాన్‌కు రావడం జరుగవచ్చునని కరాచీ వార్తాపత్రిక "డాన్" తెలిపింది.

ఈ విషయమై త్వరలో ఒక అధికార ప్రకటన వెలువడనున్నదని కూడా ఈ పత్రిక తెలిపింది.

మాండలే విశ్వవిద్యాలయం మూసివేత

రంగూన్, డిసెంబరు 5—విద్యార్థుల ఆందోళన [illegible] కారణంగా మాండలే విశ్వవిద్యాలయంలోని అన్ని భాగాలనూ నిన్నటి నుండి మూసి వేయడం జరిగింది. పోలీసులకూ, విద్యార్థులకూ మళ్ళీ ఘర్షణలు జరిగాయనీ, కొందరు విద్యార్థులను మళ్ళీ అరెస్టు చేయడం జరిగిందనీ తెలిసింది.

మువుల్‌మేన్‌లో కూడా విద్యార్థులు రంగూన్ విద్యాలయాన్ని మళ్లీ తెరవాలని కోరుతూ నిన్న ప్రదర్శనలు జరిపారు.

డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువు కొన్నిగవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College (A.P.V.) Jullundur City

ఉచితము

కాశ్మీర్ శాలువ పెద్ద సైజుది కొనండి. ఒక శాలువ రు. 7/-. 2 శాలువలు రు. 13/-. 3 శాలువలు రు. 18/-. 4 శాలువలు రు. 22/-. పోస్టేజి ఆదనం. ఊల్క్స్ వ్రాప్పు శాలువ రు. 12/-. 2 శాలువలు రు. 22/-.

గమనిక:- 3 మరియు 4 శాలువలు కొనువారికి ఒక న్యూగోల్డు కంఠహారము, పోస్టేజి ఉచితము.
CAPITAL TRADERS (A.P.V.) Post Box 1477, DELHI-6.

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టర్
జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, లౌడ్‌స్పీకర్లు గ్యారంటీ. జపాను తయారీ. మీ ఇష్ట ప్రకారం ఎక్కడనైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ.



వినటానికి సిద్ధంగ పంపబడును. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. అనువైనది, అందమైనది. తేలికైనది. సబ్బుపెట్టెమాదిరి చిన్నసైజుది. 3 సం॥ల గ్యారంటీ. డీలక్ రకం నం. AM 55— వెల: రు. 45/50. వి. పి. ఛార్జీలు రు. 4. రేడియోకు లెదర్ కేసు రు. 5.
INDOJAP ARTS (AP-49) P.O. Box 1248, DELHI-6.



సముల్లోను లభించును.
తయారు చేసినవారు:
లక్ష్మి ఇండస్ట్రియల్ కార్పొరేషన్, ప్లాట్ B-6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, మద్రాసు—32.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది యేమనగా వరంగల్ డివిజన్ నం. 1964—65 యొక్క టింబరు మరియు వంటచెరుకు కూపులు డివిజనల్ అటవీశాఖాధికారి గాని, ఆతను నియమించిన అధికారి గాని 30-12-63 మరియు 31—12—63 తేదీలలో ఉదయము 11 గంటలకు డివిజనల్ అటవీ శాఖాధికారి కార్యాలయము సుబేదారి హనుమకొండలో బహిరంగముగా వేలము వేయబడును. ఇతర కొత్త వివరములకుగాను వేలములో పాడదలచుకొన్నవారు డివిజనల్ అటవీశాఖాధికారిని స్వయముగా కలసిగాని, పోస్టుద్వారా గాని తెలుసుకోవచ్చును.

స్థలము: హనుమకొండ, బి భూమరాజం,
తేదీ: 24—11—63. డివిజనల్ అటవీశాఖాధికారి, వరంగల్లు
AD/1775/63-1

పాక్-రష్యా విమానయాన ఒడంబడిక

లండన్, డిసెంబరు 4—పాకిస్తాన్ సోవియట్ విమానయాన శాఖలమధ్య పరస్పర విమాన సర్వీసులకు అంగీకరిస్తూ విమాన యానాల ఒడంబడిక ఒకదానిపై నిన్న ఉభయ దేశాల ప్రతినిధులూ మాస్కోలో సంతకాలు చేసినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. కరాచీ మాస్కోల మధ్య సరాసరివిమాన ప్రయాణాలు త్వరలోనే ప్రారంభంకాగలవని తెలుస్తున్నది. రష్యన్ విమానాలు ఈ వారాంతంలో యీవాలు ప్రారంభిస్తవనీ, పాకిస్తాన్ విమానాలు మేలోనో జూనో వెలలోనో ప్రారంభిస్తవనీ తెలుస్తున్నది.

సరిహద్దు కమీషనరుగా శ్రీ అవతార్‌సింగ్ నియామకం

వియంట్యైన్, డిసెంబరు 4— అంతర్జాతీయ కంట్రోలు సంఘ అధ్యక్షుడు శ్రీ అవతార్‌సింగ్ నేడు ఇక్కడి నుండి బయలుదేరారు. వీరు రెండు సంవత్సరాలుగా లావోస్‌లో ఉన్నారు. వీరు భారతదేశ ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. ప్రస్తుతం సమితిలో భారత సలహాదారుగా ఉన్న శ్రీ బాకంకర్ ఈ స్థానాన్ని ఆక్రమిస్తారు. ఈ నెలాఖరులోగా వారు పదవీ స్వీకారం చేస్తారు. ఈ మధ్యకాలంలో భారత సైన్యాధిపతి మేజర్ జనరల్ పి. ఆర్. దేవన్ కార్యకలాపాలు నిర్వహిస్తారు. శ్రీ సింగ్‌ను భారత—చైనా సరిహద్దులలో కమీషనరుగా నియమించారు.

శోభకృతునామ సంవత్సరం
నిజ కార్తీక బహుళ షష్ఠి
1963 డిసెంబరు 6. శుక్రవారం
బహుళ షష్ఠి : ప. 2—39 గం. వరకు
ఆశ్లేష మ: 10—50 గం. వరకు
వర్జ్యం : రా. 11—8 ల 12—46 గం. వరకు

పాండిత్య ప్రయోజనం

పట్టి పాండిత్యం నిష్ప్రయోజనం. గ్రంథార్థములను పూరించి ఎన్నిన్నియూ కబళిస్తూ ఉండడమే పనిగా పెట్టుకొన్నందువల్ల, మన వ్యక్తిత్వాన్ని కోల్పోవడం మాత్రమే జరుగుతుంది. మనస్సు పుష్టి కలిగిన యువ్వనిలిగినదే నిజమైన పాండిత్యం. నేను బోధించేది మీరు గుడ్డిగా విశ్వసిస్తే నాకు విచారమే కల్గుతుంది. ఏది ఎన్నా వినిక పోయినా స్వంతంగా ఆలోచించుకొనే శక్తి మీలో ఉద్దీప్తమైతే అదే నాకు సంతోష దాయకం.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబరు 6, శుక్రవారం

దృఢదీక్ష

పరిపాలనా వ్యవస్థలో లంచగొండితనాన్ని రెండేండ్లలో నిర్మూలించివేయడానికి ప్రభుత్వ దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా దృఢదీక్ష వహించారు. ఈ పని తనవలన కాకపోతే, తాను నిర్వహించే పదవికి తానెంతమాత్రం తగనన్న నిశ్చయంకూడా ఆయన ప్రకటించడం గమనించదగింది.

లంచగొండితనం దేశమంతా చాల ప్రబలంగా ఉన్న సంగతి ఆయన గుర్తించారు. ప్రజాశ్రేయస్సుకొరకై ప్రభుత్వం విశిష్టాధికారాలను చేపట్టుతున్నందువలనకూడా లంచగొండితనానికి అవకాశాలు ఎక్కువైనవన్న యదార్థం ఆయనకు కరతలామలకం. అందుచేతనే లంచగొండితనాన్ని ఎలాగైనా నిర్మూలించితీరాలన్న పట్టుదల ఆయనలో మరింత ఎక్కువైంది.

ప్రజాశ్రేయస్సుకొరకు పంచవర్ష ప్రణాళికలను యింత పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఉన్నప్పుడు లంచగొండితనంకూడా ఒక ప్రక్కన తలయెత్తడం అనివార్యమనే వైఖరిని ఆయన అవలంబించదలచలేదు. ప్రణాళికలను రూపొందించే ప్రభుత్వానికి వాటిని నిర్దుష్టంగా అమలుజరిపే బాధ్యత కలదని ఆయన గుర్తించారు. పరిపాలనా యంత్రాన్ని నిర్దుష్టంగా నడపడానికి పూచీపడలేని ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు పేరనైనప్పటికీ ప్రత్యేకాధికారం చేపట్టే యోగ్యత తను గడించుకోజాలదని ఆయన నిశ్చయం.

ప్రభుత్వయంత్రం నిర్దుష్టంగా నడిచినప్పుడే ప్రణాళికలుకూడా సక్రమంగా అమలుజరిగి సత్ఫలితాల నిస్తాయి. కనుకనే అన్నిటికంటె ముఖ్యంగా లంచగొండితనాన్ని నిర్మూలించడానికొక ప్రత్యేక ప్రణాళికను రూపొందించవలసి వచ్చింది. పార్లమెంటు సలహాసంఘం ముందర చర్చించడానికి శ్రీ నందా యిట్టి పథకాన్నే ఒక దానిని తాను తయారుచేసినట్టు తెలియజేశారు.

లంచగొండితనంపై నిత్యమూ కనుమరిగి ఉండి తగిన చర్యలు తీసుకోడానికై పబ్లిక్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో ఒక స్వతంత్రమైన కమిషన్‌ను నియమించడం, పరిపాలనలో జాప్య నివారణ లోపాలను పరిశీలించతగు కట్టుదిట్టాలు చెయ్యడానికై పరిపాలనా సంస్కరణలశాఖ నొకదానిని ప్రభుత్వ వ్యవస్థలో నెలకొల్పడం యీ పథకంలోని ముఖ్య విశేషాలని తెలుస్తూ ఉన్నది. అక్కడక్కడ చెదురు వాటుగా మచ్చుకు కొన్ని పనులను తనిఖీ చేసే పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా పరిపాలనా యంత్రాన్ని మొత్తంమీద పటిష్ఠం చెయ్యవచ్చునని ఆలోచనకూడా ఉన్నదట.

లంచగొండితనాన్ని నిర్మూలించడానికి శ్రీ నందా దండనీతిపై విశేషంగా ఆధారపడక, వ్యక్తులలో హృదయ పరివర్తనం సాధించటానికి ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నారు. దేశమంతా యిదొక మహోద్యమంగా కొనసాగాలని ఆయన ఆశయం. ఇందుకు జరగవలసిన ప్రచారానికై దేశంలోని మత సంస్థలు, సాంస్కృతిక సమాజాలు మొదలైనవి ఎంతగానో తోడ్పడవలసి ఉంటుందని ఆయన భావిస్తున్నారు. తనకు ప్రత్యేక బాధ్యత గల కేంద్రప్రభుత్వ శాఖలలోనే కాక, వివిధ రాష్ట్ర ప్రభుత్వశాఖలలోని లంచగొండితనాన్ని సైతం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్మూలించడానికి ఆయన బద్ధకంకణులై ఉన్నారు.

సమాజంలోని వివిధ వర్గాల ప్రతినిధులతో జిల్లా స్థాయిలో కమిటీల నేర్పరచి వాటి ద్వారా లంచగొండితనాన్ని నిరుత్సాహపరిచే ప్రచారం కొనసాగింపజెయ్యాలన్న ఆలోచన కూడా ఉన్నది. లంచం యివ్వవద్దు, పుచ్చుకోవద్దు అనే నినాదం సర్వత్రామారుమ్రోగే పక్షంలో దాని ప్రభావం అచటి పరిపాలనా యంత్రంపై ప్రసరించకుండా పోదు.

లంచాలు యివ్వకుండా ఉండడానికీ, పుచ్చుకోకుండా ఉండడానికీ సామూహికంగా ప్రతిజ్ఞలు తీసుకోడంవల్ల మంచి ఫలితం ఉంటుందని శ్రీ నందా అన్నారు. ఏ ఆఫీసులోనూ లంచం పుచ్చుకోరని తెలిసినప్పుడు యివ్వడంకూడా దానంతటదే అంతరించిపోతుంది. అయినప్పటికీ యింకా కొందరు వ్యక్తులు లంచం యివ్వడానికీ, పుచ్చుకొనడానికీ తెగించడం జరిగితే, ఉభయులా సమానంగానే దండ్యులవుతారనడానికి సందేహంలేదు.

మన అభ్యుదయ ప్రణాళికల విజయానికి ఆయువుపట్టు అనదగిన శ్రీ నందా దృఢదీక్ష మెచ్చదగినది. దాని ఫలితంగా మన ప్రభుత్వ పరిపాలనా యంత్రం ఆదర్శప్రాయంగా రూపొంది దేశానికి కల్పవృక్షమై నెగడగలదని ఆశిస్తున్నాము.

స్కోడా కంపెనీ దగా వ్యవహారం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు లోక్‌సభలో వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5—ఒక విదేశీ కంపెనీపై పత్రికలలో వచ్చిన ఆరోపణల విషయమై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని ప్రణాళికా శాఖలో మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో తెల్పి, సభ్యుల వత్తిడిపై కంపెనీ పేరు "స్కోడా ఇండియా (ప్రైవేటు) లిమిటెడ్" అని వెల్లడించారు.

కలకత్తా పత్రికలలో నవంబరు 20న "భారత ప్రభుత్వాన్ని ఒక తూర్పు యూరపియన్ దేశపు కంపెనీ మోసంచేసి కొన్నికోట్ల రూపాయలవరకు ప్రభుత్వాన్ని నష్ట పరచింది" అని ప్రకటితమైన వార్తను ఉటంకించి శ్రీ ఎస్. యన్. ద్వివేదీ అడిగి ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానం చెప్తూ పత్రిక వార్తలో చేసిన ఆరోపణలపై ప్రభుత్వం దర్యాప్తు సాగిస్తున్నదనీ, ప్రస్తుత స్థితిలో వివరాలు వెల్లడించవీలులేదని చెప్పారు. కంపెనీ ఎట్టి మోసం చేసిందో, ఎంతమేరకు చేసిందో ఆ వివరాలేవీ తెల్పవీలులేదన్నారు. దర్యాప్తు అనంతరం క్రమమైన చర్య ఎట్టిది తీసుకోవాలో అట్టిదే కంపెనీపై ప్రభుత్వం తీసుకోగలదని శ్రీ భగత్ తెలిపారు.

బడుగు దేశాల స్వాతంత్ర్య రక్షణకు అమెరికా సహాయం

న్యూపాయింట్, న్యూయార్కు, డిసెంబరు 5.—బడుగుదేశాల స్వాతంత్ర్య భద్రతల సంరక్షణకు కెన్నెడీ ప్రభుత్వం వలెనే తమ ప్రభుత్వం కూడా సహాయపడుతూ ఉండాలని అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీ జాన్సన్ దృఢనిశ్చయంతో ఉన్నారని అమెరికా విదేశాంగశాఖలోని రాజకీయ వ్యవహారాల అండర్ సెక్రటరీ శ్రీ ఆవెరెల్ హారిమన్ చెప్పారు.

ఇక్కడ ఒక సైనిక శిక్షణాసంస్థలో బడుగు దేశాలసమస్యను గురించి ప్రసంగిస్తూ శ్రీ హారిమన్, విదేశీ సహాయ కార్యక్రమాన్ని కెన్నెడీ వలెనే శ్రీ జాన్సన్ కూడ పూర్తిగా బలపరుస్తారని అన్నారు.

గ్రామాల మంచినీటి వసతికి వైద్యాభివృద్ధికి అదనపు కోటా

నాల్గవ ప్రణాళికలో అవసరమని ఆరోగ్యమంత్రి డా॥ నయ్యర్ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 5— నాల్గవ ప్రణాళికలో ఆరోగ్యశాఖకు కేటాయించిన మొత్తంలో సరిపడినంత ఎయినా గ్రామీణ ప్రాంతాల మంచినీటి వసతులు, వైద్య అభివృద్ధికి కేటాయించవలసి ఉంటుందని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ అన్నారు.

రెండున్నర గంటలసేపు జరిగిన ఆరోగ్యనివేదిక చర్చకు సమాధానంగా డాక్టర్ నయ్యర్ ఇలా అన్నారు: ప్రభుత్వ రంగంలో మూడు మందుల కర్మాగారాలు పని ప్రారంభిస్తే, పేటెంట్ హక్కులు రద్దు అయితే మందులు అతి చౌకగా లభిస్తాయనే విశ్వాసం. హరిద్వార్‌లో ఆంటీ—బయాటిక్స్ 1965లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. మిగిలిన రెండు కర్మాగారాలు, మద్రాసులోని శస్త్ర ఆయుధ, పరికర కర్మాగారంతో సహా మూడవ ప్రణాళికాంతానికే ఉత్పత్తి ప్రారంభిస్తాయి. పేటెంట్ హక్కులను రద్దు చేసే విషయం వాణిజ్య, పరిశ్రమల శాఖ చూస్తున్నది. త్వరలో వారు పార్లమెంటులో ప్రవేశపెట్టగలరు"

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సదుపాయాలు సరిగా లేవని, క్షయ, కలరా వ్యాధులకు సరైన వైద్య సదుపాయం లేదని అనేకమంది సభ్యులు సూచించారు. అందుకు డాక్టర్ నయ్యర్ ఇలా అన్నారు: "అందుకు తగిన శ్రద్ధ తీసుకుంటున్నాం. రాష్ట్ర స్థాయిలో పరిశీలన జరుగుతున్నది. వారు నివేదికను సమర్పించగానే, తగు ఏర్పాట్లు జరుగుతాయి. నాల్గవ ప్రణాళికలో అందుకోసం హెచ్చు మొత్తాలు కేటాయిస్తాం. ప్రతి బ్లాకులోనూ ఒక ప్రాథమిక వైద్య కేంద్రం ఏర్పాటు మా లక్ష్యం. ప్రతి బ్లాకులో మూడు కేంద్రాలలో కుటుంబ నియంత్రణ కేంద్రాలు, అంటువ్యాధి నివారణ కేంద్రాలు స్థాపించాలి."

"కుటుంబ నియంత్రణ అమలు జరుగుతున్నా, జనాభా పెరుగుతున్నదని కొందరు విమర్శిస్తున్నారు. కాని నిజానికి తగ్గుతున్నది. దేశ వ్యాప్తంగా కుటుంబ నియంత్రణ పథకం అమలు జరుగుతున్నది. మలేరియా నివారణకు పూర్తి చర్యలు తీసుకున్నాం. క్షయ నివారణకు క్రమ చర్యలు తీసుకోవాలి. గుండె జబ్బులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించాం. ఈ రోజుల్లో ఒక్క వైద్యుడు పనిచేయుటం కన్నా సమిష్టిగా కృషిచేస్తే సత్ఫలితాలు ఉంటాయి.

వైద్య విద్యాభ్యాసం 5 ఏండ్ల నుండి 4½ ఏండ్లకు తగ్గించటం వల్ల, పాఠ్య భాగాలలో మార్పులేదు. సెలవుల మాత్రం తగ్గించాం. విద్యార్థులు రోజువారీ అభివృద్ధి చూపిస్తే 20, 25 మార్కులు ఇవ్వాలని వైద్య కళాశాల అధికారుల నిర్ణయం.

కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల వాయిదా

అత్యవసర పరిస్థితులదృష్ట్యా జరిగినట్లు వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5—అత్యవసర పరిస్థితి కొనసాగినంతకాలం జమ్మూ, కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు జరపటం సాధ్యంకాదని కాశ్మీర్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని రాజ్యసభ నిన్న విమర్శించింది.

శ్రీ ఆర్. ఎం. హజార్నవీస్: ప్రస్తుతం లోక్‌సభ సభ్యుల పరిమితి అయ్యేవరకు ఎన్నికల ప్రసక్తి లేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంకొరకు ఎదురుచూస్తున్నాం.

శ్రీ ఏ. బి. వాజపేయి: అత్యవసర పరిస్థితి కొనసాగినంతకాలం ఎన్నికలు జరపలేమని కాశ్మీర్ ప్రభుత్వం అన్నదా? దాన్ని భారత ప్రభుత్వం అంగీకరించిందా?

శ్రీ హజార్నవీస్: ప్రస్తుతం లోక్‌సభలోని కాశ్మీర్ సభ్యుల కాలపరిమితి అయ్యేవరకు ఎన్నికల ప్రసక్తి ఉండదు.

శ్రీ వాజపేయ్: ఎన్నికలకు, అత్యవసర పరిస్థితికి సంబంధం ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితులను ఎన్నికల వాయిదాకు సాకుగా చెప్పటం ఎందుకు? ఒకవేళ అత్యవసర పరిస్థితి కొనసాగితే, ఈసారి ఎన్నికలు కూడా జరపకుండా ఆపివేస్తుందా?

శ్రీ హజార్నవీస్: అది అత్యవసర పరిస్థితి కొనసాగితే మాటకదా?

శ్రీ ఎ. హెచ్. తారిక్. అయితే రాష్ట్ర ఎన్నికలు ఎలా జరిగింది.

శ్రీ హజార్నవీస్: ఆ సంగతి నాకు తెలియదు.

పాకిస్తాన్, ఆజాద్ కాశ్మీర్‌లో ఆయుధాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రధాని రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఎ. హెచ్. తారిక్: పాకిస్తాన్ సరఫరా చేసే ఆయుధాలను ప్రాంతీయులపై ప్రయోగించవని పాక్ ప్రభుత్వం వారినుండి హామీ తీసుకున్నదా?

ప్రధాని నెహ్రూ: నాకు ఆ విషయం తెలియదు. ప్రాంతీయంగా పన్ను వసూలు చేస్తారనుకుంటాను. పైగా ఎలాంటి ఆయుధాలు పంపిణీ జరిగిందో కూడా నాకు తెలియదు. ఈ విషయంలో సమాచారం సేకరించాలి. అస్థిరమైన విషయాలను చెప్పటం కష్టం.

సభ్యులు : ఆయుధాలు, మన భూభాగంలోని వారికి పంపిణీ చేశారా?

శ్రీ నెహ్రూ. ఆయుధ శిక్షణ పొందిన హోంగార్డుల విషయం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది.

తాయ్‌లాండ్ తాత్కాలిక ప్రధానిగా కిట్టికాచోరన్

బాంగ్‌కాక్, డిసెంబరు 5—తాయ్‌లాండ్ ప్రధాని ఫీల్డ్‌మార్షల్ సరిత్ తనరాట్ ఆరోగ్యం కుదుటపడేవరకు తానే ప్రధానిగా వ్యవహరిస్తానని ఉపప్రధాని జనరల్ తానంకిట్టికాచోరన్ నిన్న తమ మంత్రి వర్గానికి తెలియజేశారు.

ఉబ్బసం మూత్రకోశ వ్యాధులవల్ల ప్రధాని ఫీల్డ్‌మార్షల్ తనరాట్‌ను గత మాసం ప్రారంభంలో ఆసుపత్రిలో చేర్చడం జరిగింది.

రాజమండ్రి కాగితపు కర్మాగార వ్యవహారం

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పణ

హైదరాబాదు, డిసెంబరు 5— రాజమండ్రి కాగితపు కర్మాగారాన్ని వ్యాపారులకు బదిలీ చేసే విషయమై రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పక్ష సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చెయాలని కోరుతూ 15 మంది కాంగ్రెసు శాసనసభ్యులు చేవ్రాలు చేసిన విజ్ఞప్తి పత్రాన్ని నిన్న ముఖ్య మంత్రికి సమర్పించటం జరిగింది.

ఈ విజ్ఞప్తి పత్రంపై కొత్తగా శ్రీయుతులు జి. రాములు, శ్రీ వెంకటనరసింహాచారి, కె. ఎస్. నారాయణ, ఇ. బసప్ప, ఎన్. వి. జగన్నాథం, బుట్ట రాజారాం, కె. నాగన్న.

ఈ విషయమై ఇటీవల జరిగిన పార్టీ చర్చలలో చాల మంది సభ్యులు పాల్గొనలేక పోయారని, ఈ కారణంగా తిరిగి చర్చ జరగాలని శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఆంధ్రప్రభ ప్రతినిధితో అన్నారు.

ఈ విషయమై తను అంతిమ నిర్ణయం చేయబోయే ముందు ఇతరుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆశక్తి చూపుతున్నట్లు వారన్నారు. కావున తను యిచ్చిన విజ్ఞప్తి పత్రం, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగానే వున్నదని వారన్నారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై సంతకం చేసిన శ్రీ అల్లు దశావతారం, తనకు ఏ విషయం తెలియజేయకుండా విజ్ఞప్తి పత్రంపై సంతకం చేశాననీ, పార్టీ నాయకుని ఆశయాలకు భిన్నంగా వ్యవహరించే అభిప్రాయం తనకు లేదనీ, శ్రీ దశావతారం అన్నారు.

తాను పై విజ్ఞప్తి విషయమై పత్రికలలో చూచాననీ, తనపేరు పైజాబితాలో ఉండటం ఆశ్చర్యంగా వున్నదనీ తనకు ఏ విషయం తెలియకుండా చేవ్రాలు చేశాననీ శ్రీ దశావతారం అన్నారు.

భారత్‌కు జోర్డాన్ అండ

ఢిల్లీ పౌరసన్మానసభలో హుసేన్ రాజు ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 5—భారతదేశం స్వాతంత్ర్య రక్షణలో జోర్డాన్ అచంచల విశ్వాసంతో అండగా నిలుస్తుందని శ్రీ హుసేన్ నేడు హామీ యిచ్చారు.

ఢిల్లీ పౌర సన్మానానికి శ్రీ హుసేన్ సమాధానం చెప్పారు. చైనా అనే పేరు ఉచ్చరించకుండా ఉత్తర సరిహద్దులలో దురాక్రమణ విషయం ప్రస్తావిస్తూ భారతదేశానికి జోర్డాన్ అండగా నిలుస్తుంది అన్నారు.

శ్రీ హుసేన్ ఇలా అన్నారు: మేం ఇలా అండగా నిలవటం వల్ల ప్రతిఫలం ఆశించము. కారణం: భారతదేశానికి ఏ నష్టం కలిగినా అది మా జోర్డానుకు కలిగినట్లే. పరలోక విధంగా ప్రపంచానికే నష్టం. మన అందరినీ కలిపే న్యాయ, నైతిక ధర్మ సూత్రాలకే అపకారం జరిగినట్లు.

తన భారత పర్యటనవల్ల రెండు దేశాల మధ్య స్నేహం అభివృద్ధి చెందాలని వారు ఆశించారు. ఎర్రకోటలో జరిగిన ఈ సన్మానానికి ప్రధాని, మంత్రులు, ఉద్యోగులూ హాజరైనారు. జోర్డాన్ రాజుకు దంతంతో చేసిన ఒక పంజెరాను బహూకరించారు. మేయర్ శ్రీ నూరుద్దీన్ స్వాగతం చెబుతూ ఇలా అన్నారు: శ్రీ హుసేన్‌ను గౌరవించడం అంటే ఒక దేశ ముఖ్యుని గౌరవించడమే కాదు, మహమ్మద్ ప్రవక్త వంశస్థుల్ని గౌరవించడం. జోర్డాన్‌లో అనేక నాగరికతలు వికసిల్లాయి. భారతదేశం అరబ్ ప్రపంచంతో సన్నిహిత సంబంధానికి ఒక తెరవు.

"నిరుడు మా ప్రభుత్వం సహకారంతో భారత—జోర్డాన్‌ల మధ్య స్నేహం పెరిగింది. మా సరిహద్దు పోరాటంలో మీరు సహకరించినందుకు కృతజ్ఞులం".

శ్రీ హుసేన్ సమాధానం చెబుతూ యిలా అన్నారు: "భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థకు తలమానికం వంటిది".

మహారాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారం

బొంబాయి, డిసెంబరు 5— మహారాష్ట్ర నూతన మంత్రివర్గం 24 మంది మంత్రులు నేడు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ హెచ్. కె. చైనాని సమక్షంలో ప్రమాణ స్వీకారాలు చేశారు.

నూతన ముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్ నాయక్ ముందు ప్రమాణం చేశారు. తర్వాత పార్టీ ఉప నాయకుడు శ్రీ డి. ఇ. దేశాయ్ ఇతర మంత్రులు వరుసగా ప్రమాణాలు చేశారు.

పాలక వ్యవస్థలో జాప్యం యిబ్బందుల పరిశీలన

ప్రత్యేక సంస్థల నియామకానికి నూతన పథకం తయారు

అహ్మదాబాదు, డిసెంబరు 5— పాలక వ్యవస్థలో అవినీతికి కారణభూతమైన జాప్యాలు, యితర యిబ్బందులను పరిశీలించి సంస్కరించే నిమిత్తం పబ్లిక్ సర్వీసు కమిషన్‌వలె పర్యవేక్షణ సంఘాలను ఏర్పాటు చేయనున్నామని దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

ఈ విషయమై తాను డిసెంబర్ 7న పార్లమెంటరీ సలహా సంఘానికి ఒక పథకాన్ని సమర్పించనున్నాననీ, తరచుగా ప్రభుత్వ ఫైళ్లను తనిఖీ చేస్తూ, అనవసర జాప్యాలపై చర్యలు తీసుకొనున్నాననీ, పెద్ద ఉద్యమం ఉన్నదని మంత్రి అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, మరీ ప్రత్యేకించి ప్రజలలో మానసిక పరివర్తన రావటానికి పెద్ద ఎత్తున ప్రచారం సాగాలనీ, ఇందుకు సాంఘిక, సాంస్కృతిక, మత సంస్థల సహకారం అవసరమై వున్నదనీ శ్రీ నందా తెలియజేశారు.

రాబోవు 2 సంవత్సరాలలో అవినీతిని పూర్తిగా అరికట్ట గలమన్న విశ్వాసం తమకు పూర్తిగా ఉన్నదనీ, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సహకారంతో దేశం మొత్తంపైన అమలు జరుపనున్నాయనీ శ్రీ నందా అన్నారు.

తన స్వంత నియోజక వర్గమైన సబర్‌కాంత్ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు జిల్లా అవినీతి నివారణ సంఘాల కార్యక్రమాలను పరిశీలించే భాగ్యం కలిగిందనీ, ఈ సంస్థలలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వుండేలాగు చూస్తున్నామనీ, ఇందుకు ప్రత్యేకంగా ఒక కార్యాలయం, పూర్తి కాలపు సిబ్బంది వుంటారనీ, స్థానిక వనరుల సహాయంతోనే పనిచేస్తూ ప్రజలు అవినీతికి పాల్పడకుండా ప్రచారం సాగిస్తారనీ, వారన్నారు.

జిల్లాలలో అవినీతికర చర్యలను నివారించే పథకాన్ని అమలు జరుపటానికి మరొక సంఘం కూడా ఏర్పాటుకాగలదనీ, ప్రజల వద్ద పెద్ద ఎత్తున ప్రమాణాలు కూడా చెయించ నున్నామని మంత్రి అన్నారు. పంచవర్ష ప్రణాళికలు విజయవంతంగా కొనసాగటానికి పాలక వ్యవస్థ చాల నైపుణ్యంగా వుండాలని ప్రణాళికల్లో ఏలాంటి లోపం లేకపోగా వాటని విశ్వాసం గల వ్యక్తుల ద్వారానే అమలు జరిపించాలని మంత్రి శ్రీ నందా అన్నారు.

జవుళి కార్మికులకు ద్వితీయ వేతన సంఘం

జవళి కార్మికులకు ద్వితీయ వేతన సంఘం ఏర్పాటు చెసే విషయమై కేంద్రం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని మంత్రి శ్రీ నందా అన్నారు.

మజ్దూర్ మహాజన కార్మిక సంఘ బహిరంగ సభలో శ్రీ నందా ఉపన్యసించారు. ఈ సమావేశంలో పాల్గొనాలని మంత్రి శ్రీ నందాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ద్వితీయ వేతన సంఘం కావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

యిదే సందర్భంలో కమ్యూనిస్టు ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్మికుల సమావేశం కూడా జరిగింది. కార్మికులకు కరువుబత్యెం, బోనస్, జీవిత ప్రమాణానికి సంబంధించిన లెక్కల మార్పులు తదితర అంశాలపై తీర్మానాలు చేశారు.

నెల్లూరు పట్టణ పన్నుల అప్పీలు సంఘం

నెల్లూరు, డిసెంబరు 4— నెల్లూరు పట్టణ పన్నుల అప్పీళ్ల సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మొన్న చాలతీవ్రంగా చర్చలు జరిగి ఆమోదించటం జరిగింది. సమావేశానికి శ్రీ పి. లక్ష్మణగుప్త అధ్యక్షత వహించారు.

ఈ ప్రతిపాదనపై చర్చను వాయిదా వేయించాలని అధికార పక్షంనుంచి ఒక వర్గం ప్రయత్నించింది. ఈ ప్రతిపాదనను వాయిదా వేయాలని కోరుతూ శ్రీ ఎం. వి. సుబ్బరాయుడు ఒక ప్రతిపాదన చేశారు. శ్రీ ఎస్. కె. వేలు బలపరిచారు. కానీ ఇందుకు విరుద్ధంగా 10 మంది అధికార పక్షంవారు, ముగ్గురు ప్రతిపక్షం సభ్యులు ఓటు చేయటంతో, పై తీర్మానం వీగి పోయింది.

నూతన నిబంధనల దృష్ట్యా అప్పీలు సంఘ నియామకం పై సంఘ కార్యక్రమాలను గౌరవించరాదని ప్రతిపక్షం నాయకుడు డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి ఒక ఆక్షేపణ పత్రాన్ని ప్రతిపాదించారు. ఈ సంఘం పూర్వపు విధానంనే అనుసరిస్తున్నదనీ, ఎక్కడాగానీ ఫిర్యాదులు రాలేదని తెలియజేస్తూ, అధ్యక్షుడు పై ఆక్షేపణను త్రోసిపుచ్చారు.

ఆ తర్వాత పై సంఘ సభ్యత్వం 12 నుంచి 13కు పెంచాలనీ, అందరు సభ్యులు రహస్య వోటింగులో ఎన్నిక కావాలనీ వోట్ల సగటు ప్రాతిపదికగా ఎన్నికలు ప్రకటించాలనీ కోరుతూ డాక్టర్ రామచంద్రారెడ్డి 3 సవరణలు ప్రతిపాదించారు. కానీ పై సవరణలన్నీ వీగి పోయినవి.

నెల్లూరు పాలక సంఘంలో లాస్టుగ్రేడ్ అసిస్టెంట్స్‌గా పనిచేస్తున్న వారిని గుర్తించాలని కోరుతూ పట్టణ పాలకశాఖ డైరెక్టరును కోరారు.

విద్యుచ్ఛక్తి డిపాజిట్ల క్రింద పాతరేట్ల ప్రకారం ధనం చెల్లించినందున తిరిగి కొత్తరేట్ల ప్రకారం డబ్బు చెల్లించ వలసిన అవసరం లేదని విజ్ఞాపన చేసే సిఫార్సులను ఆమోదించారు. నెల్లూరు పట్టణానికి ఒక బృహత్ ప్రణాళికను రూపొందించే విషయమై రు 10 వేలు మంజూరు చేయటం జరిగింది. (మ. వి.)

రాజధాని విశేషాలు

మా ప్రత్యేక ప్రతినిధి

రాజధానిలో ఫిలిం పరిశ్రమ

ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి పథకాన్ని ఆలోచించడానికి నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘం ఈ వారంలో సమావేశమైంది. అభివృద్ధి పథకాన్ని అమలు జరుపడానికి ఉపయోగపడే సూచనలు ఇవ్వవలసిందిగా కొందరు ఫిలిం ప్రముఖుల్ని ఆహ్వానించింది. వారు తమ తమ అమూల్యాభిప్రాయాల్ని అందజేశారు.

ఉమ్మడిరాష్ట్రంనుండి విడివడివచ్చిన ఆంధ్ర రాష్ట్రం — ఆ రాజధానిలో చిరకాలంగా వెలసిన స్థిరపడిన అనేక సౌకర్యాలు వదులుకొని రావలసి వచ్చింది. వేరుపడ్డవారు తీరులు దిద్దుకోవడానికి చాలా అవస్థలు పడవలసి వస్తుంది ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత హైదరాబాదు రాజధాని అయింది. ఈ నగరాన్ని ఆంధ్రుల సంస్కృతికీ, సభ్యతకూ అనుగుణంగా రూపొందించే ప్రయత్నం మెల్లమెల్లగా జరుగుతున్నది. అయితే, ఇక్కడ ఇతర భాషలవారు కూడా మరి కొందరున్నారు. వారికీ సైతం తగిన ప్రాతినిధ్యం కల్పించే బాధ్యత ప్రభుత్వంమీద ఉంది.

ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వ్యవసాయికంగా, సాంస్కృతికంగా రూపొందించే కార్యక్రమం జరుగుతున్నది. ప్రయివేటు, పబ్లిక్ రంగాలలో పరిశ్రమలు ఎక్కువగా నెలకొల్పబడుతున్నాయి. ప్రయివేటు సంస్థలకు కూడా ప్రభుత్వం కొంతవరకు సహాయం చేస్తున్నది.

ఒకప్రక్క వ్యాపారంగాను, ఒకప్రక్క కళగాను నిలువగల పరిశ్రమ ఫిలింరంగం, కనుక, ప్రభుత్వం దీన్ని ద్వివిధంగా పోషించవచ్చు, అభిమానించవచ్చు. నగరంలోవున్న స్టుడియో ఒక్కటే. మద్రాసు నగరంలో ఆంధ్రులకు సంబంధించిన స్టుడియోలు అరడజను పైగా ఉన్నాయి. వాటెని తరలించుకురావడం తేలికపని కాదు. ఒకవేళ త్యాగంచేసి కొందరు అమ్మి ఇక్కడ కట్టినా, అంత రాబడి రావడం కష్టం. అభిమానం ఎంతవున్నా ఆర్థిక స్తోమతుకూడా వుండాలి. కనుక, అక్కడవున్న స్టూడియోలవారు తరలిరావడంగాని, రమ్మని ఆహ్వానించడంగాని జరుగదు.

కనుక నగరంలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి మార్గాలేమిటి? మొన్న సమావేశమైన ఫిలిం ప్రముఖులు ఏమి సూచనలు చేశారో తెలియదు కాని, ప్రభుత్వం ఈవిధంగా సహకరించవచ్చు.'

1. కొంతకాలంవరకూ ఇక్కడ తయారయ్యే ఫిలిములకు పన్ను లేకుండా చెయ్యడం. ఈ సూచన యిదివరకే చాలాసార్లు చెయ్యబడింది. మంత్రులు కూడా ఈ విషయం ఆలోచిస్తున్నామని చెప్పారు...ఆలోచించే ఉంటారు కూడా.

పన్ను తగ్గింపు నిజానికి ఫిలిములకు పెట్టే ఖర్చులో ఎన్నోవంతో అవుతుంది. కాని, అలా తగ్గించడంలో ప్రభుత్వం యిక్కడ తయారవుతున్న ఫిలిం ప్రొడ్యూసర్ల త్యాగాన్ని గమనించినట్లవుతుంది. ఫిలిం పరిశ్రమాభివృద్ధిని గుర్తించినట్లవుతుంది.

2. క్రొత్తగా స్టూడియోలు నిర్మించదలచిన వారికి ఇతర పరిశ్రమదారులకు కల్పిస్తున్నట్లు విద్యుత్తు, నీరు వగైరా సౌకర్యాలు కల్పించడం, స్టూడియో నిర్మాణానికి, అవసరమైన ఇనుము, సిమ్మెంటు మొదలైన వస్తువులకు వెంటనే లైసెన్సు ఇప్పించడం.

3. పరిమైన పద్ధతిలో నడుపబడుతున్న ఫిలిం సంస్థకు ప్రభుత్వం తగిన సెక్యూరిటీమీద ఆర్థిక సహాయం చెయ్యడం, ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారాగాని, సహకార సంస్థల ద్వారాగాని, లేదా ప్రభుత్వమే స్వయంగాగాని ఇలాటి సహాయం చెయ్యవచ్చు.

4. గవర్నమెంటు ఒకటి, రెండు స్టుడియోలు నిర్మించి, వాటిని సింగ్ బోర్డువారు ఇళ్లను ఇచ్చేపద్ధతిలోనే ముందు కొంతమొత్తం పుచ్చుకొని తక్కింది వాయిదాల పద్ధతిని వసూలు చేసుకునే ఏర్పాటున ఇవ్వడానికి ఏర్పాటుచెయ్యడం. ఏటిమూలంగా కొందరు ప్రొడ్యూసర్లకు స్టుడియో నడపాలనే ఆసక్తి కలుగవచ్చు. మొత్తం అంతా ఒక్కసారి పెట్టక్కర్లేదు గనుక, వారికి కొంత సులువూ, సౌకర్యమూ ఏర్పడవచ్చు మద్రాసులో ఉన్న తెలుగు స్టుడియోదారులు కాక, తక్కినవారిని ఆకర్షించడానికి ఇది ఉత్తమ మార్గంకావచ్చు.

5. రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో తయారయ్యే చిత్రాలకు ప్రథమ, ద్వితీయ బహుమతు లంటూ నిర్ణయించి, వాటికి నగదు బహుమతు లిస్తున్నది. ఆ మొత్తం కొద్దిగానే వుండవచ్చు. కాని అది గౌరవసూచనగా పరిగణింపబడుతుంది. ప్రొడ్యూసర్లను ప్రోత్సహించడానికి అనుకూలిస్తుంది. ఈ విషయం యిదివరకే వ్రాశాం. బొంబాయిలో ఈ పనిని సోషల్ వెల్‌ఫేర్ శాఖ నిర్వహిస్తున్నది. మన వెల్‌ఫేర్ శాఖామాత్యులతో ఈ విషయం ప్రస్తావించగా పరిశీలన చేస్తామనీ, వీలైతే సంగీత, నాటక అకాడమీ ద్వారా ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నిస్తామనీ అన్నారు.

చాలామంది ఫిలిం అభిమానులు ఇతర కళలకు ప్రత్యేకించి అకాడమీలు స్థాపించినట్లుగనే ఫిలిములకు కూడా ఒక సంస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు—పత్రికలద్వారా. అది అఖిలభారత స్థాయిలో రూపొందించవలసిన విషయం గనుక, రాష్ట్రంలో కొందరు ప్రముఖులతో ఒక ఫిలిం ఎడ్వయిజింగ్ కమిటీ స్థాపించడం సముచితం. అది సంగీత, సాహిత్య, లలిత కళా అకాడమీలలోనుంచి ఎన్నుకొన్న సభ్యులతో కలసివుంటే మంచిది.

6. రాష్ట్రప్రభుత్వం ఒక ఫిలింయూనిట్‌ను నియమించి, ఆంధ్రుల చరిత్ర, శిల్పం, నాట్యం మొదలైన విషయాలమీద డాక్యుమెంటరీలు తయారు చేయించడానికి ఏర్పాటుచేయడం. వీటి ద్వారా భారతదేశంలో 'మన పరిశ్రమను గూర్చి కొంత ప్రచారం కలుగుతుంది. 1960 నాటి లెక్కలనుబట్టి ఆ సంవత్సరంలో 55 చిత్రాలు విడుదల అయినాయి. ప్రస్తుతం హైదరాబాదులో సంవత్సరానికి మూడు నాలుగు చిత్రాలకన్నా ఎక్కువ విడుదల కావడంలేదు. పోతే యాభై మంది ప్రొడ్యూసర్లు విజయవంతంగా చిత్రాలు నిర్మించగలవారు మద్రాసులోనే వుండిపోయారు. వీరిలో సగంమందినైనా మన రాజధానికి రప్పించగలిగితే పరిశ్రమ కొంతవరకు మన ప్రాంతానికి వచ్చినదని చెప్పుకోవచ్చు.

ఈ కృషి ప్రభుత్వంమీద, పారిశ్రామికుల మీద, నటీనటుల అభిమానంమీద ఆధారపడి వుంటుంది. అందరూ ఆలోచించవలసిన సమస్య ఇది. ఈ అభివృద్ధి సూచనలు తెలుగుతోపాటు, తక్కిన ఫిలిం పరిశ్రమదారులకుకూడా వర్తిస్తుంది.

ఆస్థాన గాయకి పదవి

ఆంధ్రప్రదేశ్‌లో ఆస్థానకవి హోదాలోనే, ఆస్థాన గాయక పదవి ఒకటి సృష్టించాలనీ, అది శ్రీ ద్వారంవారికి అందించాలనీ ఒక సూచన బయలుదేరింది. సంగీత నాటక అకాడమీ వారి విషయంలో రాష్ట్రప్రభుత్వానికి వ్రాసినట్లు తెలుస్తున్నది—వారి కయ్యే ఖర్చు భరించవలసిందిగా.

వినానికి ఇది అంత మొయ్యలేనీ బరువుకాదు. అయితే, అకాడమీ తమకు ఎన్నున్న గ్రాంటు తక్కువగా ఉన్నదనీ, అన్ని శాఖలకూ తోడ్పడే అవకాశం లభించడంలేదనీ అంటున్నారు. గ్రాంటు తక్కువ అనే విషయాన్ని విద్యాశాఖామాత్యులు, ప్రధానామాత్యులు అంగీకరించారు కూడా.

అది అలావుంచి ఆస్థాన గాయక పదవి బాధ్యత రాష్ట్రప్రభుత్వం వహించడమే సమంజసం. ఆస్థానకవిగారికి ఇచ్చే పారితోషికం సారస్వత అకాడమీ భరించడంలేదు. ప్రభుత్వమే భరిస్తున్నది. కనుక గాయకపదవి బాధ్యత కూడా వారే భరించడం సమంజసం, గౌరవం కూడా.

సంగీత నాటక అకాడమీ ద్వారా కొన్ని సంస్థలకూ, వ్యక్తులకూ సహాయసంపత్తులు లభ్యమవుతున్నాయి. గాయకపదవి కేవలం రాష్ట్ర గౌరవానికి సంబంధించింది. వారి కిచ్చేది పారితోషికమే గాని, సహాయంకాదు. కనుక ఆ పదవికి రాష్ట్ర ప్రభుత్వమే తగిన హోదాను కల్పించడం సమ్మతం.

కానిష్ షకీనా చిత్రాలు

కానిష్ షకీనా బీద ముస్లిం కుటుంబానికి చెందిన చిత్రకారిణి. డిలోపెయింటులో చక్కని తర్ఫీదు పొందింది. నిర్మల్ చిత్రాలలో పద్ధతిలో ఈమె అనేకచిత్రాలు తయారు చేసింది. కలలు, కలయిక అనే ఈమె చిత్రాలెంతో పేరు సంపాదించాయి. ప్లేటు, డెకరేషన్‌పాడ్‌లమీద ఈమె చిత్రాలు వేయగలదు.

ఈమె తన చిత్రాలను హైదరాబాద్‌లో జరుగబోయే ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నది. కళాకారులు, అభిమానులు ప్రోత్సహించదగిన చిత్రా లివెవి.

సంపాదకునకు లేఖలు:

తెలుగు లిపి సంస్కరణ

ఆర్యా!

తెలుగు లిపి సంస్కరణ విషయంలో 'ఆంధ్రప్రభ' ప్రకటించిన శ్రీయుతులు కె. సుబ్బరామప్ప, ఎన్. వెంకటరామయ్యల వ్యాసములోని విషయములు చదివిన మీదట, కీబోర్డు ప్రమాణం తగ్గించేందుకు అప్పుం విషయంలో కూడా నా సూచన పొకడానిని లిపి సంస్కరణోత్సాహకులకు తెలుపగోరుచున్నాను.

"అ" వర్ణమునే అన్ని అచ్చులకు గుణింత సంజ్ఞల పూర్వకముగా వినియోగించిన టైపు కీబోర్డులో మరింత సౌకర్యం కలుగగలదు. ఉదాహరణకు అ=అ, అా=ఆ, ఇ=ఇ, ... ఔ=ఔ, వరకు సవరించవచ్చునన్న నా సూచనను లిపి సంస్కర్తలు గమనించి పరిశీలించ గోరుతున్నాను.

మల్లెల కృష్ణమూర్తి,
కర్నూలు.

రాయలసీమలో ఖనిజ పరిశ్రమ

ఆర్యా,

రాయలసీమలోని భూగర్భ ఖనిజములను త్రవ్వకం జరిపించి తద్వారా భారీ పరిశ్రమలను నెలకొల్పే ఉద్దేశంతో శ్రీ సంజీవయ్య మంత్రివర్గంవారు నిశ్చయించి డ్రిల్లింగ్ మిషన్లు వగైరా సామగ్రిని దిగుమతి పరచుటకు ఆర్డర్లు యిచ్చినట్లు ప్రకటించారు. అంతేకాకుండా కడపవద్ద ఆస్బెస్టాస్ ఫ్యాక్టరీని ఎనిమిది కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించదలచినట్లు కూడా ధ్రువమైన వార్తలు వెలువడినాయి. కాని యింతవరకు ఖనిజాల త్రవ్వకాలుగానీ, పై ఫ్యాక్టరీ నిర్మాణం గానీ జరుగలేదు. ఇది చాలా శోచనీయం.

రాయలసీమ ప్రాంతం శాశ్వత క్షామ దేవతకు నిలయమైన విషయం కేంద్ర, రాష్ట్ర పాలకులకు విదితం కాని ఇంతవరకు యీ వెనుకబడిన ప్రాంత పురోభివృద్ధికై ఎంతమాత్రం శ్రద్ధ గైకొనక కేవలం ఉపన్యాసములద్వారా ఉత్తేజపరచడం న్యాయంకాదు.

ఈ ప్రాంతంలో నీటి వనరులు శూన్యం. కృష్ణా, గోదావరిలాంటి జీవనదులు అసలేలేవు. ప్రతియేడు వర్షాభావం, పంటలు నాశనం, దుర్భిక్షం ఏర్పడడం పరిపాటి అయినది. కనుక కనీసం ఖనిజ పరిశ్రమలనైనా స్థాపించి ప్రజలకు జీవనభృతిని కల్పించేదరని కోరుచున్నాను.

ఇట్లు,
టి.జి. రమణారావు, గుంతకల్లు.

అకాలీదళ అధ్యక్షుడు జాతేదార్ మోహన్‌సింగ్

లూధియానా, డిసెంబరు 4— అకాలీదళ (సంత్‌వర్గం) తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ జాతేదార్ మోహన్‌సింగ్‌ను నియమిస్తున్నట్లు అకాలీదళ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ తెలియజేశారు. రెండు అకాలీదళాల (సంత్ వర్గం, తారాసింగ్ వర్గం) మధ్య సామరస్య సాధనకై తానీ చర్య తీసుకొన్నట్లు ప్రకటించారు.

రెండు వర్గాలు కలిసి ఐకమత్యంతో పని చేయవలసిందని సంత్ ఫతేసింగ్ నేడు శ్రీ జాతేదార్‌తుర్‌కు, శ్రీ జాతేదార్ అచ్చర్‌సింగ్ (అకాలీదళ అధ్యక్షుడు— తారాసింగ్ వర్గీయుడు) విజ్ఞప్తి చేశారు. పంజాబీ సుబా సాధనకు తాను ఏమైనా త్యాగం చేయడానికి ఎప్పుడూ సిద్ధమేనని వారు తన ప్రకటనలో తెలిపారు.

సోమవారం నాగపూర్ వద్ద ఆజ్నీ గూడ్సు ఆవరణలో మందుగుండు వాగన్ ప్రేలినప్పుడు అగ్నిమాపకదళాలు నిప్పు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు

ప్రశ్నాపత్రాలు విద్యార్థుల స్థాయి పరీక్షించేలాగు వుండాలి

పాఠ్యభాగాన్ని పూర్తిగా కలిపి సమగ్రప్రశ్నలు అడుగుతారట

ఢిల్లీ, డిసెంబరు 5—

సెకండరీ పాఠశాలల పరీక్షపత్రాల్లో పూర్తి పాఠ్యభాగాన్ని కలుపుకొని, సమగ్రమైన ప్రశ్నలతో విద్యార్థుల విజ్ఞానాన్ని పరీక్షించే విలా వుండాలని రాష్ట్రాల సెకండరీ విద్యామండలిలోని ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు.

సెకండరీ పాఠశాలల పరీక్షలకు సంబంధించినంతవరకు ఈ సమావేశంలో హెచ్చుగా సిఫార్సులు చేశారు. విద్యార్థులను ప్రశ్నించటం ప్రత్యేకించి కొన్ని పాఠ్యభాగాలలో విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేవిధంగా వుండాలనీ, చరిత్ర, భాష తదితర అంశాలలో విమర్శాత్మకమైన సమగ్ర జ్ఞానం వున్నదా? లేదా? తెలుసుకొనే విధంగా రూపొందించాలనీ, ప్రశ్నావళి పత్రాలు ఒక క్రమబద్ధంలో పాఠ్యభాగాలన్నింటికీ సంబంధించిన విధంగా పరీక్షల విధానంలో మార్పులు తీసుకురావాలనీ తీర్మానించుకొన్నారు.

కేంద్ర పరీక్షల విభాగం ప్రచురిస్తున్న గ్రంథాలన్నీ రాష్ట్ర సెకండరీ విద్యా సంస్థలు తర్జుమాచేసి ప్రచురించి, పాఠశాలలకు పంచిపెట్టాలనీ ఈ సంస్థలు రాష్ట్ర విద్యాశాఖ సహకారం తీసుకోవాలనీ మరొక సిఫార్సు చేశారు.

ఈ నూతన కార్యక్రమాలను దేశం మొత్తంపైన చాల చురుకుగా సాగించే నిమిత్తం రాష్ట్రాల ప్రతినిధుల సంఘం ద్వారా ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఇందులో 5 మంది స్థానిక సంఘ సభ్యులు ఇద్దరు సెకండరీ విద్యా విస్తరణశాఖ డైరెక్టరు కార్యాలయ ప్రతినిధులు వుండాలని తీర్మానించుకొన్నారు. ఈ సంస్థ సభ్యత్వంలో ప్రతి సంవత్సరం 2/3 భాగాల సభ్యులు మారుతూ వుండాలని మరొక తీర్మానం చేశారు.

పరీక్షల విధానంలో అభివృద్ధికర మార్పులు తీసుకురావటానికి కార్యక్రమాల సలహా సంఘం చేసిన సిఫార్సులన్నీ ఈ సమావేశంలో ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని ప్రచారంచేసే నిమిత్తం ఒక కేంద్ర పరీక్షల విభాగాన్ని ఏర్పాటు చేసుకొని, అప్పుడప్పుడు సమాచారం వివిధ రాష్ట్రాలకు ప్రచారంచేసిపెట్టాలని మరొక తీర్మానంచేశారు.

రాష్ట్రాల విద్యా అభివృద్ధి పరిశీలక ఉద్యోగుల చర్యలు పూర్తిగా సాంకేతికమైనవిగా వున్నందున వీటిని తరచుగా బదిలీచేస్తూ రాకూడదని తీర్మానించుకొన్నారు.

ఈ సంఘంలో 14 రాష్ట్రాల మండలులకు సంబంధించిన అధ్యక్షులు, కార్యదర్శులు సుమారు 34 మంది హాజరైనారు.

ఢిల్లీకి చేనేత నాయకుల రాయబారం

నిడుబ్రోలు, డిసెంబరు 28— చేనేత పారిశ్రామిక తెడుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే నిమిత్తం నాలు నుడుకు పరిశ్రమకు చెందిన ఆరుగురు నాయకులు గత మాసాంతంలో బయలుదేరి ఢిల్లీకి రాయబారం వెళ్ళారు.

ఈ రాయబార వర్గానికి శ్రీ ప్రగడ కోటయ్య (ఆంధ్రచేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) నాయకత్వం వహించారు. ఆయన పత్రికా విలేఖరులతో ఢిల్లీ వెళ్లేముందు ఇలా అన్నారు:

"చేనేత పరిశ్రమల స్థితిగతులు నేటికీ దారుణంగానే వున్నవి. నానాటికీ మిల్లులతో పోటీ ఎక్కువవుతున్న ఈ పరిశ్రమకు ప్రభుత్వ రక్షణ కల్పించడంలో యింక విలంబన లగదు. చీరెల, ధోవతుల ఉత్పత్తి చేనేత పరిశ్రమకు పరిమితం చెయ్యాలి. కోరిన నెంబరు నూలు కోరినంత చేనేతకు సరఫరా చేయాలి."

రాయబారం వెళ్ళినవారు: శ్రీయుతులు ప్రగడ కోటయ్య, డి. రమాకాంతరావు, జగన్నాథరావు, కె. బసవరాజు, ఎం. ఎస్. వెంకటయ్య కోటి వీరయ్య, వీరు ఆంధ్ర చేనేత కాంగ్రెసుకు ఆంధ్ర చేనేత సహకార సంఘం (విజయవాడ, ఆంధ్ర సహకార స్పిన్నింగ్ మిల్స్‌కు గుంటకల్లు) చీరాల కో—ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌కు ప్రాతినిధ్యం వహించారు.

పన్నులు లేని ప్రజాసేవ

తిరుపతి దేవస్థానానికి మైసూర్ మంత్రి అభినందనలు

తిరుపతి, డిసెంబరు 4— మైసూరు రాష్ట్ర అంతరంగికశాఖమంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ తిరుపతికి వచ్చినప్పుడు భారత యాత్రికుల మండలి అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు అయిన శ్రీ వి. ఆర్. నాయుడు మంత్రి గౌరవార్థం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తిరుపతి, తిరుమల దేవస్థానం పన్నులు లేకుండానే యాత్రికులకు సేవ చేస్తున్నదనీ, యింత పెద్ద సంస్థ మరెక్కడా లేదనీ, పన్నులు లేని ప్రజా సేవకు ఈ సంస్థ ప్రథమ నిదర్శనమనీ మంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. చంద్రశేఖర్ వందన సమర్పణ చేశారు.

బ్రాజిల్ పార్లమెంటు సభ్యునిపై కాల్పులు

రియోడిజనెరో, డిసెంబరు 5— నిన్న ఇక్కడ పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ ఉండిన ఒక సెనేట్ సభ్యునిపై ఎవరో తుపాకి కాల్చగా, రెండు తుపాకిగుండ్లు కడుపులోకి చొచ్చుకొని పోయాయి.

దెబ్బతిన్న సెనేటర్ జోస్ కైరాలిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. తుపాకి గుండ్లు పార్లమెంటు భవనం వెలుపలి నుండివచ్చాయని తెలుస్తోంది. ఇంతకూ శ్రీ జోస్ కైరాలి పరిస్థితి ఎట్లా ఉన్నదీ వెంటనే తెలియడం లేదు.

బీద విద్యార్థుల ఉచిత భోజన వసతికి అమెరికా సహాయం

గ్రామ ప్రజల సహకారం సరిగా రాలేదని 'కేర్' ఉద్యోగి శ్రీ డేనియల్ విమర్శ

నగరి, డిసెంబరు 5—అమెరికా సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక పాఠశాలలలోని బీద విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించడంలో గ్రామ ప్రజలనుండి ప్రభుత్వం ఆశించినంత సహకారం లభించక పోవడం చాల విచారకరంగా ఉన్నదని రాయలసీమ ప్రాంతంలోని ప్రతి పంచాయతి సమితికోసు వెళ్ళి చూచి వచ్చిన ఫీల్డు ఆఫీసరు 'కేర్' శ్రీ ఎ. హెచ్. డేనియల్ నగరి పంచాయతి కార్యాలయంలో ఉపన్యసిస్తూ తెలియజేశారు.

శ్రీ డేనియల్ ఇంకా ఇలా తెలియజేశారు: ఈ పథకం అమలుకు చెప్పరాష్ట్రంలో ఉన్నంత సహకారం ఆంధ్రప్రదేశ్‌లో లేకపోవడం వల్ల అమెరికా వారి సహాయం ఎక్కువ పొందలేకపోతున్నాము. ఇప్పటికి మన రాష్ట్రానికి దాదాపు ఐదుకోట్ల రూపాయలు విలువగల ఆహారాన్ని మన బడిపిల్లలకు ఉచితంగా యిస్తున్నది. వీటిని గ్రామాలలో బడిపిల్లలకు పంచిపెట్టడంలో ఎటువంటి లోపాలు రాకుండా గ్రామప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు చూడాలి. ఈ ఆహార వస్తువులను భద్రమైనచోట జాగ్రత్తగా ఉంచాలి. ఉంచడంలో ఏదైనా లోపం జరిగితే ఇందుకు కారకులైన వారిని కఠినంగా ప్రభుత్వం శిక్షిస్తుంది అన్నారు.

ఈ ఆహార వస్తువులను ఉపయోగించు విధానము, ఉపయోగించిన వస్తువుల వివరాలు వ్రాయు విధానము మొదలగు అంశాలను వివరిస్తూ ఉపాధ్యాయులకు అర్థమయ్యే బాగులన శ్రీ డేనియల్ వివరించారు.

శ్రీ జి. వెంకట్రాజు (పంచాయతీ సమితి అధ్యక్షులు) శ్రీ కె. వేణుగోపాలు (బ్లాకు అభివృద్ధి ఉద్యోగి) ఉపాధ్యాయులు సమితి ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ డేనియల్ రాయలసీమలోని ప్రతి పంచాయతీ సమితిలోని పంచాయతీసమితిని ఉన్నంచి ఈ పథకం ఆచరణలో పెట్టడానికి కావలసిన సలహాలు యిస్తూ నేడు నగరి వచ్చారు.

అప్పు తీర్చడానికి అప్పు

ప్రభుత్వోద్యోగులకు వసతి

ఢిల్లీ, డిసెంబరు 4—ప్రభుత్వోద్యోగులు అప్పులు తీర్చుకొనడానికై, అప్పుగా కొంత ధనం ఇచ్చే ఒక పథకాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ చంద్రశేఖర్ లోక్‌సభలో తెలిపారు.

భారతదేశం, సంయుక్త అరబ్ రిపబ్లిక్ వీలయినంత త్వరలో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను మారకం చేసుకోవాలని నిశ్చయించినట్లు విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా ప్రకటించారు.

'ఎయిడ్ ఇండియాక్లబ్' ఆర్థిక సహాయం

నాల్గవ ప్రణాళిక పథకాలకు కూడా అడగాలని సంకల్పం

ఢిల్లీ, డిసెంబరు 5— వచ్చే సంవత్సరం పూర్వం పారిస్‌లో జరుగనున్న 'ఎయిడ్ ఇండియా క్లబ్' (భారతదేశ సహాయ సంస్థ) సమావేశంలో కేవలం తృతీయ ప్రణాళిక మిగతా రెండు సంవత్సరాల పథకాలకేకాక నాల్గవ ప్రణాళిక పథకాలకు కొన్నిటి విషయంలో కూడా భారత ప్రభుత్వం సహాయం అర్థించాలని చూస్తున్నది.

మూడవ ప్రణాళికలో ఇకమిగిలిన రెండు సంవత్సరాలకు, నాల్గవ ప్రణాళిక పథకాలకు మొత్తం ఎంత విదేశ ద్రవ్య సహాయం ఉంటుందో ఇంకా లెక్క కట్టవలసి ఉన్నది.

రాయదుర్గం వర్తకుల కార్యాలయం ప్రారంభం

రాయదుర్గ, డిసెంబరు4— రాయదుర్గం వర్తక సంఘపు కార్యాలయం స్టేటు బ్యాంకు ఏజంటు శ్రీ సుబ్బారావుచే తెరువబడెను. కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ ఏజంటు శ్రీ భట్టు ఉపన్యసించిరి. సంఘాధ్యక్షులైన శ్రీ ఎం. సి. లక్ష్మీపతి ఉపన్యసిస్తూ రాజకీయ సూత్రాలలో ముఖ్యమైన రాజ్యాంగ చట్టం రూపొందించేటప్పుడు సామాన్య మానవునికి అర్థమై దానిననుసరించే రీతిగా ఉండాలని నిర్ణయించారు. కానీ ఈ నాడు సేల్సుటాక్సు,ఇన్‌కంటాక్సు మొదలైన చట్టాలు సామాన్య వ్యాపారి సంగతి అటుంచి చదువుకొన్నవారికే అర్థం కావడం కష్టంగా ఉన్నది. అందుచేత అనేకములైన అవకతవకలు జరుగుతున్నాయనిరి. శ్రీ మోదా వెంకటరమణప్పశెట్టి, శ్రీ నిప్పాణి, ఆరగుల్ నాగేశ్వరరావు కూడా ఉపన్యసించిరి. శ్రీ బి. గోవిందప్ప అభినందనలతో సభ ముగిసెను.

లారీతో హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీ

నలుగురి మృతి

విజయవాడ, డిసెంబరు 5—విజయవాడ మద్రాసు సెక్షనులో అమనబ్రోలు. కరవడి స్టేషనుల మధ్య ఏలాటి కాపలా లేనట్టి రైలు గేటు వద్ద యీవాళ ఉదయం హౌరా—మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఒకలారీకి ఢీకొని నలుగురు చనిపోవడం యిద్దరు గాయపడటం జరిగిందని యిక్కడ వార్త తెలిసింది. విజయవాడకు122 కిలోమీటర్ల దక్షిణాన యీ ప్రమాదంజరిగింది.

ఒంగోలునుండి రైల్వే వైద్యులు క్షతగాత్రుల చికిత్సకొరకు వెంటనే వెళ్లారు. రైలు ప్రమాదం జరిగిన చోటికి డివిజనులు మెడికలు ఆఫీసర్లు, యితర సీనియర్ రైల్వే ఉద్యోగులు వైద్య సహాయంతో వెళ్లారు.

చనిపోయిన నలుగురు గాయపడిన వారు కూడా లారీలో ప్రయాణం చేస్తూ ఉండిన వారేనని తెలుస్తోంది. ఈబండి విజయవాడ స్టేషనునుండి ఉదయం 6 గంటలకు వదిలింది.

ఇంగ్లీషు భాషాప్రమాణం విధిగా పెరిగితీరాలి

హిందీ ఈ జన్మకు ప్రాధాన్యం వహించదని శ్రీ చాగ్లా ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 5—

విశ్వవిద్యాలయాలలో బోధనా భాషగా ఇంగ్లీషు ఉన్నంతకాలం, విద్యాలయాలలో ఇంగ్లీషు ప్రమాణం తగ్గటానికి వీల్లేదని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నిన్న లోకసభలో చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో ఇంగ్లీషుభాషా బోధనపై ప్రశ్నకు శ్రీ చాగ్లా ఇలా సమాధానం చెప్పారు: "ఇంగ్లీషు ప్రమాణాలు తగ్గరాదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. దేశంలో వివిధ ప్రాంతాలమధ్య హిందీ వాడటం అభివృద్ధి చెందితే అప్పుడు దాని విషయం ఆలోచించవచ్చు. అప్పటివరకు ఇంగ్లీషు ప్రమాణం తగ్గడానికి వీల్లేదు.

"కొన్ని రాష్ట్రాలలో పై తరగతులను నుండి ఇంగ్లీషు ప్రారంభిస్తారు. విద్యార్థులు కళాశాలలకు వెళ్లేసరికి, ఇంగ్లీషు ఉపన్యాసాలను అర్థం చేసుకోలేకపోతున్నారు.

"విద్యార్థి నాలుగు, పది సంవత్సరాల మధ్య వయస్సులో మూడు భాషలు నేర్వగలడనేది నిపుణుల అభిప్రాయం. ఢిల్లీలో ఈ పద్ధతి అమలు జరుపడానికి విద్యా విధానం మార్చటం జరుగుతున్నది. పిల్లలు పసివయస్సులో కొత్త భాష నేర్వటం సులువు అని విద్యావేత్తల నిర్ణయం. పది సంవత్సరాల వయస్సు వచ్చేవరకు కొత్త భాష నేర్పించకపోతే ఆ తర్వాత కష్టం అవుతుంది. ఇంగ్లీషుతోనే హిందీని కూడా నేర్పాలనే తత్వం నాది. ఇంగ్లీషు కాని ఏదో భాషలు నేర్చుకోదలచిన వారికి అవకాశాలు ఉంటాయి. అయితే మనకు ఇంగ్లీషుతోనే సంబంధాలు ఎక్కువ. ఇంగ్లీషు నేర్వవలసిన అవసరమే ఎక్కువ.

ఎంతకాలం ఈ పద్ధతి కొనసాగుతుంది అని ప్రశ్నించగా "యావచ్చంద్రతారార్కం" అని శ్రీ చాగ్లా సమాధానం చెప్పారు.

బందిపోట్లతో పోలీసుల పోరాటం

8 మంది మరణం

ఆగ్రా, డిసెంబరు 5—బందిపోటు దొంగల ముఠాకూ సాయుధ పోలీసులకూ మధ్య ఫిరోజాబాద్ తహసీల్‌లో మొన్న జరిగిన పోరాటంలో ఆరుగురు బందిపోట్లు, ఇద్దరు పోలీసులు మరణించారు.

మృతులలో బందిపోట్ల ముఠా నాయకుడు కూడా ఉన్నాడు. సబ్‌ఇన్‌స్పెక్టర్ ఒకరికీ, పోలీసు ఒకరికీ తీవ్రమైన గాయాలు తగిలాయి.

బందిపోట్లనుంచి పోలీసులు నాలుగు తుపాకీలు, మందుగుండు సామగ్రి స్వాధీన పరచుకొన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ బిల్లులో చేయదగిన మార్పులు

-శ్రీ మోటూరి సత్యనారాయణ

దక్షిణ భారత హిందీ ప్రచారసభను దక్షిణ హిందూదేశంలో హిందీప్రచారాన్ని పెంపొందింప చేయడానికే కేంద్ర ప్రభుత్వం అంగీకరించినటువంటి అధికృతసంస్థగా రూపొందింపచేయడం కోసం సుమారు పదిసంవత్సరాలనుంచి ప్రయత్నం జరుగుతోంది. మైసూరులో విద్యామంత్రిగా ఉన్న శ్రీ రామచంద్రరావుగారు తమ స్నాతకోపన్యాసములో మొదట సూచించారు. తరువాత సభవారు కూడ ఎన్నో ప్రయత్నాలుచేసి కేంద్ర విద్యాశాఖామాత్యులను ఒప్పించడంకోసం ప్రయత్నం చేశారు. ఇట్టి అధికృతసంస్థగా రూపొందించడంకోసం అనేక అవాంతరాలు ఏర్పడుతున్నాయి. కేవలం భాషను ప్రచారం చేసే సంస్థను విశ్వవిద్యాలయంగా రూపొందించడం సమంజసమా అన్న సందేహం కలగడం సహజం. భాషాప్రచారంచేసే సంస్థ ఒక్కదానికే మాత్రమే. ప్రభుత్వంయొక్క అధికృతి ఇచ్చేటప్పుడు సమస్త భాషలపట్ల సమానమైన దృష్టి ఉండకూడదా అనే సందేహం కూడా సహజమే. ఏ యే సంస్థలకు ఇట్టి అధికృతి లభింపజేయడం అనే విషయాన్ని ఆలోచించడంతో కేంద్రప్రభుత్వం చాలాకాలం గడిపిన తరువాత ఒక విశేష పరిస్థితి ఏర్పడడం జరిపింది. ఈ పరిస్థితి సుమారు 53 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన సాహిత్య సమ్మేళనం హిందీ ప్రచార సభ లన్నింటికీ మాతృకగాను, ప్రేరేపకముగాను ఉన్నది. అయినందువల్లనూ, ఆ సంస్థకు సంబంధించిన పాలకవర్గములో అభిప్రాయభేదాలు కలిగినందువల్లనూ, కోర్టులకు ఈడ్వబడడం వల్లనూ చాల చిక్కులలోపడి సుమారు 10 సంవత్సరాలు బయటపడడానికి సతమతమైంది. ఈ సంస్థకు ప్రాణభూతంగా ఉన్న బాబు పురుషోత్తమదాస్ టాండన్‌గారు తమ జీవితంలో ఈ సంస్థను ఎట్లాయినను ఉద్ధరించవలయునని సంకల్పించుకొని భారత ప్రభుత్వాన్ని తన అధికృతిలోకి తీసికొనవలసినదిగా అర్థించారు. కేంద్ర ప్రభుత్వం వారి ప్రార్థనను ఆమోదించి హిందీ సాహిత్య సమ్మేళనాన్ని ప్రాంతీయపరిధుల నుండి తప్పించి—అంతర్ ప్రాంతీయ సంస్థగాను, సార్వదేశికసంస్థగాను రూపొందించడానికి అంగీకరించారు. ఈ అధికృతిని గురించిన ఆలోచన ఎప్పుడెప్పుడు ఆత్మీయమైన తదితర సంస్థలకు కూడ ఇట్టి అధికృతిని లభింపచేయవలయునని నిర్ణయం జరిగింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖవారు దక్షిణ భారత హిందీ ప్రచార సభను కూడ అధికృతసంస్థగా నిశ్చయించారు. ఈ రూపముయొక్క ఆకారస్వరూపము నిర్ణయించడానికి కొంతకాలం పట్టింది. కొన్ని తర్జన భర్జనలు జరిగిన తర్వాత ఒకటి రెండు అధికృతికి సంబంధించిన నిర్ణయాలతో ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ బిల్లులో మొత్తం ఏడు నియమాలకంటే ఎక్కువలేవు. బిల్లుయొక్క ఉద్దేశ్యము సభను గుర్తించడం, అవసరమైతే ఒక కమిటీనివేసి సభయొక్క వ్యవహారాలను పరిశీలించడం, సభయొక్క సరియైన పద్ధతిలో తయారుచేయించి పరిశీలించడం మొదలైనవి. కాని సభవారు చేయవలసిన కార్యకలాపాలను గురించిగాని, వారికి కావలసిన నిధినిక్షేపాలను సంపాదించడానికి కావలసిన సదుపాయాలు ఏమీ ఈ బిల్లులో చర్చించబడి ఉండలేదు.

దక్షిణ భారత హిందీప్రచార సభ అంటే దక్షిణ హిందూదేశంలోని నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన 'సంయుక్త సమాఖ్య' అని అర్థం. ఈ సమాఖ్యలో నలుగురు భాగస్వాములున్నారు. నలుగురు భాగస్వాములు కలిసి కార్యకలాపాలను నిర్ణయించుకొనడానికి ఏర్పడిన కూడలిస్థలమే మద్రాసులోని దక్షిణభారత హిందీ ప్రచారసభ. ఈ కూడలిని అధికృతిలో నమోదుచేసి కూడలికి సంబంధించిన నాలుగు అంగాలను, వాటికి సంబంధించిన కార్యకలాపాలను బిల్లులో నమోదుచేయకపోతే కూడలి మాత్రమే ముఖ్యమై, కూడలికి చేరే అంగాలు—నామరూపాలులేక బలంలేకుండా పోతుందేమోనన్న భయం కొంతమందికి కలగడం కూడ సహజమే. న్యాయానికి ఒక్కొక్క ఆంగిక సభ ఒక్కొక్క రాష్ట్ర ప్రభుత్వంతో ముడివేసుకొని ఉంది. నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాల యొక్క సహకారం ఉంటేనేగాని కూడలికూడ ఏమీ పనిచేయలేదు. అందుచేత దక్షిణ భారత హిందీ ప్రచార సభ నాలుగురాష్ట్రాలలోను పనిచేసే ప్రాదేశిక సభలకు సూత్రపాతం. కార్యనిర్వహణకు కావలసిన దోహదాలు ఏర్పాటుచేసి, ఈ సమాఖ్యను ఒకసంస్థగా ప్రస్ఫుటింపజేస్తేనే ఈ బిల్లుయొక్క ప్రయోజనం నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన భాగంగా రూపొందును.

అధికారభాషాబిల్లు పార్లమెంటులో పాసైన తర్వాత హిందీతో ఇంగ్లీషు కూడ సహచారిణి భాషగా ఉండడం నిశ్చయమైన తర్వాత ప్రస్తుతమున్న విద్యావిధానంలో దేశీయభాష, ఇంగ్లీషు, హిందీ—మూటికీ వాటివాటి విధులకు తగిన స్థానాలు రూపింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు హిందీనికూడ మిగతా రెండు భాషలతో చేరిన ఒక అవిభాజ్య అంగముగా పెంపొందింపజేసే ప్రయత్నంలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ కూడ ఎట్టి సహకారం చేయగలదో ఆ విషయాలను కూడ బిల్లులోచేర్చి, ఆయా విషయాల స్పష్టీకరణ చేయకపోయినట్లయితే ఈ ప్రభుత్వ అధికృతి విశేషోపయోగకరంగా ఉండదని కూడ చాలమంది తలంపు.

ముమ్ముందు ఈ మూడుభాషలలోను చక్కని అధికారము సంపాదించి ఈ భాషలలో పాండిత్యం చేకూర్చుకొనిన విద్యావంతులకు బోధించే కొంత మంది కార్యకర్తలను తయారుచేయడము కూడ అవసరమని అధికారభాష కమీషన్, పార్లమెంటు కమిటీవారు కూడ విస్పష్టంగా తమ తమ సిఫారసులను పంపించియున్నారు. ఈ సిఫారసులు రాష్ట్రపతి ఆమోదంద్వారా కేంద్ర ప్రభుత్వవిధులుగా కూడ రూపొందినాయి. తదుపరి ప్రభుత్వం ఈ సిఫారసులను అన్నిటినీ, మామూలుగా పాలించాలంటే దానికి కావలసిన స్పష్టమైన విధానాలు, ప్రణాళికలు తయారు కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇట్టి అవసరాన్ని తీర్చడంకోసం సుమారు 45 సంవత్సరాల అనుభవం కలిగిన దేశంలో సర్వాంగీకారంగాను, సర్వజన ఆమోదయోగ్యంగాను హిందీ భాషా ప్రచారం చేస్తూవచ్చిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ యొక్క అన్ని అంగాలుకూడ ఉపయోగపడునో లేదో ఉపయోగపడగలిగితే వాటిని ఎట్లు ఉపయోగపరుచుకోవాలో అన్న విషయాలు కేంద్ర ప్రభుత్వంయొక్క ఆలోచనలో ఉండక పోలేదు.

2

దక్షిణ భారత హిందీ ప్రచారసభ యొక్క ప్రస్తుత విధానాలు, కార్యకలాపాలు, ప్రణాళికలు దానికి సంబంధించిన కమిటీలు, తదితర వ్యవహారాలు కూడ నూతనప్రాణంతోను, నూతన శ్రేయాలకు ప్రస్తుత అవసరాలకు అనుకూలంగాను రూపొందకపోతే, పాత పద్ధతులమీద నడిస్తే క్రొత్త అవసరాలు తీర్చగలగడంలోను సాధనాలు తయారుకావనే అభిప్రాయాలు చాల మందికి ఉన్నాయి. ఈ క్రొత్త అవసరాల విషయం ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వం, అందులోను విద్యాశాఖ ఈ బిల్లును కొద్దిమార్పులతో తయారుచేస్తే ప్రస్తుత అవసరాలనుబట్టి శక్తివంతమైన సంస్థ దక్షిణభారత హిందీ ప్రచారసభ ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలను మరొకసారి పర్యాలోచించి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుతారు అని నమ్మవచ్చు. ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదింపబడింది. లోకసభలోకి ఇంకా చర్చకు రాలేదు. లోకసభలో దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నవంబరులో చర్చకి రావచ్చు.తగిన మార్పులతోగాని, ప్రభుత్వం దగ్గరనుంచి, తగిన స్పష్టీకరణంతోగాని ఈ బిల్లు త్వరలో పాస్‌కావచ్చు. ఈ బిల్లు పాసైన తర్వాత దక్షిణ భారత హిందీ ప్రచార సభలోని ఉద్యోగస్థులకు, దానికి సంబంధించిన పరీక్షలు పాస్ చేసిన ప్రచారకులకు గౌరవసమ్మానాలు ఇనుమడింపగలవని, వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సౌకర్యాలు రాగలవని నమ్మవచ్చు.

1964 లో రాష్ట్ర ప్రభుత్వ శెలవులు

హైదరాబాదు, డిసెంబరు 5—1964 సంవత్సరం ఈ క్రింది తేదీలు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది:—1964 జనవరి 1, హ్యూణ సంవత్సరాది.జనవరి 14వ సంక్రాంతి,జనవరి 15 రంజన్, ఏప్రిల్ 20 శ్రీరామనవమి, ఏప్రిల్ 23 బక్రీద్, మే 23 మొహరం, జూలై 22 నిలాడీ నబీ, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, సెప్టెంబరు 9 వినాయక చతుర్థి, అక్టోబరు 2 గాంధి జన్మదినోత్సవం, అక్టోబరు 16 విజయదశమి, నవంబరు 4 దీపావళి, డిసెంబరు 25 క్రిస్టమస్.

ఈ క్రింది తేదీలలో వచ్చే పర్వదినాలు సాధారణ సెలవు దినాలుగా ప్రకటించిన ఉన్నందున ప్రత్యేకించి జాబితాలో చేర్పించలేదు. జనవరి 26 ఆదివారం రిపబ్లిక్ దినోత్సవం, మార్చి 14 శని వారం, తెలుగు సంవత్సరాది.

అన్ని మాసాలలోని ఆదివారాలు, ఒక జనవరి మాసం మినహాయించి మిగత అన్ని మాసాలలోని 2 వ శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించారు.

ఈ క్రింది తేదీలలను అప్షనల్ సెలవు దినాలుగా ప్రకటించారు. జనవరి 15 కనుమపండుగ, ఫిబ్రవరి 11వ మహాశివరాత్రి, ఫిబ్రవరి 12 షబ్ ఎ. ఖాదర్, ఫిబ్రవరి 27 హోలి, మార్చి 21 జంషెడ్‌నౌరోజ్, మార్చి 27 గుడ్ ఫ్రైడే. ఏప్రిల్ 13 తమిళ సంవత్సరాది. ఏప్రిల్ 24 మహావీర్ జయంతి, మే 22 మొహరం 9వ రోజు జూలై 1 అర్బయీన్, ఆగస్టు 20 యతీదామన్ షరీఫ్, సెప్టెంబరు 4, కోరాడ్ సాల్, ఫిబ్రవరి 21 మహదేవాయమత వ్యవస్థాపకుని జన్మదినం. అక్టోబరు 5 మహాలయ అమావాస్య, అక్టోబరు 15 దుర్గాష్టమి, అక్టోబరు 15 మహర్నవమి, నవంబర్ 3 నరక చతుర్థి, నవంబర్ 19 గురునానక్ జన్మదినోత్సవం, డిసెంబరు 2 షబ్—ఎ—మూరాజ్, డిసెంబరు 24 క్రిస్టమస్ ఈవ్, డిసెంబరు 26 బాక్సింగ్ డే.

ఈ క్రింద పర్వదినాలు సాధారణ సెలవుల్లో వస్తున్నందున అప్షనల్ శలవుదినాల జాబితాలో చేర్పించలేదు. జనవరి 1 షబ్—ఎ—భారతి. ఆగస్టు 27 శ్రావణ పౌర్ణమి, ఆగస్టు 30 జన్మాష్టమి, డిసెంబరు 20 షబ్—ఎ—భారతి.

పోర్చుగీసు సమస్యపై భద్రతా సంఘ సమావేశం

సమితి, డిసెంబరు 5—ఆఫ్రికాలోని పోర్చుగీసువలస ప్రాంతాల సమస్యను గురించి చర్చించడానికై భద్రతా సంఘం శుక్రవారంనాడు సమావేశమవుతుందని అధ్యక్షుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు మండలి సమావేశం

సత్యాగ్రహానికి సన్నాహాలు

తిరుపతి, డిసెంబరు 4— చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు మండలి సమావేశం తిరుపతిలో రెండు రోజులపాటు జరిగింది. ఈ సమావేశానికి శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. సుమారు 40 మంది సభ్యులు హాజరైనారు. ఇందులో కమ్యూనిస్టు శాసన సభ్యులు ముగ్గురు కూడా ఉన్నారు.

జాతీయ కమ్యూనిస్టు మండలి తీర్మానాలు, రష్యా, చైనా విభేదాలను గురించి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి వివరించారు. జాతీయ మండలి నిర్ణయించిన విధానాన్ని అందరూ అనుసరించాలని సలహాయిచ్చారు.

సత్యాగ్రహాన్ని జరిపించాలని కమ్యూనిస్టు పార్టీ చేసిన తీర్మానాన్ని జిల్లా సంఘం ఆమోదించింది. ఈ సత్యాగ్రహ కార్యక్రమంలో జిల్లా, తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, జిల్లా కిసాన్ సభ, వ్యవసాయ, కార్మిక సంఘాల కార్యకర్తలు సభ్యులు పాల్గొనాలని తీర్మానించడం జరిగింది.

సత్యాగ్రహాన్ని జరిపించడానికి యిప్పటి నుంచి సన్నాహాలకు పూనుకోవాలని తీర్మానించుకొన్నారు. (మ. వి.)

అగ్నేయ రైల్వే

టెండర్లు

దిగువ తెల్పిన సివిలుపని ప్రాజెక్టు నిర్మాణపు పనికి అనుభవముగల కంట్రాక్టర్లవద్దనుంచి సీల్డుటెండరులో సీలునేసిన టెండర్లను దిగువ తెల్పినవారిచే కోరబడుచున్నవి:

(1) వాల్తేరువద్ద 15 యూనిట్లు టైప్ 1 (రెండు అంతస్తులవి), (2) 47 యూనిట్లు టైప్ 2 (రెండు అంతస్తులవి). ధరావతు సొమ్ము రు. 9,000/—

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసు నందు 30—12—63 సా. 3 గంటలవరకు తీసికొనబడి తరువాత కొద్దిసేపటిలో బహిరంగముగ తెరువబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరిని మరొకరికి మార్చుకొనగూడదు) దిగువ తెల్పినవారినుండి సెట్టు 1 కి రు. 5/-లు నగదు (వాపసు చేయబడదు) చెల్లించి 9—12—63 నుండి పొందవచ్చును.

టెండరు ఫారములు టెండర్లు తెరువబడు తేదీన జారీచేయబడవు. ధరావతు సొమ్ములేకుండ పంపబడు ఏ టెండరుగాని నిరాకరించబడవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్, (ఇంజనీరింగ్), వాల్తేరు.



పామోలివ్ 'షేవింగ్ క్రీంలో—లాదర్ లేక బ్రష్‌లెస్, గెడ్డాన్ని మెత్తగా చేసే ప్రత్యేక పదార్థాలు కలవడంతో, పామోలివ్ షేవ్, నున్నగా పరిశుభ్రంగా జరుగుతుంది. పామోలివ్‌తో గెడ్డంగీసుకొన్న ప్రతిసారీ, దానిలో అతి సైన్యుంతో కలిసిన నూనెల మూలంగా, మీ ముఖం నున్నగా, చల్లగా వుంటుంది... మీకు విలాసకరమైన సౌఖ్యమే గాక, జీవితంలో విజయం సాధించిన వారి హుందాతనం కూడా అబ్బుతుంది

పామోలివ్ ప్రతిచోటా విజయవంతులైన పురుషులు ఎన్నుకొనేది.

ఆమూల్ పాల ఆహారమందున్న ఏడు విటమినుల ప్రభావం



ఆమూల్ పాల ఆహారములో యీ 7 విటమినులేగాక, మాంసకృత్తులు, కార్బోహైడ్రేటులు, క్రొవ్వు, కాల్షియం, భాస్వరం సమపాళ్లలో వున్నవి. ఆమూల్ ప్రశస్తమైన ఆహార విధానరే ఆధునిక తల్లులకు మన్నిక. మీ బిడ్డకు ఎంతో మంచిది.

ఆమూల్ పాల ఆహారంలో మీ బిడ్డకు వలసిన 7 విటమినులు కలవు.

ASP/A&F-25TEL

దగ్గును అశ్రద్ధ చేయవద్దు
ఆధారపడదగింది
బి.ఐ. కాఫ్ సిరప్
● జలుబు మాన్పుతుంది.
● గుండె నాళాల్లో కఫమును సడలిస్తుంది.
● శ్వాసను సులభపరుస్తుంది.
● ఈ మందు ఇతర వ్యాధులకు దారి తీయదు.
బెంగాల్ ఇమ్యూనిటీవారి తయారీ.
అనుమానరహితంగా సత్వర నివారిణి

సిక్కిం మహారాజు భౌతికకాయాన్ని డండం విమానాశ్రయంనుండి గాంగ్‌టక్‌కు పంపటానికై విమానంలోకి ఎత్తుకొని వెళ్తున్నారు.

అణు పరీక్షల ఫలితంగా హానికరమైన రేడియేషన్

సోవియట్ వైద్యశాస్త్ర అకాడమీ సభ్యుడు ఆచార్య ఫియోడర్ క్రోటికోవ్ వివరణ

మాస్కో, డిసెంబరు 4— వాతావరణంలోను, రోదసిలోను, నీటి అడుగున అణు ఆయుధ పరీక్షలు జరుపవద్దని నిషేధిస్తూ ఇటీవల మాస్కోలో జరిగిన ఒప్పందం ఇప్పటి తరం వారికేగాక భవిష్యత్తు తరాల వారికి కూడా అత్యంత ముఖ్యమైనది. ఎందుచేతనంటే మానవాళికి ప్రమాదకరమైన ప్రయోగాలనది అంతం చేస్తుంది. ఈ మాస్కో ఒప్పందంలో చేరకుండా అణు ఆయుధ పరీక్షలను కొనసాగించాలనే రాజకీయవేత్తల స్థానం ఏమిటో అర్థం చేసుకోవడం చాలా కష్టం. అణు పరీక్షల వల్ల సంభవించే రేడియో యాక్టివిటీని పరిశీలించే వైద్య శాస్త్రజ్ఞులు, ముఖ్యంగా ఆరోగ్యశాస్త్రజ్ఞులు ఈ ఒడంబడికను వ్యతిరేకించేవారు మానవ ప్రయోజనాలకే వ్యతిరేకులని గ్రహిస్తారు" అని సోవియట్ వైద్యశాస్త్ర అకాడమీ సభ్యులు ఆచార్య ఫియోడోర్ క్రోటికోవ్ ఒక వ్యాసంలో తెలిపారు, ఆయన ఇంకా ఇలా చెప్పారు.

రేడియో యాక్టివ్ స్ట్రాంటియమ్ అనే పదార్థం వైద్య శాస్త్రజ్ఞులకు, ప్రజానీకానికీ ఆందోళన కల్పిస్తోంది. ఆ పదార్థం ప్రకృతిలో లేదు. బరువైన మూల పదార్థం తాలూకు అణువుల ప్రేలుడు ఫలితంగానే అది ఏర్పడుతోంది. అణు ఆయుధ పరీక్షల ఫలితంగా ఈ రేడియో యాక్టివ్ స్ట్రాంటియమ్ అధికంగా ఏర్పడుతోంది. మెగాటన్‌రకం బాంబులను పరీక్షించినప్పుడు స్ట్రాంటియం—90 అనే రేడియో యాక్టివ్ పదార్థం ఏర్పడి క్రమంగా వాతావరణం నుంచి భూమి మీదికి దిగి గాలిని, నీటిని మొక్కలను కలుషితం చేస్తుంది. మనుష్యులయొక్క, జంతువులయొక్క శరీరాలలోకి కూడా అది ప్రవేశిస్తుంది.

రేడియో యాక్టివ్ ధూళి

ఈ స్ట్రాంటియం—90 అనేది మనుష్యులను, జంతువుల ఎముకలలో నుండే మూలుగలో ప్రవేశిస్తుంది. ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక కమిటీ వారి అంచనాల ప్రకారం అణు రేడియేషను ఫలితంగా సోకినా భూమిమీదపడే స్ట్రాంటియమ్—90లో నాటికి .2 లేక.3 శాతం వ్యవసాయ ఉత్పత్తి, సరుకులో ప్రవేశిస్తుంది వారి అంచనాల ప్రకారం 1960 మధ్యభాగం నాటికి భూమిమీద చదరపు కిలోమీటరుకి 24 మైక్రోక్యూరీల స్ట్రాంటియం పేరుకొని ఉండాలి భూమిలో ప్రవేశించిన ఈ రేడియో యాక్టివ్ పదార్థం చాలా కాలం మన ఆరోగ్యాలను పాడు చేయడానికి చాలు.

9 దేశాల పాలలో ఈ స్ట్రాంటియం—90 సోకినా ఎంత ఉండేదీ తెలిపే లెక్కలను పైన చెప్పిన ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక కమిటీ తయారు చేసింది. కెనడా, అమెరికా, సోవియట్ యూనియన్, పశ్చిమ జర్మనీ, బ్రిటన్ దేశాలలోని పాలల్లో ఈ స్ట్రాంటియం— 90 ఎక్కువగా ఉంది. అర్జంటీనా, ఆస్ట్రేలియా, ఇండియా దేశాల పాలలో తక్కువగా వుంది. జపానులో మధ్యతరంగా ఉంది.

రేడియో యాక్టివ్ ధూళిలోని స్ట్రాంటియం—90 ఎక్కువగా మొక్కలమీద, పంటలమీదపడి వాటిగుండా ఆవుల గేదెల శరీరంలోకి ప్రవేశించి తత్ఫలితంగా పాలలో ప్రత్యక్షమవుతోందని పరిశోధనలు తెలుపుతున్నాయి. అణు ఆయుధ పరీక్షలు నిలిపివేసిన తర్వాత ఆహార పదార్థాలలో రేడియో యాక్టివిటీ తగ్గి పోవారంభించింది. ఇంత వరకు వాతావరణంలోకి ప్రవేశించిన స్ట్రాంటియం ఇంకా ప్రమాదకర స్థాయిలో వున్నమాట నిజమే. ఇంకో రెండేళ్ళలో అది పోవచ్చు.

న్యూక్లియర్ ప్రేలుళ్ళు బోలెడంత రేడియో యాక్టివ్ ధూళిని విడిచిపెడతాయి. అది అత్యంత సూక్ష్మమైన రేణువుల రూపంలో ఉంటుంది. అణు ఆయుధ పరీక్షలు ఇంకా పెద్ద రేణువులను కూడా విడిచి పెడతాయి. అవి ఆ పరీక్షలు జరిగిన ప్రాంతాలలోనే ఎక్కువగా పడతాయి.

"వేడి" రేణువులు

కొన్ని రేడియో యాక్టివ్ రేణువులు చాలా చిన్నవిగా ఉండి ఎక్కువదూరం గాలిలో ప్రయాణంచేస్తాయి. వాటిలోకూడ తగినంత రేడియో యాక్టివ్ పదార్థం ఉంటుంది. వాటిని "వేడి రేణువులు" అంటారు.

వాటిని కనుగొనడానికి శాస్త్రజ్ఞులు చాలా చిక్కులతో కూడిన ప్రయోగాలు చేయవలసి ఉంటుంది. కొన్నివేల ఘనపు సెంటీమీటర్ల గాలిని ప్రత్యేక ఫిల్టర్లలో వడపోయాలి. అణు ఆయుధ పరీక్షలు జరిగిన తరువాత వాతావరణంలో ఈ "వేడి రేణువులు" ఎక్కువగా ఉంటున్నట్లు ఇటీవల జరిపిన పరిశోధనలు తెల్పుతున్నాయి. ఫోటో గ్రాఫిక్ ఎమల్షన్ వల్ల బడటం ద్వారా ఇది ఋజువైంది.

ఈ "వేడి" రేణువులలో జిర్కోనియమ్—95, నియోబియం— 95 సెరియం— 144, ప్రసియోడియం—144 మొదలైన రేడియో యాక్టివ్ పదార్థాలు ఉన్నట్లు శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. పొడిధూళి రూపంలోను, ఒక్కొక్కప్పుడు వర్షపు నీటితోపాటు, మంచు కురిసినప్పుడు దానితోను, అవి భూమిమీద పడుతూంటాయి. ఆ రేణువుల పరిమాణాన్ని బట్టి వాటి ప్రభావం ఉంటుంది. జీవ పదార్థాల మీద ఈ "వేడి" రేణువుల ప్రభావాన్ని తెలుసుకొనడానికి, శరీరాలలో అవి ఎలా ప్రవేశిస్తాయి, శరీర ధాతువులలోకి ప్రమాణంలోపేరుకుంటాయి అనేది తెలుసుకోవాలి. ఉచ్ఛ్వాస నిశ్వాసాలద్వారాను చర్మం గుండాను, జీర్ణకోశాల ద్వారాను, అవి శరీర ధాతువులలో ప్రవేశిస్తాయి. మనిషి రోజుకి 20 ఘనపు మీటర్ల గాలిని లోపలికి పీలుస్తాడు. ఆ గాలిద్వారా ఈ ప్రమాద కరమైన రేణువులు శరీరంలో ప్రవేశిస్తాయి. అవి తగినంత ప్రమాణంలోనే ప్రవేశిస్తాయి. రమారమి అంచనాలను బట్టి ఒక "వేడి" రేణువు శరీరంలో ప్రవేశిస్తే ఒక నెల రోజులలో నిర్మూలిస్తుంది. దానివల్ల శరీరం దెబ్బతినక తప్పదు. కొంత మంది శాస్త్రజ్ఞుల ప్రకారం ఆ "వేడి" రేణువులు మామూలు జీవకణాలను నాశనం చేయడంవల్ల అవి అపాయకరమైన కణాలుగా తయారవవచ్చు.

అణు ఆయుధ పరీక్షలను అంత మొందించడం అనే సమస్య వచ్చినప్పుడు పై విషయాలను గుర్తుంచుకోవాలి. అన్ని దేశాల నాయకులు, వివేకాన్ని దూర దృష్టిని ప్రదర్శించి మానవాళి వారిపై పెట్టుకున్న ఆశలు, కోరికలను వ్యర్థం కాకుండా చూడాలి.

వ్యాపారులవద్ద వున్న బంగారు నిల్వలు

అదుపు చట్టాన్ని సవరిస్తూ కేంద్రప్రభుత్వ ఉత్తర్వు

ఢిల్లీ, డిసెంబరు 5—బంగారు అదుపు చట్టం రీత్యా లైసెన్సులు రద్దు అయినగాని తిరస్కరించిన వ్యాపారులు ద్రావకం దుకాణదారులు తమ వద్దవున్న బంగారాన్ని ప్రభుత్వం పేర డిపాజిట్టు చెయ్యవలసిన అవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక సవరణ చేసింది.

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం మేరకు లైసెన్సు తిరస్కరించిన వ్యాపారులు, ద్రావకం అంగడివారు తక్షణం తమవద్దనగల బంగారు నిల్వలను ప్రభుత్వం పేర డిపాజిట్టు చేయాలి. సవరణ చట్టం మేరకు ఈ విధంగా చేయవలసిన అవసరం లేదు.

ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలను ఆచరణలో పెట్టడానికి చాల క్లిష్టంగా ఉన్నందున ఈ సవరణ చేయవలసి వచ్చిందనీ, లైసెన్సులు తిరస్కరించిన వ్యాపారులు తమవద్దగల నిల్వలు యుక్తమని అమ్మివేయటంగానీ, లేక మరొక లైసెన్సుదారు పేర బదిలీ చేయటం కానీ చెయవచ్చని కేంద్ర ఆర్థికశాఖ తమ ప్రకటనలో తెలియజేసింది.

ఇంతకు పూర్వం పై విధంగా వ్యాపారులు ప్రభుత్వం పేరిట తమ నిల్వలు డిపాజిట్టు చేసి ప్రభుత్వం వద్దనుంచి ధనం తీసుకోకుండా ఉంటే పై బంగారుని వ్యాపారులకు తిరిగి యిచ్చివేస్తారు.

కెన్నడీకి ప్రొద్దుటూరు పురసంఘం జోహార్లు

ప్రొద్దుటూరు డిసెంబరు 4— నేటి దినం జరిగిన పురపాలక సంఘపు సాధారణ సమావేశమునందు అమెరికా అధ్యక్షుడు శాంతిప్రియుడు భారతదేశ మిత్రుడు రాజకీయ ధురంధరుడైన శ్రీ కెన్నడీ హత్యకు పురపాలక సంఘము గాఢ సంతాపమును వెలిబుచ్చుచూ తీర్మానించారు. ఈ సానుభూతి తీర్మానమును నూతన అధ్యక్షునకును, కెన్నడీ సతీమణికిని తెలియజేయాలని తీర్మానించుకున్నారు.

"పూంచ్" వద్ద విమాన ప్రమాదంలో ఐదుగురు సైనికాధికారులు ఆకస్మికంగా మరణించినందున పట్టణ సంఘం సంతాపమును వ్యక్తపరుస్తూ మరొక తీర్మానమును గావించెను. ఈ సంతాప తీర్మానమును భారత ప్రభుత్వమునకు పంపులాగున కమీషనరును అభ్యర్థిస్తూ కౌన్సిలు తీర్మానించెను.

పై తీర్మానములను శ్రీ మంచాల కృష్ణయ్య ప్రవేశపెట్టగా ఉపాధ్యక్షులు శ్రీ మార్కాపురం సుబ్బన్న బలపరిచారు.

మృత వీరుల ఆత్మశాంతి కలుగాలని కోరుతూ సభ్యులు రెండు నిముషములపాటు మౌనంగా నిలబడి ప్రార్థన గావించారు.

ప్రొద్దుటూరు ప్రభుత్వపు ఆస్పత్రిలో ఎనిమిది మంచములుగల ఒక క్షయ రోగ చికిత్సాలయమును నిర్మించుటకు ఆరువేల రూపాయలను మంజూరు గావింప కడప టి. బి. అసోసియేషన్ కార్యదర్శి లేఖ చర్చకురాగా సదరు మొత్తమును ప్రభుత్వపు ఉత్తర్వులకు లోబడి మంజూరు చేయాలని కౌన్సిలు తీర్మానించెను.

సరకులను అక్రమంగా నిల్వ వుంచుట, లాభములు నార్జించుట, కల్తీ చేయుట మొదలగు సంఘ విద్రోహక చర్యలను అరికట్టు నందులకై ప్రభుత్వపు ఉత్తర్వుల మేరకు శ్రీ పద్దిమునెయ్య, శ్రీ పల్లా సుబ్బరాయుడు, శ్రీ మంచాల కృష్ణయ్య, శ్రీ మార్కాపురం సుబ్బన్న మరియు శ్రీ గుండ్లూరి చిన్న పీరారెడ్డి సభ్యులుగా ఒక ఉప సంఘాన్ని ఎన్నుకున్నారు.

మునిసిపల్ మర్చీపరసన్ స్కూలునందు లేబొరేటరి నిర్మాణమునకు రు. 49 వేలు కూడా కౌన్సిలు మంజూరు చేసింది. ఆరవ వార్డునందును, 17వ వార్డునందును, నూతనంగా కొళాయిలను ఏర్పాటు చేయాలని శ్రీ మంచాల కృష్ణయ్య ప్రతిపాదించిన తీర్మానమును కౌన్సిలు ఆమోదించింది.

ప్రొద్దుటూరు పట్టణములో పశువైద్యశాలకు నెలకొల్పు నిమిత్తం భవన సౌకర్యానికి కౌన్సిలు ప్రతినెల వంద రూపాయలను యిచ్చుటకు ఆమోదిస్తూ తీర్మానించింది.

స్వర్ణకారులపట్ల సానుభూతి

ప్రభుత్వము స్వర్ణ కారులకు తగు సహాయం చేయునట్లు ప్రకటించియున్నారనియు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి స్వర్ణకారునికి రు. 1000 మొదలు రు. 2000 వరకు ధన సహాయం జరిగినకాని, వారి నిరుద్యోగ సమస్య తీరదనియు. అందువల్ల ప్రభుత్వమువారు అతి త్వరలో పై విధముగ ఆర్థిక సహాయమును చేయాలని కోరుచూ ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలు నిన్నటిదినం జరిగిన అత్యవసర సమావేశమునందు తీర్మానించెను.

పై తీర్మానమును శ్రీ అండ్లగుత్తి బాదుల్లా ప్రతిపాదించగా, శ్రీ గోపిరెడ్డి తిరుపాలరెడ్డి బలపరచారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ సోమిశెట్టి చిన్న సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

(మా. వి.)

కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చిన అప్పులు వాటాలుగా మార్పు

జాతీయం చేయటానికి దొడ్డిదోవకాదని కంపెనీ లా సవరణపై ఆర్థికశాఖ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5— ప్రభుత్వంగాని, ప్రభుత్వం ఏర్పరచిన ఆర్థికసంస్థలుగాని కంపెనీలకు ఋణాలుగా ఇచ్చి ఉన్న మొత్తాలను 'ఈక్విటీ' పెట్టుబడిగా మార్చుకొనేందుకు ప్రభుత్వం కంపెనీలాలో తెచ్చిన సవరణ, వాటిని జాతీయం చేయటానికి దొడ్డిదోవల అనుసరణ కాదని ఆర్థికశాఖ ఉద్యోగు లొకరు వివరించారు.

ఇంతకుపూర్వం ఇచ్చివున్న ఋణాలను వాటాలుగా మార్చే హక్కు, ప్రభుత్వం తానుగా యిచ్చివున్న ఋణాలకు మాత్రమే వర్తిస్తుందనీ, "ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్" గాని, "నేషనల్ ఇండస్ట్రియల్ అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్" గాని ఇంతకుముందు యిచ్చిఉన్న అప్పులకు వర్తించదని ఆర్థికశాఖ ఉద్యోగులు వివరించారు.ఈ సవరణ బిల్లు చట్టంగా రూపొందగానే, ఏడు కంపెనీలకు తాము ఇచ్చిఉన్న ఋణాలను "ఈక్విటీ" వాటాలుగా ప్రభుత్వం మార్చే ముందు ఆ కంపెనీలకు తెలియపరుస్తారని ఉద్యోగి వివరించారు.

ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్, నేషనల్ ఇండస్ట్రియల్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఐ సి ఐ సి ఐ., రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ లన్నింటికీ కలిపి ఇంతవరకు ప్రభుత్వం మూరు నుంచి నూటయాభై కోట్ల రూపాయల వరకు ఋణాలుగా మదుపులు పెట్టిఉన్నట్లు ఉద్యోగి వివరించారు.

స్థూలంగా చూచుకొంటే ఇతర దేశాలలో మన రిజర్వుబ్యాంకు వంటి కేంద్ర బ్యాంకులు కన్నిటికీ, వాణిజ్య బ్యాంకులపై, చాల ఎక్కువ ఆజ్ఞాయుషీలు, అధికారాలు ఉన్నవనీ, ప్రస్తుతం పార్లమెంటుకి రిజర్వుబ్యాంకుకు అధికారాలిస్తూ ప్రతిపాదించిన సవరణబిల్లు, ఆ దృష్ట్యా సమర్థనీయమేననీ, ఏ ఒక్క బ్యాంకు అయినా సరిగా పనిచేయనప్పుడు, బ్యాంకు వాటాదారులయొక్క ప్రయోజనాలను రక్షించటానికి ప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకూ కూడా వెంటనే వక్రమంగా బ్యాంకు వ్యవహారాలకు చర్య తీసుకోవడం అత్యవసరమనీ ఆర్థికశాఖ ఉద్యోగి వివరించారు.

బెంగుళూరుకు కావేరి నీరు సరఫరా

మంత్రి డా॥ కె. ఎల్. రావు వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5— మద్రాసు పట్టణానికి కావేరీనదినుంచి త్రాగు నీరు సరఫరాచేసే పథకం ఏదిగానీ లేదనీ, తాను యిటీవల కావేరి నుంచి బెంగుళూరు పట్టణానికి త్రాగు నీరు సరఫరా చేసే విషయమై ప్రస్తావించాననీ కేంద్ర నీటి పారుదల శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

బెంగుళూరు పట్టణానికి త్రాగు నీరు సరఫరా చేసే విషయమై కావేరీ నదిపై నిర్మించనున్న పంపింగు పథకం అంచనాలు తనవద్ద ఉన్నవని కృష్ణానదినుంచి, మద్రాసుకు త్రాగు నీరు సరఫరాచేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం పరిశీలిస్తున్నదని, మద్రాసు నగరానికి ప్రస్తుతం త్రాగు నీరు చాలనందున కృష్ణ, లేక కావేరీ నదుల నుంచి నీరు సరఫరా చేయవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

ఈ సమస్యపై మరికొంత పరిశీలన జరిపి అంతిమ నిర్ణయాలు చేయవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

చిత్తూరు సుగర్‌ఫ్యాక్టరీలో డిపాజిట్టు ఖాతాలు

చిత్తూరు. డిసెంబరు 5—చిత్తూరు షుగరు ఫ్యాక్టరీలో 13 మంది ఉద్యోగులు గడువు డిపాజిట్టు ఖాతాలను ప్రారంభించడం ద్వారా పేరోల్ సేవింగ్సు గ్రూపులో చేరారు.

ఈ సందర్భంలో ఆర్గనైజర్ వి. రామిరెడ్డి ఫ్యాక్టరీలోని వివిధ శాఖాధిపతులతోనూ ఉద్యోగులతోనూ సామూహికగోష్ఠి జరిపి వారికి పేరోల్ సేవింగ్సు గ్రూపు, గడువు డిపాజిట్టు ఖాతాల వివరాలను, వాటి లాభాలను తెలిపారు.

జాన్సన్ ప్రత్యర్థిగా మెక్ నమరా

అమెరికా అధ్యక్షపదవికి పోటీచేసే సూచన

వాషింగ్టన్, డిసెంబరు 5— 1964లో అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలలో అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌కు ఎదురుగా పోటీ చేసే రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థులలో అమెరికా రక్షణ మంత్రి శ్రీ మాక్‌నమరా పేరు పైకి రావడం ప్రారంభమయింది.

శ్రీ మాక్‌నమరా రిపబ్లికన్ పార్టీ సభ్యుడు అయితే అమెరికా మాజీ అధ్యక్షుడు కీ. శే కెన్నెడీ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు అయినప్పటికీ తమ వ్యతిరేక పక్షమైన రిపబ్లికన్ పార్టీలోని సమర్థులైన సభ్యులు శ్రీ మాక్‌నమరా, శ్రీ డిల్లాన్‌లను తమ మంత్రివర్గంలోనికి చేర్చుకొని వారికి వరుసగా రక్షణ శాఖనూ, కోశాగార శాఖనూ అప్పజెప్పడం జరిగింది.

కీ. శే. కెన్నెడీ జీవితకాలంలో కూడా రిపబ్లికన్‌పార్టీలోని కొన్ని వర్గాలవారు 1964 అధ్యక్ష ఎన్నికలో తమ అభ్యర్థిగా శ్రీ మాక్‌నమరా పేరును సూచించడం జరిగింది. అయితే శ్రీ కెన్నెడీపట్ల కృతజ్ఞతతో శ్రీ మాక్‌నమరా అప్పట్లో ఆ సూచనను నిరాకరించారు.

ప్రస్తుతం శ్రీ కెన్నెడీ మరణానంతరం శ్రీ జాన్సన్ అధ్యక్ష పదవిని స్వీకరించడంతో 1964 అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల పేర్లలో శ్రీ మాక్‌నమరా పేరును మళ్ళీపైకి తీసుకొనిరావడం ప్రారంభమైంది. దీనికి శ్రీ మాక్ నమరా ఇప్పుడు ఏమంటారో ముఖ్యంగా 1— నూతన అధ్యక్షుడు శ్రీ జాన్సన్ రక్షణ మంత్రిగా శ్రీ మాక్‌నమరాను ఉండ నిస్తారా? 2—శ్రీ మాక్‌నమరా క్రితంలో శ్రీ కెన్నెడీ నాయకత్వం క్రింద ఉండినంత ఉత్సాహంగా శ్రీ జాన్సన్ నాయకత్వం క్రింద పనిచేయగలుగుతారా? అనే రెండు అంశాలపై ఆధారపడి ఉంటుందనీ ఇక్కడివారు విశ్వసిస్తున్నారు.

మాక్‌నమరా సామర్థ్యం

ఇక శ్రీ మాక్ నమరా విషయంచూస్తే వారి అమెరికా చరిత్రలో అత్యంత సమర్థులైన రక్షణ మంత్రులలో ఎవరికీ తీసిపోరని అందరూ అంగీకరిస్తున్నారు. సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో వీరు ప్రపంచంలో అత్యధిక శక్తివంతమైన సైనిక శక్తిని నిర్మించారు. అయితే ఇంతకూ సైనిక నాయకులపై పౌర పరిపాలనాధికారుల దృఢమైన అదుపును స్థాపించడం వీరు సాధించిన వాటిలో అన్నిటికంటే ముఖ్యమైనది. దీనివల్లనే సైనిక నాయకులకు వీరంటే పడకుండా ఉంది. అందువల్ల సైనిక నాయకులు ఎలాగైనా శ్రీ మాక్ నమరాను రక్షణమంత్రి పదవినుండి పంపించివేయాలని చూస్తున్నారు. ఈ విషయమై అప్పుడే కొన్ని సూచనలు కూడా వార్తా పత్రికలలో కనిపిస్తున్నాయి.

వ్యాపారుల వలనే సైనిక నాయకులు కూడా శ్రీ కెన్నెడీ అధికార క్రింద ఉండినదానికంటే శ్రీ జాన్సన్ అధికారం క్రింద మరింత సదుపాయంగా ఉన్నారు.

'భూమి తనఖా బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలి'

-శ్రీ బిక్కిని వెంకటరత్నం సూచన

అహమ్మదాబాద్, డిసెంబరు 5— రైతులకు దీర్ఘకాలిక ఋణాలు విరివిగా మంజూరు చేయడం అత్యావశ్యకమని, స్వల్పకాలిక ఋణాలు అవి యిచ్చిన ప్రయోజనాలను సాధించలేదని అఖిలభారత కేంద్ర భూమి తనఖాబ్యాంకుల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ బిక్కిని వెంకటరత్నం సూచించారు.

మొన్న ఇచ్చట రాష్ట్రీయభూమితనఖా బ్యాంకుల ద్వితీయమహాసభకు మొన్న అధ్యక్షత వహిస్తూ శ్రీవెంకటరత్నంస్వల్పకాలికఋణాలవల్ల ప్రయోజనాలుముఖ్యంగాఉన్నవన్నారు.అవియిచ్చిన ప్రయోజనాల సిద్ధించడం లేదన్నారు.

అన్ని రాష్ట్రాలలోను ఒక వైపున మంజూరు అవుతున్న స్వల్పకాలిక ఋణాల మొత్తం పెరుగుతుండగా దీర్ఘకాలిక ఋణాల మంజూరులో అభివృద్ధి కనిపించక రెండిటిమధ్య సమానత లోపిస్తున్నదని శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు.

'తృతీయ ప్రణాళికాంతానికి కేంద్ర భూమి తనఖా బ్యాంకులలో ఋణాల మంజూరుకు 150 కోట్లు ఉండాలనే లక్ష్యం విధించింది. కాగా 1963 జూన్ నెలాఖరుకు ఉన్న మొత్తం 67.80 కోట్లు. ప్రణాళికాంతంలోగా పెద్ద మొత్తాన్ని ఖర్చీ చేయవలసి ఉంది' అని శ్రీ వెంకటరత్నం వివరించారు.

దీర్ఘకాలిక ఋణాల సౌకర్యాలు గుజరాత్ మహారాష్ట్రాలలో అత్యంత అభివృద్ధి సాధించినవని, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు ఈ పద్ధతిని బాగా అనుసరించడం లేదని ఆయన వివరించారు.

'ఈ రాష్ట్రాలలో దీర్ఘకాలిక ఋణాల స్వీకరణకు ప్రాచుర్యమే లభించలేదు. వ్యాప్తిచెందలేదు. దీనికి కారణం ఆయా రాష్ట్రాలలో బ్యాంకులు వహిస్తున్న బాధకరమైన పద్ధతులే ఇంతేకాక భూమితనఖా బ్యాంకులకు, ప్రభుత్వ శాఖలకు మధ్య సమన్వయం లేకపోవడం కూడా మరొక కారణం.

'మహారాష్ట్ర గుజరాత్‌లలో బ్యాంకులు అనుసరిస్తున్న ఉదార పద్ధతులను తక్కిన రాష్ట్రాలలోని బ్యాంకులు కూడా అనుసరించి నప్పుడే ప్లానింగ్ కమిషన్ విధించిన లక్ష్యాన్ని అందుకొనడం జరుగుతుందన్నారు.



నేత పనివారికి తెలుసు...
ఎక్కువ గిరాకీ ఉన్న నూలు బట్టలన్నికూడా మంచి విశిష్ఠ రకపు నూలుతో నేయబడినవేనని-అందుచేతే పేరు పడిన నేత పనివారు లేసులు అల్లేవారు ప్రపంచంలో పేరు పడి విశిష్ఠతలో ఎంత మాత్రము తీసిపోని హార్వే నూలును ఉపయోగిస్తారు....ఇది అధునాతనమైన మెషినరీమీద సాంకేతిక జిజ్ఞాసతో భారతదేశంలో ఎక్కువగా ఉత్పత్తి కావింపబడే ముకి నూలునుండి తయారైనది.
హాండ్‌లూమ్, పవర్‌లూమ్, మరియు లేసు పరిశ్రమలకు రక రకాల నూలులు ఉన్నాయి.
తయారుచేయువారు:
మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్.
మదురై
మ్యానేజింగ్ ఏజెంట్సు: ఎ. & యఫ్. హార్వే లిమిటెడ్.
మధురకు చేరిన హార్వేస్





వ్యాపారములో భాగస్వామి
వ్యవధి పరిమాణాల లక్ష్యాలతో స్టాకులను నిర్వహించినేనాడు పెట్టుబడి ఖర్చు తగ్గి అధిక లాభాలకు దారితీస్తూ త్వరితగతిలో ఉత్పాదనలు కలుగక మానవు. సదరన్ రోడ్‌వేస్ వారు మద్రాసు, ఆంధ్ర, మైసూరు మరియు కేరళ రాష్ట్రాలను ఆవరించుకొని తమ లారీ స్టేషనులను ఏర్పరచి తయారీదారులకు డిస్ట్రిబ్యూటర్లకు మరియు చిల్లర వర్తకులకు కూడా దినసరి లెక్కలను అదుపులో ఉంచడానికి సకాల సేవను కలిగిస్తున్నారు. వీరు సకాలంలో తగిన పనిని నిర్వహించడానికి సాధన సంపత్తితోపాటు తర్ఫీదును కూడా పొందియున్నారు. అందుచేతే సదరన్ రోడ్‌వేస్‌వారు మీ వ్యాపారంలో భాగస్వాములనిపించుకొంటున్నారు. ఉపయోగదారులు కొత్తదారులు దశాబ్దాలుగా ప్రకటిస్తున్న మనస్సంతృప్తి సదరన్ రోడ్‌వేస్‌వారి అభ్యుదయ ప్రవృద్ధికి కారణము.



TVS
సదరన్ రోడ్‌వేస్ వారిచే మీ సరకులను పంపండి
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై

రేడియో

(శనివారం, డిసెంబరు 7)

తెలుగులో వార్తలు :
ఉదయం 7, మధ్యాహ్నం 1—30;
సాయంత్రం 7 గం
ఇంగ్లీషులో వార్తలు
ఉదయం 8, మధ్యాహ్నం 1—30,
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 బృంద గానం, 7—45 దేశభక్తి గీత్, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ వలె, 8—30 విజయవాడ వలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రేడియో కళాశాలలకు (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత సంగీత్, ఆర్. బాలసరస్వతీదేవి, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., 3—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నవరస్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 హమారా కర్తవ్య: ప్రతికోంకా ప్రసంగం (హిందీ), 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—40 చిత్రసీమ, 8—00 ప్రసంగము, (ఉర్దూ), 8—40 వీరాను సంగీతం; 8—45 పరిచయపత్రం, 9—00 ఆం వా., 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం జాతీయ ప్రబోధ గీతాలు (ఢిల్లీ నుండి రిలే), 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
2521 మీటర్లలకి (1190 కిలోస్సై)
విశాఖపట్టణం
3226 మీ (930 కిలోస్సై)
సా 6—00 నుండి రా. 9—30 వరకు
(హైదరాబాదు మాత్రమే).

89.42 మీటర్లలో ఉదయం: 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, కదంబం, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 8—00 క్లారినెట్ సింయవిద్యాం సుదు, 9—25 విరామ సంగీతం, 11—05 వాతావరణ సూచన.

విజయవాడ:

3571 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: (శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 చిలకలపూరి వేంకటేశ్వర శర్మ, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం: (హైదరాబాదు నుండి రిలే), 1—00 రేడియో కళాశాల విద్యాపీఠాలు మన సాంస్కృతిక కేంద్రాలు చర్చ, పాల్గొనువారు: ఎమ్. అన్నపూర్ణ, కె. జగన్నాథ శర్మ, ఎమ్. కె. సూర్య ప్రకాశరావు మన పతాక ప్రసంగం, 11—30 భారతదేశం: చైనా భూతం, 1—40 హిం. వా, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 పుస్తకసమీక్ష బి. పురుషోత్తం, 7—40 గానసుధ, 8—00 కల్పలత శ్రోతలు కోరిన పాటలు, 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా., 9—25 పల్లెపాట, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, (ఢిల్లీ నుండి రిలే), 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 ఎస్. శంకరి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 వి. హేమలత, సాయంకాలం: 5—30 ఆర్. ఎస్. లోకయ్య: క్లారినెట్, 7—30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం వి. సేతురామయ్య: వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం, 8—40 వీణ, గోటువాద్యం: నిలయవిద్వాంసులు, 9—00 చిత్రగానం, (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పైగూడా), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 ఆర్. ఎస్. లోకయ్య: క్లారినెట్, 7—00 తె. వా., 7—15 సంగీత మాల, 8—30 ఎస్. శంకరి, 9—00 ఆం. వా., 9—40 విరామ సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 11—00 ఆం. వా., 11—05 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలకి వివిధభారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, వివారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 హార్మోనియం, 7—15 శ్రీ వెంకటేశ్వర సుప్రభాత, 7—35 నాదస్వరం, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా., 8—15 వందేమాతరం రూపకం, 8—30 బజారు ధరలు, 8—35 వై. ఎస్. ఇందిర, మధ్యాహ్నం: 12—00 చింతలపల్లి రామచంద్రరావు, 12—30 బాలజగత్, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 మాలపల్లి సుందరమ్మ, 1—30 ఆం. వా., 1—40 హిం. వా., 1—50 మాలపల్లి సుందరమ్మ, 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 ఆం. వా., 6—06 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లం), 6—10 మాలపల్లి సుందరమ్మ, 6—20 మిశ్ర మాధుర్య, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 బ్రహ్మపుత్రానదివంతెనపై రూపకం (కన్నడం), 8—45 గానసుధ, 9—00 ఆం. వా., 9—15 ప్రసంగం (కన్నడం), 9—25 వాద్య సంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే), 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన.



జోర్డాన్ రాజు హుస్సేన్ మంగళవారంనాడు పాలం విమానాశ్రయంలో దిగినప్పుడు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు

మృగరాజుల సాంఘిక జీవనం

డాక్టర్ టాడ్ పరిశోధన

రాయిటర్, డిసెంబరు 5— 'గిర్' అడవిలోని సింహాలు అభ్యయన్నై పోతున్నవనే వాదనను స్కార్ సిఖోవాడ్ అనే అమెరికన్ జీవశాస్త్రవేత్త త్రోసిపుచ్చారు.

విస్కాన్సిన్ మెడికల్ స్కూలుకు చెందిన డాక్టర్ టాడ్ 'గిర్'జాతి సింహాల సాంఘిక జీవనాన్ని గూర్చి పరిశోధన జరుపుతున్నారు. ఈ పరిశోధన నిమిత్తం ఐదివేల డాలర్లు ఖర్చు చేయబోతున్నారు.

మొత్తం 285 సింహాలలోను 64 సింహాలలో 21ముత్యాలు తామునూశానని డాక్టర్ టాడ్ వివరించారు. జీవించిఉన్న సింహాలను గూర్చి మాత్రమేకాక, చనిపోయిన వాటినిగూర్చికూడా ఈయన పరిశోధన జరుపగలరట.

హైదరాబాద్‌లో అఖిలభారత ఇంజనీర్ల సమావేశం

హైదరాబాదు డిసెంబరు 5— 1964 ఫిబ్రవరి రెండవ వారంలో ఇన్‌స్టిట్యూట్ ఆవ్ ఇంజనీర్సు 44వ వార్షిక సమావేశం ఇక్కడ జరుగుతుంది.

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొంటారు.

ఈ సమావేశానికి వెయ్యమంది ప్రముఖ ఇంజనీర్లు హాజరు కాగలరు. చాలమంది విదేశాల నుంచి కూడా ప్రతినిధులు రాగలరని భావించబడుతున్నది.

ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి, విద్యా మంత్రి శ్రీ పి వి జి రాజు, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి గారలు సమావేశంలో పాల్గొంటారు.

కొత్త డిజైనులు, కొత్త మోడలు
ఇప్పుడు IRP రేడియోలలో
పొందు పరపబడినవి.
జనతా సెట్టు రు 125/— నుంచి రు. 360/— ఆరువాల్వులకు, శేలిబ్ ట్రాన్సిస్టర్లు రు 270/— నుంచి ఆలోవేవ్. పన్నులు అదనం. ఆంధ్ర పెద్దనగరాలలో డీలర్లు కావలెను.
కె. వరదరాజ్,
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్.



క్రీడాలోకం:

బి. ఎన్. రైల్వే పై ఎం. ఇ. జి. విజయం

3 పోటీలలో 18 గోలులు

ఈ దినం కార్పొరేషను స్టేడియంలో జరిగిన మూడు డ్యురాండ్‌ఫుట్‌బాల్ పోటీలకి ప్రతి నిమిషం ఆట ఉద్రేకపంతంగా సాగింది. వీటిలో పాల్గొన్న పక్షాలన్నీ తమ ఆవనాన నేర్పునా ప్రదర్శిస్తూ పట్టుదలతో ఒకదానితో ఒకటి పోటీ చేశాయి. నేడు ఫలితాలు తేలిన పోటీలు మూడింటిలోనూ మొత్తం 18 గోలులువచ్చాయి.

ఈ పోటీలలో ఉభయపక్షాల విజయావకాశాలు తరుచూ మారుతూ ప్రేక్షకులకు అమితోత్సాహకరంగా ఉండింది.

మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు) జట్టు ఉద్దండమైన బియన్. రైల్వే (కలకత్తా) జట్టును తీవ్ర పోరాటంసాగించి 4—3 గోలులతో ఓడించ కల్గింది. వాళ్ళు ఇక క్వార్టరు ఫైనలులో నిరుటి విజేతలు ఆంధ్ర ప్రదేశ్ పోలీసు జట్టును ఎదుర్కోవలసి ఉంది.

ఈస్టు బెంగాలుజట్టు బొంబాయి మఫత్‌లాల్ మిల్లు జట్టును 4—2 తో ఓడించగా మహ్మడన్‌స్పోర్టింగ్‌జట్టు ఘూర్కా బ్రిగేడ్ జట్టును 3—2 గోలులతో గెలిచింది.

యం. ఇ. జి తరఫున సెంటర్ ఫార్వర్డు హరిదాస్ 8వ నిమిషంలో తొలిగోలు వేశాడు. తరువాత 5 నిమిషాలకు ఎతిరాజ్ రెండు గోలులు సంపాదించాడు.

రెండవ సగంలో బి. యన్. రైల్వేజట్టు తరఫున రాజేందర్‌మోహన్, అప్పలరాజు రెండు గోలులు సాధించాడు. కాని మళ్ళీ యం. ఇ. జి. వారు సదాశివంద్వారా నాల్గవ గోలు సంపాదించుకున్నారు. ఆట ముగిసే సమయానికి బి.యన్. రైల్వేకి చెందిన అప్పలరాజు మూడవ గోలు సాధించాడు.

మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టు నేడు విశేష ప్రజ్ఞతో ఆడి ఘూర్కా బ్రిగేడ్ జట్టును 3—2తో ఓడించారు. సెంటర్ ఫార్వర్డు అబిదాలి మూడు గోలులు వరుసగా వేసి మహ్మడన్ జట్టు తరఫున హాట్ ట్రిక్ సాధించగా ఏజితుల తరఫున భూపేందర్ రెండు గోలులువేశారు.

ఆట ముగియుదానికి 5 నిమిషాలకు పూర్వం దాకా మఫత్‌లాల్‌మిల్లు జట్టు పైచేయిగా ఉండి కూడా రుదకు అదనముగా ఆటసాగిన సమయంలో మూడు గోలులు తమపై తీసుకొని ఓడిపోవడం జరిగింది.

రైల్వేస్ జట్టుకు అధిక్యత

ఢిల్లీ తొలి ఇన్నింగు 129 లకు పూర్తి

ఢిల్లీ, డిసెంబరు 4—ఇక్కడ ఉత్తరమండలం రంజీ క్రికెట్ పోటీలో ఢిల్లీ జట్టు రైల్వేస్ జట్టును రెండవ ఇన్నింగులో 172 పరుగులకు అందరినీ వెంగింపచేసి తాము సాయంత్రం ఆటముగిసే వేళకు తమ రెండవ ఇన్నింగులో రెండు వికెట్లు నష్టానికి 22 పరుగులు సాధించి ఉండినారు. తొలిఇన్నింగులో రైల్వేస్ వారు 192 పరుగులు సాధించగా ఢిల్లీజట్టు 129 పరుగులు మాత్రమే సాధించింది

స్కోర్లు:—రైల్వేస్ జట్టు 192 మళ్లీ 172
ఢిల్లీజట్టు 129 మళ్లీ రెండు వికెట్లకు 22

దాని, దివాన్‌లకు సెంచరీలు

పాటియాలా, డిసెంబరు 4—ఉత్తర మండలం రంజీ క్రికెట్ పోటీలో దక్షిణ పంజాబుతో ఆడుతూ సర్వీసెస్ జట్టు నిన్న తొలిరోజు ఆట ముగిసినప్పుడు 8 వికెట్లు నష్టానికి 375 పరుగులు సంపాదించి ఉండినారు దాని, 131, ఆర్. దివాన్ 108 పరుగులు సంపాదించాడు.

పశ్చిమమండలంలోజట్టుకు బోర్డే నాయకత్వం

దులీప్ ట్రోఫీ పోటీ

బొంబాయి, డిసెంబరు 4—భారత విఖ్యాత క్రికెట్ ఆటకాడు చంద్రకాంత్ జి బోర్డే దులీప్ ట్రోఫీ పోటీలో పశ్చిమ మండలం జట్టుకు నాయకత్వం వహిస్తాడు. ఈ జట్టు బ్రాబోర్న్ స్టేడియంలో డిసెంబరు 14, 15, 16 తేదీలలో, సెమిఫైనల్సులందు ఎక్కడ మండలం జట్టుతో గాని లేదా ఎలావాళ్ళు మండలం జట్టుతోగాని ఎదుర్కొంటుంది

భారతజట్టు మాజీ నాయకుడు నరిమన్ జె. కంట్రాక్టరు యీ జట్టులో ఆడడానికి చేర్చబడ్డారు.

పశ్చిమ మండలం జట్టు:—సి. జి బోర్డే (కేప్టెన్) యమ్. ఎం. ఇంజనీర్, (వికెట్ కీపరు) యన్. జె. కంట్రాక్టర్, ఎస్ పి హైర్నాక్స్, ఏ. పి. వార్డే, వి. ఓ. రజనే, ఆర్ జి నందర్కర్ని, ఆర్. ఎస్. స్వూరి, బాలాసాహెబ్ సంప్లై, వి. హెచ్. భోస్లే, డి. ఎస్. సర్దేశాయ్, 12వ పనిషి పి. సెట్, రిజర్వులు డి. సి. ఆగాషే, హెచ్. డి. అమ్రోలివాలా, ఎస్. ఎస్. మొహత్

కొమింటాంగ్ ప్రధానిగా సి. కె. యెన్ నియామకం

తాయిపే, డిసెంబరు 5—కొమింగ్‌టాంగ్ చైనా ప్రధానిగా ఆర్థిక మంత్రి శ్రీ సి. కె యెన్‌ను నియమించినట్లు అధ్యక్షుడు శ్రీ చియాంగ్‌కైషేక్ నిన్న ప్రకటించారు.

ఇంతవరకూ ఈ పదవిని ఉపాధ్యక్షుడు శ్రీ చెన్‌చెంగ్ నిర్వహిస్తూ ఉండేవారు. ఇక మీదట వీరు ఉపాధ్యక్షులుగా మాత్రమే ఉంటారు.

వివాహం

పశ్చిమ గోదావరిజిల్లా కస్పాపెంట వాస్తవ్యులు కీ. శే. వెంకటరత్నం నాయుడు కుమార్తె సౌభాగ్యవతి కృష్ణకుమారికి, శ్రీ దూడల రంగయ్య కుమారుడు చిరంజీవి వెంకటచలపతిరావుకు తిరుచానూరులో వివాహం జరిగింది.

భాభాకు అమెరికా వైజ్ఞానిక సంస్థ శాశ్వత సభ్యత్వం

బొంబాయి, డిసెంబరు 5—భారత అణుశక్తిసంస్థ అధ్యక్షుడు డాక్టర్ హోమీ జె భాభాకు న్యూయార్కు వైజ్ఞానిక సంస్థలో గౌరవ ప్రదమైన శాశ్వత సభ్యత్వం ఇచ్చారని నిన్న అమెరికా సమాచారశాఖ ఒక ప్రతికా ప్రకటన చేసింది.

1817లో స్థాపించిన ఈ సంస్థలో ప్రస్తుతం 18 వేలమంది సభ్యులున్నారు. గత బుధవారం నాటి రాత్రి ఈ సంస్థతన 146వ వార్షిక సమావేశంలో నలుగురు కొత్త సభ్యులను చేర్చుకున్నదనీ అందులో శ్రీ భాభా ఒకరనీ, మిగిలిన వారు ఆచార్య వి. వి. బెలోసోవ్ (రష్యా) డాక్టర్ ఫ్రాంజ్ హేన్ (పశ్చిమ జర్మనీ,) సర్‌మార్టిమన్‌వీలర్ (బ్రిటన్) అని తెలియజేశారు.

పంజాబు కాంగ్రెసు సభ్యుని రాజీనామా ఉపసంహరణ

చండీఘర్, డిసెంబరు 5—పంజాబు శాసనసభ కాంగ్రెసు పక్షానికి చెందిన శ్రీ ప్రీతంసింగ్ సహోకీ, కాంగ్రెసు శాసన సభా పక్షానికి తాను సమర్పించిన రాజీనామానుఉపసంహరించుకొన్నట్లు పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్‌కైరాన్, తనకు ఉత్తరం అందినదని నిన్న ప్రకటించారు

శ్రీ ప్రీతంసింగ్ తన ఉత్తరంలో తాను కాంగ్రెసు సభ్యునిగానే ఉంటున్నాననీ, ముఖ్యమంత్రి నాయకత్వంలో తనకు విశ్వాసం గండదని తెలిపినట్లు పార్టీ కార్యదర్శి శ్రీ హర్భజన్‌లాల్ తెలిపారు.



కాల్ గాస్
హోటళ్లకు
రెస్టారెంట్లకు అవశ్యమైనది
-కాలము, డబ్బు ఆదాచేస్తుంది

కాల్‌గాస్ చాల వేడిగా ఉంటుంది. అందువల్ల వంట కాలంలో కొన్ని గంటలు కలిసివస్తుంది. అవసరమునుబట్టి దానిని ఆన్, ఆఫ్ చేసుకొనవచ్చును. కాల్‌గాస్ కాలమును, డబ్బును ఆదాచేస్తుంది.

కాల్ గాస్ సురక్షితమైనది అది మీకు భద్రమైన స్టీల్ సిలెండర్లలో, ప్రత్యేక సేఫ్టీ వాల్వులతో అందజేయబడుతుంది. దీనివల్ల గాస్ వృధాగా లైటికిపోదు. పొరపాటుగా వాడటంఅనేది ఉండదు. అవగా మీరు నిర్భయంగా, సురక్షితంగా వంట చేసుకొనవచును.



ఇంటివద్ద ఫ్రీ డెలివరీచేసే సర్వీసు లభించును మీ ఆర్డర్లు వెంటనే పంపండి.

డిస్ట్రిబ్యూటరు: ఈస్టు కోస్టు గాస్ కంపెనీ విశాఖపట్టణం.
బ్రాంచిఆఫీసు: ఈస్టుకోస్టు గాస్ కంపెనీ, 48/9/5, కో-ఆపరేటివు కాలనీ, విశాఖపట్టణం—4.
* విశాఖపట్నం ఏజంటు: ముప్పిడి ఆటోమొబైల్సు, సూర్యబాగ్, విశాఖపట్టణం—2, ఫోన్: 879 * విజయవాడ ఏజంటు! విజయవాడ గాస్ కంపెనీ, ప్రకాశంరోడ్, గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2. ఫోన్ 2411. * మద్రాసు ఏజంటు మద్రాస్ సిలిండర్ గాస్ కంపెనీ, (ప్రైవేట్ లిమిటెడ్, 37 తిరువెంకటంవీధి, మద్రాసు—28—ఫోన్ 71853—74448 మరియు కనెమెర అపెక్సి, మౌంట్ రోడ్, మద్రాసు-2. ఫోన్: 82882—82883. * మేనేజింగ్ డైరెక్టర్ — రామనాధన్ కృష్ణన్. * వెంకటరమణ ఏజన్సీస్, గంజాంవారిహౌస్, గంజాంవారివీధి, కాకినాడ (ఏ. పి.) * గాస్ అండ్ జనరల్ ట్రేడర్సు, 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు (ఏ పి).

CALGAS
A CALTEX PRODUCT



అసంపూర్తిగా ఆగిపోయినా, అద్భుత శిల్పసౌందర్యాన్ని వెలిగ్రక్కే లేపాక్షి కళ్యాణమండపం

నిన్నా - నేడు : 8

యాత్రాకేంద్రాలుగా విలసిల్లవలసిన కళాక్షేత్రాలు

ఇలా ఈమూల కదలి మంచిమూలకు మడకశిర తాలూకాకు వెడితే రత్నగిరి, హేమావతి మనను ముగ్ధులను చేస్తాయి.

రెండు పెనుగొండలను కలుపుకొంటూ అలా జెర్రిపోతుల, కొండచిలువలా మెలికలు తిరుగుతూ వెళ్లి అక్కడెక్కడో కొట్టకొసన గిరిశృంగంపై రాణివాసాన్ని కడుపున దాచుకొన్న ఈ కొండకోట ఎంత గొప్పది.

అలా నేటికీ చెక్కు చెదరకుండా వున్నది.

పెనుగెక్కి అంబారీపై కూర్చుని తల వంచకుండా లోనికలా వెడిపో వీలున్న దర్వాజాలు — ఏవో మహా మానవ ప్రభ్రమకు తార్కాణాలు.

ఈ ప్రాంతంలో అతి పురాతన కాలంనుంచీ అనేక రాజ్యాలు మారుతూ వచ్చినవి.

పల్లవుల కాలంలో ఈ ప్రాంతాన్ని జయించిన నిలుల ద్వారా దీనికి నలవాడి అన్నపేరు వచ్చింది. పశ్చిమ చాళుక్య చక్రవర్తి విక్రమాదిత్యుడు ఈ నలవాడిని జయించినాడు.

బాణరాజులు మడకశిర నావరి హిందూపురం ప్రాంతంలో రాజ్యం స్థాపించారు. వీరు గుత్తి దాకా పాలించారు.

తర్వాత రాష్ట్ర కూటుల సామంతులుగా వుండిన నొలంబులు ఈ ప్రాంతాన్ని ఏ ఎనిమిదవ శతాబ్దిలోనో జయించి నొలంబవాడినిగా చేశారు.

ఈ రాజ్యంలో హేమావతి అతి ప్రధాన పట్టణం.

ఇక్కడి సిద్దేశ్వరాలయం బహు విశిష్టమైనది.

దాని తీరే వేరుగా గానవస్తుంది. చిన్న గోపురం, ఒకే ప్రాకారం. లోన కావలసినన్ని శిల్పాలు.

ఇంకొక విశేషం ఇక్కడి సిద్దేశ్వర విగ్రహం. లింగరూపంలో మిగత చుట్టూ వాలుగు ఈశ్వర ప్రతిష్ఠలున్నా, ఈ ప్రధాన దైవరూపం శరీరాకారంలో వుంది.

త్రిశూలం, డమరుకం, కపాల భిక్షాపాత్ర, కపాలమాల తలపై గంగా చూడగానే మనం చదువుకొని వూహించుకునే మహేశ్వరస్వరూపం దృగ్గోచర మౌతుంది.

ఈ ఆలయంలోనికి వెలుగు వచ్చేందుకు కిటికీలవంటివి పెట్టారు. అందులో ఒక విగ్రహం చెక్కి ఆ విగ్రహం రూపొందించడంలో తీసివేయవలసిన భాగాలే రంధ్రాలుగా వాతాయనాలుగా, కాంతిని ప్రసరించేవిగా కూడా తయారయినవి.

ఇక్కడ ప్రధానాలయం ముందు ద్వారబంధం పొడవునా అటూఇటూ, పైనా కూడా కొన్ని శిల్పాలున్నవి.

కుడివేపు అట్టడుగు శిల్పంలో ఒక యువతి తన ఎడమ చెవిని చూపుతున్నట్టున్నది.

లింగాకృతి వదలిన శివస్వరూపం—హేమావతి సిద్ధేశ్వర విగ్రహం

దాని కెదురుగా నంది విగ్రహం అతి గంభీరంగా వుంది. అది ఒకే శిలను మలిచి చేసిన విగ్రహం. దాని ఎడమచెవిమాత్రం అతుకు.

ఆ శిల్పానికీ దీనికీ ఏదో సంకేత సంబంధం కల్పించి ఈ నంది చెవిని విరుగకొట్టివేశారెవరో, ఎప్పుడో. అందులోనికి రంధ్రం చేయపెట్టేంత వున్నది.

బహుశా వారికేదే మణులూ మాణిక్యాలో, మరే నిధిని తెలిపే సూచనా పత్రమో అందులో దొరికిందేమో తెలియదు.

ఇందులో ఆ చుట్టుపట్ల పుష్ప సందుల చెవులన్నీ ఈ నిధి జిజ్ఞాసువుల పాలబడి విరిగిపోయినవి.

వానిలోని జీవం — ఎంత చూచినా తనివితీరదు.

అటే పినాకినీ తీరానికి వెడితే రామేశ్వరాలయం. నదిలోనికే రెండు ద్వారాలు — దిగితే పారుతున్నప్పుడు నదిలో వున్నట్టే వుంటుంది. ఆ దేవాలయంవద్ద మలుపు తిరిగి పారుతుంది నది.

అద్వారం ఎత్తు చూస్తేనే ఇక గోపురం ఎంత పెద్దగా కట్ట దెంచినారో అనిపిస్తుంది గోపురం పూర్తి కాలేదు.

ఇక్కడా శిల్ప సౌందర్యం చెప్ప నలవికాదు.

చింతలరాయని దేవాలయ గోపురం పిడుగుపడి ఎప్పుడో మొండిపోయినది. ఇక్కడేమో గోపురం అసలే కట్టలేదు.

ఇవన్నీ రాయలు యుగం నాటివే. స్తంభాల

ఇందులో ఒక శాసనం వున్నది.

చుట్టూ నాలుగు లింగాల ప్రతిష్ఠ నడుమ ఈ సిద్దేశ్వరం ప్రతిష్ఠ ఇదో ముచ్చటయిన చక్కటి దేవాలయం.

మరి రత్నగిరి కోటలో ప్రవేశించగానే ఇటు వారగా ఒక బావి వున్నది. ఎంత చక్కని బావి.

ప్రతిదీ వారు ఉపయోగం దృష్టితోనే కాక కళా దృష్టితోనూ చూచారు.

అందుకనే ఆ బావి మెట్లు ఒక వరుసకాగానే ఎక్కడో మంటపంలా చక్కని చతురంగా అటూ ఇటూ ద్వార శిల్పాలూ అవీ, మరో ప్రక్కకు తిరిగి తిరిగి సోపానపంక్తి, అక్కడో చతురంగ మంటపం — ఇలా వరుసలు వరుసలుగా ఎక్కడికక్కడ ఒక కుటుంబం పాంథులు విడియుటకు వీలగునట్లుగా కడుతూ వచ్చినారు.

చుట్టూ కట్టడం కూడా ఎంత అందమైనది.

ఇలాంటి వెన్నిలే ఇక్కడ? పైన జైన సంబంధమైన ఆలయచ్ఛాయలూ కలవు. పెనుకొండలోనూ జైనాలయం వున్నది.

ఇక్కడ ఒకనాడు చాలా జైనమత వ్యాప్తి జరిగివుండినది కదా!

ఇలా చెప్తూ వస్తే ఎంతైనా, ఎన్నిటి గురించైనా చెప్పవచ్చు.

శిల్ప విషయంలో ఇంతా అంతా అని వర్ణించ గలమా?

తాడిపత్రి చింతలరాయని దేవాలయంచిన్నదే. అంటే అనేక ప్రాకారాలూ అవీ వుండవు.

కానీ ఒకే ప్రాకారం — లోన చక్కని మాలిగలు — మధ్యలో ఆలయం చుట్టూ గోడలపైన రామాయణం, భారతం, భాగవతం దశమస్కంధం లోని చిత్రాలు.

మూడుమారులు ప్రదక్షిణం చేస్తారుకదా! అందుకని ఒక ప్రదక్షిణ సమయంలో ఒక వరుస చూస్తూ వెడితే రామాయణం, రెండవ వరుసలో అది తిరిగి అందుకొని పూర్తి చేయడం, ఆ తర్వాత భారత భాగవతాలు ఇలా మూడు వరుసలలో పూర్తి చేశారు.

ఆ కథను సంగ్రహీకరించడంలో, చిత్రానికవసరమైన ఘట్టం ఎన్నుకోవడంలో వారు చూపిన నైపుణి అత్యద్భుతం.

మరి ఒకొక్క చిత్రంలోని రూప చిత్రణం, వాని ముఖ భావ వ్యక్తీకరణం లోని చేవా, అవేవో [illegible]



'దివ్యక్షేత్రమేకాదు, శిల్పనిక్షేపంకూడా' [చింతలరాయని ఆలయం —తాడిపత్రి]



'గవిమఠం' గుట్ట త్రవ్వగా వెల్లువడిన కళాఖండం



అంత[illegible]ల మహాల్లాంటి అందంగల రత్నగిరి కోటలోని బావి

అనంతపురం జనజీవనం

కున్న అజానుబాహు విగ్రహాలూ, వాని పుష్టి అదీ చూస్తేనే ఇవి ఆయుగానివని తెలియకనే తెలుస్తుంది.

ఇలా తాడిమర్రి కోట, తరిమెల కోట ఒకటేమిటి అడుగు కొక కోటా కొండా, ఇలాగే పూరికొక మహా శిల్పక్షేత్రం —

లేపాక్షిని గురించి కొంత కథ నడిచినది. లోకం వెలుగు చూచిన అక్కడి శిల్పాల ప్రతికృతులు అనేకం. శ్రీ కల్లూరు సుబ్బారావుగారు, అక్కడి వెంకట నారాయణప్పగారు ఎలాగో కొంత ప్రాచుర్యం తెచ్చి కొంత దొరతనం దృష్టినీ, కళాపిపాసుల దృష్టినీ ఇందుపై మళ్లించ గల్గినారు.

అక్కడి పూర్తిగాని కల్యాణ మంటపంలోని శిల్పాలు కాని, లోని శిల్పాలు కాని ఎంత ముగ్ధమోహనాలని!

పైగా పైకప్పుపై వర్ణాలలో చిత్రించిన అపూర్వ చిత్రాల దిక్కడ మరీ విశిష్టత.

ఈ ఆలయం గూర్చి శ్రీ అడివి బాపిరాజుగారు చాలా వ్రాశారు — చాలా నవలలలోనికీ, కథలలోనికి ఎక్కించారు.

మరి ఇలాంటివి ఇప్పుడు చెప్పినవి కాక, ఇంకెన్నో వున్నవి. కదిరి ఆలయంలాంటి దానినే తడవలేక పోతున్నాను — ఇంతా అంతాతో తెమలదది.

అనంతపురం చెరువుగట్టున గుట్టలో మునిగిపోయి వుండిన గవి మఠం కొంతకొంత త్రవ్వగా వెలుపడిన మంటపం అది ఎంత మనోహరంగా వుంది? అలా త్రవ్వుకుంటూ పోతే మిగిలిన ఆ గుట్టలాంటి మట్టిదిబ్బల్లా ఈ కట్టడం విస్తరిల్లి దర్శన మిచ్చినా ఇవ్వవచ్చు

నాలుగు స్తంభాల మంటపం —ఆ కంబాలపై చెక్కిన శిల్పాలు సజీవశిల్పాలే!

ఆ ప్రక్కనే కాశీ విశ్వేశ్వరాలయం, దాని ముందు కొలనూ చూడడానికి రెండు కళ్లు చాలవు.

ఇలా వ్యవసాయ క్షేత్రాలూ, కర్మ క్షేత్రాలే కాక, కళాక్షేత్రాలెన్నో కలవు వానిని సరైన స్థితిలో పెట్టి, ప్రచురపరచి, యాత్రా కేంద్రాలుగా అభివృద్ధి పరచవలసిన భారం ఎంతైనా వున్నది.

ఆ పనిని కేంద్రం గాని, యాత్రా కేంద్ర మండలి కాని, రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ వారు కాని ఎవరో ఒకరు ముందు చొరవ తీసుకొని పనిచేయాలి.

ఆతర్వాత ప్రజాభిమానం సంపాదిస్తే ఎంతైనా పని కావచ్చును.

అంతా అవి మనమునూ, ఒకేరాస్తీ, జీవాస్తీ సంయుక్తంగా పిడిచి పిండి ఆ శిల్పాస్పుతులను నిర్మించిన మహోత్తమ శిల్పుల సంప్రదాయము మనది కనీసం వానినిచూచి ఆనందించే చేవనైనా మన తరంవారిలో ప్రచురపరచలేక పోతే మనం ఏంచేసినట్టు?

— విద్వాన్ విశ్వం

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 5—

వెండి 1 కిలోగ్రాము రు. 241—00
చిల్లర ధర 10 గ్రాములు రు. 2—45

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వానాకాల పంట రు. —
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రేకి రు. —
1964 జనవరి వాయిదా రు. —
(నామకం)
ఆముదం బజారు రేటు, తిరుపతక్కూరు వరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 142—00
సేలం కనులము, హంసనూర్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి 26—00
కొబ్బరినూనె ఒక టిన్ను 16—06 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా ఎస్. ఎస్. రు. 51—75
రాజా, ఆంధ్ర రు. 50—50
పెనగపిటు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌ప్రెల్లర్ రకం రు. —

న్యూయార్క్ పత్తిధర

(మార్చి)

న్యూయార్కు, డిశంబరు 4—
నేటి ప్రారంభ ధర 33—38
నేటి ముగింపు ధర —

మహారాష్ట్రకు నూతన మంత్రివర్గం

24 మందితో జాబితా ప్రకటన

బొంబాయి, డిసెంబరు 5—మహారాష్ట్ర మంత్రివర్గంలో 14 మంత్రి మంత్రులు, 10 మంది ఉపమంత్రుల పేర్లను ముఖ్య మంత్రిగా నియుక్తులు కానున్న శ్రీ వి. పి. నాయక్ ప్రకటించారు. 1962— జనరల్ ఎన్నికలు జరిగినప్పటినుంచీ మహారాష్ట్రలో ఈ మంత్రివర్గం 3వది.

ఈ పేర్లను శ్రీ నాయక్ ప్రకటించక ముందుగానే రాష్ట్ర గవర్నరును కలుసుకొని, జాబితా సమర్పించారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ముఖ్య మంత్రిగా వున్నప్పుడు రాష్ట్రమంత్రుల సంఖ్య 30 గా వుండేది. కీ. శే. కన్నంవార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మంత్రుల సంఖ్యను 25 కు తగ్గించారు.

శ్రీ నాయక్ మంత్రివర్గంలో గిరిజన ప్రాంతాలకు సంబంధించిన ఒక సభ్యుని భవిష్యత్తులో మంత్రిగా చేర్చుకొంటారు.

ఈ నూతన మంత్రివర్గంలో ఇద్దరుమంత్రులనూ, నలుగురు ఉప మంత్రులను తీసివేస్తారు. మంత్రులు శ్రీయుతులు సాల్‌భాయ్ అబ్దుల్ ఖాదర్ (మద్యనిషేధం) ఎం. జి. మణి (కార్మిక శాఖ) ఉపమంత్రులు శ్రీ డి. కె. ఖన్వాల్‌కర్, ఇ. ఎల్. కదం, శ్రీ ఎస్. ఎస్. పాటిల్ శ్రీ ఎస్. బి. పాటిల్. పూర్వపు ఉపమంత్రి శ్రీ ఎస్. ఎం తిత్కోనిని కొత్త మంత్రివర్గంలో మంత్రిగా తీసుకొన్నారు.

పశ్చిమ మహారాష్ట్ర విదర్భ ప్రాంతాలకు చెరి 5, గ్రేటర్ బొంబే, మరాట్వాడా ప్రాంతాలకు చెరి 2 స్థానాలు యిచ్చారు.

నూతన మంత్రివర్గ సభ్యులు

శ్రీయుతులు వి. పి. నాయక్ (ప్రధాన మంత్రి) రివిన్యూ, ప్లానింగ్ ఆడవులు,
శ్రీ డి. ఎస్. దేశాయ్ (అంతరంగిక శాఖ)
డాక్టర్ ఎల్. బి. ఖేడ్కర్ (గ్రామీణ అభివృద్ధి)
శ్రీ పి. కె. సవంత్ (వ్యవసాయం)
శ్రీ శాంతిలాల్ షా (ఆరోగ్యం, న్యాయశాఖ)
శ్రీ ఎస్. కె. వంఖేడ్ (ఆర్థికశాఖ)
శ్రీ ఎస్. బి. చవన్ (నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, పట్టణ అభివృద్ధి), యన్. జి. భార్వే (పరిశ్రమలు), శ్రీ బి. హెచ్. తాల్యార్‌ఖాన్ (సివిల్ సప్లైస్).
శ్రీ డి. టి. పలాన్ సాగర్ (మద్యనిషేధం).
శ్రీమతి ఎస్. నిర్మలరాజా భోస్లే (సాంఘిక సంక్షేమం)
శ్రీ ఎం. డి. చౌదరీ, (భవనాలు, విద్య).
శ్రీ ఎస్. మినాకరీ (సహకారం).
శ్రీ ఎస్. ఎం. తిత్కే (కార్మికశాఖ)

ఈ క్రిందివారిని ఉపమంత్రులుగా నియమించారు. వారిశాఖలను త్వరలో నిర్ణయిస్తారు శ్రీయుతులు జి. డి. పటేల్, డాక్టర్ ఎస్. ఎస్ కైలాస్, వై. జి. మొహితి, ఎం. ఎ. వైర్‌అలీ, ఆర్. ఎ. పాటిల్, హెచ్. జి. వర్తక్, డాక్టర్ రఫీక్ జకారియా, కె. పి. పాటిల్, శ్రీ డి. ఎస్ జగతాప్.

ఈ మంత్రివర్గ నిర్మాణం, శాఖల విభజనలో పాల నూతన మార్గాలు కన్పిస్తున్నవి

వివాహాలు

చిత్తూరు, డిసెంబరు 5— పుత్తూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ పంకా రాజగురప్ప నాయుడు కుమారుడు చిరంజీవి రామచంద్ర నాయుడుకు, పిళ్లారి మునస్వామి నాయుడు కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మమ్మకు ఈరోజు చిత్తూరులో వివాహం జరిగింది.

* * * *

నెల్లూరుజిల్లా కొడవలూరు వాస్తవ్యులు శ్రీ మండే దశరథ రామయ్య కుమార్తె సౌభాగ్యవతి విజయలక్ష్మికి, జనపాలెం వాస్తవ్యులు శ్రీ దూడల రామయ్య కుమారుడు చిరంజీవి రమణయ్యకు ఈరోజు తిరువానూరులో వివాహం జరిగింది.

ఇటలీలో ప్రతిపక్షాల మిశ్రమ మంత్రివర్గం

రోం, డిసెంబరు 5—ఇటలీలో క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ నాయకుడు శ్రీ ఆల్డో మోరో నాయకత్వం క్రింద ఒక నూతన మంత్రివర్గం ఏర్పడిందని నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు. శ్రీ మోరా ప్రభుత్వం ప్రతిపక్షాల మిశ్రమ ప్రభుత్వంగా ఉంది.

83 MRF/8 TEL

మేన్స్‌ఫీల్డ్
ట్విన్-ట్రెడ్ టైర్ కారు కొరకు
MRF
మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(మేన్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ. యు.ఎస్.ఎ. యొక్క సహకారముతో
టైర్-నిర్మాణములో 50 సంవత్సరముల అనుభవము)

నిల్వలు తెల్పకుంటే అదనపు బంగారుగతి

ప్రభుత్వం పేర డిపాజిట్టు చేయవలసిన అవసరంలేదట

ఢిల్లీ, డిసెంబరు 5— **వ్యక్తులు, ప్రత్యేకించి కొన్ని వర్గాలవారు తమవద్ద ఉన్న బంగారు నిల్వలను తెల్పాలని ప్రభుత్వం కోరినప్పుడు ఒక పరిమితిని దాటి హెచ్చుగా తమ వద్ద వున్న బంగారం ఆభరణాలను ప్రభుత్వం పేర డిపాజిట్టు చేయవలసిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక శాఖ ప్రతినిధి ఒక రన్నారు.**

బంగారు ఆభరణాలపై అదుపు విధించాలని ప్రస్తుతానికి ప్రభుత్వం యోచించటంలేదని, భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టంవలె ధనిస్వత్తులో ఆభరణాలపై పరిమితి విధించనున్నామనీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. ప్రస్తుతానికి మాత్రం బంగారు నగలపై ఎలాటి పరిమితి విధించదలచుకోలేదని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ప్రస్తుతం పార్లమెంటులో ఉన్న శాసనం రీత్యా, వ్యక్తులు, ప్రత్యేకించి కొన్ని వర్గాల వద్ద గల పరిమితికి మించిన బంగారు నగల లెక్కలు కోరే హక్కు ప్రభుత్వానికి కలుగజేయనున్నామనీ, ఈ హక్కువల్ల, బంగారు దొంగరవాణా, అక్రమ నిల్వలు అరికట్టడానికి హక్కు వుంటుందనీ, దానివల్ల చాలమంది ధనికులు బంగారు రూపంలో తమ ధనాన్ని దాచుకొనేవారు లేకుండాపోతారనీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

పన్నులు పడకుండా చూడటానికి చాలమంది తమ ధనాన్ని బంగారు రూపంలో దాచుకొంటున్నారని వారన్నారు.

ప్రజల వద్దగల బంగారు నిల్వలు ప్రభుత్వానికి తెలియటంవల్ల బంగారును [illegible] పెట్టడానికి ప్రభుత్వ ఉద్యోగులకు చాల సులభంగా వుంటుందని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

రష్యా సహాయంలేక చైనాకు తీరనినష్టం

చైనా కమ్యూనిస్టుపార్టీ వార్తాసంస్థ అంగీకారం

బాంగ్‌కాక్, డిసెంబరు 5—రష్యావారు సహాయాన్ని ఉపసంహరించుకొనడంవల్ల చైనాలోని నిర్మాణాత్మక కార్యక్రమాలూ, పథకాలూ, జాతీయ ఆర్థిక పరిస్థితి చాలా దెబ్బతిన్నాయని చైనా కమ్యూనిస్టు పార్టీ వార్తాసంస్థ "పీపుల్స్ డెయిలీ" నిన్న బహిరంగంగా అంగీకరించింది.

1960 జూలై నెలలో రష్యావారు హటాత్తుగా ఈ చర్య తీసుకొని, చైనాలో ఉండిన 1390 మంది రష్యా నిపుణులను ఉపసంహరించుకొనడం, 343 కాంట్రాక్టులను రద్దు చేసుకొనడం, వైజ్ఞానిక, సాంకేతిక సహకారానికి చెందిన 257 అంశాలను రద్దు చేసుకొని, అటు పిమ్మట వివిధ సంస్థల నిర్మాణానికి చెందిన ముఖ్య పరికరాల సరఫరాను ఆపివేయడం ద్వారా చైనాకు తీరని నష్టం కలిగించిందని ఆ పత్రికలో తెలిపారు.

బొంబాయి ఆర్చిబిషప్ వాలెరినీ కార్డినల్ గ్రేసియాస్ రోంలో క్రైస్తవ మతగురువుల సమావేశానికి హాజరైనప్పుడు మ్యూనిచ్ (జర్మనీ) ఆర్చిబిషప్ జూలియస్ కార్డినల్ దోఫ్నేర్ (ఎడమవైపున ఉన్నారు)తో సమాలోచిస్తున్నారు

కాశ్మీర్ ప్రజలకు ఆయుధాల సరఫరా

(1 వ పేజీ తరువాయి)

...ల నుండి ఎగుమతి జరిగింది. ఇప్పుడు పరిస్థితి అనుకూలంగానే ఉన్నది. ఆహార ఎద్దార్ల విషయంలో కేంద్రం తన బాధ్యతను విస్మరించదు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుండి ఫిర్యాదులు వచ్చాయి వాటిని వ్యవసాయ మంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్ పరిష్కరిస్తారు.

"పంచదార విషయంలో అంచనా మేరకు అంటే 33 లక్షల టన్నుల ఉత్పత్తి ఈ ఏడు జరుగుతుంది. ఇప్పుడున్న అవసరాన్ని బట్టి దేశానికి 25 లక్షల టన్నులు కావాలి. పెరిగే జనాభా పెరుగుదల వల్ల మరొక లక్ష టన్నులు కలుపుకోవచ్చు. ఎగుమతులు 3 లక్షల టన్నులకు ఉన్నాయి. అన్నీ పోయినా ఇంకా 4 లక్షల టన్నుల పంచదార మిగులుతుంది. కాగా పాత నిలవ ఒకటిన్నర లక్షల టన్నులున్నది.

శ్రీ ఎ. పి. జైన్ సూచనను ఖండిస్తూ "ఎగుమతులు తగ్గించడానికి వీల్లేదు విదేశీ ద్రవ్యం కావాలి. చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి. అయితే కొత్త ఒప్పందాలేవీ లేవు" అన్నారు శ్రీ సింగ్.

"అవసరాన్నిబట్టి, దిగుబడిని బట్టి చెరకు ధర మారుతుంది. అదే రైతులకు లాభకరం. పాత యంత్రాలు ఉపయోగించి పంచదార తయారుచేయుటం వల్ల రైతులు నష్టపడ కూడదు" అన్నారు శ్రీ సింగ్.

"ఢిల్లీ కేంద్ర సహకార సంఘం బెల్లం విపరీత ధరకు అమ్ముతున్నదని ఆ విషయంలో ఢిల్లీ పురపాలక సంస్థ ఏ చర్య తీసుకోవటంలేదని డా లోహియా విమర్శించారు.

"బెల్లం ఎగుమతి దిగుమతులపై ఎలాంటి పెట్టదలచలేదు. అలాచేస్తే ధరలు పెరుగుతుంది. పోతే గుజరాత్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్ ఏంటి లేని ప్రాంతాలకు బెల్లం పుష్కలంగా లభించే ప్రాంతాలనుండి సరఫరా చేయాలి. వ్యాపారంలో అన్యాయం జరిగితే రక్షణ చట్టం క్రిందకి శిక్షించటం జరుగుతుంది." అన్నార శ్రీ స్వరణ్ సింగ్.

ఒకే శాస్త్రానికి మాత్రమే విశ్వవిద్యాలయంకూడదు

అభివృద్ధిచెందటం కష్టమని ప్రతిపక్షసభ్యుల విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 5— **వ్యవసాయం లాంటి ఒక శాస్త్రానికి సంబంధించినంత వరకూ ప్రత్యేకించిన ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించటంవల్ల సమగ్ర అభివృద్ధి దుస్సాధ్యమనీ, ఇట్లా అయితే వైద్య, ఇంజనీరింగ్ శాస్త్రాలకు కూడా ప్రత్యేక విశ్వవిద్యాలయాలు స్థాపించుకోవచ్చునీ శ్రీ ఏ. రామచంద్రారెడ్డి (క) అన్నారు.**

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు :—ప్రత్యేకించి ఒక శాస్త్రానికి సంబంధించినంతవరకూ ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, లక్షలాది ధనం ఖర్చుచేయుటంవల్ల ఏలాటి ప్రయోజనం చేకూరదు.

ఈ విశ్వవిద్యాలయ ఖర్చుల్లో కొంతభాగం కేంద్రం, మరికొంత భాగం ఫోర్డు సంస్థ భరిస్తుందని మంత్రి చెప్పారు. కానీ వివరాలు తెలియజేయలేదు. పరిస్థితి ఎట్లా వున్నా రాష్ట్ర ప్రభుత్వమే యిందులో హెచ్చుభాగం ఖర్చుచేయవలసి వస్తుంది. ఒకకాలానికి కేంద్రం, ఫోర్డు సంస్థ తమ విరాళాలు విరమించుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో అర్థంకాదు.

ఈ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ఎన్నుకునే విధానం చాల ప్రజాస్వామ్య విధానాలకు భిన్నంగా వున్నది. విశ్వవిద్యాలయ యాజమాన్య మండలి ఏవిధంగా ఎన్నికైనా, ఉపాధ్యక్షుని ఎన్నుకొనే అధికారం వుండాలి. ఉపాధ్యక్షుని ప్రభుత్వం నియమించేకన్నా యాజమాన్య మండలి సభ్యులు ఎన్నుకునేలాగు వుండాలి.

ఈ ప్రతిపాదనలు పన్నులు పెరుగటానికి దారితీయటంకన్నా ప్రతిపక్షంవారు ఈబిల్లును సమర్థించటానికిగానీ, వ్యతిరేకించటానికిగానీ ఏలాటి అంశాలు కన్పించటంలేదు. ఈ మండలిలో శాసన సభ్యుల సంఖ్య 4 నుంచి 6 వరకూ పెంచటంవల్ల ప్రతిపక్ష సభ్యులు కూడా ఎన్నికకావటానికి వీలువుంటుంది.

"ఈ శాసనం ఏలాటి ప్రయోజనాన్ని ఉద్దేశించినట్లుగా కన్పించటంలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. దీనివల్ల కొందరికి ఉద్యోగాలు యివ్వుకోవచ్చు. ఈ విశ్వవిద్యాలయం వల్ల సంక్రమించబోయే ఆశయాలకు ఏలాటి ఆధారాలు కన్పించటంలేదు. విద్యా కార్యక్రమాలను జాతీయం చేయుటానికి ప్రభుత్వం వద్ద ధనంలేనపుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లు ఫలితంగా రూ. 90 లక్షల ఖర్చుకు పూనుకోవటం చాల విచారకరంగా వున్నది" అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

"విశ్వవిద్యాలయ స్థాపనకు అన్ని హంగులు వుండాలి. ఇట్లా వుండకుండా ఏ సంస్థగానీ బాగుపడదు. ప్రస్తుతం మనం హెచ్చుగా పరిశీలన కేంద్రాలు పెట్టుకొన్నాము. దీనివల్ల ప్రయోజనకర అంశాలు కొత్తగా ఎంతవరకు కనుగొంటున్నారు? వాస్తవిక ప్రయోజనాలు కన్పించనప్పుడు ఏలాటి కార్యక్రమం అయినా వృధా అనిపించుకొంటుంది" అని శ్రీ వావిలాల అన్నారు.

విశ్వవిద్యాలయ బిల్లు చాలకాలంగా ఆలోచించినదేనీ, దానివల్ల రాష్ట్ర వ్యవసాయ ప్రపంచ స్వరూపమే మారగలదని శ్రీ అక్కినేని వాసుదేవరావు (కాం) అన్నారు. ఉద్యోగుల సర్వీసు నిబంధనలు కొంత మార్పుతూ హెచ్చుగా పని చేయగలవారికి ప్రోత్సాహకర వాతావరణం ఏర్పాటు చెయాలని శ్రీ వాసుదేవరావు సూచించారు.

ఢిల్లీ, డిసెంబరు 5— కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షను పెంపుదల వలన నాలుగున్నర కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా రాజ్యసభలో తెలియజేశారు.

"పెన్షన్ పుచ్చుకుంటున్న వారి ఇబ్బందుల దృష్ట్యా ఈ హెచ్చింపు జరిగింది" అని ఆమె అన్నారు.

అమ్మకం నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా "లారీ ఏ. డి. ఇ. 1576" (ఫోర్డు 1942 మోడలు) ఈ డిపార్టుమెంటుకు చెందినది బహిరంగ వేలములో అసిస్టెంటు ఇంజనీర్ — హైవేస్, ట్రాన్సుపోర్టు అండ్ మెషినరీ సబ్ డివిజన్, రాజమండ్రి వారిచే 30—12—63 ఉ. 11 గం. కు రాజమండ్రి, టి. అండ్ ఎం. సబ్ డివిజన్, హైవేస్, అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసు ఆవరణలో (పేపర్ మిల్లు సమీపమున) అమ్మబడును.

సర్కారుపాట లారీకి రు. 500— లతో ప్రారంభింపబడును. పాట పెట్టదలచినవారు రు. 125— అసిస్టెంట్ ఇంజనీర్, హైవేస్ వద్ద వేలంలో పాల్గొనేముందు డిపాజిట్ చేయవలెను. గెలుపొందని పాటదారుల డిపాజిట్టు వేలం అయిపోయిన వెంటనే వాపసు చేయబడును.

సదరు లారీని పై ఆవరణలో ఆఫీసు రోజులలో ఉ. 7—30 గం. నుంచి 11—30 గం. వరకును, మ. 1 గం. నుంచి సా. 5 గం. వరకును బహిరంగంగా తనిఖీ చూచుకొనవచ్చును.

గెలుపొందిన పాటదారు వెంటనే పాట మొత్తములో 25 పర్సెంట్ సొమ్ము చెల్లించి మిగతా పైకము అమ్మకం ఖాయపరచిన 30 రోజులలో చెల్లించవలెను. సదరు విషయము ఆతనికి తెలియజేయబడును.

ఇతర వేలం షరతులు Appendix X of A.P.W.D. code రాజమండ్రి టి.అండ్ ఎం. సబ్—డివిజన్, హైవేస్, అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసులోని నోటీసు బోర్డుమీద చూచుకొనవచ్చును.

"లారీ ఏ.డి.ఇ., 1576 ఫోర్డు 1942 మోడల్"

డివిజనల్ ఇంజనీర్ (హైవేస్),
టి. అండ్ ఎం. డివిజన్, విజయవాడ.
Ad|1777|63-1

ప్రణాళికలకు ఆదాయం మధ్యతరగతినుండి సేకరణ

'యూనిట్' నిధి ఏర్పాటుపై లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5— **పంచవర్ష ప్రణాళికల నిర్వహణకు వలసిన పెట్టుబడులు ఎక్కువగా మధ్యతరగతి, తక్కువ తరగతి ఆదాయాలు కలవారినుండి సేకరించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో ప్రస్తావించారు. ప్రభుత్వ రంగంలో యూనిట్ నిధుల ఏర్పాటుపై బిల్లు ప్రతిపాదిస్తూ శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు:**

"జీవన ప్రమాణాలు పెరుగుతున్న ఈ తరుణంలో పొదుపు ఉద్యమ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక కోణాలనుండి పరిశీలించి, అనేక మార్గాలను అనుసరించవలసి ఉన్నది. అందుకు మధ్య, కనిష్ఠ తరగతులవారికి యూనిట్ నిధిలో వాటాలు ఏర్పరచుకోవటం ఒక ఉత్తమమార్గం. ఏండ్లు గడచిన కొలదీ దీని ఫలితాలు తెలుస్తాయి.

"పారిశ్రామిక, ఇతర ఆస్తిసంబంధమైన హక్కులను విస్తృతం చేయదలచిన దేశాలలో, ప్రజల జీవన ప్రమాణం పెచ్చుపెరిగిపోతూ, రక్షణ పత్రాలను, ఋణపత్రాలను ప్రజలు కొనలేక, వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టలేక, పారిశ్రామిక సంస్థలలో భాగస్థులుకాలేక పోయినప్పుడు ఈ యూనిట్ నిధులలో వాటాలు సంపాదించడం ఉత్తమం. ఈ నిధిపైన వచ్చే ఆదాయం క్రమంగా వాటాదార్లకు పంపిణీ జరుగుతుంది. తక్కువ వాటాలు ఉన్నవారికి కూడా పూర్తి రక్షణ ఉంటుంది. అధిసత్యం సక్రమమైనది గనుక ఈ నిధుల ద్వారా ఏటా నూరుకోట్ల రూపాయలైనా రావడానికి అవకాశం ఉన్నది.

"పేరు వ్యాపారం అంటూ ఉన్నది. పెద్ద పెట్టుబడులతో చేయడానికి. కాని మధ్యమ, కనిష్ఠ వర్గాల ప్రజలకు దానిలో ఆసక్తిలేదు. దాని నిర్వాహకులు ఎద్దులు, ఎలుగుబంట్లలా ప్రవర్తిస్తారు.

"ఇప్పుడు చిన్న మొత్తాలు పెట్టుబడి పెట్టే వారిసంఖ్య పెరుగుతూ ఉంది. అది మంచిదే. అదే సంతృప్తికరం అనుకో నిక్కలేదు. యూనిట్ నిధులను స్థాపించటంలో ఆశయాలు అనేకం, పైగా వైవిధ్యం కలవి. ముఖ్యంగా తక్కువ ఆదాయం వారిచేత పెట్టుబడి పెట్టించడమే దీని లక్ష్యం. వాణిజ్య రంగంలో ఈ పెట్టుబడులను ప్రోత్సహించడానికి బొత్తిగా వీల్లేదు.

"ప్రస్తుతం మన దేశ పరిస్థితుల దృష్ట్యా అనేక వ్యాపార సంస్థలకు అవకాశం లేదు. ప్రభుత్వంచే ఏర్పడే యూనిట్‌నిధి సంస్థలను వ్యక్తుల పరం చేయటం జరగదు. ఏవో బంహీనమైన సంస్థల చేతుల్లో పెట్టి ప్రయోజనం లేదు. ఒకవేళ అలాంటి ప్రైవేటుసంస్థలు ఉంటే అవి ప్రభుత్వం ఆజమాయిషీ క్రింద ఉంటాయి. పన్నుల మినహాయింపుమాత్రం జరుగుతుంది.

"సంస్థ రూపురేఖల్ని క్రమంగా మార్పులు తీసుకురావడం జరుగుతుంది. వాటాదార్లు అంతా సమావేశమై డైరెక్టర్లను ఎన్నుకునే అవకాశం ఉండదు గనుక, సంస్థ నిర్వాహకులే ఆ బాధ్యత ప్రస్తుతానికి వహిస్తారు. క్రమంగా పటిష్ఠమైన ప్రతినిధుల సంఘాన్ని ఏర్పరచడానికి అవకాశం ఉంటుంది.

"వాటాదార్లే ప్రతినిధులను నిర్ణయిస్తారు. ప్రభుత్వం కొంతకాలంపాటు ఈ యూనిట్ నిధి సంస్థ నిర్వహణను పరిశీలిస్తుంది. తరువాత తగు చర్యలు తీసుకొని, ప్రతినిధులతో సంఘాన్ని ఏర్పరుస్తుంది. ఈ సంస్థవల్ల మధ్య, కనిష్ఠ తరగతి ప్రజలు పరిశ్రమలలో భాగస్థులు కావడానికి చక్కని అవకాశం ఏర్పడుతుంది."

శ్రీ ఆర్. ఉమానాథ్ (కమ్యూనిస్టు-మద్రాస్) ఈ యూనిట్ నిధుల వ్యవహారం పెద్ద పెద్ద వ్యాపారులు పెట్టుబడులు సేకరించి, లాభాలు సంపాదించడానికి వేస్తున్న ఎత్తు. మధ్య, కనిష్ఠ వర్గాల వారికి అవకాశం అంటూ బిల్లు ప్రతిపాదన ఉపన్యాసాలు మంచుతెరవలె వాస్తవాన్ని కప్పివేసే ఎత్తు. బిల్లు ప్రకారం చూస్తే మధ్యతరగతి, తక్కువ తరగతి వారేకాదు ఎవరైనా వాటాలు తీసుకోవచ్చు. ఎవ్వరైనా తీసుకోవచ్చు. ఈ సంస్థ నిర్వహణ పెద్ద వ్యాపారుల మిత్రులకు దక్కుతుంది. అదీ పెట్టుబడిదార్ల పేరుతో, పెద్ద పెట్టుబడుల పేరుతో జరుగుతుంది. సంస్థలో ప్రభుత్వ ప్రతినిధులు ఉన్నా వాటి వ్యాపారం విషయం తెలియక పోవటంతో వారేమీచేయలేరు. ఒకసారి సంస్థ ప్రారంభమైతే ప్రభుత్వం నాలుగు సంవత్సరాల దాకా ఏ మార్పులూ చేయలేదు.

"ఈ పెట్టుబడులు దేశసౌభాగ్యానికి ఉపకరిస్తే మంచిదే. కానీ పెద్ద వ్యాపారులకు సహకరిస్తుందనేదే అనుమానం. బిల్లును చూస్తుంటే అది చిరకాలం అలాగే ఉంటుందని అనిపించదు."

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాం. రాజస్థాన్): "ఈ యూనిట్ సంస్థ, తొలిగా మధ్య తరగతి, తక్కువ తరగతి వారికి పెట్టుబడులకు అవకాశం కలిగిస్తుంది. దానిద్వారా దేశ సౌభాగ్యంలో భాగస్థులు కాగలరు. పెట్టుబడులను సక్రమంగా వినియోగిస్తారు గనుక నష్టం ప్రసక్తి లేదు. వాణిజ్య రంగంలో ఇలాంటి యూనిట్ సంస్థలకు అవకాశం కల్పించకూడదు. కనీసం ప్రస్తుతానికి అవకాశం ఇవ్వకూడదు. బిల్లు అంచనాల ప్రకారం లోపరహితంగా ఉన్నది పైగా రిజర్వుబ్యాంకు ఆధ్వర్యంలో ఉంటుంది గనుక ప్రమాదం లేదు. ఈ పెట్టుబడులు పారిశ్రామిక కార్యనిర్వహణకు ఉపయోగించక పోయినా అవసరమైనప్పుడు బ్యాంకు నిల్వలకు గానైనా ఉపయోగిస్తాయి."

శ్రీ మసాని: "నిజాయితీ లేని మంత్రుల చేతులలో ఈ పెట్టుబడులు పడి అవినీతికి, ఆశ్రయింపుకు చక్కగా అవకాశం యిస్తాయి ఇది ఒక మంచి యోచనకు చెడ్డ పంథా గనుక వచ్చే ఏడు ఫిబ్రవరి 29 వరకూ అభిప్రాయానికి పంచిపెట్టడం మంచిది."

శ్రీ ఎ. శంకర్‌ఆల్వా (కాం. మైసూరు): ఈ నూతన సంస్థ ప్రారంభించిన తర్వాత ఇతర వాణిజ్య సంస్థలలో పెట్టుబడులు పెట్టరాదనే నిషేధం లేదు గనుక, దీన్ని కాదనడానికి వీల్లేదు. ఎవరైనా తనకు ఇష్టం అయిన సంస్థలో పెట్టుబడి పెట్టుకోవచ్చు. పెట్టుబడి పెట్టిన సొమ్ములో వెయ్యి రూపాయలవరకు ఆదాయపు పన్ను మినహాయింపుతున్నది. అంటే ఇతరుల పేర్లతోనూ ఒక వ్యక్తి వాటాలు కొనవచ్చు.

శ్రీమతి శారదా ముఖర్జీ (కాం. మహారాష్ట్ర): ఈ సంస్థ ప్రజాభిమానం పొందాలంటే మొదట్లో పెట్టుబడి పెట్టడానికి, తిరిగి తీసుకోడానికి సులువుగా ఉండాలి. బ్యాంకుల్లో కట్టడానికి వీలుగా, తిరిగి తీసుకోడానికి తేలిక పద్ధతులు అవసరం. బంగారం, నగల కన్నా ఇది పెట్టుబడికి చక్కని అవకాశం. ఆరంభంలో పెద్ద పెట్టుబడి ఉండాలి. ఎక్కువమంది వెంటనే తిరిగి తీసుకుంటే వ్యాపారం నష్టపోగూడదు.

శ్రీ యు. ఎం. త్రివేది (జనసంఘంనాయకుడు):—ఈ ప్రతిపాదనను ఆదిలోనే త్రుంచివేయాలి. దీనివల్ల కొన్నివర్గాల ప్రజల జీవనావకాశాలకు నష్టం వాటిల్లుతుందని నా వూహ. మాకు గుజరాతీలో ఒక సామెత ఉన్నది. 'ప్రభుత్వం బనియా అయితే తక్షణం కుక్కల పాలవుతుంది' అని. ప్రభుత్వంఎక్కువగా వాణిజ్యానికి ప్రాధాన్యత ఇవ్వటం మంచిది కాదు.

క్రొత్త వ్యాపార సంస్థను ప్రారంభించడం అంటే బంగారు గుడ్లు పెట్టే బాతును చంపడం. ఒక్క కలం విసురుతో ఆదాయపు పన్నును రద్దుచేసుకుంటున్నారు. స్టాక్‌ఎక్స్‌చేంజ్ సంస్థలు ఇక ఆదాయం పన్నులు చెల్లించ పనసరంఉండదు. దీనివల్ల లాభం ఉంటుందని అనుకోను. ప్రభుత్వం లోటును ఈ రూపంతో పూరించ ప్రయత్నిస్తోంది. పన్నుల పద్ధతినే ప్రభుత్వం రద్దు చేయ తలచినప్పుడు దీనివల్ల కొన్ని పన్నులు ఉత్పత్తి అవుతాయి. పైగా ఇది కాంగ్రెసువారు వోట్లు సంపాదించడానికి వేస్తున్న మరొక ఎత్తుగడ. జీవిత భీమాసంస్థ ద్వారా చాలామందిని ఆకట్టుకోవటం జరిగింది. ఈ కొత్త సంస్థపై రిజర్వు బ్యాంకు ఆధిపత్యం ఉంటే అది మహా స్టేట్ బ్యాంకు అవుతుంది.

టోకు చిల్లర వ్యాపారుల లాభాలు

(1 వ పేజీ తరువాయి)

ఉద్దేశంతో ఈ ఆయుధాలను ఉపయోగించడానికై కజ్జాకు కాలు దువ్వుతున్నారని అభిజ్ఞులు తెలిపారు

ఇరుగు పొరుగు రాజ్యాలకు భారతదేశంవల్ల ప్రమాదం?

కొలంబో, డిసెంబరు 5—తన సింహళ పర్యటనలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేతో జరిపే సంప్రదింపులలో "భారతదేశానికి పాశ్చాత్య ఆయుధ సహాయం—దాని వల్ల పాకిస్తాన్ సింహళాలతో సహా ఇరుగు పొరుగు రాజ్యాలకు ఏర్పడగల ప్రమాదావకాశాలు" అనే అంశం ముఖ్యమైనదిగా ఉంటుందని ఇక్కడి దౌత్య వర్గాల వారు భావిస్తున్నట్లు "అబ్జర్వర్" అనే సింహళ వార్తాపత్రిక నిన్న తెలియజేసింది.

ఈ అంశాన్ని గురించి శ్రీ ఆయూబ్‌ఖాన్ శ్రీమతి బండారనాయకేతో ప్రారంభించే చర్చలను కొనసాగించడానికై శ్రీ ఆయూబ్ స్వదేశానికి తిరిగి వెళ్ళిన పిమ్మటకూడా వారివెంట వచ్చే విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో మాత్రం ఇంకా కొంతకాలం ఇక్కడనే ఉంటారని ఇక్కడి దౌత్యవర్గాల వారు సూచిస్తున్నట్లు కూడా ఈ పత్రిక వ్రాసింది.

ఇది కాకుండా శ్రీ ఆయూబ్‌ఖాన్ శ్రీమతి సిరిమావో బండారనాయకేతో జరిపే చర్చలలో రెండవ బాండుంగ్ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదన కూడా ఉంటుందనీ, దీన్ని చైనా ఇండొనీషియా, కాంబోడియా, పాకిస్తాన్, బర్మా బలపరుస్తున్నాయనీ ఈ పత్రిక వ్రాసింది.

నాగర్ కర్నూలులో కలప దొంగరవాణా

పోలీసు జవాను హత్య

హైదరాబాదు, డిసెంబరు 4—మహబూబ్‌నగర్ జిల్లా నాగర్ కర్నూలు అడవి ప్రాంతంలో కాపలావున్న ఒక పోలీసుజవాను పై అడవులలోని కలప దొంగరవాణా చేస్తున్న లారీగుద్దుకొని పైగా వెళ్ళిపోయినందున, పై జవాను మరణించినట్లు హైదరాబాదుకు అందినవార్తలవల్ల తెలుస్తున్నది.

పై లారీని నిలపడానికి పోలీసు జవాను ప్రయత్నించాడని, లారీ డ్రైవరు జవాను హెచ్చరికను ఖాతరు చేయలేదని, ఈ కారణంగా లారీ జవానుకు గుద్దుకొని, తర్వాత మరొక చెట్టుకు ఢీకొని నిలిచిపోయింది.

ఈ ప్రమాద ఫలితంగా లారీ డ్రైవరును అరెస్టు చేశారు.

3 వ ప్రణాళిక సరిగ్గా అమలు జరగటంలేదు

ఉద్యోగుల వైఖరులపై కాంగ్రెసు పార్లమెంటరీ సభ్యుల విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 5— **ఇంతవరకూ తృతీయ ప్రణాళిక అమలుచేస్తున్న విధానం ఏ మాత్రం తృప్తికరంగా లేదనీ, "ప్రభుత్వోద్యోగుల వైఖరి" దుర్భరంగా ఉందనీ నిన్న జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల సమావేశంలో అనేకులు తీవ్రంగా విమర్శించారు.**

తృతీయ ప్రణాళిక నిర్వహణపై ప్రణాళికా సంఘ 'మధ్యకాల'నివేదికను కాంగ్రెసు పార్లమెంటరీ పక్ష సభ్యుల సమావేశంలో చర్చించటంలో నివేదిక అంశాలపై ప్రణాళికా నిర్వహణలపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

శ్రీ హనుమంతయ్య ప్రణాళికా నిర్వహణ లోపాలకు ప్రధాని నెహ్రూ కేంద్ర మంత్రివర్గం కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని పట్టుబట్టినట్లు తెలుస్తున్నది.

నిన్నటి సమావేశానికి ప్రధాని నెహ్రూ హాజరుకాలేదు (జోర్డాన్‌రాజు స్వాగతం సన్మానంలో నిన్న నెహ్రూ నిమగ్నులయి ఉన్నారు) శ్రీ నెహ్రూ సలహానంతో, శాసన సభాపక్ష ఉపనాయకుడు శ్రీ కె. సి. రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ హనుమంతయ్య ఇంకా ఇలా అన్నట్లు తెలుస్తోన్నది.

ఈనాడు ప్రధాని నెహ్రూకు కాంగ్రెసు పార్టీ ఇచ్చినంత సంపూర్ణ అధికారం ఏ నాయకుడూ ఎక్కడా ఏ నాడూ అనుభవించి ఉండలేదు. ప్రణాళికా విజయానికి కీర్తి ప్రతిష్ఠలన్నీ తనదిగా ఆయన చెప్పుకో గలిగేటట్లయితే ప్రణాళికలోపాల బాధ్యత కూడా స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలి.

ప్రభుత్వోద్యోగులవల్ల దోషమేమీ లేదని, పద్ధతులే మరీ పురాతనంగా ఉన్నవనీ ప్రధాని నెహ్రూ నిన్న చేసిన ప్రకటనతో నేను ఏకీభవించను, ఉద్యోగాలలో ఉన్న మనుష్యులు మంచివారైతే, పరిపాలన పద్ధతికూడా ఆదే సక్రమంగా సర్దుబాటులయి ముందుకు కదులుతుంది.

ప్రణాళికా సంఘంలో కేవలం అనుభవవృద్ధులైన పెద్ద మంత్రులు మాత్రమే ఉండాలి. అలాచేస్తే ప్రణాళికా సంఘానికీ, మంత్రులనూ విడివిడిగా బాధ్యతలు విభజించటం జరుగదు. నిర్వహణలోపాల బాధ్యత ఎవరిదో వెంటనే నిరయించాలి. లోపం ఉన్న ఉద్యోగులనూ, అసమర్థులనూ వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలి. ప్రణాళికా సంఘ కార్యదర్శులకూ, మంత్రివర్గ కార్యదర్శులకూ మధ్య సమన్వయం కుదర్చాలి" అని శ్రీ హనుమంతయ్య అన్నారు.

పార్లమెంటరీ కాంగ్రెసు పక్ష కోశాధికారి శ్రీ రామేశ్వర్‌తాంతియా, చెరకు గడల ధర మణుగుకు రెండు రూపాయలకు స్థిరీకరించాలని సూచించారు.

ప్రణాళికలో జల విద్యుదుత్పత్తి నీటి కాపారుదల పథకాలలో అనుకొన్న ఇరవై విషయాలలో పదింటిలో లక్ష్య సాధన జరగనే లేదని శ్రీ రామేశ్వరతాంతియా విమర్శించారు.

డా. ఎం. ఎం. సిద్ధూ పార్టీలో "మేధావుల సంస్థ" నొకదానిని ఏర్పరచాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగవర్గం వ్యవహార వైఖరులను తీవ్రంగా విమర్శిస్తూ, ఇంత మంది "నిపుణుల" సంఘాల సలహా నిర్వహణలలో అసలు లోపం ఎక్కడున్నదో నిర్ణయించటం చాల కష్టంగా ఉందని అన్నారు. ప్రభుత్వం కార్యాలయాలను, కార్యాలయాధికారులను ఉద్యోగులను, లెక్కలేకుండా పెంచుకుంటూ పోతున్నదనీ, ఒకరికి ఒకరికీ సమన్వయం లేకుండా పోయిందనీ డా. సిద్ధూ విమర్శించారు.

అసలు ప్రభుత్వం లెక్కలు నిజాయితీగా ఉన్నవా అని డా. సిద్ధూ ప్రశ్నించారు. ప్రణాళిక పట్ల ప్రజల ఉత్సాహం ఆనాటి కానాటికీ లేతబట్టుతోందని సిద్ధూ విమర్శించారు. జిల్లా స్థాయిలలో వాస్తవానికి ప్రణాళిక అమలు అనేదీ లేకుండా పోయిందని అన్నారు.

సమావేశం గంటన్నరకుపైగా జరిగిన అనంతరం, శ్రీ కె. సి. రెడ్డి "ఈ చర్చలు ప్రధాని నెహ్రూ, తదితర మంత్రులు కూడా ఉన్నప్పుడు జరగటం మంచిదని సమావేశం ముగించారు.

రేపు [illegible], తిరిగి సభ్యులు సమావేశమయి ప్రణాళిక మధ్యకాల నివేదికపై పరిశీలనలు సాగిస్తారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

పంచాయతీ సమితి కార్యాలయము, నిడదవోలు, కొవ్వూరు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా.

20—12—63 సాయంకాలము 4 గంటల వరకు పైన ఉదహరించిన కార్యాలయములో ఈ దిగువ ఉదహరించిన పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆరోజు సాయంకాలం 4—15 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. సకాలమున రాని టెండర్లు, ధరావతు కట్టని టెండర్లు అంగీకరించబడవు. టెండరు షెడ్యూలు పై కార్యాలయమునందు 10—12—63 నుండి 19—12—63 వరకు అమ్మబడును ప్రథమ ధరావతు సొమ్ము నిడదవోలు పంచాయతీ సమితి నిధికి జమకట్టవలెను వివరములు ఆఫీసు పనిచేయు కాలములో సమితి ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

సమిశ్రగూడెం గ్రామములో పంచాయతీ సమితి ఆఫీసుభవనమునకు ఇంప్రూవ్‌మెంట్స్ చేయుట.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 2—02
ప్రథమ ధరావతుసొమ్ము రు 145—00.
పని పూర్తిచేయు కాలము : 2 నెలలు

(సం) ఎన్. వి. ఎన్. సూర్యనారాయణరాజు,
బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసర్,
నిడదవోలు.

తిమ్మసముద్రం పంచాయతీ

ఒంగోలు తాలూకా, తిమ్మసముద్రం పంచాయతీ తాలూకు రోడ్లు రిపేరు చేయుట, మరియు గ్రావెల్, మెటల్‌రోడ్లు నిర్మించుటకు సీలువేయబడిన టెండర్లు 16—12—63 తేదీ సాయంత్రం 3—00 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేక వారి అధికారము పొందినవారిచే అందుకొని, వచ్చిన టెండర్లు అదే దినము సాయంత్రం 3—30 గంటలకు పరిశీలింపబడును.

కావలసిన యితర వివరములు, టెండరు షరతులు పంచాయతీ ఆఫీసునందు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేట్సు విలువ మొత్తం రు. 12,320 డిపాజిట్టు ప్రతి రు. 100 లు, లేక అందలి భాగమునకు రు. 5 లు చొప్పున చెల్లించవలెను.

(సం) కె. సోమయ్య. బి.ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సహకార మార్కెటింగ్ సంఘము గార్ల, తాలూకా ఇల్లెందు, జిల్లా ఖమ్మం ధాన్యము నిలువచేయు గోడౌను నిర్మించుటకు సీలువేసిన టెండర్లు 20—12—63 తేదీ సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి. అప్రూవ్ కాబడిన ఎస్టిమేటు రు. 23,100— చెల్లించవలసిన ప్రారంభ డిపాజిట్ రు. 577—50. అప్రూవ్ కాబడిన ప్లాను ప్రకారము నిర్మాణము 31—3—64 తేదీలోపల పూర్తికావలెను. టెండరు ఫారములు 15—12—63 తేదీ నుండి సంఘకార్యాలయము పనిచేయు వేళలందు రు. 10— చెల్లించి పొందగలరు. టెండర్లు 20—12—63 వ తేదీ సాయంత్రము 3—30 గంటలకు సంఘ కార్యాలయమందు తెరువబడును. టెండరు అంగీకరించు అధికారము సంఘ కార్యదర్శిగారికి కలదు. ఇతర వివరములు సంఘ కార్యాలయము పనిచేయు కాలమందు తెలిసికొనగలరు.

గార్ల, (సం) కె. ప్రేమయ్య.
1—12—63. కార్యదర్శి.

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి:
Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

ఏజెంట్లు కావలెను

ప్లాస్టిక్, ఇత్తడి పేరు బోర్డులకు ఆర్డర్లు సంపాదించుటకు ఏజెంట్లు కావలెను.
ఏ. సి ఇండస్ట్రీస్,
హైదరాబాద్—20.

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500— వరకు రాబడి. బహుమతులు అదనం. శాంపిల్లు ఉచితం.
JINDALS, LUDHIANA

వేలం అమ్మకము

ఉత్తర ఆర్కాటుజిల్లా, వాలాజా తాలూకా, కాట్పూర్ మదండకుప్పంలో ఫలవృక్షములు, బిల్డింగులు, నంజభూములు వగైరాలతో విలువైన తోపు, షుమారు 96 ఎకరముల వైశాల్యపుది తోపువద్ద 14—12—63 ఉ 11 గం లకు వేలం వేయబడును. మర్రేస్, మద్రాసు—1

టెండరు నోటీసు

శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానము, కసాపురం, గుత్తితాలూకా, అనంతపురం జిల్లా.

కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానమునకు రిజర్వాయరు, స్నానగదులు, కొళాయిలు, వగైరా కట్టుటకు పూర్తి పనికి సీల్డు టెండర్లు కోరడమైనది. పై పూర్తి పనికి శ్రీ డిప్యూటీ కమీషనరు వారినుండి రూ. 8700/- శాంక్షన్ కాబడినది. సీల్డు టెండర్లు దేవస్థానం ఆఫీసులో 15—12—'63వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా, టెండరు నిబంధనల మేరకు చేరవలెను. ఎస్టిమేటు ప్లాను, టెండరు నిబంధనలను గురించిన వివరములు మా ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును. అప్రూవయిన టెండరుదారు రూ. 500/- డిపాజిట్టుకట్టి, టెండరు షరతులకు లోబడి పని ప్రారంభించవలెను. ప్రతి టెండరు రూ. 25— దేవస్థానమునకు రుసుము చెల్లించిన రసీదుతో జతపరచి పంపవలెను. సదరు రుసుము వాపసు చేయబడదు.

(సం) జి. కె. శ్రీనివాసమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
కసాపురం, 24—11—'63.

ప్రకటన

యావన్మంది ఆర్యవైశ్యులకు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 5-12-63 నుండి 11—12—63 తేదీవరకు శ్రీ శివనామ సప్తాహ మహోత్సవము పుట్టపర్తి శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయిబాబాగారి అధ్యక్షతన అఖిల భారత శ్రీశైలక్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రము, హెడ్ ఆఫీసు, కంభం, యొక్క మేనేజింగ్ కమిటీ వారిచే జరుపబడునని ప్రచురించియున్నారు. సదరు సప్తాహము సందర్శించు ఆర్యవైశ్య బహుజన యాత్రికుల భోజనములకు తగిన ఫండు మా వద్ద లేనందువల్ల 4—12—63 నుండి 12—12—63 వరకు మా అన్నసత్రము ఆపివేయబడును.

ఇట్లు,
శ్రీశైలక్షేత్ర నగర ఆల్ ఇండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘము,
శ్రీశైలము, ఆఫీసు: తర్లుపాడు.

పుస్తకములు

రు. 50/- లకు ట్రాన్సిస్టర్

తయారుచేయు పద్ధతిని, రేడియో ఇంజనీరింగ్ పూర్తి కోర్సును నేర్చుకొనండి. 600 పటములు వెల రు. 10/— వి. పి. పోస్టేజి రు. 2—
Rajco (A.P.) Box 1494, Delhi.

టెండరు కాల్ నోటీసు

నం. 1803 :— చిత్రకొండ, బలిమెలా డాం ప్రాజెక్టు పర్మనెంటు కాలనీలో క్వార్టర్సు నిర్మాణమునకు, దరిమిలా పి. డబ్ల్యు. ఫారం ఎఫ్. 2 లో డ్రా చేయబడు డిప్యూటీ కాల్ నోటీసు కనుగుణంగా, క్రింది పనులకు దిగువ సంతకందారుచే 19-12-63 మ. 3 గం. వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. వివరములు దిగువ తెలిపిన ప్రకారం ఆయా పనుల కెదుట యివ్వబడినవి. (ఏ) అంచనా ఖరీదు (బి) ధరావతు సొమ్ము (సి) కంట్రాక్టర్ల తరగతి (డి) పూర్తిచేయవలసిన తేది. టెండర్లు అదేరోజు మ. 3—30 గం. కు దిగువ సంతకందారు ఆఫీసులో హాజరైన టెండరుదారుల లేదా అధికారము పొందిన వారి ఏజంట్ల సమక్షమున తెరవబడును.

మొత్తముల షెడ్యూలు పెట్టు 1 కి రు. 5— (అయిదు) 1—12—63 లగాయితు ఆఫీసు వేళలలో చెల్లించి (వాపసు చేయబడదు.) దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

దిగువ సంతకందారు పేర సక్రమంగా తనఖాపెట్టిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికేట్ రూపేణా ధరావతు సొమ్ము జతపరచని టెండర్లు అంగీకరించబడవు

ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకు దిగువ సంతకందారుకు హక్కుకలదు.

పనుల జాబితా

ఇ-టైపు క్వార్టర్సు నిర్మాణము

1. 5 బ్లాకులు ఒక్కొకటి 15 క్వార్టర్సు (ఏ) రు. 1,50,000 (బి) రు. 1500 (సి) ఏ. (డి) ఆరునెలలు.
2. 5 బ్లాకులు ఒక్కొకటి 15 క్వార్టర్సు (ఏ) రు. 1,50.000 (బి) రు. 1500 (సి) ఏ, (డి) ఆరునెలలు.
3. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
4. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
5. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
6. 2 బ్లాకులు ఒక్కొకటి 12 క్వార్టర్సు (ఏ) రు. 48,000 (బి) రు. 480 (సి) సి, (డి) నాలుగునెలలు.
7. 2 బ్లాకులు ఒక్కొకటి 10 క్వార్టర్సు (ఏ) రు. 40,000 (బి) రు. 400 (సి) సి (డి) నాలుగునెలలు.

డి. టైపు క్వార్టర్సు నిర్మాణము

1. 3 బ్లాకులు ఒక్కొకటి 8 క్వార్టర్సు (ఏ) రు. 91,200 (బి) రు. 912 (సి) బి (డి) ఆరునెలలు.
2. 2 బ్లాకులు ఒక్కొకటి 8 క్వార్టర్సు (ఏ) రు. 60,800 (బి) రు. 608 (సి) బి, (డి) ఆరునెలలు.
3. 2 బ్లాకులు ఒక్కొకటి 6 క్వార్టర్సు (ఏ) రు. 45,600 (బి) రు. 456 (సి) సి, (డి) నాలుగునెలలు.
4. 2 బ్లాకులు ఒక్కొకటి 6 క్వార్టర్సు (ఏ) రు. 45,600 (బి) రు. 456 (సి) సి (డి) నాలుగునెలలు.

ఎం. సి. తిరునారాయణ.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి. డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు.

అమెరికా భారత నౌకా వాణిజ్యం

ఫ్రైట్ ధరలపై నౌకల యజమానుల చర్చలు

న్యూయార్కు, డిసెంబరు 5—అమెరికా భారతదేశాల నౌకా యజమానులు, నౌకా వాణిజ్య రవాణా చార్జీల విషయం చర్చ ఇక్కడ [illegible] జరిపారు. [illegible] వివరాలు తెలియలేదు. అమెరికా నౌకా రవాణా చార్జీల [illegible] అమెరికా "రవాణా చార్జీల" [illegible] వ్యాపారంలో చార్జీలను స్థిరీకరించడానికి [illegible] ప్రయత్నిస్తున్నట్లు [illegible].)

వివాహం

చిత్తూరు వాస్తవ్యులు శ్రీ ఎం. రాజగోపాలు నాయుడు కుమారుడు చిరంజీవి ఆర్. జయగోపాలుకు, ఘనకసాళెం వాస్తవ్యులు శ్రీ దూరం రంగయ్య కుమార్తె సౌభాగ్యవతి అనసూయకు తిరుచానూరులో వివాహం జరిగింది.

చైనా ప్రధాని కిచ్చిన అనుమతికి ఆఫ్రికా దేశాల మైత్రి హేతువు

లోక్‌సభలో విమర్శలపై నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5—"చైనా ప్రధాని భారతదేశంగుండా ప్రయాణం చేయడానికి అనుమతించడం, ఆఫ్రికా దేశాలతో మైత్రిలో భారతదేశం చైనాను సంతృప్తిపరచడానికి చేసే ప్రయత్నమని" స్వతంత్ర సభ్యుడు శ్రీ కపూర్ సింగ్ చేసిన విమర్శను ఖండించారు.

ప్రధాని ఇంకా ఇలా అన్నారు: "చైనా ప్రధాని తమదేశాలలో పర్యటించవలెనని ఆఫ్రికా దేశాల నాయకులు ఆహ్వానించారు. వారి విమానం భారతదేశం గుండా ప్రయాణం చేయడానికి అనుమతించకపోతే ఆఫ్రికా దేశాలు మనల్ని అపార్థం చేసుకునే అవకాశం ఉన్నది.

"అంతర్జాతీయ ఆచార ప్రకారం ఏ దేశం వెళ్లనైనా ప్రయాణం చేసే విమానాలు కస్టమ్స్ విమానాశ్రయంలో దిగడానికి అభ్యంతరం ఉండకూడదు.

"చైనా ఉపప్రధాని విమానం డిసెంబరు 10న, ప్రధాని విమానం ఆ తర్వాత రంగూన్ నుండి కరాచీ వెళ్ళి కైరో వెళతాయి."

పది సంవత్సరాలలో రెట్టింపు విద్యార్థులు

ఢిల్లీ, డిసెంబరు 5—1951 సంవత్సరంలో ఆరు, తొమ్మిది వయస్సుల విద్యార్థుల సంఖ్య 1,83,84,921 ఉండగా, అందులో బాలురు 1,21,02,269, బాలికలు 62,32,652 అని విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా లోక్‌సభలో సమాధానంగా చెప్పారు. 1961 లో 6—9 సంవత్సరాల విద్యార్థుల సంఖ్య 3,98,72,412. అందులో బాలురు 2,03,77,591, బాలికలు 1,94,94,421.

అఖిల భారత ప్రభుత్వపు రిజిస్ట్రేషన్
ట్రేడ్ మార్కులు
డిజైన్లు, పేటెంట్లు, కాపీరైట్లు
భారతదేశంలోనూ, ప్రపంచంలో అంతటా కూడా
గవర్నమెంటు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుల ఏజెంటు
వివరములు ఉచితము
ఎల్. ఆర్. స్వామి
తేనాంపేట, మద్రాసు-18.
దయచేసి ఉత్తరప్రత్యుత్తరాలు ఆంగ్లంలో

"S R M T"
ప్రాడక్ట్సు
లారీలకు, బస్సులకు మన్నికకు మేలైనవి
మాన్యుఫాక్చరర్స్:
శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ.



భారత రష్యా ప్రజల స్నేహ సహకారాల అభివృద్ధి

శాయశక్తులా కృషి చేస్తానని నెహ్రూకు కృశ్చేవ్ సందేశం

ఢిల్లీ, డిసెంబరు 5—

భారత రష్యా ప్రజల స్నేహ సహకారాలను దృఢతరం చేయడానికై తాను సాధ్యమైన కృషి నంతటినీ చేస్తానని రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ తెలియజేశారు.

రష్యాలో అక్టోబరు విప్లవ సందర్భంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ పంపిన శుభాకాంక్షల సందేశానికి సమాధానమిస్తూ శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇలా తెలియజేశారు: "మహత్తరమైన అక్టోబరు సోషలిస్టు విప్లవం 46 వ వార్షికోత్సవం సందర్భంలో భారత ప్రభుత్వంలోని మీరూ మీ సహచరులూ పంపిన శుభాకాంక్షలకుగాను నేను మీకు మా హృదయపూర్వకమైన ధన్యవాదా లర్పిస్తున్నాను. భారత రష్యా ప్రజల సంబంధాలను అభివృద్ధి చేయాలన్న మీ అభిలాషను మేము చాలా గౌరవిస్తున్నాము. భారత రష్యా ప్రజల స్నేహ సహకారాలను దృఢతరం చేయడానికై నామటుకు నేను శాయశక్తులా కృషిచేస్తాను. మీకు ఆయురారోగ్యాలు భారత ప్రజలకు సంతోష సౌభాగ్యాలు కలగాలని నేను ఆకాంక్షిస్తున్నాను."

శ్రీ పి. చంద్రారెడ్డి

హైదరాబాదు, డిసెంబరు 5— ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి నేడు పూరి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వాల్తేరు వెళ్ళారు. అక్కడ డిసెంబరు 7న జరిగే ఆంధ్రా యూనివర్సిటీ స్నాతకోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు. తిరిగి డిసెంబరు 8 పూరీ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి మర్నాడు రాజధానికి తిరిగి వస్తారు.



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

త్రాగి తందనాలాడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టరు అరెస్టు

తిరువనంతపురం, డిసెంబరు 6— సాయుధ పోలీసుదళ శాఖకు చెందిన ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరును మద్యపాన నేరంపై గత ఆదివారం నాడు ఇచట అరెస్టుచేశారు. నగరం శివారులో కొందరు త్రాగి అల్లరి చేస్తున్నారని వార్త రాగానే సాయుధ పోలీసుదళం ఒకటి అక్కడికి వెళ్లి చూడగా సర్కిల్ ఇన్‌స్పెక్టరే స్వయంగా త్రాగి రోడ్డుపై అల్లరి చేయటం కనబడింది. వెంటనే అతన్ని అరెస్టుచేశారు. తర్వాత జామీనుపై విడుదల చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరుపై కేసు నమోదు చేశారు.

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802623

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

మావో సేటుంగ్—'అరిగిపోయిన చెప్పు' —కృశ్చేవ్ నిర్వచనం

పారిస్, డిసెంబరు 6—చైనా కమ్యూనిస్టు నాయకుడు మావోసేటుంగ్ అరిగిపోయిన పాతచెప్పువంటివాడని 1960లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వర్ణించినట్లు సింహళకమ్యూనిస్టుపార్టీ నాయకులు పది మంది, నేడు పారిస్ చేరిన ఒక '[illegible]' ప్రకటించారు. మాస్కో వార్సా సంధి సందర్భంలో 1960 ఫిబ్రవరి 4న ఒక విందులో కృశ్చేవ్ ఇలా అన్నారని వీరు తెలిపారు. "వృద్ధుడైనా జ్ఞానంలేనివాడు మావోసేటుంగ్—మూలపారవేయడానికి తప్ప పనికిరాని పాత కాలిజోళ్ళను స్ఫురణకు తెస్తాడు" అని కృశ్చేవ్ అన్నారట.

సంపుటి: 26 — సంచిక: 330 ★ చిత్తూరు: శనివారం 7-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

అధికార వికేంద్రీకరణంవల్ల సంఘంలో వివిధ విచ్ఛిన్న శక్తుల ప్రకోపం

స్థానిక సంస్థల్లో అవాంఛిత ముఠా రాజకీయాలు ప్రబలగలవని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

పంచాయతీస్థాయిలో ఎన్నికలు ఏకగ్రీవంగా లేవని విచారం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, డిసెంబరు 6—

"స్థానిక సంస్థలకు అధికారాలు హెచ్చుగా పెరిగిన కొద్దీ అధికార ప్రాబల్యంకొరకు ముఠా రాజకీయాలు పెరిగే దురవకాశం చాల ఉన్నదని ఒప్పుకోక తప్పదు. సంఘంలో వివిధ వర్గాలలో ఉన్న సామరస్యం ఇందువల్ల విచ్ఛిన్నమైపోగలదు. పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం నేడు పెద్ద సమస్యగా తయారయింది" అని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిచట అన్నారు.

ఆంధ్రరాష్ట్రంనుండి సైన్యంలో చేరేవారి సంఖ్య చాలా తక్కువగా ఉండటం మరొక విషాదకరమైన విషయం అని కూడా శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

'రాజకీయాలు' అన్న మాటలే చాలా విస్మ[illegible]కొనేందుకు వీలుందని శ్రీ సంజీవ[illegible]

[illegible]లు అన్న మాటకు మంచి అర్థమే ఉన్నాయన్నాను. కాని [illegible] రాజకీయాలు [illegible] బాధ్యతాయుత [illegible] వ్యవహారాలను [illegible] స్థాయిలోగాని పక్కకు నెట్టివేయటం జరుగుతుందో, అప్పుడు చెడుగే ప్రస్ఫుటమయి పరిస్థితులను చక్కబెట్టుకోవలసిన అవసరం ఏర్పడుతుంది" అని శ్రీ సంజీవరెడ్డి "అధికార వికేంద్రీకరణంపై" వ్యాఖ్యానిస్తూ అన్నారు.

"ఇటీవల అధికార వికేంద్రీకరణం గూర్చి బహుభంగుల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పల్లెటసీమకు కూడా ప్రజాస్వామ్యాన్ని విస్తరింపచేయటంలో అధికార వికేంద్రీకరణంలో మంచితోపాటు చెడు కూడా పెద్ద పెట్టున గ్రామసీమలకు విస్తరింపగలదని కొన్ని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.

"అంటే ప్రజాస్వామ్యం పల్లెటి ప్రజలకు విస్తరింపచేయాలనే ప్రాథమిక సూత్రాన్ని విమర్శిస్తున్నారనుకోవద్దు. అధికార వికేంద్రీకరణం కేవలం పరిపూర్ణమైనది కాదని, లోపాలు ఉన్నవని నేనూ ఒప్పుకొంటాను కాని ఈవిధానం జీవిత యథార్థ్యాలను గుర్తించి ఎదుర్కోటానికి చూచేది తప్ప కేవలం అవాంఛిత విషయాలను కప్పదాటుగా కన్ను మూసుకుని దాటివేసేది కాదు. వివిధ మానవ వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలుంటవనేది ప్రత్యక్ష సత్యం ప్రజాస్వామ్య విధానంలో ఈ విభిన్న అభిప్రాయాల చర్చలలో నిగ్గుతేలి బయల్పడిన నిర్ణయాలు, సంఘ సామూహిక విజ్ఞానానికి కొలబద్దలై నిలుస్తాయి.

"పంచాయతీలు సామరస్యంతో వ్యవహరించటానికి ప్రోత్సహించాలంటే, ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపిన పంచాయతీల నిధులకు సొమ్ము మంజూర్లు చేయటం ఒక పద్ధతి అని అనుకొన్నాం అయితే ఈ విషయంలో ఇంకా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నాం" అని శ్రీ సంజీవరెడ్డి జాగ్రత్త తెలిపారు.

చిన్ననీటివనరుల ప్రాముఖ్యం

ముఖ్యమంత్రి చిన్ననీటి వనరులకు గల ప్రాముఖ్యాన్ని వక్కిచెప్పారు. ప్రస్తుత ఆహార ఉత్పత్తులను అధికంగా పెంపు చేసుకోటానికి శీఘ్రమార్గం చిన్ననీటి వనరుల పెంపకమేనని అన్నారు ఏటివల్ల బీదకారు రైతులకు చాలా ప్రయోజనం కూడా కల్గుతుందని అన్నారు

మూడవ ప్రణాళికలో చిన్ననీటి వనరులకు మొదట రు 18—26 కోట్లు కేటాయించుకొన్నది, తర్వాత రు 28.26 కోట రు పెంచుకొన్నామని ముఖ్యమంత్రి వివరించారు

పథకం ఆలోచించుకోటంలో కూడా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రాంతీయ, మాండలిక దృష్ట్యా కూడా సమంగా చిన్ననీటివనరు ప్రాజెక్టులు అందుబాటు అయేలా తయారు చేసుకొన్నామని కూడా మంత్రి వివరించారు మైనర్ ఇరిగేషన్ పథకాలలో మరొక ముఖ్యాంశం, వీటి నిర్వహణలో ప్రజలు పాల్గొనటానికి ఇచ్చిన అధికావకాశమని మంత్రి వివరించారు పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలు, ఆయకట్టుదారులు చిన్ననీటి వనరుల నిర్మాణ స్థలిలో ఎక్కువగా పాల్గొనేందుకు ప్రత్యేకావకాశాలు కల్పించినట్లు శ్రీ సంజీవరెడ్డి వివరించారు ఈ సంవత్సరంలో ఈ పద్దుల క్రింద రు 4.15 కోట్లు ఖర్చు-చేసుకొనే అవకాశం ఉన్నదని, దీనిని పూర్తిగా వినియోగించుకొనే నిమిత్తం పనులు తొందరగా జరిగేందుకు, కచేరీ కలాపాల జాప్యం ఇందులో చాల తగ్గించి వేస్తున్నామనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు

భూసారం అధికం చేసుకోటంలో ఆధునిక పరిశోధనలు జరిపించటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం చాల ఉత్సాహంతో ఉందని ముఖ్యమంత్రి అన్నారు తుంగభద్ర ప్రాజెక్టువద్ద ఎమ్మిగనూరులో ఆరున్నర లక్షల రూపాయల ఖర్చుతో ఒకపరిశోధనశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇయ్యటం ఈ ఉద్దేశంతోనే అని వివరించారు ఇందులో లక్షరూపాయలు స్థలం ఖరీదు క్రింద, కొందరు సాంకేతిక సిబ్బందికి భత్యాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు తెలిపారు

నాగళ్లకు బదులుగా చిన్నట్రాక్టర్లువాడటం రైతులకు అలవాటు చేసేందుకు తగిన ప్రోత్సాహం ఇయ్యటానికి కూడా అధికోత్పత్తి పథకానుగుణంగా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. స్థానికంగా చిన్నట్రాక్టర్లు తయారుచేసే కంపెనీలకు లైసెన్సులు ఇవ్వామని, హైదరాబాద్‌లో ఒక కంపెనీ 4 హెచ్.పి. బలంగల చిన్నట్రాక్టర్లు తయారు చేస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి

"మన ప్రభుత్వ ఉద్యోగులలో ఉద్యోగాలలో ఉన్న అవినీతి ప్రమాణం మొత్తంగా మన గుణగణాలను ప్రతిబింబించేదిగా ఉంటూ, మనలో ఎంత అవినీతి ఉంటే వారలలోనూ అంతే అవినీతి అదే శాతంలో ఉండటం జరుగుతుంది ఉద్యోగులు, సామాన్య పౌరులు అందరం కూడా కలిసికట్టుగా ఈ దుర్నీతిని నిర్మూ

(మిగత 2 వ పేజీలో)

బుధవారంనాడు ప్రధాని నెహ్రూతో జోర్డాన్‌రాజు హుస్సేన్, సంభాషణలు జరిపి, నెహ్రూ ఇంట అల్పాహారవిందు ఆరగించిన సందర్భంలో చిత్రం

కైరాన్‌పై విచారణలో ప్రజల తోడ్పాటు

శ్రీ దాస్ నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, డిసెంబరు 6—పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై ఆరోపణల విచారణ సందర్భంగా సతమకు సహాయ పడ[illegible]ందని ప్రజలను ఆహ్వానించేందుకు విచార[illegible] శ్రీ దాస్ నిశ్చయించారు.

విచారణలో శ్రద్ధాసక్తులు కలిగినవారు అందరు ప్రమాణబద్ధంగా యథార్థ విషయాల ప్రకటనలతో ముందుకు రావలెనని కోరే నిమిత్తం విచారణాధికారి ఒక ప్రకటన జారీ చేస్తారు.

అలాంటివారు డిసెంబరు 18 తేది లోగా ప్రమాణ పత్రాలు దాఖలు చేయవలసి ఉన్నది.

సాక్ష్యం నమోదుచేసుకునే నిమిత్తం డిసెంబరు 29 నుండి శ్రీ దాస్ విచారణ సమావేశాలు జరుపుతారు. పంజాబ్ ప్రతిపక్షాలు సమర్పించిన వినతి పత్రంలోని ఆరోపణలపై దర్యాప్తు జరుగుతుంది

నిర్దుష్ట ఆరోపణలకు మద్దతుగా ప్రమాణ పత్రాలు దాఖలుచేసేవారు వాటి ప్రతులను వినతిపత్రం సమర్పించిన వారితరపు న్యాయవాదికి శ్రీ కైరాన్ న్యాయవాదికి కూడా పంపవలెనని ఆదేశిస్తారు.

వినతి పత్రం సమర్పించిన వారితరపున శ్రీ వేదవ్యాస్, శ్రీ కైరాన్ తరపున శ్రీ జైగోపాల్‌సేఠి న్యాయవాదులుగా పనిచేస్తున్నారు.

నిర్దేశించిన నమూనా ప్రకారం లేని ప్రమాణ పత్రాలు, 18 తేది తర్వాత అందే ప్రమాణ పత్రాలు స్వీకరించరు.

సాక్ష్యం ఇవ్వదలచుకున్నవారు పంజాబ్ ప్రభుత్వోద్యోగులు ఆయన పక్షంలో, వారు వారి సమాచారం ఎచ్చటనుండి పొందినదీ వెల్లడించవలసిన పనిలేదు. కాని అందుకు సంబంధించిన ఫైలు సంఖ్యను మాత్రం సూచించవలసి ఉంటుంది.

మద్యపాననిషేధ విధానంలో మార్పులు

త్వరలో వెల్లడి: మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రకటన

బొంబాయి, డిసెంబరు 6—రాష్ట్రప్రభుత్వం మద్యపాననిషేధ విధానంలో కొన్ని మార్పులను సుమారు నెల రోజుల్లోగా ప్రకటిస్తామని మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్ నాయక్ నిన్న చెప్పారు.

ప్రజలు వాటిని హర్షిస్తారని తను ఆశిస్తున్నట్లు కూడా చెప్పారు.

నిన్న మధ్యాహ్నం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మీదట శ్రీ నాయక్ తొలిసారిగా పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కాని రాష్ట్రంలో మద్యపాననిషేధం రద్దు చేయాలని తన ప్రభుత్వం ఆలోచించడంలేదని స్పష్టం చేశారు.

ఆ విషయమై ఏదో ఒక రకమైన మ[illegible] సిద్ధాంతం సృష్టించడం ప్రభుత్వ అభిమతం కాదని, క్రియాత్మకంగా ఉండాలని చెప్పారు.

శ్రీ నాయక్ ఇంకా యిలా చెప్పారు:

దాదాపు 7,8 నెలల్ క్రిందట మద్యపాననిషేధ సమస్యలను పరిశీలించేందుకు కొందరు పెద్దలతో కూడిన ఒక సంఘం నియమించడం జరిగింది. వారు ప్రభుత్వానికి ఏకగ్రీవ నివేదిక ఒకటి సమర్పించారు. ప్రభుత్వం దానిని పరిశీలిస్తున్నది, చర్చిస్తున్నది. త్వరలో వెల్లడించబోయే నిర్ణయం బహుజనులకు — అందరికీ కాకపోయినప్పటికీ— ఇష్టంగా ఉంటుందని భావిస్తున్నాను.

మద్యనిషేధ విధానంలో ప్రభుత్వం తలపెట్టిన మార్పులను గురించి ప్రధానితో సంప్రదించారా అని విలేఖరులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పూర్తిగా అవసరమైనప్పుడు సలహా పడుతామని చెప్పారు.

విధానంలో సడలింపు ఉంటుందా అని ప్రశ్నించగా, కొన్ని మార్పులు ఉంటాయని శ్రీ నాయక్ చెప్పారు. వాటిని ప్రజలు హర్షిస్తారని తను ఆశిస్తున్నట్లు కూడా పేర్కొన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, మార్పుల ప్రకటనకు నెల రోజులకన్నా ఎక్కువ కాలం పట్టదని తను భావిస్తున్నట్లు చెప్పారు.

సాధ్యమైన ఎడల శాసన సభ మరుసటి సమావేశంలో మార్పులు ప్రకటించడం జరుగుతుందని శ్రీ నాయక్ చెప్పినట్లు 'ఆంధ్రప్రభ' ప్రతినిధి వ్రాస్తున్నారు.

ఆఫ్రో ఆసియా ఆర్థిక సమావేశం

నూతన అధ్యక్షుడుగా శ్రీ గులాంమహమ్మద్ ఎన్నిక

కరాచీ, డిసెంబరు 6—ఆఫ్రికా, ఆసియా దేశాల ఆర్థిక సంస్థ నాల్గవ సమావేశంతో నేడు సభా వ్యవహారం ప్రారంభించి నూతన అధ్యక్షునిగా పాకిస్తాన్ సభ్యుడు శ్రీ గులాం మహమ్మద్‌ను ఎన్నుకొన్నారు. మాలీ, జపాన్ ప్రతినిధులను ప్రథమ, ద్వితీయ ఉపాధ్యక్షులుగా కూడా నేటి సమావేశంలో ఎన్నుకొన్నారు.

శ్రీగుల్‌మహమ్మద్‌పేరును పూర్వ అధ్యక్షుడు శ్రీ ఎస్ పి జైన్ (భారతదేశ ప్రతినిధి) ప్రతిపాదించగా ఇండోనేషియా సభ్యులు బలపరిచారు.

శ్రీ గుల్‌మహమ్మద్ పాక్ వాణిజ్యమండలి అధ్యక్షులు ఇంతవరకూ ఆసియాఫ్రికా ఆర్థిక సభలో ఉపాధ్యక్షులుగా ఉంటూ వచ్చారు కార్యదర్శి శ్రీ ముహమ్మద్ అలీ (అరబ్ రిపబ్లిక్) పదవీకాలంకూడా మరి నాలు సంవత్సరాలు పొడిగించారు.

నేపాల్ సరిహద్దున శకటాల తనిఖీ

బైరాగ్నియా (బీహార్), డిసెంబరు 6—తనిఖీ అధికారుల అనుమతి లేకుండా ఆహార పదార్థాల శకటాలుగానీ, మరే విధమైన శకటాలుకానీ, నేపాల్ ప్రవేశించ రాదని, నేపాల్ ప్రభుత్వం కట్టడి చేసింది.

నవంబరు 26 నుండి నేపాల్ ప్రవేశించే శకటాలకు తనిఖీ అధికారుల అనుమతి కావలసి వస్తున్నది. తిరిగి భారత భూభాగంలోకి వచ్చేటప్పుడు ఆ అనుమతి పత్రం వారికి ఇచ్చివేయాలి. దీనివల్ల నేపాల్ వచ్చిపోయే ఆహార శకటాలను పరీక్షించటమేనని అధికారులు అంటున్నారు. లోగడ తనిఖీ అధికారికి డబ్బు చెల్లిస్తే అనుమతి లభించేది. ఇప్పుడు నిత్యం తనిఖీ చేయించవలసి వస్తున్నది.

లెవల్ క్రాసింగులవద్ద ప్రమాదాలు

లోక్‌సభలో రైల్వేల ఉపమంత్రి జవాబుకు సభ్యుల అసంతృప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, డిసెంబరు 6—

నిన్న విజయవాడ సమీపంలో రైలు—లారీ ఢీ కొట్టిన ప్రమాదాన్ని గురించి నేడు లోక్‌సభలో ఆగ్రహపూరితంగా అడిగిన ప్రశ్నలనుబట్టి, ఆ ప్రమాదానికి రైల్వేం మంత్రిని బాధ్యుడుగా నిర్ణయించేందుకు ప్రభుత్వ పక్ష, ప్రతిపక్ష సభ్యులు కూడా మొగ్గుగా ఉన్నట్లు వెల్లడి అయింది.

లెవల్‌క్రాసింగుల వద్ద మనుషులను కాపలా పెట్టేందుకు అయ్యే బ్రహ్మాండమైన ఖర్చును రాష్ట్రాల సహకారం లేకుండా కేంద్రంభరించలేదని రైల్వేల ఉపమంత్రి పాతపాట పల్లించినప్పుడు సభ్యులు ఆగ్రహం చెందినట్లు కనుపించారు.

"ఇలాంటివి (ప్రమాదాలు) సందర్భవశాత్తు జరిగే హత్యలని ప్రభుత్వం గ్రహించదా? ధనాభావం సాకుతో ప్రభుత్వం ఎంతకాలం చూపెట్టుతుంది" అని స్వతంత్రపార్టీసభ్యుడు శ్రీ కపూర్‌సింగ్ ప్రశ్నించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నిప్పటి ప్రమాదాన్ని శ్రీ ఆర్. ఎస్. పాండే (జనసంఘం) రైల్వేల మంత్రి దృష్టికి తీసుకుని రావడం ద్వారా ఆ విషయం సభలో చర్చకు వచ్చింది.

రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి యథార్థస్థితిని వివరిస్తూ ఒక సంగ్రహ ప్రకటన చేశారు. మరణించినవారి కుటుంబాలకు రు. 500 చొప్పున, గాయపడిన వారికి రు. 200 చొప్పున ఉచిత ధన సహాయం చెల్లించేందుకు దక్షిణ రైల్వే ఏర్పాట్లుచేసినట్లు చెప్పారు. ఆ ప్రమాదాన్ని గురించి ఉన్న

(మిగత 2 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఏమిటండీ ... యీ హడావుడీ? చెప్పా చెయ్యకుండా అబ్బాయి పెళ్ళి గానీ...'

'కాదు కాదు! మొన్న అబ్బాయికి జబ్బు చేసినప్పుడు వైద్యం కోసం విదేశాలకి వెళ్ళి వచ్చాడు! సరే, సన్మానం చేద్దాం అంటే... చేయిస్తున్నా!!...'

తిరుపతి దేవస్థానం కొత్త అధ్యక్షుడు

హైదరాబాదు, డిసెంబరు 6—ఆంధ్రప్రదేశ ప్రభుత్వం శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షులుగా, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును కొత్తగా నియమించి ఉన్నది.

బోర్డు యితరసభ్యులు:—శ్రీయుతులు పి. సంగింనాయుడు యం. ఎల్. ఏ. (శ్రీకాకుళం), కె. వెంకటశెట్టి (కర్నూలు), సి. దాస్ యం. పి. (చిత్తూరు), సాగి సూర్యనారాయణరాజు, (విశాఖపట్నం), వై. ఆదినారాయణరెడ్డి (కడప), కే. ఎస్. నారాయణ యం. ఎల్. ఏ. (సికిందరాబాద్) టి. పి. జగన్నాథం (బొలారం), భగవాన్ దాస్ గోయంకా (మద్రాసు), జే. వి. సోమయాజులు (మద్రాసు), శ్రీమతి ఎస్. ఎల్. దేవి యం. ఎల్. ఏ. (మెదక్).

ప్రధాని నెహ్రూ బొంబాయి ఆగమనం

బొంబాయి, డిసెంబరు 6—నేడు ప్రధాని నెహ్రూ ప్రత్యేక విమానంలో బొంబాయి చేరుకున్నారు. నగరంలో ఒక రోజు మాత్రం ఉంటారు. శాంతాక్రుజ విమానాశ్రయంలో ప్రధాని విమానం బయటకు రాగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు. శ్రీ నెహ్రూ ప్రతిగా చేయి ఊపారు. శ్రీ నెహ్రూతోపాటు సమాచారమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా కూడా ఉన్నారు. గవర్నర్ శ్రీ హెచ్. కె. చైనానీ, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రధానికి స్వాగతం చెప్పారు. బొంబాయి మేయర్ శ్రీ బందూక్‌వాలా, షరీఫ్ శ్రీ రామప్రసాద్‌ఖండేల్‌వాల్ వారికి పుష్పమాలలు వేశారు. మిగిలిన రాష్ట్ర మంత్రులు, ఉన్నతోద్యోగులు, ఫిలింప్రతినిధులు పలువురు విమానాశ్రయానికి హాజరైనారు.

భారతదేశంతో స్నేహం అభివృద్ధిపరచుకొంటాం

సిక్కిం రాజపదవి స్వీకరించగానే శ్రీ తొండప్‌నంగ్యాల్ ప్రకటన

గాంగ్‌టక్, డిసెంబరు 6—

"మా దేశాన్ని మేము అభివృద్ధిపరచుకొని బలపరచుకోటంద్వారా భారతదేశంతో మాకు గల పూర్వ మైత్రీ సంబంధాలను కూడా ఇతోధికంగా బలపరచుకొంటాం" అని శ్రీ తొండప్‌నంగ్యాల్ నిన్న సిక్కిం రాజపదవి అలంకరించిన వెంటనే ప్రకటించారు.

శ్రీ తొండప్ నంగ్యాల్ వయస్సు 40 సంవత్సరాలు. సిక్కిం పాలించిన నంగ్యాల్ రాజ వంశంలో వీరు 12 వ రాజు. తండ్రి శ్రీ తషీనంగ్యాల్ కలకత్తాలో డిసెంబరు 2 న కాలధర్మంచెందటంతో శ్రీ తొండప్‌ను నిన్న సిక్కిం రాజుగా ప్రకటించారు.

మహారాజుగా శ్రీ నంగ్యాల్ ప్రకటితులు కాగానే, సిక్కిం భూటాన్‌లలో భారత రాజకీయాధికారి శ్రీ ఇంద్రజిత్ బహదూర్ మహారాజును సందర్శించి అభినందించారు.

మహారాజా తోషే మృతికి ఇంకా అంత్యక్రియలు జరుపవలసి ఉన్నందున పట్టాభిషేక మహోత్సవమంటూ ఏదీ ఆడంబరంగా జరుగలేదు. మహారాజుగా శ్రీ తొండప్ నంగ్యాల్‌ను

(మిగతా 2 వ పేజీలో)

ప్రణాళికాకాలంలో పెరిగినది ధరలు-పన్నులు మాత్రమే

లోక్‌సభలో శ్రీ మసానీ విమర్శ: లక్ష్యసిద్ధిపై మంత్రి శ్రీ భగత్ ఆశాభావం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, డిసెంబరు 6—

మూడో ప్రణాళిక నిర్వహణను గురించి మధ్యకాల అంచనాపై నిన్న లోక్‌సభలో సుదీర్ఘచర్చ ప్రారంభమైనప్పుడు ప్రణాళికా సంఘాన్ని ప్రశంసిస్తూ ఒక్కరూ ఒక్క మాటకూడా చెప్పలేదు.

సభవారు రెండు బిల్లులను ఆమోదించిన మీదట, చర్చకు 2 గంటల వ్యవధి కూడా లభించలేదు. కాని, ప్రసిద్ధ కాంగ్రెస్ వాది డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ మూడో ప్రణాళికా విజయాల పట్ల స్తిమితభావం వహించడం లేదని చాటేందుకు ఈ స్వల్ప వ్యవధి సరిపోయింది.

చర్చ ప్రారంభించిన స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ, అంచనా నివేదికను నిరంతరంగా సాగుతున్న ఘోర పరాజయ చిత్రణగా పేర్కొన్నారు. మరొక ప్రభుత్వం అయితే అలాంటి నివేదికను రాజీనామా లేఖ జతపర్చకుండా ఏ పార్లమెంటుకైనా సమర్పించగలిగి వుండేదా అని తను ఆశ్చర్యపడుతున్నట్లు కూడా చెప్పారు.

శ్రీ మసానీ విమర్శ అనుకున్న ప్రకారమే సాగింది. కాని ఎంతో నేర్పుతో ఆయన విమర్శించారు. పురోభివృద్ధి ఏమీలేకపోవడం అటుంచి, పెరుగుతున్న జనాభా దృష్ట్యా భారత జాతి వెనక్కు నడుస్తున్నదని చూపేందుకు ఆయన సంఖ్యా వివరాలు సమీకరించి సిద్ధం చేసుకున్నారు. ప్రణాళికా కాలంలో వృద్ధి అయినవి ధరలు—పన్నులు—రెండు మాత్రమేనని శ్రీ మసానీ పేర్కొన్నారు.

అంతకు ముందు ప్రణాళికల సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ మాట్లాడుతూ, నిర్భయంగా మినహాయింపులు లేకుండా నిజ పరిస్థితులను తెలియపరిచేందుకు అంచనా నివేదికలో ప్రయత్నించినట్లు చెప్పారు. ఘోరంగా విఫలమైన విషయాలు కలవని, మూడో ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో సాధించిన ఫలితాలు సంతృప్తికర స్థాయికన్నా చాల తక్కువ అని పేర్కొన్నారు.

లోటుపాట్లకు కారణాలు

అభివృద్ధి పునాదిని విస్తృతం చేసేందుకు, పారిశ్రామిక—ఆర్థిక వ్యవస్థను బలీయం చేసేందుకు, గణనీయమైన శక్తి సృష్టించేందుకు చాల

(మిగత 2 వ పేజీలో)

వద్దుసుమా!

శత్రువు బలాన్ని తక్కువగా అంచనా వేయవద్దు.
చైనా సేనలు ఇంకా మన ఉత్తర సరిహద్దులో పెద్దపెట్టున
సమీకరింపబడి వున్నాయి. అప్రమత్తులై వుండండి.

మీ క్రమశిక్షణయే దేశానికి రక్షణ

DA 63/718

తప్పక వాడండి
సూర్యహాస్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కంపౌడరు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

రైసుమిల్లు అద్దెకు యివ్వబడును

తెనాలి నెహ్రూ రోడ్డులో గల "రత్నం రైసుమిల్లు" అద్దెకు యివ్వబడును.

వివరములకు:
పొత్తూరి వెంకటరత్నం,
డైమండ్‌హాల్, తెనాలి.

ఒంగోలు పశువులు, నెల్లూరు గొర్రెల వేలం నోటీసు

చింతలదేవి గవర్నమెంటు పశువుల ఫారము నకు చెందిన ఒంగోలు జాతి కోడెలు, ఎద్దులు, ఆవులు, పెయ్యలు సుమారు 98, మరియు నెల్లూరు గొర్రెలు సుమారు 236 కావలి పశువుల ఆస్పత్రి ఆవరణములో 14—12—63 శనివారం ఉదయం 11 గం.ల లగాయతు 3 రోజులు బహిరంగముగా వేలములో అమ్మబడును. సదరు వేలములో పాల్గొనదలచువారు వేలం షరతులను, తదితరవివరములను, సూపరింటెండెంట్ గవర్నమెంటు పశువుల ఫారము, చింతలదేవిపోస్టు, నెల్లూరుజిల్లావారికి వ్రాసి పొందవచ్చును.

ఒంగోలు ఆవులు	— 17
కోడెలు	— 24
పెయ్యలు	— 26
ఎద్దులు	— 4
పెయ్యదూడలు	— 12
కోడెదూడలు	— 15
	98

గోగినేని ఉమామహేశ్వరరావు,
సూపరింటెండెంట్,
గవర్నమెంటు పశువులఫారం, చింతలదేవి.

అమెరికా చక్కెర దిగుమతుల కోత

ఈ సంవత్సరం 15 లక్షల టన్నులు ఉంటుందని ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 6—1964 వ సంవత్సరంలో అమెరికాకు 98 లక్షల చిన్న టన్నుల చక్కెర అవసరమని తాము ప్రతిపాదించ నున్నట్లు అమెరికా వ్యవసాయశాఖ కార్యదర్శి (మంత్రి) శ్రీ ఆర్విల్లీ ఫ్రీమన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

1963 లో అమెరికా చక్కెర కోటా మొత్తం 104 లక్షల టన్నులుగా ఉండింది.

1964 లో కావలసిన చక్కెర కోటా 98 లక్షల టన్నులని డిసెంబరు 10 వ తామ అధికారరీత్యా ప్రకటించి, డిసెంబరు 16 లోగా ఆసక్తిగల వ్యక్తులు దీనిపై తమ వ్యాఖ్యానాలను వ్యవసాయశాఖకు సమర్పించవచ్చునని తెలియజేస్తామని శ్రీ ఫ్రీమన్ తమప్రకటనలో పేర్కొన్నారు.

1963 లో అమెరికా మొత్తం 46 లక్షల టన్నుల చక్కెరను దిగుమతి చేసుకొనడం జరిగిందనీ, అయితే 1964 లో అంత ఎక్కువగా దిగుమతి చేసుకొనవలసిన అవసరం ఉండదనీ తెలిపారు. 1964 లో "దాదాపు 31 లక్షల టన్నుల" చక్కెరను మాత్రమే దిగుమతి చేసుకొనడం జరుగుతుందని సూచించారు.

గుడిసె కాలి ఐదుగురు మరణం

ఖాగపూర్, డిసెంబరు 6—నాగపూర్‌లోని రామదాస్ పేటలో ఒక గుడిసెకు నిప్పంటుకుని నిమిషాలలో భస్మమైపోగా, అందులోని ఒక స్త్రీ, ఆమె నలుగురు బిడ్డలు కాలిపోయారు. ఆమె భర్తను, వాలుగేండ్ల మరొక బిడ్డను ఆసుపత్రిలో చేర్చారు.

ఆమె వంటచేస్తుండగా తాటాకుగోడకు నిప్పంటుకుని క్షణాలలో ఇల్లంతా వ్యాపించిందట. ఆమెభర్త ఎలాగో ఒక బిడ్డతో బయటపడగలిగాడట.

రామాయణ ఉపన్యాసాలు

చిత్తూరు, డిసెంబరు 6—చిత్తూరు జీవకారుణ్య అభ్యుదయ సమాజ కొత్త భవనంలో ఈ శుక్రవారంనుండి డిసెంబరు 14 వరకు శ్రీ ఏ. ఎ. పద్మనాభశర్మ రోజూ వాల్మీకి రామాయణం, కంబరామాయణాలపై ఉపన్యసిస్తున్నారు. శ్రీరామజననం, సీతాకల్యాణం, చిత్రకూటగమనం, పాదుకాపట్టాభిషేకం, శబరీ మోక్షం, వాలిమోక్షం, హనుమద్విజయం విభీషణశరణాగతి, శ్రీరామపట్టాభిషేకం,—అన్న విషయాలపై వరుసగా రోజు కొక ఉపన్యాసంలో రామాయణ అంతరార్థాలను వివరిస్తున్నారు.

శోభకృతునామ సంవత్సరం
విజ కార్తీక బహుళ సప్తమి
1963 డిసెంబరు 7, శనివారం
బహుళ సప్తమి: ప. 2—39 గం. వరకు
మఖ ప: 11—20 గం. వరకు
వర్జ్యం: రా. 7—46 ల 9—27 గం. వరకు

స్త్రీల ప్రతిపత్తి

ప్రాచీన ఆర్యమహాశయులు, ఋషులు విప్రులు బుద్ధుడూ మొదలైన వారు స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తినే ఎల్లప్పుడూ కల్పిస్తూ వచ్చారు. మతధర్మంలో లింగభేదాన్ని వారెన్నడూ పాటించలేదు. వేదాలలోనూ, ఉపనిషత్తులలోనూ స్త్రీలు మహోన్నత సత్యాలను బోధించిపురుషులతోపాటుగా భక్తి గౌరవాల నందుకొన్నారు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబరు 7, శనివారం

అపూర్వమైన హెచ్చరిక

దక్షిణాఫ్రికాకు ఏదేశమూ యిక మీద ఆయుధ సామగ్రిని సప్లయి చేయరాదంటూ మిత్ర రాజ్య సమితి భద్రతాసంఘం మొన్న ఏకగ్రీవంగా చేసిన హెచ్చరిక సమితి చరిత్రలో నిజంగా అపూర్వమే. జాతి విచక్షణ విధానాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం వదలుకొనేటట్టు చెయ్యడానికి భద్రతా సంఘం యింతటి తీవ్రచర్య లోగడ ఎన్నడూ గైకొని ఉండ లేదు.

సమితి భద్రతాసంఘం కార్య నిర్వాహకవర్గం వంటిది. ఇందలి శాశ్వత సభ్యులైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యాలు యిలాంటి విషయాలలో ఏకాభిప్రాయానికి సామాన్యంగా ఒక పట్టాన రావు. కాని, యిప్పుడు పైన చెప్పిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిందంటే దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానాన్ని తుదముట్టించడంపట్ల ఆయా రాజ్యాల కన్నింటికీ గల అభినివేశాని కది నిదర్శనం.

అయితే, బ్రిటన్, ఫ్రాన్సులు యీ తీర్మానాన్ని బలపరచడంలో కొంత సంకోచాన్ని వెలిబుచ్చక పోలేదు. దక్షిణాఫ్రికా ప్రభుత్వపు జాతి విచక్షణ విధానం అమలుకు వినియోగపడే ఆయుధ సామగ్రి సప్లయిని మాత్రం తాము చేయ నొల్లమని యీ రాజ్యాలు సూచించాయి. వాస్తవానికి యీవిధమైన మినహాయింపు చెయ్యడం బొత్తుగా అర్థరహితమే.

అమెరికాకుమాత్రం యిలాంటి సంకోచాలేమీలేవు. దక్షిణాఫ్రికాకు ఆయుధసామగ్రి సప్లైని పూర్తిగా విలిపివేయడంపట్ల అది ప్రత్యేక అభినివేశం చూపింది. బ్రిటన్, ఫ్రాన్సులకంటె కూడా అది దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఉన్న దని దీనినిబట్టి గ్రహించవచ్చు.

అయితే, తమ అంతరంగిక అభిప్రాయాలు ఎలాఉన్నా, నార్వే ప్రతిపాదించిన పై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడానికి మాత్రం బ్రిటన్, ఫ్రాన్సులు వెనుకాడలేదు. జాతి విచక్షణ విధానాన్ని వదలుకొనేటట్టుగా దక్షిణాఫ్రికాను వత్తిడి పెట్టడంలో యీ తీర్మానం ఎంత వరకు విజయం సాధించగల దనేది తరువాతి విషయం.

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు ప్రస్తుత ధోరణి చూస్తే యీ తీర్మానానికి తనంతటగా లొంగివస్తుందని తోచదు. ఆయుధసామగ్రి సప్లయిని నిషేధించడమేకాక, దక్షిణాఫ్రికాతో ఎట్టి వర్తకవ్యాపారాలనూ చేయకుండా యితరదేశాలు కట్టుకట్టే పర్యంతమూ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ప్రపంచాన్నంతనీ ధిక్కరించి జాతివిచక్షణ విధానాన్ని అమలుజరపడం ఎంత అపాయకరమో తెలిసిరాదు.

దక్షిణాఫ్రికాపై యిటువంటి ఆంక్షలే అవశ్యం విధించాలని ఆఫ్రికన్ రాజ్యాలన్నీ కోరుతున్నాయి. ప్రత్యేకాహ్వానంపై భద్రతా సంఘ చర్చలో పాల్గొన్న భారత ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ కూడా యీ అవసరాన్నే జ్ఞాపకం చేసింది. కాని, భద్రతా సంఘం యిప్పుడు అంత దూరంవరకూ పోగలిగిన స్థితిలో లేదు. ఏకగ్రీవంగా ఆమోదించబడినప్పుడే భద్రతాసంఘ తీర్మానానికి విలువ హెచ్చుతుంది గనుక, ప్రస్తుత పరిస్థితిలో ఆయుధసామగ్రి సరఫరాపై ఆంక్ష విధించినందుకే సంతోషించక తప్పదు.

జాతి విచక్షణ విధానాన్ని వ్యతిరేకించినందువల్ల ఖైదు చేయబడినవారి నందరినీ దక్షిణాఫ్రికా ప్రభుత్వం విడుదల చెయ్యాలని కూడా భద్రతా సంఘం తన తీర్మానంలో హెచ్చరిక చేసింది. దక్షిణాఫ్రికా సమస్యను శాంతిమార్గాన పరిష్కరించడం ఎంత వరకు సాధ్యమో పరిశీలించడాని కొక నిపుణుల సంఘాన్ని నియమించవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శిని కోరింది. కానీ, యిదంతా వట్టి కాలయాపనకు ఉపయోగపడేది మాత్రమే. ఇప్పటి తీర్మానం ఎట్టి ఫలితాలను సాధించగలిగిందో పరిశీలించి చూచుకొని యింకా తీవ్రతరమైన చర్యలకు భద్రతాసంఘం త్వరితగతిని పూనుకుంటేతప్ప దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానం అంతరించడం పొసగనేరదు.

ప్రణాళికాకాలంలో పెరిగినది ధరలు

(1 వ పేజీ తరువాయి)

కృషి జరిగింది. వాటి సంపూర్ణ ఫలితాలుముందు ముందు కాని సిద్ధించవు అని వివరించారు.

కలిగిన విఘాతాలు తాత్కాలికమైనవని, జాతీయంగా సర్వశక్తులు వినియోగించి కృషిచేసిన ఎడల ఆర్థికంగా మితమైన లక్ష్యాలను ఇప్పటికీ చాల వరకు సాధించవచ్చునని తను విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

కొన్ని రంగాలలో లోటుపాట్లకు గల కారణాలను స్థూలంగా క్రిందివిధంగా పేర్కొన్నారు:

ప్రకృతి ప్రాతికూల్యం, వ్యవసాయ రంగంలో తగిన పరిపాలనా సమన్వయ లోపం.

ప్రభుత్వ రంగంలోని కొన్ని పరిశ్రమల విషయంలో ముందుగా చాలినంత ప్రణాళికాఏర్పాట్లు లేకపోవడం, కొంత ఆశావాదంతో కూడిన ఆచరణ కార్యక్రమాల తయారీ.

ప్రణాళిక మొదటి ఏడాదిలో విదేశీమారకం పొందడంలో జరిగిన ఆలస్యం, పద్ధతుల లాంఛనాల వల్ల హామీ పొందిన విదేశీ మారకాన్ని సత్వరంగా వినియోగించడంలో ఆలస్యం. ఇతర కారణాలతోబాటు ఈ లక్షణాలు కూడా, ప్రభుత్వ రంగానికి కేటాయించిన అనేక పరిశ్రమల్లో లోటుపాట్లకు కారణమైనవి.

మరింత అనుకూల పరిస్థితులలో కూడా కొన్ని ప్రాజెక్టులు కార్యక్రమాలు ఫలప్రదం కావడానికి ఎక్కువ వ్యవధి అవసరమని గుర్తించాలి.

విదేశాంగ రక్షణ విధానాలలాగే....

శ్రీ మసానీ తన ప్రసంగంలో యిలాచెప్పారు: మూడో ప్రణాళిక గాథ అంతా లేనిపోని ఆలోచనలు, వృధాఖర్చు, మితిమీరిన జోక్యం, బూజుపట్టిన సిద్ధాంతాలు, దట్టమైన అసంతృప్తికి సంబంధించిన దశ. క్రిందటి ఏడాది ఈశాన్య సరిహద్దుల్లో ప్రభుత్వ విదేశాంగ, రక్షణ విధానాలు కూలిపోయినట్లే, ప్రభుత్వ ఆర్థిక విధానాలు కూడా ఘోరంగా విఫలమైనవి.

నా అభిప్రాయంలో ప్రణాళిక మానవ ప్రకృతికి, ఆర్థిక సూత్రాలకు వాస్తవాలకు విరుద్ధం కాబట్టి, దానిని అమలు జరపడం సాధ్యంకాదు కాబట్టి ప్రణాళిక పూర్తిగా రద్దుకావాలి. ప్రభుత్వం తన పెట్టుబడి దారీ తత్వాన్ని వదలి పెట్టనిదే ప్రజలకు కనీస జీవితావసరాలు సమకూర్చడం సాధ్యం కాదు.

ఏమైనప్పటికీ ఒక్క విషయంలో ప్రభుత్వాన్ని ప్రశంసించాలి. మధ్యకాల అంచనా నివేదిక నిజాయితీతో కూడిన పత్రం.

1960 లో కన్నా పేదరికం

డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ (కాంగ్రెస్) కూడా అదే విధంగా తన ప్రసంగం ప్రారంభించారు. మూడో ప్రణాళిక మధ్యంతరకాలంలో మన ప్రణాళికల పునాదులను విమర్శించడం అర్థంలేని పనిఅనిపేర్కొన్నారు. వివాదాలు సర్దుబాట్లు సూచించేందుకు వీలుగా ప్రభుత్వం లోపాలను ప్రకటించింది. ఆహార వస్త్రోత్పత్తులను రెట్టింపు చేయవలసి ఉన్నదనడంలో తగాదా లేదు.

మన జనాభాలో నూటికి 80 మంది ప్రజలు 1960 లో కన్నా మరింత బీదస్థితిలో ఉన్నారని అంచనా నివేదిక లెక్కలద్వారా ఋజువు చేసినందుకు డాక్టర్ మెహతాబ్ ఆందోళన వెల్లడించారు.

ప్రణాళికా సంఘంలో ఎవ్వరికీ భూసంస్కరణల పట్ల శ్రద్ధ లేదు. నిందను మరొకరిమీదకు చాలవరకు రాష్ట్రాలపైకి నెట్టడం 'యోజన' లోని ధోరణి. చిన్న చిన్న నీటి పారుదల వసతులపై ప్రణాళికా సంఘ వివరాలు తప్పు అయివుండాలి—ఎందువల్లనంటే అలాంటి వసతులను కాపాడేందుకు ప్రయత్నాలు జరగలేదని అన్నారు.

గోవా విషయంలో మార్పు మంచిదికాదు

మహారాష్ట్రలో లీనంగాని ప్రత్యేక రాష్ట్రంగాని కోరవద్దని శ్రీ నెహ్రూ ఎన్నికల సందేశం

పాంజిం, డిసెంబరు 6— "గోవాలో అభిప్రాయ భేదాల వల్ల మిగిలిన రాష్ట్రాలవలె పూర్తిగా భారతదేశంలో లీనం కావాలని అనుకోవడం ఇప్పుడు మంచిదికాదు. వలస పరిపాలన నుండి విముక్తిచెంది ఎంతో కాలం కాలేదు" అని ప్రధాని నెహ్రూ గోవా ఎన్నికల సందర్భంలో గోవాప్రజలకు సందేశం ఇచ్చారు. వచ్చే సోమవారం నుండి గోవాలో ఎన్నికలు జరగనున్నాయి.

శ్రీ నెహ్రూ సందేశంలో ఇలా చెప్పారు:— "భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలవలె గోవా కూడా ఐక్యత భావాన్ని పెంపొందించుకోవాలి. అదే ఇప్పటి పరిస్థితుల్లో అవసరం. బహుకాలంగా కొనసాగిన వలస ప్రభుత్వం నుండి విముక్తిపొందింది. ప్రజలకు ఇప్పుడు ఆత్మవిశ్వాసం కలగాలి. భారతీయులందరితోపాటు తామూ స్వతంత్రులమనే నమ్మిక కలగాలి.

"అందుకే భారత ప్రభుత్వం గోవా, డయ్యూ డామన్‌లను కేంద్ర పాలిత ప్రాంతంగా పరిగణించింది. అయినా ప్రత్యేక రాష్ట్రానికి కున్న అన్ని వసతులు వీటికీ ఉన్నాయి. కాక మరికొన్ని ప్రత్యేక వసతులు ఉన్నాయి.

"ప్రస్తుతం గోవాలో కొంత అలజడి ఉండుగాక! మహారాష్ట్రలో లీనం కావాలనే కోరికా ఉండవచ్చు. లేదా ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలనీ అనుకోవచ్చు, ఏమైనా ప్రస్తుత ఎన్నికలలో అవేవీ జరగడానికి వీల్లేదు. అలా మహారాష్ట్రలో కలవటమూ, లేక ప్రత్యేక రాష్ట్రంగా ఉండటమూ అన్నది గోవా ప్రజలే నిర్ణయించుకోవాలి. ఇప్పుడు దాన్నిగురించి వివాదపడటం గోవాకు మంచిది కాదు. ఏమైనా తమ భవిష్యత్తును నిర్ణయించుకోవలసింది గోవా ప్రజలే. ఆ అవకాశం వారికే ఇస్తున్నాం. అయితే ఆ శుభదినం వచ్చినప్పుడే నిర్ణయించడం మంచిది. ముందుగా తొందరపడితే అది గోవాకు చెడుపు కాగలదు.

"గోవాలో ఉన్న కొంకణి భాషను మరాఠీ భాషను అభివృద్ధి పరచడానికే ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆ రెండు భాషలకు గోవాలో ప్రాధాన్యం ఉన్నది. అందరూ కలిసి ఐకమత్యంతో సమష్టిగా కృషిచేస్తే అనతికాలంలో అభివృద్ధి సాధించవచ్చు. ఆ దీక్ష, పట్టుదల ప్రజలకు అవసరం. సంకల్పమే ఉంటే సాధించవచ్చు. ప్రజలు ఆశయ సాధన కృషి చేయాలి. మన స్వార్థంతో కృషిచేస్తే, అభివృద్ధి సాధ్యంకాదు.

"గోవాకు గొప్ప భవిష్యత్తు ఉన్నది. ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ముందడుగు వేయాలి. భారతతీరంలో ఒక మణిలా వెలగాలి.

"కాంగ్రెసు ఉన్నత ఆశయాలతో, గొప్ప ఆదర్శాలతో ఉన్న సంస్థ. మీరంతా కాంగ్రెసుకు వోటు వేయండి."

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

లించేందుకు ప్రయత్నిస్తే తప్ప ఇది తొలగటం కష్టం. ఈనాడు మనం అందరమూ కూడా అవినీతి కశ్మలంలో మునిగి ఉన్నామని నిందకు భాజనమైనవారమే" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

"ఉద్యోగులందరూ న్యాయంగా, నీతిగా వ్యవహరించాలనీ, అవినీతిపరులైన ఉద్యోగులను ఏరిపారవేయటంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలనీ కోరుతున్నాను. తమ క్రిందివారుగా నున్న జిల్లా అధికారులలో ప్రత్యేకంగా అవినీతి సందర్భాలు ఏమైనా తమ గమనికలోకివస్తే వెంటనే ప్రభుత్వానికి తెలియపరచవలసిందిగా జిల్లా కలెక్టర్లనందరినీ కోరి ఉన్నాను. జిల్లా అధికారులుగా తమ క్రింద పనిచేసేవారిపై కలెక్టర్లు కనుగలిగి ఉండవలసిన బాధ్యత వారిపై ఉండనే ఉన్నది" అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

సైన్య అవకాశాలు ఆంధ్రులు వినియోగించుకోటం లేదు

"ఆంధ్రులు కళ్లముందు దొర్లుకొంటూ పోతున్న అనేకావకాశాలను వినియోగించుకోకపోవటం శోచనీయమని శ్రీ సంజీవరెడ్డి విచారం వెలిబుచ్చారు". ఈనాడు వివిధ స్థాయిలలో అనేక ఉద్యోగ అవకాశాలున్నాయి. మన సైనికబల విస్తరణవల్ల, పారిశ్రామిక అభివృద్ధివల్ల ఎన్నో ఉద్యోగాలు కొత్తగా సృష్టి అవుతున్నాయి. వీటికి కావలసిందిగా జవాన్ని నిత్యం ఆహ్వానిస్తూనే ఉన్నారు. కాని ఈ ఉద్యోగాలకెక్కే వ్యక్తులే మనలో ఉండటంలేదు.

"మన రాష్ట్రంనుండి భారత సైన్యానికి, అనుబంధ సంస్థలకు ఎక్కువమంది డాక్టర్లను పంపగలిగామని సగర్వంగా చెప్పుకోగల్గుతున్నాను. అయినా నిపుణులకూ, నిపుణులు కానివారికీకూడా ఇంకాబోలెడు ఉద్యోగావకాశాలున్నాయి. ఆంధ్రలో ఈ ఉద్యోగాల విషయంలో ప్రజలు ఉత్సాహం చూపించటంలేదు.

హైదరాబాదులో సైనిక ఉద్యోగాలలో చేర్చుకొనే కేంద్రం తెలిపిన సమాచారాన్నిబట్టి, ఇంకా 800 పై చిల్లు సైనిక ఉద్యోగాలను నింపేందుకు తమకు వ్యక్తులు దొరకటంలేదని చెప్పున్నారు. సైన్యంలో ఉద్యోగాలకై ప్రజలు వెంటనే ఉత్సాహంచూపి చేరాలని విజ్ఞప్తిచేస్తున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సుహ్రావర్దీ మృతికి పాక్ నాయకుల సంతాపం

కరాచి, డిసెంబరు 6—పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్ది మృతికి పాకిస్తానులోని అధికారపక్ష ప్రతిపక్షాల నాయకులందరూ తమ సంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ సుహ్రావర్ది కుమార్తె బేగం అఖ్తర్ సులేమాన్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ తన గాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ సుహ్రావర్ది మృతి సంతాప సూచకంగా శ్రీ ఆయూబ్‌ఖాన్ నిన్న సాయంకాలం తమ కార్యక్రమాల నన్నిటినీ రద్దు చేసుకున్నారు.

పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ చౌదరి మహమ్మద్ ఆలీ తమ సానుభూతి సందేశంలో శ్రీ సుహ్రావర్ది గొప్పతనాన్ని ప్రశంసిస్తూ, వారి మృతివల్ల దేశానికి గొప్ప నష్టం ఏర్పడిందని తెలిపారు.

1956—57 లో పాకిస్తాన్ ప్రధానిగా ఉండిన శ్రీ సుహ్రావర్ది వయస్సు మరణించేనాటికి 70 సంవత్సరాలు. వీరు ఆరోగ్యం బాగు చేయించుకొనడానికై పాకిస్తాన్‌నుండి లెబనాన్ రాజధాని నగరమైన బీరూట్‌కు వెళ్లి మొన్న అక్కడే మరణించడం జరిగింది.

బీరూట్‌కు వెళ్లడానికి పూర్వం వీరు పాకిస్తాన్‌లో ప్రతిపక్షాల నన్నిటినీ సమైక్యపరచడానికై కృషిచేశారు. వీటితో ఒక జాతీయ ప్రజాస్వామ్య పక్షాన్ని రూపొందించి పాకిస్తాన్‌కు ఒక సంపూర్ణమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని సంపాదించిపెట్టాలని ఆశించారు.

ఆక్స్‌ఫర్డులో విద్యాభ్యాసం చేసిన శ్రీ సుహ్రావర్ది న్యాయవాదిగా గొప్ప పలుకుబడి సార్జించారు. ఫీల్డ్ మార్షల్ ఆయూబ్ ఖాన్ నాయకత్వం క్రింద అధికారం చేపట్టిన సైనిక ప్రభుత్వం 1960 లో శ్రీ సుహ్రావర్దిపై అధికార దుర్వినియోగ నేరాన్ని అక్రమ ప్రవర్తన నేరాన్ని ఆరోపించి, దానికి శిక్షగా శ్రీ సుహ్రావర్ది ఆరేండ్లు, రాజకీయాలలో ప్రవేశించకూడదని నిషేధించింది.

1962 జులైలో పాకిస్తాన్ సమైక్యతకు భంగకరంగా ప్రవర్తిస్తున్నాడన్న ఆరోపణతో భద్రతా చట్టం క్రింద వీరిని అరెస్టుచేసి తిరిగి అదే సంవత్సరం ఆగస్టులో విడుదల చేయడం జరిగింది.

చాలా ఏండ్ల క్రిందట భారత ఉపఖండానికి వలస వచ్చిన పర్షియాదేశపు ఒక రాజకుటుంబంలో జన్మించిన శ్రీ సుహ్రావర్ది 1947 లో బ్రిటన్ భారత పాకిస్తాన్‌లకు అధికారాన్ని స్వాధీనపరచి వెళ్లడానికి ముందుదినాలలో బెంగాల్ రాష్ట్ర ప్రధానిగా ఉంటూ ఆనాటి గొప్ప నాయకులలో ఒకరుగా ఉండినారు.

లెవల్ క్రాసింగులవద్ద ప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

తోద్యోగి ద్వారా విచారణకు ఉత్తర్వు చేసినట్లు కూడా వెల్లడించారు.

ప్రశ్నలకు శ్రీ రామస్వామి సమాధానమిస్తూ, రాష్ట్ర రహదారులపై లెవల్‌క్రాసింగ్‌లవద్ద మనుషుల కాపలా పెట్టేందుకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం 50 శాతంవరకు మాత్రమే రాష్ట్రాలకు సహాయపడగలదని రైల్వే అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని సవరించడానికి వారు ఇప్పటికీ సంసిద్ధంగా లేరని చెప్పారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాం) ప్రశ్నకు ఉపమంత్రి జవాబుచెబుతూ, లెవల్‌క్రాసింగుల వద్ద మనుషుల కాపలాకు చాల డబ్బు అవసరం కాబట్టి, ఆ ఖర్చును భరించేందుకు రైల్వే అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు కూడా ఆలోచించజాలరని వివరించారు.

క్రిందటి ఏడాదిలో కాపలాలేని 19 వేల లెవల్‌క్రాసింగులలో ఎన్నిటివద్ద కాపలా పెట్టినదీ చెప్పజాలమని శ్రీ రామస్వామి అన్నారు. కాని నిన్న ప్రమాదం జరిగిన లెవల్‌క్రాసింగ్, రాకపోకలరద్దీతో కూడిన రస్తాపైలేదని గట్టిగా నమ్ముతున్నట్లు, కానిపక్షంలో అప్పట కాపలా ఉండేదని వివరించారు.

అప్పటికీ సభ్యులు మంత్రిని సునిశిత ప్రశ్నలు అడగడం విరమించలేదు. అందు మీదట శ్రీ రామస్వామి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు అతివేగంగా నిర్లక్ష్యంగా లారీలు నడుపుతారని అందువల్ల కొన్ని ప్రమాదాలు సంభవిస్తున్నట్లు చెప్పారు.

సభ్యులు వెంటనే అసమ్మతి ప్రకటించారు. ఆచార్య రంగా (స్వతంత్రపార్టీ) మాట్లాడుతూ అమెరికా కెనడా దేశాలలో లెవల్ క్రాసింగులవద్ద రైలురాకను గురించి ముందుగా హెచ్చరించేందుకు విద్యుత్ సహాయంతో గంటలుమ్రోగే ఏర్పాటు ఉన్నదని భారతదేశంలో కాపలాలేని లెవల్‌క్రాసింగుల వద్ద అలాంటి ఏర్పాటు ఏదైనా ప్రవేశ పెట్టకూడదా అని ప్రశ్నించారు.

శ్రీ మహావీర్‌త్యాగి (కాం) కాపలాలేని లెవల్‌క్రాసింగుల వద్ద కాపలా విషయమై రాష్ట్రాలకు బాధ్యులువ్రాయడంలో అర్థం లేదని అన్నారు. ఏదో ఒక ఖచ్చితమైన చర్య అవసరమని చెప్పారు.

సభాపతి శ్రీ హుకుంసింగ్ మాట్లాడుతూ కేంద్రం చిక్కులనుతను గ్రహించిఉన్నప్పటికీ ఇలాంటి ప్రమాదాలను నివారించాలని సభ్యులు ఆత్రంగా ఉన్నట్లు చెప్పారు. కాబట్టి అందుకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోదానికి సిద్ధంగా ఉన్నదా అని వారు తెలుసుకోగోరుతున్నట్లు చెప్పారు.

శ్రీ రామస్వామి సమాధానమిస్తూ ప్రమాదాల నివారణకు సాధ్యమైనదంతా చేస్తున్నట్లు కాపలాలేని లెవల్‌క్రాసింగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.

అప్పటికీ సభ్యులు సంతృప్తిచెందక ప్రశ్నలు అడగబోతుండగా, సభాపతి మరో విషయం ఎత్తుకున్నారు.

భారత్‌పై చైనా విషప్రచారానికి వ్యతిరేక ప్రచారమే విరుగుడు

హైదరాబాదులో శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6—"ఈశాన్య సరిహద్దులలో ఇన్నాళ్లవరకు చైనావారు సైనికులుగా, పౌరులుగా కనిపిస్తున్నట్లు తెలుస్తున్నది. పౌరులుగా దుస్తులు వేసుకున్నవారంతా సైనికులే. చైనా సైనిక బెదిరింపులు జరుపుటమేగాక, ప్రపంచం యావత్తు భారతదేశంపై విష ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా ఆఫ్రికాలోనూ, ఆగ్నేయాసియాలోనూ చైనా ప్రచారానికి హద్దులేదు. ఎక్కడో ఉన్న అమెరికాలోను చైనా ప్రచారం ప్రారంభించింది." అని శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్రప్రదేశ్ ప్రజారక్షణ సంఘ సభలో చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఇంకా ఇలా అన్నారు: "ప్రజలు అందుకున్నా [illegible] భయపడవలసిన పనిలేదు. ఇప్పుడు చేయవలసిన పని చైనా ప్రచారానికి వ్యతిరేక ప్రచారమే. అమెరికాలో చైనా ప్రచారం ఎలా కొనసాగిస్తున్నది అవటానికి ఒక ఉదాహరణ చెబుతాను.

అమెరికా ఒక చిన్న పట్టణంలోని ఒక వైద్యుడు నన్ను కలుసుకుని తనకు చైనా ప్రచార సాహిత్యం ఉచితంగా వస్తున్నదని చెప్పాడు. చైనా శాంతికోసం ప్రాకులాడుతున్నదిట కదా అని ప్రశ్నించాడు. నిజానికి ఆ వైద్యునికి భారతదేశంతోనూ, చైనాతోనూ ఏవిధా సంబంధం లేదు. పైగా అతనికి రాజకీయాలతో బొత్తిగా సంబంధం లేదు. ఎక్కడో ఒక మూల ఉన్న వైద్యునికే చైనా ప్రచార సాహిత్యం అందుతున్నదంటే చైనా ప్రచారాన్ని ఎంతముమ్మరంగా కొనసాగిస్తోందో మనం వూహించవచ్చు. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఈమధ్య పాకిస్తాన్ కూడా ప్రచారంలో చైనాతో చేతులు కలిపింది.

"సరిహద్దులలోని పర్వత ప్రాంతీయులు ప్రత్యేక రాష్ట్రం కావాలని అలజడి చేస్తున్నారు. ఇందుకు విదేశీయుల ప్రోత్సాహం ఉన్నది. కాని పర్వత ప్రాంతీయులకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తే అది స్వయం సమృద్ధికాదు. కనీసం దాని ఆదాయం ఒక వారంలో జీతాలకు చాలదు.

ఈశాన్య సరిహద్దులలోని కొండజాతి వారితో చైనావారు బహు నేస్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆస్తికనిపిస్తే [illegible] పోతున్నారు. అందుకే మనకు సరిహద్దు[illegible] యోగానికి అనువర్తి పరికరాలు, చేతిగుడ్డలు, సబ్బులు, పడకలు అవసరం అయ్యాయి.

ఈశాన్య సరిహద్దు ప్రజలు భారతదేశం అంటే భక్తి కలవారు. అది వెనుకపడ్డ ప్రాంతం. వారికొరకు మనం సహాయం చేయాలి. వారి వారి ఆచారాలలో, అలవాట్లలో వారు బాగ నున్నారే అవుగాక, అక్కడ కొత్త పద్ధతులు ప్రవేశపెట్టడం సాధ్యం కాదు.

అక్కడ భారతజాతి ఉందని అనుకోవద్దు. వారంతా మంగోలియా జాతివారు. పైగా వారి రూపురేఖల్లో చైనా ప్రతిబింబిస్తుంది. అస్సాం మైదానాలల్లో నో, థాయ్‌లాండ్‌తో సంబంధాలున్న వారున్నారు. మరి భారతదేశం అంటే ఒక జాతి, ఒక తెగ కాదుకదా!

"సరిహద్దులలో మన జవానులు మన అందరికొరకు పోరాడుతున్నారని మనం గ్రహించాలి. అలాగే మనమూ చైనాను గురించి తెలియజెప్పాలి.

అంతకుముందు శ్రీ సంజీవరెడ్డి రక్షణ సలహా సంఘం సభ్యులకు శ్రీమతి ఇందిరాగాంధిని పరిచయం చేస్తూ అత్యవసర పరిస్థితులలో బాధ్యతను గురించి హెచ్చరించారు.

"ఆంధ్రప్రదేశ్ సేకరించ దలచిన మొత్తం మూడున్నరకోట్లు, సేకరించిన మొత్తం 470 లక్షలు అదిగాక 75 వేల గ్రాముల బంగారం సేకరించింది. స్వర్ణనియంత్రణ అడ్డురాకుంటే ఇంకా ఎక్కువ బంగారం వసూలయేది.

రాష్ట్రంలో ధరలు అన్నీ అదుపులోనే ఉన్నాయి. తక్కువైన ప్రాంతాలలో ధరలు కొంచెం అధికమే. అయినా అంత ఎక్కువకాదు. ప్రస్తుతం రాష్ట్రంలో రక్షణ సంఘం పని మందగించింది. అయినా అవసరానికి ఉత్తేజితం అవుతుంది.

రైతులమధ్య సహకారం కంట్రోలు రద్దుకు మార్గం

చక్కెర, బెల్లం కంట్రోళ్ళపై శ్రీ బలరామరెడ్డి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 6— **చెరకు పండించే రైతుల సహకారంతో వ్యవహరిస్తే బెల్లం, చక్కెరలకు సంబంధించిన అన్ని అదుపులూ ఎగిరిపోతాయని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి చెప్పారు.**

బెల్లం తయారుచేయకుండా ప్రభుత్వం ఎవరినీ నిరోధించదనీ, అయితే చక్కెర కర్మాగారాలున్న ప్రాంతాలలోని రైతులు వారు పండించే చెరకులో నుండి చక్కెర కర్మాగారానికి నిర్ణీతమైన చెరకు కోటాను సరఫరా చేయడం వారి బాధ్యతగా ఉన్నదనీ, అదికాక మిగిలిన చెరకును రైతులు వారి ఇష్టంవచ్చినట్లు వారు వాడుకోవచ్చునని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

స్వల్పకాలికమైన వ్యవధిలో శ్రీయుతులు కె. గోవిందరావు, భాట్టం శ్రీరామమూర్తి తదితరులు అడిగిన ఒక ప్రశ్నకు నేడు శాసన సభలో సమాధానమిస్తూ శ్రీ బలరామిరెడ్డి పైవిధంగా చెప్పారు.

చక్కెర కర్మాగారాలకు నిర్ణీతమైన చెరకు కోటా లభిస్తూఉండేటట్లు చేయడానికై భారత ప్రభుత్వం అక్టోబరు 30 వ ఒక ఉత్తరువు చేస్తూ, ఒక రాష్ట్రంనుండి ఇంకొక రాష్ట్రానికి జరిగే బెల్లం రవాణాలను అదుపులో పెట్టే పర్మిట్ల విధానాన్ని అమలులోనికి తీసుకొని వచ్చిందని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

బెల్లం ఎగుమతులను అభివృద్ధి చేయడానికై ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నదని కూడా శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

అటుపిమ్మట అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ బలరామిరెడ్డి, బెల్లం విషయంలో ప్రభుత్వం ఒక కనీస ధరను నిర్ణయించలేదనీ, అయితే చక్కెర కర్మాగారాలకు చెరుకును సరఫరా చేయడం వల్ల వారికి గిట్టుబాటయ్యే ధరతో సమానమైన ధర లభించేటట్లు మాత్రం తప్పక చూస్తుందనీ అన్నారు.

ఇంతకూ రైతులు ఈ విషయాలన్నీ అర్థం చేసుకొని చక్కెర కర్మాగారాలకు తగినంత చెరకును లభింపచేయటంలో ప్రభుత్వంతో సహకరించి మిగిలిన చెరకుతోనే బెల్లం తయారు చేసుకున్నట్లయితే అన్ని సమస్యలూ తీరి కంట్రోళ్లతో అవసరం లేకుండా పోతుందని కూడా శ్రీ బలరామిరెడ్డి విశదం చేశారు.

సభా నిబంధనలు పాటించని మంత్రులు

కొందరున్నారని శాసన సభాపతి శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 6— **నిబంధనల ప్రకారం శాసన సభకు తాము సమర్పించవలసిన కొన్ని పత్రాలను కొందరు మంత్రులు కొన్నిఏండ్లు గడిచినా సమర్పించడం లేదని శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తెలియజేశారు.**

ఇంతకూ దీన్ని సరిచేయడానికై ఏంచేయాలో అన్న ఆశ్చర్యాన్ని వెలిబుచ్చుతూ, అయినా శాసన నిర్మాణ ఉపసంఘం ఈ వ్యవహారాలను పరిశీలించి అభిశంసనలనుచేయగలదనీ, అలాచేయనిచో మంత్రులు ఈ విషయంలో ఇక మీదట జాగ్రత్తగా ఉంటారనీ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

"కేర్" సంస్థకు చెందిన శకటాలకు పన్ను మినహాయింపు నిచ్చిన వ్యవహారం విషయమై శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు లేవదీసిన అభ్యంతరానికి మంత్రి శ్రీ గురుమూర్తి సమాధానమిచ్చిన సందర్భంలో బయల్పడిన ఒక సమస్యను గురించి ప్రసంగిస్తూ సభాపతి శ్రీ సుబ్బారెడ్డి పైవిధంగా చెప్పారు.

"కేర్" సంస్థతో భారత ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకున్నదనీ, దానిప్రకారం "కేర్" సంస్థ మోటార్ శకటాలపై ఎలాంటి పన్ను విధించకుండా ఉండడానికి అంగీకరించడం జరిగినదనీ, ఇట్టి పూర్తి పన్ను మినహాయింపును భారత రాష్ట్రపతి మంజూరు చేశారనీ మంత్రి శ్రీ గురుమూర్తి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తెలిపిన అభ్యంతరానికి సమాధానమివ్వగానే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య లేచి అధికార పత్రాలనూ, ప్రకటనలనూ శాసన సభకు సమర్పించవలసిన విధానాన్ని గురించి ప్రశ్నిస్తూ, మంత్రులు వీటిని సకాలంలో సమర్పించారా అని అడిగారు.

ఈ పత్రాలను సంబంధిత ప్రకారం సకాలంలో సభకు సమర్పించలేదని సుస్పష్టమవుతూ ఉన్నదని అన్నారు.

అప్పుడు సభాపతి శ్రీ సుబ్బారెడ్డి జోక్యం కలిగించుకొని, నిబంధనల ప్రకారం తాము సమర్పించవలసినఉన్న కొన్ని పత్రాలను కొందరు మంత్రులు కొన్ని సంవత్సరాల పర్యంతం శాసన సభకు సమర్పించడంలేదని తాను చెప్పగలననీ, అయితే ఆ మంత్రుల పేర్లు తాను చెప్పదలచుకొనలేదనీ అన్నారు.

అటు పిమ్మట ప్రతిపక్షం ఉప నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రసంగిస్తూ, మామూలుగా మంత్రులు కొన్ని అధికార పత్రాలను సభకు సమర్పించవలసి ఉన్నదనీ, అయితే ఒకవేళ మంత్రులు ఆలాచేయకపోతే ఆ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకొని వచ్చి ఏ మంత్రిబాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నదీ వారు తెలుసుకొనేటట్లు చేయవలసిన బాధ్యత శాసన సభ్యులపై ఉన్నదనీ అన్నారు.

ప్రజాస్వామిక రాజ్యంలో ఒక వ్యవహారాన్ని నడుపడానికి రెండే మార్గాలున్నాయనీ, అవి శాసన సభద్వారా లేక ప్రజల ద్వారా నడపవలసి ఉన్నాయనీ, ప్రస్తుతం ఈ వ్యవహారాన్ని ప్రజల దృష్టికి తీసుకురావాలనీ అన్నారు.

అప్పుడు సభాపతి మళ్లీ జోక్యం కలిగించుకొని, శ్రీ నాగిరెడ్డి చెప్పినది ఒక మార్గమనీ, అదికాక ఇంకొక మార్గం కూడాఉన్నదనీ, శాసన నిర్మాణ ఉపసంఘం కూడా ఈ వ్యవహారాన్ని పరిశీలించి దీనికి సంబంధించిన మంత్రిపై అభిశంసనలను చేయగలదనీ అన్నారు.

అంతట శ్రీ తెన్నేటి విశ్వనాథం లేచి సభాపతి చేసిన సూచనను చాలా బాగున్నదని చెబుతూ, అయినా మంత్రులు యీ అభిశంసనలను కూడా లెక్కచేయకపోతే వారు ఏం చేస్తారు? అని అనగానే సభలోని సభ్యులందరూ గొల్లుమని నవ్వారు. సభాపతి:—అప్పుడు ప్రజలు ఈ సంగతిని గుర్తిస్తారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు:—శాసన సభ ఎదుటికి రాని వ్యవహారాలేవీ శాసన నిర్మాణ ఉపసంఘానికి తెలియవు. అటువంటి సందర్భాలలో ఇట్టి వ్యవహారాలను ఆ సంఘం తెలుసుకోలేదు.

సభాపతి జవాబిస్తూ నిర్దిష్టమైన వ్యవహారాలు తమ ఎదుటికి వచ్చినప్పుడు వారు వాటిని పరిశీలిస్తారని అన్నారు.

శ్రీ పిల్లలమర్రి:—మంత్రులు కొన్ని అధికార పత్రాలను 14 రోజులలోగా సభకు సమర్పించాలని నిబంధనలలో స్పష్టంగా ఉంది. ఈ విషయమై సభాపతి ఒక హెచ్చరిక జారీచేస్తే బాగుంటుంది.

సభాపతి జవాబిస్తూ నిబంధనలలోనే హెచ్చరిక ఉన్నదనీ, అందువల్ల తాను ప్రత్యేకంగా హెచ్చరిక జారీచేయవలసిన అవసరం లేదని అన్నారు.

విదేశీ మారక దగా బొంబాయిలో సోదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బొంబాయి, డిసెంబరు 6—విదేశీ మారక ద్రవ్యంలో దగా వ్యవహారం మరొకటి కనిపెట్టడం జరిగింది.

కేంద్ర ఆర్థికశాఖలోని విదేశీమారకం అమలుసిబ్బంది గత గురువారం బొంబాయిలోని మహమ్మదాలి రోడ్డుపై ఒక న్యాయవాది, ఒక అకౌంటెంట్ నివసిస్తున్న భవనాన్ని సోదా చేశారు. ఈ సందర్భంలో కనీసం 30 బంగారు సవర్లు, 420 పౌన్ల బ్రిటిష్ ద్రవ్యం, రు. 41 వేలు భారతదేశ కరెన్సీనోట్లు గత 6 మాసాలలో అనేకమందికి రు. 3,50,000 సమానమైన విదేశీమారకం అమ్మినట్లు వెల్లడిస్తున్న పత్రాలు పట్టుబడినట్లు తెలుస్తున్నది.

సోదా జరుగుతున్న సమయంలో భవనంలో ప్రవేశించిన వ్యక్తి వద్ద దాదాపు రు. 32వేలు నోట్లు దొరికినట్లు తెలుస్తున్నది.

భారతదేశంతో స్నేహం

(1 వ పేజీ తరువాయి)

ప్రకటించిన ఉత్సవంలో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లు, శ్రీ నకుల ప్రధాన్ శ్రీ దోర్జీ దావా దుల్ పోలీసు కమీషనర్ బ్రజంగ్‌లాల్, దర్బారులోని కొద్ది మంది ఉన్నతాధికారులు మాత్రమే హాజరయినారు. సిక్కిం రాజుగా నియమితులు కాగానే శ్రీ తొండప్ నంగ్యాల్ చేసిన ప్రకటనలో మొదట మృతుడైన తన తండ్రికి జోహారు అర్పించారు. సిక్కిం పరిపాలనలో ఆయన ఆశయాలను, లక్ష్యాలను తాను పాటించి, స్వయం సమృద్ధమైన ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో రెండిటిలోనూ స్థాపించేందుకు ప్రయత్నిస్తానని మహారాజా ప్రకటించారు.

సాంఘికంగా ప్రజలలో విద్యాభివృద్ధి ఆరోగ్య వసతులు, సర్వ ప్రజలకు అందుబాటు చేయ చూస్తానని, అవిద్య అనారోగ్యం, దారిద్ర్యంలను దేశంలో లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తానని శ్రీ తొండప్ ప్రజలకు హామీ యిచ్చారు.

సిక్కింను సంక్షేమ రాజ్యాంగా రూపొందించి ప్రపంచంలో తలఎత్తుకొని నిలిచే రాజ్యాంగా చేయ ప్రయత్నిస్తానని అన్నారు.

వాషింగ్టన్, డిసెంబరు 6—అధ్యక్షుడు కెన్నెడీ హత్యపై దర్యాప్తు సాగించేందుకు అధ్యక్షుడు జాన్సన్ నియమించిన సప్తసభ్య సంఘం నిన్న ఇచ్చట విచారణ ప్రారంభించింది. ఈ సంఘానికి సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తి ఎర్ల్ వారెన్‌నాయకత్వం వహించారు.

సహకార సంఘాల ప్రాంతీయ రిజిస్ట్రారులు

నాలుగు స్థానాల మంజూరు

హైదరాబాదు, డిసెంబరు 6—సహకార సంఘాల ప్రాంతీయ జాయింట్ రిజిస్ట్రారుల స్థానాలు నాలుగింటిని ప్రభుత్వం మంజూరు చేసిందనీ వాటిలో మూడు స్థానాలు యిప్పటికి భర్తీ అయినాయనీ అర్చికి సహకారశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వ) వేసిన ప్రశ్నకు బదులు చెప్పారు. ఈ నాలుగు ప్రాంతీయ రిజిస్ట్రారుల ప్రధాన కార్యాలయాలు సికిందరాబాదు, కాకినాడ, విజయవాడ, కర్నూలు పట్టణాలలో ఉంటాయని కూడా ఆయన చెప్పారు.

రేపల్లి తాలూకా ఇసుకపల్లిలోని అక్బర్ బాషా పారిశ్రామిక పాఠశాల కరెస్పాండెంటు హైకోర్టులో రిట్ దావా దాఖలుచేసి ఉన్న కారణాన అందుకు సంబంధించిన ప్రశ్నగురించి వివాదం జరగవీల్లేదని విద్యామంత్రి తరఫున శ్రీ లప్పారావు, శ్రీ ఎం. పిచ్చయ్య (సి. డి. ఎల్. ఎస్.)కు సమాధానం తెలిపారు. 1958 సం. వత్సరంనుంచి ఆ పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల గతి ఏమని ఎలుగురు సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం ఆ కరస్పాండెంటుపై చర్య తీసుకోవాలని తలపెట్టింది కాని యీలోగా ఆతడు రిట్ వడవేశాడనీ ఆయన చెప్పాడు.

శ్రీ టి. నాగిరెడ్డి:—దానిని బట్టి ప్రభుత్వం ఎంత జాప్యంగా వ్యవహరిస్తున్నదో విదితమవుతోంది. ఈ రిట్ దావా దాఖలు కావడానికి ముందు కృతార్థులైన విద్యార్థుల గతేమిటి? వాళ్లకు ప్రభుత్వం వారు ఏల సర్టిఫికేట్లు జారీ చేయరాదు?

మంత్రి:— నేనేమీ చెప్పజాలను.

ఈ విషయమై ఎలువురు ప్రశ్నలు వేయనారంభించగా సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వ్యవహారాన్ని ఒక నెలలోగా పరిష్కరించివేయమని మంత్రిని కోరి చర్చను మాన్పించారు. దావా పరిష్కారం కూడా తొందరగా చేయమని న్యాయస్థానాన్ని ప్రభుత్వం కోరవచ్చునని ఆయన సూచించారు.

ఇంకా కొన్ని అనుబంధ ప్రశ్నలను సభ్యులు వేయగా మంత్రి శ్రీ అప్పారావు ఆ శాఖకు సంబంధించిన అమాత్యులు కానందువల్ల ఆ ప్రశ్నలకు సమాధాన మివ్వగల స్థితిలో ఆయన లేరని తాను పూహిస్తున్నట్లు సభాపతి అన్నారు.

కొందరు సభ్యులు:—శాసనసభ సమావేశం జరుగుతున్న సమయంలో మంత్రులు పర్యటనలు చేయరాదని ఎందుకు కోరరాదు?

సభాపతి:—అట్టి ఆదేశం ఇదివరకు ఉండనే ఉంది. ఇప్పటికీ వెనుకటికీ తేడా ఏమంటే ఇదివరకు మంత్రులు నా అనుమతి లేకుండా పర్యటించేవారు. కాని ఇప్పుడు నా అనుమతిపై చేస్తున్నారు. (నవ్వు)

ఆయుర్వేద ఆసుపత్రి స్థాపనకు ఆలోచనలేదు

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ శ్రీ జి. సి. కొండయ్యకు సమాధానంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మొత్తం మీద 13 వివిధరకాల ఉద్యోగ స్థానాలలో 214 మంది ఆయుర్వేద వర్కర్లు ఉంటున్నారని చెప్పారు.

సమితులు, గ్రామ ప్రాంతాలలో గల వైద్యశాలలలో జి. సి. ఐ. ఎం. పట్టభద్రులు ఇప్పుడు నియమించబడుతున్నారని ఆయన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు తెలిపారు. రాష్ట్రంలో ఆయుర్వేద ప్రత్యేక ఆసుపత్రిని ప్రభుత్వం ఇప్పుడు స్థాపించదలచలేదని కూడా మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో సున్నపురాయి గల ప్రదేశాల విస్తీర్ణం తెలుసుకునేందుకు వివరాలు సేకరించడం జరిగిందనీ, కాని వాటిని పూర్తిగా వినియోగించుకునే పక్షంలో ఎన్ని సిమెంటు కర్మాగారాలు స్థాపించవచ్చుననే సంగతి గురించి నిర్ణయించేందుకు పరిశీలన ఏమీ జరగలేదని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ రామగోపాలరెడ్డికి చెప్పారు. అయినప్పటికీ యీ విషయమై ఇప్పటికి సాగిన సాంకేతిక ఆర్థిక పరిశీలన వల్ల రాష్ట్రంలో మూడు కర్మాగారాలు—ఒకటి కర్నూలులో, మరొకటి ఆసిఫాబాదులో, మూడవది రామగుండంలో స్థాపింపబడవచ్చునని తెలిసిందని కూడా ఆయన అనారు.

ఏజెన్సీ గ్రామాల ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా ప్రత్తిపాడు సబ్ తాలూకాలో 103 గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగా ప్రకటించాలనేది ఆలోచనలో ఉన్నదనీ, కాని ఆ విషయం కేంద్రప్రభుత్వం ఆలోచనలో యింకా ఉన్నదనీ సంఘ సంక్షేమ మద్యనిషేధశాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శ్రీ ఎం. వీరరాఘవరావుకు (ఎన్. డి.) చెప్పారు. ఆ గ్రామాలు ఆ రీతిగా ఏజెన్సీ గ్రామాలుగా ప్రకటించకముందు పంచాయతీరాజ్ పథకం క్రింద వాటికి ధన సహాయం చేసేందుకు సాధ్యపడదని కూడా వారు తెలిపారు.

తిరుమలలో మరి 50 కుటీరాల నిర్మాణం

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు యాత్రికులకు వసతులు అభివృద్ధి పరచే సంకల్పంతో యీ వత్సరం కొత్తగా 50 కుటీరాలు 150 వరుస భవనాలు నిర్మించడానికి తలపెట్టి ఉన్నారని ధర్మాదాయశాఖ మంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి శ్రీ సత్యనారాయణ రాజు (కాం)కు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుకు కొత్త సభ్యులను సహ ప్రభుత్వం వారు నియమించారని కూడా ఆమె తెలియజేసింది.

రాయబారులకు గృహ సౌకర్యాలు

ఢిల్లీ, డిసెంబరు 6—భారత ప్రభుత్వం ముందు ముందు రాయబార కార్యాలయోద్యోగులకు వసతి భవన నిర్మాణం చేయ తలపెట్టినట్లు అందుకు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సుముఖులుగా ఉన్నారని గృహ నిర్వహణ మంత్రి శ్రీ ఖన్నా నిన్న రాజ్యసభకు తెలియజేశారు.

పెడరల్ జర్మన్ రిపబ్లిక్ సహకారమంత్రి శ్రీ వాల్టర్‌షీల్ గౌరవార్థం బుధవారం రాజాజీ హాలులో విందుచేశారు. విందు సందర్భంలో శ్రీ షీల్ మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌తో మాట్లాడుతున్నారు

చైనా ప్రధాని ప్రయాణానుమతి

రక్షణ ప్రమేయంలేదని ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 6—చైనా ప్రధాని, ఉప ప్రధాని భారతదేశంగుండా ప్రయాణం అనుమతించడానికి, రక్షణచర్యకు సంబంధం లేదని, కేవలం మరుపాయం కలిగించటమేనని ప్రధాని నెహ్రూ నిన్న వాజపేటలో చెప్పారు.

శ్రీ ఎ. బి. వాజపాయ్: చైనా నాయకులు అంతర్జాతీయ విమానాలలో ప్రయాణం చేస్తున్నారు గనుక తప్పనిసరై అనుమతి యిచ్చారా లేక దౌర్జన్యచర్యలకు, దుర్యాక్రమణకు పూనుకున్న దేశ నాయకులకు కృతజ్ఞతగా మర్యాదపూర్వకంగా అనుమతి యిచ్చారా?

ప్రధాని నెహ్రూ: ప్రభుత్వం ఏ దేశం విషయంలోనైనా మర్యాదగానే ఉంటుంది. ఈ సందర్భంలో మాత్రం చట్టానికి భిన్నంగా పోవడం లేదు. భారతదేశంగుండా విమానాలు పోవటానికి సాధారణంగా అభ్యంతరం చెప్పటం జరగదు. ఏ దేశ పెద్దలైనా ఈ మర్యాద ఉంటుంది. అనేకసార్లు పాక్ అధ్యక్షుని విమానం భారతదేశంగుండా వెళ్లింది. వారిని మనం ఇక్కడ దిగమని ఎన్నడూ ఆహ్వానించలేదు. తూర్పు పాకిస్థాన్ వెళ్లినప్పుడల్లా ఆలా పోక తప్పదు మరి ఇప్పుడు చైనా ప్రధానిని, ఉప ప్రధానిని తీసుకు వెళ్లే విమానాన్ని మన విమానాశ్రయంలో దిగమని ఆహ్వానించాం. పెద్దవారు ఉన్నప్పుడు అది మర్యాద కాదు. సాధారణంగా జరిగేది వారి త్రోవలో వారిని పోనీయటమే. ఇందులో రక్షణ ప్రమేయంలేదు. కేవలం లాంఛనమర్యాద చూపటమే"

రక్షణ చట్టం క్రింద నిర్బంధాలు

359 సూత్రం సవరణ

ఢిల్లీ, డిసెంబరు 6—భారత రక్షణచట్టం క్రింద నిర్బంధితులైన వారిని, విచారణ లేకుండా ఉంచటంపై ఉన్న అభ్యంతరాలు 359 సూత్రం సవరణతో తొలగిపోగలవని తెలుస్తున్నది. ఈ విషయం వచ్చే పార్లమెంటు సమావేశాలలో చర్చకు వస్తుంది. పార్లమెంటు సమావేశాలలో కార్యక్రమాన్ని పరిశీలించి, 359 సూత్రం సవరణను బడ్జెట్ సమావేశాలకు వాయిదా వేసింది.

అత్యవసర పరిస్థితుల దృష్ట్యా అనుమానాస్పద సందర్భాలలో వ్యక్తులను నిర్బంధంలో ఉంచటంపై న్యాయమూర్తులే భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకటి చెబితే, మరొక న్యాయమూర్తి 'న్యాయం బాగాలేద'న్నారు. లంబాడాటు హైకోర్టు ఏకాభిప్రాయంగా ఏర్పరుచింది

"నిందితులు నిర్దోషులని రుజువైనప్పటికీ వారు నష్టపరిహారం కోరవచ్చు అత్యవసర పరిస్థితి సడలిన తర్వాత కూడా పాములు నిందించు విషయంలో దీన్ని వర్తింపవచ్చు" అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

వీరందరి అభిప్రాయాల దృష్ట్యా ప్రభుత్వం 359 సూత్రం సవరించ నిశ్చయించింది. ఈ సవరణవల్ల 358 వ సూత్రంలోని అనుమానాస్పద విషయాలన్నీ స్పష్టం కాగలవు.

రైల్వే పద్దుల ఆమోదం

రాజ్యసభలో బిల్లుపై చర్చ

ఢిల్లీ, డిసెంబర్ 6—నిన్న రాజ్యసభ 1962 మార్చితో అంతమయ్యే సంవత్సరపు రైల్వే పద్దులలో 7,19 కోట్ల రూపాయలకు పద్దులుబిల్లును రాజ్యసభ ఆమోదించింది.

అంతకుముందు పంజాబు యునాని, ఆయుర్వేద వైద్యుల బిల్లును చర్చలేకుండానే ఆమోదించింది. రైల్వే ఆదాయ వ్యయ సమన్వయ బిల్లులో కొంత చర్చ జరిగింది.

శ్రీ ఎం. సి. భార్గవా (కమ్యూ: ఉ.ప్ర): ఉత్తర రైల్వే మండలిలో మూడవ తరగతి నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో లోపం ఉన్నది. చిన్న ఉద్యోగులకు రైల్వే అన్ దారుల మంచి అవకాశాలు కల్పించటం అవసరం.

శ్రీ పి. కె. కుమారన్: (కమ్యూ: ఆంధ్ర): జీవిత ప్రమాణంలో కరువు భత్యం అన్వయించాలి.

శ్రీ ప్యారీలాల్ కురీల్ (సో: ఉ.ప్ర): సాంకేతిక రంగంలో షెడ్యూల్ తరగతుల వారికి ఎక్కువ ఉద్యోగావకాశాలు ఉండడం అవసరం.

క్రీడాలోకం:

సెమి ఫైనలుకు ఆంధ్ర పోలీసు చేరిక

డ్యూరాండ్ ఫుట్‌బాల్

ఢిల్లీ, డిసెంబరు 5— డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలలో నిరుటి విజేతలు, ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు నిరుటి విజేతలు, మోహన్ బాగన్ జట్టు యీ రోజు ఢిల్లీ గేట్ స్టేడియంలో సెమిఫైనల్సు చేరుకున్నాయి.

తొలిఆటలో కలకత్తా మోహన్ బాగన్ జట్టు భారత వాయుదళ జట్టును 2—0 గోలులతో సులభంగా పునః పోటీలో ఓడించింది.

ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు మద్రాసు ఇంజనీరింగ్ గ్రూపు జట్టును (బెంగుళూరు) 2—1 గోలులతో గెలుచుకుంది. పోలీసు జట్టు ఆటగాళ్లు దాడులు సాగించడంలోను, రక్షణలో ప్రత్యర్థులకన్నా ఎక్కువ ప్రజ్ఞను ప్రదర్శించారు. ఆంధ్రపోలీసు వారు మొదటిగోలును జుల్ఫికర్ ద్వారా సాధించగా అరగంట విరామానికి పూర్వం యం. ఇ. జి ఆటకాడు ఇంజనీర్ ఒక గోలువేసి సమమైనారు.

ఆంధ్రపోలీసు రెండవ గోలు యూసఫ్‌ఖాన్ సాధించాడు. తరువాత కూడా పోలీసులు మూడు మంచి అవకాశాలను పోగొట్టుకున్నారు. తుది దశలో యం. ఇ. జి వారు సమం అవటానికి విశేష ప్రయత్నం చేశారు. గాని పోలీసుల రక్షణ అభేద్యముగా ఉండింది.

రైల్వేస్‌పై ఢిల్లీ జట్టు గెలుపు

ఢిల్లీ, డిసెంబరు 5— ఢిల్లీజట్టు ఆకర్షవంతంగా తుదిదశలోఆడి ఉత్తర మండలం రంజీ క్రికెట్ పోటీలో రైల్వే జట్టును 3 వికెట్ల తేడాతో గెలువ గలిగింది.

రైల్వేస్ 192 (వై. పి. సిధయే 33, యం. మెహ్రా 28, రజేందర్‌పాల్ 48 లకు 5 వికెట్లు.)

ఢిల్లీ 1 వ ఇన్నింగు 129. (ఆర్. సాక్సెనా 44, జయంతిలాల్ 41 లకు 3, యస్. కుందు 28 లకు 3, ఫిరోజ్ 240లకు 3 వికెట్లు.)

రైల్వేస్ 2 వ ఇన్నింగు 172 (ముస్టాక్ అలి 50, మెహ్రా 44, వి. పొంధి 33 లకు 5.)

ఢిల్లీ 2 వ ఇన్నింగు 7 వికెట్లకు 236 (ఆకాష్‌లాల్ 109 (.

సర్వీసెస్ జట్టుకు ఇన్నింగు విజయం

పాటియాలా, డిసెంబరు 5— సర్వీసెస్ జట్టు రంజీ ట్రోఫీ మూడవ వరుస క్రికెట్ పోటీలో దక్షిణ పంజాబు జట్టును ఒక ఇన్నింగు 101 పరుగుల తేడాతో ఓడించింది.

సర్వీసెస్‌జట్టు:— 8 వికెట్లకు 375 డిక్లేర్డు.

దక్షిణ పంజాబు 110, మళ్లీ 164.

సర్వీసెస్‌జట్టుకు యీ పోటీ మూలంగా 9 పాయింట్లు లభించాయి.

కేరళ జట్టు సభ్యుని ఎన్నిక

ఎర్నాకులం, డిసెంబరు 5— తెలిచ్చేరిలో డిసెంబరు 14,15,16 తేదీలలో రంజీ క్రికెట్ పోటీయందు ఆంధ్రజట్టును ఎదుర్కొనే కేరళ జట్టులో యీ క్రింది వారు ఆడతారు.

ఏ. బాబు (కెప్టెన్) హెచ్. దేవరాజు (వైస్ కెప్టెన్ వికెట్ కీపర్) ఏ. ఆర్. ఎం. పెనాయ్, గ్యాబియల్, సి. కే. బాస్కర్, టి. కే. మాధవన్, నందకుమార్, బాలన్ పండిట్, ఫిలిప్‌వర్గీస్, మదన్‌మోహన్, పి. రవి, ఏ. రామమూర్తి, కే. కేంపన్, టి. వి. యస్. మణి,

ఈ జట్టు డిసెంబరు 12 న యిక్కడ నుండి తెలిచేరి వెళుతుంది.

బ్రిటిష్ హాకీ జట్టు భారత పర్యటన

మద్రాసు, డిసెంబరు 6— డిసెంబరు 28 వ తేదీనుంచి భారత పర్యటన చేయనున్న బ్రిటిష్ హాకీ జట్టు సభ్యులలో ఎక్కువ యువకులే ఉన్నారు. ఆటగాళ్ల సరాసరి వయస్సు 27.

పై జట్టు భారత జట్లతో 5 టెస్టు పోటీలను అహ్మదాబాదులో డిసెంబరు 29, ఢిల్లీలో జనవరి 2, జలంధర్ జనవరి 6, మద్రాసులో జనవరి 9 తేదీలలో ఆడుతుంది.

పై జట్టులో యీ క్రింది వారు సభ్యులుగా ఉన్నారు: హైదరాబాద్ హారిక్‌హిల్, పీటర్ విల్సన్, జార్జి బ్లాక్, పీటర్ కార్బెట్, జెఫ్‌కట్లర్, సి. ఐ. యం. జోన్సు, డేవిడ్‌జడ్జి, జాన్‌నీల్, జెఫ్ ఫూల్, రెగ్ ఫేసి, జాన్ పటన్, మైక్ కార్బి, డేవిడ్ విల్మాన్, రీడ్, ఐ ఐర్మాండ్, జీ జే లాండ్, సి. జే లాంగ్‌హారన్.

టిబెట్ జాతి లేకుండా నశించే ప్రమాదం

పెద్దఎత్తున చైనా వలసలను పెకింగ్ ప్రోత్సహిస్తున్న ఫలితం

లండన్, డిసెంబరు 6— టిబెట్‌ను ఆక్రమించడంతో తృప్తి పొందకుండా, ఆ దేశాన్ని చైనీస్ జాతివారితో నింపి వేయడానికి పెకింగ్ నాయకులు పట్టుదలతో వ్యవహరిస్తున్నారని నేపాల్ వర్తకులు ప్రకటించిన ఒక నివేదికవల్ల తెలుస్తున్నది.

చైనీస్ జాతివారు సైనికులు టిబెట్ ప్రాంతానికి పెద్ద ఎత్తున వచ్చి అక్కడి టిబెట్ యువతులను పెళ్ళిచేసుకుని, స్థిరపడిపోతున్నారని, ఈ పద్ధతి ఇలాగే కొనసాగినట్లైతే ఒక పది సంవత్సరాలలో టిబెట్‌లో జాతుల నిష్పత్తి పూర్తిగా మారిపోగలదని భావిస్తున్నారు. నేపాల్ వర్తకుల నివేదికను యిక్కడ ప్రకటించారు.

చైనావారు ఎక్కువగా వచ్చి స్థిరపడిపోవడంతో టిబెట్ యువకులు వివాహమాడడానికి తమ జాతి స్త్రీల కొరతను ఎదుర్కోవలసి వచ్చింది. ఒకప్పుడు టిబెట్‌లో స్త్రీల సంఖ్య బాగా తక్కువగా వున్నందున బహుభర్తృత్వం విధానం అక్కడ అమలులో ఉండేది.

చైనా జాతివారిని వివాహమాడి టిబెట్ యువతులకు పుట్టేసే బిడ్డలకు చైనా పౌరసత్వం లభిస్తుంది.

టిబెట్‌లో పరిస్థితి ఘోరంగా ఉన్నదని, ఆహారం కొరత విపరీతంగా ఉన్నదని, సంవత్సరానికి ప్రతి పౌరునకు ఒక గజం చొప్పున బట్ట యిస్తున్నారని దక్షిణ నేపాల్ నుంచి వచ్చిన ఒక వార్తను డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక ప్రకటించింది. టిబెట్‌లో కార్మికుల జీవనస్థాయి చాల అధ్వాన్నంగా ఉంది. వారి ఆదాయం రోజుకు షిల్లింగ్ ఆరు పెన్నీలు మించలేదట.

ఆహారం కొరత ఎక్కువగా ఉన్నా టిబెట్ నుంచి ఆహార ధాన్యాలను చైనాకు ఎగుమతి చేస్తున్నారు

బ్రెజిల్ పార్లమెంటులో రివాల్వర్ కాల్పులు

ఒక సభ్యుని మృతి

రియోడిజనీరో, బ్రెజిల్, డిసెంబర్ 6— బ్రెజిల్ పార్లమెంటు ఎగువ సభ సమావేశంలో నిన్న ఇద్దరు సభ్యులు ఒకరిపై ఒకరు రివాల్వర్లతో కాల్పులు జరుపుకొనడం, ఫలితంగా వేరొక సభ్యుడు గాయపడి ఆసుపత్రిలో మరణించడం జరిగింది.

రివాల్వర్లతో పరస్పరం కాల్చుకున్న ఇద్దరు సభ్యులనూ అరెస్టుచేశారనీ, వారికి ఎటువంటి శిక్ష విధించాలో నిర్ణయించేనిమిత్తం ఎగువ సభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయబోతున్నారనీ తెలిసింది.

అలగోస్ రాష్ట్రంనుండి ఎన్నికైన అర్నాన్‌డీ మెల్లో, సిల్వెస్టర్ పెరిక్లిస్‌డీ గోయీస్ మోంటెయిరో అనే సభ్యులిద్దరూ రాజకీయంగా నిర్భ శత్రువులుగా ఉంటూ, నిన్నటి సమావేశంలో పరస్పరం రివాల్వర్లతో కాల్పులు జరిగింది మెల్లో తనను చంపుతానని బెదిరించాడని, అందువల్ల మెల్లో పైన పిస్టోలు పేల్చే సభావేదికమీదనుండి, తాను మాట్లాడే సమయంలో మోంటెయిరో నిన్న ఈ సమావేశంలో సభా వేదికమీద నుండి చెప్పగానే ఈ కాల్పులు ప్రారంభమైనట్లు తెలిసింది.

ఈ కాల్పుల మూలంగా ఇంకొక సభ్యుడు శ్రీ కైరాలి తలపైనా కడుపుపైనా గాయాలు తగిలి ఆసుపత్రిలో మరణించాడు.

తుంబా రాకెట్ల కేంద్రానికి సమితి పరిశీలక బృందం

త్వరలో పంపించాలని సమితి రాజకీయ సంఘ తీర్మానం

సమితి, డిసెంబరు 6— భారత దేశంలో తిరువనంతపురం సమీపంలో తుంబా వద్దగల రాకెట్ల ప్రయోగకేంద్రం సమితి ఆధ్వర్యం క్రింద జరుపవలసివున్న అంతర్జాతీయ రోదసీ ప్రయోగాలకు అనువుగా ఉంటుందో లేదో చూడటానికై అక్కడికి ఆరుగురు వైజ్ఞానికులతో కూడిన ఒక పరిశీలక బృందాన్ని పంపించాలని సమితిలోని ముఖ్య రాజకీయ సంఘం నిన్న సమితి సర్వ సభ్య మండలిని కోరింది.

సమితి ఆధ్వర్యం క్రింద జరిగే అంతర్జాతీయ రోదసీ పరిశోధనలకు తుంబా రాకెట్ల కేంద్రాన్ని ఉపయోగించుకొన నివ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారతదేశం క్రితంలో సమితికి తెలియజేసింది.

ప్రస్తుతం తుంబా కేంద్రానికి ఒక పరిశీలక బృందాన్ని పంపించాలని కోరే ఈ తీర్మానాన్ని సమితి రాజకీయ సంఘంలో హర్షధ్వానాలతో అంగీకరించారు.

రోదసి పరిశోధనలలో ఏర్పడే కొన్ని నిర్దిష్టమైన సమస్యల విషయంలో నూతన అంతర్జాతీయ ఒడంబడికలను కుదుర్చుకొనడం అవసరమని కూడా ఈ తీర్మానంలో కోరారు.

అమెరికా సేనాపతి మాక్స్‌వెల్ టైలర్

ఈ నెలలో పాకిస్తాన్‌కు వస్తున్నట్లు భుట్టో వెల్లడి

కరాచీ, డిసెంబరు 6— అమెరికా సర్వసైన్యాధిపతి జనరల్ మాక్స్‌వెల్ టైలర్ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్‌తో సంభాషణలు జరిపే నిమిత్తం ఈ నెల 19 న పాకిస్తాన్‌కు వస్తారని విదేశాంగ మంత్రి జుల్ఫికార్ ఆలీ భుట్టో నిన్న ఇక్కడ చెప్పారు.

కీ. శే. కెన్నెడీ అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లి ఉండిన శ్రీ భుట్టో నిన్న ఉదయంబీరూట్ నుండి ఇక్కడికి వచ్చాడు.

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తో తాను జరిపిన సంభాషణల విషయమై భుట్టో ఏ సంగతినీ వెల్లడించకుండా మాట్లాడారు.

చైనా పాకిస్తాన్‌ల సన్నిహిత సంబంధాల మూలంగా పాకిస్తాన్ పట్ల అమెరికా వైఖరి కఠినంగా మారిందా? అన్న ప్రశ్నకు సమాధానంగా భుట్టో "ఆ సంగతిని గురించి నేనేమీ చెప్పను" అని అన్నారు.

భుట్టోతో జరిపిన సంప్రదింపులలో శ్రీ జాన్సన్ పాకిస్తాన్ చైనాల సంబంధాల అభివృద్ధి విషయమై తమ ఆందోళనను వ్యక్తం చేశారని వాషింగ్టన్‌లోని 'డాన్' పత్రిక విలేఖరి ఈ వారం ప్రారంభంలో వ్రాశారు.

చైనాతో పాకిస్తాన్ సన్నిహిత సంబంధాలు పెట్టుకొన వలసిన అవసరాన్ని సందర్భుడ్డినీ శ్రీ జాన్సన్ ప్రశంసించారా? అని అడిగిన ఇంకొక ప్రశ్నకు జవాబిస్తూ భుట్టో "అది కూడా నేను చెప్పను" అని అన్నాడు.

ఇంతకూ అమెరికా పాకిస్తాన్‌ల అధ్యక్షులు త్వరగా సమావేశం కావడం అన్ని విధాలా మంచిదని తాను అభిప్రాయపడుతున్నాననీ, అయితే పాకిస్తాన్‌కు రావలసినదిగా అమెరికా అధ్యక్షునికి తాను లాంఛన ప్రాయంగా ఆహ్వాన మేదీ ఇవ్వలేదని భుట్టో చెప్పాడు కానీ శ్రీ జాన్సన్‌కు పాకిస్తాన్ సంగతి బాగా తెలుసుననీ, అలాగే పాకిస్తాన్ ప్రజలు శ్రీ జాన్సన్‌ను బాగా అర్థం చేసుకున్నారనీ, ఈ రెండు దేశాల సంబంధాల విషయంలో ఇవే ముఖ్యమైన అంశాలనీ అన్నాడు.

అమెరికా సర్వసైన్యాధిపతి జనరల్ మాక్స్‌వెల్ టైలర్ డిసెంబరు 16 నుండి 19 వరకు భారతదేశంలోనూ, డిసెంబరు 19 నుండి 20 వరకు పాకిస్తాన్‌లోనూ పర్యటిస్తారని మొన్న వాషింగ్టన్‌లోని దౌత్య వర్గాలద్వారా తెలిసింది. అయితే ఈ విషయమై అమెరికా రక్షణ శాఖ నుండి ఇంకా ఏలాటి ప్రకటనా వెలువడలేదు.

జోర్డాన్ రాజు తాజ్‌మహల్ సందర్శన

ఆగ్రా, డిసెంబరు 6—నేటి ఉదయం జోర్డాన్ రాజు శ్రీ హుసేన్ ఢిల్లీనుండి విమానంలో ఇక్కడకు వచ్చారు ఉత్తరప్రదేశ్ రవాణా మంత్రి శ్రీ ముజఫర్‌హసన్ వారికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు. శ్రీ హుసేన్ బృందం అతిథి భవనానికి వెళ్లి అక్కడి నుండి తాజమహల్ దర్శిస్తారు.

జోర్డాన్‌రాజు శ్రీ హుసేన్ నేడు తాజమహల్, ఆగ్రాకోట దర్శించారు. జోర్డాన్ వైమానిక ముఖ్యాధికారి టుస్సుల్కో ఉన్నారు శ్రీ హుసేన్ వారు షాజహాన్ సమాధిని, ముంతాజమహల్‌ను చూచారు

తాజమహల్‌లో, అధికారి 'ఖాదిం' శ్రీ హుసేన్‌కు షాజహాన్, ముంతాజబేగంల చిత్రాలు చూపించారు. ఖాదిం గొంతెత్తి ఎలుగా పది నిమిషాలపాటు తాజమహల్ ప్రతిధ్వనులు వినిపించారు. అందుకు తాజ ప్రసిద్ధి. తర్వాత జోర్డాన్‌రాజు కొన్ని పాలరాతి శిల్పాలలోనికి ఎరిగి లించారు. ఆగ్రా కోటకు వెళ్లి మొఘల్ చక్రవర్తుల అంతఃపురాలు ఇంకా పరిశీలించారు శ్రీ హుసేన్‌బృందం. ఆ తర్వాత వారు 'ముస్సమ్‌బురా' చూచారు. షాజహాన్ చక్రవర్తి అక్కడ కూర్చుని తాజ సౌందర్యాన్ని చూస్తుండేవాడట తన చివరి రోజులో. తాను చూచినవన్నీ బాగా నచ్చాయని శ్రీ హుసేన్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మాజీ సైనికుల పునరావాసం

దేశవ్యాప్తంగా పెద్దపెట్టున ప్రణాళికా పథకం అమలు

ఢిల్లీ, డిసెంబరు 6—మాజీ సైనికులకు పునరావాసం వృత్తి కల్పనకై దేశ వ్యాప్తంగా పెద్ద పెట్టున ఒక పథకాన్ని అమలు సాగిస్తున్నారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలు రెండింటిలోనూ కూడా వీరికి వృత్తులు కల్పించేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నది

ఈ పథకం ప్రకారం, ప్రభుత్వ కార్యాలయాలలోనూ ప్రైవేటు కంపెనీలలోనూ, వీరికి ఉద్యోగాలు చూపటం, భూమియిచ్చి వ్యవసాయానికి నియమించడం, పారిశ్రామిక సంస్థలలో శిక్షణ పనులు కల్పించడం, ప్రత్యేకంగా వీరికి సాముదాయక సహకారపేటలు క్షేత్ర సంస్థలు ఏర్పరచడం, ఇళ్ల పేటలు కట్టించి ఇవ్వటం ఇత్యాది కృషి అంతా ప్రభుత్వం తలపెట్టింది.

1945 నుండి 1963 జూన్ వరకు లక్ష మంది మాజీ సైనికులకు భారత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. 1945 నుండి 1950 వరకు అమలులో ఉన్న మాజీ సైనికుల శిక్షణ పథకం క్రింద 22,000 మంది మాజీ సైనికులకు శిక్షణ ఇచ్చారు. 1950 నుండి ఈ శిక్షణ స్థానే, యువద్వారతపరంగా మాజీ సైనికులందరి కోసం కొత్త పథకాన్ని ఒకదానిని తయారుచేశారు. 1955 నుండి 1962వరకు మాజీ సైనికులలో అంగవైకల్యం పొందిన 304 మందికి క్వీన్‌మేరీ శిక్షణ పాఠశాలలో వృత్తి శిక్షణలు ఇప్పించారు.

ప్రస్తుతం గ్రామాలలో, వివిధ వృత్తి విద్యాశిక్షణ కేంద్రాలలో ఆరునెలల శిక్షణలు, నిపుణులగు పనివారల వద్ద వీరికి ఇప్పిస్తున్నారు, అలాగే పారిశ్రామిక కేంద్రాలలో కూడా సాంకేతిక శిక్షణలు ఆరునెలపాటు ఇప్పిస్తున్నారు. మాజీ సైనికులకు నెలకు రు 35ల చొప్పున 200 ఉపకార వేతనాలు ఇస్తున్నారు.

ఢిల్లీలో దాదాపు 2000 మంది మాజీ సైనికులకు ఇళ్ళు కట్టుకునేందుకు స్థలాలు ఇచ్చారు. దేశమంతటా కొన్నికొన్ని ప్రాంతాలలో వీరి వసతిని పేటలు నిర్మించ దలచారు.

దేశంలో 14 ప్రాంతాలలో మాజీ సైనికుల నివాసానికి భూములు ఇచ్చి, ఒక్కొక్కకాలనీగా కొందరి కొందరిని ఏర్పరుస్తూ, ఇప్పటికి 4650 మందికి భూ వసతి కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా మాజీ సైనికులకు మంజూరుచేసిన భూములు కాక ఈ కాలనీలు అదనంగా కల్పించినవి.

ఇప్పటికి మాజీ సైనికుల కోసం బహుళార్థ సహకార సంఘాలు 24 ఉన్నవి. రవాణా సహకార సంఘాలు 20, సహకార క్షేత్రాలు 65, ఇతర విధాల సహకార సంస్థలు 15, కేంద్ర ప్రభుత్వం వీరికై ఏర్పరచింది.

మహారాష్ట్రంలో 61 మంది నిర్బందితుల విడుదలకు నిర్ణయం

బొంబాయి, డిసెంబరు 6—భారత రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించిన 61 మందిని విడుదల చేస్తున్నట్లు మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్ నాయక్ నిన్న ఇచ్చట వెల్లడించారు.

మిగతా 51 మంది నిర్బంధితుల వ్యవహారం కూడా మళ్ళీ సమీక్షచేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

బొంబాయిలోని మరాఠీ దినపత్రిక 'మరాఠా' సంపాదకుడు శ్రీ పి. కె అత్రే పై విచారణలో ఉన్న మూడు కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ నాయక్ వెల్లడిస్తూ అందుకు న్యాయస్థానాల అనుమతి కోరుతున్నట్లు చెప్పారు.

నూతనమంత్రివర్గం నిన్న మధ్యాహ్నం ప్రమాణం స్వీకరించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ తొలి నిర్ణయాలను పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

నాగపూర్ సంపాదకుడిపై గల కేసు ఉపసంహరణ విషయంలో సంపాదకుడి సహకారంతో ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ముఖ్యమంత్రి వివరించారు

నూతన ప్రభుత్వం కొత్తగా సమీక్షచేసిన మీదట కొందరు నిర్బంధితులను విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు పై రెండు నిర్ణయాలు స్నేహసూచన అని పేర్కొన్నారు.

బొంబాయి పత్రికా సంపాదకుడిపై కేసును నిర్బంధంగా ఉపసంహరించుకోవాలని నిశ్చయించినట్లు వివరించారు.

సోషలిస్టు కార్మిక నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్‌ను విడుదలచేయడం లేదు. ఆయన వ్యవహారాన్ని ప్రభుత్వం మళ్ళీ సమీక్ష చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు

విడుదలచేస్తున్నవారిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. వై. కొల్హాట్కర్, మరొక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బి. టి రణదివే భార్య శ్రీమతి విమలరణదివే ఉన్నారు.

రాష్ట్ర సమస్యల పట్ల క్రియాపూర్వకంగా వ్యవహరించదలచినట్లు, గ్రామీణ ప్రజల ఇక్కట్ల సత్వర పరిష్కారం విషయమై స్వర్గీయ కన్నంవార్ తయారు చేస్తుండిన ప్రతిపాదనలను ఈనమంత్రివర్గం పూర్తిగా అమలుపరుస్తుందని శ్రీ నాయక్ వివరించారు

నదీజలాల తగాదా, అంతర్రాష్ట్రీయ సరిహద్దు తగాదాల వంటి ప్రశ్నలు జాతీయ సమస్యలని, వాటిపట్ల జాతీయవైఖరి చూపాలని అన్నారు

మహారాష్ట్రలో గోవా విలీనీకరణ విషయమై ప్రస్తావించగా, తన ప్రభుత్వం ఈ విషయంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను అనుసరిస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ బియ్యం చౌక దుకాణాలు

పని తృప్తికరంగాలేదని వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 6— ఆహారధాన్యాలు సక్రమంగా ప్రజలకు సరఫరా అయ్యేందుకు వీలుగా, తగినంత నిధులు వున్న సహకార సంఘాలు కానీ, మునిసిపల్ కార్పొరేషన్ వంటి మరే సంస్థయైనా చౌకధరల దుకాణాలను నడపడం అన్ని విధాలా బాగుంటుందని ప్రభుత్వం భావిస్తున్నది.

నగరంలో చౌక దుకాణాల ధరల సమస్యను గురించి చర్చించడానికి ఏర్పాటైన నగర కాంగ్రెసు సంఘసభ్యుల, నగర శాసనసభ్యుల సమావేశంలో నిన్న రాత్రి యిక్కడ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి పై విషయాన్ని తెలియజేశారు.

ప్రస్తుతం చౌకధరల దుకాణాలు పనిచేసే తీరు ఏమంత తృప్తికరంగా లేదని, చాలా లోపాలు కనిపిస్తున్నవని, వాటిని నడుపుతున్న హైదరాబాద్ కార్పొరేషన్ తగినంతగా ఆర్థిక వనరులను కేటాయించలేదని మంత్రి అన్నారు. వీటిని కార్పొరేషన్ సమర్థతతో నిర్వహించాలి, లేదా మూసివేయాలని, మరో మార్గం ఏమీ లేదని అన్నారు. కార్పొరేషన్ సమర్థతతో నడుపదలిస్తే ఆ దుకాణాలకు అవసరమైన ఆహార ధాన్యాలు కేటాయించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు.

ఈ సమావేశానికి హైదరాబాదు నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ అధ్యక్షత వహిస్తూ, ఈ దుకాణాలను సమర్థతతో నిర్వహించగలిగే సంస్థ కార్పొరేషన్ ఒక్కటేనన్నారు. మంత్రి కోరిన ప్రకారం చేయడానికి వారు ముందుకు రావాలన్నారు.

కార్పొరేషన్ చౌక దుకాణాల కమిటీ చైర్మెన్ శ్రీ బండారు మాణిక్యం ఈ దుకాణాలు సక్రమంగా పనిచేయలేకపోవడానికి కారణాలను వివరించారు. ఈ పద్దు క్రింద కార్పొరేషన్ అయిదు లక్షల రూపాయలను కేటాయించిందని, ఇందుకు ప్రభుత్వం మరికొన్ని అప్పులను ఇవ్వాలని కోరారు. కొన్ని అప్పులు ఇవ్వాలనే వాదనను మంత్రి త్రోసిపుచ్చారు.

ఈ దుకాణాల విషయంలో భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఈ నెల పది లోగా తాను పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ జయాచారి చెప్పారు. ఈ విషయంలో తుది నిర్ణయం చేయడానికి అప్పుడు నగర శాసన సభ్యులను మంత్రి కలుస్తారన్నారు.

రూ. 8 లక్షల బంగారం దొంగరవాణా

కలకత్తా, డిసెంబరు 6—కలకత్తా కస్టమ్సు అధికారులు నిన్న డండం విమానాశ్రయంలో ఒక ప్రయాణికుని వద్ద రు. 8 లక్షలు విలువ చేసే 34 కిలోల బంగారం దొంగతనంగా చేరవేయ తెస్తూంటే పట్టుకొన్నారు.

ఫ్రాంక్‌ఫర్టునుండి వచ్చిన ఈ జర్మన్ పౌరుని పోలీసులు నిర్బంధంలో ఉంచారు. విదేశీ ప్రయాణికులు బంగారం దొంగరవాణా చేస్తూంటే అధికారులు పట్టుకోటం స్వర్ణ నియంత్రణ చట్టం అమలైనది మొదలు ఇది రెండవసారి. క్రితం మార్చిలో మరొక విదేశీ ప్రయాణికుడు 13 తులాల బంగారం దొంగతనంగా చేరవేస్తూంటే పట్టుకొన్నారు.

'సౌరకిరణ' సమావేశ ప్రతినిధులతో ప్రధాని

జైపూర్, డిసెంబరు 6—ఎనిమిదవ అంతర్జాతీయ 'సౌరకిరణ' సమావేశ ప్రతినిధులతో ప్రధాని శ్రీ నెహ్రూ ఈ నెల 14న విందులో పాల్గొంటారు. ఈ సమావేశాలు మొన్న 4వ తేదీ ప్రారంభమైనాయి. డిసెంబరు 14 వరకు జరుగుతాయి.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 6—

వెండి 1 కిలోగ్రాము	రు. 244—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—50

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వావాకాల వంట	రు. 69—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహారెడి	రు. 163—00
1964 జనవరి వాయిదా	రు. 162—00
(నామకం	
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 142—00
సేలం కమలము, హంసమార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా వన్నుతో వహా ఎమ్. ఎస్.	రు. 51—50
రాజా, అంకో	రు. 50—50
సెనగపిండి 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రు. 27—00

బొంబాయి

బొంబాయి, డిసెంబరు 6—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 241—25
ఆముదాలు	164—00
మార్చి 1964	167—25
వేరుసెనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	371—50
,, ఏప్రిల్	379—00
వేరుసెనగ	218—50
జనవరి 1964	223—75
వేరుసెనగ నూనె రెడీ	17—00
అవిశగింజలు మార్చి	35—91
	—
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	43—37
అవిశగింజలు రెడీ	37—62
అవిశనూనె రెడీ	15—30
ఆముదాలు రెడీ	32—25
నెగర్ విత్తనాలు రెడీ	—
జరిల్లా ప్రత్తి మార్చి	713—75

న్యూయార్కు పత్తిధర

(మార్చి)

న్యూయార్కు, డిసెంబరు 5—

నేటి ప్రారంభ ధర	33—37
నేటి ముగింపు ధర	33—47

క్రైస్తవ ఫాదరీ హత్య

దిండిగల్లు, డిసెంబరు 6—పూలాంబాడీ గ్రామం పారిషి జెసూట్ క్రైస్తవ ఫాదరీ, రెవరెండు ఫాదర్ మస్తె మాణిక్యాన్ని చర్చివెనుకవున్న అతని యింటిలోనే ఎవరో హత్యచేసిన వార్త నిన్న యిచ్చటికి అందింది.

మాణిక్యం తలను నరికివేసి దేహంనుంచి దూరంగా పారవేశారు. దేహం రక్తం మడుగులో పడి ఉన్నది. రెండు చేతుల వేళ్ల నన్నింటినీకూడా ఖండించి వేశారు.

ఇంట్లో ఉండవలసిన రూ. 4000 నగదు, కొన్ని వెండి సామానులు కూడా పోయినట్లు తెలుస్తున్నది.

వలని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, వేడసందూర్ పోలీస్ ఇన్‌స్పెక్టరు వెంటనే అచ్చటికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. ఫాదరీ మృత కళేబరాన్ని శవ పరీక్షకై దిండిగల్లు ఆస్పత్రికి తెచ్చారు. నేర పరిశోధనలో పోలీసు కుక్కలను ప్రయోగిస్తున్నారు.

జర్మెక్స్
చర్మ వ్యాధులకు


ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండు నివారించగలదు.
రిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు

ప్రశస్తంగా పనిచేయటంలో ప్రథమస్థానం పొందినవి

• దీర్ఘకాలం పనిచేస్తవి
• బలిష్ఠమైన నిర్మాణం
• ఎలెక్ట్రిసిటీ ఖర్చు బహు తక్కువ
BMF
బాలసుబ్రమణ్యా పంపులు మోటార్లు మోనోబ్లాకులు
బాలసుబ్రమణ్యా ఫౌండ్రీ
పటేల్ రోడ్డు, కోయంబత్తూర్.
తంతి: "RUNWELL" ఫోన్: 4313.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి
భారతదేశంలో తయారుచేయువారు
పెర్‌పార్కర్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 32

ప్రకాశవంతమైన తెలుపుకి
విక్టోరియా బ్లూ
OOB

ఉత్తమమైన అల్ట్రామెరిన్ బ్లూ

వెస్టు జర్మనీవారి సహాయముతో ఇండియాలో తయారుచేయువారు
అల్ట్రామెరిన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
అంబత్తూర్ - మద్రాసు సమీపము
ఆంధ్ర, మద్రాసు, కేరళకు ఏజెంట్లు :
ఎన్. రమన్‌లాల్ బ్రదర్స్.
416, మింటువీధి, మద్రాసు—1.

పరీక్షింపబడినవి
వాడిచూడబడినవి
విశ్వసనీయమైనవి

ఏనుగు బ్రాండ్
రీబిల్ట్ టైర్లు
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కం.,
హెడ్ ఆఫీసు : కాలికట్
బ్రాంచీలు : నాగపూర్. విజయవాడ, మద్రాసు, ఎర్నాకుళం
కన్వెన్షనైర్ ఎసోసియేట్లు : మైసూర్ టైర్స్, మైసూరు, డక్కన్ టైర్ రీట్రెడింగ్ కం., సికింద్రాబాద్, టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా.
కాలికట్ టైర్ రీ ట్రెడింగ్ కంపెనీ,
మద్రాసు రోడ్డు, కడప
ఫోన్ : 129, 156 తంతి : Tyretreads

మురికి గూడెములు శుభ్రంచేసే పథకాలు

పెద్ద పట్టణాలలో అమలు

హైదరాబాదు, డిసెంబరు 5—హైదరాబాదులోనేగాక విశాఖపట్నంలోనూ, రాష్ట్రంలో యింకా యితర పట్టణాలలోనూ మురికిగూడెములు పరిశుభ్రంచేసేందుకు ప్రభుత్వం పథకాలను ఆలోచిస్తోంది.

ఈ సంగతిని మునిసిపల్ పరిపాలనా గృహనిర్మాణశాఖా మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య నేడు శాసనసభలో తెలిపారు.

మురికిగూడెములను పరిశుభ్రపరచి అభివృద్ధి చేసే పనుల నిమిత్తం దేశం మొత్తానికి రు 29 కోట్లు తృతీయ ప్రణాళిక క్రింద కేటాయించి ఉన్నారనీ, అందులో మన రాష్ట్రం వాటా రు.5356 వేలు అవుతుందని మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) కు జవాబుగా చెప్పారు.

నగరాలలోనూ, పెద్దపట్నాలలోనూ మురికిగూడెములను తొలగించి చిన్న చిన్న గృహాలను వాళ్లకు నిర్మించి యిచ్చే పథకం కేంద్రప్రభుత్వం అమలు జరుప నుద్దేశించి అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాలకు 37 శాతం ఋణముగా 30 సంవత్సరాల వాయిదాలలో తీర్చే పద్ధతిని ఉంతటి సొమ్ము ధన సహాయంగాను యివ్వటానికి సంకల్పించి ఉందనీ, మిగతా 25 శాతం రాష్ట్ర ప్రభుత్వంగాని, స్థానిక సంస్థలుగాని భరించాల్సి ఉంటుందనీ మంత్రి వివరించారు.

తక్కువ ఆదాయాలవారికి గృహవసతి కల్పించే స్కీముకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి ఏలాటి ధన సహాయం లభించలేదని శ్రీ జి. సి కొండయ్య (కాం) కు సమాధానంగా మంత్రి చెప్పారు. అయినా అందు నిమిత్తం భారత ప్రభుత్వంనుంచి సంవత్సరంలో, 1962—63 జీవి భీమా సంస్థనుంచిఋణం తీసుకోడం జరిగిందన్నారు.

ఆ ప్రణాళికను ప్రభుత్వమే స్వయంగా నిర్వహించక, సహకారశాఖ విభాగం, మునిసిపల్ గృహనిర్మాణ సంస్థ నిర్వహిస్తున్నాయనీ, గృహనిర్మాణ పథకాలకుగాను యీ సంవత్సరం సహకార సంఘాలకు రు. 15 లక్షలను ప్రభుత్వం ధన సహాయం చేసిందనీ ఆయన తెలియజేశారు.

తృతీయ ప్రణాళికాకాలంలో వరంగల్‌నందు భూగర్భంలో మురికి కాల్వల నిర్మాణానికి పథకమేమీ ప్రభుత్వం తలపెట్టలేదని మంత్రి శ్రీ వెంకట్రామయ్య శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (యు. డి. ఎఫ్.) కు సమాధానంగా చెప్పారు.

పత్రికలకు తాఖీదుల ఉపసంహరణ

లోక్‌సభలో హజర్నవీస్ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 5—ఆరునెలల క్రితం ప్రభుత్వం రక్షణ చట్టం క్రింద ఏవార్తా పత్రికకుగానీ, వాగజైనులకుగానీ తాఖీదులు ఇచ్చిఉంటే, వారు ఇప్పుడు దరఖాస్తు పెట్టుకోవచ్చు. వాటి విషయం పరిశీలించడం జరుగుతుంది" అని విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ హజార్నవీస్ లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది ఆరునెలలకు పూర్వం ప్రభుత్వం కొన్ని పత్రికలకు ఇచ్చినవారంట్లు ఉపసంహరించుకున్న మాట యదార్థమేనా? అలాగే మిగిలిన పత్రికలపై వారంట్లు కూడా ఉపసంహరించుకొంటారా?

శ్రీ హజార్నవీస్: కరంట్, ఆర్గనైజర్ అనే వార పత్రికల విషయంలో వారంట్లు ఉపసంహరించుకోవటం జరిగింది వారు ప్రతినిధులను పంపగా ఈ పని జరిగింది. మిగిలిన పత్రికలవారు తమ ప్రతినిధులను పంపి నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటే ఉపసంహరించుకోవటం జరుగుతుంది.

"ఈ ఆరునెలలో, దావత్, ప్రతాప్, వీర్ అర్జున్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అనేదిన పత్రికలకు స్వస్తికా, బ్లిట్జ్ అనే వార పత్రికలకు హెచ్చరిక చేయడం జరిగింది. 1962 భారత రక్షణ చట్టం క్లాజు 7, మాత్రం 35 ప్రకారం ఈ పత్రికలలో అనుమానాస్పదమైన వార్తలు ప్రచురించబడం జరిగింది.

ఈ కాలంలోనే 'మదర్‌ఇండియా' (బొంబాయినుండి వెలువడే మాసపత్రిక) ముద్రించే వారికి ఒక నోటీసు ఇవ్వడం జరిగింది. రూ. 5000 ధరావత్తు కోరాము. ఆ మాసపత్రికలో 1962 డిసెంబరు నుండి మార్చి 1963 వరకూ వ్యతిరేక వార్తలు ప్రచురించారు. నోటీసు అందిన వారం రోజుల్లో ధరావత్తు చెల్లించారు. ప్రతాప్, వీర్‌అర్జున్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్ విషయంలో పున పరిశీలనకై నోటీసులు ఉపసంహరించుకోవటం జరిగింది."

చిన్న ఉద్యోగులకు గృహనిర్మాణ పథకం

రు. 97 లక్షలు మంజూరు

ఢిల్లీ, డిసెంబరు 6—"మధ్య తరగతి, తక్కువ తరగతి ఉద్యోగులు బాడుగమొత్తాలు చెల్లిస్తూ ఇండ్లు సంపాదించే పథకం క్రింద కొత్త ఇండ్ల నిర్మాణానికి ఢిల్లీ అభివృద్ధి సంఘం ఒక పథకం ఏర్పాటుచేసింది. ఈ పథకం క్రింద గృహనిర్మాణానికి రూ. 97 లక్షలు మంజూరు అయింది."

ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా డి. ఎస్. రాజు లోక్ సభలో శ్రీ పి. సి. బొరూహా (కాం) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. "ఈ పథకం క్రింద 346 గృహాలు, 692 కుటుంబాలు ఉండడానికి వీలుగా నిర్మాణం జరుగుతుంది. నజఫ్ ఘర్ రోడ్డులో 98, సఫదర్‌జంగ్ ఆస్పత్రికి పశ్చిమంగా 156, కైలాష్‌కు తూర్పుగా 30, వార యానా గ్రామ ప్రాంత పథకం క్రింద 62 ఇండ్లు నిర్మాణం జరుగుతుంది. ఈ ఇండ్లను తీసుకొనేవారు 10 సంవత్సరాలలోగా డబ్బు పూర్తిగా చెల్లించవలసి ఉంటుంది. భీమా పాలసీలు తీసుకోవలసి ఉంటుంది."

హంగరీ గని ప్రమాదంలో ఆరుగురు కార్మికుల మృతి

వియెన్నా, డిసెంబరు 6—హంగరీలోని తాతాబనియా గనిలో మొన్న రాత్రి ఒక ప్రేలుడు ప్రమాదంజరిగి ఆరుగురు కార్మికులు మరణించారనీ, నలుగురు గాయపడ్డారనీ హంగరీ వార్తా సంస్థ నిన్న తెలియ జేసింది.

పనివారల కరువుభత్యం పెంపుదలకై విజ్ఞప్తి

శ్రీ మక్దుమ్ మొహిద్దీన్ వివరణ

హైదరాబాదు, డిసెంబరు 6—ప్రైవేట్ యజమానులు, ప్రభుత్వం, జీవనవ్యయ సూచికను సవరించి, కరువుభత్యాన్ని పెంచేందుకు వీలుగా పనివారలు సమైక్యంగా వ్యవహరించాలని ఇటీవల ఇక్కడ సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ (ఏ.పి.టి.యు.సి.) అధ్యక్షుడు శ్రీ మక్దూమ్ మొహిద్దీన్ అన్నారు.

నగరంలోని ఏ. పి. టి. యు. సి. కి అనుబంధించబడిన వివిధ యూనియన్ల కార్యవర్గాల సంయుక్త సమావేశంలో శ్రీ మొహిద్దీన్ మాట్లాడారు. స్టాండింగ్ లేబర్‌కమిటీ నిర్ణయాలు, తదితర కోరికలను ప్రభుత్వం ఆమోదించి అమలుపర్చేటట్టు చేయడానికి ఒకరోజు సమ్మెచేయడానికి సిద్ధంగా ఉండాలని కార్మికులకు ఆయన సూచించారు.

కార్యదర్శి శ్రీ మహేంద్ర కూడా మాట్లాడారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ, శ్రీ కన్నంవార్, విమాన ప్రమాదంలో మరణించిన సైనికాధికారుల మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానంచేశారు.

ప్రజోపయోగ ఉద్యోగాలు

పాట్నా, డిసెంబరు 6—రాష్ట్రప్రభుత్వం క్రింది ఆస్పత్రులు, వైద్యశాలలు, అగ్నిమాపక దళశాఖలలోని ఉద్యోగులను ఈ నెల 1 తేదీ నుండి మరో 6 నెలలపాటు ప్రజోపయోగ ఉద్యోగాలుగా బీహారు ప్రభుత్వం ప్రకటించింది

పారిశ్రామిక తగాదాల చట్టం వ్యవహారాల కోసం ఆవిధంగా ప్రకటించడం జరిగింది.

రేడియో

(ఆదివారం, డిసెంబరు 8)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1—50, సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు : ఉదయం 8, మధ్యాహ్నం 1—30, రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405 4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 అం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—40 ఆంథోని మాథ్యూస్: వయొలిన్, 8—00 అం. వా., 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 ఆంథోనీ మాథ్యూస్: వయొలిన్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 వాతావరణ సూచన, బచ్చోంకేలియే, మధ్యాహ్నం 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా., 1—50 తె వా. 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగం సంగీత్; 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం పిల్లల కార్యక్రమం, 3—00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి నగర శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మెహిఫిల్—ఇ—షేర్: స్వీయకవిత (ఉర్దూ), 7—30 అభిజ్ఞుల అభిప్రాయం, 7—45 చిత్రసీమ, 8—25 విరామ సంగీతం, 8—30 లలిత సంగీతం, 8—45 ప్రసంగం (ఉర్దూ) 9—00 అం. వా., 9—15 ఉ. వా., 10—30 అం. వా., 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
25.21 మీటర్లలో (1190 కిలోసై).
విశాఖపట్టణం
32.26 మీటర్లలో (930 కిలోసై). సా. 6—00 నుండి రా. 9—30 వరకు (హైదరాబాదు మాత్రమే).

89 42 మీటర్లలో ఉదయం: 8—30 ఇ. నాగరాజు, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, పువ్వు సుబ్బారావు: మృదంగం, మధ్యాహ్నం. 2—10 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—45 సంగీత రూపకములనుండి పాటలు, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం హోలేటి వెంకటేశ్వర్లు, 100—35 వాతావరణ సూచన,

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 అం. వా., 6—45 భక్తిరంజని: దేవిస్తుతి, ఎస్. సదాశివశాస్త్రి, పి. రమణకుమారి, వి. లక్ష్మి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 7—45 సుబ్బద్ధ సంగీత్: ఎమ్. ఎల్. వసంతకుమారి, 8—00 అం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి తన్నులన్నియు—బౌళి (రూపకం), ముత్తయ్య జ్ఞానము—ధన్యాసి (ఆది), త్యాగరాజు, నన్ను గన్నతల్లి— సింధు కన్నడ (ఆది) త్యాగరాజు, 1—00 వరంగవల్లి (హైదరాబాదు నుండి రిలే), 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—00 సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాదు నుండి రిలే), సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, బావగారి కబుర్లు, 7—30 అభిజ్ఞుల అభిప్రాయం (హైదరాబాదు నుండి రిలే), 7—45 ద్వారం వెంకటస్వామి నాయుడు వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, వర్ణం—శహన (ఆది), మారుబల్క—శ్రీరంజని (ఆది), 8—40 ఫిల్మ్ సంగీతం, 9—00 అం. వా., 9—25 ఈ నెలపాట, 9—45 లలిత సంగీతం ఆర్. బాలసరస్వతీదేవి, 10—00 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి, 10—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఈ మాసపుపాట, 7—30 చిత్రగానం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం: బృందానిరోడి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—25 లక్ష్మి నటరాజన్, 3—00 మంచిరోజులొస్తాయి సంక్షిప్త శబ్దచిత్రం (తెలుగు), సాయంకాలం: 5—30 ఎమ్. నీలకంఠ అయ్యర్, 7—30 పార్థసారథి, వయొలిన్, రంగనాయకీ పార్థసారథి: వీణ, 8—00 ఎమ్. నీలకంఠ అయ్యర్, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—55 విరామ సంగీతం, 9—00 కాంచీపురం సి. వి. కిట్టప్ప (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై కూడా), 9—45 సంగీతామృతం, టి. ఎస్. త్యాగరాజన్, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 అం. వా., 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 ఎ ముత్తయ్య: వీణ, 8—00 అం. వా., 8—30 ఆర్. వేదవల్లి, టి. కేశవులు వయొలిన్, కల్యాణి రామనాథన్: మృదంగం, 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, 12—00 హేమామాళి కన్నడ కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—30 అం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 అం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6—35 శ్రోతలు కోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వేణువు, క్లారినెట్: నిలయవిద్వాంసులు, 8—30 పార్థసారథి: వయొలిన్ రంగనాయకీ పార్థసారథి వీణ, 9—00 అం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 అం. వా., 10—35 సమాప్తి,

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగుళూరు

491 8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, విచారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 అం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 రాష్ట్ర వందన, 7—15 గీతమాల, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 అం. వా., 8—15 రాబోయే కార్యక్రమముల వివరణ, 8—30 టిట్టె కృష్ణ అయ్యంగార్, మధ్యాహ్నం: 11—30 కార్మికుల కార్యక్రమం, 12—00 పాశ్చాత్య సంగీతం, 12—30 వయువజనుల కార్యక్రమం, 1—00 చిత్రజగత్, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 ఆర్. కె. శ్రీకంఠన్, 1—30 అం. వా., 1—40 హిం. వా., 1—50 గానవైవిధ్య, 2—00 వాతావరణ సూచన, పిల్లలకు, సాయంకాలం: 6—00 అం. వా., 6—25 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లము), 6—10 ఉర్దూ పాటలు, 6—20 గీతగుచ్ఛ, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—0 నవసుమ: ఈ మాసపుపాట, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 వాద్య సంగీతం 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—45 ఎస్. కె. వసుమతి, 9—00 అం. వా., 9—15 ప్రసంగం (కన్నడం), 9—25 వాద్య సంగీతం, 9—30 ఢిల్లీనుండి రిలే , 9—45 వి. వెంకటసుబ్బారావు: వీణ, డి. శేషప్ప. తబ్లా, 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు 'మార్షల్' ఏర్పాటు

బై-లాలో కొత్త సెక్షన్‌కు ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 6—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశాలలో క్రమవిరుద్ధంగా వ్యవహరించే ఏసభ్యునైనా సభనుంచి తొలగించాలన్న అధ్యక్షుని ఆదేశాన్ని ఇకముందు అమలుపరచడానికి వీలుగా ఒక కార్పొరేషన్ మార్షల్‌ను మేయర్‌కు సమకూర్చే బైలాను మంగళవారం ఇక్కడ కార్పొరేషన్ ఆమోదించింది.

ఈ కార్పొరేషన్ సమావేశంలో బై—లాలకు సంబంధించిన 45 నుంచి 63 సెక్షనులకు ఆమోదించారు. మేయర్ శ్రీ బనార్సీలాల్‌గుప్త అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం రాష్ట్ర శాసనసభలలో, పార్లమెంటులో మార్షల్స్ ఉంటున్నారు.

మార్షల్‌గా ఒక అధికారిని నియమించాలన్న కొత్త సెక్షన్‌ను కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ జయాచారి ప్రతిపాదించారు. ఈ సెక్షన్‌ను మెజారిటీ వోట్లతో సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

శ్రీ వేదప్రకాశ్‌దుసాజ (కాం) క్రమవిరుద్ధంగా వ్యవహరించే కౌన్సిలర్‌నుగానీ, కౌన్సిలర్లనుగానీ సభనుంచి తొలగించవలసి వచ్చినప్పుడు మార్షల్‌కు తగు రక్షణను కలిగించడానికై పోలీసుల సహాయం కలిగించవచ్చని సూచించారు.

మార్షల్‌ను ఏసందర్భంగా సభాధ్యక్షుడు వినియోగించాలో స్పష్టీకరించడం మంచిదని, అనుచిత నిర్ణయాల గురించి సభ్యులకు రక్షణను కలుగజేయాలని శ్రీ దేవేంద్రపూరి గోస్వామి (సో) శ్రీ సలాఉద్దీన్ ఒవాసీ (మజ్లిస్), శ్రీ జమీల్ అహ్మద్‌బేగ్ (స్వ) కోరారు.

శ్రీ కె. ఆర్. అబ్బయ్య (కాం) బై—లాలో మార్షల్ అధికారాలను, విధులను స్పష్టంగా విపులీకరించాలన్నారు. శ్రీ గోస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో మేయర్‌కు ఇటువంటి విస్తృతాధికారాలను ఇవ్వడాన్ని విమర్శించారు.

కాంగ్రెసుపార్టీనాయకుడు శ్రీ జయాచారి ప్రసంగిస్తూ, ఈ బై—లా క్రింద అధికారాలను సమావేశాల్లో శాంతిభద్రతల రక్షణకై అరుదుగా వినియోగిస్తారన్నారు.

మార్షల్ నియామకంతో సభ్యుల హక్కుల సమస్యను జోడించవద్దని మేయర్ శ్రీ బనార్సీలాల్‌గుప్త కోరారు. సభనుంచి ఒకసభ్యుని పంపివేసే మేయర్ ఆదేశాన్ని కట్టుదిట్టంగా అమలుపర్చేందుకు ప్రధానంగా ఈ నిబంధన ఉద్దేశించబడిందన్నారు.

ఈ సందర్భంగా శ్రీ వేదప్రకాశ్‌దుసాజ (కాం) లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ప్రారంభంలో డిప్యూటీ మేయర్ శ్రీ కొండల రెడ్డి అనుమతించలేదు.

సిక్కింమహారాజు మరణానికి, డాక్టర్ సి. శ్రీనివాసాచారి మృతికి సంతాపాన్ని తెలియజేసే రెండు తీర్మానాలను శ్రీ కె. వి. నరసింహాచార్లు (కాం) ప్రతిపాదించారు. వాటిని సభవారు ఆమోదించారు

లైసెన్సు పొందిన ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్లు

హైదరాబాదు, డిసెంబరు 6—ఆంధ్రప్రాంతంలోని ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్లకు ఇప్పటివరకు వర్తింపులోనున్న రాయితీలను మరో రెండు సంవత్సరాలవరకు అంటే 1965 డిశంబరు 31 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొడిగించింది. 1963 డిశంబరు 28 వ తేదీనాటికి లైసెన్సులు పొందే ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్లకు మాత్రమే ఈ రాయితీలు వర్తిస్తాయి. 1964 వ సంవత్సరానికి లైసెన్సుల పునరుద్ధరణ నిమిత్తం దరఖాస్తులను లైసెన్సింగ్ బోర్డు కార్యాలయంలో 1963 డిశంబరు 31 వ తేదీ వరకూ రూ. 10/—ల లేటుఫీజుతో స్వీకరిస్తారు. ఈ రూ. 10/—ల చలాన్ను దరఖాస్తుతో జతపరచాలి

ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయ పథకం

హైదరాబాద్, డిసెంబరు 6— ఇటీవల యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ దేశంలోని 84 గురు ఉపాధ్యాయులకు పరిశోధనలు జరిపేందుకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది అందులో శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్శిటీలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు.

అందులో ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన శ్రీ వి. ఎల్. ఎస్. ప్రకాశరావు (జాగ్రఫీ శాఖ అధిపతి) కు రు. 3 వేలు, పదార్థ విజ్ఞాన శాఖలో లెక్చరర్ డాక్టర్ వి. సుబ్రహ్మణ్యంకు రు. 2 వేలు, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ హిందీ లెక్చరర్ డాక్టర్ చంద్రభాను రావత్‌కు రు. 2 వేలు, భూగర్భ శాస్త్రంలో డిమాన్‌స్ట్రేటరు శ్రీ పి. ఎ. ఆర్. కె. ప్రసాదుకు రు. 300 లు ఇచ్చారు.

విదేశాంగశాఖ కార్యదర్శి మార్పు

శ్రీ దేశాయ్ ఉద్యోగ స్వీకరణ

ఢిల్లీ, డిసెంబరు 6—భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ సర్వ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ పదవీ విరమణ అనంతరం శ్రీ ఎం. జె. దేశాయ్ నిన్న సర్వ కార్యదర్శిగా ఆ ఉద్యోగంలో ప్రవేశించారు. శ్రీ దేశాయ్ ఇంతవరకూ విదేశాంగ శాఖలో ఒక కార్యదర్శిగా ఉంటున్నారు.

కామన్వెల్తు కార్యదర్శి శ్రీ గుణ దేవియా శ్రీ దేశాయ్ స్థానంలో విదేశ శాఖ కార్యదర్శిగా పనిలో చేరారు. కెనడాలో భారత హై కమీషనర్ శ్రీ సి. యస్. ఝా వచ్చే నెలలో భారతదేశం రాగానే కామన్వెల్తు కార్యదర్శిగా శ్రీ గుణదేవియా సా నంలో ప్రవేశిస్తారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా సంస్థ నిర్వహిస్తున్న సెంటరులో గ్రామసేవిక, నర్సు ఉద్యోగములకు దరఖాస్తులు 15—12—63 తేదీలోగా కోరబడుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వ స్కేలు ప్రకారం జీత మీయబడును.

ప్రెసిడెంటు,
శ్రీ దుర్గాబాయి ఆదర్శ మహిళా సభ,
నిస్సంకోడేరు పోస్టు, పశ్చిమగోదావరి జిల్లా.

కృతజ్ఞత

నా భర్తగారైన శ్రీ పెరవలి రంగారావుగారు 24—11—63 తేదీ పరమపదించిన సందర్భమున బంధుమిత్రులు తెలియజేసిన సంతాప సానుభూతికి నా కృతజ్ఞత. 8—12—63 ఆదివారం అంత్యకర్మ ఏలూరులో జరుపబడును.

పెరవలి బాల త్రిపుర సుందరాంబ,
(ధర్మపత్ని),
ఏలూరు, 2—12—63.

టెండరు నోటీసులు

మండపాక పంచాయతీ
ప. గోదావరి జిల్లా.

13—12—1963 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3—0 గంటల వరకు పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే పంచాయతీ ఆఫీసు వద్ద 8 తారురోడ్డు, ఒక మట్టిరోడ్డు వేయుటకు పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజున కంట్రాక్టర్ల సమక్షములో 3—30 గంటలకు టెండర్లు తెరువబడును. ఎస్టిమేట్లు, యిందుకు సంబంధించిన రికార్డు ఆఫీసు పని చేయు కాలములో చూచుకొనవచ్చును.

పని వివరము : మండపాక పంచాయతీ ఏరియాలో 8 తారురోడ్డు, ఒకమట్టిరోడ్డు వేయుట.
ఎస్టిమేట్ల విలువ రు. 14,300—
ధరావతు మొత్తం రు. 715—

(సం) ఆర్. రామకృష్ణంరాజు,
కార్యనిర్వహణాధికారి.

అనంతపురం జిల్లా, హిందూపురం తాలూకా, గోరంట్ల గ్రామపంచాయతీకి ఆఫీసు భవనమును కట్టుటకుగాను సీల్డు టెండర్లు 16—12—63 తేదీ సోమవారము సా. 3 గంటలవరకు గోరంట్ల పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివలన కాని, లేక వారి అధికారంపొందినవారిచేతగాని తీసుకొనబడును. అదే దినం సాయంత్రం 4 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద హాజరైన కంట్రాక్టర్ల యెదుట టెండర్లు తెరువబడును. టెండర్లు యివ్వకోరువారు ఈ క్రింద కనుపరచిన ధరావతు మొత్తం పంచాయతీ ఆఫీసులో చెల్లించి రసీదును జతపరచి యివ్వవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

పనివివరము : పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం రు. 15,000/—
కట్టవలసినడిపాజిట్టుమొత్తం రు. 750/—

గోరంట్ల, (సం) పి. రామచంద్రశాస్త్రి,
3—12—63. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

తిరుచానూరు పంచాయతీ

చంద్రగిరి తాలూకా, తిరుచానూరు గ్రామ పంచాయతీలో ఈ క్రింద వివరించిన గడియారము సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 20—12—63 తేదీ శుక్రవారం సా. 5 గంటలవరకు సదరు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు వచ్చిన టెండర్లు ఆ దినమే సా. 5—10 గంటలకు పంచాయతీ ప్రెసిడెంటువారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

పనివివరము : మూడు లేక నాలుగు ముఖముల గడియారము 0—18" లేక 0—20" డయల్ (Heavy movement weight driven) సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్టుపైకం రు. 100.

ప్రెసిడెంటు,
పంచాయతీ ఆఫీసు, తిరుచానూరు.
2—12—63.

కనబడుటలేదు

గంగవరపు కృష్ణారావు 15 సం. ఎరుపు, కోలముఖం, బుగ్గన 2 గడ్డలు లేచినవి వారం రోజులనుంచి కనపడటంలేదు. ఇతని జాడతెలిపినా, పంపించినా తగిన బహుమతి యివ్వబడును.

తమ్ముడూ, క్రిష్ణా! నీవు వెళ్లినప్పటినుంచి నీ తల్లిదండ్రులు అన్నము మాని అలమటించి పోతున్నారు. చెల్లాయిలూ, అక్కాయిలూ అంతా దిగులుపడివున్నారు. కావున నీవు వెంటనే బయలుదేరి రావలెను. డబ్బు కావాలంటే పంపుతాము

మీ అన్నయ్య సోమిపల్లి కోటేశ్వరరావు,
విక్కిరాలపేట, కందుకూరు తాలూకా,
నెల్లూరుజిల్లా.

రేడియో

ట్రాన్సిస్టర్ రు. 68/— లకే

అస్సి ట్రాన్సిస్టర్లు గ్యారంటీగా జపాన్‌లో తయారు చెయ్యబడినవి మీరు రోడ్డుమీద నడుస్తూ సంగీతం వినండి పెద్ద రేడియోలాగ పలుకుతుంది. ఉచితమైన క్యాటలాగుకు ఇంగ్లీషులో (వ్రాయండి బాక్సు నం. 289, ఆంధ్రప్రభ, మద్రాసు —2.

బహిరంగ వేలం

చెవరలెట్ బస్సులు, లారీ, ఫియట్, హిల్‌మన్, స్టుడిబేకర్‌కార్లు, ఇంకను పెర్కిన్స్ మరియు ఇతర ఇంజన్లు, టైర్లు, గేర్ ఎస్సెంబ్లీలు, మోటార్ పార్టులు, వాటర్‌పంపు ఆక్సెసరీలువగైరా 163Y రాయపేటహైరోడ్డు, మద్రాసు—4 నందు 12—12—1963 ఉ.10—30గం లకు ముర్రేస్, మద్రాసు—1.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.
No AAI-4672|63 Dated 29-11-63

నార్త్ కాంపస్‌లో (1) వార్డెన్స్ ఆఫీసుకు, (2) వార్డెన్స్ క్వార్టర్సుకు పనులు చేయుటకు సీల్డు టెండర్లు, వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 23—12—63 సా. 4 గం. వరకు కోరబడుతున్నవి.

షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద వరుసగా రు. 10—లు, రు. 15—లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును

ఏ ఎస్. సీతారామయ్య,
అసిస్టెంట్ రిజిస్ట్రార్,
(అకౌంట్సు) యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ప్రకటనలు

యావన్మంది ఆర్యవైశ్యులకు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 5-12-63 నుండి 11—12—63 తేదీవరకు శ్రీ శివనామ సప్తాహ మహోత్సవము పుట్టపర్తి శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయిబాబాగారి అధ్యక్షతన అఖిల భారత శ్రీశైలక్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రము, హెడ్ ఆఫీసు, కంభం, యొక్క మేనేజింగ్ కమిటీ వారిచే జరుపబడునని ప్రచురించియున్నారు. సదరు సప్తాహము సందర్భంగా ఆర్యవైశ్య బహుజన యాత్రికుల భోజనములకు తగిన ఫండు మా వద్ద లేనందువల్ల 4—12—63 నుండి 12—12—63 వరకు మా అన్నసత్రము ఆపివేయబడును.

ఇట్లు,
శ్రీశైలక్షేత్ర నగర ఆల్ ఇండియా
ఆర్యవైశ్య అన్నసత్ర సంఘము,
శ్రీశైలము, ఆఫీసు: తర్లుపాడు.

నోబుల్ ఇంజనీరింగ్ కంపెనీ, కడప.

కంట్రాక్టు పనుల నిమిత్తం యీ దిగువ సంతకముచేసిన మేమున్ను పాతకడప కాపురస్థుడు దాదిరెడ్డి సాంబశివరెడ్డి గరిమినవీట్టు కాపురస్థుడు ఎన్. టి నారాయణరెడ్డి గారలున్నూ పై పేరుతో ఫరంగా ఏర్పడి నాగార్జున ప్రాజెక్టు పనులను నిర్వహించి యున్నాము. సదరు ఫరం తరఫున బాకీలుచేయు అధికారం సంయుక్తంగా సాంబశివరెడ్డి, మునిరెడ్డి గారలకు యివ్వబడినది. సదరు ఫరం రద్దు నిమిత్తం కడపజిల్లా మున్సిఫ్ కోర్టులో ఓ.ఎస్.111/62 19—3—62 తేదీన దావా దాఖలుకాబడి, 21—12—62 న డిక్రీ కాబడినది. దాదిరెడ్డి సాంబశివరెడ్డి మమ్ములను నష్టపరచు తలంపుతో లాలూచీగా, ప్రతిఫలశూన్యముగా ఫరంతరపున ప్రోనోట్లు వ్రాయుచున్నట్లు తెలియుచున్నది. ఫరం తరపున ఆయన ఒక్కడే బాకీలుచేయు అధికారము లేదు. ఆయన చేయు బాకీలు ఫరమునుగాని, మమ్ములనుగాని బద్ధపరుపజాలవని యావన్మందికీ తెలియజేయుచున్నాము.

జి. మునిరెడ్డి,
జి. ఎం. అంజనేయరెడ్డి,

అప్పులు

వేము తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చదగినట్లు డబ్బు ఏర్పాటుచేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి:
CITIZEN TRADERS
(A.P.) Bombay-54.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం. A S. MONEY & CO (P), 24, Veerasami Pillai St., Madras-1.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా, లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13— ఇంగ్లీషులో రు.12—50 పోస్టేజి రు.1—61.
COTTAGE INDUSTRY (P.N. 66)
P.B. 1262, Jumna Road, Delhi.



ఇప్పుడు మీరు అధికంగా పండించండి
W5 క్రిషి
5.H.P. కిరోసిన్ ఇంజన్లతో
తయ్యారుచేసేవారు :- క్రిషి ఇంజన్స్ (ప్రై) లి. సనత్‌నగర్. హైదరాబాద్. ఏ.పి.

1. యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, ఆర్.టి.డి. బస్‌డిపో ఎదురుగా, విజయవాడ.
2 మోటార్ అండ్ జనరల్ ఏజన్సీస్, స్టేషన్‌రోడ్, గుంటూరు.
3. లోకార్షి ఏజన్సీస్, చక్కెర ఫ్యాక్టరీ కాంపౌండు, బొబ్బిలి.
4. ఎ. సుబ్రహ్మణ్యరెడ్డి, అరగొండ పోస్టు, చిత్తూరు.
5. రాయలసీమ ఏజన్సీస్, అనంతపూరు.

భారతదేశానికి కెనడా అప్పు

వివిధ పథకాలకు 170 లక్షల డాలర్లు దీర్ఘకాల ఋణం

ఒట్టావా, డిసెంబరు 5— భారతదేశంలో రైలు ఇంజన్లు పెట్టెల తయారీకి 80 లక్షల డాలర్లు, ఒక జలవిద్యుదుత్పత్తి కేంద్ర నిర్మాణానికి 80 లక్షల డాలర్లు, కేరళలో ఒక ప్రైవేటు కంపెనీచే అల్యూమినియం పోత కర్మాగారం నిర్మాణానికి 10 లక్షల డాలర్లు,— మొత్తం 170 లక్షల డాలర్లు కెనడా ప్రభుత్వం నిన్న దీర్ఘకాలం ఋణాలుగా ఇచ్చింది.

ఈ రవాణాకై ఒడంబడికలపై నిన్న కెనడా వాణిజ్య మంత్రి శ్రీ మిచెల్‌షార్ప్, కెనడాలో భారత రాయబారి శ్రీ సి. ఎస్. ఝా సంతకాలు చేశారు. ఈ ఒడంబడికలకు కావలసిన హామీ విదేశీ ఋణాల బీమా సంస్థ ఇచ్చింది.

ఆల్వాయి ప్రాంతంలో కేరళ ఇండియన్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్‌తో సంయుక్తంగా కెనడా వ్యాపారాలు అల్యూమినియం కర్మాగారాన్ని విస్తరింపజేసేందుకు ఇస్తున్న ఋణంలో భాగంగా చివరి 10 లక్షల డాలర్లకు ఒడంబడిక జరిగింది. ఈ పది లక్షల డాలర్లతో పాటు మరొక 2,700,000 డాలర్లు మాంట్రియల్‌లోని కెనడా అల్యూమినియం కంపెనీ పెట్టుబడిగా కేరళ కంపెనీతో కలిసి వ్యాపారంలో పెట్టుబడి పెట్టనున్నది. కెనడా కంపెనీ, వివిధ కెనడా వ్యాపారులవద్దనుండి ఇండియన్ అల్యూమినియం లిమిటెడ్ కంపెనీకి సరకు కొనటంలో ఏజెంటుగా వ్యాపారం చేస్తూ జనరల్ కంట్రాక్టరుగా పనిచేస్తుంది.

భారత రైల్వేల కోసం ఇచ్చే ఋణం 80 లక్షల డాలర్లు, 'మాంట్రియల్ లోకోమోటివ్ వర్క్సు' వారివద్దనుండి 37 డీజెల్ రైలు కార్లు, విడి యంత్రభాగాలు కొనేందుకు వినియోగిస్తారు.

ఇక మిగిలిన 80 లక్షల డాలర్లు రాజస్థాన్‌లో కెనడా కంపెనీ, విద్యుచ్ఛక్తి కర్మాగారం ఏర్పరచేందుకు, కెనెడియన్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల జీతభత్యాలకు వినియోగిస్తారు. రాజస్థాన్‌లో నాలుగుకోట్ల డాలర్ల ఖర్చుతో మూడు ఆనకట్టలతో భారీ జల విద్యుత్ప్రణాళిక నిర్మాణంలో ఈ విద్యుచ్ఛక్తి కర్మాగారం భాగంగా ఉంటుంది.

అన్ని ఋణాలమీదా నూటికి ఆరు వంతున వడ్డీ వసూలు చేస్తారు. రైల్వే ఋణం మూడు సంవత్సరాల తర్వాతనుంచి తీర్చటం ప్రారంభించి పన్నెండున్నర సంవత్సరాలలో తీర్చాలి. రాజస్థాన్ ఋణం నాలుగేళ్ల తర్వాత ప్రారంభించి 20 సంవత్సరాలలో తీర్చుకోవాలి. అల్యూమినియం కంపెనీది నాల్గవ సంవత్సరంనుండి ప్రారంభించి 15 ఏళ్లల్లో చెల్లించాలి.

శాసన సభ్యునితో సంప్రదింపుల నిరాకరణ

సభాహక్కుల ప్రతిపాదన త్రోసివేత

హైదరాబాదు, డిసెంబరు 5—ప్రజల వ్యవహారాల విషయమై ప్రభుత్వాధికారులు భవిష్యత్తులో ప్రజల విన్నపాలను వినగలరని ముఖ్యమంత్రి వాగ్దానంచేసి ఉండగా పశ్చిమ గోదావరిజిల్లా నరసాపూరు సబ్ కలెక్టరు తనతో సంప్రతించేందుకు నిరాకరించిన దానిని గురించి శ్రీ వంకా సత్యనారాయణ (పి. డి. ఎఫ్.) నోటీసు యిచ్చిన సభాహక్కుల ప్రతిపాదనను శాసన సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనుమతి నిరాకరించారు.

నరసాపూరు సబ్ కలెక్టరు తనతో సంప్రదించటానికి నిరాకరించి విన్నపాలను వినకపోవడం సభాహక్కులకు భంగమనీ ఆ విషయాన్ని సభాహక్కుల సంఘానికి నివేదించాలని శ్రీ వంకా సత్యనారాయణ కోరారు.

అధ్యక్షుడు యీ ప్రతిపాదన గురించి తమ నిర్ణయం యివ్వటానికి ముందు జరిగిన ఉదంతాన్ని గురించి గౌరవసభ్యుని సభలో వివరించమని కోరారు. ఆయన ఆ సంఘటనను వివరంగా చెప్పిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి యీవిధంగా తన ప్రత్యుత్తరంలో చెప్పారు:

"గౌరవ సభ్యుడు యీ విషయం గురించి నాకు వ్రాసినప్పుడా సబ్ కలెక్టరు అక్కడ ఉండలేదని అతనిని అక్కడనుంచి మార్చివేసినట్లు కూడా తెలిసింది. గౌరవ సభ్యుడు తెలిపే సంగతులను ప్రతి ఉద్యోగి వినవలసిన ధర్మం సామాన్యంగా ఉన్నది. ప్రజాసమస్యల గురించి వాళ్లు తెలుప వచ్చినప్పుడు ఆ సంగతులను ఉద్యోగులు వినడం సాధారణ మర్యాద. ఆ సంగతి ఆయనకు తెలుపబడింది. ఇకముందు యితర ఉద్యోగులు కూడా యీలాంటి ప్రజా విజ్ఞాపనలను ఆలకిస్తారని ఆశిస్తున్నాను. ప్రస్తుతానికి దీనితో గౌరవ సభ్యుడు తృప్తిపడతారని విశ్వసిస్తున్నాను."

సభాధ్యక్షుడు యీ ప్రతిపాదన క్రమమైనది కాదా అన్నదానిని గురించి ఏలాటి అభిప్రాయాన్నీ గాని ప్రకటించకుండా ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఉద్దేశించి ఆ విషయమై మరి వేరే చర్చ తీసుకోవడం అనవసరమని భావిస్తున్నా మన్నారు.

వికలాంగుల ఉద్యోగ సాధన కేంద్రం

హైదరాబాదు, డిసెంబరు 6— ఉద్యోగ నియామకాల డైరెక్టరు, వైద్యశాఖ డైరెక్టరును సంప్రదించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆమోదం పొంది ఈ క్రింది పేర్కొన్నవారిని నిపుణుల మండలిలో వైద్య సభ్యులుగా నియమించారు. వికలాంగుల ప్రత్యేక ఉద్యోగ సాధక కేంద్రానికి అనుబంధంగా వున్న సంఘం పానల్‌గా వీరు వ్యవహరిస్తారు:

డా: బి. ఆర్. నాయక్ ఫిజీషియన్, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, డా: పి. శివారెడ్డి, ఆప్తమాలజిస్ట్, సూపరింటెండెంట్, సరోజినిదేవి ఆసుపత్రి, డా: ఎం. రంగారెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, డా: ఏ. వి. నారాయణరావు, ఇ. ఎన్. టి. సర్జన్, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి: డా: అబ్దుల్ హసన్ సిద్దిఖీ ఫిజీషియన్, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి.



గురువారం మద్రాసులో కుంభవృష్టికి రోడ్లన్నీ జలమయమయిపోయాయి. గౌరవ పదవులలోవున్న వ్యక్తులుకూడా అన్నిహోదాలు మరిచి నీటి గుంటలలో కప్పదాట్లు వేసుకొంటూ పోవలసి వచ్చింది.

మద్రాసు రాష్ట్రంలో అధికంగా వర్షాలు

పలుచోట్ల రైలు మార్గానికి గండ్లు

మద్రాసు, డిసెంబరు 6—బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం ఫలితంగా నిన్న మద్రాసు రాష్ట్రం మొత్తంమీద విపరీతంగా వర్షం పడింది. ఇందుకు తోడుగా చాల దట్టమైన గాలికూడా వీచింది. గత 24 గంటలలో తంజావూరు జిల్లాలోని నాగపట్నంలో 15 అంగుళాల వర్షం పడింది. తంజావూరు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో 11 అంగుళాల వర్షం పడింది.

మద్రాసు నగరంలో కూడా గత 24 గంటలలో నుంచీ వర్షం పడుతూనే వున్నది. మద్రాసు దక్షిణ జిల్లాలలో వర్షం తీవ్రంగా పడుతున్నందు ఎగ్మూరు—మద్రాసు స్టేషన్లకు వస్తున్న రైలుబండ్లు 2,3 గంటలు ఆలస్యంగా వచ్చినవి.

కొలంబో ప్రాంతంలో కూడా వాతావరణం చాల తీవ్రంగా వున్నందున మద్రాసు, కొలంబో విమాన సర్వీసును నిలిపివేయటం జరిగింది. కారైకుడి, తిరువాయూర్ మార్గాలమధ్య రైలుమార్గానికి హెచ్చుగా గండ్లు పడినవి. ఇదేవిధంగా నాగూరు, నాగపట్నం మధ్య కూడా హెచ్చుగా గండ్లు పడినట్లు వార్తలు అందినవి.

తంజావూరు నుంచి వస్తున్న రైలు బండ్లను నాగపట్నం వద్ద మళ్లించడం జరిగింది.

నిన్న సాయంకాలంవరకూ కారైకాల్‌లో 8 అంగుళాల వర్షం పడింది. కొట్టుచ్చేరి ప్రాంతంలోని రెండు పంట కాల్వలకు హెచ్చుగా గండ్లు పడినవి. ఈ గండ్లు పూడ్చటానికి పబ్లిక్‌వర్క్సు శాఖ సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నది.

రాష్ట్ర పంచాయతీ రాజ్ వ్యవస్థ పరిశీలన

రాజధానికి ఆఫ్రికన్ దేశాల ప్రతినిధుల రాక

హైదరాబాదు, డిసెంబరు 6—ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీరాజ్, ప్రణాళికాశాఖలు పనిచేస్తున్న తీరును పరిశీలించే నిమిత్తం 7 ఆఫ్రికన్ దేశాలకు సంబంధించిన ఉన్నతాధికారులు హైదరాబాదుకు వచ్చారు. రాష్ట్ర ఉన్నతోద్యోగులతో వీరు చర్చలు జరిపారు.

ఈ ప్రతినిధి బృందంలో లైబీరియా, టాంగనీకా, నైజీరియా, ఉగాండా, సోమాలియా, అరబ్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు 7 గురు వున్నారు.

ఈ ప్రతినిధి బృందం, హైదరాబాదు పరిషత్తు, రాజేంద్రనగర్ పంచాయతీ సమితి సంఘాలను కలుసుకొన్నారు.

ఈ ప్రతినిధి బృందం గౌరవార్థం రాష్ట్ర గవర్నరు విందుచేశారు. ఈ విందులో ముఖ్యమంత్రి కూడా పాల్గొన్నారు.

సైన్సు పట్టభద్రుల కొరత

ప్రభుత్వ చర్యలపై శ్రీ చాగ్లా వివరణ

ఢిల్లీ, డిసెంబరు 6—దేశంలో ఉన్నత పట్టభద్రుల కొరత తీర్చడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా రాజ్యసభలో శ్రీ ఎ. సుబ్బారావు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో ఎం. ఎస్సి., బి. ఎస్సి. ఆనర్సు తరగతులలో ఎక్కువమందికి ప్రవేశం లభించడానికి ఏర్పాట్లు జరిగాయి. సైన్సు పట్టభద్రులకు పరిమిత విద్యాబోధన, ప్రారంభంలోనే పెద్ద జీతాలు, పదవీ విరమణ చేసిన సైన్సు అధ్యాపకులకు పునరుద్యోగావకాశాలు, ఇత్యాదులు కల్పిస్తున్నట్లు శ్రీ చాగ్లా చెప్పారు.

ప్రణాళిక అమలుపరచటంలో ప్రాంతీయాభిమానాలుకూడదు

రాజ్యసభలో ప్రతిపక్షసభ్యుల సలహా

ఢిల్లీ, డిసెంబరు 5—'ప్రణాళిక అమలు పరచే విధానంలో కొత్త పరిశోధన జరగాలనీ, ప్రాంతీయాభిమానాలు పనికిరావని, ఆదాయ వ్యయ సమన్వయ చర్చలో శ్రీ ఎం. ఇ. గురుపాదస్వామి అన్నారు. ప్రణాళికను అమలుపరచటంలో అన్ని శాఖల పరస్పర సహకారం అవసరం. ముఖ్యంగా వ్యవసాయంపై దృష్టిని కేంద్రీకరించాలి.' అని కూడా చెప్పారు.

శ్రీ బి. కె. పి. సిన్హా (కాంగ్రెస్ బీహార్) ప్రసంగిస్తూ మార్చి 13 న కమ్యూనిస్టులు ఏర్పాటు చేసిన మహాయాత్ర చిత్రం ప్రదర్శన ఆపివేసినందుకు సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను అభినందించారు. చైనా దురాక్రమణ తర్వాత కమ్యూనిస్టు పార్టీకి అనుకూలంగా ఉండే ప్రదర్శనలు నిషేధించాలని, ముఖ్యంగా అత్యవసర పరిస్థితులలో నిషేధించక తప్పదనీ అన్నారు.

శ్రీ రత్నస్వామి (మద్రాసు, స్వతంత్ర) మాట్లాడుతూ, లైసెన్సులు పొందిన వారు పరిమిత కాలంలోగా ఉత్పత్తులు ప్రారంభించేలా పరిశ్రమల, వాణిజ్యశాఖలు చూడాలని అన్నారు.

"ఇప్పుడు విద్యా కేంద్రాలు స్థాపించవలసిన అవసరం లేదు. అత్యవసర పరిస్థితి గడిచేవరకు, కనీసం నాలుగు నెలలైనా వాటిని ఆపటం మంచిది" అన్నారు శ్రీ రత్నస్వామి.

చైనా ప్రధాని కైరో పర్యటన

డిసెంబరు 14 న ప్రారంభం అవుతుందని ప్రకటన

కైరో, డిసెంబరు 6—ఏడు రోజుల పర్యటన కార్యక్రమంపై చైనా ప్రధాని చౌఎన్‌లై ఈ నెల 14న ఇక్కడికి వస్తున్నారని నిన్న ఇక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

చైనా ప్రధాని పరివార బృందంలో మొత్తం 50 మంది ఉంటారనీ, ఇకపోతే చైనా విదేశాంగమంత్రి చెన్‌యీకూడా నైరోబీలో కెన్యా స్వాతంత్ర్యోత్సవానికి హాజరై అక్కడినుండి డిసెంబరు 14 న కైరోకు వచ్చి చైనా ప్రధానిని కలుసుకుంటారనీ తెలిసింది.

అరబ్ రిపబ్లిక్ అధికారులకూ చైనా ప్రధానికీ మధ్య అంతర్జాతీయ వ్యవహారాలను గురించి జరిగే చర్చలలో భారత చైనా సరిహద్దు సమస్య ముఖ్యాంశంగా ఉంటుందని నిన్న ఈజిప్టు వార్తా పత్రికలు వ్రాశాయి.

65 సంవత్సరాల వయసులో ఉన్న చౌఎన్‌లై అరబ్ రిపబ్లిక్‌లోని పారిశ్రామికాభివృద్ధినీ రష్యా సహాయంతో నిర్మిస్తున్న అస్వాన్ ఆనకట్టనూ దర్శిస్తారు. అంతేకాకుండా డిసెంబరు 16 న జరిగే అరబ్ రిపబ్లిక్ విద్యా దినోత్సవాలలో కూడా చైనా ప్రధాని పాల్గొంటారు.

మొత్తం మీద ఆఫ్రికాలోని వివిధదేశాలలో చౌఎన్‌లై పర్యటన దాదాపు రెండు నెలలకాలం కొనసాగుతుందని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు. ఇంతవరకూ ఏ దేశ నాయకుడూ విదేశాలలో ఇంత ఎక్కువ కాలం పర్యటించడం జరుగ లేదు.

కేరళ భూసంస్కరణల బిల్లు ఆమోదం

తిరువనంతపురం, డిసెంబరు 6— కేరళ రాష్ట్ర భూసంస్కరణల బిల్లుకు శాసనసభలు తమ ఆమోదాన్ని తెలియజేసింది. మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వంలో చేసిన భూసంబంధాల చట్టం స్థానే ఈ నూతన శాసనం జరిగింది.

ఈ శాసనంపై శాసనసభ ఆమోదం తెలియజేసేలాగు కాంగ్రెసు సభ్యులు బల్లలు గుద్దుతూ తమ ఆమోదాన్ని తెలియజేశారు. కమ్యూనిస్టు సభ్యులు 'సిగ్గుచేటు' 'సిగ్గుచేటు' అని అన్నారు.

ఈ బిల్లు ప్రతిపాదించినప్పటినుంచీ కమ్యూనిస్టు సభ్యులు తీవ్రంగా ప్రతిఘటిస్తూ వచ్చారు. బిల్లుపై జరిగిన వోటింగులో అనుకూలంగా 58 వోట్లు, ప్రతికూలంగా 27 వోట్లు వచ్చినవి.

ముగ్గురు ప్రజాసోషలిస్టు సభ్యులు కమ్యూనిస్టులతో వోటుచేశారు. ముస్లింలీగు సభ్యులు సభకు హాజరుకాలేదు.

గోవాలో న్యాయపాలన పునర్వ్యవస్థీకరణయత్నం

ఢిల్లీ, డిసెంబరు 6—గోవా, డయ్యూ, డామన్‌లకు న్యాయపాలన కమీషనర్‌ను నియమించాలని సంకల్పించారు.

గోవా విముక్తి పొందినప్పటినుండి ఆ ప్రాంతం బొంబాయి హైకోర్టు అధికారం క్రింద ఉంటున్నది.

అప్పటి న్యాయపాలన పునర్వ్యవస్థీకరణపై త్వరలో ఒక శాసనం ప్రవేశపెట్టుతారు.

ప్రహ్లాద చరిత్ర నృత్యప్రదర్శన

మద్రాసు, డిసెంబరు 6— మద్రాసు కళాక్షేత్ర కళాకారులు శ్రీమతి రుక్మిణీదేవి అధ్వర్యాన మ్యూజియం థియేటరులో డిసెంబరు 7 వ తేదీ సాయంత్రం 6—30 గంటలకు "ప్రహ్లాద చరిత్ర" కథావళి నృత్య ప్రదర్శన ఇస్తున్నారు. దర్శకుడు శ్రీ ఎ. కె. చంద్రశేఖర్. నర్తకులు శ్రీయుతులు కె. సి. కున్హిరామన్, వి. పి. ధనంజయం, సి. కె. బాలగోపాలన్, ఎ. జనార్దనన్, తదితరులు.

దేశంలో నదీమండలాల ఏర్పాటు సమస్య

కేంద్రం పునఃపరిశీలన చేస్తున్నదని వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 6—దేశంలోని నదీతీర ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి సంకల్పించిన నదీమండలాల ఏర్పాటు ప్రతిపాదనలను కేంద్రం పునఃపరిశీలన చేస్తున్నదని కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు లోక్‌సభలో అన్నారు.

శ్రీమతి సావిత్రీనిగం తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ, ఈ విషయమై యింకా అంతిమ నిర్ణయాలు చేయలేదని అన్నారు.

దేశంలో 50 అంతర్రాష్ట్ర నదులు వున్నవనీ, ఈ నదీతీర ప్రాంతాల అభివృద్ధికి హెచ్చుగా ధనం ఖర్చుచేయవలసి వస్తున్నదనీ, ఈ కారణంగా కేంద్రం పునఃపరిశీలనకు పూనుకొన్నదనీ, ఇందుకు సాంకేతిక నిపుణుల కొరత కూడా లేకపోలేదనీ, ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థల ద్వారానే నదీమండలాల కార్యక్రమాలన్నీ అమలు జరుపవలసి వస్తున్నదని మంత్రి తెలియజేశారు.

ఈ సమస్యకు సంబంధించిన అంతిమ నిర్ణయాలతో దామోదర్‌లోయ మండలి భవిష్యత్తు ముడిపడివున్నదనికూడా మంత్రి అన్నారు.

నర్మదలోయ అభివృద్ధి మండలి ఏర్పాటు చేసే నిమిత్తం పరిశీలించవలసిందిగా శ్రీ హెచ్. ఎమ్. పటేల్‌ను కోరామనీ, వారు యిటీవల ఒక నివేదిక సమర్పించారని మంత్రి అన్నారు.

నర్మదా లోయ ప్రాజెక్టును గురించి యిటీవల మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భోపాల్‌లో చర్చలు జరిగినవని, కేంద్రం ఇందుకు సంబంధించిన రాష్ట్రాలతో సంప్రదించి అభివృద్ధి కార్యక్రమం జరిపించాలని పై సమావేశంలో తీర్మానించుకొన్నామని మంత్రి అన్నారు.

సాగుబడిప్రాతిపదికగా ధాన్యం సేకరణ

ప్రభుత్వ పత్రికా ప్రకటనపై శాసనసభలో విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 6— రాష్ట్రంలో సాగుబడి విస్తీర్ణం ప్రాతిపదికగా 2½ లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలన్న నిర్ణయం చాల ప్రధాన సమస్యగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం త్వరపడి పత్రికా ప్రకటన చేయకుండా శాసనసభలో ప్రతిపాదించి ఉండవలసిందని పలువురు సభ్యులు విమర్శించారు. ఈ విషయమై శాసనసభలో చాలా తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి.

ఈ సమస్య చాల ప్రధానమైనదనీ, చాల వరకూ పంటకోతకు వచ్చినదనీ, ఇందుపై వ్యవసాయశాఖమంత్రి ప్రభుత్వ నిర్ణయాలను గురించి వివరించాలనీ శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అన్నారు.

శాసనసభలో చర్చలు జరుగుతున్నప్పుడు ప్రధాన సమస్యలపై వేరుగా పత్రికా ప్రకటనలు చేయటం సరికాదని శ్రీ కె. ఎల్. నరసింహారావు (క) అన్నారు.

శాసనసభ జరుగుతున్నప్పుడు ప్రధాన సమస్యలపై మంత్రి వేరుగా ప్రకటనలు చేయకుండా భవిష్యత్తులోనైనా కట్టుబడి ఉండాలని ప్రతిపక్షం ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు.

ప్రధాన సమస్యలన్నింటిపైన ప్రభుత్వ ప్రకటనలు ముందుగా శాసనసభలోనే చేయాలని నిరుడు తానొక ఉత్తర్వు చేశాననీ, 4,5 రోజులక్రితం అన్ని ప్రధాన అంశాలు ముందుగా శాసనసభకు ఎరుక పరుస్తామని ముఖ్యమంత్రి కూడా హామీ యిచ్చారనీ, శ్రీ విశ్వేశ్వరరావు ప్రతిపాదించిన ఆక్షేపణ తీర్మానానికి మంత్రి 2,3 రోజుల్లో సమాధానం చెప్పాలనీ సభాపతి ఉత్తర్వు చేశారు.

ఈ సమస్యపై ప్రభుత్వం ఇంత వరకూ ఏలాటి నిర్ణయాలు చేయలేదనీ, పై ప్రతిపాదన ఈనాటికీ ప్రభుత్వ పరిశీలనలోనే వున్నదనీ మంత్రి శ్రీ బలరామరెడ్డి అన్నారు.

ఈ విషయమై రైతులతో సంప్రతించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరిందనీ, రైతులు సమ్మతిస్తే, ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు జరుపుతుందనీ, ఇందుపై జిల్లా కలెక్టర్ల నుంచీ యిప్పుడిప్పుడే సమాధానాలు అందుతున్నవనీ మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం పంపిన లేఖ ప్రభుత్వ నిర్ణయంవలె కన్పిస్తున్నదనీ, పై లేఖ ప్రతిని సభ్యులందరికీ పంచి పెట్టాలనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

పాలక సంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరాలను సభ్యులు కోరరాదనీ, ధాన్య సేకరణను గురించి ప్రజల అభిప్రాయాలు తీసుకోవటానికి మాత్రమే ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవనీ సభాపతి అన్నారు.

ఇందుపై అంతిమ నిర్ణయం జరిగే లోగా అమలు జరుపకుండా మంత్రి హామీ ఇవ్వాలని శ్రీ గౌతు లచ్చన్న కోరారు.

ఆదోనిలో ప్రదర్శనం

హైదరాబాదు, డిసెంబరు 5— కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ తాలూకు ఫీల్డ్ ఎగ్జిబిషన్ కార్యాలయం (హైదరాబాదు) వారు ఆదోనిలోని గాంధీ స్మారక మునిసిపల్ టౌను హాలులో రక్షణకృషి, ప్రణాళికల అభివృద్ధి కార్యక్రమాలను వివరించే ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఇది ఈ నెల 9 వ తేదీ వరకు రోజూ సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటలవరకు తెరిచి వుంచబడుతుంది.

జాతి సాగిస్తున్న కృషినీ, చైనా దురాక్రమణను ఎదుర్కోవటంలో, ప్రణాళిక ద్వారా ఆర్థిక స్థితిని పటిష్టం చేసుకోవటంలో ప్రజలు నిర్వహించిన పాత్రనూ వివరించే అనేక ఆకర్షణీయమైన చిత్రాలు, చార్టులను ఈ ప్రదర్శనలో వుంచారు. ప్రవేశం ఉచితం. ప్రతి రోజా ప్రదర్శన స్థలం ఆవరణలో సాయంత్రం చలనచిత్ర ప్రదర్శనలు జరుగుతాయి.

బ్రిటన్‌నుంచి 50 వేల రైఫిళ్ల దిగుమతి

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ వెల్లడి

మద్రాసు, డిసెంబరు 5—గత మాసం బ్రిటన్ నుంచి 50 వేల రైఫిళ్లు దిగుమతి అయినవని ఈ రైఫిళ్లను త్వరగా పంపిణీ చేయనున్నామనీ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తెలియజేశారు.

సాంకేతిక కళాశాలల్లో శ్రీ ఎన్. సి. సి. సాంకేతిక విభాగాలు ఏర్పాటు చేయటం జరుగుతుందనీ, ఈ కేంద్రాలకు శతఘ్నులు, విస్తృత పరికరాలు, కవచశకటాలు తయారు తదితర కార్యక్రమాలను అప్పజెప్పనున్నామని శ్రీ సింగ్ అన్నారు. ప్రస్తుతం మనదేశంలో 96 సాంకేతిక కళాశాలలు ఉన్నవనీ, వాటిలో 96 సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయనున్నామనీ ఇందుకు అవసరమైన పరికరాలు కూడా సేకరించడం జరిగిందనీ వారన్నారు.

సైనిక శిక్షణ, కళాశాలలో నిర్బంధపాఠ్య భాగంగా చేసినప్పటినుంచీ ఈ కార్యక్రమం చాల వరకూ అభివృద్ధి చెందినదనీ, కళాశాలల్లో 60 వేల మంది బాలికలు, పాఠశాలల్లో 16 లక్షలమంది బాలికలు నమోదు అయినారనీ, రాబోవు 6, 7 మాసాలలోగా పరిస్థితులు చాల వరకు కుదుటపడగలవనీ శ్రీ సింగ్ అన్నారు.

కళాశాలల్లో ఈ తర్ఫీదు కార్యక్రమాలకు సంబంధించిన యిబ్బందులను ఈ మాసాంతంలో జరుగనున్న అంతర్ విశ్వవిద్యాలయ మండలి సమావేశంలో ఉపాధ్యాయులు చర్చించడానికి ఆస్కారం ఉన్నదనీ 1964 జనవరి 26 న ఢిల్లీలో జరుగనున్న రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలలో 1500 విద్యార్థి సైనిక దళాలు పాల్గొంటవని శ్రీ సింగ్ అన్నారు.

రాబోవు జనవరి 10 నుంచి 31 వరకు ఢిల్లీలో జరుగనున్న విద్యార్థి సైనిక శిక్షణ విన్యాసాలలో పాల్గొనడానికి కామన్వెల్తు దేశాల సైనిక శాలలను కూడా ఆహ్వానాలు పంపామని వారన్నారు.

రూ. 100కోట్లఖర్చుతో సప్తవర్ష ప్రణాళిక

ఇండ్లకొరత నివారణకు పూనుకున్నట్లు శ్రీ ఖన్నా ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 6—ప్రభుత్వం స్థిరాస్తులను స్వాధీనంచేసుకోవటం, తిరిగి ఇచ్చివేయటం అనే అంశంపైన లోక్‌సభ ఆమోదించిన బిల్లును రాజ్యసభ ఆమోదించింది.

గృహనిర్మాణ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా చర్చకు సమాధానం చెబుతూ ఇలా అన్నారు:— "స్థిరాస్తులను స్వాధీనంచేసుకోవటంలోనూ, తిరిగి ఇచ్చివేయటంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతున్నది. చాలామంది ఆస్తులను ఇప్పటికే తిరిగిఇచ్చివేయటంజరిగింది. 1958 లో ఈ ఆస్తుల సంఖ్య 1107, ఇప్పుడది 944. కార్యాలయ భవనాలు, ఇండ్లు వసతుల లోపాన్ని పూరించడానికి నూరుకోట్ల రూపాయల ఖర్చుతో సప్తవర్ష ప్రణాళికను సిద్ధంచేస్తున్నాం. అందులో పేదవారి వసతుల ప్రాధాన్యం ఉంటుంది.

"కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖలో లంచగొండితనంపై ఫిర్యాదులున్నాయి. ఆ శాఖను పటిష్టం చేయడానికి శాయశక్తులా కృషి జరుగుతూంది. కార్యరంగంలో అసమర్థత, జాప్యం సహించమని ఇప్పటికే హెచ్చరిక చేశాం. ఏ అధికారి కానీ అనుమానాస్పదం ప్రవర్తించిన దాఖలాలు ఉంటే నేను ఈ శాఖ బాధ్యత స్వీకరించినంతకాలం అతనికి పెరుగుదల ఉండదు.

"పెద్ద పెద్ద ప్రాంగణాలలో అంతస్థుల భవనాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. నగరంలో అటువంటి పని ప్రారంభమైంది."

"స్థిరాస్తి స్వాధీన చట్టంవల్ల పేద ప్రజలకు నష్టం కలుగకుండా చూడాలి. తక్కువ ఆదాయాలవారికి గృహవసతులు ఏర్పాటాలి" అని పలువురు సభ్యులు తమ అభిప్రాయాలు ప్రకటించారు.

అంచనాల కందని విద్యుచ్ఛక్తి

540 వేల కి. వా. లోపం

ఢిల్లీ, డిసెంబరు 6—మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో అంచనావేసిన 2380 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తికి బదులు 1840 వేలు మాత్రమే తయారైందని, 540 వేల కిలోవాట్ల లోపం ఏర్పడిందని విద్యుచ్ఛక్తి మంత్రి డా: కె. ఎల్. రావు నిన్న లోక్‌సభలో చెప్పారు.

ప్రశ్నకు సమాధానం ఇస్తూ వారు ఇలా అన్నారు: "కాంబే, సారాణి, చంద్రపురా, పతిపడు, మెట్టూర్‌లలో విద్యుత్ కేంద్రాల స్థాపన ఆలస్యంకావటంవల్ల ఈలోపం జరిగింది. మిగిలిన రెండు సంవత్సరాలలో వాస్తవంగా అంచనాలు వేయాలి.

"విద్యుత్ కేంద్రాల స్థాపన కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. ఉన్నతోద్యోగులు కేంద్రాలను పదేపదే తనిఖీ చేస్తున్నారు. [illegible], లైసెన్సులు మొదలైన ఏర్పాటులు పరిశీలిస్తున్నారు."

పాకాలలో గీతా జ్ఞానయజ్ఞం

పాకాల, డిసెంబరు 6—పాకాలలో [illegible] గుడి [illegible] శ్రీ నాదెళ్ల [illegible] నాయుడు [illegible] ప్రత్యేకించి [illegible] ఆయన [illegible] శ్రీ [illegible] నాయు [illegible] ఆలయం నిర్మాణం [illegible] చేయగా, [illegible] శ్రీ సాయి కృష్ణదాసు [illegible] శిల్పం నిర్మించిరి. ప్రస్తుతం [illegible] నిన్నటినుండి భగవద్గీతా జ్ఞాన యజ్ఞం ప్రారంభమయింది. ఈ నెల 14 వ తేదీనుంచు ఈ యజ్ఞం జరుగుతుంది.

బ్రిటన్ పార్లమెంటుకు క్వింటెన్ హాగ్ ఎన్నిక

అధికారపక్ష నాయకత్వానికి ప్రధాని హోం పోటీదారుడు

లండన్, డిసెంబరు 6—ఇటీవల బ్రిటన్ ప్రధాని పదవికి శ్రీ అలెక్‌డగ్లస్‌హోంకు ప్రత్యర్థిగా ఉండిన కన్సర్వేటివ్ అధికారపక్షం సభ్యుడు శ్రీ క్వింటెన్‌హాగ్ నిన్న మార్లెబోన్ నియోజకవర్గంనుండి బ్రిటన్ కామన్స్‌సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. అయితే 1959లో జరిగిన జాతీయ ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కన్సర్వేటివ్‌పార్టీకి వచ్చి ఉండినంత వోట్లు ఆధిక్యత ఈసారి రాలేదు.

కామన్సుసభ సభ్యత్వంకోసం ఎన్నికలకు నిలువడానికై "వైకౌంట్ హైల్‌శాం" అనే తన బిరుదానికి రాజీనామా ఇచ్చిన శ్రీ హాగ్ 5276 వోట్ల బలంతో నెగ్గారు. క్రితంలో ఇక్కడ కన్సర్వేటివ్‌పార్టీకి 14771 వోట్ల ఆధిక్యత లభించి ఉండింది.

మొత్తం వోట్ల వివరాలు: శ్రీ క్వింటెన్‌హాగ్ (కన్సర్వేటివ్) 12495 వోట్లు. శ్రీ పీటర్ ప్లీజ్ (లేబర్) 7219 వోట్లు. శ్రీ మైకేల్ పీలర్ (లిబరల్) 3016 వోట్లు.

ఓపెన్‌సా నియోజకవర్గంలో లేబర్‌పార్టీ అభ్యర్థి గెలుపు

మాంచెస్టర్, ఇంగ్లాండ్, డిసెంబరు 6— మాంచెస్టర్ రాష్ట్రంలోని ఓపెన్‌సా నియోజకవర్గ్నుండి పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికలో నిన్న ప్రతిపక్షమైన లేబర్‌పార్టీ అభ్యర్థి సునాయాసంగా గెలిచాడు.

లేబర్‌పార్టీ అభ్యర్థి శ్రీ చార్లెస్ రిచర్డ్ మోరిస్ ఇందులో 8962 వోట్ల ఆధిక్యతతో గెలిచారు. క్రితంలో ఈ నియోజకవర్గానికి జరిగిన లేబర్ కన్సర్వేటివ్ పార్టీల ముఖాముఖి పోటీలో లేబర్‌పార్టీ పొందిన 8438 వోట్ల ఆధిక్యతకంటె ఇప్పుడు ముగ్గురు అభ్యర్థులు పోటీచేసినప్పటికీ ఇంకా ఎక్కువ వోట్లను అధికంగా పొందడం జరిగింది.

నిన్నరాత్రి ప్రకటించిన వోట్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: శ్రీ చార్లెస్ రిచర్ మోరిస్ (లేబర్) 16101 వోట్లు. శ్రీ జెరార్డ్‌ఫిట్జ్‌మోన్స్ (కన్సర్వేటివ్) 7319 వోట్లు, శ్రీ ఎడ్విన్‌హార్డెన్ (కమ్యూనిస్టు) 1185 వోట్లు.

కేంద్ర రెవిన్యూబోర్డు రెండుశాఖలఏర్పాటు

శ్రీ టి. టి. కె. వివరణ

ఢిల్లీ, డిసెంబరు 6— కేంద్ర రెవిన్యూ బోర్డును రెండు శాఖలుగా విభజించి ప్రత్యక్ష సుంకాలకు ఒకటి, ఎక్సైజు, కస్టమ్స్ సుంకాలకు వేరొకటిగా ఏర్పరచడానికి ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

బిల్లును ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇలా అన్నారు: "ఈ మధ్యకాలంలో కేంద్ర రెవిన్యూ పాలన విస్తరించటంవలన దీనిని రెండు శాఖలుగా విభజించవలసిన అవసరం ఏర్పడ్డది. కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఆదాయం 1930—31 లో 72 కోట్లు, 1950—51 లో 404 కోట్లు, 1961—62లో 1001 కోట్లు. ఇప్పుడు ఆదాయం రు. 1460 కోట్లకు పెరిగింది. ప్రత్యక్ష పన్నులు మొత్తం రెవిన్యూలో మూడవ వంతు. రెవిన్యూ బోర్డు ప్రస్తుత ఉద్యోగుల సంఖ్య 57,000. పన్నుల పరిశీలన సంఘం ప్రత్యక్ష పన్నులకు, పరోక్ష పన్నులకు ప్రత్యేక శాఖలు ఉండాలని సూచించింది."

గౌరవప్రదమైన పరిష్కారయత్నానికి ఫిజో సంసిద్ధత

లండన్, డిసెంబరు 6— నాగా విద్రోహుల నాయకుడు శ్రీ ఎ. జెడ్. ఫిజో నిన్న ఇచ్చట ఒక ప్రకటన చేస్తూ, తన అనుచరులకు, భారతీయ అధికారులకు మధ్య గౌరవప్రదమైన పరిష్కారం ఏర్పాటు చేసే నిమిత్తం కోరిన చోటికి వెళ్ళేందుకు తను సంసిద్ధమని చెప్పారు.

కాని తను తన ప్రతినిధుల రాకపోకల భద్రతపై ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చినప్పుడు మాత్రమే అలా చేయగలమని పేర్కొన్నారు.

గౌరవప్రదమైన పరిష్కారంకోసం తన అనుచరులకు నాగారాష్ట్ర అధికారులకు మధ్య సమష్టి సమావేశం ఏర్పాటు చేసేందుకు సంప్రదింపులు జరుగుతున్నవని ఫిజో వెల్లడించారు.

అలాంటి పరిష్కారం కుదిరేవరకు నాగా విద్రోహులు వారి పోరాటం కొనసాగిస్తారని ఫిజో ప్రకటించారు.

టెండరు నోటీసు

భద్రాచలం పంచాయతీ

యీ క్రింద ఉదహరించిన సామానులు, భద్రాచలం పంచాయతీకి సప్లై చేయుటకు తే 16—12—1963 తేది సాయంత్రం 3 గం. ల వరకు ఆఫీసు పనిచేయు సమయములందు పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారికి టెండర్లు సీలువేసిన కవర్లలో దాఖలు చేయుటకై కోరనైనది.

క్ర. నెం.	సామానుపేరు	కావలసిన సంఖ్య	చెల్లించవలసిన ధరావతు
			రు. న.పై.
1.	టేకుచెక్క టేబిలు సైజు 4'-6"×2'-6"×2'-6" రెండు అరలు, జత తాళపుచెవులతో	1	25—00 (1–4 కు)
2.	టేకుచెక్క టేబిలు సైజు 3'-6"×2'-6"×2'-6" రెండు అరలు, డూప్లికేటు తాళపుచెవులతో.	2	
3.	టేకుచెక్క బెంచి సైజు 6'-0"×1'-6"×1'-6"	1	
4.	టేకుచెక్క ఆఫీసు కుర్చీలు.	4	
5.	గాద్రేజు లేక ఆల్విన్సు కంపెని, రెండు తలుపులుగల అల్మైరా 6'-0" ఎత్తు.	1	20—00
6.	సిమెంటు డస్టు బిన్సు 3'-0"×2'-6" సైజు	24	25—00
7.	న్యూమాటిక్ టైరు, చేతితోలాగు నైట్‌సాయిల్ కార్టు	1	50—00 (7–8 కు)
8.	న్యూమాటిక్ టైరు రబ్బిష్ కార్టు	1	

డిపాజిట్లు చెల్లించినట్లు రశీదులను టెండర్లకు జతపర్చవలెను.

షరా:— సామానులను పంచాయతీ ఆఫీసునందు మంచిస్థితిలో డెలివరీ చేయవలెను.

(సం) గుడిపూడి కేశవరావు,

తే 29—11—1963   స్పెషల్ ఆఫీసరు.

Grams: "HEAVYELECS"   PHONE: "35679"

హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

యూనిట్: రామచంద్రపురం

TENDER NOTICE NO: 49/63.

హైదరాబాద్ — దక్కన్ సమీపములో రామచంద్రపురంవద్ద హెవీపవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు సందర్భములో దిగువపనికి సీల్డు టెండర్లు ప్రాజెక్టు యింజనీరుచే, ఇండియా గవర్నమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, రైల్వేలు, మిలిటరీ యింజనీరింగ్ సర్వీస్ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి కోరబడుతున్నవి. టెండరు డాక్యుమెంట్లు (ఒకరివి మరియొకరికి మార్చు కొనుటకు వీలులేదు) ప్రాజెక్టు యింజనీర్, రామచంద్రపురం, హైదరాబాద్—32, ఏ. పి. ఆఫీసు నుంచి పొందవచ్చును. ఇందుకుగాను, దిగువతెలిపిన మొత్తం నగదుగాగాని మనీ ఆర్డరుద్వారాగాని చెల్లించవలెను. సదరు సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండర్లు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారముపొందిన వారిఏజంట్ల సమక్షమున ప్రాజెక్టు యింజనీరుచే రామచంద్రపురంలో ఆయన ఆఫీసువద్ద 31—12—63 తేదీ మ. 3—05 గం. కు తెరవబడును.

పనిపేరు	ధరావతు సొమ్ము	పూర్తి చేయ వలసిన కాలం	టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండర్ల అమ్మకం	టెండర్లు తీసుకొనుటకు కడపటి తేదీ, వేళ
	రు.		రు.		
ఫ్యాక్టరీ ఏరియాలోపల స్టారంవాటర్ డ్రెయినులు, మూవరేజి లైనులువేయుట.	14,600	9 నెలలు	25	ఆఫీసువేళలలో 9-12-63 నుండి 30-12-63 వరకు	31-12-63 మ. 3 గం.లు.

నోటు: 1. ధరావతు సొమ్ము డిపాజిట్టులేకుండ చేరు టెండర్లు వెంటనే నిరాకరించబడును.

2. ఎట్టికారణములు తెలుపకుండనే ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకును, ఏ టెండరైనను దానిలో భాగమైనను అంగీకరించుటకును, దిగువ సంతకందారుకు హక్కుకలదు.

3. టెండరు డాక్యుమెంట్ల నిమిత్తము మనీ ఆర్డర్లు అకౌంట్సు ఆఫీసర్, హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్ బి—1—174 ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాదు 4 కు చెల్లించవలెను. క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు పంపినచో, అవి హెవీ ఎలెక్ట్రికల్సు (ఐ) లిమిటెడ్, హైదరాబాద్ పేర వ్రాయవలెను.

4. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసినచో, పోస్టేజి ఖర్చుకుగాను, టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతోపాటు, సెట్టు 1 కి రు. 2— అదనంగా పంపవలెను.

5. టెండర్లు ప్రాజెక్టు ఆఫీసు, బి—1—174 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్ 4 వద్దను, హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్, లైసన్ ఆఫీసు, 150/5 మౌంట్‌రోడ్, మద్రాసు—2 వద్దను కూడ లభించును.

ప్రాజెక్టు యింజనీర్.


2 వ వారము
విజయవాడ - శేష్‌మహల్‌లో
ప్యార్ కియా తో డర్నా క్యా
దిగ్విజయంగా నడుస్తోంది
పూర్ణా - విశాఖపట్టణం
SUVARNA

కేంద్ర రహస్యశాఖ ఇన్‌స్పెక్టర్ల బెదిరింపు

రాజ్యసభలో ప్రశ్నలపై మంత్రి శ్రీ హజర్నవీస్ సమర్థన

ఢిల్లీ, డిసెంబరు 6— కేంద్ర రహస్య పరిశోధక శాఖకు చెందిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ఒక యువతిని చంపుతామని భయపెట్టిన విషయం, తర్వాత వారి అరెస్టు విషయం నిన్న రాజ్యసభలో ప్రస్తక్తి వచ్చింది.

ఈ విషయంలో ప్రభుత్వం పరిశీలన జరిపిందా? అయితే నగరంలో మహిళలపై ఇలాంటి దౌర్జన్య చర్యలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నది అని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

మంత్రి శ్రీ హజర్నవీస్ సమాధానమిస్తూ, రహస్య సమాచార ఉద్యోగులూ మనుష్యులేననీ, సభ్యులు అంత ఆగ్రహించవద్దనీ అన్నారు.

శ్రీ వాజపేయి: ఒక యువతిపై దౌర్జన్య చర్యకు పూనుకున్న ఉద్యోగులను మంత్రి సమర్థించటం బాగులేదు.

శ్రీ హజర్నవీస్ చెప్పిన మాటను ఉపసంహరించుకోవాలని సభ్యులు కోరారు.

శ్రీ హజర్నవీస్: తప్పులు చేయడం అనేది ఎవరి విషయంలోనైనా జరుగుతుంది. అందులో ఉద్యోగులా కారా అనేది లేదనే నాభావం. ఈ నేర దర్యాప్తు సరిగా జరగడం లేదని ఏమున్నది

శ్రీ భూపేశ్‌గుప్తా: ఢిల్లీ పోలీసులు, రహస్య సమాచార ఉద్యోగులు నేర నిరోధానికి దోహదం చేసే వారనుకున్నాం. ఇప్పుడుచూస్తే ఈ ఇద్దరు ఉద్యోగులూ ఒక మహిళను చంపాలని యత్నించటం వల్ల వారే నేరస్థులు అయినారు.

ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నదని డా. సిద్ధూ, శ్రీ ప్యారేలాల్ ప్రశ్నించారు.

డా. సిద్ధూ (కాంగ్రెసు): వారు మానవ మాత్రులేననటం, పరిస్థితిని కలుషితం చేయటం కాదా?

శ్రీ ప్యారేలాల్: నగరంలో వ్యభిచారంవృత్తిని సాగిస్తున్న స్త్రీలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నది?

శ్రీ హజర్నవీస్: అసలు ఆ ఇద్దరు ఉద్యోగులపై నేరం నిజం అవునో కాదో నాకు తెలియదు. దర్యాప్తు జరుగుతున్నది. వారి నేరం న్యాయస్థానంలో రుజువు అయ్యే వరకూ వారు నేరస్థులని చెప్పలేము. పోలీసులు దేవతలని అనటంలేదు. వారు నేరంచేస్తే, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను శిక్షించవలసిందిగా కోరటం జరుగుతుంది.

శాసన మండలి చర్చల కార్యక్రమం

హైదరాబాదు, డిసెంబరు 6—శాసనమండలి చర్చలు డిసెంబరు 13 వరకు జరుగుతాయని శాసన మండలి చర్చల సలహా సంఘం తీర్మానించింది. ఈ సమావేశాలలో డిసెంబర్ 6,7 న శాసనసభ ఆమోదించిన నూతన పంచాయతీల చట్టం, 9న అదనపు పద్దుల ప్రతిపాదనలు, 10, 11 న సహకార సంఘాల చట్టం, 12 న వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు చర్చకు రాగలవు. డిసెంబర్ 13 న ఉదయం రాష్ట్ర పురపాలక సంఘాల చట్టం, సాయంకాలం యితర కార్యక్రమాలపై చర్చలు జరుగగలవు.

సంతాప తీర్మానం

అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ సిక్కిం మహారాజు, శాసన సభ్యుడు శ్రీ రామకోటయ్యమృతికి శాసన మండలి తమ సంతాపాన్ని తెలియజేసింది.

శాసన మండలి సమావేశాలకు, శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సంతాప తీర్మానాలను ప్రతిపాదించారు.

పై నాయకుల గుణగణాలను, ప్రజాసేవ, త్యాగాలను కొనియాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిపక్ష నాయకుడు శ్రీ ముగ్దూం మొహిద్దీన్, శ్రీ సి. హెచ్. పరశురామయ్య, శ్రీ ఎ. సీతారామరెడ్డి, శ్రీ ఎల్. సోమయాజులు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, టి. ఎన్. రాఘవరావు ఉపన్యసించారు. సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు ఏకీభవించారు.

చైనా పార్లమెంటు సమావేశం సమాప్తి

ప్రకటనలో సరిహద్దు తగాదా ప్రస్తావన నాస్తి

(ఆం. ప్ర. ప్రతినిధి)

పీకి, డిసెంబరు 6—చైనా జాతీయ ప్రజాసభ (పార్లమెంటు) సమావేశం సమాప్తి మీదట బుధవారం పెకింగ్‌లో జారీచేసిన ప్రకటనలో చైనా-భారత సరిహద్దు తగాదా ప్రస్తావన లేదు.

సరిహద్దు సమస్యలోని రాజకీయ సైనిక చిక్కులను ఈ సమావేశంలో విధిగా చర్చించి ఉంటారు కాబట్టి, దాని విషయం ప్రస్తావించకపోవడం గమనార్హమని విషయాలు తెలిసిన పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ సమావేశంలో 8 వేల మంది సభ్యులు పాల్గొంటున్నట్లు చెబుతున్నారు. కాని వారు ఏమి మాట్లాడినదీ ప్రపంచానికి తెలియదు.

సమావేశానంతరం జారీచేసే ప్రకటన పూర్తి పాఠం ఇంకా ప్రచురించలేదు. కాని చైనా—రష్యా సంబంధాల క్షీణంపు, అందువల్ల చైనా ఆర్థిక వ్యవస్థలో కలిగిన ఒడుదుడుకులనుగురించి ప్రధానంగా ఆ ప్రకటనలో ప్రకటించినట్లు తెలుస్తున్నది.

1964 జాతీయ ఆర్థిక ప్రణాళికను నెరవేర్చేందుకు ప్రజలు కృషిచేయాలని అందులో కోరడం వల్ల, చైనా తన పంచవర్ష ప్రణాళికను విరమించుకున్నట్లు కనుపిస్తున్నది. ప్రజలు పొదుపు పాటించాలని కూడా ప్రకటనలో ఉద్బోధించారు.

మూడవ జాతీయ ప్రజాసభకు ఎన్నుకోవలసిన ప్రతినిధుల సంఖ్యను రెట్టింపుచేయడం ఈ సమావేశంలో తీసుకున్న ఒక ముఖ్యనిర్ణయం. అనగా రెండవ జాతీయ ప్రజాసభ చైనా ప్రజలకు వాస్తవికంగా సంపూర్ణ ప్రాతినిధ్యం వహించడం లేదని విమర్శించడం జరిగింది. 1964 సెప్టెంబరు ఆఖరులోగా జాతీయ ప్రజాసభ మరుసటి సమావేశానికి ఎన్నికలు పూర్తి అవుతాయి.

సెనెగాల్ అధ్యక్షుడుగా మళ్ళీ శ్రీ సెంఘోర్ ఎన్నిక

డాకర్, డిసెంబరు 6—సెనెగాల్ అధ్యక్షుడుగా శ్రీ లియోపాల్డ్ సెడార్ సెంఘోర్ మళ్ళీ ఎన్నికయ్యారని అధికార రీత్యా నిన్న ఇక్కడ ప్రకటించారు.

హెర్బర్ట్ లేమన్ మృతి

న్యూయార్కు, డిసెంబరు 6— అమెరికా సెనేట్ మాజీ సభ్యుడూ, న్యూయార్కు రాష్ట్ర మాజీ గవర్నరూ అయిన శ్రీ హెర్బర్ట్ లేమన్ నిన్న ఇక్కడ మరణించారు. వీరి వయస్సు 85 సంవత్సరాలు.

మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు
ఫిలిప్స్
సైకిల్ అవసరము

అందంగా ముద్దులొల్కే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్లు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్ల పట్టి ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.
PHILLIPS ఫిలిప్స్
టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా. అంబత్తూరు — మద్రాసు

3 వ వారం
అలంకార్
విజయవాడ

Films & Television (62)
USTADON KE USTAD
ఉస్తాదోం కే ఉస్తాద్
అశోక్‌కుమార్..ప్రదీప్‌కుమార్
షకీలా..హెలెన..షేక్‌ముక్తార్

యూనిట్ నిధి బిల్లు లోక్‌సభ ఆమోదం

సభ్యులు ప్రకటించిన అనుమానాలకు తావులేదని శ్రీ కృష్ణమాచారి స్పష్టీకరణ

ఢిల్లీ, డిసెంబరు 6— ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రవేశ పెటిన యూనిట్ సంస్థ, రెవిన్యూబోర్డు విభజన బిల్లులను లోక్‌సభ నిన్న ఆమోదించింది.

'యూనిట్ సంస్థపై జరిగిన చర్చకు శ్రీ కృష్ణమాచారి ఇలా సమాధానం చెప్పారు: "పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో ప్రగతి, ఫలితం క్రమంగా కాని తెలియవు. లోపాలు, అవధాలు ఉండవచ్చు. అవి తాత్కాలికమే. కాని ఆశయాలను సాధించటం మాత్రం తథ్యం.

"వ్యాపార రంగంలో యూనిట్ సంస్థలను ఆమోదించినందుకు స్వతంత్రపార్టీ ఆగ్రహించింది. దీనివల్ల సూపర్‌టాక్సులు పోతాయని శ్రీ మొరార్కా విమర్శించారు. కాని అలాకాదు, కొంతవరకు ఆదాయపు పన్ను మినహాయింపుకు అవకాశం ఉన్నది. ఈ సంస్థలో పెట్టుబడి పెట్టడంవల్ల మహావస్తే 8 నుండి 10 శాతం లాభం వస్తుంది. ఈ డబ్బును పరిశ్రమలలోనే ఉపయోగించటం జరుగుతుంది.

"యూనిట్ సంస్థ ధర్మకర్తలుగా మొదట రిజర్వుబ్యాంకు, భీమాసంస్థ మరికొన్ని బ్యాంకులు ఉంటాయి. ప్రజలనుండి పెట్టుబడి అధికంగా వచ్చి, ఉద్యమం ముమ్మరంగా సాగినపుడు కొత్త ధర్మకర్తల నియామకం జరుగుతుంది. మార్పులకు బిల్లులోనే అవకాశం ఉన్నది. దీనివల్ల సామాన్య మానవునికి ప్రాతినిధ్యం ఇవ్వటమే ప్రభుత్వ ఆశయం.'

"ఈ సంస్థ నిధులను అధికారంలో ఉన్న ఏ పక్షమూ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి వీల్లేదు. ఎవరూ వ్యక్తిగతంగా జోక్యం కలిగించుకోడానికి వీల్లేదు."

శ్రీ మహావీర్ త్యాగి మాట్లాడుతూ ఈ సంస్థ స్థాపన సోషలిజం లక్ష్యసాధనలో ప్రథమ సోపానమని, సంపద్వికేంద్రీకరణకు మార్గమని, ముందు ముందు వాటాదార్లే ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఉన్నదని అభినందించారు.

శ్రీ హెచ్. సి. హెడా, శ్రీ ఎస్. ఎన్. ద్వివేది కూడా దీన్ని బలపరచినా, శ్రీ ద్వివేది (సోష) డబ్బుకలవారు ఎక్కువ వాటాలు తీసుకుని ఇందులో అధికారం సంపాదిస్తారేమోనన్న అనుమానాన్ని వ్యక్తంచేశారు.

వాషింగ్టన్, డిసెంబరు 6—3599050 డాలర్ల మొత్తంతో కూడిన ఒక విదేశ సహాయ సామరస్య బిల్లును ఆమోదించడానికి అమెరికా పార్లమెంటు ఉభయ సభలూ నిన్న ఒక అంగీకారానికి వచ్చాయి.

రక్షణ ఏర్పాట్లు లేక పనివారి మృతి

ఆరోగ్యమంత్రి అంగీకారం

ఢిల్లీ, డిసెంబరు 6— కరోల్‌బాగ్ ప్రాంతంలో సెప్టెంబరు 25 న మురికినీటి సొరంగాలలో ముగ్గురు ఊడ్పుపనివారు పడి చనిపోయినప్పుడు వారిని రక్షించడానికి తగిన పరికరాలు లభ్యంకాలేదు అని కేంద్ర ఆరోగ్య మంత్రి డా: సుశీలానయ్యర్ లోక్‌సభలో అంగీకరించారు.

డాక్టర్ నయ్యర్ ఇలా అన్నారు: గాలి తిత్తులు మొదలైన రక్షణ పరికరాలు అభ్యమయేసరికి కాలాతీతమైంది. రక్షింపబడిన కొందరు కూడా స్పృహతప్పి పడిపోయారు. ఈ విషయంలో పరిశీలన పూర్తికావచ్చింది. నివేదిక అందగానే సభకు సమర్పిస్తాము. ఇకముందు ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా తగు రక్షణ చర్యలు తీసుకుంటున్నాము. ఎవరైనా, మురికినీటి సొరంగాలలో ప్రవేశించే ముందు కొన్ని ప్రాథమిక పరిశీలనలు విధిగా జరపటం జరుగుతుంది. కార్మికచట్టం క్రింద ఆ ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 7 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వటం జరిగింది.

భారత దౌత్యసంస్థల తనిఖీ ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, డిసెంబరు 6—విదేశాలలోని భారత దౌత్య కార్యాలయాల తనిఖీ నిమిత్తం అదనపు కార్యదర్శి పదవి ఏర్పాటు చేయాలని విదేశాంగ శాఖ ఆలోచిస్తున్నది.

సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో భారత రాయబారిగా తన పదవీకాలం త్వరలో పూర్తికానున్న శ్రీ అజిం హుస్సేన్ పేరును కొత్త పదవికి సూచిస్తున్నారు.

స్వగృహాలున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఇండ్లు ఇవ్వదు

ఢిల్లీ, డిసెంబరు 6—స్వంత ఇండ్లు కలిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వం కేటాయించే ఇండ్లు పొందటానికి అర్హులుకారు.

ఒక ప్రత్యేక మంత్రిత్వ సంఘం ఈ విషయాన్ని పరిశీలించి, ఇండ్లు ఉన్న ఉద్యోగులకు ఇండ్లు కేటాయించటాన్ని ప్రోత్సహించకూడదని చెప్పింది. అయితే కొన్ని శాఖలనుండి ప్రత్యేకమైన అభ్యంతరాలు రావటంతో ఈ విషయాన్ని పునఃపరిశీలించవలసి వచ్చింది. ఇప్పుడు కేంద్ర గృహ నిర్మాణశాఖ ఈ నిర్ణయానికి వచ్చింది.

మీకు బజారులో శ్రేష్ఠమైనవి కావలెనంటే
REGAL
రీగల్
హాక్‌సా బ్లేడ్
కొనండి


రీగల్ హాక్‌సా బ్లేడ్
మూడురకాలుగ లభిస్తున్నది:
టంగ్‌స్టెన్ మిశ్రిత స్టీల్ 'గ్రే'
హై స్పీడ్ స్టీల్ 'బ్లూ'
కార్బన్ ఎల్లాయ్ స్టీల్ 'ఫ్లెక్సిబుల్'
మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌లకు ఏజంట్లు:
ఆర్మ్‌స్ట్రాంగ్ స్మిత్ లిమిటెడ్,
మద్రాసు

6 వ. వారం
శ్రీకృష్ణసాయి ఫిలింస్ వారి
పెంచినప్రేమ
నిర్మాత..యర్రాఅప్పారావు దర్శకత్వం..కృష్ణసింబు

3 వ. వారం
సాధనా వారి...
తోబుట్టువులు
డైరెక్షన్: C.V.రంగనాధ్‌దాస్,B.A.,
మ్యూజిక్: C.మోహన్‌దాస్
ఆంధ్ర: మహాలక్ష్మి • సీడెడ్: వెంకటేశ్వర • నైజాం: రాజశ్రీ
REVATHI
ఆంధ్ర:— నెల్లూరు-శ్రీనివాస్, చీరాల-మోహన్, తెనాలి-స్వరాజ్, గుంటూరు-కృష్ణ మహల్, విజయవాడ దుర్గాకళామందిరం, గుడివాడ-నరత్, మచిలీపట్టణం-కృష్ణకిశోర్, భీమవరం-పాండురంగ, ఏలూరు-వెంకటేశ్వర, అమలాపురం-కమలేశ్వర, రాజమండ్రి-వెంకటేశ్వర, కాకినాడ-పాలెస్, అనకాపల్లి-ప్రమీళ, విశాఖపట్నం-సరస్వతి, విజయనగరం-వెంకటేశ్వర.
దత్తమండలాలు:— కర్నూలు-నవరంగ్, కడప-రవుసక్, బళ్ళారి-ముబారక్, చిత్తూరు-లక్ష్మి
నైజాం:— హైదరాబాదు-సాగర్, సికింద్రాబాదు-పారడైస్, వరంగల్-శ్రీనివాస్, నిజామాబాద్-పిక్చర్ పాలెస్, ఖమ్మంమెట్-సుందర్‌టాకీస్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 331 ★ చిత్తూరు: ఆదివారం 8-12-1963 ★ 10 పేజీలు — వెల: 13 న. పై. (విమానం ద్వారా 16 న. పై.)

రాష్ట్రమంత్రుల అలసతపట్ల సభాపతి తీవ్ర విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 7—"1961 ఆగస్టు 22 న రాష్ట్రప్రభుత్వం శాసనసభలో చెప్పినట్లు 1961 సెప్టెంబరు 7 న గెజెట్‌లో ప్రకటించిన తర్వాత ఇప్పటికి రెండు సంవత్సరాల క్రితమే సభవారు కోరినట్లు పారిశ్రామిక సంస్థ సభకు సమర్పించకుండా జాప్యం చేయటం ఎంతమాత్రం క్షంతవ్యంకాదు" అని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రాష్ట్ర శాసనసభ సభ్యుడు డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య వేసిన ప్రశ్నకు సమాధానం సమర్పిస్తూ తీవ్రంగా మందలించారు. మంత్రి క్షమాపణ చెప్పి ఆ సమయంలో తన అసహాయత విధిగా వ్యక్తపరిచారు.

కేరళకు ఆంధ్ర బియ్యం సరఫరాలో రైల్వే అధికారుల చురుకు

తిరువనంతపురం డిసెంబరు 6— ఆంధ్రనుండి కేరళ రాష్ట్రానికి బియ్యం ఎగుమతి చేసేందుకు ఇతరవాట్ల పేటికన్నా కూడా ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి దక్షిణ రైల్వే అధికారులు వాగన్లు ముందు సరఫరా చేస్తున్నారని కేరళ ఆహారమంత్రి శ్రీ పౌలస్ నిన్న ఇచట వెల్లడించారు. ఆంధ్రనుండి బియ్యం వాగన్లు మధ్యలో ఆలస్యాలు లేకుండా పంపుతామని రైల్వే అధికారులు హామీ యిచ్చారట.

నెల్లూరునుంచి బియ్యం, ధాన్యం, ధాన్యోత్పత్తుల రవాణాపై ఆంక్ష

శాసనసభలో శ్రీ బలరామరెడ్డి ప్రకటన

అవసరమైతే డిసెంబరు తర్వాత కూడా ఆంక్ష ఉంచుతారట

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబరు 3— నెల్లూరు జిల్లానుండి బియ్యం, ధాన్యం, ధాన్యం ఉత్పత్తులు ఏవిగాని, 1963 డిసెంబరు మాసాంతం వరకు, ప్రభుత్వ అనుమతి ఇచ్చివున్నవారు తప్ప, రవాణా చేయటంపై వెంటనే నిషేధాజ్ఞ అమలు చేసినట్లు, నెల్లూరుజిల్లా ఆహారపరిస్థితులపై రాష్ట్ర శాసనసభలో నేడొక ప్రకటనచేస్తూ ఆహారమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి వెల్లడించారు.

అవసరమని తోస్తే, ఈ నిషేధాజ్ఞ డిసెంబరుమాసం తర్వాతకుకూడా పొడిగించి అమలులో ఉంచటం జరుగవచ్చుననికూడా మంత్రి తెలిపారు.

ప్రభుత్వం ఈ ప్రకటనకు అంగీకరించినట్లు తెలుపుతూ, నెల్లూరుజిల్లాలో బియ్యం ధర మితిమీరి పెరిగి ఆకాశం అంటిపోవటం, శాసనసభ్యులను కొంతకాలంగా ఆందోళనపరుస్తూ వచ్చినదని మంత్రి వివరించారు.

"1963 జనవరిలో [illegible] రు 57 66 ధరవున్నా [illegible] 1963 సంవత్సరం పొడుగునా పెరుగుతూ వచ్చి సెప్టెంబరు మాసంలో రు 72 60 లకు పెరిగిపోయింది నవంబరు నాటికి ధర మరింత పెరిగి క్వింటల్ రు 79 00 లయింది డిసెంబరు 4వ తేదీని, మున్నెన్నడూ లేని ప్రమాణం అందుకొని క్వింటల్ రు 81 50 లకు పెరిగిపోయింది గత సంవత్సరం ఇదే కాలంలో ఉన్న ధరకన్నా కూడా ఇప్పుడు రు 11 50 లు హెచ్చింది

మొలగొలకుల ధాన్యం కొత్త పంట త్వరలో కోతకు వస్తోంది జనవరి, ఫిబ్రవరుల నాటి నెల్లూరు జిల్లాలో కొత్త ధాన్యం బజారుకు వస్తుంది ఇతరచర్యలేవో తీసుకొని, జిల్లాలో బియ్యం సమంగా వాటేటట్లు చూడకొనకపోతే, జిల్లాలో ఆహార పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారవక తప్పదు అందుచేత ప్రభుత్వం, నెల్లూరు జిల్లానుండి బయటికి విడి వ్యాపారులు బియ్యం, ధాన్యం, ధాన్య ఉత్పత్తులు వ్యయంగా రవాణా చేయకుండా నిషేధాజ్ఞ ప్రకటిస్తే, తద్వారా పరిస్థితి చక్కబడి, ఆకాశం అంటిన బియ్యం ధరలు కొంత దిగివస్తాయని ఆలోచించింది" అని శ్రీ బలరామిరెడ్డి వివరించారు

నెల్లూరుజిల్లా బియ్యం పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం నివేదికపంపుకోగా, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ చర్యను ఆమోదించటమేకాక, అవడి గోదాంలనుండి కేంద్ర నిల్వల మొలగొలకులు బియ్యం నెల్లూరు జిల్లాలోని చౌక దుకాణాలకు విడుదల చేయటానికి సమ్మతించినట్లు శ్రీ బలరామరెడ్డి వివరించారు

ప్రభుత్వ ప్రకటనను అమలు చేసేందుకు తగిన ఉత్తర్వులు రెవిన్యూ బోర్డుకు కూడా అందజేసినట్లు మంత్రి తెలిపారు

జనరల్ వాకర్‌నే అస్వాల్డ్ కాల్చింది

శ్రీమతి అస్వాల్డ్ కథనం

వాషింగ్టన్, డిసెంబరు 7— అమెరికా మాజీ జనరల్ ఎడ్విన్ వాకర్‌ను తాను కాల్చానని కెన్నెడీ హత్యానేరంలో నిందితుడైన లీహార్వే అస్వాల్డ్ తనతో చెప్పాడని అతని భార్య తెలియజేసిందని అమెరికా ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

అస్వాల్డ్ భార్య రష్యాజాతీయురాలైన శ్రీమతి మెరినా చెప్పిన మాటల ప్రకారం ఏప్రిల్ 10 న రాత్రి ఆమె భర్త ఆమెతో ఒకతుపాకి గుండును ప్రేల్చి వాకర్‌ను చంపటానికై తాను ప్రయత్నించానని చెప్పాడని తెలుస్తోంది. ఈ సంగతి చెప్పినప్పుడు అస్వాల్డ్ చాలా ఉద్రేకంగా ఉన్నట్లు కనిపించినదని కూడా శ్రీమతి మెరినా అస్వాల్డ్ చెప్పారట.

ఈ సంగతిని గురించి వ్యాఖ్యానించడానికి న్యాయశాఖవారూ, నేర పరిశోధకశాఖవారూ అంగీకరించడంలేదు. ఏప్రిల్ 12 న అస్వాల్డ్‌ను రూబీ అనే ఇంకొక వ్యక్తి హత్యచేయడం జరిగింది

చైనా ప్రధాని అల్జీరియా పర్యటన

అల్జీర్స్, డిసెంబరు 7— చైనా ప్రధాని చౌన్‌లై త్వరలో అల్జీరియాకు పర్యటనార్థం రానున్నట్లు అల్జీరియా వార్తాసంస్థ నిన్న తెలిపింది

విమర్శ నైరాశ్యానికి త్రోవతీసేది కారాదు

ఫిలిం పరిశ్రమ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ హితవు

బొంబాయి, డిసెంబరు 7— "భారతదేశ కృషిని విమర్శించటంవల్ల ప్రజలలో నైరాశ్యం, నిరుత్సాహం, అసంతృప్తి ప్రబలే అవకాశం ఇచ్చే విమర్శలు ప్రయోజనకరంకావు. ప్రజల నైతిక పతనానికి దారితీసే విమర్శలు చేయరాదు. అభ్యుదయ కృషిలో కొన్ని తప్పులు సహజంగా ఉంటాయి. వాటిని సరిదిద్దుకుని, ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించే విమర్శ కావాలి" అని శ్రీ నెహ్రూ నిన్న యిచట హెచ్చరించారు.

భారత ఫిలిం పరిశ్రమ స్వర్ణోత్సవాలకు ప్రధాని నెహ్రూ నిన్న ప్రారంభోత్సవంచేశారు భారతదేశ స్వాతంత్ర్య పోరాటాన్ని, అభ్యుదయ సాధనను రూపొందించే చిత్రాలు తీస్తే దేశానికి మహోపకారం చేసినట్లు అన్నారు శ్రీ నెహ్రూ.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మెహబూబ్ ఖాన్, శ్రీ చందూలాల్ షా ప్రధానికి స్వాగతం చెప్పారు. ప్రదర్శనా మందిరం బయట వేలాది ప్రజలు బారులు తీరి ప్రధాని రాకతో హర్షధ్వానాలు చేశారు. రెండువేల మంది లోపల ప్రవేశించగా పోలీసులు కష్టం చేసుకొని ద్వారబంధాలు మూసివేయవలసి వచ్చింది

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "ప్రగతి సాధనలో భారతదేశం అనేక ఇబ్బందులు అనుభవిస్తోంది. వాటిని ధైర్యంతో ఎదుర్కొని పరిష్కరించుకోవాలి. చాలా పొరబాట్లు జరుగవచ్చు, వాటికి భయపడకుండా ముందడుగు వేసినప్పుడే అభ్యుదయం సిద్ధిస్తుంది.

"మనదేశంలో అభ్యుదయ కృషి ఏ కొద్దివేల మందికో పరిమితం అనుకోరాదు. 42 కోట్ల మంది భారతీయులు అభివృద్ధి ఇది. ఒక సదాశయంకోసం, ఒకే లక్ష్యంతో పురోగమిస్తున్నాం. ఆకృషి ఫలించకపోతే భారతదేశం నాడిపోయినట్లే, విజయం లభిస్తే దేశం యావత్తు ఫలితాలు అనుభవించవచ్చు.

"దురదృష్టవశాత్తు కొందరు దేశంలో ప్రభుత్వ కృషిని శంకిస్తూ, వ్యతిరేక ప్రచారం చేస్తూ ప్రజలలో నిరాశానిస్పృహలు కలిపిస్తున్నారు. మనం మన దారిద్ర్యాన్ని దాచుకోవటంలేదు. దానినుండి బయట పడాలనే చూస్తున్నాం. ప్రజలు స్వల్పభేదాలను విస్మరించి లక్ష్యసాధనకు కృషిచేస్తే ఆశయం తప్పక సిద్ధిస్తుంది.

"నేడు భారతదేశం ప్రపంచంతో పోటీ చేయాలి. అందుకే అనేక దేశాలు నుండి పాఠాలు నేర్చుకుంటున్నది. అంతమాత్రాన తన జాతీయతను కోల్పోదు. గుడ్డిగా ఇతరులను అనుసరించడంలేదు. అలాచేస్తే నిర్జీవ ప్రతిమలా మారిపోతుంది అది మన ఒక్క భారతదేశ సమస్య మాత్రమే కాదు వర్తమాన దేశాలన్నిటికి అది సమస్యే భారత దేశం తన ఆత్మ ఔన్నత్యాన్ని కోల్పోకుండా కొత్త మెరుగును పొందాలి. అలాంటి పరిస్థితులలో మంచి గుణ ప్రధానమైన చిత్రాలను నిర్మిస్తే అవి మనదేశ రాయబారులుగా పని చేస్తాయి.

"నాకు ఫిలిం పరిశ్రమ గురించి అంతగా తెలియదు. 1904 లో మొదటి చిత్రాన్ని బొంబాయిలో చూచాను. అప్పుడు మా నాన్నగారితో, కొందరు కాంగ్రెసు వారితో వెళ్లాను. అది ఒక విదేశీ చిత్రం, అంతే నేను తరచు సినిమాలు చూడను. సంవత్సరానికి రెండు చిత్రాలు చూస్తాను. చిత్రాలు చూడటం అంటే ఇష్టంలేకకాదు. తీరికలేక. నాకు సినిమాలగురించి అంతగా తెలియకపోయినా, అవి విద్యాబోధకాలనీ, వినోదాత్మకాలనీ తెలుసు.

"ప్రజల మానసిక పరివర్తనకు చిత్రాలు చక్కగా ఉపయోగిస్తాయి. నాకు ఆ విలువ తెలుసు భారత చిత్రాలు, దేశంలోనే కాద విదేశాలలోనూ ఖ్యాతి కెక్కాయి భారత చిత్ర పరిశ్రమ స్వయంకృషిలో ముందంజ వేసింది అలాగే ముందంజవేస్తూ, మంచి స్థానం, ప్రమాణాలకు చిత్రాలను నిర్మిస్తుందని ఆశిస్తాను

"చిత్రాలు ప్రజల వినోదానికి వినియోగిస్తాయి నాకూ తెలుసు కనుక వాటిలో నృత్యాలు సంగీతం ఉండాలి వినోదంతో పాటుగా, వాటి ప్రమాణాలు పెంగాలి అవి ప్రజలకు విద్యాబోధ చేయాలి

"మున్నూయి సంవత్సరాల క్రితం ఆజాద్ మైదానంలో అనేక సాహస కార్యాలు జరిగాయి నవభారత చరిత్రలో ఈ ఆజాద్ మైదానానికి ప్రత్యేక స్థానం ఉన్నది ఇందులో ప్రతి రేణువు ఒక కథ చెబుతుంది గుణప్రధాన చిత్రాలు ఆ కథలను ప్రతిబింబింపచేయాలి.

"అలాగే మహాత్మాగాంధి హత్య చక్కని ఇతివృత్తం. అది ఒక ఉన్మాద చర్య మహాత్మాగాంధి తన మరణంతో ప్రపంచానికి ఒక పాఠం చెప్పారు. అలాగే అధ్యక్షుడు కెన్నెడీ హత్య ఉత్తమ లక్ష్యసాధనలో ఒక యువకుడు బలి అయినాడు. ఆయన విజయం పొందే సమయంలో తుపాకికి గురైనాడు" అది ఘోరమైన ప్రమాదం.

"అందుకే ఫిలిం పరిశ్రమ బాధ్యత గొప్పది అనటం, అక్రమ చిత్రాలు నిర్మించి ప్రజలను తప్పుత్రోవ పట్టించకూడదు. ప్రజలకు ఫిలిం పరిశ్రమలో కనిపించేది నటీనటులే, కాక దానివెనుక అనేకమంది ఉన్నారు వారు లోకానికి కనిపించని వ్యక్తులు. వారందరి సమష్టి కృషి వల్లనే ఉత్తమ చిత్రాల నిర్మాణం జరుగుతుంది. ఫిలిం పరిశ్రమ వాణిజ్యం వారూ పంచుకోవలసిందే వెలుగులోకి వచ్చిన కొందరే సంపద అనుభవించకూడదు

"అదే భారతదేశం సోషలిజం లక్ష్యం అంటూ సమాజంలోని చిన్న ఏర్పాటులకు ఎంచి

(మిగత 3 వ పేజీలో)

ఉత్తర నైగీరియాకు భారత పారిశ్రామికులు

ప్రధాని అల్హాజీ అహ్మద్ బెల్లో పర్యటన అంతర్యం

ఢిల్లీ, డిసెంబరు 7— ఉత్తర నైగీరియా ప్రధాని అల్హాజీసర్ అహ్మదు బెల్లో భారతదేశంలో 14 రోజుల పర్యటనార్థం నేడు వచ్చారు వారికి ఘనమైన స్వాగతం లభించింది

పాలెం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తు తన పర్యటనలో, ఉత్తర నైగీరియా అభివృద్ధికి ఇక్కడ సాంకేతిక ప్రవీణులు లభిస్తారేమో చూడాలనీ, అక్కడ పరిశ్రమల స్థాపన, భారత పారిశ్రామికులు సుముఖంగా ఉన్నారేమో తెలుసుకోవాలనీ అన్నారు

వారు విమానంలో నుండి దిగగానే భారత న్యాయమంత్రి శ్రీ అశోక్‌సేన్, విదేశ వ్యవహారాల ఉపమంత్రి దినేష్‌సింగ్, శ్రీ ఎస్.కె. బెనర్జీ స్వాగతం చెప్పారు. ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ అహ్మద్, అనేక సంఘాల ప్రతినిధులు వారికి పూలమాలలు వేశారు. విమానాశ్రయానికి ఆఫ్రికాదేశాల రాయబారులు, ఢిల్లీలోని ఆఫ్రికన్ విద్యార్థులు హాజరైనారు.

సర్ అహ్మద్ బెల్లో ఇలా అన్నారు: "నేను నేను ప్రభుత్వ ఆహ్వానంపై వచ్చాను. ఈ దేశ ప్రజలతో మాకు సత్సంబంధాలు నెలకొల్పాలని వాంఛ. ఈ పర్యటన సందర్భంలో మా అభివృద్ధి కూడా ప్రణాళికా సాంకేతిక నిపుణులు లభిస్తారేమో చూడాలి. అలాగే ఉత్తర నైగీరియాలో పరిశ్రమలు స్థాపించేవారు ఎవరైనా లభిస్తారేమో ప్రయత్నిస్తాను భారత ప్రభుత్వ సహాయంతో ఈ రెండు పనులు నెరవేర్చగలననే అనుకుంటున్నాను

ప్రధానితోపాటు వాణిజ్యమంత్రి శ్రీ మైకెల్ అడెమోలాబా, కార్మికమంత్రి అల్హాజీ మహా ఉస్మాన్, ఆహారమంత్రి అల్హాజీ ఇబ్రహీంబియు, పోలీసునా మంత్రి అల్హాజీ సతయా మొత్తం 17 మంది ఉన్నారు. వీరు మూడు రోజులు ఢిల్లీలో ఉండి తర్వాత దేశంలో పర్యటిస్తారు

మలేసియాలోని అమెరికా రాయబారి రాజీనామా

వాషింగ్టన్, డిసెంబరు 7— మలేసియాలోని అమెరికా రాయబారి శ్రీ చార్లెస్ ఎఫ్. బాల్డ్విన్ తన పదవికి ఇచ్చిన రాజీనామాను అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అంగీకరించినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు

విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషకు మార్పు

తొందరపడకుండా క్రమబద్ధంగా జరపాలని శ్రీ చాగ్లా హెచ్చరిక

ఢిల్లీ, డిసెంబరు 7— విశ్వవిద్యాలయాల్లో బోధనా భాషను ఆంగ్లంనుండి ప్రాంతీయ భాషకు మార్చటంలో హడావుడి పనికిరాదనీ, క్రమబద్ధంగా మార్పులరావాలనీ కేంద్ర నూతన విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ సలహా సంఘం సమావేశంలో హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

"కళాశాలల్లోనూ నూతలన పాఠశాలల్లోనూ ఏనాటికైనా ప్రాంతీయ భాషల్లో విద్యాబోధ జరగవలసి ఉన్నమాట నిజమే అయినా, ఈ పరిణామం తీసుకొనిరావటంలో, దేశంలో విభిన్నతలకు, విచ్ఛిత్తికి, అనైక్యతకు దోవ ఏర్పడకుండా జాగ్రత్త పడవలసి ఉంటుంది ప్రతి ఒక్క విశ్వవిద్యాలయం కూడా ప్రాంతీయ భాషకు మార్పు ఎంతకాలంలో విధించాలన్న విషయం, విద్యా ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా ఎంతటి ఎరిమితం పెట్టుకోవాలో వారే గమనించి ఎవరికి వారే నిర్ణయించుకోవలసి ఉంటుంది అని శ్రీ చాగ్లా అన్నారు

వివిధ రాష్ట్రాల మధ్య సంబంధాలు ఇతోధికంగా పెరిగేందుకు అఖిల భారత విద్యాశాఖ ఏర్పాటుకై తను శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు శ్రీ చాగ్లా తెలిపారు.

నిన్నటి సమావేశంలో చర్చ అంతా ఎక్కువగా విశ్వవిద్యాలయాల్లో బోధనాభాష, ప్రాంతీయ భాషలకు మార్పటంలో సమస్యలపైనే జరిగింది. హిందీలోనూ, ప్రాంతీయ భాషలలోనూ కూడా ప్రామాణికమైన నిఘంటువులు తయారు చేయటం అత్యావసరమని సమావేశంలో చాలమంది సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఉన్నత విద్యాస్థాయిలో, కేంద్రానికి ఇతోధిక అధికారాలను, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం ద్వారా ఇప్పించవలసి ఉంటుందని సభ్యులు మరొకసారి సమస్యను లేవదీశారు కాని చర్చ అసమగ్రంగా మిగిలిపోయింది

శ్రీ చాగ్లా తన ప్రసంగంలో, భారతదేశం పరస్పర రాష్ట్ర సంబంధీకరగా హిందీ, అంతర్జాతీయ వ్యవహార భాషగా 'ఆంగ్లం' పెంపొందాలని తన అభిప్రాయం వెలిబుచ్చారు విశ్వవిద్యాలయాల్లో బోధనా భాష సమస్య చాల ముఖ్యమైనదనీ, అతిక్లిష్టమైనదీ, మహా వివాదాస్పదమైనదీ అని వర్ణించారు

"ఇంతవరకు అన్ని విశ్వవిద్యాలయాల మధ్య ఏకైక బంధంగా ఆంగ్లభాషా వినియోగం అవుతూ వచ్చింది భాషారాష్ట్రాలు ఏర్పడి, ప్రాంతీయ భాషలకు ప్రాముఖ్యం రావటంలో, ఆంగ్లంనుండి ప్రాంతీయ భాషలకు మార్పు జరగటంతో దేశ సమైక్యత తదితర ప్రయోజనాలపై దెబ్బ తీసే తొందరపాటు చర్యలేవీ తీసుకోకుండా జాగ్రత్త పడాలి.

శాస్త్ర విజ్ఞానంలో ఆధునికంగా ప్రపంచం ఎంతో వేగంతో పురోగమిస్తున్నది శాస్త్రీయ పారిభాషిక పదాలను ప్రాంతీయ భాషలలో, [illegible] సాధ్యం అవుతుందని తోచదు" అని శ్రీ చాగ్లా అన్నారు.

భారతప్రజలు గల సన్నిహిత సంబంధం దృష్ట్యా జాకొంటే, శాస్త్ర విజ్ఞాన సేకరణలో ఆంగ్లభాషలో తప్ప మరొక భాషలో నేర్చుకోవటం వారికి చాలా కష్టంకావచ్చునని శ్రీ చాగ్లా అన్నారు.

విద్యార్థులకతి, ఆంగ్లం, హిందీ ప్రాంతీయ భాషలలో దేనిలోనైనా పరీక్షా పత్రాలు వ్రాసేందుకు, ఐచ్ఛిక అవకాశం యివ్వటం మేలని శ్రీ చాగ్లా భావించారు.

విశ్వవిద్యాలయాల్లో ఆంగ్లం బోధనాభాషగా ఉన్నంతకాలం హైస్కూలు తరగతులలో కూడా విద్యార్థులలో ఆంగ్ల విద్యా ప్రమాణం ఎక్కువగానే ఉండేటట్లు చూడటం అత్యావసరమని మంత్రి అన్నారు.

కొందరు సభ్యులు 'సంస్కృత భాషకు' ఇతోధిక ప్రోత్సాహం కల్పించాలని, ప్రాంతీయ భాషలలో సారస్వతాభివృద్ధి కలిగేటట్లు చూడాలనీ సూచించారు.

విజ్ఞాన శాస్త్రాలలో కాకపోయినా, ఇతర బోధనా విషయంలో హిందీలోనో ప్రాంతీయ భాషలోనో గరపటానికి ప్రారంభం యిప్పుడే జరిగితే మంచిదని మరి కొందరు సభ్యులు సూచించారు.

శ్రీ చాగ్లాను విద్యామంత్రిగానూ, శ్రీ భక్తదర్శన్‌ను విద్యాశాఖ ఉపమంత్రిగానూ ఎన్నుకోటంలో సరియైనవారిని ఎన్నుకొన్నారని అభినందిస్తూ విద్యా రంగంలో జాతీయ విధానం వీరు ప్రవేశ పెట్టగలరని ఆశిస్తున్నానని శ్రీ కె. హనుమంతయ్య అన్నారు.

పంజాబ్ కాంగ్రెస్ అసంతుష్టులపై చర్య

6 సంవత్సరాలు బహిష్కరిస్తూ రాష్ట్ర కాంగ్రెసు ప్రకటన

చండీఘర్, డిసెంబరు 7— పంజాబ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న మరో 10 మంది అసంతుష్ట శాసనసభ్యులను 6 ఏండ్ల పాటు కాంగ్రెస్‌నుండి బహిష్కరించింది.

వారిలో 7 గురు శాసనసభ సభ్యులు, ముగ్గురు శాసన మండలి సభ్యులు.

వారిపేర్లు ఇవి: శ్రీ గుర్దయాళ్‌సింగ్ (పంజాబ్ శాసన సభ మాజీ సభాపతి) శ్రీ గ్యాన్ సింగ్ రరేవాలా (మాజీమంత్రి) శ్రీ హర్బ్యారిలాల్, శ్రీ ప్యారాసింగ్, శ్రీ రామచంద్ర, శ్రీ కుర్షద్ మహమ్మద్, శ్రీ దేవరాజ్ ఆనంద్ (అందరు శాసన సభ్యులు), శ్రీ దుర్గాదాస్‌ఖన్నా, శ్రీ కిస్వర్‌లాల్ శర్మ, శ్రీ మెహర్‌చంద్ ఘుజా (ముగ్గురు శాసన మండలి సభ్యులు).

ఈ 10 మంది గతమాసం (నవంబరు) మొదటి వారంలో కాంగ్రెస్‌నుండి రాజీనామా చేశారు.

పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ మూల్ చంద్ జైన్‌ను, శాసన మండలి మాజీ సభ్యుడు శ్రీ సాహిబ్‌రాయ కూడా 6 ఏండ్ల పాటు కాంగ్రెస్‌నుండి బహిష్కరించింది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరా

(మిగత 3 వ పేజీలో)

కాశ్మీర్‌లో ప్రతిపక్షంపై ప్రభుత్వ పక్ష దౌర్జన్యం

అర్ధరాత్రి కార్యాలయాలపై దోపిడి

శ్రీనగర్, డిసెంబరు 7—అధికారంలో ఉన్న జాతీయ సంఘ పక్షం వారు పోలీసుల సాయంతో ఆదివారంనాడు తన పార్టీ కార్యాలయంపై దాడిచేసి రికార్డులు ఎత్తుకుపోయినారని, రాష్ట్ర జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు మహమ్మద్ కురేష్ నేడు తెలియజేస్తున్నారు.

పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కురేష్ ఇలా అన్నారు: "జాతీయ సంఘ పక్షానికి చెందిన ఒక శాసనసభ్యుడు, ఇతర కార్యనిర్వాహకులు, పోలీసుల సాయంతో లాల్‌చౌక్‌లోని మా కార్యాలయంపై దాడి చేశారు. ఆ ప్రాంతంలో దీపాలన్నీ ఆరిపోయిన తర్వాత అర్ధరాత్రి వేళకుదాడి జరిగింది. మాపార్టీని నాశనం చేయాలని వారి ప్రయత్నం. అంతకు ముందే, ప్రెస్సు ప్రచురణ చట్టం క్రింద మా పార్టీ వారిని పట్టుకొని అరెస్టుచేసి జైల్లో వేశారు. నిజానికి నేరం లేనే లేదు. వారందర్నీ సభాపతి ఇంటికి తీసుకువెళ్లి, జాతీయ సంఘంలో చేరమని బలవంతం చేశారు. కొద్దిరోజుల క్రితం బక్షీగులాం మహమ్మద్ కొందర్ని పిలిపించి జాతీయ సంఘంలో చేరమని అడిగారు. నన్నూ, నామిత్రులు శ్రీ రఘునాథ్‌నాథ్‌ను, శ్రీ మొహిద్దిన్ మంత్రివర్గంలో చేరమని కోరారు. అయితే ఎవరూ చేరడానికి అంగీకరించ లేదు.

నేను కొందరు మాజీ మంత్రులపైన కొందరు ప్రస్తుత మంత్రులపైన చార్జిషీటు తయారు చేయ దలచారు. కాని ప్రభుత్వ కార్యాలయంనుండి కావలసిన సమాచారం లభ్యం కావటం లేదు."

సిక్కింకు టిబెట్ కాందిశీక ప్రవాహం

గత 15 రోజులలో మరి 39 మంది సంసారాలతో రాక

గాంగ్‌టక్, డిసెంబరు 7— టిబెట్‌నుండి సిక్కిం దేశంలోనికి టిబెట్ పౌరుల కాందిశీక ప్రవాహం ఇటీవల తిరిగి పెరుగుతున్నట్లు అధికార రీత్యా తెలుస్తున్నది.

గత పదిహేను రోజులలో 39 మంది టిబెటన్లు కొత్తగా సిక్కిం సరిహద్దును అతిక్రమించి వచ్చి సిక్కింలో ప్రవేశించారు వీరిలో ఒక 25 మంది, ఒకటేజట్టుగా, తమ కుర్రాకంపా, సామానుల సెత్తాలతో, పశువులను కూడా తోలుకుని వచ్చి కుటుంబాలుగా సిక్కింలో ప్రవేశించారు

సిక్కిం రక్షణ ఉద్యోగులు, ఈ టిబెట్ పౌరులు, చైనీయ గస్తీ సైనిక దళాలకు మరింగి సరిహద్దు దాటి ఎలా రాగలిగారా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

సిక్కిం దేశం తమకు ఎక్కువ భాగా ఆశ్రయమిస్తుందనే భావంతో వీరు చైనా పాలనలోని టిబెట్‌నుండి పారిపోయి వచ్చారని సిక్కిం లడివడ కొందరు భావిస్తున్నారు కాని వీరు సిక్కింలో నివాసం ఏర్పరుచుకొటానికి ఇంకా అనేక కారణాలుండవచ్చునని కొందరు అనుమానిస్తున్నారు

సిక్కిం రక్షణాధికారులు ఈ కాందిశీకుల జట్టు చైనా అధికారుల ప్రోద్బలంతో టిబెట్ నుండి సిక్కింకు వచ్చినవిఅవునో కాదో తేల్చుకోవటానికి సునిశితంగా పరీక్షలు జరుపుతున్నారు. ఇటీవల చైనావారు వేగుల వారిని కాందిశీకులుగా ఇలా ప్రవాహంగా పంపడం కూడా కొత్తేమీ కాదు. సరిహద్దులో ఈ క్రమంలో నెత్తుగా ప్రారంభించటంతో, సిక్కిం ఉద్యోగులు మరింత జాగ్రత్త పడవలసి వస్తున్నది.

చిత్రజగత్తు!



'అమ్మయ్యో... ఇదేం ఇల్లండీ ఒక్క కిటికీకూడా లేదే!..'

'వెర్రిదానా! ఈ చలికాలంలో దుప్పట్లు, స్వెట్టర్లు కొనుక్కోలేని యీ స్థితిలో ఇటాంటి ఇల్లు దొరికిడం అదృష్టం కదుటే!'

రుచికి, ఆరోగ్యమునకు:

బాలాజీ బ్రాండ్

మైదా - సూజి - అట్టా
వాడండి! (రవ్వ) (గోదుమపిండి)

ఎల్లప్పుడు ఉపయోగపడు గోధుమ తవుడు మరియు నూక దొరకును.

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప) లిమిటెడ్, తాడేపల్లి. (గుంటూరుజిల్లా)

దయాల్బాగు వస్తుప్రదర్శనము

గోదావరి టింబర్ అండ్ ఫర్నిచర్ కంపెనీవారి దుబాష్ పాలస్ మేడలో
లక్ష్మీటాకీస్ బస్ స్టాప్‌వద్ద
విశాఖపట్నం
టెలిఫోన్ నెం. 111 ఋ
1-12-63 మొదలు 10-12-63 తేది వరకు

ఈ ప్రదర్శనములో దయాల్బాగు వస్తువు లనేకము ప్రదర్శింపబడును. వలురకములు కోటింగులు, షర్టింగులు, పంచెలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్ళు, కండువాలు, జేబురుమాళ్ళు, జెంబుకానాలు, తివాసీలు, పూలురగ్గులు, శాలువలు, పూలుస్వెట్టర్లు, మఫ్లర్లు, పూలుసాక్సు, టోపీలు, బనియనులు, సబ్బులు, హెయిర్ ఆయిల్స్, మాటు కేసులు, హోల్డాల్సు, సంచులు బోల్స్, ఎలెక్ట్రిక్ స్టౌలు, ఇస్త్రీపెట్టెలు, కుట్టు మిషనులు, కత్తులు, చాకులు, చెంబులు, పళ్లెములు, వాటర్ బాటిల్స్, ఫౌంటెన్‌కలములు, సిరాలు, పెన్సిడబ్బాలు, ఆయుర్వేద మందులు, కొమ్మువస్తువులు, బొమ్మలు, దువ్వెనలు, అగరవత్తులు, చేనేతచీరలు, దుప్పట్లు తువ్వాళ్లు మొదలుగాగల దయాల్బాగు, ఇతర దేశీయ పరిశ్రమల వస్తువులు విరివిగా ప్రదర్శించబడును. ఎల్లరును దయచేసి దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించ ప్రార్థితులు.

తెరచియుండు కాలము: ఉదయము 8నుండి 12 గం.ల వరకు.
సాయంత్రం 3 నుండి 8 గం.ల వరకు.

ప్రవేశము ఉచితము.

సౌత్ ఇండియా సత్సంగస్టోర్సు ప్రైవేట్ లిమిటెడ్.,
రిజిష్టర్డు ఆఫీసు : కాకినాడ.
Telegrams: "Satsang". Phone: 264.

శూల హారిణి



పరిణామ శూలలకు (లేక) కడుపునొప్పులకు వ్యాధి లక్షణము: గర్భగోళములోను, వెన్నెముక యందును భరింపరాని నొప్పి, గుండె భాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం- ఈలక్షణములు ఉండును. పై వ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచి యున్నను, ఎంత సొడావుపు: సేవించియున్ననూ బాగు అగును. ఆపరేషను అవసరం లేదు. 15 రోజుల ఔషధం రు. 20 లు అగును. ముందుగా రు. 5— అడ్వాన్సు పంపవలయును.

పి. సుబ్రహ్మణ్యం,
అనుభవ వైద్యశాల,
నెల్లూరు-2.
ఫోన్ : 71

SWASTIK

వికో వజ్రదంతిని
ప్రతి రోజు వుపయోగించిన పండ్లను
శుభ్రముగ వుంచి;
చిగుళ్లను
బిగువుగ
వుంచును

Vicco LABORATORIES BOMBAY 14

TELUGU

బెంగాల్ కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల

కలకత్తా, డిసెంబరు 7—రక్షణ చట్టం క్రింద డిటెన్యూలుగా నిర్బంధంలోకి తీసుకొన్నవారిలో మరి 25 మందిని ఎక్కువగా కమ్యూనిస్టులను విడుదలచేయు వలసిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నేడు ఉత్తర్వుచేసింది. నేడు విడుదలయిన వారిలో, శాసనసభా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మురుగేసన్‌భట్టాచార్యకూడా ఉన్నారు.

దీనితో ఇంతవరకు పశ్చిమబెంగాలులో డిటెన్యూలుగా నిర్బంధంలో ఉన్న 133 మందిలో 58 మందిని విడుదల చేయటం జరిగింది. విడివిడిగా వ్యక్తుల చరిత్రలను పరిశీలించిన మీదటే విడుదల జరిగినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

తుపాను జోరుకు నల్గురు జాలరుల మృతి

మధుర, డిసెంబరు 7—రామనాథజిల్లా సముద్రతీర తిరుపాలడి గ్రామానికి చెందిన నల్గురు జాలరులు సముద్రంలో చేపలుపట్టడానికై డిసెంబరు 3 న వెళ్ళారు. కాని ఇన్నాళ్ళూ వారి పత్తా తెలియలేదు. కాని నేడు రామనాథ్ జిల్లా కలెక్టరుకు అందిన వార్త ప్రకారం, ముగ్గురిదేహాలు మండపం ఉత్తర తీరాన ఎమ్మాన్ కొండన్ వద్ద ఒడ్డుకు కొట్టుకొని వచ్చాయనీ, [illegible] చోట ఒడ్డుకు కొట్టుకొని వచ్చిందని తెలుస్తున్నది.

శోభకృతునామ సంవత్సరం
విజ కార్తీక బహుళ అష్టమి
1963 డిసెంబరు 8, ఆదివారం
బహుళ అష్టమి : ప. 3—26 గం. వరకు
పుబ్బ ప : 12—30 గం. వరకు
వర్జ్యం : రా. 8—17 ల 10—07 గం. వరకు

స్త్రీ జనోద్ధరణావశ్యకత

స్త్రీల పరిస్థితి బాగుపడే పర్యంతం ప్రపంచానికి క్షేమంలేదు. పక్షి ఒంటి రెక్కతో ఎలా ఎగరగలుగుతుంది? కనుక, శ్రీ రామకృష్ణ గురుదేవుడు ఒక స్త్రీని తన గురువుగా స్వీకరించాడు. స్త్రీవలె వస్త్రధారణచేసి స్త్రీమనస్తత్వంతో ఆధ్యాత్మిక సాధన చేశాడు. జగన్మాత ప్రతికృతులుగా స్త్రీలయందు మాతృభావనను లోకంలో గొప్పగా ప్రచారం చేశాడు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబరు 8, ఆదివారం

లెవల్ క్రాసింగ్ ప్రమాదాలు

అమ్మనబ్రోలు - కరవది రైలుస్టేషన్లమధ్య సంభవించిన ప్రమాదంగురించి లోక్‌సభలో తిరిగ భర్జనలు చాలా జోరుగానే సాగాయి. కాని, వాటి ఫలితంగా యికమీదట యిట్టి ప్రమాదాలు జరగకుండా తగిన కట్టుదిట్టాలు ఎంతవరకు చేయబడుతాయో చెప్పడం కష్టమే.

కాపలాలేని లెవెల్ క్రాసింగ్ వద్ద పట్టపగలు జరిగిన ప్రమాద మిది. హౌరా — మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలు అమాంతవచ్చి ఢీకొన్నందువల్ల ఒక లారీ తుత్తునియలై పోవడమేకాక లారీలోని నలుగురు వెంటనే దుర్మరణం పాలైనారు. ఇరువురికి గాయాలు తగిలినాయి. మరణించినవారి సన్నిహిత బంధువులకు రు. 500 చొప్పున, గాయపడ్డవారికి రు. 200 చొప్పున రైల్వే అధికారులు పరిహారమిస్తున్నారనేది యీ దుస్సంఘటనకు సరియైన పరిహారం కానేరదు.

ఇటువంటి ప్రమాదాలు మరల యికమీద జరగకుండా ఉండగలవన్న హామీ ఉన్నప్పుడే కొంతవరకైనా యీ విషయంలో ఊరట చెందడానికి అవకాశ మేర్పడుతుంది. కాని, లోక్‌సభలో జరిగిన చర్చ అట్టి హామీని యిచ్చేదిగా గోచరించ లేదు. ఈ ప్రమాదాలను నివారించడం ప్రస్తుత పరిస్థితులలో సాధ్యంకాదన్న ధోరణే కొట్టవచ్చినట్టుగా కనిపిస్తూ ఉన్నది.

కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద కూడా కాపలా ఏర్పాట్లు చేస్తే యీ ప్రమాదాలు యిలా సంభవించవు. దేశం మొత్తం మీద యిలాంటి లెవెల్ క్రాసింగ్‌లు 19 వేలు ఉన్నట్టు లోగడ లెక్క వేయబడింది. వీటికి కాపలాలు పెట్టడం తన తలకు మించిన పని యని రైల్వేశాఖ నిస్సహాయతను ప్రకటిస్తూ ఉన్నది. ఈ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలు వహించాలట: సగం ఖర్చు అయినా రాష్ట్రప్రభుత్వాలు భరిస్తే కాపలాలు ఏర్పాటు చేయవచ్చునని రైల్వే అధికారులు బేరమాడుతున్నారు.

ఇందుకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఒప్పుకున్నాయనీ, కొన్ని ఒప్పుకోలేదనీ తెలుస్తూ ఉన్నది. ఏమైనప్పటికీ యీ బేరసారాలతో సంవత్సరాలు జరిగిపోతున్నాయి. వేలకొలది లెవెల్ క్రాసింగ్‌లు కాపలాలు లేకుండానే ఉండిపోతున్నాయి. తత్పర్యవసానంగా మొన్న అమ్మనబ్రోలువద్ద జరిగిన ప్రమాదాలాంటివి పునరావృత్తం కాక తప్పడం లేదు.

లారీ డ్రైవర్లు చాల దురుసుగా పోతూ ఉంటారంటూ రైల్వే ఉపమంత్రి శ్రీ రామస్వామి మొన్నటి ప్రమాదపు బాధ్యత రైల్వే శాఖకు ఎంతమాత్రం లేదన్నట్టు ప్రసంగించారు. కాని, ఏదో ఒక సాకు మీద లెవల్ క్రాసింగ్‌లకు కాపలా వెయ్యకుండా కాలక్షేపం చేస్తూఉన్న దోషం ఉండనే ఉన్నది. రాష్ట్రప్రభుత్వాలతో తాపీగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉన్నంతమాత్రాన రైల్వే అధికారుల బాధ్యత తీరినట్టు కానేరదు. రైల్వే లైనుపై ఎక్కడ యే ప్రమాదం జరిగినా దానికి తమ బాధ్యత ఉండబట్టే కదా యిప్పుడు జరిగిన ప్రమాదానికి కూడా తాము రొక్కరూపంలో పరిహారం చెల్లిస్తూ ఉన్నది?

కాపలాలేని లెవల్ క్రాసింగుల వద్దకూడా కాపలావేసే కార్యక్రమం యికనైనా త్వరితగతిని కొనసాగవలసిన అవసరం ఉన్నది. వెనుకటి జాప్యం యిక ఎంతమాత్రం క్షంతవ్యంకాదు. ఇదిగాక, యిట్టి ప్రమాదాల నివారణకు అవలంబించదగిన ఉపాయాంతరాలను కూడా రైల్వేశాఖ అన్వేషించవలసినదే. ఉదాహరణకు, మొన్నటి చర్చ సందర్భంలో ప్రొఫెసర్ రంగా, అమెరికా మొదలైన దేశాలలో లెవల్ క్రాసింగులవద్ద రైలు వస్తున్న సూచనగా గంట మ్రోగించే ఏర్పాటున్న విషయం ప్రస్తావించారు. మన దేశంలో కూడా అట్టి ఏర్పాటు తక్షణమే ఎందుకు చెయ్యరాదు?

సంస్కృతానికి అధికారభాష హోదా

లోక్‌సభలో ఎక్కువ మద్దతు

ఢిల్లీ, డిసెంబరు 7— సంస్కృతానికి ప్రోత్సాహం ఇవ్వాలని, అధికార భాషలలో ఒకటిగా సంస్కృతానికి రాజ్యాంగ బద్ధమైన గుర్తింపు ఇవ్వాలని నిన్న లోక్‌సభలో పలువురు సభ్యులు అనుకూలంగా ప్రసంగించారు.

కేంద్ర అధికార భాషలలో సంస్కృతాన్ని చేర్చాలని కోరుతున్న తన బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రకటించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. కె. భట్టాచార్య ప్రతిపాదించిన తీర్మానంపై నిన్న లోక్‌సభలో చర్చ జరిగింది.

చర్చను 2 గంటలు పొడిగించారు కాని, ముగియలేదు. చర్చలో పై ప్రతిపాదనకు వ్యతిరేకత కన్నా మద్దతు ఎక్కువగా ఉండినది.

స్వామిరామేశ్వరానంద్ (జనసంఘం) బిల్లును బలపరుస్తూ, కొన్నివర్గాల అభిప్రాయానికి విరుద్ధంగా ప్రాచీన కాలంలో సంస్కృతం భారతదేశంలో సామాన్యప్రజల భాషగా ఉండినట్లు చెప్పారు.

శ్రీ హీరేన్‌ముఖర్జీ (కమ్యూనిస్టు) కూడా బిల్లును బలపరచారు. కాని అధికార వ్యవహారాల కోసం సంస్కృతాన్ని జాతీయ భాషగా చేయడం తను వూహించడం లేదని అన్నారు

పూర్వం, నేడు కూడా సంస్కృతం ఉత్తేజకరమైనదిగా ఉన్నదనడంలో సందేహం లేదు. భారతీయ జీవనాన్ని అది సమైక్యం చేసింది. భాషా సమస్యపై ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో ఈ ప్రతిపాదనపై ప్రజల వైఖరిని ముఖ్యంగా దక్షిణాదివారి వైఖరిని తెలుసుకోవడం తగిన పని. విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలు, రాయబారుల అధికార నియామక పత్రాల సమర్పణ లాంటి సందర్భాలలో సంస్కృతాన్ని ఉపయోగించవచ్చునని చెప్పారు.

శ్రీ రాంసేవక్‌యాదవ్ (సోషలిస్టు) బిల్లును వ్యతిరేకిస్తూ, సంస్కృతం ప్రజల భాషకాదని అన్నారు. ప్రజల భాషలలోనే సోషలిజంను వారిమధ్య వ్యాపింప చేయడం సాధ్యమని పేర్కొన్నారు.

శ్రీ డి. ఎస్. తివారీ (కాం) కూడా బిల్లును వ్యతిరేకించారు. కాని సంస్కృత అధ్యయనానికి ప్రోత్సాహం ఇవ్వాలని చెప్పారు.

శ్రీ హనుమంతయ్య (కాం) డాక్టర్ ఎం. ఎస్. అణే (స్వతంత్రుడు) శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (స్వతంత్రుడు) శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్రపార్టీ) శ్రీ ఎ. టి. శర్మ (కాం) బిల్లును బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ ఆర్ ముత్తుగౌండర్ (డి. ఎం. కె) బిల్లును విమర్శిస్తూ యిలా చెప్పారు: సుదీర్ఘ పోరాటం తర్వాత, సంస్కృతం విచ్ఛిన్నంచేసిన సమైక్యత పునఃస్థాపనకూ మనం దగ్గర వచ్చాము. మళ్ళీ దానిని, దాని వెంబడి వచ్చే వెదుగులను తెచ్చిపెట్టవద్దు. తమిళ సమాజంలో కుల వ్యవస్థ, అస్పృశ్యత మొదలగు సాంఘిక దురాచారాల ప్రవేశానికి అది చిహ్నం.

శ్రీ హనుమంతయ్య: కన్నడ, తెలుగు ప్రజల సంస్కృతిపై సంస్కృత ప్రభావం ఎక్కువ. అలాంటప్పుడు, డి. ఎం. కె. సంస్కృతాన్ని అంత తీవ్రంగా వ్యతిరేకిస్తే ద్రవిడనాడులో కన్నడ తెలుగు ప్రజలను చేర్చుకోవాలని ఎట్లా సంకల్పించారు.

శ్రీ రఘునాథసింగ్ మాట్లాడుతూ, ఆగ్నేయాసియాలోని వివిధ దేశాలకు సంస్కృత భాషను వ్యాపింపచేసినది [illegible] సంస్కృతం ఆదేశాలలో కొంత [illegible] జాతీయ భాషగా విలసిల్లినట్లు చెప్పారు.

తొలి అణువిద్యుత్కేంద్రానికి అమెరికాతో ఒడంబడిక

రూ 38 కోట్ల ఋణం 40 ఏండ్లలో తీర్చే ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 7— తారాపూర్ తొలి అణువిద్యుత్ కేంద్రం విషయంలో నేడు అమెరికా, భారతదేశాలమధ్య రు. 38 కోట్లకు (880 లక్షల డాలర్లు) విదేశీ ద్రవ్యమారకం ఒడంబడిక కుదిరింది. ప్రధాని నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమక్షంలో అమెరికా తరపున శ్రీ చెస్టర్ బౌల్స్, భారతదేశం తపురన డా. హెచ్. జె. భాభా (అణువిద్యుత్ సంఘ అధ్యక్షుడు) శ్రీ రూ, (ఆర్థికశాఖ కార్యదర్శి) సంతకాలు చేశారు.

అమెరికా ఇస్తున్న అప్పు అణువిద్యుత్ కేంద్ర నిర్మాణం, విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన సామగ్రికి వినియోగించవలసి ఉంటుంది.

ఈ కేంద్రం నిర్మాణం పూర్తి అయితే ప్రపంచంలోని పెద్ద అణుకేంద్రాలలో ఒకటి అవుతుంది. ఆసియా వాటిలో కెల్లా పెద్దదే అవుతుంది. 380 మెగావాట్ల శక్తి కలిగి ఉండటంతో దేశంలో విద్యుత్ ఉత్పత్తి అధికం అవుతుంది. దీని శక్తిని 50 లక్షల కి. వా నుండి 120 లక్షల కి. వా. కు పెంచాలని ప్రభుత్వం యత్నిస్తున్నది. మహారాష్ట్ర గుజరాత్‌లలో 1968 నాటి 8 లక్షల కి. వా. లోపం కనిపిస్తున్నది. తారాపూర్‌లో ఉత్పత్తి అయే విద్యుత్ ఈ లోపాన్ని చాలావరకు పూరించగలదు.

సాధారణ విద్యుత్ కేంద్రాల కన్నా అణువిద్యుత్ కేంద్రాల స్థాపన అధికవ్యయంతో కూడినదైనా, దానిశక్తి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా నిపుణులు కనిపెట్టారు.

వినిమయదారుల దృష్ట్యా చూస్తే అణువిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి చౌకగా లభిస్తుంది. దీనికి పట్టే ఇంధనం రూ 6 కోట్లు. అమెరికా అణువిద్యుత్ మండలి, భారతదేశానికి కావలసినంత ఇంధనాన్ని అమ్మడానికి అంగీకరించింది.

దీనిని అరేబియా సముద్రంలో నెలకొల్పుతారు గనుక శీతలానికి వలసినంత నీరు లభిస్తుంది. పైగా సురక్షితంగా ఉంటుంది. సరఫరాకు అవకాశాలు బాగా ఉంటాయి. దీనిని తారాపూర్ విద్యుత్ కేంద్రమే 'అటామిక్ ఎనర్జీశాఖ' పేర నిర్వహిస్తుంది. ఇప్పుడు ఆ కేంద్రంలో మూడు అణుయంత్రాలు ఉన్నాయి. అందులో ఒకటి ప్రపంచంలోని వాటికల్లా పెద్ద రియాక్టర్.

నేడు ఒప్పందం జరిగిన మొత్తం డాలర్ల రూపంలో 40 సంవత్సరాలలో తీర్చవలసి ఉంది. మొదటి 10 ఏండ్లలో ఏమీ చెల్లించనవసరం లేదు.

దక్షిణ భారత పండితులకు రాక్‌ఫెల్లర్ ఉపకార వేతనాలు

మద్రాసు, డిసెంబరు 7— న్యూయార్కులోని రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ 1963 వ సంవత్సరం మూడవ చతుర్మాంశానికి గ్రాంట్లు, స్కాలర్‌షిప్పులు ప్రకటించింది. ఈ గ్రాంట్లు స్కాలర్‌షిప్పులు, పొందినవారిలో దక్షిణ ఇండియాలోని జీవ శాస్త్రాచార్యులు ఒకరు, మరి ముగ్గురు పండితులు ఉన్నారు. వీరంతా అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తారు.

కేరళ యూనివర్సిటీలో ఫాకల్టీ అఫ్ సైన్సెస్, జీవశాస్త్రంలో ప్రొఫెసరు అగు డాక్టర్ ఆర్. బ్రహాంకు ఈ ధర్మసంస్థ 4,425 డాలర్ల విరాళం మంజూరు చేసింది. ఈ డబ్బుతో ఈయన అమెరికా, ఐరోపాలలో ముఖ్యమైన జీవశాస్త్ర పరిశోధనా కేంద్రాలను సందర్శిస్తారు. హేగ్‌లో జరిగే పదకొండవ అంతర్జాతీయ జీవశాస్త్ర విషయాల మహాసభలో కూడా ఈయన పాల్గొంటారు.

అమెరికాలో పై చదువుల నిమిత్తం రాక్‌ఫెల్లర్ పరిశోధనా ఉపకార వేతనాలను పొందినవారి పేరు. ర్లు వి: శ్రీ టి. బి. కృష్ణస్వామి రావు, ఎం. ఎస్సీ. శ్రీ వై. మురాచన్, ఎం. ఎస్సీ, ముక్కల శాస్త్రం, పంటల శాస్త్రం చదివే నిమిత్తం వీరిద్దరినీ మద్రాసు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఎన్నిక చేసింది. వీరిలో మొదటివారు వ్యవసాయ కళాశాలకు, రెండవవారు గినెర్లి ఇన్‌స్టిట్యూట్‌కు చెందినవారు. పద్మ సిడ్నీ బి. ఎస్సీ కోయంబత్తూరులోని శ్రీ అవినాశలింగం గృహ శాస్త్ర కళాశాలకు చెందిన ఈమె ఆ శాస్త్రంలో అమెరికాలో పై చదువులు చదువుతుంది.

న్యూయార్కులోని రాకఫెల్లర్ ధర్మసంస్థ, అమెరికన్ పండితులు ఆసియా ప్రాచ్య, దక్షిణా నియాలలో, ఆ దేశాల చదువులు సాగించటానికి ఈ ప్రాంతాలలోని పండితులు, అమెరికా, ఇతర దేశాలలో ఉన్నత విద్య అభ్యసించటానికి మూడు మాసాంకొకసారి విరాళాలు, ఉపకార వేతనాలు ప్రకటిస్తుంటుంది. ఈ సంవత్సరం తృతీయ చతుర్మాంశానికి కేటాయించబడిన 50,78,678 డాలర్లు వైద్యం, ప్రకృతిశాస్త్రం, వ్యవసాయం, సాంఘిక శాస్త్రాలు సార్వత్రికాలకు ఇవ్వబడినవి.

బళ్ళారి సహకార బ్యాంకు

బళ్ళారి, డిసెంబరు 7— డిసెంబరు 1 న జరిగిన బళ్ళారి పట్టణ సహకార బ్యాంకు ఎన్నికలో అధ్యక్షులుగా శ్రీ కె. పి. మరిగౌడ, కోశాధికారిగా శ్రీ [illegible] ఉపాధ్యక్షునిగా శ్రీ వి. యస్. రెడ్డి అధ్యక్షులుగా (ఆంధ్ర కళాసమితి అధ్యక్షులు) ఎన్నిక నిర్వహించినారు.

మార్కెట్ల సమగ్ర శాసనం

బడ్జెటు సమావేశంలో ప్రతిపాదన

హైదరాబాదు, డిసెంబరు 6—మార్కెట్ల సమగ్ర శాసనం బిల్లు మార్కెట్ల అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర శాసన సభ బడ్జెటు సమావేశంలో ప్రతిపాదింపడం జరుగుతుంది.

వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి శాసన సభలో నేడు యీ వాగ్దానం చేశారు. ఈ బిల్లు గురించి సమాలోచన న్యాయశాస్త్ర సంఘం యిదివరకే పూర్తిచేసిందనీ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల మార్కెట్లు మొదలైన వాటికి సంబంధించిన కొన్ని అంశాల గురించి ఆలోచిస్తున్నదనీ ఆయన అన్నారు.

నూతులకు ప్రభుత్వ ధనసహాయం

నూతులకు ప్రభుత్వ ధన సహాయం విషయమై పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం తెలుపుతూ యీ సంవత్సరం నుండి అట్టి ధన సహాయం యిదివరకే నూతులు కలిగిన వారికే యివ్వడమగునని అన్నారు. అట్టి ధనసహాయం పేదవారికి, ఆపైన చిన్న భూస్వాములకు క్రమేణా యివ్వడం జరుగుతుందనీ, యీ ఆజ్ఞలను సరిగా అనుసరించకపోతే ప్రభుత్వం అట్టి అతిక్రమణకు బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోగలదని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాలకుగాను రిజర్వుబ్యాంకు ఇచ్చే అడ్వాన్సులపై కొన్ని పరిమితులను ఉద్దేశించింది గాని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాపనపైన షరతులు కొంతవరకు సవరించడం జరిగిందని శ్రీ బలరామరెడ్డి శ్రీ ఏ. పి. వజ్రవేలుశెట్టి (సి. డి. ఎల్. ఎఫ్.) కు చెప్పారు. సవరించిన ఉత్తరువుల ప్రకారం 1962 ఏప్రిల్ ముందు ఉండిన ధాన్యాగారాలకు అవసరమైన ధన సహాయమును, ఆ తరువాత స్థాపితమైన వ్యాపార సంస్థలకు బాగా అభివృద్ధికి అవకాశం కలుగ జేసేందుకు 1962 సంవత్సరంలో వాళ్ళు సాగించిన వ్యాపార ప్రాతిపదికను బట్టి సహాయం లభ్యమగునని కూడా ఆయన వివరించారు.

సాంద్ర వ్యవసాయ పద్ధతిని ఒక జిల్లాలో అమలు జరిపేందుకు ఆ జిల్లాలో ముఖ్యంగా పురోభివృద్ధి గాంచిన రైతులు అవసరమనీ, అట్టి వారికి తగుమైన వసతులు కలిగిస్తే ఆహార ఆధికఉత్పత్తిని సాధించే అవకాశం కలగాలని, అదే కాకుండా ఆ ప్రాంతాలలో భూసారం కూడా బాగా ఉంటూ నీటి పారుదల వసతులు కూడా ఉండాలని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు సమాధానంగా చెప్పారు. 1963 ఖరీఫ్ కాలంలో మరి 10 జిల్లాలలో 150 బ్లాకులందు యీ పద్ధతిని అమలు జరపాలని ఉత్తరువు చేసిఉన్నట్లు ఆయన తెలియజేశారు.

రష్యానుండి ట్రాక్టర్ల దిగుమతి చేయించే ప్రతిపాదన ఏదీ లేదని శ్రీ టి. కే. ఆర్. శర్మకు సమాధానంగా మంత్రి చెప్పారు.

న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

లోపంపై అలహాబాద్ హైకోర్టు నిర్ణయం

అలహాబాద్, డిసెంబరు 7— గత అక్టోబరు మాసం 7 తేదీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులు ముగ్గురు స్వీకరించిన పాత పద్ధతి ప్రమాణంలో కొన్ని ముఖ్యమైన పదాలు లేనప్పటికీ, న్యాయ మూర్తులుగా వారి విధ్యుక్త ధర్మ నిర్వహణకు సంబంధించినంతవరకు ఆ ప్రమాణం పరిపూర్ణమైనదని అలహాబాద్ హైకోర్టు నిన్న నిర్ణయించింది.

కొన్ని పదాలు ఆ ప్రమాణంనుండి మినహాయించడం దురదృష్టకరం, క్రమ విరుద్ధం అయినప్పటికీ ప్రమాదకరం కాదని, హైకోర్టు న్యాయమూర్తులుగా వారు ముగ్గురు పదవుల్లో ప్రవేశించేందుకు భంగకరంకాదని తీర్పు చెప్పిన న్యాయమూర్తుల బృందం అభిప్రాయ పడినది.

'భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమైక్యతను నేను బలపరుస్తాను' అనే పదాలు ప్రమాణంలో చేర్చలేదు.

పై ముగ్గురు అదనపు న్యాయమూర్తులలో ఒకరు నేర సంబంధమైన రివిజన్ పిటీషన్‌ను విచారిస్తుండగా, న్యాయమూర్తి స్వీకరించిన ప్రమాణం సక్రమమైనది కాదని ఆక్షేపించడం జరిగింది.

కొత్త ఉద్యోగాల సృష్టి- మంత్రుల పర్యటన ఖర్చు

ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘ విమర్శలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, డిసెంబరు 7— బడ్జెట్‌లో ఏర్పాటు లేనప్పుడు, 1961-62 లో పూర్వపు వాణిజ్య - పరిశ్రమల శాఖ (ప్రస్తుతం దీనిని పరిశ్రమల శాఖగా మార్చారు) 19 ఉద్యోగాలు సృష్టించినందుకు ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘం నిశితంగా విమర్శించింది.

ఇది తీవ్రమైన పొరబాటు అని పేర్కొంటూ ఖర్చుపై తన అదుపును మెరుగుపరిచేందుకు ఆ శాఖ గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు పరిశీలక సంఘం పేర్కొన్నది.

పరిశీలక సంఘ 16 వ నివేదికను సంఘాధ్యక్షుడు శ్రీ మహావీర్‌త్యాగి నిన్న లోక్‌సభకు సమర్పించారు. బిల్లుల చెల్లింపును మరునటి ఆర్థిక సంవత్సరానికి వాయిదా వేయడం ద్వారా ఖర్చు తగ్గించాలని కేంద్ర రెవిన్యూబోర్డు 1961—62 లో ఇచ్చిన ఆదేశం పట్ల పరిశీలన సంఘం ఆశ్చర్యం వెలిబుచ్చింది.

ఖర్చు తగ్గింపుకు అలాంటి పద్ధతి ఆక్షేపణకరమని, పటిష్టమైన పార్లమెంటరీ అదుపుకు భంగకరమని కూడా పేర్కొన్నది.

1961—62 లో మంత్రుల పర్యటనలపై ఖర్చు (రు. 909 వేలు) ఖరారు బడ్జెట్ గ్రాంటు (రు. 8 లక్షలు) కు మించి పోయినందుకు కూడా పరిశీలక సంఘం విమర్శించింది. అంతకుముందు సంవత్సరంలో బడ్జెట్ గ్రాంటు రు. 7 లక్షలు కాగా, పర్యటనలపై ఖర్చు రు. 958 వేలు. 1957—58లో మంత్రుల పర్యటనపై ఖర్చు రు. 557 వేలు మాత్రమే. అలాంటి వ్యవహారాలపై నిఘా ఉంచేందుకు సమన్వయ అధికారం రూపొందించాలని ఆర్థిక శాఖను కోరారు.

జాతీయ రహదారుల పోషణకు రాష్ట్రప్రభుత్వాల ఖర్చుపై నిఘా ఉంచనందుకు, పరిశీలక సంఘం రవాణాశాఖను కూడా మందలించింది. అందువల్ల రు. 107 వేలు అదనంగా ఖర్చు అయినట్లు పేర్కొన్నారు.

చిత్తూరులో పతాక దినోత్సవం

ప్రతాప్ టాకీసు యజమానిచే రూ. 101 విరాళం

చిత్తూరు, డిసెంబరు 7—ఇక్కడి ప్రతాప్ టాకీసులో ఈ రోజు మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ శ్రీ కె. అన్సారి అధ్యక్షతన పతాక దినోత్సవ సభను జరిపారు.

పతాక దినోత్సవ నిధికిగాను పతాకాల అమ్మకంపై వచ్చిన డబ్బుగాక, ప్రతాప్ టాకీసు యజమాని శ్రీ మదార్ సాహెబ్ రూ. 101 విరాళమిచ్చారు. ఈ విరాళాన్ని శ్రీ మదార్ సాహెబ్ కుమారుడు శ్రీ అన్వార్‌భాషా జిల్లా కలెక్టరుకు సమర్పించారు.

ఆర్. డి. ఒ. శ్రీ శామ్యూల్ ప్రసంగిస్తూ ఈ పతాక దినోత్సవ ప్రాధాన్యతను వివరం చేశారు. ఈ రోజు సేకరించే విరాళాలను ముఖ్యంగా మాజీసైనికుల కష్టాలను తొలగించడానికీ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు సహాయం చేయడానికి దేశ సరిహద్దులను సంరక్షించే సైనికులకు సౌకర్యాలు కలిగించడానికీ ఉపయోగిస్తారని చెప్పారు.

కలెక్టరు శ్రీ అన్సారి ప్రసంగిస్తూ ప్రజలు ఈ నిధికి విరివిగా, ఉదారంగా విరాళా లివ్వాలని కోరారు.

సమితి సారథ్యసంఘ సభ్యత్వాల సమస్య

తమ ప్రాతినిధ్యం పెంచాలని ఆసియా ఆఫ్రికా దేశాల తీర్మానం

సమితి, డిసెంబరు 7— సమితి సర్వసభ్య మండలికి చెందిన సారథ్య సంఘాన్ని ఇంకా పెంచాలనీ, ఆసియా ఆఫ్రికా దేశాలకు వాటికి తగిన ప్రాతినిధ్యం లభించేటట్లు చేయడానికై దాని సభ్యత్వాలను మళ్ళీ క్రొత్తగా పంపకం చేయాలనీ కోరే ఒక తీర్మానాన్ని ఆసియా ఆఫ్రికా బృందానికి చెందిన 53 దేశాలు కలిసి నిన్నరాత్రి సమితిలో ప్రతిపాదించాయి.

పాశ్చాత్య దక్షిణ అమెరికా దేశాల అభ్యంతరాలను లెక్కచేయకుండా మంగోలియా టర్కీ, సైప్రస్ దేశాలు తప్ప సమితిలోని మిగిలిన అన్ని ఆసియా ఆఫ్రికా దేశాలూ కలసి ప్రతిపాదించిన ఈ తీర్మానం రేపు సోమవారంనాడు సమితి ప్రత్యేక రాజకీయ సంఘ సమావేశంలో చర్చకు ఈ తీర్మానం రేపు సోమవారంనాడు సమితి ప్రత్యేక రాజకీయ సంఘ సమావేశంలో చర్చకు వస్తుంది. ఆ సంఘం ఎదుట ప్రస్తుతం సమితి సాధారణ సంఘాన్నీ భద్రతా సంఘాన్నీ, ఆర్థిక సాంఘిక సంఘాన్నీ పెంచాలని కోరుతూ ఆసియా ఆఫ్రికాదేశాలు చేసిన ఇంకొక ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది.

సమితి సంస్థల సభ్యత్వాలను మళ్లీ పంచి పెట్టడానికి సంబంధించిన ఏ పథకం అమలు జరిపినా దానివల్ల దక్షిణ అమెరికా, పాశ్చాత్య దేశాలవారు ప్రస్తుతం వారికిగల అదనపు స్థానాలను కోల్పోవడం జరుగుతుంది. అందువల్ల వారు ఎలాగైనా ఇటువంటి ప్రతిపాదనలు అపు చేయించాలని ప్రయత్నిస్తున్నారు.

"కలభాషిణి" పక్షపత్రిక వార్షికోత్సవం

కడప, డిసెంబరు 7— శ్రీ రామకృష్ణ మహోన్నత పాఠశాల ఆవరణములో "కలభాషిణి" పక్ష పత్రిక వార్షికోత్సవ సందర్భంగా గత మంగళవారం బహిరంగసభ, నాటికా ప్రదర్శనము, ఏక పాత్రాభినయము జరిగినవి. సభకు సుమారు నాలుగువేలమంది ప్రజలు హాజరైరి. సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు అయిన శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు ఆర్. రంగనాథం (ప్రముఖ న్యాయవాదులు) డి. వి. కృష్ణయ్య (ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు), యస్. యస్. రామస్వామి (అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) ఉపన్యసించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో పత్రికలు కొన్ని చవుకబారుగా వుంటున్నవనీ, వ్యక్తులపై దూర్భాషాపూరితమైన, అసభ్యకరమైన, అశ్లీలములతో కూడుకొన్న రచనలు సాగిస్తున్నవని, వీటిని పత్రికలపై చర్యలు తీసుకొనవలయునన్న కోర్టులకు తిరగవలసి వున్నదనీ, అట్టివిలేకుండా ప్రభుత్వమే చట్టరీత్యా అట్టి పత్రికలను నిషేధించవలయు ననీ రచయితలపైన, సంపాదకులపైన గట్టి చర్య తీసుకొనవలయుననీ చెప్పారు.

శ్రీ యస్. యస్. రామస్వామి పత్రికను ఆశీర్వదిస్తూ, సంపాదకులను అభినందిస్తూ పద్య రత్నములను చదివారు.

పత్రికా సంపాదకులు శ్రీ పాతా వెంకట సుబ్బయ్య గత ఏడాది మహారాజ పోషకులుగాను, రాజ పోషకులుగాను, చందాదారులుగాను చేరి పత్రికను ప్రోత్సహించిన పెద్దలకు, తమ రచనలద్వారా పత్రికకు చేయూత నొసగిన రచయితలకు తమ కృతజ్ఞతలు తెలుపుచున్నామన్నారు. తమను, తమ పత్రికను అభినందించిన పెద్దలకు, అభిమానులకు తమ ధన్యవాదాలర్పిస్తూ, భవిష్యత్తులో కూడా తోడ్పడాలని అభ్యర్థించారు.

గౌరవ సంపాదకులు శ్రీ వి. ఎం. ఇస్మాయిల్ వందన సమర్పణ చేశారు.

తర్వాత "ఆడది" అను నాటికను కడప "యంగ్‌మెన్స్ అసోసియేషన్" వారు ప్రదర్శించారు. రఘు అను పదేండ్ల బాలుడు 'శోకతప్త కవర్తి'గా ఏకపాత్రాభినయము చేసి సభికుల మన్ననలను పొందాడు. (ప. వి.)

క్రిస్టిన్ కీలర్‌కు తొమ్మిది నెలల శిక్ష

న్యాయస్థానంలో తప్పుడు సాక్ష్యం ఇచ్చిన నేరం

లండన్, డిసెంబరు 7—తన సేవ, కలాపాలతో దాదాపు ఒక ప్రభుత్వానికే ముప్పు వచ్చేటట్లు చేసి, ఒక మంత్రి రాజీనామాకు దారి తీయించిన మిస్ క్రిస్టిన్‌కీలర్‌కు నిన్న ఇక్కడి న్యాయస్థానంలో తప్పుడు సాక్ష్యం నేరానికి గాను తొమ్మిదినెలల శిక్షను విధించడం జరిగింది.

ఈమె సహచరిగా ఉండిన మిస్ హామిల్‌టన్ మార్షల్‌కు కూడా ఇదే నేరంపై ఆరునెలలు శిక్షనూ, శ్రీమతి బ్రూక్‌కు 12 నెలలశిక్షనూ విధించడం జరిగింది.

ఒక జమైకా జాతీయుడైన రుడాల్ఫ్ గార్డెన్‌పై తప్పుడు సాక్ష్యమిచ్చి అతనికి మూడేండ్ల శిక్ష పడేటట్లు చేసిన నేరానికి ప్రస్తుతం ఈ ముగ్గురు స్త్రీలకూ ఈ శిక్షను విధించడం జరిగింది. గార్డన్ శిక్షను అప్పీలులో క్రితంలోనే కొట్టివేయడం జరిగింది.

గోవా ఎన్నికలు

452 సంవత్సరాలకు తొలిసారి ఏర్పాటు

ఢిల్లీ, డిసెంబరు 7— సోమవారం డిసెంబరు 9 న మూడున్నర లక్షలకు మించి గోవా ప్రజలు 452 సంవత్సరాలకు ఇటీవలతొలిసారిగా ఎన్నికలలో పాల్గొంటారు.

గోవా విముక్తమై కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే అయినా, వయోజన వోటింగ్ హక్కు వినియోగించుకొని ప్రజలు అప్పుడే ఎన్నిక జరుపుతున్నారు.

30 శాసన సభ స్థానాలకు, రెండు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతవి.

కాంగ్రెసు మరాఠ్వాడీ గోమంతక్ యునైటెడ్ గోవన్, రెంటి పాపులర్ పేరిటి నాల్గుపక్షాల సభ్యులు ఎన్నికలలో పోటీకి నిలుస్తున్నారు. వీరుగాక 61 మంది స్వతంత్ర (ఇండిపెండెంట్) సభ్యులు కూడా పోటీలో పాల్గొంటున్నారు. పార్లమెంటు స్థానాలకు 8 మంది పోటీ చేస్తున్నారు.

పోయిన ప్రాణం తిరిగి వచ్చేదెలా?

ప్రమాదకరమైన వ్యాధుల నెన్నిటినో నిర్మూలించవలసి వున్నప్పటికీ, మరణాన్ని జయించడమనేది నేటి మన సమస్య. చాల సందర్భాలలో ఆకస్మాత్తుగా గుండె ఆగిపోవడంవల్ల మరణం సంభవిస్తోంది. అటువంటి కేసులలో గుండెయొక్క కండరాలలో ప్రమాదకరమైన మార్పు ఏమీ కనబడటంలేదు. ఆ గుండె ఇంకా పనిచేయగల స్థితిలోనే వుంటోంది. అందుచేత ఈ మాదిరి మరణం అసలు మరణంకాదు. దాన్ని జయించవచ్చు.

మరణంయొక్క లక్షణాలను పరిశీలించడం ద్వారా సోవియట్ వైద్య శాస్త్రజ్ఞులు పోయిన ప్రాణాన్ని తిరిగి తెప్పించడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. దానికివారు సూచించే మార్గాలు

ప్రొఫెసర్
వి. నెగోవ్‌స్కీ

ఇవి: గుండెను మర్దన చేయడం, కృత్రిమపద్ధతి ద్వారా శ్వాస కలిగించడం, రక్తనాళాలలోకి రక్తాన్ని, యాడ్రినలిన్‌న్ను ఇంజెక్షన్‌చేయడం మొదలగునవి ఆ విధంగా గుండెకాయను తిరిగి పనిచేయించడంద్వారా వారు వేలకొలది ప్రాణాలను రక్షించారు.

అయినప్పటికీ విజ్ఞానశాస్త్రంలో అదింకా మొదటిమెట్టేనని చెప్పాలి. ఈ సందర్భంలో పరిష్కరించవలసిన సమస్య లనేకం వున్నాయి. వాటిని పరిష్కరిస్తే ఇంకా వేలకొలది ప్రాణాలను రక్షించవచ్చు.

అసలు మరణం-క్లినికల్ మరణం

మానవశరీరంలో వూపిరి పీల్చడం, రక్తప్రవాహం ఆగిపోతే ఆ మనిషి చనిపోయినట్టే కాని నిజంగా చనిపోలేదని చెప్పవచ్చు. ఈ దశనే క్లినికల్ మరణం అంటారు. ఇది సంభవించిన ఆరు నిమిషాల్లో కనక దానికి కారణాలను తెలుసుకుని చికిత్స జరగపోతే, ఆ మనిషి మెదడులో మార్పులు వచ్చి నిజంగానే చచ్చిపోతాడు

ఈ క్లినికల్ మరణదశను పొడిగించడం ద్వారా ఆ మనిషి ప్రాణాన్ని రక్షించడానికి కొంత వ్యవధిని పొందవచ్చు. సోవియట్ యూనియన్‌లో యీ క్లినికల్ మరణాన్ని రెండు గంటలసేపు పొడిగించగల్గుతున్నారు. దానికి, ఆ శరీరాన్ని 8 సెంటిగ్రేడ్ డిగ్రీలవరకు చల్లబరచాలి. 0 డిగ్రీల వరకూ చల్లబరిచి వుంచితే ఆ క్లినికల్ మరణదశ ఇంకా ఎక్కువకాలం వుండవచ్చు. అవిధంగా శరీరాన్ని వెడిపోకుండా నిలవచేస్తున్నామన్నమాట.

శరీరాన్ని పూర్తిగా చల్లబర్చడం చాలా కష్టమైనపని. దానికి చలిని ప్రతిఘటించే లక్షణం వుంది. ఆ ప్రతిఘటనలో రక్తంలోని పంచదార, గ్లైకోజెన్ మొదలైన శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాలు ఎక్కువ ఖర్చయి చివరకు శరీరం అలిసిపోతుంది. అది ప్రమాదకరమైన విషయం. అందుచేత మనం వాటికి నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి. ఉష్ణోగ్రతను తొందరగానూ, సాఫీగానూ తగ్గించడం ద్వారానూ, ప్రత్యేక మత్తుల్ని ఇవ్వడం ద్వారాను అది సాధించవచ్చునని ప్రయోగాలు తెల్పుతున్నాయి.

మందులతో కూడ శరీరంలోని జీవపదార్థ నిర్మాణ క్రమాన్ని (మెటబాలిజాన్ని) అపవచ్చు.

ఇంకాసగం పోరాటంవుంది

పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురావడంతోనే మనపోరాటం పూర్తికాదు. శరీరాన్ని తిరిగి ఆరోగ్యవంతం చేయాలి. అదే మన ఆశయం. మెదడును పునరుజ్జీవింపజేయడానికి ప్రయోగాలు జరుగుతున్నాయి. 10 నిమిషాలసేపు క్లినికల్ మరణంలో వున్న తరువాత ఒక కుక్క శరీరాన్ని 30—33 డిగ్రీల సెంటిగ్రేడుకు చల్లబరిచారు. ఫలితంగా దాని శరీరంలోని నరాలన్నీ పునరుజ్జీవనం పొంది వాటిపని అవి చేయ సాగాయి. ఈవిధానంవల్ల మెదడును కూడా పునరుజ్జీవింపచేయవచ్చు. ఆ విధానం ఇంకా పరీక్షించవలసి వుంది.

ఆవిధంగా పునరుజ్జీవింపబడిన శరీరానికి ఇంకా కొంత చికిత్స అవసరం. శరీరంలో జీవపదార్థ నిర్మాణ క్రమం తిరిగి యధాస్థితికి వచ్చేటట్లు చేయాలి. ఎక్కువసేపు రక్తం సప్లయి కాకపోతే దెబ్బతినే అవయవాలు, కార్జం, మూత్రపిండాలు, గుండె, వీటికి ప్రథమ చికిత్సచేయాలి. ముఖ్యంగా గుండెకు సంబంధించిన కండరాలు తిరిగి యధావిధిగా పనిచేసే ప్రక్రియలు జరగాలి.

పోయిన ప్రాణాన్ని తిరిగి ప్రతిష్ఠించే విజ్ఞాన శాస్త్రాభివృద్ధిలో వైద్య లింకా ఎన్ని కొత్త విషయాలను కనిపెడతాలో వూహించడం కష్టం.

ఈవిధమైన పునరుజ్జీవన చికిత్సా కేంద్రాలు సోవియట్ యూనియన్‌లో 84 వున్నాయి. వాటిలో ఇప్పటికి షాక్‌వల్లనైతేనేమి, రక్తనష్టంవల్లనైతేనేమి, ఇతర ఆకస్మిక కారణాలవల్లనైతేనేమి మరణించిన 3500 మంది తిరిగి బ్రతికించబడ్డారు. ఈ పద్ధతులలో 6,586 మంది వైద్యులకు శిక్షణ ఇవ్వబడింది. ఈ పద్ధతుల ద్వారా ప్రసవించినప్పుడు ఎక్కువ రక్తాన్ని కోల్పోవడంవల్ల మరణించే తల్లులను, శిశువులను కూడ బ్రతికించవచ్చు. సోవియట్ యూనియన్‌లో ఇప్పటికే బాలింతల, శిశువుల మరణాలు నూటికి 50 వంతులు తగ్గాయి.

ఈ విషయమై సోవియట్ యూనియన్ వైద్యశాస్త్ర అకాడమీకి చెందిన ప్రయోగాత్మక పరిశోధనాలయం చాలా కృషిచేస్తోంది. డాక్టర్లను, శస్త్రవైద్యులకు, మంత్రసానులకు, ప్రథమ చికిత్సా దళాలకు రెగ్యులర్‌గా తరగతులు పెట్టి శిక్షణ నిస్తున్నారు.

ఇదింకా చాలదు. మెడికల్ కాలేజీలలో కూడ ఈ కొత్త చికిత్సా పద్ధతులను బోధించాలి. ప్రతి ప్రథమ చికిత్సా కేంద్రంలోనూ గుండెను తిరిగి కొట్టుకునేటట్లు చేసే సోవియట్ నిర్మిత డిఫైబ్రిలేటర్ సాధనాలను పెట్టాలి.

నిపుణులేకాక సామాన్య పౌరుడు కూడ ఈ పద్ధతులను నేర్చుకోగలడు.

ప్రభుత్వబహుమతిపొందినశాస్త్రవేత్త

క్రీడా లోకం:

ఆంధ్రజట్టు సామాన్య ప్రదర్శనం

రంజీక్రికెట్‌లో మైసూరు 1 వికెట్టుకు 126

గుంటూరు, డిసెంబరు 6—ఇక్కడపోలీసు పెరేడ్ గ్రౌండ్సులో రంజీక్రికెట్ పోటీ తొలిరోజు సాయంత్రం ఆట ముగిసే వేళకు మైసూరు జట్టు ఆంధ్రకు ఎదుర్కొంటూ ఇంకా 9 తొలి ఇన్నింగు వికెట్లు అలాగే ఉండి ఆంధ్ర జట్టు ఆటగాళ్లు సాధించిన 139 పరుగుల మొత్తానికి 13 మాత్రమే తక్కువగా సాధించారు

ఆంధ్రజట్టు తొలి ఇన్నింగు టీ వేళకు 25 నిమిషాలు ముందుగా ముగిసి మిగిలిన 60 నిమిషాల కాలంలో మైసూరుజట్టు ఒక వికెట్టు నష్టానికి 126 పరుగులు సాధించింది

ఆంధ్రజట్టు ఆటగాళ్లు ప్రారంభంలో బాగా ఆడి ఆపైన మైసూరు ఆటగాళ్ల చేతుల్లో వైఫల్యానికి గురిఅయినారు లంచి వేళకు వాళ్లు 3 వికెట్లు నష్టపోయి 85 పరుగులు సంపాదించి ఉండినారు లంచి అనంతరం ఆంధ్ర ఆటగాళ్లు 54 పరుగులు మాత్రమే మొత్తానికి చేర్చగలిగి 7 వికెట్లు కోల్పోయారు ఆంధ్రజట్టు పరిమితమైన మొత్తానికి ముఖ్య కారణం చంద్రశేఖర్ అసమాన బౌలింగ్ శ్రద్ధగానే ప్రారంభ ఆటగాళ్ళ రామప్రసాద్ రాజు నిలకడగా 32 పరుగులు సాధించిన తరువాత మైసూరు బౌలరు చంద్రశేఖర్ నేర్పుతో వెన్వెంటనే ముగ్గురు ఆటగాళ్లను వెంగింపజేశాడు ఒక దశలో అందులో నాలుగు మెయిడెన్లయి 11 పరుగులకు మూడు వికెట్లను పడగొట్టాడు. రామప్రసాద్ నిలకడతో బాగా ఆడి 30 పరుగులు సంపాదించాడు

వెనుకటి పోటీలో హైదరాబాదుతో ఆడినప్పుడు సెంచరీ సాధించిన మైసూరు ఆటగాడు రాజగోపాల్ యీ ఆటలో విశేషప్రజ్ఞతో ఆడుతూ అవుటుకాక 71 పరుగులదాకా సంపాదించి ఉన్నాడు.

స్కోర్లు —ఆంధ్ర 1వ ఇన్నింగు: బి రామప్రసాద్ (బి) చంద్రశేఖర్ 30 జి. ఎస్ ఎన్ రాజు (బి) చంద్రశేఖర్ 8 కె నాయుడు (బి) భాస్కరరావు 22 —యం శ్యామ్ సి రాజగోపాల్ (బి) చంద్రశేఖర్ 3 జి అబ్బాస్ (బి) భాస్కరరావు 34 కె బావన్న 18 - కే గోపన్న యల్ బి డబ్ల్యూ (బి) చంద్రశేఖర్ 2 కే వి పి రామమూర్తి (ఎస్ టి) రాజగోపాల్ (బి) చంద్రశేఖర్ 1 డి ఆర్.వి ప్రసాద్ (సి) అశోకానంద్ (బి) చంద్రశేఖర్ 4, ఆర్ పి గుప్తా ఎస్ టి రాజగోపాల్ (బి) నంజంహుసేన్ 9 డి వి ఎస్ మూర్తి (అవుటుకాక 3 ఎక్స్ట్రాలు మొత్తం 139

హెచ్ భాస్కరరావు 30 పరుగులకు 2 చంద్రశేఖర్ 48 పరుగులకు 6 నంజంహుసేన్ 1 వికెట్టు పడగొట్టారు.

మైసూరు తొలిఇన్నింగు కే ఆర్ రాజగోపాల్ (అవుటుకాక) 71 నజాంహుసేన్ (సి) రామప్రసాద్ (బి) బావన్న 17 పి ఆర్ అశోకానంద్ అవుటు కాక 34 ఎక్స్ట్రాలు 4 మొత్తం 1 వికెట్టుకు 126.

హైదరాబాదు-మద్రాసు పోటీ

మద్రాసు, డిసెంబరు 7—ఇక్కడ అమిత వర్షాలవల్ల రంజీట్రోఫీ జరగవలసిన కార్పొరేషన్ స్టేడియంలో నీళ్ళు నిలిచిపోయి ఉన్నందున హైదరాబాదు మద్రాసు జట్లమధ్య ఆట మెరీనాలో మొదలుపెట్టడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు ఎండకాస్తే పోటీ వే డిక్కడ ప్రారంభిస్తారు.

మహారాష్ట్ర జట్టు 2 వికెట్లకు 145

పూనాక్లబ్ గ్రౌండ్సులో సౌరాష్ట్ర జట్టుతో పశ్చిమ మండలం రంజీ క్రికెట్ పోటీలో రెండవ రోజు పయంత్రానికి మహారాష్ట్ర జట్టు 2 వికెట్లు నష్టానికి 145 పరుగులు సాధించింది అంతకుముందు సౌరాష్ట్ర జట్టు తమ తొలి ఇన్నింగులో 382 పరుగులు సంపాదించింది.

నిజాం ధర్మ సంస్థ నిర్వహణ

పరిస్థితులు మార్చవద్దని హైకోర్టు ఉత్తరువు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 7— నిజాం ధర్మసంస్థ నిర్వహణ వ్యవహారంలో, ఇప్పటి పరిస్థితిని అట్టే ఉంచవలసినదనీ, వాదిగాని ప్రతివాదులుగాని రిసీవరుగాని, ధర్మ సంస్థ ఆస్తిపాస్తులను హైకోర్టులో అప్పీలు విచారణ పూర్తి అయ్యేవరకూ ముట్టరాదనీ, ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తులు, శ్రీ పి సత్యనారాయణ (తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి) శ్రీ హెచ్. అనంతనారాయణ అయ్యరులు నిన్న ఉత్తరువు చేశారు. అప్పీలు విచారణ వచ్చే మంగళవారం నాటికి వాయిదా వేశారు

సిటీ సివిల్‌కోర్టు న్యాయమూర్తి, ధర్మసంస్థ ట్రస్టీలను ముగ్గురినీ కార్యదర్శిని తొలగిస్తూ యిచ్చిన ఉత్తరువుపై, ట్రస్టీలు హైకోర్టులో పెట్టుకొన్న అప్పీలుపై న్యాయమూర్తులు ఈ ఉత్తరువు చేశారు.

శ్రీ వి కె కృష్ణమీనన్ శ్రీ డి పి సింగోలు శ్రీ సి. యస్. తారాపూర్‌వాలా తరపున న్యాయవాదులుగా కోర్టులో హాజరయ్యారు. శ్రీయుతులు ఎ. రామస్వామి అయ్యంగార్, ఎ కె వైద్య, యస్. రంగనాధన్ అన్సారుల్లా పాషాలు, ఇతర ట్రస్టీల తరపున వకాలతు పుచ్చుకొని కోర్టులో వాదించారు

వాషింగ్టన్, డిసెంబరు 7— అధ్యక్షుడు కెన్నెడీ హత్యకు సంబంధించిన అమెరికా కేంద్ర నేర పరిశోధక శాఖ నివేదికను నిన్న న్యాయ శాఖకు సమర్పించడం జరిగిందనీ అయితే ఇంకా కనీసం ఒకవారం రోజుల వరకూ దీన్ని బహిరంగం చేయరనీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

కామత్ బిల్లుకు లోక్‌సభలో అడ్డు

ఢిల్లీ, డిసెంబరు 7— నిర్ణీత గడువు ప్రకారం మంత్రుల ఆస్తిపాస్తుల వెల్లడి ఏర్పాటుకోసం ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హెచ్ వి కామత్ ప్రతిపాదించిన తీర్మానం నిన్న లోక్‌సభలో చర్చకు రాలేదు. ముందు బిల్లుపై చర్చను పొడిగించాలని కాంగ్రెస్ ఎమ్యులు తెచ్చిన ప్రతిపాదనను అధిక సంఖ్యాక సభ్యులు ఆమోదించడం అందుకు కారణం

ప్రతిపక్షాలవారు రెండు దఫాలు వోట్లు తీసుకోవాలని కోరారు తన బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నంలో శ్రీ కామత్, కాంగ్రెస్ సభ్యులతో ఆగ్రహ పూరితమైన వాగ్వివాదం జరిపారు. వ్యవహార నిబంధనల ప్రకారం ఈ బిల్లును నిన్న ప్రతిపాదించని ఎడల అది రద్దు అవుతుందని తనకు చెప్పినట్లు శ్రీ కామత్ పేర్కొన్నారు ఈ బిల్లుపై చర్చను అడ్డగించేందుకు కాంగ్రెస్ పార్టీ తన ఎమ్యెల్యేల్ని ఉపయోగిస్తున్నట్లు శ్రీ కామత్ ఆరోపించగా, కాంగ్రెస్ సభ్యులు కోపంగా ఆరోపణను ఖండించారు

స్వర్ణకారుల హర్తాళ్

ప్రొద్దుటూరు, డిసెంబరు 7— ఆభరణములు చేయు నిమిత్తం అసాముకు తనవశం యిచ్చివుండిన బంగారు సుమారు 16 తులములు యిటీవల అపహరించుటచే కలిగిన దిగులువల్ల స్థానిక స్వర్ణకారుడైన శ్రీ అండ్లగుత్తి మదారు సాహెబ్ గత సోమవారం రాత్రి మరణించినాడు

ఆతనికి సానుభూతి తెల్పు నిమిత్తము స్థానిక స్వర్ణకారుల సంఘంవారు సుమారు 160 మంది సభ్యులు నిన్నటిదినం హర్తాళ్ జరిపిరి స్వర్ణకారుల సంఘ కార్యదర్శి శ్రీ చీకటి రామసుబ్బన్న సంఘం తరపున మదార్ సాహెబ్ వారి కుటుంబమునకు సానుభూతి తెలిపెను. (మ వి)

'సంచార అంతరిక్ష' శాస్త్ర ప్రదర్శనం

నాసా ఆధ్వర్యాన నిర్వహణ

వాల్తేరు, డిసెంబరు 7—"సేన్ మోబిల్ అనే సంచార అంతరిక్ష-శాస్త్ర ప్రదర్శనం ఒకటి డిసెంబరు 6, 7 తేదీలలో వాల్తేరులో ఏర్పాటు చేశారు అమెరికా జాతీయ వైమానిక అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ఈ ప్రదర్శనాన్ని రూపొందించింది ఇది ఆరు మాసాలపాటు 32 భారతీయ నగరాలలో ప్రదర్శింపబడుతుంది

ఈ సేన్ మోబిల్ సిబ్బంది వారు డిసెంబరు 6వ తేదీ ఉదయం 9-గంటలకు సాయంత్రం 2 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాల్తేరులోని ఆంధ్రాయూనివర్సిటి టి ఎల్ ఎన్ సభ హాలులో ఈ ప్రదర్శనాన్ని గురించి వివరించారు ఇందులోని వివిధ అంశాలపై ఉపన్యాసాలు చేశారు ఆంధ్ర విశ్వవిద్యాలయ, వాతావరణ సాగరశాస్త్ర ప్రధానాధికారి ప్రొఫెసర్ ఆర్ రంగనాథమ్, ఆధ్వర్యాన ఈ ప్రదర్శనం, ఉపన్యాసాలకు అవసరమైన ఏర్పాట్లు జరిగినవి

నేడు ఉదయం 9 గంటలకు సెయింట్ జోసెఫ్ స్త్రీల కళాశాల బాటనీ హాలులోనూ, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఆంధ్రా మెడికల్ కాలేజీ అసెంబ్లీ హాలులోనూ కూడా ఈ సేన్ మోబిల్ ప్రదర్శనం జరుగుతుంది వీటి ఏర్పాట్లు సెయింట్ జోసెఫ్ స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జెర్మేన్ మేరీ, ఆంధ్ర మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్స్ అండ్ ప్రాక్టీసెస్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ కె కృష్ణమూర్తి ఆధ్వర్యాన జరుగుతుంది

ఈ సేన్‌మోబిల్ ప్రదర్శనాన్ని నాసా రూపొందించింది వ్యోమ పరిశోధక కార్యక్రమాన్ని విద్యార్థులకు, శాస్త్రజ్ఞులకు సన్నిహితంగా పరిచయం చేయటం దీని లక్ష్యం. ఇండియాలో దీని పర్యటనను భారతీయ ప్రభుత్వ పరమాణుశక్తి శాఖ నాసా కలిసి ఏర్పాటు చేసినవి నాసా ప్రతినిధి మైల్స్ డొహెర్టీ, అణుశక్తి శాఖకు చెందిన ఒ పి ఎస్ కెల్లా దీనిపై ఉపన్యాసాలిస్తున్నారు

సేన్ మోబిల్ ప్రదర్శనలో నాసా ఉపగ్రహాలు, రాకెట్లు, మనిషి వ్యోమయానానికి పనికివచ్చే మండపాల నమూనాలు పన్నెండు ఉన్నవి ఉపగ్రహాల ప్రయాణాలు వివరించె చిత్ర ప్రయోగాలను కూడా ఈ ప్రదర్శనంలో ఒక చూపెట్టారు నాసా అంతరిక్ష పరిశోధన కార్యక్రమాలలోని, ఇద్దరు మనుషులు కలిసి వ్యోమయాత్ర చేసే ప్రాజెక్టు జెమినీ, చంద్రమండల పరిశోధకు సంబంధించిన ప్రాజెక్టు అపోలో, టైరోస్, నింబస్ అనే వాతావరణ ఉపగ్రహాలు, టెల్‌స్టార్ రిలే ఇకోసెన్‌కామ్ అనే వార్తా ప్రసార ఉపగ్రహాలు వగైరాలను గురించి ఈ ఉపన్యాసాలలో ప్రయోగపూర్వకంగా వివరించారు ఈ ప్రసంగాల సందర్భంగా చలన చిత్రాలు, స్లైడ్లు, పత్రికలలో ప్రచురించబడిన బొమ్మలు కూడా చూపారు

నాసా సేన్ మోబిల్ ఇండియాలో పర్యటించటం ఇదే మొదలు 1961 నుంచి ఇటువంటి ప్రదర్శనలే అమెరికాలోనూ మరి పదునెనిమిది విదేశాలలోనూ పర్యటించినవి ఇంతవరకు 6000 సార్లు ఈ ప్రదర్శనలు జరిగినవి అనేక లక్షల మంది వీటిని తిలకించి, ఉపన్యాసాలను విన్నారు

సేన్ మోబిల్ ప్రదర్శనం డిసెంబరు 11 నుంచి ఒక వారం రోజుల పాటు మద్రాసులో ఏర్పాటు చేయబడుతుంది.

ఉపాధ్యాయులు ప్రైవేటుగా ఎం.ఏ.డిగ్రీపొందే సదుపాయం

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యామండలిలో సిండికేట్ సిఫారసుకు ఆమోదం

విశాఖపట్నం, డిసెంబరు 7— **ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో అధికారరీత్యా గుర్తింపుపొందిన ఉపాధ్యాయులు ఇకమీదట కళాశాలలకు హాజరు కావలసిన అవసరం లేకుండానే ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం. ఏ. పరీక్షకు ప్రైవేటుగా కూర్చో వచ్చు.**

నిన్న ఉదయం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్ నారాయణ అధ్యక్షతన జరిగిన విద్యామండలి సమావేశంలో ఈ విషయమై విశ్వవిద్యాలయ సిండికేట్ చేసిన సిఫారసును ఆమోదించడం జరిగింది

దీనిప్రకారం ఉపాధ్యాయులకు ఎం ఏ. మొదటి సంవత్సరం పరీక్షకు కూర్చొనేవారికి 1965 మార్చినుండి, రెండవ సంవత్సరం చివరి పరీక్షకు కూర్చొనేవారికి 1966 మార్చినుండీ ఈ సదుపాయం లభిస్తుంది.

ఆనర్సు పట్టభద్రులకూ ఈ సదుపాయం ఉంటుంది

పాత నిబంధనల ప్రకారం బి. ఏ ఆనర్సు పరీక్షలో ద్వితీయ, తృతీయ శ్రేణులలో ఉత్తీర్ణులైనవారు కూడా ఇంకా ఎక్కువ శ్రేణులను పొందే నిమిత్తం ప్రైవేటుగా ఎం. ఏ. పరీక్షకు హాజరు కావడానికి వీలు కల్పిస్తూ నిబంధనలలో మార్పు తీసుకొని రావడానికి కూడా ఈ విద్యామండలి ఆమోదించింది.

సాయుధ దళాలశాఖలో స్వచ్ఛంద సేవ చేసినా చేయకపోయినా ఎం. బి. బి. ఎస్. (వైద్య పట్టభద్ర తరగతి) ఆఖరు సంవత్సరం పరీక్షలో తప్పిన విద్యార్థులందరూ మళ్లీ పరీక్షలకు హాజరుకావడానికి అనుమతినిస్తూ సిండికేట్ తీసుకున్న చర్యను ఈ మండలి ఆమోదించింది.

"రక్షణశాఖలలో చేరబోతున్న, చేరిన, చేర్చుకోవాలని కోరినటువంటి వైద్యకళాశాలల అధ్యాపకులకు, ఎం. డి. లేక ఎం. ఎస్. లేక దానితో సమానమైన అర్హత కలిగినవారికిమాత్రం, వారు రక్షణ శాఖలలో పనిచేసినంతకాలం వారికి అధ్యాపక అనుభవాన్నుండి మినహాయింపు నివ్వాలి" అని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులూ చేసిన సిఫారసును ఈ మండలి అంగీకరించింది. అయితే ఈ అధ్యాపకులు ఇట్టి మినహాయింపుకోసం ఒక దరఖాస్తు పెట్టుకోవాలనీ, ఈ మినహాయింపు దేశంలో అత్యవసర పరిస్థితి ఉన్నంతవరకే పరిమితమై ఉంటుందనీ అందులో పొందుపరచడం జరిగింది.

తప్పిపోయిన విద్యార్థులకు తగు సదుపాయాలు

ప్రస్తుత విద్యా సంవత్సరంనుండి అమలులోనికి వచ్చిన పాఠ్యనిబంధనల సవరణల ఫలితంగా 1963 మార్చిలోనూ, అంతకుముందూ పి యు. సి. లోనూ, మూడేండ్ల డిగ్రీ తరగతులలోనూ తప్పిపోయిన విద్యార్థులకు ఏలాటి కష్టాలు ఏర్పడకుండా చేసే నిమిత్తం వారికి అదే నిబంధనల క్రింద, అదే పాఠ్యక్రమంక్రింద, అదే పాఠ్యగ్రంథాలతో 1964 సెప్టెంబరు వరకు వారికి పరీక్షలు పెట్టాలని గార్డన్ సంఘం చేసిన సిఫారసును ఈ మండలి ఆమోదించింది

అలాగే మూడేండ్ల బి ఏ తరగతిలో పాత నిబంధనల క్రింద 1964 ఏప్రిల్ వరకు పార్టు 1 లో తప్పిపోయేవారికీ, 1965 ఏప్రిల్ వరకు పార్టు 2 లో తప్పిపోయేవారికి పాత నిబంధనల క్రిందనే అదే సిలబస్‌తో, అదే పుస్తకాలతో వరుసగా 1966, 1967 సెప్టెంబరు నెలలతో సహా పరీక్షలు పెట్టడం జరుగుతుంది.

నూతన నిబంధనల ప్రకారం పి. యు. సి. తరగతిలో 3 వ పార్టు క్రింద అభిమాన విద్యలలో బి. గ్రూపు క్రింద సంస్కృతం, తెలుగు లేక రెండవ పార్టులో సూచించిన ఏ భాషనైనా ప్రత్యేక భాషాధ్యానంగా చేర్చాలని శ్రీ ఎన్. టి. జి. వరదాచారి ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని పరిశీలనార్థం సిండికేట్‌కు పంపించారు.

అలాగే పాత నిబంధనల క్రింద బి. ఏ. పరీక్షకు ప్రైవేటుగా కూర్చొనడానికి కల్పించిన సదుపాయాన్ని 1966 సెప్టెంబరు వరకు పొడిగించాలని శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా పరిశీలనార్థం సిండికేట్‌కు పంపించారు.

ఆచార్య కె. రంగధామరావును నెలకు రు. 500 గౌరవవేతనంపై నియమిస్తూ సిండికేట్ తీసుకున్న చర్యను ఈ మండలి ఆమోదించింది.

విశ్వవిద్యాలయాల రసాయనిక శాస్త్రాచార్యుడు శ్రీ ఎన్. వి. రాఘవరావు, గుంటూరు హిందూకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావు, సిండికేట్ సెనేట్‌ల మాజీ సభ్యుడు శ్రీ ఎన్. రంగనాధం, ఉస్మానియా విశ్వవిద్యాలయం చారిత్రక విభాగం ఆచార్యుడు శ్రీ టి. శ్రీనివాసాచారి మరణించినందుకు సంతాపం తెలియజేస్తూ విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. గోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాలను ఈ మండలి సమావేశ ప్రారంభంలో సభ్యులందరూ లేచి నిలిచి ఆమోదించడం జరిగింది. మృతుల కుటుంబ సభ్యులకు ఈ మండలి సంతాపాన్ని తెలియజేయవలసినదిగా రిజిస్ట్రార్‌ను కోరారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

చిత్తూరు కళాశాలకు 77 ఎకరాల స్థల సేకరణకై ప్రభుత్వ యత్నం

శాసనసభలో మద్యపాన నిషేధ మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 7— **చిత్తూరు ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి దాదాపు 77 ఎకరాల విస్తీర్ణంకల స్థలం ఒకటి ప్రభుత్వం నిర్ణయించిందనీ, స్థల సేకరణకు వ్యవహార కాండ ప్రారంభమయినదనీ నేడు శాసనసభలో మద్యపాన నిషేధమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వెల్లడించారు.**

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి రాజగోపాల్‌నాయుడు, శ్రీ సి డి నాయుడు అడిగి ప్రశ్నకు సమాధానంలోమంత్రి స్థానంలో నేటికి వ్యవహరిస్తూ మద్యపాన నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు పై వివరణ తెలిపారు

ప్రాథమికోపాధ్యాయులు

ఈ సంవత్సరంలో ప్రాథమిక నిర్బంధ విద్యాపథకంలో అనుకొన్న లక్ష్యం 5000 మంది ఉపాధ్యాయుల నియామకం అయి ఉండగా 4250 మంది వరకు ఉపాధ్యాయులను నియమించినట్లు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ అప్పారావు సమాధాన మిచ్చారు.

"6—11 సంవత్సరాల మధ్య వయస్సు బాలురు 16 లక్షల మందినీ, 11—14 సంవత్సరాల మధ్య వయసు బాలురు 258000 మందినీ మూడవ పంచవర్ష ప్రణాళికలో విద్యగరిపించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది ఈ సంవత్సరంలో —11 సంవత్సరాల మధ్య వారిని 330000 మంది,6 11—14 మధ్యవారిని 53000 మందిని బడులలో చేర్చాలని అంచనా ఇంతకుపూర్వ సంవత్సరాలకు పెట్టుకొన్న లక్ష్యాలు పూర్తికావటమో లేక అధిగమించటమో జరిగింది.

3 వ ప్రణాళికాకాలంలో అదనంగా 28,000 మంది ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం తలపెట్టింది ఈ సంవత్సరంలో 5000 మందిని నియమించవలసి ఉన్నది క్రితం సంవత్సరాల లక్ష్యాలు పూర్తి ఆయాయి అయితే ఈ సంవత్సరంలో గత సంవత్సరంలో తీసివేసిన ఉపాధ్యాయులను 1750 మందిని ఉద్యోగంలో చెల్చుకోటమేకాక, మరి 2500 మందిని కొత్తగా నియమించాలని కూడా ప్రభుత్వం తలపెట్టింది —అని కూడా మంత్రి శ్రీ అప్పారావు వివరించారు.

శ్రీ అయ్యపురెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సంవత్సరం విద్యార్థులసంఖ్య 330000 పెరుగగలదనీ ఆశిస్తున్నామని ఇందులో 170000 మంది బాలురూ 160000 మంది బాలికలూ ఉండవచ్చుననీ మంత్రి అన్నారు.

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (యు. డి. ఎఫ్) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎయిడెడ్ స్కూళ్ల నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ వయస్సు విషయంలో ఏవిధ నిబంధనలను వారు పాటిస్తూ 55 సంవత్సరాలకు ఉపాధ్యాయులచే ఉద్యోగ విరమణలు చేయించవచ్చునని అయితే, ఎయిడెడ్ హైస్కూల ఉపాధ్యాయులను మరి కొన్ని పాఠశాలల వారిని నిర్బంధంగా ఉద్యోగవిరమణ చేయించవలసిన వయస్సు 60 అని ఉన్నా, ఏటేటా ఉద్యోగం పొడిగిస్తూ, ఉపాధ్యాయులను 60 సంవత్సరాలవరకూ ఉద్యోగంలో ఉంచే అవకాశం ఉన్నదని మంత్రి సమాధానమిచ్చారు. అర్హులైన అభ్యర్థులు దొరకనప్పుడు 'ఎక్స్టెన్షన్' ఉత్తరువులు లేకుండానే ఇలా పొడిగించవచ్చునని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రిటైర్డు ఉపాధ్యాయుల సంఘం తమకు రిటైరుమెంటు తేదీ ప్రసక్తి లేకుండా, పెన్షన్ సౌకర్యాలను కల్పించవలసిందని చేసుకొన్న విన్నపాన్ని ప్రభుత్వం కుణ్ణంగా పరిశీలించినమీదట నిరాకరించినట్లు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానంలో మంత్రి వివరించారు.

భాషాల్ప సంఖ్యాకుల ఉద్యోగి నియామకం

ప్రభుత్వ నిత్య నిర్వహణశాఖలో డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎం. లోకనాథన్ ఐ. ఏ. ఎస్.ను, భాషాల్పసంఖ్య వర్గాల హక్కుల రక్షణకై ప్రత్యేక ఉద్యోగిగా నియమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ సుల్తాన్ సలా ఉద్దీన్ ప్రశ్నకు లిఖిత సమాధాన మిచ్చారు.

జమ్మలమడుగులో శ్రీ పుట్టపర్తికి సన్మానం

ప్రొద్దుటూరు, డిసెంబరు 4— స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణంలో ఇటీవల శ్రీ కమలపురి వెంకటసుబ్బారావు అధ్యక్షతను 'మహాకవి సరస్వతీ పుత్ర' శ్రీమాన్, పుట్టపర్తి నారాయణాచార్యులవారికి సన్మానం జరిగింది.

కుమారి వై. నాగలక్ష్మమ్మ ప్రార్థన చేశారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కమలమ్మ స్వాగత వచనములు చెప్పిరి. పిమ్మట "కవి సుధాకర" శ్రీ యస్. రాజన్న శ్రీ పుట్టపర్తివారిని గూర్చి పరిచయ వాక్యములు పలికి స్వాగత పద్య పంచరత్నములు సమర్పించిరి.

తర్వాత అధ్యక్షులవారు పాఠశాల సన్మాన సంఘం తరపున కవికి రు. 116, సమర్పించి సన్మానించారు.

శ్రీయుతులు కొరటమద్ది సుబ్బనరసింహశర్మ, ఆర్ వి. శేషన్న, వి ప్రసాదరావు, గజ్జల మల్లారెడ్డి, శివ శ్రీ కె పి విమల, వి. ఆర్. సుబ్రహ్మణ్యం, రామ సుబ్బారెడ్డి ప్రభృతులు గద్య పద్యాలతో శ్రీ పుట్టపర్తి వారి కవితా విశేషాలను కొనియాడిరి తిరుపతి నుండి శ్రీ ధనుంజయరావు నాయుడు, శ్రీ గౌరిపెద్ది సందేశాలు పంపిరి.

శ్రీ పుట్టపర్తి సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, తన కవితానుభవాలను వివరించి అనేక ప్రాచీన ఆధునాతన కావ్యాలలోని కవితా రీతులు, భావాలు, పోకడలు ఉదాహరణముగా నిశదీకరించినారు. పిమ్మట తాను రచించుచున్న "శ్రీనివాస ప్రబంధము" లోని కొన్ని భాగాలు కావ్యగానం చేసి సభికులను ఆనందపరచినారు. శ్రీ యస్. రాజన్న "మేఘదూత" కావ్యగానం చేసిరి. శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేసిరి.

శ్రీ నెహ్రూ హితవు

(1 వ పేజీ తరువాయి)

అవకాశాలు కలిగించటం. అవకాశాలు కొందరికే కాదు. అందరికీ కలగాలి, పెదవారికి కూడా. సంపన్నులకు లేనివారికి మధ్య భేదం ఎక్కువగా ఉండకూడదు. ఫిలిం పరిశ్రమ కూడా ఈ సూత్రాలను ఆచరించడం అవసరం.

"నిర్మాతలు, దర్శకులు, మంచి అందమైన చిత్రాలు, చక్కని అభిరుచికల చిత్రాలు నిర్మించాలి. అందం అంటే, భావ్యాభిరుచులను రెచ్చగొట్టేవి కాదు. అలంకార ప్రాయమైనది. ఆత్మౌన్నత్యిని ప్రదర్శించేవి".

ముందుగా ప్రధాని నెహ్రూ నవ్వే ఢిల్లీకి ఎన్ని, శ్రీమతి కన్నంవార్‌ను పరామర్శించారు. తర్వాత, శారీరకంగా అవ్యస్థులైన వారికోసం ఏర్పరచిన కార్మికశాలను చూచారు. చేతి పరిశ్రమంలో నిష్ణాతులైన వారికోసం ఏర్పరచిన 'శిల్పి కేంద్రా'నికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ, ఢిల్లీలోని కుటీర పరిశ్రమల ప్రదర్శనా మందిరాన్ని 228 అడుగుల ఎత్తుగల కుతుబ్‌మినార్‌తో పోల్చారు

"కుటీరపరిశ్రమప్రదర్శనశాలావిస్తృతమైంది దేశదేశాలవారు దాన్ని చూడాలని వస్తున్నారు యాత్రికులు అక్కడి వస్తువుల వనితనాన్ని ఎంతగానో అభినందించారు భారతదేశం వచ్చినవారు, ఆ ప్రదర్శనశాల చూడకుండా ఉండలేరు బొంబాయిలో ప్రారంభించే లఘు పరిశ్రమల ప్రదర్శనశాలకూడా అలాగే ప్రత్యేకతను నిలబెట్టుకోవాలని ఆశిస్తున్నాను" అన్నారు. శ్రీ నెహ్రూ.

దొంగసారా బట్టీల పట్టుబాటు

రాయదుర్గం, డిసెంబరు 7— రాయదుర్గం ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యస్ సి రుద్రయ్య సెట్టి ఆఫీసరు శ్రీ వి సుబ్బారావు శిద్దులు కొండలు, ఇటీవల ఒదం అడవులలో దొంగసారా బట్టీలను ధ్వంసంచేసిరి శిద్దులకొండలో 472 గ్యాలన్ల ఊట 18 బట్టీల సామగ్రిని ధ్వంసముచేసి 3 వ్యక్తులను సారా చేయుచుండగా అరెస్టు చేసిరి సిద్ధలింగప్ప అను వ్యక్తిని, స్థానిక సబ్ మాజిస్ట్రేటు శ్రీ బాబు జాన్ 2 నెలల కఠినశిక్ష విధించిరి. ఒదం అడవిలో 109 గ్యాలన్ల ఊట, 2 గ్యాలన్ల సారాయి పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. (మ.వి.)

రాష్ట్రంలో బాల్ బేరింగ్ గాజు దుక్క ఇనుము కర్మాగారాలు

స్థాపనకు కేంద్రం అనుమతించిందని పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుని వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 7— **రాష్ట్రంలో ఒక బాల్ బేరింగ్ కర్మాగారాన్నీ, ఒక గాజు కర్మాగారాన్నీ, ఒక దుక్క ఇనుము కర్మాగారాన్నీ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ భారత ప్రభుత్వాన్నుండి అనుమతి సంపాదించుకున్నదని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఖానోజీరావ్ చెప్పారు.**

నిన్న ఇక్కడ ఈ సంస్థ రెండవ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఖానోజీరావు ఇంకా ఇలా అన్నారు "భారత రైల్వేలకు కావలసిన భారీ జర్నల్ బేరింగ్‌లతో సహా అన్నిరకాల బేరింగ్‌లనూ తయారుచేసే విషయమై కోయోసైకో కంపెనీ అనే ఒక జపాన్‌సంస్థతో షరతుల విషయమై మేము సంప్రదింపులు జరిపాము."

ఇక పోతే భారత ప్రభుత్వాన్నుండి ఈ సహకార ఒడంబడికకు లాంఛనప్రాయమైన ఆమోదాన్ని విదేశీమారక ద్రవ్య సౌకర్యాన్నీ పొందవలసి ఉంది.

ఇన్సులేటర్లు, గాజు పథకాలకు సంబంధించిన విషయంలో విదేశీ సహకారంకోసం సంప్రదింపులు జరుగుతున్నాయనీ, త్వరలోనే తాము వీటిని సమాప్తం చేయగలమనీ శ్రీ ఖానోజీరావు చెప్పారు.

వ్యక్తిస్వామిక రంగాన్నుండి కూడా పెట్టుబడులను పొంది క్రొత్త కంపెనీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొనడం జరుగుతున్నది. దుక్కు ఇనుము కర్మాగారం స్థాపనావకాశాలకు సంబంధించిన ప్రాథమిక నివేదిక ఈమధ్యనే వచ్చింది ప్రస్తుతం పరిశీలనలో ఉంది.

రాష్ట్రంలో పెద్దరకం పరిశ్రమలు స్థాపించదలచిన వ్యక్తిస్వామిక రంగంలోని పారిశ్రామికులకు అన్ని సౌకర్యాలతో కూడిన పారిశ్రామిక స్థలాలను చేకూర్చడానికై ఈ సంస్థ తగు చర్యలు తీసుకున్నది.

ఈ విషయంలో హైదరాబాదుకు సమీపంలోని మౌలా ఆలీ, సనత్‌నగర్ ప్రాంతాలలో దాదాపు ఒక వేయి ఎకరాలను ఎన్నిక చేయడం జరిగింది. ప్రస్తుతం వాటిని స్వాధీనపరచుకొనే కృషి కొనసాగుతూఉంది

తెలంగాణా ప్రాంతాన్నుండి వచ్చే ఆదాయాలలోనుండి అయిదుకోట్ల రూపాయలను నాలుగున్నర శాతం వడ్డీరేటుతో ఈ సంస్థకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయాభివృద్ధి సంఘానికి చెందిన ఉపసంఘం కొంతకాలం క్రిందట నిశ్చయించింది ఈ ధనాన్ని 20 కంతులలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది

ఈ సంస్థ ఈ ధనాన్ని తెలంగాణాలో స్వయముంగా పరిశ్రమలను స్థాపించడానికై ఉపయోగించుకుంటుంది.

రాష్ట్రంలోని మాలు మిల్లులకు కూడా సహాయపడాలని ఈ సంస్థ నిశ్చయించుకున్నదనీ, ఇంతవరకూ వివిధ రూపాలలో రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలకూ ఈ సంస్థ మొత్తం 58550 వేల రూపాయల సహాయం చేసిందని శ్రీ ఖానోజీరావ్ చెప్పారు

పంజాబ్ కాంగ్రెస్ అసంతుష్టులపై చర్య

(1 వ పేజీ తరువాయి)

సైపై ప్రతిపక్ష ఆరోపణల విచారణ విషయమై ప్రధాని నెహ్రూ నిర్ణయాన్ని పై 12 మంది బహిరంగంగా విమర్శిస్తూ ఖండించినట్లు ఆరోపించారు

క్రిందటి నెలలో కాంగ్రెసునుండి రాజీనామా చేసిన మరో ముగ్గురు కాంగ్రెస్ అసంతుష్ట శాసన సభ్యులపై క్రమశిక్షణ చర్య వ్యవహారం ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

దువంగా మరో ముగ్గురు కాంగ్రెస్ వాదులకు—వారిలో ఒకరు మాజీ మంత్రి—నిన్న క్రమశిక్షణ సంఘంనుండి తాకీదులు జారీచేశారు వీరు కూడా క్రిందటి నెలలో కాంగ్రెస్‌నుండి రాజీనామా యిచ్చారు

అసంతుష్ట కాంగ్రెస్ శాసన సభ్యుల ప్రతినిధి శ్రీ హర్బాన్సలాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ పై గల ఆరోపణలలో కాంగ్రెస్ అవినీతి నిరోధక సంఘం విచారించదలచిన వాటిని గురించి అసంతుష్టవర్గం పట్టుదలతో పోరాడుతుందని చెప్పారు

శాసనసభ కాంగ్రెస్ పక్షం నిన్నరాత్రి సమావేశం జరిపి, 11 మంది అసంతుష్ట శాసనసభ్యులను పార్టీ సభ్యత్వంనుండి తొలగించింది వీరిలో 10 మంది ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం బహిష్కరించినవారు

వ్యాపార బ్యాంకుల జాతీయాకరణ: రాజ్యసభలో చర్చ

ఢిల్లీ, డిసెంబరు 7—దేశంలోని వ్యాపార బ్యాంకులను జాతీయంచేసే ప్రశ్నపై నిన్న రాజ్యసభలో 4 గంటలు చర్చ జరిగినమీదట, డిసెంబరు 20 వ తేదీకి చర్చ వాయిదా పడింది.

నిన్నటి చర్చలో అన్ని పార్టీల వారు విభిన్న అభిప్రాయాలు వెలిబుచ్చారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ రఘునాథరెడ్డి బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానంపై ఈ చర్చ జరిగింది.

కాంగ్రెస్ సభ్యులలో కొందరు తీర్మానానికి అనుకూలంగా మరి కొందరు ప్రతికూలంగా మాట్లాడారు.

సోషలిజం నిర్మించదలచుకున్న ప్రభుత్వం, ఆర్థికాభివృద్ధిపై ప్రభావం నెరపుతున్న బ్యాంకులను కొద్ది మంది చేతుల్లో వదలిపెట్టడం వీలు కాదని తీర్మానానికి అనుకూలురైన సభ్యులు వాదించారు బ్యాంకుల నిధులను జాతీయ ప్రణాళికల నిర్వహణలో అత్యుత్తమంగా వినియోగించాలని కూడా వారు చెప్పారు

బ్యాంకులను జాతీయం చేయడం, మిశ్రమ పద్ధతిలో కూడిన భారతీయ ఆర్థిక జీవనంలోని వాస్తవిక పరిస్థితులకు దూరమైన సిద్ధాంతపూర్వక వైఖరి అని తీర్మాన వ్యతిరేకులు వాదించారు

పరిశ్రమలు—వాణిజ్య విషయాలలో వ్యాపార రంగానికి వ్యాపార బ్యాంకులు అంగాలు అని, బ్యాంకులలో దుబారాల నివారణకు రిజర్వు బ్యాంకుకు చాలినంత అధికారం కలదని ప్రత్యేకించి చెప్పారు

కాంగ్రెసు సభ్యులు శ్రీ శీలభద్రయాజీ శ్రీ యం గోవిందరెడ్డి, కమ్యూనిస్టు శ్రీ భూపేశ్ గుప్తా, ప్రజా సోషలిస్టు శ్రీ రోహిత్‌దేవ్, సోషలిస్టు శ్రీ జి మురహరి మొదలగు వారు తీర్మానాన్ని బలపరిచారు

మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అక్బర్ ఆలీ ఖాన్ తగిన సమయంలో బ్యాంకుల జాతీయాకరణ చేపట్టాలని చెప్పారు

శ్రీ అటల్‌బిహారి వాజపాయ్ (జనసంఘ) ఆచార్య ఎ ఆర్ వాడియా నియమిత సభ్యుడు శ్రీ జి యస్ పథక్, శ్రీ సురేశ్ దేశాయ్ శ్రీ సి డి పాండే (కాంగ్రెస్ సభ్యులు) శ్రీ ఎ డి మణి శ్రీ సీతారాం జైపూరియా (స్వతంత్రులు) మరి కొందరు కాంగ్రెస్ సభ్యులు తీర్మానాన్ని వ్యతిరేకించారు.

బ్యాంకులను జాతీయంచేయడం వల్ల కొన్నిఏండ్ల తరబడి వచ్చే లాభాలు, నష్టపరిహారం చెల్లించేందుకు ఖర్చు అవుతుందనీ, ప్రభుత్వ యాజమాన్యం క్రింది బ్యాంకుల్లో అసమర్థత అవినీతి అధికారతత్వం ఏర్పడవచ్చునని వీరు వాదించారు.

పోర్చుగీసు సమస్యపై భద్రతాసంఘం చర్చ

పోర్చుగల్ ప్రతినిధికికూడా పాల్గొనే అవకాశం

సమితి, డిసెంబరు 7— ఆఫ్రికాలోని పోర్చుగీసు వలస ప్రాంతాల సమస్యను గురించి చర్చించడానికై భద్రతా సంఘం నిన్న రాత్రి తొమ్మిది గంటల 19 నిమిషాలకు సమావేశమయింది

సంఘంలోని 11 మంది సభ్యులే కాకుండా లైబీరియా, ట్యునీసియా, సియెర్రా లియోన్, మడగాస్కర్‌ల ప్రతినిధులను కూడా వోటింగ్ హక్కులేకుండా ఇందులో పాల్గొనడానికి ఆహ్వానించడం జరిగింది

ఈ చర్చలలో పాల్గొనడానికి తమకు అనుమతినివ్వాలని పోర్చుగీసు ప్రతినిధి డాక్టర్ వాస్కో గారిన్ కోరగా, అనుమతించడం జరిగింది

గోవా ఎన్నికలలో విజయం కాంగ్రెసుకే

మొత్తం 28 స్థానాలలో 24 కాంగ్రెసు సంపాదిస్తుందని శ్రీ సంజీవయ్య నమ్మకం

బొంబాయి, డిసెంబరు 7— **గోవా ఎన్నికలలో కాంగ్రెసు గెలుపొంది ప్రభుత్వం ఏర్పరచగలరనే నమ్మకం తనకున్నట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.**

శ్రీ సంజీవయ్య మూడు రోజులపాటు గోవాలో ఎన్నికల ప్రచారం జరిపి బొంబాయి వచ్చారు మొత్తం 28 శాసనసభా స్థానాలకు 24 కాంగ్రెసు సంపాదిస్తుంది. గోవన్లు తొలిసారిగా ఎన్నికలు జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉండటం సహజం. ఎన్నికలు అంటే ఏమిటో వారు తెలుసుకుంటారు. తమ బాధ్యతను గుర్తిస్తారు అన్నారు శ్రీ సంజీవయ్య సోమవారం గోవాలో ఎన్నికలు జరుగుతాయి

శ్రీ సంజీవయ్య నిన్న కామరాజు పథకం గురించి ఇలా అన్నారు: "రాష్ట్రాల మంత్రివర్గ సభ్యుల సంఖ్య తగ్గాలని శ్రీ కామరాజు సూచించారు కానీ ఎందరు అనే పరిమితం లేదు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు మాత్రాన్ని అనువర్తింపచేయక పోయినా, కామరాజు పథకం అమలు జరిగినట్లే. కాంగ్రెసు పార్లమెంటరీ సంఘం మంత్రివర్గాలు 20 కి మించరాదని నిర్ణయించింది. అయినా మహారాష్ట్రలో నిబంధన నడిపించక తప్పలేదు.

"జైపూర్‌లో ప్రవేశపెట్టిన ప్రజాస్వామ్య సోషలిజంపై రాష్ట్ర మండలులు తమ అభిప్రాయాలు పంపారు. ఒక్క బెంగాల్ మాత్రం మరికొంత వ్యవధి కోరింది. కాంగ్రెసు కార్యవర్గం డిసెంబరు 29 నుండి మూడు రోజుల పాటు ఢిల్లీలో సమావేశమై తుదినిర్ణయాలు చేస్తుంది దానిని భువనేశ్వర్ కాంగ్రెసు సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుంది"

శ్రీ సంజీవయ్య నేడు ఢిల్లీ వెళుతున్నారు

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

అల్కా
బ్లేక్ టూత్ పౌడర్
— ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
కుటుంబములో అందరికీ మంచిది.
అపాలి ఫార్మసుటికల్స్ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమదనగర్

mas-API-3441

అమెరికన్ పిస్టోల్


ఆటోమేటిక్
6 షాట్లు మరియు 50 షాట్లు పిస్టోల్ నచ్చకపోతే సొమ్ము తిరిగిఇచ్చి వేయబడును
విరుగవిరి-లైసెన్సు అక్కర్లేదు. దొంగలు మరియు వన్య మృగముల జారిమంతి. మిమ్ములను మీరే రక్షించుకోండి. వన భోజనాలకు, ప్రయాణాలకు, నాటకములు. మొదలైన వాటికి ఉపయుక్తం.

దర, 6, షాట్లు పిస్టోల్స్	
నం. 333	రు. 8.00
నం. 444	రు. 10.00
నం. 555	రు. 15.00
50 షాట్లు పిస్టోల్స్	
నం. 666	రు. 10.00
నం. 777	రు. 15.00
నం. 888	రు. 20.00
100 షాట్లు ఉచితంగా ఇవ్వబడును.	
అదనం 100 షాట్లు, దర	రు. 5-00
చర్మపు పని	రు. 6-00
ప్యాకింగ్ మరియు పోస్టేజి	రు. 2-00

BOMBAY COMPANY.
21-A, Forjett St., BOMBAY-26.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
(రిజిస్టర్డు)
ఆలమూరుపోస్టు,తూర్పుగోదావరిజిల్లా.
విజ్ఞప్తి
బంగారు కంట్రోలువలన కావలసినంతగ బంగారము లభించక 1—8—1963 నుండి మేము వసంతకుసుమాకరముకాక తక్కిన బంగారు ఔషధములను బంగారము చేర్పకుండగనే తయారుచేయుచు వాని ధరలను పూర్వముకన్న తగ్గించి ప్రజల కందజేయుచున్న విషయమును లోగడ తెలియబరచియే యున్నాము
ఇపుడు ప్రభుత్వమువారు బంగారుకోటా కొంచెము హెచ్చుగ ఇచ్చినందున వసంత కుసుమాకరముతోపాటు సిద్ధమకరధ్వజం మాత్రలు, పూర్ణచంద్రోదయం మాత్రలును స్వర్ణయుక్తముగనే తయారుచేయుచున్నామనియు, సిద్ధమకరధ్వజం మాత్రలు ప్యాకెట్టు రు. 12—50 లకును, పూర్ణచంద్రోదయం మాత్రలు ప్యాకెటు రు 10—00 లకును పూర్వమువలె ఇంతటినుండి విక్రయింపగలమనియు ఎల్లరకును విన్నవించ సంతసించుచున్నాము ఇవి ఈ తేదీనుండి మా బ్రాంచీలు,ఏజన్సీలు అన్నిటిలోను, మాస్టాకిస్టులవద్దను కొంతకాలము వరకు యథాపూర్వముగ లభింపగలవు ఇదేవిధముగ ప్రభుత్వము హెచ్చుగ బంగారము నొసగుచున్నచో వీనిని సర్వదాస్వర్ణయుక్తముగనే తయారుచేయుచుందుము.
కావున ఆయుర్వేద వైద్యాభిమానులు, మా ఖాతాదారులు ఈ అవకాశము నుపయోగించుకొని అవసరమైనవానిని తీసికొని సేవించి ఆరోగ్యభాగ్యము నందవలసినదిగా కోరుచున్నాము.
ద్విభాష్యం వెంకటసూర్యనారాయణమూర్తి. ప్రొప్రయిటర్.

నరములపటుత్వము. రక్తవృద్ధి,బలము. యిచ్చునదివ్యౌషధము.
సప్తధాతు రసాయనం.
శాస్త్రీయమగు 250 రకముల ఔషధములుగలవు
అంబేశ్వర ఆయుర్వేదఫార్మసీ. మార్టేరు- ప.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

కాళహస్తి తహశీలుదారుకు వీడ్కోలు

కాళహస్తి, డిసెంబరు 7— శ్రీ టి. దామోదరంనాయుడు కాళహస్తి తహశీలుదారు సెలవులో పోవునప్పుడు వారి ఆఫీసు సిబ్బంది వారి గౌరవార్థమున్ను, వారిస్థానే వచ్చిన శ్రీ మహమ్మద్ మస్తాన్ గారి గౌరవార్థమున్ను తేనీటివిందొసగి సత్కరించిరి.

శ్రీ దామోదరంనాయుడు తమ కిచ్చిన గౌరవమునకు ధన్యవాదములు తెలుపుతూ యింతకాలము ఆఫీసు సిబ్బంది పూర్తి సహకారమిచ్చి తమ విద్యుక్తధర్మమును నెరవేర్చుటకు తోడ్పడినందులకు తమ ధన్యవాదములు తెలిపిరి.

శ్రీ మస్తాన్‌సాహెబ్‌గారు తమకిచ్చిన సన్మానమునకు సమాధానము చెప్పుతూ తాను గత 8 సం. లలో ప్లానింగుశాఖలో బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగా ఉంటూ ఉండినా మనియు, సిబ్బంది అందరూ తమకు సహకరించవలసిందిగా కోరారు.

శ్రీ టి. సుబ్బయ్యశెట్టిగారి వందన సమర్పణముతో సమావేశం ముగిసెను.

అప్పీలు అవకాశంలేని గ్రామ న్యాయపంచాయతీలు

ఏర్పాటుచేయడం సరికాదని శాసనమండలి ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 6— అప్పీలు చేసుకొనడానికి తగిన అవకాశాలు కల్పించకుండా గ్రామాలలో న్యాయ పంచాయతీలను స్థాపించడం సమంజసంగా లేదని నేడు ఆంధ్ర శాసనమండలిలోని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

మండలిలోని మొత్తం తొమ్మిదిమంది ప్రతిపక్ష సభ్యులలో ఏడుగురు నేడు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీలబిల్లు (1963) ను పరిశీలించి ప్రసంగిస్తూ మొత్తం మీద ఈ బిల్లుకు తమ సమ్మతిని ప్రకటించారు. అయితే న్యాయ పంచాయతీల విషయంలో వీరందరూ తీవ్రమైన విమర్శలు చేశారు.

శాసనసభలో ఆమోదించిన రూపంలో ఈ బిల్లును రాష్ట్ర పంచాయితీరాజ్‌మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి నేడు శాసనమండలిలో ప్రవేశపెడుతూ, గ్రామ పంచాయతీల సర్‌పంచ్ (నాయకుని) ఎన్నిక విషయంలో రహస్య వోటింగును అమలు జరపాలన్న కోరికను సమ్మతించడం జరిగిందనీ, ఇక 1964 జులై 1 నాటికి రాష్ట్రంలో అంతటా గ్రామ పంచాయతీలకూ, సమితి, పరిషత్తులకూ ఎన్నికలను పూర్తి చేయడం జరుగుతుందనీ, ఎన్నికలను ఎక్కడా వాయిదా వేయడం అంటూ ఉండదనీ హామీ యిచ్చారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ బిల్లుపై రేపు కూడా చర్చ కొనసాగుతుంది.

నేడు శాసనమండలిలో ఈ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీమతి సూర్యావతిదేవి, గ్రామ పంచాయతీల పన్నుల వసూలు పనులకు గ్రామోద్యోగులకే అప్పజెప్పాలని సూచించారు. అలా చేస్తే గ్రామ పంచాయతీలకు దీనికై ప్రత్యేక సిబ్బందిని పెట్టుకోవలసిన పని తప్పుతుందనీ, ఖర్చుకూడా తగ్గుతుందనీ అన్నారు. ఇక పోతే గ్రామోద్యోగులకు ఈ పన్నులను వసూలుచేసి నందుకుగాను కొంత శాతం కమీషన్ ఇవ్వవచ్చునని తెలిపారు.

గ్రామ పంచాయతీ సర్‌పంచ్ (అధ్యక్షుడు) ఎన్నిక విషయంలో ప్రస్తుతమున్న పరోక్ష ఎన్నికను వదలిపెట్టి ప్రత్యక్ష ఎన్నికల రూపంలో గ్రామప్రజలందరూ కలిసి ఎన్నుకొనే విధానాన్ని అమలు జరపాలని కోరారు.

గ్రామ పంచాయతీ పరిపాలన విషయంలో ఉద్యోగుల జోక్యాన్ని అంత మొందించాలని కోరారు.

గ్రామ పంచాయతీలు తమ పనులను సకాలంలో పూర్తి చేసుకొనడానికి అనువుగా వాటికి ధనం మంజూరులను సకాలంలో అందజేస్తుండాలనీ, అలాగే రాష్ట్ర స్థాయిలోని కార్యాలయాలనుండి గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉత్తరాలు త్వరగా పంపించివేస్తుండడం అవసరమనీ, శ్రీమతి సూర్యావతి కోరారు.

గ్రామ పంచాయతీల సమితుల అధ్యక్షులను తొలగించే అధికారం ఉద్యోగులకు ఉండకూడదనీ ప్రజలకే అట్టి అధికారం ఉండాలనీ కోరారు.

ఆటుపిమ్మట శ్రీ సి. హెచ్. పరశురాం నాయుడు ప్రసంగిస్తూ ఈ బిల్లు మంచిదేనని చెబుతూ, ఇందులో న్యాయ పంచాయతీలకు సంబంధించిన భాగాన్ని తీవ్రంగా విమర్శించారు.

స్వాతంత్ర్యాన్ని సమగ్ర న్యాయపరిపాలనను పోషించవలసిన అవసరాన్ని సూచిస్తూ, ప్రస్తుతం ఈ బిల్లులో ఏర్పాటు చేసే న్యాయ పంచాయతీ విధానం వల్ల న్యాయ పరిపాలనకు అపహాస్యం ఏర్పడుతుందని అన్నారు.

వివాహం

శ్రీ ఎన్. నందురామిరెడ్డి (తొండమనాడు గ్రామం, కాళహస్తి తాలూకా), జిల్లా స్థానిక గ్రంథాలయ కమిటీ సభ్యుడు, తమ సోదరి చి॥ సౌ॥ ఇందిరావతిని, మద్రాసు వాస్తవ్యులు శ్రీ ఎం. వెంకటరమణారెడ్డి కుమారుడు చి॥ శ్రీపతిరెడ్డి (రాయదుర్గం మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు)కి యిచ్చి కాళహస్తి పశుపతమఠములో డిసెంబరు 3 మంగళవారమునాడు వివాహము వైభవముగా జరిపిరి. బంధుమిత్రులు, వచ్చిన వారిలో ముఖ్యులు శ్రీ ఏ. బలరామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖా మంత్రులు, జిల్లాలోని పురప్రముఖులు అనేకులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిరి.

* * * *

ప్రొద్దుటూరు, డిసెంబరు 6— స్థానిక ఆంధ్ర కాటన్ మిల్స్ లిమిటెడ్ డైరక్టరు మరియు రైల్వే అవుట్ ఏజన్సీ కంట్రాక్టరు శ్రీ జి. హుస్సేన్‌మియ్యా జ్యేష్ఠ పుత్రుడైన చి॥ గౌస్‌మొహిదీన్‌కును శ్రీ ఇల్లూరి మహబూబ్ సాహెబ్ జ్యేష్ఠపుత్రికకున్ను నిన్నటి దినం వివాహ మహోత్సవము జరిగినది. పురప్రముఖులు పెక్కుమంది వధూవరులను ఆశీర్వదించిరి.

పుదుచ్చేరి నుండి మద్యం దొంగరవాణా

రు. 5000 విలువ సరుకు పట్టుబాటు

కాళహస్తి, డిసెంబరు 7— పాండిచ్చేరినుండి నెల్లూరుకు కారులో రవాణా అగుచుండిన 16 గాలనుల సంచులలో కట్టిఉంచబడిన బ్రాండీ, విస్కీ, జిన్ను ఏగైరా రు 5000 ఖరీదు గలవి సత్యవేడు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు తన సిబ్బందితో పెట్రోలు పంపువద్ద స్వాధీనము చేసుకొని, డ్రైవర్ క్రిష్ణన్ కుట్టి, ఇద్దరిని అరెస్టుచేసి జామీనుపై విడుదల చేసిరి. ఈ కారు నెల్లూరుజిల్లాకు సంబంధించినదని తెలియుచున్నది.

కౌన్సిలర్‌పై క్రిమినల్ దావా త్రోసివేత

కాళహస్తి, డిసెంబర్ 7— కాళహస్తి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కే. వెంకటసుబ్బయ్య మరి 5 మందిపై కాళహస్తి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు స్థానిక ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు కోర్టులో తెచ్చిన అభియోగము ఫస్టుక్లాసు మేజిస్ట్రేటువారుగు శ్రీ ఎన్. కృష్ణమూర్తి తీర్పు చెప్పుచూ ప్రాసిక్యూషను సాక్ష్యము మొదటి సాక్ష్యమునకు తరువాతి సాక్ష్యములకు తారుమారుగా ఉన్నది, నిరూపణ కాలేదనియు కేసును త్రోసివేసిరి.

ప్రాసిక్యూషను కథన మేమనగా సంపత్సరారంభంలో శ్రీ కాళహస్తీశ్వరుడు జ్ఞానప్రసూనాంబాదేవి గిరిప్రదక్షిణ సేవ జరుగునప్పుడు కాళహస్తి గాలిగోపురంవద్ద శ్రీరామ మందిరము ఎదురుగా శ్రీ స్వామివారికి హారతినిచ్చి మోతగాండ్లకు ప్రసాదము ఇవ్వవలయునను ఉద్దేశములో దేవుణ్ణి దింపమని శ్రీ వెంకటసుబ్బయ్య ఆ ప్రాంతములో కోరినారట. కాని ఆలయ అధికారులు దేవుణ్ణి దింపుటకు వీల్లేదు. హారతి మాత్రం యివ్వమన్నారు. అప్పుడు బలవంతముగా దేవుణ్ణి ఆపి ఇన్‌స్పెక్టరు సీతారామయ్యను కొట్టి ఆని విద్యుక్తధర్మమును నిర్వహించకుండా అడ్డగించినారన్నది ప్రాసిక్యూషన్.

ముద్దాయిల తరపున శ్రీయుతులు ఆల్లాడి రామకృష్ణ ఏ. కృష్ణమాచార్యులు వాదించిరి. ప్రాసిక్యూషన్ తరపున ఏ. పి. పి. శ్రీనివాసన్ వాదించిరి.

గురువారంనాడు సిక్కిం రాజా పదవి స్వీకరించిన మహారాజా పాల్డెన్ తొండప్ నంగ్యాల్

భారత్‌గుండా నేపాల్‌కు చైనా సామగ్రి సరఫరా

లోక్‌సభలో శ్రీ కనుంగో ఖండన

ఢిల్లీ, డిసెంబరు 6— చైనా వ్యాపార వస్తుసామగ్రి భారతదేశంగుండా నేపాల్‌కు పోతున్నమాట నిజం కాదని పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోక్‌సభలో ఖండించారు.

భారత చైనా దేశాల మధ్య యుద్ధం ప్రకటించిన నాటినుండి, చైనానుండి వస్తుసామగ్రి నేపాల్‌కు సరఫరా అయ్యేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందా అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఆవిధంగా చెప్పారు.

లోగడ ఎన్నడు కూడా భారతదేశం గుండా చైనా వస్తుసామగ్రిని నేపాల్‌కు రవాణా చేయడం జరగలేదని శ్రీ కనుంగో చెప్పారు. చుట్టూ ఉప్పు ఇతరదేశాల గుండా మాత్రమే నేపాల్‌కు చేరుకోవడం సాధ్యం కాబట్టి, నేపాల్ అలాంటి రవాణా సౌకర్యాలు కోరే హక్కు ఉన్నప్పటికీ వారు ఆ హక్కును వినియోగించుకోలేదని మంత్రి పేర్కొన్నారు.

అంతకుముందు శ్రీ శ్యాంలాల్ సరాప్ మరి కొందరు అడిగిన ప్రశ్నకు శ్రీ కనుంగో సమాధానమిస్తూ, గత అక్టోబరులో భారత నేపాల్ సంభాషణల సందర్భంగా 4 ముఖ్య నిర్ణయాలు జరిగినట్లు చెప్పారు. భారతదేశం గుండా పాకిస్తాన్‌తో నేపాల్ వ్యాపారానికి రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయడం వాటిలో ఒకటని యం.

భారత—నేపాల్ వ్యాపార, రవాణా ఒప్పందం క్రింద పాకిస్తాన్‌లో నేపాల్ వ్యాపారానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేస్తారని భారత ప్రతినిధి వర్గం మళ్ళీ హామీ యిచ్చింది. రాధికాపూర్ మీదుగా ఆ వ్యాపారం ప్రారంభం అయ్యేటేదని నేపాల్‌కు తెలియచేస్తామని కూడా నేపాల్ ప్రతినిధి వర్గానికి చెప్పారు.

నెల్లూరుజిల్లా క్షామ పరిస్థితులు

రైతులకు ప్రభుత్వ సహాయ చర్యలు

హైదరాబాదు, డిసెంబరు 6—నెల్లూరు జిల్లాలో పంటల పరిస్థితిని బాగా తెలుసుకొని క్షామ పీడితులైన రైతులకు తగుమైన సహాయం అందజేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొంటూ ఉన్నదనీ, ప్రకృతిసిద్ధమైన కారణాల మూలంగా పీడితులైన వారి నష్టాలకు పరిపూర్ణంగా పరిహారం యివ్వడం అంతగా సాధ్యపడక పోవచ్చునని రివిన్యూ మంత్రి మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి యీ వాళ శాసన సభలో తెలియజేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య, నెల్లూరు జిల్లాలో క్షామ పరిస్థితులను గురించి శాసన సభలో ప్రస్తావనగా తెచ్చిన ప్రతిపాదనపై మంత్రి క్షామ బాధితుల విజ్ఞాపనల చరిత్రను, దానిపై కలెక్టరుకు నివేదిక అంశాలను యీ విధంగా తెలియజేస్తూ ఒక ప్రకటనచేశారు.

కాలమానస్థితిగతులు ప్రతికూలంగా ఉండిన కారణంగా మెట్టతాలూకాలైన దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరు, కందుకూరు తాలూకాలలో కొన్ని ప్రాంతాలలో ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో ఏర్పాటుచేసిన సాగుకు నీలులేక పోయిందనీ, బావులక్రింద సాగుచేసిన సజ్జ పంట సెప్టెంబరు, అక్టోబరులలో కోతకు వచ్చి సామాన్య పంట మాత్రమే లభించదనీ కలెక్టరు అక్టోబరు 26 వ అందజేసిన నివేదికలో తెలియజేశారు. మెరక పంటలు చోళ్ళు, వేరుసెనగ, ప్రత్తి, ఆముదాలు, కొర్ర మొదలైనవి జూలైలో వర్షాలు పడగలవనే ఆశతో సాగుచేసినవి. ఆ తరువాత వర్షాలు లేనిదానివల్ల సరిగా పండలేదు. కలెక్టరు తాను జిల్లా వివిధ ప్రాంతాలు స్వయంగా పర్యటించి కొన్ని చోట్లలో మెట్ట పంటలు రాలిపోవడం చూచినట్లు కూడా తెలిపియున్నారు.

అక్టోబరు 20 నుండి ఆలస్యంగా వానలు కురవడం వల్ల పొలాల్లో ఉండే పంటలు బతికాయనీ రైతులు చోళ్ళు, వరిగ, మిరప, ఉలవలు మొదలైన ఆలస్య పంటలు సాగుచేసినారనీ కూడా కలెక్టరు తెలియజేశారు. జిల్లాలోని ఉత్తర తాలూకాలల్లో కాలమాన పరిస్థితులు బాగానే ఉన్నాయి. ఆందోళన చెందవలసిన హేతువులేదని ఆయన తెలిపారు. రెవిన్యూ బోర్డు వారు కలెక్టరు నివేదికలోని అభిప్రాయాలతో ఏకీభవిస్తూ నెల్లూరు జిల్లాకు ప్రస్తుతానికి సహాయం మంజూరు చేయాల్సిన అవసరం లేదని నవంబరు 7న నివేదిక యందు తెలిపారు.

ఆ పైన నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శ్రీ జి. ఎలమందారెడ్డి, యింకా కొంతమంది వర్షాభావం వల్ల ఉత్తర తాలూకాలు దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరులలో పంటలు పూర్తిగా నష్టమైనాయని ప్రభుత్వానికి నివేదించి, ఆ తాలూకాలను క్షామప్రాంతాలుగా ప్రకటించాలనీ క్షామ బాధితుల సహాయ పనులు మంజూరు చేయాలనీ, ఆ ప్రాంతాల శిస్తు వసూళ్ళు ఆపుచేయాలని విజ్ఞాపనలు అందజేశారు. ఈ విజ్ఞాపనలను గురించి జిల్లా కలెక్టరును వెంటనే తమ అభిప్రాయం తెలుపమని ప్రభుత్వం కోరింది. కలెక్టరు అక్కడి పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లును ఆ విషయమై తమ కొత్త ప్రతిపాదనలు పంపుతున్నట్లును, తెలిపి, డిసెంబరు 4వ కొంత వర్షం కూడా పడద్దని ఆయన తెలియజేశారు.

అయినప్పటికీ జిల్లాలోని యీ తాలూకాల ప్రాంతాలలో పంటలు నష్టమైన సంగతి యదార్థం. అయితే వ్యవసాయ కూలీల కరువు మాత్రం లేదు ఉదారం శిస్తు రిమిషన్లకు నిబంధనలు సడలించి టెల్లాలో మరి నూరు చౌక ధాన్యం అంగళ్ళు స్థాపిస్తే క్షామపరిస్థితి సమస్యను పరిష్కరించటానికి చాలునని తాను భావిస్తున్నానని మంత్రి అన్నారు. ఇప్పటిదాకా జిల్లాలో 105 చౌకధాన్యం కొట్లు స్థాపించబడ్డాయని కలెక్టరునుండి ప్రతిపాదనలు అందగానే యింకా ఎక్కువ అంగళ్ళు పడుతవని కూడా ఆయన అన్నారు.

శ్రీ జి. సి. కొండయ్య తన ప్రతిపాదన గురించి ఆదిలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని 6 పల్లపు తాలూకాలు మినహా మిగతా మెట్ట ప్రాంతాలలో బియ్యం, వేరుసెనగ, మొదలైన పంటలు చాలామటుకు నాశమైపోయి తీవ్ర క్షామ పరిస్థితులు ఏర్పడినాయనీ, మెట్ట ప్రాంతాలలో సహా సకాలంలో వర్షాలు పడనందున పాతిక శాతం పంటలు నష్టమైనాయనీ త్వరలో జిల్లా మొత్తంపైన క్షామ పరిస్థితులు కలుగగలవని ప్రజలు ఆరుదుర్దా చెందుతున్నారని చెప్పారు. బియ్యం ధరకూడా ఒక కిలో 92 వరకు పెరిగి ప్రజలు హెచ్చు ధరలకు తట్టుకోలేకున్నారని కూడా ఆయన చెప్పారు.

పాకిస్తాన్ పశుకాపరుల పరారీ

కలకత్తా, డిసెంబరు 7—నాందియా జిల్లా కరీంపూర్ సరిహద్దులలో పాకిస్తాన్ ముఠా ఒకటి భారత సరిహద్దు పోలీసును బలవంతంగా తీసుకువెళ్లడానికి ప్రయత్నించగా, సరిహద్దు సైనికులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన మొన్న బుధవారం రోజున జరిగింది.

పాకిస్తానీ దోపిడీగాండ్రు, పశువులను ఒక పంటపొలంలోకి తోలారుట. సరిహద్దు పోలీసు ఆటంకపరచగా, అతనిని ఎత్తుకుపోవాలని ప్రయత్నించారు. తర్వాత సరిహద్దు సైనికులు కాల్పులు జరపగా, పశువులను అక్కడే వదలి వారు పారిపోయారు.

సెమిఫైనలుకు సి. ఐ. ఎల్. జట్టు

డ్యురాండ్ ఫుట్‌బాల్

ఢిల్లీ, డిసెంబరు 6— డ్యురాండ్ ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్సు పోటీలో నేడిక్కడ కలకత్తా ఈస్టుబెంగాల్ జట్టు, బొంబాయి సెంట్రల్ రైల్వే జట్టు గోలులు సాధించలేక సమమైనాయి.

బెంగుళూరు సి. ఐ. ఎల్. జట్టు కలకత్తా మహమ్మడ్ స్పోర్టింగ్ జట్టును 3—0 గోలుతో ఓడించి సెమిఫైనలు చేరుకుంది.

కాళహస్తి బి. డి. ఓ. కు వీడ్కోలు

కాళహస్తి, డిసెంబర్ 7— కాళహస్తి బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ టి. చినప్పగారు మైసూరుకు బి. డి. ఓ. ట్రైయినింగుకు వెళ్లినప్పుడు వారికిన్ని, వారి వద్ద చార్జిపుచ్చుకున్న శ్రీ పి. శ్రీనివాసమూర్తికో ఆసరేట్సు విస్తరణాధికారికిన్ని తేనీటివిందొసగి ఆఫీసు సిబ్బంది సత్కరించారు.

రేడియో

(సోమవారం, డిసెంబరు 9)

తెలుగులో వార్తలు
ఉదయం 7, మధ్యాహ్నం 1—50, సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు
ఉదయం 8, మధ్యాహ్నం 1—30, రాత్రి 9 గం

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో, ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా 6—45 భక్తిరంజని అన్నమాచార్య సంకీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి భర్తృహరి సుభాషితం, 7—00 తె. వా 7—15 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి గీతాల బృందగానం, 8—30 బా పూరావ్ జోషి ఖయాల్, 9—00 వాతావరణ సూచన మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 బా పూరావ్‌జోషి ఖయాల్, 1—30 లలిత సంగీతం పి. వి. సుబ్బులక్ష్మి, ఎమ్. ఎస్. రామారావు, ఘంటసాల, 1—40 హిం. వా 1—50 తె. వా, 2—10 ఉ. వా. సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 కదంబ కార్యక్రమం, 7—00 తె. వా 7—15 ప్రసంగం (ఉర్దూ), 9—00 ఆం. వా 9—15 ఉ. వా 9—30 షేక్ దావూద్. తబ్లా, 9—45 రసమయి సాహిత్య కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 10—00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీటర్లలో (1190 కిలోసై.)
విశాఖపట్టణం
322.6 మీటర్లలో (930 కిలోసై.).
సా. 6—00 నుండి రా. 9—30 వరకు (హైదరాబాదు మాత్రమే).

42.02 మీటర్లలో, మధ్యాహ్నం: 12—10 గాత్ర కదంబం, బి. ఎస్. రాజ అయ్యంగార్, వి. వి. శటగోపన్, 2—00 వాతావరణ సూచన, కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి, సాయంత్రం 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయలక్ష్మి సంతానం మారెళ్ళ కేశవరావు వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ మృదంగం, 8—40 జయలక్ష్మి సంతానం, 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన.

విజయవాడ.

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా 7—15 చేతురంగ రంగం — కదంబ కార్యక్రమం, 7—30 ఎల్. జానకిరావ్, వీణ, మరిచేరే—ఆనంద భైరవి (చాపు) శ్యామశాస్త్రి, మహోత్సవే ముఖప్రియ (ఆది) వాసుదేవాచార్య, 8—00 ఆం. వా 8—15 దేశభక్తిగేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 భారతదేశం చైనాభూతం, 12—20 గీతమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వి. ఎల్. జానకిరావ్: వీణ, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా 1—50 తె. వా 2—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (హైదరాబాద్‌నుండి రిలే), 8—40 సంగీత కచేరీ, (హైదరాబాద్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—25 వాద్య బృందం, 9—45 రసమయి—సాహిత్య కార్యక్రమం, 10—00 భక్తిరంజని: త్యాగరాజకృతులు బాలమురళీకృష్ణ, ఎమ్. వి. రమణమూర్తి, డి. పాండురంగరాజు, జె. అరుంధతి, పాకాల సావిత్రీదేవి, వి. లక్ష్మి. ఎస్. గోపాలరత్నం, 10—30 ఆం. వా, 10—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 ఎమ్. వి. వరాహస్వామి: గోటువాద్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 డి. కిట్టప్ప గోటువాద్యం, 8—00 ఎస్. ముత్తుమీనాక్షి, 8—40 వేణువు: నిలయ విద్వాంసుడు, 9—00 కదంబం, 9—15 దేశభక్తి పాటలు (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా) 9—30 కె. సుబ్రహ్మణ్యం వీణ, తంజావూర్ నారాయణస్వామి, పిళ్ళై మృదంగం, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 6—40 ఆం. వా 7—00 తె. వా 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా 1—40 గీతమంజరి, 1—50 తె. వా 2—00 మధుర గీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 ఎస్. ముత్తుమీనాక్షి, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 పి. ఆర్. కృష్ణన్, 7—50 శ్రోతల పరిచయము—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 పి. ఆర్. కృష్ణన్, 9—00 ఆం. వా 9—30 రిహార్సల్స్ రచన: ఎ. పిచ్చేశ్వరరావు, 9—45 రసమయి—సాహిత్య కార్యక్రమం, 10—00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—30 ఆం. వా. 10—35 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే)

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, విచారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 రాష్ట్ర వందన, 7—15 హెచ్. ఎస్. అనసూయ, 7—45 కన్నడములో వార్తలు, 8—00 ఆం. వా 8—15 ప్రకటింప బడును. 8—30 బజారు ధరలు, 8—35 పి. కళింగరావు, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 హెచ్. ఎస్. అనసూయ, 1—00 గానామృత, 1—10 కన్నడములో వార్తలు, 1—20 రవీంద్ర గీతెగళు, 1—30 ఆం. వా. 1—40 హిం. వా. 1—50 హేమలతా బర్మీకర్: గీత్, 2—00 వాతావరణ సూచన, 3—00 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 6—00 ఆం. వా. 6—05 ప్రాంతీయ వార్తలు, వాతావరణసూచన, (ఆంగ్లం), 6—10 నాద సుధ, 6—20 హేమలతా బర్మీకర్: భజన్, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడములో వార్తలు, 8—00 మీరు మెచ్చిన పాటలు, 8—40 వాద్యవృంద: నిలయ విద్వాంసులు, 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీత, 9—30 నచికేత నాటక, 10—00 గాత్ర కదంబం, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 7—

వెండి 1 కిలోగ్రాము	రు.	244—00
బంగారు ధర 10 గ్రాములు	రు.	2—50

నూనె దరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వానాకాల పంట	రు	69—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ సు దాసువద్దసుంకంతోసహారెడీ	రు	164—00
1964 జనవరి వాయిదా	రు	162—50

(నామకం

ఆముదం బజారు రేటు, తిరపతఖ్యారు సరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 142—00

సేలం కమలము, హంసమార్కు

16-6 కిలోగ్రాముల డబా	1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను		16—06
గోగ్రాముల డబ్బా పన్నులతో సహా ఎస్. ఎస్.	రు.	51—50
రాజా, అంశే	రు	50—50
పినగపేట 72 కిలోగ్రాముల బస్తా, ఎక్స్‌పెల్లర్ రకం	రు	27—00

న్యూయార్కు పత్తిధర

(హార్సి)

న్యూయార్కు, డిసెంబరు 6—

నేటి ప్రారంభ ధర	33—46
నేటి ముగింపు ధర	—

సిమెంటు కొరత నివారణకు చర్యలు

లోక్‌సభలో వివరణ

ఢిల్లీ, డిసెంబరు 7—దేశంలో సిమెంటు కొరత తీర్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఉక్కు—గనులు—భారీ ఇంజనీరింగ్ ఉపమంత్రి శ్రీ పి. సి. సేథి నిన్న లోక్‌సభలో వెల్లడించారు.

మూడోప్రణాళికా కాలంలో 152 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తికి సరిపోయే యంత్రాగారాలు నెలకొల్పవలెనని నిర్ణయించినట్లు ఉపమంత్రి పేర్కొన్నారు ప్రస్తుతం 101 లక్షల టన్నుల ఉత్పత్తి చేసే వీలున్నదనిచెప్పారు అదనంగా 55.9 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తికోసం కొత్త యంత్రాగారాల స్థాపనకు ప్రస్తుత కర్మాగారాల విస్తరణకు లైసెన్సులు ఇచ్చినట్లు ప్రకటించారు 35 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తికోసం ముందుగా ఆమోదం మంజూరు చేయటం జరిగినట్లు కూడా చెప్పారు.

30 లక్షల టన్నుల ఉత్పత్తి ఎధికాలకు అవసరమైన యంత్ర సామగ్రి దిగుమతికోసం లైసెన్సు ఇవ్వడం జరిగింది అదనంగా మరో 10 లక్షల టన్నుల ఉత్పత్తి యంత్రాగారాలకు త్వరలో లైసెన్సులు జారీచేయబడగలవని భావిస్తున్నారు మరొక సందర్భంలో 20 లక్షల టన్నుల అధిక ఉత్పత్తి శక్తికోసం విదేశీమారక ద్రవ్యం విడుదలచేసే విషయమై సూత్రప్రాయంగా అంగీకారం ఏర్పడింది లైసెన్సులు పొందినవారు యంత్రాగారాల స్థాపనను నిర్ణీత గడువులోగా పూర్తిచేసేందుకు వారిని ఒత్తిడిచేయడం జరుగుతున్నట్లు శ్రీ సేథి వివరించారు.

మద్దిపల్లె గ్రామస్థుల కొట్లాట

తాడిపత్రి, డిసెంబరు 7—తాడిపత్రికి సుమారు 14 మైళ్ల దూరమునుండు మద్దిపల్లె గ్రామములో యీనెల 2 వ తేదీ మధ్యాహ్నం యాపర్ల నాగిరెడ్డి కొమారులు అల్లుడు ఇంకా కొంతమంది తమ పొలమునుండి వేరుసెనక్కాయకట్టబండ్లలో తీసుకొని వస్తుండగా గ్రామం మధ్యలో బండ్లురాగా ఒక ఇంటిలోనుండి కొందరు హఠాత్తుగా వారిపైబడి తుపాకితోకాల్చి కర్రలతో కొట్టగా తత్ఫలితంగా 7 మందికి దెబ్బలు తగిలినవి. వారిని చికిత్సకొరకై యీ గ్రామం ఆసుపత్రికి తీసుకొనిపచ్చిరి. డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసులు రిజర్వు పోలీసుదళము ఆ గ్రామానికి వెళ్ళి 18 మందిని అరెస్టుచేసి జుడిషియల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచిరి. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి)

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

కంపెనీలచట్టము 1956 సెక్షన్ 25 ప్రకారం నోటీసు ఇవ్వబడుచున్న ది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును లైసెన్సు కోరుతూ ఈ క్రింది పేర్కొనిన పేరుతో సంఘం ఏర్పాటు చేసికొనుటకై దరఖాస్తు యివ్వబడియున్నది

1 శ్రీరామచంద్ర నిర్మాణ సమితి, వావిళ్ళ గ్రామము, కోవూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

2 ఈ కంపెనీ ముఖ్యాశయ మేమనగా — గ్రామాల ప్రజలు అధిక సంఖ్యాకులు పికేషంగా ఖాదీ, గ్రామ పరిశ్రమలలో పనిచేయుటానికి తగుమైన అవకాశాలను అందరికీ సమానంగా కలుగచేయడానికి వీలుగా గ్రామీణ ప్రాంతాలలో సర్వోదయ సిద్ధాంతాలను ముఖ్యంగా ఖాదీ, గ్రామ పరిశ్రమల గురించి ప్రచారము కొనసాగించుట

ఈ కంపెనీ మెమొరాండం మరియు ఆర్టికల్సు పై చూపించుడిం అడ్రసులో తెలుసుకోవచ్చును.

ఏ వ్యక్తిగాని, ఫర్మ్, కంపెనీ లేక కార్పొరేషను గాని పై దరఖాస్తుల పట్ల ఆక్షేపణ ఉన్న యెడల వ్రాతమూలముగా ప్రభుత్వడిప్యూటీ సెక్రటరీ, ఇండస్ట్రీస్‌శాఖ, హైదరాబాద్ గారికి ఆయాఆక్షేపణలు ఈ నోటీసు ప్రచురణ తేదీ మొదలు 30 దినములలోతెలుపవలెను.

ఐ. బాలకోటారెడ్డి.

సాముద్రికము

కాకినాడ శ్రీ నేమానివారి అనుభవ హస్తరేఖా సాముద్రికము 600 చిత్రములు, 550 పేజీలలో బైండు చేసినది— అనేక నూతన అంశములతో సాముద్రికరేఖాశాస్త్రవిషయములు చాలా విపులముగా వ్రాయబడినవి. విశేషములు గలవు. 600 చిత్రములు, 550 పేజీలు— బైండు చేసినది. వెల రు 6—00 వి. పి. రిజిస్టరుఖర్చులతోసహా రూ 7—25 ఏ పైఅన్ని ప్రతులకు సొమ్ము ఎం. ఒ చేయవలెను.

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
ఎం నేమాని సోమేశంశర్మ అండ్ సన్
శ్రీ రావుశాస్త్రి, దేవాలయం వీధి, కాకినాడ

ఔషధములు

క్షయసంజీవి

క్షయవ్యాధి, బాధితులకు నివారణ డా ఎమ్. భాష్యకార్లు ఆర్ ఐ ఎమ్ పి బ్రాహ్మణవీధి, పోస్టాఫీసు ఎదుట, విజయవాడ—1.

బొల్లి అనగా (తెల్లమచ్చలు)

నివారణకు ఆయుర్వేద చికిత్స సలహాలు ఉచితం' కేట్లాగుకు వ్రాయండి లేక నేరులో సంప్రదించండి. ఆయుర్వేదవైద్య కె.ఎన్. పండిత్, వీరరత్న ఫార్మసి, Z—118, గ్రెయిన్ బజారు, సిటి మార్కెటు, బెంగుళూరు సిటీ

వైద్య విషయములు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలికి 30—12—63 పూర్ణిమనాడు పాలపాయసం, (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, ఊపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును జాబులు యింగ్లీషులో వ్రాయండి

Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P O, Chitrakoot, U P

వేలం నోటీసు

శ్రీసింహాచలం దేవస్థానంలో 31—5—63 తేదీనుంచి 25—12—63 తేదీ ఆఖరు వరకు యాత్రవాసుల మొక్కుబడుల ద్వారా జమవచ్చిన సుమారు 1625 కె.జీలు తూకువగల జుట్టును శ్రీ సింహాచలం దేవస్థానం ఆఫీసులో 25—12—63 తేదీ మధ్యాహ్నం 4 గం లకు దేవస్థానం కార్యనిర్వాహకాధికారిచే బహిరంగవేలం వేయించబడును. గాన కావలసినవారు వేలంలో పాల్గొనవచ్చును వేలం షరతులు వగైరా విషయములు కావలసినవారు స్వంత ఎడ్రస్సు వ్రాయబడి రు. 0—15 న పైసలు పోస్టేజి స్టాంపులు అంటించిన కవరు దిగువ చిరునామాకు పంపవచ్చును.

డి ఎల్. ఎన్. రాజు, బి ఏ,
కార్యనిర్వహణాధికారి, సింహాచలం,
గోపాలపట్నం (ఎస్ ఓ) ఎస్. ఇ. రైల్వే.

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి

Board of Homoeopathic Practitioners, Punjab, FAZILKA (Punjab)

ఏజెంట్లు కావలెను

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500— వరకు రాబడి. బహుమతులు అదనం శాంపిళ్లు ఉచితం

JINDALS, LUDHIANA

వైద్యము

నత్తియుందా? డా సూరత్‌కర్ "ఆంటీ స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడారు. Ramakant Bros, 480, Shanwarpeth Poona-2, ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను

ప్రకటన

మధుమేహము

40 దినములలో కుదర్చగల ఔషధరాజము 'మధుహార్.' వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి

ఆయుర్వేద విద్యాస్థానము,
పి ఓ జమ్మికుంట (ఎ పి)

టెండరు నోటీసు

కడపజిల్లా, పోరుమామిళ్ల పంచాయితీ తరఫున క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు 12—12—1963 తేదీ సాయంత్రం 4 గంటల వరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌చే తీసికొనబడును వచ్చిన టెండర్లు అదేదినము సాయంత్రం 4—30 గం॥లకు పరిశీలించబడును. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసు పనివేళలయందు తెలుసుకోవచ్చును

పని పేరు.	ఎస్టిమేటు మొత్తం రు.	టెండరు డిపాజిట్టు మొత్తం రు.
1. కాపువీధి స్త్రీల పాయిఖానా దొడ్డి పునర్నిర్మాణము	1750/—	90/—
2. మూలవీధినుండి శివాలయం వరకు రోడ్డు రిపేరి.	900/—	45/—
3. చెన్నవీధి రోడ్డు (క్రొత్తగావేయుట)	1400/—	70/—
4. రామాయపల్లె రోడ్డు పైన మోరీనిర్మాణం	600/—	30/—

పోరుమామిళ్ళ పంచాయతీ ఆఫీసు. (సం.) యస్ అబ్దుల్ హమీద్,
తేది 2—12—1963 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనులకు విడివిడిగా సీల్డు టెండర్లు గుంటూరు ఏ పి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే 20—12—63 మ. 2—30 గం. వరకు తీసుకొనబడి అదే రోజున 3—00 గంటలకు తెరువబడును

వ.నెం.	పనిపేరు	పని క్లాసు	టెండరు షెడ్యూలు ఖరీదు రు. పై.	ధరావతు సొమ్ము డిపాజిట్ రు	దిగువ తేదీనుంచి టెండరుషెడ్యూలు సప్లయి
1.	కర్నూలు జిల్లా నంద్యాలవద్ద బస్సు స్టేషన్ భాగంలో కొన్ని అయిటముల పనుల నిర్మాణము.	క 2	5—10	600	30—11—63
2.	కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ బస్‌స్టేషన్ భాగములో కొన్ని అయిటముల పనుల నిర్మాణము.	క 2	5—10	585	30—11—63

రిజిస్టరుకాని కాంట్రాక్టర్లు కూడా పని యివ్వబోయేముందు సాల్వెన్సీ, ఇన్‌కంటాక్సు అనుభవపు సర్టిఫికెట్లు వగైరా పంపి తాము రిజిస్టరుకాబడు షరతుమీద టెండరు పెట్టవచ్చును

టెండరు షెడ్యూలు నగదుగాగాని, పోస్టలార్డరుద్వారాగాని రు 5—10 న పై. చెల్లించి గుంటూరు డివిజన్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుండి గాని, కర్నూలు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. అసిస్టెంటు ఇంజనీరునుండిగాని 30—11—63 తరువాత ఆఫీసు వేళలలో పొందవచ్చును. ఆఫీసువేళలలో పై ఆఫీసరులవద్ద డ్రాయింగులు తనిఖీచూచుకొనవచ్చును టెండర్లు గుంటూరు—2, కొరిటెపాడు, హరిహరమహల్ వద్ద, గుంటూరు డివిజన్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అడ్రసుకు పంపవలెను.

ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
గుంటూరు డివిజను

Grams: "HEAVYELECS" PHONE: "35679"

హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)
యూనిట్ రామచంద్రపురం

TENDER NOTICE NO. 49/63.

హైదరాబాద్ — దక్కన్ సమీపములో రామచంద్రపురంవద్ద హెవీపవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు సందర్భములో దిగువపనికి సీల్డు టెండర్లు ప్రాజెక్టు యింజనీరుచే, ఇండియా గవర్నమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, రైల్వేలు, మిలిటరీ యింజనీరింగ్ సర్వీస్ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి కోరబడుచున్నవి టెండరు డాక్యుమెంట్లు (ఒకరిపేరిమొకరికి మార్చుకొనుటకు వీలులేదు) ప్రాజెక్టు యింజనీర్, రామచంద్రపురం, హైదరాబాద్—32, ఏ పి ఆఫీసునుంచి పొందవచ్చును ఇందుకుగాను, దిగువతెలిపిన మొత్తం నగదుగాగాని పణే ఆర్డరుద్వారాగాని చెల్లించవలెను ఎదరు సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండర్లు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారముపొందిన వారిఏజంట్ల సమక్షమున ప్రాజెక్టు యింజనీరుచే రామచంద్రపురంలో ఆయన ఆఫీసువద్ద 31—12—63 తేదీ మ 3—05 గం కు తెరవబడును

పని పేరు	ధరావతు సొమ్ము	పూర్తి చేయ వలసిన కాలం	టెండరు డాక్యు మెంటు ఖరీదు	టెండర్ల అమ్మకం	టెండర్లు తీసుకొనుటకు కడపటి తేదీ, వేళ
	రు		రు		
ఫ్యాక్టరీ ఏరియాలోపల స్టార్మ్‌వాటర్ డ్రెయినులు, మూవరేజి లైనులువేయుట	14,600	9 నెలలు	25	ఆఫీసువేళలలో 9-12-63 నుంచి 30-12-63 వరకు	31-12-63 మ 3 గం లు

నోటు: 1 ధరావతు సొమ్ము డిపాజిట్టు లేకుండ చేరు టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

2. ఎట్టికారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లు గాని నిరాకరించుటకును, ఏ టెండరైనను దానిలో భాగమైనను అంగీకరించుటకును, దిగువ పంతికందారుకు హక్కుకలదు

3 టెండరు డాక్యుమెంట్ల సప్లయికి పణే ఆర్డర్లు అకౌంట్సు ఆఫీసర్, హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్ బి—1—174 ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాదు 4 కు చెల్లించవలెను. క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు పంపినచో, అవి హెవీ ఎలెక్ట్రికల్సు (ఇ) లిమిటెడ్, హైదరాబాద్ పేర వ్రాయవలెను.

4. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసినచో, పోస్టేజి ఖర్చుకుగాను, టెండరు డాక్యుమెంట్ల ఖరీదులోపాటు, పెట్టు 1 కి రు. 2— అదనంగా పంపవలెను.

5. టెండర్లు ప్రాజెక్టు ఆఫీసు, బి—1—174 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్ 4 వద్దను, హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్, లైసన్ ఆఫీసు, 150/1 మౌంట్‌రోడ్, మద్రాసు—2 వద్దను కూడ లభించును.

ప్రాజెక్టు యింజనీర్.

కళాసాహిత్య విజ్ఞానవేదిక

విజయనగరేశ్వరునాకర్షించిన విశిష్టాద్వైత మత ప్రతిష్ఠాపకుడు విష్ణుచిత్తుడు

శ్రీ టి. పి. యస్. రామచంద్రాచార్య

ద్రావిడ శ్రీవైష్ణవ సంప్రదాయ సమున్నతికి ముఖ్యకారణభూతులలో పన్నిద్దరాళ్వారులు ప్రథములు, ప్రముఖులును ప్రకృతకథానాయకుడు భట్టనాథ, విష్ణుచిత్త నామద్వయ వ్యవదిష్టుడు నగు 'పెరియాళ్వారు' ఆళ్వారుల వరుసలో కాలక్రమమున నేడవవాడని కొందరు, ఎదవవాడని కొందరును వాకొందురు ఇతడు (1) తిరుప్పల్లాణ్డు (శ్రీ మంగళాశాసనము), (2) పెరియాళ్వార్ తిరుమొళి (శ్రీ) (భట్టనాథ శ్రీసూక్తి) యను దివ్యప్రబంధ ద్వితయముడు తమిళమున రచించెను ఇందు మొదటిది పరమత వాదభంజనమున పాండ్యరాజమనోరంజనము గావించి గజారోహణసమ్మానము నొందిన తన వైభవము చూడ నాకసమున విజయంచేసిన శ్రీ శ్రియఃపతులకొనర్చిన విశిష్ట మంగళాశాసన రూపమగు పద్యకృతి ఇది ద్రవిడవేదమునకు ప్రణవస్థానీయము, శ్రీవైష్ణవులకు నిత్యానుసంధేయము. ద్వితీయము ప్రముఖముగ బాలకృష్ణ లీలావర్ణనా ప్రచురము కృష్ణలీలాకృష్ణుడై ప్రాప్త గోపీయశోదానుభావుడైన ప్రథమ దాక్షిణాత్య భక్తకవి భట్టనాథుడే యనవచ్చును 461 పద్యములు గల యీ దివ్యప్రబంధము బాలకృష్ణుడు ప్రేపల్లె ప్రవేశించునప్పటి గోవుల కోలాహలముతో నారబ్ధము యశోద గోపికలతో చిన్నికృష్ణుని ఆపాదకుంతలసౌందర్యమును వర్ణించుట, జోలపాట, పాంసుక్రీడలానందించు బాలకృష్ణునితో నాడుకొన నుపాలంభన పురస్సరముగా చంద్రు నాహ్వానించుట, శెంగీరై, శప్పాణి తట్టుట— లను నర్తనక్రీడల నాడుటకు చిన్నిపాపని ప్రోత్సహించుట, తలిదండ్రుల యొడులు మారుచు, తప్పటడుగులు వేయుచు, గతిస్ఖలన విభ్రమము జూప రమ్మనుట, గోపాలుని ధూర్తచేష్టితములను ప్రేతలు యశోదతో మొరపెట్టుట, నంద నందనుని నీరాడ పూలుముడుచుకొనరమ్మని నందగృహిణి పిలచుట, కోలనిచ్చి యాలమేప కన్నయ్యను కానల కంపుట మున్నగునవి ప్రధానముగ వర్ణితములు

శ్రీరంగాది దివ్యస్థలప్రశంసనముతో ప్రబంధము సమాప్తము. బాలకృష్ణ శైశవచేష్టవర్ణనా ప్రకరణమున నిలడు పోతన, ప్రబంధ పరమేశ్వరులను స్మరింపజేయును ఆంధ్రకవుల భావవైచిత్రిగాంభీర్యము లిందు కానముకాని, సుప్రసన్నము, శ్రవణపేయము నైన యీదివ్య ప్రబంధము భట్టనాథుని భక్తిపారవశ్యమునకు ప్రతిబింబ మనదగినది.

ఇట్టి యాళ్వారుల యనుభవసిద్ధమై, దాక్షిణాత్యమైన వైష్ణవమతము కావేరీ తరంగశీకరసారసంస్పర్శ సంపూతమై భగవద్రామానుజాద్యాచార్యుల అభిరత్యభిరిమేశౌడుల వలన కాళిందీతటము వరకూ వ్యాపించినది ఈ ప్రస్థానములో ఉభయనిగమాంత విష్ణాతులు, విశిష్టాద్వైత ప్రస్థాన ప్రతిష్ఠాపనాచార్యులు, సుప్రతిష్ఠితులు నైన ద్రావిడ శ్రీవైష్ణవ పండిత ప్రకాండు లెందరెందరో తెలుగు పెల్లభుల నాశ్రయించి ఆదాస్థానుల తమ విజ్ఞానదీపకళికల వెలిగించిరి శ్రీకృష్ణదేవరాయల స్నేహలాభముతో నీ విశిష్టాద్వైత విజ్ఞాన దీపకళిక విజయనగరరాజ్యమున వేయి వెలుగులలో నిరాజిల్లినది ప్రేమాట్టుతోపాటు సామంతులును 'సమాశ్రయణము' (తప్త శంఖచక్రధారణము) నొంది సర్వవిధముల శ్రీవైష్ణవమునకు స్వపరహస్తావలంబములు

నాసగిరి పెద్దనామాత్యునివంటి యద్వైతియు, రామలింగనివంటి శైవుడును వైష్ణవ శిష్యులు విశిష్టాద్వైతులు నైన కాల మది

శ్రీవైష్ణవ గురుపరంపరా ప్రభావానుసంధానసమయమున, ఆచార్య ముఖోదీరిత ద్రావిడ దివ్యప్రబంధతత్త్వ శ్రవణవేళల ఇతఃపూర్వపరిశీలిత శాస్త్ర గ్రంధజాత్యంధుడయినను ఎరవాది భీకరుడై పాండ్యసభాప్రతిష్ఠిత స్వమత ప్రస్థానుడైన శ్రీ భట్టనాథుడు కవయిత, నాత్మమతావిష్టుడునైన కృష్ణరాయల చిత్తమాకర్షించుటలో నాశ్చర్యమేమి? భగవద్రామానుజ బ్రహ్మసూత్రభాష్యాదిక విజ్ఞానముతోపాటు ద్రావిడ దివ్యప్రబంధ పరిచయమును బొంది రాయలవారు ఉభయవేదాంతానుయాయులకుపాదేయముగ, సారస్వతేయుల భాగధేయముగ భట్టనాథసూరివైభవముతో తదాత్మజా శ్రీరంగభర్తల వివాహమును గూర్చి 'ఆముక్తమాల్యద' యను ప్రౌఢప్రబంధమును నిర్మించి ధన్యతముడయ్యెను

ప్రకృత కథానాయకుడు భట్టనాథుడు మూర్తీభవద్భక్తిభావుడు కాల్పనికపాత్రకాడు, కమనీయుడగు కవయిత ఇతని చరిత్రము భగవద్రామానుజుల యాస్థానవైద్యుడుగా కీర్తితుడగుచున్న గిరుడవాహనపండితుడు సంస్కృతమున రచించిన 'దివ్యసూరిచరిత' మందును, తమిళమునందలి 'శ్రీవైష్ణవ గురుపరంపరా ప్రభావము' నందును సంగ్రహముగ గలదు ప్రధాన కథాంశములలో మార్పులు లేకయే రాయలవా రీతని వృత్తము నిందు పొందుపరచినారు. ఆముక్తమాల్యదా ప్రబంధ ప్రతిపాదితమైన భట్టనాథుని జీవితము మూడు ఘట్టములుగ విగడింపదగును— (1) దినచర్య, (2) పాండ్యసభాగమనము—పరమత ఖండనము, (3) గోదాప్రాప్తి—వివాహము ఇవి ప్రధానముగ ప్రసంగము కల్పించి తెచ్చి కత్తు కలిపిన ఖాండిక్య కేశిధ్వజవృత్తాంతము, యామునాచార్యచరిత్ర, చండాల బ్రహ్మరక్షస్సంవాదము— అనువానితో సుపరిపుష్టమై యీ విష్ణుచిత్తీయములరారుచున్నది విష్ణుచిత్తుని జీవితదశలలో మొదటి రెండును విజయనగరకాలమునాటి శ్రీవైష్ణవ వైభవకోలాహలములకు దర్పణప్రాయములు కాగా, తృతీయ మతని వైరిభాగులతనమును వెల్లడించును

విష్ణుచిత్తుని స్వరూపం - దినచర్య

శ్రీవిల్లిపుత్తూరిలో అద్వంద్వుడు, లక్ష్మీకాంత యోగానందాబద్ధ మధుద్విషద్ద్విరదుడు, ఒరచ్ఛందోబృందతదంతవాగపరనానంజాత నిష్పంద ద్వైతసునంవిదాలయుడు, లస్వర్ణాభిటీనుడు నైన విష్ణుచిత్తుడు నిష్ఠతో నున్నాడట. ఇతడు నల్లనివాడో తెల్లనివాడో దీనిసున మెరుగుము కాని ముకుంద చరణారవింద సంసేవన సౌభాగ్యశాలియు, తేజోనిధియు నగు నాక వైష్ణవభాగవతుని మన మనోవీధిని రూపు కట్టుకొనుటకీ వర్ణన చాలునని రాయలవారు తలపోసియుందురు ''భాగవతుల పరిచర్యచేయుటయు పరమపురుషార్థం బగుట యెరింగి యచటి రథవరణ పాణి మాలికా కరణ కైంకర్యమున కంకుబిల కౌతూహలుండై'' చేయు నా యోగీశ్వరుడు ''న్యాయార్జితవిత్తమున అప్రాపేయు పటీరాచల పద్యాయాతాయాత వైష్ణవావలికెల్ల' నన్నము పెట్టుచుండునట (రాయలవారి 'హయాముత్'లో వైష్ణవ తైర్థికుల భోజనబాజనాదిక నిర్వాహము విష్ణుచిత్తునిపైనను, అవైష్ణవ తైర్థిక సంసేవనభారము పెద్దనగారి ప్రవరునిపైనను నిడినారేమో!) ఆ వైష్ణవులకి 'తదీయారాధన' వైభవ మెప్పుడు నొంతిరుచు వినువుజనించునట్లు కాక వైవిధ్యము గలదట!

వర్షాకాలభోజనము—
గగనము నీరు బుగ్గ కైన
నా జడినట్టి నాళ్ళభార్యక
న్యాగ పొరకుండ నారి కెడ
ఎం బొరియ ల్లపులించి ఎండన
య్యెగ వల ముంచిపెట్టి గు
మాన్నము నొల్చిన ప్రప్పు నాలుగే
న్పొగిపిసి కూరలు స్రుడియ
ము ల్వరుగు ల్వెరుగుస్ ఘృతప్లుతిస్
వేసవి భోజనము—
తెలినులి వెచ్చయోగిరము
దియ్య నిచారులు దిమ్మనంబులున్
బలుచని యంబళు ల్వెరకు
పాలెడనీళ్ళు రసావళు ల్పలం—
బులును సుగంధి శీతజల
ముల్ వడబిందెలు నీరు ఒల్లయము
వెలయిగ బెట్టు భోజనము
వేసని జందు చరి ...
శీతకాలపు భోజనము—
ఎనుగుం దావిన వోదనంబు మిరియం
పుంబొళ్ళతో జటి
చుయ్యను నాదారని కూరగుంపు ముకుమం
ద్రైయేర్చు నావంగిగు
ర్కొ... పచ్చళ్ళును బాయసానములు
రుంగాయలున్ జేసరు
...
వారంబిడిన్నిలు ...

ఆ శిష్టనిధిగేహసీ మయుడు రేయాళించి ... నాగేంద్రశయాను పుణ్యకథలు, దివ్యప్రబంధాను సంధానధ్వానము ''నాస్తి శౌకిబహుతా, నాస్యు ...'' ఎలుకులును వినుడుమంపునట ఇక శనివారమును నాతనింట విశేష కార్యక్రమము సందేశి వైష్ణవుల లభ్యంగనస్నానము ఒడలు రుద్దుకొనుటకుదోసిలినిండ నిప్పపిండి పెరికొని దానిపైన అరటిపూరేకు దొన్నెనిండుగ నూనె పోయించుకొని నదికేగి నీరాడివచ్చి ప్రాటవేయును ఎదికిన శాటులు ధరించి సాపడుదురట, పరిదెశ్ వైష్ణవు లానాడు ఇంతవరకు విష్ణుచిత్తుని వ్యక్తిత్వము వైష్ణవ భాగవత సామాన్యముగ నుండునేకాని విశేషము కానము కాని స్వామ్రాజ్యాధిపతి స్వర్ణఘంటమునుండి రూపొందిన వాడు గనుక భాగవతారాధనమున వైభవ వైవిధ్యములను మాత్రము చూపించినాడు

ఇట్టి విష్ణుచిత్తునికి విల్లిపుత్తూరిలో నున్న స్వామి 'వడపెరంగోయిలుడయాను' సాక్షాత్కరించి పాండ్యుని సభలో వాదొనర్చి వైష్ణవ మతప్రతిష్ఠాపన మొనర్ప నాదేశించును అంత నతడు స్వామితో పలికిన పలుకులు లతని నిగర్వితను, వినయమును, వైష్ణవ జనోచిత మగు శేషభావమును ప్రకటించును. వెన్నుని వింతకోరిక విని విష్ణుచిత్తుడు వడవడ వడకి సాష్టాంగమెరగి సమ్మదాశ్రులు, పులకలు ముమ్మరముగ వినయవినమితగాత్రుడై, 'స్వామి! నేను ఇతఃపూర్వాపరితశాస్త్ర గ్రంధజాత్యంధుడను, ఆరామమ్మాఖనన క్రియాఖనిత్ర గ్రాహిలోద్భిత్తికిణస్తోమాస్నిగ్ధకరుడను, భవద్భవన దాసుడను నన్ను వాదిగా బంపుచో భూమిపుత్రుభ నోటమైన లయశము మీకుగాదా? గృహసమ్మార్జనమో జలాహరణమో శృంగార పల్యంకికావాహనమో ఎనుపారికాకరణమో వాలభ్యలభ్యద్వజ గ్రహణమో వ్యజనాతపత్ర ధృతియో గ్రాగ్లిపికారోపమో నాకు తగినపని కాని ఓప్పరి! నాకు వాదము లేల? నీలీలకు పాత్రులైనవా రిక నెవ్వరు లేరా? లని వినయముతో భగవత్కైంకర్యాభిరతిని చాటుకొనినాడు కాని యచ్యుతు డంగీకరింపక 'వాదితనిచేత గెలిపింతు చూడు నామహిమ' యని గుండెనున్న గృహిణితో ప్రగల్భముగ బల్కి యతనిని పాండ్యసభకు ప్రయాణము చేయించినాడు ఈ ప్రయాణసన్నాహము నిన్న మొన్నటివరకు పాత పద్ధతి ప్రయాణములతో శిష్యసంచారార్థము వెడలు 'అయ్యావార్లంగార్ల' ఆర్భాటమువలెనే యున్నది

పాండ్యసభలో విష్ణుచిత్తుడు ప్రవేశించుటలో రంగము మారును ఇంతవరకు కనుపట్టు భగవద్భాగవత కైంకర్యాభిరతుడైన విష్ణుచిత్తునకును, పాండ్యరాజ్య సభలో పరవాదముల ఖండించిస్వమత ప్రస్థానప్రతిష్ఠాపనోద్యోగము గావించు భట్టనాథునకును పోలికయే లేదు వెనుక నితడు కేవలభగవత్కైంకర్యాభిరతుడు, మూర్తీభవద్భృత్యభావుడు, రథచరణ పాణిమాలికా కరణ కైంకర్యశాలి ఇపుడో భగవదా విష్టుడు, ప్రతివాది మస్తక ప్రకటాటోపవిపాటన క్షముడు నైన ప్రచండపండితప్రకాండము పాండ్యసభా ప్రతిష్ఠాపిత విశిష్టాద్వైతప్రస్థానుడు చుట్టుముట్టిన బహుమతములవారి వాదములను పరాస్తమొనర్చి పాండ్యరాజుచే బహుమతులనొందిన ప్రతిభాశాలి భట్టనాథుని గంభీర వాద గిర్జలకు పాండ్యసభాంతరాళము దద్దరిల్లినది. విద్యాశుల్కగ్రంథిభేదిల్లి యతనిచరణముల వ్రాలినది ఇట్టి విద్వజ్జన కోలాహలముల నావిద్యానగరమును వెన్ని తిలకించినాడో ఆ పండితసార్వభౌముడు! ఈఘట్టమునందే తన ప్రయోజనమున కనువైన వ్యక్తిగా భట్టనాథుని రూపొందించినాడు ఇటు కృష్ణరాయలే విష్ణుచిత్తు డనిపించును

తరువాతి ఘటము గోదాప్రాప్తి

అనంతరమిట్టి అళ్వారులకు తులసీవనములో గోదాదేవి దొరకుటతో నీ రంగ ఘారంభమై, శ్రీరంగభర్తతో నామె పరిణయము అగుటతో ముగియును గోదావిరహతాపము గాంచి విష్ణుచిత్తుడు ఆదియొక తపముగా నెంచి వెన్నునితో మొరపెట్టుకొనుట, రంగేశ్వరు డామెపాల్య దినంతర్హితనొనర్ప దూరపిల్లి, యాతని దూరుట, భార్యలగు శంకరచతుర్ముఖులు వచ్చి గోవిందునకు గోద నడుగ—పెండ్లికొడుకు తన యింటికి వచ్చునని యుద్వాహమొనర్తుననుట అతని వెర్రి బాగులతనమును, అమాయకతలో గూడిన లోకరీతిని సూచించును పరమభాగవతకైంకర్య పరతంత్రుడు, ఎంత ... ప్రచండుడు నయిన విష్ణుచిత్తుని చరిత్రము ప్రధానముగా గొని విశిష్టాద్వైతమత ప్రతిష్ఠాపక మొనర్చిన శ్రీకృష్ణదేవరాయలు సారస్వతేయులకేగాక శ్రీవైష్ణవులకును ప్రాతస్మరణీయుడు

(మిగతా 6 వ పేజీలో)

మన వేద వాఙ్మయంలోని ఖగోళ విజ్ఞాన విశేషాలు

శ్రీమతి అడవికొలను పార్వతి

నక్షత్రాలు అన్న గ్రంథంలో రచయిత శ్రీ గొబ్బూరి వెంకటానంద రాఘవరావుగారు మన వేద విజ్ఞానపు పేటికనుఖగోళశాస్త్రపు చెవితో తీసి చాలా అపూర్వ విషయాలు వెల్లడించారు

ఇప్పుడు కొన్ని సంగతులు చెప్పుకొందాము మన పురాణాలలో గజేంద్రమోక్షం కథ, దీపావళి, ద్రౌపదీ స్వయంవరం, యీ గాథల మూల సూత్రాలు నభోమండలంలో కనిపిస్తున్నాయి మన ఎండుగులు, మాసాలు రాజులు, వ్యక్తులను ఉద్దేశించినవి కావు ప్రతీ పండుగనాడు ఆ నక్షత్రానికి సంబంధం వుంది మనవాళ్ళు విజ్ఞాన విషయాలు కూడా కథలక్రింద అల్లిచెప్పడంచే మనం కొట్టిపారవేస్తున్నాం మనవారు ప్రధాన నక్షత్రములక్రింద ఇరువది యేటిని పేర్కొన్నారు వీటికి యింత ప్రాముఖ్యం ఎందుకంటే గ్రహాల సంచారంలో ఇది స్టేషనుల లాంటిది గ్రహాలు వీటిదగ్గరనుంచే ప్రయాణం చేయుటబట్టి వీటికి ఈ ప్రాముఖ్యత వీని మార్గమును ''కాంతివృత్తము'' లంటారు సుమారు చంద్రుడుఇరువదిఏడుదినములకొకసారి ఈ కాంతివృత్తమును చుట్టివచ్చును మనది చాంద్రమానం పున్నమినాడు చంద్రుడు ఏ నక్షత్రములో వేటికి దగ్గరగా యున్నట్టు కనబడునో ఆ మాసానికి ఆపేరు వస్తుంది ఉ ఇది కార్తీకమాసం, పూర్ణిమాసంలో పున్నమినాడు చంద్రుడు కృత్తికా నక్షత్రంతోకూడియుండుట చేత ఇది కార్తీకమాసం అంటున్నాము. ఈ ఎంగతినే మనవాళ్ళు కథలో చంద్రుడికి యిరువది ఏడుగురు భార్యలని చమత్కరించారు

మన పురాణాలలోని ధృవునికథలోని సంగతులు సరిపోతాయో నభోవీధిలో చూడండి ధృవ నక్షత్రము ఉత్తరపుదిక్కున కదలక వజ్రం లాగ ప్రకాశిస్తున్నట్టు కనబడుతుంది ఎక్కువైన యంత్రసాయంతో పరశీలిస్తే ధృవునికి కూడా కొంచెం చలనం ఉన్నట్టు కనబడుతుంది ఈవిషయం మన ఉపనిషత్తులు ఆ కాలంలోనే కనిపెట్టాయనటానికి యీ వాక్యం ఉదాహరణ ''ధృవస్య స్థానాదపసరణమ్''. శ్రీమహావిష్ణువు ధృవునితో సప్తఋషులు, గ్రహనక్షత్రాలు, చుట్టూ తిరుగునట్టి ఆ ధృవపదానికి ఇరువది ఆరువేలు సంవత్సరములు పనన పిదప యేగ గలవు (భాగవతము) సమానంగా సైన్సు యీ కాలం చెపుతోంది భూమి తన యిరుసుచుట్టూ తనలో తాను తిరుగుటచే రాత్రింబవళ్ళు ఏర్పడు ఉన్నాయి గదా! సంవత్సరంలో భూమి సూర్యుని చుట్టూ అండవృత్తమార్గంలో తిరిగి వచ్చుటచే ఋతువులు ఏర్పడుతున్నాయి. ఋతుభేదాలు మూలంగా ఉత్తరాయణ దక్షిణాయణాలు యేర్పడుతున్నాయి ఈ రెండు ఎడనిలేగాక భూమికి యింకొకనడక కూడాకలదు భూమి భూమధ్యరేఖాప్రాంతంలో ఉబ్బెత్తుగాను, ధృవ ప్రాంతాలలో చదునుగా నుండుటచే కొన్ని చమత్కారములు కల్గుచున్నవి ఉబ్బెత్తుగాయున్న భూమధ్యరేఖాప్రాంతం సూర్యాకర్షణ శక్తిచేత, చంద్రాకర్షణశక్తిచేతను యే యిరుసుచుట్టూ భూమి తనలో తాను తిరుగుచున్నదో ఆ యిరుసు యానొత్తరవ్యాప్తియైన భూగోళపుటక్షము సత్తరాకాశమున నెల్లకాలము ఒకేబిందువును సూచింపక స్వల్పము తేడా చూపును ఈ యిరుసు యిమారిరువదియారువేల సంవత్సరములకు ఉత్తరాకాశమున నొకవలయము పూర్తిగా రచించును ''విషువద్బిందువు'' స్థిరముగా యుండకుండుటకు అయన చలనమునకు కారణము భూమి యిరుసు ఉత్తరాకాశముపైనే వలయము సంపూర్తిచేయుచు పరిభ్రమించుటే ఈ వలయపు పరిధిపైనున్న యే నక్షత్రము భూమి యిరుసు చూపునో ఆ నక్షత్రమే ఆకాలమున ధృవస్థానమునుండి చలనములేక ధృవుడైనట్టు తక్కిన గ్రహనక్షత్ర తారాగణములా ధృవుని చుట్టూ తిరుగుతున్నట్టు మనకు కనబడును దీనినిబట్టి మనకు తెలిసేదేమిటంటే ధృవక్షితి వలయ నిర్మాణము యిరువది ఆరువేల సంవత్సరములకు పూర్తి అగునని సత్యం మన గ్రంథాలలో విషయాలకు కూడా సరిపోయిందిగదా!

కొంతమంది సప్తఋషులు, నక్షత్రాలు, గ్రహాలు వీటికి రూపా లేలావుంటాయి! మండుతున్న అగ్నిగోళాలు గాని, మన మంత్రాలవల్ల మనకు ప్రత్యక్షమవటం, కష్టాలు తొలగించడం ఎలాగని? ఇంద్రియ దృష్టిచే ఋషులు ఒక్కోదేవతా స్వరూపానికి ఒక్కోమంత్రం యేర్పాటు చేశారు నిర్మలబుద్ధితో ఆ చెప్పిన నియమాలు ప్రకారం ఆ మంత్రదేవత నుపాసిస్తే ఆ అర్థం గోచరమవుతుందని చెప్పారు గాయత్రీ మంత్ర ఉపాసనవల్ల ఒకరకమైన సూక్ష్మశక్తి మనదేహం ప్రసారమగుతుందన్నట్లు ఋగొన్నారు ... తి గ్రహాలకీ ఇప్పుడున్న రూపు దరించే ... కూడా వుండని మనవారు ఎద్దారించారు గుంచె అగుతే మరణంక్రింద ఇంగ్లీషువారి లెక్క. కా...

తాడిపత్రి చింతలరాయని ఆలయ ప్రాకారంపై శిల్పం . అహల్యా శాపవిమోచనం

కథావస్తువులో, శిల్పవిధానంలో నేటి రచయితల క్రొత్త పోకడలు

రచన : శ్రీ దోనేపూడి రాజారావు

ఈ యుగంలో సాహిత్యంకూడా ఒక పరిశ్రమగా వృద్ధిచెందుతున్నది భారీపరిశ్రమ కాక పోయినా గృహపరిశ్రమలాంటి వికేంద్రీకరణం అని మాత్రం చెప్పవచ్చు ఇంటింటా రచయితలు లేకపోవచ్చు — ఇంటింటామాత్రం పాఠకులు తిన్నున్నారా? ఊరి కొక రచయితైనా లేకుండా పోలేదు లతనిదీ ఒకటుపా— ఒక లనుభూతి— ఒక ప్రయోగం.

ఒకనాడు ప్రబంధకర్త నప్తాంకాల నాటక రచయితే మహారచయిత అనిపించుకొ వచ్చు కాని ఈనాటి రచయితలకు కొలతలే మారిపోయాయి అసలు కొలతలే ఎత్తివేశా రంటే సరిపోతుంది ప్లాటలాంటి ఏవ్యవస్థ అక్కర్లేదు అవ్యవస్థగా ప్రాసుకుపోతున్నా అదిరచనై కూర్చుంటుంది జీవితములా కథావస్తువు కొనక్కరలేదు అసలు కథంటూ కూడా వుండనవసరంలేకుండాపోతున్నది 'క్రైమ్ అండ్ ఎనిష్మెంట్' నవల్లో ఐదురోజుల జీవితం 'బిలర్స్ కొరమజోవ్' రచనలో ఏడురోజుల జీవితం, 'యులిసెస్' నవల్లో 24 గంటల జీవితం 'సిస్టర్ డాల్లవే' మూడుగంటలజీవిత నవల ఈ మధ్య ముప్పాళ్ళ రంగనాయకమ్మగారునాడైరీతో ఒక పేపిసీరియల్తో ఒకనాటి దినచర్యను కాలక్రమంగా చిత్రించారు ఒక రాత్రిచూచిన కల్పనావృత్యం ఒక పెద్ద నవలైంది

జీవితంలోని క్షణశక్షణాన్ని, అది మనఃస్థితి కావచ్చు—అనుభూతి కావచ్చు—అధ్యాత్మం కావచ్చు—ఆలోచన కావచ్చు—రచయితలు కథగానో—పెద్ద నవలగానో ప్రవేశపెడుతున్నారు

కాలక్రమం, కాలంవిలువలు జీవితంతోపాటు రచనలోనూ ప్రముఖస్థానం వహిస్తున్నాయి జీవితంతోపాటు రచనలోనూ అంతఃస్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని చూపెడుతున్నారు కథానావ్ రేఖలే మారిపోయిన వనాలి ఇది 'కథ'అనిగట్టిగా చూపెట్టలేకపోతున్నాం కథ కవిత్వంగాకూడా రూపొంది భావుకతనుచూపెడుతున్నది ఈమార్పు ఒక్క వస్తువులోనే కాదు—శైలిలోకూడా అంత స్వేచ్ఛను సంపాదించుకుంది నేటి కథ రెంటి స్వేచ్ఛలా ఒకదాంట్లో ఒకటి చొచ్చుకుపోయి వస్తువుకైలిగాను, శైలి వస్తువుగాను రూపొంది మనలను లికమకపెడుతున్నాయి రెంటిని విభజించి ఏది వస్తువో—ఏదిశైలో చూపెట్ట లేకుండా వున్నాం ఈ మార్పులను పరిస్థితులు తెచ్చిపెట్టాయంటే సరిపోతుంది జీవితానికి రాజకీయం దగ్గరపడ్డట్టుగానే సాహిత్యం కూడా జీవితానికి దగ్గరపడింది. అగ్నిపురాణం, సాహిత్య దర్పణం, సాహిత్యమీమాంసల విర్దేశానుసారంగా రచయిత నరపాలుణ్ణో—ఖలనాయకుణ్ణోలాక్షిణికంగా వర్ణించి పెట్టి, దర్బారు పాగడ్తలు, జమీలు, ఈనాములు సంపాదించుకొనే సాంప్రదాయికయుగం గడచిపోయింది. మధ్య యుగంనాటి శృంగారనాయికలు, ఆ విస్రస్తచిత్రణ ఆ కాటుకకళ్ళు మరుగున పడిపోయి, ప్రేమను నింపుకున్న అశ్రునయనాలు, హత్యల్యాధ్యాయాలు ముందుకు వచ్చాయి. బిడ్డకోసం రాజ్యం కోరిన కైక ఈ నాటి ప్రజాస్వామ్యంలోనూ— మనస్తత్వసాహిత్యంలోనూ ఖలనాయికనుండి ధీరోదాత్తనాయికగా అర్థం యిచ్చింది. మనోవాంఛను ఒదివ్యక్తంచెయ్యడంలో తప్పులేదు. మనసుకు మంచిచెడూ అనే భేదంలేదు అని మనస్తత్వశాస్త్రజ్ఞుడు సిగ్మండ్ ఫ్రాయిడ్ ఒక నూతన అన్వేషణచేసి సాంప్రదాయికంగా వస్తున్న నైతికవిలువలను సమ్మెటతో చితుక గొట్టి రాగద్వేషాల్లో అంతర్వాతంగా ఒకే ఐక్యభావాన్ని చూపెట్టాడు ఆయన సిద్ధాంతం సమాజంమీద ఎనిచేసి సాహిత్యం మీద కూడా ప్రసరించింది అనేకమంది రచయితలు ఆయన భక్తులయ్యారు డి హెచ్. లారెన్సు ఆయన భక్తరచయితల్లో ప్రముఖుడు,

డార్విన్ ఎవల్యూషన్ థీరీ, ఫిజిక్సు—సైకాలజీలు వృద్ధిచెంది ప్రకాశం పొందడంతోనూ, మనసును కూడా ఒక పదార్థంగా కార్యకారణ పద్ధతిలో ప్రయోగశాలలో ప్రవేశపెట్టి దాని స్వరూప నిర్ణయాలు చేయడంతోనూ మూడు ముఖ్యమైన సిద్ధాంతాలు బయటకు వచ్చాయి. మనోవిశ్లేషణ, సంపూర్ణతా వాదం, ఆవరణవాదం— ఈమూడింటిలోనూ మనోవిశ్లేషణసిద్ధాంతం రచయితలను ఎక్కువగా ఆకర్షించింది ఇది ఫ్రాయిడ్ సిద్ధాంతం మనసుకు చేతన, ఉపచేతన, అచేతనలవస్థలు, వీటికి మధ్య మధ్య అడ్డుగోడలులాంటి పొరలు వున్నాయి, వాటిని తొలగించి మూడింటిమధ్యాబాంధవ్యాన్ని సుస్థిరంచెయ్యడంతో మానవుడు సుఖపడతాడని—అది లేకనే మనసు సదా ఘర్షణలో ఏడి జీవితం క్షీణిస్తున్నదని సోదాహరణంగాచెప్పాడు మనసు నీట మునిగిన వస్తువులా కీ వంతులు అచేతనంలోనే వుంటుందని—మానవాభిప్రాయాలకు మూల ప్రేరణ అచేతనేనని—అది నిద్రావస్థలో వుంటుందని—కనిపిస్తున్న జాగ్రదవస్థ ఈ నిద్రావస్థనుండే ఉపచేతనను దాటి వస్తున్నదని ప్రయోగాత్మకంగా చూపెట్టాడు ఫ్రాయిడ్

''సమాజం నిందార్హము, అప్రవరము, నిరాకరణీయము, అవాంఛనీయము అంటున్న భావాలను ఉపచేతన గుమ్మం దాటనివ్వకుండా సెన్సార్ చేస్తూ ద్వారంబంద్ చేస్తుంది ఆ భావాలు అవాంఛ దమనావస్థలోనే పడిపోవడంతో చేతన—అచేతనావస్థలు ఘర్షణపడడం, తద్వారా జీవితంక్షణిగ్రాలం కావడం జరుగుతున్నది మానవుడు ఆణుచుకున్న కోర్కెలు—స్వప్నావస్థలో రూపం ధరించి బాహ్యంగా పొందని ఆనంద మునను స్వప్నంలో అందిస్తున్నాయి మానవుణ్ణి పూర్తిగా అర్థంచేసుకోడానికి స్వప్నాధ్యయనం చెయ్యాలి''అంటూ నిర్ణయగా నాటంగా చెపుతాడు మనస్తత్వశాస్త్రజ్ఞుడు సిగ్మండ్ ఫ్రాయిడ్

మనసును అధ్యయనంచేయ్యడం మనకి భారతదేశానికి ... కొత్త ... కాదు వేదకాలం

(మిగతా 9 వ పేజీలో)

రుద్రాక్షరి :

యజ్ఞశాల

అభివృద్ధి సాగేటి నేల
అయినది మహాయజ్ఞశాల -
సౌభాగ్యసిద్ధి పలకాలు
సరేధా నేటి యాగాలు -
శుభయోగమును చెరపగోరి,
సౌహార్దపు హద్దులను మీరి -
సభరూడై ను త్తరపు కోన
చైనాసురుని కుటిలసేన -

ఖ్యాత భారతమూర్తి మాప
కతలల్లె నచ్చెరువు దోప -
నీతిని యమా లుజ్జగించె,
ఘాతుకమునకె యిచ్చగించె -
కైతవము తెల్లమగునరికి,
కినిసి నేస్తముమీది కురికి -
జాతికట్టుకు పిలుపుతేది
చేసె నక్టోబరు యిరువది -

శ్వేతగిరిపై నెత్రుటేటాలు
విశ్వమిత్రునికే సవాలు -
విథాకున దేశదేశాలు
వేసుకొనె ముక్కుపై వ్రేలు -
పోతరించిన యుద్ధవాది,
రోతగొలిపె జగద్విరోధి -
భీతిలేని వితండవాది,
బెడిదము నెపుడా ఏని వ్యాధి -

సంఘటితజాతి యని చాటు.
చెడుబుద్ధి కది చెప్పువ్రేటు -
లొంగుబా టెరుగదని చాటు.
దొంగపోటుకు భంగపాటు -
సింగంపు కొదమలని చాటు,
సీమాంతములు వేగ దాటు -
సంగాత మెక్కుడని చాటు,
సంగర మ్మగు సిగ్గుచేటు -

చేర్పు పడమరయె చెదోడు,
ఊర్పు స్వేచ్ఛ మన కేనాడు,
తూర్పు మనకియ్యె వాదోడు -
తురుపు సహజీవనము నేడు -
తీర్పుచెప్పంగ పుయిలోడు
తాటస్థ్యమును మనకె తోడు -
ఓర్పు మనకుండె నైదోడు.
ఉద్ధతుం డెటుల రానోడు -

ఆసేతు శీతనగ ధాత్రి
అవును సస్యసుషమ సుగాత్రి-
ఆసేతు శీతనగ ధాత్రి
అవును విద్యున్మయ సునేత్రి -
ఆసేతు శీతనగ ధాత్రి
అవును తప్పక సౌఖ్యదాత్రి -
ఆసేతు శీతనగ ధాత్రి
అవని నిల్చును సౌమ్యమైత్రి

—నళిని



ఉత్పత్తిచేయువారు -
బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది

గ్రంథములలో భగవద్గీత: పండుగలలో దీపావళి

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

ఆధ్యాత్మికగ్రంథాలు మనకు కొల్లలు కొల్లలుగా ఉన్నవి ఇవన్నీ ఒక ఎత్తు భగవద్గీత ఒక ఎత్తు దాని విశిష్టత మరి దేనికీలేదు. జ్ఞానోపదేశంచేసే పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. భారతంలో ఎన్నో ఘట్టాలలో జ్ఞానోపదేశం చేయబడివుంది ఇదేకాక శివపురాణము, విష్ణు పురాణము, స్కాందము మొదలగు పురాణాలలో కూడా ఉపదేశములు విస్తారంగా కనిపిస్తున్నవి. వీనితోబాటు ఆగమములున్నవి ఉపనిషత్తులున్నవి అయినప్పటికీ ఇతిహాసంలోఒకభాగమైన భగవద్గీతకుమాత్రం అసామాన్యగౌరవం చిరస్థాయిగా ఉంది దీనికి కారణమేమి?

ఇతిహాసపురాణములకంటె స్మృతులకు అధిక ప్రాధాన్యత ఉంటున్నది స్మృతులకంటే శ్రుతులకు మరింత ప్రాధాన్యత వీనిసన్నిటినీ ఒక వంకకునెట్టి, భగవద్గీత ఒక మహోన్నతస్థానాన్ని ఆక్రమించినది దీనికికారణమేమి?

తక్కిన వానికంటె భగవద్గీతకు అధిక ప్రమాణ మున్నదా? అనిప్రశ్నిస్తే, ఇతిహాస పురాణములకు ఏమాత్రము ప్రమాణ మున్నదో ఆమాత్రమేభగవద్గీతకున్నూ ఉన్నది. 'లేదు భగవద్గీత ఒకవిశిష్టమైన ఉపదేశగ్రంథము. అందులో జ్ఞానోపదేశం విస్తారంగా చేయబడి ఉంది' అని ఎవరయినా అంటే, భగవద్గీతకు సమానంగానే, ఇతరగ్రంథాలు, శివపురాణము, విష్ణుపురాణము, భారతములోనే ఇతర ఘట్టములూ ఎన్నో ఉన్నాయి వానిలోని ఉపదేశములూ త్రోసివేయదగినవికావు. నిజమే. ఐనప్పటికీ భగవద్గీత, భగవద్గీతే దీని ఖ్యాతి ఉపనిషత్తులకుకూడాలేదు ఎందుచేత?

ఈ కాలంలో దేనికైనా సరే—ప్రచారం జాస్తిగాకావాలి ప్రచారంకోసం కొన్నివారాలే నియుక్తమౌతున్నాయి పోనీభగవద్గీత ప్రఖ్యాతి కోసం మనం ఏమన్నా 'భగవద్గీతా వారం' అని ప్రచారంచేసుకొన్నామాఅంటే అదీలేదు. పైగా దీనిప్రఖ్యాతి నేటిదికాదు ఆదిశంకరుల వారికి పూర్వమే, భగవద్గీతకు ఎన్నోవ్యాఖ్యానాలు తయారయినవి మనదేశమేకాదు భగవద్గీత ఖ్యాతి జావాద్వీపంవరకు ప్రాకినది అదేశీయులూ భగవద్గీతను అనుసరించినారు వారికి తాము అనుసరించేది భగవద్గీత అని తెలుసునో తెలియదో? అది మనదేశపు పుస్తకమని కూడ బహుశా వారెరిగి ఉండరు ఇప్పుడువారు ఇస్లాంమతం అనుసరిస్తూ ఉన్నప్పటికీ విశేషమైన రోజులలో, రామాయణ భారతాది కథా ప్రదర్శనాలను ఏర్పాటుచేసుకొంటున్నారు. మన కంటే, వారికి, అంజనేయుడు, సీత, రాముడు అంటే అధికగౌరవం వారికిన్ని మన భగవద్గీత ఉన్నది ఈ విశిష్టతకు కారణమేమి?

ఈవిషయంగా నేను అప్పుడప్పుడు యోచించేవాడిని. భగవద్గీత ఒకమహత్తరమైన ఉపదేశ గ్రంథం ఈ ఉపదేశంఎట్టిచోటులో జరిగింది? ఉపదేశానికి అనుకూలమైన స్థలం ఉండాలి. అదొక ప్రశాంత స్థానంగా ఉండవలె. ఆచోట కంటకింమైన స్థలరామణీయకత ఉండవలె. ఏ ఆరామమో, ఏ నదీతీరమో, ఉపదేశానికి తగిన చోటు. ఎందుకంటే అక్కడ కావలసిన ప్రశాంతత, రామణీయకత సులభంగా లభిస్తవి. అట్టి చోటులలోనే జ్ఞానోపదేశం గురువుచేయగలడు. శిష్యుడున్నూ గ్రహించగలడు ఇట్టిప్రదేశాలలోనే మహర్షులు శిష్యులకు ఉపదేశము చేస్తున్నట్లు చూస్తున్నాము వలుపురుశిష్యులకు ఉపదేశిస్తున్న భగవత్పాదులవారి చిత్తరువును మనము చూచియే ఉన్నాము ఒక కుటీరం, దూరంలో కొండలు, పచ్చనినేల మధ్యలో గురువు, ఇటూ అటూ నలుగురుశిష్యులు— 'జలరమణీయం, స్థలరమణీయం'—అన్నట్టు ఉంటుంది. ఆదృశ్యమే 'ప్రశాంతంగా ఉంటుంది. ఉపదేశానికి ఎంత అనుకూలమైనచోటు' అని అనిపిస్తుంది. భగవద్గీతోపదేశం దీనికి విరుద్ధంగా, ఉభయ సేనామధ్యంలో, అష్టాదశ అక్షౌహిణులు కలకలంలో జరిగింది ఏక్షణము ఏదిజరుగుతుందో తెలియదు ఎవరు ఉంటారో, ఎవరుపోతారో, విశ్చయంలేదు కానీ చావుకుముందు రెండు నిముషములకాలము లభించినా, ఆస్వల్పకాలంలోనే, జ్ఞానోపలబ్ధినిసాధించి, ఆత్మను పరిశుద్ధి చేసుకోవచ్చు అందుచేతనే 'నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే' అన్నజ్ఞానోపదేశంనడచింది. ఈ కారణంచేత, భగవద్గీతకు ఒక విశిష్టస్థానం చిరకాలంగా ఏర్పడినదని మనం అనుకోవచ్చు. ఆశపూర్తిగా అంతరించి పోయినపుడు, ప్రాణములు ఉంటవో పోతవో, అన్న నిశ్చయంలేనపుడు, దేహముపై ధ్యాసపోయినపుడు, అహంకార మమకారములు నశించి పోయినపుడు గీత ఉత్పన్నమైంది దానిచేతనే దానికంతఖ్యాతి వచ్చింది.

పండుగలలో దీపావళిని తీసుకొందాము. దీపావళి భగవద్గీతకు అన్నగారని చెప్పవలె. ఉపదేశగ్రంథములలో భగవద్గీతకెట్టిఖ్యాతియో, పండుగలలో దీపావళికట్టి ప్రఖ్యాతి ఏర్పడి ఉన్నది. పండుగలు ఎన్నో ఉన్నాయి. కొన్నిటికి దక్షిణదేశంలో ప్రాధాన్యత. మరికొన్నిటికి ఉత్తరదేశంలో ప్రాధాన్యత. మలయాళీలకు 'ఓణం' గొప్ప అయితే, ఔత్తరాహులకు హోళి ఎక్కువ. ఒకజాతి చేసుకొనే పండుగ మరొక జాతి చేసుకోదు. కానీ ఈ దీపావళిని మాత్రం అందరూ కలిసి, దేశవర్ణవ్యవస్థ లేకుండా, ఆబాల వృద్ధులూ సంతోషంగా, జరుపుకొంటారు. ఇతరదేశములనుండి వచ్చినవారుకాక, మనదేశంలోనే ఉండే బౌద్ధ జైనులూ ఈ పండుగను పాటిస్తారు. మన దేశమంతా, సేతుశీతనగ పర్యంతం, దీనిని జరుపుకోవడం మనం గమనించవచ్చు. మనవైపు బాణాసంచా, పటాసులు, మందుసామానులు, కాలుస్తుంటాము. కానీ ఔత్తరాహులు వీనితోబాటు దీపావళినీ—వరుసగా ప్రమిదలలో చమురుపోసి జ్యోతులను వెలిగించడం—ఏర్పాటుచేస్తారు. దానినిచూచియే మఠములో, నేనుఅదేవిధంగా, జ్యోతులను దండిగా వెలిగించమని, ఇరవై మూడేళ్ళగా చెప్తుతున్నాను. ఔత్తరాహులకు కార్తికమాసం పౌర్ణమికి మరుసటిరోజు ఈ పండుగ. ఎట్లున్నా ఉత్తరాది వాళ్ళకైతేనేమి, దక్షిణాదివాళ్ళకైతే నేమి దీపావళి ఒకరోజునసే. ఎన్నోపండుగలూ, కర్మలూ ఉన్నా, తక్కినవానికిలేని ఖ్యాతి ఈ దీపావళికెందుకు ఏర్పడింది?

ప్రస్తుతము అస్సాం అనబడే దేశంలో, ప్రాగ్జ్యోతిషమనే నగరంలో, భౌముడనే రాజు పాలించేవాడు. అతనికే నరకాసురుడని పేరు. అతడు స్త్రీలను చెరబట్టి సాధువులను హింసించేవాడు. అతడు తపస్వియే. కానీ తామవరములను తపస్సుకు ప్రతిఫలంగాపొంది, ప్రజాహింస చేస్తుండేవాడు. వాడు చేస్తుండిన లోక హింస చెప్పరానిది. అతడు అజేయుడు. అభేద్యమైన దుర్గములలో ఉండేవాడు. అందుచేత వాని సంహారానికి భగవంతుడే అవతరించవలసి వచ్చింది. అవతరించి, వానిని యుక్తిగా సంహారముచేసినాడు. వాని సంహార కాలంలో వాని తల్లి భగవానుని ప్రార్థించినదట.

స్త్రీలకు పుత్రశోకముకంటే గొప్పశోకం వేరేలేదు. భర్త చనిపోతే, మన కుసుమక్షిణ పోయినదే, మన సౌకర్యాన్ని చూచేవారెవరు? సుమంగలిగాఉన్న నాకు ఈ హేయమైన వైధవ్యం ప్రాప్తించినదేయని స్త్రీలు అధికంగా దుఃఖించవచ్చును. ఈదుఃఖంలో కొంతస్వార్థం కనపడుతున్నది. కాని పుత్రుని విషయం వేరు. పుత్రుడి ప్రాయము చనిపోయేటపుడు ఎంతెంత అధికమో, మాతృదుఃఖమూ దానికి తగినట్లే, అధికమౌతూ ఉంటుంది. నరకుడు లోకాన్ని ఏకచ్ఛత్రంగా పాలించిన ప్రభువు. అట్టికొడుకు భగవానుని చేత హతుడైగతించినాడు. కానీ నరకుని తల్లి లోకానికి విరుద్ధంగా పుత్రశోకం పొందకుండా, భగవంతుని చేతులలో చచ్చిన తన కుమారుని మరణానికి దుఃఖించడానికి బదులు సంతోషించింది. తన కొమరునికి భగవద్దర్శనం కల్గింది. ఎంత అదృష్టంవుంటే, ఎంత తపస్సు చేస్తే ఆ భాగ్యం లభిస్తుంది? 'నా పుత్రుడు చనిపోతే పోనీ. నాకు పుత్రశోకం కల్గినా ఫరవాలేదు. లోకులకు ఏ విధమైన కష్టమూ ఉండరాదు. నాకొమారుడు చనిపోయిన రోజు లోకులకు పండుగగా ఉండనీ. ఆ రోజు వాళ్ళు అభ్యంగనం చేసుకొని కొత్త బట్టలను కట్టుకొని, విందు భోజనములను ఆరగించి, సంతోషంగా ఉండనీ'—అని ఆతల్లి, భగవానుని ప్రార్థించినదట. అవసాన సమయంలో భగవద్దర్శనం మూలంగా కల్గిన జ్ఞానంతో, నరకాసురుడే ఈ విధంగా తనస్మృతిచిహ్నంగా ప్రజలు పండుగను చేసుకోనీ, యని భగవంతుని ప్రార్థించినట్టున్నూ ప్రతీతి కద్దు.

ఆ రోజు ఎవరెవరు అభ్యంగన స్నానంచేస్తారో వారికి గంగాస్నానఫలం మహాలక్ష్మి అనుగ్రహం కలుగవలెనని నరకాసురుడు ప్రార్థించినాడట. ద్వాదశ మాసములలో ఒక్కొక్క మాసమునకున్నూ ఒక్కొక్క పురాణమున్నది. చైత్ర మాహాత్మ్యం, వైశాఖ మాహాత్మ్యం అనిఒక్కొక్కటెనూ ఉద్దేశించి చెప్పబడిన పురాణములున్నవి. వానిలో తులా మాహాత్మ్య మొకటి. అది ముప్పై అధ్యాయముల గ్రంథం.దానిని ముప్పై రోజులూ చదువ వచ్చును. అందులోదీపావళిని గూర్చిన అధ్యాయములో 'తైలేలక్ష్మీః,జలేగంగా' యని వచ్చును. ఆ రోజు గంగానదిలేవి ఏచోటునో నైనాసరే, తలంటుకొని, నేడి నీటిలో స్నానం చేసినవారికి గంగాస్నాన ఫలం కల్గుతుందని చెప్పబడినది. అన్ని ఆశ్రమములవారున్నూ, వైరాగ్యశీలురైన సన్యాసులతో సహా దీపావళి నాడుస్నానం చేయవలెనని తులా పురాణముచెప్పుతున్నది.

ఈ పండుగ వెనుక, పుత్రశోకం కల్గినా లోక క్షేమంకాంక్షించిన ఒకతల్లి ప్రార్థన ఉన్నది. ఇంతకంటె చిత్తశుద్ధిని మనం వేరే ఎక్కడ చూడగలం? మనమైతే ఈ విధంగా ప్రార్థించి ఉండే వాళ్ళమా? నా కొడుకు చనిపోయినా బాధలేదు. లోకం క్షేమంగా ఉండాలి. అన్న కోరికలో ఎంతటి మహత్తర త్యాగముంది? ఏదో పుక్కిటి పురాణమని త్రోసివేయకుండా తరతరాలుగా ఈ పండుగను చేసుకొంటూ ఉన్నాము. మధ్యలో ఆపివేయుబడక పెద్దల నుండి సంక్రమించిన దీపండుగ. దీనిని అనుసరించినందువల్ల, మనకు కల్గే ఆత్మలాభమేమి? ఏ విషయాన్నైనా స్థూలంగా పరిశీలిస్తే చాలదు. సూక్ష్మాన్ని కూడా మనం తరచి చూడవలె.

మనకు ఎన్నో ఆపదలూ, కష్టాలూ కలుగుతూ ఉంటవి. ఎన్నో పొరబాట్లుచేస్తుంటాము. దానికి తగినట్లేదుఃఖాన్నీ అనుభవిస్తుంటాము. 'మనం తప్పు చేసినాము. దానికి తగిన ప్రతిఫలం అనుభవిస్తున్నాం'అని ఒక్కొక్కప్పుడు మనకే తోస్తూఉంటుంది. ఇంకొకొన్ని దుఃఖాలు, కష్టాలూ మనలనుచుట్టుకొన్నప్పుడు, 'అయ్యో—నేనే పాపమూ ఎరుగనే? నా కెందుకీ కష్టం, దేని కీబాధ?'అనీ అనుకొంటాం. కారణం తెలుసుకొన్నపుడు మనలను మనమే ఓదార్చుకొంటాము. కారణం తెలియనప్పుడు మనకు మరింత దుఃఖం కల్గుతుంది. ఐతే అన్ని కార్యాలయాలకున్నూ మనకు కారణం తెలిసియే తీర వలెనన్న నియమమూఏమి?కారణం తెలియని కష్టాలూ ఎన్నో కలుగవచ్చు. కారణం తెలిసినవీ కలుగవచ్చు. ఏది ఎట్లున్నా మనకు కలుగ వలసిన కష్టం కలిగే తీరుతుంది. కలుగ వలసిన దుఃఖం కలుగుతూనే ఉంటుంది. మనం కష్టపడుతున్నాం కదా ఇతరులూ దుఃఖించనీ, లోకమూ కష్టపడనీ అన్న మనోభావం మనకు ఉండరాదు. 'మనకు బాధ కల్గినా ఫరవాలేదు. లోకం క్షేమంగా ఉండాలి' అన్న నీతిని దీపావళి బోధిస్తుంది.

మానవులముగా పుట్టినాము. దాని వలన మనకు కష్టములే సంప్రాప్తమౌతూఉంటవి. సుఖం ఎప్పుడో ఒకప్పుడు లేశమాత్రంగా చూస్తుంటాము. పై పదవులలో ఉన్న వారికి కష్టాలు తక్కువ అనిఅనుకోరాదు. పదవి పైకి పోయేకొద్దీ కష్టమూ అధికమే. మేడ మీదనుండి క్రింద పడితే ప్రాణానికే అపద. అరుగుమీదనుండ క్రిందకు జారితే ఏదో చిన్న గాయం మాత్రంకావచ్చు. ప్రతివారి జీవితంలోనూదుఃఖం అంతర్వాహికలా ఉండనేఉంటుంది. మన దుఃఖాన్నే మనం గొప్పచేసుకోరాదు. మన కష్టం నిజంగానే దుర్భరంగా ఉండవచ్చు. కానీ మన బాధలను మనం సహించుకొని లోకక్షేమం కాంక్షిస్తూ పాటుపడాలి. ఈ జ్ఞానం అందరికీ కలుగవలెనే అనే ఉపదేశగ్రంథములలో గీతకెంత ప్రఖ్యాతికలదో, పండుగలలో అట్టిప్రఖ్యాతి కల దీపావళి మనకు సూచిస్తుంది.

ఇంతే కాదు. ఈ కథలో మరొక్క సత్యముంది. కొందరు భక్తితో ఉపాసిస్తారు. తపస్సు చేస్తారు. భగవత్సాన్నిధ్యాన్ని పొందుతారు. కొందరు అక్రమాలు చేస్తారు. అన్యాయాలు చేస్తారు. భగవద్ద్వేషణ చేస్తారు. వారిని సంహారంచేయడానికోసం భగవంతుడు అవతరిస్తాడు. సంహార వ్యాజంతో తన దర్శనాన్ని ఇచ్చి వారికి పాపవిముక్తి చేసి, మోక్షాన్ని అనుగ్రహిస్తాడనీ దీనివల్ల మనం తెలుసుకొంటున్నాము. కంస, రావణ, శిశుపాలాదులు ద్వేషభావంతో భగవత్సాయుజ్యాన్ని పొందినవారు.

భవభూతి ఒక గొప్పకవి. భవుడనగా ఈశ్వరుడు. భూతియనగా విభూతి. భవభూతి, విభూతిని పూసుకొని సదా శివస్మరణచేస్తూ ఉండిన పరమభక్తుడు. ఆయన ఉత్తరరామ చరిత్ర అనే ఒక నాటకాన్ని రచించినాడు. ఆ నాటకములో రాముడు కథానాయకుడు. శంబుకుడనే వాడొక శూద్రుడు. ఇతడు తన వర్ణాశ్రమ ధర్మానికి విరోధమైన ఒక కార్యాన్ని చేశాడు. ఆకార్యం తపస్సు. ఆకారణంచేత రామరాజ్యంలో ఒకశిశువు అకాలమరణం చెందినదని తలచి, శంబుకుని వధించడానికి శ్రీరాముడు సన్నద్ధుడై వెళ్ళుతాడు. కృపాణపాణియైన రాముడు చెప్పుతున్నాడు.

రే హస్త దక్షిణ మృతస్య శిశో ర్ద్విజస్య
జీవాతవే విసృజ శూద్రమునౌ కృపాణం
రామస్య బాహు రసి దుర్భరగర్భఖిన్న
సీతా వివాసనపటోః కరుణా కుతస్తే?

కరవాలమునుబూనిన దక్షిణహస్తాన్ని సంబోధిస్తూ శ్రీరాముడు అడుగుతున్నాడు ''ఓ హస్తమా! ఈతడుచేసిన తప్పేమిటి? అదివధార్హమేనా? నీకు ఏమాత్రమైన దయ ఉన్నదా? జాలి ఉన్నదా? ఏ జోక్యమూ లేకుండా ఒకమూల తపస్సుచేసుకొంటున్న ఈ మునిని నీవుచంపడానికి పాల్పడినావుకదా! చంపు. చంపు. నీవు రాముని చేతివికదా? రామునిచేతికి కరుణ అనే దొకటి ఉన్నదా? పూర్ణగర్భిణి ఐన సీతను ఎవడో చాకలి దూషించినాడన్న నేరానికి అణుమాత్రమైనా జాలిలేక అంతఃపురంనుండి అరణ్యానికి పంపిన చేయికదా! నీకు ఏమి కరుణ ఉంటుంది? వర్ణాశ్రమధర్మానికి విరుద్ధంగా నడచుకొన్నా డనే కదా ఈతనిని వధింపబోతున్నావు? ఇతడు ఏ పాపమూ ఎరుగడుకదా. ఊఁ. చంపు. చంపు.''

శంబుకుడు రాముని చూస్తాడు. ''రామా! నేను తపస్సుచేశానేకదా నీవు చంపడానికి వచ్చినావు. నీవువచ్చిన పనిని సాగించు. కానీ నేనుచేసిన ఏది మాత్రం తప్పు అని చెప్పవద్దు. దేన్ని లక్షించి ఇంతకాలం తపస్సుచేసినానో, అది నాకు లభించింది. నేను తప్పుచేసినందుచే నాకు నీదర్శన భాగ్యం లభించి ఉండేదేనా? నాతపస్సు నీదర్శనం కోసం. అది లభించింది. ఇక నాతపస్సు తప్పని ఎట్లా ఔతుంది? అందరూ నీదర్శనాన్ని అభిలషించేకదా తపోనిరతులౌతున్నారు? ఆ భాగ్యం నాకు అనాయాసంగా కల్గింది'' అని రామునితో చెప్పుతాడు.

ఇట్లు భగవంతుడు అపరాధినీ అనుగ్రహిస్తున్నాడు. ఆరాధకులనూ అనుగ్రహిస్తున్నాడు. తపస్సుచేసేవారికి, వేలకొలది సంవత్సరాలుశ్రమించినా భగవత్ జ్ఞానము కలగటములేదు.కానీ భగవానుని ద్వేషిస్తున్నవాడికి, దూషిస్తున్నవాడికి, భగవచ్చింతన అవిరామంగా ఉంటూ ఉంటుంది. 'దేవుడులేడు,దేవుడులేడు'అని దేవుణ్నిస్మరిస్తూనే ఉంటాడు. అందుచేతనే భక్తుడికంటె ద్వేషికి భగవద్దర్శనం శీఘ్రంగా కల్గుతుందని చెప్పుతుంటారు.

కొందరికి ద్వేషకారణంగానూ కాక భక్తి కారణంగానూ కాక, భగవద్దర్శనం కల్గుతుంటుంది. అట్టి సన్నివేశం పద్మపాదులజీవితంలోచూడగలం. పద్మపాదులు నరసింహమంత్రాన్ని ఉపదేశంపొంది, పురశ్చరణకోసం, అహోబలక్షేత్రానికి వెళ్ళి, అక్కడ అడవిలో జపానికికూర్చున్నారట. ఒక ఆటవికుడు ఆయనను సమీపించి ఎందుకోసం వచ్చారనీ, తాను ఏదైనా చేయగలది ఉన్నదాయని పరామర్శించినాడట. తానునరసింహునిఅన్వేషిస్తూ, ఆ వనంలోకి వచ్చినట్లు పద్మపాదులు చెప్పినారు. అట్టి మృగంలేదని ఆటవికుడు అన్నాడు.ఉందని పద్మపాదులు. ధ్యాన శ్లోకంలో ఉన్న వర్ణనను ఆయన ఆటవికునికి చెప్పినారట. అంతటితో, ఆ ఆటవికుడు నరసింహాన్ని అన్వేషించసాగినాడు. మరుసటిరోజు సూర్యాస్తమయంలోగా తాను ఆ మృగాన్ని తెచ్చి పద్మపాదుల ముందు నిలబెట్టెదనని ప్రతిజ్ఞచేసినాడు. ఎంత వెదకినా మృగం కనబడదు. వెదకి వెదకి ప్రతిజ్ఞాసమయం దాపురించేసరికి ప్రాణత్యాగం చేసుకొందామని ఒక చెట్టుకు ఉరి తగిలిస్తాడు. అంతటితో నరసింహుడు ఆటవికునికి ప్రత్యక్షమౌతాడు. తనకోసంతయారుచేసుకొన్న ఉరిత్రాటితోనే నరసింహస్వామిని పద్మపాదుల వద్దకు పిలుచుకొని వెళ్ళుతాడు. ఆటవికుని ధ్యానం రెండు రోజులైనా, గాఢతలో చాల గొప్పది. అందుచేత ఆతనికి స్వామి స్వరూప దర్శనం కల్గింది. పద్మపాదులకు ఇంకా జపసిద్ధి కాలేదు. అందుచేత ఆతనికి శబ్దబ్రహ్మ స్వరూపములో మాత్రం స్వామి గర్జిస్తూ అనుగ్రహించినారు. మరొక సమయంలో తన ఆవేశంతో లోకోత్తరమైన ఉపకారాన్ని చేస్తావని నరసింహస్వామి పద్మపాదులను అనుగ్రహిస్తారు. శ్రీ శంకరులవారిని కాపాలికుడొకడు, సంహరించడానికిపూనుకొన్నప్పుడు వారిని రక్షించే అవకాశంలో పద్మపాదులకు నరసింహస్వామి ఆవేశం కల్గింది. ఆ ఆవేశంలో కాపాలికుని దేహాన్ని ఛిన్నాభిన్నం చేసినారట. ఇందరి ఆటవికునికి,పద్మపాదుల మాటలలోఒక గొప్ప విశ్వాసంకల్గింది. ఆ విశ్వాసంతో తాను చూడని నరసింహాన్ని వర్ణన ప్రకారం వెదుకుతూ, ఒక్కటే ఏకాగ్రతతో ఎంతోకాలానికి లభించని ధ్యానసిద్ధిని పొందినాడు. ఆ అన్వేషణలో రాగమూ లేదు, భక్తీ లేదూ, ద్వేషమూలేదు.ఒక్కవిశ్వాసమూ,ఉపకారచింతనా మాత్రమే. నరసింహము ఉన్నదని విశ్వసించినాడు. ఆ సత్యం కోసం అన్వేషించినాడు. సత్యాన్వేషణే ఆతనికి ధ్యేయమైంది. దాని కోసం తన ప్రాణాలను కూడా ఒడ్డటానికి సిద్ధపడినాడు. అందుచేతనే ఆతనికి భగవద్దర్శనం కల్గింది.

భక్తికంటె ద్వేషము పెద్దది. దానికంటె లక్ష్యమూ సత్యమూ గొప్పది. సత్యముయొక్కటే లక్ష్యంగాఉంచుకొని దానిని ప్రాణానికంటే గొప్పదిగా భావిస్తూ, దానినీ ఈశ్వరార్పణచేస్తే ఈశ్వరానుగ్రహం అతి శీఘ్రంగా కల్గుతుందనేటందుకు పై చెప్పినది నిదర్శనం.

మన సుఖదుఃఖాలు మనతో ఉంటవి.వాటిని పెద్దగా తలచి, వానితోనే సతమతమౌతూ కూర్చోకుండా, మనవల్ల ఈ లోకానికి ఏమాత్రమైనా సుఖం కలుగనీ అన్న భావన ఉంటే, ఆ భావన రూఢికావాలని మనం ప్రార్థించగల్గితే అది ఎంతో విశేషం. దీపావళివంటి పండుగలవల్ల మనం తెలుసుకోవలసిన పాఠం ఇదే. మన కష్టాలను ఒక వంకకు నెట్టి,మన దుఃఖములను లెక్కించకుండా లోకక్షేమంకోసంపాటుపడుదమని మనం సర్వకాలములలోనూ పరమేశ్వరుని ప్రార్థింతుము కాక.

—— వి శా ఖ

ఖగోళవిజ్ఞానవిశేషాలు

(5 వ పేజీ తరువాయి)

నిరూపించారు. ప్రత్యక్ష ప్రమాణం లేనిదే ఆయన దేనిని నమ్మరు, సాధకుని మనోతీవ్రతను బట్టి అవిగ్రహంలోనించిగానీ,ఆమంత్రంలోనుంచి గాని ఉపాసనాశక్తి వెలువడును. ఇప్పుడు జడంలోనుంచి సజీవమైన ప్రాణం వచ్చిందని మన శాస్త్రజ్ఞులు అంటున్నారుగదా— మన మనస్సు, గుండె పనిచేసినప్పుడు కొంత విద్యుత్తు వెలువడుతున్నదికదా, మన దుర్గుణాలు అన్నీ పారద్రోలి, మన అపారమైన మనశ్శక్తి అంత యేకోన్ముఖంచేసినప్పుడు సృష్టిరహస్యం ఎందుకర్థం అవదు? ఆ ఇంకా ఆయన ''రాజయోగములో మనవాళ్ళు చెప్పిన యమ నియమాది అష్టాంగాలు అభ్యసించి యోగమార్గం అవలంబించండి, తీవ్రమైన పట్టుదలతో అపుడు వారు చెప్పిన ఫలితం కలిగిందో లేదో తెలిసికొనండి, పూరికే నేను చెప్పినా గ్రంథాలు చెప్పినా నమ్మవద్దు. ఆచరించి సత్యం తెలిసికొండి అన్నారు.

ఇంక మళ్ళీ మన ఖగోళ విషయాలకి వద్దాము. ఇంకా యీ గ్రంథంలో భారత, భాగవతకథలకి ఖగోళవీధితో సరిపడేటట్లు పోల్చారు. ముఖ్యమైన ఒకటి రెండు విషయాలు చెపుతాను. స్వాతీ నక్షత్రానికి తూర్పున శేషుని ఆకారముతో ఒప్పారు చుక్కలు ఉన్నవి. ఈ చుక్కలను మనవారు క్షీరసాగరమని పాశ్చాత్యులు 'మిల్కీవే' అని అంటారు. యిక్కడ నక్షత్రాలు పరిశీలించిన విష్ణుమూర్తి శేషతల్పమున పవళించినట్టి రూపున కాన్పించును. మరియు యీ విష్ణు నక్షత్రముయొక్క బొడ్డునుండి మరియొక కమలరూపముగల ధవళదృశ్యము కన్పడును. పాశ్చాత్యులు అక్కడ చుక్కల గుంపుకు వీణామండల మని పేరిడిరి. దానిలో 'ఎప్సిలాన్' అను చుక్కగలదు. దానిని సూక్ష్మదర్శినితో పరిశీలించినచో అది నాల్గు చుక్కలుగా గోచరించును. ఈ నాలుగు చుక్కలు బ్రహ్మ నాలుగుముఖములని మనవారు తెలిపిరి. బ్రహ్మముఖ మాత్రముంచి సరస్వతి వీణాపాణియై యున్నదన్నారు. భూగోళానికి ఎన్నో వెలుగు సంవత్సరముల దూరమున నున్న యీ సరస్వతీ వీణామండల ప్రాంతము నుండి వచ్చు ఒకానొక ఝుంకారరొద (''కాస్మిక్ హిసెస్) జాన్స్కీ, షార్కు మొదలైన శాస్త్రజ్ఞులు పరిశోధనచేసి తుదకు యీ విశ్వానికంతకూ శబ్దవ్యాప్తి స్థానము యీ వీణామండలమున కలదని సిద్ధాంతీకరించిరి. మన పండుగలలో యింకొకటయిన భాద్రపద శుక్ల చవితి వినాయకుని పండుగగదా! చవితినాటి సూర్యోదయానికిముందు వినాయక నక్షత్రాలు ఉదయిస్తాయి. ''ప్రాత ర్యా వాణా ప్రథమాయు ధ్యజం'' అన్న శ్రుతి ననుసరించియేనాడుసూర్యోదయాత్పూర్వను యే చుక్కలు ఉదయమగునో వాటి అధిదేవతలు పూజింపబడాలి. ప్రతిచుక్కలకి అధిదేవతలు, వారికి వాహనాలు, ధ్వజాలు నక్షత్ర రూపంలో కూడా వుంటాయి. అవే మన భూమిమీద గుళ్ళలో చూపిస్తున్నాము. కనుక అనంతమైన గోళాలలో మనభూమి ఒక అణువు అవుతే మనం యింకా పరమాణువులము. కనుక మనబుద్ధి, మనస్సు ఇంద్రియాల కతీతమైనవి కాదు. మనం సినీమాలలో సూర్యోదస్తమయాలు తప్ప నిత్యజీవితంలో ప్రకృతిని తిలకించడం మర్చిపోయాం. ఒకసారి ఆరుబయట మంచంవేసుకొని ప్రశాంతంగా నభోవీధిని పరికిస్తూవుంటే వజ్రాలగుంపులాంటి ఆ నక్షత్ర సమూహము, వాటికాంతి మనకి చేరడానికి కొన్ని వేల వెలుగు సంవత్సరాలుకూడా పట్టేవి వున్నాయి. అవి చూస్తే మన అల్పత్వం, విశ్వశక్తియొక్క విశిష్టత గోచరిస్తుంది. ఈ గ్రహాలు, నక్షత్రాలు తమ కక్ష్యతప్పకుండా ప్రయాణం చేయడం మళ్ళీ,అన్నీ యేదో లక్ష్యంగా ఒకమార్గానికి పయనించడం చూస్తూవుంటే సృష్టిలో మానవజన్మ ఉత్తమమైనదనుకొన్న మనమే మన ధర్మాన్ని విస్మరిస్తున్నాము.

ఇంకో విశేషము. సూర్యుని సప్తవర్ణాలను మనవాళ్ళు సప్తాశ్వాలక్రింద పోల్చారు. వాటి గమనాన్ని సర్పగమనంక్రింద వక్రగతిని పోల్చారు. ''యేదోఽసౌ దివో యేవ సూర్యస్య రశ్మిస్స, ఏషామస్సునద: కృతంతేభ్య సర్వేభ్యో నమ''అని. మొన్నటిదాకా నవీన శాస్త్రజ్ఞులు సూర్యకిరణాలు ఋజురేఖామాత్రంగా ప్రయాణిస్తాయనుకొన్నారు.సూక్ష్మయంత్రంతోపరిశీలించగా తరంగగమనం అని తేలింది. అది మానవులు ఏమీ తెలియక ఆశ్చర్యంగా అన్నిటిని చూసి భయపడి వ్రాసినవికాదు మనవేదాలు. కొన్నిచోట్ల శాస్త్రవిరుద్ధాలు ఉన్నంతమాత్రాన మన శాస్త్రాలన్నీ తీసివేయడానికి వీలులేదు. ఈ పరమాణుయుగంలో సూత్రాలకు యింకా అవి సరిపోతున్నాయి అంటే వారి మేధాశక్తి మనకు అవగతం అవదు. శరత్కాలంలో అగస్త్య నక్షత్రం ఉదయించిన రోజులలో నీరు విషహారం అవుతుంది. తక్కిన వర్షాకాలములలో కాచి త్రాగవలెననిఆయుర్వేదం చెపుతున్నది. పూర్వం విశల్యకరణి,సంజీవకరణి, మొదలగుగొప్పఔషధులు ఉన్నాయంటే మనం ఆశ్చర్యపడక్కరలేదు. ఇప్పుడు మనం రేడియం, విద్యుచ్ఛక్తి ఉపయోగించి కేన్సరు, కొన్ని వాతనొప్పులు కుదుర్చుటలేదా! అలాగే ఆ ఔషధులలో కూడా ఆయాశక్తులు ఉండవచ్చు. మనకు ఉన్న అరువదినాల్గు విద్యలు పాశ్చాత్యులకు తెనే లేవు. మనవారు మనస్సుమీద శబ్దానికి ఉన్న ప్రభావం ఏనాడో కనిపెట్టేరు. ఇప్పుడు పాశ్చాత్యులు హిప్నాటైజ్ చేస్తున్నారు. ఇంకా వారు ఒకరాగం అభ్యాసంగా దాని లయ తప్పకుండా ప్రసారం చేయడంవల్ల కొన్నియంత్రముల సాయంతో ఆ రాగానికి ఒకరంగు,ఒకరూపు చూసి ఫోటోలు తీసినట్టు చెప్పేరు. సైన్సు, నేటి మనసులానికి దగ్గరగా వస్తుంది. అది మానవ క్షేమానికి ఉపయోగపడినవాడు మన పరిశోధన విజయవంతం అవుతుంది.

'లోకాః సమస్తాః సుఖినో భవంతు.'

చారిత్రక సాహిత్యము: రంగారాయ చరిత్ర

[గత ఆదివారం సంచిక తరువాయి]

హైదరు ఖానుడు దావెర్ల దమ్మన్నను జూచి
ఏలారాడు భవత్ప్రభుం డిటకు రా
డేనిన్ మరిన్ నేలల్డీ
ఖాళీచేసి యుదేచ్చ నేగుమని వీరా
ఖావండుకున్ వ్రాయు నీ
వాలాయంబుగ నప్పు డీ వని జ్వలద్దైవ
శ్వాసరుం డోయనం
జాలా కోపము తోడ మండిపడి
పాశ్చాత్యుండు పల్కెన్ పడిన్.

నేరములేనివారి మము
నిష్ఠురవాక్యము లాడ వీరాకు జ
న్నే రుచిరాంతరంగు డవ
నీధవచంద్రుడు రంగరాయునిం
గారు భవన్నిరీక్షణ ని
కామ మనఃప్రమదంబె కైకొనం
గోరినవా డతండు తమ
కుం గరుణింపగ నర్హు డన్నిటన్.

ఓపికలేక యిట్లు దగు
నోటు భయోక్తులు పల్క వీరు హో
కీపు లికించుకేని పరి
కింపక యస్మదరాతిరాజు లే
మేమి వచించినారో యవ
నేశ్వర వారలు పల్కినట్లుగా
వీా మన సిట్టిదైన దరమే
యెదురాడక మాకు వీాయెడన్.

రాయనిగారివద్ద నన
రాధ మొకించుకయేని లేదు ము
న్నే యిటు వచ్చి మిమ్ము రమ
ణీయగతిం బొడగాంచు యుక్తికిన్
మాయకుడైన యస్మదరి
మానవనాయకు డిందు గల్గుటన్
రాయిటిపుట్టు నన్న విధు
రంబగు బుద్ధిని రాని తక్కగన్.''

బుస్సీ, హైదరుజంగు, విజయరామరాజు తమ సేనలతో బొబ్బిలి సరిహద్దులలో విడిసిరి. రంగారావు హైదరుకడకు రాయబారమంపెను. గాని ఫలము లేకపోయెను. హైదరుఖాను రంగారావును సకుటుంబముగ కోట వెడలిపొమ్మని యాజ్ఞాపించెను. హైదరు బుస్సీతో రంగారావు తిరుగబడెనని పలికి యతనిపైకి బోవ సమర సన్నాహ మొనర్చెను. మరియొకసారి రంగారావు చెలికాని వెంకయ్యద్వారా రాయబార మంపెను. గాని యదియు ప్రయోజనకారి కాకపోయెను.

శత్రుసేనలు బొబ్బిలికోటను ముట్టడించెను. బొబ్బిలి వెలమవీరులు అద్వితీయ శౌర్య ధైర్యోత్సాహములతో యవన పరాసు సేనలతో పోరాడిరి. కాని శత్రువుల తుపాకీల ఫిరంగీల దెబ్బలకు హతులయిరి. అట్లు ప్రయోగింపబడిన ఫిరంగి గుండ్లను కవి యిట్లు వర్ణించినాడు:

సీ. తల్లికోట యగల్చి దారుణోష్మలప్రగుమ్మ
వంకదారుకు డాసి వ్రాలునవియు
ఇనుపతల్పులు ఘణేల్మన దాకి పెరిదికి
రవలిమై వచ్చి నెట్టవియునవియు
ద్వారబంధపుగుమ్మి దూరి యవ్వలికంట
దుప్పి పారగ నొడి దుల్లునవియు
గురిదప్పి పరతెంచి కోటముంగిలి హస్తి
నఖపు దుమ్ములు రేచి నక్కునవియు
నగుచు నొండెడనెడ యీాక నంటి తూగి
బంతులాడిన పగిది గుభాల్గుభాలు
నినద భయదార్భటుల శతఘ్నీ ప్రయుక్త
తాళఫల సన్నిభాయసగోళతతులు (3—58)

శత్రువులను గెలువగలనన్న యాశ సన్నగిల్లుటచే రంగరాయలు తమ యంతఃపుర కాంతలు వైరులపాలబడి మానమును గోల్పోవకుండునట్లు వారినందరను శిశుసహితముగ నిష్కరుణముగ జంపించెను. ఈ మహాదారుణ కృత్య మిట్లు తెలుపబడినది—

చెలికాని వంశ సంభవు,
నలఘుతర స్థైర్యు ననిచె నవరోధవధూ
కుల కంఠనాళ కృంతన
కలనాదారుణవితానకతినత నెరపన్.

ఆతడు నభివకాన రక్షణార్హ ప్రచార
దారుణాకారసాహసౌద్ధత్య మమర
నంతిపురి తేగ మెురసె దిగంతరములు
ధరణి వడవడవడకె భూతలము బెగడె.

కోటలో జరిగిన యీ దారుణ సంఘాత మరణంబునుండి తప్పించి రంగారాయుని రాణి తనకుమారు నెందేని గొనిపోయి రక్షింపుమని దాది కప్పగించెను. బాలునట్లు కొనిపోవు దాదిని సిపాయీలు పట్టుకొని బుస్సీయెదుట నిలుపగా ఆతడు కరుణించి వారిని రక్షించెను. రంగారాయడు రణరంగములో ప్రవేశించి వీరావేశముతో బోరి వీరస్వర్గ మలంకరించెను. రంగారాయుని మరణానంతరము ఆతని తమ్ముడు వెంగళరావు భయంకరముగా శత్రుసైన్యంబుతో సంగర మొనర్చెను.

కణగి పరస్పరంబు సెల
కట్టక పోరుడు ఘోరయుద్ధ మా
ఫణిపతికిన్ వచస్పతికి
భారతికిన్ వశిపోవదెంతయున్
గణుతియొనర్పనైన నది
గన్గాన జొప్పడు తొంటి రామ రా
వణుల రణంబుకన్న కురు
పాండవ యుద్ధముకన్న మిన్నయై.

నబాబే యాతని శౌర్యము నిట్లు మెచ్చుకొనెను—

వేవెర్లగోత్రసంభవు,
లై చెన్నగు వెలమవారి యుద్ధనవశౌర్య
ప్రాచుర్య బలముబోలిన,
దే చాయుం జూడ మవని హిందువులందున్.

ఉభయసేనలలో వేనవేలు హతులయిరి. బుస్సీ యిట్టి కష్టనష్టములు దెచ్చిపెట్టిన హైదరుజంగును నిందించి జీవశేషుని వెంగళరావును మన్నించి రక్షించెను. విజయరామరాజు బొబ్బిలిపురంబునకు బట్టముగట్టుకొన సన్నాహములు జరుపుచుండెను. అప్పుడు రంగారాయల నమ్మినబంటు తాండ్ర పాపయ్య ఆ విజయరామరాజు నిద్రించుచుండగా పైబడి చిత్రవధ గావించెను. బుస్సీ వెలమవీరుల ధైర్య సాహసములకు మెచ్చి కొత్తపల్లిసీమ మున్నగు కొన్ని రాజ్యములు వెంగళరావున కిచ్చెను. వెంగళరావు బొబ్బిలి రాజ్యము సంస్థానములతో కొత్తగా వచ్చిన కొత్తపల్లి సీమను పాలించెను. ఇది రంగారాయ చరిత్ర పద్యకావ్యములోని కథాసారము.

వెంగళరాయుని తర్వాత బుస్సీచే రక్షింపబడిన రంగారావు కుమారుడు చిన్న రంగారావు రాజ్యమునకు వచ్చెనని బొబ్బిలి సంస్థాన చరిత్ర తెల్పుచున్నది. ఈ యుద్ధము 24—1—1757 లో జరిగినట్లు చరిత్రవలన దెలియుచున్నది.

కవి యీ చరిత్రను ప్రబంధముగా వ్రాయ నెంచినవాడుగాన ప్రబంధోచితవర్ణనలు, వృత్తి రీతి గుణాలంకారములు సహృదయ హృదయంగమముగా నిందు సంతరింపబడినవి. ఇందు బొబ్బిలిపురవర్ణన, రాజవర్ణన, కోటవర్ణన, సూర్యోదయ సూర్యాస్తమయాది వర్ణనలు, కృతిముఖమున చక్కని యువతారిక కాననగును. కృతిపతి వంశవర్ణనము ప్రశంసనీయరచన యనుటలో సందియము లేదు.

శ్రీ రావూరి దొరస్వామిశర్మ

నన్నపార్యుండు తిక్కన నాదనర్పు

అని నన్నయ తిక్కన్నలను మాత్రమే పూర్వ కవిస్తుతిలో దేల్కొన్నాడు. ఇతడు కావించిన కుకవినింద సహజముగా నున్నది—

నిబ్బరమైన యక్కరము
నేర్చినవారల పోల్కి వట్టి త
బ్బిబ్బులు వాల గల్గి తమ
భీకర వేష విశేష పుష్టికై
యుబ్బి భ్రమ ల్గొనం గదిసి
యొంటరిపాటున మూఢసన్నిధిన్
డబ్బులు గొట్టు దుష్కవులు
డాయగ నోపుదురే రసజ్ఞులన్.

ఇంద్రునికడకు వచ్చిన నారదవర్ణనము —

సీ. కొమరుగా జుట్టిన కురులగెంపు జడగుంపు
బాలార్క బింబ సంభ్రమమునీన
ఇగురుపూత మిటారి జిగిబూను నెరిమేను
శరద్రభవిభ్రమస్ఫురణ జూప
చక్కని పటికంపు జపసరంపుటాయార
మతితన ఖఫలసంఖ్య నభినయింప
మువ్వన్నెమెకముతో ల్మన్నెపు నడికట్టు
సౌరు శక్రాయుధచ్ఛవిని దెగడ
మహతి నారాయణాత్మకమహితమంత్ర
వర్ణములు సారె బల్కించు వన్నెకాడు
డురము టోరెంపు దాసరి నరసగతుల
నతులవైఖరి మెరయుచున్నట్లరుగుటయును.

భారత యుద్ధ పంచకములో తిక్కన సోమయాజివలె బొబ్బిలియుద్ధకథనమున పారాయణ కవి వీరరసస్ఫోరకముగ సముచితపదగుంఫనముతో వర్ణనా చమత్కారముతో అద్భుతముగ రచన నిర్వహించెను. యుద్ధవర్ణన యంతయు దీర్ఘ సమాసబంధురమై యక్షర రమ్యత నాదరించి మించినది. మచ్చున కొక పద్యము—

రుద్రాదిత్యమరుద్వసుప్రతతి భీ
రూభూత భూరివ్యథా
ముద్రాముద్రితచిత్తతం బొరసి గుం
పుల్గూడె మింటన్ జగ
ద్విద్రావద్రఢిమైక భీకరత మా
విర్భూత ధూమధ్వజో
న్నిద్రోపద్రవకృచ్ఛతఘ్నీ పటలీ
నీరంధ్ర నాదార్భటిన్.

ఇందలి రాయబారములు నాటకీయ సంభాషణ శైలిలో గూర్పబడి తిక్కన రచనను స్మరణకు దెచ్చుచున్నవి.

గ్రంథమందంతటను భారత కథావిషయోపమానములు చాల గలవు—

''సంశప్తకకోటిపై దొడరసాగిన క్రీడి.

త్రిగర్తసైన్యము లనం గనుపట్టెడు నిబ్బులావళుల్.

జరిగె నభిమన్యు యుద్ధావసర సముద్ధ వీర రససంహతావేక వీరసరణి.

దుశ్శాసను నోహటింపదగు సాహసవంతుడు భీమసేనుడు.

పద్మవ్యూహం బభిమన్యు డేడ్తెర విభేద ప్రౌఢిమై చొచ్చినట్లు.

(మిగతా 9 వ కాలంలో)

నారసింహ లేహ్యం

ప్రశస్తమయినది — మేహము, నిక్కాక విసర్జనమును హరించి వీర్యవృద్ధిని, బలము రక్తవృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

SIM-SIM PADLOCK

బలిష్ఠతకు & భద్రతకు



ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
9, ఒక్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ -20

INTERADS

ప్రశస్తమైన బహుమన్నికైన లాంపుగ మీరు బెంగాల్ లాంపుమీద ఆధారపడవచ్చును.



ఆంధ్రప్రదేశ్ కి సోల్ ఏజంటు
జి ఏ పరశురాం అండ్ కంపెనీ,
తిలకరోడ్డు, హైదరాబాద్

స్పెషల్ కేమెల్ ఇంక్



కేమ్లిన్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి 16 : కలకత్తా



ఓవోమాల్ట్

పుష్టినిచ్చే ఆరోగ్యకర ఆహార పానీయము

ఇదే సరికొత్త ఓవోమాల్ట్-పుష్టినిచ్చే రుచికరమైన పానీయం. బలవర్ధక వస్తువులో సారం. రోజంతా పనిచేసిన తరువాత కలిగేనీరసాన్ని పోగొట్టి మరింత సత్తువ చేకూరుస్తుంది. విటమిన్లు సమృద్ధిగా వున్నందువల్లా, ఇట్టే జీర్ణించుకోగల విధంగా 'ప్రి-డైజెస్ట్' చేసినందువల్లా, అలసిపడి లేచినవారు సత్వరంగా కోలుకోడానికి సంజీవినిలా పనిచేస్తుంది. ఓవోమాల్ట్ మీకు ఉల్లాసాన్ని శక్తిని ప్రసాదిస్తుంది.

ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్
87, గోడౌన్ వీధి, మద్రాసు-1 : తణుకు రోడ్, తాడేపల్లిగూడెం ఆంధ్రప్రదేశ్

నోపిన్ అమోఘంగా పనిచేసే పెయిన్ బామ్
సరిగ్గా వాడి సత్ఫలితాలు పొందండి

- నోపిన్ చక్కటి వెచ్చదనం కలిగి నొప్పిని యిట్టే పోగొట్టుతుంది — చెమటపట్టి చీకాకుగా, బాధగా వుండదు తేడా కనిపెట్టండి
- నోపిన్ వల్ల చర్మం పొక్కు లెక్కడు చిటచిట దురద వుండదు మందు అలవాటేమీ అవదు
- నోపిన్ లోని ఓషధులు ప్రఖ్యాత వైద్యులు, శాస్త్రవేత్తలు పరిశోధించి చేర్చినవి. సీల్డ్ ట్యూబులలో వున్నందున ఎప్పుడూ తాజాగానే వుంటుంది.



కోటానుకోట్లు వాడుక చేశారు, నొప్పులకు, బాధలకు బెణుకులకు కండరపు నొప్పులకు నడుం నొప్పికి తుంటి నొప్పికి రొమ్ము పడిశానికి (జలుబు) అమోఘంగా పనిచేస్తుంది.

ఎల్లప్పుడూ ఒక ట్యూబు నోపిన్ ను అందుబాటులో వుంచుకోండి.

నోపిన్ పెయిన్ బామ్

ది కలకత్తా కెమికల్ కం. లిమిటెడ్, కలకత్తా—29.

స్థానిక అమ్మకముల ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

ఎడమనుంచి: శ్రీ కల్లూరి సుబ్బారావు(భారత్ సేవక్ సమాజ్), శ్రీ పప్పూరి రామాచార్యులు (సంపాదకుడు:'సాధన'), శ్రీ జె.సి.నాగిరెడ్డి, ఎం.పి.(చైర్మన్,జిల్లాపరిషత్), శ్రీ జి.వెంకటరెడ్డి (ప్రెసిడెంట్, జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బాంక్), శ్రీ ఎ-చిదంబరరెడ్డి (చైర్మన్, రూరల్ ప్రాజెక్ట్స్ స్కీము), శ్రీ కె. వేమారెడ్డి (పబ్లిక్ ప్రాసిక్యూటర్), శ్రీ శిరిపి ఆంజనేయులు (గ్రంథకర్త)

నిన్నా - నేడూ: 9

అనంతపురంలో జరిగిన అభ్యుదయ మెంత?

అనంతపురం ఇంతకూ మారిపోయిందా?

ఏం మారింది?

ఎలా మారింది?

ఇరవై రెండురోజులు వీథివీథిగా వాడా హనాటమీదా నడకతోనూడా ఆ మూలనుంచి ఈ మూలదాకా ఈ మూలనుంచి ఆ మూలదాకా తిరిగిన తర్వాత చెప్పగలగాలి ఎవరి?

తిరగడమేనా? ఎంతమంది ప్రముఖులతోనో అనూ విషయాలపై చర్చించాను మామూలు జనంతో అనేకరంగాలకు చెందినవారితో మాట్లాడాను.

ఎన్నో ప్రజాహితసంస్థలనూ, విద్యాసంస్థలనూ, పారిశ్రామికాది సంస్థలనూ సందర్శించాను.

ఎన్నో శిల్పాలు చూచాను ఎన్నో ఆలయాలు దర్శించాను—ఒకచోటేమిటి ఏమిటో మూచాను.

మరి అంతా మారిపోయిందా అంటే, చెప్పలేను ఏమీ మారలేదా అంటే ఔదల్లా ఒప్పుకోలేను చాలామారింది, ఇంకా మారవలసి వున్నా మారుతున్నదని మాత్రం చెప్పగలను.

"అభ్యుదయం అభ్యుదయం అంటారు కాగితాని మామిడిచెట్టుయినా కాసేపు కనబడుతుంగానీ, ఈ అభ్యుదయం లెక్కలలో తప్ప కనబడదు" అన్నారు చాలాకాలం కాంగ్రెసు నాయకులుగా వుండి నేడు వేరుపడిపోయిన ఒకాయన.

రాజుల రాజ్యం పోయిందిగానీ రాజబంధువుల రాజ్యం వచ్చింది" అన్నారు ఇప్పటికీ ఇప్పటికీ కాంగ్రెసు నాయకులుగావున్న మరొకాయన.

ఒకవైపు చాలా అభ్యుదయం సాగుతున్నదంటూ, ఒక రసలే లేదంటుంటే ఏం చెప్పం?

రాజాకి ఆశ్రితపక్ష పాతాళాలంటివో, అనవసర దుబారాలంటివో ఈ అభ్యుదయ క్రియాకలాపాలలో లేకపోలేదు.



"విజ్ఞాన ఖనులు..." అనంతపురం సెంట్రల్ లైబ్రరీ, ముందున్న శిల్పఫలకం



కాలమానంచూపే... (అనంతపురం)

ఖర్చుపెడుతున్నంత డబ్బూ ప్రతిదమ్మిడీ ఆ పనికే వినియుక్తమవుతున్నదా అంటే చెప్పలేను.

ఆమాట అందరూ ఒప్పుకుంటారు. నూర్లు కోట్లు ఖర్చుపెడుతున్నాం మరి అందుకు తగినంత జనసంక్షేమం కనిపించదేమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అంటున్నారు?

ఇంతకూ అధికారులలో, ఉద్యోగులలో, అనధికార ప్రముఖులలో వీరే ఇంతకూ బాధ్యులనలేము.

తొలుతనే నే నన్నట్టు ఏదో సాంఘిక నాయకత్వం ఒకటి రావాలి.

పార్టీభేదాలు లేకుండా పదుగురూ కలిసి కనీసం ఈ సంక్షేమ కార్యాలలోనయినా కలిసే పాటి ఔదార్యం రావాలి.

ఏదో ప్రభుత్వం ఇంత ఇస్తున్నదని దాన్ని లాల్చుకుందామనికాక, నిజంగా ఏదోచేసి తాము, తద్వారా మొత్తంమీద ఆ ప్రాంతమూ లాభపడాలనేవారు ఎక్కువ రావాలి.

అలా అయితే ఎంతో బాగా ఈ ఖర్చుతోనే ఇంతకంటె ఎక్కువపని చేసేట్టు చూడవచ్చు.

ఏమైనా ఇప్పు డేమీ జరగలేదనడం అన్యాయం. దీనిఫలితమంతా ఇప్పుడే కానరాకపోయినా కొన్నేళ్లలో ఇదంతా ఒక మంచిపరిణామాన్ని కల్పించవచ్చు.

వ్యాపారాదులుకాక, విద్యాదులకు కేంద్రం కనుక అనంతపురం ఎంతపెరిగినా పెద్ద "బిజీ బాడీ"గా దర్శనమివ్వదు.

ఇంతయినా ఇంకా అందం చందం పూర్వమే మే లేమోననిపిస్తుంది. అవున్న కొలదిహోటేళ్లూ అవీ అయినా తిండితిప్పలూ అంత రుచిగా శుచిగా లేవు.

మొత్తంమీద జిల్లాలో ఏదో కాస్త సంపన్నత పూర్వంకన్న కనబడుతుంది. ఎన్నో కొన్ని వ్యాపార కార్యకలాపాలూ అవీ వెలసినవి.

కొంతజనం ముఖాలలో కొత్త వెలుగు తోస్తున్నది. కొంత ఆశాభావమూ పొరలుతున్నది.

ఏమైనా విగళచోట్లకంటె కొంత నిజాయితీ, చిత్తశుద్ధీ చలా పనులు చేసేవారిలో కనబడుతుంది — ముఖ్యంగా కొత్తతరంవారిలో.

మొత్తంమీద మార్పువస్తున్నది. అది మంచికే వస్తున్నది. అదింకా త్వరగా, బాగా రావాలంటే మరింతమంది మరింతబాగా మరింత సంకల్ప శుద్ధితో పనిచేయాలి.

ఈ భావమే తుదకు మనసులో నిలుస్తున్నది.

సోములదొడ్డి, హరిజనవాడా, వృత్తిశిక్షణ కేంద్రమూలాంటి అసమర్థతా చిహ్నాలూ వున్నవి. అంతకంటె ఏదో జరుగుతున్న కార్యక్షేత్రాలూ వున్నవి.

పంచాయతీరాజ్యరంగంలో ఇంకింత పటిష్ఠమైన కార్యసరళినే, ఇంకింత గట్టిగా కార్యకర్తలు శ్రమించి పనిచేస్తే మరింత ఫలితం త్వరలో కనబడగలదనడం నిజం.

మరిన్ని కుటీర పరిశ్రమలూ, చిన్నపరిశ్రమలూ విరివిగాపెట్టే అవకాశం ఎంతైనావున్నది.

మరొక చక్కెరఫ్యాక్టరీ సంస్థాపనకు జరుగుతున్న ప్రయత్నం త్వరలో నెరవేరగలదనే ఆశ కూడా వున్నది. ఇంకొకటి ఏర్పరిచే ప్రయత్నమూ జరుగుతున్నది.

ఇలా ఈ రంగంలో పోటీపడితే మంచిదే.

అలాకాక, వీనిని తమ దర్పానికీ, దర్పానికీ, కొన్నిటి అదాయానికీ కూడా వినియోగింప నెంచుకుంటే — అందుకు దారులు లేకపోలేదు. జరుగబోయేది సర్వశూన్యం కాకపోయినా, అతిస్వల్పం.

అలా కాదనీ, రానురాను జనయోగక్షేమ చింత అంతటా బలపడి, సక్రమ కార్యప్రేరేపకం కాగలదనీ ఆశిస్తున్నాను.

అప్పుడు, నేడుకాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి వున్న అవకాశాలే పూర్తిగా వినియుక్తమై అభ్యుదయం రెండుచేతులా సాధితం కాగలదు.

అలా జరుగుతుందనే నా విశ్వాసమూ, ఆశా.

"రేపు నీది, రేపు నీది.

రెక్కలు ముడువకు నేస్తం" అన్నదే అక్కడి అన్నలకు, తమ్ముళ్లకు, అక్కలకు, చెల్లెళ్లకు కూడా నా అభ్యర్థన.

—విద్వాన్ విశ్వం



అనంతపురం బస్సుస్టాండు మధ్యలో విచ్చలవిడిగా స్థావరమేర్పరచుకొన్న అంగళ్లు

గ్రంథస్వీకారం

శ్రీ త్రిపురాంతకేశ్వర శతకము
రచయిత: దేవులపల్లి సత్యారావు, కశింకోట

బొంతపల్లి శ్రీ వీరభద్ర సుప్రభాతము
రచయిత: కె. వి. అప్పలాచార్యులు, కాలయాపన కార్యాలయము, గుమ్మిడిదల పోస్టు, మెదకుజిల్లా.

వర్ణోచ్చారణ శిక్ష
(శ్రీమత్ స్వామి దయానంద సరస్వతికృత వ్యాఖ్యాసహిత. వెల: 20 న. పై.

అగ్రజ సత్యనారాయణశాస్త్రి. సత్యనారాయణపురం, గుడివాడవారి రచనలు
1. యోగాభ్యాసమ్, వెల: రు. 0—44
2. భగవద్గీతా రహస్యార్థసంగ్రహమ్, వెల 6 అణాలు.
3. జ్ఞానాభ్యాసమ్, వెల: 19న.పై.

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము: ఆంధ్ర పద్యానువాదము
రచయిత: జంజనం భాస్కరరావు, తాడేపల్లి, గుంటూరుజిల్లా, వెల: 15 న. పై.

విష్ణుస్తోత్రమంజరి
గ్రంథకర్త: జంజనం భాస్కరరావు, తాడేపల్లి, గుంటూరుజిల్లా, మూల్యం: 75న.పై.

భక్త - ధన్
రచయిత: డి వి. సుబ్బారావు, ప్రతులకు: పెదపాటి కృష్ణమూర్తి భాగవతార్, ఫ్యాన్సీ అండ్ ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్సు, తాడేపల్లిగూడెం.

దివ్య నవః
(తెనుగు తాత్పర్య సహితము) గ్రంథకర్త: పితూరి మధుసూదనరాయశాస్త్రి, భట్టిప్రోలు, గుంటూరుజిల్లా.

గాలివాన
రచయిత: వాడ్రేవు చలమయ్య, టౌన్‌హాల్ వీధి, విశాఖపట్నం.

వెన్నెలనీడ
రచయిత: విడియాల చంద్రశేఖరరావు, వెల: రు. 2—50, ప్రచురణ: నవ్యకళావని పబ్లికేషన్స్, మచిలీపట్నం, సోల్‌డిస్ట్రిబ్యూటర్సు: మినర్వాబుక్‌డిపో, మచిలీపట్నం.

దేవానామ్ ప్రియ
రచన: కె. వి. ఆచార్య, వెల: రెండు రూపాయలు, ప్రతులకు: ప్రజ్ఞాసాహితి, బచ్చేరావువీధి, కడప.

అద్దేపల్లి అండ్ కో. సరస్వతీప్రెస్, రాజమండ్రివారి ప్రచురణలు

1. **అప్సర**
రచన: మహాకవి నిరాలా. అనువాదం: కె. రమేశ్, వెల: రు. 3—00.

2. **వనవాసి**
మూలం: విభూతి భూషణ వంద్యోపాధ్యాయ, అనువాదం: సూరంపూడి సీతారామ్, వెల: రు. 5—00.

3. **మధురమాధవం**
(నాటికలసంపుటి) రచన: డాక్టర్ యస్వీ జోగారావు. వెల: రు. 3—00.

4. **పారిజాతాపహరణం**
(నందితిమ్మన) రచన: ఉన్నమరాజు నాగేశ్వరరావు, వెల: రు. 1—25.

5. **చివరి కేమౌతుందో**
(కథలు) రచన: ఎ.వి.యస్. నరసింహారావు, వెల: రు1—50.

6. **రామూ భవిష్యత్తు**
మూలం: షిర్లెలీపీ అరోరా, అనువాదం: అద్దేపల్లి వివేకానందదేవి, వెల: రు. 3—00.

7. **అమృతసంతానం**
ఒడియా మూలం: గోపీనాథమహంతి, తెలుగు: పురిపండా అప్పలస్వామి, మూల్యం: రు 7—50.

8. **జీవనప్రభాతము**
నవల, అనువాదం: పోలవరపు రామబ్రహ్మం, వెల: రు. 3—50.

9. **ప్రేమలీల**
రచన: ఓలేటి పార్వతీశము, వెల: రు 3—00,

10 **వ్యాసరత్నావళి**
(భాషావిషయిక సారస్వత వ్యాసములు)
రచన: మల్లాది సూర్యనారాయణశాస్త్రి.
వెల: రు. 8—00.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

క్రోధి ఉగాది నవలల పోటి

మొదటి బహుమతి రు 2000 లు

రెండవ బహుమతి రు 1000 లు

మూడవ బహుమతి రు 500 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు

1 రచన 250 ఫ్రాపురావు కాగితాలకు మించరాదు
2 సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి
3 ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి
4 స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు
5 బహుమతి పొందని నవలలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభసచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది
6 రచన పంపేటప్పుడు కవరుమీద 'ఉగాది నవలల పోటికి' అని స్పష్టంగా వ్రాయాలి
7 బహుమతి పొందని రచనలతో ప్రచురణార్హం కానివాటిని త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు
8 రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి

బహుమతి పొందిన నవలల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది

ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | 1964 ఫిబ్రవరి 29

జలుబులు, నొప్పులు, బాధలకు

లిటిల్స్ ఓరియంటల్ బాం



నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి దీర్ఘకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచ ఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

ఇంటి పనిపాటులలో నిమగ్నురాలైన గృహిణి కొరకు

కేవలము, ప్రతిరోజు నియమిత భోజనము

సరిపోదు

పిల్లలు, యువకులు మరియు రోగము తర్వాత వుండు దుర్బలత్వమును పోగొట్టుటకు సహాయపడు—

ఫెరడాల్!



పార్క్-డేవిస్ ఉత్పత్తి

గృహిణి అగుటవలన మరియు సదా ఏదో ఒక పనిలో నిమగ్నురాలయి వుండి, తమరు తమ శక్తిని ఎక్కువగా వ్యయపరుస్తారు. ఇందువలన నియమితమైన సాధారణ పుష్టికర భోజనము చేయుచున్నను, తమలో పోషకత్వము లోటు అగును. కారణము, ఏ శక్తి తమకు ప్రతి దినము భోజన పోషకత్వమువలన ప్రాప్తియగుచున్నదో దానికంటే అత్యధికమైన శక్తిని తమరు వ్యయపరుస్తున్నారు. పరిణామము, శరీరములో పోషకత్వాలలోటు మరియు దుర్బలత్వముతో కూడ రోగముల నెదుర్కొనే శక్తి తక్కువగును. ఫెరడాల్ పోషకత్వము యొక్క లోటును పూర్తి చేయును. బహు గుణములతో నిండి యథారీతిగా తయారైన ఫెరడాల్ పోషకత్వముల లోటును పూర్తి చేయును. ఇది శరీరమును పుష్టిగా తయారు చేయుటకు ఆవశ్యకమైన విటమినులు మరియు రక్తమును వృద్ధిపరచు లోహముల సమ్మిళిత మైన సరియైన వియ్యాటి మాల్ట్ మధ్యలో తయారగుచున్నది. ఒక ఇరవై కంటే కూడ ఎక్కువ సంవత్సరములు సంపూర్ణముగా, కుటుంబము కొరకు శక్తివంతమైన టానిక్ రూపములో ఫెరడాల్ వున్నది. యువకులు, ముసలివాళ్ళు, అందరికి ఇది సమానముగా లాభమును ఇచ్చును. రోగము తర్వాత వుండు దుర్బలత్వమును దూరము చేసి ఫెరడాల్ నూతన శక్తిని కలుగ జేయును.

PDY.2

రూపవాణి


“కలవారి కోడలు” చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

తెలుగు చిత్రాలు

చందమామఫిలింస్‌వారి సైన్సుఫిక్షన్ చిత్రం '1972'లో శ్రీ ఎన్. టి. రామారావు, జమునలతో కొన్నిచిత్రాలు ఒక రైలుసెట్టులో చిత్రీకరింపబడతాయి. ఇది వారినుధ్య పరిచయ సన్నివేశం. ఈ సందర్భంలో శ్రీ సి. నారాయణ రెడ్డి వ్రాసిన పాట శ్రీ ఘంటసాల పాడినది సంగీత దర్శకుడు శ్రీరాజేశ్వరరావు పర్యవేక్షణలో చిత్రీకరించబడింది. శ్రీ ఆరుద్ర వ్రాసిన మరొకపాట ఈనెల 27 న రికార్డుచెయ్యబడింది. గుమ్మడి, కాంతారావు, సూర్యకాంతం, శారద, జయంతి, సత్యనారాయణ, పేకేటి కూడా ఈ చిత్రంలో పాల్గొంటున్నారు. నవయుగవారు విడుదలచేయనున్న ఈ చిత్రాన్ని శ్రీ పి. సుబ్రహ్మణ్యం డైరెక్టు చేస్తున్నారు. ఒక పంజాబీనృత్యం, ఒక నైట్‌క్లబ్ నృత్యం కూడా చిత్రీకరించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

* * *

జగపతివారి 'ఆత్మబలం' చిత్రంలోని కొన్ని సన్నివేశాలు ఏ. నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడిలతో హైదరాబాద్ సారథీస్టుడియోసులో చిత్రీకరించబడ్డాయి. 'అగ్నిసంస్కార్' అనే బెంగాలీ నవలఆధారంగా తయారౌతున్న ఈచిత్రానికి శ్రీ ఆచార్య ఆత్రేయ మాటలు, పాటలు వ్రాశారు. శ్రీ కె. వి. మహదేవన్ సంగీత దర్శకుడు. బి. సరోజాదేవి, రేలంగి, కన్నాంబ, రమణారెడ్డి, నాగయ్య, చదలవాడ, గిరిజ, సూర్యకాంతం, హేమలత మున్నగువారు ఈ చిత్రంలో పాల్గొంటున్నారు.

* * *

రవి చిత్రవారు 'కవల పిల్లలు'అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించ నున్నారు. శ్రీమతి సావిత్రి ద్విపాత్రాభినయం యిందులో ప్రత్యేకాకర్షణ. శ్రీ అనిసెట్టి రచన, శ్రీ టి. వి. రాజు సంగీతం, శ్రీ తాతినేని ప్రకాశరావు దర్శకుడు. నిర్మాత శ్రీ కంచర్ల మాధవరావు.

“తోబుట్టువులు” చిత్రంలో కుమారి జమున

హాలీవుడ్ కాలింగ్

ఇంతకుముందు సహాయ దర్శకుడుగావున్న బెర్నార్డ్ మైకేల్ యిప్పుడు స్వంతంగా 'ది డిఫికల్టీ ఆఫ్ బియింగ్ అన్ ఫెయిత్‌ఫుల్' అనే చిత్రం డైరెక్టు చేస్తున్నాడు.

'వెస్టర్న్ చిత్రాల కథ సంవిధాన్ని, థ్రిల్లర్ చిత్రాల కథ సంవిధానాన్ని మేళవించి కొత్తతరహా చిత్రం నిర్మించడానికి హెన్రీ వెర్నూల్ అనే డైరెక్టర్ ప్రయత్నిస్తున్నాడు. అతడు 'వన్ హండ్రెడ్ థౌజండ్ డాలర్స్ ఇన్ ది సన్' అనే చిత్రాన్నిక్లాడ్ నైలాట్‌నవల ఆధారంగా నిర్మిస్తున్నాడు

లక్షడాలర్ల విలువగల సరుకుతో పారిపోవడానికి ప్రయత్నించే ఒక లారీ డ్రైవరు కథ యిది మహావేగంతో పోయే పందలాది లారీలు ఈ చిత్రంలో ఒకదానితో ఒకటి పోటీపడి ఒడ్డు ప్రక్కనున్న అగాధంలోనికి త్రోసివేసుకోవడాన్ని చూడవచ్చు

—ఈ చిత్రం ఔట్‌డోర్ దృశ్యాలు మొరాకోలోను, ఇన్‌డోర్ దృశ్యాలు పారిస్‌లోను చిత్రీకరించబడుతున్నాయి

ఆండ్రియా ఫరోసే అన్న నటి గాలినో వెంటూరా, జీన్ పాల్ బెల్మాండ్ బెర్నార్డ్ బ్లియర్ గెర్ట్ ఫ్రోబ్, రెఫినాల్డ్ కెర్నన్ అనే నటులు నటిస్తున్నారు.

• • •

ఒకప్పుడు బ్రిటన్‌లోని యువజనాన్ని రాక్ ఎన్‌రోల్ నృత్యం ఎలా ఉర్రూతలూగించిందో అదేవిధంగా యిప్పుడులివర్‌పూల్‌లోని నలుగురు యువకులు (బీటిల్స్)చేసే ''పాప్''డాన్సు అసాధారణమైన సంచలనం కలిగించింది.

ఇప్పుడువాల్టర్ సెన్సన్ అనే నిర్మాత రెండులక్షల పౌనుల ఖర్చుపై ఈ నృత్యం ఆధారంగా ఒక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

చిత్ర సమీక్ష:

తోబుట్టువులు

ఇది వినోదప్రధానమైన చిత్రం. మంచిగా వుండవలసిందేగానిఅతిమంచితనానికి పోతే అనర్థము తప్పదంటారు. ఆమాట నిజమే. ఇతరులకు కీడు తలపెట్టడం పాపం. మంచిగావుండడం పుణ్యం. పుణ్యానికి పోతే పాపం యెదురైంది అంటారు, మంచితనాన్ని ఇతరులు అపార్థం చేసుకొని చెడుగునే తలపెడితే అదే 'తోబుట్టువులు' చిత్రంలోని కథకు ఇతివృత్తం

సంగ్రహంగా కథ యిది

పార్వతి(శ్రీమతి సావిత్రి) సంపన్నురాలు. ఆమె బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది అయితే చెల్లెళ్ళు రజనిని(కుమారి జమున), రుక్మిణిని(శారద) తానే తల్లిలా పెంచి చదువులు చెప్పించింది తన ఆస్తి వ్యవహారాలు చూడడానికి మేనేజరుగా గరటయ్య(శ్రీ ఎస్. వి రంగారావు)ను నియమించుకొంది ఆయన ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా వుండి సంసారాన్ని తీర్చిదిద్దుతూ వుంటాడు

అతడు ఒక్కడే తన వ్యవహారాలు చూస్తూ వుండడం,భార్య,కొడుకు స్వగ్రామంలో వుండడం చూసి మంచికిపోయి, భార్య భూదేవిని(హేమలత) కొడుకు తిరుపతిని(పద్మనాభం) తన ఇంటికి రప్పించి ఇంట్లోనే వుండమంది.

పార్వతి ఆస్తి చూడగానే భూదేవి కన్ను కుట్టింది కొడుకు తిరుపతికి ఆమెను పెళ్ళి చెయ్యాలనుకొంది కాని ప్రయత్నం నెరవేరలేదు గుళ్లో గంట కొట్టినపుడు పరాయి యువకుని చెయ్యి తగిలింది ఆ యువకుడు శంకర్ (శ్రీ కాంతారావు) విద్యావంతుడు ఐతే పేదవాడు. అతడూ ఆమె ప్రేమించుకొన్నారు, పెళ్ళిచేసుకొన్నారు

ఇది భూదేవి సహించలేక ఆ ఆస్తినేలాగైనా కాజేయమంది. గరటయ్యకు మనసొప్పలేదు. భార్య పోరు పడలేక పార్వతికి నిజం వెల్లడిస్తూ ఒక ఉత్తరంవ్రాసి వెళ్ళిపోతాడు ఉత్తరం కుట్రదారుల (భూదేవి, తిరుపతి వగైరా) చేతిలో పడింది.

కలకత్తాలో ఉద్యోగంలోచేరి భార్యను తీసుకు వెళ్ళడానికి శంకర్ వచ్చేలోపుగానే భూదేవి తదితరులు పార్వతి ఆస్తినంతా లాక్కుని ఇంటి మంచి వెళ్ళగొట్టారు

ఆమె గోదావరినదిపై చెల్లెళ్ళతోను, తన బిడ్డతోను ప్రయాణం చేస్తుండగా పడవకు ప్రమాదంసంభవించింది బాబు వేరైపోయాడు. తోబుట్టువులు తాను మాత్రమే మిగిలారు పడవ మునిగిపోగా చనిపోయిన వాళ్ళలో తనవాళ్ళు కూడా వున్నారనుకొన్న శంకర్ మతి చలించి ఎక్కడికో వెళ్ళిపోయాడు నిరాశగా ఒకచోట కూర్చున్న గరటయ్య బాబును చూసి తన ఇంటికి తీసుకువెళ్ళి పెంచసాగాడు

పార్వతి ఎంతో కష్టపడి చెల్లెళ్ళను పెంచింది ఉద్యోగాలలో చేర్పించింది ఇద్దరూ పార్వతితో ఎన్నటికీ తాము పెళ్ళిళ్ళు చేసుకొనబోమని చెప్పారు కాని యవ్వనం ప్రారంభింపగానే వారి తలపులు మారాయి

రజని ఒక డాక్టరును (శ్రీ జగ్గయ్య) ప్రేమించింది లక్షాధికారి కొడుకు కిష్టయ్య(చలం) రుక్మిణిని ప్రేమించాడు రజని డాక్టరును పెళ్ళిచెసుకొంది రుక్మిణి మాత్రం కిష్టయ్యను పెళ్ళిచేసుకోలేదు

రజనికి ఆడంబరం ఎక్కువ ఆమె కోరికపై పార్వతి వాళ్ళ ఇంట్లోనే వుండసాగింది ఆమె దుబారాచూసి మందలించింది, కాని ఆమె వినక తనంటే అందరికీ అసూయ అనేటంతవరకూ వచ్చింది ఒకనాడు బాబుచెట్టు మీదినుంచినీళ్ళు తెచ్చుకొంటున్న పార్వతిపై పడతాడు ఆమెకు గాయమైంది ఆమెను చూడ్డానికి వెడతాడు అమ్మా అని పిలవాలనిపించింది

పిచ్చి ఆసుపత్రినుంచి పారిపోయి వచ్చిన శంకర్ గరటయ్య ఇంట్లో దాగున్నాడు గరటయ్య బాబుకు నాన్నని చూపెంచాడు అతనికి ఉన్మాదానికి చికిత్స చేయించ పూనుకొంటాడు

డాక్టర్ మేనత్త (శ్రీమతి కాంతకుమారి) తీర్థయాత్రలకు వెడుతూ వీలునామావ్రాసి, తాను చూడనని, ఇతరులకు చూపనని ప్రమాణం చేయించుకొని పార్వతికిచ్చి వెళ్ళింది. సీమంతం రోజునఅలంకరించుకొంటూరజనిఆవీలునామాను చూసి అక్క పార్వతే తనకు అన్యాయం చేసిందనుకొని అవమానిస్తుంది. తన మాంగల్యం తోడుగా తన కేమీ తెలియదని పార్వతి చెబితే 'నీకు మొగుడే లేంది మంగళసూత్రం దేనికి?' అని ప్రశ్నించింది.

ఆ అవమానం భరించలేక చెల్లెలి చెంపపెట్టి అమ్మలక్కలను అదిలించి ఆవేదనతో పరుగెత్తుంది.

శంకర్‌ను కలుసుకొందా?

అతని ఉన్మాదం తగ్గిపోయిందా?

రజని తన అవ్యక్త ప్రవర్తనకు పశ్చాత్తాపపడిందా? అన్నప్రశ్నలకు పలాకసన్నివేశమే జవాబిస్తుంది.

పార్వతిపాత్రద్వారా కథలో బరువైన సన్నివేశాలు అనేకం వున్నప్పటికీ శారద, చలం, పద్మనాభం, రాజబాబు, కొంతవరకు జగ్గయ్య ధరించిన పాత్రలద్వారా హాస్యం పుష్కలంగా అందించడంతో చిత్రంలో వినోదంపాలే ఎక్కువై ప్రేక్షకులను రంజింపజేస్తుంది.

పార్వతిగా శ్రీమతి సావిత్రి అమోఘంగా నటించింది. గరటయ్య పాత్ర ధరించిన శ్రీ రంగారావు, బంగారు పాపలోని కోటయ్య పాత్రను జ్ఞప్తికి తెచ్చారు. శంకర్‌గా శ్రీ కాంతారావు, డాక్టర్‌గా శ్రీ జగ్గయ్య సమర్థంగా నటించారు. మిగిలినవారు తమ పాత్రలకు న్యాయం చేశారు.

పిల్లవాని నోట అంతంత పెద్దమాటలు పలికించడంవిపరీతంగా కనిపించవచ్చు.

శ్రీ అనిసెట్టి రచన చమత్కారగర్భితమై చిత్రానికిరక్తి నిచ్చింది. శ్రీ మోహన్‌దాసు సంగీత దర్శకత్వం బాగుంది.

యౌవనమేఒక కానుకలే,మధురమైన సరేయిలో ఏమయ్యా ప్రేమయ్యా—అన్న పాటలు 'హిట్స్' కావచ్చు.

కులాసా కాలక్షేపానికి తప్పక చూడదగ్గ చిత్రం 'తోబుట్టువులు.' శ్రీమహాలక్ష్మి పిక్చర్స్ వారు విడుదలచేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడలోని దుర్గా కళామందిరంలో ప్రదర్శింపబడుతూవుంది.

నిర్మాణం: సాధన పిక్చర్స్, దర్శకుడు నిర్మాత: శ్రీసి. వి. రంగనాథదాసు, బి. ఏ రచన: శ్రీ అనిసెట్టి, సంగీతం: శ్రీ మోహన్‌దాస్, ఛాయాగ్రహణం: శ్రీ కమల్‌ఘోష్, పాటల రికార్డింగు: శ్రీ మోహన్ సుందరం, నటీనటులు: శ్రీ ఎస్. వి. రంగారావు, సావిత్రి, జగ్గయ్య, జమున, కాంతారావు, శారద, చలం, శాంతకుమారి(గెస్ట్ ఆర్టిస్ట్), పద్మనాభం, హేమలత, రాజబాబు, మీనాకుమారి, వంగర, భారతి, లత, చిరంజీవి హరి మున్నగువారు.

“ఏక్-థా-ఆలీబాబా” చిత్రంలో దారాసింగ్, నిషి

“శ్రీ కనకదుర్గమ్మ”కు శ్రీమతి సావిత్రి వ్యాఖ్యానం

యస్ కల్యాణరావు అండ్ కంపెనీవారు, ఇటీవల తయారుచేసిన పౌరాణిక డాక్యుమెంటరీ ''శ్రీ కనకదుర్గమ్మ'' చిత్రానికి, రేవతిస్టూడియోలో శ్రీమతి సావిత్రి కామెంటరీ గత మంగళవారంనాడు రికార్డు చెయ్యబడింది

త్యాగమూర్తులు

తన తమ్మునికై సర్వస్వమును త్యాగము చేసిన ఒకానొక త్యాగమూర్తియొక్క దివ్యమైన కథ—కె వి చెల్లప్పయ్యర్ అండ్ కో వారు సమర్పించు ''త్యాగమూర్తులు'' చిత్రం బి సరోజాదేవి, వాసంతి, ఎం ఒ రామచంద్రన్, నంబియార్, యం ఆర్ రాధా మున్నగువారు నటించిన ఈ చిత్రం డిసెంబర్ 7 వ తేదీన ఆంధ్రలో విడుదలవుతుంది పాటలు, మాటలు శ్రీ అనిసెట్టి, సంగీతం శ్రీ మారెప్ప, నిర్మాత శ్రీ కె వి చెల్లప్పయ్యర్ ప్రభాత్‌వారు విడుదల చేస్తున్నారు

కాలా మోడా

విజయవాడలో ఈమధ్యనే స్థాపించబడిన వాణీఫిలింసువారు అజాద్, ఇందిర నటించిన 'కాలా మోడా' అనేహిందీచిత్రం త్వరలో విడుదల చేస్తున్నారు

చిత్ర సమీక్ష:

ప్యార్ కియాతో డర్నా క్యా

ఇతివృత్తంలో విశేషమైన క్రొత్తదనం లేకపోయినాషమ్మీకపూర్, బి సరోజాదేవిల అభినయం,రవి సంగీతం, శ్రీబి ఎన్ రంగా ఛాయాగ్రహణంవిశిష్టతఈచిత్రాన్నిరక్తి కట్టించాయి

జాగీర్దార్‌కువ్వర్‌సాహెబ్ (పృథ్వీరాజ్ కపూర్) కుమారుడురాజేష్(షమ్మీకపూర్) వీరి కుటుంబానికి హెడ్‌మాష్టర్ రామదాసు (నజీర్‌హుస్సేన్) కుటుంబానికి సాన్నిహిత్యం ఎక్కువగా వుండేది రామదాసు కుమార్తె సవిత (బి సరోజాదేవి) రాజేష్ సవితను ప్రేమించాడు అయితే ఎంటకూ కొరుకుడుపడని ఆకతాయి చిన్నవాని గ్రహించిన సవిత అతడికి చదువుపట్ల శ్రద్ధాసక్తులు కలిగిస్తుంది అతడు పరీక్షలో సస్సుగా ప్యాసై సెంటుకు ఒక పతకం బహుమతిగా లభించింది

రాజేష్ సవితను పెండ్లాడడానికి అంతస్థులంగవని కున్వర్ సాహెబ్ అభ్యంతరం చెబుతాడు అయినా రాజేష్ తండ్రిమాటను త్రోసివేసి సవితను పెళ్ళిచేసుకొంటాడు ఆ తండ్రి ఇంటనుంచి పొమ్మంటాడు

ఎవరయి ప్రేమించిన జీవన్ అనే హోటల్ యజమాని భార్యాభర్తల మధ్య విభేదాలు కలగించడానికి యత్నిస్తాడు తన హోటల్‌లో అతనికి ఉద్యోగమిచ్చి, ఒక కుట్రద్వారా నాటకం ఆడి అతనిలో అనుమానబీజం నాటుతాడు రాజేష్ సవితమధ్య కలహాలు ఎన్నో ముట్టుతాయి. ఆమె ఇల్లువిడి వెళ్ళిపోయింది. రాజేష్ మద్యపానంలో పడిపోతాడు. కాని చివరకు అపోహలు తొలగి రాజేష్, సవిత ఏకమవుతారు. కున్వర్ సాహెబ్ వారిని ఆదరిస్తాడు.

నాలుగేళ్ళక్రితం శ్రీ బి. ఎన్. రంగా నిర్మించిన 'పెళ్ళితాంబూలం' చిత్రం హిందీ వెర్షన్ యిది అయితే కొద్ది మార్పులు చేర్చబడ్డాయి.

రాజేష్‌గా షమ్మీకపూర్, సవితగా బి. సరోజాదేవి ఎంతో చక్కగా నటించారు. సరోజాదేవి హిందీ ఉచ్చారణలో మరికొంచెం శ్రద్ధవహిస్తే బాగుండుననిపించింది.

కున్వర్ సాహెబ్‌గా శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ నటన కొంచెం నాటకీయధోరణిలోవుంది.

జమీందార్ మిత్రుడుగా క్రాస్‌వర్డ్ పజిల్ పిచ్చి ఎక్కువగా ప్రదర్శించిన ఓంప్రకాష్ పాత్ర హాస్యం అందిస్తుంది. జమీందార్ వంటవాడుగా, అతని ప్రేమికురాలుగా శుభాకోటే నటించారు రామదాస్‌గా నజీర్ హుస్సేన్ అభినయం బాగుంది రవి సంగీతం ఉల్లాసకరంగా వుంది.

షకీల్ బిదాయుని పాటలు బాగున్నవి. విక్టర్ ఫిలిమ్స్‌వారు విడుదలచేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శేష్‌మహల్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

—రాధాకృష్ణ

నిర్మాణం విక్రం ప్రొడక్షన్స్, దర్శకుడు నిర్మాత: శ్రీ బి. ఎన్. రంగా, రచన: పండిట్ ముఖరంశర్మ, సంగీతం: రవి, పాటలు షకీల్, ఛాయాగ్రహణం: శ్రీ బి ఎన్ రంగా, శబ్దగ్రహణం: శ్రీ ఎన్. శేషాద్రి, పాటల రికార్డింగు, రీ రికార్డింగు మీనా. నటీనటులు: షమ్మీకపూర్, బి.సరోజాదేవి,పృథ్వీరాజ్,ప్రాణ్ నజీర్ హుస్సేన్, శుభాఖోటే, ఆఘా, హెలెన్, పుష్పవల్లి, రుక్మిణిదేవి, ఓంప్రకాష్ మున్నగువారు.


''ప్యార్ క్యాతో డర్నాక్యా'' చిత్రంలో షమ్మీకపూర్. బి. సరోజదేవి

వెలుగొలుపు

అయ్యొయ్యో! అమెరికా!
అంధురాలి వైతి వేల?
ఆశయసిద్ధికై అవతరించిన
అనుంగుపుత్రుని హరించి, నీవు
నూతన దారుల నీతినిగరపి
నాస్తికులకు వెలుగుచూపి
సవకాశాన్ని స్థాపించిన
నాగరికుడు 'శ్రీ కెన్నడీ'
నాగరికత నీపుట్టిల్లని
సలుదిక్కుల ప్రాకింది కీర్తి.
న్యాయానికి నిలుచువారు
నగరి మధ్యంలో హత్యగుటయా!
చిన్న వయసున గద్దె ఎక్కి
మిన్న గాంచిన ఎసులుచెం
ప్రపంచానికి ప్రఖ్యాపించిన
ఏకైక ప్రెసిడెంటు 'కెన్నడీ'
విజ్ఞానం నాడు సొమ్మని
విను వీధుల కెగసినావు
వినూత్న కీర్తిని గడించిపెట్టిన
'వీరపుత్రుని' విడిచిపెట్టావు
జాతి విచక్షణ సమసిపోవ
ఖ్యాతి తేగల పనులుచేయ
సమకట్టిన సత్పుత్రుడే!
శ్రీ జాన్ 'కెన్నడీ' వాటు
మారణాస్త్రం సృష్టించావు
మానవుల ప్రాణాల్ని గుప్పిటబెట్టావు
మూర్తీభవించిన 'మానవత' గల
మధుర మూర్తిని మట్టుబెట్టావా
నిజం చెప్పగల 'ధీశాలిని'
నిష్కారణంగా చంపేసేవు
నైతికంగా నీవు చచ్చినావే!
నిజం నీకు రుచించదా?
నాడు లింకన్ నేడు 'కెన్నడీ'
నడుమ మెకన్‌లే రూజ్వెల్టులు
సమత కాంక్షించి వెలసినారు
సమత కోసమే మడిసినారు
అవ్వారిని గన్న వీరమాతవు
వెన్వెగిర పడి మేలు కొనుము
భీతినైనను న్యాయమూర్తుల
బాలింపుము కన్ను గలిగి.

—దేవశ్రీ, అనంతపురం

స్నేహం

పూర్వం వియత్నాం దేశంలో, లూబిన్, డొవాంగ్‌లీ, అనే యిద్దరు విద్యార్థులు వుండేవారు. వారిద్దరూ, యావజ్జీవితం, విడరాని స్నేహితులుగావుండాలని ప్రమాణంచేసుకున్నారు.

లూబిన్ గొప్ప ధనిక కుటుంబానికిచెందిన వాడు. నిరాశ్రయుడు. దిక్కులేనివాడైన, డొవాంగ్‌లీకు, లూబిన్ తన ఇంట్లో, తలిదండ్రుల, అనుమతితో ఆశ్రయమిచ్చాడు. ఇద్దరూ కలసి, ఒక కంచంలో తిని, ఒకే హాలులో చదువుకునేవారు.

లూబిన్ స్వతహాగా ధనికుడవటంవల్ల, యెక్కువ తెలివి తేటలుండటంవల్ల చదువులో కొంచెం వెద్దకించాడు. ఆటపాటలయందు ఆసక్తి యెక్కువ చూపించేవాడు. డొవాంగ్‌లీమాత్రం శ్రద్ధతో, శ్రమతో చదువుకుంటూ వుండేవాడు. లూబిన్ ప్రవర్తనను మార్చుకోమని, కాలం తాలూకా అమూల్యతను గుర్తించమని డొవాంగ్‌లీ, అతనికి సలహా యిచ్చాడు. లూబిన్ మిత్రుని హెచ్చరికను పెడ చెవిని పెట్టాడు.

పరీక్షలలో డొవాంగ్‌లీ ప్యాసయ్యాడు. లూబిన్ పరీక్ష పోయింది. డొవాంగ్‌లీదూరంగా వుండే ఒక రాష్ట్రంలో కొక వున్నతోద్యోగిగా నియమింప బడ్డాడు. డొవాంగ్‌లీ, వెళ్లిపోయిన తరువాత, లూబిన్ ఎన్నోసార్లు చదివి పరీక్షలో విజయుడు కాలేక పోయాడు. నిరాశతోకూడిన మనస్సుతో, అతను తాగుడూ, పేకాట, ప్రారంభించాడు. యింతలో లూబిన్ తలిదండ్రులు చనిపోయారు. లూబిన్ స్వతంత్రుడు. నృత్య, కేళి, విలాస గృహాలలో, డబ్బును నీటిప్రాయంగా వెచ్చించాడు. తత్ఫలితంగా, అచిరకాలంలోనే అతను వుండడానికి, యిల్లుగూడాలేక, నిరాశ్రయుడయ్యాడు. అప్పటికి లూబిన్‌కు పశ్చాత్తాపం కలిగింది. కానీ అందువలన ప్రయోజనం?

యింతలో, అతనికి, తన బాల్యస్నేహితుడయిన డొవాంగ్‌లీ జ్ఞాపకం వచ్చాడు.

డొవాంగ్‌లీ చాలా ధనికుడై, అప్పటికి చిన్న జాగీర్దారుగా మారాడు. లూబిన్, తనని తప్పకుండా, డొవాంగ్‌లీ ఆదరించగలడని విశ్వసించి అక్కడనే బ్రతకాలన్నపుద్దేశ్యంతో డొవాంగ్‌లీ వుండేప్రదేశానికి బయలుదేరాడు. దారిలో అనేక కష్టాలుపడి, చివరికి చలిలో వణుకుతూ గూడా డొవాంగ్‌లీ భవన ప్రాకారాన్ని చేరు కున్నాడు. ఎక్కువ ఆశతో, డొవాంగ్‌లీ భవనం వద్ద, అతని ఆదరణకు, స్వాగత సత్కారాలకు, లూబిన్ నిరీక్షించాడు. కానీ అతని ఆశ అడియాశ, అయింది. చిట్ట చివరకు, సాయంకాలానికి కావలా సిపాయి, ఒక గిన్నెలో అన్నం, పుచ్చులెచ్చి లూబిన్‌కిచ్చి, తన యాజమాని డొవాంగ్‌లీకు బిచ్చగాళ్లైనా, స్నేహితులు లేరనిచెప్పి, కోపంతో లూబిన్‌ను గెంటి వేశాడు.

లూబిన్ ఆశ అంతటితో వ్యాప్త విడిచింది.భగ్న

[మిగతా 8 వ కాలంలో]

ఎందుకా చిరునవ్వు?


చిరంజీవి లక్ష్మి —తణుకు

బాలవిహారం

చిన్న కథ:

★ ఆత్మబలి ★

రఘురామ్ కథనం:

ప్రతి మనిషికీ ఏవో ఆదర్శాలు వుంటాయి కానిచాటిని ఆచరణలో పెట్టడంమాత్రం అంత సులభమైన పని కాదు. కొందరి ఆదర్శాలు, ఆశలు, ఆశయాలూ ఎప్పటికీ సఫలంకాకుండానే వుండిపోతాయి.

రఘురాంకు చిన్నప్పటినుంచిరచయితగా పేరు తెచ్చుకోవాలని వుండేది. దానికి తగ్గట్టుగానే పెద్ద చదువు సాగిద్దామంటే పరిస్థితులు అనుకూలించాయికాదు. బి. ఏ. కూడా పూర్తిచెయ్యలేక ఉద్యోగంలో చేరాడు.

సిమెంటు ఫ్యాక్టరీలో నూటఇరవై రూపాయల జీతంమీద గుమాస్తాగిరి వెలగబెడ్తూ కాపరం కాలనీలోనే పెట్టాడు.

అప్పటికీ అతని రచనా జిగీష చావలేదు. అప్పుడప్పుడు ఏవో కథలు వ్రాస్తుండేవాడు. పత్రికలు ప్రచురిస్తూవుండేవి. ఒకసారి ఒక నవల ప్రారంభించాడు. రాత్రి భోజనం చేసి రాత కుపక్రమించాడు.

తెల్లకాగితాలు వో దస్తాతెచ్చి అంతక్రితం రోజున టేబుల్‌మీద పెట్టాడు. అవి ఎంత వెదికినా కనుపించాయి కాదు.

'డామిట్' అని అరిచాడు విసుగ్గా. వంటింట్లోంచి పరిగెత్తుకొచ్చిందిఅతనిసతీమణి జానకి. 'ఏమిటండీ! అంతలా అరిచారు. ఏంముంచుకుపోయిం''దనిఅంది, చిరాకు ధ్వనిస్తున్న కంఠంతో.

''ఇవేళ మంచిరోజు కనుక క్రొత్త నవల ప్రారంభిద్దామని తెల్లకాగితాలు వో దస్తా నిన్న తెచ్చి టేబుల్ మీద పడేశాను. ఇప్పుడవి కనబడలేదు. ఏమైనాయి! ఎవరు పట్టుకుపోయారు? చెప్పు?'' అని గర్జించాడు.

జానకి బిక్కముఖంపెట్టి ''బాబు లెక్కల పుస్తకం అయిపోయిందంటే కుట్టిచ్చాను. పోనీ రేపు రాసుకోకూడదూ''అంది భయంభయంగానే. ''రేపా! రేపు షష్ఠి. అసలు అన్ని అయిడియాలు ఆలోచించి రెడీగా వుంచుకొన్నాను—ఇవాళే మొదలు పెట్టాలని. నన్నడ అడక్కుండా వాడికి పుస్తకం ఎవరు కుట్టియ్యమన్నారు? అంతతెలివితక్కువా? ఏం చేస్తాను. పదిన్నర దాకా రంగయ్య కొట్టువుంటుంది కనుకవెళ్ళి పట్టుకొచ్చుకుంటాను''అని లేచాడు.

''నేను చేసింది తప్పే, క్షమించరూ?'' అంది, జానకి ప్రాధేయపూర్వకంగా.

''క్షమించక ఏమి చేయగలను? చీకటిలో రెండుమైళ్ళదూరం నడవాలి. లేదా అడ్డదారిని మైలుదూరం నిర్జనప్రాంతంనుంచి పోవాలి'' అనుకుంటూ బయలుదేరాడు.

* * *

చిన్న టార్చిని తీసుకున్నాడు. వీధిలోకి వెళ్ళగానే చలిగాలి రివ్వున వీచింది. వెంటనే లోపలికి వచ్చి శాలువా కప్పుకుని బయలుదేరాడు.

ఇల్లువదలి యాభై గజాలదూరం వెళ్ళాడో లేదో తన వెనకే పరిగెత్తుకు వస్తున్న శునకాన్ని చూశాడు..

''ఛీ! ఇదోకటి, పో అవతలికి'' అని దాన్ని కసిరాడు.

ఆ కుక్క ఆల్సేటియను కాదు. మరేజాతి కుక్క కాదు. తిండిలేక ఎండిపోయి, వీధిలో తన ఇంటివద్ద బయట విసిరేసే ఎంగిలాకుల్లో మెతుకులకోసం ఎగవడుతూ వుండే నాటుశునకం. అరుగుమీద పడుకుంటుంది. ఒక్కోసారి అతని కొడుకు'టామీ టామీ'అని చెయ్యిచూపితే ఇంట్లోకికూడా చొరబడి, పిల్లల చేతిలో వున్న రొట్టెముక్క చటుక్కున నోటకరచి ఉడాయిస్తూ వుంటుంది కూడా.

కనుకనే ఆ ఇంటి ఇల్లాలయిన జానకి ఆ బక్కచిక్కిన శ్వానానికి 'బందిపోటు కుక్క' అని పేరు పెట్టింది.

అది రఘురాం వెంట పడింది. రఘురాం రోడ్డుప్రక్కనున్న రెండు కంకరరాళ్ళుతీసి దాని వైపు విసిరాడు. కాని అది ఆరాళ్ళు తగలకుండా తప్పించుకుంది.

రఘురాం ముందుకునడక సాగించాడు. కుక్క వెంబడిస్తూనే ఉంది. పోనీ వస్తే వచ్చిందిలే అని సరిపెట్టుకుని అడ్డదారినే వెళ్ళిరావాలని నిశ్చయించుకున్నాడు.

ఆ దారిలో ఇళ్ళు ఏమీ లేవు. ఓవైపున రైలుకట్ట, పొలాలు వున్నాయి. ఆ ప్రాంతంలో దెయ్యాలు తిరుగుతూ వుంటాయని ప్రతీతి. దెయ్యాలమాట ఎలావున్నా దొంగలైనా బాకో చాకో చూపి బెదిరించి ఉన్న చిల్లరడబ్బులు సైతం లాక్కొంటే కాపాడేవాడు లేడు.

ఆదారిని చీకటిపడ్డాక ఆఫీసునుంచి యింటికి రావడం అంటేనే రఘురాంకు భయం. రెండు మైళ్ళుచుట్టుతిరిగి నడిచయినా వస్తుంటాడు.

ఆరోజురాత్రి దుకాణం కట్టేస్తాడేమోనన్న ఆదుర్దాతోనే అతడు అడ్డదారిని పోవడానికి సాహసించాడు. తోడుగా కుక్క వుండటం కొంచెం నిబ్బరాన్ని కలిగించింది.

రైలుకట్టప్రక్క ఒక చిన్న పాక వుంది. అయింట్లో తన ఫ్యాక్టరీలోనే పనిచేస్తున్న ఓ కార్మికుడు నివసిస్తున్నాడు. అతడికి తన శాఖలోనే పని కనుక కొంచెం పరిచయం ఉంది. పోనీ అతన్ని పిలిచి తోడు రమ్మందాం అనుకున్నాడు. కాలనీలో తనతోపాటు వుండక ఇలా దూరంగా ఎందుకున్నాడాఅనిసందేహించాడు. ఆతనికి భార్య వుంది. ఒకపాపఈమధ్యనేఅయిదారు నెలలక్రితం పుట్టినట్లు అతను చెప్పింది జ్ఞాపకం వచ్చింది.

ఇరుగుపొరుగు ఎవరూ లేక దూరంగా నిర్జన ప్రాంతంలో ఆపాకలో కాపురం ఉండడానికి ఆర్థిక చిక్కులే కారణమై వుండా అనుకున్నాడు. పాపం అని జాలిపడ్డాడు.

కొంతసేపటికి రఘురాంకు ఆ పాక కనుపించింది. ఆ పనివాడు దాసు. ఇంట్లో వున్నాడో లేక నైట్‌షిఫ్టులో పనికి వెళ్ళాడో!

పోనీ వో కేక వేద్దామా? అనుకున్నాడు. మరింత దగ్గరగా వెళ్ళాడు. కిటికీలోనుంచి వెలుగుతున్న గుడ్డిదీపం కాంతి బయటకు మసకమసకగా ప్రసరిస్తూంది.

• • •

ఇంతలోనే అమ్మో! అమ్మో! అన్న ఆర్తనాదం వినిపించింది. రఘురాం గుండెలు దడదడ కొట్టుకున్నాయి. ఆ ఆక్రందనం పాకలోనుంచి వచ్చినదై వుండాలి. లేకుంటే అక్కడ ఇక ఏకొంపలూ లేవు. దాసు భార్యే అలా కేకవేసిందా? ఎవరైనా ఆమెను హత్యచెయ్యబోతున్నారా? ఏ దొంగలైనా ఆమెఇంట చొరబడి బెదిరిస్తున్నారా అనుకుంటూ మెల్లగా పాకముందుకు వెళ్ళి నిలబడ్డాడు. కుక్క అతని కాలిదగ్గర నిలబడి తోక ఆడిస్తోంది.

రఘురాం మెల్లగా ఆ పాక తలుపు దగ్గరకు వెళ్ళి దాసూ అని పిలిచాడు.



దాసుభార్య మెల్లగా తలుపు తోసింది. అతడు ఆమెను చూసి, ''ఏమైంది? నువ్వేనా అమ్మో అని కేకవేశావు'' అన్నాడు.

భయాతిరేకాన గజగజ వణకుతున్న దాసు భార్య ఆ గదిలోనే వున్న వుయ్యెలవంక చూపి. ''పాప —'' అంది.

అంతకు మించి ఆమె నోట మాట రాలేదు. రఘురాంనాలుగుఅడుగులు ముందుకువేసి చూస్తే వుయ్యెలలో పాపప్రక్కనే పాము పడగ ఎత్తుకొని వుంది. పాప నిద్రపోతోంది. పాప కదిలితే పాము కాటువేస్తుంది. కదలనంతసేపూ భయంలేదు. ఆపామునుబయటకువచ్చేటట్లు చేయడంఎలాగా? అని రఘురాం ఆలోచిస్తున్నాడు. ఆ పామువంకే చూస్తున్నాడు.

అతని ప్రక్కనే నిలబడివున్న టామీ కూడా పాపను,పామును చూసింది.ఒకసారి రఘురాంవంక చూసింది. తోక ఆడించడం లేదు. అక్కడ పాపకు ఏర్పడిన ప్రమాదాన్ని గ్రహించినట్లు కనుపించింది.

ముందుకు ఒక అడుగువేసింది. పాము కుక్కవైపు మెడ త్రిప్పింది. కుక్క మరోసారి రఘురాం వైపు చూసింది.

మరుక్షణంలో పామువీపాటకు దూకి దాని మెడను పట్టుకొని ఇవతలకు లాగింది. దాసుభార్య పాపను వెంటనే వుయ్యెలనుంచి తీసి గుండెలకు హత్తుకుంది. పాము తన కోరలతో కుక్క ముఖం మీద కాట్లు వేస్తోంది. కుక్కదాని మెడ పట్టుకొని వదలలేదు.

మరొక నిమిషంలో పాముతలా, మొండెం వేరయిపోయాయి. పాము చచ్చిపోయింది. దాని ప్రక్కనే టామీ కూడా పడిపోయింది.

రఘురాం శునకాన్ని తట్టి చూశాడు. అది పాములాగే నిర్జీవంగా పడివుంది.

—శారదారాణి, విజయవాడ-2

“నన్ను పిలిచిందెవరు?”


చిరంజీవి మాచిరాజు ఉషారత్నకిశోరి, విజయవాడ 2.

చెల్లి సుకన్యకు పితృవియోగం

హైదరాబాద్‌లోని బాలవిహారం సభ్యురాలు చెల్లి తిరుమలసెట్టి సుకన్య తండ్రిగారు అక్టోబర్ 30 వ తేదీని కాలధర్మంచెందారు.

చెల్లికి (139—3,ఆర్. టి. విజయనగరం కాలనీ, హైదరాబాద్—28) నా హృదయపూర్వకమైన సానుభూతి తెలుపుతున్నాను.

ఇంద్రియాలవల్ల పొందగలిగే ఆనందం క్షణికం. హృదయానందం చివరికి మనకి దుఃఖాన్నే కల్గిస్తుంది. మనస్సుపొందే ఆనందం ఒక్కటే కడసారి కనుమూసేదాకా మనతో వుంటుంది. —స్పానిష్‌సామెత

సానుభూతి

నేనూ విన్నా నేస్తం
నీ గురించి అంతా!
లోకం నీ కంటనీరు
తుడుసుకు లేక చేసిందని,
బ్రతుకు అగాధాలలోకి
నిన్ను విసిరివేసిందని
విన్నా నేస్తం విన్నాను!
'నే చేసిన తప్పే'మని
లోకమ్మును నూటిగ నీ
వడుగలేక లోలోపలె
కుళ్ళికృశించావని నే
విన్నానోయ్ విన్నాను!
నీ పతనం చూసి లోకం
హర్షం వహించిందని
విన్న ప్పుడు నా ఎదలో
లావాఎగజిమ్మిందోయ్!
ఇంతేనయ్యా నేస్తం!
ఇంతేనయ్యా లోకం!
ఏ రోజైనా మంచికి
అందే ప్రతిఫల మింతే!
అమాయకుల కీ లోకం
అనువైన చోటు కాదనీ,
అసహాయులకై లోకం
అశ్రువులను రాల్చదనీ,
ఆశయాల నీ లోకం
అర్థం చేసుకోదనీ,
అన్యాయా న్నీ లోకం
అందల మెక్కించేసనీ
ఎన్నమకొని ఏం లాభం?
ఉప్పుతీరు మారేనా?
ఉన్నతి పిడసూపేనా?
అయినా నే నొక్కమాట
చెపుతా విను నేస్తం.
నీ హృదయం నిర్మలమని
నీవు నమ్మినంత కాలం
లోకం నిన్నేమన్నా
శోకం చెంతకు పోకు!
అవని మెప్పుకన్నా నీ
ఆత్మ తృప్తి ముఖ్యమనీ
అది లేని క్షణం బ్రతుకే
ఆత్మ వంచన పాలనీ
గుర్తుపెట్టుకోవోయ్, నీ
వాశ పెంచుకోవోయ్!
దిగులు చెందకోయ్ నేస్తం
మిగుల్చుకో మంచితనం!
బ్రతుకు లతను మరలా
చిగురింపజేసుకో!
సానుభూతి చిహ్నంగా
ఈ గీతా న్నందుకో!

—పరిగి రాధాకృష్ణ

(5 వ కాలం తరువాయి)

హృదయంతో, భరింపరాని, అవమానం పొందిన లూబిన్, ఆత్మహత్య చేసుకోడానికి నిశ్చయించి ఒకనది దగ్గరకు వెళ్లాడు. ఆత్మహత్యాయత్నంలో ఒక సుందరమైన యువతి తని ప్రయత్నానికి అడ్డువచ్చి వారించింది తని ఆత్మహత్యకు కారణం అమెతో లూబిన్‌విషాదాంత హృదయంతో చెప్పాడు ఆమె దానిని విచారించింది. అతనికి సహాయం చేస్తానని వాగ్దానం చేసింది. ఆయువతి పేరు బొలాంగ్. ఆమె లూబిన్‌కు తన ఇంటిలో ఆశ్రయం యిచ్చింది. ఆమె అతనిలో ఆత్మవిశ్వాసానికి దీపం వెలిగించి ఆతను ఆపివేసిన విద్యనుపూర్తి చేయమని, ప్రోత్సాహమిచ్చింది లూబిన్‌కూడా నిరాదరణ చేసిన మిత్రునిమీద పగతీర్చుకోవాలని పట్టుదలతో చదవటం ప్రారంభించాడు

ఐదు సంవత్సరాలు, నిర్విరామమైన కృషిచేసి, లూబిన్ ప్రథమ శ్రేణిలో రాజపరీక్ష ప్యాసయ్యాడు. వెంటనే లూబిన్ రాజభలో మంత్రిగానియమింపబడ్డాడు. యువరాణినికూడా పెండ్లిచేసుకోమని, అతనిని రాజకుటుంబం కోరింది. కానీ అప్పటికే బొలాంగ్ చేసిన సహాయానికి కృతజ్ఞుడై, ముగ్ధుడై, ఆమెను పెండ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు అందువలన యువరాణి సంబంధం నిరాకరించాడు. యీ విషయం వెంటనే బొలాంగ్‌కు చెబుదామని యింటికి వెళ్లేసరికి ఆమె కరుణాత్మకస్వరూపం గల దేవతవలె అదృశ్యమైపోయింది లూబిన్ మిక్కిలి విషాదంతో ఆమెను వెంటనే యెక్కడవున్నా వెతకమని, హుకూములు జారీ చేశాడు కానీ యెంత వెతికినా ఆమె జాడను కనుగొనలేకపోయారు.

కొంతకాలం గడిచినతరువాత లూబిన్‌కు డొవాంగ్‌లీ జ్ఞాపకంవచ్చాడు అతనికి ఒక గుణపాఠం చెప్పాలనుకొన్నాడు లూబిన్ వెంటనే రాజహోదాలతో, గొప్ప పరివారంతో డొవాంగ్‌లీ పరగణాకు బయలు దేరాడు

లూబిన్ రాకనుయెరిగి, డొవాంగ్‌లీ లతనికి స్వాగతంఘనంగా జరిపి, అతను పొందిన విజయానుగుణంగా ప్రశంసించాడు లూబిన్, తనకున్న హోదాలో గొప్పవాడు కాబట్టి, డొవాంగ్‌లీ, అతనిని తన సింహాసనంపైకూర్చోమని, ఆహ్వానించాడు. లూబిన్‌కు గత స్మృతులు జ్ఞాపకం వచ్చాయి. అతను కోపంతో యేదో అనబోతూ వుండగా ఒక యువతి బంగారు పళ్లెరాలలో, మిఠాయిలు టీ మొదలైనవాటిని వుంచుకొని, మిత్రులిద్దరివద్దకూ వచ్చింది లూబిన్ ఆ యువతిని చూసి ఆశ్చర్యపోయాడు ఆమె తన ఉచ్చస్థితికీ, ఉన్నత పదవికీ కారకురాలూ, దోహదకారీ, అయిన యువతి బొలాంగ్.

డొవాంగ్‌లీ మిత్రుని కౌగిలించుకొని చిరునవ్వుతో 'మిత్రుడా, ఆనాడు నా దగ్గరకు తిండీ లేక వచ్చావు. నేను నిన్ను ఆదరించి ఆశ్రయమిస్తాననుకో. అప్పుడు నీ మనస్సు భోగలాలసత వేపుమళ్లుతుంది. దానివలన నీ జీవితాన్నినిర్దుష్టంగా సరిదిద్దుకోలేవు పతనమయే నీజీవితంలో మానవత్వం వెలుగొందాలని బొలాంగ్‌నుపంపించాను. సామాన్యుడిగా బ్రతకడానికి నీకు కావల్సిన కనీసపు సౌకర్యాలను సమకూర్చాను. నీ పున్నతనిస్వచ్ఛమైన మనస్సుతో నిండు హృదయంలో గలనిండిన విశ్వాసపూరితమైన కృతజ్ఞతాభావంతో, నిర్మలమైన స్నేహంతో కాంక్షించాను.''అన్నాడు సజల నయనాలతో లూబిన్ నిశ్చేష్టుడయ్యాడు. కృతజ్ఞతాపూర్వక నయనాలతో. అతన్ని కౌగలించు కొన్నాడు.. తర్వాత డొవాంగ్‌లీ, లూబిన్‌కు, బొలాంగ్‌కు ఘనంగా వివాహం జరిపించాడు.

—వేమకోటి సీతారామశాస్త్రి

తారాబలం-చంద్రబలం

8—12—1963 మొదలు 14—12—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు వృశ్చికంలో సూర్యుడు ధనస్సులో కుజ, బుధ, శుక్ర, కేతువులు మకరంలో శని మీనంలో గురుడు సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి నూలు వస్త్రములు—నిలుకడ, నూనెలు, విత్తనములు—ఎండీ, పసుపు—నిలుకడగా యుండి, తగ్గుదలను సూచిస్తుంది.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

ఏదోవిధంగా మిమ్ము నమ్మించి, మీడప్పుతో, మీపేరుతో, తమ అవుసరములను గడుపుకొన జూచువారుంటారు మోమోటాలకు లొంగి లేనిపోని బరువు బాధ్యతలను పెంచుకోవద్దు అంత్య నిష్ఠురంకన్న ఆదినిష్ఠురమే కొంతమేలు ధన సంబంధంగా ప్రత్యేక అవుసరాలు మధ్య వాద్య కలహప్రసంగాలు కలుగవచ్చు అన్నిటికీ ఓర్పు మిగుల అవుసరం ఆరోగ్యం శ్రద్ధగా జూచుకొనుట అన్నిటికంటే ముఖ్యం వృత్తి మార్గాలలో మీ తొందరపాటువలన కలిగిన లోటు పాటులను సవరించుకోకలుగుతారు ఉద్యోగ, వ్యాపారాలలో, మీ ఆలోచనలకు తగిన అవకాశములు లభిస్తవి ఆశవదలుకొన్న వ్యవహారాలు, నష్టం రాగలదను కొన్ని వ్యాపారాలు, అనుకూలంగా కలసివస్తవి ప్రయాణాలవల్ల ప్రయోజనము తక్కువ

వృషభం

(కృత్తి 2,3,4 పా, రోహిణి, మృగ 1,2పా)

ఎవరివల్ల ఎట్టి ప్రయోజనాన్ని ఆశించినా, తగిన ఫలితం సమకూరదు భావనలను, భ్రాంతులను కల్పించుకొని వృధాప్రయాస పడకండి దైవానుగ్రహమువలన మీ స్థితిగతులకు, మర్యాదమన్ననలకు ఎట్టిలోపం కలుగదు ఉద్యోగ, వ్యాపారాదులల్లోయూ యధాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోచుంటవి ఇతరులను నమ్మి కార్యభారం వదిలేసేనట్టయింకాదు సాధ్యమైనంతవరకు వ్యవహారిక సమస్యలు ముందుకు రాకుండా చూచుకొనుట మంచిది ఎప్పటికప్పుడు ప్రత్యేక అవుసరములు ఏర్పడచు కుటుంబ ఖర్చులు మీశక్తిని పరిక్షిస్తుంటవి ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు పోకలుగుతారు ఆరోగ్యము శ్రద్ధగా చూచుకొనుటలో, ప్రయాణాలలో నిర్లక్ష్యం తగదు

మిథునం

(మృగ 3,4 పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)

స్వంత పనులు ఎలావున్నా పరులకు సహాయపడటం వంటి బాధ్యతలు తప్పనిసరి అవుచుంటవి కార్యభారం వహించినందుకు తుచిన పనులు సక్రమంగా నెరవేరి, పదుగురిలో మీ మాటకు గౌరవం దక్కుచుంటుంది ప్రయాణాలు, ఖర్చులు, అధికం మిత్రసహాయమున ఏవిధమగు కొరత కనుపించదు ఉద్యోగాలలో కొంది ప్రతికూలతను ఎదుర్కొనుచు ముందుకు పోవలసి వస్తుంది. స్త్రీల చలనాది మార్పులు కలిగే సూచనలున్నవి పోటీ కనుపిస్తున్నా ఉపాయంగా మీ వ్యాపారాన్ని ముందుకు సాగించి స్వల్ప ఆదాయాన్ని సమకూర్చు కుంటారు కుటుంబంలో పిల్లలకు స్వల్ప అనారోగ్యములు సూచిస్తూ సమసిపోచుంటవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం ధైర్యం, అంతకుమించిన సహనం, అవుసరం తాత్కాలిక ప్రయోజనాల నుద్దేశించి ఎవరెన్ని సలహాలు చెప్పినా, మీ స్వధర్మాన్ని, సాంప్రదాయాన్ని మాత్రం విడువకండి ఆరంభంలో కొంత శ్రమ తోచినా చివరకు మీ ఆలోచనలు ఆశయాలు సక్రమంగా నెరవేరుతవి వ్యవహారానుకూలం, మీ మాటకు గౌరవం లభిస్తుంది. ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో అధికవ్యయం, ఋణభారం, పెరిగినా, తగిన ప్రయోజనం పొందుతారు ఉద్యోగములలో హోదా అధికారాలు పెరిగే అవకాశాలున్నవి నూతనోద్యోగములు ప్రాప్తిస్తవి నూతన వ్యాపార ప్రయత్నములు, అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతవి

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

అన్నివిధాలా ప్రోత్సాహం లభిస్తుంది తలచిన పనులన్నియు నిరాటంకంగా సాగిపోతవి సజ్జన సాంగత్యం, సంఘంలో గౌరవస్థానం, లభిస్తుంది కుటుంబంలో శుభ సంతోష కార్యాలు, గురు, దేవతారాధనలు, నెరవేరుతవి నూతన గృహనిర్మాణాది శుభకార్యాలోచనలు సుముఖంగా కలసివస్తవి విద్యార్థులకు, కవులకు గాయకులకు, నటీనటులకు అనుకూల సమయం వారి వారి ఆశయములకు తగిన అవకాశములు లభిస్తవి ఉద్యోగములలో అనుకూలత, ఆదాయం బాగుంటుంది వ్యాపారంలో మీ ఆలోచనలు, మీ ధైర్యం ఫలిస్తుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1,2 పా)

గౌరవప్రదమైన కాలం మీ ఆలోచనలు, ఆశయాలు పదుగురికీ సంతృప్తి నిచ్చి మీ ఉద్యమానికి తోడ్పడుచుంటారు గొప్పవారితో స్నేహం, అవుసరములకు తగిన ధనసహాయం లభిస్తుంది కుటుంబ విషయాలలో శుభములు కూడివచ్చి సుఖసంతోషాలు లభిస్తవి ఉద్యోగములలో వెనుకటికన్నా స్థిరత్వము, అధికారుల ఆదరణ, లభిస్తవి వ్యాపారం లాభదాయకంగా సాగిపోతుంది స్పెక్యులేషన్‌వంటి వ్యాపారాలు అంతగా ఫలించవు విద్యార్థులకు పరీక్షలలో విజయం, నూతనోద్యోగ ప్రయత్నములకు అనుకూలం లభిస్తుంది ప్రయాణ మూలక కార్యసిద్ధి, గౌరవం

తుల

(చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)

నూతన కార్యక్రమమేది తలపెట్టాలన్నా, వెంటనే అవకాశం చిక్కదు అనారోగ్యమో, ఆర్థికలోపమో ఆ సమయానికి అడ్డువస్తూవుంటుంది కాని అవుసర సమయాలలో బాధ్యత వహించి మీపనులను సాధించ కొనకలుగుతారు కుటుంబ విషయాలలో ఏదోఒక రూపములో కొంత అసంతృప్తి తోస్తూనే వుంటుంది ప్రత్యక్షంగా జరిగే అపకారం మాత్రం అగుపించదు ఆయా సమయానికి తగినట్లు ఆదాయం సమకూరి అవుసరములు గడుస్తుంటవి స్వవిషయంలో కొన్ని ఇబ్బందులు కనుపిస్తున్నా పరులకు సహాయపడే విషయాలలో వెనుకాడరు వృత్తి, వ్యాపారాలలో, కార్యభారం అధికం శ్రమ తోస్తుంది తగిన ప్రయోజనం కనుపిస్తుంది శుభవార్తా శ్రవణం లాభదాయకముగు ప్రయాణము

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూ, రాధ జ్యేష్ఠ.

యోచించిన కొలది ఏవో కొన్ని సందేహాలు కలుగుచునే వుంటవి సాహసించి ఏదోఒక లక్ష్య మార్గాన ముందుకు సాగాలి మీశ్రమ వృధాపోదు నూతనోద్యోగ ప్రయత్నములకు అధికారులను కలసుకొనుటకు అనుకూలసమయం విద్యార్థులకు పరీక్షలలో విజయం సమకూరుతుంది ఉద్యోగములలో మంచి మార్పులు రాతగు సమయము అందుకుచేయు ప్రయత్నములకు అనుకూలం వ్యాపారమూలక ధనలాభం భూ, గృహవసతులనుండి ఆదాయం లాభదాయకముగు ప్రయాణం మొదలగు శుభములు సమకూరును కుటుంబ విషయాలలో ఏవో కొన్ని భేదాభిప్రాయాలు వచ్చిపోతూంటవి మీమాటలలో తొందరపాటు కలుగకుండా చూచుకొనుటముఖ్యం

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

ఎవ్వరినీ అతిగా నమ్మవద్దు సాధ్యమైనంతవరకు ఇతరుల తగాదాలలో తటస్థంగాయుండి గౌరవం దక్కించుకోవటం మంచిది. కలహాలకు, ఖర్చులకు దారితీసే సలహాలను పాటించకండి. ప్రయాణాలను తగ్గించటం, ఆరోగ్యం శ్రద్ధగా చేసుకొనుట ముఖ్యం. రాబడికి మించిన, అవుసరములు అధికమవుతవి. ధర్మకార్యాలు, దానధర్మాలు, తప్పనిసరి అవుచుంటవి. బయటపడకుండా సమర్థించుకొనుచు సాగిపోచుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలను ఎదుర్కొనుచూ ముందుకు పోవలసి వస్తుంది. వ్యవహారములు, అనుకొన్నంత తొందరగా పరిష్కారానికి రావు. ఓర్పు అవుసరం.

మకరం

(ఉషా 2, 3, 4. పా, శ్రవ, ధని 1, 2 పా.)

గ్రహబలం మీకు అంతగా అనుకూలిస్తుందని తోచదు. శ్రమపడిన విషయాలలో ఫలితం చేతికి అందేటంతవరకు సందేహంగానే ఉంటుంది. కొన్ని సందర్భాలలో బంధు మిత్రులు కూడా విరోధులనట్లే ప్రవర్తిస్తుంటారు. అందువల్ల మీకు జరుగబోయే లోటుపాటులు కనుపించవు. దైవానుగ్రహమున ఏదోవిధంగా ఆదాయము అందివస్తూ, అవుసరములు గడుస్తుంటవి. ప్రస్తుతం మీ ఆరోగ్యం అంత బావుండదు. నిర్లక్ష్యం పనికిరాదు. ఉద్యోగ—వ్యాపారాలలో కలసిరాగలమార్గాలు కనుపించవు గౌరవం ప్రతిపత్తుకు లోపం లేకుండా పరిస్థితులు సాగిపోచుంటవి ఇతరులను నమ్మి నూతన వ్యాపారాలకు దిగే సమయంకాదు

కుంభం

(ధనిష 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

కలసివచ్చే కాలం నూతన పథములననుసరించి అభివృద్ధిని సాధించుకోవలసిన సమయం అట్టి ప్రయత్నాలలో వెంటనే ఫలితం లభించకపోయినా, మీశ్రమ వృధాపోదు మీ ఖర్చుకు తగిన ప్రయోజనం పొందకలుగుతారు మీ ఆలోచనలకు ప్రోత్సాహిచ్చి, ముందుకు నడుపింపగల స్నేహితులు లభిస్తారు ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది ఆర్థికస్థితియును కొంత మెరుగ్గా కనుపిస్తుంది హెచ్చు మొత్తాలకై చేయు ప్రయత్నములు నిదానంగా అనుకూలిస్తవి కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోచుంటవి. శుభకార్యాలోచనలకు మార్గం సుముఖంగా ఉంటుంది.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి.)

వ్యవహారిక, ఆర్థిక సర్దుబాట్లను గూర్చిన తొందరలు అధికమవుతవి ఎవాట పట్టింపులకే ప్రాధాన్యత నివ్వక సామరస్యంగా మీ పనులను సాధించుకోవాలి మీరు వూహించే మార్గాలలో కాకపోయినా మరొకవిధంగా మీ పనులకు అనుకూలత లభించి ఆందోళన తొలగుతుంది ఉద్యోగ, వ్యాపారాలలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది నూతనోద్యోగ, వ్యాపార ప్రయత్నములకు, స్థల చలనాది మార్పులకై చేయు యోచనలకు, అనుకూలత లభిస్తుంది సౌకర్యములకొరకు విలువగల వస్తు వాహనములను కొంటారు కుటుంబ విషయాలన్నీ ప్రశాంతంగా సాగిపోచుంటవి నూతన వ్యక్తులస్నేహం సహాయం లభిస్తవి

కారువేర్వాళ్లకే కెంపు కడుపునొప్పి ఎంత బాధాకరమో.

బాక్‌లా

ఆమ్లాధిక్యతకు, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పట్లు, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల డబ్బా వెల రూ. 3/. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ 8 50 తపాలా ఖర్చులు వేరు టోకు వ్యాపారస్థులకు ప్రత్యేకమైన రేట్లు దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీసు, హిందీలలో వ్రాయండి

దీ బాక్‌లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్ కలకత్తా-7

బొమ్మల భారతం.... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

పుస్తక పరిచయం

కలయని బాటలు

నవల. మూలము యాదవేంద్రశర్మ 'చంద్ర' తెలుగు అనువాదం: కోనేరు తిరుమలరావు, ప్రకాశకులు: ఆంధ్రబుక్‌హౌస్, సుల్తాను బజారు, హైదరాబాద్. మూల్యం: రూ. 3—00.

బాటలు కలయక పోవడం, జీవితాలు విషాదమయం కావడం సామాన్య అనుభవాలే. కాని యాదవేంద్ర శర్మ 'చంద్ర' గారు ఈ సామాన్య అనుభవాన్ని కలయని బాటలలో అతిగాఢంగా చిత్రిస్తారు.

జీవితము శూన్య మని అనాము ఈ కథను ప్రారంభిస్తాడు. అనాముడు కుంటివాడు. తానొక గొప్ప కళాకారుడని అతని భ్రమ. ఇందు ఒక సాధారణ ఉపాధ్యాయిని. ఈమె కూడ కళాప్రేమి. అంతేకాదు, ఈమె ఒక కథారచయిత్రికూడా. అనాముడు ఇందును ప్రేమిస్తాడు. ఇందుకు తన గమ్యం తెలియదు. కాని ఆశలు వేరు. అందుచేత ధనవంతుడయిన ధంవర్‌బాబును, అటుతర్వాత అంతకంటె ధనవంతుడయిన రాధాకృష్ణుని ఆమె వెంటాడుతుంది. వరద సామాన్యపుపిల్ల ఆమె అనాముని మనసార ప్రేమిస్తుంది. అనాము డామెను ప్రేమించడు. నిరాశవలన వరద తన జీవితాన్ని స్వంతచేతులతోనే భగ్నం చేసుకుంటుంది. ఇదిగాక మరికొన్ని పాత్రలుకూడా ఈ నవలలో ఉన్నాయి. వారందరూ బూటకపు కళాప్రేమికులు.

ఈనాడు అనేకమంది రచయితలు, కళాకారులు అనుభవించుచున్న సామాన్య సంఘటనను ఈ నవల విపుల మొనరిస్తుంది. అనేకమంది కోతి మేరు కళాకారులు లోకం తమ్ము గుర్తించడంలేదని బాధపడడం కూడ నేడు సామాన్యమేం కాని ఈ నవలలో రచయిత ప్రదర్శించిన విశేషం అంగవైకల్యం కలిగిన ఒక కళాకారుని చిత్తవృత్తి, యాదవేంద్రశర్మగారు ఆ కళాకారుని మనోవేదనను తానుగానే అనుభవించినట్లు చిత్రించారు ఒకవిధంగా అంగవైకల్యం కలవారిమీద ఈ నవలా చదువరులకు దయకూడ కలుగవచ్చు.

నడచినంతవరకూ ఈ కథ రమ్యంగానే నడుస్తుంది. కాని ముగింపు హఠాత్తున జరిగిపోతుంది. తిరుమలరావుగారి శైలికూడా సరళమయినది. చదువతగిన నవల కలయని బాటలు.

ఎవరు దొంగ

నాటికల సంపుటి, రచన:రేడియో తాతయ్య, ప్రకాశకులు : తాతయ్య ప్రచురణలు, మద్రాసు —7, మూల్యం రూ 1—00

అన్నింటితోపాటునేడు మనతెలుగులో కూడ బాలసాహిత్యం మంచి అభివృద్ధిలోనే ఉంది పూర్వంకన్న నేటి బాలబాలికలకు విజ్ఞానదాహం ఎక్కువగునటే ఇందుకు కారణం అని చెప్పవచ్చు అంతేకాదు. బాలబాలికలు మన భావిపౌరులని, అందుచేతవారలకు మంచి తరిఫీదుఅవసరంఅని, ఆతరిఫీదుకు ఇటువంటి సాహిత్యం సహకారిగా ఉంటుందని, ఇటువంటి భావాలుకూడ మన దేశంలో బాగా పెరిగిపోయినవి ఇందుకు అనేక పత్రికలు, రేడియో ప్రసారాలు కూడా దోహదం ఇస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ బాల సాహిత్యంలో ఒక తృప్తి కరమయిన పుస్తకం వెలువడినప్పుడు చాల సంతోషంగానే ఉంటుంది

''ఎవరుదొంగ? కలిమి—లేమి' అను ఈ నాటికల సంపుటి బాలసాహితికి చెందిన, తృప్తికరమైన ఒక చిన్న పుస్తకము ఇందులోని రెండు నాటకాలల్లోనూ, భాగ్యవంతుల పిల్లవాండ్లను మించి బీదపిల్లవాళ్లే గుణవంతులై సామాజికుని ప్రేమకూ, దయకూ పాత్రులవుతారు. అంతేకాదు, మనం బాలబాలికలలో కోరదగిన మంచిగుణాలను, అసహ్యించుకునే దుర్గుణాలను ఈ రెండు నాటికలు రసవంతంగానూ, మనోహరంగానూ ప్రదర్శించి, నీతి మార్గదర్శకమవుతాయి ఈ నాటికలలో గమనించవలసిన మరొక ప్రత్యేక విశేషం కూడా ఉంది ఈ రెండు నాటికలు పసిపిల్లలు కూడా చక్కగా ప్రదర్శింపవీలయినవి

రేడియోతాతయ్య, పసిపిల్లల నాటకాల్లో మంచి అనుభవం గడించగలిగినందువలననే, ఈ జంటనాటికలను ఇంత రమ్యంగా రచింప గలిగారు ఈనాటికలలోని శైలిసరళంగా, పొంపుగా, తేలికగా బాలబాలికలకు తగినట్లుంది అందరూ చదువ తగిన నాటికలేకావు ఇవి — ప్రతిచోట బాలబాలికలచే ప్రదర్శింపతగినవి ఈ జంట నాటికలు

—అ గో.

స్పెషల్ శాలువ

మా అందమైన శాలువ డు 6/-కే కొనండి పోస్టేజి అదనం రెండు శాలువలు ఆర్డరిస్తే ఒక మంచి మఫ్లర్ ఉచితం ఈ తగ్గింపు ధర 15 రోజులు మాత్రమే

PAUL SHAWL HOUSE, Amritsar-22

NARAYANA

WOOD SCREWS N GOOD SCREWS

మద్రాసు, మైసూరు, ఆంధ్ర స్టేట్లకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు :

మెస్సర్స్. ది బాంబే కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్,

పోస్టుబాక్సు నం. 109 :: మద్రాసు—1.

—Chari

బొల్లి మహావాద దద్దుచర్మవ్యాధులకు

ప్రత్యేక చికిత్స

కేటలాగు,సలహా..ఉచితం

జి.వి. రెడ్డి & కో.

గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

రంగారాయ చరిత్ర

(6 వ పేజీ తరువాయి)

పాండవశ్రేణికి సైన్యనాధుడగు ధృష్టద్యుమ్ను చందంబునన్
పందువంట నంసారము
'కొరవిం దల గోకికొనం దలంచుటల్
నీర బుద్బుదంబు
నీరుకాకి నెపములు
చచ్చెడువాని కుర్చి సాగర మధి జావుదప్పు
ముగుగా.
నిప్పుదొక్కు కోతికి శివమెత్తు చందము
న యుద్దే న కథాచన
పులివాడి కండ
విరు దుడిగిపోవుకన్నను మరణంబే మేలు
అభిమానం బెడలుకంటె హైన్యము గలదే
ఒడ్డుపులి కనిష్ట ప్రాప్తిగాకుండునే
అర్ధకాంక్షకుల కేలా యుర్జితాలోచనల్
జయాజయములు దైవకార్యములు —'',

మున్నగు జాతీయములు, సామెతలు, అర్ధాంతరన్యాసములు సందర్భోచితముగా నిందు గూర్పబడినవి

కులహని పాం హేతుపు
కలహం బరయంగ యశముగొఱగడు దీనన్

అను ఇందలి వాక్యము సర్వకాలములందును పాటింపదగిన సత్యము, చక్కని హితోపదేశము ఈనీతి నేడు సర్వదేశములవారు పాటించ వర్తించుట లోకమునకు శ్రేయస్కరము

నారాయణకవి లానాడు తెలుగు భాషలో రాజకీయ సంబంధముచే ప్రవేశించి వ్యవహారమందున్న అన్యదేశ్యములను అందులో అధికముగ ఉరుదు పదములను ధారాళముగా నుపయోగించెను.

అందు కొన్ని — సర్కారు, తాఖీదు, వకీలు, పోక్లా, సారా, కురిచి, ముసలిమాను, నజరులు, పరమానా, ఖజానా, పసందు, జవాబు, ఫల్గా, సిపాయి, సలాము, లష్కరు, నిషా, నవుబత్తు, మోలాబు, గుజరాయించు, హరకారా, తబీరు, మాపుచేయు, సుబేదారు, జవాబంది, జమీందారు, కితాబు, ఇట్టి వెన్నో యుండను గలవు. ఫ్రెంచి అనుటకు పరాసు అని వాడినాడు కవి. ఫ్రెంచి ప్రధాన నగరమగు 'పారిస్' అను నది దీనికి మూలము కానోపును.

ఈతని కవిత్వమందు లక్షణ దోషములు కొన్ని యందందు గానబడుచున్నను కవనము రసవంతమయినదియని కందుకూరి వీరేశలింగము పంతులు కవుల చరిత్రలో వ్రాసిరి.

చరాల్పు, ముచ్చట్లు, ఇవ్వడు, నానావైరాలు, చాలా ముఖ్యంబుగ, నిశ్వాస, జాగ్రత, తరిదండ్రడులు, విమర్శింపకన్, నెలమల్యారు, చచ్చేము, పారే చీమలు, మింటత్రోవ నరిగే పక్షుల్, చించుకవచ్చు, చేతు, పైసాచు, కొద్దినాళ్ళ, కత్తిలు, శ్రీకాకుళపున్ సరకారు, ఆత్మపర్ణసన్నిబ్బరము, సాహేబేంద్ర మున్నగు విలక్షణ ప్రయోగము లిందు చాల గలవు.

ఈకవి లఖండయతిని తరచుగా గూర్చుటయే గాక, త—డలకు, ర—రలకు, ర—లల, ర—లలకు యతి పాటించెను.

'దృప్త విరోధి యూధములు—తో' వంటి అప్రశస్త యతి ఘటన లీకావ్యమున జూపట్టుచున్నవి.

నా రచించిన 'తెలుగు భాషలో ఛందోరీతులు' అను గ్రంథమున రంగారాయ చరిత్రలోని ఛందో వైలక్షణ్యము ప్రదర్శింపబడియున్నది.

రంగారాయచరిత్ర సద్యకావ్యము తరువాత 'బొబ్బిలిరాజు కథ' అను బుర్రకథను పెద్దాడ మల్లేశకవి వ్రాసెను. ఈ జానపదగేయ రచన వీరరసోద్బోధకముగా నున్నది. ఈ పద్య గేయ కృతులు నాధారముగా గొని యీ శతాబ్ద ప్రారంభములో బొబ్బిలి యుద్ధ కథను శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రియు, నేదురు వేంకటరాయ శాస్త్రియు నాటకములుగా వ్రాసిరి.

కవి యవతారికలో జెప్పినట్లు రంగారాయ చరిత్ర భారత యుద్ధమువలె అతి భాసురతం గనుపట్టుచు వీరరసప్రధానమయి వేడుక నింపుచున్నది. కథకు తోడుగా ఇందలి కవిత్వము నిబంధపాకమువోనప్పుడయి హృద్యయంగమమై 'దిట్టకవి' యను కవి యింటిపేరు సార్థకము చేయుచున్నది.

నవల రచయితల క్రొత్త పోకడలు

(5 వ పేజీ తరువాయి)

నాటినుండీ ఉపనిషత్తులు, సాంఖ్య—యోగ—న్యాయ—బౌద్ధ దర్శనాల్లో మనసుకు సంబంధించిన జాగ్రత సుషుప్త స్వప్నావస్థలు సాంగోపాంగంగా వర్ణితాలు. స్త్రీ పురుషుల మనస్తత్వాల స్మృతి—ప్రజ్ఞల ప్రక్రియలు—రహస్యానుభూతులు వీటిన్నింటినీ పూర్వులు దర్శనాలక్రిందకు జమకట్టారు ఇటీవల పాశ్చాత్యులు దానినొక ప్రత్యేకశాస్త్రంగా సైకాలజీపేరుతో వృద్ధి చేశారు దాని నిప్పుడు సైన్టిస్టులు, సాహిత్యకారులు సరిసమానంగా స్వేచ్ఛగా వాడుకుంటున్నారు వీరితోపాటు డాక్టర్లు, జడ్జీలు సైకాలజీలమీద ఆధారపడి ప్రయోజనాలు సాధించుకుంటున్నారు

మార్క్సు ప్రవేశ పెట్టిన ద్వంద్వాత్మకభౌతిక వాదం సాంఘిక వ్యవస్థమీద. బాహ్యజీవితంమీద కొన్నాళ్ళు పనిచేసి కొన్నిప్రయోజనాలు సాధించినమాట నిజం. ఆ ద్వంద్వాత్మక భౌతికవాదంలోరచయితలుసయితంకొన్ని సాహిత్య ప్రయోజనాలు సిద్ధించుకొన్నమాటా నిజమే. అయినా మనిషి యొక్క ఆర్థికసమస్యయే గాక సూక్ష్మాతి సూక్ష్మం, యింద్రియాతీతం అయిన మనసుకూడా అయి వుండడంతో అతని అంతర్గతత్త్వాను గురించికూడా ఆలోచించాల్సి వచ్చింది రచయితలకు ఈయుగంలో ప్రవేశించాక బృహదాకారాన్ని వదిలిపేసి ఇంద్రియాతీతమైన విషయాల్ని, రహస్యాల్ని అన్వేషించడం జరుగుతున్నది. మనస్తత్వశాస్త్రం అలాంటి రహస్యోద్ఘాటనమే చేస్తుంది. పరిస్థితుల్ని అధ్యయనంచేసిన మార్క్సు సిద్ధాంతం స్థానంలో ప్రస్తుతం మనస్తత్వంద్వారామనిషిని అధ్యయనం చేస్తున్నారు. రచనకు మనస్తత్వం ప్రధానం అయినతర్వాత రాగద్వేషాలలో విభేదంలేకుండా పోయింది.

(ఫ్రాయిడ్, అతని శిష్యుడు ఎడ్లర్, అతని సహచరుడు జుంగ్‌ల ద్వారా ఉత్క్రాంతిపొంది మనస్తత్వం సూక్ష్మాతిసూక్ష్మమైన ఆత్మను కేంద్రంచేసుకొని ఆత్మలోని దమితశక్తిని పైకి తీసింది ఆహారవిహారాలు మొదలుకొని స్థూలం నుండి సూక్ష్మానికి ప్రయాణంచేస్తున్న ఈరోజుల్లో రచయిత సంయితము సూక్ష్మమైన అంతరంగం, అంతశ్చేతనాన్ని అది సార్వజనీనం కాకపోయినా, అది సమాజానికి విరుద్ధంగా కనిపించి అందు ఆదర్శం లోపించినా తన వ్యష్టిదృష్టినే ప్రధానంచేసికొని ఆత్మచైతన్యంకోసం ఆత్మాన్వేషణలాంటి బౌద్ధికరచనల్ని చేస్తున్నాడు. ఇలాంటివారిని 'వ్యష్టి వాదరచయిత' అని అన్నారు. వీరికి క్లైమాక్సుతో పనిలేదు ఘాత ప్రతిఘాతాలు, ఆరోహణ అవరోహణస్థితులు, ఉపసంహారంలాంటి సోపానాలు వీరిరచనల్లో కనిపించవు. సుఖాంతాలకు కావలసిన ఆరంభం, ప్రయత్నం, ప్రాప్త్యాశ, నియతాప్తి, ఫలాగమం లాంటి క్రమవికాసదశలతోనూ వీరికి పనిలేదు. మనస్తత్వం ప్రధానం అయ్యాక ఏదో ఒక భావుకత, ప్రతీకలను పాత్రచిత్రణలో చూపెడుతున్నారు. హెమింగ్‌వే, బ్రేట్‌హార్ట్, ఓ హెన్రీలులాంటి అమెరికాకారచయితలు డి.హెచ్. లారెన్సు, సామర్‌సెట్‌మామ్ వంటి ఇంగ్లండ్ రచయితలు మనస్తత్వచిత్రణలో నిత్యం నూతన వస్తువు—శిల్పం ప్రవేశపెట్టారు. వీరు ప్రవేశపెట్టిన కెమేరా, మ్యూస్‌రీల్, ఫ్లాష్‌బాక్, సినిమా శిల్పం తెలుగురచయితలు గోపీచంద్—బుచ్చిబాబుల్లోనూ ముమ్మరంగా కనిపించింది. గోపీచంద్ వ్రాసిన మెరుపుల మరకలు, పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా,చీకటిగదులు నవలల్లో వ్యష్టిపాత్రలు వ్యక్తి మనస్తత్వాలు చాటుమాటు లేకుండా అవి సమాజానికి విరుద్ధంగా కనిపించినా చిత్రించబడ్డాయి. చివరకు మిగిలేది నవలనాటి నుండీ బుచ్చిబాబు సోమర్‌సెట్‌మామ్ పోకడలో వ్యష్టిపాత్రలను సృష్టిస్తూ మనస్తత్వచిత్రణలో లేబరేటరీ ప్రయోగాలు చూపెడుతున్నారు.

మార్క్సు అన్వేషించిన ద్వంద్వాత్మక భౌతికవాదంయొక్క అవశ్యకత లోకానికి తీరిపోడంతో రచయితలకూ సమష్టిపాత్రల చిత్రణావశ్యకత తీరిపోయింది. మనస్తత్వం ప్రవేశించాక వ్యష్టిపాత్రల చిత్రణావశ్యకతా పెరిగిపోయింది. సమష్టిపాత్రల ఒకే తనం ఇక సెలవు తీసుకున్నదనే చెప్పాలి. వ్యక్తికి రాజకీయస్వేచ్ఛఒక్కటే చాలదు. మానసికస్వేచ్ఛకూడా కావాలి. అతనిమీద ఎలాంటి కంట్రోలూ వుండకూడదంటూ వ్యక్తిని కేంద్రంచేసుకొని వ్యష్టిచైతన్యం చూపెడుతున్న రచయితలు నేడు అధికమయ్యారు. సాంఘిక సంఘర్షణనుండి రచయిత మానసికసంఘర్షణవైపుకు మళ్ళిపోయి లోకానుభవంతో విలక్షణ వ్యక్తిత్వాలను సూక్ష్మ సూక్ష్మనిరీక్షణదృష్టితో చిత్రిస్తున్నాడు. రచనంటే రచయితలో ప్రవేశించిన ఒక అనుభవం—ఒకలనుభూతిగా మారింది. ఆ అనుభవం ఒక విశిష్టమానవుని విశిష్ట ప్రవర్తన అయి వుంటున్నది. ఆ ప్రవర్తనలో రచయితకు ఏదో ఒకప్రభావం కనిపించి దానికి అతను వశుడై పోయి ఆ ప్రవర్తనమీద యింత వెలుతురువేసి కళాత్మకంగా చూపెడుతున్నాడు

హెన్రీ జేమ్సు అనుకుంటాను నవలకు పరిభాష చెపుతూ నవలను వ్యక్తిగత జీవనప్రభావం అన్నాడు వ్యక్తిగత జీవిత ప్రభావం రచయిత మీద బలంగా పడడంతో దాన్నుండి తప్పించుకోలేకపోయి దాన్ని వ్రాసి పడేసి బయట పడుతున్నాడు అలాంటి తీవ్రానుభూతి నవల చదువుతున్నప్పుడు చదువరికే కలుగుతున్నది రచయితకు వ్యక్తిగత భావసంపత్తి ప్రధానం అవడంతో వ్యక్తిత్వం, మౌలికత్వం లోపించిన రచయితకు ఈ నాడు విలువలేకుండా పోయింది అతను చెప్పదల్చుకుంది దృఢంగా గట్టిగా చెప్పాల్సి వస్తున్నది అందు యధార్థం కనిపించాల్సి వస్తున్నది అది ఏపాటి కపోలకల్పన అనిపించినా అవాస్తవికత వచ్చిపడుతున్నది రచనలో నానాటికి కల్పన (ఫిక్షన్) అంశం క్షీణించిపోయి యథార్థం (ట్రూత్) తత్త్వం పెరిగిపోతున్నది. ఈ రెంటినీ కలిసి పెద్ద పెద్ద ఆఖ్యాయికలు వ్రాసిన వెనుకటి వస్తువు—శిల్పం నేడు పూర్తిగా మారిపోయాయి. పైగా యథార్థం ఇప్పుడు కల్పనకు విరోధికూడా అయింది. యథార్థమను అనేది అనుభవగమ్యము, ఇంద్రియగ్రాహ్యము, బుద్ధిసంవేద్యము అయ్యే వస్తువు. ఒకోచోట యథార్థంకూడా కల్పనకంటె విస్మయజనకంగాను, కల్పనగానూ కనిపించొచ్చు. మనస్తత్వశాస్త్రం స్థితిచరిత్రను రికార్డు చెయ్యడం మొదలుపెట్టాక ఇంద్రమహేంద్రజాల కథలు నిస్సారపడ్డాయి. అర్థం లేదనుకుంటున్న కలలకు ఫ్రాయిడ్ అర్థాలుచెప్పి ఫ్రీ ఎసోసియేషన్ ద్వారా రోగాలను నివారించాడు. ఎడ్వర్డు గ్లోవర్ మనస్తత్వచికిత్సకు పాశ్చాత్యక్రమం తయారుచేసి పెట్టాడు.

వ్యక్తే కథకు అస్తిత్వంగా పనిచేస్తూ వ్యక్తిచేష్టలే కథలౌతున్నాయి. పూర్తి వ్యక్తిని చూపెట్టడానికి అతని మానసిక జీవితాన్ని సాంగోపాంగంగా చిత్రించడానికి నవలకే ఎక్కువఅవకాశం కనిపించడంతో రచయిత నవలా ప్రక్రియను ప్రధానంగా తీసుకుంటున్నాడు. వ్యక్తి మనోచిత్రణే రచనకు లక్ష్యం కావడంతో అనేకపాత్రలకు తావులేకుండాపోయి ఎంత పెద్దనవలైనా 4—5 పాత్రలకు మించడంలేదు. పాత్రలు క్రియాశీలత నుండి యాచనా పరత్వమునకు దారితీశాయి. కథంటూ కనిపించదు. ఉన్నా అనేకంగా ఖాళీ స్థలాలుంటున్నాయి. ఇకశైలి విషయంలో పర్యాలోచనకు దిగితే నాటికీ నేటికీ అంతు పట్టకుండా మార్పు జరిగిపోయింది. వర్ణనాత్మకమైన శైలిని కాదని సంభాషణశైలి ప్రవేశించింది. నవలను క్రియాత్మకమైన నాటకంగా నిర్వచించినవల్లోనాటకీయతను ప్రవేశపెట్టారు. వర్జీనియా ఉల్ఫు నవలలు ఇలాంటికే లికి పెట్టింది పేరు. సహచేతన వ్యక్తిత్వాలను ప్రభావవంతంగా చిత్రించడంలో వర్జీనియా ఉల్ఫు, జేమ్సు జ్యాయస్, విలియం ఫాక్‌నర్‌లు అందెవేసినచెయ్యిగా పేరొంది నావలిస్టులకు నావలిస్టులు అనిపించుకున్నారు. వీరు ప్రవేశించాక, ప్లాట్‌నావెల్సు, ఎంక్సనల్ నావెల్సు మరుగుపడిపోయి పంక్సనల్ సైకాలజీ నవలలు నిరవధలుగా వచ్చిపడ్డాయి. ఇందు అనే ఆదరణవాద ప్రతిక్రియ అధికంగా దృగ్గోచరం అయింది.

పూర్వదీప్తి,— చేతనాప్రవాహం కాలక్రమం, కాలవిపర్యయం, మనోరాజ్యంవంటి అద్యతనపద్ధతులు శైలిలో నూతనత్వం తెచ్చిపెట్టాయి పూర్వదీప్తి శైలిద్వారా పూర్వస్మృతుల్నిమేల్కొలుపుతున్నారు చేతనాప్రవాహంద్వారా ఆత్మనిష్ఠభావాలను—ఆలోచనలను పాత్రల్లో చూపెడుతున్నారు. ఈనాడు సినిమా శైలిం, నవల శిల్పానికి భేదంలేకుండా పోయింది ప్రతిసినిమా శిల్పంలోను ఏదో ఒక నూతన ప్రయోగాన్ని ప్రవేశపెడుతున్నది ప్రతి కొత్తనవలా శిల్పంలో ఏదోఒక కొత్తదనం, నూతన ప్రయోగం చూపెడుతున్నది రచయిత నేస్తున్న ప్రతి అడుగు వస్తువు,శిల్పంలో ఒకనూతన అధ్యాయం సృష్టిస్తున్నదనే చెప్పాలి

దక్షిణ రైల్వే

గుంతకల్ డివిజన్ — ఎలెక్ట్రికల్ బ్రాంచి

టెండరు నోటీసు

Advertisement No G/E/Advt /6

దిగువ పనులకు విడివిడిగా సీల్డు టెండర్లు గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు (ఎలెక్ట్రికల్) చే కోరబడుచున్నవి

వ నెం	టెండరు నెంబరు	పనిపేరు	పని సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
			రు	రు
1	జి/ఇ/9/63	రేణిగుంట—సిబ్బంది క్వార్టర్సు ఎలెక్ట్రిఫికేషన్— 20 యూనిట్లు (టైపు 1—12 యూనిట్లు) మరియు (టైపు 2 — 8 యూనిట్లు)	4,600	115
2	జి/ఇ/10/63	గిద్దలూరు—సిబ్బంది క్వార్టర్సు ఎలెక్ట్రిఫికేషన్ —38 యూనిట్లు (టైపు 1—31 యూనిట్లు) (టైపు 2—6 యూనిట్లు మరియు టైపు 5—1 యూనిట్)	7,800	195
3	జి/ఇ/11/63	ధర్మవరం—సిబ్బంది క్వార్టర్సు ఎలెక్ట్రిఫికేషన్ — 96 యూనిట్లు (టైపు 1—52 యూనిట్లు) (టైపు 2—44 యూనిట్లు)	24,000	600
4	జి/ఇ/12/63	గుంతకల్లు—సిబ్బంది క్వార్టర్సు ఎలెక్ట్రిఫికేషన్ — 233 యూనిట్లు (టైపు 1—231 యూనిట్లు టైపు 2 - 2 యూనిట్లు)	40,000	1,000

నోటు

1. గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనల్ పేమాస్టర్ కు ధరావతు సొమ్ము చెల్లింపవలసిన కడపటి తేదీ 23—12—63 వ 12 గం.
2. టెండర్లు తీసుకొను కడపటి తేదీ 24—12—63 వ 2 గం
3. టెండర్లు తెరచు తేదీ 24—12—63 వ 3 గం

టెండరు డాక్యుమెంట్లు, ఒక్కొక్క టెండరు డాక్యుమెంటు ఖరీదు క్రింద గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనలు పే మాస్టరుకు రు 5 చెల్లించి సదరు రసీదును చూపించినమీదట దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు

ధరావతుసొమ్ము టెండరులో నిర్దేశించిన ప్రకారం గుంతకల్, దక్షిణరైల్వే డివిజనల్ పే మాస్టరుకు చెల్లించవలెను.

బి. ఎం. సోమన్.
డివిజనల్ సూపరింటెండెంట్,
(ఎలెక్ట్రికల్) దక్షిణరైల్వే, గుంతకల్

గుంతకల్లు
20—11—63

చల్లపల్లి షుగర్స్ లిమిటెడ్, మద్రాసు—1

షేరుహోల్డర్లకు నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇవ్వబడినది. ఈ కంపెనీ షేరు హోల్డర్ల పదకొండవ వార్షిక సర్వసభ్య సమావేశము నం 30, రామకృష్ణవీధి, త్యాగరాయనగర్, మద్రాసు—17 సంబ.1963, డిసెంబరు 30 సోమవారం ఉ 11—30 గం లకు దిగువ తెల్పిన విషయములను గూర్చి వ్యవహరించుటకు జరుగును.

1 1963, జూన్ 30 నాటి డైరెక్టరు నివేదికను, ఆడిటరు కాబడు బాలెన్సు షీటును ఆ తేదీతో అంతమైన సంవత్సరముకు లాభ నష్టపు అక్కౌంటును స్వీకరించి, గుర్తించి, ఆమోదించుట

2 డివిడెండు ప్రకటించుట

3 రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ సూర్యదేవర వెంకటకృష్ణయ్యగారి స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. శ్రీ వెంకటకృష్ణయ్యగారు తిరిగి ఎన్నుకొనబడ నర్హులు, ఎన్నుకొనబడగోరుచున్నారు

4. రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ మండవ కనకయ్యగారి స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. శ్రీ కనకయ్యగారు తిరిగి ఎన్నుకొనబడ నర్హులు. ఎన్నుకొనబడగోరుచున్నారు.

5. మేనేజింగు ఏజంట్లగు మెస్సర్సు. చల్లపల్లి కన్సరన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్సోసియేట్ అయిన శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్‌గారి నుంచి ఒక మోటారు కారును రు 25,000ల ఖరీదుకు కొనుబడిని ఆమోదించుట

దిగువ తీర్మానమును గమనించి సమంజసమని తలపబడుచో ప్రత్యేక తీర్మానముగ ప్యాసు చెయుట —

“మేనేజింగ్ ఏజన్సీ కంపెనీ సభ్యులైన శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ బహదర్ గారి నుండి, శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ బహదర్‌గారు మేనేజింగ్ ఏజన్సీ కంపెనీ ఎస్సోసియేట్ అయియున్నను, ఒక మోటారుబండిని, అనగా ఎ పి కె 3737 నంబరు ప్లిమౌత్ కారును కంపెనీకి కారును డెలివరీచేసినపుడు రొక్కముగ చెల్లించుపట్లు రు 25,000ల ఖరీదుకు కొనుటకు కంపెనీస్ ఆక్టుయొక్క 360వ సెక్షను క్రింద శాంక్షను ఇవ్వనగును ఇందుమూలముగ ఇవ్వబడినదని తీర్మానించడమైనది ”

6 దిగువ తీర్మానమును గమనించి సమంజసమని తలపబడునట్లు సవరణతోగాని, సవరణ లేకుండగాని ప్యాసుచేయుట —

“ఈ కంపెనీ డైరెక్టరు, మేనేజింగ్‌ఏజంట్ల ఎస్సోసియేట్‌ను అయిన శ్రీ యార్లగడ్డ ఎం ప్రసాద్‌గారితో 1962—63 సంవత్సరమున వారికి రు 12,253—71ల విలువ గల చెరుకుగడ విత్తులను సప్లయి చెయుటకు జరిపిన లావాదేవీలకు ఆమోదము ఇవ్వనగును, ఇందుమూలముగ ఇవ్వడమైనదని ప్రత్యేక తీర్మానముద్వారా తీర్మానించడమైనది ”

“ఇంకను, ముందు సంవత్సరములలో వ్యవసాయక ఫలసాయపు కొనుబడి, అమ్మకము, ఎరువుల సప్లయి లావాదేవీలను, అట్టి లావాదేవీల విలువ ఏ సంవత్సరంలోనైనను రు 5,000/—లకు మైబడినను జరుపుటకు, ఈ కంపెనీని అధికారపరచుటకు గూడ తీర్మానించడమైనది ”

7 దిగువ తీర్మానమును గమనించి, సమంజసమని తలపబడునట్లు సవరణతోగాని సవరణ లేకుండగాని ప్రత్యేక తీర్మానముగ ప్యాసుచేయుట -

“ఈ కంపెనీ డైరెక్టరును, మేనేజింగ్ ఏజన్సీ కంపెనీ ఎస్సోసియేటును అగు శ్రీ వై. అంకినీడు ప్రసాద్‌గారితో 1962—63 సంవత్సరమున వారికి రు. 2,338—70ల విలువకు చెరుకుగడవిత్తనములను, ఎరువులను సప్లయిచేయుటకు రు 42,406—10ల విలువకు వారినుండి చెరుకుగడ కొనుటకు జరుపబడిన లావాదేవీకి ఆమోదము ఇవ్వనగును, ఇందుమూలముగ ఇవ్వడమైనదని ప్రత్యేక తీర్మానముద్వారా తీర్మానించడమైనది ”

ఇంకను, ముందు సంవత్సరములలో వ్యవసాయక ఫలసాయపు కొనుబడి, అమ్మకము, ఎరువుల సప్లయి లావాదేవీలకు అట్టి లావాదేవీల విలువ ఏ సంవత్సరంలోనైనను రు. 5,000/—లకు మైబడినను, జరుపుటకు ఈ కంపెనీని అధికార పరచుటకుగూడ తీర్మానించడమైనది. ”

8. దిగువ తీర్మానమును గమనించి సమంజసమని తలపబడునట్లు సవరణతోగాని, సవరణ లేకుండగాని ప్రత్యేక తీర్మానముగ ప్యాసు చేయుట:—

“మేనేజింగ్ ఏజన్సీ ఎస్సోసియేటగు శ్రీ వై. పద్మనాభ ప్రసాద్‌గారితో 1962—63 సంవత్సరమున రు. 16,079—59ల విలువకు చెరుకుగడ విత్తులు, ఎరువుల సప్లయి చేయుటకు జరుపబడిన లావాదేవీలకు ఆమోదము ఇవ్వనగును, ఇందుమూలముగ ఇవ్వడమైనదని ప్రత్యేక తీర్మానముద్వారా తీర్మానించడమైనది.”

ఇంకను, ముందు సంవత్సరములలో వ్యవసాయక ఫలసాయపు కొనుబడి, అమ్మకము, ఎరువుల సప్లయి లావాదేవీలను, అట్టి లావాదేవీలు ఏసంవత్సరంలోనైనను రు.5000/-లకు మైబడినను జరుపుటకును, ఈ కంపెనీని అధికార పరచుటకుకూడ తీర్మానించడమైనది.

9. 1963—64 సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికమును నిర్ణయించుట.

(బోర్డువారి ఉత్తరువువ)

ఫర్ చల్లపల్లి షుగర్స్ లిమిటెడ్,
ఫర్ చల్లపలి కన్సరన్స్ ప్రై. లిమిటెడ్.
(సం) ఎస్. ఆర్. వై. వెంకటదుర్గాంబ,
మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ ఏజంట్స్,
మద్రాసు, 1963, నవంబరు 26.

గమనిక: (ఎ) సమావేశమునకు హాజరై, సమావేశమున వోటుచేయు హక్కుగల ఏ సభ్యుడుగాని తన బదులు హాజరై వోటు చేయుటకు ప్రాక్సీగ మరొకరిని నియమించవచ్చును. ప్రాక్సీసభ్యుడై యుండ వక్కరలేదు.

(బి) అడ్రసు మార్పు ఏదైనయున్నచో కంపెనీకి తెలియబరచవలసినదిగ షేరు హోల్డర్లను కోరడమైనది.

(సి) ప్రత్యేక తీర్మానమునకు వివరపట్టిక అనుబంధింపబడియున్నవి.

(డి) కంపెనీయొక్క షేరు ట్రాన్సఫరు పుస్తకములు 17—12—63 నుంచి 30—12—63 వరకు రెండు దినములు కలుపుకు మూసియుంచబడును

(ఇ) షేర్ల మీద డివిడెండ్లు డైరెక్టర్లచే సిఫారసు చేయబడినటు సమావేశమందు ప్యాసయినచో 30—12—63 నాడు కంపెనీ రిజిస్టరునందు పేర్కొండినట్టి సభ్యులకు అట్టి డివిడెండ్ల చెలు ఓడి 1964, ఫిబ్రవరి 1న గాని ఆ పిమ్మటగాని చెయబడును

నోటీసుకు అనుబంధము

కంపెనీస్ ఆక్టు, 1956 సెక్షన్ 173 క్రింద వివరణ స్టేటుమెంటు

ఎజండాయొక్క నం 5 అయిటము ఈ కంపెనీకి తన ఉపయోగానికి ఒక పెద్ద కారు అవసరమై యున్నది కాబట్టి శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ బహదర్‌గారి వద్దనుండి రు 25,000/—ల ఖరీదుకు ఒక సెకండ్‌హాండ్ ప్లిమౌత్ కారు నం ఎ పి కె 3737ను కొనుట ద్వారా ఒక కారును సేకరించుటకు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తీర్మానించియున్నారు పైదానికి బోర్డువారు 26—11—1963 తేదీ గల సర్కులరు తీర్మానముచే శాంక్షను ఇచ్చియున్నారు.

శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ బహదర్‌గారు ఒక షేరు కలిగియుండి మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయొక్క షేరుహోల్డరై యుండుటచే తను, ఆ కంపెనీ మేనేజింగ్‌డైరెక్టరుకు బంధువు, అనగా భర్త అయి యుండుటచేతనుకూడ మేనేజింగ్ ఏజంట్లయొక్క ఎస్సోసియేట్ అయియున్నారు

కంపెనీస్ ఆక్టు 360 సెక్షను క్రింద ఒక కంపెనీ తన మేనేజింగ్ ఏజంట్లయొక్క ఎస్సోసియేట్ నుంచి సరుకులను సర్వసభ్య సమావేశంలో ప్యాసుచేయబడిన ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా కంపెనీయొక్క శాంక్షనుతో మాత్రమే కొనవచ్చును. ఆ ప్రకారం ఈ ప్రత్యేక తీర్మానము సదరు కొనుబడియొక్క షరతులును ఈ ప్రత్యేక తీర్మానంలో తెల్పబడినవి. ఆ ప్రకారం ఈ ప్రత్యేక తీర్మానం—ఈ సమావేశము సందు పెట్టబడుచున్నది.

ఎజండాయొక్క నం. 6 అయిటము: ఈ కంపెనీ శ్రీ యార్లగడ్డ ఎం. ప్రసాద్‌గారికి వారికి చెందిన భూముల సేద్యమునకుగాను మార్కెటు రేట్లకు ఎరువులు, చెరుకువిత్తులు మొత్తము రు. 12,253—71 లకు సప్లయి చేసి ఆ మొత్తమును వీరికి కంపెనీనుంచి రావలసి యుండినమొత్తములనుంచి అడ్జస్టు చేసియున్నది. శ్రీ యార్లగడ్డ యం. ప్రసాద్‌గారు మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయగు మెస్సర్స్. చల్లపల్లి కన్సరన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరుకు బంధువు, అనగా పుత్రుడు అయి యుండుటచే మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయొక్క అసోసియేట్ అయియున్నారు గనుక ఈ లావాదేవీలకు శాంక్షను కావలసియున్నది

ఎజండాయొక్క నం 7 అయిటము ఈ కంపెనీ శ్రీ వై అంకినీడు ప్రసాద్‌గారికి వారికి చెందిన భూముల సేద్యమునకుగాను మార్కెటు రేట్లకు ఎరువు, చెరుకువిత్తులు వగైరాను మొత్తము రు 2,338—70లకు సప్లయిచేసి ఆ మొత్తమును కంపెనీనుండి వారికి రావలసిన యుండినమొత్తములనుంచి అడ్జస్టుచేసియున్నది శ్రీ వై అంకినీడు ప్రసాద్‌గారు కూడ ఈ కంపెనీకి రు 42,406—10ల విలువకు చెరుకుగడను సప్లయి చేసియున్నారు శ్రీ వై అంకినీడు ప్రసాద్‌గారు మేనేజింగ్ ఏజన్సీ కంపెనీ యగు మెస్సర్స్ చల్లపల్లి కన్సరన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌యొక్క మేనేజింగ్ డైరెక్టరుకు బంధువు, అనగా పుత్రుడు అయి యుండుటచే మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయొక్క అస్సోసియేట్ అయియున్నారు గనుక ఈ లావాదేవీలకు శాంక్షను కావలసియున్నది

ఎజండా యొక్క నం 8 అయిటము ఈ కంపెనీ శ్రీ వై పద్మనాభప్రసాద్‌గారికి వారికి చెందిన భూముల సేద్యమునకుగాను మార్కెటు రేట్లకు చెరుకు విత్తనములు, ఎరువులు మొత్తము రు 16,079—59 ల కు సప్లయిచేసి ఆ మొత్తమును కంపెనీనుంచి వారికి రావలసి యుండినమొత్తములనుంచి అడ్జస్టుచేసియున్నది శ్రీ వై పద్మనాభప్రసాద్ మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయగు మెస్సర్స్ చల్లపల్లి కన్సరన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుకు బంధువు, అనగా పుత్రుడు అయియుండుటచే మేనేజింగ్ ఏజన్సీ కంపెనీయొక్క ఆస్సోసియేట్ అయి యున్నారు. గనుక ఈ లావాదేవీకి శాంక్షను కావలసియున్నది.

ఫర్ చలపల్లి షుగర్స్ లిమిటెడ్,
ఫర్ చలపల్లి కన్సరన్స్ ప్రై. లిమిటెడ్,
(సం) ఎస్. ఆర్. వై. వెంకటదుర్గాంబ,
మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ ఏజంట్స్,
మద్రాసు, 26—11—63

తక్కువ ఆదాయ వర్గాల అప్పులపై మారటోరియం

మూడేండ్లు ఇవ్వాలనే శ్రీ వావిలాల బిల్లుకు శాసనసభ అనుమతి నిరాకరణ

హైదరాబాదు, డిసెంబరు 7—

రెండువేల రూపాయలకు లోబడిన సాలుసరి ఆదాయం గల వ్యక్తులకు వారు చేసిన బాకీల విషయంలో మూడేండ్ల వాయిదా (మారటోరియం) చేకూర్చే బిల్లును ప్రవేశపెట్టడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ నిన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు అనుమతి నివ్వలేదు.

ప్రతిపాదనపై జరిగిన వోటింగులో 73 వోట్లు వ్యతిరేకంగానూ, 52 వోట్లు అనుకూలంగానూ వచ్చాయి.

నిన్న శాసనసభ సమావేశంలో అనధికార వ్యవహారాలను పరిశీలించడం జరిగింది.

సభలో తన బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతిని కోరే ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ గోపాలకృష్ణయ్య, సంఘంలో తక్కువ తరగతికి చెందిన వర్గాలవారికి, ముఖ్యంగా ఋణదాతలు పెట్టిన అభియోగాలలో చిక్కుకొని ధన వ్యయాన్నీ, బాధలనూ పొందినవారికి కొంత ఊపిరి సల్పుకొనే అవకాశాన్ని కల్పించడానికై ఈ చర్య తీసుకొనడం చాలా అవసరమని అన్నారు.

జీవనవ్యయం అభివృద్ధి చెందడం,నిరుద్యోగం, యోగ్యతకు తగిన ఉద్యోగాలు లభించకపోవడం మొదలైన కారణాలవల్ల తక్కువ ఆదాయం గల వర్గాలవారు చేసే బాకీలు పెరిగిపోయాయనీ, రాష్ట్రంలో ఇట్టి ప్రజలు చేసిన బాకీలు దాదాపుగా మూడు వందల కోట్ల రూపాయల వరకు ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందనీ అన్నారు.

పుట్టే అప్పులుకూడా లేకుండాపోతాయి

ఆయితే రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కాకల రామచంద్రారెడ్డి ఈ బిల్లుకు అనుమతి యివ్వకూడదని కోరుతూ, ప్రస్తుతం ఇట్టి చర్యను ప్రతిపాదించడం ఏమాత్రం సమర్థనీయంగా లేదనీ, దీనివల్ల చాలా చెడుఫలితాలు ఉంటాయనీ, ప్రజలకు ప్రస్తుతం పుట్టే అప్పుకూడా దీనివల్ల పుట్టకుండా పోయే ప్రమాదం ఉన్నదనీ అన్నారు.

అవసర వస్తువుల ధరలు అదుపులో పెట్టడానికీ, ఉద్యోగావకాశాలు కల్పించడానికీ, ప్రజల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడానికీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కూడా మంత్రిచెప్పారు.

ఈ బిల్లు ప్రజలకు అననుకూలంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు

సంగీత విశారద బిరుదు పరీక్షలు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫలితాలు

తిరుపతి విశ్వవిద్యాలయం 1963 సెప్టెంబరులో నిర్వహించిన 'సంగీత విశారద టైటిల్' పరీక్షలో ఈ దిగువ రిజిస్టరు నెంబర్లవారు ఉత్తీర్ణులయారు.

పార్టు 1

పార్టు 1 (ఎ) సెకండ్ లాంగ్వేజి ఎక్జెంప్షన్ పొందినవారు : 4 5 మాత్రమే.

పార్టు 1 (బి) జనరల్ ఎడ్యుకేషన్ ఎక్జెంప్షన్ పొందినవారు: 3 5 మాత్రమే.

పార్టు 2

పరీక్షకు కూర్చున్న ఒక విద్యార్థి పరీక్షలో తప్పారు.

ప్రధాని నెహ్రూ ఢిల్లీ తిరుగు ప్రయాణం

బొంబాయి, డిసెంబరు 7—ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ ఒక రోజు ఉండి నేటి ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరారు. విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నరు, ముఖ్యమంత్రి, మేయరుప్రభృతులువీడ్కోలు చెప్పారు.

మద్రాసులో వర్షాలు తిరిగి రోడ్లన్నీ ముంచెత్తించి రాకపోకలకు చాలా అభ్యంతరం కల్పించాయి బడికి వెళ్లే పిల్ల నీళ్ళల్లో త్రోసుకుంటూ పోతున్నది

మానవ హక్కుల వార్షికోత్సవం

కొత్త తపాలాబిళ్ళ విడుదల

ఢిల్లీ, డిసెంబరు 7—'మానవ హక్కుల'పై సమితి ధర్మ నిబంధన తీర్మానం 15 వ వార్షికోత్సవ సందర్భంగా డిసెంబరు 10 వ తేదీన భారత తంతి తపాలాశాఖ ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదలచేసింది.

ఈ తపాలా బిళ్ళపై మానవ హక్కులకై యావజ్జీవం కృషిచేసిన కీ.శే. శ్రీమతి ఎలినార్ రూజ్వెల్టు రూపం వడుకుతున్న బొమ్మను చిత్రించారు. దేశంలో 39 చోట్ల తంతి తపాలా కార్యాలయాలు, ఇతర తపాలా బిళ్ళల సేకరణ సంస్థలూ అమ్ముతవి.

మొదటి రోజు 'కవర్లు' 5 నయాపైసలకు, ప్రచారంఫోల్డర్లు 7 నయాపైసలకుఅమ్ముతారు.

ఆస్ట్రేలియా 5 వికెట్లకు 337

బూత్ అవుటుకాక 128

బ్రిస్బేన్, డిసెంబరు 6—ఇక్కడ దక్షిణాఫ్రికా జట్టుతో తొలి టెస్టు పోటీలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు తన 1వ ఇన్నింగులో 5 వికెట్లు కోల్పోయి 337 పరుగులు సాయంత్రం ఆట ముగిసే వేళకు సాధించింది. బూత్ విశేష ప్రజ్ఞతో ఆడి అవుటుకాక 128 పరుగులు సంపాదించాడు. ఆయన ఏలాటి పొరపాటు చేయకుండా నిలకడతో 169 నిమిషాలు అద్భుత ప్రజ్ఞతో ఆడి సెంచరీ చేశాడు. అందులో 12 బౌండరీలు అతడు కొట్టాడు. ఆర్. బెనాడ్ 43. డబ్ల్యుయం. వారి 43 పరుగులు చేశారు.

పోలీసు లాఠీ ప్రయోగంలో 70 మందికి గాయాలు

టెబ్బియా కళాశాల విద్యార్థుల నిరాహార దీక్ష ఫలితం

ఢిల్లీ, డిసెంబరు 7—

పోలీసు స్టేషనువద్ద ప్రదర్శన చేస్తున్న టెబ్బియా కళాశాల విద్యార్థులపై పోలీసులు లాఠీ ప్రయోగం జరుపగా 15 మంది విద్యార్థినులతో సహా 70 మందికి గాయాలు తగిలాయి. అందులో 9 మందికి ప్రమాదకరమైన గాయాలే తగిలాయి.

విద్యార్థులు పోలీసు స్టేషనుపైన్న రాళ్ళు, కర్రలు విసరడం వల్ల 16 మంది పోలీసులకు, ఒక సూపరింటెండెంటుకు కూడా గాయాలు తగిలాయని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. పి. సింగ్ తెలియజేస్తున్నారు.

నిరాహారదీక్ష కొనసాగిస్తున్న ఇద్దరు విద్యార్థులను కళాశాల ఆవరణనుండి పోలీసు స్టేషనుకు చేర్చగా, వారిని విడుదల చేయవలసిందిగా విద్యార్థులు కోరారు. అని విద్యార్థి కార్యాచరణ సంఘ సభ్యుడు అంటున్నాడు.

టెబ్బియా కళాశాలను ఢిల్లీ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలగా మార్చాలని కొన్ని నెలలుగా విద్యార్థులు ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఇద్దరు విద్యార్థులు డిసెంబరు 3 నుండి ఈ సందర్భంగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. నిరాహారదీక్ష కొనసాగిస్తున్నవారిని ఆత్మహత్యా ప్రయత్నం చేస్తున్న నేరానికి 309 సూత్రం క్రింద అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆస్తులను నష్టపరుస్తున్న నేరానికి మరి 8 మందిని అరెస్టు చేశారు. గాయపడ్డ 70 మందిలో 20 మందిని ప్రథమ చికిత్సానంతరం విడుదల చేశారు. 8 మంది విద్యార్థులతో సహా 50 మందిని ఆస్పత్రిలో చేర్చారు. లాఠీ ప్రయోగంలో ఒక పత్రికా ఫొటోగ్రాఫరుకు కూడా గాయాలు తగిలాయి.

పోలీసులు ఒక మేజిస్ట్రేటును వెంట తీసుకుని కళాశాలకు వెళ్ళారు. నిరాహారదీక్ష కొనసాగించేవారిని తీసుకురావడానికి వారిని విద్యార్థులు ఆటంకపరచి రాళ్ళు, కర్రలు ప్రయోగించారు. పోలీసు వ్యానుచ్ఛిద్రం చేయడానికి విద్యార్థులు ప్రయత్నించారు. తర్వాత 400 మంది విద్యార్థులు పోలీసు స్టేషనుపై బడి, లోపల ప్రవేశించ ప్రయత్నించారు. ద్వారంవద్ద నున్న సూపరింటెండెంటు శ్రీ మార్కండేయసింగ్ తలపై కొట్టి గాయపరచారు.

ఢిల్లీ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. జి. ముల్లిక్ న్యాయపరిశీలన జరుపవలసిందిగా కోరారట. వారు కళాశాలను, పోలీసు స్టేషను చూశారు; వారు ఇలా తెలియజేశారు.

“టెబ్బియా కళాశాల విద్యార్థులు ఇద్దరు డిసెంబరు 3వ తేదీనుండి నిరాహారదీక్ష సాగిస్తున్నారు. వారిలో ఒకరి స్థితి మరీ ప్రమాదంగా పరిణమించడం వల్ల వారిని ఆసుపత్రికి చేర్చవలసి వచ్చింది. ఆ ఉద్దేశంతోనే పోలీసులు కళాశాలకు వెళ్ళారు. ప్రాంతీయ మేజిస్ట్రేటు కూడా వారిలో ఉన్నారు. పోలీసులు, ఆ ఇద్దరు విద్యార్థులను కారులో ఎక్కించగా అనేక విద్యార్థులు, విద్యార్థినులతో సహా, వారిని అడగించి రాళ్ళు ప్రయోగించారు. 15 మంది పోలీసులకు, డి. ఎస్. పి. తో సహా గాయాలు తగిలాయి. పోలీసు వ్యానుకు నష్టం కలిగింది.

టెబ్బియా కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం నిన్నటినుండి సమ్మెచేయ నిశ్చయించింది. పోలీసుల లాఠీ ప్రయోగంపై న్యాయవిచారణ జరగాలని విద్యార్థి సంఘం తీర్మానించింది.

టాటా ఉక్కు కంపెనీకి రు. 10 కోట్లు ఋణం

తిరిగి చెల్లించకపోవడంపై లోక్‌సభలో ప్రశ్నలు

ఢిల్లీ, డిసెంబరు 7—

టాటా ఇనుము - ఉక్కు కంపెనీ విస్తరణ కార్యక్రమం కోసం ఆ కంపెనీకి ఇచ్చిన రు. 10 కోట్ల ఋణం అసలు-వడ్డీ ఇంతవరకు తిరిగి చెల్లించకపోవడంపై నిన్న లోక్‌సభలో అనేక ప్రశ్నలు అడిగారు.

ఉక్కు—గనులు—భారీ ఇంజనీరింగ్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, అప్పు మొత్తాన్ని వడ్డీని కంపెనీవద్దనుండి రాబట్టేందుకు అవసరమైన చర్యలను గురించి త్వరలో ఒక నిర్ణయం తీసుకోగలమని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు చెప్పారు.

1969లోగా ఆ మొత్తం చెల్లించని ఎడల, అప్పును రాబట్టేందుకు ప్రభుత్వం ఇతర మార్గాలు ఆలోచించవచ్చునని కూడా చెప్పారు.

భారత ఇనుము—ఉక్కు కంపెనీ పరిస్థితిని గురించి మరొక సభ్యుడు ప్రశ్నించగా రెండు కంపెనీల విషయం ఒకే విధంగా ఉన్నదని మంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు మంత్రి జవాబుచెబుతూ అప్పుయిచ్చిన మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లించేందుకు గాను ఉక్కు ప్రాతిపదిక ధరలో కొంత ప్రత్యేక సౌకర్యం చూపాలని సుంకాల సంఘం సిఫారసు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం ఈ సిఫారసును అంగీకరించలేదు. వ్యవహారం యావత్తు పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 1958 నుండి 2 దఫాలు ఉక్కు ప్రాతిపదిక ధరను పెంచినట్లు, తన అభిప్రాయమని, విస్తరణ నిమిత్తం కంపెనీకి యిచ్చిన విదేశీ ఋణాలకు ప్రభుత్వం హామీ యిచ్చిందని పేర్కొన్నారు.

టాటా కంపెనీ లాభంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.

ఋణంపై 5 శాతం వడ్డీ కట్టుతారని మరొకసభ్యుడి ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిచ్చారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ పి. సి. సేథి మాట్లాడుతూ ఉక్కు—ఇనుముశాఖ ఏర్పాటు చేసిన సంఘం కంట్రోలు రద్దుకు కొన్ని చర్యలు సిఫారస్ చేయడం మూలాన అప్పు మొత్తాన్ని తిరిగి రాబట్టే ప్రశ్నలో చిక్కులు కలిగినట్లు చెప్పారు. ఆ సిఫారస్‌ను అంగీకరించిన ఎడల, ఉక్కు కంపెనీలతో ఒప్పందాల క్రింద విభిన్న పరిస్థితి ఏర్పడి ఉండేదని వివరించారు. ఈ సిఫారస్‌లపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకుని, అప్పు రాబట్టేందుకు అవసరచర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు కూడా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ చక్కెర ఉత్పత్తి లక్ష్యం 250 వేల టన్నులు

(ఆం. ప్ర. విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 7—దేశంమొత్తానికి నిర్ణయించిన 33 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ 250 వేల టన్నుల ఉత్పత్తిని సాధించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికై కొన్ని నిబంధనలను జారీచేయడం జరిగిందనీ, వీటిని ఉల్లంఘించేవారిని భారత రక్షణ నిబంధనల క్రింద శిక్షించడం జరుగుతుందనీ నిన్న ఇక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికై స్థాపితమై ఉన్న చక్కెర కర్మాగారాలకు ఈ ఋతువులో తగినంత చెరుకు లభించేటట్లు చేయాలనీ, ఈ కర్మాగారాల ప్రాంతాలలోని చెరకును యితర ప్రయోజనాలకు మళ్లించడం సాధ్యమైనంత తక్కువగా ఉండాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దీనికోసం కేంద్రప్రభుత్వం భారత రక్షణ నిబంధనల క్రింద “చెరకు ప్రత్యేక నిబంధనలు” అనే పేరుతో ఒక క్రొత్త నిబంధనను జారీ చేసింది.

ఈ నిబంధన క్రింద ప్రభుత్వం చక్కెర కర్మాగారాలకు చెరకు సరఫరా చేయడానికై కొన్ని ప్రాంతాలను ప్రత్యేకించగలదు. అంతేకాకుండా కర్మాగారాలకునిర్ణీత పరిమాణంలో చెరకు సరఫరా చేయాలని రైతులను కోరవచ్చు.

లైసెన్సులేకుండా చెరకురసం తీసే విద్యుచ్ఛక్తి కేంద్రాలుగానీ, కటకండ ఉత్పత్తి కేంద్రాలుగానీ పనిచేయరాదని కూడా ప్రభుత్వం ఆదేశించవచ్చు.

ఈ అధికారాలన్నింటినీ కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చింది. రాష్ట్రప్రభుత్వం ఈ అధికారాల క్రింద అప్పుడే చెరకు పండించే రైతులకు తగు ఉత్తరువులు జారీ చేయడం జరిగిందట.

బెరుబారి సరిహద్దు ఏర్పాటు కార్యక్రమం

కేంద్రానికి కలకత్తా హైకోర్టు సంజాయిషీ తాఖీదు

కలకత్తా, డిసెంబరు 7—పశ్చిమ బెంగాలులో జల్పాయ్‌గురి జిల్లాలోని బెరుబారి, చిల్హాతి వద్ద సరిహద్దు ఏర్పాటు పరిశీలన కార్యక్రమం సాగించరాదని నివారిస్తూ 'రిట్' ఉత్తర్వు ఎందుకు జారీచేయరాదో సంజాయిషీ చెప్పవలసిందిగా కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సిన్హా నిన్న కేంద్రప్రభుత్వానికి మరో 4 గురికి ఉత్తర్వు చేశారు.

భారత—పాకిస్థాన్ ఒప్పందం క్రింద 9—వ రాజ్యాంగ సవరణ ప్రకారం భారతదేశంలోని కొన్ని భూభాగాలను పాకిస్థాన్‌కు బదిలీచేసే నిమిత్తం సరిహద్దు ఏర్పాటు పరిశీలన జరుగుతున్నది.

బెరుబారి, చిల్హాతి నివాసులు కొందరు రాజ్యాంగంలోని 226—వ సూత్రం క్రింద నిన్న హైకోర్టులో ఒక అర్జీ దాఖలు చేశారు. బెరుబారిని అక్రమంగా రెండు సగభాగాల క్రింద విభజించాలని భారత—పాకిస్థాన్ ఒప్పందంలో నిర్దేశించినట్లు అర్జీలో పేర్కొన్నారు. అయ్యగితకు దక్షిణంగా బెరుబారి ప్రాంతం మిగలదు కాబట్టి 9—వ రాజ్యాంగ సవరణను అమలు జరుపడం సాధ్యం కాదని, అందువల్ల ఆ సవరణ చెల్లదని వివరించారు. అంతేగాక భారత—పాకిస్థాన్ ఒప్పందంలో కాని, రాజ్యాంగ సవరణ చట్టంలోకాని చిల్హాతి ప్రస్తావన లేదని కూడా ఆక్షేపించారు.

నగరిలో 'కెన్నెడీ' టవర్ క్లాక్

నగరి, డిసెంబరు 7— అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ జ్ఞాపకార్థం నగరి పంచాయతీ ఆధ్వర్యాన నగరి సంత మార్కెట్టు వద్ద నిర్మించబోవు “టవర్‌క్లాక్” డిసెంబరు 5న శంకుస్థాపన జరిగింది.

ఈ “టవర్ క్లాక్” నిర్మాణమునకు దాదాపు పదువేల రూపాయలు పంచాయతీ మూలధనం నుండి ఖర్చుపెట్టడానికి నిశ్చయించారు.

ఆస్వాల్డు విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి

డల్లాస్, డిసెంబరు 6—అధ్యక్షుడు కెన్నెడీని హత్యచేశాడని ఆరోపించిన లీ ఆస్వాల్డు విషయంలో అబద్ధాలు చెప్పాడని బయల్పడినందున ఒక వ్యక్తిని ఫెడరల్ పరిశోధకులు నిన్న ఇక్కడ అరెస్టు చేశారు. ఆవ్యక్తిపేరు ఫ్రీమెన్‌హాలిస్ లాంబ్రేటర్ అనీ, డెమ్యూరిజంతో అనే మారుపేరు కలవాడని తెలుస్తున్నది.





సరసమైనవి గట్టిగా మన్నేవి బిన్నీవారి
టుస్సూరులు మరియు డ్రిల్లులు
'తెలికగా, సుఖంగా, మన్నే బిన్నీ టుస్సూరులు మరియు డ్రిల్లులు అనేక రంగులలోను మరియు తెలుపులోనూ కూడా-లభిస్తాయి.
ది బెంగుళూరు ఉలెన్ కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి ఏజంట్లు
WT/BM/TO/2131

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4

"THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA. CHITTOOR.

ఆంధ్రప్రభ

802-413

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 332 ★ చిత్తూరు: సోమవారం 9-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

ఐదువేల ఏండ్లనాటి అస్థిపంజరం

రాజకోట, డిసెంబరు 8—మెహసానా జిల్లా లంఘ్‌నాజ్ గ్రామంలో రాతియుగం చివరి రోజుల్లో అనగా ఐదువేల సంవత్సరాల క్రిందటి మానవ అస్థిపంజరం ఒకటి పూర్తిగా చెక్కుచెదరని స్థితిలో బయల్పడినట్లు నిన్న ఇచటికి వార్త అందింది. బరోడా విశ్వవిద్యాలయం, పూనా డక్కన్ కలాశాల పురాతత్త్వ శాస్త్రజ్ఞులు రాష్ట్ర ప్రభుత్వ పురాతత్త్వశాఖతో కలిసి ఇచట కొన్ని రాతియుగం పరికరాలు లభించిన ప్రాంతం పురావస్తువులకై త్రవ్వకాలు సాగించగా ఈ అస్థిపంజరం బయల్పడినదట. అస్థిపంజరం గురించి ఇతర విశేషాలను శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు.

కొత్త రేడియో ఆక్టివ్ అణువు 'సిలికన్-25'

మాంట్రియల్, క్విబెక్, డిసెంబరు 8—ఇచటి మాక్‌గిల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు భౌతికశాస్త్రజ్ఞులు రేడియో ఆక్టివ్‌స్వభావం కల మరొక ధాతువు 'సిలికన్-25' అనే దానిని కొత్తగా కనిపెట్టినట్లు విశ్వవిద్యాలయం ఇచట తెలిపింది. డా. బార్టన్, ఆర్. మాక్‌ఫర్సన్ అను యీ ఇద్దరు శాస్త్రజ్ఞులు చేసిన ఈ పరిశోధన గత 25 సంవత్సరాలలో 'రేడియో ఆక్టివ్' శాస్త్ర పరిశోధనలో అతి విలువైన విషయం అని తెలుపుతున్నారు. విశ్వవిద్యాలయంలో గల సైక్లోట్రాన్‌లో సిలికన్ కణాలను అతి వేగంతో ప్రోటాన్ల ఆఘాతానికి గురిచేయటంలో ఈ నూతన అణువును తయారుచేయగలిగారట.

తటస్థ రాజ్యాల సమావేశంలో చేరటానికి కమ్యూనిస్టు చైనా ఎత్తు

మాస్కోతో వేరుపడ్డాక ఏ 'కూటమి'కి చెందరట

ఆసియా ఆఫ్రికా దేశాల్లో చౌ పర్యటనలో కొత్త ప్రయత్నాలు

కైరో, డిసెంబరు 8—తటస్థ రాజ్యాల ద్వితీయ సమావేశంలో తనను కూడా కలుపుకొంటారేమోనన్న ప్రయత్నంలో కమ్యూనిస్టు చైనా తన విధానాన్ని ఆకస్మాత్తుగా మార్చి, ఆసియా ఆఫ్రికా దేశాల వారితో ప్రచారాలలోనూ, ఆ దేశాల ప్రతినిధులతో సంప్రదింపులలోనూ మోగించి చూస్తున్నట్లు తెలుస్తున్నది.

మాస్కోతో విడివడిపోయి నాక ఇక తాము ఏ కూటమికి చెందిన రాజ్యమూ కానని కొత్త వాదం లేవదీసి తటస్థ రాజ్యాల సమావేశంలో తనకు సభ్యత్వం లభించేందుకు పూర్తిగా తన నినాదమే మార్చుకొన్నట్లు కనబడుతూ ప్రయత్నిస్తున్నదట.

ఇండోనేషియాకు వెలిపెట్టించి, ఆసియా—ఆఫ్రికా రాజ్యాల సమావేశం ఏర్పరచేందుకు తగువిధంగా ఆసియా ఆఫ్రికా రాజ్యాలవారిని ప్రోత్సహించి వర్ణాలమనుకొన్న తన ప్రయత్నం సాగనిస్తుందో రాదో అన్న అనుమానం కలిగినట్టుంటికి, ఏకంగా తామూ "తటస్థ రాజ్యాన్నే" అని వేషం మార్చిమేసుకొని తటస్థరాజ్య సమావేశంలో చేరటమే మేలని ఇప్పుడు చైనా భావిస్తున్నట్లు ఇచటి దౌత్యవర్గాలవల్ల తెలుస్తున్నది.

ప్రస్తుత తటస్థ రాజ్యాల సమాజంలో ఎవరైనా సరే ఏదో వంకబెట్టుకుని రంగు మార్చి చేజారిన చైనా ఇప్పుడు తీవ్ర ప్రయత్నంలో ఉన్నట్లు వీరు తెలుపుతున్నారు. ఇటీవల కొన్ని తాము తటస్థ విధానాన్ని, ఏ కూటమిలోనూ చేరని పద్ధతిని తీవ్రంగా విమర్శించి దూషించిన విషయాన్ని కూడా కమ్యూనిస్టు చైనా ఇప్పుడు విస్మరించి రంగు పేరాయించ చూస్తున్నది.

కాని కూడా తటస్థులతో ఒకరిని చైనా తన వారిగా భావించుకొని, తటస్థ రాజ్యాల సమావేశంలో చేరాలని, ఇక ఆఫ్రికా ఏకాకి అయిపోయి, రష్యాతో తనకు కల్గిన సిద్ధాంత కలహంలో చైనా మహత్తర విజయం సాధించవచ్చని తలచిందని ఈ వర్గాలు భావిస్తున్నారు.

కాని చైనాను తటస్థ రాజ్య సమాజంలో చేర్చుకోవాలంటే, తాటస్థ్యం అన్నమాటకే వేరు నిర్వచనం ఇచ్చుకోవలసి ఉంటుందని వీరు భావి

(మిగత 2 వ పేజీలో)



"ఇరుసు శిలలు చెడినట్లున్నాయి!—

ముందుకన్నా నేటి దేశ ఆర్థికపరిస్థితి మెరుగు

—కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం వివరణ

కలకత్తా, డిసెంబరు 8—అనేక విషయాలలో దేశంలోని నేటి ఆర్థిక స్థితిగతులు, అవాంతరస్థితి ప్రారంభ సమయం కన్నా మెరుగ్గా ఉన్నవని ఉక్కు—గనులు—భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట చెప్పారు.

సమ్మిశ్ర వాణిజ్య మండలుల వార్షిక సర్వసభ్య సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, ఎగుమతులద్వారా మన ఆర్జనలో గణనీయమైన వార్ధదాయకమైన పెరుగుదల సిద్ధించినట్లు, విదేశీమారకం పరిస్థితి న్యాయమైనవరకు అదుపులో ఉన్నదని పేర్కొన్నారు.

రవాణా—విద్యుచ్ఛక్తి — బొగ్గు —ఉక్కు ప్రాతిపదిక రంగాలలో, మూడో ప్రణాళిక మొదటి ఏండ్లలో మనలను కలవరపెట్టిన కొరత—లోటుపాటివి ఇప్పుడు లేవని అన్నారు.

దురదృష్టవశాత్తు వ్యవసాయోత్పత్తుల విషయంలో పరిస్థితి సంతృప్తికరంగా లేదు. క్రిందటి ఏడాది వ్యవసాయరంగంలో ఉత్పత్తి తగ్గుదలవల్ల ధరల పెరుగుదలకు నిరంతరాయమైన ఒత్తిడి ఏర్పడినది. ప్రణాళికకోసం, మన రక్షణ ఏర్పాట్లను పటిష్ఠం చేయడం కోసం సాధన సంపత్తి సమీకరణకు మనం అసాధారణ కృషి చేయవలసి ఉన్న సమయంలో ఈ విఘాతం కలిగినట్లు వివరించారు.

పప్పు పంటలు—ధరల పెరుగుదల — హెచ్చుపన్నుల మూలంగా వ్యవసాయరంగంలో నైపల్యభావం ఎక్కువ అయిందని చెప్పారు.

కాని, గత 10 ఏండ్లలో మనం సాధారణంగా ఏడాదికి 3½ శాతం చొప్పున సాధించిన పురోభివృద్ధి ఇతరదేశాలు లోగడ అనుభవించిన్నా మెరుగు అని పేర్కొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా యిలా చెప్పారు: నూనె గింజలు మొదలగు కొన్నిటిని మినహాయిస్తే, పంటల విషయంలో మనం సాధించిన ఫలితాలు ఇంకా అద్భుతమైనవి. వ్యవసాయక ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ, ఆర్థికాభివృద్ధికి వ్యవసాయరంగంలో హెచ్చు అధి

(మిగత 2 వ పేజీలో)

శ్రీ నెహ్రూ వెలిగించిన జ్యోతి

నాగార్జునసాగర్ సందర్శించిన ఇందిరాగాంధీ సంతృప్తి

హైదరాబాదు, డిసెంబరు 8—"నాగార్జునసాగర్ డాం నిర్మాణం సమష్టి కృషిఫలితం. అందులో చిన్నా—పెద్దా ఎందరో కృషిచేశారు. ఈ నిర్మాణం చూస్తుంటే ఆ సమష్టి కృషి కనిపిస్తుంది. ఇది యావత్ భారతదేశం నేర్వదగిన పాఠం" అని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ సాంస్కృతిక సభలో ప్రసంగించారు.

శుక్రవారంనాడు జరిగిన సభలో శ్రీమతి గాంధీ ఇలా అన్నారు: నాగార్జునసాగర్ భారత ప్రాచీన అధునాతన కృషి మేళవింపు కనిపిస్తుంది. ఇది ఒక గొప్ప అనుభవం. ఇంత వరకు మనదేశం చేసిన కృషికి ప్రయత్నానికి ఇది అద్భుతమైన నిదర్శనం.

1959లో ప్రధాని నెహ్రూ నాగార్జునసాగర్ దర్శించినప్పుడు ఒక గ్రామీణుడు అన్నాడట 'ఇది శ్రీ నెహ్రూ వెలిగించిన దీపం' అని. శ్రీమతి ఇందిరాగాంధి దాన్ని ఉదహరిస్తూ "చీకటిని తిడుతూ కూర్చోవటం కన్నా చిన్న దీపమైనా వెలిగించటం మేలుకదా" అన్నారు. భారతదేశం దివ్యంగా మారాలంటే ఇటువంటి దీపాలు అనేకం వెలిగించాలి. నీటి వనరులు విద్యాలయాలు దేశ వ్యాప్తంగా ఉండాలి." అన్నారు.

నాగార్జున సాగర్ నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులైన కార్మికులను, అధికారులను వారు అభినందించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి వెంటరాగా: శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వచ్చారు. విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధికి గొప్ప స్వాగతం లభించింది. ఉత్తర విజయపురి మార్గంలో ప్రజలు బారులుతీరి హర్షధ్వానాలు చేశారు.

నీటివనరుల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ముఖ్య ఇంజనీరు శ్రీ జి. వి. నరసింగరావు: ఇతర ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

1961లో కృష్ణా వరదలో ఒక కార్మికుని కాపాడటంలో అసమాన ధైర్యసాహసాలు చూపిన శ్రీ కె. ఇబ్రహీం: శ్రీ కె. వి. మోహన్‌లకు రాష్ట్రపతి బహూకరించిన 'జీవన రక్షా పతకాలను' అందజేశారు. తర్వాత శ్రీ సంజీవరెడ్డి: శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగార్లతో కలిసి నాగార్జునకొండ: నాగార్జునసాగర్ ఎడమ కాల్వ చూచారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారితో కలిసి శ్రీమతి గాంధి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం వెళ్ళారు.

వ్యవసాయంలో కొత్త విధానాల పరిశోధన

వ్యవసాయవిశ్వవిద్యాలయంపై శ్రీ బలరామరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 8—"వ్యవసాయోత్పత్తులలో ఏర్పరచుకొన్న లక్ష్యాల సాధనకు ప్రభుత్వ వ్యవసాయశాఖ కృషి చేస్తుంది. కొత్తగా ఏర్పరిచే వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉత్పత్తిలో కొత్త విధానాలపై పరిశోధనలు జరిపి తద్వారా అధికోత్పత్తి కృషిలో ప్రభుత్వ వ్యవసాయ శాఖకు తోడ్పడుతుంది" అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నిన్న శాసనసభలో వివరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అమెరికా విధానాన్ని రాష్ట్రంపై బలవంతంగా రుద్దటమే కాగలదని ఇది అంతమంచిదికాదనీ సభ్యులు చేసిన విమర్శలను వ్యవసాయమంత్రి ఖండించారు.

"అమెరికా సహాయం లభ్యమవుతున్న కారణంచేతనే ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించటంలేదు. కర్షక విధానాలలో పరిశోధన సర్వసాధారణ ఒక్క త్రోవలో నడుపుతూ ఇచటి ప్రజలకు అవసరమైన రీతులలో పరిశోధనలు జరిపించటానికే ఈ విశ్వవిద్యాలయం ఏర్పరచుకొంటున్నాము. రైతుల అవసరాలను గమనించి, పరిశోధనలు విస్తృతంగా చేయటం చాలా అవసరం. ఈ పని విశ్వవిద్యాలయం చేస్తుంది."

మన రాష్ట్రంలో ప్రభుత్వమే విత్తనాలను, ఎరువులను మొదలైనవాటిని, రైతులకు సరఫరాచేసే పనిపెట్టుకొన్నది. అమెరికాలో అలా లేదు. రైతులు ఎవరికి కావలసిన విత్తనాలను వారే స్వయంగా బజారులలో తెచ్చుకొంటారు. ఇప్పుడు విత్తనాల క్షేత్రాలను, వ్యవసాయ విశ్వవిద్యాలయమే నిర్వహిస్తుంది. అవసరమైన విత్తనాలను ఉత్పత్తిచేసి, పెద్దపెట్టున వ్యాపారం సాగించే అభిప్రాయం కూడా ఉంది. అదీగాక విత్తన క్షేత్రాలలో నష్టం వచ్చినవాటిని చాలావాటిని మూసివేసి, పెద్ద పెద్ద వాటినిమాత్రమే మిగిల్చి ఉన్నాము.

విశ్వవిద్యాలయంలో 'అగ్రికల్చరల్ ఇంజనీరింగ్' కూడా బోధనాశాస్త్రంగా ఏర్పరచాలని అభిప్రాయం ఉంది. కాని ప్రస్తుతం అనుబంధ విషయాలలో చేర్చి, ఆ శాస్త్రం కూడా కొంత ప్రాథమికంగా విద్యార్థులకు నేరప్తారు. కాని కొద్దికాలంలో పూర్తి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిగ్రీ చదువు కూడా ప్రారంభిస్తాము.

ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను చేర్చుకోటంలో ఉద్యోగాలకోసం ఎగబడేవారిని

(మిగతా 2 వ పేజీలో)

సింహళానికి అయూబ్ రాక

కొలంబో, డిసెంబరు 8—సింహళంలో ఏడు రోజులు పర్యటించే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు ఇక్కడికి వచ్చారు.

థాయ్‌లాండ్ ప్రధాని మృతి

బాంగ్‌కాక్, డిసెంబరు 8—థాయ్‌లాండ్ ప్రధాని ఫీల్డ్ మార్షల్ సరిత్ థానారాత్ 55 వ ఏట నేడు ఆస్పత్రిలో చనిపోయారు.

దేశ అశాంతికి బాధ్యులు ప్రజలుకారు నాయకులే

విక్రమ్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీ శ్రీమాలి ప్రసంగం

ఉజ్జయిని, డిసెంబరు 8—నేడు దేశంలో ప్రబలిన సామాజిక అశాంతికి కారణం విశ్వాసరాహిత్యమేనని, అందుకు బాధ్యులు ప్రజలుకారు, వారిని మోసగిస్తున్న నాయకులు అని కేంద్ర మాజీ విద్యామంత్రి డా: కె. ఎల్. శ్రీమాలి నిన్న విక్రమ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో చెప్పారు.

శ్రీ మాలి ఇలా ప్రసంగించారు: దేశంలో పెచ్చుపెరిగిన అవినీతి, భేదభావం, అధికార వ్యామోహం, స్వార్థం— వీటివల్ల ఎదురవుతున్న కష్టనష్టాలకు మూలకారణం నైతిక వర్తనకు రాజకీయాలు దూరం కావటమే. అధికార వ్యామోహంతో క్రిక్కిరిసిన రాజకీయాలు నైతిక మర్యాదలను కోల్పోయాయి. ప్రజల నుండి క్రియాత్మక కృషి రాబట్టడానికి బదులు వారిలోని అల్పత్వాన్ని ప్రకోపింపజేసి, కుటిల చర్యలకుపురికొల్పుతున్నాయి. జాతి, కుల, తత్వాలు పెచ్చుపెరగటమే కాక, స్వప్రయోజనాలకోసం వాటిని ఉపయోగించుకోవటం జరుగుతున్నది.

'మంచి నాయకత్వం' కలిగించి, సామాజిక అంతస్సులను పెంచే బాధ్యత విశ్వవిద్యాలయాలది. ప్రజలలో విశ్వాసం కలిగించి, సమానత్వం సామాజిక న్యాయసూత్రాలపై 'రామరాజ్యం' స్థాపించాలి. మన సామాజిక నిర్మాణంలోనే నైతిక మర్యాదలు పాటించకపోతే సమాజానికి దూరం అవుతాం. కాకపోగా దాని ప్రభావం మనపై ప్రసరిస్తుంది పోతే విశ్వవిద్యాలయాలు కూడా అదే సిద్ధాంతం అవలంబిస్తే ఒక పతనం తప్పదు.

"మన ప్రాచీన సాంస్కృతిక సంపదనే అనుభవిస్తూ, మనం కొత్తగా ఏమీ సంపాదించకపోతే, ఉన్నది హరించి మనం చివరకు దరిద్రులం అవుతాం. మన భవిష్యత్తుకు ఆటంకంగా ఉంటున్న సంస్కృతిని మనం తొలగించుకోవాలి ఈ రోజుల్లో శాస్త్రజ్ఞులు కొత్తగా కనిపెట్టామనే విషయాలన్నీ మా ప్రాచీనులు ఎప్పుడో కనిపెట్టారు. అవన్నీ మా శాస్త్రాలలో ఉన్నాయని' అనే వారున్నారు.

ఈనాటివేళ నేడు ఎన్నెన్నో రాష్ట్రీక చింతనలతో మేళవించాలి. శాస్త్రాలనూ, ఆధ్యాత్మికానికి ముడిపెట్టాలి. మన ఆధ్యాత్మికాశయాలను విడనాడకుండా బయటి ప్రపంచం నుండి మనకు అవసరమైనవాటిని గ్రహించాలి. ఈ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేయవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉన్నది."

విశేష అధికారాలతో కేంద్ర అవినీతి పరిశోధక మండలి

త్వరలో ఏర్పాటు చేస్తారని దేశీయాంగమంత్రి వెల్లడి

ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, డిసెంబరు 8—ప్రభుత్వోద్యోగులలో అవినీతిని అరికట్టేందుకు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పక్కిలో ఒక కేంద్ర నిఘా మండలిని త్వరలో నెలకొల్పుతారు.

శ్రీ సంతానం అధ్యక్షత క్రింద ఏర్పడిన సంఘం చేసిన సూచన ప్రకారం కేంద్ర మండలిని నెలకొల్పుతారు.

ప్రభుత్వోద్యోగులలో నిజాయతీలోపం, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకునేందుకుగాను కేంద్రమండలికి విశిష్ట అధికారాలు ఉంటాయి.

దేశీయాంగ శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సలహా సంఘ సమావేశంలో దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా ఈ విషయం వెల్లడిస్తూ, కేంద్ర మండలి అలాంటి కేసులను నిర్భయంగా, నిర్మొహమాటంగా పరిష్కరించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

సంతానం సంఘం తన తుది నివేదికను ఇంకా తయారు చేయలేదు. వచ్చే నెలలో నివేదిక తయారు అవుతుందని భావిస్తున్నారు. కాని ప్రవర్తన, క్రమ శిక్షణ విచారణ పద్ధతులు, నిఘా మండలి విషయాలపై తాత్కాలిక సిఫారు చేశారు.

నిఘామండలి ప్రభుత్వానికి వార్షిక నివేదిక సమర్పిస్తుంది. ఆ నివేదికను పార్లమెంటు ఉభయ సభలకు సమర్పిస్తారు. కేంద్ర మండలి స్వతంత్రంగా పని చేసేందుకు పార్లమెంటు కట్టుదిట్టాలు చేస్తుంది.

ఇష్టాగోష్ఠి సలహా సంఘ సభ్యులు ఈ ప్రతిపాదనను హర్షించినప్పటికీ, అవినీతి నిర్మూలన కోసం సామాన్య ప్రజలను హింసించకుండా నివారించే నిమిత్తం ప్రభుత్వం నెలకొల్పిన వివిధ సంఘాలను విశితంగా విమర్శించారు.

అత్యున్నత పదవుల్లోనివారు అత్యల్ప విషయాలకు వారి పలుకుబడిని వినియోగిస్తున్నట్లు ఒక సభ్యుడు చెప్పారు. వారిని నివారించేది ఎవరు? సమాజానికి అంతరాత్మలాంటి వారి ప్రవర్తనను విచారించేది ఎవరు? అని ఆ సభ్యుడు ప్రశ్నించారు.

రెండు ఏండ్లలో పరిస్థితి మెరుగు కావచ్చు

శ్రీ నందా మాట్లాడుతూ అవినీతి చాల చిక్కులతో కూడిన సమస్య కావడం వల్ల, ఇంద్రజాలం వంటి సూత్రం తన వద్ద లేదని

(మిగత 2 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఒరేయ్ బుల్లోడా: మనీయార్డర్ ఫారమ్‌లుకూడా ఇకముందు ఖరీదుకే అమ్మాలనుకుంటున్నారట: కాబట్టి, ఊరికే యిచ్చేప్పుడే రోజూ కాసిన్ని కాసిన్ని తెచ్చిపడేశావంటే,...దర విక్కు అమ్ముకోవచ్చు!...'

గోవా మొదటి ఎన్నికల్లో నేడు పోలింగ్

పాంజిం, డిసెంబరు 8—గోవా—డయ్యూ డామన్ కేంద్ర పాలిత ప్రాంతంలో శాసన సభకు, పార్లమెంటుకు ఎన్నికల సందర్భంగా రేపు (సోమవారం) పోలింగ్ జరుగుతుంది.

30 శాసనసభ స్థానాలకు 150 మంది అభ్యర్థులు, 2 పార్లమెంటు స్థానాలకు 9 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వోటర్ల మొత్తం సంఖ్య 3½ లక్షలు.

4 రాజకీయ పార్టీలవారు, అనేకమంది స్వతంత్రులు ఎన్నికల్లో పాల్గొంటున్నారు.

శనివారం రాత్రితో ఎన్నికల ప్రచారం సమాప్తం అయింది. గత 8 రోజుల్లో ప్రచారం ఉధృతంగా సాగింది.

గోవా ప్రాంతంలో తొలిసారిగా జరుగుతున్న ఈ ఎన్నికలలో పట్టణ ప్రజలు గ్రామీణ ప్రజలు కూడా విశేష ఆసక్తి చూపుతున్నట్లు కనుపించారు.

కాంగ్రెస్ నాయకుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇచ్చట ఒక ప్రకటనచేస్తూ, గోవా ప్రజలు కుల మత భావాలకు అతీతంగా వ్యవహరించి, వారి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తిని వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

శుక్రవారంనుండి అనేక ఎన్నికల సభల్లో ఉపన్యసించిన ప్రజాసోషలిస్టు నాయకుడు—పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్, మహారాష్ట్రంతో విలీనంకానిదే గోవా విముక్తి సంపూర్ణ కాదని పేర్కొన్నారు.

నెహ్రూతో నైజీరియా ప్రధాని సమావేశం

ఢిల్లీ డిసెంబరు 8— నైజీరియా ప్రధాని అల్హాజీ శ్రీ బాలేవా నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని అర్ధగంటకాలం సంభాషణలు జరిపారు.

అటుపిమ్మట శ్రీ బెల్లో భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు. నిన్న సాయంకాలం భారత న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌ను కలుసుకున్నారు. శ్రీ సేన్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

నిరాయుధీకరణ ఒక్కటే ప్రపంచ సౌఖ్యానికి మార్గం

అంతర్జాతీయ శాంతి సదస్సులో ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 8—సంపూర్ణ నిరాయుధీకరణ వల్ల మాత్రమే ప్రపంచానికి సుఖసంతోషాలు ప్రాప్తిస్తాయని ప్రధాని నెహ్రూ చెప్పారు.

నిన్న ఇక్కడ విజ్ఞాన భవనంలో "విదేశీ వ్యవహారాలు (ప్రపంచశాంతి)" అనే అంశంపై భారత పార్లమెంటరీ సంఘం ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ, "ప్రాక్పశ్చిమాల నూతన సామరస్య విధానానికి విస్పష్టంగాఉండిన అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ హత్యచేయబడినట్లు తెలుసుకొని ప్రపంచం గొప్ప పిడుగు పడినట్లు సంచలించిపోయిందనీ, "ఈ నూతన సామరస్య విధానం ఇంతటితో అంతమవుతుందేమో" అనే ఆందోళన తమకు కలిగిందనీ, అయితే అది అలాకాకుండా ఉంటుందనీ, అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీ జాన్సన్ కూడా శ్రీ కెన్నెడీ విధానాలనే కొనసాగిస్తారని తాను ఆశిస్తున్నాననీ చెప్పారు.

రష్యా, బ్రిటన్, యుగోస్లావియా, సింహళం, అరబ్‌లీగ్‌ల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సదస్సు ప్రారంభంలో సభికులందరూ కీ. శే. కెన్నెడీ సంస్మరణార్థం ఒక నిమిష కాలం మౌనంగా నిల్చోవడం జరిగింది.

ప్రధాని శ్రీ నెహ్రూ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "ప్రపంచంలో శాంతియుత వాతావరణాన్ని సృష్టించడం ఎలా?" అన్నదే నేడు ప్రపంచం ఎదుర్కొనవలసిన ముఖ్య సమస్యగా ఉన్నదని అన్నారు. ప్రపంచంలో ఏ దేశం ప్రజలూ శాంతిని వ్యతిరేకించేవారు కాకపోయినప్పటికీ, "ఒకరిపట్ల ఇంకొకరికిగల భయ విశ్వాసాల మూలంగా వారు తీసుకునే చర్యలు ప్రపంచ శాంతికి భంగం కలిగించేవిగా ఉన్నాయి" అని చెప్పారు.

ఇటీవల ప్రపంచంలోని అగ్రరాజ్య పోటీదారులు కొన్ని ముఖ్య వ్యవహారాల విషయంలో పరస్పరం సహకరించాలని ఎచ్చి, యుద్ధ ప్రమాదాన్ని నివారించడం జరిగిందనీ, అదికాక ప్రత్యే

(మిగతా 2 వ పేజీలో)

జ్యోతి

అత్యుత్తమ మైనది...

జ్యోతి యూనివర్సల్ మంచినీరు పంపులు ... విశ్వాసాన్ని చూరగొంటున్నాయి.



Quality is our Creed

జ్యోతి లిమిటెడ్ బరోడా-3

శాంచి. 69 సి, రాష్ట్రపతి రోడ్డు, కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 74605. మధ్య, ఉత్తర, ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు. మెస్సర్స్. ఇండియన్ కమర్షియల్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్. జీవన్‌వాలా బిల్డింగ్, మహాత్మాగాంధీరోడ్డు, సికింద్రాబాద్. ఫోన్ 73774.

తప్పక వాడండి
సుగంధపరిమళములకు
మోర్ఫాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కం పౌడరు.

అన్ని టౌన్లకు ఏజంట్లు కావలెను.
E.C.C. హైడ్రాలిక్ సిమెంట్సు
కట్టడపు పనులకు (తంగ్రోడు రేటు)
వి. బాలన్,
93, తిరుచ్చి రోడ్డు, సేలం–6 (ద. ఇం.)



శ్రీ గుత్తికొండ ఆంజనేయులు, బి. ఎస్‌సి. (నరహరి అండ్ చౌదరి కంపెనీ భాగస్థులు) టొబాకో ఇంజనీరింగ్‌లో హేంబర్గ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసమునకై డిసెంబరు 1 వ తేదీన ఢిల్లీనుండి పశ్చిమ జర్మనీకి విమానంలో బయలుదేరి వెళ్లారు.

నెర్వి టాల్
నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 3–75 పోస్టేజి 1–75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

బెణుకు నొప్పిని పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము



అమృతాంజన్ అతిశీఘ్రంగా ఆమోఘంగా నివారణను కల్గిస్తుందంటే అందులో శమనాన్ని కల్గించే 10 రకాల ఔషధాలు కలసి ఉన్నాయి. నా జా కు గా ఉపయోగించవచ్చు కాబట్టి ఒకే సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళు ప్రసిద్ధి పొందిన నమ్మకమైన ఇంటి మందు కండల నొప్పులకు, తలనొప్పికి, గుండె జలుబు ఇతర నొప్పులు, జలుబుల బాధలకు అమోఘమైనది
గాలిమార్పు సంసార తాపత్రయాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. ఇంట్లో ఎప్పుడూ అవసరానికి ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.



అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ నేడు అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'అబూ'ర్యాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ
AMT-AM-2380

విద్యుదుత్పత్తిలో బొగ్గు కాక మరొక ఇంధనం

దేశీయమైనదికని పెట్టవచ్చునని

డా॥ కె. ఎల్. రావు ఆశాభావం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 8—

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై 'థర్మల్' కేంద్రాలలో 'వేడిమి' కల్పించుకొనేందుకు, బొగ్గు కాక, మరొక దేశీయమైన ఇంధనం ఏదైనా కనిపెట్టుకొనేందుకు చాలా అవకాశా లున్నట్లు, కేంద్రజల విద్యుచ్ఛాఖ మంత్రి డా॥ కె. యల్. రావ్. నిన్న ఇచట ఆశాభావం వెల్లడించారు.

'మూనె ఇంధన' వాయువుల సంఘం గోదావరి, కావేరీనది డెల్టా ప్రాంతాలలో మూనె దొరికే అవకాశంకై పరిశోధనలు జరిపినట్లు డా. కె. ఎల్. రావు వివరించారు.

దక్షిణ భారత "ఆవిరి వినియోగదారుల సంఘం"నిన్న యిచ్చట ఇంజనీర్సు ఇన్‌స్టిట్యూట్స్‌లో జరిపిన వార్షిక సమావేశం ప్రారంభిస్తూ, తంజావూర్ డెల్టా ప్రాంతాలలో కొంత అన్వేషణ ప్రారంభించారని, కాని ఇంకా ఫలితం అనుమానాస్పదంగానే ఉన్నదని డా. రావు వివరించారు.

"భారతదేశంలో 70 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తికి చాలినన్ని విద్యుత్ కేంద్రాలు మాత్రమే ఇప్పటికి స్థాపితమై ఉన్నవి. ఇందులో సగపాలు, థర్మల్ కేంద్రాలు నీటి ఆవిరితో నడిచే యంత్రాలుకలవి) మూడవ ప్రణాళిక అంతానికి మరొక్క పది లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రాల విస్తరణ జరుగుతుంది. అంటే ఆవిరి యంత్రాలు నడిపించేందుకు మరింత ఎక్కువగా బొగ్గు కావలసి ఉంటుంది. దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి చూచుకుంటే ఈ అదనపు కృషికి కేటాయించుకునేందుకు బొగ్గు చాలదు. అందుచేత, థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్వహణకై బొగ్గు కాక మరొక ఇంధనం ఏదైనా వాడుకోగలమేమో అవసరంగా పరిశోధించుకొని తీరాలి" అని డా. రావు వివరించారు.

బొగ్గు చాల పొదుపుగా వాడుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్తూ, దేశంలో 16 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే కేంద్రాల యంత్రాలు చాల పాతబడి పురాతన పద్ధతులలో నిర్మించినవై ఉండటం విచారకరమని అన్నారు. వీటివల్ల ఆర్థికాభివృద్ధి కుంటుపడటం మాట అటాలా ఉండగా, నవీనయంత్రాలుతయారుచేసే శక్తిలో సగం మాత్రమే తయారు చేసేందుకు, ఈ యంత్రాలకు రెట్టింపు 'మేలిరకం' బొగ్గును వీటికి ఉపయోగించవలసి వస్తున్నదని డా. రావు వివరం వెలిబుచ్చారు. "ఈ పాత సెరకు కేంద్రాలను ఏం చేసుకోవాలో కూడా అర్థం కావటం లేదు" అని డా. రావు అన్నారు.

"చెయ్య వలసిన పని ఒక్కటే ఉంది. పూర్తి ఈ యంత్రాలను తుడిచిపెట్టి అవతల విసిరిపారవెయ్యటం. కాని వాటిస్థానే నవీన యంత్రాలు తెప్పించుకోవాలంటే అదనంగా విదేశీ మారకం పుట్టించుకోవలసి వస్తోంది. కాకుంటే కొత్త యంత్రాలు నవీనంగా పనిచేస్తాయని ఆశమాత్రమే మిగుల్తోంది. వీటితో ఖర్చు అయ్యే బొగ్గు తగ్గటమేకాక, నూటికి నూరు పాళ్ళు ఎక్కువ విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పత్తి చేసుకోవచ్చునుకదా అని ఆశ" అని డా. రావు అన్నారు.

విద్యుదుత్పత్తి దృష్ట్యా దక్షిణ భారత ప్రాంతం అతి హీన స్థితిలో అనేక సమస్యలకు ఆలవాలంగా ఉందని డా. రావు అన్నారు. పరిశ్రమలు పెరిగినకొద్దీ ఈ సమస్య మరింత క్లిష్టం కాగలదన్నారు.

"విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాలకు, విద్యుచ్ఛక్తి వాడకంవిధానాలకు సమన్వయమొనరించుకొని అవసరాన్నిబట్టి ఉత్పత్తిని సక్రమమొనర్చుకొనే విధానం ఏర్పడాలి. దక్షిణ భారతదేశం మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళ రాష్ట్రాలకు ఒకే విద్యుచ్ఛక్తి 'గ్రిడ్' (సరఫరాతంతి శ్రేణి) ఏర్పరచుకోవటంలో, సమన్వయ విధానానికి కొంత ప్రారంభం జరిగినదని అనవచ్చును. ఇంక మూడు ముఖ్య నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. బొగ్గు వాడకంలో పొదుపు చేయటం, విద్యుదుత్పత్తిలో యంత్రసామర్థ్యం పెంపొందించుకోవటం, ఉన్న యంత్రాలను కర్మాగారాలను సరిగా వినియోగించుకోటం మూడూ సరిచూచుకోవాలి. దీనికి నిపుణులైన యంత్ర నిర్వాహకులు, మెకానిక్‌లూ అవసరం. వీరికై ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభించాలి" అని డా. రావు అన్నారు.

ఈ సందర్భంలో నాగార్జునసాగర్, కోటా ప్రాజెక్టులవద్ద, గేల్రత్రవ్వి చదునుచేసి మట్టిమోసే భారీ యంత్రాలను నడిపేందుకు 'ఆపరేటర్లు' 550 మందికి అమెరికన్లు సునిశిత శిక్షణ ఇచ్చిన విషయం డా. రావు జ్ఞప్తికి తెచ్చారు.

రనుకోండి, కాని అందువల్ల జరిగిన అపారనష్టం మాత్రం తీరదుకదా" అని రావు వివరించారు.

రష్యన్లు నవీన విద్యుదుత్పత్తి యంత్రాల్లో నూటికి 40 పాళ్ళకన్నా ఎక్కువ 'సుశిబొగ్గు'ను వాడుతూ ఎక్కువ విద్యుదుత్పత్తి చేయగల్గుతున్నారనీ, ఈ పద్ధతి మనంకూడా ప్రయత్నించివాడటం మంచిదనీ డా. రావు అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిన 'శక్తి సంఘం" జనవరి ఫిబ్రవరులలో తమ నివేదికను సమర్పించగలరని డా. రావు తెలిపారు.

పరిశ్రమలు పెరిగిన కొద్దీ నదులలో మురికి నీరు చేరిక ఎక్కువ కావచ్చుననీ, ఈ విషయంలో అగు జాగ్రత్త ఇప్పటినుండి ఏడవలసి ఉంటుందనీ అన్నారు.

'ఆవిరి వినియోగదారుల సంఘం' వంటిది దేశంలో మరొకటి లేదని చెప్తూ దక్షిణ భారత దేశంలో ఇట్టిది స్థాపించినందుకు సామాజికులను డా. రావు అభినందించారు.

బ్రిటన్‌లో విద్యుదుత్పత్తి

(బ్రిటన్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయం ప్రస్తావించి, అక్కడ స్థాపించిన యంత్రాలలో నూటికి 74 పాళ్ళు మాత్రం సమర్థంగా పనిచేస్తూ, అనుకొన్నంతకన్నా ఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తూ బొగ్గు పొదుపుద్వారా కోటి రూపాయలు ఏటా పొదుపు చేస్తున్నారని తెలిపారు.

"ఈ దేశంలో మన వారికి యంత్రాలపై అభిమానం లేకుండటం దురదృష్టకరం. యంత్రాన్ని మన స్వంత బిడ్డలా చూచుకొని, పోషిస్తూ, ఎక్కువకాలం సమర్థంగా యంత్రం వినియోగమయేటట్లు చూచుకోవాలి."

ఢిల్లీలో 36 కోట్ల 'వాట్ల' విద్యుదుత్పత్తి కేంద్రంలో ఒక స్విచ్‌బోర్డు ఆపరేటర్ సరిగ్గా పనిచేతకాక, నగరాన్ని మొత్తంగా చీకటిలో ముంచెత్తివేశాడు. యంత్రంలో నీరు లేకుండా వాడేటప్పటికి, యంత్రంపాడయి, పదిహేను రోజులు కేంద్రం మూసివేసి వావా యిబ్బందులు పడవలసి వచ్చింది. ఆ వ్యక్తికి ఏదో శిక్ష వేస్తే

శ్రీ బలరామరెడ్డి వివరణ

(1 వ పేజీ తరువాయి)

కాక, ఉత్పత్తి విధానాలలో కొత్తవి నేర్చుకొని ప్రత్యక్ష వ్యవసాయరంగంలో ప్రయోజనకరంగా వాటిని వినియోగించి ఇతర రైతులలో ఉత్సాహం కల్పించగలవారినే ఎన్నుకొనేందుకు ప్రయత్నిస్తాము" అని బలరామిరెడ్డి వివరించారు.

ఈ విశ్వవిద్యాలయం కూడా ప్రభుత్వ శాఖలో మరొకటిగా ఏర్పడగలదేమోనని కొందరు సభ్యులు వెల్లడించిన సందేహాభిప్రాయాలపై, విశ్వవిద్యాలయ నిర్వహణ సంఘంలో సభ్యులు ఏడుగురు శాసన సభ్యులు ఉన్న తర్వాత ప్రభుత్వ శాఖగా ఉంటుందని భయపడటం ఆశ్చర్యకరమని మంత్రి అన్నారు.

విశ్వవిద్యాలయం మంజూరు ఖర్చుగా తయారవుతున్న సందేహాలకు, విశ్వవిద్యాలయానికి ఏటా రెండు మూడు లక్షల రూపాయలకు మించి ఖర్చుకాదనీ, ప్రభుత్వం పరిశోధనలకై బడ్జెటులో కేటాయించుకొన్న పద్దు లేరు. 150 లక్షల వరకు ఉన్నవని, వీటిలో కొంత వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనలకు మళ్లిస్తారు తప్ప అదనపు ఖర్చులేవీ ఉండవని మంత్రి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన జరిగాక "యూనివర్సిటీ గ్రాంట్సు" సంఘం కూడా గ్రాంట్లు ఇచ్చే అవకాశం ఉన్నదనీ, ముందు కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తున్నదనీ శ్రీ బలరామరెడ్డి వివరించారు.

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చి ఉన్న విజ్ఞానమందిరాలను, భూసార పరీక్షలకు పరిశోధనాగారాలుగా వినియోగించవలెననిరుట్లు తెలిపారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ బిల్లును తిరిగి మాండలిక సంఘ పరిశీలనకు నివేదించవలసిందిగా చేసిన సూచన వీగిపోయింది. తరువాత సభ బిల్లు రెండవసారి చర్చ ప్రారంభించారు.

అసెంబ్లీకి అందజేయవలసిన పత్రాలు, ప్రకటనలు

నిబంధనావళిని కొందరు మంత్రులు పాటించడంలేదని స్పీకరు వివరణ

హైదరాబాదు, డిసెంబరు 6— శాసనసభ నిబంధనల ప్రకారం సభావేదికపై ఉంచవలసిన కొన్ని పత్రాలను కొన్ని సంవత్సరాలనుంచీ కొందరు మంత్రులు ఉంచడంలేదని నిన్న శాసనసభలో స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

ఈ విషయాన్ని సర్దుబాటు చేయటానికి ఏదైనా జరపవచ్చునా, లేదా అనే ఆశ్చర్యాన్ని ఆయన ప్రకటించారు. అయితే ఇటువంటి విషయాలను సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ పరిశీలించి, ఆక్షేపణలను ప్రకటించవచ్చుననీ, తద్వారా మంత్రులు ఆ తరువాత జాగరూకతతో వ్యవహరించగలరనీ స్పీకరు వివరించారు.

"కేర్" సంస్థ శకటాల పన్ను మినహాయింపు సందర్భంగా సభావేదికపై మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న ఉంచిన పత్రాలను గురించి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఆక్షేపణ తెలియజేశారు. ఈ ఆక్షేపణకు మంత్రి సమాధానం ఇచ్చినప్పుడు స్పీకరుపైన ఉదహరించిన విషయం తెలియజేశారు. "కేర్" సంస్థతో కేంద్ర ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకున్నదనీ, ఆ ఒడంబడిక ప్రకారందేశంలో ఆ సంస్థకు చెందిన మోటారు శకటాలకు పన్ను విధించకూడదనీ, ఈ మినహాయింపును రాష్ట్రపతి మంజూరు చేశారనీ మంత్రి వివరించారు.

సభావేదికపై ప్రభుత్వ పత్రాలు, ప్రకటనలు ఉంచే పద్ధతిని గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం వాటిని ఉంచడంలేదని స్పష్టపడుతున్నదని విమర్శించారు.

అంతట స్పీకరు కలుగజేసుకొని కొంతమంది మంత్రులు సభావేదికపై నిబంధనల ప్రకారం ఆయా పత్రాలను ఉంచడంలేదనీ, అయితే వారి పేర్లను మాత్రం చెప్పదలచలేదనీ తెలియజేశారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి మాట్లాడుతూ, సభావేదికపై ఆయా పత్రాలను మంత్రులు సాధారణంగా ఉంచవలసి ఉంటుందనీ, ఏ ఒక్కమంత్రి అయినా ఆలా పత్రాలను వేదికపై ఉంచనిచో సభ్యులు ఈ సంగతి ప్రజల దృష్టికి తీసుకరావడం వారి బాధ్యత అనీ, అప్పుడు ప్రజలు ఏ మంత్రి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాడో తెలుసుకోగలరనీ తెలియజేశారు.

స్పీకరు కలుగజేసుకొని సబార్డినేట్ లెజిస్లేషన్‌కమిటీ కూడా ఈ సంగతిని పరిశీలించి ఆక్షేపణను ఆయా మంత్రులకు తెలియజేయవచ్చునని చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: స్పీకరు సూచన చాలా బాగుగా నున్నది అయితే ఆక్షేపణలను మంత్రులు లెక్కచేయనిచో ఏమిచేయగలరు? (హర్షధ్వానాలు)

స్పీకరు: అప్పుడు ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు:

అటువంటి విషయాలు సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ దృష్టికి రావు. సభలోకి రాని విషయాలు కమిటీకి తెలియవు. అందువలన కమిటీ ఈ విషయాలను పరిశీలించదు.

నిర్దిష్ట విషయాలను కమిటీ పరిశీలించుం దని స్పీకరు తెలియజేశారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:

ఏడునాలుగు రోజుల లోపల పత్రాలను సభావేదికపై ఉంచాలని నిబంధనావళి స్పష్టీకరిస్తున్నది. ఈ సందర్భంగా స్పీకరు ఒక ఆదేశం ఇస్తే బాగుంటుంది.

స్పీకరు:

నిబంధనావళిలోనే ఆదేశం ఉంది. ఈ సందర్భంగా వేరే ఆదేశం ఇవ్వనవసరం లేదు.

పంచాయతీ బిల్లు

రాష్ట్ర శాసనమండలి ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 8— ఆంధ్ర రాష్ట్ర గ్రామ పంచాయతీ బిల్లు (1963)ను శాసనసభ ఆమోదించిన రూపంలో నిన్న రాష్ట్ర శాసన మండలికూడా ఆమోదించింది. శాసనమండలి అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు సభా అధ్యక్షత వహించారు.

సభ్యులు చాల సవరణలను మంత్రి కొన్ని సందేహాలను వివరించిన మీదట ఉపసంహరించుకున్నారు. మరికొన్నిటిని సభవారు నిరాకరించారు. న్యాయపంచాయతీల నిర్మాణం విషయంలో వచ్చిన సవరణపై వోటింగు కోరగా 8—21 వోట్లతో సవరణ వీగిపోయింది. బిల్లులో మొత్తం 239 క్లాజుల నుంజానులై, సభ్యులు 73 సవరణను ప్రతిపాదించారు. అన్నీ వీగిపోయాయి.

ప్రణాళికా మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి రెండు రోజుల చర్చకు నిన్న సమాధానమిస్తూ, వివిధ స్థాయిలలో ఉద్యోగాలను సమన్వయ పరచటంలో, గ్రామ ఉద్యోగులకు పంచాయతీ పాలకు లకు చక్కని సయోధ్యత పనులు బాగా జరిగేందుకు బిల్లులో ఉద్దేశించినట్లు వివరించారు.

న్యాయ పంచాయతీల విషయమై అధికరణాలు ఉపసంహరించవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు కొందరు చేసిన సూచనలపై గ్రామ స్థాయిలో వీటిని ఏర్పరచాలనే వాదన చాల బలంగా ఉన్నదని మంత్రి చెప్పారు. న్యాయ పంచాయతీల వల్ల స్థానికంగా కొట్లాటలు పగలు, విద్వేషాలు ఎక్కువవుతాయనుకోటం పొరపాటనీ, ఏదోకొద్దిమంది బలముగా పలుకుబడి గల ధనవంతులే బాగుపడతారనీ అనుకోరాదని మంత్రి హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇప్పుడు మనం రూపొందిస్తున్న వంటిదానిలో, సంఘానికి కల బాధ్యతకూడా అపూర్వమైనదనీ, మంత్రి వివరించారు.

అన్యాయాలు అక్రమాలు జరిగితే, అట్టి దష్కృత్యాలను అణిచివేసేందుకుకూడా అక్కడ అధికారం ఏర్పడగలదని అన్నారు.

"న్యాయ పంచాయతీల ఏర్పాటువల్ల పల్లెసీమలో కోర్టు తగాదాలకై ఖర్చు పెట్టున్న దుర్వ్యయం చాల తగ్గుతుంది. పంచాయతీలలో అన్యాయాలు జరిగితే సరిదిద్దేందుకు జిల్లా న్యాయ స్థానాలకు కూడా అధికారం ఉంది.

న్యాయ పంచాయతీలు ఏర్పరచటంలో ప్రయోగపూర్వకంగా కొన్ని ప్రారంభించి ఆ అనుభవ విజ్ఞానంతో తక్కినవి కొనసాగించుకుంటూరావటం జరుగుతుంది. అవసరాలను బట్టి కొత్త నిబంధనలు ఏర్పరుచుకోగలుగుతాము" అని మంత్రి వివరించారు.

సిద్ధవటంతాలూకాలో 30 మంది గ్రామోద్యోగుల రాజీనామా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
కడప, డిసెంబరు 8—

సిద్ధవటం తాలూకాకు చెందిన 30 మంది గ్రామోద్యోగులు తమ పదవులకు రాజీనామాలను పంపించారు. ఈ రాజీనామాలను గ్రామోద్యోగుల సంఘం సేకరించి, ప్రభుత్వాధికార్లకు పంపుతున్నది. ఇంకా మిగిలినవారి రాజీనామాలను సేకరిస్తున్నారు.

ఉన్నితన్ సంఘ సిఫార్సులను ప్రకటించక పోవటం, అమలు చేయక పోవటం వల్ల నిరసనగా ఇట్లా రాజీనామాలు చేస్తున్నట్లు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షతన సమావేశమై తాలూకా గ్రామోద్యోగ సంఘంవారు ప్రకటించారు.

గ్రామోద్యోగులకు తగు రక్షణ అవసరమని ప్రభుత్వానికి వీరు విన్నవించారు. శ్రీయుతులు సి. ఎల్లారెడ్డి, ఎస్. వి. సుబ్బారావు, వి. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ప్రణాళికలు వద్దంటే అల్లకల్లోలం తప్పదు

కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం వివరణ

కేంద్ర అవినీతి పరిశోధక మండలి

(1 వ పేజీ తరువాయి)

అంగీకరించారు. స్వల్పకాలంలో అవినీతి నిర్మూలించడం వీలుకాదని కూడా చెప్పారు. కానీ 2 ఏండ్లలో పరిస్థితిని చాల మెరుగు పరచవచ్చుననే ఆశాభావం ప్రకటించారు. అందుకు అవినీతిపై బహుముఖంగా, నిలకడగా వ్యతిరేకోద్యమం సాగించాలని అన్నారు. ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు ఒక సంస్థను నెలకొల్పగలమని కూడా చెప్పారు.

దేశంలో మార్పు చెందిన పరిస్థితులకు తగినట్లు పరిపాలనాయంత్రాన్ని రూపొందించే నిమిత్తం దానిని సంస్కరించడం అవసరమని శ్రీ నందా అంగీకరించారు. ఇందుకోసం ఒక డిపార్టుమెంటు నెలకొల్పాలని ఊహిస్తున్నట్లు చెప్పారు.

సభ్యుల సూచన

కొత్తగా తలపెట్టిన కేంద్రమండలి స్వయంగా దర్యాప్తు సిబ్బందిని, సభ్యులను నియమించుకునేందుకు దానికి ఎక్కువ అధికారం ఇవ్వాలని పలువురు సభ్యులు సూచించారు.

శ్రీ నందా సమాధానమిస్తూ, అవినీతి నిరోధక విభాగం ద్వారా, డిపార్టుమెంటు విచారణ కమిషన్లద్వారా ప్రభుత్వ శాఖలు విభాగాలలోని నిఘా సంఘాల ద్వారా కేంద్రమండలికి సంగతి సందర్భాలు అందగలవని చెప్పారు.

కేంద్రంలో తీసుకునే చర్యలను, తగు మార్పులతో రాష్ట్రాలలో కూడా అనుసరించగలరని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అలాంటివి తీసుకోవాలని కోరుతున్నట్లు ఆసక్తి చూపినవని చెప్పారు.

రాష్ట్రాల విషయంలో జిల్లా స్థాయిలో చేసే ఏర్పాట్లను గురించి ఒక పద్ధతి రూపొందించాలని అన్నారు. తాను ఈ విషయమై ఆలోచించి, తను ఉద్దేశించిన పథకం స్థూల రూపాన్ని వివరించినట్లు కూడా చెప్పారు.

కేంద్రమండలి వివరాలు తెలిసిన వెంటనే తమ రాష్ట్రాలలో నిఘా సంఘాలు ఏర్పాటు చేసే విషయం పరిశీలించేందుకు కాశ్మీర్ ప్రధాని, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ కన్నంవార్ అంగీకరించినట్లు వెల్లడించారు.

ఆర్థికాభివృద్ధి—సాంఘిక సంక్షేమ బాధ్యతలను నెరవేర్చేందుకు అన్ని స్థాయిలలో పరిపాలనను సమర్థవంతమైన చైతన్య పూరిత సాధనంగా రూపొందించే నిమిత్తం, పరిపాలనలో విస్మృతసంస్కరణలు పునర్వ్యవస్థీకరణ ఆర్పావీనత విషయాలను గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్ర మంత్రుల సమావేశం

రాజకోట, డిసెంబరు 8— దేశంలో అవినీతి నిర్మూలనకు గట్టి చర్యలను గురించి చర్చించే నిమిత్తం రాష్ట్ర అంతరంగిక శాఖమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ నందా నిశ్చయించినట్లు గుజరాత్ అంతరంగిక మంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ నిన్న చెప్పారు.

రాజ్యాంగ చట్ట దహనంపై శ్రీ అన్నాదురై వివరణ

మద్రాసు, డిసెంబరు 8— భారత రాజ్యాంగం 17 వ సూత్రదహనోద్యమం, జాతీయ గౌరవాన్ని అవమానించడం ఎంతమాత్రం కాదని రాజ్యసభ ద్రావిడమున్నేట్రకజగం సభ్యుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై నిన్న నగర ప్రధాన మేజిస్ట్రేటుతో చెప్పారు.

శ్రీ అన్నాదురై, మరి నలుగురు సభ్యులతో సహా రాజ్యాంగచట్టం 17 వ భాగాన్ని అగులబెట్టాలని కుట్రచేసినందున వారిని అరెస్టు చేయడం జరిగింది. 'దహన ఉద్యమం' కేవలం తమ అయిష్టాన్ని ప్రదర్శించటమేనని, హిందీ భాషోన్మాదులకు తమ అయిష్టాన్ని తెలియజేయటమేనని వారు అన్నారు.

'కుట్ర' చేయటం అనే మాట తనను విభ్రాంతుణ్ణి చేసిందని, అందులో కుట్రగానీ, రహస్యంగానీ లేదని, అది పూర్తిగా పార్టీ కార్యక్రమమనీ అన్నారు.

ఏ అభిప్రాయంతో చేసిందీ న్యాయస్థానానికి అనవసరమని ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎస్. కృష్ణస్వామిరెడ్డి యార్ వాదించారు. నేరమును నేరం ఒప్పుకున్నారు గనుక జాతీయ గౌరవాన్ని భంగపరచడానికి చేసిన ప్రయత్నం క్రింద శిక్షార్హులని నిర్ణయించారు. కుట్ర అనేది రహస్యంగా జరగనవసరంలేదని అభిప్రాయం వెలిబుచ్చారు.

మిగిలిన నలుగురు శ్రీ అన్నాదురై తీర్మానాన్ని ఆమోదించారు. ప్రభుత్వ పక్షం ఏమీ వాదించలేదు. కేసు డిసెంబరు 10 కి వాయిదా పడ్డది.

కలకత్తా, డిసెంబరు 8—

ప్రణాళికల పద్ధతి విమర్శకులతో ఏకీభవించని ఉక్కు—గనులు—భారీ ఇంజనీరింగ్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట మాట్లాడుతూ ఎవరికి ఇష్టమైన పనివారు చేసేటందుకు అవకాశమిచ్చే ఎడల అల్లకల్లోలానికి దోవ తీస్తుందని పేర్కొన్నారు.

ప్రణాళికలు అంటే, అభ్యుదయ్య సాధన సంపత్తితో ముందు వెనుక ప్రాధాన్యం నిర్ణయించడం తప్ప మరొకటి కాదనిఅన్నారు. ఆ విధంగా ముందు వెనుకల ప్రాధాన్యం నిర్ణయించని ఎడల, భారతదేశం లాంటి వెనుకబడిన దేశాలతో పురోభివృద్ధి అసంభవమని చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట భారతదేశ ఇంజనీరింగ్ సంఘం వార్షిక సమావేశాన్ని ప్రారంభించారు.

ప్రణాళికలను అమలు జరుపడంలో లోటుపాట్లు ఉండవచ్చుననీ, పొరపాట్లు జరిగి ఉండవచ్చునని కేంద్రమంత్రి అన్నారు. వాటికిగల కారణాలను తెలుసుకొని ముందు జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొనేందుకు వాటిని ప్రత్యేకంగా పేర్కొనవలెనని కోరారు. అంతే కాని అన్ని వైఫల్యాలకు ప్రణాళిక మూల కారణమని, దానిని విడిచిపెట్టాలని ఎవరైనా సూచిస్తే అల్లకల్లోలానికి దోవ తీస్తుంది. ఒక దఫా అల్లకల్లోలం ఏర్పడితే దాని వల్ల కలిగే నష్టం నుండి తేరుకోడానికి ఒకతరం పట్టుతుంది అని చెప్పారు.

దేశంలో అనేక పనులు చేయవలసి ఉన్నది. కాని దేశ సాధన సంపత్తి పరిమితమైనది. అందువల్ల ముందు వెనుకల ప్రాధాన్యం నిర్ణయించాలి. ప్రాధాన్యంతో కూడినవాటిని అమలు జరిపేందుకు ప్రణాళికల పద్ధతి అవసరమని అన్నారు.

పారిశ్రామికులు విదేశాలపై ఆధారపడే పద్ధతిని పరిమితంచేసి, నేటి కాలపు సవాలును ఎదుర్కొనవలెనని ఉద్బోధించారు.

యువక ఇంజనీర్లు సాంకేతిక శాస్త్రజ్ఞులు విదేశీ సహాయంలేకుండా ముందు సాగిపోగలరని తను గట్టిగా భావిస్తున్నట్లు చెప్పారు. కాని విదేశీ సహాయాన్ని పూర్తిగా వదలి పెట్టే వీలు లేదని అన్నారు.

ప్రణాళికా లక్ష్యాలను తగ్గించే ఆలోచనను శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించలేదు.

శ్రీ టి. ఆర్. గుప్తా సమావేశానికి అధ్యక్షత వహించారు.

స్వయంపోషక భారతదేశం

దక్షిణ కలకత్తా శివార్లలో బ్రిటిష్ సహకారంతో నెలకొల్పిన కరుకులోహ కర్మాగారాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం లాంచనంగా ప్రారంభిస్తూ, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ సమాజంలో భారతదేశం చాలకాలంపాటు ఏదుగుపొడుగులేని దశలో ఉండజాలదని చెప్పారు.

భారతదేశం స్వయంపోషకంగా ఉండాలని కోరుతున్నది. యువకుల తరానికి అవకాశాలు ఇవ్వడం ద్వారా, నేటి ప్రపంచ సమాజంలో విజ్ఞాన శాస్త్ర—సాంకేతికశాస్త్ర అభివృద్ధికి గొప్పగా తోడ్పడవలెనని ఆశిస్తున్నది. అందువల్ల మన విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలను అభివృద్ధి పరిచేందుకు మనం స్వంతంగా యంత్రాలు కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాము అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

శిక్షణ పొందిన సిబ్బంది ఎక్కువగా అవసరమని, చిట్ట చివరన లెక్కకు వచ్చేది అనుభవం ఉత్పత్తి పద్ధతులని పేర్కొన్నారు.

ప్రేమ పరుగు

రంగూన్, డిసెంబరు 7—మెయిక్‌తీలా జిల్లాలోని ఒక బర్మా పోలీసు యువకుడు నియోలిన్ గుణగణాలు చూచి, ఇద్దరు అందకత్తెలైన యువతులు వలచి పెండ్లి చేసుకుంటే జీవితాంతం అతన్ని భరిస్తామంటూ ఎవరికి వారు అతన్ని వెంటపడసాగారు. కుమారి మాఖిన్‌నువేకు 22 ఏళ్ళు ఆమెతోపోటీగా యువతియున్న 19 ఏళ్ల ఇద్దరిగా పిండారీ అందకత్తె. చివరకి నియోలిన్ పారుగావారు బదిలీ అయి వెళ్ళాడు. అవమాట విన్నవెంటనే ఇద్దరు అందకత్తెలూ టికెట్టు తీసుకొని అక్కడికి పరుగు ప్రారంభించారు. ఎవరెవరే ముందుచేరుకుందో ఆమెతోనే అతన్ని పెళ్ళి చేసుకోగలిగింది. రెండవ యువతి రాయి ప్రేమతో చెడి, మానప్పుకొని చెడిపోయింది.

శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

(1 వ పేజీ తరువాయి)

వృద్ధి అత్యవసరమని అందరు అంగీకరిస్తున్నారు. ఇందుకు వ్యవసాయోత్పత్తి శక్తిని వృద్ధి పరచాలి.

మొదటి రెండు ప్రణాళికల క్రింద మనం సాధించిన పురోభివృద్ధితో, బహు విషయ రంగాలలో అభివృద్ధిని గురించి తీవ్రంగా ఆలోచించేదశకు ఇప్పుడు చేరుకున్నాము. అలాంటి రంగాలలో అభివృద్ధికి గొప్ప పెట్టుబడులు, సాంకేతిక విజ్ఞానం, సన్నాహాలు, ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాల పురోభివృద్ధితో సమన్వయం అవసరం.

కంట్రోళ్ళ సమీక్ష అవసరం

నేటి కంట్రోళ్ళు, న్యాయంగా పథకం ప్రకారం పంపిణీకి తోడ్పడమేగాక అభివృద్ధికి దోహదమిచ్చే శక్తులకు అడ్డురాకుండా చూచేందుకు, కొందరు కొత్తదోరణుల నిర్మూలనకు తోడ్పడేందుకు వాటిని క్షుణ్ణంగా సమీక్ష చేయవలసిన సమయం వచ్చింది.

విదేశీయుల వ్యక్తిగతంగా పెట్టుబడుల పెట్టే సహకరించేందుకు అనుమతి ఇవ్వడంలో పద్ధతులను సరళం చేసేందుకు ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వ పరిశ్రమల్లో కూడా తగిన సందర్భాలలో అలాంటి సహకారాన్ని పొందిస్తాము.

పారిశ్రామికాభివృద్ధికోసం కొత్త ద్రవ్యా సంస్థల సృష్టినిగురించి, ప్రస్తుత సంస్థల పద్ధతుల సవరణను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మండలుల అధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. ఫాస్టర్ మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికలను అమలు జరపడంలో కొన్ని మార్గాలలో విధానానికి పరిపాలనకు సంబంధించిన బలహీనతలు పేరుకొనిపోయినవని చెప్పారు. ప్రభుత్వం వీటిపట్ల విశేష శ్రద్ధ చూపాలని అన్నారు. మొదటి బలహీన వ్యవసాయ ఉత్పత్తి లోటు అని పేర్కొన్నారు.

సర్కసులపై వినోదం పన్ను రద్దు

హైదరాబాదు, డిసెంబరు 8— ఆంధ్ర రాష్ట్రమంతటా సర్కసు ప్రదర్శనాలపై 'వినోదం' పన్నును (వింటర్టైన్మెంటు టాక్సు) రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తరువు జారీ చేసింది.

ప్రధాని నెహ్రూ వివరణ

(1 వ పేజీ తరువాయి)

కంగా నిరాయుధీకరణను సాధించడానికై చాలా చర్యలను గురించి వారు చర్చించుకొంటున్నట్లు తెలిసిందనీ, అప్పటో, అంచెలంచెలుగా ప్రపంచ తీవ్రతను తగ్గించే చర్యలు తీసుకొనడం జరుగుతుందని తాను ఆశించాననీ, సరిగా అట్టి సమయంలో ఈ నూతన పరిణామాలనూ, జాతి వివక్షణ నిర్మూలన విధానాన్ని వ్యతిరేకించే వ్యక్తులు శ్రీ కెన్నెడీని హత్య చేశారని శ్రీ నెహ్రూ చెప్పారు.

"యుద్ధం అంటే కలిగే భీతితోనేకాకుండా, అంతకంటే ఎక్కువ అయిష్టమైనది ఏదో కొంత జరుగుతుందన్న భయంతోనే" కొందరు ప్రజలు యుద్ధం రాకుండా చూడాలని విశ్వసిస్తున్నారని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఆటుపిమ్మట గత సంవత్సరం మనదేశంపై చైనా జరిపిన దురాక్రమణ దాడులను గురించి ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ, "చైనా యుద్ధానికి కాలుదువ్వుతూ జరిపిన సన్నాహాల వంటి ఏర్పాట్లను చేసుకోవలసి వచ్చింది" అని అన్నారు. ఈ దాడులను అహింసా పద్ధతుల ద్వారా ఎదుర్కోవచ్చునని కొందరు చేస్తున్న వాదం తనకు అర్థం కావడం లేదని చెబుతూ, శ్రీ నెహ్రూ "ప్రజాస్వామ్య విధానంలోని ఏ ప్రభుత్వమైనా ఇంతకంటే వేరేమార్గాన్ని అనుసరించి ఉంటే ఈ పాటికి అది అధికారమ్మునుండి గెంటివేయబడి ఉండేది" అని కూడా అన్నారు.

"మనకు ఇన్ని కష్టాలు ఎదురవుతున్నప్పటికీ ఇటీవల మనం మన రక్షణశక్తిని దృఢతరం చేసుకునే విధానాన్ని అనుసరించవలసి వచ్చినప్పటికీ, మనం మాత్రం అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ ప్రపంచశాంతి కోసం, నిష్పక్షపాత (తటస్థ) విధానం కోసం సమస్యల శాంతియుత పరిష్కారం కోసం కృషిచేస్తూ, భారతదేశంపట్ల ఇతర దేశాలకు విద్వేషవిరోధభావాలు కలుగకుండా ఉండేటట్లు చూడడానికై ప్రయత్నిస్తాము" అని కూడా ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

ఆఫ్రికాలో ఇంకా నిలిచిఉన్న కొన్ని వలస తత్వ చిహ్నాలనూ, "ప్రజలకు కోపోద్రేకాలను కలిగిస్తున్న" దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాన్నీ వెంటనే అంతమొందించాలనీ కూడా అన్నారు.

"మీకు శాంతిపై అభిలాష ఉంటే, మీరు అనుసరించేమార్గం శాంతియుతమై నదిగాఉండాలి. యుద్ధదోరణిలో శాంతి లభ్యంకాదు. అందువల్ల ప్రజల మనస్తత్వాన్ని మార్చడం, శాంతియుత వాతావరణాన్ని కల్పించడం ఎలా? అన్నదే ప్రస్తుతం ఈ సదస్సు తేల్చవలసి ఉంది" అని శ్రీ నెహ్రూ వివరించారు.

రాష్ట్రపతి సందేశం

భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ సదస్సుకు ఒక శుభ సందేశాన్ని పంపిస్తూ, నేడు ప్రపంచంలోని ప్రజలందరూ శాంతికోసం ఆంగలారుస్తున్నట్లు అందరికి తెలుసుననీ ఈ సదస్సు ఈ విషయంలో ముఖ్యంగా నిరాయుధీకరణ ఉద్యమాన్ని దృఢతరం చేయడంలో సహకరించగలదని తాను ఆశిస్తున్నాననీ తెలిపారు.

ప్రపంచ శాంతిమండలి అధ్యక్షుడు శ్రీ జె. డి. బెర్నాల్ (బ్రిటన్) తన సందేశంలో, భారతదేశం వంటి గట్టి తటస్థదేశాలు నేడు సంపూర్ణ నిరాయుధీకరణ కోసం గట్టి కృషి చేయాలన్నీ, నేడు నిరాయుధీకరణను పూర్తిగా అమలు జరపకుండా ఉండటం చాలా కష్టాలకు కారణమనీ తెలిపారు.

ప్రథమ శ్రేణి సాంకేతిక పరిశోధనా సంస్థ

స్థాపించడం అవసరమని విద్యామంత్రి శ్రీ చాగ్లా వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 8—

జాతీయ స్థాయిలో సాంకేతిక విద్యల అధ్యయన విధానాలను పునర్వ్యవస్థీకరించడానికి సంబంధించిన సమస్యలను గురించి పరిశోధించి, సాంకేతిక విద్యాభివృద్ధిని సాధించే నిమిత్తం ఒక కేంద్ర ప్రథమశ్రేణి పరిశోధనా సంస్థను నెలకొల్పవలసిన సమయం ఆసన్నమయిందని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా వెల్లడించారు.

నేడిక్కడ అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఆరవ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా గత 15 ఏండ్లలో మనదేశంలో ఇంజనీరింగ్ సాంకేతిక విద్యల శిక్షణావకాశాలు ఆరుబండి ఎనిమిదిరెట్లు పెరిగాయని అన్నారు.

సాంకేతిక వైజ్ఞానిక రంగాలలోని నూతన అభివృద్ధులను సర్వదా గుర్తిస్తూ ఉండడం సాంకేతిక విద్య ప్రథమ కర్తవ్యమని అన్నారు.

దేశంలో ఉన్న సంస్థలను అభివృద్ధిచేయడం కొత్తవాటిని స్థాపించడం జరిగినందున ప్రస్తుతం సాంకేతిక విద్యారంగంలో డిగ్రీ తరగతులలోని విద్యార్థుల సంఖ్య 20500 లకూ డిప్లొమా విద్యార్థుల సంఖ్య 40 వేలకూ పెరిగిందని అన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మీద 280126 ఇంజనీరింగ్ కళాశాలలూ 280 డిప్లొమా శిక్షణా సంస్థలూ ఉన్నాయనీ వీటిని తృతీయ ప్రణాళికలో ఇంకా మిగిలి ఉన్న రెండేండ్లకాలంలో మళ్లీ అభివృద్ధిచేయడం జరుగుతుందనీ: అప్పుడు డిగ్రీతరగతులలోని విద్యార్థుల సంఖ్య 24 వేలకూ: డిప్లొమా తరగతులలోని విద్యార్థుల సంఖ్య 50 వేలకూ పెరుగుతుందని అన్నారు.

అయితే ప్రస్తుతమున్న డిప్లొమా తరగతులు పరిశ్రమలకు కావలసిన మధ్యస్థాయి సాంకేతిక శిక్షణను ఇవ్వడంలేదనీ: అందువల్ల వాటిని పునర్వ్యవస్థీకరించవలసి ఉన్నదనీ అన్నారు.

సాంకేతిక సంస్థలలో అధ్యాపకుల కొరత అభివృద్ధి చెందుతున్న విషయమై ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా దీన్ని పరిష్కరించడానికై కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వేతనాల అభివృద్ధి పథకాన్ని ఇంకా అమలు జరపకుండా ఉండే రాష్ట్రాలు తక్షణం దాన్ని అమలు జరపాలని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతమున్న సంస్థలలో సిబ్బంది తక్కువగా ఉన్నంతకాలం క్రొత్తవాటిని స్థాపించకూడదని రాష్ట్రాలనుకోరారు.

అఖిల భారత సాంకేతిక మండలి అనుమతి పొందనిదే ఏలాటి సాంకేతిక సంస్థనూ పెట్టకూడదనే సంప్రదాయాన్ని కొన్ని రాష్ట్రాలలో పాటించడంలేదని, ఇది చాలా విచారించదగినదనీ అన్నారు. అట్టి సంస్థలవల్ల చెడుగే గాని మంచి ఉండదనీ: అందువల్ల అట్టి సంస్థలనే పైకిరాకుండా రాష్ట్ర ప్రభుత్వాలూ, విశ్వవిద్యాలయాలూ తగు చర్యలు తీసుకోవాలనీ కోరారు.

తటస్థ రాజ్యాల సమావేశం

(1 వ పేజీ తరువాయి)

న్నారు. 'కాపిటలిజం'ను నిర్మూలించాలన్న తన వాదాన్ని చైనా ఇంతవరకూ వదులుకొనేలేదు.

అరబ్ అధ్యక్షుడు నాసర్ గత రెండు మూడు రోజులలో యుగోస్లావియా అధ్యక్షుడు టిటోకు పంపిన సందేశాలలో, తటస్థ రాజ్యాలలో చేరుదామన్న కమ్యూనిస్టు చైనా అభిలాషను తెలిపినట్లు వస్తున్న వార్తలు మాత్రం ఇంకా ధ్రువీకరలేదు.

చౌ ఎన్‌లై యూరప్ యాత్ర

ఆఫ్రికా ఖండంలో ఈ నెలలో కమ్యూనిస్టు చైనా ప్రధాని చౌ ఎన్‌లై తన పర్యటనను ముగించుకొని ఇంటికి పోయేలోగా, జెనీవా కూడా సందర్శించాలని, కొద్ది రోజులపాటు కార్యక్రమం ఒకటి ఏర్పరచుకొని వెళ్తున్నారు.

జెనీవా సందర్శనంలో ప్రధాని చౌ ఎన్‌లై ముఖ్య ఆశయం, చైనా, పాశ్చాత్య దేశాల మధ్య కల అనేక వాణిజ్య సంబంధాలను స్థిరపరచుకోవాలనేనని అభిజ్ఞుల అభిప్రాయపడుతున్నారు. బెర్నీలో చైనాకు వ్యాపారకేంద్రం ఉన్నది. చౌఎన్‌లై వైద్య పరీక్ష చేయించుకొని కొద్దిపాటి విశ్రాంతి తీసుకోటానికి వెళ్తున్నట్లు మాత్రం కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం బయటికి చెప్తోంది.

తటస్థ రాజ్యాలలో చేరిక విషయం ప్రస్తావనలోకి వచ్చాక, అవసరమైతే తటస్థ రాజ్య ప్రముఖులతో సంప్రదింపులు కూడా చౌఎన్‌లై ఆశయమని భావించవచ్చును.

బులంషెహర్ జిల్లాలో 13 గ్రామాల దానం

ఇండోర్, డిసెంబరు 8—ఒరిస్సాలోని బులంషెహర్‌జిల్లా పాదయాత్రలో ఆచార్య వినోబాభావేకు 13 గ్రామాలు సమర్పించడం జరిగింది. ఈ పర్యటనా కాలంలో 70 మంది శాంతి సైనికులుగా పనిచేయడానికి ప్రమాణం చేశారుట. ఆచార్య భావే సర్వోదయ కృషికి రూ 7 వేలు సహాయంగా లభించింది.

ఎక్కువ మైళ్ళు కోసం



ఎక్కువ పొదుపు కోసం



ఇండియా సూపర్ జి17



ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

map. IT. 1926-TEL

ఉత్తర నైజీరియా ప్రధాని శ్రీ ఆలాజీ సర్ అహ్మదూ బెల్లోకు శుక్రవారంనాడు ఢిల్లీ పాలం విమానాశ్రయంలో స్వాగతం

ప్రణాళికా సంఘం రద్దు లేదా మరమ్మతు

లోక్‌సభ చర్చలో ప్రభుత్వపక్ష ప్రతిపక్ష సభ్యుల విమర్శలు

ఢిల్లీ, డిసెంబరు 7— మూడో పంచవర్ష ప్రణాళిక మధ్యకాల అంచనా నివేదికపై నిన్న లోక్‌సభలో 2-వ చర్చ సందర్భంగా ప్రణాళికా సంఘాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మళ్ళీ విమర్శలు చేశారు.

ఈ విమర్శలు కేవలం ప్రతిపక్షానికి పరిమితం కాలేదు. ఒక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. సి. శర్మ ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయాలని లేదా కనీసం దాని లోటుపాట్లను సరిదిద్దవలెనని సూచించారు. ప్రణాళికా సంఘం 'అధిష్ఠాన మంత్రివర్గం' అని, 'నిష్ప్రహ బృందం' అని ఇతరులు రకరకాలుగా వర్ణించారు.

ప్రజాసోషలిస్టు పక్షనాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది మాట్లాడుతూ ప్రణాళికా సంఘం [illegible] ప్రణాళికం [illegible] అంచనా నివేదిక సందేహాలు [illegible] చెప్పారు.

[illegible] ప్రజాస్వామిక [illegible] ఉన్నాయని [illegible] శ్రీ ద్వివేది [illegible] పరిగణించారు. [illegible] వ్యవసాయ రంగంలో [illegible] రోజులు పెట్టినా ఆ మండలి లభించడం లేదని అన్నారు.

భారతదేశ ప్రణాళికలు రష్యా నమూనాలో ఉన్నందువల్ల అవి విఫలమౌతున్నాయని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ చేసిన విమర్శ సరి అయినది కాదని అన్నారు. మహాలనోబిస్ సంఘ నివేదికను ప్రస్తావిస్తూ ప్రణాళికం ద్వారా ప్రభుత్వం బహుకొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకరణకు [illegible] చేస్తున్నట్లు తెల్పింది. అస్పష్టమైన అభిప్రాయంగా పేర్కొన్నారు.

వ్యవసాయరంగంలో [illegible] పరిపాలనా యంత్రాంగం లోపించడం కారణంగా [illegible] ప్రయత్నించారు. [illegible] వ్యవసాయ రంగంలో [illegible] సాధ్యం కాదు. [illegible] శ్రీ ద్వివేది చెప్పారు. [illegible] ప్రణాళికా సంఘం [illegible] స్వవసాయ మంత్రి [illegible] చెప్పారు.

ప్రణాళికా సంఘం [illegible] అధికార [illegible] చెప్పారు.

ఆ తరువాత [illegible] శ్రీ ద్వివేది [illegible] కాంగ్రెసు పార్టీలో [illegible] పేర్కొన్నారు.

ప్రజోత్సాహం నశించింది

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి రేణుకారే ప్రసంగిస్తూ అధికారోత్పత్తికి [illegible] చిన్న చిన్న నీటిపారుదల పనులను ఏర్పాటు చేయడంలో గ్రామీణ ప్రాంతాలలో [illegible] యోగ్యంగా ఉన్న పాడి సంపత్తిని ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెసు ప్రోత్సాహ [illegible] ఆశయాల సిద్ధికి పరిపాలనను మరమ్మతు చేయాలని కోరారు. ప్రారంభంలో ప్రజోత్సాహానికి కొదువ లేకుండా ఉండేది. కాని రోజులు గడుస్తున్న కొద్దీ ప్రణాళికా విధానాల వల్ల ఆ ఉత్సాహం నశించిపోయిందని చెప్పారు.

పిరికితనం. ఊగిసలాట

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ భూసంస్కరణల విషయంలో అనిశ్చిత వాతావరణం కొనసాగినంతకాలం అధికంగా పండించేందుకు చిన్న చిన్న రైతులకు ప్రోత్సాహం ఉండదని అన్నారు.

ప్రణాళికల ధ్యేయం [illegible] ప్రభుత్వం [illegible] పేర్కొన్నారు.

భారతదేశం పొరుగున ఉన్న సమైక్య అరబ్ రిపబ్లిక్ వంటి దేశాలు పురోభివృద్ధి కోసం తీవ్ర ఆర్థిక సంస్కరణలు చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పిరికితనంతో వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

ఇండియాలో కొనసాగుతున్నందుకు మాజీ ఫ్రెంచి ప్రధాని మెండెస్ ఫ్రాన్స్ ప్రశంస

హైదరాబాదు, డిసెంబరు 7— భారత రాజ్యాంగం ప్రకారం ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ప్రజాస్వామ్యపద్ధతిలో దేశంలో కొనసాగుతున్నందుకు ఫ్రాన్స్ మాజీ ప్రధానమంత్రి శ్రీ మెండెస్ ఫ్రాన్స్ నిన్న హైదరాబాదులో హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సభ్యులనుద్దేశించి నిన్న సాయంకాలం జూబిలీహాలులో శ్రీ మెండెస్ ప్రసంగించారు. అనేక విషయాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికి ఇండియాలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రముఖ "సబ్జెక్ట్స్" వ్యవహారాలు చూస్తున్నవని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంపూర్ణ సమన్వయం వర్ధిల్లుతున్నదని వక్కాణించారు.

"ఈ పద్ధతిని పరిశీలించి ఫ్రాన్స్ కూడా కొంత నేర్చుకొనవలసి ఉంటుంది. ప్రజాస్వామ్యం అంటే మధ్యమధ్య వోటింగులో ప్రజలు పాల్గొనడం మాత్రమే కాదు. ప్రజాస్వామ్యం అంటే అన్ని స్థాయిలలోను ఎల్లప్పుడూ ఒకే పద్ధతిలో ప్రజాస్వామ్యంతో సన్నిహితత్వం ఏర్పరుచుకోవడం.

ప్రణాళికలను, అభివృద్ధి పథకాలను ఇండియాలో రాష్ట్రాలు అమిత శ్రద్ధాభక్తులతో అమలు పరుస్తున్నవని ఆయా లెక్కలు రుజువు పరుస్తున్నవి.

మా దేశంలో కూడా ప్రణాళికల నుంచి మరికొన్ని సత్ఫలితాలు పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. దేశాభివృద్ధి కార్యకలాపాలలో ప్రతి పౌరుడు పాల్గొనేటట్లు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

భారతదేశంలో చారిత్రాత్మక ప్రదేశాలు నాకు అపరిమితానందం కలుగజేశాయి. ఆ దృశ్యాలను నేను మరచిపోలేను" అని ఫ్రాన్స్ మాజీ ప్రధాన మంత్రి కొనియాడారు.

అంతకుముందు అసెంబ్లీ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శ్రీ మెండెస్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ మెండెస్ ఆర్థిక విషయాలలో ప్రవీణుడనీ, గొప్ప పండితుడనీ, మహారచయిత అనీ శ్రీ సుబ్బారెడ్డి అభివర్ణించారు. క్రిందటి సంవత్సరం చైనా జరిపిన దురాక్రమణ దేశాభివృద్ధి కార్యక్రమాల సత్వర అమలుకు అంతరాయంగా పరిణమించిందని దేశాభివృద్ధి ప్రగతిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు అభినందనలు తెలిపారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులతో ఇండియా ఫ్రాన్స్ దేశాల ప్రజాస్వామ్య వ్యవస్థలపై శ్రీ మెండెస్ చర్చలు జరిపారు.

విశ్వవిద్యాలయంలో

దేశాభివృద్ధికై, అభివృద్ధిలో వెనుకబడిన దేశాలు, విదేశసహాయంపై హెచ్చుగా ఆధారపడి ఉండరాదని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ శ్రీ మెండెస్ వక్కాణించారు.

ఇండియా సాధించిన విజయాలను గురించి ప్రస్తావిస్తూ ఆ విజయాలు ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం సాధించిన విజయాలుగా పరిగణించాలని ఆయన ప్రశంసించారు.

ఎట్టి రాజకీయ సంబంధాలు లేకుండా విదేశ సహాయం లభించాలని ఆయన వక్కాణించారు.

శ్రీ రషీదుద్దీన్‌ఖాన్ అతిథికి స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి వైస్ చాన్స్‌లర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఒక సూచన

జాతీయ ఆదాయంలో నూటికి రెండు వంతులు ఉత్పత్తి కార్యక్రమాలకు కేటాయించాలని భారత ఆర్థిక సంస్థలో ఉపన్యసిస్తూ శ్రీ మెండెస్ సూచించారు.

ప్రభుత్వరంగం ప్రాముఖ్యాన్ని గురించి ప్రస్తావిస్తూ దేశ పరిస్థితిని అనుసరించి ఆ రంగంలో రాష్ట్రకార్యకలాపాల పరిమితి నిర్ణయించాలని సూచించారు.

అంతకు ముందు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, అతిథికి స్వాగతం చెప్పారు.

భారతదేశ ఆర్థిక సంస్థ డైరెక్టరు శ్రీ ఎస్. ఎ. అయ్యర్ అభినందనలు తెలిపారు.

ఫ్రాన్స్ మాజీ మంత్రి సాలార్‌జంగ్ మ్యూజియంను, వరిపాలనా సిబ్బంది కళాశాలను సందర్శించారు. రాత్రి బొంబాయికి బయలుదేరారు.

సాయుధ సైనిక పతాకోత్సవదినం

ఢిల్లీ, డిసెంబరు 8—సాయుధ సైనికుల పతాకోత్సవ దిన సందర్భంగా నిన్న ముగ్గురు సైన్యాధిపతుల పత్నీమణులు రాష్ట్రపతిని, ప్రధానిని కలుసుకుని చందాలు వసూలు చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ సంస్థలలోనూ చందాలు వసూలు చేశారు.

భారతదేశంలో ప్రణాళికలు ఇంతవరకు సాధించినది అంతా పెట్టుబడి దారీ తత్త్వం. ప్రభుత్వరంగం బలహీనంగా ఉండిపోతుంది. ప్రజాశ్రేయస్సుకు అనుకూలంగా ప్రణాళికను పునర్నిర్మాణం చేయించిన ఎడల తనపార్టీ ప్రభుత్వంతో సహకరిస్తుందని హామీ యిచ్చారు.

శ్రీ డి. సి. శర్మ మాట్లాడుతూ ప్రజావిశ్వాసం ఎన్నడూ చూరగొనని వారికి ప్రణాళికాసంఘంలో స్థానం ఉండరాదని అన్నారు.

ప్రస్తుత పరిపాలనా యంత్రాంగ పథంలో అతిగా అధికార తత్త్వం అలముకున్నదని అధికారి జాప్యాలవల్ల చాల ప్రతిబంధకాలు కలుగుతున్నవని అందువల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సమర్థవంతమైన సాధనంగా పని చేయలేక పోతున్నదని భావిస్తున్నట్లు ఇతర సభ్యులు చెప్పారు.

పాక్ పాలనలో 'సరిహద్దు గాంధి'

కారాగారంలో చిత్రశోభను గురిచేస్తున్న దారుణం

కరాచీ, డిసెంబరు 7— ఏకాంతవాసంలో దుర్భర నిర్బంధం, ఆకలిబాధ, వార్ధక్యంలో వ్యాధితో అస్వస్థుడు కావడం, పాక్ పరిపాలకుల పాలనలో నేడు 'సరిహద్దు గాంధి' అనుభవిస్తున్న జీవితమిది.

ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్ పరిస్థితి కడు హీనంగా ఉన్నదని మానవతాదృక్పథంలో సక్రమంగా ఆయన మంచి వైద్యులను చూడవలసిందని ఆయన కుమారుడు అబ్దుల్ వలీఖాన్ పాక్ ప్రభుత్వాన్ని కోరుతూ ఒక టెలిగ్రాం పంపించారు. శ్రీ గఫార్‌ఖాన్ 'బాలాబలహీనంగా, వ్యాధిగ్రస్తులై' ఉన్నారని టెలిగ్రాంలో శ్రీ వలీఖాన్ పేర్కొన్నారు.

ఏకాంతవాసంలో కడుదారుణంగా నిర్బంధించి ఆకలిబాధ, అన్నం వండుకుతినమని వత్తిడి చేస్తున్నారని శ్రీ వలీఖాన్ వివరించారు.

ఇందుకు నిరసనగా 'సరిహద్దుగాంధి' ఏకభుక్తంలో కాలం గడుపుతున్నారని శ్రీ వలీఖాన్ తమ టెలిగ్రాంలో వెల్లడించారు.

ఇటీవల తమ తండ్రికి తప్పుడు మందులు యిచ్చి, అన్యాయం చేశారని, దానివల్ల ఆయన విపరీతంగా వ్యాధిగ్రస్తులైనారని శ్రీ వలీఖాన్ ప్రకటించారు.

స్వాతంత్ర్యోద్యమ అగ్రగీరులలో ఒకరై, 'సరిహద్దు గాంధి'గా లబ్ధప్రతిష్ఠుడైన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ డెబ్బదేండ్లు దాటిన వార్ధక్యంలో కారాగారవాసం అనుభవిస్తున్నారు. పాకిస్తాన్ చెరసాలలోనే స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఇంతవరకూ ఆయన జీవితం హీనదశలో గడుస్తున్నది.

కాకినాడ చైర్మన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం

సభ్యుల రిక్విజిషన్ నోటీసు

కాకినాడ, డిసెంబరు 7—కాకినాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ సుందర అప్పారావుపై ప్రతిపాదింపబడనున్న విశ్వాసరాహిత్య తీర్మానం చర్చించడానికి, మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయవలసినదిగా కలెక్టరును అభ్యర్థిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు 23 మంది రిక్విజిషన్ నోటీసు ఇచ్చారు. కౌన్సిల్‌లో 36 గురు సభ్యులున్నారు.

మా వాయిల్, పాప్లిన్, చింట్జి మరియు ఇతర బట్టల మీద, ప్రత్యేకముగా ఆధునికమై, అతి అందమైన అద్దకములు మీకు కనబడును. అందమైన అనేక రంగులలో క్రొత్త మరియు సాంప్రదాయకమైన డిజైనులలో, ఆకర్షణీయమైన ప్రాతులు, చీరలు, సాల్వారు-కమీజులు, స్పోర్ట్సు బట్టలను మీరు తయారు చేసికొనవచ్చును. అవి ఎంతో ఆకర్షణీయముగా డిజైను చేయబడినవే, మీకు నచ్చును!

సయాజి మిల్స్ నెం. 1 బరోడా
సయాజి మిల్స్ లిమిటెడ్, అహమదాబాద్
ముఖ్య ఏజెంట్లు, [illegible] మిల్స్ లిమిటెడ్, బొంబాయి.



హరిణాక్షి

శరద్ పౌర్ణమినాటి నిండు జాబిల్లిని పోలు మోమువాని మెలి వేసుకొనే మాలతీ లతలాగు - నందన వనపు గుమ్మయిన సువాసనలు వెదజల్లే - అడుగడుగునా అమృతం చిలికించే హరిణాక్షి! ఎంత సౌందర్యవతి ఎంత మనోహర మూర్తి.

ఈ జై బాల!

క్రొత్త జై— మీకు కోమల కుసుమాన్ని పోలిన మల్లెపూవుల సువాసననూ, దేహకాంతినీ సహోత్సాహాన్నీ ఇస్తుంది.

- క్రొత్త ఉల్లాస కరమైన మల్లెల సువాసన!
- క్రొత్త ఆహ్లాదకరమైన లేతగులాబీ రంగు!
- క్రొత్త మిరిమిట్లు గొలిపే రేపరు!

క్రొత్త జై సబ్బులో మీ సౌందర్యాన్ని ఇనుమడించే గుణాలన్నీ వున్నాయి.

క్రొత్త జై సౌందర్య సబ్బు
టాటా ఉత్పత్తి

TJY-56 TEL

చిట్టచివరి వ్యాపువైన మనోహరమగు మీ కేశాల కలను నిలుపుకోటానికి
మీకు బెంగాల్ కెమికల్ వారి కాంతరిడైన్ హెయిరాయిల్ కావలెను

బెంగాల్ కెమికల్
కలకత్తా ★ బొంబాయి ★ కాన్పూరు

భువనేశ్వరం సబ్ జైలునుండి ఐదుగురు దొంగల పరారీ

భువనేశ్వర్, డిసెంబరు 8—నిన్నరాత్రి భువనేశ్వర్ సబ్ జైలునుండి అయిదుగురు నేరస్థులు పారిపోయారని పోలీసు స్టేషనుకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది. పోలీసులు ఉదయంనుండి భువనేశ్వర్‌లోనూ, ఆ పరిసరాలలోనూ పరిశోధన ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఆంధ్రప్రదేశ్ పోలీసు కార్యాలయాలకు తెలియజేశారు.

ఆ అయిదుగురిలో ఇద్దరు కలకత్తాకు చెందిన దోపిడీగాండ్రు. కొందరు ఒరిస్సావారు. వీరు జైలు తలుపుల తాళాలు తీసుకుని, గోడదూకి పారిపోయారు. జిల్లా మేజిస్ట్రేటు శ్రీ డి. సి. దాస్, సివిల్ సర్జన్ డా. పి. వి. రాఘవరావు నిన్న జైలుకువెళ్లి విచారణ జరిపారు.

కాఫీ బోర్డు
కోయంబత్తూరు

గోతాముల టెండరు నోటీసు

కరమడై (మెట్టుపాళయం దగ్గిర) వద్ద బోర్డువారి పూల్ డిపోయందు ఉన్న వివిధరకముల 35,000 గోతాముల కొనుబడికి పిలుపొసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నోటీసు, గోతాముల యొక్క నెంబరు, వాస్యత, సైజు వంటి ఇతర వివరములు అసిస్టెంట్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్, కాఫీ బోర్డు, కోయంబత్తూరు-1 వద్ద పొందవచ్చును.

టెండర్లు తీసికొనుటకు కడపటి తేదీ 1963, డిశెంబరు 26.

కోయంబత్తూరు, 4-12-1963. ఎం. రఘురాంరావు. డిప్యూటి ఛీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.

బొంబాయి భారతీయ ఫిల్ము ప్రదర్శనను గత శుక్రవారం ప్రారంభించిన ప్రధాని నెహ్రూ, కుమారి వైజయంతిమాల, శ్రీ రాజ్‌కపూర్‌లతో ఉత్సాహంగా కబుర్లు చెప్తున్నారు

సోవియట్ రష్యా మంత్రివర్గ సమావేశం

ఆర్థికాభివృద్ధి ప్రణాళికకు ఆమోదం

మాస్కో, డిసెంబరు 8—ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ అధ్యక్షతన నిన్న ఇక్కడ సోవియట్ రష్యా మంత్రివర్గం సమావేశమై తమ దేశానికి చెందిన 1964—65 వ సంవత్సరం బడ్జెట్టునూ, జాతీయాభివృద్ధి ప్రణాళికనూ ఆమోదించిందని రష్యా వార్తా సంస్థ "టాస్" తెలియజేసింది.

దేశంలో రసాయనిక పరిశ్రమను అభివృద్ధి చేయడానికీ, వ్యవసాయాభివృద్ధిని మరింత వేగంగా సాధించడానికీ, సోవియట్ యూనియన్ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఈ జాతీయ ప్రణాళికలో తగు పర్యంను పొందుపరచడం జరిగిందని "టాస్" తెలిపింది. ఈ ప్రణాళికనూ, బడ్జెట్టునూ పరిశీలనార్థం ఇక రష్యా పార్లమెంటుకు సమర్పించడం జరుగుతుంది.







మద్రాసు మౌంటురోడ్డు పోస్టాఫీసులో, స్టాంపులు ఇచ్చే యంత్రాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. 5 పైసలు యంత్రంలో పడవేసి మీట తొక్కితే తపాలా బిళ్ళను ఇస్తుంది

ప్రజల్లో నిస్పృహను నివారించాలి: నాయక్ ఉద్బోధ

నాగపూర్, డిసెంబరు 8—విప్లవాలకు నిస్పృహ ప్రధాన కారణం కాబట్టి, ప్రజలలో ఏలాంటి నిస్పృహ కలగకుండా నివారించేందుకు సర్వ ప్రయత్నాలు చేయవలెనని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ఇచ్చట చెప్పారు.

విప్లవం సమస్యలకు ఏలాంటి శాశ్వత పరిష్కారం కలిగించలేదని అన్నారు.

నిన్నరాత్రి ఇచ్చట ముఖ్యమంత్రి ఒక గొప్ప బహిరంగసభలో ప్రసంగిస్తూ, ధనికులు, పేదల మధ్య తేడాలను తగ్గించేందుకు, పరిశ్రమలు, వ్యవసాయం, అభివృద్ధి నిప్రోత్సహించడం ద్వారా జాతీయ సంపద పెంపుదలకు పాటుపడవలెనని ఉద్బోధించారు.

నేడు ప్రజా సహకారం అవసరమని చెబుతూ, క్రిందటి ప్రపంచ యుద్ధంలో చితికిపోయిన పశ్చిమజర్మనీ, జపాన్ పునర్నిర్మాణంలో ఆ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని, కష్టించి పనిచేసే తీరును ఉదహరించారు.

చైనాలో విప్లవం వచ్చింది. చాల కృషి జరిగింది. కాని విప్లవం చైనా సమస్యలకు శాశ్వత పరిష్కారం కలిగించలేదు. భారత ప్రజలు స్వీయ శ్రేయస్సుకోసం వారి దేశ శ్రేయస్సు కోసం జర్మనీ, జపాన్ ప్రజల వద్దనుండి అనేక సంగతులు నేర్చుకోవాలని శ్రీ నాయక్ చెప్పారు.



సింహళ పర్యటనలో అయూబ్ హద్దు మీరరాదు

కొలంబో 'వీక్లీ ట్రిబ్యూన్' వ్యాఖ్య

ఢిల్లీ, డిసెంబరు 8—ఈమధ్య చైనా దాడి జరిపిన తర్వాత ఢిల్లీకి అందుతున్న ఆయుధసహాయం దృష్ట్యా సింహళం భారత వ్యతిరేకతను ప్రదర్శించాలని అయూబ్‌ఖాన్ సంఘం కోరింది. ఈ పరిస్థితులలో భారత వ్యతిరేకత అంటే తటస్థ విధానాన్ని వ్యతిరేకించటమేనని కొలంబోలోని 'వీక్లీ ట్రిబ్యూన్' పత్రిక వ్రాసింది.

ఆ పత్రిక ఇలా ప్రకటించింది. ఆకాశంలో కారుచీకట్లు క్రమ్మి, తుపాను రాబోయే సమయంలో సింహళం పాక్ అధ్యక్షుని ఆహ్వానిస్తోంది. ఒక ఆసియాదేశ అధినేతగా, సింహళ మిత్రుడుగా ఉన్న అయూబ్‌కు హృదయపూర్వకంగా స్వాగతం ఇవ్వక తప్పదు. ఇచ్చితీరాలి. అయితే వాస్తవ పరిస్థితులను విస్మరించటం జరగదు. పాకిస్తాన్ తటస్థ దేశముకాదు. కూటరహితముకాదు. ఆసియాలో ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్న పక్షంలో ఒక భాగం పాకిస్తాన్.

"పాకిస్తాన్ ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థను రద్దుచేసి, వాస్తవంగా నియంతృత్వం కొనసాగిస్తోంది. 1955 నుండి ఎన్నికలు లేకుండాచేసి ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాలకే భంగం కలిగించడంతో ఎవరినీ కళ్లుకప్పలేదు. భారత దేశానికి అమెరికా ఆయుధాలు సరఫరా చేసినంత మాత్రాన అది తటస్థదేశం కాకుండాపోలేదు. సింహళంలో 125 ఎకరాల మేర అమెరికా రేడియో ఉన్నంత మాత్రాన సింహళమూ తటస్థదేశం కాకుండా పోలేదు."

"అయూబ్‌ఖాన్ సింహళ పర్యటనలో సింహళ—పాకిస్తాన్ల వాణిజ్య సాంస్కృతిక సంబంధాలు ప్రస్తావించి, పటిష్టం చేసుకుంటే మంచిది సింహళం భారత సమస్యలను వారు ప్రస్తావించడం ఉచితం కాదు."

జాన్సన్ భారత సందర్శన

వేసవిలో సాధ్యమని "డెయిలీ టెలిగ్రాఫ్" ఊహ

లండన్, డిసెంబరు 8—బ్రిటన్ ప్రధాని శ్రీ డగ్లస్ హ్యూం, పశ్చిమజర్మనీ చాన్సలర్ శ్రీ లుడ్విగ్ ఎర్హార్డ్‌లతో సంభాషణలు జరిపిన అనంతరం అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ భారతదేశంలో పర్యటించవచ్చునని "ది డెయిలీ టెలిగ్రాఫ్" పత్రికలోని కబుర్ల శీర్షిక క్రింద వ్రాశారు.

భారత, పాకిస్తాన్, సింహళదేశాలలో సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ జరుపనున్న పర్యటనకూ, పాకిస్తాన్‌లో చైనా ప్రధాని జరుపనున్న పర్యటనకూ ప్రతిక్రియగా శ్రీ జాన్సన్ ఈ పర్యటనను ఏర్పాటు చేసుకుంటారని ఈ పత్రిక వ్రాసింది.

తపాలా ఉద్యోగుల అవినీతిచర్యలు

పార్లమెంటు సలహా సంఘ చర్చ

ఢిల్లీ, డిసెంబరు 8—తంతి, తపాలాశాఖ ప్రాంతీయ పార్లమెంటు సలహా సంఘాలు నిన్నటితో సమాలోచనలు పూర్తిచేశాయి. దేశంలోని వివిధ భాగాలలో తంతి, తపాలాశాఖల ఉద్యోగుల సమస్యలను విపులంగా చర్చించారు. బుధవారంనాడు ప్రారంభమైన ఈ సమావేశాలకు తంతి, తపాలాశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ అధ్యక్షత వహించారు.

రాష్ట్రాలలో మారుమూల గ్రామాలకూ తంతి, తపాలాశాఖను విస్తరింపచేయాలని సభ్యులు కోరారు. అసలుశాఖ ప్రధాన ఆశయమే అదని, ముందుముందు నిరాటంకంగా కొనసాగుతుందని తెలుస్తున్నది.

అందమైన పుస్తకాలు, కాలెండర్లు, విలువగల వార, మాస పత్రికలు, తపాలాశాఖ చేతుల్లో మాయమవుతున్నాయని కొందరు ఆక్షేపణలు తెలియజేయగా తగుచర్యలు తీసుకుంటున్నట్లు, కొందరిని శిక్షించినట్లు అధికారులు తెలిపారు.

కొన్ని ప్రాంతాలలో తంతి, తపాలా ఉద్యోగుల అశ్రద్ధను కొందరు వ్యక్తం చేశారు. ఉన్నతోద్యోగులు తపాలా కార్యాలయాలను హఠాత్తుగా పరీక్షిస్తున్నారనీ, తాను స్వయంగానే ఆ పని చేస్తున్నాననీ మంత్రి శ్రీ సేన్ చెప్పారు.

"కొద్ది నెలలవరకు తంతి విస్తరణ జరగదు. తగిన సాధన సంపత్తి లేదు. ఎంత దిగుమతి చేసుకున్నా, దేశంలో ఎంతగా ఉత్పత్తి జరుగుతున్నా అవసరాలు తీరడం లేదు" అన్నారు శ్రీ సేన్.

సమావేశాలకు ఉపమంత్రి శ్రీ భగవతి, తంతి, తపాలామండలి సభ్యులు, పోస్టుమాస్టర్ జనరల్స్, సర్కిల్ మేనేజర్లు హాజరైనారు.



శోభకృతునామ సంవత్సరం
విజ కార్తీక బహుళ నవమి
1963 డిసెంబరు 9 సోమవారం
బహుళ నవమి సా 4—53 గం. లకు
ఉత్తర ... 2—31 గం లకు
వర్జ్యం రా 11—30 ల 1—20 గం వరకు

గ్రామాలలో మంచినీటి సరఫరా

ఎక్కువ వైద్యసౌకర్యాలకై అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 8— దేశంలోని గ్రామాలలో మంచినీటి సరఫరా, వైద్యసౌకర్యాలు ఈ రెండింటి విషయంలోనూ త్వరితంగా అభివృద్ధిని సాధించవలసిఉంటే ఎక్కువ ప్రణాళిక మొత్తంలో ఎనిమిది పదిశాతంల సొమ్మునైనా అందుకు కేటాయించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ బుధవారం నాడు పార్లమెంటులో హెల్త్ సర్వే, అండ్ ప్లానింగ్ కమిటీ నివేదికపై జరిగిన అరగంట చర్చకు సమాధానం చెబుతూ అన్నారు.

ప్రభుత్వ రంగంలో పనిచేసే ఔషధాల ఫ్యాక్టరీలు మూడు ఉత్పత్తి ప్రారంభించి, పేటెంటు మందుల చట్టం సవరించబడిన తర్వాత చౌక మందులు, కల్తీలేని మందులు లభించగలవని ఆరోగ్య మంత్రిణి అన్నారు.

హరిద్వార్‌లో నిర్మింపబడ్డ అలాటి బయాటిక్సు ఫ్యాక్టరీ 1965లో ఉత్పత్తి ప్రారంభించగలదని మద్రాసులో నిర్మించుతున్న శస్త్రచికిత్సా పరికరాల ఫ్యాక్టరీ తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి ఉత్పత్తి ప్రారంభించగలదనీ ఆమె చెప్పారు.

పేటెంటు మందుల, చట్టం వాణిజ్య, పరిశ్రమల శాఖ త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టగలదని ఆమె చెప్పారు.

శ్రీ కృష్ణచంద్ర ఈ నివేదికపై చర్చ ప్రారంభించారు. అనేకమంది సభ్యులు ఈ చర్చలో పాల్గొంటూ గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలపట్ల శ్రద్ధ చూపడంలేదన్నారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మునిసిపాలిటీకి 1963—64 సం. కు అచ్చుపని కొరకు సీల్డు టెండర్లు 16—12—63 సా. 4 గం. వరకు తీసుకోవబడును. టెండరు ఫారములు, షరతులు ఆఫీసు వేళలలో మునిసిపల్ ట్రెజరీలో రు.2—చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం) సయ్యద్ హుస్సేన్,
కమిషనర్.

టెండర్లు

పాములపాడు పంచాయతీ,
గుంటూరు తాలూకా.

ఈ దిగువ తెలుపబడిన పనిని చేయుటకు సీలు వేయబడిన టెండర్లు ప్రెసిడెంటుగారిచే 20—12—1963 తేదీ సాయంకాలం 4 గంటలవరకు పంచాయతీ ఆఫీసునందు తీసుకొనబడును. అదేరోజు సాయంకాలం 4—30 గంటలకు తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పని వివరం: పాములపాడు, రావెలమధ్య రోడ్డుపని, వరగాని, రావెల పంచాయతీల లిమిట్సులో రోడ్డు వేయుట
ఎస్టిమేటు మొత్తము రూ 16,000.
చెల్లించవలసిన డిపాజిట్టు రూ. 800.

కాట్రగడ్డ హనుమంతరావు,
ప్రెసిడెంట్.

ప్రకటన

నర్సాపురం మునిసిపాలిటీ

1963—64 సం. లకు పబ్లిక్ హెల్తు పనివాండ్రకు ఈ దిగువ సుదహరించిన వానికి 16—12—63వ తేదీ 4 గం. వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. టెండరు నోటీసు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును. టెండరుఫారం ఖరీదు రూ. 1—ప్రతి ఐయిటమునకు ఒక టెండరు ఫారం వాడవలెను.

1. జెన్సీ నెం.బి 17 కాకి మరియు తెల్ల నిఖరు, జెన్సీకాకిమ్యాటే మరియు తెల్ల ఆఫీషర్లులు, మరియు బుష్‌కోట్లు (సుమారు 104 నిఖర్లు, 36 పంట్లు, 36 బుష్‌కోట్లు, 104 ఆఫీషర్లులు, మరియు 124 గుడ్డ టోపీలు) ధరావతు రు. 100—
2. రంగుపేరలు (60×40)(7×48) (సుమారు 74 మరియు జాకెట్టు గుడ్డ 90 గజములు) ధరావతు రు. 50—

కా. శేషయ్య,
కమిషనర్.

రేడియో

(మంగళవారం, డిసెంబరు 10)

తెలుగులో వార్తలు
ఉదయం 7, మధ్యాహ్నం 1—00,
సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు
ఉదయం 8, మధ్యాహ్నం 1—30,
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

403 4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా, 7—15 ఈ మాసపు పాటల సావిత్రీదేవి, 7—20 సంగీత శిక్షణ (హిందీ), 7—30 హెచ్. ఆర్. ... సితార్, భజన్, 7—45 ... అలీఅక్బర్‌ఖాన్: సరోద్, 8—00 ఆం వా, 8—15 విజయవాడ వళి, 8—30 విజయవాడ వళి, 9—0రా వాతావరణ సూచన, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాటశాలలకు విజ్ఞాన యాత్ర సమర్పణ: మునిమాణిక్యం నరసింహారావు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—20 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1—40 హిం. వా, 1—50 తె. వా., 2—10 ఉ. వా, సాయంకాలం. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 సుగం సంగీత్: కె. ఎల్. అగ్నిహోత్రి, సరలా కపూర్, రేబా చటర్జీ, 6—30 నగరవాణి—నగర శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 మీరుకోరిన పాటలు, 8—30 పి. చెల్లప్ప పరిపూర్ణ కామ—పూర్వికల్యాణి రూపకం (త్యాగరాజ), సరోజ దళనేత్రి—శంకరాభరణం (ఆది) శ్యామాశాస్త్రి 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—00 బడేగులాం అలీఖాన్: ఖయాల్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
252 1 మీటర్లలో (1190 కిలోసై).
విశాఖపట్టణం
322.6 మీటర్లలో (930 కిలోసై).
సా. 6—00 నుండి రా. 9—30 వరకు (హైదరాబాదు మాత్రమే).

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, పి. చెల్లప్ప, సామజవర గమనా—హిందోళం (ఆది) త్యాగరాజ, ఎక్కడ నిలబడి—ఖరహరప్రియ (త్రిపుట) త్యాగరాజ భోగీంద్ర శయనా—కుంతలవరాళి (ఆది) స్వాతితిరునాళ్ విడజాల—జనరంజని (ఆది) త్యాగరాజ, సాయంకాలం: 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం, 9—25 విరామ సంగీతం 9—30 సంగీతామృతం: డి. కె. పట్టమ్మాళ్ 10—35 వాతావరణ సూచన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం. 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: నారాయణదాస్ కృతులు వేదంభొట్ల వెంకటరమణయ్య భాగవతర్, చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, మంచిరాజు సత్యనారాయణమూర్తి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 అలీఅక్బర్‌ఖాన్: సరోద్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఎ. వి. ఎస్. కృష్ణారావు, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాటశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశం: చైనాభూతం, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1—30 లలిత సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, ప్రత్యుత్తరవేదిక పరివేలలో ప్రశ్న: వరివేలలో ఎత్తిపోసు చర్చ, ప్రకటనలు ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యనందిని (హైదరాబాదు నుండి రిలే), 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8—00 పాంచజన్యం రూపకము, 8—30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం 9—00 ఆం. వా, 9—25 లలిత సంగీతం, 9—30 జాగృతి జనతా (ఇటీవలి కాలంలో జాగృతమై స్వాతంత్ర్యాన్ని పొందిన కొన్ని దేశాలను చిత్రించు రూపకం) రచన: వి. శివరామారావు, 10—00 ఎ. వి. ఎస్. కృష్ణారావు, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానము, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతము, 8—00 మధురగీతము, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాటశాలలకు, సాయంకాలం: 5—30 ఎ. ఎస్. సుందరి, 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల, 9—15 దేశభక్తి పాటలు (హిందీ) 9—30 నుంచి 10—30 వరకు షర్బుజేన్ పైగూడా), 10—00 సంగీతామృతం: ఎమ్. బాలమురళీ కృష్ణ, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీత మంజరి, 1—50 తె. వా, 2—00 మధుర గీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 వి. ఎస్ సుందరి, 7—00 తె. వా., 7—15 ముఖవీణ, 7—45 బి. రాజం అయ్యర్, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, రామ్నాడ్ రాఘవన్: మృదంగం, 9—00 ఆం. వా., 9—40 విరామ సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ఆం. వా., 10—35 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, విచారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 రాష్ట్ర వందన, 7—15 హెచ్. ఆర్. సీతారామశాస్త్రి, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా., 8—15 శ్రోతృవాణి, 8—30 బజారుధరలు, 8—35 శారదా బి. హంగల్, మధ్యాహ్నం: 12—00 హెచ్. ఆర్. సీతారామశాస్త్రి, 12—30 వనితావిహార, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 బి. ఐ. శాంత, 1—30 ఆం. వా., 1—40 హిం. వా., 1—50 బి. ఐ. శాంత, 2—00 వాతావరణ సూచన, 3—00 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 6—00 ఆం. వా., 6—05 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లం), 6—10 బి. ఐ. శాంత, 6—20 గీతాంజలి, 6—35 ప్రదేశసమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 రసమంజరి సంస్కృత కదంబ కార్యక్రమ, 8—30 నాటిక (కన్నడం), 8—45 జానపద గేయాలు, 9—00 ఆం. వా, 9—15 ప్రసంగం (కన్నడం), 9—25 వాద్య సంగీతం, 9—30 హిందూస్తానీ సంగీతం అంజనాబాయ్ మాల్పేకర్, బి. డి. భజంత్రీ: శహనాయ్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

శాస్త్రీయ విజ్ఞానంతో భవిష్యత్తు తీర్చిదిద్దాలి

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీమతి గాంధీ హెచ్చరిక

వాల్తేరు, డిసెంబరు 7 —

విశ్వవిద్యాలయ పట్టభద్రులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పొంది, దానిని కోట్లాది ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఉపయోగించాలని శ్రీమతి ఇందిరా గాంధీ ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు "ప్రజలను చైతన్య వంతులుగా చేయవలసిన తరుణం ఇది. అన్ని ప్రాంతాలలోనూ ప్రజాజీవనాన్ని పెంపొందించే నాయకులు కావాలి. దేశభవిష్యత్తు యువకుల గుణ, శీలాలపై ఆధారపడి ఉంటుంది. వారి భావనాశక్తిపై, వారి భవిష్యత్ స్థితిపై ఆధారపడిఉంటుంది.

"దేశంలో నిరుద్యోగం ప్రబలు తున్నదంటే నమ్మిక తక్కువైందని అర్థం. దేశ సమస్యలు ప్రపంచ సమస్యలు ఎన్నో ఉన్నాయి. వాటితో మనం సమన్వయపడాలి. స్వాతంత్ర్యోత్సవ కాలంలోనూ అందరికీ వ్యక్తిగత సమస్యలు ఉండేది. అయితే కలసి ఒకే సత్కార్యం కొరకు కృషి చేశారు. మనకు మనమే ధైర్యసాహసాలు అలవరచుకున్నాం. దేశాలుగానీ, వ్యక్తులుగానీ ప్రాథమికంగా కొన్ని కష్టాలు ఇబ్బందులు అనుభవించకుండా ప్రగతి సాధించడం జరగదు. ఈ రోజుల్లో అది మరీ ప్రస్ఫుటం అవుతున్నది.

"చరిత్రలో ఏ కాలంలోను ఎరుగనంతటి ఉన్నత ప్రాధాన్యతను నేడు శాస్త్రం అందుకున్నది. అభివృద్ధిలోనే కాదు, పరిణామంలోనూ ఉపయోగంలోనూ మార్పు వచ్చింది. ఈనాడు మన భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం పొందాలనుకోవటం కేవలం కోరిక కాదు, అత్యవసరం నేడు పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలన్న విజ్ఞాన శాస్త్రాభివృద్ధి అవసరం. నేడు విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతిక శాస్త్రాలు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాదు. అవి మన జీవితాలలో భాగాలు. శాస్త్రాలను కళ సాహిత్యం నుండి వేరు చేయడం సాధ్యంకాదు. అన్నీ జాతీయ సంపదకు అవసరమే.

"విద్యావకాశాలున్నవారు, తాము నేర్చిన విద్య ఎలా సద్వినియోగం చేయాలో కూడా యోచించాలి. ఆయుధాలను దుర్వినియోగం చేయటం ఎంతటి ప్రమాదమో, విద్యను దుర్వినియోగం చేసినా అంతటి ప్రమాదమే.

"నేడు శాస్త్రాలకూ, తాత్విక చింతనకూ మధ్య భేదం విస్తృతమైంది. ఉన్నత భావన కలగాలంటే తాత్విక గ్రంథ పఠనం అవసరం. యూరోపులో ఒకదాని తర్వాత ఒకటి క్రమంగా జరుగుతాయి. మన భారతదేశంలో అన్నీ ఒకేసారి సంభవిస్తా యి. వివిధ రాష్ట్రాలలో అభివృద్ధి భిన్న భిన్న మార్గాలలో ఉంటున్నది. ఒక్కొక్క రాష్ట్రంలోనే అనేక రకాలుగా ఉంటున్నది. అందుకు ముఖ్యంగా రాజకీయ బానిసత్వం, చిర కాల పరిపాలన కారణం.

"నేటి యువకులు పూర్వ బంధాలనుండి బయట పడుతున్నారు. అయితే తమ కాళ్ళపై నిలబడి ఆత్మస్థైర్యాన్ని అలవరచుకోవటం లేదు. మన ప్రజాస్వామ్యం సుస్థిరం కావాలంటే ఈ పునాది గటి పడాలి. భారత దేశం పెంచుకున్న ప్రజాస్వామ్య విధానం కష్టసాధ్యమైంది. ప్రతిష్ఠ అభివృద్ధికి అవకాశం ఉంది దేశ వ్యవహారాలలో ప్రతి వ్యక్తికి సంబంధం ఉన్నది

"దేశంలోని ఆర్థిక వసతులు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం విజయం పొందుతుంది. చిన్నవర్గాల వారికి సంతృప్తి లేనిదే ఏ రాజకీయ పక్షమూ మనలేదు.

"ఇతర దేశాలలో అవుసించే ప్రజాస్వామ్యం స్వతంత్రం చూస్తే వారికి విదేశాల భయం ఉంటుంది లేదా ఆంతరంగికంగానే ప్రతికక్షులుంటున్నారు. స్వతంత్రం సంపాదించటమే ప్రధానం కాదు. ఏ పరిస్థితులలో ఎలా సంపాదించాం, దాన్ని ఎలా సంరక్షించుకొంటున్నాం అనేది ముఖ్యం.

"మనపై పాశ్చాత్య ప్రభావం ఎక్కువగా ఉన్నది, మన బట్టలు, ప్రవర్తన, కళలు, సంగీతం, సాహిత్యం అన్నిటా ఆ ప్రభావం ఉన్నది. అది మన వరకూ వచ్చే సరికే దాని బలం సన్నగిలిపోతుంది. ఈ కృత్రిమ నాగరికత అంటే నేటి యువతకు చిరాకుగా ఉంటున్నది.

"మానవునిలో నేటి ఆకాంక్ష అతని నమ్మకాలన్నింటికీ ఎదురు నిలుస్తున్నది. పాతఅలవాట్లతో, మోపాలతో నేటి మానవుడు విసుగెత్తిపోతున్నాడు. జాతీయ దృష్టి క్రమంగా అంతర్జాతీయ దృష్టిగా పరిణతి చెందకతప్పదు. అంతర్జాతీయజీవనం అన్నివర్గాలవారికి తప్పని సరి అవుతున్నది.

"ఏ దేశ సంస్కృతి నన్ను కదలించడం నేను సహించను" అనిన్నారు మహాత్మాగాంధీ. కాని మనం అన్నిదేశాలనుండి నేర్చవలసింది ఎంతో ఉన్నది. మన నైతిక విలువలకు అవి అవరోధం కారాదు. ఇప్పుడు మన బాధ్యత శాస్త్రీయ విజ్ఞానాన్ని మన విశ్వాసాలతో జతపరచి, అభివృద్ధికి వినియోగించటమే"

యువకులకు శ్రీ భక్తదర్శన్ సందేశం

ఢిల్లీ, డిసెంబరు 8—"మన జాతి చిర కాలం స్వతంత్రంగా వర్ధిల్లాలంటే యువకులలో క్రమశిక్షణ, ఐకమత్యం అవసరం" అని విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ నిన్న అన్నారు.

నిన్న సారెఖా (రాజస్థాన్) లోని జాతీయ శిక్షణాకేంద్రంలో 567 మంది శిక్షితుల విన్యాసాన్ని పరికించి, ఆ సందర్భంలో చెప్పారు. వారిలో 67 మంది బాలికలు ఉన్నారు.

"దేశ భవిష్యత్తును తీర్చిదిద్దవలసిన బాధ్యత మీది. ఉత్సాహంతో మీ బాధ్యతను మీరు నిర్వహించాలి" అని శ్రీ భక్తదర్శన్ యువకులను హెచ్చరించారు.

ధరల అదుపు సమస్య

హైదరాబాద్ సభలో శ్రీ ప్రభు వి. మెహతా వివరణ

హైదరాబాదు, డిసెంబరు 7— దేశంలో ధరలు అదుపులో పెట్టే విషయంలో నిర్దిష్టమైన విధానాన్నిగానీ, స్పష్టమైన చర్యనుగానీ ఇంతవరకూ ప్రభుత్వం తీసుకోవడం లేదని నిన్నిక్కడ శ్రీ ప్రభు వి. మెహతా విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల పాలక వర్గ అధ్యక్షుడు, సభ్యులు, ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆలిండియా ఉత్పత్తిదార్ల సంస్థ అధ్యక్షుడు ప్రసంగించారు.

పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులుఅధిక లాభాపేక్షతో మాత్రం పనిచేస్తారనే దురభిప్రాయాలు ప్రజలనుంచి తొలగించడానికి వ్యాపారస్తులు కృషి చేయాలని శ్రీ మెహతా సూచించారు. ప్రజలలో గల ఈ దురభిప్రాయాలుమార్చడానికి ప్రభుత్వానికి వినతి చేసుకున్నా, నివేదించుకున్నా మారవనీ, వ్యాపారస్తులు తమ చర్యల ద్వారా అట్టి దురభిప్రాయాన్ని ప్రజలనుంచి తొలగించాలని అన్నారు.

ఆలిండియా ఉత్పత్తిదార్ల సంస్థ ధరలను అదుపులో పెట్టడానికి కట్టుదిట్టమైన కార్యక్రమాన్ని రూపొందించిందనీ, బొంబాయి వంటి కొన్ని ప్రదేశాలలో ఆ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారనీ అన్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని శ్రీ మెహతా విమర్శిస్తూ, ప్రభుత్వం— ప్రజల మధ్య సంపూర్ణ సహకారం కనిపించనందుకు విచారాన్ని వెలిబుచ్చారు. ప్రయివేటు రంగంలో కొన్ని భారీ పరిశ్రమలు వున్నప్పటికి వాటిపై ఏదో ఒక రూపంలో ప్రభుత్వ అదుపు ఉంటూనే ఉన్నదన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు, ఉక్కు, దుక్కు ఇనుము వంటి వాటిని తగినంతగా ప్రభుత్వం సేకరించలేకపోతున్నదనీ, విమర్శించారు. దేశానికి ద్రవ్యాన్ని సమకూర్చే ఎగుమతి వ్యాపారంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఎంతైనా అవసరమన్నారు.

ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. రామాచార్ స్వాగతం చెబుతూ హైదరాబాదులో ఉత్పత్తిదార్ల సంస్థ శాఖను ఏర్పాటు చేయదలిచామన్నారు.

శ్రీ మాచర్ల రామారావును కన్వీనరుగా నియమించారు.

శ్రీ రామారావు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో హైవేస్ పనివారల సమ్మె

హైదరాబాదు, డిసెంబరు 8— హైదరాబాద్ డివిజన్‌కు సంబంధించిన హైవేస్‌పనివారలు వారి కోరికలను ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ నిన్న సమ్మెచేశారు. వారు ఊరేగింపులో జరిపి సభ జరిపారు. ఆంధ్రప్రదేశ్ హైవేస్ పనివారల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ హనుమంతరావు, శ్రీ ఎమ్. కె. స్వామి, శ్రీ బాలయ్య ప్రసంగించారు.

కావ్యరచనలో ఆధ్యాత్మిక సమన్వయం

పారిజాతాపహరణం సమీక్షలో శ్రీ గౌ॥ రామసుబ్బశర్మ వివరణ

పైడుకూరు, డిసెంబరు 5—

"ఏకవియైనా చేపట్టిన కావ్యంలో ఒక ఆధ్యాత్మిక పరమార్థాన్ని సాధించ చూస్తాడనేది పరమసత్యం. కావ్య భౌతిక కాయానికి పారమార్థిక చింతయే శుభావహం. ఈ దృష్టితో చూస్తే మహాకావ్యము లన్నిటితోపాటు పారిజాతాపహరణ కావ్య ఉత్కృష్టత తెలిసి వస్తుంది"

అని పైదుకూరు జిల్లా పరిషత్తుపాటశాలలో గత ఆదివారం సారస్వత సమావేశంలో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ పారిజాతాపహరణ కావ్యవిశిష్టతను వివరిస్తూ అన్నారు. ఆ పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. ఎరసయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ రామసుబ్బశర్మ ఇలా అన్నారు. ప్రాచీన కవులకు శతాధిక గ్రంథ రచనపై వ్యామోహమున్నట్లు కనబడదు. గ్రంథముల సంఖ్య ఎంత పెరిగితే రచనలో నిగ్గు అంతగా తేలిపోతుంది. ఆకారణము చేతనే పెద్దనాది కవులెల్లరు ఒకటి రెండు కావ్యములకు మించి వ్రాయలేదని నా నమ్మకం. అధునాతన ఆంధ్రకవులలో రోజుకు ఒక కావ్యము వ్రాయగలవారు కలరు. కాని, సంఖ్యాతి బహుళమైన ఆరచనలన్నీ చిరకాలము సార్వజనీనముగా మనమధ్య నిలువగలవని నేను చెప్పలేను. అనుభవ ప్రతిభా వ్యుత్పత్తులు నిండుగా సమకూరి రసవత్తరమైన కావ్య నిర్మాణము చేసిన ప్రాచీన కవులలో ముక్కుతిమ్మనయు ఒకడు. నేటికి అజ్ఞాతవాసములో యున్న వాసీవిలాసం ఆటుంచి పరిశీలించినప్పుడు ముక్కుతిమ్మన రచించిన కావ్యం పారిజాతాపహరణం ఒక్కటే. మనకు సుపరిచితమైనది. ఇది ఐదుపందల పద్యములుగల ఒక చిన్ని కావ్యము. ఈ చిన్ని కావ్యములోనే కవి అపూర్వ భావ సన్నివేశముల కల్పించి సారస్వతీయుల హృదయపీఠంలో పదిలమైన ఆసనం వేసినాడు. ఇందలి ఇతివృత్తము ప్రధానమైనదే. నారదుని రాకతో ఇతి ప్రారంభమైనది.

"ఈ కావ్యమున కంతటికి సూత్రధారి నారదుడు, నారదుని పవరం పోతారంగా కలహప్రియుడని పిలుస్తాము. కాని, నారదుడు మనము భావిస్తున్నట్లు కేవలం తంటాకోరు మాత్రంకాదు. నారదుడంటే జ్ఞానం ప్రసాదించువాడు. ఎవరి తప్పు వారికి గొప్ప ఆఘాతం తగిలినప్పుడుగాని తెలియదు. ఏదో ఒక కలహం సృష్టించి తమ్ముమలమును వారి తప్పులను గుర్తింప చేయగల సమర్థుడే నారదుడు. శ్రీ కృష్ణునకు అష్టమహిషీమణులేగాక పదునారువేల గోపికలుడెల్లారు, ఆ కృష్ణుని నిజస్వరూపమెరిగిన కాంత రుక్మిణి యొక్కతే. తక్కినవారెల్లరు తమ బాహ్య శృంగారములో శ్రీ కృష్ణుని వశము చేసికొన్నట్లు భావించే అల్పజ్ఞులు, వీరందరిలోను లోకోత్తర సౌందర్యరాశినని విడిసిపడుతున్న పనిత సత్యభామ అజ్ఞానులైన పదునారువేల గోపికలకు, సత్యకు గర్వభంగము చెయుటకే నారదుడు దేవలోకములోనుండి ద్వారకలో అడుగుపెట్టినాడు తెచ్చిన పారిజాత కుసుమరి కృష్ణుడు రుక్మిణికి యిచ్చిన తరువాత దాని ప్రభావము గొప్పగా వర్ణించి కడమాటగా సత్య గర్వభంగ చెల్లదటంచు మానిని! అన్నాడు. ఇచ్చట సత్యభామనే ప్రధానంగా పేర్కొనడంలో ప్రధాన మల్లవర్గణ వ్యాయం గోచరిస్తుంది. అందరిలో పేరుదెైన మల్లుని జయించితే తక్కిన వీరులను జయించినట్లే. అదేవిధముగా సత్యను పరాభవించవలెనని నారదుని ఆశయం. ద్వారకే వైకుంఠము. కృష్ణుడే శ్రీ మహావిష్ణువు, రుక్మిణియే శ్రీ మహాలక్ష్మి అని నిర్దేశించి చెప్పడానికే కవి యిచ్చట ప్రారంభములో నారదుని ప్రవేశపెట్టి ఉత్తర కథకు ఒక బంహొండమైన స్కీము తయారు చేశారు.

"యుక స్త్రీల హృదయంలో దాగిన నిజ పరిస్థితులను, ఈర్ష్యాసూయలను వరించడంలో ముక్కు తిమ్మనకు సాటి వేరొకడు కానరాడు. చెలికత్తె పారిజాత వృత్తాంతము చెప్పగనే శ్రీ కృష్ణుడంటే సర్వస్వము త్యాగము చేయగల సత్య: ప్రేటుబడ్డ ఉరగాంగనయుం బోలె: నేయుభ్రోయుభగ్నసిదరగొన్న భీష్మణ శతాని నిలయున్నంగ తేచెను. ఇచట రెండు ఉపమానములు సత్యాదేవి నిజ పరిస్థితిని చక్కగా చాటినది. దెబ్బతిన్నపాము పడగ విప్పినది. నేయిపోయగనే అగ్ని గుప్పున మండి చల్లారుతుంది. మొదటిది సత్యభామకు రుక్మిణిపై గల కసిని రెండవది ఆమెకు శ్రీ కృష్ణునిపై గల తాత్కాలికావేశమును నిరూపిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
సూడరస్ ట్రేడ్ ప్రమోటర్స్,
గాంధీనగర్, విజయవాడ. (ఫోన్ నం. 457)
హైదరాబాద్‌కు సబ్ డిస్ట్రిబ్యూటర్లు.
ఆర్. ఎం. త్రివేది & సన్స్,
3364, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.



లిటిల్స్ గ్రైప్ వాటర్

పంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు-2.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ వచ్చేవర్షము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమైన ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ వచ్చేవర్షపు వివరమున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ ఆరంభించి 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మార్పులు, ప్రయాణములు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువాని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-25 ఎ. పై. లకు మాత్రము వి. పి. గా పంపెదము. (వి.పి. ఖర్చులు ప్రత్యేకం). దుష్టగ్రహములకైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తి కాని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.

మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీలో ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు 20—12—1963వ తేదీ సాయంత్రం 3 గం.లకు కమీషనరు గారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని స్వీకరింపబడును. తదుపరి హాజరుగావున్న టెండరుదార్ల సమక్షమున అదే తేదీ సాయంత్రం 3—30 గం.లకు తెరువబడును. మునిసిపల్ ఖజానాలో టెండరు ఫారము 1కి రు. 2—04 వయాపైసలు చెల్లించి 18—12—1963 తేదీ సాయంత్రం 5 గం.ల లోపల మునిసిపల్ ఇంజనీరు గారి ఆఫీసుమండి పొందవలెను. సదరు టెండర్లు పురపాలక సంఘము ఆమోదము కొరకు వారి ముందుంచబడును. ఎట్టి కారణము ఉదహరించకయే ఏ ఒక్క టెండరునుగాని లేక మొత్తం టెండర్లనుగాని, నిరాకరించుటకు పురపాలక సంఘమువారికి అధికారము కలదు. ఇతర వివరములు ఇంజనీరుగారి ఆఫీసునందు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	అంచనా మొత్తం	ధరావత్తు మొత్తం
1.	చావల బజారులో సిమెంటు రోడ్డువేయుట	8,564/—	293/—
2.	మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలన్నిటికి వలయు కుర్చీలు బల్లలు వగైరా సరఫరా చేయుట	18,876/—	944/—
3.	మాకర్లవారి పార్కులో తూర్పువ్రక్క ప్రహరీగోడ కట్టుట	1,377/—	69/—

(సం) వై. మోహన్‌లాల్,
మునిసిపల్ ఇంజనీర్ అండ్ కమీషనర్ ఇన్‌ఛార్జి.

విశాఖపట్టణం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో దిగువ సంతకందారుచే 18—12—63 మ. 3 గం. వరకు మున్సిపల్ ఆఫీసులో తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం.కు హాజరైన టెండరు దారుల సమక్షమున తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు మున్సిపల్ ట్రెజరీలో రు 3—06 చెల్లించి (ఈ సొమ్ము ఏ సందర్భంలోను వాపసు చేయబడదు.) 17—12—63 మ. 3 గం.వరకు మున్సిపలు యింజనీరునుంచి పొందవచ్చును. టెండరు డిపాజిట్ 17—12—63గానీ, ఆ లోగాగాని మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. చెక్కులు అంగీకరింపబడవు. చలాను టెండరుతో జతపరచవలెను.

వ. నెం.	పనిపేరు	డిపాజిట్ రు.	ఎస్టిమేటు మొత్తం రు.
1.	నం.27 వార్డులో గొల్లవీధి పల్లం భాగంలో క్వారీ రబ్బిసుతో పూడ్చుట.	170—	6800—
2.	విశ్వనాథం రోడ్డులో ఇప్పటి బ్రిడ్జి వెడల్పు చేయుట.	500—	20,000—
3.	75 అ. ల స్టేషన్ అప్రోచిరోడ్డు కలుపుతూ మండవారి పేటకు మెటల్‌రోడ్డు వేయుట	240—	9500—
4.	వాల్తేరు అప్‌లాండ్సులో తక్కువ ఆదాయంగల గ్రూపు బిల్డింగులకు నీటి సప్లయి ఏర్పాటు	125—	5000—
5.	మునిసిపల్ ఆఫీసు బిల్డింగుకు సాలీనా మరమ్మత్తులు	250—	10,000—
6.	ఫోర్టువార్డులో ఫోర్టు ముస్లిం బాలురస్కూలుకు ప్రత్యేక,అర్జంటు మరమ్మతులు చేయుట	350—	14,000—

మునిసిపల్ కమీషనరు.

ఇవి చేసి సుఖపడండి

[illegible]

చేతిసంచులు ధర రూ. 3—50. పోస్టు ఖర్చు ఉచితం. వేళసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టులో మీకో పుస్తకం పంపబడును.

కాస్మిక్ కిరణం అంటే ఏమిటి?

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుని వివరణ

జైపూర్, డిసెంబరు 8—అంతర్జాతీయ 'కాస్మిక్‌కిరణ' సమావేశం వల్ల విభిన్న రాజకీయ సిద్ధాంతాలకు చెందిన దేశాల శాస్త్రజ్ఞులు కలుసుకొని స్నేహం పెంపొందించుకోవటం జరిగిందని 19 మంది సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు ఆచార్య డా॥ బొతిన్ నికోలాయ్ అల్ప్ కొసెవిచ్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

డిసెంబరు 2 వ ప్రారంభమైన 8 వ అంతర్జాతీయ 'కాస్మిక్‌కిరణ' సమావేశాలు 14 వ తేదీ వరకు జరుగుతాయి. "ఈ సమావేశం భారతదేశంలో జరగడం ప్రశంసనీయం. భారతదేశంలో భౌతిక విజ్ఞానశాస్త్రం ఎక్కువగా అభివృద్ధి చెందినవి" అన్నారు సోవియట్ ప్రతినిధి నాయకుడు.

ఆచార్య డా॥ బొతిన్ ఇలా అన్నారు: "కాస్మిక్ కిరణాలు అనేవి రోదసినుండి భూమండలం వైపు పయనించే అతిసూక్ష్మ అణువులు. ఈ అణువులకు అత్యంత ప్రధానమైన శక్తి ఉన్నది. చాలా రసాయన ప్రయోగశాలలో వీటిని కృత్రిమంగా తయారు చేస్తున్నారు. 'కాస్మిక్‌కిరణ' శాస్త్రంలో దృష్టికలవారికి రెండు అంశాలు ముఖ్యం. అసలు రోదసిలో ఏ పరిణామం వలన ఈ కిరణాలు ఉత్పత్తి అవుతున్నాయి, అణుశక్తికి వీటికి సంబంధం ఏమిటి? అన్నవి. రోదసీ ప్రయాణాల వల్ల సోవియట్ శాస్త్రజ్ఞులు వీటి రహస్యాన్ని కనిపెట్టారు."

సోవియట్ రోదసీ యాత్రికురాలు శ్రీమతి వాలెంతినా తెరెష్కోవా జకార్తా సందర్శించినప్పుడు, అధ్యక్షుడు సుకర్నో, ఉత్సవం ఏర్పాటు చేసి ఆమెను ఇండొనీషియా 'ప్రభుత్వ పతకం'తో అలంకరిస్తున్నారు



ఢిల్లీ కళాశాల సంఘటనపై

శ్రీ నందా సమాలోచనలు

ఢిల్లీ, డిసెంబరు 8—స్థానిక పెబ్రియా కళాశాల సంఘటనను గురించి దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నిన్న ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. బి. బోస్ మల్లిక్‌తో పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎం. పి. సింగ్‌తో సమావేశం జరిపారు.

గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని కూడా శ్రీ నందా సందర్శించారు.

ఈ సంఘటనపై కూలంకషంగా దర్యాప్తు జరిపించాలని దేశీయాంగమంత్రి పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తున్నది. సోమవారం ఆయన పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తారు.

నిరాహారదీక్ష బూనిన ఇద్దరు వ్యక్తులను విడిపించుకునే నిమిత్తం గత శుక్రవారం విద్యార్థులు ఒక పోలీసు స్టేషన్‌ముందు ప్రదర్శనం చేశారు. వారిని చెదరగొట్టేందుకు ఢిల్లీ పోలీసులు లాఠీలు ప్రయోగించిన ఫలితంగా, పెబ్రియా కళాశాల విద్యార్థులు 70 మందికి గాయాలు తగిలినవి. గాయపడినవారిలో 15 మంది విద్యార్థినులు కూడా ఉన్నారు. ఒక పోలీసు సూపరింటెండెంటుతో సహా 16 మంది పోలీసులకు కూడా ఈ సంఘటనలో గాయాలు తగిలినవి.

ప్రపంచ శాంతి సాధనలో భారత తటస్థవిధానం విలువ

చాలా గొప్పదని ప్రపంచ శాంతి సదస్సులో రష్యా బ్రిటన్ యుగోస్లావియాల ప్రశంస

ఢిల్లీ, డిసెంబరు 8— విదేశీ వ్యవహారాలలో భారత ప్రభుత్వ తటస్థ విధానం చాలా సంవత్సరాలనుండి ప్రపంచ శాంతి సాధనలో ముఖ్యశక్తిగా పని చేస్తున్నదని నిన్న ఇక్కడ ప్రపంచ శాంతి విషయమై జరిగిన అంతర్జాతీయ సదస్సులో రష్యా, బ్రిటన్, యుగోస్లావియాల ప్రతినిధి వర్గాల నాయకులు అంగీకరించారు.

నిన్న ఈ సదస్సులో భారత ప్రధాని నెహ్రూ ప్రసంగించిన వెంటనే, రష్యా ప్రతినిధి శ్రీమతి నికొలయేవా, బ్రిటన్ ప్రతినిధి శ్రీ ఆంతోనీ గ్రీన్‌వుడ్, యుగోస్లావియా ప్రతినిధి శ్రీ జె. విల్సన్ తాముచేసిన ప్రసంగాలలో శాంతిసాధన విషయమై ఇంకా రెండు అంశాలపై ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందలో 1—మాస్కో అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించిందనీ, దీనివల్ల ఏర్పడిన నూతన వాతావరణాన్ని సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడానికై ఉపయోగించుకోవాలనీ, 2—కేంద్ర యూరోపు, దక్షిణ అమెరికా, మధ్యప్రాచ్య ప్రాంతాలలో అణ్వస్త్ర రహిత మండలాలను స్థాపించాలనీ వీరు ఏకగ్రీవంగా కోరడం జరిగింది.

వీరి తరువాత భారతదేశంలోని అరబ్‌లీగ్ ప్రతినిధి డాక్టర్ క్లోవిస్ మక్సూద్ ప్రసంగిస్తూ, వివిధ ఆసియా ఆఫ్రికా దేశాలు క్రమంగా స్వాతంత్ర్యాన్ని పొందుతూ ఉండటం నేడు ప్రపంచ శాంతికి దోహదంగా ఉన్నదని అన్నారు.

నేడు ప్రపంచంలో చాలా ఆసియా ఆఫ్రికా దేశాలు అనుసరిస్తున్న తటస్థ విదేశీ విధానాన్ని మొదట ప్రారంభించినందుకుగాను భారతదేశాన్ని డాక్టర్ మక్సూద్ ప్రశంసించారు.

భారత మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా ప్రసంగిస్తూ ప్రపంచంలో ప్రచ్ఛన్నయుద్ధాన్ని అంతమొందించి, అణ్వాస్త్రాలను నిర్మూలిస్తే యుద్ధ ప్రమాదాన్ని పూర్తిగా తొలగించడానికి తగిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

భారత మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ ప్రసంగిస్తూ శాంతి స్థాపనకు సంబంధించిన సమస్యల పరిశీలనార్థం మిత్ర రాజ్య సమితి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

సరికొత్త మోడల్‌లో "ఆల్విన్"

రిఫ్రిజిరేటరును పరిచయముచేయుటకు సంతసించుచున్నాము

4.4 cubic feet కెపాసిటీ గలది; ఎలక్ట్రిసిటీ ఖర్చు చాల తక్కువ

మావద్ద రెడీస్టాకులో దొరుకును. వెల రు 1,090 లు (పన్నులు అదనం)

'ఆల్విన్' ప్రెస్టికోల్డు 6.25 రిఫ్రిజిరేటర్ కూడ రెడీస్టాకులో దొరుకును. ధర: రూ. 1,500 (పన్నులు అదనం)

డిస్ట్రిబ్యూటర్స్ (కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరుజిల్లాలకు):

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

(హె.ఆ.) రాజగోపాలాచారివీధి, గవర్నరుపేట, విజయవాడ-2.

బ్రాంచి ఆఫీసులు: గుంటూరు, భీమవరం.



మీ పొలంలో. దృఢమైన కూపర్ సిఆర్ డీసెల్ ఇంజన్ గంటల కొలదీ నిరాటంకంగా పనిచేయును మరియు సర్వీసింగ్ అక్కర్లేకుండా దీర్ఘకాలం మన్నగలదు.

కూపర్స్ సి.ఆర్. 8, సిఆర్. 14, సిఆర్ 19, సిఆర్ 28 మరియు సిఆర్ 40 ఇంజన్‌లు 8 నుంచి 40 బి.హెచ్.పి. వరకు సర్వ సిద్ధంగా లభించుచున్నవి.

ఇతర సుగుణములు:

* దృఢమైనవి మరియు ఖర్చు తక్కువ. లైట్ డీసెల్ ఆయిల్ వ్యయం తక్కువ.
* నడుపుట చాలా సులభం.
* సమృద్ధిగా విడిభాగములు లభించును.
* "కూపర్-ఆమోదిత" సర్వీస్ పంపిణీ దారుల ద్వారా తక్షణం లభించును.
* నీటి సరఫరాయేగాక ఇతర పలువిధోపయోగములు
* ఒక సంవత్సరం గ్యారంటీ.



కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సతారా రోడ్. ఎస్.ఆర్. రైల్వే. మహారాష్ట్ర

WALCHAND COOPER GROUP

MAS. CE. 828 TEL

అధికారముపొందిన డిస్ట్రిబ్యూటరు: మెస్సర్స్. హింద్ ఆటో ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్డు పో.ఆ.బాక్సునం. 83, సికింద్రాబాదు.

భారత శాంతి యాత్రికులకు చైనా అనుమతి అనుమానం

వారణాశి, డిసెంబరు 8— పెకింగ్ మైత్రి యాత్ర సాగిస్తున్న సర్వ సేవాసంఘ సభ్యులు చైనా ప్రవేశానికి అనుమతి లభించని పక్షంలో తిరిగి వచ్చేస్తారని కార్యదర్శి శ్రీ రాధాకృష్ణన్ తెలియజేస్తున్నా(రు).

గాంధీజీ సమాధి వద్దనుండి మార్చి 1 న బయలుదేరిన ఈ యాత్రికుల బృందం నవంబర్ 29 నుండి అస్సాంలోని లఖింపూర్‌లో ఉన్నది. వీరు చైనా ప్రభుత్వానికి అనుమతికోసం వ్రాశారు. జనవరి ఆఖరులోగా అనుమతి లభించకపోతే యాత్రను ముగిస్తారు. తమ ఆశయాలను ప్రజలకు మరొక విధంగా బోధ చేస్తారు. పెకింగ్ యాత్ర ఆగినంత మాత్రాన ఆశయం విఫలమైనట్టుకాదని శ్రీ రాధాకృష్ణన్ చెప్పారు.

"యాత్రికులు మూడు మార్గాలు ఆలోచించారు. ఏ ఒక్కటీ అనుకూలంగా లేకుంటే చేసేదిలేదు. వారికి హాంగ్‌కాంగ్‌కూడా అనుమతి ఇవ్వలేదు. ఈశాన్య ప్రాంతం గుండా చైనా ప్రవేశం జరుగదు. అక్కడ సైనిక పటాటోపం ఎక్కువ. చైనానుండి అనుమతి వస్తే తప్ప, తాము అనుమతించమని బర్మా అభ్యంతరం చెప్పింది. ప్రపంచ శాంతి మండలి ఆసియా శాఖ కార్యదర్శి శ్రీ సిద్ధరాజుఢద్దా, హాంగ్‌కాంగ్ వెళ్ళి ఇంకా ఏమైనా అవకాశాలు వున్నవేమో ప్రయత్నిస్తారు" అన్నారు శ్రీ రాధాకృష్ణన్.

'ఇండియన్ అబ్జర్వర్' సంపాదకుని అరెస్టు

ఢిల్లీ, డిసెంబరు 8—'ఇండియన్ అబ్జర్వర్' అనే ఆంగ్ల వారపత్రికా సంపాదకుడు శ్రీ దుర్లభ్‌సింగ్‌ను అసభ్యసాహిత్యం ప్రచురించిన నేరానికి ఢిల్లీ పోలీసులు 292 చట్టం క్రింద అరెస్టుచేసి, హామీపై విడుదలచేశారు. "కన్ఫెషన్ వనిత అనుభూతులు" అనే పేరుతో వో కథను అక్టోబరులో 4 వారాలపాటు ప్రచురించారుట.

వంతెనతో లారీ ఢీ: 4 గురు మరణం

షిమోగా, డిసెంబరు 8—ఇక్కడకు ఏడు మైళ్ళ దూరంలోని బుల్లాపురివద్ద లారీ వంతెనకు ఢీ కొనగా అందులోని ఆరుగురిలో 4 గురు చనిపోయారు. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిద్దరిని ఆసుపత్రిలో చేర్చారు. బ్రతికి బైటపడ్డ వారిలో డ్రైవరూ ఒకడు.

ఎక్సైడ్ బ్యాటరీలు [illegible]

[illegible]



మీ స్థానిక ఏజంటు:

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, మద్రాసు.

బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4 THE LARGEST CIRCULATED TELUGU DAILY ANDHRA PRABHA, CHITTOOR.

కె. వార్మ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
మెదడుకు చల్లదనం కలిగించును

ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల	ప్రదేశాలలో రూ. న. పై.	పోస్టుద్వారా రూ.న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

సంపుటి: 26 — సంచిక: 333 ★ చిత్తూరు: మంగళవారం 10-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

చాక్‌నాట్ ప్రాంతంలో పాక్ అతిక్రమణలు-భారత్ నిర్దోషిత్వం

సమితి పరిశీలకుల దర్యాప్తుమీదట తీర్పు

లోక్‌సభలో లక్ష్మీమీనన్ ప్రకటనకు హర్షధ్వానాలు

ఢిల్లీ, డిసెంబరు 9—

కాల్పుల విరమణరేఖనుండి భారతదేశం వైపుగా ఉన్న చాక్‌నాట్ విషయంలో పాకిస్తాన్ అతిక్రమణలు జరిపినట్లు, భారతదేశం అతిక్రమణలు జరపలేదని, కాశ్మీర్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన పరిశీలకుడు తీర్పులు చెప్పారు.

విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్‌సభలో హర్షధ్వానాలమధ్య ఈ విషయం ప్రకటించారు.

వాస్తవానికి చాక్‌నాట్ గ్రామం కాల్పుల విరమణరేఖ నుండి భారతదేశంవైపుగా ఉన్నదని పాకిస్తాన్ అంగీకరించినప్పటికీ, దానిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకునేందుకు ఆ గ్రామంలో లేదా దాని సమీపంలో భారతదేశం సేనలను కేంద్రీకరించినట్లు పాకిస్తాన్ ఆరోపణలు చేసినమీదట సమితి సైనిక పరిశీలకులు దర్యాప్తు జరిపారు.

ప్రధాన సైనిక పరిశీలకుడివద్దనుండి అందిన నివేదికలో, సమితి పరిశీలకులకు చాక్‌నాట్ ప్రాంతంలో భారత సేనల కేంద్రీకరణ జాడలు ఏమాత్రం కనుపించలేదని భారతదేశానికి తెలియ చేసినట్లు శ్రీమతి మీనన్ చెప్పారు. వాస్తవానికి ఇందుకు భిన్నంగా చాక్‌నాట్‌కు ఎదురుగా పాకిస్తాన్‌వైపున ఉన్న కెవ్‌కు ఆగ్నేయ ప్రాంతాన్ని కరాచీ ఒప్పందానికి (కాల్పుల విరమణ ఒప్పందం) విరుద్ధంగా పాకిస్తాన్ సేనలు దృఢపరిచినట్లు సమితి పరిశీలకులు బగమనించారని ఆ నివేదికలో పేర్కొన్నారు.

మనవాదం న్యాయమైనదని ఈ విషయాలు పూర్తిగా బుజువు చేయడమేగాక, భారతదేశంపై పాక్ విద్వేష ప్రచారంలో, భారత—పాకిస్తాన్ సంబంధాలను గురించి ప్రపంచాన్ని త్రుప్పుతోవ పట్టించేందుకు పాక్ కృతనిశ్చయంలో, అభూతకల్పనా పరిస్థితులనుండి పాకిస్తాన్ పాలకులు ఎంతవరకు రాజకీయ లాభం పొందగలరో కూడా చాటుతున్నవని శ్రీమతి మీనన్ చెప్పారు.

పాకిస్తాన్ ప్రభుత్వం భారతదేశానికి భద్రతా సంఘ అధ్యక్షుడికి అధికారపూర్వకంగా పంపిన పత్రాలలో అలాంటి తీవ్ర ఆరోపణలు చేయడంవల్ల, సమితి సైనిక పరిశీలకుల నిర్ణయాలను వెల్లడించడం అవసరమని తను భావించినట్లు పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో స్నేహపూర్వక సహకారయుత సంబంధాలు పెట్టుకోడానికి మనం సర్వదా ప్రయత్నించాము. పాకిస్తాన్ అలాంటి యుక్తులు ఎత్తులు అవలంబించడం శోచనీయం. మనపై దాడి జరిగితే సహజంగా మనల్ని మనం రక్షించుకుంటాము. కాని బలం ప్రయో గపూని బెదిరించడం మన విధానంకాదు. అంతేగాక, చిక్కులను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించడం[illegible] కాల్పుల విరమణరేఖను ఒప్పందాన్ని [illegible] నియంగా కాపాడేందుకోసం సమితికి మనం సర్వవిధాల సహాయపడుతామని శ్రీమతి మీనన్ విశదీకరించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీరులో ఆయుధాల[illegible]

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఆయుధాలు పంచిపెట్టుతున్నారనే వార్తలను [illegible] దృష్టికి తీసుకొనివస్తూ శ్రీ జస్వంత్ [illegible] మరో 5 గురు సభ్యులు ప్రతిపా[illegible]వానికి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ పైవిధంగా చెప్పారు.

ఆమె ఇంకా యిలా చెప్పారు: కాల్పుల విరమణరేఖనుండి పాకిస్తాన్‌వైపు ప్రాంతంలో పౌరులకు ఆయుధాలు పంచిపెట్టుతున్న విషయమై ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం తెలియదు. కాని పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని సాయుధ పౌరులు కాల్పుల విరమణరేఖ వెంబడి వివిధ రంగాలలో చిక్కులు కలిగిస్తున్నట్లు మాత్రం తెలుసు.

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు ఇప్పుడు ఆ విషయం ధృవపరిచారు.

గెరిల్లాల శిక్షణను గురించి పాకిస్తాన్‌లో అధికారపూర్వకమైన వార్తలు కూడా తెలిసింది. కాని సహజంగా, ఎన్ని ఆయుధాలు ఎప్పుడు పెట్టినదీ లేదా ఆయుధాలు పొందినవారిచేత ప్రమాణం చేయించిన సంగతి తెలుసుకోవడం సాధ్యంకాదు.

పాక్ ఆరోపణల ఖండన

పశువుల అపహరణకోసం స్త్రీలపై అత్యాచారాలు చేసేందుకు భారతీయ సేనలు, కాల్పుల విరమణ రేఖకు ఆవలివైపు పాకిస్తాన్ గ్రామాలపై దాడిచేసినట్లు పాకిస్తాన్‌లో చేసిన దురుద్దేశపూరిత ప్రకటనను శ్రీమతి మీనన్ నిర్ద్వంద్వంగా ఖండించారు. ఈ ఆరోపణలు

(మిగతా 3వ పేజీలో)

సింహాలతో జోర్డాన్ రాజు కాలక్షేపం

గిర్ అడవిలో 90 నిమిషాలు సింహాల క్రీడల సందర్శనం

సాసన్, డిసెంబరు 9—జోర్డాన్ రాజు శ్రీ హుశేన్ నిన్న మధ్యాహ్నం ఒక గంటన్నరసేపు భారత సింహరాజాలను ఇక్కడ వాటి సహజావాసంలో సందర్శించడం జరిగింది.

తాను నిలిచినచోటునుండి దాదాపు 25 అడుగుల దూరంలో మూడు ఆడ సింహాలు తమ ఆహారాన్ని తింటూ ఉండడం శ్రీ హుశేన్ చూడగలిగారు. 50 అడుగుల దూరాన ఇంకా అయిదు ఆడసింహాలూ, ఏడు సింహకిశోరాలూ ఒకదానితో ఇంకొకటి గిల్లి కజ్జాలాడుకొంటూ నేలపైబడి పొర్లుతూ ఉండడం కూడా శ్రీ హుశేన్ చూశారు.

నిన్న ఉదయం అహ్మదాబాద్‌నుండి విమానంలో కెషోద్‌కు వచ్చి శ్రీ హుసేన్, అక్కడినుండి మోటారులో ప్రయాణం చేస్తూ 75 మైళ్ల దూరాన గిర్ అడవులలోగల సాసన్‌కు చేరుకున్నారు.

భారతదేశంలో నేడు గిర్ అడవులు మాత్రమే సింహాలకు ఆవాసంగా ఉన్నాయి. ఇటీవల తయారు చేసిన లెక్కల ప్రకారం ప్రస్తుతం ఈ అడవులలో మొత్తం 285 సింహాలున్నాయనీ, అందులో 85 మగ సింహాలున్నాయనీ తెలుస్తోంది. ఈ అడవిలోని 480 చదరపు మైళ్ల ప్రాంతం సింహాలకు ఆవాసంగా ఉంది.

లోపాలను సరిదిద్దాలి-ప్రణాళిక రద్దు కూడదు

పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల సమావేశంలో ప్రధాని ఉద్బోధ

ఢిల్లీ, డిసెంబరు 9—

మూడో ప్రణాళికను అమలు పరచడంలో కనిపించే లోపాలను సరిదిద్దే బాధ్యతను పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు చేపట్టాలని ప్రధాని నెహ్రూ నిన్న ఇచ్చుట చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసు పక్ష సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రణాళికను రద్దు చేయాలని స్వతంత్రపార్టీ ప్రతినిధి క్రిందటి వారం లోక్‌సభలో చేసిన సూచనను గట్టిగా వ్యతిరేకిస్తూ మాట్లాడారని కూడా తెలుస్తున్నది. కనుపించిన లోపాలను నివారించే ప్రయత్నంలో అసలు ప్రణాళికనే పెకలించి వేయరాదని అన్నారు.

శ్రీ నెహ్రూ సూచన మీద, మిగతా సంవత్సరాలలో ప్రణాళిక అమలును గమనిస్తూ సమీక్ష చేసే నిమిత్తం పటిష్టమైన ప్రణాళికా సంఘం ఒకటి నియమించాలని పార్టీ నిశ్చయించింది.

ప్రణాళిక విజయవంతం అగునట్లు చూడడంలో కాంగ్రెసుపార్టీ బాధ్యతను పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

కేవలం ప్రభుత్వమే గాక మొత్తం పార్టీ లోపాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని పలువురు ఇతర సభ్యులుకూడా చెప్పారు.

ప్రణాళికను గురించి చర్చించే నిమిత్తం నేటి (సోమవారం) నుండి పార్లమెంటు సభ్యులను జట్టుకు 10, 15 మంది చొప్పున కలుసుకుంటామని కూడా శ్రీ నెహ్రూ చెప్పారట.

నిన్నటి కాంగ్రెసు పక్ష సమావేశం దాదాపు 2 గంటలసేపు జరిగింది. ప్రణాళిక మధ్యకాల అంచనాపై చర్చ కోసం జరిగిన సమావేశాలలో ఇది మూడవది. ప్రధాన మంత్రి చాలసేపు సమావేశంలో ఉండినారు.

ప్రణాళికా సంఘం ఏర్పాటుకు చర్యలు తీసుకునే నిమిత్తం కాంగ్రెస్ పక్ష కార్యవర్గం ఈ వారంలో సమావేశం అవుతుంది.

ప్రణాళికా పురోభివృద్ధిని కనిపెట్టేందుకు (నిన్న నిర్ణయించినట్లు పార్టీ సంఘం గాక) పార్లమెంటు సభ్యులతో కూడిన సంఘం ఏర్పాటు చేయాలని క్రిందటి వారం కార్యవర్గ సమావేశంలో చేసిన సూచనపై ఇక ఏ చర్యలు తీసుకోరు.

ప్రణాళికపై లోక్‌సభ చర్చలో మంగళవారం తను అడ్డువచ్చి ప్రసంగిస్తానని శ్రీ నెహ్రూ సభ్యులకు చెప్పారు.

లోటుపాట్లపై శోకం తగదు

ప్రణాళికను నెరవేర్చవలసిన ప్రాధాన్యాన్ని గురించి ప్రధాని ప్రసంగిస్తూ, నికరమైన వాస్తవ విషయాల పట్ల సభ్యులు కండ్లు మూసుకొనరాదని, కాని లోటుపాట్లపై శోకించడం తగదని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఏలాంటి చర్యలు తీసుకోవలసినదీ సభ్యులు తీవ్రంగా ఆలోచించాలని, సృజనాత్మకమైన కృషి తీసుకోవాలని ఉద్బోధించారు.

ప్రణాళికలో వ్యవసాయ ప్రాధాన్యాన్ని మళ్ళీ నొక్కిచెప్పుతూ, ఆధునిక పద్ధతుల అనుసరణకు అధికోత్పత్తికి మార్పులు సత్వరంగా జరగాలని కోరారు. యుగయుగాలనాటి వ్యవసాయదారుల పాత అలవాట్లను మార్చడం కష్టం అయినప్పటికీ, ఉత్పత్తిని గొప్పగా అధికం చేయడం అసాధ్యం కాదని అన్నారు. ప్రజల సాంఘిక అలవాట్లను మార్చవలసిన అవసరం కూడా కలదని చెప్పారు.

భారత్ ఋణభారం

సమావేశంలో పలువురు సభ్యులు పరిపాలన యంత్రాంగం పని తీరును, ప్రత్యేకంగా సహకారశాఖను విమర్శించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ, భారతదేశ పరిపాలన ఉద్యోగులు సమర్థులని, ప్రపంచంలోని అనేక ఇతర దేశాలలో కన్నా మెరుగైన వారని చెప్పారు.

శ్రీ మహావీర్‌త్యాగి మాట్లాడుతూ, ప్రణాళిక వైఫల్యానికి ప్రభుత్వమేగాక పార్టీ యావత్తూ కూడా బాధ్యత వహిస్తుందని చెప్పారట.

గత కొన్ని ఏండ్లలో విదేశాలకు భారత్ అపరంగా ఋణపడిన సంగతిని గురించి శ్రీ త్యాగి ప్రస్తావించారు. 1962 డిసెంబరు ఆఖరువరకు భారతదేశం రు. 33,266 లక్షలు అప్పుపడిందని అన్నారు. విదేశీ సహాయం క్రింద లభించిన 30,250 లక్షలను పై మొత్తానికి కలిపిన ఎడల, దేశంలో ప్రతి వయోజనుడు రు. 80 చొప్పున విదేశాలపై ఆధారపడుతున్నట్లు తేలుతుందని చెప్పారు. భారతదేశంలో తలసరి రాబడి 69 డాలర్లు అని అమెరికా లెక్కలద్వారా తేలింది. పాకిస్తాన్, సింహళం, సూడాన్ దేశాలలో తలసరిరాబడికన్నా ఇది తక్కువ. కాబట్టి అభివృద్ధి కోసం, ప్రభుత్వ ఖర్చులలో పొదుపుకోసం బ్రహ్మాండమైన కృషి చేయాలని చెప్పారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎన్. ఎం. అన్వార్ మాట్లాడుతూ, శ్రీ త్యాగి పేర్కొన్న భారత దేశ ఋణభారం దాని పరపతి గొప్పతనాన్ని చాటుతున్నట్లు చెప్పారు. ఋణభారంపట్ల సభ్యులు ఆందోళన చెందవలసిన పనిలేదని అన్నారు. ప్రభుత్వరంగంలో వ్యాపారరంగంలో హెచ్చు ప్రతిఫలం లభించిన కొద్దీ అప్పులను తీర్చివేయవచ్చునని పేర్కొన్నారు.

(మిగత 2వ పేజీలో)

ట్రక్కుల ఉత్పత్తికి ప్రత్యేక కర్మాగారం

శ్రీ కె. రఘురామయ్య వివరణ

ఢిల్లీ, డిసెంబరు 9-'శక్తిమాన్' ట్రక్కులు, ట్రాక్టర్లు, నిస్సన్ జీపుల భాగాల ఉత్పత్తికి ఒక కర్మాగారం నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రశ్నలకు సమాధానంగా శ్రీ రఘురామయ్య ఇలా చెప్పారు: "ఇందుకొరకై ఒక ప్రత్యేక కర్మాగారం నిర్మించాలనుకోవటం ట్రక్కులు, ట్రాక్టర్లు, జీపుల నిర్మాణం అభివృద్ధి పరచటానికే; వాటి ధరలను తగ్గించడానికే. రక్షణ కర్మాగారాలలో శక్తిమాన్ ట్రక్కుల ఉత్పత్తిలో దేశీయ వాటా చాలా పెరిగింది. 1962లో 48 శాతం అయితే 1963లో 62 శాతం వరకు ఉన్నది. ఇప్పుడు రక్షణ కర్మాగారాలలో ఏటా 1500 ట్రక్కులు ఉత్పత్తి అవుతున్నాయి. శక్తిమాన్ ట్రక్కు ధర రూ 43 వేలు. అందులో మన కృషి వాటా ఎక్కువ అయితే ధర తగ్గుతుంది.

"1962 నవంబరునుండి 63 నవంబరు వరకు రక్షణ కర్మాగారాలలో 5168 ట్రక్కులు, జీపులు ఉత్పత్తి అయినాయి. కొన్ని కర్మాగారాలు రాత్రింబవళ్లు పని చేస్తున్నాయి."

విమాన ప్రమాదంలో 82 మంది మృతి

అమెరికా మేరీలాండ్ రాష్ట్రంలో పిడుగుపడి దుస్సంఘటన

న్యూయార్క్, డిసెంబరు 9—

న్యూయార్కులోని పాన్-అమెరికన్ ఎయిర్‌వేస్ కంపెనీకి చెందిన ఒక బోయింగ్-707 జెట్ విమానం నిన్న మేరీలాండ్ రాష్ట్రంలోని ఎల్‌క్టన్‌వద్ద కూలిపోయింది.

విమానం శాన్‌జువాన్ (పోర్టోరికో) నుండి ఫిలడల్ఫియాకు ప్రయాణమై వెళ్తున్నది.

విమానంలో ఉన్న 82 మంది మొత్తంగా చనిపోయారు.

ఆదివారంరాత్రి ఎల్‌క్టన్‌వద్ద తుపాను గాలి తీవ్రంగా విజృంభించింది.

విమానం గాలిలోనే ప్రేలి భగ్గునమండుతూ క్రింద కూలిపోయింది.

విమానంలో ప్రయాణం చేస్తున్నవారిలో పిల్లలు చాలమంది ఉన్నారు.

ప్రమాదం ప్రత్యక్షంగా చూచినవారు చెప్పే వార్త ప్రకారం గాలిలో మధ్యంలోనే విమానంపై పిడుగుపడి కాలిపోయినట్లనిపించిందని అన్నారు.

వానతో నిండి ఉన్న పొలంలో విమానం కాలుతూ కూలుతూంటే భగ్నవిమానంలోనుంచి మానవదేహాలు క్రిందికి దొర్లిపడుతూంటే వీరు చూచారట.

ముక్కలు ముక్కలైపోయిన ప్రయాణికుల దేహశకలాలు ప్రమాదం జరిగిన స్థలం అంతటా వెదజల్లినట్లు పడి ఉన్నవట.

శాన్‌జువాన్‌నుండి ఫిలడల్ఫియాకు వెళ్తున్న ఈ విమానంలో 74 మంది ప్రయాణికులూ 8 మంది విమాన సిబ్బంది ఉన్నారు. అంతకు ముందే ఈ విమానం బాల్టిమోర్‌లో 50 నిముషాలసేపు ఆగి తిరిగి ప్రయాణం సాగిస్తున్నదట.

విమాన చోదకునివద్దనుంచి చివరి సందేశం "మంటలు మండి కూలిపోతున్నాం సమయం 1—80 గం. (జీబ్రా)" అని రావటం న్యూకాసిల్ విమానాశ్రయంలోవారిని దిగ్భ్రమలో ముంచింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7—28 గంటలకు విమానం కాలి కూలిపోయింది. ఎల్‌క్టన్ కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 8—58 గంటలకు ప్రమాదం జరిగింది.

(మిగతా 3వ పేజీలో)

తిరుమల ఆలయ భూమిపై భుక్తహక్కు—

బెస్తవారిపేట సమితి అధ్యక్షునికి సంజాయిషీ తాఖీదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 9—

తిరుమల ఆలయ స్వాధీనంలోవున్న 10.33 చదరపు మైళ్ల విస్తీర్ణంగల అడవి భూమిపై భుక్తహక్కులు ఎవరికి వున్నవన్న విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసనసభలో అన్నారు.

కర్నూలు జిల్లాలోని బెస్తవారిపేట సమితి అధ్యక్షునికి ప్రభుత్వం సంజాయిషీ తాఖీదు జారీ చేసిందని, వారిపై వచ్చిన ఫిర్యాదు పత్రంపై విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టరును కోరామనీ రాష్ట్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి అన్నారు. కలెక్టరు నివేదికనుబట్టి చూస్తే, అతనిపై చర్యలు తీసుకోవటానికి ఆధారాలు వున్నవనీ, సమితి అధ్యక్షుడు తమకున్న అధికారాలను దుర్వినియోగ పరిచినట్టుగా తెలుస్తున్నదనీ, ఈ అవకతవకలు చాల తీవ్రమైనవిగా వున్నందున సమితుల పరిషత్తుల చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానించుకొన్నదనీ, ఈ వ్యవహారంలో 12 ఆరోపణలు వున్నవనీ పై ఆరోపణలన్నింటికే సమితి అధ్యక్షుడు ఎంతవరకూ బాధ్యుడన్న విషయంపై ప్రభుత్వం దర్యాప్తు సాగిస్తున్నదని మంత్రి అన్నారు.

స్థానిక సంస్థల్లో ఉపాధ్యాయులను తరచుగా బదిలీ చేయరాదని పూర్వము ఒక తాఖీదులో జారీ చేసిందనీ, ఇందుకు జిల్లా కలెక్టరు పరిషత్ అధ్యక్షుడు, జిల్లా విద్యాశాఖ ఉద్యోగితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందనీ మంత్రి తెలియజేశారు.

గూడూరు సమితి ఎన్నికల్లో తనకు నోటీసు ఇవ్వకుండా ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారని శాసనసభ్యుడు శ్రీ వెంచురామానాయుడు ఫిర్యాదు చేసిన ఫలితంగా ప్రభుత్వం గత ఏప్రిల్ మాసంలో ఎన్నికలు వాయిదా వేసిందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

శ్రీ కె. రాజమల్లు (కాం): సమితుల్లో ప్రభుత్వం జోక్యం పెరుగుతూవుంది. ఎందుకు నివారించుకోరాదు?

మంత్రి: సభ్యుల అభిప్రాయం ఈ విధంగా ఉంటే దానితో నేను ఏకీభవించలేను.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమర్పించిన అదనపు పద్దులకు రాష్ట్ర సభ తమ ఆమోదాన్ని తెలియజేసింది. అదనపు పద్దుల క్రింద రు. 850,10,500 కావాలని మంత్రి కోరారు.

గోవా, డయ్యూ, డామన్-నేటి ఎన్నికల స్థితి

30 స్థానాలకు 150 మంది పోటీ

పాంజిం, డిసెంబరు 9—గోవా, డయ్యూ, డామన్‌లలో రెండు లోక్‌సభ స్థానాలకు, 30 శాసనసభ స్థానాలకు నేడు ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు ఉదయం 8 గంటలకు ప్రారంభం కావలసి ఉండగా, అంతకుముందుగానే వోటర్లు బారులుతీరి నిలబడ్డారు. పోలింగ్ మందంగా జరగటం, వోటర్లు ఎక్కువగా చేరటంలో పోలింగ్ కేంద్రాలలో రద్దీ ఎక్కువైంది.

అన్నిమతాలవారు, వర్గాలవారు పోలింగ్‌లో పాల్గొన్నారు. కొన్ని కేంద్రాలలో క్రైస్తవ మతాధికారులు తెల్లగౌన్లు వేసుకునే వచ్చారు. గోవా గవర్నర్ శ్రీ ఎం. ఆర్. సచ్‌దేవ్ నేడు ఉదయం పాంజింలోని అన్ని పోలింగు కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించారు.

గోవాలోని అన్ని ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు వార్తలు తెలుస్తున్నాయి. ఉదయం 11 గంటల వరకు ఎక్కడా ఏవిధమైన అలజడీ లేదు. పత్రికా ప్రతినిధులు పాంజింలోని అన్ని పోలింగ్ కేంద్రాలు చుట్టివచ్చారు. అన్నిచోట్ల పురుషులు, స్త్రీలు, తమ వోట్లు వేయడానికి ఉత్సాహంగా ఉన్నట్లు తెలిసింది.

ఈరోజు ఉదయంనుండి వేడిగా, ఉక్కగా ఉన్నది. ఎండ మాడ్చివేసింది. ఎండ భరించలేక కొందరు గొడుగులు తెచ్చుకున్నారు. మూడు ప్రాంతాలలో మొత్తం వోటర్లు 350039 మంది. లోక్‌సభ స్థానాలలో ఉత్తర గోవా పాంజింకు 1,71,196. ఉత్తర గోవా (మార్మగోవా) నియోజక వర్గానికి 178843 వోట్లు ఉన్నాయి. డయ్యూ ఉత్తరగోవాలోనూ, డామన్ మార్మగోవాలోనూ కలుస్తాయి. పాంజిం లోక్‌సభ స్థానానికి నలుగురు, మార్మగోవా లోక్‌సభ స్థానానికి 5 గురు పోటీ చేస్తున్నారు.

మొత్తం 30 శాసన సభా స్థానాలకు 150 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అందులో డయ్యూలో ఇద్దరు, డామన్‌లో నలుగురు పోటీ చేస్తున్నారు. గోవాలోని 28 స్థానాలకు 144 మంది పోటీచేస్తున్నారు.

పోటీ చేస్తున్న రాజకీయ పక్షాలు కాంగ్రెసు, మహారష్ట్రవాది గోమాంతక్, గోవన్ సమాఖ్య, పాప్యులర్ ఫ్రంట్. అందులో కాంగ్రెసు 30, మహారష్ట్రవాది గోమాంతక్ 27, గోవన్ సమాఖ్య 24, పాప్యులర్ ఫ్రంట్ 8 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. మిగిలిన 61 మంది స్వతంత్రులు. ఎన్నికల సౌలభ్యంకోసం 454 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 4724 బ్యాలెట్ పెట్టెలను సిద్ధంచేశారు. ఒక్క పాంజిం నియోజకవర్గంలోనే 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

నైజీరియా ప్రధానిచే తాజ్‌మహల్ సందర్శనం

ఆగ్రా, డిసెంబరు 9—నైజీరియా ప్రధాని అల్హాజ్ శ్రీ అబూబకర్ బెల్వా వారి పరివారం నిన్న తాజమహల్‌ను సందర్శించి, దాని శిల్పకళా సౌందర్యాన్ని ప్రశంసిస్తూ ఒక గంటకాలం అక్కడనే ఉన్నారు.

వైద్య విద్యారంగంలో భారతదేశం ఏం సాధించింది?

ఆయుర్వేద అకాడమీ ప్రథమ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పరిశీలన

ఢిల్లీ, డిసెంబరు 9—

"దేశంలో వైద్య విద్యావ్యాపికి ప్రభుత్వం ఎంతగా కృషిచేస్తున్నా, ప్రపంచంలో కనిపిస్తున్న విప్లవాత్మక పరిణామాలకు మనం ఏమీ దోహదం చేయటంలేదు" అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విచారం వెలిబుచ్చారు. భారతీయ వైద్య విద్యా అకాడమీ తొలి స్నాతకోత్సవంలో మొదటిజట్టు 120 పట్టభద్రులకు సర్టిఫికెట్లు ఇచ్చారు. ఆ సందర్భంలో డా: రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ చేయకపోవటం సమర్థత లోపించికాదు, సాధన సంపత్తి లేకా కాదు. మనవారు విజ్ఞతలో గానీ, విజ్ఞానంలో గానీ ఎవరికీ తీసిపోరు. అధ్యాపకులు తాము నేర్పినది విద్యార్థులకు చెప్పటమే ధ్యేయంగా పెట్టుకోక, పరిశోధనాదృష్టిని అలవరచుకోవాలి. పరిశోధనాభ్యాసం లేని శాస్త్రం ఏదైనా క్రమంగా క్షీణించిపోతుంది. ఈ కొత్త అకాడమీ, ఈ పట్టభద్రులు దేశంలో చక్కని సంప్రదాయాలు నెలకొల్పగలరని విశ్వసిస్తున్నాను.

"అకాడమీ అనే పదం వాడుకలోనికి రావటం పూర్వం గ్రీసులో ప్లేటో మహాశయుని చలవవల్ల. ప్లేటో మొదటి అకాడమీ స్థాపించాడు. అయినంత మాత్రాన భారతీయులకు ఇది కొత్త ప్రయోగంకాదు. మనకూ తపోవనాలనబడే అకాడమీ లుండేవి. అందులో కొన్ని జీవకవంటి నిర్మాతల నిర్వహణలో ఉండేవి. గ్రీసువాడు జీవకుని తమదేశం పిలిపించుకున్నారు.

బుద్ధుని నిర్వాణ పథ లక్ష్యం ఏమిటో ఆయుర్వేదంలో ఆరోగ్యపథం అంటువంటిది. బుద్ధునిపై ఆయుర్వేద ప్రభావం ఉన్నది. పీడిత మానవాళిసేవకే బౌద్ధధర్మం ప్రబోధించడం జరిగింది.

"నేడు గుండెజబ్బులకు, మానసిక జబ్బులకు కారణం నేటి కాలపరిస్థితులే. వాటిని అదుపులో పెట్టేమార్గం కనిపించటంలేదు.. పరిస్థితులను అధిగమించడానికి మనిషి ఎంతకాలమని కృషిచేస్తాడు. అందులో కరిగిపోవలసిందే. చరిత్ర పుట్టిననాటినుండి ప్రపంచ ప్రగతికి మానవుడే కారణం. ఈనాడు పరిస్థితులకు దూరంగాపోవడం సాధ్యంకాదు. అందుకే మనిషి ఉన్నత లక్ష్యాన్ని ఆశించి, మానవ మర్యాదలను, విశ్వాసాలను ఏర్పరచుకోవలసి ఉన్నది."

తర్వాత అకాడమీ కార్యదర్శి శ్రీ సంగస్‌లాల్ మాట్లాడుతూ ఈ సంస్థ లండన్‌లోని రాయల్ సొసైటీవలె పనిచేస్తుందనీ, సంవత్సరానికి 300 మందికన్నా ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోదని అన్నారు.

అధ్యక్షుడు డా: వి. ఆర్. ఖానోల్కర్ ఇలా అన్నారు: భారతదేశంలో వైద్య విద్య పరిణతి చెందలేదు. మిగిలిన రసాయనిక, భౌతికశాస్త్రాలవలె ప్రగతి సాధించలేదు. వైద్య పరిశోధనలో కొన్ని ఆచారాలను పాటించాలి. పరిశోధనకు తగిన అవకాశాలు లేవు. దిగుమతి నిషేధాలు పరిశోధకుని కృషికి ఆటంకాలుకారాదు. "పరిశోధనలో ఇంతవరకు జరిగిన కృషి, ఇస్తున్న శిక్షణ, ఒకే గాడిలో నడుస్తోంది. మన ప్రాచీన సంప్రదాయాలను వైద్య పరిశోధనతో అమలుపరచటం అవసరం."



బోనులో బంధింపబడిన సూర్యుడు!

తీక్షణమైన ఎండ, కుంభవృష్టి, కటిక చీకటి — అన్నీ ఏకకాలములోనే!

బొంబాయివద్దనున్న గోరెగాంలోని సీబాయొక్క పరిశోధనా కేంద్రములో ఎండవలన రంగులు వివిధ వాతావరణములలో ఎలా వెలిసిపోవునో పరీక్షించుటకు వింతైన ఉపకరణమగు 'జెనోటెస్ట్' వాడతారు. అది ఏ వాతావరణమునైనా అప్పటికప్పుడే సృష్టించగలదు!

ఈ విధముగా, మామూలు వాతావరణములో పరిశోధనలు జరుపుటకు ఎన్నో రోజులు పట్టేపని కొన్ని గంటలలో సులభముగా ఆయిపోతుంది.

సీబా యొక్క పరిశోధనా కేంద్రములోయున్నటువంటి భారతీయ రసాయనిక శాస్త్రజ్ఞులు కొత్తకొత్త నాణ్యమైన మందులను మరియు రంగులను కనుగొనుటలో నిమగ్నులైయున్నారు. అత్యంత ఆధునికమైన పరికరములుకుతోడు, అంతర్జాతీయ సీబా సంస్థయొక్క అనుభవము, జ్ఞాన సంపద వారికి అందుబాటులో ఉంటాయి.

ఈ ఏడాది శ్రీ నెహ్రూగారిచే ప్రారంభోత్సవము చేయబడిన 80 పరిశోధనాగారములుగల యీ కేంద్రము భారతదేశములో సీబాయొక్క 35వ వార్షికోత్సవమునకు చిహ్నముగా ఉంది.

సమాచార శాఖ, సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్.

చిత్రజగత్తు!



'బొనుగాని... ఇటుచూడు! మనం చిన్నప్పుడు పిల్లల ప్రోగ్రామ్స్‌లో ఏం పాటలు పాడేమో ... ఏం నాటకాలు ఆడేమో ... అవే యిపుడూను! ఏం మ్మారలేదు సుమీ!'

దిగుమతి చేయబడిన
నేర్డ్ మోటార్లు
0.34 నుండి 15 హెచ్ పి
15 నుండి 345 ఉత్పత్తి
హాజరు స్టాకు
వెస్టర్న్ ఇండియా ట్రేడింగ్ కంపెనీ
నానాభాయి మ్యాన్షన్, ఎర్ ఎం రోడ్
బొంబాయి-1
తంతి KABALBA ఫోన్ 265193

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి ప్రాక్టీసు ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College
(A.P.V) Jullundur City

టెన్ బి వైలెట్
స్విచ్ 5 amp 250 వోల్టులు
నాణ్యతకు, మన్నికకు పనిచేతకు ఉత్తమమైనదిగా వాడకందార్లచే ప్రశంసించబడినది
మీ సమీపమున గల డీలర్లను కలుసుకొనండి

మీరు పెట్టే డబ్బుకు తగిన విలువ
కొనండి మార్కు
జిన్ షాజెనర్స్

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఇనుప ట్రంకుపెట్టెలు తయారుచేయుటకు మంచి అనుభవముగల పనివారు కావలెను. ఎక్కువ జీతము ఇవ్వబడును. వెంటనే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి
బాక్సు నెంబరు 1957,
ఆంధ్రప్రభ, విజయవాడ—3

అప్పులు

ఏము తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చుదగినట్లు డబ్బు ఏర్పాటుచేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి
CITIZEN TRADERS
(AP) Bombay-54

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు 2—50 పోస్టేజీ ఉచితం A S MONEY & CO (P), 24, Veerasami Pillai St Madras-1

ఏజెంట్లు కావలెను

పేరొందిన మా భవాని జంపకానాలకు, గట్టి రంగు బెడ్‌షీట్లకు అర్హతగల సెక్యూరిటీ చెల్లించగల ఏజంట్లు కావలెను. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయాలి
KUMARESAN TEXTILES
Post Box No 61 Bhavani PO
(via) Erode

కనీస కోర్కెలపై కమ్యూనిస్టు ఉద్యమం
దేశ వ్యాప్తంగా వచ్చేనెలలో ప్రారంభించ నున్నట్లు వెల్లడి

కోయంబత్తూరు, డిసెంబరు 9—జీవ వ్యయంలోని పెరుగుదలతో సమానంగా శ్రామిక వర్గాల కరువుభత్యాన్ని పెంచాలనీ, వారికి కనీస బోనస్ సదుపాయం కల్పించాలనీ తాము కోరే కోరికలను నెరవేర్చుకోడానికై భారత కమ్యూనిస్టు పార్టీ వచ్చే నెలలో దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో ఒక పోరాటాన్ని ప్రారంభించ నున్నదని పార్లమెంటులోని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ నిన్న ఇక్కడ వెల్లడించారు

ఈ విషయమై కొన్ని ప్రతిపాదనలు, వాటి అమలు జరుపవలసిన తేదీలను ఏర్పాటు చేయడం నిమిత్తం అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధంగా ఉండే ట్రేడ్ యూనియనుల ప్రతినిధులు డిసెంబరు 13 న బొంబాయిలో సమావేశం కానున్నారు కూడా శ్రీ గోపాలన్ చెప్పారు

పసిపాపతప్ప ప్రమాదంలో కుటుంబం అంతా మృతి

అలహాబాదు, డిసెంబరు 8—ఒక కుటుంబంలో 12 మంది మొత్తంగా నిన్న స్టేషన్ వాగన్‌లో ప్రయాణం చేస్తుండగా ఒక లెవెల్‌క్రాసింగ్‌ వద్ద గూడ్సుబండితో వాన్ ఢీకొని కారులోని పదిమంది అక్కడి కక్కడే చనిపోయారు మరొకరు ఆస్పత్రిలో ప్రాణం వదిలారు ఏడాది పసిపాప ఒక్కతె మాత్రమే ప్రమాదంలో క్షేమంగా మిగిలింది

శోభకృతునామ సంవత్సరం
నిజ కార్తీక బహుళ దశమి
1963 డిసెంబరు 10, మంగళవారం
బహుళ దశమి: ఉ. 6—58 ని. వరకు
హస్త: 4—48 ని. వరకు
వర్జ్యం: రా. 1—24 ల 3—11 ని. వరకు

ఆంధ్రప్రభ
1963 డిసెంబరు 10, మంగళవారం

ప్రధాన ఘట్టం

కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి నిర్మూలనకు కేంద్ర పబ్లిక్‌సర్వీసు కమిషన్ పద్ధతిలో ఒక స్వతంత్రమైన కమిషన్ను నెలకొల్పే నిర్ణయం స్వతంత్ర భారత చరిత్రలోనే అత్యంత ప్రధానమైన ఘట్టమని చెప్పక తప్పదు. కేంద్ర దేశవ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందాను యీ సందర్భంలో ఎంతైనా అభినందించవలసి ఉన్నది.

దేశాభ్యుదయ సాధనకై పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించేటప్పుడే యీ నిర్ణయం కూడా జరిగిఉంటే, ప్రణాళికలు ఆశించినంత ఫలితాల నివ్వడం లేదని యీ నాడింతగా బాధపడవలసిన పని ఉండేదికాదు. మూడవ పంచవర్ష ప్రణాళిక మధ్యకాలంలోనైనా యీ పొరపాటు సర్దుబాటు అవుతూ ఉండడం సంతోష దాయకం.

కేంద్ర ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలన దేశంలోని ఇతర రంగాలన్నిటిలోనూ చెలరేగే అవినీతి నిర్మూలనకు ముఖ్యకీలకం. అందుకే దీని కింతటి ప్రాధాన్యం లభిస్తూ ఉన్నది. అవినీతి, కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో అంతరించి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో ఇంకా గూడుకట్టుకొని కూర్చో దానికి వీలులేదు. అదేరీతిగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో అంతరించి, ఇతర రంగాలలో యథేచ్ఛగా చెలరేగుతూ ఉండ దానికి వీలులేదు. ఏ రూపంలో ఎక్కడెక్కడవున్నా అవినీతి రూపుమాపేటట్లు చేయడానికైనా ఇది ప్రాతిపదిక ఆయితీర వలసిందే.

అందుచేతనే శ్రీ నందా, తను కేంద్రంలో నెలకొల్పే కమిషన్ వంటిది రాష్ట్రాలలో నైతం నెలకొల్పబడాలని ఆశిస్తున్నారు. ఈ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదని ప్రత్యేకించి వ్రాయవలసిన పనిలేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల యంత్రాంగాలను యీరీతిగా చక్కజేసి పటిష్ఠంగా నడపగల్గినప్పుడు, ఇతర రంగాలను కూడా చక్కదిద్దడమనేది ఏమంత కష్టం కాబోదు.

"యథారాజా తథా ప్రజ" — అనే ఆర్యోక్తి యీ విషయంలో చక్కగా వర్తిస్తుంది. ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రులు, వారి ఆధ్వర్యాన నడిచే పరిపాలనా యంత్రం — అంతా ప్రభుస్థానీయమే; అది నిర్దుష్టంగా నడిచేటట్లు జాగ్రత్తపడేవరకంలో ప్రజలచే నడపబడే యితర వ్యవహారాల్లో కూడా నిర్దుష్టంగా నడవడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ప్రభుత్వ యంత్రం దోషజుష్టమైతే, యిక యితరులను ఎన్ని అని ఏమి ప్రయోజనం?

సాంఘిక న్యాయం అభిలషించి సోషలిస్టు సమాజ స్థాపనకొరకు విశేషాధికారాలను ప్రభుత్వం స్వీకరిస్తూ ఉన్న ప్రస్తుత సందర్భంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్దుష్టంగా నడపవలసిన ఆవశ్యకత మరింత ఎక్కువయింది. ప్రభుత్వం యిలా విశేషాధికారాలు చేపట్టడం సహించనొల్లని వర్గాలవారు యీ విశేషాధికారాల మూలంగానే అవినీతి పెచ్చుపెరిగిపోయిందనీ, వాటిని వదలుకోడం జరగనంతవరకూ అవినీతి నిర్మూలన ప్రయత్నం నల్లకుక్కను తెల్లకుక్కను చేసే ప్రయత్నంవంటిదేననీ ఆక్షేపిస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వానికి నిజంగా ఇదొక సవాలు.

శ్రీ నందా యీ సవాల్ను సంగీకరించి, రెండేళ్ళలో నిర్దుష్ట పరిపాలనను దేశానికి ప్రసాదించితీరగలమన్న నిశ్చయంతో పెద్దఎత్తున కార్యక్రమానికి ఉపక్రమించారు. ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలనకై వారు నెలకొల్ప బోతున్న కమిషన్ అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను సేకరించి స్వతంత్రంగా విచారణ జరిపి దోషులైనవారికి నిర్భయంగా దండన విధించే విశేషాధికారాలు కలిగిఉంటుంది. తను నిర్వహించిన పనినిగురించి పార్లమెంటుకు ప్రతి సంవత్సరం ఒక నివేదికను సమర్పించే బాధ్యత కూడా కమిషన్‌కు కలదు.

రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వాలు కూడా యిటువంటి ఏర్పాటులనే త్రికరణశుద్ధిగాచేసి రాష్ట్ర పరిపాలనను చక్కబరప యత్నించినప్పుడు అవినీతి నిర్మూలనకు దేశంలో చక్కని వాతావరణమే ఏర్పడగలదన్న దానికి సందేహంలేదు. అయితే యీ సందర్భంలో కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసు శాసన సభ్యులు, యితర పెత్తనదారులు పాటించవలసిన సత్సంప్రదాయాలు కూడా కొన్ని ఉన్నాయి. శ్రీ నందా వాటి విషయమై కూడా జాగరూకత వహించడం ఆవసరం.

ప్రభుత్వోద్యోగులలో నిప్పువంటి ఆఫీసర్ల నేతలు లేకపోలేదు. కాని అది గుర్తించినట్లుగనే అన్ని శాఖలలోనూ అవినీతి విపరీతంగా వ్యాపించి ఉన్నదనేది కూడా గుర్తించి తీరాలి. నిర్దుష్టమైన పరిపాలనను పటిష్ఠంగా అన్ని అంతస్థుల లోనూ కొనసాగించగలిగినదే ప్రభుత్వం. శ్రీ నందా ఉద్యమం విజయవంతం కావడంమీదనే దేశాభ్యుదయం, కాంగ్రెసు ప్రతిష్ఠ విశేషంగా ఆధారపడి ఉన్నాయి.

ఆయూబ్ - సిరిమావో సంప్రదింపులు
తటస్థ రాజ్యాల సమావేశం విషయమై చర్చలు

కొలంబో, డిసెంబరు 9— పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే తమ మొదటి వరుస సంప్రదింపులను ఈ రోజు ఉదయం ప్రారంభించి రెండున్నర గంటలకాలం జరిపారు.

ఈ సంప్రదింపులలో బెల్‌గ్రేడ్ సభావేశ విధానంలో తటస్థ రాజ్యాల రెండవ సమావేశాన్ని జరపాలనే ప్రతిపాదన ముఖ్యాంశంగా ఉండిందనీ, అయితే పాకిస్తాన్ వారు బాండుంగ్ సమావేశ పద్ధతిలో ఆసియా ఆఫ్రికా దేశాల రెండవ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను నొక్కిచెప్పడం జరిగిందనీ తెలిసింది.

ఈ రోజు జరిగిన సంప్రదింపులు పరిశీలనాత్మక మైనవనీ, వీటిని మళ్ళీ శ్రీ ఆయూబ్ ఖాన్ కాండీ, అనూరాధపురా, త్రింకోమలీలను దర్శించి తిరిగి వచ్చిన అనంతరం రేపు శనివారం నాడు కొనసాగించడం జరుగుతుందనీ తెలిసింది.

సింహళం తరపున ఈ సంప్రదింపులలో ప్రధాని శ్రీమతి బండారనాయకే, పార్లమెంటులోని రక్షణ విదేశాంగ శాఖల కార్యదర్శి శ్రీ ఫెలిక్స్ ఆర్. డియాస్ బండారనాయకే, విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ జి. ఎస్. పియెరిస్ జనరల్ శ్రీ జి. ఎస్. పాల్గొన్నారు. శ్రీ పియెరిస్ క్రితంలో సింహళ రాయబారిగా బర్మాలో పనిచేయడం జరిగింది.

పాకిస్తాన్ తరపున అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్, విదేశాంగమంత్రి జడ్. ఎ. భుట్టో, విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. షఫ్ఖత్ పాల్గొన్నారు.

ఒట్టావా, డిసెంబరు 9—భారతదేశంలో ఉచిత పంపిణీకి కెనడా ప్రభుత్వం తనవద్ద అదనంగా ఉన్న 71 వేల పౌండ్ల పాలపొడిని క్రైస్తవ సేవా సంస్థానికి ఇచ్చింది. ఈ పొడిని మద్రాసులోని క్రైస్తవ సేవకులు, కౌన్సిల్ లోని అఖిలభారత మహిళాసమాజం ద్వారా పంపిణీ జరుగుతుంది.

శ్రీ నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

జాతీయ రాబడి దాదాపు 15 వేలకోట్లు అని లెక్క వేయడంలో, పీటి డబ్బును లెక్కలోకి తీసుకోలేదని చెప్పారు. అలాంటి డబ్బు రు. 3—7 వేల కోట్ల మధ్య ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తంలో కనీసం 50 శాతం ప్రభుత్వ బొక్కసానికి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మిగతా 50 శాతం వ్యాపార రంగంలో పారిశ్రామిక అభివృద్ధికి పెట్టుబడిగా వినియోగించుకునేట్లు చర్యలు తీసుకోవాలి. అలాంటి డబ్బు కలిగినవారు సహకరించేందుకు నిరాకరిస్తే, ప్రభుత్వం తీవ్ర చర్యలను గురించి ఆలోచించాలని కోరారు.

శ్రీ శశిరంజన్ మాట్లాడుతూ, ప్రణాళిక పట్ల ప్రజల ఉత్సాహం పెంపొందించే కృషి చేయాలని చెప్పారు.

శ్రీ ఆర్. కె. ఖడిల్కర్ (ప్రసంగిస్తూ), అసాధారణ స్థితి ప్రకటితంమీద మార్పు ఆసే ఉన్నదని చెప్పినట్లు తెలిసింది. వైఫల్యాలు సంభవించినట్లు గ్రహించి, విజయంకోసం కృషి చేయాలని అన్నారు. జారీచేసిన పారిశ్రామిక లైసెన్సులలో 10 శాతం దగాకోరు సందర్భాలని పేర్కొన్నారు. వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులకు మధ్య సామ్యం, సంపద కేంద్రీకరణ తగ్గింపుకు రాబడి తేడాల తగ్గింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీ ఎస్. క్రిరాపరెడ్డి, శ్రీ ఓఘాతిమిశ్రా వ్యవసాయరంగంలో అభివృద్ధి ఆవశ్యకతను గురించి మాట్లాడారు.

వ్యవసాయం విషయంలో చిక్కులు

ప్రణాళికా మంత్రి శ్రీ భగత్ చర్చకు సమాధానమిస్తూ, సభ్యుల ముందున్న సమస్య స్వభావంపై సాధారణంగా ఏకాభిప్రాయం కలదని అన్నారు. వ్యవసాయం చాలవరకు రాష్ట్రాలకు సంబంధించినది కావడం వల్ల అధిక వ్యవసాయోత్పత్తి చర్యలు తీసుకోవడంలో గల చిక్కులను పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో చర్యలు తీసుకోవడం అంతకన్నా సులభమని పేర్కొన్నారు.

పార్టీ ప్రణాళికా సంఘ అభిప్రాయాల ప్రకారం ప్రణాళికను అమలుజరపాలని శ్రీ రఘునాథసింగ్ చెప్పారు. పార్టీ ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని సృష్టించినది. ఓటర్ల వద్దకు వెళ్ళవలసినది పార్టీ కాని ప్రణాళికా సంఘం కాదని అన్నారు.

సూళ్ళూరుపేట తాలూకాభ్యుదయ సంఘం

సూళ్ళూరుపేట, డిసెంబరు 9— శ్రీ బద్దిపూడి పేరారెడ్డి అధ్యక్షతన, బి. ఎం. రెడ్డి గార్డెన్‌లో శ్రీ పల్లేటి వెంకట కృష్ణారెడ్డి గారి అధ్యక్షతన తాలూకా అభ్యుదయ సమావేశం జరిగింది.

శ్రీ బద్దిపూడి పేరారెడ్డి, శ్రీ పల్లేటి వెంకట కృష్ణారెడ్డి గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రారెడ్డి, స్థానికులు కొందరు, తాలూకా పరిస్థితులను సమీక్షించిన తరువాత ప్రజల అభ్యుదయానికై పాటుపడటానికి సై పేరుతో ఒక సంఘమును నిర్ణయించి, ఆ సంఘమునకు అధ్యక్షుడు శ్రీ బద్దిపూడి పేరారెడ్డిని, ఉపాధ్యక్షులు శ్రీ గణపతి పాపు వాయుడును ఇతర కార్యవర్గమును ఎన్నుకున్నారు. కొన్ని తీర్మానములతోపాటు డిసెంబరు 19న తాలూకా మహాసభ జరుపవలసినట్లు తీర్మానించుకున్నారు. ఏకధాటిగా వర్షము కురియుచున్నను వచ్చిన వారెల్లరూ చలించక నాయకుల సందేశములను శ్రద్ధతో వినుచుండిరి.

తిబ్బియా కళాశాల సంఘటనపై విచారణ
ఢిల్లీ జిల్లా జడ్జి దర్యాప్తు చేస్తారని శ్రీ నందా వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 9— ఢిల్లీలోని తిబ్బియా కళాశాలకు సంబంధించి డిసెంబర్ 6 న జరిగిన సంఘటనలపై ఢిల్లీలోని జిల్లా జడ్జి విచారణ సాగిస్తారని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోక్‌సభలో అన్నారు.

వారీ సంఘటనలను గురించి వివరంగా విచారిస్తారనీ, భవిష్యత్తు యిటువంటి సంఘటనలకు ఆస్కారం కాకుండా కట్టుదిట్టాలు చేస్తామనీ మంత్రి అన్నారు.

డిసెంబరు 6న తిబ్బియా కళాశాల సంఘటనల ఫలితంగా విద్యార్థులపై లాఠీ ప్రయోగం చేయవలసి వచ్చింది. దీనివల్ల విద్యార్థులు, పోలీసులు గాయపడ్డారు.

ఈ నివారణకు ముందుగా లాఠీ చార్జీలకు పూనుకొన్న పోలీసులను తాత్కాలికంగా బర్తరఫ్ చేయాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన విజ్ఞప్తి సరికాదని మంత్రి అన్నారు.

ఈ సంఘటనలు జరిగిన ప్రాంతంలోని ప్రజలను పోలీసులు భయపెట్టుతున్నారనీ, దీనివల్ల అక్కడి ప్రజలుధైర్యంగాసాక్ష్యంచెప్పలేకున్నారనీ, కనీసం స్థానిక పోలీసు ఉద్యోగులనైనా బదిలీ చేయాలనీ శ్రీ హెమావాదాజీ కోరారు.

ప్రతిపక్ష సభ్యుల సూచనలను పాటించ వలసివస్తే, ఢిల్లీలోని పోలీసులందరినీ బయటికి పంపవలసి వస్తుందని మంత్రి అన్నారు.

ఈ సంఘటనలపై పలువురు ఆక్షేపణ తీర్మానాలు, మరొకరు స్వల్పవ్యవధి తీర్మానాన్ని ప్రవేశపెట్టారని లోక్‌సభ సభాపతి తెలియజేశారు.

ఈ విషయమై విచారణ జరిపించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసి వున్నందున, పై తీర్మానాలను తాను చర్చకు ప్రతిపాదించలేకున్నానని సభాపతి అన్నారు.

పోలీసులు కళాశాల విద్యార్థులగావున్న బాలికలను కూడా కొట్టిన విషయం న్యాయమూర్తి విచారిస్తారని మంత్రి శ్రీ నందా అన్నారు.

ఈ కళాశాల అధ్యక్షుడుగా ఉన్న మేజర్ ఖాన్ తో కూడా తను సంప్రదించాననీ, విచారణలో సహకరించవలసిందిగా విద్యార్థులను కోరుతున్నాననీ, ఇంతవరకూ నలుగురు విద్యార్థులు నిరాహారదీక్షకు పూనుకున్నారని శ్రీ నందా తెలియజేశారు.

తాను ఈ రోజు తిబ్బియా కళాశాలకు వెళ్ళి దెబ్బలు తగిలిన ఇద్దరు బాలికలను కలుసుకొని వచ్చానని డాక్టర్ రాం మనోహర్‌లోహియా పోలీసులు వారిని కోపంలో కొట్టినారేకానీ, శాంతి భద్రతలు కాపాడాలన్న సంకల్పంతో జరిగింది కాదని వా రన్నారు.

ఈ సంఘటనలవల్ల, ముగ్గురు బాలికలు రహస్యంగా దాగుకొని అర్ధరాత్రికి యిల్లు చేర వలసిన గతి పట్టిందని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా అన్నారు.

అంతరంగికశాఖ మంత్రి తను ప్రకటనలో లాఠీచార్జీని గురించి ఉదహరించిన పోరాటం చాలా విచారకరమని శ్రీ మహావీర్‌త్యాగి అన్నారు.

రాజ్యసభలో ప్రసక్తి

తిబ్బియా కళాశాల సంఘటనలను గురించి కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు చేసిన ప్రకటనల ఫలితంగా ప్రతిపక్ష సభ్యులు చాల తీవ్రమైన విమర్శలకు పూనుకొన్నారు. ఈ సంఘటనలను గురించి మంత్రి చేసిన ఉపన్యాసం చాల అసంతృప్తికరంగా ఉన్నదని పలువురు సభ్యులు అన్నారు.

ఈ కళాశాలను ఢిల్లీ విశ్వవిద్యాలయంతో అనుబంధం చేసే విషయమై మంత్రి ఏ విధం గానూ పట్టించుకొనకపోవటం చాల విచారకరంగా ఉన్నదని శ్రీ భూపేశ్‌గుప్త అన్నారు.

ఈ కళాశాల దరఖాస్తు ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునికి చేరిందనీ, త్వరలోనే అంతిమ నిర్ణయం చేయటం జరుగుతుందనీ మంత్రి అన్నారు.

1927లో ఈ కళాశాలను శ్రీ శ్రీ హకీం అజ్మల్‌ఖాన్ స్థాపించారనీ, యాజమాన్యం సరిలేనందున ఢిల్లీ పాలన క్రిందికి తీసుకురావటం జరిగిందనీ మంత్రి తెలియజేశారు.

ఈ కళాశాలలో ఇటీవల చాల దురదృష్టకరమైన సంఘటనలు సంభవించినందున ప్రభుత్వం ఊరుకోకుండా విచారణ జరిపిస్తున్నదని మంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు తెలియజేశారు.

తిమ్మాపురంలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

తిమ్మాపురం, డిసెంబరు 9— కళ్యాణదుర్గం తాలూకా తిమ్మాపురంలో ఆంధ్రప్రదేశ్ భారత సేవక సమాజ్‌వారి ఆధ్వర్యమున కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవము శ్రీ యం. కృష్ణమాచారి రాష్ట్ర భారత్ సేవక్ సమాజ కార్యదర్శి ప్రారంభించారు. శ్రీ కృష్ణమాచారి సమాజ పతాకను ఎగురవేశారు. శిబిర ప్రారంభోద్దేశ్యమును గూర్చి వారు వివరించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులయిన శ్రీ పి. ఉమాపతి అధ్యక్షులుగ ఎన్నికైరి. శ్రీ యం. కృష్ణమాచారి శిబిర ప్రారంభోత్సవము చేసిరి. ఈ శిబిర ప్రాధాన్యతను గూర్చి వివరించిరి. డా. అరుణాచలం (హైదరాబాదు) కుటుంబ నియంత్రణ ప్రస్తుతం భారత దేశమునకు ఎంతేని యవసరమని, కుటుంబ నియంత్రణ విధానమును జయప్రదము చేసి దేశ సౌభాగ్యమునకు పాటుపడవలెనని వక్కాణించిరి. అనంతరము శ్రీ పి. లక్ష్మినారాయణ రెడ్డి (కంబదూరు) మాట్లాడుచూ దేశ ఆర్థిక సాంఘికాభ్యున్నతి కుటుంబ నియంత్రణ విధానముపై ఆధారపడియున్నదనిరి. అధ్యక్షులవారు శిబిర శిక్షకులు మూడురోజులుపాటు ఇచ్చే శిక్షణమునందు తగిన శిక్షణ పొందవలెనని తెలిపిరి. ప్రచారము జరిగి కుటుంబ నియంత్రణ కార్యక్రమమును జయప్రదము చేయుటకు కృషి చేయాలని సూచించిరి.

శ్రీ కె. విశ్వరూపాచారి వందన సమర్పణ చేశారు.

విశ్వ మానవ హక్కుల దినం
రాష్ట్రపతి సందేశం

ఢిల్లీ, డిసెంబరు 9— సమితి ప్రకటించిన విశ్వ మానవ హక్కుల ప్రకటన అన్ని దేశాలూ, అందరు ప్రజలూ "సమష్టిగా సాధించిన స్థాయి"గా రూపొందుతుందని భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ రోజున జరుపుకొనే "మానవ హక్కుల దినం" సందర్భంలో ఒక సందేశాన్ని ఇస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇంకా ఇలా తెలియజేశారు: "ప్రపంచంలో గుడ్డిగా బలాన్ని నమ్ముకొని ఈ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే పాలకులు గల ప్రాంతాలు ఇప్పటికీ చాలా ఉన్నాయి. జాతి లేదా దేహవర్ణాన్ని ఆధారంగా పెట్టుకొని వివక్షణను తమ దేశవిధానంగా ప్రకటించినవారు కొందరు ఉన్నారు. అట్టి విధానాలూ, ఆచారాలూ అంతర్జాతీయ సమాజం (సమితి) సమిష్టిగా ఖండించింది. ఈ విశ్వ మానవ హక్కుల ప్రకటన అన్నిదేశాలూ అందరు ప్రజలూ సమష్టిగా సాధించిన స్థాయిగా రూపొందుతుందని మనమందరం ఆశిస్తున్నాము."

ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ కూడా ఒక సందేశాన్ని ఇస్తూ, ప్రపంచంలో వివిధ మైన పరస్పర సమభీతి విధానంవల్ల నిజమైన శాంతి ఏర్పడదనీ, సాంఘికాభివృద్ధికి అనుగుణంగా వ్యక్తుల మర్యాదనూ, హక్కులనూ గౌరవిస్తూ అంతర్జాతీయ సుహృద్భావంతో కూడిన ఒక సాంఘిక వ్యవస్థను స్థాపించడానికై పరస్పరం సహకరించి పనిచేసే విధానంవల్ల మాత్రమే నిజమైన శాంతి లభిస్తుందనీ తెలిపారు.

జాతి సామరస్యవాది అయిన శ్రీ జాన్ ఫిట్జెరాల్డ్ కెన్నెడీ హత్యమూలంగా ఈ సంవత్సరం మానవ హక్కుల దినానికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉన్నదని అన్నారు.

సమితి సర్వసభ్య మండలి అధ్యక్షుడు శ్రీ కార్లోస్ సోసా రోడ్రిగో, ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌లు తమ సందేశాల్లో మానవహక్కుల ప్రకటన "మానవ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టం" అని వర్ణించారు.

సింహళ ప్రధాని ఢిల్లీ యాత్ర: నెహ్రూ ఆశాభావం

ఢిల్లీ, డిసెంబరు 9—సింహళంలోని భారతీయుల సమస్యను చర్చించే నిమిత్తం తను సింహళ ప్రధాని మధ్య సమావేశానికి తేదీ నిర్ణయించలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు. కాని శ్రీమతి బండార నాయక్ ఆమె వీలునుబట్టి ఢిల్లీకి రాగలరని తను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

సింహళ ప్రధాని తన ఢిల్లీయాత్రను రద్దు చేసుకున్నట్లు పేర్కొన్న పత్రికా వార్తలను గురించి శ్రీ హోమిదాజీ అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ ఆవిధంగా సమాధానం చెప్పారు.

ప్రధాని ఇంకా ఇలా చెప్పారు: పత్రికా వార్తలు ఎంతవరకు నిజమో నాకు తెలియదు. నేను సింహళ ప్రధాన మంత్రిని ఆహ్వానించాను. వీలునుబట్టి ఆమె వస్తారని ఆశిస్తున్నాను. ఆమెకు మేము నేరుగా లేఖ వ్రాశాము. ఉభయులము సంభాషణలు జరపాలని సూచించాము. ఆమె రాగలుగుతారని ఆశిస్తాను. సమీప భవిష్యత్‌లో ఆమె రాలేకపోవచ్చు. కాని కొంతకాలం తర్వాత రావచ్చు.

ఆచార్య రంగా: సింహళ సార్వభౌమాధికారానికి, భారత—సింహళ రాజకీయ సంబంధాలకు భంగకరంకానివిధంగా, సింహళంలోని భారతీయ కార్మికుల స్థితిగతుల అభివృద్ధి చెందునట్లు చూచేందుకు, భారతదేశం అంతర్జాతీయ కార్మిక సంస్థ సహాయం కోరుతున్నదా?

శ్రీ నెహ్రూ: ప్రభుత్వం ఆ సంస్థ సహాయం కోరినట్లు నేను భావించను. సింహళంలోని భారతీయుల జీవన పరిస్థితుల ప్రశ్న ఉదయించలేదు. వారు అక్కడ ఉండిపోయేందుకు అవకాశమివ్వడమా లేక భారతదేశానికి తిప్పి పంపివేయడమా అన్నది అసలు ప్రశ్న.

శ్రీ బాడ్ ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ, భారత ప్రభుత్వం మానసిక అడంకులు సృష్టించినట్లు, సింహళ కార్మిక మహాసభ అధ్యక్షుడు చెప్పడంలో ఆయన ఉద్దేశం ఏమిటో తనకు తెలియదని అన్నారు. బహుశా ఈ సమస్యను వారికి వదలిపెట్టాలని ఆయన ఉద్దేశంకావచ్చు. సింహళ కార్మిక సంస్థ సింహళ ప్రభుత్వం మధ్య ఆ సమస్యను పరిష్కరించుకోగలిగితే చాల సంతోషిస్తాము. అడ్డురావడం ప్రభుత ఉద్దేశంకాదు. ఆ సమస్యలో ఆసక్తిమాత్రం కలిగి ఉన్నాము. అడ్డంకులు సృష్టించడం ప్రభుత్వ అభిమతంకాదని శ్రీ నెహ్రూ విశదీకరించారు.

రాజధానిలో రాజాజీ 86 వ జన్మదినోత్సవం
పలు రాజకీయ నాయకుల అభినందనలు

హైదరాబాదు, డిసెంబరు 9—రాష్ట్ర స్వతంత్రపార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటైన రాజాజీ 86వ జన్మదినోత్సవంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని, రాజాజీ గుణగణాలను, సేవా త్యాగాలను కొనియాడారు రాజాజీ హెచ్చు నైపుణ్యంతో మద్రాసు రాష్ట్రానికి నైపుణ్యవంతమైన పాలన వ్యవస్థ చేకూర్చ గలిగారని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు దేశంలో అందరికన్నా రాజాజీ గాంధీ విశ్వాసం చూరగొనగలిగారని వా రన్నారు

ఈ సమావేశానికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీమతి భారతీదేవిరంగా శాసనసభ్యుడు శ్రీ పి రాజగోపాలనాయుడు, తదితరులు ఉపన్యసించారు

రాజాజీకి ఆయురారోగ్యాలు కలుగచేయాలని కోరుతూ తీర్మానం చేశారు

రాష్ట్ర పరిపాలన చాల పటిష్ఠంగాఉంటూ ప్రజలకు సేవచేసేదిలా ఉండాలని, కాంగ్రెసు పార్టీ ప్రస్తుతం గాంధీ మార్గానికి విరుద్ధంగా నడుస్తున్నదని, రాజాజీ లాంటి ప్రముఖులు స్వతంత్రపార్టీకి నాయకత్వం వహించడం అదృష్టకరమైన విషయమనీ పలువురు నాయకులు ఉపన్యసించారు

ప్రస్తుతం దేశంలోని నిజాయితీగల రాజకీయ నాయకుల్లో రాజాజీ ఒక్కరేనని మరి కొందరన్నారు

కేరళ స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన ఎర్నాకుళంలో రాజాజీ 86వ జన్మదినోత్సవం ఏర్పాటు చేశారు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ ఎస్. కృష్ణన్ అధ్యక్షత వహించారు.

మద్రాసులో రాజాజీ 86వ జన్మదినోత్సవం ఫలితంగా నగరంలోని దేవాలయాలలో ప్రత్యేకంగా భజనలు జరిగినవి.

రాజాజీ ఈ నాటికి అస్వస్థగా ఉన్నా, నిన్న తమ కుటుంబీకులతో హాయిగా గడిపారు. ఈ సందర్భంలో స్వతంత్ర పార్టీ తరపున బీదలకు అన్నదానం చేశారు. ఈ అన్నదానం ఒక వారం రోజులపాటు నిర్వహిస్తారు.

"ముసలివారికి జన్మదినోత్సవాల విషయంలో అంత పట్టింపువద్దు. యువకులందరికీ హెచ్చు భవిష్యత్తు చేకూరి, ధైర్యం నిజాయితీతో అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను" అని రాజాజీ యువకులతరంవారిని ఉద్దేశిస్తూ ఒక సందేశం యిచ్చారు.

అంతమాత్రం నాకు తెలుసులే!

ఒకేవృత్తి — కళాకారులకు లభించడం విషయం క్రిందటి వ్యాసంలో ఆలోచించాం. దంపతులు ఒకేవృత్తి అవలంబించడం సాధ్యం కాని విషయమే! కాని ఇదివరకే ఒక వృత్తిలో ఉన్నవాళ్ళు వివాహమాడటమనేది జరుగుతున్నది చాలా సందర్భాలలో....

ఇలా దంపతులు కావడంవల్ల....ఇంట్లోనూ, వృత్తిలోనూ శాంతి లభిస్తుందనేది నిజమే! కాని, ఇన్ని ఆదర్శాలు మనసులో పెట్టుకొంటారో లేదో గాని...కొన్నాళ్ళు ఒక్క వాతావరణం మెలిగి చివరకు అలా కలిసిపోతూ ఉండటంకద్దు.

నటీమణిగా వచ్చిన ఒక నవలావణ్యవతికి, హావభావ విన్యాసాలు, హృదయ స్పందనలు నేర్పి నేర్పి— ఆ సిరి ఊరికే పోవడమెందుకని తామే వివాహమాడటం—నాటక, సినిమా రంగాలలో ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. అలాంటి జంటల్లో హీరో, హీరోయిన్‌లు తక్కువేగాని, దర్శకుడు, హీరోయిన్‌లుగాఉన్నారు చాలామంది. ఆయనగారు తన అనుభవాన్నీ—హీరోకి నూరిపోసి, చిత్రం విజయవంతంకావడం కోసం ఎంతో తాపత్రయపడుతూ ఉంటారు.

మరో డైరెక్టరువచ్చి ఆవిడకు ప్రేమసీనులు చెప్పడంతో ఆయన నత్తురుమనడం కద్దు.... ఒకప్పుడావిడగారు "అంతమాత్రం నాకు తెలుసు లేవయ్యా" అని ముఖం చిట్లించుకోవచ్చు. ఒక సారి అలా అన్నతర్వాత క్రొత్త దర్శకుడు చెప్పడానికి సాహసించక "మీకు తెలుసుగా! అలా చేసెయ్యండి—కావలసిందల్లా ప్రేక్షకులు తన్మయులు కావడం' అని ఊరుకొంటూ ఉంటారు.

"తన్మయం, గిన్మయం నాకు తెలియదు. ఆ సమయానికొంతోస్తే అది చేస్తాను" అని కొస్తే ఉంచుకోండి లేకపోతే కత్తిరించి పారెయ్యండి....అయినా, మంచేస్తేసరా....అవతల హీరోకి అర్థంకావద్దూ? ... దాన్నిబట్టే ఉంటుంది" అనడం కూడా హీరోయిన్‌లకు చేతవును..

ఇలాటి రిమార్కులు లేకుండా భర్తే డైరెక్టరైతే....రిహార్సల్సు ఎక్కువ అక్కరలేదు..పెట్టుమీద ఐడియాల అట్లు తిరగెయ్యవలసిన అవసరం ఉండదు. అన్ని విషయాలు చెప్పి అద్భుతంగా నటించేలాగా ఏర్పాటు చేసుకొనేతావచ్చు.

నేను చేస్తూవుంటా....నువ్వు తీస్తూవుండు

అంటే ఇందులో కూడా కొంచెం చిక్కుంది. ఒకప్పుడు భార్యలైన హీరోయిన్‌లు—అతిచనువు తీసుకొని—ఆయన చెప్పింది చెయ్యక, ఆయన గొప్పతనం నిలవనీయక తంటాలు పెడుతూ ఉండడం కూడా కద్దు.

ఒక హీరోయిన్ ఇలాగే సెట్టుమీద మంకు పట్టుబట్టి మాటవినిపించుకోకుండా ఉన్నదట. ఆయనగారికి ఎక్కడలేని కోపం వచ్చిందట. 'నువ్వు ఇంటిదగ్గర భార్యవుగాని—ఇక్కడకాదు... నీ చనువు కొంచెం ఆపి, చెప్పినట్లు చెయ్యి. నా కోసం కాదీచిత్రం....ప్రేక్షకులకోసం' అని దండించాడట...

అప్పటికీ ఆవిడ వినకపోతే అసిస్టెంట్‌ను, 'ఆవిడ వస్తుండగా కాలు అడ్డంపెట్టు, ధస్సున పడుతుంది—అప్పుడు నేను షూట్‌చేస్తాను, అని చెప్పాడట. అట్లు ఆవిణ్ణి బలవంతాన యాక్టు చేయించాల్సి వచ్చిందట...

'ఈ సీను ఇలా వుండాలి' అని భర్త చెపుతుంటే—'అబ్బే! అదేం బాగుండదు ... నేను చేస్తూ ఉంటా...మీరు తీస్తూపొండి...........' బ్రహ్మాండంగా రాకపోతే ఏమన్నదిగంది...

నేను అంతా ఆలోచించే వచ్చాను....అని ఎదురు తిరిగేవారూ ఉంటారు.

ఆయన కాదమ్మ అంటే— కాదేమిటి — కాదు....ఎందుక్కాదు? నేను బ్రహ్మాండంగా వస్తుంది. రష్ చూడరాదు...... తేమున్నా ఉంటుంది, అని వ్యాఖ్యానిస్తారు కూడా! చనువు స్వాతంత్ర్యంగా వారి ఇలాటి అవస్థలు తెప్పి పెట్టడం కూడా కద్దు.

ఒకరు హీరో,మరొకరుహీరోయిన్ అయితే ఇలాటితిప్పలుండవు...ఇంట్లో ఎగిరినట్లే, సెట్ల మీదకూడానెగిరి, సంతృప్తి చెందవచ్చు. అయితే ఈ హీరోయిన్ ఇంకో హీరోతో—ఈ హీరో ఇంకో హీరోయిన్‌తో నటించవలసి వచ్చినప్పుడు మాత్రం కొంచెం కటకటపడుతూ ఉంటారు.

యుగళగీతం—సరళ జీవితం

ఏ ప్రొడ్యూసర్‌దగ్గరో వెళ్ళి—ఏమండీ మా ఇద్దర్నీ జంటగా బుక్‌చెయ్యండి! చక్కగా 'కో ఆపరేట్' చేస్తాం!—అని అడుగుతూ ఉంటారు. అలాంటి సందర్భంలో ప్రొడ్యూసర్ కొంచెం నిదానంగా అంటూ ఉంటాడు: "మీ జంట ఇంట్లోలాగానే యాక్టు చేస్తున్నారు. నాకు క్రొత్తలేదు.. అందువల్ల ఎమోషన్ ఉండదు. భర్తతో యాక్టింగ్ 'డిటెన్షన్'లాగా ఉంటుంది. క్రొత్తవారితో అయితే 'ప్రమోషన్' లాగా వుంటుంది" —అనడం జరుగుతూ ఉంటుంది.

ఇలాగే పాటపాడేవారు కూడా 'అంతరిక్ష' జంటల్లాగానే "సంగీతవుజంట" అనిపించుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అవకాశం దొరికితే ముడివేసుకుంటూ ఉంటారు. సోలో అయినా డ్యూయెట్లయినా—ఆ జంటే కొట్టేస్తూ ఉంటారు. ఒక్కొక్కప్పుడు వృత్తులు కలిసినా, గొంతులు కలిసినా, మనస్సులు కలవక బాధపడుతూ ఉంటారు. యుగళ గీతానికి పనికి వస్తున్నాంగాని, సరళ జీవితానికి నోచుకోలేదు అనుకొంటూ ఉండటంకూడా కద్దు...

సినిమా జంటగా జీవిస్తున్న ఒక వ్యక్తి అన్నాడు: "ఖర్మంచాలక ఇద్దరం సినిమా వాళ్ళమే అయిపోయాము. ఒకరికంటే ముందు ఒకరం ఇల్లు విడిచి వెళ్ళిపోవలసి వస్తున్నది. ఇంతమేడ కట్టించుకొంది 'కుక్క' కోసం, కుక్క కోసం గా ఉంది. వచ్చిచెడి అర్ధరాత్రికి ఇంటికి వస్తే ఆవిడా అప్పుడే వస్తుంది...నేను 'ఇన్నో' అనుకొంటుంటే ఆవిడ "టైరుడు టైరుడు" అనుకొంటూ సోఫాలో వ్రాలుతుంది.. ఇద్దరి సేవా వంటవాళ్ళే చెయ్యాలి....

"నేను ఇంటికి రావడం— ఆవిడ నాకోసం ఎదురు చూడటం—వచ్చారా! అని కాస్త వెచ్చటి కాఫీ తెచ్చి అందియ్యడం వగైరాలేమీ లేవు. అలా ఉంటే ఎంత బాగుండునా అనిపిస్తుంది ప్రాణానికి! ఏంలాభం?" అనుకుంటూ ఉంటా డాయన

ఒకరు బొంబాయి తీర్పులు,, ఒకరు కలకత్తా తీర్పులు

కొందరు దంపతులు ప్లీడరీవృత్తి అవలంబిస్తారు—వాళ్ళకుక్కాడా కాలం నిమ్మళంగానే గడుస్తుంది. కోర్టులో వాదించబోయేది ఇద్దరూ ముందుగా ఇంట్లో వాదించుకొని వెడుతూ వుండవచ్చు..ఒకరికి తట్టని సెక్షన్లు ఒకరు జ్ఞాపకం చేస్తూ ఉండవచ్చు. హైకోర్టు తీర్పులూ...ఒకళ్ళు కలకత్తావి బట్టే పెడితే—ఒకళ్ళు బొంబాయివి బట్టే పట్టవచ్చు. మొత్తంమీద ఇంట్లో వున్నా, కోర్టులో వున్నా—'న్యాయశాస్త్రం' మీదనే చర్చలు సాగిస్తూ వుండొచ్చు.. ఇలాటివారు సామాన్యంగా ఒకరికి ఒకరు 'అన్యాయం' చేసుకోవడమంటూ ఉండదు. ఒకవేళ చేస్తే రెండోవారు వెంటనే కోర్టుల్లో దావాపారేసి స్వంతంగా వాదించి, చెయ్యవలసిన హంగామా చేస్తారని తెలుసు. అందువల్ల జాగ్రత్తగానే ఉంటారు.

ఇలాగే చాల వృత్తుల్లో దంపతులు కలిసి వుండటం— కష్టసుఖాలు పంచుకోవడం జరిగింది. అలాటి చోట—ఒకరికి ఇష్టంలేని సంభాషణలు ఒకరు తేవడం, 'బోర్' చెయ్యడం ఉండదు.

జంటగా ఒక వృత్తిలో మునిగి ఉండే వారిని 'పంట చైతుల్లి' చెప్పుకోవాలి. వారి సేవా త్యాగం ఎంతో ఆనందాన్నీ, తృప్తినీ కల్పిస్తాయి. ఇలాటి జంటను చూచి ఒక కవి వ్రాసిన పద్యం చూడండి:

"ఎండకు వానకున్ తడిసి
ఏ పురిగంజియొ జుర్రు జుర్రగా
నిండిన పొట్టతో పతియు
నీవును కోడిగమాడుకొంచు, మా
పండిన పంటచేల కయి
పైన మొనర్చెడు వేళలందు
నేసుండిన చాటు పద్యముల
నే కురిపించెద తెల్గు మెచ్చకై."

అలాటి అమాయక జీవులు ఇంటా బయటా ఒకర్తై, కంటిలో పీడలు చూచుకుంటూ, పైరుపంటలతోపాటు మనస్సులో వలపు పంటలు పండించుకొంటూ, జీవితాల్ని ఆదర్శ శిఖరాలకు నడిపించుకొంటూ పోతారు.

ఒకటేమాటా, ఒకటేపాటా, ఒకటే ఆటా ఆదర్శ దాంపత్యానికి ఆనవాళ్ళు.....

—రావూరు.

జపాన్ నౌక మునిగి 20 మంది మృతి

టోకియో, డిసెంబరు 9—'కామెలా కోమారు' అనుపేరుగల జపాన్ వాణిజ్య నౌక (998 టన్నులు) నిన్న హొక్కైడోదీవి మట్సుమాయేవు సమీపంలో మునిగిపోయింది. నౌకపై నున్న 22 మందిలో 20 మంది సభ్య బృందంతో మునిగిపోయారు. వారి పత్తా తెలియలేదు. వీరందరూ చనిపోయారని భావిస్తున్నారు.

మిగిలిన ఇద్దరినీ మాత్రం ప్రాణాలతో ఒడ్డుకు చేర్చగలిగారు.

చిత్తూరు సంస్కృత భాషా ప్రచారిణీ సభ

చిత్తూరు, డిసెంబరు 9—సంస్కృత భాషా ప్రచారిణీ సభ వారు శోభకృత్ సంవత్సర ఉత్తరాయణ పరీక్షలు 1964 మార్చి 7, 8, 9 తేదీలలో జరుపుతారు.

పరీక్షార్థులు ఆవేదనపత్రాలను, ఫీజు లన్నీ జనవరి 20 లోగా పంపుకొనాలి. తర్వాత జనవరి 31 వరకూ ప్రతి ఆవేదన పత్రానికీ అర్ధరూపాయి విలంబ శుల్కముతో పంపే ఆవేదన పత్రాలనే అంగీకరిస్తారు.

కేంద్రం అపేక్షించేవారు కేంద్రాధ్యక్షన పత్రాన్ని కార్యాలయమునుంచి తెప్పించుకొని పూర్తిచేసి ఫిబ్రవరి 1 లోగా పంపవలెను.

కలకత్తా-హైదరాబాదు విమాన సర్వీసుకు కృషి

కారవెల్లీ విమానాలు వచ్చిన తోడనే అంతిమ నిర్ణయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 9—

హైదరాబాదునుంచి విశాఖపట్నం లేక భువనేశ్వర్ మీదుగా విమాన సర్వీసు ఏర్పాటుచేసే విషయమై కారవెల్లీ విమానాలు ప్రవేశపెట్టినతోడనే భారత విమానమండలి అంతిమ నిర్ణయాలు చేస్తుందని రాష్ట్ర రహదార్ల శాఖమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ శాసనసభలో అన్నారు.

శ్రీ ఎం. పిచ్చయ్య (క) అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తుతూ మంత్రి శ్రీ ఖాన్ ఈ క్రిందివిధంగా అన్నారు: ప్రస్తుతం విశాఖపట్నంనుంచి విజయవాడమీదుగా హైదరాబాదుకు వెళ్లివున్న ప్రయాణికులు సీట్లు హెచ్చుగా లేక చాల యిబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా పై మార్గాలమధ్య వారానికి 2 పర్యాయములు విమానం నడిపేకన్నా ప్రతిరోజు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కానీ ఇందుకు భారత వైమానిక సంస్థ సమ్మతించలేదు. ఈ విమాన సర్వీసువల్ల 1961—62 లో రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 2 లక్షలు నష్టం వచ్చింది. ఈవిధంగా నష్టాలు భరించటం చాల ఇబ్బందిగా నష్టాలు భరించటం చాల యిబ్బందిగా వున్నది. కానీ ప్రస్తుతం అత్యవసర పరిస్థితులు ఏర్పడివున్న ప్రభుత్వం ఈ సర్వీసును యథావిధిగా ఏర్పాటు చేస్తున్నది.

వ్యాపారులద్వారా ధాన్య సేకరణ రైతుకు నష్టం

వ్యాపారుల ద్వారా ధాన్యాన్ని సేకరించటం వల్ల రైతులకు హెచ్చుగా నష్టం వాటిల్లుతున్నందున, సాగుబడి విస్తీర్ణాన్నిబట్టి ఎకరాకు 2 బస్తాల మేరకు రైతులనుంచి ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించదలచిందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారం చేయతలపెట్టే ఉద్దేశంలేదనీ, కేంద్రం తరవున రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించే విషయమై పరిశీలిస్తూ వున్నామనీ మంత్రి అన్నారు.

మన రాష్ట్రంలో 2¼ లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించటానికి తలపెట్టినా ధాన్యం ధర పెంచకుండానే కొనుగోలు వీలుకాలేదనీ, అన్ని రాష్ట్రాలలోనూ ధాన్యం సేకరణ ధరలు ఒకేవిధంగా వుండాలన్న సంకల్పంతో ధరలు పెంచటానికి కేంద్రం సమ్మతించలేదనీ మంత్రి తెలియజేశారు.

ధాన్య సేకరణ మిల్లు యజమానుల ద్వారా జరిగే పక్షంలో కంట్రోలు ధరలకు వ్యాపారులు రైతులనుంచి ధాన్యంకొని, కొంతభాగం ప్రభుత్వానికి యిస్తూ, మిగతా సరకును అధిక ధరలకు అమ్ముకొంటున్నారనీ, దానివల్ల రైతులకు హెచ్చుగా నష్టం వాటిల్లుతున్నదనీ మంత్రి అన్నారు.

రైతులనుంచి ధాన్యాన్ని సేకరించే విషయమై ప్రజాభిప్రాయం తెలుసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరామని మంత్రి అన్నారు.

రైతులనుంచి ధాన్యాన్ని సేకరించటం వల్ల చాల యిబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదనీ, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యం చేస్తే ఈ సంవత్సరం కూడా ఏ కార్యక్రమం కానీ వీలుకాదనీ ప్రతిపక్ష సభ్యులు అన్నారు

పరుగెత్తని బండ్లపై సుంకాలు కూడదు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 9—రోడ్లపై ప్రయాణం చేయకుండా విడిగావున్న బస్సులపై రాష్ట్ర ప్రభుత్వం సుంకాలు విధించరాదని కోరారు రాష్ట్ర బస్సు కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ డి. నారాయణప్ప నాయకత్వం వహించారు. వారిలో శాసన సభ్యుడు శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, శ్రీ పి వెంకటరెడ్డి, శ్రీ వై. రామబ్రహ్మం, కడప జిల్లా మోటారు యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎట్ట్యాల వెంకటసుబ్బయ్యసెట్టి, విశాఖపట్నం మోటారు బండ్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాందాస్ పంతులు తదితరులు వెళ్లారు.

నూతన మోటారుబండ్ల చట్టంవల్ల ప్రయాణం చేయకుండా వూరకే వున్నబండ్లపై కూడా పన్ను విధిస్తున్నారనీ, ఈ విధంగా కాకుండా పన్ను మినహాయించాలనీ వారు కోరారు

జోర్డాన్‌రాజు గిర్‌సింహాల సందర్శన

అహ్మదాబాదు డిసెంబరు 8— జోర్డాన్ రాజు హుస్సేన్ నేడు ఇక్కడనుండి గిర్ అడవులలోని సింహాల వనంలో సింహాలను చూడటానికి వెళ్ళేనిమిత్తం కెషోద్‌కు వెళ్ళారు.

వీరు ఈ రోజు రాత్రి ఆ అడవిలోని అతిథి గృహంలో ఉండి రేపు మధ్యాహ్నం ఇక్కడికి తిరిగి వస్తారు.

పశ్చిమ లండన్ విమానాశ్రయానికి అగ్ని ప్రమాదం

లండన్, డిసెంబరు 8—యాభై లక్షల పౌన్ల ధన వ్యయంతో ఇటీవల నిర్మించిన పశ్చిమ లండన్ విమానాశ్రయ భవనానికి చెందిన పై అంతస్తులుకొన్ని మొన్న అర్ధరాత్రి దాటిన కొద్ది సేపటికి ఒక అగ్ని ప్రమాదం వల్ల చాలా దెబ్బ తిన్నాయి. ఈ భవనం మొత్తం 10 అంతస్తులతో కూడినది.

ప్రపంచంలో అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మించిన విమానాశ్రయాలలో ఒకటిగా ఉన్న ఈ విమానాశ్రయానికి మొన్న నవంబరు నెలలో ఎడింబరో ప్రభువు (బ్రిటన్ రాణి భర్త) ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

ఈ అగ్నిని ఉపశమింప చేయడానికై 47 అగ్నిమాపక యంత్రాలనూ 150 మంది సిబ్బందినీ ఉపయోగించడం జరిగింది.

అగ్ని ప్రమాదం ప్రారంభమైన రెండు గంటలకు అగ్నిజ్వాలలు అన్నిటినీ పూర్తిగా ఆర్పివేయడం జరిగింది. ఈ ప్రమాదం వల్ల ఈ భవనానికి చెందిన పై అంతస్తులు మూడు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిసింది.

కలకత్తాలో దాక్షిణాత్య ఉన్నత పాఠశాల

కలకత్తా, డిసెంబరు 8—దక్షిణ కలకత్తాలో భారీ ఇంజనీరింగ్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న దాక్షిణాత్య ఉన్నత పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. పెద్ద సంస్థలు ఇట్లా ఉన్నత పాఠశాలలనిర్మాణానికి పూనుకుంటే విద్యార్థులు తమ మాతృభాషలో విద్య నేర్వడానికి అవకాశం ఉంటుందన్నారు.

వారు ఇంకా ఇలా అన్నారు: "ఈ పాఠశాలల్లో ఆయా ప్రాంతాలవారికి కూడా ప్రవేశం ఉండాలి. అప్పుడు జాతీయ ఐకమత్యానికి దోహదంచేసినట్లు అవుతుంది."

ఈ ఉన్నత పాఠశాలను శ్రీ ఎస్. ఆర్. అయ్యర్ స్మారక విద్యా సంఘం నెలకొల్పింది.

గుత్తి రైల్వేస్టేషన్‌లో డీసెల్ ఇంజన్ షెడ్

శ్రీ హరి దయాళ్‌సింగ్‌చే ప్రారంభోత్సవం

గుత్తి, డిసెంబరు 9— గుత్తి రైల్వే డీసెల్ ఇంజను షెడ్డు ప్రారంభోత్సవానికి దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హరిదయాళ్ సింగ్ రాకను పురస్కరించుకొని డిసెంబరు 6వ తేదీన దక్షిణ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. పిళ్లై, కార్యదర్శి శ్రీ కె. వెంకటస్వామి పుష్పమాలాంకృతులను గావించి, సన్మాన పత్రములను సమర్పించినారు.

గుత్తి రైల్వే ప్లాటు ఫారము ఆవరణలో ఏర్పాటైన సమావేశానికి గుంతకల్లు డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. కృష్ణరాజా అధ్యక్షత వహించిరి. గౌరవ సీయులైన జనరల్ మేనేజరు చీఫ్ మెకానికల్ ఇంజనీరు: శ్రీ డి. వి. రెడ్డి: చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. ధార్: చీఫ్ ఇంజనీరు శ్రీరామమూర్తి, చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ నటరాజన్ సభకు హాజరైనారు.

జనరల్ మేనేజరు ఉపన్యసిస్తూ: తాను రైల్వే బోర్డులో, వున్నప్పుడు మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికలలో డీసెలు ఇంజను యొక్క అవసరము కల్పించలేదని, ఆరోజు రవాణా రద్దీని గురించి అంచనా వేయుటకు గూడా అవకాశము లేకపోయిందని చెప్పారు. అయినా పంచవర్ష ప్రణాళికలుపూర్తి అవుతున్నకొద్దీ అనుకోకుండానే రవాణారద్దీ ఎక్కువ కావడము, అందుకు అనుగుణముగా రైల్వేల బాధ్యత పెరగడము, డీసెల్ ఇంజనులను కొనడానికి నిర్ణయము తీసుకోవడము జరిగిందని, దాని ఫలితమే దక్షిణ రైల్వే ప్రప్రథమంగా గుత్తిలో డీసెల్ షెడ్డు నిర్మించడము: డీసెల్ ఇంజన్లను తీసుకొని రావడము జరిగిందన్నారు.

తర్వాత డీసెల్ ఇంజను, స్టీము ఇంజను కన్నా మూడు రెట్లు విలువగలిగినదని, అటువంటి ఇంజన్లను సక్రమముగా ఉపయోగించుటంలో కార్మికులమీద, అధికారులమీద వున్న గురుతర బాధ్యతను జ్ఞప్తికి తెస్తూ అందరు సహకరించవలసిందని కోరినారు. తక్కువ కాలములో ఇంజను షెడ్డును నిర్మించినందులకు కార్మికులను అభినందించారు

సిగ్నల్ డిపార్టుమెంటు, ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు వారిచే ప్రత్యేకముగా తయారు చేయబడిన విద్యుచ్ఛక్తి మీటను, జనరల్ మేనేజరు నొక్కిన వెంటనే సిగ్నలు పడినది. రెండు డీసెల్ ఇంజనులతో 26 కాకిరాయి వాగన్లుబండి బయలు దేరినది.

డివిజనలు సూపరింటెండెంటు శ్రీ పి. కృష్ణరాజ వందన సమర్పణతో సభ సమాప్తమైనది. సభానంతరము ఆహ్వానితులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు.

సాంకేతిక విద్యాభ్యాసం ఉచితంచేసే ప్రయత్నం

చాగ్లా ప్రకటన: యోగ్యులనింక విదేశాలపాలు చేయరట

ఢిల్లీ, డిసెంబరు 9—

సాధ్యమైనంతవరకు దేశంలో సాంకేతిక విద్యాబోధనను ఉచితం చేసే విషయమైతాను ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరుపుతున్నాననీ, ఒకవేళ అది సాధ్య పడక పోతే విద్యార్థుల యోగ్యత, వసతులనుబట్టి వారికి ఇంకా చాలా ఎక్కువ ఉచిత వేతనాలను ఇస్తామనీ కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా వెల్లడించారు.

నిన్న ఇక్కడ అఖిలభారత సాంకేతిక విద్యా మండలిలో సాంకేతిక విద్యా సమస్యలపై జరిగిన చర్చలను ముగిస్తూ శ్రీ చాగ్లా యోగ్యతగల భారతీయ సాంకేతిక నిపుణులు ఉద్యోగాల అన్వేషణకై విదేశాల వెంటపడిన వెళ్ళడం భారత దేశానికి అపకీర్తిని తెచ్చిపెడుతుందనీ, అందువల్ల వారికి స్వదేశంలోనే తగిన ఉద్యోగాలు లభించేటట్లు చేయడానికై ప్రయత్నిస్తామనీ ప్రస్తుతం వారికి "అట్టి అవకాశాలు" లేకుండా ఉన్నాయనీ అన్నారు.

విజ్ఞాన శాస్త్రాభ్యాసానికి ఇంగ్లీషునే వాడాలి

వైజ్ఞానిక సాంకేతిక ప్రతిభల విషయంలో భారతీయ భాషలు అభివృద్ధి చెందే వరకూ వైజ్ఞానిక శాస్త్రాభ్యాసానికి ఇంగ్లీషునేవాడుతూ ఉండాలని కూడా శ్రీ చాగ్లా చెప్పారు.

పాలిటెక్నిక్ అధ్యాపకుల శిక్షణకు నాలుగు కేంద్రాలు

అంతకు ముందు శ్రీ చాగ్లా ఈ మండలి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ అధ్యాపక శిక్షణ కార్యక్రమాన్ని చాల ఎక్కువగా పెంచాలని అన్నారు.

అధ్యాపకుల కొరత మరీ తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో పాలిటెక్నిక్ అధ్యాపకుల శిక్షణ కేంద్రాలను నాలిగింటిని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని కూడా శ్రీ చాగ్లా సూచించారు

ప్రతిపాదనలోఉన్న ఇంజనీరింగ్ అధ్యాపక ఉద్యోగ కల్పనా కేంద్రం ఇంజనీరింగ్ కళాశాలల్లోని అధ్యాపకుల కొరతను తీర్చగలదని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

పరీక్షల విధానంలో మార్పులు అవసరం

సాంకేతిక సంస్థలలోని వృథా ఖర్చులను తగ్గించడానికై పరీక్షల విధానాన్ని పునః పరిశీలించి కొన్ని మార్పులను తీసుకొని రావడం అవసరమని అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో నూటికి 25 వంతులు, పాలిటెక్నిక్ సంస్థలలో నూటికి 50 వంతులు వృథా వ్యయం ఉన్నట్లు ఇటీవల ప్రణాళికా సంఘ పరిశీలనవల్ల తేలిందనీ అందువల్ల ఈ సమస్యలను గురించి ఈ సంస్థలూ విశ్వవిద్యాలయాలూ జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు

సాంకేతిక విద్య ప్రాధాన్యాన్ని గుర్తించి, ఉన్నత పాఠశాలల్లో శిక్షణ నివ్వవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ చాగ్లానొక్కి చెప్పారు.

జూనియర్ సాంకేతిక పాఠశాలల అభివృద్ధి

ఉన్నత మధ్యమ స్థాయి ఉద్యోగుల కంటే తక్కువ స్థాయి కార్మికుల శిక్షణను ఇంకా ఎక్కువ త్వరగా అభివృద్ధి చేయడం అవసరమనీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను రెండింటినీ అభివృద్ధి చేయడానికై కృషి జరగాలనీ, దీనికి గాను జూనియర్ సాంకేతిక పాఠశాలలను ఇంకా ఎక్కువగా ప్రారంభించాలనీ, వీటికోసం రాష్ట్రాలు కూడా ఎక్కువగానే కోరుతున్నాయనీ శ్రీ చాగ్లా తెలియజేశారు

వ్యవసాయ అభివృద్ధి మండలి సమావేశం

మూడు ముఖ్య నిర్ణయాలు చేస్తారట

ఢిల్లీ, డిసెంబరు 9—ఉన్నత వ్యవసాయ ఉత్పత్తిమండలి డిసెంబరు 12 వ తేదీ సమావేశంలో వ్యవసాయదారులకు ఎరువులు, ట్రాక్టర్లు, ఇనుము, ఉక్కు పరికరాలు సరఫరా విషయమై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటుందని తెలుస్తున్నది.

జాతీయ అభివృద్ధి సంఘం ఏర్పరచిన ఈ మండలి లోగడ మొదటి సమావేశంలో కార్యక్రమాన్ని రూపొందించుకున్నది. వచ్చే సమావేశంలో ముఖ్యంగా మూడు విషయాలు చర్చిస్తుంది. 1. ఎరువుల పంపకం. 2. ట్రాక్టర్ల దిగుమతి, పంపిణీ. 3. వ్యవసాయ పనులకు ఇనుము, ఉక్కు, సిమెంటు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఈ మండలి అధ్యక్షుడు వచ్చే సమావేశాలలో పాల్గొనవలసిందిగా భారీ పరిశ్రమలు. ఉక్కు గనుల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని ఆహ్వానించారు. అందరు మంత్రులకు సమావేశాలలో పాల్గొనవలసిందిగా ఈ మండలి కోరింది. 1963 సంవత్సరానికి అవసరమైన ట్రాక్టర్లు 9000 అని అంచనా వేశారు. మనకున్న ఉత్పత్తి 2200 మాత్రమే. మిగిలినవి దిగుమతి చేసుకోడానికి తగు ప్రయత్నం జరుగుతున్నది. 1964 లో 9500 ట్రాక్టర్లు కావాలని అంచనా వేశారు. రష్యానుండి తూర్పు యూరప్పునుండి దిగుమతి చేసుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొలంబో పథకం క్రింద జపాన్ నాగళ్లను దిగుమతి చేసుకుంటారు

1963—64 లో ఎరువులు 6.89 వేల టన్నులు. దిగుమతులతో సహా లభ్యమవుతున్నది. 473 వేల టన్నులు మాత్రమే. మూడేండ్లుగా ఎరువుల ఉత్పత్తి పెరుగుతూనే ఉన్నది. 1961—62 లో 36 వేల టన్నుల ఎరువు ఉత్పత్తి అయింది 1962—63 లో 177 వేల టన్నుల ఉత్పత్తి అయింది 1963—64 లో 225 వేల టన్నుల ఉత్పత్తి అంచనా వేయుటం జరిగింది.

ఎరువులను బ్రిటన్, అమెరికా, రష్యా, జపాన్, పశ్చిమయూరోపు దేశాలనుండి దిగుమతి చేసుకోవటానికి ఏర్పాటు జరుగుతున్నాయి. 1964 లో రూ. 30 కోట్ల విదేశీద్రవ్యం ఎరువుల దిగుమతికి కేటాయించబడ్డది. దాదాపు రెండుకోట్ల రూపాయలమేర జపాన్‌తో ఒప్పందం కుదిరింది.

సంపాదకునకు లేఖలు:

తెలుగు లిపి సంస్కరణ

అయ్యా,

తెలుగు లిపి సంస్కరణను గూర్చి కర్నూలు నుండి మల్లెలవారు 6 తేదీ "ఆంధ్రపత్రిక"లో వ్రాస్తూ అచ్చులలోని 'అ' అక్షరానికే మిగతా అచ్చుల గుణింతాలను ఇవ్వవచ్చునని సూచించినారు.

ఈ ప్రకారం వ్రాస్తే అక్షరం నెత్తిపైన గుణింతాల గుర్తులను పెట్టవలసి వస్తుంది. టైప్‌రైటర్, లైనోటైప్, అచ్చుయంత్రాల కూర్పులో ఇది కష్టసాధ్యమైన పని అవుతుంది.

గుణింతాలు గాని వత్తులుగాని అక్షరం ప్రక్కన వస్తేనే యాంత్రిక సౌలభ్యం లభిస్తుంది. అక్షర సంఖ్య తగ్గించడమే ఉద్దేశంగా పెట్టుకోకుండా సౌలభ్య దృష్టికూడా గమనించవలసి ఉంటుంది. ఇలా జరిగే మార్గాలను తెలిసినవారు సూచిస్తే అనుకూలం అవుతుంది.

ఇట్లు
విద్వాన్ కె. సుబ్బరామప్ప ఎం.ఏ.బి.ఇడి.,
తెలుగుభాషా శాఖాధ్యక్షుడు, మైసూరు విశ్వవిద్యాలయం.

విమాన ప్రమాదంలో 82 మంది మృతి

(1 వ పేజీ తరువాయి)

విమాన చోదకుడు పంపిన ఈ సందేశాన్ని డెలావేర్ రాష్ట్రంలోని "డోవర్ ఎయిర్ బేస్" కూడా అందుకొంది.

తుపానువల్ల, ఫిలడెల్ఫియాలో దిగేందుకు క్రిందివిమానాశ్రయాలనుండి ఉత్తరువుకోసం విమాన చోదకుడు విమానాన్ని కేవలం దిక్సూచి యంత్రాలు ఆధారంగా గాలిలోనే త్రిప్పుతూ నిలిపాడట. బాల్టిమోర్‌నుండి ఫిలడెల్ఫియాకు విమానం వెళ్లటానికి 20 నిముషాలకన్న ఎక్కువ కాలం పట్టదు. వాషింగ్టన్ ఫెడరల్ విమాన శాఖ సిబ్బంది పదిమంది నిపుణులతో సహా వెంటనే ప్రమాద ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు.

ఇంతవరకు ప్రయాణికుల విమాన యాత్రల్లో ఇలాంటి ఘోరప్రమాదాలలో ఇది పదవది.

శ్రీమతి మీనాక్షమ్మ మృతి

మద్రాసు, డిసెంబరు 9—ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మేనేజర్ శ్రీ ఎస్ వి. స్వామి తల్లి శ్రీమతి మీనాక్షమ్మ (వయస్సు 88) నుంగంబాకంలో కుమారుని యింట ఈ ఉదయం స్వర్గస్థురాలయినట్లు తెలుపుటకు విచారిస్తున్నాము.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 9—

వెండి 1 కిలోగ్రాము	రూ. 244—00
చిల్లర ధర 10 గ్రాములు	రూ. 2—50

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వానాకాల పంట	రూ. 69—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రెడీ	రూ. 164—00
1964 జనవరి వాయిదా	రూ. 162—50
(వామకం) ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రూ. 142—00
సేలం కమలము, హంసమార్కు 16-6 కిలోగ్రాముల డబ్బా	1 కి 26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా ఎస్. ఎస్.	రూ. 51—50
రాజా, ఆంగ్ల	రూ. 50—50
పెనగపేటు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రూ. 27—00

బొంబాయి

బొంబాయి, డిసెంబరు 9—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రూ. 241—75
ఆముదాలు	165—25
మార్చి 1964	167—50
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	369—00
" ఏప్రిల్	379—00
వేరుశనగ	218—50
జనవరి 1964	223—71
వేరుశనగ నూనె రెడీ	17—10
అవిశగింజలు మార్చి	35—90
	—
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	43—50
అవిశగింజలు రెడీ	37—50
అవిశనూనె రెడీ	15—30
ఆముదాలు రెడీ	32—25
వెగర్ విత్తనాలు రెడీ	—
జరిల్లా ప్రత్తి మార్చి	718—75

చిత్తూరుజిల్లాలో కొత్తగా 3 బస్సుమార్గాలమంజూరు

చిత్తూరు, డిసెంబరు 9—ప్రజల సౌకర్యార్థం చిత్తూరు జిల్లానుంచి యిటీవల 3 బస్సుమార్గాలను మంజూరు చేస్తూ ప్రాంతీయ రవాణా మండలి మంజూరు చేసింది. ప్రథమ మార్గం చిత్తూరునుంచి సేలంకు కుప్పం, కృష్ణగిరి మీదుగా మంజూరు చేశారు.

చిత్తూరునుంచి పెద్దమండెంకు కలికిరి, కలకడ, పీలేరు, రొంపిచెర్ల, పులిచెర్ల, కల్లూరుల మీదుగా వెళ్ళుతుంది.

మరొక బస్సు మార్గం పుత్తూరునుంచి రమ్మనపల్లి మీదుగా తిరుపతికి మంజూరు చేశారు (స వి)

మూడవసారి జపాన్ ప్రధానిగా ఇకేడా

టోక్యో, డిసెంబరు 9—జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా నేడు మూడవసారి ప్రధానిగా ఎన్నికఅయి మూడవదఫా తిరిగి మంత్రి వర్గాన్ని ప్రారంభించనున్నారు. ఉభయ సభలలోనూ ఇకేడా పక్షానికి సంఖ్యాబలం హెచ్చుగా కల్గింది

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

ఈ రైల్వే వాల్తేరు డివిజన్‌లో వాల్తేరు వందు 128 యూనిట్లు టైప్ II మరియు 74 యూనిట్లు టైప్ I రెండంతస్తుల క్వార్టర్లలో శానిటరీ ఫిట్టింగులు సప్లయిచేసి, ఇన్‌స్టలేషన్ చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డ్ టెండర్లు ఫారములలో ఆహ్వానించుచు టెండర్లు కోరబడుచున్నవి

ధరావతు సొమ్ము రు 3,000/—

టెండర్లు దిగువ తెల్పిన వారిచే వారి ఆఫీసులో 30—12—63 సా. 3 గం.ల వరకు తీసికొనబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఇవి ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు) సెట్టు 1కి రు. 5/—లు (వాపసు చేయబడదు) నగదున చెల్లించి 15—12—63 నుండి దిగువ తెల్పిన వారినుండి పొందవచ్చును:

టెండర్లు తెరుచు తేదీన టెండరు ఫారములు జారీచేయబడవు. ధరావతు సొమ్ము లేకుండ్ల పంపబడు ఏ టెండరుగాని నిరాకరింపబడవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్
(ఇంజనీరింగ్). వాల్తేరు.

With Challenge

ఉక్కు అలమార తక్కువ ఖరీదు అవుతుంది



నమూనాలు: 'మేజర్' • 'మైనర్' • 'మిడ్జెట్'
పైకి, క్రిందికి జరపదగిన అరలు, అతుకులేని నిర్మాణము, కిలుమునట్టని ఫినిష్.

ఛాలెంజ్ ఇంజనీరింగ్ వర్క్సు
ఆఫీసు: 29, ఆర్మీనియన్ వీధి, కలకత్తా-1 — ఫోన్: 33-2325
షోరూం: 26, బ్రబోర్న్ రోడ్డు, కలకత్తా-1 — ఫోన్: 22-8091
(బ్రాంచి — అలెప్పె (కేరళ)

పోల్ సెల్లింగ్ రిప్రెజెంటేటివ్
శ్రీ సి. కె. ఆర్. నాయర్,
"ఇంద్రాలయం", వడవనూర్ (కేరళ)
ఫోన్: 11, కొల్లంగోడ్.

మళ్ళీ చూడండి!

ఇది పురుషుల కొరకై అద్భుతమైన బట్టలకు గ్యారంటీ

రాజేష్
టెక్స్‌టైల్
మిల్స్ లిమిటెడ్
ఫర్గుసన్ రోడ్డు, బొంబాయి-13.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

సంపూర్ణ నిరాయుధీకరణకు మాస్కో రౌండ్‌టేబిల్ సమావేశం

ప్రాక్ పశ్చిమ దేశాలు సమష్టిగా నవసూత్ర ప్రణాళిక ఏర్పాటు

మాస్కో, డిసెంబరు 9—శాంతి సాధనకు మరొక చర్యగా సంపూర్ణ నిరాయుధీకరణ జరగాలనీ, అందుకు అనేక సూత్రాలను ఇక్కడ సమావేశమైన ప్రాక్‌పశ్చిమ ప్రతినిధులు ఏర్పాటు చేశారు.

"అణ్వస్త్రాలు పెరగకుండా తీసుకునే చర్యలు కొన్ని, వార్సారాజ్యాలు, నాటోదేశాలు ఒడంబడిక చేసుకోవటం, రష్యా ఇతర దేశాల సాంస్కృతిక, ఆర్థిక సహకారాన్ని పెంపొందించు కోవటం" ఇదీ ముఖ్యమైన చర్యలు. ఈ సమావేశాలలో సోవియట్ నాయకులు పశ్చిమ దేశాల కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర దేశాల నాయకులు పాల్గొన్నారు. గురువారం సమావేశాలు ప్రారంభమైనాయి. వీరు మొదటగా చర్చించిన అంశం నిరాయుధీకరణ. దీనిని ఫ్రాన్సు మాజీ మంత్రి జూల్స్‌మోష్ ప్రతిపాదించాడు.

శ్రీ జూల్‌మోష్ నేడొక పత్రికా సమావేశంలో, ప్రఖ్యాత సోవియట్ రచయిత శ్రీ ఇల్యాఎహ్రెన్‌బర్గ్ అధ్యక్షతన ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

"ఈ తీర్మానాన్ని కాలహరణం లేకుండా వెంటనే ఆమోదించవచ్చు. వెంటనే ఒడంబడిక సిద్ధం చేయవచ్చు. (1) మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒడంబడిక తర్వాత, భూగర్భ ప్రయోగాలను కూడా నిషేధించడం అవసరం.

(2) అణ్వస్త్రాలు కలదేశాలు తమ మిత్ర దేశాలకుగానీ, మరే దేశానికి గానీ అణ్వాయుధాలు సరఫరా చేయరాదు.

(3) అణ్వాయుధాలు లేని దేశాలు, ఉన్న దేశాలు ఇవ్వడం నిషేధించాలి.

(4) అణ్వస్త్రాలు లేని దేశాలలో ఆ ప్రాంతాలలో అణ్వాయుధాలులేనిదేశాలు ప్రయోగాలు జరుపమని హామీ ఇవ్వటం.

(5) అణుప్రయోగరహిత ప్రాంతాలు అంతర్జాతీయ ఆధీనంలో ఉండాలి.

(6) కొన్ని కొన్ని ప్రాంతాలలో సైనిక చర్యలు పనికిరావు. అక్కడ ఉన్న విదేశీ సైనికులు తొలగి పోవాలి. ఆ ప్రాంతీయులు అంతర్జాతీయ సంస్థ ఆధీనంలో ఉండవలె.

(7) కొన్ని కొన్ని ప్రాంతాలలో అకస్మాత్ దాడులు జరుగకుండా శాశ్వత పరిశీలకులను నియమించడం.

(8) అగ్రరాజ్యాలు సైన్య సవిభాకరణకూ అయ్యే ఖర్చును పరిమితం చేసుకోవడం కనీసం 1963 అఖరులో ఈ ఏర్పాటు జరగాలి.

(9) సైనిక సంపద తక్కువగా ఉన్నదేశాలు ఇరుగు పొరుగు దేశాలు నుండి సైనిక సహాయం పొందవచ్చును అదీ పరిహద్దు దేశాలు దురాక్రమణకు, పోరాటానికి వస్తే ఉపయోగించాలి అవి కేవలం సరిహద్దు రక్షణకే ఉపయోగపడాలి.

అఖిల భారత శిశు సంక్షేమం

బొంబాయి, డిసెంబరు 9—అఖిలభారత శిశుసంక్షేమ కార్యకర్తలు ఇక్కడ రెండు రోజుల సమావేశానంతరం దేశంలో శిశుసంక్షేమ చర్యలు, పథకాలపై కొన్ని నిర్ణయాలు చేశారు.

ప్రభుత్వ ప్రతినిధుల, ప్రభుత్వేతర ప్రతినిధులతో శిశుసంక్షేమ సంఘం ఒకటి స్థాపించాలని తీర్మానించారు తీర్మాన సారాంశం ఇది.

"ఆటవిక జాతులలో శిశుసంక్షేమ వసతులు లేవు. ఆ ప్రాంతాలలో ప్రభుత్వమే ఆశ్రమ పద్ధతి పాఠశాలలు స్థాపించడం మంచిది సాంఘిక సంక్షేమ కార్యక్రమం క్రింద శిశు సంక్షేమం నిమిత్తం డిగ్రీ తరగతులు ప్రారంభించాలి. ఇతరత్రా సంస్థలు అలాంటి తరగతులు ప్రారంభిస్తే ఆర్థిక సహాయం చేయాలి. రాష్ట్రాల స్థాయిలో సలహా సంఘాలు ఏర్పాటుచేసి, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యివ్వాలి.

ఈ సమావేశాలకు శ్రీమతి హనీఫుద్దీన్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సంఘ అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు

రాష్ట్రంలో గంధపు కొయ్యల దొంగరవాణా

విజయవాడలో రూ. 5 వేల సరుకు జప్తు: ముగ్గురి అరెస్టు

తిరుపతి, డిసెంబరు 9—విజయవాడకు గంధపుకొయ్యలు దొంగ రవాణా అవుతున్న సమాచారం తెలిసి రాష్ట్ర అటవీశాఖ డిప్యూటీ కన్సర్వేటర్ శ్రీ పి. వి. రమణ, తిరుపతిరేంజ్ ఆఫీసరు శ్రీ పి. రామకృష్ణారెడ్డి, బాకరాపేట రేంజి ఆఫీసరు శ్రీ పి. ఎస్. శంకరరెడ్డి తిరుపతి డిప్యూటీ రేంజర్ శ్రీ కె. చంద్రమౌళి, గంధపు కొయ్యలు దొంగరవాణా చేస్తున్న లారీని డిసెంబరు 3న పట్టుకొన్నారు. లారీలో రూ 5 వేలు మతింపుగల 525 కిలోగ్రాములు గంధపు కొయ్యలు పట్టుకొన్నారు. ఈ నేరాన్ని పట్టుకోవటంలో విజయవాడ ఫారెస్టు రేంజి ఆఫీసర్ శ్రీ వి. నటరాజస్వామి, స్థానిక పోలీసులు సహాయపడ్డారు.

ఈ సందర్భంలో అయ్యల నరసింహం (విజయవాడ), చంగంశెట్టి కృష్ణయ్య (చంద్రగిరి), పదిరి సుబ్బారెడ్డి (చంద్రగిరి),ని అరెస్టుచేసి విజయవాడ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరిచారు. ఈ నేరం డిసెంబరు 20న వాయిదా వేయటం జరిగింది.

భారత్ నిర్దోషిత్వం

(1 వ పేజీ తరువాయి)

హర్తిగా అబద్ధమని నిరాధారమైనవని పేర్కొన్నారు

అలాంటి దాడులు చేసే భారత సేనలను ప్రతిఘటించేందుకు తుపాకులు ఎంచిపెట్టుటు పుట్లు పత్రికా వార్తలు చెబుతున్నవి.

అకస్మిక దాడి ప్రమాదం

గెరిల్లా పోరాటానికి 4 వేల మందికి శిక్షణ యిస్తున్నందువల్ల పాకిస్తాన్‌నుండి ఆకస్మిక దాడిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తగిన సన్నాహాలు చేసిందా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు

ప్రధాని నెహ్రూ సమాధాన మిస్తూ, 4 వేలు లేదా 10 వేలు లేదా 20 వేల మంది గెరిల్లాలు అయినా ఎదుర్కోవడం సులభమని చెప్పారు

శ్రీ సపూర్‌సింగ్ శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నలు ప్రధాని సమాధానమిస్తూ, ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నదని పాక్ ప్రయత్నాలు ఎప్పటికి ఫలించేది ఖచ్చితంగా చెప్పజాలమని అన్నారు. అవి అణచివేసేందుకు చేరుకున్నట్లు ప్రభుత్వం పరిగణించడంలేదనీ, మన శాంతియుత పంథాను కొనసాగిస్తామనీ అన్నారు.

పాకిస్తాన్ అసత్య ప్రచారం విషయమై శ్రీ జస్వంత్ మెహతా ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ పాకిస్తాన్ ప్రచారంలో తప్పులను సరిదిద్దేందుకు ప్రభుత్వం మామూలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ప్రొఫెసర్ బార్గ్‌హూర్న్‌పై రష్యా చేసిన ఆరోపణలు

20 సంవత్సరాలనాటి విషయాలపై కూడా నేరాలు మోపారని వివరణ

న్యూయార్కు, డిసెంబరు 9—యేల్ విశ్వవిద్యాలయ అధ్యాపకుడు ప్రొఫెసర్ ఫ్రెడరిక్ బార్‌హూర్న్‌ను, గత మాసం మాస్కోలో అరెస్టుచేసినప్పుడు రష్యా రాకెట్ల సమాచారాలు సేకరించ ప్రయత్నించాడన్న నేరంతో పాటు నాలుగు నేరారోపణలను చేశారని నిన్న బార్గ్‌హూర్న్ ఇచట వెల్లడించారు.

మిగిలిన మూడు నేరారోపణలలో ఒకటి బార్‌హూర్న్ మాస్కోలో అమెరికన్ దౌత్యాలయంలో పనిచేస్తున్నరోజులలో రష్యాలో వేగుల చర్యలు జరిపారనేది. 1949 నుండి 1951 వరకూ రష్యా సైన్యంలోనుంచి పారిపోయిన సైనికులను సేకరించారలేనేది మూడవది. తర్వాత ఎన్నోసార్లు రష్యాలో పర్యటనలకు వచ్చి వేగుల కృషి సాగించారనేది నాల్గవ ఆరోపణ.

"ఈ ఆరోపణలలో కొన్ని 20 సంవత్సరాల వెనుకటి విషయాలకు కూడా సంబంధించినవై ఉన్నాయి" అని టెలివిజన్ గోష్ఠిలో బార్గ్‌హూర్న్ వివరించారు.

"రష్యన్‌లు చేసిన ఆరోపణలను బట్టి ఇటీవల నావేగుల చర్యలు మరింత అధికమయాయట.

నాకు రాకెట్ల విషయం ఏమీ తెలియదు. నాకు సైనిక వ్యవహారాలు అసలు తెలియవనీ ఆ విషయంలో నాకు ఎవరూ ఏ ఉత్తర్వులు ఇచ్చి ఉండలేదనీ రష్యన్‌లకు వివరించి చెప్పాను" అని బార్గ్‌హూర్న్ అన్నారు.

బార్‌హూర్న్‌ను రష్యనులు అరెస్టు చేసిన తర్వాత 16 రోజులవరకూ ఇతర ప్రపంచంతో ఆయనకేమీ సంబంధం లేకుండా ప్రత్యేక నిర్బంధంలో ఉంచారు. కే. శి. కెన్నెడీ ఈయన విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడం వలన కెన్నెడీ కోరికను పాటించి, బార్గ్‌హూర్న్‌ను విడుదల చేసినట్లు రష్యన్ ప్రభుత్వం ప్రకటించి ఉంది.

బెంగుళూరులో సైనికదళ ఉత్సవాలు

బెంగుళూరు, డిసెంబరు 9—సైనిక దళ ఉత్సవ వేడుకలు నిన్న ఇక్కడ సైనిక కేంద్రంలో ఘనంగా జరిగాయి. లెఫ్టినెంట్ జనరల్ కె. ఆర్. కచార్ వందన స్వీకారం చేశారు.

ఉద్యోగులు, సైనికాధికారులు సభలో ప్రసంగిస్తూ శ్రీ కచార్, నిరుడు సైనికులు గురుతరమైన బాధ్యత వహించారని, ఉన్నత ప్రమాణాలను అందుకో కలిగారనీ, ముందు ముందు అంతటి ఉత్సాహంతో పనిచేయగలరనే నమ్మకం తనకున్నదనీ అన్నారు.

నాగరికులకు
ప్రియమైన
టాయిలెట్ వస్తువులు
ప్రెశిడెంట్
వెజిటబుల్
హెయిర్ ఆయిల్,
టాల్కం & స్నో.
ఆకర్షణీయమైన
డిజైన్లు గల
1964 క్యాలెండర్లతో
లభిస్తున్నవి.
తయారు చేసినవారు:
శ్రీ రాథోడ్
ట్రేడింగ్ కంపెనీ,
మద్రాసు-1.

ఆసియా దేశాలతో భారత వ్యాపారం

అభివృద్ధి చెందుతుందని శ్రీ మనూభాయ్‌షా వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 8—ఇటీవల మనిలాలో జరిగిన ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక సహకార సంఘంలో చేసిన తీర్మానం ఫలితంగా భారతదేశానికీ ఆసియాదేశాలకూ మధ్యగల వ్యాపారం ఎక్కువ అవుతుందని భారత విదేశీ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్‌షా చెప్పారు.

మనిలా సమావేశానికి భారత ప్రతినిధి వర్గం నాయకుడుగా వెళ్లి శ్రీ షా నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

మనిలా సమావేశ తీర్మానం ఫలితంగా ఎగుమతుల కోటాలపై ఆంక్షలను తొలగించడం, సుంకాలను తగ్గించడం, సంయుక్త పరిశ్రమలను స్థాపించుకొనడం, ఒక ఆసియా అభివృద్ధి బ్యాంకును ఏర్పాటు చేసుకొనడం జరుగుతుందని అన్నారు.

భారత చరిత్రలో మధురమధురమైంది

బృందావన సందర్శనలో ప్రధాని నెహ్రూ ప్రశంస

బృందావనం, డిసెంబరు 9— "దేశంలో వర్ణతత్వాలు నశించి, నేటి వైజ్ఞానిక యుగానికి అనుగుణంగా మన నమ్మకాలను రూపొందించుకోవాల"ని ప్రధాని నెహ్రూ చెప్పారు.

ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "భారతదేశ చరిత్రలో మధుర ప్రత్యేక స్థానం వహించింది. మన కళా సంస్కృతులను తీర్చిదిద్దింది. రోజూ భగవద్గీత పఠించేవారి హృదయాలలో మనస్సులలో శ్రీ కృష్ణుడు కనిపిస్తాడు."

ప్రధాని నెహ్రూ ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆరోగ్యమంత్రి డా: సుశీలానయ్యర్‌తో సహా నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. వారికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథ్ దాస్ స్వాగతం చెప్పారు.

ప్రధాని ఇలా చెప్పారు: "మన దేశంలోని అనేకమతాలు, అనేకమతాల భిన్నత్వాన్నిచూపినా ఆ భిన్నత్వంలో ఏకత్వం ఉన్నది. ప్రజలు చరిత్రలోనుండి మంచి చెడ్డల్ని గ్రహించాలి. ఐకమత్యంలేకనే, ఎన్ని ధైర్యసాహసాలున్నా రాజపుత్రులు ఓడిపోవటం జరిగింది. చరిత్రను మరచిపోతే, అవే సంఘటనలు తిరిగి ప్రాప్తించవచ్చు.

"ప్రతి వ్యక్తి పురోగమించే అవకాశాలున్న సమాజం కావాలి. దాన్ని సాధించటానికి విద్య అవసరం. కనుక మూల మూల గ్రామాలకూ విద్యావ్యాప్తి జరగాలి. స్వతంత్రం తర్వాత దేశం ఆర్థిక, సామాజిక విప్లవాన్ని ఎదుర్కొంటున్నది. పారిశ్రామికంగాను, తదితర రంగాలలోనూ ఎంతో మార్పు వస్తున్నది. మన రైతులు కొత్త పద్ధతులను అవలంబిస్తే, ఇంతకు నాలుగింతల పంటను పండించవచ్చు.

ప్రధాని నెహ్రూ రామకృష్ణమఠంవారి సేవాశ్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

నాగా శాసనసభ ఎన్నికల కార్యక్రమం

ఢిల్లీ, డిసెంబరు 9—నాగా రాష్ట్రానికి మొట్టమొదటి శాసనసభ ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కార్యక్రమం నేడు ప్రకటించారు.

అభ్యర్థి పత్రాలు దాఖలు చేసేందుకు డిసెంబరు 16 ఆఖరు గడువు. 1964 జనవరి 10—22 మధ్య వేర్వేరు తేదీలలో పోలింగ్ జరుగుతుంది.

ఎన్నికలకోసం కోహిమా, మొకోచుంగ్ జిల్లాలను 40 నియోజకవర్గాలుగా విభజించారు.

పార్టీ అభ్యర్థులకు గుర్తులు కేటాయించే నిమిత్తం, కొత్తగా ఏర్పడిన నాగా రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీని ఎన్నికల సంఘం గుర్తించలేదు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 6 గుర్తుల నుండి అభ్యర్థులు వారికి ఇష్టమైన గుర్తును నిర్ణయించుకోవచ్చు.

ఉత్కృష్టమైనవి...

మీకు ప్రియమైనవి, ఘనమైన వాటికొరకు. అన్నిటికంటె విశిష్టమైనది — బాంబే వులన్ మిల్సువారి వున్ని—'కోల' గుర్తుకంది. అసమానమైన వెచ్చదనమునకు, అందమునకు, బాంబే వులన్ మిల్సువారి అల్లిక వున్ని లేక టెరిలీన్ మిశ్రమ వున్నివిగాని ఎన్నుకోండి. అందమైన 10 రంగులలో లభ్యమగును. కుంగు నిరోధకము. పక్కా రంగు, పుటుగునందు.

'TERYLENE' Polyester Fibre

ది బాంబే వులన్ మిల్సు ప్రైవేట్ లి.
20, హమామ్ వీధి, బొంబాయి-1

గతమంతా త్యాగమయం.... భవిష్యత్తు అనిశ్చితం

ఆమెకు 35 ఏళ్లు. 21వ ఏట తండ్రి వ్యాపారం దెబ్బతిని, అతడి ఆరోగ్యం చెడగానే ఉద్యోగం చేయడం మొదలుపెట్టింది. చిన్ని తమ్ముళ్లను చదివించడానికి డబ్బు చూడాలి. పెళ్లి చేసుకుంటే ఏ ఆధారములేని కుటుంబాన్ని విధిరాతకు వదలి వెళ్లిపోవాలి. అందుకనే ఆమె యింకా పనిచేస్తోంది—గతమంతా త్యాగమయమే. భవిష్యత్తు ఎలా వుంటుందో ఎవ్వరికీ తెలీదు.

పూర్వపు రోజుల్లో అవిభక్త కుటుంబం అందర్నీ ఆదుకునేది. కాని యీనాడు ఆ పద్ధతి విచ్ఛిన్నమవుతోంది. ప్రతి కుటుంబం స్వతంత్రంగా వుంటోంది. కుటుంబంలోని వారి శ్రేయస్సుకు కుటుంబమే డబ్బు చూడాలి. కనుకనే, కుటుంబరక్షణకు సక్రమమైన పొదుపు పథకం అత్యావసరమైంది. దీనికి జీవిత భీమా అన్ని విధాలా తగినది. మీరు జీవిత భీమా పట్టా తీసుకున్నారుగా:

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

విజయవాడప్రాంతంలో తిరిగి వరదల బీభత్సం

గూడూరు నెల్లూరులలో రాకపోకలకు అవరోధం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
విజయవాడ, డిసెంబరు 9—

విజయవాడ ప్రాంతంలో గత 3 రోజులుగా వర్షాలు చాలా తీవ్రంగా పడుతున్నందున పలు చోట్ల రస్తాలు కోసుకొనిపోయి, గండ్లు పడినవి. ఈ కారణంగా చాలవరకూ రోడ్డు రవాణా దెబ్బ తిన్నది. గూడూరు, నెల్లూరు పరిసరాల్లో కూడా చాలవరకు రోడ్డు రవాణా నిలిపివేయవలసి వచ్చింది.

కృష్ణా జిల్లా దక్షిణ తాలూకాలలో ఈ వరదల ప్రమాదం, నష్టాలు హెచ్చుగా కన్పిస్తున్నవి. కాండ్లేరుకు గండ్లుపడినందున మనుబోలు ప్రాంతంలో బస్సులను పూర్తిగా నిలిపివేయ వలసి వచ్చింది.

పంబలేరు వరదల వల్ల గూడూరు ప్రాంతంలో కూడా రస్తాలు పూర్తిగా దెబ్బతిన్నవి. పాములకాల్వకు హెచ్చుగా గండ్లు పడినందున తడ ప్రాంతంలో బస్సులకు అవరోధం కల్గింది. దాని ఫలితంగా మద్రాసు, నెల్లూరు మధ్య ప్రయాణం చేస్తున్న బస్సులన్నీ ఆగిపోయినవి. వెంకటగిరి గూడూరుల మధ్య కూడా బస్సు రవాణా పూర్తిగా నిలిచిపోయింది. వారేళ్లవాగు వరదల వల్ల చాలవరకూ రోడ్డు మునిగిపోయినవి. గూడూరు, రాపూరు మధ్య సైపురం నది వరదల వల్ల రస్తాలు దెబ్బతిన్నవి. ఇదే విధంగా దాదలకూరు, కలువాయిల మధ్య రవాణా పూర్తిగా నిలిపి వేశారు. కలువాయికి 10 మైళ్ల దూరములో ఉన్న మలుపు వంతెన వరదల్లో కొట్టుకొని పోయింది.

ఈ వరదల వల్ల నెల్లూరు జిల్లా ఉత్తర తాలూకాలలో ఏలాటి నష్టం సంభవించలేదు. నెల్లూరు, కడప, పొదిలి, ఒంగోలు మార్గాల మధ్య లారీ బస్సు రవాణా సాఫీగానే సాగుతూ ఉంది. కానీ తడనుంచీ టంగుటూరువరకూ గల తీరప్రాంతం పూర్తిగా దెబ్బతిన్నది. ఉత్తర తాలూకాలుగా ఉన్న పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలలో పొడిగా వర్షాలు పడుతున్నవి.

నెల్లూరు దక్షిణ తాలూకా లన్నింటిలోనూ 48 గంటల్లో 5½ అంగుళాల వర్షం పడింది.

సినీమా పరిశ్రమ

పన్నుల మదింపుపై సమాచార మంత్రి వివరణ

బొంబాయి, డిసెంబరు 8— 'ఫిలిమ్ పరిశ్రమాభివృద్ధికి వినోదపు పన్ను, ఆక్ట్రాయి పన్ను, అమ్మకం పన్నులు, ఇలాంటివి ఎక్కువ అవరోధంగా ఉన్నట్లయితే, ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, తగు ఏర్పాట్లు చేసుకోవటం అవసరం అని సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న ఫిలిమ్ నిర్మాతల సంఘం ఏర్పాటు చేసిన విందులో అన్నారు. వారు దేశంలో ప్రదర్శనశాలల లోపాన్ని గురించి రకరకాల పన్నుల గురించి ప్రస్తావించారు.

శ్రీ సిన్హా ఇలా అన్నారు: "ఫిలిమ్ నిర్మాణంపై ఎక్సయిజు పన్నుల విధింపు విషయంలో మద్రాసులో జూలై నెలలో చర్చ జరిగింది. అప్పటికి ఎక్సయిజు పన్నులవల్ల ఏర్పడే ఇబ్బందులను చర్చించటం సాధ్యంకాలేదు. పరిశ్రమలోనివారు, దాని మంచిచెడ్డలు విచారించాలని అప్పటికి నిర్ణయించాం. ఫిలిమ్ ఫెడరేషన్ ఆ విషయాలన్నీ పరిశీలిస్తున్నది.

"ఒక్కొక్క ప్రాంతంలో తయారు చేయవలసిన ప్రతుల విషయమై ఈ విచారణ జరిగింది. తక్కువ ఖర్చుతో తీసిన చిత్రాలకు, ఎక్కువ ఖర్చుతో తీసిన చిత్రాలకు ఒకే పన్ను ఉండటం న్యాయంకాదు.

"క్రిందటి జూలై సమావేశంలో ప్రదర్శనశాలల కొరత గురించీ ఆలోచించాం. కొందరు సభ్యులు ప్రభుత్వమే ప్రదర్శనశాలలు నిర్మించాలని సూచించారు. కానీ అది సాధ్యంకాదు. పురపాలక సంఘాలు, తదితర సంస్థలు ఆ బాధ్యత వహించవచ్చు. అలాచేసినట్టే నిర్మాణానికి రుణాలు లభిస్తాయి. సహకార పద్ధతిని నిర్మించ వీలవుతుంది.

"ప్రస్తుతం దేశరక్షణ విషయంలో విశేష శ్రద్ధతీసుకోవలసి ఉన్నది కనుక, ప్రదర్శనశాలల నిర్మాణం విషయం తలపెట్టటం మంచిది కాదు. కనుక ఉన్న ప్రదర్శనశాలలనే ఎక్కువగా ఉపయోగించే ఏర్పాటు చేయటం మంచిది.

"కొన్ని సంవత్సరాలుగా భారతీయ చిత్రాలు అనేక ఫిలిం ఉత్సవాలలో పాల్గొంటున్నాయి కాని, విశేషించి అభిమానం పొందటంలేదు. మన ఫిలిం పరిశ్రమకు ఎంతో అవకాశం ఉన్నది. ఉత్తమశ్రేణి చిత్రాలు నిర్మించటానికి ఎంతో అవకాశం ఉన్నది. అప్పుడే అంతర్జాతీయ రంగంలో మన ఫిలిములు నిలబడగలవు.

రేవు కార్మికుల కొట్లాట

కలకత్తా, డిసెంబరు 8—రేవు కార్మికుల సంఘాల మధ్య ఘర్షణలో, ఇరుపక్షాలవారు లాఠీలు, మందుగుండు సామగ్రి ఉపయోగించడంతో చాలమంది కార్మికులు, నలుగురు పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది. కార్మికులలో ఒక పక్షంవారు పోలీసులపై తిరగబడ్డారట. ఫలితంగా పదిమంది అరెస్టయినారు. అందులో అయిదుగురు గాయపడ్డ కార్మికులూ ఉన్నారు. గాయపడ్డ నలుగురు పోలీసులలో ఇద్దరిని పోలీసు ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ పి. వి. జి. రాజు పదవీస్వీకారం

ఆంధ్ర యూనివర్శిటీ ప్రోఛాన్స్‌లర్‌గా

(మనవిలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 7— ఇక్కడ సెనేటు సమావేశం నిన్న సాయంత్రం, తిరిగి ఆదివారం ఉదయం 9 గం. లకు సమావేశ మవడానికి వాయిదా పడింది.

ప్రోఛాన్స్‌లర్‌గా ఎన్నికయిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్నటి సభా కార్యక్రమాలను నిర్వహించారు.

యూనివర్శిటీలో జరుగుతున్న ఉద్యోగనియామకాలు, ఉద్యోగాభివృద్ధి, ఉద్యోగ నియామకాలలో జరుగుతున్నట్లు ఆరోపింపబడే అవకతవకలను గురించి శ్రీ పి. సుందరయ్య ప్రశ్నావళి వుంది. కారణాలు చెప్పకుండానే తన ప్రశ్నలు కొన్నిపూర్తిగాను, కొని కొన్ని అక్కడక్కడ త్రోసివేయబడినవని శ్రీ సుందరయ్య ఫిర్యాదు చేశారు. యూనివర్శిటీ కోడ్‌చాప్టర్ 6 లోని 17వ సెక్షను ప్రకారం ఆ ప్రశ్నలు నిరాకరింపబడ్డాయని వైస్ చాన్స్‌లర్ వక్కాణించారు. దీనితో శ్రీ సుందరయ్య తృప్తి పడలేదు. అంతట శ్రీ పి. వి. జి. రాజు సమాధానమిస్తూ యుక్త ముందు ప్రశ్నావళిని నిరాకరించే సందర్భాలలో ఏ కారణంచేత ఆ ప్రశ్నలు నిరాకరింపబడుతున్నాయో ఆ కారణాలుకూడా చెప్పవలెనని పి. వి. జి. రాజు నిర్ణయించారు.

సెనేటు సభను చాలించే సమయంలో ఆనాడే నిర్ణయింపబడవలసిన అంశమొకటి శ్రీ కె. సర్వేశ్వరశాస్త్రి సభ ముందుకు తెచ్చారు.

రానున్న కాన్వొకేషన్ సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీకిని, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కును 'డాక్టర్ ఆఫ్ లెటర్సు' గౌరవ బిరుదులను ప్రదానం చేయాలనే ప్రతిపాదన అంతా ఆమోదింపబడింది.

ఇంతపూర్వం విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును యూనివర్శిటీ ప్రోచాన్స్‌లర్‌గా, వైస్ చాన్స్‌లర్ డాక్టరు ఎ. ఎల్. నారాయణ గౌరవించారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును ప్రోచాన్స్‌లర్‌గా నియమించినందుకు చాన్స్‌లర్‌ను అభినందించే శ్రీ కె. సర్వేశ్వరశాస్త్రి ప్రతిపాదిత తీర్మానం సమావేశం ఆమోదించింది. ప్రోఛాన్స్‌లర్‌గా నియమితులయినందుకు శ్రీ పి. వి. జి. రాజును శ్రీ లక్కరాజు సుబ్బారావు అభినందించారు.

యూనివర్శిటీ పరిపాలనలో వచ్చే లోపాలను సవరించేందుకు ప్రోచాన్స్‌లర్ యత్నించ కలరని శ్రీ పి. సుదయ్య తన ఆశాభావాన్ని ప్రకటించారు.

అనుబంధ కళాశాలలకు శ్రీ పి. వి. జి. రాజు కృషి ఫలితంగా, సాయం లభించి వాటివాటి సమస్యలు పరిష్కరింప బడగలవని రెవరెండ్ ఫాదర్ అన్నారు.

ప్రోచాన్స్‌లర్‌గా విద్యామంత్రి వుండడం మేలని తన్ను, చాన్స్‌లర్ నియమించి ఉండవచ్చునని శ్రీ పి. వి. జి. రాజు సమాధానం చెప్పారు. ఈ పనివల్ల యూనివర్శిటీ విద్యావ్యాప్తికి అవకాశం కలుగ గలదనీ ప్రభుత్వం, యూనివర్శిటీ అత్యంత సన్నిహిత సహకారంతో పనిచేసే అవకాశం వుండగలదని కూడా ఆయన భావించి ఉండవచ్చునన్నారు.

యూనివర్శిటీవిద్య ప్రభుత్వం యూనివర్శిటీ ఈ రెంటికీ కూడ సమాన బాధ్యత కలదని శ్రీ పి. వి. జి. రాజు వచించారు.

ప్రభుత్వంకాని, సెనేటు సభ్యులుకాని, యూనివర్శిటీకాని తనకుతానై ఏకాకిగా మనలేదని, భవిష్యత్తులో విద్యావిషయకంగా గొప్ప విప్లవం రానున్నదనీ శ్రీ పి. వి. జి. రాజు వక్కాణించారు.

విజయవాడలో నీటి సప్లయికిరు. 50లక్షలు

జీవిత భీమా కార్పొరేషన్ మంజూరు

విజయవాడ, డిసెంబరు 8—విజయవాడలో మంచినీటి సప్లయికి, మురుగునీటి పారుదలకు జీవితభీమా కార్పొరేషన్ రు. 50 లక్షలు మంజూరు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎం. ఏ. ఆలీ ఇటీవల తెలియజేశారు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ఇండియా ఈ మొత్తాన్ని మునిసిపాలిటీకి మంజూరుచేసినట్లుగా, కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్‌కు తెలియచేసినట్లు నేడిచ్చట మునిసిపల్ కమిషనర్ ఎరుకపరిచారు.

విజయవాడలో హెడ్‌వాటర్‌వర్క్సువద్ద పని ప్రారంభమై చురుకుగా కొనసాగుతున్నదని కమిషనర్ తెలియజేశారు.

ట్రాన్స్కీ ప్రధానిగా వెర్వోర్డ్ అనుకూలుని ఎన్నిక

ఉంతా, ట్రాన్స్కీ, డిసెంబరు 7—దక్షిణాఫ్రికా లోని మొదటి "బంటూస్తాన్" మొదటి ప్రధానిగా దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని బలపరచే ఆఫ్రికా కొండజాతి నాయకుడు శ్రీ కైజర్ మాతంజిమా ఎన్నికయారు. జాతి విచక్షణ వ్యతిరేకి శ్రీ విక్టర్ పోటో ఓడిపోయారు. ఇద్దరికీ మధ్య అయిదు వోట్లు తేడా వచ్చాయి.

రాష్ట్రంలో బంజరు భూముల పంపిణీ

ఇతర రాష్ట్రాల సైనికులకు వీలుకాదని కేంద్రానికి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 7—సైన్యంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలవారికి బంజరు భూములను కేటాయించడం సాధ్యం కాదని కేంద్రానికి తెలియజేసినట్లు రాష్ట్ర శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

శ్రీ కె. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ నుండి సైన్యంలో చేరిన వారికి మాత్రమే భూములను కేటాయించగలమని కేంద్రానికి స్పష్టం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలకు చెందిన సైనికులకు బంజరు భూములను కేటాయించాలని కేంద్రం చేసిన సూచనకు సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం పై అభిప్రాయాన్ని అందజేసిందని, ఆంధ్రప్రదేశ్‌నుండి సైన్యంలో పనిచేస్తున్నవారికి భూములను అప్పుడే కేటాయించడం కూడా జరిగిందని రెవిన్యూ మంత్రి పేర్కొన్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానమిస్తూ భూములను లేని వారికి బంజరు భూముల పంపిణీ విషయంలో తెలంగాణా ప్రాంతీయ కమిటీ కొన్ని సిఫార్సులను చేసిందనీ, ఈ సిఫార్సుల మేరకు కలెక్టర్లకు ఉత్తర్వులను పంపాలని రెవిన్యూ బోర్డును ఆదేశించామని రెవిన్యూ మంత్రి అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అన్ని ఇప్పుడున్న నిబంధనలకు అనుగుణంగా ఉన్నవని పేర్కొన్నారు.

ఖైరాన్ భూముల శాతాన్ని పదినుండి 5 శాతానికి తగ్గించాలన్న తెలంగాణా ప్రాంతీయ కమిటీ సిఫార్సులను తిరస్కరించామని రెవిన్యూ మంత్రి తెలియజేశారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: ప్రభుత్వానికి, తెలంగాణా ప్రాంతీయ కమిటీకి మధ్య విభేదాలు పొడచూపినప్పుడు వివాదాస్పద విషయాన్ని ప్రెసిడెంటు ప్రకటన మేరకు గవర్నరుకు సమర్పించవలసి ఉన్నది. ఈ సందర్భంలో గవర్నరుకు దీనిని ప్రభుత్వం నివేదించినదా?

మంత్రి: గవర్నరుకు నివేదించడం లేదు. నిబంధనలలో ఇది ఉన్నచో తప్పక గవర్నరుకు నివేదిస్తాము.

హరిజనులకు, భూములులేని వ్యవసాయ కూలీలకు బంజరు భూముల పంపిణీ నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యంత్రాంగాన్ని ప్రభుత్వం రద్దుచేసిందని, భూముల పంపిణీ లక్ష్యం చాలవరకు నెరవేరినందున ఈపనిచేశామని రెవిన్యూ మంత్రి వివరించారు. గతజూలై 15 నాటికి రాష్ట్రంలో 10,61,832 ఎకరాల భూమిని రెండు సంవత్సరాలలోనే పంచిపెట్టడం జరిగిందని, ఇపుటికి 7.80 లక్షల ఎకరాల భూమి పంచిపెట్టవలసి ఉన్నదని మంత్రి అన్నారు. ఉన్న బంజరు భూములన్నిటిని సైనికులకు రిజర్వుచేసి ఉన్నందున బంజరు భూముల పంపిణీని నిలిపివేయాలని ఉత్తర్వులు చేసినట్లు తెలియజేశారు.

పారిశ్రామికఆరోగ్యకేంద్రాలు

మారుమూల ప్రాంతాలలోని గ్రామాలలో కూడా ప్రాథమిక వైద్య కేంద్రాలను స్థాపించడమే ప్రభుత్వ విధానమని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ జి. సి. వెంకన్న ప్రశ్నకు సమాధానంగా ప్లానింగ్ పంచాయితీరాజ శాఖలమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తెలియజేశారు.

యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్‌సభ్యుడు శ్రీ సి. బాలిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ హైవేస్ శాఖకు చెందిన చెట్లను విచక్షణ లేకుండా నరికివేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని గృహనిర్మాణ, వార్తా సంబంధాల మంత్రి శ్రీ మీర్ అహమ్మదాలీఖాన్ అన్నారు. ప్రతి తాలూకాకు ఒక జూనియర్ ఇంజనీర్ లేదా సూపర్‌వైజర్ మాత్రమే ఉన్నందున రోడ్లమీద మైళ్ల పొడువునా ఉన్న చెట్లను నరికివేయకుండా అరికట్టడం సాధ్యం కాలేదని అన్నారు. పోలీసులకు నివేదించడం తప్ప చెట్లను నరికివేసే వారిపై తీవ్రచర్యలు తీసుకునే అధికారం హైవేస్ శాఖకు లేదన్నారు. హైవేస్ శాఖకు పరిమితంగా ఉన్న అధికారాలను వినియోగించి చెట్లను నరికివేయకుండాజాగ్రత్త పడుతున్నామని అన్నారు. భవిష్యత్తులో ఇట్టి కుంటే తీవ్రచర్యలు తీసుకోగలమని హామీ యిచ్చారు.

శ్రీ పోతుల సుబ్బయ్య (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానమిస్తూ మాజిస్ట్రేట్ రోడ్లలో ముఖ్యమైన వాటిని తన అజమాయిషీ క్రిందకు ప్రభుత్వం తీసుకునే ప్రతిపాదన కలదని పాతపట్నం తాలూకాలోని కొన్నిరోడ్లు ప్రభుత్వం స్వీకరించ దలచిన వానిలో కలవని మంత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికలో రోడ్లకు కేటాయింపు

తృతీయ ప్రణాళిక కాలంలో రోడ్ల అభివృద్ధి నిమిత్తం కేటాయించిన మొత్తం ద్వితీయ ప్రణాళికా కాలంలో మిగిలి పోయిన పథకాలను అమలు జరుపడానికి కూడా సరిపోదని శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ మీర్ అహ్మదాలీఖాన్ అంగీకరించారు. తక్కువ మొత్తం కేటాయించినందున తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో పెద్దరోడ్లకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అదనంగా ఒక మైలు పొడుపు రోడ్డును కూడా నిర్మించడం సాధ్యంకాదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తదితర సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఐ. ఎల్. టి. డి. కంపెనీకి చెందిన ఆరు డిపోలు మూసివేశారనీ, దీనివల్ల ఆరువేలమంది పనివారి తీసివేయడం జరుగగలదని తమకు సమాచారం అందినట్లు కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తెలియజేశారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ మరి ఎనిమిది డిపోలలో కూడా కార్మికుల తగ్గించి వేయాలని ఆలోచిస్తున్నదని, కార్మికుల ప్రతినిధులు, యాజమాన్యుల మధ్య సంప్రదింపులు జరిపిన పిమ్మట పారిశ్రామిక ట్రిబ్యునల్ నిర్ణయానికి ఈ సమస్యను నివేదించారని కార్మిక మంత్రి వివరించారు.

గూఢచార నేరంపై ఇద్దరు రాజస్తానీల అరెస్టు

త్వరలో పెద్ద ముఠాచర్య ఒకటి బయటపడే సూచనలు

జైపూర్, డిసెంబరు 9—

పాకిస్తాన్‌కు గూఢచారులుగా పనిచేస్తుండినారనే నేరంపై ఇద్దరు వ్యక్తులను నిన్న రాజస్థాన్ పోలీసులు నిర్బంధించారు.

సాధూసింగ్, మహేంద్రసింగ్ అనే పేర్లు గల వీరిద్దరూ గంగానగర్ జిల్లాకు చెందిన వ్యక్తులు. రాజస్థాన్ పశ్చిమ దిశన గల భారత పాకిస్తాన్ సరిహద్దులమీదుగా అక్రమవ్యాపారం కొనసాగించే వ్యాపారులుగానూ, గూఢచారులుగానూ వీరు పేరుకెక్కి ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం వీరిని భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసి, వీరిపై గూఢచార అక్రమ వ్యాపార నేరాలను ఆరోపించడం జరిగింది.

ఈ విషయంలో ఇంకా కొందరు వ్యక్తులను అరెస్టు చేయడం జరుగుతుందనీ, దానితో భారతదేశంలో గూఢచార నేరాల చరిత్రలో అత్యంత ఆసక్తిదాయకమైన నేరాల కోవకు చెందిన ఒక నేరాన్ని కనిపెట్టవచ్చునని పోలీసు అధికారులు ఆశిస్తున్నారనీ తెలిసింది.

ఈ రెండు అరెస్టులూ, ఇంకా ఒకటి రెండు రోజులలో జరుగనున్న మరికొన్ని అరెస్టులూ ప్రపంచంలో భారతదేశ భద్రతపై ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరి దృష్టినీ ఆకర్షిస్తాయని తెలుస్తోంది.

రాజస్థాన్ అంతరంగిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాదియా వచ్చేవారం తమ అంతరంగికశాఖ ఉపమంత్రి శ్రీ నిరంజన్‌నాథ్ ఆచార్యను వెంటబెట్టుకొని రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి అక్కడ పాకిస్తాన్ సరిహద్దుమీదుగాకొందరు దేశద్రోహులు కొనసాగించే గూఢచార చర్యలనూ, అక్రమ వ్యాపార సమస్యనూ పరిశీలిస్తారు.

చైనాతో యుద్ధంలో అంధులైన సైనికులు

నెలకు రూ 75 ఉచితవేతనం ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, డిసెంబరు 9—భారత ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణను ఎదిరించే పోరాటంలో అంధులైన మాజీ సైనికులకు డెహ్రాడూన్‌లో అంధులైన వయోజనుల శిక్షణా కేంద్రంలో శిక్షణ నిచ్చినంత కాలం నెలకు రూ 75 వంతున ఉచిత వేతనం ఇవ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. ప్రస్తుతానికి ఈ ఉపకార వేతనాన్ని ఒక సంవత్సరం వరకు ఇవ్వాలని నిశ్చయించి ఉన్నారు.

డెహ్రాడూన్ లోని వయోజన అంధుల శిక్షణా కేంద్రంలో ప్రస్తుతం అంధులకు గుడ్డలనేత, పేము వెదురు కర్రలతో అల్లికం, చాపల అల్లడం, ప్లాస్టిక్ వస్తువులను పోతపోయడం, వడ్రంగం, కొవ్వువత్తుల తయారీ, సైకిళ్ల మరమత్తు, టైప్‌రైటింగ్ మొదలైన వివిధ కళాకౌశలాల్లో శిక్షణ నిస్తున్నారు. వృత్తినిబట్టి ఇక్కడ మూడు నెలలు మొదలు రెండేండ్ల వరకూ శిక్షణ యివ్వడం జరుగుతుంది. ఇక్కడ శిక్షణపొందే ప్రతి ఒక్కరూ "భారతీ బ్రాయిల్లీ" (అంధుల అక్షర సమామ్నాయం) నేర్చుకొని దాన్ని హిందీ భాషకుగాని లేక ఏదో ఒక ప్రాంతీయ భాషకుగాని ఏవిధంగా అనువర్తింపచేసుకోవాలో తెలుసుకుంటారు.

ఈ డెహ్రాడూన్ శిక్షణా కేంద్రంలో మాజీ సైనికులకు ప్రాధాన్యమిచ్చి చేర్చుకుంటారు. వారి విషయంలో వయోపరిమితిని 50 ఏండ్లకు సడలించడం జరిగింది. ఈ కేంద్రంలో భోజనం, వసతి, శిక్షణ, పడక, దుస్తులు, తదితర సదుపాయాలన్నీ ఉచితం.

ఆంధ్రవిశ్వవిద్యాలయ డాక్టరేట్ బిరుదు

శ్రీమతిఇందిరాగాంధీ, శ్రీమతి దుర్గాబాయ్‌లకు సన్మానం

వాల్తేరు, డిసెంబరు 8— ఆంధ్ర విశ్వవిద్యాలయం నిన్న స్నాతకోత్సవ సభలో శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్, శ్రీమతి ఇందిరా గాంధిలకు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' గౌరవ బిరుదు ప్రదానం చేసింది.

విశ్వవిద్యాలయ ఆంగ్లోపన్యాసకుడు ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, శ్రీమతి ఇందిరా గాంధీని అధ్యక్షునికి పరిచయం చేస్తూ ఇలా అన్నారు: "మన జాతీయ జీవన వికాసానికి శ్రీమతి ఇందిరా గాంధిచేసిన కృషి ప్రశంసనీయము. ఇరవై సంవత్సరాలుగా ఆమె కాంగ్రెసు సభ్యురాలు. పది సంవత్సరాలు కాంగ్రెసు కార్యవర్గంలో పనిచేశారు. 1959లో కాంగ్రెసు అధ్యక్ష పదవిని అలంకరించారు. ఒకే కుటుంబంవారు ముగ్గురు, మూడు తరాల వారు కాంగ్రెసు అధ్యక్షస్థానం వహించిన గౌరవం నెహ్రూ కుటుంబానికి దక్కింది. కొంత కాలంగా కాంగ్రెసు అధిష్టానవర్గంలో పనిచేస్తున్నారు. అనేక సంఘాలతో వారికి ప్రత్యక్ష సంబంధం ఉన్నది. వారు మహిళాభ్యుదయానికి, బాల బాలికల అభ్యుదయానికి చేసిన కృషి అంతర్జాతీయ ప్రశంసలందుకొన్నది 1953లో అమెరికా బహుమతి అందుకొక నిదర్శనం. ఆమె సమితిసాంస్కృతికశాఖకు భారత ప్రతినిధిగా వెళ్లి కార్యవర్గంలో ఎన్నికైనారు.

"శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ భారత మహిళా లోకానికంతటకు తెలుసు. ఉప్పు సత్యాగ్రహం నాటినుండి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. బాలికల విద్య, మహిళా విద్య సంఘాల అధ్యక్షురాలుగా తన ఆదర్శాలను అమలు పరుస్తున్నారు.

కేన్సర్ వ్యాధి పుట్టుక, పెరుగుదల

జర్మనీ నిపుణుల కొత్త సిద్ధాంతం

మెయిన్స్ (డాడ్), డిసెంబరు 9— కేన్సర్ పుట్టుక వ్యాప్తి గురించి ఇంత వరకూ వున్న అభిప్రాయాలు సరికావని జర్మన్ నిపుణులు పరిశోధనద్వారా తేల్చారు. కేన్సర్ కణాల అభివృద్ధి సూత్రాలను కనుగొన్నారు. ఎంతకాలంగా వ్యాధి వున్నదీ తెలుసుకొనే పద్ధతిని సూచించారు. దీనివల్ల వ్యాధి నిర్ణయం, చికిత్స భవిష్యత్ పరిశోధనలకు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి.

కేన్సర్ వ్యాధి పెరుగుదలను గురించి పూర్వం నుంచి వున్న అభిప్రాయాలను ఇప్పుడు మార్పు కోవలసివుంది. వ్యాధి కలదని ఎక్స్‌రేల ద్వారా తెలుసుకున్నప్పటికీ, ముందుగానే వ్యాధిని కనిపెట్టినట్టుకాదు. అప్పటికే అది మూడు వంతులు పెరిగి ఉంటుంది. రోగిని రోగ కణాలు చుట్టుముట్టి ఉంటాయి. ఇవి అతి సూక్ష్మంగా వుంటవి. కనుక డాక్టర్లు కనుగొనలేరు. మెయిన్స్‌లో జరిగిన జర్మనీ కేన్సర్ వ్యాధి నిపుణుల సభలో పశ్చిమ బెర్లిన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు నిపుణులు—డాక్టర్ ఇ. క్రోకోవిస్కీ, డాక్టర్ ఇ. డబ్ల్యు. గెర్స్‌టెన్‌బర్గ్ అనేవారు పెక్కేండ్ల పరిశోధనల తర్వాత ఈ విషయాన్ని బయటపెట్టారు.

కేన్సర్ వాపు పెరుగుదలకు "రెట్టింపు కాలం" అనే మాటలు వీరు ప్రవేశపెట్టారు. అంతర్గతంగా వ్యాధి పెరుగుదలకు సంబంధించిన కొత్త అంశాలకు ఈ మాట వర్తిస్తుంది. ఒక శతాబ్దం కిందట రుడాల్ఫ్‌విర్ఛో అనే ఆయన కనిపెట్టిన దానినిబట్టి కేన్సర్ వాపు లోలోపల ఆరంభమవుతుందని, ఆ తర్వాత వాటి కణాలు విపరీతంగా పెరిగిపోతాయని మాత్రమే తెలుసు కాని ఈ పెరుగుదల పద్ధతి, సూత్రాలు ఇంత వరకు తెలియదు. ఇప్పుడు క్రోకోవిస్కీ, గెర్స్‌టన్‌బర్గ్‌లు పెక్కు రకాల దర్యాప్తులు, పరిశోధనలు జరిపి, అంకెల ఆధారంతో ఈ విషయాన్ని కనుగొన్నారు.

వారు కనుగొన్న సూత్రం ఇది. కేన్సర్ కణం ఏదో ఒక దశలో రెండుగా చీలుతుంది. ఆ రెండూ చీలి నాలుగు, ఆ నాలుగూ చీలి ఎనిమిది వరుసగా రెట్టు పద్ధతిని పెరిగి పోతాయి. అందువల్ల రెండు కణాల పుట్టుకకు మధ్య వుండే వ్యవధి సమానమనే నిర్ణయానికి వీరు వచ్చారు. వెయ్యి కేన్సర్ కణాలు రెట్టింపు కావడానికి 60 రోజుల వ్యవధి అవసరమైతే, అవి మరి రెట్టింపు కావడానికి కూడా వ్యవధి 60 రోజులుగా వుండి. ఈ విధంగా రెట్టింపు వ్యవధి పద్ధతిని కేన్సర్ కణుపు నిర్ణీతమైన ఆకారాన్ని ఎప్పటికి పొందినదీ లెక్కగట్టడానికి వీలవుతున్నది.

ఈ రెట్టింపు వ్యవధుల సూత్రాన్ని గతంలోకి వర్తింపజేస్తే, అసలు వ్యాధి ఎప్పుడు ప్రారంభమయినదీ లెక్కవేయవచ్చు. ఉదాహరణకు, ఊపిరితిత్తులలో ఒక సెంటిమీటరుగా, తొలి పర్యాయం కానవచ్చే వాపు ఇంతకు ముందు ముప్పై దఫాలు రెట్టింపుల పద్ధతిని పెరిగి వుంటుంది. అంటే క్లినికల్ దశలో వ్యవధికి పూర్వం మూడు రెట్ల వ్యవధిలో ఆ వ్యాధి పెరిగిందన్నమాట. అది కాక కేన్సర్ వ్యాధిలో ఒక్కొక్కరకం పెరుగుదలకు ఒక్కొక్కరకం వ్యవధి (30 నుంచి 200 రోజులు) కలదని కూడా ఈ నిపుణులు కనుగొన్నారు. అంటే పొట్టలోను, పేగుల్లోను లివరులోను వచ్చే వ్యాధి దాని లక్షణాలకు తగినట్టు నిర్ణీతమైన పద్ధతులలో పెరుగుతుందన్నమాట.

ఈ డాక్టర్లు ఇద్దరి పరిశోధనల వల్ల కేన్సర్ వ్యాధి చికిత్సకు కొత్త అవకాశాలు లభించాయి. ఉదాహరణకు తెలియకుండా పెరుగుతున్న వ్యాధిని, తెలిసేటట్టు పెరుగుతున్న వ్యాధిని ఇకనుంచి సులభంగా కనుగొనవచ్చు. ఉదాహరణకు ఒక రకం వాపు రెట్టింపు కావడానికి పట్టే వ్యవధి ఆ రకం కేన్సర్ వ్యాధికి సరిపోనప్పుడు అసలు అది కేన్సర్ కాదని డాక్టర్లు సులభంగా ఒక నిర్ణయానికి రావచ్చు. అంతేకాదు కేన్సర్ పెరిగే రీతిని కూడా స్పష్టంగా అంచనా వేయవచ్చు. అలాగే ఆపరేషనులు జరిగిన తర్వాత కేన్సర్ వాపుల పెరుగుదలను తెలుసుకొని అరికట్టవచ్చు. ఇలాంటి వాపులు హఠాత్తుగా వాటంతట అవి పుట్టవని పూర్వం నుంచి వున్న వూహ తప్పని, పరిశీలనమీద తెలియ వచ్చేటప్పటికే అవి లోలోపల పెరుగుతూ ఉండవచ్చునని కూడా ఈ డాక్టర్లు ఇద్దరూ తెలుసుకున్నారు. కనుకఆపరేషన్ అనంతరం "రెట్టింపు వ్యవధి" హద్దు దాటిపోతే వ్యాధి కణాలు ఏవీ కనిపించకుండా ఉంటే రోగికి పూర్తిగా నయమైనట్లు భావించవచ్చు.

మెయిన్స్‌లో జరిగిన కేన్సర్ నిపుణుల సభలో ఒక విషయం స్పష్టంగా కానవచ్చింది. అది ఏమంటే—కేన్సర్ వ్యాధిని గురించి ఇప్పుడు కొత్తగా తెలియవచ్చిన సంగతుల వల్ల భవిష్యత్తులో కేన్సర్ వ్యాధి పుట్టుక, ఆరంభ దశలను గురించి ఇంకా ఎక్కువ పరిశోధనలు జరగవలసి వున్నాయి. (యు. పి. ఎస్.)

పాక్ విమానాలచే భారత ఆకాశ హద్దుల అతిక్రమణ

అగర్తాల, డిసెంబరు 9—పాకిస్తాన్ విమానాలు రెండుదఫాలు భారత ఆకాశ హద్దులను అతిక్రమించినట్లు నిన్న త్రిపుర ప్రభుత్వానికి వార్తలు అందినవి.

తూర్పు పాకిస్తాన్‌లోని కొమిల్లా జిల్లాలో మైనమతి ప్రాంతంనుండి బయలుదేరిన పాకిస్తాన్ విమానాలు త్రిపురా సరిహద్దును అతిక్రమించి సోనామూరా సబ్ డివిజన్‌లోని ధన్‌పురం ఆకాశంలో ప్రవేశించినట్లు ఆ వార్తలు పేర్కొన్నవి.

రేడియో

(బుధవారం, డిసెంబర్ు 11)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1—50;
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1—30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: కృష్ణ కర్ణామృతగానం, 6—55 సూక్తిముక్తావళి: ఋగ్వేద సూక్తులు, 7—00 తె. వా., 7—15 గాత్ర సంగీతం, 7—45 వై. సత్యనారాయణ సితార్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, తెలియలేరురామా—ధేనుక (ఆది) త్యాగరాజ, పరమాత్ముడు—వాగధీశ్వరి (ఆది) త్యాగరాజ, ఏమనెనో—ముఖారి (ఆది) సుబ్బరాయశాస్త్రి, శ్రీ మహాగణపతిం—గౌళ (ఆది) శ్రీనివాస అయ్యంగార్, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు నక్షత్రములు: రాత్రిపూట ఆకాశ వీక్షణ, ప్రసంగం ఏనుగంటి వేంకటరావు మేము చదువుకున్న రోజులు: బాయి పోలు సుబ్బారావుతో పరిచయం, నేటి పరిస్థితి, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమం, 1—30 వై. సత్యనారాయణ: సితార్, 1—40 హిం. వా, 1—50 తె. వా., 2—10 ఆం. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 కన్నడ (కోలాటం), 7—00 తె. వా., 7—15 జవాన్, ప్రధాన్, నవభారత్ కే సంపు టక్ పర్యాక్ ఫ్లైస్ (ప్రసంగం (హిందీ), శిరాంకన్ను, 8—00 మూడు పుష్పములు నాటిక రచన: శ్రీ. మార్కండేయులు, 8—45 లలిత సంగీతం, బృందగానం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 పద్మనాభ శ్రీ బలాయి వాటిక (హిందీ) రచన: రామమూర్తి రేణు, 10—15 వై. సత్యనారాయణ: సితార్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కిలోసై).

విశాఖపట్టణం

322.6 మీటర్లలో (930 కిలోసై) (ఉ. 6—00 నుండి రా. 9—30 వరకు (హైదరాబాదు ప్రసారాలే).

89.42 మీటర్లలో ఉదయం: 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—10 రామాయణకథ (4వ భాగము), 2—00 వాతావరణ సూచన, గాత్ర సంగీతం, సాయంకాలం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కర్ణాటక సంగీతం: విజయ విద్యాంసులు (ముత్తుస్వామి దీక్షితుల కృతులు) 9—25 విభావ సంకీర్తన 9—45 ఫై. ఎస్. శ్రీనివాసన్: వేణువు, శ్రీ రఘుకుల—హంసధ్వని (రూపకం) త్యాగరాజ, కోల్లిల్లు—జగన్మోహిని రూపకం త్యాగరాజ, శంకరీనీవే—బేగడ (రూపకం), సుబ్బరాయశాస్త్రి, వాని పొందు—జావళి (కానడ) ధర్మపురం, 10—35 వాతావరణ సూచన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 ఉభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 పతు రంగం కరబల కార్యక్రమం, 7—30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు (హైదరాబాదు నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 శాస్త్ర గానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశం: చైనాఘాతం, 12—20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళాసదివిమాజం స్త్రీల కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 1—30 ఫిల్మ్ సంగీతము, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లు, 7—45 రణదుందుభి సంగీత రూపకం, 8—00 నాటిక (హైదరాబాదు నుండి రిలే), 8—40 వయొలిన్, యుగళం: నిలయవిద్వాంసులు, 9—00 ఆం. వా., 9—25 మణిమాల, 9—45 ప్రకటింపబడును, 10—00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతము, 7—30 శ్రీ. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 కీవలూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 8—00 పల్నియార్ గురుమూర్తి, 8—45 వాద్యగోష్ఠి, 9—00 పల్నియార్ గురుమూర్తి (9—30 నుండి 10—30 వరకు సార్వసేఫ్ సైగూడా), 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—45 పెళ్లిపైన, 8—00 ఆం. వా.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, విచారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 వాద్య వినోదం, 6—50 గీతాభాతం, 7—05 శాస్త్ర పంచాంగ, 7—15 వి. అనంతరాము: వీణ, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా., 8—15 జయఘోష, 8—30 బళాముధులు, 8—35 పసుమాల దీక్షిత్, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 శైల సుబ్రహ్మణ్యం, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 బాలప్ప హుక్కేరి, 1—30 ఆం. వా., 1—40 హిం. వా., 1—50 గానవితాన, 2—00 వాతావరణ సూచన, 3—00 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 6—00 ఆం. వా., 6—05 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లం), 6—10 చిత్రగీత, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 సాహిత్య సాంస్కృతిక కార్యక్రమము (ఉర్దూ), 8—45 పి. కె. తార, 9—00 ఆం. వా., 9—15 సమాచార దర్శన, 9—25 వాద్య సంగీత, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 ఎ. కె. సుబ్బారావు: వేణువు, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

వరకట్నం నిరాకరణకు విద్యార్థుల దీక్ష

వాల్తేర్ సెనేటుహాలుసభలో ప్రమాణస్వీకారం

వాల్తేరు, డిసెంబరు 9—

వరకట్న నిరాకరణకు యూనివర్సిటీ విద్యార్థులు దీక్ష వహించి, తదితరులకు మార్గదర్శకులు కావలసిందిగా 2 వ తేదీని యిక్కడి సెనేటు హాలులో శ్రీ చెలికువాడ వెంకటనరసింహం ప్రవృత్తులు ఉద్బోధించారు. ముగ్గురు విద్యార్థులు దీక్షాపత్రాలపై సంతకాలు చేశారు.

సభకు తెలుగు చీఫ్ లెక్చరరు శ్రీ చిలుకూరి సూర్యనారాయణ ఆధ్యక్షత వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ యూనియన్ ఆధ్వర్యాన సర్వోదయ సూత్రాలు వరకట్నం నిషేధం గూర్చి ఈ సభ ఏర్పాటు చేయబడింది. శ్రీ విస్సంశెట్టి శిలాస్సుబ్రహ్మణ్యేశ్వరరావు (ఎం. ఎ. ఎకనామిక్స్ విద్యార్థి) సభను ప్రారంభిస్తూ ఈ విధంగా ప్రసంగించారు.

"అనేక కష్టనష్టాలతో ఉన్న తోటివారికి సహాయం చేయడం శాంతియుతమైన సమాజ నిర్మాణం, సర్వోదయ సిద్ధాంతాలుగా పాటించవచ్చు. ప్రతి సమస్యా పరిష్కారానికి మనము ప్రభుత్వం కోసం ఎదురుచూడ్డం పొరపాటు. వరకట్న నిషేధ సమస్యకూడా ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలి. స్త్రీ, పురుషులు సమానం. ఒకరు లేనిదే రెండవ వారికి పరిపూర్ణత్వం లేదు. స్త్రీ, పురుషులిద్దరు ఒకరికొకరు సహకరిస్తే వారి జీవితాలు ఆనందంగా సాగిపోతాయి. స్త్రీ తక్కువ అని గాని పురుషుడు అధికుడు అనిగాని భావించరాదు. నేటి వివాహ పద్ధతుల్లో కన్యల తల్లిదండ్రుల నుండి వరకట్న రూపేణ ధనమును పిండుట మామూలు అయిపోయినది. తత్ఫలితంగా చాలమంది కన్యలకు వివాహం కావడంలేదు. దానికి సంఘమే బాధ్యత వహించాలి. కాలాను సారంగా వినము మారి, వరకట్న నిరాకరణకు పూనుకోవాలి."

శ్రీ పి. వెంకటరావు (ఎం. ఎ. ఫిలాసఫీ విద్యార్థి) ప్రసంగిస్తూ, రాజకీయాలతో ప్రమేయం లేకుండా మన సాంఘిక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, ఈ వరకట్న సమస్యకు కారకులు తల్లిదండ్రులని చెప్పారు.

శ్రీ పి. నరసింహం (ఎకనామిక్స్ లెక్చరర్) కన్యాదాతలతో కూడా కొన్ని లోపాలున్నవని, వారు తమ తాహతుకు మించిన సంబంధాలకు ప్రయత్నించుట వలన వరకట్నములు పెరుగుచున్నవని చెప్పారు.

శ్రీ వర్మ గణపతిశాస్త్రి ఈ విధంగా ప్రసంగించారు:

"మన పూర్వీకులు ఆత్మిక దృష్టికే ప్రాధాన్య మిచ్చేవారు. ఆశాంతిని పోగొట్టే ఆధ్యాత్మిక దృష్టికే ఎక్కువ ప్రాధాన్య మిచ్చేవారు. దేశంలో నగం జనాభా స్త్రీలు కాబట్టి స్త్రీ సమస్య యైన ఈ వరకట్న సమస్యను గురించి మీరు బాగా ఆలోచించాలి. మన విద్యార్థులలో ఆత్మ విశ్వాసం అలవాటు కావాలి. కావున మనసుంతా ఆత్మశక్తి విజృంభింపజేయాలి కాని నీచమైన వరకట్నాలను కోరరాదు."

శ్రీ మేడిచెర్ల గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ, కుల మత వర వివక్షతలు లేని నవ సమాజం నిర్మాణం కావాలని మనము ఒక ప్రక్క కోరుతూ వేరొక ప్రక్క స్త్రీ పురుషునికంటే హీనముగాచూచి, వరకట్నాలు కోరుట ఎంత అన్యాయమో ఆలోచించవలసిందని విద్యార్థులను కోరారు. ఆత్మవిశ్వాసంతో సంపాదించిన ధనమే నిజమైన కట్నం అని ప్రశ్నించారు. కాన యూనివర్సిటీ విద్యార్థులు సర్వోదయ దృష్టి అలవర్చుకొని వరకట్న నిరాకరణకు పూనుకొని మిగిలిన కాలేజి విద్యార్థులకు మార్గదర్శకులు కావాలని ప్రబోధించారు.

శ్రీ చెలికువాడ వెంకటనరసింహం ఈ విధంగా ప్రసంగించారు:

"ప్రభుత్వం ఎక్కువతక్కువగా ఎవరి...

ఆక్కడ నాగరికత ప్రబలి ఉందని మనము గ్రహించుకోవాలి. ప్రతి విషయంలోను ప్రభుత్వం జోక్యం కలిగించుకొని విధంగా మన సంఘము కట్టుబాట్లు విధించుకొని పనిచేయాలి. కాని, యంత్రాలు వచ్చిన తరువాత మానవునిలో స్వార్థబుద్ధి పెరిగి, పరసుఖాపహరణచేసి, అంతులేని ధనాన్ని సంపాదించడం మొదలుపెట్టినాడు. ప్రజలలోను, ఉద్యోగులలోను శ్రమపడి పనిచేసే పద్ధతి పోయింది. మన వేదములు, వేదాంగములు మానవుని ఉత్తమస్థితికి తీసుకొనివెళ్ళే పరిభాషలైనాయి చేయుటకై ఏర్పడి ఉన్నాయి. దేశంలో గాంధీజీ నిర్మాణ కార్యక్రమం రాకపూర్వం విధ్వంసక కార్యక్రమమే ఎక్కువగా ప్రబలింది. మనలో ఈ దేశం నాది, ప్రతివాని క్షేమం, దేశ క్షేమము ఆలోచించి నేను పనిచేయాలి అనే భావం నశించింది. మనకు పరరాజ్యం పోయిందే కాని, ఇంకా స్వరాజ్యం రాలేదని అనుకోవలసి వస్తున్నది. మనలో సాంఘిక సమస్యలు పెరిగిపోయాయి. అందులో ఈ వరకట్న సమస్య ఒకటి. ఆకలైన వారికి పెరుగు అన్నం వేస్తే పెడితే వేళ్ళు కొరికే తత్వం ప్రజలలో వ్యాపించిపోయింది ఈ స్వార్థ పిశాచం పోతేకాని మన సంఘం బాగపడదు. కొన్ని సాంఘికమైన కట్టుబాట్లు నీతి, నియమాలు తిరిగి ఏర్పడాలి. రాజశాసనం ఏమీ చేయలేదు. కన్యాదాత వరుని వద్దకు వెళ్ళి నా యింటిపేరు, నా గోత్రం మార్చుకొని నా అమ్మాయి వచ్చి నీతో కాపురం చేస్తుందంటే ఏమి కట్నాలు యిస్తావని అడుగుతున్నాడు. ఇది గతిలేని తనానికి నిదర్శనం. నీకు గృహిణిగా ఉంటానంటే ఎదురు డబ్బు అడుగుతున్నావు. వ్యభిచార వృత్తి చేసే వారి దగ్గరకు నీవే కోరిన డబ్బు ఎదురిచ్చి వెళతావు ఇదేమి న్యాయం? ఈ అన్యాయాన్ని రూపుమాపడానికి యూనివర్సిటీ విద్యార్థులు ముందుకు రావాలి. స్వార్థం పోవాలంటే విద్యా విధానమే మారాలి. వీరంతా ఉత్తమ సంస్కారులు కావాలి."

శ్రీ యల్లాప్రగడ సుబ్బారావు: "మీరు సినిమా పుస్తకాలు, సినిమా ఫొటోలు, చూచి పిల్లికి ఆడపిల్లలు నవ్వులేద్వుతున్నారు. మీరు ముఖ్యంగా చూడవలసింది పిల్ల సంప్రదాయం మంచి అలవాటులే. మీరు మీ విశ్వవిద్యాలయానికీ, ఆంధ్రదేశానికీ, ఆంధ్రభూమియానికీ కృషి చేయండి. అందరకూ నీవు మార్గదర్శకుడవు కావాలి. విద్యా సంస్కారంవల్ల మానసిక పరిణామం రావాలి. మీ తల్లిదండ్రులకు నచ్చచెప్పి వరకట్నం నిరాకరణ చేయుమని మిమ్ములను కోరుతున్నాను."

తర్వాత వరకట్న నిరాకరణ ప్రమాణ పత్రాలపై దిగువ వారు సంతకాలు చేశారు:

(శ్రీ వి. నాగరాజు (ఎం. ఏ. క్లాసు), శ్రీ పి.వి. మార్కండేయులు (ఎం. ఎల్. క్లాసు), శ్రీ వి. వెంకటరామయ్య (ఎం. ఎస్సి.)

పారిజాతాపహరణం రసవిశిష్టత

సత్యభామ పాత్ర తీర్పులో శ్రీ స్వాభావికత్వం

పై దురూరు ఉన్నతపాఠశాల సారస్వత సంఘ సమావేశంలో శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు పారిజాతాపహరణంపై విమర్శను నిన్నటి పత్రికలో కొంత పొందుపరిచాము. శేషభాగం ఇప్పుడు ప్రచురిస్తున్నాం.

"ఏమేమీ! కలహాశనుండుపటినే ఏతెంచి యిట్లాడెనో! ఆ మాటల్నిమియోగ్యి తా వీని యునా ఆ గోపికా పల్లభుండేమేమాడెను రుక్మిణీ సతియు" ఈ పద్యములో స్త్రీ స్వాభావిక మైన ఆగ్రహం, ఎత్తిపొడుపు యెంత చక్కగా అనుకరించారో పరిశీలించవలెను. సత్యభామ హృదయ ప్రవృత్తిని చిత్రించే అచ్చటి ఘట్టములోని ప్రతిపద్యం తిమ్మనలో కవిత్వం, కవి కాళిదాసుకు చక్కని నిదర్శనాలు. దూర్త గోపాలుడు చేసిన చేయిదా మేమి చెప్పుదు? మన యెలిరియడే ప్రాణమైన మగడిట్లనెన్, ఆ వరకాసురదమనుడు తా నెరుగడో, "భోజకన్య తా నెరుగదో" మరచెనోయేమో రుక్మిణీ మాయ దవిలి, ధనమిచ్చి పుచ్చుకొన్నాను మనమున నార్యంగవమ్ము మగడింతులకున్ చనువిచ్చి పుచ్చు కొన్నసుసుఖసతులు నేటికిని నేటి మాటలు చెలియా" ఇట్లే పద్యములన్నియు నొక్కొక్కటి నొక రత్నం. ఇచ్చట కృష్ణుడు కేవలం సామాన్య వ్యక్తిగా గోచరిస్తాడు. కాని ఒక్క మాటలో శ్రీ కృష్ణుని ప్రభావమును చదువరులకు విశదము చేస్తాడు కవి. అతడు జగన్నాటక సూత్రధారుడు. కవి ఈ సముచిత ప్రయోగముతో శ్రీ కృష్ణపాత్రను తీర్చి దిద్దినాడు. అర్థవంతమైన పదప్రయోగములోను, పాత్రల మనోభావ చిత్రీకరణలోను తిమ్మన అసాధారణ ప్రజ్ఞాశాలి.

"జలజాతాసన వాసవాది సురపూజా....శిరము ద్వోవామపాదంబునన్ దొలంగంద్రోచె లత్తాంగి" ఈ ధనవత్తర ఘట్టములో కవి సత్యతో పాదతాడనం చేయించుట అనంగతమని, ధనభంగమని పలువురు పండితులవాదం. కాని "తొలగన్ద్రోచె" అన్న క్రియను జాగ్రత్తగా పరిశీలించవలసినదిగా నా మనవి. ఆ క్రియకు తన్నెను అను అర్థము చెప్పి కవికొక దోషం అంటగట్టడం భావ్యం కాదేమో! పాదము సోకినంత ఆ కృష్ణునికి ఏమైన కోపము వచ్చిందా అంటే మరుక్షణం లోనే ఆతడు "నా తనుపులకాగ్రకంటక వితానముసోకిన నీ మృదుపదము నేనని మొదనల్లామానవు గదా యికనైన ఆరాళకుంతలా" అంటున్నాడు. ఇదియే నవ్యత. కోపముతో భార్య కాల త్రోలగ త్రోస్తే నేను గర్వపడుతున్నాను పొంగిపోతాడు. ఆ నిక్కపాదముకున్న పెన్రొట్టలకు సోకి నీ శరీరం ఎంత "నొచ్చెనోకదా" అంటున్నాడు కృష్ణుడు. ఇట్టి సన్నివేశ పరికల్పనమే కవిమొక్క భావుకతకు, నవ్యతకు నిదర్శనము.

"సత్యభామ దుఃఖోపశాంతికై బోధుని ఏద్పడం, తిరిగి నారదుని రాక, దేవలోకంపై దండెత్తుటయు, పారిజాత వృక్షమునే కొనివచ్చి పెరటి చెట్టుగా నాటడం, నారదుని కోర్కెపై పుణ్యకప్రతదీక్ష, నారదుడు శ్రీ కృష్ణుని బాధపెట్టుట చూడలేక సత్యభామ తిరిగి ఆతనంత బంగారుతోపి బరువు కొన ప్రయత్నించడం, ఎన్ని సొమ్ములు వేసినా ఆ కృష్ణ పరమాత్మ తూగక పోవడం—మున్నగు సన్నివేశములన్నియు కావ్యములో లిస్సగా సాగినవి. ఎంతకూ తూగని కృష్ణుని పొందలేమేమోయని పరితపించిన సత్యనే రుక్మిణీవద్దకు పోయి ప్రాధేయపడమని నారదుడు చెప్పగా, నామె యట్లే ఒనరించినది. రుక్మిణి వచ్చి ఒక తులసీదళం వేయగా స్వామి తూగినాడు. ఎవరి ఆభరణంతో స్వామి తూగినాడో, ఆయన ఆమెసొత్తే, అగుటతో కథకు భరత వాక్యము పలికినాడు కవి. అంతటితో సత్యభామ గర్వం ఉడిగినది. నారదుని ఏత్నకం నెగ్గినది.

"మానసిక ప్రవృత్తులు అత్యంత రమణీయముగా తీర్చిదిద్ది కావ్య శిల్పమును కుంటుపడకుండా మలచిన కవిశ్రేష్ఠుడు ముక్కు తిమ్మన. అతని సొగసును ఒరులు అనుసరింపలేనిది. ఈ శిల్పములో ఆతడు రుక్మిణీ సత్యభామలు పాత్రలను, నారదుని నిజస్వరూపాన్ని, కృష్ణుని మహిమ చాల చక్కగా చిత్రించాడు.

ఈ చిత్రణలో రుక్మిణి ఒక విద్యా స్వరూపిణి. సత్యభామ అవిద్యా స్వరూపిణి. తక్కిన మిత్ర వింధాదులు అరిషడ్వర్గములు. విద్యా స్వరూపము బలమైనప్పుడు కామక్రోధాదిషడ్వర్గములు అణిగి మణిగి యుండును. రుక్మిణికి శ్రీ కృష్ణుడు పారిజాతము ఇవ్వగనే ఆరిషడ్వర్గములు అవునవుని తలలూపినారు గదా! అవిద్యా స్వరూపము ప్రబలినప్పుడు అరిషడ్వర్గము లోకములో విలయతాండవము చేస్తుంది. దానిని ఉపశాంతి పరచుటకు విద్యా స్వరూపమే సమర్థమైనది. సత్యభామ శ్రీ కృష్ణుని నారదునికి అర్పించినప్పుడు ఆతని చేతిలో యిరుపములు పడలేక తన భర్తను చూడగా మిత్రవిందాదులు సత్యపైకి ఉరికినారు. అప్పటికు నీకేమి హక్కు కలదని దండించినారు. తిరిగి రుక్మిణి తులసీదళముతో శ్రీకృష్ణుడు భూగినదే ఉపశమించినారు. ఇట్లు విద్యా స్వరూప నిరూపణమునే ఆధ్యాత్మిక ఫలమునుకు ఈ శిల్పములో ఉపలభించినాడనే నాకు తోచిన అభిప్రాయము. ఏ కవియు తాను చేపట్టిన కావ్యములో ఏదో ఒక ఆధ్యాత్మిక పరమార్థమును సాధింపక పోడనేది నేను దాచుకోలేని సత్యం. లౌకిక కావ్యమునకు పారమార్థిక చింతనమే శుభావహం. ఈ దృష్టితో పరిశీలించినప్పుడు ఆధ్యాత్మిక సమన్వయముచే కావ్యమే కనబడును. ఆధ్యాత్మికము యధాతథం బోధింప వీలుకానిది. ఔషధం బెల్లములో పెట్టి తినమంటె పిల్లలు సంతులుచేస్తూ ఆరగిస్తారు. మహిందు లెన్నూ చెప్పితే తిరస్కరిస్తారు. అట్లే ప్రతి కవియు తన ప్రబంధములో కావ్య రసత్వంతో ఆధ్యాత్మిక బుద్ధిని ఉపదేశిస్తాడని మనం అనుకోక తప్పదు అని సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య శర్మగారు ఉపన్యాసం ముగించారు.

పాఠశాల తెలుగు పండితులు శ్రీ కె. వెంకటపతిశాస్త్రిగారు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ లోని పురాణ గ్రంథ పఠనము శ్రద్ధతో, ఓపికతో చేయాలని తెలుపుతూ ధన్యవాదములు పలికారు. జాతియ గీతంతో సభ ముగిసినది.

నూతన సామాజిక వ్యవస్థ స్థాపన

ప్రజాసోషలిస్టు పార్టీ బాధ్యతపై శ్రీ జోషీ వివరణ

ఆల్వే, డిసెంబరు 8—సాంఘిక ఆర్థిక అసమానత్వం లేని నూతన సాంఘిక వ్యవస్థను దేశంలో నెలకొల్పేందుకు తగినవిధంగా తమ పార్టీని వృద్ధి చేయవలసిన అవసరం కలదని అఖిలభారత ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న ఇచ్చట చెప్పారు.

ప్రస్తుత కాంగ్రెస్ స్వరూపంతో, ప్రజాస్వామిక మార్గాలలో అది దేశంలో కొత్త సాంఘిక వ్యవస్థను నిర్మించడం అసాధ్యమని పేర్కొన్నారు.

కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ 5—వ మహాసభను శ్రీ జోషి ప్రారంభిస్తూ, సోషలిజం—ప్రజాస్వామ్యం స్థాపనకు. ప్రజాసోషలిస్టు పార్టీ కేవలం రాజకీయ అధికారం ఆశించడంతో సరిపెట్టుకొనక, ప్రజల్లో ప్రబోధంద్వారా నిర్మాణాత్మక పాటి కార్యక్రమాలలో వారికి శిక్షణ యివ్వడం ద్వారా అందుకోసం పోరాటం చేసేట్లాలనికూడా చెప్పారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజం చేరుకోవడానికి అడ్డుదోవ ఏదీ లేదు. పార్టీ చాలాదూరం కష్టాలను భరించుకొని ప్రయాణం చేయవలసి ఉన్నది. ప్రజాస్వామ్యంనుండి సోషలిజాన్ని వేరు పరచలేము అని కూడా శ్రీ జోషీ వివరించారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కున్హిరామన్ నంబియార్ మహాసభకు అధ్యక్షత వహించారు.

అమెరికాలో భారతీయుల పాదయాత్ర

న్యూయార్కు, డిసెంబరు 8—బెంగుళూరు నుంచి బయలుదేరి వచ్చిన ఇద్దరు భారతీయులనిన్న న్యూయార్కు నుండి వాషింగ్టన్‌కు కాలినడకను బయలుదేరారు. వీరిది ప్రపంచ శాంతి యాత్రలో భాగంగా సాగిస్తున్నారు. శ్రీ సతీష్‌కుమార్ (27) శ్రీ ఏ.మెనన్ (28) బిర్యూరూ, 1962 జూన్ 1న ఢిల్లీలో శాంతి ప్రబోధార్థం ప్రపంచ పాదయాత్రను ప్రారంభించారు. మాస్కో, వార్సా, బెర్లిన్, పారిస్, లండన్‌లో కాలినడకను సందర్శిస్తూ వచ్చి, నవంబరు 27న పోడలో న్యూయార్కు చేరుకొన్నారు. నిన్న అహింసా విధానంలో పనిచేసే కేంద్రాలయం వద్ద సమావేశానికి హాజరయి న్యూయార్కునుండి వాషింగ్టన్‌కు బయలు దేరారు.

క్రీడాలోకం:

చిత్తూరు గ్రిగ్ స్మారక ఆటల పోటీలు

ఇబ్రహీంకు ఛాంపియన్‌షిప్: మదనపల్లి జోన్ ప్రతిభ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

పాకాల, డిసెంబరు 9—చిత్తూరు జిల్లా గ్రిగ్ మెమోరియల్ స్పోర్ట్సు పాకాల జిల్లా పరిషత్ పాఠశాల ఆధ్వర్యాన పాకాల రైల్వే ఆటస్థలములో మొన్న జరిగినవి. వర్షం కురుస్తూ వుండినను విద్యార్థులు క్రమశిక్షణతో పోటీలలో పాల్గొనడం మెచ్చుకోతగ్గది.

పాకాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. టి. రంగారెడ్డి పోటీలో పాల్గొన్నవారికి ఉచిత భోజనవసతులు కల్పించిరి. అతని సేవాశక్తిని అందరు కొనియాడిరి.

సాయంత్రం పోటీ ఆయిన తర్వాత జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఏ. అన్సారి అధ్యక్షత వహింప జిల్లా పోలీసు అధికారి శ్రీ జి. సంపత్‌రావు గారి సతీమణి బహుమతులు పంచిపెట్టిరి. జిల్లా విద్యాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి స్వాగతం చెప్పిరి. శ్రీ ఆర్. టి. రంగారెడ్డిగారు నివేదికను చదివిరి. శ్రీ టి. ముత్తుస్వామిగారు వందన సమర్పించిరి.

పోటీల వివరాలు :

ఫుట్‌బాల్: తిరుపతి జోన్ 1, చిత్తూరు జోన్ 2.

హాకీ: చిత్తూరు 1, మదనపల్లి 2.

క్రికెట్టు: చిత్తూరు 1, తిరుపతి 2.

వాలీబాల్: మదనపల్లి 1, పుత్తూరు 2.

బేడ్మింటన్: మదనపల్లి 1, తిరుపతి 2.

టెనికాయిట్ : తిరుపతి 1, చిత్తూరు 2.

కో—కో : చిత్తూరు 1, తిరుపతి 2.

బాస్కెట్‌బాల్: చిత్తూరు 1, తిరుపతి 2.

బాలికలు—త్రోబాల్: తిరుపతి 1, చిత్తూరు2.

నెట్‌బాల్: చిత్తూరు 1, తిరుపతి 2.

బేడ్మింటన్: చిత్తూరు 1, తిరుపతి 2.

టెనికాయిట్: మదనపల్లి 1, తిరుపతి 2.

ఉపాధ్యాయుల పోటీలు:

వాలీబాల్: మదనపల్లి 1, చిత్తూరు 2.

బేడ్మింటన్: తిరుపతి 1, పుత్తూరు 2.

టెనికాయిట్: తిరుపతి 1, పుత్తూరు 2.

గేంస్ చాంపియన్‌షిప్: చిత్తూరు:

స్పోర్ట్సు: 100 మీటర్స్: బి. ఏ. ఇబ్రాహీం (మదనపల్లి) 1, ఫి. వెంకటాచలపతి (మదనపల్లి) 2.

200 మీటర్స్: బి. ఏ. ఇబ్రాహీం 1, ఎస్. నాదముని (తిరుపతి) 2.

400 మీటర్స్: ఎస్. పి. కృష్ణమనాయుడు (చిత్తూరు) 1, ఏ. కేశవులు శెట్టి (తిరుపతి) 2.

800 మీటర్స్: ఎస్. పి. కృష్ణమనాయుడు 1, జి. నాగభూషణం (మదనపల్లి) 2.

110 మీటర్స్ హర్డిల్స్: ఎస్. పి. కృష్ణమనాయుడు 1, బి. గోవిందు (మదనపల్లి) 2.

లాంగ్‌జంప్: బి. ఏ. ఇబ్రాహీం 1, పి. సుబ్బయ్య (తిరుపతి) 2.

హై జంప్: ఫ్రాన్సిస్ దేవరాజపాల్ (మదనపల్లి) 1, మెహబూబ్ ఆలీ (మదనపల్లి) 2.

హాప్‌స్టెప్ అండ్ జంప్: ఇబ్రాహీం 1, పి. సుబ్బయ్య 2.

పోల్‌వాల్ట్ : ఎల్. నాగన్న (మదనపల్లి) 1, ఏ. ఏకాంబరం (పుత్తూరు) 2.

షాట్‌పుట్ : జి. కృష్ణారెడ్డి (మదనపల్లి) 1, పి. సుబ్బయ్య (తిరుపతి) 2.

జావెలిన్ త్రో : ఏ. రాజన్న (మదనపల్లి) 1, జి. కుప్పుస్వామి (మదనపల్లి) 2.

డిస్కస్ త్రో : పి. చెన్నయ్య (తిరుపతి) 1, ఏ. రాజన్న 2.

4×100 రిలేరేస్: మదనపల్లి జోన్ 1, చిత్తూరు జోన్ 2.

వ్యక్తిగత చాంపియన్‌షిప్: బి. ఏ. ఇబ్రాహీం (మదనపల్లి)

బాలికలు:—

75 మీటర్స్: ఆర్. ప్రమీలా రాణి (తిరుపతి) 1, ఎం. శ్రీవల్లి (తిరుపతి) 2.

లాంగ్‌జంప్: కె. చెంగమ్మ (మదనపల్లి) 1, ఎస్. కస్తూరిరాణి (మదనపల్లి) 2.

లోహర్డిల్స్: సి. కస్తూరి (చిత్తూరు) 1, ఎం. శ్రీవల్లి (తిరుపతి) 2.

బాల్ త్రో: జె. సుమంత (చిత్తూరు) 1, కె. స్వర్ణలత (తిరుపతి) 2.

4×50 రిలే : చిత్తూరు 1, తిరుపతి 2.

వ్యక్తిగత చాంపియన్‌షిప్ (సమానం) కె. చెంగమ్మ (మదనపల్లి), కె. స్వర్ణలత (తిరుపతి) (ఇద్దరు 7 పాయింట్లు)

గేంస్ స్పోర్ట్సు రెండు చేరి చాంపియన్‌షిప్ మదనపల్లి—99 పాయింట్లు, తిరుపతి జోన్ 98½ పాయింట్లు.

స్పోర్ట్సు ఛాంపియన్‌షిప్: మదనపల్లిజోన్.

పుత్తూరు సహకార నూలుమిల్లు

నగరి, డిసెంబరు 8—పుత్తూరు సహకార నూలుమిల్లు నిర్వాహకవర్గం సభ్యులు చీఫ్ ప్రమోటరు శ్రీ ఎం. మురుగప్పమొదలి అధ్యక్షతను పుత్తూరు సహకార వస్త్రాల విక్రయశాలలో సమావేశమైనారు.

తిరుపతి సహకారశాఖ సబ్‌రిజిస్ట్రారు శ్రీ ఐ. సుబ్బనరసయ్య ప్రసంగిస్తూ, ఈమిల్లు నిర్మాణానికి ఏర్పాటు చేసుకొనడంలో ఉన్న కొన్ని నిబంధనలను ప్రభుత్వం ఆశించిన కొన్ని సవరణలను సభ్యులకు ఎరుకపరిచారు.

ఈ సవరణలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మిల్లు రిజిస్టరు చేయడానికి అనుమతించి నట్లే, ఈ మిల్లు రిజిస్టరు అయిన తర్వాత ప్రజలవద్దనుండి ధనం సమాలు చేస్తారు.

శ్రీ వి. కె. శ్రీనివాసన్ అభివందనలు తెలియజేశారు. సమావేశంలో సహకార సంఘాల ప్రతినిధులు, నూలు వర్తకులు పెక్కుమంది పాల్గొన్నారు.

ఈ మిల్లు నిర్మాణంలో చిత్తూరు జిల్లాలో ఐదు నూలు మిల్లులు ఏర్పడుతవి. (మ. ఏ)

ఆంధ్ర నాటకకళా పరిషత్తు వార్షిక సభలు

అనంతపురంలో 1964 ఏప్రిల్ రెండవ వారంలో

గుడివాడ, డిసెంబరు 8—"1962 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు 23వ వార్షిక మహాసభలు జరుపవలసి ఉంటివి. కాని దేశానికి కలిగిన విపత్తు నను రించి వార్షిక మహాసభలుకాక, అవి ప్రత్యేక మహాసభలుగా నిర్వహింపబడినవి. కావున ప్రస్తుతం 23వ వార్షిక మహాసభలు అనంతపురంలో 1964 ఏప్రెల్ రెండవవారంలో జరుగగలవు" అని ఆంధ్రనాటకకళాపరిషత్తు కార్యదర్శి శ్రీ కోలవెన్ను సుబ్బారావు వ్రాస్తున్నారు. ఆయన ఇంకా ఇలా వ్రాస్తున్నారు.

"పరిషత్తుకు అనుబంధ సమాజములవారు నాటక, నాటిక దరఖాస్తులను గుడివాడ కార్యస్థానమునకు 15 జనవరి 1964 తేదినాటికి ప్రవేశరుసుము, రచయిత అనుమతిపత్రములతో సహా అందజేయవలెను. ఈ వివరములకు కార్యదర్శికి వ్రాయనగును.

"ఈ పర్యాయము నాటక, నాటిక ప్రతుల పరిశీలనము కూడా ముందుగా జరుగును.

"ఈ పర్యాయము ప్రత్యేకించి రచనలకు ఈ దిగువ విధముగా ప్రత్యేక బౌక్కు బహుమతులు యివ్వ నిర్ణయింపబడినవి.

ప్రత్యేక పాత్రాభినయమును పోటీ విషయములో పరిషత్తు కార్యవర్గము సమావేశమై స్థిరపరచగలరు.

"ప్రదర్శనముల ప్రాథమిక పరిశీలనము 1964 ఫిబ్రవరి 15వ తేదీ ప్రాంతమునుండి ప్రారంభము కాగలదు.

"పరిషత్ మహాసభలలో యథావిధిగా నాట్య గోష్ఠులు' ప్రముఖులకు సన్మానములు, ప్రత్యేక ప్రదర్శనలు ఉండగలవు.

"అనుబంధ సమాజముల వారికి దరఖాస్తు పత్రాలు పరగుటాకా కార్యాలయమునుండి పంపించబడును. (క్రొత్తగా కావలసినవారు కార్యస్థానం, గుడివాడ (కృష్ణాజిల్లా) కు వ్రాయవలెను."

గూడూరులో క్లబ్ భవన ప్రారంభం

గూడూరు, డిసెంబరు 8—నరసింగరావుపేటలో నిర్మించిన మాగుంట కోటారెడ్డి క్లబ్ నూతన భవన ప్రారంభోత్సవం జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వి. కృష్ణమాచారి జరిపారు. పురపాలక అధ్యక్షుడు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షత వహించారు.

క్లబ్ తరపున శ్రీ కె. గోపాలకృష్ణారెడ్డి స్వాగతం చెప్పూ, 12 మంది టెన్నిస్ ఆటగాండ్రతో, ఈ క్లబ్ ఏర్పడినదని, భవన నిర్మాణ దాతలు శ్రీయుతులు మాగుంట కోదండరామరెడ్డి వారి సోదరుడు శ్రీ రామచంద్రారెడ్డి, వారి తండ్రి కీ. శే. మాగుంట కోటారెడ్డి జ్ఞాపకార్థం రూ 7 వేల వ్యయంతో భవనాన్ని నిర్మించి ఇచ్చినందులకు శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి వారిసోదరులు వెంకట్రామరెడ్డి, లక్ష్మీవర్ధనరెడ్డి గార్లు రూ 2500— అత్యుతో వారి తండ్రి కీ. శే. సిద్దారెడ్డి రంగారెడ్డి జ్ఞాపకార్థం ముఖ్యభాగం నిర్మించి ఇచ్చినందుకు స్థానిక దాతలు గూడూరు పట్టణ వర్తకులు రూ 80 వేలు ఇచ్చి, నూత్న భవన నిర్మాణానికి తోడ్పడినందుకు వారి కందరికీ ధన్యవాదాలర్పించారు. శ్రీ పొన్నలూరు కోటారెడ్డి ఎక్కువ శ్రద్ధ తీసుకొని చాలాకాలంగా నిల్చిఉన్న కళాశాల స్థాపన సమస్య తీర్చడానికి కృషి చేయాల్సిందిగా కోరారు.

శ్రీ కృష్ణమాచారి మాట్లాడుతూ, శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసాన్ని కల్గించేది క్లబ్‌లనీ ఆ ధ్యేయంతో కృషి చేసిన క్లబ్ స్థాపకులు ప్రశంసనీయులనీ, ఇటువంటి సౌకర్యాలన్నీ నెల్లూరులోని నెల్లూరు క్లబ్‌కు కూడా కల్పించి తోడ్పడాలనీ కోరారు.

శ్రీ డి. ఎస్. రెడ్డి, డాక్టరు సుంకరరామచంద్రరావు మాగుంట కోదండరామరెడ్డి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి కూడా మాట్లాడారు.

శ్రీ కోటారెడ్డి మాట్లాడుతూ క్లబ్ స్థాపనకు తోడ్పడిన దాతలను అభినందించి, సభ్యుల సేవను ప్రశంసిస్తూ అదే దీక్షతో ఉత్సాహంతో కళాశాల స్థాపన విషయంలో కూడా కృషిచేస్తే, పట్టణ పెద్దలు వారివారి శక్త్యానుసారంగా తప్పక సాయపడగలరనే విశ్వాసం తమకు ఉన్నదన్నారు.

శ్రీ కె. గోపాలకృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు. (మ. ఏ)

కృష్ణా గోదావరి - నదీజలాల తగాదా

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకా పరిశీలించలేదట

నాగపూర్: డిసెంబరు 8—ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల మధ్యగల కృష్ణ, గోదావరి నదీ జలాల తగాదా విషయమై తాను ఇంకాపూర్తిగా పరిస్థితులను అవగాహన చేసుకోలేదని, క్రిందటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు తనకు ఆ తగాదా విషయమై మామూలు అభిప్రాయం మాత్రమే ఏర్పడిందనీ, ఇక తాను దీన్ని పూర్తిగా అవగాహన చేసుకొనడానికి కొంత వ్యవధి అవసరమనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తెలియజేశారు

తటస్థ దేశాల మహాసభ ఏర్పాటు

సిరిమావోకు నాసర్‌కు ప్రధాని నెహ్రూ లేఖలు

ఢిల్లీ, డిసెంబరు 8—ఏ రాజ్య కూటమితో సంబంధంలేని తటస్థ దేశాల మహాసభ ఏర్పాటు విషయమై ప్రధాని నెహ్రూ ఇటీవల సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండార నాయకేకు, సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు లేఖలు వ్రాసినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న ఇచ్చట ధ్రువపరిచారు.

ఇటీవల సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో సింహళ ప్రధాని పర్యటన ముగిసినమీదట జారీచేసిన సంయుక్త ప్రకటనలో, ఏ రాజ్య కూటమితో పొత్తులేని దేశాలు బెల్‌గ్రేడ్ మహాసభలాగా రెండవ మహాసభ జరపాలని చేసిన విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ నెహ్రూ లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది.

అలాంటి దేశాల మరొక మహాసభను తను బలపరుస్తున్నట్లు ప్రధాని నెహ్రూ తెలియచేశారని సింహళ ప్రధాని నిన్న ఒక ప్రకటన చేసినట్లు కొలంబో వార్త.

కైరోలోని భారత రాయబారి శుక్రవారం సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీ ఆలీ సబ్రీని కలుసుకొని ప్రధాని నెహ్రూవద్ద నుండి వచ్చిన ఒక లేఖను అందచేసినట్లు కైరో వార్త.

ఏ రాజ్యకూటమికి చెందని ఇతర దేశాలతో కూడ భారతదేశం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు ఢిల్లీ అధికారవరాలు చెప్పినవి.

అలాంటి దేశాల ద్వితీయ మహాసభ ఏర్పాటుపై భారతదేశ అనుకూల అభిప్రాయాలు స్పష్టమైనవని, ప్రధాని నెహ్రూతో సహా అధికార ప్రతినిధులు చేసిన వివిధ ప్రకటనలలో ఆ అభిప్రాయాలు ప్రతిబింబిస్తున్నవని అధికార వర్గాలు పేర్కొన్నవి.

మాస్కో—వాషింగ్టన్ మధ్య సామరస్యాన్ని పూర్తిగా వినియోగించుకొని, శాంతి వ్యాపించునట్లు చూచేందుకు భారతదేశం సహజంగా ఆసక్తితో ఉన్నదని కూడా అధికారవర్గాలు చెప్పినవి.

శ్రీ నెహ్రూ ఇటీవల యుగోస్లావియా పత్రికా విలేఖరితో ముచ్చటిస్తూ, ఏ రాజ్య కూటమితో పొత్తులేని దేశాల మహాసభ ఏర్పాటును ప్రస్తావించారు. ఏ రాజ్య కూటమికి చెందని సూత్రాలను వివరించడం ప్రథమ అవసరమని పేర్కొన్నారు.

నిరాయుధీకరణ—శాంతి ప్రధాన సమస్య అని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు. వీటికి మహాసభ ప్రోత్సాహ మివ్వాలని, జాతి విద్వేషం—సామ్రాజ్యవాదం—వలసతత్వం సమస్యలను కూడా చర్చించాలని పేర్కొన్నారు. కొన్ని ఆర్థిక సమస్యలను పరిష్కరించనిదే ప్రపంచ శాంతి సాధన కష్టమని చెప్పారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు అభివృద్ధి చెందిన దేశాల సహాయం పద్ధతిని కూడ మహాసభ చర్చించాలని అన్నారు.

సిక్కిం మాజీరాజు ఋషితుల్యుడు

గాంగ్‌టాక్, డిసెంబరు 8—ఇటీవల మరణించిన సిక్కిం మహారాజు ఒక ఋషివంటి వాడని బౌద్ధమతంలోని కర్‌గ్యూపశాఖ ప్రధానాచార్యుడు గ్యాల్వాకర్మాపా నిన్న ప్రశంసించారు.

డిసెంబరు 27 న జరిగే అంత్యక్రియలకు తాను హాజరవుతానని కూడా అన్నారు.

ఉద్యోగుల జీతాల స్కేళ్లలో వ్యత్యాసాలు

నివేదిక వివరాలకై శాసనసభలో నిష్ఫలయత్నం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 8— రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కొత్త జీతాల స్కేళ్లలో వ్యత్యాసాలనుపరిశీలించేందుకై ఏర్పరచిన ద్విసభ సంఘం నివేదిక సమాచారం సభకు తెలుపవలసిందిగా నిన్న శాసన సభ సభ్యులు మంత్రిని కోరగా సమాధానం రాక సభ్యులు నిరాశ పొందవలసి వచ్చింది.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి: ఈ విషయంలో స్వల్ప వ్యవధి ప్రశ్నకు తాను అంగీకరిస్తున్నాననీ సమాధానం డిసెంబరు 13లోగా రాకపోతే తర్వాత అరగంటసేపు ఈ విషయంపై సభ్యులు చర్చించేందుకు అనుమతిస్తాననీతెలిపారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ సి. డి. నాయుడు అడిగిన ప్రశ్నలపై ఆర్థికమంత్రి పరోక్షంలో ఆర్థికమంత్రికి బదులు పరిశ్రమల మంత్రి డా. ఎం. ఎ లక్ష్మీనరసయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ, ద్విసభ్య సంఘ నివేదిక ఇంకా తుది రూపం అందుకోలేదని అందుకోగానే సభలో ప్రభుత్వానికి సమర్పణ జరుగవచ్చునని సమాధానం చెప్పారు. "ఇది చాల ముఖ్య విషయం" అని పలువురు సభ్యులు పొడిగించగా తనకు ఇచ్చినదానికంటే ఎక్కువ సమాచారం తాను తెలుపజాలనని అన్నారు.

ఇతర మంత్రుల పరోక్షంలో వారి పక్షాన సమాధానాలు చెప్పదలచిన మంత్రి: సమాచారం తెలుపవలసిన బాధ్యతపూర్తిగా వహించవలసి ఉన్నదనీ: అయితే ప్రస్తుతం ఆ శాఖవారు తనకిచ్చిన సమాధాన పత్రంలో ఉన్నదానిని మించి ఏమి చెప్పటానికి అవకాశం తనకు లేదని చెప్పుతూ దుస సభ్యులు ఈ విషయంలో సంతృప్తిపొందివుండకపోతే వేరే మరొక ప్రశ్న అడగవచ్చునని డిసెంబరు 13లోగా అట్టి స్వల్పకాల వ్యవధి ప్రశ్నకు అనుమతిస్తున్నానని సభాపతి అన్నారు.

సభ్యులు సభాపతి మాటలకు హర్షం వెలిబుచ్చి సమాచారం తెలుసుకోగల హక్కు సభ్యుల పక్షాన నిరూపించినందుకు సభాపతిని అభినందించారు. స్వల్పకాలవ్యవధి ప్రశ్నకు సమాధానం ఇవ్వటం మంత్రి వైఖరిపై ఆధారపడి ఉంటుందని సభాపతి అనుమతించినా మంత్రి సమాధానం చెప్పకపోవచ్చునని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ టి. నాగిరెడ్డి సందేహాలు వెలిబుచ్చారు. మంత్రి అలా సమాధానం ఇవ్వకపోతే తర్వాత అరగంట సేపు ఈ విషయంపై చర్చకు తాను అనుమతిస్తానని సభాపతి హామీ యిచ్చారు.

నేపాల్ ప్రభుత్వ మండలి అధ్యక్షుడుగా హృషికేశ్‌షా

ఖాట్మండూ, డిసెంబరు 9— నేపాల్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ హృషికేశ్ షాను స్టేట్ కౌన్సిల్ స్థాయీ సంఘ అధ్యక్షునిగా నియమిస్తూ నేడు ఉదయం నేపాల్ రాజభవనం నుండి ప్రకటన వెల్వడింది.

ఈ సంవత్సరంలో ఇంతకుముందు స్థాయీ సంఘాన్ని నిర్మించినపుడు మాజీ ప్రధాని డా. కె. ఐ. సింగ్‌ను అధ్యక్షపదవికి ఆహ్వానించారు కాని ఆయన నిరాకరించినమీదట ఇంతవరకు అధ్యక్షస్థానం ఖాళీగానే ఉంటూ వచ్చింది.

నదీజలాలపై కేంద్ర కేటాయింపులు: శ్రీశైలం ఆనకట్ట పెంచుకోవచ్చు

నాగార్జునసాగర్ ద్వితీయ దశకుకూడా నీరు

సరిపోతవని మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 9— కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీపై ఇటీవల కేంద్రం చేసిన కేటాయింపులవల్ల శ్రీశైలం ఆనకట్ట ఎత్తు పెంచుకొంటూ, నాగార్జునసాగర్ ద్వితీయదశ పనులు కూడా సాఫీగా సాగే హక్కు వున్నందున కేంద్ర కేటాయింపులపట్ల రాష్ట్రప్రభుత్వం తమ సమ్మతి తెలియజేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి శాసనమండలిలో అన్నారు.

నదీజలాల పంపిణీకి సంబంధించినంతవరకూ కేంద్ర మంత్రి గత మార్చి 27 చేసి ప్రకటనలోని కేటాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం తమ సమ్మతి తెలియచేసిందని వారన్నారు.

నెల్లూరు జిల్లాలోని గ్రామ స్థాయి కార్యకర్తలు తమకు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారని, ప్రత్యేకించి వారికి సర్వీసు నిబంధనలు రూపొందిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా వర్గీకరించి వేతనాలు పెంచాలని కోరారని రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితులవల్ల గ్రామ స్థాయి కార్యకర్తల వేతనాలు పెంచలేకున్నామనీ, వారు అడిగిన మిగి కొన్ని కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ మంత్రి అన్నారు.

రాష్ట్ర రెవిన్యూశాఖలో పాదుపు పేర తాత్కాలికంగా 313 మంది ఎల్. జి. హో. లను కొందరిని బర్తరఫ్ చేశామనీ వారందరినీ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఎన్నుకోగలదనీ, శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానం చెప్పారు.

జిల్లాలలోని వివిధశాఖల తాత్కాలిక గుమాస్తాల జాబితాలను తెప్పించి, రెవిన్యూ శాఖలో బర్తరఫ్ అయినవారందరికీ ఉద్యోగాలు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరిందని మంత్రి అన్నారు.

కేంద్ర ప్రభుత్వంత్రాగు నీటిపథకాల క్రింద అదనంగా ధనం మంజూరుచేస్తే కడప జిల్లా చిన్నశెట్టిపల్లి త్రాగునీటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగలదనీ మంత్రి అన్నారు.

బంగారు అదుపు ఉత్తర్వుల ఫలితంగా రాష్ట్రంలో ఆత్మహత్యలు జరుగుతున్నవన్న వార్తలు సత్యదూరమని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అన్నారు. స్వర్ణకారుల పునరావాసానికి రూ. 250000 మంజూరు చేయటం జరిగిందనీ, ప్రతి వ్యక్తికి రూ. 500 మేరకు ఋణాలను రూ. 14 లక్షల వరకు మంజూరు చేశామనీ మంత్రి అన్నారు. ఈ ధనంతో స్వర్ణకారులు స్వతంత్రించి జీవనభృతి ఏర్పాటు చేసుకోవచ్చునీ మంత్రి తెలియజేశారు.

జాంజిబార్ కెన్యా స్వాతంత్ర్యోత్సవం

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రయాణం

నైరోబీ, డిసెంబరు 9— శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌లు జాంజిబార్—కెన్యా స్వాతంత్ర్యోత్సవాలలో భారత ప్రతినిధులుగా పాల్గొనేందుకు నిన్న బొంబాయినుండి విమానంలో ఇచటికి చేరుకొన్నారు. వీరు తమ పర్యటనలో ఎథియోపియా ఉత్తర దక్షిణ రొడీషియాలను కూడా సందర్శించి వస్తారు.

కెన్యాలో భారతీయుల స్వాగతం

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులు ఇక్కడకు రాగానే కెన్యాలోని భారతీయులు హృదయపూర్వకంగా స్వాగతం చెప్పారు. వేలకొలది భారతీయులు కెన్యా జాతీయ పతాకాలను పట్టుకొని తూర్పు ఆఫ్రికా స్వాతంత్ర్య గీతం 'ఉహూరూ' ఆలాపించారు.

విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్, పశ్చిమ ఆఫ్రికా ఆసియా వ్యవహారాల డైరెక్టరు శ్రీ కె. ఆర్. పి. సింగ్ కూడా శ్రీమతి గాంధీతో ఉన్నారు. కెన్యా మంత్రులు, న్యాయమూర్తి వారికి స్వాగతం చెప్పారు. శ్రీమతి గాంధీ రేపు కెన్యా ప్రధాని శ్రీ జోమో కెన్యాట్టాను కలుసుకొంటారు.

సమితి ప్రతినిధి బంచ్

వచ్చేవారం జాంజిబార్—కెన్యా స్వాతంత్ర్యోత్సవాలలో సమితి కార్యదర్శి శ్రీ యూథాంట్ ప్రతినిధిగా పాల్గొనేందుకు తన రాజకీయ కార్యదర్శి శ్రీ రాల్ఫ్ బంచ్‌ను పంపిస్తున్నట్లు యూథాంట్ నిన్న సమితి కార్యాలయం (న్యూయార్కు) నుండి ప్రకటించారు.

జాంజిబార్ కెన్యాలకు స్వాతంత్ర్యం లభించగానే, సమితిలో నూతన సభ్యులుగా చేర్చుకొనవలసిందని క్రితంరోజున బ్రిటిష్ ప్రతినిధి సర్ ప్యాట్రిక్ డీన్ ప్రతిపాదనను సమితి సర్వసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమితికి గాల్వావో రాకకు అనుమతి

సమితి, డిసెంబరు 7—ఒకప్పుడు 'శాంతా మేరియా' నౌకను సముద్రంలో పట్టివేసి, ప్రపంచాన్ని గగ్గోలుపెట్టిన పోర్చుగీస్ విప్లవ నాయకుడు కెప్టెన్ హెన్రిక్ గాల్వావో, సమితిలో పోర్చుగల్ ప్రభుత్వ వలసలతో దమన విధానంపై వాగ్యానికై అమెరికా రాకకు ఇన్నాళ్ళూ అభ్యంతరం తెలిపిన అమెరికా ప్రభుత్వం, ఇప్పుడు గాల్వావో న్యూయార్కు రావటానికి అనుమతి పత్రం ఇచ్చింది. సోమవారంనాడు గాల్వావో న్యూయార్కు చేరుతారు.

ఐరోపా పార్లమెంటరీ ప్రతినిధివర్గం రాక

భారతదేశంలో వారం రోజుల పర్యటన

ఢిల్లీ, డిసెంబరు 9— ఐరోపా పార్లమెంటు అధ్యక్షుడు గేటానో మార్టినో నాయకత్వం క్రింద 12 మంది సభ్యులతో కూడిన ఐరోపా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఒకటి ఎనిమిది రోజుల పర్యటన కార్యక్రమంపై నిన్న ఉదయం ఇక్కడికి వచ్చింది.

ఈ ప్రతినిధి వర్గానికి విమానాశ్రయంలో లోక్‌సభ ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు తదితరులు స్వాగతం చెప్పారు.

నిన్న మధ్యాహ్నం ఈ ప్రతినిధి రాజఘాట్‌కు వెళ్ళి మహాత్మాగాంధీ సమాధిపై పూలదండను ఉంచారు. అటుపిమ్మట వీరు ఎర్రకోటను, జుమ్మామసీదునూ దర్శించారు. వీరు ఇంకా తాజమహల్‌నూ, భాక్రానంగల్ ఆనకట్టనూ దర్శిస్తారు. బొంబాయికి కూడా వెళ్తారు.

పంజాబ్ ప్రభుత్వంపై అకాలీల ఆరోపణ

కర్నాల్, డిసెంబరు 9—రాష్ట్రంలోని దుష్పరిపాలనను ప్రతిఘటించేందుకు పంజాబ్ జాతీయ ప్రతిపక్షాల సమైక్య కూటమిని పటిష్టం చేస్తామని అఖిల భారత అకాలీదళ్ మహాసభ మరొకదఫా నొక్కిచెప్పింది.

మాస్టర్ తారాసింగ్‌వర్గం ఏర్పాటుచేసిన మహాసభ 2 రోజుల సమావేశం నిన్న ఇచ్చట ముగిసింది.

జాతీయ స్థాయిలో అలాంటి సమైక్య కూటమి నెలకొల్పాలని కూడా మహాసభ ప్రతిపక్షాలను కోరింది.

ప్రాథమిక స్వేచ్ఛను—ప్రత్యేకంగా చట్టం ముందు సమానత్వ హక్కును, భావ—అభిప్రాయ స్వేచ్ఛాహక్కును భంగపర్చడం ద్వారా, నిరాకరించడం ద్వారా పంజాబ్ ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని మతాతీత ప్రజాస్వామిక నిబంధనలను రద్దుచేసినట్లు మహాసభ ఒక తీర్మానంలో ఆరోపించింది.

స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి—పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ మహాసభ బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ, పంజాబ్ ప్రజల యిక్కట్లకు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ బాధ్యుడని నిందించారు.

పంజాబ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుసర్దార్‌గుర్నాంసింగ్‌మాట్లాడుతూఅనీతితో కూడిన ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించినమీదట, పంజాబీసుబా సమస్య పరస్పర అవగాహనతో పరిష్కారం అవుతుందని చెప్పారు.

హిందువులు సిక్కుల మధ్య నేటి సమైక్యతను కాపాడవలెనని విజ్ఞప్తి చేశారు.

మాస్టర్ తారాసింగ్ ఉపన్యసిస్తూ 'కాంగ్రెస్ దుష్పరిపాలన'ను అంతంచేసేందుకు, చైనా దురాక్రమణను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ప్రజలను సమాయత్తం చేసేందుకు సమైక్య కూటమిలో అకాలీదళ్ చేరిందని చెప్పారు. కాంగ్రెసు దుష్పరిపాలన అంతంకావడం, పంజాబీ సుబా సిద్ధికి ఒక మార్గమని పేర్కొన్నారు.

బికనీర్ కాంగ్రెస్ వాదిపై బందిపోటు నేరం విచారణ

బికనీర్, డిసెంబరు 9—బికనీర్ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాం రతన్ కోచార్ అతని సహచరులపై గల నేర అభియోగం ప్రాథమిక విచారణ జరిపిన రాయ్‌సింగ్‌నగర్ న్యాయాధికారి, వారిపై జిల్లా సెషన్సుకోర్టులో విచారణ జరగాలని గత శనివారం నిర్ణయించారు.

ప్రధాన ముద్దాయి అయిన బందిపోటు దొంగ జగమల్‌సింగ్‌తో కలసి వారు బందిపోటు దొంగతనానికి కుట్రచేసినట్లు, ప్రోత్సాహమిచ్చినట్లు, వ్యక్తులను అపహరించి అక్రమంగా నిర్బంధించినట్లు వారిపై నేరవిచారణ జరుగుతున్నది.

జగమల్‌సింగ్ పాకిస్తాన్ న్యాయస్థానం విచారణలో ఉన్నాడు.

ఆరోగ్య కారణాలపై కోచార్ జామీనుపై విడుదల అయినారు.

భారత దేశంపై పోప్ ఆసక్తి

ప్రధాని నెహ్రూకు కానుకగా మూడు పతకాలు

రోం, డిసెంబరు 8—భారత దేశంపై తనకుగల ఆసక్తికి నిదర్శనంగా పోప్‌పాల్ వాటికన్ మండలికి చెందిన మూడు పతకాలు ప్రధాని నెహ్రూకు పంపిస్తున్నారని బొంబాయి ఆర్చిబిషప్ కార్డినల్ వలేరియన్ గ్రేసియస్ నిన్న ఇక్కడ చెప్పారు.

నాగాలాండ్‌లో సామరస్య సంప్రదింపు లేవీలేవు

ఢిల్లీ, డిసెంబరు 8—ఫిజో అనుచరులైన నాగా దుండగులకూ నాగాలాండ్ అధికారులకూ మధ్య ఏవైనా సంప్రదింపులు జరుగుతున్నట్లు తమకు తెలియదని నిన్న ఇక్కడి అధికారవర్గాల వారు చెప్పారు.

ఇట్టి సంప్రదింపులు జరుగుతున్నట్లు లండన్ నుండి కొన్నివార్తలు వచ్చాయి.

శిశు మరణాలు

ఢిల్లీ, డిసెంబరు 9—భారతదేశంలో శిశు మరణాల సంఖ్య క్రమంగా తగ్గుతున్నదని తెలుస్తున్నది. గత పదిఏండ్లలో అనగా 1952 నుండి 1961 వరకు ఈ మరణాల సంఖ్య వేయికి 116 నుండి 83 కు తగ్గింది.

అదనపు భూమిశిస్తు: రాజ్యాంగం సవరణ

రాష్ట్రంలో స్వతంత్రపార్టీ సత్యాగ్రహ సన్నాహాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 9— రాష్ట్రంలో అమలుజరిపిన అదనపు భూమిశిస్తు శాసనం కేంద్రం ప్రతిపాదించిన భారత రాజ్యాంగ 17 వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రం మొత్తంపైన సత్యాగ్రహం జరిపించాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశంలో తీర్మానించుకొన్నారు.

ఈ సత్యాగ్రహం జరిపించేందుకు సమోదు అయిన కార్యకర్తలు తమ తమ జిల్లాలలో సత్యాగ్రహులను నమోదుచేసి, ఈ ఉద్యమాన్ని నడిపించే నిమిత్తం విరాళాలు కూడా వసూలు చేస్తారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి శాసనసభ స్వతంత్ర పార్టీ పక్షం నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షత వహించారు. ఇటీవల సంభవించిన వరదలవల్ల డెల్టా ప్రాంతంలో పంటలకు కలిగిన నష్టాన్ని గురించి కూడా హెచ్చుగా తీర్మానాలు చేశారు. వ్యవసాయ దార్లపై హెచ్చుగా పన్నులభారం మోపారనీ, మెట్ట, పల్లపు భూములపై శిస్తు రెండింతలు పెంచి, నిర్బంధంగా వసూళ్లకు పూనుకొన్నారనీ, ఇందుకు తోడుగా విద్యుచ్ఛక్తి,బహుమతిపత్రాలు, చిన్న మొత్తాలద్వారా వసూళ్ళు భరించరానివిగా వున్నవనీ మరొక తీర్మానం చేశారు.

ఇందుకుతోడుగా భూమిశిస్తు, ఎక్సైజు బకాయిలు నిర్బంధంగా వసూలు చేసే నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసిందనీ, ఈ పరిస్థితులన్నీ రైతులకు చాల యిబ్బంది కల్గిస్తున్నవనీ, రాష్ట్రంలో చక్కెర కొరత తీవ్రంగా వున్నదనీ, కండ చక్కెరపై అదుపు రైతులకు గొడ్డలిపెట్టనీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎన్. జి. ఓ. లకు వేతనాలు పెంచకపోవటం చాల విచారకరమనీ, గ్రామోద్యోగులకు సంబంధించినంతవరకూ త్వరగా ఉన్నితన్ సంఘ సిఫార్సులను అమలు జరపాలనీ స్వతంత్ర పార్టీ తీర్మానించింది.

వెనుకబడినవర్గాలను గురించి యిటీవల రాష్ట్ర హైకోర్టు యిచ్చిన తీర్పు ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేయకపోవటం విచారకరమనీ, సాంఘికంగా వెనుకబడిన జాతులకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోయిందనీ విమర్శిస్తూ తీర్మానాలు చేశారు.

నూతన గ్రామ పంచాయతీల బిల్లువల్ల గ్రామ పంచాయతీలు ప్రభుత్వానికి అనుబంధ సంస్థలుగా రూపొందగలవని, గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా అభివృద్ధిచేందలేవు చాల వరకు పరిమితమైనదనీ తీర్మానాలు చేశారు.

100 మునిమనుమలున్న 90 ఏళ్ల వృద్ధురాలు

ఉత్తరప్రాంసు, డిసెంబరు 8—ఉత్తర ప్రాంసులో ఎటిన్‌వర్లీ గ్రామంలో 90 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి మేడలీన్ ఫ్లెహావ్ అనునామె నిన్న తన నూరవ ముని మనుమడు పుట్టినందుకు సంతోషంగా ఉత్సవం చేసుకొంది. కొద్దివారాలలో ఇంకా కొందరు 5 వ తరం మునిమనుమలను ఆమె చూడగలదని ఆశిస్తున్నారు.

థాయ్‌రాజు జన్మదినం: 15000 ఖైదీల విడుదల

బాంగ్‌కాక్, డిసెంబరు 8—థాయ్‌లాండ్ భూమిబల్ జన్మదినోత్సవ సందర్భంగా నిన్న 15000 మంది ఖైదీలను క్షమించి విడుదల చేశారు. మరి కొందరు యావజ్జీవ ఖైదీలను కూడా కొద్దిరోజుల్లో విడుదల చేస్తారు.

మహారాజుకు నిన్నటితో 36 సంవత్సరాలు నిండినవి. బంగారు పల్లకీలో మహారాజును పురవీధులలో ఊరేగించి ఉత్సవం జరిపారు.

దక్షిణ రాష్ట్రాలనుంచి హెచ్చుగా పండ్లు ఎగుమతి

మద్రాసులో ఉమ్మడి మండలి: మంత్రి శ్రీ బలరామరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 9— దక్షిణ రాష్ట్రంనుంచి విరివిగా పండ్లను ఎగుమతి చేయటానికి మద్రాసులో దక్షిణ రాష్ట్రాల ఉమ్మడి వాణిజ్య సంస్థను ఒకదానిని ఏర్పాటుచేయనున్నామనీ, ఇందుకు రాష్ట్రప్రభుత్వం వాటాధనం క్రింద రూ. 2½ లక్షలు పెట్టుబడి పెట్టుతుందనీ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి తెలియజేశారు.

జిల్లా మార్కెటింగ్ సంఘాల అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ఈ క్రిందివిధంగా తెలియజేశారు: దక్షిణ రాష్ట్రాలలో పండే వివిధరకాల ఫలజాతులకు విదేశాలలో మంచి గిరాకీని పరిశీలించి హెచ్చుగా సరకు ఎగుమతి చేసే నిమిత్తం ఉమ్మడి మండలి కృషి చేస్తుంది.

ప్రస్తుతం రాష్ట్రంలోని తెలంగాణా: ఆంధ్ర ప్రాంతాలలో రెండు వేరు వేరు మార్కెటింగ్ చట్టాలస్థానే రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర ప్రాంలో రెండు వేరు వేరు మార్కెటింగ్ చట్టాలు అమలులో వున్నవి. పై రెండు చట్టాలస్థానే రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర శాసనాన్ని రూపొందించనున్నది. ఇందుకు ప్రస్తుత శాసనంలోని ప్రయోజనకర అంశాలన్నీ సమగ్ర శాసనంలో పొందుపరుచటానికి రాష్ట్ర శాసన పరిశీలన సంస్థ కృషిచేస్తున్నది. రాబోవు బడ్జెట్ సమావేశాలలో ఈ చిత్తుశాసనాన్ని శాసనసభలో ప్రతిపాదించటం జరుగుతుంది.

ఈ శాసనంలోని సరకుల జాబితాలో పండ్లు కూరగాయలు: చెపలను చేర్పించనున్నాము. ఈ సరకులపై ప్రస్తుతం పురపాలక సంఘాలు సుంకాలను వసూలు చేస్తున్నవి. నూతన చట్టం ఫలితంగా పురపాలక సంఘాలకు సుంకాలు యివ్వటం జరుగుతుంది. ఇందుకు తోడుగా రాష్ట్ర పట్టణ పాలకశాఖ మంత్రితో సంప్రతింపులు జరుపుతున్నాము.

ప్రస్తుతం వ్యవసాయ సరకులుగా వున్న మిరప: ఎర్రగడ్డలు: పసుపు ఎగుమతి చేస్తున్న రైతులకు ప్రభుత్వం విరివిగా సహాయం చేస్తున్నది. ఇందుకుతోడుగా మార్కెటింగ్ సంఘాల అధ్యక్షులు అనువైనవిధంగా శాసనాలు, తీర్మానాలు రూపొందించవలసి వుంది.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. రైతులు కష్టించి పండిస్తున్నా: గిట్టుబాటు ధరలకై వ్యాపారులపై ఆధారపడవలసి వస్తున్నదని మంత్రి అన్నారు. "రైతులు ప్రస్తుతం పండించిన సరకును నిల్వచేసుకోవటానికి సరియైన గిడ్డంగులు లేవు. ఇందుకు తోడుగా రైతులకు సరకుపై ఋణాలు కూడా పుట్టడంలేదని వారన్నారు.-ఈవిధంగా రైతులు: వినియోగదార్ల మధ్య రెండు, మూడు చేతులు మారుతున్నందున అదనంగా దళారులే లాభాలు గడిస్తున్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ పరిస్థితి చాల విచారకరంగా వున్నందున రైతులకు తగువిధంగా రక్షణ కల్పించనున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఇతర రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలోని సహకార సంఘాలు చాల లాభదాయకంగా పనిచేస్తున్నవని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో క్రమబద్ధ వ్యాపార క్షేత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తెలియజేశారు.

సమితిలో జాన్సన్ ప్రసంగం

వాషింగ్టన్, డిసెంబరు 8— అమెరికా అధ్యక్షుడు జాన్సన్ డిసెంబరు 17 న తాను సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించనున్నట్లు నిన్న ఒక ప్రకటన చేశారు.

రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మాక్‌నమారాను, దక్షిణ వియత్నాం సందర్శించి అచట కమ్యూనిస్టులపై యుద్ధం ఏ పరిస్థితుల్లో ఉన్నదో పరిశీలించి రావలసిందిగా వియమించినట్లు కూడా అధ్యక్షుడు జాన్సన్ విలేఖరులతో సాయిలాపాయిలాగా గోష్ఠి జరుపుతూ వెల్లడించారు.

సమితిలో సర్వసభ ముగిసేముందే సభ్యులందరితోనూ పరిచయాలు తాను చేసుకోదలచినటు కూడా శ్రీ జాన్సన్ వివరించారు.

నీటా

మంచి

ప్రెస్

బటన్‌లకు

పెట్టిన

పేరు

NITA TRADE MARK

నీటా

మీరు విశ్వసించదగిన పేరు

మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ లకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు : షా ధర్మచంద్ ఖీమాజీ 13, నారాయణముదలి వీధి, మద్రాసు-1

తయారీదారులు : నీడిల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్ కెట్టీ పోస్టు, నీలగిరి, దక్షిణ ఇండియా.

SDMC-378

రైలుతో బస్సు ఢీకొని 17 మంది మృతి

ఇస్తాంబుల్, డిసెంబరు 9—పశ్చిమ టర్కీలో ఇల్మాజా వద్ద (మనిసా సమీపంలో) నిన్నరాత్రి ఒక రైల్వే లెవల్ క్రాసింగు వద్ద చిన్న బస్సు ఒకటి రైలుతో ఢీ కొనటంతో బస్సులోని 17 మంది చనిపోయారని ఇచ్చటికి వచ్చిన వార్తల వల్ల తెలుస్తున్నది.

మొలలను అణచివేసే కొత్త విధానం
దురదను పోగొట్టి — త్వరితంగా నొప్పిని నివారించును.

ప్రప్రథమంగా, విజ్ఞానం ఒక కొత్త గుణకరమును కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెప్పుకు బాధలను వదిలి, నొప్పిని పోగొట్టుటకు అత్యద్భుతకరమైన శక్తి గలదు. ...

ప్రిపరేషన్ హెచ్



హిందీ భాషోన్మాదం జాతీయ ఐక్యతకే ప్రమాదం

కలకత్తాసభలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం విమర్శ

కలకత్తా, డిసెంబరు 9— **"హిందీభాషోన్మాదం జాతీయ ఐక్యతకు ప్రమాదం" అని ఉక్కు, గనులు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తీవ్రంగా విమర్శించారు.**

మహాకవి సుబ్రహ్మణ్య భారతి 82 వ జన్మదినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు : "మనం భాషోన్మాదంపై పోరాడవలసిందే" కాని అది పరభాషాద్వేషంగా పరిణమించరాదు. దేశంయావత్తు ఒకే జాతిగా రూపొందుతున్నది. దురదృష్టవశాత్తు భాషలు ఒక సమస్యగా పరిణమించాయి. భాష ప్రజలను సంఘటితపరచడానికీ ఉపయోగిస్తుంది, వేరు చేయడానికి ఉపయోగిస్తుంది.

"హిందీ ప్రభుత్వ భాష అయినంతమాత్రాన రాజ్యాంగం ప్రకారం దేశమంతా ఒకే భాషగా ఉండిపోవటం జరగదు. హిందీకి ఇంకా అంతటి స్థాయి రాలేదు. మనం ఇతర భాషలను గౌరవించాలి. అయితే హిందీని అమలుపరచటంలో మిగిలిన భాషల పరిస్థితిని ఆలోచించాలి. హిందీ భాషోన్మాదం అన్నిచోట్లా ఉన్నది. దాన్ని యావద్భారతంలోనూ అధికార భాషగా చేయదలిస్తే ఆ భాషోన్మాదం ప్రమాదకారి అవుతుంది.

"మనం హిందీని వ్యతిరేకిస్తున్నామని కాదు. అది జాతీయ సమస్య కనుక, పాక్షికంగా పరిష్కరించటం తగదు. విస్తృత పరిష్కార మార్గాలు అన్వేషించకపోతే అనేక కష్టాలు తప్పవు. ఈ సమస్యను సామరస్యంతో పరిష్కరించాలి కానీ, ఉన్మాదంతో కాదు."

జైలులోకి నల్లమందు తెప్పించుకొన్న ఖైదీ

కోయంబత్తూరు, డిసెంబరు 8—నిన్న కుప్పురాజు అనే ఖైదీ శిక్షాకాలం పూర్తి అయి ఖైదునుండి విడుదలై జైలుగేట్లు దాటి ఆరుబయటికి రాగానే పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

జైలులో అతనున్న గదిలో దొంగతనంగా తెప్పించుకొన్న నల్లమందు పొట్లాలు దుప్పటి జైలు అధికారులకు చిక్కి పోలీసులకు రిపోర్టు చేసినందుకు తిరిగి పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

కుప్పురాజు 'దొంగతనం' నేరానికే మూడు నెలలు ఇంతవరకూ ఖైదుశిక్ష అనుభవించాడు.



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

ఆంధ్రప్రభ శం 2331

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 334 ★ చిత్తూరు: బుధవారం 11-12-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

ఫోన్: 73203

(ఆంధ్ర, మైసూరు ప్రభుత్వములచే ఆమోదించబడినది)

మీ నీటి సమస్యలను బోర్ బావులు తవ్వుట ద్వారా పరిష్కరించుకొనండి. పూర్తి వివరములకు: విజయ కుమార్ ఇండస్ట్రియల్ వర్క్సు, రోటరీ కోర్ డ్రిల్లులు తయారు చేయువారు, ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టు సమీపంలో, 39, వెస్టన్ గుండిరోడ్డు, బెంగుళూరు-2.

తంతి: "COREDRILL" (పంపిణీ అడ్రసుకు వ్రాయండి)

Paramount

చైనా దురాక్రమణలో 14500 చదరపు మైళ్లు

ఢిల్లీ, డిసెంబర్ 10— చైనా దురాక్రమణ క్రింద లడఖ్‌లో 14500 చదరపు మైళ్లు ఇంకా ఉన్నదనీ, ఈశాన్య ప్రాంతమేదీ దురాక్రమణలో లేదనీ విదేశాంగ శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ రాజ్యసభలో చెప్పారు. ఈశాన్య ప్రాంతంలో నాగా విద్రోహులు లేరనికూడా చెప్పారు.

అధిక ధరలకు కొనుగోలుశక్తి జనాభా పెరుగుదల కారణాలు

రాజ్యసభలో సహాయ మంత్రి థామస్ వివరణ

ఆహారధాన్యాల అధిక ధరలతో ప్రజలు సర్దుకోవాలని హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, డిసెంబరు 10—

బియ్యం ధర పెరుగుదలకు అధిక ఉత్పత్తి ఖర్చుకు కొనుగోలు శక్తి పెరగడం కారణమని ఆహార శాఖ సహాయమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఆహారం—చక్కెర విధానంపై చర్చకు నాందిగా శ్రీ థామస్ ప్రసంగిస్తూ, పెరుగుతున్న జనాభా మరొక చెడువిషయమని పేర్కొన్నారు.

అప్పటికే రైతుకు లాభదాయకమైన ధర లభించడంలేదని, విదేశీ నిపుణులు ఈ అభిప్రాయంతో ఏకీభవించినట్లు చెప్పారు.

ధర పెంచాలని భావిస్తున్నట్లు, కాని భారతదేశ జనాభాలో దాదాపు 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడడంవల్ల, ధరలకు మద్దతు ఇవ్వడంలో ఒక పరిమితి ఉంటుందని చెప్పారు. ధరలకు ఇచ్చే మద్దతును మిగతా 30 శాతం ప్రజలు భరించవలసి ఉంటుందని అన్నారు.

పశ్చిమబెంగాలు సంగతిని శ్రీ థామస్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, అచ్చట వరినిచ్చే భూముల్లో జనుము సాగుచేయడంవల్ల వ్యవసాయదారులకు అదనంగా రు. 21 కోట్లు లభించినట్లు, కాని బియ్యం పరిస్థితి విషమించినట్లు వివరించారు.

జీవన వ్యయ సూచికలో పెరుగుదల భారతదేశానికి వింత విషయంకాదని, జపాన్—ఫ్రాన్సు—యుగోస్లావియా—గ్రీస్ దేశాలలో జీవన వ్యయం యింకా ఎక్కువ పెరిగిందని అన్నారు.

ధరలను ప్రభుత్వం సర్వదా గమనిస్తూ, అధికోత్పత్తి సాధనకు వీలున్నంతవరకు సర్వవిధాల ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

చక్కెర విషయం ప్రస్తావించి, మిగులు ఉన్నప్పుడే భారతదేశం చక్కెర ఎగుమతి చేయాలనే వాదం తప్పు అని చెప్పారు.

ఎగుమతులు పరిశ్రమల నిలకడ స్థితికి, యంత్రాల మరమ్మతు మొదలగు పనులకు తోడ్పడగలవని కూడా చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశంలో వినిమయంపై అదుపు అనివార్యమని పేర్కొన్నారు.

గత మాసం 30 తేదీ వరకు మొత్తం చక్కెర ఉత్పత్తి 2.55 లక్షల టన్నులు. క్రిందటి ఏడాదిలో ఆ తేదీవరకు ఉత్పత్తి 1.72 లక్షల టన్నులు. అనగా 83 వేల టన్నులు అధికంగా ఉత్పత్తి అయింది. నిర్ణయించిన లక్ష్యం ప్రకారం దేశంలో 33 లక్షల టన్నులు ఉత్పత్తి చేయలేకపోయినప్పటికీ, 30 లక్షల టన్నులు ఖచ్చితంగా ఉత్పత్తి చేస్తారని అన్నారు.

ఇతర వస్తువుల ధరల స్థాయికి అనుగుణంగా ఆహార ధాన్యాల అధిక ధరల స్థాయితో ప్రజలు సర్దుకోవాలని శ్రీ థామస్ చెప్పారు.

1962—63 సంవత్సరం వ్యవసాయ విషయంగా భారతదేశానికి బహు చెడ్డ సంవత్సరం అని పేర్కొన్నారు.

అంతా లోపభూయిష్టం

ఇంతకుముందు ప్రభుత్వ ఆహార—చక్కెర విధానంపై కమ్యూనిస్టు నాయకుడు ప్రచండమైన విమర్శ ప్రారంభిస్తూ, ఉత్పత్తినుండి పంపకంవరకు అంతా లోపభూయిష్టంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

ఒకవైపు దేశం చక్కెరకోసం దేవులాడుతున్న సమయంలో ఎగుమతి విధానం విరమించుకోవాలని కోరారు.

ప్రస్తుత ఉత్పత్తితీరు ప్రకారం దేశం ఆహార స్వయంసమృద్ధి సాధించేందుకు ఒక తరం పట్టగలదని అన్నారు. ప్రభుత్వ ఆహార విధానంలో సమూలమైన పునర్నిర్మాణం, ఆహార ధాన్యాలలో పటిష్టమైన ప్రభుత్వ వ్యాపారం కావాలని చెప్పారు.

తర్వాత జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యాపారాన్ని వ్యతిరేకించారు. దానివల్ల అధికార వాదుకమైన అసమర్థత ఏర్పడి, మళ్లీ కంట్రోళ్లు తెచ్చిపెట్టుతుందని అన్నారు. పరిమితికి లోబడిన భూమి కలిగిన రైతులవద్దనుండి భూమిని లాగివేయరని ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు. అందువల్ల అధికోత్పత్తికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. చెరుకు ధరను పెంచాలని కూడా కోరారు.

శ్రీ ఎం. గోవిందరెడ్డి (కాం) మాట్లాడుతూ అధిక ఆహారోత్పత్తి విషయాన్ని కేంద్రంలో, రాష్ట్రాలలో అవాంతర సమస్యగా భావించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నియమించే వస్తు సంఘాలలో రైతులకు ప్రాతినిధ్యం ఇవ్వడంలేదని చెప్పారు. ఆహారం అలవాట్లలో మార్పులను గురించి ప్రజల్లో ప్రబోధ ప్రచారం సాగించాలని కూడా కోరారు. పిళ్లై సంత ఎక్కువ చక్కెర ఎగుమతి చేయాలని అన్నారు.

గోవా నియోజకవర్గంలో ఐక్యగోవన్ గెలుపు

పాంజిం, డిసెంబరు 10—గోవా, డయ్యూ డామన్ ఎన్నికలలో గోవా శాసనసభా నియోజకవర్గంనుండి ఐక్యగోవన్ పక్ష అధ్యక్షుడు డా॥ జాన్ డి సీక్వేరా ఎన్నికైనారు.

ఢిల్లీ, డిసెంబరు 10—సమర్థవంతంగా నిర్వహించని చక్కెర మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడమాదీ అనే ప్రశ్న విస్తృత సమస్యలని ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఏ. యం. థామస్ నిన్నరాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తాకు చెప్పారు.

చిత్రజగత్తు!



'మావాడు కాఫీకి రమ్మంటే రానన్నారు...'

'వాడు కాఫీకి లొంగే రోజులు పోయాయి; ఇక వాడితో పని జరగాలంటే కాయితాలు కావాలి; వాడికి ప్రమోషన్ వచ్చిందిరా బాబూ!...'

భారతదేశంలో తారాపూర్ అణుశక్తి కేంద్రానికి అమెరికా 38 కోట్ల పదిలక్షల రూపాయలు సహాయం చేస్తున్నది. శనివారంనాడు ఢిల్లీలో ఒడంబడికపై ఉభయప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేస్తున్నారు

ప్రణాళికా పురోగతిపై ఆశాభంగం-విమర్శ

పునర్వ్యవస్థీకరణకు లోక్‌సభలో సూచనలు

ఢిల్లీ, డిసెంబరు 10—

మూడో ప్రణాళిక పురోగతిలో నేటి ప్రతిష్టంభనను తొలగించేందుకు ముఖ్య చర్యగా ప్రణాళికా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించాలని లోక్‌సభలో నిన్న పలువురు సభ్యులు సూచించారు.

మూడో ప్రణాళిక మధ్యంతర అంచనాలపై నిన్న మూడవరోజు చర్చ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఇంతవరకు మాట్లాడిన వారు అందరికన్నా ఘాటుగా ప్రసంగించారు.

ప్రణాళికా నిర్వహణలో, లోటుపాట్లకు పరిపాలనా యంత్రాంగాన్ని శ్రీ ఆజాద్ నిందిస్తూ వైఫల్యాలకు బాధ్యత నిర్ణయించాలని కోరారు.

శ్రీ కె. హనుమంతయ్య (కాం) ప్రణాళికా సంఘం పునర్వ్యవస్థీకరణ జరగాలని గట్టిగా వాదించారు. పోటీమంత్రిత్వంగా పనిచేస్తున్న ప్రణాళికా సంఘం ప్రస్తుత నిబంధనావళి నేటి పరిస్థితికి అనుకూలమని పేర్కొన్నారు. ప్రణాళికా సంఘ సభ్యులు ప్రణాళికా నిర్వహణకు కూడా బాధ్యులుగా ఉండేందుకు ప్రభుత్వ సభ్యులలో పెద్దలు మాత్రమే సభ్యులుగా ఉండాలని సూచించారు.

అన్ని పార్టీల వారు ప్రణాళికా పురోగతిని విమర్శిస్తూ ఆశాభంగం వెలిబుచ్చారు. సోషలిస్టు లక్ష్య సాధనపై వారు సందేహాలు కూడా ప్రకటించారు.

కాని గనులు—ఇంధనశాఖ మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా, ప్రణాళికాలక్ష్యాలను సాధించలేక పోయినందువల్ల చెదిరి పోవడంలేదని అన్నారు. దేశం ఇప్పటికీ తేరుకొంటున్నదనీ లోపాలు ఉన్నందువల్ల సంభవమని తను భావించినట్లు చెప్పారు. ఈ దశ మరికొంత కాలం సాగవచ్చునని అన్నారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు సేట్ గోవింద దాస్ ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, ప్రణాళికను రద్దుచేయడం వివేకమూ కాదు ఆచరణ యుక్తమూ కాదని అన్నారు. కాని లోటుపాట్లను తెలుసుకొని నివారణలు కనిపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ప్రణాళికా లాభాలు కొద్దిమంది కైవసం

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా ప్రసంగిస్తూ ప్రణాళికలవల్ల కలుగుతున్న లాభాలను కొద్దిమంది వారిహక్కుభుక్తం చేసుకొంటున్నారని, ఆ విధంగా స్వార్థపూరితమైన వర్గం పెరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో సోషలిజం వైపు పురోగతిని వీరు గట్టిగా ప్రతిఘటిస్తారని కూడా చెప్పారు. పరిపాలనా యంత్రాంగానికి దుబారాఖర్చుపై మక్కువ అని ఆరోపించారు.

27 కోట్లమంది భారతీయులు రోజుకు 3 అణాలమీద బతుకుతుండగా, ప్రధాన మంత్రి భోగవిలాస జీవితం గడుపుతున్నట్లు

(మిగత 2 వ పేజీలో)

ఉపాధ్యాయులకు త్రిప్రయోజన పథకం

త్వరగా అమలు జరిపేందుకు నూతన నిబంధనలు

హైదరాబాదు, డిసెంబరు 10—

ఉపాధ్యాయులకై నిర్దేశించిన త్రిప్రయోజన పథకం త్వరగా అమలుజరపటానికి ప్రభుత్వం నూతన నిబంధనలను రూపొందిస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రతిపాదించిన ఆక్షేపణ తీర్మానానికి సమాధానం చెప్పుతూ మంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు:—

ఈ త్రిప్రయోజన పథకం 4437 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కానీ యింతవరకు ఎవరికిగానీ మంజూరు చేయలేదు. పలుచోట్ల ఉపాధ్యాయ సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేస్తున్నందున, సకాలంలో దరఖాస్తులు రాకపోవటంవల్ల మంజూరు చేయుటానికి వీలులేకపోయింది. హైదరాబాదులోని బాలికల పాఠశాలలనుంచి 183 మంది ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకున్నారు.

కొన్ని ప్రాంతాలలో ఈనాటికీ ఉపాధ్యాయులకు సర్వీసు రిజిష్టర్లు లేవు. అన్ని పాఠశాలల్లోను ఉపాధ్యాయులకు సర్వీసు రిజిష్టర్లు వుండేలాగు చూడాలని జిల్లా విద్యాశాఖ ఉద్యోగులను కోరటం జరిగింది.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఉపాధ్యాయులకు త్రిప్రయోజన పథకం మంజూరుకాలేదని శ్రీ రామకృష్ణయ్య తెలియజేశారు. పదవీకాలం ముగిసిన ఉపాధ్యాయులందరికీ ఈ పథకం ఏర్పాట్లయ్యేలాగు చూడాలని వారన్నారు.

కర్నూలు కడప కాలవ ఆయకట్టు అభివృద్ధికై ప్రత్యేక ప్రయత్నం

నంద్యాల ప్రాంతంలో సహకార చక్కెర కర్మాగార స్థాపన సంకల్పం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నంద్యాల, డిసెంబరు 10—

కర్నూలు కడప కాలవక్రింద అభివృద్ధికై సుమారు ఆరుకోట్లు ఖర్చుపెట్టారు. అంచనాల ప్రకారం, కాలవకు సిమెంటు చేయటం, కాలువలు త్రవ్వటం వగైరా పనులు పూర్తికావచ్చినవి. ఆయకట్టు స్థిరీకరణ కార్యక్రమంలో 280 వేల ఎకరాలకుగాను 90 వేల ఎకరాలు ఇంకా సాగుక్రిందికి రాలేదు. నంద్యాల ప్రాంతంలో ఒక సహకార చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించాలని ప్రయత్నం సాగుతున్నది.

ఇక ప్రస్తుతం ఏ కారణాలచేత నీరు ఉన్నప్పటికి సాగు వృద్ధికాలేదు అనే విషయం తెలుసుకొనటానికి ఈ నెల ఖరునైన ఆదోనిలో, ఇరవై ఒకటవ తేదీన నంద్యాలలో ముగ్గురు మంత్రులతో రైతుల సమావేశాలను ఏర్పాటు చేసినారు. ఆహారమంత్రి శ్రీ బలరామరెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, నీటిపారుదల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, చీఫ్ ఇంజనీర్ సభలకు వస్తారు. రైతుల ఇబ్బందులను విచారణ చేస్తారు. సమితుల అధ్యక్షులు, పంచాయితీల ప్రముఖులు, రైతులు పాల్గొనే ఈ సమావేశాలలో క్రింది విషయాలు చర్చిస్తారు అని స్పెషల్ కలెక్టరు తెలియజేశారు:

25 ఎకరాల బ్లాకుకు బదులు ప్రతి సర్వే నెంబరుకు పిల్ల కాల్వలు త్రవ్వాలి.

రస్తాలు, వంతెనలు కట్టాలి.

ఆయకట్టు క్రింద చేర్చినప్పటికీ నీరు ఉపయోగించకుండా "నీరు మాకువద్దు" అనే వారి భూములను ఆయకట్టునుంచి తొలగించినప్పటికీ సాగుబడి క్రింద ఉన్న భూములను వెంటనే ఆయకట్టు క్రిందికి చేర్చాలి.

నంద్యాల చుట్టూ చేర్చిన చెరకు ఆయకట్టు క్రింది భూములను ఆధారం చేసుకుని వెంటనే సహకార చక్కెర ఫ్యాక్టరీ నెలకొల్పాలి.

స్పెషల్ కలెక్టరు శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ రామిరెడ్డి, శ్రీ జగన్నాథరావు కూడా ఈ సమావేశాలలో పాల్గొంటారు.

ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన పంచాయతీలు

బహుమతులకై రూ. 2 కోట్లు ఖర్చుకాగలదని వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 10—రాష్ట్రములో ఏకగ్రీవంగా ఎన్నికకానున్న గ్రామ పంచాయతీలకు బహుమతులు యిచ్చే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రూ 2 కోట్లు ఖర్చు కాగలదనీ, ఈ ఖర్చు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి వున్నుందనీ శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వ. పా) అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శాసనసభలో అన్నారు.

ఈ ప్రతిపాదనలు ఈ నాటికీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవనీ, ఈ వ్యవహారం పంచాయతీ సభ్యుల ఎన్నికలవరకే పరిమితం చేయాలా? లేక అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోఆప్టు సభ్యుల ఎన్నికలకు కూడా విస్తరింపచేయాలా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగే మేజర్ పంచాయితీలకు రూ 10 వేలకన్నా హెచ్చుగా ధనం యివ్వాలని అభిప్రాయపడుతున్నామని మంత్రి అన్నారు.

ట్రిబ్యునల్ తీర్పుపై హైకోర్టు ఉత్తర్వు

'పైనీర్' పత్రిక కార్మికుల కేసు

అలహాబాద్, డిసెంబరు 10—లక్నో నుండి వెలువడే 'పైనీర్' ఆంగ్ల దినపత్రికలో 8 మంది కార్మికులను పనిలోనుండి తొలగించినందుకు వారిని తొలగించిననాటినుండి నేటివరకు జీతభత్యాలు ఇవ్వవలసిందని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. సి. మాథుర్ త్రోసివేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలను పునఃపరిశీలించి విచారించవలసిందని ఉత్తర్వు చేశారు.

అన్నాదురైకు 6 నెలలు శిక్ష

మద్రాసు: డిసెంబరు 10—ద్రావిడ మున్నేట్రకజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురైకు, చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ టి. ఎస్. పొనుసుందరం నేడు ఆరునెలలు కైదుశిక్ష విధించారు. శ్రీ అన్నాదురైతోపాటు శిక్షపొందినవారు శ్రీ ... పొన్నవేలు: ... కె.పి. సుందరం. (పి.టి.)

బిహార్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

భాగల్‌పూర్, డిసెంబరు 10— బిహార్ శాసనసభకు బ్యాంకు నియోజక వర్గం నుండి శ్రీమతి వింధ్యవాసినీదేవి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికైనారు. ఆమెతో పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ బ్రిజుమోహన్‌సింగ్ స్వల్ప వోట్ల తేడాతో ఓడిపోయారు. క్రితం ఎన్నికలలో శ్రీ బ్రిజుమోహన్‌సింగ్ గెలుపును ఎన్నికల సంఘం గుర్తించనందున తిరిగి ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికలలో శ్రీమతి వింధ్యవాసినీదేవిని శ్రీ బ్రిజుమోహన్ గెలిచారు.

నదీజలాల తగాదాపై కోర్టువిచారణకూడదు

మైసూరు రాష్ట్రానికి కేంద్రం ఆదేశం పంపినట్లు ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 10—

నదీజలాల తగాదాపై న్యాయస్థానాల తీర్పులను కోరుతూ కోర్టులకు వెళ్లే ప్రయత్నాన్ని మానుకోవాలనీ, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా కేంద్రం అంతిమనిర్ణయం చేసేంతవరకు వేచివుండాలనీ కేంద్రం ఒక వర్తమానం పంపినట్లు మైసూరు ఆర్థిక శాఖమంత్రి శ్రీ బి. డి. జెట్టి శాసనసభలో అన్నారు.

ముఖ్యమంత్రి పరంగా సమాధానం చెప్పుతూ శ్రీ జెట్టి ఈ క్రిందివిధంగా అన్నారు, నదీజలాల తగాదా చాల విషయాలలో ముడిపడి ఏనాటికి తేలనందున న్యాయస్థానాల తీర్పుకు ప్రయత్నించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నది.

ఈ నదీజలాల పంపిణీకి కేంద్రం మైసూరు రాష్ట్రానికి తాత్కాలికంగా కేటాయించిన 600 టి. ఎం. సి. నీటికి బదులుగా తమ పూర్తి వాటా

(మిగత 2 వ పేజీలో)

హిందూస్తాన్ సంస్థ నిర్మించిన విమానం

ఢిల్లీ, డిసెంబరు 9— 'హిందూస్తాన్ విమాన సంస్థ నిర్మించిన కృషక్ విమానాన్ని భారత వైమానిక శాఖకొని, అటువంటివి మరి 30 కావాలని కోరింది. ఈ విషయాన్ని మంత్రి శ్రీ కె. రఘురామయ్య లోక్‌సభలో శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కృషక్' విమానానికి అయిన ఖరుదు రు. 97వేలు, అందులో విదేశీ సరకు రు. 56 వేలకున్నది.

హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ విమానాలు, ఏరో ఇంజన్లు, రైలు పెట్టెలు తయారు చేయటం వలన విదేశీ ద్రవ్యం రు. 777 లక్షలు మిగిలింది" అన్నారు శ్రీ రఘురామయ్య.

టిబి గురించి మీరు తెలుసుకొనవలసిన విషయాలు

1. టిబి ఏ వయస్సులో ఉన్నవారికైనా పట్టుకుంటుంది.
2. టిబి వ్యాధిని ఎంత త్వరగా కనుక్కొని చికిత్సచేస్తే, తిరిగి స్వస్థతపొందడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుంది.
3. టిబి క్రిముల మూలంగా ఏర్పడుతుంది. అది అంటువ్యాధి.
4. ఈ క్రిములు విశేషంగా ఊపిరితిత్తులను పాడుచేయును. అయితే, అవి శరీరంలోని ఏభాగానికైనా వ్యాపించవచ్చును.
5. టిబి వ్యాధి మొదట హెచ్చరిక చేయదు. దాని చిహ్నములు కనిపెట్టడానికి దీర్ఘకాలం పట్టవచ్చును.
6. మామూలు చిహ్నాలు అలసట, ఆకలి లేకపోవడం, తూకం తగ్గడం, తరచుగా దగ్గు, తెరలు, జ్వరము, అనేక సందర్భాలలో ఉమ్మిలో నెత్తురు పడటం.
7. చిహ్నాలు కనబడకముందు గుండెను ఎక్స్‌రేతీస్తే, టిబి గోచరిస్తుంది. అప్పుడు దానిని పోగొట్టవచ్చును.

టిబి ని గురించి మీరు ఎక్కువగా తెలుసుకోవాలి. న్యూఢిల్లీ—2, నం. 3, రెడ్ క్రాస్‌రోడ్డు, ట్యుబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీకి వ్రాయండి.

మీరు వ్రాసే ఉత్తరాలమీద టిబి సీలుఅంటించండి. ఒక సీలు ఖరీదు 10 నయాపైసలు మాత్రమే.



సీల్సు దొరుకుచోటు ట్యుబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బర్కత్‌పుర, హైదరాబాదు; ఇంకను దాని వివిధ ఏజెన్సీలు

14 వ టిబి సీలు విక్రయోద్యమం

(న్యూఢిల్లీ, ట్యుబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ఏర్పాటు చేయబడినది)

స్పందాత.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లి., బొంబాయి-56.

బియ్యంధర పెంచిన వర్తకునిపై చర్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తాడేపల్లిగూడెం, డిసెంబరు 10—

ఒక బియ్యం వర్తకుడు ఎక్కువ ధరకు బియ్యాన్ని అమ్ముతున్నట్లు తెలిసి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ నిన్న తన డ్రైవరును ఆ వర్తకుని దుకాణానికి పంపారు. నిర్ణీత ధరకంటె ఎక్కువ ధరకు, కిలో 63 నయాపైసలకు ఆ వర్తకుడు డబ్బు పుచ్చుకుని రసీదు ఇవ్వనన్నాడట. ఈ వర్తకుని వ్యవహారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించారు

తప్పక వాడండి
పరిమళసంపూర్ణమగు
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కం పౌడరు.

అల్కా
బ్లేక్ టూత్ పౌడర్
ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
పళ్లను గట్టిపరచును
మరియు ఎదిగే
పిల్లలకు మంచిది.
అఫాశి
ఫార్మసుటికల్స్ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమద్‌నగర్
MIAS-APL-3442 A TEL

శోభకృతునామ సంవత్సరం
విజ కార్తీక బహుళ ఏకాదశి
1963 డిసెంబరు 11, బుధవారం
బహుళ ఏకాదశి: రా. 9—15 గం. వరకు
చిత్త: రా. 7—33 గం. వరకు
వర్జ్యం: రా. 1—53 ల 3—4 గం. వరకు

సత్పద్ధతి

సింహాలుగా రూపొందవలసిన వారిని ఆరీతిగా రూపొంద నివ్వకపోతే వారు నక్కలుగా తయారవుతారు. శక్తి స్వరూపిణులైన స్త్రీలు పురుషులచే అణగద్రొక్కబడుతూ ఉన్న కారణాన వారి శక్తి విశేషంగా వక్రమార్గాన బడుతూ ఉన్నది. స్త్రీలు ఇప్పు డెక్కువగా నక్కలవంటివారు కావచ్చు. కాని, పురుషులు వారిని అణగద్రొక్కడం అంతరించినప్పుడు వారే సింహాలుగా మారిపోవడం తథ్యం.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబరు 11, బుధవారం

పచ్చి అసత్యాలు

కాశ్మీర్‌లో చాక్‌నాట్ గ్రామం వద్ద యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినది పాకిస్తానే కాని ఇండియా కాదు అని మిత్రరాజ్యసమితి సైనిక పరిశీలకుడు విస్పష్టంగా తీర్పు చెప్పిన తరువాత ఇంతకాలం పాకిస్తాన్ చేసినది ఎంతటి అబద్ధ ప్రచారమో లోకానికి మరింత బాగా తేటతెల్లమైపోయింది.

చాక్‌నాట్ గ్రామ ప్రాంతంలో యుద్ధ విరమణరేఖ వద్ద ఒడంబడికకు విరుద్ధంగా సైన్యాలను కేంద్రీకరించ నారంభించింది పాకిస్తాను. కాని, ఆ పని భారతదేశమే చేస్తున్నట్టు అల్లరిమాత్రం అంతూపొంతూ లేకుండా పాకిపోయింది. మిత్రరాజ్య సమితి పరిశీలకుల ద్వారా తన పచ్చిఅబద్ధం త్వరలోనే బయటపడక తప్పదన్న సంకోచమైనా దానికి అప్పట్లో కలగలేదు.

యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాకిస్తానును కవ్వించే ఉద్దేశం భారతదేశానికి ఏకోశానా లేదు. పైపెచ్చు ఆ ఒప్పందాన్ని యథాతథంగా పాటించడమే తనకు శ్రేయస్కరమని భావిస్తూఉంది. కాని, ఈవిధంగానైనా భారతదేశంతో గిల్లికజ్జా పెట్టుకొని యుద్ధ విరమణరేఖను ఉల్లంఘించ జూస్తున్న పాకిస్తానుకు ఇదంతా తేళ్ళు జెర్రులు ప్రాకినట్లుగా ఉండిపోయింది. ఏమి చేయడానికీ పాలుపోక అభూత కల్పనలతో అసత్య ప్రచారాలకు దిగి సమితి పరిశీలకులు సత్యం బయట పెట్టడంతో లోకం ముందర తానే తుదకు అపహాస్యం పాలైంది.

చాక్‌నాట్ ప్రాంతంలో భారతదేశం సైన్యాలను కేంద్రీకరించిన జాడ సమితి పరిశీలకులకు అణుమాత్రమైనా గోచరించలేదు. పైపెచ్చు అచటికి చేరువలో పాకిస్తాన్ తన సైన్యాలను ప్రోగుచేసి ఉంచిన లక్షణాలే కొట్టవచ్చినట్టు కనిపించాయి. యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఒకప్రక్క ఇలా తానే తెంపరితనంతో ఉల్లంఘిస్తూ, వేరొకప్రక్క భారతదేశమే ఈ అత్యాచారానికి ఒడిగటినదంటూ భద్రతా సంఘానికి సైతం పిర్యాదు చేయ సమకట్టిన పాకిస్తాన్ దుస్సాహసాన్ని ఏమనాలి?

సత్యం ఈరీతిగా బయటపడినందుకు పాకిస్తాన్ సిగ్గుపడే సూచనలుకూడా ఏమీలేవు. ఎవ్వ రేమనుకున్నా తను చేయదలచుకున్నది చేసుకుంటూ పోవడమే దాని ఆశయంగా కనిపిస్తున్నది. ఇటు కాశ్మీర్‌లోనూ, అటు తూర్పు పాకిస్తాన్‌లోనూ ఏవో కొన్ని కయ్యాలు భారతదేశంతో కల్పించుకోడమే దాని ప్రస్తుత కార్యక్రమమైనట్టు స్పష్టంగా గోచరిస్తూఉంది.

పాకిస్తాన్ చెప్పుచేతుల్లో ఉండే "అజాద్ కాశ్మీర్" ప్రభుత్వంద్వారా యుద్ధ విరమణరేఖ ప్రాంతానగల పౌరులకు వేలకొలదిగా తుపాకులు పంచిపెట్టుతున్నారట. భారత సైనికులు అచటి గ్రామాలపై దాడిచేస్తూ పశువులనూ, స్త్రీలనూ అపహరించుకొని పోతున్నారని మరొక దుష్ప్రచారం జయలుదేరదీశారు. పౌరులకు తుపాకులు పంచిపెట్టడం అట్టి దాడులను ప్రతిఘటించడానికేనట. అబద్ధాలు సృష్టించడంలో పాకిస్తాన్ 'అందెవేసిన చెయ్యి' అని లోకానికి బాగా తెలిసిందే. కనుక ఈ ఆరోపణలో అణుమాత్రమైనా నిజముంటుందని విశ్వసించేవారు ఎవ్వరూలేరు.

పాకిస్తాన్ భారత దేశంపట్ల తనకున్న ద్వేషాగ్నిలో తానే దహించుకొని పోతున్నది. అసత్య ప్రచారాలచే అది భారత దేశాన్ని సాధించగలిగేది ఏమీ లేదు. అవన్నీ తుదకు దానికే బెడిసికొట్టేమాట నిశ్చయం. కాని, భారతదేశం చాలా అప్రమత్తంగా ఈసందర్భంలో మెలగవలసి ఉన్నది. తన శాంతి విధానాన్ని విబ్బరంగా కొనసాగించుకుంటూ పోవడమే దానికిప్పుడు శ్రీరామరక్ష.

భారతదేశంపై వ్యతిరేక ప్రచారం చేయడంలో పాకిస్తాన్ ఇప్పుడు చైనాకు మరింతగా సన్నిహితం అయింది. ఆఫ్రోఏసియా దేశాలను కూడగట్టుకునే ఎత్తుతో, చైనా ప్రధాని చౌ ఎన్ లై వలెనే, పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ కూడా సంచారం బయలుదేరాడు. వీరి దుష్ప్రచారాలను భారతప్రభుత్వం నేర్పుతో ఖండించే ఏర్పాటులు చేయడం అవసరం. సత్యం సరియైన పద్ధతిలో ప్రదర్శించబడినప్పుడు అసత్యప్రచారాలన్నీ అగ్ని ముందర విషసర్పాలవలె తలలు వాల్చి తీరవలసిందే.

వివాహం

వెంకటగిరి, డిసెంబరు 10—వెంబులూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు ఎస్. తిరిపాలు నాయుడు అన్న కొమారుడు చిరంజీవి శ్రీరాం పోలయ్యనాయుడు (సాంఘిక విద్యాధికారి వెంకటగిరి పంచాయతీ సమితి) కి చిపినాపి గ్రామాధికారి శ్రీ బొల్లినేని శేషమనాయుడు కొమార్తె చి: సౌ: సీతాలక్ష్మమ్మనిచ్చి కమ్మపల్లి గ్రామంలో వివాహం జరిపారు.


ప్రపంచ విఖ్యాత పదార్థ శాస్త్రజ్ఞుడు సర్ లారెన్స్ బ్రాగ్

ఆస్వాల్డ్ ఒంటరిగానే కెన్నెడీని కాల్చాడు?

కుట్ర ఏదీ ఉన్నట్లు లేదని పరిశోధకులు వ్రాశారట

వాషింగ్టన్, డిసెంబరు 10—

అధ్యక్షుడు కెన్నెడీ హత్య విషయమై అమెరికా నేరపరిశోధక శాఖవారు సమర్పించిన నివేదికను న్యాయశాఖవారు ఈ హత్యానేరానికి సంబంధించిన అన్ని అంశాలనూ పరిశీలిస్తున్న ఒక ప్రత్యేక సంఘానికి నిన్న సమర్పించారు.

ఈ నివేదికను ఇంకా బహిరంగం చేయలేదు. అయినా ఇందులో లీ హార్వే ఆస్వాల్డ్ ఒంటరిగా ఎవరి ప్రోత్సాహం లేకుండానే అధ్యక్షుడు కెన్నెడీని హత్య చేశాడనీ, అలాగే జాక్ రూబీ కూడా ఒంటరిగా ఎవరి ప్రోత్సాహం లేకుండానే ఆస్వాల్డ్‌ను చంపాడనీ నేరపరిశోధకులు నిర్ణయించారని తెలిసింది.

గోవా ఎన్నికలు

డామన్, డిసెంబరు 10—గోవా: డయ్యూ, డామన్ తొలి ఎన్నికలు నిన్న జరిగాయి. డామన్‌లో మొత్తంమీద 70 శాతం వోట్లు పోలైనట్లు తెలుస్తోంది. మొత్తం 24 గ్రామాలు, డామన్ పట్టణ ప్రాంతంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాళిదాస్ పారాగజీ పటేల్‌కూ: స్వతంత్ర అభ్యర్థి శ్రీ గులాంబాపూ సాయాకు పోటీ జరిగింది.

మొత్తం 30 లక్షలమంది పైగా ఎన్నికల్లో పాల్గొన్నారు. రెండు లోక్ సభాస్థానాలకు, 30 శాసనసభా స్థానాలకు ఎన్నిక జరిగింది. ఎన్నికలలో స్త్రీలు ఎక్కువ మందిపాల్గొన్నారు.

ఎక్కడా అల్లరులు జరగలేదు. పోలీసులు వోటర్లను వరుసలలో నిలబెట్టడంతో సరిపోయింది. చూడవచ్చిన వారిని దూరంగా నిలబెట్టారు. కొన్నిమాత్రం టెండర్ వోట్లు వచ్చాయి.

గోవా ప్రాంతంలోని 28 శాసన సభా స్థానాల వోట్లు నేటినుండి లెక్కింపు ప్రారంభమైంది. బుధవారంవరకూ వోట్ల లెక్కింపు జరుగుతుంది. పాంజింలో నాలుగు నియోజక వర్గాలకు: లెక్కింపు జరుగుతుంది. డయ్యూ డామన్ నియోజక వర్గాల వోట్ల లెక్కింపు ఆ ప్రాంతాలలోనే జరుగుతుంది.

నిన్న సెలవులోజుగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సంస్థలు మూసివేశారు. కొన్ని కాఫీ హోటళ్ళుమాత్రం తెరిచి ఉన్నాయి. ఎన్నిక నిర్వహణ ఉద్యోగులు కొందరు ఇతర రాష్ట్రాలనుండి, ముఖ్యంగా మహారాష్ట్ర నుండి వచ్చారు. తంతి తపాలాశాఖ నిన్న ఎన్నికల సమాచారం అందించడంలో ఉత్సాహంగా పనిచేసింది.

కెన్యా ప్రధానికి శ్రీమతి గాంధీ బహూకరణ

నైరోబీ, డిసెంబరు 10—శ్రీమతి ఇందిరా గాంధి నిన్న కెన్యా ప్రధాని జొమో కెన్యాట్టాను కలుసుకుని ప్రధాని నెహ్రూ లేఖను అందజేశారు. శ్రీ కెన్యాట్టాకు ఒక కాశ్మీర్ శిలాచీని గూడా బహూకరించారు.

1932 లో తాము లండన్‌లో ఉండగా మహాత్మా గాంధి తనను భారతదేశానికి ఆహ్వానించారని శ్రీ కెన్యాట్టా చెప్పారు. వారు ఇలా అన్నారు: "నేను మహాత్మా గాంధికి ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలి. భారత స్వతంత్ర పోరాటం ఆఫ్రికాదేశాలవారికి మార్గదర్శకం అయింది."

శ్రీమతి ఇందిరా గాంధి జాంజిబార్ వెడుతూ శ్రీ కెన్యాట్టా కుమార్తె మార్గరెట్‌ను అఖిల భారత మహిళా సమావేశాలకు హాజరు కావలసిందిగా కోరారు.

పుత్తూరు చేనేత కార్మికుల గృహాలు

నగరి, డిసెంబరు 10— పుత్తూరు చేనేత విక్రయ సహకార కేంద్రం వారి ఆధ్వర్యాన 50 చేనేత కార్మికుల కుటుంబాలకు పుత్తూరులో 50 ఇళ్ళు నిర్మిస్తున్నారు. ప్రతి గృహ నిర్మాణానికీ రు. 3500 ఖర్చు పెట్టుతున్నారు.

చిత్తూరు జిల్లాలో ఈ సహకార కేంద్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతున్నది. ఈ గృహ నిర్మాణ పథకానికి మొత్తం అంచనా రు. 190 వేలు. (మ. వి.)

ప్రణాళికా పురోగతిపై ఆశాభంగం

(1 వ పేజీ తరువాయి)

డాక్టర్ లోహియా మళ్ళీ ఆరోపించారు.

5 వేలమంది ఉన్నతోద్యోగుల సుఖ స్వాలను గురించి శ్రద్ధ వహించడం దాదాపు లక్ష మంది ప్రభుత్వోద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

మరికొందరు సభ్యులు దేశంలో సోషలిస్టు సమాజ స్థాపనకు గురించి పరిపాలనా యంత్రాంగం ఉత్సాహం చూపడం లేదని భావించారు.

డాక్టర్ యం. ఎస్. అనే మాట్లాడుతూ ప్రణాళికా సంఘ స్వరూపంలో మార్పులు చేసేందుకు ప్రభుత్వానికి ధైర్యం ఉండాలని అన్నారు. మందగొడి పురోగతికి సమన్వయ లోపం, బాధ్యత లేక పోవడం ప్రధాన కారణమని భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ ఇ. సెజియన్ (డి. ఎం. కె.) ప్రణాళికా లక్ష్య సాధనలో వైఫల్యానికి సంతృప్తికరమైన సంజాయిషీ లభించడం లేదని అన్నారు. లభిస్తున్న సాధన సంపత్తి చాలవరకు నిరుపయోగంగా ఉన్నందు వల్ల సాధన సంపత్తిలోటు కారణం చెల్లదని చెప్పారు. మద్రాసులో అణుశక్తి యంత్రాగారం నెలకొల్పాలని కోరారు.

శ్రీ శ్రీకంఠన్‌నాయర్ (రెవల్యూషనరీసోషలిస్టు పార్టీ) జాతీయ ఆదాయం పెరుగుదల కన్నా ధరలు విశేషంగా పెరిగినవని అన్నారు. గణాంకసిబ్బంది లెక్కలు ఎప్పుడూ తప్పుపోతూ ఉంటాయని, ముందుగా వూహించుకున్న విర్ణయాలకు తగినట్లు వారు గణాంక వివరాలు తయారు చేస్తారని పేర్కొన్నారు.

సబర్మతీ ఆశ్రమంలో జోర్డాన్ రాజు

అహమ్మదాబాదు, డిసెంబరు 10—జోర్డాన్ రాజు హుసేన్ నిన్న సబర్మతీ ఆశ్రమాన్ని దర్శించారు. మహాత్మా గాంధి 1918 నుండి 1930 వరకూ ఈ ఆశ్రమంలో ఉన్నారు. గాంధి సంగ్రహాలయంలో గాంధీజీవిత సంవత్సరం నుండి జీవిత విశేషాలను చిత్రించే ఫొటోలను చూచారు. తర్వాత రేడియోలో ప్రసంగిస్తూ "ఈ ఆశ్రమాన్ని దర్శించటం విశేషం. ప్రజలందరూ ఏకమై సుఖశాంతులతో విలసిల్లే ప్రపంచాన్ని రూపొందిస్తారని ఆశిస్తున్నాను" అన్నారు. జోర్డాన్ రాజు ఆశ్రమంలోని పలు తావులు దర్శించి గాంధీజీ నిత్యజీవ విధానాలను గురించి తెలుసుకున్నారు.

ప్రదర్శనలో ఉన్న కొన్ని ఉత్తరాల పైన మహాత్మా గాంధి అని తప్ప వేరే చిరునామాలేని వన్ని ఉండటం చూచి ఆశ్చర్యపోయారు. మహాత్మా గాంధి ఇక్కడనుండే దండి సత్యాగ్రహం ప్రారంభించారు. 1930 మార్చి 12న ఉప్పుసత్యాగ్రహం ప్రారంభించారు. ఆతర్వాత అక్కడ తిరిగి రాలేదు.

తర్వాత శ్రీ హుసేన్ అనేక హిందూ, జైన, ముస్లిం శిల్పాలను, సంస్కృతీ చిహ్నాలను చూచారు. అహమ్మదాబాద్ నగరాన్ని 1411 లో సుల్తాన్ అహమ్మదాబ్ షా ఒక ముస్లిం సన్యాసి సలహాపై కట్టించారు. ఆ సన్యాసి ఉపయోగించిన 500 ఏండ్లనాటి ఖురాన్‌ను కూడా చూచారు. అక్కడ మసీదు నిర్వాహకులు శ్రీ హుసేన్‌కు ఒక 'జుబ్బా' బహూకరించారు.

ఆతను పూర్తి పాలరాతిలో నిర్మించిన జైన దేవాలయాన్ని చూచారు. ఈ దేవాలయాన్ని 117 ఏండ్లక్రితం కట్టించారు. అందులో 15 వ తరంవారైన ధర్మనాథుడే దేవుడు.

తర్వాత శ్రీ హుసేన్ సయాద్ మసీదు చూచారు. దాన్ని అహ్మద్ షా బానిస నిర్మించాడని ప్రతీతి. దీని తాలూకు కొయ్య శిల్ప ఫలకాలు కెన్సింగ్‌టన్ ప్రదర్శనశాలలో ఉన్నవి.

జోర్డాన్‌రాజుకు అహమ్మదాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. ప్రజలు వారిని చూడడానికి తండోపతండాలుగా ఎగబడ్డారు. రాష్ట్ర విద్యామంత్రి కుమారి ఇందుమతి రాజుతోపాటు నగర పర్యటనలో పాల్గొన్నారు. రాజభవన్‌లో శ్రీ హుసేన్ గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. శ్రీ హుసేన్ నేడు బెంగుళూరు వెడతారు.

దుర్గం అటవీ ప్రాంతంలో దౌర్జన్యం

నగరి, డిసెంబరు 9— కార్వేటినగరం సమీపం దుర్గం అడవి ప్రాంతంలో ముూలకండ్రిగ గ్రామంలో కొందరు అక్రమంగా మేకలు, గొర్రెలు మేపుతుండగా, అటవీ శాఖ ఉద్యోగులు వారిని పట్టుకొనబోగా, వారు ఎదురు తిరిగి ఉద్యోగులపైబడి వారివద్ద ఉన్న ప్రభుత్వ డబ్బు, దుస్తులూ లాగుకొని వారిని హింస పెట్టారు.

చిత్తూరు జిల్లా పోలీసులు సూపరింటెండెంటు శ్రీ ఇ. సంపత్‌రావు, అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామారావు పుత్తూరు పోలీసు ఇన్స్‌పెక్టరు శ్రీ బి. వెంకటరమణరావు దర్యాప్తు చేశారు.

ఈ సందర్భంలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. మరి ముగ్గురు పరారీలో వున్నారట. వెదుకుతున్నారు. పట్టుబడినవారివద్ద కొంత డబ్బు స్వాధీనమైందట. (మ. వి.)

నెల్లూరు బియ్యం ఎగుమతి నిషేధం

మద్రాసు ముఖ్యమంత్రి అభిప్రాయం

మద్రాసు, డిసెంబరు 10— నెల్లూరు బియ్యం ఇతర రాష్ట్రాల ఎగుమతి నిషేధంవల్ల దక్షిణ రాష్ట్రాల ఆహార మండలం ఒప్పందానికి భిన్నంగా ఉన్నదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు.

వారు ఇంకా ఇలా అన్నారు: "ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిబంధనలు ఏర్పాటుచేస్తే పరిస్థితి విషమిస్తుంది. పంజాబు రాష్ట్రం ధాన్యం ఎగుమతిని నిషేధిస్తే, దక్షిణాది రాష్ట్రాలకు సంకటస్థితి ఏర్పడుతుంది. అయినా ఏ పరిస్థితులలో ఈ నిబంధన ఏర్పరచారో నాకు తెలియదు."

కాళహస్తిలో ఆదివారం టపా

కాళహస్తి, డిసెంబరు 10—ఆదివారంనాడు ప్రధాన పోస్టాఫీసునుండి టపా బట్వాడా, ఎక్స్‌ప్రెస్ జాబులు వగైరాలను, ఆలస్యం రుసుం ఆతికించిన టపాను సాయంత్రం మెయిలుకు పంపాలనే ఉత్తర్వులో వచ్చి, ఆ సౌకర్యం ఏర్పడినది. (మ. వి)

తటస్థరాజ్యాల రెండవ సమావేశం మంచిదికాదట

సింహళంలో అయూబ్ ప్రచారం

కొలంబో, డిసెంబరు 10—

తటస్థ రాజ్యాల రెండవ సమావేశాన్ని ఏర్పాటు చేసే చర్యల విషయంలో తమ దేశానికి గల "అపోహలను" పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నిన్న సింహళానికి తెలియజేశారు.

నిన్న ఇక్కడ సింహళ పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే సమక్షంలో ప్రసంగిస్తూ శ్రీ అయూబ్‌ఖాన్ "పూర్తిగా సాంకేతికమైన శాంతనప్రాయమైన" యోగ్యతలను ఆధారంగా పెట్టుకొని ఈవిధమైన ఆసియాఫ్రికా దేశాల సమావేశాన్ని ఏర్పాటుచేయడంవల్ల కొన్ని ముఖ్యమైన ఆసియాఫ్రికా దేశాలను ఈ సమావేశంనుండి వెలివేయడానికీ, ఆసియాఫ్రికా దేశాల స్వరూప నిర్ణయం విషయంలో సలహాల నివ్వడానికి వాటికిగల 'న్యాయమైన హక్కును' లేకుండా చేయడానికే మాత్రమే దారితీస్తుందని అన్నారు.

తటస్థ రాజ్యాల సమావేశం ఏర్పాటుచేయడం వల్ల, అందులో పాల్గొనడానికి వీలులేకుండా పోయే దేశాలలో పాకిస్తాన్ కూడా ఉంటుంది. అయితే శ్రీ అయూబ్‌ఖాన్ ఆ విషయమై ఏలాటి సూచనా చేయకుండా, అట్టి సమావేశంలో చైనా పాల్గొనడానికి వీలులేకుండా పోతుందనీ, ప్రపంచంలోని మొత్తం జనాభాలో అయిదింట ఒకవంతు ప్రజలు నివసించే చైనాను ఒంటరిగా వదలిపెట్టడం వివేకంగానూ, ఆదరణీయంగానూ ఉండదని మాత్రం చెప్పారు.

తటస్థ రాజ్యాల సమావేశానికి బదులు ఆసియాఫ్రికా దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రచారం చేసే నిమిత్తమే శ్రీ అయూబ్‌ఖాన్ సింహళానికి వస్తున్నాడనీ, చైనా ప్రధాని చౌ ఎన్ లై ఆఫ్రికా దేశాలకు వెళ్తున్నాడనీ క్రితంలో వెలువడిన ఊహాగానాలను ప్రస్తుతం శ్రీ అయూబ్ చేసిన ప్రసంగం దృఢపరుస్తున్నదని ఇక్కడి దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా చైనా ప్రధాని చౌఎన్‌లై ఆఫ్రికా పర్యటనను ముగించుకున్న పిమ్మట జనవరి ప్రారంభంలో సింహళానికి కూడా రావచ్చునని తెలిసింది.

శ్రీ అన్నారావుకు సన్మానం

తిరుపతి, డిసెంబరు 10— తిరుమల దేవస్థానం శ్రీవేద సంస్కృత పాఠశాలవారు శ్రీ అన్నారావుకు సన్మానం చేసినారు.

ప్రార్థనా మందిరంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి పూజలు జరిగినవి. విద్యార్థులు వేదపారాయణం చేశారు. శ్రీ సుదర్శనాచార్యులవారు మాట్లాడుతూ, శ్రీ అన్నారావు గత 30 సంవత్సరాలుగా దేవస్థానానికి చేసిన సేవను ప్రస్తుతించారు. వేదపాఠశాల అభివృద్ధికి కూడా చాలా పాటుపడినారనీ, ఒక నెల లోపల అన్నారావుగారు పదవీ విరమణ చేయనున్నారనీ, వారి సామర్థ్యం ప్రశంసనీయమైనదనీ అన్నారు.

పండితులు శ్లోకాలతో కూడిన సన్మాన పత్రం సమర్పించారు. దివ్య ప్రబంధ, వ్యాకరణ అధ్యాపకుడు శ్రీ టి. ఎ. గోపాలన్ వాటిని గానం చేసి అన్నారావుగారికి ఇచ్చినారు.

ప్రతి విద్యార్థికీ, శ్రీ అన్నారావు శాలువలు ఇచ్చినారు. యజుర్వేద ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి వందన సమర్పణ చేసినారు.

గుంతకల్లులో జట్కా సంఘం ఏర్పాటు

గుంతకల్లు, డిసెంబరు 9—గుంతకల్లు జట్కా అసోసియేషన్‌వారు ఇటీవల మాజీ శాసన సభ్యులు శ్రీ ఎం. రాజారాం అధ్యక్షతన సమావేశమై జట్కా సంఘమును ఏర్పాటు చేసిరి. ఆ సంఘమునకు ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడెను. డాక్టరు జె. బి. దేవసహాయం (అధ్యక్షులు) శ్రీ జె. బి. మాథ్యూ (ఉపాధ్యక్షులు). శ్రీ కే. సత్యశీన్ (కార్యదర్శి). శ్రీ జి. వివతిమ్మరుసు (సహాయ కార్యదర్శి). శ్రీ హిమాంఖాన్ (కోశాధికారి). మరియు శ్రీ అల్లన్న. శ్రీ ఖాజాసాబు. శ్రీ హుశేన్‌సాబు. శ్రీ మస్తాన్‌సాబు: శ్రీ బుడేన్ సాబు: శ్రీ మస్తాన్: శ్రీ లాశెప్పను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి. ఈ సంఘముయొక్క నియమావళిని తయారుచేసి సంఘమును రిజిస్టరు చేశారు.

ఆర్.ఎం.ఎస్.లో లోపాలు

ఆర్యా,

రేణిగుంట—గూడూరు స్టేషన్‌లో ఇంతకు క్రితం కాళహస్తి నుండి గూడూరుకు పోవు మధ్యాహ్నం ప్యాసింజరు బండి ఎక్స్‌ప్రెస్ బండిగా మార్చినారు. అందువలన పోస్టలు మెయిలు సర్వీసును ఉదయం 6 గంటల బండికి మార్చినారు. ఈ మార్పు వలన బ్రాంచి పోస్టు ఆఫీసులకు అకౌంటు ఆఫీసునుండి, ఏరోజు టపాలు, వార్తా పత్రికలు వెళ్లడములేదు. తదుపరి కొంత కాలమునకు మధ్యాహ్నం 11 గంటల బండి మరల ప్యాసింజరు బండిగా మార్చినారు. ఈ మార్పు జరిగి కొన్ని మాసములు అయినప్పటికి ఆర్. ఎం. ఎస్. డిపార్టుమెంటువారు మెయిల్ సర్వీసును పానగల్లు సబ్‌పోస్టు ఆఫీసు నుండి వెళ్లు ఉదయం బండినుండి మధ్యాహ్నం బండికి, ఎన్ని పర్యాయములో ఫిర్యాదు చేసినప్పటికినీ మార్చలేదు. ఈ విషయమై అటు పోస్టలు డిపార్టుమెంటు వారికిన్ని పత్రికాముఖమున కోరియున్నప్పటికిన్ని చిత్తూరు పోస్టలు సూపరింటెండెంటు వారికిన్ని, మద్రాసు ఆర్. ఎం. ఎస్. డైరెక్టరుకున్ను టపాలుద్వారా తెలిపినప్పటికిన్ని ఎట్టి చర్యగైకొనబడలేదు.

ఇట్లు
ఈశ్వరయ్యచెట్టి.

చదుం బడిపిల్లలచే పారిశుద్ధ్య కార్యక్రమం

చాడేపల్లి, డిసెంబరు 10—చదుం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యాన ప్రతి శనివారం పారిశుద్ధ్య కార్యక్రమం గత 6 మాసాలుగా ఏర్పాటు సాగుతున్నది. పై తరలకు చెందిన దాదాపు 200 మంది పిల్లలు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిశనివారం గ్రామంలో ఒక్కొక్కవీధిని శుభ్రపరుస్తున్నారు. ఈ సందర్భంలో పారిశుద్ధ్య ప్రాముఖ్యాన్ని గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వి. రామస్వామిరెడ్డి పిల్లల్ని ప్రోత్సహిస్తున్నారు.

గోవాలో వాణిజ్య నావికా శిక్షణ అకాడమీ ఏర్పాటు

మంత్రి శ్రీ రాజ్ బహదూర్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, డిసెంబరు 10—

వాణిజ్య నావికా శిక్షణ నిమిత్తం విధిగా ఒక అకాడమీ అవసరమని తీర్మానించుకోవడం జరిగిందనీ, ఈ ఆకాడమీని త్వరలోనే గోవాలో ఏర్పాటు చేయడం జరుగుతుందనీ నావికా శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ రాజ్య సభలో అన్నారు.

ఈ అకాడమీ ఏర్పాటు ఫలితంగా వాణిజ్య నావలకు సంబంధించిన వివిధఅంశాల మధ్య సన్నిహిత సహకారం సాధించవచ్చునీ, ఈ అకాడమీ ఏర్పాటుకు అవసరమైన స్థలసేకరణకు ఎంత ఖర్చు అయినదీ యిప్పుడే చెప్పడం వీలు కాదనీ మంత్రి అన్నారు.

చైనా దురాక్రమణలో సంతృప్తికరంగా వ్యవహరించనందున ఒక బ్రిగేడియర్‌ను లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి డీప్రమోషన్ యిచ్చామనీ, ఇంతకు తప్ప సైనికశాఖలో ఏ ఉద్యోగినీ కానీ బర్తరఫ్ చేయలేదనీ రక్షణశాఖ మంత్రి శ్రీ చవన్ అన్నారు.

మనదేశంలో భాషాబోధకులుగా చైనాదేశంవారు ఎందరువుండేదీ తెలియదనీ, వారు మనదేశంలో పుష్కలమాత్రాన అనుమానాలు లేకుండా అవకతవకలకు పూనుకొంటున్నట్లు ఆధారాలు కన్పించినప్పుడే బర్తరఫ్ చేయటం జరుగుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

నదీజలాల తగాదా

(1 వ పేజీ తరువాయి)

కావాలని మైసూరు రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నదనీ ఈ కారణంగా కోర్టులకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం పలుపర్యాయములు ప్రయత్నించిందనీ శ్రీ జెట్టి అన్నారు.

ఆంధ్రలోని శ్రీశైలం ప్రాజెక్టును మైసూరు ప్రభుత్వం సమ్మతించటం లేదనీ ఈ విషయమై కేంద్ర నీటిపారుదల శాఖమంత్రితో ఈనాటికీ సంప్రతింపులు సాగిస్తున్నామనీ ముఖ్యమంత్రి వ్రాతమూలకమైన సమాధానం ద్వారా తెలియజేశారు.

పశ్చిమ జర్మనీకి బ్రిటన్ విదేశాంగమంత్రి రాక

బాన్: డిసెంబరు 10—బ్రిటన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ మూడురోజుల పర్యటన కార్యక్రమంపై నిన్న ఇక్కడికి వచ్చి విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ "చాలాకాలంగా ఉండిన దానికంటే ప్రస్తుతం బ్రిటన్ పశ్చిమ జర్మనీల సంబంధాలు మెరుగ్గా కొనసాగుతున్నాయి" అని అన్నారు.

వీరు ఇక్కడినుండి బెర్లిన్‌కు వెళ్లడానికి ముందుగా పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి డాక్టర్ గెర్హార్డ్ ఎష్రోడర్: చాన్సలర్ శ్రీ లుడ్విగ్ ఎర్హార్డ్: అధ్యక్షుడు శ్రీ లూబ్కేలను కలుసుకుంటారు.



చౌఎన్‌లై చేపల వేట

భువనేశ్వర్ కాంగ్రెసుకు నేతాజీ వస్తారట!

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, డిసెంబరు 9— శ్రీ కడప సుబ్రహ్మణ్యం పలువురు ఎరిగిన కాంగ్రెసువాది. వారు 16 ఏండ్ల క్రిందట భారత దేశాన్ని విడిచి రష్యాకు వెళ్ళారు. ఇటీవల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారలు టెహ్రాన్‌కు వెళ్ళినప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం టెహ్రాన్‌లోని ఒక స్నేహితుని ద్వారా, డాక్టర్ రాధాకృష్ణన్ గారికి, డాక్టర్ గోపాలరెడ్డి గారికి జాబులు పంపారు. వాటిని శ్రీ గోపాలరెడ్డి గారు తిరుపతిలోని శ్రీ సుబ్రహ్మణ్యం తండ్రికి పంపారు.

రెండు మూడు రోజుల క్రితం శ్రీ సుబ్రహ్మణ్యం తన తండ్రికి, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జనవరిలో భువనేశ్వరంలో జరుగబోయే కాంగ్రెసు మహాసభకు వస్తున్నారని తెలియజేశారు! ఆ జాబులోనే. శ్రీ బోస్ ప్రస్తుతం పెకింగ్‌లో ఉన్నట్లునూ, భారత—చైనాల మైత్రికి ప్రయత్నం చేస్తున్నట్లునూ వ్రాసినారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారు భారతీయ ఉద్యమంలో పాల్గొని ఖైదుకు వెళ్ళిన వ్యక్తి. తిరిగి భారతదేశానికి వచ్చి కాంగ్రెసు సంస్థలలోచేరి దేశ సేవ చేయాలని కుతూహలం ఉన్నట్లు తన జాబులో ప్రకటించినారు.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500— వరకు రాబడి. బహుమతులు ఆదనం. శాంపిళ్ళు ఉచితం.
JINDALS, LUDHIANA.

వేలం అమ్మకము

ఉత్తర ఆర్కాటుజిల్లా, వాలాజా తాలూకా, కాటూర్ మదండకుప్పంలో ఫలవృక్షములు, బిల్డింగులు, నంజభూములు వగైరాలతో విలువైన తోపు, సుమారు 96 ఎకరముల పైకాలమానుపై తోపువద్ద 14—12—63 ఉ. 11 గం.లకు వేలం వేయబడును. మద్రాస్, మద్రాసు—1.

వైద్య విషయములు

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 30—12—63 పూర్ణిమనాడు పాలపాయసం, (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునడిశం, దగ్గు, ఊపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

కావలెను

మహార్షుసిల్కు, కాటన్ జంపకానాలకు గట్టిచాయ దుప్పట్లకు కమీషన్ ఏజంట్లు కావలెను. వివరములకు:
గౌండర్ టెక్స్‌టైల్సు,
భవానీ (పోస్టు) ద. ఇండియా.

ట్రెయినింగు

P.U.C., S.S.L.C., H.S.C. & Matric వారికి మంచి ఉద్యోగఅవకాశములు కలవు. టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను టెలిఫోను ఆపరేటర్లుగను 2 నెలలలో ట్రెయినింగ్ యివ్వబడును.
Prospectus Application from కు 25 న. పై. పంపవలయును.
A. T. & W. T. College
Pothurivarithota — Guntur
Estd. 1957

ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

8 మంది మరణం

నలుగురికి గాయాలు

కలకత్తా, డిసెంబరు 10— హౌరాలో కళ్లజోళ్లు, చట్రాలు తయారుచేసే కర్మాగారంలో అగ్ని ప్రమాదం సంభవించగా 8 మంది చనిపోయారు, నలుగురికి గాయాలు తగిలాయి. అగ్నిమాపకదళం వచ్చేసరికే కప్పు కూలిపోవటంతో అంత ప్రయోజనం కలుగలేదు. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్చారు. మరొక ఎనిమిది మంది కార్మికులు ప్రమాదాన్నుండి తప్పించుకొన్నారని పోలీసులు చెప్పారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఐరోపా పార్లమెంటరీ సంఘం

ఢిల్లీ, డిసెంబరు 10— ఐరోపా పార్లమెంటు ప్రతినిధివర్గం నిన్న పార్లమెంటు ఉభయ సభల దిన చర్యను పరిశీలించారు. లోక్ సభాపతి శ్రీ హుకుంసింగ్‌ను వారి మందిరంలో కలుసుకున్నారు. సాయంత్రం భారత వ్యవసాయ పరిశోధనాలయాన్ని దర్శించారు.

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

ఈ రైల్వే వల్తేరు డివిజను వాల్తేరు నందు 128 యూనిట్లు, క్లాసు II మరియు 74 యూనిట్లు క్లాసు I రెండంతస్తుల క్వార్టర్లలో శానిటరీ ఫిట్టింగులు సప్లయిచేసి, ఇన్స్టలేషన్ చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ధరావతు సొమ్ము రు. 3,000/—

టెండర్లు దిగువ తెల్పిన వారివే వారి ఆఫీసులో 30—12—63 సా. 3 గం.ల వరకు తీసికొనబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు) సెట్టు 1కి రు. 5/—లు (వాపసు చేయబడదు) నగదున చెల్లించి 15—12—63 నుండి దిగువ తెల్పిన వారినుండి పొందవచ్చును:

టెండర్లు తెరుచు తేదీన టెండరు ఫారములు జారీచేయబడవు. ధరావతు సొమ్ము లేకుండ పంపబడు ఏ టెండరుగాని నిరాకరింపబడవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్). వాల్తేరు.

దగ్గ నక్కరలేదు
'ZEPHROL'
జెఫ్రోల్ కాఫ్ సిరప్
సేవించండి.
* రూఢిగా చర్య జరుపు తుంది
* సేవించుటకు సురక్షితం, మధురము, ఆనందకరం.
తయారుదారులు:
మే అండ్ బేకర్ లిమిటెడ్
మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - గౌహతి
మద్రాస్ - న్యూఢిల్లీ

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, డిసెంబరు 10— ఈ రోజు శేరాబు వ్యాపారం పూర్తిగా నిలిపివేసారు.

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వానాకాల పంట రు. 69—00

వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోనవారెకి రు. 166—00

1964 జనవరి వాయిదా రు. 165—00

(నామకం

ఆముదం బజారు రేటు, తిరపత్తూరు వరకు మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 142—00

సేలం కవలము, హంసమార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి 26—00

కొబ్బరినూనె ఒక టిన్ను 16—06

కిలోగ్రాముల డబ్బా వస్తుతో సహా ఎస్. ఎస్. రు. 51—50

రాజా, అంకోస్ రు. 50—50

సెనగపిటు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం రు. 26—75

ఆగ్రా విమానప్రమాదంపై నివేదికలో జాగు: లోక్‌సభలో వివరణ

ఢిల్లీ, డిసెంబరు 10—గత జూన్ మాసంలో ఆగ్రావద్ద సంభవించిన విమాన ప్రమాదంపై దర్యాప్తును పూర్తిచేయడంలో జాగును శ్రీ ఎన్. జి. రంగా నిన్న లోక్‌సభలో ప్రస్తావించారు.

ఈ ప్రమాదంలో 5 గురు వైమానికదళ సిబ్బంది మరణించారు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ సమాధానమిస్తూ, దర్యాప్తు సంఘం నివేదికను 15 రోజుల్లో సమర్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. సంయుక్త వైమానిక విన్యాసాల మూలంగా ఆలస్యం జరిగినట్లు పేర్కొన్నారు.

డ్రైవరుకు రాష్ట్రపతి పతకం

ఢిల్లీ, డిసెంబరు 10—పోలీసు, అగ్నిమాపకదళాల ధైర్య సాహసాలకు రాష్ట్రపతి పతకం గోవాకు చెందిన పోలీసు డ్రైవరు శ్రీ రాంపాటిల్‌కు లభించింది.

గత గోవా ఆక్రమణ సందర్భంలో పోర్చుగీసు సైనికులు అర్ధరండా వంతెన వద్ద భారత సైన్యాలను అటకాయించి, ఆ వంతెనను కూల్చివేశారు. అప్పుడు మన జీపును ఒకదాన్ని నడుపుతున్న శ్రీ రాంపాటిల్ అతి ధైర్య సాహసాలతో ముందుకు చొచ్చుకుపోయినాడట. శత్రు సేనలను ఛేదించి ముందుకు జొరబడి, మిగిలినవారికి మార్గం సుగమం చేసిన ధైర్యశాలి శ్రీ రాంపాటిల్.

గోవాలో ఎన్నికల ప్రచారానికై వచ్చిన రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారలకు పాంజిం ప్రజలు స్వాగతమిస్తున్న దృశ్యం

3 వ ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు క్రింద 60 వేల ఎకరాలకు పారుదల

గాలిచెన్నపాళెంలో సమష్టి వ్యవసాయక్షేత్రం ఏర్పాటుకు ప్రభుత్వ సంకల్పం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 10— తృతీయ ప్రణాళికా కాలంలో పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 5 కోట్లు కేటాయించ నున్నామనీ, ఈ ప్రాజెక్టు క్రింద 3 వ ప్రణాళికాంతానికి 60 వేల ఎకరాలు సాగు లోనికి రాగలదనీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనమండలిలో తెలియజేశారు.

కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా గాలిచెన్నపాళెంలో ఒక సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో నూతన వేతనాలను అమలు జరుపటంలో ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి ఇరువురు సభ్యుల సంఘం ఒక నివేదికను సమర్పిస్తూ, కొన్నివర్గాలకు వేతనాలు పునర్వ్యవస్థీకరించే విషయమై సిఫార్సులు చేసిందని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఏటా రూ. 3 లక్షలు ఖర్చు కాగలదని ఇందుపై ప్రభుత్వం యింతవరకు అంతిమ నిర్ణయాలు చేయలేదనీ మంత్రి అన్నారు.

రాష్ట్రంలో అవినీతి నివారణకు ఏ రకమైన ప్రతిపాదనలు అమలు జరుపాలన్నా ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందనీ, కేవలం సంఘాలను ఏర్పాటు చేయటంవల్ల అవినీతినివారణ కాదనీ మంత్రి తెలియజేశారు.

పోచంపాడు ప్రాజెక్టుకు యిదివరకే రూ. 15 లక్షలు ఖర్చు చేశామనీ, ఈ ఏడు రూ. 50 లక్షలు ఖర్చుచేయనున్నామనీ, రాబోవు 2 సంవత్సరాలలో రాష్ట్రంలోని ఆస్పత్రులన్నింటికీ కావలసినంతమంది డాక్టర్లు తయారు కాగలరనీ వారన్నారు.

రాష్ట్రంలో 3 వ తరగతినుంచీ ఆంగ్లభాషా బోధనలు చేసే విద్యాసంస్థలు సమాచారాన్ని తెలియజేయటానికి ప్రభుత్వం వెనుకాడినందుకు ప్రతిపక్షం సభ్యులు చాల తీవ్రమైన విమర్శలకు పూనుకొనున్నారు. ఈ విద్యాలయాలకు సంబంధించిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమం తెలియజేయాలని శ్రీ పి. వి. రాఘవాచారి కోరారు.

3 వ తరగతిలో ఆంగ్లభాషా బోధనలు చేయటానికి సెకండరీ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమిస్తున్నామనీ, రాబోవు 2, 3 సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని అంచెలవారీగా రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు విస్తరింపజేయనున్నామనీ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అన్నారు. ఇందుకు సంబంధించిన ఉపాధ్యాయుల శిక్షణకై ప్రభుత్వం రూ. 30 వేలు మంజూరు చేసిందని మంత్రి అన్నారు.

దక్షిణ రాష్ట్రాలలో ఆంగ్లభాషా బోధనలకై ప్రత్యేకించి బెంగుళూరులో ఒక విద్యాసంస్థను ఏర్పాటు చేయనున్నారనీ, ఈ సంస్థకు అయ్యే ఖర్చుల్లో 4 రాష్ట్రాలు సమానంగా భరిస్తాయనీ శ్రీ అప్పారావు తెలియజేశారు.

1962—63 లో నిర్బంధ విద్యాపథకం క్రింద 3500 ఉపాధ్యాయులను నియమించటం జరిగిందని మంత్రి అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షునికి కొలంబో పౌరసన్మానం

కొలంబో, డిసెంబరు 10—కొలంబో పురపాలక సంఘం పాకిస్తాన్ అధ్యక్షునికి పౌర సన్మానం జరిపి, ఆసియాదేశాలు ఒక మహా నాయకుడుగా అభివందించింది. సభకు 5 వేల మంది హాజరైనారు.

మేయర్ శ్రీ [illegible] ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లో జరుగుతున్న ప్రజాస్వామ్య ప్రయోగం పెంపొందం పరిశీలిస్తున్నదన్నారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ, కొలంబో నగరం అంతర్జాతీయ సమావేశాలకు, ప్రపంచ శాంతి సాధనకు దోహదం చేస్తున్నదని, ఈ మధ్య భారత సరిహద్దు తగాదా ప్రపంచ శాంతికి భంగం కలిగించే సమయంలో కొలంబో జోక్యం కలిగించుకొన్నదనీ అన్నారు.

మొదట పంజాబ్‌లో పంటల భీమా అమలు

రాజ్యసభలో వ్యవసాయమంత్రి రాంసుభాగ్‌సింగ్ వెల్లడి

ఢిల్లీ, డిసెంబరు 10— **పంటల భీమాకోసం భారత ప్రభుత్వం ఒక ముసాయిదా బిల్లును తయారుచేసి, పంజాబ్ ప్రభుత్వ అభిప్రాయంకోసం వారికి పంపినట్లు వ్యవసాయ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ నిన్న రాజ్యసభలో డాక్టర్ ఎ. సుబ్బారావుకు చెప్పారు.**

ముసాయిదా బిల్లును ఇతర రాష్ట్రాలకు కూడా పంపుతారని, కాని పంటల భీమా పథకాన్ని మొదట నిర్బంధంగా పంజాబ్‌లో 6 జిల్లాలలోని 6 జాతీయ సేవా విస్తరణ బ్లాకులలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

పంజాబ్ ప్రభుత్వ అభిప్రాయాలు అందిన పిదప శాసనం చేయాలని తలపెట్టినట్లు డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ పేర్కొన్నారు.

పలువురు సభ్యులు పంటల భీమా పథకం వివరాలు కావాలని కోరుతూ, వ్యవసాయదారులతో సంప్రదించడం జరిగినదా అని ప్రశ్నించారు.

డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ అందుకు యిలా చెప్పారు: వ్యవసాయదారుల అభిప్రాయాలు తెలుసుకోడానికి జనవాక్య సేకరణ జరపలేదు. కాని గోదుమ — చెరుకు — పప్పుదినుసులు — ప్రత్తిలాంటి పంటల విషయంలో భీమా పథకాన్ని వ్యవసాయదారులు హర్షిస్తారని ఆశిస్తున్నాము. ఈ పథకాన్ని నిర్బంధ ప్రాతిపదికపై ప్రవేశపెట్టనిదీ, దానివల్ల సమకూరే సంపూర్ణ లాభాలను గురించి రైతులకు హామీ ఇవ్వడం సాధ్యంకాదు.

చిట్ట చివరన ఈ పథకాన్ని దేశం అంతటికీ వర్తింపచేయడం ప్రభుత్వ సంకల్పం. అందుకోసం కేంద్ర శాసనం తయారు చేస్తాము. సాధ్యమైనంత త్వరగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్రాలను కోరుతాము.

ఈశాన్య ప్రాంతం, నాగా ప్రాంతం అస్సాంలో చేరవు

ఢిల్లీ, డిసెంబరు 10—పాకిస్తానీయులు అస్సాం లోనికి ప్రవేశాన్ని శాంతియుతంగా అరికట్టాలని, దాన్ని అంతర్జాతీయ సమస్యగా మార్చడం ప్రధాని నెహ్రూకు ఇష్టం లేదనీ ప్రధానితో చర్చించిన అస్సాం లోకసభ్యుడు శ్రీ డి. సి. బారువా చెప్పారు.

శ్రీ బారువా పాకిస్తానీల చొరబాట్లను గురించినా, సరిహద్దు సమస్యలను గురించినా ఒక నివేదిక ప్రధానికి సమర్పించారు. ఈశాన్య సరిహద్దు ప్రాంతం, నాగా ప్రాంతం అస్సాంలో కలిపే విషయంలోకూడా శ్రీ బారువా ప్రస్తావించారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతం, నాగా ప్రాంతం అస్సాంలో కలిసే అవకాశం ఇప్పట్లో లేదని, క్రమంగా ప్రజలలో ఏకత్వ భావం పెంచాలని ప్రధాని చెప్పారు.

అధికార లాంఛనాలు 3 లక్షలమంది అక్రమంగా అస్సాంలో పాకిస్తాన్ వలసదారులు 7 లక్షలు ఉన్నారని శ్రీ బారువా చెప్పారు.

శ్రీ బారువా, వ్యవసాయమంత్రి డా. రాంసుభాగ్‌సింగ్‌ను, దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను, విద్యామంత్రి శ్రీ [illegible] చాగ్లాను కలుసుకున్నారు.

బ్రిటన్ వలసలకు సత్వర స్వాతంత్ర్యం

సమితిలో తీర్మానాల ప్రతిపాదన

సమితి, డిసెంబరు 10—బసుటోలాండ్, బెచునానాలాండ్, స్వాజిలాండ్, ఉత్తరరొడీషియా, ఏడెన్ ప్రాంతాలకు స్వాతంత్ర్య మివ్వడానికై బ్రిటన్ తగుచర్యలు తీసుకోవాలని కోరే కొన్ని తీర్మానాలను నిన్న సమితి సర్వసభ్య మండలి సమావేశంలో ప్రతిపాదించారు.

ఇంకొక తీర్మానంలో ఫిజి ప్రజలకు సర్వాధికారాలనూ స్వాధీనం చేసే నిమిత్తం సత్వర చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

అంతేకాకుండా మే 31న మాల్టాకూ, జులై 5 లోగా న్యాసాలాండ్‌కూ ఇవ్వవలసి ఉన్న స్వాతంత్ర్యం విషయంలో ఏలాటి "నూతన ఆటంకాలను" కలిగించకుండా ఉండాలని కూడా బ్రిటన్‌ను కోరడం జరిగింది.

వలస ప్రాంతాల సమస్యలు, పరాధీన ప్రాంతాల స్వాతంత్ర్యం ప్రసక్తికి సంబంధించిన అంశాన్ని సమితి సర్వసభ్య మండలి పరిశీలిస్తుండగా ఈ తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఇవి మొత్తం ఆరు తీర్మానాలు. వీటిని భారతదేశం, సింహళం, పాకిస్తాన్, యుగోస్లావియాలతో మొత్తం 24 ఆసియా ఆఫ్రికా దేశాలు కలిసి ప్రతిపాదించాయి.

చౌడేపల్లె సమితిలో మధ్యాహ్న భోజనం

ప్రతిదినం 6 వేలమంది పిల్లలకు

చౌడేపల్లి, డిసెంబరు 10—చౌడేపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వారణాసి రామస్వామిరెడ్డికి జాతీయ క్రైస్తవ సంఘంవారు గత 3 సంవత్సరాలపైగా పంపిన దాదాపు రూ. 7 లక్షల విలువచేసే 4,127 బస్తాల గోధుమ, 2,323 పెట్టెల పాలపొడి, 470 బస్తాల అమెరికా జొన్న, 460 బస్తాల 'పీటిన్సు', 964 పెట్టెల నూనెలు, సమితిలోని 94 కేంద్రాలలో బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద పంపిణీ చేశారు. ఈ 94 కేంద్రాలలోను ప్రతిరోజు సుమారు 6 వేల మందిపిల్లలు భోజనం పుచ్చుకొంటున్నారు.

ఈ కేంద్రాలు ఉపాధ్యాయుల, గ్రామ యువజన సంస్థల, పంచాయతీల సహకారంతో సాగుతున్నాయి. శ్రీ పి. రామస్వామిరెడ్డి, శ్రీ టి. నారాయణరావు (మండల వికాసోద్యోగి) ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి చూపుతున్నారు.

శ్రీయుతులు గుండాల రామకృష్ణయ్య (సాంఘిక విద్యాశాఖోద్యోగి), కె. మునిరత్నం నాయుడు (సదిగడ గ్రామస్థాయీ కార్యకర్త) మధ్యాహ్న భోజన కేంద్రాలకు ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్నారు.

ఉత్తర నైజీరియా ప్రధాని అల్హాజి సర్ అహ్మదూ బెల్లోతో ప్రధాని నెహ్రూ ప్రసంగం

జనసంఖ్యా శాస్త్రములో ఫెలోషిప్పులు

1964—65 లో యు. ఎస్. ఎ. లో జనసంఖ్యా శాస్త్రములో ఒక సంవత్సరం పాటు శిక్షణనిచ్చే నిమిత్తం ది పాప్యులేషన్ కౌన్సిల్, న్యూయార్క్‌వారు అనేక ఫెలోషిప్పులను ఇస్తున్నారు; ఈ శిక్షణ ప్రత్యేక అభ్యర్థుల విషయములో ఇంకొక సంవత్సరం పాటు పొడిగింపబడవచ్చును.

విద్యార్హతలు: గణితశాస్త్రము/గణాంకశాస్త్రము/ఆర్థికశాస్త్రము/సాంఘిక శాస్త్రము లేక ఇతర సాంఘిక శాస్త్రములలో మాస్టర్స్ డిగ్రీ. జనసంఖ్యా శాస్త్రము లేక దానికి సంబంధించిన విషయములలో కనీసం మూడు సంవత్సరాల బోధనానుభవము మరియు/లేక పరిశోధన రంగములో అనుభవము కలిగియుండాలి.

వయస్సు: 40 సంవత్సరాల లోపు.

అర్హత: అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వము క్రిందగాని, రాష్ట్ర ప్రభుత్వము క్రిందగాని/స్థానిక సంస్థ క్రిందగాని/ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలోగాని పనిచేస్తూ వుండాలి. దరఖాస్తులు ఆయా రాష్ట్ర ప్రభుత్వముల ద్వారా పంపించాలి లేక కేంద్ర ప్రభుత్వము/ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ అయినట్లయితే దానికి సంబంధించిన హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుద్వారా, వారిచే నివ్వబడిన తగిన సర్టిఫికెట్‌తోసహా పంపించాలి.

అంతర్జాతీయ ప్రయాణపు ఖర్చులు, విద్యాభ్యాసముచేసే దేశములో కావలసిన భోజన, వసతులు, విద్యాబోధనా శుల్కము మొదలైనవి కౌన్సిల్‌వారే భరిస్తారు. ప్రయాణానికి, ఒక సంవత్సరంపాటు అయ్యే ఖర్చులు, గరిష్ట పరిమితిని స్టైపెండ్ రూపములో 5,500 డాలర్లు ఇవ్వబడును.

పూర్తి చేయబడిన దరఖాస్తు చేరవలసిన ఆఖరుతేదీ 1964 జనవరి 1.

నమూనా దరఖాస్తు ఫారము మొ॥ ఈ క్రిందివారి నుండి పొందవచ్చును:

ది సెక్రటరీ, డెమోగ్రాఫిక్ ఎడ్వైజరీ కమిటీ, డి. జి. హెచ్. ఎస్., నిర్మాణభవన్, న్యూఢిల్లీ.

DA 63/429



రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్
స్పెషల్ నం. 1 రిజిస్టర్డు.
ఇప్పుడు విటమిన్ 'సి' చేర్చబడి ఎక్కువ శక్తివంతమైనది
ఇండు, వెంట్రుకలు రాలడం నివారించడానికి అమూల్యమైన టానిక్. మెదడును చల్లపరచి, శరీరమునకు బలము నిచ్చి ఉద్రేకపరచును ... ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారు చేయబడినది. శరీర మర్దనకు కూడ మంచిది. అన్ని ... ప్రతివారికీ ప్రయోజనకారి. ప్రతిచోటా దొరకును.
శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,
దాదార్, సెంట్రల్ రైల్వే, బొంబాయి—14.
Tel: 62399 Grams: "PRANAYAM", Dadar, Bombay



'వేకప్'తో దేశం మేల్కొంటుంది
30 గంటలు-ఏకధాటిగా నడుస్తుంది:
4"ల. మందమైన క్రోమ్‌ప్లేట్ కేస్
రేడియమ్ డయల్ - ఇంపైన అలారమ్
పరిపూర్ణముగా పరీక్షింపబడినది
తయారుచేయువారు:
యూనిటా (సూరత్ - గుజరాత్ స్టేట్)
మధురమైన 'వేకప్' అలారమ్‌తో మేల్కొండి

మీరు పెట్టే డబ్బుకు తగిన విలువ
కొనండి KG మార్కు మేలిరకం జిప్ ఫాసెనర్స్
నాణ్యత: అత్యధునాతనమైన యంత్రాలపై ... విదేశీయ సాంకేతిక నిపుణుల విశేషానుభవంతో "కెజి" జిప్పు తయారుచేస్తుండడమే దేశంలో అవి ఎక్కువగా అమ్ముడు పోవడానికి కారణం.
ధర: "కెజి" జిప్పు ఇతర వాటికంటే కొద్ది సయాసైనలు ఎక్కువ ధర కలిగి వుండవచ్చు. చౌకబారువి కొనకండి. అవి చిరకాలం మన్నక వాటికి మొత్తంమీద ఎక్కువ ఖర్చుపెట్టవలసి వస్తుంది.
"కెజి" జిప్పర్ ఫ్యాక్టరీ,
... కలకత్తా
దక్షిణ ఇండియా ఏజంట్లు:
మెస్సర్స్. కె. ఆర్. అండ్ కం.,
16, స్ట్రింగర్ వీధి, మొదటి అంతస్తు, లోవ్ స్క్వేర్, మద్రాసు—1



'కిర్లోస్కర్' మోటార్లకు దిగువ డీలర్లకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు:
1. విశాఖపట్నం & శ్రీకాకుళం: మెస్సర్స్. రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్, మెయిన్‌రోడ్డు, విజయనగరం.
2. పశ్చిమ గోదావరి: ఆర్. అప్పిరాజు అండ్ బ్రదర్స్, నిడదవోలు.

కాస్టోఫిన్ కంపెనీ వారి

దగ్గు బిళ్ళలు

దగ్గులకు, బ్రాంకైటిస్, గొంతుమంటకు, రొమ్ము మరియు ఊపిరితిత్తుల బాధలకు. ఈ బిళ్ళలవల్ల రాత్రిళ్ళు సుఖనిద్ర నిశ్చయంగా చేకూరగలదు. ఆహ్లాదకరమైన రుచిగలది.

కెమిస్టులవద్ద జనరల్ మర్చంట్లవద్ద లభించును.

కాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

వారి, బొంబాయి—18.

శ్రీ నిజలింగప్ప 61 వ జన్మదినం

బెంగుళూరు, డిసెంబరు 10— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు నేటితో 60 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. 61వ జన్మదిన సందర్భంలో పలువురు మిత్రులు, మంత్రులు నేటి ఉదయం వారిని కలుసుకొని అభినందించారు.

జోర్డాన్‌రాజు హుసేన్‌కు స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చి శ్రీ నిజలింగప్ప, నేను ఇంటా—బయటా ఎక్కడఉన్నా ప్రజాసేవ కుడిచే అన్నారు.

మీ సామర్థ్యానికి తగిన వృత్తి ఏది?



వృత్తికి సంబంధించిన ఈ కరపత్రాలను చదవండి

తగినవాటిని ఎన్నికచేసుకొనడానికి ఇవి మీకు తోడ్పడతాయి

- అగ్రికల్చర్ ఆఫీసర్
- వెటరినరీ డాక్టర్
- ఫారెస్ట్ రేంజర్
- ఏరోనాటికల్ ఇంజనీర్
- మైనింగ్ ఇంజనీర్
- కెమికల్ టెక్నాలజిస్ట్
- జియాలజిస్ట్
- మెటలర్జిస్ట్
- టూరిస్ట్ గైడ్
- ఎయిర్ హోస్టెస్
- టూల్ మేకర్
- మిల్లర్ (మెటల్)
- ఎయిర్ కండీషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ మెకానిక్
- మెషిన్‌మన్ (ప్రింటింగ్)
- మెడికల్ ప్రాక్టీషనర్
- డెంటల్ టెక్నీషియన్
- నర్స్
- సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్
- క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్
- ఎకౌంటెంట్
- లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్
- స్టాటిస్టీషియన్

వ్యవసాయం, దానికి సంబంధించిన కళాశాలల్లో ఉద్యోగాలు ఇంటర్నెన్స్ తరువాత ఏర్పడేవి,

...మరియు తక్కినవి

మీ కాపీలను (ఇంగ్లీషు లేక హిందీ) మీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజినుండి మరియు ప్రభుత్వ పుస్తకవిక్రేతలనుండి కొనుక్కోండి

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్

భారత ప్రభుత్వము

DA 62/580

దక్షిణాదిన అధిరాంపట్నం-తంబికోట రైలుమార్గం, వర్షాలవరదల వలన కొట్టుకు పోయినది. రైలు పట్టాలు మళ్లీ అమర్చుతున్నప్పుడు—

రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ పరిషత్తు ప్రారంభం

డబ్బు యివ్వటమేకానీ తిరిగి రాబట్టే ఆస్కారం లేదట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10—

ప్రస్తుతం ఖాదీ మండలివారు ధర్మసత్రాలవలె ఋణాలు యివ్వటమేకానీ, తిరిగి రాబట్టే సూచనలు, ఆస్కారం కన్పించటం లేదని, రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ పరిషత్తుకు ప్రారంభోత్సవం చేస్తూ పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అన్నారు.

ఈ పరిషత్తులో జిల్లా పరిషత్తుల అధ్యక్షులందరూ సభ్యులుగా ఉండికూడా సమావేశానికి హాజరు కాలేదని, పరిషత్తు అధ్యక్షులలో చాలమంది రాష్ట్ర ఉభయసభల్లో సభ్యులుగా ఉంటూ, వీరందరూ ప్రస్తుతం హైదరాబాదులో ఉండి కూడా సమావేశానికి హాజరు కాకపోవటం చాల విచారకరమని మంత్రి అన్నారు.

ఖాదీమండలివారు ప్రస్తుతం యిస్తున్న ఋణాలను తిరిగి రాబట్టడానికి అవసరమైన సిబ్బంది లేకపోవటం చాల విచారకరంగా ఉన్నదని, భవిష్యత్తులో ఖాదీ సంఘం ఋణాలన్నీ సమితుల ద్వారా బట్వాడా చేయిస్తూ, వసూళ్ళు కూడా సమితులకే అప్పజెప్పనున్నామని మంత్రి అన్నారు. ఇందుకుతోడుగా ఖాదీమండలివారు వివిధ గ్రామీణ పరిశ్రమలకు యిస్తున్న ఋణాలను తిరిగి చెల్లించటానికి కాలనిర్ణయం కూడా చేయనున్నామని, ఇందుకు భిన్నంగా వ్యవహరించినవారిపై ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకొంటుందనీ వారన్నారు.

ఈ మండలి అధ్యక్ష పదవిని శ్రీ పి. తిమ్మారెడ్డి స్వీకరించిన తర్వాత పనులు చాలా చురుకుగా సాగుతున్నవనీ, ఉత్పత్తి కూడా రెండింతలు పెరిగిందనీ, హెచ్చుమందికి ఉద్యోగ వసతులు కూడా కల్పించటం జరిగిందనీ మంత్రి అన్నారు. ఈ సంస్థ శాశ్వతంగానే ఉండిపోతుందనీ, రద్దు చేయటం అంటూ జరుగదనీ మంత్రి తెలియజేశారు.

ఈ సమావేశానికి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సంస్థ వ్యవహారాలు సరిగాలేవని విమర్శించినవారిని శ్రీ తిమ్మారెడ్డి విమర్శిస్తూ, అభివృద్ధికర కార్యక్రమాలను వివరించారు.

ఈ మండలి కార్యదర్శి శ్రీ పండిట్ నరేంద్రజీ స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యనిర్వాహకోద్యోగి శ్రీ మాలకొండయ్య వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పారిశ్రామిక విధానాన్ని గురించి నూతనంగా ఒక ప్రకటన చేయాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారనీ, ప్రస్తుతం రాష్ట్ర ఉభయ శాసన సభల సమావేశాలు జరుగుతున్నందున, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన ప్రకటనలను బయట ప్రకటిస్తే, శాసనసభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తదితర నాయకులు సభాహక్కుల తీర్మానాలను ప్రతిపాదించగలరని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు.

నాసిక్ ఎన్నికలో శ్రీ చవన్ అభ్యర్థిత్వం

ఇంతవరకూ పోటీలేదు

నాసిక్: డిసెంబరు 10—నాసిక్ లోకసభ నియోజకవర్గ ఉప ఎన్నికకు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ తన అభ్యర్థిపత్రాన్ని దాఖలు చేశారు. శ్రీ జి. హెచ్. దేశ్‌పాండే మరణంవల్ల ఈ నియోజకవర్గంలో ఉపఎన్నిక ఏర్పడింది. ఇంతవరకు శ్రీ చవన్ ఒక్కరే అభ్యర్థిపత్రాన్ని దాఖలు చేశారు. శ్రీ చవన్‌పేర నాలుగు దరఖాస్తులు వచ్చాయి. నాసిక్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధైర్యశీల్‌రావు నాయక్ శ్రీ పి. సి. పాటిల్ (జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు) శాసన సభ్యుడు శ్రీ వసంతరావు నాయక్: శ్రీ హామనరావు యాదీనలుగురూ శ్రీ చవన్ పేరును బలపరచారు. అభ్యర్థి పత్రాలు సంపడానికి చివరిరోజు డిసెంబరు 16. ఆ తర్వాత రెండు రోజుల్లో వాటి పరిశీలన జరుగుతుంది. డిసెంబరు 21 ఉపసంహరణ తేదీ. పోటీ అంటూ వుంటే జనవరి 12 న ఎన్నికలు జరుగుతాయి.

గత నవంబరు వరకు శ్రీ చవన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. నిరుడు రక్షణ మంత్రి అయినారు. తాను నాసిక్‌నుండే లోకసభకు పోటీ చేస్తాననీ: అదే ప్రదేశ్ కాంగ్రెసు: జిల్లా కాంగ్రెసు ఆకాంక్ష అనీ వారన్నారు.

వారు ప్రతిపక్షాలతో సఖ్యతగా ఉంటారు గనుక ఎవరూ పోటీచేయరని ప్రజలు అనుకుంటున్నారు. దేశరక్షణ మంత్రిగా: దేశంలోని ప్రతి అంగుళాన్ని కాపాడవలసిన బాధ్యత వారిది కనుక ఎన్నికల విజయం సాధించడం సర్వ సాధ్యమేనని అనుకుంటున్నారు.

గోవా బాధితులకు విద్యావసతులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంజూరు

హైదరాబాదు, డిసెంబరు 10—గోవా స్వాతంత్ర్యోద్యమంలో దెబ్బతిన్న వారి బిడ్డలకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యావసతులు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, పై ఉద్యమంలో పాల్గొన్నవారి బిడ్డలు, మనుమలు మనుమరాండ్రకు రాష్ట్రంలో రాజకీయ బాధితులకు ఏర్పాటు చేసిన అన్నిరకాల వసతులు కలుగజేయనున్నామనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభలో అన్నారు.

కానీ యిందుకు దరఖాస్తు కూడా రాలేదని ముఖ్యమంత్రి అన్నారు.

చిత్తూరులో నటులకు సన్మానం

చిత్తూరు, డిసెంబరు 10— చిత్తూరు సోషల్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యాన, డిసెంబరు 19 గురువారం సాయంత్రం 6 గంటలకు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల ఆవరణలో చలనచిత్ర నటప్రముఖులు శ్రీ వి. నాగయ్య, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీ శివాజీ గణేశన్, శ్రీమతి గిరిజలకూ, ప్రఖ్యాత దర్శక నిర్మాత శ్రీ ఎ. భీమ్‌సింగ్‌కూ సన్మానం జరుగుతుంది. ఈ సన్మానాలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరుగుతాయి.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఈ సంఘ ప్రారంభోత్సవం జరుపుతారు. పరిశ్రమల మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు. ప్రత్యేక ఆహ్వానితులకు, విరాళాలిచ్చినవారికి ప్రవేశం.

పానాటూ పల్లూరులో మహాసమాధి పూజ

చిత్తూరు, డిసెంబరు 10—డిసెంబరు 15 న ఆదివారం పానాటూరు వద్దగల పల్లూరు గ్రామంలో శ్రీ సద్గురు రామానంద స్వాముల వారి చతుర్థ మహాసమాధి పూజ జరుగును. ఉదయం శ్రీ సాత్తూరు గురునాథస్వాములవారి సమాధిపూజయున్ను, మధ్యాహ్నం 2 గంటలకు వేదాంతోపన్యాసమున్ను, రాత్రి భోజనానంతరం కథాకాలక్షేపమున్ను, రాత్రి 2 గంటలకు అభిషేక, అలంకారాది పూజలు జరుగును.

ఆంధ్రప్రదేశ్‌లో వినోద యాత్రాభివృద్ధి

చతుర్థ ప్రణాళికలో రు. 47.50 లక్షలు వ్యయపరచడానికి నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 10—

ఆంధ్రప్రదేశ్‌లో వినోద యాత్రాభివృద్ధికి చతుర్థ ప్రణాళికలో తగినంత ప్రోత్సాహం లభిస్తుంది. మొత్తం రు. 47.50 లక్షలు ఇందుకు ఖర్చుచేయాలని నిర్ణయించబడింది. అందులో కేంద్ర ప్రభుత్వం రు. 29.25 లక్షలు ఖర్చును భరిస్తుంది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో రు. 7.88 లక్షలు మాత్రమే రాష్ట్రంలో వినోదయాత్రా కేంద్రాల అభివృద్ధికి కేటాయించబడింది. అందులో 0.50 లక్షలు కేంద్ర ప్రభుత్వం వాటా అయిఉన్నది. ఇందుకు రు. 14.50 లక్షలు కేటాయించడంతో పరిస్థితి చాలవరకు మెరుగైంది. కేంద్ర ప్రభుత్వం తనవాటాగా రు. 8.50 లక్షలు ఇచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులను పెంచడానికి అనువుగా ప్రతిపాదనలు రూపొందించింది. చతుర్థ ప్రణాళికలో రు. 47.50 లక్షలు ఖర్చు చేయడానికి ఈ ప్రతిపాదనలు ఉద్దేశింపబడ్డాయి.

ఆఫ్ఘన్ రాకుమారిపై బందిపోటు దాడి

160,000 ల నగలు చోరీ

పారిస్, డిసెంబరు 9— ఆఫ్ఘనిస్తాన్ రాకుమారి, కుమారి అలీషా అలూబాపై మొన్న రాత్రి కొందరు దొంగలు బందిపోటుగా దాడి చేసి, ఆమెను కొట్టి, 1600000 ఫ్రాంకుల (12000 పౌనులు) విలువచేసే నగలను ఉన్ని దుస్తులను ఎత్తుకొని పోయారు.

మేడమెట్లనుండి క్రిందికి పడవేయటంతో రాకుమారి దేహమంతా తీవ్రంగా గాయాలు తగిలి, కాలి మడమ ఎముకలు, ప్రక్క ఎముకలు విరిగిపోయాయి. మేడమెట్ల క్రింద స్పృహలేని స్థితిలో ఈమెను పారవేసి దొంగలు పారిపోయారు. పోలీసులకు తెల్పినట్లైతే తుపాకితో కాల్చి వేస్తామని దొంగలు బెదిరించారట. నిన్నంతా సాయుధ పోలీసులు ఈమె ఇంటివద్ద పహరా ఇస్తున్నారు.

ఒక వ్యక్తి పువ్వుల బుట్టనొక దానిని చేతపట్టుకువచ్చి రాత్రివేళ తలుపు తట్టాడట. రాకుమారి తలుపు తీయగానే తుపాకి చూపించి మాట్లాడవద్దని బెదరించాడట. మరి ఇద్దరు ముసుగు దొంగలుకూడా లోన ప్రవేశించి ఆమెను చలాసార్లు కొట్టి కాలుచేతులుకట్టి పడవేసి నగల దోపిడీ ప్రారంభించారట. తర్వాత మేడమెట్ల మీదనుంచి క్రిందకు పడవేసి పారిపోయారని రాకుమారి చెప్పినది.

పార్లమెంటు ప్రస్తుత సమావేశం గడువు

ఢిల్లీ, డిసెంబరు 10— పార్లమెంటు ప్రస్తుత సమావేశాన్ని అనివార్యమైన కారణాల వల్ల 1, 2 రోజులు పొడిగిస్తే తప్ప, మామూలుగా యీ నెల 20 తేదీతో వాయిదా పడుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న లోకసభలో చెప్పారు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ రాం సేవక్ యాదవ్ సూచనకు శ్రీ సిన్హా సమాధానం చెబుతూ, వచ్చేవారం పరిపాలనలో అవినీతి నిర్మూలన చర్యలపై చర్చ జరిపేందుకు అనుమతిస్తామని చెప్పారు. ఈవారాంతంలో అందుకు వీలుండదని పేర్కొన్నారు.

పూనా—హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో దొంగతనం

గార్డు పెట్టెలలోని ఇనుప పెట్టె మాయం

విజయవాడ, డిసెంబరు 9— పూనా—హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ బండిలోని బ్రేక్‌వాన్‌లోవున్న (ప్రధాన గార్డు పెట్టెలో వుంచిఉన్న) ఇనుపపెట్టె డిసెంబరు 8 న రాత్రి మాయం అయినట్లు తెలుస్తున్నది.

ఈ ఇనుపపెట్టెలో విజయవాడ, నరసాపూర్ వరాల మధ్యగల రైల్వే స్టేషన్లలోని డబ్బు వసూళ్ళు అన్నీ వున్నవట. ఈ ఇనుపపెట్టె చాలా పెద్దదనీ, రెండు తాళాలుకూడా వేసి వుంటారనీ, చాల బరువుగా వుంటున్నదనీ, ఎత్తటానికి ఆరుగురు కావాలనీ అంటున్నారు.

ఈ అపహరణ నేరాన్ని గురించి రైల్వే పోలీసులు, రైల్వే రక్షణ, దళాలు దర్యాప్తు సాగిస్తున్నవి. ఇంత వరకూ ఎవరినిగాని అరెస్టు చేయలేదు.

లారెన్స్ నదిలో నౌకలు ఢీకొని నల్గురి మృతి

మాంట్రియల్, డిసెంబరు 9—కెనడా కోస్తా పడవ ఒకటి నార్వే ఫ్రైటర్ ఒకనౌక దానితో సెయింట్‌లారెన్సు నదిలో మాంట్రియల్ సమీపంలో నిన్న దట్టమైన పొగమంచులో త్రోవ తెలియక ఢీ కొనడంతో పడవలో ఉన్న ఏడుగురిలో నలుగురు చనిపోయారు. తక్కిన ముగ్గురిని ఫ్రైటర్ నౌకలోవారు సముద్రంలోనుంచి బైటికి తీసి రక్షించారు.

కంపెనీల అప్పులు వాటాధనంగా మార్పు

సవరణబిల్లు పరిశీలక సంఘంచే షరతుల ప్రతిపాదన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, డిసెంబరు 10—

లోగడ ఇచ్చిన అప్పులను వాటాల పెట్టుబడిగా మార్పు చేసే కొత్త అధికారాన్ని, అప్పు తీసుకున్న కంపెనీ తిరిగి చెల్లించలేపోయినప్పుడుమాత్రమే ప్రభుత్వం వినియోగించాలని, కంపెనీల చట్టం సవరణ బిలుపై పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘం సూచించింది.

అలాంటి కంపెనీకి 3 నెలల వ్యవధితో నోటీసు యివ్వాలని ఈ నోటీసును లక్ష్యం చేసినప్పుడు మాత్రమే అప్పును వాటా ధనంగా మార్చేందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని పేర్కొన్నారు.

పరిశీలక సంఘానికి లోక్‌సభ ఉప సభాపతి శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు అధ్యక్షుడు.

భవిష్యత్తులో కంపెనీలకు యిచ్చే అప్పు విషయంలో కూడా, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమైనప్పుడు మాత్రమే అలాంటి మార్పు గురించి ప్రభుత్వం ఆలోచించాలని పరిశీలక సంఘం సలహా యిచ్చింది.

సవరణ బిల్లులో ఇలాంటి నిబంధనలు లేవు. దాన్నిబట్టి జాతీయం చేస్తారనే భయాందోళనలు పోగొట్టే నిమిత్తం పరిశీలక సంఘం ఈ షరతులు ప్రవేశ పెట్టింది.

కంపెనీలను సక్రమంగా నిర్వహించని వారిపై చర్య తీసుకోవడంలో ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు తలపెట్టిన విచారణసంఘ అధికారాలను పరిమితం చేసేందుకు పరిశీలక సంఘం పలొక ముఖ్యమైన మార్పు ప్రతిపాదించింది.

విచారణ సంఘాధ్యక్షుడు హైకోర్టు న్యాయమూర్తి హోదా కలిగిన వ్యక్తిగా ఉండాలని కూడా పేర్కొన్నది.

విచారణ సంఘం ఇద్దరు వ్యక్తులతో అప్పీలు విచారణకు ఏర్పాటు చేయాలి. వారిలో ఒకరు న్యాయశాస్త్రంలో అనుభవం కలిగి ఉండాలని సూచించారు.

రష్యాకు కావలసిన రసాయనిక కర్మాగారాల

పెట్టుబడిదారీ దేశాలవద్ద కొంటుందని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, డిసెంబరు 10—

రష్యా తనకు కావలసిన "రసాయనిక కర్మాగారాల నన్నిటినీ" పెట్టుబడిదారీ దేశాల నుండి కొనడానికి ఇష్టపడుతున్నదని రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ వెల్లడించారు. అయితే "ఈ విషయంలో రాజకీయ షరతులను బనాయించడానికై ప్రయత్నించ కూడదు"—అని "సామ్రాజ్యవాదులకు" హెచ్చరిక చేశారు.

ఒక సామెత చెప్పినట్లుగా "ఎదుటివారి సత్తా మీకు తెలియదు" అని కూడా శ్రీ క్రుశ్చేవ్ ప్రకటించారు.

నిన్న ఇక్కడ క్రెమ్లిన్ భవనంలోని కమ్యూనిస్టు పార్టీ సమావేశాల భవనంలో, ఆరువేల మంది పార్టీ నాయకులు హాజరైన ఒక సమావేశానికి, రష్యా ఆర్థిక పరిస్థితిని గురించి ఒక నివేదికను సమర్పిస్తూ శ్రీ క్రుశ్చేవ్, విదేశాల నుండి రష్యా గోధుమలు కొనడాన్ని సమర్థిస్తూ రష్యా వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి కోసం తలపెట్టిన రసాయనిక పరిశ్రమల అభివృద్ధి పథకాలను గురించి సూక్ష్మంగా వివరించారు.

ఈ నివేదికను సమర్పించడానికి మొత్తం నాలుగున్నర గంటల కాలం పట్టింది. అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ హత్య చేయబడిన పిమ్మట శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రసంగాలలో అన్నిటికంటే ఇదే పెద్దది.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నాటికి 20 వంతులు తగ్గిపోయిన రష్యా వ్యవసాయోత్పత్తుల పరిస్థితిని చూసి, ఇక రష్యా "గొంతుపట్టుకొని" దానిపై రాజకీయ షరతులు బనాయించ వచ్చునని సంబరపడే "సామ్రాజ్యవాద వ్యతిరేకులు" త్వరలో భంగపడవలసి వస్తుందని కూడా శ్రీ క్రుశ్చేవ్ హెచ్చరించారు.

విదేశాలనుండి ధాన్యం దిగుమతి చేసుకోవాలని తాను నిర్ణయించడానికి కారణాన్ని తెల్పుతూ స్టాలిన్ హయాములో దేశంలోని ప్రజలు ఆకలితో అలమటించి చస్తుండినా లెక్కచేయకుండా ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని వెల్లడించారు.

యువకుని కత్తి పోట్లకు తల్లి మృతి

రాజకోట, డిసెంబరు 9— ఇక్కడ 22 సంవత్సరాల యువకుడొకడు తన తల్లిని కత్తితో పొడిచి చంపాడు. పదేండ్ల అతని చెల్లెలికి గాయాలు తగిలాయి. అతను పనిచేసే ఫ్యాక్టరీ కార్మికులు అడ్డురాగా వారిలో ముగ్గురికి కత్తిపోట్లు తగిలాయి. చివరకు అతన్ని పోలీసులకు అప్పగించారు. గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్చారు.

అమెరికా సైన్యాధిపతి జనరల్ టైలర్ భారత పర్యటన

ఢిల్లీ, డిసెంబరు 10— జనరల్ మాక్స్‌వెల్ టైలర్ డిసెంబరు 16 నుండి మూడు రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు. వారు ప్రధాని నెహ్రూను, రక్షణ మంత్రి శ్రీ చవన్‌ను సైనిక అధికారులను కలుసుకుంటారు. చైనా బెదరింపు కొనసాగే సందర్భంలో భారత దేశానికి అవసరమయ్యే సైనిక సహాయం, భారత రక్షణ ఏర్పాటు చర్చిస్తారు.

జనరల్ చౌదరి ఈ మధ్య అమెరికా వెళ్ళినప్పుడు శ్రీ టైలర్‌ను భారతదేశం ఆహ్వానించారు. నవంబరు చివరిలోనే రావలసి ఉన్నది. కాని స్వదేశంలో కొన్ని అత్యవసరమైన పనుల వల్ల ప్రయాణం వాయిదా వేసుకున్నారుట. అమెరికా చేసిన ఆయుధ సహాయం రావల్‌పిండిలో పాకిస్తాన్‌కు కంటకంగా ఉన్నదా అనే విషయం వారు పరిశీలిస్తారుట. డిసెంబరు 16న రక్షణ మంత్రిని, ఇతర సైన్యాధికారులను కలుసుకుంటారు. రెండవ రోజు ప్రధాని నెహ్రూను ఇతర ఉద్యోగులను కలుసుకొని చర్చిస్తారు. మూడవ రోజు ఈశాన్య సరిహద్దుకు వెళ్ళి కొన్ని గంటలలో తిరిగి ఢిల్లీ చేరుకుంటారు. నిన్న అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ విదేశాంగ శాఖ కార్యదర్శిని కలుసుకుని శ్రీ టైలర్ కార్యక్రమం రూపొందించినట్లు తెలుస్తున్నది.

అరబ్ దేశాలనుండి అదనపు బియ్యం కొనుగోలు

ఢిల్లీ, డిసెంబరు 10—ఆహార శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్. లాల్ నాయకత్వాన బియ్యం కొనుగోలు సంఘం ఒకటి అరబ్ దేశాలతో బియ్యం వాణిజ్య ఏర్పాట్లు చేయటానికి కైరో బయలుదేరి వెళ్లింది. ఇప్పుడు అమలులో ఉన్న ఒడంబడిక ప్రకారం అరబ్ ప్రభుత్వం మనకు 35 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తుంది. మరొక 25 వేల టన్నులు రూపాయల విలువలో కొనుగోలుకు ఏర్పాట్లు చేయనున్నది. ఈ సంఘంలో ఆర్థికశాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ షా, శ్రీ ఎస్. వి. పింగళే కూడా ఉన్నారు. వీరు పదిరోజులపాటు కైరోలో ఉంటారు.

ఎర్రుపాలెం-విజయవాడ జంట రైలుమార్గం

ఢిల్లీ, డిసెంబరు 10- ఎర్రుపాలెం-విజయవాడ జంట రైలు మార్గంలో ఈ మాసాంతం నుంచీ ప్రయాణీకుల రైలు బండ్లను ప్రవేశ పెట్టనున్నామని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ వి. రామస్వామి రాజ్యసభలో తెలియజేశారు.

సైకిల్ వ్యాపారస్తులకు వార్త

దిగువ ప్రొడక్టులకు మీ ఏరియాకు మేము సోల్ డిస్ట్రిబ్యూటర్లమని ప్రకటింప సంతోషిస్తున్నాము

1. బ్రిడ్జ్‌స్టోన్ చెయిన్సు, స్పోక్సు, లగ్సు, బి. బి. షెల్సు.
2. మేకెక్స్ డెకొరేటెడ్ మాస్కాట్సు మరియు ప్రత్యేక డిజైన్లలో వెనుకభాగం లైట్లు, ఆకర్షణీయమైన రంగుల కార్బినులు.
3. సి. ఐ. డబ్ల్యు. హాండిల్‌బార్సు, బ్రేక్‌సెట్లు.
4. వెకో ప్రొడక్టులు.
5. స్పుట్‌నిక్ మరియు ఫుల్‌చెల్ చైన్‌వీల్ మరియు క్రాంక్సు, అన్ని సైజులలో.
6. ఫీక్‌కోన్సు, హబ్ ఆక్సిల్సు.
7. సి. ఇ. జే. ఫ్రీవీల్సు.
8. హిల్‌లైట్ డైనమోలు.
9. వీనస్ ప్రొడక్టులు.
10. రిం టేపులు మరియు పగలని హాండిల్ గ్రిప్‌లు.
11. రబ్బర్ సామానులు అనగా పెడల్ రబ్బర్, బ్రేక్ రబ్బర్ వగైరా ఇంకా అనేక యితర అయిటములు.

మెట్రో సైకిల్ కంపెనీ,

421, కాల్బాదేవి రోడ్డు, బొంబాయి-2.

Gram: METROCYCLE Phone: 38032 & 38031.

డన్‌లప్ — టి. ఐ. రలీ ప్రొడక్టు కూడ. ★ బైసికిల్ సంబంధించిన వీ సామానైనను అన్ని సామానులు.

పరిశ్రమల పనివారికి బైసికిల్సు సప్లయిచేసే ప్రత్యేక స్కీము కలదు. వివరములకు వ్రాయండి.

బ్రాంచి: మెట్రో సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, మెయిన్ రోడ్డు, తిరువేంద్రం.

మీ ప్రొడక్టులు ఎగుమతి చేయాలంటే మాకు వ్రాయండి: మెట్రో ఎక్స్‌పోర్టర్సు, 5 న్యూ క్వీన్స్ రోడ్డు, బొంబాయి—4.

పూర్తి ఆయిల్‌బాత్ గేర్‌కేసులకు: వీనస్ ఇంజనీరింగ్ వర్క్సు అండ్ ఫౌండ్రి ప్రైవేట్ లిమిటెడ్,

నేమోం, తిరువేంద్రం.

హాఫ్‌మెన్ గేర్‌కేసులు, హాఫ్ గేర్‌కేసులు, హాఫ్ చెయిన్ కవర్సు, స్టాండర్డ్ చెయిన్ కవర్సు వగైరా. తయారు చేయువారు.

రేడియో

(గురువారం, డిసెంబరు 12)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1—50;
సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1—30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈమాసపు పాట: పాకాల సావిత్రీదేవి, 7—20 సంగీత శిక్షణ (హిందీ), 7—30 లలిత సంగీతం: మల్లాది అన్నపూర్ణ, 7—45 గేయమాలిక, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ వలె, 8—30 విజయవాడ వలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీలకు (ఉర్దూ), 1—30 నీహారిక వాద్య చిత్రం నిలయవిద్వాంసులు, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 నారాయణరావ్వ్యాన్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—00 అమీర్‌ఖాన్: ఖయాల్ 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీటర్లలో (1190 కిలోసై).
విశాఖపట్టణం
322.6 మీటర్లలో (930 కిలోసై).
సా. 6—00 నుండి రా. 9—30 వరకు (హైదరాబాదు మాత్రమే)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—00 కదంబం, 1—00 నేతి శ్రీరామశర్మ: వయొలిన్ (శ్యామాశాస్త్రి కృతులు), 2—00 వాతావరణ సూచన, నేతి శ్రీరామశర్మ: వయొలిన్ (దీక్షితుల కృతులు), సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హిందీ సాహిత్య పరిచయం: వీరగాథ కావ్యాలు ప్రసంగం: పోతరాజు సీతారామరావు, 8—45 లలిత సంగీతం: మల్లాది అన్నపూర్ణ, 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: పెద్దింటి సూర్యనారాయణదాస్ కీర్తనలు, కోకా సత్యవతి, నాళం వనజాగుప్త, సి. హెచ్. సత్యాదేవి సమర్పణ: బాలమురళికృష్ణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం కదంబ కార్యక్రమం, 7—30 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 వి. లక్ష్మి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు విద్యార్థి గోష్ఠి, 12—10 భారతదేశం: చైనాభూతం, 12—20 గీతమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—0 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా., 9—25 లలిత సంగీతం, 10—00 సంగీత రూపకముల నుండి పాటలు, చెంఘిజఖాన్, 10—15 నవరచన— మహేంద్రవాడ బాపన్న శాస్త్రి, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 ఎమ్. రాధాకృష్ణన్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి (స్త్రీల కార్యక్రమం), 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 కె. ఎ. స్వామినాధన్: నాదస్వరం, 7—40 పాడియ గుహాం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 9—00 అల్లగ్రామం రామచంద్రన్ (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్ పైగాడా), 9—30 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 ఎస్. రాధాకృష్ణన్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వేణువు: నిలయవిద్వాంసులు, 7—30 అల్లగ్రామం రామచంద్రన్, 7—45 రాగం, తానం, పల్లవి, ఎం. ఎ. కళ్యాణ భాగవతర్: వీణ 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 10—35 సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, విచారదీప్తి, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—15 లలితా శివరామ్, ఉభయకర్, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 ఆం. వా., 8—15 సన్నద్ధ భారత, 8—30 బజారు ధరలు, 8—35 చిత్రగీతె, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 వనితా విహార, 1—00 సుగం సంగీత్, 1—10 కన్నడంలో వార్తలు, 1—20 ఎ. సుబ్బారావు, 1—30 ఆం. వా., 1—40 హిం. వా., 1—50 చిత్రధ్వని, 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 ఆం. వా., 6—05 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లము), 6—10 గానామృత, 6—20 కావ్యరచన, 6—35 ప్రదేశ సమాచార, 6—45 గ్రామస్థులకు, 7—45 కన్నడంలో వార్తలు, 8—00 లలితావరప్ ఉభయకర్, 8—45 గానసుధ, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీత, 9—30 ఢిల్లీనుండి రిలే, 10—00 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 10—35 వాతావరణ సూచన.

దక్షిణాదిన అధిరాంపట్నం—రాజమడంరోడ్డు ఇటీవలి వర్షాలవల్ల గండ్లుపడినది—ఒకచోట ఒక కారు నిలిచిపోవలసివచ్చింది

జంట నగరాలలో ఆర్.టి.సి.బస్సు సర్వీసు

అభివృద్ధికి షట్సూత్ర పథకం

హైదరాబాద్, డిసెంబరు 10—జంట నగరాలలో ఆర్. టి. సి. బస్సు సర్వీసులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం షట్సూత్ర పథకాన్ని రూపొందించింది. ఈ పథకం మధ్య డివిజన్ బస్సులకు అదనంగా ఇరవై బస్సులను సమకూరుస్తుంది. ఆ తరువాత నూతనమార్గాల విషయం పరిశీలిస్తుంది.

ఈ సంగతి రాష్ట్ర శాసనసభలో నిన్న కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ బి. రాందేవ్ (కాంగ్రెస్) ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ తెలియజేశారు.

పాతబస్సుల స్థానంలో కొత్త బస్సులను సమకూర్చడం, మరికొన్ని ట్రెయిలర్ బస్సులను ప్రవేశపెట్టడం ముఖ్యమైన బస్‌స్టాండులవద్ద "బుకింగ్" గుమాస్తాల సంఖ్యను హెచ్చించడం "క్యూ" పద్ధతి ప్రవేశపెట్టడం మొదలగు కార్యక్రమాలు ఈ పథకంవల్ల అమలుపరచబడతాయని మంత్రి వివరించారు.

ప్రయాణీకుల రాకపోకలు హెచ్చుగా ఉండే సమయంలో బస్సు సర్వీసు చాలినంతగా లేనట్లు కనుపిస్తుందని మంత్రి తెలియజేశారు. ఇటువంటి రద్దీ ఆయా సమయాలలో ఉండడం ఎక్కడా సహజమేనని చెప్పారు.

"జంటనగరాలలో 243 బస్సులు ప్రతిరోజూ తిరుగుతున్నాయి. రద్దీ హెచ్చుగాలేని సమయంలో అంటే ఉదయం పదకొండు గంటలనుండి మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు 85 బస్సులను ఆయా మార్గాలనుంచి ఉపసంహరించవలసి వస్తున్నది. బస్సుల సంఖ్యను ఇంకా హెచ్చిస్తే రద్దీలేని సమయంలో పనిలేకుండా ఉంచవలసిన బస్సుల సంఖ్య ఇంకా పెరుగుతుంది. బస్సులను ఇలా ఉంచడం ముందు ముందు లాభసాటిగా ఉండదు" అని మంత్రి వివరించారు. నగరంలో నాలుగు మార్గాలలో మాత్రం ఇప్పుడు ప్రయివేటు బస్సు సర్వీసులు ఉన్నాయనీ, పాత బస్తీలో ఇటీవల విచారణ జరిగినదనీ, రద్దీ హెచ్చుగా వుండే కాలంలోనే సర్వీసు సరిపోయేటంత ఉండాలని ఈ విచారణలో తేలినదనీ, ఆర్. టి. సి. కొత్త బస్సులు అందుబాటులో నున్నప్పుడు కొత్త మార్గాలలో వాటిని నడుపుతారనీ మంత్రి వివరించారు.

నవంబరు 5 వ తేదీన బస్సు కండక్టరు—విద్యార్థి మధ్య సంభవించిన సంఘర్షణను గురించి మంత్రి ప్రస్తావించారు. బాధ్యులైన వారిపై అవసరమైన చర్య తీసుకోవలసిందిగా ఆర్. టి. సి. ని కోరడం జరిగినదనీ, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు పంపవలసిందిగా కూడా సూచించబడినదనీ మంత్రి వివరించారు.

అంతకుముందు ఈ తీర్మానంపై శ్రీ రాందేవ్ మాట్లాడారు. జంటనగరాలలో చాలినన్ని బస్సులు లేనందున ప్రతిరోజు అనేక వివాదాలు వస్తున్నాయని చెప్పారు. ఉదాహరణకు నవంబరు 5 వ తేదీ సంఘర్షణను తెలియజేశారు.

శ్రీ పి. సత్యనారాయణ, ఇంకో ముగ్గురు సభ్యులు (సి.డి.ఎల్.ఎఫ్.) ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి మంత్రి సమాధానమిచ్చారు. రేణిగుంటలో తిరుపతి కాటన్ మిల్స్ కార్మికుల బర్తరఫ్‌ను గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని యథార్థానికి నెల్లూరు లేబర్ ఆఫీసరు దీనిపై అవసరమైన చర్య తీసుకుంటున్నారని మంత్రి వివరించారు.

ఒక నెలలో 132 మంది ఉద్యోగులపై విచారణ

గెజెటెడ్ ఉద్యోగులందరూ కేంద్రశాఖలవారు

ఢిల్లీ, డిసెంబరు 10— కేంద్ర రహస్య పరిశోధనశాఖ అక్టోబరు 1963 లో అవినీతి నేరం క్రింద 22 మంది గెజెటెడ్ ఉద్యోగులను, 110 మంది ప్రభుత్వ ఉద్యోగులను బహిరంగంగా విచారించింది. నేరస్థులైన గెజెటెడ్ ఉద్యోగులలో రక్షక, ఆర్థిక, ఆహార, వ్యవసాయ, గృహనిర్మాణ, కార్మిక, గనులశాఖలకు చెందినవారున్నారు. తర్వాత 123 మంది కొత్త నేరస్థుల ఆచూకీ తీసినట్లు తెలుస్తున్నది.

బొకారోకు స్వదేశీ సహాయం: శ్రీ బిర్లా సూచన

కలకత్తా: డిసెంబరు 9—ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం భారత ఇంజనీరింగ్ సామగ్రి ఉత్పత్తిదారులు ఒక విధమైన సహాయబృందం ఏర్పాటు చేయాలని పారిశ్రామిక వేత్త శ్రీ బి. ఎం. బిర్లా నిన్న విజ్ఞప్తి చేశారు.

శ్రీ బిర్లా ప్రత్యేకంగా బొకారో ఉక్కు కర్మాగారం పథకాన్ని ప్రస్తావించి, ఈ పథకానికి సహాయం చేసేందుకు అమెరికా నిరాకరణ ఒక విధంగా మేలు అని చెప్పారు.

భారత పారిశ్రామిక వేత్తలు వారి ప్రత్యేక వస్తుసామగ్రిని సరఫరా చేయడం ద్వారా కలసి కట్టుగా ప్రభుత్వానికి సహాయ పడేందుకు ఇది అవకాశమని పేర్కొన్నారు.

అలాంటి కృషికి అనేక వస్తువుల దిగుమతి విధిగా అవసరం. కాని అవసరమైన విడిభాగాలలో కనీసం 30 శాతం అయినా వారు సరఫరా చేయకలిగితే విదేశీ మారకం చాల మిగులుతుంది. అదిగాక ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి జరుపు నిలకడగా కాపాడేందుకు కూడా తోడ్పడుతుంది అని శ్రీ బిర్లా వివరించారు.

జనసంఘ్ అధ్యక్షుడుగా ఆచార్య ఘోష్ ఎన్నిక

ఢిల్లీ, డిసెంబరు 10— అఖిల భారత జనసంఘ అధ్యక్షుడుగా 1964 సంవత్సరానికి ఆచార్య డి. పి. ఘోష్ ఎన్నికైనారు. డాక్టర్ రఘువీర్, గత మే మాసంలో కారు ప్రమాదంలో మరణించినప్పటినుండి వీరే అధ్యక్షులుగా ఉంటూ వచ్చారు. 1956—59 వరకు నాలుగు సంవత్సరాలపాటు జనసంఘ అధ్యక్షుడుగా పనిచేశారు. 1952లో రాజ్యసభకు పశ్చిమ బెంగాల్ శాసనసభనుండి ఎన్నికైనారు. డిసెంబరు 28 నుండి అహమ్మదాబాదులో జరిగే 11వ జనసంఘ సమావేశాలకు వీరే అధ్యక్షత వహిస్తారు.

రాజమండ్రి కాగితం మిల్లు వ్యవహారం

ముఖ్యమంత్రికిఅధికారంయిస్తూ పార్టీ నిర్ణయాల మార్పు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10 — **రాజమండ్రి కాగితపుమిల్లు యాజమాన్యాన్ని ఒక వ్యాపార సంస్థకు అప్పజెప్పాలని యిటీవల కాంగ్రెసు శాసనసభాపక్షం చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని మార్చుకొంటూ ఈ విషయంలో పార్టీ నాయకుడు, రాష్ట్రమంత్రి మండలికి అధికారంయిస్తూ తీర్మానించుకున్నారు.**

ఈ మిల్లు భవిష్యత్తును గురించి శాసనసభ కాంగ్రెసు పక్షంలో పలువురు సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాల దృష్ట్యా జనవరి 2న సమావేశమై అంతిమనిర్ణయాలు చేయనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుపై ఎవరుగానీ చర్చలకు దిగరాదనీ, భేదాభిప్రాయాలను వ్యక్తపరచవలసిన అవసరం లేదనీ, ముఖ్యమంత్రి అన్నారు. ఈ కర్మాగారాల యాజమాన్యాన్ని స్వీకరించడానికి వివిధసంస్థలు పంపిన అహ్వానాలను పరిశీలించే నిమిత్తం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి, ఆ తర్వాత అంతిమ నిర్ణయం చేయగలమని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ వ్యవహారంపై చాలమంది తీవ్రమైన ఉపన్యాసాలుచేస్తూ అభివృద్ధి కాముకులమని చెప్పుకోవటం చాల విచారకరంగా ఉన్నదనీ, ఈ కర్మాగారాన్ని వ్యాపారులకు అప్పజెప్పడంలో శ్రీ ఎస్. బి. పి.పట్టాభిరామారావు కూడా పెద్దగా ఉపన్యాసం చేయటం సరిగాలేదనీ పాతమంత్రివర్గంలో రూ 30 కోట్లు ఖరీదు చేయగల రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని ఎవరితోను సంప్రదించకుండానే వ్యాపారులపేర మంజూరు చేశామనీ మంత్రి అన్నారు.

ఈ మిల్లు యాజమాన్యం మార్పును గురించి రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పక్షంలో ఉభయ వర్గాల మధ్య వివాదంగా ప్రచారం సాగుతూ ఉంది. దీనివల్ల పార్టీలోతిరిగి చీలికలు రావచ్చు. ఇందుపై వాస్తవిక దృష్టితో చర్చలు జరిపి అంతిమ నిర్ణయాలకు రావలసిన అవసరం ఉన్నది.

ఒక వ్యాపార సంస్థనుంచి పై మిల్లును ప్రభుత్వం సేకరించుకొని విస్తరించడానికి తీర్మానించుకొన్నదనీ, ఇందుకు సంబంధించిన విదేశీమారక ద్రవ్యం కూడా సేకరించడం జరిగిందనీ, దానివల్ల సాలీనా ప్రభుత్వానికి రూ33 లక్షల రాబడి వచ్చే వీలున్నదనీ తిరిగి వ్యాపారులకు అప్పజెప్పడం సరికాదనీ, ఇందుకు అవసరమైనదల్లా రూ 2 కోట్లు మాత్రమేననీ మాజీ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అన్నారు.

ఈ సంస్థను వ్యాపారులకు బదిలీ చేయటంలో ప్రభుత్వానికి చాలవరకు స్వార్థం ఉన్నదని పలువురు విమర్శలు చేస్తున్నారనీ, ఇటువంటి ప్రచారంవల్ల భవిష్యత్తులో కాంగ్రెసుకు దెబ్బతగలగలదనీ శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

శ్రీ కె. బి. నరసప్ప, శ్రీ కె. రాజమల్లు తదితరులు యాజమాన్యం మారరాదని ఉపన్యసించారు.

బొగ్గు హెచ్చుగా నిల్వ ఉంచితే జప్తు చేస్తారట

గుండ్లమోటు ప్రాజెక్టు నిర్మాణం తథ్యమని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10— **వ్యాపారులు హెచ్చుగా బొగ్గు నిల్వవుంచితే, అత్యవసర సరకుల చట్టంక్రింద ప్రభుత్వం జప్తు చేయటానికి వీలుగా శాసనాలను సవరిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి శాసనసభలో అన్నారు.**

కర్నూలు జిల్లా, గిద్దలూరు తాలూకా గుండ్లమోటు ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మింపనున్నదనీ, ఇందుకు అవసరమైన ప్రాథమిక సన్నాహాలు కూడా పూర్తి అయినవనీ, దద్దనాల ప్రాజెక్టు పని 1963లో పూర్తి కాగలదనీ, ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమం కూడా ప్రారంభించామనీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శాసనసభలో అన్నారు.

చాల బీదలుగా ఉన్నవారికి కులంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం శాసన సంబంధమైన సహాయం చేస్తున్నదనీ, ఇందుకు ప్రత్యేకించి మహారాష్ట్రలో అమలులో వున్న సమగ్రశాసనం వలె మన రాష్ట్రంలో కూడా ఒక శాసనాన్ని రూపొందించనున్నామనీ, ఇందుకు జిల్లాలలోని న్యాయవాదులతో కూడిన సంఘాలను ఏర్పాటు చేస్తూ రు. 1000 మంజూరు చేస్తున్నామనీ, ఈ ధనం సరిగా వినియోగించుకోలేక పోతున్నారనీ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి అన్నారు.

అక్రమంగా నిల్వ వుంచిన బొగ్గును ప్రభుత్వ ఉద్యోగులు జప్తుచేసే అధికారాలు కలుగజేస్తూ అత్యవసర సరకుల చట్టం క్రింద సవరించనున్నామని వ్యవసాయశాఖ మంత్రి తెలియజేశారు.

రిజర్వేషన్ టికెట్లు అమ్మకంపై నిషేధం

3 నెలల శిక్షకు అవకాశం

ఢిల్లీ, డిసెంబరు 10— రైళ్ళలో స్థలాలు, బెర్తులు రిజర్వు చేసుకున్నవి అమ్మటం ఇతరులకు ఇవ్వటం నిషేధిస్తూ రాజ్య సభలో రైల్వే మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప ఒక బిల్లు ప్రతిపాదించారు. అలా ఇతరులకు ఇస్తే జరిమానా విధించవచ్చు.

ఈ బిల్లు అవసరంపై శ్రీ దాసప్ప ఇలా అన్నారు: "ఈ మధ్య పెద్ద నగరాలలో ఇటువంటి ఫిర్యాదులు అనేకం వస్తున్నాయి. అలా తాము కొన్ని టికెట్లను ఇతరులకు దుర్వినియోగానికి ఇవ్వటం జరుగుతున్నది. 1890 రైల్వేచట్టం ప్రకారం అలాంటి వారిని శిక్షించే అవకాశం లేదు. 66వ సూత్రంలో కొంత మార్పు జరుగుతుంది. దీనివల్ల రైల్వే అధికారికి టికెట్ ఇచ్చే అధికారం ఉంటుంది. 70వ సూత్రాన్ని మరొకరికి దాన్ని మార్చటానికి వీల్లేని విధంగా సవరించాలి. 114 సూత్రం క్రింద అలా అక్రమంగా టికెట్టు అమ్మితే మూడు నెలల శిక్షకు అవకాశం ఉన్నది."

రాష్ట్రంలో శ్రీ మొరార్జీ దేశాయ్ పర్యటన

హైదరాబాదు, డిసెంబరు 9—రాష్ట్రంలో డిసెంబరు 23, 24 న మొరార్జీదేశాయ్ మహబూబ్‌నగర్, కర్నూలు, గూంటూరు జిల్లాలలో పర్యటిస్తారు. వీరివెంట ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య వెళ్లుతారు.

శ్రీ మొరార్జీ డిసెంబరు 21 న హైదరాబాదుకువచ్చి సర్వోదయ సంఘం వారు ఏర్పాటు చేయునున్న మద్యనిషేధం మహాసభలకు ప్రారంభోత్సవం చేస్తారు. డిసెంబరు 22న ఉదయం హైదరాబాదు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తారు. డిసెంబరు 23 న ఉదయం మహబూబ్‌నగర్‌కు వెళ్లి, అ తర్వాత కర్నూలుకు వెళ్లుతారు. అక్కడ జరుగనున్న బహిరంగసభలో ఉపన్యసిస్తారు. ఆరోజు రాత్రి శ్రీశైలంకు వెళ్లుతారు. డిసెంబరు 24 న వారు ఆలయాన్ని, ప్రాజెక్టు స్థలాన్ని సందర్శిస్తారు. అ తర్వాత గుంటూరుకు వెళ్లి, బహిరంగసభలో ఉపన్యసిస్తారు. అ తర్వాత తెనాలి మీదుగా మద్రాసు చేరుకుంటారు.

సతారాలో సైనిక విద్యాలయం

పూనా, డిసెంబరు 9—సతారాలోని సైనిక విద్యాలయం సైనిక శిక్షణకు ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వ పాటశాల అని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ అన్నారు. నిన్న సాయంత్రం ఈ సైనిక విద్యాలయం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ చవన్ ప్రసంగిస్తూ దాని లక్ష్యాలను ఇలా వెల్లడించారు.

"ఈ విద్యాలయం లక్ష్యం విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే. దీని నిర్వహణకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సౌకర్యాలు కలిగిస్తున్నవి. విద్యార్థులు అవకాశాలను చక్కగా వినియోగించుకోవటానికి వీలున్నది. ఇక్కడి విద్యార్థులకున్న వసతులు దేశంలోని లక్షలాది విద్యార్థులకు లేవు. రక్షణ శాఖకు ఇక్కడి విద్యార్థి దళలనే చక్కని శిక్షణ లభిస్తుంది.

భారత-చైనా ప్రధానుల సమావేశం

ఏ కొలంబో దేశమూ ప్రస్తావన చేయలేదట

ఢిల్లీ, డిసెంబరు 9— కొలంబో దేశాలు ఏవీ భారత చైనా ప్రధానులు సమావేశాన్ని సూచించలేదనీ, ఆసియా ఆఫ్రికా దేశాల సమావేశంలో చైనా—భారతదేశాల వివాదం పరిష్కరిస్తామనే సూచన చేయలేదనీ విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ కామత్: కొలంబో దేశాలు ఏవైనా భారత చైనా ప్రధానుల సమావేశాన్ని సూచించాయా? లేక ఆసియా ఆఫ్రికా దేశాలలో పరిష్కారం సూచించాయా?

శ్రీమతి లక్ష్మీ మీనన్: చైనా ప్రధాని అక్టోబరు 24న భారత ప్రధానికి వ్రాసిన లేఖలో తామిద్దరూ కలుసుకోవాలనే సూచన ఉన్నది. ఈ మధ్య ఒక పత్రికా సమావేశంలో దానిని ఆయన కాదన్నారుట. ఇద్దరు ప్రధానులు కలుసుకోవటం వల్ల కలిగే ప్రయోజనం స్వల్పమని భారత ప్రభుత్వం భావిస్తున్నది. చైనా ప్రభుత్వం కొలంబో సూత్రాలను యథాతథంగా అమోదించినప్పుడు ప్రయోజనం లేదు".

నెల్లిపట్లలో గ్రామ సహాయకుల శిబిరం

పలమనేరు, డిసెంబరు 10— నెల్లిపట్ల గ్రామంలో పలమనేరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం జరిపారు. దాదాపు ఉజనుమంది స్త్రీలు సభ్యులుగా కూడా శిక్షణ పొందారు.

మొదటిరోజు శ్రీ పి. సుబ్రహ్మణ్యం నాయుడు పతాకావిష్కరణ చేయగా శ్రీ బి. రామేగౌడు (సమితి అధ్యక్షుడు) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యంశెట్టి, (సమితి అభివృద్ధి అధికారి, రామకుప్పం) పంచాళిక ప్రగతి, దేశ రక్షణ, ప్రజల కార్యక్రమాలను గురించి ఉపన్యసించారు. శ్రీ పి. రామమూర్తి (సమితి అధ్యక్షుడు(రామకుప్పం) పంచాయతీ సమితి బాధ్యతలను గురించి ఉపన్యసించారు.

రెండవరోజు "ఆరోగ్యం—పారిశుద్ధ్యం"లను గురించి శ్రీ టి. వి. రమణరావు (హెల్తు ఇన్స్‌పెక్టర్) మాట్లాడారు. శ్రీ వి. నారాయణరెడ్డి (పంచాయతీ విస్తరణ అధికారి) పంచాయతీలు, వాటి విధులను గూర్చి ఉపన్యసించారు. శ్రీ కె. నటరాజయ్య (సహకార విస్తరణ అధికారి) సహకార విషయాలను గూర్చి మాట్లాడారు.

మూడవ రోజు శ్రీ ఆ.ఆర్. ఎస్. జగదీశ్వరరెడ్డి (వ్యవసాయ విస్తరణ అధికారి) "ఆహార సమస్య, ఆధునిక వ్యవసాయ విధానాలు"ను గురించి వివరించారు. శ్రీ చంద్రశేఖరనాయుడు (విద్యా విస్తరణాధికారి) నిర్బంధ విద్యా విధానం పైన మాట్లాడారు. శ్రీ ఉత్తరయ్య నాయుడు (జిల్లా పశుపోషణాధికారి) పశువుల నిమిత్తమై ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ "పశు సంపద, వాటి రక్షణ"ను గురించి వివరించారు.

శిక్షణ రోజులలో ఉదయం 6 నుంచి 8 వరకూ సభ్యులు శ్రమదానం చేశారు. వీరి శ్రమ ఫలితంగా వీధులు చక్కబడ్డాయి. గ్రామస్థులు పనిముట్లు, బండ్లు, ఎడ్లను ఇచ్చి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 5 నుంచి 6 వరకూ ఆటల పోటీలు, చిత్ర ప్రదర్శన జరిగినవి.

ముఖ్యంగా "చైనా దురాక్రమణ", ఆధునిక వ్యవసాయ పనిముట్లు, మేలురకపు విత్తులు, పచ్చిఆకు ఎరువులు మొదలగు వాటిపై చిత్ర ప్రదర్శనలు జరిగినవి.

శ్రీ కె. జయరామన్ (సమితి అభివృద్ధి అధికారి, పలమనేరు) శిక్షణానంతరం గ్రామాలలో చేయదగు కార్యక్రమాలను గూర్చి చెప్పారు. శ్రీ సి. శ్రీనివాసులురెడ్డి ఆటల, పాటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ పి. సుబ్రహ్మణ్యం నాయుడు (పంచాయతీ అధ్యక్షుడు, నెల్లిపట్ల) సమితి ఉద్యోగులను, గ్రామ పెద్దలను పుష్పమాలాలంకృతులనుచేసి గౌరవించారు. ముఖ్యంగా శ్రీ పాయల వెంకటప్పను గౌరవించినప్పుడు సభలో హర్షధ్వానాలు చెలరేగాయి. శ్రీ వెంకటప్పగారు తన భార్య స్వర్గీయ అప్పమ్మగారిపేర పశుచికిత్సా కేంద్రానికిగాను భవనం దానం చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

థాయ్‌లాండ్ తాత్కాలిక ప్రధానిగా థానం

బాంగ్‌కాక్, డిసెంబరు 9— థాయ్‌లాండ్ తాత్కాలిక ప్రధానిగా జనరల్ థానం కిట్టికాచోరన్‌ను రాజు అంగీకరించారని నిన్న ఇక్కడ ఒక ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

ప్రధాని ఫీల్డ్‌మార్షల్ సరిత్ తన రాట్ మృతికిగాను నిన్నటి నుండి ఏడు రోజులు దేశంలో విషాద పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించారు.

ఈ సందర్భంలో ఎక్కడా "విధ్వంసక చర్యలు" ఏవీ జరుగకుండా చూసే నిమిత్తం సైనిక దళాలను జాగరితం చేసినట్లు ఆంతరంగిక మంత్రి జనరల్ ప్రపార్ చరుసతియెన్ తెలిపారు.

నరసరావుపేట మున్సిపాలిటీ

టెండరు నోటీసు

1963—64 సం. పకు బట్టలు వస్త్రాలు వేయుటకు డి. 20—12—63 సాయంత్రం 4 గం. వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు షరతులు మరియితర వివరములు మున్సిపలు ఆఫీసునుండి రు. 1—02 న.పై. చెల్లించి తీసుకొనవచ్చును. క్రింది కనువరచిన వాటికి విడివిడిగా ధరావతు చెల్లించి టెండరు దాఖలుచేసికొనవచ్చును.

	ధరావతు	ఎస్టిమేటు మొత్తము
నేత దోవతులు, చీరలు జాకెట్టు గుడ్డలు, ఖిస్నికాకి వ్యాటి హాఫ్ షర్టులు.	రు. 100—	రు. 4000.
రెడిమేడ్‌కాకి యూనిఫారములు, ఖిస్నికాకి ట్రవజర్సు, బుష్‌కోట్లు.	రు. 50—	రు. 800.
ఖిస్నికాకి డ్రిల్లు, నిక్కర్సు, ఫుల్‌షర్టులు కాకీహాట్సు.	రు. 20—	రు. 350.
మంత్రసానులకు వాయిలు చీరలు జాకెట్టు గుడ్డలు.	రు. 10—	రు. 95.

(సం) యం. యస్. వరప్రసాదరావు,
కమీషనరు.

టెండరు కాల్ నోటీసు

నం. 1863 :— దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ప్రొఫార్మాలో ఆ యా పని చేయుటకు తెలిపిన తరగతి కంట్రాక్టర్లనుండి 26—12—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి, అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును. సదరు ఫారములు ఖరీదు చెల్లించి చిత్రకొండ, అర్తు డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో పొందవచ్చును. ఫారములు దరిమిలా పి. డబ్లియు. ఫారం నెం. ఎఫ్ 2 లో డ్రా చేయవలసి యుండును.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన కడపటిరోజున కాల్ నోటీసు జారీచేయబడదు.

రు. 50,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చెల్లించిన టెండరుదారులు తప్ప, మిగిలిన టెండరుదారులు ఎస్టిమేటు ఖరీదులో 1 శాతం ధరావతుసొమ్ము బలిమెలా డాం ప్రాజెక్టు, అర్తు డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు పేర తాకట్టుపెట్టిన నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ల రూపములో చెల్లించవలెను.

పనుల జాబితా

ఒక్కొక్క పని యెదుట వివరములు యివ్వబడినవి :—
(ఎ) ఎస్టిమేటు ఖరీదు (బి) కంట్రాక్టర్ల తరగతి, (సి) టెండరుపేపర్ల ఖరీదు, (డి) పూర్తి చేయవలసిన కాలము.

1. పాట్నేరు వద్దనుండి డాం సైటు వరకు లీడ్ 16 నుంచి 21 మైళ్ళు ఇసుక, సింగిల్ చేరవేయుట.
(ఎ) రు. 7,60,000 (బి) ఏ మరియు అంతకు పైన (సి) రు. 20 (డి) 5 నెలలు.
2. సీలేరు నదిమీద బ్రిడ్జి నిర్మాణము :
(ఎ) 2,00,000 (బి) ఏ అంతకు పైన (సి) రు. 10, (డి) 5 నెలలు.
3. క్వారిసైటు నుంచి డాం ఏరియాకు రబుల్ చేరవేయుట.
(ఎ) రు. 33,000 (బి) పి. అంతకు పైన (సి) రు. 5 (డి) 2 నెలలు
4. బలిమెలనుంచి డాం సైటు వరకు రోడ్డు ప్రక్కన మురుం వన్నుట
(ఎ) రు. 32,000 (బి) పి. అంతకు పైన, (సి) రు. 5 (డి) 2 నెలలు.
5. సీలేరు నదిగర్భంనుండి డాం ఏరియా వరకు ఇసుక చేరవేయుట.
(ఎ) రు. 36,000 (బి) పి. అంతకు పైన, (సి) రు. 5 (డి) 2 నెలలు.
6. డాం బేస్ స్ట్రిపింగ్
(ఎ) రు. 2,00,000 (బి) ఏ. అంతకు పైన, (సి) రు. 10, (డి) 5 నెలలు.

నోటు : 1వ అయిటముకు మాత్రమే: కొన్ని కొత్త మెర్సిడెజ్ బెంజ్ ట్రక్కులు డిపార్టుమెంటుచే సప్లయి చేయబడి సదరు ఖరీదు వాయిదాలలో రాబట్టుకొనబడును. ఇంకను ఎక్కువ సామగ్రి దీర్ఘకాలము చేరవేయుటకు కండిషనల్ టెండర్లు పరిశీలించబడును.

ఎగ్జిక్యూటివ్ యింజనీర్,
అర్తు డాం డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు.
పి. ఓ. చిత్రకొండ, డిస్ట్రిక్టు, కోరాపుట్, ఒరిస్సా.

పంచాయతీ సమితి కార్యాలయము, అడ్డతీగల

చిట్ టెండరు నోటీసు

T.N. No. 1/63-64.

తూర్పు గోదావరి జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు వారిచే రిజిష్టరు చేయబడిన కంట్రాక్టరులవద్దనుండి నమూనా ఫారములలో యీ క్రింద నీయబడిన పనులకు సీలువేయబడిన టెండరులు అడ్డతీగల స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరుచే వారి ఆఫీసువద్ద ది. 21—12—63 మధ్యాహ్నం 2 గం. వరకు తీసుకొనబడును. అదేదినమున మధ్యాహ్నం 3 గంటలకు టెండరు పంపినవారి, లేక వారి ఏజంట్ల సమక్షమున అడ్డతీగల పంచాయతీ సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని, వారిచే వినియమింపబడిన వారి డిప్యూటీ వారిచేగాని సదరు టెండరులు తెరువబడును. ది. 12—12—63 నుండి 20—12—63 వరకు ఆఫీసు పనిచేయు అన్నిదినములలో ఆఫీసు పనిచేయు కాలములో టెండరు డాక్యుమెంట్సు యీయబడును. అయా డాక్యుమెంట్లు కావలసినవారు వారి అప్లికేషనుతోపాటు అడ్డతీగల పంచాయతీ సమితి నిధికి యీ క్రింద నీయబడిన పనులకు వాటికి ఎదురుగా సేల్సుటాక్సుతోసహా యీయబడిన మొత్తమును పెద్దాపురం సబ్‌ట్రెజరీలో కట్టిన చలాను జతచేసి పంపవలయును. యీ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయింపబడిన దినము ఎక్స్‌ట్రార్డినరీ సెలవుదినము అయినయెడల ఆ మరునాడు యిదివరకే నిర్ణయించిన కాలమునకే టెండర్లు తీసుకొనబడి పై చెప్పిన విధముగా తెరువబడును.

టెండర్లలో ఒకటిగాని, అన్నియుగాని కారణములు తెలియచెప్పకుండగనే నిరాకరించు అధికారము అడ్డతీగల స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారికి కలదు.

అన్ని రేటులు రూపాయలలోను, పయాపైసలలోను అంకెలలోను, అక్షరములలోను కూడా పేర్కొనవలయును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు సేల్సుటాక్సు క్లియరన్సు సర్టిఫికేటు తప్పక జతపర్చవలయును.

ప్రతి టెండరులోను క్రింద పేర్కొనిన విధముగా ప్రతిపనికి దానికి ఎదురుగా చూపిన ఎర్నెస్టుమనీ డిపాజిట్టు పెద్దాపురం సబ్‌ట్రెజరీలో చెల్లించి చలాను జతపర్చవలెను. లేదా ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తంకు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటులు కాని అడ్డతీగల పంచాయతీ సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరుగార్కి ఎండార్సుచేసి టెండరు అప్లికేషనుకు జతపర్చవలెను. ప్రతిపనికి వేరువేరుగా ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టుచేసి ఆ చలానా జతపర్చవలెను. చెక్కులు బ్యాంకు డ్రాఫ్టులు నగదు ఏ పరిస్థితులలోను అంగీకరింపబడవు.

వ. నెం.	పని వివరము.	ఒక్కొక్క టెండరు డాక్యుమెంటు ఖరీదు.	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు.	పనిపూర్తి చేయవలసిన కాలము.	కంట్రాక్టు స్వరూపము
1.	అడ్డతీగల గ్రామములో స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వార్కి వసతి గృహము నిర్మించుటకు.	5—10 రూ.న.పై.	188—00 రూ.న.పై.	4 నెలలు	కేటెడ్.
2.	అడ్డతీగల గ్రామములో విస్తరణాధికారులకు జంట వసతి గృహము నిర్మించుట. జి.యస్.టి. నెం 1	5—10	388—00	4 నెలలు	డిటో
3.	డిటో నెం. 2	5—10	388—00	డిటో	డిటో
4.	డిటో నెం. 3	5—10	388—00	డిటో	డిటో
5.	డిటో నెం. 4	5—10	388—00	డిటో	డిటో
6.	అడ్డతీగల గ్రామములో గ్రామ స్థాయీ కార్యకర్తలకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	3 నెలలు	డిటో
7.	నెల్లిపూడి గ్రామములో గ్రామ స్థాయీ కార్యకర్తకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	డిటో	డిటో
8.	గంగవరం గ్రామములో గ్రామ స్థాయీ కార్యకర్తకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	డిటో	డిటో

బండ్రెడ్డి వెంకటస్వామి,
స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, అడ్డతీగల.



ఆచరణసాధ్యంకాని ఆశయాలు నిష్ప్రయోజనం

కాశ్మీరులో అవినీతి నిర్మూలన వారోత్సవానికి ప్రధాని సందేశం

ఢిల్లీ, డిసెంబరు 10—

"ఎటువంటి అవినీతి చర్యలు లేకుండా పరిపాలన కొనసాగించలేనిపక్షంలో ఉన్నత ఆశయాలు మనకు ఉండీ ప్రయోజనంలేదు. కనుక మనం శాయశక్తులా అవినీతిని తొలగించి, మనం ఏంచేస్తున్నామో ప్రజలు గుర్తించే చేయాలి—" కాశ్మీర్‌లో అవినీతి నిరోధక వారోత్సవాలు రేపు ప్రారంభమయ్యే సందర్భంలో ప్రధాని నెహ్రూ కాశ్మీర్ ప్రధానికి సందేశం పంపారు.

ప్రధాని సందేశంలో ఇంకా ఇలా అన్నారు: "ఎల్లెడలా అవినీతిని గురించేవి వినవస్తూంది. అది అతిశయంగా కనిపించవచ్చు. కానీ అందులో కొంత సత్యం ఉన్నది దానిని మనం తొలగించాలి. మన పరిపాలనలో కృషిలో నిజాయితీ అన్నిటికన్నా ముఖ్యం."

తన సందేశంలో దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా ఇలా అన్నారు:—ఈ అవినీతి వారోత్సవం ఒక చక్కనీ ప్రయత్నం. పరిపాలనలో సమర్థత ఏర్పడినప్పుడు, ఆర్థిక పురోభివృద్ధి జరుగుతుంది."

కాశ్మీర్ ప్రధాని షంసుద్దీన్ రేడియో ప్రసంగంలో ఇలా అన్నారు. "చక్కని సామాజిక వ్యవస్థకు అవినీతి ఎప్పుడూ ఆటంకమే. దేశంలో అనేక రంగాలలో ఈ జబ్బు ప్రబలింది. అందులో కాశ్మీర్ మినహాయింపు లేదు. అవినీతి సంఘానికి హృద్రోగం వంటిది. కారణాలు ఏమైనా దాన్ని సమూలంగా తుడిచి వెయ్యాలి. కాశ్మీర్ ప్రభుత్వోద్యోగులు అందరూ న్యాయంగా ధర్మంగా ఉండండి. రేపు అందరు ఉద్యోగులు న్యాయంగా ధర్మంగా ఉంటామని ప్రమాణాలు చేయండి.

"అవినీతి నిర్మూలనకైనా ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. ఈ ఉద్యమ నిర్వహణలో రాష్ట్రంలోని అన్నికుటుంబాలు, అందరు ప్రజలు సహకరించాలి. అవినీతి అనేది నైతికనేరం. ప్రజలు ప్రోత్సహించనిదే ప్రభుత్వోద్యోగి అవినీతిగా ప్రవర్తించడానికి అవకాశం లేదు. కనుక ప్రజలే ఈ అవినీతి చర్యలను ప్రోత్సహించ కూడదు.

వాల్కాట్ పరారీపై విచారణ ఏర్పాటు:

రాజ్యసభలో వివరణ

ఢిల్లీ, డిసెంబరు 10— అమెరికా వ్యాపారస్తుడు శ్రీ డేనియల్ వాల్కాట్ గత సెప్టెంబరు మాసంలో విమానాశ్రయ అధికారుల అనుమతి లేకుండా తన విమానంలో సఫదార్ జంగ్ విమానాశ్రయం నుండి వెళ్ళిపోయిన పరిస్థితులపై కూలంకషంగా విచారణ జరిపేందుకు ఒక ఉన్నతోద్యోగిని నియమిస్తున్నట్లు, నౌకాయాన—రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ నిన్న రాజ్యసభలో తెలియయజేశారు.

వాల్కాట్ ఉదంతంపై శ్రీ ఆర్. పి. సిన్హా ప్రారంభించిన అరగంట చర్చను మంత్రి సమాధానం చెబుతూ పౌర విమానయాన ఉద్యోగులు, భద్రత— కస్టమ్స్ ఉద్యోగుల అజాగ్రత్తవల్ల వాల్కాట్ తప్పించుకొని పోవడం జరిగిందా అనే విషయంకూడా విచారిస్తారని పేర్కొన్నారు.

మళ్ళీ అలాంటి సంఘటనలు జరుగకుండా నివారించేందుకు, ప్రస్తుత పరిపాలన విషయాలలో చట్టాలలో లేని నిబంధనలలో కొత్త మార్పులు అవసరం ఉంటే ఆ విషయమై సిఫార్సు చేయాలని కూడా విచారణ ఉద్యోగికి కోరారు.

ఆయుధాల ఖర్చును బడుగుదేశాల అభివృద్ధికి మార్చాలి

కరాచీ, డిసెంబరు 10—ప్రస్తుతం ఆయుధీకరణకు ఉపయోగించే ఖర్చును తగ్గించి అభివృద్ధిచెందిన దేశాలు ఇకమీదట ఆ ధనాన్ని బడుగుదేశాల అభివృద్ధికై ఖర్చుచేయాలని ఆసియా ఆఫ్రికా ఆర్థిక సంస్థ నాలుగవ సమావేశంలో నిన్న తీర్మానించారు.

నిన్నటితో ముగిసిన ఈ సమావేశం తన తీర్మానంలో ఈ ధనాన్ని సమితి అభివృద్ధి కార్యక్రమాల సంస్థ ద్వారా బడుగుదేశాల అభివృద్ధికి వినియోగించాలని కోరింది.

బడ్జెట్ రహస్యాలు సేకరించినందుకు శిక్ష

సుప్రీం కోర్టులో అప్పీలు నిరాకరణ

ఢిల్లీ, డిసెంబరు 10— శ్రీ డి. పి. చాదా బడ్జెట్ రహస్యం బయటపెట్టిన విషయంపై పంజాబు హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుపై అప్పీలును నిరాకరించింది.

శ్రీ చాదా మరి ముగ్గురితో కలిసి 1956—57 బడ్జెట్ తీర్మానాలను సేకరించి బహిరంగపరచ ప్రయత్నించటం భారత ఉద్యోగుల రహస్య చట్టం క్రింద నేరంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఢిల్లీ సెషన్సు న్యాయమూర్తి ఆ నలుగురికి 120—బి చట్టం క్రింద ఒక సంవత్సరం కటిన శిక్ష విధించారు. చట్టాన్ని ధిక్కరించినందుకు జాకోబ్, చాందాలకు మరి రెండు సంవత్సరాలు కటినశిక్ష పడ్డది. పంజాబు హైకోర్టు దాదాపు అదేశిక్షను బలపరచింది.

గోవాలో వాణిజ్య నౌకా శిక్షణ కేంద్రం

నిపుణుల సంఘ పరిశీలన

గోవా, డిసెంబరు 9— "గోవాలో వాణిజ్య నౌకాశిక్షణ కేంద్రం స్థాపనకు అనువైన ప్రదేశం నిర్ణయించేందుకు ఒక నిపుణుల సంఘం త్వరలో గోవా వెళ్ళనున్నద"ని రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ రాజ్య సభలో శ్రీ ఎం. పి. భార్గవకు సమాధానం చెప్పారు.

వారు ఇంకా ఇలా అన్నారు: "గోవా ప్రభుత్వంతో సమాలోచన జరిపి ఈ సంఘం స్థల సేకరణకు అయ్యే ఖర్చును అంచనా వేస్తుంది. ఈ అకాడమీ స్థాపనకు నౌకా శిక్షణ, ఇంజనీరింగ్ శిక్షణ ఒకేచోట ఏర్పరచటం ఈ నిపుణుల సంఘ నివేదిక అందిన తర్వాత కేంద్రం మిగిలిన ఏర్పాట్లు చేస్తుంది.

పార్లమెంటులో బడ్జెట్

ఢిల్లీ, డిసెంబరు 10—

ఇటీవల రాజ్యసభలో ప్రవేశపెట్టిన పత్రికా వ్యవహారాల మండలి, పారిశ్రామిక తగాదాల చట్టం సవరణ బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో చర్చకు రాగలవని భావిస్తున్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి మొదటివారంనుండి ఏప్రిల్ ఆఖరువరకు జరుగుతుందని తెలుస్తున్నది.

రాజ్యసభ ప్రస్తుత సమావేశం లోక్‌సభలాగే డిసెంబరు 20 తేదీ లేదా అవసరమైన ఎడల మరుసటిరోజు వాయిదా పడుతుంది.

టర్కీలో ప్రభుత్వ స్థాపన సమస్య

నాయకత్వం వహించడానికి శ్రీ ఇనోనూ నిరాకరణ

అంకారా, డిసెంబరు 10—టర్కీలో ఒక జాతీయ సామరస్య ప్రభుత్వాన్ని స్థాపించడానికి తాము సిద్ధంగాలేమని టర్కీ రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ నాయకుడు శ్రీ ఇస్మత్ ఇనోనూ (80 ఏళ్ళు) నిన్న టర్కీ అధ్యక్షుడు శ్రీ కెమాల్ గుర్సెల్‌కు తెలియజేశారు.

టర్కీ ప్రాంతీయ ఎన్నికలలో ప్రతిపక్ష జస్టిస్ పార్టీకి ఎక్కువ స్థానాలు లభించినందున శ్రీ ఇనోనూ తమ మూడుపక్షాల మిశ్రమ ప్రభుత్వాన్ని అధికారాన్నుండి ఉపసంహరించుకున్నారు. తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయ నిరాకరిస్తున్నారు. ఇక పోతే జస్టిస్ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తగిన సంఖ్యాబలం లేదు. అందువల్ల ప్రస్తుతం అన్ని రాజకీయ పక్షాల మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.



మీ పొలానికి పుష్టికరమైన ఎరువు
మీ సంసారభారాన్ని భరించి వహించడానికి అందమైన సుందరాంగి, మీ పొలంమీద అత్యధిక ఫలసాయాన్ని పొందడానికి పుష్టికరమైన ఎరువు... ఈ రెండు వ్యవసాయదారుని జీవిత సౌఖ్యానికి సౌభాగ్యానికి ముఖ్యమైనవి : నటరాజ సూపర్‌ఫాస్ఫేటు మీ పొలానికి త్వరగా సమంగా పుష్టికరమైన ఫాస్ఫేటు మూల పదార్థాన్ని సరఫరాచేసి పంటలు బాగా పండింపజేసి అత్యధిక ఫలసాయాన్ని కలిగిస్తుంది.
నటరాజ NPK ఎరువులు అనేక ప్రత్యేక, పాళ్ళలో రకరకాల భూములకు, పంటలకు, మొక్కలకు తగినట్లుగా లభిస్తాయి.

తయారీదారులు :
ప్రీమియర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు :
151, చౌంటు రోడ్డు, మద్రాసు-3
అమ్మకము :
కృష్ణదవే. కరణాడ N. T.



ఈ సీతాకోక చిలుక ముద్ర మాత్రమే


షర్టింగుల మీద వుండును
రోహిత్ మిల్స్ లిమిటెడ్
వారి షర్టింగులు
రోహిత్ మిల్స్ లిమిటెడ్,
ఖోఖ్రా మెహమెదాబాద్, అహమ్మదాబాద్ - 8.
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్
RPY-3

"నీవంటపని ముగియుట లేదా?"

ఇప్పుడింకే మాత్రము కాదు!
ఎందుచేతనంటే నేను ప్రతిదినము రెండు కప్పుల బోర్న్-విటా తీసుకుంటాను. అది నాకు ఎక్కువ వుత్సాహాన్ని యిస్తోంది అందువలన యిప్పుడు వంట తొందరగా అవుతోంది.
BOURN-VITA
బలము మరియు శక్తి కోసం

తయారు చేయువారు :
Cadbury's

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and publishe at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 328 విజయవాడ 12-12-1963 గురువారం 6 పేజీలు 8 న. పై

★ ★ Regd. No. A-4

DEC 1963 802332

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

రోటరీ ఇంజనుతో కారు

లండన్, డిసెంబరు 11:— మోటారింగ్‌లో అద్భుతమైన అభ్యుదయాన్ని సాధించగల విధంగా జపాన్ రోటరీ ఇంజను గల కారును కనిపెట్టింది. మామూలు ఇంజన్ల బరువులో నాలుగవవంతు బరువు మాత్రమే వున్న ఈ రోటరీ ఇంజను హిరోషిమా కొగ్యో కంపెనీ తయారుచేసింది. రోటరీ ఇంజనుగల కారు గంటకు నూరుమైళ్లు ప్రయాణంచేస్తుంది.

సత్వర వ్యవసాయోత్పత్తుల సాధనకు సుస్థిర పునాదులు

ప్రణాళికాభివృద్ధిపై జరుగుతున్న చర్చ సందర్భంగా లోకసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

—: x :—

ఇంతవరకు సాధించిన ప్రణాళికాభివృద్ధిని కొందరు గమనించటం లేదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— వ్యవసాయ ఉత్పత్తిలో త్వరితగతిని పురోభివృద్ధిని సాధించడానికి సుస్థిరమైన పునాదులు వేయబడినవని నేడిక్కడ లోకసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

తృతీయ ప్రణాళికలో ఇంతవరకు సాధించిన విజయాలకు సంబంధించిన నివేదికపై చర్చలో శ్రీ నెహ్రూ కలుగజేసుకుని, వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలు ఏమంత స్పష్టంగా లేనప్పటికీ, దేశంలో వ్యవసాయ రంగం చాలా పురోభివృద్ధి చెందిందని, భవిష్యత్‌లో మరింత శీఘ్రగతిని పురోగమనాన్ని సాధించగలదని పేర్కొన్నారు.

వ్యవసాయదార్ల మనోభావాల్లో మార్పు వస్తున్నదని, సమాజాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో చాలావరకు జయప్రదమైనవని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రణాళికలో సాధించిన విజయాలపట్ల కొందరి సభ్యుల ధోరణి కొంతవరకు తనకు ఆశ్చర్యాన్ని కలుగజేసిందని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధనను శ్రీ మసానివంటి కొందరు సభ్యులు వ్యతిరేకించగా, దేశ వ్యాప్తంగా గత 12 ఏళ్లలో జరిగిన కృషిని కొందరు గమనించలేకపోయారని అన్నారు.

తృతీయ ప్రణాళికమధ్యంతర నివేదికనుగూర్చి లోకసభ చర్చిస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ దేశంముందు వున్న బ్రహ్మాండమైన ప్రణాళికా లక్ష్యాన్ని చికాకుతోకాక ప్రజలలో అచంచల విశ్వాసం కలిగివుండి భావినిగూర్చిన ఆశతో వ్యక్తీయ బలంతో సాధించ వలసిందని విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా బద్ధమైన పురోగతివల్ల చాల మంది ప్రజలు అభ్యుదయం సాధించినా ఇంకా చాలాభాగం ప్రణాళికల వల్ల లాభం పొందని మాట వాస్తవమేనని శ్రీ నెహ్రూ అంగీకరించారు.

'కటిక దారిద్ర్యంలో మగ్గుతున్న మనదేశ ప్రజల సముద్ధరణకు సాధ్యమైనంత త్వరలో మనం చేయగలిగిందంతా చేయాలి' అని శ్రీ నెహ్రూ సూచించారు.

ప్రధాని నెహ్రూ గంటసేపు చేసిన తమ ప్రసంగంలో ప్రణాళికలను, ప్రణాళిక బద్ధమైన పురోగతి పద్ధతిని గట్టిగా సమర్థించారు. ప్రణాళికలవల్లనే ఆర్థిక ప్రతిష్టంభన చాలావరకు తొలగిపోయిందన్నారు.

కొద్దిమంది చేతులలో సిరి సంపదలన్నీ కేంద్రీకరింప బడడాన్ని ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ రెండూ కూడా వారించలేక పోయినవని శ్రీ నెహ్రూ అంగీకరించారు. కొంతమంది సభ్యులు వ్యతిరేకించినా సరే ఇందు నిమిత్తం ఇకపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసి వుంటుందన్నారు.

ప్లానింగ్ కమిషన్ పాత్రను సమర్థిస్తూ దాని కృషిని శ్రీ నెహ్రూ ప్రశంసించారు. ఇంతవరకు సాధించిన ప్రగతిని ప్లానింగ్ కమిషన్ లేకుండా దేశం సాధించగలిగి ఉండేది కాదన్నారు. 'అది మనకు అత్యవసరం. ప్లానింగ్ కమిషన్ లేకుండా మనం ఏమీ చేయలేము' అని ఆయన అన్నారు.

[మిగతా 3 వ పేజీలో]

సర్దార్ పణిక్కర్ భౌతిక దేహానికి అంత్యక్రియలు

పార్లమెంటు ఉభయ సభలలోను సంతాప ప్రకటన

మైసూర్, డిసెంబరు 11:— మైసూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సర్దార్ కె. ఎం. పణిక్కర్ భౌతిక దేహానికి నేటి సాయంకాలం ఐదుగంటలకు చాముండీ కొండల స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

68 సంవత్సరాల ప్రాయంగల సర్దార్ పణిక్కర్ నిన్న సాయంకాలం గుండెజబ్బు మూలంగా మరణించారు.

రెండు మైళ్ళదూరం సాగిన ఆయన భౌతిక కాయం వూరేగింపులో అనేకమంది పాల్గొన్నారు. రోడ్డుకిరువైపులావేలాది పౌరులుబారులుతీర్చి నిలబడ్డారు. అంత్యక్రియలకు హాజరైనవారిలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్. కాంతి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ జి. వి. హళ్లికేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాలచంద్ర కలరు. శ్మశానవాటిక దగ్గర 20 వేలమంది ప్రజలు హాజరైనారు. శ్రీ పణిక్కర్ కుమారుడు శ్రీ మధుసూదన్ పణిక్కర్ అంత్యక్రియలు జరిపారు.

మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ శ్రీ పణిక్కర్ మరణానికి సానుభూతి సందేశం అందజేశారు.

రాష్ట్రంలో విద్యాసంస్థలన్నీ నేడు మూసివేయబడ్డాయి.

రాజ్యసభలో సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— రాజ్యసభ లోగడ సభ్యుడుగా ఉన్న డాక్టర్ శ్రీ కె. ఎం. పణిక్కర్ పట్ల గౌరవ సూచనగా ఒక నిముషం మౌనం పాటించింది. 1959 నుండి 61 వరకు డాక్టర్ పణిక్కర్ రాజ్యసభలో సభ్యులుగా వున్నారని, సభాధ్యక్షులు డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు.

విద్యారంగంలో డాక్టర్ పణిక్కర్ నిర్వహించిన ప్రముఖ పాత్రను గురించి భారత సంస్థానాధిపతులురాజ్యాంగపరిషత్తులో చేరడానికి, ఆ తరువాత సంస్థానాలు ఇండియాలో చేరడానికి ఎక్కువగా కృషి చేసిన ఆయన మృతివల్ల విద్యా రంగానికి, దేశానికి తీరని నష్టం కలిగిందని డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు.

లోకసభ జోహార్లు

1947—48 సంవత్సరాలలో రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా వున్న సర్దార్ కె. ఎం. పణిక్కర్‌కు లోకసభ నేడు శ్రద్ధాంజలిసమర్పించింది. డిప్యూటీ స్పీకరు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు ఆయన గుణగణాలను ప్రస్తుతిస్తూ మనకు ఆయన మృతి ప్రగాఢమైన విచారం కలిగించింది అన్నారు.

యూరప్ పార్లమెంటు ప్రతినిధివర్గం సోమవారంనాడు లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్‌ను కలుసుకొన్నప్పటి దృశ్యం.

లాతితిల్లా, దుమాబారీ ప్రాంతంలో తిరిగి పాకిస్తానీల కాల్పులు

—తూర్పు పాకిస్తాన్‌కు అస్సాం ఆక్షేపణ

షిల్లాంగ్, డిసెంబర్ 11:— నిన్న రాత్రి పదిగంటలకు పశ్చిమ అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా-దుమాబారీ ప్రాంతం అంతటిపైన కవ్వించకుండానే పాకిస్తానీ సాయుధబలాలు ప్రారంభించిన కాల్పులు నేడు కూడా కొనసాగినట్లు ఇక్కడకు అధికారపూర్వకంగా చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

లోబచెర్రాకు చేరువగా ఖాసీ కొండలజిల్లాలోని భాగంలో కవ్వించకుండానే పాకిస్తాన్ రైఫిల్ దళంవారు భారత గస్తీ సైనిక దళాలపైన కాల్పులు జరిపి, భారత భూభాగంలో అక్రమంగా ప్రవేశించ నారంభించడానికి వెంబడినే ఈ రంగంలో కాల్పులు జరిగాయి.

పాకిస్తానీ సాయుధ బలాలు నిన్న రాత్రి, నేటి పగలు కూడా లాతితిల్లా—దుమాబారీ ప్రాంతంలో తేలిక, భారీ మర తుపాకులతోను, మైపుల్సుతోను కాల్పులు సాగిస్తున్నవని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కవ్వించకుండానే ఈవిధంగా కాల్పులు జరపడం ఏమాత్రం సమర్థనీయం కాదని రాష్ట్ర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు తీవ్రమైన ఆక్షేపణ నందజేయడమే గాక, సరిహద్దులోని తమ సాయుధ బలాలను అదుపులో పెట్టవలసినదిగా కోరిందని ఈ ప్రతినిధి అన్నారు.

ఈ కాల్పులలో భారత పౌరులెవరూ గాయపడలేదు.

[తొలి వార్తలు 2వ పేజీలో]

పార్లమెంటులో శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో లోబా చెర్రా ప్రాంతంవద్ద కాల్పులు జరిగినట్లు వెలువడిన వార్తలను ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ధ్రువీకరించారు.

ఈ సమాచారం అందే సమయానికి ఉభయ పక్షాల మధ్య కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నవని ఆయన అన్నారు.

ఉభయపక్షాలలో ఎవరికీ కూడా గాయాలు తగలలేదని, అస్సాం ప్రభుత్వం నుంచి వివరాల కోసం ఎదురుచూస్తున్నామని ఆయన అన్నారు.

సంఘర్షణ జరిగిన ప్రాంతంలో సరిహద్దుల గుర్తింపు ఇంతకుముందే పూర్తి అయిందని ప్రధాని వివరించారు.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలకు చెందిన సైనికులు భారత భూభాగంలోకి చొరబడి భారత సరిహద్దు రక్షణదళాలపై కాల్పులు జరిపినట్లు వెలువడిన వార్తలను పురస్కరించుకొని శ్రీ ఆర్. ఎ. బాడే ప్రతిపాదించిన వాక్ అవుట్ తీర్మానానికి సమాధానం చెపుతూ ప్రధాని నెహ్రూ ఈవిషయాన్ని ధ్రువీకరించారు.

ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ప్రధాని నెహ్రూ ఈవిధంగా వివరించారు :

"ఖాసి, జయంతియా కొండలకు, తూర్పు పాకిస్తాన్‌కు మధ్య అంతర్జాతీయ సరిహద్దుకు దక్షిణంకొసలో ఉన్న లోబాచెర్రా ప్రాంతంలో భారత సరిహద్దు గస్తీ దళాలకు చెందిన ముగ్గురు సైనికులను, ఒక హవల్దారును ఆ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులు కొందరు అడ్డగించి సవాల్‌చేసినట్లు డిసెంబర్ 9 వ తేదీ ఉదయం 9—10 గంటలకు అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శినుంచి వార్తలు చేరాయి. పరిస్థితి ఉభయపక్షాల మధ్య కాల్పులకు దారితీసింది. భారత సరిహద్దు సిబ్బంది ఎదురు కాల్పులు జరుపగానే పాకిస్తానీయులు తమ భూభాగంలోకి పారిపోయారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు భారత సిబ్బంది ఆ ప్రాంతంలోనే ఉండి, తరువాత తమ గస్తీ కేంద్రానికి వెళ్ళిపోయారు. డిసెంబర్ 10 వ తేదీన భారత సరిహద్దు గస్తీదళానికి చెందిన కొంత సిబ్బంది ఒక ఎస్. సి. ఓ. నాయకత్వం క్రింద ఆ ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్ళగా తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలవారు వెనుకనుంచి అకస్మాత్తుగా వారిపై కాల్పులు జరిపారు. భారత సిబ్బంది వెంటనే ఎదురు కాల్పులు జరిపారు. ఈ సమాచారం అందే సమయానికి కాల్పులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి."

—

పారిస్, డిసెంబరు 10:— సమితి రాజ్యాంగ సమితి విజ్ఞాన విభాగం తరఫున భారత కార్యక్రమాల ప్రత్యేక నిపుణుడు శ్రీ వాహిద్ ఆఖ్తాన్ మరణించినట్లు విజ్ఞానసమితి ప్రకటించింది. ఆయన వయస్సు 58 సంవత్సరాలు.

కీన్యాలో స్వాతంత్ర్యోత్సవాలు

నైరోబి, డిసెంబర్ 11:— నిన్న నిక్కడ ప్రారంభమైన కీన్యా స్వాతంత్ర్యోత్సవాలలో కీన్యాలోవున్న ఆసియను లందరూ మహోత్సాహంతో పాల్గొంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కీన్యా జాతీయ నిధికి, ఇతర నిధులకు విరివిగా విరాళాల నివ్వడమే గాక, స్థానిక ఆసియన్ వ్యాపార సంస్థలు, వ్యక్తులు ఈ సందర్భంలో ప్రదర్శనలు, నృత్యాలు ఇంతర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఇస్మాయిలీ నాయకుడు ఆగాఖాన్ స్వతంత్ర కీన్యాకు తమవర్గం ప్రజలు విశ్వాసంగా వుండి దాని అభ్యుదయానికి కృషి చెయ్యగలరని కీన్యా ప్రభుత్వానికి అందజేసిన సందేశంలో ఆయన పేర్కొన్నారు.

నైరోబీ మేయర్ నిన్న రాత్రి చేసినవిందులో సుమారు 1500 మంది పాల్గొన్నారు. వీరిలో కీన్యా గవర్నర్ మాల్కొం మెక్డొనాల్డ్, ఇస్మాయిలీ నాయకుడు శ్రీ ఆగాఖాన్ కూడా వున్నారు.

గ్రూప్ కెప్టెన్ ప్రకాష్ చంద్ర బర్తరఫ్, అరెస్టు

గూఢచారిచర్యల్లో పాల్గొంటున్న కారణాలపై

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— భారత వైమానిక దళానికి చెందిన అధికారి గ్రూప్ కెప్టెన్ ప్రకాష్‌చంద్ర గూఢచర్యలలో పాల్గొంటున్న కారణంపై ప్రభుత్వం అతన్ని బర్తరఫ్ చేసిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ప్రకటించారు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అతడు అరెస్టు చేయబడినాడని కూడా ఆయన వెల్లడించారు.

ప్రజాక్షేమం దృష్ట్యా ఇతర వివరాలేమీ వెల్లడించడానికి వీలులేదని ఆయన అన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద గ్రూప్ కెప్టెన్ ప్రకాష్‌చంద్రను అరెస్టుచేసినట్లు పత్రికలలో వెలువడిన వార్తలను పురస్కరించుకొని శ్రీ హెచ్. సి. కచ్వాయ్ ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెపుతూ రక్షణమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. దానిపై సభ్యులు అనేకమంది అనుబంధప్రశ్నలు వేయగా శ్రీ చవాన్ సమాధానం చెప్పలేదు. అరెస్టు చేయడానికి ముందు ఈ అధికారి ప్రవర్తనను రెండుమూడు వారాలపాటు జాగ్రత్తగా పరిశీలించామని వారు ప్రకటించారని ఆయన అన్నారు.

రక్షణమంత్రి పూర్తి సమాచారాన్ని వెల్లడించకుండా ప్రత్యేకించి ఈ అధికారివిషయంలో ఈవిధంగా గోప్యంగా వ్యవహరించడం సమంజసంగా లేదని శ్రీ హెచ్. వి. కామత్ శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ, ఆదితరసభ్యులు అనేకమంది విమర్శించినప్పటికీ శ్రీ చవాన్ రవంతకూడా చలించలేదు. తన ప్రకటనలో వెల్లడించిన విషయాలు తప్పించి కొత్తసమాచారం ఏదీ ఆయన బైట పెట్టలేదు.

గ్రూపుకెప్టెన్ ప్రకాష్‌చంద్ర పాకిస్తాన్ తరఫున గూఢచారిగా పనిచేస్తూ, కొన్ని పత్రాలను, రహస్యసమాచారాన్ని అందజేసినమాట నిజమేనా అని శ్రీ బెనర్జీ అడిగారు. శ్రీ చవాన్ దీనికి సమాధానం చెపుతూ ఈ దేశంలోనేరు తాను పేర్కొనదల్చుకోలేదని అన్నారు.

భారతదేశంలో చైనా—పాకిస్తాన్ గూఢచారుల ముఠా ఒకటి సమష్టిగా పనిచేస్తున్నట్టు చెప్పడానికి దాఖలా లేవీ కనబడలేదని శ్రీ హెచ్. వి. కామత్‌కు రక్షణమంత్రి చెప్పారు.

శ్రీ జి. జి. స్వెల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ భారతదేశంలో ... పనిచేస్తున్నారనడం ... అని శ్రీ చవాన్ అన్నారు.

ప్రాజెక్టు ప్రాంతాల భూముల కేటాయింపుపై నిషేధం

శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11:— "ప్రాజెక్టుప్రాంతాల భూములను ఆక్రమించుకున్న వ్యవసాయదార్లకు, ప్రభుత్వం పట్టాలను జారీచేయదు."

ఈ సమాచారాన్ని నేడిక్కడ శాసనసభలో శ్రీ సి. డి. నాయుడుకు (స్వ.పా) రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలియజేస్తూ, అమలులోఉన్న ప్రాజెక్టులు వంటివాటిక్రింద ఉండే భూములను ఇచ్చివేయడంపై నిషేధం ఉండడమే కాకుండా, అత్యాయిక పరిస్థితి కారణంగా కూడా భూముల కేటాయింపుపై నిషేధం కలదని పేర్కొన్నారు.

1962—63 లో మొత్తం — రు. 16,92,94,846 ల భూమిశిస్తు వసూలైనదని, దీనిలో రు. 2,74,63,695 బకాయిలకు సంబంధించినదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, మరి ఇద్దరకు మంత్రి చెప్పారు.

గోస్తనినదిపై వంతెన

శృంగవరపుకోట తాలూకాలోని గోపాలపల్లి సమీపాన గోస్తనినదిపై వంతెన నిర్మాణానికి ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చుకాగలదని అంచనావేశారని,నిధులుఅభ్యమగానే ఈ నిర్మాణం పనిని చేపట్టగలరని శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి (కాం) ప్రణాళికామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

సమితిలో తగినంతగా నిధులులేని కారణాన, 1961 సంవత్సరానికిపూర్వం రేపల్లె పంచాయతీ సమితికి చెందిన ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన రు. 52,000 బకాయిలు ఇంతవరకు చెల్లించడం జరుగలేదన్న విషయం నిజమేనని శ్రీ ఎమ్. పిచ్చయ్యకు (సి. డి. ఎల్. ఎఫ్) మంత్రి చెప్పారు.

జీతాలు అలస్యమైతే ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు లోనుకాగలరని ప్రభుత్వానికి తెలుసునని, సర్వసాధారణంగా అట్టి సంఘటనలు జరుగవని అనుబంధప్రశ్నలకు సమాధానంగా మంత్రి అన్నారు.

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా మినహా, విద్యాసంవత్సర మధ్యలో బదిలీలు చేయరాదని ప్రభుత్వం ఆదేశించిందని శ్రీ ఎస్. వేమయ్య, శ్రీ తెన్నేటివిశ్వనాథం తదితరులకు మంత్రి తెలియజేశారు. సమితులలోని ఉపాధ్యాయులను బదిలీ చేసేటప్పుడు, భార్యాభర్తలను ఒకచోట వేసే

(మిగతా 4 వ పేజీలో)

పాకిస్తాన్‌లో చౌ ఎన్-లై పర్యటన

ఆఫ్రికాయాత్ర అనంతరం వచ్చే ఫిబ్రవరిలో

కరాచీ, డిసెంబరు 11:— చైనా ప్రధాని చౌ ఎన్—లై, ఉపప్రధాని మార్షల్ చెన్ యీ వచ్చే ఫిబ్రవరిలో పాకిస్తాన్‌లో పర్యటించనున్నట్టు అధికారరీత్యా నేడు ఇక్కడ ప్రకటించారు.

ఆఫ్రికా దేశాలలో పర్యటన పూర్తిగావించుకొని స్వదేశానికి తిరిగి వెళుతూ చైనీస్ నాయకులు వారంరోజులపాటు పాకిస్తాన్‌లో 'స్నేహయాత్ర' సాగిస్తారని ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

క్లుప్తంగా రెండే రెండు వాక్యాలతో వెలువడిన ఈ ప్రకటనలో పాక్‌ప్రభుత్వం వారి నిద్దరినీ ఆహ్వానించినట్టు కూడా వివరించారు.

గోవా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయం

—: x :—

ఫలితాలు ప్రకటించిన 26 స్థానాలలో ఒక్కటిమాత్రమే గెల్చుకున్న వైనం

పాంజిమ్, డిసెంబర్ 11:— గోవా, డయ్యూ, డామన్‌లలో శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ దాదాపు పూర్తి పరాజయం పొందినట్లు ఇప్పటికి ప్రకటించిన ఫలితాలనుబట్టి తెలుస్తున్నది.

గోవా శాసనసభకు గల 30 స్థానాలలో ఇప్పటికి 26 స్థానాల ఫలితాలు ప్రకటించబడ్డాయి. నేటి రాత్రి 8 గంటలకు ఉన్న పరిస్థితి ప్రకారం 26 స్థానాలలో కాంగ్రెస్ ఒక్కటి మాత్రమే గెల్చుకుంది. పార్టీల బలాబలాలు ప్రస్తుతం ఈ విధంగా ఉన్నాయి.

మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ 13, యునైటెడ్ గోవన్స్‌పార్టీ 10, కాంగ్రెస్ 1, ఇండిపెండెంట్లు 2. గోమంతక్ పాపులర్‌పార్టీకి ఒక్కస్థానం కూడా దక్కలేదు.

మార్మగోవా పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ అభ్యర్థి శ్రీ ముకుంద పద్మనాభ షిండే ఎన్నికయినట్లు ప్రకటించబడింది.

వోట్ల వివరాలు ఇలా వున్నాయి:

మొత్తం వోట్లు	1,78,843.
పోలయిన వోట్లు	1,29,758.
శ్రీ షిండే (మహారాష్ట్రవాది గోమంతక్)	48,798
శ్రీ ఉల్హాస్ పింటోల (యునైటెడ్ గోవన్స్)	45,947
శ్రీ ... లారా ... (కాంగ్రెస్)	23,253
శ్రీ మోసేస్ ... ఫెర్నాండెజ్ (ఇండిపెండెంట్)	6,310
శ్రీ ... మెండోంకా (ఇండిపెండెంట్)	2,080
మురిగిపోయిన వోట్లు	3,370

ఇండిపెండెంటు సభ్యులిద్దరూ ధరావతులు కోల్పోయారు.

కాంగ్రెస్ డామన్‌లో ఒక్కస్థానం మాత్రమే గెల్చుకున్నది.

గోవా మహారాష్ట్రలో విలీనం కావాలని మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ వాదం.

ప్రత్యేక రాష్ట్రంగా వుండాలన్నది యునైటెడ్ గోవన్ పార్టీ ఆశయం.

కాంగ్రెస్ పోటీచేసిన 14 స్థానాలలోను 9 స్థానాలలో ధరావత్తులు కూడా పోగొట్టుకుంది.

చిత్రజగత్తు!

'ఇదిగో ఆపేపరులో చైనావాళ్ళ హడావుడి ఏమన్నా వుందేమో చూడు!... చైనా మీద ఘాటుగా రాసిన గేయం ఒకటి అచ్చు కాకుండా ఉండిపోయిందిలే! అది పంపేయవచ్చు అని!...'

ఏజంట్లు కావలెను

కట్టడపు పనులన్నిటికి ఉత్తమమైనది

THE COIMBATORE HYDRAULIC CEMENT 50-KG.

వివరములకు:

THE COIMBATORE HYDRAULIC CEMENT CO.,
No. 11, PUTTUR CART STAND, PUTTUR,
TIRUCHIRAPALLI-1

ధూమపాన ఆచారం

వనితలను గమనించండి!

వనితలుగలరలో మన్నప్పుడు మీకు ముఖ్యావసరమైతేనే ధూమపానం చేయండి. కాని వారికి అసహ్యకరంగా కోపము కలిగించకుండా చూచుకోండి మీరు ధూమపానము చేయుచుండగా వనితలు కలిసికొనుట తటస్థించేయెడల వారిని అభినందించే ముందు సిగరెట్ తీసివేయండి. వారివద్దనుంచి వెడలిన తరువాత మరల ధూమపానం చేయుట తగిన మర్యాద.



ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

Panama 20 CIGARETTES

ఇవి చివరి దమ్మువరకూ మంచివి

ప్రత్యేక పంపిణీదారు కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 897 TEL. Greens' Advtg.

అవతార్ మెహెర్‌బాబా - లక్ష్మీ సరస్వతీ పూజ అభినందన సమర్పణ

నేడు మా నూతన వస్త్ర ప్రారంభోత్సవ శుభ సందర్భమున మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన మా మిత్రులకు, ఖాతాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనముల నర్పించుచు వారి నిరంతర ఆదరాభిమానములను కోరుచున్నాము.

ఫోన్ : 1134

ఇట్లు, మెహెర్ క్లాత్ షాప్.

(ప్రొప్రయిటర్సు: మాకేటి రామమోహనరావు అండ్ కో.,
(ప్యాక్టరీ సిల్కు, చేనేత, ఉన్ని, నూలు, వస్త్రములు వగైరా వ్యాపారులు)
ఏలూరురోడ్డు - గవర్నరుపేట - విజయవాడ-2.

స్కూట్కుల & డిస్ట్రిబ్యూటర్లు :
రబ్బరు ఇన్సర్షన్,
రబ్బరైజ్డ్ గుడ్డ,
శుద్ధ రబ్బరు షీటింగులు,
బెలింగులు, వగైరా.
వివరములకు :
[N]ATIONAL RUBBER AGENCIES,
34/36, Vir Vithal Chandan Street, BOMBAY-3.
కమిషను పద్ధతి మీద అమ్ముటకు రిప్రెజెంటెటివ్‌లు కావలెను.

ప్రకటన

ఆధునిక పద్ధతులలో యంత్రపు నావలతో సముద్రపు చేపలవేట సాగించే నిమిత్తము కాకినాడ "ఫిషరీస్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్"లో 1—2—1964 తేదీనుంచి ఆరునెలల వరకు శిక్షణ పొందుటకు ఈ దిగువ సుదహరించిన అర్హతలుగల వ్యక్తులనుండి ధృవపత్రములతో సహా దరఖాస్తులను 10—1—1964తేదీలోగా పంపవలయును.

దరఖాస్తులన్నియు నిర్ణీత ఫారములపై వ్రాసి పంపవలయును. 15 న. పైసల పోస్టు బిళ్ళలు జతచేసి స్వంత అడ్రసు వ్రాసుకొనిన కవరును సదరు ఫారమును కోరుచు వ్రాసిన ఉత్తరముతో జతచేసి పంపినయెడల "ప్రిన్సిపాల్, ఫిషరీస్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్, కాకినాడ—2" వారు సదరు దరఖాస్తు ఫారములను ఉచితముగా పంపెదరు. లేదా యీ క్రింద సుదహరించిన వివరములతో దరఖాస్తులుపంపించవలయును.

సదరు దరఖాస్తులను ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీల (మత్స్య పారిశ్రామికుల సహకార సంఘములు) ద్వారా కూడ పంపవచ్చును. యంత్రపు నావలను (ప్రభుత్వము వద్దనుంచి తీసుకొని ఆధునిక పద్ధతులలో సొసైటీ ద్వారా సముద్రపు చేపల వేటను సాగించుటకు తీర్మానించుకొనిన సొసైటీలు తమ అధీనములోనుండి వేట సాగింపగల అభ్యర్థుల దరఖాస్తులను పంపవచ్చును. అట్టి సొసైటీల పరముగా వచ్చు అభ్యర్థులను ఎన్నుకొనుటలో ప్రత్యేకత ఇవ్వబడును.

ఇంటర్వ్యూ కాకినాడలో జరుగును. ఇంటర్వ్యూలో పిలువబడు అభ్యర్థులు రాను, పోను ఖర్చులు వారే భరించవలయును. ఇంటర్వ్యూ అయిన వెంటనే శిక్షణకొరకు ఎన్నుకొనబడిన అభ్యర్థుల పేర్లు ప్రకటించబడును. వారు తక్షణమే ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో చేరుటకు సిద్ధముగా నుండవలయును.

అర్హతలు :

(1) **విద్య :** తెలుగు వ్రాయుటలో చదువుటలో యుండవలయును.

(2) **అనుభవము :** సముద్రములో చేపలవేటాడుటయందు కనీసము అయిదు సంవత్సరములు అనుభవము కలిగి యుండవలయును. ఈ విషయము ధృవపరచుటకై వారి గ్రామాధికారినుండి గాని, ఫిషరీస్ డిపార్టుమెంటు అధికారి (కనీసము అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు) వద్దనుండిగాని సర్టిఫికేటు ఉండవలయును.

(3) **వయస్సు :** 18—35 సంవత్సరముల మధ్య నుండవలెను. బుజువుచేయుటకు గ్రామాధికారినుండి సర్టిఫికేటు గాని, విద్యాసంస్థ సర్టిఫికేటుగాని యుండవలయును.

(4) **ఆరోగ్యము:** మంచి ఆరోగ్యవంతులై యుండవలయును. ఈ విషయము బుజువు చేయుటకు రిజిష్టర్డ్ డాక్టరు సర్టిఫికేటు అవసరము.

ఈ శిక్షణకాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెల 1 కి రూ. 50— (ఏబది రూపాయలు) స్టయిఫెండు ఈయబడును. శిక్షణకాలములో అయ్యెడు వివిధములైన ప్రమాదములకు ప్రభుత్వమువారు బాధ్యులుకారు.

ఈ శిక్షణానంతరము సముద్రపు చేపల వేటనే వృత్తిగా అవలంబించెదనని, అవసరమైనపుడు ప్రభుత్వము వారిచే నడుపబడుచున్న యంత్రపు నావలపై ఉద్యోగము చేయుదునని ప్రతి అభ్యర్థి లిఖితపూర్వకముగా ఒక పత్రమును వ్రాసి యియ్యవలయును.

అభ్యర్థులు తమ దరఖాస్తులను "ప్రిన్సిపాల్, ఫిషరీస్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూటు, జగన్నాథపురం, కాకినాడ—2"వారికి రిజిష్టర్డ్‌పోస్టులో పంపవలయును.

ప్రిన్సిపాల్,
ఫిషరీస్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూటు,
కాకినాడ—2.

ఫిషరీస్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశింపుటకు దరఖాస్తు ఫారము

(1) అభ్యర్థి పేరు :
(2) తండ్రి పేరు :
(3) జన్మస్థలము, (గ్రామము,తాలూకా,జిల్లా :
(4) స్థిరనివాసముండే విలాసము :
(అడ్రసు)
(5) వయస్సు : (గ్రామాధికారినుండి లేక స్కూలు సర్టిఫికేటు జతపర్చవలెను.)
(6) తండ్రి లేక సంరక్షకుని వృత్తి :
(7) విద్యార్హతలు : (చదివిన స్కూలు పేరు, స్కూలు సర్టిఫికేటు జతపర్చవలయును)
(8) సముద్రపు చేపలవేటయందు అనుభవము: ఏ రకమైన నావలతో, ఏరకమైన వలలు గాలములతో వ్రాయవలయును. ఈ విషయములు గ్రామాధికారినుండి గాని, ఫిషరీస్ డిపార్టుమెంటు అధికారి నుండి గాని (కనీసము అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు) సర్టిఫికేటు పొంది జతపరచవలెను.
(9) ఆరోగ్యము : డాక్టరు వద్దనుండి పొందిన సర్టిఫికేటు శిక్షణ కొరకు ఎన్నుకొబడినపుడు చూపవలెను.
(10) మాతృభాష :

అభ్యర్థి సంతకము.

శ్రీ శోభకృతనామసంవత్సర
కార్తీక బహుళ ద్వాదశి
1963 డిసెంబరు 12, గురువారం
బహుళ ద్వాదశి రా. 12—8 వరకు
స్వాతి రా. 11—19 వరకు
వర్జ్యం తె. 5—29 నుండి

ఆత్మల యాథార్థ్యం

ప్రతి జీవాత్మ ఒక నక్షత్రం. ఈశ్వరుడనే చిదాకాశంలో ఈ ఆత్మలన్నీ పొదుగబడివున్నాయి. వాటి నిజతత్వం ఆ ఈశ్వరుడే. శరీరాలు వదిలిపెట్టిన కొందరు ఆత్మల అన్వేషణతోనే మతం అనేది ప్రారంభమయింది. వారు, మనం, అంతా ఆ ఈశ్వరునిలోనే ఉన్నట్లు కనుగొనడంతో పరిసమాప్తమయింది ఈ అన్వేషణ.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 12, గురువారం

వ్యవసాయ విశ్వవిద్యాలయం

హైదరాబాదులో వ్యవసాయవిశ్వవిద్యాలయం స్థాపించే బిలును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది. వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రానికి ఇటి విశ్వవిద్యాలయ మొకటి ఉండడం అత్యంతావశ్యక మే.

ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు రు 1 50 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. దీనిలో కేంద్రప్రభుత్వం ఒక కోటి రూపాయలివ్వగా, తక్కిన రు 50 లక్షలు రాష్ట్రప్రభుత్వం సమకూర్చవలసివున్నది. విశ్వవిద్యాలయానికి అవసరమైన పరికరాలను అమెరికాదేశపు ఫోర్డు సంస్థవారు సమకూరుస్తారు.

కేంద్ర సహాయం, విదేశ సహాయం ఈ విధంగా విశ్వవిద్యాలయానికి లభిసూవున్నా రాష్ట్రప్రభుత్వం రు 50 లక్షలు భరించగల స్థితిలోలేదు కనుక, ఈ విశ్వవిద్యాలయ స్థాపన కిప్పుడు అంత తొందరపడవలసిన పనిలేదని అన్నవారు లేకపోలేదు. కాని, ఎలాగో వీలు కలిగించుకొని, ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికే ఆంధ్రప్రభుత్వం నిశ్చయించుకోడం ప్రశంసనీయం.

రాష్ట్రంలో ప్రస్తుతం వున్న వ్యవసాయ పశువైద్య కళాశాలలన్నిటినీ ఈ విశ్వవిద్యాలయం ఇకమీద చేపట్టుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలో గల వ్యవసాయ పరిశోధకసంస్థల ఆధ్వర్యాన్ని మూడేండ్ల లోపుగా విశ్వవిద్యాలయం స్వీకరించే ఏర్పాటు కూడా చేయబడింది. వ్యవసాయ విద్యావ్యాప్తి. పరిశోధన-ఈ రెండింటి బాధ్యతా ఇకమీద ఈ విశ్వవిద్యాలయానిదే.

ప్రధానంగా గ్రామీణ యువకులకు ఇందులో శిక్షణావకాశాలు కల్పించబడతాయి. షెడ్యూల్డు కులాలు, తెగల వారికీ, సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి సీట్ల రిజర్వేషన్ఉన్నది. చతుర్థ ప్రణాళిక నాటికైనా వ్యవసాయంలో ఇంజనీరింగును నెలకొల్పే ప్రయత్నం జరగగలదని రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు సూచించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం కేవలం అమెరికన్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు నకలుగా తయారవుతుందేమోననీ, విదేశీయమైన సాగుపద్ధతులే యాంత్రికంగా ఇకమీద ప్రవేశపెట్టడం జరుగుతుందేమో ననీ పలువురు సభ్యులు ఈ బిల్లు చర్చ సందర్భంలో సంశయాలు వెలిబుచ్చారు. కాని, అట్టి దేమీ జరగబోదని హామీ ఇచ్చారు వ్యవసాయ మంత్రి.

వ్యవసాయాన్ని ఒక గొప్ప శాస్త్రంగా, గొప్ప కళగా మనం పెంపొందింప బోతున్నప్పటికీ, విదేశాలలో జరుగుతూవున్న పరిశోధనలను ఈ సందర్భంలో మనం జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నప్పటికీ, మన దేశ పరిస్థితులను, మన సాంప్రదాయిక విజ్ఞానాన్ని మనం ఎంతమాత్రం విస్మరించడానికి వీలులేదు. వాటికి అనుగుణంగా ఉండే పద్ధతులలోనే మనం పరిశోధనలు కొనసాగించి, వీలైతే ఇతర దేశాలవారికికూడా నూతన విజ్ఞానాన్ని అందించగల యోగ్యతను సంపాదించుకోడం అవసరం.

వ్యావసాయికంగా మనది మిగులురాష్ట్రమని సంబరపడగానే సరికాదు నాగార్జునసాగరం వంటి గొప్ప ప్రాజెకులను మనం నిర్మించుకోగలుగుతున్నా సాధించవలసినది ఇంకా బోలెడు ఉండనే ఉంటుంది. లక్షోపలక్షల యెకరాలను క్రొత్తగా సాగులోనికి తీసుకురావడమేగాక, ఒక్కొక్క ఎకరంలో అధికాధికంగా పంటలు పండించి పోయవలసిన అవసరంకూడా ఒకప్రక్క ముమ్మరంగా త్రోసుకొని వస్తున్నది. జనాభావృద్ధి కనుగుణంగా ఆహారసమృద్ధిని సాధించుకోవలసిందని కాలం సవాలు విసురుతూవున్నది. దీనిని విజయవంతంగా ఎదుర్కోగలిగినప్పుడే వ్యవసాయ విశ్వవిద్యాలయాల సార్థక్యం.

వ్యవసాయ విద్యలో ఆంధ్రులకు సహజనైపుణి ఉన్నది. శాస్త్రీయ పద్ధతులలో దానిని మెరుగుపెటడం జరిగినప్పుడు, అది ఇంకా ఉజ్జ్వలమై ప్రకాశించడం తథ్యం. హైదరాబాదులో నెలకొనబోయే వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ విజ్ఞాన చరిత్రలోనే ముందుముందు ప్రముఖపాత్ర వహించేదిగా తయారు కావాలని ఆశిస్తున్నాము.

భారత మహిళలపై దక్షిణాఫ్రికా పోలీసుల అఘాయిత్యం

"జాతిప్రాంతాల చట్టా"నికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల్లో పెక్కుమందికి గాయాలు

ప్రిటోరియా, డిసెంబర్ 11:— దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలుపరుస్తున్న "జాతిప్రాంతాల చట్టానికి" నిరసనసూచకంగా 600 మంది భారతీయమహిళలు నిన్న ఇక్కడ యూనియన్ భవనాలవద్ద ప్రదర్శనలు జరపడానికి ప్రయత్నించగా దక్షిణాఫ్రికా పోలీసులు వారిని అటకాయించి తరిమివేశారు.

ఈ సందర్భంలో భారతీయ మహిళలు అనేకమందికి గాయాలు తగిలాయి. వారు ధరించిన దుస్తులు చిరిగిపోయాయి. ప్రదర్శకులను తరిమి వేయడానికి పోలీసు కుక్కలుకూడా వినియోగించబడ్డాయి.

జాతి ప్రాంతాలచట్టానికి నిరసన తెలియజేస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని హెన్‌రిక్ వెర్వోర్డ్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేయడానికిగాను ట్రాన్సువాల్ ప్రాంతంనుంచి భారతీయ మహిళలు బస్సులలో, కార్లలో ఎక్కి గుంపులు గుంపులుగా ఇక్కడికివచ్చారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలు పరుస్తున్న 'జాతి ప్రాంతాలచట్టం' ఫలితంగా అనేకమంది భారతీయులు చిరకాలంగా నివసిస్తున్న ప్రాంతాలను వదిలి తమకోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాలలోకితరలి వెళ్ల వలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రదర్శనలలో పాల్గొనడానికై వచ్చిన భారతీయ మహిళలు విచార సూచకంగా తెల్లని చీరలు ధరించారు.

'భారతీయ' కౌన్సిల్ ఏర్పాటు విషయంపై దక్షిణాఫ్రికాలోని భారత నాయకులకు, ప్రభుత్వ అధికారులకు మధ్య చర్చలు ప్రారంభమైన సమయంలోనే ఈ ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శకులను సమావేశ స్థలానికి రానివ్వకుండా పోలీసులుఅటకాయించి తరిమివేశారు. ప్రదర్శకులను తీసుకు వస్తున్నకార్లు, బస్సులు పెక్కుచోట్ల అటకాయించబడ్డాయి. యూనియన్ భవనాలకు వెళ్లే రోడ్లపొడుగునా పోలీసులు మార్గావరోధాలను ఏర్పాటుచేశారు.

దక్షిణాఫ్రికాలో 'భారతీయకౌన్సిల్'నుఏర్పాటు చేయడానికి ఉద్దేశించబడిన ఈసభ రెండురోజులపాటు జరుగుతుంది. దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న భారతీయులకు, ప్రభుత్వానికి మధ్య ఒక ముసాయిదా ఒప్పందాన్ని రూపొందించి రానున్న పార్లమెంటుసమావేశంలో ప్రతిపాదించడానికిగాను ఈ సమావేశం ఉద్దేశించబడింది. భారత వ్యవహారాల మంత్రి శ్రీ డబ్ల్యు.ఎ. మారే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశం ప్రారంభంలో ఆయన ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో భారతీయుల నిమిత్తం ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులతో ఈ ఎడ్మినిస్ట్రేటివ్, లెజిస్లేటివ్ అధికారులుగల కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడానికి ఈకౌన్సిల్ నిర్మాణం తొలిచర్య కాగలదని అన్నారు.

ప్రస్తుతానికి ఈ కౌన్సిల్‌లో 15 మంది సభ్యులు ఉంటారు. వీరిని శ్రీ మారే నామినేట్ చేస్తారు.

భారతీయులకుమున్సిపల్‌సంఘాలనుఏర్పాటు చేయడం, యువకులకు హెచ్చు విద్య సౌకర్యాలు దేశ పారిశ్రామికాభివృద్ధిలో భారతీయులకు మరింత హెచ్చు భాగస్వామ్యాన్ని కల్పించడం మొదలైన విషయాలను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వంలో ఈ కౌన్సిల్ సమాలోచనలు జరుపుతూ ఉంటుంది.

గ్రామాధికారుల నియామకం సమస్య

యోగ్యత ప్రాతిపదికగా ప్రభుత్వం పరిశీలించగలదని శాసనమండలిలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు10:—గ్రామాధికారులుగా నియమింప బడడానికి వంశపారంపర్యపుగ్రామాధికారులుగా నమోదు కాబడిన చిన్న గ్రామాధికారుల విషయం, తగిన అర్హతలు కలవారైనట్లయితే యోగ్యత ప్రాతిపదికగా వారి విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని రివిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసన మండలిలో తెలియ జేశారు. పేర్లు నమోదు కావడం ప్రాతిపదికగా వారి విషయం పరిశీలించడం జరగదని కూడాఆయన అన్నారు.

[మిగతా 5 వ కాలంలో]

భారతదేశంలో అమెరికన్‌సేనలు లేవు

జనరల్ ఆడమ్స్ పర్యటన అంతర్యం తనకు తెలియదని రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— భారతదేశంలో అమెరికన్‌సేనల ఉనికిని గురించిన వార్తలను ప్రధాని నెహ్రూ నిన్న రాజ్యసభలో తీవ్రంగా ఖండించారు. అమెరికన్ సైనికాధికారి జనరల్ పాల్ ఆడమ్స్ ఇటీవల భారతదేశంలో పర్యటించడానికిగలకారణాలను గురించిఒకసభ్యుడు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని స్పష్టీకరించారు.

శ్రీ తరిక్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఇండియా, పాకిస్తాన్‌లలో జనరల్ ఆడమ్స్‌పర్యటనకుగలకారణాలనుగురించి పత్రికలలో వెలువడిన వార్తలు పూర్తిగా సత్యదూరమైనవని, ఈ ప్రాంతానికి చెందిన దేశాలలోని అమెరికన్ సేనలపై అధికార బాధ్యతలను స్వీకరించడానికే ఆయన ఈ పర్యటన సాగించినట్లు వెలువడిన వూహాగానాలు ఎంతమాత్రం సరియైనవికాదని శ్రీ నెహ్రూ అన్నారు.

"అమెరికా సైనిక నాయకత్వంలో ఇటీవల కొన్నిమార్పులు జరిగాయి. ఆగ్నేయ ఆసియాలోను, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలోనుగల అమెరికన్ సైనికస్థావరాలపై జనరల్ ఆడమ్స్‌కు అధికారాలు అప్పగించారు. విశాలమైన ఈ ప్రాంతంలో భారతదేశం కూడా చేరిఉంది. అయితే ఇక్కడ అమెరికన్ సేనలు మాత్రం ఏమీ లేవు."

దీనికిముందు విదేశవ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీ తరిక్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ జనరల్ ఆడమ్స్ ఈ పర్యటనను అవకాశంగా తీసుకొని తాను ఢిల్లీలోఉన్న సమయంలో విదేశాంగశాఖ కార్యదర్శిని, సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడిని మర్యాదకోసం కలుసుకున్నారని చెప్పారు.

జనరల్ ఆడమ్స్ ఇండియాలో అమెరికన్ సైన్యాలుగల ప్రాంతాలకు వెళ్ళి చూశారా అని శ్రీ తరిక్ ప్రశ్నించగా భారతదేశంలో ఎక్కడా ఏ ప్రాంతంలో కూడా అమెరికన్ సేనలు లేవని శ్రీమతి మీనన్ సమాధానం చెప్పారు.

పాకిస్తాన్‌లో పర్యటించినతర్వాత జనరల్ ఆడమ్స్ భారతదేశానికి రావడంలోని సైనిక, రాజకీయ కారణాలను గురించి శ్రీ శిరామరెడ్డి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

"పాకిస్తానుకు వచ్చినతర్వాత జనరల్ ఆడమ్స్ ఇండియాకు రావడం సహజమే. ఆయన నన్ను కలుసుకొని మాట్లాడదల్చుకుంటే తప్పనిసరిగా అందుకు అంగీకరించి, ఆయనతో అనేక విషయాలపైచర్చలు జరిపిఉండేవాడిని.ఒక ప్రముఖ వ్యక్తితో మాట్లాడేటప్పుడు అన్నివిషయాలు చర్చకువస్తాయి. పాకిస్తాన్‌లో ఆయన అక్కడి ప్రభుత్వాధికారులతో అన్నిరకాల విషయాలు చర్చించి ఉండవచ్చు. ఆది సహజమే కూడా".

డాక్టర్ సుబ్బారావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ జనరల్ ఆడమ్స్ భారతదేశానికి రావడంలోని ఆంతర్యాన్ని గురించి తానేమీ చెప్పజాలనని శ్రీ నెహ్రూ అన్నారు.

"పాకిస్తాన్, తదితర దేశాలలో పర్యటించేటప్పుడు ఆయన భారతదేశానికి కూడా రావడం సహజమైన విషయం. ఇండియాకు రాకపోతే విరుద్ధంగాఉంటుంది" అనిఅన్నారు శ్రీ నెహ్రూ.

ధాన్యసేకరణ పథకం

జనవరినుంచీ అమలు జరుగవచ్చునని మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 11 :— రైతులవద్దనుంచి ఎకరానికి రెండు బస్తాల ధాన్యం చొప్పున సేకరించడానికి ఉద్దేశింపబడిన పథకం 1964 జనవరి 1 నుంచి ప్రారంభించవచ్చునని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు శాసనసభలో సూచించారు. శ్రీ వి. విశ్వేశ్వరరావు (పి. ఓ. ఎల్. ఎఫ్.) ఈ విషయమై ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ మోషన్‌పై సమాధానం చెపుతూ ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి నిర్ణయం తీసుకోలేదని మంత్రి అన్నారు. కలెక్టర్లను రైతులను సంప్రదించి తమ నివేదికలను పంపమని ప్రభుత్వం కోరిందనీ, కొందరు తమ నివేదికలు పంపారనీ, ఇంకా కొందరు తమ నివేదికలు పంపవలసివుందనీ మంత్రి తెలియజేశారు. ఈ పథకం 1964లో ధాన్యసేకరణకు ఉద్దేశింపబడినదనీ, రైతులకు ఉపయోగకరంగా వుంటుందనీ, ఆ దృష్టితోనే ప్రభుత్వం ఈ పథకం ప్రతిపాదించినదనీ ఆయన అన్నారు. ఈ విషయంలో నిర్ణయం త్వరలో తీసుకోబడగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. 1964 జనవరి 1 నుంచి ఈ పథకం ప్రారంభించవచ్చు నన్నారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా ఎన్ని చౌకధరదుకాణాలు స్థాపించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ తమ జిల్లాల అవసరాలు సూచించవలసినదిగా కోరబడ్డారు. ప్రభుత్వం కలెక్టర్లనుంచి సమాచారం అందగానే దుకాణాలు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు.

అంతకుముందు తన ప్రతిపాదనపై ప్రసంగిస్తూ, తమపార్టీ చాలాకాలంగా ఈ పథకాన్ని ప్రతిపాదిస్తున్నదని శ్రీ విశ్వేశ్వరరావు చెప్పారు.

కె. సి. కాలువక్రింద రెండవపంటకు నీరు

త్రివర్షపథకంప్రకారం లభించగలదని మంత్రి శ్రీ ఎ. సి. వివరణ

హైదరాబాద్, డిసెంబరు 10:— ఆదోని, ఆలూరు తాలూకాలలోని గ్రామోద్యోగుల మూకుమ్మడి రాజీనామాలు 'అకాలంలో అనవసరంగా' జరిగినట్టివని రెవిన్యూ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు శాసనమండలిలో వ్యాఖ్యానించారు.

శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ప్రసంగిస్తూ రెవిన్యూ మంత్రి రాజంపేట తాలూకాలో కొందరు గ్రామోద్యోగుల తొలగింపునట్లు కలతచెంది ఈ గ్రామోద్యోగులు బహుశః తమ రాజీనామాలు సమర్పించి ఉంటారని ప్రకటించారు.

పనిలో మందకొడితనం, నిధుల దుర్వినియోగ నేరాలకు పాల్పడినందున రాజంపేట తాలూకాకు చెందిన గ్రామోద్యోగులను శిక్షించడం, తొలగించడం జరిగిందని మంత్రి వివరించారు. ఆయా సందర్భాలను బట్టి

(మిగతా 8 వ కాలంలో)

ఎట్టి ఆకస్మిక దాడినైనా త్రిప్పికొట్టగల శక్తి అమెరికాకు కలదు

—ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 11:— ఎప్పుడెటి ఆకస్మికదాడి జరిగినప్పటికీ తట్టుకొని, త్రిప్పికొట్టడానికి మాత్రమేకాక, దురాక్రమణదారులను సర్వనాశనం చేయడానికి సైతం అమెరికాకు తగినంత శక్తిసామర్థ్యాలు కలవని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న కాంగ్రెస్ ఉభయసభల డెమోక్రాటిక్ రిపబ్లిక్‌పార్టీ సభ్యుల సమావేశంలో ప్రకటించారు.

అమెరికా—సోవియెట్ యూనియన్‌ల ప్రస్తుత బలాబలాలను అంచనావేసి, పరిస్థితిని చర్చించడానికై ఈ సమావేశం జరిగినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, రక్షణశాఖమంత్రి రాబర్ట్ మాక్నమారా, కేంద్ర గూఢచారిసంస్థ డైరెక్టర్ జాన్ మకోన్‌లు నివేదికలను అందచేశారు.

అమెరికా—సోవియెట్ యూనియన్‌లకు ప్రస్తుతమున్న బలాబలాలను గురించివామ్రమే కాక, రానున్న పదేండ్లలో ఏ దేశాని కెంతబలం వుండగలదనే విషయంపై కూడా చర్చజరిగి అంచనా వేయబడినదని వైట్‌హౌస్ ప్రకటనలో పేర్కొనబడింది.

ఎట్టి ఆకస్మికదాడినైనా ఎదుర్కొని, శత్రువును సర్వనాశనం చేయగలవిధంగా అమెరికా తన సర్వశక్తులను సమీకరించుకొనిలిరగలదని ప్రెసిడెంటు జాన్సన్ నొక్కివక్కాణించినట్లు ప్రకటన పేర్కొన్నది.

సామాన్య ఆయుధాలనేకాక, అణ్వస్త్రాలను సైతం అమెరికా ఆయత్తం చేసుకోగలదని ప్రెసిడెంట్ జాన్సన్ సూచించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది. అమెరికా విదేశాంగ మంత్రి రస్క్, రక్షణమంత్రి మాక్నమారాలు, అమెరికా సైనిక వ్యయంలో ఇటీవల ప్రతిపాదించిన తగ్గింపులదృష్ట్యా అమెరికాకుగల రక్షణశక్తి తగ్గలేదని, పైగా పటిష్టమైనదని కాంగ్రెస్ సభ్యులకు పునరుద్ఘాటించడంకూడా ఈ సమావేశ లక్ష్యమని అభిజ్ఞవర్గాలు తెలియచేశాయి.

ప్రాక్పశ్చిమ దేశాల సైనిక బలాల వివరాలను గురించి ఎప్పటికప్పుడు కాంగ్రెస్‌కు తెలియచేయడానికి ప్రెసిడెంటు జాన్సన్ సంకల్పించుకొన్నట్లు కూడా అభిజ్ఞవర్గాలద్వారా ఎరుకపడుతున్నది. అమెరికా ప్రభుత్వ విధానాన్ని రూపొందించే జాతీయభద్రతామండలి సమావేశం గతవారంలో జరిగింది.

పౌరస్వత్వ హక్కుల బిల్లు

కీర్తిశేషుడు కెన్నెడీ ప్రతిపాదించిన పౌరస్వత్వ హక్కుల బిల్లును వెంటనే ఆమోదించవలసినదిగా ప్రెసిడెంటు జాన్సన్ కాంగ్రెస్‌ను అభ్యర్థించారు.

ఇట్టి ప్రధానసమస్యను మనం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయరాదని, ఈ బిల్లును నూరురోజులలోపున ఆమోదించి అమలుజరపాలని ప్రెసిడెంటు జాన్సన్ చెప్పినట్లుగా ప్రతినిధులసభ స్పీకర్ తెలియచేశారు. నూరు సంవత్సరాల క్రితం అబ్రహాంలింకన్ నీగ్రోలకు స్వాతంత్ర్యం ప్రదానంచేస్తూ ప్రకటన కావించారు. నీగ్రోల హక్కులబిల్లును దిగ్బంధం చేసిన హౌస్‌రూల్సు కమిటీనుంచి దానిని విడుదల చేయాలని కోరుతూ ఎక్కువమంది కాంగ్రెస్ సభ్యులు మహజరుపై సంతకం పెట్టగలరని స్పీకర్ అన్నారు.

దక్షిణరాష్ట్రానికి చెందిన సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించినందుకు, ఉత్తరప్రాంతానికి చెందిన డెమొక్రాటిక్‌పార్టీ సభ్యులు నూరు మందికిపైగా తమ అసమ్మతి తెలియచేశారు. వీరిని కొంతమందిరిపబ్లికన్‌లుబలపరుస్తున్నారు.

హౌస్‌రూల్సు కమిటీ ఈ బిల్లును విడుదల చేయాలని 435 మంది సభ్యులలో ఎక్కువ మంది ఓటుచేయగలరని, అప్పుడది చర్చకు రాగలదని స్పష్టపడుతున్నది.

క్రిస్‌మస్ సందర్భంగా ఈనెల 21 వ తేదీ కాంగ్రెస్ సమావేశాలు జనవరి 6 వ తేదీ లేక 7 వ తేదీవరకు వాయిదా వేయబడగలవని స్పీకర్ ప్రకటించారు.

అమెరికా విదేశ సహాయంపై పరిమితి

జూన్ 30 వ తేదీతో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఇతర దేశాలకు 3600 మిలియన్ డాలర్లకంటె ఎక్కువ సహాయం అందచేయరాదని ప్రజాప్రతినిధులసభ నిన్నరాత్రి ఒక బిల్లును ఆమోదించింది.

ఈ సంవత్సరం విదేశసహాయానికై 4500 మిలియన్‌డాలర్లు కేటాయించాలని గతజనవరిలో స్వర్గీయ కెన్నెడీ ప్రతిపాదించారు. ప్రతినిధుల సభ, సెనేటుల మధ్య రాజీగా ఇప్పు డీ మొత్తం సూచించబడి ఆమోదింపబడింది. అయితే, దీనిని సెనేటు ఆమోదించవలసి వుంటుంది.

అమెరికా ప్రయోజనాలకు అవసరమని తోచినప్పుడు, యుగోస్లోవియా, పోలండ్‌ల స్వాతంత్ర్యమును ప్రోత్సహించడానికి ప్రెసిడెంటుజాన్సన్ ప్రత్యేకాభిమానంవహించి, యుగోస్లోవియా, పోలండ్‌లకు ఎక్కువధనం సహాయం చేయవచ్చునని ఈ బిల్లు అధికారమిచ్చింది.

అయితే, ఈ నిబంధనను సభలో కొందరు తీవ్రంగా విమర్శించారు. పోలండ్‌కు ఎక్కువగా సహాయం చేయడంవల్ల అచ్చట కమ్యూనిజం విస్తరణకు అమెరికా దోహదపడుతున్నట్లేనని కాగలదని రిపబ్లికన్ సభ్యుడు ఎడ్వర్డ్ డర్‌విన్స్కీ విమర్శించారు.

సహకారసంఘాల సమగ్ర బిల్లు

శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 11:— అసెంబ్లీ ఆమోదించిన రూపంలో 1963 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల బిల్లును నేడు శాసనమండలి ఆమోదించింది. సవరణలన్నీ మౌఖిక వోటింగులో వీగిపోయాయి. శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతవహించారు.

131 క్లాజులకు 68 సవరణలు వచ్చాయి. కొన్నిటిని ప్రతిపాదించనే లేదు. మరికొన్ని ఉపసంహరింపబడ్డాయి.

ఈ బిల్లుతో సహకరించినందుకు సభ్యులను సహకార ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభినందించారు.

"ఈబిల్లు సమగ్రమైనది. కేంద్రప్రభుత అభిప్రాయాలను, నిపుణుల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరించింది. తదితర ప్రముఖులతో సంప్రతింపులు జరిగాయి. ఇన్ని జరిగినపిమ్మట ఈ బిల్లును ప్రభుత్వం రూపొందించింది. సహకార సంఘాలు సమర్థతతో నిర్వహింపబడడానికే రిజిస్ట్రారుకు ఈ బిల్లు అధికారం కలుగజేస్తుంది. ఈ అధికారం అవసరం. నెలకొల్పదలచిన మార్కెటింగ్ సమాఖ్య వివరాల ప్రతులు సభ్యులకు అందజేయబడతాయి" అని మంత్రి వివరించారు.

ఈ బిల్లు సంతృప్తికలుగజేయలేదని శ్రీ ఎన్. రామచంద్రయ్య (కమ్యూనిస్టు)అన్నారు. శ్రీ పి. నరసింగరావు (కాంగ్రెస్) మాట్లాడుతూ బిల్లు చాలామంచిదని ప్రశంసించారు. కరీంనగర్‌లో 1961 లో సహకారసంఘానికి "ప్రాసెసింగ్ ప్లాంట్" కొనుగోలుపై విచారణ జరిపాలన్నారు.

ఏడెన్‌లో "అత్యవసర" పరిస్థితి ప్రకటన

నిన్నటి బాంబు ప్రయోగంవల్ల ఇద్దరు మంత్రులతో సహా 39 మందికిగాయాలు

ఏడెన్, డిసెంబరు 11:— నిన్న ఉదయం ఏడెన్‌విమానాశ్రయంవద్ద అరబ్ మంత్రులపై ఉన్నత బ్రిటిష్ అధికారులపై బాంబువిసరిన సంఘటన కారణంగా, ఏడెన్ ఫెడరేషన్అంతట అత్యవసరపరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించబడింది.

చేతిబాంబుప్రయోగించబడడందురదృష్టకరమైన సంఘటన అని ఏడెన్ ప్రధానమంత్రి జీన్అబ్దో బహమాన్ పేర్కొన్నారు. ఆయన ప్రస్తుతం బీరూట్‌లో వున్నారు. ఏడెన్‌కు సంబంధించి రాజ్యాంగ సంప్రతింపులుజరపడానికి ఆయన వేడే లండన్ చేరవలసి వున్నది కాని, ఆయన ప్రయాణం రెండు మూడు రోజులు వాయిదాపడింది.

నిన్న ఏడెన్ విమానాశ్రయంవద్ద జరిగిన చేతిబాంబు ప్రయోగం గురించి కొన్ని వివరాలు తెలియవచ్చాయి. ప్రధానమైన సంభాషణలు కొనసాగించడానికై అరబ్ మంత్రులు, బ్రిటిష్ ఉన్నతాధికారులు విమానాశ్రయంవద్ద విమానంలోనికి ప్రవేశించగానే, చేతిబాంబు విసరబడింది. తత్ఫలితంగా 35 గురు గాయపడ్డారు. ఏడెన్, దక్షిణ అరేబియన్ ఫెడరేషన్‌కు బ్రిటిష్ హైకమిషనర్‌సర్ కెన్నెడీ ట్రెవాస్కిస్‌గాయపడ్డారు.

ఈ సంఘటనవల్ల ఒకవ్యక్తి మరణించారని, 39 గురు గాయపడ్డారని లండన్‌లోని కలోనియల్ కార్యాలయం ప్రకటించింది.

బాంబు ప్రేలుడువల్ల ఒక భారతీయ స్త్రీ కంటికి గాయం తగిలినదని ఒక విలేఖరి తెలియచేశారు. ఆమె తనభర్తతో బిడ్డతో లండన్ వెడుతూవుండగా ఈ సంఘటన జరిగింది. పన్నెండు సంవత్సరాల భారతీయబాలునికి కాలు గాయపడినట్లు కూడా ఆయన తెలియచేశారు.

చేతిమీద స్వల్పమైన గాయం తగులగా సర్ కెన్నెడీ ప్రభుత్వ హాస్పటల్‌లో చేర్చబడ్డారు.

ఏడెన్‌సమాచారమంత్రిసుల్తాన్ అహమ్మద్ బిన్ అబ్దుల్లాకు పొట్టపై పాదాలపై గాయాలు తగిలాయి. బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ సంస్థ విలేఖరికి తొడపై గాయంతగిలింది. ప్రథమ చికిత్సానంతరంఆయన్ని ఆస్పత్రినుంచి విడుదల చేశారు.

అరబ్ మంత్రులు, బ్రిటిష్ ఉద్యోగులు విమానంలోనికి ప్రవేశించుతూ వుండగా, ప్రేక్షకుల బాల్కనీనుంచి ఈ నాటుబాంబు ప్రయోగింపబడింది. నాటుబాంబు భూమికి తగిలి ప్రేలింది.

ఏడెన్ స్వపరిపాలన అచ్చటి బ్రిటిష్ స్థావరాల భవిష్యత్, ఆర్థిక సహాయం మున్నగు సమస్యల గురించి బ్రిటిష్ ప్రభుత్వంతోచర్చలుజరపడానికి అరబ్ మంత్రులు లండన్‌కు వెడుతున్నసమయంలో ఈ దుస్సంఘటన జరిగింది.

లార్డ్ కారింగ్టన్ ప్రకటన

లండన్, డిసెంబరు 11:— ఏడెన్ విమానాశ్రయంవద్ద జరిగిన విధ్వంసకర ప్రయత్నం పట్ల నిన్న ప్రభువులసభలో లార్డ్ కారింగ్టన్ తమ క్రోధాన్ని వ్యక్తంచేశారు.

బ్రిటిష్ హైకమిషనర్ సర్ కెన్నెడీ ట్రెవాస్కిన్ కొంతమంది మంత్రులతో లండన్‌కు బయలుదేరబోతున్న సమయంలోఈ సంఘటన జరిగినదని, ఒకరు మరణించారని, బ్రిటిష్ హైకమిషనర్, ఇద్దరు బ్రిటిష్ ఉద్యోగులతో పాటు 39 గురు గాయపడ్డారని ఆయన ప్రకటించారు.

బ్రిటిష్ ఏజంటు అసిస్టెంటు హైకమిషనర్ అయిన జార్జి హెండర్సన్, సమాచారశాఖ మంత్రి డొనాల్డ్ ఫోస్టర్‌లు కూడా గాయపడ్డారని, ప్రజానమూహంలో ఒకవ్యక్తికి దెబ్బ తగిలిందని ఆయన ప్రకటించారు.

ఎమెన్ రాయలిస్టు విదేశాంగమంత్రి అహమ్మద్ అలీమికి మొహంమీద గాయం తగిలినదని ఆయన ఎమెన్‌లో రెండువారాలున్నపిమ్మట కుటుంబంతో లండన్ వస్తున్నారని ఆయన తెలియచేశారు.

(3వ కాలం తరువాయి)

గ్రామాధికారులవంశ పారంపర్యహక్కు తొలగించవలసిందని సుప్రీంకోర్టు చేసిన నిర్ణయం దృష్ట్యా గ్రామాధికారులచట్టంసవరించబడిందా అని శ్రీ సి. హెచ్. సుబ్బారావు చౌదరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంలో గ్రామాధికారుల విషయంలో ఉన్నితన్ కమిటీ అందజేసిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియ జేశారు.

వంశ పారంపర్య పద్ధతి ప్రకారం ఉద్యోగాలివ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థకు దోహదకారి కాదని దేశంలో రాజులు, జమీందారులుమున్నగు వారి వంశ పారంపర్య హక్కులన్నీ రద్దు చేయబడినప్పుడు గ్రామాధికారులకు ఇంకా ఇట్టి హక్కును అట్టే పెట్టడం వలన ప్రయోజనం లేదని ఆయన వివరించారు.

శ్రీ యస్. రామకృష్ణయ్యకు సమాధానమిస్తూ ప్లానింగు మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, గ్రామ సేవకులుగా పనిచేస్తున్న పట్టభద్రులగు సివమాస్టర్లకు, ఉపాధ్యాయులకు మాదిరిగానే ప్రారంభం నుంచే ఇంకా హెచ్చు జీతం ఇచ్చే విషయం ప్రభుత్వం యోచిస్తున్నదని వెల్లడించారు.

సరిహద్దులో పాకిస్తానీల సరికొత్త అతిక్రమణ

జయంటియా కొండలవద్ద కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 11:— తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళాలు మొన్న సోమవారంనాడు యునైటెడ్‌ఖాసీ, జయంటియా కొండలప్రాంతంలోని లోబాచెర్రా తేయాకుతోటలలోనికి దౌర్జన్యంగా ప్రవేశించి కాల్పులు జరిపినట్లు నిన్నరాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

కాల్పులు నిన్నకూడా కొనసాగినట్లు ఇక్కడికి చేరిన అధికారవార్తలు తెలుపుతున్నాయి.

అస్సాం సరిహద్దులోని భారత రక్షణదళాలు పాకిస్తానీయులను నిలువరించి ఆత్మరక్షణార్థం ఎదురుకాల్పులు జరిపినట్లు ఈ వార్తలు తెలుపుతున్నవి. భారతీయుల వైపున ఇంతవరకు ఎవరికీ గాయాలు తగిలినట్లు వార్తలు లేవు. భారత సరిహద్దు రక్షణదళాలు తమ తమ స్థానాలలో నిలదొక్కుకుని ఉన్నాయి.

నిన్నరాత్రి ఇక్కడికి చేరిన తాజావార్తలను బట్టి తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళాలకు చెందిన ఒక బృందం భారత సరిహద్దు రక్షణదళాలపై అకస్మాత్తుగా తిరిగి నిన్నటిదినం మరొకసారి వెనుకపాటుగా దాడిజరిపినట్లు తెలుస్తున్నది.

అస్సాం మంత్రివర్గం నిన్న సమావేశమై లోబాచెర్రాప్రాంతంలో పాకిస్తానీయులు కొత్తగా జరిపిన ఈ కవ్వింపు చర్యలను గురించి చర్చించినట్టు భావించబడుతున్నది.

కాల్పులు జరిగిన ప్రాంతంలో సరిహద్దురేఖ లోబాచెర్రా తేయాకుతోటలగుండా వేయబడిందని, ఈ ప్రాంతంలో ఎక్కువభాగం భారత భూభాగంలోనే చేరిఉన్నదని, సరిహద్దుస్తంభాల ద్వారా ఏర్పాటుచేయబడిన ఈ రేఖను ఉభయ దేశాలు ఆమోదించినవని తెలుస్తున్నది.

"స్వర్ణకారుల కష్టాలు తొలగించాలి"

అసెంబ్లీ స్పీకరుకు విజ్ఞాపన పత్రం సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 11:— జంట నగరాలలో వందలాది స్వర్ణకారులు నిన్న పెద్ద పూరేగింపుతో రాష్ట్రఅసెంబ్లీవైపుకివెళ్ళారు అయితే పూరేగింపు నిషేధ ఉత్తర్వుల దృష్ట్యా బషీర్‌బాగ్‌సమీపంలో పోలీసులు ఈపూరేగింపును అపుదలచేశారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వు అమలు ఫలితంగా స్వర్ణకారులకు వాటిల్లిన కష్టాలను వివరిస్తూ ముగ్గురు శాసన సభ్యులు స్పీకరుకు ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు. విజ్ఞాపన పత్రం ప్రతులను కార్మికమంత్రికి, పరిశ్రమల మంత్రికి, కొంతమంది శాసనసభ్యులకు స్వర్ణకార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ గోవిందాచారి, తదితరులు అందచేశారు.

ప్రభుత్వం స్వర్ణకారులకు పారిశ్రామిక కేంద్రాలను నెలకొల్పాలనీ, పాఠశాలలకు వెడుతున్న స్వర్ణకారుల పిల్లలకు విద్యార్థివేతనాలు మంజూరుచేయాలనీ, పాత్యపుస్తకాలను ఉచితంగా వారికిసరఫరాచేయాలనీ విజ్ఞాపనపత్రంలో అర్థించారు.

స్వర్ణకారుల పునరావాస వ్యవహారాలు చూసే కమిటీని ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ గోవిందాచారి నిన్న అభ్యర్థించారు.

(6 వ కాలం తరువాయి)

కలెక్టరు శిక్షలను తగ్గించడం కూడ జరిగిందన్నారు.

ఇటువంటిదే మరొక తీర్మానంపై ప్రసంగిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి కర్నూలు, కడప జిల్లాలలో కె. సి. కాలువ క్రింద 24000 ఎకరాలలో తొలి పంటకు నీరు సప్లయి చేసేందుకు ప్రభుత్వంఅనుమతించినట్లున్నారు. అంతేకాక కె. సి. కాలువక్రింద 18163 ఎకరాలలో రెండవ పంటకుకూడా నీటిసరఫరా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి ప్రకటించారు.

రెండవపంటకు ఈ కాలువక్రింద నీరు సప్లయి చేయడానికిగాను త్రివర్షపథకం ఒకటి ఆలోచనలో కలదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. దీని ప్రకారం తొలి ఏడు 31238, రెండవ ఏడు 32235, మూడవ ఏడు 30793 ఎకరాలకు నీరు సప్లయి కాగలదని మంత్రి వెల్లడించారు.

రెండవ కాల్ అటెన్షన్ తీర్మానాన్ని కూడా శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ప్రతిపాదించారు.

ప్రతిష్ఠమైన ప్రజాస్వామిక దేశంగా జాంజిబార్ నిర్మాణం

స్వాతంత్ర్యోత్సవ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మహమ్మద్ షాంటే ప్రకటన

జాంజిబార్, డిసెంబరు 10:—

జాంజిబార్‌ను శక్తివంతమైన, సౌభాగ్యవంతమైన ప్రజాస్వామిక దేశంగా ప్రభవిల్లజేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేయగలమని జాంజిబార్ ప్రధాని శ్రీ మహమ్మద్ షామ్‌టే నిన్న ఇక్కడ శపథం గైకొన్నారు.

జాంజిబార్ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయబడిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ షామ్‌టే ఈ ప్రకటన చేశారు.

స్వాతంత్ర్యదినోత్సవాలను వర్ణిస్తూ ''చిరకాలంగా తాను కంటున్న కలలు ఇన్నాళ్లకు ఫలించినవని, తన జీవితంలో ఇది అత్యంత గర్వకారణమైన సంఘటన'' అని శ్రీ షామ్‌టే అన్నారు.

''ప్రజలలోఉన్న అసంతృప్తిని, అంతర్విభేదాలను తొలగించే విషయంలో శక్తివంచనలేకుండా కృషిచేయడానికి మేము దీక్షవహించాము'' అని అన్నారు ఆయన.

''జాంజిబార్ ఎంత చిన్నదేశమైనప్పటికీ, దాని కంఠధ్వని అందరికీ వినపడకపోయినప్పటికీ ప్రపంచ శ్రేయస్సుకోసం, ప్రత్యేకించి తూర్పు మధ్య ఆఫ్రికాలలోని కోట్లాది మిత్రుల సంక్షేమంకోసం యథాశక్తి తన పలుకుబడిని వినియోగించడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తుంది'' అని అన్నారు ఆయన.

కామన్వెల్త్‌లోని మిత్రదేశాల సహకారంతో జాంజిబార్ ప్రజలు తమదేశాన్ని ఎదుర్కొనే క్లిష్టమైన సమస్యలన్నిటినీ పరిష్కరించుకొనగలరని శ్రీ షామ్‌టే అన్నారు.

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ప్రతినిధిగా ఎడింబరో ప్రభువు ఈ స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొంటున్నారు. జాంజిబార్ అధినేత,సుల్తాన్, సయ్యిద్ జమ్‌షిద్ అబ్దుల్లా తమ ప్రసంగంలో ఎడింబరో ప్రభువును ఉద్దేశించి ఇలా అన్నారు: ''బ్రిటిష్ ప్రజలకు, మా ప్రజలకు మధ్య గల సన్నిహిత సంబంధాలను ఎన్నటికీ మరువజాలమని మీకు హామీ ఇస్తున్నాము.''

జాంజిబార్‌కు రష్యా పరిగణన

మాస్కో, డిసెంబర్ 10:— స్వతంత్ర జాంజిబార్‌ను గుర్తిస్తూ, ఆ దేశంతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి సోవియెట్ యూనియన్ సంసిద్ధత ప్రకటించినట్టు 'టాస్' వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

జాంజిబార్ అవతరణ సందర్భంగా ప్రధాని మహమ్మద్ షామ్‌టేకు తన అభినందనలు తెలియజేస్తూ సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ పంపిన సందేశంలో ఈ విషయం తెలియజేయబడింది. సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ బ్రెజ్నేవ్ కూడా జాంజిబార్ సుల్తాన్ శ్రీ సయ్యిద్ జమ్‌షిద్ అబ్దుల్లాకు ఒక సందేశం పంపారు.

కీన్యాటా కు ప్రధాని నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:— డిసెంబర్ 10, 12 తేదీలలో జరుగనున్న జాంజిబార్, కీన్యా స్వాతంత్ర్యదినోత్సవాలలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొంటున్న శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కీన్యా ప్రధాని శ్రీ జోమో కీన్యాటాను కలిసికొని ప్రధాని నెహ్రూనుంచి తీసుకువచ్చిన ఒక లేఖను ఆయనకు అందజేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ కీన్యాటాకు శ్రీమతి ఇందిరాగాంధి ఒక కాశ్మీర్ తివాచీని కూడా బహూకరించారు.

బహుమానాన్ని అందజేస్తూ ''కీన్యాకుస్వాతంత్ర్యం లభిస్తున్న ఈ శుభసమయంలో భారత ప్రజల తరఫున ఈ కానుకను మీకు సమర్పిస్తున్నాను'' అని అన్నారు శ్రీమతి ఇందిరాగాంధి.

బహుమానాన్ని శ్రీ కీన్యాటా ఎంతో మెచ్చుకొన్నారు. భారతప్రజలనుంచి ఇటువంటి అమూల్యమైన కానుకనుస్వీకరించడం తనకెంతో ఆనందదాయకంగా ఉన్నదని ఆయన అన్నారు.

1961 తర్వాత, కీన్యా స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి నైరోబీకి వచ్చినందుకు హర్షం ప్రకటిస్తూ ఉభయదేశాల మధ్య చిరకాలంగా వర్ధిల్లుతూ వచ్చిన స్నేహసంబంధాలు మరింత దృఢతరం కావడానికి ఆమె పర్యటన ఎంతైనా తోడ్పడగలదని శ్రీ కీన్యాటా అన్నారు. విదేశవ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా శ్రీమతి ఇందిరాగాంధీవెంట ఉన్నారు.

అరబ్ రిపబ్లిక్‌లో చౌ ఎన్-లై పర్యటన

నాసర్‌తో చర్చలకే చైనీస్ ప్రధాని తమ కాలం వినియోగించగలరట

కయిరో, డిసెంబరు 10:— చైనీస్ ప్రధాని చౌఎన్—లై ఈ వారం చివరలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ లో వారంరోజులపాటు పర్యటన జరుపనున్న సందర్భంగా ఈ కాలాన్ని పూర్తిగా ప్రెసిడెంట్ నాసర్‌తో సంభాషణలు జరుపడానికే తాము వినియోగించనున్నట్లు ఆయన వ్యక్తపరిచారని ఇక్కడ అధికారవర్గాలవారు తెలియజేశారు.

దేశంలో పర్యటించడానికై తాము అంతగ కాలాన్ని వినియోగించదలచ లేదనీ, ప్రెసిడెంట్ నాసర్‌తో సంభాషణలు జరుపడంలోనే కాలం వెళ్ళబుచ్చాలని తాము అభిలషిస్తున్నామనీ, శ్రీ చౌఎన్ లై సూచించారు.

దీనినిబట్టి యిక్కడి రాజకీయ పరిశీలకులు ఒక విషయాన్ని విశ్వసిస్తున్నారు. చైనా —భారత సరిహద్దు వివాదంతో సహా వివిధ అంతర్జాతీయ సమస్యలపై చైనీస్ వైఖరిని గురించి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులకు నచ్చచెప్పి, వారిలో సదభిప్రాయం కలిగేటట్లు చేయుడానికై శ్రీ చౌ—ఎన్‌లై ఇంత గట్టిగా కృషిచేస్తున్నారన్నదే ఆ విశ్వాసం

రాష్ట్రంలో చిన్న ఇనాముల రద్దు

అసెంబ్లీలో రెవిన్యూమంత్రి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 10:— రాష్ట్రంలో ఇంతవరకు 1037532 చిన్న ఇనాములు రద్దయి రైత్వారీ భూములుగా మార్చడం జరిగిందని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అసెంబ్లీలో నేడు ప్రకటించారు. శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెస్) ప్రశ్నకు సమాధానమిస్తూ 1963—64 లో 726 మందికి వృద్ధాప్యపు పెన్షన్‌క్రింద 255000 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. హైదరాబాదు జిల్లాకు ఈ పథకం క్రింద ఎక్కువ మొత్తం కేటాయించబడిందని అన్నారు.

శ్రీ పి. ఆంథోనిరెడ్డి (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానమిస్తూ 1963 మార్చి పరీక్షలలో ఎక్కువమంది ఉత్తీర్ణులయిన విద్యార్థులుగల సెకండరీ, హయ్యర్ సెకండరీ పాఠశాలల పేర్లను మంత్రి శ్రీ పి.వి.జి. రాజు నేడు ప్రకటించారు.మంత్రి ప్రకటించినపాఠశాలలపేర్లివి.

సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాల, గుంటూరు. (84 శాతం) యస్. కె. డి. పి. హయ్యర్ సెకండరీ స్కూలు కపుతరం. (71 శాతం) జిల్లాపరిషత్ మల్టీపర్పస్ స్కూలు చిత్తూరు. (73 శాతం). ఆర్. కె. హయ్యర్ సెకండరీ స్కూలు. ఆలూరు గాంధి మెమోరియల్ మల్టీపర్పస్ హైస్కూలు నందికొట్కూరు (66 శాతం) జిల్లాపరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలు పెనుగొండ.

నృపతుంగ హయ్యర్ సెకండరీ స్కూలు, హైదరాబాదు (100 శాతం). రూరల్ మెథడిస్టు స్కూలు జహీరాబాదు. (100 శాతం) కీస్ బాలికల హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూలు సికిందరాబాదు. (99 శాతం) ఫతిమా బాలికల హయ్యర్ సెకండరీ స్కూలు. ఖాజీపేట (97) యమ్.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూలు అబ్బవేణిగుంటపాలెం (100 శాతం) జిల్లా పరిషత్ హైస్కూలు. సంగం జాగర్లమూడి (10 శాతం) సెయింట్ జోసెఫ్, హైస్కూలు. రెంటచింతల (100 శాతం) వై. యస్. ఓ. హైస్కూలు, కారంచేడు (100 శాతం) జిల్లా పరిషత్ హైస్కూలు ఎల్లాయపాలెం (90 శాతం). జిల్లాపరిషత్ హైస్కూలు రేణిగుంట (86 శాతం).

ఇవికాక మరికొన్ని హైస్కూళ్ల పేర్లను మంత్రి తెలియజేశారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలకు సహాయం

వ్యవసాయోత్పత్తులను పెంచడానికై మైనర్ ఇరిగేషన్ పథకాలను అమలు జరపడానికి కేంద్రం అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేస్తున్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

62—63 లో 67.50 లక్షల రూపాయలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 160 లక్షల రూపాయలు మైనర్ ఇరిగేషన్ పథకాల నిమిత్తం కేంద్రంనుండి అదనంగా సహాయం అందినదని ఇరిగేషన్ మంత్రి వివరించారు.

శ్రీ సర్వేశ్వరరావు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1961—62 లో విద్యుచ్ఛక్తి బోర్డు నుండి 79859020రూపాయల ఆదాయం లభించిందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో 20 డీలక్సు బస్సులు వున్నవని ఆంధ్రప్రాంతంలో తొమ్మిది, తెలంగాణా ఎనిమిది, మిగిలినవి వర్కుషాపులో మరమ్మత్తులో కలవని రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి తెలియజేశారు.

బస్సు డిపోలలో 30 వరకు రోడ్డు రవాణా కార్పొరేషన్ స్వంత భవనాలలోనే కలవని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. పిచ్చయ్యకు సమాధానంగా మంత్రి వివరించారు.

బిల్లులను ప్రవేశపెట్టడంలో ఇకముందు ఉభయశాసనసభలకు సమాన ప్రతిపత్తి

శాసనమండలిలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 10:— ఇకముందు బిల్లులను ప్రవేశపెట్టేటప్పుడు ఒకబిల్లు శాసనసభలోను, ఒక బిల్లు శాసనమండలిలోను ప్రవేశపెట్టడం జరుగగలవని, ఆవిధంగా ఉభయ శాసనసభలకు సమాన ప్రతిపత్తి యివ్వబడగలదని, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలిలో సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల బిల్లు తొలి పఠనానికి సమాధానమిస్తూ, మంత్రి పై విధంగా జరగాలని శ్రీ జి. బ్రహ్మయ్యతోసహా సభలో అన్నివర్గాలవారుకోరడాన్నిగురించిప్రస్తావించారు.

ప్రభుత్వం కనుక, కొన్ని బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టి, అంతట సవరణలతో దానిని శాసనమండలికి పంపడం శాసనసభ హోదాను కించపరచడమే కాగలదని సభ్యులు వ్యక్తపరిచారు.

ఇప్పుడు మామూలుగా బిల్లులన్నీ మొదట శాసనసభలో ప్రవేశపెట్టడం, అటు పిమ్మట కౌన్సిల్‌లో ప్రవేశపెట్టడం జరుగుతున్నది. దీనివలన ప్రజల దృష్టిలో కౌన్సిల్‌కు ప్రాధాన్యత సన్నగిల్లే అవకాశం కలదని సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఆర్థికమంత్రి సమాధానమిస్తూ, ఈ కొత్త ప్రతిపాదనను ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నామని, అయితే ఇటీవల ప్రవేశపెట్టిన పంచాయతీ, సహకార సంస్థల బిల్లులు రెండూ ప్రాంతీయ సంఘాల సూచనలతో తిరిగి అందినవాటిని మొదట అసెంబ్లీలోనేపరిశీలించవలసిఉన్నదనివివరించారు.

'సర్దార్ పణిక్కర్ నాకు గురుతుల్యుడు'

ఉపరాష్ట్రపతి జోహార్లు

న్యూఢిల్లీ, డిసెంబరు10:—'సర్దార్ కె. యం. పణిక్కర్ కన్ను మూశారనే వార్త విని నేను నిర్విణ్ణుడనైనాను. ఆయనను నేను చిరకాలంగా ఎరుగుదును. నేను కాలేజి విద్యార్థిగా వుండగా ఆయన నాకు ఆచార్యుడు. అప్పుడు ఆయన పాద సన్నిధిని ఆసీనుడనై నేను మహత్తరమైన విషయాలు అనేకం నేర్చుకొనే సదవకాశం కలిగింది. దేశం ఒక గొప్ప విద్యావేత్తను, అతిసమర్థుడైన పాలకశిఖామణిని కోల్పోయింది. నేను గౌరవ నీయుడు, పితృ సముడు అయిన పెద్ద లోకరిని పోగొట్టుకున్నాను. ఆయన ఆత్మ అఖండశాంతినందుగాక' అని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్ సర్దార్ పణిక్కర్‌కు జోహార్లు అర్పించారు.

కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా బాష్పాంజలి

'సర్దార్ పణిక్కర్ ఆక్స్‌ఫర్డ్‌లోఅత్యుత్తమ విద్యార్థి. జీవితాన్ని గడిపి గణనీయంగా దౌత్య బాధ్యతలను నిర్వహించారు. సమ్యక్చారిత్రికసరి జ్ఞానం, దృక్పథం కలిగిన ఆయన ఆసియాపై పాశ్చాత్యుల ప్రభావాన్ని గూర్చి వ్రాసినదిచూస్తే ఎంతటి గొప్ప చరిత్ర కారుడో తెలుస్తుంది.

సారస్వత విద్యా ప్రపంచానికి శ్రీ పణిక్కర్ మరణం గొప్ప లోటు అని కేంద్ర విద్యామంత్రి శ్రీ మహమ్మదాలీకరీం చాగ్లా తమ సంతాపం ప్రకటించారు.

హుమయూన్ కబీర్ సానుభూతి

'విస్తృత పాండితీ ప్రకర్షత స్వతంత్రదృక్పథం కలిగి స్వర్గీయ సర్దార్ పణిక్కర్ భారతీయ చరిత్రలో మూరు మూల సత్యాలను వెలికితీసిన మహనీయుడు. ప్రాక్పశ్చిమ సంబంధబాంధవ్యాలపై ఆయన జరిపిన పరిశోధన మరపురానిది. భారతీయ విజ్ఞాన ప్రపంచం ఒక మహనీయుని కోల్పోయింది' అని కేంద్ర మంత్రి ప్రొఫెసర్ హుమయూన్‌కబీర్‌తమ ఆవేదన వెల్లడించారు.

పాకిస్తాన్‌తో చర్చలకు ఇండియా సూచన

రాజ్యసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

(ఆంధ్రప్రభవిలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 10:— కరాచీలోనిభారత హైకమీషనర్ పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శిని నాలుగవ తేదీన కలుసుకొనిఉభయదేశాల సరిహద్దులను దాటి అక్రమంగా ప్రవేశిస్తున్న వారిని గురించి సంప్రదింపులు ప్రారంభించడానికి గల అవకాశాలు గురించి చర్చించారు. రాజ్యసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కాశ్మీర్, తదితర సమస్యలపై మంత్రుల స్థాయిలో చర్చలు అవసరమని నవంబరులో ఇండియా సూచించినట్లు విదేశ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలియజేశారు.

ప్రారంభంలో ఇండియా ప్రతిపాదనను ప్రతిఘటించినప్పటికీ కలకత్తా సమావేశంలో పాకిస్తాన్ ఈ సూచనను ఆమోదించిందని, తరువాత కాశ్మీర్ తప్ప మరే సమస్యపైనా చర్చలకు తమకు ఆశక్తి లేదని, పాకిస్తాన్ ప్రభుత్వం తెలియపరచిందని శ్రీమతిలక్ష్మీమీనన్ అన్నారు.

సరిహద్దులనుదాటి అక్రమంగా భారతదేశంలో ప్రవేశిస్తున్న పాకిస్తానీల గురించి సభ్యులు అడిగిన పార్లమెంటరీప్రశ్నలకు సమాధానమిస్తూ యిటీవల అక్రమ ప్రవేశాలను చాలవరకు అరికట్టడం జరిగిందని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

టర్కీలో క్రొత్తమంత్రివర్గం ఏర్పాటు

అంకారా, డిసెంబరు 10:— ప్రతిపక్షమైన జస్టిస్‌పార్టీ నాయకుడు శ్రీ రగిప్ గుముస్పలాను శ్రీ ఇస్మెట్ ప్రభుత్వం స్థానే క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రెసిడెంట్ సెమాల్ గుర్సెల్ నేడు ఆహ్వానించారు.

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశం

శ్రీ జి. రామలింగరాజు ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 11:— డిసెంబరు 9 వ తేదీన జరిగిన శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేట్ సంస్థకు అప్పగించడాన్ని సమర్థిస్తూ, శ్రీ జి. రామలింగరాజు ప్రసంగించినట్లు ప్రచురించబడింది. ఈ సందర్భంలో శ్రీ రామలింగ రాజుగారు ఈ సవరణ అందజేస్తున్నారు.

ప్రభుత్వరంగంలోనే రాజమండ్రిపేపరుమిల్లు వుండాలని, తాను బలపరిచాననీ, కాంగ్రెస్‌పార్టీ ఆశయ మిదేనని తాను చెప్పాననీ, శ్రీ రామలింగ రాజు గారు తెలియజేశారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, డిసెంబరు 12:—

నేటి ఓపెనింగ్	33.47
నిన్నటి క్లోజింగ్	33.47

మునిసిపాలిటీల బిల్లును సెలక్టుకమిటీకి నివేదించుటకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబరు 11:—

రాష్ట్ర మునిసిపాలిటీల బిల్లును జాయింట్ సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపడానికి నేడు నిర్ణయించారు.

బిలుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలను సంక్రమించునట్లు చేయడం బిల్లు లక్ష్యంకాదని వాస్తవానికి 'అధికారంవికేంద్రీకరణ' దీని లక్ష్యమని మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య స్పష్టంచేశారు.

ఆస్తిపన్నును ఇళ్ళ యొక్క అద్దె రాబడి అనుసరించడం కష్టమని, అందుచేత ఆస్తి పన్నును ఇళ్ల ఖరీదునుఅనుసరించి నిర్ణయించాలని బిల్లులో పొందుపరచ బడిందని మంత్రి వివరించారు. బిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపనున్నందునదీనినిగురించివివరించదలచుకోలేదనిఅన్నారు.

ప్రజాభిప్రాయానికి బిల్లును నివేదించాలని శ్రీ టి. సీతారామయ్య ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది.

తరువాత జాయింట్ సెలక్టు కమిటీకి బిల్లును పంపాలని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీనుంచి ఈ క్రింది సభ్యులను జాయింట్ సెలక్టు కమిటీకి ఎన్నుకొన్నారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, న్యాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, వీరు కాక ఈ క్రింది శాసన సభ్యులను ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఎ. వి. భానోజీరావు, పి. వీరభద్రరావు, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు, చేబ్రోలు హనుమయ్య, యస్. వెంకటరావు, కె. రంగదాసు, ఆనెం సంజీవరెడ్డి, జి. సంజీవరెడ్డి, బి. రామదేవ్, ఇ. అయ్యపురెడ్డి, కె. శాంతయ్య, నాగనాధరావు, టి. బాలకృష్ణయ్య, ప్రసాదరావు, తెన్నేటి విశ్వనాథం, ఎ. సర్వేశ్వరరావు, టి. పోతరాజు, కె. నాగయ్య, వి.కె. ఆదినారాయణరెడ్డి, పి. శేషయ్య, వై. మునిరెడ్డి, సి. డి. నాయుడు.

శాసనమండలినుండి ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకుంటారు.

తెలంగాణా కౌలుదారీ బిల్లుకు సవరణలు

హైదరాబాద్,డిసెంబరు 11:—తెలంగాణా భూమిశిస్తు సవరణబిల్లు, ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ (తెలంగాణా) సవరణబిల్లుకు తెలంగాణా ప్రాంతీయ సంఘం కొన్ని సవరణలను ప్రతిపాదించింది. ఈ బిల్లులకు సంబంధించిన నివేదికలను అసెంబ్లీకి నిన్న సమర్పించడం జరిగింది.

గ్రాఫ్టింగ్ బిల్లుకు శ్రీ సలాఉద్దీన్ ఒవ్వాసీ తన 'అసమ్మతి'ని తెలియజేశారు. కౌలుదారీ, వ్యవసాయ భూములచట్టంలో ట్రాన్సఫర్లు మొదలైనవాటికి ఇచ్చిన కాలవ్యవధి ఒక సంవత్సరం చాలదని ఈ కమిటీ అభిప్రాయపడింది. అలాగే తహసిల్దార్‌కు గల విచారణాధికారాలకు సంబంధించిన క్లాజును తగువిధంగా సవరించాలని కూడా కమిటీ అభిప్రాయపడింది.

ఈ నివేదికకు 15 మంది సభ్యులు నాలుగు డిసెంట్ నోట్సును సమర్పించారు.

భూమిశిస్తుబిల్లుకు సంబంధించినవిషయంలో షిక్మీదార్ భూమిశిస్తు బకాయిలకు చెల్లించే ధర వసూలు నిర్ణయం న్యాయంగా విధించడానికిఅవకాశం కలుగజేయాలనీ, షిక్మీదార్ సర్టిఫికేట్ రద్దుచేసేవిధంగాగాక హైదరాబాద్ కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టంలోని 38—ఇ సెక్షన్‌లో పొందుపరిచినవిధంగా వుండాలనీ ఈ కమిటీ అభిప్రాయపడింది.

శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వతంత్ర పార్టీ) ఒక డిసెంట్ నోట్‌ను పెడుతూ తాను సవరణలను ప్రతిపాదించే హక్కును ఉంచుకొంటున్నా నన్నారు.

శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

(1 ఎ పేజీ తరువాయి)

తమ ప్రసంగంలో తరచుగా శ్రీ నెహ్రూ స్వతంత్రపార్టీ ప్రతినిధులయిన శ్రీ మసానీ, ఆచార్య రంగాలను వ్యంగ్యంగా విమర్శించారు.

'ఇప్పటికీ ప్రాథమికమైన విషయమైన ప్లానింగ్ యొక్క అవసరాన్ని గూర్చి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఏది ఏమయినా శ్రీ మసానీ ఉపదేశాలు ఇప్పుడు ఎప్పుడూ కూడా ప్రజలు తండోప తండాలుగా వచ్చి విని హర్షధ్వానాలు చేయరని నేను నమ్ముతున్నాను'.

వ్యవసాయ రంగంలో అక్కడక్కడ కొన్ని లోపాలు కనుపడవచ్చు. అయినా మొత్తంమీద దృష్టిలో పెట్టుకుని చూచినప్పుడు నాకు ఏమాత్రం నిరాశ కలగడంలేదు' అని ప్రధాని అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలకు సభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ కూడా జాగ్రత్తగా పరిశీలించగలవన్నారు.

ప్రధాని మాట్లాడిన వెనువెంటనే మాట్లాడుతూ స్వతంత్రపక్ష నాయకుడు శ్రీ రంగా ప్రణాళికలకు తమ పార్టీ వ్యతిరేకమని చెప్పడం సరికాదన్నారు. రాజ్యాంగం భద్రపరచిన వ్యాపార స్వేచ్ఛా సూత్రానికి కట్టుబడి ప్రణాళికల ద్వారా అన్ని రంగాలలోను ఆర్థికంగా పటిష్టత సాధించాలన్నది తమ పార్టీ కోరుతున్నదని ఆయన చెప్పారు.

ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ 'మంత్రివర్గపు బద్ధకం, పాలనలో అసమర్థత, నిర్వాహ సంస్థల కొరత' వీటివల్ల ప్రణాళికలు ఎన్నటికీ పూర్తికాని స్థితి ఏర్పడే భయం కలుగుతున్న దన్నారు.

సిరి సంపదలు కొద్దిమంది చేతిలోనే కేంద్రీకృతం కావడమేమీ 'అసాధారణం' కాదు అన్న ఆర్థికమంత్రి ప్రకటన బ్లాక్‌మార్కెట్ దార్లకు స్వలాభా పరులకు ప్రోత్సాహకరంగా ఉన్నదని ఇటీవలి ఆర్థిక అనమతులకు యిప్పుడు ఆర్థిక మంత్రి ఆశీర్వచనాలు సైతం లభించినవని శ్రీ నాథ్‌పాయ్ విమర్శించారు.

రేపు ఉదయం ప్లానింగ్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చర్చను ముగిస్తారు.

'సహకార వ్యవసాయ సంఘాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదు'

శాసన మండలిలో ఆర్థికమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 11:—(శాసన మండలిలో నిన్న సహకార సంస్థలద్వారా రుణాల మంజూరు విషయమై ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రసంగం మిగతాభాగం చర్చా సంగ్రహం ఈ క్రింద పొందుపరుస్తున్నాము:)

గ్రామీణ సహకార సంఘాలకు నేరుగా ఎరువులను సప్లయి చేయడం కూడా ఫెడరేషన్ ద్వారా జరుగగలదని యిందువల్ల రైతులకు సకాలంలో ఎరువులు అందగలవని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

సహకారోద్యమానికి చాలినంతవ్యాప్తి,ప్రచారం కలిగించాలన్న సభ్యుల వాదంతో ఏకీభవిస్తూ 49 శాతం గ్రామీణ కుటుంబాలను సహకారోద్యమం క్రిందికి తేవడం జరిగిందని మంత్రి వివరించారు. మిగతా కుటుంబాలను కూడా దీని క్రిందికి తేవడానికి కృషి జరుగుతున్న దన్నారు. సభ్యులకు సహకార రంగంనిర్బంధంచేయాలన్నారు.

సహకార వ్యవసాయ సంఘాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న ప్రతిపక్ష విమర్శలనుఆర్థిక మంత్రి త్రోసిపుచ్చి వాటి ప్రగతికి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. బ్లాకులలో1250 ఎకరాలవరకు వుండే ప్రభుత్వ బంజర్లనుసమష్టి వ్యవసాయ సంఘాలకు పంచడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు.

నేతా సహకార నూలు మిల్లుల నిర్వహణ భారం శ్రీ భగవాన్‌దాస్ ఐ. ఎ. ఎస్. స్వీకరించిన పై నష్టాలు పోయి లాభాలు సమకూరుతున్నందుకు మంత్రి హర్షం ప్రకటించారు.

అంతకు ముందు బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, శ్రీ ఎన్. రామచంద్రయ్య సహకార సంస్థల రిజిస్ట్రారుకు విపరీతాధికారాలు యివ్వడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇన్ని అధికారాలు రిజిస్ట్రారుకు కట్టబెట్టడం భయంకరంగాఉన్నదన్నారు. సహకార వ్యవసాయ సంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీమతి భారతీదేవిరంగా (స్వతంత్ర), రిజిస్ట్రారుకు విపరీతంగా అధికారాలు కట్టబెట్టడం తోసహా బిల్లులో అనేక లోపాలు కలవని విమర్శించారు. ఏడు శాతం ఏంతున సహకార సంస్థలద్వారా యిచ్చే రుణానికి వడ్డీరేటు నిర్ణయించడం చాల ఎక్కువ అన్నారు.

శ్రీ ఎం.ఆనందం (కాం),బిల్లును బలపరుస్తూ వ్యాపారస్తులు, ఆడిటర్లు, ఎక్కువగా సహకార సంఘాలలో పాల్గొనేటట్లు చూడా లన్నారు.

శ్రీ ఎన్. సోమయాజులు (నేషనల్ డెమొక్రాట్) విశాఖపట్నం ఉప్పు సహకారసంఘం పనిని గూర్చి విచారించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రారుకు విపరీతాధికారాలివ్వడాన్ని ఆయన విమర్శించారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (కాం), బిల్లును బలపరిచారు. రిజిస్ట్రారు కిచ్చిన అధికారాలు విపరీతమని భావించరాదని, సహకారోద్యమాన్ని క్రమగతం చేయడానికి ఆయనకు ఆ మాత్రం అధికారాలు యివ్వడం సబబేనని అన్నారు. సహకార సంఘాలద్వారా యిచ్చే రుణాలకు వడ్డీరేటు తగ్గించాలంటే భూమి తనఖా బ్యాంకులద్వారా యివ్వడం బాగుంటుందని శ్రీ బ్రహ్మయ్య సూచించారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి కూడా రిజిస్ట్రారుకు యిచ్చిన విపరీతాధికారాలు తగవన్నారు.

శ్రీ డి. రమాకాంతరావు రిజిస్ట్రారు కిచ్చిన అధికారాలను సమర్థించారు. శ్రీ సి.హెచ్. పరశురామానాయుడు (స్వతంత్ర) స్వతంత్ర ఎన్నికల యంత్రాంగం ఒకదానిని నిర్వహించాలన్నారు.

శ్రీ సి.హెచ్. శంకరరావు (కాం), బిల్లును సమర్థిస్తూ, గృహనిర్మాణ సహకార సంఘాలను జిల్లాలకు వ్యాపింపచేయా లన్నారు.

శ్రీ టి. ఎస్. రామారావు (నేషనల్ డెమొక్రాట్) రిజిస్ట్రారుకు బిల్లువల్ల సంక్రమించే అధికారాలను విమర్శించారు.

శ్రీ ఐ. సదాశివన్ (కమ్యూ) సహకార సంఘాలలో కల నిర్వహణలోపం, అవినీతిని తీవ్రంగా విమర్శించారు.

ఓరియంటల్ పాఠశాలల గ్రాంట్లు

వెంటనే ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసినట్లు శాసనమండలిలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిశంబరు 11:— ఓరియంటల్ సెకండరీ పాఠశాలల గ్రాంట్లను (బడ్జెట్ నిబంధనలకు లోబడి) ఆ పాఠశాలల మేనేజిమెంట్లకు వెంటనే ఇవ్వమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినదని నేడు శాసనమండలిలో విద్యామంత్రి ప్రకటించారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ మోషన్‌కు సమాధానం చెపుతూ విద్యామంత్రి ఈ పాఠశాలల ఉపాధ్యాయులకు చాలాకాలంగా జీతాలు ముట్టనందుకు విచారం ప్రకటించారు.

న్యూయార్క్‌లో ఇద్దరు అరెస్టు

ప్రెసిడెంట్ జాన్సన్ రాకసందర్భంలో

న్యూయార్క్, డిసెంబర్ 10:— అమెరికా ప్రెసిడెంటు జాన్సన్ నిన్న ఇక్కడకు వచ్చిన సందర్భంగా, తుపాకులు ధరించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు. ఈ ఇద్దరినీ వేటాడే వ్యక్తులని తెలియవచ్చింది. ప్రెసిడెంటు జాన్సన్‌రాకసందర్భంగా తీసుకొన్న భద్రతా చర్యల దృష్ట్యా పోలీసులు వీరిద్దరిని డిటెయిన్ చేసి ప్రశ్నించారు.

మాజీ న్యూయార్క్ గవర్నర్ అంత్యక్రియలకు హాజరువావడానికినిన్న యిచ్చటకువచ్చిన జాన్సన్‌ను పోలీసులు భద్రతకొరకు ఎవరికీతెలియని వేరొక మార్గంద్వారా అచ్చటకు తీసుకువెళ్లారు.

న్యూయార్క్ విమానాశ్రయానికి రెండు మైళ్లదూరంలో ఒకచోట నిన్న అరెస్టుచేయబడిన వ్యక్తులు తుపాకులతో నిలబడ్డారు. కాల్పులు సాగించడానికి ఈప్రదేశం అనువైనది. ఇదివరకు సోవియట్‌యూనియన్ ప్రధాని కృశ్చేవ్, క్యూబా ప్రధాని కాస్ట్రోలువచ్చినప్పుడు ఇచ్చటనే నిలబడి వున్న ఆగంతుకులను పోలీసులు అరెస్టుచేశారు.

జలుబు మరియు జ్వరచిహ్నములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు

'ఆనాసిన్'

'ఆనాసిన్'లోవున్న శక్తివంతమైన ఔషధము కంటె నిరపాయమూ బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువుచేసినది. 'ఆనాసిన్' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా, లక్షలాది మంది వాడతారు. సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆనాసిన్'లో హానికరమైన ఔషధములు లేవు, దీని సురక్షితముగా ఎంత కాలమైనా సేవించవచ్చును. ఎల్లప్పుడూ 'ఆనాసిన్'ను దగ్గర ఉంచుకోండి.

'ఆనాసిన్'

అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి

నికొలాస్‌వారి N తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు.

A.G.161.TEL

పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం సఫలసిద్ధంగా నిరోధించ బడినవి ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వల్లనే

అయాచితమైన యోగ్యతా పత్రములవల్ల ఋజువైనది *

ఈ యోగ్యతా పత్రములను జాఫ్రేమేన్నర్స్ అండ్ కం., లి. వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

'గుంటూరులో హైకోర్టు బెంచికై ప్రతిపాదనలేదు'

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11:— ప్రభుత్వ ఉర్దూ విధానం అమలు విషయమై అంజుమాన్ తరక్కీ ఉర్దూ, అంజుమాన్ ఇహాపుజ్ ఉర్దూ సంస్థల నుంచి విజ్ఞాపనలు అందినవని, ప్రభుత్వం ఉత్తర్వును జారీచేసిందని శ్రీ సలా ఉద్దీన్ ఒవాసీకి (మజ్లిస్) నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పారు. ఆ ఆర్డరులోని ఇతర విషయాలను తగుచర్యలకై ఆయా శాఖలకు పంపుతున్నారు. భాషాప్రాతిపదికగా ఏ ఉద్యోగిని రాష్ట్రస్థాయిలో తొలగించడం జరుగదని హామీ ఇచ్చారు. జిల్లాపరిషత్తులలో భాషావిధానాన్ని వారే నిర్ణయించుకోవలసి ఉన్నదని అన్నారు.

శ్రీ వై. సి. వీరభద్రగౌడ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కర్నూలుజిల్లాలో జరిగిన హత్యల వివరాలను శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

హత్యల విషయంగా అడిగిన అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, గ్రామాలు అభివృద్ధిచెంది, ప్రజల మనస్తత్వాలు మారందే, పక్కా పోలీసులు మాత్రమే హత్యలను నివారించజాలరని చెప్పారు. ప్రభుత్వం శక్తివంచనలేకుండా ఈ విషయంలో తగుచర్యలను తీసుకొంటున్నదని చెప్పారు.

హత్యలవిషయంలో వరంగల్, నల్గొండ, జిల్లాలుకూడా కర్నూలుజిల్లాస్థాయిని అందుకుంటున్నవని, అటువంటి కొన్ని హత్యలకు దురదృష్టవశాత్తు రాజకీయ సంబంధాన్ని ముడిపెడుతున్నారని, నల్గొండజిల్లాలో సంఘటనల విషయం ఈమధ్యనే నాగార్జునసాగర్‌వద్ద పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్—జనరల్‌తో తాను చర్చించానని, ఈ సందర్భంగా గట్టిగా వ్యవహరించాలని చెప్పానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

1963 బి. ఏ. పరీక్ష "రాజకీయశాస్త్రం" లో గ్రూపు—రెండు—ఏ, ప్రశ్నాపత్రంబయటపడినందువ ఆ పరీక్ష జూలై రెండునుంచి, ఆగుకు వాయిదాపడిందని, ఈ విషయం దర్యాప్తులో ఉన్నదని శ్రీ ఎన్. వెంకటస్వామికి (సి. డి. ఎల్. ఎఫ్) ముఖ్యమంత్రి చెప్పారు.

గుంటూరులో హైకోర్టుబెంచి ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమీలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు ముఖ్యమంత్రి తెలియజేశారు.

రైల్వే క్రాసింగుల వద్ద ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటు

—రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 11— రైల్వే ఓవర్‌బ్రిడ్జీల నిర్మాణపథకాలను వచ్చే సంవత్సరం మరి కొన్నిటిని ప్రభుత్వం చేపట్టుతుందని నేడు రాష్ట్ర అసెంబ్లీలో భవనాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ తెలియజేశారు.

మరికొన్ని రైల్వే ఓవర్ బ్రిడ్జీలను నెలకొల్పడంతో ప్రజలు పడుతున్న బాధలు తొలగిపోగలవని మంత్రి విశదీకరించారు.

రైల్వేక్రాసింగులవద్ద బ్రిడ్జీల నిర్మాణంపై అనేకమంది సభ్యులు ప్రశ్నించారు. చాలా బ్రిడ్జీలకు సంబంధించిన సమాచారం తనవద్ద లేదని మంత్రి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం ఎప్పటినుంచో, ఏకారణంచేత జరగకుండా ఉన్నదని చాలామంది సభ్యులు మంత్రిని ప్రశ్నించారు. వాటి నిర్మాణం జరుగనందున సంభవించిన ప్రమాదాలను గురించి ప్రస్తావించారు. రైల్వేమార్గం దాటి వెళ్ళడానికి ఎంతోకాలం ప్రజలు వేచియుండవలసి వస్తున్నదని చెప్పారు.

శ్రీ ఆంథోనీరెడ్డి (కాంగ్రెసు): అనంతపురంలో రైల్వే క్రాసింగ్‌వద్ద ఓవర్‌బ్రిడ్జి లేనందున ఇటీవల ముఖ్యమంత్రి అరగంటసేపు ఆగిపోవలసివచ్చింది. గవర్నరు 45 నిమిషలపాటు ఆగవలసివచ్చింది.

శ్రీ సుందరయ్య (ప్రతిపక్ష నాయకుడు): గవర్నరు సంవత్సరానికి ఒక్కసారి మాత్రం అక్కడికి వెడతారు. ప్రతిరోజూ ఇలా నిలబడవలసివచ్చే ప్రజలు ఎంత బాధపడుతున్నారో!

శ్రీకె. గోవిందరావు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ రైల్వే బిడ్జీల నిర్మాణంలో ప్రాధాన్యం దేనికీ ఇవ్వలేదనీ, రైల్వే బ్రిడ్జీలకు అటు ఇటు రోడ్లు నిర్మించేందుకు ఆయే ఖర్చు భరిస్తానని ఇంతవరకు ఏ మునిసిపాలిటీ తెలియజేయలేదని మంత్రి చెప్పారు.

అనంతపురంలో రైల్వే క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పథకాన్ని ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసినదనీ, ఈ సంవత్సరం పని ప్రారంభమవుతున్నదనీ మంత్రి తెలియజేశారు.

శ్రీ సర్వేశ్వరరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఏలూరువద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పథకాన్ని వచ్చే సంవత్సరం కార్యక్రమంలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తుందని చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తాడేపల్లిగూడెం ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పథకం వచ్చే సంవత్సరం కార్యక్రమంలో చేర్చే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

వినోదయాత్రల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు

ప్రతిపాదనపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10:— వినోద యాత్రల అభివృద్ధిపై నియమింపబడిన కమిటీ సూచనల ననుసరించి యాత్రికులకు హోటళ్ల నిర్మాణం మొదలైన పనులకుగాను ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర రవాణాశాఖమంత్రి శ్రీ రాజబహదూర్ శ్రీ ఎన్. సి. కాస్లివాల్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ నిన్న రాజ్యసభలో తెలియజేశారు.

విదేశీయాత్రికులు తమకు కావలసినమద్యానికి అనుమతిపత్రాలు పొందటం కష్టమైనమాట నిజమేనని శ్రీ ఎం. సి. షా అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్తూ మంత్రి తెలియజేశారు.

విదేశీ యాత్రికులకు కష్టమ్సు తనిఖీ మొదలైనఇబ్బందులు కలుగకుండా చూడవలెనని కొందరు సభ్యులు అడిగారు.

ఆర్థికశాఖ ఈ విషయంలో తగిన ప్రయత్నాలు చేస్తున్నదనిమంత్రిసమాధానంచెప్పారు.

'కృషక్' విమానాల కొనుగోలు సమస్య

లోకసభలో మంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:— హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ రూపొందించిన 'కృషక్' విమానాలను ముప్పైఇంటిని కొనడానికి భారత వైమానికశాఖ ఆర్డర్ చేసిందని రక్షణ పరికరాల ఉత్పత్తిమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ లోకసభలో తెలియజేశారు.

'కృషక్' విమాన ఉత్పత్తి ఖర్చు రు 97,000. అందులకి రు 56,000 విదేశీద్రవ్యభాగం ఉంటుంది.

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ ఉత్పత్తిచేసే దేశీయ విమానాలు, ఎయిరో—ఇంజన్లు, రైలు కోచ్‌లు మూలంగా రు 777.09లక్షల విలువైన విదేశీద్రవ్యం మిగులు ఉంటుందని మంత్రిచెప్పారు.

'శక్తిమాన్' ట్రక్కులు, ట్రాక్టర్లు, జీపులు తాలూకు పరికరాల ఉత్పత్తికి ఒకఫ్యాక్టరీని స్థాపించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ రఘురామయ్య చెప్పారు. ట్రక్కులు, ట్రాక్టర్లు, జీపుల ఉత్పత్తిఖర్చు తగ్గించడానికి, పరికరాల ఉత్పత్తిని పెంచేందుకై ప్రత్యేక ఫ్యాక్టరీ నెలకొల్పే ప్రతిపాదన రూపొందించబడిందన్నారు.

టిబ్బియా కళాశాల సంఘటనల విచారణ

రాజధానినగరంలో డిసెంబర్ ఆరున సంభవించిన టిబ్బియా కళాశాల సంఘటనల విచారణను ఢిల్లీజిల్లా జడ్జి నిర్వహించగలరని హోంమంత్రి శ్రీ నందా లోకసభలో ప్రకటించారు.

నియామకంచేయని వ్యక్తులు కొనే టిక్కెట్ల కొనుగోలు, సీట్ల, బెర్తుల రిజర్వేషనులు వంటి అనుచితచర్యలకు పెనాల్టీ విధించడానికి ఉద్దేశించబడిన బిల్లును రాజ్యసభలో రైల్వేల మంత్రి శ్రీ దాసప్ప ప్రవేశపెట్టారు.

ఆగ్రా సమీపంలో జరిగిన విమానప్రమాదంకారణాలు

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెంబరు 10:— ఆగ్రా సమీపంలో గతజూన్ మూడవతేదీన జరిగిన విమానప్రమాదం కారణాలు దర్యాప్తు పూర్తి కావడానికి ఇంత ఆలస్యం ఎందుకైందనిఆచార్య ఎన్. జి. రంగా నిన్న లోకసభలో ప్రశ్నించారు. ఈ ప్రమాదంలో భారతవైమానికదళానికి చెందిన 5 గురుమరణించారు.

రక్షణశాఖ డిప్యూటీమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ సమాధానంచెప్తూ ఈ నివేదిక ఒక పక్షం రోజులలో వెలువడగలదని తెలియజేశారు.

అవినీతి ఉద్యోగుల సంస్కరణకు కేంద్రాలు

కాశ్మీర్‌లో ప్రారంభించనున్నట్లు ప్రధాని శ్రీ షంసుద్దీన్ వివరణ

జమ్మూ, డిసెంబర్ 11:— జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రంలో అవినీతి నిరోధానికి ఒక 'విజిలెన్స్ కమిటీని' కాశ్మీర్ ప్రభుత్వం నియమిస్తుంది. అవినీతి పద్ధతులకు అలవాటుపడిన అధికారులనిమిత్తం జమ్మూలో ఒకటి, శ్రీనగర్‌లో మరొకటి—మొత్తం రెండు సాంఘిక, నైతిక సంస్కరణ నిలయాలను తెరుస్తారు.

అవినీతివ్యతిరేక వారోత్సవానికి నిన్న ఇక్కడ రాష్ట్ర ప్రధాని శ్రీ షంసుద్దీన్ ప్రారంభోత్సవం చేస్తూ, పై విషయాన్ని ప్రకటించారు.

అవినీతికి పాల్పడేవారి కార్యకలాపాలను 'విజిలెన్స్‌కమిటీ' జాగ్రత్తగాకనిపెడుతూఉంటుందని, సంస్కరణనిలయాలలో నీతినిజాయితీల విలువలను గురించి బోధిస్తారని శ్రీ షమ్సుద్దీన్ చెప్పారు.

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందాతో సంప్రదించినపిదటనే పై నిర్ణయాలు జరిగినవన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

భక్తిశ్రద్ధలతో, నిజాయితీతో, చిత్తశుద్ధితో సేవచేస్తామని దాదాపు పదివేలమంది ప్రభుత్వోద్యోగులు ప్రతిన తీసుకున్నారు.

నీతినిజాయితీలతో, సమర్థతతో, ప్రజాక్షేమానికి కృషిచేసే ప్రభుత్వోద్యోగులకు ఉన్నతపదవులు, అవార్డులు లభించగలవని ప్రధాని అన్నారు. ఉద్యోగుల హక్కుల రక్షణబాధ్యతను తాను వహించగలనని, ప్రజల శ్రేయస్సుకై ప్రతిపైసా సక్రమంగా ఖర్చుఅయేటట్టు ప్రభుత్వోద్యోగులు చూడాలని శ్రీ షమ్సుద్దీన్ చెప్పారు.

ప్రాజెక్టు ప్రాంతాలు

[1 వ పేజీ తరువాయి]

టట్టు చూడాలన్నది సాధారణ నిబంధనేనని అన్నారు.

పంచాయతీ ఫైనాన్సియల్ కార్పొరేషన్

ప్రారంభంలో ఒక కోటిరూపాయల పెట్టుబడితో, రిజర్వుబ్యాంక్‌నుంచి రు. 4 కోట్లనుంచి రు. 5 కోట్లవరకు సహాయంతో రాష్ట్ర పంచాయతీ ఫైనాన్సియల్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, ఇంకా తుదినిర్ణయం జరుగలేదని శ్రీ ఎన్. వెంకటస్వామి (సి. డి. ఎల్. ఎఫ్) తదితరులకు మంత్రి శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగాలకై 1962 లో దరఖాస్తులను పిలిచినమాట నిజమేనని, ఎస్. ఇ. ఓ.లను రిక్రూట్‌చేసే అభిప్రాయాన్ని అనంతరం ప్రభుత్వం విరమించుకున్నదని దేశ్‌పాండేకు (స్వ.పా) మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళిక కార్యక్రమాలలో ఇంతవరకు సాధించిన విజయాలకు సంబంధించిన నివేదిక ప్రతి ఒకటి కేంద్రంనుంచి అందిందని, దాని ప్రతులను లైబ్రరీలో ఉంచామని, రాష్ట్రం సాధించిన విజయాలకు సంబంధించిన నివేదిక కూడా త్వరలో తయారుకాగలదని, ఆ విషయాన్ని అసెంబ్లీ చర్చించవచ్చని శ్రీ తెన్నేటి విశ్వనాథంకు మంత్రి చెప్పారు.

ఒంగోలులో జలవిద్యుత్ సరఫరా జరుగగానే, అక్కడగల ఆరు డీసిల్ యంత్రాలలో నాలుగింటిని విశాఖ, కర్నూల్, కదిరిలకు తరలించారని, మిగతా రెంటిని విక్రయించివేశారని శ్రీ కె. సత్యనారాయణకు (సి. డి. ఎల్. ఎఫ్) ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

1961—62 లో విద్యుచ్ఛక్తిశాఖ నుంచి వస్తువుల దొంగతనానికి సంబంధించిన 247 కేసులు తెలియజేయబడినవని, వలభైనాలుగు కేసులు పట్టుకున్నారని, దాదాపు 115 కేసులు ఇంకా దర్యాప్తులో ఉన్నవని శ్రీ రాజగోపాలనాయుడుకు (స్వ.పా) మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాలుతోపాటు, అదనంగా క్రింది మూడు తాత్కాలిక చర్యలను వెంటనే తీసుకుని విద్యుచ్ఛక్తి ఉత్పాదనను పెంచదలిచారని, (1) తిమకఫోరిలో రెండువేల కిలోవాట్ల కేంద్ర డీసిల్ కేంద్రం ఏర్పాటు, (2) రెండువేల అయిదువందల కిలోవాట్ల రెండు యంత్రాలను నెల్లూరునుంచి హైదరాబాద్‌కు మళ్లించడం (3) ఎర్రగడ్డలో పది మెగావాట్ల రెండు గ్యాస్‌టర్బో సెట్లను నెలకొల్పడం జరుపదలిచారని శ్రీ రామచంద్రారెడ్డికి (సి. డి. ఎల్. ఎఫ్) మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళిక తొలి రెండు సంవత్సరాలలోనే గ్రామీణ విద్యుదీకరణకు గరిష్ఠమొత్తాలు ఖర్చు చేయడంవల్ల, మిగతా మూడేళ్లకు ఇందుకై తగు నిధులను కేటాయించడానికి సాధ్యంకాకపోవచ్చని, వీలున్నంతవరకు నిధులను కేటాయిస్తున్నారని, ప్రణాళికలో ఇందుకై రు. 925 లక్షలు గరిష్ఠ లక్ష్యం నిర్ణయించబడినప్పటికీ ప్రణాళికాకాలంలో రు. 13.90 కోట్లు ఖర్చుచేస్తున్నామని శ్రీ వీరభద్రగౌడ్‌కు ఇరిగేషన్ మంత్రి చెప్పారు.

విద్యుచ్ఛక్తి వాడకంలో కోత విధించిన తర్వాతకూడా, 1963 అక్టోబర్ వరకూ తెలంగాణలో 78 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేశారని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు (కాం.) మంత్రి చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల జెయిళ్ల వార్డర్లు, హెడ్‌వార్డర్ల జీతాల స్కేళ్లలో గల అసంగతాలను ద్వి—సభ్య కమిటీ, ఆర్థికశాఖ పరిశీలిస్తున్నవని శ్రీ కె. సత్యనారాయణకు లా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

సమగ్ర పాల ప్రాజెక్టు 1965 లో పని ప్రారంభం

రోజుకు రెండులక్షల లీటర్ల పాలు జంట నగరాలలో కావలసి ఉంటుందని అంచనా వేశారని, ప్రస్తుతం 56,000 లీటర్ల పాలు సరఫరా అవుతున్నదని శ్రీ రాజగోపాలనాయుడుకు (స్వ. పా.) వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

రు. 4.50 కోట్ల ఖర్చుతో హైదరాబాద్—విజయవాడను కలపడానికి ఉద్దేశించిన సమగ్ర పాలప్రాజెక్టును ప్రభుత్వం అమలు పర్చదలచిందని, ఈ పథకానికి సమితి శిశుసంక్షేమ సంస్థ రు. 80 లక్షల విలువైన పరికరాలు కేటాయించిందని, విజయవాడలో ఇందుకు భవనాలను నిర్మిస్తున్నారని, సికిందరాబాద్‌లో త్వరలో కొన్ని భవనాలు కడతారని, ఈ ప్రాజెక్టు క్రింద 'శీతల కేంద్రాలు' 1964 లో పనిని ప్రారంభిస్తవని, 1965 లో ప్రధానమైన ప్రాజెక్టు పని ప్రారంభమవుతుందని, పశువులను కొనడానికి రైతులకు ప్రభుత్వం అప్పులు ఇస్తున్నదని, నగరంలో ఉన్నవారికి ఈ ఏడాది దాదాపు రు. 4.50 లక్షలు పంపిణీచేశారని మంత్రి వివరించారు.

తగినంతమంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడనందున 1955—56 లో విశాఖలో, రాజేంద్రనగర్‌లో ప్రారంభించిన వెటర్నరీ పశు సంక్షేమ ఇన్‌స్పెక్టర్ల కోర్సులు 1963 జూలై 31 లో తాత్కాలికంగా మూసివేశారని, శిక్షణపొందిన 906 గురిలో, 756 మందిని ఉద్యోగాలలో నియమించారని శ్రీ పి. నారాయణరెడ్డికి (స్వ. పా.) మంత్రి చెప్పారు.

ఈ ఏడాదిలో వ్యాపారఖాతాలో మహారాష్ట్రకు ఎగుమతికై 8,000 టన్నుల బి. టి. బియ్యాన్ని కేటాయించారని, 6,747 టన్నుల సరకును పర్మిట్లు ఇచ్చారని శ్రీ పి. డి. వాయుడుకు మంత్రి చెప్పారు. అనంతపురం జిల్లాలో నూరు, చిత్తూరు జిల్లాలో నూట రెండు, జంటనగరాలలో సలభై ఆరు చౌకధర దుకాణాలు ఉన్నవన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న చౌకధర దుకాణాల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించిందని శ్రీ కె. సీతయ్యగుప్త, శ్రీ బి. రామదేవ్ స్వల్పవ్యవధిప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. కార్పొరేషన్ ప్రాంతంలో నడిపే దుకాణాలను గత మేనెలలో రాష్ట్రప్రభుత్వాధికారి తనిఖీచేసి నివేదిక ఇచ్చారని, ఆ నివేదిక ప్రాతిపదికగా కార్పొరేషన్ నడిపే దుకాణాల సంఖ్య 82 నుంచి 41 వరకు తగ్గించడం జరిగిందని మంత్రి చెప్పారు.

జంటనగరాలలో ఆహారధాన్యాల ధరలను అరికట్టడానికి ఇంకా చౌకధరల దుకాణాలను నెలకొల్పాలన్న నిర్ణయాన్ని అమలుపర్చడానికి ఇప్పుడు ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటున్నదని చెప్పారు.

జాతీయంచేయబడిన బస్సు రవాణాపై 1962—63లోమొత్తం రు.7,90,42,441 ఆదాయం వచ్చిందని, ఆ ఏడాదిలో 787 బస్సు ప్రమాదాలు జరిగినవని శ్రీ సర్వేశ్వరరావుకు, కార్మిక మంత్రి తరపున లా మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

గుంటూరు జిల్లాలో ఆర్. టి. సి. బస్సుల ద్వారా 1963 ఏప్రిల్‌నుంచి జూన్‌వరకు రు. 44,10,004 ఆదాయం వచ్చిందని, క్రిందటి సంవత్సరంలో ఏప్రిల్‌నుంచి జూన్ వరకు రు. 46,68,990 ఆదాయం వచ్చిందని శ్రీ కె. సత్యనారాయణకు మంత్రి చెప్పారు.

హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖలలో ప్రయివేట్ రంగంలోని దాదాపు అన్ని సంస్థలు వాటిలోని ఉద్యోగాల ఖాళీలను ప్రకటిస్తున్నారని శ్రీ సర్వేశ్వరరావుకు మంత్రి చెప్పారు.

నేతాకో—ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ ఈఏడు మూసివేయబడిందని, అందువల్ల యాభై అయిదుగురు పనివారలు నిరుద్యోగులైనారని, ప్రత్తికొరతే ఇందుకు కారణమని శ్రీ రాజగోపాలనాయుడుకు మంత్రి తెలియజేశారు.

సమర్థంగా పనిచేయని పంచదార ఫ్యాక్టరీల సమస్య

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూ ఢిల్లీ, డిశంబరు 10:— సమర్థంగా పనిచేయని పంచదార ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే విషయం 'చాలా పెద్ద ప్రశ్న' అని ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ శ్రీ భూపేష్ గుప్త అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ నిన్న రాజ్యసభలో తెలియజేశారు.

సరిగా వ్యవహరించని ఫ్యాక్టరీలను ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి, రెగ్యులేషన్ చట్టం క్రింద స్వాధీనం చేసుకునేందుకు అధికారం కలిగివున్నదనీ కొన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదనీ మంత్రి చెప్పారు.

కేడెట్లకు బంగారు పతకాలు

డెహ్రాడూన్, డిశంబరు 11:—రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ కేడెట్ల వీడ్కోలు ప్రదర్శన నిన్నరాత్రి ఇక్కడ జరిగినప్పుడు మొదటి టరం కేడెట్ కెప్టెన్ శ్రీ రణవీర్ సింగ్‌కు ఒక బంగారు పతకం, రెండవ టరం కేడెట్ కెప్టెన్ ఎ. కె. దత్తాకు మరొక బంగారు పతకంలభించాయి. ఈపతకాలు మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరుసంవత్సరాల క్రింద ఏర్పాటుచేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:— ఢిల్లీలో చైనీస్ జాతీయదినోత్సవాల సందర్భంగా విదేశ వ్యవహారాలశాఖ అధికారులు నలుగురుహాజరవడాన్ని నేడిక్కడ రాజ్యసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సమర్థిస్తూ, వాటిని బహిష్కరించడం "దౌత్యమర్యాదకు" విరుద్ధం కాగలదని వివరించారు.

రైతులకు ఆయిల్ ఇంజన్లు సప్లయ్‌చేసే పద్ధతి రద్దు

ప్రభుత్వం నిర్ణయించినట్లు అసెంబ్లీలో వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 11:— రైతులకు ఆయిల్ ఇంజన్లను అద్దెకిచ్చేపద్ధతిని రద్దుచేసి, వాటిని బహిరంగంగా వేలంవేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నదని నేడు శాసనసభలో వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు.

ఈ ఆయిల్ ఇంజన్ల డ్రైవర్లను పనుల నుంచి తొలగించగలమని, కాని వీరికి ప్రత్యామ్నాయంగా పనులు చూపించడానికి సాధ్యమైన చర్యలన్నింటిని తీసుకోగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఆయిల్ ఇంజన్ల డ్రైవర్ల పనులతొలగింపును గురించి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. వేమయ్య, శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు కాల్‌అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు.

రైతులకు అద్దెపై ఆయిల్ ఇంజన్లు సప్లయ్‌చేసే పథకం 1946 లో మద్రాస్‌రాష్ట్రంలో ప్రారంభమైనదని, అప్పుడు 100 గురు డ్రైవర్లు పనిచేసేవారని, ఈ సిబ్బందికి ఏటా రు. 2 లక్షలు ఖర్చుఅయేదని ఆయన తెలియజేశారు. అయితే ప్రభుత్వానికి రైతులు యిచ్చే అద్దెకంటె, ప్రభుత్వం ఈ పథకానికి వెచ్చించే ధనం ఎక్కువగా వుండేదని ఆయన తెలియజేశారు.

ఆయిల్‌ఇంజన్లను సిబ్బందిని నిర్వహించడానికై సగటున ఏటా ప్రభుత్వం రు. 1.25 లక్షలు నష్టం భరించవలసి వచ్చేదని, ఒక ఇంజనుకు ఏటా రు. 1000 ఖర్చు అయేదని ఆయన వివరించారు.

గతజూలై నెలలో ఈ ఆయిల్ ఇంజన్లను వేలంవేసి అమ్మివేయాలని, డ్రైవర్లను తొలగించాలని వ్యవసాయశాఖ డైరెక్టరు సూచించారని, ఇంజన్లను అద్దెకిచ్చే పద్ధతిని రద్దుచేసి డ్రైవర్లను పనులనుంచి తొలగించాలని అంచనాలకమిటీ కూడా సలహా ఇచ్చినదని ఆయన తెలియజేశారు.

ఆయిల్ ఇంజన్లను వేలంవేసి 123 గ్గురు ఇంజన్ డ్రైవర్లను పనులనుంచి తొలగించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని, అంతేకాని సభ్యుడు చెప్పినట్లుగా 158 మందినో, 178 మందినో తొలగించాలని ప్రభుత్వం ఆదేశించలేదని ఆయన ప్రకటించారు. 45 మంది డ్రైవర్లను ట్రాక్టర్ల డ్రైవర్లుగా, 8 మంది గొట్టపు నూతుల ఫోర్‌మన్‌లుగా నియమించడానికి వ్యవసాయశాఖ డైరెక్టరు సంకల్పించుకొన్నారని ఆయన అన్నారు.

ఆహార వ్యవసాయశాఖలలో ఉద్యోగాలు ఖాళీ వస్తే వీరికి ప్రాధాన్యం ఇవ్వవలసినదిగా ఆదేశింపబడినదని ఆయన చెప్పారు.

తణుకు చక్కెర ఫ్యాకరీ

తణుకులోని విజయలక్ష్మి సుగర్‌మిల్లుకు చెరుకు సప్లయ్‌కి సంబంధించి, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రభృతులు ప్రతిపాదించిన మరొక కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ఆ ఫ్యాక్టరీ గత ఆరేళ్ళగా పనిచేయడంలేదని, దానిని తాము కొనుక్కొన్నట్లు త్యాగరాజార్ చారిటీస్ తెలియచేసినదని, దీని ట్రాన్స్‌ఫర్ సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి బలరామిరెడ్డి వివరించారు. ఈ ఫ్యాక్టరీలో తాము పని ప్రారంభించ దలుచుకొన్నట్లు త్యాగరాజార్ చారిటీస్ నవంబరు మొదటివారంలో ఆలస్యంగాతెలియచేయడంవల్ల అప్పటికే, ఇతర ఫ్యాక్టరీలకు చెరుకు ప్రాంతాలను కేటాయించడం జరిగిపోయినదని ఆయన వివరించారు.

తణుకు ఆంధ్రా సుగర్స్‌కు అవసరాలు తీరిన పిమ్మటనే ఈ ఫ్యాక్టరీకి చెరుకును సప్లయ్ చేయడానికి కొక ప్రాంతాన్ని కేటాయించడం జరుగుతుందని ఆయన స్పష్టీకరించారు. దేశరక్షణ చట్టంలోని నిబంధనల ప్రకారం నోటీసుయిచ్చిన పిమ్మట పరిస్థితులను పరిశీలించాలని సంకల్పించుకొన్నామని ఆయన తెలియచేశారు.

ఈ నెలాఖరున చెరుకు సప్లయ్ అయినప్పుడు చెరుకు కమిషనర్ ఆంధ్రప్రదేశ్ చెరుకు చట్టం దృష్ట్యా, పరిస్థితిని పునఃపరిశీలించగలరని,—1964 లో మన రాష్ట్రం 2.5 లక్షల టన్నులు పంచదారను ఉత్పత్తి చేయాలని కేంద్రం నిర్దేశించిన విషయం ప్రభుత్వానికి తెలుసునని ఆయన అన్నారు.

అంతకుముందు కాల్‌అటెన్షన్ తీర్మానంపై ప్రసంగిస్తూ పైడిపర్రు (తణుకు)లోని విజయలక్ష్మి సుగర్‌మిల్లుకు కేటాయించబడిన ప్రాంతంలోని చెరుకు ఇతరఫ్యాక్టరీకి సప్లయ్‌అవుతున్నదని అన్నారు. ప్రభుత్వం ఇంకొక ఫ్యాక్టరీ యజమానిని వత్తిడికి లొంగిపోక, ఈ ఫ్యాక్టరీకి కూడా కొంత ప్రాంతాన్ని కేటాయించి, పంచదార ఉత్పత్తికి తోడ్పడాలని ఆయన కోరారు.

అయిదేళ్ళనాటి సర్టిఫికేట్లు

గుంటూరుజిల్లా ఇసుకపల్లిలోని తక్కరుంబాబా పరిశ్రమల పాఠశాల 1958 వ సంవత్సరపు పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంతవరకు సర్టిఫికెట్లు అందలేదని, దీనిని గురించి చర్చించాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పిచ్చయ్య, శ్రీ పూల సుబ్బయ్యలు తెచ్చిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి విద్యామంత్రి తరపున ఎక్సైజుమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సమాధానమిస్తూ ఈ ఆంస్థానికి న్యాలు కరస్పాండెంటు బాధ్యుడని తెలియచేశారు.

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు రిట్

హైకోర్టులో దాఖలు

హైదరాబాద్, డిసెంబరు 11:— తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సమర్పించిన రిట్‌పిటిషన్‌ను హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి సోమవారం దాఖలు చేసుకున్నారు.

దేవస్థానం పాలకేంద్రం సూపరింటెండెంటు విధుల నిర్వహణనుండి శ్రీ ఎం. సింగును 'రిలీవ్' చేయాలని ట్రస్టీలబోర్డు నిర్ణయిస్తూ ఆమోదించిన తీర్మానాన్ని విచారణ జరపడానికి హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్‌కు అధికారం లేదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఈ రిట్ దాఖలుచేశారు.

ప్రభుత్వం శ్రీ సింగును ఒకసంవత్సరంపాటు దేవస్థానం సర్వీసులో పనిచేయడానికి నియమించింది. 1962 నవంబరు 26 తో సంవత్సరం పూర్తిఅయింది. మరోసంవత్సరంపాటు దేవస్థానసర్వీసులో శ్రీ సింగును ఉంచవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలను పంపవలసిందిగా ప్రభుత్వం దేవస్థానాన్ని కోరింది.

ఈ ఉద్యోగి సర్వీసులు ఇక అవసరం లేదని ట్రస్టీలబోర్డు 1963 మార్చి ఒకటవతేదీ సమావేశంలో తీర్మానించింది.

దేవాదాయశాఖ కమిషనర్ ఈ తీర్మానాన్ని రద్దుచేస్తూ ఏప్రిల్ 8 వ తేదీన ఉత్తర్వు జారీచేశారు. అయితే ప్రభుత్వం ఆ ఉత్తర్వును రద్దుచేసింది. కాని మరోసంవత్సరంపాటు శ్రీ సింగ్ పదవీకాలాన్ని పొడిగిస్తూ సెప్టెంబరు 27 న ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. ఈ ఉత్తర్వుఅందిన పిమ్మట బోర్డుఅక్టోబరు 22న సమావేశమయింది. నవంబరు 26 న శ్రీ సింగును రిలీవ్ చేయవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఆదేశించింది.

అక్టోబరు 22 వ తేదీ తీర్మానం నిలుపుదల చేయబడినటుల, చట్టప్రకారం కమిషనర్ ఆ విషయాన్ని గురించి విచారణ జరుపుతారనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు టెలిగ్రాండ్వారా నవంబరు 22 న ఉత్తర్వులు అందాయి. విచారణ జరపడానికికమిషనర్‌కు అధికారం లేదని హైకోర్టులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఈ రిట్ దాఖలుచేశారు.

పిటిషనర్ తరఫున శ్రీ ఇ. కళ్యాణరాం కోర్టుకు హాజరయ్యారు.

రాజమండ్రిలో నగల వర్తకుల హర్తాళ్

రాజమండ్రి, డిసెంబరు10:—రాజమండ్రి నగల వర్తకులు నేడు పట్టణంలోని తమదుకాణాలన్ని మూసివేసి హర్తాళ్ జరిపారు. బంగారం కంట్రోలు నిబంధనలకు నిరసనగా లోగడ నగల వర్తకుల సంఘం చేసిన నిర్ణయానుసారం ఈ హర్తాల్ చేయబడిందని సంఘం అధ్యక్షుడు శ్రీ యం. వెంకట్రాజు తెలియ జేస్తున్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య

హైదరాబాద్, డిసెంబరు 11:— వచ్చే అయిదుసంవత్సరాలలోనీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలు చాలా త్వరితంగా అమలుపరచబడతాయనీ, అంతట రాష్ట్రంలో నిరుద్యోగం తొంబదిశాతం మేరకు పరిష్కరింపబడగలదనీ కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదలమంత్రి డాక్టర్ కె.ఎల్.రావు ఆదివారం రాత్రి పాతబస్తీలో ఫర్హత్‌నగర్‌లో ఒక సమావేశంలో ప్రసంగిస్తూ వక్కాణించారు. నిధుల కొరతవల్ల, ఆత్యవసరపరిస్థితివల్ల అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయనీ, అయితే నాగార్జునసాగర్, పోచంపాడు, బొగ్గుగుత్తులఫ్యాక్టరీ, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను చాలావరకు పరిష్కరించగలవనీ వివరించారు.

తంతి అండ్ తపాలాశాఖ ఆంధ్ర సర్కిల్

సవరణ

ఆంధ్రప్రభ 14—11—63 వ తేదీ 2 వ పేజీ మొదటి కాలంలో ప్రచురింపబడిన పై ప్రకటనయందు మొదటిపేరా చివర దిగువ వాక్యమును తీసివేసి చదువు కొనవలెను.

"అభ్యర్థి తన మెట్రిక్యులేషను పరీక్షను లేక అంతకన్న పెద్ద పరీక్షను హిందీ లేక సంస్కృతములో లేక తమిళము, తెలుగు, మలయాళం, కన్నడం, ఉర్దూ భాషలలో ఏ ఒకదానిలోనైనను ప్యాసయుకూడ ఉండవలెను."

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

గుంటూరుజిల్లా వినుకొండతాలూకాలోని గండి గనుముల గ్రామమువద్ద చెరువును నిర్మించుటకుగాను 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేసిన టెండర్లు, కె 2 కాంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగారిచే విజయవాడలోని వారి ఆఫీసులో ది 10—1—1964 తేదీ సాయంత్రము గం 4 ల వరకూ తీసుకొనబడును.

1. ప్రథమ ధరావతు— రు 3,200
2. టెండరుఫారములఖరీదు రు 10.20న.పై
3. టెండరు ఫారములకొరకు దరఖాస్తుకు ఆఖరు తేదీ 31—12—63.

(సం) యన్. సుబ్బారావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ సర్కిల్.

తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేలు

రైల్వే సీజన్ టికెట్లు

ప్రజలకు తెలియజేయగలందులకై ప్రకటించునదేమన, ఇటీవల జారీచేయబడిన కొన్ని సీజను టికెట్లలో టికెట్ల వెనుకవైపున ఉండిన షరా (Note)లో దురదృష్టవశాత్తు ఒక అచ్చుతప్పు సంభవించినది. గమనికయొక్క సరియైన పదజాలమును దిగువ తెల్పినట్లు చదువుకొనవలెను.

షరా: ఈ టికెట్టు ట్రాన్సుఫరు చేయబడినచో ఆధిభుక్తము చేసుకోబడును (forfeited) మరియు ఇది ఈ రైల్వేయొక్క రూల్సు మరియు రెగ్యులేషన్సుకు లోబడి జారీచేయబడినది. ఇది ప్రతి సీజను టిక్కెట్టుమీదను స్టాంపు వేయబడినట్లు జారీచేసిన తేదీనుండి, గడువుతీరు తేదీవరకు ఒకనెల కాలము మాత్రమే లభించును. దీనిని గడవుతీరు తేదీకి ఆపల మొదటి దినమునవే రెన్యువలుకు గాను ఇచ్చివేయవలెను. బుక్కింగ్ గుమస్తాచే ఈ టికెట్టు వసూలుచేసికొనబడి కొత్త టికెట్టు జారీచేయబడును.

ఈ టికెట్టు దీనిని కలిగియున్నవారి సంతకముగాని, ఎడమ బొటనవేలి ముద్రగాని లేనిదే చెల్లదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, తూర్పు రైల్వే.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, ఆగ్నేయ రైల్వే.

కలకత్తా,
6—12—63.

దండకారణ్య - బొలాంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

TENDER NOTICE No. KB/50/63, DATED 7-12-1963.

కొత్తవలస — బైలడిల్లా కొత్త రైల్వే నిర్మాణం సందర్భంలో డిజైనులు డ్రాయింగులతో సహా, దిగువ వివరించిన ప్రకారం, బ్రిడ్జీలకు ప్రీ స్ట్రెస్డ్ కాంక్రీట్ డెక్ స్లైపు80', 60', 40' మరియు 30' క్లియర్ గర్డర్ స్పాన్ తయారుచేసి, సప్లయిచేసి, అమర్చుటకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో, అనుభవముగల కంట్రాక్టరులనుంచి కోరబడుతున్నవి.

వ.నం.	బ్రిడ్జి నం.	స్పాన్.	వాల్తేరు నుంచి రోడ్డుమీద	మైలేజి
1.	352	1×60' + 2×40'	67.50	వాల్తేరు — అరకు రోడ్డు)
2.	329	1×80'	71.00	డిటో
3.	325	1×60' + 2×40'	73.25	డిటో
4.	309	1×60' + 2×40'	76.25	డిటో
5.	308	1×80' + 2×40'	77.50	డిటో
6.	301	1×40'	78.50	డిటో
7.	222	1×60' + 2×40'	114.00	డిటో
8.	213ఏ	1×60' + 2×30'	115.50	డిటో
9.	15	2×60'	161.00	(ఎన్. హెచ్. 43)
10.	38	3×60' + 1×40'	179.00	డిటో
11.	94	2×60' + 1×80'	192.00	డిటో

టెండర్లు 21—1—64 మ. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు మ. 3—30 గం. కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరవబడును.

(1) డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము రు. 4,110.

(2) టెండరుతో చేయవలసిన, సెక్యూరిటి డిపాజిట్టు రు. 12.330.

కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు దిగువ సంతకందారు ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో 20—1—64 వరకు రు. 10— (పదిరూపాయలు) నగదు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము చీఫ్ కాషియర్, డి. బి. కె. రైల్వే (ప్రాజెక్టు), వాల్తేరు—ఆర్. ఎస్. కు స్వయంగా గాని, మనీ ఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రశీదు టెండరు డాక్యుమెంట్ల సప్లయి నిమిత్తం ఈ ఆఫీసుకు పంపవలెను.

టెండరుదారులు టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన డి. బి. కె. రైల్వే షెడ్యూల్ ఆఫ్ రేట్సు, కంట్రాక్టు జనరల్ కండిషన్స్, స్టాండర్డు స్పెసిఫికేషన్సు కాపీ (ధర రు. 10— లు) కూడా కొనవలసిందిగా కోరబడుతున్నారు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివు ఆఫీసర్,
దండకారణ్య—బొలాంగిర్, కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు. ఆర్. ఎస్.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆదర్శ పెన్ సిరాకు అన్నిచోట్ల ఏజంట్లు కావలెను రు.150ల వరకు జీతము, మరియు ఎలవెన్సు. నిబంధనల ప్రకారంకమీషనుయివ్వబడును.
ADARSH CHEMICAL WORKS,
P.B. 87 (APV), Jullundur City.

మా భవాని సిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు సంపాదించడానికి కమీషన్ ఏజంట్లు కావలెను. వివరములకు:
శ్రీ పోస్. హాండ్ లూం టెక్స్‌టైల్సు భవాని పోస్టు, (వయా) ఈరోడ్డు.

కృష్ణా, పశ్చిమ తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లా లేక జిల్లాలకు సిరిటోన్ (మా ఆహార పానీయము)కు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. అనుభవముగలవారు కనీసపు అమ్మకము గ్యారంటీ వివరములతోసహా ది20—12—63 లోగా చేరునట్లు, 'సిరిఫార్మా', విజయవాడ—7'కు వ్రాయండి.

భాగా కాలిన 9"×4"×3" సైజు మంచి ఇటుకలు 3 లక్షలు సప్లయి చేయగలవారు కావలెను. 1963 డిశంబరులో 50,000, 1964 జనవరిలో 1,50,000, 1964 ఫిబ్రవరిలో 1,00,000 డెలివరి చేయవలెను. ధరలు శాంపిల్సుతో సమ్ముఖంగ సంప్రదించండి: వి.ఆర్.ఎస్. మణి అండ్ కంపెనీ, ఫిల్టర్ హౌస్ వర్క్సు, మునిసిపల్ వాటర్ వర్క్సు, విజయవాడ.

వైర్‌లెస్ ఆపరేటర్సు, టెలిఫోన్ ఆపరేటర్సు, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్సు, ఉద్యోగులుగా ట్రెయినింగు పొందుటకు మెట్రిక్యులేషన్‌కు సరిసమానమైన విద్యార్హతగల స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి 220 రూ. లు జీతములుగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న. పై. లు పంపిన దరఖాస్తులు, పూర్తి వివరములు పంపబడును: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

ప్రకటనలు

ది1963 డిశంబరు 10 వ తారీకున ఏ.పి.జి. ఎ.టి.నం. 1067 లైసెన్సు ఒరిజినల్ సర్టిఫికెట్టు పోయినది. అది ఎవ్వరికైన దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకు పంపప్రార్థన.
అయినవూరి బాలకృష్ణారావు,
ఘంటశాలపాలెం, దివి తాలూకా.

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం మున్సిఫ్ కోర్టులో

O.S. No. 73/1963.
వాది: టి. పాండురంగారావు.
ప్రతివాదులు: 1. కె. పున్నారెడ్డి, 2. ఖాజా మొయినొద్దీన్, 3 సుంటామలి ఖాద్రసరావు.
క్లేమ్: ద్యావేజస్ రూ. 1600 —కు

ఈ వ్యవహారములో ప్రతివాది వెం 3. ఘంటా మల్లికార్జునరావు సన్ ఆఫ్ సుబ్బారాయుడు, వయస్సు 40 సం.లు, వృత్తి, బిజినెస్, కారంచేడు గ్రామంకాపురస్థుడు, బాపట్లతాలూకా గుంటూరు జిల్లాకు కోర్టునుంచి యిప్పటికి మూడుసార్లు సెంట్రల్‌నాజర్ బాసట్ల ద్వారా సమ్మను మరియు రిజిస్టర్డు పోస్టుద్వారాసమ్మను జారీచేయటం జరిగింది. కాని అట్టి సమనుః సర్వుకావటములేదు. సదరు ప్రతివాది యీ కోర్టులో హాజరు అయి ఈ కొంటరు దావా కొనుటకు ది 18—12—63 వాయిదా వేయడింది. ప్రతివాది ఆరోజు కోర్టులోహాజరు గా, చో ఆయనపరోక్షముగా కేసు విచారింపబడును.
సి. వెంకట రామారావు,
వాది తరపు ఎడ్వకేటు,
మిర్యాలగూడెంపోస్టు, జిల్లానల్లగొండ (ఏ. పి)

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

ఏజంట్లు కావలెను

పేరొందిన మా భవాని జంపకానాలకు, గట్టిరంగు బెడ్‌షీట్లకు ఆర్డర్లు సేకరించుటకు సమర్థతగల ఏజంట్లు కావలెను. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయాలి.
KUMARESAN TEXTILES
Post Box No. 61, Bhavani P.O.
(via) Erode.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికరసాయనంతో30—12—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటేఉబ్బసం, రొమ్మునడిశం, పూసిరాడకపోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram,
P.O., Chitrakot, U.P.

టెండరు నోటీసులు

వెల్వడం పంచాయతీ

విజయవాడ తాలూకా, వెల్వడం పంచాయతీ ఏరియాలో యీదిగువ సుదహరించిన పనిని పూర్తి చేయుటకు సీల్డు టెండర్లు ది 30—12—1963 తేదీ సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

హరిజనవాడలో బావికట్టుట

ఎస్టిమేటు	ధరావతు
రు 2,900	రు 145

(సం) తాడికొండ వెంకటేశ్వరరావు,
ప్రెసిడెంటు.

పలివేరు పంచాయతీ

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా పలివేరు పంచాయతీ యీ క్రిందిపనులు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు పలివేరు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివు ఆఫీసరుచేగాని లేక వారి పుత్తర్వుపొందినవారిచేగాని ది26—12—63 సాయంత్రం 4గం:లవరకు రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి తీసుకొనబడును. ఆదే దినము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్లసమక్షమున తెరువబడును. టెండరు పెట్టదలచినవారు ఈక్రింద చూపబడిన మొత్తము ధరావతుగాచెల్లించి, ధరావతుసొమ్ము చెల్లించినరశీదు టెండరుతోపాటు జతపరచవలయును. నిర్ణీత కాలములో రాని టెండర్లు, డిపాజిటులు లేని టెండర్లు నిరాకరింపబడును. ఇతరవిషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

పంచాయతీ ఏరియాలోని తమ్మవారిమరియు కమ్మవారి రామమందిరము బజార్లకు తారు రోడ్లు వేయుట.

ఎస్టిమేటుమొత్తం—	ధరావతుమొత్తం.
రు. 4950—	రు. 250—

(సం) మొహమ్మద్ అబ్దుల్ అలీం,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము, అటవీశాఖ

మంచిర్యాల డివిజన్

R.C. No. 16611/M 10/63. తేది. 28—11—63.

వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది యేమనగా ఈ దిగువ సూచింపబడిన కొట్టిన టేకుకర్ర గవర్నమెంటు టింబరుడిపో జన్నారంలో ది 18—12—1963 మధ్యాహ్నము 2 గంటలకు మరియు అవసరమైనచో తదుపరి దినములలో అటవీశాఖాధికారి మంచిర్యాల వారిచే లేక అతనిచే అనుమతింపబడిన ఇతర అధికారిచేగాని వేలము వేయబడును.

ఉ సంఖ్య	డిపో పేరు.	కర్ర వివరములు.	సుమారు ఘ. అ.	తేది మరియు సమయము
	గవర్నమెంటు టింబరు డిపో జన్నారం.	1. టేకుమంగలు సౌండు	60,000 ఘ. అ.	మధ్యాహ్నము
		2. టేకు సాన్ సైజులు	12,000 ఘ. అ.	2 గం.
		3. టేకు రీపర్లు	800 ఘ. అ.	తేది 18-12-63
		4. ఇతర టేకు దుంగలు	2,000 ఘ. అ.	మరియు అవసరమైనచో తదుపరి దినములలో.
		5. టేకు వరాకా	1,500 ఘ. అ.	
		6. టేకు కోతముక్కలు మరియు రంపపుపొట్టు	500 లారీలోడు	

కె. అప్పారావు,
అటవీశాఖాధికారి, మంచిర్యాల.

Ad-1798/63-1.

నేషనల్ డిఫెన్స్ అకాడమీ

33 వ కోర్సు - 1965 జనవరిలో

ప్రవేశమునకై సైనిక, నౌకా, వైమానికదళ సంయుక్తపరీక్ష

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషను 1964 మే 19, 20 తేదీలలో అహ్మదాబాద్, అలహాబాద్, బెంగుళూరు, భోపాల్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాద్, జయపూర్, మద్రాస్, నాగపూర్, పటియాలా, పాట్నా, షిల్లాంగ్, శ్రీనగర్, తిరువనంతపురం మరియు లండన్ నగరాలలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది.

అర్హత : అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ పరీక్షలో ప్రవేశానికి దరఖాస్తు చేయవచ్చును.

వయఃపరిమితులు : అభ్యర్థులు 1947 జూలై 2 వ తేదీకి ముందుగాని, 1950 జనవరి 1 వ తేదీకి తరువాతగాని జన్మించియుండరాదు. ఈ వయఃపరిమితులు ఏ పరిస్థితులలోనూ సడలింపబడవు.

కనీస విద్యార్హత : మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైనది. అయినప్పటికీ పరీక్షకు హాజరై లేక హాజరుకాదలచిన అభ్యర్థుల దరఖాస్తులు తాత్కాలికముగా అంగీకరింపబడతాయి; అయితే వారు ఆ పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు దాఖలా 1964 డిసెంబరు 1 వ తేదీనాటికి చూపించవలసి ఉంటుంది.

అభ్యర్థుల ఎన్నిక : వ్రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు సర్వీస్ సెలెక్షన్ బోర్డు ముందు ఇంటర్వ్యూకి హాజరుకావాలి.

శిక్షణ : నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ ఉచితముగా ఇవ్వబడుతుంది. కేడెట్ తండ్రి/సంరక్షకుని నెలసరి ఆదాయం మొత్తం 300 రూపాయలకు మించకుండా ఉంటే ప్రభుత్వము ఆ కేడెట్‌కు ఆర్థిక సహాయాన్నికూడా మంజూరు చేస్తుంది.

దరఖాస్తు ఫారములు : దరఖాస్తు ఫారములు, పూర్తి వివరాలు సమీపములో ఉండే రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ సబ్-ఏరియా హెడ్‌క్వార్టర్సు లేక నేషనల్ కేడెట్‌కోర్ యూనిట్‌నుండి ఉచితముగా లభిస్తాయి.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్ హౌస్, డి హెచ్ క్యు పోస్టాఫీసు, న్యూఢిల్లీ—11 అనే చిరునామాకు మనియార్డరు ద్వారా 1 రూపాయి (ఇది తిరుపతి ఫీజ క్రింద సరిపెట్టబడుతుంది) పంపి, పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు లేక చెక్కులు లేక కరెన్సీనోట్లు అంగీకరింపబడవు. మనియార్డరు కూపనుపై "నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష, మే 1964" అని వ్రాసి, అభ్యర్థి తన పేరును, పూర్తి పోస్టల్ చిరునామాను విడి విడి అక్షరాలతో వ్రాయాలి.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ : భారతదేశములో నివసించేవారికి 1963 డిసెంబరు 30, విదేశాలలోను, అండమాన్, నికోబార్ దీవులలోను నివసించే వారికి 1964 జనవరి 13.

DA-63/350.

పంచాయతీ సమితి కార్యాలయము, అడ్డతీగల

చిట్ టెండరు నోటీసు

T.N. No. 1/63-64.

తూర్పు గోదావరి జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారిచే రిజిష్టరు చేయబడిన కంట్రాక్టరులవద్దనుండి నమూనా ఫారములలో యీ క్రింద వీయబడిన పనులకు సీలువేయబడిన టెండరులు అడ్డతీగల స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరుచే వారి ఆఫీసువద్ద ది. 21—12—63 మధ్యాహ్నం 2 గం. వరకు తీసుకొనబడును. అదేదినమున మధ్యాహ్నం 3 గంటలకు టెండరు పంపినవారి, లేక వారి ఏజంట్ల సమక్షమున అడ్డతీగల పంచాయతీ సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని, వారిచే నియమింపబడిన వారి ఉద్యోగిచేగాని పదరు టెండరులు తెరువబడును. ది. 12—12—63 నుండి 20—12—63 వరకు ఆఫీసు పనిచేయు అన్నిదినములలో ఆఫీసు పనిచేయు కాలములో టెండరు డాక్యుమెంట్లు అమ్మబడును. అయా డాక్యుమెంట్లు కావలసినవారు వారి అప్లికేషనుతోపాటు అడ్డతీగల పంచాయతీ సమితి నిధికి యీ క్రింద వీయబడిన పనులకు వాటికి ఎదురుగా సేల్సుటాక్సుతోసహా చూపబడిన మొత్తమును పెద్దాపురం సబ్ ట్రెజరీలో కట్టిన చెలాను జతిచేసి పంపవలయును. యీ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయింపబడిన దినము ఎక్స్‌ట్రార్డినరీ సెలవుదినము అయినయెడల ఆ మరువాడు యిదివరకే నిర్ణయించిన కాలమునకే టెండర్లు తీసుకొనబడి పై చెప్పిన విధముగా తెరువబడును.

టెండర్లలో ఒకటిగాని, అన్నియుగాని కారణములు తెలియచెప్పకుండగనే నిరాకరించు అధికారము అడ్డతీగల స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారికి కలదు.

అన్ని రేటులు రూపాయలలోను, నయాపైసలలోను అంకెలలోను, అక్షరములలోను కూడా పేర్కొనవలయును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు తప్పక జతపర్చవలయును.

ప్రతి టెండరులోను క్రింద పేర్కొనిన విధముగా ప్రతిపనికి దానికి ఎదురుగా చూపిన ఎర్నెస్టుమనీ డిపాజిట్టు పెద్దాపురం సబ్ ట్రెజరీలో చెల్లించి చలాను జతపర్చవలెను. లేదా ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తంకు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటులు కొని అడ్డతీగల పంచాయతీ సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరుగార్కి ఎండార్సుచేసి టెండరు అప్లికేషనుకు జతపర్చవలెను. ప్రతిపనికి వేరువేరుగా ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టుచేసి ఆ చలానా జతపర్చవలెను. చెక్కులు బ్యాంకు డ్రాఫ్టులు నగదు ఏ పరిస్థితులలోను అంగీకరింపబడవు.

వ. నెం.	పని వివరము.	ఒక్కొక్క టెండరు డాక్యుమెంటు ఖరీదు.	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు.	పనిపూర్తి చేయవలసిన కాలము.	కంట్రాక్టు స్వరూపము
1.	అడ్డతీగల గ్రామములో స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వార్కి వసతి గృహము నిర్మించుటకు.	5—10 రూ.న.పై.	188—00 రూ.న.పై.	4 నెలలు	రేటెడ్.
2.	అడ్డతీగల గ్రామములో విస్తరణాధికారులకు జంట వసతి గృహము నిర్మించుట. టి.యస్.టి. నెం 1	5—10	388—00	4 నెలలు	డిటో
3.	డిటో నెం. 2	5—10	388—00	డిటో	డిటో
4.	డిటో నెం. 3	5—10	388—00	డిటో	డిటో
5.	డిటో నెం. 4	5—10	388—00	డిటో	డిటో
6.	అడ్డతీగల గ్రామములో గ్రామస్థాయీ కార్యకర్తలకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	3 నెలలు	డిటో
7.	వెల్లపూడి గ్రామములో గ్రామస్థాయీ కార్యకర్తకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	డిటో	డిటో
8.	సింగవరం గ్రామములో గ్రామస్థాయీ కార్యకర్తకు వసతి గృహము నిర్మించుట.	3—06	105—00	డిటో	డిటో

బండ్రెడ్డి వెంకటస్వామి,
స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, అడ్డతీగల.

రేడియో

శుక్రవారం - డిసెంబరు 13
శక 1885 మార్గశిర 22

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరం, 6—45 భక్తి రంజని, యాదగిరి లక్ష్మీ నృసింహ సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, ఖురాన్ — ఇ — షెరిఫ్, 7—00 తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 టి. ఎస్. రాజరత్నం పిళ్లే, నాదస్వరం, 7—45 బాపూరావ్ : ఖయాల్, బాన్‌సాహెబ్ దీక్షిత్ : ఠప్పా, 8—15 దేశభక్తి గేయాలు, బృందగానం: 8—30 సీతాకృష్ణస్వామి : వీణ. మధ్యాహ్నం : 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వతె, 2—20 హైదరాబాద్ బి వతె. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05, ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వతె, 7—45 కర్నాటక సంగీత కచేరీ. (మద్రాస్ నుండి రిలే), 9—30 జయభేరి (రూపకం) 9—45 బాపూరావ్ : ఖయాల్, బాన్‌సాహెబ్ దీక్షిత్ : ఠప్పా.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 2—00 వాతావరణ సూచన, గ్రామ కదంబం. సాయంత్రం : 6—00 హైదరాబాద్ ఎ వతె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి (రూపకం).(మద్రాసునుండి రిలే), 7—45 హైదరాబాద్ ఎ వతె, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వతె, 9—45 సీతా కృష్ణస్వామి : వీణ.

విజయవాడ - 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసారం విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 ఎస్. గోపాలరత్నం. మధ్యాహ్నము : 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, చూచివద్దాం — అరకులోయ రూపకం, 12—10 భారతదేశం, వైనాభూతం, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, స్త్రీల కార్యక్రమం, పల్లె మనతోటలో గేయం, చక్రభ్రమణం, సీరియల్, నాటిక 4వ భాగం, కోడూరి కౌసల్యాదేవి నవలకు రేడియో అనుసరణ, పత్య, 1—50 తె. వా., సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, ప్రజాళిక పురోగతి, భూ సంస్కరణ, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం (మద్రాస్ నుండి రిలే), 7—45 సంగీత కచేరి (మద్రాసునుండి రిలే), 9—25 స్వరలహరి 9—45 ఎస్. గోపాలరత్నం.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—15 ఆ. వా., 8—00 మధురగీతం, మధ్యాహ్నము : 1—00 హిందూస్థానీ సంగీతం, ఎ. కానన్, మాళవి కానన్, 1—30 గానమంజరి, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు) మన రాజ్యాంగ పద్ధతి, కేంద్ర ప్రభుత్వం ప్రసంగము, కె. సత్యనారాయణ : విదేశాలలోని విద్యార్థుల జాబులు. : ఇటలీ ప్రసంగం, కె. తిరుమలాచారి. సాయంత్రము : 5—40 బి. ఎస్. లలితాబాయ్, 7—45 మద్రాసు బి వతె, 8—55 విరామ సంగీతం, 9—00 వార్తాగోష్ఠి, 9—15 కదంబం (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడ), 9—45 సంగీతాంభుతం మన్నార్‌గుడి సావిత్రి అమ్మాల్, గోటువాద్యం, 10—00 చిత్రగానం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాసు ఎ వతె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి. మధ్యాహ్నము: 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం: సాయంత్రము : 6—35 బి. ఎస్. లలితాబాయ్, 7—00 తె. వా., 7—15 సంగీత మాల, 7—30 జయభేరి, 7—45 అలత్తూరు సోదరులు.

తాడేపల్లిగూడెం రైతు కాంగ్రెసు

సిద్ధర, డిశంబరు 10:— తాడేపల్లిగూడెం రైతు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు:

శ్రీ జి. వి. శివరామరాజు, శ్రీ ఎన్. రఘునాయకులు (ఉపాధ్యక్షులు), శ్రీ కె. వేణుగోపాలరావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ ఎన్. సూర్యనారాయణమూర్తి, శ్రీ పి. నారాయణస్వామి (సంయుక్త కార్యదర్శులు).

ఈ కమిటీ ప్రథమ సమావేశం డిశంబరు 17 న జరుగుతుంది.

ఒంగోలులో కెమిస్టు డ్రగ్గిస్టు సంఘం స్థాపన

ఒంగోలు, డిసెంబరు 6:— ఒంగోలు కెమిస్టులు అండ్ డ్రగ్గిస్టుల సమావేశం శ్రీ తాతా బాలయ్యశెట్టి అధ్యక్షతన యిటీవల జరిగింది. శ్రీ కె. యల్. నరసింహం డ్రగ్గిస్టు చట్టాన్ని గురించి ఉపన్యసించారు. మందుల వ్యాపారస్థులు ఒక సంఘం ఏర్పరచుకొనవలసిన ఆవశ్యకతను వివరించారు. ఒంగోలు మర్చెంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మద్ది వరదరాజం కూడా ఉపన్యసించారు. తదుపరి ఒంగోలు కెమిస్టులు అండ్ డ్రగ్గిస్టుల అసోసియేషన్ స్థాపించబడింది. కార్యవర్గం ఎన్నిక జరిగింది. శ్రీ తాతాబాలయ్యశెట్టి (అధ్యక్షుడు), నల్లమల్లి వెంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు), కె. ఎల్. నరసింహం (కార్యదర్శి), వి. రాఘవయ్య (సహాయ కార్యదర్శి), తాతా చినబాలయ్య (కోశాధికారి), గోనుగుంట శ్రీరాములు, నిమ్మగడ్డ సుబ్బయ్య శర్మ, మన్నెం నరసింహం, మన్నె వెంకటేశ్వర్లు, ఆలపాటి కోటేశ్వరరావు, ఐ. రామారావు, కార్యవర్గ సభ్యులు. (మ. ఐ.)

పాత కొత్తల మేలుకలయిక పానుగంటి రచన

డాక్టర్ వీరభద్రశాస్త్రి ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 8 :— ఉస్మానియా ఆర్ట్సు కళాశాలలో తెలుగు సాహిత్యసమితి ఆధ్వర్యాన రెండవతేదీన, 'సరిశోధకోపన్యాసం' జరిగింది. డాక్టర్ ముదిగొండ వీరభద్రశాస్త్రి "పానుగంటివారి సాహిత్యము"లో తాను చేసిన పరిశోధన గురించి ప్రసంగించారు. డాక్టర్లు బి. రామరాజు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం పానుగంటివారి చిత్రపటానిష్కరణ గావిస్తూ శ్రీ శాస్త్రిగారి కృషిని ప్రశంసించారు. సమితి నిర్వాహకులు ఎస్. వి. రామారావు సభకు స్వాగతంచెబుతూ "తెలుగు జాతికి చిరస్మరణీయులైన పానుగంటిలక్ష్మీ నరసింహారావు తెర మరుగున పడిపోతున్న తరుణంలో ఆయన సాహిత్యంపై సమగ్రమైనాత్మకమైన పరిశోధన సలిపి శాస్త్రిగారు దేశానికి మేలు చేకూర్చారు" అన్నారు.

డాక్టర్ వీరభద్రశాస్త్రి యిలా అన్నారు : "వచన వాఙ్మయ నిర్మాతగా, నాటక నిర్మాతగా, హాస్య వాఙ్మయ స్రష్టగా, పానుగంటి వారికి విశిష్టమైన స్థానం ఉంది. కందుకూరి తలపెట్టిన ఉద్యమానికి శాశ్వతమైన సాహిత్యరూపం ఇచ్చిన ఘనత పానుగంటివారిది. 50, 60 ఏళ్ళక్రితం దేశంలో ఏర్పడిన యుగసంధి సమయంలో తరలిపోతున్న ప్రాచీన సంస్కృతిని ఒక కంటా, రానున్న నవ్యసంస్కృతిని వేరొక కంటా గమనించి సాహిత్యసృష్టి గావించిన మహనీయులలో పానుగంటివారొకరు. ఇట్టి యుగసంధిలో ఉద్భవించిన సాహిత్యాన్ని పరిశీలించడం భావితరాలవారి పురోగతికి ఎంతో అవసరం."

'సాక్షి' రచనలు పానుగంటివారి సమగ్రమైన లోకపరిశీలనాదృష్టికి నిదర్శనం అని వివరిస్తూ "నాటక రచయితగా వారి ప్రతిభ అనన్య సామాన్యమైనది, అందరూ తమ నాటకాల్లో పాత్రలను చిత్రిస్తే, ఆయన పాత్రలను సృష్టించారని, ప్రతి చిన్న పాత్రనూ ప్రధాన పాత్రగా రూపొందించడం ఆయన ప్రత్యేకత అని శ్రీ వీరభద్రశాస్త్రి అన్నారు. పానుగంటి లక్ష్మీనరసింహారావు బహుముఖ ప్రజ్ఞను కొనియాడారు.

బాలికోన్నత పాఠశాలకు రు:4 వేలు విరాళం

సింగరేణి కాలరీస్ మేనేజర్ ఔదార్యం

కొత్తగూడెం, డిశంబరు 8:— స్థానిక సెంట్‌మేరీస్ బాలికోన్నతపాఠశాల వార్షికోత్సవం యీమధ్య యిక్కడ జరిగినది. సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ యస్. కె. నర్గుండ్‌కర్ సభకు అధ్యక్షత వహించారు.

ప్రధాన ఉపాధ్యాయిని సిస్టరు అనమేరియా అతిథులను ఆహ్వానించారు. బాలికలచే నృత్యగీత కార్యక్రమములు ప్రదర్శింపబడినవి.

గతసంవత్సరంలో (1963) ప్రభుత్వ పరీక్షలలో నూటికి 96 మంది ఉత్తీర్ణులైనందులకు అభినందిస్తూ — యీ పాఠశాల అన్నిరంగాలలో చాల ఉత్తమముగా ఉన్నందున రు 4,000— నగదుబహుమతిని శ్రీ నర్గుండ్‌కర్ కాలరీ కంపెనీ తరపున బహూకరించారు.

శ్రీ నర్గుండ్‌కర్ మాట్లాడుతూ గతసంవత్సరములో అయిదవ గనివద్ద యీ పాఠశాల అనుబంధ పాఠశాల ప్రారంభించినందులకు అభినందింతుతూ, గౌతమిగనివద్దకూడా యింకొక అనుబంధపాఠశాల నడపాలని కోరారు. (మ. ఐ)

టాక్సీ-లారీ ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థి మృతి

సంతాపసూచకంగా రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ మూసివేత

రాజమండ్రి, డిసెంబర్ 10:— వెచ్చా సుబ్రహ్మణ్యం (17) అనే పి. యు. సి. విద్యార్థి మృతికి సంతాపసూచకంగా నిన్న యిక్కడ ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల మూసివేయబడింది.

ఇతడు రాజమండ్రినుంచి టాక్సీలో అన్నవరం వెళుతుండగా ఈ టాక్సీ, లారీ ఢీకొన్నవి. ఆ సందర్భంలో ఇతడు గాయపడ్డాడు. తరువాత ఇతనిని కాకినాడ హాస్పిటల్‌లో చేర్చారు. అక్కడ చనిపోయినాడు.

టాక్సీ డ్రైవర్ శ్రీ యం. సుబ్బారావు (22) కూడా కాకినాడ హాస్పిటల్‌లోనే మరణించాడు.

కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రాఘవాచారి అధ్యక్షతను సమావేశమై విద్యార్థి మృతికి సంతాపం ప్రకటించారు.

రు. 8 లక్షలకు బాపట్ల కౌన్సిల్ బడ్జెటు ఆమోదం

బాపట్ల, డిసెంబర్ 9:— శ్రీ కాకుమాను భావనారాయణ అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశంలో 1963—64 సంవత్సరమును రివైజుడు ఎస్టిమేట్లు, 1964—65సంవత్సరము బడ్జెట్టు ఎస్టిమేట్లు ఆమోదింపబడ్డాయి. బడ్జెటు ననుసరించి 1964—65సంవత్సరమునకు మొత్తం అన్ని పద్దుల క్రింద ఆదాయం రూ 7,40,900 గాను, అన్ని పద్దుల క్రింద ఖర్చు రు8,05,570 లుగను చూపించబడింది.

బడ్జెటునందు లోతరగతి ఉద్యోగస్థుల గృహ కాలనికి రూ 38,500లు, రోడ్లకు రూ 50,000లు, మార్కెట్ల నిర్మాణానికి రూ 20,000లు, జంతు వధశాల నిర్మాణానికి రూ 10,000లు, ప్రాథమిక విద్యాభవనాల నిర్మాణానికి రూ 10,000లు కేటాయింపబడినవి.

హైదరాబాద్, డిసెంబర్ 10:— విశాఖపట్నంలో ఎ. పి. టి. యు. సి. కి అనుబంధించిన పట్టణ ట్రేడ్ యూనియనుల సభను ఈనెల 22 న జరుపడానికి నిర్ణయించారు. శ్రీ భద్రమూర్తి శర్మ కన్వీనరుగా ఏర్పాట్లకై సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అభ్యుదయ రచయిత్రి కృషికి ధన్యవాదాలు

శ్రీమతి ఇలిందల సరస్వతీదేవికి సన్మానం

సత్తెనపల్లి, డిశంబరు 9:— స్థానిక నిరీశ్వర్య సాహిత్యసమితి ప్రజ్ఞాల రచయిత్రి శ్రీమతి ఇలిందల సరస్వతీదేవిని సన్మానించడానికి ఏర్పాటైంది సభకు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీమతి పుతుంబాక పరిమళ్లకాంత ప్రార్థనతో సభ ప్రారంభమైంది. సంస్థ అధ్యక్షురాలు మహాతాజీ త్రిపురనేని సాధువమ్మ సదస్యులకు స్వాగతం పలికారు. కార్యదర్శి పండిత గోడే పూడి వెంకటాపు పరిచయ వాక్యాలు పలికారు.

త్రివేణి ప్రచురణకర్త శ్రీ భావరాజు నరసింహారావు సభను ప్రారంభించారు. తమ ప్రచురణలన్నీ శ్రీ సాధువమ్మ నేనాసదనం గ్రంథాలయానికి బహూకరించటమే కాక, కీర్తిశేషుడు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుపేర ప్రతిసంవత్సరం ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన ఒక విద్యార్థినికి నాలుగు వరహాల చొ జీవిత కాలం బహూకరించ నిశ్చయించుకున్నట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ వాసిరెడ్డి వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ శ్రీమతి సరస్వతీదేవి వ్యాసాలు విజ్ఞానదాయకంగా వుండి మనస్సుకు దీప్తిని కలిగిస్తాయన్నారు. ఆమెరచనలలో చరిత్ర సామాజిక జీవితానికి సంబంధించిన పూర్తి పరిశీలన కానవస్తుందని శ్రీ మాదలవీరభద్రరావు వాకొన్నారు.

"గుంటూరు మండల సర్వస్వం", సంపాదకులు శ్రీ దరువూరి వీరయ్య మాట్లాడిన తదుపరి సభానిర్వాహకుల పక్షమున, స్థానిక గవర్నమెంటు డాక్టరుగారి భార్య శ్రీమతి వెంకట సుబ్బమ్మ పండిత శాలువ, ఖద్దరు చీరె, కుంకుమభరిణ, తాంబూలాదులతో శ్రీమతి సరస్వతీదేవిని సన్మానించారు.

శ్రీమతి సరస్వతీదేవి తనకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని కృతజ్ఞత చెప్పారు. స్త్రీ జనాభ్యుదయ సాధనకు మహిళలలో సంస్కారం పెరగాలనీ, తాను గత రెండు దశాబ్దాలుగా శక్తి వంచన లేకుండా మహిళల నవజీవనానికి ఉపకరించేరచనలు చేస్తున్నానని శ్రీమతి సరస్వతి దేవి ప్రసంగించారు.

పండిత శ్రీ బోడేపూడి వెంకటాపు అభినందనలఅనంతరం, శ్రీ జాపూడి యజ్ఞనారాయణ 'మయసభ' ఘట్టంలో దుర్యోధన యేకపాత్రాభినయం చేశారు.

మెడికల్ గ్రాడ్యుయేట్లకు అభినందన సత్కారం

ఆంధ్ర కాలేజీ అధ్యాపకుల ఆశీస్సులు

విశాఖపట్నం, డిసెంబరు 10:— ఇక్కడ జరిగిన పట్టప్రదానోత్సవసభలో శనివారంనాడు పట్టాలు బహూకరింపబడిన గ్రాడ్యుయేట్లకు, పోస్టు గ్రాడ్యుయేట్లకు స్థానిక ఆంధ్ర మెడికల్ కాలేజీ ఆచార్యవర్గం గౌరవవిందుచేశారు. సన్మానితులను ప్రిన్సిపల్ డాక్టరు పి. నరసింహారావు అభినందించారు.

మెడికల్‌కాలేజీ ప్రారంభింపబడిన నాటినుండి జరుగుతూవచ్చిన కొన్నివిశేషాల గురించి డాక్టరు లక్కరాజు సుబ్బారావు సమీక్షించారు. ఈ కాలేజీతో వివిధ విషయాలకు రికగ్నిషన్‌సంపాదించ యూనివర్సిటీ చేసిన కృషిని తన అనుభవాలను ఆయన పేర్కొన్నారు.

కలకత్తాలోని డాల్ఫిన్స్ లేబొరేటరీల చరిత్రను గురించి ఆయన క్లుప్తంగా ప్రసంగించారు. ఆసంస్థ యీసభాకార్యక్రమాలలో పాల్గొని విందుసన్నాహాలు చేసింది.

వైద్యవిషయాలలో విరివిగా పరిశోధనలు జరిపి, గౌరవ మర్యాదలను అత్యుత్తమ సంస్థలో నడిపి, వృత్తిపొందాతనాన్ని పట్టాలు స్వీకరించినవారంతా పరిరక్షించాలని కర్నల్ యం. వి. రమణమూర్తి ఉత్తేజపరిచారు.

డాక్టరు ఎస్. సత్యమూర్తి, డాక్టరు ఎ. శ్రీరామచంద్రమూర్తి వరసగా గ్రాడ్యుయేట్ల తరపున, పోస్టుగ్రాడ్యుయేట్ల తరపున తమకు జరిపిన సత్కారానికి కృతజ్ఞత చెప్పారు.

కింగ్‌జార్జి ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు ఎ. ఎస్. రఘునాథన్ వందన సమర్పణ కావించారు.

కృష్ణాజిల్లాలో శిక్షణ శిబిరాలు

చిలకలపూడి, డిసెంబర్ 5:—జాతీయపొదుపు పథకం ఏజెంట్లకు, స్వచ్ఛందసేవకులకు, దళపతులకు, సంఘ సేవా సంస్థల సభ్యులకు, బ్లాక్‌అధికారులకు కృష్ణాజిల్లాలోని తాలూకా ముఖ్యపట్టణాలలో నవంబర్ మాసంలో శిక్షణ శిబిరాలు నిర్వహించబడినవి.

శిక్షణ పొందినవారిలో 126 మంది అథరైజుడుఏజెంట్లు. మిగిలినవారు 334 మంది. బడ్జెటింగ్, సేవింగ్, అమ్మకం, ప్రచురణ, ప్రజాసంబంధం, నేషనల్ సేవింగ్సు సెక్యూరిటీస్‌లో శిక్షణ యివ్వబడింది.

లిస్టర్ 6 హెచ్.పి., 650 ఆర్.పి.ఎమ్. ఆయిల్ ఇంజను— క్రూడ్ ఆయిల్‌తో పనిచేయును



- తేలికగా నడపగలిగేది; తేలికైన నిర్మాణము
- క్రూడ్ ఆయిల్‌మీద పనిచేస్తుంది కనుక పొదుపైనది
- ప్రపంచమంతటా ఉపయోగింపబడి నమ్మకమైనదని నిరూపింపబడినది
- విడి భాగములు వెంటనే లభిస్తాయి
- వాల్టాస్‌వారి అమ్మకము తర్వాత సర్వీసువల్ల సౌకర్యము కలది

పేరుగాంచిన బ్రిటిష్ కంపెనీ అగు ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి పైసెన్సు క్రింద లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్ వారిచే తయారుచేయబడుతోంది.

డిస్ట్రిబ్యూటర్లు: VOLTAS వాల్టాస్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్: బొంబాయి-1
ఆఫీసు : 115-116, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

దేశ రక్షణ

దేశాభివృద్ధి



రెండూ రెండు ముఖ్యాంగాలు

దేశాభివృద్ధి ప్రణాళికలు ఇప్పుడు దేశరక్షణలో ఒక భాగమే అయినాయి. ప్రస్తుత అత్యవసర పరిస్థితికి అనుగుణముగా వేటికి ఎక్కువ ప్రాధాన్య మివ్వవలెనో నిర్ణయించి, విద్యుచ్ఛక్తి ప్రణాళికలకు ఉక్కు, యంత్రములు, యంత్ర పరికరములు, విద్యుదుత్పాదక యంత్రములు, బొగ్గు త్రవ్వకము, రైల్వేలు మొదలైన ప్రధాన పరిశ్రమలకు ఎక్కువ సొమ్ము కేటాయించబడింది. ఇంజనీరింగు, వైద్య శాఖలలో పనిచేసే సిబ్బంది తర్ఫీదుకి కూడా ప్రాధాన్య మివ్వబడింది.

పటిష్ఠమైన ఈ పునాదిపైననే దేశ రక్షణ శక్తి అనే భవనం నిర్మింపబడుతుంది. మన సమస్యలకు ఇది ఒక్కటే పరిష్కారమార్గం.

మనసా, వాచా, కర్మణా ఈ కృషికి మీరు తోడ్పడండి. లక్షలకొలది భారతీయుల పట్టుదల, స్వార్థ త్యాగము, దీక్షతోడనే భారతదేశ రక్షణశక్తి అభివృద్ధి చెందగలదు.



ప్రణాళికలతో ముందుకు సాగిపోదాము

దేశరక్షణ కృషికి ఇతోధికముగా తోడ్పడండి

DA 63/394

చేనేత చీరె

"కాశ్మీర్ బ్యూటి" చేనేతచీరె రు. 8/-లు మాత్రమే. 2 చీరెలు రు. 15/-. 3 చీరెలు రు. 21/-. 4 చీరెలు రు. 27/- డీలక్స్ నాణ్యత చీరె రు. 12/-. 2 చీరెలు రు. 22/-. 4 చీరెలు కొన్నవారికి ఒక నూతన సంవత్సరపు పాకెట్ డైరీ, ఒక పెర్ఫ్యూమ్ బ్లౌజు ముక్క ఉచితం. 4 చీరెల ఆర్డరుకు పోస్టేజి, ప్యాకింగు కూడ ఉచితం.

ROSHAN LAL & SONS, (AP) Ajmal Khan Road, NEW DELHI-5.



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు. వలన లాభము. కలుగును. పది రోజుల మందు: వెల రు. 25/— మెంటల్ టానిక్ వెల రు. 8/—

రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా గ్రామ వైద్యాలయం, ఉన్మాద చికిత్సాలయము, చౌక్ మైదాన్ ఖాన్, నార్మినార్ హైదరాబాద్—ఆం. ప్ర.

ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,

(భారత ప్రభుత్వ సంస్థ)

ఇండో-జాపనీస్ ప్రోటోటైప్ ప్రొడక్షన్ అండ్ ట్రెయినింగ్ సెంటర్, బాలిటికురి పో.ఆ., హౌరాజిల్లా (పశ్చిమ బెంగాల్) నందు లఘు పరిశ్రమ లందలి పారిశ్రామిక వర్కర్లకు అడ్వాన్సుడు సాంకేతికశిక్షణ

జపాన్ ప్రభుత్వపు సహాయ్యంతో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన హౌరా యందలి ఇండో జాపనీస్ ప్రోటోటైప్ ప్రొడక్షన్ అండ్ ట్రెయినింగ్ సెంటరునందు దిగువ తెల్పిన వృత్తులలో శిక్షణకు స్మాల్/మైట్ ఇంజినీరింగ్ పరిశ్రమలందలి పనివారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. టర్నింగ్	9. పాటరన్ మేకింగ్
2. గ్రైండింగ్	10. మౌల్డింగ్
3. మిల్లింగ్	11. పెయింటింగ్ (పారిశ్రామిక)
4. మెషీనింగ్	
5. ఫిట్టింగ్	12. ఫోర్జింగ్
6. టూల్ మేకింగ్	13. ఎలెక్ట్రికల్ కొంత పనిముట్లు
7. హీట్ ట్రీట్‌మెంట్	
8. వెల్డింగ్	14. టెస్టింగ్ లేబరెటరి

పై వివిధవృత్తులలో శిక్షణ జపాన్ దేశీయ మరియు భారతీయ నిపుణులచే ఇవ్వబడును. ఇది 1964, జనవరిలో ఒకప్పుడు మొదలుపెట్టి 6 నెలల కాలము ఉండును. వివిధ వృత్తులలోని ఖాళీలసంఖ్య 72.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక తత్సమానము. తగియున్నవారి విషయంలో ఇది సడలించబడును. ఇంగ్లీషు చదువగలిగి, వ్రాయగలిగియుండుట వాంఛనీయము. అర్హతపొందిన ఐ.టి.ఐ. బాలురు కూడ చేరవచ్చు. అయితే లఘు పరిశ్రమల యూనిట్లనుంచి వచ్చు అభ్యర్థులను ప్రవేశపెట్టుటకొన్ని పిమ్మట సీట్లున్నయెడల ఉండ వలెను.

అనుభవము: ఆయా వృత్తియందు కనీసము 2 సంవత్సరములు.

వయస్సు: 17 నుంచి 30 సంవత్సరములు.

స్టయి పెండు: నెల 1 కి రు. 60/- లు. **కాషన్ మనీ**: రు. 45/- లు. కోర్సు పూర్తి చేసినపిమ్మట వాపసు చేయబడును.

సదుపాయములు: బయటి ఊళ్ళనుంచి వచ్చు ట్రెయినీలకు హాస్టలు వసతి ఏర్పరచబడును. ఇట్టివారు హాస్టలులో భోజనము చేయుటకు అందుకు ప్రతినెల ఒక నిర్ణీత తేదీ లోపల డబ్బు చెల్లించుచుండవలెను.

దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరిని నిర్ణీత ఫారములో పంపవలెను. ఈ ఫారములు ఆయా స్టేట్ స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు నుంచి, ఈ కేంద్రము నుంచి లభించును. దరఖాస్తు ఫారమునకు అభ్యర్థనతో తగు మొత్తమునకు స్టాంపులు అంటించి, స్వంత అడ్రసు వ్రాసిన 4"×5" "సైజు కవరును చేర్చి పంపవలెను. అభ్యర్థి ఎవరి క్రింద పనిచేయుచున్నాడో ఆ యజమానిచే పంపబడి ఆ ప్రాంతపు స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరుచే సిఫారసు చేయబడిన దరఖాస్తులు మాత్రమే గమనించబడును.

ఆయా ప్రాంతముల స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ల డైరెక్టర్ల ఆఫీసులలో దరఖాస్తులు తీసికొనబడు కడపటి తేదీ 1963, డిసెంబరు 20.

వైద్య పరీక్ష రీత్యా అర్హులని తెలియబడిన అభ్యర్థులు ట్రెయినింగ్ కోర్సునందు చేరనివ్వబడరు.

DA-XXIII(943)|63

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

క్రీడాలోకం

డురాండ్ ఫుట్‌బాల్

ఆంధ్రపోలీసుజట్టు ఫైనల్స్‌కు రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 10:— గతపక్షం నుంచి కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహింపబడుచున్న డురాండ్ ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రపోలీసుజట్టు (ఛాంపియన్లు) ఫైనల్సుకు వచ్చారు. ఫైనల్సులో కలకత్తా లీగ్‌విజేతఅయిన మోహన్‌బగాన్ జట్టు మీద బుధవారం ఆడవలసి ఉంది.

నిన్నసాయంత్రం సెమీఫైనల్సులో ప్రసిద్ధిగాంచిన తూర్పుబెంగాల్ జట్టు (కలకత్తా) వారిమీద 2—1 గోల్సుతో ఘనవిజయం సాధించారు. ఆట ప్రతిభలో ఉభయులు సమానులే. వీరి మధ్య విజయం ఆరోజు ఆటమీద ఆధారపడి ఉంటుంది. ఈ పోటీలో, ఉభయజట్లు అవతలివారిగోలుమీద ప్రశంసనీయమైన దాడులు చేయుటంతో ఆట రసవత్తరంగా ఉంది. ఇరు పక్షముల డిఫెన్సు ఉన్నతస్థాయి యందుకోవటం వల్ల ఎక్కువ గోల్సు సాధ్యంకాలేదు. ఆట విరామ సమయానికి ఎవ్వరూ గోలుచేయలేదు. విరామం తర్వాత 10 నిమిషాలకు తూర్పుబెంగాల్ జట్టు బి. చటర్జీ ద్వారా మొదటిగోలు చేసింది. కాని మరునిమిషంలోకే ఆంధ్రపోలీసుజట్టు తొమొదటి గోలు జుల్ఫికర్‌ద్వారా చేసి ఆటను సమస్థాయిలోకి దింపారు. ఆటతర్వాత తూర్పుబెంగాల్ జట్టు పలుమార్లు గోలుచేయుటంలో పొరపాట్లు చేశారు. ఆంధ్రపోలీసుజట్టుకు ఒకేఒక సదవకాశంవచ్చింది. యూసుఫఖాన్ విసిరివేసిన బంతిని జఫర్ సమయస్ఫూర్తితో గోలులోపలికి చేర్చాడు.

శ్రీకాకుళం జిల్లా క్రీడోత్సవాలు

(శ్రీకాకుళంజిల్లా, డిసెంబర్ 4:— (శ్రీకాకుళం జిల్లా గేమ్సు అండ్ స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యాన యిటీవల ఆటలు పోటీలు జరిగినవి.

ఈ సందర్భంలో హైస్కూలు మైదానంలో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. కలెక్టర్ శ్రీ ఎస్. కె. మురళీధరరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ బి. ఎస్. శాస్త్రి నివేదిక చదువుతూ, ఈ మూడవ ఆటల పోటీలకు హెచ్చుగా జిల్లా నలుమూలలనుండి ప్రతినిధులు వచ్చి పాల్గొన్నారని, వీరిలోనుంచే అఖిలభారత ఖ్యాతి నార్జించే వ్యాయామ వీరుడు తయారవాలని చెప్పారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు మాట్లాడుతూ, దేశ రక్షణకోసం ఆటల పోటీలు నిర్వహించడం అవసరమని చెప్పారు.

శ్రీమతి లక్ష్మి హనుమంతునాయుడు ఆటల పోటీలలో గెల్చినవారికి, బహుమతులు, యోగ్యతాపత్రాలు పంపిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ ఎథ్లెట్ ప్రతినిధి శ్రీ జి. స్వామినాయుడుకు ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్పు లభించింది. విశాఖ ఇంపీరియల్ టుబాకో కంపెనీవారు ఒక ట్రోఫీ, శ్రీకాకుళం బాటా కంపెనీవారు ఒక ట్రోఫీ శ్రీస్వామినాయుడుకు బహూకరించారు.

టెన్నిస్ డబుల్స్: (కలెక్టర్ పి. ఎ.) బి. రామస్వామి, (సర్కిల్ ఇన్‌స్పెక్టరు) ఇ.రామచంద్రరావు.

పుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబాడీ— శ్రీకాకుళం ఒలింపిక్ ఎసోసియేషన్: బాల్ బాడ్‌మింటన్ (ఆయుదుగురు) సాలూరు క్లబ్బు, షటిల్ బాడ్‌మింటన్—శ్రీరాంనగర్, గరివిడి.

బాలికల టెన్నికోయిట్—షటిల్ బాడ్‌మింటన్: శ్రీకాకుళం గవర్నమెంట్ గరల్స్‌హైస్కూల్ 80 మీటర్ల (బాలికలకు) ప్రభుత్వ కళాశాల—శ్రీకాకుళం.

ప్రేక్షకుల పరుగు (జిమ్‌ఖానా) డిప్యూటీ కలెక్టర్ .వీ: శివస్వామి, కాన్వెంట్ మిస్‌హగ్స్, టగ్‌ఆఫ్‌వార్—కలెక్టర్.

పాలకొండ టవునుహాల్ క్లబ్బువారు వారి. వచ్చిన ఆరు బహుమతులు వేలంవేయుగా, రు. 30 వచ్చినవి. మొత్తం ఎన్. డి. ఎఫ్. కు విరాళంగా చదివించబడినది. (మ. వి.)

గుంటూరులో రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్:

హైదరాబాద్, డిసెంబరు 10:— 4 వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ గుంటూరులో జనవరి 11 నుండి 19 వరకు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అనుమతించింది.

పోటీలు ఎ. వి. ఆర్. సన్స్‌క్లబ్‌లోనూ, పోలీసుక్లబ్‌లోనూ నిర్వహింపబడును. ఎంట్రీలు 28 డిసెంబరులోగా, శ్రీ ఆర్. కె. వి. రమణశాస్త్రి, రామన్నపేట, కొరిటిపాడురోడ్డు, గుంటూరుకు పంపవలసి ఉంది.

నర్సాపురం సెక్షన్ హైవేస్ సిబ్బంది సమ్మె

పాలకొల్లు, డిసెంబరు 4:— నర్సాపురం సెక్షన్‌లోని హైవేస్ సిబ్బంది సమ్మెచేశారు.

రోడ్ల ఇన్‌స్పెక్టర్లకు, గ్యాంగుకూలీలకు వేతన నిర్ణాయక సంఘం సిఫారసులను అమలు జరపవలసిందని రోలర్ అండ్ లారీ డ్రైవర్లు క్లీనర్లకు, ఫైర్‌మెన్‌కు హనుమంతరావు కమిటీ నివేదిక ప్రకారం జీతాలు యిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వారు తీర్మానించారు.

సెలవులు యిస్తూ, ఉద్యోగాలు ఖాయం చేస్తూ గ్రాట్యుయిటీ యిస్తూ ఉత్తరువులు జారీచెయ్యాలని కూడా వారు కోరారు. (మ. వి.)

(6 వ కాలం తిరువాయి)

వ్యాపారసరళిలో కొనసాగించే పద్ధతులను కట్టుదిట్టంగా అణచివేయాలని కౌన్సిల్ పేర్కొన్నది.

పారిశ్రామిక శిక్షణకు నెలకొల్పబడవలసినవాలుగు ప్రాంతీయ కేంద్రాలు, తదితర పథకాల వివరాలు రూపొందించడానికి నిపుణుల సంఘాలను నియమించారు. రు. 21.5 కోట్లకుపైగా ఖర్చుతో కొత్త సాంకేతిక సంస్థలను నెలకొల్పడానికి, ఉన్నవాటిని విస్తృతపర్చడానికి ఉద్దేశించబడిన పథకాలను ఆమోదించారు.

ప్రతిరాష్ట్రంలోని సాంకేతిక సంస్థలలో ఇరవైఅయిదుశాతం సీట్లు, రాష్ట్రేతర ప్రాంతాల విద్యార్థులకు లభించాలన్న సూచనను కౌన్సిల్ త్రోసివేసింది.

అసెంబ్లీ నమూనాలో ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు సభలు

జరుగగలవని ప్రో-ఛాన్స్‌లర్ శ్రీ పి. వి. జి. రాజు ప్రకటన

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 11:— శాసనసభల నమూనాలో యికముందు ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు సమావేశాలు జరుగగలవు.

ఈ వారాంతమందు జరిగిన సెనేటు సమావేశానికొకదానికి ప్రొ ఛాన్స్‌లర్ శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు. ఇకముందు జరుగబోయే సెనేటు సమావేశాలకు తానే అధ్యక్షత వహించకలననియు, అందుచేత శాసనసభ సమావేశాలులేని సమయంలోనే సెనేటు సమావేశాలేర్పాటు చేయవలసినదని ఆయనఅన్నారు.

సెనేటు సమావేశంలో వచ్చే ప్రశ్నావళికి సంబంధించినయావత్తు 'ఫైల్సు'తో సహా ఒక ఉ.పీ.యు సిబ్బంది సెనేటు హాలులో, ప్రశ్నలకు సమాధానాలిచ్చేందు కనువుగా సంసిద్ధంగా హాజరులోవుండా లని ఆదేశించవలసిందిగా వైస్ చాన్స్‌లర్‌తో శ్రీ పి. వి. జి. రాజు నొక్కుచ్చారు.

అవసరానికి కలిసిరాని కాలక్షేపం, నిరుపయోగ సమాధానాల అలవాటులను విరమించడం అవసరమనికూడా ఆయన వక్కాణించారు.

శుక్రవారం సెనేటు సమావేశం ప్రారంభం అయి పదకొండు గంటలు జరిగి శనివారంరాత్రి ఏడు గంటలకు ముగిసింది.

తన సమాధానాలకు ప్రొ ఛాన్స్‌లర్ విపరీతార్థాలు, అన్వయాలు చేస్తున్నారని వైస్ చాన్స్‌లర్ డాక్టరు ఎ. ఎల్. నారాయణతన అభ్యంతరాన్ని తరచు తెలియచేస్తూ వచ్చారు.

వేదికనుండి ఆయన దిగి పోవడానికి కూడా ఒక సందర్భంలో ఉద్యమించారు.

సుదీర్ఘం

యూనివర్సిటీ పుట్టి యిప్పటి 37 ఏండ్లు అయింది. సాధారణంగా లోగడ మూడు నాలుగు గంటలకు మించి సెనేటు సమావేశాలు ఎన్నడూ జరుగలేదు.

ఇదివరలో ప్రొ ఛాన్స్‌లర్లంతా సెనేటు మీటింగులకు లాంఛన ప్రాయంగా హాజరవడం, కొంచెంసేపు అక్కడ వుండటం, ఆపిమ్మట కార్యక్రమం నడిపించమని వైస్ ఛాన్స్‌లర్‌కు చెప్పి తదుపరి సభాకార్యక్రమం చాలించడం జరుగుతూ వుండడం ఆచారం.

కాని యిప్పటిసెనేటు సమావేశం,యూనివర్సిటీ చరిత్రలోఅపూర్వం. ఎజండాలో 143 ప్రశ్నలున్నాయి.

ఎజండాలోని, నూటిప్రశ్నలకు నూటి సమాధానాలు యివ్వడం యిదివరలో వుంటున్న ఆచారం.

యదార్థానికి 211 ప్రశ్నలను ముగ్గురు సెనేటుసభ్యులు ఏర్పి కూర్చి సిండికేటుకు,వైస్ ఛాన్స్‌లరుకు సమాధానాలనిమిత్తం పంపినట్లు తెలుస్తున్నది. వీటి విషయమై దర్యాప్తుకు ఉపసంఘం నియమింప బడినట్టుకూడ సిండికేటు తరువాత తెలుపబడింది.

ఈ ఉపసంఘం, పైన ఉదహరించిన ప్రశ్నావళినుంచి యీసెనేటు సమావేశంలో సమాధానం యివ్వడానికి అనువయినవాటిని ఏరి నిర్ణయించింది.

సంప్రదాయానుగుణంగాను, నిబంధనలకు వ్యతిరేకంగానూవున్న ప్రశ్నలను యీ ఉపసంఘం త్రోసివుచ్చింది.

మిగతా ప్రశ్నలు రానున్న సెనేటులోచర్చింపబడవచ్చునని ప్రొఛాన్స్‌లర్ సూచనపై తెలియచేయబడింది.

ప్రస్తుతం ఎజండాలోచేరని ప్రశ్నలు 68 వున్నాయి. ముగ్గురుసభ్యులు అనగా శ్రీ పి.సుందరయ్య (శాసనసభ ప్రతిపక్షనాయకుడు),శ్రీజె. ఎన్. ఆర్. కృష్ణయ్య, శ్రీ ఇ. సుబ్బారావు,అంగీకరింపబడని తమ ప్రశ్నలను, తమస్వంతబాధ్యత మీద సెనేటు సభ్యులకు, పత్రికలకు పంచిపెట్టారు.

తను కూర్చునేందుకు కుర్చీచాలా వెనుకగా దూరంగా వేశారని, విద్యాశాఖడైరెక్టరుకు(సభకు రాలేదు)కేటాయించినకుర్చీలోతానిప్పుడు కూచోవలసి వచ్చిందని శ్రీ పి. సుందరయ్య విమర్శించారు.

శాసనసభలనుంచి సెనేటుకు ఎన్నికయిన సభ్యులకు ప్రభుత్వోద్యోగులకంటె ప్రాధాన్యం యీయవలసివుంటుందని కూడా ఆయన వక్కాణించారు. ఈ విషయం పరిశీలింపబడగలదని వైస్‌చాన్స్‌లర్ అన్నారు.

ప్రశ్నలకు అవకాశం ఎజెండాలోని రెండవ అంశం. ఇదిసరిగా శాసనసభ సమోనాలోకి మార్చబడింది.

అధిక్షేపణ

శాసనసభల నమూనాలో సెనేటు సభలు జరగడంసబబుకాదని, సి. ఆర్. రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. సుబ్రహ్మణ్యంఅన్నారు. ప్రొఛాన్స్‌లర్ అవలంబిస్తున్న విధంగా సెనేటు చర్చలు జరగడం సంభవంకాదనికూడా ఆయన వక్కాణించారు.

ఈ క్రొత్త పద్ధతి విషయమై శ్రీ కె.సర్వేశ్వరశాస్త్రి 'పాయింట్ ఆఫ్ ఆర్డరు' లేవతీశారు.

ఈ అధిక్షేపణలను శ్రీ పి. వి. జి. రాజు త్రోసివేశారు. శాసనసభలలో వుంటున్న ప్రజాస్వామ్య సంప్రదాయాల ఆచరణ అవశ్యకతను గురించి శ్రీ రాజు నొక్కి వక్కాణించారు. ప్రతిప్రశ్నకు తగిన వ్యవధి, ప్రతి సభ్యునకు దానికి సంబంధించిన సమాచారం పూర్తిగా తెలియాలనికూడా ఆయన వక్కాణించారు. ఏ విషయంలోను రహస్యం దాపరికం వుండటానికి అవకాశం వుండరాదని ఆయన గట్టిగాచెప్పారు.

అయితే లోగడవుంటున్న సెనేటు సమావేశ సాంప్రదాయాలను నియమాలను మార్చడం అవసరం అని శ్రీ కె. సర్వేశ్వరశాస్త్రి వచించారు.

అట్టి మార్పుకు అవసరంలేదని అట్టి చర్యల పట్ల తనకు విశ్వాసంలేదని ప్రొ ఛాన్స్‌లర్ వచించారు. ఆచార సాంప్రదాయాలు వాటంతటవే ఆవిర్భవించి అమలులోకి రాగలవని ఆయన గట్టిగా వక్కాణించారు.

ఫైలు గల్లంతు

విశాఖపటం, డిసెంబరు 10:— ఆంధ్ర యూనివర్సిటీలో ఉంటున్న ఒక ఉపాధ్యాయునికి సంబంధించిన ఫైలు కనిపించడం లేదు. ఇది ఆంధ్రోపాంజీ శాఖలో రీడరుగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్. సుబ్బారెడ్డి పదవి ఖాయంచేసే సందర్భంలోనిది.

దీని విషయమై సెనేట్ సమావేశంలో అసెంబ్లీ (ప్రతిపక్ష నాయకుడు) శ్రీ పి. సుందరయ్య ప్రశ్నించారు.

కొన్ని పత్రాల మాతృకలను సరఫరాచేయాలని రీడరును కోరినా యింతవరకు అవి పంపబడలేదని వైస్ చాన్స్‌లర్ వాకొన్నారు. దానికి సంబంధించిన ఫైల్సు కనబడటం లేదని, యీ ఫైల్సు సంబంధించిన "ఎక్నాలెడ్జిమెంటు" మాత్రం యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలు యిచ్చారనీ, దానిపైన డిప్యూటీ రిజిస్ట్రారు సంతకం ఉందనీ ఆయన అన్నారు.

అయితే, ఆ డిప్యూటీ రిజిస్ట్రారు ప్రస్తుతం ఉద్యోగంలో లేరని ఆయన అన్నారు.

అయితే, యిట్టి అవకతవకలకు ఎవరు చివరకు బాధ్యులైనట్లు? అనే ప్రశ్నకు 'రిజిస్ట్రారు' బాధ్యుడని వైస్ చాన్స్‌లర్ సమాధానమిచ్చారు. ఈ విషయమై ఎట్టిచర్య తీసుకోవాలనే విషయం సిండికేటు చర్చలో ఉందనికూడా ఆయన వక్కాణించారు.

ఈ సందర్భంలో 'రీడరు' దాఖలుచేసిన అపీలును అత్యంత శ్రద్ధతో వీలయినంత తొందరలో పరిష్కరించడానికి సిండికేటు అంగీకరించినట్లు దానికూడా వైస్ ఛాన్స్‌లర్ వచించారు.

ఈ విషయానికి సంబంధించిన కాగితాలు యావత్తు సభ్యునిముందుంచబడగలవని కూడా ఆయన అన్నారు. అభ్యర్థికి లోగడ యితర యూనివర్సిటీలలో వుంటున్న ఉద్యోగానుభవము, ఉద్యోగం ప్రమోషను విషయంలోను, ప్రొబేషన్ పరిసమాప్తిచేసే సందర్భంలోను పరిగణింపబడగలదని వైస్ చాన్స్‌లర్ వక్కాణించారు.

భర్తీకాని పోస్టులు

మరి కొన్ని ప్రశ్నలకు సమాధానంగా యూనివర్సిటీలో ఉంటున్న 137 ఉద్యోగాల ఖాళీలు చేయబడలేదని తెలియవచ్చింది.

కొన్ని విద్యావిషయాలు రద్దుచేయబడే అవకాశం కారణంగా ఉద్యోగాలు కొన్ని బర్తరఫు అయ్యే ప్రమాదం రాగలదు కనుక, ముఖ్యంగా కొన్ని ఖాళీలు పూర్తిచేయబడలేదని వైస్ ఛాన్స్‌లర్ వక్కాణించారు.

135 పోస్టులు చిరకాలంగా ఖాళీగా ఉండటం అసాధారణమేనని, దీనికి తగిన కారణం చూపడం అవసరమనీ ప్రొఛాన్స్‌లర్ వాక్రుచ్చారు.

ఉపకార వేతనాలు

ఉపకారవేతనాల విషయంలో ప్రొఛాన్స్‌లర్ తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు. కొన్ని ఉపకార వేతనాలు అసలు యీయబడనే లేదు. మరికొన్నిటికి సిఫార్సులే చేయబడలేదు.

మొదటి తరగతిలో కృతార్థులైన యిరువురు అభ్యర్థులకు ఉపకార వేతనాలు యీయబడలేదు సరికదా అంతకన్న తక్కువశ్రేణిలో ఉత్తీర్ణులైన మరొక ఇరువురుకు ఆ ఉపకారవేతనాలు మంజూరవడానికి కారణమేదనే విమర్శకు సమాధానంగా ఆ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన వారి దరఖాస్తులు ఆలస్యంగా వచ్చాయనీ, అవకాశం లభించడంతోనే వారికికూడా ఉపకారవేతనాలు మంజూరు కాగలవనీ, వైస్ చాన్స్‌లర్ సమాధానమిచ్చారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా గత 25 సంవత్సరాలనుంచి యూనివర్సిటీలోని కొన్ని శాఖలలో 'స్టాక్ రిజిస్టర్లు' లేనేలేవని, యిట్టిలోటు సరిచేయడానికి త్వరలో చార్టర్డు అకౌంటెంటును నియమించడానికి సిండికేటు ఆలోచిస్తున్నదనీ వైస్‌చాన్స్‌లర్ వివరించారు.

తగిన ఎం. బి. బి. ఎస్. దొరకనందున విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం కనుక, రెండవ వైద్యునిగా యూనివర్సిటీకి ఎల్.ఎం. అండ్ ఎస్. డిగ్రీ వున్నవారిని వేసుకోవలసివచ్చిందనీ వైస్ చాన్స్‌లర్ అన్నారు.

ప్రభుత్వోద్యోగాలలో నియమించేసందర్భంలో ఎం. బి. బి. ఎస్., ఎల్. ఎం. అండ్ ఎస్ డిగ్రీలలో విభేదం లేదనీ, డాక్టర్ ఎం. వి. రమణమూర్తి అన్నారు. కాని, దీనికి ప్రొఛాన్స్‌లర్ తృప్తిపడ లేదు.

వర్గీకృత పుస్తకాలపట్టీలో 'మార్క్సు' పుస్తకాలు యూనివర్సిటీ గ్రంథాలయంలో చేర్చబడలేదని తనకు తెలియవచ్చిందని శ్రీ పి.సుందరయ్య వక్కాణించారు ప్రస్తుత పరిస్థితులలో పెకింగ్ చైనా ప్రచారగ్రంథాలను కూడా గ్రంథాలయంలో చేర్చనగునా అని రెవరెండు ఫాదర్ గోర్డాన్ ప్రశ్నించారు.

యూనివర్సిటీ గ్రంథాలయం పుస్తకాల విషయంలో మతం, సిద్ధాంతం వగైరా విచక్షణలకు తావులేదని శ్రీ పి. వి. జి. రాజు ప్రతివచించారు.

లోగడ వైస్ చాన్సలర్ల హయాములో తక్కువ ధరలు వేసిన టెండర్లు కాక, హెచ్చు ధర టెండర్లు అంగీకరింపబడుతూ వుండేవని,యిది సక్రమపద్ధతి కాదని కొందరు సభ్యులు విమర్శించారు. ఈ ఆక్షేపణలను ప్రొఛాన్సలర్ అంగీకరించారు. అయితే, ఇట్టి ఆచారం ప్రభుత్వశాఖలలో ఉంటున్నదని కొందరు సభ్యులు సమర్థించారు.

ఆంధ్ర యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్‌ను యూనివర్సిటీ గుర్తించలేదని వైస్ చాన్స్‌లర్ ప్రకటించారు.

అత్యంత హుందాతనంతో గత 22 సంవత్సరాలు ఉత్తమసమర్థతతో రిజిస్ట్రారుగా యూనివర్సిటీకి శ్రీ కె. వి. గోపాలస్వామి చేసిన సేవాభాగ్యానికి శ్రీ ఇ. సుబ్బారావు ప్రతిపాదనపై సెనేటు కృతజ్ఞత ప్రకటించింది.

ఫిలిం ప్రదర్శన ద్వారా రు. 1,500 విరాళం

తాడేపల్లిగూడెం, డిసెంబరు10:—రేలంగి చిత్రమందిర్‌వారు ఆదర్శమహిళాసంస్థ సహాయార్థం వాహినీవారి పెద్దమనుష్యులు చిత్రాన్ని ప్రదర్శింపజేశారు.

వాహినీవారు ఈ చిత్రాన్ని ఆదర్శ మహిళా సంస్థవారికి ఉచితంగా యిచ్చుటకు తోడ్పడిన శ్రీ రేలంగి సత్యనారాయణబాబు(శ్రీరేలంగి వెంకటామయ్య పుత్రుడు) ప్రశంసనీయుడు.

నిజాం ధర్మనిధి అప్పీలు

హైకోర్టులో విచారణ ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు 11:— నిజాం ధర్మనిధి అప్పీలుకు సంబంధించినవాదనను హైకోర్టులో అఫిషియేటింగ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు, న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణ అయ్యర్ నిన్న కొంతవరకు విన్నారు.

నిజాం ధర్మనిధి ట్రస్టీలలో ఒకరు శ్రీ ఎస్. ఏ. లాల్, కార్యదర్శి శ్రీ సి.బి.తారాపోర్వాలా—ఈ ఇరువురూ అప్పీలు చేశారు. ఈ రెండు ఉద్యోగాలలోజాయింట్‌రిసీవర్లను నియమిస్తూ సిటీసివిల్‌కోర్టు చీఫ్ జడ్జిజారీచేసినఉత్తర్వుపై ఆ ఇరువురూ హైకోర్టులో ఈ అప్పీలు దాఖలు చేశారు.

ఈ అప్పీలు శుక్రవారం విచారణకు వచ్చినప్పుడు ట్రస్టు వ్యవహారాలు యథాతథంగా నిర్వహింపబడాలనీ, ఈ అప్పీలు విచారణలో నున్న కాలంలో ట్రస్టు ఆస్తిపాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో ఎట్టి మార్పులు అప్పీలుదార్లుగాని, రెస్పాండెంట్లుగాని, ఇంటరిం రిసీవర్‌గాని చేయకూడదని న్యాయమూర్తులు ఉత్తర్వులు జారీచేశారు.

శ్రీ ఎస్. ఎ. లాల్ తరఫున న్యాయవాది శ్రీ రామస్వామి అయ్యంగార్ కోర్టులో వాదించారు.

మానవ హక్కుల ప్రకటన ప్రాధాన్యం

ప్రపంచం గుర్తిస్తున్నదని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 11:—

అర్ధశతాబ్దికిపూర్వం నానాజాతి సమితి ఆమోదించిన 'మానవ హక్కుల ప్రకటన ప్రాధాన్యాన్ని గుర్తించేస్థితికి ప్రపంచం చాలా పురోభివృద్ధి చెందిందని నిన్న ఇక్కడ కేంద్రవిద్యామంత్రి శ్రీ చాగ్లా వక్కాణించారు.

ఈ ప్రకటన మానవాళికే ఆశాజ్యోతివంటిదని శ్రీ చాగ్లా ప్రకటించారు. 'మానవహక్కుల ప్రకటన' పదిహేనవ వార్షికోత్సవంలో విద్యామంత్రి ప్రసంగించారు. శ్రీమతి రాజెన్‌నెహ్రూ అధ్యక్షత వహించారు.

మానవ స్వాతంత్ర్యచరిత్రలో అనేక సంఘటనలు సంభవించిన వన్నారు. మానవునిలోని స్వాతంత్ర్యపిపాస మహాత్మాగాంధీ ఆచరణకు పురికొల్పింది అన్నారు.

స్వర్గీయ ప్రెసిడెంట్ కెన్నెడీ మృతికి సంతాపసూచకంగా సభవారు ఒక నిమిషం మౌనం వహించారు.

భారత రాజ్యాంగంలోని పౌరహక్కుల రక్షణ విషయంలో ఇండియాలోని జడ్జీలు తగుశ్రద్ధ తీసుకుని, కంటికి రెప్పలాగా కాపాడుతూ ఉండాలని శ్రీ చాగ్లా అన్నారు.

మానవహక్కుల ప్రకటన విశ్వజనీనమైనదని, సమగ్రమైనదని శ్రీ చాగ్లా చెప్పారు. జాతి, రంగు, వయస్సు, లింగ, మత భేదాలతో నిమిత్తం లేకుండా విశ్వవ్యాప్తంగా మానవహక్కులు పరిరక్షించబడాలనేభావం ఈనాడు బాగా ప్రస్ఫుటమవుతున్నదని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలలో, పాలిటెక్నిక్‌లలో సీట్ల సంఖ్య

పెంచే ప్రతిపాదనకు అఖిలభారత సాంకేతిక విద్యామండలి ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— 1966 నాటికి ఇంజినీరింగ్ కళాశాలలలో విద్యార్థుల ప్రవేశ లక్ష్యాన్ని 24,000 లకు, పాలిటెక్నిక్ సంస్థలలో 50,000లకు పెంచే ప్రతిపాదనను ఆదివారం ఇక్కడ సమావేశమైన అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఆమోదించింది.

ఈ కొత్త లక్ష్యాలను సాధించడానికి, తగు సదుపాయాలను సమకూర్చవలసి ఉంటుందని కౌన్సిల్ అభిప్రాయపడింది. తృతీయ ప్రణాళికా కాలంలో ప్రారంభించవలసిన ఇరవై మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలలో పన్నెండు, 91 కొత్త పాలిటెక్నిక్ సంస్థలలో 54 ప్రారంభించారు. మిగతావాటిని. వచ్చే రెండేళ్లలో నెలకొల్పుతారు.

సాంకేతికవిద్య, శిక్షణ పద్ధతులను మరింతగా మెరుగుపర్చడం ఎంతైనా అవసరమని కౌన్సిల్ అభిప్రాయపడిందని నిన్న విడుదలైన అధికార ప్రకటనలో వివరించబడింది. దేశంలోనిఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్కటి వంతున నాలుగు సాంకేతిక ఉపాధ్యాయశిక్షణాసంస్థలను నెలకొల్పాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది. వాటిలో మూడు సంస్థలు పాలిటెక్నిక్ ఉపాధ్యాయులకు శిక్షణను ఇస్తాయి.

ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే విషయంలో, రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సహాయపడాలని, ఖర్చులో 75 శాతం కేటాయించాలని కౌన్సిల్ పేర్కొన్నది.

కేంద్ర సాంకేతిక ఉపాధ్యాయుల దళాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను కౌన్సిల్ సమర్థించింది. ప్రభుత్వ శాఖలలో, ఇతర సంస్థలలో పనిచేసేవారి సౌకర్యార్థం పార్ట్—టైమ్ కోర్సులు, సాయంత్రగతులు తెరవాలని కూడా సూచించారు. ఇంజినీరింగ్ డిగ్రీకి పార్ట్—టైమ్‌కోర్సుల పథకాన్ని, సాధ్యమైనన్ని ఇంజినీరింగ్ కళాశాలలలో అమలుపర్చాలని కేంద్రాన్ని కోరారు.

సాంకేతిక సంస్థలలో ఇంగ్లీషుభాషాబోధనకు ప్రత్యేక సదుపాయం కలుగజేయాలని కౌన్సిల్ పేర్కొన్నది.

సాంకేతికవిద్యారంగంలో ప్రయివేట్‌సంస్థలు

(మిగతా 2 వ కాలంలో)





THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

ఆంధ్రప్రభ

★ ★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 329 విజయవాడ 13-12-1963 శుక్రవారం 8 పేజీలు 8 న. పై.

13 DEC 1963



చైనాలో మృతులకు సైతం అశాంతి

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— నేటి చైనాలో బ్రతికిఉన్నవారికి శాంతి లేకపోవడం అలావుండగా, చనిపోయినవారికి సైతం శాంతి కరువైపోయింది. శ్మశానాల నిమిత్తం భూములను అమ్మే వెనుకటి సౌకర్యాన్ని రద్దుచేసి, ఇప్పుడు వాటిని ప్రభుత్వం అద్దెకు ఇస్తున్నది. మూడేళ్లపిమ్మట ఆ అద్దెకు ఇచ్చిన శ్మశానభూములు ప్రభుత్వానికి అప్పగించాలి. కనుక, ఖననం చేసిన శవాలను త్రవ్వియటకు పెళ్లగించవలసినదుస్థితి దాపురించింది.

తటస్థరాజ్యాలసభలో పాల్గొనడానికి చైనా, పాకిస్తాన్‌లకు అర్హతలేదు

లోకసభలో కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

సమావేశ సన్నాహాలను గురించి ఆసక్తిగల రాజ్యాలతో ఇండియా ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—

తటస్థరాజ్యాల సమావేశానికి హాజరుకావడానికి పాకిస్తాన్, చైనాలకు అర్హతలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ మాథుర్ ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెబుతూ స్పష్టంగా ప్రకటించారు.

తటస్థరాజ్యాలసమావేశాన్నికాక, ఆఫ్రికా—ఆసియా దేశాల ద్వితీయసమావేశాన్ని ఏర్పాటు చేయాలని చైనా పాకిస్తాన్‌లు ప్రయత్నిస్తున్నవికదా, వాటి ప్రయత్నాలకు ప్రతిగా మన ప్రభుత్వం ఏమిచేస్తున్నదని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు, తటస్థరాజ్యాల సమావేశాన్ని బహుశా చైనా పాకిస్తాన్‌లు ఇష్టపడకపోవచ్చునని పేర్కొంటూ ప్రధాని నెహ్రూ సంప్రదాయానుసారం, సాధారణదృష్టితో ఆలోచించినప్పుడు తటస్థరాజ్యాలకోవకు పాకిస్తాన్ చైనాలు చెందవని, ఇదివరకు జరిగిన తటస్థరాజ్యాల సమావేశానికి చైనా, పాకిస్తాన్‌లు రెండూ హాజరుకాలేదని, ఇకముందు జరుపవలెనని ప్రతిపాదించబడిన తటస్థరాజ్యాల సమావేశానికి హాజరుకావడానికి చైనా పాకిస్తాన్‌లకు అర్హతలేదని ప్రకటించారు.

తటస్థరాజ్యాలసమావేశం గురించి, తదితర అంతర్జాతీయ సమస్యలనుగురించి ప్రస్తుతం [illegible] పాకిస్తాన్ ప్రెసిడెంటు శ్రీ అయూబ్‌ఖాన్‌లు, తమ అభిప్రాయాలను ఆయాదేశాలవారికి చెప్పివుండవచ్చునని, తమవాదనను ప్రచారం చేసుకొని వుండవచ్చునని ఆయన అన్నారు. భారతదేశానికి సంబంధించినంతవరకు, మన వైఖరిని మనం తేటపరచడానికి మనం అన్ని అవకాశాలను వినియోగించుకొన్నామని ఆయన వివరపరిచారు.

తటస్థరాజ్యాల సమావేశాన్ని ఏర్పాటుచేయవలెననే ప్రతిపాదన గురించి, ఇండియా, ఇతర తటస్థరాజ్యాలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవని ఐక్య అరబ్‌రిపబ్లిక్, సింహళం ప్రభుత్వాలతో ఇండియా సంప్రతింపులు కొనసాగిస్తున్నదని ప్రధాని వివరించారు.

తటస్థరాజ్యాలసమావేశాన్ని ఏర్పాటుచేయడానికి, ముందుగా అనేక ప్రయత్నాలు చేయవలసి వుంటుంది కనుక, సమావేశసన్నాహాలను గురించి, తటస్థరాజ్యాలమధ్య సంప్రతింపులు జరుగుతున్నవని ఆయన తెలియచేశారు. ఇండియా తటస్థరాజ్యాలసమావేశం ఏర్పాటుచేయడానికి అవసరమైన సహాయం చేయగలదని, ఆయన [illegible]

తటస్థరాజ్యాలసమావేశాన్ని ఏర్పాటుచేయాలని సింహళంప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే, ఐక్య అరబ్‌రిపబ్లిక్ ప్రెసిడెంటు నాసర్‌లు కావించిన సంయుక్త ప్రకటననుగురించి ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ ఉద్రిక్తతను ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని తొలగించి, ప్రపంచశాంతి ప్రయత్నాలకు ఈ సమావేశం సహాయపడగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ప్రెసిడెంటు కెన్నెడీ హత్యకావింపబడిన దురదృష్టసంఘటనదృష్ట్యా, తటస్థరాజ్యాల సమావేశానికి ప్రత్యేకప్రాధాన్యం కలదని, ఇటీవల ప్రధాని నెహ్రూ కావించిన ప్రకటనను తేటపరచవలసినదిగా శ్రీ మాథుర్ అభ్యర్థించగా, కెన్నెడీ విషాదకరమైన హత్యాసంఘటన అంతర్జాతీయ రాజకీయాలపై, ఎక్కువప్రభావాన్ని కలిగించిందని, ప్రెసిడెంటు కెన్నెడీ నెరవేర్చ ప్రయత్నించిన కొన్ని లక్ష్యాలపట్ల తమ అభిప్రాయాలను తమ ప్రయత్నాలను రూపొందించుకొనడానికి తటస్థరాజ్యాలు సమావేశం కావడం ముఖ్యమని ప్రధాని నెహ్రూ వివరించారు.

కచిన్ రాష్ట్రంలో సంఘర్షణ

పదిమంది తిరుగుబాటుదారుల మృతి

రంగూన్, డిసెంబరు 12:— డిసెంబరు 8 వ తేదీన కచిన్ రాష్ట్రంలో మిశ్రమ సైనిక పోలీస్ గస్తీ దళానికి కచిన్‌తిరుగుబాటుదారులకు మధ్య జరిగిన సంఘర్షణలో 10 మంది కచిన్ తిరుగుబాటుదారులు హతులైనారని నేడు తెలియవచ్చింది. ముగ్గురు సైనికులు, ఒక పోలీస్ కూడా ఈ సంఘర్షణలో గాయపడ్డారు.

ఈ గస్తీదళం సుమారు 100 మంది కచిన్ విప్లవకారులఃజరిపినముట్టడిని చెదరగొట్టింది.

డిసెంబరు 5 వ తేదీన 20 మంది కచిన్ విప్లవకారులు ఈ ప్రాంతంలోనే ముట్టడి జరిపినప్పుడు ఇద్దరు మృతిపొందారని మరొక వార్త తెలుపుతున్నది.

స్వదేశానికి రష్యా గగనయాత్రికుల ఆగమనం

మాస్కో, డిసెంబరు 12:—దక్షిణఆసియా దేశాలలో జయప్రదంగా తమపర్యటనముగించుకుని [illegible] తెరిష్కోవా, మేజర్ నికొలాయెవ్, బైకొవ్‌స్కీలు నిన్న తాష్కెంట్ చేరినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

గోవాలో గోమంతక్ పార్టీ మంత్రివర్గం

వచ్చేవారంలో ఏర్పరచే సూచన

పాంజిం, డిసెంబరు 12:— గోవాఎన్నికలలో విజయాన్ని సాధించిన మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ వచ్చేవారం మంత్రివర్గాన్ని ఏర్పరచడం ఖాయమని తెలుస్తున్నది. అయితే, మంత్రివర్గ సభ్యులెవరో తెలియడం లేదు.

మంత్రివర్గాన్ని ఏర్పరచే విషయమై సంప్రతింపుల నిమిత్తం రావలసిందని గోమంతక్ పార్టీ అధ్యక్షుడు శ్రీ దయానంద బండోద్కర్‌ను రావలసిందని శ్రీ ఎం. ఆర్. సచ్‌దేవ్ ఆహ్వానించారు. శ్రీ బండోద్కర్ రేపు పాంజిం చేరుకుంటారు.

నూతన మంత్రివర్గం ఏర్పడగానే లెఫ్టినెంట్ గవర్నర్ పదవినుంచి శ్రీ సచ్‌దేవ్ విరమిస్తారు. ఆ తరువాత కేంద్రపాలిత ప్రాంతాల చట్టం అమలులోకిరాగలదు. లెఫ్టినెంట్‌గవర్నరుబదులు గోవాకు అడ్మినిస్ట్రేటర్‌లకు అధికారిని నియమించడం జరుగుతుంది.

బహుశా శ్రీ సచ్‌దేవ్‌ను అడ్మినిస్ట్రేటర్‌గా నియమించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

గోవా ఎన్నికలలో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ లభించలేదు. గోమంతక్ పక్షానికి 14 సీట్లు మాత్రమే లభించాయి. అయితే, గోవానుండి ఎన్నికయిన ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులు గోమంతక్ పక్షాన్ని బలపరిచే అవకాశం ఉంది. దీనివల్ల మొత్తం 16మందిసభ్యులసహకారంతోగోమంతక్ పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పరచవచ్చు.

మహారాష్ట్రవాది గోమంతక్ తరువాత యునైటెడ్ గోవన్స్ సంస్థకు 12 స్థానాలు లభించాయి. వీరుగాక డయ్యూనుండి ఒక ఇండిపెండెంటు సభ్యుడు, డామన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిఎన్నికయ్యారు.

పాంజిం లోకసభ స్థానంలో గోమంతక్‌పార్టీ విజయం

పాంజిం లోకసభ స్థానంనుండి బొంబాయి ప్రజాసోషలిస్టు నాయకుడు పీటర్ ఆల్వారిస్ గెలిచినట్లు నేడు ప్రకటించబడింది. ఆయన మహారాష్ట్రవాది గోమంతక్ టికెట్‌పై పోటీ చేశారు.

గోవాలోని రెండు పార్లమెంటు స్థానాలు మహారాష్ట్రవాది గోమంతక్ సంస్థ గెలుచుకోగలిగింది.

శాసనసభ స్థానాలలో 14 స్థానాలుమాత్రమే గోమంతక్‌పార్టీ గెలుచుకోగలిగినప్పటికీ, ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులు గోమంతక్‌ను బలపరచే అవకాశం వుంది. ఈ ఇద్దరు అభ్యర్థులు గోమంతక్‌పార్టీ సహాయంతో గెలుపొందారు.

అందుచేత గోవాలో తొలిసారిగా ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గోమంతక్ ఏర్పరచే అవకాశం వుంది. చాలకాలంగా పోర్చుగీసు పాలనక్రింద మగ్గిన గోవాలో ప్రజాస్వామిక పద్ధతిపై ఎన్నికలుజరగడం ఇదే మొదటిసారి.

గోదావరి డెల్టాక్రింద 3.27 లక్షల ఎకరాలకు నీరు

లోకలైజేషన్ పథకంక్రింది ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 12:— గోదావరి పశ్చిమ డెల్టా క్రింద 2.27 లక్షల ఎకరాలకు, తూర్పు డెల్టాక్రింద లక్ష ఎకరాల భూమికి, నీటి స్థిరీకరణ పథకం క్రింద (లోకలైజేషన్) నీటిని సరఫరా చేయగలమని ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

1962లో జారీచేసిన ఉత్తర్వు ననుసరించి ప్రతిసంవత్సరానికి3.5లక్షలఎకరాలకు రెండవ పంటకు నీరు యివ్వడం జరుగుతుంది. వివిధ మండలాల క్రింద రెండవ పంట భూములను చేర్చారు.

1967 నాటికి ఎగువ సీలేరు నుండి 360 క్యూసెక్కుల నీరు గోదావరిలోకి రాగలదని, కిన్నెరసాని డాం ద్వారా మార్చి15 నుండి ఏప్రిల్ 15 వరకు 1000 క్యూసెక్కుల నీరు రాగలదని అన్నారు.

1966 నాటికి కిన్నెరసాని డాం నిర్మాణం పూర్తి అవుతుంది.

కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో 1000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికావడానికి కొంత కాలం పట్టగలదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

అదనంగా నీటి సరఫరాకు అవకాశం వున్నందున 1967 నుండి 4.30 లక్షల ఎకరాలకు నీటి స్థిరీకరణ పథకం క్రింద నీటి సరఫరాకు అవకాశం వుండగలదని ఇరిగేషన్ మంత్రి వివరించారు.

ఇప్పుడున్న నీటి స్థిరీకరణ పథకం క్రింద శాశ్వత మండలం ఏర్పాటుకు అవకాశం వుంది. ఇప్పుడున్న నిబంధనలను సడలించి క్రమపద్ధతిలో మండల విభజనకు ఏర్పాట్లు చేశారు.

చిలకలపూడి, డిసెంబర్ 12:— గుడివాడ—పామర్రు హైవేస్‌రోడ్డు ఈనెల 13 వ తేదీ నుంచి 18 వ తేదీవరకు మరమ్మత్తులనిమిత్తం మూసివేయబడగలదు.

ప్రస్తుత ప్రణాళిక కట్టుదిట్టంగా అమలు జరిగేట్లు చూడడానికిగాను పార్లమెంటులో కాంగ్రెసుపార్టీ, పార్టీ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందని వార్త

కోరంచాలక లోకసభ సమావేశం వాయిదా

ప్రతిపక్షసభ్యుల విమర్శ

న్యూ ఢిల్లీ, డిశంబర్ 12:— కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ అత్యవసరసమావేశంమూలంగా నేడు లోకసభ సమావేశం కోరం చాలక రెండు గంటలకు పైగా వాయిదా పడింది.

ఇటువంటిపరిస్థితి లోగడ ఎన్నడూ లోకసభలో ఏర్పడి వుండలేదు.

శ్రీ హెచ్. వి. కామత్, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలు సహా ప్రతిపక్ష సభ్యులు సభ తిరిగి ప్రారంభమైనపుడు తీవ్రమైన ఆక్షేపణలు చెప్పారు.

శ్రీ కామత్ ఆక్షేపణ తెలుపుతూ వెనుక స్పీకర్‌గా పనిచేసి కీర్తిశేషుడైన శ్రీ మావలంకర్ లోకసభ సమావేశాలు జరుగుతున్నపుడు కమిటీ, పార్టీ సమావేశాలకు గాక, పార్లమెంటరీ కార్యక్రమానికే ప్రాధాన్య మివ్వాలని రూలింగ్ ఇచ్చిన సంగతిని జ్ఞాపకం చేశారు.

లోకసభ సమావేశాలు జరుగుతున్నపుడు కాంగ్రెస్‌పార్టీ సమావేశం ఏర్పాటు చెయ్యడం ద్వారా అమూల్యమైన రెండు గంటల కాలాన్ని

(మిగతా 3 వ పేజీలో)

శాసనసభ్యుల జీతాల హెచ్చింపు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 12:—

శాసనసభ్యుల జీతాలను రు. 150 నుంచి రు. 250 కు పెంచే సవరణ బిలును నేడిక్కడ శాసనసభ ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ జీతాల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లును ప్రతిపాదిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అత్యయికపరిస్థితి రాకపోతే, గతఏడాదే ఈ బిల్లు ప్రతిపాదించబడేదని, శాసనసభ్యుల జీతాలను రు. 200 లకు పెంచాలని ప్రభుత్వం వాంఛించిందని చెప్పారు.

శాసనసభ్యులు వారి నియోజకవర్గాలలో పర్యటించి, ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని నెలకొల్పుకోడానికి అనువుగా ఇలా జీతాలు పెంచడానికి బిల్లు ఉద్దేశించబడిందని, ఈబిల్లు "సుదీర్ఘ ప్రసంగాలకు" తావివ్వదని భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. సభ్యులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి రు. 50 లు పెంచడం భావ్యమని తలచబడిందన్నారు. 'చిత్తశుద్ధితో పనిచేసేవారికి' ఈ మొత్తం చాలకపోవచ్చుని, ఇది 'అలవెన్స్' మాత్రమేనని శాసనసభ్యుల కుటుంబాలకు ఆదాయం కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అసెంబ్లీలో కూర్చుని శాసనసభ్యులు వారి జీతాలను పెంచుకున్నారని ప్రజలు అనుకోరని, దీనివల్ల దాదాపు రు. 2,21,000 అదనంగా ఖర్చుకాగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య బిల్లును వ్యతిరేకిస్తూ, సభ్యులకు రు 150 సరిపోతుందా, చాలదా అన్నది ప్రశ్నకాదన్నారు. ప్రజాప్రతినిధులుగా, సామాన్యుల కనీస జీవితావసరాలను వారు సమకూర్చగలుగుతున్నారా అని వారు ఆలోచించుకోవలసి ఉన్నదని అన్నారు.

నాలుగవతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు వంటి చిన్నఉద్యోగులు వేలాదిగా తక్కువ ఆదాయాలతో పెద్దకుటుంబాలను నిర్వహించుకోవలసి వస్తున్నదని, సదరుపాయలు పెంచాలని వారు కోరారని అన్నారు. పన్నులభారంతో రైతులు బాధపడుతున్నారని పేర్కొన్నారు.

చిన్నఉద్యోగులకు రు. 10 లు ఇవ్వడానికి ఇష్టపడనప్పుడు, లేదా సాధ్యపడనప్పుడు, శాసనసభ్యుల జీతాలు పెంచుకోడానికి ఎలా సాధ్యపడుతుందో తెలుసుకోరలిచా న్నారు. ప్రజలు ఈ చర్యను హర్షించరన్నారు. ఎన్. జి. వో.లకు అయిదో, పదో రూపాయలను ఇవ్వగలిగితే, అప్పుడు శాసనసభ్యులు కొంత అధికంగా తీసుకోవడం భావ్యంగా ఉంటుందని అన్నారు. సామాన్య మానవునిలాగా మనం జీవించా అన్నారు.

భూదాన్, గ్రామదాన్ బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించుటకు శాసనమండలి నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 12:— శాసనమండలి నేడు భూదాన్, గ్రామదాన్ బిల్లును జాయింటు సెలెక్టు కమిటీకి సమర్పించడానికి నిర్ణయించింది. ఇదే సమయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును శాసనమండలి ఆమోదించింది.

భూదాన్, గ్రామదాన్ బిల్లు పరిశీలనకు ఏర్పరచే జాయింటు సెలెక్టు కమిటీకి అసెంబ్లీనుండి 15 మంది, శాసనమండలినుండి 5మంది సభ్యులను ఎన్నుకుంటారు. శాసనమండలినుండి సెలెక్టు కమిటీకి ఎన్నికయిన అయిదుగురు సభ్యుల పేర్లివి:

శ్రీ టి. లక్ష్మీబాయమ్మ, శ్రీ ఇ. లక్ష్మణరెడ్డి, శ్రీ వి. ప్రతాపరెడ్డి, శ్రీ యస్. టి. పి. వి. కూర్మాచార్యులు, శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి.

అసెంబ్లీలో ప్రతిపాదించక ముందే శాసనమండలిలో మొదట భూదాన్, గ్రామదాన్ బిల్లును ప్రవేశపెట్టడంవల్ల నూతన సాంప్రదాయం ప్రారంభించారు. శాసన మండలిని అయిదు సంవత్సరాల క్రిందట ఏర్పరచిన తరువాత బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.

అన్ని పార్టీలకు చెందిన సభ్యులు బిల్లును మొదటిసారిగా శాసనమండలిలో ప్రతిపాదించినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. భూదాన్, గ్రామదాన్ బిల్లును శాసనమండలిలో ప్రతిపాదించినందుకు న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును శ్రీ బ్రహ్మయ్య, ఇతర సభ్యులు అభినందించారు.

రాష్ట్రంలో భూదాన్, గ్రామదాన్ వ్యవహారాలను క్రమబద్ధం చేయడం ఈ బిల్లు లక్ష్యం. బిల్లు అనుసరించి రాష్ట్రంలో ప్రత్యేకంగా భూదాన్, గ్రామదాన్ బోర్డులను నెలకొల్పుతారు.

ఈ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత 1951 లో హైదరాబాదు ప్రభుత్వం భూదానోద్యమంపై జారీచేసిన ప్రత్యేక నిబంధనలు రద్దు అవుతాయి.

బిల్లును ప్రతిపాదిస్తూ, భూదానోద్యమాన్ని ప్రారంభించిన శ్రీ ఆచార్య వినోబాభావే ఒక జాతీయోద్యమాన్ని ప్రారంభించిన ఋషిపుంగవుడని మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రశంసించారు.

శ్రీ ఎ. యల్. యస్. రెడ్డి చర్చను ప్రారంభిస్తూ, బిల్లు ఎంతవరకు అమలు జరుగగలదను అనుమానాన్ని వ్యక్తం చేశారు. స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పరశురామనాయుడు మాట్లాడుతూ గ్రామదాన్ పల్లెలను గురించిన నిర్వచనం స్పష్టంగా వుండాలని సూచించారు.

భూదాన్, గ్రామదాన్ బోర్డు తన పనులను సక్రమంగా నిర్వహించడానికి తగిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేయాలని శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి సూచించారు. భూదానోద్యమం క్రింద సేకరించిన భూములలో వ్యవసాయానికి పనికిరాని భూములను క్షయ, కుష్ఠు రోగుల నిమిత్తం వైద్య కేంద్రాలను నెలకొల్పడానికి వినియోగించాలని శ్రీమతి రాజన్ సూచించారు.

వ్యవసాయ యూనివర్సిటీ బిల్లు

అంతకుముందు శాసనమండలి వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును ఆమోదించింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సదాశివన్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్వతంత్ర సంస్థ [illegible]

[మిగతా 3 వ పేజీలో]

చిత్రజగత్తు!



ఈ హోటల్ వాళ్ళకి, మన రేడియో వాళ్ళకి బాదరాయణ సంబంధం వుంది; వాళ్లు ఖిలానాది విన్నారు అని చెవితే గానీ అది పాటో, మాటో, నాటకమో తెలీదు, వీడు వేసే కూరా పచ్చడీ ... ఏమిటో వాడే చెప్పాలిగానీ...అంతే తెలీదు !!

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— రైల్వేలు ప్రజలు ఆశించినంతగా అభివృద్ధి సాధించలేదని రైల్వేల మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప నిన్న ఇక్కడ అన్నారు.

హైదరాబాద్‌కు జోర్డాన్ రాజు హుసేన్ రాక

విమానాశ్రయంలో అఖండ స్వాగతం

హైదరాబాద్, డిసెంబరు 12:—

జోర్డాన్‌రాజు హుసేన్ నేడు యిక్కడకు రాగానే బేగంపేట విమానాశ్రయంలో ప్రజలు అఖండస్వాగత మిచ్చారు. ఆయన రాష్ట్రరాజధానిలో రెండు రోజులపాటు గడుపుతారు.

భారత, జోర్డాన్ దేశాల జాతీయ పతాకాలు అలంకరించిన భారత వైమాన దళానికి చెందిన ప్రత్యేక విమానంలో జోర్డాన్ రాజు మధ్యాహ్నానికి సపరివారంగా విచ్చేశారు. సరిగా గం.2—40 కు విమానం వచ్చి ఆగింది. తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి ముందుగా జోర్డాన్ రాజుకు స్వాగతమిచ్చి పూలమాల వేశారు. తరువాత ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని, మేయర్ శ్రీ బనారసీలాల్ గుప్తను పరిచయం చేశారు. వారుకూడా జోర్డాన్ రాజుకు పూలమాలలు వేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ కూడా స్వాగతమిచ్చిన వారిలో కలరు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రత్యేకంగా అలంకరించిన పందిళ్ల వద్దకు జోర్డాన్ రాజును తోడ్కొనివెళ్లి శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, శాసనసభ స్పీకర్ శ్రీ బొల్లవరం వెంకట సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మంత్రులు, డిప్యూటీ స్పీకర్, శాసనమండలి ఉపాధ్యక్షుడు, శాసనసభ్యులు, రెవిన్యూబోర్డు సభ్యులు, ప్రభుత్వ కార్యదర్శులు, చీఫ్ ఇంజనీరులు, ఉన్నత సైనికాధికారులను పరిచయం చేశారు. విమానపద్దనుంచి విమానాశ్రయ కార్యాలయం వరకు తివాసీలు పరచారు.

విమానాశ్రయానికి ప్రతిపక్ష నాయకు లెవ్వరూ రాలేదు. రక్షణ ఏర్పాట్లు చాలా కట్టుదిట్టం చేశారు.

గవర్నర్ వెంటరాగా జోర్డాన్ రాజు తరువాత రాజభవన్‌కు వెళ్లారు.

జోర్డాన్ రాజుకు ఉస్మానియా యూనివర్సిటీ ఘనసన్మానం

'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవ బిరుద ప్రదానం

హైదరాబాద్, డిసెంబరు12:— జోర్డాన్ రాజు హుసేన్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నేటి సాయంకాలం ప్రత్యేక స్నాతకోత్సవం జరిపి 'డాక్టర్ ఆఫ్ లాస్'(ఆనరిస్ కాజా) గౌరవబిరుదమిచ్చి సత్కరించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని వనంలో వేత్రపర్యంగా ఏర్పాటు చేసిన ఉత్సవంలో ఈ బిరుదప్రదానం జరిగింది. ఈ యూనివర్సిటీ గౌరవ బిరుదం అందుకున్న తొలి విదేశాధినేత జోర్డాన్ రాజు.

న్యాయంతో పాటుగా శాంతిని పరిరక్షించవలసిన అగత్యం ఈనాడు చాలా కలదని ఈ సంద

(మిగతా 3 వ పేజీలో)

స్వతంత్రకీన్యా అవతరణ

నేటితో 68 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలనకు స్వస్తి

నైరోబి, డిసెంబర్ 12:—

కీన్యాప్రధాని జోమో కెన్యాటాకు రాజ్యాంగపత్రికలను అందజేయడం ద్వారా కీన్యా స్వతంత్రదేశంగా అవతరించినట్లు డ్యూక్ ఆఫ్ ఎడిన్‌బరో నేడు ప్రకటించారు.

కీన్యా స్వాతంత్ర్యఅవతరణోత్సవం నేడిచ్చట 195 ఎకరాల ప్రాంతంలో మహావైభవంగా జరిగింది.

గత 68 సంవత్సరాలుగా బ్రిటిష్ వలస ప్రాంతంగా వున్న కీన్యాలో నేటితో బ్రిటిష్ ఆధిపత్యానికి స్వస్తిచెప్పబడింది.

కామన్వెల్త్‌లో కీన్యా ప్రవేశం

జోమో కీన్యాటాకు బ్రిటిష్ ప్రధాని తంతి

నైరోబీ, డిసెంబర్ 11:— కామన్వెల్తులో కీన్యా ప్రవేశానికి కామన్వెల్తులో సభ్యత్వం కల రాజ్యాలన్నీ ఏకగ్రీవంగా అనుమోదించాయని బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ కీన్యా ప్రధాని శ్రీ జోమో కీన్యాటాకు అందజేసిన తంతిలో పేర్కొన్నారు.

"రాబోయే కామన్వెల్త్ సమావేశంలో మీకు స్వాగత మివ్వడానికి నేను ఎదురు చూస్తూ వుంటాను" అని ... అన్నారు.

మద్రాసు, డిసెంబరు 12:— డి. ఎం. కె. పార్టీ ప్రారంభించిన హిందీవ్యతిరేక ఆందోళన ఉద్యమం సందర్భంగా కేంద్రప్రభుత్వం కార్యాలయాల ఎదుట పికెటింగ్ జరిపినందుకు మద్రాసు శాసనసభసభ్యుడు శ్రీ కె. ఎ. మత్తియళగన్‌తో సహా దినసందికి ఆరునెలలపాటు కఠిన శిక్ష విధిస్తూ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు తీర్పుచెప్పారు.

జపాన్‌నుంచి అమెరికన్ సేనల తరలింపు

పాక్షిక ఉపసంహరణపై ఒప్పందం కుదిరినట్లు వార్త

టోకియో, డిసెంబర్ 12:— జపాన్‌లో ఉంచబడిన అమెరికన్ సేనలను పాక్షికంగా ఉపసంహరించే విషయంపై అమెరికా ప్రభుత్వంతో దాదాపు ఒప్పందం కుదిరినట్లు ఇక్కడి ప్రభుత్వవర్గాలవారు నిన్న ప్రకటించారు.

ఈ విషయంపై త్వరలోనే ప్రకటన జరుగగలదని, 1964 ద్వితీయార్థంనాటికి పాక్షిక ఉపసంహరణ పూర్తికాగలదని తెలుస్తున్నది.

జపాన్‌లో ఉంచబడిన తమ సేనలలో చాలాభాగాన్ని ఉపసంహరిస్తూ, అత్యవసరపరిస్థితిలో మాత్రం తిరిగి వాటిని ఇక్కడికి తరలించడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకున్న పథకంలో ఇది తొలిచర్య అని ఈ వర్గాలవారు అన్నారు.

ఈ పాక్షిక ఉపసంహరణక్రింద దాదాపు 3 వేలమంది సైనిక సిబ్బందిని ఉపసంహరించడం జరుగగలుంది.

పత్రికా రచయితలు కాగోరు యువకులకు మంచి అవకాశము

తెలుగు, ఇంగ్లీషు భాషలలో ప్రావీణ్యము కలిగి, పత్రికా రచనయందు ఆసక్తి గల ఉన్నత విద్యావంతులకు 'ఆంధ్రప్రభ'లో సబ్ ఎడిటర్లు, రిపోర్టర్లుగా శిక్షణ ఇవ్వబడును.

తెలుగు షార్టుహాండ్‌లో ప్రవేశం అదనపుయోగ్యతగా పరిగణించబడును. దరఖాస్తుదారుల వయస్సు 30 కు మించరాదు.

దరఖాస్తులు క్రింది అడ్రసుకు పంపవలెను:

మేనేజర్,
'ఆంధ్రప్రభ'
విజయవాడ-3.

నూరోహాన్ సెంట్స్, హెయిరాయిల్స్, [illegible]

దక్షిణ రైల్వే ప్రకటన

పలుచోట్ల రైల్వే స్టేషనులు సర్వ్ చేయు [illegible] బుకింగ్ ఏజెన్సీ అన్ని విధములైన ట్రాఫిక్కుకు 20—12—63 నుంచి మూసివేయబడును. [illegible] డెలివరీ కాని కన్‌సైన్‌మెంట్లు మిగిలిపోయినయెడల, అవి [illegible] స్టేషనులో డెలివరీ చేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు, విజయవాడ, 9—12—63.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్

(ఇండియా గవర్నమెంటు సంస్థ)

An Urgent Employment Notice No. SCIC/402/63

దిగువ ఉద్యోగములకు స్త్రీ పురుషులనుంచి [illegible] దరఖాస్తులు కోరబడుచున్నవి.

తరగతి నెం. 1: [illegible] 400 ఖాళీలు ఉద్యోగములు. జీతం స్కేలు రు. 130, 300. వయస్సు 18 నుంచి 45 సం. మధ్య. అర్హతలు. మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైనది.

తరగతి నెం. 2: [illegible] 750 ఖాళీలు ఉద్యోగములు. జీతం స్కేలు రు. 110 — 200. వయస్సు 15 నుంచి 30 సం. మధ్య. అర్హతలు: మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైనది.

తరగతి నెం. 3: సుమారు 300 ఖాళీలు ఉద్యోగములు. (ఫీల్డ్ డివిజన్) జీతం స్కేలు రు. 110 — 200. వయస్సు 18 నుంచి 30 సం. మధ్య. అర్హతలు మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైనది.

తరగతి నెం. 4: [illegible] 170 ఖాళీలు ఉద్యోగములు. జీతం స్కేలు రు. 130 — 200. వయస్సు 18 నుంచి 30 సం. మధ్య. అర్హతలు. ఆర్ట్సు, సైన్సు, కామర్సు లేదా [illegible] డిగ్రీ.

తరగతి నెం. 5: జూనియర్ [illegible] 100 ఖాళీలు ఉద్యోగములు. జీతం స్కేలు రు. 150—350. వయస్సు 18 నుంచి 40 సం. మధ్య. అర్హతలు [illegible]

[illegible]

3వ తరగతి రైల్వే చార్జీ యివ్వబడును.

[illegible]

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్
5—12—63.
Emag/SCIC/402/63

శ్రీ శోభకృతనామసంవత్సర
కార్తీక బహుళ త్రయోదశి
1963 డిసెంబరు 13, శుక్రవారం
బహుళ త్రయోదశి రా. 2—16 వరకు
విశాఖ ప. 1—51 వరకు
వర్జ్యం తె. 5—28 మొదలు

భక్తి ప్రాశస్త్యం

భక్తి కర్మకంటె గొప్పది. యోగంకంటె కూడా గొప్పది. కర్మ, యోగం ఒక లక్ష్యాన్ని సాధించడానికై ఏర్పడినట్టివి. భక్తి తనకు తానే లక్ష్యం. భక్తే సాధన, భక్తే ఫలము కూడ. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 13, శుక్రవారం

కీన్యా స్వాతంత్ర్యం

తూర్పు ఆఫ్రికాలోని బ్రిటిష్ వలసరాజ్యమైన కీన్యా నలుబది సంవత్సరాల తీవ్రాందోళన ఫలితంగా ఈనాడు స్వతంత్రం కాగలిగింది. ఆఫ్రికన్ జాతుల స్వాతంత్ర్యోద్యమానికి నాందీ వాక్యం పలికిన ఘనత వాస్తవానికి కీన్యాదే. దవానలంలాగా ఆ స్వాతంత్ర్యోద్యమం వ్యాపించి ఇటీవల అనేక ఆఫ్రికన్‌జాతుల స్వాతంత్ర్య సిద్ధికి కారణభూతమయింది. ఉద్యమం ప్రారంభించిన కీన్యా మాత్రం తన స్వాతంత్ర్యోపలబ్ధికి ఇప్పటివరకూ వేచియుండవలసివచ్చింది.

కీన్యా ప్రత్యేక పరిస్థితులే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. కీన్యా స్వాతంత్ర్యోద్యమ నాయకుడు శ్రీ జోమో కెన్యాటా తక్కువవాడేమీ కాదు. కీన్యా ప్రజానీకానికి ఆయనపట్ల అపారమైన భక్తివిశ్వాసము లున్నాయనడానికి ఇటీవలి ఎన్నికలే ప్రత్యక్షసాక్ష్యం. జైలులో మగ్గుతున్నా ఆయన విడుదలకై ఆయన ప్రత్యర్థులు సైతం పట్టుపట్టక తప్పిందికాదు. జనరల్ ఎన్నికలలో ప్రతిపక్షాలు [illegible] ఆయన పార్టీకే అఖండవిజయం చేకూర్చింది.

పలురకాల భాషలు మాట్లాడే 44 తెగల ఆఫ్రికన్ జాతులవారు కీన్యాలో ఉన్నారు. వీరినందరినీ కూడగట్టుకొని రాజకీయ ఐక్యతను సాధించడం సామాన్యమైన పని కాదు, కాని, శ్రీ కెన్యాటా దానిని అద్భుతంగా సాధించాడు. అయినప్పటికీ బ్రిటిష్‌వారి భేదతంత్రం పని చెయ్యడానికి అవకాశాలు ఉండనేఉంటాయి కదా!

చిటచివరిదాకా 'పెనగులాడి' కాని స్వాతంత్ర్య ప్రకాశం చేసే అలవాటు బ్రిటిష్‌వారికి లేదు కనుక, కీన్యా జాతీయవాంఛా సిద్ధికి ఇంత ఆలస్యం పట్టింది. మధ్యకాలంలో కీన్యా తీవ్రమైన హింసాత్మక ఉద్యమంలోకూడా పడుటలు తిరగవలసివచ్చింది. శ్రీ కెన్యాటాకు ఆ ఉద్యమంతో సంబంధం ఏమీ లేకపోయినా సంబంధం ఉన్నట్లు భ్రమించి బ్రిటిష్ అధికారులాయనను ఖైదులో వేసి చిరకాలం నిర్బంధించారు. కాని, ఆయననే తప్పని సరిగా తుదకు విడుదలచేసి రాజీ సంప్రతింపులకు ఆహ్వానించవలసివచ్చింది.

గతాన్ని త్రవ్వితే బాధాకరమైన విషయాలే అనేకం జ్ఞాపకానికి వస్తాయి, కాని, ఇది అలా తెలుసుకొనే సంగతులు త్రవ్వుకో వలసిన సమయం కాదు. బ్రిటిష్ కన్సర్వేటివ్ ప్రభుత్వంలోకూడా గొప్ప మార్పు వచ్చిందని చెప్పక తప్పదు. దాని ఫలితంగానే శ్రీ కెన్యాటా ఈనాడు స్వతంత్ర కీన్యాకు ప్రథమ ప్రధానిగా అధికారస్థానాన్ని ఆక్రమించాడు. కీన్యా ప్రజానీకం స్వాతంత్ర్యోత్సవ సందర్భంతో ఉప్పొంగిపోతూ వున్నది.

కీన్యా స్వాతంత్ర్యంపట్ల భారతదేశానికి ప్రత్యేకాసక్తి ఉన్నది. కనుకనే, శ్రీమతి ఇందిరాగాంధి భారతదేశ ప్రతినిధిగా ఈ స్వాతంత్ర్యోత్సవంలో పాల్గొనడానికి వెళ్లింది. శ్రీ కెన్యాటా కూడా గాంధిమహాత్మునిపట్ల ప్రత్యేకమైన భక్తిప్రపత్తులు కలవాడు. భారత స్వాతంత్ర్యోద్యమం తనను ఎంతగానో ఉత్సాహితుని చేసిందని ఆయన చెప్పుకున్నాడు. దాని ప్రభావం స్వతంత్ర కీన్యా నిర్వహణంలో కూడా ఇకమీద అభివ్యక్తం కాగల దనడానికి సందేహంలేదు.

86 లక్షల జనాభాగల కీన్యాలో భారతీయులు 1 లక్ష 80 వేల మంది, యూరోపియన్లు 56 వేల మంది, అరబ్బులు 34 వేలమంది ఉన్నారు. యూరపియన్లు కీన్యాలో ప్రత్యేకాధికారాలు [illegible] కుంటామనుకొన్న రోజులు చెల్లిపోయాయి. అత్యధిక సంఖ్యాకులైన ఆఫ్రికన్లు యిచ్చుకు పెద్దరికం ఇష్టానే అచటివారు కాలక్షేపం చేయవలసివున్నది. మైనారిటీ వర్గాలపట్ల ఉదారంగా ప్రవర్తించగల అంతస్తుకు ఆఫ్రికన్లు కూడా ఫెరిగారు.

అయితే ఏ మైనారిటీవర్గాలైనా ఆ దేశంలో స్థిరపడదలచుకొన్నప్పుడు, ఆ దేశపు పౌరసత్వాన్ని స్వీకరించడం ఆవసరం, అనివార్యం. కీన్యా పౌరసత్వం స్వీకరించిన భారతీయులు [illegible] మున్నగువారికి ఆఫ్రికన్లతో సమాన ప్రతిపత్తి ఇవ్వబడుతుందని శ్రీ కెన్యాటా ప్రకటించాడు. కీన్యాలో స్థిరనివాస మేర్పరచుకొనగోరిన భారతీయులు ఆ రీతిని కీన్యా పౌరసత్వాన్ని [illegible] ఎట్టి చిక్కులూ లేకుండానే అన్ని పరిస్థితులూ చక్కబడగలవని ఆశించవచ్చు.

కీన్యా ఇప్పుడు ఆఫ్రికాఖండంలోని 34వ స్వతంత్రరాజ్యం. కొలదికాలంలో ఇది టాంగనికా, ఉగండాలతో కలిసి 'తూర్పు ఆఫ్రికన్ ఫెడరేషన్'గా రూపొందే అవకాశంకూడా ఉన్నది. [illegible] కోట్లన్నర జనాభాతో విలసిల్లగల ఈ ఫెడరేషన్ [illegible] పటిష్ఠంగా [illegible], ఆఫ్రికన్ చరిత్రలోనే కాక, ప్రపంచ చరిత్రలోకూడా విశిష్ట పాత్ర నిర్వహించగలదని ఆశించవచ్చు.

గోవా ఎన్నికలు

గోవా ఎన్నికల ఫలితాలు చాలా ఆశ్చర్యంకలుగజేశాయి. అసెంబ్లీ స్థానాలు మొత్తం 30లో కాంగ్రెస్ పార్టీకి దక్కినది ఒక్కటి మాత్రమే. అదైనా గోవాకు దూరంగా ఉన్న డామన్‌లో. కాంగ్రెసుపార్టీ అభ్యర్థులనేకులకు డిపాజిటుకూడా పోయాయి. ఇది ఎవ్వరూ ఊహించనట్టిది.

గోవా ప్రస్తుతం భారత యూనియన్ ఏలుబడిలో నిరాష్ట్రంగా ఉన్నది. ఇది ప్రత్యేకంగానే, సన్నిహితంగా వున్న మహారాష్ట్రంలో కలిసి పోవాలా, లేక ప్రత్యేక రాష్ట్రంగానే ఉండి పోవాలా అన్న సమస్య ఈ ఎన్నికలలో అనివార్యంగా ప్రాధాన్యం వహించినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతానికి ఈ సమస్యను ప్రక్కకు నెట్టాలనే కాంగ్రెసు ప్రయత్నం ఏమీ ఫలించలేదు.

గోవా మహారాష్ట్రంలో చేరిపోవాలని తీవ్రప్రచారం చేసిన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి ఈ ఎన్నికలలో 14 సీట్లు లభించగా, ప్రత్యేక రాష్ట్రంగానే ఉండిపోవాలని ఆభిలషించిన యునైటెడు గోవన్సు పార్టీకి 12 స్థానాలు వచ్చాయి. ముగురు స్వతంత్రులు ఎన్నికయ్యారు. వీరు తుదకు ఏ పైపు మొగ్గుతారో తెలియదు.

మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకే [illegible] పక్షంలో ఈ పార్టీ ప్రభుత్వ నిర్మాణం చెయ్యగలస్థితిలో ఉండవచ్చు. కాని, మహారాష్ట్రంలో గోవా చేరిపోయే సమస్య తీవిబట్టి పరిష్కారమైపోయినట్టు భావించవలసిన [illegible] లేదు. గోవా ప్రత్యేక రాష్ట్రంగా ఉండిపోవాలని కోరే వారి బలంకూడా ఏమంత తక్కువగా లేదు. ఇటి పరిస్థితులలో ఉద్దేశాలు చల్లారి ప్రజలు ప్రశాంతంగా తగు నిర్ణయం చేసుకోగలిగే పర్యంతం ఈ సమస్యను అపరిష్కృతంగా ఉంచడమే శ్రేయస్కరం. భారతప్రభుత్వ పర్యవేక్షణక్రింద సాంఘికంగానూ ఆర్థికంగానూ గోవా అభ్యుదయానికి శ్రద్ధాభక్తులతో కృషిచెయ్యడమే తమ విధ్యుక్తధర్మమని ఇప్పుడు ఎన్నికయినవారు గుర్తించడం అత్యంతావశ్యకం.

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 12:— చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్—యీ కీన్యాప్రధాని శ్రీ జోమో కెన్యాటాకు అభినందనలు తెలియజేస్తూ ఒకసందేశం పంపారు. స్వతంత్ర కీన్యాను పెకింగ్ ప్రభుత్వం గుర్తించినట్లు అందులో పేర్కొనబడినది.

(8 వ కాలం తరువాయి)

ప్రభుత్వోద్యోగులు దాఖలుచేసిన రిట్‌దరఖాస్తుల పూర్తి వివరాలను హైకోర్టు ఇవ్వలేదని శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డికి (ఎస్. డి) ముఖ్యమంత్రి చెప్పారు. వివిధ శాఖలను ప్రభుత్వం అడగ్గా, ప్రతిశాఖలో ఆటువంటి కేసులు నాలుగో అయిదో ఉన్నవని తెలియజేశారని, కొన్నికేసులు పదేళ్ళగా ఉన్నవని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్‌లో ముందుగా ఆఫీసు, వసతి సౌకర్యాలు పూర్తిగా కేటాయించబడనందున, మద్రాసులోని తన బ్రాంచి ఆఫీసును హైదరాబాదుకు అకౌంటెంట్ జనరల్ తరలించలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు (స్వ) ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ వావిలాల: మద్రాసుతో సంబంధాలున్న కొందరు వ్యక్తులు, తరలింపును వ్యతిరేకిస్తున్నట్లు నాకు తెలిసింది.

మంత్రి: వసతి సౌకర్యాలను కలుగజేయడానికి శక్తివంచనలేకుండా రాష్ట్ర ప్రభుత్వం యథాశక్తి ప్రయత్నిస్తున్నప్పటికీ, వారు ఆలస్యం చేస్తున్నందున, అనిర్దిష్టంగా అభిప్రాయపడడానికి వీలున్నది.

రాష్ట్రంలో మరి ఆరు సహకార స్పిన్నింగ్ మిల్లులు

నెలకొల్ప దలచినట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 12:— తృతీయ ప్రణాళికకాలంలో తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, కడప, చిత్తూరు, ఆదిలాబాద్ జిల్లాల్లో మరి ఆరు సహకార స్పిన్నింగ్ మిల్లులను ప్రభుత్వం నెలకొల్పదలచింది.

ఈ సమాచారాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ శాసనసభలో శ్రీ ఏ. సర్వేశ్వరరావు, శ్రీ ఎస్. వేమయ్యలకు తెలియజేశారు. ఈ ఆరు ఫ్యాక్టరీలను స్థాపించిన పిమ్మట, అవి తృప్తికరంగా నడిస్తే మరొక ఆరింటిని నెలకొల్పే విషయం ప్రభుత్వం యోచిస్తుందని చెప్పారు.

గుంతకల్, చీరాలలోని సహకార ఫ్యాక్టరీలు, సికింద్రాబాద్‌లోని నేత సహకారమిల్లు మంచి పనిని చేస్తున్నవని, తక్కువధరకు నూలును విక్రయించి మంచి లాభాలను సహకారమిల్లులు సంపాదించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ సర్వేశ్వరరావు: ఏలూరులో ఒక్క మిల్లును ఎందుకు తెరవరాదు? పశ్చిమ గోదావరికి ఒక మిల్లు లేదు, మంత్రిపదవిలేదు (నవ్వు).

ముఖ్యమంత్రి: ఒకమిల్లు, లేదా మంత్రిపదవి — ఏది ప్రధానమైనదో మీరు ముందు తేల్చుకోండి. అప్పుడు ఆ విషయం పరిశీలిస్తాను. (తిరిగి నవ్వు).

ఆఫీసు వ్యవహారాల విషయంలో తమ బసలలో ఏ ప్రయివేట్ వ్యక్తినిగానీ, అనధికారినిగానీ రాష్ట్రంలోని అధికారులు కలవరాదని ఆదేశాలు ఇవ్వబడినవని శ్రీ పి. రాజగోపాలనాయుడుకు (స్వ.పా.) ముఖ్యమంత్రి చెప్పారు. ఈ నిర్బంధం శాసనసభ్యులకూ, పార్లమెంట్ సభ్యులకూకూడా వర్తిస్తుందని చెప్పారు.

అధికారులనైనా ఆఫీసులకు హాజరు [illegible], ఆఫీసులకు హాజరవాలని ప్రభుత్వం ఆదేశిస్తుందని, ఈ సమస్య అఖిలభారత స్థాయిలో చర్చించబడి, ఆదేశాలు ఇవ్వబడినవని, దుర్వినియోగాలను నివారించడానికి ఈ చర్య ఉద్దేశించబడిందని, ఆఫీసుల పనిసైతం అధికారులను కలవదలచినవారందరూ వారిని, వారి ఆఫీసులలో కలవడం మంచిదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విధులను, రాష్ట్ర స్పిన్నింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విధులను వ్యయకర్తృత్వ దృష్ట్యా కలిపివేయడం జరిగిందని శ్రీ కె. వి. నారాయణరెడ్డి (యు. డి. ఎఫ్) తెలియజేయబడ్డారు.

కొత్తగూడెంలో భారీ మైనింగ్ పరికరాల ఫ్యాక్టరీ

కొత్తగూడెంలో ఒక భారీ మైనింగ్ పరికరాల కర్మాగారాన్ని కేంద్రం ప్రారంభించదలచినట్లు ఇండియా ప్రభుత్వంనుంచి ఒక తాత్కాలిక ప్రతిపాదన అందిందని శ్రీ. రాజగోపాలనాయుడుకు తెలియజేయబడ్డింది.

గ్లాస్‌వర్క్సును ప్రయివేట్ రంగానికి ఇచ్చే ప్రతిపాదన

గూడూరు గ్లాస్‌వర్క్సులో ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని శ్రీ ఏ. రామచంద్రారెడ్డికి, (సి.డి.ఎల్.ఎఫ్.) తెలియజేయబడింది. ఉత్పత్తిని పెరుగుపర్చడానికి, ధరలను తగ్గించడానికి అవసరమైన యంత్రాలనుకొనడానికి చర్యలను తీసుకుంటున్నారని, నాణ్యమునుపుల ఉత్పత్తిలో కార్మికులకు శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. గ్లాస్‌వర్క్సును ప్రయివేట్‌రంగానికి ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేయబడింది.

[మిగతా 4 వ కాలంలో]

సాహిత్యంలో—

ఈ సంవత్సరపు నోబెల్ బహుమతి పొందిన గ్రీకు రచయిత సెఫెరిస్

రచన: 'శ్రీవాత్సవ'

ఈ సంవత్సరపుసాహిత్యములో అత్యున్నత శ్రేణి బహుమతి అయిన 'నోబెల్' పురస్కారము వందుకొన్న వ్యక్తి ఒక గ్రీకుదేశపు రచయిత. ఆతడు కవికాని కవి. రచయితకాని రచయిత. రాజకీయాల్లో రాయబారిగా పనిచేసిన గ్రీసు దేశపు రాజకీయవేత్త, జార్జి సెఫెరిస్. ఈతనికి సంవత్సరం సాహిత్యంలో నోబెల్ బహుమతి వస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. [illegible] గ్రీసు [illegible] దూతగా పనిచేసి, విరామం పొంది, స్వదేశంలో [illegible] ఉన్న జార్జి సెఫెరిస్‌కి ప్రపంచంలో [illegible] సాహిత్య పురస్కారం లభించడం [illegible] ఆశ్చర్యపరిచింది.

ఈ సంవత్సరం బహుమతికి [illegible] పేరులలోను 'సెఫెరిస్' పేరు లేదు. [illegible] ప్రఖ్యాత [illegible] రచయిత [illegible]. [illegible]

క్రొత్త మేళుకల్లలుకలో ఈతడు సాధించిన అద్భుతవిజయాన్ని గుర్తించికూడ ఈ సన్మానం జరిగింది.

సెఫెరిస్ జన్మించినది 1900 లో [illegible] (గ్రీసుదేశం కాదు). అయోనియాకుచెందిన 'స్మిర్నా' లో పుట్టినతర్వాత ఆతనిపూర్వీకులు అక్కడేవున్నారు. 1922 లో టర్కుల్లు ఈ రాష్ట్రం [illegible] గ్రీకుల్ని తరిమివేశారు. ఆ కాలంలో 'సెఫెరిస్' ప్యారిస్‌లో ఉండేవాడు. తన కొక జన్మభూమి లేకుండచేసిన విధిపరిణామాన్ని వింటించుకొంటూ నేటి పరిస్థితులలోనైన ఆవేశముతో చూచిన అపూర్వ ఆతని కవితలో నాటినుండి రూపొందినది. [illegible]

చివరో రాజకీయవేత్తల [illegible] ఇంటికి, పూర్వీకులకు దూరమై [illegible] ఎన్నో సంసారాల విషాదగాథలు ఆతని కన్నుల ముందు మెదిలాయి. వాటిని [illegible] విలపించాడు, [illegible] ఆవేశంతో, ఆగ్రహంతో గర్జించాడు. ఆ శోకమే శ్లోకమయింది.

'సెఫెరిస్' 1931 నుండి ఇంగ్లాండులో గ్రీకు రాయబారిగానుంటూ వచ్చాడు. ఈతని అభిమాన రచయిత టి. యస్. ఇలియట్. ఆతడుకూడా పూర్వసంప్రదాయాల్ని, ఆ వాదాలను, విశ్వాసాలను ప్రేమిస్తూ నేటి విరక్తతను తెగనాడుతూ 'వేస్ట్‌లాండ్' అనే కావ్యం రచించాడు. 'సెఫెరిస్', ఇలియట్‌చేత ప్రభావితుడైనమాట నిజమే. కాని [illegible] గ్రీకుసంస్కృతిని, సాహిత్యాన్ని, పూర్వనాగరికతను ప్రేమించి, [illegible] తన కవితలో ప్రతిబింబింపచేశాడు. [illegible] తన మనోభావాలను మనోహరంగా చిత్రించాడు. ఈ విషయంలో [illegible] యూరోపియన్ సాహిత్యంలోని [illegible] 'సెఫెరిస్' చాల ఆకర్షించాయి. 'సెఫెరిస్' 1918 లో ప్యారిస్‌లో వుండి 'లా' చదువుతూ ఉంటే ఆ కాలంలో [illegible] పాల్ వెలెరీ రచనలు, ప్రెంచి సింబలిస్టు విధానాలు ఈతనిని [illegible] ప్రభావితం చేశాయి. [illegible] ఇలియట్ కవితలలోని [illegible] తెలుసుకొన్నారు. ఆ కాలంలో ఇంగ్లీషు కవులలో [illegible] కవితాశైలులు, శక్తివంతమైన భావప్రకటన ఈతనిని ముగ్ధుణ్ణిచేశాయి. [illegible] తౌక్కించాడు. ఈతని సూచితమణుల్తోపాటు, మాటలలోని తేటదనము [illegible] ప్రణయాల్లో, [illegible] ప్రయత్నం లేకుండా [illegible]. [illegible] అగ్నిస్ఫులింగాలు ఆతని కవిలను ప్రజ్వరిల్లి [illegible]. గ్రీసుదేశం [illegible] ఆక్రమించుకున్నప్పుడు, అతని కి జీవిత [illegible] నిరంతర యాత్రగాను, నిరంతర సంఘర్షణగాను తోచింది. ఆకాలంలో జీవితాలనే ప్రత్యక్ష పరాజిత జీవితంలో ప్రస్ఫుటించింది.

పడవ లంగరేసి ఒడ్డున పట్టించాము
తెరుకు [illegible] తెడ్ల బిగించుకొంటాము
నిద్రలేక తీరం లేక [illegible]
నీరులేని దాహం తీర్చుకొంటాం
నిద్రపోతాం పొయిగా
మమ్మల్ని మోసంచేసిన [illegible]
[illegible]
లోకములో అనంతశాంతి [illegible]
ఒడ్డు చేరి ఇసుకలలో
[illegible]
గులకరాళ్లలో ఒక్క
[illegible]
[illegible] ? ఇవి [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] తెడ్డుల పట్టుక
తిరిగి పడవ యెక్కివాము.

'సెఫేరిస్' కవిత లెక్కువగా లేవుకాని—1945 లో ఒక సంపుటం, 1948 లో ఒక సంపుటం ఇంగ్లీషు ప్రెంచిభాషలలో వచ్చాయి. 1960 లో ఈతని కవితలు ఇంగ్లీషులో రెక్స్ వార్నర్ అనువాదంతో వచ్చాయి. 1956 లో ఈతని కవితలు టి. యస్. ఇలియట్ కవితలతో పోలుస్తూ ఇ. కీలీ అనే విమర్శకుడు 'కంపేరటివ్ లిటరేచర్' అనే సంచికలో ఒక వ్యాసం రచించాడు. [illegible], 'సెఫేరిస్' కవితలో ఒక [illegible] పద్ధతి కనిపిస్తుంది. ఇది గుర్తించియే నోబెల్ బహుమతి యిచ్చిన నిర్ణేతలు, 'సెఫేరిస్' కవితలో విలక్షణమైన భావశైలి, భాషాసౌందర్యము ఉన్న దని పేర్కొన్నారు. [illegible] 'సెఫేరిస్' తనకొక్క ప్రత్యేకత్వ శైలి, [illegible] సమకూర్చుకొన్నాడు. ఆధునిక విజ్ఞాన సంస్కృతులకు [illegible]

ఈతనికి — నోబెల్ బహుమతి యిచ్చిన వర్తమానము తెలిసి— కొందరు విమర్శకులు నిర్ణాయకులకు తమ అసమ్మతిని ఆగ్రహావేశాన్ని తెల్పియున్నారు. ఈ 'సెఫేరిస్' కవితలో కడచిన మూడువందల యేండ్లలోను గ్రీసుదేశంలోను భాషాసాహిత్యాలలోను వచ్చిన నూతన కావ్యపరిణామాల ప్రస్తావన లేదని ఇతనికింతకు ఇట్టి ఉత్తమ బహుమతి యిచ్చారని అడిగారట్ట — ఇదెంత ఘోరాపరాధమైనట్టు.

ఈ నోబెల్ బహుమతి వచ్చిన శుభవార్త ఆతని ధర్మపత్ని చెప్పి, అభినందించినప్పుడనే ఆతని వృద్ధనేత్రాలలో ఆనందభాష్పాలు ధారకట్టి వచ్చాయి. "ఈ సమ్మానము నాదికాదు — గ్రీకు జాతి అంతటిదీ. ఇంతకాలం అవిచ్ఛిన్నంగా రక్షిస్తూవచ్చిన పరంపరాగతమైన గ్రీకు సంస్కృతి [illegible]" అన్నాడు. ఆ దంపతుల కన్నులలో ఆనందభాష్పాలు పొంగి పొరలిపోయాయి.

లేఖలు:

జీవద్భాషా నిఘంటువు

ఆర్యా,

ఆంగ్లేయ పరిపాలనాఫలితముగాను, ఇంగ్లీషు విద్యాభివృద్ధివలనను, పాశ్చాత్య నాగరికతా ప్రభావమువలనను, పత్రికాప్రకటనలను చదువుట వలనను, రేడియో వినుట వలనను, తెలుగువారి రాజకీయ పరిజ్ఞానము శాస్త్ర విజ్ఞానము అభివృద్ధి చెందుట వలనను, ఈ కొత్త భావములకు సంబంధించిన అనేక ఇంగ్లీషు పదములు వాడుచున్నారు. అయితే, యీ పదములను చేర్చిన నిఘంటువులు ప్రకటించబడుట లేదు.

ఇట్లు వాడుకలోకి వచ్చుచున్న ఇంగ్లీషు పదములను తెలుగు ప్రజ ఉపయోగించుచున్నను నూతన భావములకు, నూతన పారిభాషిక పదములను నిర్మించుటనుగూర్చి ప్రభుత్వ విద్యాశాఖాధికారులు, విశ్వవిద్యాలయాధికారులు నింకను ఆలోచించుచున్నారే యున్నారు. అంతర్జాతీయ ఇంగ్లీషు పారిభాషిక పదములనువాడుకొనవచ్చునా? హిందీ సంస్కృత భాషలలో క్రొత్త పదములను నిర్మింపవలెనా? యను వాదోపవాదము లింకను జరుగుచునే యున్నవి. హిందీని రాజభాషగా చేయు ప్రయత్నమునకు [illegible] నిర్మాణ సమస్య ఎంతో ప్రాముఖ్యం వహించినది. కేంద్రప్రభుత్వమువారు పారిభాషికపదనిర్మాణమునకు చాలా కమిటీలను నియమించినారు. అట్టి పదముల గ్లాజరీలను ప్రకటింప బడినవి. అయితే, వివిధ విషయములను గూర్చి వివిధ సందర్భములందు నిర్మింపబడిన పదములలో ఏకరీతి లేదు. భారతరాజ్యాంగమును అనువదించుటకు ఏర్పడిన ప్రవీణులసంఘము వారి పదజాలమునకు, పార్లమెంటరీ న్యాయపరిపాలనా పదముల గ్లాజరీలోని వానికిని, తరువాతి నియమింపబడిన కమిటీల పదజాలమునకును సామ్యము కుదురుట లేదు.

ఇటీవల కొందరు ప్రబుద్ధులు హిందీలోనికి దక్షిణదేశ భాషలలోని మాటలను ప్రవేశపెట్టుట వలన హిందీపట్ల గౌరవము కలుగునను తలంపుతో దక్షిణదేశభాషలు మాట్లాడువారిలో హెచ్చు మందివాడు పదములను హిందీలో చేర్చుచున్నామని చెప్పి కొన్ని పదములను చేర్చుటకు నిశ్చయించిరని పత్రికలలో ప్రకటింపబడినది. ఈ భాషా నిపుణులు జీతము, వేతనము అను మాటలకన్న 'సంబళము' అను పదము దక్షిణ దేశము లోనివా రందరు [illegible] ఎన్నియోపేర్లు హిందీలోని [illegible] తెలియదు. కాని దీనివలన హిందీభాషను మాటలాడువారుగాని, దక్షిణ దేశములోని భాషలవారుగాని, ఈ పదములను వాడుట ఎంత త్వరగా గ్రహించిన అంత మంచిది.

వాడుకలోనున్న పదములను వదలి క్రొత్తవానిని సృష్టించుటకు ప్రయత్నించుటవలన [illegible] భాషస్తబ్ధ [illegible] యుండదు.

ఇంగ్లీషువారు తమవలె వాదోపవాదములతో [illegible] ఆధునిక శాస్త్ర విజ్ఞానముమనకు, రాజకీయ వ్యవహారములకు సంబంధించిన క్రొత్త భావములను గూర్చిన పదము — అది విజాతీయమైనా?—అన్యభాషీయమైనా? అను శంకలేవి లేకుండా [illegible] నను, ఆసియా ఆఫ్రికా దేశములలోనియే భాషకు చెందినదైనను తత్క్షణమే స్వీకరించి వాడుక కొనుట ప్రారంభించినారు. అట్లు వాడిన పదములను అర్థములతో సహా తమ నిఘంటువులలో చేర్చుచున్నారు, రష్యావారి స్పుత్నిక్కు కూడా వారి నిఘంటువులోనికి ఎక్కినది. అందువలననే ఇంగ్లీషు దినదినాభివృద్ధి గాంచుచున్నది.

"నిత్య వాడుకలోని ఇంగ్లీషు భాషా నిఘంటువు" అని ప్రసిద్ధి చెందిన "ది కాన్సైజ్ ఆక్సుఫర్డు డిక్షనరీ"ని సంకలనముచేసి పరిష్కరించిన పౌలరు గారు ఆ కొత్త పదములనెల్ల విట్టి సంకోచము లేకుండ వాడుకొనుట తగునదమనియు, వానిని నిఘంటువులందు చేర్చుటముఖ్యమనియు ఆ నిఘంటువు భూమికలో వ్రాసియున్నారు. [illegible] చేర్చిన పదములు అన్నిటిని నిఘంటువులోనుంచి చేర్చివేసినారు.

ప్రజల వాడుకలోనున్న పదములను అర్థములతో వివరించు జీవద్భాషా నిఘంటువులు చాలా అవసరము. అట్టి నిఘంటువులను [illegible] బాధ్యతను విశ్వవిద్యాలయములు, ప్రభుత్వములు సాహిత్య అకాడమీలును వహింపవలెనను సంగతి అందరికిని తెలిసిన విషయమే. కాని అది జరుగుట లేదు.

సి. పీ. బ్రౌనుగారి ఇంగ్లీషు—తెలుగు నిఘంటువులు ప్రచురించుటకు తెలుగు భాషా సమితి వారు పూనుకొన్నట్లు, ఇటీవల ప్రకటింపబడినది. బ్రౌనుగారి తెలుగు—ఇంగ్లీషు నిఘంటువును [illegible] ఇంగ్లీషు తెలుగు నిఘంటువును ప్రచురించినందువలన నెట్టి ప్రయోజనమున్నను లేదు. తెలుగు, ఇంగ్లీషు నిఘంటువును ప్రచురింప తలపెట్టిన సాహిత్య అకాడమీ వారు ఆ ప్రయత్నమును విరమించినట్లు తోచుచున్నది.

నిత్యజీవితములో వాడుకలోనున్న తెలుగుభాషా నిఘంటువు ప్రజల కర్తవ్యంగానవశ్యకము. ప్రజా ప్రభుత్వములే గాక, ప్రజాసంస్థలన్నియు ప్రజల శ్రేయస్సును [illegible] కార్యనిర్వహణము చేయుట ఆవశ్యము.

—శ్రీ దిగవల్లి వేంకట శివరావు.

గోసంపద సంరక్షణ

అయ్యా,

మీ దినపత్రిక (30—11—63) లో "పాడి పశువుల వధ నిషేధానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం బిల్లు" శీర్షికక్రింద ఆ బిల్లు వివరములు తెలిపి, జాతి పశు అభివృద్ధి కోరేటు, నా అభిప్రాయములను పాఠకులకు [illegible] తెలియచేయ కోరుచున్నాను.

హిందువుల గోమాత, ఆర్యుల గోవ్రత కామధేనువు. ఆ గోవును గురించియే పురాణాలు [illegible] తెలుపును. ఆ గోవు ముఖ్య లక్షణములు చెప్పబడినవి. కామధేనువు "అడిగినది ఇచ్చునది" అను లోకోక్తి. అనగా ఆ గోవు కలిగిన అట్టి గోవు కలిగినవాడు ఎట్టి కొరతలేనివాడు. మనుష్యునికి ముఖ్యమైన జీవనాధారములలో ఆహార మొకటి. అట్టి ఆహారము, ఉత్తమమైన గోవు దాని క్షీరము ద్వారా ఇచ్చును. అంతియేకాక ఇతరములకు కూడా సహాయము చేయగలిగినన్ని పాలు ఇచ్చునట్టి గోవు అత్యుత్తమమైనది. అందుకే అది పూజనీయము. "గోహత్య మహాపాతకం" అను సూక్తి అట్టివానికే తగును. మానవుడు అనాది నుండి [illegible]. అట్టి గోవునే పూజించెడివాడు. కాని కాలక్రమేణా గోవులు వాని క్షీర సంపదను గోల్పోయినవి. అందుకు కారణము—నిజమైన జాతి సంపదను మనం కాపాడలేకపోవుటయే. అట్లు కాపాడలేకపోయిన వాడుకూడా మానవుడే.

ఇప్పటి—'గోవు'—[illegible] కృషికులదగ్గర నుండినది — అతనికి భారముగా తోచుచున్నది. దినదినము పచ్చిక బయళ్ల లోపమేర్పడుట, పశుగ్రాసముల కొరత, ముఖ్యముగా ఆది యజమానునికి దాని ఖర్చుకు తగినన్ని పాలు ఇవ్వలేకుండుట. మానవుడు గోవు మంగజాతిని తన మంగజాతిని తన కాయకష్టమును తగ్గించుటకై వాడుకొని, దానిని [illegible] పూజించి, నిజముగా గోవును అన్నివిధముల పూజనీయమైనదిగా చేసినాడు. కాని కాలక్రమేణా అదే గోవు సర్వత్ర [illegible] ఆబోతులను ప్రసాదించుచు, దాని సంతతికికూడా సరిపోని పాలనిచ్చు పరిస్థితికి వచ్చినది.

మనదేశములో పశుసంపద (?) అపారము. ప్రతి ఇద్దరి వ్యక్తుల మధ్య ఒక పశువు. కాని ఆ గోవు మనకు ఇచ్చునది కొన్ని బిందువుల పాలుమాత్రమే.

ఇందుకు కారణము 1. మనదేశములో లభించు పశుగ్రాసములు ఇప్పుడున్న సగభాగము పశువులకు మాత్రము సరిపడును. అనగా మిగతా సగము పశువులను కూడా మనము పూజించవలయును కనుక, అన్ని పశువులకు వాటికి అవసరమున్న ఆహారములో సగము మాత్రమే ఇచ్చుచున్నాము. సగము ఆకలితో మాడుచున్న పశువులు మనకు మాత్రము ఏమి ఇచ్చును?

2. కామధేనువు అను భావమును [illegible] కొనుటకు ఆవు, దాని ఆహారమునకు అయ్యే ఖర్చు పోగా, యజమానునికి కొంత ఆదాయమును కలుగజేయవలయునదిగా [illegible]. ఆవు ఆదాయము నొసగే మార్గములు రెండు. ఒకటి: ఉత్తమమైన సంతతిద్వారా, రెండవది: పుష్కలమైన పాలద్వారా. ఈ రెండు లక్షణములు అవినాభావ సంబంధము కలిగినవే. ఎట్లనగా, శాస్త్రోక్తముగా ఉత్తమమైన జాతి లక్షణములుగల ఆవు అట్టిదైన [illegible] ఆబోతు సంపర్కమువలన ఉత్తమమైన పశుసంతతిని ప్రసాదించును. అట్టి పశుసంపదే [illegible]. మనము ఈ సూత్రమును మరచి విచ్చలవిడిగా పశు సంతతులను [illegible] పెంచివేసితిమి.

మనము మతమునే పేరట ఇకముందు కూడా ఇట్టి హీన పశువులను విస్తరింపచేసినచో మన పశు సంపద, మనము అధోగతిపాలగుదుము. ఈ విషయములో మనము పరదేశస్తులనుండి చాలావరకు నేర్చుకొనవలయును. ఉత్తమజాతి లక్షణములులేని ఆబోతు లన్నింటిని ఎద్దులుగా మార్చవచ్చును. కాని అట్టి ఆవులను మాత్రము వధించక ఏమి చేయవలయును అనునదే మన సమస్య.

బిల్లులో "మూడేళ్ల వయస్సుగల పాడి పశువుల వధను నిషేధించడం ఉచితమని సెలక్టు కమిటీ భావించినది" అనియున్నది. అంటే దాని అర్థము అంతకు తక్కువ వయస్సుగల పశువులను వధించవచ్చుననియా? అట్లయితే అది పశు అభివృద్ధి సూత్రములకే విరుద్ధము. గోవు లేక ఆబోతు ఉత్తమమైనది. కానిది దాని స్వశక్తి (పాలనిచ్చు, మరియు ఉత్తమ సంతతినిచ్చు) వానికి పుట్టిన తేగలవలననే తెలియును. కావున పై బిల్లు అట్టి అర్థము నిచ్చునదైనచో ఆ బిల్లు నిరర్థకము.

ఇప్పటికైనా మనము మన పశువుల మంద [illegible] పశు సంపదగా మార్చుకొనుచు [illegible] పశు అభివృద్ధి సూత్రములను అనుసరించవలయును. [illegible] ఉత్తమమైన పశువులు [illegible]. [illegible] ఆహార కొరత లేకుండా [illegible] పూజనీయముగా [illegible], ఆర్థికంగా సామాన్య ప్రజానీకానికి లాభము చేకూర్చుని పశువులను ప్రోత్సహియుటకు మార్గము చూపించగలరని నా ప్రార్థన.

తు. శ. హైదరాబాదు.

కంటి బ్యాంకి ఆవశ్యకత

అయ్యా,

నాకు 20 సంవత్సరాలనుండి కళ్ళజబ్బు ప్రారంభించింది. నూరు నా 25వ సంవత్సరంనుంచి క్రమక్రమంగా దృష్టి పోతూవచ్చింది. నేను సుమారు 20 వేల రూపాయలు ఖర్చుచేసి మన దేశంలో వున్న ఘన వైద్యులని పేరుపొందిన డాక్టర్లవద్దకు వెళ్ళి చికిత్సపొందాను. కాని, నాకు దృష్టిరాలేదు. డాక్టర్ [illegible] వద్దకు కూడా వెళ్ళాను.

గత జూలై 17వ తేదీన డాక్టర్ కె. [illegible] (సరోజినీ దేవికంటి ఆసుపత్రి, హైదరాబాద్) వెళ్ళాను. ఈయన గాంధి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్‌గా కూడా పనిచేస్తున్నారు. వారు నా కంటిని పరీక్షచేసి ఆగస్టు 29వ తేదీన నా కంటిని ఆపరేషన్‌చేసి కంటిలోని పొరను తీసివేశారు. వెంటనే, చనిపోయిన 2 సంవత్సరాల యువకుని కంటి పొరను నా కంటిలో అమర్చి, నా కంటి పొరమధ్యకు 24 కుట్లు కుట్టారు. 16వ రోజున కుట్లు విప్పి, 19వ రోజున నా కంటికి వున్న కట్టును కూడా తీసివేయగా నాకు తిరిగి చూపువచ్చినది. నా రెండవ కంటి ఆపరేషన్ ఒక నెలకు చేస్తా నన్నారు.

హైదరాబాదులో సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో ఇంతటి గొప్ప నేత్రవైద్యులు వుండటం ప్రజలకు, ప్రత్యేకించి అంధులకు మంచి అవకాశము ఏర్పడినది. ఈ ఆస్పత్రిలో కంటి బ్యాంకి ఏర్పాటుచెయ్యడం అంధులకు చాల ఉపయోగకరం, డాక్టర్లు చికిత్సచేయుటకు వీలుగా కూడా వుంటుంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సరోజినీదేవి ఆస్పత్రిలో కంటిబ్యాంకి ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

జి. వి. కోటేశ్వరరావు, చిన్నబజారు, నెల్లూరు

అవినీతి నిర్మూలనకై దేశమంతటా ఒకే పద్ధతి యంత్రాంగం

నెలకొల్పదలచినట్లు రాజ్యసభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— అవినీతిని నిర్మూలించడానికై రాష్ట్ర కేంద్ర స్థాయిలలో ఒకే ఒక పద్ధతిని రూపొందించే నిమిత్తం రాష్ట్ర హోంశాఖల మంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయదలచినట్లు నేడు రాజ్యసభలో హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించి ఒక ''విజిలెన్స్ కమిషన్''ను నెలకొల్పడంతో పాటు, మంత్రులతోసహా ప్రజాసంస్థలలో పనిచేసేవారికి సంబంధించి చేయబడే ఆరోపణలను విచారణ కావించడానికి, ఎట్టి తరహా యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా ఆయన ఎరుకపరిచారు.

ప్రజలు కావించే ఆరోపణలను విచారించ డానికి, అవినీతిని తొలగించడానికి, ''అంబడ్స్‌మన్''ను పోలిన సంస్థ నొకదానిని నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా అని రావూరెడ్డి ప్రశ్నించగా, హోంశాఖ మంత్రి శ్రీ హజర్నవీస్, ''ఈవిషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది కాని ఇంతవరకు ఎట్టి నిర్ణయం జరుగలే''దని సమాధాన మిచ్చారు.

అయితే ప్రభుత్వం ఏర్పాటుచేయ సంకల్పించుకొన్న ''విజిలెన్స్ కమిషన్''కు, ''అంబడ్స్‌మన్''సంస్థకుభేదమేమిటని శ్రీ వాజ్‌పేయ్ అడుగగా, తాను వివరాలు తెలియచేయజాలనని, ఈ విషయాన్ని ప్రభుత్వం శీఘ్రంగా పరిశీలిస్తున్నదని, కొన్నిరోజులలోనేపూర్తి వివరాలు తాను తెలియచేయగలనని శ్రీ నందా ఎరుకపరిచారు.

మంత్రులపై వచ్చిన ఆరోపణలు, ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలు అని రెండువిధాలుగా వీటిని ప్రభుత్వం వర్గీకరించదలచుకొన్నదా అని, అలా అయితే మంత్రులపైగల ఆరోపణలను విచారణ చేయడానికి ఏ పద్ధతిని ఆనుసరించగలదని, శ్రీ ఎ. డి. మిశ్రా ప్రశ్నించగా ప్రజాసేవకులపై వచ్చే ఆరోపణలను మంత్రులపై గల ఆరోపణలను కమిషన్ విచారణ చేయగలదని, కాని పద్ధతులలో కొంత భేద ముంటే ఉండవచ్చునని శ్రీ నందా సమాధాన మిచ్చారు.

మంత్రులపై ఆరోపణలను విచారణ చేయడానికి ఇంకొక కమిషన్‌ను నియమించ గలరా అని శ్రీ ఖోబర్‌గడే ప్రశ్నించగా, చైర్మన్ డాక్టర్ జకీర్ హుస్సేన్ ''ప్రత్యేకప్రాతిపదికపై యిది పరిశీలింపబడగల''దని అన్నారు.

విజిలెన్స్ కమిటీ ఏ ప్రాతిపదికపై నెలకొల్ప బడనున్నదో, హోంశాఖ పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో చెప్పబడినదని, వివరాలను తాను త్వరలోనే పార్లమెంటుకు తెలియ చేయగలనని, కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఎక్కడ ఉన్నప్పటికీ, అచ్చట విజిలెన్స్ కమిటీ పనిచేయ గలదని శ్రీ నందా వివరించారు.

ఈ కమిషన్‌కు సివిల్ ఉద్యోగి అధ్యక్షునిగా నియమింపబడనున్నట్లు పత్రికలు ప్రకటించిన వార్త నిజమేనా అని, ఫించన్ పుచ్చుకొన్న ప్రభుత్వోద్యోగులు కాలక్షేపం చేయడానికి కాక, కమిషన్‌కు అధ్యక్షునిగా న్యాయమూర్తి నొకనిని నియమించరాదా అని శ్రీ మణి ప్రశ్నించారు.

అవినీతిని తుడిచిపెట్టడానికి ప్రభుత్వం దీక్షవహిస్తున్నదని, యంత్రాంగాన్ని పటిష్ఠంగా రూపొందించడం తప్పదని శ్రీ నందా చెప్పారు. దీనిలో ఎవరు పాల్గొంటున్నప్పటికీ, సంస్థ మాత్రం జయప్రదంగా పనిచేయడానికి వీలుగా ఉంటుందని, ఈ దృష్టితోనే దీనిలో సభ్యులనియమింపబడగలరనిఆయనతెలుపరిచారు

తెలంగాణా భూమిశిస్తు సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 12:— తెలంగాణా ప్రాంతీయ సంఘంసిఫార్సుచేసిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంత) భూమిశిస్తు సవరణ)బిల్లునుతృతీయపఠనానంతరం రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

బిల్లును రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రతిపాదించారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (పి. డి. ఎల్. ఎఫ్) బిల్లును బలపరుస్తూ, శిక్మిదార్ల హక్కులను ప్రభుత్వంకాపాడవలెనని సూచించారు.

శ్రీ కె.రామచంద్రారెడ్డి (పి. డి.ఎల్. ఎఫ్.) ఒక ఏడాదిలోగాశిక్మిదార్ల పట్టాలను గుర్తింపు య్యివ్వాలనిప్రభుత్వంకలెక్టర్లకుసూచించాలన్నారు. శ్రీరామచంద్రరావుదేశ్‌పాండే (స్వతంత్ర)సర్టిఫికేట్లు య్యివ్వడానికి ముందు ప్రజలను సంప్రదించాలన్నారు.

శిక్మిదార్ల హక్కులకు చట్టంలో కట్టుదిట్టమైన రక్షణ కల్పించబడం దన్నారు. ఈ హక్కులను అమలు పరచడానికి ప్రభుత్వం గట్టి కృషి చేయగల దన్నారు.

ఆంధ్రప్రదేశ్(తెలంగాణా ప్రాంత)కౌలుదారీ సేద్యపుభూముల సవరణబిల్లుద్వితీయపఠనానికి రెవిన్యూమంత్రి ప్రతిపాదించిన అనంతరం రేపు ఉదయం గం.8—30 లకుసభ వాయిదా పడింది.

ప్రభుత్వోద్యోగుల జీతాల స్కేళ్లపై కమిటీ సిఫారసులు

అమలుపరిస్తే అదనంగా రు. 30 లక్షలు ఖర్చు కాగలదని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 12:—ప్రభుత్వోద్యోగుల జీతాలస్కేళ్ళలో లోపాలను సర్దుబాటు చేయడానికి ద్విసభ్యకమిటీ చేసిన సిఫారసులను అమలుపరిస్తే సాలీనా ముప్పదిలక్షల రూపాయలు ప్రభుత్వం అదనంగా ఖర్చుపెట్టవలసి ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, మరో ముగ్గురు సభ్యులు ప్రవేశపెట్టిన స్వల్పవ్యవధి తీర్మానానికి సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ఈ సంగతి తెలియజేశారు.

శ్రీయుతులు వి. విశ్వేశ్వరరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఇ. అయ్యపురెడ్డి, కె. వి. నారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, సి. డి. నాయుడు ప్రభృతులు అనేక అనుబంధప్రశ్నలు వేశారు. ఈ విషయం ప్రభుత్వపరిశీలనలోనున్నదనీ, ప్రభుత్వం నిర్ణయం చేసిన పిమ్మట నివేదిక ప్రతి సభకు సమర్పించబడుతుందనీ మంత్రి పేర్కొన్నారు.

ద్విసభ్య కమిటీ నివేదిక సమర్పించడానికి చాలాకాలం పట్టినదనీ, నెలరోజుల క్రిందటే ఆ నివేదిక ప్రభుత్వానికి అందినదనీ, మంత్రి తమ సమాధానంలో వివరించారు. చాలారోజుల నుంచీ ఈ విషయం విచారణలో నున్నదనీ, — దీనిపై ప్రభుత్వం వెనువెంటనే నిర్ణయం చేయాలనీ సభ్యులు సూచించారు. సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రి ఇతర సమాచారం ఏదీ తెలియ జేయలేదు. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మాత్రం చెప్పారు. ఒకదశలో స్పీకరు కలుగ జేసుకుని ''మంత్రి సమాచారం తెలుపకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. అనేక ప్రశ్నలు వేసినందున కలిగేలాభం ఏమి?''టని ప్రశ్నించారు.

ఈ విషయం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, సమాచారం తెలుపకుండా ఉండడానికి తాను ప్రయత్నించడంలేదనీ, ఇప్పుడు ఏదీ చెప్ప లేననీ మంత్రి వివరించారు.

హిందూ మహాసముద్రం వరకు అమెరికన్ నౌకాదళం చర్యలు

విస్తరణమాట తమకు తెలియదని భారతప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— అమెరికా తన సప్తమ నౌకాదళం చర్యలను చైనాసముద్రం నుంచి హిందూమహాసముద్ర ప్రాంతంవరకు విస్తరిస్తున్నదంటూ కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తల విషయంలో భారత ప్రభుత్వానికి సమాచారమేమీ అందలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ అన్నారు.

భారత ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఏవిధమైన సైనిక ఒడంబడిక లోనూ పాల్గొనే అభిప్రాయం ఇండియాకు లేదని అధికార వర్గాల వారు అన్నారు.

ఈ సందర్భంలో భారతప్రభుత్వ విధానం జగద్విదిత మైనదనికూడా ఈ ప్రతినిధి అన్నారు.

హైదరాబాద్‌కు జోర్డాన్ రాజు రాక

(1 వ పేజీ తరువాయి)

ర్పంగా ప్రసంగిస్తూ, జోర్డాన్‌రాజు వక్కాణించారు. ఇందుకై భారతదేశం నిర్విరామకృషి చేసినది ఈ అగత్యం ప్రపంచదేశాలన్నిటికీ కలదని, ఆయన అన్నారు. అయితే, చిరకాలం వర్ధిల్లే శాంతి కోసం లొంగుబాటు రాజీ కూడదని ఆయన వివరించారు.

చైనా దురాక్రమణ పట్ల ఈ దేశం అవలంభించిన విధానమే సుస్థిర శాంతిని సాధించగల దన్నారు. కనుక, సక్రమము, న్యాయము, అయిన శాంతి పట్లనే అందరూ విశ్వాసం కలిగి ఉండాలని, కనుక నైతికబలంతో శాంతిసాధనకు, స్వాతంత్ర్య సమగ్రతల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని హుసేన్ రాజు అన్నారు.

యూనివర్శిటీ ఛాన్సలర్, తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి హుసేన్ రాజుకు యూనివర్శిటీతరపున 'డాక్టర్‌ఆఫ్‌లా' గౌరవబిరుదం ప్రదానం చేశారు.

ఈ ప్రదానంద్వారా ఈ యూనివర్శిటీకి హుసేన్‌రాజు విద్యార్థి కావడమేకాక, ఆయన ప్రజలతోపాటు 'మన హుసేన్' అని పిలుచుకునే సదవకాశం కూడా కలిగిందని వైస్ ఛాన్సలర్ శ్రీ డి. సదాశివరెడ్డి అభిభాషించగా అందరూ హర్షధ్వానాలు చేశారు.

ఇంతవరకు ఇట్టి గౌరవ బిరుదం పొందిన వారందరిలోను హుసేన్‌రాజు వయసులో చిన్న వారని ఇది ఆయన సేవ కొక చిన్న పరిగణన అని, మనయువతరానికి ఇది ఉత్తేజ కారణం కావాలని డాక్టర్ సదాశివరెడ్డి వక్కాణించారు.

ఏలూరులో మంచినీటి సరఫరా

అసెంబ్లీలో మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 12:— ఏలూరులో మంచినీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని అమలు జరపడానికి అవసరమైన సివిల్ పనుల నిమిత్తం టెండర్లను పిలిచామని, టెండర్లపై డిసెంబరు 26 తరువాత తుదినిర్ణయం తీసికొని పథకాన్ని అమలు జరుపగలమని మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీఆలపాటి వెంకట్రామయ్య అసెంబ్లీలో నేడు కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ప్రకటించారు.

ఏలూరు పట్టణంలోని నీటి సరఫరా, డ్రయినేజి పరిస్థితి గురించి శ్రీ ఎ. సర్వేశ్వరరావు కాల్ అటెన్షన్ తీర్మానం ద్వారా మంత్రి దృష్టికి తీసికొనివచ్చారు. ఏలూరు ప్రజలు తగినంతగా మంచినీరు సరఫరా కానందున యిబ్బందులకు గురి అవుతున్నారని, ఏడు సంవత్సరాలుగా డ్రయినేజి వస్తునను ప్రజలు చెల్లిస్తున్నా, డ్రయినేజి పథకం అమలు జరగలేదని శ్రీ సర్వేశ్వరరావు విమర్శించారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ సందర్భంలో ప్రకటన చేస్తూ, ప్రస్తుతం ఏలూరులో సరఫరా అయ్యే తొమ్మిది లక్షల గ్యాలన్ల నీరు ప్రజలకు చాలడం లేదని, 15 లక్షల గ్యాలన్ల నీటి సరఫరా నిమిత్తం ఒక పథకాన్ని రూపొందించామని వివరించారు. గత రెండు సంవత్సరాలలోను ఈ పథకాన్ని అమలు జరపడానికై ఏలూరు మునిసిపాలిటీ అయిదు లక్షల రూపాయలను డిపాజిట్ చేసిందని అన్నారు.

1957 జులైలో డ్రయినేజి పథకం మంజూరయినదని, 35.04 లక్షల రూపాయల ఖర్చుతో రూపొందించిన ఈ పథకం 1966 మార్చినాటికి పూర్తి కావాలని ఉద్దేశించ బడిందని మంత్రి అన్నారు.

గోస్తని నదిపై నిర్మిస్తున్న తాటిపూడి రిజర్వాయర్‌వల్ల ఆయకట్టుక్రింద ప్రజలకు గల ప్రమాదం గురించి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మంత్రి దృష్టికి తీసికొనివచ్చారు. వ్యవసాయదారులకు నీరు అందకుండా పోయే ప్రమాదం కలదని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ వెంకట్రామయ్య చర్చకు సమాధాన మిస్తూ పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్టణానికి అవసరమైన నీరు తాటిపూడి రిజర్వాయర్ ద్వారా అందగలదని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన 4.57 కోట్ల రూపాయల పథకాన్ని ఆమోదించడం జరిగిందని అన్నారు.

లోకసభ వాయిదా

(1 వ పేజీ తరువాయి)

వ్యర్థం చేసిందనీ, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అభివృద్ధికి పూర్తిగా వ్యతిరేకమనీ శ్రీ కామత్ అన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా మధ్యాహ్నం ఒంటిగంటకు, రెండున్నరకు మధ్య కోరం చాలక సభ సమావేశాన్ని వాయిదా వేయకపోవడం ఒక సంప్రదాయమనీ, ఆ అభిప్రాయంతోనే కాంగ్రెస్‌పార్టీ మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం జరిపిందనీ, బహుశా మమ్మల్ను ఇటువంటి పరిస్థితి తెచ్చిపెట్టి నిందించడం కోసమే ప్రతిపక్ష సభ్యులు కోరం ప్రస్తావన తెచ్చారనీ అన్నారు.

కోరం ప్రసక్తి వచ్చినపుడు రాజ్యాంగ నిబంధనలపరంగా సమావేశం వాయిదా వేయడం తప్ప తనకు మార్గం లేదని సభాధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి రావు అన్నారు.

ఇటువంటి పరిస్థితి ముందు మరొకసారి ఏర్పడబోదనే తాను ఆశిస్తున్నానని ఆయన అన్నప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

పంచాయతీరాజ్ కార్పొరేషన్

రాష్ట్రస్థాయిలో ఏర్పరచడానికి నిర్ణయం

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 11:— పంచాయతీరాజ్ సంస్థలు లాభదాయకమైన వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను నిర్వహించే నిమిత్తం రాష్ట్రస్థాయిలో ఒక కార్పొరేషన్‌ను ఏర్పరచాలని పంచాయతీరాజ్ రాష్ట్రమండలి నిన్న నిర్ణయించింది.

పంచాయతీరాజ్‌సంస్థల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికై ఇలాంటి కార్పొరేషన్‌ను నెలకొల్పాలని శ్రీ సంతానం కమిటీ సూచన చేసింది.

వాణిజ్య పారిశ్రామిక సంస్థలను నిర్వహించడానికి అవసరమైన డబ్బును అప్పు రూపంలో పంచాయతీరాజ్ కార్పొరేషన్ అందజేయగలదు. తాము యిచ్చేసహాయానికి అనుగుణంగా గ్రాంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని పంచాయతీరాజ్ రాష్ట్రమండలి కోరింది.

పంచాయతీల కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికై కొత్తగూడెంలో ఒక కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించారు. ఈ సంవత్సరమే ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. వచ్చే సంవత్సరం మచిలీపట్టణం, కడప నగరాలలో మరి రెండు శిక్షణ కేంద్రాలను ప్రారంభించడానికి అనుమతి యివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

అఖిలభారత స్థానిక సంస్థల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి తరపున శ్రీ బి. శ్రీరామమూర్తి, శ్రీ బి. నిరంజనరావు, శ్రీ పి. రమణారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తారు. అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి మేరకు అఖిలభారత పంచాయతీ పరిషత్ నిధి నిమిత్తం అయిదువేల రూపాయలను వసూలుచేయగలిగారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను గురించి ప్రజలలో ప్రచారం చేయాలని రాష్ట్ర మండలి నిర్ణయించింది. పంచాయతీరాజ్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. వాసుదేవరావు రాష్ట్ర మండలి అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావుగార్లతో కలిపి అయిదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, డిసెంబరు 12:—

నిన్నటి క్లోజింగ్	33.50
నేటి ఓపెనింగ్	33.50

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీల నిర్మాణం

హైదరాబాదు, తిరుచిరాపల్లి రాణిపూర్‌లవద్ద తొలిఏర్పాట్లు సంపూర్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— హైదరాబాద్, తిరుచిరాపల్లి, రాణిపూర్ (యు. పి.) లలో నిర్మించ దలపెట్టిన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలకు సంబంధించిన నివేదికలు ఆమోదించబడినవని, మూడు ఫ్యాక్టరీల నిర్మాణస్థలాలలో తొలి దశలోజరుగవలసినపనులుపూర్తి అయినవని రాజ్యసభలో నేడు ప్రవేశపెట్టబడిన అధికార ప్రకటన తెలుపుతున్నది.

భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ 1962—63సంవత్సరంలో సాధించినవిజయాలను సమీక్షిస్తూ, రాణిపూర్ ఫ్యాక్టరీకి కావలసిన యంత్ర సామగ్రి సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టుత్వరలోనే జరుగగలదనిపేర్కొన్నది. హైదరాబాద్, తిరుచిరాపల్లి ఫ్యాక్టరీల విషయంలో కూడా యంత్ర పరికరాల సరఫరా కాంట్రాక్టులుపూర్తి అయినవని ఈ ప్రకటన వివరిస్తున్నది.

భోపాల్ ఫ్యాక్టరీ 1.95 కోట్ల రూపాయల విలువ మేరకు 1962—63 లో ఉత్పత్తి సాధించగలదనుకొంటే 1.47 కోట్ల రూపాయల విలువ మేరకే ఉత్పత్తి చేసిందట.

'రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి గణనీయం'

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 11:— కొద్ది సంవత్సరాల క్రితంకంటె ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక పరిస్థితి చాలా మెరుగుగా ఉన్నదని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య నేడు శాసన మండలిలో ప్రకటించారు. అయితే నేటికీ మన రాష్ట్రం మద్రాసు, మహారాష్ట్రాలకు వెనుకబడి వున్నదన్నారు.

రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమలకై ముడిపదార్థాల సరఫరా లోపంగూర్చి రెండు గంటలపాటు జరిగిన చర్చకు మంత్రి సమాధాన మిస్తూ ముడిపదార్థాల కొరతవున్నమాట నిజమేనని పరిశ్రమలు ఇంతగా లేనప్పుడు కేటాయించిన కోటానే నేటికీ కేంద్రం యివ్వడంవల్ల ఈ కొరత యేర్పడుతున్నదని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరించారు. ఈ కోటాను పెంచవలసిందని కేంద్రానికి నొక్కి చెప్పినట్లు ఆయన వివరించారు.

రాష్ట్రంలో పారిశ్రామికీకరణం పట్ల పెరుగుతున్న శ్రద్ధకు మంత్రి హర్షం ప్రకటించారు.

ముడిపదార్థాల పంపిణీలో అక్రమాలు జరిగే రీతిని దొంగ పర్మిట్లు యిచ్చినట్లు చేయబడిన ఆరోపణలను మంత్రి ఖండించారు.

అంతకు మునుపు చర్చను ప్రారంభిస్తూ శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ముడి పదార్థాలను ఎక్కువగా కేటాయించవలసిన అగత్యాన్ని గురించి నొక్కి చెప్పవలసిందని సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ పారిశ్రామికంగా రాష్ట్రం చాలా మెల్లని పురోగతి మాత్రమే సాధిస్తున్నదని పొరుగు రాష్ట్రాలకంటె కూడా ఆంధ్రప్రదేశ్ వెనుకబడి వున్నదని విమర్శించారు

రాష్ట్రంలో కార్మికులు చౌకగా లభిస్తారని బయటివారిని ఆకర్షితులను చేయడం పొరబాటన్నారు.

శ్రీ సి హెచ్ శంకరరావు (కాం) గ్రామీణ పరిశ్రమలకు హెచ్చు వసతులు కల్పించాలన్నారు. నల్గొండ జిల్లాలో ముడి పదార్థాలకోసం, సిమెంటు ఉత్పత్తికోసం నైసర్గిక సంపదలను పూర్తిగా వినియోగించుకోవా అన్నారు. శ్రీ వి. పి. రాఘవాచారి ముడిపదార్థాల పంపిణీ పద్ధతిని విమర్శించారు.

శ్రీ డి. రమాకాంతరావు (కాం) రేయాన్ దారం రసాయనిక రంగు వస్తువులు దొరకడంలో గల యిబ్బందులను గూర్చి వివరించారు.

శ్రీ ఎం. ఆనందం (కాం) పారిశ్రామికులకు ముడిపదార్థాల పంపిణీ సరిగా జరుగడానికి ముడి పదార్థాల డిపోలను ఏర్పాటు చేయాలన్నారు.

విశాఖలో మెరైన్ డీసెల్ కర్మాగారం స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తన కృషిని పునః ప్రారంభించాలని శ్రీ ఎస్. సోమయాజులు వక్కాణించారు.

శ్రీ టి. యస్. రామారావు పరిశ్రమలస్థాపనకు స్థలాల ఖరీదులు తగ్గించాలన్నారు.

శ్రీ అబూ యూసుఫ్ పరిశ్రమల రంగంలో ప్రభుత్వం వేగంగా సాధిస్తున్న ప్రగతికి అభినందనలు తెలిపారు.

ఆసియా ప్రజల సంక్షేమం

జనాభా రేటును అరికట్టడంద్వారా సాధించగలనని శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— ఆసియా ప్రజల సంక్షేమం, జనాభా పెరుగుదలను అరికట్టడంపైనే ఆధారపడివున్నదని కేంద్ర హోం మంత్రి శ్రీజి.ఎల్. నందానిన్నయిక్కడమాట్లాడుతూ పేర్కొన్నారు. శ్రీ నందా ఆసియా జనాభాపరిశీలక మహాసభ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఆయన భారత ప్రతినిధివర్గం నాయకుడుగా వున్నారు.

జనాభాపెరుగుదలరేటునుతగ్గింపుచేయడం పరిస్థితుల మార్పులను అవగాహన చేసుకొనేందుకు తగిన మార్గాలు అన్వేషించడం భారతదేశం, ఇతర ప్రాంతీయ దేశాలలో ప్రధానమైన విషయంగా వున్నదని శ్రీ నందా పేర్కొన్నారు.

భారతదేశం జనాభా పెరుగుదలను అరికట్టాలనే ప్రధానోద్దేశంతోనే పెద్దఎత్తున కుటుంబనియంత్రణకార్యక్రమం అమలుజరుపుతున్నదని ఆయన అన్నారు. జపానుదేశం ఈ విషయంలో అమలుచేస్తున్న విధానాలను అవగాహన చేసుకోవాలనీ ఐతే ఇందుకు సాంఘిక, సాంస్కృతిక, సంప్రదాయ పద్ధతులను కూడా ఆలోచించాలనీ సమర్థవంతమైన కుటుంబ నియంత్రణ పథకంవల్ల జనాభాను తగినరీతిలో అరికట్టవచ్చునని ఆయన అన్నారు.

సాంఘిక,ఆర్థికప్రణాళికల నిమిత్తంజనాభా లెక్కల వివరాలను సేకరించడమే ఈ మహాసభ ప్రధాన లక్ష్యమని శ్రీ నందా అన్నారు.

పాకిస్తాన్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ నజీర్ అహ్మద్ ఈ మహాసభ ప్రథమ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

శాసనమండలి నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

స్వీకరించడానికి అవకాశం వుండరాదని స్పష్టం చేశారు.

నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే విషయమై ప్రభుత్వం పరిశీలించాలని శ్రీ సి. హెచ్ శంకరరావు కోరారు.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యం యిచ్చినందుకు బిల్లుపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగే పరిశోధనల ఫలితాలను గ్రామీణ ప్రాంతాలకు లభించునట్లు చూడాలని సూచించారు.

నూతన విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు ఎక్కువ నిధులను కేటాయించాలని శ్రీ పరశురామానాయుడు కోరారు. వ్యవసాయోత్పత్తులను పెంచడానికి పరిశోధన ఫలితాలను వినియోగించాలని శ్రీమతి భారతీదేవి రంగా కోరారు.

పంటలకు చీడలను నివారించడానికి ప్రత్యేకంగా శ్రద్ధ అవసరమని శ్రీ పి. సీతారామరెడ్డి అన్నారు. పంట కాలాన్ని అనుసరించి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యాసంవత్సరాన్ని నిర్ణయించాలని శ్రీమతి లాజరస్ సూచించారు.

నూతన విశ్వవిద్యాలయాన్ని విడిగా కాక, అనుబంధ యూనివర్శిటీగా చేయాలని శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం మరొక సూచన చేశారు.

నూతన విశ్వవిద్యాలయానికి అనేక విభాగాలను చేర్చడం అనవసరమని శ్రీ పి. శ్రీరామమూర్తి అన్నారు. యూనివర్శిటీ బోర్డుకు సభ్యులను నామినేట్ చేసే పద్ధతిని ఆయన వ్యతిరేకించారు.

యూనివర్శిటీ విభాగాలలో గృహ నిర్వహణ శాస్త్రానికి స్థానం యివ్వడం తగదని శ్రీ యస్. పి. టి. వి. కూర్మాచార్యులు స్పష్టం చేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లు అభ్యుదయకరమైన శాసనమని డాక్టర్ కనకరాజు హర్షాన్ని వెలిబుచ్చారు.

చర్చకు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ యూనివర్శిటీపై ప్రభుత్వ అజమాయిషీని సమర్థించారు. పంచాయతీరాజ్ క్రింద వున్న ఎక్స్‌టెన్షన్ ఉద్యోగు లందరు బిల్లుక్రిందకు రాగలరనుట నిజం కాదన్నారు. పరిశోధన కార్యక్రమంతో పాటు వ్యవసాయ విద్యా కార్యక్రమాన్ని నూతన విశ్వవిద్యాలయం పూర్తిగా నిర్వహించగలదని వివరించారు.

రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ కళాశాలలు నూతన విశ్వవిద్యాలయం అజమాయిషీ క్రిందకు రాగలవని అన్నారు. వ్యవసాయ శాఖనుండి యూనివర్శిటీ ఉద్యోగుల నియామకం చాలవరకు జరుగగలదని వివరించారు.

రాజేంద్ర నగర్‌నుండి మరొక చోటికి నూతన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం వీలుగాదనిమంత్రి స్పష్టం చేశారు. ప్రో—చాన్సలర్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను వ్యవసాయ మంత్రివ్యతిరేకించారు.

తెలంగాణలో ట్రెయినింగ్ పొందని ఉపాధ్యాయులు

హైదరాబాద్, డిసెంబర్ 11:— తెలంగాణా ప్రాంతంలోపనిచేస్తున్న 12,000 మంది ట్రెయినింగ్ పొందని ఉపాధ్యాయులను పనుల నుంచి తొలగించబోమనిఅయితే కొత్తగా యికపై ట్రెయినింగ్ పొందని వారిని తీసుకునే ప్రసక్తి లేదని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనమండలిలో శ్రీ ఎస్. [illegible] ...

బాల్యపు ఆనంద ప్రపంచములో

కలలుకంటూ ఆనందముగామున్న యీ పిల్ల అందరి పిల్లలవలె చూడ ముచ్చటగా ఉంది. ఈమె పదుచు పుడ్‌వారీ అయినా ఈమె కలలు, ఆశలు, ఆటపాటలు ఏ ఒక్క ప్రాంతమునకు చెందినవి కాకుండా బాలల ప్రత్యేక ప్రపంచమునకు చెందుతాయి.

భారతదేశములో బాల బాలికలు వివిధ రకముల రంగుల దుస్తులను ధరిస్తారు. కాని వారు ఒకే విధముగా మనకు ఆనందమును కలిగిస్తారు. భారతదేశపు భావి వారి చేతుల్లోనే ఉంది. భారతదేశపు భావి ఆనందదాయకముగా ఉంటుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నమ్ముతోంది. ఇప్పటివలె భావిలో కూడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశమంతటాగల దాని శాఖల ద్వారా దేశమునకు సేవ చేస్తుంది!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశపు ప్రముఖ బ్యాంకు



వుండ వచ్చు కాని,

ఏప్‌కొలైట్ సింథెటిక్ ఎనామెల్

పెయింట్‌కు సమానమైనది లేదు

మీరు కొనగల అత్యుత్తమమైన, అత్యంత తక్కువ ఖర్చుగు పెయింట్ ఏప్‌కొలైట్ సింథెటిక్ ఎనామెల్

* అతివేగంగా ఆరిపోవును
* అత్యధిక స్థలమును ఆవరించే శక్తిగలది
* ఏడ్పరితలానికైనా పలువిధోపయుక్తమైన పెయింట్
* 18 మాసముల మన్నికకు గ్యారంటీ
* 36 ఆకర్షణీయ రంగులలో లభించును

ఏ ఉపరితలానికైనా పెయింటు చేయుటకు కావలసినవి ఏషియన్ పెయింట్స్

ప్రైవేట్ రంగంలో ఎరువుల ఉత్పత్తి

లోకసభలో హుమయూన్ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి ఎరువుల ఉత్పత్తిలో ప్రైవేటురంగంకృషి చెప్పుకోతగినంత పరిగణనలోకి రాదని పెట్రోలియం కెమికల్సుశాఖమంత్రి శ్రీ హుమాయూన్‌కబీర్ నిన్నలోక్‌సభలో చెప్పారు.

ప్రైవేటురంగంలో లైసెన్సులు పొందిన ఒక్కసంస్థకూడా పనిని ప్రారంభించలేదని ఆయన అన్నారు.

భారత పార్లమెంటు అధ్యక్షపీఠం నమూనా

కీన్యా పార్లమెంటు స్పీకర్‌కు బహూకరణ

నైరోబీ, డిసెంబరు 12:— కీన్యాస్వాతంత్ర్య వినోత్సవాలలో పాల్గొనడానికై వచ్చిన భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కీన్యా పార్లమెంటు భవనానికి వెళ్లి స్పీకర్ శ్రీ హంఫ్రీసేల్‌ను కలిసికొన్నారు. భారత పార్లమెంటులో స్పీకర్ కూర్చునే అధ్యక్ష పీఠం నమూనాను శ్రీమతి ఇందిరాగాంధి ఆయనకు బహూకరించారు.

మునిసిపాలిటీల అధ్యక్షులకు అధికారాలు

ఎక్కువ అవసరమని శ్రీ తెన్నేటి సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 12:— మునిసిపాలిటీల బిల్లును సెలెక్టు కమిటీకి పంపడానికి ముందు జరిగిన చర్చలో పాల్గొంటూ, ఆ యా పరిపాలనా శాఖలలో మంత్రులకు గల అధికారాలు మునిసిపల్ పరిపాలనలో చైర్మన్‌కు వుండాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

(నిన్న బిల్లును సెలెక్టు కమిటీకి పంపిన వార్తను ప్రకటించాము. అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చ వివరాలను క్రింద పొందుపరుస్తున్నాము. —ఎడిటర్)

రాష్ట్రప్రభుత్వంలో ఆయాపరిపాలనాశాఖల విషయంలో మంత్రులకువుండే స్వేచ్ఛ, అధికారాలను మున్సిపల్ పరిపాలనలో చైర్మన్‌కు ఇవ్వాలని మున్సిపాల్టీలబిల్లుపై నేడు జరిగినచర్చలో ప్రసంగిస్తూ నేషనల్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం తన అభిప్రాయంగా తెలియజేశారు.

శ్రీ విశ్వనాథం తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "గత నూరు సంవత్సరాల స్థానిక పరిపాలనా వ్యవస్థను అధికారపార్టీని బలపరిచేవిధంగా ప్రజలలోని కొన్ని వర్గాలను కట్టివేయడానికి వీలుగా రూపొందించారు. అందుచేత అనధికారులకు అధికారాలు ఇవ్వడం అంటే వారికిభయం. అసలు జిల్లామున్సిపాల్టీల చట్టం ద్వంద్వప్రభుత్వ సిద్ధాంతంతో తయారుచేయబడింది. కౌన్సిల్‌కు ఎంత వీలుగావుంటే అంత అధికారాన్ని తగ్గించడానికి వీలైన అనేక క్లాజులు ఈ చట్టంలో వున్నాయి. ఈ బిల్లు దానికి ఏమంత పెద్ద అభివృద్ధి కరంగాలేదు. అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి జరగటంలేదు. స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత గత చాలా సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ల మండలి కౌన్సిళ్లకు, చైర్మన్లకుచట్టం పరిధిలో స్వతంత్రంగా వ్యవహరించడానికి వీలుగా ఎక్కువ అధికారాలను ఇవ్వమని కోరుతున్నది. ఈ బిల్లులో వారి కోర్కెలను తీర్చేఅవకాశం కనపడటంలేదు. ఎన్నికైన కౌన్సిళ్ల, చైర్మన్ల శక్తిసామర్థ్యాల విషయంలో అధికార పక్షానికి కొన్ని సంశయాలు వున్నట్లు బిల్లులో వ్యక్తమౌతున్నది".

కౌన్సిల్‌కూ, చైర్మన్‌కూ అన్ని అధికారాలు వుండాలని, అదిగనుక అంగీకరించకపోతే అది స్వపరిపాలనమేకాదని శ్రీ విశ్వనాథం అన్నారు. బహుశః అధికారులు ఎక్కువగా చదువురాని కొందరు చైర్మన్లకు సబార్డినేట్లుగా పనిచేసేందుకు మర్యాద తక్కువని భావించివుండవచ్చును. వయోజన వోటింగ్ హక్కు రోజులలో అక్షరాస్యతను ప్రధానంగా లెక్కలోకి తీసుకోకూడదని ఆయన వివరించారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు: "ఎక్కువ అర్హతలు గల ఉన్నతోద్యోగులు రాష్ట్ర స్థాయిలో మంత్రులవద్ద వారి విధానాలు అమలు జరుపుతున్న విషయాన్ని ఈ ఉద్యోగులు దృష్టిలో వుంచుకోవాలి".

కౌన్సిల్‌కు, చైర్మన్లకు ఎక్కువ అధికారాలు ఇచ్చే విప్లవాత్మకమైన మార్పు తేవడానికి బిల్లు స్వరూపాన్ని పూర్తిగా మార్చవలసి వుంటుందని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

ఈ చట్టంద్వారా ఎన్నికైన మున్సిపల్‌కౌన్సిల్స్‌కు ప్రభుత్వ అధికారాలు ఇవ్వడానికి మంత్రి ధైర్యంతో నిర్ణయాన్ని తీసుకోవాలి. తద్వారా స్వపరిపాలనను వాస్తవంగా నిరూపించాలి అని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథం ఇంకా యిలా అన్నారు:

"ఒక మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి వుండకూడదు. ఎన్నికైన సభ్యులకే ఈ అధికారం వుండాలి. ఒక్కొక్కరు చైర్మన్ కావడానికి రు 70 నుంచి 80 వేల వరకూ ఖర్చుచేసి వుంటారనే విషయాన్ని ప్రభుత్వం జ్ఞాపకం వుంచుకోవాలి.

రద్దు ప్రతిపాదనను ఒక జ్యుడిషియల్ ట్రిబ్యునల్‌కు పంపించాలి. కౌన్సిల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలను దానిని రద్దు చేసేముందు పేర్కొనవలసి వుంది. లేకపోతే విచారణలో ప్రభుత్వమే ఫిర్యాది, ప్రాసిక్యూటరు, న్యాయమూర్తి అవుతుంది. పూర్వం చాలామంది స్వపరిపాలనశాఖ మంత్రులు ప్రభుత్వ అధికారాన్ని వినియోగించుకున్న కారణంగా 'కీర్తి' తెచ్చుకున్నారు.

చైర్మన్‌ల ఎన్నిక

చైర్మన్ల ఎన్నిక ఎన్నికలషెడ్యూలులోచేర్చాలని చెపుతూ శ్రీ విశ్వనాథం ఇంకా ఇలాఅన్నారు: "ఎన్నికలఫలితాలు ప్రకటించిన 24గంటలలోగా చైర్మన్ ఎన్నికలు జరగాలి. రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు చైర్మన్ ఎన్నికను ప్రకటించాలనడం వల్ల అనేక దుర్నీతి విధానాలను అవలంబించడానికి కావలసినంత వ్యవధి వుంటున్నది. ఈ బిల్లు ప్రజలలో నైతికస్థాయిని పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలను కూడాచేర్చాలి. అలాగే విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించడానికి వ్యవధి తక్కువగా వుండాలి. అంటే నోటీసు అందజేసిన తర్వాత 48 గంటలు వ్యవధి చాలు. లేకపోతే 'ఉప్పు ను మార్చి వేయడానికి' ఇంద్రజాలం' ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు." అని శ్రీ విశ్వనాథం అన్నారు.

శ్రీ నన్నపనేని వెంకటరావు (కాంగ్రెసు) మాట్లాడుతూ ఈబిల్లులో మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందింప చేయడానికి తీసుకోదగు చర్యలు ఏవీ రూపొందించబడలేదన్నారు. చాలా మున్సిపాల్టీలకు వచ్చే ఆదాయం వాటి ఖర్చులకే హాసీ హాసీగా సరిపోతున్నదన్నారు. చైర్మన్లకు, కౌన్సిల్‌కు ఈ బిల్లు ఎగ్జిక్యూటివ్ అధికారాలు ఇచ్చినమాట వాస్తవమేననీ, ఐతే ఆ అధికారాలు ఆదాయం లేనిదే ఉపయోగించుకోవడం పడదన్నారు. ఆస్తిపన్ను అద్దెవిలువనుబట్టి వుండాలన్నారు. సంవత్సరానికి 48రూపాయలకన్న తక్కువ అద్దెవచ్చే ఇండ్లను మినహాయించాలన్నారు. అలాగే నెలకు రు 100లు కన్న తక్కువ ఆదాయంవచ్చే వారిని వృత్తిపన్నునుంచి మినహాయించాలన్నారు. వృత్తులకు ఉపయోగించే జంతువులపై పన్ను విధించరాదని శ్రీ వెంకటరావు సూచించారు.

పెట్టుబడి పనులకు గ్రాంట్లను తగ్గించడం పట్ల శ్రీ వెంకటరావు వ్యతిరేకించారు. మున్సిపాల్టీలకు అమ్మకంపన్ను, విద్యుచ్ఛక్తి చార్జీలలో కొంతవాటా రావాలన్నారు. మున్సిపాల్టీల ఆర్థిక లావాదేవీలకు ఒక మున్సిపల్‌బ్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. చైర్మన్‌కు పరిపాలనలో పూర్తి అధికారం వుండాలన్నారు. చైర్మన్‌హోదాను పెంచినందుకు మంత్రిని అభినందించారు. జిల్లా పరిషత్తులలో చైర్మన్‌లకు ప్రాతినిధ్యం వుండాలన్నారు. 25 వేలజనాభానుమించిన పంచాయితీలను మున్సిపాల్టీలుగా మార్చడాన్ని ఆయన వ్యతిరేకించారు.

మునిసిపాలిటీల కమీషనర్ల పదవులను సెక్రటరీలుగా మార్చినప్పటికీ మునిసిపాలిటీలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను అమలు జరిపే అధికారం వారికే కలదని, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. కోటేశ్వరరావు విమర్శించారు. మునిసిపల్ కౌన్సిళ్ళకు బిల్లువల్ల ఎక్కువ అధికారాలు సంక్రమించలేదని అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) ప్రసంగిస్తూ, మునిసిపాలిటీల పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులను బిల్లు ప్రవేశపెట్టగలదని చెప్పడం అతిశయోక్తి అని, పేర్కొన్నారు. అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని ఆమోదించినప్పటికీ యిప్పటికీ ప్రభుత్వం చేతులలో అన్ని అధికారాలు కలవని విమర్శించారు. ఇంతవరకు శాసనసభలో చర్చించిన పంచాయితీ బిల్లు, సహకారసంఘాల బిల్లు, మునిసిపాలిటీల బిల్లులు యిందుకు సాక్ష్యమని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో ఎక్కువ భాగం తగిన ఆదాయం లేక ఆర్థికంగా చిక్కులకు లోనవుతున్నవని, శ్రీ రాజగోపాలనాయుడు పేర్కొన్నారు. హరిజనులు, వెనుక బడిన వర్గాలవారికి ఇళ్ళ స్థలాలను యివ్వడానికి ఏర్పాట్లు అవసరమని అన్నారు.

కార్యనిర్వాహకసంఘం ఏర్పాటు

మునిసిపాలిటీలకు కార్య నిర్వాహక సంఘాన్ని ఏర్పాటుచేయడానికి బిల్లులో అవకాశం కల్పించనందుకు శ్రీ వి. సత్యనారాయణ మూర్తి (కాం) హర్షాన్ని వెలిబుచ్చారు. గ్రామాలకు మంచినీటి సరఫరాకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీ కె. ఆనందదేవి విజ్ఞప్తి చేశారు.

మునిసిపాలిటీలకు సంపూర్ణాధికారాలను యివ్వడం బిల్లు లక్ష్యమని చెప్పినా, అధికారాలు మాత్రం నామమాత్రమేనని యునైటెడ్ డెమోక్రాటిక్ పార్టీ సభ్యుడు శ్రీ బి. నాగభూషణం విమర్శించారు.

రెండువేలు, లేక మూడువేలు ఉన్న ప్రాంతాలను వార్డులుగావిభజించాలని ఆయనసూచించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ ప్రారంభంలో 50 క్లాజులను పరిశీలించిన అనంతరం బిల్లును వ్యతిరేకించ నవసరంలేదని భావించానని, కాని, జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం అధికారాలు ప్రభుత్వం చేతుల్లోనే కలవని తేలిందని విమర్శించారు. మునిసిపాలిటీలకు నామమాత్రమైన అధికారాలను మాత్రమే యివ్వడం జరిగిందని అన్నారు.

కమీషనర్ల ప్రయోజనాల నిమిత్తమే జనాభాతక్కువగావుండి, అభివృద్ధికాని పట్టణాలనుకూడా మునిసిపాలిటీలుగా మార్చడం జరుగుతున్నదని శ్రీ వావిలాల విమర్శించారు. మునిసిపాలిటీలలో అవసరమైన సిబ్బందిని సర్వీస్ కమిషన్ ఎన్నికచేయాలని సూచించారు.

మునిసిపల్ కౌన్సిల్, కార్యనిర్వాహకసంఘం సమర్థవంతంగా పనిచేయడానికివీలుగా ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఎక్కువ అధికారాలు అవసరమని శ్రీ ఇ. బసప్ప (కాంగ్రెస్) సూచన చేశారు. మునిసిపాలిటీలలో చేతివృత్తులపై జీవించువారి నుండి వృత్తిపన్నులను వసూలుచేయడం తగదని అన్నారు.

ప్రతి లక్షమంది వోటర్లకు అయిదుగురు సభ్యులను ఎన్నికచేయాలని శ్రీ వి. సత్యనారాయణ (కమ్యూనిస్టు) కోరారు. ప్రజలకు మునిసిపాలిటీలబిల్లు ఉపయోగకరంకాదని శ్రీ కె. సత్యనారాయణ విమర్శించారు.

శ్రీ జి. సి. వెంకన్న మాట్లాడుతూ విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గడానికి సాధారణమెజారిటీ చాలని అన్నారు. ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు లభిస్తున్నవని, మునిసిపాలిటీలపై కలెక్టర్లకు అధికారాలు యివ్వడం యిందుకు ఉదాహరణ అని వివరించారు.

మునిసిపాలిటీలపై కలెక్టర్లకు అధికారాలు యివ్వడం తగదని శ్రీ వి. శ్రీకృష్ణ (కమ్యూనిస్టు) అన్నారు. కార్యనిర్వాహకసంఘంలో ప్రతిపక్షాలకు స్థానంవుండగలదని ప్రభుత్వం వాదించినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులను కమిటీకి ఎన్నుకొనే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు. గుంటూరులో యిటీవలజరిగిన ఎన్నికలను ఈ సందర్భంలో ఆయన ఉదహరించారు.

చర్చనుముగిస్తూ కార్యనిర్వాహకసంఘం ఏర్పాటుచేయడంవల్ల కౌన్సిళ్ల అధికారాలు తగ్గినవని శ్రీ డి. సీతారామయ్య విమర్శించారు. కార్యనిర్వాహకసంఘం నిర్ణయాలను పరిశీలించే అధికారం కౌన్సిళ్లకు వుండాలని అన్నారు.

రాజషాహి కార్యాలయాన్ని మూసివేయించడానికే పాకిస్తాన్ నిర్ణయం?

ఢిల్లీ అభ్యర్థనను రావల్పిండి త్రోసిపుచ్చినట్టు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— రాజషాహిలోవున్న ఇండియా అసిస్టెంటు హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా, పాకిస్తాన్ ప్రభుత్వం కావించిన ఉత్తర్వును పునఃపరిశీలించవలసినదిగా, ఇండియా చేసిన అభ్యర్థనను, పాకిస్తాన్ తిరస్కరించినట్లు తెలియవచ్చింది.

పాకిస్తాన్ ప్రభుత్వం వ్రాసినలేఖ ఇండియాకు అందినదని, నిన్న ఇచ్చట ఇండియా విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియచేశారు. కాని, లేఖలోని విషయాలను ఆయన వెల్లడించ నిరాకరించారు.

పాకిస్తాన్‌పై వ్యతిరేక ప్రచారానికి, రహస్య సమాచార సేకరణకు, కుట్రకు రాజషాహి కార్యాలయం కేంద్రంగా వున్నదని ఆరోపిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం, దీనిని మూసివేయవలసినదిగా, ఉత్తర్వు చేసింది. పాకిస్తాన్ ఆరోపణలకు ఎట్టి ఆధారాలులేవని, భారత ప్రభుత్వం స్పష్టపరిచింది.

భారతప్రభుత్వ అభ్యర్థనను పాకిస్తాన్ ప్రభుత్వం తిరస్కరించినది కనుక ఇక ఇప్పుడు భారతప్రభుత్వం తీసుకొనదగు చర్యలనుగురించి, ప్రధాని నెహ్రూ ఒకటి రెండురోజులలో పార్లమెంటులో ఒక ప్రకటన కావించే వచ్చునని భావింపబడుతున్నది.

రాజషాహిలోని ఇండియా కార్యాలయాన్ని మూసివేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం మొండిగా పట్టుపట్టినట్లయితే, దీనికి ప్రతిచర్యగా, షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా ఇండియా ఆదేశించవచ్చును.

భారతప్రభుత్వ కోరికను పాకిస్తాన్ తిరస్కరించినందువల్ల ఇక ఏమిచేయవలసి వుంటుందో పరిశీలిస్తూన్నట్లు నిన్న యిచ్చట విదేశవ్యవహారాల ప్రతినిధి తెలియచేశారు.

పరిస్థితిలో చివరినిముషంలో ఏమైనా మార్పువస్తేతప్ప, ఇదివరకు పాక్‌ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం, రాజషాహిలోని భారత అసిస్టెంటుకమిషనర్ కార్యాలయాన్ని ఈనెల 25 వ తేదీన మూసివేయవలసి వస్తుంది.

పాకిస్తాన్ ప్రభుత్వం తానుపట్టిన కుందేటికి మూడేకాళ్లనట్లు మొండిగా, తనపై ఖరినే అనుసరించినప్పటికీ, దానికి ప్రతిచర్యగా షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంటు హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా భారతప్రభుత్వం ఆదేశించడానికి తొందర పడదని, కొంత కాలం ఓర్మిపడుతుందని అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో చైనీస్ గూఢచారుల అరెస్టు

లోకసభలో శ్రీ హజరనవీస్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— ఉత్తరప్రదేశ్‌లోని పితోర్‌ఘర్ జిల్లాలో కొన్నిరోజులక్రితం కొంతమంది చైనీస్ గూఢచారులను పోలీసులు అరెస్టుచేశారనీ, వారు పోలీసులను ఏమరించి పారిపోయారనీ వ్యాపించిన వార్తనిజమేనా అని లోకసభలో శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి హోంమంత్రిని ప్రశ్నించగా హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎం. హజరనవీస్ ఆప్రశ్నకు సమాధానమీయడం ప్రజాశ్రేయస్సుదృష్ట్యా మంచిదికాదని జవాబిచ్చారు.

సెకండరీపాఠశాలలవలెనే ఓరియంటల్ పాఠశాలలకు గ్రాంట్లు

శాసనమండలిలో మంత్రి ప్రకటన

హైదరాబాదు డిశంబరు 12:— 1963 ఏప్రిల్‌నుండి యింతవరకు ఓరియంటల్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలను చెల్లించలేదన్న అంశాన్ని కాల్‌అటెన్షన్ తీర్మానం ద్వారా మంత్రి దృష్టికి శ్రీ బి. శ్రీరామమూర్తి తీసుకుని వచ్చారు. తగినంతవరకు నిధులు లేనందున ఉపాధ్యాయులు జీతాలు అందక యిబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.

(ఈ వార్త కొంతభాగం "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.)

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు జీతాలు అందకపోవడం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. ఇతర సెకండరీ పాఠశాలలకు వలెనే ఓరియంటల్ పాఠశాలలకు కూడా నెలసరి గ్రాంట్లను మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ ఈ నిర్ణయం ఫలితంగా భవిష్యత్తులో ఉపాధ్యాయులకు త్వరితగతిని జీతాలు అందగలవని ఆశిస్తున్నానని విద్యామంత్రి వివరించారు. కాని, ప్రభుత్వం గుర్తించవలసిన ఓరియంటల్ పాఠశాలలు యిప్పటికీ చాల కలవన్నారు.

ఓరియంటల్ పాఠశాలను గురించి వివరాలను వెంటనే అందజేయాలని ఓరియంటల్ పాఠశాలల ఇన్‌స్పెక్టర్లను ఆదేశించినట్లు విద్యామంత్రి తెలియజేశారు.

ఇప్పుడున్న నిధుల పరిమితిలోబడి 1963—64 సంవత్సరానికి గ్రాంట్లను విడుదల చేయాలని పబ్లికేషన్స్ డైరెక్టర్‌కు సలహా యివ్వబడింది.

శ్రీ ఎన్. టి. వి. వి. కూర్మాచార్యులు ప్రతిపాదించిన మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, శ్రీకాకుళం జిల్లాలో జిల్లా పరిషత్ హైస్కూళ్ళకు షెడ్యూల్డు తరగతుల పిల్లలనుండి స్పెషల్ ఫీజు వసూలు చేసిన ఫలితంగా కోల్పోయిన గ్రాంట్లను తిరిగి యివ్వాలని నిర్ణయించినట్లు విద్యామంత్రి తెలియజేశారు. వివిధ సంస్థల తరపున వచ్చిన విజ్ఞప్తులను పురస్కరించుకొని వెనుకబడిన కులాల అభ్యర్థులనుంచి ఫీజులను వసూలు చేయరాదని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలియజేశారు.

హాంకాంగ్, డిసెంబర్ 12:— చైనా, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య విమానయాన సర్వీసుకు త్వరలోనే ప్రారంభోత్సవం జరుగగలదని పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

అధికారరీత్యా పెకింగ్‌లో నిన్న వెలువడిన ఒక పత్రికా ప్రకటనను ఉదాహరిస్తూ విమానాల ప్రయాణాలకు సంబంధించిన రూట్లు, ప్రారంభోత్సవం జరిగే తేదీని ఉభయ దేశాల ప్రతినిధులు సంప్రతింపులద్వారా తర్వాతనిర్ణయిస్తారని పెకింగ్ రేడియో వివరించింది.

కార్మిక శాఖకు పారిశ్రామిక శిక్షణ సంస్థల బదిలీ

శాసనసభలో విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 12:— విద్యామంత్రి అధీనంలో (సాంకేతికవిద్యాశాఖ డైరెక్టర్) వున్న పారిశ్రామిక శిక్షణ సంస్థలు 1964 జనవరి నుంచి కార్మికశాఖమంత్రి అధీనం (ఉద్యోగవసతుల శాఖ డైరెక్టరు) క్రిందకు బదిలీ కాగలవని నేడు శాసనసభలో విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు.

ఈ బదలాయింపు శిక్షకుల అప్రెంటిస్‌షిప్ ఎంప్లాయిమెంటులకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

అనేక ప్రశ్నలకు సమాధానం చెపుతూ, అప్రెంటిస్‌ల చట్టాన్ని ఇటీవల కేంద్ర ప్రభుత్వం సవరించినదనీ, ఆ చట్టం ఆ తేదీనుంచీ అమలులోకి వస్తుందనీ విద్యామంత్రి అన్నారు.

రాష్ట్రంలో అగ్ని ప్రమాదాలు

అసెంబ్లీలో రెవిన్యూమంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 12:— రాష్ట్రంలో 1962 డిసెంబరు 24 వ తేదీనుంచీ 2,157 అగ్ని ప్రమాదాలు సంభవించాయనీ, ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే 267 ప్రమాదాలు సంభవించాయనీ రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వ్రాతమూలక ప్రశ్నకు సమాధానంలో శ్రీ గౌతు లచ్చన్నకు, మరో ఇరువురు సభ్యులకు నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

అగ్నిప్రమాదాల నిరోధానికి ప్రస్తుతం ఎట్టి ప్రతిపాదనలు లేవన్నారు.

శ్రీ పి. వి. రమణ (పి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలో 58,527 చెరువులు ఉన్నాయని నీటిపాగు, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. వీటిక్రింద దాదాపు ముప్పదిలక్షల ఎకరాలలో సాగు జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ ఏ. సర్వేశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ 1962—63 లో 1,13,780 మద్యనిషేధం కేసులు కోర్టులలో దాఖలు చేయబడ్డాయని మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ అప్పారావు తెలియజేశారు.

శ్రీ పేట బాపయ్య వేసిన, ప్రశ్నకు సమాధానమిస్తూ తూర్పుగోదావరి జిల్లా, రాయవరం పంచాయితీ సమితిలో మాత్రం హోమియో వైద్యశాల ఉన్నదనీ, ఇది సబ్సిడీ పొందుతున్నదనీ, మరెక్కడా హోమియో వైద్యశాలను సమితి లేక జిల్లాపరిషత్ నిర్వహించడంలేదనీ ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ తెలియజేశారు.

త్వరలో మరొక ఫైనాన్సు కమిషన్

కేంద్రప్రభుత్వంఏర్పాటుచేయగలదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నదని నేడు లోకసభలో ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రకటించారు.

శ్రీ దినేష్ భట్టాచార్య అడిగిన ఒకప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానంచెపుతూ ఈ ఫైనాన్సుకమిషన్ నాల్గవది కాగలదని శ్రీ భగత్ తెలియజేశారు.

శ్రీమతి కెన్నెడీకి రెండేళ్లపాటు రహస్యపోలీసు రక్షణ

వాషింగ్టన్, డిసెంబర్ 12:— స్వర్గీయ ప్రెసిడెంట్ కెన్నెడీ సతీమణి శ్రీమతి జాక్విలెన్ కెన్నెడీకి రెండేళ్లపాటు రహస్యపోలీసు రక్షణ, జీవితాంతం ఉచిత తపాలాసౌకర్యాలు కల్పించడానికి ఉద్దేశించిన బిల్లుపై ప్రెసిడెంట్ జాన్సన్ నిన్నరాత్రి సంతకం చేశారు.

కాంగ్రెస్‌లోను, సెనేట్‌లోను రెండుసార్లు మార్పులకు గురిఅయినతర్వాత ఈ బిల్లు తుదిస్వరూపంలో శ్రీమతి కెన్నెడీకి ఈ దిగువ సదుపాయాలు కల్పించబడినవి:

(1) జీవితాంతంవరకు ఉచిత తపాలాసౌకర్యాలు.

(2) 12 నెలలపాటు తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు, సిబ్బంది జీతాల నిమిత్తం 50 వేలడాలర్ల కేటాయింపు.

(3) శ్రీమతి కెన్నెడీకి, ఆమె ఇద్దరుపిల్లలకు రెండేళ్లపాటు రహస్యపోలీసు రక్షణ.

(4) ప్రెసిడెంట్ కెన్నెడీ అంత్యక్రియల నిమిత్తం అయిన ఖర్చులక్రింద 15 వేల డాలర్లు మంజూరు.

జమ్మూ గ్రామంలో పాకిస్తానీల కాల్పులు

ఒకని మృతి

జమ్మూ, డిసెంబర్ 11:— యుద్ధ విరమణ రేఖకు నాలుగుమైళ్ళ, యిక్కడకు 36 మైళ్ళ దూరంలో వున్న ఖౌర్ గ్రామంలో నేటి ప్రాతఃకాలం సాయుధులైన పాకిస్తానీలునూరు 12 మంది ప్రవేశించి కొన్ని దుకాణాలను దోపిడీచేసి గ్రామపెద్దను చంపివేసి పాకిస్తాన్‌లోనికి పారిపోయారు.

ఖౌరులో నేడువున్న ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ శ్యామలాల్ శర్మ ఈ సంఘటనను గురించి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ లక్ష్మణ్ దాస్‌కు తెలియజేశారు.

టెండరు నోటీసు

వరదయ్యపాలెం పంచాయతికి యీ దిగువ తెలిపిన పనులకు టెండర్లు 16—12—63 తేది సాయంకాలము 3 గంటలవరకు రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కార్యనిర్వాహక అధికారిచే పంచాయతి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంకాలము 4 గంటలకు, వచ్చిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును.

వివరము.

వరుస నెంబరు	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	కంట్రాక్టు పేరు	షెడ్యూలు ధర	డిపాజిట్టు	కాలము
				రు.	రు.	
1	2.	3.	4.	5.	6.	7.
1	పంచాయతి దినసరి మార్కెట్టు భవనములు (రీ—టెండరు)	10,000	క 2	2-04	250-00	6 నెలలు
2	బస్సు స్టాండు మరమ్మత్తు	950	క 2	2-04	23-75	3 నెలలు
3	సాపింజరు షెడ్డు మరమ్మత్తు	1,500	క 2	2-04	37-50	3 నెలలు
4	బజారువీధి మరమ్మత్తు	950	క 2	2-04	23-75	3 నెలలు

వరదయ్యపాలెం పంచాయతి, సత్యవేడు తాలూకా, చిత్తూరు జిల్లా.
2—12—63.

లొప్పన గురురత్నం, కార్యనిర్వాహక అధికారి.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

1961 మోడల్ విల్లీస్ జీప్ మంచి కండిషన్‌లో అమ్మకమునకు సిద్ధంగావున్నది.
వివరములకు: ఫోన్ నెం: 2292, విజయవాడ—1.

ఏజంట్లు కావలెను

స్కూలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500/— వరకు రాబడి. బహుమతులు అదనం. శాంపిళ్ళు ఉచితం.
JINDALS, LUDHIANA

టెండరు నోటీసులు

వతెనపల్లిగ్రామ పంచాయతీ

పంచాయతీ మానియలు సిబ్బందికి యీ దిగువ రకములుగల దుస్తులు, చెప్పులు సప్లయి చేయుటకు ది. 19—12—63 తేదీ సాయంత్రము గం. 4—00 లు వరకు యీ దిగువ సంతకము చేసినవారిచే సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరుతో గుడ్డలు, చెప్పులు శాంపిల్సు తప్పనిసరిగా పంపవలయును.

1. చెన్ని కంపెనీ కాకీ వ్యాటి 17. యూనిఫారం షర్టు 46.
2. చెన్నికంపెని కాకి డ్రిల్లు యూనిఫారం నిక్కర్లు 46 — (1, 2) డిపాజిట్టు రు. 30
3. జాకెట్లు (పింటెంగ్సు 28
4. చేనేత చెరెలు నెం. 40 రు రంగు గ్యారంటి చక్కటి అంచులతో 28.
5. చేనేతవి ఉత్తరీయాలు 4 మూరలు. నెం. 20 రు. 46. — (3–5) డిపాజిట్టు రు. 25
6. ఆయిలు క్రోము చెప్పులు — రెండుబారు మందమైన అట్టలతో — 37 జతలు. డిపాజిట్టు రు. 5—

శాంపిల్సు లేనట్టివి, ధరావత్తు లేనట్టివి టెండర్లు ఆలోచనలోనికి తీసికొనబడవు. స్పెసిఫికేషను వివరములు టెండరు షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) వి. వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఒంగోలు మునిసిపాలిటీ

ఒంగోలు మునిసిపల్ పబ్లిక్ హెల్తు మరియు యితర సిబ్బందికి, యీ క్రింద కనుపరచిన, కుట్టిన దుస్తులు, యితరములు, సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తే 26—12—63దీని, సాయంత్రం 4గంటల వరకు శ్రీ కమీషనరుగారిచే తీసికొనబడును. పైంతరువాత వచ్చిన టెండర్లు తీసికొనబడవు. టెండర్లు ఆరోజునే సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరుతో శాంపిల్సు యివ్వవలయును. ప్రతి టెండరు దారుడు యీ క్రింద కనుపరచిన అంటుములు ఎదురుగా చూపబడిన మొత్తములు ధరావత్తు క్రింద డబ్బురూపముగా మునిసిపల్ ఆఫీసులో చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును.

టెండరు షరతులు, మరి యితర విషయములు, ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును

1 బిన్ని కాకిడ్రిల్లు (టవుజర్లు
డిటో నిక్కర్లు
డిటో మేటిన్కోటు అర్ధచొక్కాలు.
డిటో అర్ధచొక్కాలు.
డిటో బుష్‌కోట్లు (నిండు చేతులు)
పై వాటికి ధరావత్తు రు. 150—
2 రంగు నేత చీరలు (40 నెం.)
డిటో రవిక గుడ్డలు (60 నెం.)
పై వాటికి ధరావత్తు రూ. 50—
చెప్పులు జోళ్ళు.
ధరావత్తు రు. 50—

(సం) జి. శేషేంద్రశర్మ, కమీషనరు.

కావలెను

H.S.P.V.S.S. Oriental Girls' Middle School, Narsapur కు స్త్రీ విద్యాప్రవీణ కావలెను. గవర్నమెంటు స్కేల్సు యివ్వబడును. కావలసినవారు దరఖాస్తులు A. S. Chetti, Correspondent, వారికి పంపవలెను.

A. S. CHETTI, Correspondent.

టెండరు నోటీసులు

కావూరు పంచాయతీ

నర్సరావుపేట తాలూకా కావూరు పంచాయతీ వారు యీ దిగువ సుదహరింపబడిన షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు ది. 16—12—63 తేదిలోపల సీల్డు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు 16—12—63 సాయంత్రము 3 గంటలకు టెండరుదార్ల సమక్షమున ప్రెసిడెంటుగారిచే తెరువబడును.

1. కావూరు పంచాయతీ ఆఫీసు బిల్డింగు వృద్ధి చేయుటకు.
ఎస్టిమేటు రు. 2000—
డిపాజిట్టు రు. 100—

మిగిలిన వివరములు పంచాయతీ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

నాయుడుకోటయ్య, ప్రెసిడెంటు.

బెండపూడి పంచాయతీ సమితి

బెండపూడి పంచాయతీ సమితిలో ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు బెండపూడి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే సీలువేయబడిన టెండర్లు ది. 28—12—63 వ తేది సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడి ది. 28—12—'63 వ తేదీ సాయంకాలము గం. 4—30 లకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు ఒక్కొక్కటి రు. 5—10 లు ప్రథమ ధరావత్తు యీ క్రింద తెలిపిన విధముగా చెల్లించవలెను.

1. తేటగుంట — తివ్వాపురం రోడ్డు మై. 1—1 నుండి మై. 1—4 వరకు ప్రత్యేక మరామత్తు.
ఎస్టిమేటు మొత్తం రు. 5000—
ప్రథమ ధరావత్తు మొత్తం రు. 125—
2. తేటగుంట — ఎస్. అగ్రహారం రోడ్డుపై, మై. 1—4 వద్ద కల్వర్టు నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం రు. 10,200—
ప్రథమ ధరావత్తు మొత్తం రు. 255—

మిగిలిన వివరములు బెండపూడి పంచాయతీ సమితినుండి పొందవచ్చును.

(సం) వి. పెదకాపు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, బెండపూడి.

ప్రకటన

విశాఖపట్నం EA Tribunal జిల్లాకోర్టులో
Top 84 of 1963

1. అరసవూర్యనారాయణమూర్తి, 2. అవసరాల వెంకట కామరాజు: — పిటిషనర్లు,
The Govt. Andhra Pradesh represented by Collector-Visakhapatnam. — రెస్పాండెంటు.

సర్పీపట్నంతాలూకా — పూటవుళ్ళ యినాం ఎస్టేటుతాలూకు అడ్వాన్సు కాంపెన్‌శేషనుపై కంరు 14,925—00లు పిటిషనర్లకు యివ్వం చవని పై పిటిషను దాఖలుచేసికొనగా సదరు పిటిషను తే. 24-12-1963 దీకు వాయిదా అయియున్నది. యిందునుగురించి ఎవరకు ఎట్టి ఆక్షేపణలువున్న వాయిదానాడు 11 గంటల్కు హాజరై పైకోర్టులో కుద్దునగాని వకీలుద్వారాగాని మనవిచేసుకోవలెను. లేనిచో సదరుపిటిషను పిటిషనర్ల పరం తీర్మానించబడును.

పూళ్ళ సాంబశివరావు, పిటిషనర్ల అడ్వకేటు.
విశాఖపట్నం, 3—12—63.

ఎన్ బిసి బేరింగులు
చక్రాలను త్రిప్పుచూ పరిశ్రమల మరియు బండ్ల చక్రాలను తిరిగేలా చేస్తాయి

విలసన NBC బేరింగులు
ఉత్పత్తి చేయువారు: నేషనల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిడ్. (బేరింగ్ డివిజన్) జైపూరు
దేశాన్ని పటిష్టం చేయండి – జాతీయ రక్షణ పత్రాలను కొనండి
ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు, గుజరాత్‌లకు ముఖ్య డీలర్లు:
కళింగ కార్పొరేషన్, 28, అపోలో వీధి, బొంబాయి-1.

విల్‌పర్స్ కాంపౌండు
దగ్గులకు, జలుబులకు, అజీర్ణమునకు, అశక్తతకు సురక్షితమైన గురియైన నివారిణి!

విల్‌ఫ్రెడ్ పెరీరా (ప్రైవేటు) లిమిటెడ్
మ్యానుఫాక్చరింగ్ కెమిస్ట్సు, వేపేరి మదరాసు-7

సారిడన్ 'రోష్' వేసుకోండి
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును


ఒకే సారిడన్ బిళ్ళ చాలును
నొప్పులనుండి త్వరితముగా ఉపశమనమును పొందుటకు సారిడన్ వేసుకోండి. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, మామూలు అస్వస్థతలకు సారిడన్ దివ్యమైనది. సారిడన్ త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా పనిచేస్తుంది. మీరు ఒకే బిళ్ళ వేసుకొంటే సరిపోతుంది! పిల్లలకు ½ నుండి ½ బిళ్ళ వరకు చాలును.
'రోష్' తయారు ... వాల్టాస్ లిమిటెడ్
JWT-VT 4793



మేన్స్‌ఫీల్డ్

ట్విన్-ట్రెడ్ టైర్
కారు కొరకు

MRF

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ, యు.ఎస్.ఏ. యొక్క సహకారముతో—
టైర్-విజ్ఞానములో 50 సంవత్సరముల అనుభవము)

చైనా విధానాల నిజస్వరూపం

ఆఫ్రికన్ రాజ్యాలు ఎక్కువగా గ్రహిస్తున్నవని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11 :— అదినుంచి చైనా తాటస్థ్యవిధానానికి వ్యతిరేకంగానే ఉన్నదని చైనా విధానాల అంతర్యాన్ని నిజస్వరూపాన్ని ఆఫ్రికన్ రాజ్యాలు ఆరోజు కారోజు ఎక్కువగా గ్రహిస్తున్నట్లు నిదర్శనాలు కనుపిస్తున్నవని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

పార్లమెంటులో విదేశ వ్యవహారాల అనధికార సలహాసంఘం సమావేశంలో అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చిన సందర్భంలోనే ప్రధాని శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

తాటస్థ్యరాజ్యాల సమావేశ ప్రయత్నాన్ని విఫలంచేసే అభిప్రాయంతో చైనా, పాకిస్థాన్‌లు చేతులు కలపడం, చైనా, రష్యాల వివాదం, పాకిస్థాన్ చైనాపక్షం ఎంతవరకు అనుసరిస్తున్నదనే సంగతి, శ్రీ చౌఎన్—లై ఆఫ్రికా సందర్శనోద్దేశ్యం వీటిని గురించి సభ్యులు ప్రధానిని ప్రశ్నించారు.

తాటస్థ్య విధానానికి చైనా పూర్తిగా వ్యతిరేకమని, ఆఫ్రికన్ రాజ్యాలతో మైత్రి కోసమే శ్రీ చౌఎన్—లై వెదుకుతున్నారనీ, అయితే, చైనా విధానాల అంతర్యాన్ని ఆఫ్రికన్ రాజ్యాలు ఎక్కువగా గ్రహిస్తున్నవని ఆయన అన్నారు.

తాము ఆక్రమించుకున్న కాశ్మీర్ భూభాగంలో పాకిస్థాన్ సాగిస్తున్న తీర్మానం గురించి ఇండియాకు వ్యతిరేకంగా వేర్వేరు దేశాలలో సాగిస్తున్న దుష్ప్రచారాన్ని గురించి కూడా సభ్యులు ప్రశ్నించారు.

పాకిస్థాన్‌లోను, ఇతర దేశాలలోను ఇండియా పట్ల సాగిస్తున్న వ్యతిరేక ప్రచారం యుద్ధ విరమణ రేఖకు అవలివైపున సైన్యాన్ని ఉంచిన 10 వేల మంది సాయుధ సైనికులను నిలపడం కంటె ముఖ్యమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

పణిక్కర్ మృతికి నెహ్రూ సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:— సర్దార్ కె. ఎం. పణిక్కర్ మృతి దేశానికే నష్టమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పేర్కొన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు పంపిన సానుభూతి సందేశంలో "సర్దార్ పణిక్కర్ మృతి నాకు అంతరంగికమైన కారణాలవల్లను, ఇతర కారణాలవల్లను కూడా ఎక్కువ విచారం కలిగించింది." అని ఆయన అన్నారు.

"విదేశాలలో మన రాయబారిగా పనిచేశారు. గొప్ప పండితుడు. చరిత్రకారుడు. చిరంతన మిత్రుడు. ఆయన మృతి దేశానికే నష్టం. ఆయన సతీమణికి నా సానుభూతి తెలియజేయండి" అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

చైనీయులచే జపాన్ పర్వతారోహకుని అరెస్టు

ఖాట్మండూ, డిసెంబరు 12:— నేపాల్—టిబెట్టు సరిహద్దులవద్ద నలకంకార్ పర్వత శిఖర అధిరోహణకు బయలుదేరిన జపాన్ పర్వతారోహకుల బృందం సభ్యునొకనిని చైనా అక్టోబరులో అరెస్టుచేసింది. ఈబృందంతోపాటు బయలుదేరిన నేపాలీస్ ఉద్యోగిని స్నేహితం చైనీయులు అరెస్టుచేశారు.

ఈ అరెస్టులు టిబెట్టు సరిహద్దులవద్ద కాంగ్సీ గ్రామంలో జరిగినట్లు నేపాల్ సరిహద్దు సైనికపర్యాలద్వారా తెలియవచ్చింది.

చైనీయులువీరిరివురినిఅరెస్టుచేసి రెండుమూడు రోజుల పిమ్మట విడుదల చేశారు.

ఆయుధోత్పత్తివ్యయాన్ని బడుగుదేశాల అభివృద్ధికి వినియోగించాలి

ఆఫ్రేషియా ఆర్థికసభ తీర్మానం

కరాచీ, డిసెంబరు 10:— ఆయుధోత్పత్తిపై జరిగే వ్యయాన్ని వెనుకబడినదేశాల అభివృద్ధికి వినియోగించాలనికోరుతూ ఆసియా, ఆఫ్రికా ఆర్థిక సహకారసంస్థ వాళ్ళ మహాసభ నిన్న ఇక్కడ తీర్మానంచేసింది.

సమగ్ర నిరాయుధీకరణను సాధించి అణ్వాయుధ ఆయుధ నిర్మాణానికి, సైనిక అవసరాలకు ప్రతియేటా ఖర్చుపెడుతున్న 120 బిలియన్ల డాలర్ల వ్యయాన్ని వెనుకబడిన దేశాల ఆర్థిక, సాంఘికాభివృద్ధికి వినియోగించాలని ప్రపంచ దేశాలవారికి, ప్రత్యేకించి అభివృద్ధిచెందిన దేశాలవారికి ఈ మహాసభ విజ్ఞప్తిచేసింది.

మిత్రరాజ్యసమితి నియమించే ఒక సంఘం ద్వారా ఈ సొమ్మును ఖర్చుపెట్టాలని మహాసభ సూచించింది. కరాచీలో గత గురువారంనుంచి జరుగుతున్న ఈ మహాసభ నిన్ననే ముగిసింది.

దాదాపు 200 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. వీరిలో 80 మంది విదేశాలనుంచి వచ్చినవారు.

ఇండియా, చైనా, ఇండోనేసియా, అరబ్ రిపబ్లిక్, జపాన్, నేపాల్ దేశాలతోసహా మొత్తం 27 దేశాలు ఈ మహాసభకు తమ ప్రతినిధులను పంపాయి.

పదవినుంచి విరమిస్తున్న ఈ సంస్థ భారతీయ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. పి. జెయిన్ మహాసభకు అధ్యక్షతవహించారు.

చైనా తొమ్మిదిమంది ప్రతినిధులను పంపింది.

పాకిస్థాన్ ప్రతినిధి శ్రీ గుల్‌మహమ్మద్ ఈ సంస్థ కేంద్రమండలికి కొత్త అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన కీన్యా, వైజీరియా, కామెరూన్, సెనిగాల్, టోగో, దహోమీ, నైగర్ దేశాలు ఈ సంస్థలో సభ్యులుగా చేర్చుకొనబడ్డాయి.

ఈ సంస్థ నూతన కేంద్రమండలిలో సభ్యత్వానికై ఉజ్బెకిస్థాన్ పెట్టుకున్న దరఖాస్తుపై నిర్ణయాన్ని వాయిదావేశారు.

ఆర్థికాభివృద్ధికి పాత సిద్ధాంతాలు వ్యర్థం

ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 11:— ముందే నిర్ణయించుకొన్న కొన్ని సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని వర్ధమానదేశాలు తమ సంక్లిష్ట సమస్యలను పరిష్కరించుకొన ప్రయత్నించినట్లయితే పరాజయం తప్పదని ఇచ్చట ఆర్థిక పాఠకుల సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ హెచ్చరించారు.

ఆడమ్ స్మిత్ నిర్వచించిన పెట్టుబడిదారీ విధానము, ఫ్రెడ్రిక్ ఏంగిల్సు లెనిన్ స్టాలిన్‌లు నిర్వచించిన కమ్యూనిజము మన ఆధునిక ప్రపంచ పరిస్థితులలో చాలవరకు పాతబడిపోయినవని ఆయన వక్కాణించారు.

వర్ధమాన దేశాలలో శీఘ్రగతిని హెచ్చు తగ్గులులేని పురోభివృద్ధిని సాధించాలంటే స్వదేశ విదేశాల వనరులద్వారా తగినంత పెట్టుబడి, అభివృద్ధికి అవసరమైన వస్తువులు, ప్రజలశక్తి, యాజమాన్య నిర్వహణకు ఉత్పత్తి సాధనకు తగిన శక్తి అవసరమని ఆయన పేర్కొన్నారు. అంతేకాక ఎక్కువ జనాభాగల ఇండియా పాకిస్థాన్‌లవంటి దేశాలు, జనాభాను తగ్గించడానికి ఉత్సాహం చూపడం అవసరమని కూడా ఆయన పేర్కొన్నారు.

పైన పేర్కొన్న బడిన ఈ అంశాలే, ద్వితీయ ప్రపంచ సంగ్రామ విషఫలితాలనుంచి బయటపడి బలమైన దేశాలుగా రూపొందడానికి జపాన్, యూరోపులకు అవకాశం కలిగించాయని ఆయన వక్కాణించారు.

పెట్టుబడులనుసాధ్యమైనంతవరకుస్వదేశంలోనే సేకరించడం మంచిదేకాని, పన్నులు, పరిమితులద్వారా రాబట్టే రాబడికి అవధి వుంటుందని, ఆయన అన్నారు. ఆర్థిక విధానాన్ని రూపుదిద్దడంలో విదేశసహాయాన్ని పొందే అవకాశం ఎక్కువగా అభివృద్ధి పొందిన దేశాలనుంచి తక్కువగా అభివృద్ధి పొందిన దేశాలకు ఎప్పుడూ వుంటుందని ఆయన అన్నారు.

క్రమశః అనినట్లుగా ఫలితాలను పంచి పెట్టడంలో వ్యక్తి సంక్షేమ ప్రాధాన్యాన్ని గుర్తుతో పెట్టుకోవడం ముఖ్యమని దేశ పునర్నిర్మాణ కృషి కొనసాగాలంటే తన జీవన స్థాయిని పెంచుకొనడానికి వ్యక్తికి అవకాశమివ్వాలని, తన ప్రభుత్వ సామర్థ్యంపై వ్యక్తులకు విశ్వాసం కలిగించాలని ఆయన అన్నారు.

పరిమితమైన వనరులుగల దేశాలలో జనసంఖ్య విపరీతంగా పెరగడం శ్రేయస్కరం కాదు కనుక, దీనిని అరికట్టడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

భారతదేశ పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ దేశాభ్యున్నతిని సాధించడానికి కంకణం ధరించిన నాయకులు, ప్రజలు తమ లక్ష్యాన్ని గుర్తించే టట్లు చేయగలిగినప్పుడు అదిజాతీయ సంపదగా ఉపకరించగలదని ఆయన అన్నారు.

భారతదేశం కొన్ని సందర్భాలలో పశ్చిమ యూరోపు, స్వీడన్, యుగోస్లావియా, జపాన్, అమెరికాలవంటి విదేశాల పద్ధతులను అనుసరించవచ్చును కాని, ముఖ్యంగా ఇండియా తన వ్యక్తిత్వంపై తన అనుభవంపై ఆధారపడడం మంచిదని ఆయన అన్నారు.

చైనా, భారత ప్రధానుల సమావేశం కొలంబో రాజ్యాలు సూచించలేదు

శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:—ఇండియా—చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి చైనా, భారత ప్రధానుల మధ్య సమావేశం జరగాలనిగాని, లేక ఆఫ్రేషియా మహాసభకు ఇండియా చైనాలను రెండింటిని ఆహ్వానించడంద్వారా ఈ సమస్య పరిష్కారానికి కృషిజరగాలనిగాని కొలంబో సభ రాజ్యాలవారెవరూ సూచించలేదని విదేశ వ్యవహారాలశాఖస్టేట్‌మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా ఏకమొత్తంగా ఆమోదించకుండా ఉభయ ప్రధానుల సమావేశంవల్ల అంతగా ప్రయోజనం ఉండదని భారత ప్రభుత్వం భావిస్తున్నదని ఆమె అన్నారు.

విశ్వవిద్యాలయాలలో విద్యాప్రమాణం

ఉన్నతస్థాయిలో లేదని శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11 :— విశ్వవిద్యాలయాలలో విద్యా ప్రమాణాలు అతి ఉన్నత స్థాయిలో లేవనే సంగతి తాను గ్రహించానని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోకసభలో పేర్కొన్నారు.

"విద్యఉన్నతస్థాయిలో ఉండే టట్లు చూడడానికి మనం ప్రయత్నించవలసి ఉంది." అని ఆయన సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

శ్రీ ఎస్. సి. సమంతా, మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, విజ్ఞానాభివృద్ధి శీఘ్రగతిని జరుగుతున్నప్పటికీ విశ్వవిద్యాలయాల పాఠ్య ప్రణాళికలు ఆ విజ్ఞానాభివృద్ధికి తగినట్లుగా రూపొందించబడకపోవటం పెద్ద చిక్కుగా వున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

విశ్వ విద్యాలయాలలో పాఠ్య ప్రణాళికలు ఒకే విధంగా వుండాలనే తాను అభిప్రాయపడుతున్నాననీ, అయితే, అన్ని రాష్ట్రాలు మూడేళ్ల డిగ్రీకోర్సులు అంగీకరించక పోవడం, సెకండరీ విద్యా విధానంపట్ల తర్జనభర్జనలు జరుగుతూ వుండడం చిక్కుగా ఉన్నదని శ్రీ చాగ్లా అన్నారు.

ఈ రెండు సమస్యలు తీరితే ఒకేవిధమైన పాఠ్య ప్రణాళికను సూచించడం సులభసాధ్యం కాగలదని విద్యామంత్రి వివరించారు.

చెరకు ధరలో మణుగుకు రు. 2 లు పెరుగుదల

లోకసభలో థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— చెరకు ధరను ఉత్తరప్రదేశ్ తూర్పు మండలంలోనూ, ఉత్తర బీహార్‌లోనూగల మిగిలిన పంచదార ఫ్యాక్టరీలలో మణుగుకు రెండురూపాయలు చొప్పున పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించినదని నేడు రాజ్యసభలో ఆహారమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ప్రకటించారు.

చిన్నసీటీ వనరులకు రు.6కోట్లుకేటాయింపు

అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చకు సమాధాన మిస్తూ అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 12— 'సమీకృత విధం'నుంచి వివిధ అనుబంధ పద్దుల క్రింద 8.60 కోట్ల రూపాయలమేరకు గ్రాంట్లు స్వీకరించడానికి అవకాశం ఇస్తున్న అప్రాప్రియేషన్ బిల్లును రాష్ట్రఅసెంబ్లీ నేడు ఆమోదించింది.

బిల్లుపై చర్చ సందర్భంలో వచ్చిన విమర్శలకు ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమాధానం చెపుతూ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలకు సంబంధించిన ఖర్చులు తలవని తలంపుగా పెరిగిపోయిన కారణంగా అదిలో చేసిన అంచనాలను సవరించవలసి వచ్చిందని అన్నారు.

కేంద్ర సహాయంతో ప్రభుత్వం ఈయేడాది చిన్నరకం ఇరిగేషన్ పథకాల నిమిత్తం 6 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి సంకల్పించిందని ఆయన వెల్లడించారు.

హోంగార్డుల శిక్షణను గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో 27,600 మంది హోంగార్డులకు శిక్షణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నిర్ణయించిందని, కాని రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడాది 5,500 మందికిమాత్రమేశిక్షణఇవ్వడానికి సంకల్పించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం హోంగార్డుల సంఖ్య 4,200 వరకు ఉన్నదని కొత్తగా ఇక ఎవరినీ రిక్రూట్ చేయవద్దని ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని సివిల్ డిఫెన్స్ ట్రెయినింగ్ సెంటర్‌ను నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలో మాసోగింజల ఉత్పత్తి పడిపోయినమాట వాస్తవమేనని ఆర్థిక మంత్రి అంగీకరించారు. అయితే రైతులు పండించే పంటలలో తరుచు మార్పులు జరుగుతుండడమే దీనికి ప్రధాన కారణమని, రైతులు సాధారణంగా వాణిజ్యరీత్యా లాభదాయకమైన పంటలమీదనే తమ దృష్టిని కేంద్రీకరిస్తూ ఉంటారని ఆయన అన్నారు. కాని, 1961—62 లో వేరుసెనగపంట ఆశ్చర్యకరంగా పెరిగింది. అనుకున్నదానికంటె దాదాపు 50 శాతం పెరిగిందని ఆయన అన్నారు.

గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన పథకాలను సభ్యులు విమర్శించడం సమంజసంగా లేదని ఆర్థిక మంత్రి అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభ్యున్నతికి సుస్థిరమైన పునాది ఏర్పడేవరకు, గ్రామీణ పరిశ్రమలపై ఆధారపడే వేలాది ప్రజలకు ఉపాధి సౌకర్యాలు కల్పించవలసి ఉంటుందని, ఈ పథకాలు ప్రధానంగా అందుకే ఉద్దేశించబడినవని మంత్రి వివరించారు.

ఖమ్మం జిల్లాలో పోలీసులపై శ్రీ ఎస్. ప్రసాదరావు లేవనెత్తిన దుమారం దాదాపు ప్రచార ప్రయోజనాలకోసం ఉద్దేశించిన ప్రసంగంలా ఉన్నదని, శాంతి, భద్రతల పరిరక్షణంలో వ్యక్తులపట్ల వారివారి రాజకీయ సంబంధాలను పురస్కరించుకొని పక్షపాతం చూపడం అనేది ఎన్నటికీ జరుగదని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ టి. నాగిరెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రసంగిస్తూ బడ్జెట్ అంచనాలను రూపొందించడంలో ప్రభుత్వం గడిచిన ప్రణాళికా సంవత్సరాలలోని అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొనలేకపోతున్నదని విమర్శించారు. వేటికి తాలి ప్రాధాన్యం ఇవ్వాలో నిర్ణయించడంలేదని, అత్యంత ప్రధానమైన పథకాలకు డబ్బుకొరత చూపిస్తూ, ప్రాధాన్యం లేని పథకాలకు ప్రభుత్వం గ్రాంట్లు కోరుతున్నదని ఆయన అన్నారు. దీన్నిబట్టి, ప్రభుత్వం కేవలం తక్షణావసరాలమీదనే దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు కనిపిస్తున్నది. అవసరమైన ఖర్చులను దూరదృష్టితో ముందుగా నిర్ణయించుకొనే ధోరణి ఎక్కడా కనపడటంలేదు. మొదట స్వల్ప వ్యయంతో ప్రారంభించిన సంస్థ రాను రాను విశ్వరూపం ధరించిపోలేదంత ఖర్చును మింగివేస్తుంది. ప్రభుత్వం తలపెట్టిన సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ఈ సందర్భంలో ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

కేంద్రం ప్రతిపాదించిన పథకాలను కేవలం ఆ పద్దుల క్రింద కొంత ధన సహాయాన్ని స్వీకరించవచ్చునన్న ధోరణితో చేపట్టే వైఖరిని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు. ఈ పథకాలలో చాలాభాగం ఇక్కడి ప్రజలకు ప్రయోజనకరమైనవికాదని, రాష్ట్ర ప్రభుత్వం తనకు కావలసిన పథకాలకు కేంద్రంనుంచి డబ్బు సంపాదించడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు. తక్షణ ఫలితాలను సాధించడంకోసం పరిశ్రమలపై ప్రభుత్వం విరివిగా డబ్బు ఖర్చుపెట్టాలని, కేంద్రం ఆధ్వర్యం క్రింద తలపెట్టబడిన ప్రైవేట్ పథకాలు, ప్యాకేజి కార్యక్రమాలవల్ల ఆశించినంత ఫలితాలేవీ సిద్ధించలేదని, రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు పడిపోవడమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మాసోగింజల ఉత్పత్తి పడిపోయిందని, గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన పథకాలపైన, ప్రైవేట్ ప్రాజెక్టులపైన ఖర్చుచేసిన పెద్ద పెద్ద మొత్తాలు పూర్తిగా వృథా అయినవని ఆయన విమర్శించారు.

శ్రీ ఎస్. ప్రసాదరావు (సి. డి. ఎల్. ఎఫ్.) మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పోలీసులు కమ్యూనిస్టు కార్యకర్తలను అణచివేయడానికి భూస్వాములకు తోడ్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ పక్షపాతం లేకుండా ప్రభుత్వం ప్రతి వ్యక్తికి రక్షణ ఇవ్వాలని, లేకుంటే పోలీసుశాఖ పద్దుక్రింద ప్రభుత్వం అదనంగా కోరుతున్న 15 లక్షల రూపాయల గ్రాంటు ప్రజల శాంతి, భద్రతలను రక్షించడానికిగాక అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనాలను రక్షించడానికి ఉద్దేశించబడినట్లు అవుతుందని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఆడిట్‌శాఖ అభ్యంతరాలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం ప్రతిసారి శాసనసభ ఆమోదం పొందకుండానే ఋణాలు సేకరిస్తున్నదని అన్నారు. వివిధ పన్నుల పద్దుల క్రింద వసూలు కాగల ఆదాయాలను ప్రభుత్వం సరిగ్గా అంచనావేయలేకపోతున్నదనిఆయన అన్నారు.

శ్రీ పి. సుబ్బయ్యకూడా ప్రసంగించారు.

మూడవ పఠనానంతరం, మంత్రి సమాధానం తర్వాత బిల్లు ఆమోదించబడింది.

బొంబాయి, డిసెంబర్ 12:— రెండు లక్షలకుపైగా బొంబాయి ప్రత్తి వస్త్రాల పనివారలకు 1962 సంవత్సరానికి రు3.90కోట్లకుపైగా డిసెంబర్ 21 న బోనస్సుముట్టుతుందని బొంబాయి మిల్లుల యజమానుల సంఘం ప్రకటించింది.

అక్ట్రాయ్‌పన్ను విధింపుపట్ల పలువురు సభ్యుల తీవ్ర వ్యతిరేకత

శాసనసభ చర్చ సందర్భంలో

హైదరాబాద్, డిసెంబర్ 11:— కొత్త మునిసిపాలిటీల బిల్లుపై నేడు శాసనసభలో చర్చ జరిగిన సందర్భంలో పార్టీ భేదం లేకుండా చాలమంది సభ్యులు 'అక్ట్రాయ్' పన్ను విధింపుకు తమ వ్యతిరేకత ప్రకటించారు.

మునిసిపాలిటీల నిధులను పెంచడానికి మునిసిపాలిటీలు'అక్ట్రాయ్'పన్ను విధించడానికి ఈబిల్లు అవకాశం కల్పిస్తున్నది.

'అక్ట్రాయ్ అనాగరకమైన పన్ను విధింపు పద్ధతి. తక్షణం ఆ ఆలోచన మానివేయాలి' అని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

శ్రీ పి. కోటేశ్వరరావు (సి. డి. యల్. యఫ్.) లోగడనే అనేక పన్నులు విధింపబడుతుండగా అక్ట్రాయ్‌పన్ను అదనపుభారం కాగలదని, ఇక అది పాలు, బియ్యం, పూరగాయలు మున్నగు జీవితావసర వస్తువులన్నిటిపై విధింపబడగలదని వివరించారు.

దైనందిన అవసరాలకు చెందిన వస్తువులపై పన్నువిధింపు ఈతీరున తగదని శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) సూచించారు కొంతకాలం క్రితం దారి సుంకాలు వసూలుచేసేవారని అక్ట్రాయ్ కూడా అటువంటిదేనని ఇది ప్రజాకంటకమైనదని ఆయన వివరించారు. 25,000 జనాభాగల ప్రతి వూరు ఈ బిల్లువల్ల మునిసిపాలిటీగా మారగలదు గనుక ప్రతివారు రెండుమూడు మునిసిపాలిటీల మీదుగా వస్తువులను తీసుకుపోయే పక్షంలో అక్ట్రాయ్ విధింపు పన్నుపై విధించినా పన్ను కాగలదని ఆయన విశదీకరించారు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (కాం) అక్ట్రాయ్‌పన్ను ప్రతిపాదన విరమించి అమ్మకం పన్ను నిధిలో కొంతభాగం మునిసిపాలిటీలకు ప్రభుత్వం యిస్తే బాగుంటుం దన్నారు.

శ్రీమతి కె. ఆనందదేవి (సి. డి. యల్. యఫ్.) చుట్టు పట్ల రైతులకు అక్ట్రాయ్ పన్ను విధింపు భారం కాగలదన్నారు.

శ్రీ ఇ. బసప్ప (కాం) 'అక్ట్రాయ్' పన్ను విధింపును పూర్తిగా వ్యతిరేకించారు.

శ్రీ వి. సత్యనారాయణ (సి. డి. యల్. యఫ్.) ఈ పన్నువిధింపు అన్యాయ మన్నారు.

దీనిని రద్దు చేయాలని శ్రీ జి. సి. వెంకన్న ఇం)సూ చించారు.

శ్రీమతి ఎలెనార్ రూజ్వెల్టు తపాలా బిళ్లలు

ప్రెసిడెంట్ జాన్సన్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:—మానవహక్కుల రంగంలో స్వర్గీయ శ్రీమతి ఎలెనార్ రూజ్వెల్టు చేసినసేవకు చిహ్నంగా ఇండియా విడుదలచేసిన తపాలా బిళ్ళలను మొన్న వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌కు, అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ సమర్పించారు.

కీన్యా-ఇండియాలమధ్య దౌత్యసంబంధాలు

త్వరలోనే ఢిల్లీలో కాన్సలేట్ ఏర్పాటు

నైరోబీ, డిసెంబర్ 12:— భారతదేశంలో దౌత్యసంబంధాలు నెలకొల్పుకొనడానికిగాను కీన్యా ప్రభుత్వం త్వరలోనే ఢిల్లీలో తన కాన్సలేట్‌ను నియమిస్తుందని కీన్యా ఆర్థికమంత్రి శ్రీ గికోంగో నిన్న ప్రకటించారు.

జంటనగరాలలో స్వర్ణకారుల ఆందోళన

హైదరాబాద్, డిసెంబరు 12:— జంట నగరాలలో నిర్వాసితులైన స్వర్ణకారులకు వెంటనే పునరావాససౌకర్యాలు కలుగజేయాలని ఆందోళన జరిపేందుకు స్వర్ణకారికసంఘం కార్యవర్గం ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటుచేయాలని తీర్మానించింది.

కార్యక్రమాన్ని రూపొందించడానికి శ్రీ ఎం. దావారి కన్వీనరుగా ఐదుగురు సభ్యులతో ఒక ఉపసంఘం ఏర్పాటుచేశారు.

మేము ముందు వడుస్తాం, ఇతరులు అనుసరిస్తారు....

ARROW

ఆధునిక సౌకర్యములను ఇస్తున్నది

ఆరోవారి సోఫా కమ్ బెడ్ లేనిదే ఏ గృహము ఆధునికం కాదు

SOFA CUM BED

ఒక్కటే రెండువిధాల ఉపయోగిస్తుంది

మీరు ఇలా ఇంత సౌకర్యంగా కూర్చోవచ్చును ... | ... ఈ విధంగా సులువైన సౌఖ్యమైన పడకకూడ.



ఆరోవారి సోఫా కమ్ బెడ్‌లు
విదేశాలకు ఎగుమతిచేయబడి ...
దేశానికి అవసరమైన ...
విలువైన విదేశమారక ద్రవ్యాన్ని గడిస్తున్నవి

ఈ సోఫా కమ్ బెడ్‌లు మీకు క్రోమియం హాండిల్సుతోనైనా హాండిల్సు లేకుండానైనా మనోహరమైన రంగులలో మేలురకం రెక్సైన్ అమర్చబడి లభించగలవు.
వివరాలకు మీ స్థానిక డీలరును అడగండి లేదా మాకు వ్రాయండి:
తయారుచేసినవారు
సోఫా కమ్ బెడ్‌కు మార్గగాములు:

ARROW STEEL INDUSTRIES

ఆరో స్టీల్ ఇండస్ట్రీస్

తంతి: SOFACUMBED | హె. అ. 305, కల్బాదేవి రోడ్డు, బొంబాయి—2. | ఫోన్: 38743

బ్రాంచీలు:
29, ప్రెంచి రోడ్డు, చౌపాతి, బొంబాయి—7 ● రిలీఫ్ రోడ్డు, అహ్మదాబాద్.

మా డీలర్లు:

సికింద్రాబాద్: మెస్సర్స్. బాంటియా కమర్షియల్ కార్పొరేషన్, ఆఫీసు: బాంటియా బిల్డింగ్, 4204, సుల్తాన్ రోడ్డు, సికింద్రాబాద్.
షోరూం:— రాష్ట్రపతి రోడ్డు, రైల్వే బ్రిడ్జి దగ్గర, సికింద్రాబాద్.
హైదరాబాద్: మెస్సర్స్. లాల్జీ మేఘ్‌జీ, ముజ్జంజాహి రోడ్డు, హైదరాబాద్.
మెస్సర్స్. మహమ్మద్ ఇబ్రహీం అండ్ కం. (ప్రై.) లిమిటెడ్, అబిద్ రోడ్డు, హైదరాబాద్.
విజయవాడ: 1. అల్లూరాం అండ్ కంపెనీ, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ.
2. ఆంధ్రా సేఫ్ కంపెనీ, హె. అ. సరస్వతి సినిమా హాల్ రోడ్డు, విజయవాడ.
షోరూం:— ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ.
బ్రాంచి:— మెయిన్ రోడ్డు, చీరాల.
భీమవరం: 1. రామకృష్ణా ట్రేడింగ్ కార్పొరేషన్, మెయిన్ రోడ్డు, భీమవరం.
2. వెంకటేశ్వర ఫెయిర్ డీల్ కార్పొరేషన్, మెయిన్ రోడ్డు, భీమవరం.
ఏలూరు: మెస్సర్స్. అనుజ ఏజన్సీస్, స్టేషన్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు.
వరంగల్: మెస్సర్స్. ఇండియన్ ఏజన్సీస్, ముజ్జంజాహి రోడ్డు, వరంగల్.
విశాఖపట్నం: మెస్సర్స్. భారత్ ఇంజనీరింగ్ కంపెనీ (వైజాగ్), మార్యబాగ్, విశాఖపట్నం.
విజయనగరం: మెస్సర్స్. విజయా ఏజన్సీస్, మెయిన్ రోడ్డు, విజయనగరం.
కాకినాడ: మెస్సర్స్. మూర్తి అండ్ కం., పో. బా. నం. 45, కూచుముండి బిల్డింగ్, కాకినాడ.
నెల్లూరు: మెస్సర్స్. లక్ష్మీ ఏజన్సీస్, 346, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
కర్నూలు: 1. మెస్సర్స్. అజంతా ఎల్లాయిడ్ ఏజన్సీస్, 1/237, ఈవెనింగ్ కార్నర్, కర్నూలు.
2. మురళీకృష్ణ కార్పొరేషన్, 20/63, పాప్యులర్ బజార్, కర్నూలు.
అనంతపురం: రెడ్డి అండ్ కంపెనీ, బస్ స్టాండు దగ్గర, అనంతపురం.
హిందుపురం: మెస్సర్స్. అమర్ ఏజన్సీస్, మెయిన్ రోడ్డు, హిందుపురం.
వెల్లూరు: మెస్సర్స్. హోరా ట్రేడింగ్ హౌస్, 191/2, సున్నాంబుకార వీధి, వెల్లూరు.
కుంభకోణం: మెస్సర్స్. గణేశ్ స్టోర్స్, 11, టౌన్ హై స్కూల్ వార్డు, కుంభకోణం.
తిరుచ్చి: మెస్సర్స్. గణేశ్ స్టోర్స్, 14, చిన్నకడై వీధి, తెప్పకుళం, తిరుచ్చి—2.
మధురై: మెస్సర్స్. గణేశ్ స్టోర్స్, 39, టౌన్‌హాల్ రోడ్డు, మధురై.
చిదంబరం: మెస్సర్స్. భరణి ట్రేడర్స్, 60—61, బజార్ వీధి, చిదంబరం.
తంజావూరు: మెస్సర్స్. మ్యూబర్కా సిల్కు స్టోర్సు, సౌత్ మెయిన్ వీధి, తంజావూరు.
కరూర్: మెస్సర్స్. శ్రీ షణ్ముగ ట్రేడింగ్ కంపెనీ, 67/610, రథం వీధి, కరూర్.
సేలం: మెస్సర్స్. సీతారాం ట్రేడర్స్, 67, చెర్రి రోడ్డు, సేలం.
కూనూర్: మెస్సర్స్. వెరైటీ హాల్, జూబిలీ బ్రిడ్జి, కూనూర్.

GUJARAT



14 వ టి బి సీల్

విక్రయోద్యమం

(న్యూఢిల్లీ, ట్యుబర్క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ఏర్పాటుచేయబడింది)

మీ ఉత్తరాలమీద టిబి సీల్సు అంటించండి. ఒక సీలు ఖరీదు 10 న. పై. మాత్రమే. క్షయ వ్యాధిని దేశం నిర్మూలించుటకు ఇది మీరు చేసే ఉత్తమ సహాయం.

సీల్సు హైదరాబాద్, బర్కట్‌పుర, ఆంధ్రప్రదేశ్, ట్యుబర్క్యులోసిస్ అసోసియేషన్‌లోను, వాని వివిధ ఏజన్సీలలోను లభించును.

డిజైనులు కావలెను: 15 వ టిబి సీలు విక్రయోద్యమమునకు టిబి సీలు కొరకు ఆకర్షణీయమైన సామాన్యమగు డిజైనులు కావలెను. ఉత్తమమైన డిజైనుకు రు. 500 — బహుమతి యివ్వబడును. స్పెసిఫికేషన్ ఫారములకు సెక్రటరీ, ట్యుబర్క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, 3, రెడ్‌క్రాస్ రోడ్డు, న్యూఢిల్లీకి వ్రాయుండి.

స్పాన్సర్:
ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్.

టెండరు నోటీసు

చిత్తూరు గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ సూపరింటెండెంటు వారిచేతను మరియు మదనపల్లి, పలమనేరు, కాళహస్తి నందలి గవర్నమెంటు మెడికల్ ఇన్‌స్టిట్యూషన్, ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్లచేతను, 1964 ఏప్రియల్ 1 వ తేదీనుండి 1965 మార్చి 31 వ తేదీవరకుగల ఒక ఏడాదికి ఆయా హాస్పిటల్సుకు అవసరమైన పథ్యపు ఆహారసామగ్రి, మరియు ఇతరసరకులుసప్లై చేయుటకు 1964 జనవరి 6 వ తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు సీలువేసిన టెండర్లను డూప్లికేటులో దాఖలు చేసికొనెదరని యిందువెంట నోటీసు యివ్వడమైనది. టెండరు షరతులు, ఒక్కొక్క హాస్పిటలుకుకావలసిన సామగ్రి, షెడ్యూలు, రెండుకాపీల టెండరు ఫారములుగల సెట్టు 1 కి రూ 5/— (ఐదురూపాయలు) ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్క అనుసంతికి విడివిడిగా చెల్లించి పొందిన చలానా జతపరుస్తూ దరఖాస్తు చేసి, సూపరింటెండెంటు, గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు ఆస్పిటలు చిత్తూరు వారినుండి గాని, లేక ఆయా మెడికల్ ఇన్‌స్టిట్యూషనుల ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్లనుండి గాని, పొందవచ్చును. టెండరు ఫారములు జారీచేయు ఆసీసువద్ద సెట్టు 1 కి రు 0—10 పదినయాపైసలు వంతున రొక్కముగా సేల్సుటాక్సు క్రింద వసూలుచేయబడును. ఒక్కొక్క అనుసంతికి ఒక్కొక్క గ్రూపునకు చెల్లించవలసిన టెండరుఖరీదు రూ 5 — వేరువేరు చలానాల ద్వారా స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని లేక ప్రభుత్వ ఖజానాలలోగాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఖాతాకు "XXIII మెడికల్—మిసిలేనియస్" పద్దుకు జమకట్టవలయును.

ప్రతి టెండరువెంట 1963 అక్టోబరు 1 వ తేదీ, అటుతరువాత పొందిన, సాల్వెన్సీ సర్టిఫికేట్లు, తాహసీలుదారు సంతకముతోగాని, గజిటెడ్ ఆఫీసరు అటెస్టుచేసిన కాపీగాని పంపవలయును. ఆ ప్రకారము లేనియెడల టెండరు నిరాకరించబడును.

టి. దయానంద సరస్వతి,
సూపరింటెండెంటు, గవర్నమెంటు
హెడ్‌క్వార్టర్సు ఆస్పిటలు అందు డిస్ట్రిక్టు
మెడికలు ఆఫీసరు, చిత్తూరు.

రేడియో

శనివారం – డిసెంబరు 14
శక 1885 మార్గశిర 23

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—30 బృందగానం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము కార్మిక శిక్షణ పొందిన విద్యార్థితో పరిచయము విజ్ఞానవీథి, 1—00 రేడియో కళాశాల మహోపేశనం—ధర్మమార్గములో ప్రసంగం. 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 వస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 మధుశ్రీ నాత్సన్: ఘజల్, 7—40 చిత్రసేవ, 8—10 హైదరాబాద్ బి వలె, 8—40 విరామ సంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ వి. జి. జోగ్: వయొలిన్ (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణసూచన, కదంబం టి. ఎస్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం అరియక్కుడి రామానుజ అయ్యంగార్, టి. ఆర్. మహాలింగం: వేణువు 3—30 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—40 హైదరాబాద్ ఎ వలె, 8—00 లయవిన్యాసం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 వి. బి. కనకదుర్గ. మధ్యాహ్నం: 1—30 భారతదేశం: వైవిభూతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు, పదిమంది కలిస్తే నాటిక. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామలక్ష్మి స్త్రీల కార్యక్రమము గ్రామరక్షణ దళాలు—స్త్రీలు ప్రసంగం శ్రోతలు కోరిన పాటలు మహిళామండలి వార్తలు అమ్మమ్మ కుంపటి కథలు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 షాబ్—ఇ—మిరాజ్ ప్రాముఖ్యత ప్రసంగము, 7—40 గానసుధ, 7—55 విరామ సంగీతం, 8—00 కల్పలత శ్రోతలుకోరిన పాటలు 8—40 లలిత సంగీతం 9—25 పల్లెపాట, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ వి. జి. జోగ్: వయొలిన్ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 మదురై టి. వెంకటేశన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 వి. సుబ్బలక్ష్మి. సాయంత్రం: 5—30 వెల్లూర్ టి. ఆర్. వి. రాఘవులు: క్లారినెట్, 7—30 సులోచనా పట్టాభిరామన్ సి. లక్ష్మీనారాయణ: వయొలిన్ పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం, 8—40 వీణ, వేణువు: నిలయవిద్వాంసులు, 9—00 చిత్రగానం, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, వి. జి. జోగ్: వయొలిన్ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం సంస్కృతి కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా. సాయంత్రం: 6—35 వెల్లూర్ టి. ఆర్. వి. రాఘవులు: క్లారినెట్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 మదురై టి. వెంకటేశన్, 9—40 విరామ సంగీతం.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబరు 12:—

వెండి 1 కిలోగ్రాం	247–00
" చిల్లర 10 గ్రాములు	2–50

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు	—
వెంటర్ పీటల్సు	70—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో	
మద్రాసు గోడవును వద్ద	168—00
తిరుపత్తూరు ఆముదముపిక్కు	
మద్రాసు గోడవున్	142—00
టాటన్‌స్వాప్	27—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	505—0

వివిధ భాషాకళాసంఘ సాంస్కృతిక ప్రదర్శనలు

హైదరాబాద్, డిసెంబరు 12:— వివిధ భాషా కళాసంఘం నిన్నరాత్రి రవీంద్రభారతిలో ఒక సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటుచేసింది. శ్రీ గిడుతూరి సూర్యం రచించిన 'మానవుడు చిరంజీవి', కన్నడసాంఘిక నాటకం 'అలియదేవరు' ప్రేక్షకులను ఆకర్షించాయి.

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ముక్దుం మొహియుద్దీన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వివిధభాషా కళాసంఘం కృషిని ఆచార్య వి. కె. గోకాక్ ప్రశంసించారు.

దేశంలో ఆహార ధాన్యాల పరిస్థితి

మెరుగుగా నున్నదని రాజ్యసభలో మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

పంచదార, ఆహారధాన్యాల ఉత్పత్తిపరిస్థితి మెరుగుగానున్నదనీ, వీటినిగురించి ఆందోళనపడవలసిన అవసరంలేదనీ. నిన్న రాజ్యసభలో ఆహార వ్యవసాయమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ హామీ యిచ్చారు.

ఆహారధాన్యాలను భారీఎత్తున నిలవలు చేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోబడుతున్నాయని, అవసరమైనచోట్ల కంట్రోలు మరింత గట్టిగా అమలుపరచబడుతుందనీ మంత్రి వివరించారు.

"వడ్లు, బియ్యం మరింత అధికంగా సేకరింపబడతాయి. ప్రత్యేకించి టోకు అమ్మకం జరిగే చోట్ల కంట్రోళ్ళు పటిష్టవంతంగా అమలు పరచబడతాయి. తద్వారా లాభం హెచ్చుగా గడించడానికిగాని, దొంగచాటుగా నిలవలు చేయడానికిగాని అవకాశం ఉండదు.

చక్కెరపరిస్థితిని గురించి ఇటీవల అందిన నివేదికలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. అవసరాలకు సరిపోయే కనిష్ఠ మొత్తం ఇరవై ఎనిమిది లక్షల టన్నులకు మించి చక్కెర లభించగలదని విశ్వసిస్తున్నాను.

ఈ కార్యక్రమానికి సంబంధించినవా రందరూ గట్టిగా ప్రయత్నిస్తే ముప్పది, లేక ముప్పది ఒక్క లక్షల టన్నులను తేలికగా సేకరించగలం. తద్వారా వచ్చేసంవత్సరం పరిస్థితి మెరుగుగా ఉండగలదు'' అని మంత్రి వివరించారు.

అధికార తీర్మానానికి ప్రతిపాదించిన సవరణను సభ త్రోసిపుచ్చింది. అధికార తీర్మానంపైన చర్చ జరిగింది. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో చెరుకుధర మణుగు రెండురూపాయలుగా నిర్ణయించాలని శ్రీ వాజ్‌పేయ్ (జనసంఘం) వాదించారు.

ఆహారపరిస్థితిపై రెండురోజులపాటు సాగిన చర్చకు మంత్రిసమాధానమిచ్చారు. 1963—64 లో మూడు లక్షల టన్నుల పంచదార ఎగుమతి చేయడానికి ప్రభుత్వం మాట యిచ్చినదనీ, ఈ మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటుందనీ మంత్రి మరొకసారి తెలియజేశారు.

పంచదార ఉత్పత్తి ఇరవైఎనిమిది లక్షల టన్నులకు మించితే మరికొంత విదేశద్రవ్యాన్ని సేకరించడానికి అవకాశం చిక్కగలదని మంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం బెల్లంకొరత ఏర్పడిన రాష్ట్రాలలో కొద్దివారాలలో పరిస్థితి మెరుగుకాగలదని మంత్రి తెలియజేశారు.

రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు మిగులు రాష్ట్రాలనుండి బెల్లం రవాణా త్వరితగతిలో సాగడానికి చర్యలు తీసుకోబడుతున్నాయనిచెప్పారు. సంపకం సక్రమంగా జరిగే ఏర్పాట్లుచేస్తే బెల్లంధరలు తగ్గగల వన్నారు.

అధిక వ్యవసాయోత్పత్తి సాధనకు రాష్ట్ర వ్యవసాయ మంత్రులతో ప్రాంతీయ సమావేశాలు జరుపనున్నాననీ, అధికోత్పత్తికి ఏ యే చర్యలు తీసుకోవాలో ఆ సమావేశాలలో చర్చలు జరిపి తగునిర్ణయాలు చేయబడతాయనీ మంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయరంగంలో కేంద్రానికి హెచ్చు అధికారం ఉండాలనే సూచనను మంత్రి నిరాకరించారు. కేంద్రం అవసరమైన సలహా, సహాయం చేస్తుందని చెప్పారు.

పంచదార, బెల్లం మధ్య పోటీని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబు రాష్ట్రాలలో ఈ పోటీ తీవ్రంగానున్నదని చెప్పారు.

'వర్షాలవల్ల నెల్లూరు జిల్లాకు మేలే కలిగింది'

కలెక్టర్ వివరణ

నెల్లూరు, డిసెంబర్ 11:—"మొన్న కురిసిన వర్షాలు చేలమీది మొలకలకులకు అనుకూలమైనవికావనిమాట నిజమే. కాని,అంతమాత్రం చేత ఆందోళనచెందవలసిన పనిలేదు'' అని నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ యం.వి. రాజగోపాల్ యిక్కడ ''ఆంధ్రప్రభ'' ప్రతినిధికి తెలియజేశారు.

మెట్ట తాలూకాలలోని జొన్న, వరిగ, మిర్చి, వర్జీనియాపొగాకు పంటలకు ఈ వానలు చాలా ఉపయోగకరమనికూడా ఆయన చెప్పారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వర్షాలు చాలినంతగా కురియకపోయినా, మొత్తంమీద చిరకాల అనావృష్టివల్ల కటకటలాడిపోతున్న ఈజిల్లాకు ఉపశాంతి కలిగించినవనికూడా ఆయన వాక్రుచ్చారు.

నెల్లూరు, వెంకటగిరి, గూడూరు, కావలి, కోవూరు, సూళూరుపేట, రాపూరుతాలూకాలలో వర్షపాతం బాగానేవుంది. ఈతాలూకాలో అన్నిటిలో పదిదుక్కులకుపైగా వర్షంకురిసింది. నెల రోజులవరకు వరిపంటకు ఈవర్షపునీరు ఉపయోగిస్తుంది. పొదిలితాలూకాలో రెండుదుక్కుల వాన కురిసింది. ఉదయగిరితాలూకాలో పడ్డవాన రెండుదుక్కులకంటె తక్కువే. అనావృష్టి హెచ్చుగావున్న దర్శి, కనిగిరితాలూకాలలోఅసలు చినుకే పడకపోవడం దురదృష్టమని ఆయన అన్నారు.

ఈ జిల్లాలో మరి నూరు చౌకదుకాణాలు మంజూరు చేయవలసిందని తాను ప్రభుత్వానికి సిఫారసు చేశానని, కలెక్టరు చెప్పారు.

ప్రభుత్వం అందుకు సమ్మతించవచ్చుననే ఆశాభావం ఆయన ప్రకటించారు. ఈ చౌకదుకాణాలు—వీటికి ఆవడినుంచి సరఫరాలయ్యే వెయ్యి టన్నుల బియ్యం—బియ్యం,ధాన్యంరవాణాపై విధించిన నిబంధనల వల్ల ప్రజలు యిబ్బందితగ్గగలదని ధరలు అదుపులో ఉండగలవని ఆయన అన్నారు.

పారిశ్రామిక ఎస్టేట్ల నిర్వహణ

పట్టణాలలో జయప్రదంఅయిందని డాక్టర్ కె. టి. రామకృష్ణ ప్రసంగం

హైదరాబాద్, డిశంబరు 12:— ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థికశాఖ రీడరు డాక్టర్ కె. టి. రామకృష్ణ నిన్నసాయంత్రం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌వారు ఏర్పాటు చేసిన ఒకసమావేశంలో పారిశ్రామిక ఎస్టేట్లు అనేవిషయంమీద ప్రసంగించారు.

పారిశ్రామిక ఎస్టేట్ల ఏర్పాటువల్ల ప్రణాళికలో గల లోపాలు కొన్ని వ్యక్తమయాయనీ, అవి ఎక్కడ ఏర్పాటుచేస్తే అభివృద్ధికరంగా పనిచేస్తాయో తెలిసిందనీ డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఆయన తనప్రసంగంలో పారిశ్రామిక ఎస్టేట్ల అభివృద్ధిని వివరించారు.

పెద్దపెద్ద పట్టణాలలోనూ, నగరాలలోనూ ఏర్పాటుచేసిన ఎస్టేట్లు జయప్రదం అయాయనీ, వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఎస్టేట్లు వెంటనే ఫలితాన్ని ఇవ్వలేదనీ ఆయన అన్నారు. ఉత్పత్తి ఖర్చులుపెరగడటం, నిపుణులైన పనివారికొరత ఇందుకు కారణాలని ఆయన చెప్పారు.

గ్రామప్రాంతాలలో వృత్తిశిక్షణ కేంద్రాల స్థాపనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఆంధ్ర [illegible] వాణిజ్యమండలిసమాఖ్యకు చెందిన శ్రీ సి. వి. రోజెల్లో మాట్లాడుతూ పారిశ్రామిక ఎస్టేట్లకు ఎక్కువస్థలం అవసరం అన్నారు. స్కాట్లండ్‌లో గ్రామపరిశ్రమలు జయప్రదం అయినాయని వివరించారు.

వారి భవిష్యత్తు ఆనందమయం చేయుటకు

దూరదృష్టితో వారికి చక్కని సదుపాయములు చేయండి...

హోమ్ సేవింగ్స్ అకౌంట్
నేడే
ది
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
లిమిటెడ్

నందు ప్రారంభించండి.

రిజిస్టర్డ్ ఆఫీసు: మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి - 1





ఎఫ్. సి. కూపర్
జనరల్ మానేజర్



ఇట్లు మీకు పూర్తి సంతృప్తినిచ్చేలా బ్రూక్ బ్రాండ్ వారి నిపుణుడు రోజూ 600 రకాల టీని రుచి చూస్తాడు

ఏదో విశేషం వుండేనేగాని 7 కోట్ల 50 లక్షల కప్పుల బ్రూక్ బాండ్ టీని నిత్యము త్రాగి ఆనందించరు! మహదానందం పొందుతున్నారు.

మీకు మంచి నాణ్యమైన టీ నిచ్చుటకు సాటిలేని నేర్పు విశేష అనుభవమూ గల బ్రూక్ బాండ్ వారి నిపుణులు నిత్యము 600 రకాల టీని రుచి చూస్తుంటారు. వారు ఎన్నికచేసిన టీని వేర్వేరుగా కలుపుతారు. దీనినే బ్లెండ్ అంటారు. బ్రూక్ బాండ్ బ్లెండ్ అంటే 30 లేక యింకా ఎక్కువ తోటల నుండి సేకరించి చేర్చినదని చెప్పవచ్చును.

అందరికీ యిష్టమైన బ్లెండ్!

ప్రజల టీ త్రాగే అలవాట్లు అభిరుచులు కూడా వారి అభిప్రాయాలలాగే మారుతూ వుంటాయని 60 ఏండ్ల క్రితమే బ్రూక్ బాండ్ వారు గుర్తించారు. అందువల్లనే వీలైనంతవరకూ అనేకమంది అభిరుచులకు తగ్గట్లు టీని అందించుటకే బ్రూక్ బాండ వారు పూనుకున్నారు. నేడు బ్రూక్ బాండ్ టీ 10 బ్లెండ్లలో లభిస్తోంది. గాలి, తేమ, చొరలేని ప్యాకెట్లలో మెషిన్‌తో ప్యాక్ చేయబడినందున బ్రూక్ బాండ్ టీ కల్తీలేకుండా పరిశుద్ధంగా వుంటుంది.

మంచి టీ-తాజా టీ-కమ్మగా వుండే టీ

ప్రతి బ్రూక్ బాండ్ బ్లెండులో ఓ ప్రత్యేకత, కమ్మదనం వుంది. రుచి యిట్టే తెలిసిపోతుంది. బ్రూక్ బాండ్ వారి టేస్టర్ల అనమాన ప్రజ్ఞ నేర్పు యీ రుచి, కమ్మదనాల రహస్యం.
ఇదొక్కటే మెషిన్ చేయలేని పని.

అంతేకాదు, యీ అమూల్యమైన విశేషానుభవము, అనమాన ప్రజ్ఞ, నేర్పు, లేనివారికి ఇది ఎంతమాత్రమూ సాధ్యపడదు.
మీరు నమ్మదగిన టీ బ్రూక్ బాండ్.

JWTBB1246

'బ్యాంకులను జాతీయం చేయాలి'

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సభలో సూచన

బందరు, డిసెంబరు 12:—ప్రణాళికలలో ప్రాధాన్యమివ్వబడిన రంగాలకు కావలసినంత ధనం సేకరించే నిమిత్తం బ్యాంకులను జాతీయం చేయడం అవసరమని ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్‌గౌర్ యిక్కడ వక్కాణించారు.

ఆయన ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకిఉద్యోగుల సమాఖ్య ప్రథమ వార్షిక మహా సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో పైన పేర్కొన్నటువంటి చేశారు. ప్రభుత్వవిధానంవల్ల సంస్థ వ్యతిరేకులయి, పెద్ద వ్యాపారాలలో లాభాలుపొందుకుంటున్నవారికే ఉపయోగం కల్గుతున్నదని ఆయన చెప్పారు. ఎక్సైజు సుంకాలు, అమ్మకం పన్ను, ఆదాయపుపన్నుల విధింపు చర్యలు విపరీతంగా దారితీస్తున్నాయని అన్నారు.

కో ఆపరేటివ్ బ్యాంకుల సిబ్బందినిర్ణీత నిబంధనలు, జీతాలు మార్పు చెయ్యడానికి త్రైపాక్షిక వేజ్ బోర్డును నియమించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కోరుతున్నదనిఆయన అన్నారు. కాని, ప్రభుత్వం వీరి కోర్కెను మన్నించలేదు. వేజిబోర్డును నియమించలేదు. ఇంకా తనఖా బ్యాంకులు, స్టేట్ ఎపెక్సు బ్యాంకి, సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకులు చాలా వరకు ఎపెక్స్ కో ఆపరేటివ్ బ్యాంకులకు కూడా బ్యాంకి అవార్డును వర్తింపజేయవలసిందని ఆయన కోరారు.

సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్ ఇవ్వక పోవడం, ప్రమోషన్ ఉద్యోగాలకు నేరుగా రిక్రూట్ చేయడం బ్యాంకర్లు ప్రయోగించగల మరొక ఆయుధ మన్నారు. బ్యాంకులను జాతీయం చేయడంవల్ల సహకార ఉద్యమాలకు సహాయంచేయడానికి, ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వానికి సౌలభ్యం కలుగ గలదని చెప్పారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. వి. చలపతి రావు సభకు ప్రారంభోత్సవం చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆ. వి. ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

సహకార సంఘాలకు పుష్కలంగా నూలుసరఫరా

మిల్లులకు ఇండియా ప్రభుత్వ ఆదేశం

నిడుబ్రోలు, డిసెంబర్ 12:— దక్షిణ భారత దేశంలోని నూలు మిల్లులు ఉత్పత్తి చేసే పన్నెం, అదే పన్నం నూలులో మొత్తం 50 పంతులు చేనేత సహకార సంఘాలకు కేటాయించవలసిందిగా ఇండియా ప్రభుత్వం ఆదేశించిందని ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య యిక్కడ తెలియజేశారు.

కనుక ఎపెక్స్ సహకార సంఘాలు సమృద్ధిగా నూలు కొనుగోలుచేసి, ప్రాథమిక సంఘాల ద్వారా చేనేత పారిశ్రామికులకు ఇండియా-కాటన్ మిల్స్ ఫెడరేషన్ నిర్ణయించిన ధరలకు అందజేయడానికి వీలుకలదని ఆయన అన్నారు.

ఈ విషయమై తన కాయుకత్యావ విజ్ఞప్తిని రాయభారవార్తానికి అంతర్జాతీయ వాణిజ్యశాఖా మంత్రి శ్రీ మనూభాయ్ షా తెలియజేశారని, ప్రభుత్వ ఆదేశాన్ని మిల్లులు నిర్లక్ష్యం చేస్తే సహించబడదని మంత్రి స్పష్టం చేశారని శ్రీ కోటయ్య అన్నారు.

తాడేపల్లిగూడెంలో ధరవరల వివరాలు

(మా విలేఖరి)

తాడేపల్లిగూడెం, డిశంబరు 12:— ఈ వారంలో వేరుమవ్వన్లుయు అంతంతమాత్రంగా వుంది. వారంరోజులనుంచి మధ్యతమిళనాడులో (మదరాసుపట్టణంతోసహా) భారీఎత్తున వర్షాలు పడడంతో, ఆప్రాంతంలో ఉప్పుడుబియ్యం తయారీ కొంత నిలచిపోయింది. మదరాసు వర్తకులవద్ద వున్నసరకు అయిపోయింది. అందుచేత సరకు కేరళకు రవాణా లేదు. ఆ కారణంగా ఉప్పుడుబియ్యంకు ఆంధ్రలో రేటు పెరిగింది. హెచ్చుధర లేదనేకారణంతో వ్యవసాయదార్లు తమపంటను విరివిగా మార్కెట్టుకు తీసుకురాకపోవడంతో యిచట మిల్లర్లవద్ద కూడ ఎక్కువసరకు నిల్వలేదు.

బెల్లం

ఈ వారం బెల్లం సుమారు 12,000 బుట్టలవరకు వచ్చింది. ధరస్థిరంగావుంది. మూడ్డుమన్నుల రు 22 నుండి 27.

ధాన్యం

ధాన్యం: అక్కుళ్ళు (కొత్తవిస్తారిగా) రు 27, పన్నక్కున్నకాటుకలు (పాతవి) రు 34, అక్కుళ్ళు(పాతవి), రు33, జవలి ఇక్కటి రు50 పచ్చిబియ్యం: అక్కుళ్ళు (స్థానికంగా) రు. 40—50 (కొత్తవి): (పిగుపతి) అక్కుళ్ళు రు 43, బంగారుతీగలు రు 56.

అపరాలు

పెనలు (100 కేజీలు) రు 65, మినుములు రు 63 నుండి 70, కందులు రు 63 నుండి 68, ఉలవలు రు 36 నుండి 37, బొబ్బర్లు రు 38, కుంకుళ్లు (50 కి. జీ. లు) రు 57 నుండి 59, ధనియాలు (40 కేజీలు) రు 35 పునాసనువ్వులు (77 కేజీ) రు 70, వేరుశనగ (44 కేజీ) రు 24, జనుములు (100 కేజీ) రు 40.

విజయనగరం, డిసెంబరు 10:— గత గురువారంనుంచి శనివారం వరకు యం. ఆర్. మహిళాకాలేజీ ప్లానింగు ఫోరం విద్యార్థినులు హరిజన కాలనీలో సంఘ సేవా కార్యక్రమం నిర్వహించారు. హరిజన బాల బాలికలకు తలంట్లు పోశారు. పారిశుధ్య కార్యక్రమం సాగించారు. ఈ పనులన్నీ విద్యార్థినులు తమ వార్షిక కార్యక్రమంలో నిర్వహించారు.

ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి శ్రీమతి టి.లక్ష్మీనరసమ్మ ఈ విద్యార్థినీ బృందానికి నాయకత్వం వహించారు.

సంఘ సంక్షేమ సాధనకు రోటరీ కృషి

డాక్టర్ దుర్గాబాయిదేశముఖ్ ప్రశంస

(మా విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 12—: వక్కాటి రోటరీక్లబ్‌లో ఆదివారం డాక్టరు దుర్గాబాయి దేశముఖ్ గౌరవార్థం విందు జరిగింది. సాంఘిక సంక్షేమాభివృద్ధికై రోటరీక్లబ్ చేస్తున్న ఉత్తమ కృషిని ఆమె విరివిగా అభినందించారు. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలుగా వున్నప్పుడును, ప్లానింగ్ కమిషన్ సభ్యురాలుగావున్న సమయంలోను యిట్టి సభకాల గురించిన అనుభవం తనకు విరివిగా కలిగిందని ఆమె వక్కాణించారు.

ప్లానింగ్, సాంఘిక సంక్షేమాల గురించి డాక్టరు దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగించారు. సాంఘిక, ఆర్థిక ప్లానింగ్‌లు రెండుకూడ అభివృద్ధి చెందవలసిన అగత్యం వున్నదని ఆమె నొక్కివక్కాణించారు. మానవుని సంక్షేమ సౌభాగ్యాభివృద్ధికి తోడ్పడగలపరిస్థితులు కల్పించడం అత్యంత ప్రధానమని ఆమె స్పష్టీకరించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. కె. అయ్యర్ సభ కధ్యక్షత వహించారు.

డాక్టరు వి. ఎస్. రఘునాథన్ అభ్యర్థనను పురస్కరించుకొని, మురుగుపల్లి మోటారుల 'ట్రిపుల్ ఆంటిజెన్ వాక్సిన్'ను హెల్త్‌విజిటర్స్ ట్రెయినింగు స్కూలు సూపరింటెండెంటు డాక్టరు(శ్రీమతి) ఫెర్గిస్‌కు డాక్టరు దుర్గాబాయి అందించారు.

ఇక్కడవున్న తెలుగు మునిసిపల్ మాతా శిశు సంక్షేమ చికిత్సాలయాలు, యీ మందులను బాలల రోగనివారణార్థం ఉపయోగిస్తాయి.

రు. 116 ల హుండీని ఎ. ఎస్. ఆర్. మహిళాభవనానికి చెందిన శ్రీమతి డి. లలితాంబక్క శ్రీ జి. బ్రహ్మాజీ కోరికపై శ్రీమతి దుర్గాబాయి బహూకరించారు.

పాస్ట్ గవర్నర్ శ్రీ కె. ఎస్. ధత్తు వందన సమర్పణ కావించారు.

పలహా సంఘం

స్థానిక ఆమ్‌క్లబ్ ఆధ్వర్యంలో పలహా సంఘానికి డాక్టరు దుర్గాబాయి దేశముఖ్ ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టరు ఎల్. సూర్యకాంతాయణ సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో జరిగిన విందులో సాంఘిక సేవకులు, ప్లానింగు కమిషను సంఘాలు చేసిన వివిధ గ్రాంటుల సదుపాయాన్ని గురించి ఆమె ప్రస్తావించారు. ఆ నిధులు వినియోగం చేసుకోగలగాలని ఆమె ప్రస్తావించారు.

కార్మికసమస్యలకు సంబంధించిన వివిధవిషయాల గూర్చి పలువురు యీ సదస్సులో పాల్గొన్నారు. వివిధవిషయాలలో నిష్ణాతులైన పలువురు క్లబ్ సభ్యులు వున్నారు.

సాంఘిక సంక్షేమ సంస్థల విషయంలో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ చేసిన అత్యుత్తమ సాంఘికసేవను డాక్టరు పి. నరసింహారావు (క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంటు), శ్రీ కె. వి. గోపాలస్వామి (కౌన్సిల్ చైర్మన్) ప్రశంసించారు.

కుటుంబ నియంత్రణ ఆవశ్యకత

శ్రీమతి ప్రేమలతా గుప్త సలహా

తెనాలి, డిసెంబరు 12:—ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త (హైదరాబాదు) యిక్కడి సమితి ఆఫీసులో శ్రీ చిలుకూరు వెంకట సుబ్బారావు (సమితి వుపాధ్యక్షులు) అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యం గూర్చి ప్రసంగించారు. కుటుంబ నియంత్రణవల్ల ఆర్థిక పరిస్థితి చక్కబడగలదనీ, యీ సందర్భంలో బీద స్త్రీలకు తగు పోషణ, విశ్రాంతి కలుగజేయుటకు ప్రభుత్వం యేర్పాట్లు చేయవలెననీ అధ్యక్షులు అన్నారు.

గత సంవత్సరం 20 వేల సంతాన నిరోధక ఆపరేషన్లు జరిగినవనీ, ప్రభుత్వం నిర్ణయించిన 1000 జనాభాకు అయిదు ఆపరేషన్లు జరిగించుటకు కృషి చేయబడుచున్నదని శ్రీమతి ప్రేమలతా గుప్త చెప్పారు.

డాక్టరు ఆర్. ఆర్. రెడ్డి (గుంటూరు జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసరు) సభ్యుల ప్రశ్నలకు జవాబులు చెప్పారు. శ్రీ జి. నాగేశ్వరరావు (జిల్లా ఆరోగ్య శాఖాధికారి) శ్రీమతి గుప్త ఇంగ్లీషు ఉపన్యాసమును తెలుగులోకి అనువదించారు.

శ్రీ వై. సీతారామరావు (బి. డి. ఓ.) వందనసమర్పణ గావించారు.

డాక్టరు ఘం. అన్నయ్య అతిథులకు తేనీటి విందు చేశారు. (మా. వి.)

క్షయ ఆసుపత్రిలో పోలీసులకు వార్డు

బాపట్ల, డిసెంబర్ 12:— గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. యం. రాజా కృష్ణనాయర్ ఆంధ్రప్రభ విలేఖరితో మంగళగిరి టి. బి. శానిటోరియంలో పోలీసుల ఉపయోగార్థం ప్రత్యేకంగా ఒకవార్డు కట్టించేఉద్దేశం కలదన్నారు. గుంటూరులో పోలీసుక్వార్టర్సువద్ద పోలీసు సిబ్బందిపిల్లలు చదువుకొనేందుకుగాను ప్రాథమిక పాఠశాలను గూడా ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరులోని పోలీసు క్లబ్ భవనాలు పడిపోయే స్థితియందుండుట వలన ఆ భవనాలను తిరిగి కట్టించడం అవసరమన్నారు.

గుంటూరులో స్టేడియం నిర్మాణానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నవని గూడా ఆయన చెప్పారు. పట్టణంలోని పట్టణ, తాలూకా పోలీసు స్టేషన్‌లకు టెలిఫోన్ ఏర్పాట్లు చేయుటకుగూర్చి ప్రశాంతంగా ఆలోచనయుక్తమై ముందు ఆలోచించబడగలదని ఆర్థిక పరిస్థితుల వీలును బట్టి టెలిఫోన్‌లు ఏర్పరచబడునని శ్రీ నాయర్ అన్నారు. (మా. వి.)

తెలుగునాడు

రాజమండ్రి

రాజమండ్రి టవున్ హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం 13వ వార్షిక ఉత్సవం శ్రీ టి. డి. ప్రసాదరావు అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ ఫి. బాబూరావు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు కొండపల్లి భాస్కరరావు ఏ. వెంకటేశ్వరరావు, పి. టి. వీరాచారి ప్రసంగించారు. నూతన కార్యనిర్వాహకవర్గం ఎన్నికజరిగింది. శ్రీయుతులు డి. ప్రసాదరావు—అధ్యక్షుడు, జి. చక్రవర్తి— ఉపాధ్యక్షుడు, ఏ. కృష్ణమూర్తి—కార్యదర్శి, కె. విజయకుమార్—సహాయకార్యదర్శి, పి. బాబూరావు, పి. టి. వీరాచారి, కె. భాస్కరరావు, ఏ. శ్రీరామశంకరం, కె. సుబ్రహ్మణ్యం, ఏ. అబ్బురాజు, సభ్యులు.(మా.వి.)

స్థానిక ఆయుర్వేద యువవైద్యసంఘ సమావేశం శ్రీ బి. వి. భట్టు అధ్యక్షతన జరిగింది. శ్రీ జి. వి. నారాయణమూర్తి తొలిపలుకుల తరువాత అధ్యక్షత వహించిన శ్రీ భట్టు ఉపన్యసించారు. ''విషములు—వానికి చికిత్స'' యను విషయంపై మాట్లాడారు. శ్రీ ఆకొండి రామమూర్తి 'విషజ్వరములు— చికిత్స' గురించి శ్రీ కొలిపలి రామారావు ''వైద్యుల సమస్యలు వానికిగల కొన్నిదగు చర్యలు'' గూర్చి మాట్లాడారు.

సామర్లకోట

సామర్లకోటలో కొత్తూరు శ్రీ వెగ్రహ బాలానందసంఘం ఆధ్వర్యాన మహాకవి గురజాడ అప్పారావు వర్ధంత్యుత్సవం జరుపబడింది. బాల బాలికలు శ్రీ గురజాడ ఛాయాచిత్రమునకు పుష్పగుచ్ఛములుంచి,నీరాజనమిచ్చారు. పూర్ణమ్మ కథ బాలికలు గానము చేశారు. శ్రీ దర్భారాంశాస్త్రి ప్రధాన అతిథిగాపాల్గొని శ్రీ గురజాడ రచనలను గూర్చి చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ మారెళ్ళపూడి సింఛద్రరావు శ్రీ గురజాడ పాటలు గానముచేసి, విద్యార్థులచే పాడించారు.

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం, పంచాయితీ సమితి స్థాయీ సంఘాల సమావేశాలు శ్రీ పోతన అప్పారావు (సమితి అధ్యక్షుడు)అధ్యక్షతను జరిగినది. 1664—1965 కిసైఇడు బడ్జెటు ఆమోదనాలు ఆమోదించబడ్డవి. శ్రీ సుంకర దశరథరామయ్య వివిధ రంగములలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రసంగించారు. సంస్థ యాజమాన్యంలో బాలబాలికలకు మధ్యాహ్న భోజనములు పెట్టుటకు తీర్మానించడమైనది.

శ్రీనివాసపురం

కొయ్యలగూడెం సమీపంలోని శ్రీనివాసపురం గ్రామ ప్రాథమిక పాఠశాల భవనం సహాయార్థం శ్రీ సుంకర దశరథరామయ్య(బి.డి.ఓ.) అధ్యక్షతను చింతామణి నాటకం ప్రదర్శించారు. రు. 800లు విరాళములు ప్రజలిచ్చారు. శ్రీ కుందం సుబ్బయ్య కృషిని అభినందించారు. గవరవరం గ్రామంలో సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శనం జరిగింది. యువకులను శ్రీ తానికి వెంకటరత్నం శ్రీ రాజా రాఘవరాజా వెంకటపతి రాజా అభినందించారు.

జంగారెడ్డిగూడెం

కొయ్యలగూడెంకు సమీపమందున్న జంగారెడ్డిగూడెంలో సర్వసేవాసంఘంకు డాక్టరు వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ జె. బి. రాజేంద్రప్రసాద్‌రెడ్డి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీసుంకర దశరథరామయ్య(బి.డి.ఓ.) సభను ప్రారంభించారు. పలువురు ప్రసంగించారు. కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ప్రెసిడెంట్ శ్రీ సి. హెచ్. సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు: శ్రీ కే. వి. శాస్త్రి, కార్యదర్శి: శ్రీ గోపాలకృష్ణమూర్తి, సహాయకార్యదర్శి: శ్రీ వి. వెంకయ్య, ట్రెజరరు శ్రీ కె. కృష్ణారావు, మరికొందరు సభ్యులు. రాత్రికి అల్లూరి సీతారామరాజు బుర్రకథా కథనం జరిగింది.

గుడివాడ

అక్కినేని నాగేశ్వరరావు కాలేజీలోసంస్కృత భాషా పరిషత్ ఆధ్వర్యాన కాళిదాసు జయంత్యుత్సవం జరుప బడింది. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజ సంస్కృత భాషలోని భారత పద్యకృశక్తిని గూర్చి ప్రసంగించారు. ప్రెస్సుయందలి పక్షపాతంతో హ్యూమానిటీస్ అధ్యయనమందలి నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. సంస్కృత ఆధ్యాపకులు శ్రీ ఎస్. వేణుగోపాలరావు కాళిదాస జయంత్యుత్సవం జరపడంలోని ఉద్దేశంగురించి సంస్కృతంలో ముచ్చటించారు.

అనకాపల్లి

అనకాపల్లిలోని నిర్మలా నికేతన్ వార్షికోత్సవం లింగమూర్తి హాలులో అనకాపల్లి వర్తకసంఘ అధ్యక్షులు శ్రీ టి. నూకయ్యశెట్టి అధ్యక్షతన జరిగినది. అనకాపల్లి కళాశాల కార్యనిర్వాహక వర్గం అధ్యక్షుడు శ్రీ కె. రామునాయుడు పిల్లలకు బహుమతిప్రదానంచేశారు. శ్రీ టి. సత్యనారాయణ ప్రస్తుత విద్యావిధానంగురించి విద్యార్థుల క్రమశిక్షణ ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ టి. నూకయ్య శెట్టి నిర్మలా నికేతన్‌వంటి కాన్వెంటు పాఠశాలను స్థాపించి అనకాపల్లి వారు చిరకాల వాంఛను తీర్చినందుకు కృతజ్ఞత తెలిపారు. సంస్థ సేవను, విద్యార్థుల క్రమశిక్షణను ప్రశంసించారు. సంస్థ కార్యదర్శి శ్రీ సి. అప్పారావు సభికులకు స్వాగతం పలికారు. సంస్థ స్థాపకురాలు ప్రధానోపాధ్యాయిని పాఠశాల నివేదిక వినిపించారు.

పిడుగురాళ్ల

పిడుగురాళ్ల అభ్యుదయకళాసమితి ఆధ్వర్యమున ప్రముఖ శ్రీకృష్ణ పాత్రధారి శ్రీ వేమూరి రామయ్యకు స్థానిక డిప్యూటీ కలెక్టర్ శ్రీ జె. యం. గిర్యానీ అధ్యక్షతను ఘన సన్మానము జరిగింది. శ్రీ వేమూరి సీతారామశాస్త్రి నేటి ఆంధ్రనాట్య కళాకారుల దుస్థితి గురించి ముచ్చటించారు. శ్రీ మాగంటి పెద్ది సత్యం వందన సమర్పణతో సన్మానసభ ముగిసినది.

ఆకివీడు

ఆకివీడు గ్రామములో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామివారికి, లక్షపత్రి పూజయు, జగన్మాతయగు మాణిక్యాంబకు లక్షకుంకుమ పూజయు, అనుదినము వేదపారాయణము, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన, వేదస్వస్తి, పురాణములు, ఉపన్యాసములు, దేవీపటములకు పూజలు జరుపబడవాయి. (మా. వి.)

ఉయ్యూరు

ఉయ్యూరు హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు డాక్టరు శ్రీ కనకమేడల రంగారావు అధ్యక్షతన ప్రేమీమండలి సర్వసభ్య సమావేశము జరిగినది. మండలికి కార్యవర్గం ఎన్నుకోబడింది: డాక్టర్ కనకమేడల రంగారావు అధ్యక్షుడు, శ్రీ పిళ్లా వర్మల వుత్యుంజయ శర్మ ఉపాధ్యక్షుడు, శ్రీ మార్తి గంగాధరశాస్త్రి కార్యదర్శి, శ్రీ పి.రెడ్డి రామకోటిరెడ్డి సహాయకార్యదర్శి, శ్రీ యడవల్లి శ్రీరామమూర్తి కోశాధికారి, శ్రీ మానికొండ సత్యనారాయణశాస్త్రి కరస్పాండెంట్, ఎనిమిదిమంది సభ్యులు. నూతన కార్యవర్గము స్థానిక హిందీ ప్రేమీమండలి ఆరంభం ఉచితముగా 'జూనియర్ హిందీ పండిట్స్ ట్రెయినింగ్'తో పాటు దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాసు వారి ప్రాథమిక,మధ్యమ,రాష్ట్రభాష పరీక్షలకు శిక్షణ గరిపాలని తీర్మానించడమైనది.

చీరాల

స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యాన యిటీవల జరిగిన బహిరంగసభలో 317 డిస్ట్రిక్ట్ రోటరీ గవర్నర్ ఫరూక్ కె. ఇరానీ రోటరీ ఇంటర్నేషనల్ సాగిస్తున్న వివిధ కార్యక్రమాలను తెలియజేశారు. సభకు క్లబ్ ప్రెసిడెంటు శ్రీ వి. రాఘవయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. కష్టధ్రాదితులకుయున అసంఖ్యాక జనాన్ని దృష్టిలో పెట్టుకొని వారి పరిస్థితిని చక్కబరచడానికి ఉపయోగకరమైన పథకాల పనులు చేపట్టవలసిందిగా శ్రీ ఇరానీఉద్బోధించారు. ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా కోరారు. రొటేరియన్ ఎ. వి. హనుమంతరావు వందన సమర్పణ చేశారు.

తొట్టేడు

శ్రీ వివేకానంద శతజయంత్యుత్సవాలు తొట్టేడు ఉన్నత పాఠశాలలో వైభవముగ జరిగినవి. డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు సభ కధ్యక్షత వహించారు. శ్రీ పొత్తు ఉపాధ్యాయుమ్మ ఉపన్యసించారు. శ్రీ వివేకానంద వ్యాసరచన పోటీలలో గెలిచిన బాల బాలికలకు పుస్తక బహుమతి ప్రదానము జరిగింది.

నందిగామ

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా, నందిగామ పట్టణ నాయీబ్రాహ్మణసంఘ నూతన కార్యవర్గం ఎన్నికలు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ అన్నవరపు నారాయణ అధ్యక్షతను జరుపబడినవి. అధ్యక్షుడు: శ్రీ అన్నవరపు చిన వాగభూషణం, ఉపాధ్యక్షుడు శ్రీ అన్నవరపు పెద్ద శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి శ్రీ నిమ్మకపూడి వెంకటప్పయ్య, సహాయ కార్యదర్శి శ్రీ వినుకొల్లు నరసింహం, కోశాధికారి శ్రీ అన్నవరపు చిన రామానుజం. అయిదుగురు సభ్యులు.

లలితకళానికేతన్ నాటకపోటీలు

దరఖాసులకు గడువు

రాజమండ్రి, డిసెంబరు 12:—లలితకళానికేతన్ ఆరవనాటక నాటిక పోటీ ప్రదర్శనలకు దరఖాస్తులు పంపే తేదీని ఈనెల 23వ తేదీ వరకు పొడిగించబడిందనీ, ప్రత్యేక నాటక పోటీకి డాక్టర్ 'శ్రీరపాటి గంగాధరరావు రచించిన కళాకాంత్' అనే నాటిక నిర్ణయించబడినదనీ లలితకళానికేతన్ గౌరవకార్యదర్శి శ్రీ కొండపల్లి భాస్కరరావు పత్రికాప్రతినిధులతో చెప్పారు. (మా.వి.)

కొడుకును చంపినట్లు తండ్రిపై ఆరోపణ

రేపల్లె, డిసెంబర్ 12:—నాలుగేళ్లవయస్సుగల తన కుమారుని చంపాడనే ఆరోపణపై రావూర్ల వెంకటేశ్వర్లును ఇండియన్ పీనల్ కోడ్ 302 సెక్షన్‌క్రింద పోలీసువారు ఛార్జి చేశారు.

గృహచ్ఛిద్రం కారణంగా వెంకటేశ్వర్లు భార్య కొంతకాలంనుండి నాలుగు సంవత్సరాల కుమారునితో పుట్టింట ఉన్నదట. వెంకటేశ్వర్లు తల్లి దగ్గర వున్నటువంటి బిడ్డను తెచ్చుకొని తన దగ్గర వుంచు కున్నాడట. ఒకరోజు అతను తరువాత బాలుని శవం తండ్రియింటిలోని ఒకపెట్టెలో నుంచి స్వాధీనంచేసుకోబడింది.

బిడ్డతల్లి, తాత పోలీసులకు రిపోర్టుచేశారట. పంచనామాలో బాలునిమరణం హత్య అని నిర్ధారించబడింది. బిడ్డతండ్రి పరారీలో వున్నాడు.

ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్‌షిప్ ఆటలపోటీలు

తాడికొండ, డిసెంబర్ 12:—ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్‌షిప్ ఆటల పోటీల సంఘ యాజమాన్యాన, గుంటూరు తాలూకా తాడికొండలో జనవరి 7వ తేదీనుంచి (1) బాల్ బ్యాడ్మింటన్ (ఫైవర్సు, డబుల్స్), (2) చెడుగుడు సిక్సర్సు, (3) వాలీబాల్ ఆటలందు పోటీలు జరుపబడగలవు.

ఈ పోటీలలో పాల్గొనదలచిన టీములు వివరాలకు డిసెంబర్ 30వ తేదీలోగా, ఆర్గనైజరు శ్రీ గొగినేని వెంకట కృష్ణారావు, తాడికొండకు తెలియపరచవచ్చునట. (మా. వి.)

మధురవాడ సహకారసంఘం గిడ్డంగి ప్రారంభోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 12:— మధురవాడ విస్తృత సహకార పరపతి సంఘం గిడ్డంగికి శ్రీ కె. ఆయుధారెడ్డి (అసిస్టెంటు కలెక్టర్, పెందుర్తి) యిటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ గిడ్డంగి 20 వేలరూపాయల ఖర్చుతో నిర్మింపబడింది. సభకు కోఆపరేటివ్ సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ యం. రామారావు నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. ఎ. రెడ్డి (విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్) సహకార సంస్థలు, గ్రామాలలో గిడ్డంగుల ఉపయోగాన్ని గూర్చి మాట్లాడారు.

మధురవాడ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. పోతన్న ఈ సొసైటీ ఇంతవరకు చేసిన కృషిని తెలియజేశారు. సొసైటీ కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

లెవెల్ క్రాసింగ్ మార్పుకోసం అభ్యర్థన

చాగల్లుస్టేషన్ ప్రాంతం గ్రామస్థుల రాయబారం

(మా విలేఖరి)

నిడదవోలు, డిసెంబరు 10 :— కొవ్వూరు తాలూకా, పశివేదల గ్రామంలో మకాం చేసిన సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటును వద్దకు చాగల్లు రైలుస్టేషను సమీపంలోని మల్లవరం, గౌరిపల్లి, చంద్రవరం, మద్దూరు, వాడపల్లి, చాగల్లు గ్రామాల ప్రజలు రాయబారం వెళ్లి స్టేషనులకు దక్షిణవైపున వున్న లెవెల్ క్రాసింగువల్ల రహదారికి చాలా ఆటంకముగా వున్నదని, గూడ్సుబండ్లు వచ్చి స్టేషను వద్ద ఆగినప్పుడు ఆ బండ్లు లెవెల్ క్రాసింగుకు అడ్డంగా ఆగుట వలన గంటల కొలది రహదారి ఆగిపోవుచున్నదనీ, కావున ఈ లెవెల్ క్రాసింగును దక్షిణం వైపునుంచి ఉత్తరం వైపునకు మార్చవలసిందని కోరారు. ఈ రాయబార వర్గములో చాగల్లు గాంధీ స్మారక నిధి ఆశ్రమానికి చెందిన శ్రీ కందికొండ భానుమూర్తి, ఆలపాటి వంచయ్య, ఎల్. నరసింహారావుకూడా వున్నారు. చాగల్లు స్టేషనుకు విద్యుచ్ఛక్తి ఏర్పాట్లుకూడా చేయుమని రాయబార వర్గ సభ్యులు కోరారు. రైల్వే డివిజనలు సూపరింటెండెంటు రాయబారవర్గ సభ్యులు చెప్పినది సాకల్యంగా విని తగిన చర్యను తీసుకొనగలనని వాగ్దానం చేశారు.

స్కూలు భవనార్థం స్థల దానం

దారవరంలో ప్రజల శ్రద్ధ

నిడదవోలు, డిసెంబరు 10 :— శక్కాతి సమీప గ్రామం దారవరంలో క్రొత్తగా పాఠశాల భవనాన్ని కట్టడానికిఆవశ్యకమగు గ్రామ కాపురస్థులు శ్రీ బొడ్డు పేరయ్య, ఉజ్జిన వెంకన్న, బొడ్డు అప్పారావు, బొడ్డు అయ్యన్న కలసి సుమారు నాలుగు వేల రూపాయలు విలువచేసే స్థలాన్ని విరాళం యిచ్చారు.

ఆ గ్రామంలోని స్వచ్ఛంద సేవాదళ సభ్యులు యువజనసంఘ సభ్యులు, కలసి శ్రమదానంతో ఆ స్థలాన్ని చదును చేశారు. నిడదవోలు బ్లాకు డెవలప్మెంటుఆఫీసర్లు శ్రీఎస్.వి.ఎస్.సూర్యనారాయణరాజు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల పాత్రను గురించి వివరించారు. (మా. వి.)

పాల్వంచథర్మల్‌విద్యుత్కేంద్రం కార్మికసంఘ కార్యవర్గం

కొత్తగూడెం, డిసెంబరు 12:—పాల్వంచ థర్మల్ విద్యుత్కేంద్రం పనివారల ప్రాంతీయ శాసన సభ్యుడు శ్రీ జలగం కొండలరావు అధ్యక్షతన సమావేశమైనారు. కొత్తగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ పాసుగంటి విస్సయ్య, మజ్దూర్ సంఘ ప్రధాన ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ గాండ్ల భీమయ్య, తాలూకా కాంగ్రెసు ఆర్గనైజరు శ్రీ వల్లా లక్ష్మీనారాయణ, యం. కొమరయ్య మాట్లాడుతూ పనివారలలో సంఘీభావం ఎక్కువగా కావాలన్నారు.

అనంతరం 1963—64 సంవత్సరమునకు కార్యవర్గము ఎన్నుకోబడింది. శ్రీయుతులు కోట వెంకయ్య (అధ్యక్షుడు), సంజా వెంకటేశం (ఉపాధ్యక్షులు), పొత్తు కృష్ణయ్య, నూతి నరసయ్య, భల్లా లక్ష్మీనారాయణ (ప్రధాన కార్యదర్శి), యస్. నారాయణ (సలహాదారు) మరి కొందరు సభ్యులు.

ఈ సంఘమునకు కొత్తగూడెం థర్మల్ స్కీము మజ్దూర్‌సంఘంగా పేరిడి, దీనిని రాష్ట్ర, అఖిలభారత ఐ. యన్. టి. యు. సి. శాఖగా ఆమోదించవలసినదిగా కోరుతూ తీర్మానించారు. (మా. వి)

వైరాలో నాటక పోటీలు, సినీఆర్టిస్టుల సన్మానం

వైరా, డిసెంబర్ 12:—ఖమ్మంజిల్లా వైరా గ్రామంలో జనవరి రెండవవారంలో అయిదు జిల్లాల నాటిక నాటక పోటీలు జరుపుటకు స్థానిక నటరాజ నాట్యమండలి నిర్ణయించి సన్నాహాలు చేస్తున్నది. ఈ పోటీలు, కృష్ణా, గుంటూరు, నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు మాత్రమే పరిమితం చేయబడ్డది. ఈ సందర్భంగా తెలుగు సినిమా హాస్య నటులు శ్రీయుతులు రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, చదలవాడ, బాలకృష్ణ, సీ.కే.టి., అల్లు రామలింగయ్య, శివరావు, రాజబాబు, మున్నగు వారిని సన్మానించ తలపెట్టినది నాట్యమండలి నిర్ణయం చేసింది. (మా. వి.)

నెల్లిమర్ల బ్లాకులో మహిళామండలి స్థాపన

నెల్లిమర్ల, డిసెంబరు 6:— నెల్లిమర్ల బ్లాకు ప్రాథమికోపాధ్యాయ సంఘం ప్రారంభోత్సవ సందర్భంలో విశాఖ పరిషత్ ఛైర్మన్ 'శ్రీ సాగి సీతారామరాజు' అధ్యక్షతను జరిగింది.

సామంత్రం నెల్లిమర్ల గ్రామంలో బ్లాకు గ్రామసేవికద్వారా ఏర్పరచిన మహిళామండలికి శ్రీ సాగి సీతారామరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పి. సాంబశివరాజు సమితి తరఫున అన్నివిధాల సహాయం వాగ్దానం చేశారు. పరిషత్ కార్యదర్శి శ్రీ ఆదిల్‌బేగ్ కావలసిన సహాయమును బ్లాకుల ద్వారా ఇప్పక లభించగలదని నుడివారు. బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. నారాయణరావు కుట్టుమిషన్లు సప్లయిచేయగలమని చెప్పారు. అల్పాహార విందుతో సభ ముగిసింది.

శ్రీ వాగళ్ళ భవానీశంకరరావు మృతి

విజయవాడ, డిసెంబరు 10:— తెనాలి తాలూకా ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త, కాంగ్రెస్ ఉద్యమాలలో పెక్కు పర్యాయాలు కారాగార శిక్షలనుభవించిన శ్రీ వాగళ్ళ భవానీశంకరరావు (57)అనంతవరం గ్రామంలో హృద్రోగంవల్ల 5వ తేదీ ఉదయం స్వర్గస్థులైనారు.

ఎన్. జి. ఓ. లకు కరువుభత్యం పెంపు

ప్రదేశసంఘం అధ్యక్షుని వినతి

శ్రీకాకుళం, డిసెంబరు 12:—స్థానిక మునిసిపల్ మల్టీపర్పస్‌స్కూలులో యిటీవల జరిగిన సభలో రాష్ట్ర ఎన్.జి.ఓ. ల సంఘంఅధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగించారు.

నేడు వస్తువుల ధరలను నిర్ణయిస్తున్నది మానవుడు కాదనీ, అట్టిధరలపై పెత్తనం చెలాయిస్తున్నది వివిధ శక్తులు మాత్రమేనని రోజురోజుకూ పెరిగిపోతున్న ధరవరలను ప్రభుత్వం ఏ మాత్రమూ అదుపులో పెట్టలేక పోతున్నదని శ్రీ శ్రీరాములు విమర్శించారు.

ఈ అధికధరల వలన ఎన్. జి.ఓ.ల జీవన వ్యయం తారామండలానికిపెరిగి, బ్రతుకుభారమై పోతున్నదనీ, యిలా అవడానికి కారణాలు సహజమైనవికావు కేవలం కృత్రిమమైనవి మాత్రమే అని కూడ ఆయన ఆక్షేపించారు.

ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా కరువుభత్యాన్ని పది రూపాయలు ఎన్. జి. ఓ.లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరడమైనదనీ, యీ కమీషను కోర్కెను ఆమోదించడం సబబనికూడ ఆయన నాకొన్నారు.

సభకు జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీరాములు యీజిల్లాలో వివిధచోట్ల పర్యటించి తాలూకా, బ్లాక్ కేంద్రాలలో ప్రసంగించారు. (మా. వి)

హైదరాబాద్ - తాడేపల్లిగూడెంబస్సు

10 వ తేదీనుంచి ప్రారంభం

(మా విలేఖరి)

తాడేపల్లిగూడెం, డిసెంబరు 12:— గుంటూరు—ఖమ్మంలమధ్య ప్రస్తుతంవుంటున్న డీలక్సుబస్సు మొన్నటినుంచి మామూలు ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా నడుస్తుంది. ఈ బస్సు హైదరాబాదు వరకు పొడిగించబడింది'' అని శ్రీ కె. రామకృష్ణారావు(అసిస్టెంటు ట్రాఫిక్ మేనేజరు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాశాఖ, విజయవాడ), మొన్న యిక్కడ అన్నారు..

తాడేపల్లిగూడెం:— హైదరాబాదుకు మధ్య కొత్తగా ప్రవేశపెట్టబడిన డీలక్సు సర్వీసును ప్రారంభిస్తూ, ఆయన ఆవిధంగా ప్రకటించారు. లోగడ యీడీలక్సుబస్సు ఏలూరువరకుమాత్రమే వుండేది. ఇది యిప్పుడు తాడేపల్లిగూడెంవరకు పొడిగింపబడింది.

ఈ బస్సు ఉదయం గం 9 లకు యిక్కడ బయలుదేరి సాయంకాలం గం 7 లకు హైదరాబాదు చేరుకుంటుంది. ఛార్జీలు 14—60 బు.

ఒంగోలు కాలేజీలో ముగ్గురికి శిక్షలు

విద్యార్థుల కృతకన్యాయస్థానం నిర్వహణ

ఒంగోలు, డిసెంబర్ 12:—ఒంగోలుసి.ఎస్. ఆర్. శర్మ కళాశాల, హ్యూమానిటీస్ అసోసియేషన్ యాజమాన్యాన, ''మాక్—ట్రయల్'' జరుపబడింది.

విద్యాసంస్థలలో కేసులు—విద్యా విరోధులు, (క్రమశిక్షణా రాహిత్యం,సమ్మెలు, వెకిలి అలవాట్లు,) అను మూడు కేసులు విచారింపబడినవి. శ్రీ కె. కృష్ణకాంత్ (సంఘ ఉపాధ్యక్షులు) జడ్జిగా వ్యవహరించారు.

శ్రీయుతులు కె. పట్టాభిరామారావు, శ్రీమతి పి. వి. సుబ్బమ్మ, శ్రీ కె. రవీంద్రనాద్ (ప్రాసిక్యూషన్‌తరఫున, శ్రీయుతులుపార్థసారథిఅయ్యంగార్, జె. సిఆజ్బన్‌ఖాన్, కె. సూర్యప్రకాశరావు డిఫెన్సు తరఫున వాదించారు.

ఉపాధ్యాయులవర్గంనుంచి శ్రీయుతులు పి. బృందావనం,వి. చిరంజీవి, ఆర్. ఆర్. యన్. ప్రసాదరావు, వై. జగన్నాథరావు, సి. హెచ్. రంగారావు, బి. శేషగిరిరావు, ఆర్. వెంకటరామయ్య, విద్యార్థులతరఫున శ్రీయుతులు టి.పతంజలిశాస్త్రి,కె. పతంజలిశాస్త్రి కె. ఫకురుద్దీన్ కుమారి యస్. సరోజిని,కుమారి జి. రాజకుమారి వాదించారు.

జడ్జి ఉభయవాదాలు విని తీర్పు ఇస్తూ, క్రమశిక్షణా రాహిత్యం, సమ్మెలు వెకిలి అలవాట్లు ఈ రోజులలో విద్యా సంస్థలలో, బాగా వ్యాపించివున్నవని, తక్షణమే వీటిని తొలగించాలని హెచ్చరించి ముగ్గురు ముద్దాయిలకు శిక్షలు విధించారు. (మా.వి)

ఇ. డి. ఉద్యోగుల కనీస వేతనం రు. 50 లు

సత్తెనపల్లి తాలూకా సభ అభ్యర్థన

సత్తెనపల్లి, డిసెంబర్ 12:— సత్తెనపల్లి ప్రాంతీయతపాలాఉద్యోగులసమావేశం సత్తెనపల్లి పోస్టుమాస్టర్ శ్రీ యస్. కమాల్ మహబూబ్ అధ్యక్షతన జరిగింది. పలుప్రాంతాలనుండి అనేకమంది హాజరైనారు.

గుంటూరుజిల్లా సంఘకార్యదర్శి శ్రీ పి. పురుషోత్తమరాజు, సత్తెనపల్లి పోస్టుమెన్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ,తెనాలి సంఘ కార్యదర్శి శ్రీ కె. హైదర్ సత్తెనపల్లి పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి.వెంకయ్య ఆంధ్ర ప్రాంతాల సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం. ఖాదర్‌హుస్సేన్ మాట్లాడారు.

సభలో దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి.

15వ త్రైపాక్షిక కార్మిక సమావేశ నిర్ణయాల ననుసరించి ఇ. డి. ఉద్యోగులకు కనీస జీతం రు 50—లు వుండాలి.

ధరలు మిన్నుల నంటుకొనుచున్నందువలన అదనపు కరవుభత్యము వెంటనే మంజూరు చేయాలి.

డైరెక్టర్ జనరల్ వాగ్దానము చేసిన ప్రకారము ఇ. డి. ఏకసభ్య కమిటీ నివేదికను త్వరలో ప్రకటించి వెంటనే ఉత్తరువులు జారీచేయాలి.

ఇ. డి. ఉద్యోగుల జీతాలను రాజన్ కమిటీ సిఫార్సుల దృష్ట్యా నిర్ణయించి బకాయిలను 1959 జనవరి 1 వ తేదీనుండి వెంటనే యివ్వవలెను.

చెదరని సౌందర్యం!

మఫత్‌లాల్ గ్రూప్
వాయిల్స్, లినెన్స్

న్యూ శోరక్ (శోరక్) అహమదాబాద్ · న్యూ శోరక్, నడియాడ్ · స్టాండర్డ్, బొంబాయి · స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి · స్టాండర్డ్ దేవాస్ · సాసూన్, బొంబాయి · సాసూన్ (న్యూ యూనియన్) బొంబాయి · సూరత్ కాటన్, సూరత్ · మఫత్‌లాల్ ఫైన్, నవసారి.

Aiyars MGV. 412 TL

ఆ అధిక
తెలుపును
చూడండి!
మెక్లీన్స్
వల్లనే





ఇట్లు శోధించి చూడండి
1. మీ నాలుక కొనతో మీ పళ్లమీద తడమండి, జిగటగా అంటుకున్న పొర తగులుతున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీరు తడిమూసి నట్ల జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం.. మీ పళ్లను శుభ్రపరుచుచున్నది.
3. అధిక శుభ్రతను గమనించండి... అధిక తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.



మెక్లీన్స్ పసుపురంగుగా
వుండే పళ్లను తెల్లగా జేయును.

MTP/1/P/3/63 TL

నేడే విడుదల!
విజయా టాకీస్ - రాజమండ్రి
శ్రీ వేంకటరామాటాకీస్-భీమవరం

14-12-63 శ్రీనివాస మహల్ - విజయవాడ
NAVIN —పద్మా రిలీజ్.

నేడే చూడండి విజయవాడ- శేష్‌మహల్

గీతాబాలి..ప్రదీప్‌కుమార్..ఆగా..(గెస్టు) షమ్మీకపూర్..
శశికపూర్...శ్యామా..కుంకుం,భగవాన్,ఓంప్రకాష్,
NAVIN

క్రీడాలోకం

డురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్ డ్రా

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—నిన్న సాయంత్రం ఆంధ్రపోలీసుజట్టు, మోహన్‌బగన్‌జట్టుల మధ్య జరిగిన డురాండ్ ఫుట్‌బాల్ ఫైనలు డ్రా అయింది. ఎవరూ గోలు చేయలేకపోయారు. ప్రెసిడెంటు రాధాకృష్ణన్ పోటీ చూడటానికి వచ్చారు. పోటీ తిరిగి ఈ సాయంత్రం జరుగును.

నిన్న జరిగిన ఆటలో మొదటి అరగంట సేపు మోహన్‌బగన్‌జట్టు ఆంధ్ర గోలుమీద అనేక దాడులుచేసింది.కాని, ఆంధ్రపోలీసు డిఫెన్సు వీటిని తట్టుకోగల్గింది. ముఖ్యంగా, గోలుకీపర్ సలీం, అతనికి తోడ్పాటుగా నయీం, కలీంలురక్షణలో విజృంభించారు. రెండవఅరగంటలో ఆంధ్ర పోలీసు ఫార్వర్డులు దాడులు చేయటం ప్రారంభించారు. వీరిమధ్య కాంబినేషను కుదరకుండా మోహన్‌జట్టువారు కాపలాకాయడంతో, వీరు ఉమ్మడిదాడులు చేయలేకపోయారు. అడపా తడపా చేసిన దాడులు ఫలించలేదు. ఆట విరామసమయంలో, తిరిగి మోహన్‌బగన్‌జట్టు దాడులు చేశారు.

ఆట పట్టుదలమీద సాగటంతో ఎంతో సవుత్తరంగా ఉంది.

జట్టులోపేర్లు:

మోహన్‌బగన్: తంగరాజ్, పెన్, జర్నెయిల్ సింగ్, యం. బెనర్జీ, బి. మజుందార్,యం. తెంపయ్య, దీపూదాస్, ఎస్. నంది, ఎ. చక్రవర్తి, పి.గోస్వామి, అరుమయినాయగం: ఆంధ్రపోలీసు: సలీం, అజాం, కలీం, నయీం, సాలె, అఫ్‌జల్, జఫర్ యూసఫ్‌ఖాన్, ఎడ్వర్డు, జుల్ఫికర్,మహమ్మద్ యూసఫ్.

స్కూల్స్ క్రికెట్‌లో హైదరాబాద్ విజయం

మద్రాస్, డిసెంబరు 12:— నిన్న ఇచ్చట పూర్తయిన మండల స్కూల్స్ క్రికెట్ పోటీలో హైదరాబాద్ జట్టు, మైసూర్ జట్టును మొదటిఇన్నింగ్సుఆధిక్యతవల్ల ఓడించిఫైనల్స్‌కు వచ్చింది. ఫైనల్సులో మద్రాస్—కేరళ మధ్య పోటీలోని విజేతలతో ఆడవలసిఉంది.

స్కోరు వివరాలు: హైదరాబాద్: 231 పరుగులు, మైసూరు: 42 పరుగులు 3 వికెట్ల నష్టానికి 87 పరుగులు.

విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీకి ఆంధ్ర జట్టు

విశాఖపట్నం, డిసెంబర్ 12:—డిసెంబర్ మూడవవారంనుంచి హైదరాబాద్‌లో జరుగనున్న విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు, ఆంధ్ర జట్టును ఎన్నికచేశారు. వారిపేర్లు: మురళీధర్ (కేప్టెన్), రాంప్రసాద్, సి. నారాయణస్వామి, రమేష్, మేథ్యూ, ఎం.ఎం. ప్రకాష్,ఎస్. సత్యదేవ్, డి. జి. కె.మూర్తి, ఎస్. వెంకటరావు,పి.యం. రాజాప్రతాప్‌గుప్తా, బి. వి. వి. కె.ప్రసాద్, 12వ ఆటగాడు: జి. రామకృష్ణ, రిజర్వులు: కె పార్థసారథి, యం.ఎస్. ఆర్ మూర్తి, తాజుద్దీన్‌ఖాన్, శ్రీరామమూర్తి.

ప్రజాస్వామ్యం - సోషలిజం సత్వర స్థాపనావశ్యకత

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ విశదీకరణ

పాట్నా, డిసెంబర్ 12:— కమ్యూనిస్టు చైనా సిద్ధాంతపరమైన దురాక్రమణను ఎదుర్కోడానికి ప్రధానంగా ఆగ్నేయ ఆసియాలో ''పటిష్ఠవంతమైన ప్రజాస్వామ్యం, సోషలిజం' సత్వరంగా నిర్మించబడాలని నిన్న ఇక్కడ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నొక్కివక్కాణించారు.

ప్రజాస్వామ్యం—సోషలిజంపై కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ నారాయణ్ ప్రసంగిస్తూ, చైనా జరిపిన దాడికంటె, సిద్ధాంత సంబంధమైన దురాక్రమణ మరింత ప్రమాదకరంగా రూపొందుతున్నదని, ఎంత త్వరలో ఈ ప్రమాదాన్ని గుర్తిస్తే అంతమంచిదని వక్కాణించారు.

దేశంలో సోషలిస్టు ఉద్యమానికి నవశక్తిని కలిగించి, అది మరింత శక్తివంతమై, జాతీయమై, ఆచరణయోగ్యమై వర్ధిల్లేటట్టు చూడాలని ఆయన సూచించారు. సోషలిజాన్ని—ప్రజాస్వామ్యాన్ని ఈనాడు అపార్థం చేసుకుంటున్నా రన్నారు.

ప్రభుత్వానికి, సమాజానికి మధ్య సంఘర్షణ పోయి, వ్యక్తికి గరిష్ఠ స్వేచ్ఛ చేకూరడమే, ప్రజాస్వామ్యం—సోషలిజంకు గీటురాయని చెప్పారు.

సోషలిస్టు విలువలను, సంస్కృతిని పునరుద్ధరించే ఉద్యమం అవసరమని శ్రీ నారాయణ్ చెప్పారు.

సోషలిస్టు సమాజస్థాపనకు దోహదంచేసే ఆర్థిక, సాంఘిక వ్యవస్థను సాధించడానికి సర్వోదయ, గ్రామదాన్ ఉద్యమాలు జయప్రదం కావడం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌కు ఆంధ్ర వైజ్ఞానికబృందం ప్రయాణం

హైదరాబాద్, డిసెంబరు 12:— అంతర్ రాష్ట్ర సాంస్కృతికశాల ఎక్స్ఛేంజి పథకం క్రింద 30 మంది సభ్యులతోకూడిన ఆంధ్రప్రదేశ్ వైజ్ఞానికదళం ఒకటి మొన్నరాత్రి ఇక్కడనుంచి కాన్పూరు బయలుదేరి వెళ్లింది.

ఈ బృందంలో జానపద నృత్యకళాకారులు, కూచిపూడి నాట్యకోవిదులు, బుర్రకథకులు వున్నారు.

ఈ బృందంవెంట రాష్ట్ర సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కమల్‌పెర్షద్ కమల్ కూడా వెళ్లారు.

శ్రీ కోరాడ, శ్రీ గోపాల్‌రాజ్ భట్‌లు నాయకత్వం వహిస్తున్నారు.

ఆస్ట్రేలియా-ఆఫ్రికా క్రికెట్ టెస్టు డ్రా

బ్రిస్బేన్, డిసెంబరు 12:— గత అయిదు రోజుల్నుంచి ఇచ్చట ఆస్ట్రేలియా—దక్షిణఆఫ్రికాల మధ్య జరిగిన మొదటిటెస్టు క్రికెట్ పోటీ సమం అయింది. ఆఖరురోజున, వర్షంవల్ల ఆట సాధ్యంకాలేదు.

స్కోర్లు: ఆస్ట్రేలియా: 435., 144 (ఒక వికెట్టుకు ముగింపు). ఆఫ్రికా: 346. (ఒక వికెట్టు నష్టానికి 13 పరుగులు).

రేపే మ్యాట్నీతో ప్రారంభం
నాజ్-గుంటూరు
2వ వారం
పూర్ణా
విశాఖపట్టణం

ప్యార్ కియా తో డర్నా క్యా
—విక్టరీ రిలీజ్.
SUVARNA

డాక్టర్ వృత్తి చేయండి!
ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతీ చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీ ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College (A.P.V.) Jullundur City.

అఖిల భారత ప్రభుత్వపు రిజిస్ట్రేషన్
ట్రేడ్ మార్కులు
డిజైన్లు, పేటెంట్లు, కాపీరైట్లు
సలహాలు ఉచితము
గవర్నమెంటు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుల ఏజెంటు
ఎల్.ఆర్.స్వామి
తేనాంపేట, మద్రాసు-18.

"SRMT"
ప్రొడక్ట్సు
లారీలకు, బస్సులకు
మన్నికకు పేరైనవి
మాన్యుఫాక్చరర్స్:
శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ.

దేశ రక్షణకు
ఇది ఎలా తోడ్పడుతుంది?

ఎక్కువగా పంటలు పండటానికి నవీన వ్యవసాయ పద్ధతులను అవలంబించండి — తద్వారా దేశానికి ఎక్కువ ఆహారం, పరిశ్రమలకు ముడిసరుకులు — అభివృద్ధికి కావలసినన్ని వనరులు, దేశ రక్షణకు కావలసిన సాధన సంపత్తి, సరఫరాలు లభిస్తాయి.

దేశ రక్షణకు
మీరు చేసేపని
అత్యంత ప్రధానమైనది

DA 63/396

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

ఉపదయం

ఆంధ్రప్రభ

802334 [redacted]

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 330 విజయవాడ 14-12-1963 శనివారం 6 పేజీలు 8 న. పై.

* * Regd. No. A-4

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగారి ప్రదేశంలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

కేన్సర్ నిదానంలో కొత్త పద్ధతి

ఓస్లో, డిసెంబర్ 13:— ప్రారంభ దశలోనే పుట్టకురుపు వ్యాధిని కనిపెట్టడానికి డాక్టర్ యాకోవ్ ఒటెర్ట్సెన్ అనే నార్వే వైద్య శాస్త్రవేత్త కొత్త పద్ధతులను కనుగొన్నారు. కొన్ని వ్యాధులు రక్తం లక్షణాలను మార్పు చేస్తాయి. కేన్సర్ వ్యాధివల్ల రక్తంలో కలిగే మార్పులను యీ శాస్త్రవేత్త తెలుసుకోగలిగారు.

కేన్సర్ రోగుల రక్తంలోని ప్లాస్మా ఒక నిర్ణీత ఉష్ణోగ్రతలో, కేన్సరు లేని నెత్తురులోని ప్లాస్మాకంటె త్వరగా గడ్డ కడుతుంది. థర్మల్ కోయాగ్యులేషన్ సూచిక సహాయంతో యీ వ్యత్యాసాన్ని సరిగా తెలుసుకోవచ్చును.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కుటుంబాల భద్రతకై కొత్త పెన్షన్ పథకం

జనవరినుంచి అమలులోనికి రాగలదని లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన

ప్రజలలో తక్కువ ఆదాయంగల వర్గాల రక్షణకు కూడా కొన్ని పథకాలు పరిశీలనలో వున్నట్టు వివరణ

ప్రభుత్వ నిర్ణయంపట్ల అన్ని రాజకీయ పార్టీల సభ్యుల హర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

కేంద్రప్రభుత్వోద్యోగుల కుటుంబాలసంరక్షణార్థం ప్రతిసంవత్సరం రు. 17.15 కోట్లు వ్యయంకాగల 'సాంఘిక భద్రతాపథకాన్ని' ఆర్థికమంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి నేడు లోకసభ సమావేశంలో ప్రకటించారు.

ఆయన ప్రకటించిన ఈ పథకం ఒక ఏడాదిపనిచేసిన తాత్కాలిక, శాశ్వతోద్యోగులందరికి వర్తిస్తుంది. 1964 జనవరి మొదటి తేదీనుంచి అమలులోనికి వస్తుంది.

కేంద్రప్రభుత్వోద్యోగుల భార్యలకు,మైనర్ పిల్లలకు ఎక్కువ భద్రతను చేకూర్చడానికై ప్రస్తుతమున్న పెన్షన్ పథకంలో ముఖ్యమైన మార్పులు తీసుకురాబడ్డాయి. ఇప్పుడువున్న పథకం ప్రకారం, ఉద్యోగి మరణానంతరం ఆయన భార్యకు పదేళ్లపాటు పెన్షన్ ఇవ్వబడుతున్నది. ఈ కొత్తపథకం ప్రకారం ఆమె తన జీవితకాలమంతా పెన్షన్‌పొందడానికి అర్హతకలిగివుంటుంది.

ప్రస్తుతపథకంప్రకారం ఉద్యోగి వితంతువు పెన్షన్ పుచ్చుకొనడానికి, ఉద్యోగి కనీసం 20 సంవత్సరాలు ఉద్యోగం చేసివుండాలి. ఇప్పుడు తలపెట్టిన కొత్తపథకంలోని మార్పులవల్ల, ఒక ఏడాదినుంచి మాత్రమే ఉద్యోగం చేస్తున్న తాత్కాలిక లేదా శాశ్వతోద్యోగుల భార్యలకు పెన్షన్ స్వీకరించడానికి అవకాశం కలుగుతుంది.

ఈ కొత్తపథకం, పెన్షన్ పథకంలో చేరిన లేదా చేరనున్న రైల్వేఉద్యోగులందరికీవర్తిస్తుంది.

ఉద్యోగుల వేతనాలలో హెచ్చుతగ్గులనుబట్టి కనీస పెన్షన్ రు. 25 లు, గరిష్ఠ పరిమితి రు. 150 లుగా నిర్ణయింపబడింది. ఉద్యోగి భార్య మరణించినట్లయితే, ఉద్యోగిపిల్లలకు అలవెన్సులు ఇవ్వడానికి, కొత్తపథకంలో వీలు కలిగింపబడింది.

ఆర్థికవ్యవస్థలో అవస్థపడుతున్న ప్రజలకు సాంఘిక భద్రతను చేకూర్చడానికై ప్రభుత్వం తగుచర్యలను గురించి ఆలోచిస్తున్నదని,మొదట తన ఉద్యోగులకు భద్రత చేకూర్చడంద్వారా ఈ చర్యలు ప్రారంభం కావాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని, ఆర్థికంగా దుర్బలంగా వున్న తరగతుల ప్రజలకు ఏవిధంగా సాంఘిక భద్రతను చేకూర్చవలెననే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి తెలియచేశారు.

సాలిక సంవత్సరాల కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పరిశీలించగా, ఈ మొత్తపథకానికి ప్రతిఏటా మొత్తం రు. 17.15 కోట్లు వ్యయం కాగలవని అంచనావేయబడినట్లు ఆయన వెల్లడించారు. ఈ మొత్తంలో పౌరశాఖల ఉద్యోగులకు రు. 12.15 కోట్లు, రక్షణశాఖ ఉద్యోగులకు రు. 5 కోట్లుఖర్చుకాగలవని ఆయన వివరించారు.

ఈ కొత్తపథకాన్ననుసరించి, ఉద్యోగి రిటైరు అయినప్పుడు, లేదా చనిపోయినప్పుడు యివ్వబడే గ్రాట్యుయిటీలో వ్యక్తిభాగాన్నిలవగా రెండునెలల ఆదాయాన్ని ఒదులుకోవలసి వుంటుందని శ్రీ కృష్ణమాచారి తెలియచేశారు.

రక్షణశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు,సర్వీస్ పెన్షన్‌కుమించి అదనంగా గ్రాట్యుయిటీ ఇవ్వడం లేదు కనుక, కొత్తపథకంవల్ల వారికి అంతగా ప్రయోజనం వుండదని, ఏమైనప్పటికీ కనీస పెన్షన్ రు. 25 లకు తక్కువగావున్నచోట్ల కనీసపెన్షన్‌కు ఆది హెచ్చింపబడగలదని ఆయన వివరించారు.

ఎక్కువ ప్రయోజనాలు కలగడానికివీలుగా ప్రస్తుత అసాధారణ పెన్షన్ పథకం పునస్సవరింపబడినదని, ఇట్టి పథకం అవసరమని రెండవ పే కమిషన్ భావించినదని, ఆ భావనకు ఇప్పుడు స్వరూపమివ్వడానికి అవకాశం కలగడం కొంత సంతృప్తికరంగా వున్నదని ఆయన వక్కాణించారు. ఆర్థికమంత్రి శ్రీకృష్ణమాచారికొత్త పథకాన్ని సభలో ప్రకటించినప్పుడు, ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఇది అత్యంతహర్షదాయకమైన నిర్ణయమని, అన్ని రాజకీయపార్టీలకు చెందిన సభ్యులు తమహర్షాన్ని ప్రకటించారు.

చిత్రజగత్తు!



'బ్రదర్! ఒకపూట కప్పు కాఫీ మానేస్తే...ఇరవై ఏళ్లలో తొమ్మిది వందల రూపాయలు మిగుల్తాయి!'

'అలా అయితే, ఓ పూట భోజనం మానేస్తే ఇరవై ఏళ్లలో మూడు వేలు మిగుల్తాయి! ఓపూట గుడ్డకట్టుకోపోతే మరో వెయి! మిగులుతుంది! రెండు పూటలా భోజనం మానేస్తే స్వర్గలోకం చూడొచ్చు!...'

వినియోగదార్ల సహకారసంఘాల విస్తరణ

జిల్లాలు, బ్లాకులప్రాంతాలలో స్థాపనకు తమకు అభ్యంతరం లేదని శాసనమండలిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 13:—

జిల్లాలలోనూ, బ్లాకులలోనూ వినియోగదారుల సహకార సంఘాలను స్థాపించడానికి ప్రభుత్వానికి ఏవిధమైన అభ్యంతరంలేదని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన మండలిలో ప్రకటించారు.

కాని ఇది దశలవారీగా ఇప్పుడువున్న నగరాలలోనూ,ఇతర ప్రాంతాలలోనూగలవినియోగదార్ల సహకారసంఘాలు పనిచేసే తీరునుపరిశీలించిన తరువాతవచ్చిన అనుభవాన్నిబట్టి, మార్కెటింగ్ ఫెడరేషన్ ఏర్పాటు తర్వాత ఈ విస్తరణ జరగాలని ఆయన అన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ మోషన్‌పై మాట్లాడుతూ ధరలు పెరిగిన మాట వాస్తవమేనని దానిని ఎవరూకాదనలేరని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎన్. జీ. వోలకు, ఉపాధ్యాయులకు 1958నుంచి అప్పుడప్పుడూ ప్రభుత్వం సహాయించేస్తున్న దన్నారు.

ఉపాధ్యాయులకు ఎన్. జీ. వోలకు, ఇతర తక్కువ జీతాలవారికి వెంటనే ప్రభుత్వం సహాయంచేయలేదనే విషయాన్ని శ్రీ వి. పి. రాఘవాచారి తన కాల్ అటెన్షన్ మోషన్‌లో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రభుత్వం ఈ విషయాన్నిపరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ప్రభుత్వం కొంత సహాయం చేసే ప్రతిపాదన కలదనీ వారికి కొంత సహాయం జరుగుతుందనీ అన్నారు. కాని ఎంత సహాయం చేసేదీ తాను ఇప్పుడు తెలియ జేయలేనని మంత్రి అన్నారు.

శ్రీ ఎస్. పి. ట. వి. కూర్మాచార్యులు ప్రతిపాదించిన మరొక కాల్ అటెన్షన్ మోషన్‌పై సమాధానంచెప్తూ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీకాకుళం జిల్లా సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల గ్రాంటులు బకాయిలు ఆడిట్ రిపోర్టు నివేదికలు అందిగానే చెల్లించబడ తాయన్నారు.

కయిరోకు చైనా ప్రధాని పయనం

పెకింగ్, డిసెంబరు13:—చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్ —లై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌సందర్శనకై నేడు కాన్మింగునుంచి విమానంలో బయలుదేరి వెళ్లారని న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది



గోవా ఎన్నికల ఫలితాలు

సిబ్బంది నిర్లక్ష్యమే రైలు ప్రమాదాలకు ప్రధాన కారణం

—కుంజ్రూ కమిటీ తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 13:—

రైల్వేప్రమాదాలలో ఎక్కువభాగం రైల్వేసిబ్బంది అలక్ష్యంవల్లనే సంభవిస్తున్నవని భారతప్రభుత్వం శ్రీ హెచ్. ఎన్. కుంజ్రూ అధ్యక్షతన నియమించిన కమిటీ తన నివేదికలో తెలియజేసింది.

రైల్వేఅధికారులు భావిస్తున్నట్లు ఈ ప్రమాదాలకు ట్రాఫిక్ పెరుగుదల ఏవిధంగా కూడా కారణంకాదని కమిటీ భావించింది.

క్రమశిక్షణ సన్నగిల్లడం ప్రమాద కారణాలలో ఒకటి కనుక, రైల్వేల రోజువారీ నిర్వహణ కార్యకలాపాలలో పార్లమెంటుసభ్యులు, ట్రేడ్‌యూనియన్ల నాయకులు, ఉన్నతాధికారులు జోక్యంపెట్టుకొనరాదని కమిటీ విజ్ఞప్తి చేసింది.

రైల్వేప్రమాదాల సంఖ్యను తగ్గించడానికిగాను రైల్వేభద్రతాసంఘం ఒకదాన్ని నెలకొల్పాలని,లక్నోలో దానికేంద్రకార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యాలని కమిటీ సిఫార్సు చేసింది.

ప్రస్తుతం పనిచేస్తున్న రైల్వే ఇన్‌స్పెక్టరేట్ కార్యాలయం సమర్థవంతంగా పనిచేయలేకపోవడమేగాక, రైల్వేఅధికారులతో సన్నిహిత సంబంధాలను ఎన్నడూ నిలబెట్టుకొనలేకపోయినదని కమిటీ భావించింది.

రైల్వేలలో భద్రతకు సంబంధించినవ్యవహారాలను చూడడానికి, పైన పేర్కొన్న భద్రతాసంఘంకార్యకలాపాలతో సంబంధాలుపెట్టుకొనడానికిరైల్వేబోర్డులో అదనంగా మరొక సభ్యుడిని, జాయింట్ డైరెక్టర్‌ని నియమించాలని కూడా కమిటీ సిఫారుచేసింది.

జోర్డాన్‌రాజు నాగార్జునసాగర్ సందర్శన

హైదరాబాద్, డిసెంబరు13:—మద్రాస్ నుంచి నిన్న హైదరాబాదుకు వచ్చిన జోర్డాన్ రాజు హుస్సేన్ నేటిఉదయం విమానంలో నాగార్జునసాగర్‌కు వెళ్లారు. ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌శాఖామంత్రి శ్రీ ఎ. సి.సుబ్బారెడ్డికూడా ఆయనతోవచ్చి,ప్రాజెక్టును చూపించారు.

30,000మంది పనివారు జోర్డాన్‌రాజుకు స్వాగత మిచ్చారు. ఆనకట్ట మీడి పార్వాన్ని, సొరంగాన్ని ఆయన దర్శించారు. 200అడుగుల ఎత్తుగవున్న ఈ ఆనకట్టను జోర్డాన్‌రాజు మెచ్చుకొన్నారు. ఇది పూర్తి అయినప్పుడు 400అడుగుల ఎత్తు వుంటుంది.

దీని నిర్మాణానికి 140కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది ఇప్పటికి 60 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఆనకట్ట నిర్మాణంలో మొదటి ఘట్టం ఏడు లేక ఎనిమిదేళ్లలో పూర్తి కాగలదనుకుంటున్నారు.

జోర్డాన్‌రాజు ఆయన పరివారం విమానంలో నేటి మధ్యాహ్నం12—30 గంటలకు తిరిగి వచ్చారు.

హిమత్ పర్వత శిఖరారోహణ

జపాన్ బృందం విజయం

ఖాట్మండూ, డిసెంబరు 13:— టిబెట్టు సరిహద్దుల ఆనుకొనివున్న పశ్చిమ నేపాల్‌లోని 23,079 అడుగుల ఎత్తుగల హైపిల్ హిమత్ పర్వత శిఖరాన్ని ప్రప్రథమంగా జపాన్ బృందం అధిరోహించింది. ఇంతవరకు ఎవరు అధిరోహించని ఈశిఖరాన్ని జపాన్ పర్వతశిఖరారోహకులు హారిబయాషెర్, ఏనమ్మురాలు అధిరోహించి నిన్న సాయంకాలం శిఖరంనుంచి తిరిగి వచ్చారు.

లోక్‌సభ సమావేశం ఒకరోజు పొడుగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— లోక్‌సభ శీతాకాలపు సమావేశం ఒక రోజు పొడిగింపబడుతుందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు అన్నారు.

ఇంకా మిగిలిన వ్యవహారాలను పరిశీలించడానికి లోక్‌సభ డిసెంబరు 21 తేదీనకూడాసమావేశమవుతుందనీ, వచ్చే వారంలో దేశంలోఅవినీతి నిర్మూలనకు తీసుకొన్న చర్యలనుగురించి చర్చ జరగ గలదనీ ఆయన అన్నారు.

ఈ చర్చను శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రారంభిస్తారట.

చైనాకు తటస్థరాజ్యాల ప్రతిపత్తి లేదు

యుగోస్లావియా స్పష్టీకరణ

బెల్‌గ్రేడ్, డిసెంబరు 13:— తటస్థరాజ్యాల సమావేశంలో పాల్గొనే అవకాశం చైనాకు లేదని, యుగోస్లావియా ప్రభుత్వం నిన్న స్పష్టపరిచింది.

ఆఫ్రికా దేశాలలో చైనా ప్రధాని చౌఎన్‌లై పర్యటించనున్న సందర్భంలో యుగోస్లావియా ప్రభుత్వం ఇంత స్పష్టంగా ప్రకటించడం గమనించతగినదని అభిజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే తటస్థ రాజ్యాల సమావేశంలో చైనా పాల్గొనవలెననే ప్రతిపాదన ఇంతవరకు రాలేదని, శాంతియుత సహజీవన పద్ధతిని, తాటస్థ్య మనే అభిప్రాయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న చైనా తటస్థ రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి తనకు అర్హత కలదని ఎలా చెప్పుకొనగలుగుతున్నదో ఊహాతీతమని యుగోస్లావియా విదేశాంగ ప్రతినిధి ప్రకటించారు.

తటస్థ రాజ్యాల సమావేశ సన్నాహాలను గురించి,యుగోస్లావియా ప్రెసిడెంటు మార్షల్ టిటో, ఐక్య అరబ్ రిపబ్లిక్‌తోసహా అనేక మిత్రరాజ్యాలకు సంక్షిప్తంగా తన సూచనలను అందచేశారని ఆయన వక్కాణించారు.

కన్‌టెన్‌జెన్సీనిధి సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 13:— ఆంధ్రప్రదేశ్ అత్యవసర ఖర్చులనిధి సవరణబిల్లును చర్చలేకుండా నేడు శాసనసభ ఆమోదించింది.

రాష్ట్రంలో ఉపఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

నిర్ణయించేముందు పరిస్థితి పరిశీలనకు ముగ్గురుసభ్యుల నియామకం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబరు 13:—

కృష్ణాజిల్లాలో కంకిపాడు, మహబూబ్‌నగర్‌జిల్లాలో కల్వకుర్తి, చిత్తూరుజిల్లాలో వాయల్పాడు నియోజకవర్గాలనుండి జరిగే ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎవరిని నియమించడం సమంజసమో పరిశీలించడానికై ముగురు పరిశీలకులను నియమించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ప్రకటించారు

కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్ శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజును కంకిపాడుకు, కల్వకుర్తికి శ్రీ వేదులవారాణసేశ్వరరావును,వాయల్పాడుకు శ్రీఆది కేశవులునాయుడిని పరిశీలకులుగా నియమించారు.

కంకిపాడులో శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మృతి సందర్భంగాఉపఎన్నిక అవసరమైనది. వాయల్పాడులో శ్రీ అమరనాథరెడ్డి ఎన్నిక చెల్లనేరదని తీర్పు చెప్పినందువల్ల ఎన్నిక జరుగనున్నది. ఇదేవిధంగా కల్వకుర్తిలో శ్రీ ఎల్. వెంకటరెడ్డి ఎన్నిక చెల్లనేరదని తీర్పు యిచ్చినందువల్ల ఎన్నిక జరుగుతున్నది. ఫిబ్రవరిలో మూడునియోజకవర్గాలలోను ఉపఎన్నికలను నిర్వహిస్తారు.

ఈ మూడు నియోజకవర్గాలలోను పరిస్థితిని పరిశీలించి కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయాలను పరిశీలకులు తెలుసుకోగలరని ఆ తరువాత పరిశీలకుల నివేదికనుపరిశీలించడానికై ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశం కాగలదని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 12:— ఏడెన్ ప్రాంతంలో మిత్రరాజ్యసమితి పర్యవేక్షణక్రింద ఎన్నికలు జరుగవలెనని ఐక్యరాజ్య సమితి తీర్మానించింది.

ఉపాధ్యాయ నియోజకవర్గాల రద్దు సమస్య

రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాల ఆధారంగా తుది నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:—రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను పరిశీలించిన పిమ్మట, ఎన్నికల కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారం ఉపాధ్యాయ నియోజక వర్గాల రద్దు సమస్యపై నిర్ణయం తీసుకోబడగలదని నేడిక్కడ లోక

[మిగతా 3 వ పేజీలో]

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీటి స్థిరీకరణ ప్రతిపాదనలు

రూపొందించే విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు శాశ్వత పద్ధతిని నీటిసరఫరా (లోకలైజేషన్) ప్రతిపాదనలను రూపొందించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడిక్కడ శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి, ఇరిగేషన్ మంత్రి తరఫున వ్యవసాయ మంత్రి సమాధాన మిచ్చారు.

గత కొద్ది ఫసలీలుగా కృష్ణా డెల్టాలో రెండవ పంటను పండించడానికి అలవాటుపడ్డారని, నదీజలాలపై ఆధారపడి దాదాపు ఒకటిన్నర లక్షల ఎకరాల వరకూ ఇందుకు వినియోగిస్తున్నారని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

రెండవ పంటకు నీటిసరఫరా విషయం అవసరమైన వివరాలను స్థానికాధికారులు సేకరిస్తున్నారని, త్వరలో ప్రతిపాదనలు తయారవుతాయని అన్నారు.

వరదల ఫలితంగా ఈ ఏడాది ఎక్కువ ప్రాంతాలలో మొదటి పంట నష్టపడడంవల్ల, కృష్ణా డెల్టా ప్రాంతంలో రెండవ పంటకు

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ వలభజోస్యుల సుబ్బరాయ స్మారక నిధి

గుంటూరు - హిందూ కళాశాల ఆవరణలో

15-12-63 ఆదివారం సాయంత్రం 7 గం. లకు

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ శాఖ మంత్రి

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించెదరు.

ప్రఖ్యాత సినీనటులు కుమారి జమున, కె. జగ్గయ్యగార్ల ఆధ్వర్యమున

ఆంధ్రదేశములో ప్రప్రథమముగ ప్రఖ్యాత సినీ నాట్యతార,

నర్తనశాల, పునర్జన్మలలో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన

కుమారి యల్. విజయలక్ష్మి అండ్ పార్టీచే

బ్రహ్మాండమైన నృత్య ప్రదర్శనము

రేట్లు: రు. 10/—, రు. 5/— ప్యాటరనులు కలవు.

స్త్రీలకు ప్రత్యేక స్థలము కలదు.

టిక్కెట్లు దొరుకు స్థలము: 1. మారుతీ బుక్‌డిపో, గుంటూరు. ఫోన్ నెం 566. 2. దుర్గా భవన్, విజయవాడ (బస్‌స్టాండుఎదురుగా), ఫోన్ నెం 6. 3. ది ఓరియంట్ పబ్లిషింగ్ కంపెనీ, తెనాలి. ఫోన్ నెం. 28. 4. ఉడిపి వసంతవిహార్, గుంటూరు—2, బ్రాడీపేట. 5. నవోదయ పబ్లిషర్సు, విజయవాడ—2.

పొగాకు రైతులకు హెచ్చరిక

1. పేనుబంక తెగులును అరికట్టుటకు పొడుము రూపములోనున్న క్రిమిసంహారక మందులను వాడుటకంటె, ద్రవరూపములోనున్న మందులనే వాడుట మంచిది.
2. పొడుము రూపములోనున్న మందులనువాడిన ఆకు రంగును చెరుపును. అట్టి పొగాకుతో తయారుకాబడిన సిగరెటు ఆరోగ్యమునకు హానికరము. సిగరెటు ఉత్పత్తిదారులు అట్టి సరుకును కొనరు, రైతులు నష్టపడుదురు.
3. విరుపునకు 15 రోజులు ముందుగనే ద్రవరూపములోనున్న క్రిమిసంహారక మందులను మితముగా వాడవలయును. ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును. మందులను పాళ కలుపుటలో మందుల కంపెనీలవారి సలహాలను తప్పక పాటించవలయును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి,
దీ ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

మీకు తెలుసునా?

యుద్ధ రంగములో ఒక్క జవానుకి సరిపడే సామగ్రిని
ఉత్పత్తి చేయడానికి గృహ రంగములో
50 నుండి 100 మంది వరకూ పనిచేయవలసి వుంటుంది
పటిష్టమైన రక్షణ శక్తికి స్థిరనిశ్చయముతో పనిచేయండి

DA 48/F 10

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

వేలము ఆకట్టు శ్యూరిటీ లేకుండా వేతనరి వారుదా లతో నిర్ణయగినట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54.

రేడియో

ట్రాన్సిస్టర్ రు. 68/- లకే

ఆల్ప ట్రాన్సిస్టర్లు గ్యారంటీగా జపాన్‌లో తయారు చెయ్యబడినవి. మీరు కోర్కెమీద సరుమా సంగీతం వినండి. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. ఉచితమైన క్యాటలాగుకు ఇంగ్లీషుతో వ్రాయండి: బాక్సు నం. 289, అంధ్రప్రభ, మద్రాసు-2.

వైద్య విషయములు

ఉబ్బసం మందు

ఉబ్బసం దీర్ఘకాల కొంత మూలికా 30-12-63, పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తినవలెను ఉబ్బసం, రోగాలు ప్రకటించిన దుమ్ము, పూర్తికాలమిటువంటి విధానాన్ని సహకారి చూయుము, రోజులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

పబ్లిక్ నోటీసు

శ్రీ కొకులంలోని డి.వి. రామారావు, బ్రాహ్మణ కులం, వయస్సు 28 సం. ఇచ్చినపవర్ రద్దు చేయబడింది. ఆయనకెవరూ ఏజంటుకాదు. ఆయన పేరున తప్పుడు అర్జులు పోరాములు ఇప్పుడేమి పాకట్లుకు అర్జన్లు ఇచ్చేసి, అట్టివన్ని వసూలు చేసినా ప్రజలను మోసం చేసినట్లు తెలియవచ్చింది. అందువల్ల, పై ఏజంటుకు ఎవరూ అప్పులు యివ్వవద్దు, వాటికి మేము బాధ్యులముకాము.

కే. కే. ఎం. శెట్టి, భీమవరం.

ప్రకటనలు

హెక్స్ ఇండస్ట్రీస్

పి. బా. నెం. 7007, బొంబాయి--28.

హెక్స్: తెల్ల వెంట్రుకలను నలుపుచేయు శ్రేష్ఠమైన సువాసనగల హెయిర్ ఆయిలు. స్థానిక ప్రతినిధులు కావలెను. ఆంధ్రాకు సోల్ ఏజంటు: రమణారావు, భీమవరం, (ప. గో. జిల్లా.)

తెనుగుడు పోటీలు

నన్నయుకన్న మెమోరియల్, అత్తిలి. -64 సందర్భంలో తెనుగుడు ... -63 లోగా దరఖాస్తులు కోరుచున్నారు. పేరుతగిన బహుమ ఇవ్వబడును. భోజనము ఉచితము: అల్లంపల్లి చంద్రరావు, ఆర్గనైజర్, ప.గో.జి.

టెండరు ప్రకటన

కోసూరు పంచాయతీ

కృష్ణాజిల్లా దివి తాలూకా కోసూరు గ్రామ పంచాయతీ పరిధిలో తూముపన్ను వసూలు చేయుటకు ది 23-12-63 మధ్యాహ్నం 2 గం. ల లోగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదేదిన గం 2-15ని కు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు యందు తెలుసుకోవచ్చును.

ఎస్టిమేట్లు మొత్తం రు 9,600-00 | టెండరుడిపాజిట్టు రు 480-00

T. RAMACHANDRARAO,
Executive Officer,
Kosur Panchayat.

వేలం అమ్మకం

విక్టోరియా IV-B ప్రొజెక్టర్లు, ఆంప్లిఫయర్లు, రెక్టిఫయర్లతో సహా, అనగా డబుల్ ఎక్విప్‌మెంట్ కాపిన్‌సెట్టు మంచి కండిషన్‌తో ఉన్నది. 20-12-1963 సా. 4 గంటలకు ప్రొద్దుటూరులో రౌనక్ టాకీస్ ఆవరణవద్ద వేలం వేయబడును. అత్యధిక మొత్తము పాటపెట్టిన వారి పాట కొట్టివేయబడిన పిమ్మట పాట మొత్తమును వెంటనే చెల్లించవలెను. పాటపెట్టు ప్రతివారును వేలమునకు ముందు రు. 200-- లు ధరావతు చేయవలెను.

(సం) హాజీ కె. సయ్యద్ ఖాదర్, ప్రొప్రయిటరు: రౌనక్ టాకీస్, ప్రొద్దుటూరు.

నోటీసు

గుంటూరు ప్రి. సబ్ కోర్టులో ఓ. ఎస్. 54/63

గుంటుపల్లి రామారావు -- వాది.
సేకరిపోల కోటయ్య -- ప్రతివాది.

(ప్రతివాదికి తెలియజేయుటకు తెలిపినది నోటీసు)

పై నెంబరు వాదికి ప్రతివాదివల్ల రావలసిన పూర్తిగా కిమ్మతు రు 42,000-- లు రాబట్టు నిమిత్తము దాఖలు చేసిన ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనుటలేదు. పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి నోటీసులు నిమిత్తం ది. 17-12-63 తేదీకి వాయిదా వేయబడినది. గనుక పదకొండుగంటలకు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల ప్రతివాది పరోక్షముందు విచారించి తీర్మానించబడును.

ఉలాపాల పురుషోత్తముశాస్త్రి, వాది అడ్వకేటు, గుంటూరు.

శ్రీ శోభకృతనామసంవత్సర
కార్తీక బహుళ చతుర్దశి
1963 డిసెంబరు 14, శనివారం
బహుళ చతుర్దశి తె. 4-29 వరకు
అనూరాధ తె. 4-29 వరకు
వర్జ్యం ఉ. 7-13 వరకు

భక్తుని అభీష్టం

''నిన్ను నేను భగవంతుడా' నేను ఒక్కటే కోరుకొన్నా. అయినా, ఆయననుండి వేరుపడి, ఆయన సేవానందకరణిలో ఓలలాడడమే నా అభీష్టం''--అని వాటుకుంటాడు పరమ భక్తుడు. --శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 14, శనివారం

చైనా, పాకిస్తానుల కుయుక్తులు

బాండుంగ్ మహాసభ పద్ధతిలో ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల సమావేశం జరపడమా, బెల్‌గ్రేడ్ మహాసభపద్ధతిలో అలీనరాజ్యాల సమావేశం జరపడమా, అనే సమస్య ఇప్పుడు రాజకీయ తంత్రాలలో పడి నలుగుతూ వున్నది. ఇండోనీషియా సూచించిన మొదటి సమావేశం జరపడానికి చైనా, పాకిస్తానులు ఉత్సాహం చూపగా, సింహళం, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కులు ప్రతిపాదించిన రెండవ సమావేశంపట్ల భారతదేశం అసక్తి వ్యక్తం చేసింది. తుదకు ఏది జరుగుతుందో, లేక ఏదీ జరగకుండానే పోతుందో, అప్పుడే అంచనా వేసిచెప్పడానికి వీలులేదు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో పంచశీలములకు పురస్కారం కల్పించినది బాండుంగ్ మహాసభే. కాని, అందు పాల్గొన్న చైనా ఆ పంచశీలాలనే ఉల్లంఘించి భారతదేశంపై దురాక్రమణ జరిపింది. చైనావలెనే ఆ సభలో పాల్గొన్న కొలంబో సభ రాజ్యాలు చేసిన రాజీ ప్రతిపాదనలను సైతం త్రోసిపుచ్చి, తన ఇచ్ఛానుసారమే తగాదా పరిష్కారం కావలెనని మొరాయించి కూర్చున్నది. ఈ పరిస్థితిలో రెండవ ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల మహాసభ చైనా దుష్ప్రచారానికి తక్క ఇంకెందుకూ ఉపయోగపడదనేది నిశ్చయమే.

ఆఫ్రికాలో క్రొత్తగా స్వతంత్రమైన రాజ్యాలనేకం ఉన్నాయి. పాశ్చాత్య సామ్రాజ్యతత్వంవల్ల వాటికి సహజంగా విరోధమున్నది. ఆసియా సోషలిజంపట్ల అభిమానంకూడా ఉన్నది. వీటిని పురస్కరించుకొని తానే ఈ రెండింటికి నాయకత్వం వహిస్తున్నట్లు చైనా మాయప్రచారం చెయ్యడానికి ఎంతైనా అవకాశమున్నది. చైనా-భారత సరిహద్దు తగాదాలో పాశ్చాత్యరాజ్యాలు భారతదేశానికి సైనికసహాయం అందించాయిగనుక, భారతదేశం పైకి ఎంత అలీనరాజ్యమని చెప్పుకొంటున్నా పాశ్చాత్యరాజ్య కూటంలోనిదే అని ఆ దేశాలకు నచ్చచెప్పడానికి ప్రయత్నించడం తథ్యం.

ఏ పరిస్థితులలో భారతదేశం పాశ్చాత్యరాజ్యాల సైనిక సహాయం స్వీకరించవలసివచ్చిందో, అయినప్పటికీ భారతదేశం తన అలీన విధానాన్ని ఎంత నిష్ఠగా కాపాడుకుంటూ వచ్చిందో ఇది జాగ్రత్తగా పరిశీలించేవారికి బోధపడేదే. భారతదేశంపై అక్రమంగా తాను దురాక్రమణ చేసిన విషయం తప్పించుకొని రాజీ సంప్రతింపులకు తాను సిద్ధంగానే ఉన్నాననీ, భారతదేశమే లేనిపోని షరతులు విధించి సంప్రతింపులకు రాకుండా వున్నదనీ చైనా చేసే ప్రచారంలోవున్న మోసాన్ని గ్రహించడం కూడా స్థూల దృష్టికి కష్టమే. మధ్యవర్తులుగా వచ్చిన కొలంబో సభ రాజ్యాల ప్రతిపాదనలను చైనా పూర్తిగా అమోదించాలని భారతదేశం పట్టుపట్టడం, లేనిపోని షరతులు విధించడం ఎట్లావుతుందో అర్థం కాదు.

చైనా దుర్నీతికి కొలంబో రాజ్యాలుకూడా విసిగిపోయాయి. అందుచేతనే, అందు ప్రధానమైన సింహళం, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కులు బాండుంగ్ సమావేశంవంటి దానివలన ప్రయోజనంలేదని గ్రహించి, బెల్‌గ్రేడ్ సమావేశం పక్కిలో అలీన రాజ్యాల సమావేశం జరిపించడానికి పూనుకున్నాయి. ప్రపంచంలోని ఉద్రిక్తతలను తగ్గించి శాంతి వాతావరణాన్ని పెంపొందించడానికి ఇట్టి సమావేశం ఎంతైనా అవసరం. మన నెహ్రూ ప్రధాని చెప్పినట్లు, ప్రెసిడెంటు కెన్నెడీ దారుణంగా హత్య చేయబడిన ప్రస్తుత పరిస్థితిలో ఇటువంటి సమావేశావశ్యకత మరింత హెచ్చింది. కాని, తాను కున్న ఆఫ్రో ఏషియన్ రాజ్యాల సభ కోసం ఈ అలీన రాజ్యాల సభ ఎక్కడ సమావేశమై పోతుందోనని చైనా పడుతున్న ఆందోళన ఇంతా అంతా కాదు.

దీనికి కారణం సుస్పష్టమే. అలీనరాజ్యాల సభలో కమ్యూనిస్టుకూటంకు చెందిన చైనాకు స్థానం లేదు. అంతే, పాశ్చాత్యకూటంలోని పాకిస్తాన్‌కుకూడా తావు లేదు. అందుచేత ఈ సభ జరగకుండా చెయ్యడానికి అటు చైనా, ఇటు పాకిస్తాన్‌కూడా అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నాయి. పాకిస్తాను చైనా ఈ విషయంలో తనచేతి కీలుబొమ్మగా ఉపయోగించుకుంటూ వున్నది. భారతదేశంపై క్రోధంకొద్దీ పాకిస్తాన్ ఈ పిదపాత్ర వహించడానికి ఎంతమాత్రం సంకోచించడంలేదు.

ఒకవేళ ఏవిధంగానైనా ఈ అలీన రాజ్యసభ జరగక తప్పదేమోనన్న అనుమానంకొద్దీ చైనా ఇప్పుడు ఒక క్రొత్తవాదం లేవదీసింది-రష్యాతో తనకిప్పుడు సఖ్యతలేకపోయినా తానుకూడా అలీనరాజ్యాలలోకే చేరుతుందని: రష్యా, చైనాల మధ్య ఎట్టి తర్జన భర్జనలు జరుగుతూ వున్నా, ఇప్పటికీ చైనాకు పాశ్చాత్య కూటానికి వ్యతిరేకంగా రష్యా రక్షణ ఉన్నదనే సంగతి మరచిపోరాదు. రష్యన్ సైనికకూటంలో చేరిన కమ్యూనిస్టు బలంచేతనే కదా చైనా ప్రక్కరాజ్యాలపై ఇలా దురాక్రమణలు జరుపుతూవున్నది: తమ మూర్ఖాన్నిబట్టి ప్రయోజనాలను ఒకప్రక్క ఉండబోయు కుంటూ దౌర్జన్య ప్రవృత్తితో చెలరేగే రాజ్యం అలీనరాజ్యం ఎలా అవుతుంది?

పాకిస్తాన్ కూడా ఇదేరీతిగా పాశ్చాత్య సైనికకూటంలో చేరిన బలంచేత దౌర్జన్య విధానాలను అవలంబిస్తూ, చైనాతో తనకు పొత్తుకలిసిన కారణాన తాను కూడా చైనాతోపాటు అలీన రాజ్యమేనని వాదిస్తే ఆశ్చర్యపడవలసినపనిలేదు. రాజతంత్రపు కుయుక్తుల విజృంభణలో ఇట్టి వింతలు ఎన్నయినా పుట్టవచ్చు.

ఏతావతా ఈ అలీనరాజ్యసభ జరగకుండా చేసి, తాను కోరిన ఆఫ్రో ఏషియన్‌సభ జరిగేటట్లు చేయడానికే చైనా నానా తంటాలూ పడుతున్నది. చైనా ప్రధాని చౌ ఎన్-లై సంకల్పించిన విదేశయాత్రకు ముఖ్యలక్ష్యం ఇదే. నమ్మినబంటుగా పాకిస్తాన్ కూడా ఇందుకు చైనాకు చేదోడు వాదోడు అవుతున్నది. భారతదేశం ఈ సందర్భంలో చాల అప్రమత్తంగా ఉండి సకల ప్రపంచానికీ సత్యాన్ని ఎరుకపరచడంలో విశేషశ్రద్ధ వహించడం అత్యంతావశ్యకం.

బెల్లం ఎగుమతి

కాకినాడ, డిసెంబర్ 13:-- మధ్యప్రదేశ్‌కు 300 టన్నులు, పశ్చిమ బెంగాల్‌కు 450 టన్నులు, ఒరిస్సాకు 550 టన్నులు బెల్లం ఎగుమతికి పర్మిట్లు యివ్వడానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కు అధికారమివ్వబడింది.

ఉత్పత్తి సాధనలో ప్రైవేటు రంగం బాధ్యత

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ తర్లోక్‌సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 13:--

ప్రైవేటురంగానికిచెందిన పెక్కు యూనిట్లు, తమకు అప్పగించబడిన ప్రధానబాధ్యతలను నిర్వర్తించడంలో వైఫల్యమొందినవని ప్లానింగ్‌కమిషన్‌సభ్యుడు శ్రీ తర్లోక్‌సింగ్ నిన్న యిచ్చిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

గత రెండు మూడేండ్లుగా, ప్రైవేటు రంగంలో ఆర్థికశక్తి కనిపించడంవల్ల, ఇంతవరకు ప్రైవేటు రంగంలో వున్న శాఖలకు అప్పగించిన బృహత్తర బాధ్యతలను స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధపడవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధనకు ప్రైవేటురంగం ఒక ఉపకరణంగా భావింపబడినదని, అందువల్ల కొన్ని బాధ్యతలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించేటప్పుడు ప్రభుత్వం వాటిని గురించి జాగ్రత్తగా ముందే ఆలోచించాలని, ఆ బాధ్యతలను ఎంతవరకు నెరవేర్చగలవనే అంశాన్ని గురించి ప్రైవేటు కంపెనీలుకూడా ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.

ఆర్థికాభివృద్ధికి అత్యవసరమైన రంగాలలో ప్రస్తుత ప్లానింగ్ పద్ధతి, ప్రైవేటు పరిశ్రమకు అవ్యవస్థ ఏర్పడివున్నదని ఆయన అన్నారు. ప్రైవేటు పరిశ్రమలు తమ కర్తవ్యాలను నెరవేర్చకపోవడంవల్ల వెంటనే కావలసిన ఉత్పత్తులకు కొరతఏర్పడి, కాక అల్లాయ్, ఉక్కు కరాలు, స్టెయిన్‌లెస్‌స్టీల్, స్టీల్ కాస్టింగ్, యంత్ర పరికరాలు, రసాయనిక ఎరువులు, సిమెంటు, కాగితం, న్యూస్‌ప్రింటు కొన్ని రసాయనిక ద్రవ్యాలు మున్నగు ప్రధాన పరిశ్రమల ఉత్పత్తికూడా మందగించినదని, దీనివల్ల కొరత కలిగిందని తెలియజేశారు.

కృష్ణా డెల్టా
(1 వ పేజీ తరువాయి)

నీరు కావాలంటూ రైతులు తహతహ లాడుతున్నారని శ్రీ విశ్వేశ్వరరావు చెప్పారు. ఈ విషయంలో విజయవాడలో, ఇరిగేషన్ మంత్రికి దాదాపు చెయ్యబడింది రైతుల విన్నపంతు కున్నారన్నారు. నీటిసరఫరా స్థిరీకరణ ప్రతిపాదనలను రూపొందించడం, 'వంతు' పద్ధతిన నీటిని సరఫరా చేయడం మంచిదని సూచించారు. పంటకాల్వలను కూడా ఆడపా దడపా మరమ్మతు చేయాలన్నారు.

తాండవనదికి గండి ప్రసక్తి

తాండవ నదికి సత్యవరం గ్రామంవద్ద సమీపాన గండి విషయమై శ్రీ ఎమ్. పిచ్చయ్య, ఇతరుల కాల్ అటెన్షన్ తీర్మానానికి, ఇరిగేషన్ మంత్రి తరఫున ముఖ్యమంత్రి శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ, ఆగండిని మూసివేసే ప్రతిపాదనలను విశాఖ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ దర్యాప్తు చేస్తున్నారనీ, ఆ ప్రతిపాదనలు అందగానే అవసరమైన చర్య తీసుకుంటారని చెప్పారు. తాండవ పథకం తృతీయ ప్రణాళిక కార్యక్రమంలో చేర్చబడలేదనీ, ఆ ప్రతిపాదన పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వడానికి వీలుపడదన్నారు.

శ్రీ వి. కామేశ్వరరావు (కాం) కాల్ అటెన్షన్ తీర్మానానికి, ముఖ్యమంత్రి తరఫున మంత్రి శ్రీ లాలాపతరాయిరెడ్డి సమాధానమిచ్చారు.

నల్గొండ తాలూకా నాస్తపుర్లైన శ్రీ శ్రీనివాసరావుపై ఇతర కాంగ్రెసు వారిపై డిసెంబర్‌లో దాడిజరిగినదని, శ్రీ శ్రీనివాసరావు గాయపడ్డారని, తెల్పు విరిగినదని, ఆసుపత్రిలో చేర్పారని, మిగతావారికి స్వల్ప గాయాలు తగిలినవని మంత్రి చెప్పారు. సమాచారం అందగానే దర్యాప్తుకై పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వు చేశారని, దర్యాప్తు జరిగినదని, ఆ సంఘటన వార్త ప్రచురితమైనదని తెలియజేశారు.

శాంతిభద్రతల నిర్వహణకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని మంత్రి చెప్పారు. నలుగురి అయిదుమందిపై కేసు పెట్టారని, జైలులో ఇంతవరకు ముగ్గురిపైనుందిని అరెస్టుచేశారని, అటువంటి సంఘటనలు జరుగకుండా నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకున్నదన్నారు.

శ్రీ శ్రీనివాసరావు అక్కడి సమితిలో కాంగ్రెసుపార్టీ నాయకుడని శ్రీ వాసుదేవరావు చెప్పారు. దౌర్జన్య పద్ధతులలో విశ్వాసంగల కమ్యూనిస్టుపార్టీ సభ్యులే, అశాంతి స్థితికి బాధ్యులనీ, దీనిని నివారించడానికి గట్టి చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.

ముషీరాబాద్‌లోని వజీర్ సుల్తాన్ పొగాకు కార్మికుల యూనియన్ ఆఫీసు భవనంలో సంభవించిన ప్రేలుడు విషయం శ్రీ టి. అంజయ్య (కాం.) ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

ఆ సంఘటన విచ్ఛిన్నకర చర్యగా అప్పుడు అనుమానించబడినదని, భవనానికి కలిగిన నష్టం కాక దాదాపు పదివేల రూపాయలు నష్టపడినదని ముఖ్యమంత్రి తరఫున శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఎక్స్‌ప్లోజివ్స్ ఇన్‌స్పెక్టర్ నివేదికలో ప్రేలుడు పదార్థాలు ఏమీ లేవని పేర్కొన్నారని, ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించినదని అభిప్రాయపడ్డారని మంత్రి చెప్పారు.

రైలుపట్టాలపై శవం

రాజేశ్వర్లిగూడెం, డిసెంబర్ 13:--గోవిందరావు (30) అనే ఆసామీశవం కరకట్ట ప్రాంతంలో రైలు పట్టాలపై పడివుండగా శుక్రవారంపుదయం కరకట్ట స్టేషనుగూడ్సుబండి డ్రైవరు చూసి బయటపడవేసి రిపోర్టు చేశారు.

వెంటనే ఇన్‌స్పెక్టరు శ్రీ శివరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. నజరుద్దీను డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు (కొవ్వూరు) రత్నం నాయుడు దర్యాప్తు చేస్తున్నారు. గోవిందరావు పెంటపాడు గ్రామస్థుడు.

ఇండియాపై పాకిస్తాన్ దాడి జరపడం అసాధ్యం

సరిహద్దు కాల్పులు అలవాటుగా పరిణమించినవని లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:-- సరిహద్దుల్లో ఉద్రిక్తతను రెచ్చగొట్టడం పాకిస్తానుకు ఒక అలవాటుగా పరిణమించిందనీ, ఈ పాత అలవాటును పునరుద్ధరించుకొనే అస్సాం సరిహద్దులో మళ్ళీ కాల్పులు సాగించడానికి పాకిస్తాన్ ఒడిగట్టిందని తాను భావిస్తున్నాననీ ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో ప్రకటించారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెపుతూ సరిహద్దుల్లో ఇటువంటి కవ్వింపుచర్యలు సాగించడంద్వారా ఇండియాపై దండయాత్ర సాగించడం పాకిస్తాన్‌కు ఏవిధంగా కూడా సాధ్యం కాదని తాను భావిస్తున్నానని శ్రీ నెహ్రూ వివరించారు.

''పాకిస్తాన్ దేనికి ఒడిగట్టవచ్చునో, దేనికి ఒడిగట్టకపోవచ్చునో నేను చెప్పలేను. కాని ఒక విషయంమాత్రం సుస్పష్టం. లోబాచెర్రా ప్రాంతంలో, లేక లాతిటిల్లా ప్రాంతంలో పాకిస్తాన్ ప్రస్తుతం సాగిస్తున్న ఈ కాల్పులు ముందుముందు పెద్ద దండయాత్రకు నాంది అనివార్యంగా నేనుభావించడంలేదు'' అని అన్నారు శ్రీ నెహ్రూ.

లాతిటిల్లా--డుమాబారీ ప్రాంతంలో పాకిస్తాన్ సాగిస్తున్న కాల్పులను గురించి శ్రీ ఎస్. ఎన్. బెనర్జీ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెపుతూ పాక్ ప్రభుత్వానికి ఈ విషయంపై అప్పుడే ఆక్షేపణలు తెలుపబడినవని శ్రీ నెహ్రూ అన్నారు.

జనరల్ కమాండింగ్ ఆఫీసర్ల స్థాయిలో సమావేశానికి భారత ప్రభుత్వం చేసిన సూచనను పాక్ ప్రభుత్వం తిరస్కరించిన తదుపరి, సరిహద్దుల్లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి మరింత విషమించకుండా అదుపులో పెట్టడంకోసం ఉన్నతస్థాయి సమావేశం జరగాలని కోరుతూ ఇండియా ప్రధాన సైనికాధికారి పాకిస్తాన్ సైనికాధికారికి ఒక సూచన చేశారని, పాక్ ప్రభుత్వంనుంచి దానికి ఇంకా సమాధానం రాలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళాలవారు లాతిటిల్లా ప్రాంతంలో మరిగిరివాడు కాల్పులు జరిపారని, తర్వాత డుమాబారీ ప్రాంతానికి కాల్పులు విస్తరింపజేశారని శ్రీ నెహ్రూ సభవారికి తెలియజేశారు. అత్మరక్షణార్థం భారత సరిహద్దు రక్షకదళాలు ఎదురుకాల్పులు జరిపారు. నిన్న అర్ధరాత్రి దాకా సమాచారం అందేవరకు అప్పుడప్పుడు చెదురుమదురుగా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి.

భారతదేశానికిచెందిన ఒక కానిస్టేబుల్ గాయపడ్డాడు. అతని కాలికి గాయంతగిలింది. పోలీసులకిక్ సహాయం నిర్వహించారు. కచార్ డిప్యూటీ కమిషనర్ ఆ ప్రాంతానికి చెందిన సైనిక కమాండర్ సంప్రదింపులు జరుగుతున్న ప్రాంతానికి తరలివెళ్లారు.

సభ్యులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతూ భారతదేశం ఎల్లప్పుడూ శాంతి విధానాన్నేఅనుసరిస్తున్నదని,అయితే తనకుబాధ కలిగించే పరిస్థితి ఏర్పడినప్పుడు తప్పనిసరిగా ఎదురుదెబ్బ తీసికోగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఎట్టి అంతర్జాతీయ వివాదాలైనా దానికి భారతదేశం సర్వసన్నద్ధమై ఉన్నదని, సరిహద్దుల్లో ఎక్కడైనా వెంటనే అవసరమైన చర్యలు గైకొనడానికి స్థానిక అధికారులకు అధికారాలు ఇవ్వబడినవని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ జి. జి. స్వెల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ జమ్మూ సరిహద్దుల్లో ఇటీవల పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు భారతీయులు చనిపోయినట్లు ప్రభుత్వానికి వర్తమానం అందిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

అసెంబ్లీ నిబంధనల పరిశీలనకు కమిటీ

స్పీకర్ చే నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 13:--అసెంబ్లీ నిబంధనలను పరిశీలించి, తగు సవరణలను సూచించడానికి నేడిక్కడ అడ్‌హాక్ కమిటీని అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నియమించారు. అందులో సభ్యులు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఛైర్మన్), లా మంత్రి శ్రీ నరసింహారావు, డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎన్. వి. ఎన్. సుబ్బారావు, డిప్యూటీ స్పీకర్ శ్రీ కాలుజేవ్‌నాయక్, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, శ్రీ పి. సుందరయ్య, శ్రీ జి. లచ్చన్న, శ్రీ కె.వి. నారాయణరెడ్డి, శ్రీ తెన్నేటి విశ్వనాథం.

కమిటీలో సభ్యులెవరైనా స్పీకర్ ప్రకటించిన వెంటనే, నిబంధనలకు తాను కొన్ని సవరణలను పంపాలని చెప్పడానికి శ్రీ అనిశెట్టి గోపాలకృష్ణయ్య లేవబోగా అన్నింటినీ కమిటీ పరిశీలిస్తుందని స్పీకర్ తెలియజేశారు.

గోరక్షణకు అవిసె చెట్లు పెంచండి

శ్రీ కామకోటిస్వామి హెచ్చరిక

శ్రీ కంచికామకోటి పీఠం శంకరాచార్య స్వాములవారు ఈరీతిగా హెచ్చరిక చేస్తున్నారు: "ప్రతి గ్రామంలోను, ప్రతి పట్టణంలోను మెట్టభూములలోను, ఎవరి ఆక్రమణక్రిందనూ లేని స్థలాలలోను, ఇండ్ల పెరటి తోటలలోను అవిసెచెట్లను వీలైనంతవరకు పెంచడం మంచిది. ప్రతిఒక్కరూ కనీసం పది అవిసె చెట్లనైనా పెంచాలి.

" మన దేశంలో పచ్చికబీళ్ళు నానాటికి తగ్గిపోతూ వున్నాయి. కనుక, గోరక్షణార్థమున్నూ, గోజాతిద్వారా ధాన్య సమృద్ధి కోసమున్నూ మనం అవిసె చెట్లను పెంచడం అత్యంతావశ్యకం."

రష్యా, అమెరికాల మధ్య విమానాల సర్వీస్

మాస్కోలో చర్చలు ప్రారంభం

మాస్కో, డిసెంబరు 12:-- రష్యా, అమెరికాలమధ్య సరాసరి విమాన సర్వీస్ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సమస్యలపై సంభాషణలు నేడు యిక్కడ ప్రారంభమైనట్లు అమెరికన్ రాయబారి కార్యాలయపు ప్రతినిధి ఒకరు అన్నారు.

అమెరికా ఫెడరల్ విమానయాన సంస్థ వ్యవహర్త శ్రీ ఎజిక్ ఇ. హాల్బి కర్నల్ జనరల్ ఎవిజెని ఎఫ్ లోగినోవ్ (సోవియట్ విమాన సర్వీస్ ఏరోఫ్లోట్ అధికారి), ఈ సంభాషణలు ప్రారంభించారు.

ఈ ఒడంబడిక తర్వాత రష్యా, అమెరికాల మధ్య సంబంధాలు చక్కబడగలవని ప్రెసిడెంట్ జాన్సన్ అధికారానికి తార్కాణమని పశ్చిమ రాజ్యాల పరిశీలకులు అన్నారు.

సహకార సంఘాల ద్వారా నిమ్మకాయల ఎగుమతి

రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 13 :--

"సహకార సంఘాలద్వారా విదేశాలకు నిమ్మకాయలను ప్రభుత్వం ఎగుమతి చేయదలచింది. నిమ్మకాయలరవాణా రైల్వేలో కొన్ని సదుపాయాలు కలుగజేయాలని రైల్వేశాఖను రాష్ట్రప్రభుత్వం కోరింది."

ఈ సమాచారాన్ని నేడిక్కడ అసెంబ్లీలో వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. ఈ వ్యవహారాన్నంతటినీ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సి. బాలిరెడ్డికి(యు.డి.ఎఫ్) మంత్రి చెప్పారు.

ఘంటసాలలో వ్యవసాయ పాఠశాల ప్రసక్తి

కృష్ణాజిల్లా ఘంటసాల (గ్రామంలో) 1963-64లో వృత్తివిద్య (వ్యవసాయ) పాఠశాలను నెలకొల్పదలచలేదని శ్రీ ఆలగ్ హనుమయ్యకు (స్వ. పా) మంత్రి చెప్పారు. తృతీయ ప్రణాళికలో రూపొందించిన పథకం ప్రకారం ఆధారంగా ఈ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకుంటారని, రెండేళ్ళ కోర్సు ఉంటుందని; ఇప్పటికి అన్ని జిల్లాల నుంచి యోగ్యులైన విద్యార్థులను చేర్చుకుంటారని మంత్రి పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని 5248 ఎకరాలలో యూకలిప్టస్ తోటలు వున్నవని 1961-62లో పోటీమూడు ఆదాయంలేదని, విశాఖ, గోదావరి, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో సరుకు మొక్కలపై రు 7,78,614 ఆదాయం, కడపజిల్లాలో టేకునామీద మొక్కలపై రు 10,866 ఆదాయం అవిడాడిలో వచ్చిందని శ్రీ అయ్యపురెడ్డికి మంత్రి తెలియజేశారు.

సూర్యాపేటలో వ్యవసాయ పాఠశాలను తెరిచే విషయం ప్రభుత్వపరిశీలనలో ఉందని శ్రీ ధర్మ భిక్షంకు మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళికలో పంటలవారీగాఉత్పత్తి లక్ష్యాలు నిర్ణయించబడలేదనీ, ఆహారధాన్యాల లక్ష్యం 28.14 లక్షల టన్నులుగా నిర్ణయించబడిందని శ్రీ ఎన్. వెంకటస్వామికి (సి.డి.ఎల్.ఎఫ్) మంత్రి చెప్పారు.

గతమార్చి 31 నాటికి రాష్ట్రంలో 431 మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలు ఉన్నవని శ్రీ పిచ్చయ్యకు (సి.డి.ఎల్.ఎఫ్), మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

తృతీయ ప్రణాళికలో రాష్ట్రంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి రు 106 లక్షలు కేటాయించారని శ్రీ పోతుల గున్నయ్యకు (కాం) మంత్రి చెప్పారు.

కడపజిల్లా మున్సిఫ్ కోర్టులో ఒక సివిల్ దావాకు సంబంధించిన రికార్డులు పోయినవని, ఈ విషయంలో చర్యతీసుకోబడిందని శ్రీ ఆర్. నారాయణరెడ్డికి, న్యాయశాఖమంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

అంతర్రాష్ట్రరోడ్లపై ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులను నడిపే విషయంలో ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర మధ్య ఒప్పందం ఉన్నదని, ఆదిలాబాద్‌జిల్లాలో రెండు ప్రభుత్వాల బస్సులకు సంబంధించిన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి వస్తే, వాటిని ప్రభుత్వం పరిశీలించగలదని రవాణాశాఖ మంత్రి తరఫున శ్రీ నరసింహారావు చెప్పారు.

1962-63 లో ఇరవై ఎనిమిదికోట్ల, 1961-62లోముప్పై ప్రమాదాలు సంభవించినవని శ్రీ సత్యేశ్వరరావుకు మంత్రి తెలియజేశారు. ఈ ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తీసుకున్నచర్యలనువివరించారు.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలోని కోర్టులలో పనిచేసే ప్లీడర్లు, బెంచి క్లర్కుల వేతనాలను ప్రభుత్వ సమానస్థాయికి తేవలసిందని, ఈ సందర్భంగా ద్వి-సభ్య కమిటీ నివేదికపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని శ్రీ ఏ.రామచంద్రారెడ్డికి (సి.డి.ఎల్.ఎఫ్.) న్యాయమంత్రి చెప్పారు.

కడపమున్సిఫ్‌కోర్టు హెడ్ గుమాస్తాను, రికార్డు గుమాస్తాను సస్పెండ్‌చేశారని, పోలీసు దర్యాప్తుకై ఫలితానికై ఎదురుచూస్తున్నారని శ్రీ బాలిరెడ్డికి మంత్రి చెప్పారు.

హైదరాబాద్ డివిజన్, రాజమండ్రి డివిజన్‌కు చెందిన హైవేస్ వివరాలు డిసెంబర్ మూడవతేదీన సస్పెండ్ చేశారని, వారికోర్టుకు పరిశీలనలో ఉన్నవని శ్రీ వెంకటస్వామికి (సి.డి.ఎల్.ఎఫ్), భవననిర్మాణం మంత్రి తరఫున, న్యాయశాఖమంత్రి చెప్పారు.

ఇండియాపై చైనా దురాక్రమణ అక్రమం

కైరో దినపత్రిక తీవ్రవిమర్శ

కైరో, డిసెంబర్ 12:--గత సంవత్సరం భారతదేశంపై చైనా జరిపిన ''దురాక్రమణ'' న్యాయ విరుద్ధమైనదని, ప్రముఖ కయిరో దినపత్రిక నిన్న తన సంపాదకీయంలో నిశితంగా విమర్శించింది.

ఇండియాపై అన్యాయంగా, అక్రమంగా చైనా జరిపినదాడి, ఆఫ్రికా--ఆసియా దేశాలకు విభ్రాంతిని కలిగించినదని, ఈ దురాక్రమణ ఆఫ్రికా, ఆసియాదేశాలు బాండుంగ్‌లో ఆశించిన సమైక్య స్ఫూర్తికి విరుద్ధమనీ, చైనా అహంకారం, ఆఫ్రికా, ఆసియా దేశాలకు పెక్కు ఇక్కట్లు తెచ్చి పెట్టినదని కయిరో పత్రిక పేర్కొన్నది.

దురాక్రమణకు వ్యతిరేకంగా ఆఫ్రో-ఆసియాదేశాలు సమష్టిగా బలంగా నిలబడిన తర్వాత, దురాక్రమణ సరిహద్దులను నివారించగలమైనదని ఆ పత్రిక పేర్కొన్నది.

చౌ ఎన్-లై కయిరోకు వస్తున్న సందర్భంలో ఆ పత్రిక ఇలా వ్యాఖ్యానించడం గమనించ తగినదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

నూజివీడు సమితి విద్యాసంఘాల్క్యాశాధికారి శ్రీ పి. ఎస్. ప్రసాద్ అధ్యక్షతన నూజివీడు ప్రాథమికోన్నత పాఠశాలల సంఘ కార్యదర్శిగా శ్రీ జి. కస్తూర్యయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నదీజలాల వివాదం :

తాత్కాలిక అవార్డును తిరుగదోడే సమస్య

రాష్ట్ర ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

(మన విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 13:--

కృష్ణా, గోదావరి నదీజలాల వినియోగానికి సంబంధించి గత మార్చి 23 వ తేదీన కేంద్రమంత్రి చేసిన ప్రకటనలో ప్రతిపాదించబడిన కేటాయింపులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని మినహాయింపులతో అంగీకరించింది.

1951 ఒప్పందం ప్రాతిపదికగా తనకు సంక్రమించగల హక్కులను వదులుకొనటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, వ్యవహారాల మంత్రి స్థానే వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామిరెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో నేడు ఈ విషయాన్ని వెల్లడిస్తూ, నదీజలాల వివాదం విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన ప్రతిపాదన యేదైనా అందజేయబడితేనే తప్పించి, పత్రికలలో వెల్లడియైన పరస్పర విరుద్ధ ప్రకటనలు సభ్యులు దృష్టిలోకి తీసుకొనరాదని కోరారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ రాజగోపాలనాయుడుగార్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ లోకసభలో కేంద్ర మంత్రి ప్రకటనానంతరం నదీజలాల వినియోగం విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒక మెమోరాండం అందజేసింది. అయితే ప్రస్తుత దశలో సభవారికి దాన్ని సమర్పించడం సముచితం కాదని ప్రభుత్వం భావించిందని ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి, శ్రీ వావిలాల తదితర సభ్యులు అనేకమంది అడిగిన అనుబంధప్రశ్నలకు సమాధానం చెపుతూ పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు కేంద్రం తన అనుమతిని ప్రకటించిందనీ ఈ ప్రాజెక్టులకు సంబంధించిన పని చురుకుగా కొనసాగుతున్నదని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు. నదీజలాలవివాదానికి సంబంధించిన,రాష్ట్రాలతో సంప్రతింపులద్వారా పరిష్కరించాలని కేంద్రం సంకల్పించినట్లు యూనియన్ ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇటీవల రాజ్యసభలో ప్రకటించారని, తాత్కాలిక అవార్డును తిరుగతోడే విషయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని ఆయన వివరించారు.

శ్రీ పి. సత్యనారాయణరాజు (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ శ్రీశైలం ప్రాజెక్టువిద్యుత్ పథకం కార్యకలాపాల నిమిత్తం సెప్టెంబర్ నెలాఖరునాటికి ప్రభుత్వం 68,81,220 రూపాయలను ఖర్చుచేసినదని ఆయన చెప్పారు.

శ్రీ జి. అయ్యపురెడ్డి (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ చిన్న నీటిపారుదల నిమిత్తం ప్రస్తుత సంవత్సరంలో 240 లక్షల రూపాయలు కేటాయించబడినవనీ, ఈ సొమ్ములో జూన్ నెలాఖరునాటికి కర్నూలులో 1,58,764 రూపాయలు ఖర్చు పెట్టబడినవని మంత్రి అన్నారు.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి (ఎస్. డి.) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ వరద నిరోధక కార్యక్రమాలకుగాను తృతీయప్రణాళికాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన బృహత్పథకం క్రింద 153 లక్షల రూపాయలు కేటాయించబడినవని, ఈ సొమ్ము సంతటిని పూర్తిగా వినియోగించి ప్రణాళిక ముగిసేనాటికి తలపెట్టిన కార్యక్రమాలనుపూర్తి చేసేటట్లు చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

వివిధ పథకాలద్వారా రాష్ట్రంలో వరదలను శాశ్వతంగా నిరోధించడానికి ప్రభుత్వం దీక్ష వహించిందని ఆయన అన్నారు.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ కనిగిరి తాలూకాలో తాళ్ళూరుకు సమీపంలో వున్న జలాశయం ప్రాజెక్టునుంచి కాలువను త్రవ్వడానికి సంబంధించిన ప్రభుత్వం అంచనాలను సిద్ధంచేసిందని మంత్రి చెప్పారు.

శ్రీ జి. బలరామిరెడ్డి (యు. డి. ఎఫ్.) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ కర్నూలు జిల్లాలో గిద్దలూరువద్ద సాగిలేరు మధ్యలో కట్టను త్రవ్వడానికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, దీనిపై ప్రాథమిక దర్యాప్తు పూర్తి అయిందని మంత్రి తెలియజేశారు.

తుడిచెర్ల కాలువ పథకంక్రింద పంటకాల్వల త్రవ్వకానికై 78 మైళ్ళ మేరకు రైతులనుంచి స్వాధీనంచేసుకొన్న భూములకుగాను 1,05,540 రూపాయలు నష్టపరిహారం క్రింద వారికి చెల్లించబడినవని శ్రీ అయ్యపురెడ్డికి మంత్రి తెలియజేశారు.

బి. ఎస్‌సి. (అగ్రి) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబర్ 13:--ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1963 వ సంవత్సరం అక్టోబర్ నెలలో జరిగిన బి. ఎస్. సి.(అగ్రి) పరీక్షలో దిగువ రిజిస్టరు నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులయినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:--

First Exam. (Integrated)
Passed in Whole Exam.: Nil.
English: 1 2 4 8 9 23 25 27 31 33 34 36 and 37.
Physics: 1 7 8 10 12 14 15 17 18 21 22 23 24 25 26 28 29 35 and 39.
Botany: 1 16 and 30.
Chemistry: 3 7 18 19 and 36.
Zoology: 6 12 and 25.

First Exam.
Whole Examination: 40 only.
Agronomy: 41 42 48 49 52 54 58 and 59.
Agri. Botany: 54 only.
Agri. Chemistry: 41 51 53 56 and 58.
Agri. Zoology and Entomology: 45 47 49 52 54 57 58 and 59.
Agri. Engineering (Civil): 41 44 49 50 59 and 60.
Animal Husbandry and Hygiene: 41 42 43 46 48 49 54 58 and 59.

Second Exam.
Whole Exam.: Nil.
Agronomy: 61 63 64 69 71 73 74 76 78 79 82 86 89 92 and 93.
Passed in Agri. Botany: 61 66 66 67 69 70 71 72 75 76 77 78 81 83 84 85 86 and 88.
Agri. Chemistry: 62 69 73 74 76 76 78 80 88 and 91.
Agri. Entomology: 61 69 73 76 82 83 90 and 92.
Agri. Engineering (Mechanical): 61 69 74 75 76 88 and 92.
Horticulture: 69 74 75 82 88 and 92.

Final Exam.
First Class: Nil.
Second Class: 96 only.
Third Class: 94 only.
Agronomy--Farm Management and Dairy, Poultry Farming and Field Experiments: 98 103 111 and 112.
Agri. Extension: Nil.
Agri. Economics: 96 106 108 and 109.
Agri. Botany: 100 and 109.
Agri. Chemistry: 100, 101 103 104 105 108 109 110 113 and 116.
Mycology and Plant Pathology: 97 99 107 108 114 115 and 117.

సోంపేట సమితి బడ్జెటు

కాకినాడ, డిసెంబరు12:-- సోంపేటపంచాయతీ సమితి మొన్న శ్రీ గన్ని పద్మనాభరావు (సమితి అధ్యక్షుడు)అధ్యక్షతను సమావేశమై 1963-64సంవత్సరానికి 6,90,748రూపాయలకు బడ్జెట్టు ఆమోదించింది.

అస్సాం సరిహద్దులలో పాకిస్తాన్ సైనికుల కాల్పులు

ఇప్పటికీ కొనసాగుతున్నవని షిల్లాంగ్‌లో ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

షిల్లాంగ్, డిసెంబరు 12:— అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులవద్ద రెండు ప్రాంతాలలో తూర్పు పాకిస్తాన్ సాయుధబలాలు నేడుకూడా కాల్పులు కొనసాగించినవని యిక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నాయి. యునైటెడ్ కాశీ. జయంతియా కొండల ప్రాంతాలలో నాలుగవరోజున, లాతి టిల్లా దుమాబారి ప్రాంతంలో మూడవరోజున పాక్ సైనికులు కాల్పులు సాగించారు.

కరీంగంజ్ ప్రాంతంలో కూడా తూర్పు పాకిస్తాన్ సైనికులు నేడు కాల్పులు జరిపారు.

సరిహద్దులలోని రెండు ప్రాంతాలలోను పాకిస్తాన్ సైనికులు కాల్పులు యిప్పటికీ సాగిస్తూనే వున్నారని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేటి సాయంత్రం తెలియజేశారు. లాతి టిల్లా — దుమాబారి ప్రాంతంలో గత రాత్రి చెదరు వాటుగా పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించారు.

నేటి ఉదయం రెండు గంటలపాటు పాకిస్తాన్ సైనికులు పెద్ద ఎత్తున కాల్పులు జరిపారు. సాయంత్రం వరకు రెండు వైపుల చెదరు వాటుగా కాల్పులు కొనసాగుతూనే వున్నారని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ఆత్మరక్షణార్థం భారత సాయుధ బలాలు ఎదురు కాల్పులు సాగించాయి.

డిసెంబరు 10 తేదీన లాతిటిల్లా — దుమాబారి ప్రాంతంలో జరిగిన కాల్పులలో భారతీయ సరిహద్దు సైనికునకు గాయాలు తగిలాయి. కార్కానా పుట్టి ప్రాంతంలో పాకిస్తాన్ సైనికుని తూటా ఒకటి పదిసంవత్సరాల బాలిక చెంపను రాసుకుని పోయింది.

కార్కానాపుట్టి గ్రామాన్ని ప్రజలు వదలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. గ్రామీణు లందరు తమ ఇళ్లను రక్షించడానికి శరీరదార్ఢ్యం గల వారిని వదలిపెట్టి వెళ్లినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ సైనికులు దురాక్రమణ చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ సరిహద్దులలోని ప్రజలు గుండె నిబ్బరం కలిగి ప్రశాంతంగా వున్నారు.

లోబచెర్రా ప్రాంతంలో ఒకటి రెండుగుట్టల నుండి పాకిస్తాన్ సైనికులను భారత సైనికులు తొలగించగలిగారు. పాకిస్తాన్ సైనికులు యిక్కడ సరిహద్దు దాటివచ్చి ఈ గుట్టలను ఆక్రమించడం జరిగింది. ఇప్పటికీ పాకిస్తాన్ సైనికులు ఒక గుట్టను ఆక్రమించి వున్నారని, అక్కడ స్థావరం ఏర్పరచుకుని భారతీయ గస్తీ సైనికులపై కాల్పులు సాగిస్తున్నారని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

పాకిస్తాన్ సైనికులు అకస్మాత్తుగా కాల్పులు జరపడం ఇక్కడ అందరకు ఆశ్చర్యాన్ని కలిగించింది. డిసెంబరు 19 వ తేదీన ఉభయదేశాల సరిహద్దు సర్వేయర్ల సమావేశానికి పాకిస్తాన్ అంగీకరించి వుండగా, సరిహద్దులలో పాక్ సైనికులు కాల్పులు సాగించడం సంభ్రమాశ్చర్యాలను కలిగించింది.

కాల్పులను విరమించవలసిందని లాతిటిల్లా— దుమాబారి ప్రాంతంలోని స్థానిక భారత సేనాని పాకిస్తాన్ సైనికులకు సూచించి నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సరిహద్దు పొడవునా పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించడం తీవ్రంగా భావిస్తున్నామని అస్సాం అధికారులు తెలియజేశారు.

శాసనసభ్యుల జీతాలు పెంచడం సబబే

అసెంబ్లీలో శ్రీ కొత్తపల్లి పున్నయ్య ప్రభృతుల సమర్థన

హైదరాబాద్, డిసెంబర్ 13:— శాసనసభ్యుల జీతాలను పెంచడానికి ఉద్దేశించబడిన బిల్లుపై నిన్న ఇక్కడ అసెంబ్లీలో క్రింది సభ్యులు కూడా ప్రసంగించారు.

(వారి జీతాల హెచ్చింపు బిల్లును అసెంబ్లీ ఆమోదించిన వార్తను నిన్ననే ఆంధ్రప్రభ ప్రచురించింది. —ఎడిటర్.)

శ్రీ కొత్తపల్లి పున్నయ్య (కాం). మాట్లాడుతూ, శాసనసభ్యుల జీతాలకు ఎన్. జి. వో. ల జీతాలకు గల సంబంధం ఏమిటో తెలియడంలేదన్నారు. ఎన్. జి. వో. ల జీతాల పెంపు విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని శాసనసభ్యుల జీతాల పెంపుదలను వ్యతిరేకించాలి గనుక ప్రతిపక్షం వ్యతిరేకిస్తున్నదేతప్ప నిజంగా పెంపుదలలో ఆసక్తి లేక కాదేమోననిపిస్తున్న దన్నారు. రు. 250 కి జీతాలను పెంచవలసిందేనని శ్రీ పున్నయ్య అన్నారు.

శ్రీ సిహెచ్. బాలిరెడ్డి (యు. డి. ఎఫ్.) మాట్లాడుతూ, కేవలం 50 రూపాయలే పెంచడంవల్ల ఏమీ ప్రయోజనం లేదంటూ బిల్లును వ్యతిరేకించారు. సభ్యులు అప్పులలో ఎలా మునిగి వున్నదీ మంత్రులు తెలుసుకునేందుకు ప్రయత్నించాలని వారికిచ్చేది జీతమో, గౌరవ వేతనమో కాదని వారి సేవలకు ప్రతిఫలమనీ, శ్రీ బాలిరెడ్డి వివరించారు. శాసనసభ్యుల హక్కులపట్ల ప్రభుత్వం తగు శ్రద్ధ చూపడమేలే దన్నారు. మద్రాసు ప్రజలు తక్కువ ఖర్చుతో జీవించనేర్చినవారు గనుక అక్కడి శాసనసభ్యులకు రు150 మాత్రమే ఇవ్వడం సార్థక మన్నారు.

మద్రాసీలు దోవతికట్టే పద్ధతిని శ్రీ బాలిరెడ్డి వర్ణించగా, శ్రీ సుందరయ్య ఆ ప్రసక్తి అంత భావ్యంకాదేమో నన్నారు.

దాని నంత తీవ్రంగా తీసుకోవలసిన పని లేదని స్పీకరు అన్నారు.

శ్రీ పోతుల గుస్సయ్య (కాం). బిల్లును సమర్థిస్తూ, శ్రీ సుందరయ్య 'హృదయపూర్వకంగానే' బిల్లును వ్యతిరేకించారా అనే విషయం తెలియ గోరుతున్నా మన్నారు.

స్పీకర్ ప్రతిపక్షంవారి నిజాయితిని శంకించడం పొరబాటన్నారు. 15 సంవత్సరాలపాటు శాసనసభ్యుడుగా ఉన్నవారికి 'పెన్షన్' లు కూడా యిచ్చే ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ పి. డి. నాయుడు (స్వతంత్ర) బిల్లును వ్యతిరేకిస్తూ జీతాలు పెంచడానికి కొంత అవసరం ఉన్నా కాలం యింకా అందుకు పరిపక్వం కాలేదన్నారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (కాం) మాట్లాడుతూ శాసనసభ్యుల జీతాలను ఇతరుల జీతాలతో పోల్చడం సరికాదన్నారు. ప్రజలుకట్టబెట్టిన గౌరవ బాధ్యతలకు గర్వించినప్పుడే శాసనసభ్యుడైనవ్యక్తి తన ప్రజలకు ఏమైనా చేయ గలుగుతాడన్నారు. రు. 250 కి జీతం పెంచాలని ఆయన సూచించారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (నేషనల్ డెమొక్రాట్స్) బిల్లును సమర్థించారు. దీని ప్రతిపాదనకు ముఖ్యమంత్రి సాహసించడం సముచితమని ఇంకొకమెట్టు పైకివెళ్లి ఆయన జీతాలను రు. 300 కు పెంచితే బాగుండేదని కాంగ్రెస్ వారికన్న ప్రతిపక్షాలకే బిల్లువల్ల మేలు ఎక్కువగా చేకూర్చడానికే బిల్లు ఉద్దేశించ బడిందని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) శాసనసభ్యులు తమ స్థితిగతుల బాగోగులకు పాటుబడే పక్షంలో ఎన్నుకున్న ప్రజలముందు నిలబడడం కష్టంగా కాగలదన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న 150 తో ప్రజలతో సంబంధాలు కలిగి ఉండడం ఏమీ కష్టంగా లేదన్నారు. 'నేను నడచి వెడతాను. ప్రజలతో కలసిమెలసి ఉంటాను. వారితో భోజనం చేస్తాను. వారి కష్టాలు తెలుసుకుంటాను. నేను ఏది ఉపదేశిస్తానో అది సమాచరిస్తాను. నేను సూటి అయిన మనిషిని' అని శ్రీ వావిలాల ఉద్ఘాటించారు.

శ్రీ రామగోపాలరెడ్డి: 'ఆయన మాపై నిందలు వేస్తున్నారు.'

స్పీకర్: 'లేదు. ఆయన స్వవిషయం మాట్లాడుతున్నారు.'

శ్రీ గోపాలకృష్ణయ్య తమ ప్రసంగం కొనసాగిస్తూ ప్రజలకు ఏదైనా కొంత మేలు చేస్తారనే ఉద్దేశ్యంతో శాసనసభ్యులను ఎన్నుకోవడం జరుగుతున్నదని, కనుక శాసనసభ్యులు తమను గురించి తాము ఆలోచించే ముందర తమ నియోజకవర్గాల ను గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

'సామాన్యుల సేవకే రాజకీయాలలో ప్రవేశించాలి. సామాన్యుడు సంతోషిస్తే తమ త్యాగాలు వ్యర్థం కాలేదనే సంతృప్తి మిగులుతుంది' అన్నారు.

శ్రీ పోతుల గుస్సయ్య 'పాయింటు ఆఫ్ ఆర్డర్' తీసుకు రాబోగా స్పీకర్ ప్రతిదానికి పాయింట్ ఆవ్ ఆర్డర్ అనుమతించబోమని కూర్చోమని ఆదేశించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (సి. డి. యల్. యఫ్.) శాసనసభ్యులు స్వవిషయం ఆలోచించుకునే ముందు సామాన్యులు వెలసరి వంద రూపాయలనైనా సంపాదించుకునే స్థితిని కల్పించా అన్నారు.

బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జీతాల పెంపును ప్రజలు నిరసించగలరనే భయం అర్థం అవుతూనే వున్నదని, కాని మరొకరు చేయడానికి బదులు శాసనసభ్యులే తమజీతాలు పెంచుకో వలసి ఉన్నదని వివరించారు.

ఉద్రిక్త కంఠస్వరంతో మాట్లాడుతూ జీతాల పెంపును గురించి శ్రీ వావిలాల వ్యతిరేకంగా అనేకం చెప్పారని, హైదరాబాద్ నగరంలోనే కొన్ని అణాలకు మించి కళ్లజోడులేనివారుండగా రోజుకు 15 రూపాయలు ఆయన పుచ్చుకోవడం సబబేనా అవుతుందని ప్రశ్నించారు. కనుక ఆయన ఎన్నికల ఉపన్యాసం చేశారన్నది సుస్పష్ట మన్నారు. 'బిల్లు అనవసరమని శాసనసభ్యులు భావిస్తే అంతటితో దీని వ్యవహారం సరి. చాలమందికి జీతాలు పెంచనవసరం నిజంగానేలేదు. అలాగే తీసుకోవలసిందిగా బలవంతమూ లేదు. జీతం పెంచడానికి బదులు స్టెనోగ్రాఫర్లను యివ్వడంమున్నగు వసతులు కల్పించాలని కోరారన్నారు. కొందరు ఎం. ఎల్. ఎ. లుతమతాలూకాలకే పరిమితమై ఉంటారని, కాని కొందరు నిజంగా ప్రజలవద్దకు వెళ్లి వారిని కలుసుకుంటూ ఉంటారని నిజంగా వీరికే జీతాల పెంపు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు.

'ప్రజాసమస్యలను ప్రభుత్వం గమనించడం లేదనడం తప్పు. ఈక్షణాన నేను కొన్నికొన్ని తేడాలను ఎలా సరిదిద్దాలా అని ఆలోచిస్తున్నాను. ఎన్. జి. ఓ. లు ప్రజలలో అత్యవసరమైన ముఖ్యభాగం. వారి సమస్యలకు తగు పరిష్కారం తప్పక లభ్యమై తీరుతుంది. రు 200 తీసుకొనడం కూడా రు 150 తీసుకొనడం లాగే చాలా పొరబాటు. గాంధీజీవలె రోజుకుఅర్థరూపాయి తీసుకొని జీతాలు లేకుండా పనిచేయడం ఆదర్శ ప్రాయమే కాని ఆచరణసాధ్యంకాదు. తమ దంతా చెరు అని తమది కానిదంతా మంచి అని భావించే అలవాటు ఆంధ్రులకు ఉంది. మద్రాసుప్రభుత్వం రు150 మాత్రమేయివ్వడంమంచిగా చెప్పడ మన శాసన సభ్యులే అందుకు తార్కాణం'.

తమ సవరణ ప్రతిపాదిస్తూ శ్రీ వావిలాల గాంధీజీ పేరు ప్రస్తావించడం మాట పేర్కొని స్వల్ప విషయానికి అంతటి పేరుచర్చలోనికిదింప నవసరం లేదని, మన మంతా ఆయనకు చాల దూరంలోవున్నవాళ్లమని ముఖ్యమంత్రిఅన్నారు.

రు250జీతాలుపెంచాలన్న శ్రీరామగోపాలరెడ్డి సవరణకు ప్రభుత్వం ఆమోదించింది. ఇతర సవరణలన్నీ వీగి పోయాయి.

ఆజాద్ కాశ్మీర్‌లో దృఢకాయులకు సైనిక శిక్షణ

త్వరలోనే యివ్వబడగలదని శ్రీ సుల్తాన్ఆలీ ప్రకటన

కరాచీ, డిసెంబరు 12 :— ఆజాద్ కాశ్మీర్ లోని దృఢగాత్రులైనవారి కందరికీ త్వరలోనే సైనిక శిక్షణ యివ్వబడగలదని జమ్మూకాశ్మీర్ విమోచనసంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంటు శ్రీ సుల్తాన్ఆలీ అన్నారు.

పాకిస్తాన్ పత్రికా ప్రతినిధుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ఆజాద్ కాశ్మీర్ సరిహద్దు పొడుగున భారతీయ సేనల కేంద్రీకరణ విముక్త ప్రాంతంలో ఆందోళనకరమైన పరిస్థితిని కల్పించిందని ఆయన అన్నారు.

మిత్రరాజ్య సమితి కాశ్మీర్ విషయంలో చేసిన నిర్ణయాలను ఇండియా ఎన్నటికీ అమలు జరుపబోదని కాగా, కాశ్మీరీలు ఏ ప్రయోజనమైనా పోరాటానికి సిద్ధపడవలసి వుంటుందని శ్రీ సుల్తాన్ ఆలీ అన్నారు.

1962 లో 'విమోచక'సంఘం ముజఫరాబాద్‌లో సమావేశమై కాశ్మీరీలకు తమ దేశం విముక్తికిని గెరిల్లా యుద్ధంలోశిక్షణ పొందటం అవసరమంటూ తీర్మానించుకున్న సంగతిని జ్ఞాపకం చేశారు కూడా.

ఉత్తర సరిహద్దులో చైనీస్ ప్రమాదం

ఎదుర్కొనడానికి ఇండియా ఎల్లప్పుడు సిద్ధపడే వుండాలని శ్రీ చవన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్12:— భారతప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటరీ అనధికార సలహాసంఘం సమావేశంలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రసంగిస్తూ, ఇండియా ఉత్తర సరిహద్దులో చైనీస్ తమ స్థానాలను బలపరచుకుంటున్నారని, కాగా ఇండియా ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఎల్లప్పుడు సన్నద్ధమై వుండాలని అన్నారు.

చైనీస్ తమ పరిస్థితిని బలపరచుకొనడంకోసం కొత్త రోడ్లను, విమానాశ్రయాలను గిడ్డంగులను నిర్మించుకొంటున్నారని, యుద్ధంతా తెచ్చిపెడుతున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఇండియా సర్వసన్నద్ధమై ఉండాలని శ్రీ చవన్ అన్నారు.

దేశంలో అత్యయిక పరిస్థితి ప్రకటించబడిన పిదప చిన్న ఆయుధాలు, యితర పరికరాల నిర్మాణం దేశంలో ప్రారంభమైనదని,భారతీయ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, కొత్త ఆయుధాల పరికరాల నిర్మాణానికి ఎక్కువగా కృషిచేస్తున్నారని రక్షణమంత్రి అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థభాగంలో ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ఉత్పత్తి విలువ 60 కోట్ల రూపాయల వరకు కలదని, క్రిందటి ఆర్థిక సంవత్సరం మొత్తంలో ఉత్పత్తుల విలువ ఎంతో, అంత ఈ ఏడాది అర్ధభాగం లోనే సాధించబడినదని శ్రీ చవన్ అన్నారు.

ఇటీవలపూంచ్‌వద్ద హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినవారిపట్ల గౌరవసూచకంగా సభ్యులు ఒక నిముషంపాటు మౌనంగా నిలబడ్డారు.

దక్షిణాఫ్రికాకు సమితి హెచ్చరిక

బసుటోల్యాండ్, బెచువానాల్యాండ్ స్వాజీల్యాండ్‌ల విషయంలో

న్యూయార్క్,డిసెంబరు 12 :— బసుటోల్యాండ్, స్వాజీల్యాండ్ లను బెచువానాల్యాండ్ తమదేశంలో కలిపి వేసుకొనడానికి గాని, వాటి ప్రాదేశిక భద్రతకు భంగం కలిగించడానికి గాని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తే దానిని 'దురాక్రమణ చర్యగానే' పరిగణించ గలమని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిన్న దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ఈ సందర్భంలో ప్రవేశపెట్టబడిన తీర్మానానికి 78 రాజ్యాలు అనుకూలంగా వోటు చేశాయి. 16 రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

జాలరులపై వృత్తి పన్ను ఏదీ లేదు

శాసనమండలిలో మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్12:—జాలరులకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి వృత్తిపన్ను విధించి వుండలేదని వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి నేడు శాసనమండలిలో ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిచ్చారు.

శ్రీ సి. హెచ్. సుబ్బారావు చౌదరి ప్రశ్నకు జవాబిస్తూ జాలరులు చేపలను పట్టుకొనడానికి ఉపయోగించే పరికరాలపైన కేంద్ర ప్రభుత్వం ఎక్సయిజు సుంకం వసూలు చేస్తుందని వారిపై పన్నులు ఎక్కువగా విధించబడినవన్న మాట సరియైనది కాదని, మత్స్య పరిశ్రమాభివృద్ధికి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొన్న జాలరులకు రాష్ట్ర ప్రభుత్వం పెక్కు సౌకర్యాలను సమకూర్చినదని కూడా ఆయన అన్నారు.

సమాచార, న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రవాణాశాఖ మంత్రి తరపున మాట్లాడుతూఆంధ్రప్రాంతంలోబస్సుల పైన సైన్‌బోర్డులుతెలుగులోవున్నట్లే తెలంగాణాలో కూడా ఇంగ్లీషులో గాక తెలుగులో కూడా వ్రాయించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయించుకొన్నదని అన్నారు.

ఆయనే రెవిన్యూమంత్రి తరపున శ్రీ సుబ్బారావుచౌదరి ప్రశ్నకు జవాబిస్తూ గ్రామోద్యోగుల వ్యవస్థను గ్రామ పంచాయతీలో చేర్చివేయడం సంగతిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

సత్వరాభివృద్ధి సాధనకై అదనపు భూమిశిస్తు

శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విశదీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 13— ప్రజల జీవన ప్రమాణాలను మరింతగా మెరుగుపర్చేందుకు రాష్ట్రంలో అభివృద్ధికార్యక్రమాలు త్వరితగతిని కొనసాగించడానికి, అదనంగా భూమిశిస్తును విధించవలసిన అవసరం కలిగిందని నేడిక్కడ శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి విశదీకరించారు.

అదనపు భూమిశిస్తును రద్దుచేయాలని కోరుతూ నవంబర్ 29న శ్రీ ఏ. వెంకటేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్) ప్రతిపాదించిన అనధికార తీర్మానానికి, రెవిన్యూమంత్రి సమాధానం చెప్పారు. ఈ పన్నువిధించి రైతులను బాధపెట్టడంప్రభుత్వఉద్దేశంకాదనిమంత్రిచెప్పారు.

అదనపు భూమిశిస్తు విధింపులో సాధక బాధకాలనుగురించి చర్చించడానికి శాసనసభ్యుల,కలెక్టర్లసమావేశాలుఏర్పాటుచేయబడినవన్నారు. రైతులపై ఇదిభారంకాదనిఎవరూ అనలేరని, చట్టానికిపూర్వం ఉన్న పరిస్థితులదృష్ట్యా చూస్తే, అలా అనిపించదని, విశాఖపట్టణంలోని కొన్ని ప్రాంతాలలో ఒకప్పుడు మాగాణి భూములకు రు 2—50 నీటితీరువ ఉండేదని,ఇప్పుడు అది సవరించబడిందని మంత్రి చెప్పారు.

1962—63 బడ్జెట్‌లో రెవిన్యూపద్దు క్రింద రు 10. 3 కోట్లు ఉన్నదని, ఇప్పుడు అది మరొక రు 8 కోట్లు పెరిగిందని,ఇందుకు కారణమేమిటో తెలుసుకోదలిచానని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య అన్నారు.

అదనపు భూమిశిస్తుద్వారా నాలుగుకోట్ల ఎనభై లక్షలు మాత్రమే ఎక్కువగా వచ్చిందని, రెవిన్యూపద్దులో అనేకంచేరి ఉన్నవని రెవిన్యూ మంత్రి వివరించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం(ఎన్. డి.)మాట్లాడుతూ ఏడు రకాలైన భూమి శిస్తులలోనూ చట్టం ఆమోదించాక దేనికి డిమాండు ఎక్కువవుందో తెలుసుకొన గోరారు.

మంత్రిగారు తనకు సమాచారం తెలియదనీ కొంతకాలం పడుతుందనీ అన్నారు. శ్రీ ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంత వ్యతిరేకత వచ్చినా కూడా బిల్లును ఉపసంహరించకుండా వుండటంలో ప్రభుత్వ విధానం న్యాయంగా లేదన్నారు. ఇప్పుడైనామించిపోలేదనీ ఆదాయం పెంచడానికి ప్రత్యామ్నాయ పథకాలను ప్రతిపక్షంతో ఆలోచించవచ్చునని శ్రీ వెంకటేశ్వరరావు కోరారు.

మంత్రి ప్రసంగిస్తూ ప్రభుత్వం వాస్తవిక సమాచారం అంతా ఇవ్వడానికి ప్రయత్నించినదనీ ఎవరైనా సభ్యుడు తన సమాధానంతో సంతృప్తి చెందకపోతే అది బహుశః ఆ సభ్యునికి సంతృప్తి పడటానికిఇష్టం లేక పోవచ్చును. రైతుల పరిస్థితి ఇప్పుడు మెరుగ్గా వున్నది. వారికి ఎక్కువ బుణాలు అందుతున్నాయి. వారికి ఎరువులు సంపాదించడంలో ఎలాంటి కష్టం వుండటం లేదు''అని అన్నారు.అమ్మకంపన్నువసూళ్లపై ప్రతి పక్షాలు చేసేఆరోపణలు నిజంకాదని జిల్లాకలెక్టర్లుఅప్పుడప్పుడూపంపే నివేదికలు తెలియ జేస్తున్నాయి. పెద్ద రైతుల పట్ల విపక్షత చూపుతున్నారన్న విషయం సరికాదు. ముందు పెద్దరైతుల వద్దనుంచి అమ్మకంపన్ను వసూలు చేయమని కలెక్టర్లను కోరాము. సత్యాగ్రహం స్వతంత్రం సంపాదించడానికి ఉపయోగించవలసినదే. అదనపు భూమి శిస్తు మొదలైన వాటి విషయంలో ఉపయోగించవలసినది కాదు అని మంత్రి అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(ఇండి)ప్రతిపాదించిన సవరణ వోటుకు పెట్టగా 44—64 వోటతేడాతో వోడి పోయింది. తీర్మానం 45—82వోట్లతో వోడిపోయింది.

ఆంధ్రప్రాంతంనుండి మద్రాసుకు రవాణా అవుతున్న బియ్యం

నెల్లూరులో నిలుపుదల

హైదరాబాద్, డిసెంబరు13:—గుంటూరు కృష్ణ, ఇతర డెల్టా జిల్లాలనుండి మద్రాసుకు బియ్యం బస్తాలతోవెడుతున్న లారీలను అన్నిటిని నెల్లూరువద్ద నిలిపివేయడం జరిగింది. నెల్లూరు నుండి మద్రాసు బియ్యంరవాణాను నిషేధించడం వల్ల ఈ చర్య తీసుకోవడం జరిగింది.

అధికారుల చర్య ఫలితంగా మద్రాసుకు ఆంధ్ర ప్రాంతంనుండి బియ్యం రవాణా దాదాపు నిలచిపోయింది,

నెల్లూరు జిల్లా నుండి బియ్యం రవాణాను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువును నెల్లూరు అధికారులు ఇతరజిల్లాలనుండి బియ్యం రవాణాను పూర్తిగా అరికట్టడానికి వినియోగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి బియ్యం వర్తకులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని గురించి పరిశీలిస్తూవుంది.

నెల్లూరు జిల్లానుండి బియ్యం రవాణాను నిషేధించడానికిమాత్రమే ఈఉత్తరువు వర్తించగలదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది.

ప్రభుత్వం ఉత్తరువువల్లనెల్లూరుజిల్లాలో బియ్యం ధరలు తగ్గు ముఖం పట్టినట్లువార్తలు వస్తున్నాయి. ఈ నెలాఖరు నాటికి నెల్లూరు జిల్లానుండి బియ్యం రవాణాపై నిర్బంధాలను తీసి వేస్తారు.

బక్షీగులాం మహమ్మద్‌కు మాతృవియోగం

జమ్ము, డిసెంబరు 12 :—కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ తల్లి తన 70 వ ఏట నేడు యిక్కడ మరణించింది.

అంత్యక్రియల నిమిత్తం ఆమె శ్రీ నగర్‌కు గొనిపోబడింది.

శ్రీ ఒవాసీ, హషీమ్‌ల సభాహక్కుల తీర్మానాలు

స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, డిసెంబరు 13:— మజ్లిస్ సభ్యుడు శ్రీ సలాహుద్దీన్ ఒవాసీ, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యం. యం. హసీమ్‌లు పరస్పరం నిరసించుకొని, తమ అమూల్యకాలాన్ని వృథాపుచ్చ వలదని, స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో విజ్ఞప్తిచేశారు.

ఇద్దరు సభ్యులు, చాకచక్యంగలవారని పేదరికంలోవున్న ముస్లింసోదరుల అభ్యున్నతికి కృషిచేయడంలో తమ కాలాన్ని లగ్నంచేయాలని ఆయన అభ్యర్థించారు.

శ్రీ హసీమ్ తనను దూషించినట్లు శ్రీ ఒవాసీ, శ్రీ ఒవాసీ తనను నిందించినట్లు శ్రీ హసీమ్ పరస్పరం ఆరోపించుకొంటూ శాసనసభ సమావేశంలో ఈనెల 9 వ తేదీన సభాహక్కుల తీర్మానాలను రెండింటిని వేర్వేరుగా ప్రతిపాదించగా సభవారు ఇద్దరి వాదనలను విన్నారు.

సభాహక్కుల తీర్మానాలపై స్పీకర్ నేడు రూలింగ్ ఇస్తూ అస్పష్టమైన ఆరోపణలను ఆధారంగా చేసుకొని, వాటిని సభాహక్కుల పరిశీలన కమిటీకి పంపనవసరం లేదని ప్రకటించారు.

రూలింగ్‌యిచ్చిన అనంతరంస్పీకర్‌మాట్లాడుతూ, చర్చలతో, వ్యాఖ్యానాలతో విసుగెత్తిపోయిన అసెంబ్లీలో ఇద్దరు సభ్యుల వాదోపవాదాలు కొంత వేడుకను కలిగించిందని అన్నారు. శ్రీ ఒవాసీ, శ్రీ హషీం ఇరువురు మంచి వక్తలని, కాని వారిద్దరు అనవసరంగా తమ మేధా సంపత్తిని దుర్వినియోగ పరచుకున్నారని పేర్కొన్నారు. శాసనసభ్యులు యిరువురు ముస్లిమ్ ప్రజల అభివృద్ధికి పాటుపడడం మంచిదని, కులతత్వ దృష్టితో వ్యవహరించరాదని సలహాయిచ్చారు.

శ్రీ ఒవాసీ నవంబరు 30 వ తేదీన అందజేసిన హక్కుల తీర్మానంలో శ్రీ హసీం అబిద్ రోడ్డులో 29 వ తేదీన బెదిరింపు ధోరణిలో నిందాపూర్వకంగా తన్నుఉద్దేశించి మాట్లాడారని ఆరోపించారు. గడియారం షాపులో వుండగా తన్ను యీవిధంగా తిట్టడం జరిగిందని, షాపు బయటకువస్తే దేహశుద్ధిచేయగలనని బెదిరించాడని శ్రీ ఒవాసీ తన తీర్మానంలో పేర్కొన్నారు.

దీనికి వ్యతిరేకంగా శ్రీ హషీం డిసెంబరు ఆయిదవతేదీన మరొక హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు. అబిద్‌రోడ్డు సంఘటనలను గురించి ఆయన తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది. తమ ఇద్దరిమధ్య జరిగిన సంఘటనలు గురించి పరస్పరం వివరించుకోడానికి అవకాశం యివ్వాలని శ్రీ హషీం కోరారు.

శ్రీ ఒవాసీ మొదట హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించిన స్పీకర్ ఆతీర్మానాన్ని మొదట పరిశీలించారు. డిసెంబరు 9 వ తేదీన శ్రీ ఒవాసీ అసెంబ్లీలో మాట్లాడుతూ తాను శ్రీ హషీం ప్రసంగాలను ఖండిస్తూ ప్రసంగించడం కొనసాగించే పక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని శ్రీ హసం బెదిరించాడని పేర్కొన్నారు. స్పీకర్ మాట్లాడుతూ ప్రతి సభ్యునకు అసెంబ్లీలో మాట్లాడడానికి హక్కు కలదని, సభ్యులు చేసిన ప్రసంగాలకు వారిని బెదిరించడానికి హక్కులేదని అన్నారు. శాసన సభ్యులకు ప్రసంగాలవిషయంలో సంపూర్ణమైన స్వేచ్ఛ యివ్వబడిందని, ఈ హక్కును అందరు గుర్తించారని అన్నారు.

శాసనసభలో శ్రీ ఒవాసీ ప్రసంగానికి వ్యతిరేకంగా శ్రీ హషీం వ్యవహరించినట్లు బుజువు కాలేదని, అబిద్ రోడ్డులో జరిగిన సంఘటన పీనల్‌కోడు క్రింద చర్యకు వీలుండ వచ్చునని స్పీకర్ అన్నారు.

తరువాత స్పీకర్ రెండవ హక్కుల తీర్మానం గురించి వివరించారు. డిసెంబరు 5 వ తేదీన శ్రీ హసీం ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అసెంబ్లీలో నవంబరు 13 వ తేదీన తానుచేసిన ప్రసంగానికి శ్రీ ఒవాసీ వక్రభాష్యాలు కల్పిస్తూ ప్రచారం సాగిస్తున్నాడని, పేర్కొన్నారు. నవంబరు 28 వ తేదీన అబిద్ రోడ్డులో ఒక గడియారంషాపు వద్ద శ్రీ ఒవాసీ తన్ను నిందించాడని శ్రీహసీం కూడా ఆరోపించారు. నవంబరు 30 వ తేదీన తనపై ఆరోపణలతో శ్రీ ఒవాసీ ప్రతిపాదించినహక్కులతీర్మానానికిసమాధానంగా శ్రీ హషీం ప్రత్యారోపణలతో దీనిని ప్రతిపాదించడం జరిగిందని స్పీకర్ అన్నారు.

శ్రీహసీం డిసెంబరు 9వ తేదీన అసెంబ్లీలో చెప్పినది కూడా నిజమని భావించనప్పటికీ, సభాహక్కులకు ఈ సంఘటనలు ఎంతవరకు భంగం కలిగించినవనుమాట విస్మరించరాదని స్పీకర్ అన్నారు. సరియైన వివరాలు లేకుండా ఒక సభ్యునిపై మరొక సభ్యుడు చేసిన ఆరోపణలు ఆధారం చేసుకొని ఈ సంఘటనపై విచారణ మంచిది కాదని స్పీకర్ అన్నారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, డిసెంబరు 13:—

నిన్నటి క్లోజింగ్	33.50
నేటి ఓపెనింగ్	33.45

డాక్టర్ రాళ్లపల్లి అచ్యుతరామయ్య మృతి

బందరు మాజీ ఎం. ఎల్. ఏ.

మచిలీపట్నం, డిసెంబర్ 13:— బందరు వాస్తవ్యులు ప్రముఖ వైద్యులు మాజీ మున్సిపల్ చైర్మన్,,మాజీ ఎం. ఎల్. ఏ. డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారు నేటి సాయంకాలం నాలుగు గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు.

ఆయన వయస్సు 52 సంవత్సరాలు. చాలా కాలంగా క్షయ వ్యాధితో బాధపడ్డారు.

అచ్యుతరామయ్య గారికి భార్య, ఎనమండుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. బుధవారంనాడు 72 ఏళ్ల వయస్సుగల ఆయన తల్లి కొడుకును చూడడానికి ఆసుపత్రికి వెళ్లి ఆయన అవసాన దశలో వున్నట్లు గ్రహించి, ఇంటికి తిరిగి రాగానే సాయంత్రం మరణించింది.

తల్లి మరణవార్తను శ్రీ అచ్యుతరామయ్యకు తెలియజేయలేదు.

బ్రహ్మయ్య విచారం

హైదరాబాదు, డిసెంబరు 13:— డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య మరణం పట్ల శ్రీ బ్రహ్మయ్య విచారాన్ని వ్యక్తం చేశారు. శ్రీ అచ్యుతరామయ్య తనకు చిరకాల మిత్రుడనీ, నిజాయితీకల కాంగ్రెస్‌వాది అని ప్రశంసించారు.

శ్రీ బ్రహ్మయ్యగారు రేపు ఘంటసాలకు బయలుదేరివెళ్ళి అక్కడ నాలుగు రోజులు విశ్రాంతి తీసుకుంటారు.

లండన్‌కు విజయలక్ష్మీపండిట్ ఆగమనం

లండన్, డిసెంబరు13:— మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలోభారత ప్రతినిధివర్గం నాయకురాలుగా పాల్గొన్న శ్రీ విజయలక్ష్మి పండిట్ న్యూయార్క్‌నుంచి ఇండియాకు వెడుతూ నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

ఉపాధ్యాయ నియోజక వర్గాల రద్దు సమస్య

(1 వ పేజీ తరువాయి)

సభలో లా మంత్రి శ్రీ సేన్ తెలియజేశారు.

ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్,మద్రాసు, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు సుముఖంగా ఉన్నవని, బీహార్,మహారాష్ట్ర, మైసూర్‌లనుంచి సమాధానాలకై ఎదురుచూస్తున్నామని శ్రీ సేన్ చెప్పారు.

పట్టభద్రుల నియోజకవర్గాలు, ఉపాధ్యాయ నియోజకవర్గాలు కలిపివేయడం వాంఛనీయమని భావించబడిందని లామంత్రి అన్నారు.

పోటీల సందర్భంగా ఉపాధ్యాయుల జీవిత పథంలో రాజకీయాలు విరివిగా ప్రవేశించడం సంభవిస్తున్నదనికూడా కొందరభిప్రాయ పడుతున్నారని,తుదినిర్ణయం తీసుకోబోయేముందు, వీటన్నిటిని పరిశీలించవలసి ఉంటుందని శ్రీ సేన్ పేర్కొన్నారు.

శాసనసభ్యుల జీతాల హెచ్చింపు బిల్లు

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 13:— శాసనసభ్యుల జీతాలు పెంచడానికి అనుమతించే బిల్లును శాసనమండలి నేడు ఆమోదించింది. బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, శాసనసభ్యులకు యిచ్చే జీతాలు వారి కుటుంబాల పోషణకు ఉద్దేశించబడినవని భావించడం పొరపాటని ముఖ్యమంత్రి అన్నారు.

శాసనసభ్యులు తమ నియోజకవర్గాల ప్రజలపట్ల బాధ్యతలను నిర్వహించడానికి జీతాలు ఉద్దేశించబడినవని, ప్రయాణ ఖర్చులు, తంతి తపాలా చార్జీలు, మొదలైనవానికి డబ్బు అవసరమని ముఖ్యమంత్రి వివరించారు.

దేశంలో కొద్ది రాష్ట్రాలు తప్ప, మిగిలిన రాష్ట్రాలు అన్ని శాసనసభ్యుల జీతాలను మూడు వందల రూపాయల వరకు పెంచినవని అన్నారు.

ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీలో ఉన్నత స్థాయిలో క్రమశిక్షణ పాటించబడుతున్నదని ప్రశంసిస్తూ, తనపార్టీలో కూడా యిట్టి క్రమశిక్షణ వుండడం మంచిదని ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

జీవనవ్యయ ప్రమాణం పెరిగినందున, యన్. జి.ఓ. లకు కొంత సహాయం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, కాని శాసనసభ్యుల జీతాల హెచ్చింపు బిల్లుతో పాటు యన్. జి. ఓ. ల, జీతాలను హెచ్చించడం ప్రస్తుతం సాధ్యం కాదని ముఖ్యమంత్రి అన్నారు. బిల్లుకు కమ్యూనిస్టుల నుండి నామమాత్రపు వ్యతిరేకత వచ్చినప్పటికీ, మొత్తంమీద అందరు బలపరచినందుకు ముఖ్యమంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మొక్దుం మొహియుద్దీన్ బిల్లును వ్యతిరేకించారు. అత్యవసర పరిస్థితి ఫలితంగా ఒకవైపు ప్రజలపై పన్నుల భారం పెరిగిన సమయంలో శాసనసభ్యుల జీతాలను హెచ్చించడం తగదని అన్నారు.

శ్రీమతి భారతీదేవి రంగా బిల్లును వ్యతిరేకించగా, శ్రీయుతులు డి. వి. సుబ్బాశాస్త్రి, కూర్మాచార్యులు , యన్. సోమయాజులు, డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డిగార్లు బలపరచారు.

మునిసిపాలిటీల బిలు

శాసనమండలి మునిసిపాలిటీల బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి పంపడానికి ఆమోదించింది. సెలక్టు కమిటీకి ఈ క్రింది ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యం, ఆర్. సీతారామయ్య, షేక్ గాలిబ్, కె. రామచంద్రారెడ్డి, అప్పన్నదొర, సి హెచ్. లక్ష్మయ్య, సి. హెచ్ పరశురామనాయుడు, డి. వి. సుబ్బాశాస్త్రి.

శ్రీ యన్. రామచంద్రయ్య బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ , మునిసిపాలిటీలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి వుండడం తగదని అన్నారు. మునిసిపాలిటీల హద్దులలో వ్యవసాయ భూములపై పన్నులు విధించడాన్ని వ్యతిరేకించారు.

[illegible] విధించడాన్ని శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు వ్యతిరేకించారు.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ బిల్లుపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. స్థానిక సంస్థలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అవసరమని సమర్థించారు.

మునిసిపాలిటీలు, పంచాయితీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు పాల్గొనకుండా నిషేధించాలని శ్రీ బ్రహ్మయ్య ఒక సూచన చేశారు.

మునిసిపాలిటీలకు ఆర్థిక సహాయం నిమిత్తం ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని శ్రీ డి. వి. యస్. శాస్త్రి సూచన చేశారు.

ఆక్ట్రాయ్ పన్ను విధించడాన్ని శ్రీ సి. హెచ్. శంకరరావు వ్యతిరేకించారు. ఇళ్ల ఖరీదునుబట్టి ఆస్తి పన్నును విధించడం మంచిది కాదని శ్రీ యన్. సోమయాజులు అన్నారు. శ్రీ అప్పన్నదొర బిల్లును సమర్థిస్తూ ప్రసంగించారు.

తెలంగాణాలోని మునిసిపాలిటీలకు ఎక్కువ గ్రాంట్లు అవసరమని శ్రీ వి. యన్. యన్. రెడ్డి సూచన చేశారు.

ప్రభుత్వశాఖలలో అవినీతి నిర్మూలన

పర్యవేక్షక సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 12 :— ఒక పర్యవేక్షక సంఘాన్ని ఒకనూతన పరిపాలనా సంస్కరణల శాఖను ప్రజా సమస్యా పరిష్కారానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలన్న హోం మంత్రి పథకాన్ని భారత ప్రభుత్వం నేడు ఆమోదించింది.

కేంద్రప్రభుత్వ శాఖలలో అవినీతిని తొలగించే నిమిత్తం ఒకే సభ్యుడుగలపర్యవేక్షకసంఘం ఏర్పాటు కాగలదని, దానికి విస్తృతాధికారాలు ఉండగలవని తెలుస్తున్నది.

ఈ పర్యవేక్షకసంఘం ఏర్పాటు సంతానం కమిటీ చేసిన సూచనలపైనే జరుగగలదు. ఈ సంఘం ఏర్పాటుకు సంబంధించిన వివ[illegible] అది అనుసరించే కార్యక్రమాన్ని శ్రీస్వరణ్[illegible] శ్రీ చవన్‌లు సహా వుండే ఒక అనధికారస[illegible] ఒకటిరెండు రోజులలో నిర్ణయిస్తున్నది.

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— దేశంలో పర్యటనార్థమై వచ్చిన యు[illegible] పార్లమెంటరీ ప్రతినిధులు [illegible] కమిషన్ సభ్యులను కలిసి[illegible] పాటు సంభాషణలు జరిపా[illegible]

ఎందువల్ల సిగరెట్లు బర్క్లీ* బహు మంచివి?

*వరుస క్రమంలో రెండవది.

గబగబా జరిగిపోతూవుండే కాగితంమీద క్రమమైన దూరంలో క్రమం తప్పకుండా బర్క్లీ పేరు ముద్రించబడుతూ వుండడం, తరువాత పొగాకు వచ్చి పడి, ఒక వైపు కాగితపు చుట్ట అంటుకొనిపోయి, సిగరెట్లు తయారయి వస్తూవుంటవి. సిగరెట్లను తయారుచేయడంలో అధునాతన యంత్రాలు, అత్యధునాతన మార్గాలు వినియోగించబడుతూ వున్నందున బర్క్లీ సిగరెట్లు కమ్మని రుచి, ధారాళంగా పొగ విచ్చేటట్టు తయారు అవుతున్నవి.

కమ్మని రుచి ధారాళమైన పొగ

* ప్రతి బర్క్లీ సిగరెట్టుపైపైనున్న నక్షత్రం మార్కు, ఇది ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఓ. విల్స్ నాణ్యత కలిగివున్నదనడానికి గ్యారంటీ.

BKC-16 TA

67-68 నాటికి బొకారో ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రథమదశ

పూర్తికావచ్చునని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

బొకారో ఉక్కుకర్మాగారం నిర్మాణ ప్రథమదశకు అవసరమైన యంత్రసామగ్రిలో సగం, లేదా మూడింట రెండువంతులవరకు స్వదేశ యంత్రపరికరాలు పనికివస్తాయని, ప్రథమదశ నిర్మాణం 1967-68 లో పూర్తికాగల అవకాశ మున్నదని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహాసంఘానికి తెలియచేశారు.

ఎన్సార్ లండ్ కంపెనీ సమర్పించిన ప్రాజెక్టు నివేదికను భారతీయ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలిస్తున్నదని, ఈ సౌలభ్యాలకు ఈ సంఘం తన నిర్ణయాలను తెలియచేయగలదని ఆయన వివరించారు. ఫ్యాక్టరీకి ఏలాంటి పరికరాలు ఎంతమేరకు అవసరమనే వివరాలు ఆరు నెలలలో అంచనా వేయబడగలదని, అవసరమైన పరికరాలకోసం విదేశాలనుంచి టెండర్లను ఆహ్వానించగలమని, కావలసివున్న పరికరాలకొరకు 1964—65 లో ఆర్డర్లు ఇచ్చినట్లయితే, ఫ్యాక్టరీ ప్రథమదశ 1967—68 లో పూర్తికాగలదని ఆయన వివరించారు.

స్ట్రక్చరింగ్, హాండ్లింగ్ పద్ధతులకు సంబంధించిన పరికరాలు నూటికి 75 వంతులు స్వదేశంలో తయారైనవే వాడునని, కర్మాగారం నేలమీద నిర్మాణానికి అవసరమైన పరికరాలలో నూటికి 66 వంతులు, బైప్రొడక్ట్సు ప్లాంటులకు 60 వంతులు, ఫర్నేస్‌లకు 60 శాతం, ఉక్కు కరిగించే షాపులకు 20 శాతం, మిల్స్‌లో 10 నుంచి 20 శాతం స్వదేశీ సామగ్రి పనికి వస్తుందని ఆయన అన్నారు.

ఇంతేకాక విద్యుత్ పరికరాలలో నూటికి 75 వంతులు స్వదేశంలో తయారైనవి వాడగలవని, మిగిలిన శాతం దిగుమతులు చేసుకోగలమని ఆయనఅన్నారు. నూరుటన్నులకు ఉక్కువైన క్రేన్‌లు సైతం ఇక్కడే తయారు కాగలవని, షాపులు, ఫౌండ్రీలలో 50 వంతులు స్వదేశీ పరికరాలతోనే నిర్మించగలమని ఆయన తెల్లియచేశారు.

బొకారో ఫ్యాక్టరీ ప్రథమదశ 1.5 మిలియన్ టన్నుల ఉక్కు ఇన్‌గాట్‌లను ఈ త్పత్తి చేయగలదని ఆయన తెలియచేశారు.

రూర్కెలా విస్తరణ

రూర్కెలా ఫ్యాక్టరీ ఉత్పత్తిలో 1 మిలియన్ టన్నులనుంచి 1.8 మిలియన్ టన్నులు ఉత్పత్తికి తొలిదశలో చేసిన విస్తరణగురించి ఆయన మాట్లాడుతూ, రాంచీలో భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు వెయ్యి రెండువేల 3—00 టన్నుల శక్తి వుండే ప్రెస్‌లను ఉత్పత్తి చేయ నిజామాబాద్ పాటక ప్రెస్‌లు ఉత్పత్తి చేయగలదని ఆయన చెప్పారు.

6—05 శాతం, ఇనుము కర్మాగార నిర్మాణ 6—20 ఆలస్యం జరిగినదని, ఒకరకం ముడి సరుకు వాడటం విషయంలో పరిశీలన వలన ఈ ఆలస్యం జరిగిందని, ఈ ఫ్యాక్టరీ 7—15 సం.లో ఏటా మూడునుంచి 5 లక్షల టన్నుల సిమెంటులను తయారుచేస్తుందని ఆయన అన్నారు.

విశాఖపట్నం నిర్మాణానికి రష్యా సహాయం లభించగలదని, ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గోవా, హాస్పెటలలో ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించగలమని, బళ్ళారి—హాస్పెట ప్రాంతంలో కొంచికట్కం ఖనిజరాయి చాల ఎక్కువగా లభిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో 300 మిలియన్ టన్నుల ఖనిజరాయి దొరుకుతుందని ప్రస్తుతం అంచనావేయబడింది.

కార్మికుల సమస్య

రూర్కెలా ఫ్యాక్టరీలో కార్మికులు మందకొడిగా పనిచేయాలనే ఎత్తుగడవల్ల కోట్లకొద్దీ రూపాయలు నష్టం వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ఉత్పత్తి త్వరితగా జరుగుతున్నదని, కార్మికుల వ్యాయసమ్మతమైన హక్కులను రక్షించి పని సమ్మతిగా చేయాలనే ఎత్తుగడలను విరసించాలని ఆయన అన్నారు.

పబ్లిక్‌రంగంలో అంతటా కేంద్ర కార్మిక నిబంధనలను ఎందుకు అమలుపరచకూడదని కొందరు ప్రశ్నించగా, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించవలెనే ఇది ప్రవేశపెట్టడానికి వీలు లేదని ఆయన సమాధాన మిచ్చారు.

3 నయాపైసల నాణెం

ప్రజలకు ఎక్కువ ఉపయోగకరమని శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిశంబరు 12:— త్వరలో చెలామణీలోకి వచ్చే మూడునయాపైసల నాణెం ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంటుందని నేడు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఈ విషయంపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఒక కాల్ అటెన్షన్‌మోషన్ ప్రతిపాదించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ప్రతిపాదనకు సమాధానంచెప్తూ ఇది రాష్ట్రప్రభుత్వానికిసంబంధించిన విషయంకాదని, కేంద్రానికి సంబంధించిన విషయమనీ, కొత్తపద్ధతివల్ల కేంద్రప్రభుత్వానికి వచ్చేలాభం ఏమిటో తనకు తెలియదనీ అన్నారు. ఒకనయాపైస, రెండునయాపైసల నాణాలు కూడా చెలామణీలో వుండగలవని తాను నమ్ముతున్నానని మంత్రి అన్నారు.

శ్రీ జి. సి. వెంకన్న (ఇండి) ప్రతిపాదించిన మరొక కాల్ అటెన్షన్‌మోషన్‌కు సమాధానం చెప్తూ గుంతకల్లు హయ్యర్ ఎలిమెంటరీపాఠశాలలో 6, 7, 8తరగతులనుమూసివేయటంగురించి జిల్లావిద్యాశాఖాధికారిని మరొక నివేదిక పంపవలసినదని కోరామని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు. ఈ ఏడాదిలో ఆ తరగతులు పనిచేసే విషయంచూసి తుదినిర్ణయం వచ్చేజూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పుడు గైకొనబడుతుందని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలు

అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 13:—

ప్రతిజిల్లాలో ఒక పాలిటెక్నిక్ సంస్థనుగాని, పారిశ్రామిక శిక్షణాసంస్థనుగానీ కనీసం నెలకొల్పడానికి ప్రభుత్వం అంగీకరించిందని, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండలలో మొత్తం అయిదు కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను ప్రారంభించడానికి నిర్ణయించారని, తృతీయ ప్రణాళికకాలంలో అదనంగా పాలిటెక్నిక్ సంస్థలను తెరిచే ప్రతిపాదన ఏదీ లేదని శ్రీ ధర్మభిక్షంకు(సి.పి.ఎల్.ఎఫ్)విన్నఅసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు.

హైదరాబాద్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని నాలుగు పబ్లిక్ లైబ్రరీలలో ఒకటిగా ప్రకటించాలని 1957 లో కేంద్రాన్ని కోరడం, అందుకు వారు అంగీకరించకపోవడం జరిగిందని, తర్వాత తిరిగి మరొక సూచన చేయడం అందుకు కేంద్రం అంగీకరించలేదని, ఈ విషయంలో ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని శ్రీ ఎన్. పిచ్చయ్యకు మంత్రి చెప్పారు.

ఏలూరు, మచిలీపట్నం, నెల్లూరు, కడప, అనంతపురం, నిజామాబాద్ జిల్లాలలోని కేంద్ర ఆసుపత్రులలోని సివిల్ సర్జన్ స్పెషలిస్టుల ఉద్యోగాలకు ఎమ్. ఎస్., ఎమ్. డి. ప్యాసయిన మెడికల్‌ఆఫీసర్లనే వేయవలసి ఉన్నదని, ఎమ్.బి.బి.ఎస్.అభ్యర్థులు ఉద్యోగంలో చేరగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మూడేళ్ళు పనిచేయాలని, ఎమ్. డి., ఎమ్. ఎస్. అభ్యర్థులు జిల్లా కేంద్రఆసుపత్రులలో పనిచేయాలని శ్రీ సి. డి. నాయుడుకు (స్వ.పా) ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

గడిచిన ఆరుమాసాలలో ఆసుపత్రులనుంచి శిశువులను కుక్కలు ఎత్తుకుపోయిన రెండు సంఘటనలు ఖమ్మం, తెనాలి నుంచి తెలియవచ్చినవని, విచారణానంతరం అందుకు బాధ్యులైన వ్యక్తులపై తగు క్రమశిక్షణచర్య తీసుకోబడిందని, ఇకముందు అట్టిసంఘటనలు జరుగకుండాచూడాలని ఆదేశాలివ్వబడినవని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు(కాం) ఆరోగ్యమంత్రి చెప్పారు.

ప్రతివెల్లా నక్షమంగా డి. పి. బి. స్టేట్ మెంట్లను విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సమర్పించలేదని, ప్రభుత్వం చర్యతీసుకున్నదని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుకు (కాం) మునిసిపల్ పరిపాలనామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

భద్రాచలం దేవాలయ సముద్ధరణ పనులు

భద్రాచలం దేవాలయ సముద్ధరణ విషయంలో ఆగమపండితులతో, శిల్పులతో సంప్రదించారని, దేవాలయ సముద్ధరణ ప్రతిపాదనలను వారు సమర్థించారని శ్రీ తెన్నేటి విశ్వనాథంకు (కాం) దేవాదాయశాఖమంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు. ఆగమ,శిల్పశాస్త్రపండితుల అభిప్రాయాల కనుగుణంగానే, సముద్ధరణ పని ఇంతవరకు జరిగిందని, ఆ ప్రకారమే మిగతా పనిని కూడా పూర్తిచేయదలిచారని అన్నారు.

తిరుమల—తిరుపతి దేవస్థానాల బస్సులపై తిరుపతి—తిరుమల మధ్య మామూలురోజులలో రోజుకు సగటున నాలుగువేలు, ఉత్సవదినాలలో ఏడువేలమంది ప్రయాణికులు ప్రయాణిస్తారని, ముప్పై బస్సులు నడుపుతారని, 1963 సెప్టెంబర్‌నుంచి మరో ఆరుబస్సులు ఘాట్‌రోడ్డుపైన నడుపుతున్నారని, మరొక ఆరుబస్సులను కొనే విషయమై దేవస్థానంయోచిస్తున్నదని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుకు, శ్రీ వావిలాలకు దేవాదాయమంత్రిణి తెలియజేశారు.

సగటున రోజుకుదాదాపు పదివేలమంది యాత్రికులు దేవాలయాన్ని సందర్శిస్తారని, వేసవిసెలవులలో, బ్రహ్మోత్సవం సమయంలో ముప్పైవేలకు తగ్గకుండా యాత్రికులు సందర్శిస్తారని మంత్రి చెప్పారు.

అమెరికాలో పౌర హక్కుల ఉద్యమం

గాంధేయవిధానాలు మార్గదర్శకం కావాలని ప్రెసిడెంట్ జాన్సన్ భావన

బొంబాయి, డిసెంబర్ 12:— పౌర హక్కుల ఉద్యమంలో అమెరికనులకు, మహాత్మా గాంధీ అహింసాయుతపద్ధతులు మార్గదర్శకం కావాలని ప్రెసిడెంట్ జాన్సన్ భావిస్తున్నట్టు నేడిక్కడ వెలువడిన ఒక అమెరికా సమాచారశాఖ ప్రకటనలో పేర్కొనబడింది.

న్యూయార్క్ నగరంలో సోమవారంరాత్రి జరిగిన గాంధీ అవార్డు వార్షిక విందుకు పంపిన ఒక సందేశంలో ప్రెసిడెంట్ పైవిషయాన్ని పేర్కొన్నారు.

పౌరహక్కుల విషయంలో ప్రెసిడెంట్ కెన్నెడీ విధానాలను ప్రెసిడెంట్ జాన్సన్ అనుసరించగలరని విశ్వసిస్తున్నామని న్యూయార్క్ సభలో ఇద్దరు నీగ్రోనాయకులు అన్నారు.

తుంగభద్ర ఎగువ కాల్వ ఖర్చు

అంచనాలకంటె రు. 5 కోట్లు పెరిగే అవకాశం

హైదరాబాద్, డిసెంబరు 13:— తుంగభద్ర ఎగువ కాల్వకయ్యే ఖర్చు మంజూరైన అంచనాలకంటె అయిదుకోట్ల రూపాయలు మేరకు మించవచ్చు.

శాసనసభలో ఈ విషయాన్ని నేడిక్కడ ఇరిగేషన్ మంత్రి తరఫున, వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియచేశారు.

తగినంతగా నిధులు లభ్యమైనట్లయితే ఈ ఎగువకాల్వ తొలిదశ పని 1967—68 నాటికి పూర్తికాగలదని తమకొంటున్నారని శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజుకు (కాం) మంత్రి చెప్పారు.

తుంగభద్ర బోర్డు ప్రాంతంలోని మెయిన్ కాల్వ త్రవ్వకంపని కొనసాగుతున్నదని, ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని కాల్వ వ్యవహారాన్ని 69 నుంచి 121 మైళ్లు వరకు పూర్తిగా దర్యాప్తు చేశారని, మొదటి పదిమైళ్లలో త్రవ్వకం పని ప్రారంభించారని అన్నారు. ఈ ఎగువ కాల్వ పథకంలో అంతర్భాగమైన పుష్ప—పెన్నా డాం పని దాదాపు యాభై శాతం పూర్తయిందని, పనిచురుకుగాజరుగుతున్నదనిమంత్రివివరించారు.

ఇండియాఅరటిపండ్లు విదేశాలలో గిరాకీ

రాజ్యసభలో శ్రీ మనూభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 12:— మనదేశం నుంచి విదేశాలకు అరటిపండ్ల ఎగుమతులకు గల అవకాశాలను పరిశీలించడానికి వెళ్లిన ప్రతినిధి వర్గం ఇటలీనుంచి 13,000 టన్నులు,ఇరాక్ నుంచి 6,000 టన్నుల, ఇరాన్‌నుంచి 5,000 టన్నుల అరటిపండ్లకు ఆర్డర్లు సంపాదించినదని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఈ ప్రతినిధివర్గం నివేదిక ననుసరించి ఇండియా అరటిపండ్లకు ఎక్కువ గిరాకీవున్నదని తెలుస్తున్నదని, వాటిని చక్కగా అభివృద్ధి చేస్తే మంచిమార్కెట్ వుంటుందని శ్రీ షా తెలియజేశారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ సోవియట్ యూనియన్‌కు పంపించిన ఒక వెయ్యిటన్నుల అరటిపండ్లు ప్రతిలంగా చేరాయని తెలియజేశారు.

వాస్తవానికి 700 టన్నుల అరటిపండ్లు గంటలోపలే అమ్ముడుపోయాయని సోవియెట్ యూనియన్‌నుంచి వచ్చిన తెలిగ్రామ్‌ద్వారా తెలుస్తున్నదని ఆయన అన్నారు. మిగిలిన అరటిపండ్లు కొద్దిగా పాడైనా కూడా అమ్ముడుపోయాయని మంత్రి తెలియజేశారు. సోవియెట్ యూనియన్ ఇంకా 5 వేలనుంచి 7 వేలటన్నుల అరటిపండ్లకు ఆర్డర్లుసంపాదించారని శ్రీ షా అన్నారు.

అమ్మకంపన్ను విలీనం ప్రతిపాదన

అమ్మకంపన్నును ఇంకా ఇతరపన్నులకు కేంద్ర ఎక్సైజ్ సుంకంతో విలీనంచేసే ప్రతిపాదనకు అన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యతిరేకించాయని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి శ్రీ సీతారాం జైపూరియాకు తెలియజేశారు. ఈ సమస్యను నవంబరు 7 న ఇక్కడజరిగిన వివిధ రాష్ట్రాల ఆర్థికశాఖమంత్రుల సమావేశంలో చర్చించారు.

దేశంలోని బంగారం విలువ

కొన్ని సంవత్సరాలక్రిందటి రిజర్వుబ్యాంకు అంచనాలనుబట్టి దేశంలో రు 1,750 కోట్ల విలువగల బంగారం వున్నదని తేలిందని, కాని దానిని ధ్రువపరచలేదని ఆర్థికమంత్రి డాక్టర్ ఏ. సుబ్బారావుకు తెలియజేశారు.

కేంద్ర ఎక్సైజు పన్నుల పునర్ వ్యవస్థీకరణ

కేంద్ర ఎక్సైజ్‌పన్నుల పునర్వ్యవస్థీకరణ సంఘం 1963 నివేదికపై నిన్న రాజ్యసభలో రెండున్నర గంటలసేపు చర్చజరిగింది.

ఈ సంఘం నివేదికపై ప్రభుత్వ నిర్ణయాలను వచ్చేవారంలో పార్లమెంటు ముందుంచుతామని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఈ చర్చలో జోక్యంకలిగించుకుని తెలియజేశారు. కేంద్ర ఎక్సైజ్‌పాల్సీచట్టానికి ఒక సవరణను త్వరలో తీసుకువస్తున్నట్టు ఆమె ప్రకటించారు. ఎగుమతిచేసే వస్తువుల విడిభాగాలపై రిబేటును ఇచ్చేందుకు ఈ సవరణ అవకాశం ఇస్తుంది. ఈ చర్చను శ్రీకృష్ణచంద్ర(కాం)ప్రారంభిస్తూ పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులు దూరదృష్టిలో కూడినవున్నాయని, పరిపాలనావిధానం పూర్తిగా మార్చడానికివీలుగా వాటిని అంగీకరించాలని అన్నారు.

శ్రీ విపుల్‌కుమార్ చోర్డియా (జన సంఘ) టాక్సుబదులు ఎక్సైజ్‌డ్యూటీ విధించాలన్నారు.

శ్రీ అర్జున్ అరోరా (కాం) శ్రీ అబ్దుల్ ఘని (ఇండి) మాట్లాడుతూ బీదప్రజలపై పన్నులభారం తగ్గించాలన్నారు.

శ్రీయుతులు ఎ. డి. మణి, అవినాశిలింగం చెట్టియార్‌గార్లు కూడా ప్రసంగించారు.

అమెరికా ప్రకటన పట్ల పాకిస్తాన్ మౌనం

కరాచీ, డిసెంబరు 13:—చైనా ప్రధాని చౌ, విదేశాంగమంత్రి చెన్‌యీలు, పాకిస్తాన్‌లో పర్యటించడంపట్ల అమెరికా విదేశాంగశాఖ అసంతృప్తి తెలియచేస్తూ కావించిన ప్రకటనను గురించి వ్యాఖ్యానించడానికి పాక్ అధికారులు నిరాకరించారు. ఈ ప్రకటనపై మీ అభిప్రాయ మేమిటని అడుగగా, వారు చెల్లుంకొట్టినట్లులా వూరుకున్నారు. చైనా నాయకులు పాకిస్తాన్‌కు ఫిబ్రవరి రెండవవారంలో వస్తారు.

అమెరికా సైనిక బలగం తగ్గింపు

స్వదేశ, విదేశ స్థావరాలలో కొన్నిటిని మూసివేయడానికి నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబరు 13:—

అమెరికాలోని 26 సైనికస్థావరాలను, విదేశాలలోఉన్న 7 అమెరికన్ సైనిక స్థావరాలను మూసివేయవలసినదిగా, లేక వాటిలో సిబ్బంది హెచ్చుభాగం తగ్గించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినటు అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా నిన్న ప్రకటించారు.

సైనిక వ్యయంలో పొదుపుచేయటాన్ని సాధించడానికి ఈ నిర్ణయం గైకొనినట్లు ఆయన వివరించారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ ఉత్తర్వుల క్రిందవచ్చే విదేశాలలోని స్థావరాల వివరాలు తర్వాత ప్రకటించబడతాయని ఆయన అన్నారు.

సైనికసిబ్బందిలో తలపెట్టిన ఈ కోత మూడున్నర సంవత్సరాల వ్యవధిలో క్రమక్రమేణా అమలుపర్చబడుతుందని, దీనివల్ల సాలీనా 106 మిలియన్ల డాలర్లు సొమ్ము పొదుపుకాగలదని ఆయన అన్నారు.

సైనికసిబ్బందిని తగ్గించడానికిగల అవకాశాలకు సంబంధించి 1961 నుంచి ప్రారంభమైన పరిశీలన ఇంకా కొనసాగుతూనే ఉన్నదని, ఈ పరిశీలన ఫలితంగా వచ్చే కొద్దిమాసాలలో మరికొన్నిచర్యలు గైకొనడం జరుగవచ్చునని ఆయన అన్నారు.

అమెరికాలో నౌకాస్థావరాలసంఖ్య అవసరానికిమించి ఎక్కువగా ఉన్నదని, ఈ స్థావరాలను గురించి కూడా పరిశీలన జరుగుతున్నదని శ్రీ మెక్‌నమారా అన్నారు.

సైనికబలాల తగ్గింపులో నౌకాస్థావరాలను కూడా చేర్చడం జరుగవచ్చునేమోనని, కాంగ్రెస్ ప్రతినిధులు కొందరు ఇటీవల బహిరంగంగా ఆందోళన వెల్లడించారు. కాని నిన్నటి ఉత్తర్వులలో నౌకాస్థావరాలేవీ లేవు.

వీలైనంత కనీస వ్యయంతో గరిష్ఠస్థాయిలో రక్షణశక్తిని పెంపొందింపజేయడమే సైనిక స్థావరాలను తగ్గించడంలోని ప్రధాన లక్ష్యమని, దీనిఫలితంగా జాతీయ రక్షణదళాలశక్తి ఏవిధంగా కూడా తగ్గదని శ్రీ మెక్‌నమారా స్పష్టీకరించారు.

సైనికశక్తిని తగ్గించకుండానే ఆశించిన వ్యయకర్తనాన్ని పూర్తిగా సాధించవచ్చునని ఆయన వివరించారు.

విదేశాలలోని స్థావరాలను గురించి మాట్లాడుతూ ఆ యా దేశాలతో సంప్రతించిన అనంతరం వాటికి సంబంధించిన వివరాలు వెల్లడికాగలవని శ్రీ మెక్‌నమారా అన్నారు.

విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ అమెరికాలోని 14 రాష్ట్రాలలోని సైనిక స్థావరాలకు, మూడు విదేశాలలోని స్థావరాలకు ఈ కోత వర్తించబడుతుందని, ఈ ఉత్తర్వుల ఫలితంగా మొత్తం 7,800 మంది సైనికసిబ్బంది, 8,500 మంది సివిలియన్ సిబ్బంది తగ్గించబడగలదని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంస్థలలో వినియోగదార్ల స్టోర్సు

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— మూడు వందలు,అపైన పనివారలు పనిచేస్తున్న2,600 పారిశ్రామిక సంస్థలలో,1,558 లలో మాత్రం వినియోగదార్లసహకారస్టోర్స్, చౌకధరలదుకాణాలను ఏర్పాటుచేశారని నిన్న ఇక్కడ కేంద్ర కార్మిక ఎంప్లాయ్‌మెంట్‌శాఖకు చెందిన పార్లమెంట్ ఇష్టాగోష్ఠి సలహాసంఘ సమావేశంలో చెప్పబడినట్లు తెలుస్తున్నది.

కార్మికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ జైశుక్లాల్ హాథీ ప్రసంగిస్తూ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో గల యాభై అయిదు శాతం సంస్థలలో ఏర్పాట్లు జరిగినట్లు చెప్పారని తెలుస్తున్నది. ప్రభుత్వరంగంలోని సంస్థలకు సంబంధించిన కార్మిక సమస్యల విషయంలో సలహాయివ్వడానికి లేబర్ అడ్వయిజర్ నియమించబడగలరని శ్రీ హాథీ చెప్పినట్లుకూడా తెలిసింది.

శ్రీ నెహ్రూకు పార్టీ విధానాన్ని నిర్ణయించే అధికారం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— కంపెనీలకు ఇచ్చిన ప్రభుత్వ అప్పులు, అడ్వాన్సులు షేర్లుగా మార్చే వివాదాస్పదమైన సమస్యపై పార్టీ విధానాన్ని నిర్ణయించే అధికారాన్ని నిన్న ఇక్కడ పార్టీ నాయకుడు శ్రీ నెహ్రూకు, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఇచ్చింది. కంపెనీల సవరణ బిల్లులోని ఇందుకు సంబంధించిన క్లాజు విషయమై తలెత్తిన అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికిపార్టీప్రత్యేకసమావేశంజరిగింది

ఈ సమస్యపై జలాన్ని 'కూడగట్టుకో' డానికి జరిగే ప్రచారాన్ని ప్రధాన మంత్రి ఖండించారని, ఇట్టి కార్యక్రమాలు పార్టీ సమైక్యతను దెబ్బతీయగలవని హెచ్చరించారని తెలుస్తున్నదిమొదటిబిల్లులోనిసిద్ధాంతానికేతాను కట్టుబడి ఉంటానని శ్రీ కృష్ణమాచారి చెప్పినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు సభ్యులుకూడా ఉన్న సెలెక్టు కమిటీ నిర్ణయం, ఆర్థికమంత్రిని సందిగ్ధావస్థలో పెట్టినదని, ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఇకముందు సెలెక్టుకమిటీలలోని కాంగ్రెసు సభ్యులు తమలో తాము, హాజరైన మంత్రితో కూడా చర్చలు జరపడం మంచిదని ప్రధాని సూచించారని తెలుస్తున్నది.

ఈ సమస్యపై పత్రికలకు సభ్యులు తెలోగ్గరాదని, అలా జరిగితే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినగలదని, కొన్ని రాష్ట్ర కాంగ్రెసు పార్టీలలో జరిగినట్టే, కేంద్రంలో కూడా జరుగడం మంచిదికాదని శ్రీ నెహ్రూ పార్టీకి తెలియజేశారని తెలుస్తున్నది.

పెకింగ్ నుంచి లాసాకు రైలుమార్గం

చైనా యోచన

ఖాట్మండూ, డిసెంబరు 13:— పెకింగ్ నుంచి లాసాకు రైలుమార్గం నిర్మించడానికి చైనా సంకల్పించినట్టు నేపాల్‌లోని ఒక వార్తాసంస్థ వెల్లడించింది.

ఇటీవల చైనాలో పర్యటించి వచ్చిన నేపాల్ జాతీయ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ విశ్వబంధు థాపేతో జరిపిన ఇంటర్వ్యూలో ఈ విషయం తెలియవచ్చినట్టు ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

అదనపు భూమిశిస్తు రద్దు చేయాలి

యునైటెడ్ డెమోక్రాటిక్‌ఫ్రంట్ అభ్యర్థన

హైదరాబాదు, డిసెంబరు 12 :— రాష్ట్రంలో ఇటీవల సంభవించిన అనావృష్టి, వరదలువల్ల నష్టపడిన రైతులకు సహాయపడేందుకు అనువుగా భూమిశిస్తును క్రమబద్ధం చేయడానికి వెంటనే చర్యలుతీసుకోవాలని నిన్న ఇక్కడ ప్రభుత్వాన్ని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ సర్వసభ్య సమావేశం అభ్యర్థించింది. అదనపు భూమిశిస్తును రద్దు చేయాలని కోరారు.

ఈ సమస్యపై ఒక విజ్ఞాపనను రూపొందించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించడానికి రాయబారం వెళ్లడానికి క్రింది వారితో ఉపసంఘాన్ని నియమించారు: శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి, చిన్న అప్పలనాయుడు, ఎల్. ఎన్. సన్యాసిరాజు, సి. బాలిరెడ్డి, వేమారెడ్డి వెంకటరెడ్డి, జి. విశ్వనాథరెడ్డి, కులశేఖరరెడ్డి.

ధరలను అదుపులో పెట్టడానికి వెంటనే చర్యలను ప్రభుత్వం తీసుకోవిషక్షంలో ఈసందర్భంగా పరిపాలనపట్ల ప్రజలకుగల అసంతృప్తిని వ్యక్తపరచడానికి వారు ఆందోళనను సాగించవచ్చని పక్షవారు అభిప్రాయపడ్డారు. ఆహారధాన్యాలకు సరసమైన ధరలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ ప్రకారం ఉత్పత్తిదారులనుంచి ప్రధానంగా రాష్ట్రప్రభుత్వమే కనీసధరలకు విల్వలను కొని, దళారీల ప్రమేయం లేకుండా వినియోగదారులకు లభ్యపడేటట్టు చూడాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు కనీసధరలు గిట్టుబాటు అయ్యేటట్టు చూచి, అవసరప్రోత్సాహం ఇస్తే, దేశంలో ఆహార కొరతను తీర్చడంలో రైతులు తోడ్పడగలుగుతారని యు. డి. ఎఫ్. అభిప్రాయపడింది.

ఈ సమావేశానికి పార్టీనాయకుడు శ్రీ కె.వి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శాసనసభలోని ఈఫ్రంట్‌కు సంబంధించిన ముప్పై ఏమందికి ఇరవై మంది హాజరైనారు.

భారతదేశానికి ఫ్రెంచి కారవెల్ విమానాలు

పారిస్‌లో భారతరాయబారికి ఒక విమానం అప్పగింత

పారిస్, డిసెంబరు 13:— ఫ్రాన్సునుంచి ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన మూడు కారవెల్ విమానాలలో ఒకదాన్ని పారిస్‌లోని భారతరాయబారి శ్రీ నవాబ్ అలీయావర్ జంగ్‌కు నిన్న ఇక్కడి అధికారరీత్యా అప్పగించారు.

ఈ కారవెల్ విమానం ఖరీదు 160 లక్షల రూపాయలు. వచ్చే శనివారం ఇది భారతదేశానికి బైల్దేరి వెళుతుంది. రెండు మూడు వారాల వ్యవధిలో మిగతా రెండు విమానాలు కూడా అప్పగించబడతాయి.

ప్రాచ్యదేశాలు ఫ్రెంచి కారవెల్ విమానాలను వినియోగించడం ఇదే ప్రథమం.

'కాంగ్రెసు ప్రెసిడెంట్ ప్రత్యేక రైలు'

మద్రాసునుంచి భువనేశ్వర్‌కు నడపడానికి టి.ఎన్.సి.సి ఏర్పాట్లు

మద్రాసు, డిసెంబర్ 12:—భారతజాతీయ కాంగ్రెసు 68 వ మహాసభలో పాల్గొనడానికి తమిళనాడు, ఆంధ్రనుంచి నాయకులు, ప్రతినిధులు, కాంగ్రెసు కార్యకర్తలు భువనేశ్వర్‌కు వెళ్ళడానికివీలుగామద్రాసునుంచి—భువనేశ్వర్‌కు ''కాంగ్రెసు ప్రెసిడెంట్ ప్రత్యేక రైలును'' నడపడానికితమిళనాడుకాంగ్రెసుకమిటీ ఏర్పాట్లు చేస్తున్నది.

జనవరి అయిదవతేదీ మధ్యాహ్నంనుంచి భువనేశ్వర్‌లో ఆ సభల కార్యక్రమం ప్రారంభమవుతుంది.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కామరాజ్ తోకలిసి, ఈ ప్రత్యేక రైలులో తమిళనాడు ప్రతినిధులు, కాంగ్రెసు కార్యకర్తలు వెళ్ళగలరని టి. ఎన్. సి. సి. ప్రకటించింది. ఈ ప్రత్యేక రైలుజనవరిమూడురాత్రి మద్రాసు సెంట్రల్ స్టేషన్‌నుంచి బయలుదేరి, జనవరి అయిదుకు భువనేశ్వర్‌కు చేరగలదని తాత్కాలికంగా నిర్ణయించబడింది.

మార్గమధ్యంలో ఆంధ్రప్రాంతంలో ప్రధాన స్టేషన్‌లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ స్వాగత ఏర్పాట్లను చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ నాయకులు, ప్రతినిధులు, కాంగ్రెసు కార్యకర్తలు విజయవాడలో ఈ ప్రత్యేక రైలులో ఎక్కుతారు. అక్కడ రెండు రైలుపెట్టెలను అదనంగా తగిలిస్తారు.

ఏ.ఐ.సి సి.చే కార్యక్రమం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూఅధ్యక్షతన ఇక్కడ ఈనెల 29 నుంచి మూడురోజులు కాంగ్రెసు వర్కింగ్ కమిటీసమావేశమవుతుంది.అనంతరం,కాంగ్రెస్ మహాసభల సందర్భంగా భువనేశ్వర్‌లో జనవరి అయిదున తిరిగి వర్కింగ్ కమిటీ సమావేశమవుతుంది.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభల కార్యక్రమాన్ని ఖరారుచేస్తూ ఏ. ఐ. సి. సి. నిన్న ఇక్కడ పత్రికా ప్రకటన చేసింది.

జనవరి అయిదు : మధ్యాహ్నం వర్కింగ్ కమిటీ సమావేశం.

జనవరి ఆరు : జెండాప్రతిష్ఠ, వర్కింగ్ కమిటీ సమావేశం, మధ్యాహ్నం మూడునుంచి రాత్రి ఏడువరకు ఏ. ఐ. సి. సి., విషయనిర్ణయ సంఘ సమావేశం.

జనవరి ఏడు : ఉదయం 9—30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకూ, తిరిగి మూడు నుంచి రాత్రి ఏడువరకూ విషయనిర్ణయ సంఘ సమావేశాలు.

జనవరి ఎనిమిది : ఉదయం 9—30 నుంచి ఒంటిగంటవరకు, తిరిగిమూడునుంచి రాత్రి ఏడువరకూ విషయనిర్ణయసంఘ సమావేశాలు.

జనవరితొమ్మిది: ఉదయం 9—30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు విషయనిర్ణయ సంఘ సమావేశం. మధ్యాహ్నం మూడునుంచి రాత్రిఏడువరకుమహాసభ.

జనవరి పది : ఉదయం 9—30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు, తిరిగి మూడు నుంచి రాత్రి ఏడువరకు మహాసభ సమావేశాలు.

అవసరమయ్యేపక్షంలో జనవరి పదకొండున మహాసభ సమావేశం జరుగవచ్చు.

శ్రీ ఫిజో సమస్య

లోకసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

నాగ తిరుగుబాటు నాయకుడు శ్రీ ఫిజో ఏమైనా సంప్రదింపులు జరుపదలిస్తే, నాగ రాష్ట్రప్రభుత్వంతో ఆయన మాట్లాడాలని, శ్రీ ఫిజోతో చర్చలుజరపడానికి నాగరాష్ట్ర ప్రభుత్వం అంగీకరించేపక్షంలో, అందుకు తగిన అవకాశాన్ని కలిగించగలమని శ్రీ నెహ్రూ ప్రశ్నోత్తరాలసమయంలో నిన్న లోకసభలో చెప్పారు. తనను కలవాలనేఅభిలాషను ఇటీవల శ్రీ ఫిజో వ్యక్తపరచడం జరుగలేదని స్పష్టీకరించారు.

హత్యలను కోరే తిరుగుబాటునాయకునితో ప్రభుత్వం ఎలా ''సంప్రదింపులు'' జరుపుతుందని, అట్టిసంప్రదింపులకు తాను తీవ్ర అభ్యంతరాన్ని తెలుపుతున్నానని శ్రీ వాజపాయీ చెప్పారు.

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలి

శ్రీ ఎస్. యం. జోషి ప్రకటన

అంబాల, డిసెంబరు 13:— మహారాష్ట్రలో గోవాను వెంటనే విలీనీకరణం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజా—సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఎం. జోషి ప్రకటించారు. ప్రత్యేకరాష్ట్రాన్ని కావాలని వాదించేవారిని బలపరచడంవల్లనే గోవా ఎన్నికలలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయిందని, ఇది కాంగ్రెస్‌కు కనువిప్పుకావాలని ఆయన అన్నారు.

శ్రీ కైరాన్‌కు అల్హాబాద్ హైకోర్టు నోటీసు

అల్హాబాద్, డిసెంబర్ 12:— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై విచారణ జరపాలంటూ అంబాలా డివిజన్ మాజీ కమిషనర్ శ్రీ కపూర్ దాఖలు చేసిన దరఖాస్తును పురస్కరించుకుని నిన్న అల్హాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బ్రూమ్, న్యాయమూర్తి శ్రీ జ్ఞానేంద్రకుమార్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు నోటీసు జారీచేశారు.

జనవరి 29 కి దరఖాస్తు విచారణకు న్యాయమూర్తులు ఉత్తర్వుచేశారు.

తనపై పంజాబ్ ప్రభుత్వం పెట్టిన క్రిమినల్ కేసులలో తప్పుడు సాక్ష్యాలను కల్పించిన నేరాలను చేశారని సర్దార్ ప్రతాప్‌సింగ్‌కైరాన్‌పై దరఖాస్తులో శ్రీ కపూర్ ఆరోపించారు.

నాగార్జునసాగర్‌డామ్ చీఫ్ ఇంజనీర్‌కు సన్మానం

శ్రీ ఏ. పి. రంగనాథస్వామి

విజయపురి, డిసెంబరు 12 :— నాగార్జునసాగర్ డాంకు చీఫ్ యింజనీరుగా యిటీవల నియమితులైన శ్రీ ఏ. పి. రంగనాథస్వామికి నాగార్జునసాంస్కృతిక సమితివారు ఘన సన్మానం చేశారు.

సభకు అధ్యక్షత వహించిన నాగార్జునసాగర్ కెనాల్స్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. పి. చలపతిరావు శ్రీ రంగనాథస్వామి గుణగణాలను ప్రస్తుతిస్తూ ఇలా అన్నారు :

''శ్రీ రంగనాథస్వామి అకుంఠితదీక్ష, సేవాతత్పరత, నిస్స్వార్థ దీక్ష వారికి ఈ ఔన్నత్యాన్ని కల్పించినవి. విద్యార్థి దశలోని ఉత్సాహం, పట్టుదల వారిలో యిప్పటికీ లేశమాత్రమయినా తగ్గలేదు. అటువంటి వారు చాలా అరుదు.''

నాగార్జునసాగర్ డాంలో సూపరింటెండింగ్ యింజనీర్లుగా పని చేస్తున్న శ్రీ కె. రామబ్రహ్మం శ్రీ టి.భావనారాయణ, డిప్యూటీ చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసరు శ్రీ సి. ఎ. శేషన్, రాజస్థాన్ చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసరు శ్రీ చలపతిరావు, సమితి అధ్యక్షులు శ్రీ చిపురుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ ఎన్. బి. నరసింహారావు శ్రీ రంగనాథస్వామి విశిష్ట వ్యక్తిత్వాన్ని గూర్చి ప్రసంగించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు శ్రీ గోలి వెంకట రామయ్య తాము వ్రాసిన పద్యాలు చదివి వినిపించారు.

శ్రీ రంగనాథస్వామి తమకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ,—భావి భారతభాగ్యోదయానికి కారణభూతమయిన నాగార్జునసాగర్ డాం ప్రాంతంలో ఏర్పడిన సారస్వత సాంస్కృతిక సమితి కార్యకలాపాలకు అభినందించారు.

ప్రఖ్యాత నటులు శ్రీ మల్లాది సూర్యనారాయణ ''హరిశ్చంద్ర'' నాటకంలో ఒక ఘట్టం ఏకపాత్రాభినయం ప్రదర్శించి సభికులను సంతోషపరిచారు.

సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. శ్రీరామశర్మ వందనసమర్పణ చేశారు. జాతీయగీతగానంతో సభ ముగిసింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రితో గోమంత్ అధ్యక్షుని చర్చ

బొంబాయి, డిసెంబరు 13:— గోవా ఎన్నికలలో అధికస్థానాలు సంపాదించుకొన్న మహారాష్ట్రవాది గోమంతక్ అధ్యక్షుడు శ్రీ దయానంద బండోద్కర్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌ను నిన్న యిచ్చట కలుసుకొని గంటసేపుకుపైగా సంప్రతింపులు జరిపారు.

గ్రూప్ కెప్టెన్ ప్రకాష్ చంద్ర

జెయిలు ఆసుపత్రిలో చేర్చబడినట్టు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— సూరత్‌లో హత్యచేయబోయాడన్న నేరంపై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టుచేయబడిన భారతవైమానిక దళాధికారి గ్రూప్ కెప్టెన్ ప్రకాష్‌చంద్రను ఇక్కడి జెయిలు ఆస్పత్రిలో చేర్చినట్టు తెలుస్తున్నది. విశ్వసనీయవర్గాల వార్తలనుబట్టి గ్రూప్‌కెప్టెన్ ప్రకాష్‌చంద్ర స్వల్పమైన అస్వస్థతతో బాధపడుతున్నట్టు తెలుస్తున్నది. ఒకవిదేశీయుని అత్యంత ప్రధానమైన సమాచారాన్ని అందజేస్తున్నాడన్న నేరంపై డిసెంబర్ 9 వ తేదీన అతన్ని అరెస్టుచేశారు.

బర్తరఫ్ చేయబడే సమయానికి గ్రూప్ కెప్టెన్ ప్రకాష్‌చంద్ర భారతవైమానికదళానికి చెందిన అక్కౌంట్స్‌శాఖలో అధికారిగా పనిచేస్తున్నాడు.

ప్రకాష్‌చంద్రఒకవిదేశవనితనుపెళ్లిచేసుకున్నాడు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17

మొదటి పూతలోనే అరికాళ్ల మంటలు తగ్గును

బ్రైటక్రీమ్

బ్రైట్ క్రీమును పై పూతగా ఉపయోగించిన అరికాళ్ల మంటలు, పగుళ్లు, ఒరుపులు, కాల్పులు, చిడుము, గజ్జి, కాళ్ల, చేతుల నరములు లాగుట, చర్మముపగిలి బీటలువారుట, స్పర్శజ్ఞానము లేకపోవుట, శోధి మొదలగు సమస్త చర్మవ్యాధులకు అమోఘముగా పనిచేయును.

తయారు చేయువారు : బ్రైట్ ప్రాడక్ట్స్ (రిజిష్టర్డ్) హైదరాబాద్-22.

ఈ సీటుమీద



సైకిలింగ్‌లో హాయిని తెలుసుకోగలుగుతారు

WRIGHTS

రైట్స్ ఒలింపిక్ సాడిల్

హాయిని కల్గించడానికి డిజైను కావించబడ్డాయి...చాలాకాలం మన్నడానికి డిజైను కావించబడ్డాయి...ప్రతిదినము సైకిలింగ్ ఉల్లాసవంతంగా చేయడానికి డిజైను కావించబడ్డాయి.

మీకు హాయిగాఉండటానికి సీటుపైన ఉండే మన్నికైన బట్ చర్మము మెత్తగా వంగినా ఏకరీతిగా లొక్కుతున్నా రూపం చెడకుండా దిట్టంగా ఉంటుంది. దానిమూడు కాయిల్డ్ స్ప్రింగులు అన్ని దెబ్బలను తట్టుకుంటాయి. రైట్స్ ఒలింపిక్ సాడిల్ సైకిల్ తొక్కడాన్ని ఉల్లాసవంతం చేస్తుంది.

రైట్స్ ఒలింపిక్ సాడిల్స్ రెండు రకాలుగా లభిస్తుంది-90/3B మూడు పరుసలుగా వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్ మరియు 95/1S. సాధారణ వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్—రెండుకూడ ముందు లూప్ ఫిట్టింగులు కలవి.

హెర్క్యులిస్ మరియు, ఫిలిప్స్ సైకిళ్లకు రైట్స్ ఒలింపిక్ సాడిల్ 95/1S అమర్చి విడిభాగాలు లభిస్తాయి.

తయారుచేయువారు :
ది రైట్ సాడిల్ అఫ్ ఇండియా
మద్రాసు-53.
Member TI Group
JWT/TIC/WS-2454

ముచ్చటైన ఉంగరాల జుత్తు రహస్యం

కాస్టారాల్

'మంచి సువాసనగల ఆముదం'

ది కలకత్తా కెమికల్ కం. లి.
కలకత్తా-29.
CASP-171-63

స్థానిక అమ్మకముల ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు—1.

రేడియో

ఆదివారం - డిసెంబరు 15
శక 1885 మార్గశిర 24

హైదరాబాదు - ఎ 405.4 మి

ఉదయం:6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ,6—35సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—45క. ఎస్. బేగ్:తంబూరా, 8—15దేశభక్తి గీతాలు:బృందగానము. 8—30సుబద్ధ సంగీత్, 8—45పిల్లలకు పాటలు, 9—30 ఓంకారనాథ్ ఠాకూర్:ఖయాల్. మధ్యాహ్నం: 12—30వి(త్రలేఖ్, 1—00రంగవల్లి, (స్త్రీల కార్యక్రమము జలీలున్ సీనియర్ నాటిక 2వ భాగం, (శోతలు కోరిన పాటలు, వార్తావసరాఖ్య 1—50తె. వా., 2—00 వాతావరణసూచన (పాదేశిక్ సుగం సంగీత్, 2—20బాలానందం, పిల్లల కార్యక్రమము, ఐదు నోటికాదితమురాలు కనుహిమాలయశిఖరాలమీద పెట్టిన బాలస్కూల్, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు 6—05(పాం. వా., 6—15 (పస్తుతాంశం, 6—20నగరవాణినగర (శోతలకు7—00తె.వా., 7—45చి(త్రగీతం, 8—25 వీణా సంగీతం, 8—30వి. జి. జోగ్:వయొలిన్, 9—45 హైదరాబాద్ బి ఎజ, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఒ 89.42 మీ

ఉదయం:8—30 కె. అనంతరామారావు: వయొలిన్, సి. ఎస్. లక్ష్మీనారాయణన్:మృదంగం, మధ్యాహ్నము: 12—30 హైదరాబాద్ ఎ ఎజ, 12—10వాద్య సంగీతం, 2—20హైదరాబాద్ ఎ ఎజ. సాయంత్రము: 6—00హైదరాబాద్ ఎ ఎజ, 6—20గ్రామస్థుల కార్యక్రమము, 7—00తె. వా., 7—15 (గామస్థుల కార్యక్రమము, 8—30సంగీతరూపకముకనురంజని పాటలు, 9—25పీఠాపురసంగీతం, 9—30హైదరాబాద్ ఎ ఎజ, 9—45తబలా, డి. కె. పట్టమ్మాళ్ ఎన్. ఎస్.శర్మ: వయొలిన్, పాల్ఘాట్కుంజుమణి:మృదంగం ఆర్. ఎస్ కృష్ణమూర్తిరావు:ఘటం, 11—35వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 157.1 మీ

ఉదయం:6—30 భక్తిరంజని, 6—35 (పసార విశేషాలు, 6—45భక్తిరంజని:సూక్తిముక్తావళి ఆదిత్యహృదయ పారాయణం వి.లక్ష్మీకాంత్, 7—00 తె. వా., 7—15సంగీత శిక్షణ, 7—30ఆకాశవాణి, సాంస్కృతిక కార్యక్రమము, ఆధ్యాత్మిక వ్యాఖ్యానం జి. సూర్యనారాయణ శర్మ, 7—45భక్తిరంజని, 8—15దేశభక్తి గీతాలు, 8—30బాలానందం, పిల్లలకార్యక్రమము కాకులు, ఉడతలు పాటలు. మధ్యాహ్నము:12—30 రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ (బ్రహ్మానందం:వయొలిన్, 1—50తె. వా., 3—00తరుణభారతి యువజనుల కార్యక్రమము నిజాయితీ నాటిక అమ్మ పిలుస్తోంది కథానిక. సాయంత్రము:6—00 స్థానిక ప్రకటనలు, 6—05(పాం. వా., 6—15నేటి విశేషాలు, 6—20(గామస్థుల కార్యక్రమము పాడిపంటలు వడమూరు లక్ష్మణ ఉదయను, 7—00తె. వా., 7—15 (గామస్థుల కార్యక్రమము, 7—30 సాంస్కృతిక వకస్వతి సమీక్ష, 7—45లాల్గుడి జి. జయరామన్, లాల్గుడి జి. (శ్రీమతి బ్రహ్మానందన్:వయొలిన్, 8—45 సర్వ సంగీతం, 9—25ఈ వారం పాట, 9—45లలితసంగీతం: వి లక్ష్మి, 10—00సరస్వతి కృష్ణమూర్తి, 10—35వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం:6—45 మంగళగానం, 7—05 ఈ మానవ పాట, 7—30చ(త్రగానం. మధ్యాహ్నము:12—30కర్నాటక, 1—00హిందూస్థాని సంగీతం, 1—30గానకలంజలి, 2—20 జానకిస్వామినాథన్. సాయంత్రము:5—30 వాసుదుర్గ కె. వెంకటరామన్, 7—30ఎస్. ఎస్. (పభావతి:వీణ, 8—00ఎన్. ఎల్. గాన సరస్వతి, 8—30తిక్కనతీర్ల కథ, 8—55 విరామసంగీతం, 9—00టి. ఎస్. వాసుదేవన్, 9—45వత్సల్ కళ్యాణం హరికథాకాలక్షేపం, రంగనాయకి జయరామన్, 10—30వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి 211.8 మీ

ఉదయం:6—45మద్రాసు వ ఎజ,7—00 తె. వా., 7—15 సంగీతాంజలి, 7—30 జామ్నా దేవిక్,మధ్యాహ్నము:10—45 ఆట విడుపు పిల్లల కార్యక్రమము, 11—30వాద్య గోష్ఠి, 1—40గీతాంజలి, 1—50తె. వా., 2—00మధుర గీతం సాయంత్రము:6—35 (శోతలు కోరిన పాటలు, 7—00తె. వా., 7—15క్లారినెట్, వీణ:నిరయ వీర్యాంతకులు, 8—10మద్రాసు ఎ ఎజ, 8—30 ఎల్.ఎస్. (పభావతి:వీణ, 10—35 (పసారసమాప్తి.

(పింటింగ్(పెస్ల యజమానుల సంఘ వార్షికోత్సవం

రాజమండ్రి, డిసెంబర్ 12:— రాజమండ్రి (పింటింగ్ (పెస్సుల యజమానుల 16 వ వార్షికోత్సవం శ్రీ కోటపల్లి సత్యనారాయణ అధ్యక్షతను జరిగింది. (శీయుతులు అక్కినపల్లి నాగేశ్వరరావు చి(త్రపు నాగరాజు, కుర్మాల కృష్ణమూర్తి, పి. సూర్యనారాయణరావు, టి. వి. రమణయ్య, పోలా బత్తుల వెంక(టావు (పింటింగ్ (పెస్సుల యజమానులకు రాజమండ్రిలో పరువుతున్న సమస్యలపై (పసంగించారు. (శీ పోలా (పగడ సూర్యనారాయణ అధ్యక్షుడుగా, (శీ చి(త్రపు నాగరాజు ఉపాధ్యక్షుడుగా (శీ పసల సూర్యచం(దరావు కార్యదర్శిగా, (శీ పోలాబత్తుల వెంక(టావు సహాయకార్యదర్శిగా (శీ బొడ్డేటి వెంకటరత్నం కోశాధికారిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

శివకథా కాలక్షేపము

విజయవాడ, డిసెంబర్ 13:— విజయవాడ సూర్యారావుపేటలో (శీ సోమయాజుల వెంకట కృష్ణారావు గారి ఇంటివద్ద 'సంగీత సాహిత్య భూషణ' (శీ మరుమట్ల సదాశివశాస్త్రిగారిచే శివకథా కాలక్షేపములు నిత్యము రా.గం. 8—00 నుండి జరుగుచున్నవి. (శోతలు పలువురు వారి కథా విధానాన్ని (పశంసించారు.

వ్యవసాయ విస్తరణ శాఖాధికారులకు శిక్షణ తరగతులు

విజయవాడ, డిసెంబర్ 12:— ఇక్కడ రామమోహన (గంథాలయంలో 9 వ తేదీనుంచి 11 వ తేదీ వరకు కృష్ణా, గుంటూరు జిల్లాలలోని వ్యవసాయ విస్తరణ శాఖాధికారులకు (పత్యేక శిక్షణ (ఇన్ సర్వీసు (ట్రైనింగు) గరపబడినది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఏలూరు సాం(ద వ్యవసాయ పథక సలహాదారులు (శీ యరల్ ఐ. బేకన్ అధ్యక్షత వహించారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు (శీ సి.పి. శాస్త్రి సభకు (పారంభోత్సవం చేశారు. కృష్ణాజిల్లా వ్యవసాయశాఖాధికారి (శీ కె. అప్పలనరసయ్య (పధాన నిర్వాహకులుగా వ్యవహరించారు.

కేం(ద (పభుత్వపు ఐక్స్టెన్షన్ సాయిల్ కన్సర్వేటివ్ ఆఫీసరు డాక్టర్ (శీ పి. హెచ్. కృష్ణమూర్తి వరిసాగుకు ఎరువువేయడంగురించి (పసంగించారు. (శీ బేకన్ వ్యవసాయ విస్తరణ సర్వీసు పద్ధతిలో బోధన—(శీ హారిపన్ టైలర్ నేలలు, శిక్షణ, అభివృద్ధి గురించి ఉపన్యసించారు.

ఆం(ధ(పదేశ్ (పభుత్వ వ్యవసాయ శాఖాధికారి (శీ డి. నీలంరాజురెడ్డి ఈ కార్యక్రమంలో సహాకరించిన (శీ బేకన్ను అభినందించారు. శిక్షణ తరగతులు వ్యవసాయ పరిశోధనలలో ఆధునిక పద్ధతులను తెలుసుకొని రైతుల కందించడం పాలనావసరమని వక్కాణించారు. ఈవిధంగా తరగతులు ఇతర(పాంతాలలోగూడ నిర్వహించడం ఉపయోగకరమని సూచించారు. (పభుత్వం (పత్యేకంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును ఆమోదించినందుకు సంతోషం (పకటించారు. వ్యవసాయ పరిశోధన ఇక ముందు విస్తృతంగా జరుగుననీ, దానికి పూర్తి బాధ్యత విశ్వవిద్యాలయం స్వీకరించ గలదని అన్నారు.

విజయవాడలో జి. టి. వార్నర్

ఫైర్ స్టన్ సంస్థ సేల్సు డైరెక్టరు

విజయవాడ, డిసెంబరు 12:— ఫైర్స్టన్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ సేల్సు డైరెక్టరు (శీ జి. టి. వార్నర్, (శీమతి వార్నర్లు సిక్కు ఇక్కడకు వచ్చిన సందర్భంలో (శీ హర్బన్సింగ్, (శీమతి హర్బన్సింగ్లు తమ ఇంట్లో విందు ఏర్పాటు చేశారు.

(శీ వార్నర్ తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

(శీ పోగంటి సూర్యనారాయణ విన్నకొండ (పభుత్వ వేదిక్ హైస్కూలులో వార్నర్ దంపతులకు విందు చేశారు. సాయం(తం బెజవాడ టైర్ డీలర్ల సంఘం అల్పాహారవిందు చేసింది.

పొట్టి (శీరాములు వి(గహ (పతిష్ఠాపన

ఈమని, డిసెంబర్ 10:—ఈమనిసమితిలోని కొల్లకలూరు (గామంలో హనుమాన్ యాక్టివ్ క్లబ్ (శీ పొట్టి (శీరాములు వి(గహాన్ని (శీ గద్దె వెంకట (హ్మాయుడు(కొల్లకలూరు యువజన సంఘ అధ్యక్షుడు) ఆధ్యక్షతను జరిగిన సభలో (శీ పుట్టుబోతుల (శీరాములు (ఈమని సమితి అధ్యక్షుడు) ఆవిష్కరించారు.

(శీ తమ్మా (శీరాములు (తెనాలి మున్సిపల్ ఛైర్మన్) వి(గహోత్సవము జరిపారు. కొల్లకలూరు (గామస్థులు (శీ పుతుంబాక (శీరాములు,తమ్మా (శీరాములుకు స్వాగతప(త్రాలు సమర్పించారు.

(శీయుతులు పుట్టుబోతుల (శీరాములు, కూచిపూడి వెంకటేశ్వర రావు, పొట్టి (శీరాములు ఆం(ధరాష్ట్ర సిద్ధికోసం ఆత్మార్పణలు గురించి (పసంగించారు. వి(గహదాతలు (శీ గుడివాడ హనుమంతరావు (తెనాలి) ఆలీతురమ వి(గహ శిల్పి (శీ మునిపల్లి వీరస్వామి (తెనాలి)కి పూలదండ సత్కారం చేశారు. (శీ గోపిశెట్టి బాలయ్య అందిన సమర్పణ గానం చేశారు. అతిథులకు (శీ హనుమంతరావు అల్పాహారవిందు చేశారు. (మ. వి)

(శీ మాతా శారదాదేవి జయంతి

తెనాలి, డిసెంబరు 10:— స్థానిక హిందూ యువజన సమాజం నిర్వహించిన చిట్టూరి బాలకృష్ణ శాస్త్రి మెమోరియల్ మిడిల్ స్కూలు హాలులో 7 వ తేదీన (శీ మాతా శారదాదేవి 111 వ జయంతి సభ తెనాలి మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పోలిరాజు చలపతిరావు అధ్యక్షతను జరుపబడింది. వేదోక్తముగా మాతృదేవికి పూజలు జరుపబడిన అనంతరం బందేమాతరం (పార్థనతో సభ (పారంభించబడింది.

డిప్యూటీ కలెక్టర్ సరమాజ (పముఖులు (శీ పాలకొల్లు సోమనాథశాస్త్రి (శీ మూడిగొండ రామకృష్ణలింగశాస్త్రి, (శీ రామకృష్ణ కరణాకరని, శారదాదేవి జీవిత చరి(త్రముగురించి, సనాతనధర్మము, భగవద్గీత గురించి ఉపన్యసించారు.

డాక్టరు చలపతిరావు పెద్దలను ఆదర్శముగా తీసుకొని వృద్ధిలోకి రావలసినదని బాలబాలికలను ఆశీర్వదించారు. సభకు విచ్చేసిన బాలబాలికలకు, పురజనులకు (శీదేవిశారీ తీర్థ(పసాదము తీయ బడినాయి. పౌరశాల మేనేజిమెంటు తరఫున (శీ యుర్లపాటి వెంకటరావు వందన సమర్పణ గావించారు.

విశాఖ (పేమ సమాజంలో వివాహమహోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 10:— స్థానిక (పేమసమాజ బాలికా చిరంజీవి సౌభాగ్యవతి (పేమ వెంకటాచలకనీ, (శీ బి. వెంకటేశ్వర్లు, కుటుంబ కుమారుడు రాధాకృష్ణమూర్తికీ (శోష్మదిన తేదీన సమాజ (పాంగణంలో వైభవంగా వివాహం జరిగింది. వివాహానికి పలువురుఛాప్స్, వధూవరులకు అనేక బహుమతులు (పసాదించారు. జాలోలుండిభుభాకాంక్షలు పంపారు. సాయంకాలం ఆర్ట్సకళాసమితివారిచే 'ఉత్తరగో(గహణం, యు(దరకధ చెప్పబడింది.

పూర్ణ, శీయుతు (శీ(పరంటారు (శీ (గంధి (బహ్మాతి వివాహానికయిన ఖర్చంతా భరించారు.

(పేమసమాజ సంరక్షణలో పెరిగిన 20 మంది ఆడపిల్లలకు, ముగ్గురు మగపిల్లలకు ఇంతవరకు వివాహాలు చేయడం జరిగింది.

సాంస్కృతిక ఉత్సవాల (పాదాన్యం

హైదరాబాద్లో ముఖ్యమంత్రి (శీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 13:— విద్యార్థి దశలో లలితకళలను నేర్చుకోడానికి గట్టిపునాదులు పడితే, ఉత్తమ (పముఖ నటులు, గాయకులు, నర్తకులు కావడానికి వీలున్నదని మొన్నరాత్రి ఇక్కడ ముఖ్యమంత్రి (శీ సంజీవరెడ్డి వక్కాణించారు.

అంతర—కళాశాల సాంస్కృతిక ఉత్సవాల నాట్య, నాటక, సంగీత పోటీలకు ముఖ్యమంత్రి (పారంభోత్సవంచేస్తూ, నిత్యజీవితంలో విసిగి వేసారే (పజలకు ఉల్లాసపర్చడానికి సాంస్కృతిక ఉత్సవాలు చాలా అవసరమన్నారు. అందుకే (పభుత్వం అకాడమీలను స్థాపించిందన్నారు.

గంటలతరబడి అసెంబ్లీ, కౌన్సిల్ కార్య(క్రమాలలో గడిపిన తర్వాత, ఇటువంటి ఉత్సవాలలో పాల్గొనడం మంచి అవకాశంగా భావిస్తున్నారు.

ఇటువంటి ఉత్సవాలను నిర్వహించే సంస్థలు ఆర్థిక ఇబ్బందులవంటి అనేక సమస్యలను ఎదుర్కోవలసివస్తున్నదని చెప్పారు. యూనివర్సిటీ తరఫున సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగించడమూ, సంగీత నాటక అకాడమీ శాఖగా నిర్వహించడమూ అనే విషయాన్ని యువకులే కారులు నిర్ణయించుకోవా లన్నారు. అకాడమీలు పెద్దలకు మా(త్రమేకాదని, యువకులను అన్ని విధాలా (పోత్సహించాలని అన్నారు.

ఈ (పారంభోత్సవసభకు అధ్యక్షతవహించిన విద్యాశాఖమంత్రి (శీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు కొత్తముఖాలను తెరకుతేవడానికి ఇటువంటి ఉత్సవాలు అవసరమన్నారు. విద్యార్థులలో నాటకకళపట్ల ఆసక్తిని పెంచడానికి వీలవుతుం దన్నారు.

డాక్టర్ సి. నారాయణరెడ్డి, (శీ ఉష్ణ(శీ, మాట్లాడారు. సెవెన్స్టార్స్ సిండికేట్ అధ్యక్షుడు (శీ శాండిల్య స్వాగతం చెప్పారు.

ఈ ఉత్సవాలు 19 వరకూ కొనసాగుతవి. సెవెన్స్టార్స్ సిండికేట్ వీటిని రాష్ట్రకొటలోని తిలక్ మెమోరియల్ హాలులో ఏర్పాటుచేసింది.

దాళవా జోన్లు మార్పరాదు

(పభుత్వానికి అభ్యర్థన

అమలాపురం, డిసెంబర్ 10:— తెలిస్కూ ఆఫీసర్ల లోగడ క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణయించిన రెండవ పంట జోన్లను యిప్పుడు మార్చ రాదని కోరుతూ కోనసీమ డెవలప్మెంటు బోర్డు ఇరిగేషన్ శాఖామం(త్రికి మెమోరాండం సమర్పించింది.

1943 వ సంవత్సరంలో భూయంగాను, వరుస క్రమంలోను జోన్లు నిర్ణయిస్తూ (పభుత్వం ఉత్తరువు జారీచేసిందని మెమోరాండంలో పేర్కొనబడింది. లోకల్ రైజేషన్ వచ్చిన తరువాత మూడేళ్ళకో ఆరుసేళ్ళకో ఆయా (పాంతాల రైతు స్థితులను గూర్చిన విషయాలు, శాస్త్రీయ వివరాలు సేకరణచేయకుండగా నిర్ణయింపజేయడమైనది.

స్వతంగా దాళవా పంట వండటానికి గోదావరి డెల్టాలు ఆయకట్టుకు నీళ్ళిచ్చేలా అంగీకరిస్తూ (పభుత్వం 1950 లో ఉత్తరువు జారీచేసింది. ఇప్పటికే పరిశోధన పూర్తిచేస్తున్న కోనసీమ డెవలప్మెంటు బోర్డు కోరింది.

తాడేపల్లిగూడెం, జెన్నూరుస్కూళ్ళ భవనాలకు డబ్బు మంజూరు

ఏలూరు, డిసెంబరు 12:— పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ పాఠశాలల సంఘం కలెక్టరు (శీ జె. ఆర్. నాయక్ అధ్యక్షతను సమావేశమై తాడేపల్లి గూడెంలో, జెన్నూరులో పరిషత్ హైస్కూలు కోసం తరగతి గదుల భవనాల నిర్మాణానికి కేటాయింపు కింద వరుసగా 77,500 రూపాయలు, 48,000 రూపాయలు మంజూరు చేసింది.

ధర్మరాజ గూడెం హైస్కూలుకు 20 వేల రూపాయలు, పేదకొడు హైస్కూలుకు 13,200 రూపాయలుగాను స్వేచ్ఛా పథకం మంజూరు చేసింది. తాడేపల్లి హైస్కూలుకు (పత్యేకంగా వేయబడిన మరమ్మత్తులకు 11 వేల రూపాయలు మంజూరు చేయ్యడమైనది.

(శీమతి రాజకుమారి చౌదరి భాగవతారిణికి సన్మానం

విజయవాడ, డిసెంబర్ 13:— (శీ తెల్లాకుల వెంకటేశ్వరగుప్త, శివ్యసాయి (శీమతి యస్. రాజకుమారి చౌదరి భాగవతారిణి నిరాటంకంగా 20 రోజులు మహాభారత "కురుక్షేత్ర" పట్టాభి హరికథాగానం చేశారు. ఆమె కథాకథన కౌశలానికి పండితులు పామరులు పునరిగా (పశంసించారు.

(శీ సత్యనారాయణ భక్తసమాజంవారు ఆమెకు సువర్ణ కంకణం బహూకరించారు.

ఆమె తరగురువు (శీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్త, (శీ వల్లూ వెంకటనరసింహారావు(శీ బిరుదు తొడిగారు.

వివాహ మహోత్సవాలు

వెంకటగిరి టౌన్, డిసెంబరు 12:— వెంకటగిరి పంచాయతీ అధ్యక్షులు (శీ ఎస్. తిరుపాలునాయుడు అన్న కొమారుడు (శీ రాం పాలయ్యనాయుడు(సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు, వెంకటగిరి పంచాయతీ సమితి)కి చిరంజీవి (గామాధికారి (శీ బొర్లినేని శేషునాయుడు కొమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సీతాలక్ష్మమ్మకు కనుమర్తి (గామంలో 1 వ తేదీని వివాహం జరిగింది.

• • •

చింతగుంట (గామాధికారి (శీ బొక్కిసం హిరణయ్య కొమారుడు (శీ యానాదయ్యకు వ్యక్తి యు (శీ బేటు సుబ్బయ్య (నెల్లూరు) కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి ఆదిలక్ష్మమ్మకు నెల్లూరు (శీ కృష్ణ ధర్మరాజుల ఆలయంలో 2వ తేదీని వివాహం జరిగింది. (స. వి.)

(పత్యేక రైల్వేమండలం. గోదావరిపై వంతెన

ఆంధ్రులు ఆశవదలుకోవలసిందే నన్నట్టు రైల్వే బోర్డు చల్లని కబురు

కాకినాడ, డిసెంబర్ 12:— కొత్తగా (పత్యేక రైల్వేమండలం ఏర్పాటుచేసే విషయమై ఆరుగల నిర్ణయం (పధానంగా సరిపాలన, నిర్వహణాది అవసరాలపై ఆధారపడి వుంటుందికాని, (పాంతీయతనుబట్టి వుండదని ఇండియా (పభుత్వ రైల్వే మం(త్రిత్వశాఖనుంచి తూర్పుగోదావరిజిల్లా (పయాణీకుల సంఘ కార్యదర్శికి (వాసిన లేఖలో పేర్కొనబడింది.

(పయాణీకులసంఘం కార్యదర్శి (వాసిన లేఖకు వచ్చిన ఈ సమాధానంలో యింకా ఇలా వుంది:

"విజయవాడ, గుంతకల్లు, సికిం(దాబాద్, షోలాపూర్లతో సికిం(దాబాద్ (పధానకార్యాలయంగా (కొత్త రైల్వేమండలం ఏర్పాటు చేయాలనే సూచన గమనింపబడింది. మండలం ఎప్పుడయినా ఏర్పాటుచేయడం అంటూవుంటే, ఈ సూచన పరిశీలింపబడగలదు.

కాకినాడ మీదుగా లైను మరలింపు

"మెయిన్లైను కాకినాడ మీదుగా మరలించాలనే (పతిపాదన 1950 వ సంవత్సరంలో రాకపోకల రద్దీ, ఇంజనీరింగ్ సర్వేలు (పాతిపదికగా పరిశీలించబడింది. ఆర్థికదృష్ట్యా ఈ (పతిపాదన అనుకూలనీయంగా నిర్ణయించడమైనది. రాకపోకలు హెచ్చుగా జరిగే అవకాశంలేదు. వెలలు పెరిగిపోతున్న ఈ రోజులలో ఆ (పతిపాదనకు అవకాశాలు బొదిరవకుండా ఎక్కువేమీ లేవు. మెయిన్లైను మరలింపువల్ల తీర(పాంతంలోని తేమనేలలో బహుదూరం పయనించవలసి వుంటుంది. ఆటుపోటులకు గురికాగల ఈ (పాంతంలో రైల్వేలైను నిర్వహణ దుస్తరమైనది.

గోదావరిపై రోడ్డు (బిడ్జి

"రాజమహేం(దవరందగ్గర గోదావరి నదిపై రైల్వే(బిడ్జి మా(త్రమే నిర్మించాలనే మొట్టమొదట జరిగిన (పతిపాదన. గౌతమి, వశిష్ఠ నదులమీద రెండు రోడ్డువంతెనలు వేర్వేరుగా రవాణామం(త్రిత్వశాఖ నిర్మిస్తున్నది కనుక గోదావరిపై రైలు—రోడ్డు(బిడ్జి నిర్మించడంవల్ల కలిసివచ్చేఖర్చు ఏమీలేదు. తరువాత ఆం(ధ(పదేశ్ (పభుత్వంనుంచి (పజా(పతినిధుల నుంచి గోదావరి నదిపై రైలు—రోడ్డువంతెన నిర్మించవలసిందని విజ్ఞాపనలు వచ్చినవి.

"రైలు—రోడ్డువంతెన నిర్మాణంవల్ల కలుగగల అదనపుఖర్చు ఆ రోడ్డుసౌకర్యం కోరేవారే భరించవలసి వుంటుంది. వేరేఖర్చుగల రోడ్డుగాక, సన్నవిరోడ్డు, తేలికవాహనాలు పోవడానికి వీలుగా రోడ్డునిర్మించడమే సాధ్యమనీ, యిందుకు కోటి 50 లక్షలరూపాయలు ఖర్చుకాగలవనీ ఈ ఖర్చు రాష్ట్ర(పభుత్వం భరించడానికి సమ్మతించేటట్లయితే తెలుపవలసిందని తెలియ చేయడమైనది. ఈ (పతిపాదన యింకా ఆం(ధ(పదేశ్ (పభుత్వం ఆలోచనలోవుంది. తదనిర్ణయం తెలియజేయలేదు."

తెలుగురచయితల సహకారసంఘం

సంస్థాపనకు రాజమం(డిలో (పాథమిక సమావేశం చర్చలు

రాజమం(డి, డిసెంబర్ 12:— తెలుగు రచయితల సహకారసంఘ స్థాపనగూర్చి ఆలోచించేందుకుగాను 8 వ తేదీని కో—ఆపరేటివ్ సెం(ట్రల్బ్యాంకు ఆవరణలో (శీ రాళ్ళబండి సుబ్బారావు అధ్యక్షతను (పాథమిక సమావేశం జరిగింది.

(పభుత్వ కళాశాల తెలుగుశాఖ (పధానాచార్యులు (శీ పి. వి. ఎల్. నరసింహారావు, గవర్న మెంటు (ట్రైనింగ్ కాలేజి లెక్చరర్ (శీ గొడవర్తి సూర్యనారాయణ, (శీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి, (శీ చిలుకూరి రామభ(ద్ర శాస్త్రి, (శీ పోపూరి నరసింహం, (శీ మహీధర జగన్మోహనరావు (శీ అంకరాజు శంకరరావు, (శీ కనక్(పవాసి, (శీ ఓగిరాల వెంకట సుబ్బారావు (పభృత రచయిత లనేకమంది సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్ర రచయితల ఉపయోగార్థం రచయితల సహకారసంఘం ఏర్పాటు కొదగుపద్ధతులనుగూర్చి (శీ జగన్మోహనరావు తదితర రచయితలు చర్చించారు.

(శీ మహీధర జగన్మోహనరావు, (శీ ఓగిరాల వెంకటసుబ్బారావులకు ఈ సంఘ స్థాపనకు ఆం(ధ(పదేశ్లోని వివిధ (పాంతాల రచయితలతో అవసరమైన ఉత్తర (పత్యుత్తరాలు, సం(పదింపులు జరపటానికి అధికారమిస్తూ తీర్మానం ఆమోదించారు. (మ.వి)

విజయనగరానికి జర్మన్ పాదయాత్రికుల రాక

విజయనగరం, డిసెంబరు 10:— పశ్చిమజర్మనీనుంచి(శీ పీటర్విల్కిన్స్, (శీ ఆట్స్డాల్ఫ్ మన్ అనే యిరువురు యువకులు తూర్పు దేశాలలో పాదయా(త చేస్తూ ఇటీవల ఈవూరు చేరారు. (శీ విల్కిన్స్ జర్మనీ విశ్వవిద్యాలయంలో చి(త్రకళ,వాస్తుశిల్పం అధ్యయనంచేస్తున్నారు. (శీ డాల్ఫ్మన్ జర్మన్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అధ్యయనంచేస్తున్నారు.

ఈ ఇద్దరితో జూలైలో ఒకరూ, ఆగస్టులో ఒకరూ స్వదేశంలో బయలుదేరారు. ఇరువురూ ఆశ్చర్యకరంగా వారణాసిలో కలిశారు. అక్కడ నుంచి కలిసిగానే (పయాణం చేస్తున్నారు. భారతదేశంలో సాంస్కృతిక కేం(ద్రాలూ, కళాఖండాలూ దర్శించటమే వారి ఉద్దేశం.

(పయాణానికి అత్యవసరమైన వస్తువులుగల ఒక సంచీ ఒంటరిగా మోసుకొని నడిచిపోతూ మార్గంలో వీలైనా (పయాణికుల వాహనాల కెక్కిత అవకాశాలలోగల పట్టణానికి చేర్చ వలసిందిగా వారు అర్థిస్తారట.

సాధారణంగా ఈ అభ్యర్థన మన్నించబడుతుంది. ఈ విధంగా అత్యల్పవ్యయంతో అనేక (పాంతాలు దర్శించడాన్ని "హిచ్ హైకింగ్" అంటారట. పాశ్చాత్య దేశాల యువకులిటువంటి ఒక "క్రీడ"గా తీసుకుని అనేక (పాంతాలు తిరుగుతుంటారని ఈ జర్మను విద్యార్థులు తెలియచేశారు.

వారణాసిలోని విశ్వేశ్వర ఆలయంలోకిగానీ, పూరిలో (శీ జగన్నాథ ఆలయంలోకిగాని వారిని రానీయలేదని వారు కొంత నిరుత్సాహంగా తెలియచేశారు. భారతీయ మతం, సంస్కృతి, వేదాంతంలకు వీరిద్దరికీ ఆసక్తి కలదన్నారు.

వీరు రాజకీయాలనుగురించి మాటాడుతూ తూర్పు జర్మనీలో నేటికీ కేవలం పదిలేకపది మంది కమ్యూనిస్టు దృక్పథం కలవారు లేరన్నారు. అక్కడనుంచి సోవియట్ రష్యా స్థానిక బలం ఉపసంహరించిన మరుక్షణం ఈ కృ(త్రిమ విభజన అంతమౌంది జర్మనీ ఏకదేశంగా రూపొందితీరుతుందన్నారు.

ఈ యువకులిద్దరూ జర్మను యువకులతోపాటు స్థానిక పాఠశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న "పీస్కోర్" సభ్యులు (శీ లయొనల్ జీలర్, (శీ రియనాల్డ్ ఆలెన్సన్ అనే అమెరికను యువకులకు కూడా యిక్కడి కళాశాల ఆంగ్ల విభాగం హాస్టల్లో ఆతిథ్యమిచ్చారు.

మహిళామండలి భవనాలకు స్థలాలు

మంజూరుకు పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ వాగ్దానం

ఏలూరు, డిసెంబరు 12:—భవనాలు నిర్మించుకోగల ఆర్థిక స్తోమతగలిగి మహిళామండలు లకు భూములు మంజూరు చేయగలనని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ (శీ జె. ఆర్. నాయర్ వాగ్దానం చేశారు. కొందరు (పముఖులు కలెక్టర్కు ఆ విషయమై విజ్ఞప్తిచేయగా ఆయన చెప్పిన సమాధానమిది.

మహిళా సంక్షేమశాఖఅసిస్టెంటు ఆఫీసరు (శీమతి జానీ హోలాసా తన పర్యటనలలో జిల్లా పరిషత్ 3వ స్థాయి సంఘంలోని మహిళాసభ్యులను కూడా తీసుకుపోవలసిందని కలెక్టర్ సూచించారు.

బ్లాక్ (పాంతాలలో మహిళాసంక్షేమశాఖ అసిస్టెంటు ఆఫీసర్ చేసే పర్యటనలో ఆమెకు జీప్ సదుపాయం కలుగ జేయవలసిందని బ్లాక్ డెవలప్మెంటు ఆఫీసర్లకు ఉత్తరువు చేయవలసిందిగా పరిషత్ కార్యదర్శి (శీ డి. రామదాసుకు కలెక్టరు చెప్పారు.

ముగ్గురు బియ్యం వర్తకులపై (పాసిక్యూషన్

ఏలూరులో

ఏలూరు, డిసెంబరు 12:— ఇక్కడ హెచ్చు ధరలకు బియ్యం అమ్ముతున్న ముగ్గురువర్తకులను పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు (శీ జె. ఆర్. నాయర్ పట్టుకున్నారు.

వారు ఆక్కువల్లి బస్తా(3 కిలోలు)72నుంచి 78రూపాయలవరకుఅమ్ముతున్నారట. అమ్మవలసిన ధర రు 68—80 న యాపైసలు.

ఆ వర్తకులకు యివ్వబడ్డ లైసెన్సులను రద్దు చేసి, వారిని (పాసిక్యూటు చెయ్యవలసినదిగా కమర్షియల్ టాక్సెస్ ఆఫీసర్కు ఉత్తరువు చేయబడింది.

ఈ జిల్లాలో మునిమ్మెపచోట్ల చౌక డిపోలు ఏర్పాటు చేయడానికి (పతిపాదనలు (పభుత్వానికి నివేదించబడుతున్నవి.

స్పిన్నింగ్ మిల్లులలో అదనంగా మగ్గాల ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 13:— (కిందటేడాది (పాతిపదికగా మగ్గాల సంఖ్యను పెంచుకోవచ్చని ఇండియా (పభుత్వం అనుమతించింది: (పతి కాంపోజిట్ మిల్లు పదిశాతం మగ్గాలను పెంచుకోవచ్చు. (పతి స్పిన్నింగ్ మిల్లు నూరు మగ్గాలవరకు ఏర్పాటు చేసుకోవచ్చు. వారి పారి(శామిక లైసెన్సును తదనుగుణ్యంగా సవరించుకోడానికి అంతర్జాతీయ వాణిజ్యశాఖకు స్పిన్నింగ్ మిల్లులు దరఖాస్తు చేసుకోవాలి.

(పదేశ్ సంగీత నాటక అకాడమీ

ఆం(ధ(పాంత కార్యవర్గం

విజయవాడ, డిసెంబరు 11:— (పస్తుత ఆం(ధ(పదేశ్ సంగీత నాటక అకాడమీ జనరల్ కౌన్సిల్ 1963 డిసెంబరు 15వ తేదీతో సమాప్తం కానున్నది. 16 వ తేదీనుంచి కొత్త జనరల్ కౌన్సిల్ అమలులోకి రాగలదు.

అకాడమీ నిబంధనల (పకారం 75 స్థానాలలోను 30 అకాడమీకి అనుబంధంగా వుంటున్న సంఘాలకు కేటాయింపబడ్డాయి.

(పస్తుతం నిబంధనల (పకారం ఆం(ధ, రాయలసీమ, తెలంగాణా (పాంతాలకు తలా పది స్థానాల చొప్పున మొత్తం 30 స్థానాలు పంచబడ్డాయి. రాయలసీమ, తెలంగాణా (పాంతాలలో నాటికి కేటాయింపబడిన స్థానాలకు సరిగా సరిపోయినంతగానో, లేక తక్కువగానో గుర్తింపబడిన సంస్థలున్నందున ఆ(పాంతాలలో ఎన్నికలు జరుపవలసిన అవసరం లేదు. ఆ యా సంస్థలు వారి వారి (పతినిధులను మా(త్రం పంపుతాయి. ఇక ఆం(ధ(పాంతానికి కేటాయింపబడిన పది స్థానాలకు గుర్తింపబడిన సంస్థలు 24 వున్నాయి. కనుక యిక్కడే ఎన్నికలు జరుపవలసి వస్తున్నది.

విజయవాడలోని ఆం(ధరాష్ట్ర సంగీతసభ ఫెడరేషన్ ఆ (పాంతంలోని 24 సంఘాల (పతినిధులను 4 వ తేదీని యిక్కడ సమావేశపరచింది. ఈ (పాంతంలోని రమారమి అన్ని సంస్థల (పతినిధులు సమావేశానికి హాజరయ్యారు. సంగీత, నృత్య, నాటక రంగాల సంస్థలు పదింటినీ పది స్థానాలకు ఏక(గీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంలో నామినేషన్లు దాఖలుచెయ్యబడ్డాయి.

దిగువ సంస్థల నామినేషనులు అంగీకరింపబడినట్లు తెలియవచ్చింది :

(శీయుతులు సి. ఎస్. (శీనివాసరావు (సరస్వతీ గానసభ, కాకినాడ); డి. కృష్ణమూర్తి (కనకదుర్గా కళాసమితి, విజయవాడ), కె. వి. సుబ్బారావు (త్యాగరాజ గానసభ, ఏలూరు), పసల సూర్యచం(దరావు (ఆం(ధనాటక కళాపరిషత్తు అధ్యక్షులు, గుడివాడ), ఎస్. కనకారావు (అరుణోదయ సంగీత నాట్యమండలి, విజయవాడ), వింతా కృష్ణమూర్తి (సిద్ధేం(ద కళాక్షే(త్రం, కూచిపూడి), బి. విశ్వనాథం (హిస్ట్రియోనిక్స్, సామర్లకోట).

(శీ పత్తి నరసింహారావు మెమోరియల్ ఆటల పోటీలు

దరఖాస్తుల గడువు పొడిగింపు

సత్తెనపల్లి, డిసెంబర్ 12:— ఈ నెల22వ తేదీనుండి సత్తెనపల్లిలో (పారంభం కానున్న (శీ పత్తి నరసింహారావు మెమోరియల్ ఆం(ధ(పదేశ్ ఆటల పోటీల ఆర్గనైజరు (శీ పత్తి జగన్నాథరావు "ఆం(ధ(పభ" (పతినిధికి ఇలా తెలియజేశారు.

"భారీఎత్తున జరుగబోవు ఈ ఆటల పోటీలలో పాల్గొనదలచిన టీములు రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు పంపుతున్నవి. కొంతమంది గడువు పొడిగించ వలసినదిగా చేసిన సూచన ఫలితంగా దరఖాస్తులు చేరవలసిన తేదీని ఈనెల 15వ తేదీ వరకు పెంచటమైనది. ఆహ్వానసంఘం ఆటగాళ్లకు వసతులు ఏర్పాటు చేస్తున్నది."

(కిమినల్ లా సవరణ

హైదరాబాద్, డిసెంబర్ 13:— ఆం(ధ (పదేశ్ (కిమినల్లా సవరణబిల్లును (పవేశపెట్టడానికి నిన్న ఇక్కడ అసెంబ్లీ అనుమతి ఇచ్చింది. ముఖ్యమంత్రి (శీ సంజీవరెడ్డి (పతిపాదించారు.

ఆహారకల్తీ నేరాలకు నూజివీడులో శిక్షలు

నూజివీడు, డిసెంబరు 11:— ఆహార కల్తీ నివారణచట్టం (కింద స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ (శీ బి. శోభనా(ద్రి దాఖలుచేసిన కేసులు స్థానిక డిస్ట్రిక్టు మునిసిఫ్ మేజిస్ట్రేటు (శీ కె. సుబ్బారావు విచారించి జుల్మానాలు విధించారు:

కల్తీ నువ్వులనూనె అమ్మినందుకు చిన్న వెంకట ఆదినారాయణకు రు. 100లు, కొల్లా మాధవరావుకు రు. 200, కల్తీ ఆయిలు అమ్మినందుకు దొడ్డా వెంకటేశ్వరరావుకు రు. 100, కల్తీపాలు అమ్మినందుకు బలుసుపూరి గాంధీ, చిలుకూరి సూర్యనారాయణలకు చెరి రూ. 50 లు.

సభలు-సమావేశాలు

ఆం(ధనాటకకళాపరిషత్తు సభా, కార్యవర్గ సభ్యుల సమావేశం డిసెంబర్ 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుడివాడ శరత్ టాకీసులో జరుగుతుంది.

• • •

విజయవాడలోని (శీ విజయేశ్వరాలయమున ఈనెల14 శనివారం మాసశివరా(తిసందర్భమున మహన్యాస పూర్వక ఏకాదశ రు(ద్రాభిషేక అర్చన, బిల్వార్చనలు (శీ దెందుకూరి సు(బహ్మణ్యము శాస్త్రిగారి ఆధ్వర్యమున జరుగును.

తక్కావి బుణాలకు రు. 3 లక్షల మంజూరు

(శీకాకుళం జిల్లాకలెక్టరు (పకటన

(శీకాకుళం, డిసెంబరు10:—జిల్లా కలెక్టర్ (శీ ఎస్. కె. మురళీధరరావు ఆం(ధ(పభ(పతినిధితో యిలా చెప్పారు.

"తక్కావి అప్పుల(కింద ఈ జిల్లాకు 3,00,000రూపాయలు ఇవ్వబడినవి. ఈమొత్తములో ఇప్పుడే రు 50000లు పోయిన (పాంతాల వారికి పంటలు అందించబడినవి. ఉపాధికల్పించడంకోసం రోడ్లునిర్మించే విషయం ఆలోచనలోనున్నది. ఈ జిల్లాకు 650నూతులు మంజూరు చేయబడినవి. ఈ నూతులకు సబ్సిడీ యివ్వబడును. ముఖ్యంగా ఈ నూతులు మెట్ట (పాంతపు (పదేశములలో యివ్వడం సముచితమనే సూచన అధికార్లకు తెలియజేయడమైనది."

పంచదార ధరలు

పంచదార పంపిణీ గురించి మువ్వ టిప్పు కలెక్టరు యిలా చెప్పారు. "ఈ జిల్లాకు పంచదార కోటా వుయ్యూరు—చల్లపల్లి—సామర్లకోటపంచదార మిల్లులనుండి సరఫరా జరుగుచున్నది. కాని, (శీకాకుళం జిల్లాలో నున్న పంచదార మిల్లులనుండి కోటా యివ్వబడలేదు. ఒకవేళఈ జిల్లాలో వున్న బొబ్బిలి, సీతానగరం, ఆమదాలవలస పంచదార మిల్లుల నుండి పంచదార యివ్వబడినా కిలోగ్రాం ఒక్కింటికి రు 1—18 న. పై. నుండిరు 1—22 న. పై. వరకు అమ్మబడుచున్నది. కారణం నవంబరు 18 వ తేదీనుండి పంచదార ధర పెరిగినది. ఈ పరిస్థితులలో కృష్ణా—గోదావరినుండి పంచదార తెచ్చుకోవాలంటే—ట్రాన్సుపోర్టుచార్జీలు అధికమై పంచదార ధర మరింత పెరుగును".

రెవిన్యూవసూళ్లు

లాండ్ రెవిన్యూ సేకరణ గురించి కలెక్టరు యిలా అన్నారు. "సవంబరు నెలాఖరుకు నాటికి డెబ్బదియైదుశాతం భూమి పన్నులు వసూలుచేయబడ్డాయి. డిశంబరు నెలనుండి మరింత (శద్ధతీసుకొనబడుచున్నది. దానికి కొరకు 64మంది స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లను వేయడమైనది." (మ. వి.)

రాజమం(డి కౌన్సిల్ బై-ఎలెక్షన్

రాజమం(డి, డిసెంబర్ 12:— రాజమం(డిలోని 27 వ వార్డు బై—ఎలెక్షన్కు నామినేషన్లు దాఖలుచేసినవారిలో (శీయుతులు మళ్ళావజ్జల సీతారామయ్య, పడాల రామారావు (కొవ్విడి సత్యనారాయణ నేడు తమనామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు నేడే ఆఖరు రోజు.

ఇటీవల (పజాపార్టీకి రాజీనామాచేసి కాం(గెస్లో చేరిన (శీ ఆర్. సూర్యనారాయణమూర్తి (పజాసోషలిస్టుపార్టీ (పముఖకార్యకర్త (శీ జుత్తు సత్యనారాయణమూర్తి ఈ బై ఎలెక్షన్లో పోటీచేస్తున్నారు.





సెక్యూరిటీలలో పెట్టుబడులు

ప్రోత్సహించే బిలుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 12 :— లోక్‌సభ ఆమోదించిన విధంగా డబ్బు పెట్టుబడిదారులను సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఒక కార్పొరేషను ఏర్పాటు చెయ్యడానికి అనుమతించే బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

చర్చకు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి జవాబిస్తూ, తక్కువ రాబడి గల వర్గం వారిలో పొదుపరి అలవాటు ప్రోత్సహించడమే బిల్లు లక్ష్యమని అన్నారు.

1954 నుంచి ప్రభుత్వం ప్రకటించే ఋణాలకు దరఖాస్తులు పెట్టే వారు రావడంలేదని ప్రభుత్వమే ఆ ఋణాలకు డబ్బు పెట్టుబడి పెట్టవలసిందిగా బ్యాంకులను, ఇతర సంస్థలను కోరవలసివస్తున్నదనీ పెట్టుబడుల ప్రోత్సాహానికి ప్రభుత్వం రకరకాల పథకాలను రూపొందించుకొంటున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం తన ఋణాలకు సంస్థలపైనే ఆధారపడక తక్కువ రాబడి, నిర్దిష్టమైన రాబడి కలవారిని ప్రోత్సహించవలసి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

జాడతెలియని ఆడిట్ ఆఫీసర్

కాకినాడ, డిసెంబర్ 13:—జిల్లా కో ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ శ్రీ ముమ్మిడిసెట్టి వెంకటసుబ్బయ్య కావలితాలూకా జావలదిన్నె గ్రామం వెళ్లటానికి గత అక్టోబరు 30తేదీని కాకినాడలో బయలుదేరారు. నేటివరకు ఆయన ఆ వూరు చేరనూలేదు. ఇక్కడికి తిరిగి రానూలేదు. ఆయన జాడ తెలియడంలేదు.

ఈ విషయమై దర్యాప్తు పోలీసు సూపరింటెండెంటు క్రైంబ్రాంచివారికి అప్పగించినట్టు తెలుస్తున్నది. కాని,యింతవరకు ఆచూకీ తెలియరాలేదు. శ్రీ వెంకటసుబ్బయ్య బంధుమిత్రులు చాలా ఆందోళనచెందుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

ఎలెక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) ఆఫీసు, హైదరాబాద్.

కంట్రాక్టు ఎస్టిమేటు మొత్తం రు. 38,000
డిపాజిటు సొమ్ము 2½% రు. 950—

టెండరు నోటీసు

హైదరాబాద్, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ...250 కె. వి. ఏ. ట్రాన్సు ఫార్మర్ సబ్ స్టేషన్ ... వన్నయి, ఎరెక్షనుకు, టెండర్లు ... —64 ను. 3 గం. వరకు తీసుకొన...

...డ్యూల్సు కాపీలు, కంట్రాక్టు ... హైదరాబాద్, సైఫాబాద్, ... ఎలెక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) ... —64 సా. 5 గం. వరకుపొంద... గవర్నమెంటు ట్రెజరీలో "Remittance — III O. R. Re... on Account of P. W. D. Electrical Engineer (General) Division, Hyderabad, Government of Andhra Pradesh" జమకు గవర్నమెంటు ట్రెజరీలో రు. 5—10 చెల్లించి నదరు చలాను చూపించ...

ఎం. ఏ. సత్తార్,
ఎలెక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్)
హైదరాబాద్.

విశ్వవిద్యాలయాలలో బోధనా భాష

ఇప్పట్లో మార్పు సాధ్యంకాదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఛాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— బోధనాభాషగా ఆంగ్లమును పరిత్యజించి, అన్యభాషను స్వీకరించవలసినదిగా తాను, విశ్వవిద్యాలయాలకు సూచించజాలనని విద్యామంత్రి శ్రీ యం. సి. ఛాగ్లా నిన్న రాజ్యసభలో నిర్దిష్టంగా ప్రకటించారు.

ఈ సమస్య అత్యంత సంక్లిష్టమైనదని, ప్రధానమైనదని ఆయన వివరించారు. ఆంగ్లభాషకు ప్రత్యామ్నాయంగా హిందీనో లేక మరొక ప్రాంతీయభాషనో బోధనాభాషగా ప్రవేశపెట్టేటపుడు దానికి అవసరమైన సన్నాహాలు చేసుకోవాలని, ఈ మార్పు చాలజాగ్రత్తగా, నెమ్మదిగా నిర్దుష్టంగా జరగాలని ఆయన తెలిపారు.

అంతకుముందు శ్రీ వాజ్‌పేయ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అలీఘర్ విశ్వవిద్యాలయం, ప్రస్తుతం బోధనాభాషగావున్న ఆంగ్లభాషస్థానంలో, హిందీనో, ఉర్దూనో బోధనాభాషగా ప్రవేశపెట్టాలనే విషయమై ఎట్టి నిర్ణయం చేయలేదని శ్రీ ఛాగ్లా తెలియచేశారు.

విశ్వవిద్యాలయంలో హిందీని అభ్యసించడానికి రోమన్‌లిపిని ప్రవేశపెడతారా అని ప్రశ్నించగా హిందీయేతర ప్రాంతాల విద్యార్థి ఎవరైనా, హిందీ నేర్చుకొనడానికి రోమన్‌లిపి కావాలని కోరినట్లయితే అట్టి సౌకర్యం కలుగచేయబడుతుందని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

విద్యాదశలన్నిటిలోను మాతృభాష, బోధనాభాషగా వుండాలని డాక్టర్ జకీర్‌హుస్సేన్‌వంటి ప్రసిద్ధ విద్యావేత్తలు సూచించారుకదా అని ప్రశ్నించగా, సభాధ్యక్షతవహించిన డాక్టర్ జకీర్ హుసేన్ చమత్కారంగా ఇలా అన్నారు: "డాక్టర్ జకీర్ హుస్సేన్‌ను నాకు తెలుసును., బోధనాభాషను మార్చవలెనని ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు సూచించబోదని ఇప్పుడేకదా మంత్రి సమాధానమిచ్చారు."

అప్పుడు సవ్యంతూ మంత్రి శ్రీ ఛాగ్లా "మంత్రికి, డాక్టర్ జకీర్‌హుస్సేన్ అభిప్రాయాలపట్ల అత్యంత గౌరవభావం వున్నది" అన్నారు.

హిందీకి రోమన్‌లిపిని అనుసరించడంవల్ల, అలీఘర్ విశ్వవిద్యాలయం, దేవనాగరిలిపిని మాత్రమే గుర్తించిన రాజ్యాంగాన్ని వ్యతిరేకించినట్లు కాదా అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

దక్షిణాదినుంచి వచ్చిన విద్యార్థులు, రోమన్ లిపిలో హిందీని నేర్చుకొనడం సులభమని భావించినట్లయితే, ఆ పద్ధతి హిందీభాషావ్యాప్తికి దోహదపడుతుందికదా అని మంత్రి సమాధానమిచ్చారు.

మరణ వార్త

భీమవరం, డిసెంబర్ 13:— ఉండి గ్రామ కాపురస్థుడు శ్రీ చెన్నంసెట్టి ఆదినారాయణరావు మొన్న ఆకస్మాత్తుగా మరణించారు. వీరు ఉండి పంచాయతీబోర్డు అధ్యక్షుడుగా యిరువదిసంవత్సరములు పనిచేసి ప్రజామన్నన పొందారు. ప్రస్తుతం రూరల్‌బ్యాంకి అధ్యక్షుడుగా వున్నారు. వీరి మరణానికి సంతాపసూచనగా స్థానికహైస్కూలు, రూరల్ బ్యాంకు మూసివేయబడ్డాయి. వీరికి భార్య, నలుగురు కుమారులు, ఒకకుమార్తె గలరు. (మ.వి.)

అభివృద్ధి సాధనలో దూరదృష్టిలోపం

కూడదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన వస్తుసముదాయాన్ని ముందు వూహించుకొనని కారణంగా ఇండియా తన పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోతున్నదని నిన్న ఇచ్చట రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ భారీపరిశ్రమలమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

ముందుగా తగినంతగా సన్నాహం చేసుకొననిదే, దీర్ఘకాలిక భారీపరిశ్రమలలో అభివృద్ధిని సాధించడం కష్టమని, అట్టి సన్నాహప్రయత్నాలు లేనప్పుడు ప్రాజెక్టులకు అర్థం వుండదని, ప్రాజెక్టులు సిద్ధంగా లేనందున విదేశ సహాయాన్ని ఇండియా వినియోగించుకోలేకపోతున్నదని ఆయన అన్నారు.

అనేక పారిశ్రామిక పథకాలకు మనం ఎక్కువగా విదేశ నిపుణులపై ఆధారపడ్డామని, పరపెట్టు దిద్దుకొని అనుభవం గడించడానికి భారత యువకులకు బాధ్యత ఇవ్వబడలేదని ఆయన అన్నారు.

పారిశ్రామికరంగంలోనేకాక, వ్యవసాయరంగంలోనైతం ఇట్టి దురవస్థ తటస్థించినదని, జపాన్, ఐరోపాలు ముందుఅడుగువేయగా మనం మూడవస్థానాన్ని పొందుతున్నామని, వ్యవసాయరంగంలో మనం మానవశక్తిని ఉపయోగించుకోలేకపోతున్నామని, వ్యవసాయ వృత్తిలో నైపుణ్యం, సామర్థ్యం కలిగించడానికి శిక్షణ అవసరమని, అది లేనిదే లక్ష్యాన్ని చేరుకోలేమని ఆయన అన్నారు.

దీనికితోడు మనదేశంలో జనాభా పెరుగుదల ఒక పెద్దసమస్యగా తయారైనదని, దీనిని క్రమబద్ధంచేయాలని ఆయన అన్నారు.

దౌర్జన్యానికి గురిఅయిన వెలగపల్లి గ్రామస్థుని మృతి

గణపవరం, డిసెంబర్ 13:— ఇప్పటికి రెండు మైళ్ల దూరంలోగల వెలగపల్లి గ్రామంలో 8వ తేదీ రాత్రి 8 గంటలకు దుడే ముత్యం అనే రైతును ఎవరో కొట్టారు. ముత్యంకు వెంటనే స్పృహ తప్పినది. అతనిని గణపవరం పోలీసులు తాడేపల్లిగూడెం ప్రభుత్వ హాస్పటలులో చేర్పగా 9 వ తేదీ సాయంత్రం చనిపోయాడు. గణపవరం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకయ్య, గూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. శివరావు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

సహకార సేద్యం

జాతీయ సలహాబోర్డు కార్యవర్గ అభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12:— సహకార సేద్య ఉద్యమం జయప్రదం కావడానికి, సహకార సేద్యం సంఘాల సభ్యుల భూఖండాలసమీకరణ, ఉమ్మడి వ్యవసాయం అవసరమని నిన్న ఇక్కడ జరిగిన జాతీయ సహకార సేద్య వ్యవహారాల సలహాబోర్డు కార్యవర్గం నొక్కి వక్కాణించింది. ఈ లక్ష్యసిద్ధికి, నిర్బంధ పద్ధతులను అనుసరించడంకంటె, ప్రజలకు నచ్చజెప్పే మార్గాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమమని కూడా పేర్కొనబడింది.

ఈ సమావేశానికి కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ మిశ్రా అధ్యక్షత వహించారు. సహకార ఉద్యమం, సహకార సేద్యం విషయంలో ఇంతవరకు దేశంలో పరిమితమైన తోడ్పాటు లభించిందనే విషయాన్ని గుర్తించాలన్నారు. కొన్ని రాష్ట్రాలలో సహకార సేద్యం బాగా పురోభివృద్ధిని సాధించినప్పటికీ, మరి కొన్ని రాష్ట్రాలలో ప్రధానంగా తూర్పు మండలంలో ఏమంత ప్రోత్సాహకరంగా లేదని డిప్యూటీ మంత్రి పేర్కొన్నారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఇచ్చే సహకారంపై, ఈ ఉద్యమ పురోభివృద్ధి ఆధారపడి ఉన్నదన్నారు. అట్టి సహకారాన్ని సాధించడానికి రైతులకు ఇవ్వవలసిన ప్రోత్సాహాలను గురించి పరిశీలించడం అవసరమన్నారు.

సహకార సేద్య సంఘాలకు సమకూర్చవలసిన సాంకేతిక సాధన సంపత్తి విషయాన్ని కూడా ఈ సంఘం చర్చించింది. రాష్ట్ర, జిల్లా సమాఖ్యల ఏర్పాటు జరగాలని అభిప్రాయపడ్డారు.

సిరాజుద్దీన్ సంస్థ వ్యవహారాలు

లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిశంబరు 12:— సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై నిన్న లోకసభలో హోంమంత్రి శ్రీ నందా అనేక ప్రశ్నలను ఎదుర్కోవలసివచ్చింది.

ఈ విషయాన్ని ప్రస్తావించిన శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ భారతగనులసంస్థ డైరెక్టరు శ్రీ దివాన్‌ఇల్లు రెండుసార్లు సోదాచేసినమాట నిజమేనా అని అడిగారు. ఇదివరలో గనులు ఇంధనాల శాఖమంత్రిగాపనిచేసిన శ్రీ కె. డి. మాళవీయ యొక్క ప్రైవేటు కార్యదర్శిగావున్న శ్రీ గుప్త ఇల్లునుకూడా సోదా చేసినవిషయం వాస్తవమేనా అనిఅడిగారు.

ఈ సోదాల సందర్భంలో సిరాజుద్దీన్ కంపెనీ పుస్తకాలలో కనుపించిన 'మోడల్ కారు' శ్రీమతి మాళవీయ, శ్రీ దివాన్‌లు ఉపయోగించిన 'మోడల్‌కారు' ఒకటేనని తేలినమాట నిజమేనా అని శ్రీ ద్వివేదీ అడిగారు. తగిన ఆధారంవున్నప్పటికీ శ్రీ దివాన్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు.

హోంశాఖ వ్యవహారాలమంత్రి శ్రీ హజర్నవీస్ దీనికి సమాధానం చెప్తూ ఈ సోదాల విషయం తనకు సమాచారం ఏదీ తెలియదన్నారు.

హోంమంత్రి శ్రీ నందా జోక్యంకలిగించుకుని తనకుతెలిసినంతవరకూసోదాజరిగిందన్నారు.

శ్రీ హజర్నవీస్, శ్రీ దివాన్‌ను సస్పెండు చేసినట్లుగా శ్రీ ద్వివేదీకి చెప్పారు.

శ్రీ ద్వివేదీ, ఈస్టర్న్‌రైల్వే డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డిక్రూజ్, ఆదాయపుపన్ను అధికారి శ్రీ అమజద్ హుస్సేన్, ఐ. ఏ. ఎస్. అధికారి శ్రీ ఎస్. మిశ్రాల విషయాన్ని కూడా ప్రస్తావించారు.

సిరాజుద్దీన్ కంపెనీ పుస్తకాలలో కొంత రొక్కం,కొన్నివస్తువులు సరిపోలివున్నతరువాత ఐనా పై వ్యక్తులపై చర్య ఏదైనా తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ డిక్రూజ్ సస్పెండ్ ఆయినారనీ, ఐ. ఏ. ఎస్.అధికారిపై రాష్ట్రప్రభుత్వం చర్యతీసుకోవలసి వున్నదనీ శ్రీ హజర్నవీస్ జవాబు చెప్పారు.

ఆతర్వాత శ్రీ ద్వివేదీ మాట్లాడుతూ ఈ సోదాలు ప్రత్యేక పోలీసు సిబ్బంది జరిపినందుకున కేంద్రప్రభుత్వం ఏచర్యతీసుకోవలసిందిసిఫారసు చేయువచ్చు నన్నారు.

హోంమంత్రి శ్రీ నందా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంలో ప్రసక్తి వున్నమాటను అంగీకరించారు. కాని రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకోవలసి వున్నదనీ, కేంద్ర ప్రభుత్వం తనకు ఇందులో సంబంధంవున్నది కాబట్టి తనకు తెలిసిన సమాచారంపైన చర్య తీసుకుంటున్న దన్నారు.

ఆచార్య రంగా మాట్లాడుతూ ఇటీవలసుప్రీం కోర్టు ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరు విషయంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. అందులో ఐ. ఏ. ఎస్. అధికారిని సస్పెండ్‌చేసే అధికారం కేంద్రానిదేనని పేర్కొనబడిందనీ సర్వైన ఋజువు దొరికినా ఐ ఏ.ఎస్ అధికారిని కేంద్రం ఎందుకు సస్పెండ్ చేయులేదన్నారు.

క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సంబంధించినంతవరకూ ప్రత్యేక పోలీసు సిబ్బంది దర్యాప్తు జరుపుతున్నదనీ, ప్రాసిక్యూషన్ జరిపిస్తుంటుందనీ శ్రీ హజర్నవీస్ అన్నారు.

గవరవరం సహకార పరపతి

భూమి తనఖాబ్యాంకు సమావేశం

కొయ్యలగూడెం, డిశంబరు 10:— ఇప్పటికి సమీప గ్రామమైన గవరవరం కో—ఆపరేటివ్ బ్యాంకు భవనంలో కొవ్వూరు తాలూకా భూమి తనఖాబ్యాంకు సభ శ్రీ తాళ్ళూరి రామకృష్ణ అధ్యక్షతను జరిగింది.

శ్రీ మందిరాజు వీర్రాజు (బ్యాంకు డైరెక్టర్) సభను ప్రారంభించారు. సభలో భూమి తనఖాబ్యాంకు అప్పుల బట్వాడాలో కొత్త విధానాలు,వాటి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు.

సమావేశానికి తాలూకాలోని పలు ప్రాంతాల నుండి రైతులు వచ్చారు.

ఆర్థిక కేంద్రీకరణ నివారణకు ప్రభుత్వ రంగం విస్తరణ

లోకసభలో మంత్రి శ్రీ భగత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:—సంపద కేంద్రీకరణ పద్ధతిని అదుపులో ఉంచడానికి వీలుగా ప్రభుత్వరంగానికి తగు ప్రాధాన్యంఇచ్చే విధానాన్ని కట్టుదిట్టంగా ప్రభుత్వం అనుసరించి తీరుతుందని నిన్న ఇక్కడ లోకసభలో ప్లానింగ్‌శాఖమంత్రి శ్రీ భగత్ వక్కాణించారు.

తృతీయ ప్రణాళిక సాధించిన విజయాలపై జరిగిన చర్చను ముగిస్తూ, దేశంలో గుత్తాధిపత్యాల పెంపుదలకు ప్రభుత్వం, కాంగ్రెసుపార్టీ దోహదం చేస్తున్నదనే ఆరోపణను శ్రీ భగత్ ఖండించారు.

సంపద కేంద్రీకరణను ఆర్థికమంత్రి తన ప్రసంగంలో సమర్థించారన్న పి. ఎస్.పి సభ్యుని ఆరోపణను నిరాకరించారు.

సంపద కేంద్రీకరణ వివరాలపై మహలనోబిస్ కమిటీ నివేదిక అతిత్వరలో ప్రభుత్వానికి సమర్పించబడగలదని, రాగానే సభకు అందజేయగలమనిచెప్పారు.

ఈ సమస్యా పరిష్కారానికి సహకారరంగం, ప్రభుత్వరంగాలు అభివృద్ధి చెందడం అవసరమని, ఇదిచాలా జటిలసమస్యఅని శ్రీ భగత్ అన్నారు.

ప్రణాళికపై కొందరు సభ్యులుచేసిన నిర్మాణాత్మకమైన విమర్శలు ఎంతో ఉపకరిస్తవని, ఇతర కారణాలతో కొందరుసభ్యులు విమర్శలు చేయడం విచారకరమని మంత్రి అన్నారు.

ప్రాంతీయ అసమానతల వ్యవహారాన్ని పరిశీలించడానికి ఒక ప్రత్యేకబృందం ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని వెనుకబడిన జిల్లాలలో పరిశీలిస్తున్నదని, త్వరలో నివేదికరాగానే వెనుకబడినప్రాంతాల అభివృద్ధికి ఏమిచేయాలో నిర్ణయించుకోవడానికి వీలుపడగలదన్నారు.

వ్యవసాయాభివృద్ధి ప్రధానంగా తగినసీటి వసర్లను కలుగజేయడం, భూసంస్కరణలు, రైతులకు ప్రోత్సాహం ఇవ్వడంవంటి మూడు సమస్యలతో ముడిపడి ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలను వివరించారు.

సమతా సాహితీసమితి

విజయవాడ, డిసెంబరు12:—శ్రీ కన్యకాపరమేశ్వరి అన్నసత్రం ఆవరణలో విజయవాడ పట్టణసాహితీపరులు శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశమై సమతా సాహితీ సమితిని స్థాపించారు. సమితికి దిగువపేర్కొన్నసభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు: శ్రీ తంగెళ్ల పాండురంగశర్మ, కార్యదర్శి:శ్రీ రాయిల్ వెంకటేశ్వరరావు, సహాయకార్యదర్శి:శ్రీ పి. యం. పాత్రుడు, కోశాధికారి:నీలకంతం.

నెహ్రూకు ప్రెసిడెంట్ జాన్సన్ లేఖ

ఇండియాకు అమెరికా తోడ్పాటుపై హామీ

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— అమెరికా ప్రెసిడెంట్ శ్రీ లిండన్ జాన్సన్ భారతప్రధాని శ్రీ నెహ్రూకు స్వయంగా వ్రాసిన ఒకలేఖలో ఇండియాకు అమెరికా సహాయం కొనసాగగలదని హామీనిచ్చారు.

ఇండియాలోని అమెరికన్ రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ వాషింగ్టన్‌నుంచి తిరిగివచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్నప్పుడు ఈ లేఖను అందజేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూతో సాధ్యమైనంత తరుచుగా ఉత్తరప్రత్యుత్తరాలు జరిపే సంప్రదాయాన్ని కొనసాగించవలెనన్న అభిలాషను శ్రీ జాన్సన్ వ్యక్తపరిచారు.

ఇండియా అమెరికాల సంబంధాలను గురించి తానువిదేశాంగశాఖాధికారులతోను, కాంగ్రెస్ నాయకులతోను జరిపిన సంభాషణల సారాంశాన్ని శ్రీబౌల్స్ ప్రధాని నెహ్రూకు తెలియజేశారు.

డిసెంబర్ 16 నుంచి మూడురోజులపాటు అమెరికా సంయుక్త సైనికశాఖాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ ఇండియా సందర్శించడాన్ని గురించి కూడా వీరు చర్చించారు.

విజయవాడ కౌన్సిల్ అపీలు కొట్టివేత

విజయవాడ, డిసెంబర 12:—విజయవాడ మునిసిపాలిటీ నీటిసరఫరా ఉప నిబంధనలు చట్టవిరుద్ధమని, చెల్లనేరవని జిల్లా మునసబు యిచ్చిన తీర్పుపై మునిసిపాలిటీ ఆపీలుచెయ్యగా క్రింది కోర్టు తీర్పు సంగీకరిస్తూ సెకండ్ అడిషినల్ సబార్డినేటుజడ్జి ఖర్చులతో అపీలును కొట్టివేశారు.

నీటిసరఫరా నిలుపుదల, ఫ్రీఅలవెన్సు, రేట్లు, షవర్‌బాత్‌పై నిషేధం — వీటి గురించిన ఉపనిబంధనలను 1959 వ సంవత్సరంలో మునిసిపల్ కౌన్సిల్ ఆమోదించింది.

రేట్ పేయర్లు దావావేశారు. అపీలుదారుని తరపున శ్రీ ఏ. ఎస్. రామారావు,రెస్పాడెంట్లుతరపున శ్రీ యం. వి. శివశర్మ హాజరైనారు.

కృష్ణా గోదావరి నదీజలాల వివాదం

చర్చలద్వారా పరిష్కారం కాగలదనే కేంద్రం విశ్వాసం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:— కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్‌శాఖా మంత్రి డాక్టర్ శ్రీ కె. ఎల్. రావు రాజ్యసభలో నేడు శ్రీ బి. డి. ఖోబరగడె ప్రశ్నకు జవాబిస్తూ కృష్ణా గోదావరి జలాల వివాదాన్నిమధ్యవర్తిత్వానికిపెట్టాలని మహారాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సూచించిందన్నారు.

రాయబారాల ద్వారా ఈ సమస్య పరిష్కారం కాగలదనే కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదనికూడా ఆయన అన్నారు.

రాయబారాల ద్వారా ఈ సమస్య పరిష్కారం కావడానికి ఎంతకాలం పట్టగలదన్న ప్రశ్నకుజవాబిస్తూ ఇటీవలి అనుభవాల దృష్ట్యా నదీలోయ వివాదాలు రాయబారాల ద్వారాపరిష్కరించుకోనాలనే ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదనీ, ఈ వివాదం విషయంలో కూడా కొంత విజయాన్ని సాధించగలమనే ప్రభుత్వం విశ్వసిస్తున్నదని మంత్రి అన్నారు.

గోదావరినుంచి కృష్ణకు మళ్లించగల జలం ఎంత లభ్యం కాగలదో తెలుసుకొనడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదనీ, ఈ సందర్భంలో కొంత భోగట్టా అందగానే ఈవిషయంలో కొత్త చర్యలు తీసుకోవచ్చుననే తాను ఆశిస్తున్నాననీ కూడా డాక్టర్ శ్రీ కె. ఎల్. రావు అన్నారు.

బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్య ప్రదానం

త్వరలోనే తేదీ నిర యించాలని జనరల్ అసెంబ్లీలో ఆఫ్రేషియన్ దేశాల తీర్మానం

మిత్రరాజ్యసమితి, డిసెంబర్12:—బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యప్రదానం చేయడానికి ఎట్టి ఆలస్యం లేకుండా ఒకతేదీని నిర్ణయించాలని బ్రిటిష్‌ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ భారతదేశంతోసహా పన్నెండు, ఆసియా, ఆఫ్రికా దేశాలు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో నిన్న నొక ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

బ్రిటిష్‌గయానా రాజ్యాంగం విషయంపై ఇటీవల లండన్‌లో జరిగిన సమావేశంలో స్వాతంత్ర్యప్రదానానికి ఒకతేదీని నిర్ణయించనందుకు జనరల్ అసెంబ్లీ తనవిచారం తెలియజెయ్యాలని, బ్రిటిష్‌గయానా ప్రజల స్వాతంత్ర్య హక్కులు ఎవర్రాప్రతిఘటించడానికి వీలులేదని జనరల్ అసెంబ్లీ పునరుద్ఘాటించాలని ఈ తీర్మానంలో కోరబడినది. ఇండియా, సిలన్, ఆఫ్ఘనిస్థాన్, గినియా, ఇండోనేసియా, ఇరాక్, మాలి, మారిటేనియా, నైజీరియా, రువాండా, సిరియా, అరబ్‌రిపబ్లిక్‌దేశాలు ఈ తీర్మానం ప్రతిపాదించాయి.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబరు 13

వెండి 1 కిలోగ్రాం	247—00
" చిల్లర 10 గ్రాములు	2—50

... మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు వెంటర్‌పేటన్సు	[illegible]
వేరుశనగనూనె ఎక్సు మిల్లు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	164—00
తిరుపుత్తూరు ఆముదములు మద్రాసు గోడవున్	142—00
టోటన్‌స్పాన్	26—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	51—50

రేపల్లె - తుమ్మలరోడ్డు

హైవేస్‌లో చేర్చడానికి సమ్మతి

రేపల్లె, డిసెంబరు 10:—ఈ తాలూకాలోని వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా అవసరమైన రేపల్లె — తుమ్మల రోడ్డు ఉల్లిపాలెం ఆడవులదీవి రోడ్ హైవేను శాఖలో చేర్చుకొనుటకు ఇక్కడనుంచి రాయబారం వెళ్ళిన పల్లపట్ల సమితిఅధ్యక్షుడు శ్రీ నవకా కోటయ్య, శ్రీ మండలి సుబ్రహ్మణ్యం(అడ్వకేటు,) హైవేస్ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్, మున్సిపాలిటీల పరిపాలన మంత్రి శ్రీ అలపాటి వెంకటామయ్య, హైవేస్ చీఫ్ ఇంజనీరు శ్రీ శాయజీ రావులకు విజ్ఞప్తిని చేశారు.

దానికి ఫలితంగా పై రోడ్డు హైవేస్ శాఖలో చేర్చుకొనుటకు వారు అంగీకరించారని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినారు. (మ.వి.)



Printed and Published by S. V.SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED from VIJAYAWADA, MADRAS

ఉదయం

ఆంధ్రప్రభ

80335

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య [redacted]

సంపుటి : 28 సంచిక : 331 విజయవాడ 15-12-1963 ఆదివారం 10 పేజీలు 13 న. పై.

★ ★ Regd. No. A-4

భారతీయస్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు
కంచి ధర్మవరం బెంగుళూరు బెనారస్ పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు

కొత్తరకం మిరియాలు

సోఫియా, (బల్గేరియా) డిశంబరు 14:—బల్గేరియన్ వ్యవసాయ శాస్త్రవిజ్ఞాన పరిషత్తుకు చెందిన పరిశోధనాసంస్థ ఉద్యోగులు "కాకా-కాలింకోప్ 805 - నార్తరన్ కింగ్" అనే కొత్తరకం మిశ్రమజాతి మిరియాలను సృష్టించారు. ఈ మొక్కలు ఇతర రకాలకంటె త్వరగా పెరిగి పంటనిస్తాయి. ఇవి దట్టమైన ఆకుపచ్చరంగులోవుండి చాలారుచిగా వుంటాయి.

గూఢచారి చర్యలకు పాల్పడిన పైలట్ ఆఫీసర్ శర్మకు కఠినశిక్ష

సైనికన్యాయస్థానంలో విచారించి 14 ఏండ్ల కారాగారవాసం విధించినట్టు రక్షణశాఖ ప్రకటన

పాక్ దౌత్యోద్యోగులకు రహస్య అధికార పత్రాలను అందజేసిన నేరానికి సర్వీసునుండికూడా తొలగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 14 :— గూఢచారి చర్యలకు పాల్పడి అధికారికమైన కీలకరహస్యాలను ఒక విదేశానికి చెందిన సిబ్బందికి అందజేసినందుకు గత సెప్టెంబరు 3వ తేదీని అరెస్టు చేయబడిన భారత విమానదళం ఉద్యోగి శ్రీ ప్రకాశ్ నారాయణ్ శర్మకు 14 సంవత్సరాల 'కఠిన కారాగార శిక్ష' విధించబడినట్లు రక్షణశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

సైనిక న్యాయస్థానంద్వారా శ్రీ శర్మను విచారించగా నేరారోపణ యథార్థమని తేలినట్లు ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

భారత విమానదళం సాంకేతిక శాఖలో ఉద్యోగిగా ఉన్న శ్రీ శర్మను సర్వీసునుండి కూడా తొలగించి వేసినట్లు ప్రకటన జరిగింది.

విమానదళాధిపతి శ్రీ శర్మకు విధించిన శిక్షను ధ్రువీకరిస్తూ సివిల్ జైలులో ఆయన శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం ఈ నేరానికి విధించ వలసిన గరిష్ఠ శిక్ష ఇదే.

పైలట్ ఆఫీసర్ శర్మను ఢిల్లీలోని ఒక హోటల్‌లో ముగ్గురు పాకిస్తానీ దౌత్యోద్యోగులు అధికార రహస్య పత్రాలు తిరిగి యిస్తుండగా అరెస్టు చేశారు. ఈ రహస్య పత్రాలను శ్రీ శర్మ అంతకుక్రితమే వారికి అప్పగించడం జరిగింది.

శర్మను అరెస్టు చేసిన వెంటనే భారత ప్రభుత్వం నలుగురు దౌత్యోద్యోగులను తక్షణం వెనక్కు పిలిపించి వేయవలసిందిగా పాకిస్తాన్‌ను హెచ్చరించింది. వీరిలో పాక్ దౌత్య కార్యాలయ వైమానిక శాఖ వింగ్ కమాండర్ అర్షద్‌ఖాన్ కూడా వున్నారు.

భారత ప్రభుత్వం హెచ్చరికను అనుసరించి ఈ నలుగురు పాక్ దౌత్యోద్యోగులు ఇండియా విడిచి వెళ్లిపోయారు.

చిత్రజగత్తు!

'సినిమాహాల్లో జాతీయగీతం వేసినప్పుడు జనం నుంచోటం లేదంటే తప్పేంలేదు : జాతీయగీతాన్ని, పతాకాన్ని గౌరవించాలన్న సంగతి స్వాతంత్ర్యం వచ్చిన పదహారేళ్ళకి ప్రభుత్వం గుర్తించింది : మరో పదేళ్ళకి ప్రజలు గుర్తిస్తారు...!!'

'పొరుగురాష్ట్రంలో గోవా విలీనం ఇంతలో కూడదు'

అక్కడి ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యం, బాధ కలిగించినవని ప్రధాని నెహ్రూ ప్రకటన

జయపూర్, డిసెంబరు 14:— పొరుగు రాష్ట్రంతో గోవా విలీనం ప్రస్తుతం వాంఛనీయం కాదని, ఇప్పట్లో అది జరుగరాదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

గోవాలో ఏ పార్టీ మెజారిటీ సాధించినా ప్రభుత్వం ఏర్పరచినా, అది ప్రధానం కాదని, గోవాకు కొంతకాలం వరకు ప్రత్యేక ప్రతిపత్తి ఉండగలదని తొలుత చేసిన వాగ్దానానికిమాత్రం భంగం కలుగరాదని ప్రధాని వ్యాఖ్యానించారు.

నేటి సాయంకాలం ఇక్కడ స్థానిక కాంగ్రెస్ వాదుల సభలో ప్రసంగిస్తూ, గోవా ఎన్నికల ఫలితానికి తమకు ఆశ్చర్యం, బాధకూడా కలిగినవని శ్రీ నెహ్రూ వివరించారు. అయితే, గోవా ఎన్నికల ఫలితాలు దేశంలో మరేచోటకీ వర్తించవని ఆయన స్పష్టం చేశారు.

"ముఖ్యంగా మనం వారించవలసిన కుల మత తత్వాలే తలెత్తి గోవాలో ఎన్నికలు ఆ ప్రాతిపదికలపైనే జరిగాయి. గోవా ప్రజలలో నూటికి నలభై వంతులు ఉన్న రోమన్ కాథలిక్కులు ఒకపక్కానికి, హిందువులు మరొకపక్కానికి వోట్లు వేశారు. ఉభయులమధ్య సామరస్యాన్ని చేకూర్చే కృషిలో నిమగ్నమైన కాంగ్రెస్ పరాజయం పొందింది" అని శ్రీ నెహ్రూ వివరించారు.

"కొంతకాలం వరకు గోవా ప్రత్యేక ప్రతిపత్తి కలిగివుండక తప్పదు. కాలక్రమేణా దీనికి ఒక పరిష్కారం ఏర్పడుతుంది. ఈలోగా విలీనానికి వ్యతిరేకులై విలీనం అంటే భయపడుతున్నవారిని ఆ భయాలు తొలగించి శాంతింప జేయవలసి వుంది. గోవాను విలీనం చేయాలనే వాదం దాని విమోచనకు ముందునుంచీ వుంది. తరువాత తీవ్ర రూపం ధరించింది. దీని మంచి చెడ్డలను గురించి ప్రజలు సావకాశంగా ఆలోచించుకొని ఒక నిర్ణయానికి రావాలి. ఈలోగా గోవా స్వకీయ శాసన సభను ఏర్పరచుకొని హిమాచలప్రదేశ్, పుదుచ్చేరి, మణిపూర్‌లవలె కేంద్రపాలిత ప్రాంతంగా పూర్తి స్వాతంత్ర్యం అనుభవించడమే మేలు." అని శ్రీ నెహ్రూ అన్నారు.

రుచికి, ఆరోగ్యమునకు —
బాలాజీ బ్రాండ్
మైదా — సూజి — అట్టా.
వాడండి. (రవ్వ) (గోధుమపిండి)
ప్రతి గ్రామమునకు ఉపయోగపడు
గోధుమ తవుడు మరియు నూక దొరకును.
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్రై) లిమిటెడ్, తాడేపల్లి. (గుంటూరుజిల్లా)

ద్వితీయ ఖండం:

నిన్నా - నేడూ

ఆంధ్రప్రదేశ్‌లోని ఆ యా జిల్లాల అధునిక స్థితిగతులను స్వయంగా పరిశీలించి మా పాఠకులముం దుంచనెంచి అనంతపురం జిల్లాతో ఆరంభించిన ఈ శీర్షిక జనహృదయరంజకం అవుతున్నందుకు సంతోషిస్తున్నాము.

ఈ శీర్షికక్రింద రెండవ విభాగంగా ఇప్పుడిప్పుడే కర్నూలుజిల్లా పర్యటించి వచ్చిన మా ప్రత్యేక ప్రతినిధి సచిత్ర వ్యాసపరంపర ఈ నెల 20 వ తేదీ శుక్రవారం సంచికలో ఆరంభం కానున్నది.

—ఎడిటర్, ఆంధ్రప్రభ.

చైనా తాత్కాలిక ప్రధాని

టెంగ్‌షియో నియామకం

పెకింగ్, డిసెంబరు 14:— చైనా ప్రధాని చౌ ఎన్-లై విదేశ పర్యటన సందర్భంగా ఆయన స్థానంలో తాత్కాలిక ప్రధానిగా ఉపప్రధానీ, కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి అయిన టెంగ్‌షియో-పింగ్‌ను చైనా అధ్యక్షుడు లీషావ్-చీ నియమించినట్లు ప్రకటింపబడింది.

బొంబాయికి హుసేన్ రాజు ఆగమనం

బొంబాయి, డిసెంబరు 14:— జోర్డాన్ రాజు హుసేన్ నేడు హైదరాబాదునుండి విమానంలో వచ్చారు. విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ శ్రీ హెచ్. కె. చైనాని ముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్ నాయక్, బొంబాయి మేయర్ శ్రీ బందూక్‌వాలా ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అంతకుముందు హైదరాబాదునుండి బయలుదేరినప్పుడు ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఇతర మంత్రులు జోర్డాన్ రాజుకు వీడ్కోలు చెప్పారు.

జోర్డాన్‌రాజు హుసేన్ డిశంబరు 12 న హైదరాబాదు విచ్చేసిన సందర్భంలో విమానాశ్రయంలో ఆయనతో రాష్ట్ర గవర్నరు శ్రీ చంద్రారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు

కయిరోకు చైనాప్రధాని చౌ ఎన్-లై ఆగమనం

ఆలీసబ్రీ ప్రభృతుల స్వాగతం

కయిరో, డిసెంబర్ 14:— ఆఫ్రికన్ దేశాలలో రెండునెలలపాటు పర్యటించనున్న చైనా ప్రధాని చౌ ఎన్-లై నేడు కయిరో చేరుకున్నారు. అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసబ్రీ, మంత్రులు, రాయబారులు చైనా ప్రధానికి స్వాగతం చెప్పారు.

చౌ ఎన్-లై కి స్వాగతం యిచ్చినవారిలో భారతరాయబారి శ్రీ అలీమ్ హుసేన్ కూడా వున్నారు.

చైనా ప్రధాని గౌరవార్థం 21 సార్లు ఫిరంగులు ప్రేల్చారు. తరువాత చౌఎన్-లై సైనిక వందనాన్ని స్వీకరించారు.

అంతకుముందే కయిరోను చేరుకున్న చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ అరబ్ రిపబ్లిక్ మంత్రులతో కలిసి చౌఎన్-లై కి స్వాగతం చెప్పారు.

ప్రెసిడెంట్ నాసర్‌తో ప్రాథమిక చర్చలు ప్రారంభించడానికి స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు చైనా ప్రధానిని కలుసుకుంటారు. తరువాత నాసర్ యిచ్చే విందులో పాల్గొంటారు.

చౌఎన్-లైకు వలె ఇంతకు ముందు ప్రధాని నెహ్రూ విషయంలో మాత్రమే 21 ఫిరంగులు పేల్చిగౌరవించడంజరిగింది. 1957లో అరబ్‌రిపబ్లిక్‌ను ప్రధాని నెహ్రూ సందర్శించినప్పుడుఈ విధంగా గౌరవించారు.

సైనిక వందనాన్ని స్వీకరించిన అనంతరం చౌఎన్-లై ప్రకటన చేస్తూ, ఆసియా — ఆఫ్రికా దేశాల ప్రజలు చివరకు ప్రపంచ ప్రజ అందరు పూర్తి విముక్తిని సాధించగలరని స్పష్టం చేశారు. చైనా అరబ్ రిపబ్లిక్ దేశాలకు సన్నిహిత సంబంధాలు కలవని, రెండు దేశాలమధ్య స్నేహ సంబంధాలు శాశ్వతంగా ఉండగలవని పేర్కొన్నారు.

ఆఫ్రికాఖండంలో తన పర్యటన అవకాశాన్ని స్వతంత్ర ఆఫ్రికా దేశాల ప్రజలను అభినందించుటకు వినియోగించుకోనగలదని ఈ సందర్భంలో చౌఎన్-లై వివరించారు.

"ఆసియా, ఆఫ్రికా ప్రజలు మొదటినుండి పరస్పరం సహకరించుకుంటూ వచ్చారు. జాతీయ స్వాతంత్ర్యాన్ని, ప్రపంచ శాంతి రక్షణకు భవిష్యత్తులో నూతన విజయాలను సాధించగలదనే విశ్వాసం నా కుంది." అని అన్నారు చౌఎన్-లై.

ప్రెసిడెంట్ నాసర్‌తో చౌఎన్-లై మొత్తం ఆరు గంటలపాటు సంభాషణలు కొనసాగించడానికి కార్యక్రమం సిద్ధం చేయబడింది. ఆదివారంనాడు ప్రారంభించి, మంగళ, బుధవారాలలో కూడా చర్చలు కొనసాగుతాయి.

చౌ పర్యటన కార్యక్రమం

చౌ ఎన్-లై ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈజిప్టు ప్రాచీన నాగరకత చిహ్నాలయిన పిరమిడ్లను దర్శిస్తారు. ఈ సందర్భంలో అరబ్ రిపబ్లిక్ సైనిక అకాడమీ, మోటారు ఫ్యాక్టరీనికూడా దర్శించ వచ్చునని తెలుస్తున్నది.

చౌ ఎన్-లై ఏడురోజుల పర్యటన కార్యక్రమంలో ఆయనకు ఎక్కువ విశ్రాంతి కల్పించడానికి ప్రయత్నం జరిగింది. చౌ ఎన్-లై ఆరోగ్యం సరిగా లేనందున పర్యటన కార్యక్రమం తగ్గించారు.

చైనా ప్రధాని వెంట ఇద్దరు చైనా డాక్టర్లు, ఇద్దరు నర్సులు వున్నారు.

సాధారణంగా విదేశ రాజ్యాధిపతులు వచ్చే ముందు పెద ఎత్తున జరిగే ప్రచారం ఈసారి లేకపోవడం గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు. చౌ ఎన్-లై పర్యటన కార్యక్రమానికి కయిరో పత్రికలు అధిక ప్రాధాన్యం యివ్వలేదు.

రెండురోజుల క్రిందట అల్ గోమురా పత్రిక ఇండియాపై చైనా దురాక్రమణను ఖండిస్తూ సంపాదకీయం వ్రాసింది. చౌ ఎన్-లై రాక సందర్భంగా వ్రాసిన మరొక సంపాదకీయంలో అనేక అంతర్జాతీయ సమస్యలపై పెకింగ్, కయిరోలకుగల విభిన్న దృక్పథాలను ప్రత్యేకంగా ఈ పత్రిక ఉటంకించింది.

భారత—చైనా సరిహద్దు వివాదంపైన, రెండవ బాండుంగ్ సమావేశాన్ని ఏర్పరిచే సమస్యపైన ప్రెసిడెంట్ నాసర్ తన అభిప్రాయాలను సడలించుకొనే పక్షంలో, పెద్ద ఎత్తున దీర్ఘకాలిక ఋణాన్ని యివ్వగలమని చౌ ఎన్-లై ఆశ చూపవచ్చునని తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా, కయిరో, బెల్‌గ్రేడ్‌ల మధ్య, మరొకసారి ఢిల్లీ, కొలంబోల మధ్య తటస్థరాజ్యాల మహాసభ ఏర్పాటుకు అవసరమైన సన్నాహాలు గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగుతున్నాయి. చౌ ఎన్-లై ఈ సమస్యలో తలదూర్చబోరని, ఒకవేళ పట్టుదలతో ప్రయత్నించినా తటస్థరాజ్యాల సభపై అరబ్ రిపబ్లిక్ వైఖరిని మార్చడం కష్టమని భావిస్తున్నారు.

రెండవ బాండుంగ్ సమావేశం జరపడానికి అనుకూలంగా వుంటానే తటస్థ రాజ్యాల మహాసభలోపాల్గొనడానికిఇండొనేసియాఅంగీకరించింది

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వ జాబితాలు

వచ్చే జనవరి 25 నాటికి సమర్పించాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 14 :— జిల్లా కాంగ్రెస్ సంఘాలు, ప్రాథమిక సభ్యులు, యాక్టివ్ సభ్యులు, జాబితాలను వచ్చే జనవరి 25 నాటికి సమర్పించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు నేడు ప్రకటించారు.

తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాలు వచ్చే జనవరి 20 నాటికి జిల్లా సంఘాలకు సభ్యత్వ జాబితాలను అందజేయాలని, అలాగే జనవరి 16 నాటికి మండల, జిల్లా, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు వ్యక్తిగతంగా పంపే నివేదికలు అందాలని శ్రీ చొక్కారావు ప్రకటనలో తెలియజేశారు.

అభ్యర్థులు ఎన్నికల ఖర్చును తెలియచేయాలనే నిబంధన

ప్రజాభిప్రాయ సేకరణకు రాజ్యసభ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 14:— ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు, తమ ఎన్నికల ప్రచారానికి అయినఖర్చులను తెలియచేయాలనే, ఎన్నికలచట్టంలోని నిబంధనను తొలగించవలసినదిగా అనధికార సభ్యుడు కావించిన ప్రతిపాదనను గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి రాజ్యసభ అంగీకరించింది.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ భార్గవా ప్రతిపాదించిన ఈ బిల్లును రాజ్యసభ రెండురోజులు చర్చించింది. దీనిని ప్రజాభిప్రాయానికి పంపడానికి తమకెట్టి అభ్యంతరంలేదని, ఉపమంత్రి శ్రీమతి శా తెలియచేస్తూ ఈదశలో బిల్లుపై తన అభిప్రాయాన్ని చెప్పడం భావ్యంకాదన్నారు.

ఈ బిల్లును ఆమోదించినట్లయితే ధనవంతులకు చక్కటి అవకాశం కలుగుతుందని చాలమంది కాంగ్రెస్‌సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు.

నెహ్రూతో సోమవారం బందోద్కర్ సమావేశం

గోవాలో ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించే సూచన

(ఏపీ విలేఖరి)

పాంజిమ్, డిసెంబర్ 14:— మహారాష్ట్రవాది గోమంతక్ ప్రెసిడెంట్ శ్రీ దయానంద్ బందోద్కర్ గోవాలో ప్రభుత్వం ఏర్పాటుపై ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూతో సోమవారం సంప్రదింపులు జరుపుతారు.

గోమంతక్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ బందోద్కర్ ఎన్నికలలో పోటీ చెయ్యలేదు. అసెంబ్లీకి నామినేట్ చెయ్యబడ్డారు. ఆయన ఏదో ఒక ఉపఎన్నికలో ఎన్నిక కావలసి వుంటారు.

మొదటి ప్రభుత్వంలో ముగ్గురు సభ్యులు మాత్రమే వుంటారు. ముఖ్యమంత్రి, ఇద్దరు సహచరులూను. వీరు గోవాలోని రెండు ప్రధాన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

ఆరవరోజునకూడా అస్సాం సరిహద్దులపై పాకిస్తానీల కాల్పులు

షిల్లాంగ్, డిసెంబర్ 14.— తూర్పు పాకిస్తాన్ యునైటెడ్ ఖాసీ, జైంటియా కొండల జిల్లా సరిహద్దుగా తోచా చెర్రా వద్ద పాకిస్తానీ కాల్పులు వరుసగా ఆరవరోజు కూడా కొనసాగినవనీ, కరీంగంజి సరిహద్దులోని లాతిటిల్లా — డుమాబారి ప్రాంతంపై వరుసగా ఆరవ రోజున కూడా కాల్పులు జరిగినవనీ యిక్కడకు నేటి రాత్రి చేరిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

ఎక్కువ సాహసం చూపుతున్న భారత సైనిక దళాలు ఆత్మరక్షణకు బదులు కాల్పులు జరపవలసి వచ్చింది.

కాల్పుల విరమణపై మూతర్‌కంది వద్ద స్థానిక సేనానుల స్థాయిని రేపు సంభాషణలు జరగడానికి పాకిస్తానీ అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రభుత్వాలమధ్య, స్థానిక సేనానుల మధ్య [illegible] సమావేశాలు "ఇదివరకు నడిచిన పిమ్మట ఈ సేనానుల సమావేశానికి అంగీకారం కుదిరింది.

ఈ పరిస్థితిని చర్చించడానికి సమున్నత [illegible] డివిజన్ స్థాయిని సమావేశం జరిపించాలనే అస్సాం ప్రభుత్వం కోరిందికాని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సమ్మతించలేదు.

రేపటి స్థానిక సేనానుల సమావేశం ఫలితం [illegible] సమావేశం [illegible] తెలుస్తున్నది.

[తొలి వార్తలు 4 వ పేజీలో]

తిరువన్నామలై సమీపంలో రైలు ప్రమాదం

ఒకరి మృతి : ఎనిమిదిమందికి గాయాలు

మద్రాసు, డిసెంబరు 14:— తిరువన్నామలైకి దాదాపు తొమ్మిదిమైళ్ళదూరంలో నున్న వేలసందాల్—తాండారి స్టేషన్లమధ్య విల్లుపురం—తిరువన్నామలై ప్యాసింజరు, గూడ్సురైలుతో ఢీకొన్న కారణంగా నేటి ఉదయం ఒకరుమరణించారు. ఎనిమిదిమందికి గాయాలు తగిలాయి.

ప్రమాదం జరిగిన ప్రాంతానికి వైద్య బృందం వెంటనే వెళ్ళింది. తదితర రైల్వే సిబ్బంది అక్కడికి వెళ్ళింది. ఈ మార్గంలో సరానరి రాకపోకలు నేటిసాయంకాలంనుంచి తిరిగిప్రారంభమవుతాయి.

ప్రభుత్వరంగంలో పరిశ్రమల స్థాపన శ్రేయోదాయకం

హైదరాబాదులో సదస్సును ప్రారంభిస్తూ కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉ[illegible]

హైదరాబాద్, డిసెంబరు 14:— ప్రభుత్వరంగంలో గుత్తపెట్టుబడుల విధానం అనర్థదాయకమనే వాదనతో తాను ఏకీభవించజాలనని, లాభాపేక్ష, పోటీపడి ముందు పోవాలనేకాంక్ష, పబ్లిక్‌రంగంలో కానరాదనేమాట, నిజంకాదని. ఈ లక్షణాలు లుప్తమైనందున పబ్లిక్‌రంగం పురోగమించదనే అభిప్రాయం సబబైనది కాదని, నేడిచ్చట ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్సుశాఖ ఆధ్వర్యాన ఏర్పాటైన 'సదస్సు'ను ప్రారంభిస్తూ కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వక్కాణించారు.

ఆధునిక సాంకేతికాభివృద్ధి సాధింపబడుతున్న ప్రస్తుతదశలో ప్రభుత్వరంగంలోనైనా, ప్రైవేటురంగంలోనైనా బృహత్పరిశ్రమలను నెలకొల్పడం అవసరమైనదని, ప్రభుత్వరంగంలో గుత్తపెట్టుబడులవల్ల కీడుకలుగుతుందనే అభిప్రాయం సరియైనదికాదని, గుత్తపెట్టుబడు లున్న పరిస్థితులలో, దానిని ఏవిధంగా అజమాయిషీచేయాలా అనేదే ప్రధానసమస్య అని ఆయన పేర్కొన్నారు.

రైల్వేవంటి శాఖలలో సహజంగా గుత్తపెట్టుబడివిధానం ఏర్పడుతుందని, కనుకనే ప్రభుత్వం సహజంగా దానిపై ఆధిపత్యం వహించినదని ఆయన వివరించారు. ఇట్టివాటిని పోలిన శాఖలు ప్రపంచమంతటా వున్నవి కనుక, అజమాయిషీవహించే పద్ధతులను గురించి ఆలోచించేటప్పుడు ఇతరదేశాలలోని పద్ధతులతో సరిపోల్చుకొనడం అవసరమని, ఉదాహరణకు ఫ్రాన్సు, అమెరికా, బ్రిటన్‌లలో రైల్వేల మేనేజిమెంట్లు నిర్వహణవిధానాలను మనం గమనించడంవల్ల ప్రమాణాలు రూపుదిద్దడం సుకరం కాగలదని ఆయన అన్నారు.

క్రమక్రమంగా పరిపాలనను వికేంద్రీకరణ మొనర్చడానికి, పబ్లిక్‌రంగంలోనైతేం కేంద్రీకృతవ్యవస్థ అనేకభాగాలుగా విభజింపబడి ఏ భాగానికి ఆ భాగం సొంతంగా రూపుదిద్దబడాలని, ప్రాంతీయభాగాలు సులభంగా నిర్వహించడానికై వీలుకలిగించాలని ఆయన అన్నారు.

రసాయనిక ఎరువుల ఉత్పాదకరంగంలో, మన కిప్పుడు రెండు ఏజెన్సీలు కలవని, ఇండియా ఫెర్టిలైజర్ కార్పొరేషన్, ఫెర్టిలైజర్సు కెమికల్సు సంస్థలు రెండూ, పనిచేస్తున్నవని ఆ రెండింటి మధ్య ప్రయోజనకరమైన పోటీ వుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఉక్కు ఉత్పత్తి విషయంలోనైతం బొకారో ఉక్కుకర్మాగారాన్ని ఒక ప్రత్యేక కార్పొరేషన్‌కు అప్పగించాలనే ప్రతిపాదికపై తాను నిర్వహణ స్వరూపాన్ని వూహించుకొంటున్నాననీ, దీనివల్ల ప్రయోజనకరమైన శ్రేయోదాయకమైన పోటీ ఏర్పడగలదని, అయితే అనేకానేకశాఖలను ఈ విధంగా సృష్టించడం మన అభిమతం కాదని, కాని పరస్పరం పోటీపడాలనే ఆసక్తిని కంట్రోలు చేస్తూ, పురోగమించడానికి అవకాశమివ్వడానికై బృహత్పరిశ్రమలలో ఇట్టి ప్రత్యేక సంస్థలు మనకు అవసరమని ఆయన అన్నారు.

లాభాలను ఆర్జించాలనే తహతహ, పబ్లిక్ రంగంలో కానరాదని అందువల్ల ప్రైవేటు రంగంవలె పబ్లిక్‌రంగం సమర్థవంతం కాజాలదని, కొందరు ప్రకటిస్తున్న అభిప్రాయాలను గురించి ప్రస్తావిస్తూ, భారతదేశానికి సంబంధించినంతవరకు పబ్లిక్‌రంగం లాభాపేక్షతోనే కృషిచేయగలదని, యిది మనదేశ ప్రభుత్వ రంగానికి ప్రధానమైనదని ఆయన నొక్కి వక్కాణించారు.

మద్రాసు, డిసెంబరు 14:— యూరప్ దేశాల పార్లమెంటు ప్రతినిధివర్గం నేడు బొంబాయికి బయలుదేరి వెళ్ళింది. ఈ ప్రతినిధివర్గం మద్రాసులో రెండురోజులపాటు గడిపింది.

పొగాకు రైతులకు హెచ్చరిక

1. పేనుబంక తెగులును అరికట్టుటకు పొడుము రూపములోనున్న క్రిమిసంహారక మందులను వాడుటకంటె, ద్రవరూపములోనున్న మందులనే వాడుట మంచిది.
2. పొడుము రూపములోనున్న మందులనువాడిన ఆకు రంగును చెరుపును. అట్టి పొగాకుతో తయారుకాబడిన సిగరెట్లు ఆరోగ్యమునకు హానికరము. సిగరెట్టు ఉత్పత్తిదారులు అట్టి సరుకును కొనరు, రైతులు నష్టపడుదురు.
3. విరుపునకు 15 రోజులు ముందుగనే ద్రవరూపములోనున్న క్రిమి సంహారక మందులను మితముగా వాడవలయును. ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును. మందులను పాళ్లు కలుపుటలో మందుల కంపెనీలవారి సలహాలను తప్పక పాటించవలయును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి,
ది ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కంపౌడరు.

B.B.C
బనియన్లు

తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "స్విత్రమోచన్" తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘికాసక్తిమంకొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగాయివ్వబడును. వెంటనే వ్రాయండి

BIHAR KUSTA KUTIR,
P.O. Lalbigha (Gaya).

చేనేత చీరె

"కాశ్మీర్ బ్యూటీ" చేనేతచీరె రు. 8/-లు మాత్రమే. 2 చీరెలు రు. 15/-. 3 చీరెలు రు. 21/-. 4 చీరెలు రు. 27/- ఓంక్స్ వాణ్యత చీరె రు. 12/-. 2 చీరెలు రు. 22/-: 4 చీరెలు కొన్నవారికి ఒక మాతవ సంవత్సరపు పాకెట్ డైరీ, ఒక సిల్కు బ్లౌజు ముక్క ఉచితం. 4 చీరెల ఆర్డరుకు పోస్టేజి, ప్యాకింగు కూడ ఉచితం.

ROSHAN LAL & SONS,
(AP) Ajmal Khan Road,
NEW DELHI-5.

శుభవార్త!

కడుపులో నొప్పి లేక పుండు, తల నొప్పితో దీర్ఘకాలము నుండి బాధపడువారికి శ్రేష్ఠ చికిత్స, నెల రోజులలో గుణము. ఆపరేషన్ అక్కరలేదు. నాడి చూచి నిర్ణయింతురు. సంవత్సరాల నుండి ... లేక అర్థంకాని మొండి వ్యాధులకు ప్రత్యేకమైన చికిత్సలు. డాక్టర్ ... రావుగారు, ఈ నెల 16 వ తేదీ నుండి 31వ తేదీ వరకు, గుంటూరు హెడ్ ఆఫీసులోనే యుందురు.

రావూస్ ప్రొడక్ట్సు,
ఫోన్: 598.
పాతూరివారితోట, గుంటూరు—1.

SWASTIK

డెక్-జోల్
నల్లులకు
శత్రువు



శ్రీ వర్మా ఫార్మసి ప్రైవేట్ లి. పూనా-2
6313 TEL

కాస్మోపాలిటన్ కాలేజి

(3-3-74, కాచిగూడ—హైదరాబాదు—27).
కాస్ట్ అండ్ ఇండస్ట్రియల్ అకౌంట్సు (లండన్) పరీక్షలకు రికగ్నైజ్డ్ కేంద్రం)
ఈ క్రిందికోర్సులకు 31—12—63 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (స్త్రీలు సుండిగూడ)
కోర్సులు: (1) కాస్ట్ అకౌంట్సు (ఇండియా లేక లండన్), (2) ఇండియా గవర్నమెంటు సెక్రటరీస్ (పరీక్షలు జనవరి ఏప్రిల్ 1965లో) (3) డి. కాం, బి. కాం, పరీక్షలకు (పరీక్షలు ఏప్రిల్ 1964 లో) మెట్రిక్, పి. యు. సి. లేదా గ్రాడ్యుయేట్సు (తప్పినవారుగూడ.) తమతమ అర్హత ననుసరించి కోర్సులను ఎన్నుకో వచ్చును. (కోర్సుల కాలపరిమితి 4 నెలలనుండి 2 సం. వరకు) పై పరీక్షలలో నెగ్గినవారికి గొప్ప ఉద్యోగావకాశములుగలవు. ఢిఠీతరగతులకు తోడు, ఫ్యాక్టరీలలో ప్రాక్టికల్ ట్రెయినింగుకై ఏర్పాటుచేయబడినవి. హాస్టలువసతి కలదు. వివరములుగల ప్రాస్పెక్టస్, అప్లికేషనుఫారము కొరకు రూ 1 — ఎమ్. ఓ. చేయవలెను.

డా॥ జె. వి. యస్. రావు,
B.A., M.Com., Ph.D., A.B.I. (Lond) F.C.I. (Birming)
ప్రిన్సిపాల్.

శ్రీ శోభకృత నామసంవత్సర
కార్తీక అమావాస్య
1963 డిసెంబరు 15, ఆదివారం
అమావాస్య పూర్తి
జ్యేష్ఠ పూర్తి
వర్జ్యం ప. 10—40 నుండి 12—26 వరకు

సమాజాభివృద్ధి

ఉత్తమోత్తమ సత్కార్యాలు ఆచరణలో పెట్టగల సమాజమే అభివృద్ధి పొందుతుంది. ఏ సమాజానికైనా ఇప్పుడట్టి యోగ్యత లేక పోవచ్చు. కాని, ఆక సమాజమైనా అట్టి యోగ్యత సాధించి తీరాలనే పట్టుదల ఉండాలి. సత్యమును ధీరులై ఏకాగ్రబుద్ధి తీరత్వంతో ఆచరణలో పెట్ట గల స్త్రీ పురుషులు ఇందుకు ఉత్సాహంతో సడుములు బిగించాలి. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 15, ఆదివారం

కుంజ్రూ కమిటీ నిర్ణయాలు

రైలు ప్రమాదాలలో ఎక్కువ భాగం రైల్వేసిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే జరుగుతున్నాయని కుంజ్రూ కమిటీ దృఢాభిప్రాయం వెల్లడించింది. రద్దీ ఎక్కువయి నందువల్ల ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయని రైల్వే అధికారుల తరఫున సామాన్యంగా చేయబడే వాదాన్ని కమిటీ అంగీకరించలేదు.

ప్రజా శ్రేయస్సు కోసం జాతీయంచేయబడిప్రభుత్వయాజమాన్యాన నిర్వహించబడుతున్న ప్రముఖసంస్థ రైల్వేసంస్థ.ప్రజకు సౌకర్యాలు కలుగజేయడంతో పాటు ప్రమాదాలుకూడా వాటిల్లజేయడం దానికి పరిపాటి కావలసినదేనా? ఈ వైపరీత్యం నివారించవలసిన బాధ్యత రైల్వే అధికారులకు లేదా? అందులోనూ సిబ్బంది నిరక్ష్యంవల్ల ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయంటే, దానికి రైల్వే నిర్వాహకులే మరింతగా జవాబుదారీ వహించక తప్పదు.

రైళ్ల నిర్వహణ ప్రాణాలతో చెలగాటం. సిబ్బందిలో నిర్లక్ష్యం ఏ కోశానా పొడసూప వివ్వరాదు. ప్రజలక్షేమంపట్ల శ్రద్ధాభక్తులతో సిబ్బంది తన విధిని తాను సక్రమంగా నిర్వర్తించేటట్టు చేయలేకపోయే పక్షంలో, రైల్వేలు జాతీయంచేయబడినందుకు సంతోషించవలసినది ఏమీఉండదు. విస్తృత ప్రజోపయోగకరమైన సంస్థలను జాతీయం చెయ్యాలన్న వాదమేఅప్రతిష్ఠపాలై పోతుంది.

ప్రజలపేరట విస్తృతాధికారాలు చేపట్టడానికి ఉండే ఉత్సాహం ఈ నాడు దురదృష్టవశాత్తూ ఆ అధికారాలను ధర్మదీక్షతో నిర్వహించడంపట్ల మృగ్యమైపోతున్నది. పూర్వం వివిధ వర్గాలవారికి వారివారి ధర్మాలంటూ ఉండేవి. అవే వారి నడవడులను తీర్చిదిద్దడం జరిగేది. సంప్రదాయాలు ఆ ధర్మపోషణకు ఎంతెగానో ఉపయోగపడేవి. ఇప్పుడు, ధర్మం, సంప్రదాయంఅనేమాటలే అపురూపమైపోతున్నాయి రైల్వేల నిర్వహణంలో మాత్రం సిబ్బందికి ఒక విధమైన ధర్మనిష్ఠ, సంప్రదాయ సిద్ధి ఉండనక్కరలేదా?

ప్రజాస్వామ్య గోష లిజం దేశంలో నిర్మాణం కావాలని అభిలషించే పెద్దలు అందుకు వెలయింపజేసే సంస్థలలో ధర్మదీక్షను, సత్సంప్రదాయాలను పాదుకొనేటట్టు చేయలేకపోతే, వారి ఆశయాలన్నీ ఆడియాసలు కావడమేకాక, ప్రజలకు అనర్థాలుకూడా వాటిల్లుతాయి. సోషలిస్టు సమాజనిర్మాణం మహత్తరమైన నవయుగధర్మమనేమాట నిజమే. కాని, పెక్కు చక్రాలతో సంఘటితమైన ఒక మహాయంత్రంవలె. ఈ మహాధర్మం కూడా అనేక ధర్మాలు, సంప్రదాయాలు వేర్వేరు స్థానాలలో నెలకొని చక్కగా పనిచేయడం మీద ఆధారపడి వుంటుంది. ఈ సత్యం ఎంత త్వరగా గుర్తించబడితే దేశానికి అంత మంచిది.

ఇంతకూ రైల్వే సిబ్బందిలోని నిర్లక్ష్యాన్ని పోగొట్టి ధర్మదీక్షతో తమ విధులను వారు చక్కగా నిర్వహించే సంప్రదాయాలను నెలకొల్పడం ఎట్లనేదే ముఖ్యసమస్య. ఈ సమస్యను పరిష్కరించగలిగిననాడు రైలు ప్రమాదాలుకూడా చాలవరకు నివారించబడినట్టే భావించవచ్చు. దీనికి కొన్ని కట్టుదిట్టాలను కుంజ్రూ కమిటీ తన నివేదికలో సూచించింది.

రైల్వేల అనుదిన వ్యవహారాలలో పార్లమెంటు సభ్యులు, ట్రేడ్ యూనియన్ల కార్యకర్తలు, ఇతర ఉన్నతాధికార వర్గాలవారు జోక్యం కలించుకొంటూవుండడం రైల్వేసిబ్బందిలో క్రమశిక్షణ రాహిత్యానికి ఒక కారణంగా కనిపిస్తున్నదని కమిటీ పేర్కొన్నది. ఈ జోక్యాన్ని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

రైల్వేల భద్రత విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకొనగల అధికారాలతో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనికూడా కమిటీ వారు సిఫారసు చేశారు. భద్రతను గురించి బాధ్యత వహించవలసిన అధికారులకు తగిన అధికారాలు లేకపోతే ఎట్టి ప్రయోజనమూ లేదు. ప్రమాదాలను నివారించడానికి వీలుగా అన్నివిధాలా యోగ్యమైన సిబ్బందిని ఎన్నికచేసి వారికి తగిన శిక్షణ ఇప్పించడానికి మరికొన్ని సూచనలు కమిటీ నివేదికలో ఉన్నాయి. సిబ్బంది ఎన్నికలో కుల, మత, రాజకీయ ఖిమానాలు లోగడ పనిచేసి వుండడానికి కమిటీ తీవ్రంగా విమర్శించింది.

కట్టుదిట్టమైన శిక్షణ పొందిన వారిని ఆయా స్థానాలకు నియోగించి, వారికి బాధ్యత అప్పగించిన తర్వాత, ఎక్కడైనా స్ఖాలిత్యాలు పొడసూపితే కఠిన దండనలు విధించడానికి ఇక ఎంతమాత్రం వెనుదీయరాదు. దండనభయంకూడా ఉంటేతప్ప, సిబ్బంది ఒళ్లు దగిరపెట్టుకొని పనిచేయదు.

సింహళ భారతీయుల పౌరసత్వ సమస్య

నెహ్రూ లేఖపై యిప్పటికీ సిరిమావో పరిశీలన

(మన విలేఖరి)

మద్రాసు, డిసెంబర్ 13:— పౌరసత్వ విహీనులైన సింహళ భారతీయుల సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూ యిటీవల వ్రాసిన లేఖను గురించి సింహళప్రధాని శ్రీమతి సిరిమావో యిప్పటికీ ఆలోచిస్తున్నది.

ఇండియాలోని సింహళ హైకమిషనర్ శ్రీ డి. అమరసింఘె విమానాశ్రయం వద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ సంభాషణల నిమిత్తం సింహళ ప్రధాని ఢిల్లీ సందర్శించే ఘట్టం ఇంకా ఆసన్నం కాలేదని అన్నారు. ఈ సమస్య ఇప్పటికీ ఉభయ ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల స్థాయిలోనే వున్నదని ఆయన వివరించారు.

ఇప్పుడు సింహళంలో నివసిస్తున్న ఆరులక్షల మంది భారతీయులను సింహళ ప్రభుత్వం 'గెంటివేయడం' ప్రసక్తి ఏదీ వుండబోదనీ, వారిని తక్షణమే గెంటివేస్తామని తామెప్పుడూ అనలేదనీ ఆయన అన్నారు.

అయితే సింహళ భారతీయులను చివరకు సింహళ పౌరులుగానే పరిగణించగలమంటూ వివిధమైన హామీగాని వాగ్దానంగాని చేసివుండలేదని కూడా ఆయన అన్నారు.

డాకర్ డి.ఎస్.ఎస్.
ఆచార్యకు సన్మానం

సూర్యాపేట, డిసెంబర్ 14:— డాక్టర్ డి. ఎస్. ఎస్. ఆచార్యకు సన్మానం 8 వ తేదీని ఘనంగా జరిగింది. ఉదయం ఆయనను పూరేగించారు. పూరేగింపులో మధ్య మధ్య ప్రజలు తమముఖ్లదగ్గర ఆయనకు పూలమాలలువేశారు.

పిమ్మట డాక్టర్ కనపర్తి వీరభద్రం అధ్యక్షతను సభజరిగింది. సన్మానసంఘంతరపున శ్రీ కె. నారాయణ డాక్టర్ ఆచార్యకు నూతన వస్త్రాలు, 10,271 రూపాయలు బహూకరించారు. పలువురు తమకులోచినవిధంగా ఆయనను సత్కరించారు. ఆయన హాస్పిటల్‌లో పేదల ఉపయోగార్థం పడిపించాలు బహూకరించారు.

శ్రీయుతులు బొనగిరి శంభయ్య (డాక్టర్), యామావరపయ్య, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కె. రామకృష్ణారెడ్డి, వెంపటి మనోహర్ (కౌన్సిలర్), వర్తకసంఘకార్యదర్శి జి. పొయ్య, రంగాచారి శ్రీనివాసాచారి, సింగరాచారి, డాక్టర్ ఆచార్యను గురించి ప్రశంసావాక్యాలు పలికారు.

ఆత్మబలిదానంతో ఆంధ్రరాష్ట్రం స్థాపించినతపస్వి పొట్టిశ్రీరాములు

"పోలయు స్వాతంత్ర్యరు నేడు చెప్పెది దినం
బలి కట్టెచ్చినాస్సిలో
బలిగావించిన పొట్టి రాముల యని
లత్యాగ మహా మూనుకొం
లల లింగాల విల్వ దిగ్విజయు ఫల
...రామమూల్ సెయిమున్
జిలుగుం బల్కుల తెలుగాశ్ట్రమెరుగు
చెన్నేడు పుట్టింటికిన్."
—శ్రీ కవి పాదుషా.

కాలగర్భంలో కలిసిపోయిన ఈ మహామహిమాన్వితుడైన పూర్వపురుషుని ఈ నాడు పురలోకపరిసంస్కరించుకొనుటమనవిధ్యుక్తధర్మము. ఆయన గతించి పదకొండేండ్లు దొర్లిపోయాయి. 1952 సం.లో సరిగ్గా ఈరోజున ఆంధ్రరాష్ట్ర సిద్ధికోసం 58 రోజుల కఠోర నిరాహారదీక్షను జరిపి రాత్రి 11 గం. 23 నిమిషాలకు కన్నుమూశారు శ్రీ పొట్టి శ్రీరాములుగారు. వీరి మహాప్రస్థానవార్తను విని వినడంతోటే ముక్కోటి ఆంధ్రులకు కళ్లు చెమ్మగిల్లాయి. ఇట్టి మహావ్యక్తి మనందరిపూర్వ తేరస్నదు. ఖంపొంగి ప్రతి ఆంధ్రుని క్రుంగదీసింది. తదుపరి ఆంధ్ర జాతిజీవితేతిహాస పునర్వికాసానికి అంకురార్పణగా స్వరాష్ట్ర మేర్పడింది.

రాష్ట్ర నిర్మాణానికి అంతక్రితమే సుదీర్ఘ ప్రయత్నాలు జరుగుతున్నా, వీరి ప్రాణార్పణ దానిని మరింత త్వరితం చేసిందని చెప్పకతప్పదు. ఇంతేకాదు, ఆంధ్రదేశచరిత్రలో అక్టోబరు ఫస్టు హర్షానికి పర్యాయపదమైతే, మరో మూడేళ్లఅనంతరం నవంబరు ఫస్టు ఈనాటి ఆంధ్రప్రదేశ ప్రాదుర్భావానికి దారితీసింది.

భారత జాతీయ కాంగ్రెసు ఆనాడు తీర్మానించిన భాషాప్రయుక్తరాష్ట్రసిద్ధాంతాని కనుగుణ్యంగా భారతరాజకీయచరిత్రలోనే యుట్టి రాష్ట్ర మేర్పడ్డం ఒక ప్రముఖమైన ఘట్టం. ఆంధ్రోద్యమం మున్నెన్నో దశాబ్దాలనుంచి వేళ్లుతన్ని నానాటికీ బలీయమై సాగింది. అయితే అప్పుడు నాయకులు ఆంధ్రులకు రాష్ట్రం కావాలంటే, ముందు మద్రాసు నగరం మీద తమకు గల హక్కులను వదులుకోవాలని అభిప్రాయపడ్డారు. కాగా చెన్నపురహక్కు భుక్తాలపై మనము తిలోదకాలు విడుచుకోవలసివచ్చింది. ఆనాటి ఆందోళనవల్లనైతేనేమి, ఆంధ్రుల నిస్సహాయపరిస్థితులవల్లనైతేనేమి రాష్ట్ర నిర్మాణానికి ఏదో ఒక సాకుతో జాప్యం జరుగుతూ వచ్చింది. శ్రీరాములుగారు బ్రతికి ఉండగా చూసూ ఈ జాప్యాన్ని సహించలేకపోయారు. ఆనాటి అనైక్యతాయుత వాతావరణం ఆయనలో తీరని ఆవేదనా, సంతాపమూ కలుగజేసిందనడంలో ఆశ్చర్యంలేదు. చివరికి 1952 నవంబరు 19 నే ఆయన నిరాహారదీక్ష ప్రారంభించారు. పెద్దలందరూ ఎంత చెప్పినా వారు దీక్షను వీడనాడ లేదు. వివిధ సంఘాలూ, సంస్థలూ విజ్ఞప్తులూ, ప్రార్థనలూ చేసినా ఆవేవీ పాటించకుండా వారు తపస్సును వదలలేదు. వారిసంకల్పం రానురాను వజ్రసంకల్పమయింది. వారిదీక్ష రోజుగడచినకొద్దీ కఠోరదీక్ష అయింది.

ప్రజావిద్రోహుల తుపాకిగుండ్లకు తృటిలో ఏదో ఒక పిచ్చిఆవేశంతోనైతేనేమి, ఏదో ఒక అమానుషచర్యవల్లనైతేనేమి బలి అయినవారు లేకపోలేదు. ఆనాడు గాంధీజీ, మొన్నీమధ్యనే అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడిలాంటి అపూర్వ వ్యక్తులు విద్రోహుల తుపాకిగుండ్లకు బలి అయిపోయిన మహనీయమూర్తులే, త్యాగధనసంపన్నులే. కానీ ఈ విషయంలో ఒకానొక ఆదర్శమూర్తి మృత్యుముఖగహ్వరంలో అడుగుపెట్టి రోజురోజుకూ భౌతికకాయాన్ని కృశింపజేసుకుంటూ, తనకుతానై మృత్యుదేవతను ఆలింగనంచేసికొనసాగిన స్థితప్రజ్ఞగైన శ్రీరాములుగారి ఆత్మార్పణకు మరొక పోలిక లేదంటే ఇందులిశయోక్తి లేదు. ఆయనకు ఆయనే సాటి. చివరకు 1952 డిసెంబరు 15 శ్రీరాములుగారు ఆంధ్రోద్యమ మహాయజ్ఞానికి హవిస్సైపోయారు. అట్టి దీక్షాదక్షులు వారు. వారి బలిదానానంతరం హుటాహుటి భారతప్రభుత్వం రాష్ట్రనిర్మాణానికి సత్వరచర్యలు తీసికొన్న విషయం ఎల్లరకు తెలిసినదే.

కాగా ఆంధ్రరాష్ట్రనిర్మాణము ఈ సువిశాల భారతావనియందలి అనాటి వివిధరాష్ట్రాల స్వరూపస్వభావాల్నే మార్చివేసింది. ఇట్టి భౌగోళికాత్మక పరిణామానికి నాంది పలికిన మహామనీషి ఆయన. భారతజాతిజనకుని అడుగుజాడలలో నేర్చిన సత్యాగ్రహ, అహింసలే కవచముగా తాను మనస్ఫూర్తిగా నమ్మిన ఆదర్శ ఫలసిద్ధికి ప్రాణాలను తృణప్రాయంగా బలిపెట్టిన అమరజీవి.

గాంధీజీ నిర్మాణకార్యక్రమములోనూ, సర్వోదయ సిద్ధాంత వ్యాప్తిలోనూ, గాంధి స్మారకనిధికి సంచాలకుడుగానూ నెలకు ముప్పది రూపాయల బహుమానాల్ని పారితోషికంతో సుసంఘటితకృషి సల్పుతూ వచ్చిన నిస్స్వార్థసేవకుడు. ఆంధ్రమహాజనులకు రాష్ట్రంలేని లోటు వారిదృష్టిని తీవ్రంగా ఆకర్షించింది. ఆంధ్రుల అభీష్టసిద్ధితోనే వారిపరిస్థితులు చక్కబడగలవని యోచించి వారిచేతిలో నున్న ప్రాయోపవేశదీక్షాస్త్రాన్ని ప్రయోగించి నవ్యాంధ్రయుగపురుషులైనారు. ఇటువంటి మహత్తరసంఘటనను బోలినది ప్రపంచచరిత్రలోనే మరొకటి లేదని ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు వినుతిపోయారు.

శ్రీ పొట్టి శ్రీరాములుగారి దీక్షానిరతినే మనం ఈనాడు జ్ఞప్తికి తెచ్చుకుని మనలను ఎదుర్కొంటున్న వివిధ క్లిష్టసమస్యలను పరిష్కరించుకోవాలి. ఆంధ్రులసంస్కృతి నిలచియున్నంతవరకు శ్రీ శ్రీరాములుగారి దివ్యమూర్తి చిరస్మరణీయమై ప్రకాశించగలదు.

ఈ అమరజీవి ఆత్మశాంతికై మనము వినమిత శిరస్సులతో భగవంతుని ప్రార్థిద్దాము. ఇట్టి నిష్కామయోగిని ఆదర్శముగా తీసుకొని ఆంధ్రప్రదేశ జన జీవనాభ్యుదయ సాధనకు ప్రయత్నిద్దాము."

—ఇవటూరి కామేశ్వరరావు.

విశాఖ-గోవా ప్రాంతాల్లో రెండు ఉక్కు ఫ్యాక్టరీలు

ప్రాథమిక నివేదికలు పరిశీలనలో వున్నట్టు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 14:—

"విశాఖపట్నం - బైలదిల్లా, గోవా - హాస్పెట్ ప్రాంతాలలో నెలకొల్పదలచిన రెండు ఉక్కుకర్మాగారాల విషయంలో ప్రాథమిక నివేదికలు అందినవి. వాటిని శ్రద్ధగా పరిశీలిస్తున్నారు"

ఈ సమాచారాన్ని నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు, కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీల నిర్మాణం పని నాలుగవ ప్రణాళికలో చేపట్టగలరన్నారు. సాంకేతిక నిపుణులతో సంప్రదించినపిమ్మట, వీటిని ఏప్రదేశంలో నెలకొల్పేదినిర్ణయిస్తారన్నారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణంలో విదేశీయతోడ్పాటు విషయమై ఇంకా సంప్రదింపులు జరుగుతున్నవని, త్వరలో తుది నిర్ణయాన్ని తీసుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు.

యంత్ర పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పే భూమి విషయం ఏర్పాట్లు జరుగుతున్నవని, ఈఫ్యాక్టరీకి శంకుస్థాపన జరిగిన పద్దెనిమిది నెలల అనంతరం ఉత్పత్తి ప్రారంభంకాగలదని, 1965 చివరకు అది సాధ్యంకాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆశించినంతగా ప్రాగా టూల్స్ అభివృద్ధి చెందలేదన్నారు. ఆ ఫ్యాక్టరీ అభివృద్ధిపట్ల నిరుత్సాహాన్ని వ్యక్తపరిచారు.

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

యమునపై వంతెనకు నెహ్రూ శంకుస్థాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— డిసెంబర్ 15 వ తేదీని ప్రధాని శ్రీ నెహ్రూ ఆగ్రావద్ద యమునానదిపై వంతెన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ నిర్మాణం రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదని, దీనికి 30 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, డిసెంబరు 14:—సాధారణ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు బదులు పార్టీలు పోటీచేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఎం. అన్వార్ నిన్న రాజ్యసభలో సూచించారు.

అప్పుడు పేదాపంతులను శాసన సభలకు జయింపజేదపార్టీ నిర్ణయించగలదనీ, తద్వారా వర్గద్వేషాలు, వివాదాలు, ఎన్నికలకు అయ్యే అధిక ఖర్చులు తగ్గిపోగలవని ఆయన వివరించారు.

నీటితీరువరేట్ల వ్యవహారం

శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్,డిసెంబర్ 14:— జనవరి, మార్చిలో జారీచేసిన రెండు జి.ఓలు. మినహా, నీటి తీరువరేటు పెంపకం విషయంలో కలెక్టర్లను ఎట్టి ఆదేశాలను రెవిన్యూబోర్డు ఇవ్వలేదని, బోర్డు ఆదేశాల ఫలితంగా ఎట్టి అసంగతాలు ఉత్పన్నంకాలేదని శ్రీ టి. కె.ఆర్.శర్మగారు నిన్న ఇక్కడ అసెంబ్లీలో ఒకకాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

జనవరి 31 జి. ఓ. ప్రకారం, ప్రభుత్వనీటి వనరులనుంచి నీరు సరఫరాకు విధించే నీటి తీరువరేట్లు, కొన్ని పరిమితులకు లోబడి, నూటికి నూరు వంతులు పెంపకం జరిగిందని మంత్రిచెప్పారు.

శ్రీ టి. విశ్వనాథం, అదితరుల ప్రశ్నల ఫలితంగా, మొదటితరగతినీటివనర్ల క్రిందసాగయ్యే మెట్ట భూముల విషయంలో(ఇటీవలి ఉత్తర్వులప్రకారం నీటి సెస్సు, భూమిశిస్తు సవరించినచోట్ల) ఒక మాగాణి పంటకు ఎకరాకు రు 24 లకు మించిన మొత్తాన్ని నిర్ణీతరిమిషన్ రూపంలో ఇవ్వాలని మార్చిలో ప్రభుత్వం ఉత్తర్వుచేసిందన్నారు.

మొదటి తరగతి నీటివనర్ల క్రిందగల మెట్ట భూములకు మాత్రమే ఈ సదుపాయాలను పరిమితంచేయాలని కలెక్టరులకు బోర్డు ఆదేశించిందని మంత్రి చెప్పారు. ఇతర రకాల నీటివనర్ల విషయంలో అసంగతాలుంటే,వాటిని సరిదిద్దడానికి తగు చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

నీటితీరువరేట్ల పెంపకం విషయంలో గల అసంగతాలపై అందజేసిన విజ్ఞాపనలను పరిశీలించి, ఏవైనా లోపాలుంటే సవరించడానికి తగు ఆదేశాలు ఇవ్వబడగలవని శ్రీ శర్మకు, మంత్రి తెలియజేశారు.

ఒక్కొక్క జిల్లాలో ఒకవారం ముఖ్యమంత్రి పర్యటన

ఆదిలాబాద్‌లో జనవరి 18 న ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 14:— "ఒక జిల్లాలో ఒక వారం" పర్యటన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో జనవరి 18 వ తేదీన ప్రారంభించి 25 వ తేదీన ముగిస్తారు.

జిల్లాలలో ఈ పర్యటన కార్యక్రమాలలో ముఖ్యమంత్రివెంట, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ చొక్కారావు కూడా ఉంటారు. దీనివలన పరిపాలన అంశాలను, కాంగ్రెస్‌వ్యవస్థకు సంబంధించిన అంశాలను పరిశీలించవచ్చు.

భువనేశ్వర్‌లో కాంగ్రెస్‌మహాసభలు అయిన వెంటనే తామునిర్వహిస్తున్న శాఖలను ఇతర మంత్రులకు అప్పగించదలచానని ముఖ్యమంత్రి లోగడ ప్రకటించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఒక్కొక్కవారం పర్యటించికాంగ్రెస్ వ్యవస్థను, పరిపాలనను పటిష్ఠం చేయదలచానని ముఖ్యమంత్రి లోగడ ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సిద్ధారెడ్డి మద్రాసునుంచి తిరిగివచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షపదవిని భువనేశ్వర్‌లో స్వీకరించనున్న శ్రీ కామరాజ్ ఒక ప్రత్యేకరైలులో మద్రాసు నుంచి భువనేశ్వర్‌కు వెడతారు. వీరికి త్రోవలో సన్మానాల ఏర్పాటుకు మద్రాసులో తుదివారు సలుపుటకై శ్రీ సిద్ధారెడ్డి హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.

కామరాజ్ స్పెషల్

శ్రీ కామరాజ్ పయనించే రైలుకు "కామరాజ్ స్పెషల్" అని నామకరణం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు,ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, ఆంధ్రప్రదేశ్‌లోని ఇదితరులకు ఈ రైలులో సీట్లు రిజర్వుచేశారు. అదిగాక ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ రైలులో పయనించదలచిన ఎ. ఐ. సి. సి. ప్రతినిధులకు ఒకరైలుపెట్టె విజయవాడలో ఈ రైలుకు తగిలిస్తారు. ఈ పెట్టెలో ఫస్టుక్లాసు, మూడవతరగతిసీట్లు ఉంటాయి.

ఈ స్పెషల్ మద్రాసులో జనవరి 3 వ తేదీ రాత్రి 2 గంటలకు బయలుదేరుతుంది. మరునాడు ఉదయం ఆరుగంటలకు నెల్లూరు చేరుకుంటుంది. తెనాలి 11 గంటలకు, (ఉదయం భోజనం) విజయవాడ ఒంటిగంటకు, ఏలూరు సాయంకాలం రెండుగంటలకు, తాడేపల్లిగూడెం సాయంకాలం మూడుగంటలకు చేరుకుంటుంది. రాజమండి ఆరుగంటలకు చేరుకుంటుంది. ద్వారపూడి (రాత్రి భోజనం) అయినవతేదీ ఉదయంరగంటలకుశ్రీకాకుళం చేరుకుంటుంది.

ఈ ప్రత్యేకరైలు ఆగినచోట్ల ఆయా జిల్లా కాంగ్రెస్‌కమిటీలు సన్మానాలు ఏర్పాటు చేస్తాయి.

అసెంబ్లీ కార్యక్రమాల నిర్ణయ సమస్య

శాసనసభలో తర్జనభర్జనలు

హైదరాబాద్, డిసెంబరు 13:— శాసనసభలో అనధికార తీర్మానాలకు కేటాయించిన రోజును అధికార కార్యక్రమాల నిర్వహణకు వినియోగించడంపట్ల కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడు ఆక్షేపణ తెలియజేశారు.

ఈ సందర్భంలో స్పీకర్ స్థానంలోవున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ మాట్లాడుతూ, శాసనసభ విషయ నిర్ణాయకసంఘం నిర్ణయం ప్రకారం అధికార తీర్మానాల చర్చకు నిర్ణయించామని, అన్నారు. అనధికార, అధికారకార్యక్రమాలకు రెండుగంటల కాలాన్ని కేటాయిస్తూ ఆమోదించిన తీర్మానాన్ని ఉదహరించారు. శుక్రవారం రోజున అనధికార తీర్మానాలపై చర్చ జరగాలని నిర్ణయించినప్పటికీ, నిన్ననే స్పీకర్ కార్యక్రమాన్ని నిర్ణయించారని,ఇది అసెంబ్లీ కార్యక్రమ నిర్ణాయక సంఘం నిర్ణయానికి అనుగుణంగా వున్నదని శ్రీ వాసుదేవనాయక్ వివరించారు.

శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ, గత శుక్రవారంనాడు అనవసరంగా చర్చ పొడిగించబడిందని, బంజరు భూములపై తీర్మానం ముగించ బడవలసి వుందని పేర్కొన్నారు.

డిప్యూటీ స్పీకరు మాట్లాడుతూ, ప్రభుత్వ బిల్లులపై చర్చ త్వరలోనే ముగియగలదని, తరువాత అన్నారు.

సభ్యుల హక్కులను ఉల్లంఘిస్తున్నందుకు శ్రీ నాగిరెడ్డి నిరసన తెలియజేశారు.

డిప్యూటీ స్పీకర్: అధికారబిల్లులలో వివాదాస్పదమైనది లేదు. మిగిలిన కాలాన్ని అనధికార తీర్మానాలపై చర్చకు వినియోగించవచ్చు. అవసరమయితే, మధ్యాహ్నం కూడా చర్చను కొనసాగించవచ్చు.

శ్రీ నాగిరెడ్డి: అనధికార తీర్మానాల చర్చకు ప్రాధాన్య మివ్వనిచో అసలు చర్చ కొనసాగడానికి అనుమతించబోను. మధ్యాహ్నంపూట చర్చకు కాంగ్రెస్‌వారు అంగీకరిస్తారా? డిప్యూటీ స్పీకర్ అనధికార తీర్మానాలకుతగిన వ్యవధి యివ్వగలనని హామీ యివ్వలేనందున నా అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాను.

మధ్యాహ్నం అనధికార తీర్మానాల చర్చకు అవకాశంఉండగలదనిమంత్రులుగాని, కాంగ్రెస్ విప్ గాని హామీయివ్వనందున అధికారతీర్మానాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించడానికి శ్రీ నాగిరెడ్డి అభ్యంతరాన్ని తెలియజేశారు.

అసెంబ్లీ కార్యక్రమాల సలహాసంఘం సమావేశానికి తానుహాజరుకాలేదని, అందువల్ల ఏమి జరిగిందీ ఎలాతెలుసుకోగలనని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ వావిలాల: కార్యక్రమాన్ని, సలహాసంఘం మార్చినప్పటికీ, సభవారు లాంఛనప్రాయంగా తీర్మానాన్ని ఆమోదించవలసి ఉంటుంది.

కార్యక్రమాన్ని మార్చేముందు, అటువంటి తీర్మానాన్ని ఆమోదించడం పద్ధతని శ్రీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని సంఘం మార్చినప్పటికీ, విధానాన్ని అనుసరించాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి: చర్చలో కాలాన్ని వృథాచేయడంకంటె, కార్యక్రమాన్ని కొనసాగిస్తే బాగుంటుంది. చాలా బిల్లులు వివాదరహితమైనవే.

డిప్యూటీస్పీకర్: మొదటి కార్యక్రమం పద కొండవతేదీవరకే. ఈ శుక్రవారం అనధికార రోజుగా పరిగణించ బడలేదు. గత కార్యక్రమ సలహాసంఘసమావేశంలో ఈరోజున ఒక్కొక్క దానికి రెండేసిగంటలు కేటాయించారు.

భూమితనఖాబ్యాంకులపై తీర్మానాన్ని ప్రతిపాదించాలని ఆర్థికమంత్రిని, డిప్యూటీస్పీకర్ కోరారు. తీర్మానాన్ని మంత్రి చదివారు.

శ్రీ వావిలాల: ఇందుకు పిడురోజులవ్యవధి అవసరం.

తన విషయంపై డిప్యూటీస్పీకర్ నిర్ణయించలేదని శ్రీ నాగిరెడ్డి గుర్తుచేశారు.

సలహాసంఘం నిర్ణయించిందని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

సలహాసంఘం నిర్ణయించినా, విధానానికి వ్యక్తిచెప్పరాదని శ్రీ తెన్నేటి చెప్పారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి: సలహాసంఘం నిర్ణయం తుది నిర్ణయం.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ, లాంఛన పద్ధతిని అనుసరించి తీరాలన్నారు.

శ్రీ లక్ష్మణదాస్ మాట్లాడుతూ సలహాసంఘ నిర్ణయం సరిపోతుం దన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అభ్యంతరం తెలియజేస్తున్నానన్నారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సభ్యులుపట్టు పట్టవద్దన్నారు.

ప్రతి పది రోజుల సమావేశానికి, రెండుఅనధికార రోజులుండాలని నిబంధనలలో ఉన్నదని, దాన్ని అక్షరాలా పాటించడంలేదని శ్రీ సుందరయ్య అన్నారు. ఈ సారి ప్రతిశుక్రవారం అనధికార రోజుగా పరిగణించడానికి అంగీకరించబడిందనిఅలా అనుసరించాలని అన్నారు.

ప్రథమంగా ఒక గంట అనధికార తీర్మానానికి అవకాశం ఇస్తానని అతర్వాత అధికార కార్యక్రమం కొనసాగుతుందని స్పీకర్ చెప్పారు.

ముందుగా అధికార బిల్లులను పరిశీలించాలని సలహాసంఘం నిర్ణయించిందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ సుందరయ్య: ఒక్కొక్కదానికి రెండేసి గంటలను సంఘం నిర్ణయించింది.

ప్రాధాన్యతలు నిర్ణయించబడలేదని స్పీకర్ అన్నారు.

శ్రీ సుందరయ్య: ప్రాధాన్యతలు నిర్ణయించబడనప్పటికీ, అధికార కార్యక్రమం కొనసాగించవలసిన రెండుగంటల వ్యవధి పూర్తయింది.

ఆర్థికమంత్రి: వివాదాస్పదంకాని అంశాలిని త్వరలో ముగించవచ్చు.

అనధికార తీర్మానాన్ని తీసుకుని గంటలో ముగించాలని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రూలింగ్ ఇచ్చారు.

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 13:—మిత్రరాజ్య సమితిలో జాంజిబార్, కీన్యా దేశాలకు సభ్యత్వం యివ్వాలని కోరుతూ ఘనా, బ్రిటన్ దేశాలు భద్రతా సంఘానికి ప్రతిపాదించాయి. సోమవారంనాడు భద్రతాసంఘం సమావేశమై ఈ రెండు దేశాలసభ్యత్వ సమస్యనుపరిశీలిస్తుంది.

రాజమండ్రి పేపరు మిల్లులో అగ్నిప్రమాదం

శాసనమండలిలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు13:—రాజమండ్రి పేపరు మిల్లులో రు. 56,554విలువగలకాగితం అగ్ని ప్రమాదంలో పాడైపోయిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసన మండలిలో శ్రీ ఎస్. రామచంద్రయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియ జేశారు.

నవంబరు 30న అగ్ని ప్రమాదం జరిగిందనీ పేపరు మెషీన్ హాలులో నిల్వగల పేపరు తప్ప మిగిలిందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రమాదకారణం తాను ఇదమిత్థంగా తెలియ జేయలేకున్నారు. 'మదర్ రోల్'నుంచి బహుశః ఒకనిప్పు రవ్వ లేచి అక్కడవున్న కాగితం రగిల్చివుండవచ్చునని భావించబడుతున్నదన్నారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్తూ అవిభాజ్య మద్రాసు రాష్ట్రం ఆస్తి, అప్పుల విషయమై మద్రాసులో ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాల మధ్య 1961 జూలై 24 నుంచి 26వరకూ చర్చలు జరిగాయనీ ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులు పరిశీలకులుగా కూడా పాల్గొన్నారనీ చెప్పారు.

రెండు రాష్ట్రాలు ఒప్పుకున్న సమస్యలపై ఒప్పందాలు కుదిరాయని ముఖ్యమంత్రిచెప్పారు. మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్యగల సమస్యలను పరిష్కరించుకునేందుకు అంతర్రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలు

1962—63లో ఎస్.ఎస్. ఎల్. సి.పరీక్షలో ఆంధ్ర విశ్వ విద్యాలయ ప్రాంతంలో 42 శాతం, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములో 41.7శాతం, హెచ్. ఎస్. సి. లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలో 35.1 శాతం ఉత్తీర్ణులైనారని, పి. యు.సి. ఆంధ్రయూనివర్సిటీలో 42.7శాతం, శ్రీవెంకటేశ్వరయూనివర్సిటీప్రాంతంలో 34.3శాతం ఉత్తీర్ణులైనారని శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజా తెలియ జేశారు.

తిరుపతి దేవస్థానం అర్చకులు

టి. టి. దేవస్థానముల అర్చకులు వంశపారంపర్యహక్కులుగలవారనీ వారిని దేవస్థానం ఎస్టాబ్లిష్మెంటు రెగ్యులర్ షెడ్యూల్ క్రింద వారు నియమింపబడలేదనీ వారి జీతాలు పాతకాలంలో రెండవగ్రేడు పండిట్లతో సమానంగా నిర్ణయించబడ్డాయని దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి శ్రీ ఎస్. టి.పి. వి. కూర్మాచార్యులకు తెలియ జేశారు.

టి. టి. దేవస్థానం ఆదాయం సంవత్సరానికి 1,59,61859రూపాయిలనీ, 16,71,273 రూపాయలు మత సంబంధమైన పనులకు 53,840,04రూపాయలు వేదాంతసంబంధమైన పనులకూ, ఖర్చుచేయబడిందనీ ఆమె అదేసభ్యుడుఅడిగిన మరొకప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియ జేశారు. రికరింగ్, నాన్‌రికరింగ్ ఖర్చు నికరంగా రు 1,46,656—92 నయాపైసలు.

విద్యామంత్రి శ్రీ పి. వి.జి. రాజా శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ ఉన్నత తరగతికి చెందిన ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసును కూడా 58సంవత్సరాలకు పెంచే విషయం ప్రభుత్వం పరిశీలనలో కలదని చెప్పారు.

1962 అక్టోబరునెలలో న్యూఢిల్లీలో జరిగిన వైస్—ఛాన్సలర్ సమావేశంచేసిన సిఫారసులపై యూనివర్సిటీలు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి తెలియ జేశారు. ఒరియా భాషలో పరీక్ష వ్రాసేందుకు సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ పరీక్షకు ప్రతి సంవత్సరం 10 మంది విద్యార్థులను ఒరిస్సాకు పంపుతున్నట్లుగా మంత్రి శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు చెప్పారు. అలాగే ఒరిస్సావారు కూడా మన రాష్ట్రానికి 10 మందిని పంపుతారు.

సభలు-సమావేశాలు

విజయవాడ జనసంఘం కొత్తపేటస్థానీయ సమితి 12వ వార్షికోత్సవం శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (ప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు) అధ్యక్షతను 15—12—63 సా. గం 3—00 నుండి కొత్తపేటలోని శ్రీ యాది అప్పలస్వామి గారి సత్రంలో జరుగును.

విజయవాడ సద్గురుసంగీతసభ ఆధ్వర్యంలో డిసెంబరు 15వ తేదీ ఆదివారం సా. గం 4—25 లకు గాంధీనగరంలోని రైల్వేమన్సూర్ హాలులో శ్రీ ఎస్. కళ్యాణరామన్ గారి గాత్రకచేరి జరుగుతుంది. శ్రీ యం. చంద్రశేఖరన్ వయొలిన్ తోను, శ్రీ గురువాయూర్ దొరై మృదంగంతోను సహకరిస్తారు.

పశ్చిమ కృష్ణాజిల్లా సెకండరీస్కూళ్ల క్రీడోత్సవసంఘం ఆధ్వర్యాన 13 వ వార్షిక పోటీలు 14, 15 తేదీలలో విజయవాడలోని పి. డబ్ల్యు.డి. పెరేడుగ్రౌండ్సులో బాలురకును, బిషప్ అజరయ్య హైయర్ సెకండరీ బాలికల పాఠశాలలో బాలికలకును జరుగుతవి. జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్. వీరయ్య అధ్యక్షతన సహాస్తారు అని గాంధీనగరంలోని ఎస్. కె. పి. వి. వి. హిందూహైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ కె. ఉమామహేశ్వరరావు (ఉపాధ్యక్షుడు), శ్రీ వి. ఎస్. ఆర్. మూర్తి (కార్యదర్శి) తెలియజేస్తున్నారు.

శ్రీ రామఅవధూత (పిచ్చమ్మ) వారి త్రయోదశ (13 వ) వార్షిక ఆరాధన మహోత్సవములు గుడివాడ తాలూకా కురుమద్దాలి గ్రామంలో వారి ఆశ్రమమున డిసెంబర్ 16 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు జరుగును. ప్రతిరోజు అభిషేకములు, పూజలు, దీపారాధనలు, భజన సంకీర్తనలు, గీతా పారాయణ, ..., ఉపన్యాసములు, హరికథలు, భరతనాట్యము జరుగును.

ఇదిగో... మునపటికన్న చాల ప్రభావమైనది

అన్ని పురుగులను క్రిములను సంహరించును

టాటా-ఫైసన్స్ ఉత్పత్తి

భారత దేశమంతటా ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: రాలిస్ ఇండియా లిమిటెడ్



ఏజంట్లు: శ్రీ యస్. వి. సుబ్బారావు, శ్రీనివాసా టెక్స్టైల్స్, పెడన, కృ. జిల్లా

హైదరాబాదు హెచ్. యస్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెంబరు 14:— అక్టోబరులో జరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షలలో కృతార్థులయిన విద్యార్థుల జాబితాను క్రింద ప్రకటిస్తున్నాము:

Second class

19 43 45 51 64 69 116 21 26 34 38 200 28 29 36 83 93 95 97 333 46 74 80 81 83 85 444 582 603 41 58 76 92 715 61 63 79 80 835 42 922

1012 78 1147 1243 79 1360 90 1419 1512 24 1651 1917.

2021 61 72 76 2120 2286 98 2477 83 2503 05 17 2606 40 53 2705 08 80 89 99 2813 2936.

3089 3198 3225 35 40 41 54 86 3328 54 55 58 59 60 62 69 3421 24 3571 72 73 3614 21 64 65 87 97 3701 34 35 41 67 3816 58 59 60 62 3915 55 72 92 95.

4026 44 45 70 71 4109 12 13 14 19 37 57 80 81 82 83 4201 40 41 45 47 4458 91 4501 18 23 28 56 4613 19 30 31 60 61 65 4769 70 76 77 78 80 96 97 4800 02 03 06 07 28 40 4923 26 62 65 74 76.

5009 13 22 23 26 31 32 39 49 66 5172 73 79 5236 63 65 66 68 88 89 95 5331 49 65 5453 87 5516 24 5664 73 5803 82 5984.

6031 32 34 45 52 53 54 60 61 68 73 76 79 88 97 6213 23 54 92 6366 6407 13 87 88 91 92 6591 92 95 6647 50 52 53 6733 36 46 51 91 6853 59 71 75 6904 99.

7023 26 28 35 7121 69 70 71 76 7216 67 75 76 81 94 97 7302 08 12 46 48 88 7400 59 71 74 82 83 84 85 7517 24 60 68 7665 7704 36 97 7837 48 49 50 55 63 66 84 85 86 87 90 91 93 96 97 98 7906 10 12 32 39 41 42 43 46 58 60 94.

8065 8189 94 95 8202 46 8334 70 72 83 84 92 93 8423 25 26 27 8551 54 56 85 86 87 90 91 8611 44 76 81 82 86 8728 43 53 54 65 8808 23 28 29 33 72 76 8901 02 46 53 68 72.

9004 05 30 61 95 96 9151 73 76 9233 73 89 9366 9431 9510 45 53 62 9635 9830 39 61 72 78 9943 51.

10014 48 49 66 95 97 98 10101 02 04 20 23 41 88 10217 19 10501 33 10608 40 10724 10834 86 90 10932 33 34 35 41 46 94 96.

11096 11193 11318 34 58 75 11412.

Third class

2 3 6 7 8 18 30 36 38 46 49 52 65 to 68 80 81 97 103 05 06 29 30 32 35 37 39 60 62 74 77 224 26 27 32 34 35 37 39 43 44 45 67 69 82 85 92 300 01 34 38 41 42 84 88 420 37 46 48 66 67 68 90 91 93 500 12 to 17 32 42 51 75 90 606 07 19 21 22 29 31 35 39 48 61 62 75 77 83 91 97 703 14 17 19 21 30 33 36 38 45 55 59 60 62 77 89 813 17 18 20 21 22 38 39 41 98 923 54 56 57 74.

1000 07 15 21 to 24 27 89 91 94 1107 60 62 69 70 73 95 1202 08 20 47 74 77 78 80 82 1355 57 58 59 61 62 67 68 89 1418 21 86 91 93 1507 08 to 11 19 21 23 50 1601 19 20 38 42 45 80 82 86 87 88 to 91 1726 36 45 50 72 75 76 1817 28 66 69 70 71 77 78 79 81 82 90 92 1908 21 30 37.

2035 39 46 64 to 70 73 74 75 78 86 87 2115 18 33 2234 82 84 87 90 93 94 2304 05 06 13 21 44 52 2415 17 31 78 80 81 82 88 90 92 2510 12 18 20 24 35 45 2603 07 09 31 38 43 51 54 to 57 60 61 62 66 67 73 93 95 96 99 2706 62 76 90 91 2814 29 84 85 88 91 2901 32 to 35 46 49 65 81 84 87 88 89 93.

3012 15 25 27 28 30 31 36 37 44 84 86 87 88 90 93 96 98 3100 07 08 11 13 22 32 37 65 70 82 83 3226 34 36 44 45 51 55 58 59 60 80 81 82 83 85 87 90 94 to 98 3303 16 17 19 20 23 27 34 42 48 49 57 63 67 70 to 74 76 3422 23 25 27 39 40 57 61 62 63 65 69 72 76 78 3525 27 33 34 39 46 51 54 57 68 69 70 74 76 78 81 97 3620 36 37 40 43 66 67 69 77 85 86 90 98 99 3700 02 to 05 09 11 32 37 40 44 77 78 83 to 86 88 89 91 92 94 3813 14 19 20 23 24 27 28 30 52 53 54 3904 09 12 13 14 18 27 53 56 63 64 73 75 78.

4011 27 29 54 55 58 60 62 64 65 68 81 97 98 4101 15 17 18 28 29 36 39 42 48 49 50 79 92 93 99 4204 05 11 22 29 30 50 77 84 85 86 4304 58 63 65 97 4445 74 76 82 89 97 4507 35 37 40 49 53 4616 17 29 36 37 38 43 47 62 63 66 92 4705 07 17 26 56 58 59 60 61 82 83 87 92 98 4804 09 11 16 30 to 34 37 38 44 45 54 62 67 69 75 4910 18 20 24 25 27 35 41 42 52 53 58 64 77 82 85 87 88 89 92 95 99.

5000 01 08 10 14 15 16 17 21 27 28 29 33 40 41 45 48 53 54 55 59 67 5144 45 74 to 78 84 91 5222 28 29 33 34 35 37 38 40 41 64 85 91 93 99 5300 20 27 30 46 47 50 64 66 71 5445 56 61 86 97.

5501 14 15 21 22 27 29 30 34 35 36 38 44 51 52 55 5622 23 24 27 45 65 89 91 to 94 5700 23 24 77 79 5810 20 23 24 29 31 32 35 81 83 88 89 5961 63 83.

6016 to 27 30 41 50 62 63 69 74 80 82 84 85 86 90 98 6113 22 33 34 88 90 92 94 6202 16 21 56 57 59 60 61 64 65 71 72 73 90 93 6321 23 27 29 30 33 45 57 60 63 64 6406 10 11 17 55 89.

6559 90 6645 48 51 54 6719 20 21 31 35 37 39 40 41 42 48 49 52 57 59 89 95 96 97 6825 28 29 33 38 54 69 77 6903 09 28 32 64 65 75 83 98.

7014 16 21 25 29 30 32 33 67 68 69 70 75 76 77 78 79 7117 18 26 30 36 46 74 86 92 98 7200 10 20 27 37 42 69 71 72 73 77 78 80 83 86 88 89 91 92 95 96 7301 07 16 to 19 22 25 27 29 35 37 39 40 42 44 51 56 to 60 73 to 77 85 to 87 7426 to 30 39 40 42 to 44 55 56 62 68 to 70 72 73 86 91 95 7509 12 13 16 20 21 22 49 58 59 64 66 67 69 76 77 80 to 88.

7615 16 17 45 66 81 84 99 7701 02 03 05 26 34 48 49 54 88 92 96 98 7804 to 08 32 47 51 56 57 59 60 64 65 67 68 73 78 80 82 83 88 89 92 94 95 99 7900 01 02 05 07 09 13 14 29 30 31 33 34 35 36 37 40 44 47 57 59 61 62 65 85 89 96 97.

8023 87 8126 40 41 43 52 86 8187 90 97 99 8201 03 05 52 53 55 58 59 67 8332 33 45 46 48 50 51 53 71 73 75 82 95 99 8401 04 07 08 11 12 13 15 20 24 68 69 73 8524 44 47 50 52 53 93 8610 12 36 37 46 51 52 55 67 77 78 85 88 89 90 91 92 96 8701 07 10 41 45 46 56 61 63 64 68 98.

8800 07 09 20 26 27 35 38 41 45 46 47 69 71 74 82 83 99 8919 20 47 50 69 76 77.

9003 08 31 32 41 51 89 90 93 99 9100 01 47 62 65 78 84 86 89 99 9204 07 08 12 14 18 32 34 36 37 45 74 75 87 90 93 9339 74 88 9419 21 49 62 69 9501 03 05 09 12 14 15 16 27 37 39 43 49 51 58 60 61 63 71 74 75 79 89 93 9623 39 42 71 74 78 80 9724 43 45 59 61 63 64 66 67 71 72 79 84 88 91 92 94 97 9824 58 64 65 80 9905 15 17 20 22 24 25 26 27 28 45 48 50 55 58 59 60 65 66 83 84 88.

10017 18 19 21 22 43 45 51 54 55 65 67 68 69 72 93 10100 05 06 10 19 22 25 26 30 31 38 53 54 55 59 63 69 89 91 93 96 97 10202 13 18 22 51 52 55 75 79 80 83 10300 16 17 20 22 32 40 71 72 10401 06 07 56 58 65 72 74 83 10511 12 13 43 44 88 10611 13 14 15 19 10706 23 50 80 82 83 84 10822 35 53 54 56 69 10939 43 47 49 50 52 90 92 93 95 97 98 99.

11007 22 33 35 47 54 73 75 76 84 97 98 11100 01 03 04 09 10 23 27 41 43 47 91 92 96 97 11200 09 60 65 66 76 81 87 11321 35 45 47 63 64 70 74 91 99 11401 06 11 13 15 29 67.

Third class (COMPARTMENTAL)

10 11 12 13 14 15 16 21 22 24 35 58 59 70 75 76 77 78 90 94 95 109 11 25 53 54 70 72 73 86 87 212 16 18 19 46 49 50 51 55 59 61 62 65 66 75 87 91 94 309 23 24 25 55 97 429 50 52 58 76 77 78 80 82 86 96 502 04 06 18 19 20 25 26 27 28 29 30 31 37 39 64 66 67 73 74 80 89 97 601 23 25 40 44 59 71 80 81 88 705 10 23 25 28 34 42 51 52 64 69 70 71 84 87 99 823 28 30 32 68 69 75 76 78 96 902 12 16 29 48 82 85 86 87 90 93 95 96 97 99.

1034 57 65 66 70 71 72 75 1116 20 26 28 36 38 41 90 91 92 1216 23 28 34 36 39 40 41 55 60 61 71 85 85 98 99 1304 05 07 11 30 31 35 36 46 54 74 75 78 79 80 85 86 98 1406 15 16 36 37 48 58 59 61 63 66 67 68 69 79 80 1560 74 76 82 86 87 90 91 95 1603 06 13 14 63 70 72 73 74 76 93 96 97 1706 08 11 16 17 39 40 41 53 54 55 57 65 1811 22 24 27 31 1955 82 90 97.

2004 28 32 54 94 2102 05 07 to 09 43 46 49 54 to 56 2383 91 94 97 2400 01 03 09 11 to 13 46 55 56 2561 63 67 75 77 79 81 83 85 87 89 90 2623 to 27 75 to 77 81 83 84 86 to 88 91 92 2717 20 2832 44 46 49 53 56 59 66 68 69 74 75 2917 19 21 22 24 57 58 61 63 70 71 74 77 79 98

3001 03 05 06 08 20 to 22 34 58 60 68 70 71 75 to 77 79 3153 59 61 62 88 3222 28 46 69 72 74 to 76 3390 99 3401 05 to 08 10 12 13 16 17 34 38 54 58 81 3502 06 10 14 16 17 21 23 24 63 91 92 99 3600 02 03 24 25 26 28 32 34 35 38 54 55 57 58 78 79 94 to 96 3715 16 22 24 25 27 29 30 43 46 53 61 68 70 71 75 80 3805 to 09 35 44 49 67 to 69 72 74 77 78 83 91 93 3903 40 to 42 44 to 46 48 49 51 70 71 88 98 99.

4000 14 23 24 38 40 41 48 87 90 to 92 94 95 4106 to 08 25 26 31 55 75 to 78 88 90 91 98 4214 20 21 24 26 35 61 65 66 68 69 71 to 74 94 97 4310 12 13 16 20 33 42 45 47 50 51 54 to 56 78 85 90 91 94 4403 05 07 10 23 39 52 to 56 4584 90 94 99 4602 07 to 10 24 to 26 35 80 85 87 4745 50 52 74 79 91 4821 27 4914 15 17 32 40 56 61.

5082 84 86 90 96 5108 to 11 14 15 18 to 20 22 23 25 to 28 30 33 34 36 37 39 41 to 43 52 to 54 67 5212 14 16 to 18 45 50 56 61 62 71 80 5304 to 06 16 19 21 22 24 35 to 41 43 44 54 55 57 79 80 82 to 84 92 95 5415 to 19 21 22 25 to 27 30 31 33 37 38 41 66 73 74 77 79 80 82 92 to 94 5509 to 11 70 73 80 84 90 91 94 98 99 5603 04 08 to 13 15 to 18 20 21 38 40 49 59 to 61 66 70 to 72 77 80 81 87 5707 13 to 17 42 47 61 63 65 70 72 to 74 90 91 96 5814 15 18 19 41 45 52 56 57 59 to 61 64 to 68 70 to 72 74 77 78 80 98 5905 07 11 13 to 15 18 25 to 32 39 44 51 52 57 to 59 65 69 70 73 75 77 to 80 93 94.

6000 01 11 6151 55 59 61 63 64 66 72 73 75 80 83 6210 12 30 31 33 to 35 41 43 51 to 53 66 67 82 85 88 96 6312 14 42 49 51 to 53 89 91 92 99 6401 21 32 to 34 6528 29 31 to 33 38 41 to 43 52 55 to 57 70 72 to 75 84 88 6606 14 15 17 to 21 28 to 30 36 41 43 76 80 84 86 88 90 92 to 97 99 6701 to 03 06 to 08 10 12 to 15 17 25 75 77 78 81 83 85 6814 19 20 72 83 85 86 91 93 98 6911 19 52 54 56 57 61 79 94.

7001 03 04 06 07 41 46 47 49 54 55 60 63 64 to 66 88 92 97 98 7100 01 05 06 10 11 14 to 16 19 20 22 32 39 40 47 50 55 to 57 64 78 82 7250 to 53 55 56 58 to 61 63 64 7332 to 34 45 67 to 72 80 to 82 7405 06 09 10 11 13 37 47 64 7503 to 06 35 37 to 41 97 98 7601 02 05 to 08 36 39 42 51 55 58 to 60 63 64 74 to 76 94 97 7714 16 20 32 33 65 69 71 to 75 77 to 80 83 to 87 7813 17 19 26 34 to 36 43 44 54 7916 to 22 26 to 28 51 52 54 to 56 66 69 74 75 77 to 81.

8001 03 04 05 07 28 32 38 41 42 47 51 57 59 69 72 73 82 84 85 93 95 97 99 8100 01 02 05 06 21 22 24 36 37 58 61 72 74 75 78 80 83 8212 15 16 18 19 20 to 24 26 to 29 34 38 90 95 98 8301 05 19 20 to 23 25 29 39 42 43 44 60 64 68 69 85 91 8450 54 62 65 66 79 90 91 95 96 99 8500 01 03 to 06 10 13 17 20 30 37 42 43 63 66 67 69 77 78 80 81 94 97 8606 07 08 24 25 26 28 29 30 47 49 50 57 74 8715 17 19 22 24 25 71 78 80 81 85 89 91 92 8851 52 57 60 63 to 67 88 89 93 94 96 97 8913 14 17 18 29 31 35 43 58 63 66 78 81.

9018 21 23 53 79 80 9127 30 33 37 to 40 56 9259 62 65 77 9312 29 46 9404 11 13 14 81 83 84 9519 20 9615 17 19 96 97 99 9700 08 10 12 15 50 9806 07 08 09 14 15 17 20 47 94 9936 37 38 41 42 76 99.

10001 09 10 11 35 38 40 57 61 64 77 84 85 87 88 90 10116 17 46 47 52 76 87 10244 66 67 69 72 74 89 92 93 94 95 10312 14 29 30 42 54 62 64 65 84 96 10436 43 49 53 92 96 98 10506 29 46 47 75 81 82 96 99 10603 04 30 31 34 35 60 61 67 68 69 88 89 90 92 93 to 96 98 99 10702 03 14 16 to 19 34 40 41 42 46 58 59 61 62 68 70 73 74 96 10800 04 06 07 11 12 13 14 15 26 27 29 31 32 41 44 45 47 48 50 52 59 60 63 77 99 10903 06 65 67 79 83 84.

11008 10 11 13 15 16 17 19 38 39 41 42 43 44 45 58 65 67 68 69 70 11163 64 65 67 68 71 72 74 77 79 81 82 83 84 85 11214 41 45 46 85 11317 32 33 50 51 52 53 56 57 71 76 77 87 11437 39 43 45 48 50 51 57 59 61 65 71.

NOTE: The results of the following candidates are withheld for suspected malpractice:

39 596 1902 1966 4839 5966 6038 59 83 6136 39 6236 6945 7181 83 7852 8526 9136 59 9319 9719 20 10568 10704 11087.

The results of candidates following are withheld as they have not furnished in their application forms their previous correct roll numbers and the year in which they have appeared for the H.S.C. examination.

740 3080 3220 3550 3812 3954 3958 3994 4790 4929 5444 46 47 48 49 71 72 6092 8280 9154 9443 77 9645.

The results of candidates bearing roll numbers 8990 and 9269 are withheld as they have not furnished in their application forms the particulars regarding their attendance.

సాంకేతిక విద్యాభివృద్ధికి ఎక్కువ నిధులు అవసరం

ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ సభలో విద్యామంత్రి శ్రీ రాజు వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 14—

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విద్యాభివృద్ధికి మీరింతగా ప్రణాళికా కేటాయింపులు జరగడం ఎంతైనా అవసరమని నిన్న ఇక్కడ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నొక్కి వక్కాణించారు.

సెక్రెటేరియట్ హాలులో రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాలల, పాలిటెక్నిక్ సంస్థల ప్రిన్సిపాల్స్ సభకు ప్రారంభోత్సవంచేస్తూ, అదనంగా పాలిటెక్నిక్ సంస్థలను తెరవడానికి ప్రయివేట్ రంగం ముందుకు రావాలని శ్రీ రాజు అన్నారు.

శాస్త్రీయ, సాంకేతిక విద్యపట్ల ప్రజలు శ్రద్ధవహించేటట్లు చూడాలని, అప్పుడే సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించగలుగుతామని మంత్రి చెప్పారు.

ప్రయివేట్‌రంగంలోని ఆర్ట్సు సైన్సు కళాశాలలకు ఇచ్చే గ్రాంటులకంటే, ప్రయివేట్ పాలిటెక్నిక్‌లకు ఇచ్చే సహాయం ఎక్కువేనని విద్యామంత్రి పేర్కొన్నారు.

సాంకేతిక సంస్థల పరిస్థితులను మెరుగుపర్చడానికి ప్రిన్సిపాల్స్ తగు చర్యలను తీసుకోవాలన్నారు. సాంకేతిక సంస్థలలోని అధ్యాపకుల సర్వీసును రెండు మూడేళ్లలో క్రమబద్ధం చేయాలన్నారు.

సంగ్రహ ప్రకటనలు

వేలం నోటీసు

నిజాయితీ పెట్టుబడిదారులకు అపూర్వ అవకాశం

సికింద్రాబాద్ స్టేషనుకు సుమారు ఒక మైలు దూరంలో సికింద్రాబాద్, మెట్టుగూడ వద్ద షాపుల నిర్మాణమునకు 10 రూములు, 2 వరండాలు, ఖాళీస్థలము కలిగిన ఒక అందమైన నభల్లు రెండు భాగములుగా 15—12—63 ఉ. 10 గం. కు సదరు స్థలమువద్ద వేలం వేయబడును.

ఆలీ అండ్ కంపెనీ, దరూషిఫా, అయిజాజ్ మంజిల్ ఎదుట, హైదరాబాద్.

మందహాసంతో మెఱుపు దాటండి...

రోడ్డు ఇసుకగాఉన్నా,రాళ్ళుగా ఉన్నా, నున్నగాఉన్నా అట్లాస్ పరుగును వర్ణించేది ఒకే మాట "సుయానం".



నేటి సాటిలేని మేటి బై సికిల్

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లి. సోనేపట్—ఢిల్లీ దగ్గర.

క్యాంటీన్ స్టోర్సు డిపార్టుమెంటు ద్వారా సాయుధ దళాలకు సైకిళ్ల సప్లయిదార్లు.

సుగ్గా ఇంజనీరింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్,

58, ఎం. ఎం. రోడ్డు, పహార్‌గంజ్, న్యూ ఢిల్లీ-1.

వెస్టు బెంగాలుకు ప్రతినిధులు: రిపబ్లిక్ ఇంజనీర్స్,

59, బెల్‌గాచియా రోడ్డు, కలకత్తా—37.

భారతీయ నౌకాదళము

ప్రత్యేక ప్రవేశపు కేడెట్ల పరీక్ష

జూలై 1964

భారత నౌకాదళముతో ప్రత్యేక ప్రవేశమునకు కేడెట్లను ఎన్నుకొనుటకై అలహాబాద్, భోపాల్, బొంబాయ్, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, పటియాలా, షిల్లాంగ్ మరియు తిరువనంతపురములలో 1964 జూలై 14వ తేదినుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు ఒక పరీక్షను నిర్వహిస్తారు.

అర్హత: అవివాహితులైన పురుష అభ్యర్థులుమాత్రమే ఈ పరీక్షలో ప్రవేశమునకు దరఖాస్తు చేయవచ్చును.

వయఃపరిమితులు: అభ్యర్థులు 1945 జూలై 2వ తేదీకి ముందుగాని, 1947 జూలై 1వ తేదీకి తరువాతగాని జన్మించి వుండరాదు. ఏ పరిస్థితులలోనూ ఈ వయఃపరిమితులు సడలింపబడవు.

కనీస విద్యార్హతలు: ఇంటర్‌మీడియట్ లేక దానితో సమానమైనది. (ఇంటర్‌మీడియట్ లేక దానితో సమానమైన పరీక్షలో కూర్చొన్న లేక కూర్చొన దలచుకొన్న అభ్యర్థుల దరఖాస్తులు తాత్కాలికముగా అంగీకరింపబడవచ్చును).

ఎన్నిక: వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్వీస్ సెలక్షన్ బోర్డు ముందు ఇంటర్‌వ్యూకి హాజరు కావలసివుంటుంది.

దరఖాస్తు ఫారములు: దరఖాస్తు ఫారములు,పూర్తి వివరములు మనియార్డరు ద్వారాగాని, నగదు రూపములో కౌంటరువద్దగాని 1 రూపాయి (ఈమొత్తం తరువాత ఫీజు క్రింద సరిపెట్టబడుతుంది) చెల్లించి సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ధోల్‌పూర్‌హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ—11 నుండి పొందవచ్చును. అభ్యర్థులు మనియార్డరు కూపన్లపైన "భారత నౌకాదళ పరీక్ష, జూలై, 1964" అని స్పష్టముగా వ్రాసి, తమ పేరును,పూర్తి పోస్టల్ చిరునామాను విడివిడి అక్షరాలతో వ్రాయాలి. పోస్టల్ ఆర్డర్లుకాని, చెక్కులుకాని, కరెన్సీనోట్లు గాని అంగీకరింపబడవు.

దరఖాస్తు ఫారములు, పూర్తి వివరములు ఉచితముగా నౌకాదళాధికారుల వద్ద నుండి నౌకాశ్రయములలో పొందవచ్చును.

ఆఖరు తేదీ: పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు 1964 ఫిబ్రవరి 8వ తేదీనాటికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి చేరాలి (విదేశాలలోను, అండమాన్ మరియు నికోబార్ దీవులలోను నివసించే అభ్యర్థుల దరఖాస్తులు 1964 ఫిబ్రవరి 17వ తేదీ నాటికి చేరాలి)

DA-63/416

అతిత్వరితంగా ఆరిపోయే డూ-లైట్



ఐ.సి.ఐ. (ఇండియా) అందజేస్తున్న క్రొత్త సింథెటిక్ ఎనామెల్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 'డూకో', 'డూలక్స్' ఉత్పత్తిదారులు ఇప్పుడు నాణ్యంగా వుండి, పొదుపుకరమైన 'డూ-లైట్'ను ప్రవేశపెట్టుతున్నారు.

'డూ-లైట్' అతి త్వరితంగా ఆరిపోతుంది. ఆరేటప్పుడే మెరుగునిస్తుంది. లోపల, వెలుపలకూడా పూతలకు తగినట్టిది.

డూ-లైట్

కాలాన్ని, శ్రమను తగ్గిస్తుంది

ఉత్పత్తిదారులు: ఆల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

కలకత్తా . బొంబాయి . మద్రాసు . న్యూ ఢిల్లీ

డూ-లైట్ స్పీడ్ గ్లాస్

దక్షిణ రైల్వే
విజయవాడ డివిజన్
Tender Notice No. XEN/Bridges/4.

దిగువ పనులకు సీల్డు టెండర్లు విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటుచే కోరబడుచున్నవి.

క్రమ సం.	పని పేరు	పని సుమారు విలువ రు.	చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు.
	కాజీపేట (బ్రాంచి లైను) డీజిల్ షెడ్ పని చేపట్టిన సందర్భమున: 1. నిర్ణీతమైన ప్లానుప్రకారం, కాంటీను, రెస్టు రూమ్ నిర్మాణం. 2. నిర్ణీతమైన ప్లాను ప్రకారం ఆర్.సి.సి. ట్యాంకు ఏర్పాటు.	33,000/—	825/—

నోటు:—
1. టెండరు ఫారములు జారీచేయుటకు కడపటితేది—25—12—63 మ. 3 గం.
2. విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు గాని, మద్రాసు, దక్షిణ రైల్వే, చీఫ్ కాష్ఇయరుకుగాని ధరావతుసొమ్ము చెల్లించుటకు కడపటితేది — 27—12—63 మ. 12గం.
3. టెండర్లు తీసుకొనుటకు కడపటితేది — 28—12—63 మ. 3 గం.
4. టెండర్లు తెరచుతేది — 28—12—63 మ. 4 గం.

టెండరు ఫారములు ఒకదాని వెలయొకటికి వాపసుకొనబడని విజయవాడ, డివిజనల్ కాష్ఇయరు (చిట్టు) వద్ద రు. 10—20 న. పై. (సేల్సుటాక్సు కలుపుకొని) విజయవాడ, డివిజనల్ సూపరింటెండెంటుకుగాని, ఈ రైల్వేయందలి ఏ స్టేషను మాస్టరుకుగాని, ఒక్కొక్క టెండరుఫారం క్రింద చెల్లించి, పొందవచ్చును. టెండరు ఫారముల క్రింద చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసుచేయబడదు. మిగతా వివరములు టెండరు ఫారములలో చూడగలరు.

సంగ్రహ ప్రకటనలు

వైద్యము
నత్తి ఉందా? డా. మారత్కర్ "ఆంటి స్టామర్ పెల్సు" వాడి చక్కగా మాట్లాడండి. ఉచితముగా ... Ramakant Bate, 480 Bhanwarapeth Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఏజంట్లు కావలెను
కొత్తుటుకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500/— వరకు లాభంది. బహుమతులు ఉచితం. కేటలాగు ఉచితం.
JINDALS, LUDHIANA

హాండ్ టూల్సు
ప్రతిరకముల గృహపు, కార్పెంటరీ స్మిత్ కట్టింగు మరియు (ప్రెసిషన్—కు వ్రాయండి.
గుడ్‌విల్ హార్డువేర్ స్టోర్సు,
19 వెంకటాచలం ముదలివీధి, మద్రాసు—3.

వైద్యము
ఉబ్బసం నివారణ
శ్వాస ఉబ్బసం నివారణార్థం మూలిక 30—12—63 పౌర్ణమినాడు ... వాటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడి.
Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot, U.P.

కావలెను
వైర్‌లెస్ ఆపరేటర్సు, టెలిఫోన్ ఆపరేటర్సు, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్సు, ఉద్యోగులుగా (ట్రెయినింగు పొందుటకు మెట్రిక్యులేషన్ కు పరీక్షపాసైన విద్యార్థులగు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి 220 రూ. ల జీతములుగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న. పై. ల పంపిన దరఖాస్తులు, పూర్తి వివరములు తెలుపబడును: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్, ఢిల్లీ... పేట, విజయవాడ—2.

ప్రకటన
సౌంతర్డు కమర్షియల్ కార్పొరేషన్,
బీసెంటు రోడ్డు, విజయవాడ—2.

మా వద్ద దిగువ పుదహరించిన వస్తువులు సరసమైన ధరలకు దొరకును.
1. సెంకో మరియు క్లిక్ మోటారుకారు బ్యాటరీలు, 2. (శ్రీ లక్ష్మి మోటార్సు, పంపు సెట్లు, 3. ఇనూప్ (క్రూడ్ ఆయిల్ ఇంజన్లు.
వేమూరు రామమూర్తి.

EDUCATIONAL
శ్రీ వేంకటేశ్వర హైయ్యర్ సెకండరీ స్కూలు, తిరుపతి.
(తొలుత టి. టి. డి. హైస్కూలు, తిరుపతి)

ఈ స్కూలు యొక్క స్వాతంత్ర జూబిలీ 17—12—63 నుండి 20—12—63 వరకు జరుపబడును. పాత విద్యార్థుల సభ 19—12—63న జరుపబడును. పాత విద్యార్థులందరూ ఈ ఉత్సవములకు తప్పక విచ్చేయ ప్రార్థన. వారికి ఆహ్వానము హెడ్మాస్టరుగారికి పంపగోరెదను.
(సం) సి. అప్పారావు, కరస్పాండెంట్.

నోటీసు
గుంటూరు (ప్రిన్సిపల్ సబ్ కోర్టులో
ఓ. యస్. 49/63
వాది వాసాళ్ళ వాగేశ్వరరావు,
1. (ప్రతివాది పెంటేల కోటయ్య, సాకిన్ గుంటూరు.

వాదికి ఒకటవ (ప్రతివాదివల్ల రావలసినపాకు అమ్మకం పెట్టిన బాపతు రూ. 6692—49 న. పై. కు దావా చేయగా ఆక్షేపణలకు తే. 17—12—63 కి వాయిదా వేయబడినది గాన ఆక్షేపణలున్నవారు వాయిదారోజు పగలు 10 గం: కు హాజరై తెల్పుకొనవలెను. లేని యెడల 1వ. (ప్రతివాది పరోక్షమందు వివాదము తీర్మానించబడును.
(సం) మొవ్వా చంద్రశేఖరరావు, వాది తరపు అడ్వోకేటు.

కనపడటంలేదు
దేవరపల్లి వాసేశ్వరరావు, 18 సం. లు చామనచాయ, ఎత్తు 5 అ. లు. ఎడమవైపు కింద కురుపుపడిన పెద్దమచ్చ. నెలరోజుల క్రిందట ఇల్లు వదలి వెళ్ళినాడు. ఆచూకీ తెలియజేసిన ఖర్చులు, తగుబహుమతి ఇవ్వగలవాడను.
పేదకాపల్లి కొండయ్య,
దేవలమార్కెట్టు, బెనర్జీపేట, ఏలూరు.

ఔషధములు
క్షయ సంజీవి
క్షయవ్యాధి బాధితులకు నివారణ డా. ఎమ్. భాష్యకార్లు ఆర్. ఎ. ఎమ్. పి. (బ్రాహ్మణవీధి. పోస్టుపీసు ఏటుట, విజయవాడ—1.

టెండరు నోటీసు
నరసరావుపేట మునిసిపాలిటి

సుమారు రు 10,500/— ఖరీదు చేసే పర్నిచరు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారముతో దిగువ సంతకందారునికి ఆయనచే స్వయముగా అధికారం పొందిన వ్యక్తికే గాని నరసరావుపేట మునిసిపల్ ఆఫీసులో 26—12—63 సా. 4 గం. వరకు తీసుకొనబడును. వివరములుగల టెండరునోటీసు షెడ్యూల్సు ఆఫీసువేళలలో మునిసిపల్ ఆఫీసులో రు 1/— చెల్లించి మునిసిపల్ యింజనీరు నుంచి పొందవచ్చును.
(సం) ఎం. ఎస్. వరప్రసాదరావు, కమిషనరు.

విద్యావిషయములు
COLLEGE OF ENGINEERING TECHNOLOGY
Office: 8A, Egmore High Road, MADRAS-8

దిగువ కోర్సులకు (ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారము రు. 1 పోస్టుమూలక లేక మనియార్డరు లేక పోస్టల్ ఆర్డరు కూపోనా చెల్లించి డైరెక్టరు గారివద్దనుండి పొందవచ్చును.
1. A.M.I.E. (India) EXAMINATION, బి. ఇ. డిగ్రీకి సమానమైనదిగ (ప్రభుత్వముచే గుర్తింపబడినది. పోస్టల్ ఇంజనీర్సు ఆగుటకు అపూర్వావకాశము. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి., (గాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లకు కొద్ది కాలపు కోర్సు.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSES. ఆటోమోబైల్ ఇంజనీర్సు, అసిస్టెంట్సు, టెక్నీషియన్సు ఆగుటకు చక్కటి అవకాశం. ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయినవారైనను, తప్పినవారైనను అర్హులు.
పోస్టలు కనుటకు కలదు. జనవరి సెషనుకు విద్యార్థులు ఇప్పుడు చేర్చుకొనబడుచున్నారు.
డైరెక్టర్.

అమ్మకము
మోటారు బస్సులు, లారీలు, (టేక్సీలున్న అమ్మకానికి ఉన్నవి. వివరములకు కొత్త కేనాల్ మోటార్ యూనియన్ ప్రైవేట్ లిమిటెడ్, అమ్మయ నాయుడుగారి పేట, కొత్త కెనాల్ రోడ్డు ఆర్. ఎస్.

హైదరాబాదుకు 16 మైళ్ళ దూరంలో వానర్సు సిపూర్, దేవరకొండరోడ్డునంటి నేటు సౌకర్యాలలో కూడిన 3 పొట్లు అమ్మకం.
1. 20 ఎకరాల మాగాణి, (చెరువునీరు పారకం) 20 ఎకరాల మెట్టు.
ఇందులో 2 బావులు, 1000 ఈతచెట్లు, 1000 సీతాఫలపు చెట్లు, 4 చింతచెట్లు గలవు. ఎలక్ట్రిసిటి సదుపాయముగలదు. 30,000 కు ఖరీదుచేసే బంగళా తోపాటు రూ 60,000 లో అమ్మకమునకు గలదు.
2. 20 ఎకరాలమెట్టు, 3 ఎకరాలమాగాణి (చెరువు నీరు పారకం) ఇందులో ఒక బావిగలదు. రూ. 30,000 లో గలదు.
3. 30 ఎకరాల మెట్టు చుట్టూ కాంపౌండు గలదు. రూ 35,000 లో గలదు.
యర్రమళ్ళ రామయ్య,
హైదరాబాద్ జిల్లా, కేశంపేట, ఇబ్రహీంపట్నంతాలూకా.

పుస్తకాలపై అమ్మకం పన్ను
త్వరలో రద్దుచేయనున్నట్లు శాసనమండలిలో ఆర్థిక మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 13:—రాష్ట్రములో అన్ని రకాల పుస్తకాలపై అమ్మకంపన్ను నుంచి మినహాయించాలనే (ప్రతిపాదనను (ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు శాసన మండలిలో ఆర్థికమంత్రి (శ్రీ కాసు (బహ్మానందరెడ్డి (ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ కంటింజెన్సీఫండ్ (సవరణ) బిల్లు 1963పై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ ఆర్థికమంత్రి (శ్రీ (బహ్మానందరెడ్డి ఈ విషయంపై త్వరలో (ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నారు. కంటింజెన్సీనిధిని రాష్ట్ర, కేంద్రీకృతనిధులనుంచి పెంచడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది. ఇప్పుడు ఇంతవరకు వున్న రు 1 కోటిని రు 3 కోట్లకు పెంచడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది.

ఇప్పుడున్న సొమ్ము వివిధ శాఖల పథకాల అవసరాలను తట్టుకోవడానికి చాలడం లేదని ఆర్థికమంత్రి అన్నారు.

పుస్తకాల పైనే కాక విద్యాసంస్థలకు అవసరమైన పాఠ్యపుస్తకాలపై పన్ను మినహాయించాలని (శ్రీ డి. వి. సుబ్బారావు చెప్పారు. అమ్మకపు పన్నుపంచి పాఠ్యపుస్తకాలను మినహాయించవలె అవసరమన్నారు.

ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషన్ (నెం.3) బిల్లు, తెలంగాణప్రాంత భూమిశిస్తు సవరణ బిల్లు, తెలంగాణప్రాంత కౌలుదారీ, వ్యవసాయ భూముల సవరణబిల్లు, ఆంధ్రప్రాంత ఇనాం మునిసిపాలిటీ విధింపు, ఇనాములరద్దు సవరణ బిల్లు, తెలంగాణప్రాంత జాగీర్దార్ల భూమి పరిష్కార సవరణబిల్లు, ఆంధ్రప్రదేశ్ నేత్రవైద్యానికి సంబంధించిన (కార్నియల్ (గాఫ్టింగ్) బిల్లులను శాసన మండలి ఆమోదించింది.

సూరకంటివారి కంటి (గుడ్డును పెట్టాలనే కోరుటకు సిఫారసు అయిదాల (శ్రీమతి, మోహితద్దీన్, డాక్టర్ లాజరస్ సూచించారు. ఆదిభూతులకు ఈ బిల్లు ఎలా (వయోజనకారి కాగలదని డాక్టర్ లాజరస్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖాబ్యాంక్ జారీచేసిన డిబెంచర్ల విషయంలో ఇచ్చిన గరిష్ఠ హామీల పెంపు దలకు రాష్ట్ర(ప్రభుత్వానికి సిఫార్సు చేసే (ప్రభుత్వ తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది.

శాసనమండలి వాయిదా
శాసన మండలి నిరవధికంగా వాయిదాపడింది.

శాసనసభ సమావేశం వివరాలు
16 బిల్లులు చర్చించినట్లు స్పీకరు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 13:—శాసన సభ నవంబరు 11న (పారంభమై ఆదినుంచి 13వరకూ 27 రోజులు (141 గంటల 48 నిమిషాలు) సమావేశమైందని నేడు శాసనసభలో స్పీకరు (ప్రకటించారు.

36 కాల్ అటెన్షన్ మోషన్లు (చర్చించబడ్డాయి.

శాసన సభలో ఈ సారి 677స్టార్‌డ్ (ప్రశ్నలూ, 2,333 సప్లిమెంటరీ (ప్రశ్నలూ 179 అన్‌స్టార్ (ప్రశ్నలూ వచ్చాయి.

శాసన సభలో 177కాంగ్రెసు సభ్యులు, 57 మంది సి. పి. ఎల్. ఎఫ్. 28 మంది యు. డి. ఎఫ్. సభ్యులు, 17 మందిస్వతంత్రులు పార్టీ సభ్యులు, 6 మంది ఎస్. డి. సభ్యులు, 8 మంది ఇండిపెండెంట్లు, 1 నామినేటెడ్ సభ్యుడు వున్నారు. నాలుగు స్థానాలు ఖాళీగా వున్నాయి.

ఈ సమావేశంలో 16 బిల్లులు చర్చింపబడ్డాయి.

విద్యారంగంపై కేంద్రం అజమాయిషీ
శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— విద్యాపీఠ సంస్థపై కేంద్రం అజమాయిషీకి రాష్ట్రాలు అంగీకరించాలని, యిందుకు వీలుగా కొంతవరకు తమ అధికారాలను వదులుకోవలసిందని రాష్ట్రాలను కోరదలచినట్లు కేంద్ర విద్యామంత్రి (శ్రీ చాగ్లా లోకసభలో (ప్రకటించారు. వివిధ రాష్ట్రాలలో భాష, బోధనా పద్ధతి భిన్నంగా వున్నందున గందరగోళ పరిస్థితి ఏర్పడిందని, దేశమంతటా ఒకేవిధమైన విద్యావిధానం వుండడానికి వీలుగా రాష్ట్రాలకు, కేంద్రానికి కూడా విద్యారంగంపై అజమాయిషీ అవసరమని వివరించారు.

(శ్రీ జాష్వాని మోహతా (ప్రజాసోషలిస్టు) అడిగినమేరకు (పారంభించిన చర్చకు సమాధానమిస్తూ, ఇప్పుడున్న విద్యాపీఠముఖ్య ఉమ్మడి వ్యతిరేకతను (శ్రీ చాగ్లా స్పష్టం చేశారు. విద్యాపీఠాలలో లోపాలుండడం తీవ్ర పరిణామాలకు దారితీయ గలదని అన్నారు.

(పాథమిక స్థాయిలో మాతృభాషలో బోధించవలసి వుంటుందని, కాని హిందీ అన్ని రాష్ట్రాలవారికి అనుబంధ భాషగా అభివృద్ధి అయ్యే వరకు ఇంగ్లీషును బోధించడానికి (శద్ధ అవసరమని (శ్రీ చాగ్లా సూచించారు.

ప్రధాని నెహ్రూతో డెన్నింగ్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:— సుప్రసిద్ధ (బిటిష్ న్యాయమూర్తి లార్డ్ డెన్నింగ్ నేడు (ప్రధాని (శ్రీ నెహ్రూతో 20 నిమిషాలు సంభాషించారు. తన పర్యటనలో భాగంగా ఇండియాకు వచ్చిన లార్డ్ డెన్నింగ్ యిటీవల తాను జరిపిన పర్యటనను గురించి వివరించి పుంటారని తెలుస్తున్నది.

లార్డ్ డెన్నింగ్ (వయోవేటుగానే ఇండియాను సందర్శిస్తున్నప్పటికీ న్యాయ మంత్రి (శ్రీ అశోక్ సేన్ తోను, ఇండియా (ప్రధాన న్యాయమూర్తి తోను, అటార్నీ జనరల్ తోను సంభాషణలు జరుపుతారు.

అస్సాం సరిహద్దులలో పాక్ సాయుధబలాల కాల్పులు
రెండురంగాలలోను నేడు కూడా కొనసాగుతున్నట్లు వార్త

షిల్లాంగ్, డిసెంబర్ 13:— అస్సాం తూర్పు పాకిస్థాన్ సరిహద్దు పొడుగున భారత భూభాగం రెండు రంగాలలోను తూర్పు పాకిస్థాన్ సాయుధ బలాలు ఇంకా కాల్పులు కొనసాగిస్తున్నట్లు నేటి రాత్రి యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

లోవా నెలోవా యునైటెడ్ ఖాసీ, జైంటియా కొండల సరిహద్దు పొడుగున పాకిస్థాన్ బలాలు పరుసగా అయిదవరోజున లాఠీటిల్లా, దుమాబారీ (పాంతంలో వరుసగా నాలుగవరోజున కాల్పులు కొనసాగించాయి.

కచార్ జిల్లాలోని కార్యాల్నాపుట్పీ తేయాకు తోటవద్ద పాకిస్థానీలు జరిపిన కాల్పుల ఫలితంగా ముగ్గురు గాయపడ్డారనీ, వీరిలో ఇద్దరు తేయాకుతోట పనివారు, ఒకరు సరిహద్దు రక్షకదళం సభ్యుడనీ అస్సాం (ప్రభుత్వ (ప్రతినిధి ఒకరు అన్నారు.

పాకిస్థానీ బలాలు ఇప్పటికీ లోబాస్సెరా వద్ద ఉమ్మడిగా అంగీకరించబడిన సరిహద్దునుంచి భారత భూభాగంలో అరమైలు దూరం చొచ్చుకు వచ్చివున్నారని ఈ (ప్రతినిధి అన్నారు.

రెండు సరిహద్దులలోను కాల్పుల విరమణకు, (బిగేడియర్ల స్థాయిని సమావేశంలో చర్చలకు అస్సాం (ప్రభుత్వం (ప్రతిపాదించింది.

అయితే పాకిస్థాన్ తమబలవ్వద్ద స్థానిక సేనానుల సమావేశం జరగాలనే సూచించింది.

గోవా శాసనసభ గోమంతక్ పార్టీ నాయకుడు
శ్రీ బండోద్కర్ ఎన్నిక

పాంజిమ్, డిసెంబరు 13:— గోవా శాసనసభలో గోమంతక్‌పార్టీ నాయకుడుగా (శ్రీ దయానంద బండోద్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గోవా ఎన్నికలలో గోమంతక్ పక్షానికి మెజారిటీ లభించిన విషయం తెలిసినదే. మొత్తం 30 స్థానాలలోను ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులను కలుపుకొని 16 స్థానాలలో గోమంతక్ గెలిచింది. శాసనసభకు ఎన్నికయిన గోమంతక్‌పార్టీ సభ్యుల సమావేశం జరిగింది.

సమావేశానికి (శ్రీ వాఘ్‌సాయ్ అధ్యక్షత వహించారు. గోవానుండి పార్లమెంటుకు ఎన్నికయిన పీటర్ అల్వారిస్, (శ్రీ ముకుంద్ షింక్రే కూడా హాజరయ్యారు.

పార్టీ నాయకుడుగా ఎన్నికయినప్పటికీ (శ్రీ బండోద్కర్ శాసనసభకు ఎన్నిక కాలేదు.

గోవాలో కొత్తప్రభుత్వం ఏర్పాటు
నాథ్‌పాయ్, దండావతేలతో గోమంతక్‌పార్టీ అధ్యక్షుని చర్చ

బొంబాయి, డిసెంబర్ 13:— గోవా జనరల్ ఎన్నికలలో విజయంపొందిన మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ అధ్యక్షుడు (శ్రీ దయానంద బండోద్కర్ నేడు పార్లమెంటులోని (ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు (శ్రీ నాథ్‌పాయ్‌ని, (ప్రజాసోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి (శ్రీ మధు దండావతేను, పూనాలోని కేసరి పత్రికా సంపాదకుడు (శ్రీ జయంతరావు తిలక్‌ను, మరి కొందరిని కలుసుకొని గోవాలో తన పార్టీ (ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని గురించి చర్చించారు.

(శ్రీ బండోద్కర్‌తో సమావేశానికి పిమ్మట (శ్రీ వాఘ్‌పాయ్ పత్రికా (ప్రతినిధులతో (ప్రసంగిస్తూ, గోమంతక్ లెజిస్లేచర్‌పార్టీ ఆమోదించే పక్షంలో గోవా మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య బహు తక్కువగా వుంచడానికే నిర్ణయించుకొన్నామనీ బహుశా ముగ్గురు సభ్యులు మాత్రమే వుంటారనీ (శ్రీ వాఘ్‌పాయ్ అన్నారు.

లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నుకోవడం కోసం పాంజిమ్‌లో రేపు సమావేశం కాగలదని ఆయన అన్నారు.

మంత్రివర్గం విజేతలు పరాజితులు అనే భావంతోగాక మహారాష్ట్రంలో గోవా విలీనాన్ని వ్యతిరేకించేవారిని కూడా కూడగట్టుకొనడానికి (ప్రయత్నించగలదని ఆయన అన్నారు.

గోవా నూతన మంత్రివర్గం విశ్వాసంగా పరిపాలనను నిర్వహిస్తూ, విలీనీకరణ ద్వారలో జరిగేటట్లు చూడగలదని (శ్రీ పాయ్ అన్నారు.

(శ్రీ బండోద్కర్, (శ్రీ పాయ్ నేడు విమానంలో పాంజిమ్‌కు వెడుతున్నారు.

గోవాలో కొత్తప్రభుత్వం
డిసెంబర్ 20 న ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:—గోవాలోని తొలి (ప్రజాస్వామిక (ప్రభుత్వానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ (పారంభోత్సవం చేస్తారు.

గోవా ఎన్నికలలో మెజారిటీ సంపాదించిన మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ ఏకారణంవల్లనైనా సిద్ధపడలేకపోతే తప్ప ఈ (పారంభోత్సవం డిసెంబరు 20వతేదీన జరగడానికి నిర్ణయమైంది.

గోవా(ప్రభుత్వం (ప్రధానకార్యదర్శి (శ్రీ సిద్ధాండికర్ ఏదేశంగురించి నోటాలో ఢిల్లీ వచ్చారు.

చవన్‌తో అమెరికా రాయబారి భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— ఇండియాలోని అమెరికన్‌రాయబారి (శ్రీ చెస్టర్‌బౌల్స్ నేడు కేంద్ర (ప్రభుత్వ రక్షణమంత్రి (శ్రీ వై. బి. చవన్‌ను కలుసుకొన్నారు.

అమెరికా సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ కొలది రోజులలోనే రాబోవడం దృష్ట్యా ఈ సమావేశానికి (పాముఖ్యం కలదనే భావించబడుతూ వుంది.

కంపెనీల చట్టం సవరణబిల్లుపై సెలక్టు కమిటీ సూచన
తాను ఏకీభవించడంలేదని శ్రీ టి. టి. కె. ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 13:—(ప్రైవేట్ పరిశ్రమలకు గతంలో ఉన్న బుణాలను అవసరమైతే షేర్ల క్రింద మార్చుకోడానికి (ప్రభుత్వానికి అధికారాలు కల్పిస్తున్న కంపెనీ చట్టం సవరణ బిల్లుపై సెలక్టు కమిటీ చేసిన మార్పులతో తాను ఏకీభవించడంలేదని ఆర్థికమంత్రి (శ్రీ టి. టి. కృష్ణమాచారి లోకసభలో (ప్రకటించారు.

కంపెనీ చట్టం సవరణ బిల్లును (ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి ఈ మాట అనగానే స్వతంత్రపార్టీ నాయకుడు (శ్రీ మసాని ఆక్షేపణ తెలియజేశారు.

సెలక్టు కమిటీ సూచనను ఆమోదించకుండా సవరణ బిల్లులో వెనుకటి నిబంధనను అలాగే వుంచినందుకు కమ్యూనిస్టు సభ్యుడు (శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (ప్రశంసించారు. దీనిపై (శ్రీ మసాని జోక్యం కలిగించుకొని 'ఒకేరంగు పక్షులు' అన్నారు.

(ప్రభుత్వం యిచ్చిన బుణాలకు మాత్రమే వాటాలుగా మార్చుకునే నిబంధన వర్తింపచేయగలదని ఫైనాన్షియల్ కార్పొరేషన్ వంటి సంస్థల బుణాలకు యిది వర్తించదని (శ్రీ కృష్ణమాచారి వివరించారు.

లోకసభలో చర్చ నేడు అసంపూర్ణంగా జరిగింది. తరువాత సోమవారం నాటికి వాయిదా పడింది.

'ఏ' తరగతి నగరంగా మద్రాసు
అతిత్వరలోనే ప్రకటన చెయ్యడానికి శ్రీ టి. టి. కె. వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబరు 13:— అధికారికంగా అవసరమైన పరిశీలన జరిపిన పిదప మద్రాసు నగరాన్ని 'ఏ' తరగతి నగరంగా పరిగణించడం విషయమై అతిత్వరలోనే ఒక (ప్రకటన చెయ్యగలనని తాను యిచ్చిన అభిప్రాయంగల కేంద్ర ఆర్థికమంత్రి (శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు లోకసభలో చెప్పారు.

మద్రాసును 'ఏ' తరగతి నగరంగా (ప్రకటిస్తే అక్కడి కేంద్ర(ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె, నగర అలవెన్సులు అధికమౌతాయి.

ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు
ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి తాను అనుకూలుడననీ శ్రీ సుందరయ్య ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు13:— (ప్రైవేట్ రంగంనుండి మరింత ఎక్కువగా పరిశ్రమలను (ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని తాము, తమ పార్టీ బలపరుస్తున్నామని (శ్రీ పి. సుందరయ్య నేడు (ప్రకటించారు. ఈ సందర్భంలో కొన్ని పత్రికలలో పడిన వార్తలను (శ్రీ సుందరయ్య ఖండించారు.

రాజమండ్రి పేపరు మిల్లును (ప్రైవేట్ సంస్థకు అమ్మివేయడం సరికాదనేని (శ్రీ సుందరయ్య ఆయనకు లేఖ (వాసినట్లు, కొనసాగే కాంగ్రెస్‌పార్టీతో ముఖ్యమంత్రి ఇచ్చిన (ప్రకటనన్ని కొన్ని పత్రికలు (ప్రకటించాయి.

ప్రదేశ్ భూదాన్ గ్రామదాన్ బిల్లు
సెలక్టుకమిటీకి పంపాలని అసెంబ్లీ తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 13:— ఆంధ్రప్రదేశ్ భూదాన్, గ్రామదాన్ బిల్లును జాయింట్ సెలక్టు కమిటీకి పంపాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి (శ్రీ నూకల రామచంద్రారెడ్డి చేసిన (ప్రతిపాదనను నేడు శాసనసభ ఆమోదించింది.

శాసనమండలి ఈ బిల్లును నిన్న జాయింట్ సెలక్టు కమిటీకి పంపాలని నిర్ణయించినవిషయం తెలిసిందే.

రాజషాహి కార్యాలయం మూసివేత సమస్య
పాకిస్థాన్ తిరస్కృతికి పిదప భారత ప్రభుత్వం ఏ నిర్ణయమూ ఇంకా చెయ్యలేదట

న్యూఢిల్లీ, డిసెంబరు13:—రాజషాహిలోని భారత అసిస్టెంటు హైకమిషన్ కార్యాలయం మూసివేత నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందన్న ఇండియా కోరికను పాకిస్థాన్ (ప్రభుత్వం తిరస్కరించిన పిదప తీసుకోదగిన కొత్తచర్య విషయమై భారత (ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయాన్ని చెయ్యలేదని నేడు యిక్కడ అధికారపూర్వకంగా తెలియ వచ్చింది.

షిల్లాంగ్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ కార్యాలయాన్ని మూసివేయించడం విషయమై (ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయమూ చెయ్యలేదని యిక్కడి అధికార వర్గాలవారు అన్నారు.

పాకిస్థాన్ కోరిన విధంగా డిసెంబరు 15వ తేదీనుండి రాజషాహి కార్యాలయం మూసివేయబడుతున్నప్పటికీ అభిప్రాయంతోనే భారత(ప్రభుత్వం వుందనేవిధంగా ఈ వర్గాలవారు అన్నారు.

మెషీన్లు
తినేకుక్కలు, గుడ్డలు, మిఠాయిలు, పెంకులు, సిమెంటు, సోప్, ఆటవస్తువులు, సెంటు, చిప్పర్ మెంటు బిళ్ళలు, బిస్కట్లు, అట్ట పెట్టెలు, టిన్—కంటైనర్లు, నాట్వెక్సీ, ఉండలు, పట్టీ స్ప్రైకల్ బిళ్ళలు, ఆయింట్మెంట్లు, పౌడర్లు ... తదితర వస్తువులు తయారుచేయు మెషీన్లు.
ORIENTAL MACHINERY
P-12, Mission Row Extn., Calcutta.

నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఆక్సిలరీ నర్సు మిడ్‌వైఫ్ కోర్సు
గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి, ఖమ్మం.

ఆక్సిలరీ నర్సు మిడ్‌వైఫరీ కోర్సులో శిక్షణ పొందే నిమిత్తము అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సు ఖమ్మం గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో 1—1—1964 నుండి (పారంభమగును.

పై ఆక్సిలరీ నర్సు మిడ్‌వైఫరీ (టైనింగు కోర్సు రెండు సంవత్సరములపాటు జరుగును. అభ్యర్థినులు కనీసము (ఎ) మెట్రిక్‌లో మొదటి 7 వ తరగతి పూర్తిచేసి వుండవలెను. లేదా (బి) 7 వ తరగతి స్థాయిగా (ప్రమాణమునకు సమానమైన ఇంగ్లీషు, తెలుగు, లెక్కలతో కూడిన ప్రవేశపరీక్ష ప్యాసయి వుండవలెను. వయస్సు 1—1—1964 వ తేదికి 17 సంవత్సరములకుతక్కువ, 25 సంవత్సరములకు మించి యుండరాదు. అభ్యర్థినులు ఈ దిగువ వివరములు తెలుపుతూ ఖమ్మం సూపరింటెండెంటు, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుకు 5—1—1964 లోగా పంపవలెను.

1. పూర్తి పేరు (పెద్ద అక్షరములతో)
2. వయస్సు (పుట్టిన తేదీ)
3. విద్యార్హతలు.
4. నివాస స్థలము, జిల్లా.
5. తండ్రి పేరు.
6. అవివాహితురా / వివాహితురా / వితంతువా.

శిక్షణ పొందేవారికి నెలకు రు. 50 లు స్టైపెండు ఇవ్వబడును. శిక్షణలో అన్ని వసతులు చేకూర్చబడును. ఖమ్మం సూపరింటెండెంటు, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు నిర్ణయించిన ప్రకారం అభ్యర్థినులు తమ స్వంత ఖర్చులమీద ఇంటర్వ్యూకు సెలక్షన్ కమిటీ ముందు హాజరు కావలెను.

షరా:— ఖమ్మం జిల్లాకు చెందిన అభ్యర్థులకు (పాధాన్యత ఇవ్వబడును. పై తేదీ తరువాత దరఖాస్తులు పరిశీలింపబడవు.

డాక్టర్ మహమ్మద్ గౌస్,
యం. బి. బి. యస్., డి.పి.హెచ్.
సూపరింటెండెంట్ అండ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్, ఖమ్మం.

ప్రజలకు విజ్ఞప్తి
పోస్టల్ స్టాంపులు ముద్రించుటకు కొంతరం ప్రదర్శన ఏర్పాటు చేయుచున్నాము. కనుక ప్రజలు తమ తమ ఆలోచన అనుసరించి ఉత్తమ స్టాంపులు ఉపయోగించుట ఎట్టు ... అనుకూలంగా ఏదైనా సూచన చెయ్యడానికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.
అవసరమైన స్టాంపులు ఉపయోగించుటకు వీలు పోస్టలు, తపాలా వ్యవస్థ ... తోడ్పడి, కాలము, శ్రమ ఆదా చేసుకొనవలసినదిగా కోరుచున్నది.
పోస్ట్‌మాస్టర్ జనరల్,
ఆంధ్ర సర్కిల్.
DA-XVII (613)/63.

టెండరు నోటీసు
ఏ. పి. ఎస్. ఆర్. టి. సి.

దిగువ పనులకు ఒక్కొక్కదానికి విడివిడిగా అర్హతగల కాంట్రాక్టర్లనుండి ఐటమ్ రేటు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి. టెండర్లు 6—1—64 మ. 3 గం.లవరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం. కు తెరవబడును.

క్రమ సం.	పనిపేరు	కంట్రాక్టు క్లాసు	టెండరు షెడ్యూలు ఖరీదు	సుమారు ధరావతు సొమ్ము	తీసుకొనే ఆఖరు తేదీ (టెండరు షెడ్యూలు అమ్మకం ఆఖరు)
1	2	3	4	5	6
1.	హైదరాబాద్, కాచిగూడవద్ద ఆర్టిజన్ ఆఫీసర్లకు, సిబ్బంది క్వార్టర్సు నిర్మాణం.	1—2	5—10	1,363/—	15—12—63
2.	హైదరాబాద్, కాచిగూడవద్ద సిబ్బంది క్వార్టర్సును ఇంప్రూవ్ చేయుట.	1—2	5—10	1,315/—	డిటో
3.	విజయవాడ రీజియన్ వర్కుషాపువద్ద సైకిల్ షెడ్డు, సెక్యూరిటీ గార్డు మరుగుదొడ్లు, షెడ్ అండ్ పార్కు, స్టోరేజీలు నిర్మాణం.	1—2	5—10	986/—	డిటో

పని యివ్వబడేముందు సాల్వెన్సీ, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు, దాఖలుచేసే శక్తి కలిగియుండవలెను. పై దరఖాస్తుల కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. ఐటము 1, 2 కు టెండరు షెడ్యూలు ఒక్కొక్కదానికి రు. 5—10 న. పై. చెల్లించి హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. (తెలంగాణా) ఎగ్జిక్యూటివు ఇంజనీరునుండి, 3 వ ఐటముకు విజయవాడ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు ఇంజనీరునుండి లేదా అన్ని ఐటములకు హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ ఇంజనీరునుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(దాఖలుచేయు 1, 2 ఐటములకు ముషీరాబాద్ (తెలంగాణా) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు ఇంజనీరు ఆఫీసులోను, 3 వ ఐటముకు విజయవాడ, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు ఇంజనీరు ఆఫీసులోను, లేదా అన్ని ఐటములకు హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసులోను ఆఫీసువేళలలో తనిఖీ చేయవచ్చును. ధరావతుసొమ్ము డిపాజిట్టు లేకుండాపంపే టెండరు నిరాకరించబడును. ధరావతు సొమ్ము నగదుగాగాని, హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. చీఫ్ అకౌంట్సు ఆఫీసరు అండ్ ఫైనాన్షియల్ అడ్వయిజరు పేరట డిమాండు డ్రాఫ్టుద్వారాగాని చెల్లించవలెను. టెండర్లు అంగీకరించబడవచ్చు.

(సం) ఎం. వి. సూర్యప్రకాశం,
సూపరింటెండింగ్ ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

విశాఖపట్టణం, మహారాణిపేట పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తే. 16—1—64 సాయంత్రం మూడు గంటల వరకు ఈ దిగువ సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు ఆ దినమునందే సాయంత్రం 4 గంటలకు టెండర్లు దాఖలుచేసినవారి సమక్షమున సదరు టెండర్లు సూపరింటెండింగువారిచే తెరువబడును.

క్ర. సం.	పని పేరు	టెండరు డిపాజిట్	అప్లికేషను ఫారము	టెండరు ఫారముఖరీదు (అమ్మకపు పన్నుతోసహా)	టెండరుఫారము అమ్మటకు చివరి తేది	టెండరుఫారము తీసుకొనుటకు ఆఖరు తేది	పనిపూర్తి చేయుటకు విధించిన కాలం	టెండరుఫారములు అమ్ము పి.డబ్ల్యు.డి.డివిజన్ ఆఫీసు పేరు
1	2	3	4	5	6	7	8	9
1.	విశాఖపట్టణంజిల్లా, చింతపల్లి తాలూకా, సుత్తపల్లి గ్రామమువద్ద పెద్దేరునకు అడ్డముగా ఆనకట్ట నిర్మించుట.	3960	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	విశాఖపట్టణం డివిజన్ ఆఫీసు, విశాఖపట్టణం
2.	విశాఖపట్టణంజిల్లా, అనకాపల్లి తాలూకా కొంగసింగి గ్రామమువద్ద కోడవాగునకు అడ్డముగా ఆనకట్ట నిర్మించుట.	2700	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	డిటో
3.	విశాఖపట్టణంజిల్లా, చోడవరం తాలూకా పీర్జాదుపల్లి గ్రామమువద్ద చెరువునిర్మించుట.	2750	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	డిటో
4.	శ్రీకాకుళంజిల్లా, పాలకొండ తాలూకా కోటిపేటకోటక పేట గ్రామమువద్ద ఉన్న చిన్న చెరువును పెంచి తిరిగి యథాప్రకారముగా కట్టి చేయుట.	4775	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	డిటో
5.	శ్రీకాకుళంజిల్లా, పిఠాపురం తాలూకాలోని పిఠాపురం సాగరం చెరువును తిరిగి యథాప్రకారముగా పటిష్టపరచుట.	2526	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	శ్రీకాకుళం స్పెషల్ ఆమ్ డి.ఎ.ఓ. ఆఫీసుకు అనుబంధము
6.	శ్రీకాకుళంజిల్లా, సోంపేట తాలూకా కొసరం గ్రామంవద్ద తొడ్డబొద్దె నద్దుకు అడ్డముగా తిరుగుడు ఆనకట్ట నిర్మించుట.	4450	1—2	10—20	7—1—64	13—1—64	ఒక సంవత్సరము	డిటో
7.	శ్రీకాకుళంలో 105 నర్సు వెంటు అర్బన్ కాలేజి విద్యార్థుల భవనము కట్టుట.	9950	2—5	10—20	7—1—64	13—1—64	1½ సంవత్సరము	శ్రీకాకుళం బిల్డింగ్ డివిజన్ ఆఫీసు
8.	శ్రీకాకుళంలో మాతృకలకు స్నాన్ ఘనమను కట్టుట.	7720	2—5	10—20	7—1—64	13—1—64	1½ సంవత్సరము	డిటో

పై నుదహరించిన అప్లికేషనులు టెండరు ఫారములు కార్యాలయములు పనిచేయు రోజులలో 11 గంటలనుండి 3 గంటలవరకు పై నుదహరించిన తారీఖుల మధ్య పొందవచ్చును.

(Sd.) M. A. KHADI.
Superintending Engineer,
Waltair Circle.

కళాసాహిత్య విజ్ఞానవేదిక

అలంకారశాస్త్రానికీ, ఛందశ్శాస్త్రానికీ సేతువై విశిష్ట ప్రయోజనం సాధిస్తూవున్న పద్యశిల్పశాస్త్రం



గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీనుంచి

మేకలపాల

ఎరవాడ జైలులో గాంధీజీ ఉన్నప్పుడు రోజూ మేకపాలు తాగేవారు. ఆ మేకలను జైలు ఆవరణలో మేపేవారు. కొందరు ఖైదీలు వాటిని కాచేవారు. ...

ఎప్పుడు మల్లెక్కరలతో పాటు మేకలు వస్తారు. ... కొందరు ముల్లకర్ర తెచ్చి మేకలముందు పెట్టేవారు. ... వాటిని తినడంలో మేకలు ఆనందిస్తాయి. ఆ ముల్లకర్రల సంగతి గాంధీజీకి తెలియదు.

ఇలాటి ఒక రోజు విషయం ప్రభాకర్‌జీ చెబుతున్నారు. ... గాంధీజీ ఆశ్రమం ఆవరణలో వస్తూవుంటారు. ఈ హింసాత్మకం ... "మూడు ఖాయా, ముళ్ళు ... ఈవిధంగా హింసించటం ధర్మమా? మనం పిల్లల్లా తప్పు చేస్తే, అందుకు శిక్షగా రోగాలు తెచ్చుకుంటాము కదా? ఈ పాపం ఎందుకు ... ఎవరికి తెలుసు, ఈరోజు లెక్కలోకి ఈ హింస కారణమేమో!" అని చెప్పి ముల్లకర్రలు తీసుకుంటారు. తీసుకుని, "మాధవ్" అని పిలుస్తారు. మాధవ్ వస్తే, ముల్లకర్రలు తీసుకొని వాటి ముళ్ళు కోసివేస్తాడు.

మాధవ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. పుండ్లు కడగటం, కట్లుకట్టటం అతడిపని. ... రోజూ ఆస్పత్రికి ఎన్నిరింగేలు వచ్చినా ప్రభాకర్‌జీకి లెక్కచెప్తాడు. ముల్లకర్రల పనులు తేస్తాడు. కోసిన ముళ్ళన్నీ దాచిపెట్టి చూపెడుతుంటాడు.

(మిగతా 6 వ పేజీలో)

భావాలు ఏర్పాటు అయితే ఈ భావం సిద్ధమయింది, ఒక ప్రత్యేక శాస్త్రంగా విర్భవించింది.

నేను చెప్పదలుచుకున్నది ఇదే. తరతరాలుగా ఒక్కొక్క కొత్త విధానం అనుసరించి, అన్నిటికీ కొన్ని సూత్రాలు ఏర్పడినాయి. ఆ అన్నిటిని ... శాస్త్రం అవుతుంది. ... శాస్త్రమనే మనకు అందుతుంది. ... శాస్త్రాలన్నీ ప్రయోజనాలు ... శాస్త్రం ...

అనుభవంచేత జ్ఞానం గడించాలి. ఇది అన్ని విషయాల్లోనూ సిద్ధాంతము. మానవజాతి కొన్ని యుగాలనుంచీ క్రమంగా ఆర్జించిన ఒక అనుభవాన్ని ఒకడు తన జీవితకాలంలో మొదటినుంచి అంతా తానే ఆర్జించవలసినదేది అని భావిస్తే, అది కూడా ... అంతవరకూ పేర్పొందిన అనుభవాన్ని విజ్ఞానాన్ని స్వీకరించి అక్కడినుంచి ముందుకు పోవాలి. ఉండటమే మానవజాతి లక్షణం. అంటేకాని ఒక పొక్కా వేసుకోవలసి వస్తే, దున్నేదానికి సేకరించడం, నాట్లువేయడం, ఇల్లు కట్టడం ఇలాంటి క్రియలన్నీ ఎవడూ తానే చేయడు. ఇతరుల ఆర్జితాన్ని తీసుకుని పొక్కా కుట్టించుకుంటాడు. ఒకడికి వ్యవసాయవిషయాలు తెలియవు. ఇప్పటికే కొన్ని వందలఏళ్ళుగా మనుష్యులు వ్యవసాయం చేసి జీవిస్తున్నారు. ఇప్పటివరకు ఇంతమంది కలిసి పొందిన అనుభవాన్ని పరిశీలిస్తే ఒక విజ్ఞానసరోవరంతో ఇవాళ మనకు ఉపలబ్ధం అవుతూవుంది. దానినుపయోగించే వ్యవసాయం చేయడం వివేకమవుతుందిగాని, ఆ అనుభవం అంతా నేనే గడిస్తాననడం మూర్ఖత్వం. ఈ దీర్ఘకాలికవ్యవసాయజ్ఞానాన్ని ఏర్పరిస్తే అదే శాస్త్రం. ఆ శాస్త్రం మనచేతిలో ఉంటే వ్యవసాయమర్మమెరిగిన ... అదే సాధనం. అట్లాగే మనకు తెలిసిన భాషను లొంగదీసి పలికించుకోడానికి వ్యాకరణం. అట్లాగేలన్ని శాస్త్రాలున్నూ...

తెలుగు పద్యరచనాకృషి దాదాపు వెయ్యి సంవత్సరాలనుంచి జరుగుతూవుంది. అతిప్రతిభాశాలురైన కవులు పుంఖానుపుంఖంగా అనంతకోటి పద్యజాలాన్ని సృష్టించారు. ... ఒక్కొక్క వృత్తాన్ని అనేకపద్ధతుల్లో చెప్పారు. కొన్నిసందర్భాల్లో కొన్నిపద్ధతుల్లోనే చెప్పడం ప్రసిద్ధమయింది. ఒకానొకసందర్భంలో ఒకానొక ఎత్తుగడతో, ముగింపుతో ఒకానొక నిర్మాణవైశిష్ట్యంతో చెప్పడం అనే ఒక పరిపాటి అందరుకవులకూ పవహనం అయింది. ఉదాహరణకు—ఒక (మహానాయకుడి) ఘనతను ఉత్కర్షించే సందర్భంలో, సీసం తీసుకోవడం, "ఎవ్వాని వాకిట నిభమదపంకంబు రాజభూషణ రజోరాజి నడగు" అంటూ ఎవ్వాని, ఎవ్వాని అని నాలుగుపాదాలచెప్పి చివర గీతంలో "అతడు" అని మొదలుపెట్టి తత్కీర్తిప్రతాపవిస్ఫూర్తైన మరి కొన్ని ప్రముఖక్రియలు వర్ణించి అట్టివాడైన ఎవడోవాడు సామాన్యుడా అని ప్రశ్నార్థకంగా ముగించటం. ఇది తిక్కన పద్యం. ఇట్లాగే శ్రీనాథుడు—"ఎవ్వాని ఉదుటి శ్రీకొవ్వాడీశ ... అంటూ నాలుగుపాదాలు ... గీతంలో "అట్టి శ్రీపతి ..." అంటూ ముగిస్తాడు ... అట్టి శ్రీవల్లభుడు..." కొరవి గోపరాజు—ఎవ్వాని ... శ్రీకృష్ణరాయమహారాజు" అనటం ...

శ్రీ గంటూరావు శేషేంద్రశర్మ

ఎవనిచరిత్ర ... "ఎవనిమతి ... విన్పని యుర్వరా ... మహించు."

ఈ సందర్భంలో నేమిలోకయిన్మతి— పింగళి, "ఇనకృపాజలధికి ... అంటూ శ్రీ ... నాల్గుపాదాలు చెప్పి చివరిగీతంలో మరింతవిశదక్కమైన సమాసఘటనతో అతని గుణోత్కర్షచేసి పేరుచెప్పి ముగించటం. యిట్లా— "వాడు బ్రహ్మవంశసేరధి సంపూర్ణచంద్రముడు...... మండారి గుండనమంత్రి నిఖిలమంత్రిముండనంబు." జక్కన— "తన భుజాస్త్రంభంబు ధరణీవిశాసినీ సాలభంజికకు నాస్పదముగాగ... (గీ) సురభి సురరక్ష సురభూజశరధిచంద్ర... దనరె శృంగారశిఖ ధరణీపీఠుడు." శ్రీనాథుడు —"తనసరోజము సముద్ధతవైరి కుద్దాంత తాటంకముల కెన్ని లేచు చుండ... (గీ) వరగు శ్రీ వేమనుండలేశ్వరుని మంత్రి...." తెనాలి రామకృష్ణుడు (పాండురంగడు)— "తన జలాచార వర్తన వైష్ణవాచార పర్యాయయుం కొల్చబంటిగాగ.. (గీ) ధరణిగుణసిరి విరురి వేద్రదిగారి" పెమదవిధ్రు— "తన ... విశదముక్తాసిధసారికి సంబంధయుడను వాతాయనముగ..(గీ)వరలుచున్నవిఘాణాసుడువనుడు." కూచిమంచి జగ్గన— "తన యుకీర్తి మార్ద్యాత్ పృష్ఠకాకికి ఘనతరాంరండంబు గూడుగాగ."

ఏసంలో ఒక సందర్భంలో మహాకవులు చూపిన కొన్ని పద్ధతుల్లో రెండు వివరించాను. తొలుత సీసపద్యానికి కిల్పరేఖలు సమకూర్చినవాడు తిక్కన సోమయాజి. దాన్ని శ్రీనాథుడు పట్టుకొని పద్యం వ్యాప్తికి తీసుకుని వెళ్ళాడు. సందర్భసముత్పన్న భావావేశంతో వివిధరీతుల్లో సీసపద్యాన్ని చెప్పాడు. ఆయన సీసశిల్పంలో ప్రధానంగా నాలుగు విభాగాలు కనిపిస్తాయి. యతిస్థానం ముందు శబ్దం ముగిస్తాడు. శబ్దమధ్యంలో యతిరాదు. తర్వాత— యతికి పాదారంభవర్ణమే తీసుకుంటాడు. ఉదా: "ప్రవహించు వెండేని భాగీరథీ గంగ ఉపకంఠముసు హారమైయయసంగ." మానాడు—సురపులు కలిగి దీర్ఘంగా సమంగా సాగే గణాలు తీసుకుంటాడు. నాలుగుశబ్దాలు ఉదాత్తసుందర స్వరూప సంపద ఉన్నవాటిని వాడుకుంటాడు.

ఇక ప్రకృతి వర్ణన పరిశీలన—ఒకప్రదేశానికి ఒకడు వెళ్ళి అక్కడ కొండలో కానలో ఏవో వింత దృశ్యాలు చూడడం అనే సందర్భంలో రూపొందిన ప్రసిద్ధ పద్య నిర్మాణ పద్ధతి చూడండి.—

శ్రీనాథుడు—"కాంచెన్ గాంధవనగర్భసంభవు దుదగ్రగావకోటిస్పృశత్.... కుంభత్కుంభి దర్పాంధ్యమున్.... భూమిభృచ్ఛేకరగర్వాపంధ్య మున్ వింధ్యమున్." పిన వీరభద్రుడు—"ఎంచి మతింప శక్యమె యుపాశ్వరుమంతటివానికైన రత్నాంచిత రోచిరుద్గమ విరస్త సమస్త రవీంద్రుజాలమున్.... దేవతామిథున వాంఛిత జాలమహితశైలమున్." జక్కన—"చాకము గాంచె వట్టియెడ నందనమంచచరన్నితంబినీలోకము ... విలాసమేవకాలోకము ... చంచలచంచరీకమున్ ... విశేషపాకము ... పుణ్యలోకమున్." కొరవి గోపరాజు— "భూరమునుండు గాంచె నతిభారి పయోధరరఘూటము ... మహాపటజాటము... కృతోటజవాటము...ప్రభాపటలచిత్రితకూటము చిత్రకూటమున్." మను—"అట జని కాంచె భూమిసురు డంబరచుంబి ... స్ఫుటనటనాను కూలపరిఫుల్లకలాపకలాప జాలమున్.. కంపిత సాలమునీతశైలమున్." వసు—"వసజముఖల్ కనుంగొని రపారిత వారితరంగరంగనర్తన.... రథాంగధామమున్....కంజగతాలిధామమున్..... సముధామము. నొక్క సరోలలామమున్" పాండురంగడు—"వనితాచూచె తె మాల్యవంతము ప్రభావంతంబు..సామకాంతము... జవకేళివిదచంద్రకాంతము....కూటవర్ణనదుర్ఘాంతము... ప్రాప్తిలోపంతమున్." నాచన—"కదిసెతిమంతదంతపరిఘద్విప ఖండిత దేవదారువున్....మానసవానభీరువున్....లస్తికీ దేశారువున్, ముదితవమూరువున్,ఫలితమూల సమేరువు నా సుమేరువున్."

ఒక ఉద్యోగకుని థయవిన్మయకారణాల్ని దేనిచేతనైనా లేచి వేగిరపాటుతో పదిఅడుగులు నడచిన సందర్భంలో:—మను—"చూచిరుఖుంభకులమునకు సూచితవేసధారవిందయై లేచి కుచంబులుం దురుము లేనడు మల్లలనాడ..." వసు— "వేణి చలింప కంపిత పవీసమ్యజాళ భుజాగ్రకంకణ శ్రేణీ నటింప..." ఇట్లా ఒకపోటి సహాసంతో, అలతిపలుకులతో భావపూర్తి అవుతూ వాక్యం విరుగుతూ నడిపించడం ఈ సందర్భానికి అందమైన ఒక పద్ధతి.

ఒక విలాసవతి శోకాన్ని వర్ణించే సందర్భంలో మహాకవులు చూపిన పద్య శిల్పం—పద్యాలు సుప్రసిద్ధాలే.

శివా—"కొనరి వసంతకాలమున కోయిల కోల్పెళకింగి" (ఆ.5.ప.167)

మను—"పాటున కింతులోర్తురె కృపారహితాత్మక...." (ఆ.2.ప. 70)

వసు—"ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక...."(ఆ.4.ప.52)

తిమ్మన—"ఈసునబుట్టి డెందమున హెచ్చిన శోక...."

ఒక చిత్రమైన విషయం చూడండి.— పాండురనందనం అనే ఒక ఆధునికకావ్యంలో ఈ పద్యం వుంది.

"వాతమ్ముండు దయాపయోధి శ్రీరచింతారత్న మాసప్పరక్షాతాత్పర్యుడు బొద్ధధర్మ లతికల్ పాకంగలాడంచు నే చేత! పీతిగ వెంచు కొండుగడ యుప్పీ పుష్పబాణాగమాద్వేత్పప్రోత వికుండనై తిరుగజన్నె సీకటుల్ సొదరా!"—దారి తప్పిన తమ్ముణ్ణి వంబోధిస్తూ మనుడుకావలసిన వాడంటూ ప్రకృతావస్థను ఈసడించుకుంటూ చెప్పే సందర్భం. పరిగ్గా ఇల్లాంటి సందర్భంలో పాండురంగడు చెప్పిన పద్యం చూడండి— "వాడు మహివాదరుండు సుజనప్తవసీయవయ ప్రవర్తి బ్రహ్మోదుల మెచ్చ దేవతనియజ్ఞమునందున పూజ్యాలలై వేది యలంకరింతునని వేపురిలోపల చెప్పికొందు నీ వేదియులేక సర్వగుణహీనుడవౌట యెరుంగ తమ్ముడా!"—ఈప్రాచీన పద్యానికి ఆధునికపద్యం నఖశిఖపర్యంత అనుకరణ అంటే ఆ సందర్భంలో అంత చక్కగా చెప్పాలం టే ఆ పూర్వపద్యపు నిర్మాణం శిల్పం ఉత్తమం అని భావించి దాన్ని స్వీకరించడం అన్నమాట. ఈ పని మన ఆధునికకవిమాత్రమే చేయులేదు. తమ్మని ఘనతను ప్రస్తావించేపట్ల పద్యాన్ని ఇల్లాంటిఎత్తుగడలో విన్యాసంలో రచనచేయ

[మిగతా 6 వ పేజీలో]



చింతలరాయని ఆలయంలో రాతి రథం (తాడిపత్రి)

సౌందర్యలహరిలో శంకరుల లోకోత్తర కవితా సౌందర్యం

సౌందర్యలహరిలోని మొదటి 41శ్లోకములు శ్రీవిద్యాతత్త్వము, శ్రీచక్ర రహస్యము, కుండలినీశక్తి, షట్చక్ర రహస్యము లు మున్నగు విషయములను గూర్చి చెప్పుచున్నవని క్రిందటి వ్యాసమున సూచింపబడినది. అందు శంకరుల ప్రతిభను గూర్చిగాని, తక్కిన 59 శ్లోకములలోని విషయమును గూర్చిగాని ప్రస్తావింపలేదు. ఈవ్యాసమున దిఙ్మాత్రముగా ఆవిషయములను ముచ్చటించుకొందము. 42 వ శ్లోకమునుండి 100 వ శ్లోకమువరకును జగన్మాతయొక్క త్రిభువనోజ్జ్వల దివ్య సౌందర్యమును కవి వర్ణించినాడు. ఈ శ్లోకములలో కిరీటము, కేశపాశము, సీమంతము, వదనము, లలాటము, కనుబొమలు, కన్నులు, దృష్టి, చెక్కిళ్ళు, కుండలములు, నాసిక, అధరము, నవ్వు, జీహ్వ, విదెము, వాక్కులు, చుబుకము, కంఠము, గళరేఖలు, భుజవల్లి, కరములు, స్తనములు, స్తన్యము, నూగారు, బొడ్డు, నడుము, వళులు, నితంబము, ఊరువులు, జంఘలు, చరణములు అను నవయవములు అతి మనోహరముగా వర్ణింపబడినవి. ఏతదవయవవర్ణనమున కవి ప్రకటించిన ఊహాచాతుర్యము, ప్రతిభా పాటవము లోకోత్తరములని చెప్పవచ్చును. దేవీసమపాసనా ప్రభావమున శంకరు లందు కొన్నవిద్యా ప్రాభవము అసాధారణమైనదనుటకు ఆయన వ్రాసిన ప్రతికృతియు నిదర్శనమే. సౌందర్యలహరిలో చెప్పిన సారస్వత ప్రయోగము నాచరించి సిద్ధిపొందినవాడు మహావిద్వత్కవి యగునను టకు శంకరులనే దృష్టాంతముగా తీసికొనవచ్చును. విషయమును సుగ్రహముగా చెప్పుటలోనేమి, అల్పాక్షరముల ననల్పార్థ రచనమొనర్చుటలోనేమి వర్ణ,పద, పదార్థ, రస, భావాలంకారౌచిత్యముల సమసంధించుటలోనేమి శంకరులు అందెవేసిన చేయిగదా! కాళిదాసాది ప్రాచీన కవితంసులు గూడ దేవీసమపాసనమువల్లనే అమూల్య కావ్యరత్నములను వ్రాసి అజరామరులైనారని వారి శ్యామలాదండకాదులు చెప్పుచున్నవి. కావున భువనేశ్వరీ ప్రసాదసిద్ధులు రససిద్ధులగు కవితల్లజులయి తమ కృతులద్వారమున లోకమునకు

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

వెలుగుబాటలు చూపుటలో వింతలేదు. ఈ కవి దేవిలలాటము నిట్లు వర్ణించుచున్నాడు.

నిండుచందురునిలోని సగభాగము దేవికిరీటమున ఘటింపబడినది. తక్కినసగ మా దేవి లలాటముగా రూపొందినది. ఈ రెండు ఖండములను వ్యత్యస్తముచేసి నాలుగు కోణములు గలియునట్లు అతికించినచో పూర్ణిమాచంద్రుడగునట—

> "లలాటం లావణ్యద్యుతి విమల
> మాభాతి తవ య
> ద్ద్వితీయం త న్మన్యే మకుటఘటితం
> చంద్రశకలం,
> విపర్యాస న్యాసా దుభయ మపి
> సంభూయ చ మిథః
> సుధాలేపస్యూతిః పరిణమతి
> రాకా హిమకరః."

ఈ పద్యమున దేవిఫాలము అర్ధచంద్రుని వర్ణించినాడు. సుధాలేపశబ్దము పూతచే నతికింపబడిన" అని రెండవ గూడ బోధించుచున్నది.

ఎంత మనోహర వర్ణనము! ద్యుతి విమల మనుటవలన యజ్ఞానాంధకారము నడగించుననుట వ్యంగ్యము.

శ్రీవిద్యోపాసకుల దృష్టిలో దేవి ముఖము, దృష్టియు ప్రత్యేక ప్రాధాన్యము గలవి. కనుకనే తక్కిన అవయవముల వర్ణనము కన్న దృష్టిని, పాదములను వర్ణించుటకు ఆచార్యులవారెక్కువశ్లోకములను వాడినారు. ఆ దృష్టి ఇట్టిదట.

> "విశాలా, కల్యాణీ, స్ఫుటరుచి
> రయోధ్యా కువలయైః
> కృపాధారా ధారా, కిమపి
> మధురా భోగవతికా,
> అవన్తీ దృష్టిస్తే బహునగర
> విస్తార విజయా
> ధ్రువం తత్తన్నామ వ్యవహరణ
> యోగ్యా విజయతే."

ఈపద్యములో జగన్మాతదృష్టి విశాల,కల్యాణి, అయోధ్య, ధార, మధుర, భోగవతి, అవంతి, విజయ అను నగరనామములచే వ్యవహరించిగినదై తత్తదర్థముల కనురూపమై యొప్పుచున్నదని చెప్పుచున్నాడు. దృష్టికి వాడిన స్త్రీ విశేషణములు నగరపక్షమునను, దృష్టిపక్షమునను సరిపడుచున్నవి. విశాల మొదలు విజయవరకు ఎనిమిది నగరములు వినబడుచున్నవి. ఆశ్లే ఎనిమిదిరీతుల దృష్టులును గలవు. విస్తరభయముచేత ఆయా దృష్టుల లక్షణములను వివరింపనైతిని. ఈ ఎనిమిది దృష్టులును దేవియందు సంక్షోభణ, ఆకర్షణ, ద్రావణ, ఉన్మాదన, వశ్య, ఉచ్చాటన, విద్వేషణ, మారణములనెడి క్రియలను జేయును. ఆతల్లి చూపువిశాలమనియు,మంగళప్రదమనియు కాంతిమంతమనియు. కలువలకు అయోధ్య (జయింపరానిది) యనియు, కృపాధారయనియు మున్నగు నర్థములను సిద్ధించుచున్నవి. దేవి యెచ్చటనుండి అంతర్విషయములు విశాల దృష్టిచే జనసంక్షోభమును జేసెనో అది విశాలా నగరియనియు, ఆకేకరదృష్టిచే శత్రువులనోడించిన తావు విజయా పట్టణమనియు నిట్లాడిగా ... యర్థములనుగూడ ... వలయును. ... దేవిదృష్టి ... వర్ణించునదియు ఈపద్యములో వర్ణించు చున్నాడు.

> "శివే శృంగారార్ద్రా, తదితరజనే
> కుత్సనపరా,
> సరోషా గంగాయాం, గిరిశ చరితే
> విస్మయవతీ,
> హరాహిభ్యో భీతా, సరసిరుహ
> సౌభాగ్యజయినీ,
> సఖీషు స్మేరా, తే మయి జనని
> దృష్టిః సకరుణా."

తల్లీ! నీచూపు శివునియెడ శృంగారార్ద్రమయి, తదితరులయెడ నిరాదరమయి, (ఏవగింపుకలది), గంగయందురోషయుక్తమయి,మన్మథుంటియెన్ని ... దయయుమయి, ... శివుని ... కలువలను ... యుండును. ... పూర్తయి నొప్పు చున్నది ... చెలికత్తెలయెడ చిరునవ్వుతో నుండి, నా యెడ కరుణతో నిండియున్నది ...

(మిగతా 7 వ పేజీలో)

'దీపశిఖా కాళిదాసు'

శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

రఘువు, మహాకవి రఘువంశములో ఒక ఉపమాలంకార సమున్నిధికి దీపశిఖా అను బిరుదమును పొందినాడు. ఆ ఉపమాన మిది:

> సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ
> యం యం వ్యతీయాయ పతింవరా సా
> నరేంద్రమార్గాట్ట ఇవ ప్రపేదే
> వివర్ణభావం స స భూమిపాలః

రాజకుమారి ఇందుమతి స్వయంవరమండపమున రాజపుత్రులను చూచుచు నడకసాగిన దీపశిఖవలె ఒక్కొక్క రాజకుమారునే దాటిపోవుచుండెను. వెనుకబడిన రాజ భవనములవలె వెలవెలబోవుచుండెను.

ఇదొ. సొగసంతయు మహాసౌందర్యశాలిని యగు రాజపుత్రికను నడచుచున్న దీపశిఖతో పోల్చుట. ఆమె ముందుకుపోవుచుండగా ముందున్న రాజుల ముఖములు ఆశతో వెలుగుచున్నవి. వెనుకబడినవారి ముఖములు నిరాశచే వెలవెలబోవుచున్నవి.

ఒకదీపశిఖ రాజమార్గమున బోవుచుండగా వెనుకబడిన భవనములు చీకటిలో వివర్ణములగుటయు ముందున్న భవనములు కాంతిమంతములగుటయు అనుభవసిద్ధము. స్వయంవరమండపములోని ఆ స్థితిని కన్నులయెదుట బొమ్మకట్టుచున్న ఈ ఉపమానప్రాశస్త్యమునుబట్టి రఘుకర్త దీపశిఖాకాళిదా సయినాడు.

ఆ శబ్దశక్తియును ఆ దీపశిఖాకాంతియును అంతటితో నాగిపోవునవి కావు. కాళిదాసగుహాకవి రచనము లన్నింటియందును ఆ దీప్తిత్వము ప్రతిఫలించినది. ఆ కాంతిలో నాతని కావ్యనాటకములు వెలుగుటయేకాదు, సంస్కృత సాహిత్యమే ధగధగ మెరసిపోయినది.

వాల్మీకివ్యాసులు విశ్వవిశాల సంస్కృత వాఙ్మయమునే వెలిగించు సూర్య చంద్రులు. వారి అఖండప్రతిభాదీప్తి అపరిమితము. అది ఇతిహాసములను ప్రకాశితమొనర్చినది. శాస్త్రములను వెలిగించినది. ఉపదేశములను మెరపించినది. కావ్యపద్ధతిని కాంతిమంతము చేసినది.

ఆయార్షతేజము వెలిగించిన మొట్టమొదటి ప్రదీపము కాళిదాసు. దీనికాంతి ఎంతవరిధిమో అంతసుందరము.

కాళిదాసు ఆర్షవాణిలోని సర్వప్రమేయముల నుండియు కవితను ప్రత్యేకముగా విడదీసి దాని నొక సింహాసనమున ప్రతిష్ఠించెను. ఈ కవితా రాజ్యమున ఇతిహాసము, శాస్త్రము, ఉపదేశము హుజ్జుదీరి నడచినచో శిక్షింపబడును. అన్ని ప్రమేయములును కవితారాజ్ఞి ఆజ్ఞకు లోబడి కలసిమెలసి సురక్షితముగా నుండవచ్చును.

ఆర్షయుగము దాటిన తరువాత మొట్టమొదట నిలిచిన మహాకవి కాళిదాసు అనుకొంటిమి. కనుక లౌకికకావ్యనిర్మాణమునకు ఆయన బాధ్యత నురుంధరము అయినది. లౌకికకావ్యమున కవితకు పట్టాభిషేకము చేసినపుడు కథ కెంత ప్రాధాన్యమీయవలెను? పాత్రలరూపరేఖలు నెట్లు దిద్దవలెను! రసాలంకారముల పోకడ? ఉపదేశసందేశముల ప్రాతినిధ్య మెంతవరకు? — ఈ విషయములను పర్యాలోచనము చేసికొని పథకములు వేసికొని అపుడు కావ్యరచనకు దిగవలెను.

మహాకవి దృష్టిలో కావ్యలక్ష్మికి ప్రాణభూతమయినది రసము. ఉత్పత్తిపోషణములకు ముఖ్యమయినది శయ్యాలంకారవర్ణనాది శిల్పసామగ్రి. తరువాత గుణసంపదనినది కథనచాతుర్యము. ఎప్పుటి ఉపమహోపదేశము శరీరగతలావణ్యము పలె కావ్యగతమయి వ్యంగ్యశోభలను వెలార్చవలయును. ఈ పథకముతో కాళిదాసు తన కావ్యరచన కుపక్రమించెను. ఈ సూత్రములనే తర్వాతి ఆలంకారికులు మేలుబంతిగా స్వీకరించిరి.

> 'కవినా ప్రబంధ ముపనిబధ్నతా సర్వాత్మనా రసపరతంత్రేణ భవితవ్యం .... నహి కవే రితివృత్తమాత్రనిర్వహణేన కించి ప్రయోజనం. ఇతిహాసా దేవత త్సిద్ధేః' (ధ్వన్యా...)

కావ్యస్వారూపమునన కథావిన్యాసములో

(మిగతా 9 వ పేజీలో)

అరిగిపోయిన టైరును ఎక్స్‌రేలో పరిశీలింపగలిగితే...

మీరు అరిగిపోయిన టైరును ఎక్స్‌రేలో పరిశీలింపగలిగితే దాంట్లో గుచ్చుకొన్న మేకులు, గుజ్జుపు నారాలు, చిన్న చిన్న రాళ్ళు, గాజు ముక్కలు మొదలైన వాటినిచూసి మీరు భయపడిపోతారు. ఈ ముక్కలు లోపల కేసింగుకు గుచ్చుకొని దాని అలాన్ని చెడగొడతాయి. టివియస్‌లో ఈ చిన్న చిన్న నలుసులమకూడా తెలుసుకోడానికి జాగ్రత్తతో పరిశీలన చేస్తారు. తరువాత కేసింగ్‌ను బలపరచడానికి ఈ దెబ్బలను నైపుణ్యంగా రిపేరి చేస్తారు. ఆ తరువాత టైరుమీద కామెల్ బాక్‌ట్రెడ్ రబ్బర్ గట్టిగా పూస్తారు.

అందుచేతే టివియస్ రిట్రెడ్ చేసిన టైరు కొత్త టైరులాగే మైలేజీ వస్తుంది. అదీగాకుండా దానిని తిరుగా తిరుగా రిట్రెడ్ చేయగలుగుతున్నారు. మొత్తంమీద టైరు అదనపు మైళ్ళు వస్తుంది అంతా రూపాయికి టైరు మైళ్ళు అధికంగా వస్తాయి.

టివియస్ రిట్రెడ్‌లు నడరన్ రోడ్‌వేస్‌వారు సాలినా అంగి 3.2 కోట్ల బస్ లారి మైళ్ళమీద పరీక్ష చేయబడి నిర్ధారణ చేయబడ్డాయి...

టివియస్ భారతదేశంలో రిట్రెడ్‌చేసే పెద్ద సంస్థ



సుందరమ్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)
మధురై · మద్రాసు · కోయంబత్తూరు · బెంగుళూరు · తిరుపతి

స్థితప్రజ్ఞుఁడు

> ఎవ్వఁడు మనోగతం బగు నెల్లవలపు
> లవ్వలికి నెట్టి యాత్మచే నాత్మ యందె
> తుష్టి గని బాహ్యసుఖలాభదృష్టి మఱచు
> నతఁడు పార్థా! స్థితప్రజ్ఞుఁ డనఁ జెలంగు.
>
> ఇడుమకుం జిక్కి బెంబేలుపడనివాఁడు
> సుఖముపట్ల ననాసక్తి చూపువాఁడు
> వలపు గగ్గోలు రోసంబు వదలువాఁడు
> పార్థ! మునువఁబడున్ స్థితప్రజ్ఞుఁ డనుచు.
>
> కూర్మ మంగములను గుదియించుగతి విష
> యేచ్ఛమై జరించు నింద్రియముల
> నెల్లదెసలనుండి యెవఁడు కుంచునో స్థిత
> ప్రజ్ఞ సుమ్ము వాని ప్రజ్ఞ పేరు.
>
> కూడు నీరు మానుకున్న దేహికి విష
> యములు తొలఁగుఁ గాని యాస తొలఁగ;
> దతఁడు తత్త్వదర్శి యైననాఁ డాసయు
> నుపశమిల్లి పార్థ! యపసరిల్లు.
>
> ఆత్మదర్శనమ్ము నర్జించునదె యెంత
> నేర్పుఁగాక యెంత పేర్పుఁగాక
> యింద్రియములు చిత్తహింసా సమర్థమ్ము
> లతని మదిని బల్మి నా హరించు.
>
> అట్టి యింద్రియముల నరికట్టి మనసు నా
> వలన నిల్పి యుండవలెను యోగి
> యెవని కింద్రియమ్ములు వశమ్ములో స్థిత
> ప్రజ్ఞ సుమ్ము వాని ప్రజ్ఞ పేరు.
>
> ఎడఁద నోర్వనివాని కేర్పడదు బుద్ధి
> భావనయు నటివాని కేర్పడుట కల్ల
> భావనాసిద్ధి లేక చేపడదు శాంతి
> శాంతి కఱవైన సుఖ మెట్లు సంభవించు!
>
> ఇచ్చవచ్చిన గతిఁ బోవు నింద్రియముల
> సరసఁ బయనించు చిత్తమ్ము పురుషబుద్ధి
> నర్జునా! సంద్రమున నౌక నాహరించు
> కొంటెగాలి కైవడి నీడ్చి కుందుపఱచు.
>
> అజ్ఞుల కగోచరం బగుసటి యాత్మ
> నేమఱక చూచు మౌని; మోహితుల దృష్టి
> కిద్దమై తోఁచు నింద్రియారాశిఁ గనక
> యోగి నిద్రితుచందాన నుండుఁ బార్థ!
>
> ఎన్ని నదులు సొచ్చి యెంత పెంపొదవిన
> నుదధి యింత తొణఁకకుండునట్లు
> కోర్కు లెన్ని చుట్టుకొన్నఁ జలింపని
> వాని వలచు శాంతి వలవ దొరుని.

('గీతాదర్శనము' నుండి)

—శ్రీ తుమ్మల సీతారామమూర్తి

మతం అంటే - అంబికా చరణారవిందధ్యానమే!

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

మతం మతం అని అంటూ ఉంటాం. మతమంటే ఏమి? అంబికా చరణారవింద ధ్యానమే. మతం. ఆ ధ్యానవలం, మనం పూర్ణులముగా పుట్టినందులకు పూర్ణులము కావాలి గాని, ఎద్దు పలె మొద్దువలె, జీవితంలో ఏవిధమూలేకుండా, అవసానకాలంలో గొడ్డువలె మరణించటం ఏం గొప్ప? శాంత్యానందములు — ఏర్పడుటన్న పుడు, అనాయాసంగా దైన్యరహితంగా మనం ప్రాణాలు వదల గల్గినట్లైతే, అదియే పూర్ణత్వం. ఆ పూర్ణత్వమే మన లక్ష్యమైతే, ఆలక్ష్యసిద్ధికోసంపాటుపడడమేమనవుద్దేశమైతే మనకు ఆహారం కావాలి. ఉద్యోగం కావాలి. లేకుంటే ఏదీ అక్కరలేదు. పెళ్ళాం అక్కరలేదు. బిక్షలు అక్కరలేదు. సంసారం అక్కరలేదు.

లోకంలో పుట్టిన వాళ్ళందరూ ఏనాడో ఒకనాడు గతించవలసినదే. అందరూ కలసి ఎట్టు ఒక్కమారుగా చావగల్గితే అదీ మంచిదే. చావటం ఏ విధంగా వస్తేనేం? కానీ దాని లోనూ వ్యత్యాసమున్నది. హెచ్చుతక్కువ లున్నవి. అంబికా చరణారవింద ధ్యానంలో మనం అసువులను బాయగల్గితే అది అమృతం. మన అశాంతిని పోగొట్టి, ఆనందాన్ని ఇచ్చేవి అమ్మవారి పాదములే. అందుచేత ఆమె పాదములను ధ్యానిస్తూ ప్రాణములను వదలడమే అమృతం. పూర్ణత్వం. అది చావు కాదు, మోక్షం.

ఇదే మన లక్ష్యమైతే, మన మతమైతే మనం, అప్పుడప్పుడూ ఆత్మశోధ చేసుకుంటూవుండాలి. మనం ఎంత వరకు మార్గంలోవచ్చాం? ఎంత వరకు సాధన అందుబాటులోనికి వచ్చినది? ఇంకా గమ్యం ఎంత దూరంలో ఉంది? అని అపుడపుడూ పరీక్ష చేసుకుంటూ ఉండాలి. కామం మనలను బాధిస్తున్నదా? కోపంతో మనం ఊగిపోతున్నామా? మన చిత్తశుద్ధి ఏమాత్రం? అన్న విచారం అప్పు డపుడూ ఉంటూ ఉండాలి. ఇట్టి ఆత్మశోధనకు అనుకూలంగా ఉండేదే స్వప్నం. స్వప్నావస్థలో మనకు కామక్రోధాదులు కలుగుతున్నంతవరకు పతనిన చిత్తశుద్ధి లభ్యం కాలేదనే అనుకోవాలి. ఈ విచికిత్స, ఈ విచారం ఉన్నంతవరకూ మనం జీవిత ప్రయోజనం కోసం పాటుపడుతున్నామని అర్థం. లేకుంటే మన జీవితాలు వ్యర్థం. ఆత్మశోధన సుకోవాం. అవుకు మనం బ్రతికి ఏం ప్రయోజనం? ఉద్యోగం చేస్తేనేం? మానితే ఏం? ఈ ఆత్మశోధన ఒకటి ఉంటేనే మనం ముందుకు సాగ అని తిరుగ వచ్చును.

పుట్టాడు తున్నాం. బిడ్డలను కంటు న్నాం. ఒక జీవుడికి మనుష్య జన్మను కల్పిస్తున్నాం. జీవుడికి పుట్టుక ఉంటేకాని పూర్ణత్వ మందుకోడానికి మార్గం లేదు. 'ప్రజనశ్చాస్మి కందర్పః' మనుష్యునికి కామం కలగడం సంతానోత్పత్తి నుద్దేశించియే. ఒకని సుఖాన్ని ఉద్దేశించి కాదు. కానీ మన ఇంద్రియాలు మనలను మోసగిస్తూ ఉంటాయి. ఇట్లు స్వామి మనలను ఆశాపాశ బద్ధులను చేసి వేడుక చూస్తుంటాడు.

రసనేంద్రియం ఉన్నది. అది కోరుకొనే రుచులకు లెక్కలేదు. ఈ రసనేంద్రియానికి రుచించే శక్తి లేకపోతే, మనం దేనిని పడితే దానిని తినవచ్చును. రుచులను ప్రత్యేకించవలసిన అవసరం లేదు. రుచి ఉన్నందువల్లనే, అది కావాలి, ఇదికావాలి అని నోరువూరేటట్లు మనుష్యుడు కలవరిస్తూ ఉంటాడు. కానీ మనకు నాలుక నిచ్చినది ఇట్లా దానినీ దీనినీ తిని ఆనందించడానికి కాదు. ఆహారంవల్ల శరీరం వృద్ధి అవుతున్నది. నాలుకలో రుచి ఉండటం దేహ వృద్ధి కోసం.

మనం ఏదో కార్యవ్యగ్రంగా ఉంటాం. ఒక పశిపాప ఎదురు పడుతుంది బోసినవ్వులు ఒలకబోసుకుంటూ. మన చేతిలోని పని వదలబడుతుంది. పాపను ఎత్తుకొంటాం. ముద్దులను కురిపిస్తాం. ఆ పాప కూతురో, మనుమరాలో అయిఉంటుంది. ఆదే సమయంలో పక్కింటి పాపవస్తే మనకు ఏమీకాదు. ఏదోఅల్పస్వల్పం మన పాపలందు మనకు అధిక వాత్సల్యం. ఆ వాత్సల్యమే లేకపోతే ఆ పాపసుక్కవలసినదే. మనం కన్న పాపలపైన మనకే ప్రీతిలేకపోతే, ఆ పాపల గతేం కావాలి? అందుచేతనే స్వామి మనకు మన మన బిడ్డలపైన తగని అభిమానం ఉంచినాడు. ఒదే విధంగా, మన మన శరీరాలు ఆరోగ్యంగా పెరగాలనే నాలుకకు రుచిని కల్పించినాడు ప్రభువు.

మనం పుట్టడమే మరొక జీవుని, శరీర ధారణానుకూలం కోసం. మనకు దేవుడు కామం కలుగ చేయడమూ దాని కోసమే. దానిచేత ఆ జీవుడికొక క్షేమం కల్గుతుంది. కానీ ఇవన్నీ వృథా కదా అని ఒక్కొక్కప్పుడు అనిపిస్తుంది. మనకు కల్గే కామక్రోధాలన్నీ ఏ ప్రయోజనములేక, మన పాపాభివృద్ధికే కదా తోడ్పడుతున్నది? పూర్ణత్వాన్ని ఎవరూ పొందటం లేదే? ఇట్లు సందేహాలు కలుగ వచ్చును. కాని, ఈ సందేహాలు అక్కర లేదు.

ఒక మామిడి చెట్టులో ఎన్నో కాయలున్నవి. ఎన్నో ఫలాలున్నవి. వీనిలో ఒక్కొక్క దానిలోనూ బీజమున్నది. ఇవన్నీ మామిడిచెట్లు అవుతున్నవా? బీజముంటేకానీ మరొక వృక్షం మొలకెత్తదు. కానీ ఇన్ని మామిడి కాయలూ చెట్లు కావడం లేదు. ఇన్ని ఫలాలలో, ఏ ఒక్కటైనా ఫలిస్తే చాలు. తక్కినవన్నీ వ్యర్థమైనా బాధలేదు. మన విషయమూ అంతే. ఇంతమంది మానవులవున్నా, మనలో ఏ ఒక్కడైనా పూర్ణత్వాన్ని పొందించగల్గితే ఆ ఒక్కనివల్ల, లోకం ఎనలేని సౌఖ్యాన్ని పొందుతుంది. ఒక్కొక్కరి కాలంలోనూ అలాంటి మహనీయు డొక్కడైనా అవతరిస్తున్నాడని మనం కథలలో చూస్తున్నాం.

'బహూనాం జన్మ నామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే' అని భగవానుడు సెలవిస్తున్నారు. ఒక్కొక్కపుడు వీధులలో వేడుకకు ఎత్తులో ఒక ఉట్టిని కట్టుతారు. దానిని అందుకోవాలి. ఐదుగురు వరుసగా నిలుచుంటారు. వారి భుజాలపై ముగ్గురు. వారి భుజాలపై ఇద్దరు. ఆ ఇద్దరి భుజాలపై మరొక్కడు నిలుచుంటాడు. అతి ప్రయాసతో ఉట్టిని అందుకొంటాడు. అనుకొన్న దానిని సాధిస్తాడు. ఇంతమంది ఆ ఒక్కడి విజయాని కోసం సహకరించారన్నమాట. ఇంతమందీ ఆ ఆటలో పాల్గొని వాని లక్ష్య సిద్ధికి తోడ్పడ్డారు. అదే విధంగా ఈ వేల కొలది మనుష్యులలో ఏ ఒక్కడో తన లక్ష్యం కోసం, అవిరామంగా సాధన సాగిస్తుంటాడు. ఇంతమందీ వాని సాధనలో సహకరించడానికే. వాడు పూర్ణత్వం అందుకొంటే, ఇంతమంది పుట్టుకా సార్థక మవుతుంది. ఇన్ని కోవెలలూ, ఇన్ని మతములూ, ఇంత ప్రచారమూ—ఇవన్నీ వాని పూర్ణత్వంతో సార్థక మౌతాయి.

ఇంట్లో కుప్ప చెత్త ఉంటుంది. ఇంటిని శుభ్రం చేసుకొంటాం. దేహం శుభ్రంగా ఉండా లని స్నానంచేస్తాం. మరి మనస్సును శుభ్రంచేయటం ఏవిధంగా? జగన్మాత అయిన శ్రీ రాజరాజేశ్వరీ చరణారవిందధ్యానంలో మన మనస్సులు లయించిపోయి పూతమైపోవాలి.

కొందరు మన మతానికి ప్రచారం తక్కువ అని అంటూ ఉంటారు. మన మన మతాల్ని మనం చక్కగా అనుష్ఠిస్తూ వస్తే దానికంటే ఘనతరమైన ప్రచారం వేరే ఏది ఉంటుంది? కొన్నిమతాలు డబ్బిచ్చి మామతంలో చేరు అని ప్రోత్సహిస్తుంటాయి. అట్టి మతాలకు కురుపు కాలంలో చాల అభివృద్ధి. మరికొన్ని మతాలు కత్తి చూపి, 'నామతంలో చేరుతావా లేక నిన్ను నరికివేయనా' యని ఉద్యతాన్ని చూపుతుంటాయి. ఆమతాలకు యుద్ధకాలంలో ఎక్కడ లేనివృద్ధి. మనమతం అదికాదు. ఒక్కడు పూర్ణత్వమొందినావాలు. ఆ ఒక్కనివల్ల ఈ లోకం అనంత సౌఖ్యంతో వర్ధిల్లాలి అన్నదే మనమతం.

ప్రచారం అన్నమాటవస్తే, మన ఆచారం మొదటు ఏలాఉందో గమనించుకోవాలి. ఎంత సరిగా నడుచుకొంటేకాదా మనం ప్రచారానికి బయలుదేరగలం? మనకే పూర్ణత్వంలేక, సెలితలో ఉంటే, మనం ఇతరుల కేమి ఉపకారం చేయగలం? నాలోనే కొరతఉంటే, నేను చెప్పే దంతాఇతరులను మోసగించడమేకదా? భగవంతుడి అనుగ్రహమే నాకు పూర్తిగా కలిగినట్లైతే, ఇతరులకు చెప్పవలసిన అవసరమే ఉండదు. ఉపన్యాసాలు చేసేదానికి బదులు, నా లోపాలేమిటి? వానిని నేను ఏవిధంగా సంస్కరించుకోగలను? అన్న ఆత్మశోధన చేసుకొనగల్గితే దానివల్ల ఎంతో ప్రయోజనముంటుంది. ఉద్ధరేత్ ఆత్మనాత్మానం అనడమే మనమతం.

లోకంలో క్రైస్తవమత మున్నది. ఇస్లాం మతం, బౌద్ధమతం—ఇట్లు ఎన్నోమతాలున్నవి. సిసికన్నిటికీ కాలపరిమాణం కద్దు. అయితే ఈ మతాల పుట్టకముందు లోకం ఎలాఉండినది? జ్ఞానం లేక, వికాసంలేక అంధకారంలో పడియుండినారా? ఆ కాలంలో జ్ఞానులే లేరా? అట్లా చెప్పేవారూ ఉన్నారు. ఆ కాలాన్ని వాళ్లు చీకటికాలమని అన్నారు. కానీ చరిత్రను చూస్తే, ఈ మతాలన్నీ పుట్టకపూర్వమే వేదములు సాధారంగాకొన్ని వైదిక మతముండినదని తెలుస్తున్నది. కాని కాలక్రమేణ క్షీణిస్తూ వచ్చింది. ఒకప్పుడు అంతటా వ్యాపించి వున్న వైదికమతం క్షీణించడానికి కారణం మనమే. మనమతంవృద్ధి కావాలంటే ఒక్కటేమార్గం. అనుదినమూ, అంబికా చరణారవింద స్మరణలో మనం మునిగిపోవాలి.

మనకందరికీ ఏదోఒక మంత్రోపదేశం ఉంటున్నది. పంచాక్షరీ, అష్టాక్షరీ, గాయత్రీ—ఇట్లు ఒక్కొక్క మంత్రం ఒక్కొక్కరికి ఉపదేశమై ఉంటున్నదికదా! వారివారి మంత్రాలను వారు సక్రమంగా జపిస్తూ వచ్చినట్లైతే వారు ప్రచారపు ప్రసక్తి దేనికివస్తుంది? ఇట్లా కాక మనం ప్రచారం ప్రచారం అని బయలుదేరితే మనమతం వృద్ధికాదు. వారు వారు తమకు ఉపదేశమైన మంత్రాన్ని జపిస్తూ వస్తే ఏ ఒక్కర్లో ఆ మంత్రసిద్ధితో పూర్ణత్వాన్నిఅందుకోగలరు. వారివల్ల లోకమూ క్షేమమొందగలదు. మనమూ క్షేమ మొందగలము. అంతేకాక మతమున్నూ బాగుపడుతుంది. అందుచేత మన ముందరమూ, అమ్మవారి పాదములకెరగి స్తోత్ర ధ్యాన ప్రదక్షిణాదులలో మైమరచిపోవాలి.

మన సాధన ఏమాత్రానికొచ్చింది? అన్న పరీక్ష మనకు అప్పుడప్పుడూ ఉంటూఉండాలి. అవరీక్షార్థమే స్వామి స్వప్నావస్థను కల్పించినాడు. జాగ్రదవస్థలో శరీరం ఏదో కర్మలో నియుక్తమై ఉంటుంది. నిద్రావస్థలో శరీరస్మృతిలేదు. 'చక్కగానిద్రించాను' అని నిద్రనుండి లేచిన వెనుక అంటున్నాము. నిద్రావస్థలో మనస్సున్నూ లయించిపోయినది. కామాక్షీ కటాక్షము మనకు కల్గినదా యని పరిశీలించుకొనడానికి ఒక మార్గమున్నది. మనస్వప్నావస్థలో మనకు ఎలాంటి విషయాలు అనుభవానికి వస్తున్నవి? మనం 'ఆమెను ఆరాధిస్తున్నట్లు కానీ, పూజచేస్తున్నట్లుకానీ, ధ్యానం చేస్తున్నట్లుకానీ,కలలు కంటున్నామా లేక దొంగ ఇంట్లో జొరబడి నగలెత్తుకొని పోతుంటే, అతనిని తరుముకొనిపోతున్నట్లూ లేక వేరేదేదో కామంతో వేగిపోతున్నట్లూ కలలు కంటున్నామా గమనించాలి.

ఊరివారికి మహాభక్తుడు అన్న అభిప్రాయముండవలెనని పాటుపడే వేషధారులకలలలో, దొంగలే కనిపిస్తుంటారు. అట్టివారికి స్వప్నంలోనూ కామచింతనలే ఉంటాయి. విజమైన భక్తి కలవారికి, ధ్యానమగ్నంగా ఉన్నట్లో, నామజపం చేస్తున్నట్లో, స్వామిదర్శనం చేస్తున్నట్లో కలలు వస్తుంటవి. ఇట్లా కలలు కంటున్నపుడు మనస్సుకు ఏదో తృప్తిగా ఉంటుంది. మన భక్తిని ఈవిధంగా స్వప్నమూలకంగా శోధించుకోవచ్చు.

మనమతం ఒక్కొక్కరూ భక్తిచేతనూ, ధ్యానముచేతనూ 'ఆత్మశుద్ధిని చేసుకొన్నందువల్లనే వృద్ధిపొందినది. ఇతరమతములు ప్రచారంచేతనూ, ప్రలోభంచేతనూ పెరిగిఉండవచ్చు. కలహముచే కొన్ని మతములు వ్యాపించవచ్చును. ఇతర మతములు ఇట్లు తీవ్రంగా ప్రచారం చేస్తున్నా డబ్బిచ్చి మనుష్యులను మభ్యపెట్టుతున్నా, 'మామతంలో చేరండి మామతం ఎంతో గొప్పది' అని ఆహ్వానిస్తున్నా, ఈ ఆహ్వానాలకు తబ్బిబ్బులై చెరికిపోయే వారిని మనము తరిమివేస్తున్నా, మనమతాన్ని ఇంతమంది ఇనుకు ఇంకా అంటిపెట్టుకొన్నారంటే కారణమేమి? మనలో అన్ని కాలాలలోనూ ఎవరో ఒక మహనీయుడుంటున్నాడు. ఆయనను చూచినపుడు చూపరకు తమకు తెలియకుండానే ఏదో గౌరవం కల్గుతున్నది. సద్భావం కల్గుతున్నది. చూచి చూడటంతోటే ఆతనిలో ఏదోఒకభక్తి కల్గుతున్నది. అందుచేత అతనికి మతంలో శిథిలమౌతున్న నమ్మకం దృఢ మౌతున్నది.మన మతం అభివృద్ధి కావాలంటే 'ఇతరులు ఏం చేస్తున్నారో దానినే మనమూ పాటిస్తాం' అనడం పరికాదు. మనమతం ఏర్పడినవిధానం అది కాదు.

'చెట్లు పుష్పించేసరికి, తుమ్మెదలు తమంత తామేవస్తవి. వానికి ఆహ్వానం అక్కరలేదు. మనలో ఏ ఒక్కరైనాసరే భగవద్భక్తితో ఆత్మ సౌరభ్యాన్ని పెంచగల్గితే, పూర్ణత్వ మొందగల్గితే లోకం అతనిని అనుసరించడానికి సిద్ధంగా ఉంటుంది. దీనికై ప్రచారం అనవసరం. మరి ఈ ఈ ఉపన్యాసాలు మా కేమి? ఇవన్నీ ఎందులకు? అన్నప్రశ్నవస్తే,ఏదోతాత్కాలికశాంతికోసం, తృప్తికోసం మాత్రమే. ఈ ఉపన్యాసాలు చేసే కాలంలోనూ, పరాశక్తి ధ్యానంచేస్తూ,పరమేశ్వరి పాదస్మరణచేస్తూ ఉండిపోవచ్చు. అలా ఉండిపోగల్గితే మనమతానికినాడూ కొరత ఏర్పడదు. మనమతానికి నిజంగానే కొరత ఉన్నదను కున్నా,పెట్టకుంటానే తనిచేయించుకోవచ్చును.

కొందాం. ఆకొరత ఏనాటికీ మరొకమత కారణంగా రాదు. మన అనుష్ఠానలోపమే దానికి కారణం. శరీరంలో శక్తిలోపిస్తున్నప్పుడు వ్యాధి గ్రస్తమౌతున్నది. వ్యాధి కలుగుతున్నదంటే కారణం మన బలహీనతయే.

శివపూజా, పంచాక్షరీ, అష్టాక్షరీ—మనలో ఎందరు ప్రతిదినమూ చేస్తున్నారు? ఎవరో కొందరు చేస్తుండవచ్చు. పుస్తకశాలలో ఎన్నో పుస్తకము లున్నా అమ్మేవాడికి వాటిజ్ఞానం ఉండదుకదా! అదేవిధంగా మనలో అనుభవలోపం ఏనాడో వచ్చినది. రానురాను మరింత క్షీణిస్తున్నది. ఇట్లు మనమతం క్షీణించడం, ఇతరమతాలు అభివృద్ధికావడం మన అనుష్ఠానలోపంచేతనే.

అందుచేత ఆత్మసంస్కారానికి అమ్మవారి పాదములేగతి.ఆ పరాశక్తి పూజయే నాకుముఖ్యం. లోక క్షేమంకొసరు ఆమె చరణారవిందములనే ఆరాధిస్తూ వస్తున్నాను. ఈ ఆరాధన అందరూ చేయవలసినది.ఆఈశ్వరి, అర్ధనారీశ్వర స్వరూపిణి గానాఉన్నది. లోకక్షేమార్థము ఒకే బ్రహ్మస్వరూపము పరమశివుడుగనూ, మహావిష్ణువుగనూ, బ్రహ్మగనూ—త్రిమూర్తిస్వరూపములు గాయున్నది. ఇదిలోకానుగ్రహంకోసం.

అమ్మవారు బ్రహ్మవిష్ణు శివాత్మిక.ఆమె సృష్టికర్త్రియై బ్రహ్మరూపిణిగా నున్నది. ఆమెయే గోప్త్రీయూ, గోవిందరూపిణీయూ. రుద్రరూపంలో సంహారిణియై లోకాలను తిరోధానం చేస్తున్నదీ ఆమెయే. ఒక్కతే, ఇట్లు వివిధరూపములతోవిలసిస్తున్నది.దీనిని మనంగుర్తించి ఆమె పాదారవిందములను ధ్యానించి తరించడమే మనమతం. ఒకపుడు మనమతమే లోకమంతా వ్యాపించియుండినది. కాని ఇపుడు మారిపోయినది. మనమతం అభివృద్ధి కావాలంటే 'వసుధైక కుటుంబం' మనది అన్నజ్ఞప్తిఉండాలి.అనుదినం ఆత్మశోధ చేసుకొంటూ ఆత్మ సంస్కారానికి పాటుపడాలి.పూర్ణత్వమే మనలక్ష్యం అన్ననిశ్చయంతో ఆలక్ష్యసిద్ధికై తీవ్రసాధనచేయాలి. మనలో ఏ ఒక్కరైనా పూర్ణులము కాగల్గితే ప్రచారం అక్కరలేదు. ఆ పూర్ణత్వం సిద్ధించాలంటే, పరమేశ్వరి కృపఉండవలె. ఆ కృప కలుగనంతవరకు మన ఇచ్ఛాద్వేషాలు మనలను వదలవు. దోషదృష్టి వదలిపోదు.భీతి పీడదు.అల్పత్వపరిధిడపులలోనే ఉంటుంది. ఇన్ని ఆలయాలు ఇన్ని మంత్రములూ, మనలో ఏ ఒక్కడైనాసరే ఆత్మజ్ఞానియై లోకక్షేమం ఘటించడానికోసమే ఏర్పడినది. వానికోసం లోకం ఎదురుచూస్తూ ఉంటుంది. ఆ ప్రయోజనం పరమేశ్వరి అనుగ్రహంతుంటేకాని సిద్ధించదు. ఆమె చరణము లను నమ్ముకొని, ఆ ధ్యాననిరతిలో తేలిపోవడమే మనమతం.

—విశాఖ.

గవర్నమెంటు
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఏగువ నుదహరించబడిన పనికి ధవళేశ్వరం సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుచే పిలువబడిన టెండరు 28-12-63 తేదీ సాయంకాలం 4 గంటలవరకు వారిఆఫీసు వద్ద తీసుకొనబడును.

1. పనిపేరు: కుంకాల గ్రామమువద్ద పెద్ద కాల్వపై ఆనకట్టు మరియు హెడ్ స్లూయిస్, 3 మైళ్ళ పొడుగున కాలువ త్రవ్వకము మరియు దానిమీద యాక్విడక్టు నిర్మాణము.
2. ధరావత్తు సొమ్ము: రు. 6,325—
3. టెండరుఫారం ఖరీదు అమ్మకపు పన్నుతో సహా రు. 18—36.
4. కాంట్రాక్టుఫారం: క—2.
5. టెండరు ఫారములు అమ్మబడు తేదీ: 21—12—63 నుండి.

టెండరు దరఖాస్తు ఫారములు సూపరింటెండింగు యింజనీరువారి ఆఫీసులో 27—12—63 తారీఖులోపున చేరవలెను. దరఖాస్తుపై నుదహరించిన ఫారముల ఖరీదు (అమ్మకపుపన్నుతోసహా) గోదావరి హెడ్‌వర్క్సు డివిజను ఆఫీసులో చెల్లించి రశీదు జతపరచవలెను. అట్లు సాధ్యముకాకపోయినచో గవర్నమెంటు ట్రెజరీలో సూపరింటెండింగు ఇంజనీరు వారిపేర PW III other remittances పేర ఉపకట్టి చలానా దరఖాస్తు ఫారముతో జతపరచవలెను. ఈ చెల్లించినసొమ్ము ఎట్టి పరిస్థితులలోకూడ వాపసు ఇవ్వబడదు.

టెండర్లు ధవళేశ్వరం సూపరింటెండింగు ఇంజనీరువారిచే 28—12—63 తేదీ 4 గం. హాజరుగావున్న టెండరుదార్ల సమక్షమునగాని, వారి అనుమతి పొందిన యేజంట్ల సమక్షమునగాని తెరువబడును.

టి. సి. కృష్ణారావు,
సూపరింటెండింగు యింజనీరు,
ధవళేశ్వరం సర్కిలు.



గాంధీపథం

[5 వ పేజీ తరువాయి]

ఒకనాడు, పంజాబ్‌రావ్ అనే కంపౌండరును తీసుకురావడానికి ప్రభాకర్‌జీ సేవాగ్రాం పూరిలోనికి వెళ్లారు. గ్రామాలలో 'పటేల్' అని పిలువబడే దేశ్‌ముఖ్‌ల వంశానికి చెందినవాడు పంజాబ్‌రావ్. ఇతణ్ణి చిన్నప్పుడే సేవాగ్రాం పూరినుంచి తెచ్చి, డాక్టర్ సుశీలా నయ్యర్ ఆస్పత్రిలో తర్ఫీదిచ్చారు. తాలుదొల్త పుండ్లు కడగటం, కట్లుకట్టటం మొదలైన పనులు నేర్పుతూ క్రమంగా సుశిక్షితుడైన కంపౌండరుగా అతణ్ణి ఆమె తయారుచేశారు. ఒకనాడొక రోగి విషయంలో కంపౌండరు అవసరం కలిగింది. ఆనాడు పంజాబ్‌రావ్ రాకపోవటంచేత అతణ్ణి పిలుచుకురావడానికి ప్రభాకర్‌జీ గ్రామం వెళ్లారు.

రింగిలు తోలటమంటే పంజాబ్‌రావ్‌కు సరదా. ప్రభాకర్‌జీ పంజాబ్‌రావ్ ఇంటికి వెళ్లినప్పుడు అతడప్పుడే రింగిడిగి వస్తున్నాడు. ఎడ్లనోళ్లనుంచి నురుగులు కారుతున్నాయి. ఎడ్లవెనుక నెత్తురు ధారలుకట్టి వేలాడుతున్నది. ఈ దృశ్యంచూడగానే ప్రభాకర్‌జీకి కళ్ళు తిర్లు క్రమ్మి మూర్ఛపోయినంత పనైంది. ఎలాగో తేరుకొని, పంజాబ్‌రావ్‌ను వెంటబెట్టుకొని ఆస్పత్రికి వచ్చారు. ఈ ఘోరహింస ఎలాగయినా బాపూజీ దృష్టికి తీసుకురావాలని ప్రభాకర్‌జీ నిశ్చయించుకొన్నారు. అదనువేచి ఉన్నారు. అక్టోబరురెండవతేదీ ఉదయం బాపూజీ 78 వ పుట్టినరోజు పండుగ జరుగుతూ ఉంది. అందరూ ఆయన మెడలో మాలలువేసి నమస్కరిస్తున్నారు. ప్రభాకర్‌జీ తాను జమ చేసిన ముల్లుకర్రల ముల్లన్నీ మాలగా కట్టారు. బాపూజీ మెడలో వేశారు. వేస్తూ "బాపూజీ, మీరు గోసేవావ్రతులు, క్రీస్తు నేవిధంగా నైతే ముళ్లకిరీటం పెట్టి బాధించారో అదే విధంగా పశువులను ముల్లుకర్రలతో పొడిచి మిమ్మల్ని బాధిస్తున్నారు. ఇది మీదృష్టికి తీసుకురావటానికే ఈమేకులహారం మీకు వేస్తున్నాను" అన్నారు.

ప్రక్కనేకూర్చునిఉన్న కుమారిబా "యిదేమిటి"? అని అడిగారు. "చూడు ఏలాటిహారం ప్రభాకర్ నాకోసం చేశాడో!" అన్నారు బాపూజీ. ఆ హారంతీసి, ఎదుట ఉన్న భారతానంద్‌జీకి ఇస్తూ "వికువునికి వస్తుంది, తీసుకో" అంటూ ఇచ్చారు. భారతానంద్‌జీ పోలెండువాడు. ఆయన అసలుపేరు మోరిస్ ఫ్రీడ్‌మన్. ఈయన గొప్ప ఇంజనీరు. దివ్యజ్ఞానసమాజమువాడు. ధనసంపత్తికలిగి, కుటుంబసభ్యులంతా ఒకేసారి పనిచేయటానికి వీల్లైన కుటుంబానంద చరఖాను కనిపెట్టిన వాడియనే. ప్రస్తుతం ఈయన ఖాదీకమిషన్‌కు సాంకేతికసలహాదారుగా ఉన్నారు. మేకు లాయనకు పనికివస్తాయని బాపూజీ ఆ మాల ఆయన చేతి కిచ్చారు.

మహాత్ముని ఎదపై వ్రేలాడిన ఆ మాలలోని ముందున్న ఎడ్లనెత్తురులో నానినవి. పాడిపంట లిచ్చిపెంచే గోమాతయెడలమానవుని కృతఘ్నతా పాతకానికి అవిప్రతిరూపాలు. ఆ మాలవేసినప్పుడు బాపూజీ హృదయంలో ఎంతటివ్యథ గానుగ తిరిగినట్లుతిరిగిందో ఎవరెరుగుదురు? ఆ సిమ్మటి వర్షాలలో జరిగిన గోసేవా సభలోనూ, సేవాగ్రాంలో జరిగిన సమావేశంలోనూ ఆ వ్యథ ఆయననోట వెలువడింది. ఈ మహాపచారాన్ని అరికట్టవలసిందిగా బాపూజీ విజ్ఞప్తి చేశారు.

"పని పాటులుచేసేటప్పుడు ముల్లుగ్రర్రలతో పొడిచిన్నీ, ఎడ్లపందేలువేసిన్నీ గోజాతిని తాళ బాధపెడుతున్నారు. ఇది కూడనిపని. ఆదిలించి, హుషారుచేసి పనిచేయించుకోవాలి. బాగాపోషిస్తే, అలా పోషించనప్పుడే బాధించడమనేస్థితి ఏర్పడుతుంది. పోషించినవారికి పనిచేయించుకునే అధికార మెక్కడిది? ఈ చిత్రహింసనుంచి గోజాతిని తప్పించటం మీవిధి."

—శ్రీ ఊటుకూరి కొండయ్య

పద్యశిల్పశాస్త్రం....

(5 వ పేజీ తరువాయి)

మను సంప్రదాయం అయి పూర్వంనుంచీ ఉంది. ఆధునికకవి పాండురంగడినుంచి తీసుకుంటే, పాండురంగడు పోతనదగ్గరనుంచి తీసుకున్నాడు—పోతనలో హిరణ్యకశిపుడు తన సహోదరుడు హిరణ్యాక్షుడ్ని గూర్చి రాక్షసబృందముందు ఉగ్గడిస్తూ ఇట్లా అంటాడు: "నాకుం దమ్ముడు మీకు పెద్దరి రణన్యాయ్యకవక్కుండు...' దీనికి మూలం మరొక చోట ఉంది, ఎఱ్ఱన హరివంశంలో కృతిభర్తయైన వేమారెడ్డిచేత అతని తమ్ముడ్నిగూర్చి చెప్పించిన పద్యం—"నా తమ్ముండు ఘనుండు మల్లరతిసీనాథుండు..." ఇత్యాది.

మత్తేభ శార్దూల విక్రీడితాల్లో సామాన్యంగా ఒక పద్ధతి గోచరిస్తూ ఉంటుంది. వృత్తారంభంలో మూడు నాలుగు గణాలవరకు అలతిపలుకులతో సాగించి, ప్రథమపాదాంతంనుంచిగానీ లేక రెండవపాదంనుంచిగానీ రెండుసమాసాలు ప్రయోగించి మరొక రెండు సమాసాలు మూడవపాదంలో వేసి నాల్గవ పాదంలో ఒకే దీర్ఘసమాసం వేయడం ఒక శిల్పవిధానం.

తిక్కన—"సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుప్పై యుండి మాతంగస్ఫూర్జిత యూథదర్శనసముద్యత్క్రోధమై వచ్చు నోజం గాంతారవిహారవిస్ఫురితమై నస్మత్కృతిస్పై వడి వచ్చెం గుంభీసులపథమ్ముండు సమరస్థేమాభిరామాకృతిన్." పినవీరభద్రుడు—"సింగంపుం బొదివచ్చువెండమున వచ్చెంబో యుకాలారియుత్తుంగ శ్యామలదేహసంజనిత కాంతు, శ్రీర లక్ష్మీ న వా పింగచ్ఛాయలతోడ బెల్లోదవిక్రోమాయున్ వేల్లి దుర్ధర్షభుజాసంగత్వంగ దభంగభంగురధనుర్జ్యా వల్లరీ ఝల్లరుల్."—ఆదిమధ్యాంత మర్యాదలు పైన నేను చెప్పినట్లేగాక, కించిద్భేదాలతోగూడ ఒప్పిఉంటాయి. ఒక్కొక్కప్పుడు ప్రథమపాదంలోనే దీర్ఘసమాసంవేసి మధ్య అలతిసమాసాలతో నడిపి క్రియను ఆ భాగంలోనే నిక్షేపించి తిరిగి పద్యాంతంలో దీర్ఘసమాసంవేసి ముగించడమూ కద్దు.

జక్కన—"నవ శబ్దార్థ రసానుబంధ పదవిన్యాస క్రియా భావ గౌరవ పాక ధ్వని రీతి శయ్యల గవీంద్రశ్రేణి కావ్యాలి చెప్ప పృథామత్సర మూని దుష్కవులుచెప్పంజాతురక్షే కదాశీవుడుం దాండవమాడ నాడవే పిశాచీభూతభేతాళముల్." కొన్ని స్వల్పవ్యత్యాసాలున్నా నేను చూపినపద్యాల్లో పైన చెప్పిన లక్షణాలు సామాన్యంగా ఉన్నాయి. ఇంకా ముఖ్యమైన లక్షణం మరొకటి ఉంది.—ప్రసిద్ధ కవులందరి శార్దూల మత్తేభవృత్తాల్లో ప్రథమపద్యాంత్యగణం ఒక శబ్దమధ్యంలో మునిగిపోతుంది. ఆ శబ్దంమాత్రం ప్రథమపాదం దాటి రెండవపాదానికి వచ్చి ప్రాసస్థానంకూడా దాటి తర్వాత ముగుస్తుంది. అట్లాగే పద్యాంతంలో సామాన్యంగా పెద్దదో చిన్నదో ఒక సమాసము ఉండి తీరుతుంది. ఈ శిల్పమర్మాన్ని గ్రహించి తద్రీతిగా పద్యనిర్మాణం చేస్తే ఉదాహృతపద్యాల్లో ఉన్న గంభీరగమనశక్తి మన పద్యాల్లోనూ ఉంటుంది.

క్రియాపదంతో ప్రారంభించడం ఒక పద్ధతి:—నైషధం—"చెమరించున్ దుహినద్యుతిచ్ఛాయమ్మున్..." కాశీఖండం—"కొనియెం గంధుకముల్ సముద్భటనటద్వీటీభట ప్రౌఢి." క్రీడాభిరామం—"వాలెం దిక్కుల భానుభావ్య తికర...."

మరొక పద్ధతి, రెండేసి సమాసాలు మొదటి రెండు లేక మూడుపాదాల్లో వేయడం నాల్గవపాదంలో ఒక దీర్ఘసమాసం వేయడం క్రియాపదం చివరిపాదంలో ఉంచడం.—

శ్రీనాథ—"స్మరదివ్యాయుధకోవిదుల్ మదనశిక్షాతంత్రపారంగతుల్......"

గోపరాజు—"అంకేశాలి పదాంకితంబులు రథురాలంకారకాలంకటల్, పంకేజాకర సంకు లాంతరములు...."

నాచన — "ధనదాంత ఃపురదారహారదములు యాదఃపారి బాలాభున స్తన కాశ్మీరము....."

లేక పోతే తృతీయా విభక్త్యంతంగా సమాసాలు పేర్చి చెప్పడం—

తిక్కన—"దివిజస్త్రీ కుచకుంభకుంకుమ ముతో దివ్యాంగనా వాటికా పవకర్పూరరజంబుతో.......'"

నాచన—"గననతుంబురు గొనయింబు వెన్నెడుముతో కర్ణావతంసంబుతో... తర్జన గర్జారవ ఐర్జరాంగరుధిరాసారంబు తోరంబుగాన్."

అసలు పద్యాన్నంతా దీర్ఘసమాసజన్యంచేసి తద్గతసమాసగమనంలో ఒక ఒయ్యారం ఒక శబ్దవైచిత్రి చూపించడం మరొక పద్ధతి:—

నాచన—"అరి జూమున్ వరు జూమ మూచు కములం దిందంది మందారమాలామకరంద బిందుసరిలస్యందంబు లందంబులై....."

"....మునిసంఘాత శిరోభినీత శరణాంభో జాత సంభూతనూతనరాగద్యుతిభాసురంబు..."

శ్రీనాథ — "ద్యావాపృథ్వ్యవకాశపేశలయశో ధారానభస్సింధువై."

పాండురంగడు—"మన్మథభుజాసతపుష్పధనుర్మధూళి ధారామధురోక్తిగుంభనభరస్ఫురణా పరిణాహచాతురిన్."

నాచన సోమనాథుడు పద్యశిల్పకవి, మహాసుభావుడు. ఆయన, శ్రీనాథుడు, జక్కనే వీరిలో శార్దూల మత్తేభ వృత్తాల వాడుక ఎక్కువ. ఇది సంస్కృతసాహిత్యవిశేష పరిచితిప్రభావమేమో, లేక వేగంగా పరుగెత్తే అవకాశంఉన్న కావ్యేతర మార్గరచనా సందర్భ సహజధోరణియేమో. కావ్యం వచ్చేసరికి శార్దూలమత్తేభాలు పోయి ఉత్పల చంపకాలు వస్తాయి. కాశీఖండ, భీమఖండాదుల్లో శార్దూల మత్తేభాలు విరివిగా వాడిన శ్రీనాథుడు శృంగారనైషధంలో చంపక ఉత్పలాలే ఎక్కువగా వాడాడు. కాశీఖండంలో 117శార్దూలమత్తేభాలు,112ఉత్పలచంపకాలు వాడాడు. కానీ నైషధంలో150శార్దూల మత్తేభాలు వాడితే 241 ఉత్పల చంపకాలు వాడాడు. కాశీఖండంలో మొత్తం గద్యపద్యాలు1834. కాని నైషధంలో1306. మను,వసుల్లో ఎక్కువగా ఉత్పలచంపకాలేవాడబడ్డాయి.శార్దూలమత్తేభాలశిల్పమూ, ఉత్పల చంపకాల శిల్పమూ ఇంచుమించు సమానమే అయినా లేశము శారీరిక భేదం ఉండడంచేత తెలుగుపలుకుబడికి శార్దూల మత్తేభాలకంటె ఉత్పలచంపకాలే యోగ్యంగా ఉంటాయి. అందుచేతనే శార్దూలమత్తేభాలు సాధారణంగా సంస్కృతజన్యంగాఉంటూ ఉత్పల చంపకాలు తెనుగుసుడికారపుకమ్మతావులు గుబాళిస్తుంటాయి. శ్రీనాథుడిఅనంతరం కావ్యాల్లో శార్దూల మత్తేభాలు క్వాచిత్కంగానూ, ఉత్పల చంపకాలు బహుళంగానూ వాడబడ్డాయి.సంస్కృత సమాసకల్పనమే శిల్పం కాదు. సందర్భస్వభావానుకూలంగా ప్రదర్శించే ఉత్కృష్టనిర్మాణ చాతురీవిశేషమే శిల్పం అవుతుంది. అందుచేత ఈ క్రింద ఉదహరించిన రమణీయవాక్య సంయోజన శిల్పం కాకపోదు—

శ్రీనాథ—"వియ్యంబందు తదీయ కీర్తులు దిశావేదండతుండాలితోన్."

"రణకండూభరదుస్సహాంబయిన యా రాజన్య దేవేంద్రు ద క్షిణబాహాగ్రమునం జనించిన మహా కీర్తిప్రవాహంబు కా రణసంక్రాంత మహోనుషంగమునవో ప్రస్ఫీతదిఙ్మత్తవా రణ గండస్థల కుంభకూలములతో రాయుం దివారాత్రముల్."

ఘను—"ఏలర యాచలం బుడిగి యేలర బాలరసాల మాలతీ జాలములో శశాంకకర జాలముతో..."

అందుచేత సందర్భోచిత శయ్యా సౌభాగ్యసంపాదన, శబ్దప్రయోగ ప్రాగల్భ్యము కలసి శిల్పం అనిపించుకోగలదు. అయితే అట్లాంటి శిల్పరీతులను సూత్రీకరించడం ఎట్లా సాధ్యమవుతుంది? ప్రధానంగా లక్షణమయ్యే లక్షణాలను సూత్రీకరించి ఏ శాఖాటిని కవుల ప్రతిభాధీనంగా వదిలివేయవచ్చు. అలంకారప్రకరణంలోఉన్న అలంకారాలు కాకుండా మరొక కొత్తఅలంకారం ఎవడయినా వేస్తే దాన్ని కాదంటామా? శాస్త్రం సాధ్యమయినంతవరకు సూత్రీకరిస్తుంది. అంతవరకయినా దారి సుగమమై లోకోపకారం జరుగుతుంది."ఏలర" "వియ్యంబందు"ఇత్యాదుల్లో ఏ నిర్మిత నిర్మాణ క్రమం లేకపోయినా, అవి యిప్పటికే ఉన్న అలంకారశాస్త్రంలో చెప్పిన పాకశయ్యాలంకారాదుల క్రింద వస్తాయి. ఈ చోట పద్యశిల్పశాస్త్రం, అలంకారశాస్త్రము మధ్యఉన్న హద్దు రద్దయిపోతుంది. అలంకారశాస్త్రంలో శబ్దార్థవివరణ ఎంతజరిగినా శబ్దవిషయకమే అయ్యే ఛందో విషయం గురించి నిశితవివేచన జరుగలేదు. ఛందస్సు ప్రత్యేకశాస్త్రంగా ఉన్నప్పటికీ అందులోనూ వృత్తస్వరూపనిరూపణ స్థూలంగా జరిగిందేగాని దాని నిర్మాణక్రియలో సాధించదగిన అనంతవిధరీతులు చర్చింపబడలేదు. ఈ దృష్టిలో ఇది ఛందస్సుకు అనుబంధశాస్త్రం అవుతుంది (వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, యమకాది శబ్దాలంకారాలు వాక్యనిర్మాణశిల్పం అవుతున్నాయి). కనుక మన పద్యశిల్పశాస్త్రం ఆవిర్భవిస్తే అది ఇటు అలంకారశాస్త్రానికి, ఆటు ఛందశ్శాస్త్రానికి సేతువుగా ఉంటూ ఒక విశిష్ట ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది.

కొందరు కవులు కేవలం సంస్కృత సమాససాహాయ్యంచేతనే పద్యంలో శిల్పం చూపించారు. అంటేవారి శిల్పం సంస్కృత సమాసాధీనం అన్నమాట. వారు నన్నయ్య, నాచన, పోతన, అయ్యలరాజు రామభద్రుడు, శేషం వేంకటకవి యిత్యాదులు. కాని పద్యశిల్పం అంతే కాదు. తెనుగు శబ్దప్రయోగంచేతకూడా శిల్పచాతురి చూపించవచ్చును. ఆంధ్ర వాఙ్మయంలో స్వభాషాభిమానంతో, దేశికవితాభినివేశం ప్రబలిన తర్వాత తన్నాయకుడైన తిక్కన సోమయాజిమూలంగా తెలుగులో పద్యశిల్పం చూపడం ప్రారంభమయింది. పద్యవిద్యలో నూతన శిల్పభావాన్ని తాను సూచి లోకానికి చూపించిన మహానుభావుడు ఆయనే. "అకులో దాత్తమనీష నేను భయ కావ్యప్రౌఢి బాటించు శిల్పమునం బారగుడన్.." అన్నాడు. తర్వాత కేతన మారనలు, లేశమాత్రంగా నాచన, గోపరాజులు, ఆ తర్వాత చాలా కాలానికి చేమకూర వేంకటకవి వచ్చారు. చేమకూరకవి ఈ విషయములో అతివిశిష్టుడు. తెలుగుపదాలతో కూర్పుచేత, విరుపుచేత శ్లేషను తీసుకుని వచ్చిన ఉపాయశాలి, చాతురీధురీణుడు. శబ్దాలంకారాలు కూడా తెలుగులో సాధించడం ఇతవి ప్రత్యేకత. ఇది జాగ్రత్తగా గమనించండి. ఆ తర్వాత సంస్కృతాంధ్రాదులను జోడించి అఖండప్రజ్ఞావిలసనంతో దేదీప్యమానంగా పద్యశిల్పాన్ని వెలయించిన మహాత్ముడు శ్రీనాథుడు. శ్రీనాథుడు ఆంధ్రకవితాఘంటాపథ స్వైర విహారి గండభేరుండమూర్తి. ఉదా—"చికిలించుకొని యుండు జిలుగు ఱెప్పలలోన కుసుమసాయక నైరి నౌనరికన్ను."

2) "కబరికాభారంబుకై పెక్కువిరులతో, నవటు భాగంబుపై నత్తమిల్లి."

3) "వలమానతాటంక వజ్రాంకురచ్ఛాయ లేత వెన్నెలపుక్కిలించి ఉమియ."

4) "కంఠాగ్ర కరిరాజ కుంభిపీఠములుండు వడకు గుబ్బలికూతు కొడుకుగుఱు."

5) "చిఱుసానబట్టించి చికిలి సేయించిన గండఁగొడ్డలి నిశాగహనలతకు."

6) "సేన కొప్పునజుట్టు శిఖిపించరింఛోళి మక్కళించిన జిలుగుమడుగుపాగ."

శ్రీనాథమార్గ సమోన్మోహితులై మను, వసు, పాండురంగాదులు ఉభయ భాషాసమ్మేళనతో శిల్ప సృష్టిచేయటం అవలంబించి కొనసాగించారు. ఉదాహరణకు వసు చూడండి.—

1. "ఇమ్ములై మరుహజారమ్ములై పొదలుండ.....తెమ్మలై నెత్తావికమ్మలై పుప్పొళ్ళు..."
2. "ఏ పిరు పొదరిండ్ల నా పటలాళోక..."
3. "ఒకచాయనసపాయపికగేయసముదాయ."
4. "నాదంబొక్కటి పిక్కటిల్లె దిశలన్ నవ్యామృతావ్యాహితాస్వాదంబై..." (అ. 2.ప. 15)
5. కందంలో శిల్పం—"వీనులవిందై అమృతపుసోనల పొందై అమందనుపుచలదళినిగానము క్రందై......"
6. "నాళీకాకర తీరసార కదళీనారంగపూగావళీ...."(అ. 2. ప. 29)
7. "కమ్మనివింటిజోదు నెరకైదువులై పటురారి తమ్ముకేళి తమ్ములవెట్టులోలు సతతమ్ము లతాంగులు...." (అ. 5.ప. 101)

పద్యశిల్పానికి వసుచరిత్ర అంతా ఉదాహరణమే. పద్యశిల్పం రెండు విధాలు. ఒకటి అర్థచమత్కృతిచేత వచ్చేది, రెండు శబ్ద చమత్కృతిచేత వచ్చేది. పైనక యిచ్చిన 'వసు'ఉదాహరణలు శబ్దశిల్పం విశదీకరిస్తాయి. పాండురంగడిలో అర్థశిల్పం విరివిగా దొరుకుతుంది.—

ఉదా—1) "కలువ క్రమిడపచ్చుకల గొంచునపుడైన కొరిక పరకాంత గోరదనుచు"

2) "తాడవులు పెక్కులు తొడవి యుండదె గానిసత్యంబు తనకు నిజాల తొడవు."

3) "మొలక చీకటి జంజలరాల్పగార దెవెజులు మించిన విరి కురులయుందు."

4) కలుగ కుండిన నేను కదిపిపుట్టించి పనిచేసి మరువ మెంతటికి నోప...ఉ!!

లౌక్యపర్యామర్యాద ప్రతిపాదించే సహజసంభాషణాధోరణితోనూ లోకోక్తులతోనూ పద్యరచన చేయడం ఒకవిధమైన శిల్పం. తిక్కన దీనికి మూలపురుషుడు. ఉదా: "కౌరవపేన గాదు త్రిజగంబులు నొక్కట నెత్తివచ్చినందేరు బృహన్నల వశగతిం జరియించిన గెల్వవచ్చు..." (2) ఎత్తున గొందు కౌరవుల వెల్లనువమ్మొనరింని లేని గోవులం దెత్తు ముహూర్తమాత్రమున జేరికి సారథి లేమిజేసినావిత్తమునన్నివారదకొసందెదు.." (3) వచ్చినవాడు ఫల్గును డవశ్యము గెల్పు మసంగరాదు" (4) "వరమున బుట్టితిన్ భరత వంశము మెట్టితి..."

ఆ తర్వాత ఈ మార్గంలో తిరుపతి వేంకట కవులు ప్రముఖులు—

గతసహస్రసంవత్సరాలకాలంలో మహాకవిప్రతిభాసన్నికర్షచేత తెలుగుపద్యం యిట్లా బహుముఖశిల్ప సౌందర్యాన్ని సంపాదించుకుంది. తమిళకన్నడసాహితీ లక్షణాలు తెలిసినమిత్రులు ఇంత శిల్పసంపద ఆ సాహిత్యాల్లో లేదంటారు. ఎందరో కవులు ఇంత పద్యశిల్పసంపద కున్న కిప్పి పోతే దాన్నిఅనుభవించడానికి చేతగాక ధ్వంసం చేస్తామనే మాటలు, చేతలు ఈ తెలుగు గడ్డ మీదనే పుట్టడం దురదృష్టం. ఇది నాగరక లోకమా అని విచారం కలుగుతుంది.

ఈట్టి పద్యశిల్పమర్మాలను ప్రపంచంతులైన కవులు, రసజ్ఞులు గుర్తిస్తున్నా, వ్యాఖ్యానాల్లో దాని ప్రస్తావన రాకపోవడం ఒక లోపం అని ఘంటాపథంగా చెప్పాను. పద్యసౌందర్యహేతువులుగా ఏ యితరచమత్కృతి విశేషాలున్నా, యిక్కడ నేను చెప్పిన శిల్పం కీలక హేతువు అనేది ముఖ్యంగా గమనించవలసినవిషయము. ఇక యీ విషయం వ్యాఖ్యానాల్లో ప్రస్తావించాలి. పద్యశిల్ప లక్షణాలు వస్తువిని క్రోడీకరించి, వ్యాకరణచ్ఛందోలంకార శాస్త్రాలు సృష్టింప బడినట్లే ఒక పద్యశిల్ప శాస్త్రం సృష్టింపాలి. దానికి మన పద్యసాహిత్యంలో పరిపక్వదశవచ్చింది. కర్తఅవతరింపవలసేమిగిలిఉంది. వ్యాకరణాన్ని నన్నయభట్టుసృష్టించింది వాగనుశాసను డయ్యాడు. అలంకారశాస్త్రం సృష్టింపబడవలసిన అవసరం రాలేదు. సంస్కృత వాఙ్మయంలో ఉన్నదాన్నే వాడుకుంటున్నాము. అట్లాగే కించిద్భేదాలతో ఛందశ్శాస్త్రం కూడా. కానీ తెలుగువారు స్వహస్తాలతో సంపాదించిన సంపద ఈ పద్య శిల్పం. కనుక దీనికి ఒకశాస్త్రం సృష్టించుకోవలసిన అవసరం వారిమీద ఉంది.

అయితే ఈ విస్తారపద్యరాశిలో నుంచి లక్షణాలు తీసి క్రోడీకరించి సూత్రరచన చేయడం సాధ్యమా! పిచ్చివాడిప్రలాపం అనిపించవచ్చు. కానీ తొలుత తెల్లు భాష ఎట్లా ఉండేది! "దారి తెన్నూ లేకగా నటచీకటి వదివి గాథలు తెచ్చెడు" అవ్యవస్థితదశలో ఉన్న తెలుగు భాషను రూపు రేఖలు తీర్చిదిద్ది, నన్నయభట్టు లక్షణంచెప్పలేదా? అట్లాగే చేసి ఈ మహత్తరశిల్పసంపదను రక్షించుకోవాలి. దుస్సాధ్యమైనపనీ! ఏదైనా చేసేదిగాదు. ఈమహా "సముద్రము దరియంగ నీదను విధాన్ప్రనకైనను నేరపోలునే!" కేవల పండితులకు సాధ్యం కాదు. కవిసత్యవాచ్యులా అంతే. ప్రతిభావ్యుత్పత్తి లున్న కవులా

(మిగతా 9 వ పేజీలో)

నారసింహాశవ్యాం

బ్రహ్మమయినది — చేయమ, విక్కాశ వ్యాధులు హరించి సిర్యవృద్ధిని, బలము ఆరోగ్య వృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50

రోజాపుష్ప లేహ్యము

ఉబ్బసం, గర్భవాతం, మలబద్ధకం హరించి వ్యాధితా విరేచనము, వీర్యశక్తిని కలిగించును. 25 తు. రు. 1—25, పోస్టేజ ప్రత్యేకం. ఏజంటులు ఉండెను. పి. సి. వి. అండ్ కో., ఆయుర్వేద నిలయం, సెరిదేవి, నెల్లూరు జిల్లా.

బారన్ని చర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేట్లాగుసలహాఉచితం.
జి.వి.రెడ్డి & కో
గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా.
250

ప్రకాశమానమైన బహుమన్నికైన లాంతరుగీ మీకు బెంగాల్ లాంపుమీద ఆధారపడవచ్చును.



ఆంధ్రప్రదేశ్ కు సోల్ ఏజంటు
టి. ఏ పరశురాం అండ్ కంపెనీ,
అబిడ్స్ రోడ్డు, హైదరాబాద్.







అరిస్టాటిల్ - కావ్యమీమాంస

శ్రీ వేమూరి శ్రీరాములు

రంగస్థల దృశ్యములవల్లను, పాత్రల వేషధారణవల్లను, విషాదాంత నాటక ఫలితములను పొందవచ్చును. కాని సుప్రసిద్ధుడైన కవి, సహజముగ, తనయితివృత్తమును తగిన సంఘటనలతో నేర్పరచుకొనును. ఇట్లు చేయుటవల్లనే, కవియొక్క ప్రతిభావిశేషములు బయల్పడును. ఇతివృత్తము రంగస్థలప్రదర్శనము కాకుండగనే, వినినంతమాత్రముననే కరుణ, భయభావములు కలుగవలెను. 'ఒడిపస్' ను వినినంతనే అట్టి భావములు కలుగును. దృశ్యములవలన యీ భావములు కలుగజేయుటయన కళేతరములైన నాటకావయవములపై నాధారపడుట యగును. ఇట్లగుట అనర్హ్యమని వేరుగ చెప్పనవసరములేదు. భయభావమును కలిగించుట కలిగియుంకర దృశ్యముల ప్రదర్శించు కవికి, విషాదాంతనాటక రహస్యము తెలియదనవలసి యుండును. నాటక మనగా, కళకు సంబంధించిన భావావేశమును, తద్వారా ఆనందమును కలుగజేయవలెనేగాని అదితరమైనవానితో కాదు.

విషాదాంత నాటకమువలన కలుగు ఆనందము భయకరుణలవల్లనే కలుగును. దీనికై కవి, తన అనుకరణలో నేర్పరితనమును చూపవలెను. కథలోని సంఘటనలతోపాటు, వానికారణములుగూడ నిరూపింపవలెను. ఎట్టి కార్యములు మనకు భయకరుణలను కలిగించునో చూతము. ఒక కార్యముజరుగుటకుయిద్దరువ్యక్తులుండవలెను. వారు స్నేహితులో, పగవారలో, లేక ఎట్టి సంబంధములేనివారో అయియుందురు. ఒకడు తన విరోధిపై జరుపు కార్యములోగాని, తత్ప్రయత్నములోగాని, మనకు జాలికలిగించు విషయము లేదు. బాధనుభవించునప్పుడు తప్ప—ఆ యిద్దరును యెట్టి సంబంధము లేనివారైనను ఇట్లే. కాని ఒక విషాద సంఘటనము కవి కూర్చు నపుడు వర్ణింపదగిన విషయము — హత్యచేయుటకు ప్రయత్నము హత్యాకాండ మొదలగునవి అన్నదమ్ములలోగాని, తండ్రికుమారులలోగాని, తల్లికుమారులలోగాని జరుగునవై యుండవలెను. ఇట్టి విషయములనే కవి యెరుకొనవలెను.

ప్రాతకథలను మార్పరాదు. క్లిటమ్నెస్ట్రాను ఒరెస్టెస్ హత్యచేయుట, ఎరిఫైలీను అల్క్‌మియన్ హత్యచేయుట మొదలగు విషయములను మార్పరాదు. (కూతురగు యిఫిజీనియాను బలియిచ్చినది విని, క్లిటమ్నెస్ట్రా తననిటుకానితో కలిసి, ట్రాయ్ యుద్ధానంతరముయింటికి తిరిగి వచ్చు భర్తయగు ఎగమెమ్నానును వధించును. ఈ విషయము తెలిసి, ఒరెస్టెస్ తన చెల్లెలగు ఎలెక్ట్రాతో ఆలోచించి తల్లిని చంపును. అంఫ్యారస్ కంఠాభరణమునకు ఆశపడి, భర్తయగు అంఫియరస్‌ను ఎరిఫైల్ ప్రోత్సహించి యుద్ధమునకు పంపును. అతడు ఆచట చంపబడుని కుమారుడు అల్క్‌మియను నాజ్ఞాపించి, యుద్ధములో మరణించును. తల్లిని వధించిన కారణమున అల్క్‌మియను క్రోధ దేవతలు వెంటాడింతురు......) ఇవి ప్రాతకథలైనను, వీనిలో గూఢకవి, తన ప్రతిభనుచూపుట కవకాశమున్నది. ఈ కథలను సరియైన మార్గములో నడిపి, కవి తన నేర్పరితనమును చూపవలెను. సరియైన మార్గమనగా యిది: భయంకర పర్యను జరుపువాడు కృతనిశ్చయుడై, అవనిని చేయవచ్చును. పూర్వకవులలో నిట్లే జరుగును. యురిపిడీస్ చక్రవర్తినే మీడియాచేత ఆమెపిల్లలను హత్యచేయించును. (అర్గో అను పేరుగల ఓడలో యితర గ్రీకు యోధులతో కలిసి ప్రయాణము చేసి, పసిడి ఉన్నిని తెచ్చినవీరుడు జేసన్. ఈ పనిలో తనకుసాయపడి, తనను కాపించిన మీడియాను తనతో కారిన్తునకు దీసుకొనిపోయి వివాహమాడును. పిల్లలను కనును. కొంతకాలమునకు ఆమెపై విసుగుజెంది అతడు కారిన్తు రాజకుమార్తెను వివాహమాడును. ఆగ్రహావేశమున ఆమెరాజును, రాజకుమార్తెను చంపును. జేసన్‌ను అప్రతిష్ఠపాలు జేయనెంచి తన పిల్లలనే వధించి ఆమెపారిపోవును.) లేక, సోఫోకిల్సుయొక్క ఒడిపస్‌లోవలె, బంధుత్వము తెలియక తండ్రిని హత్యచేసి తరువాత తెలిసికొనును, ఇందు హత్యాకాండ నాటకములో భాగమైకాక, బయటి విషయాంతరముగా జరిగినట్లు చూపవచ్చును. లేక ఆస్టిడామస్‌లో ఆల్క్‌మియన్ చర్యవలెను, గాయపడిన యులిసిస్ నాటకములోని టెలిగోనస్ చర్యవలెను, నాటకములో భాగములై యుండవలెను. (ఒడిసియస్‌కును మంత్రకత్తెయగుసర్సీకి జన్మించిన పుత్రుడు టెలిగోనస్. అపరిజ్ఞతచే. తన తండ్రిని వధించును). లేక బంధుత్వము తెలియక హత్యాప్రయత్నము చేయుచుండగా, దాని నెరిగి వెనుకకు తగ్గవచ్చును. ఈ పద్ధతులు గాక యితరములు లేవు. తెలిసియు తెలియకయు, హత్యాకాండను చేయవచ్చును. మరియు ప్రయత్నించి మానుకొనవచ్చును. ప్రయత్నించి ఒక కార్యమును జరుపబూని, అకారణముగ మనస్సును మార్చుకొనుట నీచస్థితిని దెల్పును. ఇట్లు జరుగుట జుగుప్సాకరము. తత్ఫలమును సాధించలేకపోవుటచే, విషాదాంతనాటకము రసహీనమగును. కావుననే కవులీ పరిస్థితిని సాధారణముగా కలిగింపరు. కాని ఆన్టిగొనే అను నాటకములో హేమన్ అతని తండ్రియగు క్రియాన్‌ను తాము జరుపబూనిన దారుణ చర్యను మానుకొందురు. (ఆంటిగొనే రాజగు క్రియాను ఆజ్ఞను ధిక్కరించి, మృతుడైన అన్నయొక్క అంత్యక్రియలను జరుపును. రాజామెను బంధించును. రాజకుమారుడుహీమన్ ఆమెను ప్రేమించి, తన తండ్రిని తూలనాడును. రాజామెను విడిచిపెట్టబూనునంతలో, ఆమె ఆత్మహత్య గావించుకొనును. రాకుమారుడును అతని తల్లియు ఆత్మహత్య గావించుకొందురు—ఇది సోఫోకిల్సు వ్రాసిన విషాదాంత నాటకము.) చేయవలచిన కార్యమును సాధించుట: తెలియక ఒక కార్యమును చేసి, తర్వాత తత్సంబంధమును తెలిసికొనుట—మొదలగు పద్ధతులు గలవు. ఇవి నిజముగ ఘనమైన పద్ధతులు. ఇవి జుగుప్సాకరములు గావు. ఏలయన, ఆ కార్యకారికి జ్ఞానోదయమును, మనకు విస్మయమును కలుగును. కావున యీపద్ధతి అత్యుత్తమమైనదనవచ్చును. క్రెస్ఫాంటెస్ అనునాటకములో మెరోపి తన కుమారుని చంపబోవునప్పుడు ఆమెకు సత్యమెరుకపడును. (మెరోపియొక్క భర్తయగు క్రెస్ఫాంటెస్, యిద్దరు పుత్రులును హత్యచేయబడుదురు. మూడవ కుమారుని ఆమె రక్షించుకొనును. హంతకుడామెను బలాత్కరించి వివాహమాడును. కుమారుడు పెద్దవాడైనతర్వాత అతనిని చంపును). ఇఫిజీనియా నాటకమునందు అక్కయు తమ్ముడును అట్టి పరిస్థితియందుందురు. హెల్లీ అనునాటకములో తల్లిని కుమారుడు శత్రువుల కప్పగించు సమయమున, విషయము తెలిసి ఆమెను రక్షించును. (సవతితల్లి పెట్టిన బాధల పడలేక, హెల్లీ తన అన్నతోబాటు పొట్టేలు వాహనముగ ఆకాశమార్గమున బోవుచు సముద్రమునబడి మరణించును.) ఇందువల్లనే మన విషాదాంతనాటకములు కొద్ది కుటుంబములను గురించియే వ్రాయబడినవి. ఆయా కుటుంబముల చరిత్రలను కవులు నాటకరూపమున పొందుపరచిరే గాని, ఇది అకస్మాత్తైన్యముకాదు. వారి విషాదసంఘటనలున్న కుటుంబముల చరిత్రలనే తీసికొనిరి.

నాటకములోని పాత్రలను గురించి, నాలుగు విషయములను ముఖ్యముగ గమనించవలెను. పాత్రలు గుణవంతులై యుండుట మొదటివిషయము. ఒక పాత్ర జరుపుకార్యముగాని, పలుకు వాక్యముగాని, నీతిదాయకముగ నుండవలెను. ఆ ప్రవృత్తి మంచిదైనయెడల, పాత్రతో వది సద్గుణమును సూచించును. ఈ గుణములన్ని పాత్రలయందుండవచ్చును. స్త్రీపాత్ర అల్పములైనను, బానిసలు పనికిమాలినవారైనను వారితో గూడ సద్గుణము లుండవచ్చును. రెండవవిషయము—కొన్ని గుణములనొక పాత్రకు ఆరోపించునప్పుడు ఔచిత్యము ఉండవలెను. స్త్రీపాత్రను సాహసవంతముగా లేక జ్ఞానసంపన్నముగ చేయుట ఔచితికి భంగకరమగును. మూడవది—పాత్రలను నైజగుణవంతములుగ చిత్రింపవలెను. నాల్గవది పాత్రలొక నిర్దిష్ట ప్రవృత్తిని కలిగియుండవలెను. వారి ప్రవృత్తి మార్పునొందక ఒకేరీతిని నాటకాంతము వరకును సాగవలెను. అనుకరణ కేర్పాటైన వ్యక్తికి చంచల స్వభావమున్నయెడల అట్టి స్వభావమే కొనసాగుచుండవలెను. ఒరెస్టెస్ నాటకములోని మినిలాస్ నీచస్వభావముగల వ్యక్తి. ఈ స్వభావమా నాటకమున కవసరము లేదు. (మినిలాస్, స్పార్టాకు రాజు. ఇతని భార్య హెలెన్. ఆమెను ట్రాయ్ రాజకుమారుడు తీసుకొని పోవుటచేతనే గ్రీకులు ట్రాయి పట్టణమును ముట్టడించి, ధ్వంసము చేసిరి. చివరకు ఆమెనీతడింటికి చేర్చుకొనును. ఒరెస్టెస్, తన తల్లియగు క్లిటమ్నెస్ట్రాను ఆమె విటకానిని జంపునప్పుడు మినిలాస్ స్పార్టాకు వచ్చును. (ఒరెస్టెస్ తన తల్లిని జంపి, పిచ్చివాడై, చెలియలితో కలిసి మినిలాస్‌వద్దకు చేరి, తన్ను రక్షింపుమని కోరును. మినిలాస్ అందుకు కంగీకరించడు.—ఇది యురిపిడీస్ వ్రాసిన ఒరెస్టిస్ అను విషాదాంతనాటకకథ.) సిల్లా నాటకమును యులిసిస్ దుఃఖము అపాత్రత్వభావమునకు నిదర్శనమైనది, అనౌచిత్యమును సూచించుచున్నది. ఇతనికే మెలానిప్పే వాక్యములను అనౌచిత్యమును సూచించును. ఆలిస్‌లో యిఫిజీనియా అను నాటకమునందు మొదట యిఫిజీనియా దీనురాలుగ గన్పడును, తర్వాత ఆమె ప్రవర్తనము మారిపోవును. అనగా మొదటనున్న యిఫిజీనియాకును తర్వాతనునికగపడు ఇఫిజీనియాకును ఎంతయో వైరుధ్యమున్నది. నాటకములోని సంఘటనలనునటే పాత్రలయొక్క ప్రవర్తనముకూడ అవసరమై జరుగగలదియై యుండవలెను. మరియు ఒక కార్యమునకు దానివెనుక జరిగిన కార్యము కారణమై యుండవలెను. మీడియా నాటకములోవలెను, ఇలియడ్‌లోని గ్రీకుల ప్రయాణములో వలెను, కావ్యములోని గ్రంథివిచ్ఛేదనము, ఇతివృత్తమున స్వాభావిక పర్యవసానముగ నుండవలెనేగాని, కృత్రిమ కల్పనమై యుండరాదు.

గ్రంథివిచ్ఛేదనమునకు కృత్రిమ కల్పనమవసరమైనయెడల, అది యితివృత్తములో భాగముగాగాక విడిగ నుండవలెను. అనగా మానవాతీతమైన, భూత భవిష్యద్విషయమును (ఇవి దైవమునకే యెరుక) చెప్పవలసియెడల వీనిని యితివృత్తములో భాగములుగ కలుపరాదు. ఇతివృత్తములోని విషయములు జరుగగలవియు, జరుగనవసరమున్నవియునై యుండవలెను. అవశ్యభావ్యవిషయములై యుండవలెను. కృత్రిమ కల్పనము—అతిశయ ప్రకటనము అవసరమైనయెడల, అది నాటక కథాంతమున, నేపథ్య వాక్యరూపమున నుండవలెను. సోఫోకిల్సు వ్రాసిన ఒడిపస్ నాటకమునందిట్లే యున్నది. విషాదాంత నాటకము సామాన్యులకంటె ఉత్కృష్టులైన వారి యనుకరణముగాన, ఆనాటకకర్తలు ప్రముఖులైన చిత్రకారుల ననుసరింపవలెను. వీరు తమ చిత్రములలో ఒక మనుష్యుని ప్రత్యేక లక్షణములను చూపించుచు, వాని రూపు రేఖలను వదలకయే, ఎక్కువ అందముగ చిత్రింతురు. కవియు నీరీతినే కోపము మొదలగు లోపములున్నవారిని చిత్రించుటలో నేర్పరియై యుండవలెను. ఆ లోపమును వదలివేయకుండగనే, వారిని నీతిపరులుగావర్ణింపవలెను. ఇట్లే ఆగథాన్, హోమరులు తమ కావ్యములలో ఎకిలీస్ పాత్రను నిర్మించిరి. పైన జెప్పిన సూత్రములన్నింటిని కవి తప్పనిసరిగ పాటించుచుండవలెను. కావ్యదృష్టికి సంబంధించిన రంగస్థల దృశ్యములను గురించియు జాగ్రత్త వడవలెను. జాగరూకత లేనిచో, ఈ విషయములందును పొరపడవచ్చును. ఈ విషయమును గురించి మే మిదివరకే ప్రసంగించియుంటిమి.

జ్ఞానోదయమును గురించి ఇదివరలో స్థూలముగజెప్పియుంటిమి. కళానైపుణ్యంకొరతవడిన కొందరుకవులను, సూచనవల్ల చిహ్నములు మొదలగువానివల్ల జ్ఞానోదయమగునట్లు చేయుదురు. ఈచిహ్నములుకొన్నివంశానుగతములు—కొందరు మనుజులపై నున్న శూలాగ్రచిహ్నములు, మచ్చలును యిట్టివి. థైయస్టిస్ అను నాటకములో కార్సికన్ వీనినుపయోగించి జ్ఞానోదయమగునట్లు చేయును (థైయస్టిస్, అతని కుమారుడును ఒకరినొకరు పోల్చుకొని, ఆట్రియస్‌ను చంపుదురు). కొన్నిచిహ్నములు, పుట్టిన తర్వాత నేర్పరుచుకొన్నవై యుండును. శరీరంపైనగలగుర్తులు ఆభరణములు, టైరో నాటకంలో గుర్తుపట్టుటకుపయోగపడిన పడవచిహ్నమును యిట్టివి. చిహ్నములు మొదలగునవి మంచిపనులకును, చెడ్డపనులకునుపయోగపడవచ్చును. యులిసిస్ పైనున్న మచ్చ, అతని దాదికతనిని జ్ఞాపకము దెచ్చినది. మరియు అదేమచ్చయే సూకరకర్తకులకు జ్ఞానోదయమును కలిగించినది. చిహ్నముల ద్వారా జ్ఞానోత్పత్తిని కలుగజేసి, అనుమానమును స్థిరపరచుకొనునట్లు చేయుట, కావ్యకళలోనీచముగ పరిగణింపవచ్చును. ఈ పద్ధతి ఆలోచనతో కూడినది. ఇంతకంటె మేలైనది 'బాత్—స్టోరీ' లో వలె హఠాత్తుగా స్ఫురణకు దెచ్చు చిహ్నము (2) కవియే తన కథలో సామాన్యమైన సన్నివేశముల గూర్చి జ్ఞానోదయమగునట్లు చేయుట—ఇది కావ్యకళకు మరింతలోపమనవచ్చును. ఇఫిజీనియా నాటకములో ఒరెస్టిస్ తనెవరుకబరచుకొనును. ఉత్తరముద్వారా అతని [illegible] యుమ్మగి [illegible] నెరుకపరచుకొనుట నాటకేతివృత్తమునకవసరములేదు. ఇది కవిచొప్పినది. ఈ లోపము స్థూలోపములు (గుర్తులుద్వారాగాని, అనవసరముగగాని యెరుకపరచుట) వంటిదే. సోఫోకిల్సు వ్రాసిన టెరియస్ అను నాటకములో పాటవున్న ధ్వనియు ఇట్టిదే. (టెరియస్ థ్రేసుదేవు రాజు. భార్యయొక్క చెలియలిని మోహించి, బలాత్కరించి, చివర కామె నాలుకనుకోయును. ఆమె తన దుర్గతిని అక్కకెరుకపరచగా, ఆమె తన తనయుని నరికి, ఆ మాంసమును వండి భర్తకు కుడుపబెట్టును. అతడాగ్రహమున అక్కచెల్లెండ్రను వధింపబూనును. ముగ్గురును పక్షులగుదురు.) (3) ఇతరులను చూచుటవలన గాని, వారి వాక్యములను వినుటవలనగాని, ఒకనికి పూర్వస్మృతికలిగి వాడెరుకపడవచ్చును. డికాయొజెనిస్ వ్రాసిన సైప్రియాలో చిత్రఫలకమును చూచి నాయకుడు పూర్వస్మృతి కలిగి కంటనీరిడును. (సైప్రియా అనునది శ్రవ్యకావ్యము. ట్రాయ్ యుద్ధముకుపరకును జరిగిన ఈ కథ యిందలి యితివృత్తము) అల్కినస్ కథలో గాయకుని గానమును వినగనే యులిసిస్‌కు వెనుక జరిగిన విషయములు జ్ఞప్తికివచ్చి, అతడు కంటనీరిడును. ఒకరి నొకరు పోల్చుకొందురు. (హోమరు కావ్యమగు ఒడెస్సీలో, అల్కినస్ ఒక ద్వీపమునకు రాజు. సముద్రయానమున, తుపానులో చిక్కుకుని, ఒడ్డుచేరిన ఒడిసియస్ యితని ఆతిథ్యమును పొందును). (4) హేతుపూర్వకమైన జ్ఞానోదయము, కియోఫోరోలో "నన్ను బోలినవా డిక్కడ నున్నాడు. నన్ను బోలినది ఒరెస్టిస్ ఒక్కడే. కావున యిక్కడ నున్నవాడు ఒరెస్టిస్" అని తనలో తాను వాదించుకొనును. ఇఫిజీనియా నాటకవిషయములో హేతువాదియొల్లి పొలిడస్ యీహా యిది: ఒరెస్టిస్ యిట్లాలోచించును. "[illegible] నేనును ఆపియలెనే బలియగుదుగా సిద్ధము" అని. ఇట్లాలోచించుట స్వభావ సిద్ధమే గదా! థియోడెక్టిస్ వ్రాసిన టైడియస్‌లో "నా కుమారుని కొరకు వచ్చి, నేను చనిపోవుచుంటిని" అని తనలో తా నుడువును. 'ఫినిడీ' లోని స్త్రీలు ఒక ప్రదేశమును చూచి, తమకు జరుగనున్న సన్నివేశము నూహింపగలిగిరి. తమ్మచట చంపుదురని, అందువల్ల తమ్మచట వదలిరనియు తెలిసికొనగలిగిరి. (5) జ్ఞానోదయ మింకొక విధమున కలుగవచ్చును. ఎదిరి పక్షమువారు పెడత్రోవ నాలోచించుటచేనిట్లు జరుగును. వారాయా దూత—యులిసిస్‌తో నిట్టిదే గలదు. "తానెప్పుడును అవింటెని జూడలేదు. తానా విల్లును గుర్తుపట్టగలనని యనును. చూడని దానిని గుర్తుపట్టగలుగుటసాధ్యమా? (6) జ్ఞానోదయమును కలిగించుట కత్యుత్తమమైన పద్ధతి, ఇతివృత్తంలోని నైసర్గిక సంఘటనలవల్లనే కలుగునట్టిది. జరుగగల కార్యములవలన జ్ఞానోదయ మత్యాశ్చర్యజనకమగును. సోఫోకిల్సు యొక్క ఒడిపస్ లోను, యుఫిజీనియాలోను ఈ పద్ధతినే జ్ఞానోదయమగును. ఇఫిజీనియా ఒక ఉత్తరమును వ్రాసి పంపును. ఉత్తరము వ్రాసి పంపుట జరుగగల కార్యమేగదా! దీనివలన జ్ఞానోదయముకలుగును.

ఈ చివర చెప్పిన పద్ధతులలో అలంకరణము, మచ్చలు మొదలగునవి లేవు. అందువల్ల నివి యుత్తమమైనవి. వీని తర్వాత హేతుపూర్వకమైన జ్ఞానోదయము.

(టైడియస్—ఇతడు కాలిడన్‌కు రాజు. హత్యాదోషమువల్ల దేశమును వదలిపెట్టి, అర్గొసునకు చేరి అచట డైఫైలిని వివాహమాడును. అతని కుమారుడు డైమిడిస్. దీట్సుపై దండయాత్రలో పాల్గొనును.

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

వైద్యరత్నం పి. ఎస్. వారియర్

ఆర్యవైద్యశాల

కొట్టాకల్ (కేరళ స్టేట్)

స్థాపితము: 1902.

హెడ్డాఫీసు: కొట్టాకల్.

ఫోన్ నం. 44. (తిరూర్ ఎక్స్‌చేంజి)

బ్రాంచీలు:

1.	కాలికోడు	(ఫోన్ నం. 2155)	కల్లై రోడ్డు.
2.	తిరూర్	(ఫోన్ నం. 31)	స్టేషన్ రోడ్డు.
3.	పాల్‌ఘాట్	(ఫోన్ నం. 104)	వడక్కాంతార.
4.	,,	సేల్సు డిపో	జి. బి. రోడ్డు.
5.	ఎర్నాకులం	(ఫోన్ నం. 3026)	మహాత్మా గాంధి రోడ్డు.
	వైద్యుని నివాసము	ఫోన్ 674	
6.	తిరువనంతపురం	(ఫోన్ నం. 3924)	స్టాచు రోడ్డు.
7.	ఈరోడ్డు	(ఫోన్ నం. 172)	45 కావేరి రోడ్డు.
8.	అల్వాయి	సేల్సు డిపో	బ్యాంకు రోడ్డు.

కొట్టాకల్ హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను శుద్ధమైన ప్రామాణికములగు ఆయుర్వేద ఔషధములు, అరితేరిన వైద్యసలహా లభించును. కొట్టాకల్‌లో మా చీఫ్ ఫిజిషియన్ పొమ్ము ద్వారా వైద్యసలహా యివ్వగలడు. తొట్టిస్నానం, శరీరమర్దనం మొదలైన ప్రత్యేక చికిత్సలు మా చీఫ్ ఫిజిషియన్ పర్యవేక్షణక్రింద మా

గోల్డెన్ జూబిలీ నర్సింగ్ హోంలో చేయబడును.

మిగతా వివరములకు:

మేనేజింగ్ ట్రస్టీ, ఆర్యవైద్యశాల, కొట్టాకల్.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము

పూర్ణచంద్రోదయం మాత్రలు

నరములకుపటుత్వము, బలము కలిగించును.

ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మీవిలాసరసము

క్షయ, శ్వాసకాసలు, ఉబ్బసము పోగొట్టును.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు

ఆలమూరుపోస్టు • తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాద్ బ్రాంచి 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్

సికింద్రాబాద్ బ్రాంచి 3517, హిల్సుంగంజ్ రోడ్.

సౌందర్య లహరిలో....

[5 వ పేజీ తరువాయి]

దేవీదృష్టియని గ్రహించుటకు భక్తుని కెంతయో యనుభవ ముండవలయును. ఆమెదృష్టి తన విషయమున సకరుణమని చెప్పుటచే, తాను దేవీదయకు పాత్రుడగుటను కవి సూచించినాడు.

సత్వరజ స్తమము లనెడి మూడు గుణములు తెలుపు, ఎరుపు, నలుపు వన్నెలతో నొప్పునట్టివి. ఈ మూడువన్నెలును కన్నులలో నుండును. ఈ మువ్వన్నెలతో నొప్పుదేవి మూడు కన్నుల నూతగా గొని యెంత మనోహరముగా నృత్యేక్షించు చున్నాడో చూడుడు—

"విభక్త త్రైవర్ణ్యం వ్యతికలిత
లీలాంజనతయా
విభాతి త్వన్నేత్ర త్రితయ మిద
మీశానదయితే
పునః స్రష్టుం దేవాన్ ద్రుహిణ
హరిరుద్రా నుపరతాన్
రజ స్సత్త్వం బిభ్రత్తమ ఇతి
గుణానాం త్రయ మివ."

ఓ పరమ శివపత్నీ! కాటుకచే నలంకృతములై నలుపు, తెలుపు, ఎరుపు రంగులు గల నీ మూడు కన్నులు ప్రళయకాలమున పరమాత్మలో లీనులైన బ్రహ్మ విష్ణురుద్రులను తిరిగి పుట్టించుట కొరకు ధరింపబడిన సత్వరజస్తమో గుణములా అనునట్లొప్పుచున్నవి. ఈ సందర్భమున శివుడు తమః ప్రధానుడనియు, విష్ణువు సత్వ గుణప్రధానుడనియు, బ్రహ్మ రజః ప్రధానుడనియు గ్రహింపవలయును. త్రిమూర్తుల కంటెను పరాశక్తి పరదేవత గాన ఈ వర్ణన సత్యసమ్మతమే.

ఆ భువనేశ్వరిమోము మన్మథుని రథమువలె నున్నదట. అయితే నాలుగుచక్రము లుండవలయునుగదా! చెవులకు బెట్టుకొన్న తాటంకములు (కమ్మలు) రెండు చక్రములు. అవి గండ స్థలములందు ప్రతిబింబింపగా మొత్తము నాలుగు చక్రము లగుచున్నవి. మన్మథు డీ నాలుగుచక్రాల రథము నెక్కి, సూర్యచంద్రు లనెడి రెండు చక్రాలుమాత్రమే గల అవని రథమునెక్కి ప్రమథ సైన్యముతో సజ్జితుడైన శంకరు నెదుర్కొని చిక్కులపాలు చేయుచున్నాడట—

"స్ఫురద్గండాభోగ ప్రతిఫలిత
తాటంకయుగళం
చతుశ్చక్రం మన్యే తవ ముఖ
మిదం మన్మథరథం
య మారుహ్య ద్రుహ్య త్యవనిరథ
మర్కేందుచరణం
మహావీరో మారః ప్రమథ
పతయే సజ్జితవతే."

అనగా శివుడు గిరిజ ముఖసౌందర్యమునకు లోంగి మన్మథపరతంత్రు డగుచున్నాడనియే కదా భావము. ఔను! ఏల కాదు? ఆమె సౌందర్య లహరికదా!!

దేవి చతుర్భుజలతలను వర్ణించు నీ దిగువ పద్యము సొగసు నారయుడు—

"మృణాలీ మృద్వీనాం తవ భుజ
లతానాం చతసృణాం
చతుర్భి స్సౌందర్యం సరసిజభవ
స్తౌతి వదనైః
నఖేభ్య స్సంత్రస్యన్ ప్రథమ
మథనా దంధకరిపో
శ్చతుర్ణాం శీర్షాణాం సమ మభయ
హస్తార్పణధియా."

అమ్మా! బ్రహ్మదేవుడు పూర్వము తనతల త్రెంపిన శివునిగోళ్లకు వెరచి, తన నాలుగు తలలకు ఒక్కమారే అభయహస్తమును గోరినవాడై మృణాళీమృదువులగు నీ నాలుగు భుజలతల యందమును నాలుగునోళ్లతో స్తుతించుచున్నాడు! ఎంతటి గొప్పయూహ! ఎంత సుందర వర్ణనము! ఇట్టి లోకోత్తర వర్ణనము శ్రీశంకరులకే చెల్లె. జగద్గురువు నుడిపి తద్దక్షణము సేయువంతులైన దేవిబాహువులను బ్రహ్మ తక్క యెవ్వరు స్తోత్రింప వలతులు! స్తనవర్ణన పరమగు దిగువ పద్యముం దిలకింపుడు—

"అమూ తే వక్షోజా వమృత రస
మాణిక్య కుతుపౌ,
న సందేహ స్పందో నగపతి
పతాకే! మనసి నః
పిబన్తౌ తౌ యస్మా దవిదిత
వధూసంగరసికౌ
కుమారా వద్యాపి ద్విరదవదన
క్రౌంచదళనౌ."

తల్లీ! నీ ఈ స్తనములు మాణిక్యములతో చేయబడిన యమృతపు సిద్దెలు (ఘటములనుకొవచ్చును): ఇందు మా కెట్టి శంకయులేదు. అట్లు కాకున్న వీనియందలి పాలను గ్రోలిన వినాయకుడును, కుమారస్వామియు నేటికిని వధూసంగమము నెరుంగని బాలకులై యుందురా? అనగా దేవీస్తన్యము రుచి నెరింగినవారు యువతిసంగ విముఖులై ప్రకాశింతురనియేగదా భావము. జగన్మాతర్పనా పరాధీనతలో నున్న మహిమ, స్త్రీలో లతలో లేదన్న మాట. ఇక దేవీస్తన్యమిరీతిగా వర్ణింప బడినది—

"తవ స్తన్యం మన్యే ధరణిధర
కన్యే! హృదయతః
పయః పారావారం పరివహతి
సారస్వత మివ,
దయావత్యా దత్తం ద్రవిడశిశు
రాస్వాద్య తవ య
త్కవీనాం ప్రౌఢానా మజని
కమనీయః కవయితా."

ఓ పర్వతపుత్రీ! నీ చనుబాలను గాంచి నేను, నీగుండెలోని పాలకడలి కావ్యనాటకాదిరూపసారస్వతముగా ప్రవహించుచున్నదనుకొందును. అట్లు కాకున్న దయావతి వగు నీ విచ్చిన స్తన్యమును గ్రోలిన ద్రవిడశిశువు ప్రౌఢకవులలో రంజకుడగు మహాకవి కాగలుగునా?—దేవీస్తన్యము సాహిత్యవిద్యాసిద్ధిద మని యభిప్రాయము. ఇక్కడి ద్రవిడ శిశుపదమునకు పెక్కురు వ్యాఖ్యాతలు శంకరుడని యర్థము వ్రాసినారు. కాని, శంకరుడు ద్రవిడుడు కాడుగదా! ఇట్లర్థము చెప్పుట శంకరులకు ఆత్మస్తుతిపరత్వము నంటగట్టుట కాగలదనియు నాభీతి. మూకకవిమహాకవి అని చెప్పుకొనుట సమంజస మగునేమో యాలోచింపవలసివదని విజ్ఞులకు విన్నపము. జగన్మాతయొక్క పాదపద్మములను వర్ణించు నీ దిగువ శ్లోకము గనుడు—

"హిమానీ హన్తవ్యం హిమగిరి
నివాసైక చతురౌ
నిశాయాం నిద్రాణం నిశి చరమ
భాగే చ విశదౌ
వరం లక్ష్మీపాత్రం శ్రియ మతి
సృజన్తౌ సమయినాం
సరోజం త్వత్పాదౌ జనని
జయత శ్చిత్ర మిహ కిం?"

దేవిపాదములు పద్మమును జయించుచున్నవను విషయము నిందు కడు చమత్కారముగా చెప్పుచున్నాడు. దేవి చరణములు మంచుగొండ మీద తిరుగాడజాలినట్టివి. పద్మమేమో మంచు పాటుకు నశించునది. పాదములు రేలనయితము ప్రకాశించునవి. పద్మమో రేల ముకుళించునది. పాదములు భక్తులకు సమగ్రశ్రీ నొసగునట్టివి. పద్మమో కొలదికాలమే లక్ష్మికి నివాసమైనది. ఇట్టి దేవిచరణములు పద్మమును జయించుటలో చిత్ర మేమున్నది. పాదారవిందవర్ణన సందర్భమున నింక రెండు మూడు పద్యములు సుందరతరము లున్నను విస్తరభయమున నుదాహరింపనైతిని. ఈ విధముగా కిరీటము మొదలు పాదములవరకును గల దేవ్యవయవములన్ వర్ణించి, మరల దేవీసమగ్రస్వరూపము నిట్లు స్తుతించుచున్నాడు—

"అరాళా కేశేషు ప్రకృతి సరళా
మందహసితే,
శిరీషాభా చిత్తే, దృషదుపల
శోభా కుచతటే,
భృశం తన్వీ మధ్యే, పృథు రురసి
జారోహ విషయే,
జగత్త్రాతుం శంభో ర్జయతి
కరుణా కాచి దరుణా."

కేశములయందు వంకరయై, చిరునవ్వునందు సుకుమారమై, మనస్సున శిరీషకోమలమై, కుచప్రాంతమున కఠినమై, నడుమున సన్ననై, స్తనములయందును, పిరుదులయందును మిగుల గొప్పదై, యనిర్వాచ్యమహిమగల యరుణారూపిణియైన శివునికరుణ జగద్రక్షణమునకై ప్రకాశించుచున్నది. ఈ పద్యమున గల శ్రీదేవి సమగ్రస్వరూపము చిత్తమునకు హత్తుకొనుచున్నది. దేవిపాతివ్రత్యదీక్షను వర్ణించు దిగువ పద్యము నారయునది—

"కళత్రం వైధాత్రం కతి కతి
భజన్తే న కవయః?
శ్రియో దేవ్యాః కో వా న భవతి
పతిః కై రపి ధనైః?
మహాదేవం హిత్వా తవ సతి!
సతీనా మచరమే!
కుచాభ్యా మాసంగః కురవక
తరో రప్యసులభః!"

తల్లీ! సరస్వతీ ప్రసాదమునందిన కవులందరును సరస్వతీపతులే. కొంచెము ధనము సంపాదించినవాడెల్ల లక్ష్మీపతియే. ఓ పతివ్రతాతిలకమా! నీచరితముమాత్ర మట్టిది కాదు. నీ కుచసంపర్కము యొక్క శివునికిదక్క, దోహదమిషచేత అచేతనమగు గోరంటకుగూడ దక్కుట దుర్లభము. ఇందు [illegible] ఎట్లు అలరారుచున్నారో చూడుడు—

"కదా కాలే మాతః కథయ
కలితాలక్తకరసం
పిబేయం విద్యార్థీ తవ చరణ
నిర్ణేజన జలం?
ప్రకృత్యా మూకానామపి చ
కవితా కారణతయా
కదా ధత్తే వాణీ ముఖకమల
తాంబూలరసతాం?"

అమ్మా! బ్రహ్మజ్ఞాన విద్యార్థినగు నేను అత్తుకచే ఎర్రనైన నీపాదోదకమును ఎపుడు త్రావగలనో కదా! జన్మచేతనే మూగలైనవారికి గూడ నది కవితాహేతువుగా, సరస్వతీదేవి తాంబూల రసత్వము నెపుడు డది పొందునోగదా!

ఈ విధముగా దేవీస్వరూపమును వర్ణించి 99 వ శ్లోకములో దేవీసముపాసనాసిద్ధిని బడసినవాని మహిమ నుగ్గడించి గ్రంథము నుపసంహరించుచున్నాడు కవి—

"సరస్వత్యా లక్ష్మ్యా విధి హరి
సపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి
రమ్యేణ వపుషా
చిరంజీవన్నేవ క్షపిత పశు
పాశ వ్యతికరః
పరానందాభిఖ్యః రసయతి
రసం త్వద్భజనవాన్,"

తల్లీ నిన్ను భజించు భక్తుడు లక్ష్మీసరస్వతులతో విహరించువాడై బ్రహ్మకును, విష్ణునకును విద్వేషి కాగలడు. అనగా విద్యలతోడను, సంపదలతోడను విలసిల్లగల డన్నమాట. తరువాత సుందరమైన శరీరముచేత రతీదేవి మనస్సునుగూడ చలింపజేయగలవాడుకాగలడు—అనగా అందగాడు కాగల డన్నమాట. తరువాత జీవావిద్యా సంబంధమును బాపుకొని, చిరంజీవియై బ్రహ్మానంద రసము ననుభవించును. అనగా దేవీభక్తుడై, దేవీతత్త్వమునెరింగిన వ్యక్తి ఇహమున సర్వసంపదల నందుకొని, కడకు మోక్షమును చూరలాడగలడని సారాంశము.

ఇక నూరవ శ్లోక మిది:—

"ప్రదీపజ్వాలాభి ర్దివసకర
నీరాజన విధి
స్సుధాసూతే శ్చంద్రోపల జల
లవై రర్ఘ్యరచనా
స్వకీయై రంభోభి స్సలిలనిధి
సౌహిత్యకరణం,
త్వదీయాభి ర్వాగ్భి స్తవ జనని!
వాచాం స్తుతి రియం."

ఓ జననీ! నీ వాక్కులచేనిన్నుస్తుతించుట, దివిటీలచేత సూర్యునికి నివాళియిచ్చుట, చంద్రకాంతశిలల జలబిందువులచే చంద్రునికి అర్ఘ్యమొసగుట, సముద్రజలబిందువు లనే సముద్రుని కర్పణచేయుట—అంతకన్నవిశేషమేమియు లేదు. ఇందు కవి తన నిరహంకారమును ప్రకటించి కృతార్థుడైనాడు. ఇట్టిగుణములు గల శంకరుల సౌందర్యలహరికవులకు ఒక సత్కావ్యము. యోగులకొక యోగశాస్త్రము. జ్ఞానులకు ఉత్తమ బ్రహ్మవిద్యా బోధకాద్వైత గ్రంథము. మంత్రోపాసకులకు మంత్రశాస్త్రము. శాక్తేయులకు కౌళ, సమయ మతాది రహస్యములను బోధించు తంత్రము నై యొప్పుచున్నది.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

క్రోధి ఉగాది నవలల పోటీ

మొదటి బహుమతి రు 2000 లు

రెండవ బహుమతి రు 1000 లు

మూడవ బహుమతి రు 500 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన 250 పేజీలకు కాగితా ఒకవైపునే వ్రాయరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
5. బహుమతి పొందని నవలలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభసచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. రచన పంపేటప్పుడు కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన నవలల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది

ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — 1964 ఫిబ్రవరి 29

నయటికా? గౌట్? లుంబాగో? వాతరోగమా? ఎక్జెమా? కీళ్ళనొప్పులా?

క్రుషెన్ సాల్టుల ప్రభావమైన 7-విధముల పనితో మీ బాధను పోగొట్టుకోండి!



క్రుషెన్ యొక్క 7 ముఖ్యావసరమైన లవణములు. రక్తములోని అవరిశుద్ధములను తొలగించుటకు తోడ్పడి...నయటికా, గౌట్, లుంబాగో, వాతరోగము, ఎక్జెమా మరియు ఇతర దర్మవ్యాధుల బాధనుండి విశ్రాంతినిచ్చును.

- ★ క్రుషెన్, కడుపు మరియు ప్రేగు కండరముల కదలికకు సహాయపడును.
- ★ క్రుషెన్, రక్తమును శుభ్రపరచుటకు, సహాయపడును.
- ★ క్రుషెన్, మూత్రపిండములను శుభ్రపరచును.
- ★ క్రుషెన్, మందగించిన కాలిజమునకు చురుకుతనము నిచ్చును.
- ★ క్రుషెన్, ఆకలిని అధికము చేయును.
- ★ క్రుషెన్, జీర్ణమునకు సహాయపడును.
- ★ క్రుషెన్, 'టిస్యూ'లలోని క్షారము నీటి పాళ్ళను తగు రీతిలోనుంచును.

ప్రతిరోజు—ప్రొద్దుట, మీ పానీయములో ఒక చెంచాడు కలిపి త్రాగండి! డాక్టర్లు కూడ దానిని సిఫారసు చేస్తారు.

క్రుషెన్ తీసుకోండి, దినచర్య ప్రారంభించండి!

నికోలాస్‌వారి (N) తయారు

కొలతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

[TBL.7]

రూపవాణి

చిత్ర సమీక్ష :

భరోసా

డబ్బు అనేది ఎంతటివారి నైనా కదిలిస్తుంది. ఆ డబ్బుకోసమే, అబద్ధాలు, అన్యాయాలు, ఆక్రమాలు, దౌర్జన్యాలు, కుట్రలు జరుగుతున్నాయి. సమాజంలో అటువంటి పరిస్థితిగా

ఆశాపరేఖ

మార్చివేయగల సాధనాన్ని వ్యక్తులు పొందడం స్వార్థానికి హేతువు ధనమే. ఇదే విషయాన్ని తెలుపుతుంది భరోసా చిత్రం.

సంగ్రహంగా కథ యిది: రామదాసు ధనవంతుడు 'తీర్చవ్యాధికి గురియై చనిపోవడం ఖాయమనుకుని, చికిత్సకోసం వెళుతూ తన నమ్మకస్తుడు బంసీ (గురుదత్)ని, ఇంట్లో అయిదు వేలరూపాయలతో తన నౌకరు రోనక్‌లాల్‌కు అప్పగించి పిల్లవాణ్ని పెంచి, చదివించి వృద్ధిలోకి తేవలసిందిగాకోరి వెళ్లిపోయాడు. రోనక్‌లాల్, ఆ డబ్బు,కుటుంబంతో,రంగూన్ వెళ్ళిపోయాడు.

బంసీవచ్చిన వేశావిశేషంవల్ల రోనక్‌లాల్‌కి కుమారుడు కలిగాడు. దానితో అతనిలో స్వార్థం జ్వాల రేగి, బంసీని హెలింపనుల్లో పెట్టి, ఆ డబ్బుతో కొడుకును చదివిస్తుంటాడు. అతని కొడుకు దీపక్ (ప్రదీప్‌కుమార్), బంసీ, పెద్ద వారయ్యారు. బంసీ, గోమతి (ఆశాపరేఖ) అనే మంగళైతుకూతురు ప్రేమించుకుంటారు.

తన కొడుకు దీపక్ చదువుకోసం గోమతి తండ్రి శివచరణ్ సహాయపడ్తూ వుంటాడు, తన కుమార్తె గోమతిని దీపక్‌కుయిచ్చి వివాహం చెయ్య నిర్ణయించాడు.

దీపక్ చదువుకోసం పట్నంవెళ్ళి అక్కడ ...(మహమూద్) అనే యువకునితో ఆవసరపడ్డ అక్కడ లక్ష్మీప్రసాద్ (ఓంప్రకాశ్) కుటుంబంతో కుమార్తె సుష్మ (...) ... కోటీశ్వరుని బిడ్డవని ఫ్లాట్ ... కట్టి నాటకమాడి, అతనింట్లో పాగా వేస్తాడు.

రోనక్‌లాల్‌భార్య (సులోచనా చటర్జీ) బంసీ గోమతి పుల్వయురు ప్రేమించుకున్నారని, దీపక్‌కు ఇచ్చివేయడం అన్యాయమని భర్తతో మొరపెట్టుకుంటున్న సమయంలో తను లోనక్ లాల్ సొంతకొడుకు కానన్న సత్యాన్ని తెలుసుకున్న బంసీ తల్లిదండ్రులకాళ్లమీద పడుతాడు నిజం చెప్పమని.

తమ్ముని వివాహాన్ని చెడగొట్టున్నది నువ్వే నని నిందించుతాడు రోనక్‌లాల్. అది భరించలేక గోమతిని కలుసుకుని తమ్ముని వివాహ మాడవల్సిందిగా కోర్తాడు. రోనక్‌లాల్ అతన్ని ఇంట్లోంచి వెళ్లగొట్టాడు.

ఒకనాడు తన కొడుకే కోటీశ్వరుడని చెప్పుకుంటూ లక్ష్మీప్రసాద్ కూతురుని పరిణయ మాడబోతున్నాడని తెల్పుకుని సంతోషంతో పొంగిపోతాడు.

చాటుగాగోమతిదగ్గరకువెళ్ళిబంసీఇంట్లోంచి వెళ్ళిపోయాడని, వెళ్ళి వెతుక్కోమని చెప్పిపంపి, తాను తాంబూలాలు పుచ్చుకోవడానికి, బాజా భజంత్రీలతో శివచరణ్ ఇంటికి వచ్చాడు. కుమార్తె పరారీతో క్రుంగిపోయిన శివచరణ్ రోనక్‌లాల్‌ని ప్రాధేయపడ్డాడు,తనను కాపాడమని. మోసంతో అతన్ని ఏకాకిని చేశాడు నిలువ నీడ లేకుండా.

దీపక్, సుష్మల వివాహం జరుగుతుండగా, శివచరణ్‌కూడా ఆపెండ్లికి హాజరయి అతడు లక్షాధికారి, కోటీశ్వరుడువస్త్రైరా లేవీ కాదని, నౌకర్ రోనక్‌లాల్ కొడుకు అని నిజం చెప్పివేస్తాడు. కాని ఆసమయానికి పూరుకుని, అర్యాత ఆగ్రహంతో, రోనక్‌లాల్‌ను కొట్టి, మేడమీదనుంచి తోసేస్తాడు లక్ష్మీప్రసాద్. రోనక్‌లాల్ కాలువిరిగి బిచ్చవాళ్ళలో కలిసిపోతాడు.

> నిర్మాణం: శాముఫిలిమ్స్, నిర్మాత: శ్రీ ఎస్.శామ్‌ఫిలిమ్స్,దర్శకుడు: శ్రీ కె. శంకర్ మాటలు,పాటలు: శ్రీ రాజేంద్ర కిషన్, సంగీతం: రవి, ఛాయాగ్రహణం: తంబు, శబ్దగ్రహణం: బి. ఎస్. శర్మ, మినార్క్ క్రీక్. నటీనటులు: గురుదత్తు, ఆశాపరేఖ, మహమూద్, శుభాఘోటే, ప్రదీప్‌కుమార్, నీనా, కన్హయలాల్, నానా పల్సికర్, లలితా పవార్, సులోచనాచటర్జీ, ఓంప్రకాష్ మున్నగువారు.

రామదాసు ఆరోగ్యం కుదుటపడి, ఇటు రోనక్‌లాల్‌ను, అటు బంసీని కూడా నీ శోధించి లక్ష్మీప్రసాద్ కుమార్తె వివాహం అయిందని తెలిసి, ... ఫోటో ... రోనక్‌లాల్‌ను గుర్తుపట్టాడు.

లక్ష్మీప్రసాద్ ఉత్సవంలో కలిగిన దీపక్ వనే రామదాసు కొడుకుగా వ్యవహరిస్తాడు. ఇళ్ళవిడిని బంసీ, కూలీనాలీచేస్తూ, రామదాసు డబ్బు దొంగిలించేసిన వ్యక్తిని పట్టుకుని, అతని పర్సు అతని కిచ్చివేసి రామదాసు అభిమానం చూరగొని అతని ఇంట్లోనే నౌకరుగా చేరాడు అంతకుపూర్వమే. దీపక్ రామదాసు కొడుకునని చెప్పుకుని రామదాసు ఇంట్లోకి వచ్చివేశాడు. తన కొడుకుదక్కిన సందర్భాన్ని పురస్కరించుకుని, దానధర్మాలు చేయిస్తుంటాడు బంసీచేత. అప్పుడే యాచకులుగా వచ్చిన రోనక్‌లాల్ దంపతుల్ని చూసి బంసీ గుర్తించి, తను పనిచేసిన హోటల్‌లోకి తీసుకువెడతాడు. అక్కడే ఆ హోటల్‌లోనే బాడిగార్డుల భారినుంచి మగవేషంలో రక్షించిన ఆ హోటల్ యజమానురాలు డబుల్‌రోటీ (శుభఘోటే) దగ్గిరేమగవేషంలో సర్వర్‌గా పనిచేస్తున్న గోమతి వార్ని కల్సుకుని నిజరూపం బయటపెట్టుంది. ఆ హోటల్‌లోనే ఆమెతండ్రి శివచరణ్ పనచేస్తుంటే అతన్నికూడా కల్సుకొంటారు. బంసీ రామదాసు కొడుకేనని చెప్పుకుంటున్న దీపక్‌నుచూసి తనవరాయో, దీపక్‌పరాయే అర్థంగాక రోనక్ లాల్‌కు చెప్పి అడుగుతాడు.

భగవంతునిచే శిక్షితుడైన రోనక్‌లాల్ పశ్చాత్తాపంతో పరితపిస్తుండటంచేత, కుమారునిమోసంబయటపడేయడానికి రామదాసు ఇంటికి వెళ్ళి, అక్కడ నాట్యప్రదర్శనానికి వచ్చిన జనులందరిముందూ నిజా నిజాలు బయటపెట్టాడు. రామదాసుబంసీ కొడుకుగా గుర్తించి బంసీ, గోమతిల పరిణయంతో కథ సుఖాంతం అవుతుంది.

బంసీగా గురుదత్ నటన, అతన్ని ప్రేమించిన గోమతిగా ఆశాపరేఖ నటన అమోఘంగావున్నాయి. మహమూద్,శుభాఘోటేలహాస్యం పసందుగా వుంది. నానా పల్సికర్, ఓంప్రకాశ్, సులోచనాచటర్జీ మొదలైనవారంతా తమ పాత్రలకు న్యాయంచేకూర్చారు. చిత్రం ఆఖరి సీనులో, శాయి, సుబ్బలక్ష్మి, నృత్యంప్రత్యేకాకర్షణ. ఏ రుబాకేరుబాకే నైనాం, అన్నపాట, ఇన్‌ఫరీదునియామే అన్నకరుణాత్మకమైనపాట బాగున్నాయి. కేరళ, మహాబలిపురంలోని ప్రకృతి దృశ్యాలు, రాతిరథాలు సుమనోహరంగా వున్నాయి. మొత్తానికి ప్రతివారూ చూసి ఆనందించదగ్గ చిత్రం ''భ రో సా''.

అపరాజితఫిలింస్‌వారు విడుదలచేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలో అలంకార్ టాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

'పూజాఫలం' చిత్రంలో సన్నివేశాన్ని గురించి శ్రీ నాగేశ్వరరావుకు చెబుతున్న దర్శకుడు శ్రీ బి. యస్. రెడ్డి

శ్రీ బి.ఎస్. రెడ్డి

యువదర్శక నిర్మాతలకు ఆదర్శప్రాయుడైన ప్రతిభాశాలి

శ్రీ బి. ఎస్. రెడ్డి జననం నవంబరు 16, 1908 పులివెందుల తాలూకాలోని కొత్తపల్లి గ్రామంలో. చిన్నతనంలోనే కళలంటే ఆసక్తి, తృష్ణ మెండు. తండ్రి వ్యాపారం మద్రాసుకు మార్చగానే మద్రాసులోనే శ్రీ బి. యస్. రెడ్డి విద్యాభ్యాసంగాలు జరిగాయి. ఆ రోజులలో శిశిర్ కుమార్ బహదూర్, అహీన్ చౌదరి, ధనీబాబు నాటకాలు వీరికో కళాతృష్ణ కలిగించాయి. తరువాత బర్మాలో ఒపేరాల, స్టేజి నాటకాల సందర్శనం జరిగింది.

సంపన్న కుటుంబంలో జన్మించినా, వ్యాపారానికెక్కడికి వెళ్లినా బి. యస్. రెడ్డిగారి మనస్సు కళాకేంద్రాలపైనే. మకరందాన్ని సేవించే భ్రమరం కొడిసెనపూలపైకి పోదు గదా? కళపైన ఆయనకున్న గౌరవం వ్యాపారస్తులకు కళ తలపించే దృష్టిలేదు రాబట్టం సహించదు. వారి చేతియందు కళ పక్రించదు. వెర్రితలలు వేయదు.

శ్రీ బి. యస్. మొదటి చిత్రం 'వందేమాతరం'. దక్షిణాది యీ చిత్రంకు గల గౌరవం వీరు అందరూ ఎరిగినదే. శ్రీ హెచ్. యం. రెడ్డి సహకారంతో 'గృహలక్ష్మి' సృష్టించి కళా దేవికి మరొక కానుక సమర్పించారు. తరువాతి చిత్రం 'మల్లీశ్వరి' శ్రీ బి. ఎన్. రెడ్డి చేతిలో పతాకస్థాయి నందుకొన్నది. అందులో వారి లలిత కళాభినివేశం, అభిరుచి 'పేద్దకులకెరుకయే... లట్టే 'బంగారు పాప' బంగారుపతకమును పొంది, ప్రజాహృదయాన్ని ఉర్రూతలూగించిన సంగతి లోకవిదితము.' ప్రజాభిరుచులకు, కళా విలువలకు తగిన ఆకృతినివ్వగల్గిన ప్రజ్ఞాధురీణుడు శ్రీ బి. ఎస్. రెడ్డి.

అట్టివారిచేతినుండి వెలువడిన మహత్తర చిత్ర కళారూపమే—శ్రీ శంభుఫిలింస్ పూజాఫలము. తన కళాత్మక హృదయంతో ప్రతి చోటా ప్రజానీకాన్ని ముగ్ధులను చేయగలిగిన దిట్ట శ్రీ బి. యస్. దర్శకత్వంలో ప్రజాభిరుచులే ధ్యేయంగా, ప్రజా హృదయాల్ని పరవశము చేయగల మా అభిమాన కళాకారులయిన శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి సావిత్రి ప్రప్రథమంగా నటించిన చిత్రం పూజాఫలము.

'కాలాహోతా' చిత్రంలో ఆజాద్, ఇందిర

పూజాఫలం

ప్రముఖ దర్శకుడు శ్రీ బి. యస్. రెడ్డి దర్శకత్వంలో నిర్మించబడిన యీ చిత్రంలో మధు (నాగేశ్వరరావు) జీవితంలో ముగ్గురు మగువలు (జమున, సావిత్రి, యల్. విజయలక్ష్మి) ప్రవేశించి సాఫీగాసాగవలసిన అతని జీవన వాహినిలో సుడిగుండాలకు, పెనుతుఫానులకు కారకులైనారు. ఆ ముగ్గురు మగువల మనస్తత్వాలు మూడురకాలు. ఆ ముగ్గురు మగువల పరిచయఫలితామూలే ఈ 'పూ జా ఫ ల ము'.

ఈ చిత్రంలో శ్రీ రాజేశ్వరరావు సంగీతం ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రంలోని పాటలు మన సంప్రదాయం, సంస్కృతికి చాలా దగ్గరగా వున్నాయి. 'పసివాడు పోతావు నా కోసం, వచ్చి కూర్చున్నాడు నీ కోసం' అను తత్వాన్ని అనుసరించిన పాట, 'శివ దీక్షా పరురాలనురా' అను త్యాగరాయకృతి, 'తొలి నే చేసిన పూజాఫలము' అను పాట నాదస్వరంమీద యీచిత్రంలో వింటారు.

నవయువకుడు మధుగా శ్రీ నాగేశ్వరరావు నటన యీ చిత్రంలో నేటి యువకుల మనస్తత్వానికి ఎంతో సన్నిహితంగాఅగుపడుతుంది. రేలంగి, మిలటరీకంట్రాక్టరుగాను, రమణారెడ్డి జమీందారీ లేని కోర్టు మనిషిగాను—వీరిద్దరూ వియ్యంకులుగా యీ చిత్రంలో నటించారు. బి. యస్. రెడ్డిగారి దర్శకత్వంలో ప్రప్రథమంగా శ్రీ నాగేశ్వరరావు,శ్రీమతి సావిత్రి నటించిన యీ చిత్రంలో ఇంకా జగ్గయ్య, జమున, గుమ్మడి, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి మున్నగువారు నటించారు. కథకు ఆధారం—శ్రీ మునిపల్లెరాజు రచించిన 'పూజారి' నవల. సంభాషణలు: డి. వి. నరసరాజు వ్రాశారు. నిర్మాత: శ్రీ దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి నవయుగవారు ఈ చిత్రాన్ని జనవరి మొదటి వారంలో విడుదలచేస్తున్నారు.

హిందీ చిత్రాలు

భారత సరిహద్దులలో క్రిందటి సంవత్సరం చైనీస్‌తో పోరాటంలో ప్రాణాలు అర్పించిన మేజర్ షైతన్‌సింగ్ జీవితం ఆధారంగా పది వేల అడుగుల నిడివిగల ఒకఫీచర్ చిత్రాన్ని శ్రీ రామచంద్రఠాకూర్ అనే నిర్మాత తయారు చేస్తున్నారు.

జనవరి 26 న జోథ్‌పూర్‌లో మేజర్ షైతన్‌సింగ్ భార్యకు 'అవార్డు' ఇవ్వబడినపుడు ఈచిత్రం ప్రారంభించబడుతుంది.ఈ చిత్రంలో పాటలు, నృత్యాలు మున్నగునవి ఏమీవుండవట.

* * *

సుబోధ్‌ముఖర్జీ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న 'ఏప్రిల్ ఫూల్' చిత్రంలోని ఈతకొలను దృశ్యంలో పాల్గొనడానికి పారిస్‌నుంచి పదిమంది ఫ్రెంచియువతులు వస్తున్నారు. ఎనిమిది నిమిషాలపాటుసాగే ఈ దృశ్యంలో నాయిక సైరాబాను పాల్గొంటుంది. విశ్వజిత్, సైరాబాను ప్రధాననాయికలు ధరించే ఈ చిత్రంలో నజ్మాన్, రాజేంద్రనాథ్, పద్మ, జయంత్, నజీర్ మున్నగువారు నటిస్తున్నారు. శంకర్, జైకిషన్‌లు సంగీత దర్శకులు. ఈ చిత్రంలోని కొన్నిసన్నివేశాలు యిటీవల ఉదకమండలం, మైసూరు, మహాబలేశ్వర్‌లలోచిత్రించబడ్డాయి.

తెలుగు చిత్రాలు

అన్నపూర్ణవారి 'డాక్టర్ చక్రవర్తి' చిత్రం లోని ఆరవపాట శ్రీమతి సుశీల పాడినది క్రిందటివారం రికార్డుచేశారు. ఆచార్య ఆత్రేయ వ్రాసినపాట యిది. ఇప్పటికి ఆరు పాటల రికార్డింగ్ జరిగింది. నాలుగుపాటల చిత్రీకరణ జరిగింది. కోడూరి కౌశల్యాదేవి రచించిన 'చక్రభ్రమణం' నవల ఈ చిత్రానికి ఆధారం. చికట్లు—చీలికలు ఇంకా మరికొన్ని నవలలు వ్రాసిన పత్రికారచయిత శ్రీ గొల్లపూడి మారుతీరావు ఈ నవలను స్క్రీన్‌కు అనుగుణంగా వ్రాశారు. శ్రీ ఆత్రేయ మాటలు వ్రాశారు. శ్రీ ఆత్రేయ, దాశరథి, శ్రీశ్రీ, ఆరుద్ర పాటలు వ్రాశారు. శ్రీ నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, జానకి, గుమ్మడి, కృష్ణకుమారి (అతిథిగా) గీతాంజలి, సూర్యకాంతం మున్నగువారు నటిస్తూన్న ఈ చిత్రంలో హైదరాబాద్‌వారు సంగమేశ్వరరావు, మురళీకృష్ణ అనేవారుకూడా పాల్గొంటున్నారు.

* * *

రఘురాంపిక్చర్స్‌వారి 'కలవారి కోడలు' చిత్రం పూర్తి అయినట్లే. ఎన్. టి. రామారావు, కృష్ణకుమారిలపై చిత్రీకరణ ఒకటే మిగిలింది. శ్రీ ఆరుద్ర వ్రాసిన ఈ పాటను జిక్కి, ఘంటసాల పాడగా యిటీవలనే రికార్డు చెయ్యబడింది. నందీహిల్స్‌లో తీసిన ఔట్‌డోర్‌దృశ్యాలు బాగున్నవని దర్శకుడు శ్రీ శ. సోమాంబరధరరావు అన్నారు.



'పూజాఫలం' చిత్రంలో జగ్గయ్య, నాగేశ్వరరావు

బుతు వినోదం

మల్లె మొల్లలు మందార—మాలతీలు
కొల్లకొల్లలుగా కోసి—కొనుచు, పూల
సల్లిబిల్లిగ జడలల్లి—పిల్లలకును
సంతసం బిడునదియె వ—సంత బుతువు.
ఎండవేడి తెల్ల—రిండ్లలో గూర్చుండ
చిలిపి కుర్రవాండ్రు—...
యిసుక కుప్పవేసి—...
క్రీడలాడు నదియె—గ్రీష్మబుతువు.
మంచి కాగితాల నెంచి పడవల్ని
వాననీరు వీధి—వరదవార
అరుగులెక్కి పడవ—లాటలాడుకొనెడి
బాలలకును హితవు—వర్షబుతువు.
నిండుచందురుండు—పిండిబిల్లనరీతి
ధరణినెల్ల తెల్ల—దనము జేయ,
చిన్నిబిన్నులాడు—చిన్నిపాపలకెల్ల
వల్లదనమునిడు ని—శ, శరదృతువు
కన్నుకన్నును గానుట—కష్టమగుచు
తెల్లతెరవలె పొగమంచు—అల్లుకొనగ
తెల్లవారగ లేచిన—పిల్లతెల్ల
వింతగా నాడునదియె హే—మంతబుతువు.
పూలవలె పండుటాకులు—రాలుచుండ
కోతికొమ్మచ్చు లాడుచు—కొమ్మలెక్కి
క్రిందికిని మీదికిన్ దూకి—క్రీడలాడు
చిట్టితమ్ములకున్ ప్రీతి—శిశిరబుతువు.

—మల్లిబాబు

సుభాషితాలు

తాను చేయదలచినపనులు చేయుటకు 'కాలం' చాలదని చెప్పునది, సాధారణముగా సోమరిపోతులే! సత్యం విచారించినచో చేయ నిశ్చయించుకొనిన పనికి కాలం చాలకపోదు!

—సర్ జాన్‌లుచార్.

సస్వేశక్తివుంటే ఏవిషయాన్నైనా సస్వేయవచ్చు. అనివార్యంగావచ్చేకష్టాలుగురించి ఏడ్వడం కంటే ఇలాగ నవ్వేయడం, మంచిదేకదూ!

—మునిమాణిక్యం.

సజ్జనునిలో సజ్జనుడు కలిస్తే చల్లని ప్రసంగాలుసాగుతాయి. తెలివిహీనులు కలిస్తే తన్నులాటలు ఆరంభమౌతాయి! —కబీర్.

కళ్ళకు కనబడని మోసకాడు మృత్యుదేవత! ఆయన ఎవరినీ వదిలిపెట్టడు. స్త్రీవస్త్రాలకు గానీ, అంచానికిగానీ ఆయనలొంగడు. ఎల్లెంటి మహామహుల్ని లెక్కపెట్టడు. అందర్నీ నిర్దాక్షిణ్యంగా వేరు వేరు విధాలుగా పడగొట్టుటయే ఆయనవిధి— —జొరాష్ట్రరాలుతి

సిస్ట్రితిక్, నీగతిక్, అన్నిటికిగూడా నీ భావాలే ప్రథమకారణం. సద్భావాలతో నీవు జీవితం గడిపితే, నీడలాగా నీవెనువెంట సుఖంనడివిస్తుంది. —ల్యూయిస్ కాసిల్.

జీవితానుభవం వల్ల నేను తెల్సుకొన్నసత్యాల్లో ఒకటి ఏమంటే ఒక్కడుర్గుణమైనా లేనివాడితో ఒక్క సద్గుణంవుండదు. —అబ్రహాంలింకన్.

సేకరణ :
—సి. హెచ్. వి. ఎస్. శాస్త్రి
టంగుటూరు.

మీకు తెలుసా?

1. గాల్వానా మీటరు యెందుకు వుపయోగిస్తారో తెలుసా?
2. మోర్సుకోడ్ అంటే యేమిటి?
3. వైరస్ అంటే యేమిటి?
4. న్యూటాన్ అంటేయేమిటి?
5. స్కర్వీవ్యాధి యెందువలవ వస్తుంది?
6. హిందూ వ్యాయామక్రీడలలో ఆరు స్వర్ణపతకాలు సంపాదించుకున్న యువతి పేరు?
7. 1957లో మైలును తక్కువకాలంలో పరుగెట్టిన అమెరికన్ దేశస్థునిపేరు?

(జవాబులకు చివరికాలం చూడండి)

బాలవిహారం అనంతపురం సమావేశం

1—12—63 తేదీవుదయం 9 గంటలకు కలంస్నేహితులూ, బాలవిహారంసభ్యులూ, శ్రీ సి. యస్. సత్యనారాయణగారి అధ్యక్షతన లలిత కళాపరిషత్తులో సమాఖ్య 48 వ సమావేశానికి హాజరైనారు. భారతేతిహాసంపై రచించిన స్వీయకవితను శ్రీ ఎ. నరసింహయ్య చదివారు. పండుగలు వాటి ఉద్దేశాలనుగురించి చిరంజీవి దువ్వూరి శేషగిరి, గ్రంథాలయాలు—వాటి ప్రయోజనాలనుగురించి చిరంజీవి నచ్చితానంద రావు మాట్లాడారు. చిరంజీవులు కె. యస్. మురళీధర్, నరసింహమూర్తి యు. యస్. యన్. శర్మ, సాయిరాం లలితసంగీతంపాడారు. కలంస్నేహితులసమాఖ్య కార్యక్రమాలను సింహావలోకనం చేస్తూ సమాఖ్య యింకా పురోభివృద్ధి గాంచడానికి సభ్యులసహకారాన్నిగురించి సంయుక్త కార్యదర్శి శ్రీ కాశీ గురురాజారావు, శ్రీ ఆశీర్వాదం ప్రస్తావించారు.

బందరు బాల విహారంశాఖ సమావేశం

బందరు బాలవిహార అనుబంధశాఖవారు ఇటీవల శ్రీ కొడాలి అంజనేయులుగారి అధ్యక్షతన కాంగ్రెసు ఆఫీసుభవనమునందు సమావేశమైరి. శ్రీ కెన్నెడీ, భారతీయసైనిక అధికారులు, శ్రీ కన్నంవార్‌ల అకాలమరణమునకు తమసంతాప తీర్మానము గావించిరి. ''ప్రస్తుత యువతీ, యువకులకర్తవ్యము''అనేఅంశముపై వక్తృత్వపోటీజరిగినది. శ్రీ కొడాలి అంజనేయులుగారు శ్రీ కంచివాసుదేవరావుగారు (చుక్కాని సంపాదకులు) శ్రీ యెదునూరి రామకృష్ణ బి. ఎ. బియల్‌గారు న్యాయమూర్తులుగా వ్యవహరించారు. త్వరలో లిఖితపత్రికను ఏర్పాటుచేయుటకు తీర్మానము గావించబడినది. అని శ్రీ కె. ఎల్. నారాయణ తెలుపుతున్నారు.

(7వ కాలం తరువాయి)

క్రిందపడి తోకపోగొట్టుకుంది. మళ్ళీదాన్ని బాగుచేసి ప్రయోగించగా 66 అడుగులదూరం ప్రయాణం చేసింది. యంత్రశక్తిచేత స్వయంగా పైకెగిరి ప్రయాణంచేసిన మొదటివిమానంఇదే! 1866 వరకూ వీళ్ళిద్దరూ ప్రయోగాలు సాగించి నూతనవిధానాలను కనుగొన్నారు.

హెన్సన్,స్ట్రింగ్ ఫెలోల ప్రయోగాలువిగిరే యంత్రాల్ని గూర్చి శ్రమచేసేవాళ్లకు, కొత్త పుత్సాహాన్ని కలిగించినవి. 1855లో ఫ్రాన్స్‌లో జీన్ మారీలేబ్రిస్ అనే ఒడల కెప్టెను ఒక పక్షిని చంపి, దాని అంగాలన్నీ పరీక్షించి అటువంటిదానినే తయారుచేసి ప్రయోగించాడు.కానీ సఫలుడు కాలేదు.

(ఇంకావుంది)

బాలవిహారం

విమానం కథ

యాభై సంవత్సరాలకు పూర్వం వెయ్యి మైళ్ళు ప్రయాణం చేయాలంటే, కనీసం నాలుగు రోజులుపట్టేది. అదేదూరాన్ని ఒక్కగంట నేడు కాలంలో లేదా ఇంకా త్వరగా ప్రయాణం చేయగలుగుతున్నాము. విమానాల ద్వారా! ప్రయాణానికే కాకుండా, సరుకుల రవాణాకు, యుద్ధావసరాలకు, గూఢచారిచర్యలకు, ఉత్తరాల బట్వాడాకు ఈ విమానాలు ఉపయోగపడుతున్నయ్.

ఇంతప్రయోజనవంతమైన విమానం నేటి ఈ రూపందాల్చుకోవటానికి చాలా కాలంనుంచి జరుగుతున్న ప్రయత్నాలే కారణం. విమానం మానవుడితోసహా గాలిలో ఎగరటం మొదలుపెట్టి నేటికి అరవైసంవత్సరాలే అయింది. అది అభివృద్ధిలోకి రావటం అర్థశతాబ్దికూడా కాలేదు.

పదమూడవ శతాబ్దంవరకూ, ఆకాశంలో ప్రయాణం చేయటానికి ఒకసాధనాన్ని తయారు చేసుకుందామనే వూహ ఎవరికీ కలుగలేదు. ఆకాశంలో పక్షులు ఎగరటంచూచి, పురాణాల్లో మహాపురుషులు కొన్నిసాధనాలవల్ల ఆకాశంలో ప్రయాణంచేసేవారని చదివి, వినోదకథల్లో కీలుగుర్రాల్నూ, ఎగిరే తివాచీలనూ చెప్పుకుని మానవుడు ఆనందించేవాడు. పదమూడవ శతాబ్దంలో లాగర్ బేకన్ అనేప్రకృతి తత్త్వపరిశీలకుడు తానువ్రాసిన ఒక పుస్తకంలో ఎగిరే యంత్రాల్ని(ఫ్లయింగ్‌మెషిన్స్) గురించి వర్ణించాడు. ఇటలీలో ప్రఖ్యాతచిత్రకారుడు, శిల్పిశాస్త్రజ్ఞుడు అయిన లియొనార్డో డావిన్సీ 1483 వ సంవత్సరంలో ఎగిరే యంత్రాల్ని గురించి చిత్రాలు గీచి, వాటిని గూర్చి వివరాలు వ్రాశాడు. నేటి హెలికాప్టర్, పారాచూట్‌ల రూపాల్నిగూడా చిత్రించి, వివరించాడు.

పాశ్చాత్యులకంటే ముందే మనదేశంలో విమానయానంగూర్చి, విమాన యంత్రాల్ని గూర్చి, విమానచోదకు(ఫైలట్)లకు కావల్సిన సూచనలు, యుద్ధంలో ఉపయోగించే విమానాలను, ఉపయోగించేవిధానాలను, ఇంకా వైమానిక విద్యకు సంబంధించినవాటిని భరద్వాజుడు, శౌనకుడు, వాచస్పతి,చాంద్రాయణి—మొదలైన మహర్షులు తమగ్రంథాల్లో వ్రాశారు. దీన్ని బట్టిచూస్తే మనదేశంలో కొన్నివందలసంవత్సరాలకుపూర్వమే విమానయానం చాలా అభివృద్ధిలో నున్నదని తెలుస్తుంది. కానిగ్రంథాల్లో మాటలుమినహా మిగతా ఆధారాలేవీ లభించకపోవటంవల్ల, అదీగాక విమానాలు పాశ్చాత్య దేశాల్లో తరువాత ప్రబలటంవల్ల మనపూర్వ చరిత్ర కాలగర్భంలో కలిసిపోయింది.

లాగర్ బేకన్, లియొనార్డో డావిన్సీలు ఎగిరే యంత్రాల్నిగూర్చి వివరించారేగాని, వాళ్ళు ప్రయోగాలు చేయలేదు. ఆకాశంలో పక్షులు ఎలా ఎగురుతున్నయో పరిశీలించి, ఆవిధంగా ఎగరటానికి, ఎత్తుప్రదేశాలకు వెళ్ళి, అక్కడినుంచి పక్షులకువలే ఎగిరిచూసేవాళ్ళు. పదేహేనో శతాబ్దపు తుదియందు ఇటలీలోవున్న జీన్‌బాప్టిస్టీడాంటే అనేశాస్త్రజ్ఞుడు ఇలాగే ఒక నరస్సుమీదుగా కొన్నిసెకండ్లు ఎగిరాడు. కాని ఆయనే ప్రేగ్‌నగరంలో నున్న ఎత్తైన గోపురం మీదినుంచి ఎగరటానికి ప్రయత్నించి కాలు విరగ్గొట్టుకున్నాడు.

1507 వ సంవత్సరంలో స్కాట్లండ్‌రాజ నాల్గవజేమ్సు సభలోనున్న జాన్ డామియన్ అనే ఆయన రెక్కలు రెండుచేతులకూ కట్టుకొని ఎగరటానికి ప్రయత్నంచేశాడు. వీళ్ళిద్దరూ కూడా యంత్రరహితంగా ఎగరటానికి ప్రయత్నంచేశారు. కాని యంత్రసహితంగా ఎగరాలని తలచుకొని అటువంటి యంత్రాన్ని తయారు చేయటం వాళ్ళతరువాత చాలాకాలానికి జరిగింది. ఎగిరేయంత్రాన్ని 1628 లో ఫ్రాన్సుదేశంలో కంసాలిపనిచేసుకుంటున్న బెస్నియర్—అనే ఆయన నిర్మించాడు. ఫ్రాన్సులోనే 1742 వ సంవత్సరంలో మార్క్విస్—డి—బాక్విల్లీ రెండుచేతులకూ,రెండుకాళ్ళకూ రెక్కలు అమిరేటట్లు ఒక యంత్రాన్ని తయారు చేసి తన భవనంమీదినుంచి ఎగరటానికి ప్రయత్నించి విఫలుడయాడు.

ఇంతవరకు రెక్కలు కట్టుకొనిగాని, తగువిధమైన సాధనాలు నిర్మించుకొనిగాని ఎగరటానికి ప్రయత్నించేసి ప్రమాదాలకు లోనయ్యి విఫలులయ్యారు. ఈవిధంగా కాకుండా, శాస్త్రజిజ్ఞాసతో యంత్రం ఏవిధంగా గాలిలో ప్రయాణం చేయగలుగుతుంది, గాలికంటే బరువైనపదార్థం గాలిలో ఏ ఆధారమూ లేకుండా ఎలా ప్రయాణం చేస్తుంది, పైన నిలబడటానికి ఏమికావాలి అనే ఆలోచనకు పూనుకున్నారు. అలా ఆలోచించి ప్రయోగాలు చేసి, వైమానికులకువలసిన సిద్ధాంతాలను రూపొందించినవాడు సర్ జార్జ్ కేవ్‌లే అనేబ్రిటిష్ శాస్త్రజ్ఞుడు. ఈయన్నే బ్రిటిష్ ఏయిరోనాటిక్సు పితామహుడంటారు.

1796 లో కేవ్‌లే నేటి విమాన రూపానికి ఆధారభూతమైన బయోప్లేన్ (క్రిందా పైనా రెక్కలు కలిగి ఒక్కొక్కరెక్కను ఒక యంత్రంవున్న విమానాన్ని బయోప్లేన్ అంటారు)ను ఒకదానినిరూపొందించి ఎగురవేశాడు. అది 50 గజాలు మాత్రమే కొద్దిఎత్తులో ఎగిరింది. మళ్ళీ అదేమాదిరిదాన్ని పెద్దప్రమాణంలో తయారుచేసి తనతోట పనివానినామ యంతో ఎగురవేసి విఫలుడయాడు. తరువాత ఆవిరియంత్రంతో నడిచేదానిని రూపొందించాడుగాని, ఆవిరియంత్రం బరువైన దవటంవల్ల ఆ పరిశోధన మానుకొని ''స్లైన్ ఫ్లయింగ్ టాప్'' అనే ఎగిరేయంత్రవిధానంమీద తన దృష్టినికేంద్రీకరించుకొని, విమానాన్ని గురించి ఎక్కువశ్రద్ధ తీసుకోలేదు.

కేవ్‌లే ప్రయోగాల్ని గురించి విని, ఆయన రచనలు చదివి సుమారు 1840 వ సంవత్సరం ప్రాంతంలో విలియం హెన్సన్ అనే ఆయన నేటి విమానరూపానికి దగ్గరసంబంధంగల గ్లైడర్నను సిద్ధాంతాలప్రకారం తయారు చేశాడు. జాన్‌స్ట్రింగ్‌ఫెలో అనే ఇంకొక శాస్త్రజ్ఞుడు హెన్సన్ ప్రయోగాలుచూసి సంతృప్తిపడి ఆయనతోసహకరించి కృషిచేయటానికి వచ్చాడు. 1842లో వీళ్ళిద్దరూ కలిసి ఏరియల్ ట్రాన్సిట్ కంపెనీ నొకదానిని స్థాపించి, మానోప్లేన్ (ముఖ్యభాగానికి అటైపు ఈటైపు రెక్కలుండి యంత్రసహాయంతో నడిచేదానిని మానోప్లేన్ అంటారు. ఇదేప్రస్తుత విమానరూపం). రూపాన్ని తయారుచేసి ధనసహాయంకోసమై నాటి ఇంగ్లండు పార్లమెంటును అర్థించారు. కాని వాళ్లేమీ సహాయంచేయలేదు. దీనితో నిరుత్సాహపడక ఉత్సాహంతోనే ప్రయోగాలు సాగించి స్టీమ్‌ఇంజనుతో నడిచే మానోప్లేన్‌ను నిర్మించారు. హెన్సన్ ఒక్కడే రెండు ప్రొపెల్లర్లు కలిగి స్ప్రింగ్‌సహాయంతో నడిచే మానోప్లేన్‌ను రూపొందించాడు. స్ట్రింగ్‌ఫెలోకూడా చిన్న ఆవిరియంత్రాన్ని స్వయంగా తయారుచేసి దాన్ని మానోప్లేన్‌కు అమర్చి ఇంగ్లండ్‌లో ''కార్డ్''అనేచోట జూన్ 6,1848 న పైకెగుర వేశాడు. అది కొద్దిదూరం ప్రయాణంచేసి

(మిగతా 8 వ కాలంలో)

ఆర్. రాఘవయ్య
(హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్)
బెంగుళూరు

నవంబర్ 14 న విజయవాడలో జరిగిన పిల్లల ఆరోగ్య, అందచందాల పోటీలో ప్రథమ బహుమతి పొందిన చి. పాళం వైకుంఠపుర శ్రీనివాస కోటిరెడ్డి

(8 వ కాలం తరువాయి)

విచ్చారు? ఏమిచేస్తుంటారు?'' అని భార్య నడిగాడు. ''నేను మీ చుట్టమేమో అనుకొంటున్నా. అంతేకాని అతడు మా బంధువుకాడు'' అని భార్యచెప్పింది. ఇప్పుడర్థమైంది వారిద్దరికీ ఆ వచ్చినవాడు తమ బంధువుకాదని. ''ఓరి వీడి అస్సాదియ్య. వీడెవడో గట్టిపిండంలాగే వున్నాడు. తెల్లారినతర్వాత వీడిసంగతేంటో తేల్చాలి'' అన్నాడు భర్త.

తెల్లవారింది. నిద్రలేవటంతోటే తలుపులు తీసి భార్యాభర్తలు వరండాలోకి వచ్చి చూచారు. రేగివళ్లవాడు హాయిగా నిశ్చింతగా గురకపెట్టి నిద్రపోతున్నాడు. గృహయజమాని అతని దగ్గర కెళ్ళి ఒళ్ళుతట్టి నిద్రలేపాడు. రేగిపళ్లవాడు ఒక్కసారి వులిక్కిపడిలేచాడు. కళ్ళునులుముకుంటు అటూ యిటూ చూస్తున్నాడు. అప్పుడు యజమాని అతనిని, ''ఏయ్! ఎవరునువ్వు? ఎందుకువచ్చావ్? నీకూ మాకూ సంబంధం యేమిటి?'' అని అడిగాడు.

''నేను రేగివళ్లమ్ముకునేవాణ్ణి. మీకూ నాకూ బాదరాయణ సంబంధం వుంది. అందుచేత వచ్చా''నన్నాడు తడబడకుండా రేగిపళ్లవాడు.

''బాదరాయణ సంబంధమా! ఏమిటది?'' అని అడిగాడు యజమాని.

''ఔను. బాదరాయణ సంబంధమే. అది యెట్లాగంటే వినండి చెప్తా: నేనురేగిపళ్లమ్ముకొనేవాణ్ణి. నా బండిచక్రంకూడా రేగిచెక్కతో చేయబడిందే. మీ యింటిముందు రేగిచెట్టుంది ఆ రేగిచెట్టుకు, నా బండిచక్రానికి సంబంధం వుంది. అదే బాదరాయణ సంబంధం. సంస్కృతంలో 'బదరీ' అంటే 'రేగి' అని అర్థం. అట్టి రేగిచెట్టు సంబంధమునకే 'బాదరాయణ సంబంధం' అనిపేరు. ఆ సంబంధం వుండటంవల్లనే నేను మీ యింటికి వచ్చా!'' అంటూ వక్కలగా పరచుకొన్న కండువా తీసి దులిపి బుజాన వేసుకుంటూ 'ఇక నేవస్తా!'అనిచల్లగా జారుకున్నాడు.

అప్పటినుండి 'బాదరాయణ సంబంధం' అనేది లోకంలో వాడుకలోకి వచ్చింది.

—గుంటూరి గౌరీనాథశాస్త్రి.
విజయవాడ—3.

సంజ వేళ చిత్రం:— ఎమ్. ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యేశ్వరరాజు, వరి పేడ్ర

అందరమూ ఒకటే

వేదరులం మనమంతా ఏకోదరులం
మనమంతా భరతమాత బిడ్డలం!
భారతీయులం
మతములు వేరని మనుతల పరవకు
మతముతో మనకు పనియేలేదు.
అందరిభావమూ లోకటే అయితే
మనమూ మనసూ ఒకటేగా.
భాషలు వేరను భావమువలదూ
జాతులభేదము తొలగించూ
జాతిభాషల భేదములెందుకు
అందరివీతులు ఒకటే అయితే
పేదలు ధనికులు వేరని భ్రమయకు
రాజా పేదా అందరుకూడా ఒకే
భూమిపై పుట్టినవారుగా
అందరి రక్తం ఒకటేగా
కళాకాంతులు మంచిమనసులు
నీతీ నియమం మనలో వుంటే
మన కే కొదువా రానే రాదుగ
భారతదేశం వర్థిల్లునుగా.

—కాంతిశ్రీ

చిన్న కథ :

బాదరాయణ సంబంధం

దూరపుబంధుత్వాన్ని చెప్పేటప్పుడు పెవరన్నా సామాన్యంగా 'బాదరాయణ సంబంధం' అనే పదాన్ని వాడుతుంటారు. ఈ పేరు దీనికెలా వచ్చింది—అని అడిగితే వారే చెప్పలేరు. కొన్ని కొన్ని పదాలు వ్యవహారంలో బాహాటంగానే వుపయోగింప బడుతుంటై కానీ మాక్షింగా విచారిస్తేగాని వాటి అర్థాలు తెలియవు. ఈ 'బాదరాయణ సంబంధం' అనేదికూడా అటువంటి వాటికి జెందిందే. అసలు దీనికీపేరు రావటాని కో కారణంవుంది.

చాలాకాలంక్రితం ఒకవూళ్లో ఒక రేగిపళ్లమ్ముకొనే వాడుండేవాడు. అతడొకసారి తన బండిలో రేగిపళ్లు పోసుకొని వాటి నమ్ముకోటానికి ఆ సమీపాన వున్నపట్నానికి కెళ్లాడు. పళ్లన్నీ అమ్మేటప్పటికి చాలా ఎండపడింది. ఏదన్నా చెట్టునీడన కాసేపువిశ్రమించి పోదామనుకొని అతడటూ యిటూ చూచాడు. కొంచెందూరంలో ఒకరింటిముందు ఒకరేగుచెట్టు కనిపించింది. దాని కొమ్మలు బజారుమీదికి విస్తరించటంవల్ల దాని నీడ రోడ్డుమీద వ్యాపించింది. రేగిపళ్లవాడు తన బండిని ఆ నీడలో ఆపాడు. ఎద్దులను బండికి కట్టి ఎదురుగా వున్న యింట్లోకి మంచి నీళ్లకని వెళ్లాడు. ఆసమయంలో ఆ గృహయజమాని యింట్లోలేడు. అతని భార్యమాత్రం వుంది. ఆమె, రేగుపళ్లమ్ముకునేవాడు ఇంట్లోకి రావటంచూసి అతడు తన భర్తకుసంబంధించిన వ్యక్తి అయివుంటాడని చేయాల్సిన అతిథి మర్యాదలన్నీ చేసింది. స్నానం, భోజనం అన్నీ అయి రేగిపళ్లవాడు విశ్రాంతి తీసుకున్నాడు.

సాయంకాలం అయింది. యింటియజమాని వచ్చాడు. అతడు రేగిపళ్లవాణ్ణిచూచి అతడు తన భార్యతరపు చుట్టమై వుంటాడనుకొని పూరికే యోగక్షేమాలు మాత్రం విచారించి పూరుకున్నాడు. ఈవిధంగా ఆ యింటియిల్లాలు రేగుపళ్లమ్ముకొనేవాణ్ణి తన భర్తవైపు బంధువనీ, గృహయజమాని తన భార్యయిలాకా చుట్టమనీ అనుకొని అతన్నిగౌరవిస్తున్నారు.ముఖమోటంతో వారు, అంతెవరెందీ ఒకరినొకరు అడగలేక పోతున్నారు. భార్య నీ విషయం అడుగుతే, పోషించలేక ఆవిధంగా లాసడుగుతున్నట్లు ఆమె బాధపడుతుందేమో అని భర్తపుద్దేశం. భార్యకూడా ఆ వుద్దేశంతోనే తన భర్తను అడగలేకపోతున్నది. ఈవిధంగా వారు, అసలు విషయం తెలుసుకోక మెదలకుండా వూరుకోవటంవల్ల కొన్నిరోజులుగడిచాయి. రేగిపళ్లవాడుకూడా అయాచితంగాతనకుపిండివంటలతో భోజనం లభిస్తుంటే, 'భేష్' ఈవద్ధతి చాలా బాగుందనుకొని అక్కడే తిష్టవేశాడు.

ఇంతకుమునుపెందు ఆ యింటికి ఎవరైనా బంధువులువస్తే రెండు మూడురోజులకన్నా ఎక్కువ వుంటుంజరిగేదికాదు. వీడు ఇన్నాళ్ళు వుండటంవల్ల గృహయజమానికి అనుమానం వేసింది. ఆ రాత్రే యజమాని సంతోష సమయంలో, ''ఆ వచ్చినవారు మీకుబంధువా?

(మిగతా 6 వ కాలంలో)

ఎవరీ సైకిల్‌వాలా?

చిరంజీవి అద్దేపల్లి ప్రసాద్, అద్దేపల్లి సుజాత

మీకు తెలుసా? (జవాబులు)

1. విద్యుచ్ఛక్తిని కొలిచే సాధనం.
2. తంతివార్తలు పంపడానికి పుపయోగపడే సాంకేతికభాష.
3. సూక్ష్మక్రిములతోగూడిన ఒకవ్యాధి.
4. విద్యుచ్ఛక్తికలిగియుండి విభజింపబడని ఒక పరమాణువు.
5. 'సి' విటమిను శరీరంలో లోపించటంవల్లకలిగే ఒకవ్యాధి.
6. క్రిష్టియన్‌పోర్ట్, బొంబాయి.
7. డాన్‌బెండెన్. ఈయన ఒకమైలు దూరం 3 నిమిషాల 58.7 సెకండ్లలో పరుగెత్తాడు.

—సేకరణ: ఎ. ఎస్. ఆర్.

తారాబలం-చంద్రబలం

15—12—1963 మొదలు 21—12—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. వృశ్చికం, ధనుస్సులలో సూర్యుడు. ధనుస్సులో బుధ, కుజ, తెల్పులు ధనుర్మకరాలలో శుక్రుడు. మకరంలో శని. మీనంలో గురుడు. వృశ్చిక, ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

(ప్రత్తి మొదలైన వ్యాపారములు—నిలుకడ,మానెలు, పత్తి మొదలు—స్వల్పతేజ, పసుపు—మందము.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

కలిసివచ్చేకాలం. తలచిన పనులకు అనుకూలం. గొప్పవారిస్నేహం, కోరినసాయం లభిస్తాయి. నూతననిర్మాణ వివాహాది శుభకార్యాలోచనలు సుముఖంగా కలసివస్తాయి. సంతానప్రాప్తి మొదలగుశుభములు సమకూరుతవి.దైవకార్యాలు నెరవేరుతవి. వృత్తి మార్గాలలో విరోధులు తమ స్థితిని తెలిసికొని తప్పుగా తప్పుకుంటారు.ఉద్యోగంలో హెచ్చుదారిగే అవకాశాలున్నవి. పట్టుదల ప్రయత్నం అవసరం. మీ శ్రమ వృథాపోదు. వ్యాపారంలో మీ ఆలోచనలు, మిత్రత్వం ఫలిస్తవి. ప్రయాణమూలక కార్యసిద్ధియును, గౌరవధన లాభములును సమకూరుతవి.

వృషభం

(కృత్తి. 2,3,4 పా., రోహిణి, మృగ. 1,2పా.)

ఇదివరలో ప్రారంభిన విషయాలలో ఫలితం బాగుంటుంది. వ్యవహార చిక్కులను తొలగించుకొని సుఖంగా బయటపడుతారు. ఉద్యోగంలో కొంచెం శ్రమ కనుపిస్తున్నా నిగ్రహించి అధికారుల అదరాభిమానాలను పొందగలుగుతారు. కొందరికి బాధ్యతగల ఉద్యోగం, అదృష్టకర మైన స్థలచలనం సంభవిస్తుంది. వ్యాపారం లాభదాయకంగా సాగుతుంది. ఆత్యాశకుపోయి స్పెక్యులేషన్ వంటి వ్యాపారాలకు దిగకండి. రాజకీయాలలో పరిశ్రమచేయువారికి ప్రభువర్గమున గౌరవస్థానము లభిస్తుంది. కుటుంబ విషయాలలో ఏదో కొంతకు మించి ఖర్చు అవుతుంటుంది. ఏదో విధంగా సమర్థించుకొంటూ ముందుకు పోకలుగుతారు. పిల్లల అనారోగ్య విషయాలలో, ప్రయాణాలలో నిర్లక్ష్యం పనికిరాదు.

మిథునం

(మృగ. 3, 4 పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా.)

స్వంత పనులను సమర్థించుకొనుటయేగాక బంధుమిత్రులకు సాయపడవలసిన పరిస్థితికూడా తప్పనిసరి అవుతుంటుంది. వివాదగ్రస్తంగా ఉన్న వ్యవహారాలను, వ్యక్తులను ఒకదారికి తెచ్చి ముఖ్య ప్రయోజనాన్ని సాధించకలుగుతారు.సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలను ఎదుర్కొంటూ ముందుకు పోవలసివస్తుంది. ఉద్యోగ రీత్యా కొందరికి స్థలచలనాది మార్పులు తప్పకపోవచ్చు. ప్రయాణ సూచనలున్నవి. దైవానుగ్రహమున అవసరములకు తగిన ఆదాయం సమకూరుతుంది. కుటుంబకలహం, కళత్రమునకు స్వల్ప అనారోగ్యం సూచించి సమసిపోతవి. ఖర్చు మిగుల అపురం.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

ఇంతకుముందుకన్నా మీ పరిస్థితి అన్ని విధాలా మెరుగ్గా కనుపిస్తుంది. నూతన నిర్మాణ వ్యాపార పరిశ్రమాభివృద్ధికి సంబంధించినపనులు నిరాటంకంగా సాగుతవి. వ్యవహారానుకూలం. మీ వాదనలకు బలం, వ్యాయం సమకూరుతుంది. ఇతర ప్రదేశాలలో గౌరవ ధనలాభములను, భూ, గృహవసతులనుండి ఆదాయమును ప్రభువర్గ ప్రీతియును పొందకలుగుతారు. తీర్థయాత్రాఫల సిద్ధులు కలుగుతవి. ఉద్యోగాభివృద్ధి నూతనోద్యోగ ప్రాప్తి, వ్యాపార మూలక ధనలాభం. ఆస్తికి అప్పుకు సంబంధించిన వ్యవహారాలకు అనుకూలాలం లభిస్తుంది. నిష్ప్రయోజన కరమగు వాదోపవాదాలకు, వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వరాదు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్త 1 పా.)

ఏపనికి అతిగా నమ్మవద్దు, సాధ్యమైనంతవరకు స్వశక్తిపై ఆధారపడి సాగిపోవటం మంచిది. ఆరంభంలో కొంత శ్రమతోచినా చివరకు అన్ని పనులు సక్రమంగా నెరవేరుతవి. వృత్తి మార్గాలలో మీ ఆలోచనలు అనుకూలిస్తవి. చిత్రకళలలో సినీమారంగాలలో పరిశ్రమచేయువారి సమర్థతకు తగిన అవకాశములు, సంఘంలో మంచ్యాన్ని ఎన్నికలు లభిస్తవి. ఉద్యోగ, వ్యాపారాలలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. అధికారులతో, నౌకరులతో మితంగా ఉండటం అవసరం. తొందరపడి చేతికందిన ఆదాయాన్ని వృథాగా వ్యయపరచకండి. కుటుంబ విషయాలలో ధన సంబంధంగా ప్రత్యేక అవసరములు కలుగవచ్చు. పిల్లల ఆరోగ్య విషయాలలో అశ్రద్ధతగదు.

కన్య

(ఉత్తర2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

గ్రహస్థితి కొంత అనుకూలతను సూచిస్తుంది. తలచిన పనులు, ప్రయత్నములు సక్రమంగా నెరవేరుతవి. వ్యవహారానుకూలం. అనేక సందర్భాలలో మీమాటకు గౌరవం, పెద్దల సానుభూతి లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ముందుకు సాగుతవి. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. కుటుంబ విషయాలలో స్వల్ప అభిప్రాయభేదాలు అనుపించినా మీ మాటకు తిరుగుండదు. సాహితీ మార్గాలలో ముందుకు పోకలుగుతారు. దైవకార్యాలు నెరవేరుతవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

మీ న్యాయవర్తనమే మిమ్ము తోడ్పడుతూ అన్నివిధాలా ముందుకు నడుపుతుంది. ఇంతకుముందు అసాధ్యంగా తోచిన వ్యవహారాలన్నీ అనుకూలంగా కలసివస్తవి.అభివృద్ధి మార్గాల అనుసరించి తరచు ప్రయాణాలు, ఖర్చులు విశేషంగా ఉంటవి.సాహితీ మార్గాలలో,సంఘకార్యాలలో గౌరవంలభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో భయాందోళనలు తొలగి, ధైర్యస్థైర్యములు ముందుకుపోవ అవకాశములు లభిస్తవి. ఆర్థికస్థితియును కొంత మెరుగుగా కనుపిస్తుంది. భూగృహవసతులనుండి ఆదాయం సమకూరుతుంది. కుటుంబ విషయాలలో సుఖము, శాంతి లభిస్తుంది. ధనాధికులలో వైరం పెంచుకొనడం ప్రస్తుతానికి తగదు.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూ, జ్యేష్ఠ.)

ప్రత్యక్షంగా జరిగే అపకారం అగుపించకపోయినా మనస్సుమాత్రం పరిపరి విధాలపోతూ ఉంటుంది. అశక్తతను, అధైర్యాన్ని ఆపాదించుకొంటూ అందివచ్చిన అవకాశాలను కూడా జారవిడుస్తుంటారు. అంతమాత్రాన మీ స్థితిగతులకు ఏవిధంగాను భంగం జరుగదు. వృత్తి వ్యాపారాలు యథాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోతుంటవి. ఆర్థికస్థితి పెరుగకపోయినా అవసరములకు లోటుండదు. పరపతితో పనులు సాగిపోతుంటవి. కుటుంబ విషయాలలో ఏదో కొంత అసంతృప్తి తోస్తుంది. స్వల్పవిషయాలను పెద్దవిగాచేసి యోచిస్తూ మీమనస్సును వ్యాకులపరచుకోవద్దు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ముఖప్రీతి మాటలతో పెవాళ్లు తమ పనులను నెరవేర్చుకొనుటకు కొందరు సిద్ధపడుతుంటారు. మోమాటములకు పోయి, లేనిపోని శ్రమను కొనితెచ్చుకోవద్దు. సాధ్యమైనంతవరకు ఇతరుల తగాదాలలో తటస్థంగావుండి గౌరవం దక్కించుకోవడం మంచిది. ఉద్యోగ, వ్యాపారాలలో మీ హెచ్చుదారి పెరుగుతుంది. ఇంతకుముందు మీ తొందరపాటువలన కలిగిన లోటుపాటులను సమర్థించుకొనకలుగుతారు. ఎదురుచూస్తున్న ఆదాయం అందివచ్చి తలచినపనులు, ప్రయాణాలు ముందుకుసాగుతవి. కుటుంబంలో సుఖము, సంతోషము లభిస్తుంది. విద్యార్థులకు విద్యలలో, పోటీలలో విజయం సమకూరుతుంది.

మకరం

(ఉష 2, 3, 4. పా., శ్రవ, ధని 1, 2 పా.)

నూతన కార్యక్రమం ఏది తలపెట్టాలన్నా వెంటనే అవకాశం చిక్కకపోవచ్చు. అనారోగ్యమో, ఆర్థికలోపమో ఆ సమయానికి అడ్డువస్తుంటుంది. సమయంలో సాయపడవలసినవారుకూడా తటస్థంగా ఉండిపోతారు. కాని దైవానుగ్రహం వల్ల మీకు ఎట్టిలోపం జరుగదు. సమయానికి ఏదోవిధంగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతుంటవి. ఉద్యోగ, వ్యాపారాలలో కొంత అనుకూలం, ఆదాయం లభిస్తుంది. ప్రస్తుతం ఎట్టి మార్పులను తలపెట్టక ఉన్నదున్నట్లుగా సాగిపోవటం మంచిది. అనారోగ్యములు తొలగి కుటుంబంలో సుఖము, సంతోషము లభిస్తవి. నూతన వ్యక్తుల స్నేహం, సహాయం సమకూరుతుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా., శత, పూభా. 1, 2, 3 పా.)

యోగప్రదమైనకాలం. నూతన మార్గాలను తలపెట్టి మీ ఆదాయాన్ని, అంతస్థును అభివృద్ధి పరచుకొనవలసిన సమయం. ఏ పని తలపెట్టినా నిరాటంకంగా ముందుకు సాగుతుంది. నూతన నిర్మాణ వివాహాది శుభకార్యాలోచనలు సుముఖంగా సాగుతవి. మీకష్టసుఖాలకు తోడ్పడి ముందుకు నడుపించగల స్నేహం లభిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగుతవి. కొందరికి లాటరీవంటి వ్యాపారాలలో ధనలాభం సమకూరే అవకాశాలున్నవి. ఎల్లప్పుడు పదుగురి స్నేహితులతో సుఖంగా కాలక్షేపం సాగిపోతుంది.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి.)

ఎవరి మాటలను అతిగా విశ్వసించకండి. ప్రత్యక్షంగా ఫలితం సమకూరేవరకు ప్రయత్నం మానరాదు. నూతన మార్గాలలో ధనాదాయ ప్రయత్నాలు అనుకూలించి వ్యాపారిక తొందరలను కొంతవరకు సర్దుబాటు జేసుకొన కలుగుతారు. అధికార వర్గంలో మీ మాటకు గౌరవం అభిస్తుంది. ఇతరుల తగాదాలలో నిందలు మీపైకి వచ్చే అవకాశాలున్నవి. కవ్వించి కలహింపజూచువారును కొందరు లేకపోలేదు. ఏ సందర్భంగానూ మీ నిగ్రహశక్తిని కోల్పోరాదు. ఉద్యోగ, వ్యాపారాలు, రాబడి మొదలగునవి అన్నియు యథాక్రమంలో సాగిపోతుంటవి. ధన సంబంధంగా బంధు మిత్రులతో కలహ ప్రసంగాలు వచ్చే సూచనలున్నవి. ప్రయాణాలలో నిర్లక్ష్యం పనికిరాదు.

బాక్‌లా
384 గ్రాముల పట్టు వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు.
ది బాక్‌లా ఔషధాలయం 140 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

బొమ్మల భారతం.... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

'దీపశిఖా కాళిదాసు'

(5 వ పేజీ తరువాయి)

ఈయన చూపిన కల్పనతపొందికగమనింపదగినవి. తనకాటి దంతకథలనుండియు, పురాణముల నుండియు సంగ్రహించిన రఘువంశకథను ఇతడు కావ్యానుగుణముగా మలచెను. ఇందు 27 రాజుల చరిత్రను కావ్యవస్తువుగా గ్రహించెను. దీనియందు వస్తు—ఐక్యము లేదు. ఇక రక్తి కట్టుట యెట్లు? అందరిపుట్టుకలను, పట్టాభిషేకములను, స్వయంవరములను వర్ణించవలెనా కొన్నచో అది యొక పంచాంగముపలె సిద్ధమై రసహీనమై మొగమొత్తునది యగును. ఆ చిక్కునుండి బయటపడుటకు ఈతి డొంకతిప్పు ఎత్తెను.

ఒకొక్కరాజులోని ఒకొక్క ఉత్కృష్టజీవిత సంఘటనమును ఎన్నుకొని సందర్భానుసారముగా ఒకన్నపుని కుమారోదయమును, వేరొకని పరాక్రమమును, ఇంకొకని స్వయంవరమును, మరియొకని పట్టాభిషేకమును వర్ణించి భిన్నపుష్పములతో కూర్చిన ఒకే ఒక్క సుందరపుష్పమాలగా తన కావ్యము నెత్తి చూపెను. మదీర్ఘ రామాయణకథను క్లుప్తసుందరముగా నూరు పద్యములలో కుదించెను. తరువాత సీతారాముల తిరుగు ప్రయాణము విమానయానమున సాగుటనుగూడ వెంటగొనిపోయి ఉన్నతభాగములను ఒకదొంతువుతో వర్ణించి చూపి తన కథనచాతురికి వన్నెపెట్టెను.

కుమారసంభవకథను తిరిగి వ్రాసిన 10 పురాణకూడ కాదు. వస్తునిర్దేశము, తపోభంగము, మన్మథదాహము, పార్వతితపస్సు, పెండ్లి రాయబారము, పార్వతీపరమేశ్వర వివాహము— ఈ రేఖలనుమాత్రము ఉపాధిగా గైకొని పురాణారపించుటంటి కవితను పిప్పి కావ్యమంతటిని సౌందర్యభరితము చేసెను.

కథను అడుకపడినచోట, రసపుష్టి కారములు లేనిచోట రెండో మూడో శ్లోకములు వర్ణనమునకుగాని రసమునకుగాని పట్టుదొరకినా ఏదులు శ్లోకములు పరువులెత్తును.

మేఘదూతమున ముగ్గురే పాత్రలు. అందొకటి తెరచాటున. వీరిమధ్య రేఖామాత్రముగ నడచిన కథ కావ్యవస్తువు.

కుబేరుడు తనభృత్యునిపై కోపమువచ్చి ప్రియావియోగదుఃఖము ననుభవింపు మని శపించెను. పాప మాయక్షప్రవాసి రామగిరిపై జడినాడు. వర్షకాలము వచ్చినది. నదులతోబాటు యక్షుని విప్రలంభ దుఃఖము పొంగినది. కని ఈ కథపై తన లేఖినితో అద్భుతము వర్షించినాడు.

కావ్యప్రాణమున రససిద్ధి మొదల యాతని శ్రద్ధ. ప్రవణత నిరుపమానమైనది.ఆయాఘట్టములను చూచినపుడు ఈతడు వీనికొరకే కావ్యము వ్రాసినాడేమో యనిపించును. దిలీపుడు మహోయా సింహమునెదుట మూపు త్యాగసిరము, రఘువు మహేంద్రుడు నెదిరించుపట్టున ప్రదర్శించిన ప్రతాపశిరము, అజేందుమతుల, గిరిజాశంకరుల, యక్షయక్షిణుల, అగ్నివర్ణవిలాసినుల శృంగార పారమ్యము, అజరతి విలాపములందలి కరుణ వృత్తి, తాటకా శూర్పణఖా సన్నివేశములందలి బీభత్స హాస్యములను అనన్యసాధ్యములై ఆయా కావ్యములందు అపూర్వముగా రాణించుచున్నవి.

ఇక రచనకు దీప్తినిచ్చు కావ్యశిల్పములో ఈయన మెలకువలు దర్శనీయములైనవి.

పురాణకవితయందలి శైథిల్యమును తప్పించి ఈతడు తన పద్యబంధమునకు చిక్కదనము నిచ్చెను. అర్థవాణీసారళ్యమును మన్నించుచునే తన కవితలో ప్రౌఢోక్తిని పలికించెను. రామాయణము సుందరకాండమునందలి చంద్రవర్ణనము, దయనీయసీతావర్ణనములతో ఈతని హిమవద్వర్ణనము తపఃకృశపార్వతీవర్ణనమును పోల్చి చూచినచో కొంతవరకు ఈ విషయము స్పష్టమగును. ఈతని రఘువంశమునందలి అగ్నివర్ణాంతఃపురవర్ణనము చూచినచో వాల్మీకి రావణాంతఃపురము జ్ఞాపకమువచ్చును. దానిపై నితడు చూపిన మెరుగులును ప్రత్యక్షమగును.

ఈతని శయ్యారచన మొక పూలతోట. ఒక విచిత్రమైన నాదసౌష్ఠవము ఇంపుమింపు ప్రతి పద్యమునందును సంగీత మొలికించుచుండును.

'శయ్యాగతేన రామేణ మాతా శాతోదరీ బభౌ
సైకతాంభోజబలినా జాహ్నవీవ శరత్కృశా!'

ద్వితీయార్ధమందలి స, జ, శ వర్ణములు తెలుగు యతిసాగను సంతరించుకొని మాత్రాశాత అక్షరములలో సంగీతము నూదినవి.

ఈతడు ఒక్క రఘు 9 సర్గలోతప్ప మరి యొచ్చటను పనిగట్టుకొని శబ్దాలంకారములు చెక్కలేదు. ఆయనుకున్నైనను తక్కిన కవులకంటె నిపుణముగా నిర్వహించెను.

అర్థాలంకారములలో ఉపమకు కాళిదాసు పెట్టినది పేరుగదా! ఆ ఉపమానైలూపిచే ఎన్ని ప్రేమములు వేయించవలెనో అన్నియు వేయించినాడు.

మూర్తములకు అమూర్తములకును, ప్రాణులకు అప్రాణులకును ఉపమానమును రకరకముగా ప్రస్తరించి చూపెను. మచ్చునకు:

''సుమిత్రా లక్ష్మణశత్రుఘ్నులను కనుట, చక్కగా నేర్పినవిద్య ప్రబోధవినయములను కన్నట్లున్నది.''

1. ''సుతౌ లక్ష్మణశత్రుఘ్నౌ
సుమిత్రా సుషువే యమౌ
సమ్యగాగమితా విద్యా
ప్రబోధవినయావివ''—రఘు. 10

2. కోపన యగుటచే కేయిభర్తచే ఒదార్పబడి రెండు వరములను వెలిగక్కెను. ఎట్లనగా ఊరడింపబడి భూమి వర్షాకాలము వేడినీటి ఉద్భవించి తొలకరిజల్లునకు తడిసిన భూమిపుట్టనుండి రెండు త్రాచుపాములను గ్రక్కినట్లు—

''స కిలాశ్వాసితా చండీ
భర్త్రా తత్సంశ్రుతౌ వరౌ
ఉద్వవామేంద్రసిక్తా భూః
బిలమగ్నా వివోరగౌ''—రఘు. 15.

ఈతని ఉపమానస్వారస్యము ఆలోచించిన కొలది ఆస్వాద్యమగుచుండును.

అర్థాలంకారములలో ఈతని అభిమానమును చూరగొన్న మరియొకటి అర్థాంతరన్యాసము. ఈతని అర్థాంతరన్యాసములు వానుడులై ప్రసంగాభరణములై హృదయమును పట్టుకొనును.

1. శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్.

(కపటబ్రహ్మచారి పార్వతి తపోభూమికి వచ్చి ఆమెను కుశలప్రశ్నవేయుచు శరీరమునకు మించిన శ్రమను పడుటలేదుగదా అనుచు నిట్లనెను) ఏధర్మము సాధింపవలె నన్నను శరీరమే మూలముగదా!

2. న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్.

(వధువు వరుని కోర నక్కరలేదు) రత్నము వెదుకబడును గాని వెదుకదుగదా!

3. కామార్తా హి ప్రకృతికృపణా చేతనాచేతనేషు.

(విరహి యక్షుడు మబ్బును బతిమాలెను.) కామపీడితులకు చేతనా చేతన పరిజ్ఞానము లోపించునుగదా!

కావ్యమున నాటకత్వమును, నాటకమున కావ్యత్వమును చూపుట ఈయన చేయు రచనా చమత్కృతులలో నొకటి. రఘువంశములోని దిలీప సింహ, రఘు మహేంద్ర, కౌత్స రఘు—సంభాషణములును, కుమారసంభవమునందలి ఇంద్ర మన్మథ, పార్వతీ బ్రహ్మచారి సంభాషణములును చూచినచో ఈయన విరచించిన వాక్యవాతురి నిశితనాటకమ్మూర్తిని కల్గించును. శాకుంతలములోని రథవేగవర్ణనము, దుష్యంతుని స్వర్గావతరణము మున్నగునవి కావ్యమాధురిని వెలార్చును.

ఆయన ఒకానొక ప్రభువు నాస్థానములోనే ఉండవచ్చును. ఆ ప్రభువు గౌరవనన్మాన లాలితుడును గావచ్చును. కాని ఏప్రభువు ఇచ్ఛా విలాసములకును కావ్యము చెప్పలేదు. అతని కావ్యరచనకు పరమప్రయోజన మున్నది. లక్ష్యమున్నది. సందేశమున్నది. అది వాచ్యముగ పేలనముగ నుండక వ్యంగ్యమై భవమున పరివలింపనుండును.

రఘు కావ్యమున దిలీప, రఘు, అజ, రామ చంద్రులలో ధర్మార్థ కామ మోక్ష పరమార్థములను స్ఫురింపజేసెను.

రఘువంశ ప్రథమప్రభువు దిలీపునకును, చివరిరాజు అగ్నివర్ణునకును గల ఉచ్చనీచత్వముల అంతరమును స్పష్టముగ చిత్రించి మానవ జీవనస్థితిపై వ్యాఖ్యానము చేసెను.

శరీరశోభాలావణ్యములు విశుద్ధప్రేమకు కారణములు కావనియు, హృదయదఘ్నమైన ప్రవృత్తియే స్వచ్ఛప్రేమకు నిదానమనియు కుమారసంభవకథచే స్ఫురింపజేసెను.

మానవులను దేవతల అగోచరస్థితిలోనికి నడిపింప, దేవతలనే మానవులదగ్గరకు తెచ్చి మానవత్వములోని విలువలను పలువిధముల విప్పి చూపెను. హిమవంతునిమేనకాగార్హస్థ్యధర్మము, పార్వతీ కులపాలికాసారళ్యము, పరమేశ్వరుని దాంపత్య భోగానుభవమును ఇందులకు ఉదాహరణములుగా స్వీకరింపవచ్చును.

రఘు, కుమార కావ్యములలోచేసిన దేవతాస్తోత్రములనుబట్టి ఈతడు భ్రాంతియాథాత్మ్యకరహస్యముల నెరిగిన పక్వహృదయుడని చెప్పవచ్చును. ఈతని దృష్టిలో ద్వైతాద్వైత భేదములు అజ్ఞానకృతములు. దీనినే కుమార కావ్యమున నిట్లు ఉగ్గడించెను.

ఏకైవ మూర్తి ర్బిభిదే త్రిధా సా
సామాన్య మేషాం ప్రథమా వరత్వమ్
విష్ణో ర్హరః తస్య హరిః కదాచిత్
వేధాస్తయో స్తా వపి ధాతు రాద్యౌ.

ఒక మూర్తియే మూడురూపములైనది. అందులో ఎక్కువ తక్కువ లెన్నుట అకించిత్కరము. విష్ణువునకు శివుడును, శివునకు విష్ణువును ఒకప్పుడు వారిద్దరికి బ్రహ్మయును, బ్రహ్మకు వారిద్దరునుఅద్యులు.

తర్వాత వచ్చిన సంస్కృతకావ్యసంసారమంతయు ఈ దీపశిఖవిశిష్టకాంతిలో త్రోవచూచుకొని మెరుగులు దిద్దుకొని ఆ మహాకవికి ఎంతేని ఋణపడియున్నది. సంవత్సరంతరాలలో, లాభనష్టములలో పతనోత్థానములలో చెక్కుచెదరక నిలిచిన భారతప్రతిష్ఠాస్తంభముపై వెలుగునట్టి ఏకైకదీపశిఖ మహాకవి కాళిదాసు గదా!

పద్య శిల్పశాస్త్రం...

(6 వ పేజీ తరువాయి)

వాలరు. దీనికి కావలసిన లక్షణాలు శిల్పవిద్యారహస్యగ్రహణబుద్ధి, సృజనాత్మకశక్తి, యావత్ సద్య సముద్ర మథన దీక్షా దక్షత, దూరదృష్టి ఇన్ని కావాలి. శాస్త్రాలు విశ్వశ్రేయోదాయకాలు మహామభావులే శాస్త్రం వ్రాయగలరు.

పుస్తక పరిచయం

కాలప్రవాహం

రచన : తుర్లపాటి కృష్ణమూర్తి, ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, మూల్యం: రు. 2—50.

రాజా కాలేజీలో చదువుకునే కాలంలోనే ప్రజలలో ఆధ్యాత్మిక, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలోన్నీ విప్లవం తేవాలని అనిపించేవాడు. నానాటికి దిగజారిపోతున్న పల్లెటూళ్ళు అతనిని ఆకర్షించినవి.పల్లెప్రజలలో నానాటికి పట్నాలపై మోజు పెరిగి పోతున్నది. పైపై మెరుగులకు భ్రమపడి, క్షణికానందంకోసం, పల్లెల ప్రజలు నగరాలవైపు పరుగు తీస్తున్నారు. ఇలా మరి కొంతకాలం కొనసాగితే పల్లెలు బంజరు బీడుల్లాగా మారిపోగలవు. ఈ పరిస్థితులు మారాలి. పల్లెల జీవితం కూడా రమ్యంగా శాంతియుతంగా ఆకర్షణీయం కావాలి.

ఇలాంటి ఆశయాలతో రాజా డిగ్రీపుచ్చుకున్న తర్వాత, వికేజీ ఆఫీసరుగా ఒక పల్లెకు వెళుతాడు. రాజు నిర్మలహృదయుడు. కాని ఆ గ్రామంలో కుటిలత్వం ఎక్కువ. సుందరం, కోటయ్య, సుబ్బయ్య, సెట్టి అనే దుష్టచతుష్టయం చేతిలో ఆగ్రామవాసులంతా నలిగిపోతుంటారు. ఆగ్రామాన్ని బాగుచేసి, ప్రజల జీవితం రమ్యం చేయడం రాజా తన కర్తవ్యంగా నిశ్చయించుకొన్నాడు. కార్యనిర్వహణ జరుప్రదమే అవుతుంది. కాని రాజామాత్రం చివరకు తన ఆశయాలకు, తన కార్యాచరణకు బలి అయిపోతాడు.

చక్కటి నవల కాలప్రవాహం. తుర్లపాటి కృష్ణమూర్తి రచయితగాకూడా ఇంపుసొంపులు కనబరిచారు. ఈ నవలలో ఇమిడ్చిన నిరజ, మోహన్ల కథ ఆతనిని ఆతుకులాగానే విడిగానే ఉంటుంది. కాలప్రవాహంలో పాత్రలమితం. కాని ప్రధాన పాత్రల పోషణ, సహజంగానూ, సంపూర్ణంగానూ కూడ ఉంటుంది. నేడు మన దేశాన్ని కలవరపెడుతున్న గ్రామపునరుద్ధరణ ఆశయాలకు రూపం ఇవ్వగలిగిన ఈ 'కాలప్రవాహం' చదువదగినది.

—ఆ. గో.

స్వీకారం

ఆనందబాష్పాలు :
రచన: పి. వి. రత్నం., వెల: రు 3—00., ప్రతులకు: ప్రసాద్ పబ్లికేషన్సు., ఏలూరు.

భగవంతుడన నేమి :
రచయిత: జయదయాల్ గోయెందకా. అనువాదకులు: మల్లిరిపాటి వెంకటసుబ్బారావు. ఎల వర్రు., తెనాలితాలూకా, వెల: రు 0—75న.పై.

సాధన మకరందము :
కర్త: శ్రీ అనుభవానంద స్వాములవారు మూల్యము: రు 1—00., ప్రతులకు: శ్రీఅనుభవానంద గ్రంథమాల., బాపట్ల: గుంటూరుజిల్లా:

సాధనసుధ :
కర్త : శ్రీ అనుభవానందస్వాములవారు., మూల్యము: రు 1—00., ప్రతులకు: శ్రీఅనుభవానంద గ్రంథమాల., బాపట్ల.

శ్రీ అనుభవానందకృత-సర్వసిద్ధాంత సౌరభము

అష్టమ సంపుటము:
ప్రతులకు: శ్రీ అనుభవానంద గ్రంథమాల, బాపట్ల. మూల్యము: రు 3—25.

మోక్షపథము :
గ్రంథకర్త: మల్లి పెనుగుల సత్యనారాయణ, వెల రు. 1—25, ప్రతులకు: మారి పవార లక్ష్మమ్మ, ఏడవవీధి, 206 నెంబరు ఇల్లు, మారేడుపల్లి, సికింద్రాబాద్.

పెంకిపిల :
(పవిత్రమాన పత్రిక, ప్రారంభ సంచిక) సంపాదకుడు: అంబటిపూడి, వెల: 25 న. పై. ప్రతులకు: ఏ.బి.ఎస్. మణ్యం, కేదారేశ్వరపేట, విజయవాడ—3.

పంచాయత్ :
రాష్ట్ర పంచాయతీరాజ్ పరిషత్ అధికార మాసపత్రిక, నవంబరు1963. వెల: 50న.పై.

నాట్యకళ :
త్రైమాసపత్రిక.సంపాదకులు: పసల సూర్యచంద్రరావు, వెల :రూపాయిన్నర, ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ, హైదరాబాద్‌వారి ప్రచురణ.

మూలికా చిత్ర గుణప్రకాశిక :
గ్రంథకర్త, మంత్రి అవన్న పద్మనాభాచార్యులు, మూల్యము:రు.4—00, ప్రతులకు: శ్రీ రమాకుమార వైద్యశాల, కురుమద్దాలి, కృష్ణాజిల్లా.

దేశభక్తి :
(ఏకాంకిక) రచయిత: దోనేపూడి ప్రభాకరరావు, వెల: 50 న. పై. ప్రతులకు: ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలి—2.

ఆయుర్వేదము తిరుగ సర్వాంగ సుందరముగు అష్టాంగములతో ప్రకాశింపవలెను (ఉపోద్ఘాతము)
రచయిత: డా. మాళె కృష్ణారావు, యల్. ఐ. యం. ఏలూరు, వెల: రు. 1—00.

బాలల బొమ్మల బాలసాగమ్మ
గ్రంథకర్త: బూరెల సత్యనారాయణమూర్తి, వెల: రూ. 2—00, ప్రకాశకులు: చందా నారాయణశ్రేష్ఠి, సికింద్రాబాద్.

బాలనాటికలు
రచన: తుర్లపాటి ఆంజనేయశర్మ, పిళ్ళా అప్పారావు, మంకెన భాస్కరరావు, వెల: 50 న. పై. ప్రతులకు: ధామా బాలానందసంఘ ప్రచురణలు, అనకాపల్లి.

ఉదయశంకర్ పబ్లిషర్సు, విజయవాడ వారి ప్రచురణలు:
దేవరకొండ చిన్నికృష్ణశర్మగారి రచనలు:
1. ధర్మవిజయం. (వ్యంగ్య నాటిక) వెల: రు 0—75న. పై.
2. వేములవాడ భీమకవి: వెల రు. 0—75
3. స్వయంకృతాపరాధం: వెల: రు. 0—75
4. మధురమైత్రి: వెల: రు. 0—75.

వాహిని పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2 వారి ప్రచురణలు: దేవరకొండ చిన్నికృష్ణశర్మగారి రచనలు:
1. కథానవనీతము, వెల: రు. 90, 2. భోజచరిత్ర, వెల: రు. 0—90, 3. విక్రమార్కచరిత్ర, వెల: రు. 1—00.

శ్రీ వెంకటేశ్వర స్తవము:
గ్రంథకర్త: వాసా కృష్ణమూర్తి, బి. ఏ. బి. ఇడి., శ్రీకాకుళం, వెల: 0—50 న. పై.

శ్రీ సపర్య:
(షోడశోపచారములు) రచయిత: పాతూరి మధుసూదనరావు, భట్టిప్రోలు, వెల రు. 0—50.

శ్రీనివాస నక్షత్రమాల:
రచన: మూర్తి రామలింగశాస్త్రి, నందిగామ.

భగవన్నామ ప్రభావము:
కర్త: శ్రీరామశరణ్, కుందుర్తి వెంకటనరసయ్య, వెల: 0—40 న.పై. ప్రతులకు శ్రీరామ శరణ్ మందిరము, బద్దాం.

భువనవిజయము:
(నాటిక) రచన : తిమ్మావఝుల కోదండరామయ్య మూల్యం — ఒక రూపాయి. ప్రతులకు:సారస్వత కుటీరము,మదరాసు—21:

అగ్ని ధార:
ఖండకావ్యం. రచన : దాశరథి, వెల : రు. 2—50. ప్రతులకు: విందా నారాయణ శ్రేష్ఠి, సికింద్రాబాద్.

కన్నీటిదీపాలు:
నాటకం. రచన : మహేంద్ర. వెల రు. 2—00. ప్రతులకు : కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, రాజమండ్రి.

పురుషోత్తముడు:
(పరిత్రాత్మక నవల) రచన : కొండూరి నరసింహం, వెల : రు. 1—00. ప్రతులకు : గిరి అండ్ కో, ఎర్రపురం, తెనాలి.

చైనా దురాక్రమణ:
(బుర్రకథ) రచన : యస్. రాఘవేంద్రరావు, వెల : రు. 0—50, ప్రతులకు : గణేశ్ పబ్లికేషన్స్, ఒంగోలు.

వీరపతకం:
చారిత్రాత్మకనాటకం—(ఒంగోలు యుద్ధం) రచన: కె. వి. రామరాజు, వెల : రు. 1—50 ప్రతులకు : కవితా పబ్లికేషన్స్, విజయవాడ.

జీవిత చిత్రాలు:
(మరికొన్ని కథలు) రచన : మధుశ్రీ వెల : రు. 1—50, ప్రతులకు : యమ్. వెంకటేశ్వర్లు, పల్లెపాలెం, (వయా) యానాం.

ఆటలు-ఇంట-బయట:
ఆంగ్ల మూలం : ఎ. పి. సంతాన కృష్ణనాయుడు, పి. ఆర్. సుబ్రహ్మణ్యం, అనువాదం : ఓ. యస్. ఆర్. ఆంజనేయులు వెల : రు. 1—35. ప్రతులకు : స్వధర్మ స్వారాజ్య సంఘ (ఆర్థడాక్స్ నేషనల్ లీగ్) సికింద్రాబాద్—25.

హనుమచ్చరిత్ర:
రచయిత : పురాణం పండ రాధాకృష్ణమూర్తి, ఆధ్యాత్మిక ప్రచారక సంఘం, వీక్షమహలు, రాజమండ్రి : వెల : రూపాయి.

ఆనందోబ్రహ్మ :
(సాంఘిక నాటకం) రచన : కొడాలి గోపాలరావు, వెల : రు. 2—00. ప్రతులకు: ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలి—2.

దీర్ఘకాల శూలలకు దివ్యౌషధము
పరిణామశూలహరి
250 రకములశాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు
అంబేశ్వర ఆయుర్వేదఫార్మసీ REGD
మార్టేరు- ప.గో.జిల్లా ఆంధ్రప్రదేశ్

విక్కో వజ్రదంతి
పళ్ళ ఆరోగ్యానికి
విక్కో వజ్రదంతిని ప్రతి రోజు వుపయోగించిన పండ్లను శుభ్రముగ వుంచి చిగుళ్లను బిగువుగ వుంచును.
Vicco LABORATORIES BOMBAY 14

సొగసైన కురులు

రీటా

ఎప్పుడూ, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

వీటో కంపెని మద్రాసు।

R-20 TG

రేడియో

సోమవారం - డిసెంబరు 16
శక 1885 మార్గశిర 25

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని: రామదాసుకీర్తనలు 6—55సూక్తిముక్తావళి:పల్నాటి వీరచరిత్ర, 7—00తె. వా., 7—15యాభూరి వరలక్ష్మి, 8—15దేశభక్తి గీతాలు:బృందగానం, 8—30 శ్యామలాదేవి:జయలాల్. మధ్యాహ్నము:12—10 హైదరాబాద్ బి పత్రె, 1—00 శ్యామలాదేవి: జయలాల్, 1—30లలితసంగీతం, 1—50తె. వా., 2—00హైదరాబాద్ బి పత్రె, 2—20 హైదరాబాద్ బి పత్రె, సాయంత్రము:6—00 స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—15 సస్యశ్యామలం, 6—20విజయవిపంచి కదంబ కార్యక్రమము ప్రజానవ్నాహం రూపకం చైనాలో జీవితం ప్రసంగం, 7—00తె. వా., 10—35 ఢిల్లీనుండి రిలే, 11—00వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నము: 12—10 వాద్య కదంబం, 2—00 వాతావరణసూచన, యాభూరి వరలక్ష్మి, సాయంత్రము:6—00హైదరాబాద్ ఎ పత్రె, 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం,11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం:6—30శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15చతురంగం, కదంబ కార్యక్రమం, 7—30బి. హెచ్.కనకదుర్గాంబ: వీణ, నగుమోము—ఆభేరి (ఆది) త్యాగరాజ, నరనసాముదానా — కాపినారాయణి (ఆది) త్యాగరాజ. మధ్యాహ్నము: 11—30 రాష్ట్ర గానం, 12—10 భారతదేశం:చైనాభూతం, 12—20లలితసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము: మన పరిహద్దు—రాష్ట్రవాసులు ప్రసంగం, 1—00 బి.హెచ్. కనకదుర్గాంబ: వీణ, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—15నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము: పంచాయతీ రాజ్యములో సాంఘిక సంక్షేమం, కుటుంబనియంత్రణ, 7—00 తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం, 7—30 చింతలపల్లి రామచంద్రరావు, అన్నవరపురామస్వామి:వయొలిన్, యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం, అన్నవరపు గోపాలం:ఘటం, 8—40 చింతలపల్లి రామచంద్రరావు, 9—25వాద్య బృందం, 11—00వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30జి. ఎస్. దండపాణి: వీణ, 8—00 మధురగీతం. మధ్యాహ్నము: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి. సాయంత్రము:5—30 చిట్టిబాబు: వీణ, 6—00విరామసంగీతం, 8—00ఎ. ఎస్. నారాయణస్వామి, 8—40 వేణువు:నిలయ విద్వాంసులు, 9—00 కదంబం, 9—30శర్మాదేవి సుబ్రహ్మణ్యశాస్త్రి: వీణ, ఎస్. వెంకటరామన్: వీణ, కల్పాతి రామనాథన్: మృదంగం, 10—30వాతావరణసూచన,ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ పత్రె, 7—00 తె. వా., 7—15వాద్యగోష్ఠి, 7—30మద్రాస్ ఎ పత్రె. మధ్యాహ్నము:1—00కదంబం,1—40 గీతమంజరి, 1—50తె. వా. సాయంత్రము: 6—35 పి. ఎస్. నారాయణస్వామి, 7—00 తె. వా., 7—15సంగీతమాల, 7—30తార వాద్య కచేరి, 8—00 శ్రోతలు కోరినపాటలు, 8—30మాధవి రాజగోపాలన్, 11—00వాతావరణసూచన— ప్రసార సమాప్తి.

బొంబాయిలో పోలీసులచే తుపాకీ కాల్పులు

పెక్కుమందికి గాయాలు

బొంబాయి, డిసెంబరు 14:— ఇప్పుడు ఉత్తర బొంబాయిలో సమ్మెచేస్తున్న రెండువేల మంది బట్టలమిల్లుల కార్మికులు రాళ్లురువ్వడం వల్ల పోలీసులు వారిని చెదరగొట్టడానికి కాల్పులు చేయవలసి వచ్చింది. దీనిఫలితంగా ఒక కార్మికుడు గాయపడ్డాడనీ అతను ఆస్పత్రిలో చేర్చబడ్డాడని పోలీసులు తెలియజేశారు.

తుపాకికాల్పులకుముందు లాఠీఛార్జి జరుగగా 40 మంది కార్మికులు గాయపడ్డారు. డిప్యూటీకమిషనర్, పలుగురుపోలీసు ఉద్యోగులు, కొంతమంది పోలీసులు కూడా గాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్చారు. 150 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఆప్రాంతమంతా రాళ్లతో, ఇటుకలతో, సోడాబుడ్లతో, గ్లాసులతో నిండిపోయింది.

కార్మికులు సమ్మె ప్రారంభించినందువల్ల బొంబాయిలో 16 బట్టలమిల్లులు లాకౌట్ చేయబడ్డాయి. సమ్మెలో 28 వేలమంది పాల్గొన్నారు. సాయంకాలం కార్మికులు, విజ్ఞప్తిపత్రాన్ని అందచేయడానికి దక్షిణ బొంబాయికి బయలుదేరగా ఈ సంఘటన జరిగింది.

నగర్‌వాలా సస్పెన్షన్ వ్యవహారం

గుజరాత్ అసెంబ్లీలో మంత్రి ప్రకటన

అహమ్మదాబాద్, డిసెంబర్ 13:— గుజరాత్ పోలీసు ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ జె. డి. నగర్‌వాలాను ప్రస్తుతం ఆయనపై మోపబడిన అవినీతినేరాల సందర్భంగా పైకొనవలసిన చర్యలన్నీ పూర్తి అయ్యేవరకు సస్పెన్షన్‌లో ఉంచడానికి నిర్ణయించినట్లు కేంద్రప్రభుత్వం గుజరాత్ ప్రభుత్వానికి తెలియజేసిందని రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ హితేంద్రదేశాయి నిన్న అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ నగర్‌వాలాను గుజరాత్ ప్రభుత్వం నవంబర్ 18 వ తేదీన సస్పెండ్ చేసింది.

ఇది ఇలా ఉండగా, సుప్రీమ్‌కోర్టు నవంబర్ 19 వ తేదీన శ్రీ ఆర్. కె. కపూర్(ఐ. సి. ఎస్.) అనే మరొక అధికారి కేసువిషయంలో తీర్పు ఇస్తూ వెనుకటి ''సెక్రటరీ ఆఫ్ స్టేట్‌సర్వీసు'' లకు చెందిన ఒక అధికారిని సస్పెండ్‌చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం ఒక్కదానికిమాత్రమే కలదని ప్రకటించింది.

అసెంబ్లీలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ శ్రీ దేశాయి, సుప్రీమ్ కోర్టు ప్రకటించిన తీర్పుదృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 20 వ తేదీన శ్రీ నగర్‌వాలా సస్పెన్షన్‌కు సంబంధించిన విషయాలన్నిటిని కేంద్రానికి తెలియజేస్తూ, పరిస్థితిని చక్కదిద్దవలసినదిగా కోరిందని అన్నారు.

నవంబర్ 21 వ తేదీన శ్రీ నగర్‌వాలా కూడా కేంద్ర ప్రభుత్వాధికారులను కలిసికొని సుప్రీమ్ కోర్టు తీర్పుదృష్ట్యా తనని సస్పెండ్‌చేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదుకనుక, పోలీసు ఇన్‌స్పెక్టర్—జనరల్‌గా తిరిగి అధికారాలను స్వీకరించడానికి తనకుగల హక్కును ధ్రువీకరించాలని కోరినాడట.

1961—62 లో ఆర్.టి.సి. ఆదాయం

హైదరాబాద్, డిసెంబరు 14:— ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్‌కు 1961—62 లో రు 27.60 లక్షల నికరాదాయంవచ్చింది. మొత్తం లాభం రు 196.19 లక్షలు.డిప్రిసియేషన్ నిధికి, అభివృద్ధి రిజర్వునిధికి, పెట్టుబడిపై వడ్డీకి కేటాయించిన పిమ్మట పైన ఉదహరించిన నికరాదాయం తేలింది.

రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు రు 88.26 లక్షలు పెట్టుబడి పెట్టాయి.

ఆర్. టి. సి. చైర్మన్ వైస్—అడ్మిరల్ ఆర్. డి. కటారి ప్రభుత్వానికి సమర్పించిన 1961—62 నివేదిక సభావేదికపై నిన్న ఉంచబడినది.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబరు 14:—

వెండి 1 కిలోగ్రాం	250—00
" చిల్లర 10 గ్రాములు	2—55

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు	
వెంటర్ పీపట్సు	69—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో	
మద్రాసు గోడవును వద్ద	165—00
తిరుపుత్తూరు ఆముదమువిత్తు	
మద్రాసు గోడవున్	142—00
కొటన్‌స్వాన్	26—00
కొబ్బరిమావి (16.06 కె.జి.ఎస్)	51—50

గ్రామీణ నీటిసరఫరా పథకాలు

శాసనసభలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 14:— మంచినీటి సరఫరా పథకాలకు 1961—62లో రు. 3,655, 1962 — 63లో రు. 29,608 ఖర్చయినది. ఈ విషయాన్ని నిన్న శాసనసభలో శ్రీ వి. సర్వేశ్వరరావుకు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

1961—62 నుంచి 1963—64వరకూ (1963 సెప్టెంబర్ ఆఖరువరకూ) గ్రామీణ నీటి సరఫరా పథకాలకు మొత్తం రు 303. 75 లక్షలు మంజూరైనదని శ్రీ ఎస్. వెంకటస్వామికి మంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఈక్వలైజేషన్ గ్రాంటు, సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమాలకు జిల్లాలకు మరొక రు 67 లక్షలు లభ్య పడవచ్చని ఆశిస్తున్నారన్నారు.

గుంటూరుజిల్లాలో త్రాగేనీటి వసతు పాయాలు లేనిగ్రామాలు 347 ఉన్నవని, ఈ గ్రామాల నీటి సరఫరా పథకాలకై ఈఏడాది సెప్టెంబర్ ఆఖరువరకు రు 4,43,500 మంజూరైనదని మంత్రి వివరించారు.

ఆకుర్తి గ్రామంలో పరిస్థితి

వాయిదాతీర్మానానికి స్పీకరునిరాకరణ

హైదరాబాదు, డిసెంబరు 12 :— చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకా ఆకుర్తి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితిపై ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి ప్రవేశపెట్టదలచిన వాయిదా తీర్మానాన్ని చర్చించడానికి స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అనుమతించలేదు.

భూఖామందుల దృక్పథంవల్ల ఆ గ్రామంలో ''ఉద్రిక్త'' పరిస్థితి ఏర్పడినదనీ, తమ స్వంత భూములలో పండించుకున్న ధాన్యాన్ని కూడా ఇండ్లకు తెచ్చుకోడానికి దాదాపు నలభై బీద కుటుంబాలకు అవకాశం ఇవ్వడంలేదనీ, స్థానికాధికార్లులకు ఆ కుటుంబీకులు చేసుకున్న విజ్ఞాపనలు నిరర్థకమయాయనీ, ఈ కుటుంబాలకు చెందిన ఒక గృహం తగలబడిపోయినదనీ శ్రీ నాగిరెడ్డి తన తీర్మానంపై ప్రసంగిస్తూ వివరించారు. ఈ విషయంపై చర్చ జరపడానికి అనుమతించవలసిందిగా స్పీకరును అర్థించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ పరిస్థితి శ్రీ నాగిరెడ్డి వర్ణించినంత ఉద్రుతంగా లేదని చెప్పారు. ఈ వివాదం ఒకభూమికి సంబంధించినదనీ, గ్రామంలో తగాదాలకు సంబంధించినదనీ వివరించారు. ఈ వివాదం ఒక మార్గానికి సంబంధించినదనీ, ఈ మార్గంమీదుగా తమ ధాన్యం తోలుకోడానికి రైతులు పట్టుపడుతున్నారనీ, యిదార్గానికి మరో మార్గంగుండా రైతులు తమ ధాన్యాన్ని తీసుకుపోవచ్చుననీ, ఈ వివాదాన్ని మేజిస్ట్రేటు కోర్టు, సివిల్‌కోర్టు విచారణ జరుపుతున్నాయనీ ముఖ్యమంత్రి వివరించారు. కోర్టు ఇచ్చే తీర్పును ప్రభుత్వం అమలు పరుస్తుందని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

శ్రీ డి. సీతారామయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) కూడా ''ఉద్రిక్త'' పరిస్థితిక లదని మాట్లాడారు.

ఈ విషయాన్ని కోర్టులు విచారిస్తున్నాయి గనుక, అవసరమైన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ యిస్తున్నందున స్పీకరు వాయిదా తీర్మానంపై చర్చ జరపడానికి అనుమతించలేదు.

సహకారభూమి తనఖా బ్యాంకి డిబెంచర్లు

ప్రభుత్వగరిష్ఠహామీ హెచ్చించడానికి అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 14:— ప్రతి తాలూకాకు, 1964 వ సంవత్సరాంతానికి, కనీసం ఒక ప్రాథమిక భూమితనఖా బ్యాంకు నెలకొల్పడానికి నిర్ణయింపబడినదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీలో ప్రకటించారు. రాష్ట్ర సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు జారీచేసే డిబెంచర్ల సందర్భంగా ప్రభుత్వహామీని గరిష్ఠ మొత్తం ఇరవై అయిదు కోట్ల రూపాయలకు హెచ్చించేందుకు ప్రభుత్వానికి అధికారం కల్పించే అధికార తీర్మానాన్ని మంత్రి నిన్న ప్రతిపాదించారు.

పదిహేనుకోట్ల రూపాయలమేరకు జారీచేసిన డిబెంచర్లు పదునాలుగుకోట్ల రూపాయలమేరకు అప్పుడే పంచిపెట్టబడ్డాయి. రైతులకు హెచ్చుపరపతి కల్పించవలసిన అవసరందృష్ట్యా హెచ్చుధనం కావలసివచ్చింది. అందువలన ఈ అధికార తీర్మానం ప్రవేశపెట్టవలసి వచ్చినదని మంత్రి వివరించారు.

శ్రీయుతులు పి. విశ్వేశ్వరరావు, సిహెచ్ బాలిరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వావిలాల గోపాలకృష్ణయ్య, ఈ తీర్మానంపై ప్రసంగించారు. వీరికి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ అప్పు దరఖాస్తులపై రెండునెలలలో పరిష్కరించుకునేట్లు చూడబడుతుందని చెప్పారు. అయితే నెలలోపల వీటిని చూడడం సాధ్యపడదని పేర్కొన్నారు. వడ్డీరేటు తగ్గించడం కూడా సాధ్యపడదని చెప్పారు.

మౌఖిక వోటింగుద్వారా తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది.

కార్నియల్ గ్రాఫింగ్

శాసనసభచే బిల్లు ఆమోదం

హైదరాబాద్, డిశంబరు 13:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్నియల్ గ్రాఫ్టింగ్ బిల్లును ప్రాంతీయ కమిటీ నిర్దేశించిన విధంగా నేడు ఆమోదించింది.

ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ ఈ బిల్లును ప్రతిపాదించారు.

శ్రీ సుల్తాన్ సలా ఉద్దీన్ ఒవ్వాసీ (మజ్లిస్) మాట్లాడుతూ ఈ బిల్లు ముస్లింల మత సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు.

శ్రీమతి రోడామిస్త్రీ (కాం) మాట్లాడుతూ తనకు తెలిసినంతవరకూ ఏవర్గానికీ ఈవిధానం వ్యతిరేకం కాదన్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి (సి.డి.ఎల్.ఎఫ్.) మాట్లాడుతూ ఈ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడం మంచిదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకుని ''ఎవరైనా అంధులుగానే వుండాలని తలిస్తే వారికి దృష్టిని ఎవరూ ఇవ్వలేరు. ఈ బిల్లు ఎవర్నీ నిర్బంధించదు'' అని అన్నారు.

తర్వాత ఈ బిల్లు ఆమోదించబడింది.

విజయవాడ ప్రభుత్వకళాశాల రజతోత్సవ సంచిక

విజయవాడ, డిశంబరు 10:— విజయవాడ ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్ ప్రభుత్వ కళాశాల రజతోత్సవ సంచిక పూర్తియైనదని, సంచిక ప్రతులు పూర్వవిద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ బి. జె. సుబ్రహ్మణ్యం (గవర్నరు పేట, థియొసాఫికల్ సొసైటీయెదుటమేడలో) వద్ద లభించునని, రుసుము చెల్లించిన పూర్వవిద్యార్థిసంఘ సభ్యులు పైసంఘ కార్యదర్శి వద్ద తమ కాపీలను తీసుకొనవలసినదిగా రజతోత్సవ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ నేరెళ్ళ లక్ష్మణరావు తెలియజేస్తున్నారు.

ప్రత్యేకమైన పరికరములతో, నిపుణ అనుభవముకల్గి సుశిక్షితులైన పనివారలతో 1964 జనవరి 1 వ తేదీ నుండి ప్రత్యేక తగ్గింపుపై మా అన్నిరకముల కార్లు ''సర్వీసింగు'' చేయగలమని ప్రకటించుటకు సంతసించు చున్నాము.

బస్సులకు రు. 10—00 లు. కారు మరియు జీపులకు } రు. 7—00 లు.
లారీలకు రు. 8—00 లు.

మా అభిమానులు ఈ అవకాశాన్ని వుపయోగించుకొన గోరుచున్నాము.

బి. శేషగిరిరావు అండ్ సన్స్

వాలా మెర్సిడెస్ బెంజి డీలర్లు — టెల్కో సర్వీసింగ్ స్టేషన్.
బందర్ రోడ్ :: విజయవాడ—2
ఫోను: 570 పరికము 2481. గ్రామ్సు: TAMERBENZ.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్

కాపుదల భద్రత కావు. మీ విలువైన వస్తువుల భద్రతకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ వారి సేఫ్టీ వాల్టును ఉపయోగించండి.

హెడ్డాఫీసు: ఏవెన్యూ రోడ్డు, బెంగుళూరు—9
ముఖ్యకేంద్రాలలో బ్రాంచీలు
జనరల్ మానేజర్ : ఆర్. పి. నంద

సరిక్రొత్త మోడల్‌లో ''ఆల్విన్''

రిఫ్రిజిరేటరును పరిచయముచేయుటకు సంతసించుచున్నాము

4.4 cubic feet కెపాసిటి గలది: ఎలక్ట్రిసిటీ ఖర్చు చాల తక్కువ



మా వద్ద రిటైలుగా దొరుకును. వెల రు 1,090 లు (పన్నులు అదనం)
'ఆల్విన్' (పెప్సికోల్డు 6-2) రిఫ్రిజిరేటర్ కూడ రెడీస్టాకుగా దొరుకును. ధర : రూ. 1,500 (పన్నులు అదనం)

డిస్ట్రిబ్యూటర్స్ (కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరుజిల్లాలకు):

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

(H.O.) రాజగోపాలాచారివీధి, గవర్నరుపేట, విజయవాడ-2.
బ్రాంచి ఆఫీసులు : గుంటూరు, భీమవరం.

బ్లెస్సో తో మీరు ప్రతిసారి సకాలంలోనే ఉంటున్నారు

BLESSO

సరైన సమయము చూపటానికి ఖచ్చితంగా చేయబడ్డ అందమైన ఈ అలారం క్లాక్ రాత్రియందు కూడ చదవటానికి సులభమైన డయలు కలిగి పూర్తిగా క్రోమియం ప్లేటెడ్ కేసుచే కాపుదల కల్పించబడి యుంది. బ్లెస్సో బహూకరణకు కూడ ప్రశస్తమైనది. ఇది మీ జీవితకాలాన్ని పరులకు ప్రయోజనకరంగా చేస్తుంది.

తయారుచేసినవారు. సి. షోర్ ట్రేడర్స్,
20, కాశిచెట్టివీధి, మద్రాసు-1. తంతి: 'MOKSHA' ఫోన్: 33929



విజయవాడ:అలంకార్‌లో డిశంబర్ 18 విడుదల!
విశాఖపట్టణం:ప్రభాత్‌లో డిశంబర్ 20 విడుదల!



మాలాసిన్హా
గురుదత్
ఫిరోజ్‌ఖాన్
ఆగా శ్యామ

బహురాణి

సంగీతం సి.రామచంద్ర* దర్శకత్వం టి.ప్రకాశరావు* జయలక్ష్మి

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 332 విజయవాడ 16-12-1963 సోమవారం 6 పేజీలు 8 న. పై.

★ ★ Regd. No. A-4

ఫోన్ : 73203 (ఆంధ్ర, మైసూరు ప్రభుత్వములచే ఆమోదింపబడినది)



మీ నీటి సమస్యలను బోర్ బావులు త్రవ్వుట ద్వారా పరిష్కరించుకొనండి. పూర్తి వివరములకు: విజయ కుమార్ ఇండస్ట్రియల్ వర్క్సు, రోటరీ కోర్ డ్రిల్లులు తయారు చేయువారు, ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు కాంట్రాక్టర్లు, 39, కెమ్మన్ గుండిరోడ్డు, బెంగుళూరు-2.
తంతి : "COREDRILL" (మెషీన్లు అమ్మకానికి అద్దెకు కలవు)
Paramount.

పిట్టకొంచెం కాదు-ఘనమే

లండన్, డిసెంబర్ 15:— ప్రపంచంలో ఏ పక్షి తూగని తూకం ఒక సీమకోడి లండన్ ఒలింపియాలోని అంతర్జాతీయపక్షుల ప్రదర్శనంలో తూగింది. తూకంతోపాటు పైకంకూడా దానిపై మంచి తూకమే తూగింది. దీనిబరువు 61 పౌనులు. దానిని వేలం వేయగా 280 పౌండ్లకు అమ్ముడు పోయింది. దీని వయస్సు 18 మాసాలు. క్రిస్మస్ పండుగనాడు దండిగా తినడానికి ఇది 200 మందికి భోజనంకూడా కాగలదట. కూతకొంచెమేనా— కాని ఈ పిట్ట మాత్రం ఘనం.

విశ్వశాంతి, శ్రేయస్సుల సాధనకై ఇంజనీర్ల సాంకేతిక నైపుణ్యం

సద్వినియోగం కావాలని ఇంజనీర్ల సంస్థ వార్షికసభలో గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి సూచన

అధికవ్యయంతో కూడిన పాశ్చాత్యపద్ధతులు విడనాడి దేశానికి తగిన ప్రక్రియలు అవలంబించాలని ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 15:— అత్యంత త్వరితగతిని మార్పుచెందుతున్న అధునాతన ప్రపంచంలో ఇంజనీర్లు తమ శక్తి సామర్థ్యాలను, సాంకేతిక ప్రావీణ్యతను వినియోగించి ప్రపంచాన్ని మరింత సుఖదాయకంగా చేయవలసి ఉన్నదని ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి నేడు వక్కాణించారు.

వ్యయంతో కూడుకున్నట్టి పాశ్చాత్య పద్ధతులను, ప్రక్రియలను మన ఇంజనీర్లు అనుసరించరాదని, దేశంలో లభించే సాధన సంపత్తికి అనుగుణమైన సులువైనట్టి, తగినట్టి పద్ధతులనే వారు అవలంబించాలని ఆయన కోరారు.

భారత ఇంజనీర్ల సంస్థ ఆంధ్రప్రదేశ్ కేంద్రం 26 వ వార్షికసమావేశానికి గవర్నర్ నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

సంస్థభవనం ప్రధానహాలులో, కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. యల్. రావు చిత్రపటాన్ని కూడా గవర్నర్ ఆవిష్కరించారు. డాక్టర్ రావు వంటి సమర్థులైన ఇంకా అనేకమంది ఇంజనీర్లు ఆంధ్రప్రదేశ్ లో తయారుకావాలని ఆయన అన్నారు.

కేంద్రానికి నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన ఇ. యం. ఇ., సాంకేతికశాఖల బృందం ప్రధాన కార్యాలయం కమాండర్ బ్రిగేడియర్ యం. కె. రావు ప్రసంగిస్తూ ఇ. యం. ఇ. నిర్వహిస్తున్న ప్రముఖపాత్రను గురించి వివరించారు.

సముద్రాలు, ఎడారులు, పర్వతాలు, అరణ్యాలు, ఉన్నత, అత్యున్నతప్రదేశాలు, అతిశీతల వాతావరణ ప్రాంతాలు, ఇన్నిరకాల వాతావరణ పరిస్థితులతో కూడిన దేశం ప్రపంచంలో మరొకటి లేదని బ్రిగేడియర్ రావు అన్నారు.

"గతంలో భారతదేశంలోని ఆధ్యాత్మిక సాధకులు ఆత్మసాక్షాత్కారాన్ని పొందడానికై హిమాలయాలలో తపస్సుచేసేవారు. ఆయుర్వేదవైద్యులు ఓషధులకోసం అక్కడ ఎన్నో సంవత్సరాలు ఉండి వాటిని సాధించేవారు. అధునికవైద్యులు కూడా బెల్లడోనా, డిజిటాలిస్, పొడోఫిలమ్, ఎకోనైట్స్ వేలేరియన్ లాంటి ఓషధులకోసం హిమాలయాలలో వెదకడం ప్రారంభించారు. ఈనాడు ఇంజనీర్లు యుద్ధ పరిస్థితులకు తగినపరికరాలను ఉంచడానికి అవసరమైన మార్గాలను అన్వేషించే నిమిత్తం హిమాలయాలకు యాత్రచేస్తున్నారు" అని బ్రిగేడియర్ రావు వివరించారు.

అంతకుముందు అధ్యక్షపదవినుంచి విరమిస్తున్న శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్ ప్రసంగిస్తూ సమాజానికి అనర్థదాయకంగా ఉన్న అవినీతి నిర్మూలనకు ఇంజనీర్లు గట్టిగా కృషి చేయాలని కోరారు. వారునిస్వార్థంతో కష్టించి పనిచేయాలని ఆయన సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన సమస్యలు అనేకం ఉన్నవని వాటిని సమర్థతతోను, సత్వరంగాను, సాధ్యమైనంతగాను పరిష్కరించుకోవలసి ఉన్నదని ఆయన తెలియజేశారు.

డాక్టర్ పురుషోత్తం వందన సమర్పణ కావించారు.

చిత్రజగత్తు!

'ఒరే పానకాలూ ! ఇకముందు సంతకంకోసం ఎవరు వచ్చినాసరే ఓ కొత్తసంవత్సరం కేలండర్ పట్టుకు రమ్మను ! కేలండర్ తెచ్చినవాళ్ళ కాయితాలు అర్జంటులో పెట్టి, మిగతావి పెండింగ్ లో పడేయ్...!'

చైనా దురాక్రమణ ప్రతిఘటనకు సదా సర్వసన్నద్ధత

—భారత ప్రజలకు నెహ్రూ హెచ్చరిక

ఆగ్రా, డిసెంబరు 15:— చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి భారతదేశం అన్నివిధాలా సర్వసన్నద్ధమై ఉండాలని ప్రధాని నెహ్రూ నేడు ఉద్బోధించారు.

వేలాదిప్రజలు హాజరైన బ్రహ్మాండమైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ భారతదేశంపై చైనా గతయేడాది దండయాత్ర జరిపిన వెంటనే దేశంఅంతటా అత్యయిక పరిస్థితి ప్రకటించబడిందని, మన సాయుధబలాలను పటిష్ఠతరం చేసుకొనడానికి సకలవిధమైన చర్యలు గైకొనబడినవని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "చైనా శక్తివంతమైన పెద్దదేశం. దానిని ప్రతిఘటించడానికి మన శక్తియుక్తులన్నిటినీ సమకూర్చుకొని ఎల్లవేళలా మనం సర్వసన్నద్ధులమై ఉండాలి. చైనా, సోవియట్ యూనియన్ ల మధ్య నేడు తీవ్రమైన అభిప్రాయభేదాలు చెలరేగుతున్నాయి. ఈ పరిస్థితి చివరికి ఎట్టిరూపం ధరిస్తుందో, చైనా ఏవిధంగా ప్రవర్తిస్తుందో ఎవరూ చెప్పలేరు. అయినప్పటికీ చైనా సవాల్ ను ఎదుర్కొని, చట్టవిరుద్ధంగా అది ఆక్రమించుకొన్న మన భూభాగాలన్నిటిని తిరిగి వశపరుచుకోవడానికి మనం సర్వసన్నద్ధులమై ఉండాలి."

"చైనా మన భూభాగంనుంచి ఎప్పుడు పలాయనం చిత్తగిస్తుందని" సభికులలో కొందరు కేకలువేయగా, "అట్టిపరిస్థితి కల్పిస్తే నేతప్పించి, చైనా తనంతట తాను బైటికి వెళ్లదని" శ్రీ నెహ్రూ అన్నారు.

జయపూర్ నుంచి శ్రీ నెహ్రూ నేటి ఉదయమే ఇక్కడికి వచ్చారు.

శక్తివంతమైన, సౌభాగ్యవంతమైన నవ భారతాన్ని నిర్మించడానికి భారత ప్రజలంతా ఏకంకావాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. భారతదేశాన్ని శక్తివంతంచేయడానికి సైనికబలగం ఒక్కటే చాలదని, వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో కూడా భారతదేశం అభివృద్ధిని సాధించాలని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు : "పంచవర్ష ప్రణాళికలద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠతరంచేసే కృషిలో భారతదేశం ఇప్పుడు నిమగ్నమై ఉన్నది. తృతీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో కొన్ని లోపాలు సంభవించినమాట నిజమే. ఇటీవల పార్లమెంటులో జరిగిన చర్చలో ఈ విషయాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఈ లోపాలను సరిదిద్దడానికి చర్యలు గైకొనబడుతున్నవి. అయితే కొందరు వ్యక్తులు ప్రణాళికను ఏకమొత్తంగా దుయ్యబట్టడంమాత్రం సమంజసంకాదు.

"ప్రణాళికలను మనం విజయవంతంగా అమలుపర్చి, దారిద్ర్యపిశాచాన్ని దేశంనుంచి తరిమివేయగలమని, దేశంలోని ప్రజలందరి

(మిగతా 3 వ పేజీలో)

పత్రికా రచయితలు కాగోరు యువకులకు మంచి అవకాశము

తెలుగు, ఇంగ్లీషు భాషలలో ప్రావీణ్యము కలిగి, పత్రికా రచనయందు ఆసక్తిగల ఉన్నత విద్యావంతులకు 'ఆంధ్రప్రభ'లో సబ్ ఎడిటర్లు, రిపోర్టర్లుగా శిక్షణ ఇవ్వబడును.

తెలుగు షార్టుహాండ్ లో ప్రవేశం అదనపుయోగ్యతగా పరిగణించబడును. దరఖాస్తుదారుల వయస్సు 30 కు మించరాదు.

దరఖాస్తులు క్రింది అడ్రసుకు పంపవలెను:

మేనేజర్,
'ఆంధ్రప్రభ'
విజయవాడ-3.

సమితి తీర్మానాలకు అనుగుణంగా కాశ్మీర్ వివాద పరిష్కారం

జరగాలని సిరిమావో, అయూబ్ ల సంయుక్త ప్రకటన

కొలంబో, డిసెంబరు 15:— కాశ్మీర్ విషయంలో ఇండియా, పాకిస్తాన్ ల వివాదాన్ని మిత్రరాజ్యసమితి తీర్మానాలకు అనుగుణంగాగాని, ఇతర శాంతియుత విధానాల ద్వారాగాని సత్వరంగా పరిష్కరించుకొనడం ఇండియా ఉపఖండంలోను, ఆ ప్రాంతంలోను శాంతిస్థాపనకు దోహదకారి కాగలదని పాకిస్తాన్, సింహళాలు అంగీకరించినవని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ సింహళ పర్యటనకుపిమ్మట నేడు వెలువరించబడిన సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

మరొక తటస్థ రాజ్యాల సమావేశం జరిపించడానికి శ్రీమతి బండారనాయకే చేస్తున్న ప్రయత్నాన్ని ప్రెసిడెంట్ అయూబ్ హర్షించారనీ, బాండుంగ్ సభవంటి సమావేశాన్ని ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలు జరపడంవల్ల ప్రయోజనం వుండగలదని సింహళ ప్రధాని అంగీకరించారనీ ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

సింహళంలో నివసిస్తున్న పాకిస్తానీల సమస్యను గురించి ఉభయదేశాల నాయకులు చర్చించారనీ, ఉభయదేశాల మధ్య నెలకొనివున్న సన్నిహిత సంబంధాల దృష్ట్యా ఈ సమస్య పరిష్కారం చేసుకొనడం సింహళం, పాకిస్తాన్ లు రెండింటికీ శ్రేయస్కరమే కాగలదనీ ఇద్దరు నాయకులు అభిప్రాయపడ్డారని ఈ ప్రకటన పేర్కొన్నది.

పాకిస్తాన్ ను సందర్శించవలసిందన్న ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఆహ్వానాన్ని సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే అంగీకరించారు. అయితే ఆమె ఎప్పుడు పాకిస్తాన్ దర్శించేదీ ఆ తర్వాత నిర్ణయించబడుతుంది.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతివివక్షత విధానాలను సింహళ ప్రధాని, పాకిస్తాన్ ప్రెసిడెంట్ నిరసించారు. ఇవి ప్రాథమిక మానవ స్వత్వాలకు, మిత్రరాజ్యసమితి ప్రణాళికకు పూర్తిగా భిన్నమని అన్నారు.

అంతర్జాతీయ వివాదాలన్నీ, శాంతియుత మార్గాలద్వారా సత్వరంగా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని తాము బలపరుస్తున్నామనీ, ఈ ప్రాంతంలోని దేశాల వివాదాలను ఇరుగుపొరుగు రాజ్యాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకొనడానికి, ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల మధ్య సమైక్యత బలపడడానికి, ప్రపంచ శాంతిస్థాపనకు వీలుగా సత్వరంగా న్యాయంగా పరిష్కరించుకోవాలని ఉభయ నాయకులు అంగీకరించినట్లు ఈ సంయుక్త ప్రకటన వివరిస్తున్నది.

ఈ సందర్భంలోనే వీరు కాశ్మీర్ పై ఇండియా పాకిస్తాన్ ల మధ్య ఏర్పడిన వివాదాన్ని సత్వరంగా, మిత్రరాజ్యసమితి తీర్మానాలకు అనుగుణంగాగాని, శాంతియుత మార్గాలద్వారా గాని పరిష్కరించుకొనడం ఇండియా ఉపఖండంలోను ఆ ప్రాంతంలోను శాంతిస్థాపనకు దోహదమివ్వగలదని భావిస్తున్నారనికూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

అంతర్జాతీయ పరిస్థితులలో సంభవిస్తున్న మార్పులదృష్ట్యానేమి, ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలు క్రిందటిసారి సమావేశమైన పిదప పెక్కు దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకొనడం దృష్ట్యానేమి ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల రెండవ సమావేశం సాధ్యమైనంత త్వరలో జరగాలనే పాకిస్తాన్ ప్రెసిడెంట్ అభిప్రాయపడుతున్నారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఏవైనా అపోహలుంటే తొలగిపోయే వేళ జరగగలదని కూడా ఆయన అన్నారు.

[మిగతా 3 వ పేజీలో]

చౌ ఎన్-లైకి పాకిస్తాన్ ఆహ్వానం

అమెరికావిమర్శపై అయూబ్ వ్యాఖ్య

కొలంబో, డిసెంబరు 15:— పాకిస్తాన్ కు చైనీస్ ప్రధాని చౌ ఎన్-లైను ఆహ్వానించడం ఎందుకు దురదృష్టమైన సంఘటనగా భావించబడాలో, లేక ఎందుకు అనుమానాస్పదంగా పరిగణించాలో తనకు బోధపడలేదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నేడు పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

పాకిస్తాన్, చైనాలు ఇరుగు పొరుగు రాజ్యాలని, వాటిమధ్య దౌత్య సంబంధాలు కలవని, శ్రీ చౌ ఎన్-లై పాకిస్తాన్ కు రాగోరినపుడు నిరాకరించడంకంటె అమర్యాదకరమైన చర్య మరొకటిలేదని ఆయన అన్నారు.

చైనీస్ ప్రధాని పాకిస్తాన్ దర్శించడంవల్ల

సమితిలో చైనాకు సభ్యత్వం అవసరం

ప్రెసిడెంట్ నాసర్ పునరుద్ఘాటన

కయిరో, డిసెంబరు 15 :— పీపుల్స్ చైనాకు సభ్యత్వం ఇవ్వనిదే మిత్రరాజ్యసమితి తన కార్యాన్ని సమగ్రంగా నిర్వహించజాలదని, ప్రెసిడెంట్ నాసర్ నిన్నరాత్రి ఇక్కడ వక్కాణించారు.

చైనా ప్రధాని చౌఎన్-లై ఇప్పుడు ఈజిప్టును సందర్శిస్తున్న సందర్భంగా ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రెసిడెంట్ నాసర్ ప్రసంగించారు.

మిత్రరాజ్యసమితి ప్రణాళికపట్ల, దాని సిద్ధాంతాలపట్ల విశ్వాసం కలిగి శాంతిని అభిలషించే ప్రజలందరితోపాటు పీపుల్స్ చైనాకు సమితిలో సభ్యత్వం ఉండడం అవసరమని, న్యాయమైన ఇలాంటి స్థానాన్ని చైనాకు కల్పించనిదే సమితి తన పాత్రను పరిపూర్ణంగా నిర్వహించజాలదని ప్రెసిడెంట్ నాసర్ వివరించారు. సూయజ్ దురాక్రమణ సందర్భంలో చైనీస్ ప్రజలు ఈజిప్టును బలపరచినందుకు వారిని ఆయన అభినందించారు.

చైనా ప్రధాని చౌఎన్-లై అందుకు సమాధానమిస్తూ, ఆఫ్రికాఖండం అంతా ఒక్కసారి చైతన్యవంతమైనదని, అక్కడ వలసవిధానం పతనమై, స్వాతంత్ర్య భానూదయం అవుతున్నదని చైనా ప్రధాని వివరించారు.

అమెరికా విదేశీసహాయ నిధుల కోత హానికరం

—ప్రెసిడెంట్ జాన్సన్ తీవ్ర హెచ్చరిక

వాషింగ్టన్, డిసెంబర్ 15:— అమెరికా విదేశాలకు చేయదలచిన సహాయంతాలూకు నిధులలో పెద్దపెట్టున ప్రతినిధులసభ ఆప్రోప్రియేషన్ కమిటీ చేసిన కోతల వల్ల అమెరికన్ నాయకత్వానికేమి, ప్రపంచం వివిధ ప్రాంతాలలో అమెరికా ప్రయోజనాలకేమి తీవ్ర విఘాతం కలుగగలదని గత రాత్రి ప్రెసిడెంట్ జాన్సన్ తరఫున 'వైట్ హౌస్' నుంచి ఒక ప్రకటన వెలువడింది.

'బలహీన తిరోగమన విధానాలను అమెరికా అనుసరించాలన్నదే కాంగ్రెస్ వాంఛ అంటే నేను నమ్మలేను' అని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు.

'అమెరికా స్వకీయ జాతీయ ప్రయోజనాలకే భంగకరమైన ఈ విధానాన్ని కాంగ్రెస్ మార్చుకుని, నిధులకు కోతలు విధించకుండా పటిష్ఠమూ, దూరదృష్టిగల విదేశాంగవిధానం అమలు జరుగుటానికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ తొలుత అర్థించిన 450 కోట్ల డాలర్ల విదేశ సహాయనిధిలోను ఆప్రోప్రియేషన్ కమిటీ 170 కోట్ల డాలర్లు తగ్గించిందనీ, దీనివల్ల అమెరికా విదేశాంగవిధానం ఇరుకున పడుతుందని, ప్రెసిడెంట్ జాన్సన్ హెచ్చరించారు.

'స్నేహ సహకారాలకై కేటాయించిన నిధులలో విధించిన ఈ కోతవల్ల లాటిన్ అమెరికా అంతటికి మనం చేసే సహాయం ఒక్క క్యూబాకు రష్యా చేస్తున్న సహాయం కంటే కూడా తక్కువే అవుతుంది. లాటిన్, అమెరికాలలో కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడానికి మార్గం ఇదిమాత్రం కాదు. ఇక అంతర్జాతీయ సంస్థలకు మనం చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోలేకపోయామన్న అపకీర్తిని కూడా భరించక తప్పదు' అని ప్రెసిడెంట్ జాన్సన్ హెచ్చరిక చేశారు.

'అభివృద్ధి కార్యక్రమాలకై రుణాలు యిచ్చే నిమిత్తం కేటాయించిన నిధులలో కోతమూలాన ఆసియా, ఆఫ్రికాలలో స్వాతంత్ర్యం విజయవంతం కావడానికి మూలస్తంభాలనదగిన ఇండియా, పాకిస్తాన్, టర్కీ, నైజీరియా, ట్యునీసియాలకు చేసిన వాగ్దానాలకే భంగం వాటిల్లుతున్నది. ఇక వియత్నాం, లావోస్, కొరియా జోర్డాన్, కాంగోలలో అమెరికా రాజకీయ, రక్షణ ప్రయోజనాలకు సైతం తీవ్ర ప్రమాదం కలిగే పరిస్థితి ఏర్పడేవిధంగా ఆ యా దేశాలలో అమెరికా ఆర్థిక సహకార కార్యక్రమాల నిధులు, కూడా తగ్గించడం జరిగింది. వెనుకబడిన దేశాలకు చేస్తున్న సాంకేతిక సహాయానికి పరిమితులు కూడా ఏర్పడుతున్నాయి.

ప్రెసిడెంట్ కెన్నెడీ సూచించిన 450కోట్లకు ఆప్రోప్రియేషన్సు కమిటీ 170 కోట్లు తగ్గించి 280 కోట్ల డాలర్లు కేటాయించడంవల్ల ఈ దుష్పరిణామాలన్నీ ఏర్పడగల ప్రమాదమున్నదని ప్రెసిడెంట్ జాన్సన్ వివరించారు.

కాంగ్రెసు కొత్త కార్యదర్శులు

శ్రీ పట్నాయక్, శ్రీ రాజగోపాలన్ నియమింపబడే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— శ్రీ కామరాజ్ నాడార్ జనవరి మొదటివారంలో కాంగ్రెసు అధ్యక్షపదవి స్వీకరించిన అనంతరం కాంగ్రెసు నూతన కార్యదర్శులుగా ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయానందపట్నాయక్, శ్రీ జి. రాజగోపాలన్ గార్లు నియమింపబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ విషయమై ప్రధాని నెహ్రూ శ్రీ పట్నాయక్ ను కోరగా, కాంగ్రెసు కార్యదర్శి పదవిని స్వీకరించడానికి ఆయన సమ్మతిని సూచించినట్లు తెలుస్తున్నది. అయితే రాష్ట్ర ప్లానింగ్ బోర్డు అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వటం ఆయనకు ఇష్టంలేనందున శ్రీ పట్నాయక్ ఈ విషయంలో తటపటాయిస్తున్నారు. ఆ పదవిని కూడా ఆయన నిర్వహించవచ్చునని ప్రధాని శ్రీ పట్నాయక్ కు చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ పట్నాయక్ ను కాంగ్రెసు కార్యదర్శిగా నియమించాలని శ్రీ కామరాజే మొట్టమొదట సూచించారు.

శ్రీ డి. సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించకపూర్వం శ్రీ రాజగోపాలన్ కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మద్రాసు రాష్ట్రంలో అనేక సంవత్సరాలు కాంగ్రెసు సంస్థలో శ్రీ కామరాజ్ తో కలిసి పనిచేశారు.

వాషింగ్టన్ కు శ్రీ పి. కె. బెనర్జీ పయనం

భారత రాయబార కార్యాలయంలో కొత్త పదవి స్వీకరించడానికి

పెకింగ్, డిసెంబర్ 15:— పెకింగ్ లో గత రెండున్నర సంవత్సరాలనుంచి ఇండియన్ ఛార్జి డీ అఫైర్స్ గా పనిచేస్తున్న డాక్టర్ పి. కె. బెనర్జీ వాషింగ్టన్ లోని భారత రాయబార కార్యాలయంలో దౌత్యమంత్రిగా తన కొత్తబాధ్యతలను స్వీకరించడానికిగాను నేడు ఇక్కడినుంచి హాంకాంగ్ మీదుగా వాషింగ్టన్ బైల్దేరివెళ్లారు.

పెకింగ్ రైల్వేస్టేషన్ వద్ద చైనీస్ అధికారులు, దౌత్యవర్గాలవారు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

శ్రీ బెనర్జీస్థానే కొత్త ఛార్జి డీ అఫైర్స్ వచ్చేనెల ఆరంభంలో ఇక్కడికి రాగలరని తెలుస్తున్నది.

పారిస్ కు రస్క్ రాక

పారిస్, డిసెంబరు 14:— అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ గతరాత్రి పారిస్ నగరానికి వచ్చారు. సోమవారంనాడు ప్రెసిడెంట్ డిగాల్ ను కలుసుకొని మాట్లాడగలరని డీన్ రస్క్ ప్రకటించారు.

వచ్చేఏడాది రష్యన్ సాయుధబలాలతగ్గింపు

సోవియెట్ మిలిటరీ బడ్జెట్ లో కోతకు కూడా కృశ్చేవ్ నిర్ణయం

మాస్కో, డిసెంబరు 15:— వచ్చే ఏడాదినుంచి సోవియట్ సాయుధ సైనికబలాల సంఖ్యను, వాటి నిర్వహణకై అవుతున్న ఖర్చును తగ్గించివేయడానికి నిశ్చయించినట్లు సోవియట్ ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్ ప్రకటించారు.

నిన్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతూ అవసరమైన సైనిక శక్తులన్నీ దురాక్రమణదారులను ఓడించిపెట్టడానికి అవసరమైనవి దానికి మించికూడా సోవియట్ యూనియన్ కు కలవని శ్రీ కృశ్చేవ్ వివరించారు.

సోవియట్ వార్తాసంస్థ 'టాస్' శ్రీ కృశ్చేవ్ ప్రకటనలో కొంత భాగాన్ని ప్రకటించింది.

'మనం తీసుకుంటున్న ఈ శాంతి ప్రియ చర్యలు అంతర్జాతీయ ఉద్రిక్తతల సడలింపుకు కొత్తగా దోహదం చేయగలవు. ఇందుకుతోడుత దోహదం చేసేవిది అణ్వస్త్ర పరీక్షల పాక్షికనిషేధ ఒడంబడిక. వివిధ సాంఘిక వ్యవస్థలు గల విభిన్న దేశాల శాంతియుత సహజీవన మొక్కటే మన కాలానికి తగు జీవనపద్ధతి. శాంతియుతమైన ఇతర రంగాలలోతప్ప యుద్ధ సన్నద్ధ చర్యలలో మాత్రం సోవియట్ ఎవరితోను ఇక పోటీకిదిగదు' అని శ్రీ కృశ్చేవ్ స్పష్టీకరించారు.

1964నుంచి మిలిటరీ బడ్జెట్టులో చేయదలచిన కోతలను సోమవారంనాడు సమావేశం కానున్న సుప్రీం సోవియట్ కు నివేదించగలమని శ్రీ కృశ్చేవ్ వివరించారు.

రసాయనిక పరిశ్రమలపై భారీ పెట్టుబడులుపెట్టడంవల్ల, సోవియట్ ఆయుధాలను ఆధునికీకరణం చేయడంవల్ల శ్రీ కృశ్చేవ్ సైనికబలాలతగ్గింపు ప్రతిపాదనదృష్ట్యా రష్యాబలం ఏమాత్రం తగ్గ బోదని పాశ్చాత్య పరిశీలకులు వివరిస్తున్నారు.

తమ ప్రసంగంలో శ్రీ కృశ్చేవ్ క్యూబా విషయమై తిరిగి అమెరికా ఉద్రిక్తత సృష్టిస్తున్నదని ప్రకటించారని కూడా తెలుస్తున్నది.

'నేను సూటిగా చెబుతున్నాను. దురాక్రమణ పరులారా! మీరు కత్తులు నూరకండి. నిప్పుతో చెలగాటమాడకండి. ఉద్రిక్తతసృష్టించిక్యూబాకు ప్రమాదం తెచ్చి పెడితే మాత్రం అది అంతటితో పోదు. మొత్తం అంతర్జాతీయ పరిస్థితినే తారుమారు చేస్తుంది' అని శ్రీ కృశ్చేవ్ హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

శాంతియుతమైన కార్యక్రమంలో పోటీ మంచికి దారితీయగలదనే నమ్మకం పాశ్చాత్య రాజకీయవేత్తలలో కూడా నెలకొనగలదని, కాలాన్ని అనుసరించి వారు ప్రజల కోరికలను మన్నించి నిరాయుధీకరణ సాధనకు తోడ్పడగలరని రష్యా విశ్వసించదలచిందని సోవియట్ ప్రధాని వక్కాణించారు.

అయిదు రోజులపాటు జరిగిన రష్యన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశాల తుది రోజున శ్రీ కృశ్చేవ్ ప్రసంగించారు.

అమెరికన్ ప్రతివ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబరు 15:— రష్యాసాయుధ బలాలను తగ్గించడానికి చేస్తున్నప్రయత్నం తమకు ఆశ్చర్యం కలిగించలేదని, ఆ దేశపు ఆర్థిక వ్యవస్థకు, సాయుధ దళాల పోషణభారం [illegible] భారంగా ఉండడమే తగ్గింపుకు కారణమని అమెరికన్ అధికారులు వ్యాఖ్యానించారు.

శ్రీ కృశ్చేవ్ ప్రసంగం [illegible] 'వైట్ హౌస్' కార్యదర్శి శ్రీ పియరి [illegible] టించారు.

పారిస్ లో సమావేశమవుతున్న ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల మంత్రులకు సోవియట్ సాయుధ బలాల తగ్గింపు వార్త ఆశ్చర్యం కలిగించలేదు. సోవియట్ ల ఆర్థిక విషయమైన ఇబ్బందులే ఈ కోతకు కారణమని వీరు అభిప్రాయ పడుతున్నారు.

పి. యస్. పి. తో అశోక మెహతా తెగతెంపులు ?

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ప్రజా సోషలిస్టుపార్టీతో తన సంబంధాలను తెగతెంపులు చేసుకుంటారని తెలుస్తున్నది.

శ్రీ మెహతాకుగాని, మరెవరికిగాని పార్టీ వెలుపల స్వేచ్ఛనివ్వడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి, నిన్న ఇక్కడ పార్టీనాయకులతో జరిపిన సమాలోచనల సందర్భంలో తెలియజేసినట్లు విశ్వసించబడుతున్నది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షపదవిని ఆమోదించిన అనంతరం ఆయన ఈవిధమైన స్వేచ్ఛను పార్టీ కార్యవర్గాన్ని కోరగా అందులో ఐదుగురు సభ్యులు మాత్రమే దానికి అంగీకరించారు. పార్టీ సభ్యులందరి అభిప్రాయం తెలుసుకునేందుకే అవకాశం ఇవ్వటంకోసం అప్పట్లో నిర్ణయాన్ని వాయిదావేయడం జరిగింది.

పార్టీలో ఒక్క మైసూరు రాష్ట్రంనుంచి తప్ప మిగతా ప్రాంతాలన్నిటినుంచి పార్టీ నాయకులు ప్రభుత్వ సంస్థలలో చేరటంపట్ల అసమ్మతిని తెలియజేసినట్లు తెలుస్తున్నది.

పొగాకు రైతులకు హెచ్చరిక

1. పేనుబంకు తెగులును అరికట్టుటకు పొడుము రూపములోనున్న క్రిమిసంహారక మందులను వాడుటకంటె, ద్రవరూపములోనున్న మందులనే వాడుట మంచిది.
2. పొడుము రూపములోనున్న మందులనువాడిన ఆకు రంగును చెరుపును. అట్టి పొగాకుతో తయారుకాబడిన సిగరెటు ఆరోగ్యమునకు హానికరము. సిగరెటు ఉత్పత్తిదారులు అట్టి సరుకును కొనరు. రైతులు నష్టపడుదురు.
3. విరుపునకు 15 రోజులు ముందుగనే ద్రవరూపములోనున్న క్రిమిసంహారక మందులను మితముగా వాడవలయును. ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును. మందులను పాళ్ళు కలుపుటలో మందుల కంపెనీలవారి సలహాలను తప్పక పాటించవలయును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి,
ది ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

నోటిఫికేషన్

విశాఖపట్టణం జిల్లా, అనకాపల్లి, గవర్నమెంటు ఆస్పత్రి, ఆనరరీ అసిస్టెంటు మెడికల్ ఆఫీసరుగా నియమింపబడుటకు అర్హులైన మెడికల్ ప్రాక్టీషనరులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

దరఖాస్తులు నిర్ణీతఫారంలో (ఈ నోటిఫికేషను అనుబంధంలో యివ్వబడినది.) హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌కు విశాఖపట్టణం, చీఫ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తు ద్వారా పంపవలెను.

దరఖాస్తులు విశాఖపట్టణం చీఫ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తుకు 25—12—63 దాటకుండ చేరవలెను. గడువు తేదీ దాటిన తరువాత చేరు దరఖాస్తులు నిరాకరింపబడును.

డిస్ట్రిక్టు: విశాఖపట్టణం
హాస్పిటల్ పేరు. గవర్నమెంటు హాస్పిటల్, అనకాపల్లి.
డిపార్టుమెంటు: మెడికల్
వివరణ: ఆనరరీ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు
ఖాళీల సంఖ్య: ఒకటి.

అనుబంధము.

దరఖాస్తుఫారము (లాలు 2 చూడండి)

గవర్నమెంటు ఆస్పత్రిలో..... డిపార్టుమెంటులో.....ఆనరరీ.....గా నియమింపబడుటకు...... దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు.అడ్రసు.
2. జన్మించిన తేదీ, స్థలము (డిస్ట్రిక్టు, స్టేట్ లేదా దేశము)
3. మతము—కులము
4. లీగల్ నేషనాలిటీ. జనపము (ఇండియన్ యూనియన్ పౌరుడా—కాదా. దరఖాస్తుదారు చెందివున్న స్టేటు)
5. అర్హతలు (దరఖాస్తుదారు చదివిన జనరల్ ఎడ్యుకేషనల్ మరియు మెడికల్ ఇన్‌స్టిట్యూషనులు—అవి పొందిన సంవత్సరము)
6. పొందిన ఏదైనా స్పెషల్ ట్రెయినింగు.
7. ఏదైనా చదివిన పోస్టు గ్రాడ్యుయేటు కోర్సు.
8. గవర్నమెంటు, లోకల్ ఫండ్, మునిసిపాలిటీలేదా ప్రయివేటు సంస్థలలో ఏదైనా ఇదివరకు చేసిన ఉద్యోగము (ఉద్యోగం స్వభావం—నియామకపు తేదీలు తెలుపవలెను.)
9. అంశం 8 లో తెలిపిన ఉద్యోగములు మాను కొనుటకు కారణములు.
10. ఇదివరకు చేసిన ఏదైనా మిలిటరీసర్వీసు—మెరిట్, అవార్డుల సర్టిఫికెట్లతో సహా పూర్తి వివరములు.
11. ప్రయివేటు ప్రాక్టీసు చేసిన కాలపరిమితి (ప్రయివేటు ప్రాక్టీసు చేసిన స్థలములు.
12. ఆంధ్ర మెడికల్ రిజిస్టరులో 1914 మద్రాసు మెడికల్ రిజిస్ట్రేషన్ ఆక్టు క్రింద మెడికల్ క్వాలిఫికేషన్ రిజిస్ట్రేషన్ తేది
13. జనరల్ రిమార్కులు.

స్థలము — దరఖాస్తుదారుని సంతకం.

(1) బోధనా సంస్థలలో గౌరవనియామకము పెట్టుకొను అభ్యర్థులు సివిల్ సర్జన్ లేదా ఆనరరీ ... కు తక్కువకాని యిద్దరు ... నుంచి దిగువఫారములో సర్టిఫికెట్లను జతపరచవలెను. ఇతర సందర్భములో ... వెటింగ్ ఇన్‌స్టిట్యూట్ ... లో గౌరవ నియామకమునకు అభ్యర్థుల ప్రవర్తన పై వైద్యవృత్తి గల యిద్దరు మెంబర్లనుంచి గాని ఫిరానా మనుష్యులనుంచిగాని సర్టిఫికెట్లు జతపరచవలెను.

(2) అవసరమైనచో, అభ్యర్థులు సెలెక్షన్ కమిటీ యెదుట ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

గవర్నమెంటు ఆస్పత్రిలో ఆనరరీ మెడికల్ ఆఫీసరుగా నియామకమునకు ..... నిమిత్తం సర్టిఫికెట ఫారము.

అభ్యర్థి పేరు
ఎరిగివున్న కాలము
వృత్తి పనిలో సమర్థత:
1 సర్జరీ, మెడిసన్ వగైరా
2 బోధన
3 ఎక్సు—రే పని
4 లేబరేటరీ పని
5 నిర్వహించిన ఏదైనా ప్రత్యేకపని
6 అభ్యర్థి రూపం, పద్ధతి
7 శారీరక సామర్థ్యము
8 ప్రవర్తన, శీలము
9 ఆనరరీ మెడికల్ ఆఫీసరుగా నియామకమునకు ఫిట్‌నెస్
10 జనరల్ రిమార్కులు

స్థలము తేది — సివిల్ సర్జన్ సంతకం హోదా (పేరు పెద్ద అక్షరాలలో)

ఎస్. గోవిందరాజులు.
ఎం. బి. బి. ఎస్., ఎఫ్ ఆర్ సి ఎస్,
చీఫ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్తు
విశాఖపట్టణం—2.

శ్రీ ఎస్. వి. స్వామికి మాతృవియోగం

మద్రాసు, డిసెంబర్ 14:—ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మేనేజర్ శ్రీ ఎస్. వి. స్వామి తల్లిగారైన శ్రీమతి మీనాక్షి అమ్మాళ్ ఇక్కడ మైలాపూర్‌లోని కుమారుని గృహంలో సోమవారం పరమపదించారు. ఆమె వయస్సు 88 ఏళ్లు.

శ్రీ శోభకృత్ నామసంవత్సర

కార్తీక అమావాస్య
1963 డిసెంబరు 16. సోమవారం
అమావాస్య ఉ. 6—50 వరకు
జ్యేష్ఠ ఉ. 6—56
వర్జ్యం సా. 3—55 నుండి 5—25 వరకు

పోలీసుశాఖ విధుల నిర్వహణ

సంతృప్తికరంగా ఉన్నదని ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్, డిసెంబరు 15:— దేశంలో పెద్దపెద్ద రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అయినప్పటికీ ఈ సంవత్సరం పెద్దసంఘటనలు ఏవీజరగకుండా చూచినందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పోలీసుశాఖ నిర్వహించిన విధుల పట్ల ఎన్న హర్షం వెలిబుచ్చారు.

నాటికి యాక్సైలరు కేసులో అంరాధ పరిశోధనలను జయప్రదంగా ఆశాఖ కొనసాగించినందుకు ఆయన దానిని కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు వారోత్సవం సందర్భంగా మొహషామహల్‌లో జరిగిన ఆఖరిసమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

పోలీసుశాఖ ప్రజలతో మరింత సన్నిహితంగా మెలగాలని, ప్రజాస్వామ్యంలో పోలీసుశాఖ శాంతి భద్రతలను కాపాడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ అంతకుముందు అతిథులకు స్వాగతం చెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంకూడా సమావేశానికి హాజరయారు.

ఆంధ్రసాహిత్య అకాడమీ సభ్యుడు

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి

విజయవాడ, డిసెంబరు 15:— ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్‌కు, స్థానిక ఆంధ్రప్రదేశ విద్యాపరిషత్తు తన ప్రతినిధిగా శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారిని 1964 — 67కు ఎన్నుకొన్నట్లు రూఢిగా తెలియవచ్చింది.

పశ్చిమజర్మనీ సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుని మృతి

బాన్, డిసెంబరు 14:— పశ్చిమ జర్మనీ సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఎరిచ్ ఒలెన్‌హార్ నేడు ఆస్పత్రిలో మరణించారు. మరణించేనాటికి ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

కాశ్మీర్ ప్రజాపరిషత్ కోరిక

జమ్ము, డిసెంబరు 15:— రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను ప్రవేశపెట్టవలసిందిగాను, రాష్ట్రపరిపాలనలో అవినీతిపోరాణులకు స్వస్తిచెప్పాలని కాశ్మీర్ ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిన్న కోరింది.

అవినీతిపద్ధతితో ప్రభుత్వోద్యోగులు ఆర్జించిన ఆస్తిపాస్తులను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని సమావేశం తీర్మానించింది.

రాష్ట్రంనుంచి లోకసభకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని తీర్మానం సూచిస్తున్నది.

భారతరాజ్యాంగంలోని 370 వ సూత్రాన్ని రద్దుచేయాలని కోరుతూ పరిషత్ కార్యవర్గం ఎప్పుడైనాసరే ఏ ఉద్యమాన్ని అయినా ప్రారంభించడానికి పరిషత్ కార్యవర్గానికి సర్వసభ్య సమావేశం అధికారం ఇచ్చింది.

టోకియో, డిసెంబరు 13:—కియూషూ దీవిలోని హొకాషీ గనిలో సంభవించిన ప్రేలుడు ఫలితంగా 11 మంది కార్మికులు మృతి చెందారు. ప్రమాదం సంభవించిన సమయానికి 170 మంది కార్మికులు పని చేస్తున్నారు. వారు గాయపడకుండా బయటపడగలిగారు.

ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం లాభదాయకం

—కేంద్రానికి విజ్ఞప్తి

(మన విలేఖరి) కాకినాడ, డిసెంబర్ 15:— రెండు కోట్ల రూపాయల పెట్టుబడితో ఏలేరు రిజర్వాయరు పథకం సాధింపబడగలదనీ, దీనివలన రు.2,01,76,000లు ఖరీదు చేసే 77,600టన్నుల వరిపంటసాలీనా పండగలదనీ కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు గతవారంలో రాయబారవర్గమొకటి వివరించింది.

ఈ రాయబారవర్గంలో శ్రీయుతులు తోట రామస్వామి (జిల్లాపరిషత్ చైర్మన్), ఎ. సూరిబాబు వున్నారు.

కేంద్ర జల విద్యుత్‌సంఘం యీ పథకాని కనుమతించిందనీ కనుక త్వరలోనే యీ పథకం అమలులోకి రాగలదనీ శ్రీ రావు వక్కాణించారని తెలుస్తోంది.

అదిగాక చాలాపథకాల కంటె సద్యఃఫలం యీ ఏలేరుపథకంవలన లభింపగలదనికూడా ఆయన అన్నారని తెలియవచ్చింది.

కేంద్ర వ్యవసాయమంత్రిని కూడయీరాయబారవర్గం దర్శించారు.

ఎన్. సి. సి. విన్యాసాలు

కాకినాడ, డిసెంబరు 15:—లెఫ్టినెంటు సిహెచ్. రాజేశ్వరరావు! (అఫీషియేటింగ్ ఆఫీసరు కమాండింగ్)పర్యవేక్షణలో 67(ఎ)బిఎన్. ఎన్. సి. సి. కాడెట్ల వారాంత విన్యాసాలు జరిగాయి. సుదీర్ఘమైన యాత్రలు, ఆయుధ ప్రయోగ విన్యాసాలు వగైరాలూ కార్యక్రమ ప్రధాన విషయాలు. కాడెట్లు యీ కార్యకలాపాలలో అత్యుత్సాహంగా పాల్గొన్నారు.

ఈ విన్యాసాలలో పాల్గొనిన విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ కాలేజీ బృందాలు 'బి' 'సి' సర్టిఫికేటుపరీక్షలకుముందు విలువైన తర్ఫీదు పొందగలిగారు.

అగ్నిబాధితులకు రోటరీ సాయం

ఈ మధ్య యిక్కడి దుగ్గుదూరు గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదానికిగురియైన బాధితులకు స్థానిక రోటరీ క్లబ్ కంబళ్లను పంచారు.

ఈ నెల 7వ తేదీని డాక్టరు కె. రామచంద్రరావు అధ్యక్షతను జరిగిన తీర్మానానుసారం జరుపబడింది. రొటేరియనులు ఎస్. వీరభద్రరావు, డి. ఎల్. రాజులు బుధవారం దుగ్గుదూరువెళ్లి యీ కంబళ్లను పంచారు.

చౌకడిపోల స్థాపనావశ్యకత

పట్టణ కాంగ్రెసు కమిటీ శ్రీ టి. రామచంద్రరావు అధ్యక్షతను సమావేశమై వెంటనే చౌక డిపోలను ప్రారంభించాలని జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించిరి. బజారు ధరలకు నిర్ణీత ధరలకు వ్యత్యాసముండకుండా అరికట్టాలనికూడ కలెక్టరును సభ అభ్యర్థించింది.

విందు

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ 'అఫీషియేటింగ్ ప్రెసిడెంటు' డాక్టరు బి. నారాయణగౌరవార్థం స్థానిక జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. ఎస్. రావు విందు చేశారు. డాక్టరు రాం కె. షేర్, డాక్టరు ఎ. జోగారావు ప్రభృతులు హాజరయారు. స్థానిక రంగరాయమెడికల్‌కాలేజీ ప్రిన్సిపాల్‌గా డాక్టరు బి. నారాయణ కొంతకాలం వున్నారు.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

అసెంబ్లీ సమావేశం సమాప్తం...

నవంబరు నెల రోజులుగా జరిగిన శాసనసభా సమావేశం పూర్తి అయింది. తీర్మానాలదృష్ట్యా చర్చల దృష్ట్యా... ఎక్కువపనిగానే జరిగింది కార్యక్రమం. అవసరమైనప్పుడు రెండుపూటలా సభలు జరిపి, కార్యక్రమాన్ని కదను తొక్కించారు. సభ్యులు అంతులేని ప్రశ్నలు వేశారు. మంత్రులు శాంతంగా జవాబులు చెబుతూ వచ్చారు. ఒక్కొక్కప్పుడు ప్రశ్నలు పుంఖానుపుంఖాలుగా విసరడం — మంత్రివర్యులు సవ్యసాచులుగా జవాబులు చెప్పడం జరుగుతూ వచ్చింది. ఒక్కొక్కప్పుడు ఏ మంత్రివర్యుడో జవాబు చెప్పటంలో శాంతచిత్తం వహించడం, అది గమనించి ముఖ్యమంత్రిగారో స్పీకరుగారో ఆ మంత్రివర్యుని అంతరాత్మను గ్రహించి, తామే వివరించడం జరుగుతూవచ్చింది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో స్పీకరుగారు మంత్రుల్ని "జవాబులు సిద్ధంగా వుంచుమని కోరడం" కూడా జరిగింది.

గవర్నరుగారి ప్రసంగంతో సభ ప్రారంభం కావడంవల్ల ఒక గంభీరమైన వాతావరణం ఏర్పడింది. కాంగ్రెసు సభ్యులు ఆ ఉపన్యాసాన్ని సమర్థిస్తూ చేసిన ప్రసంగాలు పరిపాలనా గరిమను వెల్లడించాయి. ఈ సమావేశంలో ఎక్కువ చర్చకు లోనైంది పంచాయతీ బిల్లు. వికేంద్రీకరణ రూపేణా అనేకమైన హక్కులు పంచాయతీలకు ఈ బిల్లుద్వారా అందించబడ్డాయి. అందుకు అందరూ సంతోషించినా, వాటి నిర్వహణ విషయంలోనే సంకోచాలు సూచించారు. మొత్తం మీద బిల్లు ఆమోదించబడింది. మంత్రి చెన్నారెడ్డిగారు పట్టుదలతో ప్రతిభతో ఈ చట్టాన్ని ప్యాసు చేయించగలిగారు. గ్రామాలు గుడులుగా బడులుగా రూపొందే అవకాశాలు బిల్లులో వున్నాయి. ప్రజలు సరి అయిన పూజారులనిపించుకోవడం అవసరం.

తరువాత 'సహకారబిల్లు' వచ్చింది చర్చకు. అదికూడా ఆమోదించబడింది. సహకారోద్యమం రాష్ట్ర ప్రగతికి ఎంతో అవసరమనేమాట సత్యమే ! పరిశ్రమల్ని అభివృద్ధి పరచడంకోసం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంకోసం, వ్యవసాయదారులకు చేయూత నివ్వడం కోసం, సహకారసంస్థలు ఎంతో ఉపయోగిస్తాయి. అనేక వృత్తుల్లో సహకారసంఘాలేర్పడుతున్నాయి. పల్లెకారులకు చర్మకారులకు గీత పనివారికి, నేత పనివారికి ఇంకెందరెందరికో సహకార సంఘాలు ఏర్పాటవుతున్నాయి. మరి ఇవి వారి వృత్తులకెంతో లాభిస్తాయి ... కాని, వాటిని సక్రమంగా నిర్వహించే పద్ధతులు ముఖ్యం అంటున్నారు కాంగ్రెస్ గోత్రికులే !....

పంచాయతీ...పరపతీ!

ముఖ్యంగా గీత పనివారి సంఘాలు కొన్నిటిలో లెక్కలు తయారుచెయ్యడమనే అంశమే వెనుకబడుతున్నదనీ, వారికి చదువు రాకపోవడంవల్ల ఈ చిక్కు వస్తున్నదనీ, వారు గుమాస్తాలను ఏర్పాటు చేసుకుని ఈ పని చేయించుకోవడం లేదనీ — ఒక సహకార సంస్థకు ఉద్యోగి చెప్పారు. ఆయన యింకా యిలా అన్నారు : "సహకార సంఘాలు అప్పులిస్తున్నమాట నిజమే. కాని, ఆ అప్పులకు హామీ ఉండాలి. అలాటి అవకాశాలు లేని వారికి అప్పు లివ్వబడవు. కనుక, అసలు అవసరంవున్నచోట్లకు సహాయంఅందడంలేదు" అని. ప్రభుత్వం ఈ సంస్థల సక్రమ నిర్వహణకు అనేక విధాలుగా తోడ్పడుతున్నది. ప్రతి పంచాయతీకి ఒక పరపతిసంఘం అన్న సూత్రంకూడా త్వరలోనే సమకూరే అవకాశం వుంది.

తర్వాత మునిసిపాలిటీలబిల్లు చర్చకు వచ్చింది. పంచాయతీలవంటివే స్వతంత్ర ప్రతిపత్తి సంపాదించుకుంటున్న సమయంలో 'మునిసిపాలిటీలకు మరింతగా స్వతంత్రం ప్రతిపాదింపడం అవసరమనే విషయాన్ని సభ్యులు వెల్లడించారు. మునిసిపాలిటీలకు కావలసిన ఆర్థిక పరిస్థితి లేకపోవడాన్ని గురించి కూడా చాలామంది విచారపడ్డారు. అనేక పట్టణాల్లో డ్రయినేజీ వసతియాతే లేవు. విద్యా సౌకర్యాలు తక్కువ. వినోద, విజ్ఞాన శాఖలకు ప్రత్యామ్నాయమివ్వడం అరుదు. ఇలాంటి పెత్తనముంచి తప్పించి, మెప్పు పొందవలసిన అవసరం కనిపిస్తున్నది మునిసిపల్ అధికారులకు.

మునిసిపాలిటీలక్రింద ఉన్న విద్యా సంస్థల్ని జిల్లాపరిషత్తులకు అప్పగించాలనే ప్రయత్నం కూడా జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ఇందువల్ల మునిసిపాలిటీల హోదా కొంత తగ్గిపోవచ్చు. కానీ, కొంత బాధ్యతతగ్గి, తక్కినవిషయాలమీదకు చూపును మొగ్గించే అవకాశాలు కలుగుతాయి. పట్టణాలలో మంచినీటివసతి, డ్రైనేజిస్కీములు, గృహవసతులు, ఇలాంటి సౌకర్యాలు కల్పించడానికి అగ్రతాంబూలం ఇవ్వాలి. ప్రజారోగ్యం, సాంఘిక సౌభాగ్యంగా భావించే స్థితి, స్థిమితం పురపాలక సంఘాలకు నిర్మాణం ముఖ్యం.

అదనంగా ఆక్ట్రాయికూడానా!

ప్రస్తుతం జంట నగరాలలోనే వున్న 'ఆక్ట్రాయ్' పన్నును అన్ని మునిసిపాలిటీలకు అనువర్తింపచెయ్యాలనే సూచన ఈ బిల్లులో ఉంది. దీనికి చాలామంది సభ్యులు అసమ్మతి ప్రకటించారు. ఇది నాగరిక లక్షణం కాదనికూడా వెల్లడించారు. ఇంటిపన్ను, వృత్తిపన్ను, సినీపన్ను, వెలుతురు పన్ను, వినోదాలపన్ను, వాహనాలపన్ను, ఎన్నెన్నో వుండగా ఆక్ట్రాయ్‌పన్ను అంటూ మరీ వెయ్యడం ఎవరు హర్షిస్తారు ?

ప్రభుత్వం పన్నులు విధించవలసిందే! వాటిని ప్రజాక్షేమానికి వినియోగించడానికే ననేది సత్యమే కాని, ఎన్ని పన్నులు వెయ్యడం ? ఎంత పన్ను వెయ్యడం ? ... అన్నది ఆలోచనీయాంశం. బస్తీలలో పాలసరఫరా కేంద్రాలు స్థాపిస్తున్నారు. పాల సహకార సంఘాలు నెలకొల్పారు. పాల సరఫరాకు ప్రత్యేక శాఖలు ఏర్పరిచారు. ఎంతచేసినా బస్తీలలో పాలు చాలడం లేదు. నీళ్ళు పాలరూపంగా ఎన్నివేల గాలన్లో ప్రతిరోజూ చెల్లు అయిపోతున్నాయి. శానిటరీవారు క్షీరోదక న్యాయం పాటించడం అరుదు. ఇలాటి సందర్భాలలో బయటవూళ్ళనుంచి వచ్చేపాలమీద కూడా పన్ను వేస్తే, అటు రైతుకీ, ఇటు బస్తీ గృహస్థుడికీ కూడా నష్టం సంభవిస్తున్నది. "పంటలు పన్నులకుపోతే — పాల మున్నుకు వి[illegible] బతుకుదాం" అనే సంతృప్తి కొందరు రైతుల కుంటుంది. అలాంటి సంతోషాన్ని కూడా పెట్టేస్తుంది ఆక్ట్రాయి. అన్నిటి విలువా అదనపుశిస్తుద్వారా వస్తూనే ఉంది. అలాంటి సందర్భాల్లో మరికొన్నిపన్నులు వేసి, ప్రజలను నైరాశ్యంలో ముంచడం న్యాయం కాదనిపిస్తుంది. అయినా, ఒక్క ఆక్ట్రాయ్ పన్నుతో మునిసిపాలిటీలు అభివృద్ధి చెందుతాయనీ, పట్టణాలు అద్దాలలాగా మెరుస్తాయనీ ఆశించడాని కెక్కడ అవకాశాలున్నాయి! సెలెక్టు కమిటీ వారీ పన్నును ఆమోదించరనే ఆశిస్తున్నా రందరూ.

శాసనసభ్యుల సంతోషం

శాసనసభ్యుల్లో చాలామంది దేశసేవకోసం కంకణం కట్టుకున్నవారే ననుకోండి. వారికి జీతాల ప్రసక్తే ఉండకపోవచ్చు. ప్రభుత్వం గౌరవంగా ఇస్తున్నదిగదా, అనే స్వీకరింపవచ్చు. లేకపోతే, వారికి నెలకు రూ. 150 లు ఒక లెక్కా? ఎన్నికలలో వారు పెట్టిన ఖర్చుకు వడ్డీకూడా రాదుగదా దీంతో! అయినా వారు సంతోషంతో దేశసేవ చేస్తూనే వున్నారు. సమావేశాలకు హాజరైనప్పుడు వారికి భేటాలు వగైరా లిస్తారు ... కాని నియోజకవర్గంలో వున్నప్పుడు వారు అనేక మందిని కలుసుకోవాలి. అనేక ప్రాంతాలలో పర్యటించాలి. దీనికిగాను ఎంతో సొమ్ము ఖర్చు అవుతుంది. ప్రభుత్వం ఇకమీంచి వారి గౌరవ వేతనం రూ. 250 లు ఇస్తుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇది సద్వినియోగంక్రిందికే వస్తుంది. సభ్యులు సంతోషంతో మరికొంత శ్రమచేసి తిరుగుతారు. నియోజక వర్గాలలో ప్రజాక్షేమాన్ని మరింతగా ఆలోచిస్తారు.

కాగితం తర్వాత గాజు

రాజమండ్రి కాగితం ఫ్యాక్టరీ ప్రయివేటు రంగంలోకి మార్చబడమనే విషయంమీద తర్జనభర్జనలు జరిగాయి — జరుగుతున్నాయి. దానికి జనవరి రెండు వరకు వాయిదా వేశారు. ముఖ్యమంత్రిగారు సాధకబాధకాలు తెలియజేశారు.పార్టీ సమావేశంలో చర్చించారు. అయినా కొందరు కాంగ్రెస్ సభ్యులు ఆమోదించడంలేదా విషయాన్ని. ఈ ఆందోళన ఇలా వుండగా మొన్న ముఖ్యమంత్రిగారుగూడూరులోవున్న గాజుఫ్యాక్టరీ కూడా ప్రయివేటు సంస్థలకు అప్పగించాలనే భావాన్ని ప్రకటించారు. శాసనసభలో ఇది కొంతమందిని ఆశ్చర్యపరిచింది. 'కాగితం తర్వాత గాజా!' అనుకొంటున్నారు. పరిశ్రమల్ని యిలా ప్రయివేటు రంగానికి తరలించడంలో గల తాత్పర్యం బాధ్యతలు తగ్గించుకోవడమనేమో అనుకొంటున్నారు కొందరు. ... ప్రభుత్వ ప్రా[illegible].

ప్రయివేటు స్కూళ్లు – ఫీజులు...

జంటనగరాలలో బడికిపోయే చిన్న పిల్లలసంఖ్య ఎక్కువ. వారికి అవసరమైనన్ని ప్రభుత్వ పాఠశాలలు లేవు. అందువల్ల ఎక్కువగా ప్రయివేటు స్కూళ్ళమీదనే ఆధారపడాలి ... వారి సూత్రాలకూ, నిబంధనలకూ, లోబడాలి. వారడిగిన ఫీజు చెల్లించాలి. మొదటి తరగతి సీటుకోసంకూడా కాలేజీలలో సీట్లకోసం పడ్డంత బాధ పడాలి. బిడ్డలచదువుకోసం తల్లిదండ్రులు ఎంతో అవస్థ పడాలి. "ఏమిటి ! ఈ టీపార్టీ" అంటే "మా చిన్నవాడికి మొదటి తరగతిలో సీటు దొరికింది" అని ఆ గృహస్థు సంతోషంగా చెప్పుకొన్నాడన్న వార్త చూశాం. అది నిజంగావడంలో ఆశ్చర్యమేమీ వుండదు. జంట నగరాలలో ప్రయమరీ విద్యార్థుల సంఖ్య గమనిద్దాం.

	బాలురు	బాలికలు
మొదటి తరగతి	18,387	15,804
రెండవ తరగతి	11,607	9,287
మూడవ తరగతి	10,664	7,773
నాల్గవ తరగతి	9,861	6,985
అయిదవ తరగతి	8,829	5,875
మొత్తం	81,771	55,445

అంటే మొత్తం ఒక లక్షా ముప్పయి ఏడు వేలమంది ఈ పాఠశాలల్లో చదువుకొంటున్నారు. ఫీజు ఒకరకంగా ఉండదు. కొన్నిట్లో ఆరు రూపాయలుంటే కొన్నిట్లో ఎనిమిది, కొన్నిట్లో పది వరకూ ఉంటుంది. నెలకు పాతిక రూపాయలు ఫీజున్న పాఠశాలలు కూడా నగరంలో వున్నాయి.

ఈ జీతాలు కాక, 'టర్మ్ ఫీజు' అంటాయి కొన్ని స్కూళ్ళలో. కొన్నిటిలో వేడుక ఫీజులూ, విరాళాలు కూడా వున్నట్లు తెలుస్తున్నది.

పిల్లలు దూరదూరాల్లో ఉండే పాఠశాలలకు బస్సుల్లోనైనా, రిక్షాల్లోనైనా వెళ్ళాలి. ఆ యా స్కూళ్ళు నియమించిన యూనిఫారములు ధరించాలి. వీటికి చాలా ఖర్చు అవుతుంది. దీనికి తోడు హెచ్చు జీతాలు చెల్లించడం సామాన్య గృహస్థులకు భారం అవుతుంది.

మొన్న అసెంబ్లీలో సభ్యులు సర్వేశ్వరరావుగారు ఈ విషయం మంత్రిగారికి తెలియజేశారు. వారు తప్పక విచారిస్తామన్నారు. విరాళాలు తీసుకునేవారిమీద చర్యలు జరుపుతామన్నారు. అలాంటిచర్య త్వరగా తీసుకోగలరని ఆశిస్తున్నాం. మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలు నెలకొల్పడం ద్వారాకూడా ఈ బెడద తగ్గించవచ్చు.,....

ఈ సందర్భంలో ఇంకొక విషయంకూడా గమనించాలి. కొన్ని పాఠశాలల్లో చదువుకొన్న విద్యార్థులు మరో స్కూలుకు వెడితే అక్కడ తిరిగి పరీక్షచేసి చేర్చుకోవడం ఆచారం. ఒక్కొప్పుడు పరీక్ష నెగ్గక, మళ్ళీ వెనుక క్లాసులోనే కూర్చోవలసిన అవస్థకూడాతటస్థిస్తూ వుంటున్నారు. కనుక, ఈ సమస్యను కూడా పరిష్కరించి, అన్ని స్కూళ్ళకూ అనుబంధం కల్పించడం అవసరం.

తెలుగుగ్రంథాల పట్టిక...

దేశంలో యింతవరకు వెలువడిన తెలుగు గ్రంథాల సంపూర్తి పట్టిక ఒకటి తయారు చెయ్యాలనే అవశ్యకతను ప్రభుత్వ గ్రంథాలయశాఖవారు గమనించి ఆ పనికి పూనుకోవడం ముదావహం. దీనికి ఎంతో కృషి, వ్యయం అవసరం. ఇతర రాష్ట్రాలలో వెలువడిన తెలుగు గ్రంథాల పట్టికలు కూడా స్వీకరించాలి. ఇవి ఎక్కువగా మద్రాసు, మైసూరు, ఒరిస్సా రాష్ట్రాల్లో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ఈ పట్టిక ఆవశ్యకత గుర్తించి, దానికిగాను ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. వీరు గుంటూరులోఉన్న రీజనల్ లైబ్రరీ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం నడుపుతున్నారు. పనిపూర్తికావచ్చిందనీ, ఈ సంవత్సరం అచ్చుకు పంపవచ్చుననీ అధికారులు చెప్పారు.

బాలవాఙ్మయానికి సంబంధించిన పుస్తకాల పట్టికకూడా తయారైంది. 1961లో ప్రారంభించి, దీన్ని గ్రంథాలయ శాఖవారు పూర్తి చేశారు. ఈ నెలాఖరులోగా గ్రంథం వెలువడుతుంది. దీనిలో గ్రంథం పేరు, గ్రంథకర్త పేరే కాకుండా పుస్తకంలో విషయం కూడా క్లుప్తంగా పేర్కొనబడింది. అందువల్ల ఇంతవరకు ఎలాంటి పుస్తకాలు వచ్చాయో, ఏవి రావలసివున్నాయో తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇది ఇతర సబ్జెక్టుమీద వేయదగిన సూచికలకు మార్గదర్శిగా కూడా కావచ్చు.

నే నెరిగిన పెద్దలు:

శ్రీ హరిసర్వోత్తమరావు



ఆ రోజులు వేరు, ఆ మనుషులు వేరు.

ఈ మాటేదో ముసలమ్మల మాటలా కొందరికి వినరావచ్చు.

పాత చింతకాయ పచ్చడి పొమ్మని ఇంకొందరు చప్పరించి పారవేయనూ వచ్చు.

అయితేనేం ఆ మాటలలోని యథార్థతను అంత సులువుగా ఎవరూ త్రోసిపారవేయలేరు.

పరాయి దొరతనాన్ని గడగడ లాడించిన మహోద్యమం నడచిన రోజులవి.

అలాంటివి అడపాదడపా వచ్చేవికావు. కనుకనే వాని సంస్మరణం మన మనసులో నొక విద్యుత్తును ప్రసరింప జేస్తుంది.

అలాంటి రోజులలో సహజంగా అంతటి పెద్దలూ పైకివస్తారు. కనుకనే వారి తలపు మన ఒడలు పులకరించేలా చేస్తుంది.

అంత గొప్పవారితో అంత గొప్ప రోజులలో ఏ యింత సాహచర్యం సముపార్జించుకోవడమన్నా అదొక గొప్ప భాగ్యంగానే భావించాలి మరి!

ఆ భాగ్యం నాకూ కొంతదక్కింది. అందువల్లనే అలాంటి కొందరు పెద్దలను గూర్చి కొంత ముచ్చటించాలనిపిస్తున్నది.

మల్లెలను గ్రుచ్చడంలో మావులు సూత్రానికి మన్నన కలుగుతుందటకదా?

* * *

తాడిపత్రి పెన్న ఒడ్డున జనం ఇసుకవేస్తే రాలకుండా చేరారు. చెవు లప్పగించి అందరూ ఒక మొగమై ఏకధ్యానంలో వింటున్నారు.

జలధర గభీర నిర్ఘోషంలాంటి కంచుగొంతుకతో ఒక కొండంతే కొండలాంటి ఒకాయన ఉపన్యసిస్తున్నాడు.

పరాయి దొరతనం అవకతవకలను, అస్తవ్యస్తాలను ఆయన ఉతికి ఆరవేస్తున్నారు ఆ సర్కారు సరంజాన్ని తూర్పారబడుతున్నారాయన.

ఇంకా మరి చిన్నతనం. అయితేనేం ఆమాటలతో లోలోపల నులివెచ్చని నెత్తురు పొంగులు వారినది. అలా ఒక అంగలో ఆ మహాప్రవాహంలో దూకివేయడాని కదే అంకురార్పణ మయినది.

ఆ వక్త గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు. అంత మహావక్తలు మనతో ఆట్టేలేరు—ఆనాడూ, ఈనాడూ కూడా.

ఆ తర్వాత ఆయనతో అతి సన్నిహితంగా సంచరించాను. చాలా జిల్లాలలో వారితో కలిసి తిరిగాను. కొన్ని వేసవి రాజకీయ విద్యాశాలలలో కొన్నాళ్లపాటలా ఒక విడిదిలో ఉంటూ, ఏదో ఒక తరగతిలో ఏ రాజకీయాలో మాట్లాడుతూ ఆయన మాటలు వింటూ, అర్ధరాత్రిదాకా అనేక విషయాలు చర్చించుకుంటూ ఎన్నినాళ్లో గడిపే అవకాశం కలిగింది.

అంత దగ్గరగా చూచినా అంత నిరాడంబరమైన వ్యక్తి, అంత నిస్వార్థజీవనుడైన దేశభక్తుడూ, అంతగా రాజనీతి అర్థనీతి అవగతం చేసుకొని అగ్నిలో దుమికిన మహావీరుడూ మరొకరంత సులువుగా నాకు కనిపించలేదు.

ఎన్నడో 1905లో అన్నిటినీ వదలి దేశానికి అంకితమైపోయారా? మరి ఆ తర్వాత మొన మొన్న మదరాసులో తన కూతురు ద్వారకాబాయీ, తన అల్లుడు పార్థసారథిగారల ఇంట అస్థి ఉడిగి సడకబొట్టే వరకూ అలా ఏక దీక్షతో జాతీయ మేధాసంపదగానే ఆయన ఉండిపోయినారు.

తొలుత ఎలా ఏమీలేకుండా స్వతంత్ర సమరాంగణంలో దుమికినారో, అలాగే ఈ సంసార సమరాంగణంలో నుంచీ అంతర్హితులూ అయినారు.

ఆయన బహు పట్టుదలకలవాడు. నీటలాక్కుంటే పుడత్తివచ్చినను రానీ తెమ్మనేగానీ తన నిశ్చయాన్ని ఆవగింజంత అటు ఇటూ సడలించుకొనేవారు కారు.

అందువల్లనే గాంధీజీ అంతటివారితో ఉప్పు సత్యాగ్రహం గూర్చి వాదోపవాదాలకు దిగి పట్టుదలతో ఆ తర్వాతి నాయకులు కొందరి మెలికలవల్ల వెనుకబడినాసరే చెక్కుచెదరకుండా నిల్చున్నారు.

ఆ యింత కారణంతోనే ఆయన తర్వాత కాంగ్రెస్ సంస్థలో ఏ పెద్దహోదాకూ వెళ్లలేకపోయారు. అయితేనేం అందుకాయన ఏ ఈషణ్మాత్రమైనా చింతించలేదు.

పైరోజులలో పత్రికల ద్వారా జాతీయ భావ ప్రజ్వలనకై జరిగిన కృషి అనంతం. అందులో నీరిచేయి వేయిచేతులుగా పనిచేసింది. అంతేకాదు ఒడలెల్ల కనులుగా మెలగుతూ, ఆయన కొత్తతరంవారిలో దేశభక్తినీ, రాజనీతినీ, అర్థనీతినీ నూరిపోయడానికై అనుపమానమైన కృషిచేశారు.

కడకు ముదిమి ముంచుకవచ్చినా ప్రయోజనవిద్య అనో, తొలినుంచీ తాను పెంచుకున్న గ్రంథాలయోద్యమమనో ఏదోఒకరీతిలో జాతీయపునర్వికాసానికై అనితర సాధ్యమైన పనులెన్నో ఆయన చేశారు.

అలా అంతకాలం పనిచేసినవాడు కడవటి రోజులలోనైనా సుఖించారా? లేదే?

అలాంటివారి జీవితాలలో సుఖమనే మాటకు అర్థమేలేదు. తను నమ్మిన ఆశయంకోసం పనిచేయడంలోనే వారనుభవించే సౌఖ్యమంతా అంతర్నిబంధితమై కానరావలసిందేతప్ప దానికి మరొక సౌకర్యం అవసరమే లేదేమో!

అంత సార్థక జీవనులు పుట్టి పనిచేసిన రోజులవి నిజంగా గొప్పరోజులు. నిజంగా అప్పటి ఉద్యమాలలో మొనగాండ్రుగా నిలిచినవారు గొప్పవారు.

ఆ రోజులే వేరు! ఆ మనుషులే వేరు!

—విశ్వం

పోర్చుగీసు వలసలకు స్వయంనిర్ణయ హక్కు

భద్రతాసంఘంలో ముసాయిదాతీర్మానం ఆమోదం

న్యూయార్కు, డిసెంబరు 14:— ఆఫ్రికాలో పోర్చుగీసు వలసప్రాంతం క్రిందిగల అంగోలా మొజాంబిక్, పోర్చుగీసు గినియాలలోని ప్రజలకు తమరాజకీయభవితవ్యాన్ని స్వేచ్ఛగా నిర్ణయించుకొనే హక్కు ఇవ్వాలని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించిన అభిప్రాయాన్ని భద్రతా సంఘం నిన్న పునరుద్ఘాటించింది.

ఈ విషయాన్ని ప్రతిపాదించిన ఘనా, మొరాకో, ఫిలిప్పీన్స్ ప్రతినిధులు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని భద్రతా సంఘం నిన్న 10 వోట్లతో ఆమోదించింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ వోటుచేయలేదు. ఫ్రాన్స్ వోటింగులో పాల్గొనలేదు.

భద్రతాసంఘం లోగడ ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసిన ప్రకారం పోర్చుగల్‌కు సభ్యదేశాల వారెవరూ ఆయుధాలను అందజేయరాదని కూడా ఈ తీర్మానం కోరింది. వలసదేశాలలోని జాతీయోద్యమాలను అణచివేయడానికి పోర్చుగల్ ఈఆయుధాలను వినియోగించవచ్చునని, కాబట్టి సభ్యదేశాలవారు పరోక్షంగా అందుకు దోహదం చేయరాదని ఈ తీర్మానం విజ్ఞప్తిచేసింది.

భద్రతా సంఘం ఈ తీర్మానాన్ని ఆమోదించడంవల్ల స్వయంనిర్ణయాధికారానికి పోర్చుగల్ చెప్పేనిర్వచనాన్ని త్రోసిపుచ్చినట్లయింది.

ఈ వలసదేశాల రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించే సమస్యపై పోర్చుగల్ ప్రభుత్వానికి, స్వతంత్ర ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులకు మధ్య ఇటీవలజరిగినసంభాషణలు విఫలమైపోయాయి. స్వయంనిర్ణయాధికారానికి పోర్చుగల్ ప్రభుత్వం వక్రభాష్యాలు కల్పించడమే ఈ సంభాషణలు భగ్నంకావడానికి కారణం.

ఈ వలసదేశాల భవిష్యత్తుపట్ల శ్రద్ధ వహించి ఇటువంటి సంప్రతింపులకు అవకాశం కల్పించడంలో సమితి కార్యదర్శి శ్రీ థాంట్ గావిస్తున్న కృషికి తీర్మానం హర్షం ప్రకటించింది. అయితే స్వయంనిర్ణయాధికారానికి మిత్రరాజ్యసమితి నిర్దేశించిన నిర్వచనాన్ని పోర్చుగల్ త్రోసిపుచ్చిన ఫలితంగా ఈ సంభాషణలు విఫలమైనందుకుతీర్మానంవిచారం వెల్లడించింది.

ఈ వలస ప్రాంతాలకు స్వయంనిర్ణయాధికారాన్ని ప్రసాదించడానికి తగుచర్యలు గైకొనాలని కోరుతూ భద్రతాసంఘం గత జూలైలో చేసిన తీర్మానాన్ని పోర్చుగల్ త్రోసిపుచ్చినందుకు ఈ తీర్మానం నిరసన తెలియజేసింది. ప్రజలలో స్వయంనిర్ణయాధికారాన్ని గురించి ప్రచారం చేసినందుకుగాను నిర్బంధంలో ఉంచబడిన, లేక ప్రవాసంలోఉంచబడిన జాతీయ నాయకులందర్నీ పోర్చుగల్ ప్రభుత్వంవెంటనేవిడుదలచేయాలని కూడా ఈ తీర్మానం కోరింది.

సత్యాగ్రహానికి స్వతంత్రపార్టీ సన్నాహం

విజయవాడ, డిసెంబర్ 13:— కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ చల్లగుళ్ళ నాగభూషణం అధ్యక్షతన విజయవాడ స్వతంత్రపార్టీ ఆఫీసులోజరిగింది. ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ పశుపులేటి కోటేశ్వరరావు, ఆర్గనైజర్ శ్రీ యన్.విజయరాజకుమార్, శ్రీ వి. యల్. సుందరరావు,ఖమ్మంపార్టీ అధ్యక్షులు శ్రీ గోగినేని సత్యనారాయణ సమావేశానికి హాజరైనవారిలో కలరు.

శ్రీ లచ్చన్న డిసెంబరు 6వ తేదీన హైదరాబాద్‌లో రాష్ట్ర స్వతంత్రపార్టీసమావేశంలో జరిగిన నిర్ణయాలనుగురించి, అధిక పన్నులు, బంజరు పంపకాలు, 17 వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకముగా రాష్ట్రపార్టీ తలపెట్టిన సత్యాగ్రహఉద్యమమును గురించి చెప్పారు. జనవరిలో రాష్ట్రస్వతంత్రపార్టీ ఆధ్వర్యాన జరుగబోవు సత్యాగ్రహములో పాల్గొనుటకు కమిటీవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

డిసెంబర్ 31వ తేదీలోగా జిల్లాలోని నియోజకవర్గాలలో పర్యటించి సత్యాగ్రహులను, ధన సేకరణ, పార్టీ సభ్యత్వం చేర్పించుటకు సత్యాగ్రహ సన్నాహ సంఘాన్ని దిగువపేర్కొన్నవారితో ఏర్పాటు చేయుడమైనది.

శ్రీయుతులు గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, చల్లగుళ్ళ నాగభూషణం, కోగంటి వెంకటేశ్వరరావు(కన్వీనరు).కోటారు వెంకటేశ్వరరావు, [illegible] గోపాలకృష్ణమూర్తి, పల్లూరు జగన్నాథరావు, కాట్రగడ్డ సీతారామయ్య.

మొదట శ్రీ చల్లగుళ్ళ నరసింహారావు (పెదపాలపర్రు), శ్రీ తుమ్మల ధర్మారావు (అతుకూరు) శ్రీ లామినేని కోటయ్య (వటమట లంక)ల మరణములకు సంతాపతీర్మానము ఆమోదించడమైనది.

రాజాజీ 86 వ జన్మదినోత్సవసందర్భముగా ఈ కమిటీ తమ శుభాకాంక్షలు వారికి అందజేస్తూ, ధర్మము క్షీణిస్తున్న ఈ సమయంలో ధర్మ బద్ధమగు సంఘపునర్నిర్మాణంచేసి ప్రజాస్వామ్యము సుస్థిరపరచు వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించవలసినదిగా ప్రార్థిస్తూ తీర్మానించిరి.

20 వేల జనాభాకు ఒకరు చొప్పున జిల్లా కౌన్సిల్‌ను పందమందితో ఏర్పాటుచేయుటకు ప్రెసిడెంటుకు అధికారమిచ్చారు. యకరమునకు రెండు బస్తాల నిర్బంధ ధాన్యసేకరణను విరమించుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

శ్రీ కుప్పా ఆంజనేయ శాస్త్రికి సన్మానం

సహకారానికి అభ్యర్థన

మచిలీపట్టణం, డిసెంబర్ 13:— శ్రీ ఉంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి (సర్కిల్‌పేట, బందరు) క్రింది ప్రకటన చేస్తున్నారు.

శ్రీ కుప్పా ఆంజనేయశాస్త్రి పండిత వంశమున జన్మించి బాల్య ప్రభృతి వ్యాకరణాచార్య శ్రీ కంభంపాటి రామమూర్తిశాస్త్రి, శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రి, శ్రీ శ్రీపాద లక్ష్మీనృసింహశాస్త్రి, శ్రీ దెందుకూరి నరసింహశాస్త్రి మున్నగు ప్రపంచ ఖ్యాతిగన్న పండిత ప్రకాండుల యొద్ద విద్యనభ్యసించి వ్యాకరణ తర్క వేదాన్తాది శాస్త్రములందును ఆయుర్వేద జ్యోతిష సంగీత విద్యలందును పాండిత్యమును సంపాదించుటయే గాక, విద్వత్కవిశేఖరులై "ఆశ్చర్య చూడామణి" మున్నగు నాటకములను, జయదేవ చరిత్రాది హరికథలను వ్రాసి ప్రకటించి యున్నారు. వీరు ప్రతి సంవత్సరము పంచాంగములను ప్రకటించుచుండుట యెల్లరకును విశదమే.

"వీరు విద్యా ప్రచారమునకై చేసిన కృషి అపారము. బాపట్ల తాలూకా పెద చెరుకూరు ఒంగోలు మున్నగు గ్రామములలో గల వేదశాస్త్ర పాఠశాలలలో ఉత్తమాధ్యాపకులుగ నుండి యనేక విద్యార్థులను పండితుల నొనర్చిరి. వీరి శిష్యులు అనేకులు ఆంధ్రదేశమున ప్రాచ్య పాశ్చాత్య కళాశాలలలో ఆంధ్ర సంస్కృత బోధకులుగ నుండి విద్యాప్రచార మొనర్చు చున్నారు. శ్రీ శాస్త్రిగారు ప్రస్తుతము సుప్రసిద్ధమైన బందరు హిందూ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగ నుండి విద్యాప్రచార మొనర్చు చున్నారు.

"బహుముఖముల సారస్వత సేవ చేయుచున్న శ్రీ శాస్త్రిగారిని ఉచితరీతిని సత్కరించుట ముఖ్య కర్తవ్యముగ భావించి, వారి శిష్యులును, విద్వదభిమానులును 1964 జనవరి 4, 5 తేదీలలో బందరు శ్రీ నాగేశ్వర ఆలయమున సన్మాన సభల నేర్పాటుచేసియున్నారు. ఆ సభలకు శ్రీ గాయత్రీ పీఠాధిపతులగు శ్రీ విద్యా శంకర భారతీ స్వాములవారు పర్యవేక్షకులుగను, "తర్క వేదాంత సార్వభౌమ" శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారు అధ్యక్షులుగ నుండుటకును దయతో నంగీకరించిరి. ఆంధ్రప్రదేశమునందలి పలువురు పండిత ప్రకాండులును, కవిశేఖరులును ఇందు పాల్గొనెదరు. కావున సారస్వతాభిమానులెల్లరు ఇందు పాల్గొని, ఉదారముగ విరాళముల నొసంగి సర్వవిధముల సహకరింప వలసిందిగా కోరుచున్నాము. విరాళములు కార్యదర్శిపేర పంపనగును. ఈ సంఘమునకు అధ్యక్షులు శ్రీ అవుటపల్లి హనుమంతరావు.

వ్యాయామ శిక్షణకు నెల్లూరులో కాలేజీ

స్థాపించాలని ప్రభుత్వానికి పరిషత్తు అభ్యర్థన

(మన విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 15 :— ఇక్కడ వ్యాయామ కళాశాల ప్రారంభించాలనీ, ఆ కళాశాల నిర్వహణభారం కొంత తాను వహించగలననీ, రాష్ట్రప్రభుత్వాన్ని జిల్లా పరిషత్తు అభ్యర్థించింది.

వ్యాయామ శాఖలో సుశిక్షితులైనవారు దొరకనందున పరిషత్తు స్కూళ్ళలో వ్యాయామ శిక్షణ దిగజారుతోందని పరిషత్తు చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి వచించారు. పరిషత్తులో వుంటున్న 125 స్కూళ్ళలోను 140 వ్యాయామోపాధ్యాయుల ఖాళీలుండగా, 53 అర్హులైన ఉపాధ్యాయులు మాత్రమే యీ పదవులలవుంటున్నారని ఆయన వక్కాణించారు. చాలా తక్కువ సంఖ్యలో అర్హులైనవారు దరఖాస్తులు పంపుతున్నారనీ, ఆయన వచించారు.

అసలు వ్యాయామ కళాశాలలు రాష్ట్రంలో లేకపోవడమే ఈ ఉపాధ్యాయుల కొరతకు కారణం. హైదరాబాదులో మాత్రమే వ్యాయామ శిక్షణ కళాశాల ఉంది.

విజయవాడలో ఉంటున్నది [illegible]. ఈ ప్రతిపాదను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

విజయవాడకు 'బి' తరగతి పట్టణం హోదా

రైల్వే మజ్దూర్ సంఘం సూచన

విజయవాడ, డిసెంబరు 12:— దక్షిణ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడశాఖ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

విజయవాడ, గుంతకల్, సికిందరాబాద్, షోలాపూర్ డివిజన్లతో మిడిల్ ఈస్టర్న్ రైల్వే మండలం ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీవన వ్యయసూచికలో పెరుగుదలను అరికట్టడానికి చర్యతీసుకోమని ప్రభుత్వాన్నికోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

శంకర్ శరణ్ సిఫారసులను అమలుపరచమని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

విజయవాడ హోదాను 'బి' తరగతినగరంగా పెంచమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ ఎ.వి.కె. చైతన్య అధ్యక్షత వహించారు.

గన్నవరంలో స్కౌట్స్ శిబిరం

విజయవాడ, డిసెంబరు 12:— పశ్చిమ కృష్ణాజిల్లా భారత్ స్కౌట్స్, గైడ్స్ శిబిరం గన్నవరంలో గతవారంలో అసిస్టెంటు స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ టి. ఎస్. ఎస్. శర్మ ఆధ్వర్యాన జరిగింది.

మొదటిరోజు ఉత్సవానికి గన్నవరం పంచాయతీసమితి అధ్యక్షుడు డాక్టర్ సి. ఎల్.రాయుడు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. సీతారామయ్య అధ్యక్షత వహించారు.

రెండవరోజు సభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. వీరయ్యచౌదరి ప్రసంగించారు. జిల్లా భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు అధ్యక్షుడు డాక్టర్ జె. దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు.

అసిస్టెంట్ స్టేట్ కమిషనర్ (స్కౌట్సు) శ్రీ ఎం. శేషాచలం ఉత్సవం ప్రారంభించారు. శ్రీ ఎ. శ్రీమన్నారాయణ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు.

శ్రీమతి వి. కోటేశ్వరమ్మ స్కౌట్సు(క్యాప్) పోటీలలో గెలుపొందినవారికి ధృవపత్రాలు పంచారు.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దేశానికి చేసిన సేవ

డాక్టర్ డి. ఎస్. రెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 15 :— ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "ప్రభుత్వ రంగంలో పరిశ్రమల"పై నిన్న జరిగిన సదస్సుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులలో విశ్వవిద్యాలయం నిర్వహించవలసిన పాత్రను వివరించారు.

ఈ సదస్సును ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దేశానికి చేసిన సేవను డాక్టర్ రెడ్డి వివరించారు. మద్రాసు రాష్ట్రంలో శ్రీ సుబ్రహ్మణ్యం ఆర్థికమంత్రిగా, విద్యామంత్రిగా చేసిన మేలు మరువరానిదని చెప్పారు. "విద్య కూడా ప్రభుత్వ రంగంలో పరిశ్రమే" గనుక, కేంద్రంలోకూడా శ్రీ సుబ్రహ్మణ్యం విద్యామంత్రిగా ఉండవలసిందని డాక్టర్ రెడ్డి చమత్కరించగా, సభికులుహర్షధ్వానాలు చేశారు.

సదస్సులను ప్రోత్సహించడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్యశాఖ శ్రద్ధాసక్తులను ప్రొఫెసర్ రామనాథం కొనియాడారు. ప్రభుత్వ రంగంపై జరిగిన అఖిల భారత సదస్సు కన్వీనరు ప్రొఫెసర్ రామనాథం నిన్న ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. 165 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

శుభాకాంక్షలు తెలుపుతూ ప్రముఖులు అందజేసిన సందేశాలను ఆయన సభికులకు చదివి వినిపించారు.

విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించరాదు

పరిశ్రమలను ప్రోత్సహించడానికి విద్యుచ్ఛక్తి రేట్లను రాష్ట్రప్రభుత్వాలు తగ్గిస్తున్న ధోరణిని శ్రీ సుబ్రహ్మణ్యం తమ ఉపన్యాసంలో విమర్శించారు. పరిశ్రమలను ప్రోత్సహించాలనుకుంటే రాష్ట్రప్రభుత్వం సరాసరిగా సబ్సిడీ ఇవ్వాలనీ, విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించరాదనీ మంత్రి పేర్కొన్నారు. ఈ ధోరణి రాష్ట్రాల మధ్య పోటీకి దారితీస్తుందనీ, ఇది వాంఛనీయం కాదనీ, ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం తన విధానాన్ని సమీక్షిస్తుందనీ మంత్రి వివరించారు.

పాకిస్తాన్ పట్ల ఇండియా సహనం

షిల్లాంగ్ పాక్ కార్యాలయం మూసివేయమని కోరకపోవచ్చునట

ఢిల్లీ, డిసెంబరు 15:— భారత—పాకిస్తాన్ సంబంధాలు మరింత విషమించకుండా నివారించాలనే ఉద్దేశంతో ఇండియా, షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయించాలనే నిర్ణయాన్ని వాయిదా వేసింది.

ప్రధాన మంత్రి నెహ్రూ ఈ విషయాన్ని తెలియజేస్తూ రేపు పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

పరిస్థితిని ఉద్రిక్త పరచాలనే వాంఛ ఇండియాకు లేకపోవటంతోపాటు అమెరికా, బ్రిటన్‌లు ఇండియా, పాకిస్తాన్‌లను ఎలాంటి తొందరపాటు చర్యలను తీసుకోవలదని కోరాయి.

ఈ సందర్భంలో ఇటీవల ఢిల్లీ విచ్చేసిన అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జేమ్స్ గ్రాంట్ భారత విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ గుండేవియాను కలుసుకున్నారు.

ఆ విజ్ఞప్తి ననుసరించి ఇండియా సహనం వహించడానికి అంగీకరించినప్పటికీ, రాజషాహిలోని ఇండియా దౌత్య కార్యాలయం మూసివేయించటం విషయంలో పాకిస్తాన్ తన నిర్ణయాన్ని మార్చుకునేందుకు నిరాకరించింది. శ్రీ గ్రాంట్, పాకిస్తాన్, భారత వ్యతిరేక విధానాన్ని విడనాడేట్లు చేయడంలో ఎంతవరకు కృతకృత్యులు కాగలరో ఆయన రావల్పిండి వెళ్ళినపుడు చూడవలసివుంది. ఆయన ఇప్పుడు కొలంబోలో వున్నారు.

సంయుక్త ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తటస్థరాజ్యాల సమావేశాన్ని గురించి అమెరికా సప్తమ నౌకాదళం నౌకలను హిందూ మహాసముద్రంలో వుంచడాన్ని గురించి, సింహళ ప్రధానితో సంభాషణలను గురించి, శ్రీ చౌ ఎన్—లై ఆఫ్రికన్ రాజ్యాల సందర్శనను గురించి పత్రికా ప్రతినిధులు ప్రశ్నించారు.

హిందూమహాసముద్రంలో అమెరికన్ సప్తమ నౌకాదళం నౌకలను వుంచడాన్ని గురించి అడిగిన ప్రశ్నకు "మీకంటె నాకు ఈ విషయంలో ఎక్కువగా ఏమీ తెలియదు" అని శ్రీ అయూబ్ జవాబిచ్చారు.

"ఈ వార్తలు ఢిల్లీ పత్రికలలోనే ప్రచురించబడుతున్నాయి. ఇవి ఎంతవరకు నిజమో తెలుసుకొనడానికే మేము ప్రయత్నిస్తున్నాము. అది తెలిసిన తర్వాతనే ఆ విషయంలో మా వైఖరిని నిర్ణయించుకొనగలుగుతాము" అని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అన్నారు.

"అమెరికన్ సప్తమ నౌకాదళం ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థకు సంబంధించినదేనా, పాకిస్తాన్ నౌకలు ఎప్పుడైనా అమెరికన్ నౌకలతో విన్యాసాలలో పాల్గొన్నవా అని పత్రికా ప్రతినిధులు శ్రీ భుట్టోను ప్రశ్నించగా తనకు సైనిక విషయాలు తెలియవంటూ తప్పించుకొనడానికి శ్రీ భుట్టో ప్రయత్నించారు. అయితే రెండు నౌకాదళాలు మనీలాలో విన్యాసాలు జరిపినవని పాకిస్తాన్ ప్రెసిడెంట్ పరివారంలోని వారు ఒకరు జవాబిచ్చారు.

బెల్‌గ్రేడ్ సమావేశం పద్ధతిలో రెండవ తటస్థ రాజ్యాల సమావేశంకంటె బాండుంగ్ సభ ధోరణిలో మరొక సమావేశం జరపడం ప్రయోజనకరంకాగలదని సమర్థించుకోవడానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, విదేశాంగ మంత్రి శ్రీ భుట్టోలు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చాలా ప్రయత్నించారు.

తటస్థ రాజ్యాల సమావేశం ఏమి సాధించగలదో తనకు బోధపడలేదన్నారు. క్రిందటి సమావేశం ఏమి సాధించిందని ప్రశ్నించారు? బెల్‌గ్రేడ్ సభవంటి సమావేశంపై తన తవ కాలం వ్యర్థపుచ్చజాలనన్నారు.

అమెరికా, రష్యాల మధ్య-సాన్నిహిత్యం ఏర్పడితే తాటస్థ్యం విలువ ఏమీ వుండదన్నారు.

ఇండియా పాకిస్తాన్‌పై దాడి జరపగలదని మీరు మనఃపూర్వకంగా విశ్వసిస్తున్నారా అని ప్రశ్నించగా, ఇండియా తన పొరుగు రాజ్యాలతో గల సమస్యలను లోగడ బలప్రయోగంద్వారానే పరిష్కరించుకొన్నదనీ, సైనిక పాటవాన్ని వృద్ధిచేసుకొంటే లోగడ చేసినట్లే యిప్పుడు కూడా చెయ్యవచ్చుననీ ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితి లేదా అని ఒక ప్రతినిధి ప్రశ్నించగా సమితి యింతవరకు సాధించినదేమి అని ప్రశ్నించారు. పొరుగున శక్తివంతమైన రాజ్యం వుండడం దురాక్రమణకంటె ఎక్కువ ప్రమాదకరమని శ్రీ అయూబ్ అన్నారు.

'లోగడ ఇండియా మాపై అకారణంగా బలప్రయోగం జరిపింది. ఇప్పుడుకూడా తిరిగి అదేజరగవచ్చు'' నని ఆయన అన్నారు.

విలేఖరులపై భుట్టో కినుక

కొలంబో, డిసెంబర్ 15:— బెల్‌గ్రేడ్ సభవంటి సమావేశంపై తాను కాలం వ్యర్థపుచ్చడానికి యిష్టపడనని, అగ్రరాజ్యాల దయను కోరి వారిని స్తోత్రం చేసేవాణ్ణి కాదని అయూబ్ చెప్పి వెళ్లిపోగానే బెల్‌గ్రేడ్ సమావేశంపై ఒక పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ఆగ్రహించి సమావేశాన్ని హఠాత్తుగా నిలిపివేసి "మర్యాద తెలియని మనిషివి" అంటూ చెక్కపోయారు.

"బెల్‌గ్రేడ్ సభపట్ల తన వైఖరిని శ్రీ అయూబ్ సిరిమావోకు చెప్పారా? ఆమె ఏమన్నారు?" అని ఆ విలేఖరి రెట్టించి ప్రశ్నించగా "నీ కోపం అంతా నామీద చూపించవొకు!" అన్నారు.

తన ప్రశ్నను విలేఖరి వివరించగా "మర్యాద తెలియని మనిషిలా వున్నావే!" అంటూ శ్రీ భుట్టో సమావేశంనుంచిలేచివెళ్ళిపోయారు.

జనసంఘంతో ప్రజాపరిషత్తు విలీనం

జమ్మూ, డిసెంబర్ 15:— ప్రజాపరిషత్తును జనసంఘంతో విలీనంచేయడానికి అధికారం ఇస్తున్న తీర్మానాన్ని పరిషత్తు సర్వసభ్య మండలి నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

తమపార్టీని జనసంఘంతో విలీనం చేసినప్పటికీ జనసంఘం హైకమాండ్‌నుంచి తగు ఉత్తర్వులు వచ్చేవరకు 'ప్రజాపరిషత్తు' పేరు మామూలుగానే కొనసాగించబడుతుందని పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా అన్నారు.

లాస్ ఏంజలిస్ వద్ద రిజర్వాయర్ ప్రమాదం

ఆరుగురిమృతి, అనేక వేలమందికి నిరాశ్రయం

లాస్‌ఏంజలిస్, డిసెంబర్ 15:— లాస్ ఏంజెలిస్‌వద్ద నిన్నటిదినం పట్టణానికి ఎగువ భాగంలో బాల్డ్‌విన్‌హిల్స్‌లోని జలాశయం బద్దలై 10 లక్షల టన్నులనీరు బ్రహ్మాండమైన వేగంతో జనసాంద్రత ఎక్కువగాకలిగిన పల్లపు ప్రాంతాలపై విరుచుకుపడింది.

ఈ ప్రమాదంలో బహుశా ఆరుగురు చనిపోయారని పోలీసు అధికారులు అన్నారు.

కొండచరియలపైనుంచి భయంకరమైన గర్జనలతో వరదజలాలు క్రిందికి విరుచుకుపడి దాదాపు ఒక చదరపుమైలుమేర జననివాసాలన్నిటినీ ముంచెత్తివేశాయి. జలప్రవాహం రానురాను ఒక మహానదిలా విస్తరించి పసిఫిక్ మహాసముద్రంలో కలిసిపోయింది.

వరదజలాల తాకిడికి దాదాపు 200 ఇళ్లు పూర్తిగా విధ్వంసమయాయి. 2 వేల ఇండ్లు వరదజలాలలో మునిగిఉన్నాయి. కొన్నిఇళ్లచుట్టూ రెండవ అంతస్తువరకు నీరు నిలిచింది. వందలాది కార్లు నాశనమైపోయాయి. అసంఖ్యాకమైన ప్రజలు నిరాశ్రయులైనారు.

లండన్‌లోని కంబోడియన్ దౌత్యకార్యాలయం

మూసివేతకు ప్రిన్స్ సిహనౌక్ నిర్ణయం

ప్నాంపెన్, కంబోడియా, డిసెంబర్ 15:— లండన్‌లోని కంబోడియా రాయబారి కార్యాలయాన్ని మూసివేసి అక్కడి కంబోడియన్ ఉద్యోగులందరినీ తిరిగి పిలిపించివేస్తున్నామని కంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ ప్రకటించారు. అయితే బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు తెంచివేసుకోలేదని ఆయనఅన్నారు.

తమదేశం తాటస్థ్యానికి పూచీపడడానికై అంతర్జాతీయ సమావేశాన్ని జరిపించాలన్న కంబోడియా సూచనకు బ్రిటన్ అనుకూలంగా జవాబివ్వకపోవడమే ఈ నిర్ణయానికి కారణమట.

ఏడెన్ విమానాశ్రయంపై బాంబు ప్రయోగం

యెమెన్‌కు సంబంధం వుందని మంత్రి హబిలీ ఆరోపణ

ఏడెన్, డిసెంబర్ 15:— గత మంగళవారం నాడు ఏడెన్ విమానాశ్రయంవద్ద బాంబు విసరడంలో యెమెన్‌కు సంబంధం కలదని దక్షిణ అరేబియన్ దేశీయ వ్యవహారాలమంత్రి షెరీఫ్ హుస్సేనబిన్ అహమ్మద్ హబిలీ నేడు నిందించారు.

ఈ బాంబు ప్రమాదంలో ఒకరు మృతి నొంది, 50 మంది గాయపడ్డారు.

కొండ అంచువిరిగి అయిదుగురు మృతి

కొట్టాయమ్ సమీపంలో దుర్ఘటన

కొట్టాయమ్, డిసెంబరు 15:— ఇక్కడికి 60 మైళ్ల దూరంలో శబరిగిరి జల విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన మూజియార్ పవర్‌హౌస్ వద్ద కొండ అంచు విరిగిపడి నిన్నటి దినం అయిదుగురు చనిపోయారు. అయిదుగురికి గాయాలు తగిలాయి.

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. పవర్‌హౌస్ వద్ద 150 మంది పనిచేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

యమునా నదిపై మరొక వంతెన

నెహ్రూచే శంకుస్థాపన

ఆగ్రా, డిసెంబరు 15:— యమునానదిపై రు. 36 లక్షల వ్యయంతో నిర్మింపనున్న కొత్త వంతెనకు ప్రధానమంత్రి నెహ్రూ నేడు శంకుస్థాపనచేశారు.

ఈ బ్రిడ్జి ఢిల్లీ—కలకత్తాల మధ్య రాకపోకలలో రెండవ జాతీయ రహదారిగా దేశ రవాణా అవసరాలలో విక్కిలి తోడ్పడుతుంది.

ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ, ఉత్తరప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుమంత్రి, రాష్ట్రంలో మొదటి రెండు ప్రణాళికల కాలంలోను 114, తృతీయ ప్రణాళికాకాలంలోని మొదటి రెండు సంవత్సరాలలో 38 వంతెనలు నిర్మింపబడినవని తెలియజేశారు. 53 పెద్ద వంతెనలపై పని జరుగుతున్నదనీ, ప్రస్తుత ప్రణాళికాకాలంలోని వచ్చే రెండు సంవత్సరాలలో మరొక 110 వంతెనలు నిర్మాణంలో వుంటాయనీ ఆయన అన్నారు.

మద్రాసు, డిసెంబరు 14:— మద్రాసు నగరంలో నిన్నటి వరకు వివిధ ప్రాంతాలలో 25 మంది ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులకు శిక్షలు విధించడం జరిగింది. వీరందరిని హింది వ్యతిరేకోద్యమం సందర్భంగా అరెస్టు చేశారు.

ప్రణాళికా వ్యతిరేకులు దూరదృష్టి విహీనులు

జయపూర్ సభలో ప్రధాని నెహ్రూ అభిభాషణ

జయపూర్, డిసెంబర్ 15:— ప్రణాళికలను రద్దుచేయాలనే సూచన ఏమాత్రం సరియైనదికాదని, ఇది నిరాశానిస్పృహలతో ఇచ్చే సలహావంటిదే కాగలదని ప్రధాని నెహ్రూ వక్కాణించారు.

నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగించారు.

ప్రణాళికలను వ్యతిరేకించేవారు ఏమాత్రం దూరదృష్టి, దీర్ఘాలోచన లేనివారని చెప్పవలసి ఉంటుందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

అయితే ప్రణాళికలను అమలుపరచడంలో కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమేనని శ్రీ నెహ్రూ అంగీకరించారు. అయినప్పటికీ కొన్ని రంగాలలో అభ్యున్నతి ప్రశంసనీయంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. కానీ అక్కడక్కడ ఏవో కొన్నిలోపాలు ఉన్నంత మాత్రాన ప్రణాళికలనే రద్దుచేయాలనడం సరియైన సూచన కాదని ఆయన స్పష్టంచేశారు.

అభివృద్ధిపథకాలను అమలుపరచడంలో జాగును గురించి ప్రస్తావిస్తూ ప్రధాని నెహ్రూ, పరిపాలనాయంత్రాంగంలో వేగంగా కార్యాలను నిర్వహించడమనేది కొంత లోపించిందని, ఏనాటివో పాతకాలపుపద్ధతులు అడ్డువస్తున్నవని, నూతన కార్యాలను సత్వరం నిర్వహించడానికి మనం నూతన పద్ధతులను అనుసరించవలసి ఉన్నదని శ్రీ నెహ్రూ వివరించారు.

కీలకమైన పరిశ్రమలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ, ప్రభుత్వరంగాన్ని ఒకప్పుడు వ్యతిరేకించినవారు ఇప్పుడు, ఇది అనివార్యమన్న అభిప్రాయానికి వచ్చారని, భారత ఆర్థిక స్వాతంత్ర్యం సత్వరం పెరగాలంటే ప్రభుత్వరంగం తప్పనిసరిగా అభివృద్ధికావాలని ఆయన తెలియజేశారు. దీంతోపాటు ప్రయివేటురంగంకూడా అభివృద్ధిగాంచవలసి ఉన్నదని అన్నారు. ప్రణాళికలతో కూడిన అభివృద్ధి ద్వారానే దారిద్ర్యాన్ని నిర్మూలించగలమని, దినదిన ప్రవర్ధమానమౌతున్న జనాభాదృష్ట్యా వ్యవసాయరంగంలో లోపాలను తొలగించుకుని, పురోభివృద్ధిని సాధించడం, అలాగే సమన్వయ దృష్టితో పరిశ్రమలను అభివృద్ధిపరచుకోడం చాలా అవసరమని ప్రధాని నొక్కివక్కాణించారు.

పంటలు పోయినకారణంగా గత కొలదిసంవత్సరాలలో వ్యవసాయపు దిగుబడి తగినంతగా పొందలేక పోయామని, ఆహారధాన్యాలను ఇప్పటికీ దిగుమతి చేసుకోవలసి రావడం దురదృష్టమని ఆయన అన్నారు.

దారిద్ర్యం, వెనుకబడినతనాలను నిర్మూలించడానికై చేసే ఒకానొకసమరం లాంటిది ప్లానింగ్ అని ప్రధాని అభివర్ణించారు.

ప్రజల బలంపైన, శక్తిపైననే వివిధ రంగాలలో ఉత్పత్తి అనేది ఆధారపడి ఉంటుందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

రాజస్థాన్‌లో నీటికొరతను గురించి కూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. కాలువలద్వారా, గొట్టపుబావులద్వారా తగినంత నీరులభించినట్లయితే కరువుప్రమాదాన్ని దాటవచ్చునని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లో యావన్మంది సభ్యులు ఒక నూతన దృక్పథాన్ని అలవరచుకోవలసి ఉన్నదని, ఈ దృక్పథాన్ని వారు ప్రజల మనస్సులలోకి చొప్పించవలసి ఉన్నదని ప్రధాని సూచించారు.

శాంతియుతమైన అభ్యున్నతిని సాధించడానికి, స్నేహపూర్వకమైన ప్రపంచాన్ని రూపొందించడానికి శాస్త్రజ్ఞులు కృషిచేయవలసి ఉన్నదని ప్రధాని నెహ్రూ వారికి విజ్ఞప్తిచేశారు.

కాస్మిక్ కిరణాలవిషయంలో 14 రోజులపాటు అంతర్జాతీయమహాసభ ముగిసిన సందర్భంగా ఒక వీడ్కోలువిందులో శ్రీ నెహ్రూ ప్రసంగించారు. ప్రపంచం నలుమూలలనుండి వచ్చిన నూరుమంది శాస్త్రజ్ఞులు ఇందులో పాల్గొన్నారు.

రాజకీయసమస్యలతో సంబంధం లేకుండా ఒక స్నేహపూర్వకమైన వాతావరణంలో శాస్త్రవేత్తలందరూ ఇలా సమావేశంకావడం చాలా గొప్పవిషయమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. రాజకీయరంగంలో స్నేహపూర్వకమైన వాతావరణం వ్యాప్తికావడానికి శాస్త్రజ్ఞులు ఎంతగానో తోడ్పడగలరని ఆయన తెలియజేశారు.

భారతదేశం శాంతిపథంలో పురోగమిస్తున్నదని, శాంతికోసమే నిరంతరం కృషిచేస్తున్నదని ఆయన స్పష్టంచేశారు. ప్రపంచ ప్రజలలో సుహృద్భావం పెంపొందడానికి మనమందరమూ కృషిచేయగలమని ఆయన వక్కాణించారు.

స్వాతంత్ర్యం పొందిన తదాదిమనం సాధించిన విజయాలనుగురించి శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రజల శ్రేయస్సుకోసం సాగిస్తున్న సత్యశోధనే శాస్త్రజ్ఞానం అని ప్రధాని పేర్కొన్నారు. విదేశాలకు చెందిన శాస్త్రజ్ఞుల శుభాకాంక్షలు ఇండియాకు ఎప్పుడూ లభిస్తూ ఉండగలవనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తపరిచారు.

ప్రసిద్ధఖగోళశాస్త్రజ్ఞుడైన మహారాజా జయసింగ్, నిర్మించిన జయపూర్ పట్టణంలో ఇట్టిశాస్త్రజ్ఞుల సమావేశం జరగడం తమకెంతో ఆనందం కలిగిస్తున్నదని ఆయనచెప్పారు.

అంతకుముందు అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ హెచ్. జె. భాభా ప్రధాని నెహ్రూకు స్వాగతం ఇచ్చారు.

కరాచీలో ఇద్దరు ప్రతిపక్ష నాయకుల నిర్బంధం

ప్రభుత్వ రహస్య చట్టాన్ని ఉల్లంఘించిన నేరంపై

కరాచీ, డిసెంబరు 14:— ప్రతిపక్షమైన జమ్మత్ ఇస్లామీ కరాచీశాఖ నాయకు లిరువురు ఒక ప్రభుత్వోద్యోగి ప్రభుత్వ రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి నిన్న అరస్టయ్యారు.

నిర్బంధించబడిన వారిలో ఒకరు జమ్మత్ ఇస్లామీపార్టీ కరాచీ శాఖాధికారి శ్రీ ఘులాం మహమ్మద్, ప్రచారకశాఖ కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇషాక్, ప్రెసిడెంట్ సెక్రటేరియట్‌లోని ఉద్యోగి శ్రీ మసూద్ ఉల్ — మస్కాటీ జమ్మత్ కార్యకర్తలకు కొంత రహస్య సమాచారాన్ని అందజేశారనే ఆరోపణపై నిర్బంధించబడ్డారు.

జమ్ము-కాశ్మీర్‌ల విలీనీకరణయత్నం

ఇండియాకు పాకిస్తాన్ ఆక్షేపణ

కరాచీ, డిసెంబర్ 14:— జమ్ము కాశ్మీర్‌లను తమదేశంలో కలుపుకొనడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపట్ల పాకిస్తాన్ నేడు ఆక్షేపణ తెలుపుతూ యిక్కడి ఇండియా హైకమిషన్ కార్యాలయానికి ఒక సందేశాన్ని అందజేసింది.

కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోకసభలో నవంబర్ 27 వ తేదీని జమ్ము కాశ్మీర్‌ల విలీనీకరణపై చేసిన ప్రకటన గురించి ఈ సందేశం పేర్కొన్నదని అధికార వర్గాలవారు అన్నారు.

హిందూమహాసముద్రంలో అమెరికన నౌకలు

పాకిస్తానుపట్ల అసంతృప్తిఫలితమేనని బాల్టిమోర్ సన్ సూచన

వాషింగ్టన్, డిసెంబరు 13:— హిందూ మహా సముద్రంలో కూడా తమ చర్యలను విస్తరించడానికి అమెరికన్ సప్తమ నౌకాదళం చేస్తున్న యోచన పై 'బాల్టిమోర్‌సన్' విలేఖరి వ్యాఖ్యానిస్తూ, చైనీస్ కమ్యూనిస్టు నాయకులను తమ దేశానికి పాకిస్తాన్ ఆహ్వానించడంపట్ల కలిగిన అసంతృప్తి ఫలితాన్నే యిది సూచిస్తున్నదన్నారు.

పశ్చిమ పసిఫిక్‌లో వుండే సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో కూడా కొన్ని నౌకలనుఉంచవచ్చునంటూన్యూఢిల్లీనుంచి వ్యాపించిన వార్తలపై వాషింగ్టన్‌లో వ్యాఖ్యానా లేవీ జరగలేదు. అయితే, కొంతకాలంగా అమెరికన్ ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నదట.

వైట్ హవుస్‌లోని బాల్టిమోర్‌సన్ విలేఖరి ఫిలిప్ పాటర్ హిందూమహా సముద్రంలో సప్తమ నౌకాదళం నౌకలఉనికి పాకిస్తాన్‌లో స్థావరం హక్కులను నిలుపుకొనడం అమెరికాకు అవసరం లేదనే సంగతిని నిరూపించగలదని వ్రాశాడు.

అమెరికా విదేశాంగశాఖ ఈ వారారంభంలో ఒక ప్రకటన చేస్తూ, చైనీస్ ప్రధాని చౌఎన్—లై విదేశాంగమంత్రిమార్షల్ చెన్‌యీలను పాకిస్తాన్ ఆహ్వానించడం 'దురదృష్టం' అన్నది.

సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రానికి ఎప్పుడైనా తన నౌకలను పంపాలనుకొంటే ఒకవిమానవాహకనౌకను, నాలుగుడిస్ట్రాయర్‌లను, వీటికి పెట్రోలు అందజేస్తూ ఉండడానికి ఒక పెట్రోల్ రవాణానౌకను పంపగలదని యిక్కడి ఉద్యోగులు అన్నారు.

రాజమండ్రిలో చౌకడిపోల సదుపాయం

రాజమండ్రి, డిసెంబరు 14:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఆదేశానుసారం రాజమండ్రి పట్టణంలో చౌక బియ్యండిపోలను ఏర్పాటు చెయ్యడానికి రాజమండ్రి సబ్ కలెక్టరు శ్రీ వై. నారాయణమూర్తి నిన్న మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్లతోను, ఆర్యాపురం కో ఆపరేటివ్‌స్టోర్స్ డైరెక్టర్లతోను, చౌక బియ్యం డిపోలు పట్టణంలో తెరవటం విషయమై చర్చించారు.

మార్కెటింగు సొసైటీ రాజమండ్రికిహోల్‌సేలు డీలర్‌గాఉండడానికి ఆర్యాపురం కోఆపరేటివ్ స్టోర్స్ పట్టణంలో 15 చౌకబియ్యం డిపోలను తెరిచి నడపడానికి అంగీకరించాయి. 64 జనవరి 1 వ తేదీనుండి డిపోలు పనిచేస్తాయట.

గుంతకల్ గిడ్డంగిలోని (మధ్యప్రదేశ్‌లో పండిన) బియ్యం ఈ పట్టణానికి సరఫరా చేస్తారనీ ఆ బియ్యం కేంద్రప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయనీ తెలుస్తున్నది.

అయితే, లక్షా 35 వేలజనాభా కలిగి, నిత్యమూ 20 వేలమంది వచ్చేపోయే పొరుగూరిజనం కలిగి 27 పెద్ద వార్డులుకల రాజమండ్రి పట్టణానికి 15 చౌకబియ్యం డిపోలు చాలవనీ, కనీసం వార్డుకి రెండైనా డిపోలు తెరవడం అవసరమనీ ఇక్కడ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. (మ. వి.)

బొంబాయిలో ముప్పది వేల కార్మికుల సమ్మె

బొంబాయి, డిసెంబర్ 14:— నేడు నగరంలో 16 జవుళి మిల్లులకు చెందిన 30 వేల మంది కార్మికులు అనుకోకుండా పెద్దపెట్టున సమ్మె ప్రారంభించారు. 1962 వ సంవత్సరానికి 'బోనస్' ను సరిసమానంగా అందరికీ యివ్వనందుకు నిరసనగా సమ్మెచేసే బైఠాయించిన వారిపై గతరాత్రి పోలీసులుకాల్పులుజరిపినందుకు నిరసనగా వీరు సమ్మె మొదలుపెట్టారు.

గాయపడగా ఆస్పత్రిలో చేర్చిన ఒక కార్మికుని పరిస్థితి మెరుగని కూడా తెలుస్తున్నది.

చైనీస్ సహకారంతో నిర్మిస్తున్న నేపాలీ కర్మాగారాలు

విరమింపబడినటు వార్త

ఖాట్మండూ, డిసెంబరు 14:— నేపాల్‌లో చైనీస్ సహకారంతో నిర్మితం కావలసివున్న పేపర్ సిమెంటు కర్మాగారాలను 'సాంకేతికమైన ఇబ్బందులవల్ల ఇతర కారణాలవల్ల' విరమించినట్లు నేపాల్ వార్తాసంస్థ అధికారికంగా ప్రకటించింది.

ఖాట్మండూ నుంచి కొడారీ వరకు ఎనిమిది మైళ్ళ రోడ్డును చైనా నిర్మిస్తున్నది. దీని నిర్మాణంవల్ల ఖాట్మండు నుంచి లాసా వరకు సరాసరి రోడ్డు ఏర్పడుతుంది.

తటస్థ రాజ్యాల సభలో చైనా ప్రాతినిధ్యం

యుగోస్లావియా ప్రాతికూల్యం

బెల్‌గ్రేడ్, డిసెంబరు 14:— తటస్థ రాజ్యాల మహాసభలో చైనా పాల్గొనడానికి వ్యతిరేకతను వెలిబుచ్చుతూ యుగోస్లావియా అనేక దేశాలకు తెలియజేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. చైనా ప్రధాని చౌ ఎన్—లై, విదేశాంగమంత్రి మార్షల్ చెన్—యీ ఆఫ్రికాదేశాల పర్యటన సందర్భంగా, తటస్థ రాజ్యాల సమావేశంలో తమ దేశానికి ప్రాతినిధ్యం కావాలని కోరే అవకాశం వుంది.

ఢిల్లీలో 10 వ తేదీన విదేశాంగశాఖ పార్లమెంటు ప్రతినిధుల సలహా సంఘం సమావేశంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగానికి యుగోస్లావియా అధికార వర్గాలు ప్రాధాన్యం యిచ్చారు. తటస్థ విధానానికి చైనా మొదటినుండి వ్యతిరేకమేనని యుగోస్లావియా వర్గాలు స్పష్టంచేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సంస్కరణావశ్యకత

ప్రముఖుల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 14:— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విస్మరించిన కర్తవ్యాలను పాటించి, గతంలో జరిగిన పొరబాటుల వలని ఫలితాలను కార్యనిర్వాహకవర్గ పునర్వ్యవస్థీకరణ ద్వారా తగ్గించ వలసిందిగా ప్రభుత్వానికి శ్రీ ఎ. సర్వేశ్వరరావు ఎం. ఎల్. ఎ., శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, (మాజీ శాసనసభ్యులు) శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, మరిముగ్గురు నేడు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

తమ సంయుక్త ప్రకటనలో వీరు సాహిత్య అకాడమీ పనిపట్ల పత్రికలలో తీవ్రంగా జరుగుతున్న విమర్శను గుర్తుచేస్తూ, అకాడమీగౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప జేయవలసిన బాధ్యత కార్యనిర్వాహకులకు ముఖ్యంగా కలదన్నారు. అకాడమీ సభ్యుల పేర్లు ప్రకటించే సందర్భంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని మన్నించకపోవడం దురదృష్టకరమని వీరు పేర్కొన్నారు. గౌరవం పెరగడానికిగాని తరగడానికిగాని అకాడమీ కార్యనిర్వాహకులు, ఉద్యోగులు ప్రత్యక్ష బాధ్యులని ఆ ప్రకటనలో వారు తెలియజేశారు.

హైదరాబాదు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

త్వరలోనే చర్చలకై చెకోస్లోవేకియాకు ప్రతినిధులపయనం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 14:— హైదరాబాదువద్ద స్థాపించనున్న భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో తయారు చేయదలచిన థర్మల్ యంత్రాలు గురించి, ఫ్యాక్టరీకి సంబంధించిన ఇతర అంశాలు గురించి చర్చించే నిమిత్తం ఇద్దరు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం జనవరి నెలలో చెకోస్లోవేకియాకు బయలుదేరి వెళ్ళగలదని ఢిల్లీలోని చెక్ రాయబారి కార్యాలయంలోని అధికార వ్యవహారాల ఉద్యోగి శ్రీ జుకుల్ ప్రకటించారు. ఈ ప్రతినిధి వర్గానికి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ అధికారి శ్రీ అప్పా నాయకత్వం వహిస్తారు.

జనవరి ఆఖరు నాటికి ఈ ప్రతినిధులు తిరిగి ఇండియాకు రాగలరని అప్పుడు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఆనుకొని అనుబంధ పరిశ్రమలను నెలకొల్పే విషయమై స్థానిక పారిశ్రామిక వేత్తలతో సంప్రతిస్తారు.

శ్రీ జుకుల్ మరొక చెక్ ఉద్యోగి కిర్బాం రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ప్రాంతాన్ని దర్శించారు. తరువాత విలేఖరులతో మాట్లాడుతూ, ఫ్యాక్టరీ స్థాపన కార్యక్రమం సంతృప్తికరంగా కొనసాగుతున్నదని శ్రీ జుకుల్ అన్నారు.

నెహ్రూతో సోమవారం బందోద్కర్ సమావేశం

గోవాలో ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించే సూచన

(మన విలేఖరి)

పాంజిం, డిసెంబర్ 14:— మహారాష్ట్రవాది గోమంతక్ ప్రెసిడెంట్ శ్రీ దయానంద్ బందోద్కర్ గోవాలో ప్రభుత్వం ఏర్పాటుపై ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూతో సోమవారం సంప్రదింపులు జరుపుతారు.

గోమంతక్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ బందోద్కర్ ఎన్నికలలో పోటీ చెయ్యలేదు. అసెంబ్లీకి నామినేట్ చెయ్యబడ్డారు. ఆయన ఏదో ఒక ఉపఎన్నికలో ఎన్నిక కావలసి వుంటారు.

మొదటి ప్రభుత్వంలో ముగ్గురు సభ్యులను మాత్రమే వుంటారు. ముఖ్యమంత్రి, ఇద్దరు సహచరులూను. వీరు గోవాలోని రెండు ప్రధాన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

ఆగ్రా వద్ద కుష్టు చికిత్సా కేంద్రం

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

ఆగ్రా, డిసెంబరు 15:— ఆగ్రావద్ద నెలకొల్పబడుతున్న కుష్టువ్యాధి చికిత్సాకేంద్రం భారత—జపాన్ సహకారానికి చిహ్నమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

తాజమహల్ సమీపంలో రు. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ కేంద్రానికి ప్రధాని నెహ్రూ నేడు శంకుస్థాపన కావించారు. భారత ప్రభుత్వం, జపాన్ సంస్థలమధ్య జరిగిన ఒక ఒప్పందం ప్రకారం ఈ కేంద్రం నిర్మించడం జరుగుతున్నది.

భారత—జపాన్‌లమధ్యసహకారం దిన దినాభివృద్ధి గాంచుతున్నదని ఈ రెండుదేశాలమధ్య మైత్రిసంబంధాలు మరింత సన్నిహితంగా బలపడుతున్నవని ప్రధాని నెహ్రూ తమప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ దేశంలో కుష్టువ్యాధి చికిత్సాకేంద్రాన్ని నెలకొల్పుతున్నందుకు ప్రధాని, జపాన్ ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుష్టువ్యాధిని నిర్మూలించడానికి, వ్యాధిపీడితులు కోలుకుని తిరిగి వారుసమాజంలో మనుష్యులుగా మనగలగడానికి ఈ కేంద్రం తోడ్పడగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దు చేయకపోతే...

కమ్యూనిస్టుపార్టీ సత్యాగ్రహం ప్రారంభిస్తుందట

హైదరాబాద్, డిసెంబర్ 15:— అదనపు భూమిశిస్తుచట్టాన్నిరద్దు చేయించడంభూములు లేని వ్యవసాయ కూలీలకు బంజరుభూములను పంచిపెట్టించడం—ఈ రెండు కోర్కెలను,, సాధించడానికిగాను కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలోని ఇతర రాజకీయపక్షాల, కార్మికసంస్థల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే సత్యాగ్రహం ప్రారంభించగలదని అసెంబ్లీలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అభివృద్ధికి సమావకాశాలు సృష్టించగలమని ఆశిస్తున్నాను.

"జాతీయ ఆర్థికవ్యవస్థ నిర్మాణంలో రైతులు మరింత హెచ్చుబాధ్యత నిర్వహించాలి. ఫ్యాక్టరీలలోని కార్మికులతోపాటు జాతీయ సంపత్తిని ఉత్పత్తి చేస్తున్నవారిలో రైతులు కూడా ఒకరు. ఎకరాపంట ఉత్పత్తిని పెంచడానికి రైతులు కొత్తకొత్త పద్ధతులను నేర్చుకోవాలి.

"కాలం శరవేగంతో కదిలిపోతున్నది. క్షణక్షణానికి అనేక కొత్తకొత్త మార్పులు సంభవిస్తున్నాయి. ఈ మార్పులను గుర్తించి వాటికి అనుగుణంగా ముందడుగు వేస్తేనేతప్ప యే దేశం కూడా మనజాలదు. గతంలోని మంచినంతటిని భద్రపర్చుకుంటూ నవీనయుగంలోని మంచిని కూడా మనం స్వీకరించాలి.

"వ్యవసాయ ప్రధానమైన భారతదేశం ఇంకా ఇప్పటికీ విదేశాలనుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవడం అత్యంత విచారకరమైన విషయం. జపాన్, అరబ్ రిపబ్లిక్‌లతో పోల్చి చూసినా మన దేశంలో ఎకరా పంటఉత్పత్తి చాలాతక్కువ.

"మన రైతులు, ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్‌లోని రైతులు మరీ ఇంత వెనుకబడిఉండడానికి కారణం ఏమిటి ? ఆధునిక వ్యవసాయ పద్ధతులను వారు అనుసరించడంలేదా ?

"పరిశ్రమల విషయంలో కూడా పరిస్థితి ఇదేవిధంగా ఉన్నది. మద్రాస్, పంజాబ్‌రాష్ట్రాలు ఎంతో ముందడుగు వేస్తుంటే ఉత్తరప్రదేశ్ బాగా వెనుకబడిఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి తప్పనిసరిగా మనం గట్టిచర్యలు గైకొనాలి. రైతులుకూడా మరింత కష్టించి పనిచేయవలసి ఉంటుంది."

ప్రజలు కుటుంబనియంత్రణ సూత్రాలను కూడా పాటించాలని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తిచేశారు. లేకపోతే ప్రజలందరికీ సాంఘికభద్రత సమకూర్చడం దుస్తరమవుతుందని ఆయన, అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దారి చూపగలిగినసంస్థ కాంగ్రెస్ ఒక్కటేనని చెపుతూ కొద్దిరోజుల క్రిందటనే జయపూర్‌లో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ తన లక్ష్యాలను నిర్ణయించుకొనడానికిగాను 'ప్రజాస్వామ్యం—సోషలిజం' అన్న తీర్మానాన్నిగురించి చర్చలు జరిపిందని, వచ్చే నెలలో భువనేశ్వర్‌లో తిరిగి ఈ విషయంపై చర్చలు జరుపనున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

"కాంగ్రెస్‌వాదులలో ఈ విషయంపై కొంత గందరగోళం బైల్దేరింది కాబట్టి ముందు ఈ విషయాన్ని స్పష్టీకరించుకోవడం అవసరం. పార్టీని ముందు ప్రక్షాళితం చేసుకోవాలి. పార్టీ తరఫున ఎన్నికైనవారు కూడా దేశంయెడల తమకుగల బాధ్యతలను గుర్తించాలి. గ్రూపులు, విభేదాలు పనికిరావు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

దేశంలో అవినీతిని గురించి జరుగుతున్న ఆందోళనను ప్రస్తావించి, ఎక్కువభాగం ఇది అతిశయోక్తులతో నిండిఉన్నదని, క్రిందివర్గాల వారిలో అవినీతి కానవస్తున్నమాట వాస్తవమేనని, దీనిని నిర్మూలించడానికి చర్యలు గైకొనబడుతున్నవని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వానికి సలహాలివ్వడానికి రష్యన్ విద్యావేత్తలరాక

మాస్కో, డిసెంబరు 15:— ప్రకృతి విజ్ఞానశాస్త్రం, గణితం బోధించడంలో భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖకు మూడుమాసాలపాటు సలహాలివ్వడం నిమిత్తం ఏడుగురు సోవియెట్ విద్యావేత్తలు నేడు మాస్కోనుంచి ఢిల్లీకి విమానంలో బయలుదేరారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' పేర్కొన్నది.

క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటర్

మీయింట్లో ఎల్లప్పుడూ వేడి నీళ్ల సదుపాయమునకు దివ్యమైనది!



మీ యింట్లో ఒక క్లియర్ టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటరు ఉంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ వేడి నీళ్లు లభిస్తాయి.

- అమర్చుకొనుట తేలిక
- కరెంటు ఖర్చు తక్కువ
- దానంతట అదే పనిచేస్తుంది
- థెర్మోస్టాట్ కంట్రోలు ఉండుట వలన కరెంటు ఖర్చు పొదుపు అగును
- పైలెట్ ల్యాంప్ ఇండికేటరు కలదు
- ప్రెషర్ టైప్ మరియు నాన్-ప్రెషర్ టైప్ రకములవి కలవు

క్లియర్ టోన్ మరియు నేషనల్-ఎక్కో రేడియో డీలర్లవద్ద లభిస్తోంది. ఇంకా క్రింది వారివద్ద కూడా లభిస్తోంది:

5 గాలనుల నుండి 20 గాలనుల వరకు 7 మోడలులు కలవు. అందమైన, తెల్లని ఒవెన్-బేక్డ్ ఎనామిల్ మెరుగుకలదు.
రు. 365/- నుండి
రు. 710/- వరకు
(స్థానిక పన్నులు అదనము)

GRA
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
8092/1-2, రాష్ట్రపతి రోడ్డు,
సికింద్రాబాదు.
టెలిఫోన్ నెం. 74443.

క్యాడ్ బరీస్ మిల్క్ చాక్‌లెట్

మిఠాయిని మించినది... ఆహారము!

మద్య నిషేధం ఉల్లంఘన

శిక్షలు, జరిమానాలు

నిడుబ్రోలు, డిసెంబరు15:—మద్యనిషేధ చట్టంలోని వివిధ సెక్షన్లక్రింద పొన్నూరు ప్రొహిబిషన్ సిబ్బంది 88మందిపై నేరాలు మోపగా,81మందినుంచి రు 1675లుజరిమానాలు చేయబడినవి. ముగ్గురికి జైలు శిక్షలువిధింపబడినవి.

ఈ సంవత్సరం ఇంతవరకు జరిమానాల రూపంలో మొత్తం రు 21,730లు వసూలు చేయబడినవి.

ప్రొహిబిషన్ ఇన్స్పెక్టరు శ్రీ బి. రామమోహనరావు,సిబ్బందిసహాయంతో నిడుబ్రోలు—పొన్నూరు మొదలగు 16 గ్రామాలపై దాడి జరిపి, కొంత కాపు సారాయము ఊట, గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. (మ.వి.)

సంగ్రహ ప్రకటనలు

కంట్రాక్టు

నిడుబ్రోలు—పొన్నూరులో ఒక మంచి రైస్ మిల్లు—సక్రమ స్థితిలో నున్నది, లంకాషైర్ బాయిలర్, మార్షల్ యింజనులో కంట్రాక్టు యివ్వబడును. వివరములకు బాక్సు నెం. 1959. కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

పుస్తకములు

రు. 50/-కు ట్రాన్సిస్టర్

ట్రాన్సిస్టరు తయారుచేయుపద్ధతిని, రేడియో ఇంజనీరింగ్ పూర్తికోర్సును నేర్చుకొనండి. 600 పటములు వెల రు. 10— పి.పి. పోస్టేజి రు. 2—
Rajco (AP) Box 1494, Delhi.

కావలెను

ఇనుప ట్రంకు పెట్టెలు తయారు చేయుటకు మంచి అనుభవముగల పనివారు కావలెయును. ఎక్కువ జీతము ఇవ్వబడును. వెంటనే ఈ క్రిందీ అడ్రసుకు వ్రాయండి.
బాక్సు నెంబరు 1957, ఆంధ్రప్రభ, విజయవాడ—3.

కావలెను

విజయవాడ పబ్లిక్ ఇంగ్లీషు స్కూలు, గుణదల, విజయవాడ—5

టీ ధనాభాషా ఇంగ్లీషు—నివాస పాఠశాల. ప్రవేశమునకు పది మంది బాలురు. ఇద్దరు టీచర్లు. ప్రవేశములో బాగా వెనుకబడినవారికి ప్రత్యేక నిపుణత శిక్షణ. ఒక సంవత్సరం ఆయుర్వదంగా 7—00 ... 64 వ సంవత్సరానికి 10 సీట్లు క్రమము, 7—30 ... సా. 5—12 కార్యక్రమము ... ప్రాస్పెక్టసు 2—00. రాపు, స్వీకరించెను.

కోడాలి దామోదరయ్య, ప్రిన్సిపాల్.

వేలం ప్రకటన

శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం

ఏలూరురోడ్డు,గాంధీనగరం బస్ స్టాండుకు యెదుట పిన్నమరాజుగారి సందులో ఉన్నటువంటి మునిసిపల్ డోరు నెం. 27—48—3 1,2,3 లో యున్న 540 చ. గ. లో యున్న మేడ, పెంకుటిళ్లు, ది. 30—12—63 న సాయంత్రం 3 గంటల నుండి బహిరంగముగా అద్దెకు వేలం వేయబడును. షరతులు పాటకాలమందు తెలియపరచబడును.

కె. రాజగోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు., శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం,విజయవాడ 14—12—63

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.
No. AA 1-4962/63 dated 11-12-63

శ్రీ వెంకటేశ్వర ప్రార్థనపు హాలుకు సీటి వర్కులు, శానిటరీ, డ్రయినేజి ఏర్పాట్లు చేయుటకు (2) వెంకటేశ్వర ప్రార్థనపుహాలుకు స్థలం చదునుచేసి, రివెట్మెంటు, మెట్లు కట్టుటకు సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే 3—1—64 సా. 4 గం. వరకు తీసుకొనబడును.

షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద ఒక్కొక్క పనికి రు 4—లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుంచి పొందవచ్చును.

ఏ. ఎస్. సీతారామయ్య, అసిస్టెంటురిజిస్ట్రారు (అకౌంట్సు) యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అనకాపల్లి మునిసిపాలిటి

దిగువ తెలిపిన ప్రకారం సిమెంటుకాంక్రీటు తారు రోడ్లు, డ్రయిన్ పనులుచేయుటకుసీల్డు టెండర్లు కమీషనర్చేగాని ఆయన ప్రతినిధిచేగాని 30—12—63సా. 4—45గం. వరకు తీసుకొనబడి అదే రోజు సా. 5 గం. హాజరైన టెండరుదారుల సమక్షమునతెరవబడును. టెండరు ఫారములు పనుల వివరములు 26-12-63 సా. 4గం. వరకు ఆఫీసు వేళలలో మునిసిపల్ యింజనీరునుంచి పొందవచ్చును. గడువు దాటిన తరువాత టెండరు ఫారములు అమ్మబడవు. డిపాజిట్మొత్తం 28—12—63న.3—30 గం. వరకు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానులు టెండర్లతో జతపరచి పంపవలయును.

సిమెంటు రోడ్లు వేయుటకు	రు	34,600
తారురోడ్లు		21,100
డ్రయినుల నిర్మాణం		17,725

కె. రామనాథం, కమీషనరు.

వ్యవసాయోత్పత్తుల సాధనకు ఉన్నత సంఘం ఏర్పాటు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:—దేశంలోగరిష్ట వ్యవసాయోత్పత్తులను సాధించడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శక్తికొలదీ కృషి చేస్తున్నాయని లోక్సభలో వ్యవసాయ మంత్రి శ్రీ రామ్ సుభాగ్సింగ్ తెలియచేశారు. వ్యవసాయ రంగంలో తక్కువ ఉత్పత్తి ఎందుకుజరిగిందీ పరిశీలించడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని అనధికారసభ్యులు ప్రతిపాదించిన తీర్మానంపై కొంతసేపు చర్చజరిగింది.

చర్చకు సమాధానమిస్తూ రాష్ట్రంలో అన్ని స్థాయిల వ్యవసాయోత్పత్తులలోను, వ్యవసాయ ఉత్పత్తి పథకాలలో రైతులకు సంబంధాలుఏర్పడేటట్లు చూడవలసినదిగా కేంద్రం, రాష్ట్రాలకు సలహాఇచ్చిందనీ, లక్ష్యంచిన ఉత్పత్తి సాధించడానికి జాతీయ అభివృద్ధి మండలి ఒక ఉన్నతాధికార వ్యవసాయోత్పత్తులబోర్డును ఏర్పాటు చేయనున్నదని మంత్రి సమాధానమిచ్చారు.

శారదమాత లో వెలుగే పరమహంస సుబోధ

జన్మదినోత్సవ సభలో ప్రసంగాలు

రాజమండ్రి, డిసెంబరు 13 :— శ్రీ రామకృష్ణ పరమహంస సతీమణి శ్రీ శారదాదేవి 111 వ జన్మదినోత్సవ సందర్భంగా నిన్న సాయంకాలం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో శ్రీమతి సక్కుబాయి రామమోహనరావు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఈ సభను శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి , శ్రీమతి హోతా కామేశ్వరమ్మ ఏర్పాటుచేశారు.

స్వామి వివేకానంద, స్వామి యోగానందులు జగన్మాతగా శ్రీ శారదాదేవిని చిత్రించడం అంటే ఆమె అధివసించిన దివ్య ఆధ్యాత్మికపీఠం మహోన్నతమైనదనే మాటకు నిదర్శనమని సభాధ్యక్షురాలన్నారు.

శ్రీమతి దాట్ల సత్యవతీరాజు ప్రసంగిస్తూ, శ్రీ శారదాదేవి నిర్మల భక్తిపూరిత మహాత్మ్యమే శ్రీ రామకృష్ణ పరమహంస స్వరూపం. ఆమె తన ఆధ్యాత్మిక వెలుగును చూసి, తనియక, శ్రీ రామకృష్ణుని బోధామృతాన్ని తనలో వెలుగుల జిలుగుతో నింపి, జిజ్ఞాసువులకు భాండాలలో అందించిన్నారు.

కేవలం కారణజన్మురాలు శారదామాత. సముద్రానికైనా ఇంత అవధి అని పరిమితి కట్టవచ్చును. గాని, శ్రీ శారదాదేవి ఆధ్యాత్మికజ్ఞానమెంతటిది అని చెప్పలేము అని శ్రీమతి సాధు జనాబాయి వచించారు. శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి శ్రీ శారదాదేవి జీవితవిశేషములను గురించి చెప్పారు.

వ్యాసరచన పోటీ

వివేక ప్రచార పరిషత్ కార్యవర్గం, దాని అధ్యక్షుడు శ్రీ వై. వెంకన్నదొర (అడ్వకేటు) అధ్యక్షతను సమావేశమై, వివేకానందశతజయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్లోని అన్ని కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు "వివేకానందుని ఉపన్యాసములు — ఉద్దేశ్యములు" అను విషయముపై తెలుగులో వ్యాసరచనపోటీ జరుపుటకు తీర్మానించారు.

వ్యాసము 10 పేజీలకు ఒక్కమైనను వ్రాసి 1964 జనవరి 10 వ తేదీ లోగా కార్యదర్శి వివేక ప్రచార పరిషత్, ఆంధ్రా పేపరుఆఫీసు, రాజమండ్రి —2 చిరునామాకు పంపాలి. వ్యాసమునకు 50 నయాపైసల లపాలబిళ్ళజతపరచాలి. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయులుగా వచ్చిన వారికి రజితపాత్రల బహూకరింపబడును.

లాండ్ రెవిన్యూ దావా

భూములకు ఈనాం అసెస్మెంటు చట్టం వర్తింపకలదని తీర్పు

శ్రీకాకుళం, డిసెంబరు 13:— స్థానిక ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ శ్రీ డి. వీరభద్రరావు పోతయ్య వలన గ్రామస్థులు ప్రభుత్వం పైన వేసిన దావాలు కొట్టివేస్తూ 10 వ తేదిని తీర్పు చెప్పారు.

ఆంధ్రా ఇనాముల ఎసెస్మెంటు చట్టంతమ భూములకు వర్తించదనీ,తమవద్ద నుండి వసూలు చేసిన లాండురివిన్యూను ప్రభుత్వం వెంటనే తమకు వాపసు చెయ్యాలనీ, ప్రభుత్వంపై పోతయ్య వలస గ్రామవస్థులు దావా చేశారు.

దావా భూములు ఇనాం ఎసెస్మెంటు అక్టు పరిమితిలో ఉన్నవనిన్ని, కాబట్టి ప్రభుత్వం వసూలుచేసిన ల్యాండురివిన్యూ సక్రమమైనదనిన్నీ, దావా క్లయిములు కాలదోషములు పట్టినవనిన్నీ ప్రభుత్వం వాదన.

ప్రభుత్వం తరపున గవర్నమెంటు ప్లీడరు శ్రీ గుడివాడ వెంకట లక్ష్మణరావు గ్రామస్థుల తరపున శ్రీ రంగరాజు వెంకట చలపతిరావు వాదించారు.

లఘుపరిశ్రమలకు ఇతోధిక ప్రోత్సాహం

గుడివాడ, డిసెంబరు 11 :— గుడివాడ రోటరీ క్లబ్బు సమావేశం "రైట్సెట్ ఇండస్ట్రీస్"ఆవరణలోజరిగింది.స్థానికస్టేటుబ్యాంకు ఏజంటు శ్రీవి.సత్యనారాయణలఘుపరిశ్రమలకు స్టేటు బ్యాంకు చేస్తున్న ఆర్థిక సహాయం గురించి చెప్పారు. రైట్సెట్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటరు, రోటేరియన్ శ్రీ పి.వి. కుటుంబరావు వ్యవసాయానికి పనికివచ్చే ట్రాక్టర్లు, పరికరాలను ఉత్పత్తిచేయుటలో తమ అనుభవాలను తెలియజేశారు. ఈ పరిశ్రమాభివృద్ధిలో గల సాధక బాధకాలను పేర్కొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. వి. పురుషోత్తమరావు చిన్నతరహా పరిశ్రమలను ప్రజలు, ప్రభుత్వం ప్రోత్సహించడం అవసర మన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. స్టేట్బ్యాంకుకూడ ఆర్థిక సహాయం చేస్తున్న దన్నారు.

కార్యదర్శి శ్రీ అన్నె రామమోహనరావు అభివందనములతో కార్యక్రమం ముగిసింది. ప్రారంభంలో శ్రీ కుటుంబరావు తేనీటివిందు చేశారు.

కీన్యాలో నివసిస్తున్న భారతీయులు

కీన్యా అభివృద్ధికి తోడ్పడాలని శ్రీమతి ఇందిరాగాంధి హితవు

నైరోబీ, డిసెంబరు 15 :— కీన్యా పౌరసత్వం స్వీకరించి,కీన్యా అభివృద్ధి కార్యక్రమాలతో కీన్యాలో నివసిస్తున్న భారతీయులు సహకరించాలని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ ప్రబోధించారు.

నైరోబీలో భారతీయుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఆఫ్రికన్లు మహా చైతన్యవంతంగాను, శక్తివంతంగాను, ఉన్నారనీ, వారలతో అక్కడి భారతీయులు సహకరించి భవిష్యత్తు మరింత ఆనందదాయకంగా ఉండేటందుకు తోడ్పడాలని ఆమె వివరించారు.

రంగు, జాతివిచక్షణ లేకుండా కీన్యాలో నివసిస్తున్న వివిధ జాతులవారు యథేచ్ఛగా ఆఫ్రికన్లతో కలిసిమెలిసి ఉంటున్నారని కీన్యా ఆర్థిక మంత్రి శ్రీ జేమ్సు గిచురూ సమావేశంలో మాట్లాడుతూ, పేర్కొన్నారు.

భారత - కీన్యా దౌత్య సంబంధాలు

సంయుక్త ప్రకటన

నైరోబీ, డిసెంబరు 15 :— హైకమీషన్ స్థాయిలో ఇండియా రిపబ్లిక్ కీన్యా ప్రభుత్వాలు దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటాయని ఇండియా కీన్యా ప్రభుత్వాలు రెండూ నిన్న యిక్కడ సంయుక్త ప్రకటన చేశాయి.

హైకమీషనర్ల పద్ధతిలో రెండు దేశాలు దౌత్య ప్రతినిధులను పరస్పరం నియమిస్తాయి.

రాయబారుల స్థాయిలో సోవియట్ రష్యాతోను, కమ్యూనిస్టు చైనాతోను దౌత్య సంబంధాలు నెలకొల్పబడతాయని కూడా కీన్యా ప్రభుత్వం ప్రకటించింది.

తూర్పు జర్మనీని గుర్తించడానికి పాశ్చాత్య అగ్రరాజ్యాల నిరాకరణ

సమితి కార్యదర్శికి లేఖ

మిత్రరాజ్యసమితి న్యూయార్క్,డిసెంబరు 15: "అంతర్జాతీయ వ్యవహారాలలో జర్మన్ ప్రజల తరఫున వ్యవహరించేహక్కు ఒక్క బాన్ ప్రభుత్వానికి (పశ్చిమ జర్మనీ) మాత్రమే గలదని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్కు తెలియజేశారు.

తూర్పు జర్మనీలోని జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ప్రజలచే ఎన్నుకొనబడినది కాదనీ, అది నిర్బంధంగా ప్రతిష్ఠించబడిందనీ, మిత్రరాజ్యసమితిలోని ఆ మూడు రాజ్యాల ప్రతినిధివర్గాల నాయకులు సమితి కార్యదర్శికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖ పూర్తిపాఠం యిక్కడ విడుదల చేయబడింది.

తూర్పు జర్మనీ నిరసన

న్యూయార్క్, డిసెంబరు 15 :— తూర్పు జర్మనీని గుర్తించడానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు నిరాకరించడంపట్ల తూర్పు జర్మనీ తన నిరసనను తెలియజేస్తూ, మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్కు అంతిబ్బారా ఒక సందేశాన్ని అందజేసింది.

శ్రీమతి మేరీ మార్వింగ్స్ మృతి

పైలట్ లైసెన్సుపొందిన తొలి మహిళ

నాన్సి, డిసెంబరు 15 :— ప్రపంచంలో కల్లా పైలట్ లైసెన్సు పొందిన తొలి మహిళ శ్రీమతి మేరీ మార్విగ్స్ తన 88 వ ఏట నిన్న మరణించారు.

తన తరంలో ఆమె స్త్రీలలో అత్యుత్తమ వ్యక్తిత్వం సంతరించుకున్నదన్న కీర్తి పొందింది.

ఉత్తరసముద్రాన్ని మేజర్ కారి యర్తో కలిసి ఆమె బెలూన్లో దాటి 1909లో బ్రహ్మాండమైన పేరు తెచ్చుకుంది. రక్తంలోనే విహాయస విహారయోగం ఆమెకు కలదని పేరు పొందింది. 'ప్రమాదాన్ని వలచిన ప్రమద'గా లబ్ధి ప్రతిష్ఠ అయినది.

జీవితంలో ఆమె వినువీధిలో సాధించిన విజయాలుఅపూర్వమైన రికార్డులుసృష్టించాయి.

ఖర్గపూర్లో ప్రవాసాంధ్ర నాటక కళాపరిషత్ పోటీ ప్రదర్శనలు

ఖర్గపూర్, డిసెంబరు 13 :— గత అయిదు సంవత్సరాలుగా కృషిచేస్తున్న ప్రవాసాంధ్ర నాటక కళాపరిషత్తు ఆరవ నాటకోత్సవాలు మార్చి 3వ వారంలో జరుగనున్నవి. సాంఘిక, నాటక, నాటికల పోటీలతోపాటు, పౌరాణిక నటులనుసైతం ప్రోత్సహించేందుకు శ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం గయోపాఖ్యానం నాటకంలోని పంచమాంకం కృష్ణార్జున సంవాదం ప్రత్యేకపోటీగా నిర్ణయింపబడినది. ప్రవేశపత్రములుచేరవలసిన తేదీజనవరి 15వ తేదీ.

వివరములకు దిగువ చిరునామాకు వ్రాయవచ్చునట. కార్యదర్శి, ప్రవాసాంధ్ర నాటకకళాపరిషత్తు, బి2 యూనిట్ 5 ఎం. కె. టి., పోస్టు నింపుర, ఖర్గపూర్ (ఎస్. ఇ. రైల్వే).

ఆకివీడుపంచాయతీ బై - ఎలెక్షన్

ఆకివీడు, డిసెంబరు15:—భీమవరం పంచాయతీల విస్తరణాధికారి శ్రీ సి. వెంకటరెడ్డి సమక్షంలో ఆకివీడు పంచాయతీ 4వ వార్డుకు ఈ నెల 11వ తేదీన ఉప ఎన్నిక జరిగింది. శ్రీ చొప్పెర్ల పట్టాభిరామయ్యకు 32 వోట్లు ఎక్కువ వచ్చినవి. ఆయన 4వ వార్డునకు ఎన్నిక అయినట్లు ప్రకటింప బడింది. పోటీ చేసినవారు శ్రీ చొప్పెర్ల లక్ష్మణస్వామి.(మ.వి.)

అఖిలభారత మహిళా మహాసభ ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంతీయ మహాసభలు ఇటీవల పెనుగొండలో జరిగిన సందర్భంలో చిత్రం. మహాసభలను శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి ప్రారంభించారు. శ్రీమతి బంగారు కరుణారావు అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘాధ్యక్షురాలు శ్రీమతి జవ్వాది లక్ష్మీనరసాయమ్మ, శ్రీమతి సుక్కూరామమోహన్ ప్రభృతులు కూడా ఈ చిత్రంలో వున్నారు.

అత్యవసర పరిస్థితిలో ఆకాశవాణి నిర్వహించిన పాత్ర

ప్రశంసనీయమని ఢిల్లీ సమావేశంలో శ్రీ సిన్హా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— టెలివిజన్ సౌకర్యాలను చేకూర్చుకోడంలో ఇండియా కొంత మందగమనంతోనే సాగిపోవలసి ఉన్నదని, త్వరితగతిని పురోగమించడంలో కొన్నిప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉండడమే ఇందుకు కారణమని కేంద్ర సమాచార బ్రాడ్కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న ఇక్కడ వక్కాణించారు.

ఆకాశవాణి డైరెక్టర్ల సమావేశానికి శ్రీ సిన్హా నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశం మూడురోజులపాటు జరుగనున్నది.

శ్రీ సిన్హా ప్రసంగిస్తూ, టెలివిజన్ కార్యక్రమాల విషయంలో మనం అతిజాగరూకతతో, మెల్లగా పురోగమిస్తున్నామని, ఇండియా అనుసరిస్తున్న వైఖరిని, అభివృద్ధి సాధించిన దేశాలు అనేకం హర్షించినవని తెలియజేశారు.

టెలివిజన్ సౌకర్యాలుపూర్తిగా చేకూర్చుకోడంద్వారా ప్రజలకు మేలుకలిగించవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఇండియాలో టెలివిజన్ కార్యక్రమాలను అభివృద్ధి పరుచుకోడంలో ఒకవైపు అందలి ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుంటూనే మరోవైపు జాగ్రతగా వాటిని విస్తృతంచేసుకునే విషయమై తాముదృష్టిని కేంద్రీకరిస్తున్నామని ఆయన వివరించారు.

అత్యవసర కార్యక్రమాల విషయంలో ఆకాశవాణి అద్భుతమైన పాత్రనిర్వహిస్తున్నందుకు శ్రీ సిన్హా ఆకాశవాణి సిబ్బందిని అభినందించారు. అత్యవసరపరిస్థితిదృష్ట్యా ఆకాశవాణి సాధనసంపత్తిని వృద్ధి పరుచుకోడం అవసరమనే భావంతో ప్రభుత్వం చురుకుగా పనిచేస్తున్నదని ఆయన తెలియజేశారు. ఆకాశవాణి ఉత్తేజకరమైన కార్యక్రమాలను, పాటలు వినిపించడం, పవిత్రగ్రంథాలనుండి కొన్నిభాగాలను పఠించడం లాంటి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నందుకు శ్రీ సిన్హా తమహర్షాన్ని వ్యక్తపరిచారు. భక్తిరసమైన కార్యక్రమాల విషయంలో వివిధ మతాలమధ్య పరస్పరం మార్పిడితో కూడిన కార్యక్రమాలు ఉండాలని ఆయన సూచించారు. దేశంలో వివిధభాషలలో లభ్యమయే మతసంబంధమైన కార్యక్రమాలను నిర్వహించడంలో ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం ప్రముఖంగా కృషిచేస్తున్నదని ప్రశంసించారు.

ఇటీవల కామన్వెల్త్, ఆసియాదేశాలకు సంబంధించిన బ్రాడ్కాస్టింగ్ మహాసభలలో కామన్వెల్త్ బ్రాడ్కాస్టింగ్ కేంద్రం ఒకదానిని ఏర్పాటుచేయాలనే ప్రధాననిర్ణయం గైకొనడం జరిగిందని ఈ నూతన కేంద్రానికి ప్రాథమిక దశలో ఇండియా సహాయపడవలసి ఉన్నదని శ్రీ సిన్హా పేర్కొన్నారు. కామన్వెల్త్లో బ్రాడ్కాస్టింగ్ కార్యక్రమాల అభివృద్ధికి ఈ కేంద్రం ఎంతో తోడ్పడగలదని ఆయన చెప్పారు.

ఆసియా బ్రాడ్కాస్టింగ్ యూనియన్ను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను గురించి భారతప్రభుత్వం యోచిస్తున్నదని తెలియజేశారు.

అంతకుముందు డైరెక్టర్ జనరల్ శ్రీ బి. పి. భట్ మాట్లాడుతూ టెలివిజన్ దుష్టహస్తాలలోపడే ప్రమాదం కలదని దేశంలో టెలివిజన్ కార్యక్రమాలను విస్తృతం కావించుకోడంలో మనం జాగరూకతతో కూడిన వైఖరిని అనుసరించవలసి ఉన్నదని పేర్కొన్నారు.

శ్రీ డి. టి. వెంకటరెడ్డికి బహుమతి

హిందుస్థాన్ ఎయిర్క్రాఫ్ట్కంపెనీ సూపర్వైజర్

న్యూఢిల్లీ, డిసెంబరు 15:— ఏరో—ఇంజనులో ఒకభాగాన్ని బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్క్రాఫ్ట్ ఫ్యాక్టరీలోనే మరమ్మతు చేసేపద్ధతిని కనిపెట్టిన ఒక సూపర్వైజర్ శ్రీ డి. టి వెంకటరెడ్డి రెండువేలరూపాయల బహుమతిని సంపాదించగలిగారు. ఇంతవరకు ఈ భాగాన్ని మరమ్మతుచేయించడానికి బ్రిటన్ పంపుతున్నారు.

ఇట్టిపద్ధతులను కనిపెట్టినవారికి బహుమతులు ఇవ్వడానికి ఫ్యాక్టరీ ఒకపథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ కొత్తపద్ధతివల్ల సాలీనా అరవైవేల రూపాయల ఖర్చుతగ్గుతుంది.

ఈ పద్ధతిని కనిపెట్టడానికి శ్రీ రెడ్డి పదిహేనునెలలనుంచీ కృషిచేస్తున్నారు. రోల్స్ రాయ్స్ కంపెనీకూడా ఈ పద్ధతి మంచిదని అంగీకరించింది.

శ్రీ రెడ్డి కనిపెట్టిన పద్ధతిలో ఆ భాగం మరమ్మతు చేయడానికి డెబ్బదిరూపాయలు మాత్రం ఖర్చుకాగలవు. ఇక విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటే నాలుగువందలరూపాయలు ఖర్చు అవుతున్నాయి.

ఫ్రాంక్ సినత్రా అపహరణసందర్భంలో ముగ్గురి అరెస్టు

వాషింగ్టన్, డిసెంబరు15:—ఫ్రాంక్సినత్రా జూనియర్ను దుండగులు అపహరించుకొని పోయిన సందర్భంలో అమెరికా పరిశోధక శాఖవారు ముగ్గుర్ని అరెస్టు చేశారని, దాదాపు 240,000డాలర్ల డబ్బు కూడా తిరిగిరాబట్టుకోబడిందని న్యాయశాఖవారు నిన్న ప్రకటించారు.

"దేవుడిదయవల్ల గండం గడచింది. పరిస్థితిని చక్కదిద్దడంలో పరిశోధక శాఖవారు చేసిన కృషి ప్రశంసనీయం. వారిని ఎంతో అభినందించ వలసిఉంది" అని ఫ్రాంక్సినత్రా, సీనియర్ నిన్న లాస్ఏంజలస్లో మాట్లాడుతూ తెలియ జేశారు.

తండ్రి లాగానే సినత్రా జూనియర్ కూడా గాయకుడు. ఆదివారంనాడురాత్రి కాలిఫోర్నియా—నెవడా సరిహద్దులో ఒక బసలోభోజనం చేస్తుండగా అతన్ని ఎవరో దుండగులు ఎత్తుకుపోయారు. పరిశోధక శాఖవారి కృషి ఫలితంగా ఇప్పుడతను సురక్షితంగా తిరిగి ఇల్లు చేరాడు.

ఈ సందర్భంలో అరెస్టు చేయబడినవారు: జాన్ ఇర్విన్ (42ఏండ్లు), బారీకీనన్(23), జోసెఫ్అమ్స్లర్(23), అని పరిశోధక శాఖ డైరెక్టర్ శ్రీ హూవర్ తెలియ జేశారు. వీరు ముగ్గురు కాలిఫోర్నియావాసులని, లోగడ కూడా కొన్ని నేరాలు చేసిన వారేనని ఆయన వివరించారు.

తోటల యజమానులకు డాకర్ బందా హెచ్చరిక

ఆఫ్రికనులకు సరసమైన ధరలు ఇవ్వకపోతే బహిష్కారం తప్పదని

జోంబా, న్యాసాలాండ్, డిసెంబరు13:— న్యాసాలాండ్ ప్రధాని డాక్టర్ హేస్టింగ్స్బందా నేడు యూరోపియన్ భారతీయతోట యజమానుల నుద్దేశించి ఒకహెచ్చరిక చేస్తూ పుగాకు, వేరుసెనగకు ఆఫ్రికనులకు సరసమైన ధరలు చెల్లించని పక్షంలో దేశం నుంచి పంపివేయబడగలరని అన్నారు.

తోటల యజమానులు ఆఫ్రికనులను తమ పుగాకు, వేరుశెనగ తక్కువధరకు అమ్మవలసిదిగా నచ్చ జెపుతున్నారని డాక్టరు బందాఅన్నారు.

అమ్మకాలు రైతుల మార్కెటింగ్బోర్డు ద్వారానే జరగాలని ఆయన అన్నారు.

ఆఫ్ఘన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం

మూడు వారాలపాటు ఇండియా సందర్శనకై రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 14 :— ఆఫ్ఘన్ పార్లమెంటు ప్రెసిడెంట్ డాక్టర్ అబ్దుల్ జహీర్ నాయకత్వంలో అయిదుగురు సభ్యులు కల పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేడు విమానంలో కాబూల్నుంచి యిక్కడకు వస్తుంది.

ఈ ప్రతినిధివర్గం ఇండియాను మూడు వారాలపాటు సందర్శిస్తుంది.

వీరికి లోక్సభ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, రాజ్యసభఉపాధ్యక్షుడు తదితరులుస్వాగతమిచ్చారు.

హత్య, ద్రవ్యాపహరణ

ఒంగోలు తాలూకా రావివారిపాలెంలో

ఒంగోలు, డిసెంబరు14ఒంగోలు తాలూకా రావివారి పాలెంలో చిడిపోతుకోటయ్యను ఎవరో హత్యచేసి అతని వద్దనున్న ట్లు చెప్పబడుచున్న రు 1577లు అపహరించినట్లు తెలుస్తున్నది. శవము వెలాడ గట్టబడినట్లు చెప్పబడుచున్నది.

శ్రీ జి. జానకిరామయ్య (డి. ఎస్. పి.), సి. చంచయ్యగుప్త(యిన్చార్జి సర్కిల్ఇన్స్పెక్టరు) దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

బీహార్లో అవినీతి ఉద్యోగులపై చర్యలు

పాట్నా డిసెంబరు 15:—,1958— 62 మధ్య అవినీతిపద్ధతులు అవలంబించిన కారణంగా బీహారురాష్ట్రంలో 331 మంది ఉద్యోగులు శిక్షింపబడ్డారనీ, వీరిలో నూటపదిమంది గెజిటెడ్ ఉద్యోగులని అధికారవర్గాలు తెలుపుచున్నవి.

అమెరికాలోని కంబోడియన్ రాయబారి

సిబ్బందిసహా ఉపసంహరణ

న్యాంపెన్, డిసెంబర్ 14 :— అమెరికాతో కంబోడియాకు ఏర్పడ్డ వివాదంలో సంభవించిన నూతన పరిణామాల ఫలితంగా వాషింగ్టన్లోని తమ రాయబారిని ఉపసంహరించుకొంటామని ప్రిన్స్ నరోదం సిహనౌక్ నిన్ననే ప్రకటించారనీ, రాయబారేగాక, రాయబార కార్యాలయం సిబ్బందిని కూడా పూర్తిగా ఉపసంహరించుకొనబడగలదని నేడు యిక్కడ వెలువరించబడిన ప్రకటన తెలుపుతున్నది.

కంబోడియన్ వార్తా సంస్థ (ప్రిన్స్ సిహనౌక్ సెక్రటేరియట్ చేసిన ప్రకటనను ఉదహరిస్తూ, రాయబారిస్థానే కొత్త ఆదేశాలు అందేవరకు రాయబారి కార్యాలయాన్ని చూస్తూ వుండవలసిన ఛార్జి డి ఎఫైర్స్ను సిబ్బందిని కూడ ఉపసంహరించుకొనడానికి ప్రిన్స్ సిహనౌక్ నిర్ణయించుకొన్నారని అన్నది.

రాయబారి హోదా మాత్రమే గల ఒక విదేశాంగశాఖ ఉద్యోగి కంబోడియన్ రాయబారిని పిలిపించి, ప్రెసిడెంట్ కెన్నెడీ,థాయ్ నాయకుడు సరిత్ ధనరత్, పదభ్రష్టుడైన దక్షిణవియత్నాం ప్రెసిడెంట్ గోదిన్ దియంల మరణాలపై కంబోడియన్ ప్రభువు చేసినట్లు ఆరోపింపబడుతున్న ఒక ప్రకటన చేసిన పై వ్యాఖ్యానాలే ప్రిన్స్ సిహనౌక్ తన దౌత్య మంత్రుల ఉపసంహరణకు నిర్ణయించుకొనడానికి దారితీసిందని ఈ ప్రకటన వివరించింది.

కంబోడియన్ ప్రకటన 'అమానుషమని' అమెరికనులు వ్యాఖ్యానించడం దౌత్య మంత్రుల మర్యాదకు భిన్నంగా వున్నందున ఎంబసీ సిబ్బందిని పూర్తిగా ఉపసంహరించుకొనడానికే శ్రీ సిహనౌక్ నిశ్చయించుకున్నారు.

మార్షల్ ధనరత్ మృతికి పిమ్మట కంబోడియాలో ఒక వారంరోజులు సంతోషంగా గడపాలనే ప్రకటన జరగడంపై అమెరికా విమర్శించడానికి సిద్ధపనే కంబోడియా అధినేత వాషింగ్టన్లోని తమరాయబారి శ్రీ మాంగ్కిన్మని ఉపసంహరించుకొనడానికి నిశ్చయించుకొన్నారు.

విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 14 :— కంబోడియాలోని తమ రాయబారి శ్రీ ఫిలిప్ డి. స్ప్రౌస్ను 'సంప్రదింపుల నిమిత్తం' స్వదేశానికి తిరిగి పిలిపిస్తున్నామని, అమెరికన్ విదేశాంగశాఖ నిన్న రాత్రి ప్రకటించింది.

శ్రీ మాంగ్కిన్మ, విదేశాంగ కార్యాలయానికి వచ్చి తన ప్రభుత్వం తనను స్వదేశానికి పిలిపిస్తున్నదని వివరించారు.

మద్రాసులో శ్రీ రఘురామయ్య

మద్రాసు, డిసెంబరు 14:— కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రఘురామయ్య నిన్న మద్రాసుకు వచ్చారు. నేడు ఆవడివద్ద భారీ శకటాల ఫ్యాక్టరీని దర్శించాను.

1961 డిసెంబరులో ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరిగింది.

హృషీకేశ్ ఆశ్రమం స్వామీజీ హెచ్చరిక

హృషీకేశ్, డిసెంబరు 13 :— శ్రీ స్వామి సచ్చిదానంద సరస్వతి (ఆంధ్ర ఆశ్రమం, హృషీకేశ్) ఇలా వ్రాస్తున్నారు :

"హృషీకేశము,ఆంధ్రాశ్రమమునకు బ్రాంచి, హరిద్వారములో పెట్టుచున్నామని చెప్పుచూ, ఒకప్పుడు ఆంధ్రాశ్రమ సేవకులు బ్రహ్మానంద స్వామి అనేకప్రదేశములలో చందాలు వసూలు చేస్తున్నట్లు మాకు రూఢిగాతెలియవచ్చింది. ఇట్లు వసూలు అగుచున్న పైకమునకు హృషీకేశము ఆంధ్రాశ్రమమువారుగాని,దాని ట్రస్టీలుగాని ఏమాత్రము జవాబుదారీ కాదు."

పశ్చిమ యూరప్ అమెరికాల సహకారం

పారిస్, డిసెంబర్ 14:— 'అట్లాంటిక్ భాగస్వామ్యానికి' దారితీయడానికి వీలుగా పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి యూరోపియన్ కౌన్సిల్లోని 17 రాజ్యాల మంత్రుల సంఘం నేడు నిర్ణయించుకొంది.

రెండురోజులపాటు మంత్రులసమావేశానికి పిమ్మట వెలువడిన ప్రకటన యిప్పుడున్న సంస్థలలో యింతకుముందే సహకారం పెంపొందివున్నదనీ దీనినింకా విస్తరింపడానికే యిప్పుడు నిర్ణయించ బడిందనీ తెలుపుతున్నది.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ నక్షత్రముల పరిస్థితి గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరుతోను, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము ... మీరు కార్డు వ్రాసే తేదీ ఆరంభించి 12 మాసములలోను మీ జాతకము అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, వ్యాపారము, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, ... లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి ... వ్రాసి రు. 1-25 న. పై. లకు మా ప్రత్యుత్తరము వి. పి. గా పంపగలము. (వి. పి. ఖర్చులు ప్రత్యేకం). ... ఒకసారి పరీక్షించండి. ... ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ హౌసింగుబోర్డు, హైదరాబాద్.

విషయము : తక్కువ/మధ్యరకం ఆదాయంగల వర్గంవారి హౌసింగ్ స్కీము హైదరాబాద్ సిటీ-వాయిదాల పద్ధతిలో యిండ్ల అమ్మకం.-నోటిఫికేషన్

తక్కువ / మధ్యరకం ఆదాయంకల వర్గంవారి హౌసింగుస్కీము క్రింద నిర్మింపబడిన యిండ్లను హౌసింగు బోర్డువారు విక్రయించెదరు. ఈ స్కీము వివరములు దిగువ స్టేటుమెంటులో యివ్వబడినవి.

సంవత్సరానికి రూ. 6,000 మించని ఆదాయం కలవారు మాత్రమే తక్కువ ఆదాయంగలవర్గం హౌసింగు స్కీము ప్రకారం అర్హులగుదురు. సంవత్సరమునకు 6,000 మించి, రు. 15,000దాటకుండా ఆదాయంగలవారు మధ్యరకం ఆదాయంగలవర్గం హౌసింగుస్కీము ప్రకారం అర్హులగుదురు. స్కీములకు సంబంధించిన రెగ్యులేషన్ల ననుసరించి, అర్హులైన దరఖాస్తుదారులకు అలాటుమెంటు చేయబడును. అర్హులై వుండి, గృహములను సేకరింపగోరినవారు అలాటుమెంటుకు నిర్ణీత ఫారములో దరఖాస్తు పెట్టుకొనవచ్చును. సదరు ఫారం, ప్రాస్పెక్టసుతో సహా హౌసింగ్ బోర్డు నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ ఖరీదు తక్కువ ఆదాయంకలవర్గం హౌసింగు స్కీము విషయములో రు. 2—04 న. పై. మధ్యరకం ఆదాయంగలవర్గం హౌసింగ్ స్కీము విషయములో రు. 3—06 న. పై. పోస్టుద్వారా ప్రాస్పెక్టసు తెప్పించుకొనదలచినవారు ప్రాస్పెక్టసు ఖరీదు, పోస్టేజి వగైరాలకు కలిపి మణిఆర్డరుద్వారా రు. 6—0 (ఆరు రూపాయలు మాత్రం), పంపవలెను. మణియార్డరు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు,,బషీర్బాగ్, హైదరాబాద్ అడ్రెసుకు 30—12—63 లోగా అందునట్లు పంపవలెను. సదరు తేదీ తరువాత చేరు రిక్విజిషనులు గమనింపబడవు. దరఖాస్తుతో కాల్డిపాజిట్టు రసీదు జతపరచి పంపవలెను. అమ్మకమునకు చూపబడిన యిండ్లయెదుట దిగువ స్టేటుమెంటులో తెలిపిన మొత్తం విలువకు ధరావతుసొమ్ము డిపాజిట్టు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్బోర్డు అడ్మినిస్ట్రేటివ్ఆఫీసరుపేర హైదరాబాదులోగాని, సికింద్రాబాదులోగానివున్న ప్రాంసిలోదేనిలో నైనాగాని ఏ షెడ్యూల్డు బ్యాంకులోగాని, చెల్లించినట్లు గుర్తుగా సదరు రశీదు పొందిపంపవలెను. ఇంతకు ముందు నోటిఫికేషను క్రింద దరఖాస్తుచేసి యిండ్లు అలాటు చేయబడకుండ, ధరావతు సొమ్ము వాపసు తీసుకొనివారు తిరిగి డిపాజిట్టు కట్టనవసరం లేదు. వారు సొమ్ముచెల్లించిన చలాను లేదా, కాల్-డిపాజిట్టు రశీదు నెంబరు ఉదహరించి ప్రస్తుతం కాల్ క్రింద సదరు సొమ్మును డిపాజిట్టుగా పరిగణించవలెనని లాంఛనప్రాయముగా ఉత్తరము వ్రాసి, ఆఫీసులోకొన్న ఫారముమీద దరఖాస్తు పంపుకొనవచ్చును. ఇప్పుడు దరఖాస్తు చేసిన ఇంటి తరగతికి నిర్ణయించిన డిపాజిట్టు యిదివరకు చెల్లించిన డిపాజిట్టుకంటె హెచ్చుగానున్నయెడల, సదరు తేడాసొమ్ము మొత్తమునకు కాల్డిపాజిట్ రశీదును దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

ప్రాస్పెక్టసులోఉన్న ఇన్స్ట్రక్షన్సు, రెగ్యులేషన్సు వగైరా జాగ్రత్తగా చదివి, దరఖాస్తులు పెట్టుకునేప్పుడు తూచా తప్పకుండా వాటిని దరఖాస్తుదారులు అనుసరించవలెను.

అన్ని ఎంక్లోజర్లతో దరఖాస్తులు హౌసింగ్బోర్డు ఆఫీసుకు 31—1—64 సా. 5 గం. మించకుండా చేరవలెను. సదరు గడువు తరువాత స్వయంగాగానీ, పోస్టుద్వారాగాని చేరు దరఖాస్తులు పరిశీలించబడవు.

వ. నెం.	వాడ పేరు	ఇంటి తరగతి	అలాటుమెంటుకు యివ్వబడు ఇండ్ల సంఖ్య	ప్రారంభ ఖరీదు	దరఖాస్తుతో చెల్లించవలసిన ధరావతు సొమ్ము
1	2	3	4	5	6
				రు	రు
తక్కువ ఆదాయంగలవర్గం హౌసింగ్ స్కీము					
1.	బహదూర్పుర	2 గదుల ఫ్లాట్సు (రెండు అంతస్తులు) టైపు డిజైన్ ఎల్. ఎఫ్ 1	24	13,300	200
2.	డిటో	2 గదుల ఫ్లాట్సు (మూడు అంతస్తులు) టైపు డిజైను ఎల్. ఎఫ్1—ఏ	12	14,300	200
3.	బజార్ మారుల్ఉమ్రా	2 గదుల టెనెమెంట్సు	2	13,800	200
4.	చందూలాల్బేలా	2 గదుల ఫ్లాట్సు (మూడు అంతస్తులు) టైపు డిజైన్ ఎల్ ఎఫ్—1/ఏ	60	12,600	200
5.	చందూలాల్ బరదారి	సింగిల్రూము టెనెమెంట్సు టైపు డిజైన్—ఎల్ 4/ఏ	106	7,000	100
6.	మల్లేపల్లి	సింగిల్రూం ఫ్లాట్స్ (రెండు అంతస్తులు) మల్టిపర్పస్ టైపు డిజైన్ ఎల్. ఎఫ్ 2	32	10,200	100
7.	డిటో	2 గదుల టెనెమెంట్సు (రెండు అంతస్తులు) టైపు డిజైన్ ఎల్. ఎఫ్ 1	32	13,500	200
8.	మాదన్నపేట	సింగిల్రూం టెనెమెంట్స్ టైపు డిజైన్ ఎల్ 4	17	7,400	100
9.	సంజీవరెడ్డినగర్	2 రూముల టెనెమెంట్సు టైపు డిజైన్ ఎల్—1	20	14,900	200
10.	డిటో	2 రూముల టెనెమెంట్స్ టైపు డిజైన్ 12	20	15,100	200
11.	డిటో	సింగిల్రూం టెనెమెంట్స్ అదనంగా మల్టిపర్పస్ రూం తో టైపు డిజైన్ ఎల్—3	40	9,000	100
మధ్యరకం ఆదాయంగలవర్గం హౌసింగ్ స్కీము					
1.	బహదూర్పుర	టైపు డిజైన్ ఎం 8/4	32	27,400	1,000
2.	బన్సీలాల్బాగ్ (పంజగుట్ట)	టైపు డిజైన్ ఎం. 7	4	32,000	1,000
3.	డిటో	టైపు డిజైన్ ఎం 10	10	18,600	1,000
4.	చందూలాల్ బేలా	టైపు డిజైన్ ఎం. ఎఫ్ 1 ఏ (మూడు అంతస్తులు)	24	14,000	1000
5.	సంజీవరెడ్డినగర్	టైపు డిజైన్ ఎం. 1	18	34,200	1,000
6.	డిటో	టైపు డిజైన్ ఎం 2	16	32,500	1,000
7.	డిటో	టైపు డిజైన్ ఎం. 3	14	33,700	1,000
8.	డిటో	టైపు డిజైన్ ఎం. 6	14	34,300	1,000
9.	డిటో	టైపు డిజైన్ ఎం. 7	20	27,400	1,000
10.	డిటో	టైపు డిజైను ఎం 8	18	21,900	1,000
11.	హైదరాబాద్	టైపు డిజైన్ ఎం. 9	8	19,400	1,000

వై. నాగభూషణరెడ్డి,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు
బషీర్బాగ్, హైదరాబాద్ ఏ. పి.

రేడియో

మంగళవారం - డిసెంబరు 17
శక 1885 మార్గశిర 26

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈ నాటి పాటలు, 7—30 సుగం సంగీత్: పరశురామ్—గీత్, భజన్, 7—45 రామమంజరి, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు ఉద్యోగాలకు రూపకం, 12—30 కార్మికుల కార్యక్రమము, కార్మికులు సహకారోద్యమము, ముందడుగు: అభివృద్ధి వార్తలు, 1—30 వ్యాఖ్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1—50 తె.వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 సుగం సంగీత్, 6—30 వనితావాణి నగర శ్రోతలకు—కాటేయు పసుపు పరిచయం పూలుకడిపితే పెదపు వేపి పెళ్ళి లలిత సంగీతం, 7—00 తె. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00 మిరుకోరిన పాటలు, 8—30 పేరి సుబ్బారావు వయొలిన్ 10—00 ఎ. ఆర్. సిజేంద్ర నష్కర్: వేణువు.

హైదరాబాద్ — బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 నాత్ర కదంబం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, పేరి సుబ్బారావు: వయొలిన్, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—00 ఎస్. ఎల్. వసంతకుమారి.

విజయవాడ — 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తి రంజని: రామదాస్ కీర్తనలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగము కదంబ కార్యక్రమము, 7—30 బడేగులాం అలీఖాన్, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఎస్. డి. ఖాసిం సాహెబ్: క్లారినెట్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానం, 12—10 భారత దేశం: వైభవం, 12—20 గానసుధ, 1—00 వనితావాణి అడగండి చెప్తాం, కుటుంబ నియంత్రణ డాక్టర్ గారి ప్రసంగం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, నేటి సాగుతో కోళ్ళ పెంపకం పండించుట రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్యసందిని సాహిత్య కార్యక్రమము స్వీయకవిత బాలాంత్రపు వెంకటరావు, విశ్వనాథ సత్యనారాయణ, 8—00 సాంఘికనాటకం రూపకం, 8—30 ఉభయ కుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8—46 ఫిల్మ్ సంగీతం, 9—25 లలిత సంగీతం, 10—00 ఎస్. డి. ఖాసిం సాహెబ్: క్లారినెట్

మద్రాస్ — ఎ 476.7 మీ

ఉదయం: 6—45 మంగళగానము, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతము, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, సాయంత్రం: 5—30 ఆర్. సావిత్రి, 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 ఆర్. సావిత్రి, 7—00 తె. వా., 7—15 వయొలిన్ త్రయము: నిలయవిద్వాంసులు, 10—00 సంగీతామృతం, రామప్రసాద్ కృష్ణన్.

శ్రీ బందా కోటేశ్వరరావుకు సన్మానం

గుంటూరు, డిసెంబరు 10:— జ్యోత్స్న సమితి ప్రప్రథమ కార్యదర్శి శ్రీ బందా కోటేశ్వరరావు బ్రాడీపేటనుంచి మునిసిపల్ కౌన్సిల్‌కు ఎన్నికైన సందర్భంలో ఆయనగౌరవార్థంసమితి సభ్యులు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి అధ్యక్షతన సభ జరిపారు. అల్పాహారవిందు జరిగింది.

సమితి ప్రప్రథమ ఉపాధ్యక్షులు శ్రీ పాటిబండ ప్రసాదరావు స్వాగతవచనాలుపలికారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పిల్లలమర్రి వెంకట హనుమంతరావు సమితిచరిత్రను సమీక్షించారు. శ్రీయుతులు మండలపర్తి ఉపేంద్రశర్మ (హిందూకాలేజి ప్రిన్సిపాల్), ఏకాంబరయ్య, జె. జోషి (కౌన్సిలరు) ఎస్. నాగేశ్వరరావు, లింగమూర్తి ప్రభృతులుగూడ ప్రసంగించారు.

సభాధ్యక్షులు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి (సిటిజన్సు ఫ్రంటు నాయకులు) కూడా ప్రసంగించారు.

శ్రీ వంగవోలు రామచంద్రరావు కవితా సన్మానం చేసే నిమిత్తం శ్రీ చేబ్రోలు హనుమయ్య (ఎం. ఎల్. ఏ., మునిసిపల్ చెయిర్మన్) అధ్యక్షులుగా, ఒక కమిటీని ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు మేడూరి నాగేశ్వరరావు, షేక్‌గాలిబ్ (ఎం.ఎల్.సి.), గణపారావుస్వామిరెడ్డి (ఎం.ఎల్.ఏ.), దామరాజు పుండరీకాక్షుడు, పాటిబండ ప్రసాదరావు, బి. వి. సోమయాజులు (పి. టి. ఐ.) జె. ఎస్. శాస్త్రి (ఆంధ్రపత్రిక) పి. ఎస్. వెంకటేశ్వరరావు (డిటెల్ ఇండియా) వై. అబద్ధయ్య, జి. వి. పున్నయ్యశాస్త్రి, కె. పి. సారథి (శేషమహల్ ప్రొప్రయిటరు) బందా కోటేశ్వరరావు జె. జోషి, జొరాజా వెంకట్రావు, చావలి సూర్యనారాయణ (కౌన్సిలర్లు) ప్రభృతులు ఈ సన్మాన సంఘంలో గలరు. సంఘం మొట్ట మొదటి సమావేశం ఈ నెల 14వ తేదీ జరుగుతుందని, అప్పుడు కార్యక్రమం నిర్ణయించబడుతుందని కన్వీనర్ శ్రీ ఏకాంబరయ్య పంతులు తెలియ జేస్తున్నారు.

నిర్దిష్టలక్ష్యంతో మహిళాసంక్షేమ సాధన

భారతీయ స్త్రీ సమాజ రజతోత్సవంలో శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ప్రబోధం

విశాఖపట్టణం, డిసెంబరు 13:— సుస్పష్టమైన లక్ష్యంతో, నిర్దిష్టమైన కార్యక్రమంతో మహిళా సంక్షేమ సాధన కృషి ఉత్సాహంతో సాగించవలసిఉందని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ మహారాణీపేటలోని భారతీయ స్త్రీ సమాజ రజతోత్సవ సభలో ఉద్బోధించారు.

ఈ సంస్థ చరిత్రను సమీక్షించి దీని స్థాపకులలో తానుకూడా ఒకతెనని ఆమె అన్నారు.

ఉత్సవసభకు శ్రీమతి రాణి మండలాదేవి అధ్యక్షత వహించారు. జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి లీలావిద్యాసాగర్ ప్రారంభోత్సవం చేశారు.

కార్యదర్శిని శ్రీమతి ఎ. పొక్కనాథం రజతోత్సవ నివేదిక చదివారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సతీమణి బహుమతులు పంచిపెట్టారు.

ఇంతకు మునుపు శ్రీమతి లీలావిద్యాసాగర్ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్‌కు ఇతర అతిథులకు స్వాగతవాక్యాలుపలికారు.

శ్రీమతి సీతాపతిరావు వందనసమర్పణ చేశారు.

విశాఖపట్టణంలో దయాల్బాగ్ వస్తుప్రదర్శనం

విశాఖపట్నం, డిసెంబరు 13:— పది రోజులపాటు యిక్కడ జరిగిన దయాల్బాగ్ వస్తుప్రదర్శనం గతమంగళవారం ముగిసింది. ప్రదర్శనాన్ని అసంఖ్యాక ప్రజలు తిలకించారు.

దయాల్బాగ్ పరిశ్రమలో ఉత్పత్తి అయిన నిత్యోపయోగకరవస్తు ప్రదర్శనలో ఉంచబడినవి.

దయాల్బాగువారు విశ్వసించే సత్సంగ మతం ప్రకారం శ్రమపడి ఎవరి ఆహారం వారు సంపాదించుకోవాలి. ఆగ్రా సమీపంలో దయాల్బాగ్ వారి పరిశ్రమలకాలనీ స్థాపించబడి చిరకాలంగా నిర్వహింపబడుతున్నది. సహకారకృషితో ఈ పరిశ్రమల కేంద్రం నడుపబడుతున్నది.

కాకినాడలో సిరా ఫ్యాక్టరీ, చర్మవస్తువుల ఫ్యాక్టరీ, కో—ఆపరేటివ్ స్టోర్సు వారి కుటీర పరిశ్రమలలో, చేనేతపరిశ్రమలో ఉత్పత్తిఅయిన వస్తువుల సంపర్కంకోసం విక్రయించడానికి స్టోర్స్ నెలకొల్పబడినవి.

అంతర్జాతీయ దివ్యజ్ఞాన మహాసభ

కాకినాడ, డిసెంబరు 13:— అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ 88 వ మహాసభ డిసెంబరు 25 వ తేదీ 1964 జనవరి 1 వ తేదీ మధ్య వారణాసిలో జరుగుతుంది.

విధి నిర్వహణ, క్రమశిక్షణ

ఎన్. సి. సి. కెడెటు పాటించాలని ఆంధ్ర లయోలా కళాశాలసభలో డైరెక్టర్ జనరల్ హితవు

విజయవాడ, డిసెంబరు 12:— ఎన్. సి. సి. శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటూ, క్రమశిక్షణను అలవరచుకొని గొప్ప నాయకులు కావాలని జాతీయ విద్యార్థి సైనికదళం డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ మెహ్త ఉదయం ఆంధ్ర లయోలా కాలేజి ఆవరణలో కాడెట్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

తాను గత రెండురోజులుగా ఆంధ్రలో విస్తృతంగా పర్యటించుతున్నాననీ, 40 నుంచి 50 వేలమంది కెడెట్లను తనిఖీచేశాననీ, కొందరిలో ప్రసంగించాననీ, నేడు ఈ పట్టణంలోని యూనిట్లను చూడటానికి సంతోషంగా వున్నదని అన్నారు.

వైమానిక, రైఫిల్ దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.

లెఫ్టినెంటు శ్రీ ఎం. ఎ. వి. ఆనందరావు దీనికి నాయకత్వం వహించారు.

ఎన్. సి. సి. దళం సభ్యులపై అన్ని ఆశలను దేశం పెట్టుకున్నదనీ, భవిష్యత్తులో దేశ నాయకత్వం వారిపైనే ఆధారపడి వున్నదని మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ అన్నారు.

క్రమశిక్షణ, విధినిర్వహణాలను ఎన్. సి. సి. శిక్షకులు ముఖ్యంగా పాటించాలన్నారు. వారు ప్రతి పెరేడ్‌కూ హాజరు కావాలన్నారు.

శరీరపోషణ, పటుత్వం, ఎన్. సి. సి. శిక్షకులకు అవసరమని, వారు ముందుముందు ఎంతో భారమైన పనులు నిర్వహించవలసివున్నదని ఆయన అన్నారు.

కొందరు విద్యార్థులు నేడు జరిగిన పెరేడ్‌లో 'శోష' పోవడం తాను గమనించాననీ, వారు విశ్రాంతి తీసుకోవాలనీ, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొని బలాన్ని పుంజుకోవాలనీ ఆయన సలహా యిచ్చారు.

దేశంలో ఎన్. సి. సి. ఎంతో అభివృద్ధి చెందుతున్నదనీ 2.7 మిలియన్ల బాల, బాలికలు అన్ని ర్యాంకులలోనూ వున్నారనీ డైరెక్టర్ జనరల్ చెప్పారు. విద్యాసౌకర్యాలు అభివృద్ధిచెందినకొద్దీ ఎన్. సి. సి. అభివృద్ధి చెందుతుం దన్నారు.

మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ 'జై హింద్' అని మూడుసార్లు నినాదం చేశారు. కెడెట్లు దానిని దిక్కులు మారుమ్రోగునట్లు పునశ్చరణ చేశారు.

వైమానిక దళానికి కె. గోపాలరావు నాయకత్వం వహించారు. రైఫిల్ దళాలకు లెఫ్టినెంట్ కె. వి. నారాయణ, 2 వ లెఫ్టినెంట్లు సి. సాంబశివరావు, ఎ. వి. సుబ్బారావు, బి. మారయ్య, బాలసౌరయ్య, జగన్నాధరావులు నాయకత్వం వహించారు.

లారీ ఢీకొనగా ఒకని మృతి: డ్రైవర్ అరెస్టు

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 13:—10 వ తేదీన కొండూరి అప్పన్న (40) లారీ ఢీకొనగా వెంటనే మరణించాడు. ఈ సందర్భంలో డ్రైవరు పంజా కోటేశ్వరరావును అరెస్టుచేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ శివరావు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

శ్రీ గోరా సంస్కరణోద్యమానికి అభినందనలు

గుడివాడలో సన్మానసభ

గుడివాడ, డిసెంబరు 11:— శ్రీ గోపరాజు రామచంద్రరావు షష్టిపూర్తి సన్మానసభ గుడివాడలో శ్రీ వెంకటేశ్వరకళామందిరంలో శ్రీ బి. వి. నరసింహారావు అధ్యక్షతను జరిగింది.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావు సభ్యులకు స్వాగతంచెప్పారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీమండలకోటయ్య పది సంస్థలలో తోడ్పడిన కార్యకర్తలకు, దాతలకు కృతజ్ఞత తెలిపారు. సన్మానసంఘం తరపున శ్రీ కూరాళ్ళ భుజంగభూషణరావు శ్రీ గోరాగారికి 2,000 నిధిని సమర్పించారు.

శ్రీ కొమారి సత్యనారాయణరావు శ్రీ కె. బి. భూషణరావు, శ్రీ కె. రామచంద్రరావు, శ్రీ అమ్మనేని విశ్వేశ్వరరావు, శ్రీ ఆర్. ఎస్. చౌదరి, శ్రీ టి. కె. మూర్తి శ్రీ గోరా దంపతులకు నూతన వస్త్రాలతో సత్కరించారు.

శ్రీయుతులు చిరంజీవిరావు డాక్టర్ టి. వెంకటేశ్వరరావు, జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి సూరపనేని మనోరమాదేవి, శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ వి. నాగేశ్వర్, శ్రీ యలమంచలి వెంకటేశ్వరరావు శ్రీ గోరా గుణగణాలను, సేవాతత్పరతను, సంస్కరణోత్సాహాన్ని ప్రస్తుతిస్తూ మాట్లాడారు.

శ్రీ గోరా తల్లి శ్రీమతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తన కుమారుడు తండ్రిగారి ఆత్మాన్ని ఆచరణలో పెట్టుతున్నందుకు సంతోషం ప్రకటించారు.

శ్రీ మాడిడ్డి రామారావు గుడివాడలోనే మొట్టమొదటగా శ్రీ గోరా అంతర్వివాహం జరిపించారన్నారు.

శ్రీ గుళ్ళపల్లి రామబ్రహ్మం, శ్రీ కర్నాల్ కవి, శ్రీమతి తుమ్మల ధనలక్ష్మి మాట్లాడిన తరువాత శ్రీ చెలికువాడ వెంకటనరసింహం ప్రసంగించారు. శ్రీ గోపరాజు రామచంద్రరావు ఈశ్వర్ పేరణవల్లనే యీ కార్యక్రమాలు నడుపుతున్నారనీ, అంతర్యామియైన భగవంతుడు ఆస్తికులచేసేపనినే శ్రీ గోరాచేతచేయిస్తున్నారనీ, తన దృష్టిలో ఆయనఉత్తమమయిన ఆస్తికసంస్కారముకలవారనీ అన్నారు. వేదు నంఘమంతా అవినీతితోకూడివున్నదనీ, అంతరకామము, అహంభావం నశించినవనీ, అవిశేషమాశేసంలో అది లేని లభిస్తుందనీ, పుణ్యకాములు, కీర్తికాములు, ధనకాములు, అవేశనాడువర్గాలు నేడు కలవని చెప్పకున్నారు. శ్రీ రామచంద్రరావుచేసే కార్యం మంచిదనీ, లోకహితం కోరకుమనిచేసేవారి ఆయుష్షుపెరగాలనిభగవంతుని ప్రార్థించాలన్నారు.

శ్రీ గోరా తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ గోపరాజు సరస్వతీదేవి మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలతో సాగుతున్న యీ కార్యక్రమాలు ఇకముందుకూడా నిర్విఘ్నంగా సాగడానికి అందరూ చేయూత నివ్వాలన్నారు.

శ్రీ సి. ఆర్. దాసు అంత్యాభివందనలతో కార్యక్రమం ముగిసింది.

శ్రీ గోరా దంపతుల గౌరవార్థం శ్రీ కూరాళ్ళ భుజంగభూషణరావు విందు చేశారు.

కొత్త లైసెన్సింగ్ విధానంవల్ల విద్యుత్ కార్మికుల కష్టనష్టాలు

విజయవాడ, డిసెంబర్ 10:— ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్ల అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ కమిటీ కార్యవర్గ సమావేశం శ్రీ బి. దుర్గారావు అధ్యక్షతను జరిగింది.

ప్రస్తుత లైసెన్సింగుపద్ధతి రెండు సంవత్సరాలు పొడిగిస్తూ ప్రకటించినందుకు ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్ల అసోసియేషన్‌వారు, విద్యుత్ శాఖామాత్యునికి, విద్యుత్ శాఖ లైసెన్సింగ్ బోర్డువారికి కృతజ్ఞత తెలియజేశారు. లైసెన్సింగ్ కంట్రాక్టరులందరు తమ లైసెన్సులు రెన్యూ చేయించవలసినదిగా తీర్మానించడమైనది. కొత్త లైసెన్సింగ్ విధానంవల్ల ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్లకు కలిగే కష్టనష్టాలను విద్యుత్ శాఖా మాత్యులకు లైసెన్సింగుబోర్డు వారికి తెలియజేస్తూ వినతిపత్రం సమర్పించుటకు హైదరాబాదు రాయబారం వెళ్లే పంద ర్భంలో రాయబార వర్గానికి అన్ని ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్ల అసోసియేషన్‌లవారు సహకరించవలసిందిగా తీర్మానించడమైనది.

విజయవాడలో సంక్షిప్త శిక్షణ విద్యాలయ వార్షికోత్సవం

విజయవాడ, డిసెంబరు 12:— విజయవాడలోని సంక్షిప్తశిక్షణ విద్యాలయవార్షికోత్సవం 8 వ తేదీని భారతమహిళామండలి ఆవరణలో శ్రీమతి కొండా పార్వతీదేవి అధ్యక్షతను జరుపబడినది.

విద్యాలయం కార్యదర్శిని శ్రీమతి చంద్రశేఖరశాంతావతమ్మ సభాధ్యక్షురాలిని, సభాప్రారంభకురాలు శ్రీమతి డాక్టర్ అచ్చమాంబను గూర్చి పరిచయవాక్యాలు పలికారు.

డాక్టరు అచ్చమాంబ విద్యాలయ స్థాపనావశ్యకతను గురించి, ఈ సంస్థనుగురించి ముచ్చటించారు.

సభాధ్యక్షురాలు శ్రీమతి కొండా పార్వతీదేవి మన దేశములో దేశాభ్యుదయానికి, బిడ్డలసంక్షేమ కార్యనిర్వాహణ ఇతోధికంగా జరగాలన్నారు. గ్రామసేవికలు, నర్సులు, మంత్రసానులు, కుటుంబ నియంత్రణ ఉద్యోగినులు, ప్రాథమిక ఉపాధ్యాయినులు తగినంతమందిలేకపోవుట చేత, ముఖ్యంగా అనుభవజ్ఞులు తక్కువకావడం చేత ఇట్టి కార్యక్రమాలు బాగా జరగటంలేదన్నారు. జీవితంలో ఒడుదుడుకులకు గురి అయిన స్త్రీలకు జీవనోపాధిని కల్పించుటకు, బాలికలయందలి స్త్రీల అభ్యుదయ కార్యక్రమముల పకడ్బందీగ నడిపించుటకు ఇట్టి సంక్షిప్త విద్యా ప్రణాళికను 1958 వ సంవత్సరంలో అఖిలభారత సంక్షేమసంఘంవారు ప్రవేశపెట్టినారని ఆమె చెప్పారు.

సంక్షిప్త విద్యాలయ విద్యార్థినుల వినోద ప్రదర్శనలు జరిగినవి.

శ్రీమతి శాంతావతమ్మ వందన సమర్పణతో, "జనగణమన" జాతీయగీతంతో కార్యక్రమము సమాప్తమైనది.

కాకినాడలో వైద్య, ఆరోగ్య ప్రదర్శనం

కాకినాడ, డిసెంబరు 12:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తూర్పుగోదావరిజిల్లా శాఖ ఆధ్వర్యాన, ఈ శాఖ భవన నిర్మాణార్థం ఆరోగ్య, వైద్య ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది.

అయిదు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనకు ఇండియన్ మెడికల్‌కౌన్సిల్ అఫీషియేటింగ్ ప్రెసిడెంటు డాక్టర్ బి. నారాయణ ప్రారంభోత్సవంచేశారు. వైద్యవిద్యాబోధన, పరీక్షలను గురించి త్వరలో విద్యాగోష్ఠి ఏర్పాటు చెయ్యబడగలదని ఆయన అన్నారు.

జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ పి. ఎస్. రావు (జిల్లామెడికల్ అసోసియేషన్‌అధ్యక్షుడు) సదస్యులకుస్వాగతం చెప్పారు.

ఈ ప్రదర్శనం ఏర్పాటు చెయ్యడంలోని ఉద్దేశ్యం డాక్టర్ శివరామకృష్ణరావు తెలియజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎస్. రాజు ఈ ప్రదర్శనం ఏర్పాటుకు దోహదంచేశారని, దీనిని ఏర్పాటు చెయ్యడంలో డాక్టర్ విశేష కృషి చేశారని చెప్పి వారికి కృతజ్ఞత తెలిపారు.

డాక్టర్ హెచ్. సుమిత్రారావు వందన సమర్పణ చేశారు.

తెలుగునాడు

తాడేపల్లి గూడెం

బెల్లంకమీషను వర్తకులంతాసమావేశమయి 'తాడేపల్లిగూడెంబెల్లంకమీషను వర్తకసంఘం' ఇటీవలస్థాపించుకున్నారు. ఆసంఘానికికార్యవర్గం ఎన్నుకోబడింది శ్రీయుతులురామనారాయణం మునసబయ్య (అధ్యక్షుడు), ముళగపాటి నారాయణరాజు (ఉపాధ్యక్షుడు), గుడిమెట్ల వరహాలరావు (కార్యదర్శి), కోటిపల్లి సత్యనారాయణ (సహాయ కార్యదర్శి), గన్నమనేడి నాగేశ్వరరావు (కోశాధికారి).

తాడేపల్లిగూడెం, తణుకు, గణపవరం, మార్టేరు సెక్షనులలోని హైవేస్ కార్మికులంతా ఒకరోజు నిరసనసమ్మె చేశారు. ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఉద్యోగుల యూనియన్ పిలుపు ననుసరించి ఈ సమ్మె జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ అమిరపు రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. ఏ. కపర్ది వుపన్యసించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ హైవేసుసంఘం చేస్తున్న ఆందోళన, కోర్కెలను బలపరుస్తూ ప్రభుత్వం వెంటనే వాటిని ఆమోదించాలని కోరుతూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని తంతిమూలంగా వివిధ మంత్రిత్వ శాఖలకు కార్మిక కమీషనరుకు తెలియజేశారు. (మ. వి)

నూజివీడు హోటల్ వర్కర్స్ శ్రీ కె. శంకర్ అయ్యర్ అధ్యక్షతను సమావేశమై యూనియన్ స్థాపించుకొన్నారు. కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు: శ్రీ ఎ. ఎస్. ఆర్. కృష్ణ, ఉపాధ్యక్షుడు: శ్రీ కె. శంకర్ అయ్యర్, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి శ్రీ ఇ. వెంకటేశ్వరరావు, యింకా ఏడుగురు సభ్యులు.

రాజమండ్రి

సంగీత విద్వన్మండలి ఆధ్వర్యాన శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ పాపయ్యశాస్త్రి, శ్రీ బెహరా రాజారావు, సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు శ్రీ బొంపాడ రామారావు స్మృతికి విచారం ప్రకటిస్తూ వారి జీవితవిశేషాలను, సంగీతప్రజ్ఞను శ్లాఘించారు. అనంతరం సంతాపతీర్మానం చెయ్యబడింది.

భీమవరం

భీమవరం కాఫీ, భోజన, మిఠాయి వర్తక సంఘం మాతన సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గమును యెన్నుకొన్నది. ప్రెసిడెంట్: శ్రీ కుంజారు ఆనందరావు, వైస్ ప్రెసిడెంటు: శ్రీ గమిడిసూర్యనారాయణ, సెక్రటరీ: శ్రీ చాగంటి రామ్యం, జాయింటు సెక్రటరీలు: శ్రీయుతులు కె. బాలయ్య, ఎం. ఆర్. కృష్ణమూర్తి, ట్రెజరర్: శ్రీ పులవర్తి కృష్ణమూర్తి, సభ్యులు: శ్రీయుతులు యన్. యన్. భోజారావు, కె. నారాయణరావు, చింతా రామన్న, ఎం. డి. మునీ, బాదం పున్నయ్య, బి. పి. హీరాలాల్, వాగిచర్ల నారాయణ.

మంగళగిరి

స్టేటు ఖాదీబోర్డు గ్రామ పరిశ్రమల ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. మాలకొండయ్య పంచాయితీ సమితికి వచ్చి యీ పరిసరములో నెలకొల్పదగు గ్రామపరిశ్రమలు, ఖాదీ బొండారు స్థాపన గూర్చి చర్చించి తెలుసుకొని యిప్పటనుంచి గుంటూరు వెళ్ళారు.

కొత్త పంచాయతీ చట్టంలో మార్పులు

విప్లవాత్మకమైనవని కృష్ణాజిలా అధ్యక్షులసంఘం హర్షం

విజయవాడ, డిసెంబరు 15:— కృష్ణా జిల్లాపంచాయతీ అధ్యక్ష సంఘసమావేశం నిన్న యిక్కడ పరిషత్తు అతిథిగృహంలో జరిగింది. 'విప్లవాత్మకమైనవి' పంచాయతీ చట్టం రూపొందింపబడుతున్నందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని, ప్రణాళికా మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డిని సమావేశం అభినందించింది.

అఖిలభారత పంచాయతీరాజ్య సమ్మేళనకు తమతమ నివాళాలను అన్నిపంచాయతీలు సమితులు వెంటనే పంపించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

సవరింపబడిన 1963—64 సాలు బడ్జెటును సమావేశం ఆమోదించింది.

కొత్తపంచాయతీ చట్టంవలన కలిగే లాభాలనుగూర్చి సభ్యులకు రాష్ట్రపరిషత్తు కార్యదర్శి శ్రీ టి. నిరంజనరావు వివరించారు.

ఈ సమావేశానికి సంఘాధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

నెల్లూరువద్ద బియ్యంతో 35 లారీల స్వాధీనం

(మ విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 15:—350 టన్నుల బియ్యం రవాణాచేస్తున్న 35 లారీలను మొన్న ఆర్. డి. ఓ. తహశీల్దారు యిక్కడ స్వాధీనం చేసుకున్నారు.

అనుమతిలేనిదే పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలనుంచి బియ్యం యీలారీలలో ఎగుమతి అవుతున్నట్టు తెలియ వచ్చింది.

ఇటీవల తెనాలిలో సువర్ణకంకణ బహూకృతి నందిన భాగవతారిణి శ్రీమతి రాజకుమారి చౌ.

మోసగించిన నేరానికి రు. 25లు జుల్మానా

అసత్య అర్హతలతో ఉద్యోగానికి దరఖాస్తు

ఏలూరు, డిసెంబరు 13:— తన్ను గురించి అబద్ధపు భోగట్టా ప్రభుత్వోద్యోగికి యిచ్చి మోసగించాడనే ఆరోపణతో వచ్చిన కేసులో ముదాయి కె. మదనమోహన్ అనే అప్పారావుకు రు. 25 లు జుల్మానా, అది చెల్లించనిచో రెండు వారాలు ఖైదు విధిస్తూ, స్థానిక జుడిషియల్ రెండవ తరగతి మేజిస్ట్రేటు శ్రీ ఎ. సద్గురు ప్రసాద్ తీర్పు చెప్పారు.

నేర వివరం: ముద్దాయి సికింద్రాబాదు వాస్తవ్యుడు మాజీ హైదరాబాద్ స్టేట్‌లో కొంతకాలం ప్రభుత్వ గుమాస్తాగానని చేశాడు. తర్వాత కేంద్ర రహస్య పోలీసు శాఖలో హైదరాబాద్‌లో పనిచేశాడు. కారణాంతరాలచేత ఆ ఉద్యోగాలను అతడు విరమించవలసివచ్చింది.

తను షెడ్యూల్డు తరగతికి చెందినవాడననీ, మెట్రిక్యులేషను పరీక్షలో ఉత్తీర్ణుడనయ్యాననీ, ఉద్యోగానికి వలసిన యోగ్యతలు తన కన్ని వున్నాయనీ, వయస్సు 26 ఏళ్లని మొదలయిన అసత్య కల్పనలతో కూడిన దరఖాస్తును గుమాస్తా పని నిమిత్తం పశ్చిమ గోదావరి డివిజన్ తపాలా సూపరింటెండెంటుకు దరఖాస్తు పెట్టాడు. అతని దరఖాస్తును అధికార్లు అంగీకరించారు. అతనిని అవసర్టిఫికెట్ల మాతృకలనువెంట తేవలసిందనీ, వైద్యపరీక్ష పొందవలసిందనీ అధికార్లు ఆదేశించారు. కాని, ముద్దాయి సమాధానం యివ్వలేదు. క్రమంగా అధికార్లకు ఈ ముద్దాయి ఎన్నడూ ఏ పరీక్షలోనూ కృతార్థుడు కావేలేదనీ, దరఖాస్తులో యిచ్చిన జన్మతేదీ కృతకం అని తెలియవచ్చింది.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ డి. మల్లికార్జునరావు కేసు నడిపారు. శ్రీ కె. విష్ణు ముద్దాయి వాదం నిర్వహించారు.

శ్రీ మూలపూరి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రజ్ఞా విశేషాలు

బందరు, డిసెంబరు 10:— శ్రీ మూలపూరి సుబ్రహ్మణ్యశాస్త్రి మరణానికి గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వామి దిగువ సంతాప ప్రకటన చేస్తున్నారు.

"శ్రీ శాస్త్రిగారి నిర్యాణము అంటే ఆధ్యాత్మిక గగనములోనుండి ఒక గొప్ప తార రాలిపోయినట్లే. అద్వైత సిద్ధాంతమును సరిగా అర్థము చేసుకొన్నవారు చాలా అరుదు. అర్థము చేసుకున్నవారిలో అనుభవంలో పెట్టినవారు ఇంకా అరుదు. అట్టి అత్యంత అరుదైనవారిలో శ్రీ శాస్త్రిగారు ఒకరు. వారి జీవిత మంతయు సర్వాత్మ భావము తోను, సర్వభూతదయతోను నడచినదనిన అతిశయోక్తి కానేరదు. వారి హృదయ మెప్పుడూ ప్రేమతో తొణికిస లాడుచుండును. పరమ శాంతులు. సంస్కృతాంధ్రములలో గొప్ప కవీశ్వరులు. వారి గురుభక్తి నిరుపమానము. కార్తిక పురాణాది సామాన్య పురాణములు కూడా వారి దృష్టిలో, సర్వాత్మ భావమును ప్రకటించు అద్వైత బోధకములే. వారు పురాణము చెప్పినను, ఉపన్యసించినను, ప్రసంగించినను వారినోట అద్వైతభావములు తప్ప వేరులేవు. వారి జీవిత మంతయుఅద్వైతభావమయమే. వారు అద్వైత మూర్తులే."

"వారి కుటుంబమునకు, శిష్య వర్గమునకు, సకల శ్రేయస్సులు కలుగుగాక యనినారాయణ స్మరణ పూర్వక ఆశీస్సులు."

నూలుమిలులపై విద్వద్గోష్ఠి

నిడుబ్రోలు, డిసెంబర్ 13:— ఎట్టకేలకు యిప్పటికి మొట్టమొదటిసారిగా ఇండియా ప్రభుత్వ అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వశాఖ భారతదేశంలోని సహకారనూలుమిల్లులపై విద్వద్గోష్ఠి డిసెంబర్ 16, 17, 18 తేదీలలో న్యూఢిల్లీలో ఏర్పాటుచేస్తున్నది.

మానవ జననసంబంధి శరీర శాస్త్రములో తర్ఫీదుకై వైద్య పరిశోధనకు 10 ఫెలోషిప్పులు

1964—65 సంవత్సరములో మానవ జనన సంబంధి శరీరశాస్త్రములో తర్ఫీదు నకై పాపులేషన్—మెడికల్ రిసెర్చ్‌చేయుటకై ది పాపులేషన్ కౌన్సిల్, న్యూయార్కువారు అనేక ఫెలోషిప్పులను ఇవ్వబోతున్నారు.

(ఇవి లభించవలసినవి 40 సంవత్సరాలలోపు పిన్నవయస్కులకు ఇవ్వబడతాయి)

విద్యార్హతలు: 1956 భారతీయ మెడికల్ కౌన్సిల్ చట్టంప్రకారం పరిగణింపబడిన వైద్యశాస్త్రపు బ్యాచులర్స్ డిగ్రీ లేక వైద్యశాస్త్రము, జూలజీ లేక జంతుశాస్త్రములలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (పిహెచ్. డి. లేక ఎమ్. డి.).

అనుభవము: మానవ, జంతు జనన సంబంధి శరీరశాస్త్రము లేక దానికి సంబంధించిన పరిశోధనారంగములో 3 సంవత్సరాల పరిశోధనానుభవము, అభ్యర్థులు తాము నమర్పించడానికి ఒకనిర్దిష్ట పరిశోధనా విషయమును సిద్ధముచేసుకొని వుండి, ఈ రంగములో పనికి తక్కని పరిచయము కలిగివుండాలి. విదేశాలలో తానీపనిని చేయడానికి తగినకారణాలనుచూపాలి.

అర్హత: అభ్యర్థి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, స్థానికసంస్థల, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలైన విశ్వవిద్యాలయములేక పరిశోధనాసంస్థక్రింద పనిచేస్తూవుండాలి. దరఖాస్తును అధికారయుతులైన ఉద్యోగి ధృవీకరించాలి.

ఈ ఫెలోషిప్‌ద్వారా లభించేవి: భారతదేశమునుండి యు.ఎస్. ఎకు, తిరిగి స్వదేశానికి ప్రయాణాపుఖర్చులు, నెలసరి స్టైపెండును యు. ఎస్. ఎ. లో సాక్షికముగా వున్న మినహాయింపబడుతుంది. అభ్యర్థికి లభించే మొత్తం అభ్యర్థి ఏకదమిక్‌హోదా, ఆ అభ్యర్థిపైన ఆధారపడి వుండేవారి సంఖ్యననుసరించి వుంటుంది. స్టైపెండును ఏడాదికి 2,700 డాలర్ల నుండి 5,400 డాలర్లవరకు—మరియు ప్రయాణాపుఖర్చులు లభిస్తాయి. ఫెలోషిప్పులు ఒక ఏడాదిపాటు అమలులో వుంటాయి. ఫెలోషిప్పు 1964 అక్టోబరులో ప్రారంభమౌతుంది. అదేఫెలోషిప్ సంవత్సరం ప్రారంభమయేతేదీ.

లేబొరేటరీని ఎన్నుకొనుట: యు.ఎస్.ఎ. కాక ఇతరదేశాలలోకూడా ఫెలోషిప్పు ప్రదానం ఏర్పాటుచేయబడుతుంది. అయితే పరిశోధన కార్యక్రమానికి అలాంటి ఏర్పాటు ముఖ్యమై వుండాలి.

ఫెలోషిప్ తర్ఫీదుకు తనకు ఏలేబొరేటరీకావాలో అభ్యర్థి ఎన్నుకోవచ్చును. దరఖాస్తును, విద్యాభ్యాసవువథకమును దాఖలుచేసేటప్పుడు అభ్యర్థి తనకుకావలసిన లేబొరేటరీని కూడా సూచించవచ్చును.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేదీ: 1964 జనవరి 15

దరఖాస్తు ఫారములు ఈ క్రిందివారినుండి పొంది వారికే దాఖలుచేయవలెను:

ది డైరెక్టర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్

మెడికల్ ఎన్‌క్లేవ్ (అన్సారీ నగర్) న్యూఢిల్లీ.

DA 63/431

చిట్ టెండరు నోటీసు

నం 3761 ఎం. తేదీ 10—12—63.

దిగువ పనులకు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి విడివిడిగా సీలువేసిన టెండర్లు లంప్సం ఫారములో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి. బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూరుచే 10—1—64 మ. 3 గం. వరకు కోరబడుతున్నవి.

వ. నం.	పని పేరు	ధరావతుసొమ్ము డిపాజిట్టు రు	సెక్యూరిటీ డిపాజిట్టు రు	షెడ్యూలు ఖరీదు రు.న.పై.	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు తీసుకొను కడపటి తేది	దిగువ తేదీలోగా షెడ్యూల్సు సప్లయి	టెండర్లు తీసుకొనుటకు కడపటితేది	కంట్రాక్టు ఫారం	పూర్తి చేయ వలసిన కాలము
1	2	3	4	5	6	7	8	9	10
1.	హై లెవెల్ మెయిన్ కెనాల్ రీచ్ మైలు 86—2—32 నుంచి మైలు 87—1—0 వరకు త్రవ్వకం	3,600	3,600	10-20	31-12-63	4-1-64	10-1-64	లంప్సం	
2	హై లెవెల్ మెయిన్ కెనాలు రీచ్ మైలు 87—3—0 నుంచి 88—2—312 వరకు త్రవ్వకం	8,900	8,900	20-40	డిటో	డిటో	డిటో	డిటో	15నెలలు
3	హై లెవెల్ మెయిన్ కెనాలు రీచ్ మైలు 104—6—0 నుండిమైలు 105—3—0 వరకు త్రవ్వకం	2,100	2,100	10-20	డిటో	డిటో	డిటో	డిటో	12నెల
4.	హై లెవెల్ మెయిన్ కెనాల్ రీచ్ మైలు 112—2—0 నుంచి 115—2—0 వరకు త్రవ్వకం	13,500	13,500	20-40	డిటో	డిటో	డిటో	డిటో	20నెల
5	మైలు 116—0—436 మరియు 117—4—0 మధ్య ఉరవకొండ కట్ త్రవ్వకం, లైనింగు	11,400	11,400	20-40	డిటో	డిటో	డిటో	డిటో	12నెల
6.	మైలు 117—4—0 మరియు 118—2—0 మధ్య ఉరవకొండ కట్ త్రవ్వకం, లైనింగు	16,900	16,900	20-40	డిటో	డిటో	డిటో	డిటో	16నెలలు
7.	మైలు 118—2—0 మరియు 118—7—0 మధ్య ఉరవకొండ కట్ త్రవ్వకం, లైనింగు	26,400	26,400	20-40	డిటో	డిటో	డిటో	డిటో	20నెలలు
8.	మైలు 118—7—0 మరియు 119—4—0 మధ్య ఉరవకొండ కట్ త్రవ్వకం, లైనింగు	35,300	35,300	30-60	డిటో	డిటో	డిటో	డిటో	24నెలలు
9.	మైలు 119—4—0 మరియు 120—0—0 మధ్య ఉరవకొండ కట్ త్రవ్వకం, లైనింగు	44,200	44,200	30-60	31-12-63	4-1-64	10-1-64	డిటో	30నెలలు

2. టెండర్లు 10—1—64 మ. 3—50 గం. కు తెరవబడును. ఆ సమయమున టెండరుదారులుగాని, వారి అధికారము పొందిన ఏజంట్లు గాని హాజరుకావచ్చును.

3. టెండర్లు నిర్ణీతఫారములో ఉండవలెను. సదరు ఫారములు దరఖాస్తుమీద పొందవచ్చును. ఇందుకుగాను సదరు ఖరీదు నగదుగా చెల్లించవలెను. లేదా చలాను దాఖలు చేయవలెను. సదరు సొమ్ము "P.W. III and Other Remittances in favour of the Executive Engineer, P.W.D., Special Division, Rayadrug" వద్దకు పైన తెలిపిన కాలంలో చెల్లించి, సదరుచెలాను చూపించవలెను. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టిపరిస్థితులలోనూ వాపసుచేయబడదు.

4. టెండర్లతో బ్రెజరీ చలానురూపంలో ధరావతుసొమ్ము, ఆయా అంశములకు తెలిపినట్లు డిపాజిట్టు చెల్లించవలెను. సదరు సొమ్ము "రివిన్యూ డిపాజిట్సు" హెడ్ క్రింద జమకట్టవలెను. టెండరుదారులు సదరు సొమ్ముకు రాయదుర్గ, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరుపేర డిమాండుడ్రాఫ్టు గాని, చెక్కుగాని అవి "మంచి"వని ఆయా బ్యాంకుచే సర్టిఫై చేయించి టెండరుతో జతపరచవలెను.

5. హై లెవెల్ కెనాల్ ఏరియా వెలుపలనుంచి, పాలమూరి లేబర్ వగైరా కూలీలతో మట్టిపని త్రవ్వకం చేయుడంలో అనుభవంకల కంట్రాక్టర్లకు ప్రాధాన్యమివ్వబడును.

6. టెండరుదారులు ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్లు టెండరుకు జతపరిచి పంపవలెను. లేనియెడల టెండర్లు నిరాకరింపబడవచ్చును.

7. టెండరులో భాగంగాని, పూర్తిగాగాని ఎట్టికారణములు తెలుపకుండనే నిరాకరించుటకు సూపరింటెండింగ్ యింజనీరుకు హక్కుకలదు.

[సం] పి. ఆర్. గోపాలకృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ యింజనీరు, పి. డబ్ల్యు. డి.,
టి. బి. పి. హెచ్. ఎల్. సి., సర్కిల్, అనంతపూర్.

ఎన్. సి. సి. శిక్షణయందు శ్రద్ధ

యువతీ యువకులకు మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ ఉద్బోధ

విశాఖపట్నం, డిసెంబర్ 13:—ఎన్.సి.సి. (ట్రెయినింగ్) డైరెక్టర్-జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ సర్వంధ ఎన్. సి. సి. శిక్షణ ప్రయోజనంసంబంధించి యిక్కడి యువతీ యువకులకు చెప్పారు. ఈ ప్రయోజనం యువతీ యువకులెల్లరు పొందవలసిందిగా ఆయన ప్రబోధం చేశారు.

ఇక్కడ మెడికల్ కాలేజీ మైదానంలో ఎన్.సి.సి. ప్రదర్శనాలను ఆయనచూసి, యువతీ యువకులకు యిస్తున్న శిక్షణ విధానం తెలుసుకున్నారు. ఆయనవెంట ఆంధ్ర ఎన్.సి.సి. డైరెక్టర్ కమడోర్ సత్యనారాయణ వున్నారు.

ఎన్.సి. సి.శిక్షణ తాత్కాలికంగా కొంతకాలం ప్రారంభమెయిచ్చి తరువాత విరమించేది కాదని, కాలేజీలలో చదివే యువతీయువకులు మూడు సంవత్సరాలు ఈ శిక్షణ పొందాలని నిర్బంధం చేయబడగలదని శ్రీ వీరేంద్రసింగ్ అన్నారు. కేడెట్లనడత, ఉత్సాహంపై ఈ శిక్షణపథకం ఫలితం ఆధారపడి వున్న దన్నారు. విద్యాభ్యాసంతో సమానంగా ఎన్. సి. సి. శిక్షణయందు కూడా విద్యార్థులు శ్రద్ధ వహించాలసిందని ఆయన ఉద్బోధించారు.

STEAM PIPES
బాయిలర్ ట్యూబులు
ఫిట్టింగులు
M. J. PATEL & CO.,
197, Nagdevi St., Bombay-3
PHONE: 324046

నాకాన్

నేటిమండి ఉబ్బసవు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా అభ్యసరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదఔషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 బి. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ—2.

Gamma LAMPS

గమ్మా

లాంపులు
చిరకాలం
పనిచేయునవి

తయారుచేసినవారు:
ట్యూబ్ సప్లయర్స్ లిమిటెడ్,
మద్రాసు-1.

ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ట్యూబ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్,
6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

ఉప డిస్ట్రిబ్యూటర్లు: దక్షిణప్రాంతము
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఎ) ప్రైవేట్ లిమిటెడ్.
6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

అమ్మకం నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా ఈ డిపార్టుమెంటుకు చెందిన దిగువ ప్లాంట్లు బహిరంగ వేలములో అసిస్టెంటు యింజనీర్ (హైవేస్) ట్రాన్సుపోర్టు అండ్ మెషినరి సబ్ డివిజన్, విజయవాడవారిచే 30-12-63 ఉ.11గం.కు అసిస్టెంటుయింజనీర్ (హైవేస్) టి. అండ్ ఎం. సబ్‌డివిజన్, విజయవాడ (బందరు రోడ్డు) వారి ఆఫీసు ఆవరణలో అమ్మబడును.

ఒక్కొక్క ప్లాంటుకు సర్కారు పాట రు. 100 తో ప్రారంభించబడును. పాట పెట్టదలచినవారు అసిస్టెంట్ యింజనీర్ — హైవేస్, వారివద్ద వేలములో పాల్గొనే ముందు ఒక్కొక్క ప్లాంటుకు రు. 25 డిపాజిటు కట్టవలెను. గెలుపొందని పాటదారుల డిపాజిట్ సొమ్ము, వేలం ముగిసిన వెంటనే వాపస్ చేయబడును.

సదరు ప్లాంటులను పై ఆవరణలో ఆఫీసు రోజులలో ఉ. 7—30 గంటలనుంచి 11—30 గం. వరకు మ. 1 గం. నుంచి సా. 5 గం. వరకు పబ్లికుగా తనిఖీ చూచుకోవచ్చును.

గెలుపొందిన పాటదారులు పాట మొత్తములో 25% సొమ్ము తమపేర పాట కొట్టివేయబడిన వెంటనే చెల్లించి, మిగతా సొమ్ము అమ్మకం ఖాయపరచిన తేదీనుంచి 30 రోజులలోగా చెల్లించవలెను. అమ్మకం ఖాయపరచినట్లు వారికి తెలియజేయబడును.

ఇతర అమ్మకం షరతులను appendix X of A. P. W. D. Code విజయవాడ. టి. ఎండ్ ఎం. సబ్ డివిజన్, హైవేస్ అసిస్టెంటు యింజనీర్ ఆఫీసులోని నోటీసు బోర్డుమీద చూచుకొనవచ్చును.

1. ఒక పాత ఆయిల్ ఇంజను, (బల్లు పైపు)

2. సింగిల్ సిలెండర్ పెట్రోల్ టిన్నర్ యింజన్ నం. 58915 గుడ్విన్ కాంక్రీట్ మిక్సర్:— 1 నం.

డివిజనల్ యింజనీర్ (హైవేస్)
టి. అండ్ ఎం. డివిజన్, విజయవాడ.

గ్రామీణ ప్రజలలో కుటుంబనియంత్రణ ప్రచారం

ఇతోధికంగా జరగాలని శ్రీమతి ప్రేమలతాగుప్త సలహా

బాపట్ల, డిసెంబరు 13:— ఆంధ్రప్రదేశ్ కుటుంబనియంత్రణబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త శ్రీ సరస్వతి మెమోరియల్ బాలికా పాఠశాలయందు శ్రీ వెలగపూడి దక్షిణామూర్తి అధ్యక్షతన జరిగిన రోటరీ సమావేశంలో ప్రసంగిస్తూ, కుటుంబ నియంత్రణ పథకం గ్రామీణప్రాంతాలలో ఆశించినంతగా ఆచరించబడుటలే దన్నారు. ఆ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా యివ్వబడుతున్న కుటుంబ నియంత్రణ సాధనాలు నయ్యో ప్రంటు, జెల్లీలు, ఫోంటాబ్ లెట్లు ప్రజలు ఉపయోగించక వృథా అవుతున్న వన్నారు. ఆధునిక ఔషధాలవల్ల శిశుమరణాలసంఖ్య తగ్గి నదని, కాని జనాభా వుత్పత్తి మాత్రం తగ్గలేదని చెప్పారు.

నేడు ఆధ్యాత్మికంగాను, సాంఘికంగాను, మానవుల దృక్పథం మారిన దన్నారు. జనాభా విశేషంగా పెరిగిపోతున్న దన్నారు. దానిని అరికట్టడం అవసరమని చెప్పారు. జనాభా పెరుగుదలను అదుపులో పెట్టనంతకాలం నిరుద్యోగ ఆహార సమస్యల పరిష్కారం జాతీయ ఆదాయాభివృద్ధి సాధ్యపడదని స్పష్టీకరించారు. దానికిగాను ప్రభుత్వం, సాంఘిక సంస్థలు, ప్రజలు ఒక విస్తృత కార్యక్రమాన్ని చేపట్టవలసివున్నదని ఆమె చెప్పారు.

శ్రీమతి ప్రేమలతాగుప్త భారతదేశంలో కుటుంబ నియంత్రణోద్యమ స్థాపన, దాని అభివృద్ధిని గూర్చి వివరించారు. ప్రథమ, ద్వితీయ ప్రణాళికలయందు రూ. 65,476 లక్షలు యీ కార్యక్రమాలకు కేటాయించబడటం జరిగిందని, కాని ఆ ధనాన్ని వ్యయపరచబడటం జరుగలేదనీ, అన్నారు. మూడవ ప్రణాళికయందు రూ. 30 కోట్లు యీ కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం యీ కార్యక్రమాలు చేపట్టినా, స్వచ్ఛందసేవకులకు ప్రోత్సాహమివ్వాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్రింద పనిచేసు వ్వారికి గ్రామీణ ప్రాంతాలలో గృహ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న కృత్రిమపరికరాలు గ్రామీణ ప్రాంతం ప్రజలు వినియోగించడం లేదని, కనుక, ఈ కుటుంబ నియంత్రణకు కొత్త పద్ధతులలో పరిశోధన జరగా లన్నారు.

గ్రామీణకుటుంబ నియంత్రణక్లినిక్ నడుపబడుటకు ప్రభుత్వం నాటికి నూరుపాళ్ళు గ్రాంటు యిచ్చునని రోటరీ క్లబ్బు వారిని ఒక క్లినిక్‌ను నడుపవలసిందని సలహా యిచ్చారు. శ్రీ కర్లపూడి వెంకటేశ్వర్లు వందనసమర్పణ చేశారు.

కుమారి సి.హెచ్. కమలాదేవి, ప్రధాన ఉపాధ్యాయిని గ్రామ సేవికల శిక్షణ శిబిరంలోని గ్రామ సేవికలను కూడా తీసుకొని వచ్చారు.

ఇల్లు పగులకొట్టి రు. 950 చోరీ

స్త్రీ అరెస్టు

ఒంగోలు, డిసెంబరు15:—ఒంగోలులో ఒక ఇంటితాళము పగులగొట్టి సుమారు రు 950ల విలువగల బంగారు నగలు, రొఖం అపహరించగా, శ్రీ కె. హనుమంతరావు(అసిస్టెంటు పోలీసు సబ్ యిన్స్పెక్టరు)దర్యాప్తు జరిపి మూడు గంటలలో కె. వెంకమ్మ అనే స్త్రీని అరెస్టుగావించి, మొత్తము ఆస్తి స్వాధీనము చేసుకొన్నారు.(ప.వి.)

అమర్తలూరు సమితిలో ఎన్. జి. ఓల సంఘం

తెనాలి, డిశంబరు 10:— అమర్తలూరు పంచాయతీ సమితిలోని యన్. జి. ఓల సంఘ స్థాపనకు శ్రీ యస్. బాలాజీసింగ్, (బి. డి. ఓ.) అధ్యక్షతను యిటీవల సభ జరిగింది. శ్రీ పి. వి. కృష్ణారెడ్డి (గుంటూరు జిల్లా సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు) సభను ప్రారంభించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి వెంకట సుబ్బయ్యచౌదరి పతాకావిష్కరణ చేశారు. సభకుసమితి అధ్యక్షుడు శ్రీ జొన్నకూటి ఆదినారాయణ అధ్యక్షతవహించారు. శ్రీయుతులు పి. వి. కృష్ణారెడ్డి (డిప్యూటీ రిజిస్ట్రారు, గుంటూరు) మిక్కిలినేని భగవంతరావుమాట్లాడారు.

కార్యవర్గానికి దిగువ పేర్కొన్నవారు ఎన్నుకోబడ్డారు.

శ్రీ ఆర్. సుబ్బారావు:అధ్యక్షుడు, శ్రీ జె. వెంకటేశ్వర్లు:కార్యదర్శి, శ్రీ బి. వి. సుబ్బారావు కోశాధికారి నలుగురు సభ్యులు. (ప.వి.)

జగ్గయ్యపేట పంచాయతీసమితి ఇటీవల గురుపూజోత్సవం జరిపింది. ఆదర్శ ఉపాధ్యాయుడు శ్రీ తిరుపతయ్యను సమితి అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. జి. కె. యం. ప్రసాద్ సత్కరిస్తున్న దృశ్యం. జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ వీరయ్యచౌదరి ప్రసంగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్కేంద్రాలు

సంస్థాపనకు జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ సంసిద్ధత

నెల్లూరు, డిసెంబరు 15:—ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది ఫాంట్రీలు నెలకొల్పడానికి జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఒక సంసిద్ధతను తెలియజేసిందని, ఈవిషయంలో రాష్ట్రప్రభుత్వంతో ఒడంబడిక కుదిరిందని ఇండియాలోని జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఏజెంటు ట్రేడ్ కమిషనర్ శ్రీ హెచ్. జె. సేక్ నెల్లూరు యిక్కడ చెప్పారు.

హైడల్, థర్మల్ విద్యుత్కేంద్రాలు 30 60 మెగావాట్లుగలది నిర్మించడానికి జర్మన్ డెమోక్రాటిక్‌రిపబ్లిక్ అంగీకరించినదని కూడా ఆయన చెప్పారు.

నెల్లూరులోని భారత—జర్మనీ మిత్రమండలి ఆహ్వానంపై శ్రీ సేక్, డాక్టర్ హెచ్. వింక్లర్ (జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆర్థిక సలహాదారు, జర్మన్‌ఆగ్నేయాసియా సంఘం ఉపాధ్యక్షుడు)యిక్కడికి వచ్చారు.

డాక్టర్ వింక్లర్ ప్రయివేటు పారిశ్రామికులకు ఇండియాలో పరిశ్రమలు స్థాపించడానికి జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ 65మందికి లైసెన్సులు మంజూరుచేసిందన్నారు. ఆ పరిశ్రమలలో ఒకటి హైదరాబాద్‌లో రేడియో సెట్లు తయారు చేస్తున్న ఫ్యాక్టరీ అన్నారు.

రోటరీక్లబ్, భారత—జర్మన్ మిత్రమండలి సభ్యుల సమావేశంలో డాక్టర్ వింక్లర్ ప్రసంగించారు. భారత దేశానికి యంత్రాల నిర్మాణంలో, విద్యుత్, పెట్రో—కెమికల్ పరిశ్రమలలో సాంకేతిక సహాయం చేయడానికి తన ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని ఆయన తెలియజేశారు.

ఆయన భారత —సోవియెట్‌సాంస్కృతిక మిత్రమండలి సమావేశంలో కూడా మాట్లాడారు.

మంగళగిరి సమీపంలో స్కూలుభవనశంకుస్థాపన

మంగళగిరి, డిసెంబరు 13 :— మంగళగిరి పంచాయతీ సమితి 11 వేల రూపాయల కిమ్మతుతో తాడేపల్లి ఏరియా పోలకంపాడులో నిర్మించు ప్రాథమిక పాఠశాలభవన శంకుస్థాపనోత్సవం మాజీ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్యచౌదరి జరిపారు.సమితి అధ్యక్షుడు శ్రీ ఆకుల ధర్మలింగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

సభకు వంఘ సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీ నారాయణ, జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు శ్రీ కె. లక్ష్మయ్య హాజరైనారు

• • •

ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ డైరెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, జిలా ఆఫీసరు శ్రీ కె. లక్ష్మయ్య జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీ నారాయణలతో మంగళగిరి పంచాయతీ సమితి సందర్శించారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. ధర్మలింగేశ్వరరావుల్లా కుఆఫీసరు శ్రీఎస్. చక్రవర్తి (ఐ. ఎ. ఎస్) లు సమితి ఏరియాలోని అభివృద్ధి కార్యక్రమాలను గురించి చెప్పారు. ఇప్పట వున్న ప్రభుత్వ డ్రస్ మేకింగు సెంటర్ తనిఖీ చేశారు.

సెంటరు మాస్టరు శ్రీ ఎం. ఎ. రజాకు అభివృద్ధి పనులనువివరించారు.

మంగళగిరి ఆలయంలో వైకుంఠఏకాదశి కార్యక్రమం

మంగళగిరి, డిసెంబరు 13 :— మంగళగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి క్షేత్రములో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారదర్శన మహోత్సవము 26 వ తేదీన జరుగునని ఆ నాడు జరుగు భజన పోటీలు జరుపబడి గెలుపొందిన వారికి బహుమతులు యివ్వబడునని దేవస్థానం ప్రకటించింది.

ఎర్రంపేటలో ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం

కొయ్యలగూడెం, డిశంబరు 10:—ఇప్పటికి నాలుగు మైళ్ళ దూరంలో గల ఎర్రంపేట గ్రామంలో నూతనంగా నిర్మింపబడిన ప్రాథమిక పాఠశాలకు శ్రీ పి. భద్రాచలం (గోపాలపురం బి. డి. ఒ.) ప్రారంభోత్సవం చేశారు. జెండా ప్రతిష్ఠాపన శ్రీమారిన నీరస్వామి చేశారు. శ్రీ ముళ్ళపూడి వీరన్న అధ్యక్షతను సభ జరిగినది. సభలో శ్రీ ఇ. సత్యనారాయణ, శ్రీ పి. సత్యనారాయణ, శ్రీఆర్. సిద్ధాంతి, శ్రీసి. సి. సోమయాజులు, కుమారి జయలక్ష్మి, పి. పి. నారాయణమూర్తి, వి. మోజెస్ ఉపన్యసించారు. శ్రీ రామదాసు(హెచ్. ఎమ్.) నందనంసమర్పించారు. పాఠశాలకు శ్రీ ముళ్ళపూడి వీరన్న 1,500 విలువగలస్థలం దానం చేశారు. గ్రామస్థులు భవనం నిర్మించారు.తేనీటివిందు జరిగింది.

ఉజ్జయినిలో ఇటీవల జరిగిన కాళిదాస్ సమారోహ్‌లో సంస్కృత నాటక పోటీలలో కుమార సంభవమునకు ఉత్తమ బహుమతిని నృత్యనికేతన్ పక్షమున డాక్టర్ కట్జూవద్దనుంచి రోలింగ్‌షీల్డును శ్రీ నటరాజ రామకృష్ణ అందుకుంటున్న దృశ్యం

'రాష్ట్రంలో కళాకారులను అధికంగా ప్రోత్సహించాలి'

నటరాజ రామకృష్ణ సన్మానసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబర్ 15—రాష్ట్రంలో తెలివిగల కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా కలదనీ, తద్వారా అఖిలభారత పోటీలలో జయం పొంది ఆంధ్రప్రదేశ్‌కు వారు మరింత గౌరవం చేకూర్చగలరనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్నరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

ఉజ్జయినిలో కాళిదాస నాట్యసమారోహ నవంబరునెలలో నిర్వహించిన అఖిలభారత సంస్కృత నాటక పోటీలలో నటరాజ రామకృష్ణ, వారి బృందానికి మొదటిబహుమతివచ్చినసందర్భంగా వారి గౌరవార్థం రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఒక సభ ఏర్పాటుచేసింది. ఆసభకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. నటరాజును, వారి బృందాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. ఇటువంటి ప్రతిభగల కళాకారులను ప్రోత్సహిస్తే అఖిలభారత సాంస్కృతికస్థాయిలో ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు అఖండగౌరవం వారు సముపార్జించగలరని పేర్కొన్నారు.

నటరాజ, స్వర్ణలతల ప్రతిభను ముఖ్యమంత్రి కొనియాడారు. స్వర్ణలత నృత్యాలు ఆనందదాయకంగా ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆమె ఒకరోజున అధికగౌరవం తీసుకురాగలదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు.

అంతకుముందు అకాడమీ ప్రధానకార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు మొదటి బహుమతిని సంపాదించగలిగినందుకు నటరాజ బృందాన్ని ప్రశంసించారు. నటరాజ ప్రతిభను అభివర్ణిస్తూ ఒక సన్మానపత్రం ఈ సందర్భంగా ఆయనకు సమర్పించారు.

నటరాజ రామకృష్ణ సముచిత రీతిని సమాధానమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో నృత్యకళ అంతగాకనుపించదనే వాదనను ఆయన ఖండించారు. అఖిలభారత సంస్కృత నాటక పోటీలలో తమబృందానికివచ్చిన మొదటిబహుమతి మనరాష్ట్రంలో నృత్యకళ దినదినాభివృద్ధి పొందుతున్నదని చాటిచెప్పుతున్నదని నటరాజ పేర్కొన్నారు. ఆదిగాక తన ''నృత్యనికేతన్''భారత దేశం నలుమూలలలోని విద్యార్థులను ఆకర్షిస్తున్నదని వక్కాణించారు. రాష్ట్రం గొప్ప నృత్య కేంద్రంగా విరాజిల్లగలదనిచెప్పారు. పెద్దల ప్రోత్సాహంతో అఖిల భారత పోటీలలో ఇంకో రెండు సంవత్సరాలు మొదటి బహుమతి సంపాదించగలమనీ, తద్వారా ''ఈ కప్పును'' శాశ్వతంగా నిలబెట్టుకోగలమనీ వివరించారు.

అకాడమీ కోశాధికారి శ్రీ బి. శివచంద్ర అభినందనలు తెలిపారు.

తరువాత కాళిదాస ''కుమార సంభవం'' సంస్కృతంలో ఈ బృందంచే ప్రదర్శించబడినది.

శివుని పాత్రను శ్రీ ఆర్. గోపాలరావు, రతీదేవి పాత్రను కుమారి స్వర్ణలత ధరించి అమోఘంగా నటించారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి,హైదరాబాద్‌లోని కొంతమంది విదేశ పౌరులు ఈ సమావేశానికి హాజరయారు.

వివాహమహోత్సవం

భీమవరం, డిసెంబరు 14:— శ్రీ పాలూరి రామమూర్తి (హెడ్‌కరణం)తృతీయ సోదరి చిరంజీవి సౌభాగ్యవతి సీతామహాలక్ష్మికి, జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు శ్రీ కాళ్లకూరి వీర్రాజు ద్వితీయ పుత్రుడు శ్రీ సంత్ ప్రసాదరావుకి యిచ్చట వైభవంగావివాహంజరిగింది. (ప. వి.)

అసెంబ్లీ స్పీకరు అసహాయత

హైదరాబాద్, డిసెంబర 14:— అసెంబ్లీ సిబ్బందిపై తనకు కంట్రోలులేదనీ, అజెండా సభ్యుల తీర్మానాలను వాంఛించిన రూపంలో సమూదు అయేటట్టు చూడడం సాధ్యపడడం లేదనీ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అసెంబ్లీ సమావేశంఆఖరిరోజునఅంటే నిన్న శాసనసభలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

తాము ప్రభుత్వదృష్టికితీసుకువస్తూ ప్రతిపాదించదలచిన తీర్మానాలగతి, స్వల్పవ్యవధి తీర్మానాల సంగతి ఏమయినదని ప్రశ్నోత్తరాల సమయం పూర్తిఅయినవెంటనే చాలామంది సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ విశ్వేశ్వరరావు, శ్రీ వంకాసత్యనారాయణ, శ్రీ గుంటూరుబాపనయ్య, శ్రీ తెన్నేటివిశ్వనాథం తాము ప్రతిపాదించ దలచినతీర్మానాలనుగురించి, అసెంబ్లీ సమావేశంముగిసే లోపలఅంటే డిసెంబరు 13 వ తేదీలోపల వాటికి సమాధానాలు వచ్చే ఏర్పాటుచేస్తానని స్పీకరు ఇచ్చిన సమాధానాన్ని గురించి ప్రస్తావించారు. స్వల్పవ్యవధి ప్రశ్నలకు ఒకవారంలోపల మంత్రులు సమాధానం ఇవ్వాలని వారు కోరారు.

అసెంబ్లీసిబ్బందిపై తనకు ఎట్టి అధికారం లేదనీ ఏదైనా ఒకటి చేయనందుకు ఎవరిపైనా చర్యతీసుకోడానికి తనకు అధికారంలేదనీ, స్వల్పవ్యవధిప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసిందిగా మంత్రిని తానునిర్బంధించలేననీ, తానుచెప్పదలచిన విషయాలను, ప్రత్యేకించి సమావేశం సమాప్తంకానున్న సమయంలో బలవంతంగా సభ్యులు తనచేత చెప్పిస్తున్నారనీ స్పీకరు వివరించారు.

శ్రీతెన్నేటి:మీపరిస్థితిని నేను గ్రహించాను. అయితేస్వల్పవ్యవధిప్రశ్నకునేను నోటీసు ఇచ్చాను దానిని మీరు దాఖలుచేసుకున్నారు. డిసెంబరు 13 వ తేదీలోపల దానికి సమాధానం ఇవ్వాలని దానిపైన మీరు వ్రాశారు.

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కలుగజేసుకుని జిల్లాలనుంచి ట్రంకు టెలిఫోన్‌ద్వారా సమాచారం సేకరించడానికి మంత్రులు ప్రయత్నిస్తున్నప్పటికీ ఒక్కొక్కప్పుడు సమాచారం అందడంలేదని వివరించారు.

స్పీకరు: ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చే ఒక తీర్మానాన్ని దాఖలుచేసుకున్నప్పుడు దానికి సమాధానం ఇవ్వడం మంత్రివిధి. మంత్రులు తమ బాధ్యతలను తప్పించుకోలేరు.తగిన వ్యవధియిచ్చినప్పుడు సమాచారం అందలేదని మంత్రులు చెప్పడం సముచితంగా లేదు. నిబంధనావళి కమిటీ ఈ సందర్భంగా కొన్నిమార్పులు చేస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల: సభ్యులహక్కులను స్పీకరు మాత్రమే నిలబెట్టగలరు. మీకే అది సాధ్యపడనిచో ఇక మేము చేయగలిగినది ఏమి ఉంది?

అమ్మకంపన్ను చట్టంలో లోపాలు

తొలగించాలని మంత్రికి విజయవాడ వర్తకుల విజ్ఞాపన

హైదరాబాద్, డిసెంబర్ 14:— ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను కొత్తచట్టం, అందుకు సంబంధించిన నిబంధనలలోని లోపాలను తొలగించాలని కోరుతూ నేడిక్కడ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి విజయవాడ కమర్షియల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అనుమాలశెట్టి శ్రీరాములు, మరినలుగురుసభ్యులు ఒకవిజ్ఞాపనను అందజేశారు.

కొత్తచట్టం, నిబంధనలలోని కొన్ని సూత్రాలు ఎక్కువహానిని కలిగించగలవని విజ్ఞాపనలో పేర్కొనబడింది. లోపాలు సవరించబడితే ప్రభుత్వానికి మరింతగా సహకారం ఇవ్వడానికి నిలుపడగలరని హామీ ఇచ్చారు.

శ్రీ వి. వెంకటరామారావు, శ్రీ జె. రామస్వామిగుప్త, శ్రీ ఏ. వి. ఎస్. శర్మ, శ్రీ కె. పి. శాస్త్రి కార్యదర్శి, కమర్షియల్‌టాక్సెస్ కమిషనర్ శ్రీ ఎస్. టి. రాజాను కూడా కలుసుకుని ఈ విజ్ఞాపనప్రతిని అందజేశారు.

ఈ సమస్యలను శ్రద్ధగా పరిశీలించి, అవసర చర్యలను తీసుకోగలమని మంత్రి, కమిషనర్ వాగ్దానం చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ కొత్త రిజిస్ట్రారు

శ్రీ యం. వి. రాజగోపాల్?

విశాఖపట్నం, డిసెంబర్ 14:—ప్రస్తుతం నెల్లూరుజిల్లా కలెక్టరుగా వుంటున్న శ్రీ ఎం.వి. రాజగోపాల్ (ఐ. ఎ. ఎస్.) ఆంధ్రయూనివర్శిటీ కొత్త రిజిస్ట్రారుగా త్వరలో చార్జీ తీసుకోగలరని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనను యూనివర్శిటీ అంగీకరించిందని లాంఛనప్రాయంగా ప్రభుత్వం యీ నియామకాన్ని అంగీకరించగా ఆయనను యీ ఉద్యోగానికి నియమించడమే తరువాయి అన్నీ కూడా తెలియవచ్చింది.

ప్రస్తుతం రిజిస్ట్రారుగా వుంటున్న శ్రీ కె. వి.గోపాలస్వామి డిసెంబరు 18వ తేదీని పదవి నుంచి విరమింపగలరు.

ఆయన పదవీవిరమణచేసిననాడే కొత్త రిజిస్ట్రారు ఉద్యోగంలో చేరగలరో లేక మరి కొంత వ్యవధిపట్ట గలదో తెలియదు.

పిరాట్లంక పంచాయతీ భవనం శంకుస్థాపన

రేపల్లె, డిసెంబరు 10:—రేపల్లె పంచాయితీ సమితిలోని పిరాట్లంకపంచాయతీభవనానికి యిటీవల స్థానిక శాసనసభ్యుడు శ్రీ కొరటాల సత్యనారాయణ శంకు స్థాపన చేశారు.

స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ముత్తిరెడ్డి శ్రీరాములు సభాగతులకు స్వాగతం చెప్పి, భవన నిర్మాణానికి గ్రామస్థులు, సమితి అధికారులు తగిన సహకారం ఇవ్వవలెనని కోరారు.

శ్రీ సత్యనారాయణ గ్రామ పరిపాలన అంతా పంచాయతీలు నిర్వహించవలసి ఉన్నందున ప్రతి పంచాయతీకి భవనం అవసరమని యీ గ్రామస్థులు భవన నిర్మాణానికి పూనిక వహించడం ప్రశంసనీయమన్నారు.

సమితి, సి. ఎస్. ఆర్, శ్రీ సుబ్బారావు, పంచాయతీ ఆఫీసరు శ్రీ ఎం.రామమోహనరావు ప్రసంగించారు.

శ్రీ శ్రీరాములు వందన సమర్పణ గావించారు.

ఇవి చేసి సుఖపడండి

ఈ క్రిందివి చౌకగా, సులువుగా చేసే పద్ధతులు చేతిపనులు పుస్తకంలో ఉన్నాయి.

అత్తర్లు	తిలాలు	సంటిపోయుకి	బలహీనతకు
సెంట్లు	కాయలు	రక్తాన్నాపేసి	అతిమూత్రం
పోసేడ్లు	సబ్బులు	దంతపేష్టులు	అజీర్ణానికి
హేరాయిల్సు	వార్నీషులు	మూలశంకకు	విషాల విరుగుళ్లు
అగరొత్తులు	పౌడరుస్నోలు	గుండెజబ్బుకు	వాత పైత్యాలకు
సిరాలు	మొటిమలకు	శరీర నొప్పులు	ఇంకా చాలా రకాలు

చేతిపనులు ధర రూ. 3—50. పోష్టుఖర్చు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరంవ్రాస్తే వి. పి. పోష్టులో మీకో పుస్తకం పంపబడును.

ఝాండు
చ్యవనప్రాశ
అవలేహ

శరీర దార్ఢ్యతకు పునరుజ్జీవనమునకు
నిరూపితమైన
ఆయుర్వేద ఔషధము

Telu. 63-64



A GEM AMONG SWEETS MORTON'S LACTOBONBONS

పిల్లవృదు శ్రేష్ఠమైన మార్టన్స్ లాక్టోబాన్‌బాన్‌లను కొనండి. ఈ పేరు కాగితముమీద వ్రాసియుండి.

తయారు చేసినవారు : MORTON

రత్నాలవంటి అంశాలు:

★ మార్టన్స్ లాక్టోబాన్‌బాన్‌ల ప్రథమ ఉత్పత్తిదార్లు.
★ ఇందలి దినుసులు శుద్ధమైనవి, పుష్టికరమైనవి.
★ ఇవి చక్కటి రుచి గలవి.
★ ఇండియాలో అత్యధికమైన అమ్మకం కలిగియున్నవి.

ఉత్తమరకపు కన్ఫెక్షనరీ, గడ్డపాలు తయారు చేయువారు

ప్రపంచమందంతటా ప్రఖ్యాతిచెంది, నమ్మికగా 'సాన్ఫోరైజ్డ్' ట్రేడ్ మార్కు భారతదేశపు నూలు బట్టల ఎగుమతిని పెంపొందించగలదు

'సాన్ఫోరైజ్డ్' ట్రేడ్ మార్కుగల గుడ్డలను తయారుచేయుటకు 40 దేశాలలో, 400 బట్టల మిల్లులకు లైసెన్సులు యివ్వబడినవి. ప్రపంచమందంతటా లక్షలాది ప్రజలకు ప్రఖ్యాతిచెంది, నమ్మికగలది. వారికి, బట్టల వ్యాపారులకి, 'సాన్ఫోరైజ్డ్' ట్రేడ్ మార్కు నమ్మికను, సమపాళ్ళలో కుంగుడల ప్రమాణాన్ని అదుపులో వుంచుటకు సూచించును. ట్రేడ్ మార్కు యజమానులైన క్లూయెట్ పీబోడీ అండ్ కం. ఇన్‌కార్పొరేటెడ్‌వారి సాంకేతిక నిపుణులచే భారతదేశంలోను మరియు యితర దేశాలలోనుకూడా యీ ప్రమాణాన్ని ఖచ్చితంగా అమలుపరుస్తున్నారు. 'సాన్ఫోరైజ్డ్' లేబిలుగల నూలు గుడ్డలు

ఒకే మాదిరిగా అంతర్జాతీయ ప్రమాణంలో పనిచేస్తాయి — అవి చాలకంగా కుంగనివి. నూలు బట్టలను విరివిగా ఎగుమతి చేయగలందులకు భారతదేశానికి యీ ట్రేడ్ మార్కు సహాయపడగలదు. మూడవ ప్రణాళికలో నిర్ణయించిన 800 మిలియన్ల గజాల గుడ్డను ఎగుమతిచేసి తద్వారా అమూల్యమగు విదేశీ మారక ద్రవ్యాన్ని సముపార్జించుటకు బహుశా అంతకుమించి కూడా — పరిశ్రమలో యిరోధికముగా తోడ్పడగలదు.

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫోరైజ్డ్' ట్రేడ్ మార్కునకు అధికారులైన క్లూయెట్ పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఏలో సంస్థాపితము) వారిచే ప్రమాణింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు కుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫోరైజ్డ్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము యిస్తారు.

వివరములకు : 'సాన్ఫోరైజ్డ్' సర్వీసు, 93, మెరీన్ డ్రైవ్, బొంబాయి-2

Shus. SAN 2014 TE

Printed and Published by S. V.SWAMY. B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published atVijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉపయం

ఆంధ్రప్రభ

ళం 2337

★ ★ Regd. No A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య [redacted]

సంపుటి : 28 సంచిక : 333 విజయవాడ 17-12-1963 మంగళవారం 6 పేజీలు 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార విక్రయకర్తలగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి.	31—00	34—00

నరుని కేమి తెలుసు వానరుని ప్రేమ

గుంటూరు, డిసెంబరు 16:—వానరుడి ప్రేమ వానరుడికే తెలుసు. ఆ మాటకొస్తే అంత కెక్కువ తెలుసు. అంతా నాటిద్దతే అనుకోలేం. అంతఃకరణ జాతి ఏదైనా కోతికి ఉంది. ఇక్కడ 20 రోజులుగా పౌరులను ఆశ్చర్యపరుస్తున్న సంఘటనవల్ల తేలిన సంగతి ఇది. తల్లి చనిపోగా ఒక ఆడకోతి ఒక కుక్కపిల్లను చేకదీసి తీసుకుపోయి ప్రాణప్రదంగా పెంచుతున్న ఉదంతమిది. కంటికిరెప్పలా కాచుకుంటూ చంటిపాపలా సాకుకుంటూ, పాలిచ్చి గుండె కద్దుకొని శాఖావంక్రమణం చేస్తూ చూపరుకు ఆర్ద్రత, ఆశ్చర్యం కలిగిస్తున్నది వానరం.

అస్సాం సరిహద్దులో భారత గస్తీదళాలపై పాక్ సైనికుల కాల్పులు

సైనికాధికారుల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించి వెంటనే తిరిగి కవ్వింపు చర్యలు

—: x :—

పాక్ సైనిక సన్నాహాల ఫలితంగా లాతితిల్లా-దుమాబారి ప్రాంతంలో సైతం ఉద్రిక్త పరిస్థితి

షిల్లాంగ్, డిసెంబర్ 16:—

యునైటెడ్ ఖాసీ. జయంతియా కొండల సరిహద్దులవద్ద లోథా చెర్రా సమీపంలో వున్న ఇండియా గస్తీ సావరాలపై తూర్పు పాకిస్తాన్ సైనికులు నేడుకూడా కాల్పులు సాగించారు నిన్న రెండు గంటలసేపు తప్ప గత 8 రోజులుగా పాకిస్తాన్ సైనికులు నిరంతరం కాల్పులు కొనసాగిస్తూనే వున్నారు.

భారత సరిహద్దులవద్దనున్న ఒక ఔట్ పోస్టుకు రేషన్ పదార్థాలు తీసుకువెడుతున్న ఇండియా గస్తీ పోలీసులపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపారు. కాల్పులవల్ల జననష్టం ఆస్తినష్టం జరిగినట్లు ఇంతవరకు సమాచారం అందలేదు.

నిన్న ఉదయం రెండుగంటలసేపు మాత్రం పాకిస్తాన్ సైనికులు కాల్పులు విరమించారు. నిన్న సాయంకాలం వరకు కాల్పులు జరుగుతూనే వున్నవని, అధికారులకు సమాచారం అందింది.

అస్సాం ప్రాంతం, తూర్పు పాకిస్తాన్ సేనానులు, కావించుకొన్న కాల్పుల విరమణ ఒప్పందాన్ననుసరించి నిన్న ఉదయం,లాతితిల్లా—దుమాబారి ప్రాంతంలో కాల్పులు విరమించబడ్డాయి.

కాని అచ్చట తూర్పు పాకిస్తాన్ సైనిక దళాలు "యుద్ధ సన్నాహాలను పోలిన ప్రయత్నాలు" కావించడంవల్ల కాల్పులు విరమించబడినప్పటికీ, ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే పరిస్థితి ఏర్పడినదని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

నిన్న సుతల్‌కండిలో అస్సాం ప్రాంతం, తూర్పు పాకిస్తాన్ సేనానుల మధ్య జరిగిన సమావేశంలో కాల్పులు విరమించడానికి అంగీకారం కుదిరినది కాని, సరిహద్దు కిరుప్రక్కల వున్న ఉభయపక్షాల దళాల ఉపసంహరణ దూమాబారి ప్రాంతంలో భారత వ్యవసాయదారులు పండించుకొనే పంటలు మున్నగు ప్రధాన సమస్యలపై అంగీకారం కుదరలేదు.

తొలి వార్తలు

షిల్లాంగ్, డిసెంబర్ 16:—అస్సాం,తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో కాల్పులను విరమిస్తూ నిన్న ఉదయం ఒడంబడిక కుదిరింది.

[మిగతా 3 వ పేజీలో]

చిత్రజగత్తు!



'ఒరేయ్! తెలుగుమాష్టారిఅబ్బాయీ కార్తీకమాసం వెళ్లిపోయింతదా! దిఇంకా ఉపవాసాలేమిట్రా?'

'కార్తీకమాసమయితే వెళ్లిపోయింది గానీ...మా నాన్న జీతాలు యింకా రాలేదుగా!...'

ముఖ్యమంత్రి నిర్వహించే శాఖలు

—•—

పెక్కింటిని ఇతరమంత్రులకు అప్పగించడానికి నిశ్చయం

హైదరాబాద్, డిసెంబర్ 16:— తాను ప్రస్తుతం నిర్వహిస్తున్న శాఖలలో సాధారణ పరిపాలనశాఖ మాత్రం తన అధీనంలో ఉంచుకుని, మిగతావాటిని ఇతర మంత్రులకు అప్పగించడానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిర్ణయించుకున్నారు.

తత్ఫలితంగా మంత్రుల శాఖలలో స్వల్ప మార్పులు జరుగగలవు. త్వరలో ఈ సందర్భంగా ప్రకటన వెలువడగలదని అనుకుంటున్నారు.

శాసనసభ శీతాకాల సమావేశానంతరం తన శాఖలను తగ్గించుకుని, జిల్లాలలో పర్యటించి, ప్రజలతో మరింత సన్నిహితత్వాన్ని నెలకొల్పుకొడానికి ఎక్కువకాలాన్ని వినియోగిస్తానని శ్రీ సంజీవరెడ్డి లోగడ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

భవనాల నిర్మాణం, కమ్యూనికేషన్స్‌తోసహా మొత్తం పబ్లిక్‌వర్క్స్ శాఖనంతనూ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నిర్వహిస్తారని, ప్రస్తుతం భవనాల నిర్మాణం, కమ్యూనికేషన్స్ శాఖను చేస్తున్న శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌కు హోమ్‌శాఖ ఇస్తారని, మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యకు భారీ పరిశ్రమలను కూడా అప్పగిస్తారని, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాచార శాఖనుకూడా నిర్వహిస్తారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

జమ్మలమడుగులో కొట్లాట

—•—

ముగ్గురికి గాయాలు : మరొకనిపై కాల్పు

హైదరాబాద్, డిసెంబరు 16 :— కడపజిల్లా జమ్మలమడుగు గ్రామంలో సంభవించిన ఒక తగాదాలో పదిమంది, మరికొంతమందిపై దాడిచేసిన ఫలితంగా ముగ్గురు గాయపడ్డారని, ఒక వ్యక్తి కాల్పులకు గురైనాడని నేడిక్కడకు అందిన పోలీసు సమాచారంద్వారా తెలియవచ్చింది.



"పన్నెను సాలీ దొకండు
సన్నని నునుదారమ్ముల
ఉన్నను లేదనిపిం'చెడు'
చిన్నివలను - చేరకుమటు"

ఢిల్లీలో కార్మికుల ప్రదర్శనలు

—•—

అధిక ధరలకు నిరసనగా

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— అధిక ధరలకు, అవినీతికి వ్యతిరేకంగా వృత్తివేతనాలకు నిరసనగా నేడు పార్లమెంటు భవనం ఎదుట 8 వేలమంది కార్మికులు ప్రదర్శన జరిపారు.

హిందూ మజ్దూర్ సభ, జాతీయ మార్క్సిస్టు అసోసియేషన్, "కమ్యూనిజం వ్యతిరేక సంఘం" మరి 24 ట్రేడ్‌యూనియన్ సంఘాల్తో సంయుక్తంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

అవినీతిని నిర్మూలించడానికి, అధిక ధరల్ని అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలనే నినాదాలు గల అట్టలు, ఈ ప్రదర్శనలో ప్రదర్శింపబడ్డాయి. చైనీస్ దురాక్రమణను ప్రతిఘటించడానికి, పూర్తిగా తోడ్పడగలమని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

[మిగతా 3 వ పేజీలో]

ఇండియాకు రాడార్ యంత్ర పరికరాలు

—•—

అందజేయడానికి అమెరికా అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:— భారతదేశానికి రాడార్ యంత్ర పరికరాలను సరఫరా చేయడానికి అమెరికా అంగీకరించిందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో ధ్రువపరిచారు. ఈ విషయంపై ఇతర వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

షిల్లాంగ్‌లో పాక్ కార్యాలయం మూసివేతకైఇంతలో కోరేదిలేదు

—: x :—

రాజషాహిలో భారతకార్యాలయంఈనెల14న మూసివేసేనట్లు లోకసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:—

రాజషాహిలోని భారత దౌత్యకార్యాలయాన్ని మొన్న 14 వ తేదీనుంచి మూసివేయడం జరిగినా షిల్లాంగ్‌లోని పాక్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయమని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను ప్రసుతానికి అడగబోవడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

రాజషాహిలోని మన దౌత్య కార్యాలయాన్ని మూసి వేశారా? దానితో పాటు షిల్లాంగ్‌లోని పాక్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయమని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరిందా అని శ్రీ హేంబారువా అడిగిన ప్రశ్నకు జవాబుగా క్లుప్తంగా ఒక ప్రకటన చేస్తూ మొన్నటినుంచి రాజషాహి కార్యాలయాన్ని మూసివేసినట్లు ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

ఆ కార్యాలయంలో గల అనేక గ్రంథాలను, పత్రాలను ఢాకాకు గాని, కలకత్తాకుగాని పంపివేయడం జరుగుతున్నదని ప్రధాని వివరించారు.

"షిల్లాంగ్‌లోని పాక్ దౌత్య కార్యాలయాన్ని మనం ఇంతలో మూసివేయడం లేదు. దానిని వెంటనే మూసివేయాలన్న నిర్ణయం తీసుకోలేదు. అట్టి నిర్ణయం తీసుకునేముందు ఏర్పడే పరిణామాలను మనం వేచి చూడవలసి ఉంది" అని ప్రధాని నెహ్రూ స్పష్టంచేశారు.

ఈవిషయంపై ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య కొనసాగిన ఉత్తర ప్రత్యుత్తరాల పాఠాలను ప్రధాని నెహ్రూ సభవారికి సమర్పించారు.

రాజషాహిలో భారత దౌత్య కార్యాలయాన్ని మూసివేయాలని కోరుతూ పాకిస్తాన్ వ్రాసిన లేఖకు డిసెంబర్ 4 వ తేదీన భారత హైకమిషన్ పంపిన సమాధానంతో పాక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఖండించబడ్డాయి. రాజషాహిలోని భారత దౌత్య కార్యాలయాన్ని మూసివేయడానికి పాక్ ప్రభుత్వం కృతనిశ్చయం చేసుకొన్న పక్షంలో, దీనికి ప్రతిక్రియగా భారత ప్రభుత్వం షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయాన్ని కొనసాగనివ్వడానికి తన అనుమతిని ఉపసంహరించుకోవలసివస్తుందని,పాక్ ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్య ఉభయదేశాల ప్రజల మధ్య మనస్పర్థలను మరింత రెచ్చగొట్టడానికి మాత్రమే దారితీస్తుందని ఆ లేఖలో తెలియజేయబడింది.

ఈ కారణాల దృష్ట్యా పాక్ ప్రభుత్వం రాజషాహిలోని భారత అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయాలన్న తన నిర్ణయాన్ని పునః పరిశీలించుకొనగలదని విశ్వసిస్తున్నామని భారత ప్రభుత్వం ఆ లేఖలో ఆశాభావం వెల్లడించిందికూడా.

నవంబర్ 27 వ తేదీన పాక్ ప్రభుత్వం వ్రాసిన లేఖలో రాజషాహిలోని భారత అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం, 1953లో స్థాపించబడిన నాటినుంచి పాకిస్తాన్ భద్రతకు భంగం కలిగించే విద్రోహక చర్యలకు సారథ్యం వహిస్తూ, మామూలు దౌత్య కార్యాలయంవలె గాక కేవలం ఒక గూఢచారి కేంద్రంగా పనిచేస్తున్నదని ఆరోపించింది.

పాక్ ప్రభుత్వం చేసిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఖండిస్తూ, అటువంటి ఆరోపణలు చేసినందుకు తీవ్ర నిరసన తెలియజేస్తూ రాజషాహిలోని మన దౌత్య కార్యాలయంలోని ఏ సభ్యుడు కూడా ఏనాడూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనలేదని భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. రాజషాహిలోని భారత దౌత్య కార్యాలయం గూఢచారి కేంద్రంగా మారిపోయిందంటూ ఏడేళ్ల అర్వాత పాక్ ప్రభుత్వం హఠాత్తుగా ఇప్పుడు దుష్ప్రచారం లేవనెత్తడం విడ్డూరంగా ఉన్నదని కూడా భారత ప్రభుత్వం ఎత్తిపొడిచింది.

డిసెంబర్ 7 వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వం ఈ లేఖకు సమాధానం ఇస్తూ మొదట్లో చేసిన ఆరోపణలనే తిరిగి ఏకరువు పెట్టింది. రాజషాహిలోని భారత దౌత్యకార్యాలయం గూఢచారి కేంద్రంగా మారిపోయిందని నిరూపించడానికి తమవద్ద ప్రత్యక్షమైన దాఖలాలు కూడా కలవని, ఈ పరిస్థితులలో ఈ కార్యాలయాన్ని కొనసాగనివ్వడం తమదేశ భద్రతకు భంగకరం కనుక, దాన్ని మూసివేయించడం తప్ప మరొక మార్గం లేదని పాక్ ప్రభుత్వం తెలియజేసింది.

తెలంగాణాలో మద్యనిషేధం సమస్య

రాష్ట్ర నాయకులతో శ్రీ శ్రీమన్నారాయణ్ చర్చించే సూచన

హైదరాబాద్, డిసెంబర్ 16:—అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తలసభ సందర్భంగా ఈనెల 21న ఇక్కడకు ప్లానింగ్‌కమిషన్‌సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ వచ్చినప్పుడు, తెలంగాణా ప్రాంతంలో మద్య నిషేధం ప్రవేశ పెట్టే విషయాన్ని రాష్ట్రప్రభుత్వంతోనూ, తెలంగాణ ప్రాంతీయ సంఘం నాయకులతోనూ, రాష్ట్ర సర్వోదయ నాయకులతోనూ ఆయన చర్చించగలరను కుంటున్నారు.

సర్వోదయ నాయకులు ఈ సమస్య విషయంలో చర్చలు కొనసాగిస్తున్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రారంభించారు.

శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ మాయిక్‌రావ్, తెలంగాణా కమిటీ చైర్మన్, శ్రీ హయగ్రీవాచారిని, సభ్యులను, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్‌ను కలుసుకుని, తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధాన్ని ప్రవేశ పెట్టాలని అభ్యర్థించారు.

తనపై ఆరోపణల విచారణకు శ్రీ కృపలానీ సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:— అమ్రోహా ఉప ఎన్నికలలో తాను గాంధీ ఆశ్రమం నిధులను, టిబెట్టు శరణార్థుల నిధులను వాడుకొన్నట్లు తనపై కావింపబడిన ఆరోపణలను దర్యాప్తు చేయించవలసినదిగా శ్రీ ఆచార్య కృపలానీ నేడు లోకసభ స్పీకర్‌ను కోరారు.

గత ఆగస్టు నెల పార్లమెంటు సమావేశంలో అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చిన సందర్భంలో, శ్రీ ఆచార్య కృపలానీపై కొందరు సభ్యులు, పై విధంగా ఆరోపించారు. ఆ ఆరోపణలను గూర్చి చేయడానికి ఇద్దరు కాంగ్రెస్ సభ్యులను స్పీకర్ నియమించవచ్చునని, లేదా స్పీకర్ విచారణ చేయవచ్చునని శ్రీ కృపలానీ సూచించారు. పార్లమెంటు సమావేశంలో తనపై చేయబడిన ఈ ఆరోపణలు నిజంకావని రుజువుచేయడానికి తనకు ఇంతకంటె మరొక మార్గంలేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అన్వార్ హర్వానీ, తాను "చిత్తశుద్ధితోనే" ప్రకటన కావించానని, తనకు అందిన సమాచారాన్నిబట్టి ఆ విధంగా ప్రకటించానని అన్నారు. శ్రీ నాద్‌పాయ్, శ్రీ ద్వివేదీలతోసహా పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు వెంటనే సమావేశంలోనే, విచారణ కమిటీని ప్రకటించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి రావు, సభ్యులు అందరూ సిద్ధపడినట్లయితే, తీర్మానాన్ని నోటీసు ఇవ్వవచ్చునని, స్పీకర్ తన రూలింగ్ ఇవ్వగలరని అన్నారు.

ప్రభుత్వోద్యోగులపై అవినీతి ఆరోపణల విచారణకు కమిషన్

—పార్లమెంటులో నందా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— అక్రమ పద్ధతులకు, అవినీతికి ఒడిగట్టినట్లు అనుమానింపబడిన లేదా ఆరోపింపబడిన ప్రభుత్వోద్యోగుల విషయమై విచారించడానికై ఒక కేంద్ర పర్యవేక్షక సంఘాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

ఈ విషయం కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పరిపాలన లోపాలను సవరించాలనే పౌరుల కోరికలను పరిశీలించే బాధ్యత కమిషన్‌కు అప్పగించి, దాని పనిని మరింతగా భారం చేయరాదని, ఆ భారం కూడా కమిషన్‌మీదనే మోపేపక్షంలో, అవినీతి సమస్యను పరిష్కరించడంలో కమిషన్ మరింత కట్టుదిట్టంగా వ్యవహరించజాలకపోవచ్చుని హోమ్‌మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

పరిపాలనా లోపాలపై పౌరులు పేర్కొనే విషయాల పరిశీలనకు వేరే యంత్రాంగాన్ని రూపొందించే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారని, అటువంటి యంత్రాంగానికి సంబంధించిన వివరాలను త్వరలో ఏర్పాటు చేయదలచిన పరిపాలనా సంస్కరణలశాఖ రూపొందించగలదని వివరించబడింది.

దేశంలో న్యాయశాఖలో అత్యున్నత పదవిని అలంకరించిన వ్యక్తినిగాని, ప్రజాజీవితంలో ఉన్నత ప్రమాణాలుగల వానినిగాని తొలి కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించ దలచిందని హోమ్‌మంత్రి ప్రకటించారు.

ఈ కమిషన్ నిర్వహణ కార్యక్రమ గంగంలో, దాదాపు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిపత్తిని కలిగి వ్యవహరిస్తుంది.

ప్రభుత్వోద్యోగుల అవినీతి, నిజాయితీ కొరతవంటి ఫిర్యాదులను వెన్వెంటనే పరిశీలించి, ఎట్టి సంకోచమూ లేకుండా నేరస్థుల పట్ల చేతకు తగు చర్యలు తీసుకోబడేటట్లు కమిషన్ చూస్తుంది.

అవినీతి నిరోధానికి సంతానం కమిటీచేసిన సిఫార్సులలో, అవినీతి నిరోధానికి సంబంధించిన వాటిపై మాత్రమే చర్య తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటనలో పేర్కొనబడింది.

క్రమశిక్షణ వ్యవహారాలలో అధికారాలు, బాధ్యతలు కేంద్రీకృతం చేయబడాలన్న సంతానం కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించలేదు.

విజిలెన్స్ కమిషన్ పథక వివరాలు హోమ్ మంత్రి ప్రకటనలో ఇవ్వబడినవి.

కమిషన్ వార్షిక నివేదికలు, పార్లమెంట్ ఉభయ సభలకు సమర్పిస్తారు. ప్రస్తుతానికి దీనిని హోమ్ వ్యవహారాలశాఖకు అనుబంధిస్తారు. ఏ ప్రభుత్వోద్యోగిపైనా అనుమానించినా, అవినీతి ఆరోపణ జరిగినా విచారణ జరిపే అధికారం వివిధ మంత్రిత్వ శాఖలు ఇతర శాఖలనుంచి అవసరమైన నివేదికలను అడిగే అధికారం, కమిషన్‌కు ఇచ్చారు.

ప్రభుత్వోద్యోగులపై అబద్ధపు ఆరోపణలు చేసినట్లు తేలిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని కూడా కమిషన్ సూచించవచ్చు.

వయస్సుతో నిమిత్తంలేకుండా ఉత్తముడైన వ్యక్తిని తొలి విజిలెన్స్ కమిషనర్‌గా నియమించడానికి నిర్ణయించడిందని, ఆయన పదవీకాలాన్ని నిర్ణయించే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉండగలదని, ముమ్ముందు జరిగే నియామకాలకు సంబంధించిన వయఃపరిమితి, పదవీకాల పరిమితి సవరించే విషయం పరిశీలించబడవచ్చుని తన ప్రకటనలో హోమ్ మంత్రి పేర్కొన్నారు.

ఢిల్లీకి అమెరికన్ సేనాని టేలర్ రాక

—: x :—

పాలంవిమానాశ్రయంలో ఘనస్వాగతం

ఢిల్లీ, డిసెంబరు 16:—

అమెరికా సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయాధిపతుడు జనరల్ మాక్సువెల్ టేలర్ సతీసమేతంగా నేడు ఢిల్లీ చేరుకున్నారు. ఉత్తర సరిహద్దులలో దురాక్రమణ ప్రమాదంనుండి ఇండియా రక్షణకు అవసరమైన ఏర్పాట్లను తెలుసుకోడానికి టేలర్ యిక్కడకువచ్చారు

రాష్ట్రపతికి చెందిన ఎసి. 137 విమానంలో జనరల్ టేలర్ ప్రయాణంచేశారు. పాలం విమానాశ్రయంలో భారత యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ చౌదరి, ఆయన భార్య, అమెరికారాయబారి చెస్టర్‌బౌల్స్, శ్రీమతి బౌల్స్ జనరల్ టేలర్‌కు స్వాగతంచెప్పారు.

జనరల్ టేలర్ ఢిల్లీలో మూడురోజులపాటు గడుపుతారు.

తరువాత జనరల్ టేలర్ విలేఖరులతో మాట్లాడుతూ, అయిదు సంవత్సరాల అనంతరం తిరిగి భారత దేశానికి రావడం తనకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు. అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు, ఇతర భారతీయ మంత్రులను తాను కలుసుకోవగలనని తెలియ జేశారు.

1958లో జనరల్ తిమ్మయ్య ఆహ్వానంపై జనరల్ టేలర్‌ఇండియాకువచ్చారు.

"నా దగ్గర వార్తలు ఏమీ లేవు. నేను ప్రయాణం చేస్తున్న సైనికుడను మాత్రమే. అని అన్నారు జనరల్ టేలర్.

జనరల్ టేలర్ రేపు ప్రధాని నెహ్రూను కలుసుకుంటారు.

హిందూమహాసముద్రం వరకు అమెరికా సప్తమ నౌకాదళాన్ని విస్తరింపజేసే విషయమై శ్రీ నెహ్రూతో జనరల్ టేలర్ చర్చించవచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుతం హిందూమహా సముద్రంమాత్రమే రక్షణ ఏర్పాట్లు లేక ఖాళీ ప్రాంతంగా వున్నదని అమెరికన్‌లు భావిస్తున్నారు.

విదేశ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి యమ్. ఓ. దేశాయ్, కార్యదర్శి శ్రీ వై. డి.గుణ దేవియాతో 90 నిమిషాలపాటు సంభాషణలు కొనసాగిస్తారు.

జనరల్ చౌధురి అమెరికాను యిటీవల దర్శించి వచ్చినందున, దానికి బదులుగా జనరల్ టేలర్‌ఇండియాకు వచ్చారని అమెరికన్‌వర్గాల వారు అన్నారు. అయిదు సంవత్సరాలక్రిందట ఇండియాకు వచ్చినప్పటికీ, తాజా పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి ఈ అవకాశాన్ని జనరల్ టేలర్ వినియోగించగలరని తెలుస్తున్నది.

ఇండియా రక్షణ అవసరాలను పరిశీలించి అమెరికా సహాయం ఎంతవరకు అవసరమో తెలుసుకోడానికై జనరల్ టేలర్ ప్రయత్నిస్తారు. చైనా దురాక్రమణ అనంతరం ఏర్పడిన నూతన పరిణామాలను, రక్షణావసరాలను భారత అధికారులతో చర్చిస్తారు.

ఇండియా రక్షణఅవసరాలపై గత జూన్ నెలలో శ్రీ కృష్ణమాచారి వాషింగ్టన్‌లో జరిపిన సంభాషణలను దృష్టిలో పెట్టుకొని శ్రీ టేలర్ రేపు ఆర్థికమంత్రితో చర్చలు జరుపగలరని తెలుస్తున్నది.

రక్షణమంత్రి చవన్‌ను నేటి మధ్యాహ్నం జనరల్ టేలర్ కలుసుకున్నారు. అనంతరం ఎయిర్‌మార్షల్ ఇంజనీర్‌ను కలుసుకున్నారు. సాయంత్రం రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు యిచ్చే విందులో పాల్గొంటారు.

డిసెంబరు 18వ తేదీన ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని దర్శిస్తారు. 19వ తేదీ: కరాచీకి వెళ్లేముందు లడక్ ప్రాంతాన్ని జనరల్ టేలర్ దర్శిస్తారు.

కంపెనీలసవరణబిల్లుకు లోకసభ ఆమోదం

—: x :—

ప్రభుత్వ ఋణాలను వాటా ధనంగా మార్చడానికి అధికారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:—

కంపెనీలకు తా నిచ్చిన అప్పులను వాటాలుగా మార్చడానికి నిర్ణయించుకొనేటప్పుడు, ప్రభుత్వం తన నిర్ణయాన్ని గురించి పార్లమెంటు సభ్యులకు ముందుగా తెలియజేయగలదని నేడు లోకసభ సమావేశం కంపెనీల సవరణబిలును ఆమోదించడానికి ముందు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వాగ్దానమిచ్చారు

ప్రభుత్వం జారీచేసే ప్రతి ఉత్తర్వు యొక్క నకలును నెలరోజులు ముందుగా పార్లమెంటు సభ్యుల ఎదుట పెట్టగలనని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక సవరణను ప్రతిపాదించగా, దానిని సభ్యులు ఆమోదించారు.

అప్పులను వాటాలుగా మార్చే విషయాన్ని సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించడానికి సభ్యులకు ఈ సవరణ అవకాశమిస్తుందని ఆయన అన్నారు.

ఈ ఉత్తర్వు ఉపసంహరించమని పార్లమెంటు సభ్యులు భావించినట్లయితే, వారు తిరస్కరించవచ్చని, కనుక ఈ సవరణ సభ్యులకు ఎక్కువ అధికారమిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ మిచ్చిన ఋణాలను ఋణం పుచ్చుకొన్న కంపెనీలు మూడువేలలు చెల్లించచపోయినట్లయితేనే ఆ అప్పులను వాటాలుగా మార్చాలని, సెలక్టు కమిటీ కావించిన సిఫారసును సభవారు త్రోసిపుచ్చి, శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించిన సవరణను ఆమోదించారు.

పొగాకు రైతులకు హెచ్చరిక

1. పేనుబంకు తెగులును అరికట్టుటకు పొడుము రూపములోనున్న క్రిమిసంహారక మందులను వాడుటకంటె, ద్రవరూపములోనున్న మందులనే వాడుట మంచిది.

2. పొడుము రూపములోనున్న మందులనువాడిన ఆకు రంగును చెడుపును. అట్టి పొగాకుతో తయారుకాబడిన సిగరెటు ఆరోగ్యమునకు హానికరము. సిగరెటు ఉత్పత్తిదారులు అట్టి సరుకును కొనరు, రైతులు నష్టపడుదురు.

3. విరుపునకు 15 రోజులు ముందుగనే ద్రవరూపములోనున్న క్రిమి సంహారక మందులను మితముగా వాడవలయును. ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును. మందులను పాళ్లు కలుపుటలో మందుల కంపెనీలవారి సలహాలను తప్పక పాటించవలయును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి,
ది ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో నిరంతంగా కూర్చొని ఉండిపోయిన పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువు కొనసాగుతున్నాను రిజిస్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College (A.P.V.) Jullundur City

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

రామగుండం థెర్మల్ స్కీం

Tender Notice No. 6/1963—1964

దిగువ పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకం దారుచే కరీంనగర్ జిల్లా రామగుండంలోని ఆయన ఆఫీసులో 11—1—64సా. 3 గం. వరకు కోరబడుతున్నవి.

1 రామగుండంలో ఎక్జిక్యూటివ్స్ హాస్టల్ నిర్మాణం.
సుమారు విలువ రు. 1,55,000
కంట్రాక్టుఫారం: లంప్సం
టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 10—20
ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 4000
కాలపరిమితి: 4 నెలలు

1 టెండరు షెడ్యూల్సు రామగుండం సూపరింటెండింగ్ ఇంజనీరు నుంచి పొంద వచ్చును. ఇందుకు గాను పైన తెలిపిన టెండరు షెడ్యూలుఖరీదు క్రింద27-12-63 నుంచి 8—1—64వరకు ఆఫీసు వేళలలో రామగుండంలోని రామగుండం థెర్మల్ స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీరు పేర క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టు చూపించవలెను.

2 పైన తెలిపిన ప్రకారం ధరావతుసొమ్ము డిపాజిట్టు రామగుండంలోని,రామగుండం థెర్మల్ స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీరు పేర, కరీంనగర్‌లో షెడ్యూల్డు బ్యాంకు బ్రాంచీలో చెల్లించబడునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌చేగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గాని, యితర ఏ షెడ్యూల్డు బ్యాంకుచేగాని డ్రా చేయబడిన క్రాస్డు డిమాండ్ డ్రాఫ్టువుగాంగా చెల్లించవలెను.

3 టెండరులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపరచవలెను.

4 టెండర్లు అదేరోజు సా. 4 గం. కు దిగువ సంతకముదారుచేగాని ఆయన నామినీచేగాని హాజరురయిన టెండరు దారుల సమక్షమున తెరవ బడును.

5 ఎట్టి కారణములు తెలుప కుండగనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు దిగువసంతకం దారుకు హక్కు కలదు.

పి. వి. కృష్ణారావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్)
రామగుండం థెర్మల్ స్కీము, రామగుండం.

విగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండా వెలసరి వాయిదాలో తీర్చదగినట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P), BOMBAY-54.

కావలెను

మా నేతరకం ఆర్టుసిల్కు కాటన్ జంపకానాలకు, గట్టి తాయి దుప్పట్లకు, ఆర్టుసిల్కు షర్టింగులకు, చీరలకు ఆర్డర్లు సంపాదించడానికి కమీషన్ మీద ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి. దుల్గా టెక్స్‌టైల్స్, భవానిపేట్టు, ఈరోడు, ద.రై.

అమ్మకము

పాత బస్సులు, లారీలు, ట్రెయిలర్లు, అమ్మకానికి ఉన్నవి. వివరములకు కొడైకెనాల్ మోటార్ యూనియన్ ప్రైవేట్ లిమిటెడ్, అమ్మయ నాయకనూర్ పో. ఆ. కొడైకెనాల్ రోడ్డు ఆర్. ఎస్.

వైద్య విషయములు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 30—12—63, పూర్ణిమనాడు పాలపాయసం (శ్రీ ఫలం)తో తీసికొంటే ఉబ్బసం, దగ్గు పూర్తిగా... నివారణ పొందు... జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

EDUCATIONAL

ఏ. ఎం. ఐ. ఇ., ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, ఆగ్రికల్చరుకు విద్యార్థులు కోరబడుతున్నవి. స్వయంగాగాని, పోస్టల్‌ద్వారా గాని శిక్షణ ఇవ్వబడును. పాస్పలు కలదు. ప్రాస్పెక్టస్‌కు రు 1—25 పంపండి.

Principal, Madurai Engineering College, near Dinamani Talkies, Madurai-9 (or) Students' Institute of Engineering Technology, Bazar Road, Saidapet, Madras-15.

శ్రీ జి. బ్రహ్మయ్య

హైదరాబాద్, డిశంబరు 16:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య డిశంబరు 23 న మహబూబ్ నగర్ వెడతారు.

శ్రీ మొరార్జీ దేశాయ్; రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి గారలు కూడా ఆనాడు మహబూబ్‌నగర్ వెడతారు.

డిశంబరు 25 న శ్రీ బ్రహ్మయ్య విజయవాడ వస్తారు. పటమట లంకలో స్వర్గీయ చెన్నుపాటి రామకోటయ్య స్మారక సంచిక ప్రారంభోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహిస్తారు.

శ్రీ శోభకృత్ నామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ పాడ్యమి
1963 డిసెంబరు 17, మంగళవారం

శుద్ధ పాడ్యమి ఉ. 8—23 వరకు
మూల ఉ. మె. 9—18 వరకు
వర్జ్యం ఉ. 7—32 మె. 9—18 వరకు
రా. 7—38 మె. 9—24 వరకు

ఈశ్వర భక్తి ప్రాబల్యం

తత్వశాస్త్రపు సిద్ధాంత రాద్ధాంతాలు ఎలా గైనా ఉండనీ, జగత్తులో మరణమనేది ఉన్నంత వరకూ, మానవ హృదయంలో దౌర్బల్యమనేది ఉన్నంతవరకూ, ఆ దౌర్బల్యంలోంచి మానవ హృదయం ఆక్రందించడమనేది ఉన్నంతవరకూ, భగవంతుని యందు భక్తి విశ్వాసములు తప్పని సరిగా ఉండి తీరుతాయి.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 17, మంగళవారం

దురాక్రమణ తొలగాలి!

చైనా మన భారత భూభాగాన్ని తనంతట తానుగా వదలిపోదనీ, వదలిపోయేటట్టుగా మనమే చేయవలసివుంటుందనీ ప్రధాని నెహ్రూ ఆగ్రాలో ఒక గొప్ప బహిరంగసభలో ఉపన్యసిస్తూ వక్కాణించారు. ఈ సమస్యను ఆయన తీక్ష్ణంగా అవగతం చేసుకున్నారని దీనినిబట్టి గ్రహించవచ్చు.

ఉత్తర సరిహద్దులో ఇప్పుడు యుద్ధమనేది లేకపోవచ్చు. కాని, వేలకొలది చదరపుమైళ్ల భారత భూభాగం చైనా ఆక్రమణ క్రింద ఉన్నది. అది తిరిగి మన స్వాధీనంలోకి వచ్చే పర్యంతం ఈ సమస్య పరిష్కారమైనట్టు కానేరదు. అందుకు మనం ఏయే ప్రయత్నాలు చేయవలసిన అవసరమో అవన్నీ తప్పక చేసి తీరవలసినదే.

సంప్రతింపుల ద్వారా సమస్య పరిష్కారం కావడం సర్వోత్తమమే. కాని, చేసిన దురాక్రమణను ఉపసంహరించుకోకుండానే తన ఇచ్ఛానుసారం సంప్రతింపులు జరిపించుకోడానికి చైనా తంటాలుపడుతున్నది. అగౌరవప్రదమైన అట్టి పద్ధతికి మనం సుతరాం అంగీకరించలేదు.

కనీసం గత సంవత్సరం అక్టోబరు 20 తరువాత చేసిన నూతన దురాక్రమణనైనా ఉపసంహృతం కానిదే, మనం సంప్రతింపుల కంగీకరించడం కాళ్ల బేరానికి దిగడమే కాగలదు. చైనా తన నూతన దురాక్రమణపు లాభాలను ఒక ప్రక్క ఉండజూచుకుంటూనే దురాక్రమణ నుపసంహరించి నట్టుగా ఒకకపటనాటకమాడింది. మనం యథార్థం గ్రహించి ఆ వలలో పడడానికి ఇయ్యకొనలేదు.

మధ్యవర్తులుగా విషయం పరిశీలించిన కొలంబోసభ రాజ్యాలు కూడా మన వాదంలోని న్యాయం గ్రహించి, దానికి కొంచెం దగ్గరగా ఉండే పద్ధతిలో కొన్ని ప్రతిపాదనలు చేశాయి. పూర్ణసంతృప్తితో కాకపోయినా వాటిని మనం పూర్తిగా అంగీకరించగా, చైనా వాటిని మొదట స్థూలంగా ఆమోదించి సప్షంగా మోదించి తుదకు పూర్తిగా త్రోసిపుచ్చింది. కొలంబో ప్రతిపాదనలను ఆమోదించవలసిన అవసరం లేకుండానే చైనా భారత దేశాలమధ్య సంప్రతింపులు ప్రారంభమయ్యేటట్టు చేసుకోవాలని దాని ఎత్తుగడ.

కొలంబో ప్రతిపాదనల మేరకైనా దురాక్రమణ ఉపసంహృతంకానిదే సంప్రతింపులు ప్రారంభం కావడం భారతదేశానికి అగౌరవప్రదం అనే మాట అలావుండగా నిష్ప్రయోజనం, అనర్థదాయకంకూడ. ఏలనంటే, దురాక్రమణ నుపసంహరించడం ద్వారా సరిహద్దు సమస్యను న్యాయంగా పరిష్కరించుకోవాలన్న చిత్తశుద్ధిని రుజువుచేసుకోనొల్లని చైనాతో సంప్రతింపులు సఫలమయ్యే అవకాశం ఎంత మాత్రం లేదు. ఆక్రమించిన భూభాగాలను, భుక్తపరచుకొని ఇంకా క్రొత్తవి సంపాదించుకోడానికి మాత్రమే చైనా తనశక్తి యుక్తులను కేంద్రీకరిస్తుంది.

ఈ పరిస్థితిలో, మన భూభాగాలను తిరిగి మనం రాబట్టుకునే మార్గం ఏమిటి? చైనా తనంతట తాను ఖాళీచేసిపోదనేది సుస్పష్టం. బలాత్కారంగా మనమే గెంటివేయవలసివుంటుంది. ఇది మాటలతో అయ్యే పని కాదు. చైనా వంటి ప్రబలశక్తిసంపన్నమైన దేశంనుండి మన భూభాగాలను మనం ఊడబెరుకుకోవాలంటే మనంకూడా ప్రబలశక్తి సంపన్నులం కావలసినదే. ప్రధాని నెహ్రూ ఈ అవసరం గుర్తించారు. చైనా యుద్ధం విరమించుకొని వెనుకకు వెళ్లిపోయి సంవత్సరం అవుతూవున్నా దేశంలో 'అత్యవసర పరిస్థితి'ని రద్దు చేయకపోవడం ఈ అవసరాన్ని తీర్చడానికే.

చైనా ఏ క్షణంలోనైనా మనపై తిరిగి దండెత్తి రావచ్చుననేమాట నిజమే. ఆ ప్రమాదం ఎదుర్కోడానికి సర్వదా మనం ఆయత్తులమై వుండక తప్పదు. కాని, అంతకంటె ముఖ్యంగా, చైనాను మన భూభాగాలనుంచి వెడలగొట్టవలసిన అవసరమున్నది. చైనా మనపై ఇప్పట్లో దండెత్తి రాకపోయినప్పటికీ ఈ కార్యాన్ని మనం సాధ్యమైనంత త్వరలో సాధించితీరవలసినదే. ఇందుకు ఎంతటి బృహత్తరమైన సన్నాహం మనం చేసుకోవలసి వుంటుందో తేలికగా వూహించుకోవచ్చు.

చైనాను ఎదుర్కొగలిగేటంతగా మన సైనిక బలసంపత్తిని పెంపొందించుకోడంతో పాటు, దానికి ఆధారంగా మన దేశపు ఆర్థిక వ్యవస్థనుగూడ మరింత పటిష్ఠం చేసుకోవలసిన అవసరమున్నది. వ్యావసాయిక పారిశ్రామికరంగాలలో ఉత్పత్తులను పెద్దయెత్తునసాధిస్తూ ప్రజా జీవనాన్ని సుభిక్షంచేసే తప్ప పైన పేర్కొన్న ఆర్థికసువ్యవస్థితి దేశంలో నెలకొనజాలదు.

'అత్యవసర పరిస్థితి' తొలగలేదనే ఎరుక దేశంలో అన్ని అంతస్థులవారిలోనూ ఎంతగా ఉజ్జ్వలమై ప్రకాశించాలో దీనిని బట్టి గ్రహించవచ్చు. లక్ష్యాన్ని మరచే అలసత్వం ఎక్కడ పొడచూపనిచ్చినా అది దేశానికి మహాపదారమే అవుతుంది. ప్రజలలో ఈ దీక్షను ఎప్పటికప్పుడు ఉద్దీపింపచేయాలంటే, ప్రభుత్వ యంత్రాంగం అన్ని విభాగాలలోనూఆదర్శప్రాయంగా పనిచేయవలసి వుంటుందనేది కూడా మరచిపోరాదు. 'అత్యవసర పరిస్థితి'పట్ల ప్రభుత్వం విజాయితీగా వ్యవహరించడం మీదనే ప్రజల నిజాయితీ వర్తనం నైతికం ఆధారపడివుంటుంది.

గోవాపై నెహ్రూ వైఖరి

మార్పు రావాలని
శ్రీ నాథ్‌పాయ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:— గోవా స్వతంత్రప్రతిపత్తి కలిగి ఉండాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన గోవన్ ప్రజల కోరికను మొండి రాజకీయపుపట్టుదలగా మార్చడానికి ప్రయత్నిస్తున్నవారిని ప్రోత్సహించగలదని ప్రజాసోషలిస్టునాయకుడు, పార్లమెంటుసభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ నిన్న పేర్కొన్నారు.

గోవాలో కొద్దిరోజులు పర్యటించివచ్చిన అనంతరం జైపూర్‌లో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ గోవాపై ఆయన (శ్రీ నెహ్రూ) తనవైఖరిని పునర్విమర్శ చేసుకొనగలరనే ఆశాభావం ప్రకటించారు. ప్రశాంతంగా ఆలోచించి తనవైఖరి మార్చుకొనవలెనని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం పోరుగురాష్ట్రాలలో దేనిలోనూ గోవా విలీనం కాదాదని శ్రీ నెహ్రూ ప్రకటించిన వూట పాఠకులకువిదితమే.

పారిస్, డిసెంబరు 16:— జర్మన్ ఎ—2 రాకెట్లు కేంద్రంగా ఒకప్పుడు ప్రసిద్ధి గాంచిన టూనెరీ ప్రాంతాన్ని ఫ్రెంచి అణ్వస్త్రదళం కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు.

లఘు పరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానం

—ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:—

లఘుపరిశ్రమలను తగినంతగా ప్రోత్సహించి దేశమంతటా అవి అభివృద్ధి గాంచేటట్లు చేయడమే ప్రభుత్వ విధానమని ప్రధాని నెహ్రూ, దేశంలోని లఘుపరిశ్రమల ప్రతినిధులకు నేడిక్కడ తెలియజేశారు.

లఘుపరిశ్రమలకు అవసరమైన ముడివస్తువులు, విదేశ మారక ద్రవ్యం, పెట్టుబడి ముమ్మగునవి లభ్యమయేటట్లు చూడడానికి ప్రభుత్వం చేయగలిగిన సహాయం యావత్తూ చేస్తుందని ఆయన అన్నారు. అయితే ఈపని ఎలా చేయవలసింది వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖలు, ప్లానింగు కమిషన్ యోచించగలవని అన్నారు.

భారత లఘుపరిశ్రమల సంఘాల సమాఖ్య మూడవ వార్షిక సమావేశానికి ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

అంతకుముందు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. భట్ ప్రసంగిస్తూ ముడివస్తువుల సరఫరా తగినంతగా లేకపోవడమే పరిశ్రమకు ప్రధానమైన ఆటంకంగా ఉన్నదని పేర్కొన్నారు. పరిశ్రమ అభివృద్ధి దెబ్బతినకుండా ఉండాలంటే ముడివస్తువులు, అవసరమైన యంత్రాలు దిగుమతిచేసుకోడానికై కావలసిన విదేశ మారక ద్రవ్యం లభ్యపడేటట్లు ప్రభుత్వం చూడవలసి ఉన్నదని ఆయన తెలియజేశారు.

ప్రధాని నెహ్రూ తమ ప్రసంగంలో ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉన్నదని, లఘుపరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రభుత్వవిధానమని తెలిపినారు.

ఆర్థిక వికేంద్రీకరణ విధానానికి ప్రభుత్వం ఎప్పుడూ సుముఖంగానే ఉంటుందని, ఇట్టి విధానానికి భారీపరిశ్రమలకంటె లఘుపరిశ్రమలే ఎక్కువ ప్రాతినిధ్యం వహించగలవని శ్రీ నెహ్రూ వివరించారు. భారీ పరిశ్రమలు అవసరమేనని, అవి ఉండవలసిందేనని, అయినప్పటికీ అవి కాకసాధ్యమైనచోటల్లా లఘుపరిశ్రమలు వృద్ధిపొందాలని, వాటి పాత్ర వాటికి కలదని ఆయన వక్కాణించారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికికూడా లఘుపరిశ్రమలు ఎంతగానో తోడ్పడగలవని ఆయన పేర్కొన్నారు.

లఘుపరిశ్రమలేకాక ఇంకా చిన్న పరిశ్రమలు లేక గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి కావాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదని, పారిశ్రామికంగా దేశం వీలయినంత అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

ముడి సరుకుల సరఫరా, పెట్టుబడి ముమ్మగువాటి విషయంలో శ్రీ భట్ చేసిన సూచనలను గురించి ప్రస్తావిస్తూ ప్రధాని, "మీరు చేసిన సూచనలు అవశ్యం యోచించతగ్గవిగానే ఉన్నవి. అయితే ఈ సమస్యలన్నిటినీ తీర్చగలమని నేను హామీ ఇవ్వలేను. ఏమైనా కొన్నిటిని తీర్చ దానికి తప్పక ప్రయత్నించవచ్చు. ఇందుకు సంబంధించిన శాఖలు ఈ విషయాలు పరిశీలించి తగిన విధంగా పరిస్థితిని చక్కదిద్దుతాయి" అని విశదీకరించారు.

శ్రీ భట్ తమ అధ్యక్షోపన్యాసంలో లఘుపరిశ్రమలు ఎదుర్కొంటున్న అనేక రకాల చిక్కులను గురించి వివరించారు. ముఖ్యంగా ముడిసరుకుల సరఫరా తగినంతగా లేకపోవడం పరిశ్రమ అభివృద్ధికి పెద్ద ఆటంకంగా ఉన్నదని తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తగు శ్రద్ధ వహించి ముడి వస్తువులు లభ్యమయే టట్లు చూడాలని ఆయన కోరారు.

కరీంనగర్, డిసెంబరు 16:—కరీంనగర్ జిల్లాలో తోళ్ల పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం రు 13,300అడ్వాన్సు ఋణం యిచ్చింది.

కమ్యూనిస్టుపార్టీలో అతివాద, మితవాద వర్గాలమధ్య పోరాటం

ఇంకా కొనసాగగలదని
శ్రీ నంబూద్రిపాద్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— కమ్యూనిస్టు పార్టీలో పార్టీఅధ్యక్షుడు శ్రీ డాంగే నాయకత్వాన గల మితవాదులతో అతివాదులపోరాటం ఇంకా తీవ్రంగా, దీర్ఘకాలం కొనసాగక తప్పదని పార్టీలో అతివాదవర్గానికి చెందిన నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ తమ అనుయాయులతోమాట్లాడుతూతెలియజేశారు.

పశ్చిమబెంగాల్‌లో పర్యటించిన అనంతరం శ్రీ నంబూద్రిపాద్ ఢిల్లీ వచ్చి అక్కడ నాలుగు రోజులపాటు ఉన్నారు. పశ్చిమబెంగాల్‌లో అతివాదవర్గం చాలా బలంగా ఉన్నదని ఆయన తనవారికి తెలియజేసినట్లు విశ్వసించబడుతున్నది.

తాము, తమసహచరుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఆంధ్ర, కేరళ, పశ్చిమబెంగాల్‌లలో ఇప్పటికే విశేషంగా ప్రజాభిమానాన్ని చూరగొంటున్నామని, అధికారవర్గంవారు తమపై ప్రజలలో అపోహలు కల్పించడానికి ప్రయత్నించినప్పటికీ తమకు బలం తగ్గలేదని శ్రీ నంబూద్రిపాద్ తమ సంతృప్తిని వ్యక్తపరిచారు.

శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను శ్రీ డాంగే బలపరచడాన్ని తాము వ్యతిరేకించగలమని కూడా శ్రీ నంబూద్రిపాద్ తమవర్గంవారికి తెలియజేశారని భావించబడుతున్నది.

రష్యా మిలిటరీ బడ్జెట్‌లో 60 కోట్ల రూబుల్స్ కోత

మాస్కో, డిసెంబరు 16:— సోవియెట్ ప్రభుత్వం వచ్చేఏడాది తమ మిలిటరీ బడ్జెట్‌లో 60 కోట్లరూబుల్స్ (రు 396 కోట్లు) మేరకు కోతవిధించనున్నట్లు సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' నేడు ప్రకటించింది.

మహబూబ్‌నగర్, డిశంబర్16:— రాజోలి బండ డైవర్షన్ పథకంక్రింద గల భూములు ఆయకట్టు అభివృద్ధి కావడానికి గల చిక్కులను అవాంతరాలను గురించి గతవారంలో ఇక్కడ జరిగిన ఒక సమావేశం చర్చించింది. జిల్లా కలెక్టరు శ్రీ గులాం దస్తగిర్ ఖురేషీ అధ్యక్షత వహించారు.

సింహళంలో అయూబ్ ఇండియా వ్యతిరేక ప్రచారంపై లోకసభ సభ్యుల నిశితవిమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—

అస్సాం రాష్ట్రంనుంచి భారతప్రభుత్వం పాకిస్తానీలనే నెపంపై తన పౌరులనే దేశంనుండి బహిష్కరిస్తున్నదని సింహళంలో పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసిన ఆరోపణలు కుత్సితబుద్ధితో కూడిన అపవాదులు మాత్రమేనని లోకసభసభ్యులు తీవ్రంగా విమర్శించారు.

అస్సాం రాష్ట్రంలోకి పాకిస్తానీల అక్రమ ప్రవేశంపై ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానంయిస్తున్న సమయంలో పాకిస్తాన్‌నాయకుల ఆరోపణలపట్ల సభ్యులు ఆగ్రహావేశాలను వ్యక్తంచేశారు.

పాకిస్తానీల అక్రమప్రవేశంపై సింహళ పర్యటనలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ భారత వ్యతిరేకప్రచారాన్ని కొనసాగించిన విషయం ప్రభుత్వానికి ఎంతవరకు తెలుసునని, పాక్‌నాయకుల వ్యతిరేకప్రచారాన్ని ఎదుర్కొనుటకు తీసికొన్న చర్యలు ఏమిటో వివరించవలసిందని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణుచక్రవర్తి ప్రశ్నించారు.

దీనికి సమాధానమిస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రకటన దురదృష్టకరమని, కొలంబోలోని భారత హైకమిషనర్ సింహళప్రభుత్వానికి అసలుపరిస్థితిని వివరించగలరని భావిస్తున్నానని ప్రధాని నెహ్రూ అన్నారు.

హైదరాబాద్, డిశంబరు 16:— లోక్‌సభలో రిపబ్లికన్‌పార్టీ సభ్యుడైన శ్రీ బి. పి. మౌర్యాను అరెస్టు చేసినందుకు నిరసన తెలుపుతూ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

డిగోల్‌చే ఖైదీలకు క్షమా భిక్ష

పారిస్, డిసెంబరు 16:—అల్జీరియా స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం గల నేరాలకు కారాగార శిక్ష విధిస్తున్న 103మంది శిక్షలను ప్రెసిడెంట్ డిగోల్ రద్దు చేశారు. అల్జీరియా యుద్ధం రోజులలో అరెస్టయినవారి క్షమాభిక్ష ప్రకటించడం ఇదే మొదటి సారి.

25 సంవత్సరాల లోపు వయస్సు గలవారిని మొదట క్షమించడం జరిగిందని వీరందరివిడుదల వెంటనే జరుగగలదని అధికార రీత్యా ప్రకటించబడింది.

న్యూ ఢిల్లీ, డిశంబరు 16:— ఆరునెలల కఠినశిక్ష విధింపబడిన డి. ఎం. కె. నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై రాజ్యసభకు హాజరు కాకుండా వుండటానికి నేడు రాజ్యసభఅనుమతి ఇచ్చింది. రాజ్యసభ అధ్యక్షుడు, తనకు మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు పంపిన సమాచారాన్ని సభ్యులకు చదివి వినిపించారు.

నే నెరిగిన పెద్దలు:

శ్రీ కట్టమంచి

కావ్యాల విచారం మన అలంకారికులెప్పుడు అనంతంగా కొనసాగించారు. కవితా హృదయం అంతరాంతరాలలోని అమూల్యాలను సూక్ష్మదర్శినితో పరిశీలించినవారు వారు. కాని రానురాను బాహ్య లక్షణాలకూ పైపై అలంకారాలకూ వారికి కావ్యలక్షణాలు పరిమితం కాజొచ్చినవి.

అందునా తెలుగు వారు తమ కావ్యాదుల పరిశీలనకై వ్రాసుకున్న కొన్ని లక్షణగ్రంథాలూ అవి అనుకృతులైనా, అనుసరణలైనా అంత లోతునకు వెళ్లినవి కావు.

రానురాను అష్టాదశవర్ణనలో శబ్దార్థాలంకారాల గోడపు పెరిగి ధ్వనిరసాదుల ప్రస్తావన తగ్గుతూ వచ్చింది.

ఆ సమయంలో ముక్తకంఠంతో ఇదికాదు చూడవలసిందంటూ "కవిత్వతత్త్వవిచారం" క్రొత్తగా చేసిన ఘనత శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారికే దక్కింది.

తొలిసారిగా వలుగుడుపడిన ధోరినుండి మరల్చి, క్రొత్తకాలిబాటలలో జనాన్ని నడిపించనిష్పగించే వారందరివలెనే ఆయనా అందులో ఆవేశం, అధిక్షేపణలూ అవి ఇవీ కొంత హెచ్చుమోతాదులోనే కనిపింపజేసినారు.

ఆయన చెప్పిన వేవీ ప్రాచీనాలంకారికుల దృష్టికి రానేలేదని కాదు, వానిని సరికొత్తగా, గట్టిగా మన కావ్యప్రపంచానికి సమన్వయించి చెప్పడంలో ఆయన చొరవ చూపించారు.

ఆదికాక ఆయన స్వయంగా కవి సరసుడు, సహృదయుడు. కనుకనే ఆనాటి కవితా పరిశీలనలో కొంత కొత్తదారి త్రొక్కినాడు.

"జొన్నచేనులోన సొగసు కత్తెనుజూచి విన్నటాళనుండి నిద్ర రాదు
దాన్ని నన్ను గూర్చి దయసేయు మాధవా,
పొన్నపూలు దెచ్చి పూజ సేతు."

ఇదీ కవిత్వమని అనగలిగిన చేవ ఆనాడెందరికి కలదు?

మరి ఆయనను విమర్శకుడనో, కవి అనో అంటే చాలునా? ఆయన గొప్ప దేశభక్తుడు. ప్రజాహితచింతనతో పదవులు వదలుకున్న త్యాగశీలి. జాతీయభావప్రపూరితుడు.

అయినా మరి వైయక్తికదృష్టి, ఎక్కువ గనుక, కొందరితో నడవలేక అప్పుడప్పుడూ వెలికి నడిచినా ఎన్నడూ జాతీయతకు దూరం కాలేదు.

శాసనసభలో ఆయన వాగ్దాటీ, చలోక్తి ప్రపంచం ఆనాడు వాడవాడలా మారుమ్రోగింది. ఆ దీనాటికీ అలా మారుమ్రోగుతూనే ఉండగలిగితే మన తెలుగునాడెంత బాగుండునో అనిపించకమానదు.

మరి విద్యావేత్తగా ఆయన చేసిన పని ఎంత గొప్పదో వేరుగా చెప్పనక్కరలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అందుకు శాశ్వతోదాహరణంగా ఉండనే ఉన్నది.

వ్యక్తిగతంగా ఆయనతోడి పరిచయ మొక మహాపర్వంగా ఆనాటివారందరూ భావించారంటే అతిశయోక్తి కాదు.

ఎంతమందిని ఎంత ఆదరంతోనో చూస్తూ, అందులో కాస్త కలిమికి నోచుకోనివారికి రెండు చేతులా సాయంచేస్తూ, ఆ మాట అస్టక్కర్లేనంగా ఉంచుతూ తన గొప్పమనసును ఆయన వెలార్చుకొన్నారు. మా కల్యాణారు సుబ్బారావు లాంటివారికి ఆయనచేసిన సాహాయ్యాదులెంతవో నా వంటి సన్నిహితులకు తెలుసును.

రాయలసీమకూ, సర్కారుజిల్లాలకూ— ఆయన మాటలలో పార్వతేయులకూ, సాగరేయులకూ— మధ్య సన్నిహితత్వం పెంపొందించడంలో, సమగ్రాంధ్రభావం ప్రజ్వలితం చేయడంలో ఆయన పాత్ర అసమానమైనది.

ఆ సమయంలో అనంతపురంలో జరిగిన బహిరంగసభలో ఆయన వన్నమాటలు నేటికీ అనుకున్న నిమిషంలోనే మనసున మెదలుతున్నవి. ఆయన ఎన్నడూ ఈ రెండుప్రాంతాలలో ఏ కొన్ని విభిన్నతలూ లేవనలేదు. కాని, వానిని తెలుగునాటి ఏకత్వానికే భంజకంగాచేయుడం ఎంతైనా గర్హించదగిన దనేవా రాయన.

తెలుగునాట వెలసిన మహోత్తమవ్యక్తులలో, మహోన్నతహృదయులలో ఆయన దొక పెద్ద పీట, దాని నెవరూ కదల్చలేకపోయారు.

చాలమంది కాయన కొన్ని రాజకీయభావాలు తాత్కాలికంగా వచ్చినా నచ్చకున్నా ఆయన సునిశిత ప్రతిభనూ, తర్కాన్నీ త్రోసిరాజనడం అసాధ్యమయ్యేది. ఆయన చిత్తశుద్ధి నెవరూ శంకించేవారు కారు. ఎన్నిట విడిదారులలో పడినా గోపాలరెడ్డి గారివంటివా రెందరో ఆయనను భక్తిప్రపత్తులతో ఎంతగానో గౌరవించేవా రంటే కారణం అదే.

వట్టి ఆవేశం, శుష్కనినాదాలు, కేవలానుకాసపరణం, మొండిగా దేనినో ఒకదానిని నమ్మి నిగళానాని తూలనాడడం ఇలాంటివి ఆయనకు గిట్టేవి కావు. అవే ఆయన ఏ పక్షంలోనూ శాశ్వతంగా ఉండిపోకుండా చేసినవి.

అయితేనేమి ఆయన అన్నిపక్షాలబహుమతినీ సముపార్జించుకున్నారు. అన్నిరకాల దీక్షుంతులనూ ఆకర్షించినారు. ఎన్ని గాలిదుమారాలు చెలరేగినా ఏమాత్రం హృదయ సమున్మీలనంతో సంబంధమున్నవారైనా వారివిమర్శలో చేవనూ జీవాన్నీ గుర్తించేటట్టు చేసుకున్నారు.

అంతటి ప్రతిభాశాలులెందరో మనకు కానరారు. అలాంటి అపూర్వప్రజ్ఞాశాలు లెందరో కనిపించరు.

ఆయన జీవితం ఎంత బహుముఖమైనదైనా నామట్టుకు వాకు సుపరిచితం, సుప్రియం కనక విమర్శాదుల గూర్చే కాస్త ఎక్కువ చెప్పుకోవలసి వస్తున్నది.

ఒక్క తిక్కన పద్యంలోని రీతినీ, గీతినీ, శ్రుతినీ, ధ్వనినీ, రసోదయస్ఫూర్తినీ ఆయన వివరిస్తుండగా వింటుంటే ఎంతగా కవితా హృదయసాక్షాత్కారం కలిగేదో కొన్నిమాటలలో చెప్పడం సాధ్యం కాదు.

తెలుగుమాటలన్నా, చిక్కని తెనుగు పద్యమన్నా, కందగలతెనుగుపోహళింపన్నా ఆయనకెంత ఆదరమని!

పైపటారం లోనలొటారంగా సున్న శబ్దశయ్యాసౌభాగ్యం ఆయన కెప్పుడూ నచ్చేది కాదు. ఏ ప్రాచీనాలంకారునికీ అది నచ్చినదీ కాదు.

క్షేమేంద్రు డెనాడో ఔచిత్యవిచారచర్చ సోదాహరణంగా గీర్వాణంలో కొనసాగించాడు. దాని వలనాడులూ పూర్తిగా లుప్తమయిపోనూ లేదు. కానీ తెనుగుకు సంబంధించినంతవరకౌచిత్యం ఎందుకో ఎప్పుడో ఉపేక్షితమైనది.

దానిని తిరిగి పైకి తెచ్చి పయోరాహానవా అని కొడుకు తల్లిని సంబోధించడం ఏం ఔచిత్య అని నిలదీసి అడిగినవా రాయన. "అకటా చేరెడు నేలకుం దగదె?" అని ఆరంభించి శోకోద్రిక్తహృదయ "సప్తాంభోధివేష్టిభవత్పృకలద్వీపకలాప భూమికుటాంచల్ పద్మరాగోజ్వల ప్రకటానర్గళ నిర్గళ ద్విభవ శుంభత్పాదుడైనట్టి రాజకుమారుండు" అని ఏడవడం ఏవిధంగా ఉచితం అని ప్రశ్నించినవా డాయన.

ఆయన ఇలా వ్రాతలలోనే కాదు, మాటలలో, చేతలలో కూడా బహుదొడ్డ మనసూ, బహుసునిశితమైన వివేచనా, బహుగొప్ప గాగల బహు గొప్పవారు.

ఆయనంటే చేయెత్తి మొక్కేవారు అందుకే నేటికీ ఆనేకు లున్నారు. వారలలో నేనూ ఒకడ్నదే నా కున్న గర్వం.

—విశ్వం.

సిపార్సు కిక్కుతో గుంద్రం...

"మావాణ్ణి కొంచెం ఎలాగన్నా పైకి తియ్యాలి. పదిసంవత్సరాలనుంచీ అక్కడే పడివున్నాడు...వాడితో పనిచేసినవాళ్లంతా నిచ్చెనెక్కినట్లు ఎక్కి చక్కని పోస్టుల్లో వున్నారు"— అని, పై అధికారుల్నికొందరువెళ్లి బతిమాలడం సామాన్యంగా వింటూవుంటాం...

పై అధికారి కొంచెం మెతకమనిషి అయితే "అలాగా! చెప్పలేదేం...మూడురోజుల్లో చేయిస్తాను...మూడు ఇంక్రిమెంట్లు ఇప్పిస్తాను" అని హామీ ఇవ్వడంకూడా మామూలే!...

రాజధానిలో కానివ్వండి. ఇతరప్రాంతాల్లో కానివ్వండి ఇలాటి అర్జీలు ప్రతిరోజూ ఎన్నో పైటేబిలకు వస్తూవుంటాయి. వాటిమీద 'సమ్మతి' అనే సంతకాలు పడుతూనే వుంటాయి...నిన్నటిదాకా నీళ్లుకాచుతూ ఒక చిన్న కుర్చీలోకూర్చున్న ఉద్యోగి,—పళ్లు బిగబట్టి, భృకుటివిట్లిస్తూ, పైహోదాలో పైళ్లుతిరగేస్తూ వుంటాడు... వివరణాన్నా చూడటానికి వస్తే...నిజీగా వున్నానని చెప్పమంటాడు. ఒక్కసిఫార్సుకిక్కుతో మనిషి గుండ్రంతేలతాడు...మాట 'తోటా'గా మారిపోతుంది. పార్టు పైట్‌వాడిలాగా దగ్గరి వాళ్లనే గుర్తుపట్టడం మానేస్తాడు.

ఒకళ్లను పడగొట్టడంవిషయంలోకూడా సిఫార్సులు శీఘ్రంగా పనిచేస్తాయి. "వలానా ఉద్యోగి మన కేం 'ఫావరబుల్'గా లేడు సార్... అతణ్ణి కొన్నాళ్లు అడవిప్రాంతానికి పంపిస్తే... అణకువ నేర్చుకొంటాడు...లేకపోతే వర్కు దండగ" అని చాటుమంత్రాలు పెట్టేప్రయోజకులు కొందరుంటారు...

అలాటివారిమాటలు విని పై ఉద్యోగులు పట్టాభిషేకం కాబోతున్న రాముణ్ణి వనవాసం పంపినట్లు ఒక దురదృష్టపుద్యోగిని బదిలీ చెయ్యడంకూడా జరుగుతూ వుంటుంది.

ఏ సంస్థలోనైనా చూడండి—ఇలాటి 'శ్రవణ దాసులు' అనేకమందివుంటారు. వారికి కావలసింది—బంధుప్రీతి!—ఆత్మశాంతి! — అంతేనే గాని సంస్థ బాగోగులు కాదు...

విదేశీ స్టయిపెండు చదువు

"ఆయన ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత ఎట్నాలేదన్నా అరవైమంది బంధువులకు ఉద్యోగాలిప్పించాడు—పాపం, అంత హోదాలోవున్నా బంధువుల్ని మరిచిపోలేదు...బంధువుల్లో చిన్నతనంలో భర్తపోయిన ఒక అమ్మాయి వుంటే— వెంటనే పిలిపించి, ఎవరితోనో చెప్పి 'స్టయి ఫెండు' చదువు చెప్పిస్తున్నాడు. పొద్దున స్కూలు, రాత్రిళ్లు పార్టుహాండు నేర్పిస్తున్నాడు. వేసవికాలంనాటి కెక్కడో వేయించేస్తానంటున్నాడు" అని చెప్పుకోవడంకూడా కద్దు.

ఒకసంస్థకు మేనేజరుగావున్న ఒక వ్యక్తిని మరో వ్యక్తి కలుసుకొని "మీకు చాలా బంధుప్రీతట. ఎంతమందికో సహాయం చేశారుట... వాళ్లంతా ఘనంగా చెప్పుకొంటారు మీపేరు?" అని అంటే—

"అది నిజమే ననుకోండి. కాని దాంట్లో కొన్ని రహస్యాలున్నాయి చెపుతా వినండి...ఈ బంధువు లున్నారు చూశారూ? వాళ్లు ప్రతినెలా వుత్తరాలు వ్రాస్తారు...సహాయం చెయ్యమని. ఒకరికిచేస్తే ఇంకొకరికికోపం. అందుకని తలోవుద్యోగం ఇప్పించేస్తే—ఇక మన జోలికి రారు...పైగా ఏదైనా పనివచ్చినప్పుడు కాస్త పలుకుతారు...

తక్కువజీతంవాళ్లను తన్నిపట్టాలి...

"పై టి వాళ్లచేత మనం పనులు చేయించుకోలేకుండా వున్నామండీ! చెప్పింది చేసి చక్కాపోతారు... మనకు సలహాలు చెపుతారు...పైగా మన మేమన్నా తప్పుచేస్తే 'తప్పు' 'తప్పు' అంటూ తప్పొట్లు వాయిస్తారు. మనకుతెలియక చేస్తామా తప్పులు? అవసరమై చేస్తాం?.. అలాంటప్పుడల్లా మోగితే వుంటరాదూ?...

"తప్పుచేసినా, చేశావని తెలిసినా వొప్పు అనాలి. అది లౌక్యం... పైగా పైవాళ్లమీద పుంచవలసిన మర్యాదా అది. అసలు తక్కువజీతం వాళ్లు ఎక్కువజీతంవాళ్లను ఎక్కిరించమని ఎక్కడుంది చెప్పండి!. ఎక్కువజీతం ఎందుకిస్తున్నారు? తక్కువజీతంవాళ్లను తన్నిపట్టి వుంచడానికేగా! అది గ్రహించుకోరు వాళ్లు.. మిడతలెక్కడ? ఉడత లెక్కడ?"

—ఇలా చెప్పుకొంటూ పోతారు. ఏదోవిధంగా బంధుప్రీతి అనేది వారిలో నిలిచిపోయినందుకు ఎంతో అభినందించాలి. పూర్వకాలంలో బంధుప్రీతి అనేది మరో విధంగా వుండేది. ఇంటికి పిలవడం, కష్టసుఖాలు తెలుసుకోవడం, పిండివంటలతో భోజనాలు పెట్టడం—వెళ్లేటప్పుడు బట్టలు పెట్టడం—ఇత్యాదులు జరుగుతూ వుండేవి. కాలంమారింది.

పూర్వ అదేవిధంగా పిలుద్దామంటే—ఈ రోజుల్లో ఇళ్లు మరీ చిన్నవయ్యే. మూడు గదులు, రెండుగదులు, గదీవసారా, గదీ వంటిల్లు ఇలా వుంటున్నాయి. ఇలాటిఇళ్లల్లోకి బంధువుల్ని పిలుస్తారు?...ఇక కష్టసుఖాలు తెలుసుకోవడ మంటారా! కష్టాలు కామనైపోయాయి.. సుఖా లుంటే వాళ్లేచెప్పుకొంటారు... అడిగేదాకా ఎక్కడ దాగుతారు?...

ఇటీవల ఒకాయన ఇన్‌స్టాల్‌మెంటుపద్ధతిని రేడియో కొన్నాడు. ఆయనగారి భార్య...ఆ పేటలో ప్రతి ఇంటికివెళ్లి చెప్పిందా విషయం. వాళ్లందరికీ చూపించాలనేసరదా కలిగి "మీరు మా ఇంటికి రావడమే మానేశారు బొత్తిగా.. ఒకసారి వచ్చి తొంగిచూచిపోకూడదూ?"అనడం ప్రారంభించింది. అప్పటికీ రాకపోతే—

అరటిపళ్లూ, లడ్డూలు, తాంబూలాలు తెప్పించి వాళ్ల పెద్దపిల్లవాడి పుట్టినరోజని— ఇంగ్లీషుతారీఖుప్రకారం — పేరంటానికి పిలిచిందందర్నీ...రాగానే ముందుగా "ఇదే మా రేడియో! ...మంచిదేనంట...ఒక్కొక్కసారి రెండేసిస్టేషన్లు కూడా వస్తుంది..ఇంకో గమ్మత్తేమిటి తెలుసా!.. దేశంలో ఎక్కడ కాస్త గాలి వీచినా మా రేడియోలో వినిపిస్తుంది...మొన్న అలాటి హోరు వచ్చింది..అదివిని మావారు 'ఇదిబహుశ, కాశ్మీరంలో గాలి అయివుండాలి...అన్నారు. 'ఎలా తెలిసింది?' అన్నాను. 'అక్కడి దంతా మంచు గాలి. బరువుగా వీస్తుంది'' అన్నారు.

వస్తుప్రీతి ..బంధుప్రీతి

—ఇలా ఆవిడ తన రేడియోమగురించి చెప్పుకొని సంతృప్తిపడిందిట. 'బంధుప్రీతి' వద్య ఈ రేడియో ఉపాఖ్యానం వచ్చింది. బంధుప్రీతికి — వస్తుప్రీతికీ కొంతసంబంధం వుందిగనుక ఇది కొంచెం సమంజసంగానే వుంటుంది. రేడియో మంచిదికాన రెండుస్టేషన్లు వినిపిస్తే—అవి డబేదో గొప్పతనంగా చెప్పుకొంది

...మధ్యమధ్య బర్రుబర్రుమనశబ్దం వస్తూంటే అది కాశ్మీరదేశపుకుంకుమపువ్వుగాలి అని ఆయన ఆనందపడ్డాడు. అలాగే తమవాళ్లయితే— ఎలాటివాళ్లయినా గొప్పగా చెప్పుకోవడం, సమర్థతను ఆపాదించడం సహజం."

ఒకాయన్ని పిలిచి, 'మీకోహోదాగల ఉద్యోగమిస్తాం—వస్తారా?'' అని అడిగితే "అలాగే వస్తాను—కాని ఆఫీసులో నావాళ్లెక్కువగా వుండాలి...అలావేస్తేనే నేను బాధ్యత వహిస్తాను. బైటవాళ్లతో చెయ్యమన్నారా! — నన్నేమీ పంజాయిషీ అడక్కూడదు మీరు...అన్నాడుట.

"సంస్థ నిర్వహిస్తున్నప్పుడు పంజాయిషీ లేకుండా ఎలాగండీ!—మా అజమాయిషీ లేకపోతేసంస్థ ఎలా నడుస్తుందనలు?'' అన్నారుట పైవారు. దాని కా బంధుప్రియుడు ఇలా చెప్పాడుట...

ఒక్క ఇంటితాళం చెవులా వుండాలి

"పూర్వంలాగా ఇప్పుడు క్రింది ఉద్యోగులూ పనిచెయ్యడం లేదండీ! పని అంటే ప్రాణుమాలుతున్నారు...పైగా అధికప్రసంగాల్లోకి దిగుతున్నారు. కనుక సంస్థనడపడం చాలా కష్టంగా వుంది. ఆఫీసులో పనిచేసేవాళ్లంతా—ఒక రింగ్‌లోవున్న ఒక్క ఇంటి తాళంచెవుల్లాగా వుండాలి...వట్నని, పనికిరాని తాళంచెవులు తెచ్చి మనరింగ్‌లో వేసుకొంటే ఏం లాభం?..'' అన్నాడట—

మొన్న ఒక చిన్నప్పటిమిత్రులను కలుసుకొని "ఏరా! బదర్! ఏంచేస్తున్నావు?'' అని అడిగితే— ఏదో కంపెనీపేరు చెప్పి దానికి బ్రాంచి మేనేజరు అన్నాడు. "ఒరేయ్! ఫిఫ్తుఫారం తప్పావుగదా—అంతవుద్యోగ మెలా వచ్చిందిరా?'' అన్నాను "తప్పితేనేరా.ఎంతజనరల్ నాలెడ్జి సంపాదించాను?...అప్పుడే నాకు రెండు మెరిట్ సర్టిఫికెట్లు వచ్చాయి. ఒక ఇంక్రిమెంటు వచ్చింది. రెండు నెలల్లో కారుకూడాఇస్తామంటున్నారు''అన్నాడు.

"ఇంతగొప్పవాడి వెలా అయ్యావు? పైవాళ్ల మెప్పు ఇంత త్వరగా సంపాదించావు?— అని ఆశ్చర్యంగా అడిగాను.

"మెచ్చుకోకపోతే ఎలాగురా! మా అక్కయ్య ఒక్కక్షణం వూరుకోంటుందా! పైవుద్యోగంలో వుంది నయూనా మా బావే కాదుట్రా'' అన్నాడు.

బావమరది లేక మేనల్లుడు

ఒకాయన తన ఆఫీసులో వరుసగా ముగ్గురు బావమరుదుల్ని వేసుకొన్నాడు. నాలుగోపోస్టు ఖాళీవచ్చింది. దాంట్లో మేనల్లుణ్ణి వదేశాడు పిలిపించి. 'మళ్లీ మేనల్లుళ్లెందుకండీ—అంతా బావమరదులైతే ఒక్కపద్ధతిలో వుండేదిగా?' అన్నారట ఎవరో!..

దాని కాయన చిన్నపుచ్చుకొని "ఏంచెయ్యమంటారండి...మా మామ ముగ్గురుకొడుకుల్నే కని వూరుకొన్నాడు'' అన్నాడుట. 'పాపం ఆయనకు నీరారు అల్లుడవుతారని తెలియదుగావన్ను..పోని మరదళ్లను దింపకూడదూ' అన్నారట. దాని కాయన "మాషడ్డకులు ఉద్దండులండీ!... వాళ్ళని వంటింట్లోనే పడి వుండమంటారు లేకపోతే ఆరుగురు మరదళ్లను—ఒకసెక్షనులో.. నడేస్తే, 'సెల్సుప్రమోషన్‌వని అప్పగించేవాణ్ణి..' అని ఆయన పుసూరుమన్నాడుట.

బంధుప్రీతి ఈ రోజుల్లో ఇలా అనుకోని సహాయాలు చేయిస్తుంది—అసమర్థుల్ని సమర్థుల్నీ, సమర్థుల్ని చేస్తుంది. —రావూరు

ఆర్థికరంగంలో స్తబ్దత నివారణకు చర్యలు

పన్నులవిధానంలో కొన్నిమార్పులు చేయుదలచినట్లుఆర్థికమంత్రిటి.టి.కె.ప్రకటన

కాస్టిక్‌సోడా మొదలైన వస్తువులపై కంట్రోళ్లు రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—

ఆర్థిక రంగంలో ఏర్పడిన స్తబ్ధతను తొలగించి అభివృద్ధి కార్యక్రమాలను చురుకుగా కొనసాగించడానికై ప్రభుత్వం తీసికొన్న అనేక నిర్ణయాలను ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో ప్రకటించారు.

రేయన్ నూలు, సోడాయాష్, రబ్బర్ మొదలైన 16 వస్తువుల ధరలపై కంట్రోలును తొలగించడానికి నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి వెలడిచేశారు.

ఉత్తర సరిహద్దులలో ఇప్పటికీ దురాక్రమణ ప్రమాదం వున్నదని, ఈ పరిస్థితులలో అభివృద్ధికార్యక్రమాలను త్వరితగతిని కొనసాగించవలసి వున్నందున, వచ్చేసంవత్సరం ప్రణాళికకు అవసరమైన ఆర్థికవనరుల సమీకరణ ప్రయత్నాలను ఎంతమాత్రం సడలించబోమని స్పష్టం చేశారు.

దేశంలో ఆర్థికపరిస్థితిని సమీక్షిస్తూ పొదుపువుద్యమాన్ని పెంచడానికి, పెట్టుబడులను అభివృద్ధిపరచి, ఉత్పత్తిని పెంచడానికి వీలుగా ఇప్పుడు అమలులోవున్న 'పన్నులవ్యవస్థ'లో తగుమార్పులు చేయగలమని ఆర్థికమంత్రి సూచించారు.

లోకసభలో ప్రశ్నోత్తరాల అనంతరం ఆర్థికమంత్రి ఆకస్మాత్తుగా ఈ ప్రకటన చేయడం సభ్యులకు ఆశ్చర్యంకలిగించింది. 1964—65 సంవత్సరానికి ఈ యేడాదికంటె బడ్జెట్ అంచనాలు ఎక్కువవుండగలవని, వచ్చేయేడాది రాష్ట్రాలకు ఎక్కువసహాయం చేయుటకు, కేంద్రానికి అవసరమైన ప్రణాళిక పెట్టుబడిని సమీకరించడానికి ఇది అవసరమని శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరించారు.

ఆర్థికమంత్రి ఈ క్రింది 16 వస్తువుల ధరలపై కంట్రోలును తొలగించినట్లు ఈ సందర్భంలో ప్రకటించారు.

రేయన్‌నూలు, ప్రత్తినూలు, కాస్టిక్‌సోడా, సోడాయాష్, హైడ్రోక్లోరిక్‌యాసిడ్, క్లోరైన్, కాల్షియమ్‌కార్బైడ్, బ్లీచింగ్‌పౌడర్, చిలీయన్‌నైట్రేట్, మూరియేటాఆఫ్‌పొటాష్, పొటాష్‌సల్ఫేట్, వాషింగ్‌సోపు, టైర్లు, ట్యూబులు, గాజుపలకలు, పేపరుబోర్డులు, రబ్బరు.

పరిశ్రమలస్థాపనకు అవసరమైన లైసెన్సులజారీకు ఇప్పుడున్నపరిమితిని 10 లక్షలనుండి 25 లక్షలరూపాయలకు, పెట్టుబడిసేకరణవిషయంలోవున్నమినహాయింపు పరిమితిని 10 నుండి 25 లక్షలరూపాయలకు పెంచగలమని శ్రీ టి. టి. కృష్ణమాచారి పేర్కొన్నారు.

అత్యవసరపరిస్థితి ఇన్సూరెన్సు పథకంక్రింద 1964జనవరి, మార్చినెలలలో ప్రీమియమ్‌ను వసూలు చేయబోవడంలేదని, ఈపథకంక్రింద అప్పుడే తగినంత ప్రీమియమ్‌ను వసూలు చేయడమే యిందుకు కారణమని వివరించారు. దేశానికి ప్రమాదం యింకా వైదొలగనందున ఈ పథకంమాత్రం అమలులోనే వుండగలదని విశదంచేశారు.

కంట్రోలు నిబంధనల సడలింపు

ఆర్థికాభివృద్ధిసాధనకు అవసరమైన ప్రోత్సాహవాతావరణాన్ని కొనసాగించడానికి క్రమపద్ధతిలో ఇప్పుడు అమలులోవున్న కంట్రోలు నిబంధనలను సడలించడం అవసరమని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ టి. టి. కృష్ణమాచారి స్పష్టంచేశారు. కంట్రోలు నిబంధనలను అమలుజరపడంలో దేశానికి అత్యవసరమైన పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం యివ్వగలదని అన్నారు.

దేశంలోని ఆర్థికపరిస్థితిని పరిశీలిస్తూ కొంతభాగం ప్రోత్సాహకరంగాను, మరికొంత నిరుత్సాహ వాతావరణంతో కూడివున్నదని పేర్కొన్నారు. విదేశమారకం పరిస్థితి యిప్పటికీ కష్టంగానే వున్నందున, విదేశాలనుండి దిగుమతులపై పర్యవేక్షణను సడలించబోమని, ఆయాపరిశ్రమలకు సంస్థలకు అత్యవసరమైనవాటి దిగుమతులకే ప్రాధాన్యం యివ్వగలమని అన్నారు. కాని లైసెన్సులను జారీచేయుటలో యిప్పుడున్న నిబంధనలను సడలించి, త్వరితగతిని పనులుజరపడానికి చర్యలుతీసుకొంటున్నామని, దేశంలో లభ్యమయ్యే ముడిసరకులు, పరికరాలతో పరిశ్రమలస్థాపనను ప్రోత్సహించడానికి ఈ విధానాన్ని అనుసరించగలమని వివరించారు.

అత్యవసరపరిస్థితి ఇన్సూరెన్సు పథకంక్రింద వచ్చేమూడునెలలలోను ప్రీమియమ్‌ను వసూలును చేయడంలేదని ప్రకటించడం పరిశ్రమలకు కొంత ప్రోత్సాహాన్ని కల్గిస్తుంది. ఇప్పటికే ఈ పథకంక్రింద తగినమొత్తాన్ని సేకరించి వున్నందున ప్రీమియమ్‌నువసూలుచేయడంలేదనివివరించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పరిశీలన

ప్రస్తుత ఆర్థికసంవత్సరం బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తూ, నిర్బంధడిపాజిట్ పథకాన్ని, అత్యవసరపరిస్థితి ఇన్సూరెన్సు పథకం విషయంలో కొన్నినిబంధనలను సడలించినప్పటికీ, పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని శ్రీ కృష్ణమాచారి వివరించారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి గతసంవత్సరం అంచనాలలో చూపిన మొత్తం 181 కోట్లరూపాయలకంటె లోటు తక్కువవుండగలదని, కాని ఇది గతసంవత్సరం లోటుకంటె ఎక్కువగానే వుండగలదని ఆర్థికమంత్రి వివరించారు.

ఈ పరిస్థితులలో పన్నులను తగ్గించడం, ఇతరవిధాల మరికొన్ని సౌకర్యాలను కల్పించడం సాధ్యంకాదని స్పష్టంచేశారు.

వచ్చే ఆర్థికసంవత్సరం బడ్జెట్ అంచనాల పరిస్థితిని స్థూలంగా వివరిస్తూ, దేశరక్షణ అభివృద్ధి కార్యక్రమాలదృష్ట్యా, వర్తమాన సంవత్సరంకంటె బడ్జెట్ అంచనాలు ఎక్కువవుండగలవని విశదీకరించారు. 1963—64 లో రాష్ట్రాలకు కేంద్రంసహాయం ఎక్కువ అందజేయవలసివుందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు అదనంగా 50 కోట్ల రూపాయలను కేంద్రం అందజేసింది.

పన్నుల వ్యవస్థలో మార్పులు

పన్నులవ్యవస్థలో చేయదగు మార్పులను వివరిస్తూ, చిన్నమొత్తాల పొదుపునుపెంచి, పెట్టుబడులను అభివృద్ధిపరచి, ఉత్పత్తిని పెంచడానికి వీలుగా ఈచర్యలు తీసికొనుటకు ఎంతవరకు అవకాశంకలదో పరిశీలించవలసి వున్నదని అన్నారు.

విదేశమారక పరిస్థితి యిప్పటికీ క్లిష్టంగానే వున్నదని, ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను దుర్వినియోగం పరుస్తున్నారని విమర్శించారు. కొన్నిసంవత్సరాలపాటు ఎగుమతులు ఎక్కువగా వుండవలసి వున్నదని పేర్కొన్నారు.

ప్రైవేట్‌రంగంలో పెట్టుబడుల అభివృద్ధికై పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, పరపతి, పెట్టుబడుల కార్పొరేషన్‌కు ఎక్కువ నిధులను సమకూర్చవలసి వున్నదని ఆర్థికమంత్రి అన్నారు.

ధరల పరిస్థితి

దేశంలో ధరలపరిస్థితిని ప్రస్తావించి, అన్ని వస్తువులధరలు, ముఖ్యంగా బియ్యం, పంచదార ధరలు పెరుగుతున్నవని, పంటలపరిస్థితి కొంత బాగున్నందున ధాన్యసేకరణను తీవ్రతరంచేసి, టోకువర్తకాన్ని క్రమబద్ధంచేయడంద్వారా ధరల పరిస్థితిని కొంతవరకు అదుపులో పెట్టడం సాధ్యమేనని అన్నారు. ధరలను అదుపులో పెట్టడానికి వస్తువుల వాడకాన్ని కొంతవరకు తగ్గించుకోవాలని ఆర్థికమంత్రి సూచించారు.

యూనిట్‌ట్రస్టు, అభివృద్ధి బ్యాంకుల నెలకొల్పడంతోపాటు, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, పెట్టుబడి, పరపతి కార్పొరేషన్‌లకు ఎక్కువనిబంధనలను సమకూర్చుతూ, రిజర్వుబ్యాంకు పరపతి నిబంధనలను సడలించినప్పటికీ, తక్కువరేట్లకు విచ్చలవిడిగా కరెన్సీ చెలామణి జరుగునట్లు చూడడం ప్రభుత్వ లక్ష్యంకాదని అన్నారు.

అన్నిరంగాలలోను పారిశ్రామిక పెట్టుబడులను పెంచి, అత్యవసరమైన వాడకం వస్తువుల వుత్పత్తిని పెంచని పక్షంలో, దేశానికి చాల అవసరమైన పారిశ్రామికోత్పత్తి లక్ష్యాలను సాధించడం కష్టమని వివరించారు.

కృష్ణాజిల్లాలో గవర్నర్ పర్యటన

మచిలీపట్నం, డిసెంబర్ 15:— డిసెంబర్ 17 వ తేదీన గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం 9—05 గంటలకు హోమ్‌గార్డుల కవాతు ప్రదర్శనలను తిలకిస్తారు. ఉదయం 11—10 గంటలకు సిరిష్ లాబరేటరీని, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను దర్శిస్తారు. తర్వాత ఆయన మచిలీపట్నం బైల్దేరివెళతారు. మధ్యాహ్నం 12—30 గంటలకు టౌన్‌హాలులో పౌరసన్మానం జరుగుతుంది. 3—40 గంటలకు న్యాయవాదుల సంఘం సమర్పించే సన్మానపత్రాన్ని స్వీకరిస్తారు. 4—20 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి వార్డులో ఆపరేషన్ థియేటర్‌కు శంకుస్థాపన జరుపుతారు. 4—45 గంటలకు పరిషత్ సన్మానపత్రాన్ని స్వీకరిస్తారు. ఆదేరోజు రాత్రి తిరిగి విజయవాడ చేరుకుంటారు. డిసెంబర్ 18 వ తేదీన ఉదయం 8 గంటలకు మోటూరు పంచాయతీ సమితిని దర్శించి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటారు. మధ్యాహ్నం 12—30 గంటలకు న్యాయవాదుల సంఘం సన్మానపత్రాన్ని స్వీకరిస్తారు. సాయంత్రం 4—30 గంటలకు కారులో తిరిగి హైద్రాబాద్ వెళతారు.

పాక్ కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

ఒడంబడిక ఫలితంగా వారంరోజులుగా ఉభయ దేశాల సాయుధబలాలమధ్య కొనసాగుతున్న కాల్పులు నిలిచిపోయాయి.

అస్సాం,తూర్పుపాకిస్తాన్‌లసరిహద్దులలోస్థానిక సేనాపతులు సుతార్కానుండివద్ద సమావేశం కావడానికి కొద్ది గంటలకు ముందుగానే కాల్పుల విరమణ జరిగింది. లాతీతిల్లా — ధుమాబారి ప్రాంతం పరిస్థితిని పరిశీలించేనిమిత్తమే ఉభయదేశాల సేనాపతుల సమావేశం జరిగింది.

ఉభయ సేనాపతుల మధ్య కుదిరిన ఒడంబడిక వివరాలు రాత్రివరకు అస్సాం ప్రభుత్వానికిఅందలేదు.

కాల్పుల విరమణ జరిగేవరకు రాత్రి ప్రొద్దుపోయేవరకు పాకిస్తాన్ సాయుధబలాలు కాల్పులు సాగిస్తూనే వున్నవని అస్సాం అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఇది యిలా వుండగా యునైటెడ్ ఖాశీ, జయంటియా కొండప్రాంతాలలో ఏడవరోజు కూడా కాల్పులు కొనసాగినట్లు తెలుస్తున్నది.

తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి, వారి సతీమణి శ్రీమతి వెంకటరమణమ్మ, సోమవారంనాడు విజయవాడలో కనకదుర్గ ఆలయాన్ని దర్శించి, అమ్మవారి సన్నిధిలో హారతి కళ్ళకద్దుకుంటున్న దృశ్యం.

గవర్నర్‌కు విజయవాడలో పౌరసన్మానం

విజయవాడ, డిసెంబరు 16:—సాంఘిక న్యాయాన్ని సమకూర్చడం, సంఘజీవనాన్ని సుఖప్రదం చేయడం, ప్రజలకు శ్రేయస్సును చేకూర్చడం శాసనాల ప్రధానోద్దేశమని ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ వక్కాణించారు.

విజయవాడ పురపాలకసంఘం ఆయనకు పౌరసన్మానంచేసిన సందర్భంగా మాట్లాడుతూ న్యాయ చట్టానికి ప్రజలు బద్ధులై వుండాలనీ, శాంతి భద్రతలు కాపాడడానికి తోడ్పడాలనీ, ప్రజలు ఈవిధంగా సంచరించడంవల్ల మానవ వ్యక్తిత్వం వికసిస్తుందనీ, దేశం ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా అభ్యుదయం సాధించగలదనీ ఆయన అన్నారు.

విజయవాడ పట్టణ అభివృద్ధిని ఆయన శ్లాఘించారు. ఆంధ్రప్రదేశ్‌లో హైద్రాబాద్ నగరంతర్వాత పెద్ద పట్టణమైన విజయవాడ కడు సుందరమైన ప్రకృతిసంపద, అహ్లాదికరమైన వాతావరణం కలిగివున్నదన్నారు.

విజయవాడ మున్సిపాలిటీ హోదాను కార్పొరేషన్‌స్థాయికి పెంచడానికి ప్రభుత్వం తగిన సమయం వచ్చినప్పుడు తప్పక సానుభూతితో యోచించగలదన్నారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎమ్. ఎ. ఖుద్దూస్ గవర్నరు దంపతులకు, ఇతర పెద్దలకు స్వాగతంచెప్పారు. శ్రీ ఖుద్దూస్ గవర్నరుగారికి పూలమాల వేయగా, కౌన్సిలర్ శ్రీమతి పోతిన అచ్చాయమ్మ శ్రీమతి వెంకటరమణమ్మ చంద్రారెడ్డి కి పూలమాలవేశారు. చైర్మన్ శ్రీ ఖుద్దూస్ సన్మానపత్రం చదివారు.

కమిషనర్ శ్రీ ఎం.ఎ. ఆలీ అభినందనలు తెలిపారు.

రాష్ట్రమంత్రులు శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. అంకినీడు ప్రభృతులు ఈసభకు వచ్చారు.

గవర్నరు దంపతులు నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, శాసనసభ్యుడు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు, తదితర జిల్లాఅధికార్లు ఆయనకు స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ అతిథిగృహంలో ఆయనను విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు,కార్యదర్శి శ్రీ సోమరాజు ఆంజనేయులుపంతులు గారలు కలుసుకున్నారు. తర్వాత రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. జి. షాన్‌బాగ్ ప్రభృతులు కలుసుకున్నారు.

గవర్నరు స్థానిక పత్రికావిలేఖరులకు తేనీరు ఇచ్చారు.

పురపాలక సంఘం కార్యాలయంనుంచి గవర్నరు దంపతులు ప్రకాశంబ్యారేజి వద్దకువెళ్లి బ్యారేజిసమూనాను చూశారు.

తర్వాత వారు కనకదుర్గదేవాలయానికివెళ్లి దేవికి పూజలు జరిపించారు.

దేవాలయ మర్యాదలతో రాష్ట్ర హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ రామచంద్రరాజు, శ్రీయుతులు మాజేటి రామమోహనరావు,వల్లూరి పూర్ణచంద్రరావు ప్రభృతులు గవర్నరు దంపతులకు దేవాలయంవద్ద స్వాగతంచెప్పారు.

ఢిల్లీలో ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

పార్లమెంటు సభ్యులు శ్రీ నాథ్‌పాయ్, శ్రీ పీటర్ ఆల్వారిస్, శ్రీ బి. కె. గైక్వాడ్, శ్రీ ఫరీద్ ఉల్‌హక్ అన్సారీ ప్రభృతులు ప్రదర్శకుల నుద్దేశించి ఉపన్యసిస్తూ ప్రభుత్వ దృష్టికి ప్రదర్శకుల కోర్కెలను తీసుకురాగలమని అన్నారు.

ధరలు పెరగడంవల్ల, అవినీతి విశృంఖలంగా వ్యాపించడంవల్ల ప్రజల దైనందిన జీవితం దుర్భరమవుతున్నదని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు. కార్మికుల అసంతృప్తిని పోగొట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గోవానుంచి కొత్తగా పార్లమెంటుకు ఎన్నుకోబడిన శ్రీ పీటర్ అల్వారిస్ అవినీతిని నిర్మూలించడానికి, అధిక ధరలను అరికట్టడానికి కార్మికులు ఐక్యం కావాలని ఉద్బోధించారు.

సోవియెట్, సింహళ ప్రధాన మంత్రులకు ఇండియా ఆహ్వానం

లోకసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16 :— భారతదేశాన్ని సందర్శించవలసిందిగా సోవియట్‌రష్యా సింహళ ప్రధాన మంత్రులను ప్రభుత్వం ఆహ్వానించినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ సిద్ధేశ్వర్‌ప్రసాద్ అడిగినప్రశ్నకు వ్రాతమూలకంగా జవాబిస్తూ ప్రధాని ఇండియా ఆహ్వానాన్ని సోవియట్ ప్రధాని అంగీకరించారని, అయితే తేదీల తుదినిర్ణయం జరుగలేదని వివరించారు. సింహళప్రధానివద్దనుంచి ఇంకా వర్తమానం రాలేదన్నారు.

గృహ నిర్బంధానికి గురిఅయిన క్రుశ్చేవ్

(ఆంధ్రప్రభ విలేఖరి)

లండన్, డిసెంబరు 16:— చైనా, రష్యాల విభేదాలు తీవ్రస్థాయికి వెళ్లి చివరకు గతనెలలో ఒకరాత్రి పూర్తిగా క్రెమ్లిన్‌లో క్రుశ్చేవ్ గృహ నిర్బంధానికి గురిఅయినట్లు ఫ్రెంచి పత్రిక "ఫిగారో" ప్రకటించింది. చైనాతో వివాదంపై జరిగిన వాదోపవాదాలలో సోవియెట్ అధ్యక్షవర్గ సభ్యులలో ఎనిమిదిమంది వ్యతిరేకంగా, ముగ్గురు మాత్రమే క్రుశ్చేవ్‌కు అనుకూలంగా వోటు వేసిన వెంటనే రాత్రి యావత్తూ క్రెమ్లిన్‌లో తన్ను నిర్బంధించారని సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ స్వయంగా తనతో మాస్కోలో చెప్పినట్లు ఫ్రెంచి మాజీ ప్రధాని మోలెట్ "ఫిగారో" పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించేశారు.

దీనిపై వెంటనే సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీమతి ఫర్ట్‌సేవా సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశం జరగాలని పట్టుపట్టి సభను ఏర్పాటు చేయగలిగిందట. తరువాత సోవియెట్ పార్టీ కేంద్ర కమిటీ క్రుశ్చేవ్ పట్ల విశ్వాసాన్ని ప్రకటించబడంతో ఆయన విడుదల జరిగింది.

"ఫిగారో" ప్రకటించిన వార్త సరియైనది కాదని మోలెట్ ప్రకటించారు. కాని మోలెట్ తను విలేఖరితో ఈవిషయాన్ని చెప్పినమాట నిజమేనని , కాని రహస్యాన్ని బయట పెట్టినందుకు భయపడి తప్పుకొనడానికి ప్రయత్నిస్తున్నారని 'ఫిగారో' పత్రిక సంపాదకుడు ఒక వ్యాసాన్ని ప్రచురించాడు.

ఏ.ఐ.సి.సి. ఆదేశంపట్ల నిర్లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— సోషలిజము, ప్రజాస్వామ్యము అన్న సమస్యపై సూత్రబద్ధమైన ఒక ఆకృతిని కల్పించి, అభిప్రాయాలు అందజేయవలసిందిగా అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ ఆదేశించింది. అయితే ఈ ఆదేశానికి ఉత్సాహంతో సమాధానం రాలేదు.

ఇంతవరకు రెండుప్రదేశ్ కాంగ్రెస్‌సంఘాలు మాత్రమే తమ అభిప్రాయాలను అందజేశాయి.

సిద్ధాంతసంబంధమైన ఈ సమస్యకు భువనేశ్వర్‌లో జరుగనున్న భారతజాతీయ కాంగ్రెస్ మహాసభలో ఒకనిర్దిష్టమైన రూపం కల్పించి దానిని నిర్వచించవలసి ఉన్నది. ఈ సమస్యను గురించి శ్రీ ఎ. పి. జైన్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ మాలవీయా మున్నగు పెక్కుమంది కొందరు తమ అభిప్రాయాలను కాంగ్రెస్ అధ్యక్షుని తెలియజేశారు.

సోషలిజము—ప్రజాస్వామ్యము అన్న సమస్యపై ఒక తుదిముసాయిదాను ప్రధాని నెహ్రూ ఈనెల చివరివారంలో తయారుచేస్తారు. అప్పుడు సమావేశం కానున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఇది చర్చించబడుతుంది. తరవాత దీనిని బహిరంగసమావేశంలో అధికారతీర్మానంగా ప్రవేశపెడతారు.

ఏలూరు కళాశాలలో విద్యార్థుల నిరసన సమ్మె

హైదరాబాద్, డిసెంబరు 16 :— ముగ్గురు విద్యార్థుల సస్పెన్షన్‌కు నిరసన సూచకంగా నేడు ఏలూరు సర్ సి. ఆర్. ఆర్. కళాశాలకు చెందిన ఒక సెక్షన్ విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు.

సరిహద్దుదాటి బర్మాలో నాగతిరుగుబాటుదార్ల ప్రవేశం

షిల్లాంగ్, డిసెంబరు 16:— 400మంది నాగ తిరుగుబాటుదారులు మణిపూర్‌ప్రాంతములో సింజాలోవద్ద సరిహద్దు దాటి బర్మా భూభాగంలో ప్రవేశించారని, వీరందరు తమ విద్రోహకార్యకలాపాలకు అవసరమైన ఆయుధాల సేకరణకు తూర్పు పాకిస్తాన్‌కు వెళ్లనున్నారని ఇక్కడకు చేరిన విశ్వసనీయమైన వార్తలు తెలియజేస్తున్నవి.

నాగ తిరుగుబాటుదారుల "సర్వసేనాని" తుసాయ్ నాయకత్వాన వీరు తూర్పు పాకిస్తాన్ వైపు తరలి వెడుతున్నట్లు తెలుస్తున్నది.

నాగ ప్రాంతంలో ఎన్నికలను నిర్వహించడంపట్ల తిరుగుబాటుదారులు వ్యతిరేకత చూపుతున్నారు. నాగ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రయత్నాలను విఫలంచేయడమే తిరుగుబాటుదారుల ఆశయం.

ప్రపంచశాంతికి తాటస్థ్యం, శాంతియుత సహజీవనం

ప్రాధాన్యంపై నాసర్ వివరణ

కయిరో, డిసెంబరు 15:—

అణ్వస్త్రయుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ప్రపంచంలోశాంతి స్థాపనకు తాటస్థ్యం, శాంతియుత సహజీవనం ఉపకరించగలవనే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విశ్వసిస్తున్నదని నిన్న చౌ ఎన్—లై గౌరవార్థం జరిగిన విందు సందర్భంలో ప్రెసిడెంట్ నాసర్ అన్నారు.

ఉద్రిక్తతను తగ్గించడానికి, ప్రచ్ఛన్నయుద్ధ ప్రమాద నివారణకు తాటస్థ్యమే సముచిత విధానమని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రజలు భావించి సమర్థిస్తున్నారని శ్రీ నాసర్ అన్నారు.

అస్వాన్ ఆనకట్ట నిర్మాణానికి సోవియెట్ యూనియన్ చేస్తున్న సహాయాన్ని శ్రీ నాసర్ ప్రశంసించారు.

ఆయుధ విసర్జన, అణ్వస్త్ర పాటవపరీక్షల పరిమితి నిషేధంపై ఒడంబడికవంటి సమస్యలను గురించి ప్రెసిడెంట్ నాసర్ తన ప్రసంగంలో పేర్కొనలేదని పరిశీలకులు అన్నారు.

శ్రీ చౌఎన్—లై సమాధానమిస్తూ ఎనిమిదేళ్లక్రితంబాండుంగ్‌లో జరిగిన ఆఫ్రోఏషియన్ రాజ్యాల సమావేశం సామ్రాజ్యవాదులు పాల్గొనకుండా జరిగిన తొలి అంతర్జాతీయ సమావేశమని అన్నారు.

కొత్తగా స్వాతంత్ర్యంపొందిన రాజ్యాల సమైక్యత ఇంకా బలపడడానికి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం, దాని ప్రజలు ఎక్కువగా కృషిచెయ్యగలరనే తాను విశ్వసిస్తున్నానని శ్రీ చౌఎన్—లై అన్నారు.

అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వంతోను, ప్రజలతోను చైనీస్ ప్రభుత్వం ప్రజలు చేతులు కలిపి కృషి చెయ్యగలరని కూడా ఆయన అన్నారు.

కయిరో పత్రికలు శ్రీ చౌఎన్—లై రాకను గురించి ప్రధానంగా ప్రకటించినవి.

రెండవ ఆఫ్రోఏషియన్ రాజ్యాల సమావేశాన్ని జరిపించాలన్న సూచనకు ప్రెసిడెంట్ నాసర్ అంగీకరిస్తారో లేదో అన్న సమస్యపై నేడు యిక్కడ వూహాగానం ఎక్కువగా జరుగుతూవుంది.

కయిరోలో సైనిక కళాశాలసందర్శన

చైనీస్ ప్రధాని శ్రీ చౌఎన్—లై నేడు కయిరో సైనిక కళాశాలను సందర్శించారు.

అరబ్ రిపబ్లిక్ సైనికాధ్యక్షుడు జనరల్ ఆలీ అమర్,కళాశాలాధికారి జనరల్ మహమ్మద్ ఫౌజిలు చైనీస్ ప్రధానికి స్వాగత మిచ్చారు.

సైనిక భూగోళంపైన, రేడియో వార్తా సౌకర్యాలపైన జరుగుతున్న ప్రసంగాలపట్ల ఆయన ప్రత్యేకమైన ఆసక్తి వెలిబుచ్చారు.

రెండు మాసాలపాటు ఆఫ్రికన్ దేశాలలో పర్యటన

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను దర్శిస్తున్న చైనీస్‌ప్రధాని శ్రీ చౌఎన్—లై రెండు మాసాలపాటు ఆఫ్రికన్ దేశాలను సందర్శిస్తారని ఈజిప్షియన్ పత్రిక 'అల్ అహ్రాం'నేడు ప్రకటించింది.

కయిరో సందర్శనానంతరం అల్జీరియా, రాబట్, మాలి, ఘనా, గినియా, సోమాలియాలను దర్శిస్తారని, తిరుగు ప్రయాణం సందర్భంగా పిండిపరిలో పాకిస్తాన్‌ను సందర్శిస్తారని కూడా ఈ పత్రిక అన్నది.

హిందూ మహా సముద్రంలో అమెరికన్ నౌకలు

సింహళస్వాతంత్ర్యానికి భంగకరమని గుణవర్ధనే ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:— సింహళంలో ప్రతిపక్షమైన యునైటెడ్ లెఫ్ట్‌ఫ్రంట్ నాయకులలో ఒకరైన శ్రీ డి. ఆర్. పి. గుణవర్ధనే నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అమెరికన్ సప్తమ నౌకాదళం నౌకలను హిందూమహాసముద్రంలో కూడా ప్రవేశపెట్టడంవల్ల సింహళం స్వాతంత్ర్యానికి, హిందూమహాసముద్ర ప్రాంతంలో అన్నిరాజ్యాల స్వాతంత్ర్యానికి ప్రత్యక్ష ప్రమాదం ఏర్పడగలదని అన్నారు.

ఆగ్నేయ ఆసియాలోను, ముఖ్యంగా థాయ్‌లెండ్, దక్షిణ వియత్‌నామ్‌లలోను, ఇటీవల కంబోడియాలోను అమెరికా సాగిస్తున్న చర్యలను ప్రజాస్వామిక ప్రభుత్వాలు కల దేశాలు హర్షింపజాలవని కూడా ఆయన అన్నారు.

కార్మికుల వేతనాలు పెంచకపోతే జనరల్ సమ్మె

శ్రీ డాంగే బెదిరింపు

బొంబాయి, డిసెంబర్ 15:— కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ నిన్న ఇక్కడ ఒక ప్రత్యేక సభలో ఆమోదించబడిన తీర్మానాన్ని అమలుపర్చడానికి ప్రభుత్వం నిరాకరించిన పక్షంలో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, ఇతర కేంద్ర ట్రేడ్‌యూనియన్‌లతో కలిసి జనరల్ సమ్మె సాగిస్తుందని ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి, భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు ఇక్కడ ప్రకటించారు.

నాసర్‌కు టిటో సందేశం

కయిరోలోని యుగోస్లావ్ రాయబారి జరూరుగా అందజేసిన వైనం

కయిరో, డిసెంబర్ 15:— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో అత్యవసరంగా పంపిన ఒక సందేశాన్ని కయిరోలోని యుగోస్లావ్ రాయబారి సాల్కో పెజిక్ నేటి మధ్యాహ్నం ప్రెసిడెంట్ నాసర్‌కు అందజేశారు.

చైనీస్ ప్రధానితో నేటి సాయంకాలం యిక కొన్ని గంటలలో సంభాషణను ప్రారంభం కానున్నసమయంలో నేఅందజేయబడడంవల్ల ఈ సందేశం అత్యధికమైనప్రాధాన్యం వహిస్తున్నది.

చైనీస్ ప్రధానితో శ్రీ నాసర్ చర్చించదగు కొన్ని అంశాలపట్ల యుగోస్లావియా వైఖరిని వివరించడమేగాక తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశాన్ని గురించి కొన్ని సూచనలు కూడా చేశారని తెలుస్తున్నది.

హైదరాబాద్, డిసెంబరు 16:—పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వంలో వ్యవసాయశాఖ డైరెక్టరుగాపనిచేసిన శ్రీ రాజారాయ్ మహేంద్ర బహదూర్ సెహగాల్ శనివారంనాడు ఇక్కడ మరణించారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, డిసెంబరు 16:—

క్రితం క్లోజింగ్	33.59
నేటి ఓపెనింగ్	33.60

మధురైలో డి.ఎమ్.కె. సభ్యుల అరెస్టులు

భారత రాజ్యాంగాన్ని తగులబెట్టినందుకు

మధురై, డిసెంబర్ 15:— మధురై జిల్లా ద్రవిడ మున్నేట్రకజగం కార్యదర్శి శ్రీ ఎస్. ముత్తు, మరి పలుగురు పార్టీ సభ్యులను జాతీయ గౌరవానికి భంగంకలిగించే చర్యల నివారణచట్టంక్రిందపోలీసులునేడు అరెస్టుచేశారు.

ద్రవిడమున్నేట్రకజగం తలపెట్టిన హిందీ వ్యతిరేకోద్యమాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగంలో అధికారభాషకు సంబంధించిన 17వ అధ్యాయాన్ని తిలక్‌మైదానంలో తగులబెడుతుండగా పోలీసులు వీరిని అరెస్టు చేశారు. దీనికి ముందు శ్రీ ముత్తు నాయకత్వంక్రింద ద్రవిడ మున్నేట్రకజగం సభ్యులు పార్టీకార్యాలయంనుంచి తిలక్‌మైదానానికి పెద్ద వూరేగింపు జరిపారు.

అరెస్టుచేసిన వ్యక్తులను పోలీసులు స్థానిక సబ్‌మేజిస్ట్రేట్‌కోర్టులో హాజరుపర్చగా, 15 రోజులవరకు వారిని 'రిమాండ్'లో ఉంచడానికి మేజిస్ట్రేట్ ఉత్తర్వుచేశారు.

లోక్‌సభలో గోవా ప్రతినిధులు

న్యూ ఢిల్లీ, డిసెంబరు 16:— గోవానుంచి ప్రజా ప్రతినిధులు లోక్‌సభకు ఎన్నికైన శ్రీ పీటర్ ఆల్వారిస్, శ్రీ ఎం. పి. షింక్రేలు నేడు లోక్‌సభలో తమ స్థానాలను ఆక్రమించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ఈ ఇరువురు సభ్యులను లాంఛన ప్రాయంగా సభవారికి పరిచయం చేశారు.

స్త్రీల & పురుషుల వాచీలు
గోడగడియారములు, టైంపీస్‌లు, కలములు వగైరా
ఇప్పుడు వివిధ మాడెల్సులో లభిస్తున్నవి.
గని అండ్ సన్స్ మద్రాసు
బ్రాంచీలు: చిక్‌పేట బ్రిగేడ్ రోడ్డు, బెంగుళూరు.
G, P,

మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగినప్పుడు ఎక్కువ ఆనందమును పొందుదురు!



విందుచేతనంతే, దాని రుచి, సువాసన సంతృప్తి కరముగా నుండును.
పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు. జీర్ణమునకు సహాయపడు చికరీ దానిలోవున్నది .... కాఫీలో బాగా కలియును .... ఆనందకరమైన, వుత్సాహమునిచ్చు కాఫీ తయారుచేయును.
మీరుకూడ పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!



అమూల్యమైన ఉచిత బహుమానముల కొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి—చిన్నపిల్లల పుస్తకములనుండి 30 పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా!
PCY-4

బిన్నీవారి నూవా
స్కూలు యూనిఫారములకు సరికొత్త లాంగ్‌క్లాత్
గట్టిగా మన్ని ఇతర బిన్నీ బట్టలల్లో నూవా ఎల్లల దినపడి స్కూలు యూనిఫారములకు చాలా ఆదర్శమైనది.
సరసమైన ధరలో బిన్నీవారి నూవా రకరకాల లేత రంగులలోను, మీడియం మరియు ముదర రంగులలోను తెలుపులోనూ లభిస్తుంది.
ది బెంగుళూరు ఉలెన్ కాటన్ & సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-23
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ
JWT/BM/N/2300

కంపెనీ సమావేశము:

జే ఇంజనీరింగ్ వర్క్స్ లి.,

హెచ్చు ఖర్చులు లాభములను తగ్గించినవి: ఎగుమతులు అభివృద్ధియైనవి

పెట్టుబడి మూలధనం మీద సరసమైన ప్రతిఫలావశ్యకత

పారిశ్రామికాభివృద్ధికి ప్రధానాంశాలు—లాలా చరత్‌రామ్‌గారి వివరణ.

కలకత్తాలో 1963, డిశెంబరు 6 వ తేదీన జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ షేరుహోల్డర్ల 26 వ వార్షిక సర్వసభ్య సమావేశమునందు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చైర్మన్ లాలా చరత్‌రామ్‌గారిటు ప్రసంగించిరి.

మహాశయులారా!

ఈ కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన మీకు మిక్కిలి సంతోష పూర్వకంగా స్వాగతమిస్తున్నాను.

జే ఇంజనీరింగ్ వర్క్స్‌కు పితయని అవశ్యము తెల్పదగిన సర్ శ్రీ రామ్‌జీ ఈ సంవత్సరం జనవరి 11న శారధర్మం పొందారని మీకందరికీ తెలుసును. ఒక మోటార్ గరాజ్‌లో పేదస్థితిని ప్రారంభమైన మన కంపెనీ అభివృద్ధిలో ఇప్పుడు ఒక శకం పూర్తి అయింది. అట్టి పేద దశనుంచి దాదాపు 14 కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్న

లాలా చరత్‌రామ్ విస్తృతమైన ప్రజాయాజమాన్యపు సంస్థగ ఈ కంపెనీ పెంపొందిందంటే అది సర్ శ్రీరామ్‌జీగారి ఉన్నత వ్యాపార కౌశల్య, పరిపాలనా కృషియొక్క ఫలితం. ఈ అభ్యుదయ పంథాను, మనకు సంక్రమించిన ఈ ఉన్నత సాంప్రదాయాలను కొనసాగించటమన్న ఇప్పుడు మనందరిపైనా గల గురుతరబాధ్యతను నేను పూర్తిగాగు ర్తిస్తున్నాను.

డివిడెండ్లలోను మానేజింగ్ ఏజంట్ల పారితోషికంలోను, పనివారికి రాదగిన లాభపు పాలుపోనను కోయటూడా తగ్గుదలకు కారణమైన లాభాల తగ్గుదలను గురించి మీకు నేను కొంత సంజాయిషీ ఇవ్వటం నా విధి. గత వార్షిక సర్వసభ్య సమావేశమందు పారిశ్రామిక సరుకుల ఉత్పత్తి ఖర్చుల హెచ్చు తగ్గులకు కారణభూతమైన అనేక అంశాలను గురించి ప్రసంగించి యున్నాను. పరిస్థితి ఈ సంవత్సరంలో మరింత దిగజారుతూ వచ్చింది. ముడి సరకులమీద ఎక్సయిజ్, దిగుమతి డ్యూటీలకాశం, ముడి సరకుల ధరలు, రైల్వే ఛార్జీలు వగైరా ఇంకా చాలా పెరిగాయి. ఇందుకు తోడు పనివారికి యివ్వబడ్డ ఉత్పత్తి బోనసు చెల్లింపులలో ఒకభాగంమీద కంపెనీ ప్రావిడెంటు ఫండు కంట్రిబ్యూషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మరి ఈ బాధ్యతకు 1960 జనవరి నుంచి ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది. ఈ సంవత్సరంలో పనులు మొదలు హైదరాబాద్ ఫాక్టరీ మామూలుగ చిక్కులమూలంగా నష్టంపొందింది.

కస్టమ్ మొత్తపు లాభాలను తగ్గించ ఈ లేక ఇదికూడ దోహదమయింది. నేడున్నదాన్ని అట్టే ఈ సంవత్సరపు వ్యాపారం తృప్తికరంగా ఉందనీ, అనుకోని అవరోధాలేవీ సంభవించకుండా ఉంటే ఈ సంవత్సరాంతం మెరుగైన స్థితిని చూపవచ్చునీ నేను తెల్పగలుగు తున్నందుకు హర్షిస్తున్నాను. ఈ వా ప్రస్తావన ఇన్ని సంవత్సరాలుగా అములునందున్న ఇప్పటి షరతుల ఆధారంగా చెల్లించదగిన తమ యొక్క లాభపు పాలు బోనస్‌లో తగ్గింపుకు కార్మికుల దురభ్యంతరమైన వైఖరిని గురించి. ఈ కారణంగా ఎట్టి వ్యతిరేక ఫలితాలును కలుగకుండా నివారించటానికి యత్నిస్తున్నాము. కాని కార్మిక నాయకత్వం ఏ మార్గం అవలంబిస్తున్నదన్నది అనిశ్చయం.

ఈ కంపెనీకి ఇప్పుడు తారసిల్లిన "ఉత్పత్తి ధర"ను కుంచింపజేసే పరిస్థితి దేశమంతటా పారిశ్రామిక కార్యకలాపాల పరిస్థితిలాంటిదే అయివున్నది. ధరలను నిలవరింపజెయ్యటం గురించి చాల వివవమవుతున్నది. అది ప్రభుత్వమేగాని, కార్మికులేగాని, కొనుగోలుదారేగాని ప్రతివారూ ధరలను అదుపు చెయ్యటంలో ఇతరుల ప్రతివారిపైనా పడియున్న బాధ్యతను గురించి ప్రస్తావించటంలో సమగ్నులై యున్నట్లు అగుపిస్తున్నది. ఉన్న చిక్కేమిటంటే ధరలు పైపైకి ఆందోళనలకు పరిశీలించిరావు. అవి ఒకటిపై ఒకటి పనిచేసే ఆర్థికశక్తులను బట్టి యుంటవి. ఇవి ఉచిత సలహాల ఉటుకుతో ఉపసంహరింపబడేవికావు. మన ఆవరేషన్ల ఖర్చుల పెరుగుదల, ఆ మాటకు వస్తే ఏ ఇతర ఆపరేషను ఖర్చుల పెరుగుదలైనా దాదాపు పూర్తిగా అధికార సుంకాల వల్ల లేక రవాణా వగైరా వంటి ప్రభుత్వంచేబూనిన సర్వీసుల ఖర్చులలో పెరుగుదలవల్లనని మీరు గమనించగలరు. మన సరిహద్దులపైనా జరిపిన దురాక్రమణ కారణంగాగాని, ఆర్థికాభివృద్ధి విధి ర్మాణంకోసంగాని అదనపు రాబడి అవసరాన్ని నేను గుర్తించక పోలేదు. అయినా ఈ ఒత్తిడులను తట్టుకొనటానికి తీసికొనబడే చర్యలు ఒక అభివృద్ధి పొందుతున్న దేశం యొక్క దీర్ఘకాలపు ఆర్థిక వ్యూహాన్ని చిందర వందర చెయ్యకూడదనే నేను భావిస్తాను. రాబడి మార్గాలకు లభించే నామమాత్రపు చేరుబడిని ద్రవ్యోల్బణం స్వాహా చెయ్యగూడదన్నది ఇందుకు ప్రధానావసరం. కామ్యాటిట్ రాజకోసనాల వంటి వాటిచేగాక ద్రవ్యోల్బణం కలిగించే చర్యలకు పూనుకొనకుండటం వల్లనే ధరలు అదుపులో ఉంచబడగలవని నా విశ్వాసం.

ప్రస్తావన పాలన కార్మికులతో మన సంబంధాలు చక్కగా ఉన్నవి. అయితే పారిశ్రామిక కార్మిక వర్గం భేదరహితమైన ఒక పూర్ణ ఖండంలో అంతర్భాగమై తద్వర్గ ప్రయోజనాలు సమాజంయొక్క ఇతర విభాగాల ప్రయోజనాలలో విస్పష్టంగా సమస్థితమై నవిగ భావించటానికి బదులు సమాజంలో అనితర ప్రధానమైన వర్గంగ దేశంలో తలపబడుతున్నది. నానాటికి పెరుగుతున్న ఈ వైఖరి గురించి నేను భయపడుతున్నాను. పారిశ్రామిక కార్మిక వర్గం దేశపు మొత్తం జనాభాలో కేవలం 1% అయి ఉంటుంది. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ వర్గం మొత్తం ఆర్థిక వ్యవస్థపైన తన విధానాల ప్రభావం ఎలా ఉండేదీ గమనించటం మంచిది. వీరి నాయకులు వార్షిక పారితోషికాల విషయం కోసం వర్కింగ్ కండిషన్ల విషయంలోనూ సంకుచిత దృష్టిగల డిమాండ్లకు దాడితీశారు. ఇవి దేశంయొక్క ఆర్థిక స్థితితో సంబంధం లేనివై యున్నవి. దేశంయొక్క పనివారికి యజమానులకు మధ్య సృష్టింపబడిన స్వప్రయోజనాల సంఘర్షణయొక్క ప్రతిరూపాన్ని పరికింప విచారమగుచున్నది. ఇద్దరి ప్రయోజనాలూ ఒకటే నన్నది, తమ పాలును గురించి తగాదా పడటం కన్న ఈ ఆర్థిక స్థితిని మెరుగు ఉభయులకూ ప్రధానమైన సవాలన్నది విస్మరింపబడుతున్నది. పరిశ్రమ ఉత్పత్తిని పెంపొందిస్తూ లాభకరమైనప్పుడు మాత్రమే ఎక్కువ ఉద్యోగాలు, ఎక్కువ మంచి ఉద్యోగాలు, మెరుగైన భత్యాలుగా, మంచి వర్కింగు కండిషన్లు సాధ్యపడగలవు. ప్రణాళికల కర్తలు, రాజకీయనేతలు నిజంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే ఉద్యోగాలు ఎలా ఏర్పడేదీ అర్థం చేసుకొనవలసియుంది. ఉద్యోగాలు ఉండేది 'వినియమదారుని కొనుగోలు శక్తి' అనబడు దానంతటదే ఏర్పడే ఒక అమానుష విశేషంవల్ల కాదు, పరిశ్రమ అభివృద్ధి చెందటంవల్ల.

వ్యాపారస్తులు తాము తీసికొనే 'రిస్కు'లకు తగిన లాభం రాదగియున్నట్లు తమకు కనబడినప్పుడే కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తారు, లేదా పాతవాటిమీద పెచ్చిస్తారు. 'రిస్కు'తో కూడిన అట్టి వ్యాపారాన్ని ప్రభుత్వం స్థాపించిందా, ప్రజలు స్థాపించారా అన్నది అప్రధానం. అది ఆర్థిక రంగానికన్న సంఘ స్వాతంత్ర్యానికి సంబంధించిన విషయం. ఒక ఆర్థిక వ్యాపార సంస్థ తను చేయు సేవకు తన పెట్టుబడిమీద ఒక సరసమైన ప్రతిఫలం పొంది అట్టి లాభాలలో తగినంత భాగాన్ని వ్యాపారానికి తిరిగి దోహదం చేసినప్పుడు మాత్రమే చిరస్థాయియై తనను వృద్ధి చేసుకొనగలదన్నది అర్థం చేసికొనటం ముఖ్యం. గడించి తిరిగి దోహదం చెయ్యటమనే ఈ విధానానికి ప్రతికూలించేది ఏదిగాని పూర్తి ఉద్యోగపు భావాన్నే మొదలంటు ఛేదిస్తుంది. సంపాదనకోరేఒకవ్యాపారవర్గంయొక్క లేక కార్మిక బలగంయొక్క లాభఫలాలు వినిమయదారుమీద డిమాండ్లను హెచ్చించటం వల్ల ఎక్కువకాలం నిలిచియుండలేవు. అవి ఉత్పత్తి శక్తిని ఎక్కువ చెయ్యటం వల్లను, ఖర్చులు తగ్గించటం వల్లను కోరలిమంచిఉత్పన్నంకావలసినవి. ఇదివ్యాపారవర్గం యొక్క, కార్మికవర్గం యొక్క ఉమ్మడిపని. ఈ విషయాలను గ్రహించగలిగి రాజకీయులుగాని ఆందోళనలుగాని తన నిర్ణయాలకు అవరోధం కావట్టే కార్మిక నాయకత్వంచే మాత్రమే ఇది నిర్వర్తింప బడగలదు.

స్వప్రయోజనాల సంఘర్షణయొక్క నీతయని నేను పైన ప్రస్తావించినదానికి ఒక కారణం వ్యాపారం ఒక కొద్దిమంది బహు పెద్ద వ్యాపార సంస్థలచేతులలో ఉన్నదని కొన్నివర్గాలు చేస్తున్న దుష్ప్రచారం, ఈ వర్గాల వారు వారి ఊహలో ఉన్న ఈ కొద్ది పెద్ద వ్యాపార సంస్థల యొక్క "సాంఘిక బాధ్యత"లను గురించి, "విధులను"గురించి ఉపన్యసిస్తూంటారు. నిజానికి ఈ చిత్రణం కేవలం అసత్యమైనది. శ్రామిక యాజమాన్యం అంతకంతకు విశాలస్థితమౌతున్నది. ఆర్థికశక్తి కేంద్రీకృత మవటానికి ఇది కారణం కాకపోగా విద్యాధికులు, వృత్తులలో ఉన్నవారు మొదలైన వర్గాలతోపాటు వ్యాపార సంస్థలుకూడ శక్తి అంతా దేశంయొక్క పాలక యంత్రాంగంలో కేంద్రీకృతం కావటానికి ప్రతిరోధకశక్తిని సమకూర్చి ఆ విధంగా మన రాజ్యాంగంచే పూచీ ఇవ్వబడిన వ్యక్తి స్వాతంత్ర్య భావాలను సజీవంగా ఉంచటానికి తోడ్పడగలవు.

ప్లానింగ్ కమిషను తృతీయ ప్రణాళికయొక్క అభివృద్ధిని గుఱించి వేదనాయుతమై నడనడగిన పునరాలోకనకు పూనుకొనియుంది. ఈ మదింపు కనువిప్పుగాను ఆదుర్దా కలిగించగల విషయంగాను ఉంది. ఏటేటా అంతకంతకు ఎక్కువవధనం గుమ్మరిస్తుండగా ఈ పెట్టుబడులమీద వరుబడి దిగజారుతున్న వైఖరిని చూపుతున్నది. పెట్టుబడి మూలధనానికి ఫలసాయత అతిముఖ్యమైనది. ఒకానొక ఆదర్శభావాల సంసాధన ఎక్కుడు సరుకుల ఉత్పత్తికన్న ముఖ్యమైనది కాకపోతే ప్లానింగ్ కమిషను, ప్రభుత్వము దేశంలో చెయ్యబడుతున్న పెట్టుబడుల పంధాను పునస్థాపన చెయ్యటం గురించి గమనించవచ్చును. పారిశ్రామిక ఉత్పత్తి యొక్క జనరల్ ఇండెక్స్ ఇంతవరకు ప్లానులో ఊహించబడ్డదానికి సగానికి కూడ తక్కువగావే ఉంది. యుద్ధంవల్ల ఆర్థికంగా అపారనష్టం పొందిన జపాను, జర్మనీలనుంచి మనం మన దేశపు ఆర్థికాభివృద్ధి అభ్యున్నతికిగాను కొన్ని ఉపయోగకరమైన పాఠాలను సులభంగా నేర్చుకోవచ్చును. మన ప్రణాళికల బడ్జెట్లలో ఫిస్కల్ కేటాయింపులను వీటిమంచి రాబడి తగ్గుగా కలుగుతుంటే, ఎక్కువగా చెయ్యటం వల్ల ప్రయోజనం ఉండదు. జీవన ప్రమాణం డబ్బును బట్టిగాక డబ్బుయొక్క కొనుగోలు శక్తి ఎంత అన్నదాన్నిబట్టి యుంటుంది. మరి పెట్టుబడియొక్క ఉత్పాదనశక్తి పెరిగినప్పుడు మాత్రమే డబ్బు ఎక్కుడుగ సరుకులను, సర్వీసులను కొనగలిగియుంటుంది. వ్యాపార పెట్టుబడికి సంబంధించిన ఈ కొన్ని మూల విషయాలను గురించి సుదీర్ఘంగా చెప్పానంటే వీటిప్రభావం మనకే ఎక్కువ తగిలియుండటమే ఇందుకు కారణం. ఆర్థిక సుస్థితికి అభివృద్ధికి అనర్థదాయకంగా తప్ప అలక్ష్యం చేయదగని ఈ మూలసత్యాల ఉనికిని గుర్తుకు తేవడం వ్యాపారస్తుల విధియని నేను విశ్వసిస్తున్నాను.

ఇప్పుడు నేను ఈ సంవత్సరాన మన కంపెనీ ఆపరేషన్లలో కొన్ని విషయాలను గురించి ప్రస్తావిస్తాను.

కుట్టుమెషిన్ల ఉత్పత్తి క్రితపు పాలుమీద 20% కు పైన పెరిగినది. కాగా ఫాన్ల ఉత్పత్తి 10% కు పైన పెరిగింది. కలకత్తాలో విద్యుచ్ఛక్తి తగ్గింపువల్ల ఉత్పత్తికి వ్యాఘాతం రాకుండినట్లయితే ఇది ఇంకా మెరుగుగ ఉండేది. ఇప్పటి ఉత్పత్తి మట్టములు పెరుగుల వైఖరిని నిలబెట్టుకుంటున్నవి. అభివృద్ధి పరచబడిన ఉత్పత్తి ప్లానింగ్ పద్ధతుల ఫలితంగా ఉత్పత్తియొక్క అభివృద్ధి ననుసరించి పెట్టుబడి మూలధన పెరుగుదల జరుగకపోవటం ఈ సంవత్సరపు ఆపరేషన్లను గురించి గమనించదగిన విశేషం.

'ఉషా మాటిక్' అని పేరు పెట్టబడ్డ మన ఆటోమాటిక్ జిగ్‌జాగ్ కుట్టుమెషీను ఈ సంవత్సరం మార్కెటు చెయ్యబడ్డది, మార్కెటులో మంచి చలామణి పొందింది. ఈ మెషీను మన హైదరాబాద్ ఫాక్టరీలో ఉత్పత్తి చెయ్యబడుతున్నది. దీని ఉత్పత్తిని క్రమేపీ వృద్ధి చేసేందుకు చర్యలు జరుపబడుతున్నవి. అయినా హైదరాబాద్ ఫాక్టరీయొక్క ఆపరేషన్లు తృప్తికరమైన లాభస్థితిని చూపటానికి ఇంకా రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చును.

1962—63 లో మన ఎగుమతులు రు. 1 కోటి మట్టాన్ని మించినాయని తెల్పసంతోషిస్తున్నాను. ఇవి గత సాలుకన్న 20% ఎక్కువై యున్నవి. ఎక్కువ అమ్మకాలు చేకూర్చగలట్టు మన ఎగుమతుల ఏర్పాటును పునర్నిర్మాణం చెయ్యటానికి కావలసిన చర్యలు తీసికొనబడుతున్నవి. 'ఉషా ఇంటర్నేషనల్' అను పేర ఒక విడి డివిజన్ ఏర్పరచబడింది.

దేశంయొక్క సాంప్రదాయేతర ఎగుమతులలో సాధించిన పెరుగుదల ఎగుమతుల అభివృద్ధికై వెచ్చింపబడుతున్న అదనపు కృషి, వ్యయాలకు చాల దిగువ ఉంటున్న విషయం మనకు ఆదుర్దా కలిగిస్తున్నది. ప్రోత్సాహపూర్వకమైన ఒత్తిడి కొంత అవసరమన్న విషయాన్ని ఇది బలపరుస్తున్నది. గత సంవత్సరంకూడ నేను దీన్ని ప్రస్తావించి యున్నాను.

మన నిర్వాహక నిర్మాణాన్ని ఉద్యోగుల విషయాన్ని ఇటీవల మనం కొంత కొత్తదృష్టిని చూస్తున్నాము. ఒక కంపెనీయొక్క పెరుగుదల వెంట దాని మానేజిమెంటు నిర్మాణము అభివృద్ధి పొందకుండటం అసాధారణంకాదు. ఉద్యోగుల విషయంలో సర్ శ్రీరాంజీ అనుసరించియుండిన విధానాలు అభ్యుదయపథంలో ఉన్న ఈ సంస్థయొక్క పెరుగుదల భారాన్ని గౌరవప్రదంగా నిర్వహించిన విశ్వసపూరితమైన ఒక ఉన్నతోద్యోగ బృందాన్ని సృష్టించి యుండటం మన విశేషదృష్టం. అయినా నిర్వాహక వర్గావసరాలను గురించి దీర్ఘకాల దృష్టిని పూని ఈ సంస్థయొక్క నిర్మాణంలోను ఉద్యోగ నియమపోషణ విషయంలోను తగిన ఏర్పాట్లను చెయ్యవలసిన అవసరం ఇప్పుడు కలిగింది.

షరా: ఇది వార్షిక సర్వసభ్య సమావేశపు కార్యకలాపముల రికార్డు కాదు. (ప్రకటన)

క్రీడాలోకం

రంజీ ట్రోఫీ క్రికెట్

బెంగళూరు, డిసెంబరు 16:— ఇచ్చట మద్రాసు—మైసూర్ జట్టుల మధ్య జరుగుచున్న రంజీ ట్రోఫీ క్రికెట్టుపోటీలో, మైసూరు జట్టు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యత సంపాదించింది. కాని తమ రెండవ ఇన్నింగ్సులో 94 పరుగులకే 5 వికెట్లు పోగొట్టుకున్నందున, మద్రాసు జట్టు పోటీ గెల్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ పోటీలో విజేతలు దక్షిణమండల విజేతలు కాగలరు.

మైసూరు తరుపున ఆడుచున్న కాలేజీ విద్యార్థి చంద్రశేఖరు ఈ పోటీలో బాగా బౌల్ చేసి 70 పరుగులకే 5 వికెట్లను పడకొట్టాడు. ఇతనికి మంచి భవిష్యత్తు కలదు.

మద్రాస్ ఇన్నింగ్సులో మిల్కాసింగ్ 82 పరుగులు చేశాడు. వచ్చే ఎం. సి. సి. జట్టు మీద ఇండియాతరపున ఆ ట్టుకు ఇట్టి ఇన్నింగ్సు రంజీ ట్రోఫీ పోటీలలో మరొక రెండుసార్లు చేసిన ఇతని ఏన్నిక ఖాయమని చెప్పవచ్చు.

కేరళపై ఆంధ్ర ఆధిక్యత

టెల్లిచెర్రి, డిసెంబరు 16:— ఇచ్చట కేరళ—ఆంధ్రల మధ్య జరుగుచున్న రంజీ ట్రోఫీ క్రికెట్టు పోటీలో, ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యత సంపాదించే సూచనలు కన్పడ. తమ మొదటి ఇన్నింగ్సులో 252 పరుగులు చేసిన పిమ్మట, ఆంధ్ర జట్టు కేరళజట్టువారి 146 పరుగులకే 9 వికెట్లను పడగొట్టింది.

ఆంధ్ర జట్టులో రాంప్రసాద్ 78పరుగులు, యం. ఫ్యాయ్, 59పరుగులు, కె. ప్రభాకర్41 పరుగులు చేశారు. కేరళ ఇన్నింగులో జి. ఎన్. ఎన్. రాజు 38పరుగులకు 6 వికెట్లు, వి. ఆర్. పటేల్ 45 పరుగులకు 4 వికెట్లు పడ గొట్టారు.

స్కూల్సు క్రికెట్‌లో హైద్రాబాద్ విజయ సూచన

మద్రాస్, డిసెంబరు 16:—దక్షిణమండల స్కూల్సు క్రికెట్ పోటీ ఫైనలు మద్రాసు—హైదరాబాద్ జట్టుల మధ్య ఇచ్చట జరుగుచున్నది. మద్రాసు జట్టును స్వల్ప స్కోరుకే మొదటి ఇన్నింగ్సులో పడగొట్టి (స్కోరు వివరాలు అందలేదు.) 5 వికెట్లు నష్టానికే ఆ స్కోరును హైదరాబాద్ జట్టు అధిగమించింది. పోటీ మూడు రోజులపాటు జరుగును గాన, హైదరాబాద్ విజయానికి ఈ ఆధిక్యత దోహదమివ్వగలదు.

దులీప్ క్రికెట్‌లో బొంబాయి ఆధిక్యత

బొంబాయి, డిసెంబరు 16:— ఇచ్చట తూర్పు, పశ్చిమ మండలముల మధ్య జరుగుచున్న దులీప్ కప్పు క్రికెట్ పోటీలో, పశ్చిమ మండలం జట్టు గెల్చే అవకాశాలు ఎక్కువ.

తూర్పు మండలం తమ మొదటిఇన్నింగ్సులో 119 పరుగులు మాత్రమేచేశారు. పశ్చిమ మండలం 4 వికెట్లకు 391 పరుగులు చేసి, తమ ఇన్నింగ్సు ముగిసినట్లు డిక్లేరుచేశారు. మాజీ ఇండియా కేప్టెన్ కంట్రాక్టరు 144 పరుగులు, యువకుడు ఎస్. పి. గైక్వాడ్138 పరుగులు చేశారు.

పశ్చిమ మండల కేప్టెన్ చందూ బోర్డే ఈ జట్టును అత్యంత ప్రతిభతో ముందుకు నడుకు వస్తున్నాడు. భారత జట్టుకెప్టెన్‌గా తని నియామకానికి ఇది ఉపయోగ కారికాగల శ్రీ బలం అభి ప్రాయం.

బొంబాయి రేవులో 'కెనరా' నౌకకు అగ్నిప్రమాదం

బొంబాయి, డిశంబరు 16:— బొంబాయి రేవులోవున్న బ్రిటిష్ సరుకుల వోడ 'కెనరా'పై నిన్న అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో కొంత సరుకు నాశనమైంది. ప్రత్తిబేళ్ళు, రంగులు, సూనెకేక్‌లు నిల్వవుంచిన ఒక కొట్లో మొదట అగ్నిరగులుకున్నదని అగ్నిమాపకదళం అధికారులు అన్నారు.

ఈ సరుకులు తగులబడినప్పుడు వచ్చిన పొగకు నలుగురు అగ్నిమాపక దళం అధికారులు తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అయారు.

18 అగ్నిమాపక యంత్రాలు పదిగంటలసేపు పోరాడి మంటలు అదుపులోకి తీసుకువచ్చాయి.

పాండవోద్యోగ విజయ నాటకపోటీ ఫలితాలు

గుంటూరు, డిశంబరు 16:—స్థానిక ఆంధ్ర ప్రదేశ పాండవోద్యోగ విజయ పోటీ నాటక సంఘం యాజమాన్యమున నవంబరు23 వ తేదీనుంచి డిసెంబరు 13వరకు పాండవోద్యోగ విజయ నాటక పోటీలు యిక్కడ నిర్వహింపబడ్డాయి.

న్యాయమూర్తులుగా శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు, శ్రీ పుంకర కనకారావు, శ్రీ మంద పాటి రామలింగేశ్వరరావు వ్యవహరించారు.

ఈ క్రిందివారు ఆయా పాత్రలకు ప్రథములుగా ఏకగ్రీవముగా నిర్ణయింపబడినారు.

శ్రీకృష్ణ:(శ్రీ యన్. వి. సుబ్బారావునాయుడు (శ్రీమాధవపెద్ది కళాసమితి, బాపట్ల), అర్జునుడు: (శ్రీ చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు (శ్రీ జైహింద్ నాట్యమండలి, విజయవాడ), ధర్మరాజు: (శ్రీ ధర్మవరపు లక్ష్మీనరసింహారావు (అమెచ్యూర్ ఆర్టిస్టు అసోసియేషన్, గుంటూరు), దుర్యోధన: (శ్రీ సి. హెచ్. హనుమంతరావు ((శ్రీ నటరాజా నాట్యమండలి, గుంటూరు), కర్ణుడు: (శ్రీ వి. రామమూర్తి నాయుడు ((శ్రీ మాధవపెద్ది కళాసమితి, బాపట్ల), భీముడు: (శ్రీ వై. బలరామశాస్త్రి (శ్రీ శివపార్వతీ నాట్యమండలి, తెనాలి), అశ్వత్థామ:(శ్రీ షేక్ మీరాసాహెబు (అమెచ్యూర్ ఆర్టిస్టు అసోసియేషన్, గుంటూరు), ద్రుపదు: ది గుంటూరు రిక్రియేషన్ క్లబ్ నాట్యసమితి, గుంటూరు, ద్రౌపది: ప్రత్యేక బహుమతి. (శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి, తెనాలి.

బోనస్‌కమిషన్ నివేదిక

లోకసభలో కార్మికశాఖ స్టేట్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16:— బోనస్ కమిషన్ తన నివేదికను పూర్తి చేసిందనీ ఉప సంఘం ఇంకా దానిని ఖరారు చేయవలసి వున్నదనీ నేడు లోకసభలో కార్మికశాఖ స్టేట్ మంత్రి శ్రీ జై సుకలాల్ హాతీ ప్రకటించారు.

ఈ ఉపసంఘం ఈవారంలో మంగళ, బుధ వారాలలో సమావేశం అవుతున్నది అని కూడా ఆయన చెప్పారు.

అంతకుముందు పలువురు సభ్యులు బోనస్ కమిషన్ నివేదిక ప్రచురించడంలో ఆలస్యంజరిగినందుకు ఫిర్యాదు చేశారు.

ఆధ్యాత్మిక లక్ష్యం ప్రాతిపదికగా విద్యాబోధ

అవసరమని కాశీ సంస్కృత విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీ అయ్యంగార్ ఉద్ఘాటన

వారణాసి, డిసెంబరు 16:—

విద్యార్థులు రాగబంధరహితంగా ఉంటూ ఆనందం అనుభవించేటట్లు, అధైర్యంతో క్రుంగిపోకుండా కష్టాలను ఏదుర్కొనేటట్లు చేయడమే విద్యకు ప్రధానలక్ష్యం కావాలని బీహార్ గవర్నర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

వారణాసి సంస్కృత విశ్వవిద్యాలయ ఆరవ స్నాతకోత్సవంలో శ్రీ అయ్యంగార్ ప్రసంగించారు. భారతదేశంలో ఆధ్యాత్మిక, నైతిక శిక్షణ ఎన్నడూ విద్యార్థులను సన్న్యాసులుగా లేక విరాగులుగా చేయడానికి ఉద్దేశించబడలేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ స్నాతకోత్సవంలో 117 మంది విద్యార్థులకు 'ఆచార్య' పట్టప్రదానం జరిగింది. 304 మందికి శాస్త్రిపట్టప్రదానం చేయబడింది. విశేషమైన ప్రతిభావ్యుత్పత్తులను ప్రదర్శించిన విద్యార్థులకు స్వర్ణ, రజత పతకాలు బహూకరించబడినాయి.

పట్టగ్రహీతలలో 9 మంది బాలికలు, ముగ్గురు అంధులు కూడా ఉన్నారు.

ఈ ఉత్సవానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సెలర్ అయిన శ్రీ విశ్వనాథ దాస్ అధ్యక్షత వహించారు.

"మన సంస్కృతి నాగరికతలు, ఆధ్యాత్మిక లక్ష్యం ప్రాతిపదికగా మన విద్య ఉండాలి. ఒకానొక ఆధ్యాత్మికజీవితాన్ని పొందవలెనంటే భౌతికవాదాన్ని అప్రధానంగాచేసి, దానిస్థానంలో సత్యం, అహింస, నిర్భీతి, సహకారం, దయ, ధర్మం, పవిత్రత మున్నగుసద్గుణాలను అలవరుచుకోవాలి. ప్రతివ్యక్తిలోను ఇట్టి పరిణామం రావడానికే భారతసంస్కృతి, భారత దర్శనములు ఏర్పడ్డవి" అని శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ ప్రసంగంలో వివరించారు.

సంఘర్షణలతో విచ్ఛిన్న మవుతున్న ప్రపంచానికి భారతదేశం ఈవిధంగా నిరుపమానమైన తత్వాన్ని ప్రసాదించిందని అంచాత ఈ ఆదర్శాలను గురించి ఇప్పుడు కొత్తగా ప్రచారం చేయవలసిన పని లేదని ఆయన వక్కాణించారు.

"మన ప్రాచీన విశ్వవిద్యాలయాలు తక్షశిల, ఉజ్జయిని నగరాలలోను, ఆతరవాత నలంద విక్రమశిలలలోను, ఇంకా దేశంలో అనేక ప్రదేశాలలోను నెలకొల్పబడినాయి. ఇవి భారతీయ సంస్కృతిని భారతీయ ఆత్మను ప్రతిబింబింపచేసే కేంద్రాలుగా వెలుగొందాయి. మనం ఎప్పుడూకూడా జ్ఞానాన్ని ఆరాధించేవారం. జ్ఞానం అంటే ప్రధానంగా ఆత్మజ్ఞానమని, దాని తరవాతనే కళలకు, శాస్త్రాలకు సంబంధించినజ్ఞానమని మనం అర్థం చెప్పుతాము.

"ఎక్కడెక్కడివారు వచ్చి ఈ విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసం చేశారు. భారతీయసంస్కృతిని, భాషను వారు దేశదేశాలకు తీసుకునిపోయారు. కనుక మన హిందూమతం విశ్వమతం—అంతేకాని ఏదో ఒక పాక్షికమైన మతం కాదు" అని ఉద్ఘాటించారు శ్రీ అయ్యంగార్.

న్యాసాలెండ్‌లో శ్రీమతి ఇందిరా గాంధికి ఘనస్వాగతం

బ్లాంటైర్, డిసెంబరు 16:— శ్రీమతి ఇందిరా గాంధికి సుస్వాగతం చెప్పడానికి నిన్న బ్లాంటైర్ విమానాశ్రయానికి బ్లాంటైర్‌లో నివసిస్తున్న ఏషియా జాతీయులు అందరూ అమితోత్సాహంతో వచ్చారు. న్యాసాలెండ్‌లో మూడురోజులపాటు పర్యటించడానికి ఆమె నిన్న ఇక్కడికి వచ్చారు.

భారత విదేశవ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్, ఆశాఖకు చెందిన ఆఫ్రికన్ వ్యవహారాల సెక్షన్ డైరెక్టరు శ్రీ కె. ఆర్. టి. సింగ్ శ్రీమతి ఇందిరాగాంధి వెంట ఉన్నారు.

రంగురంగుదుస్తులు ధరించిన వందలాది భారతీయబాలలు శ్రీమతి ఇందిరాగాంధిని సందర్శించి స్వాగతం చెప్పడానికి ముందుకువచ్చారు. వారి సందరిని ఆమె ఆప్యాయంగా ఆదరించారు.

ప్రభుత్వం తరపున శ్రీమతి ఇందిరాగాంధికి స్వాగతం చెప్పడానికి న్యాసాలెండ్ వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ జాన్ ఎం పొంథీ, కార్మికమంత్రి శ్రీ విల్లీ చొకానీ, బ్లాంటైర్—లింబీ, మేయరు శ్రీ సతార్ శాక్రానీ, ఏషియన్, ఆఫ్రికన్ ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

హైదరాబాద్ విద్యార్థి సంఘం తీర్మానాలు

హైదరాబాద్, డిసెంబరు 16:—హైదరాబాద్ విద్యార్థుల యూనియన్ నాల్గవ వార్షిక సమావేశం వై. ఎం. ఐ. ఎస్. వద్ద జరిగింది.

అగ్రరాజ్యాలు చేసుకున్న అణ్వస్త్ర ప్రయోగ పాక్షిక నిషేధ ఒడంబడికను శ్లాఘిస్తూ ఈ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

చైనా, కొలంబో పథకాన్ని ఆమోదించాలని కూడా ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది.

ప్రాంతీయ భాషను బోధనా భాషగా చేయాలని కోరుతూ ఈ సమావేశం మరొక తీర్మానం ఆమోదించింది.

ప్రముఖ కవి శ్రీశ్రీ ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

ఉస్మానియా యూనివర్సిటీ రాజకీయశాస్త్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రషీదుద్దీన్ ఖాన్ అధ్యక్షత వహించారు. శ్రీ డి. వి. కె. రామారావు అధ్యక్షుడుగానూ, శ్రీయుతులు వాగభూషణం, శ్రీ రహ్మాన్ గారలు ఉపాధ్యక్షులుగానూ, శ్రీకృష్ణారెడ్డి, కుమారి విజయగార్లు కార్యదర్శులుగానూ, కుమారి కల్పన కోశాధికారిగానూ ఎన్నికైనారు.

దేవాలయం కేసు: సవరణ

అడ్వొకేటు శ్రీ టి. రామచంద్రరావు హైదరాబాద్‌నుంచి ఇలా వ్రాస్తున్నారు:

శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామివారి దేవాలయంకేసులో ఆంధ్ర హైకోర్టు తీర్పును గురించి "ఆంధ్రప్రభ"లో డిసెంబరు 3 వ తేదీన ప్రకటించిన రిపోర్టులో కొన్ని వివరాలు సరిగాలేవు.

రివిజన్ అంగీకరింప బడలేదు. అయితే క్రిందికోర్టు ఉత్తర్వు సవరించబడినది.

దేవస్థానంతరపు న్యాయవాది చేసిన వాదనను కోర్టు అంగీకరించినదని ప్రకటిస్తే, ఇతర మార్పులు చేయడానికి క్రింది కోర్టుకు అధికారం లేదని జడ్జిగారుకు తీర్పుచెప్పినటుల అర్థమిస్తుంది. "ఇతరవిషయాలను విచారించి తీర్పు చెప్పడానికి క్రింది కోర్టుకున్న జూరిస్‌డిక్షన్, అధికారాన్ని గురించి" స్పష్టీకరించవలసిందిగా క్రింది కోర్టు ఆదేశింపబడినందును రిపోర్టు సరిగా లేదని గోచరిస్తుంది.

"ప్రస్తుతస్కీమును మార్చేవిషయాన్ని మాత్రమే క్రింది కోర్టు చట్టప్రకారం తాజాగా విచారించాలని న్యాయమూర్తి ఆదేశించారు" అనే భాగంకూడా సరిగా లేదని దీనివలన స్పష్టంగా తెలుస్తుంది.

అనంతగిరి టి. బి. శానిటోరియం సిబ్బంది కోర్కెలు

హైదరాబాద్, డిశంబరు 16:— వికారాబాద్ వద్దగల అనంతగిరి టి. బి. శానిటోరియం పనివారు శుక్రవారంనాడు సమావేశమై యూనిఫారంలు సరఫరా చేయడంలో ఆలస్యం అయినందుకు నిరసించారు. అనంతగిరిలో పనిచేసే సిబ్బందికి గృహవసతి ఏర్పాటుచేయమని కూడా వీరు కోరారు.

ఏ. ఎస్. టి. యు. సి. ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

బన్సవాడ పంచాయతి సమితి బడ్జెట్ ఆమోదం

నిజామాబాద్, డిసెంబరు 16:— బన్సవాడ పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం 1963—64 సంవత్సరానికి సవరించబడిన బడ్జెట్‌ను ఆమోదించింది. 1964—65 కు బడ్జెట్ అంచనాలను కూడా ఈ సమావేశం ఆమోదించింది.

హైదరాబాద్, డిసెంబరు 16:—తెలుగులో వెలువడిన బాలసాహిత్య గ్రంథాలవివరణ పట్టికను సవ్యాఖ్యానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయశాఖ ప్రచురించింది.

కాస్మిక్ కిరణాలపై అంతర్జాతీయ సమావేశం సమాప్తం

జయపూర్, డిసెంబరు16:—కాస్మిక్ కిరణాలపై ఎనిమిదవ అంతర్జాతీయశాస్త్రజ్ఞుల సమావేశం నిన్న ముగిసింది. కాస్మిక్‌కిరణాలను గురించి సుమారు 250 పరిశోధకవ్యాసాలను సమావేశంలో చదివారు.

జయపూర్ సమావేశంలో వివిధ దేశాలశాస్త్రజ్ఞులు పాల్గొని చర్చలు కొనసాగించడంవల్ల కాస్మిక్‌కిరణాల పుత్పత్తినిగురించి, వాని స్వభావం గురించి, పరిశోధన రహస్యాలనేకం బయటపడ్డాయి. విశ్వాంతరాళంపై జరుగుతున్న పరిశోధనలకు, రోదసీ యానానికి ప్రయోజనకరమైన అంశాలనేకం ఈ సమావేశంలోచర్చించినట్లు మహాసభ ప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలియ జేశారు.

ప్రపంచవ్యాప్తంగా కాస్మిక్‌కిరణాలపై జరుగుతున్న పరిశోధనలను సమావేశంలో చర్చించారు. ఈ రంగంలో ఇండియా సాధించినది తక్కువేమీకాదని జయపూర్ మహాసభకు హాజరయిన విదేశాల ప్రతినిధులు ప్రశంసించారు.

లోకసభ స్పీకర్‌తో ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంటు ప్రతినిధుల సమావేశం

ఢిల్లీ, డిసెంబరు 16:— ఆఫ్గనిస్తాన్ పార్లమెంటు ప్రతినిధులు నిన్న లోకసభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్‌ను కలుసుకొని అరగంటసేపు మాట్లాడారు.

తరువాత వీరు ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్‌ను కూడా కలుసుకున్నారు.

గోపీచంద్ స్మారకసభ

ప్రముఖుల ప్రశంస

హైదరాబాద్, డిసెంబరు 16:— గోపీచంద్ స్మారకసభ ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవరణలో నిన్న జరిగింది. ఈసభకు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షత వహించారు.

గోపీచంద్ స్మారకసంచికను శ్రీ తాపీ ధర్మారావు ఆవిష్కరించారు.

తెలుగు భాష అంటే అభిరుచి తనకు కలుగజేసినది శ్రీ గోపీచందేనని న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే తమప్రసంగంలో తెలియజేశారు. గోపీచంద్ రచన లన్నిటిని తాను చదివానన్నారు. ఇతర భాషలు తనకు చాలా తెలిసినప్పటికీ ముందుగా తెలుగుగ్రంథాలు పఠించడానికి ఇష్టపడతానన్నారు.

తెలుగు "స్టేజ్"పై శ్రీ గోపీచంద్ తనతో తరుచుగా చర్చలు జరుపుతూ ఉండేవాడని న్యాయమూర్తి పేర్కొన్నారు.

డాక్టర్ రాచరాజు, డాక్టర్ నారాయణరెడ్డి, శ్రీ సహజానంద, శ్రీమతి ఎన్. కృష్ణకుమారి, గోపీచంద్ గుణగణాలను వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీ పి. రామానుజరావు అభినందనలు తెలిపారు. ఇటువంటి సమావేశాలు హెచ్చుగా జరపాలన్నారు. అంతర్జాతీయస్థాయికి శ్రీ గోపీచంద్ పేరును తీసుకురావడమే ఈ సమావేశాల ఆశయమని చెప్పారు.

మైసూర్‌లో ఉత్తర నైజీరియా ప్రధాని

మైసూరు, డిసెంబరు 16:— ఉత్తర నైజీరియా ప్రధాని అల్హాజ్ సర్ అహమ్మద్ బెల్లో, ఆయన పరివారం నిన్న సాయంత్రం కృష్ణరాజసాగర్‌ను దర్శించారు. తరువాత వీరు లలితమహల్‌ను దర్శించారు.

మైసూరు గవర్నర్‌కు నైజీరియాపై గ్రంథాన్ని, అహమ్మదు బెల్లో సమర్పించారు.

'చంపావతినదిపై ఆనకట్ట నిర్మించాలి'

ఇరిగేషన్ మంత్రికి శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు16:— విశాఖపట్నంజిల్లాలోని పిడిసిల అగ్రహారం—లింగవలసల మధ్యచంపావతి నదిపై త్వరలో ఆనకట్ట నిర్మించవలసినదిగా కోరుతూ శాసన సభ సభ్యుడు శ్రీ జి. సూర్యనారాయణ, గత గురువారంనాడు రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

తట్టావారి కిత్తలివద్ద గడ్డిగెడ్డనదిపై డాం నిర్మించమని కూడా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారత రాష్ట్రపతికి కీన్యా గవర్నర్ జనరల్ కృతజ్ఞత

డాక్టర్ రాధాకృష్ణన్ శుభాకాంక్షలకు సమాధానంగా సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 16:—కీన్యా స్వాతంత్ర్యాన్ని పొందిన సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ పంపిన శుభాకాంక్షలకు తన కృతజ్ఞతలు తెలియజేస్తూ కీన్యా గవర్నరుజనరల్ శ్రీ మాల్కమ్ మెక్డొనాల్డ్ ఒక సందేశం అందజేశారు.

"కీన్యాకు స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంలో మీరు శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశం నిన్న అందినది. మీ సందేశాన్ని ప్రధానికి, ఆయనద్వారా కీన్యా ప్రజలకు అందజేయబడింది.

కీన్యా, భారత దేశాల మధ్య ఇప్పుడున్న మైత్రి సంబంధాలు మరింత బలపడగలవనే మీ విశ్వాసంలో నేనూ పాలుపంచుకొంటున్నాను. కీన్యా ప్రజల తరఫున మీకు తిరిగి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. భారత ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుతున్నాను" అని కీన్యా గవర్నర్‌జనరల్ తమ సందేశంలో వివరించారు.

సౌరమండల పరిశోధనకు ఉత్తరధ్రువంవద్ద బెలూన్‌ల ప్రయోగం

అమెరికా పరిశోధనలు

వాషింగ్టన్, డిసెంబరు 16:— ఉత్తరధ్రువంపై అంతరిక్షపరిశోధనలు సాగించడానికై వచ్చే నెలలో మొదట 20 బెలూనులను అమెరికా ప్రయోగించనున్నది. "అంతర్జాతీయ సౌర సంవత్సర కార్యక్రమంలో" భాగంగా ఈ పరిశోధనలు తలపెట్టారు. 1964—65 లో సౌరమండలం చాలవరకు ప్రశాంతంగా వుండగలదు కాబట్టి దీనికి 'ప్రశాంత సౌరమండల సంవత్సర కార్యక్రమం' అని పేరుపెట్టారు.

54 దేశాలు ఈ పరిశోధనలలో పాల్గొంటూ పరస్పరం సహకరించు కొంటున్నాయి. ఈ పరిశోధననిర్వహణకై మిన్నెసోటా యూనివర్సిటీకి అమెరికా సైన్సు ఫౌండేషన్ వారు 393000 డాలర్లను గ్రాంటుగా ఇచ్చారు.

వచ్చే రెండు సంవత్సరాల కాలంలోను అలాస్కాలోని పాయింట్‌బాలో పరిశోధనాలయం వారు 100000 అడుగుల ఎత్తు వరకు 20 బెలూనులను వదలుతారు. ఇవి ఉత్తరధ్రువ మండలం చుట్టూ తిరుగుతుంటాయి. గాలి ప్రవాహాన్ని అనుసరించే ఈ బెలూనులు ధ్రువ ప్రాంతంలో ప్రదక్షిణం చేయగలవు.

అంతరిక్షంలో ఎంత వేడి వున్నదీ బెలూన్ల ద్వారా తెలుసుకుంటారు. ఈ పరిశోధనల ద్వారా ఆర్కిటిక్ ప్రాంతంలో వాతావరణంలో కలిగే మార్పులు తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు. ఆర్కిటిక్ వాతావరణ ప్రభావం ప్రపంచంపై ఏవిధంగా వుండగలదో పరిశీలించడం ఈ పరిశోధనల లక్ష్యాలలో ఒకటి. (యు. యన్. ఐ యస్.)

అదనపు భూమిశిస్తు సమస్య:

సత్యాగ్రహం పట్ల రైతుల అభిప్రాయ సేకరణకు యత్నం

అఖిలపక్ష నాయకుల పర్యటన ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 16—

అదనపు భూమిశిస్తు పట్ల ఆందోళన జరపడానికి నెలకొల్పబడిన అఖిలపక్ష కార్యాచరణ సంఘంనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. శ్రీ వై. వి. కృష్ణరావు నల్గొండ. వరంగల్. ఖమ్మం. కృష్ణా. పశ్చిమగోదావరి. తూర్పుగోదావరి. విశాఖపట్నం. శ్రీకాకుళం జిల్లాలలో పదిరోజులపాటు పర్యటించ డానికి నేడు ఇక్కడినుంచి బయలుదేరారు.

ఈ పర్యటనకు బయలుదేరబోయేముందు శ్రీ విశ్వనాథం ఆంధ్రప్రభవిలేఖరితో ప్రసంగించారు. అదనపుభూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహంచేయుడానికి రైతులు ఎంతవరకు సిద్ధంగా ఉన్నారో తాము ఈ పర్యటనలో తెలుసుకుంటామని శ్రీ విశ్వనాథం తెలియజేశారు. ఈ సమస్యను తిరిగి పరిశీలించడానికి ప్రభుత్వం ఇష్టపడనందున మరోమార్గంలేక తాము ఈ చర్య తీసుకొనవలసివచ్చినదని చెప్పారు. ఈ అదనపుభూమిశిస్తును ప్రభుత్వం కనీసం యాభై శాతంమేరకు తగ్గించినాకొంతమెరుగుగా ఉండేదని ఆయన వివరించారు.

అఖిలపక్షసంఘం నాయకులు రైతుల సమావేశాలలోను బహిరంగసభలలోను ప్రసంగిస్తారు. నేడు దేవరకొండ, రేపు మునగాల ,డిసెంబరు 18 వరంగల్‌జిల్లా మేడికొండ, 19 ఖమ్మం, 19 జగ్గయ్యపేట. 20 గుడివాడ, 21 గన్నవరం, 23 తాడేపల్లిగూడెం. 24 కిర్లంపూడి, 25 అనకాపల్లి, డిసెంబరు 26 శ్రీకాకుళం.

రాజమండ్రి పేపర్‌మిల్స్ బదలాయింపుపై శ్రీతెన్నేటివిశ్వనాథం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి ఒకలేఖ వ్రాశారు. రాజమండ్రి పేపర్ మిల్స్ అభివృద్ధికి ప్రభుత్వానికి చాలినంత సొమ్ము ఉన్నదని ప్రభుత్వం ప్రకటిస్తున్నది గనుక అమిల్స్‌లో 51 శాతంమేరకు వాటాలను ప్రభుత్వం ఉంచుకోవాలనీ, మిగిలిన వాటాలను ప్రయివేటుఆసాముల కమ్మాలనీ ఆయనసూచించారు. పేపర్‌మిల్స్‌నడపడానికిడబ్బుకొరత లేదనీ, దాంటో నష్టంకూడా రాదనీ ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారుగనుక ఆఫ్యాక్టరీని బదలాయించవలసిన అవసరంలేదనీ, ఈ విషయంపై తన అభిప్రాయం మారబోదనీ శ్రీ తెన్నేటి వివరించారు.

శ్రీ వావిలాల అఖిలపక్షనాయకులతో కలిసి వెళ్ళడానికి నేడే నల్గొండనుంచి తిరిగి వచ్చారు. వర్షాభావంవల్ల, తెగుళ్లవల్ల సత్తెనపల్లి తాలూకాలో పొగాకు, మిర్చిపంటలు చాలావరకు దెబ్బతిన్నాయని శ్రీ వావిలాల తెలియజేశారు. తెగుళ్ళ నివారణకు వ్యవసాయశాఖ తగినచర్యలు తీసుకోవాలని సూచించారు.

బ్రహ్మచారి బావాజీమఠం అప్పీళ్ల త్రోసివేత

హైకోర్టులో విజయవాడతీర్పుఖాయం

విజయవాడ, డిసెంబరు 16:—స్థానికంగా యిక్కడి సత్యనారాయణపురం వగైరా ప్రాంతాలలో చర స్థిర ఆస్తులు వుంటున్న ఇక్కడి బ్రహ్మచారీ బావాజీ మఠానికి మహంతి ఎవరనే ప్రశ్నవచ్చింది. తాను మహంతినని శ్రీనిర్వాణి అర్జునదాస్ విజయవాడ సబ్ కోర్టులో 1949లో దావా దాఖలు చేశారు. తన్ను మహంతిగా నిర్ణయించవలసిందని అదే సంవత్సరంలో సైకోర్టులోనే శ్రీ దిగంబర రామేశ్వరదాస్ బావాజీ మరొక దావా దాఖలు చేస్తూ మఠం ఆస్తులను తన స్వాధీనంలో తప్పించే హక్కు ఎవరికీ లేదని వాదించారు.

ఈ ఇద్దరు సదరు మఠం ఆస్తులకు మహంతులుకాదని తీర్పు చెపుతూ ఆస్తులను రిసీవరుకు సబుకోర్టు అప్పచెప్పింది.

ఈ సబుకోర్టు తీర్పుపై హైకోర్టులో అపీలు దాఖలు చేయబడింది. అపీలును 13వ తేదీని హైకోర్టు త్రోసిపేసింది.

సదరు మఠం ఆస్తులు దేవాదాయంశాఖకే సంక్రమించాయనీ కనుక యివన్నీ రిసీవరు నిర్వహణలోనే వుండకూడదనీ హైకోర్టు తీర్పులో వ్రాసింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

షార్టు టెండర్లు నోటీసు

దిగువ పనికి రిజిష్టర్డు కంట్రాక్టరుల నుంచి సీల్డు టెండర్లు విజయవాడ, విద్యాధరపురం, ఏ పి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ యింజనీరుచేకోరబడుతున్నవి. టెండర్లు 30—12—63 సా. 3 గం.వరకు తీసుకొనబడి అదే రోజు సా 3½ గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

పని పేరు	కంట్రాక్టు రైపు	టెండరు షెడ్యూలు ఖరీదు రు	ధరావతు సొమ్ము డిపాజిట్టు రు
నరసాపూరులో డిపోకు ఎలెక్ట్రిఫికేషన్.	కే 2	5—10 న.పై.	513/—

టెండరు షెడ్యూల్సు రు 5—10 న.పై. నగదుగా గాని, మణిఆర్డరుద్వారాగాని చెల్లించి విజయవాడ, ఎగ్జిక్యూటివ్ యింజనీరునుంచి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఏ పి ఎస్ ఆర్ టి సి, విజయవాడ.

గుంటూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

దిగువ అయిటముల సప్లయికి సీల్డు టెండర్లు 31—12—63 సా. 3 గం. వరకు కోరబడుతున్నవి. సదరు టెండర్లు అదే రోజు సా. 4—30 గం.కు తెరవ బడును. మిగతా వివరములు, టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసునుంచి ఆఫీసు రోజులలో 30—12—63 వరకు రు 1—కు పొందవచ్చును. టెండర్లతో శాంపిల్సుపంపవలెను. కావలసినగుడ్డలు ఇండెంటుతేదీనుంచి 10 రోజులలోగా సప్లయి చేయవలెను.

	గుడ్డ స్పెసిఫికేషన్	కావలసిన సుమారు ప్రమాణం	డిపాజిట్ మొత్తం రు
1	ఖాకీ డ్రిల్లు	1500 మీటర్లు	200
2	ఖాకీ షర్టింగు	4000 మీటర్లు	500
3	తెల్ల డ్రిల్లు	500 మీటర్లు	75
4	చేనేత రంగు చీరెలు ఒక్కొక్కటి 60 నంబరు 45"×7 గ. లు.	500	300
5	చేనేత జాకెట్టు గుడ్డ 60 నంబరు 45" వెడల్పు	500 మీటర్లు	75

మహమ్మద్ బషీర్ అహ్మద్,
కమీషనరు.

తిరుమల తిరుపతి దేవస్థానం
రవాణా, తిరుపతి
బహిరంగ వేలం వాయిదా

ఇందు మూలమున ప్రకటించున దేమన. తిరుమల తిరుపతి దేవస్థానముల వర్కుషాపు స్థానంలో 19—12—1963 ఉ. 10—30 గం. లకు జరుగవలసియుండిన బహిరంగ వేలము నిరవధికముగ వాయిదా వేయబడినది. ఏ తేదీకి వాయిదా వేయబడినదీ తరువాత ప్రకటింపబడును.

తిరుపతి, (సం) సి. అన్నారావు,
ది. 13-12-63. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, లౌడ్‌స్పీకర్లు జపానులో తయారైనవి.



ఫిష్ప్రకారం ఎక్కడైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ. సర్వసిద్ధంగా పంపబడుతుంది. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. అమరైనది, అందమైనది. తేలికైనది. సబ్బుపెట్టెమాదిరి చిన్నదైనది. 3 సం. ల గ్యారంటీ. డీలక్ రకం నం. AM 56 – వెల: రు. 45/50. వి. పి. పి. చార్జీలు రు. 4. రేడియోకు లెదర్ కేసు:. 5.
INDOJAP ARTS (A-49)
P.O. Box 1248, DELHI-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

సీలు వేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లునుగాని లేక పెద్ద కంపెనీలు నుండి దిగువ సుదహరించిన పనులకొరకు తీసుకొనబడును.

ఖమ్మమ్‌జిల్లా మహబూబాబాద్—ఇల్లందు రోడ్డు 2 వ సెక్షన్‌లో, 13 హ్యూముపైపు కల్వర్టులు, మరియు 11 ఆర్. సి. సి. చిన్నవి, మధ్యతరగతి మరియు పెద్ద బ్రిడ్జీలు (వంతెనలు) నిర్మించుట.

కంట్రాక్టు సొమ్ము : రూ. 3 68,000—
కంట్రాక్టు పద్ధతి : ఎల్. ఎస్.
ధరావతు డబ్బు : రూ. 9,200—
టెండర్ ఫారముల ఖరీదు రూ. 34—68.
పనిపూర్తి చేయు కాలము : ఒక సంవత్సరము.

1. టెండర్లు ది. 30—12—63 మధ్యాహ్నము గం. 3—00 (ఐ. ఎస్. టి.) తీసుకోబడి అదేదినము గం. 3—30 (ఐ. ఎస్. టి.) తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము పత్రాలు, ది.24—12—63నుండి 28—12—63 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును. ఇట్టిడబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానాద్వారా చెల్లించవలెను. ఎట్టిపరిస్థితుల్లోనైనా వాపసు ఇవ్వబడదు.
3. ఇన్‌కమ్‌టాక్సు సేల్సుటాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డ్సు కోడు ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తిచేయవలయును.
5. టెండర్ దాఖల్‌చేయు ఫర్మ్‌లు తమరు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలుచేయవలయును.

(సం) ఇ. జీ. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి. డబ్ల్యు. డి., వరంగల్‌సర్కిల్, హనంకొండ.
Ad. 1766/63-1

అమ్మకం నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా ఈ డిపార్టుమెంటుకు చెందిన దిగువ ప్లాంట్లు బహిరంగ వేలములో అసిస్టెంటు యింజనీర్ (హైవేస్) ట్రాన్సుపోర్టు అండ్ మెషినరి సబ్‌డివిజన్,విజయవాడవారిచే 30-12-63 ఉ.11గం.కు అసిస్టెంటుయింజనీర్ (హైవేస్) టి. అండ్ ఎం. సబ్‌డివిజన్, విజయవాడ (బందరు రోడ్డు) వారి ఆఫీసు ఆవరణలో అమ్మబడును.

ఒక్కొక్క ప్లాంటుకు పర్కారు పాట రు. 100 తో ప్రారంభించబడును. పాట పెట్టదలచినవారు అసిస్టెంట్ యింజనీర్ —హైవేస్, వారివద్ద వేలములోపాల్గొనే ముందు ఒక్కొక్క ప్లాంటుకు రు. 25 డిపాజిట్టు కట్టవలెను. గెలుపొందని పాటదారుల డిపాజిట్ సొమ్ము, వేలం ముగిసిన వెంటనే వాపస్ చేయబడును.

సదరు ప్లాంటులను పై ఆవరణలో ఆఫీసు రోజులలో ఉ. 7—30 గంటలనుంచి 11—30 గం. వరకు మ. 1 గం. నుంచి సా. 5 గం. వరకు పబ్లిక్కుగా తనిఖీ చూచుకోవచ్చును.

గెలుపొందిన పాటదారులు పాట మొత్తములో 25% సొమ్ము తమపేర పాట కొట్టివేయబడిన వెంటనే చెల్లించి, మిగతా సొమ్ము అమ్మకం ఖాయపరచిన తేదీనుంచి 30 రోజులలోగా చెల్లించవలెను. అమ్మకం ఖాయపరచినట్లు వారికి తెలియజేయబడును.

ఇతర అమ్మకం షరతులను appendix X of A. P. W. D. Code విజయవాడ, టి. ఎండ్ ఎం. సబ్ డివిజన్, హైవేస్ అసిస్టెంటు యింజనీర్ ఆఫీసులోని నోటీసు బోర్డుమీద చూచుకొనవచ్చును.

1. ఒక పాత ఆయిల్ ఇంజను,(బల్బు టైపు)
2. సింగిల్ సిలెండర్ పెట్రోల్ లిస్టర్ యింజన్ నం. 58915 గుడ్విన్ కాంక్రీట్ మిక్సర్:— 1 నం.

డివిజనల్ యింజనీర్ (హైవేస్)
టి. అండ్ ఎం. డివిజన్, విజయవాడ.

రేడియో

బుధవారం – డిసెంబరు 18
శక 1885 మార్గశిర 27

హైద్రాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని : గోపికాగీతాలు, 6—55 సూక్తిముక్తావళి : ఐమంకీలి (ఆంధ్ర మహాభారతమునుండి),7—00తె.వా.,7—15 సి. హెచ్. సీతాంబరాచారి, 7—45 ఓంకార్‌నాథ్ ఠాకూర్. 8—15 దేశభక్తిగీతాలు : బృందగానం, 8—30 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి. మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు: సాహిత్యగోష్ఠి, 1—00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమము, పిల్లల జబ్బులు, డాక్టర్ సలహాలు, కథానిక,1—30 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—00 నాటిక (మద్రాస్‌నుండి రిలే), 8—45 లలిత సంగీతం, 10—15 జె. ఎమ్. డొమింగో : వయొలిన్.

హైద్రాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 రామాయణకథ(7వ భాగము) 2—00 వాతావరణ సూచన, సి. హెచ్. పీతాంబరాచారి. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 లయవిన్యాసం : పాల్ఘాట్ కృష్ణమణి : మృదంగం, కృష్ణాపురం ఎస్. వైద్యనాథన్ : ఘటం, 8—00 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామసంగీతము, 10—00 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం, కదంబ కార్యక్రమము, 7—30 సి. వి. మాలతి : వీణ. మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 12—10 భారతదేశం : వైనాభాతం, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, పద్య పఠనం, పారిశ్రామిక పురోగతి : హెవీ ఎలక్ట్రికల్స్—భోపాల్, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, చిన్ననీటివసరుల సహకార సంస్థల సౌకర్యాలు, భారతంనుండి పురాణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రణదుందుభి: సంగీత రూపకం, 8—00 నాటిక (మద్రాస్‌నుండి రిలే), 8—40 వాద్య బృందం, 9—25 మణిమాల, 10—00 సి. వి. మాలతి : వీణ.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 మయూరం ఎస్. రాజం, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి. సాయంత్రం: 5—30 ఎన్. వి. అఖిల, 6—00 విరామ సంగీతం,—8—00 ఎస్. ఎస్. కృష్ణస్వామిఅయ్యంగార్, 8—45 వాద్యగోష్ఠి, 9—00 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పైకూడా), 9—45 కె. ఎస్. సుబ్రహ్మణ్యం : నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి. మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా. సాయంత్రం 6—50 కదంబం, 7—00 తె. వా. 7—15 బృందగానం, 7—30 ఎస్. కల్పకం, 7—45 స్వీయకవిత : ఎమ్. నరసింహాచారి, 8—00 చంద్రశేఖరువిజయం : నాటిక, 8—30 ఎస్. కల్పకం, 10—35 ప్రసార సమాప్తి.

శారదాదేవి జన్మదినోత్సవం

భీమవరం, డిసెంబర్ 16:— మాతృశ్రీ శారదాదేవి జన్మదినోత్సవం యిక్కడ సరస్వతి వళనాలయంలో జరుపబడింది. శ్రీయుతులు వి. సుధాకర్, టి. జగన్నాథస్వామి ఆమె ఆధ్యాత్మిక సంపదను గూర్చి ప్రసంగించారు. రామకృష్ణపరమహంస సాధనకు ఆమె పూర్తిగా సహకరించినదని చెప్పారు. సభానంతరం ప్రార్థనలు జరిగాయి.

ఇటీవల నిడదవోలు సమీపంలోని బ్రాహ్మణగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమికపాఠశాల భవనానికి పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ ప్రారంభోత్సవం జరిపారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి భాపినీడుకూడా ఈ చిత్రంలో వున్నారు.

రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ ఇటీవల ఏలూరులోని సి. ఆర్. రెడ్డి కళాశాలలో ప్రణాళికాగోష్ఠిని ప్రారంభించినప్పటి చిత్రం

వెనుకబడిన తరగతి విద్యార్థులకు సీట్లు

హైకోర్టు తీర్పుపై అపీలుకు సన్నాహం

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 16 :— యదార్థానికి సాంఘికంగాకాని, విద్యావిషయకంగాకాని, ఎంతమాత్రం వెనుకబడి వుండని 'కాపులను' వెనుకబడిన తరగతులలో కేవలం వృత్తికళాశాలలలో సీట్లు సంపాదించే నిమిత్తం చేర్చడంచేతనే, వైద్య ఆరోగ్యశాఖ జారీచేసిన 1886నెంబరు జి. ఓ. రాజ్యాంగరీత్యా ఏంతమాత్రం చెల్లనేరదని ప్రదేశ్ హైకోర్టు త్రోసివేసింది అని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న లక్ష్మీవారం ప్రసంగించారు.

ఇక్కడ ఆనాడు జరిగిన వెనుకబడిన తరగతుల సంఘ సమావేశంలో పై విధంగా ఆయన ప్రసంగించారు.

ఈ ప్రదేశ్‌కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అపీలు దాఖలుచేసే నిమిత్తం, సంఘీయులు విరివిగా విరాళాలీయాలనికూడా ఆయన కోరారు. ఈ సమావేశం స్థానిక అన్నదాన సమాజంలో జరిగింది.

వెనుకబడిన తరగతుల పరిస్థితులను దర్యాప్తు చేసేందుకు 1952లో కమిషన్ ఒకటి నియమింపబడిందనీ, వెనుకబడినవర్గాన్ని చూపే వివిధ వర్గాలను యీ కమిషన్ తయారు చేసిందనీ, ఇది సుప్రీంకోర్టులో తమ వాదన కుపకరించగలదనీ శ్రీ లచ్చన్న వక్కాణించారు.

ఈ కమిషన్ తయారుచేసిన నివేదికలో పెక్కు లోట్లున్నాయనీ, ఉదాహరణకు 'స్త్రీ అంతా దేశంలో వెనుకబడినవారే' అని ఆ కమిషన్ పేర్కొన్నదనీ ఆయన విమర్శించారు.

అయితే, యీ కమిషన్ నివేదిక పార్లమెంటు ముందు ఏ కారణంచేత చర్చకు తేబడలేదు అనే తమ ప్రశ్నకు సమాధానంగా యీ రిపోర్టు కాపీలు, ప్రతి పార్లమెంటు సభ్యునకు అందింపబడినవనీ, పార్లమెంటు యీ నివేదికను ఆమోదించే ప్రసక్తికి తావులేదని తనకు సమాధాన మివ్వబడిందనీ, శ్రీ లచ్చన్న విమర్శించారు. ఇట్టి ముఖ్యాంశాలను ప్రధానమంత్రి ఆయన ప్రభుత్వం విస్మరించడం అత్యంత శోచనీయమని కూడా ఆయన వక్కాణించారు.

సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేయడానికి నిధి సేకరణార్థం శ్రీ మల్లాది స్వామి సమావేశ కర్తగా కమిటీ వేయబడింది.

శ్రీయుతులు మల్లాది స్వామి, టి. అప్పారావు, ఎన్. వీరభద్రరావు, పి. అప్పారావు, గోపాలస్వామి, చెట్టి (అడ్వొకేటు)కూడా సభలో ప్రసంగించారు.

యువకవి సన్మానం

ఖమ్మం, డిసెంబరు 13:— యువకవి, జిల్లా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ కొలిపాక మధుసూదనరావు, సన్మానం యిటీవల శ్రీ సర్వదేవభట్ల విశ్వనాథం అధ్యక్షతను జరుపబడింది.

సన్మానసంఘాధ్యక్షులు శ్రీ మాదిరాజు లక్ష్మీ నరసింహారావు కవిగారికి, అతిథులకు స్వాగతం చెప్పారు.

భారత సాహిత్య కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా, డాక్టర్ యన్. వి. సీతారామారావు, శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి, శ్రీ కళావె అప్పారావు, శ్రీయుతులు కవిరాజమూర్తి, బి. ఎన్. గుప్త, కె.దిగంబరశర్మ ప్రసంగించారు. శ్రీ విద్యాశేఖర్ దింటకుర్తి భాస్కరరాజు, యుగ్రం విశ్వనాథ గుప్తగారలు కవిని ప్రశంసిస్తూ రచించిన పద్యాలు గానం చేశారు.

ఆనంతరం సన్మానసంఘాధ్యక్షుడు శ్రీ మాదిరాజు లక్ష్మీనరసింహారావు కవిని కాశ్మీర శాలువ, రు. 116— లతో, శ్రీ అనుమోల వరప్రసాదరావు వేరొక శాలువతో సన్మానించారు.

శ్రీ మధుసూదనరావు తమ సన్మానానికి ఉచితరీతిని సమాధానం చెప్పారు.

దీనసేవకు చిహ్నంగా కళానిలయం స్థాపన

శ్రీమతి త్రిపురనేని సాధువమ్మ కృషికి ధన్యవాదాలు

(మన విలేఖరి)

సత్తెనపల్లి, డిసెంబరు 10:— శ్రీమతి త్రిపురనేని సాధువమ్మ దేశ స్వాతంత్ర్య సమరములో పాల్గొన్నారు. ఆమె బాలికలకు విద్యమాత్రమే గాక అనాథస్త్రీలకు జీవనాధారంగా ఉండగల అనేకరకములైన వృత్తులలో శిక్షణలనుకూడా నిస్తుంచుచున్న సేవానిరతికి చిహ్నముగా ఒక కళానిలయమును ఇచట నెలకొల్పుటకు ఆమెషష్టిపూర్తి మహోత్సవ ఆహ్వానసంఘం నిశ్చయించింది. దానికి శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరిచే శంకుస్థాపన మహోత్సవం చేశారు.

ఈ మహోత్సవసభకు పెదకూరపాడు వాస్తవ్యులు భూస్వామి శ్రీ ఉన్నవ నాయుడమ్మ అధ్యక్షత వహించారు. శ్రీమతి సాధువమ్మ చేయుచున్న సేవానిరతిని గుర్తించి ఆమెపేర సముచితమైన భవనములను నిర్మింపదలపెట్టిన ఆహ్వానసంఘం సద్భావం ప్రశంసనీయమైనదని ఆయన అన్నారు.

శ్రీమతులు డాక్టర్ సుశీలాదేవి, కొండా పార్వతీదేవి, శ్రీ వెలకుదిటి వెంకట్రావు, వి. సి. హెచ్. కృష్ణమాచార్యులు, బోడేపూడి వెంకట్రావు మొదలగువారు మాట్లాడారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు డాక్టర్ గోగినేని కోటయ్య వచ్చిన వారందరకు స్వాగతం పలికారు.

బాలవాడి కేంద్రం ప్రారంభం

శ్రీమతి అలసరి సీతారామమ్మ అధ్వర్యమున ఇచట నెలకొల్పబడిన అయిదారుసంవత్సరముల బాలబాలికలకు శిక్షణగరపే బాలవాడి కేంద్రమునకు శ్రీమతి కొండా పార్వతీదేవి అయిదవతేదీని ప్రారంభోత్సవంచేశారు.

ఆరోగ్య పరిరక్షణకు కుటుంబ నియంత్రణ

శ్రీమతి ప్రేమలతాగుప్త హితవు

(మన విలేఖరి)

బాపట్ల, డిసెంబరు 14:— కుటుంబ నియంత్రణ ఓరియంటేషన్ శిక్షణశిబిరంకు వీరాల ఓపెన్ ఎయిర్‌థియేటరులో ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ కుటుంబ నియంత్రణ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త ప్రారంభోత్సవంచేశారు. సభకు శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద అధ్యక్షత వహించారు. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ తొలి పలుకులతో సభప్రారంభమైంది. శ్రీ యం. వి. రామమూర్తి (కార్యదర్శి), శ్రీమతి గుప్తను సభకు పరిచయంచేశారు. స్థానిక డాక్టర్లు, పెద్దలు, జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఆర్. రెడ్డి, జిల్లా హెల్తాఫీసరు శ్రీ జి. నాగేశ్వరరావు సమావేశానికి హాజరైనారు.

శ్రీమతి ప్రేమలతాగుప్త మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ జనాభా పెరుగుదలను అదుపుచేయుటకేగాక, తల్లుల ఆరోగ్య పరిరక్షణకుకూడా చాలా అవసరమని అన్నారు. కుటుంబ నియంత్రణకు చేయించుకునే ఆపరేషనులవల్లకాని, యితర పద్ధతులవల్లకాని, ఏవిధమైన చెడు పరిణామాలు కలుగవని ఆమె వక్కాణించారు. శిబిరంలో 15 మంది స్త్రీలతోసహా మొత్తం 28 మంది పాల్గొన్నారు.

హెల్తు ఇన్‌స్పెక్టర్ శ్రీయు. గోపాలరావు కుటుంబ నియంత్రణ సాధనాల ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. వేటపాలెం హెల్తు సెంటరు డాక్టర్లు శ్రీ సి. పి. శాస్త్రి, డా. కె. సత్యనారాయణ, శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి, శ్రీ కొల్లా సుబ్బారావులు జనాభా సమస్యనుగూర్చి కుటుంబ నియంత్రణాన్ని గూర్చి ప్రసంగించారు. రెండవరోజు సభలో డాక్టర్ గంగాధరరావు, శ్రీమతి ఎం. సుబ్బమ్మలు ప్రసంగించారు.

తదనంతరం జిల్లా కుటుంబ నియంత్రణ సంఘాన్ని ఏర్పాటుచేయడానికి శ్రీయుతులు జె. శివరామప్రసాద్, డాక్టర్ ప్రతాపకుమార్, డాక్టర్ కె. సత్యనారాయణ, ఎ. గోపాలకృష్ణమూర్తి, రాఘవయ్య, శ్రీమతి మంతెన సత్యవతి, మరి కొందరితో ఒక అడ్‌హాక్ కమిటీని యేర్పరిచారు. దీనికి శ్రీ ఎం. వి. రామమూర్తి కన్వీనరు.

మహిళల శ్రమదానం

గుడివాడ, డిసెంబరు 13 :— గుడివాడ పంచాయతి సమితిలోని వానపాముల గ్రామ మహిళామండలి సభ్యురాండ్రు పదిమంది ఇటీవల శ్రమదానంతో వరికోతకోసి సంపాదించిన రు. 15 లు గ్రామ రక్షణ బ్యాంకు నిధికి జమకట్టారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి కె. సుగుణావతి, కార్యదర్శిని శ్రీమతి టి. కమల, యిందుకు కృషి గావించారు. ఇప్పటికి యీ మండలిలో 80మంది సభ్యులుగా చేరారు.

కాకినాడలో హోమియోపతి కాలేజీ నెలకొల్పాలని అభ్యర్థన

కాకినాడ, డిసెంబరు 13 :— తూర్పు గోదావరిజిల్లా హోమియో వైద్యుల సంఘ సర్వసభ్య సమావేశం పెద్దాపురంలో డాక్టర్ బి. నాగలింగం అధ్యక్షతను యిటీవల జరిగింది. జిల్లాలో గల హోమియోపతీ వైద్యులు సభకు హాజరైనారు.

డాక్టర్ తల్లాప్రగడ సూర్యారావు (కార్యదర్శి) తమ ఉపన్యాసములో ప్రస్తుత సమయములోగల ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్యుల చట్టంలోని కొన్ని సెక్షనులు మార్పుచేసి, హోమియో వైద్యులకు కొన్ని సదుపాయాలు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. సంఘ కార్యకలాపములలో పాల్గొని సంఘమును పటిష్ఠపర్చవలసిందిగా సభ్యులను కోరారు. సంఘ వ్యవహారములనుగూర్చి సభలో డాక్టర్ భద్రరాజు, డాక్టర్ ఎస్. శర్మ, సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ హోమియో సంఘ మాజీ అధ్యక్షుడూ గుడివాడలో గల హోమియో కాలేజీ ప్రిన్సిపాల్ అగు డాక్టర్ యం. గుర్రాజు మరణమునకు సంఘమువారు తమ విచారమును ప్రకటించారు.

కాకినాడలో హోమియో కాలేజీని స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. హోమియో వైద్యము, పొథాలజీ గూర్చి డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ సూర్యారావు, డాక్టర్ శర్మ ఉపన్యసించిన తరువాత వందన సమర్పణతో ముగిసింది.

తాడేపల్లిగూడెం బస్సు ప్రయాణీకుల క్రొత్త సమస్య

తాడేపల్లిగూడెం, డిసెంబరు 10:—కొన్నిరోజులుగా తాడేపల్లిగూడెంలో బయలుదేరి, మెరక ప్రాంతాలకు అంటే—పోలవరం, అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు వెళ్ళే బస్సులు రైల్వే స్టేషనువద్ద పుంచబడిన స్టాండుకు రాకుండా పోతున్నవి. ఇందువల్ల యిచటి ప్రయాణీకులను కొత్తస్థితి ఎదుర్కొన్నది.

శ్రీ వి. పి. రామారావు (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు) మునిసిపాలిటీవారికి వ్రాసిన సమాధానంలో "రోడ్డు రవాణా కార్పొరేషన్ వారి డిపోవద్ద కొత్తబస్సుస్టాండు ప్రారంభించబడినా, ప్రయాణీకుల సదుపాయం నిమిత్తం రైల్వే స్టేషనువద్ద వుండే స్టాండుకూడా వుంటుంది. అదిగాక ఆస్టాండును శాశ్వతముయిన సదుపాయంగా చేసేవిషయం కృషి చేస్తున్నాము" అని తెలియ జేశారు.

ఇందువిషాద ప్రజాసంబంధపు అధికారి, చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివు అధికారులకు ప్రయాణీకుల సంఘం టెలిగ్రాములద్వారా అసమ్మతి తెలియజేసి తిరిగి పాతపద్ధతినే అనుసరించవలసిందని విజ్ఞప్తి చేసింది. (మ. వి.

నటునికి నిధి బహూకరణ

విజయనగరం, డిసెంబరు 13 :— ఈ ప్రాంతంలో పౌరాణిక నాటకరంగానికి చిరపరిచితులైన వృద్ధ నటులు శ్రీ చిప్పాడ పెద వరహాలుకు గతవారంలో పురప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. పురపాలక సంఘం అధ్యక్షులు శాసనపరిషత్తు సభ్యులు, శ్రీ అప్పసాని అప్పన్నదొర సభకు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు రాష్ట్ర పంచాయితీ రాజ్యపరిషత్తు ప్రధానకార్యదర్శి శ్రీ బి. శ్రీరామమూర్తి ఆంధ్ర పౌరాణిక నాటకరంగం చరిత్ర సమీక్షించారు. నాలుగు సుదీర్ఘ దశాబ్దాలుగా నాటకకళకు జీవితం అంకితంచేసి, కళాభ్యున్నతికి సేవచేసిన యిట్టి వయోవృద్ధులను సన్మానించడంద్వారా వర్తమానతరం కళారాధకులకు ఆసక్తి, ఉత్సాహం, యినుమడిస్తా యన్నారు.

శ్రీ అకెళ్ల అప్పారావు భాగవతార్ స్వాగతం పలికి పండిత శాలువలతో బాటు రు. 116 శ్రీ వరహాలుకి సమర్పించారు.

స్థానిక ప్రముఖులు శ్రీ బి. రామసింగు ప్రసంగిస్తూ, పదేండ్ల క్రిందటివరకూ హరిశ్చంద్ర పాత్రధారణలో శ్రీ వరహాలు నటనా ప్రతిభకు ఒక దర్పణంవంటి దన్నారు.

శ్రీ మీసాల శివన్నారాయణ సన్మానపత్రం పఠించి, శ్రీ వరహాలుకు సమర్పించారు. శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆశీర్వాదపూర్వకంగా పద్యాలు గానం చేశారు.

ఒక కళారాధకుని యింతటి ఉత్సాహభరితంగా సత్కరించిన రసజ్ఞుల వదాన్యతా, కళాభిజ్ఞతా శ్రీ ద్వారం భావనారాయణరావు కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీ వరహాలు ప్రతివచనంపలుకుతూ ఆనందం కృతజ్ఞతా అభివ్యక్తం చేశారు.

కంభంపాడులో పదిఇళ్లు దగ్ధం

పెదకూరపాడు, డిసెంబరు 15:— పెదకూరపాడు గ్రామానికి ఆరు మైళ్ళ దూరంలో వున్న కంభంపాడు గ్రామంలో మాలపల్లెలో 6వ తేదీని అగ్ని ప్రమాదం సంభవించినది. 10 పూరిళ్లు పూర్తిగా కాలిపోయినవి.

'వివేకానందుని బోధలు యువకులకు వెలుగు బాటలు'

బాపట సభలో ప్రసంగాలు

బాపట్ల, డిసెంబరు 16 :— గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎ. శ్రీనివాసాచారి బాపట్ల ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో జరిగిన స్వామి వివేకానంద శత జయంతి ఉత్సవ సభకు అధ్యక్షతవహించారు. యువకులు స్వామిజీ ప్రబోధములను అవగాహన పరచుకొని శారీరకంగాను, మానసికంగానూ అభివృద్ధి చెందాలని ఆయన ఉద్బోధించారు. తెలుగు అధ్యాపకులు శ్రీ గొడ్డపల్లి పురుషోత్తం ఆయనను పరిచయం చేసి, సభాగతులకు స్వాగతం పలికారు.

స్వామి వివేకానంద వంటి మహనీయుల ప్రబోధములను యువకలోకం పూర్తిగా ఆచరణలో పెట్టాలని శ్రీ శ్రీనివాసాచారి అన్నారు. శ్రీ స్వామి వివేకానంద అన్ని రంగములలోను సన్యాసులు కావలెనని అన్నారని అంటే దాని అర్థం నేటి యువకులంతా సన్యసించాలని కోరడం కాదనీ, నిస్వార్థ సేవాతత్పరతతో సన్యాసులవలె దేశసేవకు నేటి యువకతరం సంసిద్ధులు కావలెననడమే అని కూడా ఆయన వచించారు. ఈ రోజు మన దేశంలో యేర్పడిన అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి తోటి మన మిత్రదేశాలు ఎంతగా సహాయము చేసినప్పటికీ మనము మన పునాదులను గట్టిచేసుకుని అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనుటకు దృఢనిశ్చితులం కావాలని కూడా కలెక్టరు హెచ్చరించారు.

కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ పిల్లుట్ల హనుమంతరావు మాట్లాడుతూ, స్వామి వివేకానంద మతప్రవక్త యేగాక, రాజనీయవేత్త, సంఘ సంస్కర్త కూడ అని అన్నారు.

ఆచార్య ఎస్. వెంకట్రామన్ (కళాశాలలో అధ్యాపకులు), మాట్లాడుతూ, మహనీయులశత జయంతి ఉత్సవములను జరుపుకొనడము వారి యెడల మనకు గల భక్తి ప్రపత్తులను వెల్లడించుటకే కాక, మన జీవితములను సక్రమ పంథాలో నడుపుటకు కూడా ఉద్దేశింపబడినదని అన్నారు. విద్యార్థులు స్వామిజీ జీవితములు, ప్రబోధములను అవగాహన పరచుకొనవలెనని అన్నారు. స్వామిజీ వారి కొద్ది సంవత్సరముల జీవితములోను ప్రపంచానికి హిందూమతము, దాని విశిష్టతను గూర్చి ప్రబోధం చేశారని, హిందూమతములోని విశిష్టదర్శమైన మానవసేవ, తద్వారా దైవ సాన్నిధ్యానికి చేరుకోగల ఆశయాన్ని ప్రపంచానికి ఆయన వచించారు. ప్రపంచంలో భారతజాతి హిందూమతం విశిష్టమైనదని దేశ దేశాలకు శంఖారావంచేసి, ప్రకటించిన మహాపురుషుడు వివేకానంద అని ఆయన ప్రవచించారు.

తదనంతరం శ్రీ శ్రీనివాసాచారి వక్తృత్వ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన శ్రీ కృష్ణమోహనరెడ్డి, కుమారి కమ్మారిదేవి, పద్మాక్షి, శ్రీ నరసింహారావులకు వరుసగా బహుమతులిచ్చారు. శ్రీమతి ఆర్. హనుమాయమ్మ స్వామివివేకానందమీద పద్యాలు చదివారు. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

పెన్షన్‌కోసం పంచాయతీరాజ్ సిబ్బంది అభ్యర్థన

కాకినాడ, డిసెంబరు 16:— జిల్లా పంచాయితీరాజ్ సిబ్బంది సంఘానికి అనుబంధంగా కపిలేశ్వరపురం, సీతానగరం, పిఠాపురం బ్లాకులలో జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. సి. శర్మ ఉపసంఘాలు ప్రారంభించారు.

ఈ మధ్య యీ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. 'విస్తృతపెన్షన్ పథకాన్ని' పంచాయితీరాజ్ కార్యాలయాలలో పనిచేస్తున్నవారందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్వయింపచేయాలనీ, ప్రమోషన్లుయికముందు సమితులలోను జిల్లా పరిషత్తులలోను పనిచేస్తున్న వారికే పరిమితం కావాలని ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.

సెంట్రల్‌వేజస్ చట్టం 1948 ప్రకారం సమితులలోను, పరిషత్తులలోను పనిచేస్తున్నతక్కువ తరగతి పనివారలకు జీతాలు నెలకు రు. 45 కు పెంచాలని కోరడమైనది. శ్రీయుతులు ఎం. గోపాలం (అధ్యక్షుడు), ఎం. సత్తిరాజు, (కార్యదర్శి), వి. పేరయ్య (కోశాధికారి) ప్రసంగించారు.

కపిలేశ్వరపురంసంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీయుతులు ఎం. తాతయ్య (అధ్యక్షుడు), జె. పేరయ్య (కార్యదర్శి, కోశాధికారి), సీతానగరం సంఘం : శ్రీయుతులు కె. వి. నాగయ్య అధ్యక్షుడు), ఎం. బుల్లబ్బాయి (కార్యదర్శి, కోశాధికారి), పిఠాపురం సంఘం : శ్రీయుతులు పి. చలపతిరావు)అధ్యక్షుడు), వి. సత్యనారాయణ (కార్యదర్శి — కోశాధికారి) (మ. వి.)

శ్రీ రాచమల్లు రంగనాయకులు శ్రేష్ఠికి సన్మానం

చిలకలూరుపేట, డిసెంబరు 14 :—చిలకలూరుపేట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయానికి సుమారు 15 వేల రూపాయల భవనం విరాళమిచ్చిన శ్రీ రాచమల్లు రంగనాయకులును స్థానిక వ్యాపార ప్రముఖులు శ్రీ గుండబోలు హనుమంతరావు వూరేగించి, గ్రంథాలయ నూతన భవనంలో సన్మానం చేశారు.

సభకు శ్రీ పొత్తూరి నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ బచ్చు రామలింగం, శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ, శ్రీ గుండబోలు హనుమంతరావు, శ్రీ వల్లభనేని హనుమంతరావు, శ్రీ మొట్టు సుబ్బారావు, శ్రీ వంకాయలపాటి లక్ష్మీనారాయణ, శ్రీ మురికిపూడి సత్యనారాయణ, శ్రీ రంగనాయకులును ప్రశంసించారు. సభానంతరం అల్పాహారవిందు జరిగింది.

విజయవాడ, డిసెంబరు 17:— కృష్ణా జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ప్రప్రథమ అధ్యక్షులైన శ్రీ రావ్వల్లి అచ్యుతరామయ్య మృతివార్త తెలిసిన తక్షణమే లోకల్ లైబ్రరీ అథారిటీ సిబ్బంది, సెక్రటరీ శ్రీ వేములపల్లి చంద్రశేఖరరావు అధ్యక్షతన సమావేశమై సంతాపసభ జరిపారు. ఆయన గౌరవార్థం కృష్ణా జిల్లా కేంద్ర గ్రంథాలయం నిన్న మూసివేయబడింది.

దేశరక్షణ కృషిలో స్త్రీల పాత్ర

ముఖ్యమని గండేపల్లి సభలో ప్రబోధం

రాజానగరం, డిసెంబర్ 11:— "దేశభక్తిలో ఝాన్సీలక్ష్మీబాయి వంటి మహిళామతల్లుల ఆదర్శాన్ని సంస్మరించుకొంటూ ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో మాతృభూమి సంరక్షణమే ప్రధాన కర్తవ్యంగా ఆధునిక మహిళాలోకం దీక్షా—దక్షతలతో, అచంచల ఆత్మవిశ్వాసంతో భారతాభ్యుదయసాధనలో, దేశరక్షణ కృషిలో ముందుకుసాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని గండేపల్లిలో మహిళామండలి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో తూర్పుగోదావరిజిల్లా స్త్రీసంక్షేమశాఖాధికారిణి శ్రీమతి ఐ. ఏ. ఎస్. సరోజిని ఉత్తేజపరచారు.

రంగంపేట పంచాయితీసమితిలోజరుగుతున్న వివిధ స్త్రీజనాభ్యుదయ కార్యకలాపాలను పరిశీలించేందుకు ఆమె రంగంపేటలోని బాలల మధ్యాహ్న భోజనకేంద్రాన్ని, సమాచార కేంద్రాన్ని హరిజనస్త్రీల స్నానాల గదులను, మహిళామండలిని సందర్శించారు. చంద్రేడులో స్త్రీల నవారునేత శిక్షణకేంద్రాన్ని, బాలల గ్రంథాలయాన్ని, పడిశలేరులో మహిళా కుట్టుపని శిక్షణ కేంద్రాన్ని, గండేపల్లిలో స్థానిక మహిళాసంఘం నిర్వహిస్తున్న మాతా—శిశుసంరక్షణాలయాన్ని, బాలానందసంఘాన్ని కూడా ఆమె సందర్శించారు. ఆమెతో ముఖ్యసేవిక కుమారి సూరపనేని విమల వున్నారు.

తర్వాత గండేపల్లి మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి పాలకోడేటిరుక్మిణమ్మ, కార్యదర్శిని శ్రీమతి తటవర్తి లక్ష్మి, కోశాధికారిణి శ్రీమతి అద్దేపల్లి తయారమ్మ తదితర సభ్యురాండ్రను కలుసుకొని స్త్రీసంక్షేమానికి సంబంధించిన విషయాలు ఆమె చర్చించారు. ప్రణాళికల ప్రగతికి మహిళలు అన్నిరంగాలలో ముందుకు రావాలని కూడా ఈ సందర్భంగా జరిగినసభలో శ్రీమతి సరోజిని స్త్రీలను ఉద్బోధించారు.

పండితులకు సత్కారం

కొవ్వూరు, డిసెంబరు15:— గోదావరీతీర గోష్పద క్షేత్రమందు వేంచేసివున్న శ్రీ సుందరీశ్వరస్వామి లక్షబిల్వార్చన, శ్రీ బాలాత్రిపుర సుందరీశ్వరీదేవి లక్ష కుంకుమార్చన వార్షిక మహోత్సవం యిచ్చట స్వామివారి భక్తబృందం అధ్వర్యాన వైభవంగా జరుపబడినవి.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షతను వేదపండితులు శ్రీ ధూళిపాళ రామచంద్రశాస్త్రి, శ్రీ గుళ్లపల్లి సూర్యనారాయణావధానులు, శ్రీ గుళ్లపల్లి సీతారామావధానులు, శ్రీ చుండూరి రామసూర్యనారాయణశాస్త్రిగారలను భక్తబృందం నూతన వస్త్రములు, దుశ్శాలువలతో సత్కరించినది.

శ్రీ రావూరి వెంకటేశ్వర్లు తను సంస్కృతంలోరచించిన సుందరీశ్వర సుప్రభాత స్తోత్రవ్ పఠించారు. (మ.వి.)

నాగరికులకు ప్రియమైన టాయిలెట్ వస్తువులు
ప్రెశిడెంట్ వెజిటబుల్ హెయిర్ ఆయిల్, టాల్కం & స్నో.
ఆకర్షణీయమైన డిజైన్లు గల 1964 క్యాలెండర్లతో లభిస్తున్నవి.
తయారు చేసినవారు :
శ్రీ రాథోడ్ ట్రేడింగ్ కంపెనీ,
మద్రాసు-1.

Sulekha
స్పెషల్ ఫౌంటెన్‌పెన్ సిరా

సిరమైన 4 రంగులలో లభిస్తున్నది
• బ్లూ-బ్లాక్ •
• రాయల్ బ్లూ •
• బ్లాక్ •
• బ్రౌన్ •
SULEKHA WORKS LTD.
CALCUTTA-32
PRO/SW-6

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(రిజిష్టర్డు ఆఫీసు: 11/526, కాన్‌టోన్‌మెంట్ రోడ్, మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్ (ఏ.పి.)
ఈ రోజున మా బ్రాంచీలు
వెంకటగిరిలో శ్రీ వెంకటగిరి కుమార రాజాగారి చేతనున్నూ,
వేటపాలెంలో శ్రీ మద్ది సుదర్శనం గారిచేతనున్నూ
తెరువబడును.
ఈ బ్రాంచీలు విదేశమారకముతో సహా అన్ని రకముల బ్యాంకింగు వ్యాపారములు చేయును.
కె. యస్. దత్, చేర్మన్.
టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు.
SWASTIK

ప్రతి పనికి ఒక ప్రత్యేకమైన
జె. కె. ఫైలు ప్రతి ఒక్క ఫైలుకూ ఒక ప్రత్యేకతవుంది.
ఒత్తిడి హెచ్చించటం మూలంగా కాని, తగ్గించటం మూలంగా కాని తప్పు ఫైలుతో ఒప్పు పనిని చేయలేము. ఫైలింగు చేయటంలో నేర్పరితనం చూపాలంటే సరైనఫైలును ఎంచుకోవాలి.
జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు ఈ నాడు భారత దేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ ఫైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన,
సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు
చాలా నాణ్యమైనవి.
తగు పనికి తగు ఫైలు!
జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్
జె. కె. బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.
A J.K. product
సెల్లింగ్ ఏజంట్లు : మెస్సర్స్. హిందుస్థాన్ జనరల్ ఏజన్సీస్
5/16, పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు.

అభ్యుదయ సాధనకు గిరిజనుల దీక్ష

గంపరి సమితి

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 15:— గంపరి పంచాయతీ సమితిలోని పెదబయలు, బంగారు మెట్ట గ్రామాల గిరిజనులు తమ బిడ్డలు విద్యావంతులు కావాలనే దృఢదీక్షతో వున్నారు.

ఈ గ్రామాలలో విద్యాలయ భవనాల స్థాపనకు వేయి రూపాయల శ్రమదానం చేయడానికి ఆగిరిజనులంతా ముందుకు వస్తున్నారు.

వలంటీరు దళాలు

ఈ సమితిలోని గిరిజనులు గ్రామీణ వలంటీరు దళాలలోను దిన్నన ప్యాంకులలోను 1671 పురుషులు, 102 స్త్రీలు చేరారు.

శ్రమదానం

ఈ సమితి గిరిజనులంతా తమ శ్రమదానంతో 1570 గజాల రోడ్డును, 695 గజాలపొడవైన మురుగునీటికాల్వలను నిర్మించుకొన్నారు.

ఏజెన్సీలో తపాలా సౌకర్యాలు

భద్రాచలం, డిసెంబరు 13:— భద్రాచలం ఏజన్సీ గ్రామాలలో తపాలా సౌకర్యాలు ఎక్కువ చేసే కార్యక్రమాన్ననుసరించి ఈ నెలలో భద్రాచలం పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శేషగిరిరావు కూనవరం బ్లాకులోని తోటపల్లిరేవుల బూర్గంపహాడ్ బ్లాకులోని రేపాకగొమ్ము బ్రాంచి ఆఫీసులకు ప్రారంభోత్సవం చేశారు. మరికొన్ని గ్రామీణ తపాలా ఆఫీసులు మార్చిలోగా ఏర్పాటు చెయ్యబడగలవని తెలుస్తున్నది.

త్వరలో గౌరిదేవిపేట బ్రాంచి ఆఫీసు, సబు ఆఫీసుగా మార్చబడగలదట.

సంగీతనృత్య కళాశాల వార్షికోత్సవం

కాకినాడ, డిసెంబరు 13:— శ్రీలక్ష్మీరత్న సంగీత నృత్య కళాశాల వార్షికోత్సవం సూర్యకళా మందిరంలో జరిగింది. సభాధ్యక్షులు డాక్టర్ ఇవటూరి జోగారావు సంగీత కళను ఉద్ధరించి వృద్ధిలోనికితీసుకుని రావలసిన ఆవశ్యకతనుగూర్చి చెప్పారు. శ్రీమతి పి.చిరంజీవినికుమారి కళాశాల స్థాపనోద్దేశ్యములు, కార్యక్రమము తెలియజేశారు.

శ్రీ మునుగంటి వెంకట్రావు సంగీతము చతుర్విధ పురుషార్థములనిచ్చు కళయని, మానవుని మోక్షమునకు దగ్గరదారి యని నుడివారు. సంగీతము విలాసము కోసముపయోగింపరాదని, ఆ కళ పవిత్రతా,సాంప్రదాయములు నిలుపవలెనని వక్కాణించారు. ఇట్టి కళాశాల లింకనూ వెలసి ఇతోధికముగా సంగీతాభివృద్ధికి కృషిచేయవలెనన్నారు.

ఈ నివేదికను స్థాపకులలో నొకరుగు శ్రీమతి కావలి శేషశాయి చదివారు. శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రి కవిచే రచించబడిన వార్షికోత్సవమను నాటిక కళాశాల విద్యార్థినులచే ప్రదర్శింపబడినది.

కళాశాల అధ్యాపకులు శ్రీయుతులు అల్లంరాజు సోమేశ్వరరావు, కంభంపాటి విశ్వేశ్వరశాస్త్రి కుమారి వేదుల సుబ్బలక్ష్మి వాద్యబృందగానములు నిర్వహించారు.

కుమారి హెచ్. రుక్మిణి నృత్య కార్యక్రమము నిర్వహించిరి. కుమారి కావలి సీతాకుమారి నృత్య ప్రదర్శనముతో కార్యక్రమము ముగిసింది. కళాశాలస్థాపకులలో నొకరగు శ్రీమతి. వేదుల మీనాక్షీదేవి బహుమతులు పంచిపెట్టారు.

స్థానిక శ్రీ శారదా సంగీత విద్వన్మండలివారు లలిత సరస్వతీ విగ్రహము కళాశాలకు బహూకరించిరి. (మ. వి.)

కాకతీయ సాంస్కృతికోత్సవాలు

వరంగల్, డిసెంబరు 16:— వరంగల్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు దామమకొండలో సమావేశమై, జనవరి రెండవ వారంలో సాంస్కృతికోత్సవాలు జరుపడానికి నిర్ణయించారు. ఏటా కాకతీయ సాంస్కృతికోత్సవం జరుపడానికి స్థిరమైన నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

ఉత్సవ సంఘానికి దిగువ పేర్కొన్నవారెన్నుకోబడ్డారు:

అధ్యక్షులు: డాక్టర్ టి. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పర్మాజీ, కార్యదర్శి శ్రీపురుషోత్తంరెడ్డి, కన్వీనర్. ప్రొఫెసర్ భార్గవ కోశాధికారి : శ్రీ కులశేఖరరావు.

బందరులో భాగవతార్‌కు సత్కారం

బందరు, డిసెంబరు 14:— హరిదాసు శ్రీ మూరవరపు నారాయణరావు భాగవతార్, బందరు కొజ్జిల్లిపేటలోని శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో వెలరోజులు పైబడి శ్రీ వాల్మీకి రామాయణములను హరికథగానం చేస్తున్నారు.

కార్యక్రమంపూర్తి అయిన సందర్భంగా మొన్న సాయంకాలం ఆలయంలో శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడుఅధ్యక్షతను సన్మానసభజరిగింది. దేవస్థానంట్రస్టీ శ్రీ అవటపల్లి హనుమంతరావు, హరిదాసును దేవస్థానం పక్షాన రూ. 116 కానుకతో సత్కరించారు. అధ్యక్షులు శ్రీ మల్లికార్జునుడు శ్రీ ఎ.ఎస్. అవధాని (కాలేజీ లెక్చరరు), నారాయణరావు భక్తితత్త్వాన్ని శేముషీ విశేషాన్ని ప్రశంసించారు. శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి భక్తబృందం పక్షాన సన్మాన పత్రమును—ధన, వస్త్ర, కాన్కలతోను శ్రీ నారాయణ రావుకు అందజేశారు. ఆదరం చూపిన బందరు వాసులకు, ఆలయంలో సమావేశమైన భక్తబృందానికి శ్రీ దాసుగారు నమోవాకా లర్పించారు. శ్రీ హనుమంతరావుకు అధ్యక్షులకూ, వసూళ్లలో విశేషంగా కష్టించిన శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి ప్రభృతులకు ఆయన కృతజ్ఞతను తెలియజేశారు. (మ. వి.)

తెనాలి టౌన్‌లో రైల్వేబుకింగ్ ఆఫీసు ఆవశ్యకత

తెనాలిసంఘం అభ్యర్థి

తెనాలి, డిసెంబరు 14:— తెనాలి రైల్వే ప్రయాణీకుల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ పుట్టిగుంట వీరభద్రరావు అధ్యక్షతన ఆదివారం యిక్కడ జరిగింది.

ప్రయాణీకుల రద్దీదృష్ట్యా వెంటనే ఒంగోలు విజయవాడలమధ్య డీసెల్‌కార్లు నడిపాలనీ, చుండూరు—విజయవాడలమధ్య సత్వరమే జంట రైలుమార్గమును నిర్మించాలనీ, తెనాలి పట్టణ ప్రాముఖ్యందృష్ట్యా, నగర మధ్యభాగంలో టౌన్ బుకింగుఆఫీసు ఏర్పాటుచేయాలనీ, రైల్వే అధికారులను కోరుతూ సభలో తీర్మానాలుచేశారు.

తరువాత నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీయుతుల పిల్లలమర్రి విజయవేణుగోపాలస్వామి (అధ్యక్షులు), పుట్టిగుంట వీరభద్రరావు (ఉపాధ్యక్షులు), అన్నవరపు నాగసంజీవరావు (ప్రధాన కార్యదర్శి), ఆర్. శ్రీనివాసాచార్య, (సహాయ కార్యదర్శి), ఎల్లపోతు రామారావు (కోశాధికారి), అక్కల సాంబయ్య, జాలాది రామమోహనరావు, చందా నారాయణ, కోడూరు నాగేశ్వరరావు, టి. రామాచార్యులు, సాసా సుబ్బారావు (సభ్యులు).

కమ్యూనిటీడెవలప్‌మెంటు ఎం. ఏ. లకు ఉద్యోగాలు

కేటాయింపు అవసరమని అభ్యర్థన

(మనవిలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 16:— ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని సమాజాభివృద్ధి సహకార సంఘ శాఖ యం. ఏ.విద్యార్థుల బృందం యీ మధ్య యిక్కడకు వచ్చిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి విజ్ఞాపన సమర్పించుకొన్నది.

సమాజాభివృద్ధి సహకారశాఖలోనిసబార్డినేటు ఉద్యోగాలకు అభ్యర్థులను ఎన్నుకొనే సందర్భంలో ఆ శాఖలో చదువుకొన్నవారికి ప్రాధాన్యమివ్వాలని లోగడ కేంద్రసమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ చేసిన ఆదేశం దృష్ట్యా దాని అమలు అవసరమని ఆ బృందం కోరింది.

ఈ విషయంలో యెంత మాత్రం విలంబన జరిగినా తమ భావి అభివృద్ధి దెబ్బతిన గలదనికూడా వారు నొక్కి వక్కాణించారు. అభ్యర్థుల నెన్నికచేసే విషయంలో తమ శాఖ విద్యార్థులకు ప్రాధాన్యమివ్వవలెనని, యీ ఉద్యోగాలకు సంబంధించిన నిబంధనలు మార్చేనిమిత్తం అవసరమైన ఆదేశాలు పబ్లిక్ సర్వీసు కమిషనుకు వెంటనే యివ్వవలెనికూడ విద్యార్థులు మంత్రిని కోరారు.

ఈ ఉద్యోగాలనుపొందే అవకాశం పూర్వ విద్యార్థులకుకూడ కల్పించేనిమిత్తం వయో నియమాలను సడలించాలని కూడా విద్యార్థులు అభ్యర్థించారు.

ఈ విషయమంతా యిదివరకే ప్రభుత్వదృష్టిలో వుందని, ఆ యా శాఖల కవసరమైన ఆదేశాలీయబడినాయని మంత్రి విద్యార్థులతో అన్నారు. ఈ విద్యాసంవత్సరాంతంలో ఆదేశాలు అమలులోకి రాగలవనికూడా మంత్రి వక్కాణించారు.

సంగీతసభ పోటీలు

విశాఖపట్నం డిశంబర్ 16:— స్థానిక శ్రీ విజయత్యాగరాజ సంగీతసభ వార్షిక సంగీతపోటీలు గతవారంలో యిక్కడ జరిగాయి.

'సర్వక సంఘం బంగారుపతకం' సికింద్రాబాద్ నివాసిని కుమారి జె. శారదకు వచ్చింది. 20 సంవత్సరాలలోపువారూ సంగీతం వృత్తిగా లేనివారూ గాత్రంలో యీపోటీకి అర్హులు.

వీణాగానంలో అప్పలభట్ల కామేశ్వరమ్మ స్వర్ణ పతకం కుమారి బి. ఆనందరాజ్యలక్ష్మికి వచ్చింది.

గాత్రపాటలో అత్యంతముఖ్యమైన శ్రీ త్యాగరాజస్వామిబంగారుపతకం శ్రీమతి ఎస్.వసుంధరా దేవికి లభించింది.

త్యాగరాజ కీర్తనలకు, విశాఖపట్నం జిల్లా కమ్యూనిటీ చెస్టు పతకం కుమారి గోగులాంబకు వచ్చింది.

ఆదివారం సాయంత్రం డాక్టరు ఎస్. పినాకపాణి గానకచేరీ జరిగింది. శ్రీ ఎ. రామస్వామి, శ్రీ డి. రామమోహనరావు వరుసగా వయొలిన్ మృదంగాలతో సహకరించారు.

భారతదేశ విదేశవిధానం

భీమవరం కాలేజీలో ప్రసంగం

భీమవరం, డిసెంబరు 15:— భారతదేశ విదేశ విధానాన్ని గురించి స్థానిక డబ్ల్యు జి. బి. కళాశాల ఆర్ట్సు సంఘం ఆధ్వర్యాన హైదరాబాద్ సాయం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పి. వి. రాజగోపాల్ ఉపన్యసించారు. సమావేశానికి శ్రీ కె. సన్యాసయ్య అధ్యక్షత వహించారు.

ప్రణాళికావార సందర్భంలో కాలేజీ ప్లానింగ్ ఫోరం ఉత్సవాలు జరిపింది.

ఈ ఉత్సవాలకు హైదరాబాద్‌లోని నైజామ్ కళాశాలలోఆర్థికశాస్త్రోపన్యాసకుడుగావుంటున్న శ్రీ టి. జగన్నాధరావు ప్రారంభోత్సవం కావించారు. ఈ సందర్భంలో స్థానిక అంధ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు, శ్రీ వి. సుబ్బారావు గాన ప్రదర్శన జరిగాయి. (మ. వి.)

సంస్కృతానికి మాక్సుముల్లరు సేవ

జయంతి సభలో ప్రశంసలు

నెల్లూరు, డిసెంబరు 17:— విశ్వపరిషత్ శాఖ యాజమాన్యాన స్థానిక వి. ఆర్. కాలేజీలో శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షతన మ్యాక్స్ ముల్లరు జయంతి జరిగింది. డాక్టరు కుమారి డి. సి. సరస్వతి మ్యాక్స్‌ముల్లరు జీవితాన్ని గూర్చి ప్రసంగించారు. వేద సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి మాక్సుముల్లరు శాస్త్ర ప్రతిభను గూర్చి ఆయనకన్న ముందు, తరువాత పాశ్చాత్య విద్వాంసులు వైదిక వాఙ్మయ రంగమున గావించిన సర్వతోముఖ కృషిని గూర్చి ఉపన్యసించారు.

Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.



ఇటీవల రాజమండ్రిలో మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ 16 వ వార్షికోత్సవం సందర్భంలో చిత్రం

లారీ డ్రైవరుకు సంవత్సరం ఖైదు

నిర్లక్ష్యంగా తోలినందుకు

ఒంగోలు, డిసెంబరు 15:— కురుపది గ్రామంవద్ద లారీని వేగముగాను,నిర్లక్ష్యముగాను తోలి, మొక్కపాటి కృష్ణమూర్తి (5సం.) అనే బాలుని మరణమునకు కారకుడైన నేరానికి మునిసిపు మేజిస్ట్రేటు శ్రీ పి. బుచ్చిరాజు, లారీ డ్రైవరు కె. రమణయ్యకు సంవత్సరం కఠిన శిక్ష విధించారు. (మ. వి.)

వీరవరంలో కుట్టుపని శిక్షణ కేంద్రం

రాజానగరం, డిసెంబర్ 10:—పెద్దాపురం పంచాయతీ సమితికి చెందిన వీరవరంలో, మహిళా మండలి ఆధ్వర్యాన నిర్వహించనున్న స్త్రీలకుట్టు పని శిక్షణకేంద్రానికి ఆ పంచాయతీ అధ్యక్షుడు శ్రీతోట సర్వారాయుడు ప్రారంభోత్సవంచేశారు.

బి. డి. ఓ. శ్రీ గుణ్ణం సత్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ స్త్రీలుతమ తీరిక సమయాన్ని కుట్టుపని, నవారునేతవంటి చేతివృత్తుల శిక్షణలో గడుపుతూ కుటుంబ ఆదాయాభివృద్ధికి కృషి చేయాలనికోరారు.

ముఖ్యసేవిక కుమారి ఎం. ఎల్. అహల్యవూత్తి భూమి కష్టాలను ఎదుర్కొనేందుకు మహిళలు సమైక్యంతో అన్ని రంగాలలో ముందంజవేయాలని, గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ శ్రామిక బ్యాంకులలో సభ్యురాండ్రగా చేరడం ద్వారా, వివిధ చేతివృత్తులను చేపట్టడంద్వారా దేశ కల్యాణానికి సహకరించాలని అభ్యర్థించారు.

గణాంకశాఖాధికారి శ్రీ ఎం. శామ్‌సన్ మాట్లాడారు. తర్వాత వీరవరం మహిళామండలి అధ్యక్షురాలు కుమారి తోటపార్వతి తమ మండలి కార్యకలాపాలను వివరిస్తూ ఈ కుట్టుపని కేంద్ర ఉపాధ్యాయినికి తమ మండలినిధినుంచి నెలకు రు 30—లు గౌరవవేతనాన్ని ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ప్రకటించారు. (మ. వి)

బూరుగుపూడిలో హరిజన దినోత్సవం

పెద్దాపురం పంచాయతీసమితి ఆధ్వర్యాన, నవంబర్ 30వ తేదీన, బూరుగుపూడిలో హరిజన దినోత్సవం జరుపబడింది.

బి. డి. ఓ శ్రీ గుణ్ణం సత్యనారాయణమూర్తి హరిజన దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. తమ బిడ్డలకు సరైన విద్యాసౌకర్యాలను కలిగించుకొని హరిజనులు సమాజంలో సముచితస్థానాన్ని అధిష్టించాలనికోరారు. తమ తమ రంగాలలో జరుగుతున్న కృషిని వివిధ విస్తరణాధికారులువివరించారు.

ఎస్. ఇ. ఓ శ్రీ ఎం. సూర్యారావు వందన సమర్పణచేశారు. (మ. వి)

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ధర్మసంఘ రజితోత్సవం

చిలకలూరిపేట, డిసెంబరు 13:— శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ గ్రంథాలయ నూతన భవన ప్రవేశం మహోత్సవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీధర్మసంఘరజితోత్సవంయిటీవలజరిగినవి. వాణిజ్యమహల్ నుంచిమేళతాళములతో బయలుదేరి భవనదాత శ్రీ రాయపుల్ల రంగనాయకులు దంపతులును తోడ్కొనివచ్చి నూతన భవనమునందు సరస్వతీపూజ చేయించి, అల్పాహార విందు చేశారు. భవనమును సంఘాధ్యక్షులగు శ్రీ గ్రంధి వేంకటరత్నం కు దానపత్ర పూర్వకముగ దత్తమొసగ్గారు.

సంఘ సహాయ కార్యదర్శి శ్రీ రాచుమల్లు కన్నయ్య భవన ప్రారంభోత్సవము గావించారు. శ్రీ తన్నా శ్రీరాములు (మునిసిపల్ చైర్మన్ తెనాలి), రోటరీ సహాజీ అధ్యక్ష, కార్యదర్శుల ఛాయా చిత్రములను ఆవిష్కరించారు.

శ్రీ గ్రంధి లక్ష్మణస్వామి (విజయవాడ దిక్లాత్ మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు) అధ్యక్షతన మహాసభ జరిగింది. సంఘాధ్యక్షులు శ్రీగ్రంధి వెంకటరత్నం భవన దాతకు సన్మానం చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ కొప్పురావూరి కోటేశ్వరరావు వజీ గ్రంథభాండాగారి శ్రీ పంకాయలపాటి శేషావతారంకు, శ్రీ బచ్చు సత్యనారాయణ సంచికా సంపాదకులు శ్రీ పంకాయలపాటి లక్ష్మీ నారాయణకి సన్మానం చేశారు. శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ (గ్రంథాలయ అధ్యక్షులు) స్వాగతోపన్యాసం గావించారు. శ్రీ కొప్పురావూరి కోటేశ్వరరావు సంఘ కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త రజత జయంతి సంచికను ఆవిష్కరించారు. శ్రీ పొత్తూరి నరసింహారావు శుభాకాంక్షలు చదివారు.

శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ ప్రారంభోపన్యాసము గావించిరి. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, శ్రీ నాగినేని వెంకయ్య, శ్రీ పంకాయలపాటి శేషావతారం, శ్రీ జాస్తి వెంకటనరసయ్య, శ్రీ వెలగా వెంకటప్పయ్య, శ్రీ కొత్తమాసు మోహనరావు, శ్రీ రాచుమల్లు కన్నయ్య, శ్రీ పంకాయలపాటి లక్ష్మీనారాయణ, శ్రీ వల్లభనేని హనుమంతరావు, శ్రీ తన్నా శ్రీరాములు ఉపన్యసించారు. శ్రీ బచ్చు రామలింగం ధన్యవాద సమర్పణతో సభ సమాప్తమైంది.

ఆంధ్రప్రదేశ్‌లో హరిజనాభ్యుదయం

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు కృషి నివేదన

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 16:— శ్రీ పూటుకూరి సరసింహారావు (ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్‌సంఘ కార్యదర్శి) ఇటీవల ఇక్కడ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ లను సందర్శించి, ఆంధ్రప్రదేశ్ లో హరిజనాభ్యుదయం, అస్పృశ్యతా నివారణ గురించి జరుగుతున్న కార్యక్రమాలను విన్నవించారు.

ఆంధ్రప్రదేశ్‌హరిజనసేవక్‌సంఘము, అఖిల భారత హరిజన సేవక్ సంఘము ద్వారా ప్రచురింపబడిన గ్రంథాలు రాష్ట్రపతికి ఈ సందర్భంలో సమర్పింపబడినవి.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ శ్రీ నరసింహారావుగారిద్వారా కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా, గోసవీడు గ్రామంలో తానీషా పాలనలో నిర్మింపబడినదని చెప్పబడే ప్రాచీన కళాఖండమగు మహమ్మదీయుల మసీదు పునరుద్ధరణకు హిందువులువహించిన దీక్ష గురించి విని అమితానందము చెందినట్లు తెలుస్తున్నది.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణవ్రతం

బరంపురంలో

బరంపురం, డిసెంబరు 16:— బరంపురంలోని బాపురం ఫస్టు మిలటరీ లైనులో కృష్ణా ప్రెస్ ప్రొప్రయిటర్ శ్రీ యల్. శిరాపుమూర్తి, శ్రీ సాయిబాబా సోప్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ కె. అప్పారావుగారలు సతీసమేతంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర, శ్రీ గోవిందమ్మవారల దేవతామూర్తులకు కళ్యాణవ్రతమును బ్రహ్మశ్రీ భైటారం వీరభద్రాచార్య సిద్ధాంతి అదితర బ్రహ్మణ్యమూర్తులచే వేదోక్తముగా తొమ్మిదవ తేదీన జరిపినారు. శ్రీ పీఠాధిపతులు శ్రీ స్వామి లింగస్వామివారికి పట్టువస్త్రములను అర్ద నూటపదహార్లను, వారి బృందమునకు నూతన వస్త్రములను అర్పించారు.

ఈ సమయమున స్వామివారిపీఠమునకు వసతులకై తన గృహమును యిచ్చిన శ్రీమతి అప్పలనరసమ్మగారు 50 రూపాయలు పీఠ కానుకగా యిచ్చిరి. రెండువేలకు పైగా భక్తులు దయచేసి 78 రూపాయలవరకు కానుకలను సమర్పించారు. శ్రీ స్వామి లింగస్వామివారు కళ్యాణవ్రతమును మాంగల్యమహిమను, సతి పతుల ధర్మములను, ముక్తిమార్గానుచరణము లగు విధులను గురించి ఉపన్యసించారు.

ఈ కార్యక్రమం 25 రోజులపాటు జరుగుతుంది. బాపురం కార్యనిర్వాహకబృందంవారు దీనిని జరిపిస్తున్నారు.

32 బ్రాందీ సీసాలు స్వాధీనం

విజయవాడలోని లాడ్జిలో ఇరువురి అరెస్టు

విజయవాడ, డిసెంబరు 15:— విజయవాడ ప్రొహిబిషన్ సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. మహబూబ్, సిబ్బందితోను, శ్రీ వై. వెంకట సుబ్బయ్య (అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్, విజయవాడ) శ్రీ పి. శ్యామ్యుయేలు,(అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్, బందరు), సహాయంతో యిక్కడి గాంధీనగరంలోని ఒకలాడ్జిపై 12 తేదీని దాడిజరిపి, 32బ్రాందీ, విస్కీ,బీర్, రమ్ సీసాలను స్వాధీనపర్చుకొన్నారు.

కుందేటి శివరావు, కొనిసెట్టి చిట్టిబాబు అనువారలు అరెస్టు చేయబడ్డారు.

"ఉపాధ్యాయ నియోజకవర్గాలు రద్దుచెయ్యరాదు"

టెక్కలి, డిసెంబరు 16:—పార్వతీపురంలో ఇటీవలజరిగిన శ్రీకాకుళం జిల్లా టీచర్సు గిల్డు కార్యవర్గ సమావేశంలో పదిరూపాయలు కఱవు భత్యానికి చేర్చాలని, శాసనమండలి ఉపాధ్యాయ నియోజక వర్గాలు రద్దుచేయరాదని తీర్మానించడమైనది.

శ్రీ ఎస్.ఎల్. నారాయణఅధ్యక్షతను జరిగిన యీ సమావేశములో శాసనమండలి సభ్యుడు శ్రీ కూర్మాచార్యులు పాల్గొన్నారు.

ఇటీవల అకాలమృత్యువాతపడిన ఆయుడుగురు భారతరక్షణ ఉద్యోగులు, శ్రీయుతులు కెన్నెడీ, అల్లూరి సత్యనారాయణరాజు, రాజారావులకు జోహారు లర్పిస్తూ తొలుదొల్త తీర్మానించబడినది.

డిసెంబరు 21, 22 తేదీలలో తాడేపల్లిగూడెంలో జరుగనున్న రాష్ట్ర విద్యా మహాసభలకు ఎక్కువగా హాజరు కాగోరుచూ వేరొక తీర్మానము గావించారు.

దేహదార్ఢ్యంలో పోటీలు

రాజమండ్రిలో

రాజమండ్రి, డిసెంబర్ 13:— నేషనల్ ఫిజికల్ ఎఫిషెన్సీ డ్రిల్ సందర్భంగా తొమ్మిదవ తేదీని యిక్కడ ట్రెయినింగ్ కాలేజీలో తూర్పు గోదావరిజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది; కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. ఆర్. దీక్షితులు సభికులకు స్వాగతం చెబుతూ బాల బాలికల ఆరోగ్యాభివృద్ధికి రాజమండ్రి పౌరులు పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చక్కని ఆట స్థలాలు ఏర్పాటు చేయడం అవసరమన్నారు.

కన్వీనర్ శ్రీ పి. ఎస్. నారాయణ నివేదిక సమర్పిస్తూ దేహదార్ఢ్యంలోను, అంగసౌష్ఠవం లోను నాలుగురోజులు జరిగిన పరీక్షలకు 600 మంది బాల బాలికలు, యువతీ యువకులు హాజరయ్యారనీ అందులో 500 మంది ఉత్తీర్ణులయ్యారనీ ఉత్తీర్ణులయినవారి 12 మందికి 'స్టార్స్' యోగ్యతకూడా ఇవ్వబడిందనీఅన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రామమోహనరావు శరీర దార్ఢ్యం, అంగసౌష్ఠవంతోపాటు నేను, నా దేశము అనే ఆలోచన ప్రతివారికీ ఉండాలనీ, ప్రతివారూ తమ బిడ్డలను చిన్న తనంనుంచీ ఆరోగ్య, బలసంపన్నులుగా చేయ ప్రయత్నించాలనీ దేహదార్ఢ్యంతోపాటు దృఢనిశ్చయమూ, మనోబలమూకూడా కావాలనిదేశానికి విపత్కర పరిస్థితులు ఏర్పడ్డప్పుడు తట్టుకొనే చిత్తస్వాస్థ్యం అందరికీ కావా" లనీ అన్నారు.

శ్రీమతి పక్కుబాయి రామమోహనరావు 'స్టార్స్' యోగ్యత సార్జించిన వారికీ, ఉత్తమ, మధ్యమ, ప్రథములకు బహుమతి ప్రదానం చేశారు. (మ. వి.)

భద్రాచలంలో

భద్రాచలం, డిసెంబర్ 13:— "నేషనల్ ఫిజికల్ ఎఫిషియన్సీ" పోటీలకు స్థానిక డిప్యూటీ కలెక్టర్ శ్రీ జి. వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

రెండురోజులపాటు స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహింపబడిన పోటీలలో 56 మంది యువకులు, ఏడుగురుయువతులు పాల్గొన్నారు. యువకులలో రెండుస్టార్స్ కె. ఘురళీమనోహర్, మూడు స్టార్స్ బి. కృష్ణ యన్ రాధా కృష్ణమూర్తి గెలుపొందారు.

ఒక స్టార్ 33 మంది యువకులు — నలుగురు యువతులు గెలుపొందారు.

హెడ్‌మాస్టర్ శ్రీ సి. వి. జడ్. జాన్ యీ పోటీలు నిర్వహించారు.

శ్రీకాకుళం బటలవర్తక సంఘానికి కార్యవర్గం

శ్రీకాకుళం, డిసెంబరు 13:— శ్రీకాకుళం బట్టల వర్తకులు చౌక్‌బజారు ఆవరణలో సమావేశమై బట్టలవర్తక సంఘానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: బరాటం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: బలభద్రుని సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి: మండవల్లి వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి: బరాటం నారాయుడు, కోశాధికారి: బరాటం నాగభూషణరావు.

సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు శ్రీ బొంపాడ రామారావు మృతికి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో సంతాపసభ చేయబడినది. శ్రీ బరాటం వెంకటసుబ్బయ్యచెట్టి అధ్యక్షత వహించారు. శ్రీ ఇప్పిలి జోగారావు సంతాప తీర్మానాన్ని చదివారు. సభవారు లేచి రెండు నిముషాలు మౌనం ప్రదర్శించారు.

రాజ్యాంగచట్టం 17వ సవరణ

ప్రతిఘటించాలని అభ్యర్థన

తాడేపల్లిగూడెం, డిసెంబరు16:—రాజ్యాంగచట్టంలోని 17సవరణ బిల్లును విరమింపజేయడం, అధికభూమిశిస్తును రద్దుచేయించడం, భూమిలేనివారికి బంజర్లు పంపిణీచేయించడం, స్వతంత్రపార్టీ ప్రారంభింపనున్నసత్యాగ్రహం ఆశయం అని ఆంధ్ర రాష్ట్రస్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న పత్రికాప్రతినిధులతో యిక్కడ అన్నారు.

తాను యిలాంటి ఉద్యమాన్నే ప్రారంభిస్తున్నానంటున్న కమ్యూనిస్టుపార్టీకిని తమపార్టీకిని ఎట్టి సంబంధం లేదని ఆయన నొక్కి చెప్పారు. ఒకప్రక్క పైన పేర్కొన్న సవరణను సమర్థిస్తూ, మరొకవంక అధిక పన్నుల విషయంలోను, బంజరు భూముల పంపకంసందర్భంలోనూ మాత్రం సత్యాగ్రహాన్ని కమ్యూనిస్టులు ప్రారంభిస్తామనడం తమకు సరిపడని సంగతని ఆయన విమర్శించారు.

ప్రభుత్వం తలపెట్టిన సవరణ అమలులోకి వస్తే, రైతులకు, వ్యవసాయ కూలీలకు,భూఖామందులకు వృత్తులవారికి తమ భూములపై వుంటున్న హక్కులన్నీ నాశనం అయిపోతాయనీ, చివరకు యిళ్ల స్థలాలు, బంజర్లు, గుడిసెస్థలాలపైన కూడా వ్యక్తులకు హక్కు వుండనేరదని ఆయననొక్కినొక్కివక్కాణించారు.

ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ విధానాన్ని అరికట్టేందుకు ప్రజలంతా ఉద్యమం లేవదీసి, వలంటీరులుగా విరివిగా చేరాలని ఆయన కోరారు.

జనవరి రెండవ తేదీని విజయవాడలోఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ సమావేశం, సత్యాగ్రహ కార్యక్రమాన్నినిర్ణయించకలదని ఆయనఅన్నారు.

సర్వసేవాసంఘం సమావేశం

కొయ్యలగూడెం, డిసెంబరు14: —ఇచ్చటికి ఎనిమిది మైళ్ల దూరంలో ఉన్న జంగారెడ్డిగూడెంలో స్థానిక సర్వ సేవాసంఘం సమావేశం శ్రీ డాక్టర్ రాజేంద్రప్రసాదరెడ్డి(ఎం. బి. బి. ఎస్.)అధ్యక్షతను జరిగింది.

సమావేశాన్ని బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ మంకర దశరథరామయ్య ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఆర్. జనార్ధనరావు శ్రీ తానింకి వెంకటరత్నం, శ్రీ నారాయణరావు, శ్రీరామమూర్తి, పలువురు సర్వ సేవాసంఘం గురించి గ్రామ పారిశుద్ధ్యము, పంచవర్ష ప్రణాళికలు గురించి ఉపన్యసించారు.

జెండా ప్రతిష్ఠ డాక్టర్ డి. వెంకటేశ్వర్లు చేశాడు. తేనేటి విందు, కార్యవర్గం ఎన్నిక జరిగినవి. శ్రీ సి. హెచ్. సూర్యనారాయణ (ప్రెసిడెంటు) శ్రీ కె.వి. శాస్త్రి (ఉపాధ్యక్షులు) శ్రీ యం. గోపాలకృష్ణమూర్తి (కార్యదర్శి), శ్రీ వి. పెంటయ్య(సహాయకార్యదర్శి) శ్రీ కె. కృష్ణారావు (టజరర్) రాత్రికి అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పబడినది.

మొలలను అణచివేసే కొత్త విధానం
దురదను పోగొట్టి— త్వరితంగా నొప్పిని నివారించును

ప్రప్రథమంగా, విజ్ఞానం ఒక కొత్త ఔషధమును కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెత్తురు కారుటను నిలిపి, నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. డాక్టర్ల పర్యవేక్షణయందు శోధనలు ఈ విధంగా ఋజువు పరచినవి — నొప్పి, దురద త్వరలో నివారించినవి. మెల్లగా నొప్పి పోవుచున్నప్పుడు మొలలు అణగి పోవుట సంభవించింది.

అన్నిటిని మించిన ఆశ్చర్యకరమైన విషయమేమనగా 10 - 20 ఏళ్లనుంచి బాధపడుతున్న వ్యాధుల సందర్భంలో ఈ నివారణ నిలిచియున్నది.

ఈ రహస్యం, ఒక కొత్త నివారణపదార్థం బయో-డైన్* ఒక లోకప్రసిద్ధమైన పరిశోధనా సంస్థ కనిపెట్టినట్టిది. ఈ కొత్త నివారణ పదార్థం ఆయింట్‌మెంటు రూపంలో సమర్పించబడినది. దాని పేరు ప్రిపరేషన్ హెచ్.

మీరు మూలవ్యాధితో బాధపడుచున్న, ప్రిపరేషన్ హెచ్ గురించి ఉచిత చిన్న పుస్తకం కోసం (ఇంగ్లీషు, తెలుగు, భాషలలో లభించును.) నేడే ఈ చిరునామాకు వ్రాయండి :— డిపార్ట్‌మెంట్, జె. మేకర్స్ అండ్ కం., లిమిటెడ్, పోస్టు బాక్సు నం 976, బొంబాయి - 1.

ప్రిపరేషన్ హెచ్ ట్రేడ్ మార్కు



ELEPHANT BRAND

బిర్లా జూట్ తివాసీలు
అందానికి మరియు ఉపయోగానికి

తయారుచేసేవారు :
బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు & వెబ్బింగ్సు డిపార్టుమెంటు,
14, రాధాబజార్ సందు, కలకత్తా—1. ఫోన్: 22-9241/3 తంతి: JUTWEAVE

ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ రిప్రెజెంటేటివ్‌లు :
మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్,
గాంధీనగర్, విజయవాడ—3. తంతి :PROMOTERS ఫోన్ : 457.
42, లింగిచెట్టి వీధి, మద్రాసు—1 తంతి : JUTEMAT ఫోన్ : 73718

"కర్పగం"లో నటించి ప్రఖ్యాతి నందిన కొత్త తార కె. ఆర్. విజయ చిత్రం వున్న మా 400 గ్రాముల బహుమతి పెట్టె అన్ని పెద్ద దుకాణాలలో అమ్మకానికి లభించును
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు - ఆం. ప్ర.
ఉత్తర మైసూరు, తెలంగాణాలతో సహా మహారాష్ట్ర, గుజరాత్ స్టేట్లకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు :
బ్రైటన్ ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
మర్కెంటైల్ ఛేంబర్స్, గ్రాహం రోడ్డు, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి—1.
సబ్ డిస్ట్రిబ్యూటర్లు : మెసర్స్ బొల్లం భూమయ్య అండ్ కం., మంచేర్యాల్ • మెసర్స్. మదన్‌లాల్ సోహన్‌లాల్, కామారెడ్డి • మెసర్స్. మూసా అబ్దుల్లా సుమర్, నిజామాబాద్ • మెసర్స్. నరేంద్రుడు శంకరయ్య అండ్ సన్స్, కొత్తగూడెం • మెసర్స్. శ్రీ విష్ణు కలర్ కం., వరంగల్.
ఏజంట్లు : మెసర్స్. ఇ. ఎ. గఫర్ అండ్ సన్స్, సిద్దియం బజార్, హైదరాబాద్ - ఆం. ప్ర.

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను పొడవుగాను పెంచుతుంది



కొద్దిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాసుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విభజించండి; మధ్యభాగమును పైకెత్తి ముడిపెట్టి పిలుగా ప్రక్కకు చుట్టండి. మిగతా రెండుభాగములను అడ్డుగా ఆ చుట్టూ చుట్టూ రెండువైపులా చుట్టండి అలంకార వస్తువులతో ఆ చుట్టును శృంగారించండి. చుట్ట క్రిందివైపు వెనుకభాగమును ఉవ్వెనతో, మృదువైన శిరోజములకు పూర్తిగా అందమైన స్టైల్ సమకూరుతుంది.



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★ ★ Regd. No. A-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 336 విజయవాడ 20-12-1963 శుక్రవారం 8 పేజీలు 8 న. పై.

ప్రాచీన పర్షియన్ వ్రాతప్రతి

లండన్, డిసెంబర్ 19:— 15వ శతాబ్దపు పర్షన్ వ్రాతప్రతి సుల్తాన్ ఆలీ ఎల్ మషెద్ 1483లో సంతకం చేసినది లండన్ సౌత్‌బీస్ వేలంపాటలో న్యూయార్క్ మెట్రో పొలిటన్ మ్యూజియం అధికారులు 18 వేల పౌనులకు ఇటీవల కొనుక్కొన్నారు. ఇటువంటి వ్రాతప్రతికి లోగడ ఇంత పెద్ద మొత్తం ఎన్నడూ చెల్లించబడలేదట.

రాష్ట్ర మంత్రుల పరిపాలన శాఖల పునర్విభజన

మీర్ అహమ్మద్‌కు హోం, ఎ.సి.కి. పబ్లిక్‌వర్క్స్, బ్రహ్మానందరెడ్డికి సమాచారశాఖల అప్పగింత

రాష్ట్రానికి చక్కెరకోటా హెచ్చింపు

ఈనెలకు అదనంగా వెయ్యి టన్నులు

హైదరాబాద్, డిసెంబరు 19:—రాష్ట్రానికి మామూలుగా కేటాయించే నెలసరి చక్కెర కోటా ఎనిమిది వేల టన్నులుగాక, ఈ నెల వెయ్యి టన్నులు అదనంగా కేంద్రప్రభుత్వం కేటాయించింది.

పౌర సరఫరాలశాఖ డైరెక్టరు శ్రీ గోపాలకృష్ణన్ "ఆంధ్రప్రభ" విలేఖరికి ఈ సంగతి తెలియజేశారు. అదనపు కోటా వెయ్యి టన్నుల చక్కెర డిసెంబరు 23వ తేదీన విడుదల చేయబడుతుంది. ఈ అదనపు కోటా తో రాష్ట్రంలో పంచదార పంపకం పరిస్థితి మెరుగు కాగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

వచ్చే నెలనుంచి చక్కెర కోటాను కేంద్ర ప్రభుత్వం పదివేల టన్నులకు హెచ్చిస్తున్నది.

డాక్టర్ లక్ష్మీనరసయ్యకు త్రివిధ పరిశ్రమలపై పూర్తి ఆధిపత్యం

ఆర్థికమంత్రికి శాసనసభా నాయకత్వం కూడా ఇస్తూ అధికార ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 19:—

పరిపాలనా బాధ్యతల భారంనుండి ఒక కొంత వైదొలగాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చేసుకున్న నిర్ణయాన్ని అనుసరించి రాష్ట్రమంత్రులు నిర్వహించే శాఖలలో కొన్ని ముఖ్యమైన మార్పులను నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ ఇకనుంచి హోంశాఖను, ముస్లిం వాక్ఫుబోర్డు, సాలార్‌జంగ్ ఎస్టేట్ల వ్యవహారాలను నిర్వహిస్తారు.

శ్రీ ఆనెం చెంచుసుబ్బారెడ్డి పబ్లిక్‌వర్క్స్, రహదారులు, భవననిర్మాణం, ఓడరేవులు, తోటలు, సిటీవాటర్‌వర్క్స్, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపులు, రైల్వేరవాణా, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలను నిర్వహిస్తారు. ఇకపై ఆయన పబ్లిక్‌వర్క్స్‌శాఖమంత్రిగా వ్యవహరింపబడతారు.

ఆబ్కారీ, సహకారశాఖలమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అదనంగా శాసనసభలు, ఎన్నికలు, సమాచారం, పబ్లిసిటీ, విహారయాత్రా శాఖలను నిర్వహిస్తారు.

శాసనసభానాయకుడుగా కూడా ఆయన వ్యవహరిస్తారు.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య భారీ, మధ్యరకం, లఘుపరిశ్రమలశాఖను నిర్వహిస్తారు. ఇకనుంచి ఆయన పరిశ్రమలశాఖను పూర్తిగా నిర్వహిస్తారు.

మంత్రులశాఖలలోని పై మార్పులను తాత్కాలిక గవర్నర్ శ్రీ పి.చంద్రారెడ్డి ఆమోదించారు. అతిత్వరలో ఈ మార్పులను గెజెట్‌లో ప్రకటిస్తారు.

సుప్రసిద్ధ తెలంగాణా కాంగ్రెస్‌నాయకుడు శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్‌కు హోంశాఖ అప్పగించడం ఇక్కడ రాజకీయవర్గాలలో హర్షం కలిగించింది. దృఢసంకల్పం, విశ్వాసపాతుడైన జాతీయముస్లిం నాయకుడు ఆయన. యుద్ధ వ్యాదులయిన మజ్లిస్—ఇ—ఇత్తేహాదుల్ ముస్లిమీన్ వత్తిడులకు ఆయన రెండుదశాబ్దాలపాటు గురిఅయి జాతీయముస్లింగా ఉండిపోయారు.

పరమార్థచింత, సంస్కారం, నిరాడంబరత, మర్యాద, మన్ననగల సజ్జనుడుగా తెలంగాణాలో ఆయన పేరుప్రతిష్ఠలు గడించుకున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి పబ్లిక్‌వర్క్స్‌శాఖ పూర్తిగా అప్పగించడం బాధ్యం, ముదావహం. పబ్లిక్‌వర్క్స్‌శాఖ తృతీయప్రణాళిక లక్ష్యాల సాధనకు అదనపు గ్రాంటులనుకూడా పొందివున్న ఈతరుణంలో శ్రీ సుబ్బారెడ్డికి ఈ శాఖను పూర్తిగా యివ్వడం అభిలషణీయమే. శ్రీ సుబ్బారెడ్డి స్థైర్యం, శక్తిసామర్థ్యాలు, నిష్కర్ష ప్రవర్తన, త్వరితనిర్ణయం అందరికీ విదితమే. అనే ఆయన గుర్తింపుకు కారణం.

అదనపు అధికార గౌరవాలు లభించడంలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాధికార హోదాలో రెండవవారు అవుతున్నారు. సభానాయకత్వం ఆయనకు అప్పగించడం అభిలషణీయమే. నాయకునిపట్ల ఆయనకుగల అచంచల విశ్వాసానికి ఈ గౌరవ ప్రదానం ఒకసంకేతం. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సుస్థిరతకు శ్రీ కాసు ఎంతో దోహదంచేశారు.

శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రితో ముచ్చటించకుండా శ్రీ కాసు యిస్పుడు మధ్యన వారికి ఆధారంగా ఉంటారు. ఆయన సలహామేరకు శాసనసభ్యులు వారి పథకాలను అమలుజరుపుకొనగలుగుతారు.

తార్కికంగా చూస్తే సహజమే అయినా భారీపరిశ్రమలను డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యకు అప్పగించడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. భారీపరిశ్రమలు అరుదుగా అక్కడక్కడ

[మిగతా 3వ పేజీలో]

మాస్కోలో ఘనా దౌత్య కార్యాలయం మూసివేత

మాస్కో, డిసెంబరు 19:—

ఘనాదేశానికి చెందిన ఒక విద్యార్థిని ఒక రష్యన్ జాతీయుడు హత్యచేశాడని ఆరోపిస్తూ 700 మంది ఆఫ్రికన్ విద్యార్థులు నిన్న రెడ్‌స్క్వేర్‌లో జరిపిన ప్రదర్శనలను పురస్కరించుకొని మాస్కోలోని ఘనా రాయబారి కార్యాలయం నేడు మూసివేయబడింది.

సెంట్రల్ మాస్కోలో ఘనా రాయబార కార్యాలయం ఉన్న రహదారికి ఇరువైపులా మార్గావరోధాలు నెలకొల్పబడ్డాయి. అక్కడ కాపలా కాస్తున్న పోలీసులు పత్రికా విలేఖరులను తప్పించి మరెవర్నీ ఆ మార్గంగుండా లోనికి వెళ్లనివ్వడంలేదు. ఘనా రాయబార కార్యాలయం నిర్మానుష్యంగా ఉన్నది. కార్యాలయం మూసివేయబడిందని, లోన ఎవరూ తేరని పోలీసులు చెప్పడంతో అక్కడికి ఎవరూ వెళ్లడానికి ప్రయత్నించడంలేదుకూడా.

రహదారికి ఇరువైపులా కార్లు, లారీలు బోలెడన్ని విలిచి ఉన్నాయి. కాని మధ్యాహ్నం అయేసరికి ఆఫ్రికన్ విద్యార్థు లెవరూ అక్కడ కనపడలేదు. ప్రక్క గేటుగుండా ఎంబసీలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న ఒక ఘనా అధికారి మాత్రం కనిపించారు.

తర్వాత ముగ్గురు ఘనా విద్యార్థులు రాయబార కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వీధి మొగలోనే తమని వెనక్కి త్రిప్పిపంపించివేశారని చెప్పారు. సోవియెట్ అధికారుల ఆజ్ఞపైన ఇది జరిగిందో, లేక ఘనా రాయబారి విజ్ఞప్తిపై సోవియెట్ పోలీసులు ఆవిధంగా ప్రవర్తించారో తమకు తెలియదని వారు అన్నారు.

చనిపోయిన ఘనా విద్యార్థి అసారే అడ్డో అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్ల విషయంపై ఎంబసీ అధికారులతో మాట్లాడడానికి తాము వచ్చామని వారు అన్నారు.

తర్వాత 100 మంది రష్యన్ పౌరులు ఎంబసీ కార్యాలయానికి చేరువలో ఉన్న పోలీసు వలయంవద్ద గుమిగూడినారుగాని, లౌడ్ స్పీకర్‌ల ద్వారా పోలీసులు విజ్ఞప్తి చేసినమీదట ఎవరికి వారు నెమ్మదిగా వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు.

సోవియెట్ యూనియన్‌లో విదేశ విద్యార్థులను హింసిస్తున్నారని ఆరోపిస్తూ, ఘనా విద్యార్థి అసారే అడ్డో మరణానికి నిరసన తెలియజేస్తూ, వందలాది ఘనా విద్యార్థులు నిన్న క్రెమ్లిన్ భవనంవద్ద ప్రదర్శనలు జరిపిన విషయం పాఠకులకు విదితమే. చనిపోయిన ఘనావిద్యార్థి మృతకళేబరం మాస్కోనగరానికి సమీపంలోఉన్న కోలినో రైల్వేస్టేషన్‌కు సమీపంలో తగళ్రకవారం కనుగొనబడింది.

మంచులో గడకట్టుకుపోయి మరణించాడట

చనిపోయిన ఘనావిద్యార్థి తప్ప త్రాగిన స్థితిలోమంచులో గడ్డకట్టుకుపోయి చనిపోయాడని, శవపరీక్షలో అతడు హింసకు గురియైనట్టు ఎక్కడా గుర్తులు కనపడలేదని సోవియెట్ ఉన్నతవిద్య వ్యవహారాల మంత్రి శ్రీ ఎలూటిన్ ప్రదర్శకులకు చెప్పినట్లు సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' వెల్లడించింది.

కాని, చనిపోయిన ఈ విద్యార్థి ఒక రష్యన్ యువతిని వివాహమాడబోతున్నాడని, కత్తిపోట్లకు గురియై అతడు చనిపోయాడని తాను నిస్సందేహంగా ఒక ఘనా విద్యార్థి పశ్చిమదేశం పత్రికా విలేఖరులకు చెప్పాడు.

ఘనా విద్యార్థి మరణోదంతంపై స్టేట్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించినట్లు 'టాస్' వెల్లడించింది. ఘనారాయబార కార్యాలయానికి చెందిన ఒక అధికారి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిన్నటి ప్రదర్శనల్లో రాయబార కార్యాలయం తలుపు పగిలిపోయిందని, విద్యార్థులు ఒక తాళం బద్దలు కొట్టారని, మరమ్మతులు చేయడానికిగాను రాయబార కార్యాలయం తాత్కాలికంగా మూసివేయబడిందని చెప్పారు.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణం

పథకం అనుకున్నప్రకారం కొనసాగుతున్నదని రక్షణమంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— సోవియెట్ యూనియన్ సహకారంతో మిగ్ విమానాల ఫ్యాక్టరీని నిర్మించే సన్నాహాలనుదాదాపు విరమించినట్టుగా అమెరికన్ సేనాని జనరల్ మాక్స్‌వెల్ టేలర్‌కు భారత ప్రభుత్వం తెలియజేసినట్టు కొన్ని పత్రికలలో వెలువడిన వార్త నిజంకాదని రక్షణ మంత్రిత్వశాఖ నేడు ఖండించింది.

ఈ సందర్భంలో ఒక పత్రికా ప్రకటనను వెలువరిస్తూ పథకానికి సంబంధించిన కార్యకలాపాలు అనుకున్న ప్రకారం కొనసాగుతున్నవని రక్షణమంత్రిత్వశాఖ పేర్కొన్నది.

సోవియెట్‌యూనియన్‌లో రాధాకృష్ణన్ పర్యటన

వచ్చే ఏప్రిల్‌లో

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వచ్చేయేడాది ఏప్రిల్‌లో సోవియెట్ యూనియన్‌లో పర్యటనార్థం వెళ్లగలరని తెలుస్తున్నది.

సోవియెట్ ప్రెసిడెంటు ఆహ్వానంపై డాక్టర్ రాధాకృష్ణన్ అక్కడికి వెళుతున్నారు. శ్రీ రాధాకృష్ణన్ యుగోస్లావియాలో కూడా పర్యటించవచ్చు.



ఉత్తర నైజీరియా ప్రధాన మంత్రి అల్‌హాజీ అహ్మాద్ బెల్లో గత మంగళవారంనాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శించారు

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 19:—

"ప్రివెంటివ్ డిటెన్షన్" చట్టాన్ని మరో మూడు సంవత్సరాలపాటు పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును నేడు లోకసభ ఆమోదించింది.

బిల్లుకు అనుకూలంగా 236 వోట్లు, ప్రతికూలంగా 68 వోట్లు వచ్చాయి.

వోటింగు ఫలితాలు ప్రకటించిన వెంటనే కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం, సోషలిస్టు పార్టీలకు చెందిన సభ్యులు సభనుండి వెళ్ళిపోయారు.

అంతకుముందు ప్రతిపక్షాలు, బిల్లుకు ప్రతిపాదించిన సవరణలన్నీ వీగిపోయాయి.

హోంమంత్రి శ్రీ నందా బిల్లును గట్టిగా బలపరుస్తూ, దౌర్జన్య చర్యలకు దారితీసే రాజకీయ ఆందోళనను కావించబోమని రాజకీయ పార్టీలు హామీఇచ్చినట్లయితే బిల్లును ఉపసంహరించుకోవలసినదిగా తాను మంత్రివర్గానికి సలహా చెప్పగలనని ప్రకటించారు. కాంగ్రెస్ సభ్యులందరూ బిల్లును గట్టిగా బలపరిచారు.

హోంమంత్రి నందా గంటసేపు ప్రసంగిస్తూ, ప్రతిపక్షసభ్యుల విమర్శలకు సమాధానమిచ్చారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించుకొన్నదనే ఆరోపణ సత్యంకాదని, దీనిని తమ రక్షణ కోసం ఉపయోగించినట్లు ప్రజలకు తెలుసునని, అక్రమ లాభాలను గడించేవారిపై ఈ చట్టం ప్రయోగింపబడినదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి జాగ్రత్త తీసుకోవాలని, మన విప్లవమింకా పూర్తికాలేదని, ప్రజలకు కావలసినవన్నీ సంపాదించుకొనడానికి ఈ విప్లవాన్నింకా పూర్తిచేయవలసి వున్నదని ఆయన అన్నారు.

దేశపరిస్థితులు అన్నింటిని దృష్టిలోపెట్టుకొని, బిల్లును ప్రతిపాదించామని, పరిస్థితుల ప్రభావంవల్ల ఈ చట్టాన్ని పొడిగింపవలసిన ఆగత్యం కలిగినదని ప్రజాస్వామ్యాన్ని కమ్యూనిస్టులు విచ్ఛిన్నం చేస్తున్నట్లు కొందరు పేర్కొన్నారని, కాని మతకలహాలను మతదురహంకారాన్ని రెచ్చగొడుతున్న వ్యక్తులు, ధనాధిపత్యంగల వ్యక్తులు ప్రజాస్వామ్యాన్ని విచ్ఛినంచేస్తున్నట్లు ఏల అనుకోరాదో తనకు బోధపడడం లేదని, ఆయన అన్నారు.

ప్రభుత్వం రౌడీలనుంచి దేశాన్ని రక్షించడానికి పూనుకొన్నదని, రాజకీయపక్షాలు అశాంతిని రెచ్చగొట్టబోమని హామీఇస్తే ఈ బిల్లును ఉపసంహరించుకోగలమనిఆయన అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేసినట్లయితే తనకెట్టి

(మిగతా 3వ పేజీలో)

నాగారం అసెంబ్లీ నియోజకవర్గం వోట్లు

తిరిగి లెక్కించాలని ఎన్నికల (ట్రిబ్యునల్ తీర్పు)

హైదరాబాద్, డిసెంబరు 19:— గత జనరల్ ఎన్నికలో నల్గొండజిల్లా నాగారం అసెంబ్లీ నియోజకవర్గంలో పోలయిన వోట్లను తిరిగి లెక్కించాలని నేడు ఎన్నికల ట్రిబ్యునల్‌కు చెందిన శ్రీ ఓబులరెడ్డి తీర్పు ఇచ్చారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రంగారెడ్డిచే వోడించబడిన, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నరసింహారెడ్డి ఎన్నికల దరఖాస్తును దాఖలుచేశారు.

జనవరి తొమ్మిదిన వోట్లను తిరిగి లెక్కించాలని ట్రిబ్యునల్ నిర్ణయించింది.

రాష్ట్రప్రభుత్వ పెన్షనర్లకు ఆర్థికసహాయం సమస్య

రాష్ట్రాలతో సంప్రతించగలనని టి. టి. కె. ప్రకటన

రాష్ట్రప్రభుత్వ పెన్షనర్లకు కొంత ఆర్థికసహాయం చేసే సమస్యను పరిశీలించవలసిందిగా రాష్ట్ర ఆర్థికమంత్రులను కోరదలచానని నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీకృష్ణమాచారి ప్రకటించారు.

ఇటీవల కేంద్రప్రభుత్వం పెన్షనర్లకు కల్పించిన ఆర్థిక సహాయం రాష్ట్రప్రభుత్వ పెన్షనర్లకుకూడా ఏర్పాటుచేయబడుతుందా అని శ్రీ డి. సి. శర్మ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ విషయాన్ని గురించి అవకాశం వచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థికమంత్రులతో చర్చిస్తానని చెప్పారు.

హైదరాబాద్, డిసెంబర్ 18:— ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి జనవరి రెండున రాత్రి నాగార్జునసాగర్‌కు బయలుదేరుతారు. మర్నాడు హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

చిత్రజగత్తు!



'ఛాలా గొప్పవిషయం ఏమిటంటే... ఏదో వీధిదీపాలు పీకేసి విద్యుచ్ఛక్తి పొదుపుచెయ్యమంటే... పిచ్చి రోజుకో ఇరవైసార్లు ఇళ్ళదీపాలుకూడా ఆర్పేసి యిమపొదుపు చేసేస్తున్నారు! వీళ్ళకి ఇంక్రిమెంట్లు ఇవ్వాలి! ఏమంటావ్?'

బిలాస్‌పూర్‌నుంచి లోకసభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

భోపాల్, డిసెంబరు 19:— బిలాస్‌పూర్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రభాన్ సింగ్ గెలుపొందారు.

ఈ నియోజకవర్గంలో జరిగిన ముఖాముఖి పోటీలో కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ సింగ్‌కు 86,229 వోట్లు, ఆయన ప్రత్యర్థి జనసంఘం అభ్యర్థికి శ్రీ మదన్‌లాల్ శుక్లాకు 54,156 వోట్లు వచ్చాయి.

రాజకీయ బాధితుల దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్ కార్పొరేషన్ నిర్ణయం: నిరసనగా ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

హైదరాబాద్, డిసెంబర్ 19:— గ్రాంటుల రూపంలోగానీ, ఇతర విధంగాగానీ కార్పొరేషన్ సహాయాన్ని కోరుతూ జంట నగరాలలోని రాజకీయ బాధితులు వారి దరఖాస్తులను పంపుకోడానికి వ్యవధిని పొడిగించాలని శ్రీ ఆర్. కె. వి. పండరీనాథ్ (కాం.) ప్రతిపాదించిన తీర్మానాన్ని కార్పొరేషన్ ఆమోదించింది. సమావేశానికి మేయర్ శ్రీ బనార్సీలాల్ గుప్తా అధ్యక్షత వహించారు.

యునైటెడ్ సిటిజన్స్ కమిటీ, మజ్లిస్ ఇత్తెహాద్ ఉల్ ముస్లిమీన్‌కు చెందిన ప్రతిపక్ష సభ్యులు, ఇద్దరు స్వతంత్రులు వేదికవద్ద సమావేశం నుంచి నిష్క్రమించారు.

శ్రీ పండరీనాథ్ ప్రతిపాదించిన తీర్మానానికి వారు నిరసన తెలియజేశారు. సభనుంచి వారు నిష్క్రమించిన తర్వాత, ఆ తీర్మానం ఆమోదించబడింది.

కార్పొరేషన్ ఇచ్చే సహాయాన్ని ఈ జంటనగరాలలోని రాజకీయ బాధితులు, ఈవిషయం సరిగా తెలియక వినియోగించుకోలేకపోయారని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ పండరీనాథ్ చెప్పారు. ఆ సదుపాయాన్ని వారు పొందేటందుకు వీలుగా, దరఖాస్తులు పంపుకునే గడువును పొడిగించడం అవసరమని అన్నారు.

రద్దుచేయాలని, నిస్పాలను గురించి విచారించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ డి. ఆలీఖాన్ అఫ్సర్ ప్రతిపాదించిన తీర్మానం లైసెన్స్‌కమిటీకి పంపబడింది.

కార్పొరేషన్ నిర్వహించే చౌకదుకాణాలు పనిచేసే తీరును శ్రీ దేవేంద్రపూరి గోస్వామి విమర్శించారు. రు. 6,30,000 మేరకు కార్పొరేషన్ ఈ సందర్భంగా నష్టపడినదని, అవి పనిచేసే తీరును దర్యాప్తు చేయాలని కోరారు.

చౌకదుకాణాల పరిపాలనకు సంబంధించిన లైసెన్సు విభాగంలో అవినీతి ఉన్నదన్న విషయాన్ని లైసెన్సుకమిటీ సభ్యుడు శ్రీ వాసులింగం (కాం) అంగీకరించారు. చౌకదుకాణాల పునర్వ్యవస్థీకరణ విషయంపై కమిటీ పరిశీలిస్తున్నదని, ఈసందర్భంగా తయారు చేయబడే పథకం సర్వసభ్యసమావేశానికి సమర్పిస్తుందని చెప్పారు.

జ్యోతిబాసు విడుదల

కలకత్తా, డిసెంబరు 19:— పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసును ప్రభుత్వ ఉత్తర్వులపై నేడు విడుదల చేశారు.

బ్యాంకుల జాతీయకరణసమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— బ్యాంకుల జాతీయకరణ సమస్యను గురించి చర్చించడానికి గాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ రేపు కొందరు సభ్యుల అభ్యర్థనపై ప్రత్యేక సమావేశం జరుపబోతున్నది. సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా 56 మంది సభ్యులు కోరారు.

సప్తమ నౌకాదళం ప్రవేశం దేశ క్షేమానికి భంగకరమైతే...

అమెరికాకు నిరసన తెలియచేయగలమని లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19:—

హిందూమహాసముద్రంలోనికి అమెరికా నౌకాదళానికి చెందిన నౌకల ప్రవేశంపట్ల భారతదేశం తన నిరసనను తెలియచేయగలదా అనే అంశం, వాటి ప్రవేశం, భారతదేశ ప్రయోజనాలకు భంగకరమా కాదా అనే సమస్యపై ఆధారపడి వుంటుందని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో కమ్యూనిస్టు సభ్యుని ప్రశ్నకు సమాధానంగా స్పష్టీకరించారు.

ఒకదేశం, తన సముద్రతీరాలకు కొన్నివేల మైళ్లదూరంలోవున్న ఇంకొకదేశ సమీపతీరాలకు నావలను పంపిస్తున్నప్పుడు, దానికి అభ్యంతరం చెప్పకపోవడం మన ప్రభుత్వవిధానమా ? అని కమ్యూనిస్టు సభ్యుడు అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు : "నౌకలను పంపడం, మనదేశ ప్రయోజనాలకు భంగకరమైనట్లయితే మనం నిరసన తెలియచేస్తాము. అలాకానప్పుడు నిరసన ప్రకటించం"

శ్రీ వాస్‌పాయ్, మరికొందరు సభ్యులు ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ నోటీస్‌కు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ మనకు తెలిసినంత వరకు, ఏ ప్రాంతంలోను నౌకావిన్యాసాలు జరపాలనే ప్రశ్న లేదని, ఈ విషయం భారతదేశానికి అమెరికా తెలియచేయాలనే నిబంధన లేదని, అమెరికా చేయమున్నదానినిబట్టే ఈ వ్యవహారం ఆధారపడి వుంటుందని, ఇంతవరకు దీని విషయమై భారతదేశానికి ఏమీ తెలియదని మిరించారు.

అమెరికన్ నౌకలు విహారార్థం హిందూమహాసముద్రంలోనికి ప్రవేశించాలనుకొంటున్నాయి కాబోలు అని ఒక సభ్యుడు పేర్కొనగా, ప్రధాని నెహ్రూ నవ్వుతూ "అది విహారమే., సముద్రజలాలూ వాటినీ చూడడానికి విహారం..., తాము ఆ ప్రాంతంలో వున్నట్టు చుట్టుప్రక్కల దేశాలకు అభిప్రాయం కలిగించాలని అమెరికన్ నౌకలు ప్రయత్నిస్తున్నాయేమో. అవి ఇండియాకుమాత్రం రావడంలేదు. హిందూమహాసముద్రం చాల విస్తీర్ణమైనది. ఆఫ్రికానుంచి దక్షిణధ్రువంవరకు, తూర్పున అట్లాంటిక్ సముద్రంవరకు అది వ్యాపించివుంది. ఆ ప్రాంతంలోనికి ఎవరూ పోకూడదని మనం అనలేం."

ఒక విమానవాహక నౌక, అణ్వస్త్రాలమర్చిన విమానాలతో హిందూమహాసముద్రంలో ప్రవేశించనున్నట్లు పత్రికలు ప్రకటించిన వార్తలు ఎంతవరకు నిజమో తనకు తెలియదని ఆయన అన్నారు.

చైనా సముద్రజలాలనుంచి హిందూమహాసముద్రంవరకు అమెరికా తన సప్తమ నౌకాదళాన్ని విస్తరింపచేయగలదని పత్రికలలో వార్తలు వెలువడినవని, ఈ విషయమై మనకు సమాచారమేదీ లేదని, దీనిని గురించి ఎట్టిదిశలోను మనతో అమెరికా సంప్రతించలేదని, ప్రధాని నెహ్రూ తెలియచేశారు.

డిసెంబరు 17వ తేదీన అమెరికా సేనాని జనరల్ టేలర్, తనతో అనేక విషయాలను గురించి ప్రసంగించినప్పుడు, హిందూమహాసముద్రప్రాంతంలో పరిశయంకోసం, అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలను [illegible] అనే అంశాన్ని తన ప్రభుత్వంఆలోచిస్తున్నట్లు,ఇంతవరకుఎట్టినిర్ణయం జరగనట్లు తనకు తెలియచేశారని ప్రధాని ప్రకటించారు. అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన కొన్నినౌకలు ఈ ప్రయోజనంకోరకు ఉద్దేశింపబడవచ్చునని, అమెరికా ప్రభుత్వం తన నౌకలను హిందూమహాసముద్రంలోనికి పంపడానికి నిర్ణయించుకొన్నట్లయితే, ఇప్పుడు మనం చెప్పవలసినది ఒకటే అని— ఇండియా ప్రాంతాలకు చెందిన సముద్రజలాలుతోసు, బయటవున్న సముద్రజలాలు, అమెరికాతోసహా అన్నిదేశాలకు ప్రవేశించ వీలున్నట్టివని మనం చెప్పగలమని ప్రధాని అన్నారు.

హిందూమహాసముద్రంలోనికి ఈ అమెరికన్ నౌకల విస్తరణ, ఆగ్నేయాసియాపై వికర్షణ— ఇవి రెండూ పరస్పరం ఆధారపడినవి కావా అని శ్రీమతి రేణూచక్రవర్తి ప్రశ్నించగా, అమెరికా నౌకలు అక్కడ వున్నట్లు మనకు తెలియచేయడమే వాటి ఉద్దేశమని ద్యోతకమవుతున్నదని ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు.

అమెరికా సేనాని టేలర్, ఇండియానుంచి వెడుతూ, ఒక విమానవాహక నౌక, కొన్ని యుద్ధ నౌకలు కూడా ఈ నౌకలలో రాగలవని ప్రకటించారని ప్రధాని నెహ్రూ అన్నారు.

హిందూమహాసముద్రంలో సప్తమ నౌకాదళం ఉనికివల్ల చైనీయుల సైనిక సన్నాహాలను, విస్తరణ ప్రయత్నాలను గురించి తెలుసుకొనడానికి అవకాశం వుంటుందికాదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, ఈ రెండింటికీ సంబంధంవున్నట్లు తనకు కనిపించడం లేదని ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

అమెరికన్ నౌకాదళంహిందూమహాసముద్రంలోనికి చొచ్చుకురావడంవల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరగదా అని, ఈ విషయమై ఇండియా ప్రభుత్వం అమెరికాకు తన అభిప్రాయాలను తెలియచేస్తుందా అని శ్రీ వాసుదేవ నాయర్ ప్రశ్నించారు.

దీనివల్ల ఈ ప్రాంతపు దేశాలకు ప్రత్యేకంగా ఆందోళన చెందవలసిన కారణం వున్నట్లు తాను అనుకోనని, ఆగ్నేయాసియాలో ఇంచుమించు అన్నిదేశాలు అమెరికా ప్రభుత్వంతో అంతో ఇంతో సన్నిహితంగానే వుంటున్నవని ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు.

సింహళ ప్రధానమంత్రిణి ఈ విషయమై తీవ్రఆందోళన ప్రకటించారుకదా అని శ్రీ హోమీదాజీ అనగా,అందరూ ఆందోళనచెందుతున్నట్లు తానుతలేదని, కొందరికి ఇది ఆందోళనకరంగా వుండవచ్చునని ప్రధాని సమాధానమిచ్చారు.

హిందూమహాసముద్రంలోనికి రానున్న అమెరికా విమానవాహకనౌక, ఎయిర్ అంబరిల్లా పథకంలో ఇండియాకు రక్షణ కలిగించగలదని జనరల్ టేలర్ చెప్పారా, ఈ ప్రతిపాదనకు మన రక్షణశాఖ అంగీకరించిందా అని ప్రశ్నించగా అలాంటి ప్రతిపాదన ఏదీ రాలేదని ప్రధాని తెలియచేశారు.

అమెరికా సప్తమ నౌకాదళం, శాశ్వతంగా హిందూమహాసముద్రంలో వుంటుందని విదేశ పత్రికలు ప్రకటించాయికదా, ఈ విషయమై ఇండియా అమెరికా ప్రభుత్వాన్ని స్పష్టీకరించవలసినదిగా అడిగినదాలని శ్రీ భగవత్‌ఆజాద్ ప్రశ్నించారు.

(మిగతా 3వ పేజీలో)

టెండరు నోటీసు

కాకినాడ గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి ది. 1—4—1964 మొదలు 31—3—'65 వరకు ఆహారపదార్థములను యితర ఆసుపత్రి సామానులను సప్లయిచేసే నిమిత్తము సీలువేసిన టెండరు ఆసుపత్రి సూపరింటెండెంటు వారిచే వారి కార్యాలయములో ది 6—1—1964 సోమవారము మధ్యాహ్నము 3 గంటల వరకును తీసుకోబడును.

టెండరు షరతులకాపీలు, 7 వ షెడ్యూల్స్, టెండరుఫారములు ఒక్కొక్క సెట్టు ఖరీదు క్రింద రు. 5 — (ఐదురూపాయలు మాత్రమే) చెల్లించి, ఫారములను పొందవచ్చును. ప్రతి సెట్టునిమిత్తము రూ 5/— చొప్పున స్టేటుబ్యాంకి బ్రాంచిలో గాని, లేక గవర్నమెంటు ట్రెజరీలో గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పద్దుక్రింద "XXIII మెడికల్ అండ్ మిసిలేనియస్" హెడ్ క్రింద జమకట్టి సదరు చలానులు, పైఫారము పొందుటకు సూపరింటెండెంటువారి ఆఫీసులో దాఖలు చేయవలెను. అమ్మకపుపన్నుక్రింద రెండుఫారములు కల్గిన ఒక్కొక్క సెట్టుకు 10 నయాపైసలు చొప్పున ఆఫీసులో ఫారములు సప్లయి చేయునప్పుడు నగదురూపమున చెల్లించవలయును.

ది. 1—10—1963 తేదీన కాని, పిదప కాని సేకరించి ఇచ్చిన్న, తహసీల్దారుచే సంతకము చేయబడి సర్టిఫైడ్ సాల్వెన్సీసర్టిఫికెట్టు (గ్రూపు 1 కి రూ 10,000 —లు తక్కువ కాకుండాను, మిగతా గ్రూపులు 2 మొదలు 7 వరకు ఒక్కొక్క గ్రూపుకు రూ5000 లు తక్కువ కాకుండాను) పంపవలెను. లేదా దాని నకలు యొక్క గజిటెడ్ ఆఫీసరుచే సర్టిఫై చేయించి పంపవచ్చును. మరియు నిర్ణీతఫారము లలో ఇన్‌కమ్‌టాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టుసున్నూ టెండరుతో జతపరచి పంపవలెను.

(సం) పి. ఎస్. రావు,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, కాకినాడ
Ad. 1874/A/63-1

టెండరు నోటీసు

మంగళగిరిలో గవర్నమెంటు టి. బి. ఆస్పత్రికి 1964 ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1965 మార్చి 31 వరకు ఆహార దినుసులు, యితర ఆస్పత్రి వస్తువులు సప్లయి చేయుటకు డూప్లికేటులో సీల్డు టెండర్లు పై ఆస్పత్రి సూపరింటెండెంటుచే 6—1—64 సోమవారం మ. 3 గం. వరకు తీసుకొనబడును.

టెండరు షరతుల కాపీలు, కావలసిన వస్తువుల షెడ్యూలు, టెండరు ఫారములు పరఖాస్తుమీద పై ఆస్పత్రినుంచి పొందవచ్చును. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వ బ్రాంచిలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచిలో గాని, ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుజమకు"XXIII—Medical Miscellaneous (Andhra Pradesh) హెడ్ క్రింద రు. 5-చెల్లించి సదరుచలాను ఒక్కొక్క దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. దిగువ తెలిపిన ప్రకారం ఒక్కొక్క గ్రూపుకు ఒక సెట్టు టెండరు ఫారముల సప్లయికి సేల్సు టాక్సుక్రింద 10 న. పై. నగదు చెల్లించవలెను.

గ్రూపులు :

1. ఆహార దినుసులు, నూనెలు.
2. పాలు, పెరుగు, వెన్న
3. రొట్టె, బన్, బిస్కట్లు
4. మాంసము, కోడి గ్రుడ్లు, కోళ్లు, చేపలు వగైరా.
5. పండ్లు
6. కూరగాయలు.
7. బొగ్గు, వంటచెరకు

నోటు : 1. రుసుము రు. 5—లున్ను సేల్సు టాక్సున్ను విడివిడిగా టెండరు ఫారములు కావలసిన పై గ్రూపుల ప్రతి ఒక్క దానికి చెల్లించవలెను.

టెండరుదారులు వివిధ గ్రూపుల లోని వస్తువుల పేర్లను ఒకే టెండరు ఫారములో వ్రాయ కూడదు. ఒక్కొక గ్రూపుకు విడివిడి టెండరు ఫారములు వాడవలెను. ఈ నియమములు పాటించనియెడల వారి టెండర్లు నిరాకరింపబడవచ్చును. టెండరు ఫారములు ఒక్కొక్క గ్రూపుకు డూప్లికేటులో పంపవలెను. సింగిల్ కాపీగా పంపినయెడల అవి నిరాకరింపబడవచ్చును.

1—10—63 గాని తరువాతగాని తహశీలుదారు సంతకంచేసిన సాల్వెన్సీ సర్టిఫికెట్టుగాని గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడిన సదరు అసలు కాపీగాని టెండరులో జతపరచి పంపవలెను.

ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్టు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు నిర్ణీత ఫారములతో ఆయా అధికారులనుండి పొంది టెండరుతో జతపరిచి పంపవలెను.

డాక్టర్ పి. ఆర్. రాజగోపాలన్,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు టి.బి. హాస్పిటల్, మంగళగిరి.
Advt. 1860/63-1

క్లాసులకుహాజరుకావడానికి వి.ఆర్. కాలేజీ విద్యార్థుల నిరాకరణ

నెల్లూరు, డిసెంబర్ 19:— నెల్లూరులోని వి. ఆర్. కాలేజీ బి. యస్‌సి (కెమిస్ట్రీ) ఆఖరు సంవత్సరం విద్యార్థులు గతశనివారంనుంచి ప్రాక్టికల్ క్లాసులకు, క్లాసుపరీక్షలకు వెళ్లక కెమిస్ట్రీలెక్చరర్ పైఖరికి నిరసన ప్రకటిస్తున్నారు.

విద్యార్థుల రికార్డుపుస్తకాలు, అబ్జర్వేషన్ నోట్సు, ప్రోగ్రెస్‌రిపోర్టులు వారికి లెక్చరర్ తిరిగి యివ్వలేదని ఆరోపింపబడుతున్నది. ఆయనకు బదులు మరొక లెక్చరర్‌ను నియమించవలసిందని విద్యార్థులు కోరుచున్నారు. సమాధానం కుదర్చడానికి యింతవరకు జరిగిన మధ్యవర్తుల ప్రయత్నాలువిఫలమైనవి.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

మార్గశిర-పుష్య శుద్ధ షష్ఠి
1963 డిసెంబరు 20, శుక్రవారం
షష్ఠి పం. ఘ. 11—12 వరకు
శ్రవణం ఘ. 1—54 వరకు
వర్జ్యం సా. 5—38 ను. 7—16 వరకు

భగవద్దర్శనం

జీవితంలో ఉన్న ఆనందానికి ప్రమాణం ఏమిటి? ప్రత్యక్షమే ప్రమాణం. ప్రత్యక్షంగా నేను చూస్తూ వుండడమే కాకపోతే ఉన్నదనడానికి ఋజువు. అట్లే భగవంతుని ప్రత్యక్షంగా చర్మం చూసేవాళ్లున్నారు. అయితే, అదర్శనం ఇంద్రియ దర్శనం కాదు, అతీంద్రియదర్శనం.

శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 20, శుక్రవారం

బాధ్యత ఎవరిది ?

భాషా అల్పసంఖ్యాక వర్గాల కమిషనర్ నివేదికపై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ ఆర్. యమ్. హాజర్‌నవీస్ నుడివినట్టు, ఈ వర్గాలవారి అసౌకర్యాలను తొలగించే విషయంలో ఉదారంగా ప్రవర్తించవలసిన బాధ్యత ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల దనేమాట వాస్తవమే.

ఏ రాష్ట్రాలలో వుండే భాషా అల్పసంఖ్యాక వర్గాలవారు ఆ రాష్ట్రప్రభుత్వాలనుండి తమకు కావలసిన సౌకర్యాలు పొందడం లోనే సుఖం, ఔచిత్యం ఉన్నది. ఇందుకోరకై ఇతరులపై ఆధారపడడం సమస్యను మరింత జటిలం చెయ్యడానికి మాత్రమే సహాయకారి అవుతుంది. అల్పసంఖ్యాక వర్గాలవారు, అధిక సంఖ్యాక వర్గాలవారు — ఉభయులూ నిత్యమూ ఒక ప్రాంతంలోనే నివసిస్తూ కలసి మెలసి వుండవలసినవారుగనుక, వారిలో వారే, తమ సమస్యలను పరిష్కారం చేసుకోడమంత హాయి మరొకటి ఉండదు.

అధిక సంఖ్యాకవర్గంవారికి ఇంచుక ఔదార్యం ఉంటే ఈ సమస్యాపరిష్కారం చాల సులభమే. ఇంచుక ఆత్మపరిశీలన చేసుకుంటే, ఔదార్యం చూపడం కూడా ఏమంత కష్టమైన విషయం కాదు. అల్పసంఖ్యాకులెప్పుడూ అల్పసంఖ్యాకులేకదా. రాష్ట్ర వ్యవహారాలలో పైచేయి సర్వసాధారణంగా అధిక సంఖ్యాకులదే కదా. అటి సందర్భంలో నిత్యమూతమతోపాటుగావుంటూ తమ రాష్ట్రీయులే అయిన అల్పసంఖ్యాకులపట్ల ఔదార్యం నిజానికి సహజంగానే పుట్టుకొని రావలసిన గుణం.

భాషా అల్పసంఖ్యాక వర్గాలకు తమ మాతృభాషలో సముచితమైన విద్యాసౌకర్యాలు ఏర్పడాలని కోరిక వుండడం సహజం. అట్టే, ఉద్యోగాల విషయంలో కూడా తమకు న్యాయం కలగాలని వారు అపేక్షించడంకూడా సముచితమే. ఈ రెండింటి విషయంలో రాష్ట్రప్రభుత్వం మంచి సంప్రదాయాలను నెలకొల్పి పాటించడం అవసరం లోగడ కేంద్ర దేశ వ్యవహారాల మంత్రి అధ్వర్యాన దేశంలోని వివిధ ప్రాంతీయ మండలులు ఇట్టి సంప్రదాయాలనే రూపొందించడం జరిగివున్నది.

కాని, ఆచరణయందు వివిధ రాష్ట్రాలలో ఆ సంప్రదాయాలు సరిగా పాటించబడుతున్నట్టులేదు. భాషా అల్పసంఖ్యాక వర్గాల కమిషనర్ తన నివేదికలో ఇట్టి వాటిని కొన్నిటినిఎత్తిచూపారు. రాజ్యసభలో ఈ విషయం మీదనే చాలా తర్జనభర్జనలు జరిగాయి. భాషా అల్పసంఖ్యాక వర్గాలవారి ప్రయోజనాల రక్షణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే స్వయంగా స్వీకరించాలనీ, కేంద్రంలో ఇందుకొరకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడంకూడా అవసరమనీ పలువురు సభ్యులు సూచన చేశారు.

శ్రీ హాజర్నవీస్ రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతనుగురించి నొక్కివక్కాణించినది ఈ సందర్భంలోనే. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బాధ్యతను గుర్తెరిగి త్రికరణశుద్ధిగా అమలు జరపాలనే దేశహితైషులెల్లరూ కోరుతారు. కాని, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై సరిగా పట్టించుకోకపోయినట్టయితే ఏం చెయ్యాలి : బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదంటూ కేంద్ర ప్రభుత్వంకూడా పట్టించుకోకుండా వుండవలసిందేనా: రాదు. రాష్ట్ర ప్రభుత్వాలచే ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తింప చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంమీద ఉన్నది.

భాషా అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాల రక్షణకు పాటించవలసిన సంప్రదాయాలు దేశమంతటా ఒక్క తీరుగా ఉండడంకూడా అవసరం మద్రాసు, ఒరిస్సా, మైసూరు రాష్ట్రాలలో తెలుగువారనేకులున్నారు వీరి ప్రయోజనాల రక్షణకు ఆయా రాష్ట్రప్రభుత్వాలవారు ఎటివంటి చర్యలు తీసుకొంటున్నారు: ఎంతవరకవి సత్ఫలితాల నిచ్చినవి: ఇంకా చేయవలసినదెంతఉన్నది: వీటిని గురించి సమగ్రపరిశీలన జరగడం అవసరం. ముఖ్యంగా మద్రాసు నగరంలోని తెలుగువారి సంఖ్య ఇప్పటికీ చాల ఎక్కువగానే ఉన్నది గనుక. వీరి ప్రయోజనాల రక్షణ గురించి ప్రత్యేక నివేదిక ఒకటి తయారు కావడం అపేక్షణీయం.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

కేంద్రం తీసుకోవాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదట

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం ప్రాజెక్టుగా పరిగణించాలని, ఈ నాటి ప్రణాళికకు అవసరమయ్యే నిధుల మొత్తాన్ని కేంద్రమే భరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి చేసిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాల సహాయమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో శ్రీ శ్రీరామరెడ్డి అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

దేశంలో సాగుక్రిందకు తేవలసిన విస్తీర్ణం

డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలక్రింద సాగుక్రిందకు రాని విస్తీర్ణం దేశంలో 22.57 లక్షల ఎకరాలున్నదని నేడిక్కడ రాజ్యసభలో ఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

రాష్ట్రాలవారీ వివరాలను తెలియజేశారు.

శ్రీ శ్రీరామరెడ్డికి సమాధానమిస్తూ, అధిక ఆహారోత్పత్తికై సాధ్యమైనంత మేరకు భూములను సాగులోకి తేవాలని వ్యవసాయ ఉత్పత్తిబోర్డు రాష్ట్రప్రభుత్వాల దృష్టికి తెచ్చిందన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ప్రస్తుతం మెక్సికోలో భారత రాయబారిగావున్న శ్రీ పురుషోత్తంలాల్ భండారీని నైజీరియాలో భారత హైకమిషనర్‌గా నియమించారని నిన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

నే నెరిగిన పెద్దలు:

శ్రీ చిలుకూరు నారాయణరావు

చిన్న తువాలు కట్టుకొని, ఆంగ్లేయుల మాటల్లో అర్ధ నగ్నంగా, మన మాటలో మడిగట్టుకొ బోతున్నట్టుగా ఓ చిన్న బల్ల ముందు చిరిచాపపై కూచొని కళ్లముందు కాయితంముక్కలు చూచి పేర్చుకుంటూ నిరాడంబరంగా, నిస్తులంగా, నిశ్చలంగా కూర్చున్న వారే డాక్టర్ చిలుకూరు నారాయణరావంటే నమ్మడం ఎలా?

అయితేనేం, వారు కల్లూరు సుబ్బారావుగారు ముందుకు తీసుకెళ్లి ఇదో వీరికో అపరంజి ముద్ద తెచ్చాను. మీ యిష్టం వచ్చినట్టు దిద్ది తీర్చుకోండి—అంటూ నన్ను పరిచయం చేసినప్పుడు నమ్మక పోవడం ఎలా?

ఇంతింత రెండంగుళాల చౌకం కాగితం ముక్కలు బల్లమీదంతా వున్నవి. ప్రక్కనో పెద్ద పెద్ద పుస్తకాలు దొంతరలు దొంతరలుగా పడి వున్నవి. వానిమీదినుంచి దృష్టి మరలించి ఎంత ఆప్యాయంగా ఆయన నన్నాదరించారు.

ఇదేదో 1933 లో జరిగిన సంగతి. అప్పటి నుంచీ అనవరతం చాలా ఏళ్లపాటు ఆయన అనుదిన సాహచర్యం లభిస్తూనే వచ్చింది.

ఆయన భాషా శాస్త్రంలో పెన్నిధి. పదపదార్థ వివేచనంలో పరాకాష్ఠ. ప్రాచీన సాహిత్య పరిశోధనలో ఆరితేరిన చేయి.

అయితేనేం అంత పండితుడయినా అతినున్నితమైన భావనగల మనస్వీ, కవీ, కాల్పనికుడూ. ఆంధ్రభాషా చరిత్ర విషయంలో ఆయనదారి వేరు. ఏదో ఒక విధంగా తెలుగుమాటల పూర్వాపరాలు నిర్ణయించాలనో, ప్రాకృతంలోనో అక్కడికీ అందకపోతే పోయిన పైశాచిలోనో, మరొక అడుగంటిన భాషారూపంలోనో ఉందేనని చెప్పడానికి తతథా. సహస్రధా ప్రయత్నించేవారాయన.

అదేదో కాస్త డొంకతిరుగుడుగా కానవస్తేనేం—ఆయన పరిశోధనాగరిమను కాదనలేరు. ఆయనతో అందులో ఏకీభవించినా ఏకీభవించకపోయినా అది నెనరునకూ, నెయ్యానికీ ఎప్పుడూ ఏమాత్రం విఘాతం కల్పించేది కాదు.

తెల్లవారుజామున లేచి ఆ కాయితాలూ పుస్తకాలూ ముందు వేసుకొని కూచొని పదంపోయిందని పదిమారులు ఇంట్లోవారు హెచ్చరిస్తే గబగబా లేచి, పంచె కట్టుకొనడంలో ఎన్ని వంకరలు వచ్చినా చూచుకోక, ఓ పాతకోటు తగిలించుకొని, రుమాలు కట్టుకొనడం ఆరంభించి దారిపొడవునా తలకు చుట్టుకుంటూ కళాశాలకు వెడిపోయే ఆయన రూపం ఎన్నడూ మరచిపోలేను.

అక్కడున్నంతసేపూ ఎందరు విద్యార్థులకు ఏమేం చెప్పేవారో చెప్పలేం. అదేదో పాఠ్యాంశానికి చెందినదే కావాలని లేదు. ఏదైనా అదో సీసులకు విందు. కాబట్టే విద్యార్థు లంతగా ఆయనను ప్రేమించేవారు.

శిష్యుల నాయన స్నేహితులుగానే చూచిన వాడుతప్ప, వారేదో అంతేవాసమాత్రులుగా ఆయన ఎన్నడూ భావించలేదు. అలా చూడనూ లేదు.

ఒకొక్క ప్రాంతంవారు ఒకొక్కరు గనుక, వారందరితోనూ ఆ ప్రాంతాలలోని సామెతలూ, పలుకుబడులూ, మాటవరుసలూ ఒకే దీక్షతో ఓపికతో చెప్పించుకొని, వ్రాసుకొని, వానిపై చర్చించి, వాని పూర్వాపరాలను, ప్రయోగపద్ధతులను పరిశీలించుకొని పరమోత్సాహంతో వానినొక జాబితాలోనికి ఎక్కించుకొని కొండంత సంతోషంతో మురిసిపోయేవారు.

అంత ఉత్సాహంతోనూ ఆయన నాటకాలు వ్రాసేవారు.

అచ్చి లేక కాపు పలుపు అన్న చిన్న నాటిక ఎంత ముచ్చటగా వ్రాశారని! ఎన్ని జానపదగేయాల పరసలో ఏని కొన్ని అందులో జోడించిచారు.

"పొంగుతాది జీవం క్రుంగుతాదీ
పొంగా కుంగీ పనియేముందీ
తొంగున్నోడికి తొర ఏముండి
కుంగినవాడే పడ కేలాగో
పొంగుతాదని పోటుకుకోండి."

పడవపాటలలాంటి పేన్నో వ్రాశారు. ఎన్నెన్ని పలుపాటలో అందులో ఆమర్చుకున్నారు.

"ఏగని పోయిరా ఏలిగా
ఏగిరిపోయిరా గూటికి"

చిన్నపోయేరా దాని
పన్నె లేదురా!!
చిట్టి పలుకుల చిలుక
చిన్నీ పన్నెల చిలుక
కన్నుల కరవైన చిలుక
కళ్లలోనా దుమ్ముకొట్టి ఎగిరిపోయెరా!!"

అంత భాషాశాస్త్ర పండితుడు ఇంత తేట మాటలతో దివ్యమాధురం లొలికించే జానపద కవిగా మారాలంటే ఎంత అర్హిక సౌహార్ద్రం లభవసరమో వేరే చెప్పాలా ?

అలాంటి అచ్చి వ్రాసినవారే అంబవంటి నాటకాన్నే కాదు, అశ్వత్థామవంటి దానిని వ్రాసెనంటే ఆయన కాల్పనికసాహిత్యంలోనూ, ఎంత బహుముఖ ప్రజ్ఞాపాటవాలు కలవారో తెలుస్తుంది.

ఒక్కనా డాయన విశ్రాంతి ఎరుగడు. ఒక్క గంట మేలుకొనివుంటే ఏ గ్రంథావలోకనమో,ఏ వ్రాతకోతలో, ఏ సాహిత్య భాషా చర్చలో లేకుండా గడుపలేడు.

ఇంతేకాదు, ఏ భావకవి ఏ చిన్న పద్యం వ్రాసుకొని వచ్చినా శ్రద్ధగా విని తోచినది చెప్పి పంపేవాడేతప్ప, గద్దించి పొమ్మనేవాడు కాదు. అంత సులభుడుగా ఉండే అంత మనీషిని నేను మళ్లా కన్నరిని చూడలేదు. ఇదేదో మాటవరుస కన్న మాట కాదు.

1934 లో ఆయన పుత్రిక వివాహం సందర్భంలోనే నవ్య సాహిత్య పరిషత్తు సభలు ఏర్పాటు చేశారు. శ్రీ శివశంకరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. చాలామందే వచ్చారు.

ఆ సభకు వచ్చిన అనంతపురం పండితులూ, కవులూ దాదాపు గ్రాంధికవాదులు చాల్రావత్తులు వేశారు. చాలా గొడవ చేశారు. అందులో నేను కొన్ని కవితాఖండాలు చదివాను. కొన్ని మాటలూ మాట్లాడాను. నా వాదమల్లా కేవలం ఒకప్రాంతం భాషే వాడుకభాష కాదని, ఏ ప్రాంతం శిష్టభాషను వారు వ్రాసుకోవచ్చునని, కొన్నాళ్ళ కేళాగూ అటూ ఇటూ పడాలూ, పలుకుబడులూ అవి చేరి ఒకవిధమైన సార్వసామాన్య భాష ఏర్పడుతుందనీ, ఈ మాటను పరిషత్తువారు అంగీకరించారు. దానితో కొంత గందరగోళం తగ్గిపోయింది.

అప్పుడు చిలుకూరు నారాయణరావుగా రెంత హుందాగా ప్రవర్తించారని ! ఆయన నన్నెంత అభినందించారు. తాను బరంపురం ప్రాంతం వాడయినా, రాయలసీమవాడె అయిపోయినాను. అక్కడి భాషన్నా, మనుషులన్నా, ఆయనకో ప్రత్యేకమైన అనురాగం. కేవలం ఇక్కడిదంతా మో టనుకునే తనతోడివారి నాయన ఎంత మోటుగానో అదిలించేవారు. కనుకనే ఆయన కావాడం నచ్చింది. ఆ సంవత్సరం నాకు నవ్యసాహిత్యపరిషత్తు కార్యవర్గంలో సభ్యత్వం కూడా ఇచ్చారు. అప్పటి నా పేరు విసరగండ విశ్వరూపశాస్త్రి అనుకొండి.

ఆయన కవిగా, పండితుడుగా, సర్వాంధ్రప్రియుడుగానే కాక, సరసుడుగా, సహృదయుడుగా సకల మత కుల సమదృష్టి ప్రేరితుడుగా కూడా ఎన్నిక చేయవలసినవాడు.

ఒక మంచి నిఘంటువును రచించాలన్న ఆయన ఆశమాత్రం తుదిదాకా నెరవేరనేలేదు. ఒక మంచి సామెతలకోశం ప్రచురించాలన్న కోరికా — ఆ రచన ముగిసినా, ప్రచురణకాక పూర్తికానేలేదు.

వేదాలన్నీ టీకా తాత్పర్యాలతో పూర్తిచేయాలన్న ఆయన అభిలాష ఒక్క అధర్వవేదం కొన్ని భాగాలు పూర్తిచేయడంలోనే ఆగింది. అందులో నేనూ, పుట్టపర్తి చాలా పనిచేశాము. కాని ఆ వ్రాతప్రతులు లేస్థితిలో ఉన్నవోకూడా తెలియదు.

ఏమయినా, అంతగా జీవితాన్నే సాహిత్యానికంకితంచేసి, అలా నిరంతర తపస్సుగాకృషిచేసే, వారు రానురానూ తగ్గిపోతున్న రోజులలో అలాంటివారిసంస్మరణకూడా కొంత నిండే బలం చేకూర్చవచ్చునేమో. నే నాయన ఋణం కేవలం నా తొలికావ్యాన్ని అంకితం ఇవ్వడంతోనే తీర్చుకున్నా నన్న నమ్మకం లేదు. ఈ అనవరత సాహిత్యకృషి నన్నా లక్ష్యం తీర్చుకొనేలా చేయాలి మరి !

—విద్వాన్ విశ్వం

ఛండీఘర్‌లో శిక్షణ కేంద్రం

ప్రధానిచే ప్రారంభోత్సవం

ఛండీఘర్, డిసెంబరు 18:— సున్నితమైన పరికరాల ఉత్పత్తికై ఇప్పుడ నెలకొల్పబడిన శిక్షణకేంద్రం ఇండియా స్విట్జర్లాండ్‌ల సహకారానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నెహ్రూ నేడిచ్చట కేంద్రాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

దేశంలో పారిశ్రామిక విప్లవం ఉరకలు వేస్తున్నదని, పారిశ్రామికరంగంలో అభివృద్ధి పొందిన దేశాల పరుగును అందుకోడానికి, మన యువకులుతగుశిక్షణపొందాలని ఆయనఅన్నారు.

లడఖ్ లో కూరగాయల పంటలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 :— లడఖ్‌లో గత అక్టోబరు నెలనుంచి కూరగాయలు పండిస్తున్నారనీ, ఇవి సైనిక దళాల అవసరాలకు కొద్దిగా ఉపయోగపడుతున్నాయనీ, నిన్న రాజ్యసభలో రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. ఆర్. చవన్ శ్రీ ఎన్. సి. దేబ్‌కు తెలియజేశారు.

ఈ ప్రాంతంలో విరివిగా కూరగాయలు పండించడానికి ప్రయోగాలుజరుగుతున్నాయనీ, అవి రక్షణదళాల అవసరాలకు మాత్రమే గాక స్థానిక ప్రజలకుకూడా ఎక్కువ ఉపయోగపడగలవనీ కూడా మంత్రి తెలియజేశారు.

లెఫ్టినెంటు జనరల్ పఠానియా

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— తూర్పు రంగంలో పదాతిదళ కమాండర్‌గా ఇటీవలికాలం వరకువున్న లెఫ్టినెంటు జనరల్ యం. ఎస్. పఠానియా, కేంద్ర సైనిక కార్యాలయంలో అసిస్టెంటుజనరల్‌గానియమింపబడ్డారు. జమ్ము కాశ్మీర్‌లో పదాతిదళ కమాండర్‌గా, లెఫ్టినెంటు జనరల్ కె. యస్. కోటక్ నియమింపబడినందున ఈ ఖాళీ ఏర్పడింది.

రష్యాతో సంబంధాలు అవసరం

అట్లాంటిక్ కూటమి కార్యదర్శి ప్రకటన

పారిస్, డిసెంబర్ 18:— సోవియట్ యూనియన్‌తో ఇకముందుకూడా సన్నిహిత సంబంధాలను పెట్టుకోవడం అవసరమని అట్లాంటిక్ రక్షణకూటమి కార్యదర్శి డర్క్ స్టిక్కర్ గతరాత్రి హెచ్చరించారు. అట్లాంటిక్ రాజ్యాల మంత్రిమండలి సమావేశం అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఉద్రిక్తపరిస్థితికి కారణమైన అనేకసమస్యల పరిష్కారానికి రష్యాఅటంకం కల్పించనిపక్షంలో ఈ సంబంధాలవల్ల ఫలితం వుండగలదని ఆయన అన్నారు.

ప్రపంచ బలాబలాలనుబట్టి యుద్ధంకీ పరిష్కారం కాదని, అందుచేత అట్లాంటిక్ రాజ్యాలు తమరక్షణ సన్నాహాలు సడలించరాదని స్టిక్కర్ నొక్కిచెప్పారు.

కొన్ని ప్రాజెక్టుల అమలులో అమితజాప్యం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక లోకసభకు సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— ప్రముఖ ప్రాజెక్టులను పూర్తి చెయడంలో అమితమైన కాలవిలంబన జరుగుతున్నదనీ. ప్లానింగ్‌లో లోపాలవలా, సమన్వయం లేకపోవడంవల్లా దిగుమతి అయిన యంత్రసామగ్రిని వినియోగించలేదనీ, ప్రాజెకుల అమలు మందకొడిగా సాగుతున్నదనీ చాలా కేసులను పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ వెల్లడించింది.

1961—62 అప్రోప్రియేషన్ అక్కౌంట్స్ (రక్షణ సర్వీసులు) పైనా, 1963 ఆడిట్ రిపోర్టుపైనా పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీపదిహేడవ నివేదికను కమిటీ అధ్యక్షుడు శ్రీ మహావీర్ త్యాగి, నిన్న లోకసభకు సమర్పించారు. ఆయుధాల ఫ్యాక్టరీలు ట్రాక్టర్లను చాలా మందకొడిగా ఉత్పత్తి చేస్తున్నందుకు కమిటీ విచారం వెలిబుచ్చింది. ''నిస్సాన్'' ట్రక్కుల ఉత్పత్తి కూడా సంతృప్తికరంగా సాగడం లేదని కమిటీ తెలియజేసింది.

ప్రాజెక్టుల అమలులో కాలవిలంబన జరుగుతున్నదని కమిటీ కొన్నిటిని ఉదహరించింది.

పెట్రోలు భారీ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించడానికి అయిదున్నర సంవత్సరాలు పట్టినా, అవి పని ప్రారంభించడానికి ఇంకో రెండుసంవత్సరాలుపడుతుందనీ, వాటర్ ట్యాంకులు, విద్యుచ్ఛక్తి, అగ్నినిరోధక సామగ్రి మంజూరు ఉత్తర్వులు జారీ చేయడానికి ఆలస్యం జరుగుతున్నందున ఈ స్థితి ఏర్పడినదని కమిటీ వివరించింది.

ఐ. ఏ. ఎస్. పరీక్షలు

ఐ. ఏ. ఎస్., తదితర అఖిలభారతసర్వీసుల పరీక్షలలో 'పర్సనాలిటీ' పరీక్షలో మార్కుల గరిష్ఠ పరిమితి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఐ. ఏ. ఎస్.కు 400 నుండి 300 కు ఐ. పి. ఎస్.కు 300నుండి 200కు, ఇతర కేంద్ర సర్వీసులకు 300నుంచి 200కు తగ్గించబడతాయి. ఈ సంగతి లోకసభలో హోం మంత్రి శ్రీ నందా నిన్న ప్రకటించారు.

ఇండియన్ డ్రగ్స్ కంపెనీ

ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న ఇండియన్ డ్రగ్స్ ఫార్మస్యూటికల్ కంపెనీ ఋషికేష్‌లోను హైదరాబాదులోను, మద్రాసులోను ఫ్యాక్టరీలు నిర్మించడానికి ఆయా కార్యక్రమాలను సంతృప్తికరంగా నిర్వహిస్తున్నదని వివరించే ప్రభుత్వ నివేదిక నిన్న లోకసభకు సమర్పించ బడింది. హైదరాబాదులో ఔషధాల ఫ్యాక్టరీ నెలకొల్పబడుతున్నది.

మురికి పేటల నిర్మూలనచట్టం సవరణ బిల్లు

1956 మురికిపేటల నిర్మూలన చట్టం సవరణబిల్లుపై జాయింట్ కమిటీ నివేదికను కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. తిరుమలరావు నిన్న లోక సభకు సమర్పించారు.

మెత్వానీ ప్రయివేటు కంపెనీ

బొంబాయిలోని మెత్వానీ ప్రయివేటు కంపెనీపై అవినీతి సందర్భంగా కొన్ని ఫిర్యాదులు వచ్చినవని నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ హాజర్ నవీస్ తెలియజేశారు.

లోకసభ స్పీకరు వివరణ

సభలో చేసిన ఆరోపణలను విచారించడానికి కమిటీని, లేక కమిషన్‌ను నియమించడం తన పని కాదని లోకసభ స్పీకరు సర్దార్ హుకుం సింగ్ నిన్న వివరించారు. క్రిందటి ఆగస్టు నెలలో సభలో తనపై మోపిన ఆరోపణలను విచారించడానికి కమిటీని నియమించాలని ఆచార్య కృపలానీ చేసిన అభ్యర్థనను ప్రస్తావిస్తూ స్పీకరు పైన ఉదహరించినట్లు వివరించారు.

'ఆధునిక భారతీయ చరిత్రకు సృష్టికర్త'

సర్దార్ వల్లభాయ్‌పటేల్ దివ్యస్మృతికి శ్రీ మురార్జీ దేశాయ్ అంజలి

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— 'సర్దార్ పటేల్ సమైక్య భారతనిర్మాత. ఆధునిక భారత చరిత్రను సృష్టించిన మహనీయుడు. అతిస్వల్పకాలంలో 562 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసివేయడం ఆయన దూరదర్శిత్వానికి అమర సంకేతం' అని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ సర్దార్ పటేల్ స్మారకోపన్యాసం రెండవభాగంలో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు జోహార్లు అర్పించారు.

'ఆయన చేసిన మహోపకారానికి ఎంతటి ప్రశంస అయినా చాలదు. ఎంత కృతజ్ఞతఅయినా నామ మాత్రమే. సేనాధిపత్యాలు ఎంత ప్రగాఢమైనా సరిపోవు. భారతమాతకు గర్వకారణుడైన పుత్రుడు సర్దార్ పటేల్. ఆయన సాధించిన ఈ మహత్తర సమైక్యతా సమన్వయ ఫలాన్ని పంటకొట్టారుగా గత పదమూడేళ్లుగా మనం అనుభవిస్తున్నాము. ఆయనపట్ల మన పూజ్యభావ మెంతదయినా చంద్రునికొక నూలుపోగువంటిదే. మనం దేశభక్తులమై, ఉత్తమ పౌరులమైతే ఈ సమైక్యత చిరకాలం వర్ధిల్లగలదు' అని శ్రీ దేశాయ్ భారతదేశపు 'ఉక్కుమనిషి' కి నివాళి సమర్పించారు.

బ్రిటిష్ ప్రభుత్వం సామ్రాజ్యాధికారం భారతీయుల హస్తగతం చేసినప్పటి సందర్భాలను వివరిస్తూ శ్రీ మురార్జీదేశాయ్‌స్వాతంత్ర్యం వచ్చుకొనడంకంటె, దేశంలో 75 నుంచి 80 శాతం వరకు ఏకఖండంగా ఉండి (పాకిస్తాన్ మినహాగా) స్వాతంత్ర్యం పొందడమే కర్తవ్యంగా సర్దార్ పటేల్ భావించారని వివరించారు.

స్వదేశీ సంస్థానాల భవిష్యం విషయంలో యధాతథ పరిస్థితి వరకైనా కొనసాగించడానికేమి, సర్దార్ పటేల్ సూచనల మేరకు వారిని మలచడంలోనేమి లార్డ్ మౌంట్‌బాటెన్ చేసిన కృషి అభినందనీయమని మనం శాశ్వతంగా ఆయనకు కృతజ్ఞులమై ఉండాలని శ్రీ దేశాయ్ వక్కాణించారు.

స్వదేశ సంస్థానాధిపతులతో ఎంతో మెలకువతో నైపుణ్యంతో వ్యవహరించి వారిలో దేశభక్తిని ప్రేరేపించి మాతృదేశంపట్ల వారందరికీ గల భక్తి ప్రపత్తులను ఆచరణపాత్రం చేసిన ఘనత సర్దార్ పటేల్‌కే దక్కినదని మూడు వారాలలో ఇన్ని సంస్థానాల అధిపతులతో ఆయన అపూర్వంగా ప్రయత్నం చేశారు. సునిశితబుద్ధిలో, సూక్ష్మదృష్టిలో, రాజకీయ నేతృత్వంలో, దేశభక్తి ప్రపూరిత మనస్కతతో చర్చలు జరిపి 562 సంస్థానాలను ఇండియాలో విలీనం చేయగలిగారని , శ్రీ లియాఖత్ అలీఖాన్ అన్నట్లు సర్దార్ 'చెప్పింది చేసే మనిషి, చేసేది చెప్పేమనిషి, అని శ్రీ దేశాయ్ ప్రస్తుతించారు.

హైదరాబాద్ లో జరిగిన పోలీస్ చర్య భారతజాతీయ సమైక్యతకు ప్రముఖంగా దోహదం చేసిందన్నారు.

మలేసియాలో జకార్తా గూఢచారులు:

అనేకమంది నియమించబడ్డారని శ్రీ టుంకూ ఆరోపణ

కౌలాలంపూర్, డిసెంబరు 19 :— మలేసియాలో గూఢచారి చర్యలు విధ్వంసకచర్యలకు, ఇండొనీసియా అనేకమంది నియోగించిందని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నిన్న ఆరోపించారు.

పార్లమెంటులో ప్రత్యేక ప్రకటనచేస్తూ, ఇండొనీసియన్ ప్రజలలో అక్రమంగా ప్రవేశించి ఇళరులు ఉన్నారని సింగపూర్‌లోను, మలేసియా నదిలో పైన ఉన్నారని మలేసియన్ పోలీసులు వీరిలో 35 మందిని అరెస్టు చేశారని శ్రీ టుంకు అన్నారు.

వీరిలో పర్లిస్ ఇతరుల్లపై దాడిలో పాల్గొనడానికి క్రిందటి సంవత్సరంలో ఇండొనీసియాకు వెళ్ళిన ఆరుగురు వాలంటీర్లు రియావ్ దీవులలోని పులానకుసాంగ్‌లో విధ్వంసక చర్యలలో ప్రత్యేక శిక్షణ పొందిన కొందరు మలేసియా యువకులు కలరని టుంకు అన్నారు.

రైలు వంతెనలు, స్టోరేజీలు గిడ్డంగులు, ముఖ్యమైన స్థావరాలు, ధ్వంసం చేయడానికి ఈ ఏజంట్లు ప్రయత్నిస్తున్నారని, సిరికి తోడు సింగపూర్‌లో ఇండొనీసియన్ నౌకాశాఖాధికారి తన పదవిని తేల్చి చెప్పిన టాంకర్ నాయకుడని టుంకు అన్నారు.

మలేసియాలో సాయుధ చర్యలకు దిగడానికి కూడా ఇండొనీసియా ఉపక్రమిస్తున్నదని ఆయన అన్నారు.

ఆక్రమించుకొనేవారినుంచి పెద్ద ప్రమాణంలో గ్రెనేడ్లు, స్టెన్ తుపాకులు, గ్రెనేడ్లు, స్వాధీనం చేసుకోబడినవని విధ్వంసకుల ఎత్తులు ఇండొనీసియన్ ప్రభుత్వం విఫలం చేసిందని కూడా ఆయన అన్నారు.

చౌ ఎన్-లై అశ్వాన్ ఆనకట్ట సందర్శన

ఆశ్వాన్, ఈజిప్టు, డిసెంబరు 19 :— చైనీస్ ప్రధాని శ్రీ చౌఎన్—లై నిన్న ఈజిప్టు ఎగువ భాగంలోని అశ్వాన్ ఆనకట్టను దర్శించారు.

స్వల్పంగా అస్వస్థతగావున్న శ్రీ చౌఎన్—లై పడిసెంతో బాధపడుతుండడంవల్ల, ఆయన పరివారంలోని స్వంతవైద్యుడు వెంటనేవుండిచ్చారు.

అశ్వాన్ ఆనకట్ట సందర్శించడానికి చైనీస్ ప్రధానితోపాటు అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీ సబ్రీ, ఇతర ఉద్యోగులు కూడా వచ్చారు. అశ్వాన్ ప్రాంతం గవర్నర్, ఆనకట్ట నిర్మాణంలో పాల్గొంటున్న ముగ్గురు సోవియట్ నిపుణులు శ్రీ చౌ ఎన్—లై కు స్వాగత మిచ్చారు.

ఆ తర్వాత అస్వాన్ గవర్నర్ ఏర్పాటుచేసిన సలామా చైనీస్ ప్రధాని గౌరవార్థం విందు చేశారు.

శ్రీ చౌఎన్—లై సోవియట్ నిపుణుల బృంద నాయకునితో కరచాలనంచేసి, ''కామ్రేడ్'' అని సంబోధించారు. సోవియట్ నిపుణులు శ్రీ రుషెంకో అశ్వాన్‌లోని సోవియట్ కాన్సల్‌ను పరిచయం చేశారు.

''మీరు కనీసం వారం రోజులైనా ఉండక పోవడం బాగాలేదు.'' అని శ్రీ రుషెంకో అన్నారు.

రాజస్తాన్‌లో అణువిద్యుత్ కేంద్రం

నెలకొల్పే సందర్భంగా ఇండియా - కెనడాల ఒడంబడిక

న్యూఢిల్లీ, డిసెంబరు 17 :— రాజస్తాన్‌లో రాణాప్రతాపసాగర్‌లో రెండువందల మెగావాట్ల శక్తిగల అణు విద్యుత్‌కేంద్రం నెలకొల్పే సందర్భంగా సహాయ, సహకారాలకు ఉద్దేశించిన రెండు ఒడంబడిక పత్రాలపై నేడు ఇండియా, కెనడా దేశాలు ప్రతినిధులు సంతకం చేశారు.

పార్లమెంటు భవనంలో నేటి సాయంకాలం జరిగిన సంతకాల కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరయ్యారు.

రాజస్థాన్ కేంద్రానికి కావలసివచ్చే యురేనియం ఇంధనానికి మొట్టమొదటి సారి అయే ఖర్చులో కెనడా సగం భరిస్తుంది.

ఇండియా అణుశక్తి కమీషను అధ్యక్షుడు డాక్టర్ భాభా ఒక ఒడంబడికపత్రంపై సంతకం చేశారు. కెనడాతరపున శ్రీ బి. ఎల్. గ్రే సంతకం చేశారు.

రెండవ ఒడంబడిక పత్రంపై డాక్టర్ భాభా శ్రీ సి. ఎ. రోనింగ్ సంతకాలు చేశారు.

బెర్లిన్‌లో ప్రవేశానికి పశ్చిమరాజ్యాల అధికారం

రష్యన్ విదేశాంగశాఖకు పాశ్చాత్యరాజ్యాల లేఖలు

మాస్కో, డిసెంబర్ 19:— పశ్చిమబెర్లిన్‌తో నిర్నిరోధంగా ప్రవేశించడానికి పాశ్చాత్య రాజ్యాలకు తిరుగులేని అధికారం కలదని పునరుద్ఘాటిస్తూ యిక్కడి అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి రాయబార కార్యాలయాలు నేడు సోవియట్ విదేశాంగ శాఖకు ఒకే పోలికవున్న లేఖలను అందజేశాయి.

నవంబర్ 21 వ తేదీని సోవియట్ ప్రభుత్వం అమెరికాకు పంపిన లేఖకు యివి సమాధానాలు, ఆలేఖలో బెర్లిన్ రహదారిలో జరిగిన సంఘటనల బాధ్యత అమెరికన్ సైనికాధికారులదేనని సోవియట్ యూనియన్ ఆరోపించింది.

సోవియట్ తరఫు స్థానాల విధాయా ప్రయాణాలు చేసేటప్పుడు సూచింపవలసిన విధులను అమెరికన్ అధికారులు ఉల్లంఘించారని కూడా సోవియట్ యూనియన్ తన లేఖలో సూచించింది.

మూడు పశ్చిమ రాజ్యాలు తమ సమాధానాలలో అక్టోబర్ 29 వ తేదీన అమెరికా బ్రిటన్ ప్రభుత్వాలు, నవంబర్ 4, 5 తేదీలలో బెర్లిన్ రహదారిమీదుగా పంపినటువంటి తమ వైఖరిని తెలియజేసియున్నాయి.

దేశక్షేమం కోసమే భూదానోద్యమం

ఇది విజయంకాక తప్పదని ఆచార్య భావే ఉద్బోధన

రాయపూర్, డిసెంబరు 18:— దేశం అంతటా జనసామాన్యంలో భూదానోద్యమం తప్పనిసరిగా విజయం పొందితీరాలని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ వక్కాణించారు.

ఈ ఉద్యమం విఫలమైనట్లయితే, సమాజంలో కుల, మతభేదాలు ప్రబలంగా వ్యాపించి తద్వారా దేశవినాశానికి మార్గం ఏర్పడగలదని ఆచార్యభావే వివరించారు.

జయపూర్ జిల్లాలో మహాసముంద్‌వద్ద జరిగిన ఒకపెద్ద ప్రార్థనా సమావేశంలో శ్రీ భావే ప్రసంగిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

కేంద్ర రేడియోశాఖలో చైనీయుని నియామకం

వార్త నిజంకాదని రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— కేంద్ర ప్రభుత్వ రేడియో శాఖలో ఒక చైనీయుడు నియమింపబడినమాట వాస్తవమేనా అని నిన్న రాజ్యసభలో శ్రీ ఎ. బి. వాజపేయి అడిగిన స్వల్పవ్యవధిప్రశ్నకు సమాధానంచెప్తూ అందులో నిజంలేదని కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిరాకరించారు.

గృహావసరాలకు ఇంధన వాయువు

పథకం పరిశీలనలో కలదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— పెద్ద పెద్ద పట్టణాలలో గృహావసరాలకు ఇంధనవాయువు సరఫరా చేసేందుకు ఒక చిత్తుప్రణాళికను కేంద్ర ఇంధనపరిశోధనసంస్థ తయారుచేసిందని ఈ పథకాన్ని ఒక నిపుణులసంఘం పరిశీలిస్తున్నదని, ఇందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధంచేస్తున్నదనీ నేడు లోకసభలో శ్రీ పి. సి. బరూవా తదితరులు అడిగిన ఒకప్రశ్నకు సమాధానం చెప్తూ విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఎం. దాస్ తెలియజేశారు.

యుద్ధవిరమణరేఖ దాటి వచ్చిన సైనికుల మార్పిడి

పాకిస్తాన్‌తో ప్రయత్నిస్తున్నట్లు రాజ్యసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— అనాలోచితంగా జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో యుద్ధవిరమణరేఖను దాటివచ్చిన సైనికుల మార్పిడిని గురించి మానవతాదృష్టితో భారతదేశం 1961 సెప్టెంబరునుంచి పాకిస్తాన్‌తో విఫలయత్నం చేస్తున్నామని రాజ్య సభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న ప్రకటించారు.

కెన్నెడీ చిత్రంతో 50 సెంట్ల నాణెములు

వాషింగ్టన్, డిసెంబర్ 19:— కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ కెన్నెడీ బొమ్మగల 50 సెంట్ల నాణెములను తయారుచెయ్యాలన్న ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదనను సెనెట్ నిన్నఆమోదించింది. ఈ ప్రతిపాదనను ప్రతినిధుల సభ యింతకు ముందే ఆమోదించింది.

ప్రెసిడెంట్ జాన్సన్ చేవ్రాలుతో ఈనిర్ణయం శాసనమవుతుంది.

అఖిలాంధ్ర సంగీతపరిషత్ సమ్మేళనం

రాజమండ్రి, డిసెంబర్ 19:— అఖిలాంధ్ర సంగీత పరిషత్ చతుర్థసమ్మేళనం డిసెంబర్ 21, 22 తేదీలలో రాజమండ్రిలోని శ్రీమతి లక్ష్మీనరసమ్మ కాన్వెంటుస్కూలులో జరుగుతుంది. కార్యకర్తలసంఘ సర్వసభ్యసమావేశం, ఎన్నికలూ తీర్మానాలు, బహిరంగసభ, సంగీత కచేరీలు జరుగుతవి.

కృశ్చేవ్ తో చర్చలకు జాన్సన్ సంసిద్ధత

ప్రయోజనకరం కాగలదని తోచేపక్షంలో ఏ ప్రపంచ నాయకునితోనైనా సమావేశానికి సిద్ధమని ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 19:— సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌తో సమావేశం ఫలప్రదమై నిర్దిష్టమైన ఫలితాల నీయగలదని తనకు రూఢి కాగానే తాను ఆయనను కలుసుకొనడానికి సంసిద్ధుడనని ప్రెసిడెంట్ జాన్సన్ విన్న ఉదయం పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

తన కార్యాలయంలో తలవని తలంపుగా పత్రికా ప్రతినిధులతో జరిపిన సమావేశంలోనే శ్రీ జాన్సన్ ఈ ప్రకటన చేశారు.

శ్రీ కృశ్చేవ్‌కు, తనకు మధ్య అత్యున్నతస్థాయిలో సమావేశం జరగడానికిగల అవకాశాలను గురించి ప్రశ్నించగా "ఏ ప్రపంచ నాయకునితోనైనా సమావేశం ప్రయోజనకరం కాగలదనే సూచనలు కనిపించినపుడు ఆ నాయకునితో ఏ సమయంలోనైనా సమావేశం జరపడానికి తాను సిద్ధమని శ్రీ జాన్సన్ అన్నారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య ఒడంబడిక కుదరడానికిగల అవకాశాలను గురించి ప్రశ్నించగా "అందరు కలిసి మెలిసి జీవించే విధానాన్ని తెలుసుకొనడానికే ప్రపంచ ప్రజలు ఆత్రపడుతున్నట్లు తాను విశ్వసిస్తున్నా" నని శ్రీ జాన్సన్ పేర్కొన్నారు.

"ఈ ప్రయత్నం విఫలమైతే మొత్తం ప్రపంచానికే అనర్థం వాటిల్ల గల" దని ఆయన అన్నారు.

శ్రీ కృశ్చేవ్‌తో సమావేశం ప్రయోజనకరం కాగల సూచనలు కనిపించే పక్షంలో తాను ఆవిషయమై సంతోషంతో నిర్ణయం చెయ్యగలనని అన్నారు.

"దూరదృష్టి, సహనం, శక్తిసామర్థ్యాలు కల నాయకత్వాన్ని మాదేశానికి సమకూర్చడం ద్వారా మాకు ఎవరి భూభాగం అవసరం లేదని, ఏరాజ్యాలను మాకు ఉపగ్రహరాజ్యాలుగా చేసుకొనేతలంపు లేదని, మాదేశ ప్రజలకు శాంతి సౌభాగ్యాలను సమకూర్చుకొని సుఖంగా జీవించడానికే ప్రయత్నిస్తున్నామని, ప్రపంచంలోని ప్రజలందరూ కూడా అదేవిధంగా జీవించడం మా కోరిక అని మిగత ప్రపంచానికి తెలియజేయడమే మాలక్ష్యం" అని శ్రీ జాన్సన్ అన్నారు.

పారిస్‌లో నిన్న ముగిసిన ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ కౌన్సిల్ సమావేశాన్ని గురించి ప్రశ్నించగా "ఆ సమావేశం చాలా తృప్తికరంగా వున్నదనే అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ అభిప్రాయ" మన్నారు.

తనతో టెలిఫోన్‌లో సంభాషించి నపుడే శ్రీ రస్క్ ఈసంగతి చెప్పారనీ, కౌన్సిల్ సమావేశం అత్యంత సామరస్య పూర్వకమైన వాతావరణంలో జరిగిందన్నారని శ్రీ జాన్సన్ పేర్కొన్నారు.

అమెరికన్ సప్తమ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలను హిందూమహా సముద్రంలో వుంచడానికి అమెరికా యోచిస్తున్నట్లు వ్యాపించిన వార్తలపై వ్యాఖ్యానించడానికి ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ నిరాకరించారు.

ఆవిషయంలో ఏప్రకటనచైనా చేసే బాధ్యత రక్షణమంత్రిత్వ శాఖదని ఆయన అన్నారు.

లాటిన్ అమెరికాపట్ల అమెరికా విధానాలను సమన్వయ పరచడానికి సంబంధించి సంతవరకు తన ప్రత్యేక సలహాదారుగా శ్రీ థామస్ మాన్‌ను నియమించుకొన్నానని ఆయన ప్రకటించారు.

జాన్సన్ ప్రసంగానికి సమితివర్గాల హర్షం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 18:— అమెరికా ప్రెసిడెంటు జాన్సన్, సమితి జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంపట్ల సమితి వర్గాల వారు హర్షాన్ని వెలిబుచ్చారు. అమెరికా కాంగ్రెస్ ప్రతినిధులసభ ఎంతవరకు ఈ ప్రసంగాన్ని బలపరచగలదో వేచిచూడాలనికొందరువ్యాఖ్యానించారు.

ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తిచెప్పి శాంతి రక్షణకు ప్రాధాన్య మివ్వాలని జాన్సన్ నొక్కిచెప్పడం సముచితమని సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు ఫెడరెంకో ప్రశంసించారు.

వెనుకబడిన దేశాలకు ఆర్థిక సహాయం చేయవలసిన ఆవశ్యకతను జాన్సన్ గుర్తించినందుకు ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రెసిడెంట్ జాన్సన్ తన ప్రసంగంద్వారా వెనుకబడిన దేశాలకు ఆశాభావాన్ని కలిగించారని భారతప్రతినిధి శ్రీ బి. ఎస్. చక్రవర్తి అన్నారు.

విజయవాడకు జిల్లాకేంద్రం మార్పు

సాధ్యంకాదని గవర్నర్ చంద్రారెడ్డి వివరణ

విజయవాడ, డిసెంబరు 18:— "జిల్లా కేంద్రాన్ని మచిలీపట్నంనుంచి యిక్కడకు మార్చాలనే ప్రతిపాదన ఆచరణయోగ్యమైనది కాదని తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి వక్కాణించారు.

ఆయన మోటారు బ్లాక్‌ను సందర్శించి నేటి పుదయం యిక్కడకు వచ్చారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి వెంకటరమణమ్మ చంద్రారెడ్డి కూడా ఆయనతో వున్నారు.

జిల్లా కేంద్రాన్ని యిక్కడకు మార్చడానికి ముఖ్యంగానిధులలేమి—మీటిసదుపాయం వసతికొరత అని గవర్నర్ వాక్కొన్నారు. జిల్లా కేంద్రంగా లేకపోయినా యీ పట్టణం అత్యంత ప్రాముఖ్యతను పొందకలిగిందని, జిల్లా కేంద్రం కాజాలనందున పట్టణ ప్రగతికి ఎట్టి అవరోధం వుండజాలదని కూడా ఆయన వక్కాణించారు.

న్యాయవాదసంఘం

స్వర్గీయ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతి మేధావులకు పుట్టినిల్లయి, సామర్థ్యం, సౌజన్యం మేళవించుకొని పురోగమిస్తున్న విజయవాడ న్యాయవాద సంఘాన్ని గవర్నర్ విరివిగా అభినందించారు. ధీమా హోదాలతో, ప్రజ్ఞాపాటవంతో శాసనసభ కార్యక్రమాలను నిర్వహించిన స్పీకర్ కాళేశ్వరరావు ప్రతిభను ఆయన యీ సందర్భంలో ఉగ్గడించారు. న్యాయపాలన ధర్మపథంలో కదంత్రొక్కాలంటే, ధర్మం ఉత్తమస్థాయిలో పరిరక్షింపబడాలంటే 'ప్లీడర్లు', జడ్జీలు' సామరస్య సౌభాగ్యాలతో, హృదయపూర్వక సహకారంతో ఏకముఖంగా కృషిచేయాలని గవర్నరు వక్కాణించారు. అట్టి సత్సంప్రదాయం యిక్కడ వుంటున్నందుకు స్థానిక బార్‌ను ఆయన అభినందించారు.

'బెంచి, బార్'—యీ రెండూ శాసన ప్రభుశక్తిని గుర్తింపకలిగిననాడే పార్లమెంటరీ ప్రజాస్వామ్య సత్ఫలితం, విజయవంతంగా సాధింపబడ కలదని కూడా గవర్నర్ నొక్కి వక్కాణించారు. న్యాయపరిరక్షణ కొరకు ఉత్సాహంతో, దీక్షతో జడ్జీలును, న్యాయవాదులును ఏకముఖంగా కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

అద్దె కంట్రోలు కేసుల విచారణ రెవిన్యూ కోర్టులనుంచి సివిల్ కోర్టులకు బదలాయించడం సంభవం కాదనారు.

కోర్టుభవనాలు

ఇక్కడ వుంటున్న కోర్టుల వసతికి భవనాలు పెంచాలనే అభ్యర్థన అవసరం వెంబడిని సమయోచితంగా తప్పక పరిశీలించబడగలదన్నారు.

గవర్నర్ దంపతులు రాగానే బార్ సభ్యులు ఉత్సాహాతిరేకంగా సుస్వాగతం చెప్పారు.

న్యాయవాద సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య గవర్నర్‌కు విజ్ఞాపనపత్రం సమర్పించారు.

శ్రీ ఎ. ఎస్. రామారావు కృతజ్ఞతలు చెప్పారు.

గవర్నర్ దంపతు లిక్కడనుంచి హైదరాబాద్ వెళ్ళారు.

శ్రీ త్రిపాఠీకి అధిష్ఠానవర్గం సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంనుంచి తన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టవద్దని శ్రీ కమలాపతి త్రిపాఠికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం సలహా ఇవ్వవచ్చు.

రాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్ష పదవిని కొనసాగించే నిమిత్తం మంత్రిపదవికి ఆయన రాజీనామా ఇచ్చి వుంటారని అంటున్నారు.

మంత్రిగా ఉన్నవ్యక్తి పార్టీ సంస్థలోని ఏ పదవిని నిర్వహించరాదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆదేశం ఒకటి ఉన్న సంగతి పాఠకులకు విదితమే.

కయిరోలో ప్రెసిడెంట్ నాసర్, శ్రీ చౌ ఎన్-లై పరస్పరం బహుమతులు అందజేసుకుంటున్న దృశ్యం

సింహళంలో కమ్యూనిస్టు వర్గాలమధ్య పోట్లాట

కొలంబో, డిసెంబరు 18:— సింహళం కమ్యూనిసు పార్టీలో మాస్కో, పెకింగ్ వర్గాలకు నేడిచ్చట సింహళం ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ సభలో జరిగిన సంఘర్షణ ఫలితంగా 12 మందికిపైగా గాయపడ్డారు. ఒక మోటారు కారు ధ్వంసమయింది.

కార్మికసమావేశం ప్రజాస్వామిక పద్ధతుల ప్రకారం ఏర్పాటుచేయబడలేదని, ఫెడరేషన్ ప్రెసిడెంటు శ్రీ యం. జి. మెండిస్ సమావేశం నుంచి వాకౌట్‌చేయగా ఈ సంఘర్షణ జరిగింది. ఆయన మాస్కో అనుకూలురు.

ఆయనతోపాటు సమావేశం నుంచి వాకౌట్ చేసిన ప్రతినిధులు, కమ్యూనిసు పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమై పెకింగ్ అనుకూలవర్గం ప్రయత్నాలను ఖండిస్తూ తీర్మానించారు.

సింహళం ట్రేడ్‌యూనియన్ మహాసభను ప్రజాస్వామిక పద్ధతులలో ఫిబ్రవరిలో జరపడానికి సమావేశం నిర్ణయించింది.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ షణ్ముగాధసన్, పెకింగ్ అనుకూలురు. ఆయన కమ్యూనిస్టుపార్టీనుంచి ఈమధ్యనే బహిష్కరింపబడ్డారు.

కొవ్వూరు, డిసెంబరు 19:— ఇచ్చట గోదావరి నదిలో శుక్రవారంనాడు వడియస్కురాలి శవం కనుగొనబడింది. కొవ్వూరు పోలీసువారు శవ పంచాయితీ జరిపారు. శవంమీద ముదురు సీలపురంగు జాకెట్టు, ముదురు ఆకుపచ్చ చీర గలవు. జుట్టు విరబోసుకుని ఉన్నది. సవరం కుడిచేతి మణికట్టుకు, అరచేతికి చుట్టుకొని వున్నది. ప్రభుత్వ డాక్టరు శవపరీక్ష చేశారు. (వం. వి.)

పెకింగ్, అమెరికాల మధ్య సంబంధాలు

చైనా దురాక్రమణ వైఖరిలో మార్పుపై ఆధారపడి వుండగలదని అడ్లాయ్ స్టీవెన్‌సన్ ప్రకటన

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 19:— అమెరికా. పెకింగ్‌ల మధ్య, మిత్రరాజ్యసమితి పెకింగ్‌ల మధ్య సంబంధాలు చక్కబడడం చైనీస్ ప్రభుత్వం తాను అనుసరిస్తున్న దురాక్రమణ విధానాన్ని, మార్చుకొనడంపై ఆధారపడి వుంటుందని మిత్రరాజ్యసమితిలోని అమెరికన్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ విన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

పెకింగ్ ప్రభుత్వ సుస్థిరతను అమెరికా గుర్తించింటనీ, దానితో సంబంధాలు మెరుగుపడే అవకాశాన్నిచూస్తున్నదనీ శ్రీ స్టీవెన్‌సన్ అన్నారు.

రష్యా చైనాల వివాదాన్ని, వియత్‌కాంగ్, పాథెట్‌లావోలతో పెకింగ్ సంబంధాలను గురించి పేర్కొని, ఢిల్లీ పెకింగ్‌ల మధ్య వివాదం ప్రపంచ శాంతిభద్రతలకు, ఇండియా ప్రాదేశిక భద్రతకు ప్రమాదకరం కాగలిగిన పద్ధతిలో తమకు ఆందోళన కలగడం సహజమేనని ఆయన అన్నారు.

తనకు ఏమీ కానరాలేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ విధానాలను నిర్ణయించే అధికారులతో సంభాషించి అన్ని విషయాలు స్వయంగా తెలుసుకొనడంకోసమే తాను ఇండియాకు వచ్చానన్నారు.

ఇక్కడి సైనికోద్యోగులతోను, ప్రధానితోను సైనిక సమస్యలపై తాను జరిపిన సంభాషణలు సమగ్రంగా వున్నవని, ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలను తాను పూర్తిగా అవగాహన చేసుకొనే వెడుతున్నానని కూడా ఆయన అన్నారు.

భారత సైనికశాఖాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి, ఇండియాలోని అమెరికన్ రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ఆయనను వీడ్కొలిపారు.

రెండురోజులు పాకిస్తాన్‌లో వుండి జనరల్ టేలర్ వాషింగ్టన్‌కు తిరిగి వెడతారు.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ ప్రయత్నాన్ని తాము వదిలివేసినట్లు భారత ప్రభుత్వం తనకు తెలియజేసిందన్న వార్తలు నిజంకావనీ, ఆ విషయం తనకేమీ తెలియదని కూడా ఆయన అన్నారు.

సప్తమ నౌకాదళం

(1 వ పేజీ తరువాయి)

అమెరికా ప్రభుత్వాన్ని మనం స్పష్టీకరణను కోరలేదని, ఒక్కసారిమాత్రమే తమ నౌకలు ఇచ్చటకు రాగలవని అమెరికా మన ప్రభుత్వానికి తెలియచేసినదని, ఇకముందు అమెరికా ఏమి చేయనున్నదో తనకు తెలియదని ప్రధాని సమాధానమిచ్చారు.

ఈవిధంగా అమెరికన్ నౌకలను ఆహ్వానించడం ఇదేవిధంగా నౌకలను పంపించవలసినదిగా ఇతర దేశాలను కూడా ఆహ్వానించినట్లు కాబోదా అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించగా, ఇది అలాంటి ఆహ్వానం కాగలదని తాను అనుకోనని, అంతటిసంఖ్యలో నౌకలను పంపేశక్తి ఇంకొకదేశానికి వుండడం సందేహాస్పదమని ప్రధాని సమాధానమిచ్చారు.

హిందూమహాసముద్రంలో అమెరికన్ నౌకలు

జనరల్ టేలర్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— హిందూమహాసముద్రంలో విహరించగల సప్తమ నౌకాదళం నౌకలలో ఒక విమానవాహక నౌక, రెండు లేక మూడు యుద్ధనౌకలు (డిస్ట్రాయర్లు) ఒక పెట్రోలు వాహక నౌక వుండగలవని అమెరికా సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ నేడు తన మూడురోజుల ఢిల్లీ సందర్శన ముగిసిన పిదప కరాచీకి బయలుదేరి వెళ్లడానికి ముందు పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

"ఈ వివరాలన్ని పూర్తిగా నిర్ణయించ లేదు. అది ఇప్పటికీ పరిశీలనలో వున్న ప్రతిపాదనమాత్రమే. నేను వాషింగ్టన్‌నుంచి బయలుదేరడానికి ముందు, ఒక విమానవాహక నౌకను, రెండుమూడు యుద్ధ నౌకలను ఒక పెట్రోల్ రవాణా నౌకను పంపాలనే అనుకొన్నాము" అని ఆయన వివరం చేశారు.

రేవు సౌకర్యాలకు ఆప్రాంతంలోని ప్రభుత్వాలతో అమెరికా చర్చించిందా అని ప్రశ్నించగా "హిందూమహాసముద్రంలో వాటికి ఏవిధమైన సౌకర్యాలు అవసరంలేదు. ఒకవేళ అవసరమైతే ఆయాప్రభుత్వాలకు తెలియజేయ గలము" అని జనరల్ టేలర్ అన్నారు.

ఈ నౌకలు ఆఫ్రికాలోని ఏరేవులలో ఆగగలవో ఆసంగతిని శ్రీ నెహ్రూతో చెప్పారా అని ప్రశ్నించగా తాను ఫలానా రేవులలో ఆనౌకలు ఆగుతవనే సంగతి ఏమీ చెప్పలేదన్నారు.

ఆ నౌకలు ఏ సముద్రంలో పయనిస్తాయో, ఆ ప్రభుత్వానికి తెలియజేయడం అవసరమేనా అని ప్రశ్నించగా "ఈవిషయాన్ని నేను ఇండియాలోని పత్రికలు చర్చించగా గమనించాను. అందుకే ఆసంగతి ప్రధాని శ్రీ నెహ్రూకు తెలియజేశాను" అన్నారు.

భారత ప్రభుత్వోద్యోగులతో తాను సైనిక వసరాలను గురించి సైనిక కార్యక్రమాలను గురించి మాట్లాడినానని, ఆ వైనాన్ని వెల్లడింపజాలనని జనరల్ టేలర్ పేర్కొన్నారు.

తన రక్షణావసరాలను ముఖ్యమైన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని సుసంఘటితం చెయ్యడానికే భారత ప్రభుత్వం సంకల్పించుకొన్నట్లు తనకు స్పష్టమైందని, ఇవి బహు విజ్ఞతతో వ్యవహరించవలసిన విషయమనీ ఆయన అన్నారు.

ఆర్థిక పటిష్ఠతతో పొత్తు కుదరని సైనిక కార్యక్రమాను రూపొందించు కోవాలనే ఆదుర్దా

రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— "దురాక్రమణ తత్పరమైన అమెరికన్ సప్తమ నౌకాదళం హిందూమహా సముద్రంలో ప్రవేశించడానికి అనుమతించబడదని ప్రధాని శ్రీ నెహ్రూ "మంరొకసారి హామీ" ఇవ్వాలని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త నేడు కోరారు.

ఇతర సభ్యులు జోక్యం పెట్టుకొంటు న్నప్పటికీ ప్రసంగం సాగిస్తూ, హిందూ మహాసముద్రంలో అమెరికన్ సప్తమ నౌకాదళం చర్యలు ఇండియా స్వాతంత్ర్య భద్రతలకు, మరికొన్ని ఆఫ్రేషియన్ రాజ్యాల స్వాతంత్ర్య భద్రతలకు ప్రమాదకరం కాగలదని శ్రీ గుప్త విమర్శించారు.

"చైనాలోని తన స్నేహితులు ఇండియాపై తిరిగి దండయాత్ర జరపరని శ్రీ గుప్త హామీ యివ్వగలరా?" అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సుధీర్‌ఘోష్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ సభ్యులు కమ్యూనిస్టులు కాని యితర ప్రతిపక్షాల సభ్యులు 'వినండి వినండి' అని కేకలు వేశారు.

'నేను మనదేశం కోసమే మాట్లాడుతున్నాను. దేశాన్ని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు' అని శ్రీ గుప్త అన్నారు.

"మనలో కొందరు అమెరికన్ సప్తమ నౌకాదళం రాకను హర్షిస్తున్నారు" అని శ్రీ ఏ. డి. మణి (ఇండిపెండెంట్) అన్నారు.

పెక్కుమంది సభ్యులు హర్షధ్వానాల మధ్య శ్రీ గుప్త ఆక్షేపణ వినిపించలేదు.

దీనికి ముందు అమెరికన్ సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో యించుమించుగా స్థిరంగా వుండేటట్లే సూచించే వార్తలు ఆందోళన కలిగిస్తున్న దన్నారు. లోగడ అటువంటి నౌకాదళం ఉనికిని వ్యతిరేకించినందున ఇండియా యిప్పుడు ఈ పరిస్థితిని స్పష్టీకరించాలని శ్రీ గుప్త అన్నారు.

సరిహద్దులో ఉద్రిక్తత పెంచడానికి పాకిస్తాన్ కుతంత్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:— ఇండియా. పాకిస్తాన్ ప్రజల సాధారణ సంబంధాలను పరిమితం చేయాలనే సంకల్పంతోనే పాకిస్తాన్ ప్రభుత్వం రాజషాహిలోని భారత దౌత్యకార్యాలయాన్ని మూసివేయించడానికి అంతగా పట్టుపటినదని భారతప్రభుత్వం ఈ నెల 13 వ తేదీన పాకిస్తాన్‌కు అందజేసిన పత్రంలో స్పష్టీకరించింది.

భారతప్రభుత్వం పాకిస్తాన్‌కు అందజేసిన ఈ పత్రం నేడు లోక్‌సభలో సభ్యులకు అందజేయబడింది.

రాజషాహిలోని భారత అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా పాకిస్తాన్ పట్టుపట్టరాదని ఇండియా ప్రభుత్వం కావించిన అభ్యర్థనను పాకిస్తాన్ తిరస్కరించింది. దానిపై ఇండియా ప్రభుత్వం, పాకిస్తాన్ పత్రానికి సమాధానమిస్తూ పైవిధంగాస్పష్టీకరించింది.

రాజషాహిలోని భారతకార్యాలయంపై లేనిపోని ఆరోపణలు కావించి, అప్రచారం చేస్తూ ఉద్రిక్తతను సృష్టించడానికై, పాకిస్తాన్ ప్రభుత్వం, రాజషాహి కార్యాలయాన్ని మూసివేయవలసినదిగామొండిపట్టు పడుతున్నదనిభారత ప్రభుత్వం తన పత్రంలో పేర్కొన్నది.

పాకిస్తాన్ ప్రభుత్వం పట్టుదల వహించిన కారణంగా రాజషాహిలోని హైకమిషనర్ కార్యాలయం ఈనెల 15 వ తేదీన మూసివేయబడింది.

ఉభయదేశాల సంబంధాలకు నష్టం కలుగనీయకుండా పాకిస్తాన్ ప్రభుత్వం సౌమ్యంగా వ్యవహరించగలదనిఇండియాఆశించిందని, కాని నిరాధారమైన తన ఆరోపణలను పాకిస్తాన్ప్రభుత్వం పునశ్చరణ చేసిననదేతప్ప, సామరస్యంగా వ్యవహరించడానికి అంగీకరించలేదని భారత ప్రభుత్వం తన పత్రంలో పేర్కొన్నది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, డిసెంబరు 19:—

నిన్నటి క్లోజింగ్	33.60
నేటి ఓపెనింగ్	33.52

గుంటూరు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నిక

గుంటూరు, డిసెంబరు 19:— గుంటూరు కో—ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ సర్వసభ్య సమావేశం నేటి సాయంత్రం శ్రీ చావలి సూర్యనారాయణ అధ్యక్షతను జరిగింది. వచ్చే సంవత్సరానికి ఈ క్రింది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. వారు శ్రీయుతులు చావలి సూర్యనారాయణ, మన్నవ నరసింహారావు, భాగవతుల వెంకటచంపతి, యస్. నరసింహారావు, సి. హెచ్. సుబ్బారావు, పి. యస్. వెంకటేశ్వరరావు, ఆర్. హెచ్. డి. డి. ప్రసాదరావు, యం. భాస్కరరావు.

(7 వ కాలం తరువాయి)

ఈ నిధిసంస్థ సహాయ కార్యదర్శి శ్రీ మహమ్మద్ హైదర్ మొత్తాలను చెల్లిస్తారు. హైకోర్టు రిజిస్ట్రార్ శ్రీ వెంకటేశ్వరరావు పర్యవేక్షణక్రింద ఈ పని జరుగుతుంది.

ఈ తాత్కాలిక ఉత్తర్వు ప్రకారం జరుగవలసిన చెల్లింపుల వివరాలనుకూడా న్యాయమూర్తులు స్పష్టీకరించారు.

జనవరి మొదటివారంలో తీర్పును ప్రకటిస్తారు.

రాష్ట్ర మంత్రివర్గశాఖల పునర్విభజన

(1 వ పేజీ తరువాయి)

నెలకొనగలవుగనుక శ్రీ సంజీవరెడ్డి అనుభవం, మార్గదర్శకత్వం ఆయనకు అండగా ఉండగలవు.

పూర్తిపరిశ్రమల శాఖాధిపత్యాన్ని డాక్టర్ లక్ష్మీనరసయ్యకు అప్పగించినందుకు వాణిజ్యరంగంలో హర్షామోదాలు కానవస్తున్నాయి.

మంత్రిత్వశాఖల పునర్వ్యవస్థీకరణంలో తెలంగాణాకు రావలసిన దానికంటె ఎక్కువగానే వాటా లభించింది. 'హోం', 'పరిశ్రమలు' అనే రెండుముఖ్యసమస్యలు తెలంగాణాకు దక్కినవి.

శ్రీ పి.వి.నరసింహారావు ఇకనుంచి తమకాలాన్ని పూర్తిగా న్యాయశాఖా వ్యవహారాలకు వినియోగించగలరు.

వల్లూండ "ఆరుబయలు జైలులు" నిర్వహణ విషయంలో శ్రీ నరసింహారావు ప్రతిభావిశేషాలు ఎంతగానో వ్యక్తమయ్యాయి.

డిటెన్షన్ చట్టం

(1 వ పేజీ తరువాయి)

అభ్యంతరం లేదని తన ప్రతిపాదనకు రాజకీయ పార్టీలు అంగీకరించి ఒక ఒప్పందానికి రావాలని ఆయన సూచించారు.

ఈ ప్రతిపాదనను తనపార్టీ అంగీకరించగలదనివిస్పష్టంతపార్టీ సభ్యుడు శ్రీ మసానీ తెలియచేశారు. సోషలిస్టునాయకుడు శ్రీ లోహియా తనపార్టీ 20 ఏండ్లనుంచి అహింసాయుత ఆందోళనే కావిస్తున్నదని, హింసను రేకెత్తించే చర్యలకు దిగబోవని ప్రభుత్వం హామీఇస్తే శ్రీనందా ప్రతిపాదన తమకు అంగీకారయోగ్యం కాలదని ప్రకటించారు.

ప్రజాసోషలిస్టుపార్టీనాయకుడు శ్రీ ద్వివేది, తనపార్టీ హింసను ప్రోత్సహించదనీ, అధికార పార్టీ అలా చేస్తుందా అని అడిగారు. కమ్యూనిసు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి పెట్టుబడిదారులు నియమించిన గుండాలనుంచి, కార్మికులకు రక్షణ కలిగించాలని కోరారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. నంబియార్ హింసలో నమ్మకంలేదని తనపార్టీ చాలాసార్లు ప్రకటించినదని అన్నారు.

అన్నిపార్టీల వ్యతిరేకత

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టం కాలపరిమితిని మూడేండ్లవరకు పొడిగించడానికి హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా ప్రతిపాదించినబిల్లుపై నేడు లోక్‌సభలో తీవ్రవాగ్వివాదం జరిగింది. స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు, జనసంఘం సభ్యులు బిల్లును తీవ్రంగా ప్రతిఘటించారు.

నేటితో బిల్లుపై చర్చ ముగియవలసివున్నది కాని, చర్చకు మరికొంతకాలం వ్యవధి ఇవ్వబడింది.

ప్రజాస్వామ్యమనే చిన్న మొక్కను పెంచి పెద్దచేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడినదని హోంమంత్రి కావించిన ప్రకటనను సోషలిస్టు నాయకుడు శ్రీ లోహియా తీవ్రంగా విమర్శించారు. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోని డిటెన్షన్‌చట్టాన్ని పొడిగించడంవల్ల ప్రభుత్వం సామర్థ్యంలేనిదిగా ఋజువవుతున్నదని అన్నారు.

ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఆనే, శ్రీ జైపాల్‌సింగ్‌లు బిల్లును సమర్థించారు.

నాసర్‌కు చౌ ఎన్-లై ఆహ్వానం

కయిరో, డిసెంబర్ 18:— చైనాలోపర్యటించడానికి రావాలని కోరుతూ ప్రధాని చౌఎన్-లై అందజేసిన ఆహ్వానాన్ని అరబ్‌రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ నాసర్ అంగీకరించారు.

శ్రీ నాసర్ బహుశా 1964 లో ఆసియా దేశాల పర్యటన సందర్భంలో చైనాకు వెళ్ళవచ్చునని ఈజిప్షియన్ వార్తాపత్రిక 'మాసా' విన్న వెల్లడించింది.

నిజాం ధర్మనిధి సంస్థవ్యవహారం

హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబర్ 19:—నిజాం ధర్మనిధి సంస్థ తన దైనందిన వ్యవహారాలను కొనసాగించడానికి, ఇదివరకే సంస్థ ఆమోదించి మంజూరుచేసినసహాయక మొత్తాలుచెల్లించడానికి వీలును కలుగజేస్తూ, నేడిక్కడ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు, న్యాయమూర్తి శ్రీ అనంత నారాయణఅయ్యర్ ఒక 'ఇంటరిమ్' ఉత్తర్వునుజారీ చేశారు. తుది తీర్పు తర్వాత ఇస్తారు.

స్కాలర్ షిప్పులువంటివాటిని పొందేవారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకై, అవసరమైన మొత్తాన్ని బ్యాంకునుంచి తీసుకోడానికి చెక్కులపై సంతకం చేయడానికి నిధి సంస్థలోనికార్యదర్శి శ్రీ తారాపూర్‌వాలా, శ్రీఅనంతరామన్‌లకు అధికారం ఇవ్వబడింది.

(మిగతా 3 వ కాలంలో)

హెడన్‌సా

మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది
హెడన్‌సా లో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవి లేవు—బట్టలకు మరకకాదు.
OZ-1285 TG

అమూల్ పాల ఆహారమందున్న ఏడు విటమినుల ప్రభావం


అమూల్ పాల ఆహారములో యీ 7 విటమినులేగాక, మాంసకృత్తులు, కార్బోహైడ్రేటులు, క్రొవ్వు, కాల్షియం, లవణం సమపాళ్లలో వున్నవి. అమూల్ ప్రశస్తమైన ఆహార విలువలే ఆధునిక తల్లులకు మన్నిక. మీ బిడ్డకు ఎంతో మంచిది.
అమూల్ పాల ఆహారంలో మీ బిడ్డకు వలసిన 7 విటమినులు కలవు.

ASP/ABF-31 TEL

సావిత్రి సౌందర్య రహస్యం
"లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది" అన్నది ఆమె

లక్స్ టాయిలెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు
4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.
LTS. 148-140 TL
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి:

Indian Homoeopathic College (A.P.V.) Jullundur City

పెన్ బి ప్లేట్

స్విచ్ 5 amp 250 వోల్టులు నాణ్యతకు, మన్నికకు, పనిచేతకు ఉత్తమమైనదిగా వాడకందార్లచే ప్రశంసించబడినది.

మీ సమీపమున గల డీలర్లను కలుసుకొనండి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టరులనుంచి, పేర్కొందిన ఫారములనుంచి కోరబడుతున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు ఫారం	ధరావతు సొమ్ము డిపాజిట్టు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	పూర్తిచేయవలసిన కాలము
		రూ.		రూ.	రూ.	
1. (ఏ)	నిజాంసాగర్ హైడ్రో పవర్ హౌసువద్ద, ఇరిగేషన్ కెనాలుమీద ఉద్దేశించిన హెడ్ రెగ్యులేటరు రెండు ప్రక్కల నం. 1, 2 రెండు మట్టి డైక్కు నిర్మాణం.	6,93,300	కే 2	17,333	51	1964 జూన్ ఆఖరు.
(బి)	నిజాంసాగర్ హైడ్రో పవర్ హౌసువద్ద ఉద్దేశించిన బాలెన్సింగు రిజర్వాయరుకు హెడ్ రెగ్యులేటరు, ఆదనపు రెగ్యులేటరు నిర్మాణం.					
(సి)	నిజాంసాగర్ పవర్‌హౌస్ వద్ద ఇప్పుడున్న ఇరిగేషన్ కెనాల్ ఎడమవైపు సుమారు 1500 అ. ల పొడవు అన్‌లైన్డు డైవర్షన్ చానెల్ త్రవ్వకం.					
2. (ఏ)	నిజాంసాగర్ హైడ్రో పవర్ హౌసువద్ద సుమారు 1900 అ. ల పొడవుకో ఇప్పుడున్న ఇరిగేషన్ కెనాల్ కుడివైపు వరి మీద వరి. 3 డైక్ ఫార్మేషన్.					
(బి)	నిజాంసాగర్ హైడ్రో పవర్ హౌసువద్ద సుమారు 1900అ.ల పొడవు అన్‌లైన్డు ఆదనపు చానెల్ త్రవ్వకం.	6,50,700	కే 2	16,268	51	1964 జూన్ ఆఖరు.
(సి)	నిజాంసాగర్ హైడ్రో పవర్ హౌసువద్ద సుమారు 1800 అ. ల పొడవు అన్‌లైన్డు ఇంటర్ కనెక్టింగు కెనాలు త్రవ్వకం.					
(డి)	నిజాంసాగర్ యల్లారెడ్డి రోడ్డు మీద ఇప్పుడున్న రోడ్డు బ్రిడ్జికి అదనంగా స్లూయిసుల నిర్మాణం — సల్ఫి డియరీ బాలెన్సింగ్ రిజర్వాయరును తప్పుతూ హసన్ పల్లి గ్రామం పొలం ల అందుకు సంబంధించిన పనులతో కొత్తరోడ్డు ఫార్మేషన్.					

1. టెండర్లు 16—1—64 మ. 3 గం. కు (ఐ. ఎస్. టి.) లేక కొనుకుడి ఆదేరోజు తెరవబడును.

2. షెడ్యూల్సుతో టెండరు స్పెసిఫికేషనులు ఆఫీసు వేళలలో 2—1—64 నుంచి 15—1—64 వరకు (రెండు రోజులు సహా) లిఖితపూర్వకమైన దరఖాస్తు మీద అమ్మబడును. సదరు ఫారములు హైదరాబాద్—1, కింగ్‌కోటి రోడ్డు, 5—9—259 వద్ద దిగువ సంతకందారు ఆఫీసునుండి ఇష్యూ చేయబడును. ఇందుకుగాను టెండరు స్పెసిఫికేషను ఖరీదు క్రింద హైదరాబాద్, తెలంగాణా, కన్‌స్ట్రక్షన్ సూపరింటెండింగ్ యింజనీరు పేర రు. 50— కు క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు లిఖితపూర్వకమైన దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. సదరు క్రాసుచేసిన డిమాండ్ డ్రాఫ్టు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఏ యితర షెడ్యూల్డు బ్యాంకుమీదనైన హైదరాబాదువద్ద డ్రా చేసేట్లు వుండవలెను. సేల్సు టాక్సు క్రింద విడిగా ఒక రూపాయి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రప్రదేశ్‌లో వి ట్రెజరీఆఫీసులోఅయినా "XIII—Other Taxes and Duties" (సేల్సుటాక్సు) అకౌంటు హెడ్ క్రింద చెల్లించి సదరు చలాను జతపరిచి పంపవలెను. పై నతెలిపిన డిమాండు డ్రాఫ్టు, చలానులేకుండ, టెండరు స్పెసిఫికేషనుకొరకు పంపు దరఖాస్తు తీసుకొనబడదు. వాటి అర్హతలుగాని చెక్కులుగాని అంగీకరించబడవు.

3. పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు కావలసినచో, పోస్టల్ చార్జీల క్రింద, టెండరు డాక్యుమెంట్ల ఖరీదు కాక అదనంగా రు. 2— ముందుగా పంపవలెను.

4. ధరావతు సొమ్ము డిపాజిట్టు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేదా ఏ షెడ్యూల్డు బ్యాంకుమీదనైనా రెండుచోట్లు, హైదరాబాద్, తెలంగాణా, కన్‌స్ట్రక్షన్, సూపరింటెండింగ్ యింజనీరు పేర హైదరాబాదులో డ్రా చేసేట్లు, క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను.

5. ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మాత్రమే ఈ పనులకు టెండరు పెట్ట అర్హులు.

కే. వి. శ్రీనివాసరావు.

ఫోన్ నం. 32098 Grams: "Hydraulics"

చీఫ్ యింజనీరు (సివిల్) ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, 5—9—259, కింగ్‌కోటి రోడ్డు, ఏ. పి., హైదరాబాద్.

Ad./1864/63-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నిజామాబాదు జిల్లా వైద్యాధికారి కార్యాలయము.

టెండరు ప్రకటన

1964 ఏప్రిల్ 1 వ తేదీనుండి 1965 మార్చి 31 వ తేదీవరకు నిజామాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రికి కావలసిన దిగువ తెల్పిన వస్తువులను సరఫరా చేయడానికి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. 1964 జనవరి 6 వ తేదీ సోమవారము మ. 2 గంటలలోపుగా క్రింద సంతకముదారునకు అందునట్లు టెండర్లను పంపాలి. 1964 జనవరి 6 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు నిజామాబాదులోని సూపరింటెండెంటు, జిల్లా వైద్యశాఖాధికారి టెండర్లను తెరుస్తారు. ఆసమయములో టెండరుదార్లు హాజరుకావాలి.

గ్రూపులు :

1. సరకులు, నూనెలు, 2. పాలు, పెరుగు, వెన్న, 3. రొట్టె, బన్, బిస్కెట్లు, 4. మాంసం, గుడ్లు, కోళ్లు, చేపలు వగైరా, 5. ఏలాలు, 6. కూరగాయలు, 7. ఐస్ ఎరేటెడ్ వాటర్ 8. బొగ్గు, వంటచెరుకు.

1. టెండరు ఫారాలను క్రింద సంతకముదారు జారీచేస్తారు. దీని ప్రతి గ్రూపుయొక్క ప్రతి టెండరుసెట్టుకు రు. 5 రూపాయలు అయిదు చెల్లించాలి.

ఈ రుసుమును విడివిడిగా చలానాద్వారా రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియాలోగానీ, బ్రాంచీలలోగానీ ఏదేని ప్రభుత్వ ట్రెజరీలోగానీ ఆంధ్ర ప్రభుత్వంపేరున మెడికల్ మిసలేనియస్, అనే పద్దులో జమచేసి టెండరుఫారాలను పొందటానికి చలాను ఆసుపత్రిలో దాఖలు చేయాలి. టెండరు ఫారాలను జారీ చేసేసమయములో ప్రతి సెట్టుకు 0—10 నయాపైసలు రొఖ్ఖంలో అమ్మకంపన్ను చెల్లించాల్సిఉంటుంది.

2. 1963 అక్టోబరు 1 వ తేదీనగాని ఆతర్వాతగానీ తహసిల్దారు సంతకంతో పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్టును గెజిటెడ్ అధికారి ధ్రువపరచిన ప్రతినిగాని టెండరుతో జత చేయాలి. లేనిచో టెండరులు స్వీకరించడం జరుగదు. గ్రూపు 1 సంబంధించిన ఆహార పదార్థాలకు సరకులు నూనెలు రూపాయలు 10,000 పదివేలకు తక్కువ గాకుండాను' గ్రూపు 2 నుండి 8 వరకు సంబంధించిన ఆహార పదార్థాలకు రు. రు. 5,000 అయిదు వేలకు తక్కువ గాకుండాను 8 వ గ్రూపులోని ఆహారపదార్థాలకు రు 15,000 పదిహేనువేలకు తక్కువ గాకుండాను సాల్వెన్సీ సర్టిఫికేట్టు వుండాలి. అయితే 30 పడకలకు తక్కువగానున్న హాస్పటలుకు డబ్బు విషయమైన పరిమితి వర్తించదు. డబ్బువిషయమైన సంతృప్తిని కలిగించని టెండర్లను నిరాకరించడం గాని పరిశీలనకు పనికిరావనిగా భావించబడును.

3. టెండరులో ఉదహరించిన ప్రతి గ్రూపులోని వస్తువులను విలువలో 5 శాతము మొత్తాన్ని బయానా మొత్తంగా చెల్లించాలి. అయితే యీ మొత్తం ఎక్కువలో ఎక్కువ రూపాయలకు 1,000 లకు ఉండాలి. అయితే హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరక్టరు మినహాయింపునిస్తే పై విధముగా డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు. ఈ బయానా మొత్తాన్ని ప్రభుత్వ ప్రామిసరీ నోట్లలో టెండరుతో జత చేయవచ్చును. లేదా రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియాలోగానీ, స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని యేదేని ప్రభుత్వ ట్రెజరీలో గాని యీ బయానా మొత్తాన్ని రొఖ్ఖంగా చెల్లించి రసీదు టెండరుతో జత పరచవచ్చు.

4. సరఫరాచేసే ప్రతి వస్తువు ధరతో పాటు మొత్తం విలువనుకూడా టెండరులో ఉదహరించాలి. ప్రతి టెండరు మొత్తం నగటు విలువనుకూడా యివ్వాలి. టెండరులో యిచ్చిన ధరను వీడి అక్షరాలలోకూడా వాటికై నిర్దేశించిన జాగాలో వ్రాయాలి.

5. ప్రతి వస్తువుకు విడివిడిగా ధరలను యివ్వాలి. సరఫరాచేసే వస్తువులకు ప్రస్తుత ధరలకు—అని తెలిపే టెండర్లు స్వీకరించడం జరుగదు. వస్తువులను ఆసుపత్రికి చేరవేతకు అయ్యేఖర్చులు, అమ్మకం పన్నుతోసహా వస్తువుల ధరలను తెల్పాలి.

6. దశాంశ అంకెలతో అంటే, రూపాయలు, నయాపైసలు. రూపాయలు, అణాలు కాదు. ధరలను తెల్పాలి.

7. టెండరుతో ప్రతి పోర్సులు కూర్పులకు టెండరుదారు సంతకం ఉండాలి. లేనిచో టెండరు స్వీకరించబడదు.

8. స్వీకరించబడిన టెండరుదారు తర్వాత నిర్ణయించే తేదీన గానీ అంతకు లోపుగాని అగ్రిమెంటు వ్రాసి యివ్వాలి. అంతే గాక సరఫరా చేసేవస్తువులమొత్తం విలువలో 10 మొత్తాన్ని సేవింగ్సుబ్యాంక్ సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో నిజామాబాద్ జిల్లా వైద్యాధికారి సూపరింటెండెంటువద్ద దాఖలు చేయాలి. అయితే హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరక్టర్ మినహాయింపు యిస్తే పై విధముగా దాఖలు చేయ్యాల్సిన అవసరంలేదు.

9. టెండరుదార్లు సాల్వెన్సీసర్టిఫికెట్టు, ఆదాయపుపన్ను, అమ్మకంపన్ను, చెల్లింపుల సర్టిఫికెట్లను టెండరుతో జతచేయాలి.

10. మెట్రిక్ పద్ధతి తూకాలు, కొలమానాలు అమలులో ఉన్నాయి. అందువల్ల ప్రతి కేజీ గ్రాములేక అటువంటి కొలమానానికి ధరలను ఉదహరించాలి.

11. నిజామాబాదు జిల్లా వైద్యశాఖాధికారి సూపరింటెండెంట్ కార్యాలయమునుండి యితర వివరాలను తెల్సుకోవచ్చు. 1964 జనవరి 3 వ తేదీ సాయంత్రం 5గంటలవరకు మాత్రము టెండరు ఫారాలు అమ్మబడును.

జిల్లా వైద్యాధికారి,
నిజామాబాదు.

Ad. 1861/63-1.

వైజ్ఞానికవిద్యాబోధనకు పైలట్ ప్రాజెక్టు అమలు

దేశమంతటా వ్యాప్తిచేయడానికి జాతీయ విద్యా పరిశోధనమండలి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 19:—

హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్, ఇంటర్మీడియేట్ (తొలి సంవత్సరం) సీనియర్ కేంబ్రిడ్జి క్లాసులలోని విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రాభ్యాసంపట్ల, పరిశోధనపట్ల గల శ్రద్ధాసక్తులను చొరవను గుర్తించి వారిలోగల ప్రతిభను ప్రోత్సహించేనిమిత్తం ప్రతిభాన్వేషణ కార్యక్రమం ఒకటి దేశమంతటా అమలుజరుపడానికి జాతీయ విద్యాపరిశోధనమండలి నిశ్చయించింది.

క్రితం సంవత్సరం దీనిని ఢిల్లీ స్కూళ్లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు జరిపారు. ఇప్పుడు దేశమంతటికీ దీనిని పైలట్ ప్రాజెక్టుగా విస్తరింప జూస్తున్నారు.

విద్యార్థులలోని విజ్ఞాన పరిశోధనాసక్తిని, ప్రతిభను పోటీ పద్ధతుల ద్వారా పెంపొందించడమే ఈ పైలట్ ప్రాజెక్టు లక్ష్యం.

వైజ్ఞానిక పరిశోధనా సక్తిని పరిశోధించి ప్రోత్సహించడానికి ఈ పథకం పాఠశాలలకు చేయూతనిస్తుంది. వైజ్ఞానిక శాస్త్ర విజ్ఞాన సముపార్జన, పరిశోధనలలో అరుదైన సదవకాశాలను ఆసక్తి, చొరవగల విద్యార్థులకు కలిగించడమే దీని ఆశయం.

భావిలో దేశానికి అవసరమైన విజ్ఞానశాస్త్రవేత్తలను తయారు చేయడానికి ఈ పథకం ఎంతో దోహదం చేయగలదు.

ఆసక్తిగల విద్యార్థులను ఎంచుకొనడానికి పరీక్షల పద్ధతిలో చొరవ వున్నదో లేదో తెలుసుకొనడానికి పాఠశాలలు పరీక్షలు నిర్వహిస్తాయి. వ్యాసరచన, ఏదైనా వైజ్ఞానిక విషయంపై ప్రాజెక్టు నివేదిక, ఇంటర్వ్యూకూడా ఇందులో వుంటాయి.

అభిమాన విషయంగా సైన్సును ఎన్నుకున్న విద్యార్థులు ఈ పరీక్షా ప్రవేశానికి అర్హులు.

క్రితం పరీక్షలలో సైన్సులో కనీసం 55 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులే ఈ పరీక్షలలో ప్రవేశార్హత కలిగి వుంటారు.

మూడేళ్ల పాటు స్కాలర్‌షిప్పులు కూడా యిస్తారు.

వైజ్ఞానికశాస్త్రంలో విద్యార్థుల అభిరుచి

కనిపెట్టేందుకు ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 18 :— వైజ్ఞానిక శాస్త్రంలో విద్యార్థుల అభిరుచిని తెలుసుకునేందుకు ఒక పథకాన్ని రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోను ప్రభుత్వం అమలుచేయాలని అనుకుంటున్నదని విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ శ్రీ యశ్‌పాల్‌సింగ్ తదితరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్తూ తెలియజేశారు.

ఈ పథకం జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఇప్పుడు అమలు చేస్తున్నది. విద్యాశాఖలతో వైజ్ఞానిక శాస్త్రం పట్ల గల అభిరుచిని కనిపెట్టే ఉన్నత విద్యావకాశాలు కల్పించడానికి ఉపకార వేతనాలుఇవ్వడానికిఉపయోగపడుతుంది.

సోవియెట్ సాహిత్యంలోని ఉత్తమలక్షణాలు

కోజెవ్నికోవ్ వివరణ

ఢిల్లీ, డిసెంబరు 18:— సోషలిజం, ప్రపంచ శాంతి, మానవతా వాదాన్ని పెంపొందించడం సోవియెట్ సాహిత్యంలోని ఉత్తమ లక్షణమని సుప్రసిద్ధ రష్యన్ రచయిత వాదిమ్ కోజెవ్నికోవ్ నిన్న యిక్కడ అన్నారు.

భారతదేశ పర్యటనకై ముగ్గురు సభ్యులతో వచ్చిన ప్రతినిధివర్గానికి కోజెవ్నికోవ్ నాయకుడు.

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ స్టాలిన్ వివరిరోజులలో తప్ప, సోవియెట్ రచయితలకు భావ స్వాతంత్ర్యం మొదటినుండి గలదని కోజెవ్నికోవ్ అన్నారు.

సోవియెట్ ప్రజల ఆలోచనలకు, ఆశయాలకు ఒక స్వరూపాన్ని యివ్వడం సోవియెట్ రచయితల ప్రధాన కర్తవ్యమనీ, యువ రచయితలకు రష్యాలో ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని కోజెవ్నికోవ్ వివరించారు.

సోవియెట్ ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం, సోషలిజంలోను, శాంతిలోను దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆయన అన్నారు.

కారు ప్రమాదంలో పెరూవియన్ దౌత్య కార్యాలయాధికారి మృతి

కాన్పూరువద్ద దుర్ఘటన

కాన్పూరు, డిసెంబరు 18:— న్యూఢిల్లీలోని పెరూవియన్ దౌత్యకార్యాలయానికిచెందిన ప్రథమ కార్యదర్శి శ్రీ జోస్‌కాస్ట్రో నిన్న ఇక్కడ కారు ప్రమాదంలోచనిపోయారు. ఆయనప్రయాణం చేస్తున్న కారు నేటి ఉదయం ఒక లారీకి గుద్దుకొని ఈ దుర్ఘటన సంభవించింది. శ్రీమతి కాస్ట్రో కూడా కారులో ప్రయాణం చేస్తూ ఉంది. ఆమెకు గాయాలు తగిలాయి.

ఇక్కడికి 36 మైళ్ళ దూరంలో బల్హార్ ట్రంక్‌రోడ్డుమీద ఈ ప్రమాదం సంభవించింది.

ప్రమాదానికి కారణమైన లారీని పోలీసులు పట్టుకొన్నారు. డ్రైవరు కనపడడంలేదు.

హైదరాబాద్, డిసెంబర్ 18:— విద్యుదాఘాతంవల్ల, ఎలెక్ట్రిసిటీ శాఖ నైర్‌మన్ శ్రీ బ్రహ్మయ్య నేడిక్కడ మరణించారు.

అస్సాం, నేపాలమధ్య వాణిజ్య సౌకర్యాలు

ఆంక్షలను తొలగించ వీలులేదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— అస్సాం' ఈశాన్య సరిహద్దుల మధ్య వర్తకవాణిజ్య సౌకర్యాలు కలుగచేయడానికై రాకపోకల ఆంక్షలను తొలగించగలరా అని నిన్న రాజ్యసభలో శ్రీ మణి ప్రశ్నించగా, అట్టి అవకాశం లేదని ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తరమిచ్చారు.

రాకపోకలపైగల ఆంక్షలను తొలగించినట్లయితే అచ్చట మన సైనిక సన్నాహాలకు ఇబ్బంది కలుగుతుందని ఆయన తేటపరిచారు.

అస్సాం ఈశాన్య సరిహద్దు ప్రాంతాల విలీనీకరణ ఆవశ్యకతను గురించి ప్రశ్నించగా, ఇది ఒక విధంగా క్రమక్రమంగా నెమ్మదిగా జరుగుతూనే వున్నదని, బయటిప్రాంతంనుంచి వేలాదిప్రజలను తరలించడం విలీనీకరణ కాబోదని, అందువల్ల చిక్కులు కలుగగలవని ప్రధాని సమాధానమిచ్చారు.

ఈశాన్య సరిహద్దులలో గిరిజనుల న్యాయసూత్రాలు ఇండియన్ పీనల్‌కోడ్‌కు విరుద్ధం కాదా, ఈశాన్య సరిహద్దున పురాతత్వ వస్తు ప్రదర్శనలో భద్రపరచడానికి తగినదని ప్రభుత్వం భావిస్తున్నదా అని, శ్రీ మణి ప్రశ్నించారు. ప్రభుత్వానికి అలాంటి భావం లేదని, ఇతర ప్రాంతాలనుంచి వచ్చే వ్యక్తులు అచ్చటి గిరిజనుల అలవాట్లతో, ఆచారాలతో జోక్యం పెట్టుకొంటున్నారని, దానిని తప్పించడమే ప్రభుత్వాభిమతమని, ఉదాహరణకు అక్కడ దుకాణాలు తెరచినట్లయితే ప్రజలను దోచుకొనడానికి అవకాశం కలుగుతుంది కనుక అందుకు వీలు ఇవ్వలేదని, అచ్చట సహకారసంఘాలున్నాయని, ఇతరప్రాంతాల ప్రజలు రావడం అచ్చటి ప్రజలకు ఇష్టంలేదని ప్రధాని వివరించారు.

ఈశాన్యసరిహద్దు ప్రాంతంలో ఆగుచోట్ల మాజీ సైనికుల 200 కుటుంబాలకు స్థిర నివాసం ఏర్పరచే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియచేశారు.

'ప్రజల అణచివేతకే కాశ్మీర్ సమస్య సృష్టించబడిందా?'

పాకిస్తాన్ పార్లమెంటులో ప్రతిపక్షసభ్యుని సూటి ప్రశ్న

ఢాకా, డిసెంబర్ 19—

కాశ్మీర్ సమస్య అనే 'బూచి'ని చూపి ప్రజలను నిరుత్తరులను చేసి నొక్కివేయడానికే పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య జీవత్సమస్యగా ఉన్నట్లు ప్రకటిస్తున్నదా అన్న ప్రశ్నను నేడు పాకిస్తాన్ పార్లమెంటులో స్పీకరు త్రోసివేశారు.

ప్రతిపక్ష సభ్యుడు శ్రీ మెహబూబుల్ హక్ ఈ ప్రశ్నను హోం, కాశ్మీర్ వ్యవహారాల మంత్రి శ్రీ హబీబుల్లా ఖాన్‌ను అడిగారు.

అంతకుముందు అనేక అనుబంధ ప్రశ్నలకు పాక్ హోం మంత్రి కాశ్మీర్ యథాతథ పరిస్థితిని పాడుచేయడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని యుద్ధ విరమణ రేఖను చెరిపివేయజూస్తున్నదనిపాతపాట పాడుతూ జవాబులిచ్చారు.

వాక్సాట్ ఇండియామైపునే కలదని అంగీకరిస్తూ ఆయన అది ఎవరికీ చెందనిదని వింత వాదన చేశారు.

పాత కథలనే వల్లిస్తూ కాశ్మీర్ సమస్యకు పరిష్కారం ఎలా సాధించగలరని ఒకరు ప్రశ్నించగా 'కనుచూపు మేరలో పరిష్కారం అంటూ లేనందుకు' ఆయన విచారం ప్రకటించారు.

డిశెంబర్ 28 న హోమ్ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:— ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలనకూ, పరిపాలనా యంత్రాంగాన్ని మరింతగా పటిష్ఠవంతం చేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడానికి ఈనెల 28 న ఇక్కడ హోమ్ మంత్రుల సమావేశం జరుగుతుంది.

కేంద్ర అవినీతి విచారణసంఘం ఏర్పాటైనప్పుడు రాష్ట్రాలలో కూడా అట్టి సంఘాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలా అనే విషయాన్ని గురించి యోచించవలసి ఉంటుందని ముఖ్యమంత్రులకు, కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా వ్రాశారని తెలుస్తున్నది.

కేంద్ర అవినీతి విచారణ సంఘం ఏర్పాటు చేయడం, పరిపాలనా లోపాల సవరింపునకు తగు యంత్రాంగాన్ని రూపొందించడం, పరిపాలనా సంస్కరణల పరిశీలనకు సంఘాన్ని వేయడం ద్వారా పరిపాలనాయంత్రాంగాన్ని మెరుగుపర్చడం వంటి ప్రధానాంశాలను తాను కొంతకాలంగా శ్రద్ధతో పరిశీలిస్తున్నానని శ్రీ నందా పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఈ వ్యవహారాలకు సంబంధించిన రాష్ట్ర మంత్రులుగానీ, ముఖ్యమంత్రులుగానీ సభకు రాగల రనుకొంటున్నారు.

వాణిజ్య వస్తువుల ఉత్పత్తికి ప్రోత్సాహం

ధరల కంట్రోలు తొలగించడంలో ప్రభుత్వ ఆంతర్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— 16 వాణిజ్య వస్తువులపై ధరల కంట్రోలును తొలగిస్తూ లోకసభలో ఆర్థికశాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించడంలోగల ఆంతర్యం ఆసరుకుల ఉత్పత్తిని అధికంచేయడానికి తగిన ప్రోత్సాహం ఇవ్వడమేనని ఇక్కడ తెలిసింది.

ఈ చర్యఫలితంగా కొన్ని వస్తువులధరలు కొద్దిగా పెరగవచ్చును. కాని ఉత్పత్తులు పెరిగినప్పటినుంచి వాటిధరలు వాటంతట అవేతగ్గిపోగలవు. అలా జరుగకపోతే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

రొడీషియా, న్యాసాలాండులతో దౌత్యసంబంధాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— త్వరలో స్వతంత్రరాజ్యాలు కానున్న రొడీషియా, న్యాసాల్యాండ్‌లలో దౌత్య కార్యాలయాలు తెరవడానికి భారతప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు నేడిచ్చట భారత విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియజేశారు.

యునైటెడ్ గోవన్స్‌పార్టీ కాంగ్రెసులో చేరే సూచన

(మన విలేఖరి)

బొంబాయి, డిసెంబర్ 18:— ఇటీవల గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పన్నెండు సీట్లను గెలుచుకున్న యునైటెడ్ గోవన్స్‌పార్టీ కాంగ్రెసులో చేరిపోవచ్చుని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇదేజరిగేపక్షంలో, ఒకే ఒక స్థానాన్ని గెలుచుకున్న కాంగ్రెసుకు మొత్తం పదమూడుస్థానాలు లభ్యపడగలవు.

ఈ సందర్భంగానే గోవా కాంగ్రెసు అధ్యక్షుడు, యునైటెడ్ గోవన్స్‌పార్టీ నాయకుడు ఢిల్లీవెళ్లారని ధ్రువపడని వార్తలు తెలియజేస్తున్నవి. వారుఉభయులు సోమవారం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకున్నారు.

ఈ పార్టీల విలీనీకరణ సమస్యను సమావేశాలలో చర్చించారని తెలుస్తున్నది.

పండిత గోపబంధుదాస్ స్మారక తపాలబిళ్ల

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ఒరిస్సా ప్రముఖనాయకుడు ఉత్కళమణిపండిట్ గోపబంధుదాస్ గౌరవార్థం ప్రత్యేక తపాలాబిళ్లను ప్రచురించడానికి నిర్ణయించబడింది.

ఈ తపాలబిళ్ల జనవరి 4 న విడుదలచేస్తారు. ఇది 15 నయాపైసలు విలువలో వుంటుంది.

ఆదేరోజున అంతర్జాతీయ ఓరియంటలిస్టుల 26 వ మహాసభ సందర్భంగా ఒక నయాపైసతపాలబిళ్లనులకూడా విడుదలచేస్తారు.

స్వర్గీయ పండిట్ గోపబంధుదాస్ ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, విద్యావేత్త, కవి.

నాసిక్ ఉపఎన్నిక

చవన్ నామినేషన్ సక్రమంగావున్నట్లు ప్రకటన

నాసిక్, డిసెంబరు 18:— నాసిక్—ఇగత్‌పూరి పార్లమెంట్ నియోజకవర్గం ఉపఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వై. బి. చవన్, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ వి. ఎస్. పాటిల్‌లు దాఖలుచేసిన నామినేషన్‌పత్రాలు, సరిగా వున్నవని, నేడు రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు.

మూడవ అభ్యర్థి శ్రీ కాలే (ఇండిపెండెంటు) అభ్యర్థిత్వ పత్రాన్ని గురించి తాను త్వరలో నిర్ణయించగలనని ఆయన ప్రకటించారు.

శ్రీ కాలే నామినేషన్‌ను ప్రపోజ్ చేసిన శ్రీ దాన్లే ఇప్పుడు తన ప్రతిపాదనను ఉపసంహరించుకొంటున్నట్లు అఫిడవిట్ దాఖలుచేయగా శ్రీ కాలే నామినేషన్ చెల్లుతుందా చెల్లదా అనే సమస్య ఉదయించింది.

మహారాష్ట్ర శాసనసభకు భాగుర్ నియోజకవర్గం ఉపఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసిన శ్రీ అప్పుతరావు కాలే, శ్రీ భాలేరావ్‌ల పత్రాలు సరిగా వున్నట్లుకూడా ఆయన ప్రకటించారు. లోకసభ, రాష్ట్ర శాసనసభ ఉపఎన్నికలు జనవరి 12 వ తేదీన జరుగుతాయి.

బర్మాకు అక్రమవలసను ప్రోత్సహిస్తున్న పాకిస్తానీల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 19 :— బర్మాకు అక్రమంగా వలసపోవడాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్నదని, పెక్కుమంది పాకిస్తానీలను స్వదేశానికి పంపివేయవలసిందిగా బర్మీస్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందనీ, బర్మీస్ భాషా పత్రిక 'బహూసి' ప్రకటించింది.

'దొంగ ప్యాసుపోర్టులద్వారా బర్మాకు అక్రమంగా వలస పోవడాన్ని ప్రోత్సహిస్తున్న కొందరు పాకిస్తానీలను బర్మీస్ అధికారులు రంగూన్‌లో అరెస్టు చేశారు. వీరిని తిరిగి పంపివేయవలసిందిగా బర్మీస్ విప్లవ ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది, అని ఈ పత్రిక సంపాదకీయాలు వ్రాసింది.

'ప్రజాస్వామ్యం-సోషలిజం'

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ చర్చల సమాప్తం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:— "ప్రజాస్వామ్యం — సోషలిజం" లక్ష్యానికి సంబంధించి జైపూర్ ప్రకటనపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చర్చలు నేటితో ముగిసినవి.

సోషలిస్టు సమాజ స్థాపనకై త్వరితగతిని తగు చర్యలు తీసుకోవాలని వాదించేవారు బ్యాంకులను వెంటనే జాతీయంచేయడం అవసరమన్నారు. తదితరులు ఈ సందర్భంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

కాంగ్రెసు సోషలిజం స్వరూప స్వభావం ఏమిటో విస్పష్టంగా ప్రకటించాలని శ్రీ పథక్ అన్నారు. పార్టీకి ఒక నిర్దిష్టమైన లక్ష్యంఅవసరమన్నారు. బ్యాంకులను ప్రయివేటు రంగానికి వదలడమే ఉత్తమమని నొక్కివక్కాణించారు.

సోషలిస్టు కార్యక్రమాలను కొనసాగించడానికి పరిపాలనాయంత్రాంగం అనువుగా లేదని, లోపాలున్నవని శ్రీ రామ్‌రతన్ గుప్త అన్నారు.

బ్యాంకులను, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలని శ్రీ జాకిమ్ ఆల్వా వాదించారు.

పట్టణ ఆదాయాలపై గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని శ్రీ సోవానె చెప్పారు.

శ్రీ డి. పి. కర్మార్కర్ కూడా మాట్లాడారు.

తూర్పురంగంలో జనరల్ టేలర్ పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— అమెరికా సేనాని మాక్స్‌వెల్ టేలర్ తూర్పురంగంలో పర్యటించి నేడిచ్చటకు తిరిగివచ్చారు. ఆయనతో పాటు భారత సర్వసేనాని జనరల్ చౌధురి, అమెరికా రాయబారిచెస్టర్‌బౌల్స్‌లు తూర్పురంగంలో పర్యటించారు. జనరల్ టేలర్ రేపు ఇచ్చట నుంచి కరాచీకి బయలుదేరుతారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ల్యాండ్ రోవర్ జీప్ బాడీ కట్టి పుల్ కండిషన్‌లో వున్నది. వివరములకు : శ్రీ కనకదుర్గా టాకీస్, అత్తిలి, ప. గో. జిల్లా.

EDUCATIONAL

ఏ. ఎం. ఐ. ఇ., ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ యింజనీరింగ్, అగ్రికల్చరుకు దరఖాస్తులు కోరబడుతున్నవి. స్వయంగాగాని, పోస్టల్‌ద్వారా గాని శిక్షణ యివ్వబడును. హాస్టలు కలదు. ప్రాస్పెక్టసుకు రు 1—25 పంపండి.

Principal, Madurai Engineering College, near Dinamani Talkies, Madurai-9 (or) Students' Institute of Engineering Technology, Bazar Road, Saidapet, Madras-15.

టెండరు నోటీసు

సామర్లకోట మునిసిపాలిటీ

ఈ మున్సిపాల్టీ సిబ్బందికి కావలసిన దుస్తులు, జోళ్లు, వగైరా సప్లై చేయుటకుగాను, సీలువేసిన టెండర్లు ది 30—12—63 సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆదేరోజున సాయంకాలము 4 గం. 15 నిముషములకు తెరువబడును. టెండరు షరతులు, ధరావతు, సప్లయిచేయవలసిన దుస్తులసంఖ్య, మరియు, యితర వివరములకు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొన వచ్చును.

మునిసిపలు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు,
సామర్లకోట, ది 16—12—63.

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు. ఇంజనీరింగ్ హాస్టల్సు

వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ యింజనీరింగ్ హాస్టల్సుకు ఒక మేనేజరు ఉద్యోగము నిమిత్తం దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం గ్రేడు రు. 210—400 లున్ను, రూల్సు ప్రకారం అనుమతింపబడు అలవెన్సులున్ను యివ్వబడును. దరఖాస్తుదారులు సుమారు 30 సం. ల వయస్సు కలిగిఉండి, గవర్నమెంటు ఉద్యోగులకు నిర్ణయించిన అకౌంట్సు టెస్టు ప్యాసయి, అట్టి సంస్థలలో అనుభవము కలిగివుండవలెను, వాల్తేరులో ఇంటర్‌వ్యూ నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరగుటకు సిద్ధముగా నుండవలెను.

దరఖాస్తులు 31—12—63 లోగా వార్డెనుకు చేరవలెను.

(సం) కే. కృష్ణమాచార్యులు,
వార్డెన్.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

వాల్తేరు, టెక్నాలజీ డిపార్టుమెంటుకు దిగువ ముగ్గురు లేబరేటరీ అసిస్టెంటుల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం స్కేలు రు. 80—3—104—4—120 లు.

1. ఎలెక్ట్రికల్ యింజనీరింగు లేబరేటరీకి లేబరేటరీ అసిస్టెంటు. ఎలెక్ట్రికల్ వైరింగు, ఎలెక్ట్రికల్ మెషినరీ, ఇన్‌స్ట్రుమెంట్సులో 7 నుంచి 10 సం. ల అనుభవము కలిగియుండి, స్వయముగా పనిచేసుకొనగల శక్తి వుండవలెను.
2. డిస్టిలేషన్ లేబరేటరికి లేబరేటరీ అసిస్టెంటు. ఫిట్టింగు, టర్నింగు ఆపరేషన్లలో 3 నుండి 5 సంవత్సరముల అనుభవము, కలిగివుండి, ఎయిర్ కంప్రెసర్సు, స్టీం హీటర్సు, ఫ్రాక్షనేటింగ్, ఎక్స్‌ట్రాక్షన్ ఎక్విప్‌మెంటు తెలిసి వుండవలెను.
3. హీట్ ట్రాన్సుఫర్ ఫ్లూయిడ్ మెకానిక్సు, ఓర్ డ్రెస్సింగ్ అసిస్టెంటు. క్రషర్సు, గ్రైండర్సు, ఇతర ఓర్ డ్రెస్సింగ్ ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్సు లోను, హీట్ ట్రాన్సుఫర్ మరియు, ఫ్లూయిడ్ మెకానిక్సు ఎక్విప్‌మెంటులోను, అనుభవముండి టర్నింగు, ఫిట్టింగ్ తదితర మెకానికల్ యింజనీరింగు ఆపరేషన్సులో కనీసము 3 నుంచి 5 సంవత్సరముల అనుభవము కలిగివుండవలెను.

ఇదివరకేసర్వీసులోఉన్న అభ్యర్థులు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను.

అభ్యర్థుల స్వదస్తూరీలో దరఖాస్తులు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుకు 28—12—63లోగా చేరవలెను. అవసరమైనచో అభ్యర్థులు వాల్తేరులో ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

(సం) కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

ఏజంట్లు కావలెను

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500/— వరకు రాబడి. టపాఖర్చులు అదనం. శాంపిళ్ళు ఉచితం.

JINDALS, LUDHIANA

అమ్మకము

మంచి కండిషన్‌లోనున్న 1960 సంవత్సరము మోడల్ డాడ్జి లారీలు—3. అమ్మకమునకు సిద్ధముగానున్నవి. వలయువారు వివరములకు అగర్‌వాలా ట్రేడింగ్ కంపెనీ, పార్కురోడ్డు, ఫోన్ నం. 784. విజయవాడ—1.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50 పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P.N. 68) P.B. 1262, Jumna Road, Delhi.

వైద్య విషయములు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 30—12—63. పూర్ణిమనాడు పాలపాయసం (కి రం)తో తీసికొంటే ఉబ్బసం, రొమ్మునడిశం దగ్గు, పూపిరాడకపోవటం పొగడల్లేవని వివరణ సగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

ప్రకటన

మదనపల్లి మునిసిపాలిటీ

మదనపల్లి మ్యునిసిపాలిటీకి సంబంధించిన పనులను నిర్వహించుటకు కంట్రాక్టర్లుగ రిజిస్టరుకొబడగోరువారినుంచి దరఖాస్తులు 31—12—1963 వ గాని ఆ లోపునగాని కోరబడుచున్నవి. కంట్రాక్టరుగ రిజిస్టరు అగుటకు రిజిస్ట్రేషన్ రుసుము రు 25—లు దరఖాస్తువెంట పంపవలెను. అర్హతలు, పూర్వానుభవము గురించిన వివరములు కూడ దరఖాస్తులో తెల్పవలెను. డిప్యూటి తహసీల్దారు హోదాకు తక్కువగాని హోదాగల రెవిన్యూ డిపార్టుమెంటు ఆఫీసరునుంచి పొందిన సాల్వెన్సీ సర్టిఫికెటు అసలుప్రతిని కూడ దరఖాస్తుతో పంపవలెను.

(సం సి ఎస్. రాజశేఖరన్,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
మదనపల్లి మునిసిపాలిటీ.

నోటీసు

క్రింది వుద్యోగములకు సింహాచలం దేవస్థానం యెగ్జిక్యూటివు ఆఫీసరువారి పేర 4—1—'64 తేదీ ఆఖరువర్కు అర్హతలు పొందియున్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పంపవచ్చును. సదరు దరఖాస్తుదారులు 5—1—'64 తేదీ మధ్యాహ్నం 3 గంటల్కు సింహాచలం దేవస్థానం ఆఫీసువద్ద ఒరిజినలు సర్టిఫికెట్లతో వారి స్వంత ఖర్చులుపైని హాజరు కావలెను. రిటైరు అయినవారు కూడ దరఖాస్తులు పంపవచ్చును.

1. ట్రాన్సుపోర్టు సూపరింటెండెంటు: ఆటోమొబైలు డిప్లొమోయున్న అనుభవము కలిగిన పార్టీయుండవలెను. జీతం మొత్తం 150—10—250.
2. వెటరినరీ లైవుస్టాకు యినస్పెక్టరు:— గోశాలకు : గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం
3. స్పెషల్ ఎకౌంటెంటు : గవర్నమెంటు లోకల్‌ఫండు ఆడిట్ డిపార్టుమెంటులో పనిచేసి రిటైరు అయిన యినస్పెక్టరు, లేదా ఆడిపార్టుమెంటులో రిటైరు అయిన హెడ్ గుమాస్తా. జీతము ఇంటర్వ్యూ సమయములో నిర్ణయించబడును.
4. గ్రేడు 2 సంస్కృత పండిట్
5. లెక్కలు బి. ఎ. బి. ఇడి., లేక లెక్కల బి. ఏ. 4, 5 అయిటములకు గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం, కరువు భత్యం.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సింహాచలం దేవస్థానం.

నరసన్నపేట పంచాయతీ
టెండరు నోటీసు

శ్రీకాకుళంజిల్లా, నరసన్నపేట తాలూకా, నరసన్నపేట పంచాయతీ యీ క్రింది తన్ఖాలో పనులు చేయుటకు పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్లు వద్ద సీలువేసిన టెండర్లు తే 30—12—63 మధ్యాహ్నం 3—30 గం. ల వరకు కార్యనిర్వాహకాధికారి వారిచే గాని, వారిచే అధికారం పొందినవారిచే పంచాయతీ కార్యాలయములో తీసుకొనబడును. వచ్చిన టెండర్లు అదేరోజున తే. 30—12—63 దీ మధ్యాహ్నం 4 గం. కు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

రిజిష్టర్డు కంట్రాక్టరు కాని ధరావతు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. మిగతా షరతులు, వివరములు పంచాయతీ పనివేయు కాలములో తెలుసుకొనవలెను.

పని వివరము	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్టు
1. పెద్దపేట, తెలగవీధి, జగన్నాథపురం బండి వీధి (4 రోడ్లు)	2,500—00	62—50
2. జోగమ్మపేట, గొడుగులవీధి, ఆనివారిపేట, బొంతల వీధి (5 రోడ్లు)	2,410—00	60—25
3. లక్ష్మణపేట తమ్మయ్య పేట (2 రోడ్లు)	700—00	17—50
4. వజ్రమ్మపేట, రెల్లివీధి, నక్కవీధి, గోర్జిపర్క (3 రోడ్లు)	1,400—00	35—00
5. మఠం వీధి	400—00	10—00
6. బోయవీధి, బొడ్డవల్స, భవానీపురం, గాంధీ రెమ్మహౌస్ రోడ్లు (6 రోడ్లు)	1,900—00	47—50
7. స్వామిబాబుపేట, నేతాజీ వీధి, కరణంగారి వీధి, సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసు వీధి (4 రోడ్లు)	1,600—00	40—00
8. గాంధీనగరం, కన్నెపల్లి రామయ్యపంతులువీధి, మల్లాది డాక్టరుగారి వీధి, గోర్తి కృష్ణమూర్తిగారి వీధి (4 రోడ్లు)	2,000—00	50—00
9. దేశవాని పేట (2 రోడ్లు)	1,450—00	36—25

నరసన్నపేట, పంచాయతీ
తే. 13—12—63

పి. పైడితల్లి,
కార్యనిర్వాహకాధికారి.

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి.
టెండరు నోటీసు

W2/266/63

ఈగువ సమయంలో ఒక్కొక్కదానికి విడివిడి కవర్లలో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ యింజనీర్ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారిచే పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, హైవేస్, రైల్వే, మునిసిపాలిటీలలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టరులనుంచి ఆయన ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు 16—1—64 మ. 3 గం. వరకు తీసుకొనబడి, అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును.

వ. సెం.	పనిపేరు	కాంట్రాక్టు సైజు	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము	దిగువ తేదీ నుండి టెండరు షెడ్యూళ్ళు సప్లయి చేయబడును.
1.	హైదరాబాద్ ముషీరాబాద్ ఆర్. టి. సి. వర్కుషాపువద్ద బాడీ షాపుకు ఉద్దేశించిన బేస్మెంట్ స్ట్రక్చర్ నిర్మాణము	లంప్సం	5—10	1,180	1—1—64
2.	కృష్ణాజిల్లా విజయవాడవద్ద రీజనల్ వర్కుషాపుకు (మొదటిదశవని) 280'—400' గరాజికి షెడ్ వర్క్ పనులు	క్-2	5—10	4,230	1—1—64

పని యివ్వబడేముందు సాల్వెన్సీ, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు దాఖలుచేసి, రిజిష్టరుకాబడే షరతుమీద అన్‌రిజిష్టర్డు కంట్రాక్టర్లు కూడ టెండరు పెట్ట వచ్చును. అయిటం 1 కి టెండరు షెడ్యూల్సు ఒక్కొక్కదానికి రు. 5—10 న. పై. చెల్లించి హైదరాబాద్, ముషీరాబాద్ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. (తెలంగాణా) ఎగ్జిక్యూటివ్ యింజనీరు నుంచి, 2 వ అయిటముకు విజయవాడ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ యింజనీరునుంచి లేదా అన్ని అయిటములకు హైదరాబాద్ ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ ఇంజనీరునుంచి ఆఫీసు రోజులలో పొందవచ్చును.

డ్రాయింగులు, 1 వ అయిటముకు ముషీరాబాద్ (తెలంగాణా) ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను, 2 వ అయిటముకు విజయవాడ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులోను, లేదా అన్ని అయిటములకు హైదరాబాద్, ముషీరాబాద్ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసులోను, ఆఫీసు వేళలలో తనిఖీకి లభించును. ధరావతుసొమ్ము డిపాజిట్టు లేకుండా పంపే టెండర్లు నిరాకరింపబడును. ధరావతు సొమ్ము నగదుగాగానీ, హైదరాబాద్, ముషీరాబాద్ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. చీఫ్ అక్కౌంట్సు ఆఫీసరు ఆర్డరుకు బ్యాంకు డ్రాఫ్టుద్వారాగాని, చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

(సం) ఎం. వి. సూర్యప్రకాశం,
సూపరింటెండింగ్ ఇంజనీరు,



ఎంత దూరముగా ఉన్నా
ఎడతెగని నీటి సరఫరా!

ఆటోమేటిక్‌గా పనిచేయును
ఓవర్‌హెడ్ టాంక్ అవసరము లేదు

మీకు నట్టుయోనకు ఎంత దూరముగా ఉన్నా, మైయర్స్, లేక వాస్ప్ పంపింగ్ సిస్టములను అమర్చుకొంటే సౌఖ్యముగా ఉండగలరు!

ఈ దిట్టమైన పంపులు అంతర్జాతీయ ప్రమాణములకు తగినట్లు యిప్పుడు భారతదేశములో తయారుచేయబడుతున్నాయి. ఒక పంపును అమర్చుకొని చూడండి, అది ఏళ్లతరబడి సామర్థ్యముగా, నమ్మకముగా పనిచేస్తుంది.

MYERS or WASP
మైయర్స్ లేక వాస్ప్

డీప్ వెల్ ఆటోమేటిక్ పంపులు



డీప్‌వెల్ పంపింగ్ మా ప్రత్యేకత

వాటర్ సప్లయ్ స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లి.
330, తంబుచెట్టి వీధి, మద్రాసు.
హైదరాబాద్‌డిపో: 2670—74 ఘాస్‌మండిరోడ్డు, సికింద్రాబాద్. (ఏ.పి.)

అయూబ్, సిరిమావో చర్చలు

ప్రత్యేక ప్రాధాన్యమేదీ లేదని దౌత్యవర్గాల వ్యాఖ్య

కొలంబో, డిసెంబర్ 18:— బెల్‌గ్రేడ్‌సభ ధోరణిలో తటస్థరాజ్యాలు జరుపదగు రెండవసమావేశంపై తాము కాలయాపన జరపజాలమంటూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న నిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చేసిన ప్రకటన బాండుంగ్ సభవంటి సమావేశం గాక బెల్‌గ్రేడ్ సభవంటి సమావేశం జరిపించే ప్రయత్నాన్ని విరమించ వలసినదిగా సింహళ ప్రధానికి సచ్చచెప్పలేక పోవడంతో కలిగిన ఆశాభంగానికి తార్కాణమని యిక్కడి రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు.

"సాధ్యమైనంత త్వరలో" బాండుంగ్ సభ వంటి సమావేశాన్ని ఏర్పాటుచెయ్యడానికి వీలుగా శ్రీమతి సిరిమావో తోడ్పాటును పొందడానికి శ్రీ అయూబ్ ప్రయత్నించగా ఆమె 'అటువంటి (బాండుంగ్) సమావేశం ప్రయోజనకరం' కాగలదని మాత్రమే అన్నట్లు ఈ సంయుక్త ప్రకటన వివరిస్తున్నది.

బాండుంగ్‌సభ ఏమి సాధించదలచినది గాని, సమావేశం త్వరలో జరిపించ వలసిన ఆవశ్యకత గాని ప్రకటనలో వివరించ బడలేదని 'టైమ్స్ ఆఫ్ సిలోన్' పత్రిక వ్యాఖ్యానించింది.

తాటస్థ్యవిధానం 'అగ్రరాజ్యాల సంఘర్షణకు' నీడ వంటిదని శ్రీ అయూబ్ వ్యాఖ్యానించడం వల్ల ఆవిధానంపట్ల ఆయనకెంత గౌరవమున్నదో తేటపడుతున్నదని పరిశీలకులు అన్నారు.

మొత్తంమీద ఈ సంయుక్త ప్రకటన ఉభయదేశాల మధ్య స్నేహ సామరస్యాలను మాత్రమే వెలిబుచ్చుతున్నది.

ఇదే సమయంలో బెల్‌గ్రేడ్ సభవంటి సమావేశాన్ని జరిపించడానికి శ్రీమతి సిరిమావోచేస్తున్న ప్రయత్నాన్ని హర్షిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ ఒక లేఖను అందజేశారని యిక్కడి ఆకతిపల వార్తలు తెలుపుతున్నవి.

యూరోపులోని అమెరికన్ డివిజన్లు

యథాతథంగా ఉండగలవని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

పారిస్, డిసెంబరు 18:— యూరోపులో ప్రస్తుతమున్న ఆరు అమెరికన్ సైనికదళాలు అవసరమున్నంతకాలం వుండగలవని ప్రెసిడెంటు జాన్సన్ ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాల మంత్రి మండలి సమావేశానికి యిచ్చిన తన సందేశంలో ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితులలో అమెరికన్ సైనిక దళాలు యూరోపులో వుండగలవని, అట్టి అవసరం కలదని ఆయన పేర్కొన్నారు.

కీర్తిశేషుడు కెన్నెడీవలె తాను అట్లాంటిక్ కూటమి రక్షణకు హృదయపూర్వకంగా తోడ్పడడానికి వాగ్దానం చేస్తున్నానని ఆయన తన ప్రకటనలో స్పష్టీకరించారు. అట్లాంటిక్ భాగధేయత్వాన్ని నెరవేర్చడానికి కీర్తిశేషుడు కెన్నెడీవలె ప్రయత్నించి ఒప్పందాన్ని గౌరవించాలని ఆయన పేర్కొన్నారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాల రక్షణశక్తిని సమానస్థాయిని వుంచి శక్తివంతమైన అణ్వస్త్ర అణ్వస్త్రేతర ఆయుధాలతో సహా వాటిని సమాయత్తం చేయడం ఏకైకాన్ని ఎలాంటి ప్రమాదం వచ్చినప్పటికీ దానిని నిరాఘాటంగా త్రిప్పికొట్టడానికి సన్నద్ధం కావించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలకు ఇట్టి శక్తిని సమకూర్చడానికి అమెరికా కావించుకొన్న స్థిరసంకల్పాన్ని తాను నెరవేర్చగలనని ఆయన అన్నారు.

యూరోపులో వున్న అమెరికన్ దళాలు వాటి అవసరమున్నంతకాలం వుండగలవని, ఉత్తర అట్లాంటిక్ కూటమి రక్షణపట్ల మిత్రరాజ్యాలకు గల బాధ్యతలను ఆ రాజ్యాలు నెరవేర్చగలవని తాను విశ్వసిస్తున్నానని ఆయన ప్రకటించారు.

ఉత్తర రోడీషియాలో శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన ప్రారంభం

లుసాకా, డిసెంబరు 18:— ఉత్తర రోడీషియాలో మూడురోజుల పర్యటనను శ్రీమతి ఇందిరాగాంధి బుధవారం ప్రారంభించారు.

ఆఫ్రికన్ నేషనలిస్టుపార్టీ నాయకుడు, స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ కెన్నెత్‌కౌండా, నగరంలో నివసిస్తున్న ఆసియా జాతీయులు లుసాకా విమానాశ్రయానికి వచ్చి శ్రీమతి ఇందిరాగాంధీకి సుస్వాగతం చెప్పారు.

ఇండియా విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ శ్రీమతి ఇందిరాగాంధివెంట ఉన్నారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ దేశాలలో నివసిస్తున్న భారతీయులు ఆయా ప్రాంతాలలోనే ఉండాలనుకునే పక్షంలో వారు ఆ ప్రాంతంప్రజలమే అనుకోవాలనీ, ఆఫ్రికన్లవలెనే ఆయాదేశాల అభివృద్ధికి తోడ్పడాలనీ ఆమె పత్రికావిలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ వివరించారు.

విమానాశ్రయంనుంచి ఆమె రాజభవనానికి కారులో వెళ్ళారు. ప్రభుత్వ అతిథిగా ఆమె రాజభవనంలో బసచేస్తారు. శ్రీ కౌండా తదితర ఆఫ్రికన్ మంత్రులతో ఆమె సంభాషిస్తారు. ఆసుపత్రులను కళాశాలలను సందర్శిస్తారు. విక్టోరియా జలపాతాన్ని కరీబా ఆనకట్టను చింగోలా పట్టణాన్ని ఆమె తిలకిస్తారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె నైరోబీకి బయలుదేరుతారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— చెరుకు ధరపై ఆహారమంత్రి చేసిన ప్రకటనపై లోకసభ డిసెంబరు 21 న చర్చించగలదని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న ప్రకటించారు. ఆ రోజుతో ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ముగుస్తాయి.

ఇటీవల హైదరాబాదులో గురజాడ శతజయంత్యుత్సవ కమిటీవారు నిర్వహించిన "గిరీశం" ఏకపాత్రాభినయ పోటీలలో ప్రథమబహుమతి(రు116)నందుకున్న శ్రీ పుష్పగిరి శంకర్. తెనాలి.

నదీజలాలపై మైసూరు హక్కులు

కేంద్రంతో చర్చించగలనని శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 18:— కృష్ణానదీ జలాల కేటాయింపు సమస్యపై తాను త్వరలోనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించగలనని నేడు శాసనసభలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఒక అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

రివర్‌బోర్డుల నిర్మాణం సాధ్యంకాదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ మధ్యకావించిన ప్రకటనను మైసూర్ ప్రభుత్వం గమనించినదనీ, ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం వెట్టి అభిప్రాయం తెలియచేయలేదని శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

"కేంద్రమంత్రి ప్రకటనవల్ల కృష్ణానదీ జలాల పథకంలో మైసూర్‌కుగల హక్కులకు నష్టం కలుగగలదనే సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసునా" అని ఒకసభ్యుడు ప్రశ్నించగా, నష్టం కలుగగలదనే ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

రివర్‌బోర్డులున్నా, లేకపోయినా, జలాల కేటాయింపు త్వరగా జరగాలని, రివర్‌బోర్డుల పేరుపెట్టి, పెట్టకపోయినా కేటాయింపు అమలుకు ఒక ఏజెన్సీ అవసరమని, ఈ విషయం తాను కేంద్రమంత్రితో చర్చించి, రాష్ట్రానికి గల హక్కులను రాబట్టగలనని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రికి ఏదో అభిప్రాయాలు వుండవచ్చునని; శాస్త్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆయన భావిస్తూ వుండవచ్చునని, కనుక ఆయనతో చర్చించనిదే, ఆయన భావాలు ఏమిటో తా వెలా చెప్పగలనని ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

"రివర్‌బోర్డుల నిర్మాణం సాధ్యంకాదనడం, అంతకుముందున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంకాదా?" అని ప్రశ్నించగా, ఇది వెనకటి విధానానికి వ్యతిరేకమేమీ కాదో చెప్పవలసినది కేంద్రమే అని, రివర్‌బోర్డుల నిర్మాణం విషయమై తిరిగి ఆలోచించడం అవసరమని కేంద్ర మంత్రి చెబుతున్నారని ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెసులో విరివిగా మహిళా సభ్యులు

రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి శాంతాబాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 18:— కాంగ్రెసు సంస్థలో విరివిగా స్త్రీలను చేర్పడానికి మహిళా కాంగ్రెసు కార్యకర్తలు అవిరళ కృషిచేయాలని నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి టి. శాంతాబాయ్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెసు సంఘాల మహిళా కన్వీనరులకు, కార్యకర్తలకు ఒకసర్క్యులర్‌పంపుతూ, ఈ నెలాఖరుకు కాంగ్రెసు సభ్యులను చేర్చే గడువు పూర్తికానందున, ఈ విడాదిలో విరివిగా సభ్యులను చేర్పడానికి ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని కోరారు.

జిల్లా కాంగ్రెసు సంఘాలనుంచి సభ్యత్వ పుస్తకాలు తీసుకోవచ్చుని, జనవరి 15 నాటికి చేర్పించిన సభ్యత్వ పుస్తకాలను డి. సి. సి. ఆఫీసులకు సమర్పించాలని శ్రీమతి శాంతాబాయ్‌కోరారు. చేర్పించిన సభ్యుల వివరాలను ఏ. పి. సి. సి. ఆఫీసుకు కూడా పంపాలన్నారు.

లారీఢీకొనగా బాలునికి గాయాలు

కొత్తగూడెంలో

(మన విలేఖరి)

కొత్తగూడెం, డిసెంబరు 18:— ఇక్కడ ఆరేండ్లబాలుడొకడు స్కూలుకు పోతూవుండగా అతడిని లారీ ఢీకొన్నది. ఈ సంఘటన నేటి వుదయం యిక్కడి పోస్టాఫీసుకు ఎదురుగా జరిగింది.

బాలునికి తీవ్రంగా దెబ్బలు తగిలాయి. అతనిని వెంటనే కోలరీల ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇక్కడి కార్మిక నాయకుడు శ్రీ రామిరెడ్డి కుమారుడు ఈ బాలుడని తెలియవచ్చింది.

విజయవాడకు 'బి' తరగతి హోదాకై అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 18:— విజయవాడకు 'బి' తరగతి పట్టణం స్థాయిని కలుగజేయాలని కోరుతూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారికినేడిక్కడనుంచి రైల్వేలకుచెందిన పదమూడు ఏనియనుల వర్కర్లు టెలిగ్రాములను పంపారు.

గోవా మహారాష్ట్రంలో విలీనం కావాలి

రాజాజీ సూచన

మద్రాసు, డిసెంబరు 18:— గోవాను మహారాష్ట్రంలోను, పుదుచ్చేరిని మద్రాసులోను విలీనం చేయాలని శ్రీ సి. రాజగోపాలాచారి సూచించారు.

గోవాలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలపై "స్వరాజ్య"లో వ్యాఖ్యానిస్తూ మహారాష్ట్రంలో చేరడానికి గోవా వోటింగుద్వారా ప్రకటించినదనీ, ఇకపుదుచ్చేరి పర్యాటకులనిర్ణయాన్ని ధిక్కరించలేక అంగీకరించి, వ్యాపారులకి ప్రత్యేకప్రతిపత్తి ధనంగా నిలిచిపోయినదనీ పేర్కొన్నారు. అయితే దక్షిణ ఆర్కాట్‌లో కలిసిపోవడానికి స్థానికాభిప్రాయం అనుకూలంగా ఉన్నదని రాజాజీ తెలియజేశారు.

గోవా, పుదుచ్చేరి, చంద్రనాగూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలు ఇండియాకు ప్రకృతిసిద్ధంగాచెందినప్పుడు, అవి ఇరుగుపొరుగు ప్రాంతాలలో విలీనమయిపోవాలని వివరించారు. చంద్రనాగూర్, హైదరాబాద్ ఇరుగుపొరుగు ప్రాంతాలలో కలిసిపోయాయనీ, ఇటువలెనే మిగిలినవి కూడా కలిసిపోవాలనీ సూచించారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వులకు నిరసన

10 లక్షలమంది సంతకాల సేకరణ

(మన విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 18:— బంగారం కంట్రోలు ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ బంగారు, వెండి నగల వర్తకుల సంఘంవారు ఇంతవరకు 10 లక్షలమంది సంతకాలను సేకరించారు.

ఇంకా ఎక్కువ సంతకాలు సేకరించాలని ఈ సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ సంఘంకార్యవర్గం నేడు ఇక్కడ బూరుగు మహదేవ్ హాలులో సమావేశమైంది.

అఖిలభారత షరాబు వ్యాపారుల సంఘానికి ఈ సంతకాలను పంపాలనీ, ప్రస్తుతానికి తమ సంఘం తరపున కేంద్ర ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్లనక్కరలేదనీ తీర్మానించింది. అఖిలభారత షరాబు వర్తకసంఘానికి తమసంస్థను అనుబంధం చేయాలని కార్యవర్గం తీర్మానించింది.

ఈ క్రింది సభ్యులను కేంద్ర సంఘంలో తమ ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు బూరుగు జగదీశ్వరయ్య (సికిందరాబాద్) సంపత్‌కుమార్ భంగ్ (రాజమండ్రి) పేలాల కొండయ్య (కర్నూలు), మద్దుకూరి పాండురంగరావు (బందరు), నిమ్మల సాంబశివరావు (గుంటూరు), కె. శ్రీమన్నారాయణమూర్తి (ఏలూరు), జి. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు).

అవినీతి విషయంలో దర్యాప్తు సంఘం ఏర్పాటు శ్రేష్ఠమైన విధానం

మద్రాసులో లార్డ్ డెన్నింగ్ అభిభాషణ

మద్రాస్, డిసెంబరు 18 :— సుప్రసిద్ధ బ్రిటిష్ న్యాయశాస్త్రవేత్త లార్డ్ డెన్నింగ్, ప్రభుత్వోద్యోగులలో అవినీతి మొదలుకొని మరణదండన వరకుగల పెక్కు అంశాలపై ఇక్కడ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

రెండు రోజులపాటు నగరాన్ని సందర్శించే నిమిత్తం నిన్న యిక్కడికి విచ్చేసిన లార్డ్ డెన్నింగ్ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో విలేఖరుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మద్రాసు ప్రధాన న్యాయమూర్తి చేంబర్‌లో నిన్న సాయంత్రం ఆయన ప్రసంగించారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి విషయమై, కేంద్రదర్యాప్తు సంఘంఒకటిఏర్పాటుచేస్తున్నట్లు భారతప్రభుత్వం ప్రకటించడమై మీ అభిప్రాయం ఏమిటని విలేఖరులు ప్రశ్నించగా, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై వ్యాఖ్యానించడం తమ అభిమతం గాదని లార్డ్ డెన్నింగ్ తెలియజేశారు. అవినీతి ఉన్నట్లు అనుమానం కాని, భయం కాని ఏర్పడినట్లయితే, వెంటనే దానిని గురించి దర్యాప్తు జరపడం అత్యుత్తమమైన కార్యమని ఆయన అన్నారు. ప్రభుత్వోద్యోగులలో అవినీతి ఉన్నట్లయితే, వెంటనే తొలగించడం అవసరమని, ఆ పని చేయడానికి ఒక కమీషన్ ద్వారా దర్యాప్తు జరుపడమే శ్రేష్ఠమైన మార్గమనిఆయన తెలియజేశారు. ఇట్టి ఆరోపణలను విచారించడానికి శాశ్వతంగా ఒక 'ఓంబుడ్స్‌మన్' ను ఏర్పాటుచేసే పద్ధతికంటె దర్యాప్తు సంఘాన్ని నియమించడమే మంచి పద్ధతి అని, ఇలాంటి వ్యవహారాలలో బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఇట్టిపద్ధతినే అనుసరిస్తుందని ఆయన వివరించారు.

మరణ దండనను రద్దుచేసే విషయమై మాట్లాడుతూ, లార్డ్ డెన్నింగ్ పదేండ్లక్రితం ఇంగ్లండులో తాము ఒక కమిషన్ ముందు సాక్ష్యం ఇచ్చామని, కొన్ని హత్యానేరాలు అతి నీచంగా ఉన్నట్లు కనుగొనబడినందున హంతకులకుమరణ దండన విధించాలనే తాము వ్యక్తంచేశామని చెప్పారు.

మరణ శిక్షను రద్దుచేసే విషయంలో అప్పటికి ప్రజాభిప్రాయం పరిపక్వం కాలేదని తాము భావించామనీ, అయితే, క్రమేణ గత 10 ఏండ్లలోను ప్రజాభిప్రాయం కొంత మార్పుచెంది మరణ శిక్షను రద్దుచేయడానికి సుముఖంగా ఉంటూ వచ్చిందనీ, ఆయన తెలియజేశారు.

లార్డ్ డెన్నింగ్ లేడి డెన్నింగ్‌తో పాటు ఢిల్లీ నుంచి నిన్న యిక్కడికి విచ్చేశారు.

మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆయనకు ఘనస్వాగతం ఇచ్చారు.

వారు గిండీలోని రాజభవన్‌లో విడిది చేస్తారు. నిన్న మధ్యాహ్నం వారు గవర్నర్‌తో కలిసి విందారగించారు.

లార్డ్ డెన్నింగ్ నిన్న యిక్కడ కొంతసేపు న్యాయస్థానంలో న్యాయ విచారణలను కూడా తిలకించారు. తరవాత మద్రాసు అడ్వకేట్ల సంఘాన్ని, బార్ అసోసియేషన్‌ను సందర్శించారు.

రేడియో

శనివారం – డిసెంబరు 21
శక 1885 మార్గశిర 30

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ. 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 బృందగానం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, మోయించు నగారా నాటిక, 1—30 లలిత సంగీతము, 1—50 తే. వా., 2—00 హైదరాబాద్ బి వశి; 2—20 హైదరాబాద్ బి వశి, 3—30 బాలానందం, ఆటుకు — పిటుకు మేజోళ్ళు నాటిక, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు; 6—05 ప్రాంతీయ వార్తలు; 6—15 ప్రశ్నోత్తరాలు, 7—00 తె. వా., 7—15 ఫజల్, గీత్, 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—30 హైదరాబాద్ ఎ వశి, 8—40 లలిత సంగీతం, 8—45 వరిచయమ్రాలు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అహమద్ రజా (వాద్యం), శివకుమార్ శుక్ల (గాత్రం), (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వశి, 2—00 వాతావరణ సూచన, శరదలత, 3—30 హైదరాబాద్ ఎ వశి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎవశి, 6—20 గ్రామస్థుల కార్యక్రమం; 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం; 7—30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 9—25 పీతామనగీతం, 9—30 హైదరాబాద్ ఎ వశి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వరసుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీతశిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఆర్. కె. శ్రీకంఠన్, మధ్యాహ్నం: 1—00 రేడియోకళాశాల, కళాపూర్ణోదయ కథాసంవిధానం, ప్రసంగం, సాహిత్య విమర్శ—కట్టమంచి రామలింగారెడ్డి, ప్రసంగం, 1—30 భారతదేశం, చైనాఘాతం, 1—50 తె. వా., 2—00 వాతావరణసూచన, బొమ్మరిల్లు, కోటి గోరింటలు నాటిక, సాయంత్రము. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, నీలాటిరేవు, స్త్రీల కార్యక్రమం, అన్నమాచార్య కీర్తన, గిరిజన స్త్రీ సంక్షేమం, ప్రసంగం. 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతోత్సవం, (మద్రాసునుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—25 పల్లెపాట; 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, అహమద్ రజా (వాద్యం), శివకుమార్‌శుక్ల (గాత్రం), (ఢిల్లీ నుండి రిలే).

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 ఎస్. బాలసరస్వతి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబరి, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 రాజేశ్వరి విశ్వనాథన్, సాయంత్రము: 5—30 కె. ఆర్. గణపతి: వేణువు, 7—30 మద్రాస్ బి వశి, 8—40 వీణ, గోటువాద్యం: నిలయవిద్వాంసులు, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అహమద్ రజా(వాద్యం), శివకుమార్ శుక్ల (గాత్రం) (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వశి, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమము, వేదాలలో రాజనీతి— యుద్ధనీతి ప్రసంగం, 7—30 మద్రాస్ ఎ వశి, మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వశి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 సంగీతోత్సవం (మద్రాసు నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు), 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 సంగీతోత్సవం, 9—40 విరామసంగీతం.

నెల్లిపాకలో 23 మంది అరెస్టు

పోలీసులపై గ్రామస్థుల దౌర్జన్యం చేసినట్లు ఆరోపణ

భద్రాచలం, డిసెంబరు 18:— నవంబర్ 24 వ తేదీని ఒక హెడ్‌కానిస్టేబిల్, ముగ్గురు కాని స్టేబిళ్ళపై ఇరవెండి, నెల్లిపాక గ్రామస్థులు దవుర్జన్యం చేసి, వారిని అక్రమంగా నిర్బంధించిన ఆరోపణపై మాడపాటి వెంకటను, షిమీర్ రంగారావును, మరి 21 మందిని బూర్గంపహాడ్ పోలీసువారు అరెస్టు చేశారు. అరెస్టు చెయ్యదలచిన మరియిరువురు పరారీలో వున్నారు.

ఈ అరెస్టులు ఇండియన్ పీనల్‌కోడ్ 147, 353, 342 సెక్షన్లక్రింద జరిగినవి.

పాలంతగూడెంలో నలుగురు ముద్దాయిలను పోలీసువారు తీసుకుపస్తుండగా వారిపై గ్రామస్థులు దవుర్జన్యం చేశారట.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. రేవతిరావు దర్యాప్తు చేస్తున్నారు.

సభలు – సమావేశాలు

విజయవాడలోని ప్రభుత్వ సంగీతనృత్యకళాశాల సంస్కృతి సమితి ఆధ్వర్యాన డిసెంబర్ 20 వ తేదీ సాయంకాలం 6 గంటలకు కాలేజీలో శ్రీ బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి సంగీతకచేరి జరుగుతుంది. శ్రీ ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, శ్రీ కొప్పిడి హనుమంతరావు మృదంగం వాయిస్తారు.

దారుఢ్యానికి సాటిలేనివి!

దారుఢ్యానికి కారణం, సియెట్ లారీ టైరులను భారత దేశపు రోడ్ల పరిస్థితులకు అనువుగా ప్రత్యేకంగా నిర్మించడమే.

సురక్షణకు కారణం, రోడ్డును గట్టిగా అదిమి పట్టుకొని, బ్రేకు వేయగానే ఆగేటందుకు అనువుగా దీని టైరుల గాడులను నిర్మించడమే.

పొదుపుకు కారణం, ఇవి హెచ్చు కాలం పనిచేయడం, అరిగి పోయాక తిరిగిగాడులు వేయించడానికి హెచ్చు అవకాశం వుండటమూను.



CEAT
QUALITY IS OUR MOST VITAL PRODUCT

MKA-CT24

నిన్నా - నేడూ



తుంగభద్రతీరాన కోట

కలిమికి చెలమగా చకచకా మారిపోతున్న కర్నూలుజిల్లా స్వరూపస్వభావాలు -1

[కర్నూలు జిల్లాలో పర్యటిస్తూ మా ప్రత్యేకప్రతినిధి పంపిన శాలివ్యాసం ఇది. దీనితో కర్నూలుజిల్లా పరిచయం, పరిశీలన ఆరంభం అవుతున్నది. —ఎడిటర్]

"శ్రీశైలశిఖరం దృష్ట్వా
పునర్జన్మ న విద్యతే."
అన్నది ప్రాచీనసూక్తి.

పునర్జన్మ ఉన్నదనుకున్నా, లేదనుకున్నా దానిపై విశ్వాసం ఉన్న పూర్వులు ఆ శ్రీశైల శిఖరదర్శనంతో అలాంటి భవబంధం విడిపోతుందని భావించారంటే ఆ క్షేత్రాన్ని మహాభక్తితో భావించారన్నది కాదనరాని సత్యం.

శ్రీశైలం అనుకోగానే కర్నూలు జ్ఞాపకం వస్తుంది. కర్నూలు అనగానే శ్రీగిరి మనసులో మెదలుతుంది.

ఆ మహాపర్వతం ఈనాటిదీ ఆనాటిదీ కాదు. అనాదిగా అన్నిటా పేర్కొనబడుతూ వచ్చింది. కేవలం చమత్కారంగా అనడం కాదు, అది ఇక్ష్వాకులనాటిది, అక్షరాలా.

అంత ప్రాచీనమైన తావును పైనవేసుకొని ఎదిగిన ప్రాంతం కర్నూలు జిల్లా. పురాతన మన్నదే ఒక మహాగుణమని నేనూ అనడంలేదు. కాని, ఆనాటినుంచి నేటి దాకా అక్కడ నివసించి, కృషిచేసి, ఏవో సద్దులు పొందిన అనేక మహనీయుల సంప్రదాయచ్ఛాయలలా పూరకే గాలి తూరిపోవుకదా! కాబట్టే అదొక గొప్ప!

అదంత సులువుగా సముపార్జించుకొన వీలయ్యేదీ కూడా కాదుమరి. అందుకనే అంతగా అనాదిగా ప్రఖ్యాతివహిస్తూ, ప్రస్తుతిపాత్రమౌతూ వచ్చిన శ్రీశైలానికి ఆటపట్టు కనుకనే ఇక్కడ కొంత విశిష్టత కలదు.

ఆ ఒక్క శ్రీశైలమైనా కాదు, మహానంది, అహోబిలం, ఆయింత తుంగభద్రనూ దాటితే ఆలంపురం, ఒకమూల త్రిపురాంతకం, ఇంకొక తావున యాగంటి ఇలా ఎన్నెన్ని పూర్వపుణ్యపూరుష సంసేవిత ప్రాంతాలో అక్కడ ఉన్నవి. నేటికీ అశేష జనాన్ని ఆకర్షిస్తున్నవి.

అలా యాదృచ్ఛికంగా ఈప్రాంతం పురావిభవ ప్రదర్శకమైనది. అధునాతన ప్రాభవ ప్రదర్శకమూ కావలెనని ఉవ్విళ్లూరుతున్నది. అందుకై శ్రమపడుతున్నది.

ఒకనాడు మల్లికార్జునుని కోసం నలుమూలలవారూ నానాశ్రమా పడి చీమలు దూరనిచిట్టడవులూ, కాకులు దూరని కారడవులూ దాటి ఇటు వచ్చినారు. మరొకనాడు ఏ అపురూపమైన మూలిక కోసమో, ఏ మహౌషధ ప్రక్రియ కోసమో, ఏ బంగారు చేసే కిటుకు కోసమో ఇటు నాడనాడులవారూ నడచివచ్చినారు.

ఇంకొకనాడు ఆలంపురంలోని మహా శిల్పక్షేత్ర నిర్మాణంకోసం బహు శిలాద్వారాదులను మోసుకొని బళ్ళు వెడుతూ ఏటదిగేముం దిక్కడ కందెనవేసుకొని పోతూ ఈ కందెనవోలునకు అంకురార్పణం చేసినారు.

నేడీ ప్రాంతంలో నడుస్తున్నదేమిటో కనులారా కనుగొందమని, ఇక్కడి నేటి ఆధునిక మానవతా ప్రగతి కథనం వీనులారా విందామని ఆయా వైనం 'ఆంధ్రప్రభ'పాఠకులకు చూచాయగా తెలియజేతామని బయలుదేరాను.

ఒకొక్క ప్రాంతంది ఒకొక్క విశిష్టత. ఒకొక్క తావుది ఒకొక్క ఘనత. దేనికదే చెప్పుకోవాలి.

అనంతపురం తర్వాత ఇక్కడికి రాగా ఈ ప్రాంతమూ నన్నెంతో ఆకర్షించినది. అందలి అపురూపత నన్నెంతో అలరించినది.

ప్రాచీనప్రాంతం

ఇక్కడే ఎందరు మహర్షులో ఆలనాడు ఆశ్రమాలు నిర్మించుకొని అప్పటి విజ్ఞానజ్ఞాన మహోదధులను ఆపోశనం పట్టి, ఆ చాయలను మేలికైతలుగా శిష్యులకు చెప్పి భారత సంస్కృతిని చిరస్థాయిగా ఒనరించినారు.

ఎందరో సిద్ధులు ఏయే మహాసాహసాలోచేసి, ఏయే మాంత్రిక తాంత్రిక శక్తులో వినియోగించి ఎన్నెన్ని రహస్యాలనో తెలుసుకొన్నారు. ఆ సంప్రదాయాలను శిష్య ప్రశిష్యానుగతం చేశారు. ఎన్నెన్ని మహౌషధాలను ఇక్కడి ఓషధీ సహస్రంతో తయారుచేసి నిరామయులను చేసే ప్రక్రియ లెన్నింటికో శ్రీకారంచుట్టినారు.

ఎందరెందరు మహారాజులో ఇక్కడ విడిసినారు. ఎన్నెన్ని మహారాజ్యాల వైభవ ప్రాభవాలకో ఇది సాక్షీభూతమై ఉన్నది. అలాగే ఎన్నెన్ని దొరతనాల మురువు ముడిపెనులో చూచి ఆ ముచ్చటలు అచ్చటే బుగ్గిపాలై పోగా ఎన్ని మారు లీ నేలనిట్టూర్చినదో చెప్పలేము.

అంతా మహారణ్యమూ, అన్నీ మహా పర్వతాలూ, అన్నీ ఏళ్ళూ వంకలూ వాగులూగానున్న ఈ ప్రాంతంలో ఎన్నడో అలనాడే ఏ సాహసికులో కొందరు కొంతకొంత చదును చేసుకొని జనపదాలూ, నగరములూ, దేవాయతనములూ అవీ ఇవీ నిర్మించుకుంటూ వచ్చినారు.

తొలుత చోళుల ప్రథమావాసాలలో ఇదొకటి. వారికి ఆలంబన మైనట్లే ఆవల కాకతీయులకిది ప్రాపక మిచ్చినది. ఆతర్వాత కొండవీటి రెడ్లకూ ఆసరా నిచ్చినది. పిదప నిజామునకు దఖలుపడి ఏ 1800 ప్రాంతంలోనో బ్రిటిష్ ప్రభుత్వానికి "ధారాదత్త" మైనది. సరే ఆవెనుక మిగత భారతంతోపాటు సర్వస్వతంత్రమైనది.

ఆయా కాలాల పురావశేషాలూ, శిల్ప నిక్షేపాలూ, శిలా శాసనాల్నూ, స్థలపురాణాలూ, కావ్య ప్రబంధాదులూ—అన్నిటినీ ఈతావు తన కడుపున దాచుకొని, తెనుగుఖానిని కొంగు తెగిపోని చారిత్రకసువర్ణ సూత్రంగాతీసుసాగుతూవచ్చినది.

ఉత్తరాన పొడవునా తుంగభద్ర తన మధుర జలధారలతో ఈనేలను స్నానం చేస్తూ ప్రవహిస్తున్నది. గంగాస్నానంవలెనే తుంగాపానం మన పూర్వుల సమాదరానికి పాత్రమైనది. వారిచే సంకీర్తితమైనది. తుంగనీటి రుచి అనుశ్రుత కథనమేకాదు, ఆధునికమైన అనుభూతి కూడా.

గుణభద్ర తుంగభద్ర సహచరీ కాగా ఇక గంగా సంగమ మిచ్చగించునె మదీశ్ కావేరి దేవేరిగా నంగీకారమొనర్చునే— ఆ సముద్రుడు? అన్నారు కవులు. ఆ నదీమతల్లి మన పూర్వ ప్రబంధాలలో నెల్లా అభివర్ణిత మవుతూనే వచ్చింది.

అదేదో స్నానానికీ పానానికేకాదు, కర్నూలు—కడప కాలువ నేలను నిండుగా ప్రవహింపజేస్తూ ఇక్కడి ఎంతెంత భూమినో తడిపి వడుపుగా పైరు పంటలకు మూలకారణ మవుతున్నది. ఎగువ కాలువ నీటితో మరొక ప్రక్కను సస్యశ్యామలం చేసి జీవన సంధాత్రి అవుతున్నది.



శ్రీశైలం దాపున లోయలో పాతాళగంగ అంటే పాతాళగంగగాప్రవహిస్తూ మెలికలుతిరుగుతున్న కృష్ణానది దాపున త్వరలోనేవెలయనున్న విద్యుదుత్పాదక ప్రక్రియ ఈ తావునెల్లా మిలమిల మెఱసిపోజేసి, ఇక్కడి వ్యవసాయానికి పరిశ్రమలకూ ఆదరువై అలరార నున్నది.

ఏకాలువ వెంబడి వెళ్లినా ఇక్కడి కలవభూములు కనుల పండువుగా కమ్మని వాసనలను గుబాళింపజేస్తూ కలకలలాడుతూ నే వుంటాయి ఈకారున.

అట్లని మొత్తం ఈ కర్నూలు ప్రాంతమంతా ఇలా జల సస్య సమృద్ధ ప్రాంతమేనని అనలేము. ఒకప్రక్క పత్తికొండ, ద్రోణాచలం భాగాలు, మరొక ప్రక్క మార్కాపురం యఱ్ఱగొండ పాళ్యం ప్రాంతాలు చూచినప్పుడు, ఇది అనంతపురం చెల్లెలే కాదు, అక్కకూడా నేమో అనిపించనూ అనిపిస్తుంది — అనావృష్టి, దుర్భిక్షం విషయంలో.

కుందులోయా, కడప కర్నూలు కాలువ దరీ తుంగభద్ర ఎగువకాలువ ఒడ్డూ, కంభంచెరువు లాంటి కొన్ని చెరువులూ దరువులూ ఉన్న తావులూ మంచివీ, మామంచివీ. అన్నీ అలా లేవు మరి!

ఒక వరిమాత్రమే కాదిక్కడ, ఒక జొన్నా, కొర్రా మాత్రమే కాదు. సగటుగా నిమిషంలో మాఱే ప్రత్తి, వేరుసెనగా, పొగాకూ, మిరపా, పసుపూ లాంటివి కూడా బాగా పండే తావు లనేకం ఉన్నవి.

నల్ల రేగడీ, ఎఱ్ఱ నేలలూ, రెండూ కలగలుపుగా కానవచ్చే చోట్లూ అనేకం ఉన్నవి. వరి — కొన్ని ఎకరాలలో పండుతుండగా ప్రత్తి ఇంకిన్ని ఎకరాలలో పండుతున్నది.

ఈ జిల్లా వైశాల్యం 9,275 చదరపు మైళ్లు కాగా అందులో అడవులు 2,617.4 చదరపుమైళ్ళగా నున్నవి. నల్లమలలు, ఎఱ్ఱమలలువెలిగొండలు ఎన్నెన్నోకొండలిక్కడనున్నవి. ముఖ్యంగా నల్లమల చిక్కటి అటవీ ప్రాంతం. ఈ జిల్లాలో 28.9 శాతం — అటవ్యాకీర్ణమే నాయె మరి!

వెదురు పొదలు, టేకు వ్రూకులూ, చింతల బయళ్ళూ, మద్ది మొద్దులూ, తేనెతెట్టెలూ— రకరకాలుగా ఈ అడవి ఇక్కడివారికి చేతి కావలిగానే వుంటున్నది.

కీకారణ్యంలోకివెళ్లకున్నా అహోబిలం కొండ మీదికి వెళ్లి చీకటి పడిపోగా, గూబల అరుపులతో, వెదుళ్ల సవ్వళ్లతో, కీచురాళ్ల సంగీతంతో సెలయేళ్ళ జారుడు బండలతో అటనట క్రూరమృగాల అరుపుల ఆర్భాటాలతో త్రోవలో ఏపాముంటదగాపై కాలు పడునో అన్న ఆందోళనతో కాలు జారుతూ, పొక్కుతూ పొలుతూ ఎక్కివిగే లోగానే నేనూ నావెంట వచ్చిన మిత్రులూ ఇక కీకారణ్యంలో రాకపోక లెంత కష్టమో మాభాగా వూహించుకో గలిగినాము. అనుకుంటేనే ఒడలు గగుర్పొడుస్తుంది.

అంతయినా నేడు బాగా జనాకీర్ణప్రాంతాలలోనికే లెక్క ఈ ప్రాంతం. జిల్లా జనసంఖ్య 19,08,740. పట్నాలు అనుకునేవి పదహారయినా వానిలో పెద్దవి మూడేనేమో. పల్లెలు మటుకు వెయ్యిపైన తొంభై ఆరున్నవి. వ్యవసాయిక దేశంలో మరి గ్రామాలు కాక నగరాలెక్కువ వుంటాయా?

ఈ జిల్లా సహజసిద్ధంగానే మూడు భాగాలుగా విడివడిన ట్లున్నది. మార్కాపురం, గిద్దలూరు ఒకటి, కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానిపల్లి మరొకటి, కర్నూలు, ద్రోణాచలం, పత్తికొండ, ఆదోని, ఆలూరు తాలూకాలు ఇంకొకటి.

సగటు వర్షపాతం 616.9 మి. మి. అయితే ఒకప్రక్కన మరీ ఎక్కువా, ఇంకోమూల మరీ తక్కువా—ఇలా హెచ్చుతగ్గు లున్నవి.

బాగా వానకురిసే తావులూ, పాడిచినుకులు అకాలంలో పడి వెలిసేచోట్లూ ఉన్నవి. బాగా జలాధారా లున్నవీ, కేవలం మబ్బు తొంగిచూస్తే తప్ప నీటిబొట్టు పుట్టనివీ ఉన్నవి.

మాటవరుసకు బనగానపల్లి దగ్గర కటికవారి కుంట అనే గుట్టమీది పల్లెలో ఎంతలోతు వెళ్లినా నీరు పడవు. 350 అడుగులలోతుదాకా వెళ్లినా పడవట. క్రిందికి దిగివచ్చి నీళ్ళు పైకి కొనిపోవడం మనుషుల తరమా? ఏదేదో చేసి చూచి తుదకు మంచినీటికని ఒక "చక్కరేణి" కట్టించుకున్నారు. అంటే అదో కోనేరులాంటిది. వాననీరు నిలవా అంతే. ఈ సంగతంతా పాపం చెప్తూ, ఆవూరివా రెంతో బాధ వెలిబుచ్చారు. ఆ సమితి అధ్యక్షులు ఆ కోనేటిలాంటిదానికంటె మరో గత్యంతరం కనబడలే దన్నారు.

వనాలూ ఉద్యానాలూ

ఇట్లున్నా మరి నంద్యాలప్రాంతంలో వానలెక్కువేకదా. అక్కడే చుట్టుపట్ల కదళీవనాలూ, మామిడితోపులూ అవీ చూస్తేనే తెలుస్తుంది.

పాణ్యందాపున ఎన్నెన్ని తోటలో వున్నవి మరి. అక్కడి ఉద్యానాలు కేవలం పెంచడమే కాక, దేశదేశాలకూ అంట్లూ అవీ ఎగుమతిచేసేందుకూ ఎంతో ప్రయత్నిస్తున్నారు. ఇక్కడి మాధవరావు సోదరుల తోటలో పండిన మాధవరావ్ పసంద్ అఖిలభారతమామిడిప్రదర్శనాలలో తొలి బహుమతి గెల్చుకొన్నది.

మరి మహానందిచుట్టూ అరటితోటలే. సరే ఇంకాస్త ముందుకు పోతే అటవీప్రాంతమే ననుకోండి.

ఇంతేకాక పశుసంఖ్యకూడా హెచ్చే. ఈ నంది ప్రాంతంలో నందులబలగం ఎక్కువ కావడంతో అబ్బుర మే మున్నది?

మొత్తం జిల్లాలోని పశువుల సంఖ్య 10,05,922. వీటిలో గొర్రెలు, మేకలు 8,49,137. కంబళ్లనేత ఇక్కడ బాగా పాదుకొనడానికి కూడా ఇదే కారణం.

ప్రత్తిపంట బహు జాస్తి. అందుతో జంబుఖానాల మొదలు రకరకాల చేనేత కార్ఖానాలూ అవీ వున్నవి. ఎమ్మిగనూరు, ఆదవేనులు మరి అందుకు ప్రసిద్ధే. మరకదుళ్ళు, తదుపబృంహితాలైన పరిశ్రమలూ ఉన్నవి.

రెండవది వేరుసెనగ పంట గనుక, నూనె మరలూ, నూనెశుద్ధి కర్మాగారాలూ, వనస్పతి తయారు చేసేవీ, బట్టలసబ్బులు చేసేవీ ఇలా వరుసగా వెలయసాగినవి.

ఇక్కడ దొరికే ఖనిజాలూ చాలా ఎక్కువే. ఇనుపచూరు మొదలు, సుద్ద మొదలు, సున్నపురాయి మొదలు బండలూ, పలకలబండలూ మొదలు, పింగాణీమన్ను మొదలు, బెరైట్సు వగైరాల దాకా అనేకం చిక్కుతున్నవి. వీనిని బట్టి కొన్ని కార్ఖానాలూ పెరిగినవి.

ఇంతయినా పెద్ద రైలు 45 మైళ్ళు ఒక కొసన పోతుంది. చిన్నరైలు ఈ జిల్లాలో 224 మైళ్ళు వెడుతుంది. అంతే.

బండిబాటలు చాలానే వున్నవి. ఆయా గ్రామాలకూ గ్రామాంతరాలకూ కూడా బాగా ఎక్కువగానే బాటలు వేశారు. కొన్ని మరి వానలకు మేం పోయినప్పు డంత బాగాలేకున్నా కొన్ని చాలా బాగున్నవి.

ఉన్న ముఖ్యపట్టణాల లాంటివి కర్నూలు, ఆదవేని, నంద్యాల. వీటిలో ఆదవేని బంగారు పోగ లెగసే పట్నం. అట్లని పడుకున్న పిల్లి లేవక పొగరాజని పొవ్వులు లేవా? కావలసినన్ని. ఆ నుడి కారానికి అర్థం వ్యాపారస్థలం గనుక బాగా నగదు ఆడుతూ ఉంటుందనే. సంపన్నత ఉన్నచోటైనా బాగా కనబడుతూ ఉంటుంది.

కొన్నాళ్ళు రాష్ట్రరాజధాని కావడంతో కర్నూలు బాగా పెరిగినది. ఆధునికమూ అయినది. మరొక జిల్లాలో కానరాని కొంగ్రొత్త ఇళ్ళ బారులు కలవిక్కడ. ఏ కాంపులూ, బీ కాంపులూ, సీ కాంపులూ ఇలా రకరకాలవి ప్రభుత్వోద్యోగులకూ వారికీ, పైవారినుండి క్రిందివారి దాకా పన్నెండు వందలదాకా వున్నవంటే అదొక ప్రత్యేకతే అవాలి.

మంచిఆసుపత్రి, అట్టహాసంగా కనిపించే కొన్ని కళాశాలల భవనాలూ, ప్రాచీన వైభవాన్ని చూపే పడిపోయిన కోటా, కొండారెడ్డి బురుజూ, గుమ్మడో లాంటివీ, నేటికీ ఆలయ నిర్మాణేచ్ఛ కలదని సూచించే సాయిబాబా ఆలయం లాంటివీ ఇత్యాదు లెన్నో వున్నవి.

అలనాటి యుద్ధాలూ, పారిపోవడాలూ, కాందిశీకులూ గుర్తుకుతెచ్చే గోపాల్ దర్వాజా లాంటివీ కొన్ని వున్నవి.

మరి ఇన్ని అతి ప్రాచీన మహా క్షేత్రాలూ, కొన్ని ఆధునిక సుక్షేత్రాలూ, కృష్ణ తుంగభద్రాది నదులూ కల తావు కావునవే ఈ ప్రాంతంలో కొంత పురాతన సంప్రదాయచ్ఛాయలు కానవస్తుంటాయి.

మడగజాలవంటి మహాకవులు మహాప్రబంధాల నెన్నిటినో విరచించి, ఈ నేలలో కవితా బీజావాపనం ఏనాడో చేశారు.

మొనమొన్నటిదాకా గద్వాల సంస్థానంఎందరో కొమ్ములు తిరిగిన పండితులనూ, ఘనత కెక్కిన ఘనాపాఠీలనూ, కమ్మని కవితలల్లే కవులనూ, గాయకులనూ, నర్తకీ నర్తకులనూ, దేవదాసీలనూ కూడా ఆకర్షిస్తూ వచ్చింది. అక్కడ సత్కారం అందడం అదొక గొప్పగాభావించేవా రప్పుడు.

అక్కడికి వెడుతూనో, అక్కడినుంచి వస్తూనోవారిలో చాలమంది ఈపట్నంలో విడిసి వర్షాశనాలు వసూలుచేసుకొని, సంపన్నులతో సాహిత్యం (బియ్యం బేడలూ వగైరా స్వయంపాకం అనీ కొన్నిచోట్ల అంటారు)సమాదానం స్వీకరించి, తమ ప్రతిభా పాటవాలను ఇంతో అంతో చాటి వెడుతుండేవారు. అలా నేనూ 1931—32—33 లలో ఈ పట్నం దారిన వెళ్లాను వచ్చాను. గద్వాల జాస్తి వున్నదని చెప్పుకొని కొన్నాళ్ళు మురిసిపోయాను. అప్పటి కింకా పసితనం.

అంతే కాదు, ఇక్కడొక పాఠశాల ఇంకా వున్నది. అప్పు డందులో అయ్యవారిపల్లె శంకరశాస్త్రిగారూ, శ్రీమాన్ వెంకటాచార్యులుగారూ పండితులు, చాలా గొప్పవారూ, మంచివారు. వారివద్ద అక్కడ కొన్నాళ్ళు చదువుకొన్నాను కూడా. ఆ అనుబంధం నేటికీ సడలిపోలేదు.

గద్వాలలాంటివీ, సురపురం, ఆత్మకూరు, వనపర్తి లాంటివీ, దైవందిన్నె లాంటివీ ఎన్నో ఆనాడు విద్వత్కవిగాయకులకు ఆటపట్టులుగా, క్రీడాంగణాలుగా వుంటూ వచ్చినవి. ఎందరినో ఆకర్షించినవి. అలాంటివారి సత్సంగతి ఈ పట్నానికీ దక్కినది.

ఇంతటి సంప్రదాయం, ప్రాచీనతా, పవిత్రతా పైన వేసుకొని కలగలసిపోయిన ఈ ప్రాంతంలో వెయ్యిమైళ్ళు దాదాపు రివ్వున జీపులో పయనించాను.

ఇరవై పైగా వున్న సమితులలో పదిహేడు దాకా చూచాను. దాదాపు అందరు సమితి అధ్యక్షులనూ, చాలమంది సభ్యులనూ, ప్రధానోద్యోగులనూ కలుసుకొన్నాను. ఏవో అక్కడి సంగతులన్నీ వివరంగా తెలుసుకొన్నాను.

మరి మొత్తం జిల్లాలో ప్రధాన సంక్షేమ కార్యకలాపకేంద్రమైన జిల్లాపరిషత్తు వివరాలనూ వానినీ ఆ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి గారితో సుదీర్ఘంగా చర్చించి ఆ సంస్థ పనులూ అవీ కనుక్కున్నాను. ఆసంస్థ వ్యవహారాలను నా యాత్రలో ఎక్కడికక్కడ ప్రత్యక్షంగానూ చూచాను.

ఈ పర్యటనలో అటు వ్యవసాయం, పరిశ్రమలూ, అభివృద్ధి కార్యాలూ ఇలా వరుసబెట్టి రకరకాలవానినీ చూచాను.

ఈ కనుక్కున్న వివరాన్నంతటినీ మీముందుంచడం అసాధ్యమని మీరూ ఎరుగుదురు. మనకున్న పరిమితీ, పరిధి పాఠకులైన మీకు తెలియదా?

కనుకనే చూచాయగా ఈ జిల్లాలో నిన్నా నేడూ జరుగుతున్న మార్పులనూ, చేర్పులనూ, కూర్పులనూ సంగ్రహంగా నయినా సాధ్యమైనంత సమగ్రంగా చిత్రించే ప్రయత్నంచేస్తాను.

ఈ కొన్నాళ్ల పర్యటనలోని పరిచయమే కాదని ముందే తెలియజేశాను కదా! తొలినాటినుంచీ ఈ జిల్లాతో నాకు చాలా సాన్నిహిత్యం వున్నది. ఇక ఈ ప్రాంతాన్నీ, ఇక్కడివారినీ చాలా కాలంగా ఎరుగుదును. ఇక్కడి స్వతంత్ర సమర సంరంభం అదీ స్వయంగా ఎరుగుదును. అలా చాలాకాలంగా వున్న పరిజ్ఞానాన్ని, నేటి పర్యటన ద్వారా మరింతవర్తమాన ప్రత్యక్షానుభవంతో జత చేసి ఈ నాలుగో అయిదో మహా అయితే ఆరో వ్యాసాలు వ్రాయబోతున్నాను.

నమ్మితే ప్రాణమివ్వడం, నమ్మకద్రోహం చేస్తే ప్రాణం తీసుకొనడం — ఇవి రెండే తప్ప ఇక మధ్యేమార్గం ఎరుగని ఈనాసోదరుల మంచి మనసును మరొకమారు స్మరించి ఈ ఉపక్రమణికతో ఇక అసలు కథను ఆరంభిస్తాను.

—విశ్వం



గుమ్మాజ్, కర్నూలు



కొండారెడ్డి బురుజు, కర్నూలు

ముక్కు దిబ్బడేశిందా?
మిస్టాల్ వాడండి!

మిస్టాల్ డ్రాప్స్ —
ఆయాసం, దగ్గులు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి

ఆహా హా! అది అద్భుతంగా వుంది!

మార్టన్స్‌లో అది నిజంగా అంతే! మార్టన్‌యొక్క ఆ వాజాకైన విశిష్టమైన రుచి ప్రతివారినీ అంత మురిపిస్తుంది! మార్టన్స్ మిఠాయిలలోను, టాఫీలలోను శుద్ధమైన, పుష్టికరమైన ద్రవ్యములు మాత్రమే వాడబడ్డాయి. అందుచేతనే అవి అంత రుచి.

రుచిచూచి తీరండి

మార్టన్‌వారి లాక్టోబాన్‌బాన్, క్రీమ్ టాఫీ, పైన్ ఆపిల్ క్రీమ్, రాస్‌బెర్రీ ఫింగర్, ఛాకొలెట్‌ఎకాలు, లెమన్‌బార్లీ, కొబ్బరి, ఛాకొలెట్ క్రంచెస్, ఇంకా అనేక రకాలు.

కాగితంమీద మార్టన్ పేరు గమనించి అవి నిశ్చయంగా శ్రేష్ఠమైన మిఠాయిలని నిర్ధారణ చేసికొనండి.

MORTON

సి & ఇ మోర్టన్ (ఇండియా) లిమిటెడ్
ఉత్తమరకపు కాన్ఫెక్షనరీ, గడ్డపాలు తయారుచేయువారు

ASP.M-14

పూర్తిగా నమ్మదగిన జనతా

అనేక రకరకాల టార్చిలు కలవు... కాని, నాణ్యతలోనేమి, ఆకారంలోనేమి అన్నింటిని మించిన జనతాకు సాటిరాగలది లేదు. దేశరక్షణ శాఖకు చెందిన అన్ని కాంటీన్‌లలోను, పెద్ద దుకాణాలలోను లభ్యం కాగలవు.

JANTA TORCH

గిరి ఫ్లాష్ లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్-1

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టర్
జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, లౌడ్‌స్పీకర్లు గ్యారంటీ. జపాను తయారీ. ప్రపంచ ప్రసారం ఎక్కడైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచ మంతటి స్టేషనులు స్పష్టంగా వినబడునట్లు గ్యారంటీ. పరీక్షానికి సిద్ధంగా పంపబడును. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. అనువైనది, అందమైనది. తేలికైనది. సిబ్బు పెట్టె మాదిరి చిన్నది. 3 సం. ల గ్యారంటీ. డీలక్స్ రకం నం. AM 55 - వెల: రు. 45/50. వి. పి. పి. ఖర్చులు రు. 4. రేడియోకు లెదర్ కేసు రు. 5.
INDOJAP ARTS (AP-49)
P.O. Box 1246, DELHI-6.

దండకారణ్య-బొలాంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

Tender Notice No. KB/52/63.
Dated 13-12-1963.

కొత్తవలస — బైలడిల్లా కొత్త రైల్వే నిర్మాణం సందర్భంలో సివిలియం — కరకవలస స్టేషన్ల మధ్య, సర్వర్పులో స్టీల్ ఎర్క్షు మినహా, మైళ్ళు 89.84 మరియు 89.91 మధ్య అప్రోచెస్‌లో ఫార్మేషన్ పర్కు కలుపుకొని గొప్ప వివిధిమీద మైలు 89.87 (సిహెచ్. 993.42) వద్ద నం. 361 బ్రిడ్జి (3×100' గర్డర్లు) నిర్మింపుటకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు అనుభవముగల కంట్రాక్టర్లనుంచి వాల్తేరు, డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివు ఆఫీసరుచే కోరబడుతున్నవి.

1. డిపాజిట్టు చేయవలసిన ధరావతు సొమ్ము రు. 1018—
2. టెండరుతో చెల్లింపవలసిన సెక్యూరిటీ డిపాజిట్టు. రు.3057—
3. టెండర్లు 24—1—64 మ.3 గం. వరకు తీసుకొనబడి దిగువ సంతకందారుచే అదేరోజు ఎం. 3—30 గం. కు తెరవబడును.
4. కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు డాక్యుమెంట్లు రు 5— (అయిదు రూపాయలు) నగదు చెల్లించి 23—1—64 వరకు ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. సదరు మొత్తము వాల్తేరు ఆర్. ఏఫ్., డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, చీఫ్ కాషియరుకు స్వయంగా గాని మణి ఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రసీదు టెండరు డాక్యుమెంట్ల సప్లయికి ఈ ఆఫీసుకు పంపవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు.
డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు,
దొండపర్తి, వాల్తేరు. ఆర్. ఎన్.

టెండరు నోటీసు

ఈ దిగువ కనబరచిన గవర్నమెంటు ఆస్పత్రులకు 1—4—64 తేది నుండి 31—3—65 తేదీ వరకు కావలసిన ఆహార పదార్థములు వగైరా వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు డూప్లికేటులో గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, అనంతపురము పోలీసు ఆసుపత్రి/పాతవూరు, సి. డి. ఆసుపత్రులకు అనంతపురము డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుగారి చేతను, తక్కిన తాలూకా ఆసుపత్రులకు ఆయా మెడికల్ ఆఫీసరుగార్లు చేతను 6—1—64 వ తేదీ సోమవారం మధ్యాహ్నము 2 గంటల వరకు స్వీకరింపబడును.

1. గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి అనంతపురము.
2. గవర్నమెంటు పోలీసు ఆసుపత్రి అనంతపురము.
3. గవర్నమెంటు సి. డి. ఆసుపత్రి పాతవూరు అనంతపురము.
4. గవర్నమెంటు తాలూకా ఆసుపత్రి హిందూపురము.
5. ,, కదిరి
6. ,, గుత్తి
7. ,, పెనుకొండ
8. ,, ధర్మవరము
9. ,, రాయదుర్గము
10. ,, కల్యాణదుర్గము.
11. ,, ఉరవకొండ
12. ,, తాడిపత్రి
13. ,, మడకసిర

టెండరు పెట్టదలచుకొన్నవారు టెండరు ఫారములు పెట్టు ఒకటికి రు. 5— ఐదు రూపాయల వంతున గవర్నమెంటు ట్రెజరీలోగాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్రాంచి) లోగాని రిజర్వు బ్యాంకులోగాని చలానుద్వారా "XXIII మెడికల్ మిసిలేనియస్" ఖాతాకు జమకట్టి, టెండరు ఫారములు, టెండరు షరతుల కాపీలు షెడ్యూలు కాగితములు ఆయా ఆఫీసులలో పనిచేయు కాలములలో సెట్టు ఒకటికి రూపాయి పైసలు అమ్మకపుపన్ను నగదుగా చెల్లించి పొందవచ్చును. మొత్తము ఎనిమిది గ్రూపుల వస్తువులకు ఒక్కొక్క గ్రూపుకు వేర్వేరు ఫారములయందు వేర్వేరు డిపాజిట్లతో టెండరు దాఖలు చేయవలెను.

1—10—63 వ తేదీన గాని ఆ తరువాత గాని తహసీల్‌దారుగారిచే సంతకము చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్లు, టెండరులకు జతపరచవలెను.

మొదటి గ్రూపు వస్తువులకు మాత్రము టెండరు పెట్టదలచుకొన్న వారు రు. 10000 (పదివేలు) మిగతా రెండునుండి ఎనిమిదవ గ్రూపు వస్తువులకు మాత్రము టెండరు పెట్టదలచుకొన్నవారు రు. 5000— (అయిదువేలు) మొత్తము ఎనిమిది గ్రూపు వస్తువులకు టెండరు పెట్టదలచుకొన్నవారు రు. 15000— (పదునైదు వేలు) కు తక్కువ గాకుండా సాల్వెంటుగా నుండవలెను. ఈ నిబంధన ముప్పదికి లోపుగా పడకలుగల చిన్న ఆసుపత్రులు అనంతపురము పోలీసు ఆసుపత్రి, గవర్నమెంటు తాలూకా ఆసుపత్రి, కల్యాణదుర్గము, ధర్మవరము, పెనుకొండ, తాడిపత్రి, మడకసిర, ఉరవకొండల విషయములలో సడలింపబడును.

ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు సర్టిఫికెట్లను టెండరుతో జతపరచవలెను.

(సం) యం. పి. శర్మ,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, అనంతపురము.
Ad. 1851/63-1.

తంతి తపాలాశాఖకు ప్రత్యేక మంత్రి

నియామకం అవసరమని సూచన

(మన విలేఖరి)

రాజమండ్రి, డిసెంబర్ 16:— భారత తంతితపాలాశాఖ ఉద్యోగుల జాతీయసమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులు మొన్న విశాఖపట్టణంనుంచి ఇక్కడకు వచ్చారు. ఆంధ్రసర్కిల్ తపాలాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పి. హెచ్. వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ఆయనకు స్వాగతంచెప్పారు.

విక్రమహాలులో సాయంత్రం జరిపిన సభలో పరి మండలంలోని తంతితపాలాశాఖల వేర్వేరు విభాగాలప్రతినిధుల సమావేశం రాజమండ్రి పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షతన జరిగింది.

శ్రీ టి.వి.వి. సత్యనారాయణమూర్తి (తపాలా విభాగం) శ్రీ జి. వి. ఎల్. ఎన్.ఆచార్య (ఆర్. ఎం. ఎస్.) స్వాగతపత్రాలు చదివారు. వాటిలో రాజమండ్రి తంతితపాలాశాఖ ప్రధానకార్యాలయాలు మూడుచోట్ల వేరుగా వుండి వాటి భవనాల అద్దెక్రిందనెల 1కి 1,045 రూపాయలు చెల్లిస్తున్నారని చాలా అసౌకర్యంగా వున్నాయనివా రన్నారు. పోస్టాఫీసు భవనం కూలిపోతుం దేమోననే భయంతో సూపరింటెండెంటుఆఫీసు మేడమీదినుంచి వేరేభవనంలోకి మార్చి పనిచేయిస్తున్నారని, పోస్టాఫీసు ప్రమాదకరమైన ఆభవనంలోనే పని చేస్తోందనీ కూడ వివరింపబడింది. ఈ ఆఫీసు లన్నీ ఒకేచోట కేంద్రీకరింపబడినట్లయిన ఉద్యోగులకూ ప్రజలకూ సౌకర్యంగా ఉండగలదన్నారు. స్వంతభవనం నిర్మించుకొనడం అవసరమనీ రాజమండ్రిలో ఇప్పుడు 500 టెలిఫోన్లు ఉన్నావిటీ ఇంకా రెండువందలఫోన్లుకావాలని ప్రజలు పెట్టుకొన్న దరఖాస్తులు ఉన్నాయని 1,800 ఫోన్లు నిర్వహించగలశక్తి ఈ కేంద్రానికి ఉన్నా విస్తరణ జరగడంలేదనీ కూడ వచించారు.

రంప చోడవరంలో పోస్టాఫీసు తుడిగొహానికి నెలకు మునుపు రు. 7—50 నయాపైసలు సుమారుయిప్పుడు రు.0—81 నయాపైసలకు తగ్గింపబడిందనికూడా స్వాగతపత్రంలో తెల్పారు.

తెలుగులో మనియార్డరు ఫారాలు

శ్రీయుతులు ఎ. వెంకట్రావు (ఆర్. ఎం. ఎస్), ఎస్. రంగారావు (తంతి), టి. వి. రెడ్డియాచారి (టెలిఫోను), పి.ఎస్.ఎన్. రాజు (శ్రీకాకుళం) కె. వి. ఎల్. నరసింహమూర్తి, (అమలాపురం). మైనంది వ్యవహారాల్లో తమకు కలుగుతున్న ఇబ్బందులు, ఫారముల కొరత, పనిచేసే ఉత్సాహం పుట్టించని వాతావరణం, సౌకర్యాలు లేకపోవడం, ప్రమోషన్ల అత్యవసర పరిస్థితి పేరులో లేకుండా చేయ్యడం మొదలైన విషయాలను గూర్చి ప్రసంగించారు. వారంత నిత్యావసరధరలను ప్రభుత్వం అదుపులోనైనా పెట్టాలి, లేకపోతే జీతాల నైనా పెంచాలి అని వాదించారు. మనిఆర్డరు ఫారములు తెలుగులోనే వెయ్యా లన్నారు.

శ్రీ పి. ఎస్.-ఆర్. ఆంజనేయులు తంతి తపాలాశాఖ కార్యాలయాలకు స్వంతభవనాలు, సిబ్బందికి నివాసగృహాలు, ఫారముల కొరత, ఆ రణలో కలిగే అనర్థాలు డిపార్టుమెంటు విభజనలో సంస్కరణ ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. రాజమండ్రి హెడ్ పోస్టాఫీసు భవనం దుస్థితి పోస్టల్‌డిపార్టుమెంటుకే అగౌరవమనీ శ్రీ ఆంజనేయులు వక్కాణించగా, సభలో హర్షధ్వానములు చెలరేగాయి.

1963—64సంవత్సరం అంచనాల ప్రకారం తంతి తపాలా శాఖకు 16 కోట్ల రూపాయలు మిగులు ఉంటుందని తేల్చారనీ, గత సంవత్సరం అంచనా 10 కోట్లుకాగా, 18 కోట్లు మిగిలిందనీ, అందుచేత, ఈ సంవత్సరం 25 కోట్లు వికరంగా మిగులవచ్చనీ, ఎంత మిగిలితే ఏం ప్రయోజనం ? తంతి తపాల సిబ్బందికి విద్య, వైద్య వసతి, ప్రయాణ సౌకర్యాలు కలిగించకపోవడం అన్యాయమనీ, 56 కోట్ల విలువఉన్నా భవనాలైనా నిర్మించకపోవడం ప్రభుత్వనిర్లక్ష్యమునకు తప్పుదనీకూడా ఆయన చెప్పారు.

తంతి తపాలా శాఖకు ప్రత్యేకంగా ఒకమంత్రి ఉంటేగాని, తంతి తపాలా టెలిఫోన్ల వారి ఇబ్బందులు తొలగవనీ, రైల్వే శాఖకు ఎటువంటి సౌకర్యాలు, ఖర్చులు చేస్తున్నారో అలాగే ఈ శాఖకు చెయ్యాలనీ, శ్రీ ఆంజనేయులు అన్నారు.

పనిలో చేరిన ప్రతి ఉద్యోగి విరమించేలోగా కనీసం రెండు ప్రమోషన్లయినా పొందే అవకాశం కలిగించాలనీ, ఖాళీలు త్వరత్వరగా భర్తీ చెయ్యాలనీ, జాతీయ సమాఖ్య రాజమండ్రిలో తెలిసిన ప్రతి విషయంపైనా శ్రద్ధగా పనిచేస్తుందనీ చెబుతూ శ్రీ ఆంజనేయులు ఉపన్యాసాన్ని ముగించారు.

ఏలూరు హిందీ ప్రేమీమండలి కార్యవర్గం

ఏలూరు, డిసెంబరు 15 :— స్థానిక హిందీ ప్రేమీమండలిసర్వసభ్య సమావేశంహిందీ మహావిద్యాలయము(రామచంద్రరావు పేట)లో జరిగింది. సభకు శ్రీ శీర్ల బ్రహ్మయ్య అధ్యక్షత వహించినారు. శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు (కార్యదర్శి) వార్షిక నివేదికను చదివారు. జమా ఖర్చులు, బడ్జెట్లు ఆమోదించబడినవి.

కొత్త కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.

శ్రీయుతులు శీర్ల బ్రహ్మయ్య: అధ్యక్షుడు, డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావు, శ్రీ మంతుల వెంకటేశ్వరరావు: ఉపాధ్యక్షులు, విన్నకోట వెంకటేశ్వరరావు: ప్రధాన కార్యదర్శి, పంచకర్ల వెంకటేశ్వరరావు: సహాయ కార్యదర్శి, అద్దంకి శ్రీరంగాచార్యులు, కె. రాజనాగలింగయ్య, వాసా కోటయ్య, పువ్వుల ఈశ్వరరావు, యం. వెంకటేశ్వరరావు, బి. వి. చలపతిరావు, ఎన్. సత్యనారాయణ, జనాబ్ అబ్దుల్ గనీసాహెబ్, అలవా సూర్యనారాయణ, కుమారి నేతి ఉషాబాల సభ్యులు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర శాఖకు ప్రతినిధులుగా శ్రీయుతులు పటగర్ల రామమోహనరావు, కూనపరెడ్డి రామకృష్ణారావు, కుమారి వి. సుభద్ర, శ్రీమతి సీతాకల్యాణి, శ్రీమతి కె. నాగకమల, శ్రీమతి ముక్తేవి భవరాంబ, వాగిసెట్టి రాజారామమోహనరావు, కుమారి నారిసెట్టి నాగమణి, కాపు కృష్ణారావు, రాఘవేంద్రరావు ఎన్నికయారు.

గుంటూరుజిల్లా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి వి. శ్రీనివాసాచారి బహుమతి ప్రదానం గావిస్తున్న దృశ్యం. జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. యం. రాధాకృష్ణ నాయర్, మునిసిపల్ కమిషనర్ శ్రీ బషీర్ అహ్మద్‌ఖాన్ ఈ చిత్రంలో వున్నారు.

విశాఖ ప్రేమసమాజం స్థాపకునికి జోహార్లు

విశాఖపట్నం, డిసెంబరు 17:— ప్రేమసమాజ స్థాపకులు స్వర్గీయ శ్రీ మారెడ్డి సత్యనారాయణ "సంస్మరణదినం" అమిత భక్తి ప్రపత్తులతో మొన్న స్థానిక ప్రేమసమాజాశ్రమంలో జరిగింది. వేకువ జామున నగర సంకీర్తనంతో కార్యక్రమం ప్రారంభమయింది. ఉదయం శ్రీ సత్యనారాయణసమాధివద్ద ప్రార్థన జరుపబడిన పిదప వందలాది పేదజనులకు ఆతిథ్యమివ్వబడింది.

సాయంత్రం శ్రీ చేబ్రోలు వెంకట సోమయాజులు అధ్యక్షతను పెద్దసభ జరిగింది. స్వర్గీయ మారెడ్డి సత్యనారాయణ జీవిత విశేషాలగురించి వివరిస్తూ సభాధ్యక్షులు ప్రేమసమాజంతో గత 33 యేళ్ళనుండి తనకుగల సంబంధాన్ని పురస్కరించుకొని సమాజప్రారంభ దశలో జరిగిన అనేక సంఘటనలను పేర్కొన్నారు.

శ్రీ వి. విజయభూషణరావు, శ్రీ జి. రఘుణ, శ్రీ గెడ్డం సన్యాసిరావు, శ్రీ శశిభూషణదాసు, స్వర్గీయ సత్యనారాయణ గుణగణాలను పేర్కొంటూ ప్రస్తుతించారు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన శ్రీ సత్యనారాయణ 33 యేండ్ల క్రితమే, యెవరూ వూహించని జాతి మత విచక్షణలేని సేవాసంస్థను స్థాపించటం, భారతచరిత్రకే అపూర్వమని వుపన్యాసకులు పేర్కొన్నారు.

సమాజ కార్యదర్శి శ్రీ దమ్ములూరి సన్యాసి అభినందన సమర్పించిన అనంతరం దైవభజన జరుపబడింది.

శిల్ప పారిశ్రామికులకు వృత్తిపన్ను మినహాయింపు

పెదపాడు బ్లాక్ సభ అభ్యర్థన

పెదపాడు, డిసెంబరు 17:— పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మాలే వెంకట నారాయణ అధ్యక్షతను పెదపాడు బ్లాక్ శిల్ప పారిశ్రామికసంఘ సర్వసభ్యసమావేశం జరిగింది. ప్రదేశ్ కార్యదర్శి శ్రీ నలబాటి ప్రారంభోత్సవం చేశారు, జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ అంకలపల్లి వీర్రాజు, ఏలూరు పట్టణ సంఘాధ్యక్షుడు శ్రీ ఇంజవరపు రామాచార్యులు, శ్రీ వెంగళేటి వెంకటాచార్య, కార్మికసంఘ నాయకుడు శ్రీ కొప్పుల సత్యనారాయణ, శ్రీ కొమ్మూ రామచంద్రరావు, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ సరహరిశెట్టి సూర్యనారాయణ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ వెంకటరత్నం, ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ కాశిం ప్రసంగించారు.

జిల్లాలో బియ్యం చౌకడిపోల్ని తెరవాలనీ, వృత్తిపన్నులు, యిండ్లపన్నులు, లేకుండా చేయాలనీ, లైసెన్సులు, వ్యక్తిగత అప్పులు సత్వరంగా యిప్పించాలనీ, చదువుకొనిన స్వర్ణకారుల బిడ్డలకు వుద్యోగాలు కల్పించాలనీ సమావేశం తీర్మానించింది.

పిమ్మట కార్యవర్గము ఎన్నుకొనబడినది: అధ్యక్షుడు: శ్రీ పెదపాటి రామమోహనరావు. కార్యదర్శి శ్రీ పి. చిరంజీవరావు, కోశాధ్యక్షుడు: శ్రీ పేకి సీతారామయ్య. సభ్యులు: శ్రీయుతులు నవర నారాయణమూర్తి, పెదపాటి సత్యనారాయణ, కేశవకుర్తి వీరభద్రయ్య, పెంటపాటి వెంకటేశ్వరరావు, సింహాద్రి రంగాచార్యులు, డొంక అప్పలరాజు, డోరా రామాచార్యులు, నాగమల్లి బ్రహ్మం.

శ్రీ గొన్నాబత్తుల కనకరాజు కృతజ్ఞత చెప్పారు.

గణపవరం సమితిలో గ్రామస్థులకు సౌకర్యాలు

కొత్తబడ్జెట్టులో నిధి కేటాయింపు

ఏలూరు, డిసెంబర్ 17:— రహదారుల అభివృద్ధికి 30 వేల రూపాయలు, వ్యవసాయాభివృద్ధికి 68 వేల రూపాయలు, బావుల సబ్సిడీ పథకంకింద 10,500 రూపాయలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దాని సిబ్బందివసతి గృహాలకు 45వేల రూపాయలు 1964—65 బడ్జెట్టులో కేటాయిస్తూ గణపవరం పంచాయతీ సమితి ఆమోదించింది.

రైతులకు రసాయనిక ఎరువుల నిమిత్తం అప్పులకు 20వేల రూపాయలు మంజూరుచేయడమైనది. గ్రామాలలోని చెరువులచుట్టూ తీగె వేయించడానికి నిడమర్రుకు ఎనిమిదివేల రూపాయలు వెలగపల్లికి నాలుగువేల రూపాయలు మంజూరు చేయబడినవి. చెరువుల మరమ్మత్తు నిమిత్తం గొల్లపాడుకు 8,500 రూపాయలు, చేబ్రోలుకు ఏడువేల రూపాయలు మంజూరు చెయ్యబడినవి.

జిల్లాకలెక్టర్ శ్రీ జి. ఆర్.నాయర్ ఉత్తరువుల ననుసరించి జిల్లాలోని అన్నిబ్లాకులలో క్యూములేటివ్ డిపాజిటు కార్యక్రమం అమలు జరుపబడుతున్నది. ఈనెలకు 2,500 రూపాయలు గరిష్ఠపరిమితి నిర్ణయించడమైనది.

శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రభుత్వ సెలవురోజుగా ప్రకటించాలని అభ్యర్థన

రేపల్లె, డిసెంబరు 17:— రేపల్లె పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి మొన్న జరిపారు. శ్రీరాములు ఛాయాచిత్రాన్ని అలంకరింపబడిన శకటంపై మేళతాళాలతో వూరేగించారు. పిమ్మట సభ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో జరిగింది. సభకు శ్రీ తడవర్తి రామమోహనరావు అధ్యక్షతవహించారు.

మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, శ్రీ నేతి వెంకటరమణ, శ్రీ మేకా రామకోటేశ్వరరావు, కౌన్సిలర్లు శ్రీ ఆలపాటి వీరాంజనేయులు, శ్రీ వడ్లమూడి జనార్దనరావు, శ్రీ బొలిసెట్టి వీరాంజనేయులు ప్రభృతులు శ్రీరాములు తమ ప్రాణత్యాగంచేసి ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపించిన ఘట్టాన్ని గురించి ప్రసంగించారు.

అనంతరం శ్రీరాములు కన్నుమూసిన డిసెంబర్ 15 వ తేదీని సెలవుదినంగా నిర్ణయించవలసిందని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు.

రాజమండ్రిలో

రాజమండ్రి, డిసెంబరు 17:— ఇక్కడి ఆంధ్రమహిళాగానసభలో శ్రీ టి. శివరావు అధ్యక్షతను అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి నిరాడంబరంగా మొన్నజరిగింది. గానసభబాలికలు లోకశాంతిప్రార్థనలు చేశారు.

శ్రీ అవసరాల కామరాజు పంతులు, శ్రీ ఎం. వి. ఎస్. సూర్యనారాయణమూర్తి, శ్రీమతి వేదుమూరి శేషమ్మ అమరజీవి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రావతరణంకోసం చేసిన అపూర్వత్యాగాన్ని ప్రశంసిస్తూ వారి ఆశయాలైన దీనోద్ధరణ వృద్ధి, గ్రామాభివృద్ధికార్యక్రమాల్లో అందరూ నడుంకట్టి నిస్వార్థ ప్రజాసేవ చెయ్యాలని చెప్పారు.

సత్తెనపల్లిలో

సత్తెనపల్లి, డిసెంబరు 18:— అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంత్యుత్సవం స్థానిక గాంధీచౌకులో ఆయన విగ్రహంవద్ద జరుపబడింది. పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొప్పురావూరి వెంకట్రామయ్య ఛాయాచిత్రావిష్కరణ జేశారు. శ్రీ చేపూరి గురుపాదం కర్పూరహారతి వెలిగించారు. శ్రీరాములు జీవితవిశేషాలు తెలియజేశారు. జనగణమన గీతంతో కార్యక్రమం ముగింపబడినది. ఫలహారాలు పంచిపెట్టబడినవి.

విశాఖపట్టణంలో

విశాఖపట్టణం, డిసెంబర్ 18:— అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి యిక్కడ శ్రీ గాంధీమెమోరియల్‌కాలేజీలో వైభవంగా జరిగినది. శ్రీ కర్రి అచ్యుతరామారావుకవి సభకు అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నూతి నారాయణరావు శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం, రాష్ట్రావతరణ, విద్యార్థులు కర్తవ్యంపై ఉపన్యసించారు.

శ్రీ పి. రామారావు, శ్రీ ఓబ్బగంటి సోమేశ్వరరావు, శ్రీ హరిహరరావు, శ్రీ వి. వి. రామారావు, శ్రీ టి. ఆర్. రామానుజయ్య అమరజీవి కార్యదీక్ష, సేవానిరతికి జోహారులర్పించారు.

ఎస్. లలితకుమార్, ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి విద్యార్థులక్ష్యమే అవసరమని చెప్పారు. పిమ్మట ప్రిన్సిపాల్ "ఆచార్య" నూతి నారాయణరావు గురువర్యులు శ్రీ అవధానుల సూర్యనారాయణ సత్కరించారు. అధ్యక్షులచే "బాలవాణి" వ్రాతపత్రిక ఆవిష్కరించినారు. ఆయన పత్రికా ప్రాశస్త్యం, శ్రీరాములు జన్మదిన ప్రాశస్త్యం గూర్చిచెప్పారు. శ్రీ పి. రామారావు వందన సమర్పణచేశారు.

ఆయుర్వేద వైద్యునికి సన్మానం

విజయవాడ, డిసెంబర్ 16:— విద్యాధరపురంలో శ్రీ వెంకట రమణ ఆయుర్వేదనిలయ వరణలో 13 వ తేదీని జరిగిన శ్రీ ధన్వంతరీ జయంత్యుత్సవ సందర్భంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, బాలజ్యోతిఔషధాలయ నిర్మాత శ్రీ పిల్లా అప్పల నరసయ్య పాత్రుడు కు శ్రీ కాకర్లపూడి వెంకటరాజు సన్మానంచేశారు. శ్రీ కంచెర్ల సుబ్బనారాయణ అండ్ పార్టీ నాదస్వర కచ్చేరి జరుపబడింది.

సభకు శ్రీ చక్రవర్తుల నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. వేదాశీస్సుల అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీకవిరాజ మోహన్ సభను ప్రారంభించారు. శ్రీయుతులు ప్రకాశ చంద్ర శతపతి, కొప్పురావూరి సత్యనారాయణకవి, పిళ్లా వెంకటరత్నకవి, మందరపు సత్యాచార్యకవి, మాధవపురి వెంకటరత్నకవి, గ్రె సత్యనారాయణ గుప్తకవి, మరికొందరు శ్రీ పాత్రుడు గుణగణములను ఆయుర్వేదసేవను ప్రశంసించారు.

శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య సన్మానపత్రము చదివారు. శ్రీ నాజరుగారు పట్టువస్త్రాలను బహూకరించారు. శ్రీ వెంకటరాజు ధన్వంతరి రజత విగ్రహం బహూకరించారు. అనేకమంది పురప్రముఖులు శ్రీపాత్రుడును పుష్పమాలాంకృతులను చేశారు.

సన్మానితులు ఉచితరీతి సమాధానము చెప్పారు. సభానంతరం నాజరు పార్టీవారు "బొబ్బిలి యుద్ధం" బుర్రకథ చెప్పారు.

రెడ్‌క్రాస్ సేవలో బాలికల ముందడుగు

సప్తాహోత్సవంలో క్వీన్ మేరీస్ స్కూలుకు అభినందనలు

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 17:— జూనియర్ రెడ్‌క్రాస్ వారోత్సవ సమాప్తి సందర్భంగా స్థానిక క్వీన్ మేరీస్ సెకండరీ, ట్రెయినింగ్ మహిళా విద్యాలయంలో గత సాయంత్రం ఉత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు కొ ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవ సందర్భంగా బాలికలు తయారు చేసిన వస్తువుల ప్రదర్శనం దర్శకులను విరివిగా ఆకర్షించింది.

రెడ్‌క్రాస్ సంఘ బాలికలు సైనిక వందనం సమర్పింపగా ప్రధానోపాధ్యాయిని స్వీకరించారు. శ్రీమతి ధనభాగ్యం నివేదిక సమర్పించారు. విద్యాలయంలో వున్న 900 బాలికలలో చాలామంది రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులే అని ఆమె అన్నారు.

ప్రభుత్వ ఘోషా ఆస్పత్రిలోని శిశువుల పాలు పంపకం, పట్నంలోని ఆస్పత్రిలోని రోగులకు సహాయం, వారి బంధువులకు ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాసిపెట్టడం యీ విద్యార్థినుల సేవా కార్యక్రమం అని ఆమె వాకొన్నారు.

పోగడ ఈమ సంస్థ దేశ రక్షణ నిధికి రు. 250 లు విరాళ మిచ్చిందని అన్నారు. జిల్లా విద్యాశాలలోను, 1958 లో సిమ్లాలో జరిగిన అఖిలభారత విద్యాశాలలోను తమ జూనియర్ రెడ్‌క్రాస్ శాఖ విరివిగా అత్యుత్సాహంతో పాల్గొన్నదని ఆమె వక్కాణించారు. ఈ వారోత్సవ సందర్భంగా ఆమె రెడ్‌క్రాస్ సంఘం దేశరక్షణ నిధికి రు. 250 లు పోగుచేయ కలిగిందని ఆమె నిధిని కలెక్టరుకు అందచేసే నిమిత్తం సభాధ్యక్షునకు సమర్పించారు.

లార్డ్ పెంట్లండ్ పతకం కుమారి ఆరిణికి, 12 వ తరగతి పబ్లిక్ పరీక్షలో స్కూలులో కెల్ల అగ్రశ్రేణిలో ఉత్తీర్ణురాలైనందుకు అధ్యక్షుడు బహూకరించారు.

అత్యుత్తమ స్కూలుకు సేవా కార్యక్రమాలు సాధించిన కల్పుగుతున్నందుకు స్కూలు రెడ్‌క్రాస్ సంస్థను, విశాఖ రెడ్‌క్రాస్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ బి. వి. శ్రీనివాసరావు అభినందించారు.

సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

కొడుకును చంపిన ఆరోపణపై తండ్రి అరెస్టు

రేపల్లె, డిసెంబర్ 17:— తన కుమారుని చంపాడనే ఆరోపణపై తండ్రి రాపూరు వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టుచేశారు. ఇతడు మొఖుట్లో పరారీ అయినాడు. ఇండియన్ పీనల్‌కోడ్ 302 సెక్షన్‌క్రింద పోలీసువారు కేసు పెట్టారు. (మ. వి.)

ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్ కమిటీ సమావేశం

బందరు, డిసెంబర్ 17:— నేత్ర, గణిత శాస్త్ర వ్యవహారాలకు సంబంధించిన ఉపసంఘం (ఇండియన్ స్టాండర్డ్స ఇన్‌స్టిట్యూట్, ఢిల్లీ) యిక్కడ ఆంధ్రసైంటిఫిక్ కంపెనీలోను, రెవరెండ్ పెల్‌హాం బంగళాలోను సమావేశమైంది.

బందరు రోటరీక్లబ్ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం జరిగిన సభలో ఆంధ్ర సైంటిఫిక్ జనరల్ మేనేజర్ శ్రీ వై. ఎన్. నారాయణ (క్లబ్ వైస్ ప్రెసిడెంటు) అతిథులను సభికులకు పరిచయం చేశారు.

రక్షణ పరిశోధనశాఖ డైరెక్టర్ డాక్టర్ సి. ఎస్. రావు (డేరాడూన్) ఇండియన్ స్టాండర్డ్స ఇన్‌స్టిట్యూట్‌ను గూర్చి ప్రసంగించారు. నాల్గవ ప్రణాళికాంతానికి మనకు సరిగా కావలసినవి 120 కోట్లరూపాయల పనిముట్లనీ యిప్పుడు మనదేశం అయిదుకోట్లరూపాయల పనిముట్లు ఉత్పత్తి చేసుకుంటున్నామని ఆయన చెప్పారు.

రొటేరియన్ టి. ఉమామహేశ్వర (వర్క్సు మేనేజర్, ఎ. ఎస్. సి) వందనసమర్పణ చేశారు.

టైపురైటింగులో పోటీలు

పాలకొల్లు, డిశంబరు 17:— ఈనెల 28, 29 తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా, భీమవరంలో జరుగబోయే ఆంధ్రప్రదేశ్ వాల్జివ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ల మహాసభ సందర్భంలో 27 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలనుంచి టైపురైటింగు (ఇంగ్లీషు)లో పోటీలు జరుపబడును.

వివరాలకు శ్రీ యారంకి సూర్యనారాయణ, కార్యదర్శి పశ్చిమగోదావరిజిల్లా, ఇన్‌స్టిట్యూట్స్ ఎసోసియేషన్, పాలకొల్లు.

ఒంగోలులో శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

ఒంగోలు, డిసెంబర్ 17:— ఒంగోలు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఈనెల 30 వ తేదీనుంచి జనవరి 7 వ తేదీవరకు శ్రీ త్యాగరాజస్వామి మందిరమందు శ్రీ తల్లావజ్ఝల శివశంకరస్వామి ఆధిపత్యాన జరుగుతవి. గోష్టిగానం ఉపన్యాసాలు, భజన, సంగీత కచేరీ, హరికథలు జరుగుతవి.

దేవాలయాలలో హరిజన అర్చకుల నియామకం

అభ్యర్థులు లేరని మంత్రిణి ప్రకటన

ఒంగోలు, డిసెంబరు 18:— దేవాలయాలలో అర్చకులుగా పనిచెయ్యటానికి హరిజనులు ముందుకు వస్తే, వారిని నియమించడానికి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదనీ, అర్చకశిక్షణపొందిన హరిజనులు తనదృష్టికి యింతవరకు రాలేదనీ, హరిజనులకు అర్చకశిక్షణ యివ్వడానికి, ప్రత్యేకశిక్షణకేంద్రములను స్థాపించే ఆలోచన ప్రభుత్వానికి ప్రస్తుతం లేదనీ దేవాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి స్థానిక ఆంధ్రప్రభ ప్రతినిధితో అన్నారు. యాదగిరి, తెనాలి, సింహాచలంలోని శిక్షణ కేంద్రాలలో హరిజనులుశిక్షణార్థం ప్రవేశించడానికి ఎట్టి ఆటంకంలేదని కూడ ఆమె అన్నారు. ప్రస్తుతము అర్చకులుగా శిక్షణపొందుతున్న హరిజను లున్నట్లు తమకుతెలియదనిమంత్రిణి ఒకానొక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అర్చకులుగా పనిచెయ్యటానికి శిక్షణపొందినవారుగాని, శిక్షణపొందుతున్నవారుకాని హరిజనులు లేనందున యిప్పట్లో హరిజన అర్చకుల నియామకానికి, అవకాశంలేదన్నేగదా అనే ప్రశ్నకు, మంత్రిణి ఔనని జవాబుచెప్పారు.

భద్రాచలం, శ్రీరామాలయంలో పని చురుకుగా జరుగుతున్నదనీ యింకా నాలుగైదు పనులు మిగిలియున్నవనీ ఆమె అన్నారు. పని పూర్తియగుటకు కొంతకాలం పట్టవచ్చునని మంత్రిణి వాకొన్నారు.

తాను తిరుపతి వెడుతూ, మార్గమధ్యంలో నున్న ఒంగోలులో ఆగానని, గుంటూరుజిల్లాలో నర్సారావుపేట, సత్తెనపల్లి, ఒంగోలు తాలూకాలు చూడలేదనీ, మరొకమారు ప్రత్యేకంగా చూడగలననీ మంత్రిణి అన్నారు.

ఒంగోలులోని దేవాలయాలు ఒంగోలు రాజుల హయాములో నిర్మింపబడినవని, ఒంగోలు దేవాలయాలకు ప్రత్యేక చరిత్రగలదని; ఆంధ్రప్రభ విలేఖరి అనగా, ఒంగోలు దేవాలయాలను తప్పక చూడకలనని మంత్రిణి అన్నారు.

అనంతరం ఆమె కొత్తపట్నం వెళ్లి ఆదికేశవస్వామి ఆలయము, రాజగోపాలస్వామి, నాగేశ్వరస్వామి ఆలయాలను దర్శించారు, దేవాలయాల అధికారులు, ఆమెకు ఆలయమర్యాదలతో స్వాగతమిచ్చారు. దేవాలయముల కట్టడములను, శిల్పములను మంత్రిణి ప్రశంసించారు.

శ్రీయుతులు జి. సుబ్బారెడ్డి (డిప్యూటీ కమిషనరు), కె. గోపాలన్ (అసిస్టెంటు కమిషనరు), కె. పురుషోత్తం (యిన్‌స్పెక్టరు) మంత్రిణి కార్యక్రమములో పాల్గొన్నారు, ఒంగోలు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పోతుల చంచయ్యమంత్రిణి గౌరవార్థము విందుచేశారు.

మంత్రిణి సపరివారంగా తిరుపతి వెళ్ళారు.

ఒంగోలు కొండమీద బంగారావట్ల శ్రీయుతులు టి.చక్రారెడ్డి, పోతుల చంచయ్య, తాతా వీరరాఘవస్వామి మంత్రిణికి స్వాగతమిచ్చారు.

నిడుబ్రోలులో సైకిలి టైరులకు గిరాకీ

నిడుబ్రోలు, డిసెంబరు 16:— నిడుబ్రోలు, పొన్నూరు. పట్టణాలలో సైకిల్, రిక్షా టైర్లకు గిరాకీ ఏర్పడింది. 9 రూపాయలనుంచి రకం వారీగా 12—50వరకు టైర్లు అమ్ముతున్నారు, రిక్షా టైర్లు రు 16వరకు ఉన్నది.

ఉత్పత్తిదారులనుండి సరాసరి కోటాలు కలిగిన స్థానిక డీలర్లు కొరత సృష్టించి, అధిక లాభార్జన చేస్తున్నారని అనుకుంటున్నారు, వీటి పై రేట్లు కంట్రోలు విధించాలని ప్రజలుఆందోళన చేస్తున్నారు. వాస్తవంగా వీటికి నిర్ణయించిన ధర రు 7—50నుండి 9—00వరకు తరగతులవారీగానున్నట్లు చెబుతున్నారు. రిక్షా టైర్లధర 12—00లు. ధరలపట్టికలను ప్రదర్శించాలనే నిబంధన సైకిల్ షాపులకుకూడా వర్తింప జేయాలని ప్రజలు అంటున్నారు.

కాస్ఫో
లాజెంజెస్
దగ్గులను
నిలుపును

APHALI
అఫాలి
ఫార్మస్యూటికల్స్ లి.,
స్టేషన్ రోడ్, అహమదునగర్
AYD. 1313 TEL
ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. దుర్గా డ్రగ్ స్టోర్సు.
నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ—2, కృష్ణాజిల్లా.

ఉత్కృష్టమైనవి...
మీకు ప్రియమైనవి, ఘనమైన పాటికొరకు. అన్నిటికంటె విశిష్టమైనది — బాంబే వులెన్ మిల్సువారి వున్ని—"కోల్" గుర్తుకలది. అనన్యమైన వైవిధ్యమును, అందమును, బాంబే వులెన్ మిల్సువారి ఆర్లిక వున్ని లేక టెరిలీన్ మిశ్రమ వున్నివిగాని ఎన్నుకొండి. అందమైన 10 రంగులలో లభ్యమగును. కృంగు నితో రకము, పక్కా రంగు, ముడుగువడదు.
బాంబే వులెన్ వారి వస్త్రములు
'TERYLENE' Polyester ICI Fibre
ది బాంబే వులెన్ మిల్సు ప్రైవేట్ లి.
20, హమామ్ వీధి, బొంబాయి-1

మేము సరిగ్గా చెప్పుతుంటాము, అట్లాగే అనుకోకండి, ఇది వినండి.
అబ్రేసివ్ రేణువులు (ఉదాహరణకు సాండర్ పేపర్‌మీదివి) అనియతంగా వివిధ రూపాల్లో ఉంటాయి. విశాల పీఠంతో పైకి రెండు సూదు మూలలు పదునుగా కోసుకుంటాయి. అంటుకోడానికి పూసిన బంక మీద ఈ రేణువులను జల్లినప్పుడు అవి సరిగా పీఠం మీదగా పడవచ్చు ప్రక్కంటిగ పడవచ్చు. అయితే మంచి విధానమేమంటే విద్యుత్విధానంతో పూతపెట్టుటే; ప్రప్రథమంగా కార్బొరండమ్ యూనివర్సల్ వారు దీనిని భారత దేశంలో ఉపయోగిస్తున్నారు. ప్రతి రేణువుకూడ పదునైన మూడి పైకి ఉండేటట్లు అతుకబడుతుంది; దీనిఫలితము; పూతపెట్టబడిన అబ్రేసివ్ అతిశీఘ్రంగా అతి ఖచ్చితంగా కోస్తుంది.
కార్బొరండమ్ యూనివర్సల్ వారు ఆధునాతనమైన ఉపకరణాలతోను ఉత్పత్తి సాంకేతికాలతోను ఉత్పత్తుల విశిష్టతను ఒకే సమంగా ఉండేటట్లు చూసి ప్రతి సారీ కూడా ప్రతిరూపానికే పాటుబడతారు. అబ్రేసివులకు కలుగుతున్న నేటి గిరాకీ అధనంగా కొలిమిలు మరియు యంత్రశక్తి అధికంగా స్థాపించడానికి ప్రణాళికలు సిద్ధమౌతున్నాయి. గమనించండి— ఎప్పటికంటే కూడా నేడు కార్బొరండమ్ యూనివర్సల్ వారు సరియైన పనికి అనువైన అబ్రేసివును లాభదాయకంగా ఉపయోగించడానికి మీకు విపులమైన సాంకేతిక సలహాను ఇస్తారు.
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
(ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్ సభ్యులు)
మద్రాసు — కలకత్తా — బొంబాయి.

బొమ్మా బొరుసా...ఎవరు చెప్పకుంటారు?

CUZ-1946A TG

ఇండియా తయారు చేయగలదు

మీకు పూర్తిగా నచ్చేది!

చాంపియన్ వాక్యూమ్ ఫ్లాస్కు సుపీరియర్

...ఏరోజైనా...ఎక్కడైనా

చాంపియన్ ప్రత్యేకతలు

- ప్రత్యేకమైన కృత్రిమ గాజుతో గ్యారంటీగా పనిచేసేటట్లు తయారుచేయబడిన రిఫిల్స్
- విడిభాగాలన్నీ ఒకేవిధంగా వుంటాయి
- వెనులుబాటు వుండే పొరర్-కార్క్, బెల్టు

(రెండు సమూనాలలో లభ్యంకాగలవు) జనతా డీలక్స్

డిస్ట్రిబ్యూటర్లు

హర్టి & కంపెనీ ప్రైవేట్ లి:

20, పొల్లాక్ స్ట్రీట్, కలకత్తా-1

106, కాన్‌తాన్‌పురా స్ట్రీట్, బొంబాయి-9

ఆంధ్రప్రదేశ్ రిప్రెజెంటేటివ్ :

శ్రీ పి. విశ్వనాథం,

19-8:69, గాంధీనగర్, విజయవాడ-3.

FRO/HPL-13 TL

జగ్గయ్యపేటలో పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. జి కె. యమ్. ప్రసాద్ నాయకత్వాన 16 వ తేదీని తాత్కాలిక గవర్నర్ శ్రీ చంద్రారెడికి స్వాగత మిస్తున్న దృశ్యం

భాషా అల్పసంఖ్యాకవర్గాల బాధ్యత రాష్ట్రాలదే

రాజ్యసభలో మంత్రి శ్రీ హజర్‌నవీస్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19:—

భాషా అల్పసంఖ్యాకవర్గాల బాధలను విచారించి నివారణ చేయవలసిన బాధ్యత రాష్ట్రాలదేనని నిన్న రాజ్యసభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ హజర్‌నవీస్ తెలియజేశారు.

భాషా అల్పసంఖ్యాకవర్గాల కమీషనరు సమర్పించిన అయిదవ నివేదికపై జరిగిన మూడు రోజుల చర్చకు మంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రాల అభిప్రాయాన్ని సేకరించిన పిమ్మట, ఏమైనా కొన్ని బాధలను నివారించాలని కోరిన అనంతరం, కేంద్రప్రభుత్వం చర్య తీసుకుంటుందని చెప్పారు. సభలో చేసిన ప్రసంగాలను అన్ని రాష్ట్రాలకు ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి తెలియజేశారు.

విద్య, ఉద్యోగం, మొదలగు తమ హక్కుల కోసం అల్ప సంఖ్యాకవర్గాలు రాష్ట్రం వెలుపలి వారిని ఎవరినీ అర్థించవలసిన పని లేదనీ, ముందుగా ఆ యా రాష్ట్ర అధిపతుల దృష్టికి వారి బాధలను తీసుకువచ్చి వాటిని తీర్చవలసిందిగా విజ్ఞాపన చేయాలనీ, రాష్ట్రం వెలుపలివారి దృష్టికి ఆ యా విషయాలను తీసుకువస్తే అది వారికే హానికరంగా పరిణమించవచ్చుననీ మంత్రి వివరించారు.

పిల్లలందరికీ మంచి వద్ధతిలో విద్యాసౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ఆశయ మన్నారు. అయితే, విధుల కొరతను జ్ఞప్తికి తెచ్చుకోవా లన్నారు. రాష్ట్ర అధికార వర్గాలపట్ల అల్ప సంఖ్యాక వర్గాలు విశ్వాసంకలిగి ఉండటం శ్రేయోదాయకమనీ, అల్ప సంఖ్యాక వర్గాలలో ప్రముఖమైన భయాలను తీర్చడానికి రాష్ట్రప్రభుత్వాలు సిద్ధంగాఉండాలనీ, మంత్రి పేర్కొన్నారు.

అల్పసంఖ్యాక వర్గాల భాషలో చట్టాలను, నిబంధనలను, ఉద్యోగులు తెలియజేయాలని మంత్రి సూచించారు.

ఏ భాషలోనైనా సరే పాండిత్యం సంపాదించడానికి ప్రతి విద్యార్థి సంస్కృత భాషను అభ్యసించాలని మంత్రి తెలియజేశారు.

ప్రెసిడెంట్ నాసర్‌కు కృశ్చేవ్ అత్యవసర సందేశం

కయిరో, డిసెంబరు 18:— సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న ప్రెసిడెంట్ నాసర్‌కు అత్యవసర సందేశం ఒకటి పంపించారు.

చైనా ప్రధాని చౌ ఎన్—లై తో నిన్నరాత్రి సంభాషణలు ప్రారంభంకావడానికి మూడు గంటలముందు ప్రెసిడెంట్ టిటో పంపిన ఒక సందేశాన్ని యుగోస్లేవియా రాయబారి అందజేసినకొద్ది సేపట్లోనే శ్రీకృశ్చేవ్‌సందేశాన్ని సోవియెట్ రాయబారి ప్రెసిడెంట్ నాసర్‌కు అందజేశారు. ప్రెసిడెంట్ టిటో పంపిన సందేశం తటస్థరాజ్యాల సభకు సంబంధించినదై ఉండవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కృశ్చేవ్ సందేశం వివరాలుమాత్రం ఇంతవరకు వెల్లడికాలేదు. ఏది ఏమైనా, చైనా ప్రధాని ఆఫ్రికా యాత్ర సందర్భంలో ప్రెసిడెంట్ నాసర్‌కు వీరిరువురినుంచి సందేశాలు రావడం అత్యంత ప్రధానమైన విషయంగా భావించబడుతున్నది.

ప్రెసిడెంట్ టిటో తన సందేశంలో తటస్థరాజ్యాల సభలో పాల్గొనడానికి చైనా సాగిస్తున్న ప్రయత్నాలపట్ల యుగోస్లేవియా అభిప్రాయాలను పునరాలోచించి పునరుద్ఘాటించి ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

ముగ్గురు సభ్యులతో గోవా మంత్రివర్గం

పాంజిమ్, డిసెంబరు 18:— మహారాష్ట్రవాది గోమంతక్ శాసనసభపార్టీ నాయకుడు శ్రీ దయానంద్ బండోద్కర్, ముగ్గురితో కూడిన తన మంత్రివర్గ సభ్యుల పేరుల జాబితాను లెఫ్టినెంటు గవర్నరు శ్రీ సచిదేవ్‌కు నేడిచ్చట అందజేశారు.

శ్రీ బండోద్కర్ ముఖ్యమంత్రిగా ఏర్పడనున్న మంత్రివర్గంలో శ్రీ టోనీ ఫెర్నాండెజ్, విఠల్‌సుబ్రయ కర్మాలీలు సభ్యులుగా వుంటారు. ముగ్గురు మంత్రులు ఈనెల 20 వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తారు.

మలేసియా పడవల నిర్బంధం

ఇండొనీసియా నౌకల చర్య

జకార్తా, డిసెంబరు 18:— ఇండొనీసియా సముద్రతీరానికి చెందిన గస్తీ నౌకాదళం సైనికులు మలాకా జలసంధిలో మలేసియాకు చెందిన అయిదు పడవలను నిర్బంధించినట్టు ఇండొనీసియన్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ అయిదు పడవలు చేపలు పట్టడానికి వచ్చినవని తెలుస్తున్నది.

పశ్చిమ బోర్నియో సరిహద్దును దాటివచ్చిన ఒక హెలికాప్టర్ విమానాన్ని ఇండొనీసియన్ విమాన విధ్వంసక శతఘ్నులు నేల కూల్చివేయగలిగినవని జకార్తా రేడియో ప్రకటించింది.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబరు 19:— వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి డిసెంబరు 25 వ తేదీన విమానంలో త్రివేంద్రం వెడతారు. మరునాడు కన్యాకుమారి అగ్రం సందర్శిస్తారు. కేంద్ర అటవీసంఘం సమావేశంలో డిసెంబరు 27, 28 తేదీలలో పాల్గొంటారు. మంత్రి మరి కొన్ని ప్రాంతాలను సందర్శించి జనవరి రెండవ తేదీన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి డిసెంబరు 23 న కారులో మెదక్ వెడతారు. అక్కడ జిల్లా క్రీడల సందర్భంగా జరిగే సమావేశంలో విజేతలకు బహుమతులు పంచిపెడతారు.

రామేశ్వరం రైల్వే రహదారి దగ్గరగా ఇసుకమేటలు

నిరోధక చర్యలపై లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— రామేశ్వరం రైల్వేరహదారికి దగ్గరగా సముద్రం ఇసుక దిబ్బలు మేటవేయడాన్ని అరికట్టడానికి మద్రాసు ప్రభుత్వం అటవీశాఖ సహాయంతో కొన్ని పథకాలను అమలుజరపాలని దక్షిణరైల్వే ప్రయత్నిస్తున్నదని నిన్న లోకసభలో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి శ్రీ నారాయణ్ దాస్‌కు వ్రాతమూలకంగా తెలియజేశారు.

న్యాసాల్యాండ్ ప్రధానితో ఇందిరాగాంధి సమావేశం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18:— న్యాసాల్యాండ్‌లోని బ్లాన్‌టైర్‌కు వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధి న్యాసాల్యాండ్ ప్రధాని డాక్టర్ హేస్టింగ్స్ బండాను కలుసుకొని ఇండియాను సందర్శించవలసినదిగా ప్రధాని శ్రీ నెహ్రూ లోగడ అందజేసిన ఆహ్వానాన్ని గురించి తిరిగి జ్ఞాపకం చేసినట్లు యిక్కడ అందిన ఒక వార్త తెలుపుతున్నది.

డాక్టర్ బండాకు శ్రీ నెహ్రూ వ్రాసిన ఒక లేఖనుకూడా ఆమె అందజేశారట.

భారత ప్రధానిపట్ల తనకు అమిత గౌరవం కలదని, ఆయన ఆహ్వానాన్ని పురస్కరించుకొని సాధ్యమైనంత త్వరలో భారతదేశానికి రాగలనని డాక్టర్ బండా చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి డాక్టర్ బండాకు శ్రీ నెహ్రూ పంపిన ఒక కాశ్మీర్ తివాచీని అందజేశారు.

"SRMT" ప్రొడక్టు

లారీలకు, బస్సులకు మన్నికకు మేలైనవి

మాన్యుఫాక్చరర్స్ :

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్

కాకినాడ.

మీకు కావలసినవన్నీ మావద్దనే కొనండి

పోలసానపల్లి సుందరం అండ్ వీర్రాజు

గుండువారి వీధి, రాజమండ్రి-1.

గ్లూకోవిటా

అధిక శక్తిని మరియు సత్తువను పెంపొందించుటకు, సులభముగ కరిగే గ్లూకోవిటాను టీ, కాఫీ, పాలు, చల్లని పానీయములలో కలిపి సేవించండి

డబ్బా రు. 1.08

బ్రౌన్ అండ్ పోల్సన్ పేటంట్ కార్న్ ఫ్లోర్

ఏ ఆహారమునకైనను రుచి కలిగించి మీకు ఎంతో సంతృప్తిని సమకూర్చును.

డబ్బా రు. 2.50

రెక్స్ జెల్లీ క్రిస్టల్స్

ఆరు రుచికరమైన రంగులలో, చేతి కందుబాటులోవుండే తేమ తగులని కార్టన్‌లలో దొరకును.

కార్టన్ రు. 1.25

రెక్స్

సూపర్ క్వాలిటీ ఫ్రూట్ స్క్వాష్‌లు మరియు సిరప్‌లు

ఎనిమిది ఆకర్షణీయమైన రంగులలో అన్నిసమయాల్లో అందుబాటులో వుండును. తిరిగిపంపినచో రెక్స్‌స్క్వాష్ ఖాళీసీసాలక్కొంటికి 25 నపై. మరియు ప్రతిఆరుఎరువు మరియు సువర్ణరంగు మూతలకు ఒక అందమైన రెక్స్‌ప్లాడిస్పెన్సరు పుచితముగ యివ్వబడును.

సీసా రు. 3.50

బ్రౌన్ అండ్ పోల్సన్ కస్టర్డ్ పౌడర్

ప్రతిసారి సులభంగా తయారయ్యే నున్నితమైన మీగడలా వుండే కస్టర్డ్ కొరకు. రు. 3/-

బ్రౌన్ అండ్ పోల్సన్ బ్లాంక్‌మాంజ్ పౌడర్ / ఫ్లేవర్డ్ కార్న్‌ఫ్లోర్

ఐదురకాల నోరు వూరించే రుచులలో మీ పాలను సేవించుటకు మంచి పద్ధతగును. రు. 1.50

బ్రౌన్ అండ్ పోల్సన్ రైసింగ్

అతి తేలికైన కేకులు, పేస్ట్రీలు, పైక్రస్టులు మొదలగువాటి కొరకు.

కార్న్ ప్రొడక్ట్స్ వరకుల పూర్తి వివరములు మా దుకాణమునకు వచ్చి చూడమని మేము మిమ్ములను ఆహ్వానిస్తున్నాము.



జబకుసుమ్ సువాసనతో చికిరింపబడ్డ చిన్ననాటిస్మృతులు కొండస్టేషన్లకు రాణియైన ఆ గిరి ప్రదేశపు తీరికైన, సుగంధావృతమైన వాతావరణంలో ఆ పాతమిత్రులను ఒకచో చేర్చాయి.

Jabakusum HAIR OIL

జబకుసుమ్ తలనూనె

సి. కె. సేన్ & కంపెనీ ప్రై. లి.,

జబకుసుమ్ హౌస్, కలకత్తా-12.

చిరంజీవి దొడ్లా శేషారెడ్డి సౌభాగ్యవతి గిరిజ వీరి వివాహము 5—12—63 కళ్యాణమంటపము నెల్లూరులో జరిగినది.

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

802339

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య [redacted]

సంపుటి : 28 సంచిక : 337 విజయవాడ 21-12-1963 శనివారం 6 పేజీలు 8 న. పై.

★ ★ Regd. No. A-4

DEC 1963

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార విక్రయకర్తలుగల ఏజెంట్లుగల ప్రదేశాలలో రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

కొత్త సముద్రం పాయ

న్యూయార్క్, డిసెంబరు 20:— మడగాస్కర్‌కు ఆఫ్రికా నడిగడ్డకుమధ్య మొజాంబిక్ అఖాతంలో 'వేమ' అనే సముద్రయాన పరిశోధక నౌక 600 మైళ్లు విడివి ఒక మైలు లోతుగల సముద్రం పాయను కనుగొన్నది.

గోవాలో ప్రప్రథమ ప్రజాప్రభుత్వానికి ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

శ్రీ బందోద్కర్ నాయకత్వాన ముగ్గురు సభ్యులతో గోమంతక్ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

ప్రముఖ పారిశ్రామిక, వినోదయాత్రా కేంద్రం కాగలదని డాక్టర్ జకీర్ హుస్సేన్ ఆశాభావం

పాంజిమ్, డిసెంబర్ 20—

గోవాలో ప్రప్రథమంగా ప్రజాస్వామిక పద్ధతిలో ఏర్పడిన మంత్రివర్గం నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసింది. ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ మంత్రివర్గం ప్రమాణస్వీకారోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ దయానంద బందోద్కర్ నాయకత్వాన ముగురు సభ్యులతో ఏర్పడిన మంత్రివర్గంచేత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ముల్కరాజ్ సచ్‌దేవ్ ప్రమాణస్వీకారం చేయించారు.

గోవా అధికార భవనంలో మంత్రులతోపాటు మంత్రివర్గ కార్యదర్శి కూడా ప్రమాణస్వీకారం చేశారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన మహారాష్ట్రవాది గోమంతక్ పక్షం ఈ మంత్రివర్గాన్ని ఏర్పరచింది. 30 శాసనసభ స్థానాలలోను 14 స్థానాలను గోమంతక్ పక్షం గెలుచుకొంది. ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులు కూడా బలపరుస్తున్నందున శాసనసభలో గోమంతక్ పక్షానికి మెజారిటీబలం లభించింది.

శ్రీ బందోద్కర్ కాక మంత్రివర్గంలో శ్రీ విఠల్ సుబ్రాయ కర్మాలీ, శ్రీ టోనీ ఫెర్నాండెజ్ వున్నారు.

బందోద్కర్ శాసనసభకు ఎన్నిక కాలేదు. అయినప్పటికీ గోమంతక్ శాసనసభ పార్టీ నాయకుడుగా శ్రీ బందోద్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆరునెలలలో శాసనసభకు శ్రీ బందోద్కర్ పోటీచేస్తారు.

మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరయినవారిలో భారత నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ ఎ. కె. చటర్జీ, గోవానుండి లోకసభకు ఎన్నికయిన పీటర్ ఆల్వారిస్, శ్రీ ముకుంద్ షింక్రే, గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్ కాకోద్కర్, యునైటెడ్ గోవన్స్ పార్టీ అధ్యక్షుడు జాక్ సెక్వేరా ఇతర ప్రభుత్వ అధికారులు వున్నారు.

గోవా మంత్రివర్గ సభ్యుల మధ్య పరిపాలనా శాఖల విభజన క్రింద జరిగినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సచ్‌దేవ్ ప్రకటన చేశారు.

1. శ్రీ దయానంద బందోద్కర్: ముఖ్యమంత్రి. జనరల్ అడ్మినిస్ట్రేషన్, స్పెషల్ డిపార్టుమెంటు, హోంశాఖ, ప్లానింగ్, ఆర్థికశాఖ

2. శ్రీ విఠల్ సుబ్రాయకర్మాలీ: సమాచార శాఖ, టూరిస్టుశాఖ, విద్య, ప్రజారోగ్యం, పబ్లిక్ వర్క్సుశాఖలు.

3. శ్రీ టోనీ ఫెర్నాండెజ్: న్యాయశాఖ, పరిశ్రమలు, కార్మికశాఖ, వ్యవసాయం.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రారంభిస్తూ శాంతియుతంగా గోవాలో ఎన్నికలు జరిగినందుకు ప్రశంసించారు. పోర్చుగీసు పాలన నుండి గోవాను విముక్తి చేసి, ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన రెండు సంవత్సరాల అనంతరం తిరిగి ప్రజా ప్రతినిధులకు అధికార బాధ్యతలను అప్పగించడం సాధ్యమయినదని వివరించారు.

ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి యింకా యిలా అన్నారు :

''యాత్రికుల కేంద్రంగా అభివృద్ధి కావడానికి అవకాశాలున్న గోవాలో ప్రకృతి సంపద కూడా తగినంతగా వుంది. దీనిఫలితంగా పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు హెచ్చుగా వున్నాయి. గోవా విముక్తి జరిగిన వెంటనే తృతీయ ప్రణాళిక పరిధిలోకి దీనిని చేర్చడం జరిగింది.''

''1962—63 లో గోవాలో 86 లక్షల రూపాయలను ఖర్చుపెట్టాము. 1963—64 లో 252.65 లక్షల రూపాయలను ఖర్చుపెట్టాలని నిర్ణయించాము. 1964—65 లో వివిధ పథకాలకు 761.53 లక్షల రూపాయలను కేటాయించాము.''

మహారాష్ట్రలో ఏర్పరచే కోయ్నాజల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, మైసూరులో శరావతి ప్రాజెక్టు, లక్షటన్నుల దుక్క ఇనుము ఫ్యాక్టరీ, ఎరువుల ఫ్యాక్టరీ, ఉక్కు ఫ్యాక్టరీ గోవాకు చాల ముఖ్యమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

ఈ సందర్భంలో డాక్టర్ జకీర్ హుసేన్ యింకా యిలా అన్నారు:

''మార్మగోవా సహజసిద్ధమైన హార్బర్. ఈ హార్బర్‌కు సంబంధించిన అభివృద్ధి కథకాలు చాలవరకు పూర్తి కావడం జరిగింది. భవిష్యత్తులో మార్మగోవా బొంబాయి రేవుతో పోటీ పడగలదు. ఈ ప్రాంతం అభివృద్ధికి భారత ప్రభుత్వం అమిత ప్రాధాన్యాన్ని యిస్తున్నది. ఇండియాలోని ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలలో ఒకటిగా గోవాలో అభివృద్ధి అయ్యే అవకాశాలు వున్నాయి.''

''గోవాలో అభివృద్ధి పథకాలు అమలు జరపడానికి అవసరమైన సహాయం కేంద్ర ప్రభుత్వం నుండి రాగలదని హామీ యిస్తున్నాను.''

''ఇండియన్ యూనియన్‌లో గోవాను పారిశ్రామికంగా అభివృద్ధి గాంచిన ప్రాంతాలలో ఒకదానిగా రూపొందించుటలో ప్రజాప్రతినిధులు తమ పాత్రను నిర్వహించ గలరని ఆశిస్తున్నాను. గోవా ప్రజలు తమ లక్ష్య సాధనకు కలిసి పనిచేయ గలరని ఆశిస్తున్నాను.''

గోవా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ దయానంద బందోద్కర్ వయస్సు 52 సంవత్సరాలు. గోవా గనుల యజమానులలో ప్రముఖులు. దానధర్మాలకు పేరెన్నికగన్న వ్యక్తి. ఇంగ్లీషు, హిందీ, మరాటీ, పోర్చుగీసు భాషలు ఆయనకు వచ్చు.

1942 'క్విట్ ఇండియా' ఉద్యమానికి గోవానుండి శ్రీ బందోద్కర్ సహాయం చేశారు. పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన స్వాతంత్ర్య యోధులకుటుంబాలకు, అజ్ఞాతవాసం గడుపుతున్న దేశభక్తులకు శ్రీ బందోద్కర్ ఆశ్రయమిచ్చి సహాయం చేశారు.

1956 మే 30 వ తేదీన శ్రీ బందోద్కర్‌ను పోర్చుగీసు అధికారులు అరెస్టుచేసి నిర్బంధించారు. ఆయనపై ఆరోపణలు బుజువుకానందున రెండు నెలల తరువాత శ్రీ బందోద్కర్‌ను పోర్చుగీసు అధికారులు విడుదల చేశారు.

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'మనవాడికి ఇంత హఠాత్తుగా మస్తీ ఎలా చేసిందంటావ్ ?...'

'నీ పిండాకూడు ! వున్న సెలవులు యీనెలలో వాడుకోపోతే...సంవత్సరం ఆఖరుగా...మురిగిపోతాయ్!...'



అమెరికా సేనానులమండలి అధ్యక్షుడు జనరల్ మాక్స్వెల్ టేలర్ ప్రధాని నెహ్రూను గత మంగళవారంనాడు సందర్శించినప్పటి చిత్రం

శ్రీ దయానంద్ బందోద్కర్

ప్లానింగ్ పట్ల పటిష్ఠమైన నిర్ణయాలు అవసరం

శ్రీ అశోక్ మెహతా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— వచ్చే రెండేళ్లలో ఆర్థికవిధానం పురోగమించాలంటే, మనం విధిగా కొన్ని ''నిర్దిష్టమైన పటిష్ఠమైన నిర్ణయాలు'' తీసుకోవలసి వుంటుందని, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిచ్చట తనశాఖ పార్లమెంటు సలహాసంఘం సమావేశంలో హెచ్చరించారు.

వెంటనే ఫలితాల నివ్వగల కీలక పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడానికి సాహసించాలని, ఇదివరకు ఇట్టి నిర్ణయాలను అమలుపరచడానికి వెనుకాడడంవల్ల పరిస్థితి క్లిష్టరూపం ధరించినదని ఆయన అన్నారు.

కొన్ని ప్రత్యేకమైన, తగుమాత్రపు ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని వాటిని త్వరగా పూర్తిచేయడం అవసరమని, మాటవరసకి ప్రభుత్వంవద్దనున్న పరిమితమైన ధనాన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ పర్చడమా, లేక, ఏ రెండుమూడింటినో తీసుకొని వాటిని పూర్తిచేయడం ముఖ్యమా అనే ప్రశ్న కలదని ఆయన అన్నారు.

పనులు ఆలస్యంగా జరగడంవల్ల విదేశ, స్వదేశ పెట్టుబడిదారులు తటపటాయిస్తున్నారని, అందువల్ల పనులు చురుకుగా సాగించాలని ఆయన సూచించారు. పబ్లిక్ రంగానికి స్వయం ప్రతిపత్తి కలిగించాలనే భావం ఆయన సూచనలో ధ్వనిస్తున్నదని కొందరు సభ్యులు వ్యాఖ్యానించారు.

ధాన్యసేకరణకు లెవీ పద్ధతి

వెంటనే అమలులోకి రాగలదని శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

తిరుపతి, డిసెంబరు 20 :— ధాన్య సేకరణకు 'లెవీ' పద్ధతి వెంటనే అమలుజరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పత్రికా విలేఖరులకు తెలియజేశారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వులను కేంద్రప్రభుత్వం ఇదివరకే జారీ చేసిందని ఆయన అన్నారు.

నెల్లూరు బియ్యం మద్రాసుకు ఎగుమతి కావడంపై పర్మిట్లను జారీ చేస్తున్నట్లు శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

కృష్ణాజిల్లానుంచి, ఇతర జిల్లాలనుంచి బియ్యం మద్రాసుకు వెడుతున్నాయి.

చిత్తూరుజిల్లాలో చౌకధర దుకాణాలు తెరువమని ఇదివరకే ఉత్తర్వులు జారీ అయినాయని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు. ఇంకా ఎందుకు చర్య తీసుకోలేదో తెలియదని తాను వెంటనే ఉత్తర్వులు జారీ చేస్తానని ఆయన అన్నారు.

రైస్‌మిల్లర్ల నుంచి బియ్యం సేకరణ

ప్రస్తుతం ఉన్న నిల్వలలో 40 శాతం వసూలుచేయడానికి రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబరు 20:—

రైస్ మిల్లర్లు వ్యాపారస్థులవద్ద ఇప్పుడు గల బియ్యం నిల్వలలో 40 శాతం సేకరించడానికి ''లెవీ''ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెటింది. ఈ నెల 19 నుంచి ఈ ''లెవీ'' పద్ధతి అమలులోకి వచ్చింది. ఈ నెలాఖరువరకు ఈ పద్ధతి వర్తిస్తుంది.

ఇండియా ప్రభుత్వం డిసెంబర్ 17 న విడుదలయించిన ధరప్రకారం రెండవరకం అక్కుళ్లు మణుగుకు రు. 17.50 వంతున సేకరిస్తారు.

ఈ ఏడాదిలో రెండున్నర లక్షల టన్నులను సేకరించడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది. ఇంతవరకు ఒకటిన్నర లక్షల టన్నులను సేకరించి, రవాణా చేశారు. ఇంకా ఒక లక్ష టన్నులను సేకరించవలసి ఉన్నది.

ధర విషయంలో ఇండియా ప్రభుత్వంతో నేరుగా ఏర్పాటుచేసుకున్న మిల్లర్లు, వారి హామీని పాటించడం జరుగలేదు. నిల్వలను అప్పగించాలనే ధోరణి వారికి ఉన్నట్టు కనిపించదు. కేంద్రం తరఫున సేకరణ బాధ్యతను నిర్వహించవలసిన రాష్ట్రప్రభుత్వం, ఈ మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి ఉన్నది.

ఇండియా ప్రభుత్వంతో మిల్లర్లు చేసుకున్న ఏర్పాటుకు సంబంధించిన రేటు, మార్కెట్ రేటుకంటె తక్కువ కావడంతో, వారిని ఎంత నచ్చజెప్పడానికి యత్నించినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు.

సేకరణ లక్ష్యాన్ని సాధించవలసిన గడువు త్వరలో పూర్తికావస్తున్నందున, ప్రస్తుతం వున్న నిల్వలలో 40 శాతం నిర్బంధ 'లెవీ'ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టవలసివచ్చింది.

ఈ 'లెవీ' పద్ధతి ఈ డిసెంబర్ ఆఖరు వరకే 1964 సంవత్సర విషయంలో, ఎకరాకు రెండుబస్తాల నిర్బంధ 'లెవీ' విధానంపై జిల్లా కలెక్టర్ల నివేదికలకై ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

నెల్లూరు జిల్లాలో లైసెన్సులు పొందిన బియ్యం వ్యాపారస్థుల విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును కట్టుదిట్టంగా అమలు పరుస్తున్నారు.

త్రిపురపై గుర్తు తెలియని విమానాలు

డిసెంబర్ 1,2 తేదీలలో పాకిస్తాన్ నుంచి వచ్చి భారత వ్యోమతలాన్ని అతిక్రమించినట్లు లోకసభలో చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20:—

ఏదేశానిదో గుర్తు తెలియక ఒక రెండు ఇంజన్ల విమానం పాకిస్తాన్ నుంచి త్రిపుర రాష్ట్రంలో ప్రవేశించి డిసెంబరు ఒకటి రెండు తేదీలలో భారత భూభాగంపై ఎగిరిందని రక్షణమంత్రి శ్రీ చవన్ నిన్న లోకసభలో పేర్కొన్నారు.

శ్రీ జి. జి. స్వెల్ కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ, డిసెంబరు ఒకటవ తేదీని విమానం ఉదయం 7—20 గంటలకు, రెండవ తేదీ సాయంత్రం 4—30గంటలకు భారతభూభాగంపై ఎగిరినదని శ్రీ చవన్ అన్నారు.

పాకిస్తాన్‌నుంచి వచ్చిన విమానం భారత వ్యోమతలాన్ని అతిక్రమించడంపట్ల ఆక్షేపణ తెలుపుతూ, యిటువంటి సంఘటన యిటుపైన సంభవించకుండా జాగ్రత్త వహించవలసిందిగా పాకిస్తాన్‌కు తెలుపవలసినదిగా అక్కడి భారత హైకమిషనర్‌కు ఆదేశించబడింది.

త్రిపురపై వ్యోమతలం అతిక్రమణలు నిత్యం జరుగుతూనే వున్నందునను, కొన్ని సమయాలలో పాకిస్తాన్ విమానాలు చాలా క్రిందుగా ఎగురుతున్నందునను, ఎందుకు అవి కూల్చివేయబడలేదని శ్రీ స్వెల్ ప్రశ్నించారు.

ఈ వార్తలు జిల్లా పోలీసు ఉద్యోగులకు సంఘటన జరిగిన 4, 5 రోజులలో గాని తెలియ జేయబడలేదని, కనుక, వాటిని కూల్చివేయుటం ప్రసక్తి రాలేదని శ్రీ చవన్ అన్నారు.

కాల్పుల విరమణకు పాక్ అంగీకారం

షిల్లాంగ్, డిసెంబరు 19:— యునైటెడ్ ఖాసీ, జయంతియా కొండల ప్రాంతంలో లోబాచెర్రా సమీపంలో కాల్పులు విరమించడానికి తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించినట్లు అధికారరీత్యా నేటిరాత్రి ఇచ్చటకు సమాచారం అందింది.

నేటి ఉదయం తమబిల్‌వద్ద జరిగిన ఉభయ ప్రాంతాల సేనానుల సమావేశంలో స్పైవిధంగా తూర్పు పాకిస్తాన్ అంగీకరించినట్లు సమాచారం చేరింది.

సరిహద్దులవద్ద జరిగిన ఏర్పాటును సైనిక వ్యవహారాలనిమిత్తం సరిహద్దుగా గుర్తించి వాటిని ఉల్లంఘించరాదని, ఉభయ సేనానులు అంగీకరించారు.

లోబాచెర్రాలో అక్రమంగా ఆక్రమించుకొన్న కొన్ని ప్రాంతాలనుండి తమ సైనికదళాలు వైదొలగగలవని, తూర్పుపాకిస్తాన్ సేనాని ఇండియా సేనానికి వాగ్దానం కావించారు.

అంతేకాక సరిహద్దులలో తనున్నపైపున తమ సైనికులు కొత్తగా నిర్మించుకొన్న కందకాలను, బంకర్‌లను పూడ్చిపెట్టగలమని కూడా ఆయన హామీయిచ్చారు.

అయితే ఉభయసేనానులకు కుదిరిన ఈ ఒప్పందం ఎంతవరకు పాటింపబడినదో ఇంత వరకు వార్త అందలేదు.

నిన్న అర్థరాత్రిదాటిన పిమ్మట కూడా పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపారని, నేటి మధ్యాహ్నం కూడా చెదురుమదురుగా కాల్పులు జరిగాయని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

రష్యాలో మరణించిన ఘనా విద్యార్థి

శవపరీక్ష నివేదిక ఘనారాయబారి కార్యాలయానికి అందజేయబడినదట

మాస్కో, డిసెంబర్ 20:— సోవియెట్ యూనియన్‌లో చనిపోయిన ఘనాదేశానికి చెందిన వైద్య విద్యార్థి ఎడ్మండ్ అస్సారే అడ్డో శవపరీక్ష నివేదిక నేడు ఘనా రాయబార కార్యాలయానికి అందజేయబడినట్లు రాయబారి జాన్ ఇలియట్ వెల్లడించారు. ఈ విద్యార్థి మరణానికి నిరసన సూచకంగా 700 మంది ఆఫ్రికన్ విద్యార్థులు మొన్న బుధవారంనాడు క్రెమ్లిన్ భవనంయెదుట ప్రదర్శనలు జరిపిన విషయం పాఠకులకు విదితమే.

నివేదిక సాంకేతిక సంబంధమైన క్లిష్ట పదాలతో నిండి ఉన్నదని, దాన్ని అనువాదం చేయడం ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేనని ఘనా రాయబారి అన్నారు.

ఎడ్మండ్ అస్సారే వయస్సు 29 సంవత్సరాలు. ఇతని మృతదేహానికి సోవియెట్ యూనియన్‌లోనే అంత్యక్రియలు జరుపబడతాయి.

యాక్టివ్ సభ్యులకే వోటింగ్ హక్కు

కాంగ్రెస్ నియమావళి ఉపసంఘం సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— కాంగ్రెస్ నియమావళిలో గట్టిమార్పులను ప్రతిపాదిస్తూ నియమావళి ఉపసంఘం కొన్ని సూచనలు కావించింది. ఈనెల ఇచ్చట సమావేశం కానున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నీటిని పరిశీలించిన పిమ్మట, భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ వీటిని చర్చిస్తుంది.

కాంగ్రెస్‌లో యాక్టివ్ సభ్యులకు మాత్రమే వోటింగ్ హక్కు వుండాలని ఉపసంఘం సవరణ తెచ్చింది. ఈ సంఖ్య 2 లక్షలు. ఇప్పటి నిబంధనంప్రకారం మండల కాంగ్రెస్ కమిటీల సభ్యులను ప్రాథమిక సభ్యులు—అనగా పావలా సభ్యత్వంగల వ్యక్తులు ఎన్నుకొంటున్నారు. వరుసగా రెండేళ్లు ప్రాథమిక సభ్యులుగా వున్న వ్యక్తులు ఏడాదికి రూపాయి చెల్లిస్తూవుంటే, యాక్టివ్ సభ్యులుగా పరిగణింపబడతారు.

ఇప్పుడు ఉపసంఘం సూచించిన మార్పువల్ల, వర్కింగ్‌కమిటీ నిర్దేశించిన నియమానుసారం కనిష్ఠ కృషిని కొనసాగించి శిక్షణపొంది వున్న వ్యక్తులే, యాక్టివ్ సభ్యులుగా పరిగణింపబడతారు. అంతేకాక యాక్టివ్ సభ్యుడు, ఏటా 12 రూపాయలు కాంగ్రెస్ నిధిని వసూలుచేసి, ఏటా 50 మంది ప్రాథమిక సభ్యుల్ని చేర్పించడం అవసరం.

ప్రాథమిక సభ్యత్వం 10 కోట్లు వుంటే అందులో 2 లక్షలమందికే యాక్టివ్ సభ్యత్వం ఇవ్వాలని ఉపసంఘం పరిమితి విధించింది. దీనివల్ల బినామీ సభ్యత్వం సమస్యను ఎదుర్కొనవచ్చునని భావింపబడింది. ఇదివరకు సోషలిస్టు

(మిగతా 3 వ పేజీలో)

విశ్వవిద్యాలయాల చట్టాలకు సవరణలు

పరిశీలనలో ఉన్నవని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 20:—

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల చటాలలో చేయదలచిన సవరణలు పరిశీలనలో ఉన్నవని నేడిక్కడ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు.

ప్రజావసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు రూపొందాలని, సాయంకళాశాలలు, రెండు షిఫ్టుల పద్ధతి, ఎస్. ఎస్. ఎల్. సికి హాజరయే బాలికలకు, మహిళలకు పోస్టుద్వారా కోర్సు వంటివాటి విషయంలో ఒకేపద్ధతి ఉండలని ఉదాహరణగా శ్రీ రాజు పేర్కొన్నారు.

కొన్నింటి విషయంలో ఉస్మానియా, ఆంధ్ర యూనివర్సిటీలకు ఒకేరీతి నిబంధన ఉండగా, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఇంకోపద్ధతిని అనుసరిస్తున్నదని మంత్రి అన్నారు. ఒకే పద్ధతిని అనుసరించాలా, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా యూనివర్సిటీలు వ్యవహరించాలా అనేది సమస్యగా రూపొందిందని అన్నారు. వైస్ ఛాన్సలర్లు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడానికి యత్నించాలని శ్రీ రాజు సూచించారు.

ఎస్. ఎస్. ఎల్. సికి ప్రయివేటుగా హాజరు కాదలచిన బాలికలనుంచి దరఖాస్తులను ప్రభుత్వం కోరిందని పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ఉన్నతవిద్యావకాశాలను కలుగజేయడం యూనివర్సిటీల బాధ్యత అని అన్నారు.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి ప్రజాభిప్రాయాలను త్రోసిపుచ్చేదిగా ఉండకూడదని, విద్యావేత్తలు ప్రజలకు దూరంగా 'గారి మేడలలో' కూర్చొనరాదని శ్రీ రాజు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లకు ఎవరికీలేని హక్కులు ఉండవని అన్నారు.

పాతచట్టంప్రకారం వైస్—ఛాన్సలర్లను సెనెట్ ఎన్నుకునేదని, ప్రస్తుత చట్టంప్రకారం ఒక జాబితానుంచి వారిని ఛాన్సలర్ నియమిస్తున్నారని అన్నారు.

ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం ఉండాలని, ఆ దృష్టితోనే ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామని శ్రీ రాజు చెప్పారు.

ఒకానొకప్పుడు మూడు యూనివర్సిటీలలో ఉత్తీర్ణులైనవారి శాతంలో చాలా వ్యత్యాసం కనిపించిందని, అందుకు కారణాలను తెలియజేస్తూ 'ఉన్నత ప్రమాణాలే'నని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పేర్కొన్నదని, నిజానికి ఇది కారణం అయిఉండదని మంత్రి చెప్పారు.

యూనివర్సిటీ గ్రంథాలయాలలో ''పెకింగ్ అనుకూల సాహిత్యం'' ప్రవేశపెట్టడానికి తాను సుముఖుణ్నని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను నిరాకరిస్తూ, అంతకంటె సత్య విదూరమైన విషయం మరొకటి ఉండబోదన్నారు.

ఆలోచించండి

ఈ ఉపద్రవాన్ని గురించి బాగా ఆలోచించండి.
మన స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య జీవిత విధానానికి ముప్పు వాటిల్లినది.
ఐక్యతను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొండి

DA 63/F 20

సంగ్రహ ప్రకటనలు

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలోగాని, ఇంగ్లీషులో గాని వ్రాయండి.
Board of Homoeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

కావలెను

మరమగ్గపు నేత పనివారు — నాణ్యమైన ట్విల్లులమీదను, సెల్యులర్ షీటింగు, ఇతర ఫ్యాన్సీ గుడ్డలమీదను, డాబీ మగ్గాలపైన పనిచెయ్యడంలో కనీసం 5 నుంచి 8 సంవత్సరాల అనుభవం కలిగియున్నవారు — కావలెను. యోగ్యతాపత్రముల నకళ్లతో వెంటనే దిగువ అడ్రసుకు వ్రాయండి:
Swadeshi Cotton Mills Co. Ltd., Post Box No. 19. Pondicherry-4.

1. మోటార్ మెకానిక్కు, 2. డ్రైవర్లు. జీతం: (1) రు. 95—3—140+10% ఇంటి అద్దె.
2. రు. 90—2—120+10% ఇంటి అద్దె.
అర్హతలు: 1. లైసెన్సు చేయబడిన ఆటోమొబైల్ ఇంజనీరింగు స్కూలునుండి డిప్లొమా, పత్రిక్యు షి. స్థం, ల. అనుభవము, లేక 5 సం. ఆటోమొబైల్ ఇంజనీరింగు వర్క్‌షాపులో పనిచేసి యుండవలెను. లైట్ మరియు హెవీ బండ్లు నడుపుటకై లైసెన్సు పొందియుండవలెను. ఇంగ్లీషు తెలిసియుండవలెను. వయసు 35 సం. లకు మించరాదు.
2. లైట్, హెవీ బండ్లు నడుపుటకై లైసెన్సు పొంది 5 సం.ల అనుభవము కల్గి రిపేర్లు చూచుకొనగల్గి యుండవలెను. ఇంగ్లీషు వచ్చి యుండవలెను.వయస్సు 35సం.లకు మించరాదు.
దరఖాస్తులు 28—12—63 లోపుగా డిసెర్చి డైరెక్టర్ మదనపల్లి ట్యూబర్‌క్యులోసిస్ రిసెర్చి యూనిట్ మదనపల్లి, చిత్తూరు జిల్లాకు పంపుకొనవలెను.

టెండరు నోటీసు

పంచాయతీ కార్యాలయం, చిట్టివలస. ఆర్.సి.సి. నెం. 241/63 తే.17-12-63

విశాఖజిల్లా, చిట్టివలస గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జి వారిచే అగరపు వలస లిమిట్సు నుండి సంతపేటలోగల గొల్లవీధి కల్వర్టు వరకు కాలువ నిర్మాణము చేయునిమిత్తము గవర్నమెంటు రిజిస్టర్డుగాని, మరెవ్విధమైన డిపార్టుమెంటుచే లిస్టెడ్డు కాబడినగాని కంట్రాక్టరులనుండి సీల్డు టెండర్లు తే. 30—12—63 దీ సాయంత్రం గం. 4—00 లకు పంచాయతీ ఆఫీసునందు తీసుకొనబడునని కోరబడుచున్నారు. సదరు తే. 30—12—63 దిన వచ్చిన టెండర్లన్నీ యు తే. 31—12—63 ది సాయంకాలం గం. 4—00 లకు పంచాయతీ కార్యాలయమందు తెరవబడును.

పని పూర్తి చేయుకాలము: తే 1—1—64 నుండి తే. 31—3—63 వరకు.

1. అగరపు వలస పంచాయతీ లిమిట్సు నుండి ఆనగా బండారు అప్పలస్వామి గారి యింటి వద్దనుండి సినిమాహాలు ముందుగా సంతపేట దరి గొల్లవీధి మధ్యము వరకు కాలువ నిర్మాణము గూర్చి.

ఎస్టిమేటు మొత్తము రూ. 9,950—00 చెల్లించిన ధరావతు మొత్తం 497—50.

షరతులు

1. టెండరుదారులు తమ టెండరు కవర్లను సీలువేసి చిట్టివలస గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జివారి పేరున అడ్రసుచేస్తూ, చిట్టివలస పంచాయతీ కార్యాలయమందు దాఖలు పరచవలెను.
2. టెండరు షెడ్యూలు ఫారములు కావలసిన వారు ఫారం 1 టికి రూ. 5 లు పంచాయతీ ఫండ్సుకు జమకట్టవలెను. మరియు ఆంధ్ర ప్రదేశ్ సేల్సుటాక్సు శీర్షిక XII క్రింద ట్రెజరీయందుజమకట్టి చలానా జతపరచి పంపవలెను.
3. టెండరు ధరావతు మొత్తం రు. 497—50 సెక్యూరిటీపైన పంచాయతీకి డిపాజిట్టు చేసి, సదరు రశీదు టెండరు ఫారముకు జతపరచవలెను.
4. టెండరుదారులు వారియొక్క సాల్వెన్సీ సర్టిఫికెట్టు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు (ఆఖరి వాయిదా వరకు చెల్లించబడి వలెను). టెండరుకు జతపరచబడవలెను.
5. టెండరు సీలుచేయుటకు పంచాయతీ టెండరు షెడ్యూలు-ఫారంనందు దాఖలు పర్చినవేగాని టెండరు అంగీకరించబడదు.
6. పై వివరింపబడిన కాలములోగా పని పూర్తి చేయుటనియెడల పంచాయతీచే జరుపబడు నష్టము టెండరుదారుడు బాధ్యుడు.
7. ఏటువంటి షరతులు లేకుండగనే టెండర్లు అంగీకరించుటకును, త్రోసివేయుటకును ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పూర్తి హక్కు కలదు.
8. పై పని నిమిత్తము చెల్లించిన ధరావత్తు మొత్తమునకు ఏవిధమైన వడ్డీ ఇవ్వబడదు.

(సం) బోర సన్యాసిరెడ్డి,
ప్రెసిడెంటు
మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుఇన్‌చార్జి
చిట్టివలస పంచాయతీ.

మైనారిటీ భాషలకు ప్రభుత్వ ప్రోత్సాహం

హైదరాబాద్, డిసెంబరు 20:— పరిపాలనా వ్యవహారాలలో మైనారిటీ భాషల ఉపయోగంపై ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిందని, అంజుమాన్ తారక్కీ ఉరుదూ సంస్థ కార్యదర్శి నేడొక ప్రకటన చేశారు.

ఈ విషయమై తాము ప్రభుత్వానికి లోగడ విజ్ఞప్తి చేశామని ఆయన అన్నారు.

అవసరమైన చోట్ల ఉరుదూ తరగతులను ప్రారంభించడానికి తగిన ప్రతిపాదనలు పంపమని, జిల్లా విద్యాశాఖాధికారులనూ, జిల్లా పరిషత్తులనూ ప్రభుత్వం కోరిందనికూడా ఆయన ప్రకటించారు.

శ్రీ శోభకృతనామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ పంచమి
1963 డిసెంబరు 21. శనివారం
శుద్ధ పంచమి ప. 11—8 వరకు
ధనిష్ఠ ప. 2—2 వరకు
వర్జ్యం రా. 9—12 ను: 10—48 వరకు

ముఖ్య ప్రమాదాలు

భౌతికవాదం, మూఢ విశ్వాసం — ఇవి మన భారతదేశం ముఖ్యంగా ఎదుర్కోవలసిన ప్రమాదాలు. పాశ్చాత్య విజ్ఞానంతో, సర్వం తమకే తెలుసు ననుకొని ప్రాచీనఋషులను పరిహసించేవారు కొందరు, ప్రతి మూఢవిశ్వాసంలోనూ ఏదో పరమార్థ మున్నట్లు, ఋషిప్రోక్తమైనట్లు సమర్థించుకొనే వారు కొందరు. మీరీ ఉభయుల విషయంలోనూ జాగరూకులై ఉండవలసినదే. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 21, శనివారం

ముఖ్యమంత్రి నిర్ణయం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చాల గొప్ప నిర్ణయమే చేశారు. జిల్లాలలో సావకాశంగా పర్యటనచేస్తూ, ప్రజలలో సన్నిహిత సంబంధం పెంపొందించుకొని, వారి సాధక బాధకాలు విచారిస్తూ, వారి శ్రేయోభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వపరిపాలనను పటిష్ఠంగా నడిపించాలనే ఆయన సత్సంకల్పం కార్యోన్ముఖమయింది. ఆఫీసు ఫైళ్లలో కూరుకొనిపోయే కార్యభారాన్ని తగించుకొనడంకోసం. ఒక్క 'సాధారణ పరిపాలన' శాఖను తప్ప తాను నిర్వహించే తక్కిన శాఖలన్నింటినీ తోటి మంత్రులకు పంచివేశారు.

ఈ సందర్భంలో మంత్రులు నిర్వహించే శాఖలపునర్విభజనం జరిగింది. ఆయా శాఖలకు సంబంధించిన పనులు మరింత చురుకుగా జరగడానికి వీలుగానే ఈ విభజనం జరిగిందని చెప్పవచ్చు. కార్యభారం ఎక్కువైనప్పటికీ, ఇప్పుడు క్రొత్తబాధ్యతలు అప్పగించబడిన మంత్రులంతా ఆ బరువు మోయగల సమర్థులే. తమ శక్తిసామర్థ్యాలు ఇతోధికంగా ప్రకటించుకోడానికి ఇది వారికి చక్కని సదవకాశమనేమాట నిశ్చయం.

శ్రీ మీర్ అలీఖాన్ గారికి ముస్లిం వాక్ఫుబోర్డు, సాలార్ జంగ్ ఎస్టేట్ల వ్యవహారాలతో పాటు అతి ముఖ్యమైన హోం శాఖను అప్పగించడం కడు ప్రశంసనీయం. ఈ నిర్ణయంవల్ల ముఖ్యమంత్రి ఏకకాలంలో అనేక ప్రయోజనాలను సాధించినవారైనారు. తెలంగాణాలోగాని, ముసిములలోగాని లోగడ అసంతృప్తి ఏమైనా వుంటే అది ఈ నిర్ణయంతో పటాపంచలు కాగలదనిచెప్పవచ్చు. శ్రీమీర్ అలీఖాన్ ఉత్తమసంస్కారాలుగల వ్యక్తి. సమర్థుడు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిని ఇకమీద శాసనసభా నాయకులుగా చేసి ఆయనపట్ల తనకుగల నిండు విశ్వాసాన్ని ముఖ్యమంత్రి ప్రకటించుకున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగా రికనుంచి ఆర్థిక, సహకార శాఖలతోపాటు శాసనసభలు, ఎన్నికలు, సమాచారం, పబ్లిసిటీ, విహారయాత్రాశాఖలను కూడా నిర్వహిస్తారు. ఈ అదనపు బాధ్యతలు వహించడంలో వారికిగల శక్తిసామర్థ్యాల నెవరూ శంకించలేరు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి రోడ్లు, భవనాలు, రహదార్లు, రేవులు మొదలైన వాటితోపాటు పబ్లిక్‌వర్క్సు శాఖను పూర్తిగా అప్పగించడం, లఘుపరిశ్రమల మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్యగారికి భారీ పరిశ్రమల బాధ్యత నైతం ఇవ్వడం ఆయా శాఖల పటుతర నిర్వహణకే దోహదం చేయగలదని ఆశిస్తున్నాము. వీరి యోగ్యతలు లోక మెరిగినవే.

ముఖ్యమంత్రి సంకల్పం ఆయనొక్కరిదే కాదు. అది మంత్రివర్గం అంతటిదీనీ. పోర్టుఫోలియోల పునర్విభజనం అందుకొరకే ఉద్దిష్టమయింది. ముఖ్యమంత్రి కొన్ని శాఖల బాధ్యతలు వదిలించుకోడం, ఇతర మంత్రులు ఆ బాధ్యతలను అదనంగా వహించడం — అంతా ప్రజాక్షేమకరంగా పరిపాలనను తీర్చిదిద్దడానికే. రాష్ట్రపరిపాలనా చరిత్రలో ఇది ఒక నూతన ఘట్టాన్ని ఉపక్రమించినట్టిగా క్రియారూపేణా ఋజువైతే అంతకంటె కావలసిన దేమున్నది! శ్రీ సంజీవరెడ్డిగారి నూతనప్రయోగం అన్నివిధాలా విజయవంతం కాగలదని ఆశిస్తున్నాము.

ఇంత చెప్పినమీదట ఈ సందర్భంలో మరొక్కమాట చెప్పక తప్పదు. ఉత్తరాది రాష్ట్రాలలో మత - ధర్మాదాయాల పరిపాలనకుగల ప్రాముఖ్యాన్నిబట్టి, మన పొరుగునవున్న మద్రాసు రాష్ట్రంలో వలె ఆంధ్రప్రదేశ్ లో కూడా ఆ శాఖను ముఖ్యమంత్రే నిర్వహించడం వాంఛనీయమని మే మిదివరకే సూచించినాము.

ముఖ్యమంత్రి ఈ బాధ్యత అన్నిటినుంచి తప్పుకొన దలచినందున ప్రస్తుతం మంత్రివర్గ శాఖలను మార్పుచేసే సందర్భంలోనయినా మన సంస్కృతీ సాంప్రదాయాలను చక్కగా గుర్తించగలిగిన ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికే ఈ శాఖను దఖలుపర్చడం ఎంతో సముచితంగా వుండేది.

బొగ్గు పరిశ్రమలో మాంద్యం

తాత్కాలికమేనని మంత్రి వివరణ

ఢిల్లీ, డిసెంబరు 20:— బొగ్గు పరిశ్రమ రంగంలో ప్రస్తుతం ఏర్పడిన మాంద్యం శాశ్వతంగా వుండదని, త్వరలోనే ఈ పరిస్థితి పోయి ఉత్పత్తి ఎక్కువ కాగలదని ఉక్కు గనులమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభలో నిన్న తెలియజేశారు.

ఉత్తర ప్రదేశ్‌లోని సింగ్రౌలీ గనుల అభివృద్ధికి ప్రయత్నాలు జరుగగలవని, శ్రీ సి. డి. పాండే ప్రశ్నకు సమాధానంగా మంత్రి అన్నారు.

సింగరేణి వద్ద బొగ్గు నిల్వలేదని, డాక్టర్ ఏ. సుబ్బారావు ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

పోలియో వాక్సిన్ మందు తయారు చేయుటకు ఏర్పాట్లు

డాక్టర్ సుశీలా నయ్యార్ వివరణ

ఢిల్లీ, డిసెంబర్ 20:— పాశ్చరు సంస్థ ఏరికోనిన కేంద్రంలో పోలియో వాక్సిన్‌ను తయారుచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని లోక్‌సభలో ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యార్ నిన్న తెలియజేశారు. బొంబాయిలోని హాఫ్‌కిన్స్ సంస్థలో కూడా వాక్సిన్‌ను తయారుచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని ఆమె అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని ప్రాంతాలలో పోలియో రోగుల సంఖ్య పెరిగినట్లు వార్తలు వచ్చినవని ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యార్ తెలియజేశారు.

అమెరికా ఖాతాక్రింద రూపాయి నిల్వలు

ద్రవ్యోల్బణపరిస్థితికి దారితీయకుండా జాగ్రత్తపడుతున్నట్లు వివరణ

ఢిల్లీ, డిసెంబరు 20:— ఇండియాలో అమెరికా ఖాతాక్రింద వున్న రూపాయి నిల్వలు దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితిని కలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసికొన్నామని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ లోకసభలో తెలియజేశారు. శ్రీ కపూర్‌సింగ్ మరి అయిదుగురు సభ్యులు కలసి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ పి. యల్. 480 నిబంధన క్రింద అమెరికానుండి దిగుమతి అయిన వ్యవసాయోత్పత్తుల అమ్మకంవల్ల గత అక్టోబరునాటికి 822.81 కోట్ల రూపాయలు లభించినవని మంత్రి వెల్లడించేశారు.

అమెరికా ఖాతాక్రింద పెద్ద మొత్తాలు నిల్వవుండడం ఆర్థిక వ్యవస్థలో అవాంఛనీయమైన పరిణామాలకు దారితీసే అవకాశం లేదా అని కొందరు సభ్యులు ప్రశ్నించారు. వ్యవసాయోత్పత్తుల దిగుమతులవల్ల అమెరికా ఖాతా క్రింద చేరిన మొత్తాలలో కొంతభాగాన్ని ఢిల్లీలో అమెరికా రాయబారి కార్యాలయ సిబ్బంది నిర్వహణకు, ఇతర కార్యక్రమాలకు వినియోగించడానికి ఒడంబడిక కుదిరిందని శ్రీ భగత్ అన్నారు.

సముద్రాధిపత్యానికి రష్యా, అమెరికాల పోటీ

లండన్, డిసెంబరు20:— ప్రపంచ సముద్రాధిపత్యానికి అమెరికా, రష్యాలు రెండు ప్రయత్నిస్తున్నవని, జేన్స్ యుద్ధ నౌకల వార్షిక నివేదిక తెలియ జేస్తున్నది. వివిధ దేశాల యుద్ధ నౌకలు వాణిజ్య కారులకు సంబంధించిన సమాచారాన్ని జేన్స్ సంస్థవారు ప్రతి ఏటా ప్రచురించడం సాంప్రదాయం.

సోవియట్ యూనియన్ తన నౌకాబలంలో అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు సబ్‌మెరైన్ల సంఖ్యను క్రమంగా పెంచుతున్నదని అణుశక్తి చోదిత సబ్‌మెరైన్ల దళంలో రష్యా కంటె అమెరికా ఆధిక్యత ఏమంత ఎక్కువకాదని ఈ నివేదిక వివరిస్తున్నది.

కాని యిప్పటికీ ప్రపంచంలో అన్ని దేశాల కంటే అమెరికా నౌకాబలం శక్తివంతమైనది. సుమారు3250 నౌకలు అమెరికావద్దవున్నాయి.

తూర్పు బెర్లిన్‌కు ప్రవేశ పత్రాలు

క్రిస్మస్ సెలవుల సందర్భంగా

బెర్లిన్, డిసెంబరు 19:— క్రిస్మస్ సెలవులలో పశ్చిమ బెర్లిన్‌లోని వారు తూర్పు బెర్లిన్‌లోని తమ బంధుమిత్రులను కలుసుకొనడానికి జారీచేయబడిన అనుమతి పత్రాలు ముందుగా పొందగలిగిన ముగ్గురు పశ్చిమ బెర్లిన్ పౌరులు నేడు తమ అర్మీని కలుసుకొన్నప్పుడు వారి కనులు ఆనందాశ్రువులతో నిండిపోయినవి.

ఆమెను వారు 1961 నుండి కలుసుకోలేదు.

'హెర్బర్ట్ పీవంట్' అనే పశ్చిమ బెర్లిన్ దర్జీ అతనిభార్య ఎరికా, 16 ఏళ్ల ప్రాయం గల వారి కుమార్తె ఫెగ్రిస్టాన్ తనిఖీస్థానం వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు సరిహద్దు దాటారు.

బస్సులో వెళ్లడానికి వారు అక్కడ వున్న రాయిటర్ విలేఖరుల నిద్దరిని తూర్పు జర్మన్ వార్డర్లు అప్పగాగాని, పశ్చిమ జర్మన్ వార్డర్లులకు బదులుగాగాని యిమ్మని కోరగా, ఆ విలేఖరులు వారిని తమ కారులో వారి ఇంటికి గొనిపోయారు.

క్రిందటి యుద్ధంలో గాయపడ్డ పీవంట్ కారునుంచి మెల్లగా దిగి కుంటుతూ ఆ ఇంటి ద్వారం దగ్గరకు వెళ్లి ఉద్రేకంగా తలుపుతట్టి పిలవగానే తల్లివచ్చి రుద్ధ కంఠంతో 'ఎన్నాళ్లకు ఎన్నాళ్లకు కలుసుకొన్నా'నంటూ వారు ముగ్గురిని అక్కున చేర్చుకొంది.

ఇదేసమయములో ఒక తూర్పు బెర్లిన్ పౌరుడు స్ప్రీ నదిలో దూకి ఈదుతూ పశ్చిమ బెర్లిన్ చేరుకోబోయి అధికారులకు పట్టుబడ్డాడు.

సుమారు 30 వేలమంది ఈ అనుమతి పత్రాలకోసం దరఖాస్తులు చేశారు. అయిదు స్థానాలనుంచి క్రిస్మస్ రోజులలో పశ్చిమ తూర్పు బెర్లిన్‌ల పౌరుల రాకపోకలకు అనుమతించబడుతుంది.

లండన్‌లోని తిలక్ స్మారక భవనం

శ్రీ జీవరాజ్ మెహతా సందర్శన

లండన్, డిసెంబరు 20:— బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమింపబడిన డాక్టర్ జీవరాజ్ మెహతా, శ్రీమతి హంస మెహతాతో కలసి నిన్న లోకమాన్యతిలక్, పేరిట వెస్టులండన్‌లో నిర్మించినగృహాన్నిసందర్శించారు. ఈ గృహంలో కొందరు భారతీయ విద్యార్థులు నివసిస్తున్నారు. 1918—19 సంవత్సరాలలో లోకమాన్య బాలగంగాధర తిలక్ ఈ ఇంట్లో వున్నారు. దానిని తిలక్ మెమోరియల్ ట్రస్టువారు స్వాధీనం చేసుకున్నారు.

మెహతా దంపతులకు తిలక్ మెమోరియల్ ట్రస్టు సభ్యులు స్వాగతం చెప్పారు.

శ్రీ మెహతా, తనకు శ్రీ తిలక్‌తో గల సంబంధాన్ని వివరించారు.

దర్శితాలూకాలో క్షామపరిస్థితులు

నెల్లూరు, డిసెంబర్ 19:— దర్శి తాలూకాలో క్షామ పరిస్థితి తీవ్రరూపం దాల్చినదని దర్శి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మహానంద చెప్పారు. కొన్ని గ్రామాలలో పంటలు చాలావరకు పోయినవి. మరికొన్ని గ్రామాలలో పంటలు అసలేలేవు.

జీవనోపాధికి ఈ తాలూకా ప్రజలు యితర ప్రాంతాలకు వలసపోతున్నారట. ఈ తాలూకాలో వెంటనే కరవుపనులు ప్రారంభించడం, చౌకడిపోలు ఏర్పాటు చెయ్యడం అవసరమని ఆయన తెలియజేస్తున్నారు.

సంబల్‌పూర్ డిప్యూటీ కమిషనర్‌పై ఆరోపణలు

ఋజువుఅయితే చర్య తీసుకుంటారని రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— ఇప్పుడు జరుగుతున్నదర్యాప్తులో ప్రాసిక్యూషన్‌కు సరైన సమాచారం దొరికితే ఒరిస్సారాష్ట్రానికిచెందిన ఒక ఐ. ఎ. ఎస్. ఉద్యోగి సస్పెండ్ చేయబడుతాడని, హోంశాఖలో మంత్రి శ్రీ ఆర్. ఎం. హజర్నవిస్, నిన్న రాజ్యసభలో శ్రీ లోకనాథ్ మిశ్రా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

ఐ. ఎ. ఎస్. ఉద్యోగి (శ్రీ సోమనాథ్‌మిశ్రా) డిప్యూటీ కమిషనర్, సంబల్‌పూర్ ఇల్లు సోదా చేయబడినదా? సోదా జరిపిన అధికారులకు ఆ ఉద్యోగిద్వారా రాష్ట్ర మంత్రులకు 'నగలు' అందజేయబడినట్లు ఋజువుకాగల సమాచార పత్రాలు ఏవైనా దొరికాయా అని శ్రీ మిశ్రా అడిగారు.

అలాంటి సమాచారం ఏదీ తమవద్ద లేదని శ్రీ హజర్నవిస్ చెప్పారు. అలాంటి సమాచారం దొరికిందనేది నేను భావించడంలేదు. తర్వాత అక్కడ దొరికిన విషయాలు ఏమిటో తెలియజేయడం సాధ్యం కాదు అని ఆయన అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి, హోం మంత్రిని ఈ విచారణ నిలిపివేయుమని కోరినమాట నిజం కాదనికూడా శ్రీ హజర్నవిస్ అన్నారు. అలాంటి విజ్ఞప్తి ఏదీ రాలేదు అని ఆయన చెప్పారు.

అఖిలభారత సర్వీసు ఉద్యోగులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడంలో అవలంబించే విధానం ఏమిటని శ్రీ బి. డి. ఖోబ్రగడే అడిగారు. జమ్ము— కాశ్మీర్‌లో కొందరు అధికారుల నిర్బంధంగా ఉద్యోగ విరమణ, గుజరాత్‌లో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌సస్పెన్షన్‌లు కేంద్రప్రభుత్వ సలహాపై జరిగినవేనా అని శ్రీ ఖోబ్రగడే అడిగారు.

శ్రీ హజర్నవిస్ సమాధానం చెప్తూ రాష్ట్ర ప్రభుత్వశాఖలనుంచి తీసుకున్న ఉద్యోగస్థులను శిక్షించే విషయం రాష్ట్ర ప్రభుత్వానికీ, అఖిలభారత సర్వీసు ఉద్యోగులకు సంబంధించి వంతవరకూ, కేంద్ర ప్రభుత్వానికీ సస్పెండ్ చేసే అధికారాలు వుంటాయన్నారు. నేరంయొక్క తీవ్రతను అనుసరించి శిక్ష వుంటుందనీ, విచారణ పర్యవసానానికి ముందు సస్పెండ్ చేస్తారనీ అన్నారు.

విద్యాప్రమాణం పెంపుదలకు శ్రీ శాస్త్రి సూచన

గోరక్‌పూర్, డిసెంబర్ 19:— దేశంలో విద్యాభివృద్ధికి ముఖ్యంగా యువజనులకు ఎటువంటి విద్య బోధింపబడుతున్నదీ, విద్యాసంస్థలు సక్రమమార్గంలో నడుస్తున్నవీ లేనిదీ, చూడడం ముఖ్యమని కేంద్ర మాజీ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న గోరక్‌పూర్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ సూచించారు.

విద్యాబోధనా సమస్యలు అసంఖ్యాకమై, జటిలమవుతున్న ప్రస్తుత తరుణంలో ఈవిషయాలను గూర్చి క్షుణ్ణంగా ఆలోచించడం అవసరమని శ్రీ శాస్త్రి వక్కాణించారు. పాఠశాలలు, కళాశాలలు అధికంగా వెలకొనడంవల్ల విద్యాస్థాయి పెరిగినట్లు కాదని, విద్యాప్రమాణం దానికి కొలమానమని ఆయన వివరించారు.

ఇరాక్‌లో నాసర్ ప్రతికూల ముఠాకు పాక్ యుద్ధసామగ్రి

కంబుర్, డిసెంబరు 20:— ఇరాక్‌లోని నాసర్ వ్యతిరేకమైన బాత్‌పార్టీ ప్రభుత్వానికి పాకిస్తాని ప్రభుత్వం భారీగా మందుగుండు సామగ్రి సప్లయిచేస్తూ వచ్చిందనీ, ఫీల్డుమార్షల్ అబ్దుల్ సలాం అరిఫ్ అధికారంలోకి రావడంతో అది నిలిచిపోయిందనీ నేడు యిక్కడకు చేరిన సమాచారం తెలుపుతున్నది.

ముల్లా ముస్తాఫా బరజానీ నాయకత్వంలోని కుర్దిష్ ఉద్యమం పత్రిక కొన్ని రోజుల క్రితం ఈ ఆయుధ సరఫరాలో ఇరాక్‌లోని బస్రాకు అందినట్లు నిరూపించే పత్రాల ఫోటోలు తీసి ప్రకటించింది.

1963 ఆగస్టు 14 వ తేదీని 'జోబర్' అనే నౌకపైన 25 పౌండ్ల తుపాకులకు 19,000 తూటాలు అందినవని ఈపత్రాలు నిరూపించినవి.

ఓడనుండి 3,375 పెట్టెల మందుగుండు సామగ్రి దింపబడిందనీ, అవి యుద్ధసామగ్రి గిడ్డంగులలో భద్రపరచబడినవని ఈ పత్రాలు పేర్కొన్నవి.

ప్రవాసంలోని యెమెన్ ఇమాంకు యెమెన్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని సమర్థించే అరబ్ రిపబ్లిక్ బలాలకు వ్యతిరేకంగా పోరాడడానికి సైనిక సహాయం చేసిందని ప్రెసిడెంట్ నాసర్ యిటీవల పాకిస్తాన్‌ను బహిరంగంగా నిందించారు.

ఖమ్మంజిల్లాలో రోడ్లు, ఆనకట్టల నిర్మాణం

ప్రాంతీయ సంఘం నిధినుంచి 22 లక్షల కేటాయింపు

ఖమ్మం, డిసెంబరు 18:— ఖమ్మంజిల్లా మధిర తాలూకాలో పాలవాగు ప్రాజెక్టు కట్టుటకు రు. 4 లక్షల 65 వేలు, కట్టలేరు ఆనకట్టకు ఎనిమిది లక్షల 96 వేలు, చింతర చెరువు పెకెక్టుకు 7 లక్షల 42 వేలు, వాటూరు ఆనకట్టకు ఒక లక్ష ఎనిమిది వేలు, లక్ష్మీపూరు ఆనకట్టకు తొమ్మిది లక్షల ఏబదివేడు వేలు., ఇల్లందు తాలూకాలో అల్లీవాగువద్ద బేతంపూడి వద్ద ప్రాజెక్టులు మంజూరు చేసినటుల ఖమ్మం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు (ఎం. ఎల్. ఏ.) ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు.

ఇవికాక, అశ్వారావుపేటనుంచి బూర్గంపాడు వరకు కంకరరోడ్డు నిర్మాణం నిమిత్తం అయిదు లక్షలు, దమ్మపేటనుండి పాల్వంచకు నాలుగున్నర లక్షలు, బూర్గంపాడు వీలారు నాగారం వరకు అయిదు లక్షలు, రెబ్బవరము నుండి గన్నవరం వరకు ఒక లక్ష రూపాయలు, పి. డబ్ల్యు. రోడ్డునుండి సిరిపురం గ్రామం వరకు ఏబదివేల రూపాయలకు రోడ్లు వేయగలందులకు తెలంగాణా ప్రాంతీయ సంఘం నుంచి నిధులు కేటాయించినటుల కూడా తెల్పిరి. ఇంతేకాక, ఖమ్మం పట్టణములో రైల్వే లెవెల్ క్రాసింగ్‌వద్ద జనసమ్మర్దమును తగ్గించుటకు ఓవరుబ్రిడ్జి కట్టుటకు ఆరు లక్షల రూపాయలు మొత్తం పై మదహరింపబడిన పథకాలకు 22 లక్షల రూపాయలు నిధులను ప్రత్యేకించినందులకు శ్రీ జలగంవెంగళరావు ప్రాంతీయసంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యులుకు కృతజ్ఞత తెలిపారు. పై నిధులతో ఆయా పథకములను అమలు జరుపుటకు పి. డబ్ల్యు. శాఖ వారికి అధికార మిచ్చారు.

బీహార్ పి. యస్. పి. అధ్యక్షుని అరెస్టు

పాట్నా, డిసెంబరు 20:— బీహార్ శాసనసభ సభ్యుడూ, రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడూ అయిన శ్రీసూరజ్‌నారాయణ్ సింగ్‌ను డిసెంబర్ 18 న హజారీబాగ్ జిల్లాలోని గోమియా వద్ద అరెస్టు చేశారు.

గోమియా ప్రేలుడుపదార్థాల ఫ్యాక్టరీసమ్మె సందర్భంగా శ్రీ సింగ్ భారతరక్షణచట్టంనిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందుకు పోలీసులు అరెస్టు చేశారు. అని పి. ఎస్. పి. వర్గాలవారు పి. టి. ఐ. విలేఖరికి నేడు చెప్పారు.

ఇంతవరకూ 90 మందిని పోలీసులు అరెస్టు చేశారు

శ్రీ కోకా సుబ్బారావు చిత్రపటం ఆవిష్కరణ

హైదరాబాద్ న్యాయవాదులసంఘంలో

హైదరాబాద్, డిసెంబరు 19:— న్యాయవాదుల సంఘంలో న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారి చిత్రపటానికి అఫిషియేటింగ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు నిన్న ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. శ్రీ సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి. ఇప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు.

శ్రీ సుబ్బారావు ఆంధ్ర హైకోర్టును రూపొందించిన మహామహుడనీ, కేసులను విచారించి తీర్పు చెప్పడంలో ఆయన నిష్పక్షికదృష్టి అవలంబిస్తారనీ, కేసులను శీఘ్రంగా విచారించి తీర్పు చెప్పడానికి హెచ్చు శ్రద్ధ వహించేవారనీ శ్రీ సత్యనారాయణరాజు అభివర్ణించారు.

వ్యక్తుల హక్కులను కాపాడడానికి స్వతంత్ర న్యాయశాఖ అవసరమని శ్రీ సుబ్బారావు విశ్వసిస్తారని శ్రీ సత్యనారాయణరాజు పేర్కొన్నారు.

శ్రీ సత్యనారాయణరాజుకు అంతకుముందు శ్రీ పి. ఏ. చౌదరి స్వాగతం చెప్పారు.

శ్రీ లాల్ దౌగా అరెస్టు

షిల్లాంగ్, డిసెంబర్ 20:— మిజో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీలాల్ దౌగాను భారత రక్షణచట్టం నిబంధనల క్రింద మిజోకొండలలో గత మంగళవారంనాడు అరెస్టు చేసినట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది.

తన సంస్థద్వారా శ్రీ దౌగా భారత వ్యతిరేక చర్యలలో పాల్గొంటున్నట్లు ఆరోపించబడింది

నాగరాష్ట్ర ఎన్నికలు

ముఖ్యమంత్రి షైలో ఆవో పోటీలేకుండా ఎన్నికయ్యే సూచన

కొహిమా, డిసెంబరు 20:— నాగారాష్ట్ర శాసన సభకు జరుగుతున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి శ్రీ పి. షైలో ఆవో, పబ్లిక్ వర్క్సు మంత్రి హోకిషేసేమా పోటీలేకుండా ఎన్నిక అయినట్లు ప్రకటిస్తారు.

ఇంతవరకు వీరికిపోటీగా ఎవరూ అభ్యర్థులుగా నిలబడలేదు. మొత్తం 40 స్థానాలలో జరుగుతున్న ఎన్నికలలో 10 మంది పోటీలేకుండా ఎన్నికయ్యే అవకాశం వుంది.

మిగిలిన 30 స్థానాలలోను 83 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలనపని నిన్నటితో పూర్తి అయింది. నామినేషన్ల ఉపసంహరణ గడువు తేదీ 21 అయినందున ఇక అభ్యర్థులు పోటీ చేసే అవకాశం లేదు.

బికనీర్ వైద్యకళాశాల విద్యార్థులపై పోలీసు లాఠీచార్జి

పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి: గురువారంనాడు హర్తాళ్

బికనీర్, డిసెంబరు20:— గత బుధవారం రాత్రి జైలు బయట లాఠీచార్జి చేయబడిన సర్దార్ పటేల్ మెడికల్ కాలేజీవిద్యార్థులపట్ల సానుభూతిగా నిన్న బికనీర్ పట్టణంలో హర్తాళ్ జరిగింది.

జైలు బయట నిరాహార దీక్షజరుపుతున్న ఇరువురు విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించగాఆస్పత్రికి తీసుకు వెళ్లడానికంబుల్లెన్సు తీసుకురాగా ఘర్షణ జరిగింది.

నిరాహారదీక్ష కొనసాగిస్తున్నవారిలో ముగ్గురు విద్యార్థినులు కూడా జైలులో వున్నారు. జైలు బయట ప్రదర్శనలు జరిపినవారిలో నిరాహారదీక్ష కొనసాగిస్తున్న విద్యార్థుల పోషకులు వున్నారు.

ఈ విద్యార్థులు తమ కాలేజీప్రిన్సిపాల్‌ను తొలగించవలసిందిగా కోరుతున్నారు.

నిన్న పోలీసులు అరెస్టు చేసిన వారిలో పలు గురు బాలికలు కూడా వున్నారు. విద్యార్థి కార్యాచరణ సంఘానికి కాలేజీ అధికారులకూ రాజీ కుదరనందున అరెస్టులు జరిగాయి

జైలు బయట విద్యార్థులు జైలుముట్టడి సత్యాగ్రహం చేయడంవల్ల పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, జిల్లామేజిస్ట్రేటులు జైలులో నుంచి బయటకు రావడానికి వీలులేక పోయింది. పట్టణంలో ఉద్రిక్తపరిస్థితి మూలంగాసాయుధ పోలీసు దళాలు గస్తీ తిరుగుతున్నాయి.

శ్రీ కె.రమణయ్యనాయుడు చిత్రపటావిష్కరణ

గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి

బందరు, డిసెంబర్ 19:— స్వర్గీయ శ్రీ కొల్లిపర వెంకటరమణయ్యనాయుడు చిత్రపటాన్ని గవర్నర్ శ్రీపి.చంద్రారెడ్డిమొన్న న్యాయవాద సంఘకార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ చిత్రపటాన్ని శ్రీ వావిలి నాగేశ్వరరావు రచించారు. శ్రీనాయుడుగారికుమారుడు శ్రీ వెంకటసూర్యనారాయణ ఈ పటాన్ని బందరు బారు అసోసియేషన్‌కు బహూకరించారు.

న్యాయవాదసంఘం అధ్యక్షులు శ్రీ పిప్పకోట ఉదయభీమరాజు గవర్నర్‌ను చిత్రపటాన్ని ఆవిష్కరింపవలసిందిగా కోరారు. శ్రీరమణయ్యనాయుడు బందరుపౌరుడుగా న్యాయవాదులలో ప్రముఖుడుగా, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా, సహకారవాదిగా, అన్నిటినీమించి శాసనసభ్యుడుగా చేసిన సేవలను, గడించిన ప్రఖ్యాతిని గురించి చెప్పారు.

గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి, తనకు శ్రీ నాయుడుగారితోగల పరిచయాన్ని పేర్కొంటూ ఆయన స్నేహపాత్రుడనీ, ధైర్యము నిజాయితీ, ఋజువర్తనంగల నాయకుడనీ వర్ణించారు.

ఆపరేషన్ థియేటర్ శంకుస్థాపన

ప్రభుత్వ ఆసుపత్రిలో భాగమైన పెంట రైటివార్డులో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్‌కు శ్రీ చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకుముందు వాస్తుపూజ జరిగింది.

గవర్నరు దంపతులకు, ఆర్మీఎలీనర్సులు సెంటుజాన్ అంబులెన్సువారు వందన తోరణం కట్టారు. జిల్లామెడికల్ ఆఫీసర్ శ్రీ హెచ్. ఎం. రావు (జిల్లా వెల్‌ఫేర్ ఫండుకమిటీ కార్యదర్శి) గవర్నర్‌కు స్వాగతం పలికారు. రెడ్‌క్రాస్ వెల్‌ఫేర్‌ఫండ్ ఆళ్వారు ట్రస్టుద్వారా మెటర్నిటీశాఖ 1946 నుండి అభివృద్ధిని తెలియజేశారు.

డాక్టర్ (శ్రీమతి) ఎం. వి. సీత, గవర్నరు దంపతులను వార్డులవెంట తీసుకువెళ్లారు.

హైదరాబాద్, డిసెంబరు 20:— అంతర్జాతీయ జీవన విధానంపై అఖిలభారత గోష్ఠి ఈ నెల 26 నుంచి 28 వరకు హైదరాబాదులో జరుగుతుంది.



విరహంమోస్తే ఏమిస్తావు...

చెయ్యివాటం, చిలిపిచేతులు, బల్లక్రింద చేతులు, అరిచేతిలో పచ్చా, సంజాయితనం, మేతక్రబతుకు — ఇవన్నీ లంచగొండితనానికి పర్యాయపదాలు...

ఈ లంచగొండితనం ఎంతకాలంనుంచో పుచ్చుట్లుతోస్తుంది. అనేకరూపాల్లో కూడా వుండిపుంటుంది.

భావులో నీ విరహము
నీ స్వామితో చెప్పితత్తు
ఏమిస్తావే చెప్పవతే
ఆనందముతో ముందుగ...

—అంటుం దొక చెలికత్తె ఒక పాతపాటలో...

ఈరేయి స్వామి వచ్చెనా
ఈ హారమే నీ కిత్తు...
కబురంపగనే వచ్చెనా
కంకణంబులె నీ కిత్తు...

—అని సొంపుక వాగ్దానం చేస్తుంది ఆ పాటలోనే. ఇలా విరహంతో పడ్డవాళ్ళదగ్గిరనుంచి కూడా, కరుణలేకుండా లంచాలు స్వీకరించడం అలాటూ వుండే దన్నమాట.

'పీవల్ల కొంతెం ఈపని కావాలి'' అని ఎవరి నన్నా అడగండి ''ఏం ఇస్తావు?'' అనే మాట వెంటనే వినవడుతుంది. పనిలో తొందరనుబట్టి ఏదో ఇంత మీదపారెయ్యక తప్పదు. ఎట్నాటి వ్యక్తికైనా ''లంచంతోమంచిచేసుకోవడం తేలిక'' అనే భావం ప్రబలిపోయింది ప్రపంచంలో.

భగవంతుడు ఉద్దేశ్యన సొమ్ము వుండనే వుంటుంది. అది వారికి సంపాదనగా కనిపించదు. పైగా ప్రచ్ఛన్నభేదనంలు, అదే మనస్సుకి విందు...కొందరు కొంత్రరు గుమాస్తాలకు ఏదైనా చేతులో— వెయ్యందే, పైల్లోవున్న కాగితం కనపడదు... డబ్బు అయిన మనస్సును, కాగితాన్నీ కూడా పైకి ఎగరగొట్టేస్తాయి—గాలిపటంలాగా!...

మెడలోగాని, మేడలోగాని...

'రాజుకన్నా గొప్ప లంచగొండి' అని ఒక సామెత వుంది. అంటే పదవిలో కాదు— ఆదాయంలో. రాజుకెంత సొమ్మువచ్చినా దాన్ని మించినవాళ్ళు వుంటుంది. లంచగొండికి వచ్చిందంతా ఆదే!... పైగా లంచంద్వారా సంపాదించిన సొమ్ము ఖర్చుపెట్ట ఖుద్దిపుట్టదు. ఎక్కితే నగలు భార్యమెడలో కెక్కుతాయి — లేదా రాళ్ళుగా వారి మేడలో చేరతాయి.

లంచగొండితనం లాస్యంచెయ్యని దేశమంటూ లేదెక్కడా! కాకపోతే కొన్నిదేశాలు చూసీచూడనట్టు వూరుకోవడం అలవాటుచేసుకొన్నాయి... కొన్ని ప్రయత్నించి విఫలమైనాయి... కొన్ని వాటిని ప్రోత్సహించి సఫలమైనాయి.

బ్రిటను విషయం తీసుకోండి. విక్టోరియన్ కాలంలో కూడా ఇది విచ్చలవిడిగా వుండేది. ఒకసారి క్షాళనప్రయత్నం జరిగింది. కాని అది రూపుమాసిపోవడం సామాన్యమైన విషయమా? ఇప్పటికీ దాని ప్రభావం వుండనేవుంది.

పెద్దతరగతి వుద్యోగస్థులకు హెచ్చుజీతాలిస్తే— వాళ్ళు బల్లలక్రింద చేతులు పెట్టరు, ప్రజల్ని బాధపెట్టరు—అని బ్రిటిష్ ప్రభుత్వం ఆశపడం ధోకసారి. దాంతో చిన్నతరగతి ఉద్యోగులు మితిమీరిపోయారు. ఈ కాస్త జీతంతో విన్నిఖర్చులతో కుస్తీపట్టగలం ? అనే అద్వైర్యం వారిని పట్టుకొంది. అక్కడితో —చీకటిమోత ప్రారంభించారు.

ఒకరు ఇద్దరైతే మళ్ళించవచ్చుగాని, మందమందా విరుచుకుపడితే మళ్ళించడం వాళ్ళకు సాధ్యమా! అందుకని ''పోనిద్దురూ.. జీతం చాలక ఏవో కాసిని రాళ్ళు ఏరుకొంటున్నారు...దానివల్ల వచ్చేనష్ట మేమిటి? వాళ్లేం రాజ్యాలు కోరడం లేదు... రంభల్ని నృత్యంచెయ్య మనడం లేదు'' అనుకొన్నారు పై అధికారులు... రైతే విప్ప జొన్నచేనుమీద వదిలితే, వృషభరాజాల కేం భయం విరుచుకుతినడానికి!..

కాని ఈ బ్రిటిష్‌వారే ఇతరదేశాల్ని వెక్కిరించడంలో తమ పాండిత్యమంతా ప్రదర్శించేవారు. ఒకసారి కర్జనుప్రభువు ఆసియావాసులకు నైతికప్రవృత్తి శూన్యమంటూ ఒక అభూత కల్పన చేశాడు. అదివినగానే ముఖ్యంగా భారతదేశం ఉద్రిక్తమైంది.

ఒక బెంగాలీసంపాదకుడు — కర్జనుప్రభువుకి తగిన జవాబు చెప్పాడు. ఆయన గుమ్మడికాయలదొంగ అన్నాడు. ఆయన రాజకీయ జీవితం ప్రారంభించినరోజుల్లో ఆడిన అబద్ధాలు ప్రకటించి ఏకరువుపెట్టాడు. అక్కడితోగాని కర్జనుప్రభువు ఉపన్యాసాలు కట్టిపెట్టలేదు.

తినడం వేరు...తీర్పువేరు

చావన్ జడ్జీగావున్నప్పుడు — తన విషయం తను చక్కగా చెప్పుకొన్నాడు ''నేను లంచాలు తిన్నాను... కాని వాటిప్రకారం తీర్పులు చెప్పలేదు. ముడుపులు ముడుపులే... కేసుల ముగింపులు ముగింపులే'' అని. ఇది ఒకరకమైన లంచగొండితనం. వారు చెడిపోయినా— న్యాయదేవతను చెడనిచ్చేవారు కాదు.

ఇప్పుడుకూడా ఇలాటివారు చాలామంది వుంటారు. 'ఓ!నీపని నిముషంలో అయిపోతుంది దానికేం ?' అని ఇచ్చినది జేబులో వేసుకొని ''మీరిక హాయిగా నిద్రపోవచ్చు'' అని చెప్పి పంపిస్తారు. వాళ్లు సంతోషంతో వెళ్ళిపోతారు, ఎన్నాళ్ళుచూచినా ఆపనికాదు... ఇచ్చినవాడిపని అవుతుంది. ఎవరికీ చెప్పడానికి వీలుండదు— కసిపెట్టుకొని, ధైర్యం వున్నవాళ్ళు చాటున పట్టుకుంటున్నడమేగాని.

ఇంగ్లాండు పూర్వం ''పిక్కర్లు'' అని వుండేవాళ్ళు. వీళ్ళు లంచం ఇచ్చేవాడి, పుచ్చుకొనేవాడి మధ్య రాయబారాలు నడవడం, బేరాలు కుదర్చడం — చివరకు ఆ మొత్తం తీసుకుపోయి ఇవ్వడం — వీరి కర్తవ్యం. చాలాకేసుల్లో ఆ మొత్తం జేబుల్లోనేపడుతుందిగాని, చేరవలసిన చోట చేరదు—కావలసినపనికాదు.

కొన్నాళ్ళుచూచి ''ఏమయ్యా! మాపని ఏం కాలేదు ?'' అని ప్రశ్నిస్తే —''మోసంచేశాడు. చేస్తానని పుచ్చుకొని ఇలాచేశాడు. వాడిపాపాన వాడుపోతాడు. ఇక జన్మలో వాణ్ణి నమ్ముతానా! మళ్లీ ఒక్కపైసా వాడికిప్పిస్తానా ?' అంటాడు కోపంగా.

''నిజమ్మ—. నీ నమ్మకం నాకెందుకయ్యా. వేనిచ్చిన డబ్బుమాకేమిటి— పోనీ చెయ్యలేకపోతే ఆ సొమ్మన్నా ఇవతల పారెయ్యమను'' అని ప్రాధేయపడటంకూడా కద్దు. ఆ మధ్యవర్తి ''తొందరపడకు... వాడు సొమ్ము వాపసుచెయ్యకపోతే తోలు వూడదీయించను ?... వాడి బతుకంతా మనచేతిలో వుంది'' అని ప్రగల్భాలుకొట్టి వెళ్లడం కూడా మామూలే!

తలుచుకుంటే మలేరియా జ్వరం

వైద్యవర్తుల సంపాదన చాలా తమాషాగా వుంటుంది. ఈ సందర్భంలో ఒక చిన్నకథ జ్ఞాపకం వచ్చింది. ఒకవూళ్లో ఒక యువకుడుండేవాడు. అతడొక ఆమెను ప్రేమించాడు మనసారా! కాని ఆమెతో ఆమాట చెప్పడానికి భయం. చెప్పుదామనేటప్పటికల్లా—మలేరియా జ్వరంతో వణికినట్లు వణికేవాడు. ఇలా చాలా కాలం గడిచిపోయింది.

ఇదంతా ఆవూళ్లోవున్న ఒకతాత కనిపెట్టాడు. యువకుణ్ణిపిలిచి ''కథంతా విన్నాను. మరి మెల్లగా ప్రయత్నించాలి. కొంత లంచంపెట్టాలి...మనస్సు వంచుకోవాలి' అన్నాడుట.

''ఎలాతాతా? లంచం ఎలా ఇచ్చేది! పలకరిద్దామంటేనే భయం'' అన్నాడు యువకుడు.

''నేనున్నాగా... క్రమంగా మార్చుకోస్తాను, అవిణ్ణి. మరికొంచెంలంచం యివ్వాలి. పంచదార లడ్డూలు, హల్వా, మామిడిపళ్ళు...ఇలాటివి ఇస్తూవుండాలి...అలాటివాళ్లు తిండికి ఆశపడతారు తిట్టుకు భయపడతారు'' అని లెక్చరు కొట్టాడు.

ఆయువకుడు అన్నీతెచ్చి తాతకు సమర్పిస్తూ వుండేవాడు. అతగాడు మెక్కిచక్కగా నిద్రపోతూ వుండేవాడు. తెల్లవారి ఆ కుర్రవాడు తాతదగ్గిరకొచ్చి ''ఏం తాతా! ఇచ్చావా'' అనేవాడు.

''ఓ! ఏగిరి పొట్లం లాక్కుంది. నా ఎదుటే విప్పేసింది సగం.'' అనేవాడు.

''మరి మామాట?...''

''సిమామాటేచెప్పా..''

''ఏం అంది...''

''నవ్వింది...ఇంకా కొంచెం పడవాలి కథ... ఒక్కపాట్లానికే పారిగిపోతుందేమిటి?...నీకు తరగని ప్రేమ అని తెలియాలి...'' అని చెప్పేవాడు.

ఈవిధంగా ఎన్నాళ్ళోగడచింది. చివరి కా యువకునికి ఎక్కడలేని కోపం వచ్చింది. 'ఏంతాతా ఇంకెన్నాళ్ళు?'' అన్నాడుటగట్టిగా దాంతో తాతకు కోపంవచ్చింది.

''నన్నేంచెయ్యమంటావు? ఇప్పుడన్నావు... ఇప్పాను. చేతైతే వెళ్ళిఅడుగు,'' అన్నాడట.

కుర్రవాడికి భయంపోలేదు. ఆవిడ కనపడ్డప్పుడు కొంచెం ధైర్యంచేసి ''మిఠాయి. మిఠాయి'' అనేవాడు. మెల్లాడు ''హల్వా, హల్వా'' అనేవాడు. అవిడ తననే ఈ పేర్లుపెట్టి పిలుస్తున్నాడనుకొని ఒకరోజున తన్నడానికి సిద్ధమైందిట. ఇలాటి విచిత్రాలు జరుగుతూ వుంటాయికొన్ని. మధ్యవర్తుల కథలు, లంచాల ఉపాఖ్యానాలు అనేకంవున్నాయి. మరికొన్నిటిని పైవారం...

—రావూరు

ఎరువులదిగుమతులకు తగిన ప్రోత్సాహం

అధికాహారోత్పత్తికి అవసరమని పార్లమెంటు సలహాసంఘం సభ్యుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:— ఆహార వ్యవసాయశాఖ పార్లమెంటు సభ్యుల సలహాసంఘం ఇషా గోష్ఠి సమావేశం నిన్న ఇక్కడ జరిగినప్పుడు ఆహారధాన్యాల దిగుమతి, బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరలు, చెరుకు సెస్సును చెరుకు అభివృదికి వినియోగించడంమొదలైన విషయాలపై చర్చలు జరిగాయని తెలుస్తున్నది.

వ్యవసాయమంత్రి డాక్టర్ రావ్‌సుభాగ్‌సింగ్ ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. ఎం.థామస్ గారలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

1956—57నుంచి 1962—63వరకూ గల ఏడు సంవత్సరాల కాలంలోనూ కేంద్ర ప్రభుత్వం ఆహార ధాన్యాల అమ్మకాలకు రు 146.48 కోట్లను సబ్సిడీగా ఇచ్చినట్లు ఈ కమిటీకి తెలియజేయబడింది.

ఆహారధాన్యాల దిగుమతులు తగ్గించాలనీ, లేదా పొంతం మానివేయాలనీ కొందరు సభ్యులు సూచించారు. అలాచేస్తే ఇందుకు సబ్సిడీగా ఇచ్చేమొత్తం ఇతరవిధాలుగా ఎరువులు ఎక్కువగా దిగుమతి చేసేందుకూ తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచేందుకూ ఉపయోగించాలనీ వారు సూచించారు.

ఆహారధాన్యాల అమ్మకాల ధరలు సమాజంలోని బలహీనవర్గాలవారికి అందుబాటులో వుంచడానికిగాను సబ్సిడీ ఇస్తున్నట్లు శ్రీ రావ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

ఇది ప్రభుత్వ సాంఘిక వ్యవస్థలో ఒక ప్రధాన భాగంఅని కూడా ఆయన చెప్పారు. ఈ సిద్ధాంతంపైన ప్రపంచంలోని అనేకదేశాలు పనిచేస్తున్నాయనీ, దిగుమతులను పూర్తిగా నిలిపివేయడం ప్రపంచపరిస్థితి దృష్ట్యా వ్యాయసమ్మతం కాదనీ ఆయన అన్నారు.

అన్నిదేశాలూ వ్యవసాయ ఉత్పత్తులను అధికంచేస్తే ఇండియాలో పండే తేయాకు, ప్రత్తి, పొగాకు, ఇతర వ్యవసాయ వస్తువుల ఎగుమతులకుదెబ్బతగులుతుందనిఆయనఅన్నారు.

మనకు కావలసినంత విదేశీమారకద్రవ్యంలో చెప్పుకోతగినంత ఈ వస్తువుల ఎగుమతులవల్ల లభ్యం అవుతున్నదని డాక్టర్ రావ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

గోధుమల దిగుమతులకు చెల్లించే సొమ్ము పూర్తిగా రూపాయిలలో చెల్లించుతున్నారనీ, ఈ దిగుమతుల నిలిపివేతవల్ల పెద్దగావిదేశీమారక ద్రవ్యం పరిస్థితిలో లాభించేది ఏమీవుండదనీ ఈ కమిటీకి తెలియజేయబడింది.

సంవత్సరానికి 40లక్షల టన్నులగోధుమలు దిగుమతిచేసుకోవడంద్వారా దేశంలో గల అవసరాలను తట్టుకోవడం జరుగుతున్నది.

పైగా ఈ దిగుమతులు మనదేశంలో నిల్వలు పెంచడానికి ఉపయోగపడుతున్నాయి. గత మూడు నాలుగు సంవత్సరాలలోనూ సుమారు 20 లక్షల టన్నుల గోధుమలు, 5 లక్షలటన్నుల బియ్యం నిల్వలు పెంచబడ్డాయి. ఈ నిల్వలను వచ్చే నాలుగు లేక ఐదు సంవత్సరాలలో గోధుమలు 40 లక్షల టన్నులు, బియ్యం 20లక్షల టన్నులు పెంచడానికి వీలుంటుంది.

ప్రొక్యూర్‌మెంటు ధరలలో ఉత్పత్తిదార్ల ఖర్చులకూ,మార్కెటుధరలకూ సామ్యం లేకుండా వున్నాయని కొందరు ప్రశ్నించారు.

వ్యాపారస్తులు ఉత్పత్తిదారుల, వినియోగదార్ల పేరుమీద విపరీతమైన లాభంపొందుతున్నారని ఆహారమంత్రి అన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి త్వరలో చర్యతీసుకుంటున్నా మన్నారు.

చెరుకు పంట అభివృద్ధికి, రాష్ట్రాలలోఎక్కువగా చెరుకుసెస్సు ఉపయోగించే విషయం కొందరు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వాలను ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనేకసార్లు కోరినట్లుగా కమిటీకి తెలియజేయబడింది.

ప్రధాని ప్రకటనపై సభాహక్కులతీర్మానం

లోకసభ స్పీకర్ చే త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— ప్రధాని నెహ్రూ అమెరికా సప్తమ నౌకాదళాన్నిగురించి ముందు పార్లమెంటులోకాక, బయట ప్రకటించడం సభాహక్కులకు భంగకరమని కమ్యూనిస్టు సభ్యుడు తెచ్చిన సభాహక్కుల తీర్మానాన్ని నేడు లోక్‌సభ స్పీకర్ శ్రీహుకుమ్‌సింగ్ త్రోసిపుచ్చారు.

ఈ నెల 19 వ తేదీన ప్రధాని లోకసభలో అమెరికా నౌకాదళాన్ని గురించి ప్రకటన చేయగలరని స్పీకర్ ప్రకటించారని, ఈ విషయం ప్రధానికి తెలుసునని, కాని ప్రధాని దానినిగురించి ముందు పార్లమెంటు బయట ప్రకటన కావించడం విచారకరమని శ్రీ హోమీదాజీ అన్నారు.

ఇందులో సభాహక్కులకు భంగం కలిగినదనే ప్రశ్న లేదని, తాను ఈ విషయమై 19 వ తేదీన ప్రధాని లోకసభలో ప్రకటించగలరని చెప్పినమాట నిజమేఅని, పార్లమెంటు సమావేశం జరుగుతున్నప్పుడు, మొదట ఆ సమావేశాలలో ప్రభుత్వం తన విధానాలను ప్రకటించడంమర్యాద అని, కాని అది సభాహక్కులకు భంగంకలిగించదని,ఇది బ్రిటన్‌లో సైతం సంప్రదాయమే అని స్పీకర్ స్పష్టీకరించారు.

అంతకుముందు ప్రధాని నెహ్రూ తాను ఏ పరిస్థితులలో అమెరికా నౌకాదళం గురించి కొన్నిమాటలు ముందుగా ఎందుకు ప్రకటించవలసి వచ్చినదో వివరించారు.

పార్లమెంటు యెదుట కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— ధరలు విపరీతంగా పెరిగినందున తమ కరువు భత్యాలను హెచ్చించవలసినదని అభ్యర్థిస్తూ ఇంచుమించు నాలుగువేలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడిచ్చట పార్లమెంటు భవనంఎదుట ప్రదర్శన జరిపారు.

అచ్చట కొంతసేపు ప్రదర్శన జరిపినపిమ్మట ఉద్యోగులు కేంద్ర ఆర్థికమంత్రి నివాసగృహానికి చేరుకొన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఇంట లేనందున, ఆయన వచ్చేవరకు అచ్చటనే నినాదాలిస్తూ ఉద్యోగులు నిరీక్షించారు.

కొంతసేపటికి ఆర్థికమంత్రి మోటారుకారు ఇంటికి వస్తూవుండగా కొంతదూరంలో దానిని సమీపించి ఉద్యోగులు తమ రాకను గురించి ఆయనకు తెలియచేశారు.

ప్రభుత్వానికి కేంద్ర ఉద్యోగుల కోరికలను గురించి తెలుసునని, ప్రస్తుతం వాటిని పరిశీలిస్తున్నదని ఉద్యోగుల కోరికలన్నింటిని నెరవేర్చడం ప్రభుత్వానికి సాధ్యంకాదని, మనది పేదదేశమని గుర్తుంచుకొంటూనే ఉద్యోగుల కోరికలను తావే స్వయంగా పరిశీలిస్తున్నానని ఆర్థికమంత్రి ప్రదర్శకులకు తెలియచేశారు.

పేదతరగతులకు చెందిన ప్రజలకు సహాయం చేయాలనే తలంపుతోనే తాను ఆర్థికమంత్రిత్వ శాఖను స్వీకరించానని, సాధ్యమైనంతవరకు బీదల జీవన ప్రమాణాన్ని బాగుచేయడమే తన లక్ష్యమని ఆర్థికమంత్రి వివరించారు.

అంతట ప్రదర్శకులు తమ కోరికలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని అందచేయగా తాను దానిని సానుభూతితో పరిశీలించగలనని ఆర్థికమంత్రి మాటయిచ్చారు.

పొరుగు దేశాలకు ఇండియా సహాయం

ఢిల్లీ, డిసెంబరు 20:— పొరుగుదేశాల పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలకు ఇండియా చేతనయిన సహాయం చేయగలదని, వెనుక బడిన దేశాలకు పొరుగు దేశాలకు సహాయం చేయకుండా విరమించుకోవడం సాధ్యంకాదని, ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా లోకసభలో నిన్న తెలియజేశారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ, థాయ్‌లాండులో జనుపనారమిల్లు స్థాపనలో తోడ్పడడానికి సాహుజైన్ సంస్థకు అనుమతి యిచ్చామని శ్రీమతి తారకేశ్వరీ సిన్హా తెలియజేశారు.

నిర్విరామంగా సైక్లింగ్

విజయవాడలో ఒక బాలిక ప్రావీణ్యం

విజయవాడ, డిసెంబర్ 19:— రామేశ్వరం వాస్తవ్యురాలైన పదమూడేళ్ల బాలిక యమునా కుమారి ఈ ఉదయం ఇక్కడ ఆంధ్ర జింఖానా మైదానంలో నిర్విరామంగా సైకిల్ త్రొక్కడాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 23 సాయంకాలం అయిదు వరకు మొత్తం 102 గంటలు అలా ఆమె సైకిల్ త్రొక్కుతూనే ఉంటారంటున్నారు. వందలాది ప్రేక్షకులుఈదృశ్యాన్నితిలకిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డి నిర్ణయం

శ్రీ బ్రహ్మయ్య హర్షం

హైదరాబాదు, డిసెంబరు 20:— పదవీభారాన్ని తగ్గించుకున్న ముఖ్యమంత్రి చర్యను నేడిక్కడ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య ప్రశంసించారు. తత్ఫలితంగా ప్రజానీకంతో మరింత సాన్నిహిత్యాన్ని నెలకొల్పుకోడానికి ఆయనకు మరింత అవకాశం, సావకాశం లభించగలవన్నారు.

'పదేళ్లు పదవులలో' ఉన్న కాంగ్రెసువాదులు పదవీత్యాగం చేయాలని మొదట్లో శ్రీ సంజీవరెడ్డి సూచించడం జరిగిందని పి. సి. సి. అధ్యక్షుడు పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మయ్య నేడిక్కడకు ఘంటసాలనుంచి వచ్చారు.

మద్రాసులో ప్రధాని నెహ్రూ పర్యటన

వచ్చే నెలలో

మద్రాస్, డిసెంబర్ 20:— ప్రధాని నెహ్రూ జనవరి 18, 19 తేదీలలో మద్రాసులో రెండురోజులు పర్యటిస్తారు. జనవరి 19 వ తేదీన మద్రాస్‌లో ఆయన స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవాలలో పాల్గొంటారు. మెరీనావద్ద వివేకానంద నిలయంలో స్వామీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

గోవాలో ప్రజాప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

మంత్రివర్గ సభ్యుడయిన శ్రీ టోనీ ఫెర్నాండెస్ కర్నాటక యూనివర్సిటీ పట్టభద్రుడు. గోవా విమోచనోద్యమంలో శ్రీ ఫెర్నాండెస్ ప్రధానపాత్రను నిర్వహించారు. బెల్గాంలోని ఆజాద్ గోమంతక్‌దళ్ సంస్థకు ఆయన కార్యదర్శి. గోవా విముక్తి అనంతరం కాంగ్రెస్‌పార్టీలో చేరి రెండు నెలల అనంతరం రాజీనామా చేశారు. ఫెర్నాండెస్ వయస్సు 33 సంవత్సరాలు.

శ్రీ విఠల్ సుబ్రాయ కర్మాలీ మంత్రులందరిలోను చిన్నవాడు. వయస్సు 31 సంవత్సరాలు. బొంబాయి యూనివర్సిటీ పట్టభద్రుడు. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నారు. గోవా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. గోవా విముక్తి అనంతరం శ్రీ విఠల్ కాంగ్రెస్‌లో చేరి తిరిగి రాజీనామా యిచ్చారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుసేన్ నిన్న సాయంత్రం విమానంలో పాంజింకు వచ్చినప్పుడు వేయిమంది స్వాగతం చెప్పారు. శ్రీ హుసేన్ వెంట శ్రీమతి వాయిలెట్ ఆల్వా వున్నారు. శ్రీ జకీర్ హుసేన్‌కు స్వాగతం చెప్పినవారిలో వివిధ పార్టీల సభ్యులు వున్నారు.

శ్రీ శ్రీనగేష్

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:— ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీనగేష్ నేడిక్కడ ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

శస్త్రచికిత్సనిమిత్తం లండన్ వెళ్లిన శ్రీ శ్రీనగేశ్, గవర్నర్ పదవిని స్వీకరించడానికి ఈ సాయంకాలం హైదరాబాద్‌కు బయలుదేరారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ మహాసభలు తణుకులో జనవరి మొదటివారము జరుగుతుంది. శ్రీ సి. రాజగోపాలాచార్యులు, ఆచార్య రంగా, రాణీ గాయత్రీదేవి, శ్రీ ఎం. ఆర్. మసానీ, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ గౌతు లచ్చన్న మొదలగు నాయకులు సభలలో పాల్గొనగలరు.

హైద్రాబాద్ లో కబేళాల, మున్సిపల్ మార్కెట్ల పనితీరు

కార్పొరేషన్ సమావేశంలో సభ్యుల విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 20:— కార్పొరేషన్ ప్రాంతంలోని కబేళాలు, మునిసిపల్ మార్కెట్లు పనిచేసే తీరును నేడిక్కడ సమావేశమైన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు నిశితంగా విమర్శించారు. వాటి విషయంలో లైసెన్సు కమిటీ అందజేసిన తనిఖీ నోటును పరిశీలించే సమయంలో పై విమర్శ జరిగింది.

ఈ నోటుపై గంట చర్చించారు. కబేళాలు, మునిసిపల్ మార్కెట్లు ప్రధానంగా హైదరాబాద్‌లో ఉన్నవాటి పరిస్థితులను చక్కపరిచి, క్రమబద్ధంగా పనిచేసేటట్లుచేయడానికి కట్టుదిట్టమైన చర్యలను తీసుకోడానికై ఈ నోటును కమిషనర్‌కు పంపారు. రెండు నెలల పిమ్మట ఈ విషయంలో నివేదికను సర్వసభ్య సమావేశానికి సమర్పించాలని కూడా సూచించారు.

ఈ సమావేశానికి మేయర్ శ్రీ బనార్సీలాల్ గుప్త అధ్యక్షత వహించారు.

పౌర సౌకర్యాల విషయంలో బాగా శ్రద్ధ తీసుకొంటున్నందుకు కమిషనర్‌ను కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ జయాచారి, శ్రీ నజీరుద్దీన్ అహ్మద్, శ్రీ రామలింగం, తదితరులు కొనియాడారు. కబేళాలు, మార్కెట్లు పనిచేసే తీరును స్వయంగా పరిశీలించి, గట్టిచర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు వారు సూచించారు.

కబేళాలు, మునిసిపల్ మార్కెట్లు, ప్రధానంగా హైదరాబాద్‌లో బాగా నిర్లక్ష్యం చేయబడినవని లైసెన్సుకమిటీ చైర్మన్ శ్రీ మాణిక్యం అన్నారు.

కబేళాలు, మార్కెట్ల తనిఖీపై లైసెన్సు కమిటీ నోటును సమర్పిస్తూ, కబేళాల స్థితిని మెరుగుపరచేందుకు కమిటీ పథకాన్ని రూపొందించిందని, అమలుకై కమిషనర్‌కు సమర్పిస్తారని శ్రీ రామలింగం చెప్పారు.

శ్రీ దేవేంద్రపురి గోస్వామి మాట్లాడుతూ కబేళాలు పనిచేసేతీరును, మార్కెట్ల నిర్వహణ పద్ధతిని మెరుగుపరచేందుకుగడువును నిర్ణయించవచ్చని సూచించారు. ఆ వ్యవధితర్వాత, నివేదికను సమర్పించాలని కమిషనర్‌ను కోరాలని, అనంతపరిస్థితిని సర్వసభ్య సమావేశం పరిశీలించాలని పేర్కొన్నారు. మునిసిపల్‌మార్కెట్లు పనిచేసేతీరును విమర్శించారు.

శ్రీ జె. ఏ. బేగ్ మునిసిపల్ మార్కెట్లలో చాలా దుకాణాలు తరుచు ఖాళీగా ఉంటవని, అందువల్ల కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయంలో చాలా నష్టాలు ఉంటవని పేర్కొన్నారు. మార్కెట్లలో తగినంతగా పారిశుధ్య వసతులు లేవన్నారు.

శ్రీ ఎమ్. బాబూరావు కబేళాలకు సంబంధించిన పరిపాలనలో అవినీతి బాగా ఉన్నదన్నారు. కొన్నిసందర్భాలలో చూలుతోఉన్న పశువులను కూడా వధిస్తూ ఉండడం శోచనీయమైన విషయ మన్నారు.

కబేళాల, మునిసిపల్ మార్కెట్ల నిర్వహణపట్ల కార్పొరేషన్ అధికారులు బాగా శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నియమావళి

(1 వ పేజీ తరువాయి)

కోఆపరేటివ్ కామన్వెల్తు, కాంగ్రెస్ సంస్థకు ఆశయంగా పేర్కొనబడినది. ఇప్పుడు ఈ లక్ష్యం ''ప్రపంచ శాంతి సోదరభావం లక్ష్యంగా అందరికీ సమాన హక్కులు యిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై సోషలిస్టు రాజ్యాన్ని నెలకొల్పడం'' కాంగ్రెస్ ఆశయంగా నిర్వహింపబడింది.

ఇప్పుడున్న మండల కాంగ్రెస్‌లను రద్దుచేసి వాటిస్థానే బ్లాకు కాంగ్రెస్ కమిటీలను ఏర్పరచాలని ఉపసంఘం సూచించింది. ఒక బ్లాకు కమిటీలో30మంది యాక్టివ్ సభ్యులు,60 వేల మంది జనాభా చేరి వుంటాయి. బ్లాకులు లేనిచోట్లనగరాలలో వార్డు కమిటీలు వుంటాయి.

కొత్తగా త్రిపుర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏర్పడాలని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు కాక, గోవా, మణిపూర్, నాగాల్యాండ్, ఈశాన్య సరిహద్దులు, పుదుచ్చేరిలలో ప్రాంతీయ కమిటీలుండాలని ఉపసంఘం సూచించింది. ప్రదేశ్ కాంగ్రెస్, జిల్లాకాంగ్రెస్ సభ్యులందరు కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధులుగా వుంటారు.

ఉపసంఘం రూపొందించిన ఈ ముసాయిదా ఎ. ఐ. సి. సి. సభ్యులకు అందచేయబడింది. ఉపసంఘంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ పాటిల్, శ్రీ అతుల్యఘోష్, శ్రీ పట్నాయక్, శ్రీ సి. బి. గుప్త, ఇద్దరు కాంగ్రెస్ కార్యదర్శులు సభ్యులుగా ఉన్నారు.

మంత్రుల ఆస్తులపై వార్షిక ప్రకటనలు

పార్లమెంటుకు అందచేయాలని లోకసభలో శ్రీ కామత్ ప్రభృతులచే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— మంత్రులు తమ ఆస్తుల, అప్పుల వివరాలను ప్రతిఏటా పార్లమెంటుకు తెలియచేయాలని కోరుతూ, ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కామత్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీలు ప్రవేశపెట్టిన బిల్లుపై నేడు లోకసభలో చర్చ జరిగింది. నోటితో బిల్లుపై చర్చముగియవలసివున్నది కాని సభ్యులు మరికొంత వ్యవధి కావాలని కోరడంవల్ల చర్చ మరొక సమావేశం నాటికి వాయిదాపడింది.

మంత్రులు చిత్తశుద్ధితో పరిపాలన కొనసాగించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి దోషులను వెనకవేసుకువస్తున్నారనే అపప్రథను తొలగించాలని శ్రీ హిరేన్‌ముఖర్జీ, శ్రీ కామత్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె. సి. శర్మ ప్రసంగిస్తూ ఈ బిల్లు మంత్రిపదవులకు అవమానకరమని అభివర్ణించారు. కాని మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిద్ధనన్ సింగ్ బిల్లును బలపరుస్తూ, తాము పదవులు స్వీకరించిన పిమ్మట ధనం సంపాదించలేదని మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రజలకు చెప్పుకొనవలసిఆవిధి ఉన్నదని చెప్పారు.

శ్రీ కామత్ ప్రసంగిస్తూ ప్రపంచ ప్రజల దృష్టి నొకసారి ఆకర్షించగలిగిన కాంగ్రెస్ ఇప్పుడు మనదేశ ప్రజలనే కన్నెత్తి చూడడానికే భయపడుతున్నదని, ఇటీవల జయపూర్ కాంగ్రెస్ సమావేశంలో అవినీతి పెరిగిపోయినట్లు అందరూ అంగీకరించారని, దీనిని గురించి ప్రధాని చాల బాధపడడమేకాక, అవినీతిని నిర్మూలించాలని గట్టిగా చెప్పారని, ప్రభుత్వోద్యోగులకు వర్తించే నియమాలు మంత్రులకు కూడా వర్తించడం మంచిదని అన్నారు.

ఇప్పుడు అవినీతి బాగా పెరిగిపోయి, నానాటికీ పరిస్థితులు దిగజారిపోతున్నవని, పరిపాలనలో అవినీతి, అసామర్థ్యం పేరుకున్నట్లు కాంగ్రెస్ నాయకులే ఒప్పుకొంటున్నారని, అధికారం స్వీకరించాక, కాంగ్రెస్‌లో చిల్లిగవ్వకు కొరగాని కొందరు కోటీశ్వరులైనట్లు కాంగ్రెస్ అధ్యక్షుడే ప్రకటించారని, అలాంటప్పుడు ఈ బిల్లును ఆమోదించడంలో ఎందుకు వెనకాడాలో తనకు అర్థంకావడంలేదని శ్రీ కామత్ అన్నారు.

మంత్రులు కాకముందు ఒక సైకిల్‌కూడా లేని వ్యక్తులు మంత్రులు అయ్యాక మోటారు వాహనాలకు అధిపతులైనారని, కాంగ్రెస్ అధికారానికివచ్చాక ''కొత్తతరహా ధనికులు''పుట్టుకువచ్చారని, ఆయన విమర్శించారు. ఈ సమయంలో శ్రీ కామత్ ప్రసంగానికి అడ్డువస్తూ శ్రీ ఆల్వా ''ప్రధాని, చిన్నకారునే ఉపయోగిస్తున్నారుకాదా?'' అని అడుగగా, ''కొందరినిగురించి మాత్రమే తాను చెపుతున్నానని'' శ్రీ కామత్ సమాధానం చెప్పారు.

ప్రజారంగంలో పనిచేసే వ్యక్తుల ఆస్తుల వివరాలను కేంద్రం పరిశీలించాలని కాశ్మీర్ ప్రధాని కావించిన సూచనను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోవాలనిఆయనసూచించారు.

ఒకమంత్రి కలకత్తాలో చాల సుందరమైన ప్రాంతంలో స్వల్పాతిస్వల్పమైన ధరకు నివేశన స్థలాన్ని కొన్నాడని, అతనికి ప్రభుత్వ కాంట్రాక్టర్‌ద్వారా ఇది చిక్కినదని, ఈ విషయంలో ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నదని శ్రీ కామత్ ప్రశ్నించారు. కొందరు మంత్రులు ఇతర రాష్ట్రాలలోసైతం ఆస్తులు సంపాదించారని, పంజాబ్ ముఖ్యమంత్రిని ప్రధాని సమర్థిస్తున్నారనే అపోహ వ్యాపించివున్నదని ఆయన అన్నారు.

మంత్రులు తమంతట తాము తమ ఆస్తులను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి తెలియచేయాలని ప్రధాని 1960 లో సదాశివనగర్ కాంగ్రెస్‌లో ప్రకటించగా, ఇంతవరకు ఒక్క ప్రధానితప్ప మరెవ్వరు తమ ఆస్తుల వివరాలు తెలియచేయలేదని, మంత్రులు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి తమ ఆస్తులను గురించి తెలియచేయాలనడం సబబుకాదని, మంత్రులు ఒక్క కాంగ్రెస్‌కు సంబంధించినవారుకాక, ప్రజలకు బాధ్యులు అని, కనుక వారు తమ ఆస్తుల వివరాలను పార్లమెంటుకు తెలియచేయాలని శ్రీ కామత్ స్పష్టీకరించారు.

కమ్యూనిస్టు ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ ఈ బిల్లు సమర్థనీయమైనదని, దీనిని ప్రభుత్వం అంగీకరించాలని, మంత్రులు తమ ఆస్తుల వివరాలను ప్రకటించడంవల్ల వారి ఘనత పెరుగుతుందేతప్ప తరగదని అన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ కాశీరామ్‌గుప్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిద్ధనన్‌సింగ్ ఈ బిల్లు మంత్రులకేకాక, ఉన్నతాధికారులందరికీ వర్తించాలని కోరారు.

శ్రీ మౌర్య అరెస్టుపై పార్లమెంటులో వాదోపవాదాలు

ఢిల్లీ, డిసెంబర్ 20:— పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న రోజులలో సభ్యుల అరెస్టు జరుగకుండా నిరోధించడానికి పార్లమెంటు సభ్యుల హక్కుల పరిమితిని విస్తృతంచేయాలని ప్రతిపక్ష సభ్యులతో కలసి కొందరు కాంగ్రెస్ సభ్యులు కూడా లోకసభలో వాదించారు. రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు శ్రీ బి.పి. మౌర్య అరెస్టుపై లోకసభలో తీవ్రవాదోపవాదాలు జరిగాయి.

హోంశాఖ సహాయమంత్రి శ్రీ హజార్నవీస్ శ్రీ బి. పి. మౌర్య అరెస్టుపై రెండు సభలలోను ప్రకటన చేశారు.

సభ్యుల హక్కుల పరిమితిని విస్తృతం చేసే హక్కు తనకు లేదని, సభ్యులకు మాత్రమే ఈ అధికారం కలదని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ వివరించారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్. జి. రంగా, శ్రీ మౌర్య ఇదివరకు చేసిన నేరాలను గురించి ఇప్పుడు మంత్రి కావించిన ప్రకటనలో ఔచిత్యం కలదా అని అడిగారు. ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ కామత్, మౌర్య ఉపన్యాసాన్ని పరిశీలించడానికి నాలుగునెలలా, దానిపై చర్య తీసుకొనడానికి నాలుగునెలలు తీసుకొన్న యు.పి. ప్రభుత్వ చర్య చాల తికమకగా వున్నదని విమర్శించారు.

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు అంతగా అత్యవసరమైతే తప్ప, సాధారణ పరిస్థితులలో పార్లమెంటు సభ్యులను అరెస్టు చేయరాదని ఒక నిబంధన ప్రకటించేటట్టు చూడవలసినదిగా శ్రీ మహావీర్ త్యాగి, స్పీకర్‌ను అభ్యర్థించారు. జనసంఘం సభ్యుడు శ్రీ బాడీ, వారంటులేనిదే పార్లమెంటు సభ్యులను అరెస్టు చేయడం చాల తీవ్రమైన విషయమని, శ్రీ మౌర్యను అరెస్టు చేసినప్పుడు ఢిల్లీ పోలీసులు, మితిమీరి ప్రవర్తించినట్లు కావింపబడిన ఆరోపణలను విచారణ చేయాలని కోరారు.

ప్రజాసోషలిస్టు సభ్యులు శ్రీ నాథ్‌పాయ్, పార్లమెంటుసభ్యునిఅరెస్టుచేసేముందుస్పీకర్‌తో పోలీసులు సంప్రతించాలని, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు సభ్యులను ఢిల్లీకి దూరంగా తీసుకుపోవడం విడ్డూరం కాదా అని అడిగారు.

రిపబ్లికన్ సభ్యుడు శ్రీ ముజఫర్ హుస్సేన్, శ్రీ మౌర్య, మతదురభిమానాన్ని రెచ్చగొడుతూ ఉపన్యసించినట్లు చెప్పబడిన కాలానికి, ఆయన అరెస్టుకు మధ్య 8 నెలలు జరిగాయని, 8 నెలలోను ఆయన ఉపన్యాసంవల్ల ఏవిధమైన కలహాలు జరగలేదని, కనుక ఆయన అరెస్టు క్షంతవ్యమేనా అని ప్రశ్నించగా ఒక కాంగ్రెస్ సభ్యుడు, ''మిమ్ముల్ని కూడా అరెస్టుచేసివుండవలసింది'' అని కేకవేశారు.

అంతట ఇద్దరి మధ్య కొంతసేపు వాగ్వివాదం జరుగగా, స్పీకర్ మరొక అంశాన్ని ఎత్తుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాజ్యసభ నుంచి ముగురు సభ్యుల వాకౌటు

శ్రీ బి. పి. మౌర్య అరెస్టుకు సంబంధించిన సమాచారం తెలుసుకోడానికి రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు. ఈసందర్భంలో ఇద్దరు రిపబ్లికన్ పార్టీ సభ్యులు , ఒక సోషలిస్టు సభ్యుడు సమావేశంనుండి నిష్క్రమించారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, డిసెంబరు 20:—

నిన్నటి క్లోజింగ్	33.60
నేటి ఓపెనింగ్	33.60

బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:— బ్యాంకింగ్ చట్టాల (సవరణలు) బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది.

వాణిజ్య బ్యాంకులపై రిజర్వు బ్యాంకు ఎక్కువ ఖచ్చితంగా అజమాయిషీ చేసేందుకు ఈ బిల్లు తోడ్పడుతుంది.

• • •

న్యూఢిల్లీ, డిసెంబరు20:— ఒరిస్సాలోని బాలసోర్ జిల్లాలో వ్యవసాయపనిముట్లఫ్యాక్టరీ ఒకటి స్థాపించడానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంనేడు లోకసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానం ఇచ్చారు.

ఇతర రాష్ట్రాలలోని ప్రయివేటు సంస్థల నుంచి వచ్చిన మరనాగళ్ళు, తదితర పరికరాల ఉత్పత్తిపథకాలు ప్రభుత్వ పరిశీలనలోవున్నవని కూడా ఆయన తెలియ జేశారు.

సప్తమ నౌకాదళం

పెకింగ్ విమర్శ

పెకింగ్, డిసెంబర్ 20 :— సప్తమ నౌకాదళం కార్యకలాపాలను హిందూమహాసముద్రంలోనికి విస్తరింపజేయడానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక పీపుల్స్ డెయిలీ నేడు తీవ్రంగా విమర్శించింది.

అమెరికా ప్రభుత్వం తలపెట్టిన ఈ పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించినట్టుగానే కనిపిస్తున్నదని, సామ్రాజ్యవాదశక్తులతో భారతదేశం చేతులు కలుపుతున్నదనడానికి ఇది మరొక నిదర్శనమని పీపుల్స్ డెయిలీ వ్యాఖ్యానించింది.

నాసర్‌తో చౌ ఎన్-లై సంభాషణలు సమాప్తి

కయిరో, డిసెంబరు 20:— చైనా ప్రధాని చౌఎన్—లై నేడు హెలియోపోలిస్‌లోని ప్రెసిడెంట్ నాసర్ నివాసభవనానికి కారులో వెళ్ళి నాల్గవసారి ఆయనతో సంభాషణలు జరిపారు.

నేడు జరిగిన సంభాషణలు జనాంతికంగా జరిగాయి. చౌఎన్—లై కార్యక్రమానికి సంబంధించిన అధికార ప్రకటనలో ఈ సంభాషణలు జేర్చబడలేదు.

శ్రీ చౌఎన్—లై రేపు అల్జీర్స్‌కు చేరుకుంటారని, డిసెంబర్ 27 వ తేదీ రక అక్కడ ఉంటారని 'అల్జీర్స్ ప్రెస్‌సర్వీస్ ప్రకటించింది. ఉపప్రధాని విదేశాంగమంత్రి శ్రీ చెన్—యీ కూడా ఆయన వెంట ఉంటారు.

ఫినిక్స్ బట్టలను
కొంటె మంచి బట్టలను కొంటున్నారు!

ఫినిక్స్ మిల్స్ ఒక రుయా సంస్థ

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి

భారతదేశంలో తయారుచేయువారు:
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 32
ది పార్కర్ పెన్ కంపెనీ ఉత్పత్తి



ప్రతి జతా బాగా మన్నును

'బాటా లాంగ్‌లైఫ్ దృఢంగా, గంభీరంగా వుండి బాగా మన్నేలా చేయబడినాయి. మంచి మెత్తని చర్మం, రాటికి పోటికి నిలబడుతుంది. అయినా మృదువుగా వుండి పాదాలకు తేలిగ్గా, సదుపాయంగా వుంటుంది. త్వరగా అరగని మంచి సోల్‌లతో నడుస్తుంటే హాయిగా వుంటుంది. దీర్ఘకాలం మన్నుతాయి.'

Bata
LONGLIFE

నటరాజ సూపర్‌ఫాస్ఫేట్ &
యన్‌పికె మిక్స్చర్లతో
సారవంతం చేయండి
మీ భూమినుండి
అత్యధిక ఫలసాయాన్ని పొందండి...

నటరాజ సూపర్‌ఫాస్ఫేట్ మీ భూమికి త్వరగా సమానంగా సారవంతమైన ఫాస్ఫేట్ మూల పదార్థాన్ని కల్గిస్తుంది. దీనివల్ల మీ పంటలు వృద్ధిపొంది అత్యధిక ఫలసాయాన్ని కల్గిస్తాయి. దొంగతనానికి వీలు లేకుండా సౌలభ్యంగా రవాణా సౌకర్యంకోసం ఇది బలిష్ఠమైన 'ఆల్కా-థీన్' జోడించిన గోనె సంచులలో మెషీనుమీద కుట్టబడుతుంది.

నటరాజ యన్‌పికె మిక్స్చర్లు రకరకాల భూములకు, పంటలకు, చెట్లకు అనువుగా ప్రత్యేక పాళ్లలో లభిస్తాయి.



తయారీదార్లు:
ప్రీమియర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు :
150-ఎ మౌంట్ రోడ్, మద్రాసు-2
సేల్స్ ఆఫీసులు :
కృష్ణ భవన్, కడలూరు యన్. టి.

స్టెయిన్‌లెస్ స్టీల్ వస్తువుల దిగుమతి

కోటాలు దుర్వినియోగం జరుగుతున్నట్లు విమర్శ

ఢిల్లీ, డిసెంబర్ 20:— స్టెయిన్‌లెస్‌స్టీల్ వస్తువుల దిగుమతి వ్యాపారం కొంత మోసం జరిగిన సంఘటనలు వున్నవని, ఉక్కు, గనుల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజ్యసభలో నిన్న అంగీకరించారు. శ్రీ ఎ. యమ్. తారిక్ ప్రశ్నకు సమాధానమిస్తూ స్టెయిన్‌లెస్ స్టీల్ వస్తువుల పంపిణీలో ప్రభుత్వం మరింత జాగ్రత్తగా వ్యవహరించగలదని అన్నారు.

లైసెన్సులను దుర్వినియోగ పరచకుండా ప్రభుత్వం జాగ్రత్తపడాలన్న సూచనను ప్రస్తావించి ఇది అసాధ్యమని, కోటాల పంపిణీ సరిగా జరుగుతున్నట్లు చూడడానికి రాష్ట్రాలపై ఆధారపడగలమని మంత్రి వివరించారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
ఓజోవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

ఒరిజినల్
లిస్టర్
6 H.P. & 12 H.P.
650 R.P.M.
ఆయిలు ఇంజన్లు దొరకును
సంప్రదించండి:
దిలీప్‌కుమార్ & కో.,
32/33 లింగిచెట్టి వీధి,
మద్రాసు-1.
SWASTIK

కాఫీ బోర్డు
బెంగుళూరు

1964 జనవరి నెలకు పూల్ కాఫీ అమ్మకపు బహిరంగ పూల్ కాఫీ వేలముల, స్థానిక అమ్మకముల ప్రోగ్రాము.

పూల్ కాఫీ అమ్మకము, బహిరంగ పూల్ కాఫీ వేలము, స్థానిక కాఫీ అమ్మకములు 1964 జనవరి నెలలో దిగువ తెలిపిన చోట్లలో ఆ యా వాటికి ఎదురుగా తెల్పబడిన తేదీలలో జరుపబడును.

పూల్ కాఫీ అమ్మకములు

1. విజయవాడ	10—1—64
2. మైసూరు	21—1—64
3. కోయంబత్తూరు	31—1—64

1964 జనవరిలో బహిరంగ పూల్ కాఫీ వేలము ఉండదు.

స్థానిక కాఫీ అమ్మకములు

1. విజయవాడ	9—1—64
2. గుంటూరు	16—1—64
3. మద్రాసు	18—1—64
4. బెంగుళూరు	17—1—64
5. కొట్టాయం	16—1—64
6. తిరుచ్చి	18—1—64
7. తంజావూరు	20—1—64
8. మధురై	23—1—64
9. పాలంకోట	25—1—64
10. ఆదోని	27—1—64
11. బళ్ళారి	29—1—64
12. ఢిల్లీ	31—1—64
13. కలకత్తా	31—1—64

ఫలితముల ప్రకటన తేదీని గురించిన వివరములు అమ్మకపు కేంద్రముల వద్ద నోటీసు బోర్డులలో తెలుపబడును.

జి. ఎన్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

బెంగుళూరు సిటీ కార్పొరేషన్
(వర్క్సు) డిపార్టుమెంటు

No. A. 5 PR/63-64 16-12-1963.

టెండరు నోటిఫికేషన్

టెండర్లు తీసికొనబడు తేదీ పొడిగింపు

దిగువ తెలిపిన పనులకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనుటకు కడపటితేదీ ఇందుమూలముగ 1963, డిసెంబరు 18 నుంచి 1963 డిసెంబరు 26 కు పొడిగించబడినది. టెండర్లు పంపదలచినవారు తమ టెండర్లను 1963 డిసెంబరు 26 సా. 4 గం. ల. లోపుగాని, అంతకన్న ముందుగాని, పంపవచ్చును. ఇతర నిబంధనలన్నియు మార్పు లేకుండును. టెండర్లు పొడ్డవడుచో ఆదేరోజు సా. 4—30 గం. లకు తెరువబడును.

1. బెంగుళూరు సిటీలో రోడ్లకు 1½" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట.
2. బెంగుళూరు సిటీలో రోడ్లకు హాట్‌మిక్స్ పద్ధతితో 1½" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ పరుపు ఏర్పరచుట.
3. బెంగుళూరు సిటీలో రోడ్లకు 1" మందపు (గట్టిపరచబడిన) షెల్ క్రీట్ ఏర్పరచుట.

(సం) హెచ్. ఎస్. నారాయణశెట్టి,
16—12—63 కార్పొరేషన్ ఇంజనీర్.

గ్రామాల్లో నిర్బంధంగా ఇళ్లపన్ను వసూళ్లు

అవసరమని కేంద్రప్రభుత్వం నియమించిన ఉపసంఘం సిఫారసు

రోటక్, డిసెంబరు 20:— అన్ని రాష్ట్రాలలోను ఎటి మినహాయింపు లేకుండా నిర్బంధంగా ఇళ్ల పన్ను విధించాలని, వృత్తిపన్ను, వాహనాలపన్ను వసూలు చేయాలని పంచాయతీరాజ్ ఆర్థిక వనరుల పరిశీలనకై అయిదుగురు సభ్యులతో కేంద్రప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సు చేసింది.

దేశంలో పంచాయతీల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ఈ ఉపసంఘం అనేక సూచనలు చేసినట్లు తెలుస్తున్నది. అన్ని రాష్ట్రాలలోను నిర్బంధంగా ఇళ్ల పన్ను వసూలు చేయాలని చేసిన సిఫార్సు ముఖ్యమైనది.

ఇళ్ల పన్నుల గరిష్ఠ, కనిష్ఠ రేట్లు ఈ క్రింది విధంగా వుండాలని ఉపసంఘం సూచించింది.

(1) 250 రూపాయలవరకు ఖరీదు చేసే ఇళ్ళు—గరిష్ఠ రేటు ఒక రూపాయి. కనిష్ఠ రేటు 25 నయాపైసలు.

(2) 250 నుండి 500 రూపాయలవరకు ఖరీదు చేసే ఇళ్లు— గరిష్ఠ రేటు — రెండు రూపాయలు. కనిష్ఠ రేటు 50 నయాపైసలు.

(3) 500నుండి వేయి రూపాయలవరకు ఖరీదు చేసే ఇళ్లు—గరిష్ఠ రేటు అయిదురూపాయలు. కనిష్ఠ రేటు—ఒక రూపాయి.

(4) వేయి రూపాయలు మించి ఖరీదు చేసే ఇళ్లపై ప్రతి అయిదు వందల రూపాయలకు కనీస రేటు 50 నయాపైసలు. గరిష్ఠ రేటు రెండున్నర రూపాయలవరకు పెంచాలని సిఫార్సు చేశారు.

ప్రతి సంవత్సరంలోను కనీసం 60 రోజుల వరకు వ్యాపారం సాగించే సంస్థలపైన వృత్తిపన్ను విధించాలని మరొక సూచన చేశారు. గ్రామాలలో వుండి ప్రైవేటు, ప్రభుత్వఉద్యోగాలు చేసేవారిపైన వృత్తిపన్ను విధించవచ్చునని సిఫార్సు చేశారు.

రేడియో

ఆదివారం – డిసెంబరు 22
శక 1885 పుష్య 1

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం ఉపనిషద్ సుధ ప్రసంగం: వేదాల తిరువేంగడాచార్య, 7—45 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 8—15 దేశభక్తి గీతాలు, 8—30 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 8—45 పిల్లలకు పాటలు. మ: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము: బలిపీఠం సీరియల్ నాటిక మూడవభాగము, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాపేక్ సుగం సంగీతం, 2—20 బాల వినోదం పిల్లల కార్యక్రమము, పిలుపుపాట, పిల్లల పుస్తకలోకములో సమీక్ష మదనమోహన మాలవ్యా స్కెచ్, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి నగర శ్రోతలకు మధ్యప్రాచ్యదేశాలు ప్రసంగం విదేశ ప్రయాణం స్కెచ్ లలిత సంగీతం, 7—00 తె.వా 7—30 హైదరాబాద్ బి వలె, 8—30 లలిత సంగీతం, 9—45 హైదరాబాద్ బి వలె,

హైదరాబాద్ – బి 89.42 మీ

ఉదయం: 8—30 వింజమూరి వరదరాజఅయ్యంగార్, వారెర్ల కేశవరావు: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం : మ: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 మధుర మణి అయ్యర్, 2—20 హైదరాబాద్ ఎ వలె: సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవము(మద్రాస్ నుండి రిలే), 9—25 విరామ సంగీతం, 9—30 సంగీతోత్సవము (మద్రాస్‌నుండి రిలే)

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—45 భక్తిరంజని: శివపంచాక్షరి వక్త్రలెమాల్ ఎస్. సి. సత్యనారాయణ వి. లక్ష్మి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 7—45 సుబద్ద సంగీత్: కె. వి. నారాయణస్వామి, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి రెక్కలుగుర్రం - నాటిక. మ: 12—30 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 1—50 తె. వా., 3—00 సుడిగాలి నాటిక కాశ్మీరి మూలమునకు తెలుగు: రాచకొండ నరసింహమూర్తి, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము అభ్యుదయ పథం—ఆదర్శ పంచాయతీ: రంగంపేట కార్యకలాప వాస్తవిక చిత్రణ 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—25 ఈ నెల పాట, 9—45 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 10—35 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే).

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళ గానం, 7—30 చిత్రగానం, 8—15 మద్రాసు బి వలె, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థాని సంగీతం, 1—30 గానమంజరి, 2—25 కె. ఆర్. సరస్వతి, 3—00 తరంగాలు, తిమింగలాలు నాటిక హిందీమాతృక: విష్ణుప్రభాకర్ తెలుగు: శోభ, సాయంత్రం: 5—30 ఎస్. కల్యాణ రామన్ 6—00 విరామ సంగీతం 7—30 మద్రాస్ బి వలె, 8—55 విరామ సంగీతం, 9—00 ఎ. రామకృష్ణన్ (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా) 9—30 సంగీతోత్సవం, (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు)

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె 7—00 తె: వా., 7—15 సంగీత మంజరి, 7—30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 8—15 సంగీతోత్సవం, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు పిల్లలకార్యక్రమము నిర్వహణ: జి. భాస్కర్ 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, 3—00 సంగీతోత్సవం, సాయంత్రం: 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 క్లారినెట్ వేణువు, నిలయవిద్వాంసులు, 7—30 సంగీతోత్సవం, .

అమలాపురం కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీ సుబ్బరాజు

అమలాపురం, డిసెంబరు 19:— చిత్తూరు ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బరాజును, స్థానిక ఎస్. కె. బి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్‌గా పంపాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు చేరినవి. (మ. వి.)

రాజకీయబాధితుల భూముల పంపిణీ కార్యక్రమం

వర్తమాన సంవత్సరంలో పూర్తికావాలని ముఖ్యమంత్రికి శ్రీ తిమ్మారెడ్డి ప్రభృతుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 20:— రాష్ట్రంలోని రాజకీయ బాధితులకోర్కెలను వివరిస్తూ బాధితుల బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నాయకత్వాన గతవారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలుసుకున్న రాయబారవర్గంవారు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

భూమి పంపిణీ కార్యక్రమాన్ని వర్తమాన సంవత్సరంలో పూర్తిచేయాలని ఈ విజ్ఞప్తిలో రాయబారవర్గంవారు సూచించారు.

చాలామంది రాజకీయబాధితుల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ల ఆఫీసులో కనిపించడంలేదని, ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని, తాత్కాలికంగాఇదివరకు ఇచ్చిన భూములకు త్వరితగతిని పట్టాలు ఇవ్వాలని ఈ విజ్ఞప్తిలో వారు కోరారు.

వివిధ దశలలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి సలహా సంఘాలను నియమించాలనీ, 60 సంవత్సరాలు వయసుమించిన రాజకీయ బాధితులకు పింఛను ఇవ్వాలనీ వీరు కోరారు.

అక్టోబరు చివరిలోగా ప్రతి సంవత్సరం రాజకీయ బాధితుల పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్పుల మొదటి వాయిదా సొమ్ము చెల్లించాలని వారు కోరారు.

ఈ విజ్ఞప్తిప్రతులు ఆర్థిక, రెవిన్యూశాఖ మంత్రులకు కూడా సమర్పించారు. ఈ రాయబారవర్గంలో శ్రీ బాబూరావు, రామకృష్ణయ్య ప్రభృతులు వున్నారు.

ఇండియా పాదరక్షలకు రష్యా, హంగేరీలలో గిరాకీ

రు. 110 లక్షల సరుకుకు కొత్తగా ఆర్డర్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— రష్యా, హంగేరీలు నూటపది లక్షల రూపాయలు ఖరీదుచేసే బూట్లను సరఫరా చేయవలసిందిగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు కొత్తగా ఆర్డర్లు పంపినవని, అంతర్జాతీయ వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో శ్రీ యశ్‌పాల్‌సింగ్ కు తెలియజేశారు.

రష్యా పార్లమెంటు ఉపాధ్యక్షుడు

శ్రీ నికోలై ఆర్గనోవ్ పదచ్యుతి

మాస్కో, డిసెంబరు 20:— సోవియెట్ యూనియన్‌సుప్రీం, సోవియెట్ ప్రిసిడియమ్ (పార్లమెంటు) ఉపాధ్యక్షుడుగావున్న శ్రీ నికోలై ఆర్గనోవ్ పదవినుంచి తొలగించబడినాడని ఆయనస్థానే శ్రీ నికోలై ఇగ్నటోవ్ నియమించబడినాడని సోవియెట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

కంపెనీ చట్టం సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 19:— కంపెనీలకు ఇచ్చే ఋణాలను వాటాలుగా మార్చడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చే వివాదగ్రస్తమైన కంపెనీల చట్ట సవరణ బిల్లును ఎట్టి మార్పులులేకుండా రాజ్యసభ నేడు ఆమోదించింది.

ట్రిబ్యునల్‌తోపాటు కంపెనీల చట్ట నిర్వహణకు ఒక బోర్డును, ఏర్పాటుచేయడానికి కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది. లోకసభ ఈ బిల్లును ఇంతకుముందే ఆమోదించింది. ఇక రాష్ట్రపతి ఆమోదం పొందాలి.



భీమవరం మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శ్రీ గవర శ్రీమన్నారాయణ

హిందూ మహాసముద్ర ప్రాంతానికి అమెరికన్ యుద్ధ నౌకలు

రస్క్, బట్లర్ చర్చలు

లండన్, డిసెంబరు 20 :— హిందూమహాసముద్రప్రాంతంలోకి అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన కొన్ని యుద్ధనౌకలు పంపే విషయమై బ్రిటిష్ విదేశాంగమంత్రి బట్లర్, అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ కలిసి చర్చించారు.

సాంప్రదాయరీత్యా బ్రిటన్ పలుకుబడిక్రింద గల హిందూమహాసముద్రప్రాంతంలోకి అమెరికన్ నౌకలు రావడంపట్ల బ్రిటన్ అసమ్మతి తెలుపగలదని పత్రికలలోవెలువడినవార్తలను డీన్‌రస్క్ పరిశీలించారు. అమెరికా కొన్ని యుద్ధ నౌకలను హిందూమహాసముద్రప్రాంతానికి తరలించడానికి నిర్ణయించే పక్షంలో బ్రిటన్ వ్యతిరేకించబోదని రస్క్‌కు బట్లర్ సూచించినట్లు తెలుస్తున్నది.

అణ్వస్త్ర రంగంలోకి ఇండియాను దించడానికి ప్రయత్నం

అమెరికా చర్యపై ప్రావ్దా విమర్శ

మాస్కో, డిసెంబరు 20:— అమెరికన్ సప్తమ నౌకాదళానికి చెందిన నౌకలను హిందూమహాసముద్రప్రాంతానికి తరలించడానికి నిర్ణయించడం అణ్వస్త్రరంగంలోకి ఇండియాను లాగడానికి దారితీయగలదని 'ప్రావ్దా' విమర్శించింది.

అమెరికా నిర్ణయంపై భారత పత్రికల విమర్శలను ప్రస్తావించి ఆగ్నేయాసియాలోని తటస్థరాజ్యాలను తటస్థమార్గంనుండి వైదొలగునట్లు చేయడం అమెరికా లక్ష్యమని ప్రావ్దా ఆరోపించింది. సప్తమనౌకా దళానికి చెందిన కొన్ని నౌకలను హిందూమహా సముద్ర ప్రాంతానికి పంపడం భారతసార్వభౌమాధికారాలను ఉల్లంఘించడమే నని ఢిల్లీలో భావిస్తున్నట్లు 'ప్రావ్దా' వివరించింది.

జాన్సన్, హ్యూమ్‌ల శిఖరాగ్ర చర్చలకు సన్నాహాలు: లండన్‌లో డీన్‌రస్క్ చర్చలు

లండన్, డిసెంబర్ 20:— ఆయుధ విసర్జన సమస్యపై జెనీవాలో జరిగే చర్చలకు బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్ స్వయంగా హాజరు కావడంద్వారా ఆ సంభాషణలకు "నూతనోత్తేజాన్ని" కలిగించ గలరనే అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ అభిప్రాయ పడుతున్నారని యిక్కడి అమెరికన్ వర్గాలవారు నిన్న అన్నారు.

అయితే, లండన్‌లో బ్రిటిష్ మంత్రులతో జరిపిన సంభాషణల సందర్భంగా జనవరి 21 వ తేదీని జెనీవాలో ఆయుధ విసర్జనపై 17 రాజ్యాల సమావేశం జరిగినపుడు తాను స్వయంగా హాజరు కావడానికి వీల్పడ్డేపీ లేవని శ్రీ రస్క్ స్పష్టీకరించారు.

లండన్‌లో 24 గంటలు గడిపిన పిదప శ్రీ డీన్ రస్క్ వాషింగ్టన్‌కు విమానంలో వెళ్లిపోయారు.

లండన్‌లో వుండగా ఆయన బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ హ్యూమ్‌తో రెండు సమావేశాలు జరిపారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్యగల వివిధ సమస్యల పట్ల సోవియెట్ యూనియన్ వైఖరిని తెలుసుకొనడానికి పాశ్చాత్య రాజ్యాలు ప్రయత్నించాలన్న సూచనను అమెరికా పూర్తిగా సమర్థిస్తున్నదని ఈ వర్గాలవారు అన్నారు. పారిస్‌లో ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ కౌన్సిల్ రెండు రోజులపాటు జరిపిన సమావేశంలో పాల్గొన్న పిదప శ్రీ రస్క్ విమానంలో లండన్ వచ్చి బ్రిటిష్ ప్రధానిని కలుసుకొన్నారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ రస్క్‌కు తొలిరాత్రి విందు చేసినపుడు ఉభయులు ప్రాక్పశ్చిమ రాజ్యాల సంబంధాలను గురించి, ముఖ్యంగా బెర్లిన్, జర్మనీల సమస్యలను గురించి చర్చించారు.

అయితే ఈ సందర్భంలో ఉభయులలో ఒకరూ కొత్త ప్రతిపాదనలు చెయ్యలేదనీ, నిరాక్రమణ సంధి, తనిఖీ స్థానాలు వంటి సమస్యలపట్ల రష్యావైఖరి తెలుసుకొనే ప్రయత్నం దృష్ట్యా బెర్లిన్, జర్మనీల సమస్యలను పరిశీలించారని ఈ వర్గంవారు అన్నారు.

వచ్చే ఫిబ్రవరి 12, 13 తేదీలలో వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్, బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ ల మధ్య 'శిఖరాగ్ర' స్థాయి చర్చలకు ఏర్పాట్లకోసం శ్రీ రస్క్ లండన్ వచ్చారు.

సర్ అలెక్‌తో కలిసి శ్రీ రస్క్ విందారగించడానికి పూర్వం ఆయన బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్‌తో నిపుణుల సహాయంతో ఆగ్నేయ ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆంగ్లో అమెరికన్ ఆర్థిక సమస్యలనుగురించి చర్చించారు.

ఆగ్నేయ ఆసియా విషయంలో శ్రీ రస్క్ అమెరికా వైఖరిని వివరిస్తూ మలేసియా ఫెడరేషన్‌పై ఏదైనా ముట్టడి జరిగితే ఆస్ట్రేలియా, న్యూజీలెండ్‌లతో తాము చేసుకొనివున్న పసిఫిక్ రక్షణ ఒడంబడికకు కట్టుబడి వుండగలమని వివరించినట్లు అమెరికన్ వర్గాలవారు అన్నారు.

అయితే ఇండొనేసియాకు ఆహార పదార్థాల రవాణాను నిలిపివేయడం వంటి చర్యలకు దారితీసే విధానాన్ని అమెరికా అనుసరించదని శ్రీ రస్క్ బ్రిటిష్ మంత్రులకు తెలియజేశారని కూడా ఈ వర్గాలవారు వివరించారు.

ఘనా విద్యార్థి మృతిపై సోవియెట్ అధికారుల దర్యాప్తు

దౌర్జన్యమేమీ జరుగలేదని 'టాస్' ప్రకటన

మాస్కో, డిసెంబరు 20:— ఘనా మెడికల్ విద్యార్థి అసారే అడ్డో మరణానికి సంబంధించిన కారణాలపై సోవియెట్ అధికారులు సమగ్ర పరిశీలన సాగిస్తున్నారు. మాస్కో ప్రాంతంలోని కోలినో రైల్వేస్టేషన్ వద్ద ఘనా విద్యార్థి మంచులో పడిపోయి చనిపోవడం జరిగిందని, అతనిపై దౌర్జన్యం జరిగినట్లు నిదర్శనాలులేవని శవపరీక్షలో తేలినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అసారేఅడ్డో శవం సమీపంలో ఇతరుల పాదముద్రలుగాని, పెనుగులాడినట్లు చిహ్నాలుగాని లేవనీ, శవం సమీపంలో అతని ఓవర్‌కోటు, డాక్యుమెంట్లు వున్న పెట్టె పడివున్నదని టాస్ వివరించింది. మాస్కో నుండి తను విద్యాభ్యాసం చేస్తున్న కాలినిన్‌కు బయలుదేరి వెడుతూ, దారిలో వంటల్లో బాగా లేనందున రైలు దిగిపోయి వుండవచ్చునని, ఆ తరువాత ఓవర్‌కోటు తీసివేయడంవల్ల మంచుదెబ్బకు అసారే అడ్డోపడిపోయి వుండవచ్చునని టాస్ పేర్కొన్నది. అసారే అడ్డో చనిపోయినప్పుడు కోలినో స్టేషన్‌వద్ద నీరు ఘనీభవించేదానికంటే 24 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రత కలదని టాస్ వెల్లడి చేసింది.

ఘనా రాయబారి కార్యాలయం ముందు పెద్దయెత్తున సోవియెట్ పోలీసుల కాపలా ఏర్పాటు చేయబడింది. రాయబారి కార్యాలయాన్ని మూసివేశారు. ఆఫ్రికన్ విద్యార్థుల ప్రదర్శనలు తిరిగి జరిపినప్పుడు ఎవరూ లోనికి రాకుండా చేయడానికి తలుపులు మూసినట్లు ఘనా రాయబారి కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అసారే అడ్డో ఒక రష్యన్ యువతితో ప్రేమకలాపాలు సాగించాడనీ, దీని ఫలితమే అతనిమరణమని కొందరు ఆఫ్రికన్ విద్యార్థులు భావిస్తున్నారు. రష్యన్ బాలికలను ఆఫ్రికన్ విద్యార్థులు కలుసుకోడానికి ఎట్టి అవరోధాలు లేవు. మాస్కో వీధులలో తరచు ఆఫ్రికన్ విద్యార్థులు రష్యన్ యువతులతో విహరించడాన్ని చూడవచ్చు.

లుముంబా యూనివర్శిటీ సమావేశం ఖండన

ప్యాట్రిస్ లుముంబా యూనివర్శిటీలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు చెందిన విద్యార్థులు సమావేశమై రెడ్ స్క్వేర్‌లో ఆఫ్రికన్ విద్యార్థులు జరిపిన ప్రదర్శనను ఖండిస్తూ తీర్మానించారని తెలుస్తున్నది. ఈ సమావేశాన్ని యూనివర్శిటీ అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

సమావేశంలో తీవ్ర వాదోపవాదాలు జరిగినవని, యూనివర్శిటీలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కొందరు ఆఫ్రికన్‌విద్యార్థులు అభ్యంతరాన్ని తెలియజేశారు.

ఆఫ్రికన్ విద్యార్థుల ప్రదర్శనకు వ్యతిరేకంగా మరొక ప్రదర్శనను జరపాలని, లాటిన్ అమెరికా, ఇండియా, పోర్చుగల్ దేశాలకు చెందిన విద్యార్థులలో చాలామంది భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

1960 లో ప్యాట్రిస్ లుముంబా యూనివర్శిటీని నెలకొల్పారు. ప్రస్తుతం వెనుకబడిన దేశాలకు చెందిన విద్యార్థులు 2,600 మంది ఇందులో వున్నారు.

ఘనాప్రభుత్వం దర్యాప్తు

అక్రా, డిసెంబరు 18:— మాస్కోలో ఘనా విద్యార్థి అసారే అడ్డో మరణంపై వచ్చిన వార్తలను ఘనా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అక్రాలో అధికారవర్గాలవారు వెల్లడి చేశారు. మాస్కోలోని ఘనా రాయబారి ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నారని, అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఇంజనీరింగ్, వైద్య రంగాలలో నిపుణుల కొరత

ఖాళీలు ఏర్పడిన స్థానాలకు అభ్యర్థులు లభించడంలేదని సర్వీస్‌కమిషన్ ఆందోళన

న్యూఢిల్లీ డిసెంబర్ 20:— ఇంజనీరింగ్, వైద్య, విజ్ఞానశాస్త్ర శాఖలలో ఖాళీలుగావున్న స్థానాలను భర్తీ చేయుటకు తగిన నిపుణులు లభించలేదని. ఉపాధ్యాయులు కూడా తగినంతమంది దొరకడంలేదని 1962–63 సంవత్సరానికి సమర్పించిన వార్షిక నివేదికలో యూనియన్ సర్వీస్ కమిషన్ తెలియజేసింది.

1962—63 లో సరియైన అభ్యర్థులు లభించ నందున, అనేక స్థానాలలో ఏర్పడిన ఖాళీలుగా వుండిపోవలసివచ్చిందని ఈ నివేదికలో పేర్కొన బడింది. వైద్యరంగంలో 105, ఇంజనీరింగ్ శాఖలలో 94 విజ్ఞాన శాస్త్రాలలో 51 స్థానాలకు సరియైన అభ్యర్థులు లభించలేదు. ఇదేవిధంగా అధ్యాపకవృత్తికి సంబంధించినంత వరకు 35 స్థానాలలో భర్తీ చేయుటకు తగినంతమంది అభ్యర్థులు రాలేదు.

యూనియన్ సర్వీస్ కమిషన్ నివేదికను రాజ్యసభకు హోంశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. యం. హజర్నవిస్ సమర్పించారు. ఇంజనీరింగ్ శాఖకు జరిగిన పరీక్షలలో ఈ యేడాది కూడా తగినంతమందిఅభ్యర్థులురాలేదనినివేదికవల్లతెలుస్తున్నది. ఎలక్ట్రానిక్స్‌శాఖలోఖాళీలనుభర్తీచేయడానికి జరిగిన పరీక్షలకు అభ్యర్థులు చాలమంది హాజరు కాలేదని, యూనియన్‌వర్సిటీలలో ఎలక్ట్రానిక్స్‌శాఖలో శిక్షణ సౌకర్యాలు లేక పోవడమే ఇందుకు కారణమని నివేదిక వివరిస్తున్నది.

వివిధ శాఖలలో ఏర్పడిన ఖాళీలలోజరిగిన నియామకాలను గురించి తమకు త్వరగా తెలియజేయడం లేదని సర్వీస్ కమిషన్ నివేదికలో వివరించింది. కొన్ని నియామకాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగినవని కూడా పేర్కొన బడింది.

ఉద్యోగులపై క్రమ శిక్షణ చర్యలు తీసుకొనటలో ప్రభుత్వం 134మంది లోను ఒక ఉద్యోగి విషయంలో మాత్రమే సర్వీస్ కమిషన్ సలహాను ప్రభుత్వంపాటించలేదనినివేదికవల్లతెలుస్తున్నది.

ఉప్పాడలో శ్రీ పాలంకి దుర్గాప్రభాకరం గారిచే శ్రీ సూర్యనారాయణాయుర్వేద నిలయంలో ధన్వంతరీజయంతి జరిగింది. భజన సంఘంవారిచే భగవద్భేవా కాలక్షేపము ప్రాచీన కళాజీవులచే మహారాష్ట్ర వీరచరితము బుర్ర కథ జరిగాయి.

బ్యాంకుల బిల్లు లక్ష్యాలు

లోకసభలో మంత్రి వివరణ

ఢిల్లీ, డిసెంబరు20:—బ్యాంకుల బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించాలన్న సూచనను లోక్‌సభలో ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ త్రోసి పుచ్చారు. బ్యాంకులనుజాతీయం చేయాలన్న వాదనను కూడా ఈ సందర్భంలో త్రోసి పుచ్చారు.

బ్యాంకుల బిల్లు లక్ష్యాలను శ్రీ బి. ఆర్. భగత్ వివరించారు. కొద్దిమంది చేతులలో ఆర్థిక సంపద కేంద్రీకృతం కాకుండా నివారించడం, దేశంలోని పరపతి సంస్థలపై రిజర్వుబ్యాంకు కంట్రోలును పెంచడం, దేశాభివృద్ధి సాధనలోబ్యాంకులకు సముచితస్థానాన్ని కల్పించడం—ఇవి బిల్లుయొక్కలక్ష్యాలని మంత్రి వివరించారు.

సెలెక్టు కమిటీకి బిల్లును నివేదించడంవల్ల బిల్లు ఆమోదం పొందడానికి ఆలస్యం కాగలదని ఇంత ఆలస్యం జరగడం దేశానికి క్షేమ కరంకాదని అన్నారు.

గిరిజనసంక్షేమంపై హైదరాబాదులో గోష్ఠి ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 20 :— గిరిజన సంక్షేమంపై ఈ నెల 30, 31 తేదీలలో బంజారా హిల్సులోని గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థలో ఒక గోష్ఠి జరుగుతుంది.

ప్రముఖ మానవ శరీర శాస్త్రజ్ఞులు డాక్టర్ సి. వాన్‌ఫ్యూరల్ హైమెన్‌డార్ఫ్ (లండన్) మొదలైనవారు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

చంద్రమండలంపై ప్రేలుడులు

అమెరికా, రష్యా శాస్త్రజ్ఞుల పరిశోధనలు

డల్లాస్, డిసెంబరు 20:— చంద్రమండలం ఉపరితలంపై ఇటీవల కొన్ని ప్రేలుడులు సంభవించినట్లు అమెరికా, రష్యా దేశాలకు చెందిన ఖగోళశాస్త్రజ్ఞులు కనిపెట్టారు. అక్టోబరు నెలలో మూడుచోట్ల చంద్రోపరితలంపై ఎర్రని రంగు మరకలు కనిపించినట్లు లోవెల్ అబ్జర్వేటరీ డైరెక్టర్ డాక్టర్ జాన్ హాల్ "స్కై అండ్ టెలిస్కోపు" అనే పత్రికలో వ్రాశారు. గతనెలలోకూడా ప్రేలుడులు జరిగిన సూచనలు శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

బ్రిటిష్‌పత్రిక 'నేచర్' జూన్ సంచికలో చంద్రమండలంపై ప్రేలుడులు గురించి సోవియెట్ శాస్త్రజ్ఞుడు కోజిరేవ్ ఒక వ్యాసాన్ని ప్రకటించారు. అమెరికన్ శాస్త్రజ్ఞులు గుర్తించిన ప్రాంతంలో ఈ ప్రేలుడులు సంభవించినట్లు కోజిరేవ్ వ్రాయడం గమనార్హం.

చిత్తూరు, డిసెంబరు 19:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, దొడ్డిపల్లిలో ఉన్నత ప్రాథమిక పాఠశాల జవాహర్ ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పాదముని రెడ్డి మాట్లాడారు.

కల్వకుర్తి, వాయిల్పాడు ఉప ఎన్నికలు

ఫిబ్రవరి 12వ పోలింగ్ జరపాలని రాష్ట్రప్రభుత్వ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 19:—కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించే విషయంలో అక్కడ కాంగ్రెసు సంఘాల, పంచాయితీల, సమితుల అభిప్రాయాలను సేకరించడానికి పి. సి. సి. పరిశీలకుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు కల్వకుర్తికి ఈ నెల 22న బయలుదేరుతారు.

ఆదేవిధంగా కంకిపాడు నియోజకవర్గానికి ఈ నెల 24న పి. సి. సి. పరిశీలకుడు శ్రీ ఎస్. వి. ఎన్. సుబ్బరాజు బయలుదేరుతారు.

వాయిల్పాడు నియోజకవర్గానికి, శ్రీ ఆదికేశవులునాయుడు బయలుదేరివెళ్లారు.

కల్వకుర్తి నియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమతి శాంతాబాయ్ నిర్ణయింపబడవచ్చునని వాయిల్పాడు నియోజకవర్గానికి శ్రీ తిమ్మారెడ్డి పోటీచేయకపోవచ్చని అనుకొంటున్నారు. కంకిపాడు నియోజక వర్గానికి ఎవరిని నిర్ణయిస్తారో ఇంకా తెలియడంలేదు.

కల్వకుర్తి, వాయిల్పాడు నియోజక వర్గాలలో ఫిబ్రవరి 12న పోలింగ్ జరపాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్రప్రభుత్వం తాత్కాలికంగా సూచించింది. జనవరి 17న నామినేషనులకు ఆఖరుతేదీగా నిర్ణయించాలని పేర్కొన్నారు.

పిల్లలలో నాటకకళాభిరుచి

శ్రీ న్యాపతి రాఘవరావు వివరణ

హైదరాబాద్, డిసెంబరు 20:— పిల్లలలో నాటకకళాభిరుచి ఎక్కువగా ఉన్నదనీ, కాని వారి అభిరుచికి తగిన నాటకాలు లేవనీ, ఆంధ్రప్రదేశ్‌లో లిటిల్ థియేటర్ ఉద్యమానికితగిన ప్రోత్సాహం ఇవ్వాలనీ శ్రీ న్యాయపతి రాఘవరావు (ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం పిల్లలకార్యక్రమాల ప్రయోక్త) మొన్న యిక్కడ అంతర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ ఆర్. వి. సత్యనారాయణరావు మాట్లాడుతూ అమెచ్యూర్ నాటక రంగం త్వరితగతిన అభివృద్ధి చెందినా, ఆర్థికంగా తగినఅభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజలు, ప్రభుత్వమూ తగిన సహాయం చేయాలని ఆయన అన్నారు.

జర్మెక్స్
చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండు నివారించగలదు.
సిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

ఉత్తమ రకమువకు
Sainik


సైనిక్
టంబ్లర్ ప్యాడ్లాక్
ప్రఖ్యాతి చెందినవి
తయారుచేయువారు:
కటారియ ఇండస్ట్రీస్

SOUTHERN MERCANTILE CORPORATION
19, WOODS ROAD, MADRAS-2
ఆంధ్రప్రదేశ్‌కు అర్హతపొందిన పంపిణీదార్లు. ఎల్ జి యురాకా
ELGI URACA
సర్వీస్ స్టేషన్ సాధన సామాగ్రిని సమర్పించుటకు మిక్కిలి సంతసించుచున్నాము.
రేంజి: 2 H.P. నుండి 10 H.P. వరకూ (రెండు స్టేజీల జంట సిలెండర్లు)
మరియూ
2 H.P. నుండి 12·5 H.P. వరకూ ఒకే స్టేజి ఎయిర్ కంప్రెషర్లు

• ధృఢ నిర్మాణము
• సరసమైన ధరలు
• మన్నికగలవి మరియు నమ్మదగినవి
ఇంకా కారు వాషర్లు, హైడ్రాలిక్ లిఫ్టులు, మరియూ టైరు ఇన్‌ఫ్లేటర్లు కూడా దొరకును.

ప్రకాశవంతమైన తెలుపుకి
విక్టోరియా బ్లూ
00B

ఉత్తమమైన అల్ట్రామెరిన్ బ్లూ
వెస్టు జర్మనివారి సహాయముతో ఇండియాలో తయారుచేయువారు
అల్ట్రామెరిన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
అంబత్తూర్ – మద్రాసు సమీపము
ఆంధ్ర, మద్రాసు, కేరళకు ఏజెంట్లు:
ఎస్. రమన్‌లాల్ బ్రదర్స్.
416, మింటువీధి, మద్రాసు—1.

'కార్మికుల కోర్కెల సాధనకు మార్గంసమ్మెకాదు; సహకారమే'

రాష్ట్ర మునిసిపల్ పనివారి సభలో మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి హితవు

తెనాలి, డిసెంబర్ 19:— "పాకీపనివారిని గౌరవించాలని నా అభిప్రాయం. ప్రభుత్వ పరిపాలనలో రాజకీయపార్టీ విభేదాలు ప్రవేశింప బడడంలేదు. ఆన పార్టీ విధానాల నమలుపరచడం ద్వారా సంఘ వ్యవస్థలో న్యాయం స్థాపించాలని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. క్రమేణా ప్రతి పట్టణంలో డ్రెయినేజీ సౌకర్యం కలిగించి, పాకీపనివారికి పని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది" అని కార్మికశాఖా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మొన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, స్థానిక సంస్థల పాకీపని కార్మిక సంఘ ప్రతినిధులు వార్షికోత్సవ సభ అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు.

శాసనసభ్యుడు శ్రీ నన్నపనేని వెంకటరావు జాతీయ పతాక నావిష్కరించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సిరిపల్లి సత్యనారాయణ సభికులకు, అతిథులకు స్వాగతం పలికారు.

సంఘం కార్యదర్శి శ్రీ కోటగిరి వీరయ్య కార్మికుల కోర్కెలను వివరిస్తూ, నివేదిక చదివారు.

మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభకు ప్రారంభోత్సవం చేశారు. వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య వ్యత్యాసాలను తొలగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని గూర్చి ఆయన చెప్పారు. సమ్మెల వల్ల సాధించగలిగేదేమీ లేదని, కార్మికులు తమ కోర్కెలను నెరవేర్చుకోడానికి ప్రభుత్వంతో సహకరించవలసిందని ఆయన హితవు పలికారు.

మంత్రి శ్రీ గురుమూర్తి తన అధ్యక్షోపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

"తమ కోర్కెలు నెరవేర్చుకోడానికి సమ్మెలు చేసి, ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం కార్మికుల కలవాటయింది. ఇదేమీ ప్రయోజన కరమైన పద్ధతికాదు. కాయకష్టం గౌరవం గుర్తించాలి. కార్మికులు తమ బిడ్డలను చదివించాలి. జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలి."

శ్రీ జి. నంజీరెడ్డి (యం. యల్. ఏ.) శ్రీ వేగళ్ల సత్యనారాయణ (యం. యల్. సి.) శ్రీ ఎస్. వెంకట్రావు (యం. యల్. ఏ.) కూడా ప్రసంగించారు.

శ్రీ బొడ్డపాటి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

గుంటూరులో వీథిదీపాల స్థితి

మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో విమర్శ

గుంటూరు, డిసెంబరు 19:— స్పెషల్ ఆఫీసర్ హయాంలో పారిశుధ్యం, రోడ్ల నిర్వహణ, వీథిదీపాలువంటి సదుపాయాలు చాలా అధ్వాన్నస్థితికి వచ్చినవని సిటిజన్స్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ వై. తిరుపతయ్య చేసిన విమర్శ, పరిపాలనా విమర్శకు దోహదమొసగింది.

మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ శ్రీ వేబ్రోలు హనుమయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశారంభంలో ప్రెసిడెంట్ కెన్నెడీ, సర్దార్ పణిక్కర్, శ్రీ వి. సుబ్బారావు, శ్రీ ఏ. అంజనేయులు మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

వచ్చేవారంలో నగరానికి రాగల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ జి. బ్రహ్మయ్యలకు పౌరసన్మానాలు చేయడానికి తీర్మానించారు.

అవసరమైన అప్పులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడానికి చైర్మన్ అధ్యక్షతన ఒక రాయబారవర్గాన్ని హైదరాబాద్‌కు పంపడానికి నిర్ణయించారు.

రోడ్ల నిర్వహణకు కేటాయించిన మొత్తాలు దుబారా అవుతున్నవని శ్రీ తిరుపతయ్య విమర్శించారు. వీథిదీపాలు సరిగా లేనందున, పట్టణంలో 'బ్లాక్—ఔట్' ఉన్నట్టు కనిపిస్తుందన్నారు. ఈ లోపాల నన్నిటినీ చైర్మన్ సరిదిద్దవలసిన అవసరం ఉందన్నారు.

నెల్లూరుబియ్యంరవాణాపై నిర్బంధం: ఫలితం శూన్యమట

నెల్లూరు, డిసెంబరు 18:— నెల్లూరు జిల్లా బియ్యంరవాణాపై విధించిన నిబంధనల వల్ల ఆశించిన ఫలితాలేవీ కలుగలేదు.

మార్కెట్‌లో బియ్యంధరలు పైస్థాయిలోనే వున్నవి. సామాన్యులు కొనలేక అల్లాడిపోతున్నారు.

రోడ్డుమార్గాన, కాల్వమార్గాన బియ్యం రవాణాను నిరోధించడానికి రెవిన్యూశాఖ వారు చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు.

కంభంపంచాయతీఅధ్యక్షునిఎన్నిక

కంభం, డిసెంబరు 16:— నాలుగైదు మాసాలనుంచి తాలూకా ప్రజలలో ఆందోళన కలుగజేసిన కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకా కంభం మేజరు పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక గత వారంలో జరుపబడింది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. ఏ. వాహబ్‌సాహెబుగారిపేరు శ్రీ కిరం రంగయ్య ప్రతిపాదించగా శ్రీ సయ్యద్ సులేమాన్ సాహెబు బలపరిచారు. పోటీనామినేషను లేనందున శ్రీ ఎస్. ఏ. వాహబ్ సాహెబు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి శ్రీ శ్రీనివాసమూర్తి ప్రకటించారు.

పాకీపనివారికి గృహవసతి

కాలనీకి మంత్రి శ్రీ ఆలపాటి శంకుస్థాపన

తెనాలి, డిసెంబర్ 19:— ప్రస్తుతం నిర్మాణంలో వున్న తెనాలి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పథకం మొదటిదశ 1964 వ సంవత్సరం ఆఖరుకు పూర్తికాగలదన్న నమ్మకం తనకు కలదని మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మొన్న యిక్కడ వక్కాణించారు.

ముకికిపేటలో (నరేంద్రదేవ్) నిర్మాణ పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పథకము ఖర్చు నాలుగు లక్షల 32 వేల రూపాయలు. పాకీపనివారికోసం నిర్మింపబడుతున్న ఈ కాలనీలో ఒంటిగది యిళ్లు వేయబడుతున్నవి.

సభకు కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు మంత్రులకు స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ గురుమూర్తి తన ఉపన్యాసంలో ఆర్థికపరిస్థితిని, సాంఘికహోదాను పెంపొందించుకోవాలని చెప్పారు. వారి క్షేమంకోసం కృషిచేస్తే బిన సద్భావం వారు గుర్తించగలుగుతారన్నారు. శ్రీశైలం, రామగుండం, కొత్తగూడెం విద్యుదుత్పాదక పథకాలు పూర్తి అయినతరువాత మన రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధికి కావలసినంత విద్యుచ్ఛక్తి లభించగలదన్నారు.

ఇంతకుముందు మునిసిపల్ కౌన్సిల్ తరఫున చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు మంత్రి శ్రీ గురుమూర్తికి పౌరసన్మానం చేశారు.

వేటపాలెంలో ఆంధ్రాబ్యాంకి బ్రాంచి

గుంటూరు, డిసెంబర్ 19:— పరిశ్రమల అభివృద్ధికి, దేశం ఆర్థిక సంపద పెంపునకు బ్యాంకులు ప్రముఖ పాత్ర వహిస్తున్నవని శ్రీ సిద్ది సుదర్శనం వేటపాలెంలో ఆంధ్రా బ్యాంకి బ్రాంచికి నిన్న ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో చెప్పారు. ఆంధ్రాబ్యాంకి కలుగజేస్తున్న సౌకర్యాన్ని చిన్న వర్తకులు, వస్తూత్పత్తిదారులు పూర్తిగా వినియోగించుకొనవలసిందిగా ఆయన కోరారు.

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ నరసింహారావు సభికులకు స్వాగతం పలుకుతూ ఇది 77 వ బ్రాంచి అన్నారు. బ్యాంకి డైరెక్టర్ శ్రీ యం. రంగనాథ రావు కూడా మాట్లాడారు.

శ్రీ నందివాడ సుబ్బారావుమృతికి సంతాపం

తాడంకి, డిసెంబరు 16:— స్థానికోన్నత పాఠశాలలో చిరకాలము ఉపాధ్యాయులుగ పనిచేసి పాఠశాల అభివృద్ధికి బహుముఖముల తోడ్పడి పదవి విరమణచేసిన శ్రీ నందివాడ వెంకటసుబ్బారావు 13 వ తేదీని స్వర్గస్థులయినారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సమావేశమై ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించుగాక అని ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

టివియస్ వారిచే అమ్మబడే

ఈ ఆటో విడిభాగాలు ఏళ్లతరబడి పరీక్షచేయబడ్డాయి

టివియస్ వారు ప్రత్యక్షంగా ఉపయోగించి లాభకరమైనవని నిరూపించబడిన విడిభాగాలనే అమ్ముతారనే విషయము బస్ వ్యాపారస్థులు మోటారుకార్ల స్వంతదారులకు తెలిసినదే. ఏ యేటి కంటే ఆయేడు ఇతర బ్రాండులకంటె వీరు తయారుచేసే విడిభాగాలే ఎక్కువగా అమ్ముడౌతున్నాయంటే ఆశ్చర్యంలేదు. ■ మీ నిర్వహణ ఖర్చులను తగ్గించుకోండి, విశిష్టరకు పరీక్ష కావింపబడి టివియస్‌వారిచే అమ్మబడే విడిభాగాలను పరికరాలను వాడండి.



ఈ ఆటో విడిభాగాలు ఏళ్లతరబడి పరీక్ష చేయబడ్డాయి

FERODO Brake Linings ఫెరోడో బ్రేక్ లైనింగులు	BORG & BECK Clutch Spares బార్గ్ & బెక్ క్లచ్ భాగాలు	MICO Fuel Injection Parts మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ భాగాలు	DOUBLE LIFE PRECISION PARTS డబుల్ లైఫ్ ప్రెసిషన్ పార్టులు	WIL Commercial Wheels WIL కమర్షియల్ వీల్స్
QHR Tie Rod Ends 'QHR' టై రాడ్ ఎండ్స్	TRANCO VALVES ట్రాన్కో వాల్వులు	HELLA Horns హెల్లా హారన్స్	ROLON Timing Chains రోలాన్ టైమింగ్ చెయినులు	KAP AUTO PARTS 'KAP' ఆటో విడిభాగాలు
Fenner Fan Belts ఫెన్నెర్ ఫాన్ బెల్టులు	FRITZ Filter Elements ఫ్రిట్జ్ ఫిల్టర్ ఎలిమెంట్స్	allite Bulbs ఎలైట్ బల్బులు		

టి. వి. సుందరమ్ అయ్యంగారి & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ — మదురై • తిరుచి • తిరునల్వేలి • పుదుక్కోటై • సేలమ్ • కోయంబత్తూరు • త్రివేండ్రమ్

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ — మద్రాసు • బెంగుళూరు • సికింద్రాబాదు (ద)

మద్రాసు ఆటోసర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ — మద్రాసు • బెంగుళూరు

TVS

పదమూడు సంవత్సరముల ఒక సాహసవంతుడు వంద రూపాయలు, ఒక కాఫీ గ్రైండింగ్ మెషిన్‌తోను వ్యాపారము నారంభించి వృద్ధిలోనికి తీసుకువచ్చిన ఉజ్జ్వలమైన కంపెనీ-పోల్సన్ లిమిటెడ్

1888—వ్యాపారంలో విజయం సాధించాలనే దీర్ఘమైన పట్టుదలతో ఒక నవయువకుడు వంద రూపాయలు చేతబట్టుకొని కట్టుబట్టలతో ఇల్లు వదలిపెట్టాడు. ఆ డబ్బుతో ఒక కాఫీ గ్రైండింగ్ మెషిన్ కొని బొంబాయి మధ్యలో నెలకు 8 రూపాయలకు ఒక షాపు అద్దెకు తీసుకొన్నాడు. ఇంత స్వల్పముగా ప్రారంభించినప్పటికి అతడు వెనుకంజ వేయకుండా నియమముతో కృషి చేసాడు. కొన్ని కాఫీ గింజలను కొని, వాటిని స్వయంగా పొడిచేసి వూళ్లో తిరిగి అమ్మేవాడు. యజమాని, ఉత్పత్తిదారుడు, అమ్మేవాడు—అన్నీ తనే! కొంతకాలానికి అతని దీక్ష ఫలించ ప్రారంభించింది. అతని వ్యాపారమభివృద్ధి చెంది అతని కాఫీ ఎల్లప్పుడు బాగుంటుందని పేరుపొందింది. 1900 నాటికి వ్యాపారాన్ని క్రాఫర్డ్ మార్కెట్‌లో ఇంకా పెద్ద షాపులోకి మార్చి దానికి ప్రస్తుతమున్న పేరు పెట్టాడు. ఆ యువకుడు పురోగమిస్తున్నాడు...అతని పేరు పెస్టొన్జీ ఎడల్జీ దలాల్. అతని కంపెనీ: పోల్సన్.

1938—ఏభై సంవత్సరముల తరువాత ఒక ప్రపంచ సంగ్రామము జరిగి ఎన్నో మార్పులు తెచ్చినది — అప్పుడే ఇంకొక సంగ్రామము జరిగే సూచనలు కనబడ్డాయి. అటువంటి అగమ్యగోచరమైన సంవత్సరములలో కూడ పెస్టొన్జీ యొక్క నిరంతర కృషిచే, అతని కాఫీ వ్యాపారమభివృద్ధి చెందింది. పరిశుద్ధమైన కాఫీని అమ్మడమే కాక అతను, పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ అనే పేరుతో స్పెషల్ ఫ్రెంచి సూత్రమునను సరించి కాఫీ మరియు చికరీ యొక్క మిశ్రమము అమ్ముట ప్రారంభించాడు. ఈ సరకు ఎక్కువగా అమ్ముడయింది. ఈ నాటికి కూడా పోల్సన్‌వారు ఈ రంగమందు ప్రముఖులుగా పరిగణించ బడుచున్నారు. పెస్టొన్జీ ఇంకొక ప్రసిద్ధి కెక్కిన పోల్సన్స్ పరిశ్రమ, వెన్న, ఉత్పత్తి చేయుటకు నెలకొల్పారు. భారతదేశపు ఇతర ఉత్పత్తిదారులు వెన్నను అనారోగ్య పరిస్థితులలో చేస్తూన్నప్పుడు — పెస్టొన్జీ నాణ్యతకొరకు కృషి చేస్తాడు కనుక—ప్రపంచములో ఇతర చోట్లనున్నట్లుగా 7-లక్షల ప్లాంట్ ఆధునికమైనది నిర్మించాడు. పోల్సన్‌వారి నాణ్యమైన వెన్న ఆధునికమైన సామగ్రితో అతి పరిశుభ్రమైన పరిసరములందు తయారైనది. అందుకే ఆనంద్‌వద్ద పోల్సన్ డైరీ వృద్ధిపొందింది. ఈ విధముగా పెంపొందిన పోల్సన్ కంపెనీ 1938లో లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది. దానితో ఇప్పుడు మనకి తెలిసిన పోల్సన్ లిమిటెడ్ ప్రారంభమైంది...

1963—75 సంవత్సరముల క్రితము పెస్టొన్జీచే సామాన్యముగా ప్రారంభించబడి, లిమిటెడ్ కంపెనీగా రూపొందిన 25 సంవత్సరముల తరువాత, పోల్సన్ ఇప్పుడొక చాలా శక్తివంతమైన సంస్థ అయి పూర్వముకన్న ఉన్నతదశలో నున్నది. పెస్టొన్జీ మొదలు పెట్టిన వివిధ కార్యకలాపాలు చురుకుగా కొనసాగినవి. ఆ రోజులలో కాఫీనుండి వెన్న వ్యాపారము చేయుట ఒక అరుదైన విషయము...అది పెస్టొన్జీ సాహసించి సాధించిన విజయము. అప్పటినుండి పోల్సన్ లిమిటెడ్ మైదాపిండి, టీలో కూడా వర్తకము చేయుచున్నారు. ప్రపంచములోని డైరీ పరిశ్రమలో భారతదేశమునకు ఒక స్థానము నివ్వగల, బిహార్‌లో పాట్నా వద్ద పోల్సన్ మోడల్ డైరీ నాణ్యమైన పాల సరకులనుత్పత్తి చేయుచు, పోల్సన్‌వారి సాంప్రదాయమును నిలబెట్టుచున్నది. ఇదంతా ఎందువలననగా, పదమూడు సంవత్సరముల యువకుడు వ్యాపారంలో విజయం సాధించాలనే దీర్ఘమైన పట్టుదలతో ఒక రోజున ఇల్లు వదలి పెట్టాడు!

పోల్సన్ లిమిటెడ్

ESTABLISHED 1888 * INCORPORATED 1938 — 75th ANNIVERSARY — SILVER JUBILEE — 1963 POLSON'S JUBILEE YEAR

ఒకే రీతిని దేశమంతటా మద్యనిషేధం

ప్రవేశ పెట్టాలని శ్రీ రూప్‌నారాయణ్ సూచన

హైదరాబాదు, డిసెంబరు 19:— ఆంధ్రప్రదేశ్ అవతరించి ఏడేళ్ళయినా, తెలంగాణ ప్రాంతంలో ఇంకా మద్య నిషేధం ప్రవేశ పెట్టనందుకు నేడిక్కడ అఖిలభారత మద్య నిషేధ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ రూప్ నారాయణ్ విమర్శించారు.

అఖిలభారత మద్యనిషేధం కార్యకర్తల సభలు ఈనెల 21, 22తేదీలలో జరుగగలవు. ఈసందర్భంగా పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, అఖిలభారత స్థాయిన మద్య నిషేధం ప్రవేశపెట్టండే, ఆ విధానం జయప్రదం కాబోదని శ్రీ నారాయణ్ అంగీకరించారు.

మద్యనిషేధం జయప్రదం కావాలన్నా, దొంగసారా ఉత్పత్తిని నివారించాలన్నా, దేశమంతటా ఒకేరీతిగా మద్యనిషేధాన్ని ప్రవేశ పెట్టితీరాలని సూచించారు.

ప్రజలలో చాలామంది మద్యనిషేధానికి అనుకూలంగానే ఉన్నారన్నారు. మద్యనిషేధాన్ని దేశంలో ఎక్కడైనా ప్రవేశపెడితే, దానిని రద్దుచేయడానికి వీలు కాదన్నారు..

ఇక్కడ జరిగే కార్యకర్తల సభలు మద్య నిషేధ సమస్యలను కూలంకషంగా చర్చించి, సమగ్ర పథకాన్ని అందజేయగలవన్నారు.

మద్యనిషేధం అమలుపర్చే విషయంలో నైతిక విలువకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వవలసి ఉంటుందని ఆయన స్పష్టీకరించారు.

కార్యకర్తల సభలు చర్చించే అంశాలను శ్రీ రూప్‌నారాయణ్ వివరించారు. ఈ సభలకు శ్రీ మురార్జీ దేశాయ్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 21 న ఈ సభలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆగ్నేయాసియా దేశాలకు అమెరికా కేటాయింపులు

కోతతీర్మానానికి సెనేటు తిరస్కృతి

వాషింగ్టన్, డిసెంబరు 19:—ఆగ్నేయాసియా దేశాలకు అమెరికా చేయనున్న సహాయంలో 800 లక్షల డాలర్లను తగ్గించాలని సెనేటర్ మోర్స్ ప్రవేశపెట్టిన ''కోత ప్రతిపాదనను'' అమెరికా సెనేటు నేడు తిరస్కరించింది.

ఆయన ప్రతిపాదనకు వ్యతిరేకంగా 54 వోట్లు, అనుకూలంగా 28 వోట్లు రావడంతో అది వీగిపోయింది.

ఆగ్నేయాసియా దేశాలకు సహాయంగా 380 మిలియన్ డాలర్లను కేటాయించాలని ప్రభుత్వం కావించిన ప్రతిపాదనకు వ్యతిరేకిస్తూ దానిని 300 మిలియన్ డాలర్లకు తగ్గించాలని డెమొక్రాటిక్ సెనేటర్ మోర్సు సవరణ ప్రతిపాదించారు. చైనా, సోవియెట్ యూనియన్ సరిహద్దుల ప్రాంతాలలోనున్న దేశాలు, సైనికంగా బలపడడానికి అమెరికా, పైవిధంగా కేటాయించాలని నిర్ణయించుకొన్నది.

ఇది వట్టి దుబారా అని, ఫార్మోజా, దక్షిణ కొరియా మున్నగు దేశాలలో అమెరికా పెద్ద పెద్ద మొత్తాలను బూడిదలో పోస్తున్నదని మోర్సు విమర్శించారు.

పార్సిల్ సర్వీసు విస్తరణ

ఆర్. టి. సి. ఏర్పాటు

హైదరాబాదు, డిసెంబరు 19 :— ఈవారంలో ఈ నగరంలో కొత్త 'టు—వే' బస్సులను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయించింది.

హైద్రాబాద్ — విజయవాడ మధ్య ప్రవేశపెట్టిన రాత్రి పార్సిళ్ల సర్వీసును, ఈనెల 26 నుంచి జిల్లాలలోని ఇతర ప్రధాన కేంద్రాలకు కూడా వర్తింపుచేస్తారు. ఈ సౌకర్యం నర్సాపురం, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణం, నిజామాబాద్‌లకు లభిస్తుంది. ఈ కేంద్రాల నుంచి విజయవాడకు, హైదరాబాద్‌కు పార్సిళ్లను పంపవచ్చు. మర్నాడు డెలివరీ జరుగుతుంది. ఈ కేంద్రాలలో బుకింగ్, డెలివరీ ఆఫీసులను కార్పొరేషన్ బస్సు స్టాండులలో ఏర్పాటు చేస్తారు.

సాంఘికసంస్కరణలపట్ల యువకులు శ్రద్ధవహించాలి

డాక్టర్ గిడుగు సీతాపతి ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబరు 19:— సాంఘిక సంస్కరణలను అమలు పరచడానికి యువకులు ముందుకు రావాలనీ, తద్వారా సత్వర దేశాభివృద్ధికివారు తోడ్పడినవారు కాగలరనీ డాక్టర్ గిడుగు సీతాపతి నిన్న ఇక్కడ వక్కాణించారు.

సాంఘిక సంస్కరణల పట్ల విశ్వాసం గల వ్యక్తులు ఎం. ఎల్. ఏ. ల కొత్త క్వార్టర్స్‌లో సమావేశ మయారు. ఈ సమావేశానికి డాక్టర్ గిడుగు సీతాపతి ప్రారంభోత్సవంచేశారు.

కుల, మత, శాఖా విభేదాలులేని సమాజాన్ని సృష్టించడానికి యువకులు వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించాలనీ, వరకట్నం పుచ్చుకోకుండా వివాహాలు జరిగేటట్లు చూడాలనీ ఆయన ప్రబోధించారు.

ఈ ఆశయసాధనకు ఎట్టిత్యాగాలకైనా సరే చేయడానికి యువకులు సిద్ధంగా ఉండాలని చాలామంది యువకులు సమావేశంలో ప్రసంగించారు.

ఆసియా-ఆఫ్రికాదేశాల పరస్పరానుబంధం

రాష్ట్రపతి, ప్రధాని స్నేహా ఆకాంక్ష

జయపూర్, డిసెంబర్ 18:— కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా—ఆఫ్రికా దేశాలు ఒకేరకమైన సమస్యలనుఎదుర్కొంటూ వుండడంవల్ల ఆర్థిక, తదితర రంగాలలో ఆదేశాలు పరస్పరం సహకరించుకుంటూ ఒకరి అనుభవాలు ఒకరికి తెలుపుకుని ప్రయోజనం పొందడం మేలని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ వక్కాణించారు.

ఆఫ్రో—ఆసియన్‌దేశాల సమైక్యతాసాధక సమితి భారతశాఖ చతుర్థవార్షిక సమావేశానికి ఒక సందేశమిస్తూ జాతీయసమైక్యతాసాధన, స్వాతంత్ర్య పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి, సామాన్య జీవనస్థాయిపెంపుదల, విద్యావ్యాప్తి, సాంఘికపురోగతిసాధన మున్నగు అంశాలలో ఈ దేశాలన్నిటికీసామ్యం కలదని రాష్ట్రపతి పేర్కొన్నారు. మన 'ముందున్న బృహత్తర సమస్యల పరిష్కారానికి మనం మనశక్తియుక్తులను పదిలం చేసుకుని ఉంచుకోవాలి. ఇందుకు శాంతి నెలకొనడం అత్యవసరం. ఆసియా—ఆఫ్రికా ప్రజావాణి ముక్తకంఠమై శాంతి కోసం, స్వాతంత్ర్యంకోసం ప్రగాఢవాంఛను వ్యక్తం చేయగలిగితే ఈ సమావేశం జయప్రదమై సఫలీభావించవచ్చును' అని డాక్టర్ రాధాకృష్ణన్ వివరించారు.

అఖిలభారత రజక సేవా సంఘం

అధ్యక్షుడుగా శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు ఎన్నిక

నాగపూరు, డిసెంబరు 19 :— అఖిలభారత స్థాయిలో రజకసేవా సంఘాన్ని ఏర్పాటు చేసికొనడానికి వివిధరాష్ట్రాలకుచెందిన రజకజన సేవా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తల సమావేశం గతవారంలో నాగపూర్‌లో జరిగింది.

శ్రీరాం ధర్మశాలలో జరిగిన ఈ సభకు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలనుంచి ప్రతినిధులు వచ్చారు. మధ్యప్రదేశ్‌కు చెందిన రజక వృద్ధనాయకుడు శ్రీ తారాచంద్‌జీ భాతంగారు సభకు అధ్యక్షత వహించారు. మహారాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ జె. ఎల్. జగతప్ జాతీయజండా ఆవిష్కరించారు. ఈ సభ కన్వీనరు ''రజకవార్త'' (హిందీ మహారాష్ట్ర) మాసపత్రిక సంపాదకుడు శ్రీ బి. వై. పరిట్ స్వాగతం చెప్పారు.

వివిధ రాష్ట్రాలలోని రజకుల సమస్యలు సమన్వయపరచి, ప్రభుత్వాలకునివేదించి, పరిష్కారమార్గాన్ని ఆలోచించుటకుగాను ''అఖిల భారత రజకసేవాసంఘం''అను ఒక సంస్థను యేర్పాటు చేసి, దీనికి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ రజకజనసేవా సంఘాధ్యక్షుడు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా శ్రీయుతులు బి. వై. పరిట్, ఎం. జి. భారతి, పూల్‌చంద్ మార్య, కిషన్‌చంద్ ధోటే గారలు ఎన్నుకోబడ్డారు. కోశాధికారిగా శ్రీ మనోహర్‌రావు టోఙ్జె (నాగపూర్)గారు ఎన్నుకోబడ్డారు. ఈ సంఘ కేంద్రకార్యాలయం నాగపూరులోనే ఉంచుటకు నిర్ణయించబడింది.

ఢిల్లీ, పంజాబు, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్ర సంఘాలనుంచి వచ్చిన శుభసందేశాలు చదువబడినవి. ఈ సభలో నిర్ణయించబడిన కార్యక్రమాన్ని బలపరచగలమని వారు సందేశాలలో తెలియజేశారు. కార్యవర్గానికి ఆంధ్రప్రదేశ్‌నుంచి శ్రీ చించినాడవీరయ్య, శ్రీ నైనారపు రామయ్య గారలు సభ్యులుగా కోఆప్టు చేసుకోబడ్డారు.

బ్రిటిష్ కంపెనీలకు ప్రభుత్వ ఆదేశం

ఇండొనేసియాలో రక్షణ కంట్రాక్టుల పని నిలిపివేయాలని

లండన్, డిసెంబర్ 18:— మలేసియా పట్ల ఇండొనేసియా వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నందున ఇండొనేసియాతో రక్షణ ఏర్పాట్లకు 'కాంట్రాక్టులు' గల బ్రిటిష్ కంపెనీలను తమపనులను నిలిపివేయవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వం రెండు బ్రిటిష్‌కంపెనీలను కోరిందని విదేశవ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ పీటర్‌థామస్ కామన్సుసభలో నిన్న పేర్కొన్నారు.

కరాచీకి జనరల్ టేలర్ ఆగమనం

కరాచీ, డిసెంబరు 19:— అమెరికా సేనాని జనరల్ టేలర్, పాక్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌తో ''ప్రధానమైన'' సంభాషణలు జరుపడానికై నేడిచ్చటకు చేరుకొన్నారు.

పాకిస్తాన్, ఇండియాల సైనిక సమస్యలను తెలుసుకోవడానికై తాను ఉభయదేశాలకు వచ్చినట్లు ఆయన విమానాశ్రయంలో విలేఖరులకు తెలియచేశారు.

జనరల్ టేలర్ ఇక్కడ రెండురోజులు గడుపుతారు. ఆయన పాకిస్తాన్ పదాతిదళ, నావికా వైమానిక శాఖల సేనానులతో సంప్రదిస్తారు.

నేడిచ్చట విమానాశ్రయంలో ఆయనకు పాకిస్తాన్ సర్వసేనాని, అమెరికా రాయబారి స్వాగతమిచ్చారు. అమెరికా రాయబారితో కొంత సేపు చర్చించినపిమ్మట జనరల్ టేలర్ పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శితో విందారగించారు.

నేషనల్ యూత్ హాస్టల్స్ వార్షిక సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 20 :— యువకుల జాతీయ వసతిగృహాలనిర్వాహకుల 7వ వార్షిక సమావేశం ఈ నెల 28 నుంచి 31 వరకూ ట్రివేండ్రంలో జరుగుతుంది. ఇండియన్‌నేషనల్ యూత్ హాస్టల్స్ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి శాంతి కబీర్ అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ తరఫున శ్రీ డి. ఎస్. రాజారావు ఈ సమావేశాలకు హాజరవుతారు.



కృష్ణాజిల్లా మంటాడలో తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డికి ఇటీవల స్వాగత మివ్వబడిన దృశ్యం

నాన్‌గెజెటెడ్ ఉద్యోగులకు కనీస సౌకర్యాలు

కల్పించడం ముఖ్యావసరమని పెక్కుచోట్ల సభలలో విజ్ఞాపన

కొవ్వూరు, డిసెంబరు 20:—జీవన వ్యయం శాసన సభ్యులకు పెరిగినప్పుడు ఇతరులకు మాత్రం పెరగలేదా? నాన్‌గెజెటెడ్ఉద్యోగస్తులకనీసపు కోర్కెలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నదని రాష్ట్ర నాన్ గెజెటెడ్ ఆఫీసర్ల సంఘ అధ్యక్షులు శ్రీ ఏ. శ్రీరాములు యిచ్చటకొవ్వూరు తాలూకా నాన్—గెజెటెడ్ ఆఫీసర్ల సంఘసమావేశంలో ఉద్ఘాటించారు. ఆయన యింకా క్రింది విధంగా చెప్పారు.

''శాసన సభ్యుల జీతాలు పెంచేబిల్లు ప్రవేశ పెట్టుటలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులవినియోగార్థం ఒక కోటి రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టుటకు యిబ్బంది ఉండదన్నారు. కాని, ఆ కోటి రూపాయలుసరిపోవు. రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం కనీసం ఖర్చుపెట్టి,నాన్ గెజెటెడ్ఉద్యోగస్తుల కోర్కెలను ప్రభుత్వం తీర్చగలదని ఆశిస్తున్నాను. రాష్ట్ర అసోసియేషన్ యిందు విషయమై పదేపదేచేయుఆందోళన ప్రభుత్వం గుర్తిస్తున్నదనే తలుస్తాను.''

సభకు శ్రీ కె. పార్థసారధి అధ్యక్షతవహించారు.

శ్రీ జి. సత్యనారాయణరావు స్వాగతవచనములు పలికారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి శ్రీ శ్రీరాములును మరి రాజమండ్రి, నిడదవోలు, ఏలూరుసంఘ కార్యకర్తలను పుష్పమాలాలంకృతులనుచేశారు.

అంతకుముందుకొవ్వూరు తాలూకా నాన్ గెజెటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ యం. యస్. రామచంద్రరావు అధ్యక్షతను సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది.

శ్రీయుతులు ఎం. ఎస్. రామచంద్రరావు (అధ్యక్షులు),బి.నరసింహారావు (ఉపాధ్యక్షులు) పి. శ్రీరామమూర్తి (కార్యదర్శి), ఎం. షరీఫ్(జాయింట్ కార్యదర్శి), జె. హనుమంతరావు(కోశాధికార్శి) సభ్యులు 15 మంది.

శ్రీ ఎ. శ్రీరాములుకు రు 116లుబహూకరించడానికి తీర్మానించారు.

మరొక తీర్మానంలో రాష్ట్రఅసోసియేషన్ తీర్మానించిన నాన్ గెజెటెడ్ఆఫీసర్ల కనీసపు కోర్కెలను ఆమోదించారు.

శ్రీ సత్యనారాయణరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (మ. వి.)

భీమవరంలో

భీమవరం, డిసెంబరు 18:—ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ వుద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు యిచ్చటకు వచ్చిన సందర్భంలో భీమవరం తాలూకాసంఘం సభ ఏర్పాటు చేసింది.

శ్రీ నండూరి గున్నేశ్వరరావు సభను ప్రారంభిస్తూ, ఎన్. జి. ఓ. ల కోర్కెలు సహేతుకమునవీ, వాటిని పరిశీలిస్తున్నామని, ముఖ్యమంత్రి చెప్పినందున న్యాయం జరుగగలదనీ అన్నారు. ఎన్. జి. ఓ. లు తమ బాధ్యతలను గుర్తించాలనీ, ప్రతి శాఖలోను పెరిగిపోతున్న అవినీతికి అతీతులుగా ఉండాలని హెచ్చరించారు. ఈ అవినీతి నిర్మూలనకు ప్రజలు నైతికశక్తి పెంచుకోవా లన్నారు.

శ్రీ శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వం సిబ్బంది లేనిదే ప్రభుత్వం నడువజాలదనీ, సమాజానికి ఎన్. జి. వో. లు చాలా అవసరమని, కాన ప్రభుత్వం వారికి కావలసిన సౌకర్యములు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత వున్నదనీ, నొక్కి వక్కాణించారు.

సభకు జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ బాపిరాజు అధ్యక్షతవహించారు. తాలూకా సంఘం శ్రీ శ్రీరాములుకు రెండువందల రూపాయలు విరాళమిచ్చారు.

నర్సాపురంలో

నర్సాపురం, డిసెంబరు 18 :— నర్సాపురం తాలూకా, ఎన్. జి. ఓ. ల సంఘం వార్షికోత్సవం సబ్ ట్రెజరీ ఆఫీసరు శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షతను యిక్కడ జరిగింది. నర్సాపురం సబ్ కలెక్టరు శ్రీ బి. కె. పెంటయ్య సభను ప్రారంభించారు. ఎన్. జి. ఓ. లంతా తమ విధులను నిజాయితీగానుసమర్థతతోనునిర్వహించితీరవలెను కోరికలను నెరవేర్చుకోవాలని ఆయన వాకొన్నారు. మెడికల్ ఆఫీసర్ శ్రీ వి. గోపాలకృష్ణమూర్తి శ్రీ జి. నరసింహమూర్తి (డిప్యూటీతహశీల్దారు) ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగించారు. ఆయనకు రు. 200 నిధిని నర్సాపురం సంఘం బహూకరించింది.

శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు కె. వి. సుబ్బారావు: అధ్యక్షులు, బి. ఎ. పి. శర్మ : ఉపాధ్యక్షులు, వి. రామమూర్తి : కార్యదర్శి, జి. ఆదినారాయణమూర్తి సహాయ కార్యదర్శి డి. సుబ్బారావు : కోశాధికారి.

మొగల్తూరులో

మొగల్తూరు పంచాయతీ సమితి ఏరియాలో ఎన్. జి. వో. ల సమావేశం శ్రీ పి. మెలాంక్తన్ అధ్యక్షతను జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు ఉపన్యసించారు.

పాలకొల్లులో

పాలకొల్లు పంచాయతి సమితి ఉద్యోగుల సమావేశం శ్రీ వి. జనార్దనరాజు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎ. శ్రీరాములు ఎన్. జి. ఓ. ల స్థితి గతులను గురించి ప్రసంగించారు.

డాక్టర్ రాళ్లపల్లి అచ్యుతరామయ్య మృతికి సంతాపం

బందరు, డిసెంబరు 18:— నేషనల్ సర్వీసులీగ్ శ్రీ పి. లక్ష్మీపతి అధ్యక్షతను సమావేశమై డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ మృతికి సంతాపం ప్రకటించింది.

మహిళా సేవామండలి శ్రీమతి దావులూరి సుశీలమ్మ అధ్యక్షతను సమావేశమై సంతాప తీర్మానం చేసింది.

బందరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ శ్రీ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షతను సమావేశమై సంతాపం ప్రకటించింది.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, డిశంబరు 20:— విశాఖపట్నంజిల్లా సబ్బవరంబ్లాకులోని పాపయసంతపాలెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. జగన్నాథంను డిశంబరు 25నుంచి ఆ పదవినుంచి తొలగిస్తూ విశాఖ పట్నం ఆర్. డి. ఓ. ఉత్తర్వులు జారీ చేశారు.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబరు 20:—

వెండి 1 కిలోగ్రాం	250—00
" చిల్లర 10 గ్రాములు	2—55

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు	—
వెంటర్‌పీనట్సు	68—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	167—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సు మద్రాసు గోడవున్	142—00
టోటస్స్పాన్	26—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	51—50

మలేసియాకు వ్యతిరేకంగాఉపయోగించే ఆయుధాల ఎగుమతులు

అదుపులో పెట్టాలని శ్రీ బట్లర్ విజ్ఞప్తి

పారిస్, డిసెంబర్ 18:— మలేసియాకు వ్యతిరేకంగా వినియోగించడానికి అవకాశం ఇచ్చే ఆయుధాల ఎగుమతులను అదుపులో పెట్టాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ పాశ్చాత్య మిత్ర రాజ్యాలవారిని కోరినట్లు ఉత్తర అట్లాంటిక్ కూటమి ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

కీన్యా ఉత్తర సరిహద్దు గ్రామాలపై సోమాలీల దాడులు

నైరోబీ, డిసెంబరు 18:— కీన్యా ఉత్తర ప్రాంతంలో సరిహద్దు గ్రామాలపై సోమాలీలు ఇంకా దాడులు జరుపుతూనే ఉన్నారని ఇక్కడికి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

ఇటీవల డిసెంబరు 14 వ తేదీన జరిగిన దాడిలో నలుగురికి గాయాలు తగిలాయనీ, వీరిలో ఒకరు పోలీసు కానిస్టేబుల్ అనీ నిన్న పోలీసు వర్గాలు తెలియజేశాయి.

సోమాలీలు పొంచి ఉండి ఒక కారులో వెడుతున్నవారిపై కాల్పులు జరిపారు. కారులో పయనిస్తున్న ఒక పౌరుడు, ఒక కానిస్టేబుల్ గాయపడ్డారు. వీరిస్థితి ప్రమాదకరంగా ఉంది. వీరిని నైరోబీకి తీసుకు వెళ్లారు.

హైదరాబాదులో ధన్వంతరి జయంతి

హైదరాబాద్, డిసెంబ 18:— కార్తిక బహుళ త్రయోదశి శుక్రవారం కోటివద్ద బ్యాంకురోడ్డుమీద వున్న చింతలవారివారి శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద వైద్య నిలయములో మేనేజర్ డాక్టరు శ్రీ పి. కామేశ్వరరావు ఆధ్వర్యాన ఉదయము 7 గంటలనుండి శ్రీ ధన్వంతరి భగవానుని పూజ గావింపబడినది. 20 మంది స్వస్తివాచనమును గావించిరి.

శ్రీ కామేశ్వరరావు యింటివద్ద సమారాధన గావింపబడినది. సాయంత్రం నైజాం క్లబ్బు హాలులో బహిరంగసభ ఆరాధనా పత్రికాధిపతులు పండిత దీవి నరసింహాచార్యులు అధ్యక్షతను జరిగినది.

సభను రెవిన్యూశాఖామాత్యులు ప్రారంభించారు. మధురాంతకమునుండి తెప్పించిన ధన్వంతరి శిల్ప కళాఖండము చిత్రపటమును ఆవిష్కరించారు. ఇది 3,000 సంవత్సరాలనాటిది. వైద్య ప్రముఖులు, జమీందార్లు, లాయర్లు 400 మంది సభ్యులు హాజరైనారు. అధ్యక్షోపన్యాసములో యితర వైద్యములన్నిటికి ఆయుర్వేదము మాత యని, మాటభేదమేగాని అన్ని వైద్య శాస్త్రములు నొక్కటే నని, ఆయుర్వేదము సర్వాంగసుందరమైనసమగ్రశాస్త్రమని సప్రమాణముగా నిరూపించారు. డాక్టరు శ్రీ కామేశ్వరరావు అభివందనములతో సభ ముగింపబడినది. ధన్వంతరిప్రసాదము పంచిపెట్టిరి.

ఎక్సైజ్ రిబేటుల చెల్లింపు పద్ధతి

కేంద్రసంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, డిసెంబరు 18:— ఎగుమతులపై ఎక్సైజ్ రిబేటుల చెల్లింపుపద్ధతి తేలికగా అమలు జరగాలని కేంద్ర ఎక్సైజ్ పునర్నిర్మాణ సంఘం కావించిన సిఫారసును సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

లఘుపరిశ్రమలు అభివృద్ధిపొందిన సాంకేతిక విధానాలను, వివిధ నిర్మాణ రూపాలను కలిగి వుండాలని కమిటీ చేసిన సిఫారసును కూడా ప్రభుత్వం ఆమోదించింది.

అయితే లఘుపరిశ్రమలు మామూలు పరిశ్రమలకు అనుబంధంగా వుండాలని కమిటీ కావించిన సిఫారసును మాత్రం ప్రభుత్వం ఆమోదించలేదు.

లైసెన్సులను దుర్వినియోగం, పెనాల్టీల విధింపు విషయమై కమిటీ సిఫారసులను ప్రభుత్వం అంగీకరించింది. వస్తువుల మూల్యానికి మూడింతలుకంటే ఎక్కువకాకుండా 5 వేల రూపాయలకు మించకుండా వుండాలని కమిటీ సిఫారసుచేసింది.

విచారణచేసేటప్పుడు కేంద్ర ఎక్సైజ్ ఆఫీసర్లు తాము కోరిన పత్రాలను దాఖలు చేయవలసిందిగా ఉత్తర్వు చేయడానికి అధికారం వుండాలని, ఏ వ్యక్తికి అయినా సమన్ చేయడానికి,సమనులను ఖాతరుచేయని వ్యక్తులకు పెనాల్టీలు విధించడానికి అధికారం వుండాలని కమిటీ సిఫారసు చేసింది.

1960 లో శ్రీ ఎ. కె. చందా అధ్యక్షతను నియమింపబడిన ఈ కమిటీ అందచేసిన నివేదిక నేడు లోక్‌సభ సభ్యులకు అందచేయబడింది.





హెర్క్యులిస్ సైకిల్ కంటె కూడా— జీవితకాలపు మిత్రుడు



కిరాణా కొట్టులో నౌకరీ చేస్తూన్న గోవిందుడు తన కొత్త హెర్క్యులిస్ సైకిల్‌కు ఎంతో గర్విస్తున్నాడు. అది అతడి బహుమూల్యమైన వాహనము. ఈనాడు అతడు స్వతంగా పెద్ద కొట్టు పెట్టాడు. ఐతేనేం అతడి హెర్క్యులిస్ ఇంకా అనుకూలంగా సేవజేస్తూంది.

ఇండియాలో అన్ని సాధన వరుపాయాలు కలిగిన పెద్ద సైకిల్ ఫ్యాక్టరీలో హెర్క్యులిస్ నియమాలకు నిబంధనలకు ఖచ్చితంగా నిర్మించబడినది. ఈ సైకిల్ నిర్మాణము ప్రపంచంలో సైకిల్ తయారీదారులుగా కీర్తి వహించిన ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె. వారి సాంకేతిక జిజ్ఞాసానుభవ ఫలితము.

టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు - 53



Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd. and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. A-4

ఉదయం
ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య [redacted]

సంపుటి : 28 సంచిక : 338 విజయవాడ 22-12-1963 ఆదివారం 10 పేజీలు 13 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	ఆదివార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

...AL LIBRARY 12 DEC 1963
802321

కెన్నెడీ గ్రామఫోన్ రికార్డు

న్యూయార్క్, డిసెంబర్ 21:— ప్రెసిడెంట్ కెన్నెడీ ఉపన్యాస భాగాలతో తయారైన ఒక గ్రామఫోన్ రికార్డు విడుదల చేసిన ఆరురోజులలో 40,00,000 రికార్డులు అమ్ముడు పోయాయి. 3,50,00,000 రికార్డులు విక్రయానికి అవకాశం కలదని రికార్డు డిస్ట్రిబ్యూటర్లు అంచనావేస్తున్నారు.

అమెరికన్ నౌకల సంచలనం మన తాటస్థ్యానికి విఘాతం కాబోదు

రాజ్యసభలో కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

అయితే హిందూమహాసముద్రంలో సప్తమ నౌకాదళం విషయం అమెరికా భారత ప్రభుత్వంతో ఇంతవరకు సంప్రతించలేదని ప్రకటన

దేశరక్షణ పోరాటంలో విదేశదళాలు ప్రత్యక్షంగా పాల్గొనే ప్రసక్తి లేనేలేదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ దళానికిచెందిన నౌకలు సంచరించడంవల్ల భారతదేశ స్వాతంత్ర్యానికి, తటస్థ విధానానికి ప్రమాద మేర్పడగలదని భావించడం పొరపాటు అని, ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభ సమావేశంలో స్పష్టంగా ప్రకటించారు.

నేడు రాజ్యసభ సమావేశంలో కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ, ఈ నౌకల సంచలనం విషయమై అమెరికా, ఇండియా ప్రభుత్వంతో సంప్రతించలేదని ఆయన తెలియచేశారు.

భారతదేశం, తన రక్షణను పటిష్ఠం చేసుకొనడానికి తన మిత్రరాజ్యాల నుంచి సంతోషపూర్వకంగా సహాయం స్వీకరించగలదని, కాని, ప్రత్యక్షంగా దేశరక్షణకై పోరాటం జరుగుతున్నప్పుడు, విదేశనౌకలు, విదేశ సైనికదళాలు, విదేశ విమానాలు పాల్గొనే ప్రశ్న లేనేలేదని, ఆయన నిష్కర్షగా ప్రకటించారు.

భారతదేశం తన ప్రజలను సైనిక దళాలను ఆయత్తం చేసుకొని తనను తాను రక్షించుకొనగలదని ఆయన స్పష్టీకరించారు.

అమెరికా సప్తమ నౌకాదళప్రవేశాన్నిగురించి ఇండియాలోని సోవియెట్ ఛార్జి—డి—ఎఫైర్స్, తమ నిరసన తెలియజేశారా అని సోషలిస్టు సభ్యుడు శ్రీ మురహరి ప్రశ్నించగా, "దీనిని గురించి ఆయన ఏమీ చెప్పలేదని, సూచించనైనా లేదని" ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పారు.

ఒకదేశం తన నౌకలను కొన్నింటిని ఇంకొక దేశానికి పంపిస్తున్నప్పుడు ఆ దేశంతో సంప్రతించడం మర్యాద కాదా అని శ్రీ మురహరి ప్రశ్నించగా, అట్టి ఆచారం ఉన్నట్లు తనకు తెలియదని, ఈ విధంగా పెద్ద నౌకలు పంపించబడడం పరిపాటే కాదని, కనుక సంప్రతించాలనే ప్రశ్న ఉదయించలేదని ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

హిందూమహాసముద్రంలో కొన్ని అమెరికన్ నౌకలు అణ్వస్త్రాలతో ప్రవేశించగలవని పార్లమెంటుకు తెలియచేయబడినదని, మరికొంత సమాచారమేదైనా అందినట్లయితే, ఆ సమాచారం దృష్ట్యా ఈ విషయాన్ని పరిశీలించగలమని ప్రధాని నెహ్రూ వివరించారు.

నౌకలను పంపే విషయమై అమెరికా ప్రభుత్వం

(మిగతా 3 వ పేజీలో)

పోటీ లేకుండా రక్షణమంత్రి శ్రీ చవన్ ఎన్నిక

బొంబాయి, డిసెంబరు 21 :— రక్షణ మంత్రి శ్రీ చవన్ నాసిక్ నియోజకవర్గంనుండి లోక్ సభకు పోటీ లేకుండా ఎన్నిక అయినట్లు మహారాష్ట్ర హోం మంత్రి శ్రీ దేశాయ్ కార్యాలయానికి అందిన వార్త తెలుపుతున్నది.

ఈ స్థానానికి పోటీ చేయదలచిన ఇరువురు అభ్యర్థులు నేడు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు.

అడ్వొకేట్ల చట్టం సవరణబిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— కొన్ని తరగతులవారిని అడ్వొకేట్లుగా చేర్చుకొనటంలో బార్ కౌన్సిళ్లు, వాటి సంఘాలు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించేందుకు గాను నేడు లోకసభలో అడ్వొకేట్ల చట్ట సవరణబిల్లు ఒకటి ప్రవేశపెట్టబడింది.

మద్యనిషేధం జయప్రదం కావడానికి దేశమంతటా అమలుపర్చడం అవసరం

అఖిలభారత కార్యకర్తల సభను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబర్ 21:— మద్యనిషేధం విషయంలో ఈ నాడు కాంగ్రెసులో పైనుంచి క్రిందవరకూ విశ్వాసం కొంత సడలిందని, గాంధీజీ హయాములో ఉన్నంతగా దృఢతరమై ఖరి సువ్యక్తం కావడంలేదని ఈ సాయంకాలం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వక్కాణించారు.

దేశమంతటా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టని పక్షంలో, సారా ఉత్పత్తిని పూర్తిగా తుడిచిపెట్టనిపక్షంలో, మద్యనిషేధం జయప్రదం కాబోదని గాంధీభవన్ లో రెండవ అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సభకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

మద్యనిషేధం ఉన్న ప్రతి గ్రామంలోనూ దొంగసారా ఉత్పత్తి కార్యక్రమాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కలిసికట్టుగా రాష్ట్రప్రభుత్వాలు పరిశీలించాలన్నారు.

తెలంగాణాలో మద్యనిషేధాన్ని అమలుపర్చడం గురించి ప్రస్తావిస్తూ, డబ్బు సమస్య ప్రధాన అవరోధం కాదని, ఇంకా అనేక సమస్యలు కలవని, మద్యనిషేధం అమలుపర్చడానికి తెలంగాణా ప్రాంతీయ కమిటీ తన సుముఖతను వ్యక్తపర్చడం అవసరమని, వారు సంసిద్ధతను వ్యక్తపరచందే ప్రభుత్వం ఆ ప్రాంతంలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి వీలుపడదని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సమస్యను వాస్తవికదృష్టితో పరిశీలించాలని, దేశవ్యాప్తంగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టందే ఈ కార్యక్రమం జయప్రదంగా అమలు పర్చడానికి వీలుపడదని అగ్రనాయకులకు నచ్చ జెప్పాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు. 1965 నుంచి దేశమంతటా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఒక తీర్మానాన్ని చేస్తే, ఆ ఆదేశాన్ని ఏ రాష్ట్రం ధిక్కరించజాల దన్నారు.

అయితే, ఈ విషయంలో వెనుకంజ వేయరాదని, జాగ్రత్తగా పురోగమించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. త్రాగుడు దురాచారమని, మద్యనిషేధం బీదలకు సాయపడగలదని అందరూ అంగీకరిస్తారని, ఈ విషయంలో రెండువాదాలకు ఆస్కారం లేదని అన్నారు.

దొంగసారా బట్టీలను ధ్వంసం చేయడానికి అట్టి ప్రాంతాలకు ప్రత్యేక సాయుధదళాలను పంపాలని కూడా తాను సూచించగలనన్నారు. దొంగసారా ఉత్పత్తిలో అనేకరకాల హానికరమైన వస్తువులను వాడుతున్నారని కూడా పేర్కొన్నారు.

మద్యనిషేధాన్ని ఆంధ్రలో రద్దుచేయాలని కోరుతూ ఒక మహజర్ పై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని మెజారిటీ సభ్యులు సంతకాలు చేశారని, అయితే, ఈ సంతకాలకు తాను తలొగ్గేది లేదని, ఇది పరిస్థితని ముఖ్యమంత్రి అన్నారు. ఇంతవరకూ తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టలేకపోయామని, అది వెనుకబడిన ప్రాంతమని, అక్కడ మద్యనిషేధంవల్ల కలిగే లోటును ఎవరైనా భర్తీ చేయగలిగితే, తెలంగాణా మిత్రులకు నచ్చ జెప్పి, దానిని ప్రవేశపెట్టగలనని పేర్కొన్నారు.

[మిగతా 3 వ పేజీలో]

రుచికి, ఆరోగ్యమునకు
బాలాజీ బ్రాండ్
మైదా - సూజి - అట్టా
వాడండి! (రవ్వ) (గోధుమపిండి)
పశు గ్రాసమునకు ఉపయోగపడు
"గోధుమ తవుడు మరియు నూక దొరకును".
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్ర) లిమిటెడ్, తాడేపల్లి. (గుంటూరుజిల్లా)



గోవా ముఖ్యమంత్రిగా శ్రీ బందోద్కర్ చేత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సబ్ దేవ్ ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం. ఎడమవైపున ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్ ను చూడవచ్చు

ఇండియాను రెచ్చగొట్టడానికి పాకిస్తాన్ అధికారుల తాపత్రయం

సరిహద్దు సంఘర్షణల ఆంతర్యంపై లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ఇండియా ఏదో ఒకచర్య తీసుకొనక తీరని పరిస్థితులను కల్పించడంకోసం సరిహద్దులో సంఘర్షణలను రేపి కవ్వించాలనే పాకిస్తానీ అధికారులు ఆత్రపడుతున్నట్లు కనిపిస్తున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఆఫ్రేషియన్ రాజ్యాలనుంచి ఇండియాను వేరుపరచే అభిప్రాయంతో చైనీస్ వేస్తున్న ఎత్తులకు పాకిస్తాన్ సరిహద్దులలో సంఘర్షణల ప్రజ్వలనకు చేస్తున్న ప్రయత్నాలకు సంబంధం వున్నదా అని శ్రీ కపూర్ సింగ్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు సంఘర్షణలకు చైనీస్ ఎత్తులకు ఎంతవరకు సంబంధంవున్నదో తాను చెప్పలేననీ, అయితే, తనపై ఏదో ఒక విధమైన చర్యకు మనలను కవ్వించడంకోసం ఆ తర్వాత తీవ్రరూపం ధరించ దగు సంఘర్షణలను రేపడానికి పాకిస్తాన్ అధికారులు ఆత్రంగా ఉన్నట్లు తోస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు శ్రీ పి. వెంకటసుబ్బయ్య మరి కొందరు యితరుల ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు సంఘర్షణపై చేసిన 'కాల్ ఎటెన్షన్' ప్రకటనకు సమాధానమిస్తూ, అస్సాం పాకిస్తాన్ సరిహద్దులలోని లాతితిల్లా, దుమాబారీరంగం లోను, లోబచేర్రా రంగంలోను కుదిరిన కాల్పుల విరమణ ఒడంబడికను గురించి వివరించారు.

కాల్పుల విరమణ ఒడంబడిక జరుగడానికి పూర్వం లాతితిల్లా, దుమాబారీ ప్రాంతంలో పాకిస్తానీల కాల్పుల ఫలితంగా ఒక కానిస్టేబుల్ కాలికి గాయాలు తగిలినవని, ఒక 13 ఏళ్ళ ఆడపిల్ల చెంప గీసుకుపోయిందనీ, ఆమె కిపుడు చికిత్స చెయ్యబడుతున్నదని, యింతకుమించి ఈ ప్రాంతంలో ఏ నష్టాలు సంభవించలేదని ప్రధాని

(మిగతా 3 వ పేజీకో)

అమెరికా విదేశ సహాయ కార్యక్రమం!

వాషింగ్టన్, డిసెంబరు 21:— విదేశ సహాయ కార్యక్రమంలో విధించవలసిన కోతగురించి అమెరికా సెనేట్, కాంగ్రెస్ ప్రతినిధుల సభ సంయుక్త పరిశీలక సంఘం ఒక నిర్ణయానికి రాలేకపోయింది. ఏకాభిప్రాయానికి రావడానికి మూడుసార్లు సమావేశమై ప్రయత్నించి నప్పటికీ అంగీకారం కుదరనందున సంయుక్త సంఘం సమావేశం వాయిదాపడింది.

1963—64 ఆర్థిక సంవత్సరానికి కెన్నెడీ ప్రభుత్వం విదేశ సహాయ కార్యక్రమాల నిమిత్తం 450 కోట్ల డాలర్లను కోరింది. కాని ఈ మొత్తాన్ని, సెనేట్, కాంగ్రెస్ — రెండు సభలు కూడా తగ్గిస్తూ వచ్చాయి.

చివరకు సెనేట్ సభ 27 కోట్ల డాలర్లకు, కాంగ్రెస్ సభ 280కోట్ల డాలర్లకు విదేశసహాయ కార్యక్రమాన్ని తగ్గించివేయడానికి నిర్ణయిస్తూ తీర్మానించాయి. రెండుసభల నిర్ణయాలలోను ఏకాభిప్రాయం లేనందున ఉభయసభలసంయుక్త పరిశీలక సంఘానికి పంపడం జరిగింది.

ఇండియాకు అమెరికా సైనిక సహాయం

టేలర్ చర్చల ఫలితంగా అయిదేళ్ల కార్యక్రమం రూపొందవచ్చునట

వాషింగ్టన్, డిసెంబర్ 21:— అమెరికన్ సంయుక్త యుద్ధతంత్రకార్యాలయాధ్యక్షుడు జనరల్ టేలర్ ఇండియా సందర్శన ఫలితంగా ఇండియాకు అమెరికా యిప్పుడు తాత్కాలికంగా చేస్తున్న సహాయంస్థానే అయిదుసంవత్సరాల సైనిక సహాయకార్యక్రమం రూపొంద వచ్చునని అమెరికన్ పత్రికలు నిన్న ప్రకటించాయి.

జనరల్ టేలర్ ఒప్పందాలు యివ్వకపోయి నప్పటికీ ఆయన మూడురోజుల సందర్శన అమెరికా దీర్ఘకాలికసహాయాన్ని గురించిన చర్చలకే కేంద్రీకరించబడివుండాలని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

హిందూమహాసముద్రంలో అమెరికన్ నౌకలను అట్టిపెట్టడంవిషయంలో తనకుముందుగా తెలియజేయకపోవడంద్వారా అవమానించబడినామని పాకిస్తానీలు అమెరికన్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఈ సంగతిని అమెరికన్ అధికారులు భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి మేనెలలోనే తెలియజేసివుంటారని వీరు ఆరోపించారుకూడా.

ఇప్పుడు అమెరికన్ నౌకలు హిందూమహాసముద్రంలోవుంటే ఇండియాపై చైనీస్ దాడిచేసినా పాకిస్తానీ దురాక్రమణనుకూడా నిరుత్సాహపరచగలవని పాకిస్తానీలు తలపోస్తున్నట్లు ఈ వార్తలు సూచిస్తున్నవి.

ఇండియా పాకిస్తాన్ లమధ్యపోరాటం సంభవించేపక్షంలో అమెరికన్ బలాలు జోక్యంపెట్టుకోగలవన్న సంగతిని నిరూపించడమే అమెరికాచర్య ఆంతర్యమని పాకిస్తాన్ భావిస్తున్నట్లు 'వాషింగ్టన్ పోస్ట్' పేర్కొన్నది.

దీనివల్ల కాశ్మీర్ విషయంలో గట్టిగా రాయబారాలు జరుపవలసిన నిర్బంధంఏదీలేదని ఇండియా యిక భావించనవసరంలేకపోవచ్చునని కొందరు పాకిస్తానీలు సూచించారట.

కయిరో దృక్పథంలో మార్పు సాధించలేని చౌ-ఎన్-లై

పరిమితమైన ఒప్పందాలు కుదుర్చుకుని అల్జీరియాకు ప్రయాణం

(మన విలేఖరి)

కయిరో, డిసెంబరు 21:— చైనా ప్రధాని శ్రీ చౌ—ఎన్—లై నాలుగురోజులపాటు సమైక్య అరబ్ రిపబ్లిక్ సందర్శించి జరిపిన చర్చల ఫలితంగా ఆదేశపు మౌలికవిధానాలలో ఎట్టిమార్పు రాలేదు. అయితే ఆఫ్రో—ఆసియన్ దేశాల ద్వితీయ సమావేశంవంటి విడివిడి అంశాలపై కొంత మేరకు ఒప్పందం సాధించడంలో ఆయన కృతకృత్యులైనట్లు తెలుస్తున్నది.

భారత—చైనా వివాదం విషయంలో క్రితం సంవత్సరంనుంచి సరిహద్దువద్ద పరిస్థితి చాలా మెరుగైనదని శ్రీ చౌ, ప్రెసిడెంట్ నాసర్ అంగీకరించారు. అక్కడ సాయుధ సంఘర్షణ అంటూ మళ్లీ సంభవించక పోవడమే మెరుగని వన్నట్లు చెప్పడానికి ఆధారంగా వారు భావించారు. భారత—చైనాదేశాలు ముఖాముఖి చర్చలు జరపడానికిగాను పరిస్థితి మరింత మెరుగయ్యేపర్యంతం వేచి ఉండవలెనని కూడా వారు ఉభయులు ఏకాభిప్రాయం కలిగి ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ నాసర్ తో చైనా ప్రధాని జరిపిన నాలుగు సమావేశాలలోను ఒక్కసారికూడా రష్యా చైనా సిద్ధాంత విభేదంవిషయం శ్రీ చౌ ప్రస్తావించి ఉండలేదు. చైనా సందర్శించవలసిందిగా శ్రీ చౌ అందజేసిన ఆహ్వానాన్ని శ్రీ నాసర్ అంగీకరించారు కాని తేదీ ఏదీ నిర్ణయించబడలేదు. పరిమితమైన ఒప్పందం సాధించడానికే అప్పు అనుభావాలు పాటించవలసిందిగా ఒప్పించడానికి మాత్రం శ్రీ చౌ—ఎన్—లై రాలేదని తెలుస్తున్నది. కనుకనే అభిప్రాయ భేదాలనుచైనా ప్రధాని పట్టించుకున్నట్లు కన్పించదు. ద్వితీయ తటస్థ రాజ్యాల మహాసభకు బదులు రెండవ ఆఫ్రో—ఆసియన్ దేశాల మహాసభ జరుగాలని ఆయన ఎట్టి ప్రతిపాదన చేసిఉండలేదు.

కేవలం ఆఫ్రో—ఆసియన్ దేశాల మహాసభ జరగాలని మాత్రమే శ్రీ నాసర్ కు సూచించడానికి సన్నాహాలు సక్రమంగా జరగడంపై దాని విజయం ఆధారపడి ఉండగలదని శ్రీ చౌ—ఎన్—లై వివరించారు. వివరాలపై నిపుణులు తరువాత పని ప్రారంభించినా ఈ మహాసభ జరుగడానికితాను అప్పుగా ధనం యివ్వగలనని చైనా ప్రకటించింది.

అల్జీరియా, మొరాకో, అల్బేనియా, ఘనా, గినీ, మాలి, సూడాన్, తదితర దక్షిణాసియా దేశాలను తాను సందర్శించగలనని శ్రీ చౌ—ఎన్—లై వివరించారు.

నాసర్ తో చౌ చర్చలు

భారత—చైనా సరిహద్దువివాదం పరిష్కారానికి కొలంబో రాజ్యాలుచేసిన ప్రయత్నాల దృష్ట్యా ఆవిషయమై ప్రెసిడెంట్ నాసర్ చైనా ప్రధాని చౌ—ఎన్—లై నిన్న ప్రముఖంగాచర్చలు జరిపినట్లు అరబ్ రిపబ్లిక్ అధికారపత్రిక 'అహ్రామ్' నేడు ప్రకటించింది.

ఈ విషయమై ప్రెసిడెంట్ నాసర్ సుదీర్ఘంగా వ్యాఖ్యానించారని. చైనా ప్రధాని తమ అభి

(మిగతా 3 వ పేజీలో)

8 నగరాల పునర్వర్గీకరణంవల్ల కేంద్ర ఉద్యోగులకు అదనపు సౌకర్యాలు-హైద్రాబాద్ బి1గా పరిగణన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:— దేశంలో ఎనిమిదినగరాల స్థాయిని హెచ్చిస్తూ పునర్వర్గీకరించడంవల్ల లక్ష యాభై వేలమంది కేంద్ర ఉద్యోగులు, జనవరినుంచి ఎక్కువ అలవెన్సులు పొందడానికి వీలు కలుగగలదు.

ఇంతవరకు 'బి' తరగతిగా వుంటున్న మద్రాసు నగరం "ఏ" తరగతిగా పునర్వర్గీకరింపబడింది. 'బి' తరగతికి చెందిన హైద్రాబాద్, అహమ్మదాబాద్, బెంగుళూర్, కాన్పూర్ లు "బి—1" తరగతిగా పరిగణింపబడ్డాయి. 'సి' తరగతిగా వుంటున్న జైపూర్, "బి—2" తరగతికి ప్రమోటు చేయబడింది.

ఈ నగరాలను పునర్వర్గీకరిస్తూ నేడు లోక్ సభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక ప్రకటన కావించారు. ఈ నగరాలస్థాయి హెచ్చింపబడడంవల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇంటిఅద్దెలకు నగర అలవెన్సులు ఎక్కువ కాగలవు కనుక ప్రభుత్వానికి అదనంగా రు.2.59 కోట్లు ఏటా వ్యయమవుతుంది.

ఇప్పుడున్న ఏ, బి, సి అనే మూడు తరగతులకు బదులుగా, ఏ, బి, బి—1, బి—2, సి అని నాలుగు తరగతులు అవసరమని భావింపబడినట్లు ఆర్థికమంత్రి తెలియచేశారు.

నగరాలను నాలుగు తరగతులుగా వర్గీకరించడానికి 16, 8, 4, 2 లక్ష జనాభా అవసరమని, ఇప్పుడున్న ఏ, బి, సి తరగతుల నగరాలలో ఇస్తున్న అలవెన్సులే, ఏ, బి—2, సి తరగతులకు ఇవ్వబడగలవని, కొత్తగా ఏర్పాటు అయిన బి—1 తరగతికి, ఏ తరగతి అలవెన్సులకు ఎక్కువ కాకుండా బి తరగతి అలవెన్సులకు తక్కువకాకుండా మధ్యరకంగా అలవెన్సు ఇవ్వబడగలదని ఆయన అన్నారు.

చిత్రజగత్తు!



'పిల్లాణ్ణెందుకు కొట్టారండీ? ఈ పుస్తకంలో 'షాజహాను చక్రవర్తి ముంతాజ్ మహల్ అను సుందరీమణిని వివాహమాడెను' అని స్పష్టంగా రాసి వుందిగా...'

'అయితే యిక చేసే దేముందీ! గవర్నమెంటు పుస్తకంకాబట్టి కరెక్టే అయ్యుంటుంది !!'

సమితి సాంఘిక, ఆర్థికమండలి సభ్యత్వం హెచ్చింపు

కొత్తగా 9 దేశాలకు సభ్యత్వం

మిత్రరాజ్యసమితి, డిసెంబరు 21:— సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల మండలిలో మరి తొమ్మిది దేశాలను చేర్చుకోడానికి నేడు నిర్ణయించారు. ఆఫ్రికాదేశాల ప్రాతినిధ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోబడింది.

కేమరూన్, ఘనా, మడగాస్కర్, టాంగనీకా, అరబ్ రిపబ్లిక్, ఇరాన్, ఇండొనీసియా, మెక్సికో, ఇటలీ దేశాలకు సభ్యత్వమియ్యబడింది.

ఆర్థిక, సాంఘిక వ్యవహారాలమండలి సభ్యత్వాన్ని 18 నుండి 27 వరకు పెంచాలని సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన ప్రతిపాదన అమలులోకి వచ్చేవరకు తాత్కాలికంగా సభ్యత్వాన్ని పెంచడం జరిగింది.

లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— లోకసభ సమావేశం నేటితో నిరవధికంగా వాయిదా పడినట్లు ప్రకటించబడింది.

ఫిబ్రవరి 10 నుండి తిరిగి సమావేశం

ఢిల్లీ, డిసెంబరు 21:— పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 10 నుండి ప్రారంభం కాగలవని తెలుస్తున్నది. ఫిబ్రవరి మూడవ తేదీన పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావాలని ప్రతిపాదింపబడింది.

మిత్రరాజ్య సమితి, డిసెంబరు 21:— దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి అమెరికా ప్రభుత్వం పరిగణను ఉపసంహరించాలని కోరుతూ ఎనిమిది వేలమంది అమెరికన్ పౌరులు సంతకాలు చేసిన విజ్ఞప్తిపత్రాన్ని మిత్రరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ కు సమర్పించబడింది.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

క్రోధి ఉగాది నవలల పోటీ

మొదటి బహుమతి రు 2000 లు
రెండవ బహుమతి రు 1000 లు
మూడవ బహుమతి రు 500 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు :

1. రచన 250 [illegible] మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
5. బహుమతి పొందని నవలలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. రచన పంపేటప్పుడు కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పి పంపే నిమిత్తం అనుమతికి తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, [illegible]'కు పంపాలి.

బహుమతి పొందిన నవలల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది

ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది || 1964 ఫిబ్రవరి 29

B.B.C
బనియన్లు
తయారీదారులు శ్రీ జి. సుబ్బారావు, తెనాలి.

మెషీన్లు

శ్రీగెనేతకులు, ఆయిలు, దువ్వెన్లు, పెంకులు, పెయింటు, సిరా, ఆటవస్తువులు, సబ్బు, పిప్పర మెంటు బిళ్ళలు, బిస్కట్లు, అల్ప పెట్టెలు, టిన్—కంటెయినర్లు, నాఫ్తలైన్ ఉండలు, ఫర్మ స్యూటికల్ బిళ్ళలు, ఆయింట్‌మెంట్లు, పౌడర్లు తయారుచేయు లేత్సు, షేపింగ్, డ్రిల్లింగ్ మరియు బుక్‌బైండింగ్, కొయ్యపని మెషీన్లు, కమ్మరి మెషిన్లు, గ్రాస్‌గ్రైండింగ్‌మెషీన్లు, బేలింగ్ ప్రెస్, మోటారు ఇంజన్లు, పంపులు వగైరా లభించును.
ORIENTAL MACHINERY
F-12, Mission Row Extn., Calcutta

తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన ఆయుర్వేద ఔషధము "స్విత్ర మోచన్" తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘికసంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్కపాకెట్ ఉచితంగాయివ్వబడును. వెంటనే వ్రాయుండి.
BIHAR KUSTA KUTIR,
P.O. Lalbigha (Gaya).

ఉచితము

విన్న నీవే దేవుని యెదుట యోగ్యునిగా కనపరచుకొనుటకు.
పఠించుము
గృహా విద్యాపఠనము, తెలుగు, ఇంగ్లీషు, మళయాళము, హిందీ లేక మరాఠీభాషలలో తెప్పించుకొనుము.
పోస్టు బాక్సు 36,
బెంగుళూరు-1

ప్రకటన

1964—65 సం. పు గిద్దలూరు ఫారెస్టు డివిజన్ కలప, పేలు, వంటచెరకు, సోపునట్, తేల, తంగేడు, చెక్క, ఇతర చిల్లర ఫలసాయము మొదలయిన యిజరాయిలు వేలములు 23—1—64 మరియు 24—1—64 తేదీ లలో గిద్దలూరు జిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణలో ఉదయం 11 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని, వారి ప్రతినిధిచేగాని వేయబడునని యిందుమూలముగా తెలియజేయుచున్నది. వేలముల వివరములకు గిద్దలూరు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిని స్వయముగాగాని, లేక, పోస్టుద్వారా గాని వ్రాసి తెలుసుకొనవచ్చును.

(సం) వి. వేణుగోపాలు,
గిద్దలూరు, జిల్లా ఫారెస్టు ఆఫీసర్,
22—11—63 గిద్దలూరు.

ఊలహారిణి



'వరిణామాలాలుంటు (లేక) కడుపు నొప్పులకు వ్యాధి లక్షణములు: గర్భగోళములోను, ప్రేగ్గు ముక్క యందును బరింప రాని నొప్పి—గుండెభాగ మొలపోరుట, పేగులుఅర చుట-కడుపుఉబ్బరము పుల్లనితేన్పులు—వాంతులు —మలబద్ధకం ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచి యున్ననూ, ఎంత సొమ్ము సేవించి యున్ననూ బాగు అగును. పథ్యమును అవసరం లేదు. 15 రోజుల ఔషధం రు 20 లు అగును. మందుకు రు 5—లు అడ్వాన్సు పంపవలెను.

పి. సుబ్రహ్మణ్యం.
అనుభవ వైద్యశాల,
నెల్లూరు. 2.
ఫోన్: 71
SWASTIK.

కాస్మోపాలిటన్ కాలేజి

(3-3-74, నారాయణగూడ—హైదరాబాదు—27).
కాస్ట్ అండ్ ఇండస్ట్రియల్ అకౌంటు (లండన్) పరీక్షలకు రికగ్నైజ్డ్ కోచింగ్ కేంద్రం

ఈ క్రిందికోర్సులకు 31—12—63 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (స్త్రీల నుండికూడ)

కోర్సులు: (1) కాస్ట్ అకౌంట్సు (ఇండియా లేక లండన్), (2) ఇండియా గవర్నమెంటు సెక్రటరీస్ (పరీక్షలు జనవరి ఏప్రిల్ 1965లో) (3) బి. కాం, బి. కాం, పరీక్షలకు (పరీక్షలు ఏప్రిల్ 1964 లో) మెట్రిక్, పి. యు. సి. లేక గ్రాడ్యుయేట్లు (తప్పినవారుగూడ.) తమతమ అర్హత ననుసరించి కోర్సులను ఎన్నుకో వచ్చును. (కోర్సుల కాలపరిమితి 4 నెలలనుండి 2 సం. వరకు) పై పరీక్షలలో నెగ్గినవారికి గొప్ప ఉద్యోగావకాశములుగలవు. తిరిగిటరగతులకు లోడు, ఫ్యాక్టరీలలో ప్రాక్టికల్ ట్రెయినింగుకై ఏర్పాటుచేయబడినవి. హాస్టలువసతి కలదు. వివరములుగల ప్రాస్పెక్టస్, అప్లికేషనుఫారము కొరకు రూ 1 — ఎమ్. ఓ. చేయవలెను.

డా॥ జె. వి. యస్. రావు,
B.A., M.Com., Ph.D., A.B.I. (Lond)
F.C.I. (Birming)
ప్రిన్సిపాల్.

శ్రీ శోభకృతనామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ షష్ఠి
1963 డిసెంబరు 22, ఆదివారం
శుద్ధ షష్ఠి ప. 10—29 వరకు
శతభిషం ప. 2—0 వరకు
వర్జ్యం రా. 8—16 ను. 9—50 వరకు

హేయోపాదేయాలు

అధికారపాలన, అన్యాయం—ఈ రెండు అవలక్షణాలకూ లోనుగాకుండ మీరు వాల జాగ్రత్తపడాలి. ఆపైతరువాత మీరు శ్రద్ధగా పెంపొందించుకోవలసినది ఆత్మవిశ్వాసం.
—శ్రీవివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 22, ఆదివారం

జనరల్ టేలర్ చతురోక్తి

అమెరికా సంయుక్త సర్వసేనానుల అధ్యక్షుడు జనరల్ మాక్సువెల్ టేలర్ పాకిస్తాన్‌తో సంప్రతింపులుకూడా ముగించుకొని స్వదేశానికి బయలుదేరి వెళుతూ, పాకిస్తాన్ భద్రతకు గాని, భారతదేశపు భద్రతకుగాని భంగకరమైన పని ఏదీ అమెరికా చెయ్యబోదని పత్రికా విలేకరులతో సుంభనగా వక్కాణించారు.

భారతదేశంలో ఆయుధబల సంపత్తి పెంపుదలకు అమెరికా సహాయం చెయ్యడం పాకిస్తాన్ భద్రతకు హానికరమా అనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానమది. ఇరుదేశాల భద్రతా మాకు కావలసినదే. దానికిభంగకరంగా ఎట్టిచర్యలూ అమెరికా తీసుకోదు — అని ఆయన దీనిలో సూచన చేస్తున్న సంగతి సుస్పష్టం.

అయితే, ఈ వైఖరి పాకిస్తానుకు ఎంతమాత్రం తృప్తి నివ్వదని నిశ్చయంగా చెప్పవచ్చు. భారతదేశంభద్రతకు తన భద్రతతో సమానపాయా కల్పించడం దానికి సుతరామూ గిట్టదు. అలీనరాజ్యమైన భారతదేశపు భద్రతకంటె, అమెరికన్ మిలిటరీ కూటంలోని తనభద్రతకే అమెరికా విశేషప్రాధాన్య మివ్వాలని దానికోరిక.

నిజం చెప్పవలసివస్తే, అమెరికాకు ఈ రెండుదేశాల భద్రతకంటె ప్రధానమైనది వేరొకటున్నది. అది—ప్రపంచంలో కమ్యూనిస్టుకూటపు దురాక్రమణను అరికట్టడం. అందుకొరకే అది భారత, పాకిస్తానుల భద్రత పట్ల శ్రద్ధవహిస్తున్నది; కమ్యూనిస్టు కూటంలోని చైనా ఉపద్రవం భారతదేశానికి ఏర్పడి వుండకపోయినట్టయితే అలీన రాజ్యమైనప్పటికీ భారతదేశానికి అమెరికా మిలిటరీ సహాయం చేయడమనేది సంభవించేది కాదు.

చైనాకు ఇటీవల రష్యాతో ఎటువంటి వైమనస్యాలు ఏర్పడినప్పటికీ, చైనా కమ్యూనిస్టు మిలిటరీకూటంలోని రాజ్యం కాకుండా పోనేరదు. రష్యాచైనాలు ఇప్పుడు కొంచెం సామ్యరూపం దాలుస్తున్నట్లు అమెరికా గుర్తిస్తున్నమాట నిజమే. కాని, ఏమి ప్రయోజనం? చైనావిధానాలు మరింత తీవ్రాకారం తాల్చి సవికదా? కమ్యూనిస్టు ఉపద్రవానికి ఇప్పుడు చైనా యే విశేష ప్రాతినిధ్యం వహిస్తున్నదని అమెరికాకు తెలుసు. అట్టి సందర్భంలో, చైనా దురాక్రమణకు అక్రమంగా గురియైన భారతదేశానికి అవసరమైన మిలిటరీ సహాయం చెయ్యకుండా ఎలా ఉండగలదు?

అమెరికన్ మిలిటరీకూటంలోని రాజ్యమైన పాకిస్తాన్ చైనా ఉపద్రవాన్ని అమెరికా గుర్తించినట్టుగా గుర్తించలేదు. దానికి కారణం భారతదేశంపట్ల గల విద్వేషమే. చైనా-ఇండియా సరిహద్దుతగాదాలో తప్పంతా ఇండియాదిగానే దాని వికృత దృష్టికి కానవస్తున్నది. దురాక్రమణ దోషానికి చైనా పాల్పడ లేదనికూడా దానివాదం. కాని, అమెరికాకు ఈ వాదం నచ్చలేదు. చైనా-ఇండియా తగాదాలో ఇండియా వాదం అత్యంతసమంజసమైనదని అది గ్రహించింది. అందువల్లనే పాకిస్తాన్ వదని గోలపెట్టుతున్నా కూడా భారతదేశానికి చేయదగిన మిలిటరీసహాయం చెయ్యడానికి పూనుకున్నది.

చైనా ఇప్పుడు యుద్ధం విరమించి వెనుకకు తరలిపోయినది కనుక, దాని ఉపద్రవం భారతదేశానికి లేదనీ, ఇకముందు ఉండే అవకాశంకూడా మృగ్యమనీ అమెరికాకు నచ్చజెప్పి, ఇకమీదనైనా అమెరికన్ సహాయం భారతదేశానికి లేకుండా చెయ్యాలని పాకిస్తాన్ తంటాలు పడుతున్నది. మొన్న కరాచీలో జనరల్ టేలర్‌తో జరిగిన సంప్రతింపుల సందర్భాన ఈ విషయమే ప్రధానంగా చర్చకు వచ్చినట్టుంది. కాని అమెరికా ఈ వాదాన్నికూడా అమోదించినట్లు కనిపించదు.

చైనా భారతదేశంపై తిరిగి దండెత్తే అవకాశం లేదుకనుక, భారతదేశానికి ఇక ఏ విధంగానూ అమెరికా మిలిటరీ సహాయం చెయ్యరాదు అని దాని కోరిక. అట్టి సహాయంవల్ల భారతదేశం మరింత బలపడి తన భద్రతకు ఉపద్రవం తెచ్చి పెట్టగలదనీ, అమెరికా - పాకిస్తాన్ సంబంధాలు ఇటీవలకొంత చెడడానికి కారణం ఈ సహాయమేననీ దానివాదం.

అమెరికా ఈ వాదాన్ని లోగడనే తిరస్కరించింది. భారతదేశంపై ద్వేషం కొద్దీ పాకిస్తాన్ చైనాతో చేతులు కలపడమే అమెరికా పాకిస్తాన్ సంబంధాలు విషమించడానికి కారణమని దానికి తెలుసు. పాకిస్తాన్ చర్యలు తమ మిలిటరీ కూటపు లక్ష్యాలకు పూర్తిగా విరుద్ధమైనవనే సంగతి కూడా దానికి అవగతమే. అయినప్పటికీ పాకిస్తాన్‌పై గట్టిచర్యలు తీసుకోకపోవడం కేవలం రాజతంత్రదృష్టితోనే.

చైనాకు వ్యతిరేకంగా పాకిస్తానునుకూడా ఏ విధంగానైనా కూడగట్టుకొని రావాలని అమెరికా అభిలాష. అందుకనే భారత, పాకిస్తానుల కొర్కెలను సమన్వయపరచడానికి గట్టిగా కృషిచేస్తున్నది. కాని, ఈప్రయత్నంలో అది ఎంతవరకు విజయవంతమౌతుందో చెప్పడం కష్టమే.

భారతదేశానికి అమెరికా చేసే మిలిటరీ సహాయం పాకిస్తాన్ ప్రతిరోధావల్ల పూర్తిగా కాకపోయినా కొంతవరకు పరిమితం కాగలదని అనుకోవచ్చు. అట్టి సందర్భంలో మన కర్తవ్యం సుస్పష్టమే. అమెరికన్ సహాయం అందినా అందకపోయినా చైనా ఉపద్రవాన్ని ఎదుర్కోడానికీ, చైనా ఆక్రమించిన మన భూభాగాలను తిరిగి మన స్వాధీనం చేసుకోడానికీ, ఏ విధంగానైనాసరే మన సైనికబలసంపత్తిని పెంపొందించుకునే కార్యక్రమాన్ని మనం కొనసాగించుకోక తప్పదు.

అతివాదం వైపుకు కమ్యూనిస్టుపార్టీమొగ్గు

చైనాపట్ల తన విధానంలోమార్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— బొంబాయిలో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ సమావేశానంతరం కమ్యూనిస్టుపార్టీ అధికారిక విధానం తిరిగి పెడదారిపట్టినట్లు తెలియవస్తున్నది.

బొంబాయిలో గోప్యంగా జరిగిన ఈ సమావేశం, సరిహద్దు వివాదంపట్ల కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాన్ని తిరగదోడుకొన్నదని కూడా ఎరుకపడుతున్నది. సరిహద్దు సమస్యాపరిష్కారానికి చైనా కావించిన ప్రతిపాదనలపట్ల ఇండియా వైఖరి సవ్యంగా లేదని, ఈ సమావేశం నిర్ధారించినదని తెలియవచ్చింది. కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించక మొండిపట్టుదల చూపుతున్నదని ఇంతవరకూ అభిప్రాయపడుతున్న కమ్యూనిస్టుపార్టీ ఇప్పుడీ విధంగా ప్లేటు ఫిరాయించడం పార్టీలోని అతివాద వర్గాలకు విజయమని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ విధానంలో వచ్చిన ఈ మార్పు దేశానికి ప్రమాదం కనుక, దానిపట్ల ఢిల్లీ వర్గాలుఆందోళన పడుతున్నాయి. ఇండియా ప్రభుత్వం చైనాపట్ల తన వైఖరిని నిర్ధారించుకొనడంలో అమెరికా బ్రిటన్ల ప్రభావానికి లోనౌతున్నదని కమ్యూనిస్టుపార్టీ వ్యాఖ్యానిస్తున్నదని కూడా తెలియవచ్చింది. పార్టీలో అతివాద వర్గాలకు బాగా పలుకుబడి కలదని, విధానంలో ఈ మార్పువాటి ప్రభావమే అని రాజకీయజ్ఞులు పేర్కొంటున్నారు.

దేశమంతటా ఆందోళనకొనసాగించాలని పార్టీ నిర్ణయించుకొనడం కూడా పార్టీవిధానంలో వచ్చిన మార్పు ఫలితమే అని, దేశ రక్షణ కొరకు కొందరు నాయకులను అరెస్టుచేయక తప్పని పరిస్థితిని కమ్యూనిస్టుపార్టీ తెచ్చిపెట్టవచ్చునని, రాజకీయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ప్రధాని నెహ్రూ కార్యక్రమం

23వ తేదీన శాంతినికేతన్‌కు పయనం

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— ప్రధాని నెహ్రూ 23 వ తేదీ ఉదయం విమానంలో ఇక్కడనుంచి శాంతినికేతన్‌కు బయలుదేరుతారు. అక్కడ రెండురోజులు గడిపిన పిమ్మట ఆయన25వతేదీన బొంబాయి చేరుకుంటారు. బొంబాయిలో 26వతేదీన గడిపి,27 ఎతేదీకి ఢిల్లీ చేరుకొంటారు.

దక్షిణాఫ్రికాకు విడి యంత్ర భాగాలు

బ్రిటన్ కొత్త ఒప్పందాలు చేసుకోదని ప్రధాని వివరణ

లండన్,డిసెంబర్ 20:— దక్షిణాఫ్రికా లోగడ బ్రిటన్ ఎగుమతిచేసిన సారాసెన్ సాయుధ కవచశకటాలకు స్పేర్‌పార్టులుసప్లయిచేసే కొత్త ఒప్పందాలు వేటినీ బ్రిటన్ చేసుకొనబోదని బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ కామన్స్ సభలో ప్రతిపక్షం తరఫున విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి శ్రీ గార్డన్ వాకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

దక్షిణాఫ్రికాకు సైనిక సరఫరాలపై పాక్షిక ఆంక్ష విధించాలని సూచిస్తూ మిత్రరాజ్యసమితి యిటీవల ఆమోదించిన తీర్మానాన్ని గురించే శ్రీ వాకర్ ప్రశ్నించారు.

శ్రీ రామకృష్ణ, శారదామణి ఫిల్ము ప్రదర్శనలు

విజయవాడ, డిసెంబర్ 21:— వివేకానంద స్వామి శతజయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శారదామణిదేవి జీవితకథఫిల్ము (బెంగాలీ) డిసెంబర్ 22 వ తేదీపుదయం 9—30 గంటలకు విజయవాడ మారుతీసినిమాహాలులో ప్రదర్శింప బడుతుంది.

29 వ తేదీపుదయం 9—30 గంటలకు సోదరి నివేదిత జీవితకథ సినిమా విజయవాడ రాజకుమారిలో ప్రదర్శింపబడుతుంది.

జనవరి 5 వ తేదీపుదయం 9—30 గంటలకు శ్రీ రామకృష్ణ పరమహంస జీవితకథ చిత్రం (బెంగాలీ) విజయవాడ దుర్గాకళామందిరంలో ప్రదర్శింపబడుతుంది.

ఈ ప్రదర్శనలు విజయవాడలోని శ్రీ రామకృష్ణ సమితి సహాయార్థం ఏర్పాటుచెయ్యబడు తున్నవి.

శ్రీ వివేకానందస్వామి శతజయంతి

25 వ తేదీన శ్రీ వివేకానందస్వామి శతజయంత్యుత్సవం విజయవాడ గాంధీనగరంలోని కృష్ణాజిల్లా ఫైన్ అండ్ ఆయిల్ మిల్లర్ల అసోసియేషన్‌హాలులో దిగువ కార్యక్రమం ప్రకారం జరుగుతుంది:

ఉదయం: 6—30 వేదపారాయణం: వేద పండితులు, 7—00 సంకీర్తనం: ప్రసిద్ధ కేడీ యోగాయకులు, 8—00 పూజ, హోమము: శ్రీమత్ స్వామి శుద్ధసత్వానంద., 11—00 తీర్థప్రసాదాలు, 12—00 దరిద్రనారాయణ సమారాధన (శ్రీ రామకృష్ణ సమితి ఆవరణ, పున్నమ్మతోటలో), 3—00 శ్రీమత్ శుద్ధ సత్వానందస్వామితో — భక్తమిత్రుల ప్రత్యేక సమావేశము (అనంతనివాస్‌లో), 4—00 నగర సంకీర్తనము (వూరేగింపు) గాంధీనగర్—గవర్నరుపేట—పాతబస్తీ హనుమాన్‌పేట, 6—00 బహిరంగసభ: అధ్యక్షులు: శ్రీమత్ ప్రణవానంద స్వామి, ఉపన్యాసకులు: శ్రీమత్ శుద్ధసత్వానంద స్వామి, శ్రీ చెరుకువల్లి జమదగ్నిశర్మ, 8—00 కథాసంకీర్తనము: "స్వామి వివేకానంద" శ్రీ యాళ్ళబండి తాతారావు,

27 వ తేదీ సాయంకాలం 6—00 లకు శ్రీమత్ చిన్మయానందస్వామి)స్థానము: యస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు—గాంధీనగరం).

జాన్సన్‌ను హత్యచేయాలని ఒక వ్యక్తి ఆశయం

పోలీసులచే అరెస్టు

శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 21:— నిన్న రాత్రి వైట్‌హౌస్ సమీపంలో ఒకవ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. "ప్రెసిడెంటు జాన్సన్‌ను హత్య చేయడమే నా తక్షణ లక్ష్యం" అని ఆ వ్యక్తి వ్రాసుకొన్న ఒక కాగితం అతని జేబులోనే దొరికి నట్లు పోలీసులు ప్రకటించారు.

29 ఏండ్ల వయస్సు గల ఈ వ్యక్తి పేరు రాబర్ట్ జెటి ఫెన్నల్. ఫెన్నల్ తిరుగుబోతుగా ఇదివర కొకసారి అరెస్టు చేయబడ్డాడు.

ఇండియా పాకిస్తాన్‌ల భద్రతకు చిక్కు తెచ్చే చర్యలు తీసుకోనబోము

—జనరల్ టేలర్ హామీ

కరాచీ, డిసెంబరు 21:— పాకిస్తాన్‌కు తాను వచ్చిన కార్యభారం 'ముగిసిం'దని అమెరికా సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ నిన్నరాత్రి స్వదేశానికి బయలుదేరి వెళ్ళడానికిముందు విమానాశ్రయంవద్ద పత్రికాప్రతినిధులలో పేర్కొన్నారు.

నర్మగర్భముమీతో జరిగిన కరాచీ సంభాషణలు 'ప్రయోజనకరమైన' వని, ఏవిధమైన ఒప్పందాలను కోరడంగానీ యివ్వడంగానీ జరగలేదని జనరల్ టేలర్ అన్నారు.

హిందూమహాసముద్రానికి పంపదలచిన అమెరికన్ సప్తమ నౌకాదళం నౌకలకు సంబంధించిన ప్రతిపాదనలను గురించి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు తాను వివరించాననీ, ఈ ప్రతిపాదనలు ఇప్పటికీ పరిశీలనలో వున్నవనీ ఆయన అన్నారు.

హిందూమహాసముద్రంలో చర్యలు జరపడానికి అవసరమైన అనుభవం గడించడంకోసం ఒక విమానవాహకనౌకను, రెండు లేక మూడు డిస్ట్రాయర్‌లను పంపాలని యోచిస్తున్నామని, యీ నౌకలు ఆయాదేశాల ప్రభుత్వాల అనుమతి పొంది అక్కడి రేవులలో ఆగగలవనీ జనరల్ టేలర్ అన్నారు.

ఇప్పటికీ అది తాత్కాలిక ప్రతిపాదనేననీ, దానినింకాఆమోదించలేదనీఆయననొక్కిచెప్పారు.

ఈ ప్రాంతంలోని రక్షణసమస్యలకు సంబంధించి పాకిస్తాన్ వేసిన అంచనాలతో మీరు ఏకీభవిస్తారా అని ప్రశ్నించగా ఆవిషయంలో ఏమంత పెద్ద తేడా లేదనే తాను అభిప్రాయపడుతున్నా నన్నారు.

ఇండియా "ఆయుధ సన్నద్ధం" కావడం పాకిస్తాన్ భద్రతకు ప్రమాదకరం కాగలదా అన్న ప్రశ్నకు జవాబిస్తూ ఇండియా భద్రతకు గాని పాకిస్తాన్ భద్రతకుగాని ప్రమాదకరం కాగల ఏ చర్యను తన ప్రభుత్వం తీసుకోబోదని జనరల్ టేలర్ అన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తోను ఆయన సాయుధబలాల నాయకులతోను జనరల్ టేలర్ జరిపిన సంభాషణలలో, ఇండియాకు అమెరికా ఆయుధ సహాయాన్ని గురించి, పాకిస్తాన్ అమెరికాల సంబంధాలను గురించి చర్చించబడినట్లు ఆతర్వాత అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

వాషింగ్టన్, డిసెంబర్ 20:— అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో యాభై నిమిషాలు మాట్లాడి బయటకు రాగానే పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ హిందూమహాసముద్రానికి సప్తమ నౌకాదళం నౌకలను పంపడం వార్తకు కొంచెం 'మితిమీరిన ప్రచారం జరిగిం'' దని అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

తాను శ్రీ రస్క్‌తో జరిపిన సమావేశంలో సప్తమనౌకాదళంనౌకలసంగతిచర్చించలేదన్నారు.

హిందూమహాసముద్రంలో అమెరికన్ నౌకలను అట్టేపెట్టడం బహుళప్రయోజనకరమని అమెరికాలభిప్రాయపడుతున్నదనిఆయనఅన్నారు.

"హిమాలయాలలో చైనీస్ కమ్యూనిస్టుల ఉనికికి తగు జవాబుగానే అమెరికా ఈ చర్య తలపెట్టిందని మీరు భావిస్తున్నారా?" అని ప్రశ్నింపగా 'కావచ్చు' నని ఆయన అన్నారు.

హిందూమహాసముద్రంలో అవి వుండడం వల్ల 'మాకు ఏవిధమైన హానీ జరగబోదు' అని ఆయన అన్నారు.

తన ప్రభుత్వంతో సంప్రదింపులకై వచ్చే సోమవారం ఇండియాకు తిరిగి వెళ్ళడానికిపూర్వం ఉన్నతాధికారులను కలుసుకొనడం సంప్రదాయం కనుకనే తాను శ్రీ రస్క్‌ను కలుసుకొన్నానని ఆయన అన్నారు.

ఈ వారారంభంలో ఆయన ఉపవిదేశాంగ మంత్రి శ్రీ హారిమాన్‌ను కలుసుకొన్నారు.

ఇండియాకు వ్యతిరేకంగా చైనా చలనచిత్రం

పాక్‌కు సైతం అసహ్యంగా ఉన్నదట

వాషింగ్టన్, డిసెంబరు 21:— భారతదేశ విముక్తి ప్రదాతలుగా తమకు తామే బిరుదులు ధరించి, చైనీయులు ఈమధ్య నిర్మించిన ఒక నౌక వార్తాచిత్రం విదేశాలకు బట్వాడా చేయబడింది. కల్లబొల్లి ప్రచారానికి పెట్టినదిపేరుగా వున్న ఈవార్తా చలనచిత్రం, పాకిస్తాన్‌కుసైతం తలనొప్పి కలిగించింది.

ఇంత మొరటుగా, బండగా చిత్రింపబడిన చలనచిత్రం, ప్రపంచ చలనచిత్ర రంగంలో బహుశా ఇదే మొదటిది కావచ్చునని అభిజ్ఞులు పేర్కొన్నారు.

లాహోరులో కొంతమంది అంతరంగికులను ఆహ్వానించి, చైనా అధికారులు, ఇటీవలనే ఈ చలనచిత్ర ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారనీ, "చిత్రంలో మొరటు ప్రచారానికి, చిల్లిపితనానికి, కుర్రతనపు చేష్టలకు పాకిస్తాన్ చిత్ర నిర్మాతలు, నటులు సైతం నవ్వకుండా వుండలేకపోయారని," చికాగో డెయిలీ న్యూస్ విలేఖరి తెలియచేశారు.

ఈ మహాచిత్రాన్ని చూడడానికి పావం కరాచీలోని చైనా రాయబారి, వనిగట్టుకొని దబ్బు దబ్బున లాహోర్‌కు ఏకాఏకి చేరుకొన్నారట కూడా. చిత్రంలో చైనీయులు చేకిలితనానికి ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వుకొన్నారని, అవాదు నవ్వనివాళ్ళొక్కచైనా రాయబారిమాత్రమే అని డెయిలీ న్యూస్ విలేఖరి పేర్కొన్నారు.

ఈశాన్య సరిహద్దులలో తాము ఆక్రమించిన కొన్ని భారత ప్రాంతంలోని భారత పౌరులకు, చైనా గవర్నర్ స్వయంగా భోజనం వడ్డిస్తున్నట్లు కల్పించిన ఒకదృశ్యం ఈ వార్తాచిత్రంలో అతికించబడింది. చైనీయుల సభ్యతాసాపాలకు ఉప్పొంగిపోతూ, ఆ గవర్నర్ వడ్డించిన పదార్థ మహాప్రసాద మన్నట్లు భారతపౌరులు కళ్ళకు అద్దుకొని తింటున్నారట. — ఇది ఒకదృశ్యం. — ఇక భారతీయులను భారతీయులు పంటిపిల్లలన్నా, చైనాసిపాయీలకు వల్లమాలిన ప్రేమ అట, ఎక్కడలేని ప్రేమసీ ఒలకబోస్తూ చైనా సిపాయీలు, భారతీయుల పంటిపాపలను ఎత్తుకొన్నట్లుముద్దాడుతున్నట్లుమరొకదృశ్యం ఈ చిత్రంలో ఆమర్చారట.

మరొక విచిత్రమేమంటే, చైనీస్ సైనికులు, తాము ఆక్రమించుకొన్న భారత భూభాగం నుంచి నిష్క్రమిస్తున్నప్పుడు "అయ్యోపాపం! ఇంతమంచి పేనుగులు వెళ్ళిపోతున్నారే" అన్నట్లు, భారత పౌరులు వలవల కంటికీ మంటికీ ఒకటే ధారగా దుఃఖించారట. ఇది చైనా చలనచిత్రంలోపతాకస్థాయినందుకొన్నఘట్టం.

చిత్రం పొడుగునా అడుగడుగునా చైనా వ్యాఖ్యత చెప్పిన వ్యాఖ్యానం వినడానికిమరింత సొంపుగా వున్నదట. అయితే ఇంత సొంపుగా వున్న చలనచిత్రాన్ని, చైనాతో కొత్తగా పొత్తు కుదుర్చుకొన్న పాకిస్తాన్ సైతం, తనదేశంలో ప్రదర్శించడానికి సాహసించలేకపోయింది.

కంబోడియాపై వ్యాఖ్యలకు బ్రిటన్ సందేశాలు

అంతర్జాతీయసమావేశం సూచనను సూత్రప్రాయంగా సమర్థిస్తూ

లండన్, డిసెంబరు 21:— కంబోడియా తాటస్థ్యాన్ని బలపరిచేనిమిత్తం ఒకఅంతర్జాతీయ సమావేశం జరిపించాలన్న ప్రతిపాదనను తాము సూత్రప్రాయంగాసమర్థిస్తామని బ్రిటన్‌కంబోడియాకు, సోవియెట్ ప్రభుత్వానికి తెలియజేసిందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నిన్న ప్రకటించింది.

అయితే, అటువంటి సమావేశం ఏరూపంలో కొన్ని చిక్కులు యిప్పటికీ వున్నవని ఈ ప్రకటన అన్నది.

"ఈ సమస్యతో సంబంధించిన ప్రభుత్వాలన్నింటికీ అంగీకారయోగ్యంగాఉండిని పరిస్థితు లను కల్పించడానికి మేము యత్నిస్తున్నాము. అయితే ఈలోపుగా అన్ని ప్రభుత్వాలు అత్యధిక సహనంతో వ్యవహరించడం అవసరం" అని కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

పత్రికాప్రతినిధుల ప్రశ్నలకు బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ 1944 సంవత్సరపు జెనీవా సమావేశం సహాధ్యక్షుని హోదాలో కంబోడియన్ విదేశాంగమంత్రి శ్రీ సంబత్‌కు, సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోకు సందేశాల నందజేశారని వివరించారు.

ఈ సందేశాలు ఫ్నాంపెన్, మాస్కోలలోని బ్రిటిష్ రాయబారులద్వారా అందజేయబడినవట.

నేపాల్‌తో దీర్ఘకాలిక వాణిజ్య ఒడంబడిక

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21 :— నేపాల్‌తో దీర్ఘకాలిక వాణిజ్యఒడంబడిక చేసుకునేనిమిత్తం వచ్చే నెలలో ఖాట్మండూ, నేపాల్ ప్రభుత్వ ఆహ్వానంపై వెళ్ళనున్నానని అంతర్జాతీయవాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న లోకసభలో తెలియజేశారు.

బ్రహ్మపుత్రనదిలో పడవ ప్రమాదం

అయిదుమంది మరణం

గౌహతి, డిసెంబర్ 21:— నైఖోవా ఘాట్ సమీపంలో బ్రహ్మపుత్రనది దాటుతుండగా మధ్యలో ఒక పడవబోటు గురువారం తలక్రిందుగా తిరగబడి అయిదుగురు మరణించారు. పడవ ప్రయాణీకుల నదీగర్భంలో పడిపోయారు. రాష్ట్ర పబ్లిక్‌వర్క్సు శాఖకుచెందిన ఈ బోటులో 35 మంది ప్రయాణిస్తున్నారు. 30 మందిని రక్షించగలిగారు.

మితవాద కమ్యూనిస్టులపై నిశిత విమర్శ

శ్రీ పి. సుందరయ్య ప్రచారం

నెల్లూరు, డిసెంబరు 21:— నేడు డాంగే నాయకత్వంలో నడుస్తున్న మితవాదపక్షం కుయుక్తులు లేకనుక యింకా కొనసాగినట్లయితే కమ్యూనిస్టుపార్టీలో అధికార వ్యామోహం తారాపథాన్ని అందినట్టే అని ఆంధ్ర కమ్యూనిస్టునాయకుడు శ్రీ పి. సుందరయ్య యిక్కడ కార్యకర్తల రహస్య సమావేశంలో అన్నట్టు రూఢిగా తెలియవచ్చింది.

తనవర్గదృక్పథాన్ని ప్రచారం చేసేనిమిత్తం బుధవారం యిక్కడ, గురువారంనాడు కావలిలోను జరిగిన సభలలో ఆయన ప్రసంగించారు.

మితవాదపక్షం అధికార వ్యామోహంతో నెహ్రూ నాయకత్వానికి వద్దతుయిస్తూ, ప్రజాసేవా కార్యక్రమాలు నిర్లక్ష్యంగా చేయలేకపోతున్నదని శ్రీ సుందరయ్య తీవ్రంగా విమర్శించారు.

పార్టీసమావేశం జరిగితే మితవాదపక్షానికి పరాజయం ఖాయంఅని ఆయన గట్టిగా అన్నారని తెలియవచ్చింది. (మ. వి)

ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రారుకు వీడ్కోలు

శ్రీ కె. గోపాలస్వామి

(మన విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 21 :— ఆంధ్ర యూనివర్సిటీలో 22సంవత్సరాలు రిజిస్ట్రారుగా పనిచేసి, పదవీవిరమణ చేస్తున్న శ్రీ కె. వి. గోపాలస్వామికి స్థానిక సంఘాలు యూనివర్సిటీ ఆవరణలో వీడ్కోలు, సన్మానసభ జరిపాయి.

ఈ కార్యక్రమాలను శ్రీ కూర్మా వేణుగోపాలస్వామి షష్ఠిపూర్తి సన్మానసంఘం జరిపింది. ఈ సంఘంలో సుమారు 20 సంస్థలు ఉన్నాయి. ఈసంస్థలన్నిటితోను శ్రీ గోపాలస్వామికి అత్యంత సాన్నిహిత్యం ఉంది.

ఈ సమావేశానికి పుర ప్రముఖులసంఖ్యాకంగా వచ్చారు. యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. ఎల్. నారాయణ రాలేదు.

పదవీ విరమణచేస్తున్న శ్రీ వేణుగోపాలస్వామికి లోగడ తా విస్తారంగా వీడ్కోలుసన్మానప్రతిపాదనను (శ్రీ గోపాలస్వామి) తిరస్కరించడమే, శ్రీ ఎ. ఎల్. నారాయణ యీ సమావేశానికి రాకపోవడానికి కారణమయి వుండవచ్చునని పలువురు భావించారు.

సన్మానసంఘ కార్యకర్త డాక్టరు టి . ఆర్. శేషగిరిరావు వేణుగోపాలస్వామి దంపతులకు స్వాగతం పలికారు.

ఈ సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. విద్యాసాగర్ అధ్యక్షత వహించారు.

తండ్రి సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడు వలెనే కొడుకు శ్రీ గోపాలస్వామికూడా తన జీవితాన్ని ప్రజాసేవ కంకితంచేశారని ఆయన శ్లాఘించారు.

యూనివర్సిటీ 37 ఏండ్ల యి స్థాపింపబడగా, 22 ఏండ్లు దానికి రిజిస్ట్రారుగా శ్రీ గోపాలస్వామి ఉన్నారు. ఈ కాలంలో యూనివర్సిటీ బహుముఖాభివృద్ధికి శ్రీ గోపాలస్వామి కృషి చేశారు.

కళాసాహిత్య సాంస్కృతీ పరివృద్ధికి శ్రీ గోపాలస్వామి చేసిన సేవ ప్రశంసనీయం. ఓపెన్ ఎయిర్ థియేటర్ యీయన కృషిఫలితం. పట్టణంలోని వివిధసంస్థలు ఆయన కీ సందర్భంలో సన్మాన పత్రాలు సమర్పించి, శుభాకాంక్షలు చెప్పి, కృతజ్ఞతాభివందనలు సమర్పించుకొన్నాయి.

పదవీవిరమణానంతరంకూడా శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృతిపరివృద్ధికి, కళాప్రగతికి తన సేవ అందించగలరని తనవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఆదంపతులకు శ్రీ విద్యాసాగర్ శుభాకాంక్షలు చెప్పారు.

శ్రీ గోపాలస్వామి దంపతులకు సన్మానసంఘం నూతనవస్త్రములు సమర్పించింది. పండితులు ఆశీర్వదించారు. విశాఖరచయితల సంఘం, మరికొన్ని సంఘాలు పద్యాలు చదివాయి.

ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. నరసింహారావు, శాసనసభ్యుడు శ్రీ ఎ. వి. భానోజీరావు, విశాఖమున్సిపల్ కౌన్సిలు చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎస్. రాజు, శ్రీ గోపాలస్వామి గుణసంపదను, సుహృదయసౌభాగ్యాన్ని వేనోళ్ళ ప్రశంసించారు. ఆ దంపతులకు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కలుగుగాక అని ప్రార్థించారు.

శ్రీ గోపాలస్వామికి సన్మానసంఘం రజత వస్తు ప్రదానం చేసి గౌరవించింది.

శ్రీ గోపాలస్వామి తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత చెప్పారు.

శ్రీనివాసకృష్ణమూర్తి వీణకచేరీ, శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు వయొలిన్ కచేరీ జరిగాయి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల, వినియోగదార్ల సహకార స్టోర్స్

దినదినాభివృద్ధి పొందుచున్నదని లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— కేంద్ర ప్రభుత్వోద్యోగుల వినియోగదార్ల సహకార సంఘం స్టోర్స్, దినదినాభివృద్ధి పొందుతున్నదని ఆ స్టోర్స్ లెక్కలు తెలుపుతున్నాయి.

ఈ సంవత్సరం జూలై నెలలో మొత్తం అమ్మకాలు దాదాపు లక్షరూపాయలు. ఇక నవంబరు నెలలో నాలుగు లక్షల రూపాయలకు పైగా అమ్మకాలు జరిగాయని నిన్న లోకసభలో హోంశాఖ ఉపమంత్రిణి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

కల్తీ ఆహారపదార్థాల నిరోధానికి కఠినచర్యలు

లోకసభలో చట్టాన్ని సవరిస్తూ బిలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— ఆహారపదార్థాల కల్తీని నిరోధించడానికి తీవ్రమైన చర్యలు తీసుకొనే నిమిత్తం ప్రస్తుతం చట్టాన్ని సవరిస్తూ నేడు లోకసభలో ఆరోగ్యశాఖమంత్రిణి శ్రీమతి సుశీలానయ్యర్ ఒక బిల్లు ప్రతిపాదించారు.

చట్టాన్ని సరిగా అమలుజరపడానికి, ఆహార ఇన్‌స్పెక్టర్‌లను నియమించడానికి కేంద్రానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది.

కల్తీ ఆహారపదార్థాలను దిగుమతిచేసినా, ఉత్పత్తి చేసినా, అమ్మినా, నిలవచేసినా మొదటిసారి నేరానికి జరిమానాతోసహా 6 నెలలనుంచి రెండేండ్లవరకు శిక్ష విధించడానికి ఈ బిల్లు అవకాశం ఇస్తున్నది.

రెండవసారి తప్పుచేసినందుకు నాలుగేళ్ల నుంచి ఆరేళ్ళ శిక్ష విధించవచ్చును.

వృధా ప్రయాస

న్యూ ఢిల్లీ డిసెంబరు 21:— కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. కె. భువాల్కా నిన్న రాజ్యసభలో దాదాపు ఇరవై నిమిషాలసేపు వృధాగా బ్యాంకుల జాతీయకరణ కూడదని ప్రసంగించారు. ఈ అనధికార తీర్మానంపై ఆ క్రిందటిరోజున ఈ సభ్యుడు ప్రసంగించారు. "మీరు రెండవసారి మాట్లాడుతున్నారు. అందువలన మీ ప్రసంగం రికార్డు చేయబడదు" అని ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరెడ్డి ఆ సభ్యునికి తెలియజేశారు.

తెనాలిలో స్త్రీలకళాశాలకు శంకుస్థాపన

తెనాలి, డిసెంబరు 21 :— రెవరెండు మదర్ మేరీ డిమాంటుఫోర్టు, జె. ఎం. జె. సొసైటీ సుపీరియర్ జనరల్ బుధవారం ఉదయం అంగలకుదురు రోడ్డుమీద కొన్న స్థలంలో తెనాలి జె. ఎం. జె. స్త్రీల కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. స్థానికసంస్థల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభకు అధ్యక్షత వహించారు.

తరువాత వీనస్ పిక్చర్ ప్యాలెస్ లో ఈ సందర్భంగా గొప్ప బహిరంగసభ జరిగింది. అనేక మంది అధికార అనధికార ప్రముఖులు, స్త్రీలు సభకు హాజరైనారు.

ప్రార్థనానంతరము కళాశాల విద్యార్థినులు స్వాగత గీతాలు పాడుచుండగా, నర్సరీస్కూలు బాలికలు ముఖ్య అతిథులకు పూలమాలలు వేశారు. మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభకు అధ్యక్షత వహించారు. కార్మిక, రవాణా శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సభను ప్రారంభించారు. రీజినల్ సుపీరియర్ రెవరెండుమదరు ఫెర్డినాండో మంత్రులకు స్వాగత పత్రాలు సమర్పించారు.

కళాశాల ప్రిన్సిపాలు సిస్టర్ అన్నామేరియా తమ నివేదికలో ఈ కళాశాల స్థాపనకు సహాయపడినందుకు మంత్రి శ్రీ ఆలపాటిని, విరాళాలు వసూలుచేసి స్థలం కొనడంలో తోడ్పడిన గుంటూరుజిల్లాకోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డమ్మనుప్రస్తుతించారు.

ప్రస్తుతం కళాశాలలో 75 మంది విద్యార్థినులు పి. యు. సి. తరగతిలోను, 275 మంది బాల, బాలికలు నర్సరీ స్కూలులోను విద్య నభ్యసించుచున్నారని 50 మంది విద్యార్థినులకు హాస్టలు వసతి కూడా ఏర్పాటు చేయబడిందని, వచ్చే సంవత్సరంనుంచి డిగ్రీ తరగతులు కూడా ప్రారంభించబోతున్నారని కళాశాల, నర్సరీ స్కూలు భవనాలు, హాస్టలు భవనాలకుసుమారు 40 లక్షల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడినదని చెప్పి ఉదారులు విరాళాలు యివ్వాలని కోరారు.

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తమ ప్రారంభోపన్యాసంలో స్వాతంత్ర్యానికి ముందు మన దేశంలో అక్షరాస్యులు నూటికి పదకొండు మంది మాత్రమే ఉండేవారనీ, ఇప్పుడు నూటికి 25 మంది చదువుకొన్నవారు ఉన్నారని, మన రాష్ట్రంలో అక్షరాస్యులు నూటికి 24 మంది మాత్రమేననీ, విద్యాశాఖలు వృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈ నవతరపు ఆంధ్రరాష్ట్ర బడ్జెట్టులో విద్యకొరకు 33 కోట్ల రూపాయలు కేటాయించబడినవని, రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం కూడా ప్రభుత్వం అమలుజరుపుతున్నదని, స్త్రీలు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారని, అందువల్ల ఇటువంటి స్త్రీల కళాశాలలు అవసరమని అన్నారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తమ అధ్యక్షోపన్యాసంలో మన దేశ జనాభాలో స్త్రీలే సగముమంది అనీ, అయినా, స్త్రీ విద్యాసంస్థలు మాత్రం చాలా తక్కువగా ఉన్నవనీ, తెనాలిలో నిరుడు ప్రారంభించబడినపారిశ్రామిక శిక్షణశాలకు త్వరలోనే25 లక్షలరూపాయలఖర్చుతో భవనాలు నిర్మించబడకలవనీ, తెనాలితాలూకాలోని స్త్రీల కొరకు తెనాలిలో స్త్రీలకు ప్రత్యేకంగా ఒక జూనియర్ టెక్నికలు స్కూలు స్థాపించవలసిన అవసరం కలదనీ, దానికి ప్రజలంతా కృషి చేయాలని అన్నారు. ఈ స్త్రీల కళాశాల స్థాపనకు విరాళాల వసూలుకు ఎంతో కృషిచేసిన శ్రీ కన్నెగంటి రెడ్డమ్మను మంత్రి శ్రీ ఆలపాటి ప్రత్యేకంగా అభినందించారు.

రెవరెండు మదరు మేరీ డిమాంటుఫోర్టు కూడా మాట్లాడారు.

శ్రీయుతులు కన్నెగంటి రెడ్డెమ్మ, కన్నెగంటి వెంకట్రావు, శ్రీమతులు నల్లూరి వనజాక్షమ్మ, ఆలపాటి సావిత్రమ్మ, కొంగర రామరత్నమ్మ, తలా ఒక రు. 10,000, శ్రీయుతులు కొత్త పల్లి వెంకటసుబ్బయ్య, పుయ్యూరు వీరారెడ్డి, శ్రీమతులు కడియాల స్వర్ణకుమారి,ముసునూరి నాగేంద్రమ్మ తలా ఒక రు. 5,000, మరి కొందరు కళాశాలకు విరాళా లిచ్చారని, ఇప్పటికి సుమారు 65,000 లు వసూలు అయినవి. సుమారు రు. 86,000 ఖర్చుతో ప్రస్తుతం యి 8—47 సెంట్ల స్థలం కొనబడినది, ఇంకా 12 ఎకరాల స్థలము కావాలని, ఉదారు లందరూ విరివిగా విరాళా లివ్వాలని విజ్ఞప్తి చేశారు.

సిస్టరు అన్నా మేరియా (ప్రిన్సిపాలు) వందన సమర్పణ చేశారు.

తరువాత నర్సరీస్కూలు బాలికలు వినోద ప్రదర్శనలు నాట్యము, గానములతో సభికుల నానందపరిచారు.

వేదికపైన ఆసీనులైనవారిలో శ్రీ తవ్వా శ్రీరాములు (మునిసిపల్ చైర్మన్), శ్రీ మేడూరి నాగేశ్వరరావులు కలరు. (మ. వి.)

గవర్నర్ శ్రీనగేష్

తిరిగి పదవీబాధ్యతల స్వీకారం

హైదరాబాద్ డిసెంబరు 21:— ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీనగేష్ చిత్రశెలవుపై లండన్‌వెళ్ళి నేడు అక్కడనుంచి తిరిగి వచ్చి వారి పదవీ బాధ్యతలను స్వీకరించారు.

గవర్నర్ శ్రీ నగేష్ నిన్న ఢిల్లీ వచ్చారు. అక్కడనుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. రైల్వే స్టేషన్‌వద్ద గవర్నరుకు ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ఆయన మంత్రివర్గ సహచరులు స్వాగతం చెప్పారు.

బ్రిటిష్ క్రికెట్ ఆటగాని మృతి

హాప్‌సదరన్, డిసెంబరు 21:— క్రికెట్ క్రీడారంగంలో బ్రిటన్‌కు కీర్తిప్రతిష్ఠలు చేకూర్చిన సర్ జాక్ హాబ్స్ నేడు మరణించాడు. మరణించేనాటికి ఆయన వయస్సు 81 సంవత్సరాలు.

కొన్నివారాలుగా సర్ జాక్ హాబ్స్ సుస్తీగా వుంటున్నారు. బ్యాటింగ్‌లో సర్ జాక్ హాబ్స్ ను మించినవాడు లేడనిపించుకొన్నాడు.

అస్సాం సరిహద్దులలో ఇప్పటికి ప్రశాంత పరిస్థితి

అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

షిల్లాంగ్, డిసెంబరు 20:— అస్సాం, తూర్పుపాకిస్థాన్ సేనానుల ఒప్పందం ఫలితంగా తూర్పుపాకిస్థాన్ సైనికదళాలు నిన్నరాత్రి ఆరుగంటలకు వియలాంగ్ వద్ద, కువియాంగ్‌వద్ద కాల్పులు విరమించినవని నేడు అస్సాం శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఛాలిహా తెలియజేశారు.

నిన్న ఉభయప్రాంత సేనానులకు కుదిరిన ఒడంబడికను గురించి భారతప్రాంతంలోని రెండు రంగాలలోను పాకిస్థాన్ గస్తీదళాలు జరిపిన కాల్పులను గురించి ఆయన వివరించారు.

యునైటెడ్ ప్రతిపక్షసంఘం నాయకుడు శ్రీ తారాపాద భట్టాచార్జీ పెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి కొన్ని వివరాలను తెలియచేశారు.

భారతదేశ ప్రాంతంలోనికి చొచ్చుకువచ్చిన తూర్పు పాకిస్థాన్ రైఫిల్‌దళాలు, ఉపసంహరింపబడగలవని, డిసెంబరు 9 వ తేదీ తరువాత తూర్పు పాకిస్థాన్ ఏర్పాటు చేసుకొన్న స్థావరాలు ఉపహృతం కాగలవని ఆయన వివరించారు.

కొత్తగా ఏర్పాటు చేసుకొన్న సరిహద్దును ఉభయ సేనానులు సమష్టిగా పరిశీలించగలరని, స్థావరాలు ఉపహృతమైనవో లేదో స్వయంగా గమనించగలరని, ఈ రంగంలో సైనిక పరిహద్దును ఉభయ సేనానులు కొత్తగా ఏర్పాటు చేయగలరని ఆయన తెలియచేశారు.

లాథిచెర్రాలోని తేయాకు తోటల ప్రాంతములో సరిహద్దు ఏర్పాటు నిమిత్తం యునైటెడ్ ఖాసీ, జయన్తియా కొండ ప్రాంతాల డిప్యూటీ కమిషనర్, తూర్పు పాకిస్థాన్‌లోని సిల్హట్ ఉప కమిషనర్ సమావేశం కాగలరని ఆయన చెప్పారు.

1959 వరకు యునైటెడ్ ఖాసీ—జయన్తియా హిల్స్—సిల్హట్‌ల మధ్య పాత జిల్లా సరిహద్దునే ఉభయ దేశాలకు చెందిన ఈ ప్రాంతపు సరిహద్దుగా పరిగణింపబడినదని ఆయన తెలియచేశారు. 1959 లో జరిగిన మంత్రుల సమావేశంలో ఇప్పుడున్న జిల్లా సరిహద్దునే ఈ ప్రాంతపు సైనిక సరిహద్దుగా పరిగణించాలని అంగీకరింపబడినదని, ఇంతవరకు ఈ సైనిక సరిహద్దును పరిగణించడంలో ఎట్టి అంతరాయం కలుగలేదని ఆయన వివరించారు.

1961—62 లో ఉభయ దేశాలు సమష్టిగా ఏర్పాటుచేసిన సరిహద్దు, పాత జిల్లా సరిహద్దులలో కొంత కలసినదని, ఈ ప్రాంతంలోని తేయాకు తోటలవరకు సైనిక పరిహద్దులవద్ద మన గస్తీదళాలు సంచరిస్తున్నవని, ఈ ఏడు ఆగస్టు 16 వ తేదీవరకు ఇటు మన గస్తీదళాలతో పాక్ సైనికులు పేచీకి దిగలేదని ఆయన అన్నారు.

దీనికి ముందు అనగా 1961 అక్టోబరు 30,1962 డిసెంబరు 25వ తేదిన పాకిస్థాన్‌కు చెందిన మారుమంది కార్మికులు, మన తేయాకు తోటలలో ప్రవేశించి, మనకు చెందిన 40 ఎకరాల ప్రాంతంలో తేయాకును దూసుకుపోయారని ఆయన తెలియచేశారు.

పాకిస్థాన్ దళాల కాల్పులవల్ల మన గస్తీదళాలలో ఎవరికీ ప్రాణనష్టం కలుగలేదని, కాని, వైలాంగ్‌లో మన ఇండ్లపై పాక్ రైఫిళ్ల గుండ్లు దూసుకువచ్చినట్లు మన సబ్‌డివిజనల్ ఆఫీసర్ తెలియచేశారని ఆయన వివరించారు. ''నిర్హేతుకమైన ఈ దురాక్రమణ పట్ల, అస్సాం ప్రభుత్వం, తూర్పు పాకిస్థాన్‌కు తన నిరసన తెలియచేసినదని ఆయన ప్రకటించారు.

కరింగంజ్ సరిహద్దువద్ద లాతితిల్లా గ్రామాన్ని తూర్పు పాకిస్థాన్ దళాలు ''ఇది వరకు ఆక్రమించుకొన్నవని'' డిసెంబరు 15 వ తేదీ అర్ధరాత్రి తూర్పు పాక్ సైనిక దళాలు, బుద్ధిపూర్వకంగా నిర్హేతుకంగా, లాతితిల్లా—దుమాబరీ సరిహద్దు పొడుగునా కాల్పులు ప్రారంభించాయని ఆయన ఎరుక పరిచారు.

ఈ కాల్పులకు మనం నిరసన తెలియచేస్తూ వెంటనే కాల్పుల విరమణకు బ్రిగేడియరుల స్థాయిలో సమావేశం జరగాలని సూచించామని, ఎలాగైతేనేమి, ఉభయ రంగాల సేనానుల స్థాయిలో డిసెంబరు 15 వ తేదీనుంచి అమలులోకి రాగల ఒక ఒప్పందం కుదిరినదని, ''అప్పట్నుంచి పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు చెప్పబడుతున్నదని'' ఆయన తెలియచేశారు.

పాక్ గస్తీదళాల కాల్పులవల్ల ఒక కానిస్టేబిల్‌తో సహా మన జాతీయులు ముగ్గురు గాయపడ్డారని, కానిస్టేబిల్‌ను పథార్‌ఖండి ఆస్పత్రికి చేర్చారని, పుట్టి తేయాకు తోటలలో గాయపడిన పిల్లకు, బరపుత్తిగాస్‌లో దెబ్బలు తగిలిన ఒక స్త్రీకి, పథార్‌ఖండి తేయాకు తోటల ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారని, కాల్పులు జరిగిన ప్రాంతంలోని ప్రజలు తాత్కాలికంగా మరొక సంరక్షిత ప్రాంతానికి చేర్చబడ్డారని ఆయన తెలియచేశారు.

సంజీవరెడ్డి ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

దొంగసారా ఉత్పత్తి చేసేవారిపై తీవ్రమైన చర్యలను తీసుకోవాలన్నారు.

ఆంధ్రప్రాంతంలోని సీరా దుకాణాలనుగురించి ప్రస్తావిస్తూ, అక్కడకల్లు విక్రయిస్తున్నారనే, విమర్శకలదన్నారు. ఈసమస్యలన్నిటినీదృష్టిలో విడుకొని, మద్యనిషేధాన్ని మరింత జయప్రదంగా అమలు పర్చడానికి గల మార్గాలను అన్వేషించాలని సభవారిని ముఖ్యమంత్రికోరారు.

మురార్జీదేశాయ్ విజయవాడ కార్యక్రమం

హైదరాబాద్,డిసెంబర్21:—శ్రీమురార్జీ దేశాయ్ ఈనెల24న గుంటూరునుండి విజయవాడకు వెడతారు. లోగడ ప్రకటించిన ప్రకారం తెనాలి వెళ్లరు.

ఈనెల 25న హైదరాబాద్‌కు జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో తిరిగివస్తారు. ఆసాయంత్రమే విమానంలో బొంబాయికి బయలు దేరుతారు.

మద్యనిషేధ విధానం

ఖచ్చితంగా అమలు జరపాలని మురారీసూచన

హైదరాబాద్, డిసెంబర్ 21:— మద్యనిషేధచట్టాన్ని ఇకముందుకూడా అమలు పరచాలనీ, మద్యనిషేధంవలన, ప్రభుత్వాదాయం తగ్గుతున్నదని వాదించడంలో అర్థంలేదనీ శ్రీ మురార్జీ దేశాయ్ నేడు ఉద్ఘాటించారు.

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మద్యనిషేధం సందర్భంగా దీక్షవహించినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

''ఉన్నత స్థానాలలో ఉన్న కాంగ్రెస్ వాదులే కొంతమంది ఈ దీక్ష వహించక కాంగ్రెస్ సంస్థను బలహీనపరుస్తున్నారు. వీరి ప్రభావం మద్యనిషేధం అమలుపరచని రాష్ట్రాలపైన కూడా పడుతున్నది. అన్ని రాష్ట్రాలలోను మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టి కాంగ్రెస్ గౌరవాన్ని నిలబెట్ట వలసిన బాధ్యతలను వారు గ్రహించాలని ప్రార్థిస్తున్నాను. అప్పుడే మనం నిజమైన కాంగ్రెస్ వాదులం కాగలము'' అని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

ఇతర దేశాలలో పరిస్థితి ఎలా ఉన్నప్పటికి మనదేశ పరిస్థితి మద్యనిషేధ చట్టం అమలుకు అనుకూలంగా ఉన్నదని వక్కాణించారు.

మూడువేల అయిదువందల మాటలను ప్రయోగించిన వ్యాసరాజంలో శ్రీ మురార్జీ దేశంలో మద్య నిషేధం అమలుపరచాలని వివరించారు. మహాత్మా గాంధి ఇచ్చిన సలహాలను ఆయన విరివిగా క్రోడీకరించారు. అదిగాక సాంఘిక, ఆరోగ్య విషయాల దృష్ట్యా మద్యనిషేధం అవసరమని నిరూపించారు.

స్వాతంత్ర్యం వచ్చే వరకు త్రాగుడు, మత్తు పదార్థాలు కూడదని ఖండించిన సమాజం నేడు వాటిని పొగడడం ఏమాత్రం మంచిది కాదనీ, ఈధోరణి ఇదేవిధంగా సాగితే త్రాగుడు కు విరివిగా అలవాటుపడతారనీ, అప్పుడు మద్యనిషేధం అమలుపరచడం అసాధ్యమనీ మురార్జీ హెచ్చరించారు.

నూటికి తొంబదిమంది తమకు వచ్చే ఆదాయంతో జీవితావసరాలను సమకూర్చుకోలేక పోతున్నారనీ, ఇక త్రాగుడుకు అలవాటుపడితే నాశనమయిపోతారనీ ఆయన తెలియజేశారు. వారికి వచ్చే ఆదాయంలో నూటికి అరవై వంతులు మద్య దుకాణాలలో వెచ్చించేవారిని చాలామందిని తాను ఎరుగుదునన్నారు.

అవినీతి నిర్మూలనకు తీవ్రచర్యలు అవసరం

అనధికార తీర్మానంపై లోకసభలో జరిగిన చర్చలో సభ్యుల సూచన

ఢిల్లీ, డిసెంబరు 21:—

ప్రభుత్వ పరిపాలనలోను, రాజకీయరంగంలోను గల అవినీతిని నిర్మూలించడానికి తీసికోవలసిన చర్యలుగురించి ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై లోకసభ చివరి సమావేశంలో నేడు ఒకటిన్నరగంట సేపు చర్చ జరిగింది.

చర్చలో పాల్గొన్న సభ్యులందరు దేశంలో అవినీతిని నిర్మూలించడానికి తగినచర్యలు తీసికోవలిసిన అవసరం కలదని సూచించారు.

తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ, అవినీతి అన్నది క్రిందివర్గాలకు మాత్రమే పరిమితం కాలేదని, మంత్రులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు, మొదలైన ఉన్నతవర్గాలవరకు అవినీతి వ్యాపించిందని శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి విమర్శించారు. అవినీతిని గురించి వచ్చే ఆరోపణల విచారణకు హోంమంత్రి ఒక పర్యవేక్షక సంఘాన్ని నెలకొల్పగలనని సూచించినప్పటికీ, మంత్రులు, శాసనసభ సభ్యులపై వచ్చే ఆరోపణల విచారణకు తగు అధికారాలు ఆ సంఘానికి లేవని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీలోను, మంత్రులలోను కామరాజ్ పథకం త్యాగనిరతిని పెంపొందించగలదని ఆశించబడిందని, కాని ఈ పథకంవల్ల పదవులను నిర్వహిస్తున్నవారిలో కొంత ఆందోళన బయలుదేరిందని అన్నారు. దేశంలోని పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలలో మంత్రులకు వాటాలుండడం సిగ్గుచేటని, తమపేరుతో లేకపోయినప్పటికీ, మంత్రుల బంధువులపేరిట వాటాలున్నవని శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి విమర్శించారు.

పెద్దఎత్తున ఆందోళన జరిగిన అనంతరమే పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై ఆరోపణల విచారణకు ప్రధాని నెహ్రూ అంగీకరించారని అన్నారు. శాసన సభ్యులు, మంత్రులు నిర్బంధంగా తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను వెల్లడిచేయునట్లు చూడాలని సూచించారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రికాక మరిఇద్దరు సభ్యులు మాత్రమే చర్చలో పాల్గొన్నారు. నేడు లోకసభ చివరి సమావేశం కాబట్టి చర్చకు తగిన వ్యవధి లేకపోయింది.

చివరకు స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ప్రతాపకేసరి సూచనపై వచ్చేసమావేశానికి చర్చ వాయిదావేయబడింది. కాని వచ్చే సమావేశంలో చర్చజరపడానికి తిరిగి నోటీసు యువ్వవలసి వుందని డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి నాయుడు స్పష్టంచేశారు.

సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియా ప్రసంగిస్తూ పార్లమెంటు సభ్యులపై అనవసరంగా వున్న నిర్బంధాలుకూడా అవినీతిక్రిందకు రాగలవని విమర్శించారు. దీనిపై స్పీకర్ అభ్యంతరాన్ని తెలియజేశారు.

శ్రీ లోహియాతోపాటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యమ్. యస్. పటేల్ పాల్గొన్నారు. చర్చలో పాల్గొన్న ముగ్గురు సభ్యులు కేంద్ర ప్రభుత్వం నియమించే పర్యవేక్షక సంఘం అధికారాలను విస్తృతపరచాలని సూచించారు. మంత్రుల ఆస్తులపై నిష్పాక్షిక విచారణ అవసరమని శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రత్యేకంగా సూచన చేశారు.

పాకిస్థాన్ తాపత్రయం

(1 వ పేజీ తరువాయి)

అన్నారు. ఈ రంగంలో డిసెంబరు 15 నుండి కాల్పుల ఒడంబడిక అమలు జరిగిం దన్నారు.

డిసెంబరు 19 వ తేదీ నుంచి కాల్పుల విరమణ జరిగిన లాథిచెర్రా రంగంలో భారత పరిహద్దు రక్షణ సైనికులు ఇద్దరు గల్లంతు అయినట్లు తెలిసిందనీ, ఆ తర్వాత వారు తిరిగివచ్చి తమ నివాసం చేరుకున్నారనీ, యింతకు మించి మనవైపున నష్టమేమీ సంభవించలేదని శ్రీ నెహ్రూ వివరించారు.

ఈ రంగంలో తూర్పు పాకిస్థాన్ రైఫిల్స్ సైనికులు భారత భూభాగంలోనికి 200 నుండి 300 గజాల దూరం వరకు చొరబడి చుట్టూ దట్టమైన అడవిగల ఒకస్థానంలో తిష్ఠవేసుకుని భారతగస్తీ సైనికులపైన ఆ ప్రాంతంలోని భారత సరిహద్దు గస్తీ స్థావరానికి రేషన్లు గొనిపోతున్న వారిపైన చెదురుగా కాల్పులుసాగిస్తూ వచ్చారని ప్రధాని పేర్కొన్నారు.

డిసెంబరు 9 నుంచి19 వతేదీవరకు పాక్ సైనికులు నిర్విరామంగా కాల్పులు జరిపారని మధ్యలో డిసెంబరు 12నుంచి15వరకుమాత్రం విరమించి ఆ తర్వాత పునఃప్రారంభించారని శ్రీ నెహ్రూ అన్నారు.

రెండుదేశాల స్థానికసేనానులమధ్య డిసెంబరు 19 న అస్సాం, తూర్పు పాకిస్థాన్ సరిహద్దులోని బొకీ వద్ద జరిగిన సమావేశంలో తూర్పు పాకిస్థాన్ రైఫుల్సుదళం 24 గంటల లోపుగా తమ తొలి స్థానానికి ఉపసంహరించుకొనడానికి అంగీకరించిందని శ్రీ నెహ్రూ విశదీకరించారు.

రాజ్యసభలో కూడా శ్రీ నెహ్రూ ఇటీవల ఇండియా, పాకిస్థాన్ సంఘర్షణలపై ఒక ప్రకటన చేస్తూ, లాతితిల్లా దుమాబారి ప్రాంతంలో భారత సర్వేయర్ జనరల్ పాకిస్థాన్ సర్వేయర్ జనరల్‌తో ఢాకాలో డిసెంబరు 19, 20 తేదీలలో వివాదగ్రస్త ప్రాంతాలలో సరిహద్దు నిర్ణయాన్ని గురించి చర్చించే నిమిత్తం కలుసుకున్నారు.

వీరి ప్రయత్నం పర్యవసానం పై నివేదికకు భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్న దన్నారు.

లోక్‌సభలో శ్రీ జి. జి. స్వెల్ కాల్పుల విరమణపై ఒడంబడిక జరిగిన తర్వాతకూడా ఖాసీ పర్వతపాదంవద్ద పాకిస్థానీలు సేనలను కేంద్రీకరిస్తున్న సంగతి నిజమేనా అని ప్రశ్నించారు.

లాథిచెర్రా రంగంలో గస్తీకేంద్ర నిర్మాణానికి పాకిస్థాన్ తేయాకు తోటలలో పనిచేస్తున్న కార్మికులను సమీకరించినమాట కూడ నిజమేనా అని అడిగారు. పాకిస్థాన్‌లోని సిల్హట్ ప్రాంతంలోని చైనీస్ శిక్షకుల సమక్షంలోనే ఈ సన్నాహాలు జరుగుతున్నవేమో తెలుసుకొనగోరుతున్నా ననికూడా ఆయన అన్నారు.

''ఆ సంగతి నా కేమీ తెలియదు కనుక, ఈ ప్రశ్నలకు నేను సమాధాన మీయజాలనని నెహ్రూ అన్నారు.

అస్సాం, తూర్పు పాకిస్థాన్ సరిహద్దు పొడుగునా, ఈ కాల్పుల చాటున తిష్ఠవేసుకున్నమాట నిజమేనా అని శ్రీ పి. సి. బరూహ్ ప్రశ్నించగా, తనకు ఆ సంగతి తెలియదని, అది స్థిరంగాతిష్ఠవేసుకొనడానికి తగినస్థలంకాదని ప్రధాని అన్నారు.

దేశంలో ఒకే పద్ధతి మద్యనిషేధ విధానం

ఇండియా ప్రభుత్వం రూపొందించాలని హైద్రాబాద్ సభలో సభ్యుల సూచన

హైదరాబాద్, డిసెంబర్ 21—

దేశంలో మద్యనిషేధాన్ని జయప్రదం చేయడానికి ఒకే రీతి విధానాన్ని ఇండియా ప్రభుత్వం రూపొందించాలని నేడిక్కడ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మద్యనిషేధ సంఘం ప్రముఖ సభ్యులు నొక్కి వక్కాణించారు.

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సభా ప్రతినిధుల ఇష్టాగోష్ఠి చర్చలలో పైవిధంగా పేర్కొన్నారు.

డాక్టర్ వార్వనే సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మురార్జీదేశాయ్, జి.బ్రహ్మయ్య, స్వామి రామానందతీర్థ, శ్రీమన్నారాయణ, ఎం.ఆర్. అప్పారావు ప్రభృతులు హాజరైనారు.

శ్రీయుతులు జి. ఎస్.మేల్‌కోట్, ఎస్. బాపినీడు, ఆర్. వి. చతుర్వేది, మనూబాయ్ పటేల్, ఎస్. ఆర్. దేశ్‌పాండే, చిన్నప్ప, జగన్నాథం, నారాయణస్వామి, సుబ్రహ్మణ్యం, మిట్టల్, ఎమ్. పి.వేగా, శ్రీమతి సరోజినీ దేశ్‌పాండే చర్చలలో పాల్గొన్నారు.

పాక్షికంగా మద్యనిషేధంఅమలువాలా ఇబ్బందులకు,చట్ట విరుద్ధ చర్యలకుదోహదకారికావచ్చని సభ్యులు అభిప్రాయపడ్డారు.

మద్యనిషేధం విషయంలో క్రమ పద్ధతిని ప్రచారోద్యమం ప్రధానంగా గ్రామాలలో జరగడం ఎంతైనా అవసరమని బీహార్ నషాబంది మండల్ ప్రధాన కార్యదర్శి శ్రీ చతుర్వేది చెప్పారు.

మద్యనిషేధాన్ని సడలించే చర్యలుతగదన్నారు.

కల్లు దుకాణాలవద్ద పికెటింగ్ చేయడంవంటి ప్రచారోద్యమాన్ని కార్యకర్తలు కట్టుదిట్టంగా కొనసాగించాలన్నారు. త్రాగుడుకు వ్యతిరేకంగా దేశంలో ప్రజాభిప్రాయాన్ని సంఘటిత పర్చడానికి ఇతోధిక చర్యలను తీసుకోవాలన్నారు.

మహారాష్ట్ర నషాబంది మహిళామండల్ అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ దేశపాండే సాంఘిక కార్మిక సమస్యల పరిష్కారానికి సంఘ సేవకులు సమైక్యకృషి చేయాలన్నారు.

త్రాగుడుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని బాగా సంఘటితపర్చాలని శ్రీ మనూభాయ్‌పటేల్ (గుజరాత్), శ్రీ ఎస్. ఆర్.దేశపాండే (మహారాష్ట్ర) నొక్కి వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా మద్య నిషేధాన్ని అమలు పర్చడం అవసరమని శ్రీ ఇ. చిన్నప్ప—(ఆంధ్ర) వక్కాణించారు. పాక్షిక మద్యనిషేధం తగదన్నారు.

ఏరాష్ట్రంలో కూడా పాక్షిక మద్యనిషేధం కూడదని శ్రీ నారాయణస్వామి (మైసూర్) పేర్కొన్నారు.

శ్రీ ఎమ్.బాపినీడు (ఆంధ్ర) మద్యనిషేధ కార్యక్రమం జయప్రదం కావడానికి అందుకై కృషిచేసే వారందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మద్య నిషేధం జయప్రదం కాదని తోస్తే రద్దు చేయాలని, లేదా దాన్ని జయప్రదంచేయాలని స్పష్టీకరించారు.

శ్రీ పేఫా (పంజాబ్) త్రాగేవారికి ఉద్యోగాలను నిషేధించాలని సూచించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం (మణిపూర్) గిరిజనప్రాంతాలలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంలో కొన్ని ఇబ్బందులున్నాయన్నారు.

దేశంలో ఎక్కడా కూడా మద్య నిషేధం సడలించడం జరుగరాదని డాక్టర్ మేల్‌కోటేఅన్నారు.

త్రాగుడుకు స్వస్తి చెప్పడానికి దేశంలో బలవత్తరమైన ఉద్యమాన్ని నిర్మించాలని శ్రీ చుండి జగన్నాథం సూచించారు.

మద్య నిషేధ సమస్యలను చర్చించడానికి నాలుగు బృందాలను సమావేశంలో ఏర్పాటు చేశారు.

చౌ ఎన్-లై

(1 వ పేజీ తరువాయి)

ప్రాయాలను దృక్పథాన్ని వివరించి చెప్పారని ఆ పత్రిక ప్రకటించింది.

ఉభయ దేశాలమధ్య వాణిజ్యాభి వృద్ధికి శ్రీ చౌ కొన్ని ప్రతిపాదనలనుకూడా చేసినట్లు 'అల్ అహ్రాం' వెల్లడించింది. రాకపోకలు అన్నిస్థాయిలలోను జరుగడం అవసరమని ఉభయ నాయకులు అంగీకరించారని చౌ ఆహ్వానాన్ని పురస్కరించుకుని వచ్చే సంవత్సరం చైనా రాగలవని శ్రీ నాసర్ తెలిపారని ఆపత్రిక ప్రకటించింది.

వచ్చే వసంతంలో శ్రీ నాసర్ దూరప్రాచ్యంలో పర్యటించేటప్పుడు బహుశః చైనా కూడా సందర్శించగలరని 'అల్‌అహ్రాం' పత్రిక పేర్కొన్నది.

అల్జీర్స్‌కు చౌ రాక

అల్జీర్స్, డిసెంబరు 21:— అరబ్‌రిపబ్లిక్‌లో వారంరోజులపాటు పర్యటన ముగించుకొని అల్జీరియాలో పర్యటన ప్రారంభించడానికై, చైనా ప్రధాని చౌ ఎన్—లై నేడు యిక్కడకు వచ్చారు.

అల్జీర్స్ విమానాశ్రయంలో ప్రెసిడెంట్ బెన్‌బెల్లా చైనా ప్రధానికి స్వాగతం చెప్పారు. సైనికుని యూనిఫారం ధరించిన బెన్‌బెల్లా విమానాశ్రయంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్య పోరాటం రోజులలో అల్జీరియాకు ఎంతో సహాయంచేసిన చైనా నాయకునకు స్వాగతం చెప్పడానికి తాను గర్విస్తున్నానని చెప్పారు.

ఆసియా ఆఫ్రికా దేశాల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయం కలదని అన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 21:— కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా మండవల్లి ఫిర్కాలో మద్యనిషేధ ప్రయోగాత్మక పథకాన్ని అమలు పర్చడానికి క్రింది సభ్యులను నిర్ణయించారు: శ్రీయుతులు సాధు సుబ్రహ్మణ్యం (చైర్మన్), మానేపల్లి మల్లిఖార్జునుడు (మండవల్లి),బందా కనకలింగేశ్వరరావు (ఆటపాక), సభ్యులు.

పశ్చిమ పాకిస్థాన్‌లో ప్రెస్ ఆర్డినెన్సు

శాసనసభ ఆమోదం

రావల్పిండి, డిసెంబరు 21:— పశ్చిమ పాకిస్థాన్ శాసనసభ నేడు గవర్నర్ మాలిక్ అమీర్ మహమ్మద్‌ఖాన్ జారీచేసిన ప్రెస్ ఆర్డినెన్సును ఆమోదించింది. పత్రికలపై నిర్బంధాలు విధించడానికి ఈ ఆర్డినెన్సు ఉద్దేశించబడింది.

పాకిస్థాన్ రాజ్యాంగం అనుసరించి ప్రెసిడెంట్ లేదా గవర్నర్ల ఆర్డినెన్సులలో శాసనసభలు ఎట్టి మార్పులు చేయుడానికి వీలుండదు. ఆర్డినెన్సులు క్లాజువారీగా చర్చించడానికి కూడా శాసనసభలకు అధికారంలేదు.

బ్యాంకుల జాతీయం సమస్య

వాయిదాకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— బ్యాంకులను వెంటనే జాతీయం చేయాలనే సూచనపై తన నిర్ణయాన్ని పార్లమెంట్ వచ్చే సమావేశంవరకూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడిక్కడ వాయిదా వేసింది.

ఈ సమస్యను చర్చించడానికి పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ 56 మంది సభ్యులసంతకాలతోనిన్న ఒక'రిక్విజిషన్'పంపారు.

ఈనాడు జరిగిన చర్చలో ప్రధానమంత్రి నెహ్రూగానీ, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగానీ పాల్గొనలేదు. చర్చను శ్రీ మాలవీయా ప్రారంభించారు. ఇరవైమందిదాకా మాట్లాడారు.

ఈ సమస్యను పార్టీకార్యవర్గం పరిశీలించి, నిర్ణయాన్ని బడ్జెట్ సమావేశంవరకు వాయిదా వేశారనీ, అయినప్పటికీ చర్చకు అనుమతిస్తున్నామని ప్రారంభంలో శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీ మాలవీయా నాయకత్వాన కొందరు వెంటనే బ్యాంకులను జాతీయం చేయడం అవసరమని వాదిస్తూ ఈ సందర్భంగా 1948 లో కాంగ్రెసు పార్టీ తీర్మానాన్ని గుర్తుకుతెచ్చారు.

బ్యాంకులను నిదానంగా జాతీయంచేయడం ఎంతైనావసరమని శ్రీ మహావీర్ త్యాగి నొక్కి వక్కాణించారు.

శ్రీ త్యాగి వాదనను పెక్కుమంది బలపర్చారు.

భూమిసంస్కరణలు, బంగారం కంట్రోల్, ఆహారసరఫరా సమస్యలపట్ల వెన్వెంటనే ప్రభుత్వము శ్రద్ధవహించాలని వారు అభిప్రాయపడ్డారు.

చెఱకుధర నిర్ణయిస్తూ ఉత్తరువు

నవంబరునుండి అమలులోకి రాగలదని ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 21:— చెరకుధరలు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం చేసిన ఉత్తరువు గత నవంబరు ఒకటవతేదీనుండి అమలులోకి రాగలదని ఆహారమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ లోకసభలో నేడు ప్రకటించారు. నవంబరు ఒకటవ తేదీనుండి చెరకు ఆడడం ప్రారంభమయింది.

ఉత్తరప్రదేశ్, బీహార్ ఉత్తర ప్రాంతంలో చెరకు మణుగుధర రెండు రూపాయలుగాను, మిగిలిన ప్రాంతాలలో రూపాయి డెబ్బయిఅయిదు పైసలుగాను నిర్ణయిస్తూ డిసెంబరు 12 వ తేదీన మంత్రి ప్రకటన చేశారు.

వెనుకటినుండి ప్రభుత్వ ఉత్తరువు అమలులోకి వచ్చునట్లు ప్రకటన చేయగలనని ఆసందర్భంలో ఆహారమంత్రి హామీ యిచ్చారు. ఈ హామీని పురస్కరించుకొని నేడు సర్దార్ స్వరణ్‌సింగ్ ఈ ప్రకటన చేశారు.

చెరకుధర నిర్ణయించుటలో కేంద్ర ప్రభుత్వం పక్షపాతబుద్ధితో వ్యవహరిస్తున్నదని మహారాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివాజీరావు దేశముఖ్ చర్చను లేవదీశారు. వివిధ రాష్ట్రాల మధ్య చెరకుధరనిర్ణయంలో పక్షపాతదృష్టితో కేంద్రం వ్యవహరిస్తున్నట్లు శ్రీ శివాజీరావు దేశముఖ్ ఆరోపించారు.

సర్దార్ స్వరణ్‌సింగ్ చర్చకు సమాధానమిస్తూ 9 శాతం దిగుబడి అనుసరించి ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో చెరకు మణుగు కనీసధర రెండు రూపాయలు నిర్ణయించామని, దేశంలో ఎక్కడా యింత దిగుబడి లేకపోవడమే కారణమని స్పష్టంచేశారు.

అమెరికన్ నౌకలు

(1 వ పేజీ తరువాయి)

ఇప్పటికింకా ఒక నిర్ణయానికి రాలేదని, దానిని అమెరికా పరిశీలిస్తున్నదని, బహుశా హిందూ మహాసముద్రంలోనికి కొన్ని నౌకలను పంపడానికి అమెరికా నిర్ణయించుకొన వచ్చునని, ఆయన ప్రకటించారు. ఈ నౌకలతోపాటు విమాన వాహకనౌక, కొన్ని యుద్ధనౌకలు రాగలవని, అమెరికా సేనాని టేలర్, తాను ఢిల్లీనుంచి వెళ్లేటప్పుడు ప్రకటించారని ఆయన అన్నారు.

అమెరికా నౌకలు హిందూమహా సముద్రంలో ప్రవేశించడంపట్ల సింహళం, ఇండొనీషియా, ప్రభుత్వాలు భారత ప్రభుత్వానికి ఏమైనా పత్రాన్ని అందచేశాయా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తరీక్ ప్రశ్నించగా, ఆ రెండు ప్రభుత్వాలు వద్దనుంచి కాని, మరే ప్రభుత్వం వద్దనుంచి కాని ఇండియాకు ఎట్టి సందేశం చేరలేదని ప్రధాని సమాధాన మిచ్చారు.

ప్రధాని నెహ్రూ ప్రకటనానంతరం కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగిస్తూ ప్రశాంతంగా వున్న హిందూమహాసముద్ర ప్రాంతంలో అమెరికా సప్తమ నౌకాదళం ప్రవేశించడంవల్ల రాజకీయ పరిస్థితి విషమించి, తత్ప్రాంతంలో ఉద్రిక్తత హెచ్చుగలదని పేర్కొన్నారు.

ఈ నౌకలు అణ్వస్త్రాలను సైతం మోసుకు రానున్నట్లు వార్తలు వస్తున్నవని, అమెరికా తన 7 వ నౌకాదళానికి అందుబాటులో వుండేటట్లు హిందూమహాసముద్రంలో స్థానం సంపాదించుతున్నదని, ఈ ప్రయత్నాలు స్పష్టపరుచుతున్నవని, కనుక, ఇండియా దృష్ట్యానే కాక, తటస్థరాజ్యాల దృష్ట్యా సైతం, ఈవిషయం అత్యంత ప్రాధాన్యం కలదని ఆయన అన్నారు.

తటస్థ రాజ్యాలలో మేటిదైన భారతదేశానికి నాయకుడుగా వుంటున్న ప్రధాని నెహ్రూ, ఈ సప్తమ నౌకాదళవిస్తరణనువ్యతిరేకించాలని, ఈ ప్రాంతంలో శాంతిని సురక్షితం చేయడానికి నాయకత్వం వహించాలని ఆయన కోరారు.

లండన్, డిసెంబరు 21:— బ్రిటన్‌లో భారతహైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా నిన్న బకింగ్‌హాం భవనంలో ఎలిజబెత్‌రాణిని సందర్శించి ఆమెకు అధికార పత్రాలను సమర్పించారు. డాక్టర్ మెహతా దంపతులకు రాణి స్వాగతం చెప్పారు.

దిగుమతిలైసెన్సులపై ప్రభుత్వ విధానం

అధికార ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 21:— అక్టోబరునుండి మార్చివరకు ఆరునెలల కాలంలోను వినియోగ దారుల దిగుమతి లైసెన్సులలో కోత వుండదని అధికారరీత్యా ప్రకటించబడింది.

అక్టోబరు ప్రారంభంలోనే లైసెన్సువిధానం ప్రకటించినప్పుడు కూడా వినియోగదార్ల దిగుమతి కోటాలలో కోతవుండదని స్పష్టంచేయబడింది.

మొదటి అర్ధసంవత్సరం అవసరాలకు వీలుగా దిగుమతి కోటాలు యివ్వబడిన పరిశ్రమలకు మిగిలిన ఆరునెలలలోను దిగుమతి లైసెన్సులు యివ్వబడగలవని ప్రకటించబడింది.

SIM-SIM
PADLOCK
బలిష్ఠతకు * భద్రతకు

ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
5, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ—20
INTERADS

టెండరు కాల్ నోటీసు

నం. 1965:— దిగువపనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ప్రో ఫార్మాలో 'సి' అంతకు పైతరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి 26—12—63 మ.3 గం. వరకు తీసుకోబడి, అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును. సదరు ఫారములు వాటిఖరీదు పెట్టుకు రు.10-చెల్లించి చిత్రకొండ, అర్‌డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో పొందవచ్చును. ఫారములు దరిమిలా పి. డబ్ల్యు. ఫారం నెం. ఎఫ్ 2 లో డ్రా చేయవలసి యుండును.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన కడపటి రోజున కాల్ నోటీసు జారీచేయబడదు. ఒక్కొక్క పని 31—3—64 లోగా పూర్తిచేయవలెను.

రు. 50,000 ఫిక్సడ్ డిపాజిట్ చెల్లించిన టెండరుదారులు తప్ప, మిగిలిన టెండరుదారులు ఎస్టిమేటు ఖరీదులో 1 శాతం ధరావతుసొమ్ము బలిమెలా డాం ప్రాజెక్టు, అర్‌డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు పేర తనఖాపెట్టిన నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్స్, లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ల రూపములో చెల్లించవలెను. పనులు వాటి ఎస్టిమేటు ఖరీదులతో దిగువ యివ్వబడినవి.

ఐటెం 1. డెక్ 3 వద్ద జంటరూముల క్వార్టర్ల ఒక బ్లాకు నిర్మాణం. రు. 30,800, ఐటెం 2. డెక్ 3 వద్ద సింగిల్‌రూం క్వార్టర్ల ఒక బ్లాకు నిర్మాణం రు. 22,300— ఐటెం 3. డెక్ 3 వద్ద ఒక ఎం. ఎస్. డి. ఒ. క్వార్టరు నిర్మాణం, రు. 10,300. ఐటెం 4. డెక్ 3 వద్ద, 'ఎఫ్.' మరియు 'జి' టైపు 120 క్వార్టర్సు నిర్మాణము, రు. 60,000— ఐటెం 5. స్పిల్‌వే సైటువద్ద 4 ఎస్. డి. ఒ. క్వార్టర్సు నిర్మాణం, రు. 41,000—ఐటెం 6. క్వారీనుంచి డాం సైటుకు అగ్రిగేట్ రవాణా. లోడు 3 మైళ్ళలోపు, రు 22,000 ఐటెం 7. స్పిల్‌వే సైటు వద్ద 'ఎఫ్' మరియు 'జి' టైపు 120 క్వార్టర్సు నిర్మాణం రు. 60,000—

ఎగ్జిక్యూటివ్ యింజనీర్.
అర్‌డాం డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు.
పి.ఓ. చిత్రకొండ, డిస్ట్రిక్టు, కోరాపుట్,ఒరిస్సా.

క్రుషెన్ సాల్టుల ప్రభావమైన *7-విధముల పని మిమ్ము స్వస్థతగా నుంచును!
[illegible]


క్రుషెన్ తీసుకోండి దినచర్య ప్రారంభించండి!
నికోలస్‌వారి
N
తయారు

ఇదిగో... మునపటికన్న చాలా ప్రభావమైనది

నియోసిడ్
పౌడర్
టాటా-ఫైసన్ ఉత్పత్తి
అన్ని పురుగులను క్రిములను సంహరించును

సులభ పద్ధతిని కొత్త
ఫార్గో కొనండి

కొత్త ఫార్గో లారీ వాసీలనుకొనేందుకు సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు రూ. 25 000/-ల వరకు ముదరానిచ్చి సహకరిస్తారు. ఆ సొమ్ము 30 మాసాలలో చెల్లించవచ్చు. మొదటి చెల్లుబడి ఇన్‌వాయిసింగ్ తేదీనుంచి 60 దినాల తరువాత ప్రారంభమౌతుంది. మిగతా సొమ్ము 28 మాసవారీ వాయిదాలుగా చెల్లించవచ్చు. ఈ 60 దినాలగడువు ఒక అదనపు సౌకర్యము. ఇంతకుముందు ఇది 30 దినాలే ఉండేది.

ఇతర వివరాలకు వ్రాయండి:
TVS
టి.వి.సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
మధురై • తిరుచి • తిరునల్వేలి • పుదుక్కోటై • సేలం • కోయంబత్తూరు • ట్రివేండ్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు • బెంగుళూరు.

JWT/TVS/F-2443

ASP/HAM-P 1A TEL
ఆమె వారానికి ఒకసారి బజారు వెళ్లుతుంది కారణం-విశాలమైన
ఆల్విన్ ప్రెస్టకోల్డ్

విశాలమైన గది లాంటి రిఫ్రిజిరేటరు ... చక్కగా అమర్చ బడిన లోపలి భాగం ... ఆల్విన్ ప్రెస్టకోల్డ్‌లో వారానికి సరిపడ సరుకులు ఉంచుకోవచ్చు. భోజనాల తర్వాత మిగిలిన వాటిని ఉంచడం కోసం చాల చోటు వుంటుంది.
వెల రు. 1,500 (ఎక్సైజు సుంకము, పన్నులు అదనము)
ఘన ఆహార పరిమాణం: 7.5 కి.గ్రా.—ఐస్ చేసే పరిమాణం: 1.36 కి.గ్రా./గంట—2 అల్యూమినియం ఐస్-క్యూబ్ ట్రేలు—పెద్ద చిల్ ట్రే—3 విశాలమైన అల్యూమినియం అరలు—గాజు మూతగల పెద్ద క్రిస్పరు—8 గ్రుడ్లు పట్టే అర—వెన్న అర—2 తలుపు అరలు—దానంతట అదే వెలిగే లోపలి లైటు.
హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్స్ లి., సనత్‌నగరు, హైదరాబాదు.
వివిధ రకముల ఆల్విన్ రిఫ్రిజిరేటర్లను ఎప్పుడైనా సరే యీ క్రింది ఎడ్రసు వద్ద చూడగలరు.
షో రూం, 216, గన్‌ఫౌండ్రి, హైదరాబాదు.
డీలర్లు:
చిత్తూరు యుటిలిటి ఏజన్సీస్, హైరోడ్డు, చిత్తూరు. భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సూర్యబాగ్, విశాఖపట్నం. మహమ్మద్ఇబ్రహీం అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్,5—8—522, ఆబిద్‌రోడ్డు, హైదరాబాద్. యాజీ అండ్ కంపెనీ, 4—3—377, బ్యాంక్‌వీధి, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫ్యూజీ అండ్ కం., రాజమండ్రి. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, రాజగోపాలాచారివీధి, నా. ఆ. గవర్నర్‌పేట, విజయవాడ—2. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, కొత్తపేట, మెయిన్ బజార్, గుంటూరు. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, పి. పి. రోడ్డు, మెయిన్‌బజార్, భీమవరం.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

ప్రామిసరీ నోట్లు, సెక్యూరిటీ లేకుండా వెంటనే వారానికి ఒకే తీరున నెట్టున్న డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు తెల్సుమెంట్లో వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54.

ట్యుయివింగ్

P.U.C., S.S.L.C., H.S.C. & Matric వారికి, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారా, స్వల్పఖర్చుతో, టెలిఫోను అవసరము లేకుండా, ట్యూటరింగ్ ఇవ్వబడును. Prospectus Application form కు 25 న.పై. పంపవలెను.

A. T. & W. T. College
Pothurivarithota — Guntur-1.
Estd. — 1957

వీటింటు కావలెను

క్రొత్త సకలెంకట పాలిటెన్ సకలెంకట నాకు ప్రాథమికి. ఏజెంటు కావలెను. ఆల్ ఇండియా కెమికల్ ఇన్సిటీట్ కంపెనీ, 110, బజారు స్ట్రీట్, బొంబాయి—2.

కనబడుటలేదు

తెంగవిల్లి ఎల్లారకు తెలియపర్చడం ఏమనగా నాతల్లి శ్రీమతి వెంకాయమ్మ యుంకటమ్మ—వయస్సు 40, ఎత్తు 4½ అడుగులు, కొద్దిగా ఎరుపు చిన్న, వృత్తిచ్చిన శరీరము, మొగముపై అమ్మ మచ్చలు ఉన్నవారికి సమాలు యుండును. ఈ మెకు అప్పుడప్పుడు ఉన్మాదము—ఇల్లు విడిచి దారాపు ఒక నెల అయినది. పై పోలికలు ఆమె జాడ తెలిపిన వారికి హరి ఖర్చులకాక బహుమానంగా రు. 150/—యివ్వబడును.

మోరం కాలమ్మగారి రంగారెడ్డి,
బోడపదకిన్నె, బొడకదకిన్నె గ్రామం,
17—12—63. తాసిల్దార్ తాలూకా.

ప్రకటన

భూమి కావలెను

వైన్ షాప్ నిమిత్తం హైదరాబాద్ సిటీకి సుమారు 15 మైళ్ళ దూరంలో 50 ఎకరాల పైగా భూమి కావలెను. రోడ్డుకు, రైల్వే స్టేషన్‌కు దగ్గరగా. వివరములకు బాక్సు నెం. 1961 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

వేలం నోటీసు

గుంటూరుజిల్లా పెదకాకాని గ్రామములో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామివారి తాలూకు చీరలు, జాకెట్టు గుడ్డలు, శంఖములు, గరిటలు, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివారి తరఫు శిలువలను విజయవాడ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు వారి సమక్షములో 2—1—1964 మొ 6—1—1964 వరకు ఉదయం 9—0 మొదలు 12 గం. వరకున్నూ, 3 గం. మొ 6—0 గం. వరకు ఎక్ష్పిక్ వేలము వేయబడును.

పెదకాకాని, 　టి. ప్రభాకరరావు,
20—12—63. 　ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటీ

శ్రీకాకుళం మ్యునిసిపాలిటీలోని సిబ్బందికి యూనిఫారములు వగైరా కుట్టుటకు కావలసిన డ్రిల్లు, ఖాకీ, చీరలు, వగైరా కొనుటకు ఈ కాలమునకు సీలుచేసిన టెండర్లను 31—12—'63 తేదీ మధ్యాహ్నం గం. 4—00 ల వరకు తీసుకొనబడును. టెండరు షరతులు కమీషనరు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఐ. ఎల్. నరసింహం,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

కావలెను

లూథరన్ మిషనరీ ఉన్నత స్కూలు, గుంటూరు.

ప్లీక ఏ.టి.టి., బి.ఇడి. (ఇంగ్లీషు) 10-1-64 మొదలు 26—4—64 వరకు కావలెను. జీతము స్కేలు ప్రకారం. వెంటనే దరఖాస్తులు పంపండి.

కరస్పాండెంటు.

తెనాలి శ్రీ కళ్యాణంద బాలికోన్నత పాఠశాలలో బోధించుటకు అర్హత కలిగిన ఉపాధ్యాయిని — ప్రెసిడెన్సీ కళాశాలతో ఉత్తీర్ణురాలైన బి. ఎ. బి.టి. కావలెను. ప్రభుత్వ స్కేలు జీతము ఇవ్వబడును. దరఖాస్తు Inspectress of girls' schools, గుంటూరు ద్వారా పంపవలెను.

కరస్పాండెంటు.

చిత్తూరు మునిసిపాలిటీ

చిత్తూరు మునిసిపాలిటీలో హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగమునకు నియమింపబడుటకు హెల్త్ అసిస్టెంట్ (ఉదా. ఇన్‌స్పెక్టరు) (అర్హతపొందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్) ఉద్యోగమునకు అర్హతలు కలిగిన వారినుండి దరఖాస్తులు 27—12—63 తేదీ సా. 4 గం.ల వరకు దినము పంపించబడును. అభ్యర్థులు 30 సంవత్సరముల లోపు వయస్సుగలవారై యుండవలెను. 30 సంవత్సరములు పూర్తియైనవారు దరఖాస్తు చేయు నవసరములేదు. ఉద్యోగమునకు జీతపు స్కేలు రు. 80—4—120—5—150.

మునిసిపల్ హెల్తు ఆఫీసర్,
మునిసిపల్ హెల్త్ ఆఫీసరు, చిత్తూరు.
ఆఫీసు, చిత్తూరు. 17—12—63.

వైద్యము

నరాల బలహీనత? డా. నారాయణ్ కే "ఒకటే స్పెషల్ సెట్టు" వాడి నమ్మకంగా వాడండి. ఏజెంట్లు లారాంపర్ రు. Ramakant Bros. 480 Shanwarapeth Poona-2. ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఔషధములు

జయ సంజీవి

స్త్రీ పురుష వ్యాధి బాధితులకు నివారణ డా. ఎమ్. కృష్ణకుమార్ ఆర్. ఎ. ఎమ్. పి. బ్రాహ్మణవీధి. విస్సామీను ఏరియా, విజయవాడ—1.

కావలెను

పెర్కిన్స్ ఆపరేటర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్లు, ఉద్యోగులుగా ట్రెయినింగు పొందుటకు మెట్రిక్యులేషన్‌కు సరిసమానమైన విద్యార్హతలుగల స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి 220 రూ.ల జీతములుగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న. పై. ల పంపిన దరఖాస్తులు, పూర్తి వివరములు పంపబడును: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు. ఇంజనీరింగ్ హాస్టలు

వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ హాస్టల్సుకు ఒక మేనేజరు ఉద్యోగము నిమిత్తం దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం గ్రేడు రు. 210—400 అన్ని, రూల్సు ప్రకారం అనుమతింపబడు అలవెన్సులున్ను యివ్వబడును. దరఖాస్తుదారుడు సుమారు 30 సం. ల వయస్సు కలిగిఉండి, గవర్నమెంటు ఉద్యోగంతో నిర్వహించిన అకౌంట్సు టెస్ట్సు ప్యాసయి, ఆట్ల సరస్సతితో అనుభవము కలిగివుండవలెను. హాస్టలులో క్వార్టర్స్ నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరగుటకు సిద్ధముగా యుండవలెను.

దరఖాస్తులు 31—12—63 లోగా వార్డెనుకు చేరవలెను.

(సం) కే. కృష్ణమాచార్యులు,
వార్డెన్.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నెం. 661518 గల పాలసీ లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా "యూనివర్సల్ ఇండియా" వారిచే శ్రీ పూసపాటి లక్ష్మీ నరసింహారావుగారి జీవితముపై జారీచేయబడిన పై పాలసీ పోయినది. కనుక దీనికి బదులు డూప్లికేటు ఒక నెల రోజులలో తెలియజేసినచో, డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

(సం) వి. ఎస్. వైద్య,
బ్రాంచి మేనేజరు,
10—12—63. 　వెస్టరన్ జోన్.

నోటీసులు

విశాఖపట్నం జిల్లాకోర్టు అండ్ ఎస్టేటు ఎబోలిషను ట్రిబ్యునలు.

T.O.P. 86/1963

1. ఆనివిల్లి వెంకటసత్యనారాయణమూర్తి, 2. చెర్ల సుందరేశ్వరరావు, 3. చెర్ల వెంకటశాస్త్రి, 4. చెర్ల శివశంకరశాస్త్రి, 5. చెర్ల సత్యనారాయణశాస్త్రి, 6. చెర్ల రాజేశ్వరమ్మ, 7. శ్రీ వెంకటేశ్వరస్వామివారి ధర్మకర్త, ఆనివిల్లి వెంకటసత్యనారాయణమూర్తి — పిటీషనర్లు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ద్వారా విశాఖపట్నం జిల్లా కలెక్టరుగారు వగైరా — రెస్పాండెంట్లు.

యలమంచిలి తాలూకా, కొండుపల్లి గ్రామం టి. డి. నెం. 1797 గల ఎస్టేటును స్టేటు స్వాధీనపరచుకొను "ఎస్టేట్సు" చేయుటచే, పిటీషనర్లు పరిహారము కొరకు పెట్టుకొన్న దరఖాస్తు విచారణ 6—1—1964 తేదీన పై కోర్టులో ఉ. 11 గం.కు జరుగును. అప్పుడు హాజరు కాగోరువారు తెలుసుకోవచ్చును.

కొల్లా సూర్యనారాయణరావు, బి.ఎ.బి.ఎల్., అడ్వకేటు.

ఈ క్రింది ఉద్యోగములకు సికింద్రాబాదు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి పేర 4—1—'64 తేదీ లోపల అర్హతలు పొందియున్న అభ్యర్థులు వ్రాతపూర్వకముగా దరఖాస్తులు పంపవచ్చును. సదరు దరఖాస్తుదారులు 5—1—'64 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాదు దేవస్థానం ఆఫీసుకు ఒరిజినలు సర్టిఫికెట్లతో హాజరుకావలెను. నిర్ణయించిన రోజున హాజరుకానివారు కూడ దరఖాస్తులు పరిశీలించబడును.

1. (ప్రాచ్యవిద్య) సహాయం టెండంటు: ఆగమ పండితులు దేవస్థానము అనుభవము కలిగినవారై యుండవలెను. జీతం స్కేలు 150—10—250.
2. వేదపారి లైబ్రరీకు యునస్పెక్టరు:— గోళాలకు: గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం
3. స్పెషల్ ఏర్పాటులు: గవర్నమెంటు లోకల్ ఫండు ఆడిట్ డిపార్టుమెంటులో పనిచేసే రిటైర్డు ఆడిటర్ ... స్పెషల్ ఆడిటరు.
4. గ్రేడు 2 సంస్కృత పండిట్
5. శిక్షణ పి. ఎ. టి. ఐ., లేక శిక్షణ బి. ఎ. 4, 5 తరగతులకు గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం, కరువు భత్యం.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాదు దేవస్థానం.

గుంటూరులో జరిగిన అఖిలాంధ్ర వెండి షీల్డు నాటకపోటీలో అర్జున పాత్రకు ప్రథమబహుమతి పొందిన విజయవాడ జైహింద్ నాట్యమండలి సభ్యుడు శ్రీ విరుమాళ్ళ వెంకటేశ్వరరావు.

నేపా ఉద్యోగుల హత్యలో నిందితులు

శిక్షకు భయపడి పారిపోయి వుండవచ్చునని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:— గతనవంబర్ 24 వ తేదిని అస్సాంలో పుస్ఫా క్వార్టర్స్ నుంచి కొండకుతై లీలు తప్పించుకొని పారిపోవడానికి గతనెలలో 12 మంది నేఫా ఉద్యోగులు హత్యకావింపబడిన సందర్భంలో శిక్షను తప్పించుకోవాలన్న అభిలాషే కారణమై వుండవచ్చునని లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

శ్రీ జె. బి. సెల్ అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, పారిపోయిన 13 మంది ఖైదీలలోను ఒక్కరుమినహా మిగిలిన వారందరూ గ్రామనాయకుల సహాయంతో తిరిగి నిర్బంధించబడ్డారని అన్నారు.

1963 సెప్టెంబర్‌లో 12 మంది నేఫా అధికారులు హత్యకావింపబడినప్పుడు ఆహార్యమహాద్యు ఖైదీలలో 41 మంది నిందితులలో 25 మందిపై కేసులుపెట్టబడినవని, మిగిలినవారు విడుదల చెయ్యబడ్డారని శ్రీ నెహ్రూ అన్నారు.

నవంబర్ 24 న ఈ 25 మంది నిరటబడిన పిదప పారిపోవడానికి ప్రయత్నించినప్పుడు జరిగిన సంఘర్షణలో ఇద్దరు హతులైనారని, పది మందిని వెంటనే పట్టుకొన్నారని, మిగిలినవరిలోను గ్రామీణుల ఒకరుతప్ప మిగిలినవారందరూ తిరిగి నిర్బంధించబడ్డారని, నిందితులు సెషన్సుకు పంపబడ్డారని శ్రీ నెహ్రూ అన్నారు.

తిరిగి కోయిరాలా సోదరుల అరెస్టు

విడుదలపొందిన కొన్ని గంటలలోనే

ఖాట్మండూ, డిసెంబర్ 20:— నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి.పి. కోయిరాలా సోదరులను 36 మాసాలపాటు నిర్బంధానికి పిమ్మట విడుదల చేసిన కొన్ని గంటలకే దేశరక్షణ చట్టం క్రింద అధికారులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరు శ్రీ గిరిజాప్రసాద్ కోయిరాలా, మరొకరు శ్రీ తారిణీ ప్రసాద్ కోయిరాలా, ఇప్పుడు రద్దయివున్న నేపాలీ కాంగ్రెస్ యువజన విభాగం సభ్యులు ఇరువురితోపాటు వీరు మొన్న సాయంకాలం విడుదల చెయ్యబడ్డారు.

పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ దేవేంద్ర బహదూర్ అమాత్యను, శ్రీ మధుసింగ్‌ను కూడా వారు విడుదలపొందిన 24 గంటల లోపుగానే తిరిగి అరెస్టు చెయ్యబడ్డారు.

'దైనిక్ నేపాల్' పత్రిక సంపాదకుడు శ్రీ శంకర్ కార్కి ఇద్దరు నేడు విడుదల చెయ్యబడ్డారు.

స్టేట్ బ్యాంకి బోర్డులలో మార్పులు కల్పించే బిల్లు

ఆర్థికమంత్రిచే లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— స్టేట్‌బ్యాంకి కేంద్ర, స్థానికబోర్డులలో కొన్ని మార్పులు చేయుడానికి, స్థానిక హెడ్‌ఆఫీసులను అధిక సంఖ్యలో నెలకొల్పడానికి అవకాశం కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లును నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రవేశపెట్టారు.

స్టేట్‌బ్యాంకి వ్యవహారాలను త్వరితగతిలో మరింత నిర్దిష్టంగా కొనసాగించడానికీవీలుగా స్థానికబోర్డులకు ఈ బిల్లువల్ల కొన్ని ప్రత్యేకాధికారాలు సంక్రమిస్తాయి.

బ్యాంకి అభివృద్ధి కార్యకలాపాలకు 1955 లో ఉద్దేశించిన అభివృద్ధి నిధి ఏర్పాటుతోను అయిదుకోట్ల రూపాయలకుమించి ఉండరాదు.

పారిశ్రామిక లేవాదేవీలకు ఇది సంవత్సరాల దీర్ఘకాలిక అప్పులను స్టేట్‌బ్యాంకి మంజూరు చేయుడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది. ప్రస్తుతం ఏడుసంవత్సరాలదీర్ఘకాలిక అప్పులనే మంజూరు చేస్తున్నారు. ప్రత్యేకించి అప్పులు, హామీలు మంజూరుచేయుడానికి ఈ బిల్లుస్థానికబోర్డులకు హెచ్చు అధికారాలు కల్పిస్తున్నది.

అరటిపండ్ల ఎగుమతి

పేదలకు బాధలు కలిగింపదని శ్రీ మనుభాయ్ షా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— అరటిపండ్ల ఎగుమతివల్ల పేద ప్రజల ఆహారంలో పుష్టి తగ్గిపోవచ్చును కొరత ఏర్పడుతుందనే భయాన్ని నిన్న లోకసభలో కొంతమంది సభ్యులు వ్యక్తం చేశారు. ఇటువంటి భయానికి కారణం లేదని అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా తెలియజేశారు.

ప్రభుత్వంలో అరటితోటలను హెచ్చుగా పెంచే దేశాలలో బాలలదేశానికి మొదటి అగ్రస్థానం లభిస్తుందని, అరటిపండ్లను ఎగుమతి చేయుటవల్ల తోటల పెంపకం వృద్ధి కాగలదని మంత్రి వివరించారు.

ప్రత్రికా విలేఖరుల గోష్ఠిలో ఆయన 90 నిముషాలసేపు ప్రసంగిస్తూ, చైనా, ఒక కూటమితో గట్టి సంబంధాలు పెట్టుకొన్న దేశం కనుక ఆఫ్రో ఆసియా రాజ్యాల సమావేశంలో అది పాల్గొనజాలదని అంగీకరించారు.

బేషరతుగా ఇండియా సంప్రతింపులకు అంగీకరించాలట

—కయిరోలో చైనా ప్రధాని పాతపాట

కైరో, డిసెంబరు 21:—

చైనా-ఇండియాల సరిహద్దు వివాదపరిష్కారానికి, "ముందెటి షరతులను" విధించక ఇండియా ప్రత్యక్షంగా చైనాతో సంప్రతింపులు ప్రారంభించాలని చైనా ప్రధాని చౌ ఎన్-లై నిన్న ఇచ్చట పత్రికావిలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ ఇన్నాళ్లుగా తన ప్రభుత్వం పాడుతున్న పాతపాటనే అప్పజెప్పారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఒక ఏడాదిలో అయిదారుసార్లు విరక్తి చెందడానికి చైనా ప్రయోగం జరుగుతుందని పత్రికలలో ఏదీ వార్తలను గురించి తన కేమీ తెలియదని ఆయన ప్రకటించారు.

బాండుంగ్ సమావేశాన్ని పోలిన మరొక ఆఫ్రికా ఆసియా దేశాల మహాసభను జరుపడానికి అవకాశాలు కలవని, కాని అంతకుముందు పెద్ద ఎత్తున సన్నాహాలు జరగాలని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు ఒడంబడికవల్ల యుద్ధ ప్రమాదం హెచ్చుతుందే తప్ప తగ్గదని, అందువల్ల చైనా, ఈ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నదని ఆయన తమ ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటించారు.

మార్క్సిస్టు, లెనినిస్టు సూత్రాలు సిద్ధాంతాల విషయమై సోవియట్ యూనియన్, చైనాల మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నవని ఆయన అంగీకరించారు.

అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ హత్య గురించి విలేఖరులు ప్రశ్నించగా, "అది నిస్సందేహమైన చర్య" అని చైనాకు వ్యతిరేకులైనవారి హత్యను సైతం కమ్యూనిస్టులు వాంఛించరని ఆయన చెప్పారు.

నిన్న జరిగిన ఒక విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఆరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంటు నాసర్ చైనాను సందర్శించడానికి అంగీకరించారని, ఆయన పర్యటన తేదీ ఇంకా నిర్ణయించబడలేదని చౌ ఎన్ లై అన్నారు.

చైనా యథాతథ వైఖరి

కొలంబోరాజ్యాల ప్రతిపాదనలపట్ల చైనా వైఖరిలో ఏమీ మార్పు రాలేదని చౌ ఎన్—లై ఈ గోష్ఠిలో సూచించారు. సంప్రతింపులకు కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా వుండడానికి సూత్రప్రాయంగా చైనా అంగీకరించినదని, కనుక సంప్రతింపులు ప్రారంభించడానికి ఏ ఒక షరతును విధించరాదని, బేషరతుగా సంప్రతింపులు ప్రారంభం కావాలని ఆయన స్పష్టీకరించారు.

కొలంబో ప్రతిపాదనలలో తనసుమనిహాయింపు తమ చైనా పరిటుకున్నదా అని విలేఖరులు ప్రశ్నించగా, కొలంబోరాజ్యాలు, 'మధ్యవర్తిత్వ' యున్నేరాజ్యాలు కానేరవని, తమ ప్రతిపాదనలు సిఫారసులేనని, అవార్డులు కావని కొలంబో రాజ్యాల అధినేతలు తనకు చెప్పారని, ఆయన సమాధానమిచ్చారు.

పర్వత ప్రాంతసరిహద్దులలో చైనా తీసుకొన్న చర్యలు, కొలంబో ప్రతిపాదనలలో సూచించిన సూచనలకు మించివున్నవని, కనుక సంప్రతింపులు ప్రారంభించడానికి షరతులు అవసరంలేదని ఆయన సమర్థించుకొన్నారు. పశ్చిమరంగంలో ఇరవై కిలోమీటర్లదూరం వెనక్కితగ్గాలని కొలంబో రాజ్యాలు చైనాకు సూచించాయని, చైనా, మొత్తం సరిహద్దుప్రాంతంనుంచి ఇరవై కిలోమీటర్లు వెనక్కితగ్గినదని, ఇది కొలంబో ప్రతిపాదనలకు మించినదర్య అని ఆయన చెప్పుకొన్నారు.

ఈవిధంగా చైనా ఉపసంహరించుకొనడం వల్ల, ఇండియా, చైనాసరిహద్దుదళాలు వేరుపడడానికి అవకాశం కలిగినదని, ఉభయ పక్షాల మధ్య తిరిగి సంఘర్షణలు జరగకుండా నిరోధింపబడినవని, అందువల్ల సరిహద్దులవద్ద ప్రశాంతపరిస్థితి ఏర్పడినదని ఆయన అన్నారు.

ఉపసంహరింపబడిన ప్రాంతంలో పౌర చెక్‌పోస్టులు, సివిల్ ఉద్యోగులుతాని లేరని, సంప్రతింపులు ప్రారంభమయేవరకు అవి అలాగే వుండగలవని ఆయన అన్నారు.

మధ్యరంగంలోని ఉజి, తూర్పురంగంలోని లాంగా నుంచి చైనీస్ సైనికదళాలు ఉపసంహరింపబడ్డాయని, సంప్రతింపులు ప్రారంభమయేవరకు అవి ఖాళీగానే వుంటాయని, ఇండియా చైనాలమధ్య గౌరవప్రదంగా సంప్రతింపులు ప్రారంభంకావడానికి ఇది తగువాతావరణాన్ని సృష్టించినదని ఆయన వాదించారు.

ఎటువంటి షరతులు లేకుండా ఉభయపక్షాలు సంప్రతింపులకు కూర్చున్నట్లయితే, సంప్రతింపుల సమయంలో కొలంబో ప్రతిపాదనలకు సంబంధించిన కొన్ని అంశాలలోనూ, ప్రతిపాదనలకు వివిధ వ్యాఖ్యానాలలోనూ ఉభయపక్షాలలో ఏ పక్షమైనా, చర్చించడానికి వీలువుంటుందని ఆయన అన్నారు.

ఇండియా చైనాలమధ్య శాంతియుత సంప్రతింపులు త్వరలో ప్రారంభంకావడానికి కొలంబో రాజ్యాలు చేస్తున్న ప్రయత్నాలను చైనా సమర్థిస్తున్నదని ఆయన అన్నారు.

ఆఫ్రికా ఆసియా దేశాల సభ

ఇప్పటి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షునితో ద్వితీయ ఆఫ్రికా—ఆసియా దేశాలు ఏర్పాటును గురించి తాను చర్చించానని, మహాసభ జరగడానికి అవకాశం కలదని, అయితే, ఆ మహాసభ బాగా జరగడానికి ముందు సన్నాహాలు జరగాలని ఆయన అన్నారు.

ఇప్పుడు మహాసభ సన్నాహాలవల్ల ఉన్నదని, ఏటెండి రూపొందించబడేది దేశకు చేరుకోలేదని ఆయన తెలియజేశారు. ఆఫ్రికా ఆసియాదేశాలు తమ అభిప్రాయభేదాలను విస్మరించి ఐక్యంగా ఉంటే, నీవిలియావాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, పరిష్కరించుకోవలసిన సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆయన అన్నారు.

అభిప్రాయభేదాలు అన్నేకాటకిస్తూనే, అన్నింటికీ విశ్లేషణపవున్న అంశాలోపించి వాటిని, బాండుంగ్ సమావేశసూత్రాలు ప్రతిపాదించిన పురస్కరించుకొని సమష్టి సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.

కొన్నిదేశాలమధ్య ఉత్పన్నమైన కొన్ని వివాదాలకు బాధ్యత అంతా ఏ ఒకరిదో అనడానికి వీలుండదని, అవిధంగా ఒకరి నెత్తిన మోపడం బాండుంగ్ సమావేశంలో కనిపించిన సీటో, నాటో రాజ్యాలు, సోషలిస్టు దేశాలు, జాతీయప్రభుత్వాలు గల రాజ్యాలు హాజరైన ప్రథమబాండుంగ్‌సభను జ్ఞాపకంతెచ్చుకొంటే ఈ విషయం బోధపడుతుందని ఆయన అన్నారు.

చైనా వాదనలు అర్థరహితం

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వివరణ

అల్జీర్స్, డిసెంబర్ 21:— రష్యా చైనాల సిద్ధాంత వివాదంలో తమ వాదాన్ని నిలబెట్టుకొనడానికి ఆఫ్రికా రాజ్యాలలో చైనా ప్రధాని చౌ ఎన్—లై ప్రచారం చేస్తున్న కొకమ్మ కథలకు చెరపెట్టునా, రష్యా విధానాన్ని తేటపరుస్తూ సోవియట్ ప్రధాని కృశ్చేవ్ మాస్కోలో అల్జీరియా ప్రతినిధివర్గానికు ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలను నిన్న అల్జీరియా పత్రికలు వివరంగా దీర్ఘంగా ప్రకటించాయి.

ప్రశ్నోత్తరాలరూపంతో నున్న ఈ ఇంటర్వ్యూ వివరాలను అల్జీర్స్ ఉదయం పత్రికలు పేజీ మేరకు ప్రచురించాయి. సోవియట్ రష్యా సిద్ధాంత నిమ్ముకు శాంతియుత సహజీవన మంటే అర్థం సామ్రాజ్యవాదంతో రాజీకు తిరగడమే అని చైనా కోసిస్తున్న అపప్రచారం అర్థరహితమైనదని పేర్కొంటూ కృశ్చేవ్, తానిచ్చిన ఇంటర్వ్యూలో ఇలా స్పష్టీకరించారు: "సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజలు కావిస్తున్న పోరాటాన్ని శాంతియుత సహజీవనసిద్ధాంతం రద్దుచేయదు. ప్రజలు ఆయుధాలతో సామ్రాజ్యవాదంపై పోరాటం చేయుడంవల్లనే, అవసరమైతే, ఆయుధ పోరాటంద్వారానే, విముక్తిని సాధించుకోగలుగుతారు."

ఆయుధ ధారణ చేసిన రాజ్యాలు ఆయుధాలను పరిత్యజించాలనే వాదన, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయుడలుచుకొన్న ప్రజల చేతులలోనుంచి ఆయుధాలను లాక్కొనడానికే దారితీయు గలదని, చైనా కావిస్తున్న వాదానికి అర్థం లేదని, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిశితంగా ఖండించారు.

చైనా ప్రధాని ఆఫ్రికారాజ్యాల పర్యటన సందర్భంలో కృశ్చేవ్ కావించిన ఈ స్పష్టీకరణ, ఆయన పర్యటన లక్ష్యాలకు చెంపపెట్టు కాగలదని, కృశ్చేవ్ ఇంటర్వ్యూకు అత్యంత ప్రాధాన్యం కలదనిఇక్కడి రాజకీయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు.

అల్జీరియా సోవియట్ సహకార పథకాలను అమలుపరచడానికి 80మంది సోవియట్ డాక్టర్లు నిన్న ఇక్కడకు విమానంలో చేరినట్లు పత్రికలు ప్రకటించాయి.

దక్షిణ రొడీషియా నాయకునికి కారాగారశిక్ష

బులవాయో, డిసెంబరు 21:— దక్షిణ రొడీషియా ఆఫ్రికన్ ప్రజల నాయకుడు జోషువా నెకొమో, అభ్యంతరకరమైన గ్రంథాలు కలిగి వున్నాడనే నేరారోపణక్రింద, ఆయనకు 9 నెలలు శిక్ష విధించబడింది. ఆయన నూరు పౌన్ల స్టెర్లింగ్‌లు పూచీకత్తుపై బెయిలుమీద విడుదలచేయబడ్డారు.

జింబాబ్వే ఆఫ్రికన్ ప్రజల యూనియన్ అధ్యక్షుడైన నెకొమో వయస్సు 49 సంవత్సరాలు. ఈ సంస్థను నిరుడు, రొడీషియా ప్రభుత్వం నిషేధించింది.

ఇస్లామిక్ రిపబ్లిక్‌గా పాకిస్తాన్ పేరులో మార్పు

అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

ఢాకా, డిసెంబరు 21:— రాజ్యాంగంలో ప్రతిపాదింపబడిన సవరణ ద్వారా పాకిస్తాన్ ఇకనుంచి "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్తాన్"గా వ్యవహరింపబడుతుంది. రాజ్యాంగ సవరణ బిల్లు నేషనల్ అసెంబ్లీలో చర్చకు వచ్చింది.

ఈ మార్పును సభ్యులు తమ హర్షం ప్రకటిస్తూ ప్రశంసించారు. కాని అసెంబ్లీలో చర్చింపబడుతున్న మరొక బిల్లు "ప్రాథమిక హక్కుల బిల్లు" కేవలం కన్నీళ్లు తుడవడానికే ప్రతిపాదించబడినదని సభ్యులు విమర్శించారు.

హైకోర్టుకు క్రిస్టమస్ సెలవు

హైదరాబాద్, డిసెంబర్ 20:— క్రిస్టమస్ పండుగల సందర్భంగా హైకోర్టుకు ఈ నెల 23 నుంచి జనవరి 3 వరకు మూసివేస్తారు. న్యాయమూర్తి శ్రీ మనోహర్‌పర్షాద్ ఈనెల 24 న, 31 న అత్యవసర దరఖాస్తులను విచారిస్తారు.

నారసింహ వవ్వాం

శ్రీమ పెద్దమాన్ — పెళ్ళాడు, తల్లుల రోగాల వనుల వారించి పిల్లన్విధివి, బలము కల్పిస్తుంది. కలిగించును. 20 తు. రు. 3—50

రేజాపుష్ప లేహ్యము

తెల్లబట్ట, గర్భవాతం, మలబద్ధకం పాతికటిని నమ్మకంగా నివారించును, తేజస్సు కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. నాటువైద్యశాల. పి. సి. వి. అండ్ కో., ఆయుర్వేద నిలయం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరునోటీసు

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలోని, భట్టిప్రోలు మార్కెట్ నిమిత్తం విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే విజయవాడలోని వారి ఆఫీసులో ది 24—1—1964 తేదీ సాయంత్రము గం 4—00 ల వరకూ 'ఏ' క్లాసు కంట్రాక్టర్లవద్ద నుండి సీల్డు టెండర్లు తీసుకొనబడును.

(1) ప్రథమధరావతు రు. 6,000 —
(2) టెండరుఫారముఖరీదు రు.10—20 న. పై.
(3) టెండరుఫారముకొరకు దరఖాస్తుకు ఆఖరుతేదీ 15—1—1964.

(సం) యస్. సుబ్బారావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడసర్కిలు,
Ad. 1892/63-1.

కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం

నోటిఫికేషన్

విశాఖపట్టణం కింగ్‌జార్జి ఆస్పత్రిలో దార్శనికం ఆసిస్టెంటుల కోర్సునందు శిక్షణ పొందగోరు అభ్యర్థులనుంచి దరఖాస్తులు 18—1—'64 సా. 5 గం. వరకు కోరబడుచున్నవి. శిక్షణ 1—2—64 నుండి ప్రారంభమై తొమ్మిదినెలలపాటు జరుగును.

ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేసిన అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తుపెట్ట అర్హులు. అభ్యర్థి వయస్సు 31—1—64 తేదీకి 18 సం. కు తక్కువగాను 25 సం. కు మించియున్న ఉండకూడదు. వివరములు, దరఖాస్తు నిర్ణీతఫారం విశాఖపట్నం—2, కింగ్‌జార్జి హాస్పిటల్, సూపరింటెండెంటునుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమకు "XXIII-Medical-J, Miscellaneous receipts హెడ్‌క్రింద ఏ సబ్‌ట్రెజరీలోగాని ట్రెజరీలోగాని 50 న. పై. చెల్లించి (యూపైనయాపైసలు) పదరు రశీదుజతపర్చి (2) తగినంతస్టాంపు అంటించి స్వంత అడ్రెసు వ్రాసిన 9''×4'' సైజు కవరును జతపరుస్తూ లిఖితపూర్వకమైన దరఖాస్తు పంపవలెను. నగదుగాని మనీఆర్డరుగాని అంగీకరించబడదు.

ఉత్తరప్రత్యుత్తరములన్నీ సూపరింటెండెంటు అధికారహోదాకు పంపవలెనుగాని ఆయన పేరున పంపకూడదు.

15—1—64 తరువాతవేరు దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును.

(సం) వి.ఎస్. రఘునాథన్, ఎం డి.
సూపరింటెండెంటు, విశాఖపట్నం.
Ad. 1884/63-1.

టెండరు నోటీసు

1964 వ సంవత్సరం ఏప్రిలు 1 వ తేదీ నుండి 1965 వ సంవత్సరము మార్చి 31 వ తేదీవరకు ఒకసంవత్సరమునకు రాజమండ్రి, అమలాపురము, పెద్దాపురం, రామచంద్రపురము, రాజోలు, తుని (పోషి ఆసుపత్రి) పిఠాపురం, కపిలేశ్వరపురం, రంపచోడవరము (ఏజన్సీ) అడ్డతీగల (ఏజన్సీ) ఆరోగ్యప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన ఆహారసామగ్రి, ఇతర ఆసుపత్రి పరికరములు సప్లయిచేయుటకు 1964 వ సంవత్సరము జనవరి 6 వ తేదీ సోమవారము మధ్యాహ్నం 2 గంటలవరకు సీలువేసిన టెండర్లు డూప్లికేట్లుతో ఆసుపత్రుల సూపరింటెండెంట్లచేతగాని, లేక సివిలు ఆఫీసరుల చేత గాని దాఖలు చేసుకొనబడునని, యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది.

టెండరు షరతులున్ను, ఒక్కొక్క ఆసుపత్రికి కావలసిన ఆహారసామగ్రి పట్టీలున్ను, టెండరుఫారములున్ను, ఒక్కొక్క గూపునకు టెండరుఫారము ఒక్కంటికి రు 5—00 (అయిదురూపాయలు) గనుక స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా, ఏ బ్రాంచిలోనైనసరే, ప్రభుత్వఖజానాలో చెల్లించినగాని, ఆంధ్రప్రభుత్వమువారి పోరాసు హెడ్ — మెడికలు — మిస్‌లేనియస్" అనుపద్దులోతో చెల్లించి పొందిన చలానా ఖజానాకు ఆహారా ఆసుపత్రులకు ... జిల్లా మెడికల్ ఆఫీసురువద్దనుండి పొందవచ్చును. పోలవరము ప్రతినెల, మొదటికి 10 తారీఖున సంబంధిత ప్రత్యేకముగా నిర్దేశించుటకు పొందవచ్చును.

1962 వ సం. అక్టోబరు 1 వ తేదీకి తరివాత అమలులోకి వచ్చిన తెలగాణా నిబంధనలకు బదులు ... టెండరులో జతపరచి పంపవలెను. రిజిస్టరుపోస్టు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు పూర్తి ఆధారములతో టెండరు దరఖాస్తులతో జతపరచి పంపవలయును.

జి. చలపతిరావు,
యం. బి. బి. యస్. డి. సి. హెచ్.,
జిల్లా వైద్యశాఖాధికారి ఇన్‌చార్జి,
తూర్పుగోదావరి, రాజమహేంద్రవరం,
Ad. 1888/63-1.

పల్లపట్ల పంచాయతి సమితి

పార్టు టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన పనులకు పల్లపట్ల పంచాయతి సమితిలో రిజిస్టరు అయిన కంట్రాక్టరులవద్ద నుండి సీలు వేసిన టెండరులు ది. 30—12—63 సాయంత్రము 3 గంటలకు తీసుకొనబడును. ఆదే దినము సాయంత్రము 4 గం. లకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే తెరువబడును.

టెండరు ఫారములు ఆఫీసు పనివేళల కాలములో ది. 22—12—63 నుండి 28—12—63 తేదీ వరకు సెలవు దినములు మినహాయించి టెండరు ఫారము ఖరీదు చెల్లించి, పల్లపట్ల పంచాయతి సమితి నిధులకు ఫండ్సునకు కట్టిన చలానాను అప్లికేషనుతో జతపరచి పొందవచ్చును. ఇతర విషయములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

నెం. పని వివరము	కంట్రాక్టు పద్ధతి	టెండరు ఫారము ఖరీదు	ప్రథమ ధరావతు	కాలపరిమితి
1. పల్లపట్ల పంచాయతి సమితి ఆఫీసుకు ముందువైపున, ప్రక్కన ప్రహరీగోడ నిర్మించుట	లేటెక్	రు 2—04	రు 250	2 నెలలు
2. పల్లపట్ల పంచాయతి సమితి సిబ్బంది వసతి గృహములకు మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించుట	లేటెక్	2—04	150	2 నెలలు

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
పల్లపట్ల.

ఆంధ్రప్రదేశ్ హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు నెం. 39. ది. 12.12.63

ది. 16—1—64 తేదీ గురువారం సాయంకాలం 3—30 గం. వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు హైవేస్, ఏలూరువారి ఆఫీసులో యీ దిగువ సుచహరింపబడిన పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సాయంకాలమునకే 3—45 గం. లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు ది. 6—1—64 నుండి ది. 15-1-64 వరకు ఆఫీసు పనిచేయు దినములలో యీ క్రింద సుచహరింపబడిన టెండరు ఖరీదు డివిజనల్ ఇంజనీరువారిపేర 3 ఆదిశ డిమాండు డ్రాఫ్టుకు ట్రెజరీ చలానా కట్టి దరఖాస్తు పెట్టిన వారలకు యివ్వబడును. ఈ సామగ్రి ఏదీ స్థితులలోను వాపసు యివ్వబడదు. అరసం పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయించబడును.

ఏ టెండర్నైనను కారణము తెలుపకయే నిరాకరింపబడవచ్చును.

నెం.	పని పేరు	ఇంజనీరువారు	టెండరు షెడ్యూల్సు ఖరీదు రు.	ప్రథమ ధరావతు సొమ్ము రు.	పనిపూర్తి చేయుకాలము
1.	రాయనపాడు శ్రీ దుర్గేశ్వర సముండి, షోలాపూర్, హైదరాబాద్.విజయవాడ రోడ్డు 47/5 మైలు వరకు హార్డ్ సర్ఫేస్ రోడ్డును వేయుట	హైవేసు స్పెషల్ డివిజను, విజయవాడ	30—60	6,850	12 నెలలు
2.	భీమవరం, అత్తిలి రోడ్డు పై 0/0 టు 5/0 కు స్పెషల్ రిపేర్సు చేయుట	ఏలూరుడివిజన్	15—30	4,300	6 నెలలు
3.	పామర్రు, పాలకొల్లురోడ్డు పై 50/0 టు 65/3 కు స్పెషల్ రిపేర్సు చేయుట	ఏలూరు	15—30	5,400	6 నెలలు
4.	భీమవరం పిప్పర రోడ్డు పై 0/0 టు 12/3 లో మాన్‌సూన్ డేమేజ్‌కు అర్జంటు రిపేర్సు చేయుట	ఏలూరు	15—30	6,250	6 నెలలు
5.	కోడేరు — పల్లజర్లరోడ్డు పై 8/0 టు 24/0 కు అర్జంటు రిపేర్సు చేయుట	ఏలూరు	15—30	6,000	6 నెలలు
6.	కంకిపాడు—గుడివాడ రోడ్డు పై 10/0 టు 16/0 కు ఫ్లడ్ డేమేజి రిపేర్సు చేయుట	కృష్ణా	15—30	6,000	6 నెలలు

(సం) ఎ. ఆర్. వెంకటనారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఏలూరు.
Ad./1886/63-1

గుణదల గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా, గుణదల గ్రామ పంచాయతి పెస్ట్రిక్టులో ఈ క్రింది పుదహరించిన పనులు నిర్వహించుటకు గాను ది. 30—12—63 వ తేదీన మధ్యాహ్నం 3 గం.లకు. సదరు పంచాయతీ కార్యాలయములో పంచాయతి అధ్యక్షులకేగాని, లేక వారి అనుమతి పొందిన వారికే గాని, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. ఆదేరోజు సాయంత్రం 3 గం. లోపలకుహాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ఎస్టిమేటు వివరములు నిబంధనలు, సదరు పంచాయతి కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ రు	ధరావతు రు
1.	గుణదలనుండి పెద్దమైలు కట్ట వరకు మట్టిరోడ్డు వేయుట	3,400	170
2.	క్రీస్తురాజపురం 1 నెం. బాటనుండి చెరువుకట్ట వరకు మట్టిరోడ్డు వేయుట	3,050	155
3.	నేషనల్ హైవేసు రోడ్డునుండి కాలువ పాలిటెక్నికు వరకు రబ్బీసు వేయుట	2,900	145
4.	మేమలు హైవేసు రోడ్డునుండి పాలబిల్లి వరకు రబ్బీసువేయుట	700	35
5.	రేవు రోడ్డునకు రబ్బీసు వేయుట	225	12
6.	గొల్లల పేటనుండి బోర్డు స్కూలు పోయేవరకు రబ్బీసు వేయుట	900	45
7.	జంగమ నరసయ్య ఇంటినుండి వి. సుబ్బారావుగారి యింటివరకు రబ్బీసు వేయుట	425	22
8.	పుల్లేటి కాలువ నుండి జి. టి. రోడ్డు వరకు మెటలు వేయుట (పేటరి)	2,500	125
9.	చిన్న చెరువునుండి జి. తామస్తి యింటివరకు మెటలు వేయుట	1,700	85
10.	కాలేజి రోడ్డునుండి చిన్న చెరువు వరకు మెటలు వేయుట (పుల్లేటి కాలువ)	1,450	73
11.	గొర్రెముప్పిడివారి వీధికి మెటలు వేయుట	340	17
12.	వాటరుటాంకుకు ట్యాంకుకు 12 పబ్లిక్ కుళాయిలు నిర్మించుట	3,100	155
13.	పిల్లల పార్కునకు పెన్సింగు వేయుట (మొక్కలతో)	2,000	100
14.	చిన్న చెరువువద్ద స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించుట	2,000	100
15.	పెద్ద పీర్ల చావిడిగారి యింటివద్ద వారుకలకు కల్వర్టు కట్టుట	1,000	50
16.	వి. సుబ్బారావుగారి యింటివద్ద వారుకలకు కల్వర్టు కట్టుట	1,000	50
17.	జెట్టి వెంకటరత్నంగారి యింటివద్ద వారుకలకు కల్వర్టు కట్టుట	1,000	50
18.	ఆంజనేయస్వామి దేవాలయం రోడ్డులో ద్రావువాల్సు కట్టుట	600	30
19.	పంపు దిమ్మెలు 10 కట్టుట	400	20
20.	పశువు పానీయముల కొరకు పంపునకు దిమ్మె కట్టుట	80	5

జెట్టి శ్రీరాములు,
అధ్యక్షులు.

కళాసాహిత్య విజ్ఞానవేదిక

వేదాంత సూత్రాలను సనాతన అధునాతన మతాలతో సమన్వయించి చాటిన ప్రజ్ఞాశాలి వివేకానందుడు



గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీనుంచి

గురుదేవ్

ఎవరిని సమాజంమీద వెన్నెలలాగా విరిసింది గురుదేవుని జీవితము. చిరకాలంలో శాన్తి తావులో సంచిన ఆ వెన్నెల ఒకనాడు కన్ను మూసింది, మహాకవి రవీంద్రనాథ ఠాకూర్ అస్తమించారు. 7—8—1941. తేదీ సాయంత్రం ప్రార్థనసమయంలో బాపూజీ సందేశాలనుకొని ఉన్నారు. ప్రార్థనానంతరం ఇలా ప్రసంగించారు:

''దీనబంధు (సి. యఫ్. ఆండ్రూస్) అస్తమించి ఇంకా సంవత్సరమైనా కాకుండానే గురుదేవుడు అస్తమించటం విచారకరమైన విషయము. గురుదేవుని సాహిత్యము నే వంత ఎక్కువగా చదువకపోయినప్పటికీని ఆయన జీవితము సుగంధమును వంటబట్టి నే నెరుగుదును. ఆయనలోనా కెక్కువ పరిచయములేదు. అంతేకాదు—దీనబంధుతో ఉన్నంత లేదు. దీనబంధుతో కలిసి ఉన్నాను, కలిసి ప్రయాణాలు చేశాను, ... గాఢమైనది. దీనబంధువంటి మహావ్యక్తిని గురుదేవ్ తయారుచేయగలిగినారు. గురుదేవుని దీనబంధు గురువుగా భావించేవాడు. గురుదేవుని ద్వారానే దక్షిణాఫ్రికాలో దీనబంధుతో నాకు పరిచయమేర్పడింది. అప్పుడు నాకు ఇరవై మూడు సంవత్సరాలు ఉంటాయి. అప్పటికే గురుదేవునిపేరు ప్రపంచం నలుమూలలా వ్యాపించి ఉన్నది.

''గురుదేవుడు వంగదేశీయుడుకాదు, భారత పుత్రుడు. ఆయన మనస్సు జగత్తంత విశాలమైనది. ఏ ఒక్క భాషయెడల ఆయనకు పక్షపాతంలేదు. అన్నిభాషలయెడల సమానాదరం కలవాడు. ఆయన నైతికజీవనమూ ఆధ్యాత్మిక జీవనమూ చాలాస్వచ్ఛమైనది. ఇందుకు దీనబంధుజీవితమే తార్కాణము. ఏలనంటే, దీనబంధుని ఆలోచనలలోగాని, పనులలోగాని తానుసిత అన్నది నా కెన్నడూ కనిపించలేదు. అతని జీవితము చాలా స్వచ్ఛమైనది. ఈ గురుశిష్యులిరువురు ఎవ్వరినిగాని రవ్వంత నొప్పించినట్లు నే వింతవరకు వినలేదు.

''గురుదేవుని భావన పుస్తకపఠనం ద్వారా అబ్బినదికాదు; ఇతరులవద్ద నేర్చుకొన్నదీ కాదు. హృదయకోణములనుండి వచ్చే ప్రవాహ మిది. ఆయన కావ్యములు, నాటకములు, కథలు చాలా చిన్నవిగా ఉండినా గంభీరభావపూర్ణములై ఉండుటచేత పాఠకులను తన్మయులను చేస్తుంటాయి. ఆయన దేహము విడిచివెళ్ళినప్పటికీని ఆయన ఆత్మ శాంతినికేతనములోనూ, శ్రీ నికేతనములోను ఉండనే ఉంటుంది. గురుదేవుడు సర్వమానవకోటిసేవకై జన్మ నెత్తినాడు. వారి సేవలోనే అస్తమించాడు.''

విశ్వకవియైన గురుదేవుని గూర్చి, విశ్వకుటుంబియైన పితృదేవుడు చెప్పిన ఈ మాటలతో నాటి ప్రార్థన సమావేశము ముగిసింది.

సూత్ర యజ్ఞం

పంచాంగప్రకారం బాపూజీ పుట్టినరోజు భాద్రపద బహుళద్వాదశి, తారీకుల ప్రకారమైతే అక్టోబరు రెండవతేదీ. భాద్రపద బహుళ ద్వాదశి మొదలు అక్టోబరు రెండవ తేదీవరకు సూత్రయజ్ఞదినాలుగా పరిగణిస్తారు. చరఖా బాపూజీకి గుర్తు. అందుచే ఆయన జయంతిని చరఖా జయంతి అనీ, చరఖా ద్వాదశి అనీ పిలుస్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనకు, స్వాతంత్ర్య సంరక్షణకు, సమాజ కల్యాణానికీ చరఖాయే మూలకందమని బాపూజీ విశ్వాసం. ఆయన దృష్టిలో చరఖా అనేది ఒక వృత్తిసాధనము మాత్రమే కాదు, ఒక జీవితవిధానానికి సాధనం. భౌతిక జీవితానికేకాదు, ఆధ్యాత్మిక జీవితానికి కూడా అది సాధనమే. అందుకే చరఖాతో తనకు తాదాత్మ్యం కల్పించుకొన్నారు.

చరఖా జయంతి రోజులలో చరఖా విషయం, వరుసలు అఖండసూత్రయజ్ఞం చేయుటం ఆచారమైంది. 1941 సంవత్సరం, చరఖా ద్వాదశినాడు ఆశ్రమంలో అఖండ సూత్రయజ్ఞం ఆరంభమైంది. అలా దక్కడ వందలకొలది ప్రజలు నిర్విరామంగా వడుకుతున్నారు. ఆశ్రమవాసులతోపాటు ఇతర నిర్మాణ కార్యక్రమం సంస్థలవారూ, సేవాగ్రాం ప్రజలు కూడా నాటి యజ్ఞంలో పాల్గొన్నారు.

ఆనాడు ఆశ్రమంలో ఉన్నవారూ, వచ్చినవారూ బాపూజీకి నమస్కరించి వారి ఆశీస్సులు పొందుతారు. సేవాగ్రాం ప్రజలు మహాత్ముని దర్శనంకోసం చాలామంది వచ్చారు. వారి నుద్దేశించి గాంధీజీ ఈ నాలుగుమాటలు చెప్పారు:

''ఈ రోజు వందలకొలది పిల్లలూ, పెద్దలూ వృద్ధులూ పట్టుదలతో పన్నెండు గంటలపాటు వడతెగకుండా, ఒకేచోట వడకటం చూచాను. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇంతటిలోనే నా స్వప్నం సంపూర్ణంకాదు. మీరందరూ ఐకమత్యంతో పనిచేస్తే నాస్వప్నం ఒక్క సంవత్సరం లోనే ఫలిస్తుంది.

''సేవాగ్రామంలో ఖద్దరు తప్ప ఇతర వస్త్రాలకు తావేవుండకూడదు. అలా జరిగి, అంబరామేసం ఖద్దరే కట్టేరోజుకోసం మన మందరం ఎదురుచూడాలి.

''మాసేవకై ఆశ్రమవాసులుసర్వదాసిద్ధంగా ఉన్నారు. అయితే, మీరు పరిపూర్ణులని నే నంటంలేదు. వీరిలోనూ కామక్రోధాదులున్న మాట నిజమే. కాని, ఏ ఘడియలో వీరిసేవ మీకవసరమైనా వెనుదీయరు. మీకు సేవచేయటానికే సర్వస్వాన్నీ త్యజించివీరందరూ నావద్దకు వచ్చారు.''

ఈ హితవు ప్రధానంగా గ్రామస్థుల కొరకుద్దేశించబడినా, అందులో తమ కెలాటి హెచ్చరిక ఇమిడివుందో, బాపూజీకి తమపై ఎంతటి విశ్వాసమున్నదో ఆశ్రమవాసులు అవగతం చేసుకొన్నారు. సర్వప్రజా మర్మములు గుర్తెరిగిన ఆలంబడిని, హొసంగా దేవునివంక చూచినట్లు చూచారు.

శరీరం సేవకొరకు

తత్త్వవేత్తలు, ప్రవక్తలు, భక్తులు, అనేకులు మానవులకు దారి చూపించారు. బాపూజీ చూపిన దారి కర్మమార్గం. ఈ మార్గం జీవితం లోనే ఉంది. బ్రతుకుబాటలో జవి అనేది ఎప్పుడైతే సేవగా పరిణమిస్తుందో అప్పుడాదారి దివ్యపథంగా మారుతుంది. ఇదే గాంధీపథం. మనర్షి పీఠమూ ఈ దారినే ఆయన నడిచి వెళ్ళారు. ఇప్పుడాయన పాదముద్రలు వెతుక్కుంటూ మానవజాతి ముందుకు నడిచి పోవటానికి ప్రయత్నిస్తున్నది.

అన్నిటా బాపూజీనే ఆదర్శంగా పెట్టుకొన్న

(మిగతా 7 వ పేజీలో)

ప్రపంచ వ్యాప్తంగా జరుగుచున్న శ్రీ వివేకానందస్వామిశతజయంతిఉత్సవాలుఈమాసాంతంతోగా పూర్తి కానున్నవి. వివేకానందుని విశిష్టతనుగూర్చి వ్రాయడానికి ముందు వారి గురువైన శ్రీ రామకృష్ణపరమహంసగారిని గూర్చి కొంత యోచింప వలసి యుంటుంది. హిందూమతమును పునరుద్ధరించిన నవీనులలో శ్రీ రామకృష్ణ పరమహంస యొకరు. పెద్ద పండితుడు, మహా శాస్త్ర వేత్త కానీ రామకృష్ణుడు పూజారిగా జీవితము ప్రారంభించి, మహాత్ముని లోకము, జ్ఞానినా జీవితం పరిసమాప్తిచేశారు, భక్తుడు జ్ఞాని అయ్యాడు, ద్వైతి అద్వైతి అయ్యాడు. సనాతన, అధునాతనాల మంచిని సమీకరించాడు. శ్రీరామకృష్ణుని జీవితం, బోధలు సమీక్షిస్తే అందు ముఖ్యంగా అయిదు సూత్రాలు బయట పడతాయి. ఒకటి:భగవత్సాక్షాత్కారం ఒక్కటే మతముల ప్రధాన సారాంశం. రెండు: ఆ సాక్షాత్కారానికి వివిధ మతాలు చూపిన్న మార్గాలు మాత్రమే. మూడు: భక్తి, జ్ఞాన మార్గాలు ఒకే గమ్యాన్ని చేరుతాయి. నాలుగు: ప్రేమ మార్గం ప్రస్తుత కాలంలో ఆచరణీయమై సమస్థలైన మార్గము. అయిదు: భగవత్సాక్షాత్కారంపొందని అజ్ఞానుల బోధ అల్పోపయోగం లేదు. ఉత్కృష్ట జీవితాన్ని గడిపిన పరమహంస ప్రత్యక్ష జీవన ప్రభావం వివేకానందునిపై పడింది. వారిలక్ష్యాలను సంపూర్ణంగా అలకరించుకొని, ఆ దివ్య సత్యాలను నలు మూలలా వెదజల్లడానికి ఆయన సిద్ధ పట్టాడు. ఆయన పరమ హంసకు వారసుడు.

శ్రీ వివేకానందునికి గల ఆంగ్ల భాషా పరిజ్ఞానం వారి సందేశం పాశ్చాత్యదేశాలలో వ్యాపించ డానికి ఎంతైనా సహకరించింది. వారి ఇంగ్లీషు భాష, వాగ్ధోరణి అద్వితీయం. దానిలో శ్రోతలు మంత్ర ముగ్ధు లయ్యారు. వారు ఎక్కడ ఏ ఉపన్యాసంలో తగాచి ఉపయోగించారు, వారి ధోరణి శ్రోతల హృదయాలను హత్తుకుపోయింది. ఈ నాటికి గూడా సంస్కృత భాషా పరిజ్ఞానం లేని, ఆంగ్లభాష నభ్యసించిన అనేక నవీనుల మనస్సు వేదాంతబోధలపై పు ఎక్కుటకు వివేకానందుని ఉపన్యాస సంపుటులు, రచనలు సహకరిస్తున్నాయి. వారి భాషా ప్రశస్తిని చవిచూచినవారు వారి గ్రంథములు ఆమూలాగ్రం చదివే వరకు విడిచి పెట్టలేరు. వారి శైలి అటువంటిది.

శ్రీరామకృష్ణుడు ప్రవచించిన సర్వమత సమత్వమును శ్రీ వివేకానందులు విపులీకరించారు. ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత—ఈమూటిని ప్రస్థానత్రయం అంటారు. వీటిపై ప్రముఖ ఆచార్యులైన శ్రీ శంకర, రామానుజ,మధ్వాచార్యులు వ్రాసిన భాష్యాలే అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత మతాలుగా రూపొందాయి. ఆయా మతాల అనుచరులమధ్య విభేదాలు ప్రబలడం సహజం. ఈ మూడు మతాలకు సమన్వయపద్ధతి అర్థం చెప్పిన మహనీయుడు వివేకానందుడు. భగవంతుని సేవలో ద్వైతంగా ప్రారంభమైన జీవుడు క్రమేపీ విశిష్టాద్వైతం చవిచూచి, ఆఖరికి అఖండ అద్వైత స్థితిలో పరిసమాప్తి కాగలడని వివేకానందుడు ప్రవచించాడు. ఈ మూడుమార్గాలు అవస్థాభేదాన్ని మాత్రమే సూచిస్తాయి, కాని అంతిమ లక్ష్యం అద్వైతానుభూతియే.

వివేకానందస్వామి దృష్టిలో హిందూమతం—విజాతికి వేదాంతమతం—ఒకజాతికి, కాలానికి, దేశానికి చెందినది కాదు. వేదాంతసూత్రాలు సర్వ కాలాలకు, సర్వదేశాలకు, మానవులకు వర్తిస్తాయి.విభిన్న మతాల తత్త్వం అందరి అంతర్గామే. సనాతన వేదాంత ధర్మాన్ని శ్రీరామకృష్ణుని ప్రత్యేక అనుభవాల దృష్ట్యాపునర్నిర్వచనం చేసి దాని ప్రపంచవ్యాప్తతను ఎలుగెత్తి చాటిన ప్రథమ భారతీయుడు శ్రీ వివేకానందుడే. జాతీయ చైతన్యాన్ని, అంతర్జాతీయ ప్రేక్షణంతో అన్వయించాడు. 1893 సెప్టెంబరు 11వ తేదీన చికాగోనగరంలో జరిగినప్రపంచ మతాలవారి పార్లమెంటు శ్రీ వివేకానందుని ప్రతిభను విదేశాలవారికి బహిర్గతంచేసింది. వివేకానందుని సర్వసమన్వయ శక్తివల్ల నేవేదాంత సిద్ధాంతాలు పశ్చిమ దేశాలలో గట్టి పునాదులు ఏర్పరుచుకొనగలిగినవి. ఇతర మత ప్రచారకులు తమ లోటుపాట్లను తెలుసుకొన కలిగినారు. శ్రీరామకృష్ణునిసూత్రాధారంగా అన్ని మతాలు ఒకే చెట్టు యొక్క వివిధ శాఖలు మాత్రమేనని శ్రీ వివేకానందుడు ఋజువు చేయగలిగినాడు. ఈ రీతిగా అంతరంగిక విభే

రచన:
శ్రీ తాడిమళ్ల జగన్నాథస్వామి

దాలను విస్మరింపజేయుటయేకాక, పశ్చిమదేశాలవారిని సన్నిహిత పర్చకల్గినాడు. వివేకానందుడు శ్రీ శంకరాచార్యులవారిమేధ, బుద్ధ భగవానుని హృదయం తనకు కావాలని కోరు కొన్నారు. అవి రెండు ఉండ బట్టే సర్వ సమగ్రమైన వేదాంతసూత్రాలను, సనాతన అధునాతన మతాలతోసమన్వయించి ప్రాక్పశ్చిమ ఖండాలలో చాటకలిగినారు. ఇదే వివేకానందుని అపూర్వ సృష్టి. వారు తమ మేధా సంపత్తితో వేదాంత మును శాస్త్ర దృక్పథంలోనిర్వచించి దానిని సర్వ మానవ సౌభ్రాతృత్వానికి దోహదకారిగా వెదజల్ల గలిగినారు. వివిధ మతాలను, దేశ భావాలను సమన్వయ పరచుటయే గాక, వారు వివిధ యోగాలను సమన్వయించారు. భక్తి యోగం, రాజయోగం, జ్ఞాన యోగం, ఒకే మూల యోగం యొక్క రూపాంతరాలుగా వారు చిత్రీకరించారు.

వివేకానందుని బోధలలోని రెండవ విశిష్టత వారుప్రబోధించిన నిర్భయత.బలహీనత భయానికి మూలం. బలహీనత ఏ రూపంలో వున్నను దానిని వారు ఖండించారు. 'నాయమాత్మా బలహీనేన లభ్యః' అను అనుసూక్తిని వారు పదే పదే ఉదహరిస్తూ భీరికి భయపడనవసరంలేదని హెచ్చరించారు. మానవుని మానసిక దౌర్బల్యానికి, అధోగతికి బలహీనతయే ముఖ్యకారణం. పాపాత్ముడననే భావంగాని,నిరాశావాదంగాని మానవునిలో ప్రబలిననాడు అతడు సర్వ నాశనం అవుతాడు. ప్రతి మానవునిలోను దివ్యత్వం వుంది. మానవులంతా భగవత్స్వరూపులే. ఈ దివ్యత్వం మేల్కొల్పిననాడు మానవుడు సర్వశక్తి సంపన్నుడవుతాడు. అట్టి వాడే ఏ మహత్కార్యాన్నైనా నిర్వహించ గలడు. మానవులలోని దివ్యత్వాన్ని మేల్కొల్పిన నవీన ప్రవక్తలలో శ్రీ వివేకానందుడు ఒకడు.

పాశ్చాత్య దేశాలలోని తన అనుభవాన్ని పురస్కరించుకుని శ్రీ వివేకానందుడు మనకు కొన్ని గుణపాఠాలు సూచించారు. విదేశాలలోగల సంఘటితశక్తివల్లనే వారి, ఐశ్వర్యం ఆధారపడివుంది. జాతి ఔన్నత్యానికి సంఘీభావం అవసరం. ఛిన్నాభిన్నాలుగా చీలిపోయిన జాతి ఏ పని చేయలేదు. దానికి శిక్ష బానిసత్వమే. విదేశ పాలనలో నాడు ఉండిన బానిసత్వం తొలగవలెనంటే దేశం అంతా ఏకత్రాటిపై సంఘీభావంతో ఉండాలని వారు ఉద్బోధించారు. అన్ని తరగతులవారు అభివృద్ధి పొందాలి. సంఘంలో వెనుకబడిన బీద ప్రజానీకం పైకిరావాలి. స్త్రీలకు, పురుషులతోపాటు సమాన ప్రతిపత్తి ఉండాలి. అప్పుడే యావత్తు జాతి అభివృద్ధి పొందుతుంది. పాశ్చాత్య దేశాలలోని ఐక్యజీవనాభావం, స్త్రీ, పురుష సమాన ప్రతిపత్తి, బీద జనోద్ధరణయందు వారికి గల ఆసక్తి వివేకానందుని ఆకర్షించాయి. ఆ సద్భావాలను మన దేశంలో వెదజల్లి జాతి ఉద్ధరణకు పూనుకొన్న ప్రథమ సన్యాసాశ్రమంలోని వ్యక్తి వివేకానందుడే. దరిద్రనారాయణుని సేవకు దీక్ష పూనిన ప్రథమ సేవకుడు ఆయనయే. సేవను లక్ష్యంగా పెట్టుకొని మఠాన్ని, ప్రచార సంస్థలను (మిషనులు)వారేర్పరచారు. దరిద్రనారాయణ సేవకు నడుంకట్టిన ఈ మహాపురుషుని లక్ష్యం గాంధిమహాత్మునికి ఆదర్శప్రాయంఅయింది. వివిధదేశాలలో వెలసిన మిషన్లు, సంస్థలు వివేకానందుని సంకల్పబలానికి స్మృతిచిహ్నాలు. సాంస్కృతికంగా మన దేశం వెనుకట్టుకు కూర్చొన లేదనియు, స్వజాతి ఉద్ధరణ ద్వారా అభివృద్ధిలో ఉన్న దేశాలలోమన దేశం కూడా సరిసమానత్వం పొందాలని వారు ఆశించారు. వేదాంత సూత్రాలను నిత్యజీవితంలో పాటించడం ద్వారా జాతి సమున్నతి కొనసాగ గలదని వారు ఆశించారు. ప్రాక్పశ్చిమ దేశాల మేలు భావాల సమన్వయంచేశారు.సన్యాసాశ్రమం స్వీకరించినవ్యక్తికి బాహ్య జగత్తుతో సంబంధం ఉండనేరదనే భావాన్ని వారు ఖండించారు. త్యాగం, సేవ—ఈ రెంటి ద్వారా నిజమైన సన్యాసి కాగలడని వారు నిరూపించారు. మానవ సేవ, మాధవసేవ ఒకటేనని వారు చాటారు.

విదేశాలలో ఉపనిషద్వాణి వెదజల్లిన సాంస్కృతిక రాయబారి వివేకానందుడు. స్వదేశంలో సేవ, సంఘటిత భావాలను ప్రచారంచేసిన మానవ సేవకుడు ఆయన. సర్వ దేశాలసిద్ధాంతాలను, భావాలను, వివిధ యోగాలను, మతాలను, శాస్త్రాలను సమన్వయ పరచిన విశిష్ట వ్యక్తి శ్రీ వివేకానందస్వామి. వారి ప్రవచనాలను ఆచరణలో పెట్టుకొంటూ మన జీవితాలను తదనుగుణంగా తీర్చి దిద్దుకోవడమే మనము వారికి నిర్మించగల శాశ్వతస్మృతిచిహ్నం.

దేశభక్తి

మహాకవి భారతి గీతలకు అనువాదం

I

కొట్టవోయి భేరీ దిక్కులు
మ్రుట్టి రణింపగ —కొట్టవోయి భేరీ!

భయమనే దయ్యాన్ని పారతోలాములే
పాతిపెటాములే ఆ – బద్ధ మను సర్పాన్ని-
బ్రహ్మవిద్యాలయద్వారాలు తెరిచేటి
వేదార్థ కుంచికను వెదికిపెట్టాములే —కొట్టవోయి భేరీ!

భానుకిరణాలలో స్నానాలుచేశాము
సత్య మను వెలుగుకై చలితీర్చుకొన్నాము
ప్రాణికోటిని మింగు రాకాసిమృత్యువును
దూరదూరంబుగా త్రోసి తరిమాములే —కొట్టవోయి భేరీ!

హంసలును కాకులును ఎలులును ఆడులును
అన్నియును ఏకమే అందరును మనమే
స్వేచ్ఛలో మనచూపు శివతాండవము చెయ
ఆనందమును చిత్త మాకాశమున నాడ —కొట్టవోయి భేరీ!

II

పండు వెన్నెలలోన భాసింపగా జగము
శరణుజొచ్చితి మహోజ్జ్వలమతల్లికను.

ఇంద్రియంబుల నడచి
ఇచ్ఛలన్ని త్రెంచి
తల్లి పాదాలపై తలవాల్చి తుదకు
శరణు జొచ్చితిని......

పలికింది ఆ తల్లి పరమార్థముగ నిట్లు:
"సేవింపవోయి నను సిద్ధించు నీ బతుకు
కావింపవోయి నీ కర్మకలాపములు
త్యజియింపవోయి తత్ఫలభాగ్యభోగ్యములు"

★

తరిమివేసింది నా పాపపాపములెల
పట్టి కట్టింది నను భక్తిపాశములతో
ఆనేక శీతాచలాంతభూనిభములను
స్వారాజ్యచక్రమున్ సాహిత్యవీథులను
చూపి ఉపదేశించింది
శుద్ధసేవాదీక్ష.

—రాయప్రోలు సుబ్బారావు

అహోబల పండితుని కళిందీకన్యా పరిణయం

'కవి శిరోభూషణమ్' అనే పేరుతో నన్నయ్యని ఆంధ్రశబ్ద చింతామణికి భాష్యరూపమైన వ్యాఖ్య వ్రాసిన వైదుష్య మహాబలుడు లాక్షణికకవులలో మిన్నగా పేర్కొన్నవాడు. అహోబలుడు.

'గట్టిగ నభినవ నన్నయ
భట్టాచార్యాభిధానమును బిరుదాంకం
బిట్టిట్టనక వహించిన
దిట్టను నను బోలగల సుధీమణులేరీ' —

అని గట్టిగా చెప్పుకొన్న దిట్ట. అయితే యీ బిరుదు అహోబలపండితునకు ఎప్పుడు—ఏవిధంగా వచ్చిందనడానికి ఆధారమేమీ చెప్పలేము. ప్రకృత వ్యాసానికి మూలకందమైన కావ్యం ఆశ్వాసాంత గద్యంలో యీ బిరుదు ఉన్నది. అలాగే కవి శిరోభూషణంలోనూన్నూ. ప్రస్తుతం ఉపలభ్యమానములు ఈ పండిత కవి గ్రంథాలు యీ రెండే. యీ స్థితిలో పై బిరుదు యీ రచనలకు ముందే వచ్చిఉండాలనేది నిర్వివాదం. యీ బిరుదుతోపాటు.

'కవి మహోపాధ్యాయ' — అనేదికూడా వుంది. దానా దీనా యీ అహోబల పండితుడు పదునేడవ శతాబ్దం సగం అయిన తరువాతినుంచి యీనాటి వరకూ జరిగిపోయిన కాలంలో ఆటు పండిత వైభవంలోనూ యిటు కావ్య రచనా ప్రభావంలోనూ అనన్యసాధ్యుడు అని చెప్పడానికి ఏ అభ్యంతరమూ వుండదని అనే నేననుకుంటాను. కేవలం లక్షణ గ్రంథాలు వ్రాసినంత మాత్రాన వ్యాకరణయందుమైన కవిత అల్లలేరని కొందరు అంటారు. అది యుక్తికి సరిపోతుందేమో గానివారి గ్రంథాలు చదివాక అది ఎరువైన పోతుందని అనడానికి నన్నయపాత్యుని భారత రచన, ఆలాగే కూచిమంచివారి గ్రంథాలు. సూరకవి కవిజన రంజనం వగైరా తిరుగులేని సాక్ష్యం యిస్తున్నాయి.అహోబలపండితుని విషయమూ అంతే. అనంతామాత్యుడు ఛందోదర్పణం వ్రాశాడు. మరి ఆ లాక్షణికుని కవిత భోజరాజీయంలో ఎంత గుంభనగా, ఎంత ముద్దుగా వుందో వేరే చెప్పాలా? అహోబలుని కవిత కూడా ఆలాగే యీ చిన్ని కావ్యం కాళిందీకన్యా పరిణయంలో అంత ముచ్చటగా, అంతకన్న పట్టుగా, దిట్టంగా కన్పిస్తుంది.

అభినవ నన్నయభట్ట బిరుదం, కవి మహోపాధ్యాయ బిరుదం అహోబల పండితుడికి వున్నట్లు పైన చెప్పాను. పై బిరుదాలు రెండున్నూ, కవిశిరోభూషణం, కాళిందీ కన్యా పరిణయం అనే గ్రంథాలు వ్రాయకముందే యీయనకు వున్నట్టు తెలుస్తున్నది అన్నాను. అయితే యీ బిరుదాలు ఎంతవరకు సార్థకము లయాయి అనేది ఒక జిజ్ఞాసగా ఆయన రచనలను చదివి తెలుసుకోవలసి వుంది. కొందరి బిరుదాలు నేతి బీరకాయల్లాగా వారితో వెళ్ళిపోతాయి.

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

అవి ఎందుకు వున్నట్టో తెలుసుకోలేము. కొందరికి ఆ బిరుదాలు బంగారానికి వెలిగారంలాగా చక్కగా అతుక్కుంటాయి.

'పుణ్యైశ్వర్యశో లభ్యతే' —

నన్నయ తన శక్తి సామర్థ్యాలను (భాష్య)... యూనికి సంబంధించి భారత పీఠికలో ఒక సీస పద్యంలో 'తన కుల బ్రాహ్మణు'— ఇత్యాది చెప్పుకోవడం పతితులకు విదితమే. ఇందు మించు ఆ లక్షణాలన్నీ ఆయన రచనలో కానవస్తాయి. చింతామణి రచన ఆయనను శబ్దశాసనుణ్ణి చేసింది. ఆలాగే అహోబలుడును తన మేనమామవద్ద శాస్త్రాలన్నీ క్షుణ్ణంగా చదువుకున్నాడు. జన్మతః ప్రతిభాశాలి. ఆ శాస్త్రాలన్నీ గుర్వనుగ్రహం వల్ల ... పట్టాయి. పైగా శ్రీవాహోపాసకుడు. ఆ యమ్మ ... కటాక్షకల్ప (దయాం కటాక్షించటంతో బంగారానికి తావి అబ్బినట్టు పాండిత్యానికి కవితాశక్తి తోడైంది. ఆటు ఉద్దండ పండితుడూ, యిటు మహాకవి అయాడు.

కాళిందీ కన్యా పరిణయంలో యీ సర్వశాస్త్ర పాండిత్యం అడుగడుగునా కొట్టవచ్చినట్టు కనిపించుతుంది. ఆ మేనమామ సామాన్యుడు కాడు.

'ఏ మహాత్ముని దర్శింప వెనుగు నక్క

(మిగతా 8 వ పేజీలో)

నందివాహనారూఢులైన ఉమామహేశ్వరులు—(అలంపూర్)

కృష్ణదేవరాయల కళింగ యాత్రలో రాణా జగదేవరాయలు పాల్గొనెనా?

కృష్ణదేవరాయలు క్రీ. శ. 1509 వ సంవత్సరమునవిజయనగరసింహాసనమునధిష్ఠించెను. రాజ్యభారమును వహించిన పిదప, మొట్టమొదట దక్షిణదేశమున కావేరీతీరమందుండిన ఉమ్మత్తూరు, శివసముద్రము మొదలగు దుర్గములను జయించి, ఆ ప్రాంతమున తమ అధికారమును సుస్థిరము గావించి క్రీ. శ. 1512 లో విజయనగరమునకు మరలి వచ్చెను.

ఆవల ఉదయగిరి మొదలగు దుర్గములను వశమం దుంచుకొని పాలించుచుండిన తమ ప్రబల శత్రువైన ప్రతాపరుద్రగజపతిని జయించుటకై బయలు వెడలెను. ఉదయగిరి, కొండవీడు, కొండపల్లి, రాజమహేంద్రవరము మొదలగు స్థలములందు గజపతిని ఓడించి, ఆ దుర్గములను స్వాధీన మొనర్చుకొని తుదకు గజపతి రాజధానియైన కటకమును గూడ ముట్టడించెను. ప్రతాపరుద్రునిపూర్తిగా నోడించి, ఆ నగరమును దహించి, క్రీ. శ. 1518 లో రాజధానీనగరమునకు మరలి వచ్చెను. ఉదయగిరితో ప్రారంభమయి ఈ దిగ్విజయయాత్ర ఒకేసారి పూర్తిగాక, తడవలు తడవలుగా సాగి, కొన్ని సంవత్సరములు పట్టినట్లు శాసనములనుండియు, మనుచరిత్రాది గ్రంథములనుండియు దెలియుచున్నది.

ఈ దండయాత్రకు రాయలవెంట నతనికొలువున నుండిన ప్రముఖ సామ్రాజ్య సామంత రాజులందరు వెడలియుండినట్లు దెలియుచున్నది. కాని, ఆ సమయమునందు చాల ప్రఖ్యాతియోధుడుగా నుండిన రాణా జగదేవరాయలు కూడ యీదండయాత్రలో పాల్గొనియుండెనా? యను విషయమున భిన్నాభిప్రాయము లున్నవి. విజయనగర సామ్రాజ్య చరిత్రములో జగదేవ రాయల వంశమువారి చరిత్ర యొక్క తేజోవంతమయిన ఘట్టము. అందువలన ఈ భిన్నాభిప్రాయములను గురించి చర్చించి, యథార్థమును దెల్పు నుద్దేశ్యముతో ఈ వ్యాసము వ్రాయబడినది.

కృష్ణరాయలతో కళింగ దండయాత్రకు వెళ్ళియుండిన సామంతరాజులలో రాణా జగదేవుడు కూడ నుండెనని రాయవాచకము తెలియజేయుచున్నది. రాయవాచకకర్త ఈ దండయాత్రకు వెడలిన రాయలరాణువపంక్తులను జెప్పిన పిదప సామంతరాజులను గూడ పేర్కొనుచు, ''అయ్యవారుమలక, అంకుశఖానుడు, రాణా జగదేవు, గని తిమ్మప్పనాయుడు, రాయూరి రామనాయుడు, పెమ్మసాని చినతిమ్మనాయుడు ... మొదలైన వారున్నూ'' దిగ్విజయయాత్రకు వెడలిరని చెప్పియున్నారు.

కృష్ణదేవరాయల కళింగ జైత్రయాత్ర ను గురించి వ్యాసమునందు ప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు, రాయవాచకములో రాయలు యుద్ధమునకు వెళ్ళియుండినట్లు చెప్పబడియుండు సామంతరాజులను గురించి వ్రాయుచు, ''మొదలైన వారున్నూ'' దండయాత్రకు బయలు వెడలిరని చెప్పియున్నారు. కాని, పై పేర్కొన్న వారిలో అయ్యవారు మలిక, అంకుశఖానుడు ఈ ఇరువురు సదాశివరాయల కాలమున నుండిరి. ... నాయుడు, అచ్యుతరాయల కాలమువాడు. ... కృష్ణరాయల కాలమున నుండెనని ... యాధారమును లేదు ... రాణా జగదేవుడు కృష్ణరాయల కాలమున రాయల కొలువున లేడు. గోలుకొండ సుల్తాను కుల్లీ కుతుబుశాహ కొలువున నుండెను. జంషీదు కుతుబుశాహ మరణము వరకును వరకు కుతుబుశాహ వాళ్ళకుండి యుండెను. ఇబ్రాహిం కుతుబుశాహు గోలుకొండ సింహాసనము నధిష్ఠించిన పిమ్మటగాని విజయనగర రాజ్యమును చేరలేదు. (మూ. భారతి 1950, జూన్ పు 614) అని వ్రాసియున్నారు.

దీనినుండి రాణా జగదేవుడు రాయలతో కళింగ యుద్ధమునకు వెడలలేదనియు, తుద కతడు రాయసామంతుడుకూడ కాడనియు, రాయవాచకములో చెప్పబడియుండు విషయము నిజము కాదనియు దెలియుచున్నది. అందువలన నీ రెండు అభిప్రాయములలో నేది యథార్థమో కనుగొనవలసి యున్నది.

ఈ సమయమున జగదేవరాయలను గురించి క్రీ. శే. కె. వి. లక్ష్మణరావుగారు చెప్పియుండు

రచన:
శ్రీ కె. ఎస్. కోదండరామయ్య

విషయము నీ యథార్థ నిరూపణమునకు గొంత వరకు దోడ్పడుచున్నందున నా విషయమును నిచ్చట వ్రాసెదను. మహమ్మదీయ మహాయుగమను గ్రంథమందు రావుగారు గోల్కొండ సుల్తానుగనుండిన జంషీద్ కుతుబ్ శాహును గురించి వ్రాయునప్పుడు ''ఇతనియొద్ద జగదేవరావను మరాటి సర్దారుడు సర్వాధికారియై ... యుండెను'' అనియు, మరల ఇబ్రాహిం కుతుబ్ శాహును గురించి వ్రాయునప్పుడు ''ఇబ్రాహిము ... కాలములో మహారాష్ట్రులు ప్రబలిరి. రాజ్యసంపాదనములో నితనికి జగదేవరావు అను మరాటీ సరదారుడు సహాయుడుగా నుండెను. అందుచే శాహు యితనికి ముఖ్యమంత్రిత్వ మొసగెను. రాయరావను మరియొక సరదారుడు ఇతనియొద్ద నే ఘనత కెక్కెను ... అదిచూచి తురుష్క సరదారు లోర్వక శాహును ... చాడీలు చెప్పసాగిరి. అందుపై శాహు రాయరావును జంపించెను. జగదేవరావు తన సైన్యమును వెంట దీసుకొని గోలుకొండనుండి పారిపోయి, ... దోచుకొనుచు నిజాంశాహు యొద్దకు బోయెను. అచ్చట గొన్నిదినములుండి జగదేవరావు మరల కుతుబ్ శాహి రాజ్యములోనికి వచ్చెను. అతని వెంట మరాటే, అరబ్బీ, ఇరానీ, హబ్షీ సైన్యము లుండెను. కుతుబ్ శాహు అతనిమీదికి ముస్తాఫాఖానును బంపెను. ఆ యుద్ధములో జగదేవుని తమ్ముడగు ... చచ్చెను. అంతట జగదేవరావు విజాపురము నొద్దకు బోయెను. ఇబ్రాహిం కుతుబ్ శాహు, హుస్సేన్ నిజాంశాహులు కలిసి విజాపురముమీదికి దండు వెడలిరి. అప్పుడు విజాపురమువారు రామరాజుయొక్క సాహాయ్యమునుగోరగా ఆతడు రామరాజు తన తమ్ముడైన వెంకటాద్రిని సాయముగాతోడును బంపెను. వెంకటాద్రి జగదేవరాయలును గలిసి, కుతుబ్ శాహు, నిజాంశాహుల పై ... దండెత్తిరి. తెలుగుసీమలోని నాయకుల సాహాయ్యము బొంది జగదేవరావు ఆంధ్రదేశములోని ... దుర్గములను సాధించెను. అందు చేత కుతుబ్ శాహు భయపడి జగదేవునితో గలిసి, పానగల్లు అను దుర్గములనిచ్చి యాతనితో సంధి జేసికొనెను. ఈ జగదేవరావుచరిత్ర మన కింత వరకే తెలియును. తరువాతి చరిత్ర తెలియదు. శివాజీ కాలములో స్వాతంత్ర్యలాభమునకై జరిగిన యత్నమునకు నీ జగదేవరావు చరిత్రపూర్వ రంగమని చెప్పవలసి యున్నది.'' (మూ. మ. యుగము, పు. 243, 244) అని వ్రాసియున్నారు.

రెండు హీరాను దొరగారుకూడ 'ఆరవీడు వంశ చరిత్రము' అను గ్రంథమందు జగదేవరావును గురించి యించుమించు నీ విషయములనే చెప్పియున్నారు. ఒకచోట వారు క్రీ.శ. 1558 వ సంవత్సరం అహమద్ నైజాంశాహతో జరిగిన యుద్ధ కారణమును రామరాయలకును, గోల్కొండ సుల్తానగు ఇబ్రహీం కుతుబ్ శాహుకును చిరకాలముగ నుండిన మైత్రి భగ్నమయ్యెననియు, నాపిదప రామరాయలు జగదేవరావు మరియుఅన్నిల్ ముల్కులతో తన తమ్ముడైన వెంకటాద్రిని గోలుకొండ రాజ్యములోని దక్షిణప్రాంతములను ఆక్రమించుకొనుటకై గొప్ప సైన్యముతో పంపెననియు, ఇంతేకాక పిదప తోడుగ్గ తన మేనల్లుని జియుతిమ్మరాజును గూడ గొప్ప సైన్యముతో దేవరకొండ, మరియు ఇంద్రకొండ దుర్గములను పట్టుకొనుటకై పంపెననియు, మూడు యుద్ధములు జరుగుచుండగా నాలుగునెలలపిదప జగదేవరావు పానగల్లు, రావెలకొండ, గుణపుర దుర్గములందు రామరాయలకు ముట్టజెప్పవలసి ఆ దుర్గాధిపతులైన నయ్యవారి నాయకులను ప్రోత్సహించెననియు'' వ్రాసియున్నారు. (చూ. ఆ. వం. చ. పు 95)

"The second campaign of Vijayanagar (in 1558 AD) marks the end of friendship between Rama Raya and Ibrahim KUTB Shah of Golconda.... Rama Raya despatched his brother Venkatadri along with Jagadeva Rao and Ain-ul-Mulk to invade the Southern Districts of Golconda.... Rama Raya sent his son-in-law Jotum Rao also.... against Devarakonda and Indrakonda.... Four months were occupied in the three operations, till Jagadeva Rao induced Naigwaris of Pangal, Ravilkonda and Gunapura to deliver up the forts to Rama Raya. At the same time, Kasi Rao, made

(మిగతా 6 వ పేజీలో)

బాక్లా
384 గ్రాముల పట్టి వెల రూ. 3/-
ది బాకలా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్.

కృష్ణదేవరాయల కళింగ యాత్రలో...

[5 వ పేజీ తరువాయి]

over the keys of Indrakonda." (Vide Aravidu dynasty. P. 95).

హీరాసుగారు సుదాకుచోట, ఇబ్రాహీంకుతుబ్ శాహాకు యుద్ధములో తనకు సంభవించిన యాపదను గ్రహించెననియు, అంతేకాక, తన దుర్గములం దంతటను నైగ్వారీకులనువారే అత్యధికముగను, ప్రబలముగను నుండుటను గ్రహించెననియు, మరియు వారి నాయకుడగు జగదేవరావు విప్లవ చర్యలను రామరాయ లంగీకరించుటయు గ్రహించి, నైగ్వారుల యధికారమును అంతమొందింప నిశ్చయించి, ఈ కార్యములో మొట్టమొదటిరిగా, కాశీరావును జంపి వేయుటకు ప్రయత్నించెననియు, ఈ విషయమును గోలుకొండ దుర్గములో నైగ్వారీకాధికారిగ నుండిన సూర్యారావు యెట్లో తెలిసికొనెననియు వ్రాసియున్నారు. (చూ. పు. 96)

" Ibrahim considered that his situation during the last war had been very grave. In the garrisons of the forts in the kingdom were composed of Naigwaris: and their Chief Jagadeva Rao, when received the approval of Rama Raya, in his rebellion against him, they all became disloyal. His first step in this matter was the execution of Kasi Rao, who had been connected with the last rebellion. Suria Rao, the commandant of the Naigwaris in the fort of Golconda.... discovered the Sultan's intentions,..." (Vide P. 96).

ఇంతవరకు జెప్పియుండువిషయములనుండి శ్రీ శేషంకటరమణయ్యగారు గోలుకొండ కుతుబుశాహా కొలువులోనుండి, ఆ పిదప విజయనగర రాజుల జేరెననిజెప్పియుండుజగదేవరావు,మరియు శ్రీ లక్ష్మణరావుగారు హీరాసు పండితుడు చెప్పియుండు జగదేవరావు వీ రిరువురును నొకే వ్యక్తి యని స్పష్టముగా దెలియుచున్నది. ఇంతేకాక, లక్ష్మణరావుగారు ఈ జగదేవరావు మరాఠా వంశపువాడనితెలిపియున్నారు. హీరాసుగారుకూడ ఈతడు 'నయాగ్వారీ' కులమునకు జెందినవాడని జెప్పియున్నారు. ఈ "నయగ్వారీ" యనునది మరాటావారిలో నొకతెగ యని తెలియుచున్నది. అందువలన జగదేవరావు మహారాష్ట్రుడనుట నిజము. లక్ష్మణరావుగారు చెప్పియుండునటుల నత డొక మరాటా సరదారుడు.

జగదేవరావు మరియు రాణాజగదేవు ఒక రేనా?

ఈ జగదేవరావును, మరియు రాయవాచకములో కృష్ణరాయలవెంట కళింగదండయాత్రకు వెళ్ళియుండినట్లు చెప్పబడియుండు 'రాణా జగదేవు'ను ఒకరా? లేక ఇద్దరా? యను దాని పరిశీలింపవలసియున్నది. వేంకటరమణయ్యగారు వీ రిరువురు నొకరే యని తలంచియున్నారు.

ఈ యిరువురిలో జగదేవునకు 'రాణా' యను బిరుదు మున్నది. జగదేవరావు కా బిరుదు లేదు. మరియు నాతడు మరాటా జాతివాడు. రాణా జగదేవుయేజాతివాడో రాయవాచకము పేర్కొనలేదు. అందువలన నత డేజాతివాడో కనుగొనవలయును. జగదేవరావుకు 'రాణా' యను బిరుదు యుండిన యెడల లక్ష్మణరావుగారు లేక హీరాసు పండితుడో, లేక మరియొక చరిత్రకారుడో చెప్పియుండురు. కాని, వా రెవ్వరును జెప్పలేదు. మరియు'రాణా'యను బిరుదుక్షత్రియకులమువారికి మాత్రమే సంబంధించినదని చరిత్ర గ్రంథములనుండి దెలియుచున్నది. జగదేవరావు క్షత్రియుడు గాడు. అతడు నయగ్వారీ కులమునకు జేరినవాడు. నయగ్వారీలు క్షత్రియులు కారు. అందువలన క్షత్రియేతరుడైన జగదేవరావుకు 'రాణా' యను బిరుదు లేదు. ఈ యిరువురకును గల తేడాలలో నిది యొక ముఖ్యమైనది.

'రాణా'బిరుదమునుబట్టి జగదేవుక్షత్రియుడై యుండునని తోచుచున్నది. ఈవిషయమును చక్కగా దెలిసికొనవలయును. మరియు నితనికి జెప్పబడియుండు ఈ బిరుదు నితడే సంపాదించినదియో, లేక ఈతని వంశమువారు సంపాదించి వంశానుగతముగ వచ్చుచుండినదియోయనుటను గూడ దెలిసికొనవలయును.

రాణావంశపు రాజులు

'దక్షిణదేశీ యాంధ్రవాఙ్మయము' అను గ్రంథమున శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు 'రాణా' వంశమునకు జేరిన కొందరు రాజులను గురించి వ్రాసియున్నారు. వారు మైసూరు, చెన్నపట్టణ నిర్మాతయగు ఇమ్మడి జగదేవరాయలను గురించి వ్రాయుచు, "మైసూరు రాజ్యమున మొదట విజయనగర సామ్రాజ్యాధీశుల వలన నాయంకరవృత్తులను బడసి, యావెనుక స్వతంత్రులైనవారిలో రాణావంశీయులు లొకరు. వీరు తెలుగువారు....వీరిలో ప్రసిద్ధుడగు ఇమ్మడి జగదేవరాయలు చెన్నపట్టణమును గట్టించినాడు. ఈతనికే పెన్నతోట కొలకలవి 'వామన పురాణము'అను గ్రంథమునంకితమొసగియున్నాడు." అని వ్రాసియున్నారు. (ద. ఆ. వా. పు. 483—84).

ఈ ఇమ్మడి జగదేవరాయలు రాణా పెద్ద జగదేవరాయల వంశమునకు జెందినవాడనియు, వీరిది విష్ణువర్ధనగోత్ర మనియు, ఏకామ్రనాథకవి వ్రాసిన సత్యా పరిణయము, మరియు జాంబవతీ కల్యాణము అను గ్రంథములనుండి దెలియుచున్నది. మైసూరు గజటియరులలో (మైసూరు చరిత్ర గ్రంథము) నీ విషయము స్పష్టముగా బేర్కొనబడి యున్నది.

"Jagadeva Raya of Chennapatna ....evidently belongs to the same family of Peddajagadeva Raya, mentioned in Ekamranatha's Jambavathi Kalyanam and Satya Parinayam and to Vishnuvardhana Gotra". (Vide My. Gaz. Pt. II Vol 3. P 2231)

విష్ణువర్ధన గోత్రము

ఇది యొక క్షత్రియ గోత్రము. విష్ణువర్ధను డొక సూర్యవంశపు రాజు. అతడు తన కులధర్మమును విడనాడి తపస్సుజేసి, బ్రాహ్మణత్వమును బొంది,పిదప నాకగోత్రమునకు గర్తయైనట్లు దెలియుచున్నది. అదియేవిష్ణువర్ధనగోత్రము. చరిత్ర పరిశోధకులు శ్రీ సి. వి. వైద్యా గారు 'ది హిస్టరీ ఆఫ్ ది మెడీవియల్ హిందూ ఇండియా' అను గ్రంథమునందు విష్ణువర్ధన గోత్రమును గురించి "వేదయుగములో క్షత్రియులు బ్రాహ్మణు లగుచుండిరి. ఉదాహరణము, గర్గగోత్రము. గర్గుడు మొదట క్షత్రియుడుగా నుండి, పిదప బ్రాహ్మణుడై యొక గోత్రమునకు గర్తయాయెను. ...అలాగే విష్ణువర్ధన గోత్రము. ఇతనిది అంగిరస ప్రవర. ఇతడు సూర్యవంశపు రాజైన పురుకుత్సుని కుమారుడగు త్రసదస్యుని వంశతివాడు. అతడు బ్రాహ్మణుడై అంగిరస ప్రవరను నవలంబించెనని వాయు పురాణము పేర్కొనుచున్నదని" వ్రాసియున్నారు. (చూ. పుట 59).

"Kshtriyas became Brahmins in Vedictimes. Example. Gargagotra; who was originally a Kshtriya.... This Garga and his descendants became Brahmins as stated in Vayupurana....Similar again in the case of Vishnu Vardhana, whose pravara is Angirasa-purukustsa-trasadaswa. The Vayu distinctly states that Vishnuvardhana, was a descendant of Trisadasyu, who was a son of Purukustsu, a solar King, and he became a Brahmin, attaching himself to Angirasa stock." (Vide. The History of Medieval Hindu India. Page. 59).

దీని నుండి, జగదేవ రాయల కుటుంబమువారిది విష్ణువర్ధన గోత్రమయినందున, వారు క్షత్రియులనియు, మరియుసూర్య వంశమునకు జెందిన వారనియు దెలియుచున్నది. ఈ కారణము వలననే వారికి, 'రాణా'యను బిరుదు గల్గినది.

జగదేవరాయల వంశమువారు తెలుగువారే

రాణా జగదేవరాయల వంశమువారు తెలుగువారని యింతకుముందే చెప్పబడియున్నది. ఇందులకు మరికొన్ని నిదర్శనములనిట పేర్కొనుచున్నాను. జగదేవరాయల వంశీకులు నేడు కూడ హోసూరు, కృష్ణగిరి, చెన్నపట్టణము, (బెంగళూరు) మొదలగు స్థలములలో పెక్కు కుటుంబముల వారున్నారు. వీరిని తృణాతెలుగే. వీరి గోత్రముగూడ విష్ణువర్ధన గోత్రమే. వీరు వివాహాది శుభకార్యములయందు, ఈ గోత్రమును పేరును, మరియు జగదేవరాయల పేరును జెప్పెదరు. ఇంతేకాక, మైసూరు చెన్నపట్టణనిర్మాతగా ప్రసిద్ధి గాంచినఇమ్మడిజగదేవరాయలుతెనుగునకవి. ఇతడు సంస్కృతాంధ్రభాషలలో గ్రంథములు రచించెను.తాను కవి యగుటయేగాక, సంస్కృతాంధ్ర కవిపండితులను పోషించి, వారిచేత గ్రంథముల వ్రాయించెను. ఈ రాజు పోషణమునకే, పెన్నతోట కొలకలవి, వామన పురాణమునురచించి యతని కంకితము గావించెను. ఇట్లు జగదేవరాయల వంశము వారు తెలుగు వారని నిశ్చయముగ దెలియు చున్నది.

జగదేవరాయల వంశమువారు పాలించిన ప్రాంతము

జగదేవరాయల వంశమువారి తొలి నివాసస్థలము తెలంగాణమైనట్లు చరిత్రములనుండి దెలియు చున్నది.క్రీ. శ.16వ శతాబ్దాంతమందు కొన్ని చారిత్రక కారణాల వలన, ఈ వంశమువారా ప్రాంతమును విడచి, అరువదివాలుగు 'గోలకొండ వ్యాపారుల'ను (బ్రాహ్మణకుటుంబములతో, దక్షిణముగాబహుదూరము ప్రయాణము గావించి, తుదకు ప్రస్తుతపుశేలం జిల్లాలోని కృష్ణగిరితాలూకాలో నివాసమేర్పరచుకొనిరి. ఇచ్చట 'జగదేవి'యను కోటను నిర్మించి, రాజధానిగజేసికొని, పరిసర ప్రాంతములనుపాలింపసాగిరి. ఈ ప్రాంతమునకు 'బారామహలు' అని పేరు. ఇట్లుండగా, క్రీ. శ. 1577వ సంవత్సరమునను బిజాపూరుసుల్తాను పెనుగొండనుముట్టడించి నపుడు, ఇమ్మడి జగదేవరాయలు గొప్ప సైన్యములతో సాటువెళ్ళి, సాహసముతోయుద్ధ నొడించి,పెనుగొండను రక్షించెను. అందులకు సంతసించి, విజయనగర చక్రవర్తి అంతకముందే జగదేవ రాయల వంశమువారు పాలించుచుండిన 'బారా మహలు' ప్రాంతమునకు తోడుగా, పడమటికనుమలవరకుగల విశాల భూభాగమునుగూడ నతనికి కొసంగెను. ఇమ్మడి జగదేవరాయలు మైసూరు చెన్నపట్టణమును నిర్మించి, ఆ రాజధాని నుండి పాలించ దొడగెను. ఈ విషయములు మైసూరు శాసన సంపుటములనుండి విశద మగు చున్నవి.

(మై. భాగ.2సంపు.3.పుట.2428)

"The Bijapur line of conquest was to the south....an attempt was made in 1577 on Penukonda.... found a gallant defender as stated before in Jagadeva Raya. Every attack was repulsed and the Bijapur army forced to raise the seize and retire. For this brilliant success, Jagadeva Raya was awarded by grant of territory extending across Mysore, from Baramahal, the previous possession of the family on the East, to the western ghats on the west. He fixed his capital at Chennapatna not far from Bangalore." (Vide My. Gazz. Pt. II Vol. 3; Page 2428).

దీనినుండి, జగదేవరాయల వంశమువారు విజయనగరచక్రవర్తులసామంత రాజులుగ 15వ శతాబ్దమునుండి పాలించుచుండిన వారనియు, వీరికిని, బహమనీ సుల్తానులకడ మరాటాసర్దారుడుగా నుండిన జగదేవరావునకును నేట్టి సంబంధమును లేదనియు స్పష్టముగా దెలియుచున్నది.

రాణా జగదేవరాయలు కృష్ణరాయల కొలువులో నుండెనా?

ఇంతవరకు జెప్పిన విషయములనుండి, జగదేవరాయల వంశమువారు తూర్పున బారామహలు ప్రాంతమునుండి, పడమటికనుమలవరకుగల ప్రాంతమును బాలించుచుండెనరని దెలిసినది. ఇక, ఇమ్మడి జగదేవరాయలకు మునుపుపాలించిన రాణాజగదేవరాయలు కృష్ణరాయల కొలువులో నుండెనా? యనుటను దెలిసికొనవలయును. ఈ విషయమును నిరూపించుటకు మైసూరు శాసన సంపుటములోని యొక శాసనము తోడ్పడుచున్నది. ఈ శాసనమును వేయించినది ఇమ్మడి అంకుశరాయలు. ఇతడు అంకుశ రాయల కుమారుడు, రాణాపెద్దజగ దేవరాయల మనుమడు. మరియు నితడు ఇమ్మడి జగదేవ రాయల సమకాలికుడు. ఇతడువిజయ నగర చక్రవర్తి యగురామదేవ రాయలకు సామంతుడు. ఈ రామదేవరాయలు క్రీ. శ. 1614 నుండి 1630వరకు పాలించెను. ప్రస్తుత విషయమునకు సంబంధించిన వివరము లాశాసన మందిట్లున్నది. "శ్రీ మహారాజాధిరాజ రాజ పరమేశ్వర వీరప్రతాపమహారాజజయరామదేవయ్యంగారుపెనుగొండ రత్న సింహాసనారూఢులైపృథ్వీరాజ్యం చేయుచుండగాను, రాజశ్రీ కృష్ణరాయయయ్యవారు మాకు అమరానకుపాలించినహొనలనాడు నాగమంగళస్థళాన శ్రీమద్రాజాధిరాజ విష్ణువర్ధన గోత్ర పవిత్రులైన రాణా పెద్ద జగదేవరాయనింగారిపౌత్రులైన, అంకురాయనంగారి పుత్రులైన యిమ్మడి అంకుశరాయనింగారు వ్రాయించి యిచ్చిన భూదాన ధర్మ శాసనక్రమమెట్లంటేను........"(చూ.ఎపిగ్రా. కర్నా. నంపుట. నాగమంగలం. సంఖ్య 79.పుట 112).

ఈ శాసనము నుండి ముఖ్యముగ రెండు విషయములు తెలియుచున్నవి. (1) ఇమ్మడి అంకుశరాయల తండ్రి యైన అంకుశరాయలు, మరియు నతని తాతయైనరాణా పెద్ద జగదేవ రాయలు కృష్ణరాయల కాలమున నతనిసామంతులుగానుండిరనుట. (2) వారికి కృష్ణరాయలు నాగమంగల ప్రాంతమును అమరముగా నొసెగెననుట. రాణా పెద్ద జగదేవరాయలు రాయలకు సామంతుడుగానుండి, ఆయనకేదో యొక యుపసర సమయమున తోడ్పడి, యతని యనుగ్రహమును సంపాదించినందుననే, రాయలతనికి, నాకాలమున మిగుల రాజకీయ ప్రాముఖ్యమును కలిగియుండిన నాగమంగల ప్రాంతము నొసగెను. అందువలన, రాణా జగదేవరాయలు (పెద్ద జగదేవరాయలు) కృష్ణరాయల కొలువులో నుండెనని తెలుచున్నది. ఈ విషయమును మరింత దృఢమొనర్చుటకు మరియొక యాధారమున్నది. 'విజయనగర కదితవు'అను అముద్రిత గ్రంథమును శ్రీ నేలటూరివేంకటరమణయ్యగారు కూలంకషముగ పరిశోధించి, కొన్నేళ్లకు ముందు భారతి మాస పత్రికలోనొక చక్కనివ్యాసమును వ్రాసి యున్నారు. అందువారా కదితముయొక్కవిలువను గురించి, "పున్నకము చిన్నదైనప్పటికిని, ఇది చరిత్ర రచయితల కత్యంతోపయుక్తమైనది. కృష్ణరాయల ప్రభుత్వములో నడచిన కార్యా లనిర్ణయించుటకు ఈ కదితము మిక్కిలి తోడ్పడగలదు" అని వ్రాసి యున్నారు. (చూ. భారతి. 1929. అక్టోబరు. పు. 613).

ఈ కదితమునందు కృష్ణదేవరాయలు తన కొలువునందుండిన దెబ్బదియొక పాళెగాండ్రకు మాములనొసంగిన వివరము లీ విధముగ వ్రాయ బడి యున్నది. "పార్థివ సంవత్సరమందు శ్రీ మన్మహా మండలేశ్వరరాజాధిరాజపరమేశ్వర శ్రీ వీర ప్రతాప వీర వేంకటపతిదేవరాయలు పట్టాభి షిక్తుడై పృథ్వీ రాజ్యం యేలుతూ వుండగా........పూర్వమందు తమ వంశీకులైన కృష్ణరాయలవారిచేత యివ్వబడిన డెబ్బైయేడు పాళ్యగాళ్లరు అన్యోన్యపుర్నణచ్చి నగరికివగరు రాకుండ పుర్ణణచేస్తూవుండిరి. శాలివాహన శకం 1526 అగున పర్థివనామసంవత్సరమందు తమ దగ్గర వుండిన అతవనప్రతికర్త ను పిలిపించి పూర్వమందు యిచ్చిన భూమి వివరం పాత తెలు తెమ్మని చెప్పి (ప్పి) వరకు ఒప్పను ఆతివణ కర్ణలు జూసిని కొలిచి పాళ్ళ

[మిగతా 9 వ పేజీలో]

ప్రేమ - అహింస

—: x :—

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



ప్రేమ సహజోత్పన్నమైనది. అది లేనప్పుడు సమస్త జీవితములు వ్యర్థం. ఆకాశము, భూమి, నక్షత్రములు, పశువులు, పక్షులు, తరులతా గుల్మాదులు—ఇట్లు సృష్టి విచిత్రంగా, వైవిధ్యంగా ఉంటున్నది. వీటి నన్నిటినీ పరికిస్తున్నప్పుడు మన హృదయం ఒక ప్రేమ ప్రవంతిలా పొంగి పోవాలి. మన హృదయాలు ఇట్లా అఖండంగా ప్రేమ భరితమై పోతే, మన మనస్సులో ఈ విశ్వప్రేమ చెరగిపోనిముద్రగా నిలిచిపోగలిగితే,దుఃఖంఅనేది మనలను అంటదు, మనకు చాల దవులో ఉంటుంది. పసిపాపలను గమనించండి. వారి హృదయాలు ఎప్పుడూ ఏదో అనిర్వాచ్యమైన ప్రేమతో తొణికిసలాడుతూ వుంటవి. కాని వాళ్ళు పెరిగేకొద్దీ ఈ ప్రేమ తగ్గుతూ వస్తుంది. అంతే లౌక్యంలోనికి తరలిపోదు చేస్తూ వ్నారన్నమాట. మాతృప్రేమ—ప్రేమయొక్కపరాకాష్ఠ. దాని సాటి అదే.అందుచేతనే ఆచార్యులవారు, జగదంబను సంబోధిస్తూ 'కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా నభవతి' అని సెలవిచ్చినారు. తల్లి తన సంతానాన్ని నిర్వ్యాజంగా ఎట్లు ప్రేమిస్తుందో, అట్లే మనమూ ఈ విశ్వాన్నంతా మన ప్రేమలో ముంచి వేస్తూ, ఇతరుల విషయాలలో మనకూ భాగస్వామ్య మున్నదని భావిస్తూ, చేతనైనంత సహాయం చేస్తూ వుండాలి.

"జాతస్యహి ధ్రువోమృత్యుః" పుట్టినదిగిట్టుకున్నది. ఇదొక తిరుగులేని చట్టం. ప్రేమ విషయమూ అంతే. ఈ ప్రేమ ఏనాడో అంతరించవలసినదే. అందుచేత ప్రేమలో దుఃఖాంశం ఎప్పుడూ ఉండనే ఉంటుంది. మన బంధుమిత్రులను ఎంతో ప్రేమాధిక్యంతో చూచుకొంటూ ఉంటాం.

కానీ ఒక రోజు కాలంచెల్లి వివరయినావీరిలో గతిస్తే ఎంతో విచారం వేస్తుంది. హృదయం పగిలిపోయేటట్లు దుఃఖం కల్గుతుంది. అందుకోసం,మనం ప్రేమించకుండా ఉండగలమా? కానీ ఇవన్నీ ఒకరోజు అంతమైపోయే ప్రేమలు. ఇదికాక అవినాశమైన అనంతమైన ప్రేమ యొకటి ఉన్నది. అది దైవమందు మనముంచే ప్రేమ. భగవంతుడు అనంతుడు. అవినాశి. దేశకాలా పరిచ్ఛిన్నుడు. సృష్టి ప్రళయాలకు అతీతంగా అధికారంగా ఉండేవాడు. సమస్త వస్తు జాతమూ, చరాచర ప్రపంచమూ ఆయనలో పుట్టి ఆయనలోనే అయిస్తున్నది. చిచ్ఛక్తులసమ్మేళనమే ఈ జగత్తు. "ఈ శావాస్య మిదంసర్వం"అన్నశ్రుతివాక్యాన్నిగుర్తుంచుకొని, అన్నిటిని మనం ఈశ్వరమయంగా, ఈశ్వర స్వరూపంగా భావించాలి. లోకంలో చీకటి ఎంతఆవరించినా,ఆకాశంలో అరుణరేఖలు, నెలకొనగానే ఎంతటి తమస్సైనా విచ్ఛిన్నమైపోతుంది. లోకములోని సమస్త వస్తువులూ వాని వాని కాంతినీ, శక్తినీ, అందాన్నీ, ఆకారాన్నీ ఆ సర్వేశ్వరుని మూలకంగానే పొందుతున్నవి. అందుచేత మనం ఈ జగత్తును చిన్మయంగా, భగవన్మయంగా చూడగల్గిననాడు, ఒక వస్తువు పోయినదనే అని కానీ, ఒక మనిషి చనిపోయాడే అని కానీ దుఃఖించం. దుఃఖం తీరవలెనంటే భగవత్ప్రేమ వృద్ధికావాలి.

అహింస ఈ విశ్వప్రేమకు బాహిరచిహ్నం. అది మనో వాక్కాయ కర్మంగా ఉండాలి. కానీ అహింస ఎంతఆచరణీయమైనా, పూర్ణఅహింసానుష్ఠానం అచరణ శక్యమూ అంటే అసాధ్యమే అని చెప్పాల్సి వస్తుంది. అన్ని జాతులవారూ, అన్ని తరగతుల వారూ సర్వకాల సర్వావస్థలలో అహింసను ఆచరించడం అనేది కాని పని. ఒక అవుడూడ చికిత్సకు లొంగని వ్యాధితో మరణబాధ పడుతున్నదని, దాని బలవన్మరణానికి సంపూర్ణ అహింసా వాదులైన మహాత్మాగాంధీ గారే అంగీకరించినారట. ఈ హింసాకార్యంలో జీవకారుణ్యం పెనవేసుకొని ఉన్నది. కాశ్మీరంలో దేశరక్షణకోసం సైనికులను వియమించవలసినదేయని అన్నారట. 'ఎవడైనా చెంపపై కొట్టితే, మరొక్క చెంపనుకూడా అతనికిచూపు' అన్న జీసను క్రీస్తు అనుయాయులే పాశ్చాత్య దేశాలలో రెండు ప్రపంచ యుద్ధములను తెచ్చి పెట్టి, అవిచాలవన్నట్లు క్రొత్తక్రొత్తమారణాయుధాలను సృష్టించడంలో మహోత్సుకాన్ని చూపుతున్నారు. వైదికయజ్ఞములలోని పశుహింసనుఅధిక్షేపించినబుద్ధుడు, భిక్షాపాత్రంతో వేసిన సూకర మాంసాన్ని తిని, అతిసార వ్యాధితో మరణించినట్లు చెప్పుతారు. బౌద్ధాన్నిపాటించే ఇతర దేశాలలో, తాము చంపక పోయినా, ఇతరులందించే మాంసాహారాన్ని నిరాక్షేపంగా స్వీకరిస్తూఉన్నారు. ఇవన్నీ చూస్తే అహింస ఒక ఉన్నత లక్ష్యమైనా ఆచరణలోకి వచ్చేసరికి కొంత కుంటుబడుతుందని మనం గ్రహింపవలసి వస్తుంది.

ఇక ఈ విషయంలో హిందువుల మాట చూద్దాం. ఆచార బద్ధంగా హైందవాన్ని పాటించేవారిలో చాలామంది శాకాహారులే. మత్స్యభాదనంలో పాటింపులేని వంగీయులలో పహా వితంతువులు మత్స్యఖాదనమవదలిపెట్టటమేకాక ఏకాదశినాడు నిర్జలోపవాసం ఉంటారట. దక్షిణాదిలో శైవం పాటించేవారిలో చాలమందిశాకాహారులు. బ్రాహ్మణేతరులలో మాంసాహారులున్నా, కొన్ని తిథులలో, ముఖ్యదినాలలోవాళ్ళు మాంసాన్ని ముట్టుకోరు. జీవహింస కలుగుతుందని మాంసాహార నిషేధానికి కారణం చెప్పుతుంటారు. ఆ విధంగా చూస్తే కాయకూరలలోనూ జీవమున్నది. వానిని తరిగేటప్పుడు జీవహింస కలుగుతున్నది. పచనకార్యంలో బీజగర్భానికి విచ్ఛిత్తి కలుగుతూనే యున్నది. అదీ హింసాకార్యమే. జీవహింసయని పట్టింపు కలవారు బాగుగా పండిన ఫలములనూ—జీర్ణపర్ణాశినః క్వచిత్—పండిరాలిపోయిన ఆకులనూ భక్షణచేయవలసినదని శాస్త్రం నిర్దేశిస్తున్నది. పూర్వం ఋషులు ఆ విధంగా పర్ణ భక్షణా, ఫల భక్షణా చేసేవారట. లేగ త్రాగగా మిగిలిన పాలను స్వీకరించేవారట. ఈ విధంగా జీవించ కల్గితే కామం మనలను బాధించదు. కామ విజయం ఈ మార్గాలవల్ల సిద్ధించవలసినదేకానీ, ప్రస్తుతం ప్రభుత్వంచెప్పే కుటుంబ నియంత్రణా మార్గములవల్ల సిద్ధించదు.

ఐతే పైన చెప్పిన ఫలాహారమూ, పర్ణ భక్షణమూ అందరూ పాటించ గలరా అంటే అది కాని మాట. అందుచేత మనం ఎంతతక్కువ హింసతో ఆహారం కూర్చుకొనగలమో అన్నదే ప్రశ్న. దానికోసమే పాటుపడాలి. కానీ అహింస అందరికీ ఆచరణీయమైన లక్ష్యంగా ఉండాలి. పరిపూర్ణ అహింస ఏ ఉత్తమాధికారులలో ఆచరించ వలసినది. బుద్ధుడూ, మహాత్మాగాంధి ఈ అధికార భేదాన్ని గమనించక అహింస అందరినీ ఆచరించ మన్నారు. కానీ హిందూ మతం అనుయాయులు ఇష్టానిష్టాలనూ, శక్తి సామర్థ్యాలనూ లెక్కలోనికి తీసుకొని అధికార భేదాన్ని నిర్ణయించింది.

సన్యాసికీ, సంసారబంధంకానీ, ప్రాపంచిక బంధం కానీ లేదు. అందువల్లనే అతనికి సంపూర్ణ అహింసావ్రతంవిధి. అతడు ఆకు అసు గిల్లరాదు, ఆహారాన్ని వండుకో రాదు. హిందూమతం ఆశ్రమధర్మం వర్ణధర్మంపై ఆధార పడినది. ఒక్కొక్క వర్ణానికీ, ఒక్కొక్క ఆశ్రమానికీ ఒక్కొక్కధర్మం. గృహస్థుని ధర్మాలు వేరు. సన్యాసి ధర్మాలు వేరు. అందుచేతనే కృష్ణపరమాత్మ కురుక్షేత్రంలోయుద్ధం చేయమనీ, మరో సందర్భంలోఅహింసనుపాటించ మనీ అర్జునుడికి బోధించినది. 'న్యాయాధికారి శిక్ష విధిస్తాడు. అదీ హింసాకార్యమే. మనం ప్రేమగా చూచేవారికి ఉన్మాదం ప్రాప్తించి నప్పుడు, సర్పదంశంలో ఉంపుతాం. అది వాళ్ళకు కష్టమే కలిగించవచ్చు. అధికార భేదాన్నిగుర్తించిన దానివల్లనే హైందవంలో ఈమాత్రమైనా అహింస నిలిచి ఉన్నది. దీనిని గమనించి ధర్మాన్ని మనం ఆచరిస్తే తప్పులు దొరలవు. అట్లు దొరలినా అవి తక్కువై ఉంటవి.

—విశాఖ

స్పష్టమైన దృష్టిగల అద్దములు కలవు
వాటిని హిందుస్తాన్ మీకు అందిస్తుంది



హిందూస్తాన్ సేఫ్టీ గ్లాస్ వర్క్సు ప్రయివేట్ లిమిటెడ్,
7, చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా-13 ఫోన్: 23-9092
'ట్విన్‌బర్న్' పాలిష్, ప్లేట్ గ్లాస్ వ్యాప్తమైన అద్దములు తయారుచేయువారు

జలుబులు, నొప్పులు, బాధలకు
లిటిల్స్ ఓరియంటల్ బాం

నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేస్తూ ఎన్నికాలం గుణమిస్తున్నది. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కలిగించే ప్రత్యేక శమనమునవల్లనే, ప్రపంచవ్యాప్తి గాంచినది. అందువలనే లిటిల్స్ ఓరియంటల్ బాం పత్ర యింటిలో సిద్ధంగా వుంచవలసి వుంటుంది.

పొదుపుకి పెద్దసైజు కొనండి.



ఈ నిర్మాణంలో శిల్పనైపుణ్యం, కొత్త వరుసా కారవు గోద్రెజ్ నవ్-తాళ్ యందు సొగసుతో పాటు భద్రతలో కొత్త ఉన్నతాంశను గలిగించింది.

అన్ని రకముల శ్రేష్ఠమైన తాళములను నిర్మించుటకు 60 ఏళ్లకు మించిన అనుభవ సిద్ధమైన ఫలితంగా, భారత దేశమందు రక్షణ ఇంజనీరింగులో మార్గ దర్శకుల చేత నిర్మించ బడినట్టి, కచ్చితమైన మరల కూర్పుతోనున్న ఈ బలిష్ఠమైన ఇత్తడి లివర్ కప్ప తాళమును దాని స్వంత చెవి మాత్రమే తెరచును (చోరనిరోధకము)

* ద్విగుణంగా బలపర్చబడిన నిర్మాణము
* తాపడము కాని—అచ్చంగా యంత్రముతో నొక్కబడిన వొంపు కీలు
* కాడ్మియమ్ ప్లేటెడ్ త్రుప్పు నిరోధక కొండీ

సైజు: 2½"

రు. 8-50 నయా పైసలు మాత్రమే

గోద్రెజ్ నవ్-తాళ్ ను దాని స్వంత చెవి మాత్రమే తెరచును

గోద్రెజ్ షాపుల యందున్నూ, 'స్టాకిస్టు' వద్దను, హార్డ్‌వేర్ స్టోర్ల యందున్నూ దొరుకును... 7 లివర్లు.

లంగర్ గుర్తు

NT. 1/9-63 (22cmx4) TEL.

బొన్ని మహావాడ
దర్దుచర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కీట్లాగు,సలహా...ఉచితం.
జి.వి.రెడ్డి అండ్ కో
రిజి
గోపాలపురం.
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

సొగసైన కురులు



రీటా
ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది
ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకొండి.
ఏటో కంపెనీ, మద్రాసు।
R-20 TG

నిన్నా - నేడూ - 2



తమకు ఉపకరించే రోడ్లను తామే నిర్మించుకుంటున్న దేవనకొండ గ్రామ స్వచ్ఛంద సేవకదళం

పంచాయతీరాజ్య ప్రభావం

పునాది మందు గట్టిదయితే పైఅంతస్తు లెన్నైనా కట్టుకోవచ్చు.

రాజ్యానికి పునాది గ్రామం. గ్రామం అంటే గ్రామప్రజలేకదా!

జనచైతన్యం ఎంతగా వికసిస్తే, వారిలో ఎంతగా క్రియాశక్తి ఉద్భవిస్తుంటే, ఎంతగా వారు తమ యోగక్షేమాలకై తాముగా పూనుకొనగలిగితే అంతగా దేశం బాగుపడుతుంది, అంతగా సంపద సమృద్ధమవుతుంది.

స్వరాజ్యమంటేనే ప్రజల స్వయంచోదనం, అందుకు జనం పూనికలో, జతనంలో, ఐకమత్యంలో వారి దృక్పథంలో కూడా మార్పు రావాలి. త్రికరణశుద్ధిగా ఆ మార్పుకోసం ఎంత గట్టిప్రయత్నం జరిగితే అంతగా వారు సంకల్పసిద్ధులవుతారు.

అదంత సులువైనపని కాదన్నమాటనరే. తొలిరోజులలో కొన్ని అవకతవకలు జరిగినా, అవ్యవస్థమయిపోతుందనుకోనక్కరలేదు. నడిచేవారి కాలే జారుతుంది. "గచ్ఛత స్ఖలనం క్వ దోషాయ" అన్నారు పెద్దలు.

కర్నూలులో సాంఘిక సంక్షేమ శాఖవారు నిర్వహిస్తున్న హరిజన స్త్రీల కుట్టుపని కేంద్రం

స్వయంపాలనం, స్వయంక్రియాపరతా స్వయం ఖరంగా భావించారు మహాత్ముడు.

ఆ ఉద్దేశంలోనే పంచాయతీరాజ్యం అన్నదానికి అంకురార్పణం జరిగింది. తదుద్దేశసాధనకే దాని కార్యకలాపాలు సంకల్పితాలయినవి.

ఇది ఈ దేశానికి క్రొత్తదానన్నమాట వాస్తవమే. ఎప్పుడో గణతంత్రరాజ్యాలు బుద్ధుని నాటికే—అంతకుముందే కూడా వెలసొన్ననాడు మనవున్నదీ నిజమే.

ఆ తర్వాత చాలాకాలందాకా ఎన్ని దొరతనాలు మారినా, ఎందరు దొరలు తలలు తరుగుకొన్నా, ఎన్నిచోట్ల ఎంతగా నెత్తురు కాల్వలుకట్టినా, ఎందరు వీరులు నేలకొరిగినా గ్రామీణవ్యవస్థ మాత్రం అలా చెక్కుచెదరకుండా దేశభద్రతకు, భవితవ్యానికి వెన్నెముకగా నిలుస్తూవచ్చింది.

కాని, మధ్యలో జరిగిన అనేక పరిణామాల మూలంగా ఆంగ్ల సామ్రాజ్యవ్యాప్తితో ఆ వ్యవస్థ ఛిన్నాభిన్నమైపోయింది. మనదేశంలోనేగాక, ప్రపంచ వ్యవస్థలోనే వస్తున్న అవసరపరిణామాలద్వారా అదంతా కలగాపులగం అయిపోయింది.

ఏ గ్రామాని కా గ్రామం, ఎక్కడి కక్కడ స్వయంసంపూర్ణతాలాంటి వాక్యాల కిక ఆస్కారమే లేకుండాపోయింది.

క్రొత్తరూపంలో, క్రొత్త ప్రపంచంలో, క్రొత్తరీతిలో తిరిగి ఆ పంచాయతీరాజ్యం నెలకొనవలసి వచ్చింది. విధిగా కొన్ని కృత్యాద్యవస్థలను ఎదుర్కొనవలసివస్తున్నది. అలనాటి దానికి దీనికీ పోలిక అక్షరశః అనుకోవీలులేదు. దేనిదారి దానిది. దేనితీరు దానిది.

పంచాయతీరాజ్య ప్రణాళిక ఆదిలోనే అమలు జరిపిన ఘనత ఆంధ్రప్రదేశానికి దక్కింది. దానిని సరిగా నడిపించారన్న పేరుకూడా దక్కి... ఆ ఘనత శాశ్వతంగా నిలుస్తుంది.

ఈ పంచాయతీరాజ్యం జిల్లాపరిషత్తు, సమితులు, పంచాయతీలు— ఇత్యాది అంగప్రత్యంగ రూపాలద్వారా గ్రామాలలో పరివ్యాప్తమవుతున్నది.

ఆ పైలా కర్నూలులో పనిచేస్తున్నవో చూస్తే అక్కడి ప్రజాచైతన్యం ఏ దారినిబడి విస్తరిస్తున్నదో, విడిగివిప్పారుతున్నదో చూచాయగా తెలియరావచ్చును.

ఈ జిల్లాను 25 బ్లాకులుగా విభజించారు. వీనిలో 23బ్లాకులలో పంచాయతీసమితులు ఉన్నవి. జిల్లాపరిషత్తును 1—12—1959లో ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు.

ఒకవిధంగా రాయలసీమ రైతు ప్రతిబింబంలా వుంటా రాయన. ఆ తొలినాళ్ల మర్యాదా మన్ననా, మరి వాటికుగా పైపై నాగరకం ఒకటబోయకుండా ఒక సునిశ్చితమైన ఖరితో పని చేసుకొనిపోవడం ప్రధానమున్నట్లాయన కానవస్తాడు.

ఈ జిల్లాలో తిరిగినతావున ప్రతిచోటా ఏదో ఒకపని గట్టిగా, ముఖ్యంగా విద్యారంగంలో ఈ పరిషత్తు చేస్తున్నపని మనంగానే ఉగ్గడింప వీలున్నది. ఈ పరిషత్తు ఏర్పడ్డానికిముందు 35 ఉన్నతపాఠశాలలు, 15 మిడిల్‌స్కూళ్లుఉండినవి. ఇప్పుడు 87 ఉన్నతపాఠశాలలు, 37 మిడిల్‌స్కూళ్లు ఉన్నవి.

ఇప్పుడు ఉన్నతపాఠశాల లన్నిటికీ కొత్తగా భవనాలు కట్టవలెనన్న కార్యక్రమం చురుకుగా నడుపుతున్నారు. అప్పుడే 8 కొత్తవి కట్టారు. వీటికై 6,87,800 రూ. ఖర్చుపెట్టారు.

ప్రస్తుతం మరొక 46 బిల్డింగులు కడుతున్నారు. వీటికై 27,60 వేల రూపాయలు కేటాయించినారు.

ఇందులో విశేషం సగం విరాళాలద్వారా సేకరించి, సగం దొరతనం డబ్బుతో వీటిని కడుతున్నారు. ఇదెంతైనా విశేషమే.

ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డలో శ్రీమతి పాపమ్మ విద్యాభవనానికై యాభై వేల రూపాయలు విరాళంగా ఇచ్చిందన్నా, ద్రోణాచలంలో బాలికల విద్యాభవనానికి ఒక్క శ్రీ కె. వెంకటశెట్టిగారు 25వేలు ఇచ్చారన్నా మరీ విశేషంకదా!

ఇలాంటి ఉదారుల సహకారం బాగా పొందగలిగితే అ దా భవననిర్మాణంలో సముచితమైన తోడ్పాటుగా మాత్రమేకాక, జనంలో ఒకవిధమైన స్వచ్ఛందసహకారపద్ధతి కది సాహాయ్యకం కానూవచ్చు.

ప్రాథమిక విద్యారంగంలోనూ పెద్దమార్పే నేడిక్కడ కానవస్తున్నది. ప్రతి 200 జనసంఖ్యవున్న గ్రామంలోనూ ప్రాథమిక పాఠశాల ఒకటి విధిగా ఏర్పడినదంటే మెచ్చుకోదగిన సంగతే. పైగా దీనికీ వీరు చాలాచోట్ల సొంత భవనాలనే కట్టించుకున్నారు. ఇంకా కట్టించుకుంటున్నారు—ఇది కూడా విశేషమే.

ఇప్పటికిలా 140 కొత్త భవనాలు నిర్మించుకున్నారంటే చిన్నవిషయమా ?

ప్రస్తుతం ప్రజారోగ్య విషయంలోనూ, కొంత గట్టిగానే పనిసాగుతున్నట్టున్నది. ఇప్పుడు 22 లోకల్‌ఫండ్ ఆసుపత్రులు, 52 గ్రామవైద్యాలయాలు, 24 ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఉన్నవి.

ప్రతిఫిర్కాలోనూ ఏదో ఒక ఆసుపత్రి ఉన్న మాట నిజమే. అయితే అదేమూలకూ చాలదన్నదీ నిజమే. అయితే హెచ్చుతాలూకాలలో అయిదు పైళ్ల ప్రాంతంలో ఒక ఆసుపత్రి వున్నదనడం కొంత పూరట కల్పించినా ఇదిమాత్రం చాలునా?

ఏమైనా ఇది కేవలం ఈ ప్రాంతానికే సంబంధించినదికాదు. అన్నిటా ఆరోగ్య విషయంలో మనం చాలాచాలా పురోభివృద్ధి చెందవలసేవున్నది.

మంచినీటి విషయంలో కొంత బాగానే పని జరుగుతున్నదనేది సంతోషించవలసిన విషయం. చాలావూళ్లలో మంచినీటి సమస్య చాలా ఎక్కువగానే వున్నది. కొన్నిచోట్ల ఏంచేసినా తీరని సమస్యగానూ వున్నది. అలాంటప్పు డేవో వక్కారేణులో అవో కట్టుకుంటున్నారు. అన్నైనా సర్వకాలసర్వావస్థలలోనూ సాయపడగలవా అన్నది



శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి చైర్మన్, జిల్లాపరిషత్

అనుమానమే. ఈ విషయంలో ఇంకింత పని చేయవలసివున్నది.

ఇవికాక ఈ ప్రాంతంలో ద్రాక్షపంటను ప్రచురపరచాలని వీ రొక తోటను వేశారు. కొందరి ద్వారా మిగతావారికి సలహాలూ అవి ఇప్పిస్తున్నారు. ఒక కోళ్ళకేంద్రమూ నడుపుకుంటున్నారు.

ఈ కర్నూలులోనే ప్రభుత్వోద్యోగుల కున్న గృహవసతు లెక్కువ అని ముందే సూచించాను. మరి తమ ఉద్యోగులకోసం జిల్లాపరిషత్తు 42 ఇళ్ళతో ఒక కాలనీని కట్టే ప్రయత్నం చేయడం ముదావహం. అది పూర్తికూడా అయినది.

మరొక మూరిళ్ళకాలనీ కట్టేందుకు చూస్తున్నారని తెలుసుకొన్నప్పుడు ఈ విషయంలో త్వరలో చాలాపని జరుగగలదనిపించింది.

ఇంకొక విశేషం ఈ ప్రాంతంలో ప్రభుత్వోద్యోగులకూ, ఈ సమితి పరిషత్ అనధికార కార్యకర్తలకూ మధ్య అరకొరలు ఎక్కడా కానరాక

నందికొట్కూర్‌లోని జిల్లాపరిషత్ మిడిల్‌స్కూలులో రింగ్‌టెన్నిస్ ఆడుతున్న బాలికలు

కర్నూలు జనజీవనం

పోవడం మరొక విశేషం. పరిపాలనా, వ్యవస్థానిర్మాణం ఇత్యాదులలో కూడా కొంత క్రియాపరతా, ఐకమత్యం బాగా కానవస్తున్నవి.

మరి సమితులు కూడా ఎక్కడికక్కడ రకరకాల పనులలో తమకున్న పరిధిలో ఏదో యింత చేయవలెనన్న ఆదుర్దాతో విముగ్నులవుతున్నవని చాలాచోట్ల గమనించాను.

గ్రామాలకూ గ్రామాలకూ మధ్య ప్రయాణ సౌకర్యాల విషయంలో కొన్ని సమితులు దాదాపు పనిముగించినట్లు కూడా వింటూ వచ్చాను.

కొన్నిబాటలు మరీ అంతబాగున్నవని చెప్పలేం కానీ, అంతా బాట లేర్పడినవి. ముఖ్యంగా నల్లరేగడినేలలో వర్షాకాలంలో బాటలు భద్రంగా ఉండడం అంత సులువైనది కాదు. అయినా ఇందులో ఈమాత్రం పని జరిగినదంటే అభినందించవలసిందే.

మరికొన్ని విషయాలలో వీరిపనికూడా చాలా జరుగుతున్నది. చిన్నపరిశ్రమల విషయంలో అన్నిచోట్లవలెనే ఇక్కడా కొన్నికొన్ని "కమ్యూనిటీ ఫెసిలిటీ సెంట"ర్లున్నవి.

కొన్ని శిక్షణా, ప్రదర్శనా ఉద్దేశ్యంగాకల కేంద్రాలూ వున్నవి. మరికొన్ని కుట్టుపనివీ, వడ్రంగంపనివీ వున్నవి.

ముఖ్యంగా ఇలాంటివి ఎన్నోఉన్నా అవన్నీ ప్రత్యేకమైనవి కావుకదా! అయితే వీటిలోకెల్లా సేద్యనాద్యాలకు సాయపడే ఇతర విషయాలు చాలావాటిలో కొన్ని సమితులు బాగా సౌకర్య కల్పన చేస్తున్నవి.

పంటల తెగుళ్ల విషయంలోమటుకు వీ రింకా కొన్ని గట్టిపనులు చేయలేకపోతున్నామే అని చాలాచోట్ల కించపడుతున్నారు.

ఆళ్లగడ్డ ప్రాంతంలో మిగతా పంటల వలెనే, మిరపకాయలు బాగా పండుతుంటాయి. అవేమో మంచి ఆదాయం కూడా తెస్తుంటాయి.

వాటి కీమధ్య పచ్చతెగులని ఒకటి వస్తున్నదనీ, అందుతో ఆ పంట పెట్టడానికే చాలా మంది రైతులు భయపడుతున్నారనీ విన్నాను. మరి ఈ తెగులును నివారించడానికి జరిగిన ప్రయత్నాలేవీ సఫలంకాలే దంటున్నారు.

మరి పంటతెగుళ్లను ప్రత్యేకంగా పరిశోధించి వాటి నివారణోపాయాలను తెలుసుకుంటున్నవారూ, చెప్పుతున్నవారూ మన ప్రాంతంలోనే వున్నారు. వ్యవసాయ శాఖోద్యోగులూ వున్నారు. ఈ విషయంలో వీరందరూ ఏదో ఒకటి చేయడం అవసరమేమరి!

ఇంకెన్నో తెగుళ్లూ వున్నవి. వాటికై ఏవో మందులూ మాకులూ వేస్తూనూ వున్నారు. మిగతా చాలచోట్లకంటె ఈ ప్రాంతంలో ఈ పనులు కొంత విరివిగానే కొనసాగుతున్నవి. ముందు ఎరువులు వేయడంలాంటివానిలోనూ ఎక్కువగానే ఉత్సాహం కనబడుతున్నది.

వ్యవసాయ విషయంలో జరుగుతున్నవీ జరుగనున్నవీ ఆ వ్యాసంలో వ్రాయనున్నాను గనుక ఇప్పుడింతతోనే ఈ విషయం ఆపుతున్నాను.

ఈ సమితుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు విశేషంగా పనిచేస్తున్నట్లుగా కానవస్తుంది. అలాంటి ఒక కేంద్రంలో (కోసిగికేంద్రం) నేను హఠాత్తుగా ఈ పర్యటన సందర్భంలోనే జబ్బుపడ్డాను. డాక్టర్ చంద్రశేఖరరావుగారు చాలా శ్రద్ధాసక్తులతో రోగులను నిరోగులను చేయగలరని స్వానుభవంతో గ్రహించాను. వారు చిరునవ్వుతోనూ, ఆప్యాయంగా పలకరించడంతోనూ కూడా సగం అనారోగ్యాన్ని తొలగించగలవారు.

ఇట్లాగే యెమ్మిగనూరు దాటగానే దారిలోనూ, మరీ ఆదవేనిలోనూ కూడా నేను డాక్టర్లసాయం అపేక్షించవలసివచ్చింది.

ఆసమయంలో అక్కడికివస్తున్న రోగులనూ వారినీ చూస్తే, వారితో మాటలాడితే తెలిసినదల్లా డాక్టర్లు మంచివారే. మందులు తగినన్ని ఉండడమూ వున్నది. అయినా ఆ యా ప్రాంతాల జనాభానూ, అక్కడి రోగులసంఖ్యనూ, వారిలో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్యనూ గమనిస్తే ఇవి బాగా ఒత్తిడిమీద పనిచేస్తున్న వనిపిస్తుంది.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారిని కలుసుకొన్నప్పుడు ఆయనతో చాలా సంగతులు చర్చించాను.

తాము చేయగలిగినంతా ఈ ఉన్నపరిమితిలో చేస్తున్నామని చెప్పడానికి ఆయన ఏమాత్రం సంకోచించలేదు. తమ సిబ్బంది తమతో సంపూర్ణంగా సహకరించి పనిచేస్తున్నదని చెప్పడం ఆయన కెంతో ప్రియంగా కనిపించింది.

ఆసమయంలో—తమ కార్యకలాపాల వివరాలన్నీ తెలియజెప్పిన తర్వాతనైనా— ఆయన మనసులో మెదలుతున్న జాతీయమైన బస్సుల వ్యవహారంగూర్చీ చెప్పకుండా వుండలేకపోయారు.

చాలా అవకతవకలు జరుగుతున్నవనీ కనీసం కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటూ, పరిషత్తు అధ్యక్షులతో ఒక కమిటీనివేసి కాస్త ఈ వ్యవహారం పర్యవేక్షించేలాచేస్తేతప్ప ప్రయోజనం ఉండదన్నారాయన. నేనూ దారిలో చాలాచోట్ల బస్సులు నడవడంలో ఏవో ఫిర్యాదులు వింటూనేవచ్చాను. పైగా ఒక్కొక్క "రూటూ" రెండు "రూట్లూ" ఉన్నవారే లక్షలార్జించగా, ఇన్నివుండే ఈ శాఖకు ఈ జిల్లాలో కొన్ని లక్షలు నష్టం ఎందుకు రావాలని చాలామంది ప్రశ్నిస్తుంటే నిజమే ఎందుకిలా జరుగుతున్నదీ అనిపించింది. ఈ విషయంలో ప్రభుత్వం ఏదో ఒక సునిర్దిష్ట విధానం అవలంబించడం అవసరమే ననుకుంటాను.

మరి చిన్నచిన్న జలాధార వసతుల విషయంలో కూడా తొలుత పనిఅప్పగించినా, తర్వాత కొంత మొత్తందాటితే పి. డబ్ల్యు. డి. శాఖవారి అనుమతి కావాలని, తర్వాతే ఆపని చేపట్టాలని పెట్టడం వల్ల కొంతజాప్యం జరుగుతున్నదని కొందరు సమితుల అధ్యక్షులు అన్నారు. ఏవో కొన్నిస్థానికమైన ఉదాహరణలూ ఇచ్చారు.

ఈ విషయంలో అలా వారికే వదలితే కొన్నిచోట్ల కొన్ని పొరపాట్లు జరిగినవిగనుక, ఇలా చేయవలసివచ్చిందనే వాదమూ విన్నాను. ఏమైనా ప్రధానం పని అనవసరమైన ఆలస్యాలపాలు కాకుండా జరగడం. అందుకొక పద్ధతి నేదో అనుసరించడం దొరతనం చూడవలసిందే.

ఎక్కడో కొన్నిచోట్ల కొన్ని బావులకు సబ్సిడీల నివ్వడంలోగాని, కొన్ని వ్యవసాయాదికాలకు సాయమివ్వడంలోగాని కొన్ని పక్షపాతాలు జరుగుతున్నవన్నమాటా విన్నాను. వీని నిజానిజాలన్నీ పరిశీలించడం నావంతు కాదు. అలాకాకుండా చూడవలసిన బాధ్యతమటుకు పైవారిదని చెప్పగలను.

కొన్నికొన్ని చేతిపనులంటూ ఆరంభించి విరాళాలూ, ఋణాలూ, సహాయాలు పొందడం తర్వాత బోర్డు తిప్పివేయడంలాంటి వున్నవని ఇతరచోట్లలాగే ఇక్కడా విన్నాను. కానీ ఇలాంటివి బహుతక్కువ.

మాటకు ఒక బాలికల హాస్టలొకచోట లేనే లేకున్నా బిల్డింగూ, బోర్డుతో విరాళం సక్రమంగా స్వీకరించడం జరుగుతున్నదని ఒక బాధ్యతగల పెద్దమనిషే అన్నారు. ఇలాంటివన్నీ మారాలి.

అందుకనే తొలుతనే అన్నాను కేవలం ప్రభుత్వ ధన సహాయమో, ఉదారుల ధనసహాయమో ఎంతవచ్చినా చాలదు. కొందరు చిత్తశుద్ధితో పనిచేసినా చాలదు.

జనం దృక్పథంలో మార్పురావాలి. ఇదంతా మనదబ్బే, దానిని సద్వినియోగం చేయాలి అన్న భావం వారిలో పాదుకొనాలి.

ఎక్కడికక్కడస్వయంనేతృత్వం పెరిగిరావాలి. అది జరుగుతుందన్న ఆశమాత్రం బాగా కనిపిస్తున్నది. అది చాలదా ? —విశ్వం

గాంధీపథం

[5 వ పేజీ తరువాయి]

ఆశ్రమ వాసులు ప్రతి పనీ ఆయన లాగే చెయ్యాలనుకోవటంలో ఆశ్చర్య మేముంది? ఆయన ప్రతినిత్యం ఒడలు మాలిష్ చేయించుకుంటారు కనుక, తామూ అలాగే చేయించుకోవా లనుకొన్నారు ప్రభాకర్‌జీ. ఆ రోజులలో బాపూజీ బొంబాయిలో ఉన్నారు. "మీరు మాలిష్‌చేయించు కొంటారుకదా, మేమూ చేయించుకోవచ్చునా?" అంటూ ప్రభాకర్‌జీ బాపూజీకి వ్రాశారు. 18—4—45 తేదీన బాపూజీజవాబు వ్రాశారు:

"నీమాలిష్ నీవేచేసుకోవటం సర్వోత్తమం. నీ వయసులో నేను రోజూ స్వయంగా మాలిష్ చేసుకునేవాణ్ణి. ఇప్పుడుకూడా చేసుకోగలను. ఎవరి అవయవాలైతే .. అశక్తములైనవో వారు మాలిష్ చేయించుకోవాలి. ఇది నా అభిప్రాయం. ఆలోచించి, ఏది ఉచితమని తోస్తే అలా చేయవలసింది.

బాపూ ఆశీర్వాదములు."

ఈ జాబు వచ్చిన తరువాత ప్రభాకర్‌జీ స్వయంగా మాలిష్‌చేసుకోసాగారు. ప్రతిరోజూ ఉదయం స్నానానికి పూర్వం మాలిష్‌చేసుకునేవారు. మరల ఈ విషయం బాపూజీకి వ్రాశారు. బొంబాయినుండే బాపూజీ జవాబు వ్రాస్తూ "నీ స్వయం మాలిష్ ఎలా నడుస్తున్నది?" అంటూ ప్రశ్నించారు. ఈ రెండో జాబు వచ్చిన నాలుగైదురోజులకే ప్రభాకర్‌జీకి మలేరియా జ్వరం వచ్చింది.

బాపూజీ బొంబాయినుండి మహాబలేశ్వర్ వెళ్ళారు. మహాబలేశ్వర్ వేసవి మకాము, ఊటీలాటి ప్రదేశం. ప్రతియేటా బాపూజీ వేసవిలో రెండుమాసా లక్కడ గడుపుతారు. వర్షాలు పడగానే ఆశ్రమానికి తిరిగివస్తారు. తనకు మలేరియా వచ్చిందని ప్రభాకర్‌జీ మహాబలేశ్వర్‌కు బాపూజీకి వ్రాశారు. బాపూజీ వెంటనే బదులు వ్రాశారు.

"చిరంజీవి ప్రభాకర్,

వళ్ళీ నువ్వు జబ్బుపడ్డావు, ఇది పాపమని తెలుసుకో. మితిమించి పనిచేశావు. అన్నపానాలు నిద్ర నీవు లెక్కచెయ్యలేదు. ఇలా ఎందుకచేశావు? శరీరం సేవకొర కున్నది. దాన్ని బాగా ఉంచకపోతే సేవ ఎలా జరుగుతుంది?

నీకు నీవు మాలిష్ బలాత్కారంగా చేసుకోలేదుకదా? విశ్రాంతితీసుకో. ఆరోగ్యం బాగు చేసుకో. క్వినైన్ తీసుకోవలసివస్తే తీసుకో. కడుపునిండా తిను. పండ్లు తిను. బాగా నిద్రపో. దోమతెర వేసుకో.

బాపూ ఆశీర్వాదములు."

శరీరం భోగానుభూతికి సాధనం కాదు. మానవసేవకు సాధనం. ఆరోగ్యపరిరక్షణం తనకోసం కాదు, సేవాకార్యం నిరంతరాయంగా నిర్వర్తించటానికి. అందుచేత, మితిమించి సేవ చేసినా నానరే ఆరోగ్యం భగ్నంచేసుకోవటం వల్ల లక్ష్యానికి అంతరాయం కలుగుతుంది. అప్పుడు సేవకు సేవయే అడ్డపోతుంది. ఆ పరిస్థితి రానీకూడదు. సేవలో తూకం తప్పకూడదు. సేవానిపుణుడైన బాపూజీ నేర్పిన నేర్పిది.

—శ్రీ ఊట్ల కొండయ్య





రూపవాణి

గీతాబాలి

చిత్ర సమీక్ష:

జబ్ సే తుమ్హే దేఖా హై

రెండుహృదయాలను ఏకంచేసే ప్రేమలోని మహత్తరశక్తి అపూర్వం. పవిత్రమైన ప్రేమ ఎప్పటికీ చెదిరిపోదు. స్త్రీ తనను ప్రేమించడం లేదని తెలిసినా ఏదోవిధంగా సాధించాలనే దండోపాయాలచే దానిని సొంతం చేసుకోవడం దుర్మార్గం. ఆ దుర్మార్గం చివరకు నశించి నిజమైన ప్రేమ విజయం పొందడమే ఈ చిత్రానికి ఇతివృత్తం.

సంగ్రహంగా కథ యిది:

మహాబలేశ్వర్‌కు విహారయాత్ర వెళ్ళిన మోహిని (గీతాబాలి) నిర్మలంగా మనసువిప్పి మధురంగా మనోహరంగా పాడుకొంటున్న మోహన్ (ప్రదీప్‌కుమార్) పాటను వింటుంది. ఆ వ్యక్తిని చూడకుండానే ఆ గానానికి ముగ్ధురాలై ఆ పాటనే పాడుకొంటూ వుంటుంది. చివరకు ఆమె అతణ్ణి చూస్తుంది. అతడు ఆమెను చూస్తాడు. ఒకవాడు తనమిత్రుని (ఆఘా) ద్వారా లేఖపంపి ఒకచోటుకు రమ్మంటాడు. అక్కడ యిద్దరూ గుర్తించుకొంటారు. వారి మనస్సులు సన్నిహితమౌతాయి.

మోహిని నాట్యప్రదర్శనలో ఆమె అందచందాలకు మురిసి సైగల్ అనే ఇంజనీర్ ఆమె పెంపుడుతండ్రి ఛారుదత్ (బిర్‌సఖూజా)ను కంట్రాక్టరుగా నియమించి అతనిని యిద్దకాటంలోపెట్టి ఆమెను వివాహమాడడానికి ఎత్తులు వేస్తాడు.

కాని అంతకుముందే కిట్టీ (విజయలక్ష్మి)ని రహస్యంగా వివాహం చేసికొని ఒకచోట రహస్యంగా వుంచుతాడు.

సైగాల్‌కు తనకుమార్తెనిచ్చి ఇష్టంలేని పెళ్ళి చెయ్యడానికి నిరాకరించగా సైగాల్ అతనిని పనినుంచి తొలగిస్తాడు.

ఋణబాధ, తండ్రి అనారోగ్యం కారణంగా సైగాల్‌ను పరిణయమాడడానికి నిర్ణయించుకొని, అతనికి తనసమ్మతి తెలియజేసి డబ్బు తెస్తుంది.

కష్టాలలోవున్న మోహినిని కాపాడడానికి మోహన్ అప్పుగా డబ్బుతెచ్చి ఆమె ఇంటికి వెళ్ళేసరికి నూతనవధువురూపంలో సాక్షాత్కరించగా సంక్షోభితహృదయంతో అక్కడనుంచి వెళ్ళిపోతాడు.

ఎదిన (దులారీ) పిచ్చిదైపోతుండగా కిట్టీని ప్రేమించి విఫలుడైన మిత్రుడు ఆఘా ఆమె సంగతి చెప్పగా ఆ రహస్యవివాహాన్ని గురించి బెదిరించడానికి వెడతాడు మోహన్.

మోహన్ ఆమెను విడిపించి ఇంటికి తీసుకు వెళ్లిన సమయంలో సైగల్ ఆమెను హత్య చేస్తాడు. ఆమె మోహన్ చేతిలో మరణిస్తుంది. మోహన్ హంతకుడని నేరం ఆరోపించబడుతుంది.

మోహన్ విడుదల పొందాడా? చివరకు మోహినిని పెళ్లి చేసుకొంటాడా? వారిపవిత్రప్రేమ ఫలిస్తుందా? ఈ ప్రశ్నలకు ఒళ్ళుపులకలెత్తే సస్పెన్స్‌తో తీయబడిన పతాకసన్నివేశమే సమాధానమిస్తుంది.

మోహన్‌గా ప్రదీప్‌కుమార్ సమర్థంగా నటించాడు. గీతాబాలి నృత్యం, అభినయం శీతల హిమానిలంవలె చక్కని అనుభూతిని కలిగించి చాలకాలం మనసులో నిలిచిపోతుంది. ఇంజనీర్‌గా సిద్దూ నటించి ప్రతిభావంతులైన దర్శకుల చేతిలో 'విలన్' పాత్రలకు ఎక్కువగా రాణించగలడనిపించుకున్నాడు.

శశికపూర్, షమ్మీకపూర్, ఓంప్రకాశ్, భగవాన్, కుంకుం, శ్యామ మున్నగువారి 'ఖవాలీ' పాట చిత్రంలో ప్రధానాకర్షణగా రక్తికట్టిస్తుంది. ఆపాటకు పరవశించని ప్రేక్షకులుండరు.

రాజేంద్ర మాలోని ఛాయాగ్రహణం కనుల పండువు చేస్తుంది.

ఆఘా, టున్‌టున్, మోహన్‌చోటీల హాస్యం బాగుంది. ఆఘా ముందు హాస్యంగా నటించినా చివర (హీరో జైల్లోవుంటాడు కనక) తానే సిద్దూ రహస్యభేదనంలో మోటారుసైకిల్‌మీద తరుమడం, కొట్టుకోవడం సాగించి హుషారుగా నటించాడు.

దత్తారాం సంగీత దర్శకత్వం బాగుంది. ముఖ్యంగా 'యేహ్ దిన్ దిన్ ఖుషీకె' అన్నపాట, 'హంసకే యేహ్ ఫిల్‌మే' అన్నపాట హిట్స్ కావచ్చు.

సంగీతప్రియులు చూడదగ్గ చిత్రం. శ్రీ రామాపిక్చర్స్‌వారు విడుదలచేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శేష్‌మహల్‌లో ప్రదర్శించబడుతూ ఉంది.

—రాధాకృష్ణ.

నిర్మాణం: అమర్‌ఛాయా, నిర్మాత: సురేంద్రకపూర్. దర్శకుడు: కేదార్ కపూర్. సంగీతం: దత్తారాం. కథ: శామ్యూల్ బి. నదీర్, స్క్రీన్‌ప్లే, మాటలు: అర్. పి. అషీక్. పాటలు: శైలేంద్ర, కవాలీ: ఆనంద్‌బక్షీ. ఫొటోగ్రఫీ: రాజేంద్రమాలోని, శబ్దగ్రహణం: మినుకత్రక్, వర్లేకర్, పెష్కర్. నటీనటులు: ప్రదీప్‌కుమార్, గీతాబాలి, ఆఘా, విజయలక్ష్మి, బిర్‌సఖూజా, దులారి, సుందర్, మోహన్‌చోటీ, టున్‌టున్, రవికాంత్, సిద్దూ మున్నగువారు.

ప్రదీప్‌కుమార్

అదృష్టవతి

వాణిరాం మూవీస్‌వారి నిర్మించిన 'డబ్బింగ్' చిత్రం యిది. అయినా తమిళసినీరంగంలో పేరు పొందిన నటీనటులు శ్రీ ఎం. జి. రామచంద్రన్, ఎం. ఆర్. రాధా, తంగవేలు, ఇ. వి. సరోజ, ఎల్. విజయలక్ష్మి మున్నగువారు వుండడంవల్లను, కొన్ని సన్నివేశాలు అసహజంగానూ, హాస్యం హోమోతాదు ఎక్కువలోనూ వున్నప్పటికీ కథకూడా బాగుండడంవల్లను జనాన్ని ఎక్కువగా ఆకర్షించవచ్చు.

ఇంజనీరు రామూ (ఎం. జి. రామచంద్రన్) కంట్రాక్టరు శంభులింగందగ్గర పనిచేస్తున్నాడు. అతడు తన మోసపు చర్యలకు అడ్డువస్తున్నాడని శంభులింగం (ఎం. ఆర్. రాధా) రైలుబండినుంచి క్రిందకు త్రోయించి చంపించడానికి ఒకనిని పంపిస్తాడు. అతడు పడిపోయి మతిచలించగా ప్రక్క గ్రామస్థుడు తన ఇంటికి తీసుకుపోతాడు. అతని భార్య భాగ్యం తన తమ్ముడైన రౌడీ మాణిక్యానికి (అశోకన్) పనిచిక్కూతురు మీనా (ఇ. వి. సరోజ) నిచ్చి పెళ్ళిచెయ్యబోతుంది.

కనకదుర్గమ్మ చిత్రం

ప్రత్యేక ప్రదర్శన

క్రిందటినెల విజయవాడలో దసరా మహోత్సవాల సందర్భమున, మెసర్స్ యస్. కల్యాణరావు అండ్‌కంపెనీవారు తయారుచేసిన "శ్రీకనకదుర్గమ్మ" డాక్యుమెంటరీచిత్రం విజయవాడ దుర్గాకళామందిరంలో ది 19—12—63 వ తేదీన ఉదయం, పత్రికా ధిపతులకు, పట్టణ ప్రముఖులకు దుర్గాకళామందిరంలో ప్రత్యేకంగా ప్రదర్శింపబడినది.

ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ అవతరణోదంతము, కృష్ణవేణమ్మచరిత్ర మున్నగు పెక్కు విషయాలు యిందుకలవు. శ్రీ సురటి దుర్గారావు దర్శకుడు. వ్యాఖ్యానం శ్రీమతి పావిత్రి. సంగీతం శ్రీ బి. గోపాలం నిర్వహించారు. ఎస్. జానకి పాటలుపాడింది.

'ఆత్మబలం' చిత్రంలో జగ్గయ్య, కన్నాంబ

బహూరాణి

నిర్మాణం: మీన పిక్చర్స్ (మద్రాస్) నిర్మాత: శ్రీ ఎన్. కృష్ణమూర్తి, దర్శకుడు శ్రీ టి. ప్రకాశరావు, మాటలు: ఇంద్రరాజ్ ఆనంద్, పాటలు: సహీర్, సంగీతం: సి. రామచంద్ర, ఫోటోగ్రఫీ: మార్కస్ బార్‌ట్లే, శబ్దగ్రహణం: శ్రీ నరసింహమూర్తి, పాటల రికార్డింగ్: శ్రీ బి. ఎన్. శర్మ; నటీనటులు: గురుదత్తు, ఫిరోజ్‌ఖాన్, మాలాసిన్హా, శ్యామ, ఆఘా, లలితాపవర్, నజీర్ హుస్సేన్, ముక్రీ, బదరీప్రసాద్, ప్రతిమాదేవి, మనోరమ, గోపీకృష్ణ, కళ, వాణి (మద్రాస్ సిస్టర్స్) మున్నగువారు.

పేద కుటుంబంలో పుట్టినా చదువు సరిస్కారముకల యువతి పరిస్థితుల ప్రాబల్యంవల్ల హాని నుంత అనదగ్గవానికి భార్యయై తన విజ్ఞానప్రతిభా విశేషంతో అతనిని మానవునిగా చేసిన "అర్ధాంగి" కథయిది.

ఒక జమీందారు (నజీర్‌హుస్సేన్) మొదటి భార్య కొడుకు రఘు (గురుదత్తు) చదువుసంధ్యలు లేక అజ్ఞానిగా అవివేకిగా ఎందుకూ పనికిరాని అమాయకుడుగా వుంటాడు. అతనినిబాల్యంనుంచి తను కన్న బిడ్డలా సాకుతోంది దాయమ్మ.

జమీందార్ రెండవభార్య రాజేశ్వరి (లలితా పవర్) ధనవ్యామోహం, దర్పంకలది. రూపగుణ సంపదలుకల పద్మ (మాలాసిన్హా)ను తన రెండవ కొడుకుకిచ్చి పరిణయం జరిపించుకొంటాడు జమీందారు. అయితే భార్య రాజేశ్వరి ఆ కోరికను నిరాకరిస్తూ రఘుకిచ్చి పెళ్ళిచేయిస్తుంది.

విక్రమ్ (ఫిరోజ) చెంచా (శ్యామ) అనే నర్తకిని మోహించి తల్లిదగ్గర డబ్బు తీసుకుపోయి ఆమెకు సమర్పిస్తూ వుంటాడు. తన భర్త పిచ్చివాడైనప్పటికీ భారత సాధ్వీమణుల గుణగణాలు, మహాపురుషుల ఉన్నతాదర్శాలు మూర్తీభవించిన పద్మ తన భర్తను పరిపూర్ణ హృదయంతో ప్రేమిస్తూ విద్యావంతుని చెయ్యడానికి సంకల్పించుకొంటుంది.

తానే గురువై అతనిని విద్యావంతుని చేస్తుంది. జమీందారు జమీని అతనికి అప్పగిస్తాడు.

నృత్యం చేసిన కళాకారులు రఘుసమ్మానిస్తుండగా విక్రమ్ అడ్డువడి పరాభవిస్తాడు.

మాలాసిన్హా

దానితో పద్మ తెచ్చిపోయి మరదిని దండిస్తుంది. బహూరాణి ఆ ఇంట్లో వుండగా అడుగిడవని చెప్పి వెళ్ళిపోతాడు.

రాజేశ్వరి భర్తను తూలనాడి పెళ్ళిపోబోతుంటే వారించబోయి మేడ మెట్లమీదనుంచి క్రింద పడిపోతాడు జమీందార్. అవసానదశలో రఘుకే ఆస్తినిస్తాడు. అయితే ఇల్లు వదిలిపోనున్న తల్లిని తృప్తిపరచి విక్రమ్ ఇంటికి తిరిగిరావడానికి వీలుగా రఘు గ్రామానికి పోయి వ్యవసాయం చేసుకొంటాడు. వర్తకిని పెళ్ళిచేసుకొన్న విక్రమ్ రైతులు శిస్తు చెల్లించనన్నారని విని తుపాకితో గ్రామానికి వెడతాడు.

ఆ సంగతివిని తల్లికూడా వెడుతుంది.

విక్రమ్ గ్రామానికి వెళ్ళి ఎవరిని దండించబోయాడు? రఘు, విక్రమ్ ఏమవుతారా? రాజేశ్వరి ఏమవుతుంది? ఇత్యాది ప్రశ్నలకు పతాక సన్నివేశమే జవాబిస్తుంది.

బహూరాణిగా మాలాసిన్హా అమోఘంగా నటించింది. రఘుగా గురుదత్తు ఆవేశపరుడైన విక్రమ్‌గా ఫిరోజుల నటన బాగుంది. లలితా పవర్, నజీర్‌హుస్సేన్, ఆఘా, ముక్రి, శ్యామ తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

ఇంద్రరాజ్ ఆనంద్ మాటలు సహీర్‌పాటలు బాగున్నాయి. శ్రీ సి. రామచంద్ర సంగీతం మనోహరంగావుంది. రెండుపాటలు ఎక్కువగా జనాదరణ పొందవచ్చు.

వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ వారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడ అలంకార్ టాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

పూజాఫలం

మానవుల్లో రెండు తెగలు — ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు. ఉన్నవాళ్ళంతా సుఖపడతారు అనే నియమంగూడా వున్నట్టు కనిపించదు. ఐశ్వర్యం వుండి గూడ అనుభవించలేని వాళ్ళు కొందరు. ఏవేవో కోరికలుండి వాటిని చంపుకోనూలేక, సాధించకోనూ చేతగాక సతమతమయ్యే వాళ్ళు మరికొందరు. ఈ కోవకు చెందినవాడే మధు.

మధు జమీందారు బిడ్డ. ఐశ్వర్యంలో పుట్టి పెరిగాడు. కాని అతనికి తల్లి, తండ్రులు పసితనంలోనే కరువై, తాతగారి అండన, నౌకర్ల చేతుల్లో పెరిగాడు. కాలేజీలో చదువుతున్నా లౌకిక పరిజ్ఞానం తక్కువ. మితభాషి. సంగీత ప్రియుడు నలుగురిలో తిరిగినవాడు కాడు. అడ పిల్లలంటే అమితజంకు,

అటువంటి మధు జీవితంలో ముగ్గురు మగువలు ప్రధాన భూమికలు నిర్వహించి సాఫీగా సాగిపోవలసిన అతని జీవనవాహినిలో సుడిగుండాలకు, పెనుతుపానులకు కారకులైనారు.

ఆ ముగ్గురిపీ ముదురకాల మనస్తత్వాలు. వాసంతి—చిరునవ్వుల నురుగులతో ఉరకలువేసే సెలయేరువంటిది. ఆమె పరిచయంతో మధు జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. కాని అతని జీవిత ఆరామంలో కోటి చంద్రుల వెన్నెలలు కురిపించినట్లే కురిపించి, అంతలోనే అతన్ని అంతులేని అంధకారంలోకి త్రోసివేసి మాయమైపోయింది—వాసంతి.

ఆ అంధకారంలోకి ఒక చిన్న దీపకళికలాగ ప్రవేశించింది సీత. కాని అంతలోనే వచ్చి ఒకతుపాను చెలరేగింది. ఆతుపాను వేగానికి తట్టుకోలేకపోయి చివరికి నీలనాగినిచెంత చేరాడు.

నీల నాగిని వేశ్య — మగవాళ్ళ మనసులూ, వాటికివచ్చే రుగ్మతలూ, ఆ రుగ్మతలకు తగిన విరుగుళ్ళూ తెలిసిన విజ్ఞానాలు. తానే మధువై పానపాత్ర నింపి మధు పెదవులకు అందించింది. ఆ మధుపానంతో మధు కొంత తేరుకున్నట్టు కనిపించాడు. కన్ను తెరిచాడు. చూస్తే ముందున్నవి అన్నీ సుడిగుండాలూ, జలపాతాలూ, అంతులేని అగాధాలు. ఆ సుడిగుండాలలో చిక్కుపడ్డాడా? లేక ఏదైనా దైవికశక్తి అతన్ని ఒడ్డుకు చేర్చిందా? త్వరలో విడుదల కానున్న 'పూజాఫలం' చిత్రం కథాంశమిది.

నవయుగ వారిద్వారా జనవరి ఒకటవ తేదీని ఈ చిత్రం విడుదల కాబోతూవుంది.


'పూజాఫలం' చిత్రంలో నాగేశ్వరరావు

తప్పదులే తప్పదులే

తప్పదులే తప్పదులే
ఎన్నటికైనా విజయం మనకే —తప్పదులే.
న్యాయంగా పోరాడే మనకు
విజయం ఎన్నటికైనా —తప్పదులే
పరోపకారమే మన ధ్యేయం
తప్పదులే మనకే న్యాయం
పరోపకారమే చైనా ధ్యేయం
తప్పదులే దాని కన్యాయం —తప్పదులే
కోట్లుకోట్లు రక్షణనిధి ఒకవైపు
అంతులేని ప్రజాదరణ ఒకవైపు
యిచ్చినదానికి సంతృప్తిచెందక
మరీమరీ రక్షణనిధి యిచ్చినవాడే —తప్పదులే

—నారాయణం
వెంకటరమణాచార్యులు

భాగ్యనగర బాలవిహారంశాఖ సమావేశం

డిసెంబరు నెల 8వ తేదీ సమావేశం, 102, జీరాలో జరిగింది. రఘునాథరావుగారి ప్రార్థనతో సమావేశం మొదలయింది. వచ్చిన అతిథులను సహాయకార్యదర్శి ప్రసాద్‌గారుపరిచయం కావించారు. శ్రీ శ్రీకాంత్‌గారు రాజీనామా యివ్వడంతో ఖాళీఅయిన అధ్యక్షస్థానానికి శ్రీ రఘునాథరావుగారు ఎన్నుకోబడ్డారు.

శ్రీ రాంబాబు, విశ్వం, ప్రసాద్, కుమారి శ్రీదేవిగారలు గోష్ఠిలో పాల్గొన్నారు. రాంబాబు, సురేందర్, ప్రసాద్‌గార్లు స్వీయ రచనలు చదివారు. విశ్వంగారు 'తెలుగువెలుగు' అనే పాట పాడారు.

డిసెంబరు 22 వ తేదీన సర్వసభ్యసమావేశం (102, జీరాలో మధ్యాహ్నము 2 గం.కు) జరుగుతుంది.

సుభాషితాలు

గొప్ప కార్యాలకు ఆత్మ విశ్వాసమే కాధావి.
—శామ్యూల్ జాన్సన్

ఆత్మ విశ్వాసమే ధీరోదాత్తుల లక్షణం
—ఎమర్‌సన్

కార్యాచరణ లేనిమాటలు హృదయస్పందన లేని వీణ లాంటివి. —థామస్‌ఫుల్లర్

సద్గుణానికి సంఘంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంది. —సిసిరో

మూర్ఖుడి హృదయం వాడి నోటిలోను, బుద్ధిమంతుని నోరు అతని హృదయంలోను వుంటుంది" —ఫ్రాన్‌క్లిన్

సూర్యోదయం పగలును సూచించినట్లు, బాల్యం మనిషిదశను తెల్పుతుంది. —మిల్టన్

ఎప్పుడూ త్రాగేవారు రుచి చూడరు, ఎప్పుడూ మాట్లాడేవారు ఆలోచించరు—
—మాథ్యూ ప్రియర్

ఆత్మ పరిజ్ఞానము, ఆత్మవికాసము, ఆత్మ నిగ్రహము మహాత్ముల శక్తులు—
—టెన్నిసన్

జ్ఞానము మంచి మార్గమునుండి చెడుమార్గమున పడిన అజ్ఞానము ఎక్కువకాలముండదు—
—'ఈట్సన్

అసత్యమే అన్ని పాపాలకు మూలము—
—కార్లే

యస్. ఎ. సత్తార్, అంతఃపురం

మీకు తెలుసా?

1. క్రిస్మస్ కార్డు మొదట ఎప్పుడు ముద్రించబడింది ?
2. ప్రతి సంవత్సరము ఎన్ని నోటులు బహుమానములు ఇవ్వబడు చున్నవి ?
3. ఏ ఆటలో గెలుపొందినవారు వెనకకు, ఓడిపోయినవారు ముందుకు పోగలుగుతారు ?
4. సముద్రపు శంఖమును చెవి దగ్గర పెట్టగానే సముద్రపు హోరువలె శబ్దమువిన బడుటను ఎందువల్ల ?

జవాబులకు చివరి కాలం చూడండి

'టాంకుతో యుద్ధానికి'
చిరంజీవి పి. వెంకటలక్ష్మి

బాలవిహారం

విమానం కథ

(గత ఆదివారం సంచిక తరువాయి)

1865 ఇంగ్లండ్‌లో బ్రిటిష్ ఏయిరోనాటికల్ సొసైటీ స్థాపించబడి ఈ ఆకాశయానంమీద శ్రద్ధతీసుకునేవారికి తగు ప్రోత్సాహాన్నిచ్చింది. 1866లో ఫ్రాన్సిస్ హెర్బర్ట్, ఆకాశచలన (ఏయిరోడయనమిక్సు) సిద్ధాంతాలను, గ్లైడర్ డిజైన్లను రూపొందించి ఈ సొసైటీకి సమర్పించాడు.

అల్ఫొన్‌సేనాడ్ అనే ఫ్రెంచి యువకుడు నిర్మించిన చిన్న విమానం 1871లో ఒక ప్రదర్శనలో ఎగరవేయగా పదకొండు సెకండ్లలో 130 అడుగుల దూరం ప్రయాణం చేసింది. ఈయనే 1876 లో పెద్దసైజు బయోప్లేన్‌ను నిర్మించాడు గాని ప్రయోగం చేయలేదు. విక్టర్ టాటిన్ అనే వేరొక వుత్సాహవంతుడు, కొన్నాళ్ళు పీనాడ్‌తో పనిచేసి రెండు ప్రొపెల్లర్లుగల విమానాన్ని నిర్మించి విజయవంతంగా ఎగురవేశాడు.

ఏయిరోడయనమిక్సు చరిత్రలో ఒక అధ్యాయాన్ని సృష్టించిన థామస్ మోయ్ అనే ఇంగ్లీషు ఇంజనీరు, హెన్సన్, స్ట్రింగ్‌ఫెలోల సిద్ధాంతాలు సంగ్రహించి తన అనుచరుడైన ఆర్. ఇ. స్కిల్‌తో కలిసి బరువు తక్కువైనటువంటి యంత్రాన్ని తయారుచేసి 1875 సెప్టెంబరులో ఒక విమానానికి అమర్చి ప్రయోగాలుచేసి నూతన సిద్ధాంతాలను కొన్నిటిని రూపొందించాడు.

ఆస్ట్రేలియా దేశీయుడైన లారెన్‌హార్‌గేవు 1875లో అమెరికా, యూరోప్ పర్యటించి ఆకాశ యానంమీద చాలా ప్రసంగాలుచేసి, గ్లైడర్స్ నిర్మించి వాటిని ప్రయోగించి చూపి ప్రజలలోను, ప్రభుత్వ అధికార్లలోను ఆకాశయానం గురించి ఒకవిధమైన జిజ్ఞాసను కలిగించాడు.

ఒట్టోవొన్ లైలియన్‌తాల్ అనే జర్మనీదేశీయుడు చాలా శ్రమచేశాడు. మొట్టమొదట ఈయన యంత్రరహితమైన గ్లైడర్లను నిర్మించి 1886 లో అనధికారపూర్వకంగా చాలాసార్లు గాలిలో ఎగిరాడు. 1889లో ఎగరటాన్ని గురించి ఒక పుస్తకాన్ని తను చేసిన ప్రయోగాల్ని వివరిస్తూ వ్రాశాడు. 1891లో చాలా గ్లైడర్లను, 1895లో బయోప్లేన్‌లను నిర్మించాడు. తరువాత 2½ హార్సుపవరుగల ఆవిరియంత్రాన్ని నిర్మించి 1896 ఆగష్టు 8 వ తేదీన ప్రయోగిద్దామని తలచి, ఇంతకు ముందు నిర్మించిన బయోప్లేన్‌లో ఎగిరిచూదామని ప్రయత్నించేశాడు. కాని దురదృష్టవశంచేత ప్రమాదానికి లోనై రెండవ విమానాన్ని ప్రయోగించక ముందే మరణించాడు. తరువాత ఆ విమానం ప్రయోగించబడనే లేదు.

యంత్రరహితమైన గ్లైడర్లనులైలియన్‌తాల్ విజయవంతంగా ప్రయోగించాడుకదా? అందుకని ఆయన విధానాలపైన ఉత్సాహంకలిగి బ్రిటన్‌లో పెర్సీపిల్చర్ గ్లైడర్లపై పరిశోధనలు చేశాడు. తరువాత 1895లో "బేట్" అనే పేరుగల మనోప్లేన్‌ను నిర్మించాడు. దీన్ని ప్రయోగించకముందు లైలియన్‌తాల్ దగ్గరకు వెళ్లి ఆయన ప్రయోగాలను చూసినంతట్లిపి వడి మరల ఇంగ్లండువచ్చి తను తయారుచేసిన దాన్ని ఎగురవేసి చూశాడు. ఇంకా "బీటిల్", "గల్", "హాక్" అనే పేర్లుగల గ్లైడర్లను నిర్మించాడు. తరువాత 4 హార్సుపవరు కలిగిన ఆవిరియంత్రాన్ని నిర్మించి, ఒక బయోప్లేన్‌కు అమర్చాడు. 1899 సెప్టెంబరు ఆఖరు రోజున బయోప్లేన్‌ను ఎగురవేయటానికి సిద్ధమై, లైలియన్‌తాల్ వలెనే మొదటి గ్లైడర్‌ను చూద్దామని దాన్ని ప్రయోగించి ప్రమాదానికి లోనై రెండురోజుల తరువాత తన ప్రాణాల్ని విడిచాడు.

అమెరికాలో సివిల్ ఇంజనీరు కాన్యూట్ అనే ఆయన కూడ 1891నుంచి తన సహచరులు ఏవెరి, హెర్రింగ్‌లతో ప్రయోగాలు ప్రారంభించి, చాలా గ్రంథాలు వ్రాశాడు. ప్రొఫెసర్ జాన్—జె—మాంట్ గోమరీ కూడా అదేకాలంలో ప్రయోగాలుచేసి ఉపయోగకరమైన సిద్ధాంతాలు రూపొందించాడు.

క్లెమెంట్—యస్—ఏడెర్ అనే ఫ్రెంచి శాస్త్రవేత్త కృత్రిమ పక్షి నొకదాన్ని తయారుచేశాడు. కాని అది ఎగరలేక పోయింది. తరువాత కూడా పక్షుల్ని బాగా పరిశీలించి, ప్రొఫెసర్ గల ఆవిరి శక్తిసహితమైన ప్లేన్‌ను నిర్మించి ప్రయోగించగా 150 అడుగులు ఎగిరింది. ఫ్రెంచి యుద్ధ మంత్రిత్వశాఖ, యుద్ధావసరాలకుగాను ఈయన వీటిమీద కృషి చేయటానికి కొంత డబ్బును మంజూరు చేసింది. తరువాత రెండు యంత్రాలతో విమానాన్ని నిర్మించి 1897 అక్టోబరు 12, 14, తేదీల్లో ఫ్రెంచి ప్రభుత్వాధిపతుల ఎదుట ఎగరవేసి చూపించాడు. ఆ విధానంపై ప్రభుత్వానికి గురి కుదరకపోవటంవల్ల తన సహాయాన్ని పొడిగించ లేకపోయింది.

మెషిన్‌గన్ కనిపెట్టిన అమెరికా దేశీయుడు సర్‌హిరామ్ మాక్సిమ్ కూడ విమానాల మీద ప్రయోగాలు చేసి 1893కి 300హార్సుపవరు గలిగి, 145 అడుగుల పొడవున్న పెద్ద విమానాన్ని నిర్మించి ప్రయోగించాడు. కాని అది సఫలంకాలేదు. ధనాభావంవల్ల తన ప్రయత్నాల్ని ముందుకు కొనసాగించలేక పోయాడు.

అమెరికన్ శాస్త్రజ్ఞుడు శామ్యూల్ పీర్‌పాంట్‌లాంగ్లే విమానాలపై ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని, రకరకాల సిద్ధాంతాలనుపయోగించి సుమారు 30 రకాల యంత్రసహితమైన గ్లైడర్లను నిర్మించారు. 1895 లో ఒక గ్లైడర్ 6 సెకండ్లపాటు ఎగిరింది. 1896 లో ఈయన అనుచరుడు సి. యమ్. మాన్లేతో కలిసి తయారుచేసిన స్వయం చలిత విమానం 4,300అడుగుల దూరాన్ని 1ని. 49సెకండ్లలో ప్రయాణం చేసింది. ఈయన కృషి గమనించే అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వం మనుష్యుల్ని మోసేటంత విమానాన్ని తయారు చేయమని ధనసహాయం చేసింది. చిరకాల పరిశ్రమల్ల "లాంగ్లే ఏయిరో డ్రోమ్" ను తయారుచేసి అధికార ప్రముఖుల ఎదుట 1903 సంవత్సరం డిశంబరు 10 వ తేదీన ప్రయోగించాడు. కాని ఏమంత ఉపయోగం లేకపోయింది. మాన్లేకూడా, లాంగ్లే పర్యవేక్షణలో ఒక విమానాన్ని తయారుచేశాడు. కాని ఫలితం శూన్యం.

విమానం తయారీలకు ఇంతకుముందు జరుగుతున్న ప్రయోగాలకు ప్రజల్లోగాని, ప్రభుత్వంలోగాని ఏమంత పలుకుబడి వుండేదికాదు. కాని వీటిపైన ప్రజలకు, ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన శ్రద్ధకలిగించినవాళ్ళు రైట్ సోదరులు. విమానం చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖించదగినవాళ్ళు ఈ సోదరు లిద్దరు.

ఈ సోదరు లిద్దరూ, ఆర్విల్‌రైట్, విల్బర్ రైట్ అమెరికాలోని ఓహియో పట్టణ నివాసులు. ఆకాశయానమంటే చిన్నప్పటినుంచీ వుత్సాహంకలవాళ్ళు. చిన్న చిన్న గ్లైడర్లను నిర్మించి ఎగురవేస్తూండేవాళ్ళు. 1896 లో లైలియన్‌తాల్ మరణం వీళ్ళల్లో ఒకవిధమైన సంచలనాన్నికలిగించి, కొత్తవుత్సాహాన్నిచ్చింది. ఆయన వ్రాసిన సిద్ధాంతాలూ, చేసిన ప్రయోగాలూ చదివి చాలా ప్రయోగాలు చేశారు. మొట్టమొదట ప్రారంభదశలో వీళ్ళు తయారుచేసిన విమానాలు మనుష్యుడు కూర్చోటానికి వీలులేనంతచిన్నవి. 1900లోనూ 1902లోనూ మనుష్యునిమోయగలిగేంత పెద్ద గ్లైడర్లను నిర్మించారు. ఇంకా బాగా కృషిచేసి తాము స్వయంగా తయారుచేసిన మోటారు యంత్రాన్ని అమర్చి, ఒక ఏరోప్లేన్‌ను నిర్మించి 1903 డిశంబరులో 14వ తారీఖున ప్రయోగించారు. కాని కొన్ని లోపాలవల్ల కొంతభాగం దెబ్బతిన్నది. దాన్ని బాగుచేసి 17వ తారీఖు ఉదయం తిరిగి ప్రయోగించారు. ఇంజనును అదుపులో పెట్టడానికి ఆర్విల్ రైట్ దానిలో ఎక్కాడు. వాళ్ళూహించిన ఫలితాన్నిచ్చి, పైకిలేచి 120 అడుగుల దూరాన్ని 12 సెకండ్లలో ప్రయాణంచేసింది. ఇదే విమానం చరిత్రలో మరుపురాని దినం. మానవుడితోసహా గాలికంటే బరువైన యంత్రం గాలిలో ఎగరటం మొదలుపెట్టిన దినం. ఆ రోజే ఇంకా మూడు నాలుగుసార్లు ప్రయోగించి ఫలితం సాధించారు. తమ ప్రయోగాలు ఒకదానికి వస్తూండటంతో వాళ్లల్లో ఉత్సాహం అభివృద్ధి అయి నూతన విధానాలను సృష్టించడానికి అవకాశ మిచ్చింది.

1904 లో అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వం కొంత ధన సహాయం చేసింది. 1905 సెప్టెంబరు 26వ తేదీన అధికారులసమక్షంలో ప్రయోగించేసి 11 మైళ్ళ దూరాన్ని 18 నిమిషాల 9 సెకండ్ల కాలంలో ప్రయాణంచేసి ప్రథమఅధికారపూర్వకరికార్డును స్థాపించారు.

ఇంగ్లాండు ఫ్రాన్సులనుంచి అధికారులు వచ్చి వీళ్ల ప్రయోగాలను చూచివెళ్లారు. కొన్ని కంపెనీల ఆహ్వానాలపై రైట్ సోదరులు ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ సందర్శించారు. రైట్ విమానాన్ని తయారు చేయటానికి ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీప్రభుత్వాలు సిద్ధపడ్డాయి. ఈ సోదరులు రాను రాను చాలా కొత్త పద్ధతులు ప్రవేశ పెట్టారు. ఇంతకుముందు పైలెట్స్ యంత్రానికి దగ్గరలో క్రింది రెక్కపైన పండుకొని, యంత్రాన్ని అదుపులో పెట్టవలసివచ్చేది. అలా కాకుండా కూర్చుని నడపటానికి వీలయేలా కాక్‌పిట్ (పైలట్లు కూర్చుని విమానం నడిపే స్థలం)ను రూపొందించారు.

ప్రపంచమంతా విమాన ప్రయాణమంటే కుతూహల పడుతున్న సమయమది. 1906 ఆగష్టు 22 వ కౌంట్ డ్ ల్యామ్‌బెర్ట్ గ్రామమునుంచి చాలా ఎత్తుకు వెళ్లాడు. అదే సంవత్సరం అక్టోబరు 23వ తేదీన సాంటోస్‌డ్యూమాంట్ ఒక మనిషినెక్కించుకొని 120 అడుగులు ప్రయాణంచేసి ప్రత్యేకబహుమానాన్ని సంపాదించాడు. ఇలా చాలామంది ప్రయోగాలుచేసి ప్రయాణించారు.

ఇంగ్లండులో మేజర్ బి.డబ్ల్యుడున్నే, యస్. యఫ్. కోడీ, ఎ.వి. రోలు, ఫ్రాన్స్‌లో ఫెర్డినాండ్ ఫెర్బర్, యమ్. ఆర్కెడికన్, లియోన్‌డెల్‌గ్రేంజ్, హెన్రీఫార్‌మేన్, లూయి బ్లెరియట్‌లు బయోప్లేన్లమీదా, మానోప్లేన్లమీద విశేషమైన కృషి చేసి చాలా ప్రయాణాలుచేశారు.

1908 అక్టోబరు 30వ హెన్రీఫార్‌మెన్ ఫ్రాన్స్‌లోని చాలోన్ అనే పట్టణంనుండి16½ మైళ్ళదూరంలోగల రైన్స్ అనే పట్టణానికి 20నిమిషాల్లో ప్రయాణించి, అంతర్ పట్టణ ప్రయాణానికి అంకురార్పణ చేశారు.

1907—1908 లో న్యూయార్కునందు గ్లెన్ కర్టిస్, అలెక్సాండర్ గ్రాహంబెల్ మొదలైనవాళ్ళు వాయు యాన ప్రయోగసంఘాని (దేరియల్ ఎక్స్‌పెరిమెంట్ అసోసియేషన్) స్థాపించి చాలా విమానాల్ని నిర్మించారు. వాడు విమానాల నిర్మాణంలో కర్టిస్ పద్ధతి అని గూడావ్యవహరించేవాళ్ళు.

నేడున్న విమాన రూపం మానోప్లేన్. దీనిపై అప్పుడు లూయిస్ బ్లెరియట్, లియోన్‌లెవాస్సేర్‌లు, రాబర్ట్ ఎస్నాల్ట్‌పెల్టేరియెలు శ్రద్ధతీసుకొని నూతన విధానాలు కని పెట్టారు. లూయిస్ బ్లెరియట్ మానోప్లేన్‌లో ప్రథమంగా 1909 జులై 25వ తేదీన ఇంగ్లీషు ఛానల్‌ను దాటాడు. ప్రథమఅంతర్జాతీయఆకాశయానసభ ఫ్రాన్స్‌లో 1909 ఆగష్టున జరిగింది. 38 రకాల విమానాలు అచ్చట ప్రదర్శింప బడ్డవి. కర్టిస్


"బకెట్ ఇంకా నిండలేదే!"
చిరంజీవి గట్టా మధుసూదనరావు
తెనాలి

'అమ్మాయి అనుకోనేరు
అబ్బాయే! ఆశ్చర్యం!'
చిరంజీవి కందుల శ్రీనివాసరావు
ఏలూరు

ఫార్మన్ మొదలైనవాళ్ళు విమానాల్ని నడపటంలో ప్రత్యేకమైన పేర్లు కుదిరి బహుమానాలు సంపాదించారు. లాథమ్ అనే ఆయన 508అడుగులు పైకివెళ్లి రికార్డును స్థాపించాడు.

1910 లో అమెరికాలో రైట్ సోదరులు ఒక చోట, గ్లెన్ కర్టిస్ ఒక చోట పైలట్ల శిక్షణ కేంద్రాలను నెలకొల్పారు. ఈ సంవత్సరంలోనే ధనముప్న ప్రతిదేశమూ, మానవవాహనాలకు, యుద్ధావసరాలకు విమానాలు నిర్మించటం మొదలు పెట్టినవి. 1911 లో అమెరికాప్రభుత్వం ప్రథమ ఆకాశతపాలాపద్ధతిని ప్రవేశపెట్టింది. 1912 లో బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి ననుసరించి ఎ. వి. రో, సైనికావసరాలకోసం మానోప్లేన్లు తయారు చేయటం ప్రారంభించి ఎక్కడికయినా నరే భయంలేకుండా ఎగిరివెళ్లటానికి వీలుగా మూసివేయబడిన కాబిన్ కలిగినవాటిని నిర్మించాడు. 1912 లో జరిగిన బాల్కన్‌యుద్ధంలో కొన్నిటిని ఉపయోగించారు. 1914 లో జరిగిన మొదటి ప్రపంచయుద్ధకాలంలో బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు కొన్నివందల సంఖ్యలో విమానాలు నిర్మించి యుద్ధంలో ఉపయోగించారు.

1918లో వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, న్యూయార్కుల మధ్య రోజువారీ విమాన తపాలా (ఏయిర్ మెయిల్) ప్రవేశపెట్టారు. 1919 ఆగష్టునుండి లండన్, ప్యారిస్ మధ్య యిద్దరు ప్రయాణికులతో ప్రయాణ విమాన సర్వీసు ప్రారంభించారు. 1930లో మొట్టమొదట ఘనదేశంలో విమానప్రయాణం ప్రారంభింపబడింది.

1927 మే 20వ తేదీన చార్లెస్ ఎ. లిండ్‌బర్గ్ సెయింట్‌లూయిస్‌నగరం (స్పిరిట్ ఆఫ్ సెయింట్ లూయిస్)అనే మానోప్లేనులో అట్లాంటిక్‌ను దాటి3, 160 మైళ్ళదూరాన్ని 33గంటల, 39నిమిషాల్లో ప్రయాణంచేశాడు. వైలీపోస్ట్ అనే విమానచోదకుడు 1933లో ప్రథమంగా ఒకే ఇంజను కలిగిన మానోప్లేనులో 7 రోజుల, 18 గం ల, 49నిమిషాలకాలంలో ప్రపంచాన్ని చుట్టివచ్చాడు.

వాతావరణసూచనలు తెలియజేసే రాడార్లు,

(మిగతా 5 వ కాలంలో)

(8 వ కాలం తిరువాయి)

విమానాల్ని అదుపులో పెట్ట గలిగే రేడియో కంపాస్‌పద్ధతి వినియోగంలోకి వచ్చినవి. ప్రతిదేశమూ తమకున్నంతలో ఏయిర్‌ఫోర్సు అనుయుద్ధశాఖలు నిర్మించారు. ప్రతిదేశమూ వీటి నిర్మాణానికి తగు ఫ్యాక్టరీలు, పరిశోధనాశాలలూ నిర్మించి అభివృద్ధికి ప్రయత్నించేస్తున్నది.

మానవ మేధ పెంపొంది, యంత్రసౌలభ్యం ఏర్పడిన తరువాత విమాన నిర్మాణంలో చాలా నూతన పద్ధతులు వచ్చినవి. ఆకాశంలోనే కాకుండా నీళ్లల్లోకూడా ప్రయాణం చేసే సముద్ర విమానాలు(సీ ప్లేన్సు) అభివృద్ధిలోనికి వచ్చినవి. విమానం ప్రయాణంచేసేటప్పుడు మొట్టమొదట ఎదురు గాలి శక్తికి అడ్డుకొని ప్రయాణంచేయాలి. దీనికి మొదట రూపొందించినవి ప్రొపెల్లర్లు. ఇవి విమానానికి ముందువైపున వుండి వేగంగా తిరుగుతూ విమానాన్ని ముందుకులాక్కుపోతవి. రెక్కలువిమానమెక వేగముతో ముందుకు పోవునపుడు వేగమైన గాలి తగిలి విమానం పైకి లేచుటకు ఉపయోగగిస్తవి. విమానమును కావలసిన వైపుకు త్రిప్పుకొనుటకు చుక్కాని (రాడర్) ఉపయోగిస్తుంది. పైకెగిరేముందు విమానం కొంత దూరం పరుగెత్తుటకు చక్రములు, పైకి క్రిందికి పోవుటకుల చేయుటానికి ఎలివేటర్లు, ప్రక్కలకు ఒరక కుండ చేయటానికి ఎయిలరాలు, వెనుక భాగము క్రిందకు పడిపోకుండా గాలికి విరోధమును కలుగ చేయుటకు తోకవైపున స్టెబిలైజరులు వున్నవి. (ఇంకా వుంది)



రసవీణ

వాలో వేయి రసవీణలు
రవళించినవి!
మధురమైన భావాలేవో
జనియించినవి!
ఏదో తెలియని లాలన నాలో
తియ్యతియ్యగా సాగినది!
ఎందులకో మరి ఈ జీవితమే
ఆనందమయమని తోచినది!
హృదయసీమలో వెలుగులు నింపే
భావదీపికలు వెలిగినవి
మనుగడపై మమకార మ్మేదో
అంతరంగాన అంకురించినది!

—పరిగి రాధాకృష్ణ

మీకు తెలుసా? జవాబులు

1. 1843 సం. లో.
2. అయిదు
3. "టగ్ ఆఫ్ వార్ అను పోటి ఆటలో.
4. శంఖము గాలియొక్క అతిచిన్న ప్రకంపనములను కూడా పెద్దవిగా చేయడము వలన.

సేకరణ:
ముళ్లపూడి సత్యనారాయణరావు
విజయవాడ-7

తారాబలం-చంద్రబలం

22—12—1963 మొదలు 28—12—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. ధనస్సులో సూర్య, కుజ, బుధ, కేతువులు. మకరంలో శుక్ర, శనులు. మీనంలో గురుడు. కుంభ, మీన, మేష, వృషభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూలు, వస్త్రములు — స్వల్పతేజీ, నూనెలు, విత్తనములు—మందము, వసువు—మందము.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఇంతకు ముందు మీ తొందరపాటువలన కలిగిన చిక్కులను తొలగించుకొని సుఖముగా బయటపడగలుగుతారు. నూతన ప్రయత్నములకు అనుకూల సమయం. ప్రయాణ మూలక కార్యసిద్ధియును, గౌరవ ధనలాభములు సమకూరుతవి. వృత్తి మార్గాలలో పోటీ ఎదుర్కొనవలసి వచ్చినా, పర్యవసానం మీకే విజయం లభిస్తుంది. స్పెక్యులేషన్ వంటి వ్యాపారాలు అంతగా అనుకూలించవు. ఆదాయం ఖర్చులు కూడా విశేషంగా ఉంటవి. కుటుంబంలో శుభములు కూడివచ్చి సుఖసంతోషాలు లభిస్తవి. భాతలతో, భాగస్వాములతో కలహప్రసంగాలు రాగల సూచనలున్నవి. శుభవార్తలు అందుతవి.

వృషభం

(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగ. 1,2పా.)

ఏవేవో ఆలోచనలూ ఆశలూ పెట్టుకొని అందివచ్చిన అవకాశాలూ ఆధారాలూ వదలకండి. వృత్తి మార్పు, స్థలమార్పువంటి యోచనలు శ్రేయస్కరం కావు. ఉద్యోగ వ్యాపారాదులలో మరికొంత చురుకుదనం చూపాలి. గౌరవము, ఆదాయము కూడా లభిస్తుంది. పబ్లిసిటీలో, సినిమారంగంలో పరిశ్రమ చేయువారికి సమర్థతకు తగిన అవకాశం, సంఘగౌరవం లభిస్తుంది. యువవారికన్నా క్రొత్తవారివల్లనే కొంత మేలు జరుగుతుంది. కుటుంబ విషయాలలో కొంత అసంతృప్తి తోచగల సమయం. ఓర్పు మిగుల అవసరం. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనడం ప్రయాణాలలో జాగ్రత్త చూపడం ముఖ్యం.

మిథునం

(మృగ. 3, 4 పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా.)

మీ గ్రహస్థితి అంతగా అనుకూలిస్తున్నట్లు తోచదు. సాధ్యమైనంతవరకు ఇతరుల గూర్చిన కార్యభారాన్ని,ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. ప్రత్యక్షంగా జరిగే అపకారంలేకపోయినా ఉద్యోగ వ్యాపారాలలో తీవ్రమగు పోటీ, ప్రతికూలతను ఎదుర్కొనవలసి వస్తుంది. మాట పట్టింపులకే ప్రాధాన్యత నివ్వక, ఓర్పుతో మీ పనులు సాధించుకోవాలి. ఉద్యోగుల కొందరికి స్థలచలనాది మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తవి. భూ వాస్తుగ్రహమున ఎట్టిలోపం జరుగదు. గొప్పవారి స్నేహం, సహాయం, వ్యవహారానుకూలం, గౌరవంలభిస్తవి. కుటుంబ విషయాలలో బంధు విరోధం, సంతతికి స్వల్ప అనారోగ్యం సూచించి పసుసిపోతవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

గ్రహబలం బాగుంది. మీ బుద్ధిబలాన్ని మీ శక్తిని వినియోగించి విరుద్ధంగా కన్పించిన వ్యవహారాలను, వ్యక్తులను ఒకదారికి తీసుకుని రాగలుగుతారు. నూతన వ్యక్తుల స్నేహం, సహాయం, సంఘకార్యాలలో సాహిత్య మార్గాలలో సర్వజన ప్రీతిత్వం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో ధనాదాయం పెరుగకపోయినా హోదా అధికారాలు బావుంటవి. నూతన వ్యాపార పరిశ్రమాభివృద్ధుల గూర్చి పెట్టుబడుల రూపంలో మీ ధనాన్ని విరివిగా వినియోగించవలసి వస్తుంది. సాధ్యమైనంతవరకు ఋణభారం పెరుగకుండా చూచుకొనండి. గృహ, భూవసతులనుండి ఆదాయం అందివస్తుంది. కుటుంబంలో శుభములు కూడివచ్చి సుఖ సంతోషాలు లభిస్తవి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

భావనలతో, భ్రాంతులతో భారాన్ని పెంచుకోవద్దు. అవకాశం చూచుకోకుండా ఎక్కువ ధనవ్యయంతో కాగల కార్యాలను తలపెట్టకండి. ఇతరుల సహాయాలు, సహకారాలు నమ్మతగ్గ వికావు. నూతన మార్గాలలో ధనాదాయ ప్రయత్నాలు అనుకూలిస్తవి. ఋణసంబంధమైన చిక్కులను కొంతవరకు సర్దుబాటు చేసుకోకలుగుతారు. ఉద్యోగ జీవులకు అధికారుల వత్తిడి అధికమవుతుంది. ఓర్పు మిగుల అవసరం. ఒకప్పుడు అట్టివారి వల్లనే మేలుజరిగే అవకాశాలు కూడా ఉన్నవి. వ్యాపారంలో శక్తికిమించి పోరాదు. స్పెక్యులేషన్ ఫలించదు. పిల్లల ఆరోగ్య విషయాలలో అశ్రద్ధ తగదు.

కన్య

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

సాధారణంగా మీ ఘాటలకు, మీ పనులకు ఆటంకం అనేది వుండదు. ఎప్పుడు పదిమంది స్నేహితులతో, సాంఘిక, రాజకీయకార్య కలాపాలతో గౌరవప్రదంగా కాలం సాగిపోతుంది. కొన్ని సందర్భాలలో ఇతరుల బలవంతంవల్ల ఇష్టంలేని పనులకు దిగవలసివస్తుంది. ధనసంబంధంగా ఇతరులకు పంజాయిషీ చెప్పవలసివచ్చేటువంటి బాధ్యతలనుమాత్రం పైబెట్టుకొనవద్దు. ఉద్యోగ వ్యాపారాలలో మీ నేర్పరితనంవల్ల కొంత ప్రయోజనం సాధించుకోగలుగుతారు. ఇతరులవల్ల రావలసిన డబ్బు కొంతం నిదానంగా అందుతుంది. చేతనున్న ధనాన్ని పొదుపుగా వాడుకోవాలి. కుటుంబవిషయాలు ప్రశాంతంగాసాగిపోతుంటవి.

తుల

(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

మీ గ్రహస్థితి కొంత అనుకూలతను సూచిస్తుంది. ఇంతకుముందు ధనవిషయంలో ఏర్పడిన ఇబ్బందులు, బంధుమిత్రులతో వచ్చిన విభేదాలు క్రమంగా తగ్గిపోతుంటవి. వృత్తి వ్యాపారాలకు సంబంధించిన పనులు అనుకూలంగా సాగిపోతవి. అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతవి. ముందు మీరు చేయవెంచిన శుభ పుణ్యకార్యాలకు సంబంధించిన పనులు, ప్రయత్నములు ఆరంభమవుతవి. బంధు మిత్రుల తోడ్పాటు లభిస్తుంది. కుటుంబ విషయాలు సుఖప్రదంగా సాగిపోతవి. వ్యవహారరంగంలో అనుకూలం, మీమాటకు గౌరవం లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ.)

యోచించినకొలదీ సందేహాలు అడ్డువస్తూనే ఉంటవి. ముందు కొంత సాహసించి కార్యరంగంలోనికి దిగాలి. క్రమంగా పరిస్థితులు అనుకూలించి ముందుకు పోగల అవకాశాలు లభిస్తవి. మీ ఆలోచనలకు ప్రోత్సాహమిచ్చి తోడ్పడగల స్నేహం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో ప్రోత్సాహం, గౌరవం, మీ శ్రమకు తగినఫలితం పొందకలుగుతారు. రాబడికి ఎట్టిలోపం కనుపింపకపోయినా ఖర్చులు మాత్రం మీ శక్తిని పరీక్షిస్తుంటవి. బయటపడకుండా సమర్థించుకొంటూ ముందుకు పోకలుగుతారు. కుటుంబ విషయాలలో అనవసర వాగ్వివాదాలు, అభిప్రాయభేదాలు వచ్చి పసుసిపోతుంటవి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రస్తుతం మీపైగల బాధ్యతలను నిర్వహించడంలో కొంచెం శ్రమతోస్తుంది. స్వల్ప అనారోగ్యస్థితికూడా అందుకు కారణ మవుతుంటుంది. సాంఘిక,వ్యావహారిక రంగాలలో కలహకారకాలు కనుపిస్తవి. తొందరపడతగుసమయంకాదు. ఉద్యోగ వ్యాపారాలలో మిగుల జాగ్రత్త చూపవలసిన సమయం. ఎవ్వరిని అతిగా నమ్మకండి. ప్రస్తుతం ఏవిధమగు మార్పులను తలపెట్టక ఉన్నదున్నట్లుగా సాగిపోవటం మంచిది. కుటుంబంలో శుభములుగూర్చిన ఖర్చులు పెరుగుతవి. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. శుభవార్తా శ్రవణం, లాభదాయకమగు ప్రయాణం, వ్యవహారానుకూలం మొదలగు శుభములు జరుగుతవి.

మకరం

(ఉషా.2, 3, 4. పా., శ్రవ. ధని.1, 2 పా.)

తేలికైన సందేహాలతో అశక్తతను, అదృష్టాన్ని ఆపాదించుకోవద్దు. మీరు అనుకునేవిధంగా చిక్కులు ఏమీరావు. ఇతరుల దుష్ప్రవర్తనలు, దురాలోచనలునిమ్ము ఏమీచేయజాలవు. క్రమంగా అన్ని వ్యవహారాలు ఒకదారికివస్తవి. కుటుంబంలో అనారోగ్యములు తొలగి మనశ్శాంతి లభిస్తుంది. దైవానుగ్రహమున ఏదోవిధంగా ఆదాయం సమకూరుతూ అవసరములు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో స్వస్థత చిక్కి ముందుకుపోగల అవకాశములు లభిస్తవి. సాధ్యమైనంతవరకు మీపనులను, ప్రయత్నములను గుట్టుగా చేసుకొనటం మంచిది. శుభకార్యాలోచనలు సుముఖంగా కలసివస్తవి.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా., శత, పూభా. 1, 2, 3 పా.)

శక్తి సామర్థ్యములను వినియోగించుకొని జీవిత విధానాలలో పురోగమింపదగుసమయం. అట్టి యత్నములకు అనుకూలం. శ్రేయోభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. విద్యయే వృత్తిగా జీవించువారికి కొన్ని సదవకాశాలు లభిస్తవి ఉద్యోగంలో మంచి మార్పు కనుపిస్తుంది. వ్యాపారంలో మీ ఆలోచనలు, మీ ధైర్యము ఫలిస్తుంది అభివృద్ధి మార్గాల ననుసరించి దూరపు ప్రయాణ సూచనలున్నవి. భూగృహావసతులనుండి కొందరికి ఆదాయం సమకూరుతుంది. శుభ కార్యాలోచనలు సుముఖంగా సాగుతవి. కుటుంబ విషయాలలో ప్రశాంతత లభిస్తుంది. ఏవిషయంలోనైనా ఇతరుల సలహాలను పాటించి అత్యాశకుమాత్రం పోకండి.

మీనం

(పూభా. 4 పా., ఉభా. రేవతి)

చిక్కులు కనుపిస్తున్నా అవసరంకొద్ది సాహసించి ముందుకు పోగలుగుతారు. దైవానుగ్రహం కలగూడి తలచిన పనులు, ప్రయాణాలు సక్రమంగా నెరవేరుతవి. ఎదురు చూడని మార్గాలలో ద్రవ్యము సమకూరి, వ్యావహారిక ఆర్థిక బాధలు తీరుతవి. ఎగ్రిమెంట్లు,కాంట్రాక్టులు వంటి పనులలో అనుకూలత లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో మీ తొందరపాటువలన కలిగిన పొరపాట్లను సవరించుకోకలుగుతారు. ఇతరుల వ్యవహారాలలో మితంగావుండి మీ గౌరవం కాపాడుకొనుట మంచిది. బంధు మిత్రులవలన కొంత అసంతృప్తి తోస్తుంది. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతవి. సంతతివలన సంతోషం లభిస్తుంది.

బొమ్మల భారతం.... [విరాట పర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

'కాళిందీ కన్యా పరిణయం'

(5 వ పేజీ తరువాయి)

సాదకనరహ కైమవని వ్యానుహాని
కపిల ఫణిరాజ దర్పన ఘటిత మోద
మతని మద్గురు, మాధవు నభినుతింతు' —

'మోహాంధకార ప్రద్యుంబుజాంతరములో
సుమ్మాటికిన్ గౌర్పెదన్
మోహాది ప్రతి శిద్ధ దోషగుణ న
మ్మూర్మార్కా విరాసక్రియా
సాహిత్య ప్రతిపన్న చిద్ర న ఝరీ
సంబంధ కృ వ్మానసున్
'సాహిశ్రీరమ్యతా నతా' మితివచ
ప్రపాదితి శ్రీయుతున్
సాహిత్యాంబుధి పారగున్ సకల శా
స్త్రజ్ఞాన్ గురున్ మాధవున్' —

అని శిష్యుడూ, మేనల్లుడూ అయిన అహోబలునిచే నుతి నందుకొన్నవాడు. పిల్లినేనా నమ్మవచ్చుగాని మేనమామని నమ్మకూడదన్న సామెత మాధవ యజ్వ విషయంలో ఉఫ్ న ఎగిరిపోయింది. (ఈ సామెత శకుని నుద్దేశించి ఎవరో అని వుంటారు) మాధవ పండితుణ్ణి చూస్తే వ్యాసాదులను దర్శించినంత మోదమూ, వ్యాసాదుల దర్శనాలను అర్థం చేసుకున్నందువల్ల వచ్చే మోదమూ కలుగుతుం దన్నాడు అహోబలుడు. అలాటి మేనమామ గురువయిన మాధవ యజ్వను శుశ్రూషించి యీ మేనల్లుడు ఎంతవాడైనా అయినాడంటే అతిశయోక్తి ఏముంటుంది? మాధవయజ్వ సాన్నిధ్యంతో వుంటే ఎంతవా రవుతారో యీపద్యం చదివితే తెలుస్తుంది.

'కవి వాక్పతులై యెవ్వని
సవిధస్థితులైన పురుషసత్తము లెల్లన్
గవి వాక్పతులం గేరుదు
రవురా! నుతియింతు నతని సన్మాత్స్వామిన్'

• • •

యిక అహోబలుణ్ణి, అతని కావ్య విలాసాన్నీ గూర్చి రవంత చెప్తాను.

ప్రాచీనులలో పాండిత్యం విషయంలో అహోబలుడు ఎవరికీ తక్కువవాడు కాడు. కవి శిరోభూషణం చదివినా, కాళిందీ కన్యన చూసినా అది బుజువవుతుంది. అంతవాడు అయినా ఎంత వినయం గలవాడో చూడండి.

'తప్పనిచోట తప్పనుచు
తప్పని యూరక మూనబోకుడీ!
తప్పిన దప్పు కర్గ్నని
తప్పని సత్కృపమీర దిద్దుడీ!
యొప్పు టొకింతగల్గ మది
నుబ్బుడు పండితులార! మీకునే
దప్పని శిష్యుడన్ గురులఁ
దప్పునె శిష్యునకీర్తి కీర్త్యయున్'— (కాళింది)

శాస్త్ర సంకేతాలూ, సందర్భాలూ తన వర్ణనలలో బాహాటంగా ప్రయోగించి తన సర్వతోముఖ పాండిత్యం చూపిన మహా విద్వాంసుడు అహోబలుడు కృష్ణుణ్ణి వర్ణిస్తూ చెప్పిన పద్యం యీ క్రిందిది చూడండి.—

'గుణవృద్ధులగుచు రాజులు
పణిరాజ శయాను బొమలు పరికించుచుగా
గుణి గణము వక్రమే యిది
గణుతింపగ వక్రతమమొకాయుడియమమవ్'
(ఆశ్వాసం 1 — పద్యం 314)

'ఏ ఐ ఔ వక్రః'
'వక్రతమ ఐచ్' 3 ఆంధ్రశబ్ద చింతామణి.
ఏ, ఒ, లు వక్రములు.
ఐ,ఔ — లు వక్రతమములు.
ఏ ఓ అర్ — లు గుణములు.
ఐ,ఔ లు — వృద్ధులు — పాణినీయం.

కృష్ణుణ్ణి కనుబొమ్మలనువర్ణిస్తూ వ్యాకరణ శాస్త్రం చెప్తున్నాడు అహోబల పండితుడు.

ఇక నాయిక కాళిందిని గూర్చి ఒక్క పద్యం—

'అమరెడు కీల్జడ స్రగ్ధర
కొమరు మిగులు పిరుదు విపుల గొనబగువపులే
కమనీయ తనువు చపలే
రమణీమణి యౌర వృత్త రత్నాకరమే' —

కీల్జడ స్రక్ + ధర = పుష్పమాలికను ధరించినది.
పిరుదు విపుల = విశాలమైనది.
తనువు = శరీరము, చపల = మెఱుపునుబోలునది
ఇవి వర్ణనకు సహజార్థములు.

రమణీమణి వృత్త రత్నాకరం కాబోలుకదా — స్రగ్ధర — వృత్త భేదం — విపుల అనేది ఐదువిధములైన ఆర్యావృత్తాలలో ఒకటి. చపల అనేది కూడా ఆర్యావృత్తాలలోనిదే —

అటు నాయకుడైన కృష్ణుణ్ణి ఒకపద్యంలో వ్యాకరణశాస్త్ర మర్యాదతో వర్ణించి యిటు నాయిక అయిన కాళిందిని ఒక పద్యంలో ఛందశ్శాస్త్ర మర్యాదతో వర్ణించాడు. ఎంత చక్కని సామానాధికరణమో చూడండి.

అన్ని శాస్త్రాల సంప్రదాయాలనూ యీ చిన్ని కావ్యంలో ప్రదర్శించాడు.

కాళిందీ కన్యక మోమును వర్ణిస్తూ ఎంత చమత్కృతి చూపాడో యీ క్రింది పద్యం చెప్పుతున్నది.

'కాంతి వారాశియగు భాను కన్య మోము
జిగి యొకింతుక అప్పుగా చెంది యొక్క
రేయి వెలుగొంది అది తీర్పలేమిఁ బోడము
పాపము కళంకమై విధుఁ బాయకుండు' —

చమత్కృతివాటు అటుండనిండు. ఎంత సరసమో కూడ. భానుకన్య మోము సార్వణ చంద్రుణ్ణి మించి ఉండనే భావం యిందులో గంభీరతాముద్రమై భాసిస్తున్నది. కాగా చంద్రునిలోవుండే కళంకాన్ని మరింత గట్టిగా కళంకముగానే ధ్రువపరిచింది యీ వర్ణన. అప్పు తీసుకున్నవాడు తీర్చకపోతే పాపిఅవుతాడు. కళంకం వచ్చేదాకావదలదు. యింతకీచంద్రుడు నిండు వెలుగుతో వెలిగేది ఒక్కనాటి రాత్రి. ఆమర్నాటినుంచీ కళ కొక్కటీ దిగజారిపోతుంది. ఒక్కనాటి రాత్రి భాగోతానికి యింత అపకీర్తి పాలయాడు. ఇక చమత్కృతి:—

భానుకన్య కన్య కనక అప్పు అడిగితే ఆమె మోము జిగి కొంత అప్పుగా యిచ్చింది. తన తండ్రికి చంద్రుడు సైదోడు. అమ్మాయి అప్పు యివ్వడానికి సందేహించ నక్కరలేదు అమాయికంగా అప్పు యిచ్చింది. ఆ విడగ్గుడు మరి తీర్చలేక పోయాడు.

భానుకన్య కనకనే చంద్రుడు కాళిందిని 'జిగి' కొంత అప్పు అడగడం స్వభావరమణీయం.

వర్ణనకూడా నిసర్గ కమనీయంగా వుంది.

శాస్త్రసంప్రదాయాలూ, చతురోక్తులూ, చమత్కృతులూ రాశిపోసిన కావ్యం కాళిందీ కన్యా పరిణయం. యీ కవి ప్రాచీనులలో పోతనామాత్యుణ్ణి, రామరాజ భూషణుణ్ణి చాలా అనుకరించి తన కావ్యాన్ని దిటవుగాతీర్చి దిద్దుకున్నాడు.

''నెనరుచూపులవాడు గొనుబావి గనువాని
గనువాని గనిన రూపాపరువాడు
పెనరు నవ్వులవాడు మొనమించు మొనమించు
మొనమించు జిగి పల్ల శినయమువాడు'—

ఇత్యాదిగా కృష్ణుణ్ణి వర్ణించిన యీపద్యం చదువగానే వసుచరిత్రలో వున్న—

'అలరు బ్రాయమువాడు వలరాజువలరాజు
సలరాజ తెగడు సోయగమువాడు'—

అనే వసురాజును వర్ణించిన పద్యం ఆకళింతకు వస్తుంది.

యీవిధంగానే కొన్ని సంస్కృత శ్లోకాలకు అనువదించిన పట్లు అక్కడక్కడ కానవస్తాయి.

'కన్యా వరయతే రూపం
మాతా విత్తం పితా శ్రుతమ్
బాంధవాః కుల మిచ్ఛంతి
మిష్టాన్న మితరే జనాః' —దీనికి

'తల్లి ధనాఢ్యు, నశ్రుతుని
తండ్రియు బంధులు సత్కులీనుగా
నెల్లరు మోదన ప్రదుని
వెన్నగకన్నియు రూపవంతుఁగా
నెల్లెడ గోరు' — అని అనువాదం—

'పితా రక్షతి కౌమారే
భర్తా రక్షతి యౌవనే
పుత్రో రక్షతి వార్ధక్యే
న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' — అనే

యీ శ్లోకానికి యీ క్రింది పద్యం చక్కని తెనుగు సేత:—

''బాల్యమున మాతపితరులు,ప్రాయమునను
మగడు, ముదిమిని తనయుండు మగువ కరయ
నధిపులగుదురు తదధీనలగుట గాన
మానవతులకు దిమ యిచ్చ మలయ జనదు' —

° ° °

శ్రీకృష్ణుని మహిష్యష్టకంలో కాళింది ఒకతె. భాగవతాది పురాణాలలో ప్రశస్తి, ప్రసిద్ధి ఉంది. కాళింది సూర్యతనయ. నారదుడు యీ వివాహాన్ని సంఘటిస్తాడు. నారదుడులేని పురాణగాథయే లేదంటే ఎవరూ కాదనలేరు. దీనిని 'కాళిందీ కన్యా పరిణయము' అనే పేరుతో అహోబల పండితుడు రచించాడు. కాని యిప్పుడు నేను వ్రాసిన యీ పరిచయ వ్యాసం అసమగ్రంగానే. అంటే మూడాశ్వాసాలతో 'ప్రథమ భాగము సమాప్తము' అని ముద్రితమైవున్న గ్రంథాన్ని చూచి మాత్రమే వ్రాయడమయింది. మిగిలిన గ్రంథం ఏమయిందో? ఇంత మాత్రమే ఉపలబ్ధ మయిందని పీఠిక వ్రాసిన శ్రీ శ్రీపాద సావయ్యశాస్త్రిగారు అన్నారు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు (కాకినాడ) వారిచే యిది ముద్రితమయింది. మిగతా భాగం ముద్రితమయినట్టు తోచదు. అచ్చయివున్న యీ గ్రంథంలో కూడా అక్కడక్కడ లోటుపాట్లు వున్నాయి.

ప్రథమ కబళే మక్షికాపాతః — అన్నట్టు మొట్టమొదటనే 'గ్రంథపాతము గలదు' — అని చేసి వున్నారు.

ఏమైనా ఈ మహాకవి కావ్యరత్నం సమగ్రంగా మనకి లభించకపోవడం దురదృష్టమే అనుకోవాలి. సమగ్రంగా గ్రంథం లభించలేదు కనక నేనూ విస్తరించి వ్యాసం వ్రాయలేక పోయాను. పరిషత్తులూ, సమితులూ, అకాడమీలూ ఆంధ్రదేశంలో ఏవేవో పనులు చేస్తున్నాయి. యీలాటి గ్రంథాలు కొన్ని సమగ్రంగా అచ్చు వేయించవలసే పూనీ వాటిపై వున్నదని నేను కోరుతాను. యీ కావ్యాన్ని సాధ్యమైనంత వరకూ కూర్చి ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు ప్రకటించారు. అసమగ్రం చేసి కొంతభాగానైనా సూర్యాలోకానికి అందించిన పరిషత్తువారికి తెలుగు చదువరి కృతజ్ఞత చూపవలసివుంది.

ఈ గ్రంథాన్ని సాకల్యంగా అచ్చు వేయించడం సామాన్య సాధ్యం కాదు.

'తత్వరమ్ము భాతి మంగళార్థంబు గీతి
కవి పరాత్మ వచించుటనంచు నెన్ను
శాస్త్ర మాగీత ముగ్గీత శాస్త్ర నేత్రీ
కృబవహో భావి వస్మంగళార్థ మగుట' —

యీలాటి వివిధ శాస్త్ర మర్యాదా గర్భితమయిన పద్యాలు లెక్కకు మిక్కిలిగా వున్నాయి. శ్రీ సాంబయ్య శాస్త్రులవారివి పోలిన విద్వన్మణులనూ, విద్వత్కవులనూ సమీకరించి యీ గ్రంథం కడమ భాగానికి గట్టి ప్రయత్నం చేసి సంపూర్ణంగా ముద్రింపించడానికి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారు ముందుకి రావాలని కోరుతున్నాను.

కృష్ణదేవరాయల కళింగయాత్రలో...

(6 వ పేజీ తరువాయి)

గాంధ్లకుయిచ్చినది పూర్వం శ్రీ వీర వెంకటపతిదేవరాయలకు వినిపించిన భూమి వివరం .88 అడుగుల గడను కొలత—

యీ నల్గువాలుకు అడుగుల గడను......

పాళ్యాల వివరం

వెలుగోటి వారి పాళ్యం	1 కు గుంటలు	1200
దామెర్ల వారిపాళ్యం	1 కు గుంటలు	1300
ఆండేవారి పాళ్యం	1 కు గుంటలు	1100
జగదేవివారి పాళ్యం	1 కుగుంటలు	820
చిరిరాయల పాళ్యం	1 కు గుంటలు	790
అంతూపాళ్యాలు	77కు గుంటలు	40750

(మా. సై భారతి. పు. 623)

ఇందు చెప్పబడియుండు పాళ్యములన్నియు విజయనగరమందుండినవే. సామంత ప్రభువులు, పర రాజ్యములనుండి వచ్చు రాయబారులు మొదలగువారు ఉండు స్థలములకే పాళెములని పేరుండినట్లు శ్రీ వేంకట రమణయ్యగారు వివరించి యున్నారు. శ్రీ కొత్త భావయ్య చౌదరిగారుకూడ ఈ పాళ్యములను గురించి వ్రాయుచు పాళెగాండ్రు విజయనగర పట్టణమునకు సపరివారులై వెడలినపు డచట నివసించుటకు కివ్వబడిన ప్రదేశములని స్పష్టపరచి యున్నారు. (చూ. కమ్మవారి చరిత్రము భాగ. 2. పు. 230)

వెలుగోటివారికి 1200గుంటల స్థలమును దామెర్లవారికి 1300గుంటల స్థలములను నిచ్చియుండిరి. అట్లే, జగదేవ వారికి సంపుటము 820 గుంటల ప్రదేశమును నొసగియుండిరని పైకవితము తెలియ జేయుచున్నది. వెలుగోటి వారు, ఆర్వేటివారు, పెమ్మసానివారు మొదలగు వారు కృష్ణరాయల కొలువున నుండిన ప్రసిద్ధి గాంచిన సామంత రాజులు. సర్వ సాధన సమర్థులయిన ఈ వీర సామంత రాజుల తోడ్పాటువల్లనే కృష్ణరాయలు విజయ పరంపరలసాధించెను. ఈ ప్రముఖ సామంతులందరు కృష్ణరాయలపట్టాభిషేక సమయమున సపరివారులై విజయనగరమునకేగి, రాయలయొద్దయుండిరని కుమార ధూర్జటి తన కృష్ణ రాయ విజయమను గ్రంథమునందు మనోహరముగ వర్ణించియున్నందున, వీరికి రాయల యాస్థానమున నెంతటి ప్రాముఖ్యత మరియు పలుకుబడి నుండెనో గ్రహించ వచ్చును. ఈలాటి మహాసామంతులైయుండువలననే రాజనీతి కుశలుడగు రాయలువారు వారువిడియుటకు దగినట్లు రాజధానీనగరములో స్థలముల నేర్పరచి యుచ్చియుండెను. కుమార ధూర్జటి రాయల పట్టాభిషేకమున కేతెంచి యుండిన పై సామంత ప్రభువులను వర్ణించుచు వ్రాసిన సీస పద్యము కడపట యెత్తుగీతిలో నిట్లు చెప్పియున్నాడు.

గీ. ''పండితర కౌర్యులగు పెమ్మ—సానివారు,
బాదవారివారుమొదలైన—భూమిపతులు,
గొలువ బట్టాభిషిక్తుడై—వెలుపుమీరె,
రమ్యగుణశాలి శ్రీకృష్ణ—రాయశాలి.''

పై పద్యములో, రెండవ పాదమున చెప్పబడిన ''మొదలైనభూమి పతుల''తో రాణా జగదేవ రాయలుకూడై యుండునని మనము నమ్మవచ్చును. పట్టాభిషిక్తుడైనపిదప రాయలు కావేరి నుండి కటకము వరకు సాధించిన మహా యుద్ధములలో వెల్ల పాల్గొని, ధైర్య సాహసములను జూపి యున్నందువలననే, తక్కినసామంతులతో బాటు జగదేవ రాయలకు గూడ కృష్ణరాయలొక పాళెము నొసగి గౌరవించెను. అట్లు కాని, పక్షమున, దెబ్బయేడు పాళెగాండ్రకు భూముల నొసంగినవివరములు వ్రాసి యుంచిన పట్టికలో 'జగదేవిపాళెము'పేరుండుటకు వీలులేదు.

ఇంతవరకు జెప్పియుండు నిదర్శనములైన ఆధారములనుండి, రాణా జగదేవు, మరియు జగదేవరావు వీరిరువురు భిన్న వ్యక్తులనియు, వారి కొక్కరికి నేలాటిసంబంధమును లేదనియు స్పష్టముగ దెలిసినది, మరియు రాణా జగదేవరాయలు తెలుగు వాడనియు, కృష్ణరాయల కొలువులో నుండిన యొక ప్రముఖ సామంత ప్రభువనియు గూడ దెలిసినది. గావున, ఉమ్మతూరు నుండి ఉత్కలమువరకు రాయలు సాధించిన దండయాత్రలలో జగదేవ రాయలుపాల్గొని యుండెననియు, రాయవాచక కర్త చెప్పియుండునది ముమ్మాటికిని నిజమేయనియు, వెట్టి సందేహమును లేక నమ్మవచ్చును.

గ్రంథస్వీకారం

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ శతకం

(గ్రంథకర్త: తోటపల్లి కృష్ణమూర్తి, తెలుగు పండిట్, ధన్వాడ, మహబూబ్‌నగర్ జిల్లా వెల.రు 1—00.

భగ్న జీవులు:

రచన రెడ్డి అండ్ రాజు, వెల.రు 1—50. ప్రతులకు: శ్రీ వేంకటేశ్వర పబ్లికేషన్స్, వలదల పాక.

ప్రకాశవంతమైన అపూర్వమన్నికైన లాంపుగ మీరు బెంగాల్ లాంపుమీద ఆధారపడవచ్చును.

ఆంధ్రప్రదేశ్ కు పోలీ ఏజంటు: టి. ఏ. పరశురాం అండ్ కంపెనీ, తిలక్‌రోడ్డు, హైదరాబాద్.



స్పెషల్ కేమెల్ ఇంక్

కేమెలిన్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 16 : కలకత్తా 13

నరముల పటుత్వము. రక్తవృద్ధి,బలము యిచ్చుదివ్యౌషధము. సప్తధాతు రసాయనం. శాస్త్రీయమైన 250 రకముల ఔషధములు గలవు. అంబేశ్వర ఆయుర్వేదఫార్మశీ మూర్తేరు- ప.గో.జిల్లా. ఆంధ్రప్రదేశ్.

జలుబు మరియు జ్వరవిషములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు 'ఆస్ప్రో'

'ఆస్ప్రో' అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి. నికొలాస్‌వారి తయారు.

A.S.129.TEL.

శాసనమండలి ఉపాధ్యాయుల నియోజకవర్గాలు

హైదరాబాద్, డిసెంబరు 21:— శాసనమండలికి ఉపాధ్యాయుల నియోజకవర్గాలనుండి జరిగే ఎన్నికల సందర్భంగా ఈ క్రింద సూచించిన విద్యాసంస్థలు సెకండరీ పాఠశాలల హోదాకు తక్కువకాని సంస్థలుగా ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ఇవి కాక ఇతర క్రిందటి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీకాకుళం.
ప్రభుత్వ బాలికా పాలిటెక్నిక్, కాకినాడ.
ఎస్. ఎం. వి. ఎం. పాలిటెక్నిక్, తణుకు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలు: విజయవాడ, గుంటూరు, నెల్లూరు, ప్రొద్దుటూరు, నంద్యాల, అనంతపురం మహబూబ్‌నగర్, శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ వనపర్తి, ప్రభుత్వ పాలిటెక్నిక్, సంస్థలు నిజామాబాద్, హైదరాబాద్, హోం సైన్సు కళాశాల, హైదరాబాద్.

ప్రభుత్వ కామర్సు పాఠశాల, హైదరాబాద్. డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజి, సికింద్రాబాద్. హైదరాబాద్ పాలిటెక్నిక్ అండ్ బాలికల పాలిటెక్నిక్, హైదరాబాద్.

శాసనమండలికి ఉపాధ్యాయుల నియోజకవర్గాలనుంచి జరిగే ఎన్నికలలో ఈ సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లందరూ, తదితర యోగ్యతలను కలిగివున్న పక్షంలో, దరఖాస్తు ఫారాలను తెప్పించుకుని వాటిని పూర్తిచేసి, వారి పేర్లను వోటర్ల జాబితాలో చేర్చుకొనడానికి అర్హత కలిగి ఉన్నారు.

సంస్కృతం మాట్లాడేవారి సంఖ్య

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— భారతదేశంలో సంస్కృతం మాట్లాడేవారి సంఖ్య ఆభాషను అధికారభాషలలో ఒకటిగా చేయడానికి సరిపోయేటంత హెచ్చుగా లేదని నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ హజర్నవీస్ తెలియజేశారు.

సంస్కృతంలో మాట్లాడేవారి సంఖ్య ఎంతో సరిగా లేదని ఇటీవల జరిగిన జనాభాలెక్కలు తెలుపుతున్నాయని మంత్రి వివరించారు.

సంస్కృతం అధికారభాష కాకపోయి నప్పటికీ ఆభాషకు అఖండ గౌరవం కలదని చెప్పారు.

అస్సాంలో పాక్ ముస్లింల అక్రమ ప్రవేశం

దర్యాప్తు తీసుకోనున్న చర్యలపై శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— అస్సాం రాష్ట్రంలోకి పాకిస్తాన్‌నుంచి ముస్లింలు అక్రమంగా ప్రవేశిస్తున్నారని విశ్వసించబడుతున్నందున ఆ రాష్ట్రంలోని ముస్లింల జాతీయతను గూర్చి వెంటనే విచారించడానికి ఎన్ని దర్యాప్తు సంఘాలు అవసరమైతే అన్నిటిని ప్రభుత్వం నియమిస్తుందని హోం మంత్రి శ్రీ నందా నిన్న లోకసభలో తెలియజేశారు.

ప్రకాశ్‌వీరశాస్త్రి ప్రారంభించిన అరగంట చర్చకు సమాధానమిస్తూ అస్సాంలోనికి స్వయంగా తన పౌరులను పంపించి అస్సాంను కబళించాలని పాక్ ప్రభుత్వం కావిస్తున్న ప్రయత్నాలపట్ల మన ప్రభుత్వం ఔదాసీన్యం వహిస్తున్నదనే ప్రతిపక్ష సభ్యుల విమర్శ నిరాధారమైనదని శ్రీ నందా పేర్కొన్నారు.

పాక్‌పౌరుల అక్రమప్రవేశాన్ని అరికట్టడానికి అస్సాం, త్రిపురాపాకిస్తాన్ సరిహద్దుల వద్ద మరికొన్ని గస్తీస్థావరాలు ఏర్పాటుచేసి కట్టుదిట్టం చేశామని ఆయన తెలియజేశారు.

అక్రమప్రవేశదారులను వేరుపరచడానికి ట్రిబ్యునల్స్‌ను నియమించాలని, ప్రతిపక్ష సభ్యులు కావించిన సూచన ఆచరణ సాధ్యంకాదని అక్రమప్రవేశదారులు, స్థానిక ప్రజలతో కలసిపోవడంవల్ల వారిని గుర్తుపట్టి విడదీయడం అంతతేలిక కాదని ఆయన అన్నారు.

అనుమానాస్పదమైన అక్రమ ప్రవేశదారుల విషయమై విచారణ అవసరమని, అక్రమప్రవేశదారులు భారతదేశానికి చెందిన ముస్లిములే తప్ప తమవారు కాదని పాకిస్తాన్ వాదిస్తున్నప్పుడు వీరు ఎవరో నిర్ణయించడానికి అస్సాం ప్రభుత్వం నియమించిన ట్రిబ్యునల్ తప్ప గత్యంతరంలేదని ఆయన స్పష్టీకరించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు 1962—63లో రు. 20.91లక్షలమేరకు లాభంవచ్చినదని నిన్న లోకసభకు సమర్పించిన నివేదిక తెలుపుతున్నది. మొత్తపు ఆదాయం రు. 1731.32 లక్షలు.

62 రైఫిల్ రేంజీలు

ఎన్. సి. సి. శిక్షణకై ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు

హైదరాబాద్, డిసెంబరు 20:— ఎన్. సి. సి. శిక్షణకై ఆంధ్రప్రదేశ్‌కు 62 రైఫిల్ రేంజిలను యు. జి. సి. మంజూరుచేసింది. ఒక్కొక్క రేంజికి రు. 2,400 లు ఖర్చు పట్టవచ్చునని అంచనా.

ఈ రేంజీలు కట్టుకున్న, లేదా కట్టుకోనున్న కళాశాలలు యాభైనాలుగున్నవి. ఈ రేంజిల నిర్మాణాన్ని ఏడు కళాశాలలు మాత్రమే పూర్తిచేసినవి. విద్యాసంవత్సరం ఆఖరులోగా వాటిని పూర్తిచేస్తారు.

ఈ వివరాలన్నిటిని నేడిక్కడ రాష్ట్ర సలహా సంఘం విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతన సమావేశమై చర్చించింది.

ఎన్. సి. సి. ఆఫీసు వసతి సౌకర్యాల నిర్మాణానికి కావలసి ఆర్థిక బాధ్యతను పూర్తిగా వహించడానికి కేంద్రం అంగీకరించింది. ఈ పనులను వేగవంతం చేయవలెనని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

సాయుధ దళాలలో కమిషన్డ్ హోదా ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్‌ను మరింతగా మెరుగు పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నది. హైదరాబాద్‌లో త్వరలో శిక్షణ కోర్సును తెరుస్తారు.

సీనియర్ ఎన్. సి. సి. కాడెట్స్‌ను, ఇన్‌స్ట్రక్టర్లుగా నియమించే పథకం జయప్రదంగా ఉన్నట్టు కనిపిస్తున్నదని, వచ్చేఏడు ఇంకా ఎక్కువ మందిని నియమించవచ్చునని వివరించబడింది.

సీనియర్ ఎన్. సి. సి. అండర్ ఆఫీసర్లు, సార్జెంట్లు, విద్యాకార్యక్రమాలలో నాయకత్వం వహించేటట్లు ప్రోత్సహించాలని సూచించబడింది.

ఎన్. సి. సి. సహకార సంఘాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని కూడా సమావేశంలో చర్చించారు.

ఇంతవరకు జరిగినపనినిసింహావలోకనంచేశారు

రేడియో

సోమవారం - డిసెంబరు 23
శక 1885 పుష్య 2

హైద్రాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: శ్రీశైల సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి. ధమ్మపదం, 7—00 తె. వా., 7—15 టి. సులోచన:వీణ 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, మధ్యాహ్నం: 12—10 హైదరాబాద్ బి వరె, 1—00 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, 1—30 లలితసంగీతం: 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వరె, 2—20 హైదరాబాద్ బి వరె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 ఫ్యామిలీగీత్, 7—30 హైదరాబాద్ బి వరె, 8—40 హైదరాబాద్ బి వరె, 9—30 హైదరాబాద్ బి వరె, 10—35 హైదరాబాద్ బి వరె.

హైద్రాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వరె, 7—45 ప్రసార సమాప్తి, 8—00 హైదరాబాద్ ఎ వరె, 9—00 ప్రసార సమాప్తి, మధ్యాహ్నము: 12—10 గాత్ర కదంబం, ఎమ్. ఎల్. వసంతకుమారి, చెంబై వైద్యనాథ భాగవతార్, 2—00 వాతావరణ సూచన, టి. సులోచన: వీణ, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వరె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 9—25 విరామసంగీతం, 9—30 సంగీతోత్సవము (మద్రాస్‌నుండి రిలే).

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె.వా.,7—15చతురంగం:కదంబ కార్యక్రమము, 7—30 కె. సీతారామయ్య, 8—15 దేశభక్తి గేయాలు, (హైదరాబాద్‌నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12—10 భారతదేశం: చైనా భూతం, 12—20 లలితసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, దండయాత్రను ఎదుర్కొనుటః అలెగ్జాండర్, ప్రసంగము, 1—00 కె. సీతారామయ్య, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, మాపూరు, ప్రసంగము, పి. రజ్జూరెడ్డి, పచ్చిమామిడికి రైతులకు సూచనలు, పి. రామచంద్రరావు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, తాటిబెల్లం పరిశ్రమ, ప్రసంగం, గేయం, 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 8—40 లలితసంగీతం, 9—25 వాద్యబృందం, 9—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే),10—35 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళ గానం, 7—05 వాద్యసంగీతం, 7—30 వాసా కృష్ణమూర్తి: వీణ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, సాయంత్రము: 5—30 ఎస్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్, 7—55 మద్రాస్ బి వరె,8—40 వాద్యసంగీతం,9—00 కదంబం, 9—15 దేశభక్తి పాటలు, 9—30 సంగీతోత్సవం, (మద్రాస్‌నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వరె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వరె, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము, 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 సంగీతోత్సవం, 9—30 మద్రాస్ ఎ వరె.

ఖమ్మంలో గ్రంథప్రదర్శనం

ఖమ్మం, డిసెంబర్ 19:—ఖమ్మంజిల్లా రచయితల, ప్రచురణకర్తల గ్రంథ ప్రదర్శన 15, 16 తేదీలలో ఆంధ్రప్రదేశ్ సమాచార ప్రజా సంబంధశాఖ యాజమాన్యాన ఖమ్మంలోని జిల్లా సమాచారకేంద్రంలో జరుపబడింది.

217 గ్రంథాలు ప్రదర్శనంలో ఉంచబడినవి. వాటిలో శ్రీ హరిభట్టు (15వ శతాబ్దం) వరసింహపురాణం, దాశరథిశతకం, వెల్లంటి సుబ్బరాయని గయోపాఖ్యానసంకూడాకలవు. శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీమతి ఇల్లిందుల సరస్వతీదేవి, శ్రీ దాశరథి, శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ చిలుకూరి శ్రీరామశాస్త్రి, మరి 60 మంది కవుల గ్రంథాలు కూడా కలవు.

సభకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతవహించారు.

జిల్లా ప్రజా సంబంధపుశాఖాధికారి వందన సమర్పణచేశారు.

శ్రీ బి. ఆర్. కె. ఆచార్య, శ్రీ కె. వెంకట రామారావుపార్టీ సంగీతకచేరి చేశారు.

దారిదోపిడీ దొంగలకు కఠిన శిక్షలు

పెద్దాపురం-సామర్లకోట రోడ్డు కేసు

కాకినాడ, డిసెంబరు 20:—సామర్లకోట—పెద్దాపురంరోడ్డుపై మాటుగా కాచుకుకూర్చొని చేజిక్కిన ప్రయాణీకులను కొల్లగొట్టారనే ఆరోపణతో వచ్చిన కేసులో ముద్దాయిలకు తలా సంవత్సరం కఠినశిక్ష విధిస్తూ, ఇక్కడి అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ కృష్ణమోహనరావు 17 వ తేదీని తీర్పు చెప్పారు.

శిక్షలు పడినవారు : మర్రి యల్లారయ్య, శి. వెంకన్న, మద్దుల సూర్యారావు (వీరందరిది సామర్లకోట), దాసరి వీర్రాజు, దాసరి పల్లయ్య, దాసరి మునలయ్య, పి. వెంకట్రాజు, బి. అప్పన్న, కె. రామస్వామి, కె. అప్పారావు, పోట అప్పన్న, వలా రామస్వామి(బోయినపూడి).

శ్రీయుతులు యు. వి. ఎస్. సత్యనారాయణ (అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు) సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ సి. దేవదానం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. రామారావు, పెద్దాపురం డి వై. ఎస్. పి. శ్రీ డి. విఠల్‌రావుల సాయంతో ప్రాసిక్యూషన్ నడిపారు. (మ. వి.)

సినిమా ఆపరేటర్ల ఎగ్జామినర్ల కమిటీ

కొత్తసభ్యుల నియామకం

విజయవాడ, డిసెంబర్ 19:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు సినిమా ఆపరేటర్ ఎగ్జామినర్స్‌బోర్డు కమిటీసభ్యులుగా ప్రభుత్వం శ్రీ బి. ఎన్. రెడ్డి (నిర్మాత, మద్రాసు), శ్రీ టి. ఆదినారాయణ (శ్రీరామాటాకీస్ విజయవాడ) ,శ్రీ కె. పి. ప్రసాద్ (సౌండ్‌ఇంజనీర్), శ్రీ రమేష్ రాయల్‌టాకీస్ హైదరాబాదులను ఎన్నుకొంది. చీఫ్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌బోర్డు ప్రెసిడెంట్‌గా వుంటారు. డిసెంబర్ 11 వ తేదీని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కమిటి 1965 నవంబర్ వరకు వ్యవహరిస్తుంది.

ఖమ్మంజిల్లాలో అభివృద్ధి పథకాలు

ఖమ్మం, డిసెంబర్ 18:— ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతీయసంఘం అసెంబ్లీసభ్యులు శ్రీ హయగ్రీవ ఆచారి అధ్యక్షతన సమావేశమైంది. ఖమ్మంజిల్లాలో గ్రామీణ ప్రాంతముల రోడ్లువేయడానికి కంకర చేయడానికి 1964—65 సంవత్సరానికి ముప్పదిలక్షల రూపాయలు మంజూరు చేసింది.

మధిర పట్టణమునకు నాలుగులక్షలు, ఎల్లందుకు ఎనిమిదిలక్షలు, గార్లపట్టణమునకు అయిదులక్షలరూపాయలు. మంచినీటి సరఫరా పథకాలకు, ఖమ్మంజిల్లాలో సెకండరీపాఠశాలల నిర్మాణానికి రెండున్నరలక్షలు, ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి రెండున్నరలక్షలరూపాయలు గూడ మంజూరు చేసింది. (మ. వి.)

కమ్యూనిస్టుల రాజీనామా

కతేవరం, డిసెంబరు 20:— గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కతేవరం గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ఎనిమిదిమంది కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. సదరు పార్టీ కార్యక్రమాలతో తమకెట్టి సంబంధం లేదని వారు తెలియచేస్తున్నారు.

దేశపురోభివృద్ధి కార్యక్రమాలలోను, ప్రపంచ శాంతి ఉద్యమంలోను అహర్నిశలు శ్రమిస్తున్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన్ని పూర్తిగా బలపరుస్తూ, కాంగ్రెసు సభ్యత్వాలను స్వీకరిస్తున్నామనికూడా వారు ప్రకటనచేశారు.

రాజీనామా చేసినవారు: శ్రీయుతులు కుక్కల పానకాలు, పుయ్యూరు కోటేశ్వరరావు, మట్టా రాఘవయ్య, కుక్కల రామస్వామి, పుయ్యూరు వరసింహారావు, పుయ్యూరు వెంకటపలం, పోతుగుంట వెంకట్రామయ్య, మట్టా సుబ్బారావు. (మ. ప్ర.)

పంచాయతీరాజ్ సంస్థల భవిష్యత్ స్వరూపం

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

నిజామాబాద్, డిసెంబరు 20:— ప్రణాళికా పథకాలను త్వరితంగా అమలు జరుపవలసిన దృష్ట్యా రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల భవిష్యత్‌స్వరూపాన్నిగురించి రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్లానింగ్ శాఖమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇక్కడ జరిగిన చెరుకు ఉత్పత్తిదార్ల సమావేశంలో వెల్లడించారు.

గ్రామస్థాయి కార్య కర్తలు, విస్తరణశాఖ అధికారులు భవిష్యత్‌లో కీలకమైన పాత్రలు నిర్వహించవలసివుంటుందని ఆయన సూచించారు.

రాష్ట్రంలో చెక్కెరఉత్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదని ప్లానింగ్‌మంత్రి నొక్కిచెప్పారు. ఇందుకు నిపుణులసలహాలు అందచేయాలని కూడా ఆయన అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి. ఎన్. రామన్ మాట్లాడుతూ చెరకు ఆయకట్టును పెంచవచ్చునన్నారు.

మంగళగిరి సమితిలో కుటీరపరిశ్రమల నిర్వహణ

ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్‌బోర్డు డైరెక్టర్ ప్రభృతుల సంతృప్తి

మంగళగిరి, డిసెంబరు 20:— ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ శ్రీ సి. నరసింహం ఖాదీబోర్డు సభ్యుడు శ్రీ యస్. ఆర్. వెంకటేశ్వరన్, పరిశ్రమల డైరెక్టర్ శ్రీ బి. ఎల్. వోడ్సు, ఎకనమిక్‌బ్యూరో డైరెక్టర్ శ్రీ డి. రంగరామానుజం, ప్రాంతీయ ఖాదీ బోర్డు డైరెక్టర్ శ్రీ రాఘవన్, ప్లానింగ్ ఫైనాన్షియల్ సలహాదారు శ్రీ ముద్దుకృష్ణ, ఖాదీబోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ యం. వాలకొండయ్య హైదరాబాద్ ఖాదీ బోర్డు చైర్మన్ స్వామి రామచంద్రతీర్థ, మొన్న మంగళగిరిపంచాయతీ సమితికివచ్చారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఆకుల ధర్మలింగేశ్వరరావు, సభ్యులు కమిటీ అధ్యక్షులు, శ్రీ నరసింహంకు కమిటీ సభ్యులకు స్వాగతమిచ్చారు. అల్పాహారవిందు చేశారు.

కమిటీవారికి ఈ ప్రాంతాలలోవున్న గృహపరిశ్రమలు పనిచేస్తున్న విధానం, వాటి లాభాలను గూర్చి, సమితి అధ్యక్షులు శ్రీ లింగేశ్వరరావు శ్రీ సి. చక్రవర్తి (బి. డి. ఓ) చెప్పారు.

సహకారసంఘ అధ్యక్షులు సహకారసంఘాలు, గృహపరిశ్రమలు ఏవిధంగాపనిచేస్తున్నదీ తెలుసుకున్నారు. వాల్గవ పంచవర్ష ప్రణాళికలో సమితి ఏరియాలో నెలకొల్పదగు గృహపరిశ్రమలను గూర్చి చర్చించారు.

ఈ ప్రాంతంలో ప్రత్తి బాగాపండునని, జిన్నింగ్ ఫ్యాక్టరీ చాలాఅవసరమని, రైతులకు లాభసాటి అని కమిటీవారికి శ్రీ చక్రవర్తి నచ్చచెప్పారు. కమిటీవారు సమితి ఏరియాలో జరుగుతున్న పనులకు సంతృప్తి ప్రకటించారు. సమితి ఉద్యోగులు ప్రతిగ్రామం వెళ్ళి ప్రజలకు గృహపరిశ్రమలవల్ల కలుగగల లాభాలను గూర్చి వివరించాలని చెప్పారు. కమిటీవారు ఇచ్చటనుంచి గుంటూరు వెళ్ళారు. (మ. వి.)

అనుమాన పరిస్థితులలో తల్లి, కొడుకుల మరణం

ఖమ్మం, డిసెంబర్ 18:— మహబూబాబాదు పట్టణంలో వరకాల రంగారెడ్డి భార్య సరోజినీదేవి, ఆమె కుమారుడు 11 ఆకస్మికంగా మరణించారు. అనుమాన పరిస్థితులలో మరణం సంభవించిన దనే ఆరోపణపై పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. (మ. వి)

టైప్‌రైటింగ్‌లో పోటీ

పాలకొల్లు, డిసెంబరు 18 :— ఆంధ్రప్రదేశ్ టెక్నికల్(కమర్షియల్) ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ వాల్గవ వార్షికసభ సందర్భంగా టైపురైటింగ్ (ఇంగ్లీషు) లో పోటీ డిసెంబరు 27 వ తేదీని భీమవరంలో ఏర్పాటు చెయ్యబడుతుంది. ఈ పోటీ ఆంధ్రప్రదేశ్‌కుమాత్రమే పరిమితమని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఇ. సూర్యనారాయణ వ్రాస్తున్నారు.

శ్రీ సి. రామానుజం మృతి

కాకినాడ, డిసెంబర్ 19:— కాకినాడపట్టణ ప్రముఖుడు శ్రీ సి.రామానుజం (65) స్వర్గస్థులయినారు. ఈ పట్టణంలో స్కౌట్‌సంస్థ, రోటరీవంటి సేవా సంఘసేవాసంస్థల స్థాపకులీయన.ఈయన స్మృతికి సంతాపసూచకంగా పురమందిరం ఒకరోజు మూసివేయబడింది.

ఈయనకు భార్య, బిడ్డలు ఉన్నారు.

అనుమానంపై ఇద్దరి అరెస్టు

లాడెపల్లిగూడెం, డిసెంబరు 20: ఇటీవల కస్పాపెంటపాడు గ్రామకాపురస్థులు గోవిందరావు ఇంట దొంగతనం జరిగినట్లు కనుగొనబడిన కేసు సందర్భంగా కొల్లి చినతాత, పెదతాత అనే ఇద్దరు సోదరులను పోలీసులు అరెస్టుచేశారు.

‘తెలంగాణాలో మద్యనిషేధం అమలు జరపాలి’

అఖిలభారత కార్మిక ప్రతినిధి శ్రీ వినోబా సందేశం

హైదరాబాద్, డిసెంబరు 20:— ఈ నెల 21,22 తేదీలలో జరుగనున్న అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల మహాసభ లోపుగానే తెలంగాణాలో మద్యనిషేధం అమలుజరపడానికి శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం నిర్ణయించినట్లయితే, అంతకంటే మంచి సమయం ఉండబోదని ఆచార్య వినోబాభావే ఈ మహాసభకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

మద్యనిషేధం అమలు చేయడం మంచిది. అందుకు సంబంధించిన వారికి అందరూ సహకరించాలని ఆయన తన సందేశంలో కోరారు. ఈ సందేశం పాఠాన్ని నిన్న పత్రికల వారికి విడుదల చేశారు.

శ్రీ సి. ఆర్. సందేశం

శ్రీ సి. రాజగోపాలాచారి పంపిన సందేశంలో “ఇప్పుడు మద్యనిషేధం అమలు జరుగుతున్న ప్రాంతాలలో దానిని ఉపసంహరించడం బీద ప్రజానీకానికి ఎంతో ప్రమాదకరం కాగలదు” అన్నారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీకి తెలంగాణాసంస్థల ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 20:—ఈక్రింది సభ్యులు తెలంగాణాలోని వివిధ సంస్థలనుంచి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీసభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం (ఐ. ఎన్. టి.) ఎ. ఆర్. కృష్ణ (నాట్యసంఘం), బి. శ్రీరామ్ (నవకళాకేంద్రం,ఆల్వాల్), శ్రీనివాసరావునాయుడు (సుమిత్రానాట్యమండలి)వెంకటరామన్(సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్), పి. ఆర్. కృష్ణమూర్తి (విద్యానగర్ అసోసియేషన్), కె. ఎల్. నరసింహారావు(గ్రామ వెలుగునాట్యమండలి) (రేపల్లె), శ్రీ సుబ్బారావు (త్యాగరాయారాధన సమితి, ఇల్లెందు).

ప్రత్యేకమైన పరికరములతో, గొప్ప అనుభవముకల్గి సుశిక్షితులైన పనివారలతో 1964 జనవరి 1 వ తేదీ నుండి ప్రత్యేక తగ్గింపుపై మా అన్నిరకముల కార్లు “సర్వీసింగు” చేయగలమని ప్రకటించుటకు సంతసించు చున్నాము.
బస్సులకు రు. 10—00 లు. కారు మరియు జీపులకు } రు. 7—00 లు.
లారీలకు రు. 8—00 లు.
మా ఖాతాదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొన కోరుచున్నాము.
వి. శేషగిరిరావు అండ్ సన్స్
టాటా మెర్సిడెస్ బెంజి డీలర్లు — టెల్కో సర్వీసింగ్ స్టేషన్.
బందరు రోడ్ : : విజయవాడ—2
ఫోను : 670 మరియు 2481. గ్రాము : TAMERBENZ.

మర్ఫీ రేడియో

మోడలు టియు 0298
6-వాల్వులు · ఆల్-వేవ్ · 3-బ్యాండు · ఏసి/డిసి.
మరియు : మోడలు టిబి 0299 4 వాల్వులు · డ్రైబ్యాటరీ
(ధర బ్యాటరీ మినహాయించి)
ధర : అఖిల భారత (మహారాష్ట్ర కాక)
రూ. 220.00 కేవలం ఎక్సైజు డ్యూటీతో కలుపుకొని
సేల్సుటాక్సు తదితర స్థానిక పన్నులు అదనం.
murphy radio
మర్ఫీ రేడియో మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!
NAS 33163



వసంతకుసుమాకరము
మధుమేహము,అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయంమాత్రలు
నరములకుపటుత్వము,బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మీవిలాసరసము
క్షయ,శ్వాసకాసలు,డబ్బసముపోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు
ఆలమూరుపోస్టు · తూర్పుగోదావరి జిల్లా
ఆంధ్రదేశమంతటను బ్రాంచిలు,ఏజన్సీలు కలవు.
హైదరాబాద్ బ్రాంచి 712. సెంట్రల్ బ్యాంకి బిల్డింగ్స్
సికింద్రాబాద్ బ్రాంచి 3517. హిల్సంగంజ్ రోడ్.

ఇండియన్ నేవీ
ఇన్‌స్ట్రక్టర్ బ్రాంచిలో పర్మనెంట్ కమిషన్లు
ఇన్‌స్ట్రక్టర్ బ్రాంచిలో పర్మనెంట్ కమిషన్లు ఆఫీసరుగా డైరెక్టు ఎంట్రీకి దరఖాస్తులు కోరబడుచున్నవి.
అర్హత : అభ్యర్థులు (1) అవివాహితులైన పురుషులై వుండవలెను. (2) 15—5—64 తేదీకి 21—25 సం. ల. మధ్య వయస్సు కలిగివుండవలెను. (3) ఫైనల్ డిగ్రీ పరీక్షలో ప్రిన్సిపల్ సబ్జెక్టులుగా లెక్కలతోగాని, ఫిజిక్సుతోగాని, మొదటి తరగతి పాసు గ్రాడ్యుయేట్సు లేదా మొదటి లేదా రెండవ తరగతి ఆనర్సు, లేదా ఇంజనీరింగులో గ్రాడ్యుయేట్లు.
సెలెక్షన్: తగినవారని తోచినఅభ్యర్థులు సర్వీసెస్ సెలెక్షన్‌బోర్డుచే ఇంటర్‌వ్యూ చేయబడుదురు. సెలెక్షను తరువాత ఆఫీసర్లు 2 సంవత్సరములు ప్రొబేషనుమీద వుంటారు.
దరఖాస్తులు తీసుకొనుటకు కడపటి తేది : 22—1—64.
దరఖాస్తు ఫారములకు, పూర్తి వివరములకు స్వంతఅడ్రెసు వ్రాసి స్టాంపు అంటించిన 9"×4" సైజు కవరు దిగువ అడ్రెసుకు పంపండి.
డైరెక్టర్ ఆఫ్ పర్సనల్ సర్వీసెస్,
నావల్ హెడ్ క్వార్టర్సు (సి. అండ్ డబ్ల్యు. సెక్షన్)
డి హెచ్ క్యూ పోస్టు, న్యూఢిల్లీ-11.
DA 63/455

సరిక్రొత్తది పుష్టికరమైనది-గ్రాన్యులేటెడ్
ఓవోమాల్ట్
శక్తినీ, ఆరోగ్యాన్నీ ప్రసాదించే పానీయం.
ప్రకృతిసిద్ధమైన ఆహారం

“ఓవోమాల్ట్ ఇప్పుడు సరిక్రొత్త పద్ధతిలో తయారై, వస్తోంది. గుళికలుగా, చక్కని రుచితో, కమ్మని వాసన కలిగి కష్టపడి పనిచేసిన శ్రమనంతా పోగొట్టే శక్తివుంది. నేడది సరికొత్త గారవిధాను కలిగించడంలో తోడ్పడుతుంది
ఓవోమాల్ట్ వంటి ఆహారపానీయం వేరొకటి లేదు.
కమ్మని వాసన గలది శరీర పోషకమైనది
సులభముగా జీర్ణమయ్యేది.
ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్
67, గొడౌన్ వీధి, మద్రాస్-1.
తణుకు రోడ్, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్

ప్యాకింగ్ సమస్యలు తీరినవి
మీ ప్రొడక్టుల ప్యాకింగుకు ఖాళీ టిన్ కంటైనర్లు సప్లయి చేయబడును. పూర్తి వివరములతో వ్రాయండి.
భారత్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
ఖాళీ టిన్ కంటైనర్ల మాన్యుఫాక్చరర్లు
216, టి. హెచ్. రోడ్డు,
మద్రాసు—21.

స్టాకిస్టులు అండ్ డిస్ట్రిబ్యూటర్లు
రబ్బర్ ఇన్సర్షన్,
రబ్బరైజ్డ్ గుడ్డ,
శుద్ధ రబ్బర్ షీటింగులు,
బెల్టింగులు వగైరా.
వివరములకు :
NATIONAL RUBBER AGENCIES,
24/26, Vir Vithal Chandan Street, BOMBAY-3.
కమిషను పద్ధతిమీద అన్నిచోట్లను రిప్రెజెంటేటివ్‌లు కావలెను.

బ్రహ్మాండమైన ఆటోమాటిక్ ఆధునిక యంత్రాలు



ఉత్పత్తిచేస్తున్న



అట్లాస్
నేటి సాటిలేని మేటి బైసికిల్
అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్-ఢిల్లీ సమీపమున
కాంటీన్‌స్టోర్సు డిపార్టుమెంటుద్వారా సాయుధ దళాలకు బైసికిళ్ళు సప్లయిదారు

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉపయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య [redacted]

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 339 విజయవాడ 23-12-1963 సోమవారం 6 పేజీలు 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ప్లాస్టిక్ రైలు

ఫ్రాంక్‌ఫర్ట్, డిసెంబరు 22:— బేయర్ అండ్ సాన్ అనే రెండు జర్మన్ సంస్థలు పరస్పర సహకారంతో ప్రపంచంలో మొదటి ప్లాస్టిక్ రైలును నిర్మించాయి. ఈ రైలు యిప్పుడు లెవర్‌కుసెన్, కలోన్‌ల మధ్య తిరుగుతూవుంది. మామూలు రైలుకు, దీనికిగల తేడాను నిపుణులు తప్ప ప్రయాణీకులు కనిపెట్టలేరనీ, భారీగా తయారైనపుడు మామూలు రైలుకంటె నిర్మాణ వ్యయం చాలా తక్కువగా వుండగలదనీ అంటున్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదంపై కయిరో చర్చలలో ఫలితం శూన్యం

రెండవ బాండుంగ్ సభ ఏర్పాటు విషయంపై చౌ ఎన్-లై సాగించిన యత్నాలు భగ్నమైనట్లే

ఆఫ్రేషియన్ రాజ్యాలు తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఉభయనాయకుల సంయుక్త ప్రకటన

కయిరో, డిసెంబరు 22:— ఇండియా. చైనాలమధ్య సరిహద్దువివాదాన్ని ప్రత్యక్ష సంప్రతింపులద్వారా శాంతియుతంగా పరిష్కరించే లక్ష్యంతో కొలంబో సభ ప్రారంభించిన యత్నాలను సమర్థించడానికి తాము దీక్ష వహించినట్లు చైనాప్రధాని శ్రీ చౌ ఎన్-లై. అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ నాసర్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

కయిరోలో దాదాపు వారంరోజులపాటు ఉభయ నాయకులు జరిపిన సుదీర్ఘ సంభాషణల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం పేర్కొనబడింది.

శాంతియుత పరిష్కారం సుసాధ్యమే అన్న ఆశాభావంతో, ఆత్మవిశ్వాసంతో ఇండియా చైనా సరిహద్దు వివాదాన్ని ఉభయపక్షాలవారు సమగ్రంగా పరిశీలించారని ఈ ప్రకటన వివరించింది.

సంయుక్త ప్రకటనను కేవలం ఒక్క అరబిక్ భాషలో మాత్రమే విడుదలచేశారు. చైనా ప్రధాని కోరికపై మామూలుగా ఇతర భాషలలోకి జరిగే అనువాదాలు నిలిపి వేయబడ్డాయి.

రెండవ బాండుంగ్‌సభ ఏర్పాటు విషయంపై ఈ ప్రతిపాదనపట్ల ఉభయ నాయకుల మధ్య విభేదాలు విస్తాయిలో ఉన్నదీ సూచిస్తూ—సంయుక్త ప్రకటనలో ఎట్టి నిర్దిష్టమైన ప్రస్తావన జరుగలేదు. కాకపోతే బాండుంగ్ ఆశయాలను సాధించడానికి ఉభయ నాయకులు దీక్ష వహించినట్లు మాత్రం ప్రకటనలో పేర్కొనబడింది.

దౌత్యవర్గాల వ్యాఖ్య

ఇండియా—చైనాసరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించే విషయంలో ఈ ప్రకటన ఎటువంటి అభివృద్ధిని సూచించడంలేదని కయిరోలోని దౌత్యవర్గాలవారు అన్నారు.

రెండవ బాండుంగ్ సభను ఏర్పాటు చేయడానికి ఇది తరుణం కాదన్న తన వాదంనుంచి ప్రెసిడెంట్ నాసర్ ఎంతమాత్రం వైదొలగలేదన్న విషయాన్ని కూడా ఈ ప్రకటన స్పష్టం చేసిందని వారు అన్నారు.

ఇండియా—చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి సంప్రతింపులు ప్రారంభించే విషయంలో చైనా ప్రధాని కూడా యథాప్రకారం మొండివైఖరినే ప్రదర్శించారని, సంప్రతింపులకు అవకాశం ఇచ్చే కొత్త అంశాలేవీ ఆయన సూచించలేదని సంయుక్త ప్రకటనలో ఈ విషయం కూడా సుస్పష్టమయిందని వారు అన్నారు.

సంయుక్త ప్రకటనను కయిరో రేడియో నిన్నరాత్రి ప్రసారం చేసింది.

1955 లో జరిగిన బాండుంగ్ సభ నిర్దేశించిన సూత్రాల ప్రకారం, పంచశీల సిద్ధాంతాలకు అనుగుణ్యంగా ఆఫ్రేషియన్ దేశాలు బలప్రయోగానికి సాహసించకుండా తమలో తమ వివాదాలను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనవలసిన అవసరాన్ని ఉభయ నాయకులు నొక్కి వక్కాణించారు.

ఆఫ్రేషియన్ దేశాలకు ఇంపీరియలిస్టులు, కలోనియలిస్టుల ప్రమాదాన్ని గురించి ప్రకటనలో పదేపదే పేర్కొనబడింది. పాత, కొత్త కలోనియలిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని మరింత ముందుకు కొనసాగించడం ఆఫ్రేషియన్ దేశాల ప్రథమ కర్తవ్యమని ఆ ప్రకటనలో ఉద్బోధించబడింది.

సంయుక్త ప్రకటనలో ఇంకా ఈ దిగువ అంశాలు పేర్కొనబడ్డాయి:

ఫార్మోజాపై చైనాకుగల హక్కును అరబ్ రిపబ్లిక్ సమర్థించింది. మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం లేకపోవడాన్ని అరబ్ రిపబ్లిక్ ఖండించిందికూడా.

కొరియా, వియత్నామ్ ప్రజలు ఏకీకరణకై సాగిస్తున్న పోరాటాన్ని వెనుకటి మాదిరిగానే ఇకముందుకూడా బలపర్చడానికి ఉభయదేశాలు అంగీకరించాయి.

బాండుంగ్ సిద్ధాంతాలను, పంచశీల సూత్రాలను చైనా చిత్తశుద్ధితో పాటిస్తున్నదని శ్రీ చౌ ఎన్—లై ఉద్ఘాటించినట్లు సంయుక్త ప్రకటన వివరించింది. ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా అరబ్ దేశాలు సాగిస్తున్న పోరాటాన్ని చైనా బలపరుస్తున్నదని, అరబ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న శాంతియుత, తటస్థ విధానాలను చైనా అంగీకరిస్తున్నదని కూడా ఆయన ప్రకటించారు.

సంయుక్త ప్రకటన ఇంకా ఈవిధంగా పేర్కొన్నది:

"మధ్యప్రాచ్యంలో ఇంపీరియలిస్టులు అనుసరిస్తున్న విధానాన్ని ఉభయపక్షాలు ఖండించాయి. అటువంటి విధానాలవల్ల ప్రపంచ శాంతికి సంభవించగల ప్రమాదాన్ని గురించి హెచ్చరిక చేశాయి.

"పాలస్తీనా, యెమెన్, ఒమాన్ ప్రజల హక్కులను చైనా సమర్థించగలదని చౌఎన్—లై వాగ్దానం చేశారు. అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని ఆయన అంగీకరించారు. అంతర్జాతీయ రంగంలో అరబ్ రిపబ్లిక్ నిర్వహిస్తున్న పాత్రను శ్రీ చౌ ఎన్—లై అభినందించారు.

"ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను

[మిగతా 3 వ పేజీలో]

చిత్రజగత్తు!

'ఈ మధ్య రాజ్యప్రముఖులూ, దారుణ మరణాలు యిలా ఎక్కువై పోతూంటే ... ప్రభుత్వం ఎందుకు పూరుకున్నట్టు? ....'

'ఎలాగూ కుటుంబనియంత్రణ అమలుజరుపలేక పోతున్నారు కాబట్టి.. ఇలాగైనా జనాభా తగ్గుతుంది అని భావించివుంటారు!'

కేప్ కెన్నెడీ, డిశంబరు 22:— అమెరికా నిన్న టైరాస్ 8 — సరికొత్త వాతావరణ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించింది. ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశించి నట్టే కనిపిస్తున్నదని శాస్త్రజ్ఞులు ప్రకటించారు.



రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు గత శనివారంనాడు తాడేపల్లిగూడెంలో రాష్ట్ర విద్యావిషయక మహాసభకు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడుకూడా ఈ చిత్రంలో ఉన్నారు

తటస్థ దేశాలను ఇండియా మోసగించినదట

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఆరోపణ

కరాచీ, డిసెంబరు 22:— రక్షణకూటాలకు దూరంగా ఉన్న రాజ్యాల మహాసభ జరగాలన్న వాదాన్ని బలపరుస్తూ ఇండియా తటస్థరాజ్యాలను వంచించడానికి పూనుకున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు ఆరోపించారు.

'ఇండియా తాటస్థ్యం ఎన్నడో విడనాడిన సంగతి అందరికీతెల్సినదే. అయినా ఏమీచేయడానికీ పాలుపోక ఇండియా తాను ఇంకా తటస్థంగానే వున్నానని ప్రపంచాన్ని నమ్మించాలని విశ్వప్రయత్నం చేస్తున్నది. అసంలీన రాజ్యస్థాయి నుంచి, తటస్థస్థాయినుంచి ఇండియా దిగజారి చిరకాలమైనది' అని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ విమర్శచేశారు. అయితే ఇండియా ఎలా దిగజారిందనే విషయం ఆయన పేర్కొనలేదు.

ఇక కాశ్మీర్ విషయంలో ప్రపంచాన్ని, పాకిస్తాన్‌ను, కాశ్మీర్ ప్రజలనుకూడా ఇండియా వంచిస్తున్నదని, భద్రతాసంఘానికిచ్చిన మాటలనుసైతం తప్పినదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అభాండం వేశారు. కాగా కాశ్మీర్‌ను విలీనం చేసివేసికొనడానికి అనువుగా దాని రాజ్యాంగాన్ని మార్పివేసిన దన్నారు. కాశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారం యిచ్చేవరకు కాశ్మీర్‌సమస్య ముగియజాలదన్నారు.

హిందూమహాసముద్రంలోనికి అమెరికా సప్తమనౌకాదళచర్యలను విస్తరింపజేయడంవల్ల ఉత్పన్నం అయ్యేపరిస్థితులను గురించి పాకిస్తాన్ సమాచారం సేకరిస్తున్నదని ఆయన వివరించారు.

నిన్న నవాబ్‌షా (సింధ్) లో విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రెసిడెంట్ అయూబ్ సప్తమ నౌకాదళ ప్రవేశంవల్ల ఈ ప్రాంతానికి రక్షణ కలుగగలదని అమెరికా చెబుతున్నదని వెల్లడించారు.

కిందటి శుక్రవారంనాడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ తనతో ఈ విషయమై చర్చలు జరిపిన సంగతి ఆయన ధృవీకరించారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— పంజాబ్‌ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ తరఫున దాస్ కమిషన్ కార్యాలయానికి నిన్న 102 కౌంటర్ అఫిడవిట్లు అందాయి.

ఈ అఫిడవిట్లు చేరడానికి నేడే తుదిగడువు. వీటిని అందజేసినవారిలో సీనియర్ ప్రభుత్వోద్యోగులు, తదితరులు కూడావున్నారు.

శ్రీ కైరాన్ పై కొందరు చేసిన ఆరోపణలకివి సమాధానాలు.

డిసెంబర్ 30 నుంచి శ్రీ ఎస్. ఆర్. దాస్. వీటి విచారణ ప్రారంభిస్తారు.

త్రిపుర సరిహద్దువద్ద పాక్ విమానాలచే వ్యోమతలంఅతిక్రమణ

అగర్తలా, డిసెంబరు 22 :— త్రిపుర సరిహద్దు వద్ద పాకిస్తాన్ విమాన దళానికి చెందిన రెండు విమానాలు 12 వ సారి డిసెంబరు 20 న భారత గగనతలం అతిక్రమించినట్లు నేడిక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

త్రిపురకు చెందిన సోనంపూరా సబ్ డివిజను లోని ఆనందపూర్ వరకు ఈ విమానాలు అతిక్రమణ జరిపినవని ఆ వార్తలు తెలుపుతున్నవి. ఆనందపూర్‌యిక్కడకు 36మైళ్ళదూరంఉంది.

కాంగ్రెసునుంచి అవాంఛనీయమైన శక్తులను వెళ్లగొట్టాలి

హైదరాబాదు కార్యకర్తలసభలో శ్రీ మురార్జీ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబరు 22:— కాంగ్రెస్ పునరుజ్జీవన సాధనకు కార్యకర్తలు శ్రద్ధతో కృషి చేయాలనీ, అవాంఛనీయమైన శక్తులను వెడలగొట్టాలనీ శ్రీమురార్జీ దేశాయ్‌నేడు ఇక్కడ రాజా ప్రతాప్‌గిర్జీ కోఠీవద్ద జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో కొందరు కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెపూ్త విజ్ఞప్తి చేశారు.

గత 16 సంవత్సరాలుగా దేశంలోని ప్రజల అపార విశ్వాసాన్ని పొందుతున్న కాంగ్రెస్‌సంస్థ ప్రాధాన్యతను శ్రీ మురార్జీ నొక్కి చెప్పారు.

కాంగ్రెస్ వాదులు ప్రజలతో ఎక్కువ సన్నిహితంగాసంబంధాలను పెట్టుకోవాలని వారిసమస్యలను కష్టణ్ణంగాను, శ్రద్ధగానూ తెలుసుకోవాలనీ శ్రీ మురార్జీ కోరారు. ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య ఒక వారధి వలె కాంగ్రెస్ వాదులు పనిచేయాలన్నారు. ప్రజలను జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆయత్తంచేయాలని శ్రీ మురార్జీ నొక్కివక్కాణించారు.

ప్రతిపక్షాలు కాంగ్రెస్ సంస్థపై చేస్తున్న దుష్ప్రచారాన్ని అపోహలను ప్రజల మనసులలోనుంచి తొలగించడానికి కాంగ్రెసు వాదులు నిరంతరం కృషిచేయాలని, ఇందుకు కాంగ్రెసువాదులు తమలో తాము స్పర్థలు లేకుండా ఐకమత్యంతో మెలగాలనీ శ్రీ మురార్జీ అన్నారు.

కాంగ్రెసు వాదులలో విభేదాలు వున్నప్పటికీ వాటిని పరస్పరం పరిష్కరించుకోవాలని [illegible] కాంగ్రెసు సంస్థను బలహీనపర్చడానికి తోడ్పడరాదనీ ఆయన అన్నారు. కామరాజు పథకం ఇందుకు తోడ్పడుతుం దన్నారు.

ప్రభుత్వ అధికారులవద్ద తమ పలుకుబడిని వినియోగించుకునే కాంగ్రెసు వాదులను ఆయన నిరసించారు.

బంగారం దొంగతనంగా రవాణా కావడాన్ని నిరోధించడానికి బంగారం కంట్రోలుఉత్తర్వులు అవసరమైనవని ఒక కార్యకర్తకు సమాధానం చెపూ్త శ్రీమురార్జీ తెలియజేశారు.

సభ ప్రారంభంలో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇతర మంత్రులు, పలువురు శాసనసభ్యులు, మున్సిపల కౌన్సిలర్లు హాజరైనారు.

సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ అభినందనలు తెలిపారు.

కేంద్ర ఉద్యోగులందరికీ సమానవేతనాల స్కేళ్లు

వుండాలని ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కె. అభిభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— కేంద్రఉద్యోగులందరికీ సమానహోదాతో, ఒకేరకమైన వేతనాల గ్రేడ్‌లతో ఒకేఒక కేంద్ర సర్వీస్‌వుండి, ఆఫీసర్లు వారివారి అభిరుచులను బట్టి తాము పనిచేసే డిపార్టుమెంటును నిర్ణయించు కునేట్లు వుండాలని కేంద్రఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ అఖిలభారత సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసర్ల అసోసియేషన్ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

లోపాలు అసంతృప్తి, అసమర్థతను గొనివస్తాయని ఆర్థిక మంత్రిఅన్నారు. ఇక్కడ వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఇతర మంత్రిత్వశాఖలు కూడా ఏకీభవిస్తున్నాయనీ, ఈ విషయంలో కొంతవరకు కృషి జరుగగలదని తాము ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు.

ఒకరోజు జరుగుతున్న ఈ మహాసభలో దేశం మంతటినుంచి దాదాపు నూరుమంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ప్రభుత్వం ప్రత్యక్ష, పరోక్ష పన్నుల కమిటీల సిఫార్సులను ఆమోదించి అందుకై రెండు ప్రత్యేకబోర్డులను ఏర్పాటు చేయటంతో కస్టమ్స్, ఎక్సైజ్ ఉద్యోగుల కోర్కెలు చాలావరకు తీరినట్లేకాగలదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

1954లో ప్రారంభించి, ఆదరిమిలా రద్దు [illegible] పునరుద్ధరించనున్నట్లు ఆయన వెల్లడించారు. డిపార్టుమెంటులోని కొందరు సీనియర్ ఉద్యోగులు ఆ "పూల్"లో వుంటారనీ, వారు ప్రభుత్వ సంస్థలలో పనిచేయగలరనీకూడా ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు నివాసవసతితోకూడిన పాఠశాలలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఉద్యోగుల బదిలీ సందర్భంలో పిల్లల వసతి సౌకర్యం, విద్యాబోధన విషయాలు ప్రధానమైనవనీ, అవిలేకపోతే బాధాకరంకాగలదనీ ఆయన అన్నారు.

కేవలం ప్రబోధాలువిని ప్రజలు నీతిమంతులు కారని ఆయనఅన్నారు. నీతికి తగినప్రతిఫలం దక్కాలనీ, అందుకుగాను ఆశలకు లొంగని వారిని బహుమతులిచ్చి సత్కరించాలనీ ఆయన అన్నారు.

తమ ఉద్యోగుల భద్రత, వేతనాలు యితర వసతిసౌకర్యాల విషయంలో శ్రద్ధ గైకొనటం ప్రభుత్వ ప్రథమకర్తవ్యమనిఆయనఅన్నారు. తన గురుతర బాధ్యతలను నిర్వహించుటలో ప్రభుత్వాన్ని ఉద్యోగులు పటిష్టవంతం చేస్తారని ఆయనఅన్నారు.

వాల్కాట్‌పై ఢిల్లీ పోలీసుల కేసు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— అమెరికా ట్రాన్స్ అట్లాంటిక్ ఎయిర్వేస్ ప్రెసిడెంట్ డేనియల్ హేన్. వాల్కాట్ విదేశీయుల నమోదు నిబంధనల నుల్లంఘించినందుకు ఢిల్లీపోలీసులు నిన్న కేసుపెట్టారు.

వాల్కాట్ సెప్టెంబర్ 26 వ తేదీని ఢిల్లీ సఫ్‌దర్‌జంగ్ విమానాశ్రయంనుంచి తన విమానంలో విదేశీయులనమోదు కార్యాలయం అనుమతినిగాని విమానాశ్రయం అధికారుల అనుమతినిగాని లేకుండానే పారిపోయారు. తన విమానాన్ని తీసుకుపోరాదన్న కోర్టు ఉత్తరువును కూడా ఆయన ధిక్కరించారు.

అకాలీదళ్ వర్గాలమధ్య సమైక్యత సాధించడానికి సంభాషణలు ప్రారంభం

అమృతసర్, డిసెంబరు 22 :— అకాలీదళ్ తారాసింగ్‌వర్గం, సంత్‌వర్గం మధ్య సమైక్యత సాధించడానికి జతేదార్ ఆచార్‌సింగ్, జతేదార్ మోహన్‌సింగ్‌తూర్ నిన్న ఇక్కడ సంభాషణలు ప్రారంభించారు. సంభాషణలు రహస్యంగా, మూడుగంటలసేపు జరిగాయి. శ్రీ ఆచార్‌సింగ్ తారాసింగ్ గ్రూపు అకాలీదళ్ అధ్యక్షుడు. శ్రీ మోహన్‌సింగ్ సంత్ గ్రూపుతాత్కాలికఅధ్యక్షుడు.

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్, శ్రీ హర్‌చరణ్‌సింగ్ తరువాత సంభాషణలలో పాల్గొన్నారు.

సంభాషణల అనంతరం రెండువర్గాల అధ్యక్షులు ఒకసంయుక్త ప్రకటనచేశారు. సిక్కులు పరస్పర విభేదాలను విస్మరించాలని ఈ ప్రకటనలో విజ్ఞాపన చేశారు.

అరుణ్‌సింగ్ రాజీనామా

అకాలీదళ్ (సంత్‌వర్గం) కార్యదర్శి శ్రీ అర్జున్‌సింగ్ బుధిరాజా తమ కార్యదర్శి పదవికి [illegible] సువర్ణ దేవాలయం సిమెంటు ఫ్యాక్టరీ ఎస్. జి. పి. సి. మేనేజిమెంట్ మూసివేసినందుకు తాను అధికంగా బాధపడ్డానని ఆవర్గం అధ్యక్షునికి అందజేసిన రాజీనామా పత్రంలో ఆయన వివరించారు.

సరిహద్దు వివాదంపై పెకింగ్ వైఖరి

చైనీస్ నాయకులు విజ్ఞతతో వ్యవహరించగలరని ఆశిస్తున్నట్లు శ్రీ పి. కె. బెనర్జీ ప్రకటన

హాంగ్‌కాంగ్, డిసెంబరు 22 :— ఇండియా చైనా సరిహద్దు వివాదంలో పెకింగ్ విజ్ఞతతో వ్యవహరించగలదని ఆశిస్తున్నానని పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి డాక్టర్ పి. కె. బెనర్జీ నిన్న యిక్కడ మాట్లాడుతూ అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం ద్వారా అంతర్జాతీయ వివాదాలను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించడంపట్ల గల తమ విశ్వాసాన్ని చైనీస్ నాయకులు ఆచరణలో పెట్టగలరని ఆశిస్తున్నానని శ్రీ పి. కె. బెనర్జీ అన్నారు.

ఢిల్లీకి బయలుదేరేముందు విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశం ఆసియా, ఆఫ్రికా దేశాలు, కొలంబో ప్రతిపాదనలను రూపొందించిన రాజ్యాలు సరిహద్దు వివాదంపై ఈ ప్రతిపాదనలు ఆమోదించగలవని సంవత్సరం నుంచి వేచి చూస్తున్నవని అన్నారు.

కలకత్తాకు బెనర్జీ రాక

కలకత్తా, డిసెంబర్ 22:—మొన్న మొన్నటివరకు పెకింగ్‌లో ఇండియా చార్జి—డి—ఎఫైర్స్‌గా వున్న డాక్టర్ శ్రీ పి. కె. బెనర్జీ నిన్న విమానంలో హాంగ్‌కాంగ్‌నుంచిఇక్కడకువచ్చారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయంలో దౌత్య మంత్రిగా నియమించబడిన డాక్టర్ బెనర్జీ న్యూఢిల్లీకి నేడు బయలుదేరి వెడుతున్నారు.

దక్కన్ సాహితీ సంస్కృతుల పరిశోధనలకుమరొక అకాడమీ

ఏర్పరచడం అవసరమని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబరు 22:— దక్కన్ సాహితీ. సంస్కృతులపై పరిశోధనలు సాగిస్తున్న సంస్థల కార్యకలాపాలలో సమన్వయాన్ని సాధించడానికై ఆంధ్ర సాహిత్య అకాడమీపద్ధతిలో రాష్ట్రంలో మరొక అకాడమీని ఏర్పరచాలని విద్యామంత్రి. శ్రీ పి. వి. జి రాజు నేడిక్కడ సూచించారు.

దక్కన్ సాంస్కృతిక, ఆర్థిక, సాంఘిక వ్యవహారాల చరిత్రపై మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన సదస్సుకు అధ్యక్షత వహిస్తూ విద్యామంత్రి పై సూచన చేశారు. ఆసియా వ్యవహారాల సంస్థ ఉస్మానియా యూనివర్శిటీ సహకారంతో ఈ సదస్సును ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో దక్కన్ సాహిత్య, సంస్కృతులపై పరిశోధనలు సాగిస్తున్న సంస్థలు చాలా కలవని, ఈ సంస్థల కార్యకలాపాల నన్నిటినీ సమన్వయ పరచడం అవసరమనీ విద్యామంత్రి వివరించారు.

సాహిత్య, సైన్సు అకాడమీల పద్ధతిలో మరొక అకాడమీని స్థాపించడం అవసరమని ఆయన అన్నారు.

ఎనిమిది సంవత్సరాల క్రిందట స్థాపించిన ఆసియా వ్యవహారాల సంస్థ కార్యకలాపాలను శ్రీ పి. వి. జి. రాజు సమీక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి సదస్సుకు ప్రారంభోత్సవం జరిపారు. ఇండియా, ఆసియా దేశాల సంస్కృతుల సమన్వయ విధానంపై పరిశోధనలు సాగిస్తున్న వారికి దక్కన్ చరిత్ర ఆసక్తిదాయకమైనదని అన్నారు.

భారతదేశంలో భావసమైక్య సాధనకు అవిత ప్రాధాన్యం కలదని శ్రీ పి. చంద్రారెడ్డి అన్నారు. ఇండియాలో భిన్నత్వంలో ఏకత్వం సాధించబడిందని సూచిస్తూ, శాతవాహనకాలం దక్కన్ చరిత్రలో ప్రధాన ఘట్టమని ఆనాడే దేశంలో మరెక్కడా లేనివిధంగా ఆంధ్రప్రాంతంలో సుస్థిర ప్రభుత్వానికిపునాదులు ఏర్పడినవని పేర్కొన్నారు అతిప్రాచీనకాలంలోనే ఆంధ్రులు బర్మా, మలయా ఇతర ఆసియా దేశాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనగలిగారని అన్నారు.

ఆసియా వ్యవహారాల సంస్థ కార్యదర్శి శ్రీ వి. కె. బాల వందన సమర్పణ చేశారు.

అమెరికానుండి వచ్చి యిక్కడ యూనివర్శిటీలో అధ్యాపకులుగాపనిచేస్తున్న డాక్టర్ హార్డింగ్ హైదరాబాదు పట్టణంపైన పట్టణంలోని శిల్ప ఖండాలపైన ఉపన్యాసమిచ్చారు. దక్కన్ ప్రాంత చరిత్రకు సంబంధించిన అనేక అంశాలను వివరిస్తూ, వివిధ ప్రాంతాలనుంచి చరిత్రకారులు పండితులు 22 పత్రాలను పంపారు.

24 వ తేదీన కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ చివర సమావేశంలో ప్రసంగిస్తారు.

బలప్రయోగవిధానాన్ని రష్యా విరమించినట్లే

బ్రిటిష్ ప్రధాని ప్రకటన

న్యూయార్కు, డిసెంబరు 22—: పాశ్చాత్య దేశాలపై బలప్రయోగానికి తలపడాలన్న ఆలోచనను సోవియెట్ యూనియన్ విరమించినట్లు భావిస్తున్నానని బ్రిటిష్‌ప్రధాని హ్యూమ్ నేటిరాత్రి టెలివిజన్‌గోష్ఠిలో ప్రకటించారు. వచ్చేసంవత్సరాంతానికి ప్రచ్ఛన్నయుద్ధం అంతమొందేదశను పాశ్చాత్యదేశాలు చూడవచ్చునని, తరువాత సోవియెట్ యూనియన్‌తో శాంతియుత సహజీవనాన్ని సాధించడానికి ప్రయత్నించగలమని హ్యూమ్ అన్నారు.

బ్రిటిష్‌ప్రధాని యింకా యిలా అన్నారు: "భయంకరమైన ఆటంబాంబు వున్నందున, బలప్రయోగానికి పాశ్చాత్యరాజ్యాలు లొంగిపోవడంవల్ల అని భావించినందున, పాశ్చాత్య రాజ్యాలపై బలప్రయోగానికి తలపడాలన్న ఆలోచనను సోవియెట్ రష్యా విరమించినట్లు భావిస్తున్నాను.''

చైనాతో విభేదాలు, క్యూబావ్యవస్థపై గతసంవత్సరం ఏర్పడిన సంక్షోభం రష్యా దృక్పథంలో మార్పురావడానికి కారణాలు కావచ్చునని లార్డ్ హ్యూమ్ అన్నారు.

జీవితభీమా కార్పొరేషన్ నుంచి రు. 50 లక్షలు ఋణసేకరణకు విజయవాడ కౌన్సిల్ నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 22:—జీవితభీమా కార్పొరేషన్ విధించిన షరతులను ఆమోదించి నీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పథకాలను అమలు జరపడానికి రు 50 లక్షలు ఋణం స్వీకరించేందుకు విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ నిన్న సాయంత్రం చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్ అధ్యక్షతను సమావేశమై నిర్ణయించింది.

ఈ ఋణంలో మొదటి భాగం ఈ నెలాఖరున, మిగతా భాగం వచ్చే సంవత్సరాంతంలోను స్వీకరించవలసి వుంటుంది.

ఈ అంశాలతో కూడిన తీర్మానాన్ని చైర్మన్ శ్రీ ఖుద్దూస్ ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. మొత్తం 36 మంది సభ్యులలో 25 మంది ఈ సమావేశానికి హాజరయారు.

వరదలు గురించి ముందుగా సమాచారం అందజేయుటకు శాస్త్రీయ పథకం

రూపొందించుటకు కేంద్రంచేకమిటీఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 :— వరదలు వస్తున్నట్లు ముందుగా తెలుసుకుని దేశం అంతకూ తెలియపరచడానికి వీలైన శాస్త్రీయపథకం ఒకదానిని రూపొందించడానికి కేంద్రప్రభుత్వ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ ఒక సంఘాన్ని నియమించింది.

వరదల నిరోధానికి అవసరమైనచర్యలు తీసుకొని, సమర్థవంతంగా, పెద్దఎత్తున రిజర్వాయర్‌లలో నీరునిల్వచేసి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సేద్యపుపనులకు ఉపయోగించుకోవడానికి ఒక సమగ్రమైన పథకం అవసరంగా వున్నది.

ఈ సంఘం ఇప్పుడు దేశంలోని వివిధ ప్రాంతాలలో వరదలనుగురించి ముందుగా తెలియజేయడానికి హెచ్చరించడానికీ, అవలంబిస్తున్న చర్యలను సింహావలోకనం చేస్తుంది. ఇకముందు అవలంబించవలసిన పద్ధతులను సిఫారసు చేస్తుంది.

ఈ సంఘం ప్రస్తుతం అమెరికా, సోవియెట్ యూనియన్ తదితర అభివృద్ధి చెందిన దేశాలలో వరదల నిరోధక చర్యలను తెలియజేయడానికి అవలంబిస్తున్న ఆధునిక పద్ధతులను పరిశీలిస్తుంది. మనదేశంలో వివిధ ప్రాంతాలలో అవలంబించదగు శాస్త్రీయపద్ధతులను సిఫారసు చేస్తుంది. ఈ సంఘానికి డాక్టర్. కె. ఆర్. రామనాథన్ (జియోఫిజిక్స్ రీసెర్చిబోర్డు చైర్మన్, అహ్మదాబాద్) అధ్యక్షుడుగా వుంటారు. డాక్టర్ పి. ఆర్. కృష్ణారావు (డైరెక్టర్ జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్) శ్రీ ఆర్. డి. ధీర్, (వరదల కంట్రోలు చీఫ్ ఇంజనీర్ సెంట్రల్ వాటర్ అండ్ పవర్‌కమిషన్), శ్రీ పి.ఆర్. అహూజా (ఫీల్డు ఇన్‌స్పెక్షన్ [illegible] గేషన్ చీఫ్ ఇంజనీర్) శ్రీ బి. ఓ. ఉత్తా (డైరెక్టర్ అఫ్ (బ్రిడ్జెస్ అండ్ స్ట్రక్చర్స్) రైల్వే శాఖ గారలు సభ్యులుగా వుంటారు.

శ్రీ ఆర్.సి. షెనాయ్ కార్యదర్శిగా వుంటారు.

అమెరికా సప్తమ నౌకాదళం ప్రవేశంపై కమ్యూనిస్టుపార్టీ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 22:— హిందూమహాసముద్రానికి అమెరికా తన సప్తమ నౌకాదళాన్ని వ్యాపింపచేయడం ఆసియా—ఆఫ్రికా దేశాలను ప్రచ్ఛన్న యుద్ధవిచ్ఛిన్న శక్తులతో ప్రమాదంపాలుచేయడమే కాగలదని భారత కమ్యూనిస్టు పార్టీ నేడు ప్రకటించింది.

'హిందూ మహాసముద్రంలోనికి సప్తమ నౌకాదళం ప్రవేశంవల్ల ఈ ప్రాంతపు దేశాలన్నిటి సార్వభౌమాధికారానికి, స్వాతంత్ర్యసమగ్రతకు భంగం కలుగ గల ప్రమాదం ఉన్నది. ఈ నౌకాదళ చరిత్ర అంతా దురాక్రమణ భూయిష్టమే.

హిందూ మహాసముద్రంలోనికి ప్రవేశించకుండా అరికట్టడానికి అన్ని దేశాలు కృషి చేయాలని కూడా కమ్యూనిస్టు పార్టీ సూచించింది.

నవీనమైన తయారీ
కట్టడపు పనులకు గ్యారంటీ ఇవ్వబడినది
ఏజంట్లులేనిచోట్ల ఏజంట్లు కావలెను



వివరములకు:
ప్రీమియర్ హైడ్రాలిక్ సిమెంట్ కంపెనీ,
23-వి, శ్రీనివాసపురం, కరూర్, (ద. రైల్వే తిరుచ్చి జిల్లా.

నెర్వోటాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5—70 పోస్టేజి 1—75

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.



సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు 13—ఇంగ్లీషులో రు 12—50 పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P.N. 69) P.B. 1262, Jumna Road, Delhi.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలోగాని, ఇంగ్లీషులో గాని వ్రాయండి.

Board of Homoeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

కావలెను

లూథరన్ మల్టిపర్పస్ స్కూలు, గుంటూరు.

ఒక ఎం.ఏ., బి.ఇడి. (ఇంగ్లీషు) 10-1-64 నుంచి 26—4—64 వరకు కావలెను. ఇప్పుడున్న స్కేలు ఇవ్వబడును. వెంటనే దరఖాస్తులు పంపండి.

కరస్పాండెంటు.

ప్రకటన

కలం స్నేహితులు

స్వదేశీయ, విదేశీయ కలం స్నేహితులు, వ్యక్తి స్నేహితులు, స్త్రీలు గాని, పురుషులుగాని కోరువారు FRIENDS' WORLD లో చేరండి. 35 న. పై. స్టాంపులు పంపుచు ఇంగ్లీషులో వ్రాయండి:—

MISS KIRAN MESWANI, Post Box 708, Calcutta.

టెండరు నోటీసు

ఆచంట పంచాయతీ

ఈ దిగువ నుదహరించిన అయిటములకు సీల్డు టెండర్లు డి. 3—1—1964 సం. మధ్యాహ్నము 3 గంటలవరకు ఈ దిగువ సంతకం చేసినవారిచే ఆచంట పంచాయతి ఆఫీసులో స్వీకరింపబడును. పనుల వివరములు యీ ఆఫీసు పనివేళలయందు కాలముగాని, వ్రాతమూలకముగాగాని తెలిసికొనవచ్చును.

పంచాయతీ సిబ్బందికి డ్రస్సులు సప్లయి చేయుట.

ధరావత్తు రు 20—

2. పంచాయతీ కన్సర్వెన్సీ ఆర్టికల్స్, శివరాత్రికి కావలసిన వనిముట్లు సప్లయి చేయుట.

ధరావతు. రు. 20—

సం) డి. సత్యనారాయణమూర్తి, బి.ఏ., కార్యనిర్వాహకాధికారి.

శ్రీ శోభకృతనామసంవత్సర

మార్గశిర-పుష్య శుద్ధ సప్తమి

1963 డిసెంబరు 23, సోమవారం

శుద్ధ సప్తమి ప. 9—32 వరకు

పూ. భా. ఫ. 1—33 వరకు

వర్జ్యం రా. 10—48 మొ. 12—20 వరకు

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో నాటక, నృత్య, సంగీత కళలు అభివృద్ధి పరచడం కోసం చాలా సంస్థలు కృషి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, రవీంద్ర భారతి, సంగీత నాటక అకాడమీ, ఆంధ్ర నాటక కళాపరిషత్తు—వీటిలో ముఖ్యమైనవి. ఈ సంస్థలు వేటికి అవిగా సేవ చేస్తున్నాయి. నిజానికి ఈ కళాసంస్థలు నెరవేర్చవలసిన బాధ్యతలు, నిర్వహించవలసిన బాధ్యతలు అనేకం ఉన్నాయి.

ఒకరు నెరవేర్చే కార్యక్రమం మరొకరు తలపెట్టి, వంపర్లు, కొంతవ్యయప్రయాసలు కలగడం సంభవం. అందరి ఆశయం ఒకటేగనుక, ఈ నాల్గు సంస్థలు ముఖ్యమైన కార్యక్రమాల్ని పంచుకోవడం మంచిదనే ఆలోచన ఈ సంస్థల నిర్వాహకులకు కలిగింది. ఈ ఉద్దేశ్యంతో నా రీవారం రవీంద్ర భారతిలో సమావేశమై వారు వారు చేయదగిన పనులను గురించి సమాలోచించారు. వాటి వివరాలు ఇలా తెలుస్తున్నాయి:

సంగీత నాటక అకాడమీ

ఎకాడమీకి నగరంలో సంవత్సరానికి ఆరు ముఖ్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం — అనే కార్యక్రమం ప్రత్యేకించబడింది. ఇవి నృత్య నాటక ప్రదర్శనలలో ఏవైనా కావచ్చు. రిపబ్లిక్ దినోత్సవనాడు, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవంనాడు, స్వాతంత్ర్యదినోత్సవంనాడు, రాష్ట్రపతినగరంలో ఉన్నప్పుడు, చలికాలపు బడ్జెట్టు శాసనసభా సమావేశాల సమయంలో ఈ ప్రదర్శనలు యివ్వాలి.

ప్రస్తుతం అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అంటే—పత్రిక నడపడం, గ్రంథాలు ప్రచురించడం — మొదలైన సారస్వతశాఖకు చెందిన పనులు వుంటాయి. వాటిని మామూలుగా నిర్వహించడం జరుగవచ్చు.

రవీంద్రభారతి...

రవీంద్రభారతి పక్షాన ప్రతి సంవత్సరం నాలుగు నాటకాలు, క్రొత్తవి తయారు చేయించి, స్టేజి చెయించాలి. హిందీ, తెలుగులో సాంఘిక నాటకం, చారిత్రాత్మకంగాని, పౌరాణికంగాని, ఒక నాటకం, ఒక నృత్య నాటిక, ఇవి పేర్కొనబడ్డాయి. వీటికి సెలక్టు తర్ఫీయత్తు యివ్వడం, స్టేజి చేయించడం, ఈ బాధ్యత అంతా రవీంద్రభారతి మేనేజరు నిర్వహించాలి. రవీంద్రభారతి పక్షాన ప్రతి వెళా ఒక నాటకం వేయాలనే స్కీములో ఈ నాలుగు నాటకాలు ప్రదర్శించబడాలి. ప్రతి నెలలో రవీంద్ర భారతిలో జరిగే ప్రోగ్రాములను ఒక బులిటెన్‌గా ప్రచురించాలి.

ఆ. నా. కళాపరిషత్తు

ఆంధ్రనాటకకళాపరిషత్తు—నాటకపోటీలు నిర్వహించాలి. దానికి కూడా ఒక కార్యక్రమం సూచించబడింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడో ఒకచోట పరిషత్ నడపబడుతోంది. ఎంతెంత దూరాలనుంచో సంఘాలవారు రావలసి వస్తుంది. అలా కాకుండా ఇకనుంచి, ఏప్రియల్, మే నెలల్లో "జోనల్ కాంపిటీషన్లు" జరిపి, ఆటుపిమ్మట జులై నెలలో పరిషత్తు సమావేశం ఏర్పాటు చెయ్యాలి. ప్రతి సంవత్సరం మార్పు లేకుండా ఈ ప్రకారం పరిషత్తు జరిగేలాగా చూడాలి.

ఆ. ప్ర. నాట్యసంఘం

1. నవంబరు మొదటివారంలో రాష్ట్ర నాటకవారోత్సవం జరపాలి. పరిషత్తులో ప్రథమ, ద్వితీయ బహుమానాలు పొందిన నాటకాలు ఈ ఉత్సవాలలో ప్రదర్శించాలి.
2. నాట్యవిద్యాలయాన్ని నడపాలి.
3. రాష్ట్రంలో "సర్వీసు సెంటర్లు" పెట్టాలి. అంటే కొందరు టెక్నీషియనులను—మేకప్, లైటింగ్, — వగైరాలకు సంబంధించిన వారిని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చెయ్యాలి. వారు ఆయా ప్రాంతాలలో గల నాటక సమాజాలకు సహాయపడుతూ వుంటారు.
4. అన్ని జిల్లా కేంద్రాలలో థియేటర్ల నిర్మాణానికి కృషి చెయ్యాలి. నాట్యసంఘ ప్రతినిధులు ఆయా పట్టణాలకు వెళ్లి — స్థలం వగైరాలు సంపాదించడం విషయంలో కృషి చెయ్యాలి. అక్కడ ప్రజల సహకారాన్ని ఎంతవరకు పొందటానికి అవకాశం వుందో తెలుసుకోవాలి. వీటి నాధారం చేసుకొని థియేటర్ల నిర్మాణానికి తగిన అవకాశాలు కల్పించాలి.
5. ఢిల్లీలోవున్న భారతీయ నాట్య సంఘానికి ప్రతినిధిగా నెరవేర్చవలసిన పనులు.

— ఇవీ ఈ సంఘాలవారు కలిసి వేసిన స్కీము ప్రకారం చెయ్య తలచుకొన్న పనులు. దీన్నిబట్టి — ఈ నాలుగు సంస్థలూ రాజధానిలో చెయ్యవలసిన పనులు, వెయ్యవలసిన నాటకాలు వగైరాలు పంచుకొన్నట్లే కనపడుతున్నది. పోతే ఆంధ్రనాటక కళాపరిషత్తు — జోనల్ పద్ధతి ఏర్పాటు చెయ్యాలనే సూచన ఒకటి వుంది. ఇది ఎంతకాలంగానో యోచిస్తున్న సూచనే! ఆచరణలో పెట్టడానికి ఆర్థిక స్తోమతు తక్కువ అవడంవల్లనో, ఏమో ఇంతవరకూ అలాటి ఏర్పాట్లేమీ జరగలేదు. ప్రస్తుత నాటకకళాపరిషత్తు మరింత బలహీనంగా — ఆర్థికంగా సభ్యత్వరీత్యా కూడా అనుబంధ సంస్థలు ఎక్కువైన మాటనిజం.

పరిషత్తు ఒక్క పోటీ నాటకాల ప్రయత్నం తప్ప, తక్కినకార్యక్రమాలను విరమించుకొన్నట్లు తోస్తున్నది. పరిషత్తు స్వంతభవనం నిర్మించుకోవాలనే స్వప్నం అలాగే వుండిపోయింది. దానిననుసరించి, ఒక గ్రంథాలయం, శిక్షణకేంద్రం వగైరాలు స్థాపించాలని ప్రయత్నించింది. అవన్నీ ఆగిపోయినాయి. ఆదిలో ఉత్తమ బహుమతి పందుకొన్న నాటకాలను పరిషత్తు అచ్చువేయించాలని తీర్మానించింది. ఎదురితత అలా వెలువడిందికూడా. అటుపిమ్మట ఆ కార్యక్రమం రద్దయిపోయింది. కొంతకాలం కొన్ని పట్టణాలలో పరిషత్తుశాఖ స్థాపించి, ఔత్సాహిక వర్గాలకు సదుపాయాలు కల్పించి ప్రదర్శన లిప్పించింది. అవీ జరగడంలేదు.

సభ్యులుకూడా తక్కువగానే వున్నారు. పోనీ ఆ పనిలోనన్నా కొంత ఆసక్తి కల్పించుకొని, ముక్కోటి ఆంధ్రుల్లో మూడువేలమందినైనా చేర్పిస్తే కొంత బలం ఏర్పడుతుంది. ఇటీవల పరిషత్తు అధ్యక్షులు క్రొత్త నాటకాలు వ్రాయించడంలో గల ఆవశ్యకతను తెలియజేశారు. దీనికి గాను ఒక ఉపసంఘాన్ని నియమించవలసిందిగా కూడా సూచన చెయ్యబడింది వారికి. క్రొత్త నాటకాలను — విశిష్టమైనవి—పటిష్టమైనవి సృష్టింప చెయ్యడమనే కార్యక్రమం పైనచెప్పిన సంస్థలేవీ పూనుకొన్నట్టు తోచదు. కనుక పరిషత్తు పూనుకోవడం అవసరమనిపిస్తున్నది.

రవీంద్రభారతి — కొన్నినాటకాలను ప్రదర్శించే కార్యక్రమం తలపెట్టింది. పరిషత్తు ప్రారంభించిన నాటకాలలో కొన్నిటిని రవీంద్రభారతికి శిఫార్సుచెయ్యవచ్చు. అదనంగా రచన, నిర్వహణ కార్యక్రమాలు కొనసాగుతాయి.

నాట్యసంఘం కార్యక్రమంలో—నాటకోత్సవాలు జరపడం, నాట్యవిద్యాలయాన్ని నిర్వహించడం—అనే కార్యక్రమాలు చెప్పుకోతగ్గవి. సర్వీసు సెంటర్లు, థియేటర్లనిర్మాణంకూడా ఈ సంస్థ నిర్వహించ దలిచింది. ఇవి నెరవేర్చడం సులభసాధ్యం కాకపోయినా, ప్రజల, నటీ నటుల సహకారంతో కొనసాగించవచ్చు. పరిషత్తు, సంగీత నాటక ఎకాడమీలు కూడా ఈ కృషిలో తోడ్పడవచ్చు.

పైనచెప్పిన పంపిణీ కార్యక్రమాలను, ఆయా సంస్థలు—తమ కార్యనిర్వాహకవర్గంచేత ఆమోదింపచెయ్యవలసివున్నాయి. ఆమోదం పొందిన తర్వాత—వీలైనంత త్వరలో ఆచరణలో పెట్టాలని వీరి సంకల్పం. ఆయా సంస్థలు చేసే సూచనలనుకూడా ఈ 'కో—ఆర్డినేషన్' కమిటీ తిరిగి సమాలోచించవచ్చు. పైనచెప్పిన సమావేశంలో శ్రీయుతులు చెన్నారెడ్డి, ఎం. ఆనందం, ఎల్. ఎన్. గుప్తా, పి. సూర్యచంద్రరావు, పి. శివరామశాస్త్రి, ఎ. ఆర్. కృష్ణగారలు పాల్గొన్నారు.

నాట్య విద్యాలయ డిప్లొమా కోర్సు

నాట్యసంఘం ఆధ్వర్యాన నడుపబడుతున్న నాట్య విద్యాలయం జనవరి 6 వ తేదీనుంచి రెండు వత్సరాల డిప్లొమాకోర్సు ప్రారంభిస్తుంది. గత సంవత్సరం శిక్షణపొందిన విద్యార్థులను రెండవ సంవత్సరం కోర్సులో చేర్చుకొంటారు. మొదటి సంవత్సరంలో సుమారు ముప్పయి మందిని చేర్చుకొంటారు. వీలైనంతవుంది స్త్రీలను కూడా చేర్చుకో దలచినట్లు ఆనరరీ డైరక్టరు ఏ. ఆర్. కృష్ణగారు చెప్పారు. వీరిలో ముగ్గురికి నెలకు ఇరవైఅయిదు రూపాయలు స్టయిఫెండు ఇస్తారు.

''తొమ్మిదిమంది లెక్చరర్లు పనిచేస్తారు. వీరిలో ఇద్దరు విదేశాలలో శిక్షణపొంది వచ్చినవారు. నలుగురు ఢిల్లీలో స్కూల్ ఆఫ్ డ్రామాలో శిక్షణ పొందినవారు. తక్కినవారు అనుభవజ్ఞులు. వటన, రసాభినయం—మొదలైనవి నేర్పడానికి శ్రీ నటరాజ రామకృష్ణగారినికూడా ఉపాధ్యాయవర్గంలో చేర్చాం. ఇప్పటికే చాలావుంది చేరతామని దరఖాస్తులు పెట్టారు. జనవరి రెండో తేదీవరకూ గడువుంది. ఇంకా చేరానుందిరావచ్చు. దాని మేము తీసుకోగలిగింది ముప్పయి మందిని మాత్రమే'' అని విద్యాలయాధికారి చెప్పారు.

అంతర్కళాశాల నాటకోత్సవాలు

సెవెన్‌స్టార్సు సిండికేటు అనే ఒక చిన్నసంస్థ అంతర్కళాశాల నాటకపోటీలు, సంగీత పోటీలు ఏర్పాటుచేసింది రాజధానిలో. సుమారు పదిరోజులుగా జరిగిన ఈ ఉత్సవంలో సుమారు ఇరవై కాలేజీలు పాల్గొన్నాయి. ప్రత్యేకించి ఒకనాడు మహిళా కళాశాలలు కూడా పోటీ ప్రదర్శనాలిచ్చింది. ముఖ్యమంత్రి ఉత్సవాలకు ప్రారంభోపన్యాస మిచ్చారు. మంత్రులు శ్రీయుతులు అప్పారావు, పి. వి. నరసింహారావు, చెన్నారెడ్డిగారలు సభలలో పాల్గొన్నారు. అనేకమంది పెద్దలు ఉపన్యాసాలిచ్చారు.

విద్యార్థులు సంఘజీవనంలో అతి ప్రముఖస్థాన మాక్రమిస్తారు. జాతిలో గల చైతన్యం ఎక్కువగా వారిలోనే వుంటుంది. వారిలో కళాభిమానం ఎక్కువ. భవిష్యత్తులో సందిరు అల్లుకోవలసిన లలితకళల పేరిటి లతలు — వారిలోనే పాదులు కట్టుకోవాలి. విద్యార్థులు, విద్యార్థినులు ముందు తరానికి చెందిన వెలుగులు. వారికి దోహదమివ్వడం అన్నివిధాలా అవసరం.

సెవెన్‌స్టార్సు సిండికేటు వారు ఉత్సాహాన్ని మాత్రమే ఉపజ్ఞగా మార్చుకొని ఈ కృషి అంతా చెయ్యగలిగారు. ప్రభుత్వం, ఇతర సంస్థలు వారికి తగినంత చేయూత ఇవ్వవలసివుంది. విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం సముచితం. విద్యార్థుల ఉత్సవాలు లేని నగరం వెలితి కల్పించుకొంటుంది. సెవెన్ స్టార్సు వారా లోటు కలుగకుండాచేసినందుకు ఎంతోసంతోషం. ముందుముందు వారికి కావలసిన ఉత్సాహప్రోత్సాహాలు లభిస్తాయని ఆశించవచ్చు.

చిత్రకళా ప్రదర్శనం

డా. పార్వతీకర్, జి. ఎ. కులకర్ణి, శిరాఫ్ భోలేకర్ — అను ముగ్గురు చిత్రకారులు రవీంద్ర భారతిలో చిత్రప్రదర్శన ఏర్పాటు చేశారు. ముగ్గురూ హైదరాబాదు వాస్తవ్యులే. అందరూ డిగ్రీలు పొందినవారే! కులకర్ణిగారు తప్ప తక్కిన వారిద్దరూ ... ఊహ చిత్రాలనే చిత్రించారు. భావ వైశుద్ధ్యమే వారి లక్ష్యం. ఈనాడు పరుగులు తీస్తున్న "ఇంప్రెషనిజం" బాటలోనే వీరు పయనించి — కొంత ప్రాభవం సంపాదించారు. పార్వతీకర్‌గారి "మ్యాఎరా"—భోలేకర్‌గారి "చక్రవర్తి పశ్చాత్తాపం" — కులకర్ణిగారి "ప్రకృతి దృశ్యం" అగ్రతాంబూలాలందుకోగల చిత్రాలు. కులకర్ణిగారి "పోర్ట్రేయట్" చిత్రాలు ప్రత్యేకించి ఆకర్షించకలిగాయి.

ప్రజాస్వామ్య ఫలసాధనలో ఉపాధ్యాయుల కర్తవ్యం

రాష్ట్ర సభలో విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఉద్బోధ

(మా విలేఖరి) తాడేపల్లిగూడెం, డిసెంబరు 22:—

ప్రజాస్వామ్యసూత్ర పరిరక్షణమే కాక ప్రజలలో ఆ సూత్రాలను విరివిగా ప్రచారంచేసి, అమలులోకి వచ్చేటట్టు చూచి వాటిని ఫలవంతంచేయడానికి ఉపాధ్యాయులంతా కృషిచేయాలి అని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యిక్కడన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ వార్షికసభ రాష్ట్ర విద్యాపథలు నిన్న యిక్కడ ప్రారంభమయాయి. ఇవి రెండు రోజులు జరుగుతలవు. వీటికి శ్రీ పి. వి. జి. రాజు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభకు అఖిలభారత పాఠశాలోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. రాయ్ అధ్యక్షత వహించవలసివుంది. కాని ఆయన సభకు రాలేకపోయినందున శ్రీ యం. రామచంద్రరావు అధ్యక్షత వహించి శ్రీ ఎస్. పి. రాయ్ అధ్యక్షోపన్యాసాన్ని చదివారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. బాపినీడు (యం. ఎల్. ఏ. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు), స్వాగతం పలికారు.

విద్యామంత్రికి శ్రీ పి. శ్రీరామమూర్తి (యం.యల్.సి.) విజ్ఞాపనపత్రం సమర్పించారు. అందరు ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయోపరిమితి 58 సంవత్సరాలుండేటట్లు నియమించాలని, కరవుభత్యం రెట్టింపు చేయాలని పట్టణాలలో వుండే ఉపాధ్యాయులకు నివాస సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థించారు.

హెచ్చరిక

ఉపాధ్యాయులు ప్రజాభిప్రాయాలను పరిగణించడం అవసరం. తమ కోర్కెలను గురించి వినతులు జరిపే సందర్భంలో ఉపాధ్యాయులంతా విభిన్న దృక్పథాలు త్రొక్కకుండా అర్థరహిత రాజకీయాది విషయాల కెగబడకుండా, తమ తమ సమస్యలను శాసనసభలలోనూ, విద్యా మండలులలోను తమ ప్రతినిధులద్వారా చేర్చకు తీసుకొనిరావడం అవసరం అని విద్యామంత్రి హెచ్చరించారు.

వికేంద్రీకరణ

విద్యాశాఖ పటిష్ఠంగా పనిచేయడానికి ప్రజాస్వామ్య మాత్రబద్ధంగా పంచాయతీరాజ్ తోబాటు విద్యాశాఖలో కూడ అధికార వికేంద్రీకరణ అవసరమని మంత్రి వక్కాణించారు.

ప్రజాస్వామ్యం ఫలప్రదం అయ్యేందుకు ఉపాధ్యాయులకు కూడా యీ సందర్భంలో అత్యంత ప్రాధాన్యంవుందని ఆయన నొక్కివక్కాణించారు.

'ఉపాధ్యాయ సంక్షేమ సాధనావశ్యకతను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం గుర్తించకపోలేదు. నాకు ఉపాధ్యాయులంటే అత్యంత గౌరవం. ప్రభుత్వంకూడా యిట్టి అభిప్రాయంతోనే ఉందని నేను గట్టిగా హామీయిస్తున్నాను' అని విద్యామంత్రి నొక్కి వక్కాణించారు.

శాసనమండలి

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులుంటే తీరవలసినవే అనీ ఉపాధ్యాయ సమస్యల సుఖతర పరిష్కారానికి ఆవిధానం దోహదకారికాగలదని ఆయన అన్నారు. 'ప్రతినిధి' ప్రాతినిధ్యం అనే పదాలు అర్థవంతం కావాలంటే సర్వతోముఖ దృక్పథం అవసరమన్నారు.

బడిపంతుళ్లు-పరిషత్తు, సమితులు

'ఉపాధ్యాయులపట్ల, సమితులు, పరిషత్తులు, అసంతృప్తికరంగా, సానుభూతిరహితంగాను, కనికరం లేకుండా ప్రవర్తించినట్లయితే, అవి చివరకు ప్రజానిందకు లోనై విచ్ఛిత్తికు త్రోవ త్రొక్కకలవని కనుక చేర్మన్లు, ప్రెసిడెంట్లు, ప్రజాకంటకులు ఎన్నడూ కారాదని ఆయన గట్టిగా హెచ్చరించారు.

బడిపంతులు - ప్రజాస్వామ్యం

'ప్రజాస్వామ్యం తమ చేతుల్లోనే వుంది' అని బడిపంతుళ్ళు కూడా గుర్తించాలనీ, నాల్గవ ప్రణాళికాకాలంలో 'నిర్బంధ ప్రజావిద్యా పథకం' అమలులోకి రానున్నదని ఆయన వచించారు. విద్యాశాఖ, జిల్లాపరిషత్తులు, ఉపాధ్యాయులు, విభిన్న వర్గాలు త్రొక్కక ఏకముఖంగా శ్రమించిన ఉత్తమ ఫలితాలు సాధింపబడగలవకూడ మంత్రి ఉగ్గడించారు.

వయో పరిమితి

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదన ప్రభుత్వం అనుకూలంగా పరిశీలింపనున్నదన్నారు.

సెకండరీ స్కూళ్ళలోను, హైయర్ సెకండరీ స్కూళ్ళలోను వుంటున్న ఉపాధ్యాయుల 'సర్వీసు' పొడిగించే అవకాశాలు ఒకేవిధంగావుండేటట్లు చూడకలనని మంత్రి అన్నారు.

శ్రీయుతులు వై. గోపాలస్వామి (ఆహ్వాన సంఘ కార్యదర్శి), డి. ఎస్. సుబ్రహ్మణ్యం, పి. నరసింహారావు, వి. పి. రాఘవాచారి కూడా ప్రసంగించారు.

శ్రీయుతులు వేదాంతకవి, డాక్టర్ కోడె వెంకటరావు, అల్లూరి కృష్ణారావు, పసల సత్యనారాయణ, బి. వై. సోమయాజులు సభలో పాల్గొన్నారు.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జమీల్ అహమద్ బర్నే అధ్యక్షతను శ్రీ పి. వి. రమణయ్య విద్యాప్రదర్శనోత్సవానికి ప్రారంభంచేశారు.

ఉపాధ్యాయ సభ

ప్రదేశ్ ఉపాధ్యాయ 17 వ సమావేశం అనంతపురం జిల్లాపరిషత్తు హైస్కూల్సంఘం ప్రెసిడెంట్ శ్రీ టి. భీమేశ్వరరావు అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగింది.

''అంతా విద్యావశ్యకతనుగుర్తించేవాలే, అంతా ఉపాధ్యాయుల పరిస్థితులపట్ల సానుభూతిని ప్రకటించేవారే కాని పరిస్థితులను చక్కదిద్ది 'హామీ'దాలో పెంచి, అగిన జీతాలిచ్చి, సుఖంగా బ్రతికే అవకాశం జీవనప్రవాహం బడిపంతుళ్లకు పెంచే దాతలుమాత్రమే కనిపించరు'' అనిఆయన వక్కాణించారు.

అయితే యీ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న కృషిని, వివిధ కమిషన్లు అందిస్తున్న సహాయాన్ని శాసనమండలి సభ్యుల శ్రమను ఆయన విరివిగా అభినందించారు.

తొమ్మిది పదమూడు ఏండ్లమధ్య బాలబాలికలు సుమారు 23 భాషలు నేర్చుకోగలరనీ, 13 ఏండ్లు దాటిన వారికిసామర్థ్యం వుండదని పరిశోధకులు నిర్ణయించారనీ, కనుక త్రిభాషా వివాదానికి మనం అంత భయపడరాదని కూడా ఆయన వాకొన్నారు. ఐచ్ఛిక, అనైచ్ఛిక విద్యావిషయాలను గురించి ప్రసంగిస్తూ యే యితర రాష్ట్రంలోనూ హైస్కూళ్లలో మనరాష్ట్రములో వున్నట్టు విద్యావిషయాలు అనైచ్ఛికంగా లేవని ఆయన విమర్శించారు.

భారతాధ్యక్షుని మొదలు రాష్ట్ర విద్యామంత్రివరకు బడిపంతుళ్ళ పరిస్థితి బాగుపడాలంటారు కానీ ఆచరణలో పెట్టవలసి వచ్చినప్పుడు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటున్నది అని శ్రీ బాపినీడు విమర్శించారు.

చీమంత ప్రాణానికి ఏనుగంత భారం

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లెయ్య ప్రసంగిస్తూ దేశానికి స్వతంత్రం లభించినా విద్యావిధానం మాత్రం మారలేదన్నారు.

అయితే చీమంత ప్రాణానికి ఏనుగంత 'సిలబస్సు' మాత్రం నేడు పెరిగిందన్నారు.

ఉపాధ్యాయుని పరిస్థితి చక్కబడితే కాని విద్యా విధానం మారజాలదని కూడా ఆయన వచించారు.

నెల్లూరు జిల్లాలో క్షామనివారణకు శాశ్వత కృషి

జిల్లా కలెక్టరు అభ్యర్థన

నెల్లూరు, డిసెంబరు 21:— తానీమధ్య హైదరాబాద్‌లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో యీ జిల్లాలో క్షామ నివారణకు శాశ్వతంగా జరగవలసిన కృషిని గురించి ప్రభుత్వానికి సూచించానని జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ అన్నారు.

ఆయన నిన్న యిక్కడ స్వన్‌హౌస్‌పేటలో ఒక చౌక డిపోను ఆవడి బియ్యం కిలో ఒకటి 75 న. పై. చొప్పున అమ్మే నిమిత్తం విడుదల చేస్తూ ఆవిధంగా అన్నారు.

205 చౌకడిపోలు, పెన్నానరు ఇరిగేషన్ పథకాలు, కిస్తుమాఫీలు తక్కావీఋణాలు యీ జిల్లా కరవు పరిస్థితులను ఎదుర్కొన లేవని కనుక శాశ్వత పథకం అవసరమని కలెక్టర్ల సమావేశంలో తాను సూచించానని కూడా ఆయన అన్నారు.

చౌక బియ్యం అమ్మకం సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ యం. కోదండరామిరెడ్డి కూడ ప్రసంగించారు. శ్రీ టి. గోపాలకృష్ణయ్య వందన సమర్పణ గావించారు. (మా వి.)

'స్వర్ణకారుల లైసెన్సులకు గడువు విధించరాదు'

కొవ్వూరు, పోలవరంతాలూకాల సభ విజ్ఞప్తి

నిడదవోలు, డిసెంబరు 21:— కొవ్వూరు పోలవరం తాలూకాల స్వర్ణకారుల సంఘం మహాసభ ఇటీవల గోపాలపురం గ్రామంలో జరిగింది. సభకు జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ వి. యస్. అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ వేదాంతకవిచే కామాక్షిదేవీ పూజ జరిగింది. శ్రీ బి. ఏవ్ జె. వి. కె. రమణారెడ్డి జాతీయ పతాకము ఎగురవేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కాకినాడ అప్పల నరసింహామూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు కందుకూరి వెంకట సుబ్బారావు, గనాల రాధాకృష్ణయ్య, కె. నిలయ్య, టి. వి. రంగాచార్లు గంటి రామారావు ప్రసంగించారు. స్వర్ణకారుల బిడ్డలకు ఉచిత విద్యతోపాటు ఉచిత భోజన సౌకర్యాలు కూడ కలిగించ వలెనని పనివార్లకు లైసెన్సు నివ్వడంకు కాలపరిమితిలిని పెట్టడం తగదని వక్తలు చెప్పారు.

వివిధ గ్రామములనుంచి సుమారు 300 మంది స్వర్ణకారులు సభకు వచ్చారు. పిమ్మట కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీ పొన్నాడ వెంకటరమణ అధ్యక్షుడు, శ్రీ ముత్తోజు నందగోపాలం, శ్రీ కర్రి వీరాచారి ఉపాధ్యక్షులు, శ్రీ కొమ్ముజు గున్నయ్యాచార్యులు, శ్రీ లింగోజు సత్యనారాయణ కార్యదర్శులు. కొవ్వూరుతాలూకాకు శ్రీ రావి సీతారామయ్య, శ్రీ ముత్తోజు సుబ్బారావు పోలవరం తాలూకాకును ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు పరిషత్ చైర్మన్‌కు పొదిలి ఉపాధ్యాయుల విజ్ఞాపన

పొదిలి, డిసెంబరు 21:— నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షులగు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్ర శాసన సభా సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డికి పొదిలి ఉపాధ్యాయసంఘం సన్మానం చేసింది. సదరు సన్మాన సభకు పొదిలి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ యం. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ జె. కృష్ణమూర్తి స్వాగత పద్యములు చదివారు ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ వెంకురెడ్డి, పాధ్యాయుల తరపున వినతి పత్రం సమర్పించారు.

పరిషదధ్యక్షుడు శ్రీ చంద్ర శేఖరరెడ్డి, ఆంధ్ర శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి వినతి పత్రంలోని కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటిలో వీలైనన్నిటిని సాధింప యత్నింతుమని నుడివారు. శ్రీ కె. వెంకటేశ్వర్లు (హిందీపండిట్) ఉపన్యాసముతోను, శ్రీ పొదిలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. గురుమూర్తి వందన సమర్పణతోను, జాతీయ గీతములతోను సభ ముగిసింది.

చరిత్రకారుడు, రాజకీయవేత్త సర్దార్ పణిక్కర్

శ్రీ కె. యమ్. పణిక్కరు తమ అరవైతొమ్మిదవ యేట మైసూరులోని మహారాజ కళాశాలలో ఉపసభక్రగసనాధిపత్యము వహిస్తూ హఠాత్తుగా హృద్రోగముచేత డిసెంబరు 10 వ తారీఖున దివంగతులైనారన్న వార్త నన్ను విస్మయ చకితుణ్ణి చేసింది. భారతదేశ చారిత్రకులలో అంతర్జాతీయ ఖ్యాతిని నిశిత పరిశీలన దక్షత చేత సముపార్జించిన యీ విఖ్యాత పురుషు ఆలీఘర్ విశ్వవిద్యాలయములో చరిత్ర ప్రొఫెసరుగా జీవితం ప్రారంభించినప్పటికీ ఆయన అధ్యాపక పదవిని చిరకాలం అంటిపెట్టుకొని ఉండలేదు. అత్యల్పకాలంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిర్వహించిన స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికకు సంపాదకులుగా వ్యవహరించారు. పత్రికారంగంకూడా ఆయన ప్రతిభా ప్రకటనాని కనుకూల స్థానం కాలేదుకాబోలును. బికనీర్ ప్రభృతి సంస్థానాలకు దివానుగా పనిచేసి ఆయా సంస్థాన ప్రజల కృతజ్ఞతకు పరిపాలన దక్షతచేత, ఔదార్యముచేత పాత్రులైనారు.

శ్రీ వేదాంతము గోపాల కృష్ణమాచార్యులు

భారతదేశము దాస్యవిముక్తమై స్వాతంత్ర్యమును పొందిన తరువాత ఫ్రాన్సు, చైనా ప్రభృతి దేశాలలో రాయబారిగా పనిచేసినారు. చైనాలో రాయబారిగా పనిచేస్తున్న కాలంలో కాళిదాస కృత కుమారసంభవాన్ని మలయాళ భాషలోనికి పరివర్తించారు. మాతృభాషయైన మలయాళంలో ఈయన గణనకెక్కిన కవియని మలయాళ భాషా విద్వాంసులు వ్రాస్తున్నారు. ఈయన మలయాళ భాషలో ప్రసిద్ధ కవియైనా ఈయన కీర్తి తద్దేశమునకు మాత్రమే పరిమితం కాకతప్పదు. పరిపాలన దక్షుడుగా, రాజకీయవేత్తగా నిరూపించుకొన్నప్పటికీ ఈయన యశస్సు తాత్కాలికమూ, దేశాంతరములకు వ్యాపించటానికి కనువర్ణమూ కాకతప్పదు. ఈయన యశస్సు ఖండాంతరములలో వ్యాప్తినిపొందటానికి, స్థిరంగా నిలుస్తుందని మనము భావించటానికి కారణం ఈయన చారిత్రక గ్రంథ రచనా దక్షత.

ఆధునిక కాలంలో చరిత్రరచనా పద్ధతిలో విప్లవాత్మకములైన మార్పులు వచ్చినవి. ఒక దేశముయొక్క లేదా ఒక దేశమందు పరిమిత భాగములను పరిపాలించిన రాజవంశములయొక్క కాలక్రమానుసారి చరిత్రాన్ని వ్రాసి పూర్వం పరిశోధకులు సంతృప్తి మనస్కులవుతుండేవారు. ప్రపంచములోని బహుదేశములకున్న పరస్పర సంబంధాన్నిగాని, ఆయా దేశ ప్రజల విలక్షణ స్వభావ సంస్కృతులనుగాని నిశితంగా పరిశీలించటం జరిగేదికాదు. ఒకదేశము యొక్క చరిత్ర మనగా ఆ దేశమును పాలించిన రాజవంశముల చరిత్ర మాత్రమే కాదని, వాటి ప్రజల స్థితిగతుల నిశిత పరిశీలనమని భారతదేశ చారిత్రకులుకూడా కొన్ని దశకముల క్రితం నుండి గుర్తించినప్పటికీ వారి దృష్టి ప్రధానంగా నేటికి కూడా ఆయా రాజవంశాల చరిత్రను రచించటానికి తోడ్పడే శాసన వాఙ్మయాద్యాధారాల సంకలనానికి, వాని ననుయోగించి రాజవంశముల చరిత్రను రచించటానికి మాత్రమే పరిమితమై ఉన్నదని గ్రహింపకతప్పదు. భారతదేశ చారిత్రకులలో కాలపురుష మార్గదర్శకులుగా, నాయకులుగా గ్రహింపబడిన జాదూనాథ్ సర్కార్, ఆర్. జి. భండార్కరు ప్రభృతులిట్టి పరిశ్రమనే చేసినారు. ఇటీవలనే అస్తమించిన శ్రీ జి. యస్. సర్దేశాయికూడా పాశ్చాత్యులు రచించిన గ్రంథములలో కానవస్తున్న పాక్షిక దృక్పథాన్ని ఖండించటానికే తన కృషిని పరిమితం చేసినాడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో తొలుత చరిత్ర శాఖ కర్యక్షనిగా పనిచేసిన శ్రీ ఎస్. కృష్ణస్వామయ్యంగారు విజయనగర రాజవంశ చరిత్ర రచనానికి నాటికి లభిస్తున్న ఆధారాల నన్నిటినీ రంగస్వామి సరస్వతి సహకారంతో సంకలనం చేయగా ఇటీవల శ్రీ కె. ఎ. నీలకంఠశాస్త్రి, నేలటూరి వేంకట రమణయ్యలు కూడా తరువాత పరిశోధకుల కృషి ఫలితంగా లభించిన ఆధారాల నన్నిటినీ ఆంగ్లానువాదంతోసహా మూడు సంపుటాలుగా ప్రకటించారు. భారతదేశ సంస్కృతి ఆసియా ఖండంలోని ఇతర దేశాలలో వ్యాపించిన ప్రకారాన్ని గూర్చి ఈ శతాబ్దం తొలిదశకాలలో పరిమితమైన కృషి జరుగకపోలేదు. కాళిదాస్ నాగ్, ఫణీంద్రనాథబోస్ ప్రభృతుల గ్రంథాలే దానికి తార్కాణం. అర్ధశతాబ్దం క్రితం పాశ్చాత్య దేశాలలో ఒకదేశం యొక్క నైసర్గిక పరిస్థితులు ఆదేశం యొక్క రాజకీయచరిత్ర నే ప్రకారంగా ప్రభావితం చేస్తాయనే విషయాన్ని గూర్చి నిశిత పరిశీలనం జరిగింది. ఈ విభాగానికి జియోపొలిటిక్స్ అని వ్యవహారం. ఆర్నాల్డ్ జెటాయన్ బీ ప్రభృతులు బహుదేశముల చరిత్రను నిశితంగా పరిశీలించి నాగరకతల యొక్క ప్రాదుర్భావ వికాస పతనాలను గూర్చి నూత్న సిద్ధాంతాలను నెలకొల్పటానికి ప్రయత్నించారు. ప్రధానంగా చరిత్ర పరిశోధనం వృత్తిగా అవలంబించని హెచ్. జి. వెల్సు ప్రభృతులు కూడా మానవజాతి మనుగడకు జాతీయభావం ప్రమాదకరంగా ఉన్నదన్న విషయాన్ని గుర్తించి వసుధైక ప్రభుత్వం వినా మానవజాతి శ్రేయానికి గత్యంతరం లేదనే భావానికి ప్రచారం కల్పించే నిమిత్తం భౌగోళిక విభాగాల నతిక్రమించి, జాతీయ దురహంకారాన్ని పరిహరించి ప్రపంచ చరిత్రను సంగ్రహంగా వ్రాసినారు. హెచ్. జి. వెల్సు వ్రాసిన ఔట్‌లైను హిస్టరీ ఆఫ్ ది వరల్డుకి కలిగిన ప్రసిద్ధి, ప్రచారము లోకవిదితమే! ఆర్నెల్డ్ టాయన్‌బీ ప్రభృతులు వ్రాసిన గ్రంథాలకు కలిగిన ప్రచారము విద్వాంసు లెరిగినదే! మార్క్సు తరువాత చరిత్ర ఆర్థిక శాస్త్ర దృష్ట్యా పరిశీలితమగుట ప్రారంభింపబడింది. బెర్ట్రాండు రస్సెల్ విజ్ఞాన శాస్త్రం గత మూడు శతాబ్దాలలో సంఘంమీద తమ ప్రభావాన్నెలా ప్రసరింపచేసినదీ ఇంపాక్ట్ ఆఫ్ సైన్సు ఆన్ సొసైటీ అనే గ్రంథంలో వివరించినారు. పాశ్చాత్య తత్త్వ శాస్త్ర చరిత్రను కూడా సాంఘికార్థిక పరిస్థితులను పరిగణిస్తూ రచించినాడు.

శ్రీ కె. యమ్. పణిక్కర్ ప్రాచీనుల పద్ధతులను పీకి నిశిత పరిశీలనమునకు నెలవులైన చరిత్ర గ్రంథాలను రచించినారని నిరూపించటమే ప్రకృత వ్యాసరచనా ప్రయోజనం. ఈయన వ్రాసిన గ్రంథాలలో పెక్కు ఐరోపీయ భాషలలోనికి అనూదితమై ప్రఖ్యాతికెక్కిన గ్రంథం 'ఏషియా అండ్ వెస్టరన్ డామినన్సు'. ఈ గ్రంథంలో క్రీ. 1498 లో వాస్కోడగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టిన తరువాత వర్తక వ్యాపారాల నిమిత్తం ఆసియా ఖండంలోని జపాన్, చైనా, భారత ప్రభృతి దేశాలకు వచ్చిన పోర్చుగీసు, ఫ్రెంచి, డచ్చి, బ్రిటిషు జాతు లాయాదేశాలలో తమ నౌకాబలంచేత సార్వభౌమాధికారాన్ని సంపాదించిన ప్రకారం పరిశీలింపబడింది. పాశ్చాత్య దేశములలో ప్రబలిన రాజకీయ సిద్ధాంతములయొక్క ప్రభావం ఆయా దేశాలలో ఏ ప్రకారముగా వ్యాపించినదో, ఆయా దేశముల ప్రజలు యూరోపులోని సాంఘిక వ్యవస్థను ఏప్రకారముగా ననుకరించినారో, ఏకారణములచేత ఏయే ప్రకారములుగా స్వాతంత్ర్యోద్యమముల నిర్వహించి దాస్య విముక్తులైనారో విశదీకరింపబడినది. ఈ నిరూపణానికి ఆసియా ఖండంలోని భిన్నదేశాల ప్రాచీన చరిత్రను, ఆధునిక చరిత్రను నిశితంగా పరిశీలించవలసి ఉంటుంది. ఆర్థిక రాజకీయ శాస్త్రముల సమగ్ర పరిజ్ఞానం ఆవశ్యకమవుతుంది. ఇట్టి గ్రంథాన్ని రచించటం కేవలం చరిత్రమో, కరంబ రాజవంశ వృత్తాంతమో రచించటంవలె సులభం కాదు. కేవల శ్రమచేత సాధ్యంకాదు. దీనికి అపూర్వమూ, బహుముఖమునయిన పాండిత్యమూ, బుద్ధి వైశిష్ట్యమూ కావలెను. ఈ గ్రంథంలో ప్రాచ్యదేశాలలో క్రైస్తవమత ప్రచారము విజయాన్ని సాధించకపోవటానికి హేతు నిరూపణమేమి, పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవం వలన కలిగిన పరిణామాల ననుకరించి జపాన్ శక్తివంతమైన దేశంగా రూపొందిన విధానమేమి, చైనాలో ఈ ఉద్యమం దౌర్బల్యానికి బుద్ధి జాడ్యం హేతువుగా విఫలమైన ప్రకారమేమి స్పష్టంగా నిరూపింపబడింది. చైనాలో చెలరేగిన తైపింగ్ విప్లవానికి కారణాలు నిష్పాక్షిక దృక్పథంతో నిరూపితాలైనాయి. ఈ విప్లవం సాంఘికార్థిక కారణాలను పురస్కరించుకొని చెలరేగినదని ఎం. ఎన్. రాయ్ 'రివల్యూషన్ అండ్ కౌంటర్ రివల్యూషన్ ఇన్ చైనా' అనే గ్రంథంలో సోదాహరణంగా నిరూపించినారు. పాశ్చాత్యులిది కేవలాంధ్య జనితమని భావించారు. Arrow అనే ఓడకు సంబంధించిన వివాదాన్ని కూడా ప్రకృత గ్రంథకర్త స్పష్టంగా నిరూపించినారు. శ్రీ కె. యమ్. మున్షీ స్థాపించిన సంస్థ పక్షాన 'జియోగ్రాఫికల్ ఫాక్టర్సు ఇన్ ఇండియన్ హిస్టరీ' అనే పుస్తకాన్ని ప్రకృత గ్రంథకర్త ప్రకటించినాడు. ఈ గ్రంథంలో భారతదేశ నైసర్గిక పరిస్థితులు తచ్చరిత్రము నేవిధంగా ప్రభావితములను చేసినాయో పరిశీలింపబడింది. భారతదేశమున కుత్తర దిశన పెట్టని కోటలవలె ఉత్తుంగ హిమాలయము లున్నవి. అది హేతువుగా భూమార్గాన్నవలంబించి భారతదేశాన్ని చేరి, ఈ దేశాన్ని ఆక్రమించిన జాతులన్నీ వారే యే దేశములనుండి వచ్చినారో, ఏ యే జాతులనుండి పృథక్కృతులై ఈ దేశమున కేతెంచినారో, ఆయా దేశములతో, జాతులతో సంబంధాన్ని నిలుపుకోలేకపోయారు. ఆర్యులీదేశానికి మధ్యఆసియా ప్రాంతంనుండి వచ్చినారని చారిత్రకుల నిరూపణంకదా! వారి భాష, ఆచారాలు స్వతంత్రంగా భారతదేశంలో వివిధ పరిణామాలను చెందినవి. ఏ ప్రాంతంనుండి వలసవచ్చినారో ఆ ప్రాంతంతో సంబంధ బాంధవ్యాలనుపూర్తిగా కోల్పోయారు. ఈదేశంలోని నాటిజాతులమీద తమ ప్రభావాన్ని ఎంతగా ప్రసరింపజేసినప్పటికీ ఈ దేశీయులే అయినారు. విజాతీయ భావం కాలక్రమాన పూర్తిగా రూపుమాసిపోయినది. అలెగ్జాండరు భారతదేశంలోని ఉత్తర పరిహద్దులలో కొంత ప్రాంతాన్ని జయించినప్పటికీ ఆతని ప్రతినిధులు ఆ ప్రాంతాలను చిరకాలం పాలించలేకపోయినారు. మౌర్యచంద్రగుప్తుడాతని ప్రతినిధియైన సెల్యూకస్‌ను పరాభూతుని గావించినాడు. కాని బ్రిటిషువారు భారతదేశంమీద సార్వభౌమాధికారాన్ని భారతదేశీయులుగా పరిగణితులు కాకుండా ఎలా వహించారు? వారు విజాతీయులుగానే ఎలా నిలిచిపోయారు? బ్రిటన్‌లో నెలకొని ఉన్న ప్రభుత్వం యొక్క శాఖోపశాఖలు, ఇష్టానిష్టములు భారతదేశ ప్రభుత్వ విధానాన్ని ఏకారణంచేత నియమింప గలిగినవి? ఈ ప్రశ్నకు సమాధాన రూపంగానే ప్రకృత గ్రంథం రచింపబడింది. భారతదేశీయులు ప్రాచీనకాలంనుండి నౌకా వ్యాపారాన్ని చేసినప్పటికీ సముద్రములమీద ఆధిపత్యం వహించటం వారి లక్ష్యంగా కల్పించబడు. చతుస్సముద్ర వలయిత భూమండలాని కధిపతులమనే అత్యుక్తులు పల్కిన సందర్భంలో కూడా వారు చెప్పుకొనేవారు. దిలీప మహారాజు సార్వభౌమత్వాన్ని వర్ణిస్తున్న క్రింది కాళిదాసు శ్లోకాన్ని పరిశీలించండి.

సవేలావప్రవలయాం పరిఖీకృతసాగరామ్
అనన్య శాసనాముర్వీం శశాసైక పురీమివ

కాని వాస్కోడిగామా భారతదేశానికి మార్గాన్ని కనిపెట్టిన తరువాత ప్రాచ్యదేశాలలో పోర్చుగీసువారాధిపత్యాన్ని కైవసంచేసుకొన్న, బుడతకీచులుగాని, ఫ్రెంచివారుగాని, ఆంగ్లేయులుగాని సముద్రములమీద ఆధిపత్యాన్ని వహించటం తమ ప్రధానలక్ష్యంగా పెట్టుకొన్నారు. భూమార్గాన్ని పరిహరించినారు. కావున తామేయేదేశములనుండి ఇక్కడికేతెంచినారో, ఆయా దేశములతో సంబంధాన్ని నిల్పుకోగల్గారు. తమ ఆచారాలను, నాగరకతను, సాంఘిక వ్యవస్థను తాముపరిపాలిస్తున్నదేశాల నాగరకతచేతకలుషితం కాకుండా రక్షించుకొనగల్గారు. ఆధునిక విజ్ఞానశాస్త్ర పురోగమనానికి ఫలంగా దూరంపూర్తిగా జయింపబడటంతో నేడీ సమన్వయంతిరిగి ఆక్షేపింపబడుతున్నదనుకోండి. ఈ సమన్వయాన్నే భూమికగా గ్రహించి కాలికట్ ప్రధాననగరంగా ఏలుబడినేలిన జామరిన్ రాజవంశం కొంతకాలం పోర్చుగీసువారి దురాక్రమణనెలా ప్రతిఘటించినదీ ప్రకృతవిద్వాంసుడు 'Malabar and the Portugese' అనే గ్రంథంలో నిరూపించినాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత పాశ్చాత్య చరిత్రకారుల పాక్షిక దృక్పథంలో వ్రాయబడిన గ్రంథాలు పరిహార్యాలై ఏషియన్ దృక్పథంతో వ్రాయబడిన చరిత్ర పఠనీయం కావలసివచ్చినది. ఆ కొరతను నివారించటానికే ప్రసక్త రచయిత 'ఏసర్వే ఆఫ్ ఇండియన్ హిస్టరీ' అన్న గ్రంథాన్ని రచించినాడు. బరోడా విశ్వ విద్యాలయ పక్షాన భారత చైనాదేశాలకు ప్రాచీన కాలంలో నెగడిన సంస్కృతి సంబంధాలనుగూర్చి మూడు ప్రసంగాలనుచేసినారు. ఈ ఉపన్యాసాలే తరువాత 'ఇండియా అండ్ చైనా' (ఏస్టడీ ఆఫ్ కల్చరల్ రిలేషన్సు) అనే గ్రంథరూపాన్ని తాల్చినాయి. ఫాహియాన్, హ్యూయన్‌త్సాంగ్, ఇట్సింగ్ ప్రభృతి చీనా యాత్రికులు భారతదేశానికి వచ్చి బౌద్ధమత గ్రంథాలను చైనాకు తీసికొని వెళ్ళినారన్న విషయం మనమందరమూ ఎరిగినదే! అయితే భారతదేశంనుండి రాజాహ్వానాన్ని పురస్కరించుకొనిగానీ, స్వతంత్రంగాగానీ బౌద్ధవిద్వాంసులెవ్వరైనా చైనా దేశమునకేగినారా? వెళ్ళినట్లయితే వారు బౌద్ధమతం చైనాలో ప్రచారంపొందటానికి చేసినకృషి యొక్కస్వరూపమెట్టిది? బౌద్ధమత ప్రభావాన్ని, ప్రాబల్యాన్ని నిరోధించటానికి చైనా పరిపాలకులేమి కృషిచేసినారు? ఈ ప్రశ్నలకు సమాధానం రూపంగానే ప్రసక్తోపన్యాసాలు చేయబడ్డాయి. కుమారజీవ ప్రభృతి విద్వాంసులు రాజాహ్వానాన్ని పురస్కరించుకొని చైనాకేగినారని, బహుగ్రంథాలను చీనా భాషలోనికి పరివర్తించినారని నిరూపింపబడినది. కన్‌ఫ్యూషియస్ సంస్కారమందున్నప్పుడు ప్రతిపాదించే బౌద్ధం యొక్క ప్రభావాన్ని నిరోధించటానికి కృషి చేసినారనికూడా సోదాహరణంగా నిరూపింపబడింది. చైనా సాంఘికవ్యవస్థ, సంస్కృతి బౌద్ధంచేత ప్రభావితమైన ప్రకారాన్ని స్పష్టంగా గ్రహించ గోరేవారు లిన్‌యుటాంగ్ రచించిన 'మై కంట్రీ అండ్ మై పీపుల్' అనే గ్రంథాన్ని విజడమ్ ఆఫ్ చైనా' అనే సంకలనాన్ని పరిశీలింప వచ్చును. చైనాలో చాంగ్‌కైషేక్ ప్రభుత్వం పతనావస్థలో ఉన్నకాలంలోనూ, మావోసేటుంగ్ ఆధిపత్యాన కమ్యూనిస్టులు ప్రభుత్వం నెలకొల్పిన తరువాతను ఆదేశంలో భారతదేశ పక్షాన రాయబారిగా వ్యవహరించినప్పుడు తమకు కలిగిన అనుభవాలను 'ఇన్‌టు చైనాస్'(మెమోయరస్ ఆఫ్ ఎ డిప్లమాట్) అనే గ్రంథంలో ప్రసక్త గ్రంథకర్త మనోరంజకంగా విశదీకరించినాడు. ఈ గ్రంథంలో చాంగ్ కైషేక్ ప్రభుత్వ పతనానికి ద్రవ్యోల్బణమెలా దారితీసినదీ సోదాహరణంగా నిరూపింపబడినది. సూంగ్ కుటుంబంయొక్క దొంగ వ్యాపారాన్ని నిరోధించటానికి భార్య కల్పించుకోవటంవలన చాంగ్ కైషేక్‌చేసిన ప్రయత్నాలేవిధంగా విఫలమైనాయో విశదీకరింపబడింది. చైనాలో కమ్యూనిస్టులవలంబిస్తున్న నియంతృత్వ విధానాలవల్ల కలిగిన మార్పులుసంగ్రహంగా నిరూపింపబడినవి. గోబీ ఎడారినడుమున ఉన్న షింగ్‌హ్వా గుహలలోని బౌద్ధకుడ్య చిత్రాల వర్ణన ప్రకృతగ్రంథంలో కానవస్తున్నది. అజంతా గుహలలోని కుడ్యచిత్రములతో సదృశములైన చిత్రములిగుహలలో ఉన్నవట! ఈ చిత్రముల లోకమున కపూర్వంగా వ్యక్తపడిన విధానాన్ని గూర్చి, పరిశోధకులందుకు పడిన శ్రమనుగూర్చి వారవలంబించిన ఉపాయాలనుగూర్చి గ్రంథకర్త వ్రాసినాడు. జమ్మూ కాశ్మీర్ విశ్వ విద్యాలయాలకుపాధ్యక్షులుగా పనిచేస్తున్న కాలంలో 'ఫౌండేషన్స్ ఆఫ్ ఇండియన్ కల్చర్' అనే గ్రం

[మిగతా 8 వ కాలంలో]

(8 వ కాలం తరువాయి)

థాన్ని ప్రచురించినారు. ఈయన చేసిన స్నాతకోపన్యాసాలు 'స్టేటు అండ్ ది సిటిజన్' అనే గ్రంథాన్ని తాల్చాయి. ఈ గ్రంథంలో భారతదేశ సమైక్యతకు సంస్కృతభాష యెట్లు భూమికయో విశదీకరింపబడింది. తుదకీయన మైసూరు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవిని చేపట్టారు. ఐదు నెలలైనా నిండకపూర్వమే మృత్యు వాతపడి చరిత్రాభిమానులకు, విద్యాభిలాషుల కపారదుఃఖాన్ని కల్గించారు.

ప్రాగాటూల్స్ పనివారల - మేనేజ్‌మెంట్ ఒడంబడిక

హైదరాబాద్, డిసెంబరు 22:—

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ పనివారలు, మేనేజ్‌మెంటు మధ్య కుదిరిన ఒడంబడికపై శుక్రవారంనాడు సంతకాలు జరిగాయి.

ఈ ఒడంబడికవల్ల అన్నిస్థాయిలలో పని చేస్తున్న వారికి లాభం కలుగుతుంది.

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వ కంట్రోలులో నిర్వహింపబడుతున్నది.

ఈ ఒడంబడికలో ప్రధానమైన అంశాలు: నెలకు పదిలక్షల రూపాయల మేరకు ప్రస్తుత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి పనివారల అంగీకారం. నెలకు రు. 180 లు, అంతకు తక్కువ జీతం వచ్చే పనివారలకు అందరికీ బోనస్ చెల్లింపుల రూపంలో అధిక ఆర్థికలాభం కలుగజేయడం. 1963 అక్టోబరు ఒకటవ తేదీనాటికి ఉన్న వేతనాలకు, లాభాలకు ఖర్చు తగ్గించడానికి పనివారల ఒప్పందం. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక ఏర్పాట్లవల్ల వచ్చే లాభంపై మాత్రం తరువాత కోరికంపై చర్చలు జరపడం.

పనివారలకు జబ్బుచేసినప్పుడు వెనుకటి నుంచీ పూర్తి సౌకర్యాలు తిరిగి కల్పించడానికి కంపెనీ అంగీకరించింది. కంపెనీ ఇటీవల ఈ సౌకర్యాలను ఉపసంహరించింది.

ఏ కారణంచేతనైనా సరే కంపెనీకి లాభాలు వస్తే 1964 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి వేరెపగం ప్రాతిపదికపై పనివారలకు భాగం ఇవ్వడానికి కంపెనీ అంగీకరించింది.

ఢిల్లీలోని కొన్ని కేంద్ర కార్యాలయాలు

హైదరాబాద్‌కు తరలించాలని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 21:—ఢిల్లీలో రద్దీ ఎక్కువైనందున, అక్కడున్న కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను హైదరాబాద్‌కు తరలించాలని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సూచించారు.

మద్య నిషేధ కార్యకర్తల సభకు ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో హైదరాబాద్ కూడలిగా ఉన్నదని, ఇక్కడకు కొన్ని కేంద్ర ఆఫీసులను తరలిస్తే, దక్షిణాదిరాష్ట్రాల వారికి చాలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ కూడలిస్థలంగా ఉన్నప్పటికీ, పరిశ్రమలు వంటివాటి విషయంలో సరైన వాటాను పొందలేకపోవడం దురదృష్టకరమైన విషయంగా కనిపిస్తున్నదన్నారు.

గన్నవరం బహిరంగసభలో ప్రసంగిస్తున్న శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, పి. సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, వై. వి. కృష్ణారావు గార్లను చిత్రంలో చూడవచ్చు

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

జనవరి మూడవవారంలో వివిధ పార్టీల సమావేశం జరుగగలదని శ్రీ తెన్నేటి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 21:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా నిర్వహించనున్న సత్యాగ్రహాన్ని బలపరచడానికై అదనపు భూమిశిస్తును వ్యతిరేకిస్తున్న రాజకీయపార్టీలను సమైక్యపరచడం జరుగగలదని, వచ్చేనెల మూడవ వారంలో వివిధపార్టీల సమావేశం ఏర్పాటు చేయగలమని నేటి సాయంత్రం ప్రభుత్వ అతిథిభవనంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

సత్యాగ్రహాన్ని శాంతియుతంగా గాంధి సిద్ధాంతాల ననుసరించి నిర్వహించగలమని, మొదట ప్రభుత్వానికి సత్యాగ్రహానికి సంబంధించిన అల్టిమేటం పంపగలమని, అల్టిమేటంపై సత్యాగ్రహాన్ని బలపరచే పార్టీల సంతకాలు వుండగలవని శ్రీ విశ్వనాథం వివరించారు.

జనవరి మూడవ వారంలో జరిగే సమావేశానికి కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ, జనసంఘం, సోషలిస్టుపార్టీ, శాసనసభలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రతినిధులకు ఆహ్వానాలు పంపగలమని ఈ పార్టీలుకాక ప్రజాపార్టీ ప్రతినిధులు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కూడా పాల్గొనగలరని శ్రీ విశ్వనాథం అన్నారు.

అదనపు భూమిశిస్తు సమస్యపైన అన్ని రాజకీయపార్టీలు ఏకమై ప్రభుత్వాన్ని ఎదుర్కొనవచ్చునని, జనవరిలో జరిగే సమావేశానికి రాజ్యాంగం 17 వ సవరణకు వ్యతిరేకంగా ప్రారంభించనున్న ఉద్యమానికి ఎట్టి సంబంధంవుండదని అన్నారు.

భూమిశిస్తునుండి 6.25 ఎకరాల మాగాణి భూకమతాలకు మినహాయించడం తమకు సంతృప్తి కలిగించగలదని అన్నారు.

అల్జీర్స్‌లో చౌ

అల్జీర్సు, డిసెంబరు 22:—అల్జీర్సు నగరంలోను, బయట చైనా ప్రధాని శ్రీ చౌఎన్—లై అధికార పర్యటన కార్యక్రమం ఈ ఉదయం ప్రారంభమైనది.

అల్జీర్సు నగరంలోని ఒక రహదారి కూడలి స్థలానికి 'అవెన్యూపెకింగ్' అని ఆయన నామకరణం చేశారు. దానిని లోగడ 'అవెన్యూ జోఫర్ట్'. అల్జీరియా విప్లవంలో ప్రాణాలు కోల్పోయినవారి సమాధులకు ఆయనపుష్పాంజలి సమర్పించారు. పండ్లప్యాకింగ్ ఫ్యాక్టరీని, వ్యవసాయక్షేత్ర మొకదానిని శ్రీ చౌఎన్—లై దర్శించారు.

టెండరు కాల్ నోటీసు

నం. 1965:— దిగువపనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ప్రొ ఫార్మాలో 'సి' అంతకు పై తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి 26—12—63 మ.3 గం. వరకు తీసుకొనబడి, అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును. సదరు ఫారములు వాటికిరీదు సెట్టుకు రు.10-చెల్లించి చిత్రకొండ, అర్త్ డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో పొందవచ్చును. ఫారములు దరిమిలా పి. డబ్ల్యు. ఫారం నెం. ఎఫ్ 2 లో ముద్రా చేయవలసి యుండును.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన కడపటి రోజున కాల్ నోటీసు జారీచేయబడదు. ఒక్కొక్క పని 31—3—64 లోగా పూర్తి చేయవలెను.

రు. 50,000 ఫిక్సెడ్ డిపాజిట్ చెల్లించిన టెండరుదారులు తప్ప, మిగిలిన టెండరుదారులు ఎస్టిమేటు ఖరీదులో 1 శాతం ధరావతుసొమ్ము బలిమెలా డాం ప్రాజెక్టు, అర్త్ డాం డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు పేర ఈ ఖాతాపెట్టిన నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్స్, లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ల రూపములో చెల్లించవలెను.

పనులు వాటి ఎస్టిమేటు ఖరీదులతో దిగువ యివ్వబడినవి.

అయిటం 1. డైక్ 3 వద్ద జంటరూముల క్వార్టర్ల ఒక బ్లాకు నిర్మాణం. రు. 30,800, అయిటం 2. డైక్ 3 వద్ద సింగిల్‌రూం క్వార్టర్ల ఒక బ్లాకు నిర్మాణం రు. 22,300— అయిటం 3. డైక్ 3 వద్ద ఒక నం. ఎస్. డి. ఒ. క్వార్టరు నిర్మాణం, రు. 10,300. అయిటం 4. డైక్ 3 వద్ద, 'ఎఫ్.' మరియు 'జి' టైపు 120 క్వార్టర్సు నిర్మాణము, రు. 60,000— అయిటం 5. స్పిల్ వే సైటువద్ద 4 ఎస్. డి. ఒ. క్వార్టర్సు నిర్మాణం, రు. 41,000—అయిటం 6. క్వారీనుంచి డాం సైటుకు అగ్రిగేట్ రవాణా. లోడు 3 మైళ్ళలోపు, రు 22,000 అయిటం 7. స్పిల్‌వే సైటు వద్ద 'ఎఫ్' మరియు 'జి' టైపు 120 క్వార్టర్సు నిర్మాణం రు. 60,000—

ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
అర్త్ డాం డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు.
పి.ఓ. చిత్రకొండ, డిస్ట్రిక్టు, కోరాపుట్, ఒరిస్సా.

అధిక పన్నుల భారం రైతులు సహింపలేరు

రద్దుకానిచో సత్యాగ్రహమే శరణ్యమని ప్రతిపక్షనాయకుల వివరణ

(మన విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 22:—"గురుతర పరిపాలనా భారాలను పక్కకు పెట్టి, తన ప్రజలలో ఇతోధిక సాన్నిహిత్య సాధనార్థం ఆయా ప్రాంతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటింప నున్నారు. అదనపు భూమిపన్నుల దుర్భర భారానికి నలిగి నుగ్గయిపోనున్నామని ముఖ్యంగా బక్క రైతులు ఆయనకు విన్నవించుకోండి," అని ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గన్నవరంలో అన్నారు.

శ్రీ విశ్వనాథం గతరాత్రి అక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

ఆరువికరాలలోపలున్నరైతుల కే పన్నుభారం తగ్గదనీ అవసరమైతే బాగా భూమునున్న పెద్ద భూమందులకే పన్నులు వేయవచ్చునని కూడా ఆయన అన్నారు.

భూమిపన్నుల చరిత్రను ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రావతరణానంతరం యీ పన్నులు రెండున్నర రెట్లు పెరిగాయని కూడ ఆయన విమర్శించారు. 1957 భూమి పన్ను డిమాండు రు. 6.85 కోట్లు, 1961లో 9.35 కోట్లు నేడు 18.63 కోట్లుకు పెరిగిందన్నారు. ప్రభుత్వం అదనపు భూమిపన్నులు బక్కరైతుల విషయంలో విరమించకపోతే వాళ్ళకు శాంతియుత సత్యాగ్రహం తప్ప మరొక శరణ్యం లేదని శ్రీ విశ్వనాథం వచించారు.

శాంతిని భగ్నంచేసే సత్యాగ్రహాన్ని ప్రేరేపించడం తమ ఆదర్శం కాదని ఆయనన్నారు. అయినా ప్రజల సహనానికి కూడా అంతు హద్దు అనే దుంటుందనీ, యిది మితిమీర రాదని ఆయన వక్కాణించారు.

విపరీత పన్నుల భారానికి క్రుంగి, ఆర్థిక దౌర్భాగ్యానికి లోనై, వాడి మోడయిపోతున్న ప్రజల దుస్థితిని ప్రభుత్వం గుర్తించడం అవసరమని కూడ శ్రీ విశ్వనాథం నొక్కి వక్కాణించారు.

అదనపు భూమిపన్నుల భారం దుర్భరంకాగా వ్యతిరేకోద్యమానికి నేడు ప్రజానీకం తొందరపడుతున్నదనీ, చైనా దురాక్రమణ వలన కలిగిన ఆత్యయిక పరిస్థితి యింతవరకు యీ ఉద్యమాన్ని వాయిదా వేయకలిగిందనీ కూడా శ్రీ విశ్వనాథం హెచ్చరించారు.

ఆరార్లు ముప్పైయ్యారు

సభకు వచ్చిన ఉంగుటూరు గ్రామ రైతులు తమ భూములకు యీ 1 కి ఆరురూపాయలుండే పన్ను యిప్పుడు ముప్పదియారు రూపాయలకును ముప్పదిమూడు రూపాయలకును పెరిగాయని చెప్పారు.

నగర నాగరికోన్నత్త అర్థిక తత్వ కేంద్ర శాస్త్రోపాధ్యాయులు, 'ప్లానింగ్ కమిషన్' సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 'భళ' అంటూ యీ పన్నుల పద్ధతిని అవలంబిస్తున్న విధానాన్ని శ్రీ విశ్వనాథం తీవ్రంగా గర్హించారు. బక్కరైతులు భూభాముందులుగు యీ అదనపు భూమిపన్నుల భారాన్నుంచి తప్పించడం అత్యంత సముంజసమని ఆయన గట్టిగా వాకొన్నారు.

స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ నాయకులకు స్వాగతం చెప్పారు. పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కాటగడ్డ వెంకట్రాయుడు సభ కధ్యక్షత వహించారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ప్రసంగిస్తూ దుర్భరమైన అదనపు భూమిపన్నుల భారాన్ని ప్రభుత్వం గుర్తించాలంటే మూకుమ్మడిగా సత్యాగ్రహాన్ని ప్రారంభించడమే శరణ్యమని వక్కాణించారు.

పార్లమెంటరీ సాంప్రదాయంగా యిది సాధించబడకుండనే ఆశకాని అనుభవం కాని తనకు లేదని ఆయన అన్నారు.

నేలది రైతులు కారాగారాలకు పోవడసిద్ధులుగా వుండాలి, ప్రభుత్వ పన్నుల విధానాలను మార్చింపాలి అని కూడ ఆయన ఉద్బోధించారు.

బంజరు పంపకంలాంటి పథకాలను మొదట పెట్టి, పన్నుల భారాన్ని పెంచుతున్న ప్రభుత్వ విధానం బీదలను యింకా బీదలుగాను, ధనవంతులను మరీ ధనవంతులుగాను చేస్తున్నదని శ్రీ సుందరయ్య విమర్శించారు.

అఖిలపక్ష కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగించారు. ప్రతి వ్యక్తి సగటున రు. 30 లు పన్ను భరిస్తూ వ్యాడని యిందులో కేంద్ర ప్రభుత్వం పన్నులు చేరలేదనీ ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ గత సెటిల్‌మెంటు రోజులలో రాష్ట్ర

సంయుక్తప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పెంపొందించే విషయంలో అవసరమైన చర్యలు గైకొనడానికి ఉభయపక్షాలు అంగీకరించాయి.

నిరాయుధీకరణపట్ల ఉభయ నాయకులు అనుకూల వైఖరిని ప్రదర్శించినట్లు కూడా సంయుక్త ప్రకటన వివరించింది. ఉభయ నాయకుల మధ్య సంభాషణలు అత్యంత సుహృద్భావ పూర్వకంగా జరిగినవని, ఉభయదేశాల సమస్యలను పరస్పరం అవగాహన చేసుకొనడానికి ఈ సంభాషణలు ఎంతగానో తోడ్పడినవని సంయుక్త ప్రకటన విశదీకరించింది.

చైనాలో పర్యటించవలసినదిగా కోరుతూ ప్రధాని చౌ ఎన్—లై అందజేసిన ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ నాసర్ అంగీకరించినట్లు ఈ ప్రకటన ధ్రువపరిచింది.

స్వాతంత్ర్య సాధనకై వలస దేశాలలోని ప్రజలు, ప్రత్యేకించి పోర్చుగీసు,గినియా, మొజాంబిక్, గాంబియా, ఫ్రెంచిసోమాలీలాండ్ బెచూనాలాండ్, బసూటాలాండ్, దక్షిణాఫ్రికాలలో ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటానికి అన్నివిధాలా చేయూత నివ్వగలమని ఉభయ నాయకులు ప్రకటించారు.

దక్షిణాఫ్రికాలో ఇంపీరియలిస్టులు అనుసరిస్తున్న జాతివివక్షను విధానాలను, జాతి వివక్షణ ప్రాతిపదికనై ప్రపంచంలో వేరే ఇతర ప్రాంతాలలో అనుసరించబడుతున్న విధానాలను సంయుక్త ప్రకటనఖండించింది.

అంతర్జాతీయ ప్రతిష్టంభనను సడలింపచేయడానికి ఉభయదేశాలు, యధారీతి తమ తమప్రయత్నాలను కొనసాగించగలవని, అణ్వస్త్రాల నిల్వలను విధ్వంసంచేయడానికి, సమగ్ర నిరాయుధీకరణ సాధనకు ప్రపంచంలోని అన్ని ఇతర దేశాలతో సహకరించ గలమని సంయుక్త ప్రకటనవివరించింది.

ప్రపంచమంతటా అణ్వస్త్ర రహిత మండలాలను ఏర్పాటు చేయాలని ఉభయ దేశాలుకోరుతున్నట్లు కూడా సంయుక్త ప్రకటనలో వెల్లడించబడింది.

గవర్నర్‌తో మురార్జీ సమావేశం

హైదరాబాద్, డిశంబరు22:— కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ మాజీ మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారితో కలసి, రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేశ్‌ను నేడు కలుసుకున్నారు. ప్రస్తుతం యిక్కడ ఉన్న గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీనవాజ్ జంగ్‌ను కూడా వారు కలుసుకున్నారు.

ప్లానింగు కమిషన్, శ్రీ టేక్‌చంద్ అధ్యక్షతనఏర్పాటుచేసిన మద్య నిషేధపరిశీలకసంఘంతో శ్రీ మురార్జీ చర్చలు జరిపారు.

శ్రీ మురార్జీ దేశాయ్‌తో ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మరి కొందరు కాంగ్రెసు వాదులు కూడా చర్చలు జరిపారు.

హైదరాబాద్ సమీపంలో గ్లైడర్ విమానాశ్రయం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 22:—

హైదరాబాద్‌కు దాదాపు ఎనిమిదిమైళ్ల దూరంలో కొత్త "గ్లైడర్" విమానాశ్రయానికి నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ విమానాశ్రయాన్ని నిర్మించడానికి కేంద్రప్రభుత్వం నిధులు సమకూర్చింది. రాష్ట్ర పబ్లిక్‌వర్క్సుశాఖ దీనిని అతిస్వల్పకాలంలో అంటే నలుబది అయిదురోజులలో నిర్మించింది. లక్ష రూపాయలకు పైగా ఈ విమానాశ్రయానికి ఖర్చయింది. పెద్ద పెద్ద విమానాలు ఇక్కడ దిగడానికి వీలుండదు. గ్లైడర్స్, పుష్పక విమానాలు మాత్రం ఈ విమానాశ్రయంలో దిగవచ్చును.

ఈ విమానాశ్రయాన్ని సాధించగలిగినందుకు ఆంధ్రప్రదేశ్ "ఫ్లైయింగ్" క్లబ్బును ముఖ్యమంత్రి అభినందించారు. విజయవాడ, తదితర ముఖ్యమైన పట్టణాలలో దీనిశాఖలు ప్రారంభం కాగలవనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఫ్లైయింగ్ క్లబ్ కార్యకలాపాలను, గ్లైడర్ విమానాశ్రయం ఆవశ్యకతను రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఈ క్లబ్బు అధ్యక్షుడు శ్రీ ఎం. పి. పాయ్ వివరించారు. 1958 లో ఈ క్లబ్బును ముఖ్యమంత్రి ప్రారంభించారనీ, బేగంపేట విమానంలో దీనిని ప్రారంభించారనీ ఇప్పుడు దీనికి మూడు పుష్పక విమానాలున్నాయని శ్రీ పాయ్ వివరించారు.

ఈ అయిదు సంవత్సరాల కాలంలో ఇక్కడ శిక్షణ పొందినవారి వివరాలను తెలియజేశారు. ఒకరికి ఇద్దరికి లైసెన్సులు వచ్చాయనీ, ఎస్. పి. పి. శిక్షణలో ముప్పది ఇద్దరికి 'ఏ' లైసెన్సులు వచ్చాయనీ, తాలంత బేగంపేట విమానాశ్రయాన్ని వాడుకొనేవారమనీ, ప్రత్యేక విమానాశ్రయం ఉంటే హెచ్చు అభివృద్ధిని సాధించవచ్చుననీ ఆయన వివరించారు.

విజయవాడ, విశాఖపట్టణం, వరంగల్ పట్టణాలలో ఈ క్లబ్బు శాఖలను నెలకొల్పదలచామని శ్రీ పాయ్ తెలియజేశారు. మరికొన్ని పుష్పక విమానాలను సంపాదించగలిగినప్పుడే కొత్తగా శాఖలు ప్రారంభింపడానికి అవకాశం లభించగలదని చెప్పారు.

పౌర వైమానిక శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎస్. కట్జూ ఈ సమావేశానికి హాజరయారు. అదనపు విమానాలను త్వరలో శ్రీ కట్జూ విడుదల చేయగలరనే ఆశాభావాన్ని శ్రీ పాయ్ వ్యక్తం చేశారు.

శ్రీ వెంకటకృష్ణయ్యార్ శ్రీ ఎం. ఏ. అబ్బాస్ ఈ ఇరువురు క్లబ్‌సభ్యులు. వీరిరువురు చేసిన కృషిని శ్రీ పాయ్ ప్రశంసించారు.

ఇతరసౌకర్యాల ఆవశ్యకత

విమానాలునడపడంలో శిక్షణ పొందాలనుకునే యువతీ యువకులకు హైదరాబాద్‌లో గ్లైడర్ విమానాశ్రయం బాగా ఉపకరించగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. విజయవాడ, తదితర ప్రాంతాలలో శాఖలను నెలకొల్పిన పిమ్మట మరింతసంతృప్తికరంగా ఫలితాలను సాధించగలదని చెప్పారు.

హైదరాబాద్ నగరానికి ఈ విమానాశ్రయం చాలాదూరంగా వున్నదనీ, ఇతర సౌకర్యాలుండం టే చాలామందిని ఇది ఆకర్షించగలదనీ, ఈ కార్యక్రమాలకు సంబంధించిన వారందరూ తగు ప్రోత్సాహం ఇవ్వాలనీ ముఖ్యమంత్రి వివరించారు.

విమానాశ్రయం సింహద్వారంవద్ద ఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

శ్రీ వెంకటకృష్ణయ్యార్ కూడా ప్రసంగించారు. ఆరు వారాలలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించగలిగామన్నారు.

క్లబ్‌కార్యదర్శి కర్నల్ మెహదీఆలీ అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసినవెంటనే ఒక పుష్పక విమానం విమానాశ్రయంలోకి దిగింది. కెప్టెన్ ఎ. జి. రెడ్డి దీనిని నడిపారు. ఇందులో రెండు సీట్లు ఉన్నాయి. పౌర వైమానికశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కట్జూ ఆ విమాన విశేషాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ విమానం ఖరీదు ఇరవైరెండువేల రూపాయిలే నని చెప్పారు.

నిరాడంబరంగా రిపబ్లిక్ దినోత్సవం

జరుపడానికి ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— ఈతూరి కూడా రిపబ్లిక్ దినోత్సవాన్ని చాలా నిరాడంబరంగా, తగ్గుస్థాయిలో జరుపడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ప్రభుత్వ కార్యాలయాలకు దీపాలంకరణంగానీ, బాణాసంచా కాల్పులుగానీ వుండవని తెలుస్తున్నది.

రాజధానికి అధికార లాంఛనాలతోవెళ్లి రాష్ట్రపతి త్రివిధబలాలపైనిక వందనం స్వీకరిస్తారు. అటుతరువాత సాంస్కృతిక ప్రదర్శన శకటాలు, స్కూలుపిల్లలు పూరేగడం ఉంటుంది.

మద్యనిషేధ విధానం

శ్రీ మురార్జీదేశాయ్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 22:—

మద్య నిషేధం విషయంలో ప్రభుత్వ ఆదేశాలను ప్రభుత్వోద్యోగులుగానీ, పోలీసులుగానీ, పాటించకపోయినా, లేదా త్రాగుడుకు అలవాటుపడినా, అట్టివారిని ఉద్యోగాలనుంచి తొలగించివేయాలని కూడా విన్న సూచించారు. మద్య నిషేధ కార్యకర్తల సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం అనంతరం మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

రెండేళ్లలో అవినీతిని నిర్మూలించాలనే శ్రీ నందా దీక్షనుగురించి పేర్కొంటూ, మద్యనిషేధం విషయంలోకూడా ఇలానే వ్యవహరించవచ్చుని శ్రీ దేశాయ్ అన్నారు. సారా దుకాణాలను కట్టుదిట్టంగా అమలు పర్చలేనిపక్షంలో, నాటినిరద్దు చేయాలన్నారు. మద్య నిషేధానికి అనుకూలంగా కాంగ్రెసువాదులు పికెటింగ్ చేయాలని సూచించారు.

ఎట్టి ఆర్థిక సహాయాన్ని కోరకుండానే,తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఇతర రాష్ట్రాలు అలా సహాయాన్ని కోరరాదన్నారు.

శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రసంగం

మద్య నిషేధాన్ని రద్దుచేయాలన్న ఆందోళన సరికాదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు. ఎట్టి ఆర్థిక సహాయాన్ని కోరకుండానే, మద్యనిషేధాన్ని విస్తరింపజేయాలన్నారు. మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడం వల్ల సంభవించేలోటు మొత్తంలో యాభై శాతం భరించడానికి మొదట్లో ఇండియా ప్రభుత్వం తన సంసిద్ధతను తెలియజేసిందని, ఒకటిరెండు రాష్ట్రాలు మాత్రం ఆ అవకాశాన్ని వినియోగించుకున్నవని, మిగతారాష్ట్రాలు ముందుకు రాలేదని, లోటునంతనూ కేంద్రాన్నే భరించమంటూ వచ్చినవని అన్నారు. ఏ రాష్ట్రంలోనూ మద్య నిషేధం సమస్యపై వెనుకంజ వేయడం జరుగరాదని హెచ్చరిక చేశారు.

మద్యనిషేధ పరిశీలకబృందం తన నివేదికను జనవరిలో సమర్పించగలదని, ఆతర్వాత ఈసమస్య పరిశీలనకు ముఖ్యమంత్రుల సమావేశం జరుగగలదని శ్రీ శ్రీమన్నారాయణ్ తెలియజేశారు.

ఈ లోగా మద్యనిషేధానికి వ్యతిరేకంగాగానీ, దాన్ని సడలించే విషయంలోగానీ ఏరాష్ట్రంఎట్టి పర్యనూ తీసుకోరాదన్నారు. కేంద్రహోంమంత్రి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ విషయాన్ని అంగీకరించడం జరిగిందని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు పేర్కొన్నారు.

స్వామిరామానందతీర్థ ప్రసంగం

స్వామి రామానందతీర్థ ప్రసంగిస్తూ, త్రాగుడుకు అలవాటుపడిన మంత్రులను తొలగించేటట్టు చూడాలన్నారు. ఈ విషయంలో శ్రీ మురార్జీ దేశాయ్ నాయకత్వం వహించి, దేశవ్యాప్తంగా ఆందోళన జరిగేటట్టు చూడాలన్నారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ ప్రతినిధులకు స్వాగతమిస్తూ, తెలంగాణకు మద్యనిషేధాన్ని త్వరితగతిని విస్తరింపజేయడానికి పూనుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుపర్చా లన్నారు.

ఆలిండియా ప్రొహిబిషన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ రూప్‌నారాయణ్ సందేశాలను చదివారు.

విద్యార్థి సైనికుల సంఖ్య

ఢిల్లీ, డిసెంబరు 22:— వచ్చేరెండుసంవత్సరాలలోను జాతీయ విద్యార్థిసైనికులసంఖ్య 210000 కు పెరుగగలదని తెలుస్తున్నది. విద్యార్థిసైనికులసంఖ్యను పెంచడానికి భారత ప్రభుత్వం ఆమోదించింది.

గాంధీగ్రామ్, డిసెంబరు 22:— పంజాబ్ ఆర్థిక శాఖమంత్రి శ్రీ గోపీచంద్‌భార్గవాకు నేటిసాయంత్రం స్వల్పంగా గుండెపోటు వచ్చింది. ఆయన నిన్న హోషియార్‌పూర్ వెళ్లివచ్చారు.

పశ్చిమ బెర్లిన్ పౌరులు

తూర్పుబెర్లిన్‌లో 3000మంది ప్రవేశం

బెర్లిన్, డిసెంబర్ 22:— రెండు సంవత్సరాలకు పైగా లాను వ్ర చని బంధువులతో క్రిస్మస్‌రోజు గడుపడంకోసం 3000 మంది పశ్చిమ బెర్లిన్ పౌరులు క్రిస్మస్ కానుకలతో తూర్పు బెర్లిన్‌లో ప్రవేశించారు. వీరిలో చాలా మంది బెర్లిన్ గోడ తెరవడానికి ముందుగానే 4 ప్రవేశ మార్గాల వద్ద గుమిగూడారు. నిర్ణీతసమయానికిముందే పోలీసులువారిని వెళ్లనిచ్చారు.

ది. 24—12—1963 సం. అనగా శోభకృన్నామ సం. మార్గశిర పౌష్యయుగళీభూత హంస్వతి మాస శుద్ధ నవమీ రోజున మాతండ్రిగారైన కే. శే. శ్రీ యార్ని సన్యాసయ్యగారి సంవత్సర వివోకము రావినాడలో జరుగును గావున బంధుమిత్రులకు తెలియపరచడమైనది.

ఇట్లు కుమారులు,
యార్ని రాజారావు.
అండ్
వీరభద్రరావు.

మా కుటుంబము ఆడుతూ పాడుతూ వుంటుంది...

ధూత్‌పాపేశ్వర్ ఔషధముల సహాయముతో నా కుటుంబము స్వస్థతగా నుండును.

శిలాప్రవంగ్: మూత్ర సంబంధమైన రోగలను పోగొట్టుటకు చాలా సహాయపడును. శరీరమును ఆరోగ్యవంతముగాను మరియు శక్తివంతముగాను తయారు చేయును.

మకరధ్వజ్ గుటిక: ఇది, నరముల చేసే పనిని పనరించి అధికముగా మెదడుకు శక్తి నిచ్చును. శారీరక శక్తి అభివృద్ధిపరచుటకు సహాయపడును.

చ్యవనప్రాష్ (అష్టవర్గ సహితముగా): ఇది శారీరక దుర్బలత్వమును దూరముచేసే టానిక్ మరియు జీర్ణమునకు ఔషధము.

ధూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్., పన్వేల్
బొంబాయి

91 సంవత్సరముల నుండి ఆయుర్వేద ఔషధములనుతయారు చేయుటలో అగ్రగణ్యులు!

బ్రాంచి: సుల్తాన్ బజార్, హైదరాబాదు.
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ జైన్ మెడికల్ స్టోర్సు, ఆదోని
పద్మ ఏజన్సీస్, గుంటూరు



డన్‌లప్ హైవే అతిబరువుతో ఎక్కువ మైళ్లు తిరగడానికి

మిక్కుటమై బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే అవి సురక్షితంగా ప్రయాణాని కుపకరించగలవు. ఈ టైర్లు అరిగినతర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు వేలకొలది మైళ్ల ప్రయాణాని కుపకరించగలవు.

డన్‌లప్ హైవే
ఎక్కువ మైళ్లు ప్రయాణానికి

DGC-22 TE

"కాంగ్రెస్ మూలసిద్ధాంతాలు నచ్చనివారు వైదొలగాలి"

మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబరు 22:— భారతదేశక్షేమందృష్ట్యా భారతప్రజల శ్రేయస్సుదృష్ట్యా కాంగ్రెస్ సంస్థను పటిష్ఠవంతంచేసి, సామాన్య ప్రజలకు కాంగ్రెస్‌పట్ల మరింత అభిమానం కలిగేటట్లు చేయడం ముఖ్యమైన అవసరమని మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నిన్న ఇక్కడ నొక్కి-వక్కాణించారు.

కాంగ్రెస్ మూలసిద్ధాంతాలను విశ్వసించి వాటికి అనుగుణంగా ప్రవర్తించనివ్యక్తులు కాంగ్రెస్‌నుంచి వారంతటవారే వైదొలగి పోవాలనీ, లేనిచో వారు బలవంతంగా బయటికి పంపివేయబడాలనీ శ్రీ మురార్జీ ఉద్ఘాటించారు.

సికింద్రాబాద్‌లో మహబూబ్ కళాశాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో శ్రీ మురార్జీ ప్రసంగించారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ సంస్థకు వ్యతిరేకంగా సాగిస్తున్న విష ప్రచారానికి ప్రజలు మోసపోరాదని ఆయన హెచ్చరించారు. అయితే కాంగ్రెస్ వాదులు తమలో కొంతమంది చేస్తున్న అక్రమాలను వారు కప్పిపెడుతూ, అవసరమైతే అవాంఛనీయ వ్యక్తులను కాంగ్రెస్ సంస్థనుంచి బయటికి పంపి, సంస్థను పవిత్రవంతంచేసి, ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం నేటి కర్తవ్యమని మురార్జీ వివరించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొప్పిపాటి బ్రహ్మయ్య ఈ సభకు అధ్యక్షత వహించారు. భారతదేశానికి శ్రీ మురార్జీ చేసిన సేవను, దేశాభివృద్ధికి ఆయన చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కొనియాడారు.

కాంగ్రెస్ సంస్థను బలీయమైన సంస్థగా రూపొందించడానికి కేంద్ర మంత్రి పదవిని వదలిన వారిలో శ్రీ మురార్జీ అగ్రగణ్యులని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

ఒక పార్టీ మరొక పార్టీని దూషించడమే దేశాన్ని పీడిస్తున్న దుర్బలాంశాల్లో ఒకటని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసేవ చేయకుండా ఉత్త దూషణలతో ప్రజాదరణ పొందగలమని ఏ ప్రతిపక్షం భావించినా పొరపాటని ఆయన విమర్శించారు. గత పదహారు సంవత్సరాలనుంచి కాంగ్రెస్‌పట్ల ప్రజలు అచంచల విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారంటే ఆ సంస్థ దేశానికి, ప్రజలకు చేసిన అసమాన సేవే కారణమని ఉద్ఘాటించారు.

ప్రజలతో కలిసి మెలిసి కాంగ్రెస్ వాదులు పనిచేయాలని శ్రీ మురార్జీ సలహా యిచ్చారు. ప్రజల దారిద్ర్యాన్ని పారద్రోలడానికి కాంగ్రెస్ వాదులు అవిరళ కృషి చేయాలన్నారు. ప్రజల భయాందోళనలను తొలగించాలని ఆయన సూచించారు. ఈ పరిస్థితి సమానావకాశం, ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్ననాడు దానంతట అది ఏర్పడగలదని శ్రీ మురార్జీ ఉద్ఘాటించారు. ప్రజలకు కష్టాలను ఎదుర్కొనగలిగిన ధైర్యం వచ్చినప్పుడే దేశం అభివృద్ధి పొందగలదని పేర్కొన్నారు.

అవినీతి

అవినీతిని గురించి శ్రీ మురార్జీ ప్రస్తావిస్తూ బ్రిటిషు పరిపాలన రోజులలోనే దేశంలో అవినీతి ఉన్నదని చెప్పారు. నేటి పరిపాలనకు కాంగ్రెస్ సంస్థను ఒక్కదానినే దూయబట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అపూర్వ రాజకీయ పార్టీ అనీ, శాంతియుత మార్గంలో ఆ పార్టీ దేశ స్వాతంత్ర్యాన్ని సముపార్జించినదనీ, దేశ పరిపాలననుకూడా ఆ పార్టీ సుస్థిర పరచినదనీ, పదహారు సంవత్సరాలలో ఏదేశంలోను జరగని అసమాన అభివృద్ధిని కాంగ్రెస్ సాధించినదనీ, ఈ కారణాలవల్ల ప్రజలు, కాంగ్రెస్ వాదులు ఈ సంస్థను బలపరచవలసి ఉన్నదనీ శ్రీ మురార్జీ వివరించారు.

అంతకుముందు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఏ. విశ్వనాథం శ్రీ మురార్జీకి స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనుంచి ఎ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 20:— కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నేడు ఎ. ఐ. సి. సి.కి 15మంది ప్రతినిధులను ఎన్నుకొన్నది. ఎన్నుకోబడినవారిలో పార్టీ కార్యదర్శులు శ్రీ రఘునాథ్‌సింగ్, శ్రీ బి. భూతిమిశ్ర, వ్యవసాయమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్‌లు ఉన్నారు.

శ్రీయుతులు మహవీర్‌త్యాగి, ఆర్. ఎస్. రూగర్, డి. పి. కర్మార్కర్, అబిద్‌ఆలీ, పి. వెంకటసుబ్బయ్య, పి. ఆర్. చక్రవర్తి, రవీంద్రవర్మ, ఆల్వా, శ్రీరామరెడ్డి, పి. ఆర్. పటేల్, శ్రీమతి తారకేశ్వరీ సిన్హాలు కూడా ఎన్నుకోబడ్డారు.

అనాథ శరణాలయ ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 17:— ప్రకాశనగర్‌లో 10 వేలరూపాయలతో నిర్మించిన అనాథశరణాలయానికి రాజమండ్రి సబ్ కలెక్టర్ శ్రీ వై. నారాయణమూర్తి 14 వ తేదీని ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాన్ని రివరెండ్ కె. విజయరత్నం "తాను ఇంగ్లాండు, అమెరికాల్లో మతోపన్యాసాలిచ్చి ఆర్జించిన ధనంతో నిర్మించా"నని సదస్యులకు స్వాగతం చెబుతూ చెప్పారు.

డాక్టర్ కె. ఎస్. హేరాప్పు ప్రసంగిస్తూ "ఇంటా—బయటా కూడా సరియైన పెంపకం లేనికారణంగాఅనేకమందిబాలబాలికలు క్రమశిక్షణ కోల్పోతున్నారనీ, అన్నీ ప్రభుత్వమే చేస్తుందని పూరుకోక ఉదారులైనవ్యక్తులు, సంస్థలు ముందుకువచ్చి ఇలాంటి అనాథశరణాలయాలను నడిపి యువతీయువకులు దేశానికి సమాజానికి సేవచేసేటట్లు విద్యాబుద్ధులు గరపాల"ని చెప్పారు.

సబ్‌కలెక్టర్ సతీమణి శ్రీమతి వై. సావిత్రి భవననిర్మాణంలో పనిచేసిన మేస్త్రీకి, తదితర పనివారలకు నూతనవస్త్రాలొసంగారు.

ఇండియామీదుగా చైనీస్ నాయకుల విమాన ప్రయాణం

లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 20:—చైనీస్ ప్రధాని శ్రీ చౌఎన్—లై, మార్షల్ చెన్‌యీలను భారత భూభాగం మీదుగా విమానంలో పయనించడానికి అనుమతించాలన్న ప్రభుత్వనిర్ణయం విషయంలో ఈ మాసారంభానచేసిన ప్రకటనలో తప్పేమీ కనుపించలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న లోకసభలో పేర్కొన్నారు.

పెకింగ్ నుంచి కయిరోకు మరొక మార్గం వున్నసంగతి తనకు తెలియదని, బహుశావుంటే సింహళం మీదుగా చుట్టు తిరిగి వెళ్ళవలసి వుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర లోహియా డిసెంబరు 4 వ తేదీని చైనీస్ నాయకుల ప్రయాణంపై చేసిన ప్రకటన సక్రమంగా లేదని ఆరోపించారు.

పెకింగ్ నుంచి కయిరోకు నైరోబీలకు రెండు మార్గాలున్నవనీ, ఒకటి కష్‌గర్, కరాచీలమీదుగాను,ఒకటి తాష్కెంట్ మీదుగాను కలవని, వీటిలో ఏ మార్గంమీదుగా వెళ్ళగోరినా చైనీస్ శత్రువులు 2000మైళ్ళు తక్కువ ప్రయాణం చేయవలసివుండేవని డాక్టర్ లోహియా అన్నారు.

కష్‌గర్‌లో ఆధునిక విమానాశ్రయం ఉన్నదని, జెట్ విమానంలో పెకింగ్ నుంచి కరాచీకి సరాసరిగా ఎక్కడా దిగ నగత్యం లేకుండానే ప్రయాణంచెయ్యవచ్చునని శ్రీ నెహ్రూఅన్నారు. డాక్టర్ లోహియా చెప్పినది నిజం కాదని, తాను మ్యాపును పరిశీలించకపోయినప్పటికీ తనకు తెలిసిన విషయాలను బట్టి సరిగానే చెప్పానని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనీస్ నాయకులు బి.ఓ.ఏ.సి విమానంపై వెళ్ళారనీ,ఆవిమానాలు మామూలుగా ఇండియా మీదుగానే పయనిస్తాయనీ, ప్రధాని అన్నారు.

సాధారణంగా అతి ముఖ్యమైన అంతర్జాతీయ విమానాలలో పయనిస్తున్నప్పుడు ఇండియాలోని ఏ విమానాశ్రయం వద్దనైనా ఆగవలసిందని పట్టుపడుతూ, వుండమని ఆయన అన్నారు.

ఏడాదిక్రితం చైనాతోపోరినప్పటికీ ఇండియా దౌత్య సంబంధాలను త్రెంచివేసుకోలేదనియుద్ధం ప్రకటించి ఉండలేదని, కూడా శ్రీ నెహ్రూ వక్కాణించారు.

శ్రీ కందూభాయ్ దేశాయ్

ఆయిల్ ఇండియా లిమిటెడ్ అధ్యక్షపదవికి తిరిగి నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— పార్లమెంటు సభ్యుడు శ్రీ కందూభాయ్‌దేశాయ్,1964—65 సంవత్సరానికి కూడా- ఆయిల్ ఇండియా కంపెనీ అధ్యక్షపదవికి తిరిగి నియమింపబడ్డారు.

గత రెండు సంవత్సరాలనుంచి శ్రీ దేశాయ్ ఈ పదవిని నిర్వహిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఈ కంపెనీ అత్యంత అభివృద్ధి సాధించి నందునసే ఆయనను తిరిగి ఆ పదవికి నియమించటం జరిగిందని భావిస్తున్నారు.

బరౌనీ శుద్ధి కర్మాగారం మొదటిదశ నిర్ణీత కార్యక్రమం ప్రకారం సాధించినందుకు ఇటీవల పార్లమెంటు ఆ కంపెనీ వార్షిక నివేదిక సమర్పించిన సందర్భంలో సంతృప్తిని వెల్లడించింది.

ఆయిల్ ఇండియా లిమిటెడ్‌ను భారత ప్రభుత్వం,బర్మా ఆయిల్ కంపెనీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఇందులో ఇరువురికీ సమాన వాటాలున్నాయి.

క్రూడ్‌ఆయిల్‌ను శుద్ధిపరచి గౌహతి, బరౌనీలనుంచి కలకత్తా, కాన్పూర్‌లకు ప్రత్యేక పైపులైన్సుద్వారా పంపే బృహత్పథకాన్ని త్వరలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ ప్రారంభించనున్నది.

రష్యాలో ఆఫ్రికన్ విద్యార్థి హత్యా ఉదంతం

వదంతులపై ఘనా రాయబారి ప్రకటన

మాస్కో, డిసెంబర్ 21:—లెనిన్‌గ్రాడ్‌లో ఒక ఆఫ్రికన్ విద్యార్థిని ఇటీవల హత్యచేసినట్లు వెలువడుతున్న వదంతులపై తాను విచారణ జరిపానని రష్యాలో ఘనా రాయబారి శ్రీ జాన్. బి. ఇలియట్ నేటిరాత్రి ప్రకటించారు. ఈ వదంతులు నిజంకాదని తనకు అధికారికంగా తెలియవచ్చినట్లుకూడా ఆయన ప్రకటించారు.

కొత్తగా వచ్చిన కీన్యాదౌత్యోద్యోగి శ్రీ పీటర్ నచారియా లెనిన్‌గ్రాడ్‌లో జరిగిన సంఘర్షణలో ఒక కీన్యా విద్యార్థిని కత్తితో పొడిచి చంపివేసినట్లు విద్యార్థులు చెప్పారని ఈ వార్తల నిజానిజాలు తాను తెలుసుకోనగలనని వివరించారు.

సమితి సంఘాలలో అధిక ప్రాతినిధ్యం

పెకింగ్‌పై ఖరిపై మాస్కో విమర్శ

మాస్కో, డిసెంబరు 22:— మిత్రరాజ్యసమితి ప్రధాన సంఘాలలో ఏ సైనిక కూటమిలోను చేరని, మరికొన్ని లఘు దేశాలకు సభ్యత్వం యివ్వడం విషయంలో తన వైఖరిని మార్చుకొన్నదని చైనాను రష్యా నిన్న విమర్శించింది.

చైనా వైఖరి మూలంగా సోవియెట్ యూనియన్ సవరణలకు వ్యతిరేకంగా ఓటు వెయ్యవలసివచ్చిందని మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు చేసిన సోవియెట్ విదేశాంగ కార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

సమితిలో తనకు న్యాయంగా లభించవలసిన హక్కులు ప్రస్తుతం నిరాకరించబడిన చైనా ఈ సవరణలకు అంగీకరించే పక్షంలో సమితి ప్రణాళిక మార్పుకురష్యా అంగీకరించగలదనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

అయితే సమావేశంపూర్తి అయినపిదప బుధవారంనాడు సవరణలకు తామనుముఖంగా వున్నామని చైనీస్ పీపుల్స్ డెయిలీ ప్రకటించింది.

ఆఫ్రేషియన్ రాజ్యాల సూచనను సమర్థించకుండా వుండడానికి చైనా ప్రాతినిధ్య సమస్యను రష్యా 'పావుగా' తీసుకొన్నదని చైనా ఆరోపించిన తర్వాతనే సోవియెట్‌యూనియన్ ఈ విమర్శ చేసింది.

భద్రతాసంఘంలోనూ సమితి ఆర్థిక సాంఘిక సమస్యల సంఘంలోను మరికొన్ని రాజ్యాలకు సభ్యత్వమీయడం విషయమై కొత్త సంఘాలు ప్రారంభంకావాలని సోవియెట్ యూనియన్ సమితిలో అనుసరించిన వైఖరికి భిన్నంగా నేడు ప్రకటించింది.

సమితి సమావేశంలో ఆఫ్రేషియన్ రాజ్యాలు కోరిన విధంగా రెండు ప్రధాన సంఘాలలోను మరికొన్ని రాజ్యాలకు సభ్యత్వమివ్వాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ సమితి ప్రణాళికను సవరిస్తేనేగాని అటువంటిది సాధ్యపడదన్నది. తమ సభ్యత్వం హక్కులు గుర్తించబడేవరకు పెకింగ్ ప్రభుత్వం అందుకు అంగీకరించదని రష్యా అన్నది. దీనిమీద చైనీస్ విదేశాంగశాఖ ఒక ప్రకటన చేస్తూ సమితి ఉపసంఘాలలో ఆఫ్రేషియన్ రాజ్యాలకు ఇతోధిక ప్రాతినిధ్యాన్ని చైనా ఎప్పుడూ బలపరుస్తూనే వుందని అన్నది.

సమితిలో చైనీస్‌ప్రాతినిధ్యం, కోమింటాంగ్ బహిష్కరణలను గురించే కొత్త చర్చలు జరగాలని చైనీస్ ప్రాతినిధ్య సమస్య తేలడానికి పూర్వమే సమితి ఉపసంఘాలలో మరికొన్ని రాజ్యాలను చేర్చుకోవచ్చునని రష్యా అన్నది.

డిటెన్షన్ చట్టానికి రాజ్యసభలో తీవ్ర ప్రతిఘటన

ఢిల్లీ, డిసెంబరు 21:— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరి మూడు సంవత్సరాలకు పొడిగించడానికి అనుమతించే బిల్లును రాజ్యసభలోని ప్రతిపక్షాల సభ్యులందరు ఏకమై నేడు ప్రతిఘటించారు. బిల్లుపై నేడు జరిగిన చర్చలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు తీవ్ర వాదోపవాదాలకు దిగవలసివచ్చింది.

న్యాయశాస్త్ర నిపుణుడు శ్రీ పి. యన్. సప్రూ మాట్లాడుతూ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రపంచంలో న్యాయశాస్త్ర నిబంధనలన్నిటికి విరుద్ధమని, అందుచేత బలపరచరాదని స్పష్టంచేశారు. దీనిపై మరొక ప్రముఖ న్యాయవాది శ్రీ జి. యస్. పథక్ ప్రసంగిస్తూ శ్రీ సప్రూ వాస్తవిక ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడంలేదని విమర్శించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త బిల్లుపై ప్రతిపక్షాల తరఫున దాడిని ప్రారంభించారు. ఇతర ప్రతిపక్షాల సభ్యులందరు కూడా బిల్లును తీవ్రంగా ప్రతిఘటించారు. దేశంలో ప్రతిపక్షాలను అణచివేయడానికి ఇది ఉద్దేశించబడిందని ప్రస్తుత పరిస్థితులలో బిల్లు అమలులో వుండవలసిన అవసరం ఎంతమాత్రం లేదని వీరు విశదంచేశారు.

1966 డిసెంబరు వరకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పొడిగించడానికి వీలుగా ప్రతిపాదించిన ఈ బిల్లును లోకసభ అప్పుడే ఆమోదించింది. హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా బిల్లును ప్రతిపాదిస్తూ దౌర్జన్య చర్యలకు దిగబోవడంలేదని ప్రతిపక్షాలు హామీ యిచ్చే పక్షంలో బిల్లును ప్రవేశపెట్టబోయేవని లోకసభలో యిచ్చిన హామీని పునరుద్ఘాటించారు.

దేశభద్రతకు ప్రమాదకరంగా "కమ్యూనిస్టులు" "కులతత్వవాదులు" వ్యవహరించినంత కాలం వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టం క్రింద తీవ్రచర్యలు తీసికొనకతప్పదని కాంగ్రెస్ సభ్యుల తరుపున శ్రీ కె. సంతానం వాదించారు. ప్రముఖన్యాయశాస్త్ర నిపుణుడు శ్రీ పి. యన్. సప్రూ (కాంగ్రెస్) మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీని నిషేధించడం ప్రమాదకరమని అన్నారు.

దేశంలో పెకింగ్‌అనుకూలురు, ఇతర విద్రోహ శక్తులు ఉన్నంతకాలం ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టం అవసరమని కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి. యస్. పథక్, శ్రీ అబిద్ ఆలీ, శ్రీ శీలభద్రయాజీ వాదించారు.

చర్చ కొనసాగుతూవుండగా ఒక సందర్భంలో శ్రీ ఎ. యమ్. తారిక్ (కాంగ్రెస్) నుద్దేశించి శ్రీ జి. యస్. పథక్ అన్నమాటలను రికార్డునుండి తొలగించాలని అధ్యక్షుడు ఆదేశించారు. ఇతర దేశాలలో కూడా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అమలులో వున్నదని శ్రీ తారిక్ అన్నమాటలను ప్రస్తావించి, పాకిస్తాన్‌లో డిటెన్షన్ చట్టం వివిధంగా అమలు జరుగుతున్నదీ పరిశీలించుటకు శ్రీ తారిక్ ఆ దేశానికి వెళ్ళడం మంచిదని శ్రీ పథక్ వ్యంగ్యంగాఅన్నారు. దీనిపై కొంత సేపు వాదోపవాదాలు జరిగాయి.

భీమవరం రైస్‌మిల్లర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ కురిశేటి నాగభూషణం అధ్యక్షతను జరిగింది. దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ కురిశేటి నాగభూషణం అధ్యక్షుడు, శ్రీ గన్నాబత్తుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు, శ్రీ తటవర్తి నరసింహారావు కార్యదర్శి, శ్రీ భూపతిరాజు శ్రీరామరాజు సంయుక్త కార్యదర్శి, శ్రీ బోణం వెంకట సుబ్బారావు కోశాధికారి.

అణా, కానీ, దమ్మిడీ నాణాల చలామణి

1964 జనవరి 1 నుంచి రద్దు

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:— 1964 జనవరి 1 వ తేదీనుంచి ఒక అణా, కానీ, దమ్మిడీ నాణాలు చెలామణి కాజాలవని నేడు అధికారరీత్యా ఒక పత్రికా ప్రకటన జరిగింది. అయితే మరొక ఆరునెలలపాటు అంటే 1964 జూన్ 30 వ తేదీవరకు రిజర్వుబ్యాంకు అన్ని ఆఫీసులలోను, దాని ఏజెన్సీ బ్యాంకులలోను, ట్రెజరీ, సబ్ ట్రెజరీలలోను, బాకీల తీర్మానానికిగాని మార్పిడికిగాని ఈ నాణాలు చెలామణి కాగలవనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది. ఈసమయంలోనే సదరు నాణాలు రైల్వే, తంతి, తపాలా కార్యాలయాలలోను, బాకీల తీర్మానానికి, లేదా టిక్కెట్ల కొనుగోలుకు, రైల్వేలలో సామానులు 'బుక్' చేయుటకు, పోస్టేజి స్టాంపులు, పోస్టల్, స్టేషనరీ, రేడియో లైసెన్సుల నిమిత్తం పైనిపేర్కొన్న నాణాలద్వారా డబ్బు చెల్లించవచ్చు.

ఆటు తర్వాత ఈ నాణాలు బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు, న్యూఢిల్లీ, బెంగుళూరు, నాగపూరులలో రిజర్వుబ్యాంకు ఆఫీసులలో తీసుకుంటారు.

పార్లమెంటు సభ్యుల బృందం యాత్ర

గుజరాత్,బొంబాయి ప్రాంతాలలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:—గుజరాత్‌లోని నూనె గనులు, బొంబాయిలోని అణుశక్తి కేంద్రం,పూనా, బెంగుళూరు, మద్రాసులలో పబ్లిక్ రంగం పరిశ్రమలు చూచివచ్చే నిమిత్తం 23 వ తేదీని 22 మంది పార్లమెంటు సభ్యుల బృందం ఒకటి బయలు దేరుతున్నది.పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఈ పరిశోధకయాత్రను నిర్వహిస్తున్నది. ఈ శాఖ కార్యదర్శి శ్రీ కైలాస్ చంద్ర వీరివెంట వెడతారు.

కాకినాడకు విద్యుత్ సౌకర్యం

సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రద్ధ

కాకినాడ, డిసెంబర్ 19:— విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ తన ప్రత్యేకాధికారాలు వినియోగించి కాకినాడ పట్టణంలో హెచ్చు కిలోవాట్లుగల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చెయ్యడానికి లక్షా 85 వేల రూపాయలు మంజూరుచేశారు. ఇదికాక, ఇండ్ల విద్యుత్ కనెక్షన్‌లు పునరుద్ధరించడానికి మరి 85 వేల రూపాయలు మంజూరుచేశారు.

కాంతి తక్కువ దీపాలవల్ల, ఇళ్ల కనెక్షన్‌లు చాలాపోయినందువల్ల పౌరులు పడుతున్న యాతనలను తొలగించడానికి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఈ చర్య తీసుకున్నారు. విద్యుత్ సదుపాయ కార్యక్రమం ప్రారంభమైంది.

సామర్లకోట కాలువలో శవం

అనుమానంపై ముగ్గురి అరెస్టు

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబర్ 20:— ఇక్కడి సామర్లకోట కాలువలో 14 వ తేదిని శవం కనిపించగా పోలీసులు దర్యాప్తు జరిపారు.

దర్యాప్తు ఫలితంగా ఆ శవం పెద్దాపురం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో బంట్రోతుగా వుంటున్న నీలం అప్పారావు దని తెలియ వచ్చింది.

సదరు అప్పారావును కొట్టి చంపి శవాన్ని కాల్వలో పారేశారనే ఆరోపణలు కొన్ని యీ సందర్భంలో జరిగాయి

అనుమానంపై పోలీసులు, పేరేళ్ల వెంకన్న ఇంజరపు అప్పారావు, గుండే పల్లిరాములు అనే వార్లను అరెస్టు చేసి రిమాండులో వుంచారు. వీరిది వేట్లపాలెం.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. దేవదాసం, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.యం.హుస్సేన్‌సహాయంతో పెద్దాపురం పోలీసుడిప్యూటీసూపరింటెండెంటు శ్రీ డి. విఠల్‌దాస్ పర్యవేక్షణలో దర్యాప్తు సాగిస్తున్నారు.

వరంగల్ జిల్లాలో నేరాలు

వరంగల్, డిశంబరు 21:—వరంగల్ జిల్లాలో 1960 వ సంవత్సరంనుంచి హత్యానేరాలలో మార్పులేదు. 1963 వ సంవత్సరం ఈజిల్లాలో 45 హత్యలు జరిగినవి. 1962, 1961 సంవత్సరాలలో కూడా యింతే అని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

ఈ ఏడు అయిదు బందిపోటుతనాలు జరిగినట్టు రిపోర్టు చెయ్యబడింది. గతసంవత్సరం ఆరు జరిగినవి. ఈఏడు ఆరు దోపిడీలు జరిగినవి. నిరుడు నాలుగు జరిగినవి.

ఈ 1963 వ సంవత్సరంలో ఇళ్ళ దోపిడీలు 173 జరిగినవి. గతసంవత్సరం 159 జరిగినవి. చోరీనేరాలు ఈ సంవత్సరం 157 రిపోర్టు చెయ్యబడినవి. నిరుడు 129 జరిగినవి. కొట్లాటలు 87 రిపోర్టు చెయ్యబడినవి. (మ. సి.)

రంగంపేట సమితి బడ్జెట్టు

రాజానగరం, డిసెంబరు 21:— తూర్పుగోదావరిజిల్లా రంగంపేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ పుండవిల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన సమావేశమై 1963—1964 సంవత్సరపు రివైజ్డు బడ్జెట్ 1964—65 అంచనా బడ్జెట్‌ను ఆమోదించింది.

బ్లాక్ డెవలపుమెంట్ ఆఫీసరు శ్రీ గొడవర్తి సుబ్బారావు బడ్జెట్టును సభలో ప్రవేశపెట్టి వివిధ కాతాలను వివరించారు. 60 పేజీలుకల ఈ బడ్జెట్టు సమితి సభ్యులకు వారంరోజులు ముందుగా సప్లయి చేయబడింది.

జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బి. విశ్వేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. తమ తమ గ్రామాలలో చేపట్టిన కార్యకలాపాలను అనుకొన్న సమయానికి సంపూర్తి చేయాలని ఆయన సమితి సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

దేశ భాషలకు ఏకలిపి

సంతరించడానికి కృషి జరగాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:— ప్రజలలో భావసమైక్యసాధనకు దేశంలోని అన్నిభాషలు, ఆ యా భాషలలో వెలువడుతున్న సాహిత్యం సమానస్థాయిలో అభివృద్ధి చెందడం అత్యవసరమని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

భారతీసంఘం భవనానికి శంకుస్థాపన జరుపుతూ దేశంలోని అన్ని భాషలు, ఆయా భాషలలో వెలువడుతున్న సాహిత్యం సమానస్థాయిలో అభివృద్ధి సాధించడానికి అవకాశం ఇవ్వాలన్న దృష్టితో భాషా సమస్యను అవగాహనం చేసుకొని, దానిని పరిష్కరించడానికి ప్రయత్నించాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఒకభాష అభ్యుదయం ఇతర భాషల అభ్యుదయానికి ఎన్నటికీ అవరోధం కాదు. ఈ విషయాన్ని మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. భారత దేశంలోని అన్ని భాషలు అభ్యుదయాన్ని సాధించడానికిపరిపూర్ణమైనఅవకాశాలు ఉన్నాయి. ఈవిషయంలో తారతమ్యాలు లేవు.

"దేశంలో హిందీభాష నేడు ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమిస్తున్నది. బహుళ వ్యాప్తిలో ఉన్న భాష ఇది. అధిక సంఖ్యాకులు ఈ భాష మాట్లాడుతున్నారు. అభ్యసిస్తున్నారు. దేశంలోని ఇతర భాషలకు హిందీ జ్యేష్ఠ సోదరివలె వ్యవహరించాలి.

"వివిధ భాషల అభివృద్ధికై కృషిచేసేవారు దేశంలోని అన్ని భాషల మధ్య సన్నిహితత్వాన్ని పెంపొందింపజేయడానికి యత్నించాలి. అన్ని భాషలు ఒకటే అనిపించేటంత సన్నిహితంగా ఈ భాషలను ఒకదానికొకటి దగ్గరకు తీసుకు రావాలి.

"దేశంలోని అన్ని భాషలకు ఒకే లిపి అవతరించే రోజు ముమ్ముందు రావచ్చు. అయితే ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఎటువంటి ఒత్తిడి పనికిరాదు.

"యూరప్‌లో అనేక భాషలున్నా వాటి లిపి మాత్రం ఒకటే. ఇటువంటి ఏకత్వాన్ని సాధించడానికిమనంకూడా గట్టి గా కృషిచేయాలి.

"భాషాసంకులమైన భారతదేశంలో ఇటువంటిఏ కలిపి అవసరాన్ని గురించిఒక వ్యక్తి తన అభిప్రాయాలను వెల్లడించడం కూడా మనలో కొందరికినచ్చకపోవచ్చు. కాని అటువంటిలక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయడం ఎంతైనా అవసరం.

"భారతదేశంలో అనేక భాషలు ఉన్నాయి. ఆయా భాషలలో ప్రత్యేకమైన సాహిత్యం వెల్లివిరిసింది. ఈ భాష,సాహిత్యాలు స్వేచ్ఛగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఇవ్వాలి. ఒక భాష అభివృద్ధి మరొక భాషాభివృద్ధికి అవరోధంగా పరిణమిస్తే మొత్తం దేశాభివృద్ధికే దానివల్ల హానికలుగుతుంది. కాబట్టి దేశంలోని అన్నిభాషల అభివృద్ధికి అవరోధం కలిగించే ఎట్టి చర్యలు మనం గైకొనకూడదు."

సారస్వత ప్రపంచంలో అనేక కొత్త కొత్త మార్పులు జరిగినవని చెపుతూ భారతీయ సాహిత్యంపై కూడా ఈ మార్పుల ప్రభావం కానరాగలదని శ్రీ నెహ్రూ ఆశాభావం వెల్లడించారు.

మహారాజా గైక్వాడ్ ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు.

భారతీ భవన్ కన్వీనర్ శ్రీ సేఠ్ గోవిందదాస్ 10 లక్షల రూపాయల ఖర్చుతో తలపెట్టిన ఈ భవనం నిర్మాణం ఒక యేడాదిలో పూర్తి కాగలదని అన్నారు.

గుంటూరులో శ్రీ రామకోటి మహోత్సవం

గుంటూరు, డిసెంబరు 21:— ఇక్కడి శ్రీ రామనామక్షేత్రంలో శ్రీరామకోటి మహోత్సవం31 వ తేదీనుంచి 4—1—64 వరకు జరుగుతున్నది. 30వ తేదీ అంకురారోపణ. 31వ తేదీ శ్రీరామకోటి మహాక్రతుస్తంభ ప్రతిష్ఠ శ్రీకల్లూరి వీరభద్రశాస్త్రిగారిపురాణకాలక్షేపం, యింకా ఉపన్యాసాలవగైరా. 1—1—64 మాజీ మంత్రివర్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారి అధ్యక్షతను శ్రీమల్లాప్రగడ శ్రీరంగారావుగారిచే 'ఆదర్శరాముడు' పైన ఉపన్యాసాలు. 2—1—1964 ఆర్.యం.సి. ల సమావేశం, శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘ వార్షికోత్సవ మహాసభ, 'దేవలోకము, భూలోకము' అను విషయముగూర్చి శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు వారి ఉపన్యాసం, యింకా యితర కార్యక్రమం. 3—1—1964: శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం, 'భగవద్గీత—భక్తియోగము' గురించి జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. శరభాచారి ఉపన్యాసం వగైరా. 4—1—1964 శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి ఆకుపూజ, ఆధ్యాత్మిక సంఘం సమ్మేళనం, పూజ్యపాద శ్రీ శంకరానందస్వామి, శ్రీ రామకృష్ణానందస్వామివారిరువురుపాల్గొంటారు. 6—1—64 నుంచి 12 వరకు గుంటూరు జిల్లాజడ్జి, శ్రీ ఎ. డి. వి. రెడ్డి గారి అధ్యక్షతను గీతాసప్తాహం, యింకా కార్యక్రమాలు. 5—1—1964 బీదలకు అన్నవస్త్ర దానములు. శ్రీ కోదండ రామ ప్రభువువారికి పవలింపుసేవ.

చేరియల్ సమితి ప్రారంభోత్సవం

వరంగల్ డిశంబరు 21:—రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చేరియల్ పంచాయతీ సమితికి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఆర్థికంగా, సాంఘికంగా సామాన్య మానవుని స్థితిగతులను చక్కపరచడానికి ప్రభుత్వం పెక్కు పథకాలు రూపొందించినదని ఆయన చెప్పారు. ఆపథకాల ప్రయోజనం పొందడానికి ప్రజలు సకాలంలో ముందుకు రావాలన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. గోపాలరెడ్డి సభికులకు స్వాగతవాక్యాలు పలికారు. సభకు కలెక్టరు శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షతవహించారు.

పరిషత్తు చైర్మన్ శ్రీ పి. ధర్మారెడ్డి సమితి కార్యకలాపాలను గూర్చి మాట్లాడారు.

దేశభాషా పత్రికలకు సదుపాయాలు

ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:—కొత్తలైసెన్సు లిచ్చేనాటికి ప్రభుత్వ విధానాన్ని రూపొందించుకొనడంలో దేశభాషా పత్రికలకు సర్క్యులేషన్ విషయంలో న్యూస్ ప్రింట్ పరిస్థితి అనుమతించే పక్షంలో మరికొంత సదుపాయం చెయ్యడం సంగతి పరిశీలింపబడగలదని కేంద్ర ప్రభుత్వ సమాచారబ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, నిన్న తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటుసభ్యుల అనధికారసలహా సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

పత్రికలు అనుసరించే విధానంతో నిమిత్తం లేకుండా అన్నిటి విషయంలోను ప్రభుత్వం ఒకే విధంగా ప్రవర్తించ వలసివుండని కాగా ఇతర తరహా పత్రికల కోటాలను తగ్గించి భాషాపత్రికలకు యివ్వడం అభిలషణీయంకాదనీ ఆయనఅన్నారు.

వార్తాపత్రికలకు, ఇతర పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటా అవి అనుసరించే విధానాన్నిబట్టి గాక వాటి సర్క్యులేషన్, పేజీలసంఖ్య సకాలంలో ప్రకటనలను బట్టి మంజూరుచెయ్యబడుతూ వుండగలదని ఆయన అన్నారు. ఇంగ్లీష్ వార్తాపత్రికలకు, దేశభాషా పత్రికలకు మధ్య విచక్షణ ఏమీ చూపబడదన్నారు.

ఈ సంవత్సరం అక్టోబర్‌నుంచి న్యూస్ ప్రింట్ విధానం మరికొంత సమాదరంగా రూపొందించబడినదని ఆదివారపు పత్రికలుసహా దిన పత్రికలు—పదివేలనుంచి, యాభైవేల వరకూ సర్క్యులేషన్ వున్నవి. 1961—62లోని తమ సర్క్యులేషన్ ప్రతి పదికగా 50,000 ప్రతులకు మించకుండా నూటికి 20 శాతం వరకు తమ సర్క్యులేషన్ పెంచుకొనడానికి అనుమతించబడిందని ఆయన అన్నారు. పదివేలు అంతకు తక్కువ సర్క్యులేషన్ కల దేశభాషా పత్రికలు 1961—1962 మార్చి మధ్య కాలంలోని తమ సర్క్యులేషన్ ప్రాతిపదికగా నూటికి 20 శాతం పెంచుకొనడానికి అనుమతించబడగలదని, 2500 కాపీలకులోపు సర్క్యులేషన్ కల వార్తాపత్రికలు ఏ శాతం నిబంధనలేకుండా 2500 వరకు తమ సర్క్యులేషన్ హెచ్చించుకొవచ్చునని మంత్రి అన్నారు.

నాలుగు పేజీలు ప్రచురిస్తున్న పత్రికలు ఆరుపేజీలు, ఆరుపేజీలు ప్రచురించే పత్రికలు ఎనిమిది పేజీలకు పుటల సంఖ్యను హెచ్చించుకోగలవనీ, న్యూస్ ప్రింట్ కోటా హెచ్చింపును పేజీల సంఖ్యను హెచ్చించడానికి బదులు సర్క్యులేషన్, పెంపుదలకు వినియోగించుకొవచ్చునని ఆయన అన్నారు.

ఇక ప్రకటనల విషయంలో కులమత విద్వేషాలను, దౌర్జన్యాలను రెచ్చ గొట్టడానికి ఉద్దేశించబడిన వాటిని ప్రచురించ రాదన్నదేప్రభుత్వ విధానమనికూడా ఆయనఅన్నారు.

వివేకానంద విజ్ఞాన మందిరం

నిర్మాణార్థం విరాళాలకు అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు, 21:— శ్రీరామకృష్ణసమితి కార్యదర్శి (విజయవాడ) క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

"శ్రీరామకృష్ణ సమితి నిర్వహించే ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వైజ్ఞానిక, సంఘసేవాది నిర్మాణాత్మక కార్యక్రమాల నిర్వహణకును, శ్రీ స్వామి వివేకానంద శతజయంతి సందర్భముగా విజయవాడ పట్టణంలో శ్రీ స్వామివారి విజయచిహ్నముగా నొక విజ్ఞాన మందిరమును నిర్మించుటకు నిర్ణయించడమైనది. ఈ నిర్మాణమునకు, తదితర కార్యక్రమములకును కావలసిన ధనము రూ. 2,00,000— విరాళముగా భక్త, మిత్ర సదస్యులనుండి సమర్పణ గైకొని కార్యనిర్వహణ జరిగించుటకు —శ్రీ తపస్యానంద స్వామి అధ్యక్షులుగను, శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రీ వంగమూడి తాతారావు, శ్రీ ఆలపాటి, రామమూర్తి ఉపాధ్యక్షులుగను, శ్రీ బోను వెంకటేశ్వరరావు, శ్రీ బొడ్డపాటి సత్యనారాయణ, కార్యదర్శులుగాను, శ్రీ గుండు నారాయణస్వామి శ్రీ కె. వి. నారాయణరావు కోశాధికారులుగను, శ్రీ పి. సబ్బారావు, శ్రీ పి. దాసిరాజు సంయుక్త కార్యదర్శులుగాను, ఒక సంఘమును శ్రీరామకృష్ణ సమితి కార్యవర్గం ఏర్పాటు చేసింది. శ్రీ ఉపరాస అప్పలస్వామి, శ్రీ దివ్వెల పిచ్చయ్య, శ్రీ కొల్లా గౌరీశంకరరావు, శ్రీ జి. జోగేశ్వరరావు, తదితర ప్రముఖులు ఈ ప్రత్యేక సంఘమునందు సభ్యులు.

"స్వామీజీ పేరిట "శ్రీ వివేకానంద విజ్ఞాన మందిరమును" శ్రీ వారి దివ్య సందేశమును వ్యాప్తి నొందించుటకు భక్త్యంజలిని సమర్పించుటకు ప్రజలు భూరివిరాళముల నొసగి ఈ సంస్థాపన కార్యమును జయప్రద మొనరించుటకు తోడ్పడవలసినదిగా శ్రీ రామకృష్ణసమితివారు విజ్ఞప్తి చేయుచున్నారు. భక్తులు తమ విరాళములను ఎంత చిన్న మొత్తములయినను కోశాధికారి, శ్రీ గుండు నారాయణస్వామి, (బరన్ మర్చెంట్సు, మెయిన్ బజారు, విజయవాడ—1) కు గాని, శ్రీరామకృష్ణ సమితి (పున్నమ్మతోట, విజయవాడ—2) కి గాని, "శ్రీ స్వామి వివేకానంద విజ్ఞానమందిరసంఘము అక్కౌంట్" కెనరాబ్యాంకు లిమిటెడ్, విజయవాడకు గాని నేరుగా పంపవచ్చును".

రష్యాతో చర్చలపట్ల ఆశాభావం

అమెరికా విదేశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 21:— నిరాయుధీకరణ చర్చలను ఎక్కువగా తీసుకొనడానికి ముఖ్యంగా హఠాత్ దాడుల నిరోధానికి సోవియెట్ యూనియన్‌తో సంప్రతింపులవల్ల అభివృద్ధి సాధించవచ్చునని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, నిన్న ఇచ్చట పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ప్రకటించారు.

పారిస్‌లోజరిగిన ఉత్తర అట్లాంటిక్‌కూటమి రాజ్యాల మంత్రులసమావేశానికి హాజరై ఆయన నిన్న ఇచ్చటకు వచ్చారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం ఒడంబడిక అనంతరం, సోవియెట్ యూనియన్‌తో ఇతర సమస్యలపట్ల ఒక ఒడంబడికను సాధించడానికి సంప్రతింపులు ప్రారంభించాలనే అభిప్రాయం మిత్రరాజ్యాలకు కలిగినదని, ఆయన ప్రకటించారు.

శిఖరాగ్ర సమావేశాని గురించి తమ ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, ప్రాథమిక చర్చలు ఫలించి అట్టి సమావేశం అవసరమని సూచించినట్లయితే అట్టి సమావేశాన్ని అమెరికా బలపర్చగలదని ఆయన ప్రకటించారు.

చైనాకు సంబంధించి నంతవరకు అమెరికా ప్రభుత్వ విధానంలో మార్పు లేదని, చైనా రష్యాల సిద్ధాంత చర్చల దృష్ట్యా, శాంతియుత సహజీవన విధానాన్ని తాము బలపరచ గలమని ఆయన అన్నారు.

అలకా

బ్లేక్ టూత్ పౌడర్

—ఒక ఆయుర్వేద ఉత్పత్తి—

కుటుంబములో 'అందరికీ మంచిది.

అహాలి ఫార్మసూటికల్స్ లిమిటెడ్ స్టేషన్ రోడ్, అహమద్‌నగర్.

mas-APL-3441 A TEL

లిటిల్స్

గ్రైప్ వాటర్





పంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.

లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు-2.

తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేలు

సీజన్ టికెట్లుకలవారి తెల్లరకును ముఖ్యమైన భోగట్టా

★★ నెలసరి, మూడునెలల సీజన్ టికెట్లు ఇప్పుడు ఏరోజునుంచైనను సందర్భానుసారము ఒకనెలగాని, మూడునెలలుగాని అమలునందుండునట్లు లభిస్తున్నవి. ఈ టిక్కెట్లను వాటి ఆరంభపు తేదీకి రెండురోజులు ముందుగ కొనుక్కొనవచ్చును.

★★ ప్రయాణీకులకు గుర్తుచేయునదేమన, 1—12—63 తేదీనను, ఆతరువాతను జారీచేయబడిన నెలసరి సీజన్ టికెట్ల విషయమున కొనసరు overlap ఉండదు గనుక టికెట్లు సకాలమున కొనుక్కొనవలెను. 1963, అక్టోబరులో జారీచేయబడిన మూడునెలల సీజన్ టికెట్ల విషయంలో మాత్రము 1964, జనవరిలో మూడురోజుల కొనరు అనుమతింపబడును.

★★ 31—12—63 తో తీరిపోవు నెలసరి సీజన్‌టికెట్లు కలవారు తమకును, ఇతర ప్రయాణీకులకును అసౌకర్యము నివారింపబడగలట్లు 64 జనవరి నెలకు తమ సీజన్ టిక్కెట్లను 30—12—63 లేక 31—12—63 తేదీననే కొనుక్కొన ప్రార్థితులు. 63 డిసెంబరు నెలకు జారీచేయబడి తీరిపోయిన నెలసరి సీజన్ టికెట్లు గేట్లవద్ద టికెట్టు కలెక్టర్లకు ఇచ్చివేయబడవలెను.

★★ 31—12—63 వరకు అమలులోఉండు మూడునెలల సీజన్‌టికెట్లు కలిగినవారు 64 జనవరితో ఆరంభమగు మరుసటి మూడునెలలకు తమ సీజన్ టికెట్లను 1—1—64 నుంచి 3—1—64 లోపల ఏ తేదీననైనను రెన్యూచేసికొనవచ్చును. మూడునెలల సీజన్ టికెట్లు రెన్యూ చేయించే నిమిత్తం, డిపాజిట్లు మినహాయించి మిగతా అసలు చార్జీ మాత్రము చెల్లించవలెను. ప్రయాణీకులు తమకును సీజన్ టికెట్లు కలిగిన ఇతర సెక్షన్ల వారికిని అసౌకర్యము నివారింపబడుటకు తమ మూడు నెలల సీజన్ టికెట్లను వీలైనంతవరకు కడపటి తేదిన, అనగా 3—1—64 వ రెన్యూ చేసికొనవలసినదిగ ప్రార్థితులు.

★★ మూడునెలల సీజన్ టికెట్లు కలిగి వాటిని రెన్యూచేయగోరనివారు డిపాజిటును రీఫండు పొందవచ్చును. అయితే, అట్టివారు తమ టికెట్లను బుకింగ్ కౌంటర్లవద్ద 1—1—64 దాటకుండ సరెండరు చేయవలెను.

ఇంకను ఎట్టి వివరణమైనను కావలసియుండుచో దయచేసి మీ సమీపమునగల స్టేషన్ మాస్టరును చూడండి.

ప్రయాణీకుల సహకారము అర్థింపబడుచున్నది.

చీఫ్‌కమర్షియల్‌సూపరింటెండెంట్, ఆగ్నేయ రైల్వే.
చీఫ్‌కమర్షియల్‌సూపరింటెండెంట్, తూర్పు రైల్వే.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

షార్టు టెండరు నోటీసు

దిగువ ఐటముల పనికి విడివిడిగా సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి., ప్రైవేట్ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి విజయవాడ, విద్యాధరపురం, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు యింజనీరుచే 15—1—64 ప. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు ప. 3—30 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

పని పేరు	కంట్రాక్టు క్లాసు	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము డిపాజిట్టు
		రు.	రు.
1. మచిలీపట్టణంలో బస్‌డిపోయార్డులో 1½" మందం బిటుమెన్‌కార్పెట్ ఏర్పాటు.	కె—2	5—10	581—
2. ఏలూరులో బస్సుడిపో యార్డులో 1½" మందం బిటుమెన్‌కార్పెట్ ఏర్పాటు.	కె—2	5—10	1,222—

టెండరు షెడ్యూల్సు, సదరు ఖరీదు ఆయన ఆఫీసులో నగదుగాగాని, మణిఆర్డరుద్వారాగాని చెల్లించి 15—12—63 నుంచి విజయవాడ, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు యింజనీరునుంచి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివు యింజనీరు,
విజయవాడ.

ఆదర్శసాధనే కాంగ్రెసుగమ్యం

ఖమ్మం సభలో ప్రముఖుల సందేశాలు

ఖమ్మం, డిసెంబరు 20:— ఖమ్మం సమితి ప్రాంతీయ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం యూసుఫ్య వాగులవంచ గ్రామంలో జరిగింది. సమావేశానికి సమితి ప్రాంతంలోని 30 గ్రామాల నుండి కార్యకర్తలు వచ్చారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెలంపల్లి రామచంద్రయ్య ఈ సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు.

అనంతరం శ్రీ ఏ. ఉపేంద్రరెడ్డి భవనంలో కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సుమారు వేయిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి శ్రీ కె. అనంతరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రాంతీయ పరిస్థితులు, ప్రజాసమస్యలను గురించి శ్రీయుతులు తయ్యాస విశ్వయ్య, అమీన గోపాలకృష్ణమూర్తి, పల్లా లక్ష్మీనారాయణ, బల్లా గోపయ్య, బి. లాల్‌సింగు, నెల్లూరు వెంకయ్య ఇంకా కొందరు ప్రసంగించారు.

శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ ''ఏపార్టీవాళ్లు ఏంచేస్తున్నారన్న ఆలోచన మన కక్కరలేదనీ, మన కార్యక్రమమును గురించి మనం చేస్తూండడమే ముఖ్యం అనీ అన్నారు. కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాల మూలంగా ఆయా ప్రాంతాలలో కాంగ్రెస్ బలహీనమౌతున్నదనీ అయినా ఇతరపార్టీలు ఏవిధంగానూ కాంగ్రెస్‌ను ఏమి చేయలేవనీ ఆయన నొక్కివక్కాణించారు.

జిల్లా కాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ ''సమితులు, కమిటీలలో అధికారిక పదవులు సంపాదించడంతోనే తమపని, కృషి ముగిసినట్లు, తమ్ముతామే సర్వాధికారులుగా భావించడం చూస్తున్నామనీ, ఇది చాలా విచారకరమైన విషయమనీ ప్రజాసన్నిహిత్యంలేకపోతే ఆవ్యక్తి రెండవసారి అలాంటి పదవులకు ఎన్నుకోబడడం జరగదని గుర్తుంచుకోవాలని అన్నారు.

శ్రీ కె. అనంతరెడ్డి ప్రాంతీయపరిస్థితులు వివరిస్తూ అవసర కార్యక్రమాలు నిర్వహించడానికి సంస్థపరంగా అర్హులైన జంగుకమిటీ అవసరమని సూచించారు.

ఖమ్మం సమితి ప్రాంతీయ కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన వాగులవంచ గ్రామంలో బహిరంగ సభ కూడా జరిగింది. సభకు శ్రీ చింతనిప్పు లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. (మ. వి)

బేతవారపుపేట సమితిలో ఇరిగేషన్, రోడ్లసౌకర్యాలు

కర్నూలుపరిషత్ చైర్మన్‌కు అభ్యర్థన

బేతవారపుపేట, డిసెంబరు 20:— కర్నూలుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి (యం. ఎల్. సి.) బేతవారపుపేట, పంచాయతీసమితి ఏరియాలో 1963 డిసెంబరు 16 తారీకున వాగులవరము, కొకర్ల, మాగుటూరు, యాచవరం, ఉలగాపురము గన్నెపల్లె, వెలగలపాయ గ్రామాలను పర్యటించారు. వారి వెంట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చప్పిడి వెంగయ్య, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ నాన్నప్ప, అసిస్టెంట్ ఇంజనీర్ వున్నారు.

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డికి ప్రాంతీయ ఇరిగేషన్ వడుపాయాలు యాచవరం గ్రామంలో నూతనంగా స్థాపింపబడిన మాధ్యమికపాఠశాల అభివృద్ధి గురించి, వాగులవరం నుంచి వెలగలపాయకు కంకరరోడ్డు నిర్మాణం గురించి వినతి పత్రాలు సమర్పించబడినవి. యాచవరం గ్రామములో వూరేగింపు, సభ ఏర్పాటు చేయబడినవి. సభకు శ్రీ చప్పిడి వెంగయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వెంగయ్య లోయలో ప్రజల కత్యంత అవసరమైన రోడ్డుగురించి ప్రస్తావించి జిల్లా పరిషత్తు ఆర్థిక సహాయం అర్థించారు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రజల కోర్కెలన్నీ సాకల్యముగా విని, రోడ్డు సత్వర నిర్మాణము గురించి చర్యలను తీసుకొంటానని చెప్పారు. కొకర్ల బుర్రకథ దళమువారు పంచవర్ష ప్రణాళిక గురించి బుర్రకథ చెప్పారు.

శ్రీ పి. ఎల్. ఎన్. రాజు కాంస్య విగ్రహం

స్థాపనకు సన్నాహం

విజయనగరం, డిశంబరు 20:— ఇక్కడి కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీపూసపాటి లక్ష్మీనరసింహరాజు 30 ఏండ్లుగా సహకార రంగంలో చేస్తున్న కృషికి కృతజ్ఞతా చిహ్నంగా స్థానిక సహకారబ్యాంకు ప్రాంగణంలో ఆయన కాంస్యవిగ్రహం నెలకొల్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ లోహప్రతిమను సుప్రసిద్ధ చిత్రకళావేత్త శ్రీ ఏ. పైడిరాజు నిర్మిస్తున్నారు. దీనికి 22 వేల రూపాయలు వ్యయం అంచనా వేయబడింది.

శ్రీ పి. ఎల్. ఎన్. రాజు రాష్ట్ర రాజకీయ రంగానికి కూడా చిరపరిచితులు. అవిభాజ్య మదరాసు రాష్ట్రంలో వీరు కొంతకాలం కాంగ్రెస్ శాసనసభాపక్షం ఉపనాయకులు. స్వతంత్రం సిద్ధించిన తరువాత ఏర్పడిన భారత రాజ్యాంగ నిర్ణయసభలో సభ్యులు. ఇప్పుడు శ్రీ రాజ వయస్సు సుమారు ఎనుబది సంవత్సరాలు.

మున్సిపల్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వాసుదేవన్

పాలకొల్లు, డిసెంబర్ 17:— మున్సిపల్ పరిపాలనాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. వాసుదేవన్ ఈ మున్సిపాలిటీని సందర్శించారు. మార్కెట్ స్థలాన్ని, పాఠశాలలను, తదితర సంస్థలను, తక్కువ ఆదాయం గలవారి గృహాలకు కేటాయించిన స్థలాలను ఆయన తనిఖీచేశారు.

మున్సిపాలిటీ ఆదాయాభివృద్ధికి, పట్టణాభివృద్ధికి శ్రీ వాసుదేవన్ పెక్కు సూచనలు చేశారు.

చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు, కమిషనర్ శ్రీ గోపాలకృష్ణయ్య ఆయనకు స్వాగతం చెప్పారు. (మ. వి.)

గీతాపట్టప్రదానోత్సవం

గుంటూరు, డిసెంబరు 21:— విజ్ఞాన విపర్ధనీ పరిషత్ పక్షాన జరుపబడిన భగవద్గీతా పరీక్షలలో జయమందిన అభ్యర్థులకు పట్టప్రదానం చేయడానికి బహుమతి ప్రదానోత్సవం అరండలుపేటలోని మోహనరంగనాయక స్వామి ఆలయములో గుంటూరు జిల్లాకలెక్టర్ శ్రీ ఏ. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి వివిధ కేంద్రాలనుండి 300 మంది హాజరైనారు. అధ్యక్షులు ఈ పరిషత్తు చేసే గీతాప్రచారం కొనియాడదగినదని తల్లిదండ్రులు, తమ పిల్లలను ఈ పరీక్షలకు పంపుచుండాలని సూచించిరి, దీని కనుబంధంగా ఆంధ్రదేశమంతటా అనేక కేంద్రాలు ఏర్పడి దీనిని గీతా విశ్వవిద్యాలయంగా రూపొందించాలని సూచించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీమాన్ వి. వి. నరసింహాచార్యులు పరిషత్ ఆశయాలను పరిషత్తు గావిస్తున్న గీతా సంస్కృత భాషాసేవను తమ నివేదికలో వివరించారు.

ఈ పరిషద్గురుకుల బాలబాలికలు ''గీతా సందేశము'' నాటిక ప్రదర్శించారు. ఆయా కేంద్రములనుండి వచ్చిన గీతా గురువులకు పరిషత్తువారు సన్మానం చేశారు.

పరీక్షలలో గెలుపొందిన బాలబాలికలకు, ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి మధ్యశ్రీ కాశీ కృష్ణాచార్యులు ఆశీర్వచనాలతో పట్టములు, బహుమతులు అందజేశారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ కేసముద్ర సుబ్బారావు నాటికలో పాల్గొనిన బాలబాలికలను పరిచయం చేసిపిమ్మట వారికి రజితపాత్రలు బహూకరింపబడినవి.

ఇటీవల గుంటూరులో గీతా పట్టప్రదానోత్సవం సందర్భంగా ప్రదర్శింపబడిన 'గీతా సందేశం' నాటికలో నటించిన బృందం. మధ్య, శ్రీ కాశీ కృష్ణాచార్యులు గుంటూరు జిల్లా కలెక్టరు. శ్రీనివాసాచారి, వారి సతీమణి కూడా ఈచిత్రంలో ఉన్నారు

'నిజాయితీ, కృషి నిరూపిస్తేనే అదనపు సౌకర్యాలు'

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హితవు

విజయపురి, డిసెంబరు 20:— కార్మికులలో ముఠాలు వుండటం హానికరమనీ, కార్మికులు రాజకీయాలకు, దూరంగా వుంటూ సామరస్యం కుదుర్చుకుని ఐక్యంగా పనిచేసిన నాడే దేశం త్వరితగతిన అభివృద్ధి చెందగలదనీ విద్యుత్తు శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తనకు నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి చేసిన సన్మానసభలో సలహాలు యిచ్చారు. ఆయన యింకా యిలా అన్నారు:

''ఇక్కడ పనిచేసే కార్మికులుగాని, ఉద్యోగులుగాని తమశక్తిసామర్థ్యాలుచూపించి, చేయవలసిన పనికంటె ఎక్కువచేసి తమకు కావలసిన సౌకర్యాలు, జీతంపెంపు అడిగితే ప్రభుత్వం తప్పక అందుకు ప్రయత్నించగలదు. అంతేగాని మేము సమ్మెలు చేస్తామని బెదిరిస్తే నా హయాంలో మాత్రం మీకు ప్రయోజనం వుండదు. ప్రస్తుతం యిక్కడ నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి వంటి సమితులు వాటక సమాజమున అవసరంవుంది. వాటిద్వారా వినోదమేకాక జాతికౌన్నత్యాన్ని, సంస్కృతినీ అభివృద్ధి పరచుకోవచ్చు.''

సమితి అధ్యక్షుడు శ్రీ చివుకుల వెంకటేశ్వర్లు, శ్రీ సుబ్బారెడ్డి సేవాతత్పరతను ప్రశంసించారు. శ్రీ జి.వి. నరసింహారావు, ఎడిషనల్ సెక్రటరీ అధ్యక్షత వహించారు. సమితి కార్యదర్శి శ్రీ యస్. జె. వరసింహారావు నివేదిక సమర్పించారు.

శ్రీగోలి వెంకటరామయ్య శ్రీసుబ్బారెడ్డిపై ''పంచరత్నాలు'' చదివారు. అమలాపురం తాలూకా విట్టలా బదర్సువారి వివిధరకముల వినోద ప్రదర్శనల అనంతరం వందన సమర్పణలో సభముగిసింది.

ఎన్. జి. ఓ. ల జీతాల పెంపు ఆవశ్యకత

తాడేపల్లిగూడెం సభలో శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగం

తాడేపల్లిగూడెం, డిశంబరు 21:— పెరుగుతున్న అధికధరలు దృష్ట్యా యన్. జి. ఓ. లకు జీతం నెలకు కనీసము పది రూపాయలయినా పెంచవలసిందని లీవు బోనసు స్కీము వర్తింపజేయవలెనని, కంపెన్సేటరీ అలవెన్సు అన్ని ప్రదేశములకు వర్తింపజేయవలెనని ''శ్రీ ఎ. శ్రీరాములు (ఆంధ్రరాష్ట్ర యన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు) యిక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకాసంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. లక్ష్మణరావు రు. 200—లు రాష్ట్ర సంఘమునకు విరాళము అందించారు. జిల్లాసంఘం అధ్యక్షుడు శ్రీ కె. బాపిరాజు మాట్లాడారు. (మ. వి.)

పోలవరంతాలూకా ఎన్. జి. ఓ. సంఘ వార్షికోత్సవం

కొయ్యలగూడెం, డిశంబరు 21:— పోలవరం తాలూకా యన్. జి. ఓ. సంఘ వార్షికోత్సవం పోలవరంలో జరిగింది. శ్రీ ఎ. నరసింహం జెండా ప్రతిష్ఠ చేశారు. శ్రీ కె. బాపిరాజు (జిల్లా సంఘాధ్యక్షులు) అధ్యక్షతను సభ జరిగినది. శ్రీ ఎ. శ్రీరాములు (రాష్ట్రసంఘం అధ్యక్షులు) సభను ప్రారంభించారు. కరువుబత్తెం పెంచాలని, లీవు బోనసువ్వాలనియు అనారోగ్య ప్రదేశాలలో అలవెన్సు ఇవ్వాలనియు ప్రభుత్వమును కోరుతూ పలువురు ఉపన్యసించారు.

పోలవరం సమితివారు ''ఆడది'' నాటిక ప్రదర్శించారు. రాష్ట్ర సంఘానికి రు. 201—లు విరాళమివ్వబడినది.

కొయ్యలగూడెంలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సభ శ్రీ ముంకర దశరథరామయ్య (బి. డి. ఓ.) అధ్యక్షతను జరిగింది. శ్రీ తలారి సుబ్బారావు ఉపన్యసించారు. శ్రీ ఎ. శ్రీరాములు (రాష్ట్ర సంఘ అధ్యక్షుడు) సభను ప్రారంభించారు. పలువురు ఉపన్యసించారు. కొయ్యలగూడెం బ్లాక్ ఎన్. జి. ఓ. సంఘం తరపున కార్యదర్శి రు. 116—00 లు రాష్ట్ర సంఘానికి విరాళమిచ్చారు. అనంతరం తేనీటివిందు జరిగినది. గోపాలపురం బ్లాక్ ఎన్. జి. ఓ. ల సంఘం సభలో శ్రీ ఎ. శ్రీరాములు (రాష్ట్ర సంఘం అధ్యక్షుడు) ఉపన్యసించారు.

నిర్బంధంగా కుటుంబ నియంత్రణ

గోపన్నపాలెం మహిళల శిక్షణకేంద్రంలో సూచన

ఏలూరు, డిసెంబరు 18:— భారతదేశం అధికంగా అభివృద్ధి చెందాలంటే, కుటుంబ నియంత్రణను నిర్బంధం చేయడం అవసరమని శాసనసభ్యుడు, పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎ. బాపినీడు 15 వ తేదీని గోపన్నపాలెంలో కుటుంబ నియంత్రణలో మహిళలకు ఏర్పాటు చెయ్యబడిన శిక్షణకేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో వక్కాణించారు.

ఈ శిక్షణకేంద్రం భారతసేవక్‌సమాజ్ ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడింది. జీవన ప్రమాణం పెరగడానికి ఆహార సమస్యాపరిష్కారానికి జనాభా పెరుగుదలను నిరోధించాలని ఆయన చెప్పారు. కుటుంబనియంత్రణనిర్బంధించాలని, ముగ్గురు నలుగురు బిడ్డలు పుట్టిన తరువాత ప్రతి పురుషునికి వాసెక్టమీ ఆపరేషన్ చేసి తీరాలని ఆయన అన్నారు. గ్రామాలలో అనధికార సంస్థలు కుటుంబ నియంత్రణ ప్రచారం చురుకుగా సాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్లు నాయకత్వం వహించాలని కోరారు.

ప్రయివేటు డాక్టర్లకు ఈ విషయంలో ప్రోత్సాహమివ్వడంకోసం ఆపరేషన్‌లు చేసినందుకు పదిరూపాయలు సబ్సిడీ యివ్వదగునన్నారు. ప్రజలు పొదుపు అలవాటు చేసుకొని నేషనల్ సేవింగ్సులో డబ్బు దాచుకోడం అలవాటు చేసుకోవాలని కూడా ఆయన సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన దెందులూరు సమితి అధ్యక్షుడు శ్రీ వి. మల్లికార్జునరావు కుటుంబ నియంత్రణను సర్వవిధాలా ప్రోత్సహించడం అవసరమన్నారు.

జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ జి. వి. ఎస్. నాగభూషణరావు కుటుంబ నియంత్రణ పద్ధతులను తెలియజేశారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ డి. శాంతాదాసు స్త్రీలు శ్రద్ధతో, ఉత్సాహంతో ఈ ఉద్యమ సాఫల్యానికి తోడ్పడాలని కోరారు. స్త్రీలు ఆపరేషన్‌లు చేయించుకోవాలన్నారు.

శ్రీయుతులు యం. బాపినీడు (భారత్ సేవక్ సమాజ ప్రాంతీయ కార్యదర్శి) ఎస్. గోపాలకృష్ణమూర్తి (ప్రజాసంబంధ శాఖాధికారి) కూడా ప్రసంగించారు.

ఇంతకుముందు శ్రీమతి కోటపర్తి శివకేశవ సత్యవతి సభికులకు స్వాగతం చెప్పారు.

రాయలసీమలో తాటి పరిశ్రమల శిక్షణాలయం

విడదవోలు, డిసెంబర్ 20:— కడపజిల్లా రాజంపేటలోనిడదవోలులో విశ్వాఖ్య రాష్ట్ర తాటిబెల్లం శాఖవారు తాటిపరిశ్రమల శిక్షణాలయం ఇటీవల స్థాపించారు.

ఈ శిక్షణాలయంలో ప్రస్తుతం తాటి, ఈతఆకు పరిశ్రమ మాత్రమే ఏర్పాటు చేయడమైనది. ప్రథమంలో తొమ్మిది మంది స్త్రీలను ఈ శిక్షణాలయంలో చేర్చుకొన్నారు.

ఈ సందర్భంలో శిక్షణాలయ ఆవరణలో బహిరంగ సభ జరిగినది. సభకు అనేకమంది ప్రభుత్వోద్యోగులు, స్థానిక కోపరేటివ్ బ్లాకు సిబ్బంది స్త్రీలు వచ్చారు. సభకు రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ డి. వి. చలపతి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ఫెడరేషన్ డిప్యూటీరిజిస్ట్రారు కార్యదర్శి శ్రీ కోనాలగిరిరెడ్డి తాటి పరిశ్రమల శిక్షణాలయానికి ప్రారంభోత్సవం చేశారు. అల్పాహార విందుతో సభ ముగిసింది.

సభాధ్యక్షులు శ్రీ చలపతి మాట్లాడుతూ శిక్షణ పూర్తి అయిన పిమ్మట విద్యార్థినులు ఆ యా పరిశ్రమలలో వస్తువులను తయారుచేసి జీవనోపాధిని కలుగు చేసుకోవాలన్నారు. శ్రీ గిరిరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణాలయంలో మొదటిజట్టులోనివారు శిక్షణ పొందిన మీదట మరికొందరు స్త్రీలు కూడా దీనిని చేర్చుకుని ముందుకు రాగలరన్నారు. అందుచేత దీని విజయమంతా మొదటి జట్టులోనివారి మీదనే ఆధారపడి వుందని, వారు దీనిని సద్వినియోగపరచుకోవాలని అన్నారు. అధ్యక్షుని వందనముతో సభ ముగిసింది. (మ. వి.)

అనకాపల్లి బాలబాలికలకు వైజ్ఞానిక పోటీలు

అనకాపల్లి, డిసెంబర్ 20:— అనకాపల్లి రామ బాలానంద సంఘం వారు తమ ఆధ్వర్యమున 5—15 సంవత్సరాల మధ్య వయస్సుగల పట్టణ బాలబాలికలకు 1964 మార్చి మొదటివారంలో ఆటలు, వ్యాసరచన చిత్రలేఖనము, దస్తూరి, కథారచన, ముగ్గులు, పద్యపఠనములలో పోటీలు జరుపుటకు నిశ్చయించారు. అభ్యర్థులు తమ పేర్లు 1964 ఫిబ్రవరి 15 వ తేదీలోగా నమోదు చేయించు కోవాలి. వివరాలకు: శ్రీ కె. ఎ. శర్మ, ప్రధాన కార్యదర్శి, బాలానందం ఆఫీసు, శాఖవీధి, అనకాపల్లి—వారితో సంప్రదించవచ్చు.

ఒకనికి మరణశిక్ష, ముగ్గురికి జీవితఖైదు

రావులపాలెం హత్యకేసులో రాజమండ్రి జడి తీర్పు

రాజమండ్రి, డిసెంబర్ 18:— రాజమండ్రిఅడిషనల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్సుజడ్జి శ్రీ ఎం. సత్యనారాయణ, రావులపాలెం హత్యకేసులో తీర్పుచెబుతూ మల్లిడి పెద్దసత్తిరెడ్డి, మల్లిడి వీరిరెడ్డి, మల్లిడిమూలారెడ్డిలకు యావజ్జీవ కారాగారం, మల్లిడి చినసత్తిరెడ్డికి మరణశిక్ష (ఇండియన్ పీనల్‌కోడ్ 302, 307, 323, 324 సెక్షన్ల ప్రకారం) విధించారు. మల్లిడి మూలారెడ్డి వయసు 19 సంవత్సరాలయినందున ప్రభుత్వానికి సిఫారసుచేశారు. వీరు రావులపాలెంనివాసే అయిన కొవ్వూరి వీరిరెడ్డిని చంపి రన్నది అభియోగం.

ప్రాసిక్యూషన్ కథనం: మల్లిడి పెదసత్తిరెడ్డి తక్కిన ముగ్గురుముద్దాయిలయిన చినసత్తిరెడ్డి, మూలారెడ్డి, వీరిరెడ్డిలకుతండ్రి. మృతుడైన కొవ్వూరి వీరిరెడ్డి భావమరుదులు సత్తి సత్తిరెడ్డి, సత్తి సూరిరెడ్డి, సత్తి వీరిరెడ్డులు. ముద్దాయిల ఇరుగుపొరుగు అవటం చేత, వారి తల్లి ఏడాదిక్రితం మరణించటంవల్ల, ఇల్లుఖాళీచేసి ముద్దాయిల ఇంట్లో కాపురం ఉన్నారు. ఒకనాడు ముద్దాయిలలో ఒకడైన మల్లిడి వీరిరెడ్డి మృతునిభావమరిది సత్యసూరిరెడ్డి భార్యతో అసభ్యంగా ప్రవర్తించబోయినందున వారు వెంటనే ముద్దాయిల ఇల్లు ఖాళీచేసి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఉభయపక్షాల మధ్యపర్ధాలు, కార్పణ్యాలు పెరిగి చిన్నచిన్న సంఘటనలు జరుగుతూ ఉన్నాయి.

జరిగిన జూలై నెల నాల్గవతేదీ రాత్రి సుమారు 7 గంటలప్పుడు రెండుకుటుంబాలలో స్త్రీలు పోట్లాడుకోవటం ఆరంభలో మొదటి ముద్దాయి 18 ఏళ్ళకూతురు లక్ష్మి నేలమీద పడిపోయింది. ముద్దాయిలకు, ఇంటికొచ్చాక ఈ సంగతి తెలిసి కర్రలుచేసుకుని సత్తి సత్తిరెడ్డి ఇంటిమీద దాడిచేశారు. కొంతమంది గ్రామస్థులు కలుగచేసుకుని ముద్దాయిలను పంపివేశారు. హత్యచేయబడిన కొవ్వూరి వీరిరెడ్డి విషయం తెలుసుకుందామని వచ్చి సత్తి సత్తిరెడ్డి అరుగుమీద కూర్చుని మాట్లాడుతుంటూ ఉండగా ముద్దాయిలు కర్రలు, కత్తి, బల్లెములతో వచ్చారు. మల్లిడి వీరిరెడ్డి సత్తి సత్తిరెడ్డి నెత్తిమీద ఒకదెబ్బ వేశాడు. మల్లిడి చినసత్తిరెడ్డి బాకుతో పొడిచాడు. మల్లిడి పెద్దసత్తిరెడ్డి బల్లెంతో వీపుమీద పొడిచాడు. దాంతో సత్తి సత్తిరెడ్డి నేలపై పడిపోయాడు. అప్పుడు హత్యచేయబడిన కొవ్వూరి వీరిరెడ్డి సత్తిరెడ్డిపై పు రక్షణార్థం రాగా ముద్దాయిలలో మల్లిడి పెదసత్తిరెడ్డి వావివెన్నులో రెండు మాట్లు బల్లెంతో పొడిచాడు. మల్లిడి చినసత్తిరెడ్డి బాకుతో మూడుమాట్లు పొడిచాడు. కొవ్వూరి వీరిరెడ్డి వెంటనే నేలపై కొరిగి అక్కడికక్కడే మరణించాడు. సత్తి సత్తిరెడ్డిభార్య కాసులు దెబ్బలుతిన్నవారికి మంచినీళ్లు తేగా ఆమెను కొట్టారు. పడిపోయిన సత్తి సత్తిరెడ్డిని మళ్లీకర్రలతో కొట్టారు.

మరణశిక్ష పడ్డ ముద్దాయి మల్లిడి చిన్నసత్తిరెడ్డి ఆసికట్లో అందరినీ తాను కొట్టానన్న పై విషయం నిజమేననీ, అయితే ఆసికట్లో ఎవరికి ఏం దెబ్బలు తగిలాయో తాను గమనించలేదనీ చెప్పాడు.

అడిషనల్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్ శ్రీ కె. ఎస్. హరిశ్చంద్రుడు ప్రాసిక్యూషన్ నడపగా, శ్రీ ఎస్. రామలింగ మొదలియార్ శ్రీ ఎస్. కె. హనుమంతరావు, శ్రీ కె. నాగేశ్వరరావు ముద్దాయిల తరపున వాదించారు.

బందరులో భారత - అమెరికా మిత్రమండలి

బందరు, డిసెంబర్ 16:— బందరు పట్టణ ప్రముఖుల సమావేశం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డి. సుబ్బారావు అధ్యక్షతను 12వ తేదీని జరిగింది. సభలో భారత—అమెరికా మిత్రమండలి స్థాపింపబడింది. మండలికి దిగువ పేర్కొన్నసభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ యం. శేషగిరిరావు అధ్యక్షుడు, రెవరెండ్ ఫాదర్ వెంటురిన్, శ్రీ విన్నకోట ధర్మారావు నాయ్డు ఉపాధ్యక్షులు. శ్రీ ఆర్. కె. మాధవ్, శ్రీ పి. వి. నారాయణరాజు—కార్యదర్శులు. శ్రీ రామకృష్ణ—సంయుక్తకార్యదర్శి. శ్రీ టి. సత్యనారాయణమూర్తి—కోశాధికారి. శ్రీ ఎస్. పి. శాస్త్రి— మాస్టర్‌ఆఫ్ సెరిమోనీస్. శ్రీ టి. విఠలరావు పెన్ మాస్టర్. శ్రీయుతులు డాక్టర్ డి. సుబ్బారావు, కంచి శేషగిరిరావు, వి. వి. నరసింహారావు, పి. సీతారామరావు, బి. సూర్యచంద్రరావు, వి. చంద్రశేఖరరావు—డైరెక్టర్లు.

సమావేశం ప్రారంభంలో సభికులెల్లరును నిలబడి కెన్నెడీ మరణానికి సంతాపం ప్రకటించారు.

ఖాదీబోర్డు పరిశీలక బృందం నివేదిక

ఫిబ్రవరిలో సమర్పిస్తారని చైర్మన్ శ్రీ నరసింహం వెల్లడి

గుంటూరు, డిసెంబర్ 19:— తృతీయ ప్రణాళికలో ఇంతవరకు సాధించిన విజయాలను అంచనావేసి, నాలుగవ, అయిదవ ప్రణాళికలో అమలుపర్చదలచిన పథకాలను రూపొందించడానికి రాష్ట్రంలో పర్యటిస్తున్నామని నేడిక్కడ ఖాదీబోర్డు పరిశీలక బృందం చైర్మన్ శ్రీ సి. నరసింహం పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ బృందం పెదరావూరు, యడ్లపల్లి, బుర్రిపాడు, తెనాలి సందర్శించి, ఖాదీ వ్యాపారాన్ని, తేనె పరిశ్రమ కేంద్రాలను, అంబర్ స్పిన్నింగ్ కేంద్రాన్ని సందర్శించింది. ఈ బృందం నిన్న సాయంకాలం మంగళగిరి వెళ్లి, అక్కడ చర్చలు జరిపింది.

రాయలసీమ, తెలంగాణ, సర్కార్ జిల్లాలకు సంబంధించిన పద్నాలుగు గ్రామ పరిశ్రమలకు ఈ పథకం వర్తించగలదని శ్రీ నరసింహం చెప్పారు. ఈ పథకం జాతీయ ప్రణాళికలో ఒకభాగమని అన్నారు. నాలుగవ ప్రణాళికలో దేశానికి ఇందుకై రు. 93 కోట్లు కేటాయిస్తారని, ఆంధ్రప్రదేశ్‌కు పదికోట్ల రూపాయలు రాగలవని పేర్కొన్నారు.

ఖాదీ ఉద్యమం దెబ్బతిన్నదని, ప్రభుత్వ సబ్సిడీపై ప్రధానంగా ఆధారపడుతున్నదని ప్రజలలో, ముఖ్యంగా మేధావులలోగల భావాన్ని పోవాడాలని స్వామి రామానందతీర్థ అభ్యర్థించారు.

ఈ పరిశీలక బృందం తన నివేదికను ప్రభుత్వానికి ఫిబ్రవరి మధ్యలో సమర్పించగలదని శ్రీ నరసింహం చెప్పారు.

పడుగురాళ్ల సమితి బడ్జెట్ వివరాలు

పిడుగురాళ్ల, డిసెంబరు 20:— పిడుగురాళ్ల పంచాయతీసమితి బడ్జెట్ సమావేశం శ్రీ వందేల ఆంజనేయులురెడ్డి అధ్యక్షతన జరిగింది. సమితి 1963—64 సంవత్సరమునకు సవరణ బడ్జెటు క్రింద రు 14,68,700లు 64—65 సంవత్సరమునకు బడ్జెటు అంచనా క్రింద రు 10,71,720 లు ఆమోదించబడింది. 63—64 సంవత్సరములో రోడ్ల నిర్మాణమునకు రు 1,55,170—లు, మంచినీటిబావుల కొరకు రు 1,58,300—లు, పాఠశాలభవనముల నిర్మాణమునకు రు.66,350 చిన్ననీటివనరుల క్రింద రు 99,100—లు కేటాయించ బడినది.

తెనాలి నగలవర్తకుని మృతి

తెనాలి, డిసెంబర్ 20:—తెనాలిలో ప్రముఖ నగల వ్యాపారులు శ్రీ కాకుమాను సూర్యనారాయణ శుక్రవారం రాత్రి ఇక్కడ స్వర్గస్థులైనారు. వీరి వయస్సు 57 సంవత్సరాలు. కొన్నాళ్లుగా సుస్తీగా వున్నారు. వీరికి భార్య, అయిదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు.

శ్రీ సూర్యనారాయణ మరణానికి విచారసూచకంగా పట్టణంలోని అన్ని బంగారు, వెండి దుకాణాలు ఆదివారంనాడు మూసి వేశారు.

బోధన భాషగా హిందీకి ప్రాధాన్యం

వరంగల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎల్. ఎస్. శర్మ సూచన

వరంగల్, డిసెంబరు 18:— ''హిందీ జాతీయభాషగా సర్వత్రా వ్యవహరించడం ప్రారంభించవలసినదే. అంతేకాదు. కాలేజీలలో, యూనివర్సిటీలలో విద్యాబోధన హిందీద్వారా జరగవలసినదే'' అని వరంగల్ ఈవెనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎల్. ఎస్. శర్మ మొన్న సాయంకాలం యిక్కడ లయన్స్‌క్లబ్‌లో ప్రసంగిస్తూ సూచించారు.

హిందీభాష నిత్య వ్యవహారంలో వాడుతున్న జనాభా 12 కోట్లు అని ఆయన చెప్పారు.

భారతదేశంలోని ప్రధానమైన 14 భాషలతో సాంకేతిక పదాలు హిందీలోనే కొల్లలుగా వున్నవని శ్రీ శర్మచెప్పారు. ఉర్దూ భారతీయభాష అనేమాట నిజం. ఇది దక్కన్‌లో పుట్టింది. ఉర్దూభాష హిందీలో భాగంగానే పరిగణింపబడుతున్నదని కూడా ఆయన అన్నారు.

త్రిభాషాసూత్రం ఆమోదించి, భాషా విషయమై వాదానికి స్వస్తిచెప్పడం ఉచితమని ఆయన సలహా యిచ్చారు.

కాలేజీ చదువులలో హిందీ బోధనభాష కాదగునని, ఇంగ్లీషు రెండవభాషగానే వుండదగునని ఆయన హితవు పలికారు.

సభకు డాక్టర్ నరేంద్ర స్వరూప్ అధ్యక్షత వహించారు. (మ. వి.)

కార్మికసంఘ ధర్మ గ్రంథాలయ స్వర్ణోత్సవం

విజయవాడ, డిసెంబర్ 20:— కార్మిక సంఘ ధర్మ గ్రంథాలయ 'స్వర్ణోత్సవ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిన వెంకటస్వామి ఇలా వ్రాస్తున్నారు:

''విజయవాడలో కార్మికజన సంక్షేమాభివృద్ధికి కొత్తపేటలో స్థాపించబడిన శ్రీ కార్మిక సంఘ ధర్మ గ్రంథాలయానికి 50 ఏళ్ళు పూర్తి కావస్తున్నది. ఈ సందర్భంలో గ్రంథాలయ సంఘం స్వర్ణోత్సవం 1964 జనవరిలో జరుపనెంచి ఒక కమిటీని ఏర్పాటుచేసింది. గ్రంథాలయ స్వర్ణోత్సవ చిహ్నముగా ప్రముఖ రచనలతో ''ఒక సంచిక''ను ప్రకటించుటకు నిర్ణయించి సంపాదకవర్గమును నియమించింది. గ్రంథాలయోద్యమం, దాని పరిణామం గురించి వ్యాసాల కొరకు పలువురు ప్రముఖులకు వ్రాశాము. స్వర్ణోత్సవం జయప్రదంగా జరగడానికి విజయవాడపౌరులే గాక గ్రంథాలయోద్యమాభిమానులయిన పెద్దలు ఆర్థికంగా, వ్యాసరచనద్వారా తోడ్పడవలెనిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.''

నాగయోగి దర్శనం

భీమవరం, డిసెంబర్ 20:— భీమవరం తాలూకా గరగపర్రు గ్రామములో వెంచేసివున్న నాగయోగి యీ నెల 22 వ తేదీఉదయం గం: 11—25 లకు నూతనంగా నిర్మింప బడిన ఆశ్రమ వేదికపై కివచ్చి సాయంత్రం గం: 4 ల వరకు దర్శన మిచ్చెదరని ఆశ్రమ కమిటీ తెలియజేస్తున్నది. (మ. వి.)







దక్షిణ వియత్నాంలో 30 మంది కమ్యూనిస్టుల వధ

సైగాన్, డిసెంబరు 21:— మెకాంగ్ డెల్టా ప్రాంతంలో దక్షిణవియత్నాం ప్రభుత్వదళాలు ఒక కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని చుట్టుముట్టి, 30 మంది కమ్యూనిస్టులను సంహరించినట్లు తెలుస్తున్నది. ఒక అరగంటసేపు పోరాటం కొనసాగింది. ఈ సందర్భంగా గెరిల్లాల నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ పోరాటంలో ఇద్దరు ప్రభుత్వ సైనికులకు గాయాలు తగిలాయి.

సభలు-సమావేశాలు

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం డిసెంబరు 24 వ తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు జరుగుతుంది.

పరిశ్రమలపై కంట్రోళ్లు

మరికొంతవరకు సడలించేసూచన

బొంబాయి, డిసెంబరు 21:— పరిశ్రమలపై కంట్రోలు నిబంధనలను మరికొంత వరకు సడలించగలమని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడిక్కడ అన్నారు.

16 వాణిజ్య సరుకులపై కంట్రోలును రద్దుచేస్తూ ఇటీవల చేసిన ఉత్తరువు ముందు ముందు జరుగబోయే మార్పులకు నాందికాగలదని అన్నారు. అఖిల భారత ఇంజనీరింగ్ అసోసియేషన్ 17 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సైగాన్, డిసెంబరు 21:— ఉభయ వియత్నాంలను ఏకంచేసి తటస్థ దేశంగా రూపొందించడానికి ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ మద్దతు నిస్తున్నారనే ఆరోపణపై దక్షిణ వియత్నాం విద్యార్థులు నిన్న ఫ్రెంచి రాయబార కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన జరిపారు.

ఇవి చేసి సుఖపడండి

ఈ క్రిందివి చౌకగా, సులువుగా చేసే పద్ధతులు చేతిపనులు పుస్తకంలో ఉన్నాయి.

అత్తర్లు	తిలకాలు	పంటిపోడికి	బలహీనతకు
సెంట్లు	కాటుకలు	రక్తస్రావసేవి	అజీర్ణానికి
పోమేడ్లు	పువ్వులు	దంతపేస్టులు	ఆకలికి
హేరాయిల్సు	వార్నీషులు	మూలశంకకు	విషాల విరుగుళ్లు
అగరొత్తులు	పౌడర్సులు	గుండెజబ్బుకు	వాత పైత్యాలకు
సిరాలు	మొటిమలకు	శరీర నొప్పులు	ఇంకా చాలా రకాలు

చేతిపనులు ధర రూ. 3—50. పోస్టుఖర్చు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టులో మీకో-పుస్తకం పంపబడును.

కమ్యూనిస్టు దేశాలకు అమెరికా గోధుమ విక్రయం సమస్య

సెనెట్, ప్రతినిధుల సభసభ్యుల నిర్ణయం

వాషింగ్టన్ డిసెంబరు 22:— అమెరికా నుంచి కమ్యూనిస్టు దేశాలు గోధుమ కొనుగోలుకు అరువు సౌకర్యం యివ్వరాదన్న సమస్యపై అభిప్రాయభేదాలు రేగడంతో అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు నిన్న రాజీమార్గాన్వేషణకు పూనుకొన్నారు.

ఇంతకుముందు ప్రతినిధుల సభలోను సెనెట్ లోను కూడా సభ్యులు భిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు.

కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్యానికి ప్రభుత్వం అరువు సౌకర్యాలను నిషేధించాలన్న ప్రతిపాదనను సెనెట్ రెండుసార్లు తిరస్కరించిన పిదప ప్రతినిధుల సభ ఆమోదించింది.

అయితే ప్రతినిధుల సభ సెనెట్ ల సభ్యులు నిన్న ఉదయం పదినిమిషాలు ఈ విషయాన్ని చర్చించిన పిమ్మట రాజీ నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయం ప్రకారం ప్రెసిడెంట్ జాన్సన్ కమ్యూనిస్టు దేశాలకు గోధుమ అమ్మకం దేశానికి లాభదాయకమని భావించేపక్షాన ప్రతి బేరాన్ని గురించి 30 రోజుల లోపుగా కాంగ్రెసుకు తెలియజేస్తూ వుండే పద్ధతిని ఆ అమ్మకాలను ఆమోదించవచ్చు.

ప్రతినిధుల సభ నిన్ననే కొత్త పథకాన్ని గురించి చర్చించవలసివుంది. ఈ పథకానికి ప్రతినిధుల సభలో యింతకుముందు నెగ్గిపోయిన పథకానికి కొంచెం తేడామాత్రమే వున్నది.

తిరుపూరులో బాలికలకు సంగీతంలో పోటీ

తిరుపూరు, డిసెంబరు 21:— శ్రీ త్యాగరాజ గానకళాసమితి ఆధ్వర్యమున తిరుపూరులో 15 ఏండ్ల లోపువయస్సుగల బాల, బాలికలకు కర్ణాటక గాత్రసంగీత పోటీ ది. 19—1—64 తేదీన జరుపబడును. పోటీలో పాల్గొను విద్యార్థులు ది. 5—1—64 తేదీవరకు కార్యదర్శి మురుకుంట్ల చంద్రమౌళీశ్వర శర్మ అడ్రసుకు దరఖాస్తు పంపుకొనవచ్చును.

రేడియో

మంగళవారం - డిసెంబరు 24
శక 1885 పుష్య 3

హైద్రాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈమాసపుపాట, 7—30 సుగమ సంగీత్: గీత్, భజన్, గోదావరీ అంగార్కర్, 7—45 రాగమంజరి—డి. వి. పలూస్కర్, నారాయణరావ్ వ్యాస్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, కార్మిక భీమాపథకాలు ప్రసంగం, వై. శివశంకరరెడ్డి, ముందడుగు: అభివృద్ధి వార్తలు, 1—30 జంత్రసమ్మేళనం: నిలయ విద్వాంసుడు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 సుగమసంగీత్, 6—30 నగరవాణి: నగర శ్రోతలకుడాక్యుమెంటరీ సమీక్ష, లలితసంగీతం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 10—00 హైదరాబాద్ బివలె, 10.35 హైదరాబాద్ బివలె.

హైద్రాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వాద్యకదంబం, వీణ ధనమ్మాళ్: వీణ, టి. ఎస్. రాజరత్నం: నాదస్వరం, టి. చౌడయ్య: వయొలిన్, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, నేతి శ్రీరామశర్మ: వయొలిన్, సాయంత్రము: 6—0 హైదరాబాద్ ఎ వలె, 6—0 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 రేడియోవార్తావాహిని, 7—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 9—25 విరామసంగీతం, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే).

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: ప్రార్థనాగీతాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగము: కదంబ కార్యక్రమము, 7—30 సన్నిభాన్: సారంగి, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఎస్. రాజం, మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానం, 12—10 భారతదేశం: చైనా భూతం, 12—20 సుబద్ధ సంగీతం, 1—00 వనితావాణి, స్త్రీలకార్యక్రమము, మాతృత్వం, అడగండి చెప్తాం: కుటుంబ నియంత్రణ, ముచ్చటలు, శ్రోతల లేఖలు, 1—30 లలితసంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, సహకారసంఘాలు: చర్చ, 7—00 తె. వా., 7—30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9—25 లలితసంగీతం 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 10—35 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—55 విరామసంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, సాయంత్రము: 5—30 శ్యామలా ఆర్. రత్నం, 8—55 విరామసంగీతం, 9—00 సంగీతమాల, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎవలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎవలె, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 వయొలిన్ యుగళం: నిలయ విద్వాంసులు, 7—30 సంగీతోత్సవం, 9—40 మద్రాస్ ఎ వలె.

ఇండియా, జోర్డాన్ ల స్నేహసాన్నిహిత్యాలు

తన రాకతో మరింత బలపడగలవనె ఆశిస్తున్నట్లు జోర్డాన్ రాజు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21:—

"ఇండియాను సందర్శించినప్పుడు స్వయంగా నేను కలిగించుకొన్న పరిచయస్నేహాలు మనమధ్య యింతకుముందే నెలకొనివున్న మైత్రిని మరింతగా బలపరచగలవనే విశ్వసిస్తున్నాను' అని జోర్డాన్ రాజు తన భారతదేశ సందర్శనకుపిమ్మట ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేసిన సందేశంలో పేర్కొన్నారు.

ఇండియా తన అభ్యుదయానికి సాగించిన కృషిలో యింతవరకు సాధించిన విజయాలు తనకు అత్యధికమైన హర్షం కలిగించిందని శ్రీ హుస్సేన్ అన్నారు.

మన ఉభయదేశాల ప్రజలు తమ జీవన ప్రమాణాలను చక్కబరుచుకోవడానికే ఆశిస్తున్నారు. భారతదేశానికి నాయకత్వం వహించడంలో మీరు చూపిన విజ్ఞత దూరదృష్టి ప్రపంచంలోని ప్రజలందరికి ఉత్తేజనం కలిగించగలవనే నేను విశ్వసిస్తున్నాను. సాధ్యమైనంత త్వరలో మీరు జోర్డాన్ దర్శించగలరని, మీపట్ల, భారత ప్రజలపట్ల నాకు, నా ప్రభుత్వానికి, నా ప్రజలకు ఎంత అభిమానం వున్నదో వ్యక్తపరచగల అవకాశం కలిగిస్తారనే నమ్ముతున్నాను." అని ఆయన అన్నారు.

జోర్డాన్ రాజు సందేశాన్ని గురించి ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రకటన చేస్తూ "మీరాక మన ఉభయదేశాల మధ్యగల స్నేహసాన్నిహిత్యాలను మరింతగా వృద్ధి చెయ్యగలదు" అని పేర్కొన్నారు.

"శాంతిస్థాపనకు, జోర్డాన్ ప్రజలశ్రేయోభివృద్ధులకు మీరు చేస్తున్న కృషిని మేము హర్షిస్తున్నాము. భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున మాత్రమేగాక నేను స్వయంగా కూడా మీకు, మీ ప్రజలకు శుభాకాంక్షలందజేస్తున్నాను" అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

దేశసమైక్యతదృష్ట్యా త్రిభాషా సూత్రం

అమలుపరచడానికి శ్రీ చాగ్లా కృతనిశ్చయం

న్యూఢిల్లీ, డిసెంబరు 21:— ప్రాంతీయ భాషల అభివృద్ధికి తన మంత్రిత్వశాఖ సహాయం చేస్తుందనీ, విశ్వవిద్యాలయాల స్థాయిలో అవి బోధనా భాషలుగా అనివార్యంగా రావలసి వున్నదనీ, విద్యామంత్రి శ్రీ చాగ్లా పార్లమెంటరీ సలహా సంఘం సమావేశంలో నిన్న హామీ యిచ్చారని తెలుస్తున్నది.

అయితే, ఈ మార్పు జరగడానికి కొంతకాలం పడుతుందనీ, ప్రజలు ఈ సందర్భంగా ఓపిక పట్టాలనీ, హిందీ జాతీయ భాషగా తుదకు రూపొందగలదనీ, ఆంగ్లభాష అదనపు అధికార భాష హోదాను నిలబెట్టుకుంటుందనీ మంత్రి వివరించారు.

త్రిభాషా సూత్రాన్ని పాఠశాలలలో తప్పక అమలు పరుస్తున్నారు. తద్వారా జాతీయ సమైక్యత ఏర్పడగలదనే ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు.

హిందీ భాషాభివృద్ధికి ప్రాంతీయ భాషలలో ప్రముఖ గ్రంథాలను దేవనాగరి లిపిలో ప్రకటించాలని మంత్రి సూచించారు.

శాస్త్ర విజ్ఞానసంపట్ల శ్రద్ధాసక్తులు హెచ్చడానికి విద్యా మంత్రిత్వశాఖ వచ్చే జనవరినుంచి ఆంగ్లంలో 'సైన్స్ రిపోర్టరు' అనే మాసపత్రికను ప్రకటిస్తుందని మంత్రి తెలియజేశారు.

ఉపాధ్యాయుల గురుతర బాధ్యతలు

ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ హితవు

మధిర, డిసెంబర్ 20:— మధిర పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశంలో ప్రాంతీయ విద్యాశాఖడిప్యూటీ డైరెక్టర్ శ్రీ సర్వరాజ్ అలీ మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణలో ప్రాథమిక, ఉన్నత విద్యకు చాలా ప్రాముఖ్యమివ్వ బడిందని, ఈ స్వతంత్ర భారతావనిలో ఉపాధ్యాయుల బాధ్యతలు మెండుగాగలవని మన స్వాతంత్ర్య పరిరక్షణకు దేశాభ్యుదయానికి విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దవలసిన బాధ్యత మన ఉపాధ్యాయుల కున్నదని నుడివారు.

మన ప్రభుత్వం గడనిర్బంధ ప్రాథమిక విద్యకు తగిన ప్రాముఖ్యమిస్తున్నదని, దేశంలో వయోజనులందరు, నిరక్షరాస్యతను నిర్మూలించవలసిందని విద్యావంతులు లేకుండా ప్రపంచంలో ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని తెలిపారు.

మధిర తహశీలుదారు శ్రీ జి. నరసింహారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని అసాధారణ పరిస్థితుల దృష్ట్యా, బకాయి పడిఉన్న లాండురివెన్యూ, తక్కావీ అప్పులు మధిర తాలూకాలో ఇరువది నాలుగు లక్షలు కలవని, వీటి వసూలు నిమిత్తం ఈ తాలూకాకు అదనంగా నలుగురు డిప్యూటీ తహసీల్దారులను, పదహారు రెవిన్యూ ఇన్ స్పెక్టర్లను నియమించినదని జనవరి మొదలుకొని మార్చిలోగా పూర్తి రెవిన్యూ వసూలుకు స్థానిక పంచాయితీ అధ్యక్షులు పూర్తి సహకారమివ్వాలని, కోరారు. ప్రారంభంలో మధిర పంచాయితీ సమితి బి. డి. ఓ. శ్రీ హక్, మెడికల్ ఆఫీసరు శ్రీ విద్యాసాగర్, పంచాయితీ సమితి రివైజ్డు బడ్జెట్ తమ కార్యకలాపాలను సమీక్షించారు. సమావేశం మధిర పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ దుగ్గినేని వెంకయ్య (ఎం. ఎల్. ఏ.) అభివందన సమములతో ముగిసింది.

'గురు-శిష్య' సంబంధం

శ్రీ మురార్జీదేశాయ్ వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 21:— ఉన్నత ఆశయాలను విద్య సాధించాలంటే, ప్రాచీన కాలంలోలాగా 'గురు', 'శిష్యుల' మధ్య 'ఇచ్చి—పుచ్చుకునే' సంబంధాన్ని పునరుద్ధరించాలని ఈ ఈ మధ్యాహ్నం ఇక్కడ శ్రీ మురార్జీదేశాయ్ వక్కాణించారు.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులయూనియన్ కు శ్రీ దేశాయ్ ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోస్టు—గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఘంలో ప్రసంగించారు.

సదసద్వివేకాన్ని కలుగజేయడమే విద్య ప్రధాన లక్ష్యమని శ్రీ మురార్జీ అన్నారు. ప్రతివ్యక్తి తనలోని దుష్టశక్తులపై జయాన్ని సాధించడానికి విద్యదోహదకారి కావాలని, ప్రకృతిని జయించాలని తలిస్తే, ప్రకృతే మనలను జయించి, తుదముట్టించగలదన్నారు. పిల్లలలో సుగుణ సంపదను పెంచడానికి తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. ప్రతి విద్యార్థికి జీవితలక్ష్యం లేనిదే, ఏమీ సాధించజాలడన్నారు.

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనవచ్చా కూడదా అనే విషయంపై అవునవనిగాని, కాదని కాని చెప్పజాలనని, సమస్యలను వారు ఆకళింపు చేసుకుని సవ్యంగా వ్యవహరించడం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సంఘాలు అవసరమన్నారు. బ్రిటిష్ ఒరవడిలో విద్యాపద్ధతి కొనసాగితే అభివృద్ధిని సాధించడంగానీ, అసంతృప్తి పోవడంగానీ సాధ్యపడదన్నారు.

డిగ్రీసంపాదనతోనే విద్యాపరిసమాప్తం కాదని, వాస్తవానికి అక్కడే విద్య ప్రారంభం కాగలదన్నారు.

విద్యార్థుల సంఘాలు ట్రేడ్ యూనియన్ లుగా మారరాదని, విద్యార్థులలో ఉన్నత భావాలు ధైర్య సాహసాలు పెంచేందుకు తోడ్పడాలని అన్నారు. విద్యార్థులు అన్నివిషయాలను గురించి తెలుసుకోవాలని, అయితే రాజకీయాలలో తల దూర్చరాదని సలహా ఇచ్చారు.

ఉపాధ్యాయులు ఆధునిక విషయాలను ఆకళింపు చేసుకుని విద్యాబోధనకు గడంగాలన్నారు. విద్యార్థులు వంట పట్టించుకోడానికి వీలుకానంతగా పాఠ్య ప్రణాళికను రూపొందించడాన్ని శ్రీ దేశాయ్ విమర్శించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తూ, ఆంధ్రప్రదేశ్ లో క్రమశిక్షణతో విద్యార్థులు మెలగుతున్నారన్నారు. విద్యారంగంలో గత కొద్ది సంవత్సరాలలో రాష్ట్రం పురోభివృద్ధిని సాధించిందని, దాదాపు ప్రతిజిల్లాలో కళాశాల ఏర్పడిందని అన్నారు. అన్ని చిన్నసంస్థలను ఒకే త్రాటిమీదకు తేవడానికి విద్యార్థి సంఘం కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు.

పేదవిద్యార్థులకై ప్రత్యేకనిధిని ఏర్పాటు చేయాలని యూనియన్ కు ముఖ్యమంత్రి సూచించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారన్న ముఖ్యమంత్రి వాదంతో తామూ ఏకీభవిస్తున్నానని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి ప్రసంగిస్తూ శ్రీ మురార్జీ అనుభవజ్ఞానసంగల గొప్పవ్యక్తి అని, ఆయన సలహాలను విద్యార్థులు పాటించడం మంచిదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పోస్టు—గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. కేశవరావు స్వాగతం చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జైపాల్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభృతులు హాజరైనారు.

శ్రీ మురార్జీదేశాయ్ ఈ ఉదయం ఇక్కడకు రాగానే బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఇతర మంత్రులు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, శ్రీ ప్రభాకర్ జీ ప్రభృతులు ఘనస్వాగతంఇచ్చారు. అతిథిగృహంలో ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షుడు, తదితరులతో శ్రీ దేశాయ్ చర్చలు జరిపారు.

శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రభృతులకు తేనీటి విందు

సత్తెనపల్లి, డిసెంబర్ 20:— గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, ఖాదీగ్రామోద్యోగసంఘ డైరెక్టరు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, శ్రీ జి. వి. పున్నయ్య, యిచటికి వచ్చిన సందర్భంలో పట్టణ పంచాయితీ అధ్యక్షులు శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు అల్పాహార విందు చేశారు.

విందుకు పట్టణ ప్రముఖులు, ప్రధాన ఉద్యోగులు, సాంఘిక సంస్థలు సహకార సంఘాల పెద్దలు, న్యాయవాదులు మున్నగు ప్రముఖులు హాజరైనారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ మద్ది ఆదినారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు శ్రీ చేబ్రోలు హనుమయ్యను పూలమాలాలంకృతులను జేసి సత్కరించారు.

పొదిలి తాలూకాలో ప్రజల అవసరాలు

జిల్లాపరిషత్ అధ్యక్ష ప్రభృతుల పరిశీలన

పొదిలి, డిసెంబర్ 20:— నెల్లూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, కోట పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి, నాయుడుపేట పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కుమారస్వామిరెడ్డి, వెంకటాచలం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ దశరథరామిరెడ్డి, రాపూరుసమితి అధ్యక్షుడు శ్రీ ఆదినారాయణరెడ్డి పొదిలి పంచాయతీసమితి ఏరియాలో పర్యటించారు.

రేగలగడ్డ, అంకేపల్లి గ్రామములలో క్రొత్తగా నిర్మించిన ప్రాథమికపాఠశాల భవనాలకు శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. మల్లవరపాడు గ్రామ ఆదిఆంధ్ర పాలెమును నాయకులు దర్శించి వారికి ఇండ్లస్థల సౌకర్యమును కలుగజేయగలమని హామీ నిచ్చారు.

వారు నిర్మమాపురి గ్రామములోజరిగిన రైతు సమావేశంలో పాల్గొని రైతుల కష్టసుఖాలు తెలిసికొని వారికి తగుసలహా లిచ్చారు.

లీలాయపాలెములో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, పొదిలిపంచాయతీసమితికి క్రొత్తగా నిర్మించిన నీటివనరులకు లక్షరూపాయల గ్రాంటు కేటాయించామని, ప్రజలు ముందుకువచ్చి ఆ గ్రాంటును సద్వినియోగపరచుకోవలసిందిగా సలహా యిచ్చారు. బచ్చలకూరపాడు గ్రామంలో బహిరంగసభ జరిగింది. పొదిలి ఉన్నతపాఠశాల ఉపాధ్యాయబృందం వారికి సన్మానం చేసింది.

పొదిలి బస్ స్టాండ్ పాఠశాలలో జరిగిన బహిరంగసభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. పొదిలి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ యం. రామిరెడ్డి మాట్లాడుతూ పొదిలి తాలూకా చాల వెనుకబడినప్రాంతమని, వ్యవసాయానికి నీటివనరులులేక రైతులు చాల యిబ్బందులకు గురి అవుతున్నారని, జిల్లాపరిషత్ వారు చెరువులు మరమ్మతును, క్రొత్తచెరువులు నిర్మించుటకు, సప్లయి ఛానల్స్ త్రవ్వుటకు ఎక్కువగ్రాంట్లు యివ్వవలసిందని, పొదిలి గ్రామంలో మంచి నీటిలో ఎక్కువగా క్లోరిన్ వున్నందున ప్రజలు అనారోగ్యమునకు గురి అవుతున్నారని, దానిని నివారించుటకు సమీపమున నున్నమూసీనదినుండి వాటర్ పంపింగ్ స్కీమును ఏర్పాటుచెయ్యాలని విన్నవించారు.

కోట సమితి ప్రెసిడెంటు శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, ఈ జిల్లాలో యథార్థంగా ఏది వెనుకబడిన ప్రాంతమో తెలిసికొని, ఆ ప్రాంతాల అభివృద్ధి పరచుటకు జిల్లాపరిషత్ సమావేశాలలో గ్రాంట్లను కేటాయించుటకు దోహద మివ్వాలనుకోడమే తమపర్యటనోద్దేశ్యమన్నారు.

పరిషత్ చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి జిల్లాలోని వెనుకబడిన ప్రాంతములు అభివృద్ధిపరచుటకు తమశాయశక్తుల కృషి చేయగల నన్నారు.

సభాధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చెయ్యవలసిందిగా కోరారు.

శ్రీ యం. రామిరెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆయుర్వేదవిద్వాంసునకు బిరుద ప్రదానం

శ్రీ గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

ఉండ్రాజవరం, డిసెంబర్ 20:— పశ్చిమ గోదావరిజిల్లా ఉండ్రాజవరంలో 13వ తేదీనుంచి 16 వరకు శ్రీ ధన్వంతరి ఆయుర్వేదవైద్య గురుకులాశ్రమ విద్యాపీఠ సప్తమవార్షిక సభలు జరిగాయి. ఈ సందర్భంలో ప్రత్యేకస్నాతకసభ శ్రీ ధన్వంతరి జయంతి, పండిత సన్మానం వగైరా సభలు కూడా స్థానిక శ్రీ భారతజాతీయవైద్య మండలి ఆధ్వర్యమున జరుపబడినాయి.

ఆ సందర్భంలో శ్రీ గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (పన్నూరు—చిత్తూరుజిల్లా—ఆంధ్ర) అధ్యక్షతను మహాసభ జరిగింది. "రాజయక్ష్మ" వగైరా విషయాల గురించి ఆయన ప్రసంగించారు. "మహామహోపాధ్యాయ బిరుదమును, స్వర్ణపతకమును పండిత శాలువలుతో శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిని సభ గౌరవించింది. అదేకాలమున శ్రీ గోనెళ్ల రామమూర్తిశాస్త్రికి "వైద్యభూషణ" అను బిరుదమున్నూ, శ్రీ మట్టా వెంకటేశ్వర భాగవతారుకు "గానకోకిల" బిరుదున్నూ స్వర్ణపతకం బహూకరించి సన్మానించడమైనది.

శ్రీ వాడపల్లి లక్ష్మీనృసింహశాస్త్రి ప్రముఖులు వేదప్రవచనం కావించారు.

"దువ్వ—తణుకు—వడ్లూరు—" గ్రామములలో ఆరోగ్యప్రచారసభలు యీ వార్షికోత్సవ సందర్భంలో జరిగాయి.

పిరాట్లంక పంచాయతీ భవన నిర్మాణానికి స్టే

తెనాలి డిప్యూటీ కలెకరు ఉత్తరువు

రేపల్లె, డిసెంబర్ 20:— పిరాట్లంకపంచాయితీ సభ్యులు శ్రీ బీసాబత్తుని సత్యనారాయణ మరి కొందరు గ్రామ పంచాయితీ చట్టం 43 వ సెక్షన్ ప్రకారము పెట్టినపిటీషన్ పర్యవసానం తేలేవరకు పంచాయితీ భవన నిర్మాణం నిలుపు చేస్తూ తెనాలి డిప్యూటీ కలెక్టరు స్టేఉత్తరువులు ఇచ్చినారు. పిటీషన్ అంశాలు పంచాయితీ యేరియాలో ప్రధాన మైనరోడ్లు, మంచినీటి వసతులు లేక ప్రజలు బాధపడుతున్నారని పంచాయితీలోనిధనం మొత్తంభవనంకుఖర్చు చేయుట సరిగాదని గత నెల 30 వ తేదీ తీర్మానంచెల్లనేరదని మొదలైన అంశములుగల పిటీషన్ దాఖలు చెయ్యబడింది.

స్టేఉత్తరువులు పంచాయితీ అధ్యక్షునిపై జారీ అయినందున ప్రస్తుతానికి పనులు ఆగినవి.

పిటీషనర్ల తరపున శ్రీ మండలి సుబ్రహ్మణ్యం (అడ్వకేటు) పని చేశారు. (మ. వి.)

మా 'జెనిత్' షూటింగ్ స్టార్, రోడ్ రాకెట్ సైకిళ్లకు
ఆంధ్రప్రదేశ్ కు సోల్ సెల్లింగు ఏజంట్సుగా
మెస్సర్సు పాండురంగా ఏజన్సీస్,
చీరాల (గుంటూరు జిల్లా)
వారిని నియమించితిమని తెలుపుటకు సంతసించుచున్నాము
★
స్థానిక మరియు జిల్లా ఏజన్సీలు కావలసినవారు
పాండురంగా ఏజన్సీస్,
స్టేషన్ రోడ్, చీరాల (గుంటూరు జిల్లా)
వారిని సంప్రదించండి.
★
జెనిత్ సైకిల్ ఇండస్ట్రీస్,
9 బి, సుభాష్ మార్గ్,
ఢిల్లీ-6.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన వర్షము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా నేను గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, సేవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారిగా వ్రాసి రు. 1-25 ఎ. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూర్తిపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.



మీకు నిజంగా మంచి టీ కావలెనంటే-కొనండి



ముడీస్ రాణి సుపీరియర్ డస్ట్ టీ

కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి ప్యాకెట్ లోనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగును
ముడీస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి

క్లియర్ టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటర్

మీ యింట్లో ఎల్లప్పుడూ వేడి నీళ్లు సదుపాయమునకు దివ్యమైనది!

Kleartone



మీ యింట్లో ఒక క్లియర్ టోన్ ఎలక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటరు ఉంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ వేడి నీళ్లు లభిస్తాయి.
- అమర్చుకొనుట తేలిక
- కరెంటు ఖర్చు తక్కువ
- శాశ్వతం అడె పనిచేయును
- థెర్మోస్టాట్ కంట్రోల్ ఉండుటచే కరెంటు ఖర్చు పొదుపు అగును
- మైక్రో ఫ్లాష్ ఇంసులేషన్ ఉండుటచే వేడి నీళ్లు వేడిగానే ఉండును
- క్లియర్ టోన్ హీటర్ సర్వీసింగ్ గృహోపకరణాలను కలుగజేయును

క్లియర్ టోన్ మనుకు నేతలు ఎక్కువ తీసుకొని దీర్ఘకాలం ఉపయోగపడును.

5 గాలనుల నుండి 30 గాలనుల వరకు 7 సైజులలో లభ్యం. అంతర్భాగమైన, తెల్లని ఓవెన్-ఫైర్డ్ ఎనామెల్ మెరుగుతో.
రు. 365/- నుండి
రు. 710/- వరకు
(స్థానిక పన్నులు అదనము)

GRA
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
8092/1-2, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.
టెలిఫోన్ నెం. 74443.



నిర్దుష్టమైన నాణ్యత.... తక్కువ నిర్వహణ ఖర్చులు....

ఫానులో మీరు ఆశించే అన్ని ముఖ్య లక్షణాలు గణేశ్ డిలైట్ ఫానులలో కలవు..., నిర్దుష్టంగా పనిచేయడం, ఏండ్ల తరబడి ఇబ్బంది లేకుండా సర్వీసు, తక్కువ నిర్వహణఖర్చులు, ఇంతేకాదు గణేశ్ డిలైట్ ఫానులలో విశిష్టమైన కొత్త లక్షణాలు కూడాకలవు. ప్రతిబ్లేడు ఖచ్చితంగా శాస్త్రీయంగా డిజైన్ చేయబడిన కోణంలో అమర్చబడింది. దానిని అటు యిటు త్రిప్పి సర్దుబాటు చేయనవసరంలేదు. ప్రతి గణేశ్ డిలైట్ ఫాను అందంగా రూపొందింపబడినది. నిశ్శబ్దంగా పనిచేయును. గరిష్ట ప్రవాహంతో గాలి వీచును.

గణేశ్
డిలైట్ ఫానులు
గణేశ్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్,
64-65, నజఫ్ గఢ్ రోడ్డు, న్యూఢిల్లీ-15.

ఆంధ్రప్రదేశ్ కు సోల్ ఏజంటు:
మధుర సాల్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్,
విజయవాడ అండ్ సికింద్రాబాద్. సేల్సుడిపో: సీతారామపురం చౌక్, విజయవాడ-1.

డీలర్లు:
1. విజయ ఎలెక్ట్రికల్స్, క్లాక్ టవర్ వద్ద, కరింనగర్, ఏ. పి.
2. విజయ ఎలెక్ట్రికల్స్, ముకరంజాహి రోడ్డు, వరంగల్.
3. జీవన్ లాల్ అండ్ సన్స్ (శాంతి ఏజన్సీస్) జీవన్ లాల్ బిల్డింగు, హనుమకొండ, ఏ. పి.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉపయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802-182

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 340 విజయవాడ 24-12-1963 మంగళవారం 6 పేజీలు 8 న. పై.

64 ఏళ్ల జైలు జీవితం

గ్యానార్క్, డిసెంబర్ 23:— ఎనభై నాలుగేళ్ల వృద్ధు రిచర్డ్ హోనెక్ అరవై నాలుగేళ్ల జైలు జీవితం గడిపినపిమ్మట మోనార్క్ జైలునుంచి పెరోల్‌పై విడుదలయ్యారు కాలిఫోర్నియాలో మేనకోడలు ఇంటికి అతడు వెళ్ళనున్నారు మాజీ బడిపంతులను హత్యచేసిననేరానికి హోనెక్‌కు మొదట శిక్షపడింది.

భూ సంస్కరణల లోపాల పరిశీలనకు కేంద్రం నిర్ణయం

దీనికై ఒక సీనియర్ అధికారిని నియమించుటకు జాతీయాభివృద్ధిమండలి ఉపసంఘం ఆమోదం

—: x :—

రాష్ట్రాలు భూసంస్కరణలు అమలుపరచడంలో ఎదుర్కొంటున్న చిక్కులను తెలియపరచాలని ముఖ్యమంత్రులను శ్రీ నందా కోరగలరట

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబరు 23:— **భూ**సంస్కరణలను త్వరితగతిని రాష్ట్రాలు అమలుజరపడానికి అవసరమైన సహాయాన్ని అందజేయుటకై ఒక సీనియర్ ఆఫీసరును నియమించాలని జాతీయాభివృద్ధిమండలి భూసంస్కరణల కమిటీ నిర్ణయించింది. ఆహారవ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అమీర్ రాజాను బహుశా ఈ పదవిలో నియమించే అవకాశం కలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రాష్ట్రంలో భూసంస్కరణలు ఎంతవరకు అమలుజరిగినదీ పరిశీలించడానికై ప్రత్యేకంగా ఈ కమిటీ నియమించబడింది. దీనిని శ్రీ నందా కమిటీ అని కూడా పిలవడం కద్దు.

కేంద్రప్రభుత్వం నియమించే సీనియర్ ఆఫీసర్ వివిధ రాష్ట్రాలను దర్శించి ఎంతవరకు భూసంస్కరణలు అమలుజరిగినదీ సర్వే సాగిస్తారు. భూసంస్కరణలు అమలుజరపడంలో గల లోపాలు, ఇబ్బందులను ఆయన పరిశీలిస్తారు. దేశంలో భూసంస్కరణలకు సంబంధించిన సమాచారాన్ని ఈ అధికారి సేకరిస్తారు.

రాష్ట్రాలలో పర్యటన అనంతరం భూసంస్కరణలుగురించి సీనియర్ అధికారి నివేదికను సమర్పిస్తారు.

శ్రీ నందా అధ్యక్షతన భూసంస్కరణల ఉన్నతాధికారసంఘం తొలిసమావేశం నేడు జరిగింది. ప్లానింగ్‌కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా, ఆహారమంత్రి సర్దార్ స్వరణసింగ్, శ్రీమన్నారాయణ, శ్రీ తర్లోకసింగ్, ప్రాంతీయ మండలుల ఉపాధ్యక్షులు సమావేశానికి హాజరయ్యారు.

ఇంతవరకు కేంద్రప్రభుత్వానికి భూసంస్కరణలకు సంబంధించిన సమగ్రసమాచారం అందలేదు. అందుచేతపూర్తి సమాచారాన్ని సంపాదించడానికి సీనియర్ అధికారిని నియమించడానికి నిర్ణయించారు.

భూ సంస్కరణలు అమలుజరపుటలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న చిక్కులనుగురించి తెలియజేయవలసిందని రాష్ట్రముఖ్యమంత్రులకు త్వరలోనే శ్రీ నందా ఉత్తరాలు వ్రాయనున్నారని తెలుస్తున్నది. రాష్ట్రాలలో పర్యటిస్తున్న సమయంలో అక్కడ వున్నయిబ్బందులను గురించి తెలుసుకోవాలని ప్లానింగ్‌కమిషన్ సలహాదార్లను కోరడం జరిగింది.

భూసంస్కరణలకు సంబంధించిన సమాచారాన్ని మూడునెలలలోపల సేకరించాలని కమిటీ ఆశిస్తున్నది. మూడునెలలలో కావలసిన సమాచారాన్ని సేకరించగలిగినప్పుడు, వచ్చే జాతీయాభివృద్ధిమండలి సమావేశం నిర్దిష్టమైన నిర్ణయాలను చేయడానికి వీలుంటుంది.

నేడుజరిగిన చర్చలలో భూసంస్కరణలను సాంఘిక, ఆర్థికసమస్యగా గుర్తించాలని సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది.

భూకమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయం, నిర్దిష్టమైన కౌలురేట్లు ఏర్పాటుచేయడం, భూమిపై యాజమాన్యం, కౌలుదార్ల ఈ నాలుగు అంశాలకు ప్రాధాన్యం యివ్వాలని విశ్వసించారు.

ఇంతవరకు రాష్ట్రాలలో అమలుజరిగిన భూసంస్కరణలు సంతృప్తికరంగాలేవని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

చిత్రజగత్తు!

'ఖదర్! ఇంతకూ ఇది పద్యమా, పాటా? కథా...నవలా?...నాటకమా? వాకర్థం కావటంలేదు.'

'ఇది ఆధునిక కవిత్వం! నీకర్థం కాదు! అర్థమయితే నాక్కమే వ్యర్థం!'

సోవియెట్ యూనియన్‌కు 25 కోట్ల డాలర్ల అమెరికా గోధుమలు

విక్రయింపబడే సూచన

వాషింగ్టన్, డిసెంబర్ 23:— సోవియెట్ యూనియన్‌కు అమెరికా 25 కోట్ల డాలర్ల ఖరీదుచేసే గోధుమను విక్రయించవచ్చునని అమెరికా వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ నిన్న వివరించారు. టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఉభయ దేశాలలోను ఈ విషయమై సంప్రతింపులు జరుగుతున్నవన్నారు.

'ప్రభుత్వ విధానాలు రైతుకు నష్టకరంగా పరిణమించాయి'

తాడేపల్లిగూడెంలో జరిగిన అఖిలపక్ష కార్యాచరణసభ తీర్మానం

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, డిసెంబరు 23:— ప్రభుత్వ విధానాలు రైతును ప్రోత్సహించుటకుగా నష్టకరంగా పరిణమించాయనీ, ప్రభుత్వం విధించిన అదనపు భూమిశిస్తు రైతులు మోయలేనంత భారంగా వున్నదనీ, ఈ అదనపు భూమిశిస్తును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా అఖిలపక్ష కార్యాచరణ సంఘం తీర్మానించింది.

శ్రీ భూపతిరాజు రామమూర్తిరాజు అధ్యక్షత వహించారు.

బంజరు భూములను పేదరైతాంగానికీ, వ్యవసాయ కార్మికులకూ పంచిపెట్టి పట్టాలు ఇప్పడంద్వారా అధికాహారోత్పత్తికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతూ కూడా ఈసభ మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ప్రభుత్వం అదనపు భూమిశిస్తును రద్దు చేయడం కాని, లేదా ఆరునుంచి పది ఎకరాల వరకూ వున్న రైతులను ఆ పన్నునుంచి మినహాయించడం కాని చేయాలని అన్నారు.

మంత్రుల పర్యటనల సందర్భంగా ఏర్పాటు చేసే సభలలో పాల్గొనరాదన్నారు. రైతులు తమ పన్నుల భారాన్ని మంత్రులదృష్టికి తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు.

శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ అన్ని ఉద్యమాలలోనూ ముందంజ వేసిన పశ్చిమగోదావరిజిల్లా అదనపు భూమిశిస్తు వ్యతిరేక ఉద్యమంలో కూడా ముందంజవేసి విజయాన్ని సాధించాలన్నారు.

లోకసభ శీతాకాలం సమావేశం డిసెంబరు 21వ తేదీన ముగిసిన అనంతరం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో ప్రభుత్వ చీఫ్‌విప్ (సమాచార శాఖామంత్రి) శ్రీ సత్యనారాయణ సిన్హా, ప్రభుత్వ డిప్యూటి చీఫ్‌విప్ శ్రీ జె. బి. ముత్యాలరావు (కుడివైపు)

కొలంబో సూచనలపై చైనా వైఖరి

—: x :—

సరిహద్దు వివాద పరిష్కారం చైనాకు యిష్టం లేదని ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి విమర్శ

ఢిల్లీ, డిసెంబరు 23:— **కొ**లంబో ప్రతిపాదనలను తోసిపుచ్చడంద్వారా సరిహద్దు వివాద పరిష్కారానికి ఢిల్లీ, పెకింగ్‌లమధ్య ప్రత్యక్షసంప్రతింపులకు అవసరమైన ప్రాతిపదికను చైనా తిరస్కరించిందని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు.

కయిరోనుండి చౌ ఎన్—లై, నాసర్ చర్చలపై వెలువడుతున్న వార్తలపై వ్యాఖ్యానిస్తూ విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి పైవిధంగా అన్నారు.

సరిహద్దు వివాద పరిష్కారానికై ఢిల్లీ, పెకింగ్‌ల మధ్య సంప్రతింపులకు అవసరమైన ప్రాతిపదికను సూచించడమే కొలంబో ప్రతిపాదనల లక్ష్యమను సంగతి చైనా ప్రభుత్వానికి తెలుసునని ప్రభుత్వప్రతినిధి అన్నారు.

ఈ సందర్భంలో విదేశవ్యవహారాల ప్రతినిధి యింకా యిలా అన్నారు:

''కొలంబో ప్రతిపాదనలను తోసిపుచ్చడం ద్వారా చైనా ఇండియాల మధ్య సంప్రతింపులకు అవసరమైన ప్రాతిపదికను పెకింగ్ తిరస్కరించింది. జయప్రదంగా సంప్రతింపులు ప్రారంభించడానికి అవసరమైన ప్రాతిపదిక అవసరం లేకుండానే చర్చలకు దిగాలని కోరడం ద్వారా, అసలు సమస్యను పరిష్కరించడం చైనాకు యిష్టం లేదను విషయం ద్యోతక మవుతూ వుంది.''

సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికై కొలంబో రాజ్యాల సభలో ప్రారంభమయిన ప్రయత్నాలను బలపరుస్తున్నామని, ప్రత్యక్షసంప్రతింపులు ప్రారంభించడం తమ ఆశయమని కయిరోలంగి ప్రెసిడెంట్ నాసర్, చౌ ఎన్—లై ప్రకటించిన విషయం తెలిసినదే.

నాసర్, చౌ ఎన్—లై సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ప్రభుత్వప్రతినిధి నిరాకరించారు. ఇంతవరకు కయిరోనుండి సంయుక్త ప్రకటనకు సంబంధించిన అధికార ప్రతి అందలేదని ఆయన అన్నారు.

ఇండియా ఉత్తరసరిహద్దులను అనుకొని తన భూభాగంపై గత సంవత్సరం దురాక్రమణ జరిగినప్పటికీ, బాండుంగ్ సమావేశం నిబంధనలను, శాంతియుతసహజీవనవిధానాన్ని తాము ఖచ్చితంగా అనుసరిస్తూ వచ్చామని చౌ ఎన్—లై చేసిన ప్రకటన గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం అవసరమని, ఈ సిద్ధాంతాన్ని అన్యదేశాలు పాటించాలని బాండుంగ్ సమావేశం స్పష్టంచేసిన విషయాన్ని పరిశీలకులు గుర్తుకు తెస్తున్నారు సరిహద్దువివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించాలని ఇండియా పదేపదే చేసిన విజ్ఞప్తులను చైనా తిరస్కరించిందని పరిశీలకులు ప్రత్యేకంగా ఈసందర్భంలో గుర్తుకు తెస్తున్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యుల నియామకం

కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్‌చే సవరణ ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:— అఖిలభారత కాంగ్రెస్ సంఘం సభ్యులచేత కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరిబోర్డు సభ్యులలో మూడవవంతు సభ్యులను ఎన్నుకోవాలన్న సవరణ నొకదానిని ప్రతిపాదిస్తూ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ ఎ.ఐ.సి.సి.కి నోటీస్‌యిచ్చారు.

మూడవవంతు సభ్యులను కాంగ్రెస్ అధ్యక్షుడు నియమించాలని, తక్కిన రెండు వంతులలో ఒకవంతు ఎ.ఐ.సి.సి. సభ్యులచే ఎన్నుకొనబడాలని, మిగతవారిని పార్లమెంటరీబోర్డు కో—ఆప్టు చేసుకోవాలని నోటీస్ ఇచ్చిన సవరణ తీర్మానంలో పేర్కొనబడింది.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యుల సంఖ్యను అయిదునుంచి ఏడువరకు పెంచుతూ ఇటీవల పునర్వ్యవస్థీకరణ జరిగింది. దీనిని భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ ధ్రువీకరిస్తుంది. ప్రస్తుతం సభ్యులందరినీ కాంగ్రెస్ అధ్యక్షుడే నియమిస్తున్నారు.

నిరవధికంగా రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:— లోకసభ ఆమోదించిన ఢిల్లీ అభివృద్ధి వ్యవహారాలచట్టం సవరణబిల్లును పరిశీలించిన పిమ్మట రాజ్యసభ నేడునిరవధికంగా వాయిదాపడింది.

రాజధానికి నిర్దేశించిన బృహత్పథకాన్ని త్వరితగతిని అమలు జరిపేటందుకు ఈ బిల్లు ఉద్దేశించబడింది.

బెల్లం రవాణాపై నిర్బంధాలు

కేంద్రప్రభుత్వం రద్దుచేయదని శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23:— బెల్లంరవాణాపై గల నిర్బంధాలను కేంద్రప్రభుత్వం రద్దుచేయదని నేడు రాజ్యసభ సమావేశం ముగిసేముందు ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ప్రకటించారు. శ్రీ చంద్రశేఖర్ (పి. ఎస్. పి.) నేటి ఉదయంచేసిన విజ్ఞప్తికి జవాబుగా శ్రీ థామస్ పై ప్రకటన చేశారు.

గుజరాత్‌లో బెల్లంపరిస్థితి అధ్వాన్నంగా వున్నదనీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ బెల్లంరవాణాపై నిర్బంధాలు తొలగించమని కేంద్రానికి వ్రాసినట్లు తనకు తెలిసిందనీ శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

అట్లాంటిక్ సముద్రంలో గ్రీక్ నౌకకు అగ్నిప్రమాదం

సిబ్బందితో సహా దాదాపు వెయ్యిమంది అపాయంలో చిక్కుకున్న దుస్థితి

హేగ్, డిసెంబర్ 23:— **అ**ట్లాంటిక్ సముద్రంలో ప్రయాణంచేస్తున్న గ్రీక్‌నౌక 'లకోనియా' అగ్నిప్రమాదానికి గురియై తగులబడి పోతున్నదని, ప్రయాణీకులంతా నౌకను విడిచి వెళ్లిపోతున్నారని రేడియోద్వారా ఇక్కడికి అందజేసిన వార్తలు తెలుపుతున్నాయి.

తక్షణ సహాయాన్ని అర్థిస్తూ నేటి తెల్లవారుజామున 5.55 గంటలకు ఈ నౌకనుంచి రేడియో సందేశం వచ్చింది.

''లకోనియా తగులబడిపోతున్నది. వైర్‌లెస్ స్టేషన్‌లో ఇక వేచిఉండడానికి వీలులేదు. నౌకను విడిచిపెట్టి వెళ్లిపోతున్నాము. వెంటనే సహాయం చేయండి.''

రేడియో సందేశంలో క్లుప్తంగా ఈమాటలు మాత్రం వెలువడ్డాయి. తర్వాత నౌకనుంచి మరే సందేశం రాలేదు.

లకోనియాకు అవసరమైన సహాయాన్ని అందజేయడానికి తరలివెళుతున్నట్లు అర్జెంటినా నౌక 'సాల్టా' అమెరికన్ నౌక 'ఇండిపెండెన్స్' సందేశాలు పంపించాయి.

లకోనియా డిసెంబర్ 19వ తేదీన సౌథాంప్టన్‌నుంచి క్రిస్మస్ ఉత్సవాల కోసం పర్యటనకు బయలుదేరింది. పూర్వం డచ్చి యాజమాన్యంలోవున్న ఈ నౌక ప్రస్తుతం లండన్‌లోని ఆర్గాప్ షిప్పింగ్ కంపెనీకి చెందిఉన్నది.

నౌకలో దాదాపు 650 మంది ప్రయాణీకులు ఉన్నారని, వారిలో ఎక్కువభాగం బ్రిటిష్ జాతీయులని ఈ కంపెనీకి చెందిన గ్రీక్ సర్వీసు ప్రతినిధి అన్నారు. నౌకలో సిబ్బంది 300 మందికిపైగా ఉన్నారు.

సహాయార్థమై బైల్దేరిన బ్రిటిష్‌నౌక 'మాంట్‌కామ్' నేటి ఉదయం ఒక సందేశం పంపిస్తూ ప్రమాదస్థలాన్ని దాదాపు చేరుకుంటున్నట్లు, ప్రమాదానికి గురిఅయిన లకోనియా నౌకకు చేరువలో 'లైఫ్‌బోట్లు' కనిపించినట్లు తెలియజేసింది.

'లకోనియా' నౌక సమీపంలోనే 100 మంది ప్రయాణీకుల శవాలు సముద్రంపై తేలియాడుతున్న దృశ్యాన్ని తాము చూసినట్లు ఫ్లోరిడావద్ద అమెరికా విమానదళ సహాయాధికారులు ప్రకటించారు. ప్రయాణీకుల పడవల చుట్టూ లైఫ్ బెల్టులు వున్నప్పటికీ — వారందరూ చనిపోయినట్లు కనిపించారని వీరు తెలియజేశారు.

వేయిమంది ప్రయాణీకులలోను 480 మందిని సమీపంలోని నౌకలు ఎక్కించుకొన్నవని బ్రిటిష్ విమానశాఖ ప్రకటించింది. లకోనియా నౌక సమీపంలో అయిదు నౌకలు ప్రయాణీకులను రక్షించడానికి సిద్ధంగా వున్నాయి.

ఇప్పటికీ లకోనియా నౌకలో అగ్నిజ్వాలలు ఆరిపోలేదు. బ్రిటిష్ విమానవాహక నౌక త్వరితగతిని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని చేరుకుంటున్నది.

మరొక 670 మంది ప్రయాణీకులను అగ్నిప్రమాదంనుండి యింతవరకు రక్షించగలిగినట్లు అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రకటించింది. మిగిలిన 440 మంది ప్రయాణీకుల గతిగతి తెలియడంలేదు.

ప్రయాణీకులను కాపాడడానికి 'లకోనియా' నౌకను సమీపించిన విదేశ నౌకలలో పాకిస్తాన్ దేశానికి చెందిన ఒక నౌక వుంది.

లకోనియాపై అగ్నిజ్వాలలు ఆరిపోలేదని, ఇప్పటికే 100 మంది ప్రయాణీకులు నౌకపై వున్నారని వార్తలు సూచిస్తున్నాయి. అగ్నిప్రమాదం సంభవించినట్లు వార్తరాగానే అట్లాంటిక్ సముద్రంలో విహరిస్తున్న అనేక దేశాల నౌకలు 'లకోనియా'ను సమీపించాయి.

(మిగతా 3వ పేజీలో)

రాష్ట్ర సైన్సు అకాడమీకి శ్రీ కబీర్‌చే ప్రారంభోత్సవం

—: x :—

బహుళ ప్రచారంగల గ్రంథాలను ప్రచురించడం అవసరమని స్పష్టీకరణ

హైదరాబాద్, డిసెంబరు 23:— **ఆం**ధ్రప్రదేశ్ సైన్సు అకాడమీకి నేడిక్కడ కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ప్రారంభోత్సవం చేశారు. ఇండియాలో రాష్ట్రప్రభుత్వాలు ప్రారంభించే ఈ రకమైన అకాడమీలలో ఇదే మొదటిది.

ఈ అకాడమిని ఏర్పాటుచేసిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును, రాష్ట్ర ప్రభుత్వాన్ని, శ్రీ హుమాయూన్ కబీర్, కేంద్ర రక్షణశాఖ సలహాదారు డాక్టర్ భగవంతం, సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చి కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్‌లు అభినందించారు.

ఈ ఉత్సవ సభకు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సైన్సుపై పెక్కు ఉద్గ్రంథాలను ప్రచురించడం ఎంతైనా అవసరమని శ్రీ కబీర్ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు దేశ పారిశ్రామికాభివృద్ధికి సైన్సు పరిజ్ఞానం బాగా పెరగడం ముఖ్యమన్నారు.

సైంటిస్టులకూ, పరిశోధన చేసే శాస్త్రవేత్తలకూ మధ్య ఘర్షణ రాకుండా శాస్త్రీయాభివృద్ధికై సమన్వయ కృషి జరగాలని ఆయన నొక్కి వక్కాణించారు.

సమస్యల పరిష్కరించే సందర్భాలలో సైంటిస్టులు చిత్తశుద్ధితో, సద్యదృక్పథంతో వ్యవహరించాలని కేంద్ర మంత్రి అన్నారు. అన్నిప్రాంతాల, అన్నివర్గాల ప్రజల సమానాభివృద్ధికి, శాస్త్రీయ పరిజ్ఞానం దోహదం చేయాలని ఉద్బోధించారు.

భారతీయ సైన్సు అకాడమీ మాత్రం ఉన్నదని, రాష్ట్ర అకాడమిని ఏ రాష్ట్రం ఇంతవరకు ప్రారంభించలేదని, రాష్ట్ర అకాడమిని తొలిసారిగా ప్రారంభించిన ఘనత శ్రీ పి. వి. జి. రాజుకు దక్కిందని శ్రీ కబీర్ పేర్కొన్నారు.

ఈమధ్య సైన్సు అపూర్వమైన పురోభివృద్ధిని సాధించిందని, శాస్త్రీయ విజ్ఞానాన్ని వ్యాప్తిచేయవలసిన బాధ్యత సైంటిస్టులమీద ఉన్నదని కేంద్ర మంత్రి అన్నారు. మంచి పుస్తకాలు, పత్రికలు ఇందుకు చాలావరకు ఉపకరించగలవని, అందుకై తాను ఎంతగానో శ్రమించానని, అనేక పుస్తకాలను ప్రచురించడం జరిగిందని, అయితే ఈ రంగంలో సాధించిన పురోభివృద్ధి ఏమంతతృప్తికరంగాలేదనిచెప్పారు.

పాఠ్యపుస్తకాలకంటె, బహుళ ప్రచారం పొందిన ఉత్తమ గ్రంథాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలని, అటువంటి గ్రంథాలను విరివిగా ప్రచురిస్తే, ప్రమాణిక సాహిత్య పుస్తకాలు వ్రాసే రచయితల పని తేలికవుతుందని కేంద్రమంత్రి వివరించారు.

దేశాభివృద్ధికై సైన్సును వినియోగించడానికి, ప్రభుత్వంలోని సైంటిస్టులు, ఇతరుల మధ్యను సమన్వయకృషిఎంతైనా అవసరమన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిపట్ల ఈ అకాడమీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోగలదని ఆశిస్తున్నానని శ్రీ కబీర్ అన్నారు.

ఆర్థికమంత్రి ప్రసంగం

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, ఈ అకాడమీ ఏర్పాటుకు ఆర్థిక

(మిగతా 3వ పేజీలో)

'రవీ మనీ సర్క్యులేషన్' ప్రాసిక్యూషన్ దరఖాస్తు ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 23:— రవి మనీ సర్క్యులేషన్‌కు ఇంతవరకూ వచ్చిన పెనియార్డర్లను నగర ఆరవమేజిస్ట్రేటుకోర్టుకు అప్పగించాలని, అందుకు సంబంధించిన పోష్టుమాష్టర్లకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కమ్ అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ జి. గురుమూర్తిరావు నేడు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. రామచంద్రరావు పెట్టుకున్న దరఖాస్తును ఆమోదిస్తూ తీర్పు చెప్పారు.

గత అక్టోబరు 14వ నగరపోలీసు కమిషనర్ జారీచేసిన ఉత్తర్వులపై ఈ సంస్థకు వచ్చిన రు 2 లక్షల విలువగల 65,000ల మనియార్డర్లను పోస్టలు అధికార్లు నిలిపివేశారు.

ప్రస్తుతం బ్యాంకులను జాతీయం చేసేది లేదు

రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:— **ప్ర**స్తుతానికి బ్యాంకులను జాతీయంచేయడానికి ప్రభుత్వం పూనుకొనబోదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి ఆర్ భగత్ నేడు రాజ్యసభలో ప్రకటించాడు.

ఇది చాలా పెద్ద ప్రయత్నమని, ఇందుకు సరిఅయిన తరుణం యింకా రాలేదని శ్రీభగత్ తెలియజేశారు.

రాజ్యసభలో బ్యాంకింగునిబంధనల బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ బ్యాంకింగ్‌పై రిజర్వుబ్యాంకు అధికారాలను విస్తరింపచేసే చర్యను ప్రభుత్వం తలపెట్టడాన్నిబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఏమి భావిస్తున్నదీ తేటతెల్లమవుతూనే ఉన్నదనీ, బ్యాంకులను జాతీయం చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనే విషయం దీనివల్ల సుస్పష్టమవుతున్నదనీ శ్రీ భగత్ వెల్లడించారు.

అయితే ప్రభుత్వం ఈ విషయంలో దానరికంలేకుండా వ్యవహరిస్తున్నదనీ, బహుళప్రయోజనం జాతీయశ్రేయస్సుల దృష్ట్యా అవసరమయితే బ్యాంకులను జాతీయంచేయడానికి ప్రభుత్వం వెనుకాడదని శ్రీ భగత్ వివరించారు.

లోకసభ ఆమోదాన్ని లోగడనే పొందిన ఈ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

బ్యాంకులు సివిహా యితర ఆర్థికసంస్థలపై ఈ బిల్లువల్ల కలిగిన అధికారాలవల్ల కొద్దినెలలలో దేశంలో లెక్కకురాని డబ్బు ఎంత చెలామణి అవుతున్నదీ స్పష్టంగా తేలగలదని శ్రీ బి. ఆర్. భగత్ వివరించారు.

ఈ చర్యపై జరిగిన చర్చ స్వతంత్రపక్ష సభ్యుడు శ్రీ దయాభాయ్ పటేల్ విమర్శతో తీవ్రరూపం ధరించింది. ఈ బిల్లులో ప్రభుత్వం నిరంకుశ కమ్యూనిస్టురాజ్యం స్థాపించడానికి గుత్త అధికారాలను పొందిందని శ్రీ దయాభాయ్ పటేల్ విమర్శించారు.

శ్రీ భూపేశ్‌గుప్త (కమ్యూనిస్టు), శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ (పి. యస్. పి.), కొందరు కాంగ్రెస్ సభ్యులు బ్యాంకులను జాతీయం చేయడం అవసరమని వక్కాణించగా, మరికొందరు కాంగ్రెస్‌సభ్యులు జాతీయకరణకు వ్యతిరేకించారు.

మొత్తంమీద చాలమంది బిల్లును సమర్థించారు.

శ్రీ భగత్ తమ సమాధానంలో బ్యాంకులను

(మిగతా 3వ పేజీలో)



3 మాంగోస్

అల్యూమినము పెయింట్

- ప్రకాశమానం, మన్నికైన ముగింపు
- తెల్లవారేటప్పటికి గట్టిగా ఆరిపోతుంది
- ఎంతెనలు, పవర్ ట్రాన్స్మిషన్ స్థంభాలు, ఉక్కు స్థంభాలు, లాంతరు స్థంభాలు, టెలిగ్రాఫ్ స్థంభాలు, స్టోరేజీ ట్యాంకులు, లోహపు చిమ్నీలు మొదలైన వాటికి అనువైనది.

తయారు చేయువారు.
ఏషియన్ ఆయిల్ అండ్ పెయింట్ కం., (ఇం.) ప్రై. లి.,
26, దలాల్ స్ట్రీట్, బొంబాయి-1



Aiyars AP 388 TEL

కాలానుగుణంగా విద్య మారాలి

తాడేపల్లిగూడెం సభలో మంత్రి చెన్నారెడ్డి ప్రసంగం

(మా విలేఖరి)

తాడేపల్లిగూడెం, డిసెంబరు 23:— రాష్ట్ర విద్యాసభలు నిన్నటితో యిక్కడ పూర్తయాయి. పంచాయితీ రాజ్ మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి వీడ్కోలు ఉపన్యాసమిచ్చారు. కాలపరిస్థితులకనుగుణంగా వుండని విద్య సత్ఫలితాలీయజాలదని ఆయన వక్కాణించారు.

పూర్వం ఉపాధ్యాయుడంటే దేశంలో గౌరవం ఉండేదని ఇంగ్లీషు విద్య రావడంతోనే ఆ గౌరవం దిగజారిపోయిందని ఆయన అన్నారు. దేశం స్వతంత్రం అయినతర్వాత ప్రణాళికలు వచ్చిం తర్వాత ఉపాధ్యాయుల పరిస్థితి కొంత మెరుగుగా వుందని ఆయన వాకొన్నారు.

విద్యార్థిలోకంలో పొడచూపుతున్న క్రమశిక్షణారాహిత్యాన్ని అరికట్టాలని చాటిచాటి శలవిచ్చి ఆరితేరని ఉపాధ్యాయులను నియమించడం వాంఛనీయంకాదని శ్రీ జకీర్‌హుస్సేన్ పలికిన మాటలు సత్యదూరములు కావని కూడా ఆయన వక్కాణించారు. సద్గుణ పరివృద్ధికి విద్యావిధానం తోడ్పడేదిగా వుండాలని దీని విద్యాలయాలుతోడ్పడాలని కూడా శ్రీ చెన్నారెడ్డి నొక్కి వక్కాణించారు.

అంతర్జాతీయ రంగంలో స్వతంత్ర అల్జీరియాపాత్ర

అత్యంత ప్రధానమైనదని చౌ ఎన్-లై ప్రశంస

అల్జీర్స్, డిసెంబరు 23:— సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యంకోసం సాగుతున్న పోరాటంలో ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ ఒకరికొకరు అండగా నిలబడి ఉన్నారని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై నిన్న ఇక్కడ వక్కాణించారు.

నిన్నరాత్రి ఇక్కడ అల్జీర్స్ పురమందిరంలో తమ గౌరవార్థం జరిగిన ఒక విందులో చైనా ప్రధాని ప్రసంగించారు.

1955 లో బాండుంగ్ సమావేశం జరిగినప్పటినుంచీ ఆసియా, ఆఫ్రికా లలో జాతీయ విమోచనోద్యమం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించినదని, 30కి పైగా ఆఫ్రికన్, ఆసియా దేశాలు స్వాతంత్ర్యం పొందినవని ఆయనపేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలలో నేడు ఆఫ్రికన్, ఆసియా దేశాలు అంతకంతకూ ప్రధానపాత్ర వహిస్తున్నవని, అవివిజయవంతంగా పురోగమించడానికి ఎలాంటిశక్తి వాటిని అడ్డుపెట్టజాలదని శ్రీ చౌ ఎన్—లై వివరించారు.

"అంతర్జాతీయరంగంలో అల్జీర్స్‌వహిస్తున్న పాత్ర అత్యంత ప్రముఖమైనది. అందుకు మన మెంతో సంతోషిస్తున్నాం. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆఫ్రికన్ ప్రజలు సాగిస్తున్న పోరాటంలో స్వతంత్ర అల్జీరియా ఇప్పటికే చాలా ఘనమైనశక్తిగా రూపొందింది. ఆఫ్రికాలో జాతీయ విమోచనోద్యమం పెంపొందడానికి అల్జీరియా నిరంతరం కొత్తకొత్త విజయాలను సాధిస్తున్నది. ఆఫ్రికన్ యూనియన్‌ను శక్తివంతంచేస్తూ ప్రపంచశాంతికి దోహదం చేస్తున్నది. అంతేకాక శిఖరస్థమైన ఆఫ్రికన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రెసిడెంట్ అహమద్ బెన్‌బెల్లా ఎనలేనిసేవ చేశారు. అంతర్జాతీయ వ్యవహారాలలో అల్జీరియన్ ప్రజలు అనుసరిస్తున్న విధానాలపట్ల చైనీస్ ప్రజలు ఎంతో హర్షాన్ని వెలిబుచ్చుతున్నారు. - స్వాతంత్ర్యం పొందిన అనాటినుంచి అల్జీరియా, సామ్రాజ్యవాదం, వలసవాదం, కొత్త వలస విధానాలు సాగిస్తున్న విచ్ఛిన్నకరమైన కుతంత్రాలను భగ్నపరుస్తూ పోరాటం సాగిస్తున్నది" అని ఉద్ఘాటించారు చైనా ప్రధాని.

అల్జీరియా, చైనీస్ ప్రజల మధ్య నెలకొని ఉన్న ఐక్యత, మైత్రీసంబంధాలను గురించి శ్రీ చౌ ఎన్—లై ఎంతో ప్రశంసించారు. ఇవి శత్రువుల కుట్రలను భంగపరచగలవనే విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

ఈ విందుకు ప్రముఖులైన అల్జీరియన్ అధికారులు, పలువురు రాయబారులు హాజరైనారు.

తరువాత చైనీస్ ప్రధాని చౌ ఎన్—లై, మార్షల్ చెన్—యిలు పురమందిరంలోని 'విజిటర్సు బుక్కు'లో సంతకాలు చేశారు.

నాటకపోటీ ఫలితాలు

గుంటూరుజిల్లా పెదవడ్లపూడి

పెదవడ్లపూడి,డిసెంబరు23:—గుంటూరు జిల్లా వైజ్ఞానిక నాటక అంతపోటీలు స్థానిక శ్రీ లక్ష్మీచంద్ర ఆర్ట్సు థియేటర్స్ ఆధ్వర్యమున డిసెంబరు 15 నుండి 20 వరకు జరిగాయి. శ్రీయుతులు యడ్లపల్లి కుటుంబరావు, డి. సాంబశివరావు, కె. నాగయ్య, నెమలికంటి సీతారామయ్య (న్యాయమూర్తులు) ఫలితాలు నిర్ణయించారు.

ఉత్తమ నాటకం: "పీలిపీడలు" శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సుథియేటర్, గుంటూరు, ద్వితీయ నాటకం: "రక్తజ్వాల" శ్రీ విజయా ఆర్ట్సు థియేటర్సు, కొల్లిపర, ఉత్తమ నాటిక: "ఏసపుడు" యువజన క్రైస్తవ నాట్యమండలి, మంగళగిరి, ద్వితీయ నాటిక "డిష్యుంబొమ్మలు" శ్రీ జయంతి నాట్యమండలి, గుంటూరు, ప్రథమ ఏకపాత్ర: పౌరాణికం, "మాయలపకీరు" పి. జె. రావు, (కొలకలూరు), ద్వితీయ ఏకపాత్ర పౌరాణికం మహారథికర్ణ ఎస్. జి. కె. గోఖలే (గుంటూరు), ప్రథమ ఏకపాత్ర సాంఘికం: "మాస్టర్‌జీ". యం. వి. సుబ్బారావు (గుంటూరు), ద్వితీయ ఏకపాత్ర సాంఘికం "పిచ్చివాడు": ఎస్. వెంకటేశ్వరరావు, (సీతానగరం), ఉత్తమ దర్శకుడు (నాటకం): వి. కె. రావు, ఉత్తమ నటి (నాటకం): కుమారి రత్నమాల, ఉత్తమ నటుడు (నాటిక) టి. గోపయ్య, చెడుగుడు రిఫరీ: ఆలపాటి శ్రీనివాసరావు, ప్రథమ బహుమతి: రవీంద్ర హౌస్ (కృష్ణాయపాలెం), ద్వితీయ బహుమతి: సిరాంజ వెయిటమను (మల్లెంపూడి), చాంపియన్: కె. నాయుడు (ఉమ్మపూడి).

గ్రామ ప్రెసిడెంట్ శ్రీ భావన వెంకటేశ్వర్లు బహుమతులు పంచారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ అష్టమి
1963 డిసెంబరు 24, మంగళవారం
శుద్ధ అష్టమి ఉ. 8—5
రేవతి తె. 6—26 వరకు
వ. ఛా. ప. 12—42 వరకు
వర్జ్యం రా. 12—07 ను. 1—38 వరకు

విముక్తి మార్గం

ప్రపంచంలోనికి వచ్చి కర్మరహస్యం తెలుసుకో. అదే కర్మయోగ మార్గం. ప్రపంచ మహాయంత్రపు చక్రాలకు భయపడి పారిపోవద్దు. యంత్రంలోపలనే నిలువబడి కర్మకౌశలం అలవరచుకో. అలా లోపల ఉండి నీ కర్తవ్యం చక్కగా నెరవేర్చినప్పుడే, ఆ యంత్రం లోనుండి నీవు బయటపడగలవు. యంత్రం నుండి బయటపడే ఉపాయం యంత్రంలోనే ఉన్నది. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 24, మంగళవారం

చౌ ఎన్-లై వైఫల్యం

చైనా ప్రధాని చౌ ఎన్-లై కెయిరోయాత్ర విఫలమయిందనే చెప్పవచ్చు. బాండుంగ్ మహాసభ పద్ధతిలో రెండవ ఆఫ్రో - ఏషియన్ రాజ్యాలసభ జరిపించడానికి ప్రెసిడెంటు నాసర్‌ను ఒప్పించాలనే అతని ప్రయత్నం ఏమీ సాగిరాలేదు. చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో దాని ప్రస్తావనే లేకుండాపోయింది.

అయితే, 1955 లో జరిగిన మొదటి బాండుంగ్ మహాసభ మాత్రం ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల చరిత్రలో చాల ముఖ్యమైన ఘటమని ఉభయులూ అంగీకరించారు. అయితే ఏమి లాభం? రాజుగారి పెద్దభార్య మహాపతివ్రత అన్నట్టుగానే ఉన్నవి. రెండవమహాసభసంగతి చర్చలలో ప్రాధాన్యం వహించినప్పటికీ సంయుక్త ప్రకటనలో దాని ప్రసావనే లేక పోవడంతో దాని లక్షణం ఎటిదో తేటతెల్లమై పోయింది.

ప్రెసిడెంటు నాసర్ అటి సమావేశంపట్ల పూర్తిగా వైముఖ్యం చూపాడని దీని అర్థం. బెల్‌గ్రేడ్ మహాసభ పద్ధతిలో రెండవ అలీనరాజ్యాల సమావేశం జరిగించాలనే ప్రయత్నంలో అతడున్నాడు. రష్యాతో తగాదా వచ్చిన తరువాత చైనా కూడా అలీనరాజ్యమే నని ఈ మధ్య ఒక వింతవాదం లేవదీయబడిందిగాని, ఏ కళనున్నాడో చైనా ప్రధాని ఇప్పుడా వాదం ఉపసంహరించుకున్నాడు. ఆశ పెటుకొని ప్రయోజనం లేదని కూడా అతనికి బాగా తెలిసి వచ్చింది.

రెండవ బాండుంగ్ మహాసభ జరిగే అవకాశం లేకపోయినా, మొదటి బాండుంగ్ మహాసభ చాల విజయవంతంగా జరిగింది గనుక, దాని ఆశయాల సాఫల్యానికై కృషి కొనసాగించడానికి ఉభయులూ వాగ్దానం చేశారు. అయితే, చైనా ఈ వాగ్దానాన్ని పాటిస్తుందనే ఆశ ఏ మాత్రంలేదు. ఆ ఆశయాలకు విరుద్ధంగా ఇదివరకే ప్రవర్తించి కూడా ప్రవర్తించలేదని బుకాయిస్తున్న చైనా ఇప్పటి క్రొత్త వాగ్దానాన్ని మాత్రం సక్రమంగా పాటిస్తుందని ఎలా అనుకుంటాము?

ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలు తమ వివాదాల నన్నిటినీ దౌర్జన్య పద్ధతికి దిగకుండా శాంతిమార్గాన స్నేహభావంతో పరిష్కరించుకోవడం అవసరం, అని సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటించబడినంత మాత్రాన. శాంతి విధానమే అనుసరించ బడుతుందనే హామీ శూన్యం. భారత దేశంపై లోకవిదూరంగా జరిగిన దురాక్రమణం చైనా ఈ శాంతిపద్ధతికి కట్టుబడ లేదని విస్పష్టం చేసింది. ఆ దురాక్రమణం తిరిగి ఉపసంహరించబడనంతకాలం చైనా పలికే ఏ శాంతి పన్నాలనూ విశ్వసించడానికి వీలులేదు.

కెయిరోలో ప్రెసిడెంటు నాసర్‌తో సంభాషించినపిమ్మట చైనా ప్రధాని చౌ ఎన్-లై తన మతం మార్చుకున్నాడా? లేదు. ఎప్పటిలాగానే, తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లంటున్నాడు. కొలంబో ప్రతిపాదనలను చైనా సూత్రప్రాయంగా ఆమోదించిందట! ఎట్టి షరతులూ పెట్టకుండా భారతదేశం సంప్రతింపులకు రావాలట! కాని, కొలంబో ప్రతిపాదనలను భారతదేశంవలె పూర్తిగా ఆమోదించకుండా తన ఇచ్ఛానుసారం సంప్రతింపులు జరగాలని షరతు పెట్టుతున్నది చైనా కాదా? దాని ఇచ్ఛానుసారమే సంప్రతింపులు జరిగేటట్టయితే ఇక కొలంబో ప్రతిపాదనల అవసరమేమి వచ్చిందో?

కొలంబో రాజ్యాలు మధ్యవర్తులుగా వచ్చినవారే కాని తీర్పరులు కాదని మరొక బుకాయింపు. ఆ యుక్తితో ఇక మధ్యవర్తుల సూచనలను తృణీకరించవలసిందేనా? సూత్రప్రాయంగా మాత్రం ప్రతిపాదనలను ఆమోదించామనడం క్రియలో వాటిని పూర్తిగా త్రోసిపుచ్చడమే. అంటే, కొలంబో రాజ్యాల శాంతి ప్రయత్నాలను చైనా నిష్ఫలం చెయ్యబూనుకొన్నదన్న మాట:

ఇంతకూ కొలంబో ప్రతిపాదనలు సూచించిన దేమిటి? సరిహద్దుతగాదాలోని మంచి చెడ్డల జోలికి అవి పోలేదు. చైనా, ఇండియాలమధ్య తిరిగి సంప్రతింపులు జరగడానికి వీలుగా 1962 లో చైనా ఆక్రమించిన భూభాగాలను ఖాళీ చెయ్యాలని మాత్రమే కోరాయి. కాని, చైనా అందుకు అంగీకరించక పోవడం వల్లనే నేటి ప్రతిష్టంభన ఏర్పడింది.

కొలంబో ప్రతిపాదనలు కోరినదానికంటె ఎక్కువగానే తాము చేశామని చైనా ప్రధాని బుకాయించడం మరీ విచిత్రం. ఇందులో ఎంత మోసమున్నదో స్పష్టంకావడంలేదా? కొలంబో ప్రతిపాదనలు కోరిన దానికంటె ఎక్కువగానే చేశామనేవారు అంతకంటె తక్కువకోరికల నెందుకు త్రోసిపుచ్చాలి? తెలియనివారిని మోసపుచ్చడానికి చేసే తంతు ఇది అంటే తప్పేమున్నది?

కొలంబో ప్రతిపాదనల విషయమై శ్రీ చౌ ఎన్-లై వాదాలను ప్రెసిడెంటు నాసర్ బొత్తిగా ఆమోదించలేదన్నది సుస్పష్టం. కనుకనే సంయుక్త ప్రకటనలో ఆ ప్రస్తావన ఏమీ రాలేదు. కొలంబో సభ ఉపక్రమించిన శాంతి పూర్వక ప్రయత్నాలను బలపరచాలనే నిశ్చయాన్ని మాత్రం ఉభయులూ ప్రకటించారు. తగాదా శాంతియుతంగా పరిష్కారం కావడానికి వీలున్నదనే ఆశాభావం వ్యక్తంచేశారు. అంటే ఏమిటో! అంతా అయోమయం! ఈ విషయంలో ఎవరి అభిప్రాయాలు వారివిగానే ఉన్నవనీ, నిర్దిష్టమైన ఏకాభిప్రాయానికి రావడం వారికి కుదరలేదనీ సారాంశం.

వివాదగ్రస్తములైన ప్రధాన విషయాల్లో చర్చలు ఇలా పెడ తిరిగిన తర్వాత, ఇక ఇతర విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరితే నేమి, కుదరక పోతే నేమి: సామ్రాజ్యతత్వంపై ఇన్నిరాళ్లు విసరడం ఉభయులకూ ఇష్టమే. ఏమైనప్పటికీ, ఏ ఆశలు పెట్టుకొని ప్రధాని చౌ ఎన్ - లై ఈ యాత్రకు బయలు దేరాడో అవి సఫలంకాలేదు. ప్రెసిడెంటు నాసర్ అతని మాయలలో పడేవాడు కాడు. చైనా ప్రధాని మతిని ప్రెసిడెంటు నాసర్ మార్చలేక పోయాడన్న మాట కూడా వాస్తవమే. కాని, ఇక్కడ ప్రధాన విషయం చైనా ప్రధాని పెట్టుకొన్న ఆశలు ఎంతవరకు నెరవేరాయన్నది కదా!

అలీ సబ్రీతో అజీజ్ హుస్సేన్ సమావేశం

కయిరో, డిసెంబరు 23:— కయిరోలోని భారత రాయబారి శ్రీ అజీజ్ హుస్సేన్, నిన్న ఇక్కడ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీని కలుసుకున్నారు.

చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై ఇటీవల ప్రెసిడెంట్ నాసర్‌తోను, ఇతర యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఉన్నతాధికారులతోను జరిపిన సంభాషణలపై, ముఖ్యంగా భారత—చైనా సరిహద్దు వివాదం విషయంలో రెండవ బాండుంగ్ ఏర్పాటుపై శ్రీ చౌ ఎన్—లై జరిపిన చర్చలను గురించి వీరిరువురూ తమ సమావేశంలో సమీక్షించారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

శాంతినికేతన్‌కు ప్రధాని నెహ్రూ ఆగమనం

శాంతినికేతన్, డిసెంబరు 23 — ప్రధాని నెహ్రూ నిన్నసాయంత్రం ఇక్కడికి విచ్చేశారు. ఆయన ఇక్కడ రెండురోజులపాటు ఉంటారు.

ఇక్కడికి సుమారు 35 మైళ్ళలోగల పానాగఢ్ విమానాశ్రయం వద్ద విశ్వభారతి వైస్-ఛాన్సెలర్ శ్రీ యస్. ఆర్. దాస్, విశ్వవిద్యాలయం తాలూకు ఇతర ఉన్నతోద్యోగులు ప్రధానికి ఘన స్వాగతం ఇచ్చారు.

విశ్వభారతి విద్యార్థి సైనికదళం ప్రధానికి గౌరవవందనం సమర్పించింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, శ్రీ అతుల్యఘోష్, యం.పి. శ్రీ నెహ్రూ వెంట శాంతినికేతన్‌కు విచ్చేశారు.

విశ్వభారతి ఆచార్యులైన (ఛాన్సెలర్) శ్రీ నెహ్రూ, నేటి మధ్యాహ్నం జరిగే విశ్వవిద్యాలయసంసద్ (కోర్టు) వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. రేపు ఉదయం స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. బాలికల హాస్టల్ భవనానికి శంకుస్థాపన కావిస్తారు. ఎల్లుండి తిరిగి న్యూఢిల్లీ వెడతారు.

మున్సిపల్ సిబ్బందిలో అవినీతి పెరుగుదల

వెంటనే అరికట్టాలని గుంటూరుకౌన్సిల్‌లో ప్రతిపాదన

(మా విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 23:— స్థానిక మున్సిపల్ సమావేశం మొన్నరాత్రి చేర్మన్ శ్రీ సి. హెచ్. హనుమయ్య అధ్యక్షతను యిక్కడ జరిగినది. ఆఫీసు సిబ్బందిలో విపరీతంగా పెరిగిపోతున్న 'అవినీతిని, బాధ్యత్యాన్ని' చర్చించాలని అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సమావేశం వాయిదా వేయాలని శ్రీ చావలి సూర్యనారాయణ(సిటిజన్స్‌ఫ్రంట్) కోరారు.

మున్సిపల్ పరిపాలనా విధానం, నిందలకు నిలయమయి సిగ్గుచేటుగా తయారయిందనీ, సిబ్బంది అవినీతిని తొలగించడం, పరిపాలనలోని జాప్యాన్ని అరికట్టడం వీటికోసం వెంటనే కౌన్సిల్ పూనుకొనకపోతే, ఎంతశ్రమించినా మున్సిపల్ కౌన్సిల్ తన నిజాయితీని కృషిని నిరూపించుకోజాలదని శ్రీ యం. సూర్యనారాయణ వక్కాణించారు.

మూకుమ్మడిగా అవినీతి వుంటున్నది అనడం కంటె ఫలానాసందర్భంలో ఫలానా అవినీతి జరిగింది అని విస్పష్టంగా ప్రత్యేక సందర్భాలు నిరూపించాలనీ దుశ్చర్యలను సుద్ద దీక్షతో అరికట్టి తీరాలనీ శ్రీ కె. మల్లయ్యలింగం (ప్రజాసమితి) అన్నారు.

విమర్శకు తావీయకుండా తామంతా తమ తమ కార్యకలాపాలను, నిజాయితీగాను, త్రికరణ శుద్ధిగాను నెరవేర్చుకోవాలని ప్రతి సమావేశంలోను సిబ్బందిని తాను హెచ్చరిస్తూనే వున్నానని చైర్మన్ వక్కాణించారు. సిబ్బందిలో పరివర్తన వచ్చిందనీ కనుక మరికొంతకాలం చూచి పిమ్మట యీ విషయం తిరిగి అవసరమయితే చర్చింపవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఈ మాటకు తృప్తిచెంది తన ప్రతిపాదనను శ్రీ సూర్యనారాయణ ఉపసంహరించుకొన్నారు.

'ఫిష్' సత్రాన్ని, ఆఫ్టర్‌కేర్ హోమ్' నిమిత్తం సమస్త ఆస్తులతోను తనవశం చేయాలని మున్సిపాలిటీకి ప్రభుత్వం చేసినసూచనను నిష్పాక్షికంగా కౌన్సిలర్లందరూ విమర్శించారు.

ఈ సత్రం నూరేండ్లయి స్థాపించబడిందనీ దానికి సంబంధించిన ఆస్తులు యావత్తూ మున్సిపాలిటీకే చెందుతాయనీ, ఆ సత్రానికి మున్సిపాలిటీయే ట్రస్టీ అనీ సమావేశం పైన సభ్యులు వాకొన్నారు. ఈసందర్భమై చర్చించే నిమిత్తం ఏడుగురు సభ్యులుకల కమిటీని సమావేశం ఏర్పరచింది.

ప్రస్తుతమున్న శ్రీ బి. వి. సుబ్బయ్య (కౌన్సెల్) నియామకాన్ని మరొక రెండు నెలలు సమావేశం పొడిగించింది. ఈ కౌన్సెల్ ఉద్యోగానికి అప్పటేటు 18 మంది దరఖాస్తులు పెట్టారు.

శ్రీ కామరాజ్

మద్రాస్, డిసెంబరు 23:— కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్ నేడు ఉదయం ఇక్కడకు బొంబాయినుండి విమానంలో తిరిగి వచ్చారు.

అలహాబాద్, డిసెంబరు 23:— భారత దేశం చైనాతో దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని, అక్రమంగాను, క్రూరంగాను చైనా ఆక్రమించుకున్న మన భూభాగాలను తిరిగి సంపాదించుకోడానికి ఇండియా గట్టిగా నిర్ణయించుకోవాలని అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే కోరారు.

సమాజాభ్యున్నతికి యువకులు సర్వత్యాగాలకుసన్నద్ధంకావాలి

—డాక్టర్ శ్రీమాలి ఉద్బోధ

అలహాబాద్, డిసెంబర్ 23:—

మన సమాజాన్ని క్షీణింపజేస్తున్నట్టి అనర్థాలన్నిటినీ నిర్మూలించడానికై అత్యంత కఠినమైన పోరాటం సాగుతున్నదని. దీనిని కొనసాగించడానికి యువకులు, యువతులు ఎంతటి శ్రమలకైనా త్యాగాలకైనా సంసిద్ధులు కావాలని కేంద్ర మాజీ విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి కోరారు.

నిన్న ఇక్కడ అలహాబాద్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా డాక్టర్ శ్రీమాలి ప్రసంగించారు.

ఈ స్నాతకోత్సవానికి విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సెలర్, ఉత్తర ప్రదేశ్ గవర్నర్, శ్రీ విశ్వనాథదాస్ అధ్యక్షత వహించారు.

యువకుల సృజనాత్మక శక్తి, ఉత్సాహాలను భగ్నపరిచే ప్రభావాలు ఈనాడు మిక్కుటంగా వారిపై పడుతున్నవనీ, ప్రస్తుతం ఉన్న ఈ పరిస్థితినుండి వారు బయట పడడం ఎలాగ అన్నదే నిజమైన సమస్య అని డాక్టర్ శ్రీమాలి తమ ప్రసంగంలో తెలియజేశారు. మానవాభ్యున్నతికి మార్గం సుగమంకాదని, అంతటి ఎంతటి శ్రమలకైనా, త్యాగాలకైనా యువకులు సంసిద్ధులు కావాలని ఆయన కోరారు.

"యువకులైన పట్టభద్రులు తమ వాస్తవ జీవితంలో ప్రవేశించగానే విశ్వవిద్యాలయంలో అభ్యసించుకున్న ఉత్సాహశక్తులకు ఆదర్శాలకు అన్నిటికీ వారు దూరమై అన్ని రకాలయిన మనోవికారాలకు గురికావలసి వస్తున్నది. సంకుచితమైన స్వప్రయోజనమా? — లేక విశాలమైన సమాజ క్షేమమా? ఈ రెంటిలో ఏది అవలంబించాలి? — అన్న జటిల సమస్యను వారు తరుచు ఎదుర్కోవలసి వస్తున్నది. వారు నిజంగా ఉత్తములైతే అనర్థాలకు తావు ఇవ్వకుండా నైతిక పతనంనుండి సమాజాన్ని ఉద్ధరించవలసే ఉన్నది. వారు తమ జీవితంలో సమైక్యతతో కూడిన ఒక సిద్ధాంతాన్ని చేపట్టవలసి ఉంది. వైవిధ్యాన్నిటిని సమన్వయపరచుకోకుండా తాత్కాలికమైన ఆకర్షణలకు లోనుకావడంవల్లనే యువకులు అనేక చిక్కులకు, 'కష్టా'లకు లోనుకావలసి వస్తున్నది'' అని వివరించారు.

మానవ నాగరికత తాలూకు గాథను పరిశీలించినట్లయితే అది నిరంకుశత్వానికి, పశుత్వానికి, అజ్ఞాన, దారిద్ర్యాలకు, రోగానికి వ్యతిరేకంగా నిరంతరం సాగుతున్న సమర గాథ అని మనకు బోధపడుతుందని డాక్టర్ శ్రీమాలి తెలియజేశారు. అనర్థాన్నినిర్మూలించడానికై సమస్తాన్ని త్యాగంచేసి పోరాడిన మహనీయులు ప్రతి యుగంలోను సమాజంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఉన్నత నైతిక విలువలను కాపాడడానికై పోరాడిన గాంధి మహాత్ముడు, ప్రెసిడెంట్ కెన్నెడీలు ఎలా హత్యకావించబడినదీ మనం చూచామని, మానవకోటి జీవించడంకోసం వారు మృత్యువును ధైర్యంతో, దృఢసంకల్పంతో ఎదుర్కొన్నారని ఆయన వక్కాణించారు.

ఈ యువకులకు ఆశయాలు, ఆదర్శాలు పుష్కలంగా కలవని, అయితే వాటిని ఆచరణలో పెట్టాలన్న దృఢ సంకల్పమే వారిలో కొంత కొరవడిందని ఆయన అన్నారు. యువకులలో ఇలాంటికంగా నైతిక బలాన్ని ఎలా పెంపొందించాలన్నదే ఈనాడు విశ్వవిద్యాలయాలముందున్న ప్రధానమైన విద్యా సమస్య అని డాక్టర్ శ్రీమాలి పేర్కొన్నారు. ఎంతటి శ్రమలు, కష్టనష్టాలు ఎదురైనా వారు నిరాశలో కుంగిపోకుండా ఉండేటట్లు చూడవలసి ఉన్నదని, వ్యక్తులు బాధపడినప్పటికీ ఈ పోరాటంలో సమాజం పునరుద్ధరింపబడి తుదకు విజయం చేకూరగలదని ఆయన వక్కాణించారు.

కమ్యూనిస్టు దేశాలకు గడ్డు సంవత్సరం

పారిస్, డిసెంబర్ 23:— ప్రపంచంలో 41 మిలియన్‌లమంది ప్రజలకు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు నాయకులకు 1963వ సంవత్సరం గడ్డుసంవత్సరమనే చెప్పాలి. ముఠాలు చీలికలు, ప్రతిష్టంభనలు, వీటికితోడురష్యా, చైనాల మధ్య సిద్ధాంత విభేదాలు తారస్థాయినందుకొనడంతో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం రెండు భాగాలుగా చీలిపోయింది.

సంవత్సరం ప్రారంభం కావడమైతే సోవియట్ యూనియన్‌నుంచి శాంతి సూచనలతోనే ప్రారంభమయింది. జనవరిలో జరిగిన తూర్పు జర్మనీకమ్యూనిస్టు (సోషలిస్ట్ యూనిటీ) పార్టీ సమావేశంలో సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కమ్యూనిస్టు చైనాకోరినవిధంగా ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశానికి ముందు సిద్ధాంత సంబంధమైన విభేదాలపై రాజీ సాధించడానికి కృషిజరగాలని ప్రతిపాదించారు. కాని ఆ సమావేశంలోనే సోవియట్ అనుకూల వర్గానికి చెందిన ప్రతినిధులంతా కలిసి చైనీస్ ప్రతినిధిని అవహేళనం చేయడం జరిగింది.

కృశ్చేవ్ చేసిన ఈ సూచనను పురస్కరించుకొని తర్వాత ఫిబ్రవరినెలలో సిద్ధాంతసంబంధమైన విభేదాల పరిష్కారానికి ఉభయ దేశాల పార్టీ నాయకుల మధ్య సమావేశం జరగాలని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించింది. కొద్దివారాల తర్వాత చైనీస్ కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రతిపాదనకు తన సమ్మతి తెలియజేసింది. జూలై 5 వ తేదీన మాస్కోలో సమావేశం కావడానికి నిర్ణయం జరిగిందికూడా.

కాని, జూన్ 26 వ తేదీన రష్యన్లతో తమకు గల ప్రధానమైన విభేదాలను పేర్కొంటూ దీనికి 10 రోజులకుముందు సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి 25 అంశాలతో అందజేసిన ఒక మెమొరాండమ్‌ను చైనీస్ కమ్యూనిస్టుపార్టీ పూర్తి వివరాలతో ప్రకటించింది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఇంపీరియలిస్టు, నిరంకుశ విధానాలను అనుసరిస్తున్నదని, జాత్యహంకారాన్ని ప్రేరేపిస్తున్నదని అందులో ఆరోపణలు చేయబడ్డాయి.

ఇది ఇలా ఉండగా అణ్వస్త్ర పరీక్షలను పాక్షికంగా నిషేధిస్తూ ఒప్పందంపై బ్రిటన్, అమెరికాలతో కలిసి సంతకం చేయడానికి తాను నిర్ణయించుకొన్నట్టు ప్రధాని కృశ్చేవ్ ప్రకటించారు. పరోక్షంగా ఇది చైనాను ఎదురుదెబ్బ కొట్టడమే. పెకింగ్‌ను మినహాయించి రష్యా, అమెరికా దేశాలు ఒకదానితో ఒకటి చేతులు కలుపుతున్నాయని చైనీస్ కమ్యూనిస్టులు అంటున్న పీడకలలన్నీ దీనితో నిజరూపం ధరించాయి. దీనిఫలితంగా (అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిపై చర్చలు జరుగుతున్న సమయంలోనే) మాస్కోలో జరిగిన సిద్ధాంత చర్చలు ఒకదారిలో పడకుండానే పూర్తిగా బెడిసికొట్టాయి.

చర్చలు ఒకవైపు సాగుతూ ఉండగానే జూలై 14వ తేదీన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చైనీస్ కమ్యూనిస్టుపార్టీ అందజేసిన 25 సూత్రాల మెమొరాండానికి తన సమాధానం ప్రకటించింది. అత్యంత ప్రధానమైన ఈ సమాధానపత్రంలో సిద్ధాంతసంబంధమైన విభేదాలన్నిటికీ పూర్తిగా చైనీస్ నాయకులదే బాధ్యత అని, చైనీస్ కమ్యూనిస్టులు యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని, 'అడ్వెంచరిస్టు' (ట్రాట్స్కీయిస్టు) విధానాలను అనుసరిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు చేయబడ్డాయి.

జూలై 31 వ తేదీన ఈ సిద్ధాంతపరమైన చర్చలు ఉండబోవడంతో పరిస్థితి పూర్తిగా విచ్ఛిన్నమైపోయినట్టు అయింది. సోవియట్ నాయకులు సోషలిజానికి ద్రోహం తలపెట్టారని, అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధ సంధిపై సంతకం చేయడంద్వారా పశ్చిమ రాజ్యాలతో చేతులుకలిపి చైనాకు వ్యతిరేకంగా మురాకట్టారని చైనీస్ ప్రభుత్వం ఆరోపించింది.

అణ్వస్త్రపరీక్షల నిషేధసంధి విషయంలో ప్రపంచంలోని 90 కమ్యూనిస్టుపార్టీలలోను 65 వరకు సోవియట్ యూనియన్‌ను బలపర్చాయి. ప్రధానంగా పెకింగ్ దూషణలకు గురిఅయిన యుగోస్లావియా, ప్రధానికృశ్చేవ్‌కు ఆగస్టులో వీరోచితమైన స్వాగతమిచ్చింది.

రెండువర్గాలుగా చీలిపోయిన భారత,సింహళ కమ్యూనిస్టులుతప్ప ఆసియాలోని కమ్యూనిస్టులంతా దాదాపు పెకింగ్ విధానాన్ని అనుసరించారు.

సెప్టెంబరు, అక్టోబరు నెలలలోను రష్యా,చైనాల మధ్య సిద్ధాంత విభేదాలు పరాకాష్ఠ నందుకున్నాయి. అనేకదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలలో పెకింగ్ అనుకూలవర్గాలు వెలిశాయి. అక్టోబర్ 27 వ తేదీన ప్రధాని శ్రీ కృశ్చేవ్ విభేదాల పరిష్కారానికై తిరిగి చర్చలను ప్రతిపాదించారుగాని, పెకింగ్ దాన్ని త్రోసిపుచ్చింది.

స్టాలిన్ మరణానంతరం పదేళ్ళ తర్వాత ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం రెండు ముక్కలుగా చీలిపోయింది. ఇప్పుడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఏకచ్ఛత్రాధిపత్యం వహించగల వ్యక్తి ప్రస్తుతానికి లేరు.

లోకసభ శీతాకాలం సమావేశం సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:—

ఈ నెల 21 వ తేదీతో ముగిసిన ఆయిదువారాల లోకసభ సమావేశాలను ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రాధాన్యం వహించిన సమావేశాలుగా పేర్కొనవచ్చునని పి. టి. ఐ. విలేఖరి వ్యాఖ్యానిస్తున్నారు.

సాధారణంగా ఒక్క బడ్జెటు సమావేశంలో తప్ప మిగిలిన సమావేశాలలో ఆర్థిక మంత్రికి ఏమంత ప్రాధాన్యముండదు. కాని మొన్న జరిగిన సమావేశాలలో 64 సంవత్సరాలవయస్సుగల ఆర్థికమంత్రి చాలా ప్రముఖపాత్రను వహించడమేకాక సమావేశంలో అత్యంతం పాల్గొన్నారు.

ఆయన మొత్తం ఆరు బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిలో కొన్ని ప్రధానమైనవి. కేంద్ర ప్రభుత్వోద్యోగుల మరణానంతరం వారి భార్యలకు పిల్లలకు కొన్ని విశేష సౌకర్యాలను కలిగిస్తూ ఆయన ఒక ప్రకటన కావించారు. అదేవిధంగా మరికొన్ని సౌకర్యాలు కలిగిస్తూ కొన్ని నగరాల వర్గీకరణ స్థాయిని హెచ్చిస్తూ ప్రకటించారు.

ఈ రెండింటివల్ల రు. 3.65 కోట్లు ఏటా ప్రభుత్వానికి వ్యయం కాగలదు. ఇక హోంమంత్రి శ్రీ నందా ప్రవేశపెట్టిన డిటెన్షన్ చట్టం పొడిగింపు బిల్లు అన్నిపక్షాల విమర్శకు గురి అయింది. సంపదలు ఏ కొద్దిమంది చేతిలోనో కేంద్రీకరింపబడకుండా నివారించడానికి ఉపయోగపడుతుందని కాంగ్రెస్ సభ్యులు భావిస్తున్న కంపెనీ 'లా' సవరణ బిల్లు చెప్పుకోతగినది. ప్రైవేటు రంగంలో కంపెనీలకు ప్రభుత్వం ఇదివరకిచ్చిన అప్పులను వాటా ధనంగా మార్చడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నది. ఈవిధానానికి ఆర్థికమంత్రి అంటిపెట్టుకొన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోను, పార్లమెంటులోను ఈ విషయం విమర్శకు గురి అయింది.

బ్యాంకింగ్ లాస్ బిల్లు చర్చకు వచ్చిన సందర్భంలో బ్యాంకులను జాతీయం చేయాలనే వాదన ఎక్కువగా వినిపించింది. ప్రతిపక్ష సభ్యులకంటె కాంగ్రెసు సభ్యులు ఎక్కువ పౌరుషంతో, ఏటేటి జాతీయం చేయాలనడం పేర్కొనదగిన విశేషం. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో కూడా సభ్యులు ఈ విషయమై ఎక్కువ పట్టుదల చూపారు. ఈ సమస్య భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో కూడా ప్రాధాన్యం వహించి తీరుతుంది.

దేశంలో ఆర్థిక పరిస్థితిని గురించి ఆర్థిక మంత్రి గమనించతగిన ఒక పరిశీలన కావించారు. మరి కొన్నేళ్లవరకు ఎగుమతులవల్ల వచ్చే ఆదాయంమీదకంటె ప్రభుత్వరంగంవల్ల వచ్చే రాబడిమీదనే ఎక్కువగా ఆధారపడవలసివుంటుందని, ఈ రెండింటి మధ్య సరియైన సమతూకం వుండాలని ఆయన పేర్కొన్నారు.

ప్రధానమైన విధానాలను ఏర్పాటు చేసుకొని పబ్లిక్ రంగంవల్ల వచ్చే లాభాలను ఎక్కువ చేసుకోవాలని, అయితే దీనికొరకు మనం పరోక్ష పన్నులు విధించడం మంచిదికాదని ఆయన సూచించారు.

ప్రభుత్వం ఇంతవరకు ఉక్కు పరిశ్రమలో రు. 650 కోట్లు పెట్టుబడిపెట్టింది. ఇదే ప్రభుత్వరంగంలో ఇప్పుడు పెద్దపరిశ్రమ. ఇంతవరకు దీనివల్ల లాభం ఒక్క పైసా చేతికి అందలేదు. భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్, బొకారోలకు మరికొంతధనం వెచ్చింపబడనున్నది.

అయితే, హిందూస్థాన్ యంత్ర పరికరాలు, యాంటిబయోటిక్స్, టెలిఫోన్ పరిశ్రమలు మున్నగు ప్రభుత్వపరిశ్రమలలో లాభాలు వచ్చాయి. కాని ముఖ్యమైన ప్రభుత్వ పరిశ్రమలు, లాభాలు గడించవలసి వుంటుంది.

ఈ ఫ్యాక్టరీలవల్ల ఎక్కువ లాభాలు రావలంటె వీటి ఉత్పత్తుల ధరలను పెంచవలసి వుంటుంది. అందువల్ల జీవిత ప్రధాన వస్తువుల ధరలు పెరగకపోయినా, జీవితావసర వస్తువుల ధరలు హెచ్చుతాయి.

విద్యుచ్ఛక్తివల్ల, రవాణా సౌకర్యాలవల్ల లాభాలు ఇంకా హెచ్చాలంటే, బస్సురేట్లు, రైల్వే రేట్లు పెంచాలి. దీనివల్ల జీవన వ్యయం పెరిగిపోతుంది. కనుక ప్రభుత్వ ... ప్రస్తుతం వేచి చూడవలసివుంటుంది.

అంతరిక్షంలో మానవుని అన్వేషణ

—1963 లో జరిగిన కృషి

పారిస్, డిసెంబర్ 23:—

శాస్త్ర విజ్ఞానం దృష్ట్యా చూసినట్టయితే 1963 వ సంవత్సరంలో అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి విద్యా విషయకంగాను, సాంకేతికంగాను, ఆర్థికంగాను, పారిశ్రామికంగాను మరింత హెచ్చు స్థాయిలో కృషి జరగడం ప్రధానమైన అంశంగా గోచరిస్తుంది.

1963 వ సంవత్సరంలో మానవుడు అంతరిక్షంలో బహుదూరం ప్రయాణం చేశాడు. కాని, మొత్తంమీద చూసినట్లయితే అంతరిక్ష పరిశోధనల్లో ఈ యేడాది అపూర్వమైన విజయాలు సాధించబడ్డాయని చెప్పడానికిమాత్రం వీలులేదు. కాగా, అంతర్గ్రహయాత్ర లోగడ అనుకున్నంత సులభసాధ్యం కాదని —కాస్మిక్ రేడియేషన్ ప్రమాదం దృష్ట్యా— శాస్త్రజ్ఞులు గ్రహించారు.

పైగా, 1963 లో ప్రత్యేకించి చెప్పుకొనదగిన మరొక ముఖ్యవిశేషం ఏమిటంటే రష్యా అమెరికాలు రెండూ కూడా చంద్రలోకయాత్రకై పోటాపోటీమీద సాగిస్తూవచ్చిన సన్నాహాలను కొంతవరకు సడలించిన సూచనలు స్పష్టంగా కనిపించాయి.

మరొక విశేషం ఏమిటంటే అంతరిక్ష పరిశోధన కృషిలో అంతర్జాతీయ సహకారానికి ఈ యేడాదిలోనే అంకురార్పణ జరిగింది. ఈ విషయంలో కొన్ని తొలిచర్యలు గైకొనబడ్డాయి కూడా.

అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి 1963 లో ప్రధానంగా పేర్కొనదగిన సంఘటనలు ఇవి:

మే 14 వ తేదీన అమెరికన్ రోదసీయాత్రికుడు శ్రీ గార్డన్ కూపర్ భూమిచుట్టూరా 22 సార్లు ప్రదక్షిణం చేసివచ్చాడు. కాని, గార్డన్ సాధించిన ఈ విజయాన్ని జూన్‌నెలలో సోవియట్ రోదసీయాత్రికులు వెనక్కి నెట్టివేశారు.

జూన్ 14, 17 తేదీల మధ్య సోవియట్ రోదసీయాత్రికుడు శ్రీ వేలరి బైకోవిస్కీ భూమిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ అంతరిక్షంలో మొత్తం 119 గంటలు గడిపాడు. అంతరిక్షంలో అతడు దాదాపు 2.6 మిలియన్ల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశాడు. మార్గమధ్యంలో ప్రపంచ ప్రప్రథమ రోదసీ యాత్రికురాలు వాలెంటీనా తెరెష్కోవా అంతరిక్షంలో అతనితో వచ్చి కలిసింది. వాలెంటీనా ప్రయాణం చేసిన రోదసీనౌక భూమిచుట్టూరా 48 సార్లు ప్రదక్షిణంచేసింది.

అయితే అమెరికన్ రోదసీనౌకలుగాని, సోవియట్ రోదసీనౌకలుగాని భూమినుంచి అంతరిక్షంలో 300 కిలోమీటర్ల ఎత్తుకు మించి వెళ్లలేకపోయాయి. సోవియట్ రోదసీయాత్రికులు బైకోవిస్కీ, తెరెష్కోవాలు జంటగా ప్రయాణించేసినప్పటికీ, తాము ప్రయాణం చేసిన రోదసీనౌకలను ఒకచోట కలిపే ప్రయోగాన్నిమాత్రం వారు నిర్వహించలేదు.

రోదసీ నౌకలను ఇతర గ్రహాలకు తీసుకువెళ్ళడానికి వీలుగా అంతరిక్షంలో స్థావరం నిర్మాణానికి ఇటువంటి ప్రయోగం అత్యవసరమని అందరూ అంగీకరించినదే. కాని సోవియట్ రోదసీ యాత్రికులు 'అంతరిక్షంలో మజిలీ' ఏర్పాటు చేయడానికిసంబంధించిన ప్రయోగాన్ని నిర్వహించలేకపోయారు.

నవంబరు 1 వ తేదీన సోవియట్ యూనియన్ ప్రయోగించిన 'పోల్యాట్' ఉపగ్రహం అంతరిక్షంలో మజిలీ స్థావరాల ఏర్పాటు సాధ్యమేనని నిరూపించింది. పరిభ్రమణ మార్గాన్ని మార్చుకొనగల కొత్తరకం ఉపగ్రహం ఇది.

1963 లో ఒకే ఒక రోదసీ నౌక మాత్రమే భూమి ఉపరివాతావరణాన్ని ఛేదించి పైకి వెళ్ళగలిగింది.

అయితే వార్తాప్రసార విషయంలోను, వాతావరణ ఉపగ్రహ ప్రయోగాలలోను 1963 లో గణనీయమైన విజయాలే సాధించబడినవని చెప్పవచ్చును. అమెరికా ప్రయోగించిన 'మెరినర్-8', 'సింకామ్' ఉపగ్రహాలు మానవకోటికి ఎటువంటి మహత్తరమైన ప్రయోజనాలు చేకూర్చగలవో నిరూపించాయి.

పోగా —ఇక అంతరిక్ష పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారానికిసంబంధించి పశ్చిమ యూరపులో అధికారరీత్యా సమష్టి సంఘాలు ఏర్పడ్డాయి. వచ్చే సంవత్సరంలో ఈ సమష్టి కృషి తొలిసారిగా ఆచరణరూపం ధరిస్తుంది.

హెచ్. ఎస్. సి. మల్టీ పర్పస్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబరు 23:— గత అక్టోబరునవంబరులో హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన హెచ్. ఎస్. సి. మల్టీపర్పస్ పరీక్షా ఫలితాలు యీ క్రింద ప్రకటింపబడ్డాయి.

FIRST CLASS

972 2213 16 19 33 34 35 41 43 57

SECOND CLASS

133 449 629 706 07 17 20 27 75 76 803 11 62 64 909 88.

1019 47 1127 28 29 31 32 33 37 66 1251 54 92 1301 42 43 1444 46 53 1520 21 23 26 27 1696 97 1742 44 1836 85 87 99 1904 06 11

2102 10 49 53 57 74 81 82 2211 12 14 15 18 21 22 23 25 to 30 39 40 42 45 to 48 50 51 55 61.

THIRD CLASS

157 58 62 225 389 445 to 48 88 554 to 57 60 61 62 700 to 05 08 09 10 16 18 22 26 806 07 10 61 63 65 66 910 12 44 73

1020 21 45 48 77 78 1110 16 26 30 35 36 38 40 48 52 56 57 59 62 67 1245 to 50 52 55 1302 18 36 47 89 1419 40 41 42 47 48 50 1505 13 22 24 25 48 49 1663 98 99 1700 71 72 90 1834 35 64 65 68 70 73 75 78 79 83 90 91 93 to 97 1901 02 09.

2052 67 79 80 32 83 84 87 90 91 92 97 98 2098 2101 04 07 08 09 46 51 52 55 58 72 73 79 84 87 98 2217 44 53.

THIRD CLASS (COMPARTMENTAL)

16 17 24 37 38 42 43 to 47 51 52 54 59 66 79 81 82 83 85 86 87 91 98 99.

100 to 04 08 13 to 16 19 20 21 25 28 30 32 40 41 50 51 52 53 55 65 68 69 73 74 75 76 77 78 80 84 89 91 to 94 99 207 13 20 21 48 53 54 67 68 69 71 to 74 76 to 79 81 to 85 88 89 90 92 93 97 301 03 04 05 08 10 11 12 16 23 40 42 44 52 62 63 65 67 68 71 72 73 77 79 84 85 88 98 400 01 09 11 13 14 15 16 21 22 29 30 31 34 35 37 38 40 41 42 44 52 53 54 56 58 59 60 61 62 63 500-09 10 15 16 18 22 28 29 32 to 35 44 65 71 74 75 76 79 82 83 84 87 89 90 91 93 94 95 601 12 15 19 21 37 42 45 47 48 52 54 55 56 72 73 74 79 82 90 93 94 714 39 40 47 54 57 59 60 62 64 65 67 68 74 80 86 88 89 91 99 800 18 21 23 24 25 26 33 39 40 41 to 46 55 83 94 96 to 99 900 02 03 04 06 17 18 19 23 25 26 27 29 30 32 33 35 36 37 39 51 52 54 56 59 62 65 66 70 71 78 79 81 to 84 87 97

1003 04 05 07 08 to 11 13 15 to 18 30 36 to 40 51 56 57 59 61 to 70 96 1160 75 78 80 85 86 38 89 95 1201 04 07 09 to 12 14 15 16 18 20 22 to 26 28 30 31 35 37 38 41 57 59 60 61 63 to 66 68 to 79 76 77 78 83 to 86 89 95 96 1305 06 08 09 11 12 21 22 23 26 28 30 49 52 53 58 59 60 62 65 69 70 73 76 to 79 83 to 87 98 99 1400 to 03 05 06 11 12 13 15 17 18 21 25 27 34 39 52 56 58 60 61 63 to 67 69 82 88 90 91 92 95 96 98 99 1500 02 41 to 44 54 to 57 62 64 66 67 69 74 75 82 85 86 93 1615 16 21 24 28 31 32 33 35 39 40 41 43 48 53 71 79 84 85 89 to 93 1721 23 37 38 39 52 57 58 61 62 64 65 67 68 83 87 97 98 1805 06 07 08 10 19 to 22 26 28 1923 29 38 42 51 55 56 58 59 62 63 64 65 68 71 74 75 87 95 98 99.

2013 15 17 19 20 24 25 26 31 43 45 46 48 49 54 55 57 58 63 to 66 72 73 2114 15 17 24 26 27 29 to 36 39 41 to 45 59 64 68 70 75 76 92 93 94 96 97 2207 08 09 63.

WITHHELD: 129 241 626 627 628 728 761 773 1107 1121 1123 1124 1177 1198 1472 1473 1474 1550 1702 1860 2238 2252 2262.

రికార్డు పుస్తకాలాయా స్కూళ్ళకు వారంలోపుగా పంపబడతాయి.

మార్కులు, మైగ్రేషన్, వయస్సునిమిత్తం పంపే దరఖాస్తులు 30 వ తేదీ అనంతరం తీసుకోబడతాయి.

లేటుఫీజులేకుండా జనవరి 10 వ తేదీ లోపుగా, లేటు ఫీజుతో 16 వ తేదీలోపున 1964 సంవత్సరం పరీక్షకు ఫెయిలయిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు అంగీకరింపబడగలవు.

1964 పరీక్షలకు యీ క్రింది కేంద్రాలు తాత్కాలికంగా మంజూరు చేయబడినాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, ఆదిలాబాద్, మెదక్, జహీరాబాద్, సంగారెడ్డి, ఖమ్మం, హనుమకొండ, (వరంగల్) మట్వాడా (వరంగల్), కాజీపేట (వరంగల్), మహబూబ్‌నగర్, వనపర్తి, నల్గొండ, సూర్యాపేట, కరీంనగర్, జగిత్యాల్.

పాఠశాలలస్థాయికి తగినభాష, వ్యాకరణం

తెలుగులో రూపొందించడానికి నిపుణుల సంఘం అవసరమని విద్యామహాసభ సూచన

తాడేపల్లిగూడెం, డిసెంబరు 22:— పాఠశాలలకు తగురీతిని తెలుగుభాషా వ్యాకరణాలను నూతనంగా వ్యాకరించి రూపొందించడానికి భాషాబోధనలో నిపుణులైన వారితో ఒక సంఘం ఏర్పాటు చేయవలసిందని రెండు రోజులుగా ఇక్కడ జరిగిన రాష్ట్ర విద్యావిషయిక మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పాఠశాలల్లో విద్యాబోధనా పద్ధతులలోను, పాఠ్యగ్రంథాల రచనవిషయంలోను పరిశోధన జరిపే నిమిత్తం తెలుగుభాషా పరిశోధనాసంస్థ నొకదానిని కూడా ఏర్పాటు చేయవలసిందిగా సూచిస్తూ, మహాసభ ఒక తీర్మానం చేసింది. తెలుగులో వైజ్ఞానిక, సాంకేతిక సాహిత్యాన్ని పుష్టిగా పెంపొందించే నిమిత్తం సారస్వతసంస్థలను ప్రోత్సహించవలసిందిగా సాహిత్య అకాడమీకి మహాసభ విజ్ఞప్తి చేసింది.

తెలుగు భాషా సాంస్కృతికాలు అతి నెమ్మదిగా అభివృద్ధి సాధించడంవల్ల మహాసభ తన అసంతృప్తిని ప్రకటించింది.

పాఠశాలల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ...సంతో రెండు రోజులుగా జరి... మహాసభ సమావేశం నేటి సాయంకాలం ...ంది.

కుసుంపీ మూడవ తరగతి మొదలు ...ధనం జరుపాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందని, కొన్ని లోపది సత్ఫలితాలు నివ్వకపోవచ్చునని, ...మానం ద్వారా మహాసభ సూచించింది.

ఉన్నత పాఠశాలలలో హిందీ తరగతులను రెండు నుంచి నాలుగుకు పెంచాలనీ, సంస్కృతం వలె ఆంగ్లభాష రెండవ విభాగంక్రింద హిందీని నేర్చుకునేటందుకు విద్యార్థులను అనుమతించాలని ప్రాచ్యభాషా పట్టభద్రులైన పండితులకు ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యత అవసరం లేకుండా మినహాయించాలని ప్రభుత్వాన్ని మహాసభ అర్థించింది. ఇక స్కూళ్లు పిల్లలకు,రకరకాల విషయ పరిజ్ఞానం కలిగించడం కంటే భాషా పరిజ్ఞానం కలిగించడానికి భాషాప్రాముఖ్యం పాఠ్యపుస్తకాలలో ఎక్కువగాఉండాలనికూడా సూచించింది. కంఠస్థం చేసే పాఠాలను గూర్చిన ప్రశ్నలను తిరిగి పరీక్షా పత్రాలలోవేయాలనికూడామహాసభ వివరించింది.

ఉపాధ్యాయుల రిటైరింగ్ వయఃపరిమితిని 55 నుంచి 60 ఏళ్లకు పెంచాలని, కరువుభత్యాన్ని రు. 10 నుంచి రు. 20 కి పెంచాలనీ, హెడ్మాస్టర్లకు, ఇతర ఉపాధ్యాయులకు కేంద్రప్రభుత్వం వేతనాల స్కేళ్ళను అమలు జరుపాలనీ, మహాసభ కోరింది. సెకండరీ విద్యను రాష్ట్రపరం చేస్తూ, పెన్షన్ పథకాలను అన్ని స్థాయిలకు వెనుకటినుంచి వర్తింపచేయటంన్లు అమలుజరుపాలని సూచించింది.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (ఎం.ఎల్. సి.) ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. సి.) ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు. కార్య నిర్వాహక సభ్యుల ఎన్నికకు ఒక కమిటీ అధికారమివ్వ బడింది.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఏ) స్వాగతపత్రం సమర్పించారు. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ గోపాలస్వామి మంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పోడూరి జోగయ్య, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ సభలో ప్రసంగించారు.

బ్యాంకులను జాతీయం చేసేది లేదు

(1 వ పేజీ తరువాయి)

జాతీయం చేయడంవంటి విషయాలలో ...ఫత్యం దారికంలేకుండా వ్యవహరిస్తున్నదనీ, సోషలిజమా, మరొకటా అన్న ప్రశ్నకు దీనిలో తావులేదనీ ప్రజాస్వామ్య సోషలిజంస్థాపన ప్రధానమైన ప్రభుత్వం కొన్నిమార్గనిర్దేశాలలో ఫలం ప్రోత్సహకుండా జాగ్రత్తపడుతున్నదని ఈ లక్ష్యం ఎలా సాధించాలన్నదే ప్రస్తుతాంశమన్నారు.

ప్రపంచమంతటా సోషలిస్టులు కేవలం జాతీయకరణంవల్లనే సోషలిజంస్థాపన సాధ్యం కాదని భావిస్తారని కూడా శ్రీ భగత్ అన్నారు.

'ఇది విపరీతపరిణామాలుగల అతితీవ్రమైన విషయం. ఆదర్శవాదం, వ్యక్తిగత మనోధర్మం యిందేన్నావ్యవహారానికి దారితీయరాదు. జాతీయ శ్రేయస్సుదృష్ట్యానే ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పరిశ్రమలను, బ్యాంకింగ్‌లో కొన్ని రంగాలను ప్రభుత్వం ఈ దృష్టితోనే జాతీయంచేసింది. అవసరమైనప్పుడు బ్యాంకులను జాతీయంచేయడానికి ప్రభుత్వం వెనుకాడదు. అయితే ఇప్పుడే కావాలంటే ఇది తరుణం కాదు' అని శ్రీ భగత్ వివరించారు.

బ్యాంకింగ్ నిబంధనల బిల్లుకు ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యాపారంచేయుని సంస్థల డిపాజిట్లను 'కంట్రోల్' చేయడం, బ్యాంకింగ్ రంగంలో గుత్తపెత్తనం తగ్గించడానికి భాగస్వాముల వోటింగ్ హక్కులను ఐదు శాతంనుంచి ఒకటికి తగ్గించివేయడం, బ్యాంకింగ్ పద్ధతిని దేశంలో పర్యవేక్షించి మార్గదర్శకత్వం వహించడానికి తగు అధికారాలు రిజర్వుబ్యాంకుకు కలిగించడం అనే మూడుముఖ్య లక్ష్యాలు కలవని శ్రీ భగత్ వెల్లడించారు. ఈ అధికారాలను నిరంకుశత్వాన్ని స్థాపించడానికి ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ దయాభాయ్ పటేల్ ఆరోపణను ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి ఖండించారు. రిజర్వుబ్యాంకు అవసరాన్నిబట్టి జోక్యంకల్పించుకొనడానికి తగు అధికారాలు లేసందున చాలా బ్యాంకింగ్ సంస్థలు నిర్మూలనమై పోతున్నా ఆదుకొనలేక పోతున్నదని వివరించారు.

డిఫెన్సు చట్టం పొడిగింపు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

కాలపరిమితి ముగిసేలోపుననే బిల్లుఅవసరం తీరిపోవచ్చునని శ్రీ నందా ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:— హింసను దౌర్జన్యాన్ని పురిగొల్పబోమని రాజకీయపార్టీలనాయకులిచ్చిన వాగ్దానసఫలితంగా, డిఫెన్స్‌చటం కాలపరిమితి ముగిసేలోపునే, రద్దుకాగల పరిస్థితి కలగవచ్చునని హోంమంత్రి శ్రీ నందా నేడు రాజ్యసభలో తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ నందా సమాధానమిచ్చిన పిమ్మట, డిటన్షన్ చట్టాన్ని మూడేండ్లవరకు పొడిగించే ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. బిల్లు ఆమోదింపబడడానికిపూర్వం సోషలిస్టు సభ్యుడు శ్రీ మురహరి, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ అబ్దుల్ గయానీ, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త తదితర కమ్యూనిస్టు సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

డిఫెన్స్‌చట్టం కాలపరిమితి పొడిగింపుకై ప్రవేశపెట్టబడిన బిల్లుపై రెండురోజులపాటు రాజ్యసభలో చర్చజరిగింది. చర్చకు సమాధానమిస్తూ, హోంమంత్రి శ్రీ నందా, ఈ చట్టం మూడేళ్లకు మించికూడా అమలులో వుండవలసిన పరిస్థితులు ఉత్పన్నమైనట్లయితే, అంతకంటె విచారింపతగిన అంశం వేరొకటి వుండబోదని, ఈ చట్టం మూడేళ్లలోపునే అనగా 1966 లోపునే రద్దుకాగల పరిస్థితులు రాగలవని తాను ఆశిస్తున్నానని ప్రకటించారు.

హింసాచర్యలను పురికొల్పబోమని ప్రకటించడానికై అన్నిపార్టీల సమావేశాన్ని జరపవలసిందిగా జనసంఘం నాయకుడు శ్రీ అతల్‌బిహారీ వాజ్‌పాయ్ సూచించగా, ఈ సూచన చాల హర్షదాయకమని, ఈ విషయమై తాను లోక్‌సభలో కావించిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించగలనని శ్రీ నందా ప్రకటించారు.

శ్రీ నందా సమాధానమిస్తున్న 90 నిముషాలసేపు కమ్యూనిస్టు సభ్యులు అడుగడుగున ఆయనను ప్రసంగానికి అడ్డువచ్చారు. కమ్యూనిస్టుపార్టీతో ''చైనా అనుకూలవర్గం చాల ఎక్కువగానే వున్నది'' శ్రీ నందా చెప్పినమాటకు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త కోపం తెచ్చుకొన్నారు. సభలో కొంతసేపు వాగ్వివాదం జరుగగా, కాంగ్రెస్, కమ్యూనిస్టు సభ్యులు ఒకరి నొకరు తీవ్రంగా విమర్శించుకొన్నారు. ఈ సందడిలో శ్రీ అబిద్‌అలీ ''కమ్యూనిస్టులు దేశద్రోహులు'' అని కేకవేశారు.

శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగిస్తూ, తనపార్టీ దేశరక్షణకొరకు కృషిచేయగలదని, తాము ఎవరికీ అనుకూలురము కామని, తాము ఇండియన్ కమ్యూనిస్టులమని,తముపై ఏమైనా నేరాలున్నట్లయితే వాటిని ప్రభుత్వం న్యాయస్థానాలకుతెచ్చి రుజువుచేయాలని అన్నారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ నజుర్‌అలీ డిఫెన్సు చట్టాన్ని పొడిగించడానికి బదులు, తమపార్టీని నిషేధించడం మంచిదని ప్రకటించిన అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ, కమ్యూనిస్టు సభ్యుడు సూచించినప్పటికీ, కమ్యూనిస్టుపార్టీని నిషేధించే ప్రసక్తి లేనేలేదని శ్రీ నందా వివరించారు.

కమ్యూనిస్టులను బహిష్కరించడానికి రాజ్యాంగం సమ్మతించదని, దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను రహస్యంగా చట్టవ్యతిరేకంగా చిన్నాభిన్నం చేయజూచే శక్తులన్నింటిని ప్రభుత్వం అదుపులోకి తేగలదని శ్రీ నందా ప్రకటించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టాన్ని పొడిగించుతున్నందుకుకాక, దానిని పొడిగించవలసిన పరిస్థితులు వున్నందుకు తాను విచారిస్తున్నానని, కొన్నేళ్లక్రితంకంటె ఇప్పుడు పరిస్థితులు బాగావున్నవనుట నిజమే అయినప్పటికీ పూర్తిగా ప్రమాదాలు తొలగిపోయినవనే ధీమామాత్రం కలగడంలేదని ఆయన పేర్కొన్నారు.

దేశానికి, ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి, శాంతిభద్రతలకు వ్యతిరేకంగా పనిచేసే విచ్ఛిన్నకర శక్తులను, డిఫెన్సు చట్టాన్ని పురస్కరించుకొని అదుపులో పెట్టడంకంటె తదితర మార్గాలవల్ల అదుపులో పెట్టడానికి ఎక్కువగా ప్రయత్నించగలమని శ్రీ నందా ప్రకటించారు.

సభలో చర్చజరిగినప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఉద్రేకం పట్టలేకపోయారని, రాజకీయోద్దేశాలు మున్నగునవి ఏవో వున్నట్లు ప్రభుత్వంపై ఆరోపించారని, సభ్యుల విమర్శ, డిటెన్షన్ చట్టాన్ని గురించికాక, అరెస్టులు గురించి కొనసాగినదని, యిప్పుడు అరెస్టులు తగ్గిపోయినవని శ్రీ నందా న్నారు.

దేశరక్షణచట్టంకంటె డిటెన్షన్ చట్టం నయమే అని శ్రీ భూపేష్‌గుప్త అంగీకరించారని, డిటెన్షన్ చట్టంలో కొన్ని రక్షణలుండడమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు.

దేశరక్షణచట్టం, డిటెన్షన్‌చట్టం ఒకే సమయంలో ఎందుకు అవసరమని కొందరు ప్రశ్నించారని, అత్యవసర పరిస్థితిదృష్ట్యా అవసరమైన దేశరక్షణచట్టం అసాధారణ పరిస్థితులలోతప్ప ఉపయోగింపబడినదని, తక్కువరకం నేరాలకు డిటెన్షన్‌చట్టం ఉపకరిస్తుందని, అలాంటి సమయాలలో హెచ్చుశక్తిగల రక్షణ చట్టాన్ని ప్రయోగించడం అవసరంలేదని ఆయన తేటపరిచారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో బాలికలకు సదుపాయం

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సిండికేటు వివరణ

తిరుపతి, డిసెంబరు 23:— బాలికలు ప్రైవేటుగా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరయేందుకు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ సిండికేటు తనవిధానాన్ని వివరిస్తూ, ఆ ప్రతిపాదనను సిండికేటు వ్యతిరేకించినదని చెప్పేందుకు అవకాశంలేదని పేర్కొన్నది.

యూనివర్శిటీ విషయాన్ని ప్రస్తావించి సిండికేటు అభ్యంతరం విషయాన్ని గురించి చాలా గందరగోళం జరిగిందనీ, కాని ప్రభుత్వం చాలా కాలంక్రిందటే మహిళలను ప్రైవేటుగా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరుకావడానికి అనుమతి ఇవ్వడానికి నిర్ణయించి యూనివర్శిటీతో సంప్రదించకుండా ఆమోదం తెలుపవలసినదిగా కోరిందని సిండికేటు ఒకతీర్మానంలో పేర్కొన్నది. ప్రభుత్వనిర్ణయం గత అర్ధశతాబ్దిగా స్త్రీవిద్యాభివృద్ధికి జరుగుతున్న కృషిని తలక్రిందులు చేసినట్లు కాగలదని సిండికేటు అభిప్రాయపడింది. నిర్ణయం తీసుకునేముందు రాష్ట్రంలోని తక్కిన రెండు యూనివర్శిటీలను కూడా పూర్తిగా సంప్రదించమని సిండికేట్ కోరింది.

ఈ నిర్ణయం అమలుజరిగినచో సంభవించెడి ఫలితాలనుకూడా పరిగణించవలసివుంటుందని సిండికేట్ సూచించింది.

1955 లో ప్రైవేటుగా మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరయేవారివయసును 17 సంవత్సరాలకుపైబడినవారికే పరిమితంచేయాలని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల వైస్ ఛాన్సెలర్లు, విద్యాశాఖ డైరెక్టరు, విద్యామంత్రి అంగీకరించారు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరయేవారి వయసు కనీసం 15 సంవత్సరాలు వుండాలని నిర్ణయించినందున మెట్రిక్యులేషన్ పరీక్షకు ప్రైవేటుగా హాజరయ్యే బాల, బాలికలకూ, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరయ్యే వారికీ ఏవిధమైన అడ్డంలేకుండా చేయడమే అందులో ప్రధాన ఉద్దేశం. అందుచేత సిండికేటు ఎప్పుడూ ప్రభుత్వం ప్రతిపాదనను వ్యతిరేకించింది అనడానికి ఆస్కారంలేదని తన తీర్మానంలో పేర్కొన్నది.

బర్ద్వాన్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు గెలుపు

బర్ద్వాన్, డిసెంబరు 23:— [illegible] ఉపఎన్నికలో శ్రీ [illegible] చౌదరి (కమ్యూ) ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు. [illegible] (కాం) ను 3,348 వోట్ల మెజారిటీతో ఓడించారు.

వ్యవసాయ సరకులపై సమష్టిమార్కెట్ విధానం

బ్రసెల్స్, డిసెంబరు 23:— వ్యవసాయ [illegible] విధానం విష[illegible] యూరప్ సమష్టి మార్కెట్‌కు చెందిన ఆరుదేశాల మంత్రులు [illegible] నేడు ప్రకటింపబడింది.

పిప్పరలో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 23:— ఇక్కడకు సుమారు 6 మైళ్ల దూరంలోగల పిప్పర గ్రామంలోని హరిజన కాలనీలో 50 ఇండ్లు నేటి సాయంత్రం అగ్నిప్రమాదానికి గురి అయినాయి. రు. 50 వేల వరకూ నష్టం ఆయినదనుకుంటున్నారు. ఇరువురికి మంటలవల్ల ఒళ్లు కాలింది. వారిని ఆస్పత్రిలో చేర్చారు. స్థానిక పంచాయతీ బోర్డు అధ్యక్షుడు, తహసిల్దార్ ప్రభుతులు అగ్ని బాధితులకు తోడ్పడుతున్నారు.

తృతీయ ప్రణాళికలోగా దేశమంతటామద్యనిషేధం

అమలు జరపాలని హైదరాబాద్‌సభ తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 22 :— మద్యనిషేధ విధానంపై ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌చేసిన ప్రకటనల్ని ఇక్కడ సమావేశమైన అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల ద్వితీయమహాసభ తనతీవ్రాందోళనను తెలియజేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన ప్రజల మనస్సులలో అపోహలను కలుగజేస్తుందని ఈ సమావేశం తీర్మానించింది.

మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేయడం ప్రస్తుత పరిస్థితులలో అవసరమని, ఈ సమావేశం మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 'రేషనలైజేషన్' అనే పేరుతో తీసుకున్న చర్యలకు ఈ సమావేశం తన విచారాన్ని వ్యక్తం చేసింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తన విధానం పునఃపరిశీలించాలని ఈ సమావేశం కోరింది.

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి దేశం అంతటా మద్యనిషేధకార్యక్రమం అమలుజరుగాలని ప్రథమ మహాసభలో చేసిన విజ్ఞప్తిని ద్వితీయ మహాసభ పునరుద్ఘాటించింది.

మద్యనిషేధం విజయవంతం కావడానికి ప్రజల మనస్తత్వంలో చక్కటి వాతావరణాన్ని సృష్టించవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదని ఈ సమావేశం పేర్కొన్నది.

స్వచ్ఛంద సేవా సంస్థలు, అనధికార సంస్థలు మద్యనిషేధం జయప్రదంకావడానికినిమిత్తం వ్యక్తంగా కృషి చేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

మహాత్మా గాంధి సూచించిన విధంగా కల్లు, సారా దుకాణాలవద్ద శాంతియుతంగా పికెటింగు జరపాలని, ఢిల్లీలోను, ఇతర రాష్ట్ర రాజధానులలోనూ 1964 అక్టోబరు నుంచి ఈ పికెటింగు జరుపడానికి అవసరమైన కార్యక్రమం రూపొందించవలని అఖిలభారత ప్రొహిబిషన్ కౌన్సిల్‌ను కోరుతూ ఈ సమావేశం మరొక తీర్మానం ఆమోదించింది.

ఈ సమావేశం ఏర్పాటు చేసిన ఐదు ఉపసంఘాల నివేదికలను కూడా ఆమోదించింది. కార్మిక పేటలలోనూ, మురికి పేటలలోనూ టీ, కాఫీ, షర్బత్ వంటి మామూలు పానీయాలు అమ్మే దుకాణాలు ప్రారంభించవలసి, సిపోధ విశ్రాంతి కేంద్రాలు ప్రారంభించవలసి ఈ సమావేశం కోరినది.

ప్రధాని నెహ్రూకు టిటో సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 22 :— ప్రధాని నెహ్రూ నేడు యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోనుంచి ఒక వ్యక్తిగత సందేశం అందుకున్నారు. యుగోస్లావియా రాయబారి నేట ఉదయం మార్షల్ టిటో సందేశాన్ని శ్రీ నెహ్రూకు అందజేశారు.

ప్రెసిడెంట్ నాసర్ సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే ప్రతిపాదించిన తటస్థ రాజ్యాల మహాసభను గురించి మార్షల్ టిటో తమ సందేశంలో వంపారని దౌత్యవర్గాల వారు తెలుపుతున్నారు. మిత్రరాజ్యసమితి వాణిజ్య ఆర్థికాభివృద్ధి సాధక కమిటీ మహాసభ విషయం కూడా అయ్యన ప్రస్తావించి ఉండవచ్చునుకొంటున్నారు.

నికోసియాలో సంఘర్షణలు

నికోసియా, డిసెంబర్ 23 :— నికోసియాలో నిన్నరాత్రి గ్రీక్, టర్కిష్ జాతీయులమధ్య ఆగ్రహావేశాలు శిఖరస్థాయి నందుకొనడంతో నగరంలో పెక్కుచోట్ల భయంకరమైన సంఘర్షణలు చెలరేగాయి.

ఇరువర్గాల మధ్య తుపాకిగుండ్లవర్షం కురిసింది.

సైప్రస్ ప్రధాన సైనిక కేంద్రంవద్ద భీషణపోరాటం చెలరేగినట్లు కూడా వార్తలు చేరాయి.

రాయిటర్ వార్తాసంస్థకు చెందినఒక విలేఖరి సైనిక కేంద్రాన్నిదాటి కారులో వెలుతుండగా రైఫిల్‌కాల్పుల మ్రోతవినిపించింది. వెనువెంటనే పెద్దపెట్టున మరతుపాకుల కాల్పులు వినిపించాయి.

పోలీసు కేంద్ర కార్యాలయానికివెళ్లి ఈ విషయాన్ని గురించి వివరాలు కోరగా ''యుద్ధం జరుగుతున్నది. పత్రికా విలేఖరులతో మాట్లాడడానికి ఇది సమయంకాదు'' అనిచెప్పి అతన్ని పంపించివేశారు.

సంఘర్షణలలో కాల్పులకుగురియై ఒక వ్యక్తి చనిపోయినట్లు తెలుస్తున్నది. తుపాకి గుండ్లు తగిలి అనేకమంది గాయపడ్డారు.

నికోసియా అంతటా నలుమూలల నుంచి తుపాకిగుండ్లు వర్షంలా కురిశాయి.

హోటళ్లు, పాఠశాలలు, రెస్టారెంట్లు అన్నీ మూసివేయబడ్డాయి. ప్రజలు వీధులలోనుంచి పారిపోయారు. ఇళ్లలో దీపాలు ఆర్పివేయబడ్డాయి.

గాయపడినవారిని తీసుకువెళ్లడానికి ఆంబులెన్స్‌కార్లుమాత్రంవీధులలోతిరుగాడుతున్నాయి.

అమెరికన్ నౌకల విహారంపై పాక్ పరిశీలన

శ్రీ భుట్టో ప్రకటన

ఢాకా, డిసెంబరు 23:— ఆఫ్రికా—ఆసియా దేశాల ద్వితీయ సమావేశ సన్నాహాలు రోజురోజుకు ఎక్కువగా కొనసాగుతున్నాయని, ఈ సమావేశాన్ని పాకిస్తాన్ ప్రతిపాదించడమేకాక దీనిని బలపరచగలదని, ఇతర దేశాలనుంచి ఉత్సాహపూరితమైన సమాధానా లందుతున్నాయని పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడిచ్చట తెలియచేశారు.

హిందూమహాసముద్రంలోనికి అమెరికా తన సప్తమదళ నౌకలను పంపడంవల్లపాకిస్తాన్ పై నాటి ప్రభావం పడగలదు గనుక ఈ విషయాన్ని పాక్‌ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని ఆయన ప్రకటించారు. అమెరికా సేనాని జనరల్ టేలర్ గతవారం పాకిస్తాన్‌కు వచ్చినప్పుడు ఆయన ఈ విషయం తెలియచేశారని, అయితే వివరాలుమాత్రం చర్చించబడలేదని ఆయన తెలియచేశారు.

హిందూమహాసముద్రంలో అమెరికా నౌకల సంచలనం గురించి తాను సింహళంలో అధికారులతో చర్చించానని, అయితే దీనిని గురించి సింహళంలో తాను తొందరపడి ప్రకటన కావించదలచుకొనలేదని ఆయన అన్నారు.

టేలర్, పాకిస్తాన్ పర్యటన జయప్రదంగా వున్నదా అని ప్రశ్నించగా, అమెరికా ఉపవిదేశాంగ మంత్రి పాకిస్తాన్‌తో ఇదివరకు ప్రారంభించిన చర్చలు కొనసాగించడానికి, సైనిక సమస్యలను చర్చించడానికి టేలర్ వచ్చారని ఆయన సమాధానమిచ్చారు.

సైన్సు అకాడమీ

(1 వ పేజీ తరువాయి)

మంత్రిగా తాను వ్యతిరేకించినప్పటికీ, శ్రీ పి. వి. జి. రాజా తనకు నచ్చచెప్పి సాధించగలిగారని అన్నారు. అకాడమీ వ్యవహారాలలో ఇక ''లోభితనంగా'' ఉండబోమన్నారు. (హర్షధ్వానాలు)

ఈ సంస్థ వ్యవహారాలలో ప్రభుత్వం కలుగజేసుకోదని రాష్ట్ర ఆర్థికమంత్రి హామీ ఇచ్చారు. అకాడమీల వ్యవహారాలలో జోక్యం పెట్టుకోకుండా ఉండడమే ప్రభుత్వ విధానమన్నారు.

బహుళ ప్రచారంగల సైన్సు పుస్తకాలను చిన్నవయస్సులో పిల్లలకు ఇవ్వాలని, రాజకీయవేత్తలపై సైంటిస్టుల ప్రభావం ఎంతగానో ఉండగలదని, వారు శాంతిదూతలని, దేశాల మధ్య సామరస్య సాధనకు వారు బాగా కృషి చేయగలరని, ప్రపంచంలో శాంతిస్థాపనకు పూనుకోగలరని పక్కాణించారు. ప్రజలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కృషిచేయాలనే విషయాన్ని అంగీకరించావని, ఈ విషయంలో సైన్సు అకాడమీ అవిరళ కృషి చేయగలదని ఆశిస్తున్నానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

స్వాగతోపన్యాసం

అకాడమీ సభ్యులకు, తదితరులకు స్వాగతమిస్తూ, రాష్ట్రంలో సైన్సు అభివృద్ధిని సాధించడమే ఈ అకాడమీ ప్రధానోద్దేశమని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు. కేంద్ర మంత్రి శ్రీ కబీర్ సలహా సంప్రతింపులతో ఈసంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అకాడమీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి ఎంతో కష్టపడవలసివచ్చిందని వివరించారు.

సైన్సుపై ''అందరికీ అందుబాటులో ఉండే పుస్తకాలను'' ప్రచురించడంద్వారా, సదస్సుల ఏర్పాటు ద్వారా సైన్సు పరిజ్ఞానాన్ని ప్రజలలో వ్యాప్తి చేయడమే అకాడమీ ఉద్దేశమని రాష్ట్ర విద్యామంత్రి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ, విదేశాలలోనూ ఉన్న ఆంధ్ర సైంటిస్టులనూ, ఇతర భారతీయ సైంటిస్టులనూ ఈ అకాడమీ ఆకర్షించగలదని ఆశిస్తున్నామని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

డాక్టర్ భగవంతం

రాష్ట్ర సైన్సు అకాడమీని ఏర్పాటు చేయడం ధైర్యవంతమైన చర్య అని డాక్టర్ ఎస్. భగవంతం పేర్కొన్నారు. ఈ అకాడమీని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగావినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో సైన్సు అభివృద్ధికి తోడ్పడడానికి వివిధప్రాంతాల శాస్త్రవేత్తలకు ఈ అకాడమీ తగిన అవకాశాలను కలుగజేయాలన్నారు.

ఈ అకాడమీ అందరూ సైంటిస్టులకు ఉపయోగపడగలదని డాక్టర్ హుస్సేన్ జహీర్ అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి, శాస్త్రీయ పరిశోధన ఎంతైనా తోడ్పడగలదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైన్సుపై పెట్టే ఖర్చు చాలా తక్కువని, ఈ పరిస్థితి మారాలని పేర్కొన్నారు.

అకాడమీ కార్యదర్శి, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. వి. డి. మూర్తి సందేశాలను చదివారు.

ఎక్సైజుమంత్రి శ్రీ ఎస్. ఆర్. అప్పారావు, ఉస్మానియా యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ గుప్త ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీ నెహ్రూ

విశ్వభారతి ఛాన్సెలర్‌గా తిరిగి ఎన్నిక

శాంతినికేతన్, డిసెంబరు 23:— విశ్వభారతి ఛాన్సెలర్‌గా వచ్చే మూడు సంవత్సరాలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తిరిగి ఎన్నికైనారు. యూనివర్శిటీ కోర్టు నేడిక్కడ సమావేశమైనప్పుడు ఈ ఎన్నిక జరిగింది.

1951లో విశ్వభారతిఏర్పాటు అయినప్పటి నుంచీ శ్రీ నెహ్రూ ఛాన్సెలర్‌గా వుంటున్నారు.

రవీంద్రనాథ్ టాగూర్ కోడలు శ్రీమతి ప్రతిమా టాగూర్‌ను యూనివర్శిటీ సిండికేటు సభ్యురాలుగా ఎన్నుకున్నారు.

యూనివర్శిటీ కోర్టు సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ మృతికి ఈ సమావేశం సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం చేసింది.

గ్రీక్ నౌకకుఅగ్నిప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

వేయిమంది ప్రయాణికులలోను ఎక్కువమంది బ్రిటిష్‌వారేనని తెలుస్తున్నది.

ఒక బ్రిటిష్ నౌక 112 మంది ప్రయాణికులను, అర్జెంటీనాకు చెందిన మరొక నౌక 220 మందిని రక్షించగలిగినట్లు లండన్‌లో బ్రిటిష్ నౌకాబలం అధికారి ప్రకటించారు.

గురువారంనాడు సౌథాంప్టన్ రేవునుండి ఈ నౌక బయలుదేరింది. ప్రయాణికులందరు విశ్రాంతి తీసుకోడానికై బయలుదేరారు. దారిలో తమకు యింతటి ఘోరవిపత్తు సంభవించగలదని ఎవరూ వూహించలేదు.

'లకోనియా' నసీసంలో చాలమంది ప్రయాణికులు మునిగిపోయారని, ఈ ఘోర ప్రమాదంలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయినదీ తెలియడంలేదు.

600 మంది ప్రయాణికుల ఆచూకీ యింతవరకు తెలియడంలేదని లండన్‌లోని 'లకోనియా' నౌక ఏజెంట్లు ప్రకటించారు. 480 మంది ప్రయాణికులు మాత్రం సురక్షితంగా వున్నారని వీరు పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో సాధువులు పోటీ

పాటియాలా, డిసెంబరు 23:— పంజాబ్‌లో ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న పంచాయతీ ఎన్నికలలో సాధువులు పోటీచేయనున్నారు. అనేక గ్రామ పంచాయితీలలో సభ్యులుగానూ, అధ్యక్షులుగానూ సాధువులు ఉంటున్నారు. ఒక సమితికి ఒక సాధువు అధ్యక్షుడుగా కూడా ఉన్నారు.

పంజాబ్‌లోని పెక్కు గ్రామాలలో కాషాయి దుస్తులు ధరించిన సాధువులకూ, మహంతులకూ మంచి పలుకుబడి ఉన్నట్లున్నది.

కీ.శే. చెన్నుపాటి స్మారక సంచిక

విజయవాడ, డిసెంబరు 23:— కీ. శే. చెన్నుపాటి రామకోటయ్య గారి స్మారక సంచిక ఈ నెల 25 వ తేదీన సాయంత్రం 3 లకు పటమటలంకలో (బెంజికంపెనీప్రక్కన) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే ఆవిష్కరింపబడుతుంది. ఈ సందర్భంలో జరుగు స్మారక సభకు కేంద్ర విద్యుచ్ఛక్తి,నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాద్, డిసెంబరు 23:— వచ్చే జనవరి ఒకటవతేదీనుంచి నగరంలో కొత్తగా పదహారువందల టెలిఫోన్లు నెలకొల్పబడతాయి. నీటితో కలిసి టెలిఫోన్ల సంఖ్య పదకొండువేల అయిదువందలు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబరు 23:—

నిన్నటి క్లోజింగ్	33.60
నేటి ఓపెనింగ్	33.55

జీవనవ్యయంప్రాతిపదికపై విజయవాడను పునర్వర్గీకరించాలి

రాజ్యసభలో శ్రీ కుమారన్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 23:— విజయవాడ వంటి చిన్న చిన్న పట్టణాలలో జీవనవ్యయం మద్రాసుకంటె హెచ్చు గనుక జీవనవ్యయం ప్రాతిపదికపై విజయవాడను పునర్వర్గీకరించాలని శ్రీ పి. కె. కుమారన్ నిన్న రాజ్యసభలో సూచించారు.

ఇటులనే శ్రీ చంద్రశేఖర్ గోరక్‌పూరును గురించి ప్రస్తావించారు. పాట్నా పట్టణాన్ని గురించి జెంషెడ్‌పూర్‌ను గురించి శ్రీ ఏ. పి. సిన్హా రాజ్యసభలో ప్రస్తావించారు.

ప్రధానంగా జనాభానుబట్టి ప్రస్తుతం పట్టణాల పునర్వర్గీకరణ జరిగిందని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగత్ సమాధానమిచ్చారు. వివిధపట్టణాలలో జీవనవ్యయానికి సంబంధించిన వివరాల సేకరణ జరుగుతున్నదనీ, ఆయా వివరాలు అందిన పిమ్మట, వాటిని పరిశీలించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందని మంత్రి విశదీకరించారు.

పరిశ్రమలకు వాడే విద్యుత్ కు సబ్సిడీ

అనంతపురంలో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

అనంతపురం, డిసెంబరు 23:— కుటీర, చిన్నపరిశ్రమలకు వినియోగించే విద్యుచ్ఛక్తికి యూనిట్‌కు తొమ్మిది నయాపైసలు మేరకు సబ్సిడీ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని, టారిఫ్ రేట్లలో మార్పులను సూచించే ఉపసంఘంచేసేసిఫార్సులకనుగుణంగా ఈ నిర్ణయం చేయడం జరిగిందని శుక్రవారం ఇక్కడ పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు.

ప్రయివేట్ పారిశ్రామిక నగరానికి ఇక్కడ మంత్రి ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ చిదంబరరెడ్డి అధ్యక్షత వహించారు. పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ వోట్స్ ప్రసంగించారు.

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలి

పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ జోషీ అభ్యర్థన

పూనా, డిసెంబరు 23:— గోవాను మహారాష్ట్రంలో విలీనం చేయాలని ఇటీవల ఎన్నికల ఫలితాలద్వారా ప్రజలు తీర్పు ఇచ్చారని, దానిని కేంద్రప్రభుత్వం మన్నించి ప్రజాస్వామిక సూత్రాలను కాపాడవలసిఉన్నదని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం జోషీ గట్టిగా కోరారు.

ఒక నిర్ణీతవ్యవధి కాలవ్యవధి లోపల గోవాను మహారాష్ట్రంలో విలీనం చేయాలని గోవా ప్రజలు కేంద్రప్రభుత్వంపై పరింతగా ఒత్తిడి చేస్తూ ఉండాలని కూడా ఆయన తెలియజేశారు.

గోవా సమస్యపై తిలక్ ట్రస్టువారు నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో శ్రీ జోషీ ప్రసంగించారు. గోవాను మహారాష్ట్రంలో కలిపివేసే విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ఒత్తిడి చేయాలని కొత్తగా ఏర్పడిన గోవా ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు.

కొత్తగూడెం వద్ద ఎరువుల ఫ్యాక్టరీ

అమెరికా సంస్థ సహకారంతో 1964 పూర్వార్థంలో నెలకొల్పనున్నట్లు ప్రకటన

న్యూయార్క్, డిసెంబరు 23:— మూడుకోట్ల యాభై లక్షల డాలర్ల వ్యయంతో అలైడ్ కెమికల్ కార్పొరేషన్ సంస్థ నైట్రోజన్ విభాగం, ఆంధ్ర షుగర్ మిల్స్ లిమిటెడ్ ల సంయుక్త అధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ లోని కొత్తగూడెంవద్ద ఒక రసాయనిక ఎరువుల కర్మాగారం నిర్మింపబడనున్నదని అలైడ్ కెమికల్ సంస్థ అధ్యక్షుడు శ్రీ చెస్టర్ బ్రౌన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

భారత ప్రభుత్వంతో సంతృప్తికరంగా ఏర్పాట్లన్నీ పూర్తిచేసుకున్న పిదప, ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్‌కు సుమారు 150 మైళ్ళ దూరములోగల కొత్తగూడెంవద్ద ఈ నూతన కర్మాగారం నెలకొల్పబడుతుంది. ఈ కంపెనీ 'హిందూస్తాన్ అలైడ్ కెమికల్స్ లిమిటెడ్' అను పేర వ్యవహరించబడుతుంది.

ఈ కర్మాగారంలో అమ్మోనియా, యూరియా రసాయనిక ఎరువులు ఉత్పత్తి అవుతాయి.

కర్మాగారం నిర్మాణం 1964 వ సంవత్సరం తొలి అర్ధభాగంలో ప్రారంభమవుతుంది. కర్మాగారాన్ని నడపడం, ఇంజనీరింగ్ పనులు మున్నగు వాటి విషయంలో అలైడ్ కెమికల్స్ నైట్రోజన్ విభాగంవారు మార్గదర్శకులుగా ఉంటూ సహాయం చేస్తారు. ఇందుకు అవసరమైన భారతీయ సిబ్బందికి వివిధ అలైడ్ కెమికల్స్ 'నైట్రోజన్ కర్మాగారాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. చివరకు వీరు 'హిందూస్తాన్ అలైడ్ కెమికల్స్ లిమిటెడ్' సంస్థనిర్వహణకు ఉపయోగపడతారు.

ఈ కొత్త కార్పొరేషన్‌లో 43 శాతం వాటా అలైడ్ కెమికల్ సంస్థ భరిస్తుందని అధ్యక్షుడు శ్రీ బ్రౌన్ తెలియజేశారు.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషము

ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉందురు

విరా భవిష్యత్ తెలుసుకోవాలంటే ఏ. పుల్లారెడ్డిగారితో సంప్రదించండి. రూము నెం: 100, బృందావన్ హోటల్, హైదరాబాద్.

అప్పులు

వేము తాకట్టు లేకుండా వెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54.

కావలెను

1 జర్మను హెడెల్‌బర్గు ఆటోమెటిక్ ప్లాటను, 2. రష్యను టి. సి. హెవీ ప్లాటనుపై మిషనుమెన్‌గా స్వానుభవము పొందిన పనివారలు వివరములతో అప్లై చేయవలెను.

బాక్సు నెం. 1962, కేరాఫ్, ఆంధ్రప్రభ, విజయవాడ—3.

హెచ్చరిక

శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం, జమలాపురం (ఖమ్మం జిల్లా)

ఇందుమూలముగ ప్రజలందరకు తెలుపబడునదేమనగా— ఈ దేవస్థానమునకు సంబంధించిన ఎవ్విధమగు ఫోటో అయినను, దేవస్థానపు వ్రాతపూర్వకముగ అనుమతి పొందనివారెవరైనను తీయుటగాని, త్రిప్పుటగాని, అట్టివాటితో వ్యాపారము చేయుటగాని, చేయించుటగాని దేవస్థానపు రబ్బరు ముద్ర వేయబడినని ప్రకటనలు కల్పించుటగాని ఆక్షేపణీయము.

ఇట్టి ఆక్షేపణములకు పాల్పడు వారలు దేవస్థానమునకు కాగల నష్టములను పూర్తిచేయించుకొని జరుపబడు సివిలు, క్రిమినలు చర్యలకు బాధ్యులగుదురు. జాగ్రత!

ఇట్లు,
వే. వెంకటకృష్ణారావు, ప్రెసిడెంటు.

ప్రకటనలు

హెచ్చరిక

ఇందుమూలముగ యావన్మందికి తెలియచేయడమేమనగా, కడపజిల్లా కమలాపురం తాలూకా, కొమ్మద్ది మజరా అడవిచెర్లోపల్లి వాస్తవ్యులైన యాపర్ల చిన్నమొరికలయ్య కుమారుడు లక్ష్మిరెడ్డి అనువారు నేను యే సంబంధముగాను భాకీపడి ప్రోనోట్లు వ్రాసి యిచ్చి యుండలేదు.

పోర్జరీ చేయబడిన దాఖలా (ప్రోనోట్లు)ను ఆధారముచేసుకొని వసూలు చేయుగోరువారు కష్టనష్టములకు బాధ్యులు కాగలరని హెచ్చరించడమైనది.

యాపర్ల చిన్న మొరికలయ్య కుమారుడు లక్ష్మిరెడ్డి, అడివిచెర్లోపల్లి గ్రామం, కొమ్మద్దిమజరా, (కమలాపురం తాలూకా), 20—12—1963.

మద్రాసు—3, పెద్దుటౌన్, సం. 251, దేవరాజముదలివీధిలో వ్యాపారంచేస్తున్న ఆర్. వి. కృష్ణయ్యశెట్టి అండ్ సన్సు యొక్క సోల్ ప్రొప్రయిటరు శ్రీ ఆర్. వి. కృష్ణయ్యశెట్టి రిజిస్టరు కాబడిన ఒక పార్టనర్‌షిప్ డీడ్ క్రింద తనయొక్క సదరు వ్యాపారంలో 1—4—63 మొదలు తన కుమారుడు శ్రీ ఆర్. వెంకటేశంను ఒక పార్టనరుగ తీసికొనియున్నారు. ఈ కొత్తగ యేర్పరచబడినఫరము పాతప్రొప్రయిటరీ ఫరమునకు చెందిన అస్తులను, అప్పులను, గుడ్‌విల్‌ను, దిగుమతి, ఎగుమతి కోటా హక్కులను తనపరము చేసికొని యుండి కోటా హక్కుల ట్రాన్సుఫరుకై ఇప్పుడు మద్రాసు, జాయింటు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు అండ్ఎక్స్‌పోర్ట్సుకు దరఖాస్తు చేయుచున్నది. సదరు ట్రాన్సుఫరుకు ఆక్షేపణలు గలవారు ఎవరుగాని తమ కంప్లైంట్లు ఈ ప్రకటన తేదీనుండి 21 దినములలోగా, క్రింద తెల్పినవారికి ఒక కాపీ పంపుచు సదరు అధికారుల వద్ద దాఖలు చేసికొనవచ్చును.

ఆర్. వి. కృష్ణయ్యశెట్టి, పార్టనర్.
ఫర్ ఆర్. వి. కృష్ణయ్యశెట్టి అండ్ సన్స్,
(సం) ఆర్. వి. కృష్ణయ్యశెట్టి, పార్టనర్.

హెచ్చరిక

ది 19—12—1963 మ. 12½ గం. కు యాష్కా, బి Yashca, B. కెమెరా దొంగిలింపబడినది. దానిని ఎవరూ కొనరాదు. కె. హనుమంతరావు (K. Hanmantha Rao) అను పేరు ఇంగ్లీషులో కలదు. దొంగను పట్టియిచ్చిన వారికి తగుబహుమతి యివ్వబడును.

కె. హన్మంతరావు,
అజంతాఫోటోస్టుడియో,సూర్యాపేట(నల్లగొండ)

కృతజ్ఞత

తాడంకి స్థానికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా చిరకాలము పనిచేసి పదవీ విరమణచేసిన నా తండ్రిగారు నందివాడ వెంకటసుబ్బారావుగారి నిర్యాణము (13—12—63) నకు సంతాపసందేశములు పంపినవారికి, స్వయముగా శ్రాద్ధవిధుల పాల్గొనిన బంధుమిత్రు లందరికీ కృతజ్ఞతాపూర్వక వందనములు.

నందివాడ వెంకటసీతారామారావు,
తాడంకి, 24—12—63

ప్రకటనలు

దివితాలూకా పూషడం గ్రామంలో శి సర్వే నెం. 165/1 రు యు. 2—54 సెం. శిస్తిపల్లపు భూమిని అవనిగడ్డ గ్రామ కాపురస్తురాలు తలగడదీవి నాంచారమ్మ నాకు విక్రయించి కంట్రాక్టు వ్రాయించి యిచ్చి వున్నారు. ఎవ్వరికైనా ఆక్షేపణలున్నచో ఒక నెలలోపల నాకు తెలుపవలెను.

ఐళ్ల సత్యనారాయణ,
దాలిపర్రు, దివి తా. కృష్ణా జి.

మా క్లయింట్లు శ్రీ చిప్పల పిచ్చిరెడ్డి, ఖ్యా వెంకటేశ్వర్లురెడ్డి, బెజవాడ బుచ్చయ్య గార్ల పంపకాలున్నీ పొంది తెలియచేయుచున్నది.

పై వారలు ముగ్గురును ది. 13—12—63 తేదీ పుదయం తెల్లవారు వాస్తవ్యులు కొల్లి లక్ష్మారెడ్డి, కొల్లి పుల్లారెడ్డి, కొల్లి సూరారెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి అనువారలు, దౌర్జన్యముగా కట్టివేసి, కొట్టి, హింసించి కొన్ని తెల్లకాగితములమీద విడివిడిగా బలవంతముగా నిశానీలు వేయించినారు. మా క్లయింట్లు లోగడ ఎవ్వరికీ ఎట్టి ప్రోనోట్లుగాని, ఎగ్రిమెంట్లుగాని వ్రాయించిపుండలేదు. పైవారలు వారి పేరగాని, వారి బంధువులు, స్నేహితులు పేరగాని ప్రోనోట్లుగాని, దస్తావేజులుగాని, ఎగ్రిమెంట్లుగాని పుట్టించినయెడల అట్టివి చెల్లవనీ, మా క్లయింట్లు బాధ్యులు కారనీ తెలుసుకోవలెను.

గొల్లపూడి కేశవరావు,
అడ్వకేటు, [illegible]. 20—12—63.

టెండరు నోటీసు

అంతర్వేదిపాలెం పంచాయతీ
రాజోలు తాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

ఈ క్రింద కనపరచిన పనులు చేయుటకు గాను సీలువేసిన టెండర్లు ది. 27—12—63 వ తేదీ మంగళవారం సాయంకాలము 4 గంటలకు అంతర్వేదిపాలెం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. ఆదే రోజున సాయంకాలము 5 గంటలకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

1. అంతర్వేదిపాలెం పంచాయతీ ఏరియాలోని గ్రామచావడి దగ్గరనుండి కత్తిమండ కాలువ వరకు ఉన్న రోడ్డు 4—5 నుండి 7—8 వరకూ మెటలు పోయుట.
   ఎస్టిమేటు మొత్తము. రు. 4,800—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 240—
2. అంతర్వేదిపాలెం పంచాయతీ ఏరియాలోని పోలిసెట్టి వారి పుంత (మట్టి రోడ్డు) రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 1,500—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 75—
3. అంతర్వేదిపాలెం పంచాయతీ ఏరియాలోని శేషంరాయుడు కాలువమీద కాలిబాట వంతెన వేయుట.
   ఎస్టిమేటు మొత్తము. రు. 650—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 33—

పి. కృష్ణమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అనంతపురంలో ఆంధ్రనాటకపరిషత్తు వార్షికోత్సవాలు

1964 ఏప్రిల్ లో

గుడివాడ, డిసెంబరు 21:— ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశము 15 వ తేదీని యిక్కడి శరత్ టాకీస్‌లో పరిషదుపాధ్యక్షుడు శ్రీ కాజవెంకట్రామయ్య అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు త్రిపురనేని శివప్రసాదరావు, యర్రోజు మాధవాచార్యులు, బసవరాజు వెంకట సుబ్బారావు, నాదెళ్ల పురుషోత్తమశాస్త్రి, పాములపర్తి సుబ్బారావు, శ్రీపాద పట్టాభి, నటశ్రీ కొడాలి ఆదిశేషయ్య, శ్రీమతి పూర్ణిమ, ప్రత్యేకాహ్వానితులు శ్రీ. ధనంరావు (అనంతపురం) హాజరైనారు.

ఇటీవల దివంగతులైన కళారాధకులు శ్రీ గరికపాటి రాజారావు, పి. యస్. ఆర్. ఆంజనేయులు ప్రభృతుల ఆత్మశాంతికి ప్రార్థిస్తూ తీర్మానము చేయుడమైంది.

ఆంధ్రనాటక కళాపరిషత్తు 23 వ వార్షిక మహాసభలు అనంతపురములో జరుపుటకు అభ్యుదయ కళాసమితి (అనంతపురం) కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు 12—6—63 వ తేదీన వ్రాసిన లేఖనాధారించి 1964 ఏప్రియల్‌లో అనంతపురములో పరిషన్మహాసభలు జరుపుటకు తీర్మానించడమైంది.

ఆ మహాసభలలో ప్రత్యేక ప్రాతినిధ్యము శ్రీ కె. శే. పి. యస్. ఆర్. ఆంజనేయులు స్మరణార్థముగా కీ. శే. ధర్మవరము గోపాలాచార్యులు "రామదాసు" నాటకము పద్యపఠనాంత ముద్రలోని ద్వితీయభాగము "రామదాసు చెరసాల" దృశ్యభాగము పోటీయముగా నిర్ణయించబడినది.

ఈ మహాసభలలో ఉభయకార్యక్రమమున కీ. శే. డాక్టరు గరికపాటి రాజారావు స్మరణార్థముగా "నాట్యగోష్ఠి" నిర్వహించుటకు తీర్మానించడమైనది.

నాటికా నాటకముల ప్రత్యేకప్రదర్శనముల పోటీల విషయమును, మహాసభలకు సంబంధించిన పర్యవిషయములను నిర్ణయించి తగు యేర్పాట్లు చేయుటకును, ఆహ్వానసంఘముతో యెప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ వారికి తగు సూచనలొసగుటకు అధ్యక్ష కార్యదర్శులకు అధికారమొసంగుతూ తీర్మానించడమైంది.

"పారిశ్రామిక మనోవిజ్ఞానం"

తిరుపతిలో సమావేశం ప్రారంభం

తిరుపతి, డిసెంబరు 23:— "పారిశ్రామిక మనోవిజ్ఞానం"పై శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలో నిన్న సమావేశం ప్రారంభమయింది. భారత మానసికశాస్త్ర అకాడమీ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఈ సమావేశం మూడురోజులపాటు సాగుతుంది. దేశంలో వివిధ విశ్వవిద్యాలయాలనుంచి, శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక సంస్థలనుంచి వచ్చిన దాదాపు వంద మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయారు.

భారత మానసికశాస్త్ర అకాడమీ అధ్యక్షుడు మేజర్ ఎన్. పార్థసారథి సమావేశంలో ప్రసంగిస్తూ పరిశ్రమలలో పనిచేసేవారు, వాటిని నిర్వహించేవారు పారిశ్రామిక మనోవిజ్ఞాన రంగానికి చెందుతారని ఆయన తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి, ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి పారిశ్రామిక మనోవిజ్ఞానం సహాయపడుతుందని చెప్పారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ శ్రీ గోవిందరాజులు ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. డాక్టర్ ఆదిశేషయ్య అధ్యక్షత వహించారు.

ఈ మూడురోజుల సమావేశంలో ఇరవై నాలుగు సాంకేతిక వ్యాసాలపై చర్చ జరుగుతుంది.

పోస్టు, టెలిగ్రాఫ్ ఆఫీసులలో సిబ్బందికొరత

శ్రీ ఆంజనేయులు వివరణ

త్రివేండ్రం, డిసెంబరు 23:— పోస్టు టెలిగ్రాఫ్ ఆఫీసులలో సిబ్బంది కొరత హెచ్చుగా ఉన్నదని అఖిలభారత టెలిగ్రాఫ్ ట్రాఫిక్ సిబ్బంది యూనియన్ (నాలుగవ తరగతి) అధ్యక్షుడు, తంతి తపాలా ఉద్యోగుల జాతీయసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఆర్.ఆంజనేయులు నిన్నఇక్కడ తెలియజేశారు.

సంవత్సరానికి రెండుసార్లు కొత్తగా ఉద్యోగులను చేర్చుకోడంతో ఈ సమస్య పరిష్కరింపబడదనీ, మంజూరైన ఉద్యోగాలు, అవసరమయే సిబ్బంది, వీటికి సంబంధించిన వివరాలు సేకరించాలని ఆయన సూచించారు.

సైనికుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

హైదరాబాద్, డిసెంబరు22:—ఇండియా—టిబెట్ సరిహద్దులలోనూ నాగభూమిలోనూ నియమింపబడిన రాష్ట్ర పోలీసు దళంసభ్యుల పిల్లలకు ఇస్తున్న మాఫ్యాలు ఫీజు మినహాయింపు, ఇతర సౌకర్యాలు ఇకముందు ఈశాన్య సరిహద్దు, నాగభూమి, జమ్మూ, కాశ్మీర్‌లలో పనిచేసేసాయుధ పోలీసు దళాలకు చెందిన వారి పిల్లలకు కూడా వర్తిస్తాయి. ఈ విద్యా సౌకర్యాలు అత్యవసర పరిస్థితి కొనసాగేటంత కాలం ఇవ్వబడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

మంగళూరు, డిసెంబరు 23:— రామకృష్ణ ఆశ్రమంలో ఈనెల 28 నుంచి జనవరి ఒకటివరకు స్వామి వివేకానంద శతవార్షికోత్సవాలు జరుగుతాయి.

కైరాన్ ను తొలగించడానికి పంజాబ్ లో నూతన ప్రతిపక్షం

కాంగ్రెస్‌లోని అసమ్మతివర్గీయులచే ప్రజాతంత్ర పార్టీ ఏర్పాటు

లూధియానా, డిసెంబరు 23:— పంజాబ్‌లో వివిధప్రాంతాలకు చెందిన కాంగ్రెస్‌లోని అసమ్మతి వర్గీయులు సుమారు 200 మంది నిన్న ఇక్కడ ఒక సభజరిపి, ప్రజాతంత్ర పార్టీఅనే ఒక నూతన ప్రతిపక్షాన్ని ఏర్పాటుచేసినట్లు ప్రకటించారు.

నిన్న ఇక్కడ జరిగిన సభకు శ్రీ దుర్గాదాస్ ఖన్నా అధ్యక్షత వహించారు. సర్దార్ ప్రతాప్ సింగు కైరాన్‌ను పంజాబ్ ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించడానికై ఒక పెద్ద ఆందోళన ప్రారంభించాలని 1959 లో కేరళలో కాంగ్రెస్ వాదులు సాగించిన పద్ధతిలో ఈ ఆందోళనను కొనసాగించాలని సభలో నిరయించారు.

పంజాబ్‌లో ప్రారంభమయే ఈ ఆందోళన, దీనికిగల బాధ్యత, దీనివల్ల కలిగే పరిణామాలు—అన్నీపూర్తిగా శ్రీ కైరాన్‌పైన, కాంగ్రెస్ నాయకత్వంపైన పడగలవని తెలుపుతూ సభవారు ఒక తీర్మానం చేశారు.

వచ్చే జనవరి 10 వ తేదీకి ముందుగా పార్టీ నియమావళిని రూపొందించడానికై సభవారు 8 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు. ప్రభుత్వ వికేంద్రీకరణను శక్తివంతంగా అమలు జరపడానికి, పన్నుల విధానాన్ని కొంత మార్చడానికి, ఆదాయం రాని భూములపై భూమిశిస్తును రద్దుచేయడానికి మున్నగు విషయాలలో పార్టీ ఒక కార్యక్రమాన్ని చేపట్టుతుంది.

రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలను వాయిదా వేయడాన్ని ఖండిస్తూ కూడా సభవారు మరికొన్ని తీర్మానాలు చేశారు.

ఫౌండ్రీ ఫ్యాక్టరీ

కోయంబత్తూరు, డిసెంబరు 22 :— దేశంలో రెండవ ఫౌండ్రీఫోర్జ్ ఫ్యాక్టరీని ఏర్పరచే విషయమై కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఉక్కు గనుల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ సూచించారు.

ఉత్తర హిందూస్థానంలో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పగలమని, భోపాల్, హరిద్వార్, భారవిద్యుత్తు పరికరాల ఫ్యాక్టరీలకు ఉపయోగకరమగు విధంగా ఫౌండ్రీ ఫ్యాక్టరీని స్థాపించగలమని అన్నారు.

భీమవరం, డిసెంబర్ 20:— భీమవరం తాలూకానాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నది.

శ్రీ మహమ్మద్ హబీబుల్లా, అధ్యక్షుడు. శ్రీ సి. హెచ్. గంగరాజు, అసోసియేట్ అధ్యక్షుడు, శ్రీ పి. సత్యన్నారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు, శ్రీ యన్. జగన్నాథరావు, కార్యదర్శి, శ్రీయుతులు కె.సుబ్రహ్మణ్యం, యన్.వెంకన్న, సంయుక్త కార్యదర్శులు, కె. సూర్యానందమూర్తి కోశాధికారి.

'ప్రజాప్రతినిధులు ఆడంబర డంబాలు విరమించాలి'

ఖమ్మంసభలో శ్రీ గోరా సలహా

ఖమ్మం, డిసెంబరు 20:— నేడు బాధ్యతగలిగిన ప్రజాప్రతినిధులుగ,మంత్రులుగవుంటున్న వారు ఆడంబరయుత జీవనానికి ప్రాముఖ్యత నిస్తున్నారనీ, అందువల్ల ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్యగల సంబంధ బాంధవ్యాలు తగ్గుముఖంపట్టుతున్నాయనీ, ఇది నివారింప బడకపోతే మనం ఆశించిన ప్రజాస్వామ్యసత్ఫలితాలు లభించకుండా పోతాయని ప్రముఖ సర్వోదయ ప్రచారకుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు గత ఆదివారం స్థానిక వర్తకసంఘ భవనంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

పరిపాలనపైగానీ, ప్రస్తుత పాలకవర్గంపైగాని ద్వేషభావం, అవిశ్వాసం తనకు లేవన్నారు. మన రాష్ట్రముఖ్యమంత్రి వ్యక్తిగతంగా తనకు పరమమిత్రుడేకాక, సమర్థుడు, అనుభవజ్ఞుడైన పరిపాలకుడుగా తానుగుర్తిస్తాననీ ఆయన త్యాగమయజీవితం తనకుతెలుసునుకనుక ప్రభుత్వయంత్రాంగ నిర్వహణలో నిరాడంబరయుత విధానం ఆయన హయాంలోనే జరగాలని కాంక్షిస్తున్నానని శ్రీ గోరా వక్కాణించారు. ఆయనే అలాంటి విప్లవాత్మకమైన చారిత్రక మార్పును తీసుకొని రాగలరనే విశ్వాసం తనకు వున్నదని కూడా ఆయన నమ్మించారు. అందుకు మనమంతా ఒత్తాసుగా వారిని తొందరపెట్టి ప్రోత్సహించవలసిన అవసరం యెంతైనా వున్నదనీ, అందుకే తన సత్యాగ్రహోద్యమమని శ్రీ గోరా వాకొన్నారు.

సభకు జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు. శ్రీ మోరియా ప్రసంగిస్తూ శ్రీ గోరా చిత్తశుద్ధిగల సత్యాగ్రహిగా స్వాతంత్ర్యోద్యమంలో ఎన్నలేని త్యాగంచేసినవారనీ, గాంధేయవాదాన్ని ప్రేమించి విశ్వసించి అందుకోసరం ఆదర్శమైన జీవితం గడుపుతున్నవారని ప్రశంసించారు. అవినీతి, ఆడంబరం అనేది అంతటా వ్యాపించి వున్నదనీ, ఇది ఈనాడు జాతీయసమస్యగా కాంగ్రెస్ స్వీకరించి దీని నిర్మూలనకు ఎంతగానో ఆలోచిస్తూ, చట్టాలు రూపొందిస్తూ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నదనీ, నిరుపయోగంగా కట్నాలు, విలాసజీవనం, అవినీతి—మొదలైన అనర్థాలు ఎన్నో కొనసాగింప బడడంకూడా మనం చూస్తున్నామనీ, వీటన్నిటినీ ప్రభుత్వం, ప్రజలుసమైక్యసహకార స్ఫూర్తితో,నిశ్శబ్దంతో రూపుమాపడానికి కృషిచేయాలనీ అన్నారు. శ్రీ గోరా సూచనలను సానుభూతితో ప్రజలు, ప్రభుత్వం అర్థంచేసుకో గలరనీ వారి సూచనలకు సముచిత గౌరవం, ప్రమాణం వున్నదనీ కూడా శ్రీ మోరియా వక్కాణించారు.

సర్వోదయమండలి కార్యదర్శి శ్రీ పి. వెంకటాజు కృతజ్ఞత తెలిపారు.

వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

బీహార్ మంత్రి సూచన

అలహాబాద్, డిసెంబరు 23:— ఆహారోత్పత్తులను అధికం చేయవలసిన ఆగత్యం కలదని, వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని బీహార్ వ్యవసాయమంత్రి శ్రీ యస్. యన్. సిన్హా నిన్న ఇక్కడ వాక్రుచ్చారు.

వ్యవసాయాభివృద్ధి వలననే అధికధరలను అరికట్టడం, శ్రమజీవులలో అశాంతిని తొలగించడం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

కులభాస్కర్ ఆశ్రమ వ్యవసాయకళాశాలలో విద్యార్థులను ఉద్దేశిస్తూ బీహార్‌మంత్రి ప్రసంగించారు. రైతులలోకంలోను, గ్రామీణ నాయకత్వంలోను శ్రద్ధాసక్తులను పెంపడం అవసరమని ఆయన అన్నారు. విద్యావంతులు పట్టణప్రాంతాలకు ఎగబడకుండా గ్రామీణ ఆర్థిక సంపద, గ్రామీణ జీవితం వారిని ఆకర్షించేటట్లు పరిస్థితులు కల్పించడం అవసరమని ఆయన తెలియజేశారు.

జంట నగరాలలో పౌర సౌకర్యాలు

విరివిగా కల్పించడానికి మేయర్ పథకం

హైదరాబాద్, డిసెంబరు 23:— జంటనగరాలలో మరికొన్ని పౌరసౌకర్యాలు కల్పించడానికి హైదరాబాద్ మేయర్ శ్రీ బన్సీలాల్ గుప్తా నాలుగు సంవత్సరాల పథకాన్ని రూపొందించాలని నిన్న ఇక్కడ సూచించారు.

లింగంపల్లిలో సమాజ మందిరానికి మేయర్ శంకుస్థాపన మహోత్సవం జరిపారు.

ఈ కార్యక్రమాన్ని సక్రమంగా రూపొందిస్తే జంటనగరాలలోని అన్ని ప్రాంతాలలో పౌర సౌకర్యాలను కల్పించడానికి హెచ్చుగా తోడ్పడగలదని మేయర్ వివరించారు.

కౌన్సిలర్లు ఆయా ప్రాంతాల నగరవాసుల అవసరాలను తెలుసుకోవాలనీ, ఉద్యోగులు, కౌన్సిలర్లమధ్య మరింత సహకారం ఉండాలనీమేయర్ సూచించారు.

శ్రీయుతులు మనోహర్ రాజ్ సక్సేనా, జె. వి. జైస్వాల్ కూడా సమావేశంలో ప్రసంగించారు. శ్రీ కాశునేంద్రరావు అభివందనలు తెలిపారు.

సోషలిస్టు సమాజానికై ప్రజల కృషి అవసరం

బొంబాయి బహిరంగ సభలో శ్రీ కామరాజ్ ఉద్బోధ

బొంబాయి, డిసెంబరు 23:— కాంగ్రెస్‌పార్టీ నిర్మింపతలపెట్టిన సోషలిస్టు తరహా సమాజ ఆవిర్భావానికి దేశీయులందరు తమ శక్తియుక్తు లన్నింటిని ధారవోయవలసినదిగా నిన్న ఇచ్చట ఒక గొప్ప బహిరంగసభలో శ్రీ కామరాజ్ నాడార్ ఉద్బోధించారు.

కాంగ్రెస్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శ్రీ కామరాజ్‌నాడార్‌ను సన్మానించడం కోసం, "బ్లిట్జ్‌నేషనల్ ఫోరం" నిన్న ఉత్తర బొంబాయిలో ఒక సభను ఏర్పాటుచేసింది. సభలో మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, మాజీ కేంద్రరవాణామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రసంగించారు. మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ దేశాయ్ సభకు అధ్యక్షత వహించారు.

బడింది. విమానాశ్రయంలో మాజీ కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ డి. యస్. దేశాయ్ బ్లిట్జ్ సంపాదకుడు శ్రీ కరంజియా, డాక్టర్ బాలిగా ప్రభృతులు స్వాగతమిచ్చారు. రాత్రి శ్రీ కామరాజ్ గౌరవార్థం శ్రీ బాలిగ విందుచేశారు.

నూతన కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించనున్న శ్రీ కామరాజ్‌నాడార్ సభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యసముపార్జనానంతరం దేశంలో ప్రజల అభ్యున్నతికోసం ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రయత్నాలవల్ల అనేక రంగాలలో అభ్యున్నతి సాధించబడినదని అయితే సాధించవలసిన అభ్యుదయం ఎంతగానో ఉన్నదని ఆయన అన్నారు.

దేశంలో అధికసంఖ్యాకులు నిరుపేదలే అని, పేదల పురోభివృద్ధికి ఉపయుక్తమయేరీతిగా అనేక పథకాలు రచింపబడ్డాయని, ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మెలకువగా పనిచేయుడానికి విమర్శగ అవసరమని, అయితే కొందరు మాత్రం విమర్శ పేరిట ప్రభుత్వం ఏమించినిని తలపెట్టినప్పటికీ దానిని విమర్శిస్తూ కాలక్షేపం చేస్తున్నారని, గత 15 సంవత్సరాలుగా దేశం సాధించిన అభివృద్ధి వీరి కంటికి కనిపించడంలేదని ఆయన అన్నారు.

ప్రజల అభివృద్ధి సాధనకు నిర్దుష్టమైన పథకాలు అవసరమని, ప్రభుత్వం ప్రజలు వీటి సాధనకు కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు. కొందరు కేవలం తమ తిండి, తమ బట్ట, తమ స్వార్థ ప్రయోజనాలనే చూసుకొంటున్నారని, దేశంలో పేదల సమస్యలు వీరికి పట్టడం లేదని ఆయన విమర్శించారు.

మద్రాసు రాష్ట్రంలో 10వ తరగతివరకు ఉచితంగా విద్య నేర్పబడుతున్నప్పటికీ, కొందరు తల్లిదండ్రులు తమ బిడ్డలను పాఠశాలలకు పంపడంలేదని, తమ బిడ్డల చదువు సంధ్యలకు జీతం చెల్లించకపోయినా, వారి దుస్తులకు, పుస్తకాలకు ఏటా 100 రూపాయలు ఖర్చు కావడంవల్ల, ఆ ధనాన్ని చెల్లించుకోలేని స్థితిలో కొందరున్నారని ఆయన అన్నారు.

కేంద్ర మాజీ రవాణామంత్రి శ్రీ జగజీవన్ రామ్ ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ ప్రజల మనిషి అని ప్రశంసించారు. కాంగ్రెస్ లక్ష్యించిన సోషలిజం, ఉపన్యాసాలవల్ల రాదని, కాంగ్రెస్ సంస్థలు పునాదులను విస్తరింపచేసుకోవాలని ఆయన అన్నారు. ఇంతవరకు చేసిన తీర్మానాలను పకడ్బందీగా ఆచరిస్తున్నట్లు రుజువు చేసుకోవాలని, ఆచరింపని తీర్మానాలవల్ల లాభంలేదని ఆయన అన్నారు.

మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, దేశంలో ప్రధానమైన మార్పులు సంభవిస్తున్న దశలో దేశానికి నాయకత్వం వహించవలసిందిగా శ్రీ కామరాజ్ ఎన్నుకోబడ్డారని సాంఘికన్యాయం చేకూర్చే సమాజంకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికీకరణ అవసరమని, ఆర్థిక ఆధిపత్యాన్ని వికేంద్రీకరణకు కావించాలని, ఆయన ఉద్ఘాటించారు.

ఉత్పత్తి సాధనాలను అనేక ప్రాంతాలను వ్యాప్తించి, ఉత్పత్తి సాధనాలపై అజమాయిషీ వహించవలసిన తరుణ మాసన్నమైనదని ఉత్పత్తిని సరిగా పంపకం చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఉత్పత్తి సాధనలో పాల్గొంటున్నవారికి యాజమాన్యం అవసరమని, ఉత్పత్తిని, ప్రజలకు అందేటట్లు చూడాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉత్పత్తి సాధనాలు దేశంలో ఏకొద్ది మంది చేతులలోనో కేంద్రీకరింపబడి వున్నాయని, అందువల్ల ధరలను తగ్గించడానికి సాధ్యం కావడంలేదని, విపరీతంగా సంపదలున్నవారికి విపరీతంగా దారిద్ర్యమున్న వారికి మధ్య వ్యత్యాసాన్ని తొలగించాలని ఆయన సూచించారు.

వ్యవసాయంలో నిమగ్నులైన గ్రామీణ ప్రజలలో నూటికి 50 మందిని గ్రామీణ పరిశ్రమలలోనికి ఆకర్షించాలని ఆయన సూచించారు.

శ్రీ కామరాజ్, కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన పిమ్మట బొంబాయికి రావడం ఇదే ప్రథమం. ఆయనకు అనేక సంస్థల తరఫున స్వాగతమివ్వ

కాంగ్రెస్ సభ్యత్వానికి కమ్యూనిస్టు అభ్యర్థన

ఖమ్మం, డిసెంబరు 20:— ఖమ్మంతాలూకా నాగులవంచ గ్రామపంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ బెల్లంకొండ కేశవులు కమ్యూనిస్టుపార్టీలో తన సభ్యత్వానికి రాజీనామానిస్తూ, కాంగ్రెస్ సభ్యత్వం యిప్పించవలసినదిగా జిల్లాకాంగ్రెస్‌ను కోరినట్లు జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా తెలియజేశారు. శ్రీ కేశవులు సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖకార్యకర్తగా వుంటూ పనిచేశారు.

సాంస్కృతిక ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 23:— రవీంద్రభారతిలో నిన్న సాయంకాలం పోలీసు కుటుంబాల సంక్షేమ సంఘం సాంస్కృతిక ప్రదర్శన జరిపింది. విధిసేకరణ కార్యక్రమంలో ఇది ఒక భాగం.

అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానంద రెడ్డి ఈ ప్రదర్శనకు హాజరయారు.

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No. 16|63|1|15.

APPLICATIONS in the prescribed form are invited up to 5.30 P.M. on 15-1-1964 for the following posts on the SECUNDERABAD DIVISION OF THE CENTRAL RAILWAY:—

CATEGORY I — TRAINEE TRAFFIC SIGNALLER — SCALE Rs. 110-200 (with avenue of promotion to the post of Assistant Station Master and above). **Stipend:** Rs. 110|- p.m. during training period of 14 months. 60 Posts. (8 Posts reserved for SCHEDULED CASTES and 4 Posts for SCHEDULED TRIBE). **AGE:** Betweent 18 and 25 years (i.e. candidates must not have been born earlier than 2-1-1939 and later than 1-1-1946). **EYE-SIGHT;** Normal **WITHOUT** glasses. **QUALIFICATION:** Passed Matriculation or its equivalent examination and eligible for College Course or Public Service. Candidates must have secured a MINIMUM OF 40% MARKS IN ENGLISH AT THE MATRICULATION OR EQUIVALENT EXAMINATION. This condition will not apply if the candidates possess higher educational qualification such as P.U.C., or belong to SC|ST community. In the case of SC|ST candidates, they must have passed in English also, at the Matriculation or its equivalent examination. **OTHER CONDITIONS:** Knowledge of Hindi is desirable. Good physique and proficiency in games and athletics will be advantageous. Candidates selected should furnish a cash security deposit of Rs. 50|-.

II — TRAINEE TELEGRAPH SIGNALLER — SCALE: Rs. 110-200 (with avenue of promotion to the post of Assistant Head Signaller and above). **Stipend:** Rs. 110|- p.m. during training period of 9 months. **20 Posts.** (3 Posts reserved for SCHEDULED CASTES and 1 Post for SCHEDULED TRIBE). **AGE:** Between 18 and 21 years (i.e. candidates must not have been born earlier than 2-1-1943 and later than 1-1-1946). **EYE-SIGHT:** Normal **WITHOUT** glasses. **QUALIFICATIONS:** Same as for Category I above. **OTHER CONDITIONS:** Candidates should have a typing speed of 35 words per minute. Knowledge of Hindi is desirable. Good physique and proficiency in games and athletics will be advantageous. Candidates selected should furnish a cash security deposit of Rs. 50|-.

2. Candidates selected are eligible for allowances as admissible under the Rules.

3. The number of vacancies is provisional and may vary according to exigencies.

4. Free Railway Passes will be issued to SC|ST candidates for their journeys when called for Test|Interview.

5. **Relaxation of age limit:** The upper age limit is relaxable (a) by 5 years for (i) Scheduled Castes and Scheduled Tribe candidates and (ii) for candidates of the former French Settlements in India who have been receiving their education through the medium of French; (b) upto 40 years for Reservists; (c) upto the extent of war service and subsequent military service in CONTINUATION of war service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates, for War Service candidates; (d) by 3 years for (i) repatriates from Ceylon who are Indian Citizens, if accompanied by a certificate to that effect from the High Commission for India in Ceylon; and (ii) the residents of the former Portuguese Territories of Goa, Daman and Diu in India, and (e) according to extant orders for serving Class III and Class IV Railway Employees (i.e excluding service as CASUAL LABOURERS). Candidates entitled to any of these or other relaxation in age **MUST** indicate their claim to that effect against 'AGE' on the first page of the Application Form.

6. Selected Trainees will not be allowed to withdraw from training except for any reasons which are beyond their control, and if selected for appointment against working posts on completion of training, will have to serve the Railway Administration for a minimum period of 5 years, if required by the Administration. Failure to satisfy these conditions will entail the Trainees refunding to the Administration the cost of training. They will be required to produce as Indemnity Bond and one security to this effect before commencing training.

7. (i) **Application Form:** The prescribed form (of any of the Railway Service Commissions) is obtainable in person, from important Railway Stations, on payment of Rupees TWO (FIFTY nP. for SC|ST candidates). Candidates should ensure that the price (Re. 1 or 25 nP. printed in the existing stock) of application form available at the Railway Stations and purchased by them is duly corrected, **initialled and stamped by the issuing Stations.** Candidates who apply in the application form purchase at Re. 1|- **MUST remit, along with their applications,** the difference in price (i.e. Re. 1|-) by a crossed **POSTAL ORDER** drawn in favour of the Secretary, Railway Service Commission, Madras. SC|ST candidates who apply in the form purchased at 0.25 nP. must send, **along with their applications,** postal stamps to the value of 0.25 nP.

Application form is **NOT** stocked and sold in the Commission's office at Madras.

(ii) **Choice of Categories:** A candidate may apply for any one of the two or both the categories to which he is eligible; but **separate application forms should be submitted if the candidate applies for both the categories.**

(iii) **Photographs:** Candidates must paste securely **TWO** untouched passport size copies of their recent photographs, duly signed by them, one on the left hand side of the

(Continued on next col.)

(Continued from previous col.)

space provided for their signature on page 3 of the form and the other on the space provided in Annexure III. Where such Annexure is not provided in the form, the photographs should be pasted on the right hand side of a blank quarter size paper, furnishing the name and date of birth of the candidate, with **FULL SIGNATURE.**

(iv) **Certificates:** All copies of the requisite certificates (including S.S.L.C./Matriculation **Mark Sheet and certificate showing elegibility for College Course|Public Service in the case of Matriculates),** as specified in the Application form, should be duly **attested** by (a) **Gazetted Officers** of Central|State Government; (b) M.Ps|M.L.As; (c) Sub-Divisional Magistrates|Officers; (d) Tahsildars or Naib|Dy. Tahsildars authorised to exercise magisterial powers; (e) B.D.Os; (f) Principals|Headmasters of recognised educational Institutions; (g) Postmasters; (h) Panchayat Inspectors; or (i) Senior 'Subordinates' of the Railway Department. The 'Identity Certificate' in the 'Attestation Form' attached to the prescribed application also should be signed by any one of the above authorities.

(v) **Envelopes:** Candidates must attach to each application a self-addressed and stamped 15 nP. envelope for communicating the results of their candidature and another self-addressed **unstamped** envelope of oblong size for despatch of admission certificates. **NO POSTAL STAMP** is required to be affixed on the printed card|sheet provided in the application form nor is it required to be filled in.

(vi) **Competitive Examination and Final Selection:** Candidates who satisfy all the conditions specified will be called, in due course, for a written examination (Matriculation Standard) which will be held simultaneously at suitable centres IN THE SECUNDERABAD DIVISION of the Central Railway. The written examination will be of 2½ hours duration consisting of three papers viz. English, General Knowledge and Arithmetic. Candidates are required to secure pass marks in ENGLISH and also sufficient marks in the aggregate so as to become eligible for being called for interview. Based on the relative merit in the written examination, sufficient number of candidates, in proportion to the number of vacancies, will be called for interview.

(vii) **Superscription of applications:** The number of this Employment Notice and the particular category for which the applications are being sent should be superscribed on the cover containing the Applications and addressed to the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-6.

8. In supersession of the relevant instructions printed on the application form, persons already in Government (including Railway) Service, permanent or TEMPORARY, should apply through proper channel. If they anticipate unavoidable delay in their applications submitted through proper channel reaching the Commission before the closing date, they may submit their applications on the prescribed form completed in all respects, to the Commission direct, so as to reach them before the closing date, simultaneously bringing this fact to the notice of their employers. Their applications will be considered provisionally, SUBJECT TO THE CONDITION THAT THEY WILL BE ADMITTED TO THE TEST|INTERVIEW ONLY ON PRODUCTION OF A 'NO OBJECTION CERTIFICATE' FROM THEIR EMPLOYERS.

9. Candidates are advised to study the instructions in this notice along with those printed on the Application form carefully before filling in the form. Applications (a) received **without** attested copies of the requisite certificates|Photographs; (b) not properly filled in; (c) containing erasures, alterations, overwritings, etc; (d) filled in different ink or (e) submitted not in compliance with any of the instructions WILL BE REJECTED.

10. The result of final selection will be intimated, in due course, to candidates who send self-addressed and stamped envelope, vide para 7 (v). No correspondence with candidates will be entered into. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE.

G-10043.

డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని,గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి:

Indian Homoeopathic College (A.P.V.) Jullundur City

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజిలో (ఏడవ క్లాస్సులు) ప్రవేశమునకు 1964 ఫిబ్రవరి 20, 21 తేదీలలో హైదరాబాదులో జరుగు పరీక్షలు.

ఇందుమూలమున తెలియపరచుట దేమనగా డెహరాడూన్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో బాలుర ప్రవేశమునకు కాను పరీక్ష హైదరాబాద్ (దక్కన్) లో 1964 ఫిబ్రవరి 20, 21 తేదీలలో హైదరాబాదు ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌సర్వీస్ కమిషన్, సెక్రటరీచే జరుపబడును. పరీక్ష లిఖితంగాను, మౌఖికంగాను జరుగును.

సాధారణంగా ఆంధ్రప్రదేశ్ స్టేటులో నివసించుచున్న తలిదండ్రుల లేదా గార్డియనుల అభ్యర్థులు నిర్ణీత ఫారములలో డూప్లికేటులో దరఖాస్తులు అవసరమైన సర్టిఫికెట్లతో 1964 జనవరి 15వ తేదీమించకుండా చేరునట్లు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సెక్రటరీకి పంపవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలోచేరు అభ్యర్థులు 1—7—64 నాటికి 11 సం. కు తక్కువ కాకుండాను, 12 సం. కు మించకుండాను వయస్సు కలిగివుండవలెను. వయస్సులో ఏమాత్రం సడలింపు చేయబడదు. షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులు రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో సాలుకు రు 1500/— బదులు రు. 750— తక్కువ రుసుము చార్జి చేయబడుదురు.

దరఖాస్తు ఫారములు (బెయిలునింగు కోర్సు) వివరములు, మాదిరి ప్రశ్నపత్రములు సహా దరఖాస్తు మీద హైదరాబాద్, ఖైరతాబాద్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నుండి పొందవచ్చును.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ కొత్త అధ్యక్షుడు శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం యం. యల్. సి. గత ఆదివారంనాడు తాడేపల్లిగూడెంలో జరిగిన రాష్ట్ర విద్యా విషయిక మహాసభలో ప్రసంగిస్తున్న దృశ్యం

తిరుమల తిరుపతి దేవస్థానములు. తిరుపతి

టెండరు నోటీసు

క్రింది షెడ్యూలు ప్రకారము ఆలయ వాహనములకు దిగువ తెల్పిన కొయ్య, రాగి, వెండి పనులకు, బంగారు పూత (gold gilding) పనులకు కళతో కూడిన పనిలో అనుభవం గల స్థాపితులనుంచి కంట్రాక్టుమీద లేబరు ఛార్జీల విషయమునను, ఇతర ఆలయ పనులకును సీలువేసిన టెండర్లు దిగువ సంతకము దారుకు 30—12—1963 తేదీ సా. 4 గం.ల లోపున చేరునట్లు కోరబడుచున్నవి. ధరావతు సొమ్ము డిపాజిటు రు. 100/— (వంద రూపాయలు మాత్రమే) టెండరుతోపాటు పంపవలెను. (1) కొయ్యపని (2) రాగి, వెండి, షైనల్ ఫిట్టింగ్‌పని, మరియు (3) బంగారుపూత వగైరా లకు చెల్లింపవలసిన లేబరు ఛార్జీలు విడిగా కోట్ చేయవలెను. పనిలో కొంత భాగములకు ఆఫర్లు అంగీకరింపబడవు.

కొటేషన్ చెయ్యబడిన మొత్తము ఎస్టిమేటు.

1 తిరుమల ఆలయపు ఉపయోగము నకు బంగారు పూతచేయ బడిన రాగి తొడుగుల (Copper Coverings) తో టేకు కొయ్యలో ఒక కొత్త కల్పవృక్ష వాహనము డిజైను ప్రకారము తయారుచేయుట రు 45,000/—

2 తిరుమల ఆలయములో శ్రీ ఉత్సవార్ల, శ్రీ ఉభయ నాంచార్ల ఉప యోగమునకు బంగారు పూత వేయబడిన రాగి తొడుగుల తొడ్పుతో టేకు కొయ్యలో రెండు కొత్త తిరుచ్చి పీఠములు డిజైను ప్రకారము తయారుచేయుట. (రెండు పనులు) రు. 39,600/—

3 శ్రీ గోవిందరాజస్వామి ఆలయములో శ్రీ ఉత్సవార్ల ఉపయోగమునకు పార్శ్వముల బంగారుపూత వేయబడిన రాగి తొడుగులతోను, వెండిప్లేటు కప్పుతోను (Silver top plate) టేకు కొయ్యలో ఒక కొత్త ఉత్సవార్ల పీఠము డిజైను ప్రకారము తయారు చేయుట. రు. 9,000/—

4 తిరుమల ఆలయములో ఉపయోగమునకు పార్శ్వముల బంగారు పూతవేయ బడిన రాగితొడుగులతోను, వెండి ప్లేటు కప్పుతోను టేకు కొయ్యలో ఒక కొత్త కొలువు పీఠము డిజైను ప్రకారము తయారు చేయుట. రు. 3,800/—

5 తిరుమల ఆలయ కళ్యాణ మంటపములో ఉపయోగ మునకు బంగారు పూత వేయబడిన రాగి తొడుగు లతో టేకు కొయ్యలో ఒక కొత్త ఆస్థాన పీఠము డిజైను ప్రకారము తయారు చేయుట. రు. 12,300/—

6. తిరుమల ఆలయములో ఉపయోగమునకు పార్శ్వముల బంగారుపూత వేయ బడిన రాగి తొడుగులతోను, వెండిప్లేటు కప్పుతోను టేకు కొయ్యలో ఒక కొత్త అభిషేక సింహాసనము డిజైను ప్రకారము తయారుచేయుట. రు. 9,960/—

7. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయము యొక్క ఒక కొత్త ఏకాంతసేవ వెండి గొలుసుల తయారు చేయుట. రు. 9,950/—

8. శ్రీ గోవిందరాజస్వామి ఆలయమునకు రాగిరేకులతో బంగారు పూతవేయబడిన కలశము ఎక్కిమెట్ల ప్రకారము తయారు చేయుట. రు 1,65,000/—

9 శుద్ధ బంగారమును 4"—4" సైజు బంగారు ఆకులుగ మార్చుటకు—160 ఆకులు— 3తులములు. | అపరంజి బంగారము 7000 తులములవరకు

టెండరర్లు దిగువ చూపిన ఆయుటంల ప్రకారము తమ రేట్లను కోట్ చెయ్యవలెను — రేటు

1) డిజైను ప్రకారము కొయ్యపని: లంప్‌సమ్.

2) ఎ. డిజైను ప్రకారము రాగిపని. | రాగిపనిలో కిలోగ్రాం, లేక 86 తులములు ఒకటికి రేటు, మరియు కిలోగ్రాం ఒకటికి పారు
(ఎ) వజ్రాపని.
(బి) వగం వజ్రా. వగం పాదా.
(సి) పాదాపని.

సి వెండిపని. —డిటో—డిటో

డి. బంగారు పూత వేయబడిన రాగి ప్లేట్లను వగైరాల షైనల్ ఫిట్టింగ్ ఛార్జీలు. లంప్‌సమ్.

3. (ఎ) బంగారు పూతవేయబడు పని. | తులం లేక 11 664 గ్రాములు ఒకటికి రేటు.
(బి) శుద్ధ బంగారమును బంగారు రేకులుగ మార్చుటకు.

పరికరములుగాక కొయ్య, రాగి, వెండి, బంగారము వంటి ఇతర సరుకులు దేవస్థానముచే సప్లయి చేయబడును టెండరుదారు దేవస్థానం ఉద్యోగుల అజమాయిషీ క్రింద తిరుపతిలోగాని తిరుమలలో గాని కోరబడిన చోట్ల ముంపు పనిచేయవలెను.

టెండరుదారు తన పరికరములను, కావలసిన ఇతర సాధన సామగ్రిని తన స్వంత ఖర్చుమీద తెచ్చుకొనవలెను. పనికి ఏర్పరచబడిన చోట శాపు విద్యుత్ యంత్రములను ఉపయోగించుకొను పక్షమున విద్యుచ్ఛక్తి ఛార్జీలను చెల్లించవలెను. టెండరును విభాగించుటకును, ఏది కారణముచు తెల్పకుండ ఏ టెండరునుగాని, అన్ని టెండరులను గాని నిరాకరించుటకును తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు హక్కును రిజర్వు చేసికొనియున్నారు.

(సం) సి. అన్నారావు.
17—12—'63,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

రేడియో

బుధవారం – డిసెంబరు 25
శక 1885 పుష్య 4

హైద్రాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 ఎక్స్‌ర్‌సైజు, డేవిడ్ ప్రార్థన గీతాలు, 6—55 సూక్తిముక్తావళి. బీసెన్ మోర్కల్సు, 7—00 తె వా, 7—15 శాంతా సుబ్రహ్మణ్యం, 7—45 ఆంథోని మా త్యూస్. వయొలిన్, 8—15 క్రిస్మస్ పాటలు, 8—30 ఎండా బలరామశర్మ, : వేణువు, మధ్యాహ్నము 1—00 మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమం, ఆశాజ్యోతి వాటిక, రచన కొలకలూరి ఇనాక్, క్రిస్మస్ పాటలు, 1—30 ఆంథోనీమాథ్యూస్ వయొలిన్, 1—50 తె వా, 2—00 హైదరాబాద్ బి ఏతె 2—20 హైదరాబాద్ వి వలె, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె వా, 7—30 హైదరాబాద్ బి వలె 8—45 ఒక్క సంగీతం ఎ మృణాళిని, ఆర్ జాకేవి, తె శాంత 10—15 హైదరాబాద్ బి వలె, 10—35 హైదరాబాద్ బి వలె.

హైద్రాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం 2—00 వాతావరణ సూచన, శాంతా సుబ్రహ్మణ్యం, సాయంత్రము 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—25 విరామ సంగీతం, 9—30 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే)

విజయవాడ – 357.1మీ

ఉదయం. 6—30 శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి 7—00 తె వా., 7—15 చతురంగం, కదంబ కార్యక్రమం, 7—30 అన్నవరపు రామస్వామి వయొలిన్, మధ్యాహ్నము : 12—30 కార్మికుల కార్యక్రమం, ప్రబోధ గేయం. మన కర్తవ్యం నిర్వాకుడుగా యజమానిగా, కార్మికునిగా చర్చ, 1—00 ఫిల్ము సంగీతం, 1—50 తె. వా, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, తమలపాకుల సాగు — లాభసాటి విధానం, ప్రసంగం, క్రీస్తు జననం కథాకాలక్షేపం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, చెప్పుకోతగ్గ వార్తలు, 7—30 సంగీతోత్సవం, (మద్రాసు నుండి రిలే), 8—40 వాద్య బృందం, 9—25 మణిమాల, 9—30 ప్రకటించబడును 9—45 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 10—35 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే),

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 ఎస్. ఎస్ బాల సుబ్రహ్మణ్యం శర్మ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రము 5—30 కడయనల్లూర్ ఎస్ వెంకటరామన్, 8—05 మద్రాస్ బి వలె, 8—45 వాద్యసంగీతం 9—00 సి. ఎస్ కృష్ణయ్యర్, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని భాగాలు) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె వా, సాయంత్రము 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా. 7—15 బృందగానం, — 7—30 సంగీతోత్సవం, 9—40 విరామ సంగీతం, 9—45 క్రిస్మస్ పాటలు, 10—35 జనగణమన.

నిడదవోలు, డిసెంబరు 21 — నిడదవోలు పంచాయతి సభ్యుడు శ్రీ భూపతి వెంకట్రాజు అధ్యక్షతను ఇటీవల సమావేశమై నిడదవోలు—సింగవరం రోడ్డుకు ఎదురుగా నున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఒక ఫుట్ బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేట్లను వేయవలసిందిగా పి. డబ్ల్యు.డి. శాఖ వారిని తగు నిరాశాల్పవలసిందిగా మరియు ప్రక్కల పంచాయతీలను కోరుతూ తీర్మానించారు.

తెలుగునాడు

విజయవాడ

విజయవాడలోని మల్లికార్జునపేటలోగల రాజస్థాని హిందీ విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు అధ్యక్షులగు డాక్టరు శ్రీ పై సూర్యనారాయణరావుకు సన్మానం జరిగింది. శ్రీ గవులూరి శంకరదేవ్ ద్వితీయ పుత్రుడగు చిరంజీవి ఓంప్రకాశ్, 11 ఏ సంవత్సర పుట్టినరోజు సందర్భముగా జరిగిన ఈ సన్మానసభకు మహాకవి శ్రీ పిళ్లా వెంకటరత్న కవి అధ్యక్షత వహించెను డాక్టరు సూర్యనారాయణ వైద్యసేవను గురించి అధ్యక్షుడును ప్రసంగించారు. శ్రీయుతులు మండలపు సత్యాచార కవి, మాధవపురి వేంకటరత్నకవి, శ్రీమతి లవుపూబ చంద్రకాంతమ్మ, గిడుతూరి శ్రీనివాస భాగవతార్, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ మేనేజరు శ్రీ అన్నన శాస్త్రి, శ్రీ ఎన్ వీరభద్రరావు ప్రభృతులు చిరంజీవి ఓంప్రకాష్‌ను ఆశీర్వదించారు.

తెనాలి

తెనాలి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు శ్రీ ఓబ్బల రఘురామయ్య — అధ్యక్షుడు, శ్రీ వాళం వెంకట సుబ్బారావు — ఉపాధ్యక్షుడు శ్రీ చుండూరు ఉమామహేశ్వరరావు—కార్యదర్శి శ్రీ గొడవర్తి సత్యనారాయణ—సహాయకార్యదర్శి, శ్రీయుతులు గొల్లపూడి లక్ష్మీనారాయణ, పాదర్తి కృష్ణమోహనరావు, పేర్ల సత్యనారాయణ, పచ్చిపులుసు వెంకటేశ్వర్లు, మాజేటి సుబ్బారావు — సభ్యులు

పెద్దాపురం

పెద్దాపురం మునిసిపల్ వయోజన విద్యా కేంద్రముల విద్యార్థులసభ కాకినాడ అర్బన్ రేంజి డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీ యస్ జీవరత్నం అధ్యక్షతను జరిగాయి. శ్రీ డొంకాడ సత్యనారాయణమూర్తి స్వాగత మిచ్చారు కేంద్రము విద్యార్థులు ప్రచార గేయములు పాడారు శ్రీ సత్యవోలు సత్యనారాయణ, శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు, శ్రీ ఎ. వి. సీతారామారావు, శ్రీ పాలకుర్తి వెంకటరాజా, ప్రభృతులు వయోజన విద్యదాని ప్రాముఖ్యముగూర్చి ఉపన్యసించారు.

కాన్పూరులో శ్రీ కోరాడ బృందం నృత్యప్రదర్శనలు

కాన్పూరు, డిసెంబరు 20.— ఆంధ్ర సాంస్కృతిక బృందం సర్వకుడు శ్రీ కోరాడ నరసింహారావు నాయకత్వాన 30 మంది ఆంధ్ర కళాకారులతో కాన్పూరులో మెడికల్ కాలేజీ హాలులో నృత్యప్రదర్శన మిచ్చింది.

ప్రదర్శనం శ్రీ కోరాడ శివతాండవ నృత్యంతో సృష్టి, స్థితి, లయకారుడైన పరమేశ్వరుని లీలా విశేషములు వివిధ తాళ గతుల మధ్య—ప్రారంభింపబడినది

శ్రీ కోరాడ తాండవనృత్యమును శ్రీ వేణు మాధవ్ అనుకరణప్రదర్శనం, మృదంగం, తబల, ఘటము జుగుల్‌బంది ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నవి శ్రీ కోరాడ నవరస అభినయము, దశావతార నృత్యము ప్రేక్షకులలో దైవభక్తిని ప్రేరేపించినదని, హిరణ్యకశిపుడుగా కోరాడ జీవించెనని ప్రముఖ పత్రికలు—హిందుస్థాన్ టైమ్సు, నేషనల్ హెరాల్డు తదితర హిందీ పత్రికలు శ్లాఘించినవి

శ్రీ గోపాలరాజబట్ తెలంగాణ జానపద నృత్యములు బుద్ధబాలెప్, మాచూరి నృత్యము, మోహన్ బుర్రకథ, జానపద సంగీతము, శాస్త్రీయ సంగీతము ప్రేక్షకుల మన్ననలను పొందినది అన్నపూర్ణ, తులసి భామకలాపము, తరంగ నృత్యము ప్రేక్షకులను పులకాంకితులగావించినవి.

శ్రీ కోరాడ మోహినీ భస్మాసుర కూచిపూడి యక్షగానములో భస్మాసురుడుగా చక్కని నాట్యశైలిలో ప్రదర్శించిరి. ప్రదర్శనముకుకాన్పూర్ మేయరు తదితర నగర ప్రముఖులు హాజరైనారు.

ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి శ్రీ కపిల్ ప్రసాద్ కుమార్ గారు వందన సమర్పణ గావించారు

బదిలీఅయిపోతున్న మున్సిపల్ ఉద్యోగులకు వీడ్కోలు

పాలకొల్లు, డిసెంబరు 18 — పాలకొల్లు మున్సిపల్ కమీషనర్ శ్రీ యస్ గోపాలకృష్ణయ్య హైద్రాబాద్ బదిలీచేబడిన సందర్భమునను, మున్సిపల్ మేనేజర్ శ్రీ రామచంద్రరాజు విజయవాడ బదిలీఅయిన సందర్భమున వారిగౌరవార్థం మున్సిపల్ వైస్—చైర్మన్ శ్రీ బొండాడ వెంకట్రాజుగారి వీడ్కోలుసభ జరిపి విందుచేశారు

శ్రీయుతులు చైర్మన్ శ్రీ చోడిశెట్టి సూర్యారావు మాజీచైర్మన్లు డాక్టర్ ఎ. పి. గోపాలం చోళ్ల వెంకటసుబ్బారావు, మురుడూరి వెంకటనారాయణ, ఎనిలపూడి తాతారావు శ్రీమతి పెండాయల సంపూర్ణ నాగేంద్రమ్మ ప్రస్తుతించారు.

శంకరాపురం

నిడదవోలు సమీప గ్రామం శంకరాపురంలో పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం జరుపబడినది సభకు నిడదవోలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్ వి యస్ సూర్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్ లక్ష్మణమూర్తి అతిథులకు స్వాగతమిచ్చారు సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీ బి హెచ్ సూర్యనారాయణమూర్తి, డిప్యూటీ స్కూల్సు ఇన్స్పెక్టరు శ్రీ వి బ్రహ్మేశ్వరి ప్రసంగించారు గ్రామస్థులు పాఠశాల అభివృద్ధికి సుమారు వంద రూపాయలవరకు సాయపడ్డారు రాత్రి విద్యార్థులచే వినోద ప్రదర్శనలు జరిగినవి

రామగుండం

కరీంనగరమ్ జిల్లా సుల్తానాబాద్ తాలూకా గోదావరిఖని మర్చెంట్సు అసోసియేషన్ నూతన కార్యాలయంకు రామగుండంలో శ్రీ హరిరాం అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది రామగుండమ్ డివిజన్ కాలరీ ఏజెంట్ శ్రీ సుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు శ్రీయుతులు అమరచంద్ (చైర్‌మన్ టవున్ మున్సిపల్ పెద్దపల్లి) వి. రప్పయ్య (మర్చెంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు (పెద్దపల్లి), భాస్కర్‌రావు (సింగరేణి కాలరీ వర్కర్సు యూనియన్ గోదావరిఖని, (బ్రాంచి సెక్రటరీ), పికిరియా (తాండూరు కోల్ మైన్సు లేబర్ యూనియన్ సెక్రటరీ) ఉపన్యసించినారు. సర్వసభ్య సమావేశంలో హడ్‌హక్ కమిటీ ఎన్నుకోబడినది. కమిటీ సభ్యులు శ్రీయుతులు కె జి. రెడ్డి (కన్వీనర్), బాలప్రసాద్, మోటూరి అస్మంతు, వడ్లవీరన్న హరిరాం, కుశాల్‌చాంద్, మకుబూల్ అమద్, రాజలింగం

మంగళగిరి

శ్రీ ముఖర్జీ హాలులో బస్సు ప్రయాణీకులు శ్రీ వి. ఎస్ ఆర్. మూర్తి అధ్యక్షతన సమావేశమై బస్సుప్రయాణీకుల సంఘానికి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకొనడమైనది అధ్యక్షులు శ్రీ చింతక్రింది సీతారామయ్య, కార్యదర్శి డా. శేషగిరి నరసింహారావు, కోశాధికారి: శ్రీ వి. ఎస్ ఆర్. మూర్తి ఆరుగురు కార్యవర్గ సభ్యులు. అన్ని వసతులు గలిగిన బస్సుస్టాండు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్. టి. ఏ. వారిని కోరుతు తీర్మానం చేశారు.

ఇల్లెందు

ఇల్లెందు రాష్ట్రోపాధ్యాయ సంఘం సమితి శాఖ ఇల్లెందు కార్యవర్గపు ఎన్నికలు శ్రీ సి హెచ్ దక్షిణామూర్తి ఆధ్వర్యమున జరిగాయి. అధ్యక్షులు. శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యస్ రాఘవరావు, కార్యదర్శి యస్. జానయ్య, సంయుక్త కార్యదర్శి యస్ రామేశ్వరరావు, కోశాధికారి. పి వెంకటేశ్వరరావు నాయుడు.

భీమవరం

భీమవరం తాలూకా ఉండి రూరల్ బ్యాంకి పాలకవర్గ సభ్యులు, సదరు బ్యాంకి ప్రెసిడెంటు అయిన శ్రీ చెన్నంసెట్టి ఆదినారాయణరావు ఆకస్మిక మరణమునకుసంతాప తీర్మానంచేశారు పంచాయతీ, బ్యాంకు ప్రెసిడెంటుగా వారు చేసిన సేవాపరంపరలను అభినందిచుచు పలువురు మాట్లాడిరి. (మ. వి.)

విజయవాడలో కుటుంబనియంత్రణ ప్రచారం

విజయవాడ, డిసెంబర్ 19 — ఇక్కడ మునిసిపాలిటీ ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణ దినోత్సవం జరుపబడింది

కుటుంబ నియంత్రణకు సంబంధించిన పోస్టర్లు ప్రదర్శింపబడినవి. విరివిగా పట్టణంలో ప్రచారం జరిగింది.

భారత మహిళామండలి భవనంలో బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు డాక్టర్ కె. అచ్చమాంబ అధ్యక్షత వహించారు.

డాక్టర్ కె జానాబాయి, డాక్టర్ కె. సాంబశివరావు, డాక్టర్ కె. రాజేశ్వరి, డాక్టర్ పి. ఎస్. గిరి కుటుంబ నియంత్రణ ప్రయోజనాలను గూర్చి ప్రసంగించారు. ప్రసూతి శిశు సంక్షేమ శాఖ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ ఎన్ ఖాన్ వందనసమర్పణ చేశారు.

తరువాత అల్పాహారవిందు, 'కుటుంబనియంత్రణ' సినిమా ప్రదర్శనం జరిగినవి.

శాంతి ఉద్యమ ప్రచారం

నిడదవోలు, డిశంబరు 21 — నిడదవోలు సమీప గ్రామం తాడిమళ్ళలో ఆంధ్రప్రదేశ్ శాంతిసంఘ కార్యదర్శి డాక్టరు బి. ఎ. ఎల్ ఎన్. రాజు నాయకత్వాన శాంతిఉద్యమ ప్రచారసభ జరిగి సభకు శ్రీ తాడిమళ్ళ రాంబాబు అధ్యక్షత వహించారు. డాక్టరు రాజు మాట్లాడుతూ సంపూర్ణ నిరాయుధీకరణ జరిగిననాడే ప్రపంచ శాంతి కలుగునని శ్రీ కొంపెల్ల కామేశ్వరావు అప్పుతసర్ శాంతిమహాసభ విశేషాలు తెలియచేశారు శ్రీ టి వి రత్నం అమృతసర్ శాంతిమహాసభ నిర్ణయాలను గురించి ప్రసంగించారు. (మవి)

అమ్మకం పన్ను చట్టం సవరణ

క్రొత్త నిబంధనలను సరిగా అవగాహన చేసుకోవలసిందని వర్తకులకు హితవు

ఏలూరు, డిసెంబరు 18 — అమ్మకం పన్ను చట్టానికి యిటీవల చెయ్యబడిన సవరణలను జాగ్రత్తగా పరిశీలించి, సరిగా గ్రహించవలసిందిగా అమ్మకంపన్ను శాఖ అధికారి శ్రీ టి. వేదాంతం ఏలూరు వర్తకసంఘ సభ్యులకు సలహా యిచ్చారు

స్థానిక వర్తకసంఘ సమావేశంలో ఆయన యిటీవల ప్రసంగిస్తూ పైని పేర్కొన్న సూచన చేశారు. ఈ విషయంలో వర్తకులకు తన డిపార్టుమెంటు సహకారం తప్పకలభించగలదని ఆయన హామీ యిచ్చారు సందేహాలేవయినా వుంటే, స్థానికాధికారులను కలుసుకొన వచ్చునని ఆయన అన్నారు

ఈ విషయమై వర్తకసంఘం అభిప్రాయాలను సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి కృష్ణాజీ కార్యదర్శి శ్రీ కె రామారావు, సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎస్ రాజా తెలియజేశారు కొత్త నిబంధనలలోకొన్ని ఆచరణ యోగ్యంగా లేవన్నారు వాటిని సవరించడం అవసరమని చెప్పారు.

మూడు మాసాలపాటు కొత్త నిబంధనల ప్రకారం వ్యవహరించి, తరువాత అవసరమని తోస్తే ప్రభుత్వానికి సాధక బాధకాలను తెలుపవలసిందని ఆయన హితవు పలికారు.

శ్రీ కె రామారావు వందన సమర్పణ చేశారు.

'అంతశ్శత్రువును, అన్యదురాక్రమణను దీక్షతో అరికట్టాలి'

జనసంఘం వార్షికోత్సవంలో హెచ్చరిక

విజయవాడ, డిసెంబరు 20 :— ఇక్కడి కొత్తపేటలో స్థానిక జనసంఘ సమితి 12 వ వార్షికోత్సవం శ్రీ కొండపల్లి హనుమంతరావు అధ్యక్షతన శ్రీ యాది అప్పలస్వామి ధర్మసత్రంలో యీమధ్య జరిగింది. ప్రదేశ్ జనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. లక్ష్మీనారాయణ (అడ్వకేటు) నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న విషమపరిస్థితులను వివరించి, జనసంఘ కార్యకర్తల కర్తవ్యాన్ని ఉద్బోధించారు. కృష్ణాజిల్లా జనసంఘ అధ్యక్షుడు శ్రీ పెయ్యేటి వెంకట్రావు (అడ్వకేటు), ఉపన్యసిస్తూ నేడు దేశాన్ని రక్షించవలసిన బాధ్యతతోపాటు ఒకవంక అంతశ్శత్రువుల దేశద్రోహకార్యక్రమములను కనిపెడుతూ, విదేశీయుల దుశ్చర్యలను అరికట్టవలసిన బాధ్యత జనసంఘం కార్యకర్తలమీద ఉన్న దన్నారు. శ్రీ పొట్నూరి కనకారావు వందనసమర్పణ చేశారు.

సాయంత్రం కొత్తపేట చౌకులో ప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. పి రెడ్డి దీపికా ధ్వజావిష్కరణ జరిపారు. బహిరంగసభకు పట్టణ జనసంఘ అధ్యక్షుడు శ్రీ శిష్టు భరత శాస్త్రి అధ్యక్షత వహించారు. సభలో రాజానగర్ బ్లాక్ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఈదర కొండలరావు ప్రస్తుత కాలపరిస్థితులలో జనసంఘం ఆవశ్యకత గురించి ప్రసంగించారు. జిల్లా జనసంఘ సంఘటనా కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ప్రసంగిస్తూ, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలకు ప్రభుత్వం సోషలిస్టు పంథా కనుగుణంగా రచించిన పంచవర్ష ప్రణాళికలే కారణం అన్నారు ఒకవైపు తినడానికి తిండిలేక బీదప్రజానీకం ఒక్కొక్క నయాపైసా కూడబెట్టి రక్షణనిధికి సమర్పిస్తూ ఉంటే, మరొకవైపు ప్రభుత్వం ప్రజల సొమ్మును మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెట్టడం విచారకరమంటూ పొదుపుచేయాలని ఉపన్యాసాలిచ్చే ప్రభుత్వం మొట్టమొదట పొదుపరితనం తాను పాటించి, ప్రజలకు ఆదర్శప్రాయంగా ఉండా లన్నారు

ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ రెడ్డి ఉపన్యసిస్తూ నేడు దేశం కడు విపత్కరపరిస్థితులలో వున్నదనీ, పరదేశీయుల దురాక్రమణలను ప్రభుత్వందీక్షతో అరికట్టాలని, అన్నారు పన్నుల భారంతో ప్రజలను పీల్చి పిప్పిచేయడం ప్రభుత్వానికి తగదన్నారు.

ప్రదేశ్ జనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ టి రామాచార్యులు 17వ రాజ్యాంగ సవరణబిల్లు సవరణ ఆమోదించబడితే భూములూ, పెరళ్ళూ, ఇండ్లూవాకిళ్ళూ వగైరా మీదనుండే హక్కులు కోల్పోయినవాళ్ళు మవుతామంటూ ఈ భయంకరమైన బిల్లును ఎదుర్కొనడానికి ప్రజానీకం సంసిద్ధులు కావాలనీ, స్వర్ణ నియంత్రణచట్టం రద్దుకోసం ప్రజలు ఆందోళన చేయాలని అన్నారు.

స్థానిక సమితి కార్యదర్శి శ్రీ గుజ్జారి సింహాచలం కృతజ్ఞత చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల మహాసభ

విజయవాడ, డిసెంబరు 22 — ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల అసోసియేషన్ ద్వితీయమహాసభ రామమోహన్ లైబ్రరీహాలులో డిశంబరు 24వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

అర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్ ఎస్ మిశ్రా ఈ సభను ప్రారంభిస్తారు.

ఎక్సైజు కలెక్టరు శ్రీ ఆర్. పి. మెహ్రా అధ్యక్షత వహిస్తారు.

సకలార్థసాధక సహకార సంఘం

సంగంలో స్థాపన

సంగం, డిసెంబరు 18:— సంగంలో శ్రీ సంగమేశ్వర సకలార్థ సహకార సంఘానికి పొర్లీటిపురం రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యస్. యం. ఆలీ బక్రేరీ ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ యలకల సత్యంనాయుడు (సంగం పంచాయతీ సమితి అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. సమితి సహకార విస్తరణాధికారి శ్రీ వి. అప్పలనరసయ్య సభ్యులకు స్వాగతంచెప్పారు. శ్రీ బక్రేరీ ప్రారంభోపన్యాసంలో సహకార సంఘములు ప్రస్తుత ప్రజారాజ్యములో ప్రముఖపాత్ర వహించి గ్రామీణ ప్రజల ఆర్థిక స్థోమత అభివృద్ధి పరచడానికి కృషిచేయాలని, పాలకవర్గ సభ్యులు నీతి, నిజాయితీతో వ్యవహరించి, పరపతి సౌకర్యములు కలుగజేయడంతో సంతృప్తి చెందకుండా నిత్యావసరవస్తువులు, వ్యవసాయ పరికరములు, ఎరువులు వగైరా సంఘం ద్వారా అందజేసి ఆదర్శసంఘంగా రూపొందించాలని చెప్పారు. శ్రీ బక్రేరీ ఆంగ్లోపన్యాసాన్ని శ్రీ వి. అప్పలనరసయ్య (సహకార విస్తరణాధికారి) తెలుగులోకి అనువదించారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. రామేశ్వరరావు ఉపన్యసిస్తూ బ్లాకు కార్యస్థానంలో స్థాపింప బడిన సంఘంఅన్నిరంగాలలో పురోభివృద్ధి గాంచాలని ఆశిస్తూ, అన్నివిధాల వెనుకబడినప్రజానీకం పురోగతికి సహాయపడచేయాలని సలహా యిచ్చారు. సమితిలో ప్రప్రథమంగా సంగంలో సహకారసంఘం స్థాపించబడినందుకు శ్రీ యలకల సత్యంనాయుడు (సమితి అధ్యక్షుడు) హర్షం ప్రకటించారు.

శ్రీ వి. అప్పలనరసయ్య సంఘం రిజిష్టరు కావడానికి కారణభూతులైన శ్రీ బి. రాజగోపాలరావు (యం. పి. శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు) శ్రీ పి. వేణుగోపాలరావు బి. ఎ. (సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు)లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంతకుముందు జరిగిన ప్రథమ మహాజన సభలో శ్రీయుతులు బొడ్డోతు సంగం నాయుడు, పైల సూరపునాయుడు, బోను అప్పల స్వామినాయుడు, ఆలుబిల్లి కూర్మినాయుడు, కాపోతుల దాలినాయుడు, ఉగిరి భోగేషు, బొడ్డోతు పోలినాయుడు పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఆలయాల సందర్శన

హైకోర్టు జడ్జి శ్రీ వెంకటేశంచే

శ్రీకాకుళం, డిసెంబరు 22:—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి శ్రీ ఈశ్వర వెంకటేశం నిన్న శ్రీకాకుళంరోడ్డు స్టేషనుకు రావడంతోనే ఆయనకు స్థానిక జిల్లాజడ్జి శ్రీ బి. భాస్కరరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ పి. వి. రమణయ్య, ప్రభుత్వ ప్లీడరు శ్రీ జి. వి. లక్ష్మణరావు, బార్ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. నరసింహం, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ డి. వై. చౌదరి, యింకా యితర జుడీషియల్ అధికార్లు స్వాగతం పలికారు.

శ్రీ వెంకటేశం అరసవల్లిలోని సూర్యాలయాన్ని సందర్శించారు. ఆలయ లాంఛనాలతో ఆయనకు స్వాగతం యీయబడింది. ఆలయ ట్రస్టీ శ్రీ ఇప్పిలి జోగారావు, శ్రీ డి. సీతారామస్వామి ఆయనకు పుష్పమాలలు వేశారు. శ్రీ ఎ. ఎల్. నారాయణాచార్యులు ఆశీర్వాద సంస్కృత శ్లోకాలు చదివారు.

శ్రీకూర్మం, ముఖలింగం ఆలయాలను కూడా జడ్జి సందర్శించారు. (మ. వి.)

నేడే చందా కట్టండి, చదవండి!

సోవియట్ భూమి

భారత-సోవియట్ మైత్రికి అంకితమైన సచిత్ర పక్ష పత్రిక

ఆంగ్లంలోను, 12 భారతీయ భాషలలోను, నేపాలీలోను ప్రచురింపబడుచున్నది.

ఒక అందమైన రంగురంగుల క్యాలెండరు ఉచితంగా పొందండి మరియు ఆకర్షణీయమైన బహుమతులు కూడ పొందండి.



ప్రత్యేక తగ్గింపు రేట్లు

	భారతీయ భాషల మరియు నేపాలీ ప్రతి	ఆంగ్ల ప్రతి
ఒక సంవత్సరం ..	రు. 4—00	రు. 5—00
రెండు సంవత్సరాలు ..	రు. 6—00	రు. 7—50
మూడు సంవత్సరాలు ..	రు. 8 00	రు.—10 00
విడి ప్రతి ..	న.పై. —25	న.పై. —40

మీ ఏజెంటుద్వారాగాని, దిగువ తెల్పిన వారికి నేరుగాగాని చందా చెల్లించండి: మద్రాసులోని యు ఎస్ ఎస్ ఆర్ కాన్సలేట్ జనరల్ సమాచార శాఖ, 22—విజయరాఘవాచారి రోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు—17.

INTERADS

పూర్తిగా - త్వరగా
మీ మెషీనులను శుభ్రపరచుకొనండి
వుల్ఫ్ పోర్టబుల్ బ్లోయరు-టైపు ఎస్ డబ్లుయు బి లో వినియోగించండి

వుల్ఫ్ పోర్టబుల్ ఎలెక్ట్రిక్ బ్లోయరు - నిమిషమునకు 1.70 క్యూబిక్ మీటర్ల గాలిని గంటకు 345 కిలో మీటర్ల నాజిల్ వేగముతో వదలిపెట్టి మీ మెషీనులను పూర్తిగా, త్వరగా శుభ్రపరచి ... మీ సామగ్రిని సంవత్సరముల తరబడి వుంచును.

మరియు వ్యాక్యూము పద్ధతిని శుభ్రపరచును

వుల్ఫ్ ఎలెక్ట్రిక్ బ్లోయరు సక్షను సాధన మమర్చినప్పుడు ప్రత్యేకముగా ఎక్కువ సమర్థతతో శుభ్రపరచు పరికరమగును. పెద్ద పనులకు వాడుటకై ఎక్కువశక్తిగలిగి ఉత్పత్తి కాలమును తగ్గించి ఖర్చు తగ్గించి మెషీను ఆగిపోవుటను నివారించును.

పరిశ్రమల మొదటి ఎన్నిక

వుల్ఫ్ ఎలెక్ట్రిక్ బ్లోయరు



ఇండియాలో తయారు చేయువారు: రాలి వుల్ఫ్ లిమిటెడ్
ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు: రాలీజ్ ఇండియా లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు న్యూ ఢిల్లీ
పోస్టు బాక్సు 166 • పోస్టు బాక్సు 198 • పోస్టు బాక్సు 153 జి.పి.ఒ. • పోస్టు బాక్సు 714

BI-RW-52 TEL

మీ ఇంటిని సంగీతముతో, వినోదముతో కలకలలాడేలా చేయుటకు ఈ సొగసైన

నేషనల్ ఎక్కో

రేడియోలలో ఒక దానిని ఎంచుకోండి

నేడే ఒక నేషనల్-ఎక్కో రేడియోను కొనండి — మీ యిల్లు సంగీతము, వినోదము, అహ్లాదముల ఒక క్రొత్త ప్రపంచముగా మారుతుంది! రేడియోల నిర్మాణములో అనేక అభివృద్ధులను మొట్టమొదటగా కని పెట్టిన ఇంజినీర్లచే తయారుచేయబడే నేషనల్-ఎక్కో మోడలులు శక్తివంతముగా పనిచేస్తాయి, నమ్మదగ్గవిగా ఉంటాయి. వీటితో అన్ని స్టేషనులను సులభముగా పెట్టుకొనవచ్చును. నేడే మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో డీలరును యీ రేడియోలను ఉచితముగా పెట్టుమని వినండి!



మోడలు ఎ-779 : ఎసి సెట్. 6 వాల్వులు, 3 బ్యాండులు. సొగసైన క్యాబినెట్. మోడలు బి-779: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు మరియు 3 ట్రాన్సిస్టర్లు. రు. 395.00

మోడలు యు-755 : ఎసి/డిసి సెట్. 6 వాల్వులు, 3 బ్యాండులు రు. 375.00

మోడలు యు-764 : ఎసి/డిసి సెట్. బంగారు రంగు తాపడముతో అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. 5 వాల్వులు. 3 బ్యాండులు.

మోడలు బి-764 : డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 270.00

అన్ని ధరలూ ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము

అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు దేశమంతటా 1000 మందికి పైగా అధికారముపొందిన డీలర్లు ఉన్నారు.

GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఢిల్లీ • పాట్నా
బెంగుళూరు • సికిందరాబాదు

దక్షిణ రైల్వే

Employment Notice No. SR/3/63.

దిగువ ఉద్యోగములకు షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులనుంచి మాత్రమే దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఇతర కులాలనుండి వచ్చే దరఖాస్తులు ఎరిగణింపబడవు.

కేటగిరి 1 : చార్జిమన్ (మెయింటె నెన్సు) (ప్రింటింగు ప్రెస్ — స్కేలు రు. 250—380. ఒక ఖాళీ షెడ్యూల్డుకులాలకు రిజర్వు చేయబడింది.

వయస్సు : 1—1—64 తేదీకి 18 మరియు 35 సం. మధ్య.

అర్హతలు : మెకానికల్ యింజనీరింగులో డిప్లమోతో మెట్రిక్యులేషన్ ప్యాసు లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసు. ప్రెస్ వర్కుషాపులో మెషిన్లు మెయింటెనెన్సు పనిలో కనీసము రెండు సంవత్సరముల అనుభవము కలిగి వుండవలెను. ప్రింటింగు ప్రెస్ మెషినరీ ఎరక్షన్‌లోను మెయింటెనెన్సులోను అనుభవ ముండటం వాంఛనీయం.

కేటగిరి 2 : అప్రెంటిస్ జూనియర్ కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంటు — స్కేలు రు. 150—300 (స్టయిఫెండ్ 6 నెలల (ట్రెయినింగు కాలములో నెలకు రు. 130—) ఒక ఖాళీ షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడింది.

వయస్సు : 1—1—64 తేదీకి 20 మరియు 35 సం. మధ్య వుండవలెను.

అర్హతలు : కెమిస్ట్రీ, మెటలర్జి లేదా కెమికల్ టెక్నాలజీలో డిగ్రీ. పరిగణింప బడిన మెటలర్జికల్ లేబరేటరీలో అనుభవమున్న అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును.

ఇతర షరతులు : సెలెక్టు అయిన అభ్యర్థులు ఉద్యోగ నియామకం ముందు రు. 100— నగదు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలెను.

కేటగిరి 3 : జర్నిమన్ (ఎస్ అండ్ టి) స్కేలు రు. 150-240. ఒక ఖాళీ షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడింది.

వయస్సు : 1—1—64 తేదీకి 20 మరియు 35 సం. మధ్య.

అర్హతలు: మెకానికల్ — ఎలెక్ట్రికల్ యింజనీరింగులో డిప్లమోతో మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసు. సెలెక్టు అయిన అభ్యర్థులు 12 నుంచి 18 నెలల వరకుగాని, అడ్మినిస్ట్రేషన్‌చే నిర్ణయించబడునంత కాలముగాని ప్రాక్టికల్ అనుభవము సేకరించిన తరువాత 'సి' చార్జిమన్‌గా రు. 205—280 స్కేలుమీద, ఖాళీలు లభ్యమై వుపుంతవరకు ఉద్యోగములో నియమింపబడుదురు.

కేటగిరి 4 : అసిస్టెంటు డయివరు (ట్రెయినీ (ఎలెక్ట్రికల్—ట్రాక్షన్) స్కేలు రు. 125-155 (నెలకుస్థిరంగారు. 125— స్టయిఫెండు, 12 నెలలు (ట్రెయినింగు కాలములో యివ్వబడును.) ఆరు ఖాళీలు షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడినవి.

వయస్సు : 1—1—64 తేదీకి 18 మరియు 30 సం. లలోపు.

అర్హతలు : డిప్లమోతో ఎల్. ఇ. ఇ. లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసు. ఆల్టర్నేటివ్ టైపు ప్రొటెక్టివ్ డివైసెస్ రిలేస్, కంప్రెసర్లు, ఎగ్జాస్టర్లు, నవ్, ఏ. సి. మరియు డి. సి. మోటార్లు, స్విచ్చర్లు, స్టోరేజి బ్యాటరీలలో అనుభవమున్న, ఎలెక్ట్రిక్ ట్రాక్షన్ పరిజ్ఞానము కలిగి వున్నవారికి ప్రాధాన్యమివ్వబడును.

కేటగిరి 5 : అప్రెంటిస్ డ్రాఫ్ట్స్‌మన్ 'బి' (ఎలెక్ట్రికల్) స్కేలు రు. 205-280 (మొదటి సం. లో నెలకు రు. 150—రెండవ సం. లో నెలకు రు. 155— (ట్రెయినింగు కాలములో స్టయిఫెండు) 3 ఖాళీలు షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడినవి.

వయస్సు : 1—1—64 తేదీకి 18 మరియు 33 సం. ల మధ్య.

అర్హతలు : ఎలెక్ట్రికల్ — మెకానికల్ యింజనీరింగులో డిప్లమోతో మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసు.

ఇతర షరతులు : సెలెక్టు అయిన అభ్యర్థులు రు. 100— నగదు సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను. స్త్రీలు కూడ దరఖాస్తు చేయుటకు అర్హులు.

కేటగిరి 6 : అప్రెంటిస్ అసిస్టెంటు డ్రాఫ్ట్స్‌మన్ (ఎలెక్ట్రికల్) స్కేలు రు. 150-240 (ఒక సంవత్సరం (ట్రెయినింగు కాలములో నెలకు రు. 150— స్టయిఫెండు) 3 ఖాళీలు షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడినవి.

వయస్సు : 1—1—64 తేదీకి 20 మరియు 30 సం. ల మధ్య.

అర్హతలు : డ్రాఫ్ట్స్‌మన్ షిప్ (ఎలెక్ట్రికల్) లో డిప్లమోతో మెట్రిక్యులేషను లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసు. ఎలెక్ట్రికల్ యింజనీరింగులో డిప్లమో కలిగివున్న అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును.

ఇతర షరతులు : సెలెక్టు అయిన అభ్యర్థులు రు. 100— నగదు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలెను. స్త్రీలుకూడ దరఖాస్తు పెట్టుటకు అర్హులు.

2. బేసిక్ జీతంతోపాటు, ఇతర అలవెన్సులు కూడ అప్పుడప్పుడు అమలులో వుండు రూల్సు ప్రకారం యివ్వబడును.

3. దిగువ సందర్భములలో గరిష్ఠ వయః పరిమితి సడలింపబడును.

(ఏ) పాకిస్తాన్ నుంచి, ఆక్రమిత జమ్ము కాశ్మీరు ఏరియాలనుంచి వచ్చిన నిజాయితీ నిర్వాసితులకున్ను, రిజర్వీస్టులకున్ను 40 సం. ల వరకు.

(బి) యుద్ధం సర్వీసు అభ్యర్థుల విషయంలో, గజెటెడ్ ఆఫీసర్లు, నుంచి గాని మేజస్ట్రేటులనుంచిగాని సర్టిఫికెట్లు జతపరిచి పంపినచో, యుద్ధం సర్వీసు మేరకున్ను, యుద్ధం సర్వీసులో యింకను చేస్తున్న మిలిటరీ సర్వీసు మేరకున్ను.

(సి) దిగువ వారికి 3 సంవత్సరములవరకు.

(1) సిలోనులోని ఇండియా హైకమిషనరునుంచి సర్టిఫికెట్టు తెచ్చినచో సిలోను నుంచి పంపివేయబడ్డ భారత పౌరులు.

(2) ఇండియాలో గోవా, డయ్యూ, డామన్ మాజీ పోర్చుగీసు ప్రాంతాల నివాసులు.

(4) సెలెక్టు అయిన ట్రెయినీలు—అప్రెంటీసులు వారి శక్తికిమించిన కారణములవల్ల తప్ప ట్రెయినింగునుంచి ఉపసంహరించుకొనుటకు అనుమతింపబడరు. ట్రెయినింగు — అప్రెంటిస్ షిప్ పూర్తి అయినతరువాత ఉద్యోగ నియామకమునకు సెలెక్టు చేసికొన్నచో, వారు అడ్మినిస్ట్రేషనువారు కోరినయెడల, రైల్వే అడ్మినిస్ట్రేషనులో కనీసము 5 సం. లు ఉద్యోగము చేయవలసి ఉండును. ఈ షరతులు పాటింపకపోయిన ట్రెయినీలు—అప్రెంటిసులు సదరు ట్రెయినింగు—అప్రెంటిస్‌షిప్ ఖర్చులను అడ్మినిస్ట్రేషనుకు వాపసు చేయవలెను. వారు ఈ విధంగా ట్రెయినింగు—అప్రెంటిస్ షిప్ ప్రారంభించకముందు ఒక ఇన్‌డెమ్నిటి బాండు,ఒక సెక్యూరిటీ యివ్వవలెను.

(5) టెస్టు—ఇంటర్వ్యూకు పిలిచినప్పుడు వారికి ప్రయాణములకు ఫ్రీ రైల్వే ప్యాసులు యివ్వబడును.

(6) దరఖాస్తులు దక్షిణరైల్వే లేదా ఏ ఇతర రైల్వే సర్వీసు కమిషన్ నిర్ణీత ఫారములోనే పంపవలెను. సదరు ఫారములు 50 న. పై. చెల్లించి స్వయంగా గాని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో గాని పొందవచ్చును.

(7) అభ్యర్థులు తమ దరఖాస్తులతో ... తీయబడిన వారి ఫోటోగ్రాపు పాసు ... సైజులో టచింగు చేయకుండ, వారి సంతకముతో. జతపరిచి పంపవలెను. వయసు, విద్యా, సాంకేతిక అర్హతలు, నిరూపించే స్కూలు సర్టిఫికెట్లు సర్టిఫైడ్ కాపీలున్ను, యితర యోగ్యతా పత్రములున్ను దరఖాస్తుతో జతపరిచి సర్వీసు ఆఫీసర్,(రిజర్వేషన్) జనరల్ మేనేజర్ ఆఫీసు, దక్షిణ రైల్వే, మద్రాసు 3 అడ్రెసుకు 16—1—64 గాని అంతకు లోపుగాగాని (అండమాన్, నికోబార్ దీవులలో నివసించువారు 30—1—64 వరకు) పంపవలెను.

(8) అభ్యర్థులు తమ దరఖాస్తులతో స్వంత అడ్రెసు వ్రాసి 15 న. పై. పోస్టల్ కవరు జతపరిచినచో ముగింపుతేది తరువాత సముచిత కాలములోగా ఫలితములు వ్యక్తిగతంగా తెలియజేయబడును. ఇంతకు తప్ప, ఏ అభ్యర్థి గురించినసెలెక్షను సంబంధించిగాని, నాన్ సెలెక్షన్ సంబంధించిగాని ఏ వ్యక్తితోగాని సంస్థతోగాని ఎట్టి ప్రత్యుత్తరము జరుపబడదు. అభ్యర్థులు ఎవరైన తమపేరు శిఫారసు చేయించుకున్నచో వారు అనర్హులుగా చేయబడుదురు.

జనరల్ మేనేజరు.

20—12—63

క్రీడాలోకం

సిలన్‌మీద ఇండియా ఫుట్‌బాల్ జట్టు గెలుపు

కొలంబో, డిసెంబరు 23:— టోకియోలో జరుగనున్న ఒలింపిక్ ఎటలో పాల్గొనడానికి ఆస్ట్రేలిక్కై నిర్వహింపబడుచున్న ఫుట్‌బాల్ పోటీలలో, మొదటిరౌండ్‌లో ఇండియా, సిలన్ మీద 5—3 గోల్సుతో ఓడించింది. తిరిగి ఈ రెండు దేశాలు ఒకరితో ఒకరు భారతదేశంలో ఆడవలసి ఉంది. రెండు పోటీలమీద, ఎవరికి ఎక్కువ గోల్సు వచ్చునో వారు ఈ రౌండు విజేతలుగా తీసుకొనబడుదురు.

నిన్న జరిగిన పోటీలో ఇండియా తేలికగా గెల్వవచ్చు నని పలువురు అభిప్రాయపడినారు. కాని, సిలన్‌జట్టు బాగా ఆడింది. చూడవచ్చిన 30,000 ప్రేక్షకజనానికి ఆట కనువిందుగా ఉంది.

మొదటిసగం ఆట జరిగినప్పుడు, ఎండ ఉండి, ఆటకు వాతావరణం అనుకూలంగా ఉంది. కాని రెండవసగంలో వర్షం ప్రారంభమయి, చివరి కొద్దిసేపు కుండపోతగా వర్షించింది. ఈ మార్పులు ఆటలో ఎట్టిమార్పును తేలేక పోయాయి.

ఇండియా మొదటిగోలు చేసినతర్వాత, చునీగోస్వామి (కెప్టెన్) కంటికి దెబ్బతగలడంతో, 20 నిముషములపాటు ఆటనుంచి విరమించవలసి వచ్చింది. సిలన్ ఆటగాడు మహిందా గోలు చేసి స్కోరు సమంచేశాడు.

రెండవసగంలో, అప్పలరాజు ఒక గోలు చేసిన తర్వాత, యూసఫ్‌ఖాన్ యుక్తిగా మరొక రెండు గోల్సు చేయటంతో స్కోరు 5—2 అయింది. సిలన్‌వారు ఎంత ప్రయత్నించినను మరొక గోలుమాత్రమే చేయగల్గారు.

ఇండియా తరపున, అప్పలరాజు—యూసఫ్ ఖాన్ లిద్దరూ ఉమ్మడిదాడులు చేయటంలో ప్రతిభచూపారు. వీరి కాంబినేషన్ ప్రశంసనీయం.

కవిరాజు జయంతి సన్నాహాలు

విజయవాడ, డిసెంబరు 22 :— కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి 20 వ వర్ధంతి ఉత్సవాలను 1964 జనవరి 17 వ తేదీన ఇక్కడ జరుపడానికి పురప్రముఖులు రచయితలు, సాహిత్యాభిలాషులు సహకరించాలని కోరుతూ, విజయవాడలోని పలువురు ప్రముఖులు ఒక విజ్ఞప్తిని ప్రకటించారు.

ఈ ఉత్సవాలను 1964జనవరి 17 నుంచి మాసాంతం వరకూ జరుపాలని వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విజ్ఞప్తిదారులలో శ్రీయుతులు పర్వతనేని భూషయ్య, బొప్పన వెంకట కుటుంబరావు, గొట్టిపాటి వెంకటేశ్వర రావు, త్రిపుర్నేని వెంకటేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

ఈ వర్ధంత్యుత్సవాలు పురస్కరించుకొని విజవాడ గోపాలరెడ్డి రోడ్డులో గల కవిరాజ్ సాహితీ సమితి, కాలేజీ, హైస్కూలు విద్యార్థులకు కవిరాజ్ సాహిత్యంపై వక్తృత్వ పోటీలునిర్వహిస్తున్నది.

(శ్రీ పళ్ళెపూర్ణ ప్రజ్ఞాచార్యులుగారు రచించిన "ఆస్థాన కవులు" పుస్తకమును ఆంధ్ర ఆస్థాన కవి శ్రీ కాశీ కృష్ణాచార్యకు ఇటీవల అంకితంచేసినప్పటి చిత్రం. శ్రీ పూర్ణ ప్రజ్ఞాచార్యులుగారు పుస్తకముద్రణ చేయించిన శ్రీ పి. ఎ. కృష్ణయ్యగారిని సన్మానిస్తున్నారు. ఇందులో శ్రీ కల్లూరి చంద్రశేఖర్, కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారికూడా వున్నారు

'ఆస్థాన కవులు' కృతిసమర్పణ

శ్రీ కాశీ కృష్ణాచార్యకు

గుంటూరు, డిసెంబరు 23:— శ్రీ పళ్ళెపూర్ణ ప్రజ్ఞాచార్యులు తనకు గురువులు, శ్వశురులును, ఆస్థానకవి అయిన శ్రీ కాశీకృష్ణాచార్యులకు తాను రచించిన 'ఆస్థాన కవులు' అను ఖండ కావ్యకృతిని యిచ్చటి సరస్వతి సదనములో సమర్పించారు.

సభకు జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. నరసారావుపేట కాలేజి ప్రధానాంధ్రాధ్యాపకుడు శ్రీ తూములూరి శివరామకృష్ణశాస్త్రి సభాప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు కల్లూరి చంద్రశేఖర్, చతుర్వేదుల సత్యనారాయణశాస్త్రి, మండలపర్తి ఉపేంద్రశర్మ, కృతికర్తను, కృతిభర్తను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ పి. ఎ. కృష్ణయ్య గ్రంథముద్రణ చేసియివ్వడమేకాక యీ సభలో కృతికర్తను, భర్తను కాశ్మీరు శాలువలతో గౌరవించి సభాసదులను చందనతాంబూలఫలపుష్పాదులతోసత్కరించారు

అనేకమంది కవులు ప్రశంసా పద్య కుసుమాంజలులు సమర్పించారు.

కృతిని స్వీకరిస్తూ ఆస్థాన కవులు కావ్యకన్య సర్వాలంకార భూషిత అగుటయేకాక శబ్దమాధుర్యము, భావగాంభీర్యములు, ఐశ్వర్యసత్యము వెదజల్లుతూ తరతరాలుగా పాహితీ పిపాసువులను తరియింప చేయాలన్నారు.

కృతికర్త శ్రీ పళ్ళెపూర్ణ ప్రజ్ఞాచార్యులు ప్రసంగిస్తూ తానిదివరలో బాణుని కృతిని తెలిగించి ప్రథమాస్థానకవి కి. శే. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి సమర్పించుకొన్నాననీ,మరల ఈనాడు బాణుడు ఆస్థానకవి కాబట్టి ఆయన జీవిత విశేషాన్ని కావ్యంగ రచించి ప్రస్తుత ఆస్థానకవికి సమర్పించుకోగలగటం తన అదృష్టమనీ అన్నారు.

అనేక సంఘములవారు పుష్పహారాలు సమర్పించారు. హిందూ కాలేజి హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ వి. ఎల్. నరసింహం, శ్రీ జొన్నలొట్ల వెంకట్రామయ్యతమ గౌరవభావాన్ని ప్రకటించారు. (మ. వి.)

బ్యారెన్ పొగాకు రైతు కార్యకర్తల సభ

చిలకలూరుపేట, డిసెంబరు 19 :— చిలకలూరిపేటలో బ్యారెన్ పొగాకు రైతు కార్యకర్తల సమావేశం భారత్‌కేఫ్ వద్ద జరిగింది. దాదాపు 150 మంది రైతు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. బొగ్గు సరఫరాను గురించి పొగ తోటల్లో క్రిమి కీటకములకు వాడుచున్నమందులను గురించిసెంట్రల్ ఎక్సైజు నిబంధనలను అనుసరించి పొగాకు అమ్మకం గురించి బ్యారన్ పొగాకురైతు సంఘ స్థాపనావశ్యకతను గురించి స్వీనరు శ్రీ అన్నం వెంకటేశ్వరరావు శ్రీనన్నయాచార్యులు, శ్రీ బి. వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

పసుమర్రు పెంటెన వద్ద దుర్మరణముసకు గురియైన రైతుసోదరుల ఆత్మశాంతికి ప్రార్థించారు. రైతుకార్యకర్త శ్రీ చిమటా నారాయణ అభివందనములతో సమావేశం ముగిసింది.

తెలంగాణా జిల్లాలలో అంచెలవారీగా మద్యనిషేధం

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 23:— తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలో అంచెలవారీగా మద్యనిషేధాన్ని ప్రవేశపెటాలని నిన్న ఇక్కడ ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ సూచించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం ప్రతినిధివర్గంలోనూ, సర్వోదయ నాయకులతోనూ శ్రీ శ్రీమన్నారాయణ్ చర్చించారు. ప్రతినిధివర్గంలో చైర్మన్ శ్రీ హయగ్రీవాచారి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్, శ్రీ రావ్‌దేవ్, శ్రీ క. సీతయ్యగుప్త ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ, తదితర సర్వోదయ నాయకులు కూడా చర్చలలో పాల్గొన్నారు.

మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంవల్లరాష్ట్రాలలో తలెత్తే లోటులో సగంభాగం కేంద్రం భరించగలదని తృతీయ ప్రణాళికా ప్రారంభంలోనే, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్లానింగ్ కమిషన్ తెలియజేసిందని, ఇంకా అది అమలులో ఉన్నదని శ్రీ శ్రీమన్నారాయణ్ తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో 1962—63 లో రు. 8.45 కోట్లు అబ్కారీ ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది రు. 10.45 కోట్లు మేరకు రాగలదని అంచనా వేస్తున్నారని, అయితే పోలీసు ఖర్చు దాదాపు రు. 35 లక్షలు మాత్రమే నని, మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేముందు, లోటు భర్తీకై తగు చర్య తీసుకోవాలని ప్రాంతీయ సంఘం నాయకులు చెప్పారు.

పామ్మనే ప్రాధాన్యంగా తీసుకోరాదని, మద్యనిషేధ ఫలితంగా గుజరాత్, మహారాష్ట్ర ప్రజలు చాలా ప్రయోజనాన్ని పొందారని, మద్యనిషేధం లేకపోవడంతో కోట్లాది రూపాయలు ఖర్చుచేసినప్పటికీ బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు గణనీయమైన అభివృద్ధిని సాధించలేకపోయినవని శ్రీ శ్రీమన్నారాయణ్ పేర్కొన్నారు.

సర్వోదయ నాయకుల అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 23— తెలంగాణా ప్రాంతంలో మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టడానికి వారి పలుకుబడిని వినియోగించాలని శ్రీ మురార్జీ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిలకు నిన్న ఇక్కడ ప్రముఖ నిర్మాణ కార్యకర్తలు, సర్వోదయ నాయకులు విజ్ఞప్తిచేశారు

ఆ ప్రాంతంలో త్రాగేవారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నదని, అక్కడ మద్యనిషేధాన్ని అమలుపర్చకపోతే ఆ ప్రదేశానికేకాక, మద్యనిషేధం అమలులో ఉన్న ఇరుగు పొరుగు ప్రాంతాలకు కూడా తీవ్రమైన హాని చేకూరగలదని వారుభయులకు సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రములో వారు పేర్కొన్నారు. దీనిపై శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ స్వామిరామానంద తీర్థ, సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ మేల్‌కోటే, శ్రీ ఎస్. నర్సింగ్‌రావు, శ్రీ రావ్‌దేవ్, శ్రీ యం. కేశవరావు, తదితర సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు.

నిజాం నవాబు హయాంలో తెలంగాణా ప్రాంతంలో రెండుకోట్ల రూపాయల ఎక్సైజ్ ఆదాయం వస్తూ ఉండేదని, అది క్రమేపి తొమ్మిదికోట్ల రూపాయలకు పెరిగిందని, హైదరాబాద్‌లో ఇరవై కల్లు దుకాణాలు అప్పుడు ఉంటే, క్రమేపీ రెండువందలకు పెరిగినవని, ఈ అంకెలను పరిశీలిస్తే త్రాగేవారిసంఖ్య క్రమేపీ పెరుగుతున్నదని స్పష్టమవుతున్నదని పేర్కొన బడింది.

త్రాగేవారిని ఆకర్షించడానికి బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శితమయే ప్రకటనల పద్ధతిని తీవ్రంగా నిరసించడం జరిగింది.

గోవా ప్రతిపత్తి

యథాతథంగా కొనసాగితీరాలని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23:— గోవా ప్రతిపత్తిని యథాతథంగా ప్రస్తుతానికి కొనసాగించడమే ప్రభుత్వ విధానమని నిన్న ఇక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో గోవా ఎన్నికల ఫలితాలను సమీక్షించడం జరిగింది

గోవా అసెంబ్లీకి ఎన్నికైన ప్రతినిధులకు ప్రస్తుత రాజ్యాంగ ఏర్పాటు ప్రకారం పనిచేసే అవకాశం లభించగలదని, అర్థవంతంగా, ఇతర విధంగా పరిస్థితులుస్థిరరూపం దాల్చిన పిమ్మట వారి భవిష్యత్తును తేల్చుకునే అవకాశం వారికి ఇవ్వబడగలదని ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇండియన్ యూనియన్‌లో ఆ ప్రాంతాన్ని విలీనీకరించే, అందుకు వ్యతిరేకించేవాదాలపై ప్రధానంగా ఎన్నికల ఫలితాలు ఆధారపడినట్లు కనిపిస్తున్నదని, మహారాష్ట్రవాది గోమంతక్ దళ్‌కు పద్నాలుగు స్థానాలు మాత్రమే వచ్చినవని, మెజారిటీ వోట్లు రాలేదనికూడా ప్రధానమంత్రి పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

సన్నము వొకాదళ ప్రసక్తి కూడా సమావేశంలో చర్చకు వచ్చిందని తెలుస్తున్నది.

ఈ విషయంలో పార్లమెంట్‌లో ప్రధానమంత్రి చెప్పినదానికి మించి అదనంగా వివరించవలసింది ఏమీలేదనిపార్టీ ప్రతినిధితెలియజేశారు

చెరకు ధలర విషయంకూడా చర్చకు వచ్చింది.

చెరకు ధరలనుమణుగుకు రెండు రూపాయలకు పెంచే ప్రతిపాదనను మహారాష్ట్రకు, మైసూర్‌కు,ఇతర దక్షిణ రాష్ట్రాలకు పర్తించేటట్లు చూడాలని శ్రీ పట్టాభిరామన్, శ్రీ ఎస్. దేశ్‌ముఖ్ కోరారట.

ఆహార, వ్యవసాయ శాఖలమంత్రులుసమావేశానికి హాజరు కాలేదు.

మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తో ఈ విషయంచర్చించాలని ప్రధాన మంత్రి చెప్పారని తెలుస్తున్నది

కొత్తచక్కెర మిల్లుల ఏర్పాటు, విస్తరణ విషయంలో సహకారరంగానికి ప్రాధాన్యత ఇచ్చితీరాలని కార్యవర్గం సిఫారసు చేయదలచుకున్నారు

విజయనగరం, డిసెంబరు 13 :— ఏకపాత్రాభినయంలో సుప్రసిద్ధులు శ్రీ ఆర్. కె. రావును స్థానిక మిత్రబృందం ఘనంగా సన్మానించింది. శ్రీ రావు అఖిలభారత సాంస్కృతిక యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా ఈ శుభాకాంక్ష సత్కారం జరిగింది.

రాష్ట్రంలో నిర్మాణకార్యక్రమాల నిర్వహణకు కేంద్రాల ఏర్పాటు

హైదరాబాదు, డిసెంబరు 23 :— రాష్ట్ర వ్యాప్తంగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేందుకు, అస్పృశ్యతను పూర్తిగా తొలగించేందుకు కలిసికట్టుగా కృషిచేయడానికి రాష్ట్ర స్థాయి నిర్మాణ కార్యక్రమ సంస్థల కార్యవర్గాలు తీర్మానించినవి.

డాక్టర్ జి. ఎస్. మేల్‌కోటే అధ్యక్షతను ఈ సంయుక్త సమావేశాలు 19 నుంచి 21 వరకూ ఇక్కడ గాంధీభవన్‌లో జరిగినవి. పదిహేను సంస్థలకు చెందిన 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మాణ కార్యక్రమాలను కొనసాగించడానికి ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలో ఒకటిగానీ రెండుగానీ కేంద్రాల వంతున తెరవడానికి నిర్ణయించారు. వాటిని తర్వాత శిక్షణా కేంద్రాలుగా మారుస్తారు. ఈ కేంద్రాల నిర్వహణ పనిని పర్యవేక్షించడానికి ఒక స్టాండింగ్ కమిటీ ఏర్పాటవుతుంది. ఈలోగా సమన్వయ సంఘాన్ని శ్రీయుతులు ప్రభాకర్‌జీ(చైర్మన్), డాక్టర్ మేల్‌కోటే, పి. తిమ్మారెడ్డి, నర్సింగ్‌రావు, కె. ఎల్. ఎస్. సింహ్, సి. వి. చారి, శ్రీమతి వై. దమయంతి దేవితో ఏర్పాటు చేశారు.

సైనికులకు క్యాలెండర్లు. ఊరగాయలు

పంపమని కేంద్ర పౌరసమితి విజ్ఞప్తి

న్యూఢిల్లీ,డిశంబరు22:—ఇండ్లలో తయారైన ఊరగాయలు, బొమ్మలక్యాలెండర్లు జవానులకు పంపడానికి విరాళంగా ఇవ్వమని కోరుతూ కేంద్ర పౌరసమితి విజ్ఞప్తి చేసింది.

ఇటీవల కేంద్ర పౌరసమితి అధ్యక్షురాలైన శ్రీమతి ఇందిరాగాంధి సరిహద్దు ప్రాంతాలలోని ఆస్పత్రులలో పర్యటించినప్పుడు సైనికులకు ఇలాంటి వస్తువులు పంపితే వారి గుడారాలు ప్రకృతి రామణీయకతను తెలియజేసే చిత్రాలతో అలంకరించడం ద్వారా గృహ వాతావరణాన్ని కలిగింపవచ్చునని సూచించబడింది. అలాగే ఇండ్లలో తయారైన ఊరగాయలు వారికి ఎంతో సంతోషకరంగా వుంటాయి.

అడ్వర్టైజింగ్ సంస్థలనూ, పారిశ్రామిక సంస్థలనూ కాలెండర్లు పంపమనీ, ప్రజలను ఊరగాయలు పంపమనీ ఈ సమితి విజ్ఞప్తి చేసింది. ఈ విరాళాలు సిటిజన్సు సెంట్రల్ కౌన్సిల్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ అనే చిరునామాకు పంపవచ్చును.

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి — త్వరితంగా నొప్పిని నివారించును

ప్రపంచమంతా, విజ్ఞానం ఒక కొత్త ఔషధమును కనిపెట్టినది దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను పోగొట్టుటకు ... నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన ... ఈ విధంగా ... మొలలు అణగి పోవుట సంభవించింది

అన్నిటిని మించిన ఆశ్చర్యకరమైన విషయమేమనగా 10-20 ఏళ్లనుండి పీడిస్తున్న వ్యాధుల సందర్భంలో ఈ నివారణ విధిస్తున్నది

ఈ రహస్యం ఒక కొత్త నివారణపదార్థం బయో-డైన్ ఒక లోకప్రసిద్ధమైన పరిశోధనా సంస్థ కనిపెట్టినది

ఈ కొత్త నివారణ పదార్థం అయింట్‌మెంట్ రూపంలో ... ప్రిపరేషన్ హెచ్ ... మొలలను పూర్తిగా అణచి వేయటంతో పాటు, ప్రిపరేషన్ హెచ్, ... కొత్త రీతిగా ...

మీరు ... ప్రిపరేషన్ హెచ్ గురించి ... ఉచిత చిన్న పుస్తకం కోసం (ఇంగ్లీషు, తెలుగు, తమిళంలో లభించును) ... ఈ చిరునామాకు వ్రాయండి — డిపార్ట్‌మెంట్, ... ఆండ్ కం, లిమిటెడ్, పోస్టు బాక్సు నం 874, బొంబాయి - 1.

ప్రిపరేషన్ హెచ్



కిర్లోస్కర్

పంట సమృద్ధికి కీలకం...

శ్రేష్ఠమైన విత్తనాలు, ఎరువులు, నీటి పారుదల విస్తారంగా పంట సమృద్ధికి ఆవశ్యకం కాని, వ్యవసాయంలో, భూమిని కావలసినంత ఎక్కువలోతుకు దున్నడం అత్యంత ముఖ్యాంశం.

కిర్లోస్కర్ నాగళ్లు మాత్రమే చాలా సామర్థ్యంగా దున్నగలవు దృఢత్వం, మన్నిక, పనిచేయుట కొను అవి సాటి లేనివి



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి — జిల్లా సాంగ్లి.

కాల్‌గస్

హోటళ్లకు రెస్టారెంట్లకు ఆదర్శమైనది

—కాలము. డబ్బు ఆదాచేస్తుంది

కాల్‌గాస్ చాల వేడిగా ఉంటుంది. అందువల్ల వంట కాలంలో కొన్ని గంటలు కలిసివసుంది. అవసరమును బట్టి దానిని ఆన్, ఆఫ్ చేసుకొనవచ్చును. కాల్‌గాస్ కాలమును, డబ్బును ఆదాచేస్తుంది

కాల్‌గాస్ సురక్షితమైనది అది మీకు భద్రమైన స్టీల్ సిలెండర లో, ప్రత్యేక సేఫ్టీ హోల్సుతో అందజేయబడుతుంది దీనివల్ల గాస్ వృథాగాబైటికిపోదు. పొరపాటుగావాడటంఅనేదిఉండదు అనగా మీరు నిర్భయంగా, సురక్షితంగా వంట చేసుకొనవచ్చును.



ఇంటివద్ద ఫ్రీ డెలివరీచేసే సర్వీసు లభించును మీ ఆర్డర్లు వెంటనే పంపండి.

A CALTEX PRODUCT

సోల్ డిస్ట్రిబ్యూటర. ఈస్టు కోస్టు గాస్ కంపెనీ, విశాఖపట్నం

బ్రాంచి ఆఫీసు : ఈస్టుకోస్టు గాస్ కంపెనీ, 48/9/5, కో-ఆపరేటివ్ కాలనీ, విశాఖపట్నం—4

విశాఖపట్నం ఏజంటు : ముప్పిడి ఆటోమొబైల్సు, సూర్యాబాగ్, విశాఖపట్నం-2, ఫోన్: 879. ★ విజయవాడఏజంటు : విజయవాడ గాస్ కంపెనీ, ప్రకాశంరోడ్, గవర్నరుపేట సెంటర్, విజయవాడ—2, ఫోన్ : 2411. ★ మద్రాసు ఏజంటు : మద్రాస్ సిలిండర్ గాస్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, 37 తిరువెంకటం వీధి, మద్రాసు-28, ఫోన్ : 71853—74448 మరియు కవెన్టెరీ అవెన్యూ, మౌంట్ రోడ్, మద్రాసు-2, ఫోన్: 82882-82883. ★ మేనేజింగ్ డైరెక్టర్-రామనాధన్ కృష్ణన్. ★ వెంకటరమణ ఏజెన్సీస్, గంజాంవారి హౌస్, గంజాంవారి వీధి, కాకినాడ (ఏ.పి.). ★ గాస్ అండ్ జనరల్ ట్రేడర్సు 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు (ఏ.పి.).

ఫిలిప్సు మేజర్

'నోవోసోనిక్' విశిష్ట లక్షణాలు

- రెండు హై-ఎఫిషెన్సీ లౌడ్‌స్పీకర్లు మార్పులేకుండా మంచి వాల్యూము నిస్తాయి
- ఇంటర్ ఫెరెన్సులేని గ్రహణశక్తికి బిల్టిన్ ఏరియల్స్
- హై మరియు లో నోటులకు పుష్ బటన్స్
- పికప్ మరియు ఎక్‌స్టెన్షన్ లౌడ్‌స్పీకర కనక్షనులు
- పాలిష్డరీన్ ప్రక్కలు కలిగిన ఆధునిక 'లో-లైన్' కొయ్య క్యాబినెట్



దగ్గర ఫిలిప్సు డిలరువద్ద చూచి పెట్టించి వినండి.

మోడల్ : బి5సి17ఎ (ఎసి మెయిన్సులకు) 4 వేవ్ బాండులు, 6 నోవల్ వాల్వులు. వెల : రూ. 645/-లు (ఎక్సైజు సుంకంతో సహా) (ఇతర పన్నులు అదనం)

ఫిలిప్సు నోవోసోనిక్ రేడియో

PHILIPS

JWT-PHR-1088

ఫిలిప్సు ఇండియా లిమిటెడ్

స్వచ్ఛమైన శబ్దగ్రహణానికి ఫిలిప్సు ఆంటెన్నా ఔట్‌డోర్ ఏరియల్

వెల: రూ. 12.95లు (స్థానిక పన్నులు అదనము)

అధికారం పొందిన ఫిలిప్సు రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప.

సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ & సర్వీసు, మదనపల్లి.

సిటి ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, తణుకు (ప. గో. జిల్లా)

సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)

కె. యస్. కొసిగి అండ్ సన్స్, చౌక్ బజార్, కర్నూలు.

మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ.

వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.

సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు.

వాసవి జనరల్ ట్రేడర్సు పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి. ఓ.) గుంతకల్

నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ.

Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Publi... Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 341 విజయవాడ 25-12-1963 బుధవారం 6 పేజీలు 8 న. పై.

★ ★ Regd. No. A-4

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

అలవాట్లతో ఆయుష్షు

ఆగ్రా, డిసెంబరు 24:— పాలు, కవ్వంతో చిలికిన మజ్జిగ నిరంతరం వాడితే దీర్ఘాయుష్షుకు తోడ్పడుతుందని వృద్ధ వ్యాససంఘం నిర్వహించిన పరిశీలనలో వ్యక్తమయింది. తక్కువ నిద్ర, శాంతియుత కుటుంబజీవనం ఎక్కువకాలం బ్రతకడానికి సహాయపడిందని కొందరు శతాధిపృద్ధులు; పొగ త్రాగకపోవడం, కోపంలేకపోవడం, కష్టించి పనిచేయడం అందుకు దోహదం చేసిందని మరికొందరు తెలియచేశారు.

పాక్, చైనాల ప్రమాదంనుంచి దేశస్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి

ఐతే, సర్వమానవసౌభ్రాత్రాన్ని విస్మరింపరాదని విశ్వభారతి స్నాతకోత్సవంలో నెహ్రూ ఉద్బోధ

అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి అణుయుద్ధసన్నాహాలుమార్గంకావని ప్రధాని హితవు

శాంతినికేతన్, డిసెంబర్ 24:— చైనా, పాకిస్తానులవల్ల దాపురించిన ప్రమాదాలనుఎదుర్కొని, భారత దేశం తనను తాను రక్షించుకొని తన స్వాతంత్ర్యాన్ని తాను పదిల పరచుకొనవలసి వున్నదని, కాని ఈ ప్రమాదాలను ఎదుర్కొంటున్నప్పుడు, మనం విశ్వభారతి ప్రబోధించిన విశ్వమానవ సౌభ్రాతృత్వ ఆదర్శాలనుమాత్రం విస్మరించరాదని, నేడిక్కడ శాంతినికేతన్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్, చైనా ప్రమాదాలవల్ల భారత దేశ అస్తిత్వానికే ముప్పువాటిల్లినదని, ఒకవాడు భారతదేశ అంతర్భాగమైన పాకిస్తాన్, ఈవాడు ప్రత్యేకమైన దేశంగా రూపొంది, భారతదేశంపట్ల విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని, పాకిస్తాన్ ప్రజలకు భారతదేశంపట్ల ద్వేషభావం లేకపోయినప్పటికీ, పాకిస్తాన్ నాయకులుమాత్రం అదేపనిగా భారత దేశానికి వ్యతిరేకంగా ప్రచారం కావిస్తున్నారని ప్రధాని నెహ్రూ వక్కాణించారు. పాక్ నాయకులు మనదేశంపై ఎంత వ్యతిరేక భావాలను ప్రచారం చేస్తున్నప్పటికీ, మనంమాత్రం పాకిస్తాన్ ప్రజలపట్ల ద్వేషభావం వహించరాదని, భారతదేశంవల్ల భయపడవలసిన దేదీ లేదనేభావం పాకిస్తాన్ ప్రజలకు మనం కలుగచేయాలని ఆయన అన్నారు.

చైనా బలమైనదేశమని, భారతదేశానికి అపకారం చేయగలస్థితిలో అది వున్నదని, భారత దేశానికి చైనా కావించిన హాని ఇంతింతకాదని, ఇప్పటికీ మనకు కీడుతలపెట్టే ఉద్దేశంతోనే చైనా వ్యవహరిస్తున్నదని, అయితే మనంమాత్రం మన హృదయాలను ద్వేషరహితంగా వుంచుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. మనలన్ను మనం రక్షించుకొంటూనే, జీవిత ఉన్నతాదర్శాలను మనం జ్ఞాపకంపెట్టుకోవాలని ఆయన ఉద్బోధించారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందడంతోపాటు, ప్రపంచం శీఘ్రగతిని మార్పు చెందుతున్నదని, ఈ నూతన ప్రపంచం అనేక ప్రమాదాలను తెచ్చిపెడుతున్నప్పటికీ, అనేక అవకాశాలను చేకూర్చుతున్నదని, నవీన ప్రపంచం మనముందుంచిన సమస్యలను ఎదుర్కొనడానికి, వాటి ఫలితాలకు తట్టుకొనడానికి యువకులు సిద్ధంగా వుండాలని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

అణుబాంబులను, హైడ్రోజన్ బాంబులను గురించి, నిరాయుధీకరణ సన్నాహాలను గురించి నూతన పట్టభద్రులు కొంత తెలుసుకొని వుంటారని, ప్రపంచం త్వరితగతిని పరిణామం చెందుతున్న ప్రస్తుత యుగంలో ఆధునిక సమస్యలను పాత పద్ధతుల ప్రకారం పరిష్కరించుకోవాలని, యువకులు, నూతన పట్టభద్రులు ప్రయత్నించినట్లయితే వారి కృషి నిరర్థకం కాగలదని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

భయ విద్వేషాలకు అతీతంగా నైతిక ప్రమాణాలు ప్రాతిపదికగా పరిష్కరించుకొనడానికి ప్రయత్నించినట్లయితే, కొన్ని సమస్యలైనా పరిష్కరింపబడవచ్చునని, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకొనడానికి అణుయుద్ధ సన్నాహం ఎంతమాత్రం మార్గం కానేకాదని ఆయన ఉద్ఘాటించారు.

ప్రపంచంలో గణుతింపదగిన దేశంగా భారత దేశం పరిగణింపబడుతున్నదని, భారతదేశం పెద్దది కావడంవల్ల ఇట్టి అర్హతను చూరగొనలేదని, అనేక విపత్తుల నధిగమించి ఏకైక ఖండంగా మనగలిగిన విలక్షణమైన సంస్కృతి కలిగివుండడంవల్లనే భారతదేశానికి ఇట్టి యోగ్యత లభించినదని ఆయన ఉద్ఘాటించారు.

ఇట్టి విలక్షణమైన సంస్కృతిని కాపాడుకొనడమేకాక, ఆధునిక ప్రపంచ విజ్ఞానంతో, దానిని మరింత విలక్షణమైన దానిగా చేసుకోవాలని, నవీన ప్రపంచ దృక్పథంతో వెనకటి ఆలోచనలను, సిద్ధాంతాలను, సూత్రాలను, ఆదర్శాలను పరిశీలించాలని ఆయన ఉద్బోధించారు.

జాతీయ, అంతర్జాతీయ సమస్యలను ఆత్మస్థైర్యంతో, ధైర్యసాహసాలతో ఎదుర్కోవాలని, గురుదేవుని విశ్వమానవ ప్రేమను విద్యార్థులు ఆకళించుకొని భవిష్యత్తులో పురోగమించడానికి ఆయన ప్రవచనాలనుంచి స్ఫూర్తిని పొందాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

స్నాతకోత్సవం

శాంతినికేతన్‌లో నేటి ఉదయం, మామిడి గుబురుల మధ్య జరిగిన విశ్వభారతి స్నాతకోత్స

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'అయ్యో! మన తెలుగువాళ్లు మంచి వాళకి ఛాన్సులు ఎందుకిస్తారు? నేను ఎలాగైనా శతదినోత్సవాలకి వెళ్ళి, ఆ సినిమాలగురించి బహిరంగంగా మాట్లాడేను; ఏం లాభం? ఒక్కడు పిలిచి ఇదిగో ఈ వేషం వెయ్యండి... ఈ పాట రాయండి అనలేదు!'

ఎగువసీలేరు ప్రాజెక్టుకు జనవరి 12న నెహ్రూచే శంకుస్థాపన

గుంటూరు సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) గుంటూరు, డిసెంబరు 24:— వచ్చే జనవరి 12 వ తేదీన ఎగువసీలేరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడానికి ప్రధాని నెహ్రూ రాగలరని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

స్వరాజ్యపార్కులో బహిరంగసభలో ప్రసంగిస్తూ ఎగువసీలేరు ప్రాజెక్టుకు శంకుస్థాపనతో గతసంవత్సరం తాను తలపెట్టిన కార్యక్రమం పూర్తికాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

పొరుగు రాష్ట్రాలతో నదీ జలాలపై గల వివాదాలు పరిష్కరించడానికి తాను ప్రయత్నించగలనని గత సంవత్సరం అసెంబ్లీలో హామీ యిచ్చానని, ఈ లక్ష్యంతో ఇతర రాష్ట్రాలతో మైత్రీపూర్వకంగా ఒడంబడికలనుకుదుర్చుకున్నానని ముఖ్యమంత్రి వివరించారు.

గుంటూరు పురపాలక సంఘం సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, రాష్ట్రంలో నాగార్జునుని పేరట నూతన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని నిర్ణయించామని, కాని ఏప్రాంతంలో దీనిని నెలకొల్పాలో నిర్ణయించలేదని ముఖ్యమంత్రిచెప్పారు. నూతన విశ్వవిద్యాలయ స్థాపనకు గడువు యింకా రెండు సంవత్సరాలు కలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

గుంటూరులో అనేక విద్యాసంస్థలు వున్నందున నాగార్జున విశ్వవిద్యాలయాన్ని యిక్కడే నెలకొల్పాలని పురపాలకసంఘం ముఖ్యమంత్రిని కోరింది. డ్రయినేజి పథకం అమలుజరపడానికి, మురికివాడలలో నివసించే వారికి ఇళ్లను నిర్మించుటకు ఆర్థిక సహాయం చేయాలని కూడా పురపాలక సంఘం ముఖ్యమంత్రిని అర్థించింది.

ముఖ్యమంత్రి దీనికి సమాధానమిస్తూ, కొత్త యూనివర్సిటీ గుంటూరులోనే నెలకొల్పబడగలదని హామీ యివ్వలేనని స్పష్టంచేశారు. నాగార్జున సాగర్ సమీపంలోనే దీనిని నెలకొల్పాలనే ఆలోచన కలదని, సరియైన సమయంలో దీనిపై నిర్ణయం తీసికోగలనని అన్నారు.

కుల ప్రాతిపదికపై కాకుండా, ఆర్థిక కారణాలను అనుసరించి సహాయం యివ్వాలని ప్రభుత్వం చేసిన ఉత్తర్వులు ప్రస్తావించి, ఇది సరియైన విధానమని తాను భావిస్తున్నట్లు తెలియజేశారు. ఈవిధానాన్నే తాము పాటించగలమని, న్యాయమని నమ్మిన ఈవిధానాన్ని అనుసరించడానికై ఎన్నికలలో ఓటమిని ఎదుర్కొనుటకు కూడా సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు

[మిగతా 3 వ పేజీలో]

మంత్రులకు మంత్రి

గుంటూరు, డిసెంబర్ 24:—'ప్రస్తుతం నాకేమీ పోర్టుఫోలియో లేదు. ప్రత్యేకంగా ఏశాఖకు నేను మంత్రినికాదు. అయితే నేను మంత్రులకు మంత్రిని. ముఖ్యమంత్రి అంటే మంత్రులకు మంత్రిగా ఉండడమే' అని నేడిక్కడ పౌరసన్మానసభలో ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి అభిభాషించారు.

'కోటానుకోట్లు ఖర్చుపెట్టి నిర్మాణ కార్యక్రమం సాగిస్తున్నా ప్రజలలో సంతృప్తి లేకపోవడానికి కారణమేమో తెలుసుకోడానికై నేను బాధ్య

(మిగతా 3 వ పేజీలో)

ఉద్యోగాల రిజర్వేషన్ విధానం సవరణ

—కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— నూతనంగా సవరించిన విధానం ప్రకారం కేంద్రప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు కులాలకు, జాతులకు కేటాయించిన ఖాళీలను, అవి భర్తీకాని పక్షంలో అలాగే ఉంచకుండా తక్షణం నింపడానికి వీలుకల్పించబడింది.

ఉద్యోగాలలో చేర్చుకునే సమయంలో రిజర్వుచేసిన ఖాళీలు తగిన అర్హతగల అభ్యర్థులు దొరకకపోతే, ఆ 'రిజర్వు చేయని' వాటిక్రిందనే పరిగణించడానికి ఈ సవరణద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే తరువాత 'రిక్రూట్మెంటు' లలో అవి 'రిజర్వుడు' ఖాళీలుగానే పరిగణించడం జరుగుతుంది.

మొత్తంరిజర్వుడు ఖాళీలు క్రితం సంవత్సరం మిగిలి మరుసటి సంవత్సరం భర్తీ కావలసిన రిజర్వుడు ఖాళీలు కలసి మొత్తం ఉద్యోగాల సంఖ్యలో 45 శాతానికి మించరాదని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రెండే ఖాళీలు ఉండే పక్షంలో ఒకటి 'రిజర్వుడు' గా ఉంటుంది. ఒక్కటే ఖాళీ అయితే అది రిజర్వు చేయబడదు.

అంతర్జాతీయ వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనూభాయ్ షాను గత శని వారం నాడు రుమేనియా వాణిజ్య బృందం కలుసుకున్నప్పటి చిత్రం

ఆంధ్రకు త్వరలో ప్రత్యేక రైల్వే మండలం

ఏర్పడగలదని లోకసభ ప్రభుత్వ డిప్యూటీ చీఫ్‌విప్ శ్రీ ముత్యాలరావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 24:— ఆంధ్రప్రదేశ్‌కు త్వరలో ఒక ప్రత్యేక రైల్వేమండలం ఏర్పడగలదని లోకసభలో ప్రభుత్వ డిప్యూటీ చీఫ్‌విప్ శ్రీ జె. బి. ముత్యాలరావు నేడిక్కడ తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటు చేయుడానికి అవసర మైన ప్రాతిపదిక యావత్తూ సర్దార్ స్వరణ్ సింగ్ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడే తయారు చేయబడిందని ఆయన అన్నారు. మంత్రిత్వ శాఖలు మార్పుచేయబడినందువల్లనే ప్రస్తుతం ఈ విషయంలో ఆలస్యం జరిగిందని, విషయాన్ని తిరిగి కొత్తగా పరిశీలించవలసి వచ్చిందని ఆయన వివరించారు.

తమతోసహా ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం ఒకటి కొత్త రైల్వే మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్పను కలుసుకున్నదని, ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటు చేయవలసిన ఆగత్యాన్ని గురించి ఆయనకు నచ్చచెప్పడం జరిగిందని శ్రీ ముత్యాలరావు వెల్లడించారు.

శ్రీ ముత్యాలరావు ఢిల్లీనుంచి విమానంలో నేడిక్కడికి వచ్చారు. బేగంపేట విమానాశ్రయం వద్ద శ్రీ కె. యస్. నారాయణ్, యం. యల్.ఏ. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ సూర్యనారాయణతో సహా పెక్కుమంది కాంగ్రెసువాదులు, మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం ఇచ్చారు.

శ్రీ ముత్యాలరావు తమ నియోజకవర్గమైన మహబూబ్‌నగర్‌లో డిసెంబరు 27 నుంచి పర్యటించి తిరిగి29వ తేదీకి ఇక్కడికివస్తారు.

'మద్యనిషేధాన్ని రద్దుచేయడం దేశానికి క్షేమం'

శ్రీ పాటిల్ సూచన

బొంబాయి, డిసెంబరు 24:— మద్య నిషేధం విషయంలో వాస్తవ దృష్టితో వ్యవహరించడం అవసరమని, అందుచేత మద్య నిషేధాన్ని రద్దుచేయడంపట్ల తాను అనుకూలుడనని మాజీమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

మద్య నిషేధం అమలులోలేని పక్షంలో వెనుకటి బొంబాయి రాష్ట్రానికి ప్రతిఏటా 32 నుండి 40 కోట్ల రూపాయల వరకు అదనంగా ఆదాయం లభించి వుండేదని ఆయన అన్నారు. బొంబాయి జర్నలిస్టులు ఏర్పరచిన ప్రెస్ అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ, మద్య నిషేధాన్ని అమలు జరపడంవల్ల ప్రభుత్వాదాయం తగ్గిపోవడమే కాక, 'దొంగసారాయి వర్తకులకు' చక్కని అవకాశం కల్పించబడిందని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

గ్రీక్ ప్రభుత్వం రాజీనామా

ఏథెన్స్, డిసెంబరు 24:—జార్జి పాపండ్రోయో నాయకత్వంలోని గ్రీక్ ప్రభుత్వంనేడు రాజీనామా యిచ్చింది.

శ్రీ పాపండ్రో మంత్రివర్గం నవంబరు ఆరవ తేదీని ప్రమాణం స్వీకరించింది. నవంబరు ఎనిమిదవ తేదీని ఆయన యూనియన్ సెంటర్ పార్టీ ఎన్నికలో గెలిచినప్పటికీ పార్లమెంటులో పూర్తి మెజారిటీ సంపాదించలేక పోయింది.

నేటి ఉదయం ఆయన ప్రభుత్వం హోటుద్వారా పార్లమెంటు విశ్వాసం పొందిందికాని దానికి కమ్యూనిస్టు అభిమానం గల యునైటెడ్ డెమోక్రాటిక్ లెఫ్ట్ పార్టీ చేసిన 28 వోట్లు తోడ్పడ్డాయి.

పాల్ రాజుతో నేటి మధ్యాహ్నం 70 నిమిషాల సమావేశానికి పిమ్మట తన మంత్రివర్గం రాజీనామా యిచ్చినట్లు ఆయన ప్రకటించారు.

తాను అధికారంలో ఉండడానికి విశ్వాస తీర్మానంపై ఆధారపడదలచుకోలేదని, తన పార్టీ ఏ యితర ప్రభుత్వ అల్లోసి పాల్గొనదలచుకొనలేదని పాల్ రాజుతో చెప్పానని, పార్లమెంటును రద్దుచేసి, కొత్త ఎన్నికలు ప్రకటించవలసిందిగా రాజును కోరినట్టు ఆయన అన్నారు.

తన నిర్ణయాన్ని ఆ తర్వాత తెలియచేయగలనని పాల్ రాజు చెప్పారని శ్రీ పాపండ్రో

స్వర్ణకారుల సహాయ పథకం

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, డిసెంబరు 24:— స్వంత వృత్తులలో జీవిస్తున్న స్వర్ణకారుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని నేడు ప్రకటించింది.

సర్టిఫికెట్ల నిమిత్తం దరఖాస్తులు పెట్టుకునే స్వర్ణకారులకు అందజేసే సహాయంలో కొంత ప్రత్యేకత వుంటుంది. కాని స్వర్ణకారుల కుటుంబాలకు పిల్లల చదువులకుయిచ్చే గ్రాంట్లు ఇతర మొత్తాలు, "సహాయం" క్రిందకు రావు.

స్వర్ణకారుల పిల్లల విద్యాభ్యాసానికి యిచ్చే సహాయాన్ని ఈ సంవత్సరం ఉపసంహరించడం జరుగదు. వచ్చే సంవత్సరం ఇతర రాష్ట్రాలలో స్వర్ణకారుల సహాయార్థం రూపొందించిన పథకం మేరకుస్వర్ణకారుల పిల్లలకు విద్యనిమిత్తం ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. వెనుక బడిన కులాల సహాయార్థం ఇతర రాష్ట్రాలలో అమలులో వున్న పథకాలమేరకు ఈ సహాయాన్ని అందచేస్తారు.

ఉద్యోగాలలోనియామకం, రాష్ట్ర పారిశ్రామిక చట్టంక్రింద సహాయం మొదలైన సౌకర్యాలు పొందిన స్వర్ణకారులకు సర్టిఫికెట్లు యివ్వరు.

స్వర్ణకారులకు అదనంగా సహాయం యివ్వవలసిన ఆవశ్యకత గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఇండోర్, డిసెంబరు 24:— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

మంగ్లాడామ్ ప్రాంతంలో తిరుగుబాటు పరిస్థితులు

60,000 మంది కార్మికులను నిరాశ్రయులను చేసిన ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:— మంగ్లా ఆనకట్ట ప్రాంతంలో అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం తిరుగుబాటు పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు ఇక్కడకు చేరిన విశ్వసనీయమైన వార్తలవల్ల తెలుస్తున్నది.

నిర్మాణ కార్యక్రమం తొలిదశలో మంగ్లా ఆనకట్ట ప్రాంతంనుంచి 60000 మంది కష్టజీవులయిన రైతులను, కాశ్మీర్ కార్మికులను తొలగించి వెయడం జరిగింది. నిర్వాసితులయిన వీరందరికీ పునరావాసం చూపడంలో అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం విఫలమైంది. ఇంతవరకు వీరిలో పదవవంతుపరకుకూడా ప్రభుత్వం నివాసం కల్పించలేక పోయింది.

1961లో నాలుగు వందలమంది శరణార్థులు ఈ కేంద్ర బ్రిటన్‌లోని పీటర్సుబరో‌కు చేరి అక్కడి పౌర అధికారులకు సమస్య తెచ్చిపెట్టారు. అందులో నలుగురికి మాత్రమే భార్యలు కూడా వెంటవచ్చారు. ఈ విషయాలను 'పీటర్సుబరో స్టాండర్డ్' ప్రత్యేక విలేఖరి శ్రీ గార్డన్‌కాలిన్స్ వెల్లడించారు.

ఈ శరణార్థుల బృందం నాయకుడు శ్రీ రజా కరామత్ హుస్సేన్ అజాద్ కాశ్మీర్ పేరునగల ప్రాంతంలో బ్రతుకుతెరువు లేని మరి 50000 మంది కాశ్మీరీలు బ్రిటన్‌కు రావాలని ఎదురు చూస్తున్నారని తెలిపినట్లు కూడా ఆ పత్రిక పేర్కొన్నది. ప్రస్తుతం బ్రిటన్‌లోవున్న 400 మంది కార్మికులు కష్టపడి సంపాదించి డబ్బు కూడబెట్టు కుంటున్నారని 'దానితో తమ కుటుంబాలను కూడా తెచ్చుకోవాలని భావిస్తున్నారని 'పీటర్సుబరో స్టాండర్డ్' ప్రకటించింది. అయితే వారి గ్రామాలన్నీ నేలమట్టమై కుటుంబాలు జాడలేకుండా చెల్లాచెదురైపోయినందున అది ఎంతవరకు సాధ్యమనే సందేహం వారికి కలదని ఆ పత్రిక వివరించింది.

ఇండియా రక్షణ సన్నాహాలకు జనరల్ టేలర్ సంతృప్తి

ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఢిల్లీలో జరిపిన చర్చల వివరణ

వాషింగ్టన్, డిసెంబర్ 24:— ఎటువంటి సాయుధ దురాక్రమణనైనా ప్రతిఘటించడానికి భారత ప్రభుత్వం తగినంత సైనికశక్తిని సమకూర్చుకునే విషయంలో ప్రదర్శిస్తున్న దీక్ష తనకెంతో ఆసక్తి కలిగించిందని అమెరికా సమష్టి సైనికాధికారుల మండలి అధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు తెలియజేసినట్లు వైట్‌హౌస్ వర్గాలవారు వెల్లడించారు.

జనరల్ టేలర్ నిన్న మధ్యాహ్నం వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలిసికొని ఇండియా, పాకిస్తాన్‌లతో ఇటీవల తాసుజరిపిన చర్చల వివరాలను ఆయనకు తెలియజేశారని ఈ వర్గాలవారు చెప్పారు.

ఉభయ ప్రభుత్వాలతో తాను నిర్మొహమాటంగాను, సమగ్రంగాను చర్చలు సాగించినట్లు ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఆయన తెలియజేశారు. 1962 అక్టోబర్‌లోకమ్యూనిస్టు చైనా తెచ్చిపెట్టినటువంటి దురాక్రమణలను ప్రతిఘటించడానికి భారత ప్రభుత్వం తగినంత సైనికశక్తిని సమకూర్చుకునే విషయంలో ప్రదర్శిస్తున్న దీక్ష తనకెంతో ఆసక్తి కలిగించిందని జనరల్ టేలర్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు తెలియజేశారు.

అయితే, సైనికశక్తి పెంపుదల నిమిత్తం జాతీయ సాధనసంపత్తిని వినియోగించడంద్వారా దేశ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు ఎంతమాత్రం అవరోధం సంభవించరాదని భారత ప్రభుత్వం గుర్తించినట్లు తనకు స్పష్టమయిందని కూడా జనరల్ టేలర్ చెప్పినట్లు వైట్‌హౌస్ వర్గాలవారు అన్నారు.

పాకిస్తాన్‌లో జనరల్ టేలర్, ఆకస్మిక దండయాత్ర ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి వీలుగా పాకిస్తాన్ సేనలకు తగువిధమైన ఆధునిక సాయుధ సంపత్తిని సమకూర్చడానికి జరుగుతున్న కార్యకలాపాలను పరీక్షించారని ఈ వర్గాలవారు చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని గురించి కూడా జనరల్ టేలర్ పాక్ అధికారులతో చర్చలు జరిపారని వారు అన్నారు.

అగ్నిప్రమాదానికి గురిఅయిన గ్రీక్ నౌక

ఇప్పటికి 919 మంది ప్రయాణీకుల రక్షించబడినట్టు వార్త

ఓర్లాండో, ఫ్లారిడా, డిసెంబర్ 24:— అట్లాంటిక్ సముద్రంలో అగ్నిప్రమాదానికి గురి అయిన గ్రీక్ నౌక లకోనియానుంచి 935 మంది ప్రయాణీకులను రక్షించినట్టు తాజా అంచనాలనుబట్టి తెలుస్తున్నదని అమెరికా వైమానిక శాఖ నేడు ప్రకటించింది.

అజోర్స్‌లోని అమెరికన్ సహాయక దళాల నుంచి వచ్చిన వార్తలనుబట్టి ఈ అంచనా వేసినట్టు వైమానికశాఖ రక్షణ సర్వీసు కేంద్ర కార్యాలయం వివరించింది.

అజోర్స్‌లో లాజెస్ స్థావరంవద్ద అమెరికా వైమానిక శాఖకు చెందిన రక్షణదళాలు పని చేస్తున్నాయి.

సహాయ కార్యక్రమంలో పాల్గొంటున్న వివిధ దేశాల నౌకలు రక్షించిన ప్రయాణీకులతో సహ మొత్తం ఇప్పటికి 935 మంది అపాయం నుంచి బైటపడ్డారని వైమానికశాఖ ప్రతినిధి వివరించారు.

నేటి ఉదయం 9—50 గంటలకు అందిన సమాచారాన్ని బట్టి ఈ వివరాలు లెక్కించడం జరిగింది.

శాస్త్రజ్ఞుని పరిచయము

ఈ శాస్త్రజ్ఞుడు ఎంతో ఉత్సాహముగలవాడు. పట్టుదలతో పనిచేస్తాడు. విషయ సేకరణలో జిజ్ఞాసగలవాడు. బహుముఖ ప్రజ్ఞావంతుడు.

ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేసి ఒక మందును తయారుచేస్తారు. కాని పరీక్షల ఫలితముగా అది పనికిరాకుండా పోవచ్చును. ఇలా వేలాది మందులు నిరాకరింపబడిన తరువాతనే ఒక మందు ఎన్నికచేయవచ్చును.

బొంబాయివద్దనున్న గోరెగాంలోని సీబా యొక్క పరిశోధనా కేంద్రములో భారతీయ శాస్త్రజ్ఞులు కొత్త కొత్త మందులను మరియు రంగులను కనుగొనుటలో నిమగ్నులైయున్నారు. అత్యంత ఆధునికమైన పరికరములు మరియు సీబాయొక్క అపారమైన విజ్ఞాన సంపద అందగా యున్న యీ శాస్త్రజ్ఞుల విజయము పొందుటారని ఆశించగలము.

ఈ ఏడాది శ్రీ నెహ్రూచే ప్రారంభోత్సవము జరిగింపబడిన 80 పరిశోధనాగారములుగల యీ కేంద్రము, భారత దేశములో సీబా యొక్క 35వ. వార్షికోత్సవమునకు చిహ్నముగా ఉంది.

సమాచార శాఖ, సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్

సంగ్రహ ప్రకటనలు

స్మారకార్థము

దక్షిణ రైల్వే రిటైర్డు టి. టి. ఇ., విజయవాడ—1, జాక్సన్ ఇండస్ట్రీస్ ఎంప్లాయీ చక్కిడైన లేటు పి. ఎ. జకరియాస్‌గారి నిరంతర ప్రేమయుత స్మారకార్థము ప్రకటింపబడినది. మరణము 1961 క్రిస్మసు దినము ప్రకటించినది ఆయన ప్రియమైన భార్య, బిడ్డలు

కావలెను

మా గుడ్డలు అమ్మడానికి ఏజంట్లు కావలెను కొంచెము ఉచితం. అదనంగా బహుమతులు.
DHAWAN AND COMPANY,
Tilak Nagar Ludhiana

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలోగాని, ఇంగ్లీషులో గాని వ్రాయండి.
Board of Homoeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

ప్రకటనలు

భూమి కావలెను

వైన్ కల్పించుటకు నిమిత్తం హైదరాబాద్ సిటీకి చుట్టూ 15 మైళ్ళ దూరంలో 50 ఎ. లేక పైగా భూమి కావలెను. బావులు, ఎలెక్ట్రిసిటీ అవసరము. వివరములకు బాక్సు నం 1961 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

యలమర్రుగ్రామ పంచాయతి

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా యలమర్రు గ్రామ పంచాయతి ఏరియాలో యీ దిగువ నుదహరించిన పనులను చేయుటకుగాను ది 28—12—1963 వ తేదీ శనివారము సాయింకాలము 4 గం. ల వరకు యీ క్రిందసంతకము చేసినవారిచే సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును. అదే తేదీన సాయంత్రం 4—30 గం. లకు హాజరైయున్న టెండరు దారుల సముఖమందు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొన వచ్చును.

1. జిల్లా పరిషత్ బ్రిడ్జివద్ద నుండి పూర చెరువు వరకు మెటలు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం: రు. 3,800—
2. బిళ్ళకూర్చుకర్ర బజారు మెటలుచేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 2,700—
3. అంకమ్మ చెరువుగట్టు మెరకచేసి రివెట్మెంటు కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు 5,000
4. రెండు ప్రదేశములలో 4" బోర్ వెల్ పైపులు దింపుటకు యీ దిగువ వాటికి రేట్లు.
   1) Sinking including hire charges and labour upto 100 అడుగులు— rate for r ft.
   100 నుండి 200 అడుగులు
   200 నుండి 300 అడుగులు
   2) W.I. pipes 4" Dr. per r.ft.
   3) Steel couplings to suit 4" Dr. each
5. హరిజనవాడ వీధులకు గేటు చేయుట.
   ఎస్టిమేటు రు. 320—
6. రంగ పొల్కాకు దక్షిణపు ప్రక్క గోడ కట్టుట మరియు తలుపులు కిటికీలు బిగించుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 700—
7. ప్లైవుడ్—
   పైన తెల్పబడిన పనులకు మాటికి రు. 5— చొప్పున ధరావతు చెల్లించవలెను.

(సం) కొడాలి అన్నపూర్ణమ్మ,
ప్రెసిడెంట్ మరియు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (ఇన్‌చార్జి)

టెండరు నోటీసు

పొదిలి పంచాయతి సమితి

ఈ దిగువ ఉదహరించిన పనికి నెల్లూరు జిల్లా, పొదిలి పంచాయతీ సమితి బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు వారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేగాని, తే. 9—1—64 ది సాయంత్రము 4 గంటల వరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే రిజిష్టరు చెయ్యబడిన కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయింత్రము గం. 4-30 ని.లకు పొదిలి బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరువారిచే హాజరైన టెండరుదార్ల సముక్షమున టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లకు నిర్ణయించిన వెలను పొదిలి సబ్ ట్రెజరీలో ఈ క్రిడిట్ హెడ్ ఆఫ్ అక్కౌంటుకు చెల్లించి టెండరు దరఖాస్తు ఫారములు తే 24—12—63 నుండి తే 6—1—64 వరకు పనిలో ఆఫీసు హెడ్‌క్లార్కునుండి ఆఫీసు పనిచేయుకాలములో పొందవచ్చును.

పొదిలి పంచాయతీ సమితి
జనరల్ డిపాజిట్టు రు. 15—00
XII సేల్సుటాక్సు(సెంట్రలు) రు 0—30
మొత్తము. రు 15—30

పని పేరు
పొదిలి పంచాయతీ సమితి కార్యాలయ భవనము కట్టుబడుట.
ఎస్టిమేటు మొత్తము: రు. 46,000
ఎర్నెస్టు డిపాజిట్టు రూ. 1,150
టెండరు డాక్యుమెంటు ఖరీదు రూ. 15 30
పనిపూర్తి చేయవలసిన కాలము 6 మాసములు

క్యాష్, బ్యాంకు డ్రాఫ్టులు, చెక్కులు, అనుమతింపబడవు. టెండరు డిపాజిట్టు పొదిలి సబ్ ట్రెజరీలో చెల్లించి, చలానా టెండరుకు జత పరచవలెను. ఏ విధమైన కారణము చూపకయే టెండర్లు నిరాకరించు అధికారము పొదిలి బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు వారికి కలదు. టెండరు కవరుపైన "పొదిలి పంచాయతీ సమితి కార్యాలయము కట్టించుటకు టెండరు" అని స్పష్టముగా వ్రాయవలెను.

మిగిలిన వివరములు పొదిలి పంచాయతీ సమితి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

సం కె. వి. రంగయ్య,
బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు,
పంచాయతీ సమితి, పొదిలి.

శ్రీ శోభకృతనామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ దశమి
1963 డిసెంబరు 25, బుధవారం
శుద్ధ దశమి తె 4—25 వరకు
... 11—35 వరకు
వర్జ్యం తె. 6—22 ను.

క్రియా శక్తి

క్రోధం, ద్వేషం,—మొదలైన ఉద్వేగాలకు వశులయ్యే వారు ఏమీ పనిచెయ్యలేరు. వారి శక్తి సామర్థ్యాలు ఛిన్నాభిన్నములైపోతాయి. శాంతి, క్షమ, ఐమతి—మొదలైన సత్వగుణసంపద కలిగిన వారే మహత్తరమైన క్రియాశక్తిని ప్రదర్శించగలరు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 25, బుధవారం

క్రిస్మస్ సందేశం

డిసెంబరు 25వ తేదీ అనగానే ఒక గొప్ప అవతార పురుషుని జన్మ జ్ఞాపకానికి వస్తుంది. ప్రేమకు, త్యాగానికి నిలయమైన ఆయన జీవితం, ఆయన బోధలు మానవ జాతిపై అద్భుతప్రభావం ప్రసరింపజేశాయి. పెద్ద వెల్లువలాగా ఆయన సందేశం దేశదేశాలలో వ్యాపించింది, ఆయనయే ఏసు క్రీస్తు.

మానవ జీవితాన్ని ప్రేమమయం, త్యాగమయం చెయ్యగోరి ఆయన ఒక విప్లవం బయలుదేరతీశాడు తత్ఫలితంగా శిలువపై ఆయన మరణించవలసివచ్చింది. కాని, ఆ మరణం ఆయన సందేశాన్ని సహస్రాధికంగా శక్తిపూరితం చేసింది. కిరీటాధిపతులు సైతం ఆయన బోధలకు దైవారాలు చేశారు. మరణించినా పునరుజ్జీవనంపొంది శతాబ్దాల తరబడిగా మానవజీవితాలను ఆయన తీర్చి దిద్దుతున్నాడు.

ప్రపంచంలో క్రైస్తవ మతం వ్యాపించిన తీరు పెక్కు సర్విద ర్వాల్లో క్రీస్తు బోధల కనుగుణంగా లేనిమాట వాస్తవమే. కాని, అంతమాత్రాన ఆయన బోధలు ఎంతమాత్రం న్యూనతను పొందజాలవు. పరమ పవిత్రమైన స్వచ్ఛతతో అవి ఎప్పటికీ అలా ప్రకాశిస్తూవుండేవే. వాటి ప్రకారం త్రికరణశుద్ధిగా తమ జీవితాలను తీర్చి దిద్దుకోలేని దోషం దుర్బల మానవుని దవుతుంది కాని ఆయనది కానేరదు.

తోటి మానవుని ప్రేమించడం భగవద్భక్తికి ప్రధాన లక్షణంగా ఆయన ప్రబోధం చేశాడు. శత్రువులపైతం ప్రేమపాత్రులే. నిరుపేదలు. అనాథలు, రోగార్తులు—మొదలైన దుఃఖితులను ప్రేమించడానికి ఆయన మరీ విశేష ప్రాధాన్య మిచ్చాడు. ఆ హెచ్చరికలో ఎంతటి మహత్తరశక్తి ఉన్నదో, ఆయనపేర ఈ నాటికీ దేశదేశాలలో ఈ దీనజన సేవ నిమిత్తమై గొప్ప గొప్ప శరణాలయాలు కొనసాగుతూవున్నాయి. దీనజనుల కాయన ఆప్తబంధువు.

పాశ్చాత్య ప్రపంచం చాల వరకు ఈ క్రైస్తవమతాన్నే అవలంబించింది. కాని, ఏమి ప్రయోజనం? ఆయన బోధలు చర్చిలలో మారుమ్రోగుతూ వుండగానే, రాజ్యాధినేతలు రాగద్వేషాలతో ప్రపంచాన్నెల్ల తల గుండువరు స్తున్నారు. మానవ శ్రేయస్సు పేర టనే క్రొత్త క్రొత్త సిద్ధాంతాలు తలయెత్తి ఒండొంటితో మహాభీకరంగా తలపడుతూవున్నవి. ఎక్కడ చూచినా ద్వేషప్రకోపమే!

ప్రకృతి విజ్ఞానశాస్త్రం అణ్వాయుధాలనుగూడ అందివ్వడంతో ఈ ద్వేష ప్రజ్వలనకు ప్రపంచ వినాశమే దాపురించేటట్లుంది. పంచశీలముల ద్వారా ఈ ద్వేషాన్ని అరికట్టి శాంతిని లోకహితైషులు కొందరు పాటుపడుతున్నారు. కాని, ఆ పంచశీలాలునైతం వంచనపాలయ్యే దుస్థితి దాపురిస్తూవుంటే. ఇక ప్రపంచానికి తరబోపాయ మేమిటి? క్రీస్తు బోధించిన ప్రేమకు ఏమీ తావేలేదా?

సామాన్య మానవుని హృదయాంతరాళంలో ఈ ప్రేమ ఎప్పుడూ ఉండనేవున్నది. కాని, దానిని చక్కగా ప్రజ్వరిల్లనీయని పరిస్థితులు చుటూ దాపురిస్తున్నాయి. సాంఘిక, రాజకీయ సిద్ధాంతాల వైషమ్యం తీండ్రిస్తూ ఉన్నంతకాలం, వాటిని చక్కగా సమన్వయించి ప్రపంచశ్రేయస్సు సాధించే ప్రవృత్తికి ప్రాబల్యం చేకూరనంతకాలం. ఈ వివత్కర పరిస్థితి ప్రపంచానికి తప్పదనే తోస్తున్నది.

పూర్వపు జర్మనీ ముఖ్య పట్టణమైన బర్లిన్ నగరంలోని విషాద పరిస్థితులు చూడండి. సుమారు పావుశతాబ్ది వ్యవధిలో రెండు మహాయుద్ధ ప్రళయాలను ప్రపంచానికి తెచ్చిపెట్టిన పాప ఫలం జర్మనీ ఇప్పు డనుభవిస్తున్నమాట నిజమే. కాని, పైన పేర్కొన్న సిద్ధాంత వైషమ్యం దానిని మరీ చిందర వందర చేసి వేసింది. జర్మనీ రెండు ముక్కలు కావడమే కాదు. తూర్పు జర్మనీలోని బర్లిన్ నగరంకూడా రెండు ముక్కలయింది. అంతకంటె మరీ విడూరమైన సంగతేమంటే, ఇటువా రటు అటువా రిటు రాకపోకలు జరపడానికి వీలులేకుండా నగరం మధ్యగా ఒక దుర్భేద్యమైన గోడకూడా నిర్మించబడింది.

బంధువులు, స్నేహితులు ఒకరికొకరు ఈ రీతిగా వేరు చేయబడ్డారు. ఇది యెంత విడ్డూరమైన, ఎంత బాధాకరమైన విషయమో ఈ క్రిస్మసు పండుగ సందర్భంలో జరిగిన విశేషం విశదం చేస్తున్నది. బలిష్ఠమైన కుడ్య నిర్మాణంచే రెండు సంవత్సరాలనుంచి రాకపోకలను నిరోధించినతూర్పు జర్మనీ ప్రభుత్వాధికారులు ఏ కళ నున్నారో తామే గోడకు ఒక కన్నంచేసి. ఈ పండుగ రోజులలో మాత్రం తూర్పు బర్లిన్‌లోని బంధు మిత్రులతో గడపడానికి పశ్చిమ బర్లిన్ పౌరులకు అవకాశ మిచ్చారు. ఆహా! ఇక ఆ పశ్చిమ బర్లిన్ పౌరుల సంతోషం, సంరంభం ఏమని చెప్పాలి!

వేలకొలది పశ్చిమ బర్లిన్ పౌరులు-స్త్రీలు.పురుషులు. పిల్లలు బ్రహ్మాండమైన క్యూలలో పడిగాపులు పడివుంది. పర్మిట్లు సంపాదించి పరమానందంతో తూర్పు బర్లిన్‌కు బయలుదేరి వెళ్లారు. కాని, ఆ సంతోషం తాత్కాలికమే పండుగ అయిపోగానే తిరిగి వీరు తమ స్వస్థానాలకు తరలిపోక తప్పదు. మరల ఎప్పటివలెనే కుడ్యం దుర్భేద్యంగా ఈ బంధు మిత్రుల మధ్యనిలిచి పెనుభూతం వలె వికటాట్టహాసం చెయ్యక తప్పదు.

క్రీస్తుపేరట, క్రిస్మస్ పేరట నైనా తూర్పు జర్మనీ అధికారుల మనస్సు ఈ మాత్రం మెత్తబడడం సంతోషదాయకం. కాని, ఇట్టే వీరి సిద్ధాంతాల కర్కశత్వంకూడా మెత్తబడే రోజు వచ్చినప్పుడుగదా పూర్తిగా సంతోషించవలసినది. క్రీస్తు సందేశం పాశ్చాత్య ప్రపంచమింకా సరిగా అవగాహన చేసుకోలేదు. ఒకానొక సందర్భంలో గాంధిజీ పేర్కొన్నట్లు. పాశ్చాత్య ప్రపంచంలో చలామణి అవుతున్న క్రైస్తవ మతానికి సైతం దాని తత్వమింకా జీర్ణం కాలేదని చెప్పవలసి వున్నది. సంకుచితమైన ప్రచారానికిగాక, విశుద్ధమైన ఆచరణకు ప్రాధాన్యం వచ్చినప్పుడే క్రీస్తుసందేశం దేదీప్యమానమై ప్రకాశిస్తుంది

దేశదేశాలలో క్రిస్మస్ పండుగ

రచన: శ్రీమతి ఇ. ధర్మరాజు

ప్రతి సంవత్సరము డిసెంబరు ఇరువదియైదవ తారీఖున ప్రపంచమందలి క్రైస్తవులందరు క్రిస్మస్‌పండుగను అనగా క్రీస్తు జన్మదినోత్సవమును జరుపుకొందురు. బైబిలు గ్రంథములో క్రీస్తుపుట్టుకనుగురించి ఈవిధముగ నున్నది - "ఆరవనెలలో గబ్రియేలు అను దేవదూత గలిలయలోని నజరేతను పూరిలో దావీదువంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవునిచేత పంపబడెను ఆ కన్యకపేరు మరియ. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి —దయా ప్రాప్తురాలా నీకు శుభము, ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగ తొందరపడి — ఈ శుభవచన మేమిటో యని ఆలోచించుకొనుచుండగ దూత — మరియా! భయపడకుము, దేవునివలన నీవు కృపపొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారు డనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును. ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు— మరియ— నేను పురుషుని ఎరుగనిదాననే యిది ఏలాగు జరుగునని దూతతో అనగా, దూత — పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును, గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవునికుమారు డనబడును"

ఈ పండుగను మొట్టమొదట రోము పట్టణములో క్రీస్తుశకము 350 వ సంవత్సరములో జరిపిరి. అప్పటినుండి క్రమముగ అన్నిదేశములలోను ఈ పండుగను డిసెంబరు 25 వ తేదీన ఆచరించుట అలవాటైనది.

క్రిస్మస్ అనగానే కుటుంబములు కలియుట, శుభలేఖలు, విందులు, క్రిస్మస్‌తాత (సాంటాక్లాస్), మంచు, చలి మున్నగునవి అన్నియు ఒక్కసారిగ మనసులోనికి వచ్చి ఉల్లాసమును కలిగించును. ఫ్రాన్సుదేశములో దీనిని నోయెల్ (Noel) అనియు, హాలండులో కర్స్టు—మిస్ (Kerst-Misse) అనియు, జర్మనీలో—వినేక్టన్ (Weihnachten) అనియు, స్పెయినుదేశములో —ఎల్‌నటాల్ (El-Natal) అనియు అందురు. క్రిస్మస్ ప్రతి దేశమందును, తమ స్వంతపద్ధతి ననుసరించి జరుపుకొందురు. డెన్‌మార్కులో ఒంటరి వ్యక్తులను ఈ పండుగ ఉత్సవములలో పాల్గొనుటకు ఆహ్వానింతురు. జర్మనీలో పర్వత ప్రదేశములలో బండిచక్రములను కాల్చి కొండలపైనుండి క్రిందికి దొర్లింతురు. ఇటలీలో మధ్యరాత్రిలో వినిపించు దేవాలయపు గంటల కొరకు కుటుంబమంతయు కనిపెట్టుచు 'టాంబోలా' అను ఒకవిధమైన ఆట ఆడుదురు కుటుంబములోని ప్రతివ్యక్తియు ఇంటనే ఉండి ఆ గంటలను తప్పక వినవలెను. ఆ ఇంటిలోని అనవసరమైన వస్తువుల నన్నిటిని బయట వీధిలో పారవేయు అలవాటుకూడ కలదు.

దేవాలయములును, గృహములును మిక్కిలి అందముగ ఆ దినములలో అలంకరింతురు పశువుల తొట్టెలో పండుకొనియున్న క్రీస్తును, తల్లిని సూచించు విగ్రహములను తయారుచేసి దేవాలయములలోను, ఇండ్లలోను ఉంచుదురు ప్రపంచమంతటిలోను అందమైన తొట్టె రోములో నున్నది. అది సుమారు 45 అడుగుల పొడవు, 21 అడుగుల వెడల్పును, 27 అడుగుల ఎత్తును కలది. క్రీస్తు పుట్టిన స్థలమునందలి విచిత్ర నక్షత్రమునకు సూచనగా నక్షత్రమును కూడ చేసి తమ గృహములను, దేవాలయములను అలంకరింతురు.

శుభలేఖలు పంపించు అలవాటు మొదట ఇంగ్లాండు దేశములో ప్రారంభమైనది. అందమైన ఈ శుభలేఖలు పంపించుటలో చాల సమయము వినియోగించి ఎవరికి తగినట్లు వారికి పంపుదురు. అందుకొనువారు హృదయానందము పొందవలె ననునదియే వారికోరిక ప్రతి సంవత్సరము అమెరికా దేశములోమాత్రం 1,500,000,000 శుభలేఖలు ఈ పండుగ సమయములో పంపుచున్నారట.

ఈ పండుగ దినములలో ముఖ్యముగ బంధువులకును, స్నేహితులకును బహుమతులు పంపుకొందురు. ఈ అలవాటు పాశ్చాత్యదేశములలో ఎక్కువగ ఉన్నది. బైబిలుగ్రంథములో క్రీస్తుకు ఇచ్చిన బహుమతులను గుర్తుచేయు ఈవిధముగ నున్నది. పరమపవిత్రుడైన ఆ బాలయేసును చూచుటకు వచ్చిన జ్ఞానులు ఆయనను పూజించిన తరువాత మిక్కిలి శ్రేష్ఠమైన వస్తువులను బహూకరించిరి. బహుశః ఈ బహుమతులు ఇచ్చిపుచ్చుకొను అలవాటు దానివలననే వచ్చినదని అందరి నమ్మకము. క్రిస్మస్ సమయములో ప్రతి పెద్దపట్టణమందలి బజారులలో అన్నిరకములైన ఆటవస్తువులతోను, బొమ్మలతోను నిండియున్న షాపులు ఉండును అందు కాగితపు తోరణములు, అనేకరకములైన అలంకారములు కూడ ఉండును. ఎక్కడ చూచినను పిన్నలకును పెద్దలకును, సంతోషమును, సంతృప్తియు చేకూర్చు వాతావరణమే కనుపించును. అమెరికాలో 'టెక్సాస్' అను ప్రదేశములో కోటీశ్వరులకు క్రిస్మస్ బహుమతులు కొనుక్కొనుటకు ప్రత్యేకమైన పెద్దషాపు ఉన్నది. 1960 వ సంవత్సరమందు 8.37 లక్షల వెలగల విమానములు, స్త్రీ, పురుషులకు ప్రత్యేకవిధముగ తయారు చేయబడినవి. ఆ షాపుయందే ఒక యంత్రము అమర్చబడియున్నదట. ఒక కాగితముపై ఖర్చుచేయగల సొమ్ము, వయస్సు, స్త్రీ లేక పురుషుడు, లేక పిల్లవాడు మున్నగు విషయములు వ్రాసి దానిలో వేసినయెడల జవాబు వచ్చునట ఇచ్చువారికి ఏది ఇయ్యవలెనో అను సందేహము, బాధ లేకుండ జరుగును డిసెంబరు 1903 వ సంవత్సరములో డెన్‌మార్కునందలి పోస్టాఫీసు గుమస్తా ఉత్తరములను, శుభలేఖలను ముద్రవేయు సమయములో క్షయరోగము గల పిల్లలను జ్ఞాపకముచేసికొనెను ఆ దురదృష్టవంతుల సహాయార్థము "క్రిస్మసు సీలు" అను దానిని తయారుచేసెను ప్రస్తుతము ఆ సీళ్ళు దాదాపుగ అన్నిదేశములలోను అమ్ముచున్నారు. వానివలన వచ్చిన ధనమును క్షయరోగు లుండెడి స్థలములకు పంపుచున్నారు

మెక్సికో అను ప్రదేశములో పెద్ద బానలవంటి మట్టిపాత్రలను రకరకములైన మిఠాయిలతో నింపుదురు. వీనిని త్రాళ్లతో ఇంటికప్పునుండి వ్రేలాడదీయుదురు. పిల్లలకు కండ్లను కప్పి ఈ పాత్రలను కర్రతో కొట్టుమని చెప్పుదురు దెబ్బతగిలినవెంటనే ఆ పాత్రలు విరిగి, దానియందలి మిఠాయిలన్నియు నేలపై చెల్లాచెదురుగ పడును పిల్లలందరు పెనుగులాడుచు ఎవరికి తోచినన్ని వారు తీసికొందురు క్రిస్మస్‌దినమున చక్కని బహుమతులనిచ్చే 'క్రిస్మస్‌తాత' ఇచ్చునను నమ్మిక పిల్లలకు కలదు. పిల్లలందరు పాత మేజోళ్లను తమ తలగడలకు ఆ రాత్రి పండుకొనకముందు గ్రుచ్చియుంచుదురు. పరిశుద్ధుడైన నికోలస్ అను బిషపు 'పుచ్చుకొనుటకంటె, ఇచ్చుట శ్రేష్ఠము' మని తలంచి తన యాస్తియావత్తు దానము చేసెను. ఆయనే ఈ 'క్రిస్మస్ తాత' అని నమ్మకము. ఆయన తెల్లగ పండిన గడ్డము, మీసములు కలిగి, ఎర్రని దుస్తులు ధరించి, మంచుతుంపరులలోను బండిపై రకరకములైన ఆటవస్తువులును, బొమ్మలనుతెచ్చి ఒక్కొక్కరిమేజోళ్ళనునింపునని పిల్లలు నమ్ముదురు. క్రిస్మస్‌తాత అను వ్యక్తి దయాదాతృత్వములకు ఒక గుర్తని అమెరికాలోని ఒక వ్యాయవాది అన్నారట. యుగోస్లేవియాలో "అంకులు కోల్డు" అనియు, రష్యాలో "గ్రాండు ఫాదర్ ఫ్రాస్టు" అనియు అందురు. హాలండు దేశములో బహుమతులుకాని, క్రిస్మసు తాత వచ్చుటకాని లేవు.

క్రిస్మస్ దినములలో పిన్నలును, పెద్దలును అనేకరకములైన పాటలు పాడుదురు. దేవాలయములలో క్రొవ్వువత్తుల వెల్తురులో ఆరాధన చేయుదురు. మనదేశములో ముఖ్యముగ భక్తియుతమైన పాటలను పాడుదురు. ఇతర దేశములలో అన్నిరకములైన పాటలు పాడి ఈ పండుగ సమయమును ఎంతో వినోదముగ గడుపుకొందురు చార్లెస్ డికన్సు 'క్రిస్మస్ గీతము' అను తన రచనలో తన హృదయములో క్రిస్మసును ఘనపరచి, దాని భావమును నరులందరును నెరవేర్చవలెనని స్పష్టముగ తెలియజేసెను. ఈ పండుగ సమయములో ప్రశాంతమైన గిడిరుములలో అనేకమైన పాటలు రచించిరి. వానిలో ముఖ్యమైనవి "శుద్ధరాత్రి సద్దణంగ", "దూతపాట పాడుడి" అనునవి. క్రిస్మసుయొక్క అర్థమును బాగుగ విశదపరచుచున్నవి. ధనవంతులకు పేదలను జ్ఞాపకము చేయు పాటలుకూడ ఉన్నవి.

ఈ సుదినమున ప్రతిదేశములోను రకరకములైన వంటలను చేసికొందురు. హంగేరిలో గూస్ బాతులను, ఫ్రాన్సు దేశములో టర్కీకోడిని తయారుచేయుదురు. ఇటలీ దేశములో 'టఫే' అను వంటకమును పుట్టగొడుగులవంటి మొక్కలనుండి తయారుచేయుదురు. అది సామాన్యముగ దొరుకునదికాదు. తర్ఫీదు చేయబడిన కుక్కలను తీసికొని వానిని వెదకుటకు వెళ్ళుదురు. ఇది తయారుచేయుటకు చాల ఖర్చగును.

ఈ పండుగ ముగియుసమయమునకు అనేక కుటుంబములు అప్పులపా లగుదురు. అప్పటికొరకు ముందుగనే కొంతసొమ్ము ఖర్చు చేసికొనిన ఈ కష్టపరిస్థితి కలుగదు. కొన్ని దేశములలో అప్పులు తీర్చుటకు ఖాళీసాలు అమ్ముదురట. అందుచే ఆ వారమును 'సేసాల వార'మని యందురు. ఇట్టి పరిస్థితి రాకుండా అమెరికాలో క్రిస్మసు క్లబ్బులను ప్రారంభించి ఆ సమయమునకు కావలసిన సొమ్మును నిలువ చేయుచున్నారు.

ఇప్పటివరకు చెప్పినవన్నియు బాహ్య ఆచారములే. కాని ప్రపంచమందు ప్రేమ, న్యాయము, ఐక్యత మానవుల మధ్యన వర్థిల్లుచుండవలె ననునదియే క్రిస్మస్ సందేశము. క్రీస్తుపుట్టి ఇరువది శతాబ్దములు ముగిసినను ఈ సత్యమే నెరవేరవలెనని లోకము కనిపెట్టుచున్నది. ప్రపంచమందలి క్రైస్తవ జనాంగము ఈ సత్యమును పూర్వముకంటె ప్రస్తుతమందు బాగుగ గ్రహించుచున్నారు. ఈ సత్యమే జయించి లోకమంతట శాంతి, సమాధానము నెలకొల్పబడవలెనని భక్తియుతముగ ఈ క్రైస్తవ బృందము కోరుచున్నది.

వారలే ధన్యులు

ఏసుక్రీస్తు సూక్తులు

వారలే ధన్యు లెవ్వా రాత్మ పేదలో-
పరలోక రాజ్యమ్ము వారిదేగాన;
వారలే ధన్యు లెవ్వారు శోకింతురో-
వారి శాక్యానమ్ము ప్రాప్తించుగాన;
వారలే ధన్యు లెవ్వారు వినమ్రులో-
వసుధ కారయ వారె వారసుల్‌గాన;
వారలే ధన్యు లెవ్వారు దయార్ద్రులో-
వారికి సదయ ప్రాప్తించుగాన;
వారలే ధన్యు లెవ్వారు శుద్ధాత్ములో-
వారె చూడగలారు పరమేశుగాన;
వారలే ధన్యు లెవ్వరు శాంతిదూతలో
వారు సర్వేశు కుమారులుగాన;
వారలే ధన్యు లెవ్వారు ధర్మార్థమై
పలు కష్టములపాలబడుదురో - వారి
ధరలోన సంతృప్తి వరియించుగాన;
పరలోక రాజ్యమ్ము ప్రాప్తించుగాన;

—శ్రీ వింజమూరి శివరామరావు.

మద్రాసు మ్యూజిక్ అకాడమీ—విద్వద్గోష్ఠి చర్చలు

(మన ప్రత్యేక ప్రతినిధి)

మద్రాసు, డిసెంబరు 22 — మద్రాసు మ్యూజిక్ అకాడమీ 37 వ విద్వత్సభ 20 వ తేది ఉదయం 8 గం లకు అకాడమీ ఆవరణలోని ప్రత్యేకమైన పందిరిలో ప్రారంభమయింది డా. రాఘవన్‌గారి యాజమాన్యాన, గోటువాద్య విద్వాన్ శ్రీ బూదలూరు కృష్ణమూర్తిశాస్త్రి గారు అధ్యక్షత వహించినారు రాగల నెలలో కర్ణాటక సంగీత పితామహులు శ్రీ పురందర దాసులవారి నాలుగువందల సంవత్సర పుణ్య దినోత్సవములు జరుగనున్నవి. గనుక దాసులవారి వినాయకస్తుతి కీర్తనతో విద్వత్సభ ప్రారంభమయింది. శరణం శరణు అను నాటరాగకీర్తన ముత్తుస్వామి దీక్షితులవారి కీర్తన—'దివాకర తనూజం శనైశ్చరం' అను అడుగుల కాంభోజి రాగకీర్తనను శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు పాడినారు.

శ్రీ పురందరదాసులవారి జీవితచరిత్రను, సంగీతశాస్త్రానికి వారు చేసిన ఉత్కృష్ట సేవను అతిదక్షతతో వివరిస్తూ సంగీత కళానిధి శ్రీ ముడికొండాన్ వెంకట్రామయ్యరు విపులంగా ఉపన్యసించారు. శ్రీ పురందరదాసులవారి సంగీత రచనలు నేడు బహుకొలదిగా మాత్రమే లభ్యమవుతుండడం విచారించతగిన అంశము అన్నారు. పామరజనులకుగూడ పాడుటకు వీలైన వారి భక్తిరసపూరిత 'పదాలు'— సంకీర్తనలు, వేల కొలదిగా నేటికిని వాడుకలో వున్నవి. ప్రసిద్ధ రాగములందు, ఆది, రూపక, ఝంపె, త్రిపుట తాళములందు సులభశైలితో ఇవి అమరివున్నవి. ఆ పదాల సాహిత్యము పాడుటకు వీలగు సరళ, లలిత భాషలలో నున్నవి. అర్థపుష్టి, భావపుష్టిగల్గి శ్రుతి,స్మృతిసారం,మానవజాతినుద్ధరణకు కావలసిన నీతిబోధ ఈ కీర్తనలందున్నవి. దాసకూటమనబడు ఈ కర్ణాటక హరిదాసులు 13 వ శతాబ్దంనుంచి పదునెనిమిదవ శతాబ్దం వరకు వెలసి, మన సంప్రదాయాలను వ్యాపింపజేసిరి గనుకనే ఈ పద్ధతికి కర్ణాటక సంగీతమన్న పేరు వాడుకలో వచ్చినదన్నారు. మొదటివారు నరహరి తీర్థులువారు, శ్రీపాదరాయలు, వ్యాసరాయలు ఈ కృష్ణ పద రచనలను కొనసాగించారు. అట్టి వ్యాసరాయశిష్యులు పురందరదాసులు,కనకదాసులు, వాదిరాజులవారు, వీరి తరువాత విజయదాసులవారు, జగన్నాథదాసులు, గోపాలదాసులవారు ముఖ్యులు. అన్ని దేవతలమీద సంకీర్తనలు క్షేత్రాటనంచేసి పాడినారు. పురందరదాసులకు పరిశ్రమిచ్చిన ముక్కు పుడక గాథను వివరిస్తూ విజయదాసుల కీర్తన శ్రేష్ఠ మయిన ఆధారంగా లభించింది అన్నారు

శ్రీ పురందరదాసుల రచనలలో కీర్తనలు, పదాలు, ఉగాభోగాలు, సుళాదులు, ఉగాభోగములుందుడు సృష్టి ... ఇంకా లావణి, ఉదయం రాగములు ... స్త్రీల పాటలు వున్నవి. పేటికిని శ్రీ పురందరులు ఏర్పరచిన అభ్యాసగానము అతి ఉత్కృష్టమయినది. మాయామాళవ గౌళరాగము ప్రారంభ స్వరావళి పాఠములకు ఏర్పరచిన వైశిష్ట్యం వివరించారు. దీనిని మెచ్చుకొంటూ, త్యాగయ్యగారు "విదులకు మ్రొక్కెద" అని వ్రాసినారు మాళవగౌళపరమముంగళకరమగు రాగమని ప్రతీతి ఇందులో కోమలస్వరము, తీవ్రస్వరముజంటలుగా గాపిచ్చును. 'రి' కోమలము, 'గా' తీవ్రము (అంతర గాంధారము) అట్లే 'మధ' 'దని' ఏర్పడినవి. కోమలస్వరము పట్టుటకు కొంత శ్రమ, నేర్పు కావలయును. తీవ్రస్వరాలు రావడం తేలిక శంకరాభరణం సులభతరం కాని కోమలస్వరాలను పాడనేర్చినవారు అన్ని స్వరాలను పాడగలరు. సరి, గమ, పద, నిస—అను స్వరముల నడుమగల నాద అంతరము (మ్యూజికల్ ఇంటర్వల్) ఒకే తీరుగా వున్నవి. 'సరిగమ' పూర్వాంగము, 'పదనిస' ఉత్తరాంగము— సరిగా సరిపోవు నాదపు ముక్కలు 'సరిగమ' అనే స్వరాన్ని పంచమాన్ని షడ్జరి చేసుకున్నా— అలాగే ఉంటుంది. అంటే పదనిస, 'సరిగమ' సరైన స్వరాంతరాలు కలవి ఇక ఈ స్వరాలు గమకములు లేకున్నా స్వతఃస్వచ్ఛంగానేరమ్యమైనవి. స్వరావళిని శుద్ధంగా మూడుకాలాలలో పాడుకోవలెను గమకంఎంతమాత్రముమారాదు స్వరస్థానశుద్ధము ఏర్పడుట కిట్టి శుద్ధస్వర సాధనను కొన్ని నెలలు జరిపితీరవలెను. ఆది తాళాన్ని వెదకి తీసిన నైపుణిని ఎంత చెప్పినా తనివితీరదు క్రమంగా క్లిష్టతరమునైన, జంటవరుసలు, అలంకారాలు, అయుబద్ధములయిన స్వరం కూర్పులు సంగీత సాధనకు పునాది వంటివి. జంత్ర, గాత్రములందు స్వాధీనత, వాదనపరిపక్వత ఏర్పడుటకు వీటిని గంటలతరబడి సాధన చేయుటతప్పనిసరి. జంటస్వరం స్ఫురింతగా వేగంగావల్కిన శారీరములకు సడికారకులము,స్పష్టతఏర్పడును అలంకారాలను నాలుగయిదు కాలాలలో సాధన చేయవలె. జంట వరుసలను అతిత అనాగతముగా పాడుకొన్న లయపటుత్వం ఏర్పడుతుంది ఇంకా రూఢి అయిన తరువాత శంకరాభరణము, హరహరప్రియ, తోడి, కల్యాణి రాగములందును, పాడవ, ఔడవరాగములందును సాధన చేయవచ్చును. గీతాలుకూడ మూడు కాలాలలో పాడుకోవచ్చును. ఇట్టి సాధన తరువాత ఇరవై లక్ష్యగీతాలను నేర్చుకొని అటుతరువాత వర్ణములకు ఉపక్రమించవలయును. ఈ స్వరావళులను ఆకారములోను ఇతర అచ్చులయిన 'ఇ', 'ఉ', 'ఏ' లలో గాత్రసాధన చేసిన చక్కని శారీరపుష్టి, స్వరజ్ఞాన లయపటుత్వం, వాదపక్వత ఏర్పడగలవు. సంగీతము రానివారికిగూడ ఈ స్వరావళులతో సంగీత పరిచయం అబ్బుతుంది. ఇట్టి అద్భుతమయిన అభ్యాసగాన పథకాన్ని ప్రసాదించిన పురందరదాసులవారిని కర్ణాటక సంగీతపితామహ లనడం ఎంతయినా తగును. మూలాదులు గీతాలకంటె ఎక్కువ తరముగల తాళమాలికలు కర్ణాటక సంగీతానికి దివ్యగ్రంథమై మనకు వీకక్క గ్రంథంగానున్న 'సంప్రదాయప్రదర్శిని,' కర్త శ్రీ సుబ్బరామదీక్షితులవారు ఎంత పొగడినా చాలదు. వీరి ధర్మమున మూలాదులు నస్వరంగా అచ్చయినవి. ఆలిండియా రేడియో కేంద్రాలలో వీరి శివాష్టగీతాలు తుంచవలెనని శ్రీ శెమ్మంగుడి శ్రీనివాసయ్యరు అన్నారు.

తంజావూరు సరస్వతి మహలు పుస్తక భాండాగారంలో సంగీత నాటక సంఘంవారి తరఫున తాళపత్ర గ్రంథాలను పరిశోధించి సంగీతమునకు సంబంధించిన వాటిని సేకరించడానికి శ్రీ సంగీతభూషణ, సంస్కృత సాహిత్య శిరోమణి ఇవనత సుబ్రహ్మణ్యంగారు తమ పరిశోధనలగురించి ముచ్చటించారు. పురందరదాసుల పాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీ రాగముల మూలాదులు ఇతర 'తాయము' లనబడు తాన అలప్తి స్వరరచనలు దొరికినవన్నారు. సుమారు 250 సం. పూర్వము శరభోజి సంస్థానంలో విద్వాంసులుగా నుండిన వాగ్గేయకారులు శ్రీ వీరభద్రయ్యగారి సంగీత రచనలు, స్వరజతులు, అత్యుత్తమ ముద్రతో లభించినవన్నారు.

ఇంకా రమ్యమయిన కీర్తనలు, చూర్ణికలు తెలుగు, సంస్కృత భాషలందున్నవని చెప్పా, సంగీత రచనకు సంస్కృతము, తెలుగు భాషలే ఎక్కువ అవకాశము నిచ్చునని తమ అభిప్రాయాన్ని విశదపరిచారు.

సంగీత విమర్శలో తగిన అధికారమును గడించినవారు సంగీతమునూ, గాయకులనూ మనసు నందుంచుకొని నిష్పక్షపాతంగా, విషయపూరితంగా చేయవలెనని శెమ్మంగుడి శ్రీనివాసయ్యరుగారు హెచ్చరించారు.

ఆదివారంనాటి చర్చ

నేటి విద్వత్సభలో శ్రీమతి రుక్మిణీ రాజగోపాలన్‌గారు 'వినాయక' అనే హంసధ్వని రాగ కీర్తన, దీక్షితులవారి నవగ్రహకీర్తన—సూర్యమూర్తే— (సౌరాష్ట్ర రాగము, ధ్రువతాళము) ప్రార్థనపాడినారు. శ్రీబూదలూరుకృష్ణమూర్తి శాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

పురందర దాసులవారి కీర్తనలు. అభ్యాసగానముల విస్తారతను గురించి శ్రీ నం. శ్రీనివాసరావు ముచ్చటించారు. శ్రీ ముడికొండాన్ వెంకట్రామయ్యగారి గంభీరోపన్యాసంలోని సారాంశములను పునశ్చరణ గావించారు. సమూహగానమును అభివృద్ధి పరచి, భజన సంప్రదాయ కీర్తనలను ప్రజలలో వ్యాపింపచేయడం చాలా అవసరమన్నారు. స్వరావళులను రెండు సంవత్సరాలు త్రిస్థాయిలందు, శ్రుతిపర్వంగా, లయబద్ధంగా సాధనచేయుచూ దానితోబాటుకాంభోజి, భైరవి, కల్యాణి మొదలగు ప్రసిద్ధ రాగములతో పదాలను పాతవాణి—వదలక పాడుకున్న మంచి అభిరుచి ఏర్పడుతుందని, ప్రజా సామాన్యానికి మన రాగములందు పరిచయం ఏర్పడునని సూచించిరి. తానము పాడుటకు పిళ్ళారిగీతము తెట్టుపకరించునో వివరించిరి. దాసులవారి పదాలను వ్రాసిన రీతిగా ఆ రాగములలో పాడడంఎంతో ముఖ్యమని నొక్కిచెప్పినారు.

హిందూస్థానీ సంగీతమునకు బొంబాయి రేడియోలో ప్రొడ్యూసరుగా ఉన్న హాఫీజ్ మహమ్మదు—'ఖ్యాల్' అను సంగీత రచనను గురించి సోదాహరణ ప్రసంగము చేసిరి. కళాశాలలందు పాఠ్యపుస్తకాల్లో అభ్యాసార్థం ఏవో సంగీతవిద్యకు సప్పసప చేసున్న హాఫీజ్ మహమ్మదు గారి గాన శైలి సంప్రదాయ వైశిష్ట్యరసికుల మెప్పు పొందినది. 'ఖ్యాల్' అను సంగీత రచనను పాడు విధానము స్థాయి 'రాగం, తానం,పల్లవి'నిర్వహణకు సరిపోలు సదుపాయము. కాని ఖ్యాల్ అన్నది ఒక చిన్నపాట. పంక్తికాదు. పల్లవి, అనుపల్లవి గల స్థాయి, అంతరాలను బాగుగా నిర్వహించి పాడడం విద్వల్లక్షణము. 'ఖ్యాల్' దృష్టునుండి వచ్చినది. పాడుటకు అనువయిన గాయకుల మనోధర్మమునకుమంచిఅవకాశమిచ్చునది కాబట్టి ఇట్టి రచనలు ప్రజల హృదయాలను ఆకర్షించినవి. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన ఈ రచన మూడు శతాబ్దాల తర్వాత జౌన్పూరు సుల్తాన్ షెరిఫ్ సభలో పునరుజ్జీవించింది. అప్పటికి ప్రజాభాష వాడుకలోకి వచ్చినది. గ్వాలియర్ ప్రభువు రాజామాన్‌సింగ్ దీనికి మంచి రూపాలను కల్పించి దోహదపిచ్చిరి. మొగల్ నవాబు వద్దనుండిన 'సదారంగ్' అనేక ఖ్యాల్ రచనలను గావించారు. గత శతాబ్దంలోని ఖ్యాల్ రచనలు చెప్పుకొనదగిన వైశిష్ట్యం కల్గినవి.

ఖ్యాల్ పాడుటకు ప్రసిద్ధ రాగములే లారుకుగా నుండును. ఆ బాణి, కల్పన, రాగవిస్తరణ పేల్మియయిన అంతస్థులో నుండవలెను. మంద్ర, మధ్యమ, తార స్థాయిలందు క్రమంగా విలంబ మధ్యమ ద్రుతలయలలో ప్రస్తరించవలయును చౌకబారు సంగతులకు తావులేదు. సాహిత్యభావాన్ని, రాగసంచారములను వివరించి రసపోషణకు తోడ్పడు 'తాన్లు'(పెరుకాలు, సంగతులు) మన 'నెరవు' లాంటి విస్తరణ బాగుగా పాడి చూపెట్టిరి. స్వరపస్తారపు నైపుణ్యాన్ని చూపెట్టిరి. (1×2×3×4) అని, హెచ్చించుచూ వెళ్ళిన అయిదు వేలకు పైబడి ఏర్పడు ప్రస్తార రీతులను కిరానాఘరానా చెందినవారు (అబ్దుల్ కరీమ్‌ఖాన్) పాడేవారట. అనేక ఘరానాల వైశిష్ట్యం వారి వారి బాణీకి తగిన శారీర సాధనా పద్ధతులు ఎంతో చక్కని సంప్రదాయం మనకు లభింపచేసిన పెద్దల మార్గమును వదలి, కొత్తరాగాలు, చిలిపికల్పనలు, మనశాస్త్రీయ సంగీతపు మర్యాదకు తీరని నష్టము చేకూర్చగలవన్నారు.

అట్రవ్‌ళి ఘరానా, రాంపురీఘరానాలో, వీణావాదన ప్రభావమువల్ల 'మీండు' 'జారు' గల సంగతులున్నవన్నారు భక్తిరస పూరితంగా దర్బారికానడలో వారు పాడిన ఖ్యాల్ కరుణారస ప్రధానంగా రంజకముగా నుండినది.

తరువాత కాశ్మీర్ రేడియో ఆఫీసరు శ్రీ మోహన్‌లాల్ మట్టూ కాశ్మీర్‌లోని వివిధ జానపద గేయాలను చక్కగా పాడిరి. ఆ భక్తి గేయాల రీతులు, శైలిచెక్కు చెదరక వాళిహృత్కంఠరసనంగా ఎలుగెత్తి వారు పాడిన 'ధక్రీ'—ఆత్మ కింపయిన పాటగా నుండినది. కాశ్మీరు ప్రాంతపు పెళ్ళిపాటలు, వేదఘోషను పోలు'మాయో' 'ఉన్ పున్ను' గుల్రేస్, చక్రి—అనేక పాటలను పాడిరి. కాశ్మీర్ పాటలను ఘటంతో పాడుతారట. ఆ దేశపు వాద్యాలను గురించి చెప్పిరి. కాశ్మీరు శాస్త్రీయ సంగీతము—హిందుస్థానీ పద్ధతికి భిన్నమయిన,స్వీయ విశిష్టతను పొందినదనియు ఇంకా ఆ వాద్యములను వాటి ప్రయోజనము గురించి చాల వివరీతంగా వర్ణించిరి. ఆ వాద్యము లలో సంతూరు (శతతంత్రి) వీణ— కాశ్మీర మను పారంగలాంటి వాద్యం. డుక్క అనులయవాద్యం ముఖ్యమన్నారు. రాగాలనదగు 'మకాములు'వాటికే ఒక శ్రీ శైలిపద్ధతిగల తాళవాదకులు కలవని చెప్పిరి. జానపదగేయాలను స్పష్టమతని హృదయరాగంలో తాము మెప్పురియు శ్రోతలను ఆనందింప చేసిరి. ఇట్టి ప్రయత్నము వల్ల జానపద సాహిత్యం తన జీవమును పాడే మట్లతో కొత్తవ్యంగా విలువగలదు.

మద్రాసురాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు

కాంగ్రెసుతో పొత్తుకు తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ సంసిద్ధత

(మన విలేఖరి)

మద్రాసు, డిసెంబరు 24— మద్రాసు రాష్ట్రంలో జరిగే మునిసిపల్ ఎన్నికలలో ఏర్పడగలదనుకొంటున్న డి. ఎమ్. కె. — స్వతంత్రపార్టీ లీగ్ సంఘటనను ప్రతిఘటించడానికి కాంగ్రెసుతో ఒకరకమైన పొత్తును పెట్టుకోడానికి తన పార్టీని అనుమతిస్తూ సోమవారం తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ సమితి తీర్మానాన్ని ఆమోదించింది.

"ప్రజా స్వామిక పార్టీలు" బలంగా ఉన్న చోట్ల కమ్యూనిస్టుపార్టీ పోటీ పెట్టదని తీర్మానంలో పేర్కొనబడింది.

ప్రజాస్వామిక పార్టీలలో కాంగ్రెసు ఒకటని కార్యదర్శి శ్రీ కందస్వామి సమావేశంలో పేర్కొన్నారు.

డి. ఎమ్. కె. తో తెగతెంపులు చేసుకోవడానికి దారితీసే ఈ తీర్మానానికి రాజకీయ పరిశీలకులు అధికతర ప్రాధాన్యం ఇస్తున్నారు.

యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో తొలిసారిగా మహిళకు సభ్యత్వం

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— అస్సాంలో షెడ్యూల్డు తెగలకు చెందిన ఒక మహిళ తొలిసారిగా యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ సభ్యురాలుగా నియమింపబడ్డారు.

ఆమె శ్రీమతి ఒన్నిలి ఖోంగ్‌మన్. అస్సాం పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షురాలుగా పని చేశారు.

శ్రీమతి ఖోంగ్‌మన్‌ఖాసీతెగకు చెందిన మహిళ. ఆమె కొన్నేండ్లక్రితం పార్లమెంటు సభ్యురాలుగా వున్నారు.

ఆదోని, డిసెంబర్ 24— తుంగభద్ర ప్రాజెక్టుక్రింద ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి చెందేవరకూ అభివృద్ధి పన్నును వాయిదా వేయాలని కోడుమూరు, కర్నూలు, దేవరకొండ, యెమ్మిగనూరు, ఆదోని, కోసిగి ప్రాంతాల ఆయకట్టుదార్ల సభలో కోరారు

మంత్రులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ బలరామిరెడ్డి, శ్రీ పి. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు సభకు హాజరైనారు.

కైకలూరు పంచాయతీ టెండరు ప్రకటన

కైకలూరు పంచాయతీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారివద్ద లేదా వారి అనుమతి పొందిన వారి వలనగాని ది. 31—12—63 వ తేదీ మంగళవారము మధ్యాహ్నము గం. 3—00 ల వరకు ఈ పంచాయితీ ఆఫీసువద్ద యీ దిగువ పనులకు సీలువేయబడిన టెండర్లు తీసుకోబడును. ఆదేరోజు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మరియు అదేరోజు ఉదయము గం. 10—00 ల నుండి పూటాచెరువులోని చేపలు వేలము వేయబడును. టెండరు వివరములు తదితరములు తెలియగోరువారు యీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	ధరావతు.
1.	దక్షిణ పల్లపువీధి మంచినీటి విస్తరణ.	రు. 1250—	రు. 65—
2.	పంచాయితీ ఆఫీసు స్థైటు లెవల్‌చేయుట.	రు. 5000—	రు. 250—
3.	పంచాయితీ ఆఫీసు కాంపౌండు వాలు నిర్మించుట.	రు. 2000—	రు. 100—
4.	పంచాయితీ కార్టుస్టాండు లెవల్‌చేయుట.	రు. 5000—	రు. 250—
5.	కాపుల వీధిలోని వైన్ (ప్రెసిడెంటుగారి యింటివద్దనున్న పబ్లికు టాపు నుండి రాఘయ్య యింటివరకు పబ్లికు టాపును నిర్మించుట.	రు. 900—	రు. 45—
6.	డప్పు బిన్నులు 3'×3' సైజు కలవి సప్లయిచేయుటకు (సిమెంటు కాంక్రీటుతో తయారు చేయబడినవి మరియు అప్రూవ్డు కంపెనీవి అయివుండవలయును.)	12 బిన్నులు	రు. 25—
7.	రేడియో టేబిల్సు సైజు 3'×2'×2½' (కింది ఒక సొరుగుతో (టేకుకర్రతో చేయబడి యుండవలెను.)	2 టేబిల్సు	రు. 10—

కార్యనిర్వాహకాధికారి.

ప్రెసిడెంట్ నాసర్‌తో చౌ వితండవాదం

దౌత్య మర్యాదలను సైతం పాటింపక రెండవ బాండుంగ్ సభ జరిగితీరాలని మొండిపట్టు పట్టిన చైనం

కయిరో, డిసెంబరు 23 — చైనా ప్రధాని చౌ ఎన్—లై గతవారం సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో జరిపిన చర్చలలో రెండవ బాండుంగ్ మహాసభ జరిపితీరాలని గట్టిగా పట్టుదలధోరణిలో వాదించి, ప్రతివాదాలను ఎదుర్కొన్నట్లు అతివిశ్వసనీయ అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

దౌత్యమర్యాదలను, లాంఛనాలనుసైతం ఉల్లంఘించి 'తనది పైచేయి' అన్నధోరణిలో రెండవ బాండుంగ్ మహాసభ జరగాలన్న తన సూచనను సమర్థించవలసిందిగా ప్రెసిడెంట్ నాసర్‌ను చౌ ఎన్—లై కోరారని కూడా ఈ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఇక తన మాటకారితనం ప్రదర్శిస్తూ తన ఎత్తుగడలను సమర్థించుకుంటూ చౌ రకరకాల వాదాలను ప్రతిపాదించారట. ఇటీవల శ్రీమతి సిరిమావో, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన సంయుక్త ప్రకటనలోని అంశాలనుసైతం ఏకరువు పెట్టినట్లు తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ నాసర్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడివుండడమేకాక, లోగడ తాము ప్రతిపాదించిన తటస్థదేశాల ద్వితీయమహాసభ జరగాలని పునరుద్ఘాటించినట్లు ఈ వర్గాలు యాధిగా ప్రకటిస్తున్నాయి.

కొలంబోలో రెండవ బాండుంగ్ మహాసభ విషయమై ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ కొన్ని షరతులతో సిరిమావో ఆమోదాన్ని పాక్షికంగా సాధించగలిగారని, చైనాప్రధాని ఆ మాత్రం కాదుకదా నామమాత్రమైనా ప్రెసిడెంట్ నాసర్ అంగీకారాన్ని పొందలేక విఫలులైనారని ఇక్కడ పరిశీలకులు వివరిస్తున్నారు.

చైనా — ఇండోనేసియా ఏకమై ఆఫ్రో—ఆసియన్ దేశాలపై పెత్తనం చెలాయిస్తున్నారని వారు పేర్కొంటున్నారు.

ప్రెసిడెంట్ నాసర్, చౌ ఎన్—లై చేసిన సంయుక్త ప్రకటనలో కొలంబో సూచనలను చైనా ఆమోదించలేదనే విషయం స్పష్టపడడమే కాక అవలు ఆ ప్రసక్తే తేలేదు.

కొలంబో సూచనలకు మించి చైనా ఉదారంగా ప్రవర్తించినదని ఇక ఆవిధానంలో ఇతోధికంగా ఔదార్యం చూపడం జరుగదని చౌ ఎన్—లై ప్రెసిడెంట్ నాసర్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా ప్రధాని నెహ్రూ ప్రెసిడెంట్ నాసర్‌కు ఒక లేఖ పంపడం జరిగింది.

కాపలాదారులేని లెవెల్ క్రాసింగులవద్ద 'నిలుపు' బోర్డులు

ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వేశాఖ డిప్యూటీమంత్రి ప్రకటన

మద్రాసు, డిసెంబర్, 23 — కాపలాదారులేని రైల్వే లెవెల్ క్రాసింగుల వద్ద గల అప్రోచ్ రోడ్డుల మీద 'నిలుపు' గుర్తులను వెంటనే ఏర్పాటుచేయమని రైల్వేలను కోరినట్లు, కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్ వి రామస్వామి నేడు ఇక్కడ పత్రికల వారికి తెలియజేశారు.

ఈ గుర్తులు రైల్వేలకు సంబంధించిన ప్రాంతంలో తగిన చోట్ల రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేస్తారు.

కాపలాదారులేని లెవెల్ క్రాసింగ్‌లవద్ద ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి తీసుకున్నచర్యలలో ఇది ఒకటని శ్రీ రామస్వామి చెప్పారు. దేశంలో 19,000 లెవెల్ క్రాసింగ్‌లకు కాపలాదారులు లేరు.

ఈ గుర్తుబోర్డులమీద ప్రస్ఫుటంగా కనిపించే రంగులు వాడుతారు.

'అధిక లాభాల పన్ను విధింపు తొలగించాలి'

ప్లానింగ్ కమిషన్‌కు ఉన్నత పారిశ్రామికుల బృందం సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23.— పారిశ్రామికాభివృద్ధి త్వరితగతిని జరుగడానికి అధికలాభాల పన్నువిధింపును తొలగించి అదనపు అభివృద్ధి జరిగినప్పుడు 'రిబేటులను' మంజూరుచేయడం అవసరమని నేడిక్కడ ప్లానింగ్‌కమిషన్‌కు ఉన్నత పారిశ్రామికులబృందం సూచించినట్లు తెలుస్తున్నది.

అమెరికాలో బాంబర్ విమాన ప్రమాదం

కొలంబస్, డిసెంబరు23 — అణ్వస్త్రాలతో విహరించే బి—52 తరగతికి చెందిన బాంబర్ విమానం ఒకటి ఇక్కడ ఆకసంలోనే ప్రేలి పూర్తిగా దగ్ధమయిపోయింది. విమానంలోని సిబ్బంది యావత్తూ అగ్నిజ్వాలలకు ఆహుతి అయివుంటారని ఈ దారుణదృశ్యాన్ని చూసిన విలేఖరులు ప్రకటించారు.

నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వానికి వివిధదేశాలనుంచి అనేకమంది ప్రముఖులు హాజరయారు. విశ్వవిద్యాలయ ఆచార్యులైన ప్రధాని నెహ్రూ ఉత్సవసభకు అధ్యక్షత వహించారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్, పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్యఘోష్ ప్రభృతులు ఉత్సవసభకు విచ్చేశారు.

విశ్వవిద్యాలయ ఆచార్యుని హోదాకు చిహ్నంగా ప్రధాని నెహ్రూ మెడకు పసుపురంగు పట్టిని ధరించి,గవర్నర్, విశ్వవిద్యాలయ సంపత్‌సభ్యులు వెంటరాగా, మామిడితోపువద్దకు సమీపించగానే ఆయనకు శంఖారావాలతో స్వాగతమియ్యబడింది. స్నాతకోత్సవం వేదగానంతో ప్రారంభమై విశ్వకవి టాగూర్ రచించిన గీతాలాపనతో ముగిసింది

స్నాతకోత్సవంలో 194 మంది పండితులకు డిగ్రీలు, డిప్లొమోలు, సర్టిఫికేట్లు ఇవ్వబడ్డాయి. యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ అధ్యక్షుడు డాక్టర్ డి. యస్ కొటారి స్నాతకోపన్యాసం కావించారు.

విశ్వభారతిలో అత్యున్నత గౌరవపట్టమైన డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీని గురుదేవుని అనుయాయి డాక్టర్ అమియా చక్రవర్తికి ఇవ్వబడింది. శ్రీ చక్రవర్తి ప్రస్తుతం బోస్టన్ విశ్వవిద్యాలయంలో వివిధమతాల తారతమ్య పరిశీలకశాఖకు ఆచార్యులుగా పనిచేస్తున్నారు. చైనీస్ సాహిత్యంలో పరిశోధన కావించినందుకు ప్రొఫెసర్ అమితేంద్రనాథ టాగూర్‌కు డాక్టరేట్‌డిగ్రీ ఇవ్వబడింది

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, నేపాల్ రాజా మహేంద్ర ప్రభృతులు స్నాతకోత్సవ సందర్భంగా సందేశాలు అందచేశారు

మహాకవి దేశభక్తుడైన రవీంద్రుని ఉత్తమ స్వప్నాల ఫలితంగానే విశ్వభారతి ఆవిర్భవించినదని ఆయన ఆదర్శాలను జయప్రదం చేయడానికై విశ్వభారతి కృషిచేయగలదని తాము విశ్వసిస్తున్నామని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ సందేశంలో పేర్కొన్నారు.

మైసూరు ఉపఎన్నికలలో కాంగ్రెస్, పి.యస్.పి.ల విజయం

బెంగుళూరు, డిసెంబరు 23 — మైసూరు రాష్ట్రంలో జరిగిన మూడు ఉప ఎన్నికలలోను కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు అభ్యర్థులు గెలుపొందారు. తుంకూరు జిల్లాలోని తిరువేకూరె, నియోజకవర్గంలో ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ బసవపాపాజి విజయం పొందారు ఈ సీటు వెనుక పి యస్. పి కి చెందినదే.

బీజపూర్, ధార్వార్ నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, డిసెంబరు 23:—

నిన్నటి క్లోజింగ్	33 60
నేటి ఓపెనింగ్	33.60

శ్రీ తులసిగిరి పదవినుండి తొలగింపు

ఖాట్మండూలో ప్రకటన

ఖాట్మండూ, డిసెంబరు 23 — నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు డాక్టర్ తులసిగిరిని పదవినుండి తొలగించినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది అనారోగ్య కారణాలవల్ల తన పదవికి డాక్టర్ తులసిగిరి రాజీనామా యిచ్చారని, అందుచేత ఆయనను పదవినుండి తొలగించడం జరిగిందని అధికార ప్రకటనలో వివరించారు

డాక్టర్ తులసిగిరి నేపాల్ విదేశాంగ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు.

మూడువారాల క్రిందట డాక్టర్ల సలహాపై శ్రీ తులసిగిరికి చిన్న ఆపరేషన్ జరిగింది.

డాక్టర్ తులసిగిరి నిర్వహిస్తున్న శాఖలను తాత్కాలికంగా ఆర్థికమంత్రి శ్రీ సూర్య బహదూర్ థాపా, విద్యామంత్రి శ్రీ కీర్తినిధి చూడగలరని రాజప్రాసాదంనుండి వెలువడిన ప్రకటనలో సూచించబడింది

వెనుకటి కోయిరాలా ప్రభుత్వంలో డాక్టర్ తులసిగిరి మంత్రి పదవిని నిర్వహించాడు. కోయిరాలా మంత్రిమండలిని రద్దు చేసిన తరువాత, మహేంద్రరాజా శ్రీ తులసిగిరిని నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షునిగా నియమించారు. 1960 డిసెంబరులో ఇది జరిగింది.

గతసంవత్సరం ఏప్రిల్‌లోనే మంత్రిమండలి అధ్యక్షునిగా (ప్రధాని) శ్రీ తులసిగిరిని నియమించడంజరిగింది

గ్రామ సీమలలో ఆధునిక సౌకర్యాలు

గుంటూరు సభలో మురార్జీ ఉద్బోధ

గుంటూరు, డిసెంబర్ 24.— గ్రామసీమలకు విద్యుత్ సరఫరా, చక్కని రహదార్లు, మంచినీటి సరఫరా, విద్యాబోధనా సౌకర్యాలు కలిపించడంద్వారా గ్రామాలనుంచి పట్టణాలకు వలసవస్తున్న జన ప్రవాహాన్ని అరికట్టవచ్చునని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ సూచించారు

ఆయన జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ స్థానికశాఖ భవనానికి శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

గ్రామ ప్రజల కార్యకలాపా లన్నింటిలోనూ సహకార సిద్ధాంతాలను అమలు జరపాలని ఆయన సలహా ఇచ్చారు.

గ్రామాలలో సమష్టి వ్యవసాయం అమలు జరగటంద్వారా ఆర్థికంగా ఎంతో లాభకారిగా వుండగలదన్నారు. కాని ఈవిధానం వారిపై బలవంతంగా అమలుజరపడం తగదని ఆయన చెప్పారు.

సహకార సంస్థలలో అధికార వ్యామోహం పనికిరాదన్నారు

ఇటీవల సహకార రంగం సాధించిన అభివృద్ధిని ఆయన ప్రశంసించారు

గ్రామాలలోని ప్రజలలో పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి ఎక్కువగా బ్యాంకు కృషిచేయాలని శ్రీ మురార్జీ సలహా ఇచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ దేశాయ్ తరుచుగా పర్యటించాలని కోరారు. శ్రీశైలం వరకూ నేడు వ్యయ ప్రయాసతో కూడిన ప్రయాణంచేసి రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను చూసినందుకు శ్రీ దేశాయ్‌కి, శ్రీ సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

ప్రెసిడెంటు శ్రీ రెడ్డెమ్మ చౌదరి శ్రీ దేశాయ్, శ్రీ సంజీవరెడ్డి గార్లకు స్వాగతంచెప్పారు.

బ్యాంకు డైరెక్టర్లలో ఒకరైన శ్రీ లక్కరాజు సుబ్బారావు అభినందనలు తెలిపారు.

ఎగువసీలేరుకు నెహ్రూచే శంకుస్థాపన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ చేబ్రోలు హనుమయ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, శ్రీ మురార్జీ దేశాయ్‌కి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యకు సన్మాన పత్రాలను సమర్పించారు.

సమావేశానికి శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు

శ్రీ మురార్జీ ప్రసంగం

శ్రీ మురార్జీ దేశాయ్ సన్మానపత్రానికి సమాధానమిస్తూ ప్రాంతీయభాషలో ప్రభుత్వ పరిపాలనను నిర్వహించడం సముచితమని సూచించారు దేశంలో వివిధ ప్రాంతాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికి హిందీని అభ్యసించాలని, సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాల అధ్యయనానికి ఇంగ్లీషును నేర్చుకోవడం అవసరమని అన్నారు

ప్రజలకు యిచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలుజరపలేదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను శ్రీ మురార్జీ దేశాయ్ ఖండించారు కొందరు కాంగ్రెస్‌వాదులు చేసిన పొరపాట్లను అవకాశంగా తీసికొని ప్రతిపక్షాలవారు కాంగ్రెస్‌ను దూషిస్తున్నారని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం స్వీకరించాలన్న ముఖ్యమంత్రి సూచనతో తాను ఏకీభవించడంలేదని శ్రీ మురార్జీ అన్నారు. ప్రతి రాష్ట్రం తన ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించాలని కోరగలదని, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఎక్కడనుండి డబ్బు సంపాదించగలదని శ్రీ మురార్జీ ప్రశ్నించారు.

మంత్రులకు మంత్రి

(1 వ పేజీ తరువాయి)

తలు తగ్గించుకున్నాను. ఇదే నాసత్యాన్వేషణము గ్రామీణప్రాంతాలు పర్యటించి ఈ నిజం తెలుసుకొనడమే నాప్రస్తుతలక్ష్యం' అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

గతపదిహేనేళ్ళగా అనేకంగా వచ్చినవే 'ఫైళ్లపై మంత్రులు సంతకాలు చేయుడానికి బదులు 'రామనామమే' వ్రాసివుంటే ఈ పాటికి ఎప్పుడో వారికి మోక్షంసిద్ధించివుండే'దనిఆయన అన్నారు

హయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ పరీక్షా ఫలితాలు

1963 అక్టోబరులో జరిగిన హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్ పరీకలలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థుల నంబర్లను క్రింద ప్రకటిస్తున్నాము. వీరందరు ఆంధ్ర, వేంకటేశ్వర యూనివర్సిటీలలోఉన్నతవిద్యాభ్యాసానికి అర్హులు

Andhra University

PASSED· 553 936 1216 39 62 94 1336 47 75

COMPLETED: 50 56 62 67 69 72 77 78 79 93 97 101 28 30 46 51 55 67 72 79 84 209 19 39 54 56 76 96 301 23 30 40 45 55 58 61 63 65 66 73 78 79 89 90 92 98 402 03 12 14 16 17 21 24 27 33 36 57 61 69 83 97 500 06 25 33 39 54 72 94 95 607 13 22 41 60 63 65 67 69 70 86 88 93 95 700 11 17 34 48 53 54 67 71 75 80 82 88 97 98 803 05 06 07 12 15 16 45 55 57 61 69 70 82 85 905 19 38 50 51 52 54 55 56 58 83

1008 11 19 34 37 39 53 61 79 1100 11 37 58 75 1208 19 25 68 77 80 86 91 1307 08 10 11 13 23 24 30 38 39 40 41 49 68 72 73 80 94

Eligible for admission to higher courses of studies during the Academic year 1965-66 590 only

S. V. University

PASSED 1395 1900 1917 2150

COMPLETED 1431 63 65 70 71 76 1517 18 22 23 28 33 34 37 46 63 71 78 1611 17 33 35 38 41 82 83 86 87 92 94 99 1704 08 29 30 39 40 41 47 48 49 54 55 56 63 67 68 69 70 71 72 91 92 1801 03 04 05 06 13 18 19 22 24 25 26 28 1905 11 13 26 28 29 30 31 32 33 35 39 43 65 81 99 2004 05 06 12 17 34 36 63 69 77 79 83 86 88 89 91 2110 12 15 20 21 25 27 45 48 49 77 78 79 85 98.

Withheld 672 1130

హైదరాబాద్, డిసెంబరు 24 :— ఖమ్మం జిల్లా పాత యల్లందు గ్రామానికి విద్యుచ్ఛక్తి విస్తరణ ప్రతిపాదనను ఎలెక్ట్రిసిటీ బోర్డు చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. దీనికి రు 15,540 ఖర్చుఅవుతుందనిఅంచనావేశారు

క్రిస్టమస్ అభినందనలతో సంతోషవార్త

MGB  MGB

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ బొంబాయి వారిచే మా ఫరం

ట్రాన్సుపోర్టర్సు అప్రూవుడు లిస్టులో చేర్చబడిందని మా అభిమానులకు, ఖాతాదారులకు తెలుపసంతోషిస్తున్నాము.

ఎం. జి. బ్రదర్స్ లారీ సర్వీసు

హెడ్డాఫీసు : ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా)

ప్రధానమైన దిగువ స్టేషనులు వగైరా కలుపుతూ అంతటా 200 పైగా అల్లుకొనివున్న ఆఫీసులతో సర్వీసు చేస్తున్న సుప్రసిద్ధ పార్శెల్ కారియర్సు.

హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు, మైసూరు, మద్రాసు, హసాన్, షిమోగా, ఉడిపి, కోయంబత్తూరు, శేలం, ఈరోడు, ట్రిచీ, రాజమండ్రి, విశాఖపట్టణం, బరహంపూర్, రాయచూరు, తంజావూరు.



వినియమదార్ల సౌకర్యార్థం కేశవర్ధిని తయారు చేసినవారు ఇప్పుడు సరాసరి వాడదగినట్లు తయారుగ కలిపిన కేశవర్ధిని రెడీమిక్స్‌డ్ హెయిర్ ఆయిల్‌ను ప్రవేశపెట్టియున్నారు.

కేశవర్ధిని ప్రాడక్ట్స్

ట్రాన్స్‌ఫట్ రోడ్డు, కోయంబత్తూరు - 12.

ఆంధ్రప్రదేశ్ ఏజెంటు.— ప్రగతి ఏజెన్సీస్, విజయవాడ—1.

అతి త్వరితంగా ఆరిపోయే

డూ-లైట్



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డూకో', 'డూలక్స్' ఉత్పత్తిదారులు ఇప్పుడు నాణ్యంగా వుండి, పొదుపుకరమైన 'డూ-లైట్'ను ప్రవేశపెట్టుతున్నారు.

'డూ-లైట్' అతి త్వరితంగా ఆరిపోతుంది. ఆరేటప్పుడే మెరుగునిస్తుంది. లోపల, వెలుపల కూడా పూతలకు తగినట్టిది.

ఐ.సి.ఐ. (ఇండియా) అందజేస్తున్న కొత్త సింథెటిక్ ఎనామెల్

డూ-లైట్

స్పీడ్ గ్లాస్

కాలాన్ని, శ్రమను తగ్గిస్తుంది

ఉత్పత్తిదారులు : ఆల్కలి & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు : ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లి.

కలకత్తా . బొంబాయి . మద్రాసు . న్యూ ఢిల్లీ

ICI

ICC.546 TE

ప్రింటెడ్ వాయిల్‌లు

అందమైన చీర ఎంత బాగుంది!

S R M

ఫుల్ వాయిల్‌లు
2 × 2 బుట్టా
ప్రింటెడ్ వాయిల్‌లు
రంగువేసిన వాయిల్‌లు

పంచలు
మల్లులు
లీనోలు
చేతి రుమాళ్ళు

శ్రీ రామ్ మిల్స్ లిమిటెడ్

ఫెరూసన్ రోడ్, బొంబాయి-13

(SI.SRM-12 TEL)

శ్రీ పరశురామనాయుడు స్వతంత్రపార్టీకి రాజీనామా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 24:— రాష్ట్ర శాసనమండలి స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు స్వతంత్రపార్టీనుంచి రాజీనామా చేసినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ పార్టీ ప్రారంభించదలచిన సత్యాగ్రహ సందర్భంగా, ఆయన రాజీనామా చేయడం పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఆయన స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లాలో శ్రీ నాయుడుకు మంచి అండ ఉన్నప్పటికీ, ప్రజానీకంలో ప్రధానంగా పార్వతీపురం ఫిర్కాలో ఆయనకు మంచి పలుకుబడిగలదని చెప్పబడుతున్నది.

మంచి వక్త, చక్కటి పార్లమెంటేరియన్. శాసనమండలిలో అన్నిసార్లూ ... చూరగొన్న వ్యక్తి.

విజయవాడలో స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు

జనవరి రెండవ వారంలో విజయవాడలో పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రకటించారు.

ఆ సమావేశంలో సత్యాగ్రహ కార్యక్రమాన్ని ఖరారుచేస్తారు. క్రింది విషయాలపై సత్యాగ్రహ కార్యక్రమం ఏర్పడింది..

(1) రాజ్యాంగం 17వ సవరణ, (2) బంగారం కంట్రోల్ ఉత్తర్వు, (3) రాష్ట్ర అటవీ భూమిశిస్తు చట్టం, (4) బెటర్మెంట్ లెవీ, (5) లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించడం.

ఆ సమావేశానికి సభ్యులందరూ, ప్రత్యేక ఆహ్వానితులు హాజరు కావాలని, ఏప్రిల్ మొదలుగా విజయవాడ ఏలూరు రోడ్డులోని జిల్లా స్వతంత్రపార్టీకి తెలియ చేయాలని శ్రీ లచ్చన్న విజ్ఞప్తి చేశారు.

జాక్ రూబీకి బెయిల్ నిరాకరణ

సాక్షుల సోదాసందర్భంలో ఒక నర్తకి అరెస్టు

డల్లాస్, డిసెంబరు 24:— కెన్నెడీని హత్య చేసినట్లు ఆరోపించబడిన హార్వే ఓస్వాల్డ్‌ను రివాల్వర్‌తో కాల్చిచంపిన జాక్ రూబీని బెయిల్ మీద విడుదల చేయడానికి కోర్టు నిరాకరించింది.

బెయిల్ దరఖాస్తుపై విచారణ సందర్భంలో పోలీసులు నిన్న 'లిటిల్ లిన్' అనే ఒక నర్తకిని అరెస్టుచేశారు. ఆమె వయస్సు 19 సంవత్సరాలు. జాక్ రూబీ నిర్వహిస్తున్న నైట్‌క్లబ్‌లో ఈమె నర్తకిగా పనిచేస్తున్నది.

విచారణ సందర్భంలో పోలీసులు సాక్షులను సోదాచేస్తుండగా ఈమె వద్దనున్న చేతిసంచిలో ఒక పిస్తోల్ దొరికింది.

పిస్తోల్ ఒక రుమాలులో చుట్టబడిఉన్నదట. పిస్తోల్ తీసుకురావడానికి కారణం ఏమిటని పోలీసులు ప్రశ్నించగా ఆమె ఏట్టి సమాధానం చెప్పలేదు.

ఈ నర్తకి పూర్తిపేరు కారెన్ లిన్ బెనెట్. జాక్ రూబీ ఆస్వాల్డ్‌ను హత్యచేసిన రోజున పత్రికా విలేఖరులతో ఈమె ఫోర్ట్‌వర్త్‌లో తాను నివసిస్తున్నానని, తాను నివసిస్తున్న ఇంటికి రూబీ అద్దె చెల్లిస్తున్నాడని చెప్పిందట.

బెయిల్ దరఖాస్తు విచారణకుగాను జాక్ రూబీని చేతికి సంకెళ్ళువేసి కోర్టుకు తీసుకువచ్చారు. బెయిల్ దరఖాస్తు త్రోసిపుచ్చబడింది.

'పంచాయతీలు స్వశక్తిపై నిలబడాలి'

రాజేంద్రనగర్ శిక్షణ కేంద్రంలో డాక్టర్ చెన్నారెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబరు 24:— పంచాయతీలు తమ స్వశక్తిపై తాము నిలబడేందుకు ప్రయత్నించాలనీ, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక గ్రాంట్లమీద ఆధారపడకూడదనీ, ప్లానింగ్ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాజేంద్రనగర్ అధ్యయన కేంద్రం శిక్షకుల నుద్దేశించి ప్రసంగిస్తూ, స్థానిక సంస్థలు తమ అవసరాలకు తగిన వనరులను అన్వేషించాలని డాక్టర్ చెన్నారెడ్డి కోరారు.

పంచాయతీ పాలనలో కార్యకర్తలకు విస్తృత శిక్షణ ఇవ్వవలసిన అవశ్యకత ఎంతైనా కలదన్నారు. రెవిన్యూశాఖకు చెందని బి. డి. ఓ లు జిల్లా పరిషత్తులు, సమితుల కార్యదర్శుల కోటాను పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడించారు.

ప్రిన్సిపాలు ఇన్‌చార్జి—శ్రీ కె. అంకెగౌడ స్వాగతం చెప్పారు.

ఈ కేంద్రంలో 62 మంది శిక్షకులు శిక్షణ పొందుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన అభ్యర్థులు ఇక్కడ శిక్షణ పొందారు. ఇందులో ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లు బి. డి. ఓ. లు, ఇతర జిల్లా అధికార్లు, సమితి అధ్యక్షులు, విస్తరణాధికారులు ఉన్నారు.

సర్పంచ్ శ్రీ ఎస్. ఆర్. వి. జి. నరసింహారావు అభినందనలు తెలిపారు.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ స్థానిక సలహాసంఘాలు

హైదరాబాద్, డిసెంబరు 24:— ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ప్రాంతీయ బోర్డు తృతీయ సమావేశం నేడు ఇక్కడ జరిగింది.

విజయవాడ, కాకినాడ, చిట్టివలస, వరంగల్ సిర్పూర్, ఆదోని పట్టణాలలో స్థానిక సలహా సంఘాలు ఏర్పాటు చేయడానికి నేటి సమావేశం నిర్ణయించింది.

నేటి సమావేశానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగుల స్థాయి పెంపుదల

ఆంధ్రప్రాంత ఉద్యోగుల సభలో శ్రీ మిశ్రా ప్రకటన

విజయవాడ, డిసెంబరు 24:— సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న డిప్యూటీ సూపరింటెండెంట్ల హోదాను రెండవతరగతి ఆఫీసర్ల హోదాకు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి, సెంట్రల్ ఎక్సైజ్, సెంట్రల్ రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. మిశ్రా నేటి ఉదయం ఇక్కడ వెల్లడించారు.

శ్రీ మిశ్రా ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం ద్వితీయ వార్షిక సభలను ప్రారంభించారు. ఈ సభలకు సుమారు 350 మంది ప్రతినిధులు హాజరైనారు.

సెంట్రల్ ఎక్సైజ్ (హైదరాబాద్) కలెక్టరు శ్రీ ఆర్. సి. మెహ్రా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మం స్వాగతం చెప్పారు.

శ్రీ మెహ్రా తమ అధ్యక్షప్రసంగంలో ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల కష్టసుఖాలను, ఇబ్బందులను శ్రీ మిశ్రా బాగా ఎరిగివున్నవారనీ, అందుచేత ఆయన ఉద్యోగుల ఇబ్బందులను సత్వరంగానూ, సవ్యంగానూ పరిష్కరించగలరనీ అన్నారు. ఇందుకు ఉద్యోగుల బాధ్యత కూడా ఎంతో కలదని ఆయన అన్నారు. పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసుల వల్ల ఉద్యోగులకు కొన్ని సదుపాయాలు లభించగలవనీ, ఆ సహాయాలుచేసే అవకాశం ఇవ్వవలసిందనీ ఆయన కోరారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ వి. కుటుంబరావు ప్రసంగిస్తూ, సెంట్రల్ ఎక్సైజ్ పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులలో కొన్నింటిని ప్రస్తావించి సబ్‌ఇన్‌స్పెక్టర్లను ఇన్‌స్పెక్టర్లుగా తీసుకోవాలని కోరారు. పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులను ఆయన మొత్తంమీద మెచ్చుకున్నారు. సిపాయిలకు కొన్ని తృతీయశ్రేణి ఉద్యోగాలు రిజర్వుచేయమని కోరారు.

శ్రీ ఆర్. ఎస్. మిశ్రా సభను ప్రారంభిస్తూ, సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య అనుబంధ ఉద్యోగులవంటివారన్నారు. దేశంలో మొత్తం 33 వేల మంది సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగులు రోజూ రెండున్నరకోట్ల రూపాయల వంతున ఎక్సైజ్ పన్నులను వసూలు చేస్తున్నారని, తంతితపాలాశాఖ పోలీసుశాఖ వలె ప్రాంతాలలో కూడా సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు పనిచేస్తూ వున్నారని అన్నారు. సెంట్రల్ ఎక్సైజ్ శాఖ వసూలుచేసే పన్నులన్నీ వినియోగదారుడి వద్దనుంచే వసూలు అవుతున్నాయనీ, అందుచేత ఎక్సైజ్ అధికారులు ప్రజలతో ఎక్కువ సన్నిహితంగా వుండాలనీ, వారికి సంఘంలో అత్యున్నత హోదాకలదని శ్రీ మిశ్రా వివరించారు. ఏ పథకమైనా విజయం సాధించడానికి ప్రజల సహకారం అవసరమన్నారు. ఆకాశరామన్న ఉత్తరాలను ఖాతరుచేయరాదని, ఉద్యోగులు అడిగిన కోర్కెను ఆయన త్రోసిపుచ్చుతూ వాటిలో చాలావరకు దురుద్దేశంతో వ్రాసినవే అయివున్నా వాటికి కొంత పాత్ర వున్నదనీ తమపై అధికారులపై తగిన కారణాలు లేకుండా 'అపనిందలు' మోపడం దురుద్దేశంతో కూడిన ఆకాశరామన్న ఉత్తరాలవంటివే వన్నారు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల జీతాల మార్పు చేయాలన్న కోర్కె ప్రస్తావించి పునర్వ్యవస్థీకరణ సంఘం ఆ విషయాన్ని పరిశీలించలేదనీ, ఆ సమస్య ఆ సంఘం పరిశీలించవలసిన విషయాలలో లేదనీ ఆయన అన్నారు. పైమేస్కేలు, జీతాలు మొదలైన సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకురాగలమని హామీ ఇచ్చారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. మూర్తి నివేదికను సమర్పించారు.

శ్రీయుతులు ఎమ్. చిదానందరావు, ఎస్. వి. సుబ్బారావుగారలు ప్రసంగించారు. శ్రీ డి. ఎస్. ఆర్. ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్

జనవరి 1 నుండి సింగరాయకొండ స్టేషన్‌వద్ద ఆగుతుందని ప్రకటన

మద్రాసు, డిసెంబరు 24:— మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ వెళ్ళేటప్పుడు, ఢిల్లీనుండి వచ్చేటప్పుడు కూడా 1964 జనవరి 1 వ తేదీనుండి సింగరాయకొండ స్టేషన్‌వద్ద ఆగుతుందని దక్షిణ రైల్వే పత్రికా ప్రకటన ఒకటి తెలియజేసింది.

సింగరాయకొండ రైల్వేస్టేషన్ విజయవాడ మద్రాసు లైనులో ఉన్నది.

సాహిత్య అకాడమీకి అభ్యుదయరచయితల సంఘం ప్రతినిధి

విజయవాడ, డిసెంబరు 24:— ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈమధ్య యిచ్చట శ్రీ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సంఘప్రతినిధిగా శ్రీ తుమ్మల వెంకటరామయ్య సమావేశంలో ఎన్నుకోబడ్డారు.

గుంటూరులో అభ్యుదయ రచయితల వార్షిక సభను జరపడానికి ఏర్పాటులు కావించవలసినదిగా శ్రీ కె. వెంకటేశ్వరరావు ... సమావేశం తీర్మానించింది.

కళాశాలలలో నిర్బంధ సైనిక శిక్షణకు రు. 19 కోట్లు వ్యయం

ఈ ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నవట

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— యువకులైన కళాశాల విద్యార్థులకుగాను ఏర్పాటు చేయబడిన నిర్బంధ సైనిక శిక్షణ పథకంక్రింద జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో దాదాపు రు. 19 కోట్ల వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నట్లు తెలుస్తున్నది.

ఈ రు. 19 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం వాటా రు. 12.41 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాల వాటా రు. 6.77 కోట్లు ఉంటుంది. దేశంలోవివిధరాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకుచెందిన 2400 కళాశాలలలో నిర్బంధ సైనిక శిక్షణ పథకం అమలు జరుపబడుతున్నది. శిక్షణపొందుతున్న విద్యార్థుల సంఖ్యసుమారు 9లక్షల25వేలదాకా ఉంటుంది.

ఈ విషయంలో అన్ని రాష్ట్రాలలోకీ ఉత్తరప్రదేశ్ అగ్రగామిగా ఉన్నది. అక్కడ 567 కళాశాలలలో నిర్బంధ సైనిక శిక్షణ ఇస్తున్నారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో 295, మహారాష్ట్రలో 276, మద్రాసులో 190, గుజరాత్‌లో 164, పంజాబ్‌లో 148, మధ్యప్రదేశ్‌లో 136, కేరళలో 119, కళాశాలలలో నిర్బంధ సైనిక శిక్షణ ఇవ్వబడుతున్నది. బీహార్‌లో 83, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్ లలో 31, అస్సాం, మణిపూర్, త్రిపుర, నేఫా, నాగాల్యాండ్‌లలో 71, మైసూర్‌లో 92, ఆంధ్రప్రదేశ్‌లో 93, ఒరిస్సాలో 43, రాజస్థాన్‌లో 77, జమ్మూ—కాశ్మీర్‌లో 25 కళాశాలల నిర్బంధ సైనిక శిక్షణ అమలుపరుస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్బంధసైనిక శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య 1,53,000 అనగా దేశం మొత్తం మీద సంఖ్యలో ఇది సుమారుగా 1/6 వంతు.

హైదరాబాద్, డిసెంబరు 24:— రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీమతి హనుమంతరావు, రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీమతి రామచంద్రారెడ్డి నిన్నఉదయం గవర్నర్ శ్రీనగేశ్‌ను, శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్‌ను సందర్శించారు.

క్షుద్బాధ నివారణకు మానవతా దృష్టి అవసరం

పోప్ క్రిస్మస్ సందేశం

వాటికన్‌సిటీ, డిసెంబరు 24:— ప్రపంచాన్ని ఆందోళనపెడుతున్న ప్రమాదకరమైన ఆకలిసమస్యను పరిష్కరించడానికి సంతాన నిరోధంవంటి మార్గాలే శరణ్యమని కొందరు సూచిస్తున్నారని, ఇటి పరిష్కారమార్గాలు ప్రమాదకరమైన ఆకలి సమస్యకంటె ఎక్కువ ప్రమాదకరమేకాక, క్రైస్తవమత సిద్ధాంతాలకు సంప్రదాయాలకు పూర్తిగ విరుద్ధమైనవని, ఆధునిక సాంకేతిక విజ్ఞానమభివృద్ధిచెందిన ఈ యుగంలో ఆకలిసమస్యను పరిష్కరించుకొనడానికి అవకాశంకలదని, పోప్‌పాల్, క్రిస్టమస్ పండుగల సందర్భంగా సందేశమిస్తూ ప్రకటించారు.

ప్రపంచంలో క్షుద్బాధను నివారించగలశక్తి ఈనాడు ఆధునిక ఉత్పత్తి సాధనాలకు కలదని, వాటిని వినియోగించుకొని, ఆకలి సమస్యను పరిష్కరించడానికి బదులు అదుపుపంక్తినికూర్చుని భుజించే ప్రాణుల సంఖ్యను తగ్గించడానికి కొన్ని అక్రమ మార్గాలను కొందరు సూచిస్తున్నారని, మా ఎప్పుల సంఖ్యను తగ్గించాలనే సిద్ధాంతం మానవపతితకు, క్రైస్తవమతానికి వ్యతిరేకమైనదని, నాగరికతకు విరుద్ధమైనదని ఆయన తమ సందేశంలో అభిభాషించారు.

దివ్యలోకానికి తాను సాగిస్తున్న యాత్ర అన్వేషణతో, ఆశాభావంతో కూడుకొనివున్నదని, మన యాత్రలు ప్రధానంగా మతసంబంధమైనవని, ప్రేమతో వినయంతో ప్రార్థనలు జరగాలని ఆయన వక్కాణించారు.

కాలికట్, డిసెంబరు 24:— కేంద్ర హోంశాఖ ఉపమంత్రిణి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ మద్రాసునుంచి నేడిక్కడికి విచ్చేశారు.

శ్రీమతి చంద్రశేఖర్ రేపు ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవులను సందర్శించడానికి వెడతారు.

నెల్లూరునుండి మద్రాసుకు బియ్యం సరఫరాపై నిర్బంధాలు తాత్కాలికం

కేంద్రమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— నెల్లూరు నుండి మద్రాసుకు బియ్యం రవాణాచేయడంపై విధించబడిన నిర్బంధాలు కేవలం తాత్కాలికమైన చర్యలని, బియ్యం నిల్వలు ఇంకా పుష్కలంగా లభించగానే ఈ నెలాఖరుకల్లా ఈ నిర్బంధాలు తొలగించబడవచ్చుననే తాము ఆశిస్తున్నామని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ తెలియజేసినట్లు విశ్వసించబడుతున్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ టి. యస్. పట్టాభిరామన్, కేంద్రమంత్రిని కలుసుకుని నెల్లూరునుండి మద్రాసుకు బియ్యం రావడంపై నిర్బంధాలు విధించినందున మద్రాసు నగరంలో బియ్యం సరఫరాకు చాలా ఇబ్బంది కలిగిందని చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రతి పౌరుడూ మాతృభాష హిందీ అభ్యసించాలి

కర్నూలు సభలో శ్రీ మురార్జీ దేశాయ్ సూచన

కర్నూలు, డిసెంబర్ 24:— ప్రతి భారతీయ పౌరుడు సాధ్యమైనంత త్వరగా మాతృభాషనూ, హిందీని నేర్చుకొనితీరాలని నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ మురార్జీ దేశాయ్ వక్కాణించారు.

సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో కలిసి శ్రీమురార్జీ శ్రీశైలం వెడుతూ కర్నూలుకు వచ్చారు. జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, కర్నూలు మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. రామయ్య వారికి స్వాగతపత్రాలను సమర్పించారు.

సభలో హిందీలో శ్రీ మురార్జీ ప్రసంగించడానికి ఉపక్రమించగానే, కొంత అలజడి ప్రారంభమైనది. లోకసభ సభ్యురాలు శ్రీమతి యశోదారెడ్డి, ఆయన ప్రసంగాన్ని అనువదించబూనుకపోయేటప్పటికి అల్లరి మరింతగా పెరిగింది. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మురార్జీ ఇంగ్లీషులో ప్రసంగించడానికి ప్రారంభించారు. శ్రీ సిద్దారెడ్డి ఆయన ప్రసంగాన్ని అనువదించారు.

ప్రజలు హిందీ నేర్చుకోవడం అవసరమని, చట్టబద్ధంగా హిందీని నేర్చుకోవాలని ప్రజలను బలవంతాన ప్రభుత్వం కోరడంలేదని, ఆ విషయాన్ని ప్రజలకే వదిలారని, అయితే దేశాన్ని పటిష్టంచేయడానికి త్వరలో హిందీని నేర్చుకోవడం ముఖ్యమని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

నాగారాష్ట్రంలో 12మంది పోటీలేకుండా ఎన్నిక

కొహిమా, డిసెంబరు 24:— నాగారాష్ట్ర శాసనసభకు మొత్తం 12 మంది పోటీ లేకుండా ఎన్నిక అయ్యారు. ఇక మిగిలిన 28 స్థానాలకు ఎన్నికలు జరుగవలసి ఉంది.

పోటీలేకుండా ఎన్నికయినవారిలో ముఖ్యమంత్రి శ్రీ పి. షైలోఅవో, మరి యిద్దరు మంత్రులు ఉన్నారు.

పెక్కు పట్టణాలలో గృహవసతిసౌకర్యాలు

గృహనిర్మాణబోర్డు కాలనీలను ఏర్పాటుచేయదలచిందని చైర్మన్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 24:— విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, నెల్లూరు, నిజామాబాద్, బోధన్, సిర్పూర్ మొదలగు అనేక పట్టణాలలో గృహనిర్మాణ కాలనీలను బోర్డు ఏర్పాటు చేయదలచిందని నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు చైర్మన్ శ్రీ ఎమ్. ఎమ్. బేగ్ తెలియజేశారు.

వరంగల్, విశాఖపట్టణాలకు ప్రప్రథమంగా ఈ కార్యక్రమాలను విస్తరింప జేస్తున్నారని మా విలేఖరికి శ్రీ బేగ్ చెప్పారు.

ఇక్కడ ఆసిఫ్ పేట సమీపాన నిర్మించే సంజీవరెడ్డి నగర్ రెండవ దశకు రు. 30 లక్షలను బోర్డు మంజూరు చేసిందని శ్రీ బేగ్ తెలియజేశారు. త్వరలో అక్కడ రెండు వందలకుపైగా ఇంకా ఇళ్ళు నిర్మిస్తారని చెప్పారు.

హైదరాబాద్‌లోని గృహనిర్మాణ కాలనీలలో జరిగే పనిని కేంద్ర పి. డబ్ల్యు. డి. సూపరింటెండెంటు ఇంజనీర్, మహారాష్ట్ర హౌసింగ్‌శాఖ కమిషనర్, మద్రాసు హౌసింగ్ బోర్డు చైర్మన్, పంజాబ్ హౌసింగ్ శాఖ అధికారులు పరిశీలించి మెచ్చుకున్నారని, హైదరాబాద్‌లోని తక్కువ ఖర్చుతో కట్టే గృహనిర్మాణ పథకం వారిని చకితులను చేసిందని ఆయన అన్నారు.

హౌసింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్. ఎస్. ఖాద్రి గృహనిర్మాణాలు జరుగుతున్న తీరును వివరించారు.

మేయర్ శ్రీ బనార్సీలాల్ గుప్త నేడిక్కడ కొన్ని కాలనీలను సందర్శించి, అక్కడ జరిగే కృషిని ప్రశంసించారు.

బొంబాయి, డిసెంబరు 24:— రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న సాయంత్రం ఇక్కడనుంచి ఒక ప్రత్యేక విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్లారు.

త్వరలో తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి వెల్లడి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 24:— ... పంటల నిమిత్తం 1964 ఏప్రిల్ 15 వరకూ కర్నూలు — కడప కాల్వలో నీరును వదలడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, నీటిని దుర్వినియోగపర్చే రైతులపై పెద్ద ఎత్తున పెనాల్టీని విధించగలమని ఆదివారం ఒక గ్రామంలో వీధి దీపం ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి తెలియచేశారు.

తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు త్వరలో అమలుపర్చ బడగలదన్నారు.

చాగలమర్రి, ప్రొద్దుటూరులో విద్యుచ్ఛక్తి సబ్—స్టేషనుల నిర్మాణం పనిని త్వరలో ప్రారంభించగలమన్నారు.

సమితి హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు భవనానికి కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సభకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ బసిరెడ్డి అధ్యక్షత వహించారు.

మా 2,000,000 వ విశ్వాసకరమైన వోటు



అతి వేగంగా సగంకాలంలో రెండవ పదిలక్ష బైసికిళ్లు!

డిసెంబరు 18, 1963 తేదినాటి మధ్యాహ్నము, మా ఫ్యాక్టరిలో 20వ లక్ష బైసికిల్ తయారైంది... పనితనంలో, సాంకేతిక నైపుణ్యంలో ప్రపంచప్రఖ్యాతిగన్న హెర్క్యులిస్ మరియు ఫిలిప్స్ బైసికిళ్ల క్షమాహైశిష్ట్యానికి ఇది విశ్వాసకరమైన మీ 20వ లక్ష వోటు. ఈ రెండవ పదిలక్ష తయారుచేయడానికి మొదటి పదిలక్షకన్న సగంకన్న తక్కువ కాలమే పట్టింది. ఈ విషయం ఈ పట్టీ తెలియజేస్తుంది.



మీకు కృతజ్ఞులము: మా ఫ్యాక్టరీలో పనివారల విసువులేని సహకారోద్యమము మీ సుహృద్భావము లేనివాడు ఈ లక్ష్యమును సాధించియుండెడివారము కాము. మీ అవిరళ ఉత్సాహంతో అతి పొదుపుగా తక్కువ ఖరీదులో, అనేక యేళ్లపాటు వ్యక్తిగతమైన ట్రాన్స్‌పోర్టు సాదనమును లభింపజేయుటకు అనేక లక్షలకొలదీ బైసికిళ్లను తయారుచేస్తాము.

హెర్క్యులిస్ & ఫిలిప్స్ బైసికిళ్లు

తయారుచేయువారు: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు-53

1 నుంచి 250 హెచ్. పి. ఎలెక్ట్రిక్ మోటార్లు,
పంపింగ్ సెట్లు
హాజరు స్టాకునుంచి లభిస్తున్నవి.



వివరములకు:
కీస్టోన్ ట్రేడింగ్ కంపెనీ,
ఇంజనీర్ హౌస్, 86. అపోలో వీధి,
పో బాక్సు నం 599, బొంబాయి-1.

పూర్తిగా కడిగివేయునది! ISI
క్వింక్
వాషబుల్ రాయల్ బ్లు
ఇది ఒక్కటే సాల్వ్-x గల సిరా — మీరు వ్రాయుచుండగా మీ పెన్ను శుభ్రపరచును.
పార్కర్ పెన్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 33
ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్ తయారీదారులు ది పార్కర్ పెన్ కంపెనీ తయారీ

పాండర్స్
ఓమం కర్పూరం
కడుపునొప్పి
అజీర్ణమునకు
అమోఘ చికిత్స
లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లి.
మద్రాసు-2.

క్రాస్టోఫిన్ కంపెనీ వారి
దగ్గు బిళ్ళలు
దగ్గులకు బ్రాంకైటిస్, గొంతుమంటకు, రొమ్ము మరియు ఊపిరితిత్తుల బాధలకు. ఈ బిళ్ళలవల్ల రాత్రిళ్ళు సుఖనిద్ర నిశ్చయంగా చేకూరగలదు. ఆహ్లాదకరమైన రుచిగలది.
కెమిస్టులవద్ద జనరల్ మర్చంట్లవద్ద లభించును.
క్రాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
వొర్లి, బొంబాయి—18.

ఎంతో రుచిగా ఉంటుంది
లాక్టవిటా
లాక్టవిటా ఎంతో రుచిగావుండే ఆదర్శమైన ఆహార పానీయం.
ఇది పుష్టికరమైనదేకాక, ఆరోగ్యమును పెంపొందించి, హాయిగా నిద్రపట్టించును.
VITALONE RESEARCH INSTITUTE PRIVATE LTD MADRAS-21



రిన్‌టాన్
తాంబూల మాత్రలు
వడిశము, కఫము,
అజీర్ణము, వినిని, హరింపు;
శ్రేష్ఠమైన సువాసన గలవి……
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేలు
సీజన్ టికెట్లుకలవారి కెల్లరకును ముఖ్యమైన భోగట్టా

★★ నెలసరి, మూడునెలల సీజన్ టిక్కెట్లు ఇప్పుడు నిర్ణయించబడిన పద్ధతిన్ని పొందుపరచి ఒకనెలగాని, మూడునెలలుగాని అమలులో ఉండుటకు లభిస్తున్నవి. ఈ టిక్కెట్లను వాటి ఆరంభపు తేదీకి రెండురోజులు ముందుగ కొనుక్కోవచ్చును.

★★ ప్రయాణికులకు గుర్తుచేయునదేమన, 1—12—63 తేదీను, అటుపిమ్మట జారీచేయబడిన నెలసరి సీజన్ టిక్కెట్లు విషయమున కొనరు overlap ఉండదు గనుక టిక్కెట్లు సకాలమున కొనుక్కొనవలెను. 1963, అక్టోబరులో జారీచేయబడిన మూడునెలల సీజన్ టిక్కెట్ల విషయంలో మాత్రము 1964, జనవరిలో మూడురోజుల కొనరు అనుమతించబడును.

★★ 31—12—63 తో తీరిపోవు నెలసరి సీజన్ టిక్కెట్లు కలవారు తమకును, ఇతర ప్రయాణికులకును అసౌకర్యము నివారింపబడగలట్లు 64 జనవరి నెలకు తమ సీజన్ టిక్కెట్లను 30—12—63 లేక 31—12—63 తేదీనవే కొనుక్కొన ప్రార్థితులు. 63 డిసెంబరు నెలకు జారీచేయబడి తీరిపోయిన నెలసరి సీజన్ టిక్కెట్లు గేట్లవద్ద టికెట్టు కలెక్టర్లకు ఇచ్చివేయబడవలెను.

★★ 31—12—63 వరకు అమలులోఉండు మూడునెలల సీజన్ టిక్కెట్లు కలిగినవారు 64 జనవరితో ఆరంభమగు మరుసటి మూడునెలలకు తమ సీజన్ టిక్కెట్లను 1—1—64 నుంచి 3—1—64 లోపల ఏ తేదీనయినను రెన్యూ చేసికొనవచ్చును. మూడునెలల సీజన్ టిక్కెట్లు రెన్యూ చేయించే నిమిత్తం, డిపాజిట్లు మినహాయించి మిగతా అసలు ఛార్జీ మాత్రము చెల్లించవలెను. ప్రయాణికులు తమకును సీజన్ టిక్కెట్లు కలిగిన ఇతర పెక్కువ్ల వారికిని అసౌకర్యము నివారింపబడుటకు తమ మూడు నెలల సీజన్ టిక్కెట్లను పిర్లెనంతవరకు కడపటి తేదీన, అనగా 3—1—64 న రెన్యూ చేసికొనవలసినదిగ ప్రార్థితులు.

★★ మూడునెలల సీజన్ టిక్కెట్లు కలిగి వాటిని రెన్యూచేయుకోరనివారు డిపాజిటును రీఫండు పొందవచ్చును. అయితే, అట్టివారు తమ టిక్కెట్లను బుక్కింగ్ కౌంటర్లవద్ద 1—1—64 దాటకుండ సరెండరు చేయవలెను.

ఇంకను ఎట్టి వివరణమైనను కావలసియుండుచో దయచేసి మీ సమీపమునగల స్టేషన్ మాస్టరును చూడండి.

ప్రయాణికుల సహకారము అర్థింపబడుచున్నది.

చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంట్, చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంట్,
ఆగ్నేయ రైల్వే. తూర్పు రైల్వే.

రేడియో

గురువారం - డిసెంబరు 26
శక 1885 పుష్య 5

హైద్రాబాద్ - ఎ 405.4 మి

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈ మానవు పాట, 7—30 లలిత సంగీతం కె.లలిత, 7—45 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళె, 8—15 విజయవాడవలె, 8—30 విజయవాడవలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము క్రిస్మస్ పాటలు జయంతి, 1—30 విహారిక: వాద్యచిత్రం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్‌బి వలె, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—40 విరామ సంగీతం, 8—45 ఎల్. రాయన్న క్లారినెట్, 9—30 సంగీతోత్సవం, 10—35 హైదరాబాద్ బి వలె, 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి 89.42 మి

ఉదయం. 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 రామాయణ కథ, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 వి ఎస్. అనంతరావు వీణ, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, వి. ఎస్. అనంతరావు వీణ, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతోత్సవం, 9—25 వివిధ సంగీతం, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10—30సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1మి

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా, 7—15 చతురంగం, 7—30 ఎల్. మాధామణి, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 కె. కన్నన్: వేణువు. మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం-శిల్పవైభవము, 12—20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఎల్. మాధామణి, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణసూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, కర్షకుడు బుర్రకథ, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతో త్సవం, 8—40 లలిత సంగీతం, 9—25 లలిత సంగీతం, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము మహారాజా రంజిత్ సింగ్, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 418.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 జి. లక్ష్మీనారాయణన్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి స్త్రీల కార్యక్రమము 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 కె. వి. ముత్యాలు: నాదస్వరం 8—15 గీత మంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 టి. వి. నమశ్శివాయం, (9—30 నుండి 10—30 వరకుషార్ట్‌వేవ్‌పై గూడా), 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎవలె. మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 5—30 క్రిస్మస్ పాటలు, 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 వేణువు, క్లారినెట్. నిలయవిద్వాంసులు, 7—30 సంగీతోత్సవం, 9—30 మద్రాస్ ఎ వలె, 10—35 మద్రాస్ ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

మహాశివరాత్రికి
రామేశ్వర యాత్ర
కన్యాకుమారి, నీలగిరి, శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల శృంగేరి పీఠం. గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, బ్రహ్మంగారి మఠం, మహానంది, శ్రీశైలం వగైరా 54 క్షేత్రములు:
35 రోజులు: రూ. 200/-లు
వివరములకు:
సీతారామ యాత్రా స్పెషల్,
తిరుపతి చిత్తూరు జిల్లా.

నీటా
మంచి
ప్రెస్
బటన్‌లకు
పెట్టిన
పేరు.
NITA
నీటా
మీకు విశ్వసించదగిన పేరు.
వర్తకులు, ప్రైమూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ లకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సా దర్మచంద్ లీమాజీ
13. నారాయణముదలి వీధి, మద్రాసు-1
ఉత్పత్తిదారులు:
సిడిల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
శెట్టి పోస్టు, నీలగిరి, దక్షిణ ఇండియా.
SOMC-378

ప్రదేశనాటక అకాడమీ సభ్యుల నియామక విధానం

ప్రజాస్వామ్య సిద్ధాంతానికి విరుద్ధమని విమర్శ

రాజమండ్రి, డిసెంబరు 22— ఆంధ్రప్రదేశ్ సంగీత సభాకార్యకర్తల చతుర్థ సమ్మేళనం నిన్నయిక్కడ శ్రీ వింజమూరి శ్రీనివాసాచారి (గుంటూరుప్లీడరు) అధ్యక్షతను జరిగింది శ్రీ యరమూరి మల్లికార్జునరావు సభను ప్రారంభించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని 25 సంగీత సభలనుంచి ప్రతినిధులు పాల్గొన్నారు

అనంతరం "ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి ఇప్పుడు కేటాయిస్తున్నసొమ్మును రెట్టింపుచేసి ప్రభుత్వమే సంగీతానికి నాటకానికీ, సరిగానసంగదానికిసంగదీనికి, ఖర్చుయ్యేలా చెయ్యాలి కళాకారులకు రైల్వేకన్సెషన్ ఇచ్చేపద్ధతిని వెంటనే పునరుద్ధరించాలి. పద్మశ్రీ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడును ఆస్థానగాయకుని గానియమించాలి ఆంధ్రప్రదేశ్ సంగీతనాటకఅకాడమీ జనరల్ కౌన్సిలులో ఎన్నికైన సభ్యులకంటె నామినేటెడ్ సభ్యులసంఖ్య ప్రస్తుతం హెచ్చుగా ఉన్నందున ఇది అప్రజాస్వామికంగనక ఎప్పుడూ అకాడమీ కౌన్సిలులో ఎన్నికైన సభ్యులసంఖ్య హెచ్చుగా ఉండేట్టు చూడాలి. కాకినాడలో గాని రాజమండ్రిలో కాని ఎంట్రన్సు మరియుసర్టిఫికెట్టు పరీక్షా కేంద్రాన్ని ఒకటి ప్రభుత్వం నెలకొలపాలి' అనేతీర్మానాలు సమావేశంలో జరిగాయి.

కర్నూలు లలితకళాసంఘంపెద్ద శ్రీ ఎన్. వి. వెంకటరంగ అయ్యంగారి అకాలమరణానికి సమావేశం సంతాప తీర్మానం చేసింది

అనంతరం నూతనసంవత్సరానికి ఈ క్రింది నూతన కార్యనిర్వాహకవర్గం ఎన్నికయింది:

శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి. (తాడేపల్లిగూడెం) అధ్యక్షుడు, శ్రీ ఎం. విరరాఘుదాసుపంతులు (విజయనగరం) ఉపాధ్యక్షుడు, శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి (రాజమండ్రి) ప్రధానకార్యదర్శి—కోశాధికారి, శ్రీ పొంచా వరపువరప్రసాదరావు (ఒంగోలు) సహాయకార్యదర్శి, శ్రీయుతులు వింజమూరి శ్రీనివాసాచారి (గుంటూరుప్లీడరు), ముసునూరి శ్రీరామమూర్తి (కాకినాడ), ఎస్. ఆర్. వి. సత్యనారాయణ (కొవ్వూరు) డాక్టర్ పి. హెచ్. లక్ష్మీనారాయణాచార్యులు (ఖమ్మం), కె. రంగాచార్యులు (కాకినాడ), బి.హెచ్. నరసింహమూర్తి (కోరుమిల్లి), అనసరాల కామరాజ పంతులు (రాజమండ్రి), కె. వెంకటేశ్వరరావు (భీమవరం), ముళ్లపూడి లక్ష్మణరావు (అనకాపల్లి), వందిమాడ మల్లికార్జునరావు (కాకినాడ), కార్యనిర్వాహకవర్గ సభ్యులు. (మ. వి)

వ్యవసాయోత్పత్తుల సత్వరాభివృద్ధికి కృషి

—బోర్డు నిర్ణయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:— వ్యవసాయోత్పత్తుల సత్వరాభివృద్ధికై వ్యవసాయ ఉత్పత్తి వ్యవహారాలబోర్డు అనేక నిర్ణయాలను తీసుకున్నది. కేంద్రమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ అధ్యక్షతన బోర్డు రెండవ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

వ్యవసాయావసరాలకు ట్రాక్టర్లు సమకూర్చడం, సాంద్ర వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలు సాధించిన విజయాలు, వ్యవసాయావసరాలకు సిమెంట్, ఉక్కు లభ్యవర్ధనం, విద్యుచ్ఛక్తి రేట్లు, దేశంలోని పిటివనర్ల సమగ్ర వినియోగంవంటి సమస్యలను బోర్డు చర్చించింది.

ప్రభుత్వ రంగంలో మధ్యతరహా ట్రాక్టర్ల ఉత్పత్తిని చేపట్టడం అవసరమని బోర్డు గట్టిగా అభిప్రాయపడింది. దేశంలో ట్రాక్టర్ల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచే విషయం ఉత్పత్తిదార్లతో కేంద్ర భారీ ఇంజనీరింగ్ శాఖ చర్చించాలని అభిప్రాయపడిందని తెలుస్తున్నది.

దేశంలో చాలా ట్రాక్టర్లు కావలసి ఉన్నందున, దిగుమతులను కూడా పెంచడానికి శ్రద్ధవహించాలని పేర్కొన్నారు. ఈ వ్యవహారాలను పరిశీలించాలని ఒక అధికారుల సంఘాన్ని కోరడం జరిగింది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఖాయన్, సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్ రావు, సహకార డిప్యూటీ మంత్రి శ్రీ మిశ్ర, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయారు. రాష్ట్రాలలో ప్రవేశపెట్టబడినసాంద్ర వ్యవసాయ కార్యక్రమాలు మరింతగా త్వరితగతిని అమలుపర్చడం, అదనపు ఉత్పత్తులను సాధించడానికి ప్రధాన మార్గం కాగలదని బోర్డు భావించింది.

వచ్చే ఏడు ఈ కార్యక్రమాలను మరింత మరుకుగా సాగించవలసిన అవసరాన్ని రాష్ట్రాలకు తెలియజేయడం జరిగిందని బోర్డుకు నివేదించబడింది

ఈ కార్యక్రమాల వివరాలను ప్రాంతీయ సభల సందర్భంగా అందజేయాలని రాష్ట్రాలను కోరడానికి బోర్డు నిర్ణయించింది. కొద్ది వారాలలో ఈ సభలను కేంద్ర ఆహార మంత్రి ఏర్పాటు చేయదలిచారు. మత్స్య, కోళ్ల పరిశ్రమల వంటివాటి అభివృద్ధిపట్ల, వ్యవసాయ కార్యక్రమాలపట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రాలకు వ్రాయవలసిందిగా బోర్డు నిర్ణయం కోరడం జరిగింది.

సిమెంటు కోటాల విషయంలో వ్యవసాయావసరాలకు అధికతర ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొనబడింది. ఈ విషయంలో ముఖ్యమంత్రులకు వ్రాయాలని ఛైర్మన్‌ను బోర్డు కోరింది. ప్రాంతీయ సభలలో ఈ సమస్యను చర్చించాలన్నారు.

విద్యుచ్ఛక్తి రేట్ల సమస్యను ప్రాంతీయ సభలలో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని నిర ణయించారు. ఈలోగా వ్యవసాయావసరాలకు వాడే విద్యుచ్ఛక్తికి వసూలుచేసే రేట్ల విషయం పరిశీలించాలని పరిశీలక బృందాన్ని కోరదలిచారు.

మైసూర్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ప్రధానంగా నీటివనర్లను బాగా వినియోగించుకోడానికి యత్నం జరగడంలేదని తెలియజేయబడింది. ఈ వ్యవహారాన్నంతటినీ పరిశీలించాలని బోర్డు నిర్ణయించింది.

బోర్డు తిరిగి జనవరి 20 న సమావేశమవుతుంది.

సభలు-సమావేశాలు

బిలారు అగ్రహారములోని థియొసాఫికల్ హయ్యర్ సెకండరీ పాఠశాల (బాంచి (పాత ర్యాలి సుబ్బారావుగారి స్కూలు ఆవరణలో) సాహితీ సమితి వార్షికోత్సవము 29—12—63 ఆదివారం జరుపబడును సా. గం 3 లకు కార్యనిర్వాహకవర్గ సమావేశము గం 4 లకు సర్వసభ్య సమావేశము ఈ రెండును సభ్యులకు మాత్రమే జరుగుతవి. సా. గం 5 లకుబహిరంగ సభ కార్యక్రమమునకు ఎల్లరురావచ్చును.

• • •

26—12—1963 తేదీ ఉదయం 6 గంటల నుంచి 27—12—63 తేదీ ఉదయం 6 గంటల వరకు విజయవాడ, సూర్యారావుపేటలో శ్రీ దుర్గా ఫార్మసీ ఆవరణలో శ్రీ దుర్గామల్లేశ్వర భక్త సమాజంవారు "వైకుంఠ ఏకాదశి సందర్భముగ" అఖండ దీపారాధన, యామ పూజలు, విష్ణు లక్షనామపారాయణ, సాయంత్రం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, సత్యనారాయణస్వామి వ్రతము, భజన సంకీర్తనతో "ఏకాహము" చేయుదురు. ఈ సందర్భంలో జరిగే భజన పోటీలలో నెగ్గినవారికి బహుమతులీయబడును.

వస్త్రవర్తకసంఘం కార్యవర్గం

భీమవరం, డిసెంబరు 23.— భీమవరం క్లాత్ మర్చెంట్సు అసోసియేషన్ యీ క్రింది కార్యనిర్వాహ వర్గము ఎన్నుకొంది:

శ్రీ పాలిరాజు (అధ్యక్షుడు), శ్రీ అటువర్తి మంగయ్యగుప్త (ఉపాధ్యక్షుడు), శ్రీ అటువర్తి వెంకన్నగుప్త (కార్యదర్శి), శ్రీయుతులు బొండాడ విశ్వనాథరావు, బొండాడ బంగారురాజు, మోటపల్లి వీరరాజు, బొండాడ సీతారామయ్య, ఆకుల సత్యనారాయణ (సభ్యులు).

భారతీయ శిల్పకళా చాతుర్యం ప్రపంచంలో దేనికి తీసిపోదు

హైదరాబాద్‌లో కళాశాల భవనానికి శంకుస్థాపనచేస్తూ కేంద్రమంత్రికబీర్ ఉద్ఘాటన

హైద్రాబాద్, డిసెంబరు 24:— "శిల్పకళా వ్రం మరొకదేశంనుంచి. దిగుమతిచేసుకోదానికి వీలయేది కాదు. ఒక దేశసాంప్రదాయాలు దాని శిల్పకళలో ప్రతిబింబిస్తాయి హైదరాబాద్‌శిల్పం మనోహరంగా విరాజిల్లుతున్నది. భారతదేశంలో కెల్లా హైదరాబాద్‌నగరం అతిసౌందర్యమైనది" అని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న సాయంకాలం ఇక్కడ అభివర్ణించారు.

సైఫాబాద్, శాంతినగర్‌లో ప్రభుత్వ లలితకళల, శిల్పశాస్త్ర కళాశాల నూతన భవనానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన మహోత్సవము జరిపారు. ఈ భవనానికి పదిన్నర లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

"ప్రకృతిసిద్ధంగానే కొన్ని స్థలాలు అందంగా కనుపిస్తాయి. కాని హైదరాబాద్ అతి సుందర నగరంగా నిర్మించబడినది.

1939 లో నేను ప్రప్రథమంగా హైదరాబాద్ వచ్చాను. భవన నిర్మాణంలో గోచరించిన క్రమమైన పద్ధతి చూచి ముగ్ధుడనయాను. భారతదేశం మొత్తంమీద రోడ్ల నిర్మాణ పద్ధతి ఇంత ఉత్తమోత్తమంగా ఎక్కడా కనుపించదు.

గత కొద్దిసంవత్సరాల నుంచి హైదరాబాద్ నగరంతో నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. నేను ఇక్కడికి వచ్చిన ప్రతిసారి ఏదో ఒక రమ్యమైన దృశ్యం మరింతగా నన్ను ఆకర్షిస్తూనే ఉన్నది. హైదరాబాద్ శిల్పకళలో వాస్తుశాస్త్రంలో ఒక ప్రత్యేకత ఉంది. అది ఆ నగరం సొత్తు.

భారతీయ శిల్పకళ, వాస్తుశాస్త్రం, ప్రముఖ కట్టడాలు ప్రపంచంలో నేటికీ తీసిపోవు" అని కేంద్ర మంత్రి వక్కాణించారు.

ద్వివిధ శాఖలు

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

"శిల్పకళలో రెండు సాంప్రదాయాలు హైదరాబాద్‌లో కనుపిస్తున్నాయి. ఒకటి ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం నాటిది. మరొకటి ఆంధ్ర శిల్పం. ఈ రెండు సాంప్రదాయాలను సంలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నవీన భారత నిర్మాణంలో ఇట్టి విలీనం జరిగింది. హైదరాబాద్ నగరం ఉత్తర భారతానికి, దక్షిణభారతానికి కూడలి. హిందూ — ముస్లిం సంస్కృతులు సమావేశమయేచోటు హైదరాబాద్. ఆ కారణంగా నూతన కళను, నూతన సంస్కృతిని అభివృద్ధి చేసి అభివృద్ధి చేయడానికి అనువైన ప్రదేశం హైదరాబాద్" అని రాష్ట్రమంత్రి పేర్కొన్నారు.

దేశంలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చేయడానికి గత అయిదువందల సంవత్సరాలలో ప్రొఫెసర్ కబీర్ చేసిన సేవను శ్రీ పి. వి. జి. రాజు కొనియాడారు.

హైదరాబాద్‌లో లలితకళల పరిశ్రమాభివృద్ధికి ప్రొఫెసర్ కబీర్ శ్రద్ధ తీసుకోగలరని ఆశాభావాన్ని రాష్ట్ర మంత్రి వ్యక్తంచేశారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా అతిథులకు స్వాగతం చెప్పారు. 1930 లో ప్రారంభమైన ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు పాఠశాల నేటిదశకు అభివృద్ధి చెందినదని వక్కాణించారు.

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పి. వి. బి. మూర్తి అభినందనలు తెలిపారు. కొత్త భవనానికి అయే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం, అఖిలభారత సాంకేతిక విద్యామండలి భరిస్తాయని చెప్పారు.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ సమావేశానికి హాజరయారు.

మార్వాడీ మౌల్డింగ్ ఫ్యాక్టరీ
కసర్‌హట్టా, హైదరాబాద్ (ఆం. ప్ర.)
తంతి: utensil ఫోన్: 41556.
పారిశ్రామిక విమిత్తములకు నాణ్యమైన ఇత్తడి, రాగి, సీసము రేకులు ఆర్. సి. సి. కాయిల్లకుగాను అన్ని సైజులలో రాగిరేకులు, అన్ని సైజుల అల్యూమినియం ఫోరింక్సర్కిల్‌లు భోగటాలు కోరబడుచున్నవి
A A

టెండరు నోటీసు

కృష్ణాజిల్లాలో గవర్నమెంటు వైద్యసంస్థలకు ఆహార దినుసులు, వస్తువులు వగైరా సప్లయి.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, దిగువ గవర్నమెంటు వైద్య సంస్థలకు 1—4—64 నుంచి 31—3—65 వరకు ఒక సంవత్సరంపాటు ఆహార దినుసులు, ఇతర ఆస్పత్రి సామానులు సప్లయిచేసే నిమిత్తం డూప్లికేటులో సీల్డు టెండర్లు ఆయా వైద్య సంస్థల ఆఫీసర్లచే 6—1—64 సోమవారము మ. 2 గం. వరకు తీసుకొనబడును.

1.	గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్, మచిలీపట్నం.	సూపరింటెండెంటు, గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్, మచిలీపట్నం.
2.	గవర్నమెంటు హాస్పిటల్, విజయవాడ.	ఆఫీసర్ ఇన్‌చార్జి, గవర్నమెంటు హాస్పిటల్ విజయవాడ.
3.	డిటో గుడివాడ.	ఆఫీసర్ ఇన్‌చార్జి, గవర్నమెంటు హాస్పిటల్, గుడివాడ.
4.	డిటో నందిగామ	ఆఫీసర్ ఇన్‌చార్జి, గవర్నమెంటు హాస్పిటల్, నందిగామ.
5.	డిటో నూజివీడు.	ఆఫీసర్ ఇన్‌చార్జి, గవర్నమెంటు హాస్పిటల్, నూజివీడు.
6.	డిటో అవనిగడ్డ.	ఆఫీసర్ ఇన్‌చార్జి గవర్నమెంటు హాస్పిటల్, అవనిగడ్డ.
7.	డిటో కైకలూరు.	మెడికల్ ఆఫీసర్, గవర్నమెంటు హాస్పిటల్, కైకలూరు.
8.	డిటో జగ్గయ్యపేట.	మెడికల్ ఆఫీసరు, గవర్నమెంటు హాస్పిటల్, జగ్గయ్యపేట.
9.	గవర్నమెంటు క్షయ వ్యాధి నివారణ సెంటర్, కేసరపల్లి.	మెడికల్ ఆఫీసర్, గవర్నమెంటు క్షయ వ్యాధి సెంటర్, కేసరపల్లి.

ఆహార దినుసుల షెడ్యూళ్ళు, ఇతర ఆస్పత్రి సామానులు, దిగువ తెలిపిన ప్రకారం ఏడు గ్రూపులుగా విభజించబడినవి.

1. ఆహార దినుసులు, మాంసం 2. పాలు, పెరుగు, నెయ్యి. 3. రొట్టె, బన్, బిస్కట్లు. 4 పండ్లు 5. మాంసము, కోడిగ్రుడ్లు, కోళ్లు, వెన్న వగైరా. 6. కూరగాయలు. 7. వస్, ఏరేటెడ్ వాటరు. 8. బొగ్గు, వంటచెరకు.

టెండరు షరతుల కాపీలు, ఒక్కొక్క ఆసుపత్రికి కావలసిన సామానుల షెడ్యూళ్లు రెండు టెండరు ఫారములు దరఖాస్తుమీద ఆయా ఆస్పత్రులనుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఒక్కొక గ్రూపుకు రు. 5— (అయిదురూపాయలు) కు ఒక చలాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను. పరరు సొమ్ము చెల్లించిన చలానులో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచిలోగాని, ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమకు "XXIII MEDICAL-MISCELLANEOUS." అకౌంటు హెడ్ క్రింద చెల్లించవలెను.

టెండరు ఫారము ఒక్కొక సెట్టుకు 10 న. పై. సేల్సుటాక్సు వసూలు చేయబడును. టెండరు ఫారముల సెట్టు సప్లయి చేయుటకుముందు వసూలు చేయబడును.

ఒక్కొక్క టెండరుతో 1—10—63కు తరువాతపొంది గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయించిన దాని కాపీగాని మరియు విక్రయ ఫారముతో ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను.

సాల్వెన్సీ సర్టిఫికెట్టు గ్రూపు 1 క్రింద ఆహారదినుసులకు (ఆహార దినుసులు, బియ్యం) రు. 10,000 (పదివేల రూపాయలకు) తక్కువ కాకుండను, ఇతర ఏ గ్రూపులో అయినా ఆహార దినుసులకు రు. 5000— (అయిదువేల రూపాయలకు) తక్కువ కాకుండను, లేదా ఇతర అన్ని గ్రూపులకు 2 నుంచి 7 వరకు ఆహార దినుసులకు రు. 15,000 (పదిహేను వేల రూపాయలకు) తక్కువ కాకుండను ఉండవలెను. అయితే, 30 మందిని కంటె తక్కువగాను ఆస్పత్రులకు ఈ నియమము వర్తించదు. పైన తెలిపిన సొమ్ము పరిమితి ప్రకారం లేని టెండర్లు నిరాకరించబడును.

డాక్టర్ హెచ్ ఎం. రావు, ఎం.బి బి.ఎస్., ఎఫ్ ఐ.సి ఎస్.,
సూపరింటెండెంటు, గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్,
అండ్ డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్, కృష్ణా.
Ad. 1907/63-1

కుటుంబమంతా, సౌఖ్యమునకు, అందమునకు బట్టలను ధరించుటకు…
వాళ్ళు కొనుక్కొనేవి…

రోహిత్
షర్టింగులు
సోడా లేక గీతలవి
*సాన్‌ఫొరైజ్‌డ్
రోహిత్
చీరలు…,
రవిక, ఫ్రాక్,
ఇత్యాది బట్టలు
చక్కగా నేయబడినవి
అద్భుతముగా
తయారైనవి
రోహిత్
మిల్స్
లిమిటెడ్
కొత్త మెరామెదాబాద్,
అహమ్మదాబాద్ - 8.
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్
RFY-3

నిస్వార్థసేవే విద్యావేత్తలక్షణం

ఉపరాష్ట్రపతి ఉద్బోధ

ఇండోర్, డిసెంబరు 24— త్యాగబుద్ధి, నిస్వార్థమైన సేవ, సేవాపరాయణత్వం—ఇవే విద్యావేత్త అయినవానికి ఉత్తమ లక్షణాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

అయితే ఈనాడు విద్యావేత్తలు తాత్కాలిక స్వప్రయోజనాలను ఆశిస్తూ...ఆలోచిస్తున్నారని ఆయన తెలియజేశారు. అంతగా దృష్టిలో పెట్టుకో లేదని ఆయన తెలియజేశారు. ఇక్కడ కొరియా విద్యా కళాశాలా భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ జకీర్ హుస్సేన్ ప్రసంగించారు. పూర్వకాలంలో దేవాలయాలలో, పాఠాలలో, ఆశ్రమాలలో ఇతర ప్రదేశాలలో విద్యావేత్తలు విద్యార్థులకు విద్య బోధించి, విద్యావ్యాప్తి చేసేవారు. వారు ఎలాంటి తాత్కాలిక ప్రయోజనాలను ఆశించలేదని ఆయన తెలియజేశారు.



ప్రపంచ ప్రఖ్యాతి పొందిన
విజా లాబ్ వారి
టైగర్ బామ్
నొప్పుల, పోట్లు, జలుబుల ఉపశమనమునకు

విజా లాబొరెటరీస్, మద్రాసు—5.

కావలెను: ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగ్ ఏజంట్లు కావలెను. పూర్తి వివరములతో వ్రాయండి.

క్రిస్టమస్ శుభసమయమున
మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు!

సరిక్రొత్త మోడల్‌లో "ఆల్విన్"

రిఫ్రిజిరేటరును పరిచయముచేయుటకు సంతసించుచున్నాము
44 cubic feet కెపాసిటి గలది: ఎలక్ట్రిసిటీ ఖర్చు చాల తక్కువ



మావద్ద రడీస్టాకులో దొరుకును. వెల రు 1,090 లు (పన్నులు అదనం)
'ఆల్విన్' స్పెసిక్లోట్లు 6.25 రిఫ్రిజిరేటర్ కూడ రెడీస్టాకులో దొరుకును. ధర : రూ. 1,500 (పన్నులు అదనం)

డిస్ట్రిబ్యూటర్స్ (కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరుజిల్లాలకు):
పద్మజా కమర్షియల్ కార్పొరేషన్
(H O) రాజగోపాలాచారివీధి, గవర్నరుపేట, విజయవాడ-2.
బ్రాంచి ఆఫీసుల : గుంటూరు, భీమవరం.

హ్యూలెట్స్ మిక్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

మీ వృత్తి కూర్చున్నచోటునుండి కదలనవసరం లేనిది. కాయకష్టం లేనిది అయితే మీరు తరచు జీర్ణశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్చర్ వెంటనే శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షకమైన పూతగా ఏర్పడి అందరి చిరాకు కల్గించు ఆమ్లసారములను విస్తారముచేసి ఆహారము సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

హ్యూలెట్స్ మిక్చర్ వల్లం జీర్ణాశయ బాధలు బాగా చక్కగా పనిచేస్తుంది. అధికంగా ఏరేచనాలవుతుంటే వల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్చర్ ను తీసుకోండి.

'హ్యూలెట్స్ మిక్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.
సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-1



JWT-C/H-1929

Printed and Published by S V.SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

దేశవ్యాప్తంగా గ్రామస్వరాజ్య ఉద్యమం

ప్రారంభించాలని సర్వోదయ కార్యకర్తలకు సేవాసంఘం అధ్యక్షుని ఉద్బోధ

సర్వోదయపురి, డిసెంబర్ 24 — సులభ గ్రామదాన ఖాదీకార్యక్రమాలకు, సర్వోదయ కార్యకర్తల తాలూకు శాంతిసేన కార్యక్రమాలకు మధ్య ఒక చక్కని సమన్వయాన్ని సాధించే గ్రామస్వరాజ్య ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా, భారీ ఎత్తున ప్రారంభించడానికి సర్వోదయ కార్యకర్తలు సంసిద్ధులు కావాలని అఖిలభారత సర్వసేవాసంఘం అధ్యక్షుడు శ్రీ మన్‌మోహన్ చౌధరి నిన్న ఇక్కడ తెలియజేశారు.

అఖిల భారత సర్వసేవాసంఘం వార్షిక మహాసభకు అధ్యక్షతవహిస్తూ, శ్రీ చౌధరి తమ అధ్యక్షోపన్యాసంలో పైవిధంగా తెలియజేశారు. 1969 లో భారతదేశం మహాత్మా గాంధీ శతజయంత్యుత్సవాలు జరుపుకోనున్నదని ఆయన అన్నారు. దేశంలో అనేక లక్షల గ్రామాలు గ్రామదానంగా స్వీకరించడంద్వారాను, కోట్ల కొలది గ్రామస్థులచే ఖాదీ ధరింపజేయడం ద్వారాను, ప్రతి గ్రామంలోను శాంతిసేన కార్యక్రమాలు భారీఎత్తున జరుపుకోడంద్వారాను ఈ ఉత్సవాలను మనం సముచితరీతిని జరుపుకోవలసి ఉన్నదని ఆయన వివరించారు. పూజ్యబాపూజీకి మనం ఈవిధంగా కృతజ్ఞతలు తెలుపుకోడం ఉత్తమమైనపద్ధతి అని తెలియజేశారు.

లక్షలాది గ్రామాలలో గ్రామస్వరాజ్య ఉద్యమానికి మనం పునాది వేసుకున్నట్లయితే దేశ ఆర్థికపురోభివృద్ధికి అది నిజంగా అమూల్యమైన సేవ కాగలదని శ్రీ చౌధరి వక్కాణించారు.

సులభ గ్రామదాన ఉద్యమానికి ఇప్పుడు దేశం నలుమూలలనుండి సహకారం, ప్రోద్బలం చేకూరుతున్నవని, తుదకు దేశం శక్తివంతం కావడానికి ఇది తోడ్పడగలదని ఆయన వివరించారు.

ఈ వార్షిక మహాసభకు ప్రతినిధులై తేనేమి, ప్రత్యేక ఆహ్వానితులై తేనేమి దాదాపు 400 మంది హాజరైనారు.

అఖిల భారత సర్వసేవాసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ, సంఘం కార్యకలాపాలను గురించి సంగ్రహంగా ఒక నివేదికను అందజేశారు.

శ్రీ చౌధరి తమ ప్రసంగంలో సర్వోదయ కార్యకర్తల ఖాదీకార్యక్రమాన్ని గురించి, శాంతి సేన కార్యకలాపాలను గురించి వివరించారు. చైనీస్ దురాక్రమణ ప్రారంభమైనలగాయతూ కూడా సరిహద్దులలో శాంతిసేన చక్కటికృషి చేసిందని, ప్రజలలో సదభిప్రాయాన్ని కలిగించిందని ఆయన అన్నారు. ఇండియాపై చైనీస్ దురాక్రమణను అహింసాయుతంగా ప్రతిఘటించడానికి సర్వసేవాసంఘం కార్యక్రమాన్ని రూపొందించుకున్నదని, తుదకు దీనిద్వారా రెండు దేశాల మధ్య మైత్రిని పెంపొందించగలదని ఆయన పేర్కొన్నారు.

సర్వసేవా సంఘం బహిరంగ సమావేశంలో స్వర్గీయ ప్రెసిడెంట్ కెన్నడీ స్మృతికి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం యస్ కన్నంవార్ స్మృతికి సంతాపసూచకంగా రెండు నిముషాలసేపు మౌనం పాటించారు.

భూదానోద్యమం క్రింద విరాళంగా వచ్చిన భూములు

14 లక్షల ఎకరాలు సాగుకు ఉపయుక్తం కాదట

రాయపూర్, డిసెంబరు 24 — భూదాన ఉద్యమంక్రింద సుమారు 5 లక్షలమంది ప్రజలు విరాళంగా ఇచ్చిన 41 లక్షల ఎకరాల భూమిలో దాదాపు 14 లక్షల ఎకరాల భూమి సేద్యానికి ఉపయుక్తంగా లేదని అఖిల భారత సర్వసేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ తెలియజేశారు.

సంఘం వార్షిక సమావేశంలో శ్రీ రాధాకృష్ణ తమ వార్షిక నివేదికను సమర్పిస్తూ భూములు లేనట్టి 3 లక్షలమంది ప్రజలకు 16 లక్షల ఎకరాల భూమి పంచిపెట్టబడిందని వివరించారు.

ప్రైవేటురంగం ఎదుర్కొంటున్న సమస్యలు

ప్లానింగ్ కమిషన్ చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 24 — ప్రైవేటు రంగంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సాధకబాధకాలను గురించి, నిన్న ఇచ్చట ప్లానింగ్ కమిషన్ సభ్యులు కొందరు పారిశ్రామికవేత్తలతో చర్చించారు. ఈ సమావేశాన్ని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ఏర్పాటుచేశారు.

నిర్ణయాలు కావించడానికి ప్రభుత్వ పద్ధతుల వల్ల చాల జాప్యం జరుగుతున్నదని సమావేశంలో పారిశ్రామికవేత్తలు తెలియజేశారు. సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి కూడా హాజరయారు.

ఉత్పత్తిని పెంచవలసిన అవసరం కలదని, దీనికై అదనపు వనరులను సమకూర్చుకోవాలని, అందువల్ల పన్నులు తప్పనిసరి అని, అయితే పన్నులు విధించడంవల్ల ఉత్పత్తికి దెబ్బతగలకుండా చూసుకోవాలని శ్రీ కృష్ణమాచారి వివరించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించగా, ప్రైవేటురంగం సంతృప్తికరంగా పనిచేయసట్లు తెలియవచ్చినదని, సిమెంటు, రసాయనిక ఎరువులు, అల్యూమినియం, పోతి, ఉక్కు, స్టెయిన్‌లెస్‌స్టీల్ మున్నగువని అనుకొన్నమేరకు ఉత్పత్తికాలేదని సమావేశంలో ప్లానింగ్ సభ్యులు వివరించారు.

కాస్మిక్ కిరణ పరిశోధనలో ఇండియా కృషి

అపూర్వమని రష్యన్ శాస్త్రజ్ఞుని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 — కాస్మిక్ పరిశోధనలో భారతదేశ శాస్త్రజ్ఞులు కావిస్తున్న కృషి ఉన్నతమైన ప్రమాణాలతో కూడి వున్నదని, అంతర్జాతీయ సమస్యకు విచ్చేసిన సోవియెట్ శాస్త్రవేత్తల ప్రతినిధివర్గ నాయకుడు ప్రొఫెసర్ డొబ్రొవిన్ నిన్న ఇచ్చట ప్రశంసించారు.

కాస్మిక్ కిరణాలను భూమి ఇముడ్చుకొనగల పద్ధతులను గురించి ఇండియా శాస్త్రజ్ఞులు కావించిన పరిశోధన ముఖ్యంగా ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

రోదసిలో పరిస్థితులను ఆకళించుకొనడానికి కాస్మిక్ పరిశోధనలో సోవియెట్ రష్యా, ఇండియా శాస్త్రజ్ఞులు ఒకే పద్ధతిని అనుసరిస్తున్నారని ఆయన తెలియజేశారు.

జయపూర్ మహాసభ ఉభయదేశాల శాస్త్రజ్ఞుల కృషిని గురించి ఒకరి కొకరు తెలియపరచుకొనడానికి ఉపకరించినదని, భవిష్యత్‌లో ఉభయదేశాలు ఈ పరిశోధనలో సహకరించుకొనడానికి అవకాశాలు ఎక్కువైనవని ఆయన అన్నారు.

విద్యాభ్యాసానికి అందరికి అవకాశాలు

అవసరమని కేంద్రమంత్రి శ్రీ ఛాగా ఉద్ఘాటన

బొంబాయి, డిసెంబరు 24 — దేశంలో ప్రతి విద్యార్థికి తన శక్త్యానుసారం తన అభిరుచులకు తగిన విద్యను అభ్యసించడానికి అర్హత గలదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఛాగ్లా నిన్న ఇచ్చట బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

సోషలిస్టు ప్రజాస్వామిక దేశమైన ఇండియాలో భాగ్యవంతులు, పేదలు అనే వర్గీకరణ మంచిది కాదని, పేదలకు విద్యాసౌకర్యాలు నిరాకరించరాదని ఆయన అన్నారు.

జంటనగరాలలో గోధుమ, బియ్యం పంపిణీ

హైదరాబాద్, డిసెంబరు 23 — సబ్సిడీ ద్వారా కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్ర సహకార వినియోగదార్ల సంస్థ రేపటినుంచి జంటనగరాలలో బియ్యం, పంచదార, గోధుమ లను సరఫరా చేస్తుంది. మార్కెటింగ్ సొసైటీసవాళ్య వ్యవసాయదారులనుంచి సరాసరి ఆహారధాన్యాలు కొని వినియోగదార్ల సహకార సంస్థకు సరఫరా చేస్తుంది.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి మంగళ్హాట్‌లో ఈ సంస్థశాఖను ప్రారంభిస్తూ పై విషయాలను ప్రకటించారు. నగరంలో మధ్యరకం ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతంలో ఈ ప్రాంతం వున్నది. 13,000 మందిసభ్యులుగల కేంద్రసహకార వినియోగదార్ల సంస్థకు రు 80 వేలపెట్టుబడివుంది కేంద్రప్రభుత్వం రు 25 లక్షలు సబ్సిడీ ఇచ్చింది.

ఆహారధాన్యాలతోబాటు ఈ సంస్థ ఇతర వస్తువులను కూడా అమ్ముతుంది.

శ్రీ ఎస్ ఎస్. రాఘవన్ స్వాగతంచెప్పారు. శ్రీ టి. గోవిందసింగ్ అభినందనలు తెలిపారు.

బొంబాయిలో శ్రీ నెహ్రూ కార్యక్రమం

బొంబాయి, డిసెంబర్ 24 — ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈనెల 25 వ ఇక్కడకు వస్తున్నారు. ఆయన నగరంలో రెండు రోజులు వుంటారు.

మహాత్మా ఫూలే విద్యాసంస్థ సాంకేతిక పాఠశాల భవనాలకు డిసెంబరు 25 వ ప్రారంభోత్సవం చేస్తారు. ఆమర్నాడు ఆయన జీవిత భీమా కార్పొరేషన్ సెంట్రల్ ఆఫీసు భవనాలను ప్రారంభిస్తారు. అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల 11 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తారు.

గారపాడు పంచాయతీ అధ్యక్షుని తొలగింపునకు ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబరు 24 — గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా గారపాడు గ్రామపంచాయతీ అధ్యక్షపదవినుంచి శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావును 1964 జనవరి ఎది నుంచి తొలగిస్తూ గుంటూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉత్తర్వు చేశారు.

నేడే చూడండి! మ్యాట్నీతో ప్రారంభం!!
విజయవాడ శేష్‌మహల్‌లో
సున్ హరీ నాగిన్
(రంగుల చిత్రం)
మహిపాల్, హెలెన్ ఉల్హాస్, సప్రూ
దర్శకత్వం: బాబూభాయిమిస్త్రీ
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
27-12-63 నుండి న్యూటాకీ - నెల్లూరు
SUVARNA



ఆ అధిక
తెలుపును
చూడండి!
మెక్లీన్స్
వల్లనే



ఇట్లు శోధించి చూడండి
1. మీ నాలుక కొనలో మీ పళ్లమీద తడముండి, జిగటగా అంటుకున్న పొర తగులుతున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోముండి, మీరు చవిచూసినట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం. మీ పళ్లను శుభ్రపరచుచున్నది
3. అధికశుభ్రతను గమనించండి. అధిక తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.

మెక్లీన్స్ పసుపురంగుగా వుండే పళ్లను తెల్లగా జేయును.

MTP/I/P/2-63-TL

నేడు మొదలు

విజయవాడ	—	శ్రీనివాస మహల్
వైజాగ్	—	పూర్ణా థియేటర్
రాజమండ్రి	—	విజయా టాకీస్
కాకినాడ	—	లక్ష్మీ టాకీస్
బళ్ళారి	—	ముబారక్ టాకీస్
కర్నూలు	—	సాయిబాబా టాకీస్
కడప	—	రహత్ టాకీస్
గుంటూరు	—	శ్రీ కృష్ణాపిక్చర్ పాలెస్

గృహస్థి (హిందీ)
నూతన వైవిధ్య కుటుంబ జీవిత చిత్రం
జెమినీ చిత్రం



ఉత్తమమైన ఆహారపు విలువ కలిగినవి



Dalima
దాలిమా
గ్లూకోజ్ బిస్కట్లు
దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని కొని తేవచ్చును

మీరుకొనే కార్టన్‌లో ఒక బహుమతికూపను ఉండవచ్చును. దానిని మాకు పంపండి మేము మీకొక భారత ప్రభుత్వపు రు 5/- ప్రైజ్‌బాండు నే కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు 7,500/-ల వరకు గెలిచి పెట్టగలదు.

Gayways/Pb/94

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజ్‌పుర (పంజాబ్)

స్టాకిస్టులు: మెస్సర్స్. శాంతి కమర్షియల్ ఏజన్సీస్, మయూరం (తంజావూరు జిల్లా), మద్రాసు
ఏరియా: తంజావూరు జిల్లా
స్టాకిస్టులు: మెస్సర్స్ షా నైన్‌మల్ జూటాజీ జైన్, జనరల్ మర్చంట్సు, 71, తూర్పు అవనిమూల వీధి, మదురై (మద్రాసు)
ఏరియా: మదురై (మద్రాసు)
స్టాకిస్టులు: మెస్సర్స్. షా సోగాలాల్ చంగన్ట్‌రాజ్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్సు, సేవాపేట, సేలం (మద్రాసు) నీలగిరి, కోయంబత్తూరు జిల్లాలకు ఏరియా. మెస్సర్స్. ఎన్. ఒటాజీ బ్రాంచి పెదబజారు వీధి, పోస్టు బాక్సు నం 7, కోయంబత్తూరు—1
మెస్సర్స్ మరుత్ పాండ్యన్ స్టోర్సు, కరైకుడి

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 342 విజయవాడ 26-12-1963 గురువారం 8 పేజీలు 8 న. పై.

★ ★ Regd. No A-4

NATIONAL LIBRARY
27 DEC 1963
GUNTUR

80 2185

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

తక్కువ ఉష్ణోగ్రతలో తమాషాలు

మాస్కో, డిసెంబరు 25:— సున్నాకంటె 273 డిగ్రీలు తక్కువకు, అంటే —273 డిగ్రీలకు— చల్లబరుపబడినప్పుడు లోహాలకు, వాయుపదార్థాలకు ఆశ్చర్యకరమైన లక్షణాలు వస్తాయి. యుక్రెయిన్‌లోని కీవ్ సాంకేతిక సంస్థలో పనిచేసే ప్రొఫెసర్ నికొలాయ్ కలాబుఖోవ్ అనే భౌతికశాస్త్రజ్ఞుడు ఈ అద్భుతాన్ని సాధించారు. అలా చల్లబరుపబడిన రంగులేని వాయు పదార్థాలు కొన్ని ద్రవరూపం పొందినప్పుడు వాటికి రంగులు వచ్చాయి. ప్రాణవాయువుకి నీలిరంగు, గాలికి లేతనీలిఛాయ వచ్చాయి.

రాష్ట్రాలలో ప్రధాన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపై బాధ్యత

కేంద్రం మరింతగా స్వీకరించవలసివుంటుందని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన

———: x :———

ఇంతవరకు అనుసరించిన ప్రణాళిక పద్ధతులు సరియైనవేనని స్పష్టీకరణ

బొంబాయి, డిసెంబరు 25:— భారతదేశంలో ఇంతవరకు అనుసరింపబడుతున్న ప్లానింగ్ పద్ధతులు, ఎత్తుగడ, మౌలికంగా, సరియైనవే అని, ప్రణాళికాబద్ధమైన అభ్యుదయసాధనవిషయమై ఎట్టి నిరాశకు నిస్పృహకు తావు లేదని నేడిచ్చట కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారి, భారత ఆర్థికసంఘం ద్వితీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

రాష్ట్రప్రభుత్వాల ఆర్థికపరిస్థితులదృష్ట్యా, నీటివనరుల విద్యుచ్ఛక్తి రంగాలలో ప్రధాన ప్రాజెక్టుల ప్రాధాన్యందృష్ట్యా, అభివృద్ధి పథకాల బాధ్యతలను కేంద్రం ఎక్కువగా స్వీకరించాలనే సూచన ప్రాధాన్యం వహిస్తున్నదని, ఆయన పేర్కొన్నారు.

అయితే ప్రణాళిక విషయంలో కొన్ని వైఫల్యాలు, లోట్లు ఉన్నమాట నిజమేనని, వాటిని మనం సరిదిద్దుకోగలమని, భవిష్యత్‌పట్ల తనకు ఆశాభావం కలదని శ్రీ కృష్ణమాచారి వచించారు.

నాలుగవ ప్రణాళికలో మనం అనుసరించవలసిన పద్ధతులలో కొన్నిమార్పులను సూచిస్తూ ఆయన వాటిని వివరించారు. నాల్గవ ప్రణాళిక వినిమయపరంగాకాక ఆదాయాన్ని సమకూర్చేదిగా వుండాలని, పెట్టుబడులు ప్రణాళికలో ప్రాధాన్యం వహించాలని పెట్టుబడులవల్ల చెప్పుకోతగిన ఆదాయం చేకూరేవిధంగా నాల్గవ ప్రణాళిక ప్రాథమికదశలో కృషిజరగాలని ఆయన సూచించారు.

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక ప్రగతిని సాధించడానికి తగుప్రయత్నాలు కొనసాగాలని, ఈ సందర్భంగా సామాజికంగా ఉత్పన్నమయే ఆలోచనలను ధోరణులను గమనించి వాటిని సమన్వయపంచి, పరిష్కరించాలని ఆయన సూచించారు. సామాజిక న్యాయాన్ని సమానత్వాన్ని సాధించడానికి, నాల్గవప్రణాళికలో మనం దృష్టిని కేంద్రీకరించి, దానికి అనుగుణమైన పద్ధతులను రూపొందించాలని ఆయన పేర్కొన్నారు.

ఎగుమతి దిగుమతుల విషయంలో, ఇంతవరకు మన ప్రయత్నాలు విస్తృత ప్రాతిపదికపై విస్తరించి వున్నవని, ఇకముందు ఈవిధంగాకాక మన ప్రయత్నాలను కొన్నింటిపై ప్రత్యేకంగా కేంద్రీకరింపబడి గరిష్ఠఫలితాలను సాధించాలని ఆయన సూచించారు.

అసలు దిగుమతులంటూ చేసుకోకపోవడానికి ఏ దేశమూ స్వయంసమృద్ధంకాదు కనుక, మనం కొన్ని వస్తువులను దిగుమతి చేసుకోవలసివున్న మాట నిజమేఅని, కాని ప్రధానమైన వస్తువులు దిగుమతి చేసుకోనక్కరలేకుండా వాటిని ఉత్పత్తి చేసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. అదే విధంగా మనం మన వస్తువులను ఎగుమతి చేసేటప్పుడు శ్రద్ధవహించాలని, మార్కెట్లను, ఖర్చులను దృష్టిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. మనదేశంలో విదేశ పెట్టుబడులకు తగిన ప్రోత్సాహమివ్వబడుతున్నదని, మన ఆర్థికాభ్యున్నతికి మనం పెట్టుబడులు పెట్టలేనప్పుడు విదేశ పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానించడం వాంఛనీయమని ఆయన అన్నారు.

ప్రాథమికదశలో, ప్రధానమైన పరిశ్రమలు, విదేశ పెట్టుబడులకు తాకట్టు పెట్టబడకుండా చూచుకోవడం అవసరమని, అయితే ఇప్పుడు పారిశ్రామికరంగం ప్రధానభాగాలలో ప్రభుత్వ పెట్టుబడులుయాజమాన్యంవహిస్తూ ప్రాధాన్యం వహించడంవల్ల విదేశ పెట్టుబడిదారులు మన ఆర్థికరంగంపై యాజమాన్యం వహించగలరనే భయానికి ఆస్కారం లేదని ఆయన పేర్కొన్నారు.

విదేశ ప్రభుత్వాల సహాయం మరికొన్నేళ్ళవరకు మనకు అవసరమని, విదేశసహాయాన్ని స్వీకరించడంలో మనం పట్టువిడుపుల పద్ధతిని అనుసరిస్తూ ఎక్కువగా మన పెట్టుబడుల మీదనే ఆధారపడడం అవసరమని ఆయన సూచించారు.

రాష్ట్రాల ఆర్థికపరిస్థితుల దృష్ట్యా, ఇరిగేషన్ విద్యుత్‌కు సంబంధించిన ప్రధానమైన ప్రాజెక్టులపట్ల కేంద్రం ఎక్కువబాధ్యతను స్వీకరించడం అవసరమనే ప్రతిపాదన ఎక్కువగా గుర్తింపబడుతున్నదని ఇట్టి పథకాల బాధ్యతల విషయమై ఈవిధమైన మార్పులవల్ల, ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక స్తోమత చేకూరడానికి ఎక్కువ అవకాశాలు కలుగగలవని, ఆయన పేర్కొన్నారు.

ప్రైవేటు పబ్లిక్‌రంగాల బాధ్యతలనుగురించి ప్రస్తావిస్తూ, ఈ రెండింటిమధ్య సహకారం పెంపొందేవిధంగా కొన్ని కొత్తమార్గాలను నిర్ధారించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఆర్థికరంగంలో శాఖలన్నింటి మధ్య సమన్వయాన్ని సహకారాన్ని సాధించడంపై మన ఆర్థికాభ్యున్నతి ఆధారపడి వుంటుందని ఆయన వక్కాణించారు. పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు, విద్యుత్ మున్నగువాటికి అనవసరంగా ప్రాధాన్యమియ్యడంవల్ల వ్యవసాయరంగం వెనుకబడినదని కొందరు కావిస్తున్న వాదనలతో తా నేకీభవించజాలనని, మన ప్రణాళికల పథకాలన్నీ వ్యవసాయోత్పత్తులను పెంచడానికే ఉద్దేశింపబడ్డాయని, అయితే ఇంతవరకు వ్యవసాయరంగంలో పరిమితమైనకృషి మాత్రమే జరిగిందానికిగల కారణాలను మనం ప్రత్యేకంగా పరిశీలించి, తగుపద్ధతులను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

అభివృద్ధిచెందుతున్న దేశంలో పరిశ్రమల పాత్ర ముఖ్యమైనదని, మౌలిక పరిశ్రమల స్థాపనకొరకు, పెట్టుబడిలో ఎక్కువభాగం కేటాయించాలని, రసాయనికవస్తువుల ఉత్పత్తికి మనం ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

చిత్రజగత్తు!



'హారి పిచ్చివాడా! మీ యింటి చుట్టూ లాడ్జింగులు వున్నాయని నిషేపంలాంటి యిల్లు మారుస్తావా? ఈ నగరంలో లాడ్జింగులులేని పేట. వ్యభిచార గృహాలు లేని వీధి ... దొరకవు!!'

తుపానులో చిక్కుకున్న చైనా ప్రధానమంత్రి

ఆల్జీర్స్, డిసెంబర్ 25:— చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై, ఆయన పరివారం నిన్న ఆల్జీర్స్ ప్రాంతంలో పెద్ద గాలివానలో చిక్కుకున్నారు. నిన్నటి కుంభవృష్టి కారణంగా ముగ్గురు పిల్లలు మునిగిపోయారు. అనాథ శిశువుల సంక్షేమ కేంద్రం దర్శించడానికి చౌ ఎన్—లై బృందం తుపానులోనే వెళ్ళారు. ఆల్జీర్స్‌నగరం నిర్మితమైవున్న కొండ చరియల నుంచి జలపాతాలు ఏర్పడి అందులో ముగ్గురు పిల్లలు కొట్టుకుపోయారట.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ కార్యక్రమం

———: x :———

జయపూర్ ఏ. ఐ. సి. సి. ప్రకటనను మార్పులు లేకుండా ఆమోదించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబరు 25:— కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమం పైన, సిద్ధాంతాలపైన జయపూర్ ఏ. ఐ. సి. సి. సమావేశం ఆమోదించిన ప్రకటనను ప్రధానమైన మార్పులు లేకుండానే భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ అంగీకరించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జయపూర్ ఏ. ఐ. సి. సి. సమావేశం నిర్ణయాలపై ప్రజల అభిప్రాయాలను పరిశీలిస్తున్న సీనియర్ కాంగ్రెసు నాయకులు ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్‌లక్ష్యాలు, కార్యక్రమం గురించి మరిన్ని వివరాలతో ప్రకటించవలసిన అవసరం లేదని భావిస్తున్నారు.

కాంగ్రెస్‌పార్టీ తన కార్యక్రమాన్ని ప్రకటించడానికి వచ్చే ఎన్నికలు సరియైన అదను అని కాంగ్రెసు పెద్దలు భావిస్తున్నారు.

ప్రజాస్వామిక సోషలిజం కాంగ్రెస్ సిద్ధాంతమని, ఆశయమని, 1977 నాటికి కనీస జాతీయాదాయం సమకూర్చగలగడం తమ ధ్యేయమని జయపూర్ ఏ. ఐ. సి. సి. స్పష్టం చేసింది.

జయపూర్ ఏ. ఐ. సి. సి. సమావేశంలో నిస్వాత్మక ప్రణాళికను, కార్యక్రమాన్ని రూపొందించాలని అతివాద సభ్యులు తీవ్రప్రయత్నాలు చేశారు. కాని, తమప్రయత్నం నెరవేరకపోవడంతో, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో వీరు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే వున్నారు.

జయపూర్ సమావేశం ప్రకటనలను, తీర్మానాన్ని దేశంలోని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలలో ఎక్కువభాగం ఆమోదించాయి. రాజస్థాన్ ఒరిస్సా ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘాలు మాత్రమే జయపూర్ ఏ. ఐ. సి. సి. ప్రకటనలో కొన్ని మార్పులు అవసరమని సూచించాయి.

బ్యాంకులను పూర్తిగా జాతీయం చేయాలని రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం సూచించింది. ఒరిస్సా కాంగ్రెస్ దీనికంటె తీవ్రమైన సూచనలు చేసింది. బొగ్గు, ఉక్కు, మాను పరిశ్రమలవంటి ప్రాథమిక పారిశ్రామికలతోపాటు పంచదార, జనుము

(మిగతా 3 వ పేజీలో)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

కేంద్రం తీసుకునేవిషయం తిరిగి పరిశీలించబడే సూచన

కర్నూలు, డిసెంబర్ 25: నాగార్జునసాగర్ ప్రాజెక్టువంటి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం పనులను కేంద్రం తీసుకునే విషయాన్ని ఇండియాప్రభుత్వం తిరిగి పరిశీలించగలదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగారు వాకారని మొన్న ఇక్కడ బహిరంగ సభ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు. (మ. వి.)

బిలాస్‌పూర్‌లో ఆంధ్రప్రదేశ్ బృందం నృత్య ప్రదర్శనలు

బిలాస్‌పూర్, డిసెంబర్ 25 — ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చిన ఒక సాంస్కృతిక వైజ్ఞానిక బృందం నిన్నరాత్రి ఇక్కడ శాస్త్రీయ, జానపద నృత్యప్రదర్శనలు జరిపాయి.

ఈ బృందంలో 30 మంది సభ్యులు వున్నారు.

కేంద్రప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ అంతర్రాష్ట్ర సాంస్కృతిక సంబంధాల అభివృద్ధికై ఏర్పాటుచేసిన పథకంక్రింద ఈ బృందం ఈ రాష్ట్రంలో పర్యటిస్తున్నది.

నెల్లూరు బియ్యం రవాణాపై జనవరి 15 తో నిషేధం రద్దు

—మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

మద్రాసు, డిసెంబరు 25:— నెల్లూరు జిల్లానుంచి మద్రాసుకు బియ్యం ఎగుమతి చేయరాదని ఇప్పుడున్న నిషేధం వచ్చేనెల రెండవ వారంలో రద్దు కాగలదని, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు యిచ్చట ప్రకటించారు.

కొత్తపంట చేతికి అందిన పిమ్మట పరిస్థితి సుకరంకాగలదని, ఇతర రాష్ట్రాలలోకూడా, ధాన్యం బాగానే పండినదని, ఆంధ్రప్రదేశ్‌లో మిగులు ధాన్యాన్ని కేరళకో, మద్రాసుకో ఎగుమతిచేసి విక్రయించవలసి వుంటుందని ఆయన అన్నారు. ఏమైనప్పటికీ నెల్లూరునుంచి ఎగుమతులు చేయరాదనే నిషేధం వచ్చేనెల 15 వ తేదీలోపునే రద్దు కాగలదని ఆయన ప్రకటించారు.

నెల్లూరులో మద్రాసు పడి ఒక్కంటికి రు. 1—40 కు హెచ్చడంవల్ల అప్పటినుంచి బియ్యం ఎగుమతులను నిషేధించవలసి వచ్చినదని ఇప్పుడు ధర రు. 1—20 లకు తగ్గినదని, అక్కుళ్ళు బస్తా ఇప్పుడు రు. 24 లకు అమ్మబడుతున్నదని, కొత్తపంట రాగానే ఈ ధర ఇంకా తగ్గుతుందని ఆయన అన్నారు.

తిరువేంద్రంలో జరుగనున్న వివిధ రాష్ట్రాల అటవీశాఖల మంత్రుల సమావేశానికి వెడుతూ శ్రీ బలరామరెడ్డి నేడిచ్చట విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు.

ఎరాసరి సేకరణ ఉండదనే భావంతో, మార్కెట్ రేట్లకు ధాన్యం కొనడం జరిగిందని వివరించబడింది,

కేంద్ర పెట్రోలియం రసాయనిక పరిశ్రమల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ సోమవారంనాడు హైదరాబాదులో సనత్‌నగర్‌వద్ద లలితకళలు, శిల్పకళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

శ్రీ త్రిపాఠీకి శ్రీ సంజీవయ్య లేఖ

రాజనామాపై పట్టుబట్టరాదని సలహా

ఢిల్లీ, డిసెంబరు 25:— కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు డిసెంబరు 29 వ తేదీన సమావేశమై అన్నిసమస్యలను పరిశీలించి నిర్ణయించే వరకు రాజీనామాను యివ్వవలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ. సంజీవయ్య ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీకి వ్రాశారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. కాంగ్రెస్ అధ్యక్షుని సలహాను పాటించడానికి శ్రీ త్రిపాఠీ అంగీకరించారని తెలుస్తున్నది.

శ్రీ త్రిపాఠీ రాజీనామాను ఉపసంహరించుకొనునట్లు చేయవలసిందనిముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ ఢిల్లీకి వచ్చి కాంగ్రెస్ హైకమాండును కోరినట్లు తెలుస్తున్నది.

'గుంటూరులో ప్రకాశం చౌక్'

గుంటూరు, డిసెంబర్ 25:— నగరంలోని బ్రాడీపేట, అరండల్‌పేట మెయిన్‌రోడ్లు కూడలి స్థలానికి నేడు 'ప్రకాశం చౌక్' అని నామకరణం జరిగింది.

మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఆలపాటివెంకట్రామయ్య ఈ కూడలికి 'ప్రకాశం చౌక్' అని పేరుపెట్టారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం చేసిన దేశ సేవను మంత్రి ప్రస్తుతించారు. శ్రీ ప్రకాశం దేశభక్తిని యువజనులు అలవరచుకొనవలసిన అగత్యం నేడెంతగానో కలదని మంత్రి శ్రీ వెంకట్రామయ్య నొక్కి వక్కాణించారు.

వార్డు కౌన్సిలర్ శ్రీ బి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ మేడూరునాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

భారత యువకసమాజ్ కార్యదర్శి శ్రీ వి. రాజగోపాలాచారి స్వాగతం పలికారు.

అరండల్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. కృష్ణమూర్తి చౌక్‌లో స్వర్గీయ ప్రకాశంగారి ప్రతిమను నెలకొల్పాలన్నారు. శ్రీ కె. సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

'లెవీ' పద్ధతిలో బియ్యంసేకరణ

విరమించాలని రైస్‌మిల్లర్ల అభ్యర్థన

విజయవాడ, డిసెంబర్ 25:— ప్రస్తుతం రైస్‌మిల్లర్లవద్దగల నిల్వలనుంచి 'లెవీ' పద్ధతిని నిర్బంధంగా బియ్యాన్ని సేకరించే పద్ధతిని ప్రభుత్వం విరమించేటట్లు చూడాలని ఈ ఉదయం ఇక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొని, ఒక రాయబారవర్గం విజ్ఞప్తిచేశారు. ప్రస్తుతానికి 'లెవీ' క్రింద సేకరించే ధాన్యం, బియ్యం ధరలను, నిర్ణీత 'కాస్టుప్రైస్' ప్రాతిపదికగా, 1.5 ఎంత రెండు శాతం లాభానికి అవకాశం ఇచ్చేవిధంగా నిర్ణయించాలని కోరారు. ఈ రాయబారవర్గంలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల ప్రతినిధులు ఉన్నారు. శ్రీ ధర్మారావు, శ్రీ వై. నారాయణమూర్తి, శ్రీ ఎ. వెంకట్రామయ్య, [illegible] ఉన్నారు.

1964 జనవరి ఒకటినుంచి సేకరించే [illegible] ''లెవీ'' నిర్ణయించ[illegible] ... 'లెవీ' [illegible] ప్రభుత్వం [illegible] రాష్ట్రంలో బియ్యం [illegible] కేరళ [illegible] కోరారు. [illegible]

సిలిగిరిలో కాంగ్రెస్‌అభ్యర్థి విజయం

సిలిగురి, డిసెంబరు 25:— సిలిగురినుంచి శాసనసభ నియోజకవర్గాల ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అరుణమైత్రా గెలుపొందారు. ఆయనకు 14,143, ఆయనతో పోటీ చేసిన గోరఖ్‌పూర్‌లీగ్ అభ్యర్థికి 6,211 వోట్లు వచ్చాయి. ఫార్వర్డుబ్లాకు అభ్యర్థి 3,924, కమ్యూనిస్టు అభ్యర్థి 3,171 వోట్లు తెచ్చుకొని ధరావతు పోగొట్టుకున్నారు.

దేశంలో సాంకేతిక విద్యాబోధనావకాశాలు

—హెచ్చించాలని శ్రీ నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, డిసెంబర్ 25 — దేశంలో సాంకేతిక విద్యాబోధన సదుపాయాలను హెచ్చించడానికి కృషి చెయ్యాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు మహాత్మ ఫూలె సాంకేతిక విద్యాలయ (పాలీటెక్నిక్) నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

మొత్తంమీద దేశంలో నిరుద్యోగం ప్రబలంగా వున్నప్పటికీ నిపుణులైన పనివారి అవసరం ఎక్కువగా వున్నదని ఆయన అన్నారు.

విద్య సముపార్జనకు బొత్తిగా సదుపాయాలు లేనివారు సహా సంఘంలోని అన్ని తరగతులవారికి సాంకేతిక విద్య నభ్యసించే అవకాశం కలిగించబడితే దేశంలో సుశిక్షితులైన సాంకేతిక నిపుణులకొరత తీరగలదని ప్రధాని వక్కాణించారు.

సంఘంలో హెచ్చు తగ్గులు పాటించబడే రోజులు చెల్లిపోయినవనీ, అందరికీ సమానావకాశాలు లభ్యం కావలసిన కొత్తతరం ప్రారంభమయినదనీ ఆయన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ మహాత్మా ఫూలె ప్రతిమను ఆవిష్కరించారు.

మహాత్మా ఫూలె విద్యాసంఘం నిర్వహించే ఈ పాలీటెక్నిక్ నగరంలోని ఒక మూలకి సీటుతో ఏర్పాటు చెయ్యబడింది.

(మిగతా 3 వ పేజీలో)

హిందూమహాసముద్రంలో సప్తమనౌకాదళం పర్యవేక్షణ

———: x :———

పథకాన్ని కొనసాగించడానికి వాషింగ్టన్ సన్నాహాలు

వాషింగ్టన్, డిసెంబర్ 25 :— ఇండోనేసియా, మరిఒకటి రెండుదేశాలు బహిరంగంగా అభ్యంతరాలు ప్రకటించినప్పటికీ సప్తమ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలను హిందూమహాసముద్రంలోనికి తరలించడానికి తలపెట్టిన పథకాన్ని అనుకున్నప్రకారం కొనసాగించడానికి అమెరికాప్రభుత్వం అవసరమైన చర్యలు గైకొంటున్నది.

ఈ పథకానికి వ్యతిరేకంగా ఇండోనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో, విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో చేసిన ప్రకటనను అమెరికా గమనించిందని, అయితే ప్రభుత్వస్థాయిలో మాత్రం ఇండోనేసియా ఇంతవరకు అభ్యంతరం తెలియజేయలేదని విదేశాంగశాఖ అధికారులు అన్నారు.

సప్తమ నౌకాదళం కార్యకలాపాల విస్తరణకు మలేసియా, ఇండోనేసియాల మధ్య వివాదానికి ఎట్టివిధమైన సంబంధం లేదని వీరు స్పష్టం చేశారు.

అమెరికా నౌకా యుద్ధతంత్ర కార్యాలయాధికారి అడ్మిరల్ క్లాడ్ రికెట్స్ గతవారం ఈ సన్నాహాలలో ఇండోనేసియా ప్రభుత్వానికి ఈ విషయంపై ప్రత్యేకంగా హామీ ఇచ్చారని వీరు అన్నారు. నౌకల పర్యవేక్షణకు ఇంకా ఒక తేదీ నిర్ణయించబడలేదని, జనవరిమాసాంతం తర్వాత గాని ఇది జరుగకపోవచ్చునని వీరు అన్నారు.

సప్తమ నౌకాదళం విస్తరణ పథకానికి నిరసన సూచకంగా జకార్తాలో నిన్న అమెరికన్ ఎంబసీవద్ద జరిగిన ప్రదర్శనలను గురించి విదేశాంగశాఖ ప్రతినిధి ఒకర్ని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా దాన్నిగురించి వివరంగా వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

500 మంది యువకులు ప్రదర్శనలు జరపడానికి ప్రయత్నించినట్లు, పోలీసులు వారిని అటకాయించి అట్టి ప్రయత్నంనుంచి విరమింపచేసినట్లు సమాచారం అందినదని మాత్రం ఆయన అన్నారు.

Tel. HYDRALIC Phone 23 P.P. Post Box No. 44

కె. సి. సి. హైడ్రాలిక్ సిమెంటు

ఏజంట్లు కావలెను

ప్రభుత్వముచే పరీక్షింపబడినది

K. C. C.

హైడ్రాలిక్ సిమెంటు

కొనండి, వాడండి

వివరములకు:

K. C. C. హైడ్రాలిక్ సిమెంట్ కంపెనీ.

28, బైపాస్ రోడ్డు, కరూర్, తిరుచ్చి జిల్లా.

N.B Correspondence in English only.

Paramount

ధూమపాన ఆచారం

వెలిగే అగ్గిపుల్లను విసరరాదు!



సిగరెట్‌ను ముట్టించునప్పుడు,ప్రత్యేకంగా, ఇంటిలయటగాని, గాలిలోగాని, అగ్గిపుల్లను మరియొకరికెదురుగా కొట్టకుండుట యుక్తం మీరు అట్లువేసే యడల, అగ్గిపుల్లతల, నారిమణి పీరెమీద ఎగిరిపడి ప్రమాదకరమగుట నంభవము.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ఇవి చివరి దమ్మువరకూ మంచివి

ప్రత్యేక నమ్మకమైన కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 611 TEL Greens Advtg.

సంగ్రహ ప్రకటనలు

BUSINESS

మేము అన్నిరకముల ఎలక్ట్రిక్ మోటార్లు, (ఏసి/డిసి) ఆల్టర్నేటర్ జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, వెల్డింగుసెట్లు, (హెవీ లేదా లైట్) డి. సి. ఫానులు, ఎయిర్ కంప్రెసర్లు, ఎయిర్ రాక్ డ్రిల్, డిప్పింగ్‌వాపర్, ఎలక్ట్రికల్ పరికరాలు వగైరాలను మేము కొంటాము. పై వాటిని అమ్మదలచినవారు దిగువ అడ్రసుకు వ్రాయండి.

R. N. Gupta & Kamala Prasad Shaw, Iron Scrap Merchant, near Government Garrage, Panjim, Goa.

కృతాంజలి

ఎర్రగుంట్ల సారమ్మ

కరుణామయి, ప్రేమస్వరూపి, శాంత స్వభావురాలగు మా తల్లి 22—12—1961 తేదీన ఎర్రగుంట్ల (కడపజిల్లా) లో శాశ్వతముగా ప్రభువునందు నిద్రించెను.

కృతాంజలితో
వై. సత్యవతి, వై. యం. సత్యానందం (అల్లుడు), ఛాయమ్మ, ప్రసాద్, మోహన్, రోశమ్మ.

టెండరు నోటీసు

రెడ్డిపల్లి అగ్రహారం పంచాయతి

భీమునిపట్నం తాలూకా, రెడ్డిపల్లి అగ్రహారం గ్రామం పంచాయతీబోర్డు వీధుల తా. యస్టిమేటు రూ. 3,500—లు తే30—12—63 మధ్యాహ్నం 3 గంటల లోపున సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి తీసుకొనబడును. ఆరోజు 4 గంటలకు హాజరయ్యే కంట్రాక్టర్లు పంచాయతీబోర్డు మెంబర్ల యెదుట తెరువబడును మిగతా విషయములు పంచాయతీబోర్డు ఆఫీసు టయిములో తెలుసుకొనవచ్చును. డిపాజిట్లు కట్టకుండా యున్న టెండర్లు రద్దు చేయబడును.

1. గాంధినగర్ రోడ్డు, 2. కంసాలివీధి, 3. కోమటివీధి, 4. మంగావారి వీధి, 5. పుప్పాల వీధి, 6. వండిపీరుల తా. వీధులలో మెటలు కంకరతోడ్డు వేయుటకు.

యస్టిమేటు మొత్తం రూ. 3,500—
డిపాజిట్టు రూ. 87—50న. పై.

[సం] యస్. పాపయ్యమ్మ, ప్రెసిడెంటు.

భారతదేశంలో పోప్ పాల్ పర్యటన

వచ్చే ఏడాది సంభవం

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— వచ్చే యేడాది భారతదేశానికి వచ్చేయవలసినదిగా కోరుతూ ప్రెసిడెంట్ శ్రీ రాధాకృష్ణన్ పంపిన ఆహ్వానాన్ని పోప్ పాల్ అంగీకరించే సూచనలు కనిపిస్తున్నవని రాజ్యవర్గాలవారు నిన్న ఇక్కడ అన్నారు. పోప్ పాల్‌కు ఈ ఆహ్వానాన్ని భారత ప్రతినిధి ఈమధ్య ఆయనకు అందజేశారు.

బొంబాయిలో వచ్చే నవంబర్‌లోగాని, లేక డిసెంబర్‌లోగాని జరుగనున్న ప్రపంచ కాథలిక్కుల మహాసభ సందర్భంలో పోప్ పాల్ భారతదేశాన్ని సందర్శించవచ్చు.

నాలుగు సంవత్సరాల కొకసారి జరిగే ఈ మహాసభను భారతదేశంలో ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

జెరూసలెంలో క్రిస్మస్ వేడుకలు

జెరూసలెమ్ (జోర్డాన్), డిసెంబర్ 25:— ఇజ్రాయిల్‌లో నివసిస్తున్న వేలాది క్రైస్తవ అరబ్బులు నిన్న క్రిస్మస్ పండుగ సందర్భంగా బెథెల్‌హెమ్‌లో ప్రార్థనలు జరపడానికిగాను జోర్డాన్ విభాగంలో చేరివున్న పురాతన జెరూసలెమ్ నగరంలోకి వచ్చారు.

వీరిలో ఎక్కువభాగం అంతా స్త్రీలు, పిల్లలు. జెరూసలెమ్ నగరం ఇజ్రాయిల్‌లో కొంత, జోర్డాన్‌లో కొంత చేరి ఉన్నది. ఈ రెండు విభాగాలను వేరుచేస్తున్న మాండెల్‌బామ్ గేటు దాటి ఎంతో సంతోషంగా వీరు గుంపులు గుంపులుగా ఇక్కడికి తరలి వచ్చారు. జోర్డాన్ లోని తమ బంధువులకు బహుమతులు తీసుకు వచ్చారు. బంధువులు ఒకరికొకరు కలిసికొని ప్రేమతో ఆలింగనం చేసుకొన్నప్పుడు వారి నేత్రాలనుంచి ఆనందబాష్పాలు ప్రవహించాయి.

సాయుధులైన ఇజ్రాయిలీ సైన్య పోలీసులు సమీపంలో ఉన్న ఇళ్ళ పడకప్పులమీద నిల్చుని ఈ పునస్సమాగమాన్ని ఎంతో ఆసక్తితో తిలకించారు.

జెరూసలెమ్‌లోని హోటళ్ళన్నీ యాత్రికులతో నిండిపోయాయి. క్రైస్తవులకు పరమ పవిత్రమైన ఈ దేవళాభూమిని సందర్శించడానికి పోప్ పాల్ జనవరి 4 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. నగరం యావత్తు పండుగ కోలాహలంతో నిండిపోయింది. దేశదేశాలనుంచి దాదాపు 50 వేలమంది యాత్రికులు, పత్రికా విలేఖరులు తరలివచ్చారు.

ఏసుక్రీస్తు జననాన్ని సంస్మరిస్తూ బెథెల్ హెమ్‌లో నిన్న క్రైస్తవ మత సాంప్రదాయానుసారం జరిగిన మహోత్సవాన్ని యాత్రికులంతా తిలకించారు. ఏసుక్రీస్తు జన్మించిన పుణ్యస్థలం ఇది. రెండువేల సంవత్సరాలక్రిందట ఆయన ఇక్కడ అవతరించారు. ఇరుకుసందులగుండా దాదాపు 10 వేలమంది ప్రజలు ఊరేగింపు వెంట నడిచివెళ్లి దేవుని ఆలయం చేరుకున్నారు.

సభలు-సమావేశాలు

శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణయ్య 69 వ జయంతి, ఖద్దరు సంస్థాన శిక్షణ నిలయ అంకిత బాలబాలికల ఉప్పంద దినోత్సవం విజయవాడ గవర్నరుపేటలోని ఖద్దరు సంస్థానం ఆవరణలో ఈనెల 27 వ సాయంత్రం 4—30 గంటలకు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షతన జరుగుతుంది. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు సభను ప్రారంభిస్తారు.

శ్రీ శోభకృత్ నామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ ఏకాదశి
1963 డిసెంబరు 26, గురువారం
శుద్ధ ఏకాదశి రా. 2—11 వరకు
అశ్వని ప. 10—10 వరకు
వర్జ్యం ఉ 7—55 వరకు రా 7—6 ము. 8—36 వరకు.

అభివృద్ధికి ప్రమాణం

ఇంద్రియాలకు లోబడని మహోన్నత వాతావరణంలో విహరించగల శక్తిని బట్టియే మానవుని అభివృద్ధి అంచనా కట్టవలసిఉంటుంది. విశుద్ధ భావరూపమైన ప్రాణవాయువును అతడు వాతావరణంలో పీల్చగలిగివుండాలి. ఎంత కాలం అతడట్టి ఉన్నతస్థాయిలో నిలువ గలుగు తున్నాడనేది కూడా పరిగణించవలసిన విషయం. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 26, గురువారం

భారతీయ సంస్కృతి వైశిష్ట్యం

భారతీయ సంస్కృతిలోని విశిష్ట లక్షణాలేమిటో సుప్రసిద్ధ చరిత్రకారుడు సర్దార్ కె. యం. పణిక్కర్ మూడుఉపన్యాసాలలో వాటిని చక్కగా క్రోడీకరించారు. గత ఆదివారం బొంబాయి భారతీయ విద్యాభవనంలో మున్షీ ఎండోమెంటు లెక్చర్లుగా నిర్దిష్టములైన ఉపన్యాసములవి. దురదృష్ట వశాతూ వీటిని సర్దార్ పణిక్కర్ వ్రాశారే గాని స్వయంగా చదువ లేకపోయారు. ఆ పమృత్యువు వారిని ఆకస్మికంగా మన మధ్య నుండి అపహరించుకొని పోయింది.

అయినా, అలా తనువు వీడబోయే ముందు ఆయన మనకు గట్టిగా జ్ఞాపకం చేయవలసినదేదో ఈ లిఖితోపన్యాసాల ద్వారా చెయ్యనే చేశారు. భౌతిక కాయంతో ఆయన ఇప్పుడు మన నడుమ లేకపోవడం దానికి మరింత శక్తిని పూరించినట్టయింది. భారతీయ సంస్కృతిపట్ల వట్టి అభిమానంతో రచించబడిన ఉపన్యాసాలుకావవి. సత్యాన్వేషణకు బద్ధకంకణుడైనగొప్పచరిత్రకారుడాయన. కూలంకష పరిశీలనపై ఆయనకు పొడగట్టిన సత్యమిది. దానినాయన చాల చక్కగా విశదీకరించారు. ఇతరులమాట ఎలావున్నా, భారతీయులు ముఖ్యంగా వానిని మననం చేసుకోడం అత్యంతావశ్యకం.

సహనం, సమన్వయ శక్తి, విశ్వజనీనదృష్టి,— ఇవి భారతీయ సంస్కృతికి ముఖ్యలక్షణాలని ఆయన ఈ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. హిందూ మత ప్రాబల్యమే ఈ లక్షణాలు దీనికి అలవరించిందని కూడా ఉటంకించారు. అది యథార్థమే. భారతీయ సంస్కృతిని తీర్చి దిద్దడంలో హిందూమతం నిర్వహించిన పాత్ర ఎంతో ఉన్నది. హిందూమతాన్ని నిరాకరిస్తే భారతీయ సంస్కృతి అనేదిలేదు.

ఏ లక్షణాలు భారతీయ సంస్కృతిలో ఉన్నవని శ్రీ పణిక్కర్ చెప్పారో అవి హిందూ మతంలో ఉన్నవే. హిందూమతం మతాలకు అతీతమైన మతం; అన్ని మతాలనూ తనలో అంతర్భుక్తం చేసుకున్న మతం. సరిగా అర్థం చేసుకుంటే ఏ మతంతోనూ దానికి వైరుధ్యం లేదు. అన్ని మతాలనూ అది ఆమోదించి ప్రోత్సహిస్తుంది. హిందూమతం పేరట ఎవరైనా ఏ మతంపట్లనైనా విద్వేషం ప్రకటిస్తే అతనికి ఆ మతం నిజతత్వం బొత్తుగా తెలియ లేదన్నమాటే.

కాలవశంచేత అనేక అవలక్షణాలుకూడా హిందూమతంలోకి దొర్లినమాట వాస్తవమే. సమన్వయ దృష్టిలేని అసహనం హిందూమతానుష్ఠానపరులలో వికటతాండవం చేసిన సందర్భాలుకూడా లేకపోలేదు. కాని, ఆ విక్షేపాలనుండి బయట పడగల శక్తికూడా హిందూమతంలో నిక్షిప్తం అయ్యేవుంది. కనుకనే, అద్భుతావహమైన పునరుజ్జీవనాన్ని ఇటీవలి కాలంలో మనం చూడగలుగుతున్నాము

యూదులు, జోరాష్ట్రియనులు స్వదేశభ్రష్టులై నిలువనీడలేక అల్లాడినప్పుడు, విశాలదృష్టితో వారికి ఆశ్రయమిచ్చినది భారతదేశం. హిందువులతోపాటుగా మహమ్మదీయులను, క్రైస్తవులను తమలోని వారుగనే ఎంచుకొగలశక్తి భారతీయులకున్నంతగా ఇతరులకు లేదనే చెప్పవచ్చు. ఈ విశాలదృష్టితోనే భారతీయులు, సర్దార్ పణిక్కర్ చెప్పినట్టు, ప్రాక్పశ్చిమ ఖండాలమధ్య సామరస్యం సాధించడానికి సైతం ఉత్తమాధికారులై వున్నారనేది గుర్తించడం అవసరం.

భారతీయసంస్కృతి జీవితం పట్ల వైముఖ్యం ప్రకటించిందనేది నిజం కాదు. పైపెచ్చు, జీవితాన్ని సుసంపన్నం చేసుకోడానికే విశేషప్రాధాన్యంఇచ్చింది. భారతదేశపు కళలు, సాహిత్యం, ఈ విషయాన్నే సుస్పష్టంగా నిరూపిస్తాయి. కుల, మత, భేదాలను అతిక్రమించి భారతీయ సంస్కృతి ఇదివరకే భారతీయులెల్లరినీ ఏకంచేస్తూ వున్నది. ఆ వారసత్వాన్ని గ్రహించి, విశాలతర భావ సమన్వయంతో దాని నిప్పుడు మరింత శక్తిమంతంగా ప్రకాశింపజేయవలసిన అవసరం ఉన్నది. కుల మత విభేదాలు లేకుండా భారతీయులెల్లరూ మహోత్సాహంతో కొనసాగించవలసిన ఉద్యమ మిది. సర్దార్ పణిక్కర్ వివరించిన భారతీయ సంస్కృతి విశిష్టలక్షణాలను ఎల్లరూ శ్రద్ధగా మననం చేసుకొని వాటి ఘనతను గుర్తించడం ఎంతైనా అవసరం.



ఈజిప్షన్ పద్ధతిలో శవనిక్షేపం

యు. పి. అసెంబ్లీలో గందరగోళం

లక్నో, డిసెంబరు 25:— అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వం తనఅధికారాన్ని దుర్వినియోగం చేసినదని, నిన్న శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించగా, ప్రభుత్వసభ్యులు, ప్రతిపక్ష సభ్యుల మధ్య చాలసేపు వాగ్వివాదం జరిగింది.

ప్రతిపక్షాలు తమ ఎన్నికలనిధికోసం పెట్టుబడిదారులనుంచి డబ్బు సంపాదించాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మిశ్రా అనడంతోసభలో కలవరం బయలుదేరింది.

సభ్యులుబెంచీలపై గుద్దుతూ ''సిగ్గుసిగ్గు'' అని అరుస్తూ గడబిడచేశారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు ఒకరినొకరుకొట్టగలమన్నట్టుగా పిడికిళ్ళు చూపుతూ యెదిరించి బెదిరించుకొన్నారు. హర్తాల్‌సత్యాగ్రహంపేరుతో చట్టాన్ని ఉల్లంఘించడం ప్రభుత్వం సహించదని శ్రీ మిశ్రా హెచ్చరించారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ జడ్. ఎ.అహమ్మద్, చర్చను ప్రారంభిస్తూ దేశరక్షణ చట్టంక్రింద ప్రభుత్వం విచక్షణలేకుండా చాలమందిని అరెస్టు చేసినదని ఆరోపించారు.

ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత, ఈచట్టాన్ని ప్రభుత్వం జాగ్రత్తగానే ప్రయోగించినదని అన్నారు. జనసంఘం సభ్యుడు శ్రీ శ్రీపాద్‌సింగ్, ప్రభుత్వ పార్టీలో ముఠాతత్వాలవల్ల పరిపాలన ధ్వంసంఅయినదని, కనుక కాంగ్రెస్‌సభ్యులను అరెస్టు చేయాలని అన్నారు.

అంతట మిశ్రా, కాంగ్రెస్ను ప్రభుత్వంలోనుంచి దింపాలని, ప్రతిపక్షాలు ఎంత గందరగోళపడ్డా, ప్రజలు అందుకు సమ్మతించరని, ప్రతిపక్షాలు, పెట్టుబడిదారులవద్ద మంచినిధులను సేకరించాయని ఆరోపించారు.

భారతీయ సంస్కృతి విశిష్టత సమన్వయశక్తి

కీ. శే. సర్దార్ పణిక్కర్ తుదిరచనలలో ప్రశంస

బొంబాయి, డిసెంబర్ 25:— సహనం, అన్నిమతాలను సమన్వయం చేసుకునే మహాశక్తి, విశ్వజనీన దృష్టి-ఇవి భారతీయసంస్కృతి ప్రధానలక్షణాలని కీర్తిశేషులు సర్దార్ పణిక్కర్ భారతీయ విద్యాభవనంలో చేయదలచిన ప్రసంగంలో వివరించారు.

మొదటి ఉపన్యాసాన్ని ఆదివారం ప్రొఫెసర్ పి. శంకరనారాయణన్ చదివారు. భారతీయ సంస్కృతిపై మూడు ఉపన్యాసాలను సర్దార్ పణిక్కర్‌చే ఇప్పించడానికి ఏర్పాటు జరిగింది.

భారతీయ సంస్కృతికి హిందూ మతాధికృత వల్ల ఈ సద్గుణాలు అబ్బాయని సర్దార్ పణిక్కర్ పేర్కొన్నారు. ఆకారణంగా భారతదేశంలో చిరకాలంనుంచి యూదులు, జొరాష్ట్రియన్‌లు, క్రైస్తవులు, ముస్లిములు శాంతియుతంగా మనగలుగుతున్నారని వివరించారు. భారతదేశ సమైక్యత ప్రాథమిక సంస్థలైన గ్రామంలోను, కుటుంబంలోను కనుపిస్తుందని ఆర్యద్రావిడ సంయోగంచేత న్యాయవిధానం ఏర్పడినదని, ఆసంయోగమే హిందూ నాగరికతకు పునాది అని ఆయన తెలియజేశారు.

భారతదేశ సహజసిద్ధమైన ఈ సహకారదృష్టి తూర్పు పశ్చిమ కూటాలమధ్య రాజీని కుదర్చగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

గత యాభై సంవత్సరాలలో, హిందూమత పునరుజ్జీవనం కారణంగా, హిందూ సాంఘిక వ్యవస్థలో అనేక ప్రముఖమైన మార్పులు జరిగాయని, వారసత్వం, వివాహం, మొదలగు వాటికి సంబంధించిన చట్టాలలో చేసిన మార్పులు, భారతసమాజంలో మహిళల స్థితిని చెప్పుకోతగినంతగా మెరుగు పరచినవనీ, హరిజనుల గిరిజనులఅభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు అమలు పరచబడ్డాయనీ సర్దార్ పణిక్కర్ వివరించారు.

భారత సోషలిస్టుపార్టీ సప్తమవార్షిక మహాసభ

కలకత్తాలో డిసెంబరు 28 నుండి ప్రారంభం

కలకత్తా, డిసెంబరు 24:— భారత సోషలిస్టుపార్టీ సప్తమ వార్షిక మహాసభ డిసెంబరు 28 నుండి ఇక్కడ జరుగనున్నట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో నాలుగురోజులపాటు జరిగే ఈ మహాసభకు డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రారంభోత్సవం జరుపుతారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్‌సింగ్ అధ్యక్షతవహిస్తారు. మహాసభ జరగడానికిముందు డిసెంబరు 26, 27 తేదీలలో జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతాయి.

దేశం నలుమూలలనుండి సుమారు 500 మంది ప్రతినిధులు, మహాసభకు హాజరుకాగలరని భావిస్తున్నారు. మహాసభకు హాజరుకానున్న వారిలో లోకసభలో సోషలిస్టువర్గ నాయకుడు శ్రీ రామసేవక్ జాదవ్, శ్రీమతి తారాదేవి, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మున్నగు ప్రముఖులు ఉండగలరని తెలుస్తున్నది.

నేపాల్ తటస్థవిధానాన్నే అనుసరించగలదు

నేపాల్ విదేశాంగమంత్రి ప్రకటన

ఖాట్మండు, డిసెంబరు 25:— నేపాల్ ప్రభుత్వం తటస్థ విదేశాంగ విధానాన్నే అనుసరించి ఇతర దేశాలతో స్నేహంగా వుంటుందని, నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి బిస్తా, నిన్న ఇచ్చట ప్రకటించారు. భారతదేశంతో నేపాల్ ఎప్పుడూ స్నేహంగానే వున్నదని, దానితో స్నేహసంబంధాలను పటిష్ఠం చేసుకోవడమే నేపాల్ వాంఛ అని ఆయన అన్నారు.

భారతదేశంతో పరిష్కరించుకొనవలసిన సమస్యలు ఒకటి రెండున్నవని, ఇవి చాల స్వల్పమైనవి కనుక చర్చలవల్ల పరిష్కరించుకొనవచ్చునని ఇండియాతో సన్నిహిత సంబంధాలు నేర్పరుచుకొని వివిధ సమస్యలను గురించి సంప్రతింపులు జరుపుతూ సహకారం చేసుకోవాలని నేపాల్ అభిలషిస్తున్నదని ఆయన అన్నారు.

చైనా ఇండియాలతో నేపాల్ స్నేహాన్ని కోరుతున్నదని, ఆయన అన్నారు. నేపాల్‌తో భారతీయులు నిర్వహిస్తున్న తంతి తపాలా కేంద్రాలను తీసుకొనడానికి నేపాల్ ప్రయత్నిస్తున్నదని ఈసమస్యపై సంప్రతింపులుప్రారంభమయ్యాయని, ఆయన అన్నారు. ఉభయదేశాల మధ్య విమాన సర్వీస్ ఏర్పాటు కావాలని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రికి శ్రీ చెన్నుపాటి కృష్ణమూర్తి విందు

విజయవాడ, డిసెంబరు 25:— ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి గౌరవార్థం నేటి మధ్యాహ్నం శ్రీ చెన్నుపాటి కృష్ణమూర్తి పటమటలంకలో విందుచేశారు. ఈ విందుకు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, తోట్లవల్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ గుత్తా రాజారావు, గొల్లపూడి సమితి అధ్యక్షుడు శ్రీవి. పూర్ణచంద్రరావు ప్రభృతులు హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఎన్నిక సభ్యులు

కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోడానికి జనవరి 18, 19 లలో కౌన్సిల్ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 25:— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి ప్రభుత్వం నియమించినవారిపేర్లు లోగడే ప్రచురితమైనవి. సాంస్కృతిక సంఘాలు, అకాడమీలు, యూనివర్సిటీలనుంచి మున్పైనాలుగుమంది సభ్యులు ఎన్నికైనారు.

సాహిత్యసంఘాల ప్రతినిధులు : శ్రీయుతులు నరోత్తమరెడ్డి, గడియారం వెంకటరామకృష్ణశర్మ (ఆంధ్ర సారస్వత పరిషత్తు) డాక్టర్. బి. రామరాజు (లక్ష్మీనారాయణ పరిశోధనామండలి), పి. దుర్గయ్య (ఆంధ్ర రచయితల సంఘం), సిహెచ్. రంగాచార్యులు (సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశం), అబీబ్ రహమాన్ (ఉన్‌జమాన్—తరిక్), పి. సాంబశివరావు (నవ్యసాహితి), బి. ఎస్. మూర్తి (సుశీలానికేతన్), పాలగుమ్మి పద్మరాజు (ఆంధ్ర విశ్వసాహితి), పైడిపాటి సుబ్బరామశాస్త్రి (ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తు), ఎ. ఎల్. నరసింహారావు (కల్చరల్ అసోసియేషన్—అనకాపల్లి), నోరి నరసింహశాస్త్రి (సాహితీసమితి రిపబ్లిక్), టి. కె. తిరువెంగళాచార్యులు (సంస్కృతభాషాసమితి—చిత్తూరు), పి. వి. సుబ్బన్నావధాని (రాయుల పరిషత్తు—ప్రొద్దుటూరు), ఎస్. సత్యనారాయణ (తెలుగు భాషాసమితి), ముళ్ళపూడి తిమ్మరాజు (నరేంద్రమండల్—తణుకు), పి. సూర్యనారాయణ (ఆంధ్ర చారిత్రక పరిశోధక సంఘం—రాజమండ్రి), దంటు భాస్కరరావు (ఆంధ్ర సాహిత్య పరిషత్తు), హీరాలాల్ మోరియా (ఖమ్మంజిల్లా రచయితల సంఘం), బలివాడ కాంతారావు (విశాఖ రచయితల సంఘం), పి. అప్పలస్వామి (కవితాసమితి), టి. వెంకటేశ్వరరావు (కవిరాజ్ సాహిత్యమండలి—గుడివాడ), డాక్టర్ కె. సుప్రసన్నాచార్యులు (కులపతి సమితి—వరంగల్), టి. వెంకట్రామయ్య (అభ్యుదయ రచయితల సంఘం.)

యూనివర్సిటీల ప్రతినిధులు: శ్రీయుతులు ఎస్. ఆర్. వై. రామకృష్ణప్రసాద్, కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ (ఆంధ్ర), ఎస్. రామానుజులునాయుడు, పింగళి లక్ష్మీకాంతం (వెంకటేశ్వర), బి. రామకృష్ణరాజు, శ్రీమతి పి. యశోదారెడ్డి (ఉస్మానియా).

అకాడమీల ప్రతినిధులు : శ్రీయుతులు కె. గోపాలస్వామి, వసల సూర్యచంద్రరావు (సంగీత నాటక అకాడమీ), సంజీవదేవ్, ఎల్. వి. వి. చౌదరి (లలితకళా అకాడమీ).

కార్యవర్గాన్ని ఎన్నుకోడానికి కొత్త కౌన్సిల్ జనవరి 18, 19 తేదీలలో సమావేశమవుతుంది. కొంతమందిసభ్యులనుకూడా అప్పుడు కో—ఆప్ట్ చేసుకోవచ్చు.

లోక్‌సభ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

కూచ్‌బీహార్ నియోజకవర్గం ఫలితాలు

కూచ్‌బీహార్, డిసెంబర్ 25:— కూచ్‌బీహార్ పార్లమెంటు నియోజకవర్గం ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పరేష్‌బర్మాన్ తన సమీప ప్రత్యర్థి శ్రీ బినాయ్ కృష్ణదాస్‌చౌదరిని 59,594 వోట్ల తేడాతో ఓడించారు. ఫార్వర్డు బ్లాక్ అభ్యర్థికాక మరి ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థితో పోటీచేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి 1,22,205, ఫార్వర్డుబ్లాకు అభ్యర్థికి 62,611, స్వతంత్రపార్టీకి 23,248, కమ్యూనిస్టుపార్టీకి 17,760, ఇండిపెండెంటుఅభ్యర్థికి 868 వోట్లు వచ్చాయి.

అగ్నిప్రమాదానికి గురిఅయిన గ్రీక్‌నౌక

76 మంది ప్రయాణికులు మరణించిన వైనం

లండన్, డిసెంబర్ 25:— అగ్నిప్రమాదానికి గురిఅయిన గ్రీక్‌నౌక 'లకోనియా'లోని ప్రయాణికులలో 76 మంది (సిబ్బంది కూడా కలిసి) మరణించినట్టు రూఢిఅయిందని ఈ నౌకకు సంబంధించిన కంపెనీ ప్రతినిధి నిన్న రాత్రి ప్రకటించారు.

బ్రిటిష్ విమానవాహకనౌక 'సెంటార్' 42 మృతదేహాలను వెలికి తీసిందని ఆయన అన్నారు.

ప్రమాదంనుంచి ఎంతమంది రక్షించబడినదీ ఖచ్చితమైన వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

పారిస్, డిసెంబరు 24:— విద్రోహక చర్యలకు శిక్షించబడిన99మందిని క్షమించి విడుదల చేసినట్లు ప్రెసిడెంట్ డిగోల్‌నిన్న ప్రకటించారు. క్రిస్మస్‌కు ముందుగా వీరువిడుదలపొందుతారు.

కంకిపాడు ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయసమస్య

అయిదుగురి పేర్లు పేర్కొనబడినట్లు పార్టీ చీఫ్ విప్ శ్రీ సుబ్బరాజు వివరణ

విజయవాడ, డిసెంబర్ 25:— శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మరణం కారణంగా కృష్ణాజిల్లా కంకిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించడానికి అయిదుగురి పేర్లు పేర్కొనబడినవని ఈ ఉదయం పత్రికా ప్రతినిధులకు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ ఎస్. వి. ఎస్. సుబ్బరాజు తెలియజేశారు.

ఈ సందర్భంగా అభిప్రాయాలను సేకరించడానికి శ్రీ సుబ్బరాజు నిన్న కంకిపాడు వెళ్లారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు, శ్రీ ఎస్. చిట్టి, ఇతర నాయకులు వారివెంట వెళ్లారు.

ఏ అభ్యర్థినుంచి దరఖాస్తు రాలేదని, ఆ నియోజకవర్గంలో కాంగ్రెసుకుగల బలాన్ని తెలుసుకోడానికి, పోటీచేయదలచిన అభ్యర్థుల విషయంలో అభిప్రాయాలను సేకరించడానికి తాను వెళ్లానని శ్రీ సుబ్బరాజు చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థిగా క్రిందివారి పేర్లు పేర్కొనబడినవి. శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ బొమ్మదేవర వీరరాఘవరావునాయుడు, శ్రీ గుత్తా రాజారావు, శ్రీ అనుమోలు శేషగిరిరావు, శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు.

శ్రీ సుబ్బరాజు ఈరోజున ఇక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో తన అభిప్రాయాలను ముఖ్యమంత్రికి నివేదించారు.

నే నెరిగిన పెద్దలు-5

డాక్టర్ ఆచంట లక్ష్మీపతి

కర్ర చేతపట్టుకొని, బెత్తెడెత్తు చెప్పులువేసుకొని టకటకా అయిదంతస్తులూ పైకెక్కి వచ్చి ''విశ్వమెక్కడ బాబూ''అని ఆంధ్రప్రభ కార్యాలయంలోనికి ఆ నాడు ప్రవేశించిన డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు ఈ నాటికీ కళ్లు మూసుకుంటే ఎదుట నిల్చున్నట్టుంటుంది. ఆరోజే లిఫ్ట్ చెడిపోయింది మరి!

కావడానికేమో పదేళ్లయింది. అయితేనేం ఆయన అప్పటికే పరమ వృద్ధు. కానీ ఆ వృద్ధత్వంలో జర అన్నది కానరాదే? డెబ్బయ్యో పడమునా, ఎనభయ్యోపడయినా సునాయాసంగా అలా నిట్టనిటారుగా నడిచిపోయే వారెందరున్నారు? అలా అన్ని వ్యాసాలు కొనివచ్చి వేయమని ఇచ్చిపోయే వా రెవరున్నారు?

ఆల్లోపతి, హోమియోపతి వలెనే ఆయుర్వేదం లక్ష్మీపతిగా వాడుకలోనికి వచ్చిందంటే ఆయన ఆ శాఖలో ఎంత చేసెనో చెప్పకనే చెప్తున్నది.

ప్రాచ్య, పాశ్చాత్య వైద్య శాస్త్రంలో ఆయన ఆరితేరిన చేయి. స్వానుభవంతో ఆయుర్వేదంలోని అంతస్సారం అంతెరిగిన అఖండుడు.

ఆనాలా రోజులలో అణగిపోయి ఉండిన జాతీయతా భావం అగ్గలకు ప్రజ్వరిల్లుతున్నది. ఎటుచూచినా 'నా దేశం' 'నా భాష' — నా సంస్కృతి' అన్న నినాదాలు చెవులలో మార్మోగుతున్నవి.

జాతీయ వికసనోద్యమం విశ్వతోముఖంగా విస్తరిస్తున్న దినము లవి. అటు సాహిత్యంలో, ఆధ్యాత్మిక దృష్టిలో, సమాజ సంస్కరణంలో, ప్రాచ్య సభ్యతలోని గొప్పదనాన్ని గ్రహించడంలో, పాశ్చాత్య నాగరకతలోని మంచిని మనదిగా చేసుకోవలె ననుకోవడంలో—అన్నిటా ఒక వినూత్న జాగృతి విశృంఖలమై విడిగి విప్పారుతున్న నాళ్లవి.

ఈ ఉద్యమ శాఖగానే ఆంధ్రంలో సాంస్కృతిక చైతన్యం అనేక రూపాలతో విజృంభించినది. వైజ్ఞానిక విషయ వివృతి, వివేకం అందరిలో వెల్లి విరియడం అవసరమని ఆనాడే పెద్దలు గ్రహించినారు.

ఆ భావ ఫలితంగానే విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వ నిర్మాణ సంరంభమూ ఆరంభమైనవి.

వాటిలో డాక్టర్ లక్ష్మీపతిగారు అసమానోత్సాహంతో అద్వితీయమైన పాత్రను నిర్వహించినారు.

విజ్ఞాన సర్వస్వ రచనలో శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారికి చేదోడువాదోడుగా నిల్చినారు. విజ్ఞాన విషయ వివరణంలో రెండు చేతులా పనిచేసి విజ్ఞాన చంద్రికలు పలు మూలలా వెలిగిపోయేలా చేసినారు.

మనకూ ఒక వేదాంతం, దర్శనాలూ, వైద్య విద్యాది శాస్త్రాలూ ఉన్నవా — అన్నంత స్వాభిమాన దూరత తొంగిచూస్తుండగా, దానిని పూర్తిగా తొలగించి, స్వాతిశయం కాక, స్వాత్మ జ్ఞానం, స్వస్వరూపజ్ఞానం ప్రసాదించడంలో ఆనాటి ఆయనా, ఆయనతోడివారూ చేసిన కృషి నిరుపమానమైనది.

సిద్ధాంతాలేవో ప్రవచించడానికి మాత్రమేనని ఆయన ఎన్నడూ భావించలేదు. కనుకనే తమ ఆయుర్వేద సిద్ధాంతాలను తమ అనుదిన చర్యలోనే ఆచరించి చూపినారు.

ఆయుర్వేద రహస్యం అది కేవలం రోగ చికిత్సకే ప్రాముఖ్య మివ్వడం కాదు. రోగ నివృత్తికేవో మందులు చెప్పడమే కాదు. రోగ విధానానికేవో మాత్రాలను నిర్వచించడమేకాదు. అసలీ రోగాలన్నవిరాకుండా ఆయుర్వృద్ధికి తగిన అన్న పానాదులనూ, అను పానాదులనూ, దిన చర్యా విధులనూ విశ్వితరీతిలో చెప్పడం దాని గొప్పదనం—అని ఆయన సోపపత్తికంగా నిరూపించారు.

అంగమర్దనాదులూ, అంగావలేపనాదులూ, అభ్యంగనాదులూ, ఆహారంలో విహార్పులూ, చేర్పులూ ఇలాంటి వాటిలోనే ఆయన ఎన్నెన్ని పెనురోగాలో రాకుండా చేసుకోవచ్చునని బుజువు పరచినారు. నియత వర్తనం ఎంత ముఖ్యమో చూపించినారు.

అలా ఆయన ఆయుర్వేదం గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటినారు— అన్ని ఇతర విజ్ఞానంలోని వెలుతురులనేకాదు, వెలుగులనూ పరిగ్రహించారు.

అంత ఉన్నా ఎంత నిరాడంబరులు, ఎంత హృదయం కలవారు, ఎంత నిగర్వులు, ఎంత సులభులు!

అలాంటి గుణాలను గోల్పోతున్నాం కనుకనే రాను రాను అల్ప హృదయతకూ, అభిరగర్వ ప్రకటనకూ, అసూయకూ, అప్రియభాషణలకూ ఆటపట్టులమై మనసును పెంచుకోలేక, మనం పెరుగలేక వామనులమై పోతున్నాము.

ఆ నెనరూ, ఆ లక్ష్యశుద్ధి, ఆ చిత్తశుద్ధి, ఆ వినీత వర్తనం ఆయనకే తగును. అంతంత మనుషులు అంత మంది ఉండే రోజులు తిరిగి రావనుకోవలసిందేనా? — శాంతం పాపం!

—విశ్వం

నాసర్‌తో చర్చలలో చౌఎన్-లై వైఫల్యం

ఇండియా విదేశాంగప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 25:— చైనా—ఇండియా సరిహద్దు వివాద పరిష్కారానికై ఉభయదేశాల మధ్య సంప్రతింపులు ప్రారంభం కావడానికి కొలంబోరాజ్యాల ప్రయత్నాలను చైనా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు బలపరచగలవని నాసర్, చౌలు కావించిన ప్రకటనలోగల అంశాన్ని ఇండియా ప్రభుత్వం హర్షిస్తున్నదని నిన్న ఇచ్చట భారత విదేశ వ్యవహారాల ప్రతినిధి పేర్కొన్నారు.

కొలంబోరాజ్యాలు చేపట్టనున్న శాంతియుత ప్రయత్నాలను తాము బలపరచగలమని, ఉభయ నాయకులు ప్రకటించడం గమనించతగినదని కొలంబో ప్రతిపాదనలు, కొలంబోరాజ్యాల సమావేశ ఫలితంగానే రూపొందింపబడినవని, ఆయన వ్యాఖ్యానించారు.

కొలంబో ప్రతిపాదనపట్ల ఐక్యఅరబ్ రిపబ్లిక్ అనుసరించిన వైఖరిలో మార్పు తీసుకురావాలని చైనా ప్రధాని ప్రయత్నించి విఫలులయారని, ఈ ప్రతిపాదనపట్ల చైనా ప్రధాని ఎంతవత్తిడి తెచ్చినప్పటికీ, ఐక్య అరబ్‌రిపబ్లిక్ వైఖరి మారలేదని ఆయన అన్నారు. ఐక్య అరబ్‌రిపబ్లిక్ వైఖరి మారలేదని సంయుక్త ప్రకటనలోని వాక్యాలేకాక, చైనా ప్రధాని విలేఖరులగోష్ఠిలో కావించిన ప్రసంగం కూడా స్పష్టపరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ఉభయనాయకుల సంయుక్త ప్రకటనలో కొన్ని విషయాలను చేర్చడానికి చైనాప్రధాని ప్రయత్నించి విఫలులైనారని, ఏ విషయాన్ని ఆ ప్రకటనలో చేర్చడానికి తాము ప్రయత్నించారో ఆ విషయాన్ని విలేఖరులగోష్ఠిలో పేర్కొన్నారని విదేశాంగ ప్రతినిధి వివరించారు. కొలంబో ప్రతిపాదనలను చైనాసూత్రప్రాయంగామాత్రమే ఆమోదించినదని, ఈ ప్రతిపాదనలు సిఫారసులేతప్ప తీర్పువంటివి కావని కొలంబోరాజ్యాలు మధ్యవర్తులేతప్ప తీర్పరులుకావని చైనా ప్రధాని చౌ ఎన్—లై సంయుక్త ప్రకటనలోలేని అంశాలను విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు.

రెండవ బాండుంగ్ సమావేశం జరగాలని చైనా పనికట్టుకొని ప్రచారం చేస్తున్నప్పటికీ ఈ సమావేశాన్ని గురించి నాసర్, చౌఎన్—లైల సంయుక్త ప్రకటనలో ప్రస్తావించకపోవడం గమనించతగినదని ఇండియా విదేశాంగప్రతినిధి పేర్కొన్నారు.

బాండుంగ్‌రాజ్యాలలో హెచ్చురాజ్యాలు, బాండుంగ్ సమావేశం జరగాలని నిర్ణయించినట్లయితే ఆ సమావేశానికి ఇండియా హాజరుకాగలదని కాని అట్టి సమావేశానికి ఇది తగిన సమయం కాదని ఇండియా భావిస్తున్నది.

తటస్థరాజ్యాల సమావేశంపట్ల చైనా ఇంతవరకు అనుసరిస్తున్న వైఖరి ఇప్పుడు కొంత మారింది. బహుశా ఒక ఎత్తుగడగానే చైనా తన వైఖరిని మార్చుకొని వుండవచ్చును. తటస్థరాజ్యాల సమావేశంవల్ల ఫలితమేమీ కలుగబోదని, కైరోకు చైనా ప్రతినిధివర్గం వచ్చినవెంటనే ప్రతినిధివర్గంలో ముఖ్యులు ప్రకటించారు. నాసర్, చౌల సంప్రతింపులు జరిగినపిమ్మట తటస్థరాజ్యాల సమావేశం జరపాలనే ప్రతిపాదన మంచిదే అని, ''సోషలిస్టు కూటమిలో'' చేరడంవల్ల చైనా, ఆ సమావేశానికి హాజరుకావడానికి అవకాశం లేదని చైనా ప్రధాని చౌ ప్రకటించారు.

శ్రీ వేముల కూర్మయ్య షష్టిపూర్తిచిహ్నం

హాస్టల్ నెలకొల్పాలని సూచన: ముఖ్యమంత్రి హర్షం

విజయవాడ, డిసెంబర్ 25:—షష్టిపూర్తి ఉత్సవం జరుపుకొనున్న శ్రీ వేముల కూర్మయ్యను ''పేదల పెన్నిధి''గానూ, కాంగ్రెసు కురు వృద్ధులలో ఒకరుగానూ పరిగణించాలి. ఫక్తు హరిజన నాయకునిగా మాత్రమే భావించరాదు.

కూర్మయ్య షష్టిపూర్తి ఉత్సవ సంఘం ఈ ఉదయం ఇక్కడ అతిథి గృహంలో, ఈ పట్టణంలో ఉత్సవాల కార్యక్రమాలను రూపొందించడానికి సమావేశమైనపుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పైవిధంగా సలహా ఇచ్చారు.

శ్రీ కూర్మయ్య షష్టిపూర్తి చిహ్నంగా ఏర్పాటు చేయదలచిన హాస్టల్‌లో ఆర్థిక వెనుకబడిన తనం ప్రాతిపదికగా మాత్రమే విద్యార్థులను చేర్చుకోవాలని, అది బీద బాలబాలికలకు హాస్టల్ అవాలని, ఏ కులానికిగానీ, వర్గానికి గానీ కారాదని ముఖ్యమంత్రి సలహా యిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సుంకర కనకారావు సూచనను మెచ్చుకున్నారు.

ఈ పద్ధతి హాస్టళ్లవల్ల ఇతర కులాలవారితో హరిజనులు కలిసిమెలిసి జీవించడానికి ఎక్కువ వీలు ఏర్పడుతుందని, అస్పృశ్యతా నివారణకు ఇది ఉత్తమ మార్గమని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఈ పనిని శ్రద్ధాసక్తులతో నిర్వాహకులు ప్రారంభించాలని, మతరహితం, కుల రహిత ప్రాతిపదికగా ఈ పని ప్రారంభించబడితే, ఇందుకు గ్రాంటులను ప్రభుత్వం ఇవ్వకుండా ఉండడానికి తగు కారణం తనకు కనిపించదని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, పేట బాపయ్య, ఎస్. కనకారావు, ఇ. బాలవీరరాఘవయ్య, కె. భావన్నారాయణ, బెంజమిన్, పూటుకూరి నరసింహారావు, ఎన్. వి. రాఘవయ్య, మండలి వెంకటకృష్ణారావుఈదర వెంకట్రామయ్యగార్లు, ప్రసంగించారు.

నిర్మించదలచిన హాస్టల్‌లో కళాశాల విద్యార్థులను మాత్రమే చేర్చుకోవాలని శ్రీమతి సరోజిని సూచించారు.

ఉత్సవాల సంఘ కార్యదర్శి శ్రీ నంబూరి శ్రీనివాసరావు కార్యక్రమాలను వివరించారు.

4 భాషలలో కాంగ్రెసు నూతనఅధ్యక్షుని ఉపన్యాసం

మద్రాసు, డిసెంబర్, 25:— కాంగ్రెసు నూతన అధ్యక్షుడు శ్రీ కామరాజు అధ్యక్షోపన్యాసం తమిళం, ఇంగ్లీషు, హిందీ, ఒరియా భాషలలో పదకొండు, పన్నెండు పేజీలమేరకు అచ్చువేయబడుతున్నది.

విజయవాడలో ఎనిమిది పాఠశాలల స్థాపన

వచ్చే ఆర్థిక సంవత్సరంలో

విజయవాడ, డిసెంబర్ 24:— వచ్చే ఆర్థిక సంవత్సరంలో నగరంలో కొత్తగా నాలుగు మాధ్యమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమిక పాఠశాలలు ఏర్పడనున్నవి.

మునిసిపల్ కౌన్సిల్ నేడు ఛైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షతను సమావేశమై 1964—65 సంవత్సరపు బడ్జెట్‌ను ఆమోదించి ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌ను సవరించింది. లోగడ సమావేశంలో నియమించిన ఉపసంఘాల సూచనల దృష్ట్యా బడ్జెట్‌ను సవరించడం జరిగింది.

మొత్తం ఈ ఎనిమిది పాఠశాలల స్థాపనకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. విద్యా విషయకమైన బడ్జెట్‌ను కూడా కౌన్సిల్ ఆమోదించింది.

పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్ష పదవి

అయూబ్‌ఖాన్ ఎన్నిక

ఢాకా(తూర్పుపాకిస్తాన్), డిసెంబర్ 14:— రాజకీయాలంటే ఏవగించుకొనే సైనికనాయకుడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు తనను సమర్థించే రాజకీయపక్షం అధ్యక్షపదవిని వహించడంద్వారా పాకిస్తాన్ ప్రధాన రాజకీయవేత్త అయినారు.

ఆయన తూర్పుపాకిస్తాన్ రాజధాని ఢాకాలో రెండురోజులపాటు సమావేశం జరిపిన పాకిస్తాన్ ముస్లింలీగ్‌కు అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

పాకిస్తాన్‌కు స్వాతంత్ర్యం ఆర్జించిన ముస్లింలీగ్‌స్థానంలో ఈ పార్టీ క్రిందటి సంవత్సరం రాజకీయపక్షాలపై నిషేధాన్ని ప్రెసిడెంట్ అయూబ్ రద్దుచెయ్యగానే ఏర్పడింది.

అమెరికా విదేశసహాయం బిల్లు

ప్రతినిధులసభ ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 24:— వివాదగ్రస్తమైన అమెరికా విదేశ సహాయ కార్యక్రమం బిల్లును ప్రతినిధుల సభ నేడు ఆమోదించింది.

క్రిస్మస్‌కు ముందు రోజున ఉదయం ఏడు గంటలకు జరిగిన అసాధారణ సమావేశంలో 3,00 కోట్ల డాలర్ల కేటాయింపు మొత్తాన్ని సభ ఆమోదించింది.

ఈ బిల్లు ప్రెసిడెంట్ జాన్సన్‌కు అమెరికన్ గోధుమను కొనే కమ్యూనిస్టు దేశాలకు ఋణసౌకర్యాన్ని మంజూరు చేసే అధికార మిస్తుంది.

బిల్లుకు అనుకూలంగా 189 వోట్లు, వ్యతిరేకంగా 159 వోట్లు వచ్చాయి.

హంగరీలో రైలు ప్రమాదం

32 మంది మృతి

వియన్నా, డిసెంబరు 24:— హంగరీలో స్జొల్నక్‌వద్ద రెండురైళ్లు ఢీకొన్నఫలితంగా 32 మంది ప్రయాణికులు మరణించారని, 36 మందికి గాయాలుతగిలినవని హంగరీ వార్తాసంస్థ ప్రకటించింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అక్రమ చర్యల విచారణకు బిల్లు

త్వరలోనే పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ప్రవర్తన, అసమర్థతను గూర్చిన ఆరోపణల విచారణను క్రమబద్ధం చేయడానికై ఉద్దేశించిన బిల్లు ముసాయిదాను కేంద్రప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది.

రాజ్యాంగంలోన్యాయమూర్తులకు సంబంధించిన అధికార ప్రతిపత్తులకు చెందిన అంశాలను గూర్చిన ఈ బిల్లును పార్లమెంటు ముందు ఉంచడానికి ప్రస్తుతం సన్నాహంజరుగుతున్నది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెడతారు.

న్యాయమూర్తుల అక్రమప్రవర్తన, అసమర్థతను గూర్చిన ఆరోపణల విచారణకై ఈ బిల్లుక్రింద రాష్ట్రపతి ముగ్గురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, లేదా మాజీ న్యాయమూర్తులతో ఒక ప్రత్యేక ట్రిబ్యునల్‌ను నెలకొల్పవచ్చును. అలాగే ఇట్టి ప్రవర్తన గల న్యాయమూర్తిని తొలగించమని,పార్లమెంటునరాష్ట్రపతికి సూచించవచ్చు.

లోకసభకు శ్రీ చటర్జీ ఎన్నిక

బర్ద్వాన్, డిసెంబరు 24:— బర్ద్వాన్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు జరిగిన ఎన్నికలో వామపక్షాలు బలపర్చిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీ గెలుపొందినట్లు నేడు ప్రకటించబడింది. శ్రీ చటర్జీకి, ప్రత్యర్థి శ్రీనారాయణ్‌చంద్రచౌదరి కన్న 11,000 ల వోట్లు ఎక్కువగా వచ్చాయి.

అల్బేనియాను దర్శించడానికి చౌ సమ్మతి

టిరానా, డిసెంబరు 24:— ప్రస్తుతం ఆఫ్రికా దేశాలలో పర్యటిస్తున్న చైనా ప్రధాని చౌ ఎన్—లై అల్బేనియాను దర్శించగలరని అల్బేనియా వార్తాసంస్థ ప్రకటించింది.

అల్బేనియా ప్రధాని మెహ్మెట్‌షెహూఆహ్వానంపై చౌ ఎన్—లై అల్బేనియాకు రానున్నారు. అయితే, ఇంతవరకు ఏ తేదీన అల్బేనియాను చౌ ఎన్—లైదర్శించనున్నదీ నిర్ణయంకాలేదు.



హైదరాబాదులో డిసెంబరు 21 న ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపిన ద్వితీయ అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల మహాసభలో మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి అధ్యక్షోపన్యాసం చేస్తున్న దృశ్యం

హైదరాబాద్‌లో ప్రెస్ గిల్డు ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 25:— నగరంలోని పత్రికా విలేఖరులు నేడుసమావేశమై 'ప్రెస్‌రిపోర్టర్సుగిల్డు'ను ఏర్పాటుచేసుకున్నారు.

వృత్తిలో ఉన్నతప్రమాణాలను నెలకొల్పి, సౌకర్యాలను అభివృద్ధిచేసేందుకు ఈ గిల్డుపని ప్రధానంగా కృషిచేస్తుంది.

శ్రీ వి.ఎ.వనేకర్ ఈ సమావేశానికిఅధ్యక్షత వహించారు. శ్రీయుతులు సి. వి. హెచ్. రావు,పి.ఎన్. సుబ్రహ్మణ్యం, సి.యస్. ఫాయ్డు, కె. తాతారావుగార్లు అధ్యక్షవర్గంగానూ, శ్రీ శ్యామరావుహర్నూర్ కార్యదర్శిగానూ, శ్రీ ఆర్. శ్రీనివాసన్ సంయుక్త కార్యదర్శిగానూ శ్రీ వి. మారిన్‌కర్ కోశాధికారిగానూ ఎన్నికైనారు.

భువనేశ్వర్ కాంగ్రెస్ కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

కాగితం, టెక్స్‌టైల్స్ పరిశ్రమలనుకూడా జాతీయం చేయాలని ఒరిస్సా కాంగ్రెస్ సూచించింది.

ఈ వారంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అభిప్రాయాలను పరిశీలిస్తారు.

కాంగ్రెస్‌లోని తీవ్రవాదులకు కొత్త అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నుంచి పూర్తిగా మద్దతు లభించే అవకాశం లేదు. భువనేశ్వర్ మహాసభ అధ్యక్షోపన్యాసంలో ఆర్థికరంగంలో ప్రభుత్వ కార్యకలాపాలను పెద్దయెత్తున విస్తరింపజేయాలని శ్రీ కామరాజ్ సూచించబోరు. ప్రజాస్వామిక సోషలిజంలో పూర్తి విశ్వాసంగల వ్యక్తి అయిన శ్రీ కామరాజ్ ఆర్థిక సమస్యలపై పిడివాద ప్రభావానికి లోనుకావడం లేదు.

తమిళంలో శ్రీ కామరాజ్ అధ్యక్షోపన్యాసం చాల సంగ్రహంగా వుండగలదని తెలుస్తున్నది. ఇంతకుముందు జరిగిన కాంగ్రెస్ మహాసభలలో అధ్యక్షోపన్యాసాలకు శ్రీ కామరాజ్ ప్రసంగం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. శ్రీ కామరాజ్ తమిళంలో తన ప్రసంగాన్ని కొంతసేపు మాత్రమే నిర్వహిస్తారు. తరువాత అధ్యక్షోపన్యాసం ఒరియా అనువాదాన్ని స్థానిక నాయకు లెవరైనా చదువుతారు.

వెనుకటి కాంగ్రెస్ మహాసభలలోకూడా అధ్యక్షోపన్యాసాలను ప్రాంతీయభాషలో అనువదించడం సాంప్రదాయం. శ్రీ రామరాజ్ అధ్యక్షోపన్యాస పాఠాన్ని రెండు మూడు రోజులు ముందుగానే దేశమంతటా విడుదల చేస్తారు. దొంగ సభ్యత్వం, అధికార వ్యామోహం మొదలైన పార్టీ సమస్యలపైన శ్రీ రామరాజ్ కేంద్రీకరించి ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

సాంకేతిక విద్యావకాశాలు

(1 వ పేజీ తరువాయు)

అస్పృశ్యతా నివారణకూ, మహిళాభ్యుదయానికి మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషికి శ్రీ నెహ్రూ జోహారు లర్పించారు.

ఎవరినుంచీ ఎట్టి సహాయమూ అందని పరిస్థితులలో శ్రీ జ్యోతిబాపూలే తన కృషిని కొనసాగించవలసివచ్చిందని, ఇప్పుడు హరిజనులు ప్రతి విద్యార్థికీ కుల విభేదాలతో నిమిత్తం లేకుండా విద్య నభ్యసించే అవకాశం లభిస్తున్నదని ప్రధాని వక్కాణించారు.

శ్రీ నెహ్రూ ఈ భవనానికి వచ్చినపుడు భవనం ముందు గుమిగూడివున్న ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ పి. టి. బొరాలె ప్రధానికి స్వాగతమిస్తూ జ్యోతిబాపూలే మహిళలకోసం 1948 లో మొదటి పాఠశాలను నెలకొల్పారని, 1951 లో అస్పృశ్యులకు ఒక పాఠశాలను ఏర్పాటు చేశారని, స్త్రీలకు, అస్పృశ్యులకు విద్యాబోధనను నిషేధించే పాత సాంఘిక ఆచారానికి స్వస్తి చెప్పారని అన్నారు.

సంఘం కార్యదర్శి శ్రీ వి. ఎల్. నెర్వికర్ నివేదికనుఅందజేస్తూ 3,50,000 రూపాయల ఖర్చుపై నూతన భవనం నిర్మించడమే గాక 3,00,000 రూపాయల విలువగల పరికరాలను కొన్నామనీ, భవనం ప్రక్కనే పాలిటెక్నిక్-కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామనీ అన్నారు.

ప్రధానమంత్రి నెహ్రూ నేడు శాంతినికేతనం నుంచిఇక్కడకు విచ్చేశారు. ఆయన ఇక్కడ రెండురోజులు వుంటారు.

ఆయనకు శాంతాక్రజ్ విమానాశ్రయం వద్ద మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, బొంబాయి మేయర్ శ్రీ ఇ. బందూక్‌వాలా, షెరీఫ్ శ్రీ ఏ. బి. నాయర్, గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బండోడ్కర్, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. ఏ. ఖింటే, మహారాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అంత్యాయ్ తదితర ఉన్నతోద్యోగులు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంనుండి రాజభవనం దారిపొడవునా చేరిన అసంఖ్యాక ప్రజలు ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ హర్షధ్వానాలు చేశారు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు త్వరలోనే సాంకేతిక అనుమతి

హైదరాబాద్, డిసెంబరు 25:— ప్లానింగ్ కమిషన్‌కు చెందిన సాంకేతిక విషయాల సలహా సంఘం వచ్చే సమావేశంలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు సాంకేతిక సంబంధమైన అనుమతిని మంజూరు చేయవచ్చునని విశ్వసనీయంగా నేడు ఇక్కడ తెలియవచ్చింది.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షత క్రింద పనిచేస్తున్న ఈ సాంకేతిక సలహా సంఘం బహుశా వచ్చేనెలలోగాని, లేక ఫిబ్రవరిలోగాని సమావేశం కావచ్చు.

సాంకేతిక సంబంధమైన అనుమతి లభించని కారణంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకొనడానికి విదేశ కరెన్సీ లభ్యంకాలేదని అధికార ప్రతినిధులు నేడు ఇక్కడ అన్నారు. అయితే ప్రాథమిక కార్యక్రమాల నిర్వహణకు యథేచ్ఛగా అనుమతి ఇవ్వబడింది కనుక, ప్రభుత్వం ఆ పని చురుకుగా సాగిస్తున్నదని వీరు అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టుకు కాల్వ త్రవ్వకం నిమిత్తం బుల్‌డోజర్ల కొనుగోలుకు 1.5 కోట్ల రూపాయల మేరకు విదేశ కరెన్సీని సమకూర్చడానికి కేంద్రం ఇంతవరకు అనుమతించలేదు.

సాంకేతికమైన అనుమతి లభించి, అవసరమైన విదేశ మారక ద్రవ్యం కూడా సమకూరిన తర్వాత నాగార్జునసాగర్ వలెనే ఈ రెండు ప్రాజెక్టుల వద్ద నిర్మాణ కార్యక్రమాలు ఎంతో చురుకుగా కొనసాగించబడతాయి. ఈ ప్రాజెక్టులకు విడివిడిగా ఇద్దరు చీఫ్ ఇంజనీర్లను ప్రభుత్వం నియమిస్తుంది.

శ్రీశైలం ప్రాజెక్టుప్రాంతంలోని ప్రజలకు పునరావాసకల్పన

శ్రీశైలం ప్రాజెక్టు రిజర్వాయర్ ప్రాంతంలో 56 వేలమందికి పునరావాస సౌకర్యాలు కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడానికిగాను ఇద్దరు స్పెషల్ కలెక్టర్లు నియమించబడవచ్చునని తెలుస్తున్నది.

రిజర్వాయర్ ప్రాంతంలోని ప్రజలకు ప్రత్యామ్నాయంగా పోరంబోకు భూములు లేక అటవీ భూములను కేటాయించడం, వారికి నష్టపరిహారం చెల్లింపు మొదలైన విషయాలను వీరు నిర్వహిస్తారు.

ఇదే కార్యక్రమాన్ని నిర్వహించడానికిగాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతానికి లోగడ ఒక స్పెషల్ కలెక్టర్‌ను మాత్రమే నియమించడం జరిగింది. పునరావాసాలు కల్పించడానికి సంబంధించిన సమస్య ఇక్కడ అంత పెద్దదికాకపోవడంవల్ల ఒక్క అధికారినిమాత్రమే నియమించారు. ప్రాజెక్టునుంచి ఖాళీచేయించవలసిన ప్రజల సంఖ్య 3500 మాత్రమే కాని, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతంనుంచి దాదాపు 56 వేలమందిని ఖాళీ చేయించాలి కనుక, పునరావాస కార్యక్రమాలను త్వరితగతిని నిర్వహించడానికి ఇద్దరు స్పెషల్ కలెక్టర్లను నియమించడానికి ప్రభుత్వం సంకల్పించింది.

పునరావాసాల కల్పన మూడు నాలుగేళ్లలో ప్రారంభమై 1969—70 నాటికి పూర్తి అవుతుంది.

ప్రాజెక్టు స్థలంవద్ద 3.5 లక్షల రూపాయల ఖర్చుతో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ మురార్జీ దేశాయి నిన్ననే ఈ వంతెనను చూశారు. నెలరోజుల వ్యవధిలో ఇంత 'అందమైన వంతెన'ను నిర్మించినందుకు ముఖ్యమంత్రి హర్షం ప్రకటించారు. ప్రాజెక్టువద్ద జరుగుతున్న ప్రాథమిక కార్యకలాపాలను ఆయన పరీక్షించారు.

శ్రీశైలంప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రాక

శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ జె.వి. నరసింహారావు ఈ వంతెన నిర్మాణాన్ని గురించి ముఖ్యమంత్రికి వివరిస్తూ 6 నెలలవరకు మాత్రమే ఇది ఉపయోగపడుతుందని, జూన్ నెలలో వరదలలో కొట్టుకుపోతుందని చెప్పారు. తర్వాత 45 లక్షల రూపాయల ఖర్చుతో 'హై లెవెల్ వంతెన'ను నిర్మించుకోవచ్చునని, అది శాశ్వతంగా ఉంటుందని ఆయన అన్నారు. శాశ్వతమైన వంతెనను నిర్మించే విషయంపై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయం గైకొనలేదు.

ప్రాజెక్టువద్ద జరుగుతున్న ప్రాథమిక కార్యకలాపాలను చూసి శ్రీ మురార్జీ దేశాయి ఎంతో ముగ్ధులైనారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎత్తును ఇంకా పెంచవచ్చునని, దానివల్ల మరింత ప్రయోజనం సిద్ధిస్తుందని ఆయన సూచించారు.

శాసనమండలికి ఉపాధ్యాయ ప్రతినిధి

రాయలసీమనుండి శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రిని బలపరచాలని విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 25:— రాష్ట్ర విద్యావిషయక మహాసభలకు హాజరైన రాయలసీమ జిల్లాల ప్రతినిధులు శాసనమండలికి జరిగే ఎన్నికలలో రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ప్రతినిధిగా శ్రీ డి.వి. సుబ్బాశాస్త్రి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి నిర్ణయించారు.

శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రిని బలపరచాలని కోరుతూ అనంతపురంజిల్లా ఉపాధ్యాయ గిల్డు కార్యదర్శి శ్రీ టి. భీమసేనరావు, కర్నూలుజిల్లా ఉపాధ్యాయ గిల్డు ప్రెసిడెంటు అబ్దుల్ సత్తార్ కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. నాచి మొదలైన వారు ప్రకటన చేశారు. శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ప్రస్తుతం శాసనమండలి సభ్యుడయిన విషయం తెలిసినదే.

డెహ్రాడూన్‌లోని అంధుల శిక్షణాసంస్థ కృషి

డెహ్రాడూన్, డిసెంబరు 25:— కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ వయోజనులైన అంధులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రంలో గత 13 సంవత్సరాలనుంచి వెయ్యిమంది అంధులు శిక్షణ పొందారు. ఇందులో 50 మంది మహిళలుకూడా వున్నారు.

ఈ కేంద్రం కొన్ని వర్కుషాపులను నిర్వహిస్తున్నది. ఇక్కడ ఇంజనీరింగ్ విషయాలను బోధిస్తారు. దృష్టి ఎక్కువగా అవసరంలేని వివిధ పరిశ్రమలలో ఇక్కడ శిక్షణపొందిన అంధులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.

సైప్రస్‌లో పోరాటం విరమణ

నికోసియా, డిసెంబరు 25:— సైప్రస్‌లో గ్రీక్, టర్కిష్ జాతీయుల మధ్య పోరాట విరమణకు ఒప్పందం కుదిరినట్టు సైప్రస్ రేడియో నేడు ప్రకటించింది.

గ్రీక్ జాతీయుడైన సైప్రస్ ప్రెసిడెంట్ ఆర్చిబిషప్ మెకారియోస్, టర్కిష్ జాతీయుడైన సైప్రస్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీ ఫజిల్‌కుచుక్ మధ్య జరిగిన సమావేశంలో ఈఒప్పందం కుదిరింది. బ్రిటిష్, అమెరికన్‌రాయబారులు ఈ ఒప్పందాన్ని సాధించడానికి చేయూతనిచ్చారు.

గ్రీకులు, టర్కిష్ జాతీయులు, తటస్థులతో నియమించబడిన ఒక కమిటీ ఈ ఒప్పందం అమలును అజమాయిషీ చేస్తుంది.

గ్రీక్, టర్కిష్, బ్రిటిష్ ప్రభుత్వాల విజ్ఞప్తి

అంకారా, డిసెంబర్ 25:— సైప్రస్‌లో గ్రీక్, టర్కిష్ జాతీయులు సాగిస్తున్న పోరాటాన్ని వెంటనే విరమించాలని, ఉభయవర్గాల మధ్య విభేదాలను పరిష్కరించడానికి తమ పలుకుబడిని వినియోగించగలమని గ్రీక్, టర్కిష్, బ్రిటిష్ ప్రభుత్వాలు నిన్న నొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తిచేశాయి.

సైప్రస్‌కు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన ఒప్పందాలపై సంతకం చేసిన బాధ్యతను పురస్కరించుకొని ఈ విజ్ఞప్తిచేస్తున్నామని, ప్రస్తుతం ఏర్పడిన కల్లోలపరిస్థితిని అంతమొందించవలసినదిగా సైప్రస్ ప్రభుత్వాన్ని, గ్రీక్, టర్కిష్ జాతీయులను కోరుతున్నామని ఈ ప్రభుత్వాలు తమ ప్రకటనలో పేర్కొన్నాయి.

పోరాట విరమణకు సైప్రస్ ప్రభుత్వం ఒక తేదీని నిర్ణయించాలని, ఉభయవర్గాలవారు దాన్ని గౌరవించాలని ఈ ప్రకటనలో కోరబడింది.

శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రస్తుత క్లిష్టపరిస్థితిని చక్కదిద్దడానికి అవసరమైన సహాయ సహకారాలను అందచేయగలమని కూడా ఈ ప్రకటనలో సూచించబడింది.

17 మంది మృతి

నికోసియా, డిసెంబర్ 25:— నికోసియాలో నిన్న గ్రీక్, టర్కిష్ జాతీయుల మధ్య తిరిగి పెద్దపెట్టున అల్లర్లు చెలరేగాయి.

ప్రధానంగా ఒమార్పిటా ప్రాంతంలో తీవ్రంగా కాల్పులు జరిగాయి.

చతుర్థ ప్రణాళిక స్వరూపస్వభావాలు

ఆర్థికశాస్త్రవేత్తలు ఆలోచించడం మొదలుపెట్టాలని టి. టి. కె. సూచన

బొంబాయి, డిసెంబర్ 25:— దేశంలోని అత్యున్నత ఆర్థిక సంస్థలు మూడు కలిసి జరిపిన వార్షిక సమావేశానికి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది. ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్తలు, అర్థగణాంక నిపుణులు, సాంఘికశాస్త్రవేత్తలు సుమారు వందమందికి పైగా ఈ సభలకు హాజరయినారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక స్వరూప స్వభావాలు తీర్చి దిద్దడానికి తమ మేధస్సును వినియోగించ వలసిందని శ్రీ కృష్ణమాచారి వారికి విజ్ఞప్తి చేశారు.

ఈమూడు వార్షికసమావేశాలు బొంబాయి విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన జరిగాయి.

ప్రారంభోపన్యాసానికి పిమ్మట మూడు సమావేశాల అధ్యక్షులు — కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎస్. కె. బాను, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రో వైస్—ఛాన్సెలర్ డాక్టర్ బి. యన్. గంగూలీ, లక్నో విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రాధా కమల్ ముఖర్జీ కూడా సభికుల నుద్దేశించి ప్రసంగించారు.

ప్రజాస్వామిక సోషలిజం వల్ల వుత్పన్నంకాగల అర్థికమైన చిక్కులు, వ్యవసాయాభి వృద్ధి, ధరల నిర్ణయ పద్ధతి, కార్మికులు, పారిశ్రామిక ఉత్పత్తి, పారిశ్రామిక రంగంలో వేతనాలపద్ధతి ముఖ్యంగా ప్రస్తుతాంశాలను గూర్చి సమావేశంలో నిపుణులు చర్చలు జరుపగలరు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధన కృషిలో ప్రభుత్వ విధానాలలో చేయవలసిన మార్పులు, పద్ధతులను గూర్చి తమ ప్రారంభోపన్యాసంలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి వివరించారు. తమభావాలు నిపుణులతోపాటు పంచుకుంటున్నామన్నారు. మన దేశంలో ఇంతవరకు అమలు జరిపిన ప్రణాళికా పద్ధతులు పశ్చిమకంగా సక్రమమైనవేనని అందువల్ల నిరాశ, ప్రయత్న విరమణ బోధనలు తగవని ఆయన వివరించారు.

'ప్రస్తుతం మన ముందున్న గురుతర బాధ్యత చతుర్థ ప్రణాళిక స్వరూపం, స్వభావం, లక్ష్యాలను నిర్ణయించడం. మీరు ఆర్థిక, అర్థగణాంక శాస్త్రవేత్తలు గాను, మేము ప్రభుత్వప్రతినిధులంగాను దీనివిషయమై తీవ్రంగా ఆలోచన మొదలుపెట్టవలసివుంది. చతుర్థ ప్రణాళికా స్వరూపం ఒక ఏడాదిలోపల తీర్చి దిద్దవలసి ఉంది' అని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

పారిశ్రామికసంస్థలు సమర్థులైన ఆర్థికశాస్త్రవేత్తలకు ఎక్కువ వేతనా లిస్తున్నందున విద్యాసంస్థలు వారిని ఆకర్షించలేకపోతున్నవని బొంబాయి విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సెలర్ డాక్టర్ ఆర్. వి. సాథె వివరించారు. ప్రభుత్వానికి సైతం ఇదే ఇబ్బందిగా ఉన్నదని శ్రీ కృష్ణమాచారి వెల్లడించారు.

హైదరాబాదు-మద్రాసుల మధ్య ప్రయాణీకులకు సౌకర్యాలు

రైల్వేమంత్రి సూచన

హైదరాబాద్, డిసెంబరు 25:— కేంద్ర ప్రభుత్వ రైల్వేశాఖ మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప నేడిక్కడ మాట్లాడుతూ హైదరాబాద్, ఢిల్లీ,మద్రాసులమధ్యప్రయాణీకులకుఎక్కువసౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరం కలదన్నారు.

శ్రీ దాసప్ప సెంట్రల్ రైల్వే అధికార్లతో మాట్లాడుతూ రైల్వే పనివారు ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించ వలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

సికిందరాబాద్ డివిజన్‌లో ప్రమాదాల సంఖ్య తగ్గినందుకు సిబ్బందిని అభినందించారు.

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్, డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. వై. మనోహర్, ఇతర రైల్వే అధికారులతో కలసి లాలాగూడా వర్కుషాపులు, మెట్టుగూడా లోని కమ్యూనికేషన్ వర్కుషాపులను ఆయన సందర్శించారు. సాయంత్రం విమానంలో బయలుదేరి మంత్రిగారు ఢిల్లీ వెళ్లారు.

ఉద్యోగాలకు తెలంగాణాఅభ్యర్థులు

వయోపరిమితిని పెంచాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 25:— నేరుగా ఉద్యోగాలకు తీసుకునే తెలంగాణాఅభ్యర్థులవయోపరిమితిని మరొక పదేళ్ళు పెంచాలని కోరుతూ అందజేయబడిన విజ్ఞాపనపై, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభిప్రాయం తెలపవలసిందిగా ప్రభుత్వం కోరింది.

కొంతమంది తెలంగాణా అభ్యర్థులు ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి సమర్పించారు. వీటి ప్రతులను ప్రాంతీయకమిటీ ఛైర్మన్ శ్రీ హయగ్రీవాచారికి, మంత్రులు శ్రీ చెన్నారెడ్డికీ, శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌కు పంపారు.

ఈ విజ్ఞాపనను సమర్థిస్తూ యాభైమంది లెజిస్లేటర్లు సంతకాలతో మరొక విన్నపం ప్రాంతీయ కమిటీకి అందిందని శ్రీ హయగ్రీవాచారి చెప్పారు. మరొక అయిదేళ్ళవరకూ ఈ సదుపాయాన్ని కలుగజేయాలని ప్రాంతీయ కమిటీ, ప్రభుత్వాన్ని కోరిందన్నారు.

శ్రీ సంజీవరెడ్డిని కలుసుకుని, ఈ సమస్యను శ్రీ హయగ్రీవాచారి వివరించారు. సానుభూతితో ఈ విషయాన్నిపరిశీలించగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



మరణము

21—12—1963 సం. శనివారం సాయంత్రము గం. 6 ల కు అప్పగారు మహంకాళి చినవిశ్వనాథంగారు స్వర్గస్థులైనారు. 31—12—63, 1—1—64 తేదీలను లక్కవరంలో (కొవ్వూరు తా. ప. గో. జిల్లా) పెద్దకార్యం జరుపబడును గాన బంధు మిత్రులకు తెలియపర్చటమైనది.

ఇట్లు,
మహంకాళి రుక్మాయ్య.

ప్రశ్నలు, జవాబులు
మాధమాటిక్సు గైడ్సు
(దక్షిణ ఇండియా యూనివర్సిటీలకు)

బి. ఏ., బి. ఎస్. సి., బి. ఇ.,	రు.న.పై.	బి. ఎ., బి. ఎస్‌సి., బి. ఇ.,	రు.న.పై.
ఆల్‌జీబ్రా, ట్రిగ్నామెట్రీ, (M1 M2 Main)	4.50	కాల్క్యులస్	3—50
ఆల్‌జీబ్రా, ట్రిగ్నామెట్రి (Ancillary)	3.75	డైనమిక్సు	3—50
అనలిటికల్ కోనిక్సు	3—50	స్టాటిస్టిక్సు	4—00

ప్రీ యూనివర్శిటీ
ఆల్‌జీబ్రా, ట్రిగ్నామెట్రి, అనలిటికల్‌జామెట్రి రు. 3—50
పి. లక్ష్మణరావు, ఎం. ఏ. హిందూకాలేజి, గుంటూరు.
కాపీలు ముఖ్యమైన బుక్ సెల్లర్స్ అందరివద్దను దొరకును.
విజయ పబ్లిషర్సు, బ్రాడీపేట, గుంటూరు-2.



సుందరమహల్, గూడూరు
నిర్వాహకులకు మా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు
బావర్ B-11 (ప్రొజెక్టర్)
క్లాంగ్‌ఫిలిం (సౌండ్‌సిస్టమ్)
నెలకొల్పబడి
సినిమాస్కోప్ మరియు వైడ్ స్క్రీన్ ప్రెజెంటేషన్‌కు సర్వసంపూర్తిగ నిర్మించబడినది
నేడే ప్రారంభము
సప్లయిచేసి నెలకొల్పినవారు 'ITEC'
ఇంటర్నేషనల్ టాకీ ఎక్విప్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
ఫోన్, 84276 18, మౌంట్ రోడ్డు మద్రాసు-2 గ్రామ్స్, Soundhead
హెడ్డాఫీసు 4 టాటారోడ్డు నం 1 బొంబాయి-4
బ్రాంచీలు ఢిల్లీ & కలకత్తా



Parle's
పార్లేవారి
మొనాకో
ఖారా బిస్కట్లు
మొనాకో సాధారణమైనవి లేదా రుచికరమైన పచ్చడి వగైరాతో రుచి చూడండి.
ఏవేళైనా మొనాకో భుజింపదగిన వేళ తృప్తికరమైన "భోజనం ఒక్క క్షణంలో"
పార్లె ప్రోడక్ట్స్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ. ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి - 57.
PP. 1011 TEL EVEREST

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ 1963 డిశంబరు 26 న ఎల్. ఐ. సి. కేంద్ర కార్యాలయ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు

ఇతరులకు పరపడి

జీవితభీమా కార్పొరేషన్ దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించింది. భవిష్యత్తులో కూడా అదేవిధంగా వుంటుంది. సామాన్య ప్రజల పొదుపు సొమ్ము



లను సేకరించి, ఆ ప్రజల శ్రేయస్సు కొరకే దానిని పెట్టుబడి పెట్టుటలో కార్పొరేషను కీలక స్థానాన్ని పొందింది. ఈ విషయాన్ని పరిశీలిస్తే, పట్టాదారుల సొమ్మును భద్రంగా కాపాడుటయేగాక, దాని అసలును మరింత అయ్యేలా చూడడము, అదేసమయంలో దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతూ యీ పెట్టుబడులు ఎంత వివేకంతో పెట్టబడినవో అవగాహన అవుతుంది.

ఈమధ్య కార్పొరేషను అండర్ రైటింగ్ కార్యకలాపాలలో కూడా ప్రవేశించింది. ఇది ఎంతో ధైర్యసాహసాలతోను, దూరదృష్టితోను కూడుకున్న చర్య. పేదల కష్టార్జితమైన సొమ్ము సొమ్మును సేకరించుటలో దాని పాత్ర ఎంతో ప్రయోజనకరమైనది. కంపెనీల క్రొత్త మూలధనానికు ఎల్. ఐ. సి. మద్దతు నివ్వడమే చిన్న పెట్టుబడిదారులలో ధైర్యాన్ని చేకూరుస్తుంది. ఇదే వృధాగా పడివున్న సొమ్ము సేకరణకు ఉరవడి నిస్తుంది.

ఈ విధానానికి ఎల్. ఐ. సి. ని అభినందింపాల్సి వుంది. ఈ పథకాన్ని వివేకంతో రూపొందించిన ఘనత—ఈ కార్యకలాపాలకు వెనుకనున్న మేధావి—శ్రీ బి. కె. కౌల్‌కే దక్కుతుంది. ఆయన ఏకైక నాయకత్వం క్రింద పట్టాదారులకు, దేశ ఆర్థికాభ్యుదయానికి ప్రయోజనకరమగు ఆర్థికరంగంలో ఎల్. ఐ.సి. ఒక నూతన మార్గాన్ని త్రొక్కింది. ఈ మార్గాన్ని యితర ఆర్థిక సంస్థలు కూడా అనుసరించతగినవి.

యోగక్షేమ - ధరణీరత్నము

సాగరమై భవం సముద్ర గర్భంలోని ముత్యపు చిప్పలను బట్టి తెలుస్తుంది అలాగే ధరణీనై భవము అందలి సుందరభవనాలనుబట్టి తెలుస్తుంది. 'యోగక్షేమ' అలాటి భూలోకరత్నమే!

అది బొంబాయినగర దక్షిణాన గల బాక్‌బె రెక్లమేషన్ ప్రాంతం. సముద్రప్రాంతాన్ని భూమిగా మార్చిన స్థలం. ముమ్మరమైన వ్యాపార ప్రాంతం. సుమారు 9747 చ. గ. వైశాల్యంగల ఐదు ప్లాటులపై నిర్మించబడింది. 'యోగక్షేమ' దాని అగ్రభాగం 450 అ. దానికి దక్షిణాన అర్ధచంద్రాకారంలో ఉద్యానవనముంది. దీనికి చుట్టూ 100 అ. వెడల్పుగల వలయాకారపు రోడ్డు వుంది. యోగక్షేమ ఈ రోడ్డుకు అభిముఖంగా ఉంది. ఈ ప్లాటులు మొదట ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటీ అండ్ లైఫ్ ఎష్యూరెన్స్ కంపెనీ వారికి చెందినవి. కాని జీవిత భీమా కార్పొరేషన్ స్థాపించబడిన తర్వాత దాని అధీనంలోకివచ్చాయి.

50 అ. వెడల్పుగల చిన్న రోడ్డు యీ ఐదు ప్లాటులను రెండు భాగాలుగా చేస్తోంది. ఈ రోడ్డు ఎదురుగాఉన్న వలయాకారపు రోడ్డును వెనుక ఉన్న మెరైన్‌డ్రైవ్‌ను కలుపుతుంది. ఈ ప్లాటులు ఏకైక యజమానిత్వం క్రిందనున్న ఫలితంగా భవన నిర్మాణానికి అవకాశంకలిగింది. రోడ్డు మీద రాకపోకలకు అవరోధం లేకుండా తగినంత ఎత్తున వంతెనగా రెండు భాగాలను కలిపారు.

ఈ భవనం రెండు బ్లాకులు మధ్య మధ్య ఖాళీలువల్ల అనేక విభాగాలుగా చేయబడ్డాయి. ఈ భవనానికి ఐదు ద్వారములున్నాయి. వీటిలో రెండు ముఖ్య ద్వారములు వంతెనకు క్రిందుగా నీడగా ఉను కమానుకు యిరు ప్రక్కల ఉన్నాయి. ఒకటి క్రిందుగా పోయే రోడ్డు మీదకు ఉంది. మిగతా రెండూ దక్షిణభాగపు చివరన ఉన్నాయి. కమానుకు ప్రక్కల వున్న రెండు ద్వారములు స్వాగత గదిగుండా లిఫ్టులను, మేడమెట్లకు దారి తీస్తాయి. ఈ స్వాగత గది గోడలు ఇటాలియన్ పాలరాతితో తీర్చబడ్డాయి. అందులో కొంత భాగము భిత్తి చిత్రాలకు ప్రత్యేకించారు. భవనం పైకి, క్రిందకు రాకపోకలకు పన్నెండు లిఫ్టులు వున్నాయి. ఇవన్నీ మేడమెట్లకు ప్రక్కనే వున్నాయి. మరో రెండు లిఫ్టులు పెట్టడానికి కూడా అస్కారం వుంది. పుస్తకాలు మొదలైన స్టేషనరీ కొరకు ఒక లిఫ్టు, ఆహార పదార్థాలు తెచ్చుటకు ఒక లిఫ్టు వున్నాయి.

నేలమీద అంతస్తులో రెండు బ్లాకులు కలిపి 42,725 చ. అ. ఇందులో ఎయిర్ కన్‌డిషన్డ్ గదిలో ఎల్. ఐ. సి. వ్యాపార యంత్రాలుంటాయి. స్ట్రాంగ్‌రూము, విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థ వారి సబ్‌స్టేషను, తపాలా ఆఫీసు, కాంటీను, ఆఫీసు కార్లకు గారేజీలు వుంటాయి.



ఒకటవ, రెండవ అంతస్తులలో పూర్తిగా బొంబాయి డివిజనల్ ఆఫీసు పాలనాశాఖ ఉంటుంది. రెండవ అంతస్తునుండి భవనపు రెండు భాగాలు వంతెనగా చేర్చబడ్డాయి.

మూడు, నాలుగు, ఐదవ అంతస్తులలో జీవిత భీమా కార్పొరేషను కేంద్ర కార్యాలయపు ప్రధాన శాఖలన్నీ ఉంటాయి.

ఆరవది ఆఖరి అంతస్తు. ఇందులో కార్యనిర్వాహక కార్యాలయాలు, విశాలమైన బోర్డుగది, చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ల గదులు, కమిటీ గది, ఫలహారశాల, విజిటర్లు వేచివుండే గది, సమావేశాల హాలువున్నాయి. ఇవన్నీ ఎయిర్ కన్‌డిషన్డ్ చేయబడ్డాయి.

ప్రస్తుతం కొన్ని గదులు మాత్రమే ఎయిర్ కన్‌డిషన్డ్ చేయబడ్డా భావిలో భవనమంతా ఎయిర్ కన్‌డిషన్డ్ చేయడానికి సాధ్యమవుతుంది.

ఒక్కొక్క అంతస్తు అభిముఖాన నిలువుగాను, అడ్డముగాను పలకలు (సజ్జాలు) అమర్చడం ద్వారా లోపలకు ఎండ రాకుండా కట్టుదిట్టం చేయబడింది. దక్షిణాభిముఖాన వున్న ఈ పలకలు ప్రముఖంగా కనుపిస్తూ భవనానికంతకూ సమకాలీన శిల్పకళా సౌందర్యాన్ని చేకూరుస్తున్నాయి. ఈ పలకలన్నీ సరైన కోణములలో అమర్చడం వల్ల, ఎండ రాకుండా చేయడమే గాక, వర్షాకాలంలో నైరుతి వర్షాల ప్రభావాన్నుండి కూడా రక్షణ ఇస్తాయి. అంతేకాక సాయంకాలం వస్తున్న కొద్దీ కాంతి చ్ఛాయల కళకళలు కంటికి ఆనందాన్నిస్తాయి.

పైన నీళ్లటాంకు, దాని మీద గుండ్రంగా తిరిగే ఎల్. ఐ. సి. చిహ్నము—యింత విస్తృతమైన అభిముఖానికి అవసరమైన గంభీరతను చేకూరుస్తాయి.

'యోగక్షేమ' శిల్పకారుడు శ్రీ డి. ఆర్. చౌదరి. A.R.I.B.A. సహాయకుల శ్రీ యస్. జి. రణదివె A.R.I.B.A. ఇద్దరూ మెస్సర్స్ గ్రెగ్సన్, బాట్లీ అండ్ కింగ్‌వారికి చెందినవారు. కట్టడ నమూనా వేసింది శ్రీ జె.ఎస్. దరుఖాన్‌వాలా, బి. యస్‌సి., ఎం. ఐ. ఎస్. 2 ఇ.

ఎల్.ఐ.సి.చీఫ్ ఇంజనీర్ శ్రీ పి.ఎస్. పండిట్, B.E., M.I.St.E., M.I.E., M.I.S. పర్యవేక్షణ క్రింద నిర్మాణం జరిగింది. సహాయకులు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ హెచ్. జె. చాన్డి B.E., A.M.I.E.

ప్రధాన కంట్రాక్టర్లు మెస్సర్స్ షా కన్‌స్ట్రక్షన్ కంపెనీవారు.

యితర వివరాలు:

స్థలాల మొత్తం వైశాల్యం	9,747 చ. గ.
నిర్మాణ విస్తీర్ణం	42,725 చ. అ.
భవనం చుట్టూఖాళీప్రాంతం	20,124చ. అ.
భవనం వైశాల్యం నేలమీది అంతస్తు	41,983 చ. అ.
మొదటి అంతస్తు	45,437 చ. అ.
రెండవ అంతస్తు	49,368 చ.అ.
మూడవ అంతస్తు	49,368 చ. అ.
నాల్గవ అంతస్తు	49,368 చ. అ.
ఐదవ అంతస్తు	49,368 చ. అ.
ఆరవ అంతస్తు	20,252 చ. అ.
అన్ని అంతస్తుల మొత్తం విస్తీర్ణం	3,05,144 చ. అ.

పైన వున్న ఆర్. సి. సి. నీళ్ళ టాంకు పరిమాణం 30,000 గాలనులు. 'యోగక్షేమ' అంతస్తుల సుందరమైన కట్టడమే కాదు: భారత దేశంలో జీవిత భీమా భవిష్యత్తును గురించిన కార్పొరేషను విశ్వాస ప్రకటన. లక్షలాది ప్రజల భవిష్యత్తును కాపాడే సంస్థ స్థిరత్వానికి సాక్షి.

శ్రీ బి. కె. కౌల్ ఐ. సి. యస్., చైర్మన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

వివిధసౌకర్యాలు

ప్రీమియములు వసూలుకు సౌకర్యాలు లేకపోవడం గ్రామీణ వ్యాపారం అభివృద్ధికి ముఖ్యమైన అవరోధం. తపాలా ఆఫీసుల ద్వారా ప్రీమియములు వసూలు చేయుటకు 1962 లో రాజస్థాన్‌లో ప్రయోగచర్యగా ఒక పథకం ప్రవేశపెట్టబడింది. తపాలా అధికారులతో సంప్రదించి దీనిని ప్రీమియం వసూలు సౌకర్యాలు లేని యితర ప్రాంతాలకు కూడా విస్తరింపచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పైగా, బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసులద్వారా ప్రీమియములు వసూలు చేయుటకు మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో ఏర్పాట్లు జరిగాయి.

దేశంలోని 312 జిల్లాల్లో 253 లోను, 11 కేంద్రపాలిత ప్రాంతాల్లో 5 లోను యిప్పుడు మా కార్యాలయా లున్నాయి. మిగతా వాటిలో 27 జిల్లాల్లోను, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోను అభివృద్ధికేంద్రా లున్నాయి. ఇంకా కొన్ని కార్యాలయాలను తెరచుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పుడు కార్పొరేషను వ్యవస్థ దేశంలో విస్తారంగా వ్యాపించివుంది.

వైద్యపరీక్షలేని వ్యాపారం: భీమా చేయగోరేవారిని పరీక్షించుటకు వైద్యులు లేకపోవడం గ్రామీణ వ్యాపారానికి మరో ఆటంకం. అయితే, వైద్య పరీక్షలేని పథకాన్ని ఎక్కువగా అమలు జరపడం ద్వారా యీ ఆటంకాన్ని చాల వరకు అధిగమించాం.

ఇందులోని సాధారణ పథకం దేశానికంతకూ వర్తిస్తుంది. కొన్ని తరగతుల వయస్సులకు లోబడివుండి, వారి భీమా మొత్తం రు. 2000 లకు మించనిచో వారికి వైద్యపరీక్ష రద్దుచేయబడింది. 1962—63 లో యీ పథకం క్రింద 2.87 లక్షల పట్టాలు జారీచేయబడి రు. 43.44 కోట్ల వ్యాపారం చేయబడింది.

ఇదిగాక, ప్రత్యేక పథకం క్రింద పౌర ఉద్యోగాల్లో ఉన్నవారికి రు. 5 వేల భీమా మొత్తం వరకూ వైద్య పరీక్ష లేకుండానే పట్టాలు జారీ చేయబడ్తున్నాయి. అయితే సమీప జన్మదినమునకు 30 ఏళ్ళకు పైబడని అర్హతలగలవారికి, రక్షణ దళాలలోని ఏ—1 తరగతి కమిషన్డ్ ఆఫీసర్లకు యీ పరిమితి రు. 10,000 లకు పెంచబడింది. ఈ పథకం క్రింద 4.25 లక్షల పట్టాలు జారీచేయబడి రు. 112.23 కోట్ల వ్యాపారం చేయబడింది. అంటే వైద్యపరీక్షలేకుండా మొత్తం 7.13 లక్షల పట్టాలు జారీచేయబడి రు. 155.67 కోట్ల వ్యాపారం చేయబడింది.

భద్రత, సామర్థ్యము: వసూలుచేసిన ప్రీమియమంతా ఏమైంది. దీనితో కార్పొరేషను ఏంచేస్తుంది? చెల్లించిన ప్రీమియముల వల్ల పట్టాదారులకు కలిగే లాభం ఏమిటి? అనేవి యిటువంటి సంస్థ యొక్క క్లిష్టమైన ఆర్థిక కార్యకలాపాల వివరాలు తెలియనివారు వేసే ప్రశ్నలు. భీమా చేసిన వ్యక్తి చిన్నమొత్తాలు పొదుపుచేయటంద్వారా తన భావి భద్రతను సమకూర్చే కొంత ఆస్తిని సంపాదించినట్లు గ్రహిస్తాడు. అయితే, లక్షలాది పట్టాదారుల సమష్టి పొదుపు సొమ్ములనుండి కలిగే లాభాలు చాలావుంది గ్రహించలేరు. ప్రీమియం రాబడి అధికంకావడంతో క్లెయిము చెల్లింపులు, కార్పొరేషను నిర్వహణ ఖర్చులుపోను, పెద్ద మొత్తాలుగా పెట్టుబడులవలన వడ్డీరూపేణా ఆదాయంవచ్చి పట్టాలకు బోనసులు యివ్వడం జరుగుతుంది. పైగా, యీ పెట్టుబడులవలన దేశమంతటా అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వీటివల్ల ప్రజల జీవన ప్రమాణం అధికం కావడానికి దోహదమవుతుంది. కార్పొరేషను వ్యాపారపు గత మదింపులో లాభాంతోగల పట్టాదారులకు రు. 32.73 కోట్లు పంచబడినవి. అంటే ఆ పరిమితికి పట్టాల విలువ ఎక్కువ అయిందన్నమాట. 1961 లో రు. 141 కోట్లు వున్న కార్పొరేషన్ మొత్తం ఆదాయం 1962—63 లో రు. 185 కోట్లకు పెరిగింది.

నిధులు, ఆస్తులు: ఏదైనా సంస్థ యొక్క శక్తి సామర్థ్యాలు దానికి వున్న నిధులు, ఆస్తులనుబట్టి విలువ కట్టడం పరిపాటి. ఈ విషయంలో కూడా కార్పొరేషను పురోగతి సాధించింది. 1963 మార్చి 31 వ తేదీకి వున్న మొత్తం జీవిత నిధి రు. 720.70 కోట్లు. అంటే రు. 91.94 కోట్లు పెరిగిందన్నమాట. అలాగే 1961 సంవత్సరాంతానికి రు. 696.31 కోట్లు వున్న ఆస్తులు రు. 785.94 కోట్లకు పెరిగాయి. అంటే కార్పొరేషన్ స్థాపించబడినప్పటినుండి నికర వృద్ధి రు. 371 కోట్లు.

పెట్టుబడులు: క్రమ పద్ధతిలో పెట్టిన రు. 62.64 కోట్ల మొత్తం పెట్టుబడులోను ప్రభుత్వరంగం వాటా 76.8 శాతం. ప్రైవేటు రంగం వాటా 23.2 శాతం. ఇదంతా ఎందులోనో పెడుతున్నారని కాదు. ఎల్. ఐ. సి. కార్యకలాపాలను జాతి జీవితంలో సంఘటితపరచడమే. ఈనాడు అనేక పరిశ్రమలలో, ప్రభుత్వ కార్యక్రమాలలో, గృహ నిర్మాణ కార్యక్రమాలలో, పౌర సౌకర్యాలలో యింకా అనేక వాటిలో కార్పొరేషను పెట్టుబడులు పెట్టుచున్నది. స్థూలంగా చెప్పాలంటే గత ఏడేళ్లలోను కార్పొరేషను అన్నిరంగాలలోను బహుముఖంగా పురోగతి సాధించింది. అన్నిటిలోకి అతి ముఖ్యమైనది గ్రామీణ ప్రాంతాలలో చొచ్చుకుపోవడం, ఎక్కువ హామీనిచ్చేది నిధులను కూడబెట్టడం, ఎక్కువ తృప్తినిచ్చేది పరిణితివల్లగాని మరణాలవల్లగాని వేలాది కుటుంబాలకు చెల్లించిన మొత్తాలు.

ఎల్. ఐ. స. అనుబంధం

'యోగక్షేమ'- ఎల్.ఐ.సి. కేంద్ర కార్యాలయ నూతన భవనానికి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపే సందర్భంలో ఎల్. ఐ. సి. అనుబంధం

అరేబియా సముద్రానికి అభిముఖంగా బొంబాయిలో బ్రహ్మాండమైన ఒక నూతన భవనం లేచింది. దానిపేరు 'యోగక్షేమ' —యోగక్షేమమనగా సంస్కృతములో శ్రేయస్సు అని అర్థము. ఎల్.ఐ.సి. నూతన కేంద్ర కార్యాలయానికి తగిన పేరు. 1963 డిశంబరు 26 తేదీ గురువారంనాడు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమయంలో అంతటా ఎల్.ఐ.సి. పట్టాదారులు మా ఆనందంలో పాల్గొంటారనే ఆశిస్తాం. ఎందువల్లనంటే 'యోగక్షేమ' ఆరంతస్థుల సుందరమైన కట్టడమేకాదు—భారతదేశంలో జీవిత భీమా భవిష్యత్తును గురించిన కార్పొరేషను విశ్వాస ప్రకటన, లక్షలాది ప్రజల భవిష్యతును కాపాడే సంస్థ స్థిరత్వానికి సాక్షి.

ఎల్.ఐ.సి.- ప్రగతి పథాన మీ సహవాసి

ASP LIC/SP 42 (Tel)

ప్రగతి పథాన పురోగతి

అభివృద్ధిని అంకెలరూపంలో చూపుతే వార్తాపత్రిక పాఠకులకు ఏమిటి అర్థం అయ్యేది? శతాల అభివృద్ధులు లేదా సంవత్సరం వారీగా పోలికలు అర్థశాస్త్రవేత్తలకు, ఆర్థిక విపుణులకు, పత్రికా సంపాదకులకు, వాణిజ్య పత్రికల విలేఖరులకు ఎంతో ఆనందాన్నివ్వవచ్చు.

కాని శక్తిసామర్థ్యాలకు చిహ్నం, సౌందర్యానికి ప్రతిమ అయిన కేంద్ర కార్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవ సందర్భంలో సాధారణమైన పురోగతి నివేదికను సమర్పించడం యీ అంకెలను వివరంగా విశదపరచడం బాగుంటుందేమో!

సమాజానికి ఉత్తమ ప్రయోజనకారిగా జీవిత భీమా వ్యాపారాన్ని అభివృద్ధిపరచేందుకే తన అధికారాలను వినియోగించాలన్న తన ప్రాథమిక కర్తవ్యాన్ని నెరవేర్చుటకు తన ప్రగతి పథంలో ఏడవ సంవత్సరంలో అడుగిడిన జీవిత భీమా కార్పొరేషను తన కార్యకలాపాల అన్నిరంగాలలోను అత్యున్నత పురోగతికి దారితీసే ఉత్తమ ఫలితాలతో నిండిన గత ఏడు సంవత్సరాల కార్యకలాపాలను సగర్వంతో మననం చేసుకోవచ్చు.



వాగ్దానం. గతంలోకి ఒక్కసారి దృష్టి మరల్చితే, అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ యిచ్చిన వాగ్దానాలు జ్ఞాపకం వస్తాయి. (1) దేశాభివృద్ధికై ప్రజల పొదుపు సొమ్మును సేకరించే మార్గము లన్నిటిని విస్తృత పరచి కట్టుదిట్టం చేసే విధానంలో జీవిత భీమా జాతీయకరణ ఒక ప్రధానాంశం. (2) జీవితభీమా సందేశాన్ని యింతవరకు ఉపేక్ష చేసిన గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయబడుతుంది. (3) దేశంలో అర్హులైన ప్రతి స్త్రీకి, పురుషునికి జీవిత భీమా రక్షణ కల్పింపబడుతుంది. (4) పట్టాదారుల కష్టార్జితమైన పొదుపు సొమ్ములు జాగ్రత్తగా పదిలపరచ బడును.



లక్ష్యసాధన: ఈ లక్ష్యాలు ఎలా సాధించబడుతున్నాయి? ప్రజల పొదుపు సొమ్ములను సేకరించే కార్యక్రమంలో జీవితభీమా జాతీయకరణ ఒక ప్రధానాంశమైతే, దేశాభ్యుదయం కోసం కార్పొరేషన్ రోజుకు రు. 30 లక్షలు పెట్టుబడి పెట్టటే యీ లక్ష్య సాధనకు సాక్షి. కార్పొరేషనుకు 1962—63లో వచ్చిన రు. 150 కోట్లకు పైబడ్డ ప్రీమియం ఆదాయము యింతవరకు 95 లక్షల పట్టాలను కార్పొరేషను పుస్తకాలలో చూపించుటకు వీలుకలిగించిన పట్టాదారుల ఆశలు ఆశయాలకు ప్రత్యక్షంగా సంబంధించినది. కార్పొరేషను స్థాపించిననాడు 47 లక్షల పట్టాలు అమలులో వుంటే యీనాడు 95 లక్షల పట్టాలున్నాయి. ఏడు సంవత్సరాల కాలంలో అమలులో వున్న పట్టాలు రెట్టింపు కావడంకంటే కార్పొరేషన్ పురోగతికి ఉదాహరణ మరేం కావాలి? పొదుపు సొమ్ములను సేకరించుటలో ప్రజాసహకారానికి యిదే విదర్శనం. కుటుంబాలకు ఆర్థిక రక్షణ కావలసిన వారంతా కార్పొరేషనుపైపే మొగ్గుతున్నారనడానికి యిదే తార్కాణం.

అంతరార్థం: కార్పొరేషను స్థాపించిననాడు రు. 1220 కోట్లు అమలులో వున్న వ్యాపారం యీనాడు రు. 3168 కోట్లయింది. అంటే పట్టాదారులు యింత సొమ్ము చెల్లించారనికాదు, లేదా యీనాడు కార్పొరేషను నేరుగా యింత సొమ్ము చెల్లించాల్సి వుందనికాదు. 95 లక్షల పట్టాలు యిచ్చారంటే, వీటిని తీసుకున్నవారు ఎంతో కొంత ఆస్తిని సమకూర్చుకున్నారన్నమాట. వారి భవిష్యత్తు యిన్ని కోట్ల విలువగలదని కార్పొరేషను హామీ యిస్తోంది. అయితే ఆచరణలో యీ హామీని ఎలా అమలు జరుపుతున్నారు? 1962—63లో పట్టాల పరిణతివల్ల పట్టాదారులకు రు. 34.40 కోట్లు చెల్లించారు. పట్టాదారులు మరణించడంవల్ల కుంటుపడిన కుటుంబాలకు రు. 12.56 కోట్లు చెల్లించడం జరిగింది. అంటే 1962—63 లో మొత్తం రు. 43.96 కోట్లు చెల్లించడం జరిగింది. దీనివల్ల వ్యక్తి, కుటుంబాల జీవితాలలో జీవిత భీమా స్థానం విశదమవుతుంది.

గ్రామాలకు పయనం: పట్టణ ప్రాంతాలలోనే కార్యకలాపాలన్నీ కేంద్రీకరించడం జాతీయకరణ లక్ష్యానికే విరుద్ధం. అయితే యీ ప్రాంతాలలో పని ముమ్మరంగానే జరుగుతోంది. కాని యింతకుముందెన్నడూ జీవిత భీమా అంటే యేమిటో ఎరుగని గ్రామీణ ప్రాంతాలకు యీనాడు యీ సదుపాయం కలిగించబడుతోంది. 1962—63 లో గ్రామాలలో 6.77 లక్షల పట్టాలనిచ్చి రు. 233.45 కోట్ల వ్యాపారాన్ని చేయడం ద్వారా దేశంలో మారుమూలల గ్రామాలకు జీవిత భీమాను విస్తరింపచేయడంలో కార్పొరేషను విజయం సాధిస్తోందనే చెప్పాలి. 1962—63 లో జారీ చేసిన మొత్తం పట్టాలలో ఐదింట రెండు వంతులు, మొత్తం భీమా మొత్తంలో సుమారు మూడోవంతు గ్రామాలనుండి వచ్చిందన్న యుదారం కార్పొరేషను శక్తిసామర్థ్యాలలో విశ్వాసంగలవారికి సంతోషాన్ని కలిగిస్తుంది. గ్రామాలలోకి చొచ్చుకుపోవడానికి అనేక చర్యలు తీసుకోవడమైంది. ఈ ప్రాంతాలలో క్రొత్తగా అనేక కార్యాలయాలను తెరిచారు. పైగా సహకార సంఘాలను, పంచాయతీలను ఏజెంటుగా నియమించడం యిప్పుడు సాధ్యపడింది. ఈ సంస్థలు యిచ్చే సహకారంపై ఆధారపడి ఈ నియామకం గ్రామీణ వ్యాపారం అభివృద్ధికి దోహదం కావాలి.







జతగా ప్రజలు

ఆదొక చిన్న పట్టణం. అందులో చిన్న క్లబ్బు. అందులో మారుమూల కూర్చున్న వ్యక్తి అన్నాడు—"జీవిత భీమాలో నాకు నమ్మకం లేదు. కాని ఎల్. ఐ. సి. మాత్రం నాకు నచ్చింది" స్పష్టంగా ఇది పరస్పర విరుద్ధం. "జీవిత భీమా ఉపయోగం లేనప్పుడు ఎవరైనా ఎల్. ఐ. సి. అంటే యిష్టపడుతారా?" అన్నారు నిగతావారు.

అద్భుతమైన సమాధానం వచ్చింది. "ఈ ప్రాంతంలో ప్రజలు మంచినీటి సరఫరా లేక ఎంతో బాధపడ్డారు. ఎల్. ఐ. సి. పెట్టుబడుల ధర్మమా అని యీ పరిస్థితిని మెరుగుపరచుటకు పథకాన్ని అమలు జరుపుతున్నారు."

నిజమే. కాని జీవిత భీమాలో లక్షలాది ప్రజలకు నమ్మకమే లేకుంటే, యీ పథకాలు ఎల్. ఐ. సి. ఎక్కడ వుండేవో? తమ జీవిత భీమా పట్టాలను అమలులో వుంచుటకు లక్షలాది ప్రజలు మాసాల తరబడి, ఏళ్లతరబడి ప్రీమియములు చెల్లించకుండా వుంటే, దినానికి రు. 20 లక్షల ఎల్. ఐ. సి. పెట్టుబడి ఎక్కడ వుండేదో?

ప్రజల జీవితాల్లో, జాతి జీవితంలో జీవిత భీమా అతి ప్రధానమైన భాగం ఎలా అయిందో చూడండి.

జీవిత భీమా ముఖ్యంగా కుటుంబానికి రక్షణ యిచ్చే భద్రతా చర్య. అనేకవిధాలుగా జీవిత భీమాకు, ప్రజలకు ప్రత్యక్ష సంబంధం వుంది. దీనివల్ల ప్రజాజీవితంలో అత్యంత ప్రధానమైన మార్పులు వస్తున్నాయి. చూడండి. ప్రాథమిక అవసరాలు తిండి, బట్ట, నీడ. ప్రజలు వీటిని సంపాదించుకొనుటలో జీవితభీమా కాని ఎల్. ఐ. సి. కాని సహాయం చెయ్యటం లేదనవచ్చు. నిజమే. ప్రత్యక్షంగా కాదు. కాని ఇతరవిధాల పరోక్షంగా చేస్తోంది. ప్రభుత్వానికి అప్పులు యిస్తోంది. అనేకవిధాల ప్రభుత్వ పత్రాల్లో అప్పులు పెట్టుతోంది. ఎందుకు? ఉత్పత్తిని అధికం చెయ్యడానికి. ప్రజలనుండి ప్రీమియముల రూపంలో సొమ్మును సేకరించి దేశాభివృద్ధికి అందివ్వడం ద్వారా ప్రజావసరాలను తీర్చుటలో ఎల్. ఐ. సి. పాత్ర ఘనమైనదే. జవుళి మిల్లుల్లో ప్రత్యక్షంగా పెట్టుబడులు పెట్టడం, ఖాదీ, తదితర గ్రామీణ పరిశ్రమల్లో ప్రభుత్వ సహాయం—లక్షలాది ప్రజల వస్త్ర సమస్యను తీరుస్తాయి.

ఇల్లు? అవును. కాని దేశానికంతకూ కాదు. అటువంటిది పట్టి భ్రమే. కాని అనేక గృహ నిర్మాణ పథకాల క్రింద ఆర్థిక సహాయం చేస్తూ తన నిధులు అనుమతించినంతవరకు గృహ నిర్మాణానికి ఎల్. ఐ. సి. చేయూత నిస్తోంది.



అసలు వాదానికి వద్దాం. పురపాలక సంఘాలకు ఎల్. ఐ. సి. యిచ్చే అప్పులు మంచినీటి సరఫరా అభివృద్ధికి, మురుగునీటి సౌకర్యాల ఏర్పాటుకు దోహదమవుతున్నాయి. అందువల్లనే ఆ చిన్న ఊళ్లో ఆ క్లబ్ సభ్యుడు జీవిత భీమాను కాకుండా ఎల్. ఐ. సి.ని పొగిడాడు. ఆశ్చర్యం లేదు.

కాని వివేకవంతులు మాత్రం ఎల్. ఐ. సి. నుండి జీవితభీమాను వేరుచేయరు. జీవితభీమాతో అంత మొండిగా నమ్మకం లేకుండానూ వుండరు. ఎందువల్లనంటే సమిష్టి హిందూ కుటుంబం విచ్ఛిన్నమైన కారణంగా ప్రతివ్యక్తీ ఎదరివారికి సహాయం చేయాల్సిన నేటి సమాజంలో ప్రజాజీవితంలో జీవితభీమా బాగా అల్లుబడి వుండి, ఆధునిక యుగానికి అనుగుణంగా ప్రతి వ్యక్తీ తన కుటుంబ భవిష్యత్తుకు ఏర్పాట్లు చేయాలి. ఈ భావి రక్షణను కలిగించడానికేగాక, ప్రజల పొదుపు సొమ్ములను సేకరించి పెట్టుబడిపెట్టి, తద్వారా ప్రజలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా



గాని జీవిత ప్రయోజనాలను పొందేలా చేయుటకే జాతీయం చేయబడిన జీవిత భీమా ఉద్దేశించబడింది.

ఇక ఉపాధి అంటారా? అవును తిండి, బట్ట, నీడ ఉపాధిపైనే ఆధారపడి వున్నాయి. బహుశా ఆఫీసులో కొద్దివేలు ఏజెంట్లుగా కొన్నివేలమందికి ప్రత్యక్షంగా ఉపాధి చూపవచ్చు. కాని పరోక్షంగా, క్రొత్తగా ప్రారంభించిన ప్రతి పరిశ్రమా లేదా మరేదైనా ప్రాజెక్టు ఉపాధి సౌకర్యాలను అధికం చేస్తుంది. ఎల్. ఐ. సి. యిచ్చే ప్రతి రూపాయకు యితర పెట్టుబడులు చేర్చబడతాయి. ఇదే అధికమైన పారిశ్రామిక, వ్యవసాయ కార్యకలాపాలకు దారితీసి ప్రజల ఉపాధి అవసరాలను తీరుస్తుంది.

నిజమే. తిండి, బట్ట, నీడ ఉపాధి వుండాలి. స్వేచ్ఛా స్వతంత్రజాతిగా జీవించడానికి అభివృద్ధి, రక్షణ కృషిలో మెలకువగా వుండాలి. దారిద్ర్యాన్ని పారద్రోలి, అభ్యుదయానికి పథకం వేయాలి. ఇందువల్ల భవిష్యత్తులో ప్రజలు ఉత్తమోత్తమ జీవితం గడుపుటకు యివి సహాయపడుతాయి.

ఇందుకొరకే దేశ పంచవర్ష ప్రణాళికలకు జనశక్తి, వస్తుసామగ్రి, యంత్రాలు, ధనం కావాలి. ఇదే ప్రజల దారిద్ర్యంపై ప్రజల దాడి. ఇందులో కూడా, జీవిత భీమా ద్వారా భావిరక్షణకై పొదుపుచేసిన సొమ్ములు యీ లక్ష్యాలను సాధించుటలో తగువిధంగా తోడ్పడుతాయి.

ప్రజాజీవితంలో జీవిత భీమా నిధులు తాకని అంశమంటూ లేదు. ఉన్నత జీవన సాధనకై ప్రభుత్వ పత్రాలు మొదలైన వాటిలో పెట్టుబడి రోడ్లువేయటం, గృహ నిర్మాణం, రాకపోకల సదుపాయాలు, వ్యవసాయాభివృద్ధి, విద్యా ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి దోహదమవుతాయి. అల్లాగే సహకార గృహ నిర్మాణ సంఘాలు, గనుల త్రవ్వకం, జవుళి పరిశ్రమ, బొగ్గు, విద్యుత్ పరికరాలు, జనుపనార, కాగితం అట్టలు, సిమ్మెంటు, ఇనుము ఉక్కు పరిశ్రమలలో ఎల్. ఐ. సి. పెట్టుబడులు కూడా అంతే!



వాస్తవానికి భారతదేశం ఆత్మవిశ్వాసంతో, స్వశక్తితో, స్వయం సమృద్ధిగల దేశంగా తన సముచిత స్థానాన్ని ఆక్రమించుటకు దేశంలోని వనరులను సేకరించే వివిధ రంగాలలోను జీవిత భీమా నిధులు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఈ విధంగా జీవితభీమా జాతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన పాత్ర వహించడంలో ఆశ్చర్యంలేదు. ఇల్లాగే ప్రజలు, జీవిత భీమా జతగా తోడుగా నడుస్తాయి. ఒకరి నొకరు సహాయం చేసుకుంటూ, ఇద్దరూ కలిసి దేశానికి సాయంచేస్తాయి.

మీరు-మీ జీవిత భీమా పట్టా

భీమా తీసుకోగానే అవలేదు. పట్టాతీసుకుంటే సక్రమంగా ప్రీమియములు చెల్లిస్తూ దానిని అమలులో ఉంచాలి.

జీవిత భీమాకు దరఖాస్తు పెట్టినప్పుడే వయో నిర్ధారణ చేయడం మంచిది. ఎందుచేతనంటే—క్లెయిము పరిష్కారానికి యిది ప్రధానమైనది. ఈ విషయంలో ఏజెంటుకు సాయపడండి.

కార్పొరేషను మీ సొమ్మును ఎవరికి చెల్లించాలో వారిని నియమించండి; లేదా పట్టాను దత్తత చేయడం ద్వారా ఈ ప్రయోజనం పొందేవారిని నియమించండి.

ఈ మూడు పనులు చేయండి. మధ్య తరగతి వ్యక్తి తన భావి భద్రతకై సమకూర్చుకొనుటకు అత్యుత్తమమైనది జీవిత భీమా. ఇందులో జోక్యం గర్భితమై ఉంది. అకాల మరణం వల్ల రాబడి నష్టం లేకుండా రక్షణ, వృద్ధాప్యానికి తగిన వసతి, పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అంత్యక్రియలకు ఖర్చులు ఉపయోగించుకుంటే ప్రమాద, అంగవైకల్య ప్రయోజనాలు, చెల్లించిన ప్రీమియములపై రాబడి పన్ను తగ్గింపు సౌకర్యాలు ఎన్నో ఉన్నాయి. మీ రప్పుడే భీమా చేసి ఉండవచ్చు. అయితే ఈ క్రింది ప్రశ్నలను మిమ్మల్ని మీరే అడగండి:

నా పట్టా అమలులో ఉందా?

నా ప్రస్తుత భీమా చాలదు గనుక అదనపు భీమా రక్షణ కావాలా?

వయో నిర్ధారణ జరిగిందా?

పట్టాపై నియామకము లేదా దత్తత జరిగిందా?

పరిస్థితులు మారడంవల్ల నియామకంలో గాని, దత్తతలో గాని మార్పులు అవసరమా?

పట్టా ఎక్కడుందో, పరిమితిలోగా పట్టా పరిష్కారానికి వస్తే తీసుకోవలసిన చర్య లేహో నా కుటుంబానికి లేదా దాని ప్రయోజనం పొందే వారికి లేదా దాని నిర్వాహకులకు తెలుసా?

జీవిత భీమాకు సంబంధించినంతవరకు వారి సమస్యలను తీర్చుకొనుటలో సాయపడుటకు ఏజెంటు లేదా మరెవరైనా వారికి తెలుసా?

లేకపోతే, వెంటనే శ్రద్ధ తీసుకోవాలి.



గొప్ప పారిశ్రామికాభివృద్ధికి ప్రధానావసరము, ఇందులోకూడా ఎల్.ఐ.సి. చేయూత నిస్తోంది.



తమ స్వంత నిధులనుండి పట్టణ ప్రాంతాలలో సరైన నీటి సరఫరా పథకాన్ని అమలు పరచుటకు పురపాలక సంఘాలు, తదితర స్థానిక సంస్థలకు శక్తికి మించిన పని. దేశంలో పెరిగిపోతున్న పట్టణాలు, నగరాలలో ఎక్కువ సౌకర్యాలను కలిగించుటకు ఎల్.ఐ.సి.నిధులు సహాయంచేస్తున్నాయి.



తిండి, బట్ట, నీడ తర్వాత ఉండవలసినది విద్య. జీవిత భీమా [illegible] చదువును పోషి యిస్తుంది.

ఎల్. ఐ. సి. కేంద్ర కార్యాలయ నూతన భవనం 'యోగక్షేమ' ప్రారంభోత్సవ సందర్భంలో ఎల్. ఐ. సి. ఆనందంలో పాల్గొంటూ మా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నాము. ఎల్.ఐ.సి. ఇచ్చిన ఆర్థికసహాయము మా కార్యకలాపాల పురోభివృద్ధికి తోడ్పడినదన్న విషయం హర్షింపతగినది.

చిత్తూరు (ఆం. ప్ర.), నిజామాబాదు, (ఆం. ప్ర.), చిత్తూరు (కేరళ), అస్కా (ఒరిస్సా) సహకార చక్కెర ఫ్యాక్టరీలు, ఆమదాలవలస, చోడవరం, పాలకొల్లు సహకార వ్యవసాయ పారిశ్రామిక సంఘాలు.

Congratulations to LIC
on creating a new landmark
on Bombay's Skyline-
from the suppliers of
Kassels
FANS

bajaj బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్,
45-47, వీర్ నారిమన్‌రోడ్డు, బొంబాయి-1.

'యోగక్షేమ'-ఎల్. ఐ. సి. కేంద్ర కార్యాలయనూతన భవనానికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేసే శుభసమయంలో ఎల్. ఐ. సి. ఆనందంలో పాల్గొంటూ, మా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నాము.

ఫిదా అలీ మొహమ్మద్ అలీ,
స్టేషనర్స్ అండ్ పేపర్ మర్చంట్స్,
పత్తర్‌గట్టి, హైదరాబాద్ (ఆం. ప్ర.).

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, బొంబాయి, గుజరాత్, హిమాచలప్రదేశ్, జమ్ము-కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకులు

ఎల్. ఐ. సి. కేంద్ర కార్యాలయ నూతన భవనం యోగక్షేమ ప్రారంభోత్సవ సమయంలో ఎల్.ఐ.సి. ఆనందంలో పాల్గొంటూ తమహృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నాయి.

భద్రాచలంలో ముక్కోటి కార్యక్రమం

25, 26 డిసెంబరు

భద్రాచలం, డిసెంబరు 25:— భద్రాచలం రామాలయంలో ముక్కోటి ఉత్సవాల సందర్భంగా నేటి సాయంత్రం దేవస్థాన సమీక్ష (శ్రీ కల్హారి చంద్రమౌళి గారు, (దేవాలయ ఉద్ధరణ సంఘాధ్యక్షులు) శ్రీ పైడి లక్ష్మయ్యగారు (ఆంధ్ర దేవాలయాల కమిషనరు), శ్రీ అనదుల్లా నయాజ్ గారు (జిల్లాకలెక్టర్, ఖమ్మం) చేస్తారు. రాత్రి 9—30 నుంచి విజయవాడ, దుర్గామల్లేశ్వర నాట్యమండలిచే 'సతీసక్కుబాయి' నాటక ప్రదర్శనవుంది.

26—12—63: ఉ. గం. 5 నుంచి 6 వరకు శ్రీ వైకుంఠ ద్వారదర్శనం, 6 నుంచి 12 వరకు శ్రీ స్వామివారికి అయిదు వాహనములపై తిరువీధిసేవ పూరేగింపు, సా. గం. 4 లకు శ్రీ 'షేక్‌హసన్ అండ్ లాలు సాహెబ్ పార్టీ (గోనవీడు) నాదస్వర కచేరి గం. 6 లకు కవి సమ్మేళనం:— విద్వత్కవులు పాల్గొందురు. శ్రీ కల్హారి చంద్రమౌళిగారు, శ్రీ పైడి లక్ష్మయ్యగారు, శ్రీ ఖమ్మం కలెక్టరు గారు వేదిక నలంకరింతురు. తరువాత భద్రాచలం శ్రీ రామా ఎమెచ్యూర్ వారిచే 'భక్తమందార్' 'భక్త రామదాస్' నాటకాల ప్రదర్శన.

న్యూఢిల్లీ, డిసెంబరు 24:—1964—65 సంవత్సరానికి 18—10 కోట్ల రూపాయలతో కాశ్మీర్ వార్షిక ప్రణాళికను ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది.

మోటారిస్టులు హాయిగా పయనించుటకు
KAP AUTO-PARTS
కేఏపి మోటార్ భాగములు
A-3.

గొఱ్ఱెల వేలం

జనవాసి పద్దనున్న ప్రభుత్వ లైవ్‌స్టాకు ఫారమునకు చెందిన దాదాపు 70 బల్లారి పొట్టేళ్ళు 25 గొఱ్ఱెలు, 11—1—1964 శనివారం ఉదయం 12 గంటలనుండి ఫారం ఆవరణలో వేలం వేయబడును.

వేలంలో పాల్గొనదలచినవారు పాటకు ముందుగా రు. 50— (ఏబది రూపాయలు) దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వేలంలో గెలుపొందినవారికి వేలం ముగిసినవెంటనే ధరావత్తు వాపసు చేయబడును. వేలం షరతులు గొఱ్ఱెల వివరములు ఫారం సూపరింటెండెంటు గారివద్దనుండి తెలుసుకొనవచ్చును.

సూపరింటెండెంటు,
ప్రభుత్వ లైవ్‌స్టాకు ఫారం (పి. ఓ.)
జనవాసి,
(వయా) యమ్మిగనూర్,
ఆదవాని (తా.) కర్నూలు జిల్లా.
Ad-1922/63-1


ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వెల ...
రాజవైద్య వం. మనోహర్‌లాల్ మిశ్రా
హైదరాబాద్—ఆం. ప్ర.



ఆవడి టాంకు ఫ్యాక్టరీ కృషి

శ్రీ చవన్ ప్రశంస

మద్రాసు, డిసెంబర్ 24:— బ్రిటిష్ సహకారంతో ఆవడివద్ద ఏర్పాటైన టాంకుఫ్యాక్టరీ కృషి తనకు తృప్తి కలిగించిందని భారత ప్రభుత్వ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

ఈ ఫ్యాక్టరీలో 1966 సెప్టెంబర్ ప్రాంతంలో మొదటి మీడియంపై టాంకు ఉత్పత్తి కాగలదనుకొంటున్నారు.

16 కోట్ల రూపాయల ఖర్చుపై నిర్మించబడుతున్న ఈ ఫ్యాక్టరిని శ్రీ చవన్ చర్చించడానికిదే మొదలు.

అక్కడవేవున్న క్లోదింగ్ పారాచూట్ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ఆయన ప్రశంసించారు.

దక్షిణాదిని కొత్త ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు ఏర్పాటుకు అవకాశం కలదా అని ప్రశ్నించగా ''ప్రస్తుతంలో లేదు'' అని ఆయన అన్నారు.

గ్రీకులకూ - తమిళులకూ సన్నిహిత సారూప్యం

హైదరాబాద్, డిసెంబరు 25:— గ్రీకులకూ, తమిళులకూ మధ్య సన్నిహిత సారూప్యం ఉన్నదని మధ్యధరా సముద్రప్రాంతంలో జరిగిన త్రవ్వకాలలో వ్యక్తమయినదని నిన్న ఇక్కడ కేంద్రమంత్రి డాక్టర్ హుమాయూన్ కబీర్ పేర్కొన్నారు.

ఒకా నొకప్పుడు తాను గ్రీస్ వెళ్లినప్పుడు ఏథెన్స్‌లోని ఒకపురావస్తు శాస్త్రజ్ఞుడు పై విషయాన్ని తెలియజేశారన్నారు.

ఆసియా వ్యవహారాల పరిశోధనా సంస్థలో మంత్రి మాట్లాడారు.

హైదరాబాదు, డిసెంబరు 25 :— కర్నూల్ డివిజన్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల సమావేశమై శ్రీ వెంకటరావును ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు.

రేడియో

శుక్రవారం - డిసెంబరు 27
శక 1885 పుష్య 6

హైద్రాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని:సుబ్రహ్మణ్యస్తుతి 6—55సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15గాంధీమార్గము, 7—30ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 7—45 క్షే దావూద్: తబ్లా, 8—15దేశభక్తిగీతాలు, 8—30శ్రీ. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి, 9—00 వాతావరణ సూచన. మధ్యాహ్నము: 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10మాధ్యమికపాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 వనితావాణి, 1—50తె. వా. 2—00హైదరాబాద్ బి వలె, 2—10ఉర్దూలో వార్తలు, 2—20 హైదరాబాద్ బి వలె. సాయంత్రము 6—00స్థానికప్రకటనలు, 6—05ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30హైదరాబాద్ బి వలె, 9—30 హైదరాబాద్ బి వలె, 10—35హైదరాబాద్ బి వలె, 11—00వాతావరణసూచన, జనగణమన.

హైద్రాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నము:11—40హైదరాబాద్ ఎ వలె, 12—10మారెళ్ల కేశవరావు:వయొలిన్,12.30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, శ్రీ.ఎస్.ఆర్. బాలకృష్ణశాస్త్రి.సాయంకాలము:6—00హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం, 9—25విరామసంగీతం, 9—30 సంగీతోత్సవం, 11—00 వాతావరణ సూచన, జనగణమన.

విజయవాడ - 357.1మీ

ఉదయం:6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 వి.లక్ష్మి, 8—15 దేశభక్తిగేయాలు, 8—30హైదరాబాద్‌వలె, మధ్యాహ్నము:11—30రాష్ట్రగానం11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10భారతదేశం: వైవాభూతం12—20లలితసంగీతం,12—30 కార్మికుల కార్యక్రమము, 1—00వనితావాణి, వక్రభ్రమణం, 1—50తె. వా., 2—00వాతావరణ సూచన. సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు,6—05ప్రాంతీయవార్తలు,6—15 నేటి విశేషం, 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె.వా.,7—15 గ్రామస్థుల కార్యక్రమం, బావగారికబుర్లు, 7—30సంగీతోత్సవం, 9—25స్వరలహరి, 9—30సంగీతోత్సవం, 10—35సంగీతోత్సవం, 11—00 వాతావరణసూచన, జనగణమన.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00మధుర గీతం. మధ్యాహ్నము:1—00హిందూస్థానీసంగీతం,1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి. సాయంత్రము:5—40ఎ. ఎస్. మణి, 7—30మద్రాసు బి వలె, 8—55 విరామ సంగీతం, 9—00వాద్యగోష్ఠి,9—15కదంబం, (9—30నుండి 10—30వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 9—30సంగీతోత్సవం, 11—00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎవలె,7—00 తె. వా., 7—15సంగీత మంజరి, మధ్యాహ్నము: 12—00కార్మికులకార్యక్రమం1—00మహిళ విభాగం(స్త్రీలకు), 1—40గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము:6—35సంగీతోత్సవం, 7—00తె. వా.,7—15సంగీతమాల, 7—30 సంగీతోత్సవం, 9—40 విరామ సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

పి.యస్.పి.లో అశోక మెహతా సభ్యత్వ సమస్య

ఈనెల 28 న జరిగే కార్యవర్గ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— డిసెంబరు 28 నుండి బొంబాయిలో సమావేశం కానున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ప్లానింగ్‌కమిషన్ ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రీ అశోకమెహతా ఇప్పటికీ పార్టీ సభ్యత్వాన్ని కలిగి ఉండడానికి అనుమతించాలా లేదా అన్న విషయాన్ని గురించి నిర్ణయించనున్నట్లు తెలుస్తున్నది.

ధరల సమస్యను గురించి, మధ్యంతర ప్రణాళికా సమీక్షను గురించి, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గురించి కూడా కార్యవర్గం చర్చించనున్నది.

శ్రీ అశోకమెహతా విషయం పార్టీలో వివాదాన్ని రేకెత్తించింది. ఈ సమస్యను జాతీయ కార్యవర్గం గత సెప్టెంబరులోనే చర్చించడం జరిగింది. శ్రీ మెహతా ఇలాంటి పదవిని అంగీకరించడం భోపాల్‌లో పార్టీ మహాసభ అనుసరించిన వైఖరికి విరుద్ధమని అప్పుడు కార్యవర్గం తీర్మానించింది.

రేపు బొంబాయిలో జరిగే సమావేశానికి శ్రీ మెహతా హాజరవుతారో లేదో తెలియడం లేదు. అయితే ఆయనను ఆహ్వానించడంమాత్రం జరిగింది.

ఏమైనప్పటికీ పార్టీలో కార్యవర్గం వైఖరికి అనుకూలురైనవారు, ప్రతికూలురైనవారు కూడా ఎక్కువమంది ఇక ఈ సమస్యను తిరగ తోడవద్దని కోరుతున్నారు. ఒక్క రాష్ట్రశాఖ మాత్రమే ఈ సమస్యను పునః పరిశీలించాలని కోరింది.

ఇది ఇలా ఉండగా దక్షిణాదికి చెందిన కొందరు సభ్యులు ఇటీవల మద్రాసులో సమావేశమై కాంగ్రెస్ లక్ష్యాలలో వచ్చిన మార్పుల దృష్ట్యా తమ పార్టీ భవితవ్యాన్ని గురించి పర్యాలోచించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్, ప్రజాస్వామ్య సోషలిజాన్ని పరమ లక్ష్యంగా అంగీకరించింది కనుక తాము కాంగ్రెస్‌లో చేరిపోవడం ఉచితమని వీరు అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో టెలిఫోన్ సౌకర్యాలు

శ్రీ ఎస్. జి. కె. రెడ్డి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 24:—హైదరాబాద్‌లో టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధికి నాలుగు క్రొత్త ఆటో టెలిఫోన్ ఎక్స్ఛేంజిలను ప్రారంభిస్తున్నారని హైదరాబాద్ డిస్ట్రిక్టు టెలిఫోన్స్ మేనేజరు శ్రీ ఎస్. జి. కె. రెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

ఈ కొత్త ఆటో టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు నవత్ నగర్ (600 లైన్లు) గోల్కొండ (600 లైన్లు) తార్నాకా (200లైన్లు) ట్రిమల్‌గిరి (600లైన్లు) లలో నెలకొల్పుతారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి శ్రీ రెడ్డి గౌరవార్థం నేడు విందు చేసింది.

టెలిఫోన్ సౌకర్యాల విషయంలో ఇండియాలో హైదరాబాద్‌కు అయిదవస్థానం కలదని ఆయన అన్నారు. రద్దీ ఎక్కువుగా ఉంటూ ఉన్నందున 'లోకల్ ఎంక్వయిరీ కాల్స్'ను సాధ్యమైనంతవరకు తగ్గించాలని హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కొత్త డైరెక్టరీని శ్రీ రెడ్డి అందచేశారు. దీనిలో చాలా అభివృద్ధి సాధించబడింది.

రెంటల్, ట్రంక్‌కాల్ బిల్లులు తయారు చేయడంలో చాలా శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎప్. రామాచార్ స్వాగతం చెప్పారు.

శ్రీ మాచెర్ల రామారావు వందన సమర్పణ చేశారు.

కత్తి చూపెట్టి సొమ్ము అపహరించిన ఉదంతం

హైదరాబాదు, డిసెంబరు 24 :— గూడూరులో కొట్టా సమీపంలో ఆదివారం నాడు జంగుమిల్లి వాస్తవ్యుడు రాంరెడ్డి కోటిరెడ్డిని, కత్తి చూపెట్టి భయపెట్టి అతనివద్దనున్న రు. 8060 లు అపహరించారని తెలుస్తున్నది.

పోలీసులు ఈ విషయాన్ని గురించి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసు వర్గాలవల్ల తెలిసిన సమాచారం :

''కోటిరెడ్డి తన స్వగ్రామానికి బస్సు ఎక్కబోతుండగా ఎవరో ఒక కొత్తమనిషి వచ్చి స్థానిక ''ట్రావెలర్స్ బంగళా''ను ఆడిటర్‌కు, కమర్షియల్ టాక్స్ ఆఫీసరుకు రిజర్వు చేయించవలసిందిగా అతనికి చెప్పారు. ట్రావెలర్స్ బంగళావైపుకి అతను వెడుతూండగా ఒక కారులోనున్న కొంతమంది అతనిని త్రోవ చూపెట్టమని అడిగారు.

చిళ్ళకాలవ వైపుకి అతనిని కారులో తీసుకు వెడుతున్నప్పుడు త్రోవ ఎందుచేత మార్చారని ఆయన ప్రశ్నించగా కారు ఆపారు. ఆ కారులో పలుగురు ఉన్నారు. వారిలో ఒకరు పోలీసు కానిస్టేబుల్. ఆ కానిస్టేబుల్ కోటిరెడ్డికి తెలిసినవాడే. అందులో ఇరువురు కత్తి చూపెట్టి తనవద్దనున్న పైకం ఇవ్వవలసిందిగా కోరారు. పైకం తిరిగి వస్తుందని కానిస్టేబుల్ హామీ ఇచ్చాడు.''

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబరు 25:— ప్లానింగ్ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి 26 న వికారాబాద్‌కు వెళ్లి, ఆ రాత్రే ఇక్కడకు తిరిగివస్తారు.

ఎక్సైజ్ మంత్రి శ్రీ ఎస్. ఆర్. అప్పారావు జనవరి ఒకటిన దవోసుకు బయలుదేరుతారు. నాలుగవ తేదీకి ఇక్కడకు తిరిగివస్తారు.

'సోషలిస్టు సమాజసాధన విద్యా ప్రణాళికల ధ్యేయం'

ప్రభుత్వం శ్వేతపత్రాన్ని ప్రకటించాలని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య వినతి

(మన విలేఖరి) రాజమండ్రి, డిసెంబరు 24:— విద్యావిధానంధ్యేయమైన సోషలిసుసమాజనిర్మాణానికి అనుగుణంగా ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని శాసనమండలి సభ్యుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య యిక్కడ అన్నారు.

ఇక్కడ నిన్న జరిగిన తూర్పు గోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ విద్యా వైజ్ఞానిక అష్టమ వార్షికోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ వత్సవాయి కృష్ణంరాజు బహదూర్,(ఎం. ఎల్. ఎ.) సభకు ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన మంత్రి డాక్టరు చెన్నారెడ్డికి, సభ్యులకు స్వాగతం చెప్పారు.

జిల్లా ప్రాథమికోపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ ఎం.నరసింహస్వామి మంత్రికి స్వాగతపత్రాన్ని చదివి సమర్పించారు.

మహాసభను ప్రారంభిస్తూ మంత్రి చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్ అంతటికీ ఒకేఒక ప్రాథమికోపాధ్యాయసంఘం, ఏరాజకీయపక్షంతోటీ ముడిపెట్టుకోకుండా వుండటం చాలా మంచిదని, తమ కోర్కెలను అట్టి సంఘంద్వారా వ్యక్తం చేస్తే ప్రభుత్వం కూడా శ్రద్ధగా వెంటనే పరిశీలించే అవకాశం వుంటుందని సూచించారు. ఉపాధ్యాయుల కోర్కెల సాధన కోసం ప్రతిపక్షాలదరి చేరి ఆందోళన జరపనక్కర లేదని, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బాధ్యతల గురుత్వాన్నిబట్టి వారి కిచ్చే జీతాలు నిజానికి తక్కువే అయినా వారియెడల, వారిసమస్యలపట్ల ప్రభుత్వానికి విశేషమైన గౌరవమే కలదని అన్నారు. కేంద్రప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండక పోయినా ప్రభుత్వం తప్పక ఉపాధ్యాయుల స్థితిగతులను బాగు చేయడంలో ఇతోధిక శ్రద్ధ వహిస్తుందనికూడా ఆయన వక్కాణించారు. ఉపాధ్యాయులకు ఒక ఇంక్రిమెంటు ఇచ్చినా ప్రభుత్వానికి అయిదుకోట్ల అదనపు ఖర్చు కాగలదని, ప్రస్తుతం ప్రభుత్వం ఇరవై రెండు కోట్ల రూపాయలు విద్యానిధుల క్రింద ఖర్చు పెడుతున్నదని, ఉపాధ్యాయులందరు దేశభక్తితో తమ విధులను నిర్వర్తించాలని ఆయన సలహా యిచ్చారు.

అధ్యక్షత వహించిన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య తర్వాత ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలోని విద్యావిధానం లోపభూయిష్ఠంగా వున్నదని మంత్రులూ, విశ్వవిద్యాలయాధి కార్యులు, విద్యావేత్తలూ అందరూ అంటున్నారేకాని అసలు ప్రభుత్వం యొక్క విద్యావిధానంలోని ఉద్దేశాలూ, ప్రయోజనమూ ఏమిటో స్పష్టముగా నిర్వచనం లేకుండా వుందని ఆయన విమర్శించారు.

స్పష్టమైన ఉద్దేశ్యమూ ప్రయోజనమూ లేని విద్యావిధానంకోసం తల్లిదండ్రులూ ప్రభుత్వమూ వెచ్చించే కోటానుకోట్ల రూపాయలు వ్యర్థంకావడమేకాక విద్యార్థులు భావి సోషలిస్టు సమాజానికి అనర్హులుగా తయారవుతా రన్నారు.

శ్రీయుతులు తోటరామస్వామి(జిల్లాపరిషత్ చైర్మన్), ఆర్. రామలింగరాజు(జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు), జి. ఎస్. బాలాజీదాస్ (మునిసిపల్ వైస్‌చైర్మన్), ఈదర కొండలరావు(రాజానగరం సమితి ఉపాధ్యక్షుడు). డాక్టరు ఎ. బి. నాగేశ్వరావు ఉపాధ్యాయులదుస్థితిని తొలగించడానికి తీసుకోవలసిన సత్వర చర్యలను గురించి ప్రసంగించారు.

ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ పి. బి. ముత్యాలరావు వందనసమర్పణ చేశారు.

అంతకుముందు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య అధ్యక్షతను జరిగిన ప్రతినిధులసభలో ''ఇంగ్లీషును మూడవతరగతినుండే ప్రవేశపెట్టవద్దనీ, ప్రాథమిక పాఠశాలలలో షిప్టు పద్ధతిని ప్రవేశపెట్టవద్దనీ, ఇరవై అయిదుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు నియమించబడాలనీ తీర్మానించారు.

త్రివిధప్రయోజనపథకం అమలులోబాటు ప్రతి ఉపాధ్యాయునికి పదిరూపాయలు అదనపు కరువుభత్యమివ్వాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు వార్తాపత్రికలను ఉచితంగా పంపాలని చేయాలని కూడా తీర్మానించారు.

ఉపాధ్యాయుల పిల్లలకు స్కూలుఫైనల్ వరకు ఉచితవిద్య నొసంగాలని, రాజమండ్రి, కాకినాడలలో రాత్రి కళాశాలలను స్థాపించాలని ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేసిన ఉపాధ్యాయులను యూనివర్సిటీ డిగ్రీకోర్సు పరీక్షలకు హాజరయేటట్లు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోవలెనే అనుమతించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికార్లను కోరుతూ తీర్మానించారు.

మూడువందలమంది ప్రాథమికోపాధ్యాయులు తమ కనీసకోర్కెలను గూర్చినినాదాలుగల అట్టలతో ముఖ్యపురవీధులగుండా పూరేగారు.

మునిసిపల్ కమీషనర్ శ్రీ టాకూర్ లాల్ జాతీయపతాకను, శ్రీమతి వడ్డి మాణిక్యం ఉపాధ్యాయపతాకాన్ని ఎగురవేశారు.

శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ భమిడిపాటి సత్యనారాయణ ప్రతినిధులకును మునిసిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం సదస్యులకు స్వాగతం చెప్పారు.

శాసనసభ సభ్యుడు శ్రీ వడ్డి ముత్యాలరావు కృష్ణాజిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ వాదెళ్ళ సీతారామాచారి ప్రసంగించారు.

శ్రీ వడ్డిముత్యాలరావు అధ్యక్షతను రాష్ట్రపతి బహుమతి పొందిన శ్రీమతి రాజనిజయమ్మ (రాజమండ్రి) శ్రీ మేడిపెట్టి లక్ష్మణస్వామి (కరప) లను సన్మానించారు.

మధ్యాహ్నం జరిగిన విద్యాగోష్ఠిలో మూడవతరగతి నుండి ఇంగ్లీషు ప్రవేశపెట్టుట భావ్యమా కాదా అన్న అంశంపై చర్చలు జరిగాయి.

అందులో శ్రీయుతులు చెన్నుపాటి లక్ష్మయ్య వడ్డాల రామారావు, పి. గోపాలస్వామి, బి. రామపాల్గొన్నారు.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులకు సన్మానం

శ్రీశైల ఆత్మకూరులో

శ్రీశైల ఆత్మకూరు, డిసెంబరు 23:— కర్నూలుజిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన మహాకవి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులకు పరిషత్తు హయ్యర్ సెకండరీస్కూలు ''తెలుగు సారస్వత సమితి'' విద్యార్థులు ఘనసన్మానం చేశారు. చందన తాంబూలాదులతో కవికి 116 రూపాయలు బహూకరించారు.

హెడ్మాస్టరు శ్రీ జి. సీతారామయ్య శ్రీ 'పుటపర్తి' ని, శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిని సభికులకు పరిచయం చేశారు.

అధ్యక్షులు ''పూర్వం రాజులు కవిరాజులను పోషించి, భూషించేవారు. ఈనాడు ప్రజలే పాలకులు. కావున ప్రజలే కవులను, కళాకారులను గౌరవించి సన్మానింపవలసియున్నది. కవులను గౌరవించడం దేశాన్ని గౌరవించడం'' అన్నారు. శ్రీ పుట్టపర్తివారు నేటితరం కవులందరికి మకుటాయమానులని, తమిళ, కన్నడ, మళయాళం, మొదలగు పదునాల్గు భాషలలో అపార ప్రజ్ఞాపాటవమును సంపాదించుకొన్న ''సరస్వతీపుత్రు'' లని చెప్పారు.

శ్రీ కె. మద్దయ్య ''పుట్టపర్తి'' కవితా విశేషాల నుగ్గడించి సన్మానపత్రం సమర్పించారు. అధ్యక్షులు కవికి 116 రూపాయలు శాలువతో సత్కరించారు.

శ్రీ ''పుట్టపర్తి'' వారు సమాధానమిస్తూ ఇలా చెప్పారు.

''ప్రతి భాషలోను సుగుణాలుండుట సహజం. తనజాతిని, తనభాషను తనరాష్ట్రమును ప్రేమించుట మానవునికి సహజము. ''దేశభాషలందు తెలుగు లెస్స''—అను అభిమానము మనవారికినుండుట మంచిదే! కాని, యితర భాషలను ద్వేషించుట వివేకవంతుల లక్షణము గాదు. కావున రాష్ట్రములమధ్య, భాషలమధ్య దురభిమానము లుండుట మంచిదిగాదని నాభావన! ''నేటి సమాజానుగుణముగా కవులు రచనలు సాగించాలి, పదలాలిత్యము చూపాలి. అందంలేని అమ్మాయికి సుందర భూషణాలు పెట్టిన లాభమేమి? అట్లే జీవములేని కవిత వ్రాసిన ప్రయోజనంలేదు. కవి యతిప్రాసలు ప్రధానంగా పెట్టుకొని కవిత వ్రాయుట మంచిదిగాదు. ఇంపైన, సొంపైన పదలాలిత్యమును చూపించు కవితయే కవిత్వ మనబడును. ''కదలేది, కదలించేది....... పరిపూర్ణ బ్రతుకిచ్చేది కావాలోయ్ నవ కవనానికి'' అని శ్రీశ్రీఅన్నట్లు అందరుకవులు అదేకోరాలి.''

ఈ సన్మానసందర్భమున శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి దక్షిణభారత హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రములు అభినందనలతో అందజేశారు. తర్వాత శ్రీ బి. రామసుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) వందన సమర్పణ చేశారు.

సభా ప్రారంభమునకు ముందే అతిథుల గౌరవార్థం విందు చేశారు.

ఇంజనీర్ల సంస్థ వార్షిక సభలు

హైద్రాబాద్‌లో ఫిబ్రవరిలో జరపడానికి సన్నాహాలు

హైదరాబాద్, డిసెంబర్ 25:—ఇండియా ఇంజనీర్లసంస్థ నలభైనాలుగవ వార్షికసభ హైదరాబాద్‌లో ఫిబ్రవరి ఎనిమిదినుంచి పదమూడువరకు జరుగుతుంది. దాదాపు వెయ్యిమంది ప్రతినిధులు, విదేశాలనుంచి కొందరు ప్రముఖ ఇంజనీర్లు రాగలరు. సాంకేతిక సమావేశం మూడురోజులు ఉంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రధాన పోషకుడుగా ఆహ్వానసంఘం ఏర్పాటైనది. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చైర్మన్‌గానూ, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీపి.వి. జి. రాజు ఉపాధ్యక్షులుగానూ ఉంటారు.

సభలలో కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రభృతులు పాల్గొంటారు. గాంధీభవన్‌లో ప్రారంభోత్సవసభ, జూబిలీహాలులో, రవీంద్ర భారతిలో సదస్సు, సాంకేతిక సమావేశాలు జరుగుతాయి.

సభలకు ఏర్పాట్లను చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల సంస్థ చైర్మన్ శ్రీ ఎన్. కె. రావు ఆ సందర్భంగా సావనీర్‌ను విడుదల చేస్తామని ఒక సభలో నిన్న మాట్లాడుతూ తెలియజేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనివారల సమ్మె

శ్రీ వెంకటస్వామి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 25:— సమస్యల పరిష్కారానికై జరిగిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనివారలు నిన్న సమ్మెను ప్రారంభించారని నిన్న ఇక్కడ మజ్దూర్, పనివారల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి ప్రకటించారు.

ప్రాజెక్టు నిర్మాణం పనికి తీరని నష్టం వాటిల్లకుండా వెంటనే వారి కోరికలను అంగీకరించగలరని ఆశిస్తున్నామన్నారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి గురుమూర్తిని, శ్రీ వెంకటస్వామి, శ్రీ నారాయణ్‌లు కలుసుకుని ప్రాజెక్టు కార్మికుల ఇబ్బందులను నివేదించారు.

పరిశోధనలకు ఎక్కువసొమ్ము అవసరం

కేంద్రమంత్రి శ్రీ కబీర్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 24:— వివిధ రంగాలలో ప్రధానంగా వ్యవసాయంలో మరింతగా పరిశోధనలు త్వరితగతిని జరగడం ఎంతైనా అవసరమని నిన్న ఇక్కడ కేంద్ర మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ నొక్కి వక్కాణించారు.

లో టెంపరేచర్ కార్బొనైజేషన్ ప్లైంట్ కర్మాగారం పదవ వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన సభకు కేంద్ర మంత్రి అధ్యక్షత వహించారు.

ప్రముఖవ్యవసాయ దేశమైన ఇండియాలో, వ్యవసాయరంగంలో చెప్పుకోదగ్గ పురోభివృద్ధిని సాధించలేకపోవడం శోచనీయంగా కనిపిస్తున్నదన్నారు.

ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, పారిశ్రామికవేత్తల ప్రతినిధులు, రీజినల్ రీసెర్చి లేబరేటరీ అధికారులు హాజరైనారు.

ప్రాంతీయ పరిశోధక లేబరేటరీ డైరెక్టర్ డాక్టర్ జి. ఎస్. సిద్ధూ స్వాగతం చెప్పారు.

ఇళ్లలో వంట చెరుకుగా దూగర, ఆవుపేడ వంటి వాటిని వినియోగిస్తున్నారని, వీటిస్థానే ప్రత్యామ్నాయ వంట చెరుకును కనుగొనే పక్షంలో, ఆ పదార్థాలను ఎరువులుగా వాడడానికి వీలుపడగలదని శ్రీ కబీర్ పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి అన్నివిధాలా కృషిచేయాలన్నారు.

దేశంలో పరిశోధనా కార్యక్రమాలకు ఎక్కువ సొమ్మును కేటాయించడం అవసరమని సూచించారు.

కేంద్ర సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రీసెర్చి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్ ప్రసంగిస్తూ ప్రాంతీయ పరిశోధనా లేబరేటరీ పనిని ప్రశంసించారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. విఠీశ్వరన్ వందన సమర్పణ చేశారు.

కేంద్రమంత్రికి విందు

కేంద్రమంత్రి శ్రీహుమాయూన్ కబీర్‌కు, దక్కన్ చరిత్ర సదస్సు ప్రతినిధులకు, ఆంధ్రప్రదేశ్ సైన్సు అకాడమీ సభ్యులకు నిన్నరాత్రి ఇక్కడ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు విందు చేశారు.

తెలంగాణాలో మద్యనిషేధం విస్తరణ

సూచన అనాలోచితమని హైద్రాబాద్ కమ్యూనిస్టు సమితి తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 24:— మద్యనిషేధాన్ని తెలంగాణాకు కూడా విస్తరింపచేయాలని కొందరు చేస్తున్న సూచన అనాలోచితమైనదని హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సమితి నేటిసమావేశంలో తీర్మానించింది.

శ్రీ మొహిత్‌సేన్ అధ్యక్షత వహించారు.

ఇక్కడ జరిగిన అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశం తెలంగాణాకు మద్యనిషేధం విస్తరింపచేయాలని తీర్మానించింది. దానిని ప్రస్తావించి ఆ సూచన ఆచరణసాధ్యం కాదని నగర కమ్యూనిస్టుసమితి పేర్కొన్నది. హిందూమహాసముద్రంలోకి సప్తమ నౌకాదళ కార్యకలాపాలను విస్తరింపచేయడానికి అమెరికా ప్రభుత్వం తలపెట్టినచర్యను నేటిసమావేశం ఖండించింది.

నగరంలో ఆహారవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందుకు తీవ్రఆందోళన ప్రకటించింది. ప్రభుత్వం, ఆహారధాన్యాల టోకు అమ్మకం వ్యాపారం నిర్వహించాలని ఈ సమావేశం తీర్మానించింది.

నాగార్జునసాగర్ మెకానికల్ డివిజన్ కార్మికుల గైరుహాజరు

హైదరాబాద్, డిసెంబరు 24:— నాగార్జునసాగర్‌డామ్ మెకానికల్ డివిజన్‌కు చెందిన 475 మంది పనివారు సోమవారంనాడు పనిలోకి హాజరుకాలేదు. ఇంక్రిమెంట్లు మొదలైన ఇతర సౌకర్యాలవిషయంలో ప్రాజెక్టు అధికార్లు పనివారి కోర్కెలను అంగీకరించనందుకు నిరసనగా వారు పనిలోకి రాలేదని తెలుస్తున్నది.

మొదట సుమారు వెయ్యిమంది పనివారు కాలనీ, కార్యాలయాల ప్రాంతంలో పూరేగింపు జరిపారని అధికారవర్గాలద్వారా తెలిసింది. ఈ సమ్మె కొంతకాలంపాటు కొనసాగవచ్చును.

మహబూబ్‌నగర్ పారిశ్రామిక నగరం

రాష్ట్రప్రభుత్వంచే 15 లక్షలు మంజూరు

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 :— ఈ జిల్లాలోని ఇరవై ఒక్క బ్లాకులలో రు. 20 లక్షల ఖర్చుతో 133 మైళ్ల విడివిగల కొత్త రోడ్లను వేయడానికి జిల్లా అయిదవ స్టాండింగ్ కమిటీ తీర్మానించింది.

జిల్లాలో అయిదు లక్షలరూపాయలు ఖర్చు అయే బావుల పనులు, పాఠశాల భవనాల పనులు జరుగుతున్నవని కలెక్టర్ శ్రీ కురేషి చెప్పారు.

పచ్చి ఎరువు పంపిణీకై సమితులకు ఇవ్వడానికి రు. 17,700 లను పరిషత్తు మంజూరు చేసింది.

జిల్లాలో పారిశ్రామిక నగరానికి రు. 15 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మూడవ స్టాండింగ్ కమిటీకి, కలెక్టర్ తెలియచేశారు.

పోలీసుల వేతనాలు పెంచడం అవసరం

శ్రీ నంబియార్ సూచన

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 :— సాయుధ రిజర్వు పోలీసు లైనులవద్ద శనివారం కుటుంబ సంక్షేమ కేంద్రానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ ప్రారంభోత్సవం చేశారు. పోలీసుల వేతనాలు పెంచవలసిన అవసరం కలదని నొక్కి వక్కాణించారు.

కలెక్టర్ శ్రీ గులాం దస్తగిరి కురేషి సభకు అధ్యక్షత వహించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ షఫీ ఉల్లాఖాన్ స్వాగతం చెప్పారు.

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 :— ప్యాకేజి కార్యక్రమానికి సంబంధించిన బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఇటీవల సమావేశమై, వ్యక్తుల హామీపై అప్పులనిచ్చే పనిని కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చేపట్టాలని కోరడానికి నిర్ణయించారు.

పి. టి. సి. డై సెట్లతో

ఇపుడు ఖచితమైన స్టాంపింగులు
ఈ సాదా డై సెట్లు ఎల్లప్పుడు పంచ్ హోల్డరు, డై బేసు మధ్య ఎక్కువ ఎలైన్‌మెంటు చేకూర్చును.
తయారు చేసినవారు:
ప్రోటోటైప్ ప్రొడక్షన్ - కం - ట్రెయినింగ్ సెంటరు
(ఇండో — అమెరికన్ ప్రాజెక్టు) రాజకోట
మార్కెటింగ్ చేయువారు:
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
(మార్కెటింగ్ డివిజన్)
3/1 ఝండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ—1.
బొంబాయి—1 * కలకత్తా—14 * మద్రాసు—2
NEWFIELDS


ప్రతి కట్ మరియు సెకనులో దొరుకుతుంది.
ఫైలును కొనేప్పుడు ఈ విషయాన్ని గుర్తుపెట్టు కోవాలి.
పనినాణ్యత ఉపయోగించే పరికరాల మీద ఆధారపడివుంటుంది.
జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు ఈ నాడు కర్మాగారంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ ఫైల్సు తయారు చేస్తున్నారు. అత్యున్నతమైన నిర్దిష్టతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు చాలా నాణ్యమైనవి.
ప్రతి ఒక్క పనికి ఒక ప్రత్యేకమైన జె. కె. ఫైలు.
A J.K. product
జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్
జె. కె. బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.
సెల్లింగ్ ఏజంట్లు : మెస్సర్స్. హిందుస్థాన్ జనరల్ ఏజన్సీస్,
5/16, పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

విశాఖపట్నం, మహారాణిపేట, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో ది. 25—1—64 సాయంత్రం 3 గం. వరకు యీ దిగువ నుదహరించిన పనులకు పిలువబడిన టెండర్లు తీసుకొనబడును. మరియు, ఆ దినముననే సాయంత్రము 4 గంటలకు టెండర్లు దాఖలు చేసినవారి సమక్షమున సదరు టెండర్లు తెరువబడును.

నెంబరు	పని పేరు.	టెండరు డిపాజిట్	అగ్రిమెంటు ఫారము	పని పూర్తిచేయుటకు విధించిన కాలం	టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	టెండరు ఫారములు అమ్ముటకు విధించిన తేది	టెండరు ఫారములు అమ్ముటకు ఆఖరు తేది	టెండరు ఫారములు అమ్ము పి.డబ్ల్యు.డి. డివిజను ఆఫీసు పేరు
1	2	3	4	5	6	7	8	9
1.	విశాఖపట్నం జిల్లా అనకాపల్లి తాలూకాలోని రంగబోలు గెడ్డకు అడ్డముగా జలాశయము నిర్మించుట.	8,100	₹ 2	1 సంవత్సరము	రూ.న.పై. 8—16 (వాపసుకానిది)	16—1—64	23—1—64	విశాఖపట్నం డివిజను ఆఫీసు విశాఖపట్నం
2.	శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకా బల్లిత్రి గ్రామము వద్ద వెర్రిగెడ్డకు అడ్డముగా ఆనకట్టు నిర్మించుట	3,300	₹ 2	1 సంవత్సరము	8—16 (వాపసు కానిది)	16—1—64	23—1—64	మ్యా ఎమ్.ఐ.ఎ. డివిజను శ్రీకాకుళం

పై నుదహరించిన పనులకు టెండరు ఫారములు కార్యాలయములు పనిచేయు రోజులలో 11 గం. నుండి 5 గం. వరకు పై నుదహరించిన తారీఖుల మధ్య పొందవచ్చును.

[సం] యం. ఎ. ఖాదిరు.
సూపరింటెండింగు ఇంజనీరు, వాల్తేరు సర్కిలు, వాల్తేరు.
Ad-1921/63-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
(ప్రాజెక్టు - విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము

టెండర్లు నోటీసు

నెం. 4/63—64, 8/63—64, మరియు 12/63—64 లకు సవరణ.

1. టెండరు నోటీసు 4/63-64

పనిపేరు: (1) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాదులు త్రవ్వుట.
(ఏ) బ్లాకు నెం. 14.
(బి) బ్లాకు నెం. 15.
(సి) బ్లాకు నెం. 16.

చదువుము (Read)	బదులు (For)
1. చైనేజి: 10+66 నుండి 12+80 వరకు	బ్లాకు నెం. 14, 15, 16.
2. కంట్రాక్టు ఫారము కె2.	యల్.ఎస్.
3. ప్రథమ ధరావతు రు. 6,400—	రు. 7,500—
4. అదనపు ధరావతు లేదు	రు. 7,500—
5. కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు.	ఒక సంవత్సరం.
6. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ యిపుడు ది. 21—1—1964 సాయంత్రము 4—00 గం. ల వరకు పొడిగించబడినది.	30-12-1963
7. టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరుతేదీ 6—1—1964.	30—9—63.
8. టెండరు షెడ్యూల్సు సప్లయి చేయు తేదీ 7—1—1964.	1—10—63.

షరా: మిగతా నిబంధనలలో మార్పులేదు.

2. టెండరు నోటీసు 8/63-64

పనిపేరు:— 1. శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాదులు త్రవ్వుట.
(ఏ) బ్లాకు నెం. 1.
(బి) బ్లాకు నెం. 2. ఈ పనిని గురించి
(సి) బ్లాకు నెం. 3. ప్రత్యేకముయిన ప్రకటన
(డి) బ్లాకు నెం. 4. చేయబడును.

(2) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది త్రవ్వుట.
బ్లాకు నెం: 17, 18 మరియు 19.

చదువుము (Read)	బదులు (For)
1. చైనేజి 12+80 నుండి 15+45 వరకు	బ్లాకు నెం. 17,18 మరియు 19
2. కంట్రాక్టు ఫారము కె2	యల్. యస్.
3. ప్రథమ ధరావతు రు. 12,000—	రు. 15,000 —
4. అదనపు ధరావతు లేదు.	రు. 15,000—
5. కంట్రాక్టు కాల పరిమితి 9 నెలలు	ఒక సంవత్సరము.
6. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ ఇపుడు ది. 21—1—1964 సాయంత్రము 4 గం. ల వరకు పొడిగించడమైనది.	30—12—'63
7. టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరుతేదీ 6—1—1964	5—10—63.
8. టెండరు షెడ్యూల్సు సప్లయి చేయు తేదీ 7—1—1964.	15—10—63.

షరా: మిగతా నిబంధనలలో మార్పు లేదు.

3. టెండరునోటీసు నం. 12/63-64

పనిపేరు: (1) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది త్రవ్వుట, బ్లాకు నెం. 5 మరియు 6.

చదువుము (Read)	బదులు (For)
1. చైనేజి 4+99 నుండి 5+40వరకు	బ్లాకు నెం. 5 మరియు 6
2. కంట్రాక్టు ఫారము కె2	యల్. ఎస్.
3. ప్రథమ ధరావతు రు. 12,000	రు. 12,000
4. అదనపు ధరావతులేదు	రు. 12,000
5. కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు.	6 నెలలు.
6. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ ఇపుడు ది. 21—1—1964 సాయంత్రము 4 గం. వరకు పొడిగించబడినది.	30—12—63
7. టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషన్సు పుచ్చుకొను ఆఖరు తేదీ 6—1—1964	4—11—1963
8. టెండరు షెడ్యూల్సు సప్లయి చేయు తేదీ 7—1—1964.	8—11—63

షరా: మిగతా నిబంధనలలో మార్పు లేదు.

ఐయిటము 2:— శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది త్రవ్వుట, బ్లాకు నెం. 7.

చదువుము (Read)	బదులు (For)
1. చైనేజి 5+40 నుండి 6+50 వరకు	బ్లాకు నం. 7
2. కంట్రాక్టు ఫారము కె2	యల్. యస్.
3. ప్రథమ ధరావతు రు. 17,000—	రు. 24,000
4. అదనపు ధరావతులేదు	రు. 24,000
5. కంట్రాక్టు కాల పరిమితి 9 నెలలు.	18 నెలలు.
6. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ ఇప్పుడు ది. 21—1—1964 సాయంత్రము 4 గం. వరకు పొడిగించబడినది.	30—12—63
7. టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేదీ 6—1—64.	4—11—63.
8. టెండరు షెడ్యూల్సు సప్లయి చేయు తేదీ 7—1—64.	8—11—63.

షరా: మిగతా నిబంధనలలో మార్పు లేదు.

ఐయిటము 3: పవరుహౌస్ పునాదులు త్రవ్వుట.

చదువుము (Read)	బదులు (For)
1. కంట్రాక్టు ఫారము కె. 3.	ఎల్. ఎస్.
2. ప్రథమ ధరావత్తు రు. 10,000	రు. 10,000
3. అదనపు ధరావతు లేదు.	రు. 10,000
4. కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు	18 నెలలు.
5. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ 21-1-1964 సాయంత్రము 4 గంటల వరకు పొడిగించబడినది.	30—12—63.
6. టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేదీ. 6—1—64	4—11—63.
7. టెండరు షెడ్యూల్సు సప్లయి చేయబడుతేదీ 7—1—1964	8—10—63.

షరా: ఇతర నిబంధనలంలో మార్పు లేదు.

(సం) ఏ. సూర్యనారాయణ.
సూపరింటెండింగ్ ఇంజనీరు.

విజయవాడలో శివరామకృష్ణ క్షేత్ర నిర్మాణం

విరాళాలకై శ్రీరామనామ సంకీర్తన సంఘం అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 25.— శ్రీ శివరామకృష్ణ క్షేత్ర నిర్మాణానికి ఉదారులైన దాతలు విరివిగా విరాళము లివ్వవలసినదిగా శ్రీరామనామ సంకీర్తన సంఘం తరఫున ప్రధాన కార్యదర్శి శ్రీ విశ్వనాథ రామస్వామిశాస్త్రి నేడిక్కడ విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీరామకోటి మహోత్సవాలు

శోభకృతు సంవత్సర మాఘ బహుళ ఏకాదశి శనివారం (8—2—64) మొదలు ఫాల్గుణ శుద్ధ సప్తమీ గురువారం (20—2—64) వరకూ విజయవాడ మునిసిపల్ ఆడిటోరియం స్థలంలో శ్రీరామ త్రయోదశాక్షరీ మహాయజ్ఞం, శ్రీ చండీయాగం, శ్రీ రుద్రయాగ సహితముగ త్రయోదశ శ్రీరామకోటి మహోత్సవాలు పదమూడురోజులు జరుగునని ప్రధాన కార్యదర్శి తెలియజేస్తున్నారు. వేదికపై కార్యక్రమాలు శ్రీ విద్యాశంకర భారతిస్వామి, యాగశాలలలోని క్రతువులు శ్రీ జ్ఞానానందేంద్ర సరస్వతీస్వామి, దేవతా మందిరంలో పూజా సంకీర్తనలు శ్రీ చిదానందస్వామి పర్యవేక్షణ క్రింద జరుగుతాయి. శ్రీ అవధూతేంద్ర సరస్వతీస్వామి, శ్రీ సీతారామ యతీంద్రులువారు సంకీర్తన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ మహోత్సవాలను జయప్రదం చేయడానికి ధన, వస్తు రూపంలో విరాళాలు ఇచ్చి సహాయపడాలని, విరాళాలు ఇచ్చిన వెంటనే రశీదులు తీసుకొని, వాటి ప్రతిపై సంతకం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. విరాళాలను వసూలుచేసినవారు ఉత్సవాల లోగా సంఘం ప్రధాన కార్యదర్శి పేర కె. డి. ఆసుపత్రి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2 కు పంపాలని కోరారు.

గ్రామీణాభివృద్ధికి సారవకోట ప్రజల శ్రద్ధ

శ్రీకాకుళం, డిసెంబరు 23.— జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె మురళీధరరావు సారవకోట గ్రామంలో హరిజనులు, గ్రామీణులు, విద్యార్థులు శ్రమదానంతో నిర్మించిన రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు.

అధికతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం క్రింద సారవకోట గ్రామం తీసుకోబడింది. అభివృద్ధి కార్యక్రమమునకు పునాది వేయుటకు, ప్రభుత్వశాఖలు, వాటి ఆఫీసర్లు హాజరయ్యారు. వీరిలో ప్రతికి సహకారం పెంపొందించుకొనే మార్గాలుకూడా అన్వేషింపబడ్డాయి. రెండు స్వర ఫర్లాంగులలోడ్డు నిర్మాణం జరిగింది. విద్యార్థులకు వైద్య పరీక్ష జరిగింది. హరిజనుల పిల్లలకు పాలు పంచారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో కలెక్టరు మాట్లాడుతూ శ్రీకాకుళంజిల్లా వెనుకబడిన జిల్లాకాబట్టే ప్రభుత్వం ఈ జిల్లాకు అన్నిరంగాలలో సహకారం అందిస్తూనేవున్నదనీ, పదకొండులక్షల రూపాయలకు మైనరు ఇరిగేషనుకు, మూడులక్షలు తక్కావి అప్పులకు ప్రభుత్వం మంజూరు చేసిందనీ, ప్రజలు కూడా వారి బాధ్యతలు గుర్తించి అవకాశం వినియోగించుకోవాలనీ చెప్పారు. స్థానిక వైద్యాలయంలో ఇన్వెస్టుమెంట్‌వార్డుకు రు. 3,000 లు విరాళము యిచ్చిన శ్రీ బొయిన జనార్దనరావును అభినందించారు.

హరిజననాయకుడు శ్రీ తిమ్మన్న కలెక్టరుకు మెమోరాండం సమర్పిస్తూ — జిల్లాపరిషత్ గుప్పిడినుండి సోషల్‌వెల్‌ఫేర్ స్కీములు తప్పించి కలెక్టరు చేతిలోకి తీసుకోవాలని కోరారు'

శ్రీ ఎల్. వీరభద్రరావు 'విజయుంమనదే. నాటకను విజయ నాటకకళా సమితి ప్రదర్శించింది.. (మ. వి.)



ఈ నెల 21, 22 తేదీలలో రాజమండ్రిలో అఖిలాంధ్ర సంగీత పరిషత్తు చతుర్థసమ్మేళనం జరిగింది

సంగీత కళాభివృద్ధికి ప్రత్యేక నిధుల ఆవశ్యకత

అఖిలాంధ్ర పరిషత్తు సమ్మేళనంలో ప్రభుత్వానికి అభిజ్ఞుల వినతి

(స్వవిలేఖరి) రాజమండ్రి, డిసెంబరు 24:—

'ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీకి ప్రభుత్వ మిస్తున్న ద్రవ్యసహాయం బహుస్వల్పం. ప్రతినిధుల సమావేశాలకు, దారిఖర్చులకు, వ్యావహారిక ఖర్చులకు వేలగుతున్నవి. ఇక మిగిలిన కొద్దిపాటి ద్రవ్యంలోను సంగీతానికి కేటాయించ గలిగినది స్వల్పాతిస్వల్ప మగుతున్నది' అని శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి తన నివేదికలో వక్కాణించారు.

కవిసం వాల్సరెట్లయినా ప్రభుత్వం ధనసహాయం చేయాలనీ, ఆ సహాయం చేయునపుడే నిధులను సంగీతమునకు, నాటకమునకు వేరువేరుగా ప్రభుత్వమే నిర్దేశింపవలసిందనికూడ ఆయన సూచించారు.

ఇచట రెండురోజులపాటు ఈ 'అఖిలాంధ్ర పరిషత్' చతుర్థ వార్షిక మహాసభలు జరిగి, మొన్నరాత్రితో జయప్రదంగా ముగిశాయి. ఈ పరిషత్తుకు శ్రీ శ్రీరామమూర్తి కార్యదర్శిగా వున్నారు.

మొదటిరోజు సభకు చిలకలూరిపేట వాస్తవ్యులు సుప్రసిద్ధ నాదస్వర విద్వాంసులు జనాబ్ షేక్ ఆదంసాహెబ్ అధ్యక్షతవహించారు. ఆకాశవాణి కేంద్ర సంగీత సలహాసంఘ సభ్యురాలు శ్రీమతి కోడూరి లీలావతీదేవి సభను ప్రారంభించారు. సంగీతవిద్వాంసులు ఆ శాస్త్రాన్ని బాగా అధ్యయనం చెయ్యటంద్వారా సంగీతంలోని ఉన్నత సంప్రదాయాలను, ఉన్నత ప్రమాణాలను పరిరక్షించాలన్నారు. ఈ అఖిలాంధ్ర సంగీత పరిషత్తు అర్హులైన సంగీతవిద్వాంసులకు రేడియో కేంద్రాలలోనూ ఇతరత్రా న్యాయం చేకూర్చటానికి శక్తి వంచనలేకుండా కృషిచేయగలదని తా నాశిస్తున్నా నన్నారు.

సంగీత సామ్రాజ్యములు కువికివట్టుయి, వేంగి సామ్రాజ్యమునకు నాయకమణియై, కళలకు నిలయమైన యీ రాజమహేంద్రవరనగరంలో నీ సంగీత పరిషత్ చతుర్థసమ్మేళనం జరగడం ముదావహమని శ్రీ కాంద్రేగుల జగన్నాథగోపాలరావు వక్కాణించారు. ఆయన ఆహ్వానసంఘాధ్యక్షుడుగా వున్నారు.

'అలనాడు సామ్రాజ్య సాహిత్యములతోబాటు సంగీత సరస్వతినికూడ ఆరాధించి చాళుక్యభూపుడు తన భార్య చెల్వాంబకు సంగీతము నేర్పించిన దీ రాజమహేంద్రవరములోనే. ఇక్కడే యీ సంగీత పరిషత్‌చతుర్థ సమ్మేళనము జరగడం అత్యంత ముదావహం' అనికూడ ఆయన వాకొన్నారు.

అధ్యక్షుడు జనాబ్ ఆదమ్ సాహెబ్ సంగీత కళాకారులందరూ ఏకముఖంగా ఈ అఖిలాంధ్ర సంగీత పరిషత్తును బలపరిచి, తద్వారా వారి సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించుకోవాలనీ, ఆంధ్రదేశ సంగీతరంగంలో ఉన్నత సాంప్రదాయాలను ప్రమాణాలను నెలకొలిపేందుకు పరిషత్తు చేపట్టే కార్యక్రమాలకు సంగీత విద్వాంసులు, గానప్రియులు అందరూ తోడ్పడాలనీ అన్నారు.

పరిషదధ్యక్షుడు శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు (అడ్వొకేట్, గుంటూరు), శ్రీ గరికిపాటి శ్రీరామమూర్తి వ్రాసిన 'త్యాగరాజ పూజా విధానం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. శ్రీ మంగిపూడి రామలింగశాస్త్రి హిందుస్తానీ—కర్ణాటక సంగీత సంప్రదాయములను తులనాత్మకంగా పరిశీలిస్తూ ప్రసంగించారు. శ్రీ ఇనుర్తి సత్యనారాయణ 'మాండోలిన్' వాయించారు. శ్రీ కర్లపాలెం చంద్రమౌళి (కర్నూలు) గాత్రకచేరీ, శ్రీ షేక్ ఆదంసాహెబ్ నాదస్వరకచేరీ చేసి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి వందనసమర్పణతో మొదటిరోజు సభ పూర్తిఅయింది.

తీర్మానాలు

రెండవరోజు ఉదయం పరిషదధ్యక్షుడు శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు అధ్యక్షతను జరిగిన ప్రతినిధులసభలో క్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

ఆకాశవాణి అఖిల భారత సంగీత కార్యక్రమాలలో ఆంధ్ర గాయకులకు అవకాశములు తక్కువ వచ్చుచున్నందున ప్రతిభావంతులగు ఆంధ్ర సంగీత విద్వాంసులను ఉపేక్షచేయక వారికి మంచి అవకాశమివ్వవలసిందిగా కోరడమైంది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీకి ఇచ్చే మొత్తాన్ని నాలుగురెట్లు పెంచి ప్రభుత్వమే సంగీతమునకు, నాటకమునకుచెరిసగము కేటాయించి వెచ్చించాలనీ, వ్యవహారంనడపటానికి ఎక్కువ ఖర్చుపెట్టి సంగీతానికి చాలా తక్కువ ఖర్చు అవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరడమైంది. ముఖ్యనగరాలలో మరి కొన్ని గురుకులాలను స్థాపించి అందుబాటులో ఉన్న ప్రముఖ విద్వాంసులను 'కులపతులు'గా నియమించాలని ప్రభుత్వాన్ని కోరడమైంది. అత్యవసరపరిస్థితి కారణంగా రద్దుచేయబడిన 'సంగీతవిద్వాంసులకు, కళాకారులకు' రైల్వే కన్సెషనును పునరుద్ధరించాలని కోరడమైంది.

చిరకాలంనుంచీ సంగీతానికి చక్కని సేవ చేస్తున్న సంగీతసంస్థలకు హేతుబద్ధమైన ప్రాతిపదికపై ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలనీ, దేవస్థానములలో నాగస్వర, డోలు విద్వాంసులను నియమించి ప్రత్యేక సందర్భాలలో సంగీతకచేరీలు ఏర్పాటుచెయ్యాలనీ, అకాడమీ జనరల్ కౌన్సిలులో నామినేటెడ్ సభ్యులకంటె ఎన్నికైన ప్రతినిధులసంఖ్య ఎక్కువ ఉండేటట్లు ప్రభుత్వం చూడాలనీ, జీవనోపాధిలేని సంగీత విద్యార్థులకు విద్వాంసులకు వార్షికభృతిని ఏర్పాటు చెయ్యవలసిందనీ విద్యాసంస్థలైన హైస్కూళ్ళు, కాలేజీల్లో సంగీతం నేర్చుకోగోరు విద్యార్థులకు సంగీతంలో ప్రత్యేకమగు కోర్సులు ఏర్పాటు చేయవలసిందనీ, వివిధతీర్మానాల్లో కోరడమైనది.

రాబోయే పరిషత్తు మహాసభలు గుంటూరు నగరంలో జరపాలని కూడా ప్రతినిధులు తీర్మానించారు.

కార్యవర్గం ఎన్నిక

రాబోయే సంవత్సరానికి నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు (గుంటూరు), ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎస్. వి. ఆర్. విఠల్‌రావు (నెల్లూరు), నండూరి రామవెంకటసత్యనారాయణ (కొవ్వూరు) డల్లియయు. విశ్వేశ్వరయ్య (కర్నూలు), జనాబ్ షేక్‌ఆదంసాహెబ్ (చిలకలూరిపేట), ప్రధాన కార్యదర్శికోశాధికారి: శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి (కాకినాడ), సహాయ కార్యదర్శులు: శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి (రాజమండ్రి), శ్రీ కర్లపాలెం చంద్రమౌళి (కర్నూలు), ఇతర కార్యనిర్వాహకవర్గ సభ్యులు: శ్రీయుతులు విభూతి ప్రభాకరరావు (శ్రీకాకుళం), జి. పి. దాస్ (విజయనగరం), ఓట్నేఖ సత్యారావు (విశాఖపట్టణం), కె. రంగాచార్యులు (కాకినాడ), జి. జనార్దనశాస్త్రి (తణుకు), టి. ఆర్. సుబ్రహ్మణ్యం (విజయవాడ), టి. రామానుజసూరి (తెనాలి), ఎన్. అన్నామలై నాయకర్ (చిత్తూరు) ఏ. మద్దులటప్ప (అనంతపురం), టి. వి. ఆర్. చారి (ఆదోని), ఎం. వి. ఎస్. శర్మ (హైదరాబాదు), వై. సూర్యనారాయణమూర్తి (తాడేపల్లిగూడెం), చల్లా కృష్ణమూర్తిశాస్త్రి (రాజమండ్రి), ఎం. కామేశ్వరరావు (ఇంజరం), వీణ శేషాచార్యులు (గోపాల్‌పేట, మహబూబ్‌నగర్ జిల్లా).

సాయంకాలం శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు అధ్యక్షతన జరిగిన సభను డాక్టర్ టి. కనకరాజు ప్రారంభించారు. శ్రీ ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, శ్రీ చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ షేక్ మదీనాసాహెబ్, శ్రీ ఎం. పి. హరిహరఅయ్యర్, మంచిరాజు సత్యనారాయణ ప్రభృత గాయకులు గానకచ్చేరీలు చేసి శ్రోతలను బ్రహ్మానందభరితుల్ని చేశారు. సంగీత కచ్చేరీలు వరుసగా సాయంకాలం 6 గంటలనుంచి రాత్రి రెండుగంటలవరకూ జరిగాయి.

నిడదవోలు సభలో ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుని ప్రసంగం

నిడదవోలు, డిసెంబరు 24:— రాష్ట్ర ప్రభుత్వ ఎన్. జి. వోలసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడిక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు నాల్గవతరగతి ఉద్యోగుల కనీసకోర్కెలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయబడినాయని అన్నారు.

ఈ కోర్కెలలో కరువుభత్యం పెంచాలనీ, కాంపెన్సేటరీ అలవెన్సు అందరు ఉద్యోగులకూ ఇవ్వాలనీ మొదలైన అంశాలు వున్నాయని శ్రీ శ్రీరాములు చెప్పారు.

డోర్నకల్‌కు విద్యుచ్ఛక్తి

హైదరాబాద్, డిసెంబర్ 25:— వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా డోర్నకల్ గ్రామానికి వ్యవసాయావసరాలకై విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను ఎలెక్ట్రిసిటిబోర్డు చీఫ్ ఇంజనీర్ ఆమోదించారు. రు. 25,320 ఖర్చుకాగలదని అంచనా.

నిడదవోలు శాంతిసంఘం సమావేశం

నిడదవోలు, డిసెంబరు 24:— నిడదవోలు శాంతిసంఘం గతగురువారంనాడు శ్రీ బి. ఆంజనేయులు అధ్యక్షతన సమావేశమై హిందూమహాసముద్రంలోని అమెరికా సప్తమ నౌకాదళాన్ని ప్రవేశించనీయరాదని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినది.

ఆర్థికపరిస్థితులు ప్రాతిపదికగా వెనుకబడినతనం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విశదీకరణ

కర్నూలు, డిసెంబర్ 25:— రాష్ట్రంలో రెడ్డి యాధిపత్యం పెరిగిపోయిందని ఆరోపిస్తూ, ఇబ్బందులను వివరిస్తూ అఖిల వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ సమర్పించిన విజ్ఞాపనను గురించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మొన్న ఇక్కడ బహిరంగసభలో ప్రస్తావించారు. అటువంటి విజ్ఞాపనను శ్రీ మురార్జీకీ, తనకూ ఇవ్వడం దురదృష్టకరమైన విషయమన్నారు.

ఆర్థిక పరిస్థితుల ప్రాతిపదికగా వెనుకబడిన తనాన్ని నిర్ణయించాలని, కుల, మత ప్రాతిపదికగా కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో పర్యటించి కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చుఅయేదీ లేనిదీ స్వయంగా చూడడానికే పరిపాలనా బాధ్యతలను చాలావరకు తగ్గించుకున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అఖిల వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ విజ్ఞాపనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మురార్జీ కుల, వర్గ భావాలకు ప్రజలు లోనవ్వకుండా ఉంచే ఇట్టి విజ్ఞాపనలకు అవసరం ఉండదన్నారు. ఫిర్యాదులతో కులతత్త్వ దురాచారాన్ని ప్రతిఘటించజాలరని, కుల, వర్గ భావాలను సృష్టిచేస్తాయన్నారు.

శ్రీ రఘురామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

టెయిలర్ పాఠశాల ఉద్ధరణ ఆవశ్యకత

విద్యామంత్రికి శాసనసభ్యుని అభ్యర్థన

నర్సాపురం, డిసెంబరు 23.— నర్సాపురం కళాశాల సాంస్కృతిక ఉత్సవాలు కడునైభవంగా యిక్కడ జరుగుతున్నాయి. విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మొన్న వచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించి బాగాచదివి భావిపౌరులుగా అభివృద్ధి చెందాలని ఆయనఅన్నారు. విద్యాసంస్థలు బాగా వృద్ధిచెందాలన్నారు.

శాసనసభ్యుడు శ్రీ పరకాల శేషావతారం సభకు అధ్యక్షత వహించారు. విజయనగరరాజుల పాలన సమయంలో నర్సాపురంటైలరు ఉన్నతపాఠశాలకు భూములుఇచ్చి ఆర్థికంగా సహాయపడ్డారు. ఇప్పుడు ఆ పాఠశాల చాలా దీనావస్థలో ఉంది. విద్యామంత్రి యీ పాఠశాలోద్ధరణకు చేయూత నివ్వాలని ఆయన కోరారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎక్స్ ఆఫీషియో ప్రెసిడెంటు శ్రీబి. కె. వెంటయ్య (సబ్‌కలెక్టర్) కార్యదర్శి శ్రీ చక్రావధానుల రెడ్డప్పధవేజీ విద్యార్థి బృందం స్వాగతం ఇచ్చారు.

కళాశాల సిబ్బంది తరపున శ్రీ కె. వి. సుబ్బారావు, విద్యామంత్రికి వినతిపత్రం సమర్పించారు. కళాశాలను ప్రభుత్వం నడపాలని అంతవరకూ గ్రాంటును అభివృద్ధిపరచి ప్రతినెలా జీతాలు అందే ఏర్పాటు చేయించాలని అభ్యర్థించారు. (మ. వి)

ఏజన్సీ ప్రాంతాలలో రెడ్‌క్రాస్ సేవ

భద్రాచలం సభలో ప్రశంస

భద్రాచలం, డిసెంబరు 23 — ఇక్కడి రెడ్‌క్రాస్ బ్రాంచి శతదినోత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం బాలబాలికలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. స్థానిక ఉన్నతపాఠశాలలో బాలబాలికలకు రచనపోటీలు జరిపారు.

శ్రీ రామాలయ చిత్రకూటంలో స్థానిక డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటు శ్రీ బి. రేవతిరావు అధ్యక్షతనుబహిరంగసభజరిగింది. భద్రాచలం బ్రాంచి ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి లక్ష్మణదాసు స్వాగతం పలికారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వి జడ్. జాన్ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ చేయవలసిన కార్యక్రమం యీ మన్యప్రాంతములలో చాలా వుందన్నారు. శ్రీయుతులు మాదిరెడ్డి దయానంద సరస్వతి రావు, ఎం. ఆర్. కె. చౌదరి కూడా ప్రసంగించారు.

రచనలలో విజేతలకు డాక్టర్ జి రాధాకృష్ణమూర్తి యోగ్యతాపత్రములు పంచారు.

రెడ్‌క్రాస్‌సంస్థ చైర్మన్, స్థానిక డిప్యూటీ కలెక్టరు శ్రీ జి.వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

బ్రాంచి ప్రధాన కార్యదర్శి కృషికి ఫలితంగా బంగారు పతకమునూ శ్రీ మాదిరెడ్డి దయానంద సరస్వతీరావుకు యోగ్యతాపత్రము సిఫారసు చేయబడుతున్న వన్నారు. (మ.వి.)

రాజమండ్రిలో క్రిస్‌మస్ ప్రదర్శనం

రాజమండ్రి, డిసెంబరు 23:—రాజమండ్రిలోని షేడే గరల్స్ మహోన్నతపాఠశాలం విద్యార్థినులు యిటీవల చక్కని క్రిస్‌మస్ ప్రదర్శన లిచ్చారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి లిలీ యాగ్నస్ సాల్‌మన్ సదస్యులకు ప్రదర్శన మందిరంలో స్వాగతమిచ్చారు.

రివరెండ్ డబ్ల్యు. డి. కోల్మెన్ ప్రథమ ప్రార్థనలను జరిపారు. బాలబాలికలంతా దేవుని స్తుతించిన తర్వాత కుమారి సుగుణ బైబిలు గ్రంథంలోని కొన్ని భాగాలు చదివారు. క్రిస్టమస్ పాటలు పాడారు.

అనంతరం 'సౌఖ్యహారం' 'సత్రంలోగదిలేదు' 'గొర్రెలకాపరి'లు ప్రదర్శింపబడినవి.

డబ్ల్యు. పి. పీరీ ముగింపు ప్రార్థన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సాల్మన్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

రాయలసీమ రైతులకు సదుపాయాలు

ఒంటిమెట్టలో మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వివరణ

కడప, డిసెంబరు 24 — ఐదు ఎకరాలకు పైగా ఏమాత్రపు గల ప్రతి రాయలసీమ రైతుకు వ్యవసాయావసరాలకై ఒక నూతిని, ఒక పంపు సెట్టును ఇచ్చే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆదివారం ఒంటిమెట్టలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి సూచనప్రాయంగా పేర్కొన్నారు.

సుమారు యాభై గ్రామాలసంఘాలను గ్రూపులను ఏర్పాటుచేసి ఈ పథకంక్రిందకు కొన్ని గ్రూపులను తెస్తారు.

సిందెవల్లి, తొగురుపేట ప్రాజెక్టు ప్రాంతాల రైతులసభలో మంత్రి ప్రసంగించారు. తొగురుపేట ప్రాజెక్టు వినహా, అన్ని ఇరిగేషన్ పథకాలను త్వరలో చేపట్టగలమన్నారు. ఈ ప్రాజెక్టు అంచనాలు ఇంకా సిద్ధంకాలేదన్నారు.

శ్రీ సంజీవయ్య శంకుస్థాపన జరిపిన ప్రాజెక్టులకు స్వస్తి చెప్పుదమనే ప్రసక్తే ఉత్పన్నం కాదన్నారు. మరేమైనా కొన్ని అనివార్య కారణాలవల్ల పంచవర్షలో ఒకటి, రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చక పోవడమేసంభవిస్తే బుద్ధిపూర్వకంగా ఆ ప్రాజెక్టులకు స్వస్తిచెబుతున్నామని భావించరాదన్నారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రమణారెడ్డి స్వాగతం చెప్పారు.

సభకు అధ్యక్షతవహించిన జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ పి. బసిరెడ్డి సోమశిల సమీపంలోని పన్నెండు గ్రామాలకు రాకపోకల సదుపాయాలు కలుగజేసేందుకై ఒక రోడ్డు పథకాన్ని చేపట్టాలన్నారు.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఈ ప్రాంతంలో ప్రారంభించవలసిన ప్రాజెక్టుల వివరాలను పదిహేనేళ్ళుగా సేకరిస్తున్నానన్నారు. విజ్ఞాపనలకు తాను వాడిన సిరాతో ఒక చిన్న 'రిజర్వాయర్‌'ను నింపవచ్చని, ఫలితం ఏమీ కనిపించలేదని చమత్కరించారు.

మంగళగిరిలో చేనేతకాలనీ ప్రారంభ సన్నాహం

మంగళగిరి, డిసెంబరు 23:— రాష్ట్ర ఆర్థిక, సహకార శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి మూడవతేదీన యిక్కడ చేనేత కాలనీ ప్రారంభోత్సవం, శ్రీ పండిట్ నెహ్రూ శిలావిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు. కాంగ్రెసుసంఘం ఆధ్వర్యాన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. (మ. వి)



క్రీడాలోకం

దులీప్ క్రికెట్

పటౌడీనవాబ్ ప్రతిభ

న్యూఢిల్లీ, డిసెంబరు 24 — మండలాల మధ్య జరుగు ఛాంపియన్‌షిప్పు పోటీ (దులీప్ ట్రోఫీ) లలో, ఉత్తర, దక్షిణ మండలాల పోటీ నిన్న ప్రారంభమయింది. ఉభయజట్లలలో భారత దేశం తరఫున ఆడదగు వ్యక్తులు పలువురు వున్నందున, ఈ పోటీ సంచలనమవుతుందని అంచనా.

ఉత్తర మండల జట్టులో ఎ.టి. నవాబ్ విజయమెర్చెంట్, కుందేరన్, రాజేందర్‌పాల్, దక్షిణ మండల జట్టులో జయసింహా, అబ్బాస్ అలీబేగ్, ప్రసన్న, వెంకటరాఘవన్ ప్రభృతులు వున్నారు

టాస్ గెల్చి, ఉత్తరమండల జట్టు బాటింగ్ ప్రారంభించింది. ఆట ఆఖరు అయ్యేసరికి 7 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేశారు. విజయ మెర్చెంట్ 19 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

ఈ మాత్రం స్కోరు చెయ్యటానికి పటౌడీ నవాబు ముఖ్య కారకుడు. 129 పరుగులు చేసి, ఇంకా ఆటలో ఉన్నాడు. ఈ మధ్య జరిగిన పోటీలలో ఇతడు వైఫల్యం చెందటం చాలామందికి నిరాశ కల్పించింది. భారతజట్టు కెప్టెన్‌గా నియామకంకాగల అర్హతలున్న వ్యక్తులలో పటౌడీ ఒకడు. ప్రపంచ మన్ననలందుకొన్న ఇతడు ఈ రోజున పరుగులు చేసినమైనం కొంత ఆశ్చర్యం కలిగించినమాట నిజం. కాని, ఫారంలో లేకుండా, పుంజుకొనుటకు ఇతడు చూపిన బిగువు ప్రశంసనీయం. ధారాళంగా, ఆకర్షణీయంగా స్కోరుచేయటం ఇతని సహజలక్షణం. ఈరోజున ఆట్లుకాక, జట్టు శ్రేయస్సును దృష్టిని పెట్టుకొని, పరుగులను నెమ్మదిగా సాధించటంలో దీరుని లక్షణాలు చూపెట్టాడు.

రెండవరోజు ఆట ప్రారంభమయిన కొద్ది సేపటికే, ఉత్తరమండలంజట్టు వారందరూ 288 పరుగులకు పడిపోయారు. పటౌడీనవాబ్ 141 పరుగులు చేసిన తర్వాత, హబీబ్‌ఖాన్‌చే బౌల్ చేయబడ్డాడు.

దక్షిణమండలంజట్టు తమ ఇన్నింగ్సు ప్రారంభంలోనే 15 పరుగులకే 2 వికెట్లు పోగొట్టుకొన్నారు. అందులో అబ్బాస్ అలీబేగ్ స్కోరు చేయకుండగనే రాజేందర్‌పాల్‌కు వికెట్టు కోల్పోయాడు. దక్షిణమండలానికి ఇది పెద్ద దెబ్బ. కెప్టెన్ జయసింహ ఆట నిలబెట్టటానికి శాయశక్తులా ప్రయత్నించి సఫలుడయ్యాడు. ఇతనివల్ల వచ్చిన ప్రోత్సాహ, ఉత్సాహములతో యువకుడు మిల్కాసింగ్ విజృంభించివాడు. ఇతడు మొదట్లో కొద్దిగా జంకినా, తర్వాత తన సహజధోరణిలో 71 పరుగులు చేశాడు.

రెండవరోజు ఆట పూర్తయ్యేసరికి, దక్షిణ మండలంజట్టు 5 వికెట్లకు 205 పరుగులు చేశారు. మొదటి ఇన్నింగ్సు ఆధిక్యతకు ఇంకా 80 పరుగులు చేయాల్సివుంది. అనుకున్నంత తేలికకాదు. మిగిలిన బాట్స్‌మన్‌లో ఇక మిగిలిన వాడు కృపాల్‌సింగ్. ఇతనిమీద దక్షిణమండల విజయం ఆధారపడిఉందని చెప్పవచ్చు.

వాలీబాల్ పోటీలో ఇండియాగెలుపు

న్యూఢిల్లీ, డిసెంబరు 24:— ఒలింపిక్ వాలీబాల్ పోటీలో పాల్గొనుటకు అర్హత సంపాదించుటకు జరుపబడుచున్న పోటీలలో ఇండియాజట్టు ఫిలిప్పైన్స్‌జట్టును 15—3, 15—8, 15—7 స్కోర్లుతో అవలీలగా ఓడించింది.

జకార్తా క్రీడోత్సవంలో రజిత పతకం సాధించిన భారతజట్టు ఆట ఎంతో ప్రశంసనీయంగా ఉంది. మరొక పోటీలో ఇజ్రేలుజట్టు పాకిస్తాన్ జట్టును 15—6, 15—5, 15—3 స్కోరుతో ఓడించింది.

నిన్న ఫిలిప్పైన్స్‌మీద ఆడిన ధోరణిలోనే, ఇండియా వాలీబాల్‌జట్టు ఆడి, ఇజ్రాయిల్ జట్టును 15—6, 15—3, 15—11 స్కోరుతో తేలికగా ఓడించింది. పోటీ 44 నిముషాలపాటు జరిగింది.

హిందూమహాసముద్రంలో అమెరికా నౌకాదళాలు

శాంతిసంఘం నిరసన

విడదవోలు, డిసెంబరు 24.— పట్టణ శాంతి సంఘం శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజు అధ్యక్షతను సమావేశమైంది.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిలభారత శాంతి సదస్సులో వివిధ కమిషన్‌లు ఇచ్చిన రిపోర్టులను డాక్టరు బి. వి. యల్. ఎన్. రాజు చదువగా సభ ఆమోదించింది.

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం తిరుగుటకు అనుమతి నిచ్చినచో, ఇండియా విలీన విధానమునకే గాకుండా, ప్రపంచ శాంతికే భంగము కల్గనుగాన అట్టి విన్యాసములకు అనుమతి నివ్వరాదని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. (ప. వి.)

శిస్తు, ఋణాల వసూలులో ప్రభుత్వ నిర్బంధ విధానం

రైతుకు గొడ్డలిపెట్టు కాగలదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతుల హెచ్చరిక

రాజమండ్రి, డిసెంబరు 25 — అఖిలపక్ష ఐక్య కార్యాచరణ సంఘ కన్వీనర్ శ్రీ ... కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (శాసనసభ్యులు) ప్రభృతులు ఆంధ్రప్రదేశ్‌లో చేస్తున్న పర్యటన సందర్భంగా నిన్న ఉదయం తాడేపల్లిగూడెంనుంచి ఇక్కడికివచ్చారు.

ప్రభుత్వోద్యోగులు రైతులనుంచి పన్నుల బకాయీలు, తక్కావీ ఋణాలు వసూలు చేయుడంలో అవలంబిస్తున్న నిర్బంధ పద్ధతులను నిరసిస్తూ వారు సంయుక్తంగా క్రింది ప్రకటన చేశారు.

"రాష్ట్రమంతటా రైతులనుంచి భూమి శిస్తులు, తక్కావీ ఋణాలు ... వసూళ్ళ కోసం పొలాలలోని ధాన్యపు కుప్పలను ప్రభుత్వాధికార్లు జప్తులు చేస్తున్నారు. మా పర్యటనలో నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునగాలలోను, ... జిల్లా మధికొండలోను, ఖమ్మంలోను, కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట, నున్నవరం, గుడివాడలలోను, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు, తాడేపల్లి గూడెములలోను రైతులు మావద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. మేమింతవరకూ తిరగని జిల్లాలోకూడా తంతు ఇదేవిధంగా వుంటుందనడంలో మాకేమీ సందేహంలేదు.

"పత్రికలలో ఇంతకు పూర్వమే ప్రచురించబడినట్లు ఈ నిర్బంధపు వసూళ్ల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ వసూళ్ళలో పూర్తిగా నిర్బంధవిధానం అమలు జరుపవలసిందని ఆదేశమివ్వడం కూడా జరిగింది. దీనిఫలితంగా ఈ సంవత్సరం పన్నులు వసూలు తేదీని తెలంగాణాలో 64 సంవత్సరం మార్చి 15 వరకూ పొడిగించినా ఈ యేటి పంటలను "పాత బకాయీల వసూళ్ళకు" అనే నెపంమీద జప్తుచేస్తున్నారు. దీని ఫలితంగా రైతు ప్రస్తుత ఆదాయపు వనరులు పూర్తిగా బందైపోయాయి. ఇప్పుడు రైతు తన కుప్పలను నూర్చుకోనవూలేడు. ఏదోధరకు దానినమ్మి బకాయీలుతీర్చనూలేడు దీనికితోడు డిమాండు నోటీసు, జప్తునోటీసు ఒకేదఫా జారీచేయడంతో మరింత ముప్పు వాటిల్లుతున్నది.

"ఆంధ్రప్రాంతంలో ఈ సంవత్సరం మొదటిసారి పన్నులు 64 జనవరి 10 వ తేదీని చెల్లించవలసి వుంది. కాని, ఇక్కడ కూడా తెలంగాణాలోలాగే నిర్బంధ విధానాన్ని తీవ్రంగా అమలు చేయడంవల్ల రైతుకు తన కుప్పలను నూర్చుకుని న్యాయమైన ధరకు అమ్ముకొని ప్రభుత్వ బకాయీలను తీర్చే అవకాశం పోతుంది. ఈ విధానం చాలా అన్యాయమూ, అనుచితం అని వేరే చెప్పనక్కరలేదు.

"ప్రభుత్వం గుర్తించి తీరవలసిన మరొక ముఖ్య విషయ మేమిటంటే అనేక ఇతర పరిస్థితులవల్ల కోఆపరేటివ్ బ్యాంకులలోగాని, భూమి తనఖా బ్యాంకులలోగాని రైతుకు తేలికగా అప్పులు పుట్టే అవకాశం తొలగించబడింది. మేము గతరాత్రి రెవిన్యూ మంత్రికి రైతుకు పులిమీదపుట్రలాంటి ఈ విధానాన్ని ఆపుచేయవలసిందిగా టెలిగ్రాం ఇచ్చాం. పంట ధరలను తగ్గించి వేసే ఈ నిర్బంధ విధానంనుంచి లక్షలాది రైతులకు రివెన్యూమంత్రి విముక్తి కలిగిస్తారనే సంపూర్ణంగా మేము విశ్వసిస్తున్నాము.

"భూమి శిస్తుభారం గత సెటిల్మెంట్ రేట్ల కంటె నూటికి నూరు, అయిదువందల శాతం పెరిగి రైతు పరిస్థితి అసలే దుర్భరమవుతున్న ఈ రోజుల్లో రెవిన్యూమంత్రి వెంటనే కలుగ చేసుకొని భూమి ధరలు కూడా-ఈ అధిక అదనపు పన్నులవల్ల, ఇతర కారణాలవల్ల కనీసం నూటికి ముప్పైశాతంలైనా తగ్గిపోయిన ఈ సమయంలో యధార్థాన్ని గుర్తించి రైతులను ఆదుకొనగలరని కూడా మేముఆశిస్తున్నాము',

ఆరబ్ రిపబ్లిక్‌లో శ్రీ ఇంజనీర్ పర్యటన

భారత వైమానిక శాఖాధ్యక్షుడు

కయిరో, డిసెంబర్ 24:— భారత వైమానిక శాఖాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ ఇంజనీర్ యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్‌లో సుహృద్భావ పర్యటనకై వచ్చే జనవరి నాలుగవ తేదీని యిక్కడకు రాగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆరబ్ రిపబ్లిక్ ఉప సర్వసేనాని ఫీల్డ్‌మార్షల్ హకీం అమర్ ఆహ్వానంపై ఇక్కడకు వేడుతున్న శ్రీ ఇంజనీర్ ఆరబ్ రిపబ్లిక్‌లోని వైమానిక స్థావరాలను దర్శిస్తారట.



ప్రతిపక్షాలపై పంజాబ్ హోంమంత్రి ఆరోపణలు

ఋజువుపరచకపోతే ఆమరణ నిరశనదీక్ష కైకొంటామని రాజ్యసభలో వాజపేయ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24 — ప్రతిపక్షాలు కొన్ని విదేశీ శక్తులతో పొత్తు కలిసి నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయుడానికిప్రయత్నిస్తున్నవంటూ పంజాబ్ హోంమంత్రి శ్రీ మోహన్‌లాల్ చేసిన ఆరోపణలను ఖండించడమో లేదా వాటిని ఋజువుపరచడమో చేస్తే తప్ప లేనట్లయితే తాము కేంద్ర హోంమంత్రి ఇంటిముందు ఆమరణ నిరశనవ్రతం ప్రారంభిస్తామని జనసంఘం సభ్యుడు శ్రీ అతుల్‌బిహారీ వాజపేయ నిన్న రాజ్యసభలో శపథం చేశారు.

రాజ్యసభలో ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ వాజపేయ, ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలద్రోయుడానికై విదేశీ శక్తులతో చేతులు కలిపిన పార్టీలో తాము ఎప్పుడూ సభ్యులుగా ఉండబోమని, ఇలాంటి నిందారోపణలను దిగమ్రింగడం కంటె మరణించడం మేలని తెలియజేశారు.

విదేశీ శక్తులతో పొత్తుకలిపిన పార్టీ ఏదో, అది ఏ విదేశంతో చేతులు కలిపిందో కేంద్ర హోంమంత్రి తెలియజేయాలని ఆయన గట్టిగా కోరారు.

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా శ్రీ వాజపేయ, శ్రీ ఎ. డి. మణి మాట్లాడుతూ పంజాబ్‌హోంమంత్రిఇలాంటి ఆరోపణలు చేసినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలనుగురించి కేంద్రహోంమంత్రిదృష్టికి తీసుకుని వచ్చారు.

ఈ ఆరోపణలతో తమకు సంబంధంలేదని ప్రభుత్వం ప్రకటించవలెనా, లేదా వీటిని ఋజువు పరచడమో చేయాలని వారు కోరారు.

అయితే ఇందుకు ప్రభుత్వ వర్గాలనుంచి ఎలాంటి సమాధానమూ రాలేదు

మతప్రాతిపదికపై కాశ్మీర్ విభజన

కూడదని వినోబాజీ హెచ్చరిక

సర్వోదయపురం, డిసెంబరు 24:—మహాత్మాగాంధీ ఇచ్చిన సలహాకు వ్యతిరేకంగా ప్రవర్తించి, పదహారు సంవత్సరాలక్రితం దేశవిభజనకు అంగీకరించి భారతదేశం ఎట్టి తప్పిదం చేసిందో మతప్రాతిపదికపై కాశ్మీర్ విభజనను అంగీకరిస్తే అట్టి పొరపాటే ఇండియా మరొకసారి చేస్తుందని శనివారం ఇక్కడ ఆచార్య వినోబాభావే ఉద్ఘాటించారు.

మధ్యప్రదేశ్ గాంధీ స్మారకనిధి కార్యకర్తల శిక్షణ శిబిరంలో వినోబాజీ ప్రసంగించారు.

గాంధీమహాత్ముని జీవితంలో భారతదేశ విభజన అతివిచారకరమైన సంఘటన అని పేర్కొన్నారు.

"భారతదేశం, పాకిస్తాన్ రెండూ ఒకేదేశం కావాలని నేను కోరను. కాని భారతదేశ విభజన జరగడం పొరపాటనిమాత్రం గట్టిగా చెప్పగలను. అయితే ఇప్పటికైనా రెండుదేశాల కాన్ఫెడరేషన్ నెలకొల్పవచ్చును'' అని ఆచార్యభావే వివరించారు.

సర్వోదయ సిద్ధాంతాలపట్ల ఇండియావైఖరి సుస్పష్టంగా ఉంటే ప్రపంచానికి ఇండియా మరింతగా సహాయపడి ఉండేదని చెప్పారు.

జాతీయాభిమానాలకు హద్దులు కలవనీ, చైనా జాతీయాభిమానం హద్దులను మించినదనీ అందువలన హానికరమనీ వినోబాజీ వివరించారు.

వర్కింగ్ జర్నలిస్టుల రెండవ వేజ్‌బోర్డు

ప్రశ్నావళి తయారుచేసేందుకు ఉపసంఘం నియామకం

బొంబాయి, డిసెంబరు 24:— వర్కింగ్ జర్నలిస్టుల రెండవ వేజ్‌బోర్డు ప్రథమసమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. కె. షిండే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ బోర్డు, తనవిచారణను కొనసాగించడానికి అవలంబించదగు విధానాన్ని నేటిసమావేశం చర్చించింది.

ప్రశ్నావళి, జవాబులకు ఇవ్వవలసిన వ్యవధి మొదలైన ప్రాథమిక విషయాలనుకూడా నేటి సమావేశం చర్చించింది.

శ్రీయుతులు జి. కె. షిండే, సి. కె. రాయ్, ఎల్. మీనాక్షి సుందరంగార్లతో ప్రశ్నావళిని తయారుచేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

హెచ్. ఎస్. సి. పరీక్షలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాదు, డిసెంబరు 25 :— హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్, హయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ పరీక్షలకు (తెలంగాణప్రాంతం), హాజరయే ప్రయివేట్ అభ్యర్థులు వారి దరఖాస్తు ఫారాలనూ, ఫీజులనూ అదనపు ఫీజు లేకుండా జనవరి పదివరకూ పంపుకోవచ్చు. అదనపు ఫీజుతో జనవరి పదహారువరకూ పంపుకోవచ్చు.

జోర్డాన్ నదీజలాలు మళ్లించడానికి ఇజ్రాయెల్ యత్నం

ఆరబ్‌రాజ్యాలు సమావేశమై సమస్యను చర్చించాలని నాసర్ అభ్యర్థన

కయిరో, డిసెంబరు 24 — జోర్డాన్ నదీజలాలను మళ్ళించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నించడం వలన ఏర్పడిన తీవ్ర సమస్యను గురించి చర్చించడానికి ఆరబ్ రాష్ట్రాల అధినేతలందరితో వచ్చే సంవత్సరం ప్రారంభంలో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రెసిడెంట్ నాసర్ కోరారు.

ప్రెసిడెంట్ నాసర్ నిన్నరాత్రి ఇక్కడ పోర్టు సయీద్‌వద్ద ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగించారు. నదీజలాలు మళ్ళించే సమస్య చాలా ప్రధానమైనదని, ఇది ఆరబ్ రాష్ట్రాల సేనానులు లేక రక్షణ మంత్రులు అవశ్యం చర్చించవలసిన సమస్య అని ఆయన పేర్కొన్నారు. తమలో తమకు ఎన్ని అభిప్రాయ భేదాలున్నా, ఆరబ్ రాష్ట్రాల అధినేతలందరూ తప్పక సమావేశమై ఈ సమస్యను గురించి చర్చించాలని, ఇది ఆరబ్‌లందరికీ జీవన్మరణ సమస్య అని ఆయన అన్నారు.

నదీజలాలను మళ్ళించడానికై ఇజ్రాయెల్ సాగిస్తున్న యత్నాల విషయమై ఆరబ్ రాజధానులలోనే కాక ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోవారు కూడా ఆందోళనను వెలిబుచ్చారని, పరిస్థితి విషమించి ప్రత్యక్షమైన యుద్ధానికి ప్రోత్సహించకముందే జోక్యం కలిగించుకోవలసిందిగా సమితి సెక్రటరీ—జనరల్ ఉథాంట్‌ను కోరడం జరిగిందని ఆయన వివరించారు

సింహళ జలాలలో మలేసియా నౌకల పర్యవేక్షణ

కొలంబో అనుమతించినట్టు వార్త

కొలంబో, డిసెంబరు 24:— మలేసియా రాయల్ నౌకాదళానికి చెందిన మూడు నౌకలు వచ్చే జనవరిలో కొలంబో జలాలలో పర్యవేక్షణ జరపడానికి సింహళ ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టు తెలుస్తున్నది. మలేసియా రేడియో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఈ నౌకలు త్వరలోనే సింహళానికి బైల్దేరి వెళ్ళగలవని ప్రకటించింది. హిందూ మహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన నౌకలు త్వరలోనే జరుపబోతున్న విన్యాసాలకు, మలేసియన్ నౌకల సింహళ పర్యటనకు సంబంధం ఉన్నట్టుగా కౌలాలంపూర్‌లోని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్టు కూడా ఆరేడియో ప్రకటించింది.

ఇక్కడి పత్రికావార్తలప్రకారం మలేసియా రాయల్ నౌకాదళానికి 'కె. డి. చెందినకెడాంగ్' నౌక జనవరి 6 వ తేదీనీ కొలంబోకు బైల్దేరి వస్తున్నదని తెలుస్తున్నది. ఈ నౌక జనవరి 6 వ తేదీవరకు కొలంబో జలాలలో ఉంటుంది. తర్వాత జనవరి 23 వ తేదీనాటికి మరి రెండు నౌకలు కొలంబోకు చేరుకుంటాయి. జనవరి 25 వరకు అవి అక్కడ ఉంటాయి.

'సిలన్ అబ్జర్వర్' పత్రిక మలేసియా నౌకల పర్యటనను గురించి నిన్న ఒక సంపాదకీయం వ్రాస్తూ, సింహళ జలాలలో పశ్చిమ దేశాల బలాన్ని ప్రదర్శించడానికై ఈ పర్యటన ఉద్దేశించబడిందని, పూర్వం అమెరికాకు సన్నిహితంగా ఉంటూ వచ్చిన ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితి నానాటికి తీవ్రరూపం ధరిస్తున్నదని దానికి ఈ పర్యటన ఒక నిదర్శనమని, ప్రధానంగా ఇండోనేసియా, మలేసియాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను పురస్కరించుకొనే ఈ పర్యటన తలపెట్టబడిందని వ్యాఖ్యానించింది.

నెహ్రూ వైఖరిపై విమర్శ

సప్తమ నౌకాదళం పర్యవేక్షణ కార్యకలాపాలను హిందూమహాసముద్రానికి విస్తరింపచేసే విషయంలో ప్రధాని నెహ్రూ అవలంబించిన వైఖరిని కూడా ఈ పత్రిక విమర్శించింది. ఆసియా దేశాలను పశ్చిమ దేశాల వలయంలో ఇరికించి తద్రూపేణా తమ దేశానికి భద్రత చేకూర్చుకొనడానికి నెహ్రూ ప్రయత్నిస్తున్నారని ఆ పత్రిక విమర్శించింది.

జకార్తాలో అమెరికన్ ఎంబసీవద్దప్రదర్శనలు

సప్తమ నౌకాదళం విస్తరణకు నిరసనసూచకంగా

జకార్తా, డిసెంబర్ 24:— హిందూ మహాసముద్రంలో సప్తమ నౌకాదళానికి చెందిన నౌకలను ప్రవేశపెట్టడానికి జరుగుతున్న సన్నాహాలకు నిరసన సూచకంగా 500 మంది యువకులు నేడు ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయంముందు ప్రదర్శనలు జరపడానికి ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు వారిని చెదరగొట్టడానికి గాలిలోకి తుపాకులు పేల్చారు.

వామపక్షాలకుచెందిన ఈ యువకులు రాయబార కార్యాలయంలోనికి ప్రవేశించి ఒకవిజ్ఞాపన పత్రాన్ని అందజేయడానికి ప్రయత్నించారు.

ప్రెసిడెంట్ ఎన్‌క్రుమాకు సర్వసంపూర్ణాధికారాలు

కోర్టు నిర్ణయాలను రిట్ త్రోసిపుచ్చే బిల్లుకు పార్లమెంటు ఆమోదం

అక్రా, డిసెంబర్ 24:— ఘనాలోని ప్రత్యేక కోర్టులు ప్రకటించే ఎట్టి నిర్ణయాలనైనా దేశభద్రతదృష్ట్యా వాటిని రద్దుచేయడం అవసరమని తోచినప్పుడు ఆవిధంగా చేయడానికి ప్రెసిడెంట్ ఎన్‌క్రుమాకు అధికారం ఇస్తున్న బిల్లును పార్లమెంటు నిన్న ఆమోదించింది.

VIJAYA PUBLICITIES

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

80272

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య [redacted]

★★ Regd No A-4

సంపుటి : 28 సంచిక : 343 విజయవాడ 27-12-1963 శుక్రవారం 8 పేజీలు 8 న. పై.

జీవిత భీమా - నెహ్రూ

బొంబాయి, డిసెంబర్ 26:— తన జీవితాన్ని తా నెప్పుడూ ఇన్సూర్ చేయలేదని, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తన జీవితంలో హెచ్చుకాలం, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రతిఘటించడంతోనే గడిచిపోయినదని, తన జీవితాన్ని ఇన్సూర్ చేయాలనే భావమే తనకు కలగలేదని, అప్పుడు దేశభవిష్యత్‌ను గురించి తప్ప తనభవిష్యత్‌ను గురించి ఆలోచించుకోలేదని, స్వాతంత్ర్యానంతరం ఉక్కిరి బిక్కిరిచేసే పనులవల్ల ఆ విషయమే ఆలోచించడానికి తీరికలేదని, ఇక ఇప్పుడు ఇన్సూర్ చేసుకోవాలన్నా కంపెనీ నిబంధనలు అంగీకరించవని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగంలో వాణిజ్యానికి జీవితభీమా సంస్థ విజయ చిహ్నం

రు. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎల్.ఐ.సి. కేంద్రకార్యాలయాన్ని ప్రారంభిస్తూ నెహ్రూ ఉద్ఘాటన

కార్పొరేషన్ వ్యవస్థ అర్థవంతమైన విధంగా తన ఉద్యోగులకు సంతృప్తి చేకూర్చగలదని ఆశాభావం

బొంబాయి, డిసెంబర్, 26 :— దేశ ప్రజలలో పెక్కుమందికి భద్రతను చేకూరుస్తున్న జీవితభీమా కార్పొరేషన్ అభివృద్ధికి అన్నివిధాలా ప్రోత్సాహమివ్వడం అవసరమని నేడిక్కడ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నొక్కి వక్కాణించారు. దినదినాభివృద్ధిచెందుతూ ఉన్న ఈ సంస్థ ఎక్కువమందికి ఉపకరిస్తుందని స్పష్టీకరించారు.

రెండుకోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ''యోగక్షేమ'' అనే ఎల్. ఐ. సి. కేంద్ర కార్యాలయ నూతన భవనానికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

ప్రణాళికా లక్ష్యాలను సాధించడంలో ప్రభుత్వ రంగం విఫలమైనదన్న విమర్శలను గురించి పేర్కొంటూ నిర్ణీత లక్ష్యానికి మించి ఎల్. ఐ. సి. అభివృద్ధిని సాధించిందని ప్రధానమంత్రి అన్నారు.

ఈ ఉత్సవసభకు మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అధ్యక్షతవహించారు.

సాధారణ భీమావ్యాపారం విషయంలో ప్రయివేట్‌రంగంతో ఎల్.ఐ.సి. జయప్రదంగా పోటీని నిర్వహించగలదని ఆశిస్తున్నా నన్నారు. ఈ వ్యాపారంలో ప్రభుత్వరంగం అఖండ విజయాన్ని సాధించగలదనడంలో తనకు ఎట్టి సందేహం లేదన్నారు.

ప్రజల సహకారంపై ఎల్. ఐ. సి. విజయం ప్రధానంగా ఆధారపడి ఉన్నదని అన్నారు.

ఎల్. ఐ. సి. ఒక పెద్ద కుటుంబమని,— ఇందులో పనిచేసేవారిలో అసంతృప్తికి అవకాశం ఇవ్వకుండా కార్పొరేషన్ తగుశ్రద్ధ తీసుకోగలదని ఆశిస్తున్నానని, ఈ సంస్థ జయప్రదంగా తన కార్యక్రమాన్ని కొనసాగించగలదని భావిస్తున్నానని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి ప్రసంగం

జీవితభీమా కార్పొరేషన్ మొత్తంమీద బాగా పనిచేస్తున్నదని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వక్కాణించారు. కార్పొరేషన్ నిర్వహణలో ప్రారంభదశలో కొన్నిలోపాలు ఉండడం సహజమేనని, క్రమేపీ అవి చక్కబడగలవని అన్నారు.

జీవితభీమాను జాతీయం చేయడంపై వ్యక్తమవుతున్న విమర్శలను గురించి ప్రస్తావిస్తూ, ప్రయివేట్‌రంగంలో పోటీపడి పనిచేసే పెక్కుసంస్థలు సమకూర్చే భద్రతను, జాతీయం చేయబడిన భీమారంగం సమకూర్చజాలదని కొందరు చేసిన విమర్శలతో తాను ఏకీభవించజాలనని ఆర్థికమంత్రి చెప్పారు. చిన్న ఛత్రం నీడను భద్రత సమకూరదని, పెద్దదయితేనే మంచిదని, మహిళలువాడే చిన్నగొడుగులు చూడడానికి అందంగానే కనిపించినా, తగినంతగా ఆచ్ఛాదనను ఇవ్వజాలవని శ్రీ కృష్ణమాచారి చమత్కరించారు.

భీమాకార్పొరేషన్ దేశంలో లక్షలాది ప్రజలకు భద్రతను సమకూరుస్తున్నదని, ఈసంస్థకు పెద్ద కుటుంబం ఉన్నదని అన్నారు. ఈ మహాసంస్థ సక్రమపంథాలో పురోభివృద్ధిని సాధిస్తున్నదని హామీ ఇస్తున్నా నన్నారు.

సంపదలను కేంద్రీకరించకుండా తాను సేకరించిన ధనాన్ని పెట్టుబడులరూపంలో కార్పొరేషన్ వెచ్చిస్తున్నదని, భద్రతను చేకూర్చుకోవాలనే చైతన్యాన్ని ప్రజలకుకలిగిస్తున్నదని ఆర్థికమంత్రి అన్నారు.

మహారాష్ట్ర గవర్నర్ ప్రసంగం

భీమావ్యాపారాన్ని జాతీయం చేయడంవల్ల పెక్కుమంది ప్రజలకు ఎంతో బలం చేకూరిందని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిని సాధించడంపై పుదేశం క్రమేపీ పురోగమిస్తున్నదని, ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని సఫలీ కృతం చేయడానికి కొన్నేళ్లు పట్టగలదని వివరించారు.

పురోభివృద్ధి పథంలో ఎల్. ఐ. సి. ని ఒక మైలురాయిగా పరిగణించాలన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పెక్కింటిని చెల్లిస్తూ దేశం పురోగమిస్తున్నందున, భవి

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'నువ్వు మద్యపాననిషేధం గురించి ఎందుకంత బెంగపడతావు? నిషేధం వున్నా, లేకున్నా మనకి ఒరిగేదేమిటీ?'



నికోసియాలో గ్రీక్, టర్కిష్ జాతీయులమధ్య అల్లర్లసందర్భంలో సాయుధ గస్తీపోలీసులు ఒక పోలీస్‌స్టేషన్ బైట కాపలాకాస్తున్నదృశ్యం

అభివృద్ధి కార్యక్రమాలకు పత్రికలలో అధిక ప్రాధాన్యం

ఇవ్వాలని భారత జర్నలిస్టుల మహాసభను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ అభిభాషణ

బొంబాయి, డిసెంబరు 26:— పత్రికలపై ప్రభుత్వ కంట్రోలు లేకుండా స్వతంత్రంగా ఉండాలనే అభిప్రాయంతో తా నేకీభవిస్తున్నానని, ప్రభుత్వం తలపెట్టిన ప్రెస్ కౌన్సిల్ బిల్లు పత్రికా రచయితల సాధారణ అంగీకారం పొందేటట్లు రూపొందింపబడగలదని వాగ్దానం కావిస్తున్నానని ప్రధాని నెహ్రూ నేడిచ్చట అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 11 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ యం. వి. సేన్ ప్రసంగిస్తూ, ప్రెస్‌కౌన్సిల్ బిల్లులోని కొన్ని నిబంధనలను విమర్శించారు. పత్రికలకు వినియోగపడుతున్న న్యూస్‌ప్రింటుపై లెవీవిధించి, ఆ రాబడివల్ల ప్రెస్‌కౌన్సిల్‌ను నిర్వహించాలని బిల్లులో పేర్కొనబడినదని, అలాకాక ప్రెస్ కౌన్సిల్ నిర్వహణకు ప్రభుత్వమే ధనం ఖర్చుపెట్టాలని ఆయన సూచించారు.

పిమ్మట ప్రధాని నెహ్రూ మహాసభకు ప్రారంభోత్సవం కావిస్తూ, శ్రీ సేన్ ఉపన్యాసంలోని కొన్ని అంశాలను ప్రస్తావించారు. పత్రికలపై ప్రభుత్వం కంట్రోలువహించరాదని, అవి స్వతంత్రంగా వుండాలని శ్రీ సేన్ వెలిబుచ్చిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన ప్రకటించారు.

ప్రెస్‌కౌన్సిల్‌బిల్లు పూర్తిగా పత్రికా రచయితల అభిప్రాయాలకు అనుగుణంగా వుండకపోవడం సహజమని, బిల్లుపట్ల తనకుగల అభిప్రాయాలను ప్రభుత్వానికి ఫెడరేషన్ తెలియచేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రెస్‌కౌన్సిల్‌బిల్లు, పత్రికారచయితల అభిప్రాయాలకు ఇంచుమించు అనుగుణంగా వుండేరీతిగా రూపొందింపబడగలదని ఆయన వాగ్దానం కావించారు.

బిల్లులోని నిబంధనలు తనకు తెలియవని, పత్రికలకు స్వయంక్రమశిక్షణను చేకూర్చడమే బిల్లులక్ష్యమని ఆయన తెలియచేశారు.

పత్రికా స్వాతంత్ర్యమనే విషయం ప్రస్తావించినప్పుడు సహజంగా కొన్నిప్రశ్న లుత్పన్నమవుతాయని పేర్కొంటూ ఆయన ఇలా ప్రశ్నించారు :

''పత్రికలంటే ఏమిటి ? జర్నలిస్టులా, యజమానులా, సంపాదకులా ? స్వాతంత్ర్యమంటే వీరిలో ఎవరికి స్వాతంత్ర్యం ?''

ఈ ప్రశ్నలను పరిశీలించగా, పత్రికలు నడుపుతున్నవ్యక్తులకు స్వాతంత్ర్యంకాక, వాటిపై యాజమాన్యంవహిస్తున్న యజమానులకు స్వాతంత్ర్యం అని స్పష్టపడుతున్నదని, ప్రజల క్షేమంకోరకుకాక ఇతరేతర ప్రయోజనాలకోరకు యజమానులు ఈ స్వాతంత్ర్యాన్ని వినియోగించే అవకాశమున్నదని ఆయన స్పష్టీకరించారు.

ఈనాటి ఆర్థికస్థితిగతుల దృష్ట్యా కొన్ని వార్తాపత్రికలపై [illegible] వహిస్తారని తా [illegible]లో పత్రికలలో ఏమివుండాలో వీరే తీర్పరులవలె నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఈ రోజులలో ఇతర వ్యాపారాలపై ఆధిపత్యంగల ఆర్థికస్తోమతగల వ్యక్తులు పత్రికలపై యాజమాన్యం వహిస్తున్నారని, పెద్ద వార్తాపత్రికలు పెద్దపరిశ్రమగా తయారైనవని, దీనికంతటికీ విరుగుడు ఏమిటో తనకు తెలియడం లేదని ఆయన అన్నారు.

పత్రికలపై వర్కింగ్ జర్నలిస్టులకు కంట్రోలు వుండాలనడం ఒకపద్ధతిలో మంచిదే అని, కాని అదే సమస్యకంతటికీ పరిష్కారం కాజాలదని ఆయన వక్కాణించారు.

అనేకపత్రికలపై ఒకేవ్యక్తికి యాజమాన్యం వుండడం, గొలుసుపత్రికల ధోరణి మంచిదికాదని, అందువల్ల అవాంఛనీయమైన ఫలితాలు రాగలవని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం భారతదేశమంతటా ఉత్సాహపూరితమైన పరిణామాలు కనిపిస్తున్నవని, దేశమంతట అభివృద్ధిసాధనకై అనేక కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయని, దేశపునర్నిర్మాణానికై జరిగే ఈ కృషిని గురించి వార్తాపత్రికలు ఎక్కువగా వార్తలను ప్రచురించి ప్రజలను తేజపరచి కార్యోన్ముఖులను కావించాలని ప్రధాని నెహ్రూ సూచించారు.

వార్తాపత్రికలు కక్షలతో దేశాన్ని రెచ్చగొట్టే విషయాలను వింతగా ప్రచురించడం కూడా కనిపిస్తున్నదని, భారతదేశంవంటి దేశంలో అభివృద్ధిపథకు సంబంధించిన వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని, దేశంలో ఏమిజరుగుతున్నదో పాఠకులకు తెలియచేయడం పత్రికల కర్తవ్యమని ఆయన అన్నారు.

భారతదేశ గ్రామీణప్రాంతాలలో శీఘ్రగతిని పారిశ్రామికవిప్లవం కొనసాగుతున్నదని, దీనిని గురించి పత్రికలు ప్రకటించి వ్యాఖ్యానించడం మంచిదని, మొత్తంమీద చూచినట్లయితే పత్రికలు ఇలాచేయడంలేదని, పెద్దనగరాల విశేషాలతోపాటు గ్రామాలలోని వార్తలను గురించి పత్రికలు ఎక్కువగా వార్తలను ప్రచురించడం లేదని ఆయన అన్నారు.

భారతీయ భాషలలో పత్రికల అభివృద్ధికి రచయితలు, పరిశ్రమకుసంబంధించిన వ్యక్తులు పూనికవహించాలని, దేశభాషల పత్రికలకు ఉజ్వలమైన భవిష్యత్ కలదని ఆయన అన్నారు. ప్రజ

[మిగతా 2 వ పేజీలో]

సంఘ విద్రోహకరమైన సమ్మె బెదరింపులు

అత్యయిక పరిస్థితిలో పారిశ్రామిక శాంతికి భంగకరమని శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:— కేంద్రం యాజమాన్యంక్రింద ఉన్న సంస్థల యజమానులు, కార్మికులు అత్యయిక పరిస్థితిలో ఎటి 'దుష్ప్రవర్తన'కు పాల్పడకుండా జాగరూకత వహించవలసి ఉందని కేంద్ర హోం, కార్మికశాఖలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ సూచించారు.

దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సమ్మెలవంటి బెదరింపులు సంఘ విద్రోహకరమైనవని, పారిశ్రామిక సంధి సూత్రాలవల్ల ఏర్పడినశాంతియుత వాతావరణాన్ని ఎవరూ కలుషితంచేయకుండా చూడాలని శ్రీ నందా వివరించారు.

ప్రవర్తన నిబంధనావళి అమలు పరచి ఫలితాలను అంచనా వేయడానికి ఏర్పాటు చేయబడిన త్రిపక్ష సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, చేసుకున్న ఒప్పందాలను ఏ సంస్థకు చెందినా నిర్వాహకులైనా అమలు జరుపక పోతే పారిశ్రామిక శాంతికి అదిభంగకరం కాగలదని, ఇందుకు పాల్పడిన వారిని వారి కేంద్ర సంస్థలు తెగతెంపులు చేసుకోవాలని శ్రీ నందా సూచించారు.

ప్రవర్తన నిబంధనావళి అమలు జరిపి ఫలితాలులెక్కకట్టే కేంద్ర సంఘం నేడుఒకరోజు సమావేశం జరిపింది. రేపటి నుంచి రెండు రోజులపాటు జరుగనున్న కార్మికుల స్థాయీ సంఘం సమావేశానికి నాందిగా యిది జరిగింది.

మొత్తంమీద ఈ నిబంధనావళివల్ల సత్ఫలితాలు కలుగుతూనే వున్నవని పారిశ్రామికసంబంధాలు మెరుగు అయినవని ఈ సంఘం గుర్తించింది.

1962లో 472000 మంది కార్మికులు రోజువారీ చేసే పని నష్టం కాగా, 1960 లో 921000మంది చేయగల రోజువారీ పని నష్టమైంది. అంటే ప్రవర్తన నిబంధనావళి అమలు వల్ల రెండేళ్లలో దాదాపు సగానికి సగం అవరోధాలు తొలగి పోయినావన్న మాట. కొన్ని ఒప్పందాలు, అవార్డులు అమలు జరుపకపోవడాన్ని నేటి సమావేశంలో పలువురు విమర్శించారు.

పారిశ్రామిక శాంతి చెడకుండా సుస్థిరంగా ఉండడానికి భారత రక్షణ నిబంధనల క్రింద కంపెనీ కార్మిక చట్టం నిబంధనల క్రిందనేచర్యలు తీసుకోనవలెనని శ్రీ నందా సూచించారు. స్వచ్ఛందంగా జరిపే మధ్యవర్తిత్వాన్ని పూర్తిగా వినియోగించుకోవాలన్నది ప్రవర్తన నిబంధనావళి ప్రముఖ సూత్రమన్నారు. దీనిని అంగీకరించనంద్వారా ప్రవర్తనా నిబంధనావళి అంగీకారయోగ్యమని తేలగలదన్నారు. వైయుక్తికమైన వ్యవహారాలలో మధ్యవర్తిత్వంతో వివాదాలు ముగిసిపోవలసి ఉన్న దన్నారు.

బొకారోలోని కెద్లా బొగ్గుగని యజమానులు ఒప్పందాన్ని అమలు జరపని కారణంగా విచారణకై న్యాయ స్థానానికి నివేదించాలని నిశ్చయించబడింది. ఇటువంటి మరో వివాదంలో కేంద్ర కార్మిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ జై. శుక్లాల్‌హాథీ మధ్యవర్తిత్వం జరుప నున్నారు. ఇదొక మాంగనీస్ గనికి సంబంధించిన వ్యవహారం.

నిర్బంధంలో ఉన్న హేమరాజ్‌శర్మ విడుదల

ఖాట్మండూ, డిసెంబరు 26:— రద్దు కాబడిన నేపాలీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ హేమరాజ్ శర్మ మూడేండ్లపాటు నిర్బంధంలో ఉన్నతరవాత నేడు ఇక్కడ విడుదల చేయబడ్డారు.

రక్షణచట్టంక్రింద శ్రీ హేమరాజ్‌ను నిర్బంధంలో ఉంచడం జరిగింది.

సిరాజుద్దీన్ కేసు :

నయ్యార్, సిరాజుద్దీన్ రహమాన్‌లపై అభియోగం

ఢిల్లీలో స్పెషల్ జడ్జి శ్రీ పట్టార్ విచారణ

(మన విలేఖరి) న్యూఢిల్లీ, డిసెంబర్ 26:— కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనశాఖమంత్రికి లోగడ అంతరంగిక కార్యదర్శిగా పనిచేసిన జి. పి. నయ్యార్‌పైన కలకత్తా వ్యాపారస్తులు మహమ్మద్ సిరాజుద్దీన్‌పైన ఆయన మేనల్లుడు ఎం. కె. రహమాన్‌పైన చటవిరుద్ధంగా లంచం తీసుకొన్నందుకు, లంచం యిచ్చినందుకు, నేరం చేసినందుకు నేడు కేసులు పెట్టబడ్డాయి.

తన పదవిని, అధికారాన్ని పురస్కరించుకొని, మిగిలిన యిద్దరు నిందితులకు, ప్రత్యేకమైన సదుపాయాలను సమకూర్చే నిమిత్తం కుట్రచేసి లంచం తీసుకొని నేరస్థుడైనావని ఈ విచారణకు ప్రత్యేకంగా నియుక్తులైన న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. పట్టార్ నయ్యార్‌తో చెప్పారు.

ముగ్గురు నిందితులు 1955 నుంచి 1961 లోపుగా ఢిల్లీలోను, కలకత్తాలోను తమలోతాము కూడబలుకుకొని అక్రమ చర్యలు జరపడానికి కుట్రచేశారని ఛార్జిషీట్‌లో పేర్కొనబడింది.

అప్పట్లో సహజ సంపదలు, శాస్త్రీయ పరిశోధనల శాఖామంత్రికి అంతరంగిక కార్యదర్శిగా వుంటున్న జి. పి. నయ్యార్ తర్వాత ఉక్కు, గనులు, ఇంధనశాఖ మంత్రికి అంతరంగిక కార్యదర్శిగా వున్నారు.

[మిగతా 3 వ పేజీలో]

కొమిల్లాలో అరెస్టులు

పాక్ ప్రభుత్వ చర్యలు

కలకత్తా, డిసెంబరు 26:— కొమిల్లా జిల్లాలో అల్పసంఖ్యాకవర్గ ప్రజలను ఎక్కువ సంఖ్యలో పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుచేస్తున్నదని ఇప్పటకు సమాచారం చేరింది.

పశ్చిమబెంగాల్, త్రిపురలనుంచి ఖాళీచేయబడిన ముస్లిములు, దిగల్‌దిహాలో ఇటీవల కావించిన అల్లరులను కప్పిపుచ్చి, ఈ అల్లరులకు కొత్తవ్యాఖ్యానమియ్యడానికే పాక్ ప్రభుత్వం ఇప్పుడీ చర్యకు దిగినట్లు చెప్పబడుతున్నది.

ఈనెల 2 వ తేదీన, 30 మంది హిందూవులను పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుచేసింది. కొమిల్లా సెంట్రల్‌జెయిల్లో వారిని అనేకవిధాల నిర్బంధించి ఇటీవల అల్లరులకు ముస్లిములు కారణం కాదని వారివద్దనుంచి బలవంతంగా వాఙ్మూలాలు తీసుకొంటున్నది.

ఈ అల్లరులకు కారణం హిందూవులే అని పాకిస్తాన్ అధికారులు కేసులు బనాయిస్తున్నారు. కొమిల్లాకు 15 మైళ్ల దూరంలోవున్న దేబోపూర్ గ్రామంలో ఇదేవిధంగా అల్లర్లు జరిగినట్లు వార్త అందింది.

మైనారిటీవర్గానికి చెందిన ప్రజలను ఇండ్లనుంచి వెడలగొట్టి, ఆ ఇండ్లను ముస్లిములు ఆక్రమించుకుంటున్నట్లు కూడా సమాచారం చేరింది.

పంచాయతీసభ్యుల పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 26:— ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలోగల పంచాయతీలలో 1963 డిసెంబరు 31తో పూర్తి అయ్యేసభ్యుల పదవీకాలం 1964 జూన్ 30 వరకూ పొడిగించబడింది.

తెలంగాణా ప్రాంతంలోని జిల్లాకలెక్టర్లను వారివారి అధికారం గల ప్రాంతాలలోని గ్రామ పంచాయతీ సభ్యుల పదవీ కాలాన్ని 1963 డిసెంబరు 31నుంచి, 1964 జూన్30వరకూ పొడిగించడానికి అధికారం యివ్వబడింది.

అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే బాధ్యత రాష్ట్రాలదే

ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి స్పష్టీకరణ

మద్రాసు, డిసెంబరు 26 — అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను అదుపులోపెట్టే విషయం ముఖ్యంగా రాష్ట్రాలకు సంబంధించిన విషయమని, ఇందులో కేంద్రం చేయవలసినపని చాలా స్వల్పమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ తెలియజేశారు.

ముఖ్యంగా జీతాలపై ఆధారపడేవారికి అత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం అత్యంత బాధాకరంగా ఉన్నదని, వాటిని అదుపులో పెట్టే విషయమై ఏమి సంకల్పించుకున్నారని విలేఖరులు ప్రశ్నించగా, ఆర్థికమంత్రి అందుకు సమాధానమిస్తూ, పై విధంగా తెలియజేశారు.

మద్రాసును 'ఏ' తరగతి నగరంగా హోదా పెంచడం వలన సుమారు 67 వేలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు. ప్రధాన నగరాల వారి కరువుభత్యం పెంచడం మూలంగా ప్రయోజనం చేకూరగలదని ఆయన తెలియజేశారు.

శ్రీ కృష్ణమాచారి నేటి మధ్యాహ్నం బొంబాయినుండి విమానంలో యిక్కడకు విచ్చేశారు.

భారీ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలను అభివృద్ధి పరచే విషయంలో మరింత ప్రత్యక్ష బాధ్యతను కేంద్రం స్వీకరించాలని ఆర్థికమంత్రి చేసిన సూచనను గురించి వివరించవలసిందని విలేఖరులు కోరగా, అందుకు ఆయన లాభదాయకమైన ప్రాజెక్టుల విషయములోనే తాము అట్టి సూచన చేశామని, అంతేకాని సత్ఫలితాలను చేకూర్చనటువంటి ప్రాజెక్టుల విషయంలో తాము ఆ సూచన చేయలేదని వివరించారు.

భారతదేశంలో విదేశ పెట్టుబడులు అంత ఆశాజనకంగా లేవనే వాదనను ఆయన ఖండించారు. విదేశ పెట్టుబడులకు వాతావరణం చాలా సుముఖంగా ఉన్నదని, విదేశీయులు పలువురు ఇండియాలోని ప్రయివేటు పార్టీలతోనే కాక, ప్రభుత్వంతోకూడ సహకరించడానికి ఎంతో ఆసక్తిని చూపుతున్నారని తెలియజేశారు.

అధిక లాభాల పన్ను ఎత్తివేయడమో, లేదా సవరించడమో జరుగగల అవకాశాన్ని గురించి ప్రశ్నించగా, అందుకు శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ, ఈ విషయంపై తమ అభిప్రాయాన్ని బడ్జెట్‌కు ముందుగా వెల్లడించజాలమని స్పష్టం చేశారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు గ్రీస్ అభ్యర్థన

ఏథెన్సు, డిసెంబరు26:— ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ రాజ్యాల శాశ్వతమండలి ప్రత్యేక సమావేశం ఒకదానిని జరపాలని గ్రీక్ ప్రభుత్వం కోరినట్లు నేడు ఏథెన్సులో విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఇతరదేశాల దాడులనుండి, ఐక్యం కలిగించు కోడంనుండి సైప్రస్‌ను పరిరక్షించుకోడం ఎలాగ అనే విషయాన్ని గురించి పరిశీలించే నిమిత్తమే ఈ ప్రత్యేక సమావేశం జరపాలని గ్రీక్ ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళిక ఆఖరునాటికి భారత ఆర్థిక స్తోమత

పరిపూర్ణస్థాయిని అందుకోగలదని ప్రధాని నెహ్రూ ఆశాభావం

బొంబాయి, డిసెంబరు 26:— భారతదేశ ఆర్థికస్తోమత అత్యంత త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నదని, చతుర్థప్రణాళిక ఆఖరునాటికి ఈ ఆర్థికస్తోమత పరిపూర్ణస్థాయికి లేదా స్వయంసమృద్ధిని సాధించేస్థాయికి చేరుకోగలదని ప్రధాని నెహ్రూ నేడు తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తటస్థవిధానం మన మూలసిద్ధాంతమని, ఎట్టిమహాయుద్ధం సంభవించకుండా నిరోధించ యత్నించాలనే తలంపుతో ఇండియా తటస్థవిధానాన్ని అనుసరిస్తున్నదని ప్రధాని తెలియజేశారు. ఈసారి మహాయుద్ధమే సంభవిస్తే అణుబాంబులతో, అణ్వస్త్రాలతో ప్రపంచమే ధ్వంసమై పోగలదని అన్నారు.

చౌపాటీమైదానంలో ఏర్పాటుచేయబడిన ఒక పెద్దబహిరంగసభలో శ్రీ నెహ్రూ ప్రసంగించారు. తటస్థవిధానంవల్లనే భారతదేశం ఎట్టి సైనిక ఒప్పందాలకు దిగడానికి నిరాకరించిందని ఆయన అన్నారు.

ఛార్లెస్టన్, డిసెంబర్ 25:— నేటి ఉదయం దక్షిణ కెరోలినాలోని ఛార్లెస్టన్‌లో ఒక యింటికి నిప్పంటుకున్న కారణంగా ఒక కుటుంబానికి చెందిన 12 మంది [illegible]

ఆధునిక పరిణామ యుగంలో తత్వవేత్తల మహత్తర బాధ్యత

ప్రజలను సదసద్వివేకవంతులను చేయడమేనని శ్రీ పట్టం థానుపిళ్లై వివరణ

చండీగఢ్, డిసెంబరు 26:— మానవ మస్తిష్కంలో తీవ్రవేదన కలిగిస్తున్న అణ్వస్త్రయుద్ధ ప్రమాదం, జాతి విద్వేషం, దారిద్ర్యం అసమానత మున్నగు సమస్యలను కూలంకషంగా పరిశీలించి సంఘానికి తరణోపాయం చూపవలసిందని పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్లై నేడు తత్వవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

వేదాంత తత్వశాస్త్రం ఈ సమస్యలనుంచి విముక్తిమార్గం చూపి సంఘశక్తులను తగు మార్గంలో ప్రోత్సహించినప్పుడే అది సార్థకం కాగలదని శ్రీ థానుపిళ్లై వివరించారు.

భారతీయ తాత్విక మహాసభ 37 వ. సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ, తత్వజిజ్ఞాస భారతీయ జీవనంలో అంతర్భాగమని శ్రీ థానుపిళ్లై అభిభాషించారు. శ్రీ శంకర, రామానుజ, గౌతమబుద్ధ, నాగార్జునులేమి, ఆధునికయుగంలో గాంధీజీ, టాగూర్‌లేమి చేసిన ప్రవచనాలలో మానవకీయ విషయం గోచరిస్తుందని ఆయన అన్నారు. మానవసంఘం పట్ల బాధ్యత ఎంతగానో తత్వవేత్తలపైన కలదని నైతిక, సాంఘిక సమస్యలపట్ల శ్రద్ధాసక్తులు వహించి వారు కృషిచేయాలని సూచించారు.

'సర్వమైన దర్శనాలకు సంస్కృతులకు పరమావధి మానవుని సదసద్వివేకవంతుని చేయడమే. ప్రాపంచిక వైయుక్తిక సత్యాలను, మానవుడు సదసద్వివేకి అయినప్పుడే యోచించి, గ్రహించ గలుగుతాడు. సంపూర్ణజ్ఞానవంతుడు అవుతాడు' అని శ్రీ థానుపిళ్లై వక్కాణించారు.

'విజ్ఞానం ఆధారంగా భారతదేశం దురాక్రమణపరులైన శత్రువును ప్రతిఘటిస్తున్నది? పారిశ్రామికీకరణంవైపు త్వరితగతిని దేశం మారిపోతున్న పరిణామదశలో మానవుని స్థితి ఎట్టిది? మనుగడ మహాకాంక్షలను మేధావులు, తత్వవేత్తలు నిశిదీకరించవలసిన అవసరం ఎంతో ఉన్నది. అందుకువారు ప్రయత్నించాలి. వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రసంఘటితమైన ప్రస్తుత ఆధునికయుగంలో తత్వపరిశోధనకు కాంగ్రెస్ ప్రభుత్వం సముగ్రమైన స్థానం కల్పించాలి. మానవుని వైయుక్తిక, సాంస్కృతిక సమస్యలపై దృష్టి కేంద్రీకరించి వివిధదర్శనాల చారిత్రక విషయపరిశీలనకంటె దానికి ప్రాధాన్యం యివ్వాలి' అని పంజాబ్ గవర్నర్ సూచించారు.

(మిగతా 3 వ పేజీలో)





సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

హిందీ తరగతులు (స్త్రీలకు మాత్రము) 1—1—1964 నుండి ప్రారంభము. ది మోడరన్ ట్రైపు ఇన్‌స్టిట్యూట్, రామగోపాల్‌వీధి, విజయవాడవారి అనుబంధ స్త్రీలశాఖ.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలోగానీ, ఇంగ్లీషులో గాని వ్రాయండి.

Board of Homoeopathic Practitioners
Punjab, Fazilka (Punjab)

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P.N. 70)
P.B. 1262, Jumna Road, Delhi.

అప్పులు

ప్రేము తాకట్టు లేకుండా నెలసరి వాయిదాలతో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి

CITIZEN TRADERS (A.P.),
BOMBAY-54.

టెండరు నోటీసులు

అన్నవరం పంచాయితీ

పాలకొండ తాలూకా అన్నవరం పంచాయితీ యొక్క క్రింద నుదహరించిన పని చేయుటకు సీల్డు టెండర్లు తే. 28—12—63 దీ సాయంత్రం 4 గంటలవరకు పంచాయితీ ఆఫీసులో ప్రెసిడెంటుగారిచే తీసుకొనబడును. అదే తేదీని గం. 4—15 లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావత్తు లేని టెండర్లు అంగీకరించబడవు. మిగతా విషయములు ఆఫీసుకువచ్చి తెలుసుకొనవచ్చును.

సైడుకాలువ ఎస్టిమేటు పైకం రు. 4000—
ధరావత్తు ... రు. 200—
పని పూర్తిచేయుకాలము ... 3 మాసములు.

కరణ ప్రకాశరావు,
అధ్యక్షుడు.

విశాఖపట్టణం మునిసిపాలిటీ

దిగువ జాబితా ప్రకారం జి. ఐ. పైపులు, స్పెషల్సు సప్లయిచేయడానికి సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 31—12—63 మ. 3 గం.వరకు గాని అంతకు లోపుగాని తీసుకొనబడి అదేరోజు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 500— ప్రతి టెండరుతో పంపవలెను. ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు దిగువ సంతకందారుకు హక్కుకలదు.

1. జి. ఐ. పైపులు ¾'' ఎస్. అండ్ ఎల్. తయారి 500' ఆర్. ఎఫ్. టి.
2. జి.ఐ. రెడ్యూసర్సు ¾''నుంచి ½''—24.
3. జి. ఐ. పైపు ¾'' ఎస్. అండ్ ఎల్. తయారి—2000' ఆర్. ఎఫ్. టి.
4. జి. ఐ. రెడ్యూసర్సు ¾''నుంచి 1¼''48
5. జి. ఐ. పైపు 1¼''—ఎస్. అండ్ ఎల్. తయారి—5000' ఆర్. ఎఫ్. టి.
6. జి.ఎం. స్వాపు కాక్సు (లీడర్) ¾''—12.
7. జి. ఎం. స్వాపు కాకు (లీడర్) ½''—24.
8. జి. ఎం. స్వాపు కాక్సు (లీడర్ తయారి) 1¼''—24.
9. జి. ఐ. యూనియన్ ¾'' 12 (ఆర్ బ్రాండ్)
10. జి. ఐ. యూనియన్ 1¼'' 12 (ఆర్ బ్రాండ్)
11. జి. ఐ. యూనియన్ ½'' 6 (ఆర్ బ్రాండ్)
12. ¾'' జి. ఎం. ఫెరూల్ (లీడర్) 6
13. జి. ఐ. బెండ్సు-కప్లింగులతో-¾''—12.
14. జి. ఐ. బెండ్సు-కప్లింగులతో - ½''-24.
15. జి. ఐ. బెండ్సు-కప్లింగులతో 1¼—24.
16. జి. ఐ. ఎల్బోస్ —1¼'' —24.
17. జి. ఐ. ఎల్బోస్ — ¾'' —24.
18. జి. ఐ. ఎల్బోస్ — ½'' — 12.
19. టేపర్స్ పెన్ను నాట్‌కాక్ ¾''—24
20. బ్రాస్ బోస్ టాప్సు ¾—18.

(సం) బి. రవీంద్రనాథ్,
కమీషనర్, ఎం. సి.

శోభకృతనామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ ద్వాదశి
1963 డిసెంబరు 27, శుక్రవారం
శుద్ధ ద్వాదశి రా. 11—50 వరకు
భరణి ఉ. 8—37 వరకు
వర్జ్యం రా 7—43 ను. 9—12వరకు

బానిస బ్రతుకు

నిక్కమైన యోగిత్వం, ప్రతివాడూ బానిసే. తిండికి బానిస, గాలికి బానిస, పెళ్ళాంబిడ్డలకు బానిస, డబ్బుకు బానిస, దేశానికి బానిస, పేరు ప్రతిష్ఠలకు బానిస, ప్రపంచంలోని నానా విషయాలకూ బానిస. ఈ బంధాలేవీ లేకుండా వున్నవాడే నిక్కమైన యోగి, నిజమైన మానవుడు. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 డిసెంబర్ 27, శుక్రవారం

శ్రీ కృష్ణమాచారి సూచనలు

రాష్ట్రాలలో ప్రధాన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులబాధ్యత ఇకమీద కేంద్రప్రభుత్వం ఇతోధికంగా స్వీకరించవలసి వుంటుందని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నిన్న బొంబాయిలో సమావేశమైన భారత ఆర్థిక మహాసభల సందర్భంలో వ్రాశారు. ఇది చాల శుభసూచకం.

ప్రధానమైన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు అత్యంత వ్యయభరితమైనవి. వాటిని తలపెట్టి నిర్వహించగల స్తోమతు రాష్ట్రప్రభుత్వాల కుండదు. ఒక వేళ సాహసించి నిర్వహించబూనుకుంటే, ఆ మేరకు రాష్ట్రంలో కొనసాగవలసిన ఇతర అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బ తింటాయి. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపటిన నాగార్జునసాగరం ప్రాజెక్టే ఇందుకు ప్రబల నిదర్శనం.

ఏటేటా కోట్లకొలదిగా డబ్బు ఖర్చుచేయవలసివున్న ఈ ప్రాజెక్టుకు కేంద్ర సహాయం కూడా అప్పురూపంలో లభిస్తూనేవున్నా, రాష్ట్ర ప్రభుత్వం తన కోశంలోంచి వెచ్చించవలసి నదికూడ తలకు మించినదిగానే ఉంటున్నది. అది కాకుండా, కేంద్రప్రభుత్వం ఇచ్చే అప్పులకు వడీలు చెల్లించవడంకూడా రాష్ట్రప్రభుత్వానికి మోయరాని భారంగానే తయారయింది.

ఇది భరించలేకనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్నే ఈ బృహత్పథకం చేపటవలసిందిగా చాలకాలంనుంచి కోరుతున్నది. కాని, కేంద్రప్రభుత్వం లోగడ ఇందుకేమాత్రం సుముఖత్వం కనపరచలేదు. ఇటి ప్రాజెక్టులను కొన్నింటిని ఇదివరలో కేంద్రప్రభుత్వం చేపటి వుండలేకపోలేదు. కాని, అలా ఎన్నింటినని స్వీకరించగలం, అనే ధోరణే ఇన్నాళ్లూ ప్రబలంగా వుంటూవచ్చింది.

ఇప్పుడిప్పుడే ఈ వైఖరి మారుతున్నట్టు శ్రీ కృష్ణమాచారి ప్రసంగం స్పష్టంచేస్తున్నది. ఏ ఒక రాష్ట్రంలోనోకాదు, దేశం మొత్తంమీద ప్రధాన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల బాధ్యత పూర్వంకంటె ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని ఆయన అభిప్రాయం. అంటే, నాగార్జున సాగరంవంటి ప్రాజెక్టులను ఇంకా ఇతర రాష్ట్రాలలోకూడా కేంద్రం చేపటడం ఆయన అభీష్టమని విశదమేకదా,

ఈ ఆశయం నెరవేరాలంటే, కేంద్ర బడ్జెటులో ఇందుకొరకు ఎక్కువ కేటాయింపులుజరగాలి. ఇదేమీ అప్రధానమైన ఖర్చు కాదు. దేశంలో వ్యవసాయం, పరిశ్రమలు పెద్దయెత్తున అభివృద్ధి చెందడానికి ముఖ్యంగా కావలసిన ప్రాజెక్టులివి. ప్రభుత్వాలే వీటిని నిర్మాణంచెయ్యాలి. జనాభా అభివృద్ధికి దీటుగా ఆహార సమృద్ధిని సాధించడం కోసం దేశం మొత్తంమీద ముఖ్యబాధ్యత వహించిన కేంద్ర ప్రభుత్వమే వీటిని సొంతంగా నిర్వహించబూనుకోడం న్యాయం.

కేంద్రప్రభుత్వమే ఈ ప్రాజెక్టులను చేపట్టడంవల్ల ఆర్థికంగా వీటి నిర్వహణం మరింతసుకరం కాగలదని శ్రీ కృష్ణమాచారే వ్యక్తీకరించారు. తలపెట్టిన ప్రాజెక్టులు త్వరలో సత్ఫలితాలనిచ్చేటట్టు జాగరూకత వహించడంకూడా అవసరం. ఏండ్ల తరబడిగా కోట్లకొలదిధనం కుమ్మరిస్తూ ఫలితాలనుమాత్రం సాధించలేకపోవడం అనర్థదాయకమే కాగలదు.

మనదేశంలో వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా దెబ్బతింటున్నవి. ఈ లోపాన్ని త్వరితంగా కూడదీసుకోలేకపోతే మనం ముందుముందు చాలా విపత్తుల పాలవుతాము. ప్రణాళిక వక్రిస్తుంది. ఈ అనర్థం నివారించాలంటే, కేంద్ర ప్రభుత్వాధ్వర్యాన ఈ బృహత్పథకాలు త్వరితగతిని కొనసాగడమేకాక, శ్రీ ప్రభ మేమనుకున్న ప్రయోజనాలు లభించేటట్టుకూడా తగినచర్యలు తీసుకోవాలి.

వ్యవసాయోత్పత్తుల సత్వరాభివృద్ధికై దేశంలో ఎరువుల పరిశ్రమలు మొదలైన వాటిని కూడా ప్రత్యేకశ్రద్ధతో పెంపొందించవలెనని వుంటుందని శ్రీ కృష్ణమాచారి సూచించారు. అయితే, ఎరువుల ఉత్పత్తి అధికంకావడం ఎంతఅవసరమో అవి సరిగా వివేకంతో ఉపయోగించబడడంకూడా అంతే అవసరం. గ్రుడ్డిగా ఎరువులను వాడడంవల్ల, పంట పెరగడానికి బదులు తరిగే అవకాశంకూడా ఉన్నది.

ఎరువులు సమృద్ధిగా దొరకకపోవడంవల్ల, ఇప్పుడు వీటి సరఫరా విషయంలో చీకటి వ్యాపారం చాలా జరుగుతూ వున్నది. కావలసినవారికి ఎరువులు అందడంలేదు. రాష్ట్రంలో సరఫరా అయ్యే ఎరువులూ, ప్రభుత్వసహాయంతో నిర్మాణమయ్యే గొట్టపు బావులూ ఏమిసాధిస్తున్నాయో పరిశోధించడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పూనుకున్నారు. ఈ పరిశోధనా ఫలితాలు తప్పక తెలుసుకో దగినవి.

దేశంలో ఇంతవరకూ అనుసరింపబడిన ప్రణాళికా పద్ధతులు సరియైనవేననీ, కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ వాటిని త్వరలోనే కూడదీసుకోగలమనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు. ఆ ప్రయత్నం ఏవిధంగా కొనసాగుతుందో చూడవలసివుంది. ఏమైనప్పటికీ, వరుగెత్తి పాల్గొంగే ప్రయత్నాల పొంతకుపోకుండా, ప్రభుత్వరంగానికీ, ప్రయివేటు రంగానికీ చక్కని పొందిక కూర్చుకుంటూ, అవినీతికి ఎడమీయని నిర్దుష్ట పరిపాలనావిధానంతో ప్రణాళికను అమలుజరిపినప్పుడే దేశం నిక్కమైన అభ్యుదయం పొందగలుగుతుంది.

గోరక్షణకు అవిసె చెట్లు పెంచండి

శ్రీ కామకోటిస్వామి హెచ్చరిక

శ్రీ కంచికామకోటి పీఠం శంకరాచార్య స్వాములవారు ఈరీతిగా హెచ్చరికచేస్తున్నారు: "ప్రతి గ్రామంలోను, ప్రతి పట్టణంలోను మెట్ట భూములోను, ఎవరి ఆక్రమణక్రిందనూ లేని స్థలాలలోను, ఇండ్ల పెరటి తోటలలోను అవిసెచెట్లను విరివిగా నంతవరకు పెంచడం మంచిది. ప్రతిఒక్కరు కనీసం పది అవిసె చెట్లనైనా పెంచాలి.

"మన దేశంలో పద్రికబీళ్ళు నానాటికి తగ్గిపోతూ వున్నాయి. కనుక గోరక్షణార్థమున్నూ, గోజాతిద్వారా ధాన్య సమృద్ధి కోసమున్నూ మనం అవిసె చెట్లను పెంచడం అత్యంతావశ్యకం."

నేపాల్‌లో కాగితంమిల్లు

భారతీయ పారిశ్రామికవేత్తల సంసిద్ధత

ఖాట్మండూ, డిసెంబరు 6:— నేపాల్లో కాగితం మిల్లును నెలకొల్పగలమని భారతీయ పారిశ్రామికవేత్తలు తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీని చైనా స్థాపిస్తానని చెప్పి, తర్వాత వ్యక్తిచెప్పడం జరిగింది.

ప్రయివేట్‌రంగంలో ఈ ఫ్యాక్టరీని స్థాపించడానికి పెక్కుమంది భారతీయ పారిశ్రామికవేత్తలు పంపిన దరఖాస్తులను నేపాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇంగ్లీషుదినపత్రిక "కామనర్" పేర్కొన్నది. త్వరలోనే ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయం తీసుకోగలదని కూడా వ్రాసింది.

చైనీస్ విరమించిన పేపర్ మిల్లును, సిమెంట్ ఫ్యాక్టరీని తాము స్థాపించగలమని సోవియెట్ యూనియన్ నేపాల్ ప్రభుత్వానికి తెలియజేసిందని ఇదివరకు వార్తలు వెలువడినవి. సోవియెట్ నిపుణులు నేపాల్‌ను సందర్శిస్తారని కూడా ప్రచురించబడింది.

భారతనౌకల ప్రమాణం

తృతీయప్రణాళిక ముగిసేనాటికి 20 లక్షల టన్నులకు పెరుగుతుందని మంత్రి ప్రకటన

మద్రాసు, డిసెంబరు 25:— తృతీయ ప్రణాళికాకాలం ముగిసేనాటికి భారతనౌకల ప్రమాణం 20 లక్షల టన్నుల (జి. ఆర్. టి.) ని దాటగలదని కేంద్ర నౌకావ్యవహారాలమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడిక్కడ అన్నారు.

శ్రీ రాజ్‌బహదూర్ నేడు ఇక్కడ యాత్రికుల ఉపయోగానికై ఒక హాస్టలును ప్రారంభిస్తూ ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యం 11 లక్షలటన్నుల ప్రమాణం మొదటనెవళ్ళ రంలోనే అధిగమించామని అన్నారు.

విశ్వవిద్యాలయం అధ్యాపకులు విజ్ఞానాన్ని విస్తరింపజేయాలి

ప్రొఫెసర్ కబీర్ సలహా

హైదరాబాద్, డిసెంబరు 26:— విశ్వవిద్యాలయం అధ్యాపకుల విజ్ఞానం, ఆ నాలుగు గోడలమధ్య మాత్రమే విరాజిల్లడంతో సరిపోదని, ఆ విజ్ఞానకాంతులు పరిసర విశాలరంగాలకు ప్రజ్వలింపజేయాలనీ కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఉద్బోధించారు.

ఆసియా వ్యవహారాల పరిశీలక సంస్థలో మంగళవారం జరిగిన సదస్సులో ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ప్రసంగిస్తూ ఈ సలహా ఇచ్చారు.

ఈ సదస్సు నిర్వహింపబడుతున్న పద్ధతిపట్ల మంత్రి ఆశ్చర్యం వెలిబుచ్చారు. మామూలు పద్ధతికి భిన్నంగా చరిత్రకారులందరికీ తత్త్వవేత్తలకు, భూగర్భ శాస్త్రజ్ఞులకు, ఆర్థికవేత్తలకు శాస్త్రజ్ఞులకు, ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు మంత్రి హర్షం వెలిబుచ్చారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

'అంతర్గహింస శాంతి సాధన'

క్రిస్‌మస్ పర్వదినం సందర్భంగా పోప్ పాల్ సందేశం

వాటికన్ సిటీ, డిసెంబర్ 25:— పోప్ పాల్ నేడు క్రిస్‌మస్ పర్వదిన సందర్భంగా వాటికన్‌లోని సెంట్ పీటర్స్ బాసిలికా నుంచి 'రోమ్ నగర ప్రజలకు అఖిలప్రపంచానికి' ఆశీర్వాదాలు అందజేశారు.

మతసమ్మేళనాలలో గొప్పవిషయంగా బంగారుచెమ్కీ దుస్తులతో మెరిసిపోతూ కిరీటధారియై దర్శనమిచ్చినప్పుడు లక్షమంది జనం హర్షధ్వానాలు చేశారు.

శుభాశీస్సులు అందజేయడానికి ముందు క్లుప్తంగా ఒక సందేశమిస్తూ పోప్ పాల్ క్రిస్‌మస్ భగవంతునితో మానవుడు అరగించిన ఆనందించే 'శాంతి' అనే విందుగా అభివర్ణించారు. సాటివారితో శాంతి, నవరికివారు సుసశ్శాంతి సాధించుకొనడానికి క్రిస్‌మస్‌ఆధారభూతమన్నారు.

"శాంతి అంటే నిర్లిప్తత కాదు. చేతులు ముడుచుకుని కూర్చొనడంవల్ల అబ్బేశాంతికాదు. మనుజులమధ్య, జాతులమధ్య పరస్పరం సాధించబడవలసిన మహత్తరమైన శాంతి. అట్టి శాంతి సాధనవల్ల సత్ఫలితాలు కలుగుతాయి. అందుకే నేను ఈ మహాపర్వదినాన భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని పోప్ పాల్ తమసందేశంలో వివరించారు.

సైప్రస్ పరిస్థితిపట్ల అమెరికా ఆందోళన

రస్క్‌తో ప్రెసిడెంటు జాన్సన్ చర్చలు

జాన్సన్‌సిటీ, డిసెంబరు 26:— అమెరికా ప్రెసిడెంటు జాన్సన్, సైప్రస్ పరిస్థితినిగురించి విదేశాంగమంత్రి రస్క్‌తో రెండు పర్యాయాలు సంప్రతించారు. సైప్రస్‌లో పోరాటంగురించి తాను టెలిఫోన్‌లో రస్క్‌తో చర్చించానని సైప్రస్ పరిస్థితిని తాము జాగరూకతతో పరిశీలిస్తున్నామని, అచ్చట 1700 మంది అమెరికనులు నివసిస్తున్నారని, సైప్రస్ పరిస్థితి తమకు ఆందోళన కరంగా ఉన్నదని ఆయన విలేఖరులకు తెలియచేశారు.

బ్రిటిష్‌గయానా ప్రధాని క్రిస్‌మస్ సందేశం

జార్జిటౌన్, డిసెంబరు 26:— బ్రిటిష్ గయానా ప్రజలు మత జాతి భేదాలను విస్మరించి ఐకమత్యంతో మెలగాలని, రాజ్యాంగ సమస్యల పరిష్కారానికి కృషిచేయవలసిన అవసరం కలదని, కాని అన్ని సమస్యలను రాజ్యాంగ సూత్రాలే పరిష్కరించగలవనుకోవడం భ్రమఅని, బ్రిటిష్‌గయానా ప్రధాని డాక్టర్ జగన్ క్రిస్‌మస్ సందర్భంగా సందేశమిచ్చారు. పీపుల్సు నేషనల్ కాంగ్రెస్ నాయకుడు బర్న్‌హాం క్రిస్‌మస్ సందేశమిస్తూ ప్రజలు జాతి మత భేదాలను విస్మరించి ఐక్యంతో మెలగాలన్నారు.

ఓరాన్‌కు చౌ రాక

ఓరాన్, డిసెంబర్ 25:— చైనా ప్రధాని చౌ ఎన్—లై నేడు అల్జీరియా ప్రెసిడెంట్ అహమద్ బెన్‌బెల్లాతో కలసి విమానంలో ఇక్కడకు వచ్చారు.

అల్జీరియాలో వారంరోజులపాటు పర్యటనకై వచ్చిన చౌవెంట చైనీస్ విదేశాంగమంత్రి మార్షల్ చెన్—యీ కూడా ఉన్నారు.

నెహ్రూ అభిభాషణ

(1 వ పేజీ తరువాయి)

మన నాటి రంగంలో ఎంతో పెరిగిన ప్రచారశక్తి కలిగి ఉన్న పత్రికలు ఎన్నో ప్రభావితమవుతున్నాయి.

పత్రికారంగంలో దన్నానాళ్ళలో పెరుగుదల తున్న పత్రికలస్థితి, పేదవారి పత్రికల స్థితి కంటె ఎక్కువగా వున్నదని, అది ఏటికంటె ప్రమాదమైన పరిణామం కలిగించే అంశం అన్నారు. భారతీయ భాషలు త్వరితగతిని అభివృద్ధిచెందుతున్నవని, వివిధ దేశభాషలలో ప్రచురింపబడుతున్న పత్రికలను రానురాను ఎక్కువమంది చదువుతున్నారని ఆయన అన్నారు. గత రెండుండ్లలో వార్తాపత్రికల ప్రాచుర్యం హెచ్చినప్పటికీ పాఠకులసంఖ్య తక్కువే అని, అచ్చువేయబడుతున్న ప్రతులసంఖ్య సంతృప్తికరంగా లేదని, ఈజిప్టు, జపాన్ దేశాలతో పరిపోల్చిచూసినా మనం ఈ విషయంలో వెనుకబడి వున్నామని ఆయన అన్నారు.

అక్షరాస్యుల సంఖ్యలో చూచినా ఈజిప్టు, అభివృద్ధి అయినదేశం కాకపోయినప్పటికీ అచ్చట పత్రికలు ఎక్కువసంఖ్యలో అచ్చుఅవుతున్నాయని, మనదేశంలో దేశభాషల పత్రికలు ఎక్కువగా అమ్ముడుకావడంలేదంటే దానికి సామాన్య పాఠకులకు సులభంగా అర్థమయ్యే శైలిలో పత్రికారచన కొనసాగకపోవడమే కారణం కావచ్చునని, ఉత్తరప్రదేశ్, ఢిల్లీల పత్రికలు సాధారణ ప్రజలకు అర్థంకానివిధంగా సమాసభూయిష్టమైన హిందీలో వార్తలు ప్రచురిస్తున్నాయని, ఇట్టి రచన పండితులకే తప్ప ప్రజలకు అర్థంకాదని ఆయన అన్నారు.

సమాసభూయిష్టమైన రచనవల్ల భాష వికసించదని, వార్తాపత్రికలు సులభబోధకమైన భాషనే ప్రయోగించాలని, ఆంగ్లభాషనుంచి దేశీయభాషలకు వార్తలను అనువదించేటప్పుడు ఈ అనువాదపద్ధతి ఏవిధంగా వుండాలో భాషను ఎలా చక్కబరుచుకోవాలో పత్రికా రచయితలే ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. హిందీ భాషా పత్రికలలో కనిపిస్తున్న ఈ క్లిష్టత ఇతర దేశీయభాషలలో వున్నట్లు తాను అనుకోవడం లేదని, హిందీకి ఉర్దూతో సంఘర్షణ కలగడంవల్ల ఈ కాఠిన్యం ఏర్పడుతున్నదని, కాని ఉర్దూ హిందీలకు సంఘర్షణ అనవసరమని ఉర్దూవల్ల హిందీభాష సౌష్ఠవంకాగలిగినదని, ఉర్దూ హిందీకి ప్రత్యర్థికాదని కాని ఈ రెండు భాషలు ఒకదానికొకటి విరుద్ధమైనట్లు స్పర్థ పెంచుకొంటున్నవని ఆయన అన్నారు.

సభాధ్యక్షతవహించిన శ్రీ దేవదాస్ గాంధీ వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయమైన వేతనాలను సాధించడానికి తగుప్రయత్నాలు చేయాలని, దేశమంతట అన్నిప్రాంతాలలోగల జర్నలిస్టులకు న్యాయమైన వేతనాలు లభించ చేయడానికి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వేజ్‌బోర్డును కలుసుకొనగలదని ప్రకటించారు.

పత్రికారచన సంప్రదాయాన్ని నైతిక ప్రమాణాలను కాపాడడానికి ప్రెస్‌కౌన్సిల్‌కు వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అంగీకారం తెలుపుతూ వివ్వగలదని ఆయన హామీఇచ్చారు. కౌన్సిల్ నియమావళిలో కొన్ని మార్పులు అవసరమని, పత్రికారచనలో సమగ్రత్వంకనుక్తేతం కౌన్సిల్ తగువిధాన్నట్లు చేయగలదనే విశ్వాసం తనకు కలదని ఆయన అన్నారు.

పత్రికా సలహా సంఘం పత్రికా సలహా పద్ధతులు పునరుద్ధరింపబడడానికి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వ్యతిరేకమని ఆయన ప్రకటించారు. సాధారణ పరిస్థితులలో అత్యవసర పరిస్థితులలో పత్రికల నిర్వహణ వేరువేరుగా విభాగించబడమనే పద్ధతి మంచిదికాదని, ఏ పరిస్థితులలోనైనా పత్రికలు అనుసరించదగిన ప్రమాణాలు ఉన్నతంగా ఉండాలని ఆయన అన్నారు.

వార్తాపత్రికల యాజమాన్యానికి, ఫ్యాక్టరీల యాజమాన్యానికి భేదం వున్నదికనుక, వార్తాపత్రికల యజమానుల హక్కులను నిర్వచించడానికి శాసనరీత్యా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల యజమానుల వ్యాపార ప్రయోజనాలకు, వార్తాపత్రికలద్వారా సమాచారాన్ని తెలుసుకొనేవారి ప్రయోజనాలకు మధ్యగల భేదాన్ని స్పష్టంగా వేర్పాటుచేయాలని ఆయన సూచించారు.

కెన్నెడీ సమాధివద్ద శ్రద్ధాంజలి

క్రిస్‌మస్‌పండుగ సందర్భంలో

వాషింగ్టన్, డిసెంబరు 26:— క్రిస్‌మస్ పండుగ సందర్భంగా వేలాది అమెరికన్ ప్రజలు నిన్న ఆర్లింగ్టన్ శ్మశానవాటికవద్దకు వెళ్ళి కెన్నెడీ సమాధివద్ద పూలమాలలు ఉంచారు. 'స్నో' చెట్ల రెమ్మలు సమాధిపై కప్పబడ్డాయి.

శ్మశానవాటిక అంతటా దట్టంగా మంచు కురిసింది.

శ్రీమతి కెన్నెడీ ఫ్లారిడాలో తన పిల్లలిద్దరితో కలిసి తన మామగారి ఇంట ప్రార్థనలు జరిపారు. శ్రీమతి కెన్నెడీ ప్రస్తుతం ఫ్లారిడాలో పామ్ బీచ్‌వద్ద తన పిల్లలిద్దరితో కలిసి విశ్రాంతి జీవితం గడుపుతున్నారు. క్రిస్‌మస్ సందర్భంగా నిన్న లపెం తన ఇంటికి చేరువలోనే తన మామగారి ఇంటికి వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

బ్రిటన్ ప్రధాని హ్యూమ్ లండన్‌కు తిరిగి రాక

సైప్రస్ పరిస్థితిదృష్ట్యా

లండన్, డిసెంబర్ 26:— సైప్రస్‌లో ఏర్పడిన కల్లోల పరిస్థితి దృష్ట్యా బ్రిటిష్ ప్రధాని సర్ అలెగ్జాండర్ డగ్లస్ హ్యూమ్ నిన్నరాత్రి క్రిస్‌మస్ సెలవులు రద్దుచేసుకొని లండన్‌కు తిరిగి వచ్చారు.

రక్షణమంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేటి ఉదయం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సైప్రస్‌లో సైనిక సంచలనానికి సంబంధించిన సమాచారం ఏదీ తమకందలేదని చెప్పారు.

సైప్రస్‌లో యుద్ధవిరమణపై అజమాయిషీ ప్రారంభం

నికోసియా, డిసెంబరు 26:— నాలుగు రోజులపాటు చెలరేగిన తీవ్రమైన సంఘర్షణల అనంతరం సైప్రస్‌లోని బ్రిటిష్, గ్రీక్, టర్కిష్ సైనిక దళాలు నేడు బ్రిటిష్ సైనికాధికారి నాయకత్వం క్రింద యుద్ధవిరమణ అమలుపై అజమాయిషీ ప్రారంభించాయి.

బ్రిటిష్ అజమాయిషీక్రింద యుద్ధవిరమణకు అంగీకారం కుదిరింది.

శాంతిభద్రతల రక్షణ నిమిత్తం దేశంలోని బ్రిటిష్, గ్రీక్, టర్కీ సేనలన్నీ ఒక బ్రిటిష్ అధికారి సమష్టి నాయకత్వం క్రింద ఉంచబడతాయని ప్రెసిడెంట్ కార్యాలయం నేడు ప్రకటించింది.

బాగ్దాద్, డిసెంబరు 25 :— అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ సూచనమేరకు వచ్చే జనవరి 6 వ తేదీన అరబ్ దేశాల శిఖరాగ్రసభ ఏర్పరచాలని అరబ్ లీగ్‌సెక్రటేరియట్ ప్రతిపాదించినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

జోర్డాన్ నదీ జలాలను మళ్ళించడానికి చేస్తున్న ఇజ్రాయెల్ ప్రయత్నాలను నిరోధించే నిమిత్తం అరబ్ దేశాల సమావేశాన్ని ఏర్పరచాలని నాసర్ సూచన చేశారు.

లేఖలు

పంచాయతీ ఎన్నికలు: వోటర్ల నమోదు

ఆర్యా,

త్వరలో జరుగనున్న పంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వమువారు అన్ని ఏర్పాటులు చేయుచున్నారు. వోటర్లను కొత్తగా చేర్చుట, తగ్గించుట, సవరణలు మొదలగునవి జరుగుచున్నవి. నూతనముగా పంచాయతీ చట్టసవరణతో ఇటీవల ఆమోదింపబడిన నూతన శాసనాన్ని అనుసరించి ఏకసభ్య నియోజకవర్గములలో యిప్పుడు చేర్చబడిన వోటర్ల లిస్టులలో చివర చేర్చుచున్నారు. వారికి యివ్వవలసిన ప్రాదేశిక ప్రాతినిధ్యము విషయము ఏ పంచాయతీ అధికారులను అడిగినప్పటికి నిర్దుష్టముగా వివరించుటలేదు. ఇంకనూ ప్రభుత్వమునుంచి ఎలాటి ఉత్తర్వులు అందనట్లు చెప్పుచున్నారు. ఉదాహరణకు వరుసనంబరు4(1–3)వ్యక్తి చనిపోయిన తగ్గించుచున్నారు. అదే యింటిలోమేజరైన కొడుకును ఓటర్లలిస్టు చివరసంఖ్యనుంచి చేర్చి అచ్చువేసియున్నారు. యీ చివర నూతనముగా చేర్చబడినవాటికి విలువ చివరనియోజకవర్గములోనేఅని అంటూ యున్నారు. అందువలన ప్రజలు ఆందోళన చెందుచుండుటయేగాక ఏ ఆశయసిద్ధి నిమిత్తం యీశాసనము తేబడినదో ఆశయమునకు విరుద్ధముగా ఫలితములు సంప్రాప్తించగలవు. కనక ప్రజాందోళనకు అవకాశం కల్గించనివిధంగా అధికారవర్గముసహృదయతతో నూతనముగా చేర్చబడిన ఓటర్లను ఏకసభ్య నియోజకవర్గములలో వారివారి ప్రాంతీయతను బట్టి అనగా చివరనెంబరుగా చేర్చబడినప్పటికిన్ని ఏయింటిలో ఓటరు ఆప్రాంతములో అనగా తనయిల్లుగల నియోజక వర్గములలో ఓటుచేయుటకు వీలుగాను ప్రజాందోళన తగ్గించుటకు తగు ఉత్తర్వులు జారీచేసి, వాటిని పత్రికా ముఖమునను ప్రకటింపచేయగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
గుడిపాటి సత్యనారాయణమూర్తి.
అయ్యవారి రుద్రవరం.

శ్రీ రఘుపతి వేంకటరత్నం నాయుడు శిలావిగ్రహం

ఆర్యా,

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, మన దేశంలోని వివిధ రంగాలలో దివ్యజ్యోతులై వెలసిన మహాపురుషులను వర్ధంతులు, లేక జయంత్యుత్సవాలద్వారా స్మరించుకొంటున్నాము. ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమము సాగించిన మహాత్ములు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, శ్రీ రఘుపతి వేంకటరత్నంనాయుడు. శ్రీ నాయుడుగారు సంఘ సంస్కర్తగానేకాక, అంగ్లోన్యాసకుడుగా ఆదర్శ అధ్యాపకుడుగా మహత్తర మనీషిగా, అనాథరక్షకుడుగా పూజింపబడ్డారు. అట్టి మహనీయుని శిలా విగ్రహం ఇంతవరకూ ఎక్కడా నెలకొల్పబడలేదు. ఇది చాలా శోచనీయం. ఆంధ్రప్రభుత్వం శ్రీ నాయుడు గారి శతజయంతి జరుపుతున్న సమయంలోనైనా ఆంధ్రులందరూ ఈ విషయాన్ని గమనించి విరాళాలను సేకరించి, ప్రభుత్వ సహాయంతో ఆయన శిలావిగ్రహాన్ని నెలకొల్పుటకు కృషిచేయవలసిందిగా ప్రార్థించుచున్నాను.

సాయం వెంకట్రావు,
కాకినాడ.

గోసంపద సంరక్షణ: గాంధీజీ హితవు

ఆర్యా,

"గోసంపద సంరక్షణ" శీర్షిక క్రింద శ్రీ "ఉ. వ." డిసెంబర్ 13వ తేదీఆంధ్రప్రభలో వ్రాసిన లేఖ చూశాను. వారిలేఖలో వ్యక్తమైనకొన్ని భావముల దృష్ట్యా ఈ లేఖ వ్రాస్తున్నాను.

ఇండియాలోగాంధీజీప్రభుతులు ఇచ్చినసలహాలు మనవి చేస్తాను. 1. ప్రభుత్వాలు బజారులో అమ్మే గోవులను ఎంతధర ఇచ్చిఅయినా కొనాలి. 2. ప్రతి పెద్దనగరంలోను ప్రభుత్వం పాలకేంద్రాలనునడిపి చౌకగా పాలమ్మాలి. 3. సహజంగా మరణించిన గోవుల ఎముకలు, చర్మం వగైరాలను పాడుపుచేసి ఉపయోగించే కర్మాగారాలను పెంచాలి. మరణించిన ప్రతిగోవును కొనివేయాలి. 4. నమూనా ఫారంలు నడిపి ప్రజలకు గోపోషణ నేర్పాలి. 5. గోభూములను కేటాయించి, ప్రపంచ నిపుణులద్వారా శాస్త్రీయ పశుపోషణను ప్రజలకు నేర్పాలి. 6. ఈ విషయమై ప్రత్యేక ప్రభుత్వశాఖను నెలకొల్పి పశువృద్ధికి సంబంధించిన విజ్ఞానం అంతటినీ ప్రజలకు అందజేయాలి. ఇలా మరెన్నెంతో మనం ఆలోచించుకోవచ్చు. తగినవాటిని అమలు చేయవచ్చు. ఆంధ్ర ప్రభుత్వం ఈ విషయంలో తగుచొరవతీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

తూములూరి లక్ష్మీనారాయణ,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్‌గోహత్యానిరోధకసమితి,
విజయవాడ.

కేశనకుర్రులో రోడ్డునిర్మాణం తీరు

ఆర్యా,

మా కేశనకుర్రు గ్రామం ముమ్మిడివరంవరం తాలూకాకు చెందినది. దీనిచుట్టూ గోదావరి వున్నది. ఇదిమారుమూలగ్రామం. ఈసంవత్సరమే రోడ్ల వేయుటకు ఉపక్రమించారు. అమలాపురం వారికీ కంట్రాక్టు ఇంచుమించు 20 వేలకు ఇచ్చారు. వారు కడియంవద్దనుంచి ఎర్రబూడిద తీసుకొనివచ్చి మా వూరిలోని నల్లమట్టిపై పోస్తున్నారు. కాని, అబూడిద అయినా ఎస్టిమేట్లు ప్రకారం కాక బాగా తగ్గించి పోస్తున్నారు. మట్టిపని చేయవలసినచోట చేయక ఉప్పు మట్టినే పర్చి, దానిపై కంకరచల్లి లోలరు మాత్రమే ఈడుస్తున్నారు. ఆఫీసర్లు ఎవరైనా మా గ్రామం వచ్చి ఈ రోడ్ల నిర్మాణం తీరును పరిశీలించ కోరుతున్నాను.

గ్రామవాసి, కేశనకుర్రు.

హైదరాబాద్, డిసెంబర్ 26:— గిరిజన వ్యవహారాల పరిశోధన సంస్థ ఆవరణలో గిరిజన సంక్షేమంపై సదస్సు డిసెంబరు 29 నుంచి 31 వరకు జరుగుతుంది. మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు.



అయ్యో ! నా చేతులు పొట్టివి

అంచాలను గురించి క్రిందటి వ్యాసంలో కొంతవరకు వ్రాశాం — ఇవి అనేక రూపాల్లో వుంటాయి. పూర్వం ఇంగ్లాండులో ఈ పిశాచి ఎలా తాండవించిందో — బెలాక్ వ్రాశాడు—

"అధికారమనే సుందరిని
అలాగ్గా లోబరుచుకోవాలంటే—
మూడుమాత్రా లున్నాయి....
ఒకటి పుగువ — రెండు మద్యం
మూడు ముక్కలాట...
వీటి ప్రభావంతో రాజ్యాంగం
విచ్ఛిత్తిపాలై... అంచాలపడుచు
స్వేచ్ఛగా విహరించింది"—

ఈ విధానాలు ఇప్పటికీ అక్కడక్కడా సాధికలోనే వున్నాయి... సత్వర ఫలితా లందుతూనే వున్నాయి... ఆఫీసర్లూ — అధికారులూ సామాన్యంగా అంచాల పోర్టుఫోలియోలు భార్యలకు అప్పగిస్తూ వుంటారు. దీనికి వేరేదోవ వుంటుంది వారి ఇళ్ళల్లో. దీన్నే "దొడ్డిదోవ" అంటారు. ఏ ఆఫీసరుకైనా అంచాలమోజు వుందా ? అని అడగడానికి "ఆయనింటికి దొడ్డిదోవ లేదటండీ!" అనడం వింటూవుంటాం. ప్రక్కనున్న పెద్దమనిషి "లేకేం! వుంది. నువ్వె వ్వుడవ్వా అలా వెడితేగా తెలిసేది!" అని సూచన చేస్తాడు.

ఇలాటి అధికారుల్ని గురించి మాట్లాడేటప్పుడు "ఆయన దేంవుందిరా ? పోర్షన్‌రాని నటుడు... ప్రాంప్టింగ్‌మీద ఆధారపడివుంటాడెప్పుడూ... సైడుకర్టెన్ విషయం చూసుకో" అంటూ వుంటారు.

"చెయ్యిజాపే ఆయన భార్య చేతులు పొట్టివి అని ఏడుస్తుందిట" అనేది కూడా ఒక శాస్త్రం వుంది మనకు. అంటే ఏమిటంటే — అంచాల సొమ్ములో గాజులజతలు చేయించిపారేస్తుందిట. కొంతకాలానికి అవి మోచేతిదగ్గిరిదగ్గిరికి వస్తాయి... చెయ్యి అప్పుడే అయిపోయిందీ— ఇంకా కొంచెంవుంటే బాగుండును అని విచారపడుతుందిట...

దొరసానిగారి నవరత్నాల గౌను

పెనుకటికి ఈ చిన్నతనంలో చెప్పుకొనేవారు—ఒక జడ్జిగారి దగ్గిరికో పెద్దకేసు వచ్చిందిట. లక్షలాది సొమ్మును గురించిన తగాదా అది. ఒకపక్షంవారు వాదన ప్రకారం తాము గెలుస్తామని ఎంతో ధీమాగా వున్నారట. మర్నాడు తీర్పు...అన్నట్టూ జడ్జీ దొర, ఒక గౌను కుట్టించి దానినిండా నవరత్నాలు కొక్కాలుపెట్టి అతికించి—రెండోపార్టీవారు రాత్రి — దొరసానిగారికి అందించారట. ఆవిడగా ధరించి, భర్త తీర్పు వ్రాస్తుంటే వెళ్లి — "కేసు కొట్టెయ్యి... కొట్టెయ్యి" అంటూ నృత్యం ప్రారంభించిందిట... ఆవిడ అందం, అందులో అభినయం, అందులో—నవరత్నాల మిలమిలలు—ఇవన్నీ చూచి జడ్జీగారు కొంచెంసేపు కలం క్రిందపారేశారట.. అప్పుడు ఆవిణ్ణి అటూ, ఇటూ తిప్పి నవరత్నాలు లెక్కపెట్టుకొని—సెబాస్ అని ఆనిన ఏపుమీద కొట్టి — కేసు కొట్టివేశారట. ఆ తీర్పును చాలాకాలంవరకూ "నవరత్నాల తీర్పు" అనేవారు. ఇలాటి కథలు చాలావుంటాయి ప్రచారంలో...

పూర్వం మద్రాసు వెళ్లే రైళ్లన్నీ బేసిన్ బ్రిడ్జి స్టేషనులో ఆపేసి, టిక్కెట్లు వసూలు చేసేసి, మనుష్యుల్ని ఫ్రీగా వదిలేసేవారు. వాళ్లు మద్రాసుస్టేషనులో దిగడం — సికారుగా బైటికి పోవడం... గేట్లన్నీ తెరిచివుండేవి... అంచాలిచ్చేవాళ్లు కూడా — అసలువాడికి కాకుండా, మధ్యవర్తిచేతులో పడేయ్యమంటూ వుంటుంది: వాడు అసలువాడికి ఎలాగో అలా సిఫార్సిస్తాడు. అతగాడు పనిచేసేస్తాడు. ఈ మధ్యవర్తుల్ని "బేసిన్ బ్రిడ్జిగాళ్లు" అనడంకూడా కద్దు...

జయమే-మన కిక జయమే

'డబ్బుముట్టింది' అని సిగ్నల్ ఇవ్వడానికి ఓ ఆయన ఆఫీసరుదగ్గిరికి వచ్చి "నారులో పెట్రోలు పోయించాం సార్!" అనేవాడుట. అ గుర్తునుబట్టి ఆయన వచ్చినవాళ్లపని చూసి పంపించేవాడుట... ఇంట్లోకి పోయి ముడుపులు చెల్లించిన సందర్భాల్లో— ఆ విషయం హాలులో వున్న భర్తకు తెలియాలని ఇంటావిడ వెంటనే హార్మోనియంతీసి "జయమే! జయమే!...మన కిక జయమే!" అని పల్లవిపాడి పూరుకొనేదట. ఆయనగా రప్పుడు వార్యభారం నెత్తినవేసుకొనేవాడట... అంచాల లంచుల్లో ఇలా లలితకళలు కూడా మెరుస్తూవుంటాయి కొన్నిసందర్భాల్లో.

మగువల ప్రాబల్యంవల్ల అయ్యేపనులు చాలా వుంటాయిమరి. పురుషుడు ఎన్ని 'వాట్సు' బల్బు అయినా కావచ్చు. కాని స్విచ్‌బోర్డు అక్కడ వుంటుంది. ఇలాటి బుద్ధిమంతులకు 'స్విచ్' కావాలి. అప్పుడుమరి బల్బుకి అగ్గిపుల్ల వెలిగిస్తే వెలుగుతుందా? స్వంతంగా వెలిగే దీపాలైతే అగ్గిపుల్ల అవసరం...

అన్నట్టు మావూరి దగ్గిర ఒకవూరి కరణంగారి భార్యకు చమ్మకాయలంటే ఇష్టం... పదిలేతకాయలుతెచ్చి ఇంట్లోపడేస్తే... ఆయనగారి చేత ఎంతపనైనా చేయించేది. పదిరూపాయలిచ్చినా కానిపని... పావలా చమ్మకాయలతో అయిపోయేది...

అందువల్ల ప్రతిరైతు డొడ్లోనో, గిడ్డివాని దగ్గిరో చచ్చినట్లో చమ్మచెట్టుపెట్టి నీళ్లు పోస్తూవుండేవాడు. కరణంగారిభార్య చమ్మకాయ రవ్వపులుసుపెట్టే వండి...ఆయన్ని త్వరగా భోజనానికి రమ్మని 'మామారైతు గోలపెడుతున్నాడు. కొంచెం అపని చేసిపెట్టండి' అని చెప్పేది.

"నువ్వు వేరేచెప్పాలా! చూకేచెపుతోంది— నువ్వివ్వాళ ఒకపని చెయ్యాలి తప్పదు"—అని. ఆయనా నువ్వీ చమ్మకాయలతో అయిదో పదో వచ్చేది చెడగొడుతున్నావే.. కావాలంటే నెంకోకావిడి చమ్మకాయలు నేతెస్తానుగాని — నువ్వీ సిఫార్సులు కొంచెం మాను" అని ఆయన గోలపెట్టేవాడుట.

చమ్మకాయల కరణీకం...

"ఇంత లేతకాయ లెక్కడ దొరుకుతాయండి... పాలుపోసి పెంచినట్టున్నాయిగాని — నీళ్లుపోసి పెంచినట్టున్నాయా! పుడుకుతుంటే నుటే సువాసన" అనేదావిడ.

"చమ్మకాయ వాసనకే ఇలా పిలా లయిపోతావేం ఖర్మమే!... సొమ్ముపుచ్చుకొని ఒక్కటూ నాదగ్గిరికి రావడంలేదు" అని ఆయన బాధపడేవాడు.

రైతులు "ఆవూరి కరణీకం అమ్మగారు చేస్తోంది ఆని బొందరూ... చమ్మకాయలు చేస్తున్నాయని" అందరూ చెప్పుకొనేవారు. కొందరిళ్లల్లో తల్లులు — అంచాల పోర్టుఫోలియో తీసుకొంటారు. కొడుకులదగ్గిరికి పనివుండి వెళ్లగానే వాళ్లే అంటారు "మా అమ్మ పెద్దది...కొంచెం చూచివెళ్లండి" అంటూ వుంటారు. లోపలికి వెళ్లగానే ఆవిడ మొసలిపట్టు పడుతుంది... ఆ గజేంద్రుడు "ఎవ్వనిచే జనించు జగము...." అని పాడుకొంటే—

ఈపార్టీ "ఎవ్వనిచే జనించె సుతుడు, ఎవ్వని లోపలనుండు లీనమై, ఎవ్వరిమాట చెల్లు, పని చేసెడి దెవ్వడు ?" —అని పాడుకొంటూ, వివరకు కరెన్సీచక్రం అడ్డంవేసి, కాళ్లు వదిలించుకొని బైటపడుతూవుంటారు.

కొందరి ఇళ్లల్లో అత్తలొచ్చి తిష్టవేస్తారు. అల్లుడు అనిడపేరు చెప్తితే గజగజలాడుతూ వుంటారు... పార్టీలు రాగానే లోపలనుంచి పిల్లవాడు పరుగెత్తుకువస్తాడు... "అమ్మమ్మ వచ్చినవారిని కాఫీకి లోపలికి రమ్మంది" అని. వాళ్లు లోపలికి దయచెయ్యాలి...

ఆవిడగారు కాఫీఇచ్చి — కావలసినపని అడిగి, దానికి ఖరీదుకట్టి, పుచ్చుకొని చిరునవ్వుతో రసీదిచ్చి పంపి— పిల్లవాణ్ణి మళ్లీ తరుముతుంది బైటికి. వాడువెళ్లి "నాన్నా... తాళంచెవులు దొరికాయి" అంటాడు. అది విని "సరే నువ్వు లోపలికి వెళ్లు" అని పంపించేస్తాడాయన. అప్పుడు వచ్చినవాళ్లపనిచేసి పంపుతాడు.

ఎంతపని !...రెండుగుడ్ల పని

పూర్వం మావూరు జమిందారీ గ్రామం. తాజేదార్లూ, మజేదార్లూ తెగవస్తూ వుండేవారు. ఒక్కొక్కవూళ్లో వారం రోజులు తిష్ట. అందులో ఒకాయనకు కోడిగ్రుడ్లు, కోడిపెట్టలు ఇష్టం... అవతలవాళ్లు పనిఖట్టి — అవిపుచ్చుకొనేవాడు. వచ్చినవాళ్లను "ఏం పని?" అని అడిగేవాడు... "ఆ! ఎంతపనిలెండి... రెండు గుడ్లపని"—అవి తీసి అక్కడువ్న నౌకరుచేతులో పెట్టేవాళ్లు.

ఒక్కొక్కప్పుడు ఆయన కాగితాలు చూచి "అబ్బే ఇది నిండుకోడిపని — అరకోడిపని ఎలా అవుతుంది ?" అని పోట్లాడుతూ వుండేవాడు. చచ్చినట్లు వాళ్లది ఇచ్చుకోవలసిందే!...

తర్వాత మిఠాయి తాజేదారొకాయన వచ్చాడు. మిఠాయిపొట్లం చూపిస్తేగాని, దస్త్రం విప్పేవాడుకాడు. ఇవన్నీ చిలిపి అంచాలు... జిహ్వాచాపల్య అంచాలు... అంచాలకేం ?..సాంబారు పాడి దగ్గిరనుంచి ఎంబాసిడర్ కారు వరకూ వున్నాయి...

—రావూరు

సైప్రస్‌కు టర్కీష్ నౌకల తరలింపు

రక్తపాతాన్ని అరికట్టవలసినదిగా బ్రిటన్, ఫ్రాన్స్‌లకు టర్కీ అధ్యక్షుని విజ్ఞప్తి

అంకారా, డిసెంబరు 26:— టర్కీష్ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలను సైప్రస్‌కు తరలించినట్లు టర్కీష్ విదేశాంగమంత్రి శ్రీ ఫెరిదున్ ఎర్కిన్ నిన్నరాత్రి ఇక్కడ వెల్లడించారు.

ఎన్ని నౌకలు బైల్దేరి వెళ్లినదీ ఆయన వివరించలేదు.

ఇది ఇలా ఉండగా, టర్కీ ప్రెసిడెంట్ శ్రీ కెమాల్ గుర్సెల్ బ్రిటిష్‌రాణి ఎలిజబెత్‌కు, అమెరికా ప్రెసిడెంట్ శ్రీ లిండన్ జాన్సన్‌కు, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ జనరల్ డిగాల్‌కు, గ్రీక్ రాజు పాల్‌కు ఒక లేఖ పంపుతూ సైప్రస్‌లో టర్కిష్ జాతీయులపై గ్రీక్ టెర్రరిస్టులు సాగిస్తున్న మూకఉమ్మడి హత్యాకాండను అరికట్టడానికి వెంటనే తగు చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

టర్కిష్ విమానాల అతిక్రమణ

టర్కిష్‌దేశానికి చెందిన మూడు ఫైటర్ విమానాలు నిన్న సైప్రస్‌ద్వీపంమీదుగా ఎగిరివెళాయి.

సైప్రస్ ప్రభుత్వవర్గాలలో ఈ సంఘటన తీవ్రసంచలనం కలిగించింది.

టర్కిష్ విమానాలు తమ గగనపరిధిని అతిక్రమించినందుకు నిరసన తెలియజేస్తూ సైప్రస్ ప్రభుత్వం భద్రతాసంఘానికి ఫిర్యాదుచేయగలదని నికోసియాలో అధికారరీత్యా ఒక ప్రకటన కూడా వెలువడింది.

బ్రిటిష్ అజమాయిషీ క్రింద యుద్ధ విరమణ ఏర్పాట్లు

నికోసియా, డిసెంబర్ 26:— సైప్రస్ నాయకులు నిన్న సమావేశమై దేశంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితిని గురించి చర్చలు జరిపారు. బ్రిటిష్ అజమాయిషీక్రింద యుద్ధ విరమణ ఒప్పందాన్ని అమలుపర్చడానికి అంగీకారం కుదిరింది. నేటినుంచి ఇది అమలులోకి వస్తుంది. అయితే సైప్రస్‌లో ఉండచబడిన గ్రీక్, టర్కిష్ సైనికదళాలు నికోసియా సివార్లలో ఒకరి కొకరు అభిముఖంగా స్థావరాలుతీర్చి యుద్ధసన్నద్ధులై నిలబడిఉన్నట్లు తాజావార్తలు తెలుపుతున్నాయి. సైప్రస్‌కు అదనపు సైనిక దళాలను పంపడానికి టర్కిష్ ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు పుకార్లు కూడా వ్యాపించాయి. దీనిఫలితంగా పరిస్థితి ఏవిధంగా పరిణమించేదీ ఇదమిత్థంగా తెలియడంలేదు. ప్రజలలో ఈ వార్తలు ఆందోళన కలుగజేస్తున్నాయి.

బ్రిటిష్ హైకమిషనర్ కార్యాలయంలో నిన్న రాత్రి జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో బ్రిటిష్ అజమాయిషీక్రింద యుద్ధవిరమణను సమర్థవంతంగా అమలుపర్చడానికి గైకొనవలసిన చర్యలపై అంగీకారం కుదిరింది. సైప్రస్ ప్రెసిడెంట్ మెకారియోస్, రక్షణమంత్రి శ్రీ ఓస్మాన్ నోరెక్, టర్కిష్ జాతీయుడైన సైప్రస్ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ ఫజుల్ కుటచుక్ ఈ సమావేశానికి హాజరైనారు.

ఉభయవర్గాల మధ్య నిజానికి రెండురోజుల క్రితమే యుద్ధవిరమణ అమలులోకి వచ్చింది. కాని, ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు ఇరువర్గాలవారు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేశారు.

లండన్‌నుంచి తిరిగివచ్చిన బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ ఆర్థర్ క్లార్క్ యుద్ధవిరమణను సమర్థవంతంగా, సమగ్రంగా అమలుపర్చే విషయంలో సమిష్టిగా కృషిచేయడానికి బ్రిటిష్, టర్కిష్, గ్రీక్ ప్రభుత్వాలు నిర్ణయం గైకొన్నవని తెలియజేశారు. పత్రికావిలేఖరులతో ఆయన ఈ మాటలు చెపుతూండగానే సమీప ప్రాంతంనుంచి తుపాకికాల్పులు వినిపించాయి.

ప్రెసిడెంట్ మెకారియోస్‌తో సంప్రతింపులు జరపడానికి బ్రిటిష్ హైకమిషనర్ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు.

సైప్రస్ రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రెసిడెంట్ మెకారియోస్ కల్పించడమే ఈ కల్లోలానికి దారితీసింది.

అల్లర్లలో 200 మంది మృతి

సైప్రస్‌లో గ్రీక్, టర్కిష్ జాతీయుల మధ్య గత నాలుగురోజులపాటు జరిగిన సంఘర్షణలలో దాదాపు 200మంది వరకు చనిపోయి ఉంటారని సైప్రస్ రక్షణమంత్రి శ్రీ ఓస్మాన్ ఓరెక్ ప్రకటించారు.

సైప్రస్ పరిస్థితిపై గ్రీక్ రక్షణమండలి చర్చ

ఏథెన్స్, డిసెంబర్ 26:— సైప్రస్‌లో సంభవిస్తున్న పరిణామాలను గురించి గ్రీక్ జాతీయ రక్షణమండలి నిన్న చర్చించింది. ప్రిన్స్ కాన్‌స్టాన్‌టిన్ సమావేశానికి హాజరైనారు.

మాజీ ప్రధాని జార్జి పపాండ్రో ఆధ్వర్యం క్రింద జరిగిన ఈ సమావేశానికి ఉపప్రధాని, విదేశాంగమంత్రి శ్రీ సొఫోక్లిస్ వెనిజెలోస్, రక్షణదళాల అధిపతులు కూడా హాజరైనారు.

సమావేశానంతరం ఎట్టి ప్రకటన వెలువడలేదు.

సైప్రస్‌లో ఉన్న బ్రిటిష్, టర్కిష్, గ్రీక్ సేనలన్నిటిని సమిష్టి నాయకత్వంక్రిందికి తీసుకురావాలని, ఒక బ్రిటిష్ అధికారికి వాటిపై అధికారం అప్పగించాలని గ్రీక్ ప్రభుత్వం చేసిన సూచనను బ్రిటిష్, టర్కీ ప్రభుత్వాలు ఆమోదించినవని గ్రీక్ అధికార ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడించారు.

సైప్రస్‌లో శాంతిభద్రతలను పరిరక్షించడానికి ఈ ప్రతిపాదన ఉద్దేశించబడిందని ఆయన చెప్పారు.

గ్రీక్ ప్రభుత్వం నిన్న అర్ధరాత్రి గడిచిన పిమ్మట ఒక ప్రకటనచేస్తూ, సైప్రస్‌లో ప్రస్తుతం ఏర్పడిన కల్లోల పరిస్థితిని గురించి జాతీయమండలి సుదీర్ఘంగా చర్చించి, కొన్ని నిర్ణయాలు గైకొన్నదని ప్రకటించింది.

సైప్రస్‌లో శాంతిభద్రతల పరిరక్షణకై సమిష్టిగా కృషిజరపడానికి బ్రిటిష్, టర్కిష్ ప్రభుత్వాలలో గ్రీక్ ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నదని ఆ ప్రకటనలో వివరించబడింది.

సింగపూర్, డిసెంబర్ 25:— సింగపూర్‌లోని రాఫిల్స్ లైట్‌హౌస్‌కు సుమారు మూడమైళ్లదూరంలో నిన్నసాయంత్రం నిన్నరాత్రి మెరక కెక్కిన 7,000టన్నులభారతీయ ప్రయాణీకుల నౌక 'మహమ్మదీ'కి సహాయం చేసేనిమిత్తం బ్రిటిష్ రాయల్ నౌకాదళం నౌకలు సిద్ధంగా వున్నాయి.



పాకిస్తాన్‌లో పౌరుల హక్కులకు పరిమితి

బిల్లు ఆమోదం

ఢాకా, డిసెంబరు 26 — ప్రజల ప్రాథమిక హక్కులపై కొన్ని పరిమితులు విధించుతూ, ప్రధాన హక్కులబిల్లును నిన్న ఉదయం పాకిస్తాన్ జాతీయఅసెంబ్లీ ఆమోదించింది. బిల్లుపై మొన్న రాత్రల్లా చర్చజరిగింది. ఆర్డినెన్సులను 31 న్యాయనిబంధనలను కోర్టులలో సైతం ఆక్షేపించడానికి వీలులేదనే క్లాజును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. కాని ప్రయోజనం లేకపోయింది. ఇంతకంటె న్యాయవిరుద్ధమైన బిల్లు మరొకటి లేదని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

తన ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లును సమర్థించుకొంటూ, భారత రాజ్యాంగానికి కూడా ఇలాంటిబిల్లులద్వారానే రక్షణ కల్పించబడినదని న్యాయశాఖామంత్రి శ్రీ ఖుర్షీద్ వాదించారు. ఆయన వాదనను ఖండిస్తూ ప్రతిపక్ష సభ్యుడు శ్రీ హక్ సరిసమానమైన దేశాల మధ్యనే సామ్యం తీసుకురావడం ఉచితంగావుంటుందిత్పు, ఎందునా పోలికలేని పాకిస్తాన్‌ను, ఇండియాతో పోల్చడం అసందర్భమని, ఇండియారాజ్యాంగంలో ప్రజలకు అనేక రక్షణలున్నవని, ఇండియాలో అనేక అభివృద్ధి దాయకమైన చట్టాలు కలవని, పాకిస్తాన్‌లోని చట్టాలు చాల క్రూరమైనవని విమర్శించారు.

నేపాల్‌కు చైనా నిపుణుల రాక

ఖాట్మండు, డిసెంబరు 26:— నేపాల్ అభివృద్ధి పథకాలను గురించి చర్చించడానికి చైనా ప్రతినిధివర్గం మొన్న ఇక్కడకు చేరుకొన్నది. సిమెంటు ఫ్యాక్టరీ, పేపరుఫ్యాక్టరీలకు చైనా సహాయం చేయగలనని మాట ఇచ్చి సాంకేతిక కారణాలవల్ల తన అశక్తతను వెల్లడించింది. ఈ రెండింటికి కేటాయించిన ధనం ఇతర పథకాలకు ఇవ్వగలనని చైనా తెలియచేసినది.

13 వేలమంది ఇంజనీరింగ్ విద్యార్థులకు సైనిక శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 26:— దేశంలో ఇంజనీరింగ్ కళాశాలలలో చదువుకొంటున్న ప్రథమ ద్వితీయ సంవత్సరం తరగతుల విద్యార్థులు 13 వేలమందికి వచ్చే విద్యాసంవత్సరంలో, నిర్బంధ సైనికశిక్షణ ఇవ్వబడుతుంది. ఈ తరగతులలో మొత్తం 30 వేలమంది విద్యార్థులున్నారు. ఇప్పుడు శిక్షణపొందుతున్న విద్యార్థుల సంఖ్య 17000.

గత జూలైలో సైనికశిక్షణ నిర్బంధం చేయబడినప్పుడు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులందరికి సైనికశిక్షణ ఇవ్వడానికి చాలినన్ని పరికరాలు లేకపోయినవి. అవి ఇప్పుడు సమకూరడంవల్ల ఈ శిక్షణ ఇక అమలుజరుగుతుంది.

సిరాజుద్దీన్ కేసు

(1 వ పేజీ తరువాయి)

ఛార్జిషీటును నిందితులకు చదివి వినిపిస్తూ న్యాయమూర్తి నయ్యార్‌తో "సిరాజుద్దీన్, రహమాన్‌లనుంచి 1961 జులై 22 వ తేదీని, ఆరువేల రూపాయలు నువ్వు లంచం తీసుకొన్నావు. ఆతర్వాత 1961 జులై 27 వ తేదీని వారి ఉద్యోగిద్వారా నాలుగువేల రూపాయలు లంచం తీసుకొన్నావు" అని ఆరోపించారు.

లంచం ఇవ్వడంద్వారా నేరం చేసినందుకు సిరాజుద్దీన్ పైన, ఈ నేరంలో పాల్గొన్నందుకు రహమాన్‌పైన నేరం ఆరోపించబడింది. తాము నిర్దోషులమని నిందితులు వాదించారు.

సాక్షులను పిలిపించి విచారణ సాగించడానికి జడ్జి ఫిబ్రవరి మూడవ తేదీకి వాయిదా వేశారు.

వృద్ధాప్యం వల్ల, అనారోగ్యం వల్ల స్వయంగా హాజరు కాలేనన్న సిరాజుద్దీన్ దరఖాస్తును జడ్జి ఆమోదించారు. రహమాన్ దరఖాస్తును తిరస్కరించారు. కలకత్తాలో తాను వుండకపోతే వ్యాపారం దెబ్బతింటుందని రహమాన్ తన దరఖాస్తులో పేర్కొన్నారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, డిసెంబరు 26:—

నిన్నటి క్లోజింగ్	33.60
నేటి ఓపెనింగ్	33.64

రాష్ట్ర శాసనసభ ఉపఎన్నికలు:

వాయల్పాడులో పోటీకి శ్రీ తిమ్మారెడ్డి సంకల్పం

భువనేశ్వర్‌లో జనవరి 8న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘంచే కాంగ్రెస్‌అభ్యర్థులసిఫార్సు

హైదరాబాద్, డిసెంబరు 26:— కృష్ణాజిల్లా కంకిపాడు, మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి, చిత్తూరు జిల్లా వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గాలలో జరుగనున్న ఉపఎన్నికలలో పోటీచేయవలసిన కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను సిఫార్సుచేయడానికి జనవరి 8 న భువనేశ్వర్‌లో ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం సమావేశమవుతుంది.

రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షపదవికి రాజీనామాచేసి వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో పోటీచేయాలని శ్రీ పి. తిమ్మారెడ్డి యోచిస్తున్నారు.

ఈ నియోజకవర్గాలలో అభిప్రాయ సేకరణకు పంపబడిన ఏ. పి. సి. సి. పరిశీలకులు ఇంకా వారి నివేదికలను సమర్పించలేదు. ఆయా నియోజకవర్గాల పరిశీలకులు శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు (కంకిపాడు), శ్రీ మేడూరి నాగేశ్వరరావు (కల్వకుర్తి), శ్రీ ఆదికేశవులు నాయుడు (వాయల్పాడు) వారి పర్యటనలను ముగించారు.

కల్వకుర్తి సీటుకు శ్రీమతి శాంతాబాయిని నిర్ణయించవచ్చు.

హోంగార్డుల జిల్లా సలహాసంఘాలు

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 26:— హోంగార్డులకుగాను ఏడు జిల్లాలలో జిల్లా సలహాసంఘాల సభ్యుల పేర్లను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సలహాసంఘం సభ్యుల పేర్లు ప్రకటించబడిన ఏడు జిల్లాలు ఇవి: నల్గొండ, అనంతపురం, నిజామాబాద్, మెదక్, కడప, పశ్చిమ గోదావరి, చిత్తూరు.

ప్రతి జిల్లా సలహాసంఘానికి ఆ జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగాను, పోలీసు సూపరింటెండెంట్ మెంబర్ — సెక్రటరీగాను ఉంటారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు, మునిసిపాలిటీల అధ్యక్షులు, ఇంకా ఇతర ప్రముఖులు సలహా సంఘాలలో సభ్యులుగా ఉంటారు.

నిజామాబాద్ జిల్లా సలహాసంఘం: కలెక్టరు (అధ్యక్షుడు), పోలీసు సూపరింటెండెంట్, (మెంబర్ సెక్రెటరీ), జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, నగరమునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గంగాధర్, నిజామాబాద్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ నరసింగరావు, గౌరవ మేజిస్ట్రేట్ శ్రీ రుక్మారెడ్డి, శ్రీ హరినారాయణ యం. యల్. ఏ.,(సభ్యులు)

మెదక్‌జిల్లా సలహాసంఘం: కలెక్టరు(అధ్యక్షుడు), పోలీసు సూపరింటెండెంట్(మెంబర్—సెక్రెటరీ), జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, సిద్దిపేట నగర మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి, శ్రీ పి. రామచంద్రారెడ్డి, యం. యల్. ఏ., (సభ్యులు)

పశ్చిమ గోదావరి సలహాసంఘం: కలెక్టరు: (అధ్యక్షుడు), పోలీసు సూపరింటెండెంట్ (మెంబర్ — సెక్రెటరీ), జిల్లాపరిషత్తు అధ్యక్షుడు, పెనుగొండ సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ లక్ష్మయ్య నాయుడు, డాక్టర్ డి. రాజశేఖర రావు, ఏలూరు, శ్రీ పి. రామచంద్రరావు కొవ్వూరు, శ్రీ అమ్మాజీ వెంకట్రాయుడు, నరసాపురం (సభ్యులు).

కయిరో, డిసెంబరు 26:— జోర్డాన్ నదీజలాలను మళ్లించడానికి ఇజ్రాయల్ సాగిస్తున్న ప్రయత్నాలను గురించి చర్చించే నిమిత్తం ప్రెసిడెంట్ నాసర్ ప్రతిపాదించిన అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి తనదేశం సంసిద్ధంగా ఉన్నదని కువాయిట్ గవర్నర్ శ్రీ ఎమీర్ అబ్దుల్లా ఎల్‌సాలెమ్ అల్ సాబా నిన్న అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంటుకు పంపిన సందేశంలో తెలియచేశారు.

ఇండియాకు 35 వేల టన్నుల ఈజిప్టు బియ్యం

కయిరోలో ఒప్పందంపై సంతకాలు

కయిరో, డిసెంబరు 25:— 35 వేల టన్నుల ఈజిప్టు బియ్యాన్ని కొనడానికి ఉద్దేశింపబడిన ఒక ఒప్పందంపై ఇండియా నేడు సంతకాలు చేసింది.

ఈ ఒప్పందంపై కేంద్రప్రభుత్వం ఆహార శాఖ డైరెక్టరు జనరల్ శ్రీ లాల్ సంతకం చేశారు. గత పదిహేను రోజులుగా ఇక్కడ సంప్రదింపులు జరుపుతున్న భారత రాయబారవర్గానికి శ్రీ లాల్ నాయకత్వం వహిస్తున్నారు. ఇండియాకు కావలసిన రకం బియ్యం నిల్వలేనందున అదనపు సరుకును కొనడం ప్రస్తుతం సాధ్యం కాలేదు.

విజయవాడలో వివేకానంద శత జయంతి

విజయవాడ, డిసెంబరు 25:— స్వామి ప్రణవానంద అధ్యక్షతను కృష్ణాజిల్లా రైసుమిల్లర్ల సంఘంహాలులో నేడు స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవం జరిగింది.

శ్రీ కాకాని నరసింహారావు ప్రార్థన చేశారు. రామకృష్ణ సమితి కార్యదర్శి శ్రీ పి. బాపిరాజు స్వాగతం చెప్పారు.

శ్రీ రామకృష్ణపరమహంస, బుద్ధుడు, శంకరుడు, చైతన్యుల మహనీయ తాత్వికాంశాలను గుత్తకొని మూర్తీభవించిన దేశికుడుని, స్వామి వివేకానందుడు చేసిన ప్రబోధనను, స్వామి శుద్ధతత్వానంద తమ ప్రసంగంలో వివరించారు.

శ్రీ ఇ. శేషావతారం పై ప్రసంగాన్ని తెలుగులోకి తర్జుమా చేశారు.

శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మ ప్రసంగిస్తూ, స్వామి వివేకానంద సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడానికి కృషిచేశా డన్నారు.

ఇటీవల జరిగిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ రామకృష్ణుని తాత్విక విజ్ఞానసంబంధమైన గ్రంథాలను బహూకరించారు.

విజయవాడకు మైసూరు గవర్నరు రాక

విజయవాడ, డిసెంబరు 26:— మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్ శుక్రవారం నాడు ఇక్కడకు వస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయనకు పౌరసన్మానం చేయాలని నేటి సాయంత్రం చైర్మన్ శ్రీ ఎస్. ఎమ్. ఎ. ఖుద్దూస్ అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశం తీర్మానం చేసింది.

మైసూరు గవర్నరు ఉదయం మెయిలులో వస్తారు. ఆయన కృష్ణానదిలో స్నానంచేసి, కనకదుర్గాలయాన్ని సందర్శిస్తారు.

శ్రీ పట్టంథానుపిళ్లై వివరణ

(1 వ పేజీ తరువాయి)

పరిపాలకులు తాత్వికదృష్టిని అలవరచుకొనవలెనని అప్పుడే వారుజ్ఞానులై నిర్మోహులై తమవిధులను నిర్వర్తించ గలరని శ్రీ పట్టంథానుపిళ్లై వక్కాణించారు. మంచిపౌరులుకావాలని మనం కోరేవారందరికీ వేదాంతతత్వం బోధించాలని, జాతీయజీవనంలో సంపూర్ణపాత్ర నిర్వహించేవారికి తత్వచింత అవసరమని శ్రీ థానుపిళ్లై వివరించారు.

కాశీ హిందూవిశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య టి. ఆర్. మూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు. పంజాబ్ విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సెలర్ డాక్టర్ ఎ. సి. జోషి స్వాగతం చెప్పారు. విదేశాలకు చెందిన ప్రముఖపండితులు సమావేశంలో పాల్గొంటున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు.

జీవితభీమా సంస్థ

(1 వ పేజీ తరువాయి)

ష్యత్ ఆశాజనకంగా ఉన్నదని మహారాష్ట్ర గవర్నర్ అన్నారు.

చైర్మన్ ప్రసంగం

ఎల్. ఐ. సి. చైర్మన్ శ్రీ బి. కె. కౌల్ స్వాగతం చెప్పారు. లక్షలాదిపాలసీదార్లకు జీవితభీమా సౌకర్యాలను కలుగజేస్తూ, దేశపునర్నిర్మాణ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను ఈ సంస్థ సమకూరుస్తున్నదని అన్నారు.

సాధారణభీమా వ్యాపారాన్ని చేపట్టడానికి కార్పొరేషన్ అతిప్రధానమైన నిర్ణయాన్ని తీసుకున్నదని, ఈ విషయంలో ప్రయివేట్ రంగంతో పోటీ పడుతుందని శ్రీ కౌల్ చెప్పారు.

శ్రీ చెన్నుపాటి రామకోటయ్య స్మారకసంచిక

ముఖ్యమంత్రిచే ఆవిష్కరణ

విజయవాడ, డిసెంబరు 25.— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేటి సాయంకాలం పటమటలో జరిగిన ఒక సభలో చెన్నుపాటి రామకోటయ్య స్మారక సంచికను ఆవిష్కరించారు.

శ్రీ రామకోటయ్యకన్న గొప్పవారు వుండవచ్చుననీ, కాని శ్రీ రామకోటయ్యవలె బీద ప్రజలను ప్రేమించేవారు అరుదుగా వుంటారనీ ముఖ్యమంత్రి ఈ సందర్భంలో అన్నారు.

శ్రీ రామకోటయ్య మితభాషి అనీ, ప్రతివారితోనూ సన్నిహితంగా వుండేవారనీ ఎం. ఎల్. ఏ. లకు ఆదర్శప్రాయుడనీ ఎప్పుడూ స్వంత విషయాలకై శ్రీ రామకోటయ్య తన వద్దకు రాలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సభకు కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టరు కె. ఎల్. రావు అధ్యక్షత వహించారు. శ్రీ రామకోటయ్య నిష్కపటంగా వ్యవహరించేవారని డాక్టర్ రావు అన్నారు.

శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, పార్లమెంటు సభ్యుడు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి హేమలతా లవణం ఒక గేయం పాడారు.

తోట్లవల్లూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. రాజారావు అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి అంతకు ముందు స్వర్గీయ రామకోటయ్య ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కమ్యూనిస్టు చైనాపై దెబ్బతీయడానికి చాంగ్ సంసిద్ధత

తైపే, డిసెంబరు 25:— కమ్యూనిస్టు చైనాపై తామై దండయాత్ర ప్రకటించి, స్వాధీనపరచుకోవడానికి కొమింగ్‌టాంగ్ సైనిక దళాలు సర్వశక్తులతో సంసిద్ధంగా ఉన్నవని 1400 మంది నేషనల్ అసెంబ్లీ సభ్యులముందు ప్రెసిడెంట్ చాంగ్‌కైషేక్ నేడు ప్రకటించారు.

కమ్యూనిస్టు చైనాపై దాడిజరిపే రోజు నానాటికీ దగ్గరకు వస్తున్నది అని ఆయన వివరించారు.

టర్కీలో నూతన మంత్రివర్గం

అంకారా, డిసెంబర్ 25:— టర్కీ ప్రధాని ఇస్మెట్ ఇనానో నేడు మరొక మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచారు. 1960 లో టర్కీలో సైనిక తిరుగుబాటు వచ్చిన అనంతరం మంత్రివర్గాన్ని ఏర్పరచడం ఇది మూడవసారి.

మిశ్రమ మంత్రివర్గంలో ముగ్గురు ఇండిపెండెంటు సభ్యులు వున్నారు.

ఉత్తర కీన్యాలో అత్యవసర పరిస్థితి

నైరోబీ, కీన్యా, డిసెంబర్ 25:— సోమాలీలు నివసించే ఉత్తర కీన్యాలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు కీన్యా ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఆ ప్రాంతంలోని పరిస్థితిని ఎదుర్కొనగలగడానికే ఈ ప్రకటన చేశామని కూడా ప్రభుత్వం అన్నది.

అహింసా విధానంలో పరిపూర్ణ విశ్వాసం

ప్రజలలో కలుగజేయడం అవసరమని సర్వోదయనాయకుడు జయప్రకాశ్ ఉద్బోధ

సర్వోదయపురం, (రాయపూర్) డిసెంబరు 25:— "అహింసా విధానంలో ప్రజలు తమ విశ్వాసాన్ని కోల్పోయారు. అయితే అహింసావిధానంలో సంపూర్తిగా నమ్మకం ఇంకా కుదరలేదు" అని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నిన్నరాత్రి ఇక్కడ వక్కాణించారు.

సర్వోదయ కార్యక్రమంలో అత్యంత ప్రధానమైనపాత్ర వహిస్తున్న శాంతిసేన అహింసా విధానంలో పూర్తిగా విశ్వాసం కలుగజేసేందుకు శాయశక్తులా పాటుపడాలని ఆయన ఉద్బోధించారు.

శాంతిసేన కార్యక్రమంపై జరిగిన చర్చలను శ్రీ జయప్రకాశ్ ప్రారంభించారు. అహింసా విధానంలో శాంతిస్థాపనకు విదేశాలలో ప్రయత్నిస్తున్నవారు ఇండియాలో శాంతిసేన కార్యక్రమాలను సరిగా అర్థంచేసుకోలేదని ఆయన చెప్పారు. చైనా దురాక్రమణ దృష్ట్యా విదేశీయులు ఇలా అపోహపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

"ఇండియా యుద్ధంచేసి యుద్ధాన్ని శాశ్వతంగా ఆపలేదు. అందువలన ఏకపక్ష ఆయుధ విసర్జన జరగాలి. అహింసాత్మక పద్ధతిలో ప్రతిఘటన సాగాలి.

అసలు సేన లేకుండా చేయడానికి శాంతిసేన ఇండియాలో ప్రయత్నిస్తుంది. ప్రజలలో ఈ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తుంది. అయితే ఈ లక్ష్యసాధనకు శాంతిసేన ఎట్టి ఉద్యమాన్ని నడపదు" అని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

చైనా టిబెట్‌పై దురాక్రమణ జరిపినదని అఖిలభారత సర్వసేవా సంఘం వార్షిక సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ మరొకసారి చెప్పారు. ఇలా తాను చెప్పడం వల్ల శాంతిసేన తనదేశంలో ప్రవేశించడానికి చైనా ప్రభుత్వం అంగీకరించడంలేదని వివరించారు. తానా ఉద్యమానికి అధ్యక్షుడు గనుక చైనా ఇలా ప్రవర్తిస్తున్నదని చెప్పారు.

'జోళ్ల నిధి'

హైదరాబాద్, డిసెంబరు 25:— కాళ్ల జోళ్లను కొనుక్కోజాలని బీద విద్యార్థుల సహాయార్థం నారాయణ గూడ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల సంఘం "జోళ్ల నిధిని" ప్రారంభించింది. ప్రతి విద్యార్థి రోజుకు ఒక నయాపైసను ఇవ్వాలన్నదే ఈ ఉద్యమ లక్ష్యం.

ఈ కార్యక్రమం ప్రోత్సాహకరంగానే ఉన్నదని, ఎక్కువ సొమ్మువస్తే బీద విద్యార్థులకు జోళ్లు ఇచ్చిన పిమ్మట మిగిలిన మొత్తంలో పుస్తకాలను కొనడానికి వినియోగిస్తామని సంఘ కార్యదర్శి తెలియజేశారు.

మిరియాలగూడాలో 144వ సెక్షన్ అమలు

హైదరాబాద్, డిసెంబరు 26:— నల్గొండ జిల్లాలోని మిరియాలగూడా మున్సిపల్ సరిహద్దులలో 144 వ సెక్షన్ అమలు చేశారు. ఈ ఉత్తర్వులు ఒక వారంరోజులు అమలులో వుంటాయి.

ఇరువర్గాల ప్రజల మధ్య గత శనివారంనాడు ఘర్షణ జరిగిన కారణంగా ఈ ఉత్తర్వులు అమలు జరిపారు.

పోలీసులు ఇంతవరకూ 20 మందిని అరెస్టు చేశారు. బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

పాకిస్తాన్ ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థ

పార్లమెంటరీ పద్ధతికంటె శ్రేష్ఠమైనదని అయూబ్‌ఖాన్ సమర్థన

ఢాకా, డిసెంబర్ 25:— ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రభుత్వపక్షమైన ముస్లింలీగ్ కౌన్సిలర్ల సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లో ప్రస్తుతం అధికారాన వున్న పాకిస్తాన్ ప్రభుత్వపద్ధతి పార్లమెంటరీ ప్రభుత్వ విధానంకంటె శ్రేష్ఠమైనదని పేర్కొన్నారు.

రెండురోజులపాటు జరుగుతున్న ఈ సమావేశంలో ముస్లింలీగ్(కన్వెన్షనిస్ట్)కు నిన్న ఆయన అధ్యక్షుడుగా ఎన్నిక కాగానే ప్రసంగిస్తూ అమెరికాలో అధికారానవున్న ప్రెసిడెంట్ ప్రభుత్వ వ్యవస్థలో దూరదృష్టి, విజ్ఞత పెక్కుసందర్భాలలో లోపించినవని అన్నారు. ఇప్పుడు అమెరికాలోవున్న ప్రెసిడెంట్ పాలనపద్ధతి ఆచరణయోగ్యమైనదా కాదా అని వాదోపవాదాలు జరిగినవని కూడా శ్రీ అయూబ్ అన్నారు.

ఆదర్శమైన ప్రభుత్వానికి త్వరితంగా నిర్ణయాలుచేసే పటిష్టమైన కార్యవర్గం వుండాలనీ, ఆ నిర్ణయాలకు ప్రజాస్వామిక కార్యానుసరణ విధానాలద్వారా విలంబనవుండరాదనీ శ్రీ అయూబ్ వక్కాణించారు.

"ఏకమై పనిచేసి విజయం సాధించు" అనే నినాదాన్ని అనుసరించవలసిందని ఆయన తన ప్రజలను కోరారు.

దీనికిముందు చౌదరీఖలీకుజ్జమాన్ ముస్లింలీగ్ అధ్యక్షపదవికి శ్రీ అయూబ్‌ఖాన్ పేరును ప్రతిపాదించారు.

'లకోనియా' ప్రమాదంలో మొత్తం 89 మంది మృతి

లండన్, డిసెంబర్ 26:— అట్లాంటిక్ సముద్రంలో అగ్నిప్రమాదానికి గురిఅయిన 'లకోనియా' నౌకలో ప్రయాణం చేసినవారిలో మొత్తం 89 మంది చనిపోయినట్లు తాజా అంచనాలు తెలుపుతున్నాయి. 42 మందిజాడ తెలియలేదు.

గాంగ్‌టక్, డిసెంబర్ 26:— స్వర్గీయ సిక్కిమ్ మహారాజా అంత్యక్రియలకు హాజరవడానికి ఇండియా డిప్యూటీ రక్షణమంత్రి శ్రీ డి. ఆర్. చవన్, భూటాన్ ప్రధానమంత్రి నేడిక్కడకు వచ్చారు. ఈ అంత్యక్రియలు 27 న ఇక్కడ జరుగుతాయి.

స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలు

పార్లమెంటు ఫిబ్రవరి సమావేశంలో బంగారం కంట్రోలుబిల్లు ఆమోదించబడే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 26:— దేశంలోని స్వర్ణకారులంతా స్వయం వృత్తులు చేసుకోవడమో, లేక ప్రభుత్వం ఇచ్చే పునరావాస గ్రాంట్లను పుచ్చుకోవడమో ఏదో ఒకటి నిర్ణయించుకోవడానికి త్వరలోనే అవకాశం ఇవ్వబడుతుందని నేడిక్కడ తెలుస్తున్నది.

స్వయం వృత్తులు చేసుకోదలిచిన స్వర్ణకారులకు పాత బంగారు నగలను తిరిగి 14 వన్నెకన్న ఎక్కువవన్నె నగలుగా తయారు చేసేందుకు అనుమతి ఇవ్వబడుతుంది. గతసారి పార్లమెంటు సమావేశం జరిగినప్పుడు చివరిరోజున ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రకటనలో ఇచ్చిన సౌకర్యాలలో ఇది ఒకటి.

స్వర్ణకారులు తాము ఏవిధానాన్ని ఎన్నుకుంటారో నిర్ణయించుకోడానికి ఒక తేదీని నిర్ణయిస్తారు.

పునరావాస సౌకర్యం కోరే స్వర్ణకారులకు కొంత ఆర్థిక సహాయం ఇవ్వబడుతుంది. ఆ సొమ్ముతో వారు కొంత భూమిని కొనుక్కొని వ్యవసాయం చేసుకోవచ్చును. లేకపోతే [illegible] కాని చిన్న పట్టణాలలో నడుపుకోవచ్చును. లేదా చిన్న వ్యాపారం పెట్టుకోవచ్చును.

వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో స్వర్ణకారులపునరావాసానికి ఉదారంగా ఇచ్చే సహాయానికి కావలసిన సొమ్మును కేటాయిస్తారని తెలుస్తున్నది.

ప్రతి రాష్ట్రంలోను బంగారం కంట్రోలు నిబంధనలను అమలు జరిపే అధికారిని ఏర్పాటు చేశారు. ఈ అధికారి స్వర్ణకారుల పునరావాస సౌకర్యం వ్యవహారాలను కేంద్రం సహాయంతో నిర్వహిస్తారు.

ఫిబ్రవరి రెండవ వారంలో పార్లమెంటు బడ్జెట్ ఆమోదించడానికి సమావేశం అయినప్పుడు బంగారం కంట్రోలు బిల్లు ఆమోదించబడగలదని భావించబడుతున్నది. ఈ బిల్లు బంగారం కంట్రోలు నిబంధనల స్థానంలో ఏర్పాటు చేస్తున్నారు. స్వర్ణకారులకు గల చిక్కులు కష్టాలు ఏవైనా అనుభవపూర్వకంగా గోచరిస్తే మార్చడానికి ప్రభుత్వం సిద్ధంగా వుండగలదని కూడా తెలిపింది.

సావిత్రి సౌందర్య రహస్యం

'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె



అతిలోక సౌందర్య కారి – ఆహ్లాదకమైన లక్స్ నురగ !
నా చర్మమును మృదువుగాను, సొగసుగాను వుంచు చున్నది...
పరిమళమైన లక్స్ వుండగా మరియొకటి నా కెందుకు ! మీకు కూడాను!

లక్స్ టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు

4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

LTS. 348-140 TL — హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

మేన్స్‌ఫీల్డ్

టైర్

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ, యు.ఎస్.ఏ. తొక్క సహకారముతో—
టైర్-నిర్మాణములో
50 సంవత్సరముల అనుభవము)
13-MRF-10 TEL.

హైదరాబాదుసమీపంలో గ్లయిడర్ విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబరు 22 న ప్రారంభోత్సవం జరిపినప్పటిచిత్రం

ఇండియాపై డేహ్లవీ విమర్శలు

కీన్యా ప్రభుత్వానికి ఇండియా హైకమిషనర్ కార్యాలయం సూచన

నైరోబి, డిసెంబర్ 25:— కయిరోలోని పాకిస్తాన్ రాయబారి శ్రీ ఎస్. కె. డెహ్లవీ క్రిందటివారం నైరోబీలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, భారతప్రభుత్వాన్ని అక్రమంగా విమర్శించిన నైనాన్ని నైరోబీలోని ఇండియా హైకమిషన్ కార్యాలయం కీన్యా ప్రభుత్వానికి తెలియజేసిందని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ అన్నారు.

అడెన్ అబాబాకు బయలుదేరడానికి పూర్వం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ కీన్యా ప్రభుత్వానికి అతిథిగావచ్చిన విదేశ దౌత్య మంత్రి కీన్యాతో మైత్రిగల దేశాన్ని విమర్శించి వుండరాదనే ఇండియా హైకమిషనర్ కార్యాలయం తెలియజేసిందని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధితోపాటు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న భారత ప్రభుత్వ విదేశాంగ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఇండియాపై అటువంటి విమర్శలు చెయ్యడం శ్రీ డెహ్లవీకి అలవాటు అన్నారు. ఆయన కయిరోలో కూడా యిదేవిధంగా చేశారని, యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఆయనను హెచ్చరించిందనీ పేర్కొన్నారు.

కీన్యా స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా ఈ మాసారంభంలో పాకిస్తాన్ ప్రతినిధి వర్గం నాయకుడుగా హాజరైన శ్రీ డెహ్లవీ క్రిందటివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ఇండియాలో జాతివివక్షణ వుండడం ఫలితంగా నే పాకిస్తాన్ రూపొందిందనీ, 1951 లో ఇండియా అమెరికాతో సైనిక ఒడంబడిక చేసుకుని, సైనిక ఒడంబడికలను విమర్శించడం ద్వారా ఆఫ్రేషియన్ రాజ్యాలను వంచించిందని అన్నారు.

కీన్యాలోని ఆసియానీలు ఆఫ్రికన్‌లు మార్పుల నెదుర్కొంటూ తమ పరిస్థితుల కనుగుణంగా సర్దుబాట్లు చేసుకుంటున్న సమయంలోనే శ్రీ డెహ్లవీ యిటువంటి ప్రకటనచెయ్యడం దురదృష్టమన్నారు.

కీన్యా నాయకులు సమైక్యతను సాధించానికి ప్రయత్నిస్తున్న సమయంలో యిటువంటి ప్రకటనలు ఆ కృషికి భంగం కలిగించగలవని ఆమె అన్నారు.

ఇండియాపై డెహ్లవీచేసినఆరోపణలు నిరాధారమైనవని ఇండియాలో ముస్లిములు,హిందువులు కూడాస్వాతంత్ర్యోద్యమంలోసమాన బాధ్యతవహించారని,బ్రిటిష్‌వారు విభజించిపాలించే సూత్రానికి లొనుకున్నప్పటికీ హిందూమహాసభ వున్నప్పటికీ అన్ని జాతుల, వర్గాల ప్రజలు సమానులన్న విధానాన్నే కాంగ్రెస్ అవలంబించిందనీ, దీనికి ప్రభుత్వంలో ముస్లిములు అనేకు లుండడం, దేశంలో యిప్పటికీ అయిదు కోట్లమంది ముస్లిములు నివసించడం తార్కాణమని ఆమె అన్నారు.

పాకిస్తాన్‌నుండి ఇండియాకు రాగోరుతూ 48,000మంది ముస్లిములు దరఖాస్తులు పెట్టుకుని ఉన్నారని కూడా శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

అడిస్ అబాబాకు రాక

ఆడిస్ అబాబా, డిసెంబరు 25 :— ఇథియోపియాను అయిదు రోజులపాటు సందర్శించానికి శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన ఇద్దరు కుమారులతోను యిక్కడకు వచ్చారు.

ఆమెతోపాటు శ్రీ దినేష్‌సింగ్ కూడావున్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఆంతరంగిక ప్రతినిధిగా ఆమె యిక్కడకువచ్చారు. చక్రవర్తి హెయిలీ సెలాసీని, ప్రధాని అట్లితో అక్లెవోర్ల్డ్‌ను నేడు కలుసుకుని సంభాషిస్తారు.

పోప్ పాల్ క్రిస్మస్ సందేశం

భారతప్రజలకు అత్యంత అమూల్యమైనదని కార్డినల్ గ్రేషియస్ ఉద్ఘాటన

బొంబాయి, డిసెంబరు 25:— మానవ జాతిలో భగవద్భక్తి నానాటికి క్షీణించుతున్న ప్రస్తుత తరుణంలో పోప్‌పాల్ క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇచ్చిన సందేశం అత్యంత అమూల్యమైనదని, ప్రత్యేకించి భారతదేశానికి అది అత్యంత గణనీయమైనదని వెలేరియన్ కార్డినల్ గ్రేషియస్ నిన్న ఇక్కడ క్రిస్మస్ ప్రార్థనల సందర్భంలో ఉద్ఘాటించారు. భారతదేశం ఇప్పుడు మహత్తరమైన పరిణామదశలో ఉన్నదని, నవభారత నిర్మాణానికి మన శక్తియుక్తులన్నిటిని ధారపోయాలని, ఈ కార్య నిర్వహణంలో విజయం సాధించడానికి అన్నిటికన్న ఎక్కువగా భగవంతుని అనుగ్రహం, ఆయన కరుణాకటాక్షవీక్షణాలు మనమీద ప్రసరించాలని ఆయన అన్నారు.

శ్రీమతి గెయిట్ స్కెల్‌కు గౌరవబిరుదం

లండన్, డిసెంబరు 25:— బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు స్వర్గీయ గెయిట్ స్కెల్ సతీమణి శ్రీమతి అన్నాడోరా గెయిట్‌స్కెల్‌కు 'ప్రభ్వ' గౌరవబిరుదం ఇవ్వబడింది.

ఆర్థికాభివృద్ధికి స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమం

అత్యంత ప్రధానమైనదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఉద్ఘాటన

బొంబాయి, డిసెంబర్ 26:— దేశ ఆర్థికాభివృద్ధికి స్వల్పమొత్తాల పొదుపుఉద్యమం ప్రధానమైనదని ఆర్థికాభివృద్ధిని సాధించనిదే సోషలిజం అనే మాటకు అర్థం లేదని, కనుక ఈ ఉద్యమం నిరంతరం కొనసాగవలసిన ఆవశ్యకత కలదని నిన్న ఇచ్చట పొదుపుఉద్యమ సదస్సును ప్రారంభిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు.

ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం, ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, దారిద్ర్యాన్ని నిర్మూలించి ప్రజల అవసరాలను తీర్చవలసిన ఆగత్యం కలదని ఆయన పేర్కొన్నారు. సంపదల కేంద్రీకరణను గురించి ప్రస్తావిస్తూ దీనిని వికేంద్రీకరించి పరిసమాప్తమొందునని సాధించవలసిన అవసరం కలదని ఆయన వక్కాణించారు. అలాకాకపోయినట్లయితే దారిద్ర్యం తిరిగి ప్రవేశిస్తుందని, సంపదల కేంద్రీకరణను ఎదుర్కొనడానికిమనం అభివృద్ధికిగాగల అవకాశాలను ఎక్కువగా అన్వేషించితీరాలని ఆయన పేర్కొన్నారు.

నగరాలలో మురికిపేటలను గురించి ప్రస్తావిస్తూ ఉద్యోగాలకోసం బ్రతుకుతెరువుకోసం, గ్రామాలనుంచి ప్రజలు నగరాలకు ఎగబడడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైనదని వీరికి ఉద్యోగాలు చూపించవలసిన బాధ్యత కలదని ఇది, పొదుపు ఉద్యమంవల్లనే సాధ్యంకాగలదని ఆయన అన్నారు.

దేశంలో 'పేదప్రజలే ఎక్కువధనం ప్రభుత్వానికి అప్పులరూపంలో అందచేశారని, భాగ్యవంతులవల్ల వచ్చినధనం చాలస్వల్పమని, ఇటీవల పేదప్రజలనుంచిసైతం ధనం చేరడంలేదని దీనికి కారణం జీవనవ్యయం పెరగడమే అని ఆయన అన్నారు.

మనదేశ ఆర్థికాభ్యుదయ నిర్మాణంలో ప్రజాస్వామ్య లక్షణాలను కాపాడుకోవాలంటే స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమం అవసరమని, సోషలిజం లేనిదే ప్రజాస్వామ్యం అనేమాటకు విలువ లేదని, ఆర్థికాభ్యున్నతిని సాధించనిదే సోషలిజం అనేమాటకు అర్థంలేదని ఆయన అన్నారు.

ప్రజలందరు ఆసక్తితో పాల్గొననిదే మన దేశంలో ఆర్థికాభ్యున్నతి సాధించడం సాధ్యం కాదని, స్వల్పమొత్తాలను మదుపుపెట్టడంవల్ల అభివృద్ధిని సాధించగలమని అభివృద్ధివల్లనే సోషలిజం సాధ్యంకాగలదని ఆయన అన్నారు.

అంతకుముందు మహారాష్ట్రమంత్రి శ్రీ నాయక్, కేంద్ర ఆర్థికమంత్రికి స్వాగతంచెప్పారు.

సెక్యూరిటీ ధరావతుల వాపసు సమస్య

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని వివరణ

లక్నో, డిసెంబరు 25:— గత జనరల్ ఎన్నికలలో అభ్యర్థులకై దరఖాస్తులు పంపినవారి సెక్యూరిటీ ధరావతులను వాపసు చేయడం సమస్యగా తయారైనదని నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తాత్కాలికాధ్యక్షుడు శ్రీ అల్గురాయ్ శాస్త్రి చెప్పారు.

ప్రతిరోజు అనేకమంది వచ్చి వారి ధరావతు సొమ్మును వాపసు చేయాలని కోరుతున్నారని, కొందరు న్యాయస్థానాలకు కూడా వెళ్ళగలమని బెదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జనరల్ ఎన్నికల సమయంలో ఈ రకం ధరావతులు మొత్తం దాదాపు రు. 12 లక్షలు వచ్చిందన్నారు.

ఇప్పుడు వెంటనే సుమారు రు. 90,000 వాపసు చేయవలసి ఉన్నదన్నారు.

ఆఫ్రికా - ఆసియాదేశాల సభ్యత్వ సమస్యపై రష్యావైఖరిలో మార్పు

న్యూయార్క్, డిసెంబరు 25:— మిత్ర రాజ్యసమితి సంఘాల విస్తరణపట్ల సోవియట్ యూనియన్‌లో వచ్చిన మార్పు, ఆఫ్రో—ఆసియా దౌత్యవర్గాలకు మిక్కిలి సంతోషం కలిగించింది. చైనాకు సభ్యత్వమిస్తే తప్ప, మరికొన్ని ఇతర రాజ్యాలకు సభ్యత్వమిచ్చే సమస్యను చర్చించరాదని సోవియట్ యూనియన్ మొదట వాదించింది. చైనాను బలపరచడానికి రష్యా ఈ విధమైన వైఖరి తీసుకొన్నప్పటికీ, రష్యాను తల్లక్రిందులు చేయడానికో అన్నట్లు చైనా, సమితి సంఘాలలో మరికొన్ని దేశాలకు ప్రాతినిధ్యం ఇవ్వడం తనకు ఇష్టమే అని ప్రకటించింది. పెకింగ్ అనుసరించిన ఈ అసాధారణ వైఖరిని పురస్కరించుకొని, మాస్కో ఇప్పుడు తన విధానాన్ని మార్చుకున్నది.

భద్రతా సంఘంలో 15 రాజ్యాలకు, ఆర్థిక సాంఘిక సంఘంలో 27 రాజ్యాలకు సభ్యత్వ మివ్వాలని, గత మంగళవారం మిత్రరాజ్య సమితి ఒక తీర్మానాన్ని ఆమోదించగా, ఆ తీర్మానాన్ని బ్రిటన్ ఫ్రాన్స్, అమెరికా, రష్యాలు, వ్యతిరేకించాయి. బ్రిటన్, అమెరికాలు వోటింగులో పాల్గొనకపోగా, రష్యా ఫ్రాన్స్‌లు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశాయి.

చైనాకు ప్రక్కతాళం వేసే అల్బేనియా, సోవియట్ వైఖరిని విమర్శిస్తూ ఆఫ్రో—ఆసియా రాజ్యాల ప్రతిపాదనను బలపరచి తీర్మానానికి వోటు చేయడంతో, సోవియట్ రష్యా కాళ్ళక్రింద ఎవరు పెట్టినట్లు అయింది. అల్బేనియా వైఖరిని గమనించని దౌత్య పరిశీలకులు సోవియట్ వైఖరిలో మార్పు రాక తప్పదని అనాడే గ్రహించారు.

సమితి ఈ తీర్మానాన్ని ఆమోదించాక, సోవియట్ ప్రతినిధిప్రసంగిస్తూ, ఈసమస్యపై రష్యా సంప్రతింపులు కొనసాగించగలదని ప్రకటించారు.

సమితి సంఘాలలో ఆఫ్రికా—ఆసియా దేశాలకు సభ్యత్వమీయవలెననే ప్రతిపాదనపట్ల చైనా, రెండు నాలుకలతో వ్యవహరించి, రష్యా కుత్తుకను అదిగుర్తుతో ఉత్తరించజానికి ప్రయత్నించింది. ఈ ప్రతిపాదనకు రష్యా అంగీకరించవచ్చుంటే, రెండు చైనా లు కలవనే సిద్ధాంతాన్ని రష్యా అంగీకరించినట్లే కాగలదని చైనా, రష్యాకు పంపిన లేఖలో ప్రత్యేకం పేర్కొన్నది. ఒకవంక రష్యాకు ఇలా చెబుతూనే, ఆఫ్రికా, ఆసియా రాజ్యాలతో తన సయోమాటం చెడిపోకుండా సమితిలో పెకింగ్ ప్రాతినిధ్యానికీ, సమితి సంఘాలలో ఆఫ్రికా — ఆసియా రాజ్యాల సభ్యత్వ విస్తరణకు సంబంధం లేనేలేదని, ఆఫ్రికా — ఆసియా రాజ్యాలకు తెలియచేసింది. ఇలా తెలియచేస్తూనే, చైనా, తనకు సమితిలో సభ్యత్వం లేదుకనుక సమితి సంఘాల విస్తరణకు తాను కట్టుబడనని, ముందర కాళ్ళకు బంధం వేసింది.

చైనా అనుసరించిన ఈ రెండు నాలుకల వైఖరివల్ల ఆఫ్రికా—ఆసియా రాజ్యాలకు రష్యా తాత్కాలికంగా దూరమైంది.

చైనా ఈ విధంగా ప్రవర్తించినట్లు రష్యా కావించిన ప్రకటనకు, దౌత్యపరిశీలకులు ప్రాధాన్యమిస్తున్నారు. రష్యా కావించిన ప్రకటనను ఖండిస్తూ తన అభిప్రాయాన్ని దురభిప్రాయం కలిగేటట్లుగా రష్యా వ్యాఖ్యానించి ప్రచారం చేస్తున్నదని చైనా ప్రకటించినదికాని, తన ప్రకటనలో, తన పూర్వ వైఖరినే, చైనా సమర్థించుకున్నది.

దేశంలో బొగ్గువుత్పత్తి లక్ష్యాన్ని అందుకొనే అవకాశం

శ్రీ పాయ్ వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 25:— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 690.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిచేయాలన్న లక్ష్యాన్ని అందుకోవడం సాధ్యం కాగలదని సింగరేణి గనుల కంపెనీ ఆధ్యక్షుడు శ్రీ యమ్. పి. పాయ్ అన్నారు.

సింగరేణి గనుల కంపెనీ 42 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, బొగ్గు ఉత్పత్తితోపాటు దేశంలో బొగ్గు వాడకం హెచ్చుగాని పక్షంలో బొగ్గు నిల్వలు పెరిగే ప్రమాదం కలదనిఅన్నారు.

బొగ్గు ఉత్పత్తి 1961—62 లో 560 లక్షల టన్నులనుండి 1962—63 నాటికి 640 లక్షల టన్నులకు పెరిగిందని, కాని ఇటీవల బొగ్గు వాడకం తగ్గినందున, నిల్వలు హెచ్చినవని పేర్కొన్నారు. ఇదిగాక డీసెల్ రైలు ఇంజన్లను, ఎలక్ట్రిక్ ఇంజన్లను ప్రవేశపెట్టడం కూడా బొగ్గు వాడకం తగ్గిపోవడానికి కారణాలలో ఒకటి అని శ్రీ పాయ్ పేర్కొన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అయిదు నెలలలోను దేశమంతటా 277.3 లక్షల టన్నుల బొగ్గు వుత్పత్తి అయినట్లు వివరాలు తెలుపుతున్నాయి. గతసంవత్సరం ఇదేకాలంలో 247.9 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

సింగరేణి గనులలో ఉత్పత్తి

సింగరేణి గనులలో 32లక్షలటన్నుల బొగ్గు ఈ సంవత్సరం ఉత్పత్తి అయినదని, గత సంవత్సరం 28.5లక్షల టన్నులుమాత్రమే ఉత్పత్తి కావడం జరిగిందని శ్రీ పాయ్ అన్నారు. గత 15 నెలలలోను 10.5 కోట్ల రూపాయల విలువగల బొగ్గు అమ్మకం జరిగింది.

తరుగు నిధి, పెట్టుబడిపై వడ్డీని మినహాయించగా 1.11 కోట్ల రూపాయల నికరలాభం వచ్చింది. ఇందులో 50.5 లక్షల రూపాయలను పన్నులకు, అభివృద్ధి రిజర్వుకు 19.72 లక్షల రూపాయలను, రిజర్వునిధికి 19 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. తరువాత ప్రతివాటాకు 75 నయాపైసలనంతున డివిడెండును యివ్వడం జరిగింది.

సింహళంలో పాక్‌ప్రచారం

ఇండియా హైకమిషనర్ శ్రీ కపూర్ ప్రకటన

కొలంబో, డిసెంబరు 25:— ఇటీవల పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ సింహళం వచ్చినప్పుడు, ఇండియా హైకమిషనర్ కార్యాలయం కార్యకలాపాలపై సింహళ ప్రభుత్వం ఆంక్షవిధించినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు నిరాధారమైనవని సింహళంలో ఇండియన్‌కమిషనర్ శ్రీకపూర్ నిన్నస్పష్టీకరించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంటు పర్యటన సందర్భంగా సింహళంలో భారతదేశ వ్యతిరేక ప్రచారానికి పాక్ విదేశాంగమంత్రిత్వశాఖ శతవిధాల ప్రయత్నించి పెక్కు ప్రకటనలు కావించినప్పటికీ, సింహళ ప్రభుత్వ అతిథిగావుంటున్న శ్రీఅయూబ్‌ఖాన్ పర్యటన ముగిసేవరకు సింహళంలోని భారత హైకమిషనర్ కార్యాలయం నిగ్రహం వహించి, పాక్‌ప్రభుత్వ విద్వేష ప్రచారప్రకటనలకు సమాధాన మియ్యరాదని, ఈ విధంగా దౌత్య మర్యాదలను పాటించామని శ్రీ కపూర్ స్పష్టీకరించారు.

సింహళం విదేశాంగమంత్రిత్వశాఖ తనను పిలిపించి, ''అసంతృప్తిని'' తెలియచేసినట్లుగా కొన్నిపత్రికలు ప్రకటించిన వార్తలపట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు. సింహళ విదేశాంగశాఖ తనను ఎన్నడూ పిలిపించలేదని, ఈ వార్త కేవలం అసత్యమని ఆయన ఖండించారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలమధ్య ఒప్పందం

బ్రసెల్స్, డిసెంబరు 25:— వ్యవసాయ వస్తువుల విషయంలో సమష్టి విధానాన్ని ఆచరణలో పెట్టడానికి యూరప్ ఉమ్మడి మార్కెట్‌కు చెందిన ఆరుదేశాల మంత్రుల మధ్య నిన్న ఇక్కడ పూర్తి అంగీకారం కుదిరింది. వ్యవసాయ, పారిశ్రామిక వస్తువులపై వాణిజ్య సుంకాలకు సంబంధించి త్వరలో జరుగనున్న 'కెన్నెడీ రౌండ్' సంభాషణలలో సమష్టి విధానాన్ని అనుసరించడానికి కూడా వీరు అంగీకరించారు.

చిట్టచివరి క్షణంలో కుదిరిన ఈ ఒప్పందం ఫలితంగా ఉమ్మడి మార్కెట్ పెద్ద గండం నుంచి బైటపడి దాని అస్తిత్వాన్ని అది రక్షించుకొనగలిగింది.

ఇది అత్యంత ప్రధానమైన విజయమని, దీనిఫలితంగా బ్రిటన్ బహిష్కరణ తర్వాత ఈ యేడాది ఆరంభంలో ఉమ్మడి మార్కెట్‌కు సంభవించిన నష్టంనుంచి తిరిగి అది కోలుకొనగలిగిందని సమావేశంలో పాల్గొన్న మంత్రులు అన్నారు.

బ్యాంక్ ఆఫ్ నాగపూర్ మాజీ చైర్మన్ అరెస్టు : బెయిలుమీద విడుదల

నాగపూర్, డిసెంబరు 25:— విదర్భకు చెందిన సేట్ నర్సింగ్‌దాస్ మోర్, సేట్ దుర్గాప్రసాద్ అస్రాఫ్ అనే ఇరువురు పారిశ్రామికులను, ఇదివరకు బ్యాంక్ ఆఫ్ నాగపూర్‌కు జనరల్ మేనేజరుగా పనిచేసిన శ్రీ ఎన్. ఎస్. ఖూత్‌ను మహారాష్ట్ర పోలీసులు భారత శిక్షాస్మృతిలోని 409, 34 సెక్షన్‌ల క్రింద నిన్న అరెస్టు చేశారు.

ఆతర్వాత వారిని ఒక మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు. మేజిస్ట్రేటు వారిని బెయిలు మీద విడుదలచేశారు.

రిజర్వుబ్యాంకు అనుమతి లేకుండా పై వ్యాపారస్థులు బ్యాంక్ ఆఫ్ నాగపూర్‌నుండి వాడుకున్నారని ఆరోపించబడింది. అప్పుడు సేట్ నర్సింగ్‌దాస్ మోర్ బ్యాంకు అధ్యక్షుడుగా వుండేవారు. సేట్ దుర్గాప్రసాద్ ఒక డైరెక్టరుగా వుండేవారు. ఇప్పుడు ఈ బ్యాంకు బ్యాంకుఆఫ్ మహారాష్ట్రతోవిలీనంచేయబడింది.

ప్లాస్టిక్స్ సంస్థకు ఎగుమతి దిగుమతులబ్యాంకు ఋణం

వాషింగ్టన్, డిసెంబర్ 25:— కెమికల్స్ అండ్ ప్లాస్టిక్స్ లిమిటెడ్ ఆఫ్ ఇండియా సంస్థకు వాషింగ్టన్‌లోని ఎక్స్‌పోర్టు ఇంపోర్టుబ్యాంకి 31 లక్షలడాలర్ల ఋణసహాయం చేస్తున్నది.

రెండు కొత్తప్లాస్టిక్‌ఫ్యాక్టరీల ఏర్పాటుకు అవసరమైన యంత్రాలను, సాంకేతికనిపుణులను అమెరికానుంచి సమకూర్చుకొనడానికి ఈ ఋణం వినియోగించబడగలదు.

డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీ ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి :
Indian Homoeopathic College
(A.P.V.) Jullundur City.

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టరు

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, కొండెన్సర్లు గ్యారంటీ. జపాను తయారీ.



ఇప్పుడు ప్రకారం ఎక్కడ వైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్పష్టంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి సిద్ధంగా పంపబడును. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. అనువైనది, అందమైనది. తేలికైనది. పర్సువలెనే మాదిరి చిన్నదైనది. 3 సం. ల గ్యారంటీ. డీలక్స్ రకం నం. AM 55 - వెల: రు. 45/50. వి. పి. పి. ఛార్జీలు రు. 4. రేడియోకు లెదర్‌కేసు రు. 5.
INDOJAP ARTS (A-49)
P.O. Box 1248 DELHI-6.

చిట్ టెండరు నోటీసు

దిగువ పనికి సీల్డు టెండర్లు విశాఖపట్టణము—2, ఫ్లడ్స్ అండ్ ప్రాజెక్ట్సు సర్కిల్, సూపరింటెండింగ్ యింజనీరుచే 20—1—64 సా. 4 గం. వరకు, కంట్రాక్టర్లనుంచి తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గం. కు. హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షమున తెరువబడును.

దిగువ పట్ వర్కుకు టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు సేల్సుటాక్సుతోసహా రు. 10—20 న. పై. చెల్లించి దరఖాస్తుమీద 2—1—64 నుండి 18—1—64 వరకు (రెండు రోజులు సహా) ఆఫీసు వేళలలో, సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసు మేనేజరు నుంచి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లకు 18—1—64 తేదీ తరువాత చేరు దరఖాస్తులు పరిశీలింపబడవు.

1. విశాఖపట్నంజిల్లా ఎస్. కోట తాలూకా, తాటిపూడి వద్ద గోస్తనీ డాం. ఎల్. ఎస్. 1800' నుంచి 2000' కు ఒక రెగ్యులేటర్ నిర్మాణము,

పట్‌వర్కు— గట్టిగ్రానైట్ గరుకురాళ్ళు తెచ్చి సప్లయి చేయుట.

ధరావతుసొమ్ము డిపాజిట్టు. రు. 7,250—

పూర్తిచేయవలసిన కాలం —3 నెలలు.

కంట్రాక్టు స్వభావము — కే. 2.

షరా:— టెండరు షెడ్యూల్సు ఖరీదుక్రింద ఒకసారి చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

డి. సత్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
ఫ్లడ్స్ అండ్ ప్రాజెక్ట్సు సర్కిల్,
విశాఖపట్నం—2.

Ad. 1918|63—1

దక్షిణ రైల్వే

ప్రకటన

సీజన్ టికెట్లు ముందుగ జారీచేయుట

సీజన్ టికెట్లు కలిగియున్నవారి సౌకర్యార్థము వాటిని వాటి అమలు తేదీకి మూడు దినములు ముందుగ జారీచేయుటకు నిర్ణయింపబడినది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆంధ్రప్రదేశ్

టెండరు ప్రకటన

ఆగస్టు 13 మరియు 17 వ తేదీ, 1963 వ సం. మున ప్రకటించబడిన ఈ ఆఫీసు టెండరు నోటీసులో ఉదాహరించబడిన తేదీలు, టెండరు డాక్యుమెంట్లు ఇచ్చుట మరియు తీసికొనుటకు ఈ క్రింది విధముగా పొడిగించబడినవి.

1. పనివివరము: ఉన్నలు వద్ద, చై. 154.00 వద్ద హెడ్ రెగ్యులేటరు నిర్మాణము.
2. పని పూర్తిచేయవలసిన కాలము : 18 మాసములు.
3. ధరావతు రొక్కము $2\frac{1}{2}$% చొ. రూ. 89,875—
4. కంట్రాక్టు పద్ధతి: లమ్‌సం.
5. టెండరు పత్రములు ఇచ్చుటకై పొడిగింపబడిన తేదీ. 27—8—1963 నుండి 3—1—1964.
6. టెండర్లు తీసుకొనుటకై పొడిగింపబడిన చివరి తేదీ. 12—9—1963 నుండి 18—1—1964.

టెండర్లు 18—1—1964 తేదీ మధ్యాహ్నము 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4 గం. కు తెరువబడును.

(సం) ఆర్. జి. బోర్‌గాంకర్,
సూపరింటెండింగ్ యింజనీర్.
నాగార్జునసాగర్ ఎడమకాలువ, మిర్యాలగూడ, ఆం. ప్ర.

చిట్ టెండరు నోటీసు - తేది పొడిగింపు

ఈ దిగువ పేర్కొనబడిన పనికొరకు టెండర్లు తీసికొనబడు తుది తేదీని 3—12—63 నుండి 4—1—1964 వరకు పొడిగింపబడినది. కాబట్టి టెండర్ ఫారములు మొదలగు డాక్యుమెంట్లు 28—12—1963 నుండి 3—1—1964 వరకు అమ్మబడును.

తదితర విషయములు, నిబంధనలు పూర్వపు చిట్ టెండర్ నోటీసు ప్రకారముగా నుండగలవు.

పని వివరములు	కంట్రాక్టుసొమ్ము పద్ధతి	ధరావతు సొమ్ము	టెండర్ ఫార ముల ఖరీదు	పనిపూర్తిచేయు టకు గడువు
ములుగు తాలూకా వరంగల్‌జిల్లా రంగాపూర్ గ్రామము సమీపమున— దయ్యము వాగుకు ఆనకట్ట నిర్మించుట	రూ. 3,86,000— లంప్‌సమ్	రూ. 9,650—	రూ. 20—40	ఒక సంవత్సరము

ఇ. జి. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి., వరంగల్ సర్కిల్.



వివాహమైన తరువాత పుట్టిల్లు విడిచి అత్తవారింటికి వెళ్ళడం ఆడపిల్లలకు తప్పదు. అంతవరకు ఆ యింట్లో—పుట్టినింట్లో—అనుభవించిన ఆశ్రయం, రక్షణలను వదలిపెట్టి ఆమె దూరంగా వెళ్ళడం అదే ప్రథమం.

అత్తవారింట్లో ఆమెను ఆదుకునేవారున్నారా? భర్త యిచ్చే రక్షణలో ఆమె భవిష్యత్తేమిటి? ఆవేదనతో ఆవలి గుమ్మంలో అడుగుపెట్టే కూతుర్ని కన్నీరు కార్చే కన్నతల్లి ఓదారుస్తుంది. ''ఆనాడు నేనూ అంతులేని ఆవేదన అనుభవించాను. ఈ అప్పగింతల సమయం ఆసన్నమవుతోందని నీవు పుట్టినప్పుడే అనుకొన్నాం. అందుకొరకే పథకాలు వేశాం. ధానివల్లనే ఈ వివాహం జరగడం సాధ్యమైంది. అదే నీ పెళ్ళి ఖర్చులకొరకు తీసుకున్న జీవిత భీమా పట్టా. ఇందులోను అందులోను అన్నిటిలోను పొదుపుచేస్తూ వచ్చాను. అదే కొద్దిగా మీ నాన్నగార్కి చేయూతనిచ్చింది''.

అవును - జీవిత భీమాలో రెండు ఆశయాలు ఇమిడివున్నాయి కుటుంబాన్ని, మీ భవిష్యత్తును కాపాడుతుంది. వివాహ ఖర్చులు, చదువు ఖర్చు మొదలగు అనేకమైన మీ బాధ్యతల్ని అదే వహిస్తుంది. తగిన విధంగా పథకంవేస్తే జీవిత భీమా తప్పనిసరి.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

EP-LIC-52-37

నిన్నా - నేడూ



శ్రీశైలం ప్రాజెక్టు సర్వేపని

కర్నూలు జనజీవనం-3

బంగారంపండేనేల బహుళంగా కలది కర్నూలు ప్రాంతంకదా! అందుతో వ్యవసాయం అక్కడి ప్రధాన వ్యాపకం కావడంలో ఆశ్చర్యం లేదు. అందుకుతోడు జలాధారాలుకూడా హెచ్చే వి.

ఒక్క మార్కాపురం ప్రాంతం, ఇటు ద్రోణాచలం ప్రాంతం అలాంటి సౌభాగ్యానికి నోచుకోలేదు.

ఎన్నడో ఏర్పడిన కర్నూలు—కడప కాలువ ఈ జిల్లాలో అధికప్రాంతానికి నీటివసరు చేకూరుస్తున్నది. సుంకేసులదగ్గర ఎన్నడో కేవలం తుంగభద్రకొక చిన్న ఆనకట్టకట్టి, అటు కాలువ త్రవ్వడంతో ఈ ఆధారం బాగాఏర్పడింది.

తొలిరోజులలో ఈ నీరుపారే అవకాశంఉన్న ప్రాంతాలలో కూడా అనేక కారణాలు చెప్పూ, ఏవో అనుమానాలతో, ఆధునికదృష్టిలేదురతలో ఎలాగయితేనేం చేలకు నీరుపెట్టుకొని మాగాణి చేసుకొనకకొండా, చాలామంది రైతులు ఈ నీటిని అంతగా వినియోగించుకొనకుండా ఉండిపోయారు.

మామూలుగానే రైతు ఏ దేశంలోనైనాసరే కొన్నకొత్తపద్ధతులం టేవెనుకంజవేస్తుంటాడు. ఏదో అనాదిగా వస్తున్న పద్ధతులను మించి ఎవరు మాత్రం ఏం పొడవబోతారని వారిఅభిప్రాయం.

అంతేకాక, ఏ కొత్త చదువులో చదువుకొని, ఏనాడూ పొలమెరుగని ఈ చిన్నవాండ్లేమి ? సేద్యపద్యాలగూర్చి సలహాలివ్వడమేమిటి ? అని వారి ఆశ్చర్యం.

కొన్నికొన్ని, అంతఆ ప్రత్యేకప్రాంత స్వరూపస్వభావా లెరుగక ఇచ్చిన సూచనలు వమ్ముకావడం ఎక్కడో ఒకటూ రెంటూజరిగినా, అదే వీటి ఫలితమంతా అని వారిభావన.

ఈ అన్నికారణాలవల్లా, మరికొన్ని అనుమానాలవల్లా వారు త్వరగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆమోదించలేరు.

ఏమయినా కొంత ఎదుట ప్రత్యక్షంగా ఫలితంకావవస్తున్నప్పుడుమాత్రం వారా సంగతిని గ్రహించిన వెంటనే ఆ దారిలోపడి నడవడానికి మాత్రం అంతగా వెనుకాడబోరన్నదిమటుకు నిజం.

అదే అక్కడా జరిగినది, జరుగుతున్నది.

సర్కారు జిల్లాలనుంచీ, ఇతర ప్రాంతాలనుంచీ కొందరు భూస్వాములక్కడ భూములు కొన్నారు. ఈ కాలువక్రింద అంతగా పనికిరాని నేల కాదని అక్కడివారందరూ భావించి అతితక్కువ ఖరీదుకే ఇచ్చినవానినే వారు తీసుకున్నారు.

ఆధునికపరికరాలద్వారా, అతిప్రయత్నం ద్వారా, అనన్యకృషిద్వారా, మంచివిత్తనాలద్వారా, కావలసినన్ని ఎరువులు వేయడంద్వారా, కొన్నికొన్ని కొత్తమందుమాకులతో తెగుళ్ళను నివారించుకొనడంద్వారా వారెంతో జతనంచేసి ఆ పాడు నేలలోనే పంట బాగా పండించుకొనసాగినారు.

అలా అక్కడక్కడా కాదు, చాలాచోట్ల కర్నూలు—కడప కాలువక్రింద మహారాభారం నుంచీ వచ్చిచేరిన అనేకవ్యవసాయదారుల పూళ్ళు పూళ్లే రాజేంద్రనగరమని, భాగ్యనగరమని, బాపూజీనగరమని కొత్తకొత్తపేర్లతో వానిలో వెలసినవి.

ఇవన్నీ చూచేసరికి అంత పనికిమాలిన పాలలతోనే ఎక్కడినుంచోవచ్చినవాళ్లే అంతగా పండిస్తుంటే మనమేనా అంతచేతగానివార మన్న భావం అక్కడి రైతులలో సహజంగా మొలకెత్తింది.

ఇక అందరూ ఆధునికవ్యవసాయం బాగా కష్టించి అహోరాత్రాలూ అందుకై శ్రమించి చేయసాగినారు.

ఇందుతో ఆ కాలువపొడవునా వెడుతుంటే కలమభూములెన్నో కనులపండువుగా కమ్మని వాసనలను గుబాళించే గాలులతో స్వాగతమిస్తూ పుష్కలరించినవి.

ఇలాగే ఆ తర్వాత ఏర్పడిన తుంగభద్రకాలువ మూలంగానూ అటు ఆదోని వగైరా ప్రాంత భూములు కలకలలాడుతూమా కళ్ళు మిరుమిట్లు గొల్పినవి.

ఈ కాలువక్రింద ఎంతవరకు తిరికా వీలున్నదో అంతా మాగాణమయిపోతున్నది. మునుపు పంతు మాగాణి, మిగతా ఒకరారు మాగాణి, ఒక కారు కుష్కీగా వుండే నేలా అని వీర్పరుచుకున్నారు. 9,000 ఎకరాలు నీరుపట్టేనది. 17,000 ఎకరాలదాకా విస్తరింపవీలున్నది. 36,000 ఎకరాలనేలతరి. 1,80,000ఎకరాలు అటుకొంతా ఇటుకొంతా వుండే నేల. ఇందులో 65 వేల ఎకరాలు రేగడి. మిగతా ఎర్రనేలా అదీ కలిసిన నేల.

ఇక్కడ కొన్నిఇబ్బందుల నక్కడి భూస్వాములు వెల్లడించినారు. తమకు అవసరంలేని కాలంలో కొంతనీ రివ్వడంకంటె మిగతాప్పుడు ఇచ్చేట్టు మార్పు కొంతకావాలని వారి అభిప్రాయం. అదేకాక మరికొన్ని ఇబ్బందులూ ఉన్నవని వివరించారు.

వీటన్నింటినీ పరిశీలించి ఈ విషయంలో ఏదో ఒకనిర్ణయం చేసేతలంపుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందుకు చెందిన మంత్రులూ, రైతులూ, అధికారులూ కలిసి చర్చించాలని అన్నట్టు తెలిసింది. ఈ వ్యాసం ప్రచురితమయ్యే సరికి అదేదో తేలినా తేలవచ్చునేమో.

కంభం చెఱువు

మరి ఇవికాక చాలాకాలంగానున్న కంభంచెరువు లాంటి పెద్ద చెరువులూ ఇక్కడ వున్నవి. ఆ చెరువును శ్రీకృష్ణదేవరాయల దేవేరి కట్టించిన దంటారు. చుట్టూ కొండలూ నడుమనడుమా కొన్ని గుట్టలూ — ఆ కొండకూ ఈ కొండకూ మధ్య కాస్తసందుంటే అక్కడోకట్ట వేసుకుంటూ ఎక్కడికక్కడ కట్టకట్టుకొని వచ్చి ఈ గొప్పచెరువును నిర్మించారు.

శ్రీశైలం ప్రాజెక్టు పనివారు

పన్నెండువేల ఎకరాలదాకా ఆయకట్టుగల దీ మహాసరోవరం. ఇది పూర్తిగా నిండడం అబ్బురమే ననుకోండి. ఈసారిమటుకు బాగా నిండిపోయినట్లే లెక్క. ఇలాంటిదే ఆత్మకూరుకావల శ్రీశైలందారిలో వున్న మరో పెద్ద చెరువు, చిన్నచిన్నవి చాలా వున్నవి.

ఇలాంటివన్నీకాక బావులూ అవీ చాలానేవున్నవి.

ఈ జిల్లాలో 190 పూళ్ళకే విద్యుచ్ఛక్తి వచ్చింది. వీనిలోనూ కొన్నిచోట్లనే సేద్యానికి బావులకు విద్యుద్యంత్రాలుంచి పనిచేయిస్తున్నారు. మొత్తం పెట్రోలుతోనడిచేవైనా, విద్యుత్తుతోనడిచేవైనా 917 యంత్రాలు సేద్యపాద్యాలకు నీళ్ళుతోడుతున్నవి.

ఈ విద్యుచ్ఛక్తే పూర్తిగావస్తే తప్పమరొక విధంగా ఏ పెద్ద జలాధారమూ లేని తావులూ వున్నవి. గిద్దలూరులాంటిచోట్ల విద్యుచ్ఛక్తి రావడం ఒక్కటే తమ ఈ సమస్యను పరిష్కరించగలదని అక్కడివా రన్నారు.

మరి ఒకప్పుడు పూర్తిగానీటితోనిండిపోయి, వట్టి అడుసుగాతుంగా తుమ్మగా వుండిపోయిన ప్రాంతాన్ని ఆ జలాన్ని పారిపోయేట్టుచేసి ఒక సుక్షేత్రం ఏర్పరచడం తంగడంచాలో చూచాను.

తంగేడులంచె—తంగడంచా అయిందని — అక్కడివా రన్నారు. ఏదో చిత్రంగానే వున్నదీ పేరు.

1520 ఎకరాల నేంగల ఇచ్చోట విత్తనాల క్షేత్రం ఏర్పరచారు. ఇందులో 520 ఎకరాలు ''నేషనల్ సీడ్స్ కార్పొరేషన్'' వారికి అప్పగించారు. ఇందులో అమెరికావారి సహాయంతో మంచిరకం మొక్కజొన్న విత్తనాలు ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం జరుగుతున్నది.

మిగతాదానిలో 320 ఎకరాలనేల బుల్డోజర్లు లాంటివాటితో చదునుచేసి సాగుకు తెచ్చారు. ఇందులో కొర్ర, పత్తి, ఆముదాలు, మొట్టవరి, ఉలవ, జొన్న ఇత్యాదులు వేశారు.

బొత్తిగా పనికిమాలి కేవలం బురదగుంటగా ఉన్న నేలలోనీరంతా పోవడానికి కడపా—కర్నూలు కాలువక్రింద ఒక ''టనల్'' సొరంగంలాంటిది త్రవ్వి, ఆ నీరంతా పారిపోజేస్తున్నారు.

త్వరలోనే ఇదొక సుక్షేత్రం కావచ్చును. దీని నెంత త్వరగా ఎంతబాగా వినియోగించగలిగితే అంత మంచి దనిపించింది.

ఎమ్మిగనూరుదగ్గర ఒక వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉన్నది.

తుంగభద్రకాలువక్రింద లక్షానలభైఎనిమిది వేల ఎకరాలు మాగాణికావాలనుకున్నారుగదా. అందులో 36వేలఎకరాలుపూర్తి వరి 1,12,000 ఎకరాలు మెట్ట—మాగాణి, 190 గ్రామాలు ఈ కాలువక్రిందికి వస్తున్నవి.

ఈ నేలలో 53% రేగడి. 19% ఎర్రనేల. మిగతాది అన్నీకలిసిననేల.

మరి ఈ నేలలకు తగినట్లు ఏమీ చెడకుండా ఏ పంటలు వేయాలి — వాళ్ళిచ్చే నీటికీ దానికీ సరిపడ సంటపెట్టాలి— ఇత్యాదులు సమస్యలైనవి. అప్పుడే ఈ పరిశోధనాక్షేత్రం(1955) ఏర్పరచారు—97 ఎకరాలనేల ఇది.

ఈ క్షేత్రం రకరకాలనేలా ఉన్నది. నీళ్ళు పెట్టి చూచేందుకు వీలున్నది.

వ్యవసాయంలో రకరకాల పరిశోధనలు ఇక్కడ చేస్తున్నారు. వరిలో జి.ఇ. బి.24 పంట పెడుతున్నారు.

ఇప్పుడిక్కడ ఈ పంట ఎక్కువ. కానీ ఇది కొన్తదీర్ఘకాలపుపంట. అలాకాక త్వరలో బాగా ఎండేరకాలకోసం పరిశోధిస్తున్నారు. ఎకెపి 2, పన్ఎల్ఒ 13 లాంటి వేవోనేసి చూస్తూ, జొన్న విత్తనం రకాలలోనూ చాలా పరిశోధనలు జరుగుతున్నవి.

లక్ష్మీపత్తి అనేరకం విరివిగా ఈ తావులలో చేస్తున్నారు. అంతకంటే మదరాను ఉగండా రకం పత్తి బాగా పెరుగగలదేమో పరిశోధిస్తున్నారు. ఎస్ ఎల్ అనేరకంప్రత్తి ఇక్కడ బాగా పెరగవచ్చంటున్నారు. దానికై చాలాప్రయత్నాలు సాగుతున్నవి.

ఇలా అనవరతం ఒకప్రక్క పరిశోధనలూ సాగుతున్నవి. వీటన్నింటిమూలంగా నేల నీరు పెడితే చెడిపోగలదేమో, కొన్నిపంటలే ఇక్కడ పండగలవేమో అనే భయాలు రానురాను తీరిపోవచ్చును.

ఇక్కడ రైతుబిడ్డలకు ఆధునిక వ్యవసాయంలో తరిబీదుకూడా ఇస్తున్నారు.

పశుక్షేత్రాలు

వ్యవసాయానికి అత్యవసరమైన పశుగణాభివృద్ధికై ఏర్పడిన క్షేత్రం ఒకటి బనవాసిలో ఉన్నది. ఆదవేనికి దగ్గర. 1956 లో దానిని ఏర్పరచారు.

ఇక్కడి స్థానిక పశుగణం జాతిని అభివృద్ధి పరచడం. పాలు ఎక్కువ ఇచ్చేవానినీ, బాగా దిట్టమైనవానినీ కూడా సిద్ధపరచడం.

ఇక్కడ మిగిలేపాలను పట్నంలో అమ్మడం వగైరా లిక్కడ చేస్తున్నారు.

చక్కని ప్రదేశం—కొండలూ, గుట్టలూ, వంకలూ, వాగులూ అన్నీ. 970 ఎకరాల అడవే వున్నది. ఇందులో 200 ఎకరాలు సాగుచేస్తున్నారు. అందులో 120 ఎకరాలు మెట్ట, 80 ఎకరాలు మాగాణి.

ముర్రాజాతివి 230 పశువు లిక్కడ వున్నవి. గొర్రెలూ అవీ వున్నవి. కోళ్ళ కేంద్రమూ ఒకటున్నది. అందులో 1,100 కో ళ్ళున్నవి.

మంచి పశువు లున్నవి.

పంటా అదీ కూడా బాగా పండిస్తున్నారు. గడ్డిగాదం కావలసినంత.

పోయిన నాలుగేళ్ళలో ఇక్కడ 192 ముర్రాలను, హెలికెరజాతివానిని 332 ను, గొర్రెలను 359ని, కోళ్ళను 3,470ని అమ్మారంటే బాగా జరుగుతున్న దన్నమాటే.

ఇంకా చాలా అభివృద్ధిపరచేందుకూ వీరు గట్టిప్రయత్నాలే చేస్తున్నారు. ఈ క్షేత్రాన్ని విద్యుద్వంతం కూడా చేయనున్నారు.

ఇలాగే కాస్త చిన్నదయినా మహానందిలోనూ ఒక పశుక్షేత్ర మున్నది. అందులోనూ మంచి మంచివే ఉన్నవి.

ఇవన్నింటిద్వారా స్థానిక పశుగణాభివృద్ధికూడా చక్కగాజరిగే అవకాశమున్నది.

శ్రీశైలం ప్రాజెక్టు

విద్యుదుత్పత్తికోసమే మొన్నమొన్న ప్రధాని నెహ్రూ శంకుస్థాపనచేసిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం ఆరంభమైనది. అక్కడి పనిపాటలు చూస్తేనే కడుపు నిండిపోతుంది.

చుట్టూ కొండలు. ఒక కొండకొమ్మున శ్రీమల్లికార్జునాలయం, అదే ప్రధాన శ్రీశైలక్షేత్రం. మరి దానికి దిగువ నేరుగా మెట్లమీద దిగితే నాలుగుమైళ్ళలో, రోడ్డుమీదపోతే 8 మైళ్ళలో పాతాళగంగ. అదే కృష్ణ.

నీలి జలధారలతో ఆ లోయలో ఏదో పాయలా, కాస్త పెద్దకాలువలా— నిండుగా — కృష్ణమ్మ పారుతున్నది. ఇక్కడే కట్టకట్టి విద్యుదుత్పత్తి ఆరంభించాలి.

ఇప్పుడు ఒకప్రక్కనే అంతదాకా బాటపనీ, సర్వేపనీ చకచకా సాగుతున్నది.

ఇక్కడే కొండతొలిచి ఒక టనల్ ముందు త్రవ్వుతారు. అందుకు ఆరంభం చేశారు. ఈ టనల్‌గుండా నీటిని మళ్ళించి ఈ తావున నిర్మాణంచేసి కట్టడాలు కడతారు.

పైనుంచి క్రిందికి చూచినా, క్రిందినుంచి పైకి చూచినా కళ్ళు తిరిగిపోతాయి.

ఈ ప్రాజెక్టుపని కోసమని వచ్చినవారికోసం పైన చక్కనిపేట ఒకటీ—ఒకటేం రెండు—అప్పుడే నిర్మించారు. కాస్త తెల్లచొక్కాలవారికి ఒకటీ, మామూలు పనివారికి ఇంకొకటీ.

చిక్కటిఅడవీ, చక్కటికొండలూ,లోయలూ ఇక్కడేమో ఆధునిక పట్టణం — అంతా ఇదేదో ఇంద్రజాలమహేంద్రజాలంలా కానవస్తున్నది.

ఇప్పుడు జరుగుతున్న పూపునుబట్టి మాస్తే చాలా త్వరగా పని పూర్తిఅయ్యేట్టున్నది. ఇది పూర్తిఅయి విద్యుదుత్పత్తి ఆరంభమయితే ఇక వ్యవసాయానికీ, పరిశ్రమలకూ కూడా చాలా దూరం కావలసినంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే వీలున్నది.

ఇందుకోసమే ఇక్కడివా రంతా ఎదురు చూస్తున్నారు. ఇదే ఈ ప్రాంతానికి తరణోపాయం కాగలదనడంలో సందేహంలేదు.

తోటలూ - దొడ్లూ

మరొకటి ఈ జిల్లాలో చక్కని పళ్ళతోటలున్నవి. అందుకై కొన్ని నర్సరీ లున్నవి. వాటి ఆధారంతో బాగా ఇదొక పరిశ్రమగా చేయను కూడా వచ్చును.

పాణ్యంలోని మాధవరావ్ నౌసరుల తోట నిజంగా నందన మేలా ఉంటుందో తెలియదు గానీ అలా వుందని కవిత్వధోరణిలో చెప్పవేయవచ్చును.

ఇక్కడ నలభైరకాల మామిడిపండ్లు పండిస్తున్నారు. వాని వానిని అంట్లుత్రొక్కి వివిధ ప్రాంతాలకూ పంపుతున్నారు.

అలాగే క్రొత్తక్రొత్త దేశీ విదేశీ ఫలపుష్పజాతు లెన్నింటినో పెట్టి, అందరకూ అందుబాటులోనికి తెస్తున్నారు. నలభై రకాల మందారలు, ఎన్నోరకాల రోజాలూ లవంగాలు, ఏలాలతలు వగైరాలెన్నెన్నో చూస్తూ పోతుంటే కాలం తెలిసిరానేలేదు.

1889 లో స్థాపితమైన దానిలో వరుసగా ఈ ప్రయోగాలు సాగుతూనే వున్నవి. కొన్ని విదేశ ప్రాంతాలలోతప్ప పెరుగవనే మొక్కలూ, చెట్లూ ఇక్కడపెట్టి బ్రదుకగలవని నిరూపిస్తున్నారు.

వీరి పళ్ళు భారత ప్రదర్శనాలలో తొలి బహుమతు లందుకొన్నవి.

ఇలాంటివెన్నో ఇక్కడ వున్నవి.

వీటన్నింటి ఆసరాతో చక్కని ఫలరసోత్పత్తి శాలను పెద్దకర్మాగారంగా ఏర్పరచవచ్చునేమో పరిశీలించి చూడవచ్చును.

వీరికి ఒక ''గ్రీన్‌రూమ్'' కావాలని, కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించడం కూడా జరిగినా ఎందుకో అదలా రానేలేదనీ, అందుకు పునాది పడనేలేదనీ విన్నప్పుడు కించగానే ఉండినది.

అఖిలభారత వ్యవసాయ పరిశోధనా కేంద్రంవారు ఇలాంటివి ఏ ప్రాంతంలోనున్నా తగిన సహాయ సంపత్తినీ, తగినంత ప్రాచుర్యాన్నీ సమకూర్చడం తమవిధిగా భావించాలి మరి!

ఇలా అన్నిరకాల చీనీజాతులూ చాలాతావులలో ఈ జిల్లాలో పెంచుతున్నారు. మంచితోటలు త్వరలో వచ్చుగా చాలాప్రాంతాలలో కనులపండువొనర్చగలవని తోస్తున్నది.

ఇలా వ్యవసాయం బాగా విస్తరిస్తున్న ఈ జిల్లా ఎంతో అభివృద్ధిని సాధించినది, ఈ రంగంలో ఇంకా సాధించనున్నది అని మాత్రం గట్టిగా చెప్పవచ్చును.

—విద్వాన్ విశ్వం



సుంకేసుల ఆనకట్ట

విద్యుచ్ఛక్తి అక్రమ వాడకం

మోసగాళ్లను పట్టి యివ్వాలని బోర్డు ఛైర్మన్ విజ్ఞప్తి

రాజమండ్రి, డిసెంబర్ 24:— తూర్పుగోదావరిజిల్లా నేషనల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కార్మికుల సమావేశం నిన్న శ్రీ వీరేశలింగం పురమందిరంలో రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు శ్రీ ముట్నూరి సోమసుందరం అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర యూనియన్ కార్యదర్శి శ్రీ మంచిరాజు పాపారావు స్వాగతం చెప్పారు. శ్రీ జే. వి. నరసింగరావు (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్) శ్రీ టి. ఎల్. స్వామి(సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆపరేషన్) శ్రీ టి. కనకరాజు (రాజమండ్రి డివిజనల్ ఇంజనీరు) ప్రభృతులు కూడా వచ్చారు.

శ్రీ ఎం. వి. సోమసుందరం యూనియన్ తరపున శ్రీ నరసింగరావుకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

శ్రీ నరసింగరావు జవాబిస్తూ, ''సిబ్బంది సర్వీసెస్ త్వరలోనే బోర్డుకు ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేస్తుండని వెంటనే సర్వీస్ నియమాలలో అభివృద్ధి,మెరుగుకనబడుతుందని కార్మిక బీమా పథకం ఎలక్ట్రిసిటీ పనివారలకు కూడా వర్తింప చెయ్యటానికి ఏర్పాట్లు పూర్తి అయాయని అన్నారు. సంవత్సరం మధ్యంలో బదిలీలు జరగటంవల్లసిబ్బంది పిల్లలచదువులలో విఘ్నం వస్తున్నదని గుర్తించి సంవత్సరం మధ్యంలో ఎవరినీ బదిలీ చెయ్యవద్దని అధికార్లను బోర్డు ఆదేశించినా ఏ జిల్లా పనివారలను ఆ జిల్లాలోనే ఉంచటానికి నిర్ణయం జరిగిందనీ కూడ అన్నారు. ఎలక్ట్రికల్ సిబ్బంది ఉపయోగించుకునే విద్యుచ్ఛక్తికి తక్కువ రేటు పుచ్చుకోబడకలదనీ, అన్నారు. తెలంగాణా, ఆంధ్ర అనే భేదం లేకుండా ఏకదృష్టితో అన్ని సమస్యలను పరిష్కరించగలవమనీ పనివారలకు ప్రతిదినమూ సంభవించే సమస్యలు స్థానికోద్యోగులే పరిష్కరింపవచ్చుననీ ఏకారణంవల్లనైనా అవి పరిష్కృతంగా ఉన్న సమస్యలను బోర్డు దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తామనీ శ్రీ నరసింగరావు వక్కాణించారు.

తూర్పు — పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రత్యేకించి దొంగతనంగా డబ్బు చెల్లించనక్కర్లేకుండా విద్యుచ్ఛక్తి వాడకం విరివిగా జరుగుతున్నట్లు తనకు అనేక రిపోర్టులు వచ్చినవని ఆయన అన్నారు. కొందరు స్థానికోద్యోగులసహకారంతోనే ఇలాచాలామంది చేస్తున్నారని అలాంటి అవినీతికి పాల్పడే ఉద్యోగులను పట్టి అప్పచెప్పే కార్మికులకు ఉద్యోగరక్షణ ప్రమోషన్ల జీతంలో అభివృద్ధి, ప్రత్యేక బహుమతులు ఇవ్వగలవమనీ అన్నారు. కనక బోర్డుకు వచ్చే ఆదాయాన్ని రక్షిస్తూ కార్మికులు తోడ్పడితే జీతాలు పెరిగే అవకాశం బాగా వుండగలదని శ్రీ నరసింగరావు అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంచిరాజు పాపారావు ప్రసంగించారు. ఇటీవల ఉద్యోగాలనుంచి తొలగింపబడిన ఎలక్ట్రికల్ కార్మికులలో నూటికి 45 మందికి తిరిగి ఉద్యోగాలు వచ్చాయని వాటిని మళ్లీ 64 మార్చి నెలాఖరుతో అంతం కాకుండా కొనసాగించాలని ఆయన కోరారు. ఆపరేషన్ శాఖలో ఇప్పుడున్న పనిభారాన్ని తొలగించటానికి తీసికోబడిన ఇతర కార్మికులను వెంటనే నియమిస్తే పనిభారం సరిపోయి ప్రభుత్వ ఆదాయం కూడా పెరగవచ్చుని ఆయన విజ్ఞాపన చేశారు.

దొంగతనంగా అక్రమంగా విద్యుచ్ఛక్తిని వాడుకొనేవారికి సహాయపడుతున్న వారిని తమ సంఘానికి ప్రభుత్వం రక్షణ కలిగిస్తే ఇట్టే బయటపెట్టగలదని చెబుతూ ఆయన వందన సమర్పణ చేశారు.

శాస్త్రీయ పరికరాల స్థిరీకరణ

బందరులో మాథమాటికల్ సబ్‌కమిటీ సమావేశం

బందరు, డిసెంబరు 24:— ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూటు, ఢిల్లీ వారి ఆప్టికల్, (శాస్త్రీయగాజుఫలకాలు — సులోచనాలు కాదు) మాథమాటికల్ సబ్‌కమిటీ, 9 వ సమావేశము బందరులో జరగటం అపూర్వం.

బందరు ఆంధ్రాసైంటిఫిక్ కంపెనీ రిసెర్చి శాఖాధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారావు పై ఉపసంఘంలో సభ్యులుకాటంచేతను, యీ సంఘ అధ్యక్షుడు డా. సి. ఎస్. రావు (డిఫెన్సు రిసెర్చి డైరెక్టరు, డెహరాడూన్) ఆంధ్రులు కావటంచేతా, ఆంధ్రాసైంటిఫిక్ కంపెనీవారి ఆహ్వానాన్ని ఆతిథ్యాన్నీ స్వీకరించి, పై ఉపసంఘ సమావేశాలు, డిసెంబరు 16, 17 లలో సైంటిఫిక్ కంపెనీలోను, రెవరెండు పెల్హాం బంగళాలోనూ జరిపారు.

సమావేశాల అనంతరం కార్యదర్శి అందించిన వార్తాప్రతి ప్రకారం, దేశములో పరిశ్రమలకు సర్వేకు, యూనివర్సిటీ విద్యార్థుల రిసర్చికి పనికివచ్చే 16 రకాల శాస్త్రీయపరికరాలను యీ సమావేశంలో స్థిరీకరించారు. మరి మూడు పరికరాలను అభిప్రాయసేకరణనిమిత్తం విడుదల చేశారు.

20 మందికిపైగా దేశం నలుమూలలనుండి వచ్చిన శాస్త్రజ్ఞులు సైంటిఫిక్ కంపెనీలో జరుగుతూన్న పనిని సమీక్షించారు.

ఈ అదనును జారవిడువకుండా కంపెనీవారు ఆప్‌థల్మ్ (శాస్త్రీయగాజుఫలకాలు) మాథమాటికల్ ఇన్‌స్ట్రుమెంట్సు పై సెమినారును శాస్త్రపరికరాల ప్రదర్శనలో ఏర్పాటుచేశారు. డిసెంబరు 18 న జరిగిన యీ కార్యక్రమాన్ని శ్రీ వై. శివరామప్రసాద్, ఆరోగ్యశాఖామాత్యులు ప్రారంభించారు. దేశంలో జరుగుతూన్న, పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా, శాస్త్రీయపరికరాలు మేలురకంవి తయారు కావలసిన అవసరాన్ని గుర్తించి ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూటు చేస్తూన్న కృషిని అభినందించారు.

సమావేశానికి డా. ఎ ఎల్ నారాయణ, (వైస్‌ఛాన్సలర్)ఆంధ్రాయూనివర్సిటీ అధ్యక్షత వహించారు. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ స్థాపకులు స్వర్గీయ అయ్యగారి రామమూర్తికి శ్రద్ధాంజలి ఘటించి, అభివృద్ధికి కారకులైన శ్రీ చల్లపల్లిరాజా శ్రీ రమణాథబాబు ప్రభృతులను అభినందించారు.

జనరల్ మేనేజరు శ్రీ వై. ఎస్ నారాయణ, తనస్వాగతోపన్యాసంలో, కంపెనీ నిర్వహిస్తూన్న క్రమాభివృద్ధిని వివరించారు. శ్రీ పి వి సుబ్బారావు సందేశాలను చదివారు. సెమినారును డా. సి. ఎస్. రావు ఉపక్రమించారు. శ్రీయుతులు డా. సి. ఎస్. వెంకటేశన్, డా. బి రామకృష్ణారావు, పి.కె. కుట్టే, ఎ. రహమాన్ (ఉస్మానియా యూనివర్సిటీ), పి. వి. సుబ్బారావు, టి. ఉమామహేశ్వరరావు (ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ) డా. ఎస్. గోపాలకృష్ణమూర్తి (ప్రిన్సిపాలు నర్సాపూరు కాలేజి), డి. సీతాపతిరావు, ఎస్ కృష్ణస్వామిసెట్టి (ఆంధ్రా యూనివర్సిటీ), ముత్తుస్వామి, సుబ్రహ్మణ్యం (ఆంధ్రజాతీయకళాశాల) సెమినారులో పాల్గొన్నారు.

శ్రీ ఎ. ఎల్. నారాయణ ముగిస్తూ, ఒక్క వ్యక్తి 10, 12 ఆటోమాటిక్ యంత్రాలను నడుపగలిగే ఆధునికశాస్త్రం మనదేశంలో అమలు జరిగేసక్షంలో, మన జనాభాపై వచ్చే పరిణామా లనుగూర్చి శాస్త్రజ్ఞులు పరిశీలించాలన్నారు.

కైకలూరు తాలూకా కొరుకొల్లు కివారుపోచేశ్వరం గ్రామంలో శ్రీ విశ్వనాథ ఆదివారాయణ శాస్త్రిగారి యింటివద్ద డిసెంబర్ 18 న భక్తసమాజమువారు ఏకాహ కాలక్షేపం జరిపారు.



పొలాలమీద మీకు అధిక లాభం కావాలా?

అయితే మీకు కావలసిన ట్రాక్టర్ ఇదిగో — మాసీ-ఫెర్గూసన్ 1035 ఏ

నేడు ప్రపంచంలో ఇతర కంపెనీల ట్రాక్టర్లకన్న మాసీ-ఫెర్గూసన్ ట్రాక్టర్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇండియాలో అమ్ముడయ్యే ప్రతి రెండు ట్రాక్టర్లలో ఒకటి మాసీ-ఫెర్గూసన్ 1035. అది ఫెర్గూసన్ డెప్త్ కంట్రోల్ విధానంలో సమగ్రమైనది.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మాసీ-ఫెర్గూసన్ సంస్థ సహకారంతో ట్రాక్టర్స్ అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ వారిచే ఇండియాలో మద్రాసు నూతన ఫ్యాక్టరీలో నేడు మాసీ-ఫెర్గూసన్ 1035 ట్రాక్టరు తయారౌతూంది.

ఇతర వివరాలకు నేడే మాకు వ్రాయండి:

మెయిన్ డీలర్స్:
టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్
ప్రైవేట్ లిమిటెడ్, మదురై
బ్రాంచీలు: తిరుచిరాపల్లి - పుదుక్కోట్టై - తిరునల్వేలి - శేలం
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - సికింద్రాబాదు

TVS

MASSEY-FERGUSON

జాతి శ్రేయస్సుకు జనాభా పెరుగుదల నిరోధం

కుటుంబ నియంత్రణ ప్రయోజనాలనుగూర్చి పెక్కుచోట్ల ప్రచారసభలలో వివరణ

ఏలూరు, డిసెంబర్ 25:—ఇక్కడ కుటుంబ నియంత్రణోత్సవం గతవారం ఘనంగా జరుపబడింది. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరనుంచి మునిసిపల్ ఆఫీసువరకు వూరేగింపు జరుపబడింది. మునిసిపల్ ఆఫీసులో కుటుంబ నియంత్రణ ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది. ఈ ప్రదర్శనకు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎన్. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది.

సాయంకాలం హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో కుటుంబ నియంత్రణపై గోష్ఠి జరిగింది. సర్ సి. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (యం. యల్. సి.) గోష్ఠికి అధ్యక్షత వహించారు.

శ్రీ యం. రామకృష్ణారెడ్డి (లెక్చరర్) కుటుంబ నియంత్రణ ఆర్థిక ప్రయోజనం గురించి ముచ్చటించారు.

డాక్టర్ వి. వి. జి. తిలక్ ఆరోగ్యం దృష్ట్యా కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు. డాక్టర్ టి. నారాయణరెడ్డి కుటుంబ నియంత్రణ గూర్చి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. డాక్టర్ వి. నాగభూషణం కుటుంబ నియంత్రణ ఆచరణ యోగ్యతను గూర్చి మాట్లాడారు.

డాక్టర్ జి. వి. నాగభూషణం (జిల్లా ఆరోగ్య శాఖాధికారి) వందన సమర్పణ చేశారు.

జిల్లా హెల్త్ ఆఫీసరు, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ బి. ఎల్. కె. శాస్త్రి, డాక్టర్ దాసన్న, టి. వి. శివరావు కూడా మాట్లాడారు.

ఎ. డి. ఎమ్. ఓ. డాక్టర్ సోమయాజులు ధన్యవాద సమర్పణ చెప్పారు.

ఉదయం కుటుంబ నియంత్రణ ప్రచారక జీపు పట్టణంలో వూరేగించబడినది.

ఖమ్మంలో

కుటుంబ నియంత్రణ దినోత్సవం స్థానిక జిల్లాకేంద్ర ఆస్పత్రి ఆవరణలో గతవారం జయప్రదంగా జరుపబడింది. సభకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ మొహమ్మద్ గులాం గౌస్ స్వాగతం చెప్పారు.

శ్రీ గులాంగౌస్ తమ ప్రసంగంలో కుటుంబ నియంత్రణం ఈనాడు మన జాతీయ ప్రగతికి, ప్రజాభికాభ్యుదయానికి ఎంతో అవసరమని, అసంఖ్యాకంగా పెరిగిపోతపోన్న జనాభాను క్రమబద్ధం చేసుకోలేకపోతే, నవభారత పునర్నిర్మాణానికి మనం చేస్తున్న కృషి ఎన్నో అనివార్యమైన సంకట పరిస్థితుల్ని ఎదుర్కొనవలసిస్తుందని అన్నారు. సాధారణ కుటుంబీకులు అధికసంతాన కారణంగా అనారోగ్యంపాలై, తమ పిల్లలకు విద్య, వైద్య తదితర సౌకర్యాలను కలిగించుకోలేక విధివైపరీత్యానికి పరితపిస్తూ దుర్భరజీవితం గడపవలసిన దుస్థితి ఏర్పడుతున్నదని, ఇట్టి స్థితి దేశానికి క్షేమకరంకాదని మనం గుమనించాలని అన్నారు.

జిల్లా కుటుంబ నియంత్రణసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రాంకిశోర్ ప్రసంగిస్తూ జనాభా పెరుగుదల ఈనాటి జాతీయ సమస్యగా మనం అర్థం చేసుకోవాలన్నారు. మూఢ సంప్రదాయాలకు బద్ధులు కాకుండా అందరూ ఈ అవసరాన్ని గుర్తించి జాతీయ ప్రగతికి దోహదం చేస్తారని ఆశిస్తున్నానున్నారు.

శ్రీ హీరాలాల్ మోరియా తమ అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వం మనకు కల్పించిన సంతాన నిరోధక సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకొని జాతీయ సమగ్ర వికాసానికి దోహదంచేయ వలసినదిగా కోరుతున్నామన్నారు.

డాక్టర్ ఎస్. వి. సీతారామారావు, శాసనసభ్యులు శ్రీ కత్తుల శాంతయ్య, జిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ బి. పర్వతాలరావు ప్రసంగించారు.

హెల్త్ ఆఫీసర్ కృతజ్ఞత చెప్పారు. అనంతరం కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఫిలిం ప్రదర్శించారు.

కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా కేంద్ర ఆస్పత్రి భవనంలో స్థానిక పత్రికా విలేఖరులతో గోష్ఠి ఏర్పాటు చేయబడింది. నియంత్రణ పథకం, గ్రామ స్థాయిలో ఎలా ప్రవేశ పెట్టబోతున్నదీ, దీని ప్రచారావశ్యకతను గురించి జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ గులాం గౌస్, జిల్లా నియంత్రణసంఘ కార్యదర్శి శ్రీ రాంకిశోర్ విశదీకరించారు.

జిల్లా హెల్త్ ఆఫీసరు శ్రీ కె. ఆంజనేయశర్మ బ్లాకు లెవల్స్‌లో కూడా ఏర్పాటుచేయబడుతున్న దనీ, ఆయా దశలలో జరిగే ఈ నియంత్రణ ఆపరేషన్ల పద్ధతిని వివరంగా ప్రజలకు చెప్పి, అన్నివిధాల నిరపాయకరమైన ఈ విధానాన్ని అందరికీ ఉపయోగపడేటట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది.

కాకినాడలో

ఇక్కడి జనరల్ హాస్పిటల్‌లో కుటుంబ నియంత్రణోత్సవం గతవారం ఘనంగా జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ పి. ఎస్. రావు అధ్యక్షత వహించారు. ఉత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా ప్రారంభించారు. ఈ సందర్భంలో ఫిల్ము ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడినది.

డాక్టర్ సి. రాజేశ్వరి, డాక్టర్ యం. వల్లభరావు, శ్రీ ఆర్. ఎస్. ఆర్. ఆచార్య, శ్రీ ఫిలిప్ జాకబ్, శ్రీ సి. సింగయ్య, శ్రీ సి. మాధవశాయి, శ్రీ బాపిరాజు కుటుంబ నియంత్రణ విధానాలను గూర్చి ప్రసంగించారు.

డాక్టర్ వి. విశ్వనాథం వందన సమర్పణ చేశారు.

నెల్లూరులో

కుటుంబ నియంత్రణోత్సవం స్థానిక మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్త అధ్యక్షతను జరిగింది.

''కుటుంబం చిన్నదయిన కొద్దీ జీవితంలో వృద్ధిలోకి రావడానికి అవకాశాలు ఎక్కువ వుంటవి'' అనే భావం బహుళంగా నాటి కార్యక్రమంలో ప్రచారం చెయ్యబడింది.

మధ్యతరగతి ప్రజానీకానికి కుటుంబ నియంత్రణ మహోపకారమని చైర్మన్ సోదాహరణంగా చెప్పారు. వాసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవడానికి అందరూ ధైర్యంతో ముందుకు రావలసిందిగా ఆయన హితవుపలికారు.

డాక్టర్ జి. శేషారెడ్డి (జిల్లా ఆరోగ్య శాఖాధికారి), డాక్టర్ జి. రాధాకృష్ణారెడ్డి (జిల్లా మెడికల్ ఆఫీసర్), డాక్టర్ కె. దిలీప్ (మునిసిపల్ హెల్త్ ఆఫీసర్) కుటుంబ నియంత్రణవిధానం, ప్రయోజనం గూర్చి ప్రసంగించారు. కుమారి కె. వనజాక్షి (సంఘసేవకురాలు) కూడా ముచ్చటించారు.

బందరులో

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కృష్ణాజిల్లా శాఖఅధ్వర్యాన వారి 'డాక్టర్ గిరిహౌవ్'లో యుటీవల కుటుంబ నియంత్రణ దినోత్సవం జరిగింది. ఈ సెంటరులో కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ స్కీముక్రింద ఒక సంవత్సరంగా కుటుంబనియంత్రణ కేంద్రము నిర్వహింపబడుచున్నది. వాసెక్టమీ ఆపరేషన్‌లు చేయుటకు, యితర విధములైన సలహాల నిచ్చుటకు డాక్టర్ ఎ. అశ్వనీకుమార్, డాక్టర్ శ్రీమతి డి. లతాదేవి నియోగింపబడ్డారు.

ఫ్రైక సభకు డాక్టర్ కుప్పా వెంకట్రామశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ వేదాంతం రామచంద్రరావు (లెక్చరరు), శ్రీ నేతి నారాయణమూర్తి (అడ్వకేటు) ప్రజా దృక్పథాన్ని వివరించారు. డాక్టరు టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు (కార్యదర్శి) కుటుంబ నియంత్రణ కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని వివరించారు. డాక్టర్లు శ్రీమతి ఎం. వి. సీత, శ్రీమతి డి. లతాదేవి, కుమారి జయలక్ష్మి, శ్రీ దాలిపర్తి సుబ్బారావు, ఎ. అశ్వనీకుమార్, ఎం. ఎ. పద్మనాభరావు ప్రసంగించారు.

పొన్నెకల్లులో

మితిమీరిపోతున్న జనాభా పెరుగుదల నరికట్టుటకు కుటుంబ నియంత్రణ అమలుపరచడం ఛాలా అవసరమని ఆరోగ్య కేంద్రం అధ్వర్యాన, పొన్నెకల్లులో శ్రీమతి యస్. సువర్ణ (కుటుంబ నియంత్రణాధికారిణి) చెప్పారు. ఈ పథకాన్ని వాడవాడలా ప్రచారంచేసి జయప్రదం చేయాలని ఆమె సలహాలిచ్చారు.

డాక్టర్ వి. యల్. నరసింహం (మెడికల్ కాలేజి (గుంటూరు) డాక్టర్ శ్రీమతిమెట్ల రాజ, డాక్టర్ డేవిడ్ రాజ (హెల్త్ ఆఫీసరు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. (మ. వి.)

శ్రీకాకుళంలో

కుటుంబ నియంత్రణ దినోత్సవం — ప్రభుత్వ హాస్పిటల్‌లో కలెక్టర్ శ్రీ ఎన్. కె. మురళీధరరావు అధ్యక్షతను జరిగింది. డి. ఎమ్. ఓ. గంగాధరశాస్త్రి, డాక్టర్లు, నర్సులు సభకు హాజరైనారు.

కలెక్టర్ మాట్లాడుతూ పెరిగిపోతున్న జనాభాకు సరిగా తిండిపెట్టలేక పోతున్నాము. కాబట్టి జనాభా ఉత్పత్తిని అరికట్టడానికి భార్యా భర్తలు మార్గాలు అన్వేషించాలి. హెచ్చుమంది పిల్లలను కని— పిల్లలు — తల్లులు — బలహీనంగాఉండడంకంటె బలంగల పిల్లలను, పురిటికి పురిటికి మధ్య అయిదారేళ్ళ తేడాతో, కనుట్లయితే కుటుంబ నియంత్రణ పథకం విజయవంత మవుతుందన్నారు.

భారతీయ విద్యాభవన్ 17 వ స్నాతకోత్సవసందర్భంలో డిసెంబరు 22 న మాజీ కేంద్రమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ స్నాతకోపన్యాసం చేస్తున్న దృశ్యం. ఆయన ప్రక్కన భవన్ అధ్యక్షుడు శ్రీ కె. యం. మున్షీ ఆసీనులై వున్నారు

'కాంగ్రెస్ ప్రభుత్వ రథచక్రాలు ఉత్తర దక్షిణాయనాలు'

సిఫారసుల ప్రాబల్యం, లంచగొండితనం ప్రబలిపోతున్నవని శ్రీ వావిలాల విమర్శ

కాకినాడ, డిసెంబర్ 26:—

''కాంగ్రెస్ పరిపాలన రెండుచక్రాలమీద నడుస్తున్నది: ఒకటి ఉత్తరాయణం, మరొకటి దక్షిణాయనం. సిఫారసు ఉత్తరాలపై కాంగ్రెస్‌వారు తమకు కావలసిన పనులు నెరవేర్చుకొంటున్నదొకటి. దక్షిణలతో అవినీతిని, లంచగొండితనాన్ని స్థిరంగా నెలకొల్పుతున్నది మరొకటి'' అని శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మంగళవారమిక్కడ చెప్పగా సభికుల కరతాళ ధ్వనులు మిన్నుముట్టినవి.

సభ ఆర్యవైశ్య సత్రంలో జరిగింది. శ్రీ గోపాలకృష్ణయ్య తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు :

''ఆత్యయిక పరిస్థితి కారణంగా శాసన సభ్యుల వేతనాలను 150 రూపాయల నుంచి ముఖ్యమంత్రి 250 రూపాయలకు పెంచారు. ఆత్యయికపరిస్థితి కారణంగానే ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వం అదనపు భూమిశిస్తును రద్దుచేసింది.

''అసంగతమైన శాసనాలకు ప్రజలు గొర్రెలవలె వెర్రిబాగులయి తలఒగ్గితే ఏమీ ప్రయోజనంలేదు. అన్యాయం, నిరంకుశత్వం ఎటునుంచివచ్చినా ధైర్యసాహసాలతో ప్రతిఘటించి తీరవలసినదే''.

రైతుసంఘం యాజమాన్యాన ఏర్పాటు చెయ్యబడిన ఈ సభకు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ప్రకాశరావు అధ్యక్షతవహించారు.

శ్రీ ఆర్. వెంకటశివుడు (సంఘం కార్యదర్శి) సభికులకు స్వాగతం చెప్పారు. తమ సంఘానికి రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదని, రైతులకు కష్టనష్టాలు కలిగిస్తున్న ఆర్థిక విధానంతో సర్వసంబంధమూ కలదని ఆయన నుడివారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (యం. యల్. ఏ) ప్రసంగిస్తూ దేశంలోని ప్రముఖ పారిశ్రామికులు ప్రభుత్వం మెడలువంచి భూమిపై అదనపు పన్ను విధింపచేశారన్నారు. తమ చెప్పుచేతలలో పరిపాలన సాగేలాగ వారు ప్రభుత్వాన్ని లొంగదీశారన్నారు. పదిరూపాయలకంటె హెచ్చు రెవిన్యూ రాని చిన్నకమతాలపై శిస్తుపన్ను పూర్తిగా రద్దుచేయబడగలదని కాంగ్రెస్ మంత్రివర్గం మాట యిచ్చింది. కాని, నేడు వారన్నమాటను వారే కాదన్నేస్థితికి దిగజారారు. వారి మాటలు నీటిలో మూటలయినవి. 1960—61 సంవత్సరంలో ఆంధ్రలో భూమిరెవిన్యూ 651 లక్షల 52 వేలు. తెలంగాణాలో 278 లక్షల 16 వేలు. ఇప్పుడు ఆంధ్రలో 1,226 లక్షలు. తెలంగాణాలో 562 లక్షల 20 వేలరూపాయలు అని ఆయన తెలియజేశారు.

అఖిలపక్ష కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు :

''భూమిపై అదనపు పన్ను విధించనవసరం లేకుండానే ప్రణాళికా లక్ష్యాలను సాధించవచ్చు. బ్యాంకులను జాతీయం చెయ్యవచ్చు. విదేశ వ్యాపారంపై ఇండియా ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలు ఆర్జించగలదు. సోషలిస్టు సమాజ వ్యవస్థ స్థాపనకదా మన ప్రభుత్వలక్ష్యం! ఈ లక్ష్యంలేని బర్మా, సింహళం, ఈజిప్టు దేశాలలోనే ప్రభుత్వాలు బ్యాంకులను జాతీయం చేసినవి. ఇక మన ప్రభుత్వం అట్టిపనికెందుకు సందేహించాలి ? బ్యాంకులను జాతీయం చేసే పక్షంలో బ్యాంకర్లకు పరిహారమేమీ యివ్వరాదని కమ్యూనిస్టులు కూడా చెప్పడంలేదే!''

శ్రీ విశ్వనాథంకు రైతుసంఘం తరపున మాటవదహార్లు బహూకరింపబడినవి.

సత్యాగ్రహానికి అసంఖ్యాకంగా ప్రజలు సిద్ధపడవలసిందిగా వాయకులు ప్రబోధించారు.

మాచవరంలో ఉచిత వైద్యాలయం ప్రారంభోత్సవం

విజయవాడ, డిసెంబరు 24:— ధన్వంతరి ఉత్సవాలను పురస్కరించుకొని, ఇచట మాచవరంలో డాక్టర్ వై. వి. కొండలరావు ఆధ్వర్యమున కాశ్యపకుటీరం ఉచిత ఆయుర్వేద వైద్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. పేటలోని ప్రముఖులు హాజరైనసమావేశంలో ప్రసంగిస్తూ— డాక్టర్ కొండలరావు— దేవాలయం, వైద్యాలయం, విద్యాలయం—ఈ మూడు ఆలయాలు మన జాతి ధార్మిక జీవితవిధానానికి మూడు చిహ్నాలని, వీటిని సక్రమంగా నిర్వహించుకొన్నట్లయితే, జాతి సజీవంగాను, చైతన్యవంతంగానూ వుంటుందని చెబుతూ మాచవరంలో తాము ఈ వైద్యాలయాన్ని ప్రారంభించడం, బీదలకు ఉచితంగా వైద్యసదుపాయాలను కలుగజేయడానికేనని, తమ ఉద్యమంతో అందరూ సహకరించాలని కోరారు. ధన్వంతరిపూజ, వైద్య గోష్ఠి కూడా జరిగినవి.

సభలు-సమావేశాలు

నిడదవోలు — రాఘవ కళానిలయం చతుర్థ వార్షికోత్సవం 1964 జనవరి 1 వ తేదీన స్థానిక శ్రీ గోలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణయందు రాత్రి 7 గంటలకు జరుగుతుంది. సభకు రాజమండ్రి లలితకళానికేతన్ ప్రెసిడెంటు, నవభారతీ గురుకులం వ్యవస్థాపకులు అయిన శ్రీ తన్నీరు బుల్లెయ్య అధ్యక్షత వహిస్తారు. ప్రఖ్యాత చలనచిత్ర దర్శకులు శ్రీ బి. యన్. రెడ్డి బహూకరించిన ''బళ్ళారి రాఘవ'' ఛాయాచిత్రాన్ని ఆంధ్ర యూనివర్శిటీ స్టేజ్ డైరెక్టర్ నటరాజ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఆవిష్కరిస్తారు. సినిమా నేపథ్యగాయకులు శ్రీ యం. యస్. రామారావుకు సన్మానం జరుగుతుంది.

• • •

శ్రీ త్యాగరాజ వర్ధంత్యుత్సవాలు రామచంద్రపురంలోని ముచ్చుమిల్లి రోడ్డుదగ్గర జనవరి 4, 5 తేదీలలో జరుగుతవి.

• • •

ఆంధ్రప్రదేశ్ భట్టరాజసంఘం మహాజనసభలు ఈనెల 28, 29 తేదీలలో విజయవాడ కస్తూరిబాయ్ పేటలోని సిద్ధాశ్రమంలో జరుగుతవి.

గాయాలతో హాస్పటల్ లో చేర్చబడిన వంట మనిషి

ఏలూరు, డిసెంబరు 23:— లాలా బాలాజీ అనే అతను ఇటీవలదేహంకాలిన గాయాలతో యిక్కడ ప్రభుత్వ హాస్పటల్‌లో చేర్చబడ్డాడు.

బాలాజీ, రాజు అనేవారు యిక్కడి సి. ఆర్. ఆర్. కాలేజి కాంటిన్‌లో వంటపనివారు. వారిద్దరికీ వేడిడబ్బా వంటయింటిలోకి తీసుకువచ్చేపని ఎవరిదనే విషయమై వివాదం వచ్చిందట. వివాదం తీవ్ర వాక్కలహంగా మారి ఒకరినొకరు త్రోసుకోవడంవరకు వచ్చిందట. ఆసందర్భంలో బాలాజీ సలసల నేయి కాగుతున్న బాణలిపై పడ్డాడట.

టవున్ పోలీసువారు రాజుపై కేసు రిజిస్టర్ చేశారు.

భాగవతార్ కు సత్కారం

రాజమండ్రి, డిసెంబరు 23 :— కొత్తపేటలో శ్రీ కట్టా శరభయ్యాచారి భాగవతార్ వీరబ్రహ్మేంద్రస్వామి జీవితకథను హరికథా రూపంలోను 15 రోజులు చెప్పారు. శ్రీ రామేణ ఆదినారాయణ ఆయన ప్రజ్ఞను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. శ్రీ ఒంపోలు సత్యనారాయణ భాగవతార్ శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి 'కాలజ్ఞానం' పై ప్రసంగించారు.

తరువాత ఆ పేట భక్తులు హరికథా కాలక్షేపం చేసిన శ్రీ కట్టా శరభయాచారి భాగవతార్‌ను సత్కరించారు. శ్రీ రామేణ ఆదినారాయణ ప్రోత్సాహముతోనే ఈ హరికథాకాలక్షేపం జరిగింది

రాజభవనం వార్తలు

హైదరాబాద్, డిసెంబర్ 26:—ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్, హైదరాబాద్ మేయర్ శ్రీ జనార్దీలాల్‌గుప్త నిన్న ఉదయం ఇక్కడ గవర్నర్‌ను కలుసుకున్నారు.

రు 20 లక్షల ఖర్చుతో రోడ్ల నిర్మాణ పథకం

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తుచే సిద్ధం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 26:—తృతీయ ప్రణాళిక ఆఖరులోగా జిల్లాలోని ప్రతిగ్రామంలో కనీసం ఒక నూతివైనా నిర్మించడానికి జిల్లా పరిషత్తు నిర్ణయించింది.

రు. 20 లక్షల ఖర్చుతో రోడ్లనువేసే పథకాన్ని జిల్లా పరిషత్తు రూపొందించింది. 1964—65 లో చేపట్టే పనులకు, తెలంగాణ నిధులనంచి అదనపు సొమ్మును వినియోగిస్తారు.

కోటకొండనుంచి మరికల్—నారాయణపేట రోడ్డుకు ఆరుమైళ్ల రోడ్డును రు. 90 వేలతో వేయదలిచారు. ముస్తిపల్లి నుంచి కోటకొండను 'కాజ్ వే' వేయడానికి లక్షరూపాయలు కేటాయించారు.

రు. 60,000 ఖర్చుతో కల్వకుర్తి వద్ద ఆరుమైళ్ళ రోడ్డును నిర్మించదలిచారు.

నగర్‌కర్నూల్—కల్వకుర్తి రోడ్డుపై రు. 50,000ఖర్చుతో 'కాజ్ వే'కు కంకరవేయడం, నిర్మించడం జరుగుతుంది.

రెండులక్షల రూపాయలతో దాంపేట—లింగాల, రు. 50,000 ఖర్చుతో పాలెవెట్టిపల్లి—ఉప్పునూతల, రు. 70,000 ఖర్చులో చంద్రాయింపల్లి—ఇర్వెన్, రు. 50,000 ఖర్చుతో కోయిల్‌కొండ—సురారం రోడ్లను కూడా వేయదలిచారు.

రు. 53,000 ఖర్చుతో దేవరకద్ర బ్లాక్‌లో మూడురోడ్లు, రు. 30,000 లతో మక్తాల్ బ్లాక్‌లో ఒకరోడ్డు, రు. 50,000లతో వీపంగండ్ల బ్లాక్‌లో ఎనిమిదిమైళ్లరోడ్డువేస్తారు.

నగర్‌కర్నూల్—పెద్దకర్నూల్, మూలపల్లి—యార్లదిన్ని రోడ్లు వేయదలిచారు.

క్రీడాలోకం:

దులీప్ క్రికెట్

దక్షిణమండలం గెలుపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:— నిన్న ఉత్తర, దక్షిణ మండలాల మధ్య పూర్తయిన దులీప్ క్రికెట్ పోటీలో, దక్షిణ మండలజట్టు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యతవల్ల విజేతలుగా ఎంచబడ్డారు. ఫైనల్సులో, వీరు పశ్చిమ మండల జట్టు మీద ఆడవలసిఉంది.

దక్షిణమండల జట్టు విజయానికి ముఖ్య కారకుడు మైసూరుకు చెందిన యువకుడు. సుబ్రహ్మణ్యం. ఆట ప్రారంభంలోనే ఒకవికెట్టు పడింది. తర్వాతవచ్చిన, ఆధారమనకున్న కృపాల్ సింగ్ వికెట్టు కూడా వెంటనే పోయింది. దాంతో ఉత్తర మండల విజయం తేలికగాకన్పడింది. 251 పరుగులకు 9 వికెట్లుపోయాయి. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతకు ఇంకా 35 పరుగులు చెయ్యాల్సిఉంది. తోడ్పాటుగా మిగిలినవాడు బౌలరు, హబీబ్‌ఖాన్, ఇట్టి విషమ పరిస్థితులలో సుబ్రహ్మణ్యం, పరుగులు సాధించడం మొదలు పెట్టాడు. బౌలింగు హబీబ్‌ఖాన్‌కు రాకుండ నేర్పుతో తప్పిస్తూ, తాను చేయుపరుగులను వేగంగాచేశాడు. ఇతని వికెట్టు పడ్డతర్వాత ప్రేక్షకులు, భారత సెలక్టర్లు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. స్కోరు వివరాలు: ఉత్తరమండలం 285., 207 పరుగులు.

దక్షిణమండలం: 297 పరుగులు.

ఇండియా వాలీబాల్ జట్టు ఓటమి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 :— టోకియో ఒలింపిక్ వాలీబాల్ పోటీలలో పాల్గొనడానికిభారత జట్టు అర్హత సంపాదించుకొను అవకాశాలు తగ్గిపోయాయి. ఈరోజున జరిగిన పోటీలో, కొరియా జట్టు భారత జట్టును 15—2, 15—10, 15—2 స్కోరుతో ఓడించింది.

ఈరోజున కొరియాజట్టు విజృంభణమిచ, భారతజట్టు ఆటకుంటుపడ్డది. మొదటిరెండు రోజులలో వీరుచూపిన కౌశల్యం ఈ రోజున చూపలేకపోవటం శోచనీయం.

జాతీయ బాల్‌బాడ్మింటన్

బెంగుళూరు, డిసెంబరు 26:— తొమ్మిదవ జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పు నిన్న ఇచ్చట ప్రారంభమయ్యాయి. ఆటలో అంచనా ప్రకారం విజయాలు చేకూరాయి.

ముఖ్యఫలితాలు : (విజేతలపేర్లు మొదటవి) ఆంధ్ర—ఢిల్లీ : 29—27, 29—6, మైసూరు—మహారాష్ట్ర : 29—15, 29—15, మద్రాస్—పశ్చిమబెంగాల్ : 29—8, 29—9, హైదరాబాద్—ఒరిస్సా : 29—13, 29—5.

వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్సు ప్రారంభం

విజయవాడ, డిసెంబర్ 25:—క్రిష్ణాడిస్ట్రిక్ట్ క్రికెట్ ఎసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎఫ్. డబ్ల్యూ. బర్గాల్, విజయవాడమిత్రమండలి మరియు మోడరన్ క్రికెట్ క్లబ్ విజయవాడ పోటీలతో 8వ వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్‌కు నేడు ప్రారంభోత్సవం చేశారు. నేటి పోటీలో విజయవాడ మిత్రమండలి, మోడరన్ క్రికెట్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందారు. విజేతలలో చంపక్ షా పరాజితులలో బాబూరావు తమ బహుముఖ ప్రతిభచూపారు.

స్కోరు:—

విజయవాడ మిత్రమండలి : 92 చంపక్ షా (20, వి. శ్రీకృష్ణమూర్తి 21, జి. రవివర్మ 20, పి. ఎం. బాబూరావ్ 7 కి 30, పి. ఎస్. కె. ఆర్. శర్మ 2 కి 34)

మోడరన్ క్రికెట్ క్లబ్: 80 (ఎమ్. ష్యావ్: 31 నాటవుట్, బాబూరావు 16, చంపక్ షా 4 కి 8, కె. పి. గాంధి 3 కి 16, ముష్టాక్ 2 కి 9)

ప్రముఖ క్రీడారంగవ్యాఖ్యాత మరణం

పాంజిమ్, డిసెంబరు 26:— ప్రముఖ క్రీడారంగ వ్యాఖ్యాత శ్రీ ఎ. జె. డిసౌజా తన స్వగ్రామమైన కార్లింలో ఈ ఉదయం మరణించారు.

తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేలు

సీజన్ టికెట్లుకలవారి కెల్లరకును ముఖ్యమైన భోగట్టా

★★ నెలసరి, మూడునెలల సీజన్ టికెట్లు ఇప్పుడు ఏరోజునుంచైనను సంవత్సరము ఒకనెలగాని, మూడునెలలుగాని అమలునందుండునట్లు లభిస్తున్నవి. ఈ టిక్కెట్లను వాటి ఆరంభపు తేదీకి రెండురోజులు ముందుగ కొనుక్కొనవచ్చును.

★★ ప్రయాణీకులకు గుర్తుచేయునదేమన, 1—12—63 తేదీనను, ఆతరువాతను జారీచేయబడిన నెలసరి సీజన్ టికెట్ల విషయమున కొన్ని overlap ఉండదు గనుక టికెట్లు సకాలమున కొనుక్కొనవలెను. 1963, అక్టోబరులో జారీచేయబడిన మూడునెలల సీజన్ టికెట్ల విషయంలో మాత్రము 1964, జనవరిలో మూడురోజుల కొసరు అనుమతింపబడును.

★★ 31—12—63 తో తీరిపోవు నెలసరి సీజన్‌టికెట్లు కలవారు తమకును, ఇతర ప్రయాణీకులకును అసౌకర్యము నివారింపబడగలట్లు 64 జనవరి నెలకు తమ సీజన్ టికెట్లను 30—12—63 లేక 31—12—63 తేదీననే కొనుక్కొన ప్రార్థితులు. 63 డిసెంబరు నెలకు జారీచేయబడి తీరిపోయిన నెలసరి సీజన్ టికెట్లు గేట్లవద్ద టికెట్టు కలెక్టర్లకు ఇచ్చివేయబడవలెను.

★★ 31—12—63 వరకు అమలులోఉండు మూడునెలల సీజన్‌టికెట్లు కలిగినవారు 64 జనవరితో ఆరంభమగు మరుసటి మూడునెలలకు తమ సీజన్ టికెట్లను 1—1—64 నుంచి 3—1—64 లోపల ఏ తేదీననైనను రెన్యూచేసికొనవచ్చును. మూడునెలల సీజన్ టికెట్లు రెన్యూ చేయించే నిమిత్తం, డిపాజిట్లు మినహాయించి మిగతా అసలు చార్జీ మాత్రము చెల్లించవలెను. ప్రయాణీకులు తమకును సీజన్ టికెట్లు కలిగిన ఇతర సెక్షన్ల వారికిని అసౌకర్యము నివారింపబడుటకు తమ మూడు నెలల సీజన్ టికెట్లను వీలైనంతవరకు కడపటి తేదీన, అనగా 3—1—64 న రెన్యూ చేసికొనవలసినదిగ ప్రార్థితులు.

★★ మూడునెలల సీజన్ టికెట్లు కలిగి వాటిని రెన్యూచేయగోరనివారు డిపాజిటును రీఫండు పొందవచ్చును. అయితే, అట్టివారు తమ టికెట్లను బుక్కింగ్ కౌంటర్లవద్ద 1—1—64 దాటకుండ సరెండరు చేయవలెను.

ఇంకను ఎట్టి వివరణయైనను కావలసియుండుచో దయచేసి మీ సమీపమునగల స్టేషన్ మాస్టరును చూడండి.

ప్రయాణీకుల సహకారము అర్థింపబడుచున్నది.

చీఫ్‌కమర్షియల్‌సూపరింటెండెంట్, ఆగ్నేయ రైల్వే. చీఫ్‌కమర్షియల్‌సూపరింటెండెంట్, తూర్పు రైల్వే.

Kirloskar



షిమోగా లెత్ లతో ఉత్పత్తి పెరుగుతుంది

	నం. 1	నం. 2
బెడ్ నిడివి	2080 మి.మీ.	2690 మి.మీ.
సెంటర్ల మధ్యదూరం	965 మి.మీ.	1575 మి.మీ.
సెంటర్ల ఎత్తు	235 మి.మీ.	235 మి.మీ.



షిమోగా లేతులు త్వరగా డెలివరీకి లభించును.

తయారుచేసినవారు:

మైసూర్ కిర్లోస్కర్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: యంత్రపూర్ పో. ఆ, హరిహర్ (మైసూర్ స్టేట్)

దయచేసి వ్రాయండి:

బాట్లిబాయ్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,

రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్; 12/20, కాన్వెంట్ వీధి, విజయవాడ: సిల్వర్‌జూబిలీ పార్కు రోడ్డు, విశాఖపట్నం—2.

MK 963

ఏ కోణమైనా సరే



ఫైర్‌స్టోన్ శ్రేష్ఠతకు, సేవకు మీ గుర్తు

ఇదుగో టైర్ మీకు అధిక భద్రత కలిగించేది

ఇదుగో మోటారిస్టులకు అత్యధిక టైర్ భద్రతను కలిగించే నిమిత్తం వివిధ నేలలమీదను, పందెపు మార్గాల మీదను పరిశీలనలు గావించి ఏళ్ళతరబడిగా జరిపిన పరిశోధనానుసారం నిర్మితమైన ట్రెడ్ రకం. నేలకొలదిగా ఉన్న భద్రతా లాగుడు కోణములు రోడును కరిచిపెట్టుకొనియుండి, మీరు నడప నారంభించినప్పుడున్ను, ఆపినప్పుడున్ను అతిసులభంగా నడుచుటలోను, బాగుగాలాగుటలోను అత్యంతవ్యత్యాసమునుసమకూర్చుచున్నవి. మీరు ఫైర్‌స్టోన్ కొన్నారంటే ఏమిలభించుచున్నదో మీకుతెలును.

Firestone

ఫైర్‌స్టోన్

మ్యాచ్‌లెస్ ఛాంపియన్ టైర్

రాష్ట్రంలో అసెంబ్లీ, లోకసభ నియోజకవర్గాల పునర్విభజన

ముసాయిదా ప్రతిపాదనలు వచ్చేవారం ప్రకటించే సూచన

హైదరాబాద్, డిసెంబర్ 26:— ఆంధ్రప్రదేశ్‌లో నియోజకవర్గాల పునర్వర్గీకరణ ముసాయిదా ప్రతిపాదనలను రూపొందించడంపై, శ్రీ కపూర్ అధ్యక్షతను ఏర్పడిన నియోజకవర్గాల పునర్వర్గీకరణ సంఘం, సహాయసభ్యులతో చర్చలను ముగించింది.

ఈ సంఘం డిసెంబరు 21, 22 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమయింది. లోగడ హైదరాబాద్ సమావేశంలో గుంటూరు, కరీంనగర్ జిల్లాలలో కొన్ని నియోజకవర్గాల విషయాన్ని ఈ సంఘం చర్చించలేదు. ఈ విషయంపై చర్చలను సహాయసభ్యులతో అంటే అయిదుగురు శాసనసభ్యులు, నలుగురు పార్లమెంటు సభ్యులతో సంఘం చర్చలు జరిపింది. ముసాయిదా ప్రతిపాదనలు వచ్చేవారం ప్రకటింపబడతాయి.

ఏప్రిల్ మొదటివారంలో ఈ సంఘంసభ్యులు సహాయ సభ్యులతో కలిసి విశాఖపట్నం విజయవాడ, హైదరాబాద్, తిరుపతి పట్టణాలలో పర్యటిస్తారు. ముసాయిదా ప్రతిపాదనలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. ఆతరువాత అంతిమరూపాన్ని ఈ సంఘం నిర్ణయిస్తుంది.

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను మూడు వందలనుంచి రెండు వందల ఎనభై ఏడుకు తగ్గించడానికి కేంద్రప్రభుత్వం సంకల్పించింది. లోకసభ స్థానాలను నలభై మూడునుండి నలభై ఒకటికి తగ్గించడానికి కూడా సంకల్పించింది. అందువలన ఈ సంఘం నియోజకవర్గాలను పునర్వర్గీకరిస్తున్నది.

శ్రీ జలగం వెంగళరావు, శ్రీ కె. వి. నారాయణరెడ్డి, తదితర సహాయ సభ్యులు ఢిల్లీ చర్చలలో పాల్గొని నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

వచ్చే ఏడు రు. 27 కోట్ల విలువగల ఖాదీవస్త్రాల ఉత్పత్తి

సర్వోదయపురి, డిసెంబరు 26:— 1964—65 లో రు. 27 కోట్ల విలువగల ఖద్దరు వస్త్రాలు ఉత్పత్తి కాగలవని, ఖాదీగ్రామ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ దేబర్ నిన్న ఇక్కడ తెలియచేశారు. ఇదివరకాలంలో గ్రామ పరిశ్రమలు రు. 40 కోట్ల విలువగల వస్తువులను ఉత్పత్తి చేయగలవని ఆయన ఎరుకపరిచారు.

సర్వోదయపురిలో నిన్న క్రిస్మస్ ప్రార్థనలు జరిగాయి. ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ ఆచార్య వినోబాభావే క్రీస్తు ప్రబోధించిన సిద్ధాంతాలను వివరించారు.

ఆయన నిన్న ఇచ్చట అఖిల భారత సర్వసేవా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ప్రపంచశాంతి సాధనకు ఎనలేని కృషి సాగిస్తున్నారని ప్రశంసించారు.

ప్రధాని నెహ్రూ విజయవంతమైన శాంతిసైనికుడని, ప్రధాని నెహ్రూ వాంఛించినట్లయితే శాంతిసేనయాత్రలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు.

శాంతిసైనికుల స్నేహయాత్ర దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పిందని, ఈ విషయంలో ఇంతవరకు జరిగిన కృషి తనకు సంతృప్తికరంగా ఉన్నదని ఆయన అన్నారు.

సర్వసేవాసంఘం ప్రతినిధులు 400 మందితో పాటు సర్వోదయ సమ్మేళనం ప్రతినిధులు 1500 మంది సమావేశానికి విచ్చేశారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ దేబర్, శ్రీ జగత్ రామ్‌భాయ్, ఆర్. ఆర్. దివాకర్ ప్రభృతులు సమావేశానికి విచ్చేశారు.

సరిహద్దులలో దురాక్రమణ జరిగినట్లయితే శాంతిసైనికులు అహింసాపద్ధతులపై దానిని ఎదుర్కోవలెనా అని శ్రీ జయప్రకాశ్ అడిగిన ప్రశ్నకు తాను ఆలోచించి త్వరలోనే సమాధానమివ్వగలనని ఆచార్య వినోబా ప్రకటించారు.

ఎన్. జి. ఓ. లకు సాయం అవసరం

శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగం

నిడదవోలు, డిసెంబరు 24:—నిడదవోలు తోను, ఈ చుట్టు ప్రక్కల నున్న నాన్—గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులు నిడదవోలులోని ఎ. బి. ఎస్. టౌన్‌హాలులో సమావేశమయ్యారు. ప్రదేశ్ సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు, జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ కె. బాపిరాజు కూడా సభకు హాజరయ్యారు.

శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ, జీ.ఎన్.ఓ. లకు అలవెన్సు రు 10—లు పెంచాలని, కాంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వాలని, సెక్రటేరియట్ ఉద్యోగులకు, తదితర ఉద్యోగులకు గల జీతాల స్కేళ్లలో తేడా తొలగించాలని, నెల జీతంతోపాటు బోనసు ఇవ్వాలని—మొదలగు కోరికలు రాష్ట్రప్రభుత్వం ముందుంచబడ్డాయన్నారు.

''ప్రభుత్వంతో మనం ఈనాడు సత్సంబంధాలను పెంచుకొంటున్నాము. ఆర్థికమంత్రి మన వ్యవహారాలలో అధిక శ్రద్ధను తీసుకొంటూ మనం ప్రభుత్వానికి యిస్తున్న సహకారానికి మనలను ప్రశంసించారు. మన కోరిన కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి న్యాయం చేకూర్చగలదు'' అని కూడా ఆయన అన్నారు. (మ. వి.)

ఇల్లు పగలగొట్టి పట్టపగలు చోరీ

విజయవాడ, డిసెంబరు 25:— ఇక్కడి సూర్యారావు పేటలో వున్న శ్రీ డి. సీతారామయ్య (జర్నలిస్టు) యింటిలో నిన్న పట్టపగలు దర్వాజా తాళం తీసి దొంగలు చొరబడి వెండిసామానులు, పట్టుచీరలు కొంతనగదు అపహరించారు. ఇంటివారు తాళంవేసికొని వూరికి వెళ్లినారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

విజయవాడను బి-2 గ్రేడు నగరంగా ప్రకటించాలి

శ్రీ కె. యల్. రావుకు రైల్వే మజ్దూర్ సంఘం విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 5:— విజయవాడ నగరంలో జీవనవ్యయం మద్రాసులోకంటె హెచ్చని, అందుచేత దీనిని కనీసం బి—2 తరగతి నగరంగా నిర్ణయించడానికి పలుకుబడిని వినియోగించాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. ఎల్. రావుకు దక్షిణరైల్వే మజ్దూర్‌సంఘం విజ్ఞప్తి చేసింది. విజయవాడ అభివృద్ధి కి బృహత్ ప్రణాళికను అమలుజరిపి, కార్పొరేషన్‌గా రూపొందించిన తరువాత నగరం హోదాను పెంచడానికి అవసరమైన జనాభా సమకూరగలదని విజ్ఞప్తిపత్రంలో సూచించబడింది.

శ్రీ కె. ఎల్. రావు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో గతరాత్రి యిక్కడకు వచ్చారు. ఆర్. టి. సి. బస్సుస్టాండును, బ్యారేజిని నేటి ఉదయం దర్శించారు. భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కృష్ణాజిల్లా శాఖ దీనిని ఏర్పాటు చేశారు. బస్సుస్టాండువద్ద పారిశుధ్యపరిస్థితి బాగాలేనందుకు శ్రీ కె. ఎల్. రావు ఆందోళన వెలిబుచ్చారు.

ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీని శ్రీ కె. ఎల్. రావు నేటిఉదయం దర్శించారు. ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ సీతారామరావు, కార్మికుల తరఫున శ్రీ సుబ్బారావు కేంద్రమంత్రికి స్వాగతం చెప్పారు.

నిడుబ్రోలు పంచాయతీ బడ్జెటు

నిడుబ్రోలు, డిసెంబరు 20:— నిడుబ్రోలు పంచాయతీ బడ్జెటుసమావేశం ఇటీవల వైస్—ప్రెసిడెంటు శ్రీ షేక్ ఖాదర్‌వలీ సాహెబ్ అధ్యక్షతను జరిగింది. 1964—65 సంవత్సరమునకు ప్రారంభనిల్వతో కలుపుకొని ఆదాయం రు. 2,28,120 — గా అంచనా వేయబడింది. ప్రారంభనిల్వపోను నికరాదాయం రు. 2,02,700 — లు.

1963—64 సంవత్సరపు రివైజుడు బడ్జెట్టునుకూడ ఆమోదించారు. ఆ సంవత్సరానికి వేసిన అంచనా రు. 1,51,400 — లు. రు. 1,59,250 — లు ఖర్చుచేయబడింది.

1964—65 సం. లో విద్యావిషయకంగా రు 5,000 — లు స్థానిక జిల్లాపరిషత్ హయ్యర్‌సెకండరీస్కూలు లేబరేటరీకి సహాయంగా యిచ్చేందుకు మంజూరు చేయబడింది.

ప్రజారోగ్య—పారిశుధ్యములకు రాబోయే బడ్జెట్టులో రు 37,600— కేటాయించబడినవి. మంచినీటి సరఫరా, మురుగు నీటిపారుదల సౌకర్యాలక్రింద వరుసగా రు. 10,000— రు 40,000—లు మంజూరు చేయబడింది.

1964— 65సంవత్సరమునకుగాను, ఇండ్ల పన్నులమీద, వృత్తిపన్ను, లాండ్ సెస్సు, సూపర్ టాక్సు, స్టాంపు డ్యూటీపై సర్చార్జీ, వినోదపు పన్నుల మూలంగా లక్షరూపాయలకు పైగా రావచ్చునని అంచనావేయబడింది.

క్రొత్తగా అభివృద్ధి కార్యక్రమాలేవీ బడ్జెట్టులో సూచించబడలేదు. (మ. వి.)

మంత్రివర్గంలో తెలగాలకు ప్రాతినిధ్యం

ముఖ్యమంత్రికి వినతి

భీమవరం, డిసెంబరు 24:— రాష్ట్ర మంత్రివర్గంలో తెలగాలు లేరనీ కనుక తెలగాలకు ప్రాతినిధ్యం మంత్రివర్గంలో వుండడం అవసరమని యిక్కడ శ్రీ కఠారి ప్రభాకరరావు అధ్యక్షతను నిన్న జరిగిన జిల్లా తెలగ సభ ప్రభుత్వాన్ని కోరింది.

మంత్రివర్గంలో తెలగాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అభ్యర్థించడానికి ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్లడానికి కూడ సభతీర్మానించింది.

రాష్ట్ర మంత్రివర్గంలో తెలగప్రతినిధిగా వుండడానికి శ్రీ నాదువెంకట్రామయ్య సర్వవిధాలా తగినవాడని సమావేశం తీర్మానించింది.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రికి నచ్చజెప్పేందుకు ఉపసంఘం ఏర్పడింది. సభ్యులు: శ్రీయుతులు వై. కేశవరావు, వై. నారాయణస్వామి, యం. పద్మనాభ, వి. పార్థసారథి. (మ. వి)

గానవిద్యావ్యాప్తికి లలితకళాసమితి కృషి

తణుకు, డిశంబరు 23:— ఇక్కడ లలితకళాసమితి ఆధ్వర్యమున శ్రీ త్యాగరాజ మహోత్సవాలు శ్రీ వేదుల సూర్యనారాయణ శాస్త్రి భవనంలో 14 వ తేదీ మొదలు 19 వరకు జరిగాయి. పోలీటెక్నిక్ కాలేజ ప్రిన్సిపాల్ శ్రీ వి. జి. మోహన్‌రాజ్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వంగల సూర్యకాంతం, కోటిపల్లి ప్రకాశరావు, శ్రీరంగం గోపాలరత్నం, పి. హరిహర అయ్యర్, టి. ఎస్. విశ్వనాథ్, నేదునూరి కృష్ణమూర్తి గాత్రసంగీతకచేరీలుజరిపారు. శ్రీ వల్లా వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ సి. సుబ్బరాజు, శ్రీ చిరంజీవి వీణా కచ్చేరీలు జరిపారు. శ్రీయుతులు సూచిబొట్ల కోటేశ్వరరావు, ముడపాక మల్లేశ్వరరావు, అమ్ముల విశ్వనాథం హరికథా కాలక్షేపాలు జరిగాయి. షేక్‌చిన మౌలా సాహెబ్ గారి నాదస్వర కచ్చేరీలు జరిగాయి.

సాహిత్య సభకు సాహితీ వల్లభ శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు అధ్యక్షత వహించగా శ్రీ కల్లూరి నరసింహశాస్త్రి ప్రసంగించారు. శ్రీయుతులు గోసెళ్ళ రామమూర్తి శాస్త్రి, డాక్టర్ తేతలి సీతారామయ్య, డాక్టరు తేతలి నరసింహారావు, ప్రభృతులు కార్యక్రమాలు నిర్వహించారు.

ఇటీవల తణుకు తాలూకా ఉండ్రాజవరంలో ఆయుర్వేద వైద్యమహోపాధ్యాయ శ్రీ గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను శ్రీ ధన్వంతరి జయంతి జరిగినపుడు తీసిన చిత్రం

కాకినాడలో విద్యుత్ కొఱత నివారణ

1964 నాటికి సాధ్యమని బోర్డు చైర్మన్ ప్రకటన

(మన విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 24:— రాష్ట్ర విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ బి. వి. నరసింగరావు మొన్నయిక్కడ రాష్ట్ర స్పెషల్ పోలీసు పేటలో దీపాలంకారోత్సవసభకు ప్రారంభోత్సవం చేశారు.

1964 మార్చిలోపుగా యీ పట్టణానికి వలసిన విద్యుత్ అవసరాలన్నీ తీరకలవని ఆయన వక్కాణించారు. ఆ లోపున రు. 2,50,000లు వ్యయంతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు వగైరా పరికరాలు సేకరింప బడునని ప్రతి యింటికీ పుష్కలంగా దీపాలు లభింప కలవని ఆయన వక్కాణించారు.

సభకు జిల్లాకలెక్టరు డాక్టరు రాం. కె. వేపా అధ్యక్షత వహించారు. ఆయన బోర్డు అధ్యక్షుని అభినందించారు.

ప్రత్యేక సాయుధపోలీసు నివాసగృహాల పేటకు విద్యుత్తు సౌకర్యం అందచేసినందుకు కమాండెంటు శ్రీ బి. నాగిరెడ్డి, శ్రీ నరసింగరావుకు కృతజ్ఞత చెప్పారు.

1964 మార్చిలోగా పట్టణావసరాలకు వలసిన కార్యక్రమాలన్నీ పరిసమాప్తి చేయవలసిందిగా, ఆయా అధికార్లు వాదేశించవలసిందని శ్రీ నరసింగరావును, శ్రీ దంటుభాస్కరరావు (యం. ఎల్. ఏ) కోరారు.

కమాండెంటుసతి శ్రీమతి బి. రత్నానాగిరెడ్డి దీపాలకు స్విచ్‌వేసి ప్రారంభోత్సవంచేశారు. అసిస్టెంటు కమాండెంటు శ్రీ వి. భాస్కరరెడ్డి వందన సమర్పణ కావించారు.

విందు

స్థానిక మోటారుట్రాన్సుపోర్టువారు తమ భవనంలో శ్రీ నరసింగరావుకు విందుచేశారు. అసోసియేట్ మానేజింగ్ డైరెక్టరు శ్రీ నక్కా సూర్యనారాయణ శ్రీ నరసింగరావుకు స్వాగతం చెప్పారు.

మున్సిపల్ చైర్మన్‌తో గోష్ఠి

మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. అప్పారావుతో బోర్డుచైర్మన్ అనంతరం గోష్ఠి జరిపారు. ఈ గోష్ఠిలో చీఫ్ ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరుకూడా పాల్గొన్నారు. పౌరులు లోనవుతున్న యిక్కట్లను గురించి మున్సిపల్ కమిషనర్ శ్రీ రామకృష్ణచౌదరి, విస్పష్టంచేశారు.

పట్టణావసరాలకు వలసిన కార్యకలాపాలన్నీ ఫిబ్రవరిలోగా పూర్తిచేయించాలని అక్కడే హాజరులోవున్న డివిజనల్ ఇంజనీర్ శ్రీ టి. కనకరాజును శ్రీ నరసింగరావు ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీ భాస్కరరావు (యం. ఎల్. ఏ.) కూడా పాల్గొన్నారు.

కల్తీపాలు అమ్మినందుకు రు. 125 లు జుల్మానా

నిడుబ్రోలు, డిసెంబరు 23:— బాపట్ల అడిషనల్ మున్సిఫ్‌మేజిస్ట్రేట్ జనాబ్ షేక్‌నబీసాహెబ్, పాలలో కల్తీచేసినందుకు మిరియాల వెంకట సీతారామమ్మ అనే గాయంనారిపాలెం వాస్తవ్యురాలికి గత మంగళవారం రు125—00 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని చో 3 నెలలు విడిఖైదు అనుభవించాలని తీర్పులో ఉదహరింపబడింది.

నిడుబ్రోలు ఫుడ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జి. యస్. ప్రసాద్ గత ఆగస్టు 16 వ తేదీన సదరు సీతారామమ్మనుండి పాలనుస్వాధీనంచేసుకొని, టెస్టుకు పంపగా, అందులో 47 శాతం కల్తీ ఉన్నట్లు తెలియ జేయబడింది. (మ. వి)

103 కాసుల నగల చోరీ

కొవ్వూరు, డిసెంబరు 25:— పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు పంచాయితీ సమితి బి. డి. ఓ. శ్రీ జి. రామకృష్ణారావు వుంటున్న యింటి కిటికీ వూచలు వంచి లోపలకు ప్రవేశించి అలమారా బద్దలు కొట్టి సుమారు 103 న్నర కాసుల బంగారం నగలను, దొంగలు తస్కరించారు. అలమారాపై ఎడమచేతి వ్రేళ్ళగుర్తులున్నాయి.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యం. వెంకట రఘునాథరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ యం. వెంకటరత్నం నాయుడ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. ఆంజనేయులు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

అగ్ని ప్రమాదం

విశాఖపట్టణం, డిసెంబరు 24 :— ఎనిమిది కుటుంబాలుంటున్న పాక యిక్కడి కృష్ణానగర్‌లో అగ్నిప్రమాదానికి మొన్నలోనయింది సుమారు వేయిరూపాయల ఆస్తినష్టమయింది.

ఆదిశంకర భగవత్ పాదులమూర్తి ప్రతిష్ఠ

మధ్యార్జునంలో

తిరువడమరుదూర్, డిశంబరు22:— జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యస్వామి పద్మపాదాది సహస్ర శిష్య పరివృతులై సుధన్వుడను ప్రభువు వెంటరా సర్వదిగ్విజయయాత్రాప్రస్థానమునకై బయలుదేరి ముందుగా సేతువునకు యాత్ర చేశారు.

ముందుగా సంప్రదాయానుసారం మధ్యార్జున క్షేత్రానికి విజయంచేశారు. ఈ మధ్యార్జున క్షేత్రం తిరువడమరుదూర్ అనుపేర కుంభకోణం (తంజావూరు జిల్లా) సమీపంలో వుంది.

ఇచట మహాలింగేశ్వరస్వామి పేర శివలింగం వుంది. అమ్మవారిపేరు 'బృహత్సుందర కుచాంబ.'

ఆస్వామిసన్నిధికి ఆదిశంకరులు ఏతెంచి, ''స్వామీ! సర్వోపనిషదర్థ స్వరూపుడవు, సర్వజ్ఞుడవు దయయుంచి, వేదాదుల తాత్పర్యం 'ద్వైతమా, అద్వైతమా' అనే సంశయాన్ని యీ అందరూ చూచుచుండగా తీర్చి అనుగ్రహింప ప్రార్థిస్తున్నాను'' అన్నారు.

అంత మధ్యార్జునలింగమునుండి స్వామి సాక్షాత్కరించి కుడిచేయి పైకెత్తి 'సత్యమద్వైతం, అనిముమ్మారని అంతర్థానమయారు. అప్పుడు జనులందరును భిక్షు బృందములుసహా శ్రీ శంకరులనే గురువులని నమ్మి అద్వైతపరాయణులయారు.

ఈవిషయం గురువంశకావ్యంలో సర్గ 3: శ్లో 6, 7 లలో వున్నది. ఈ కావ్యం శ్రీ శృంగేరీ స్వాములచే శ్రీరంగవాణీవిలాసముద్రణాలయంలో ముద్రింపబడింది.

ఈ మధ్యార్జున మహాలింగేశ్వరాలయానికి ఉత్తర గోపురం ముందరివీధిలో ఉన్నత మండపంలో శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు మీద చెప్పబడినట్లు శ్రీ మహాలింగమూర్తిని, అందుపైన ''సత్యమద్వైతమ్'' అని ఉద్ఘోషిస్తూ ఎత్తిన అభయహస్తంతోడి విగ్రహమూ ఆ విగ్రహంముందు తన అంజలిపుటంలో దండమును ధరించి ప్రార్థనముద్రతో ఉన్న శ్రీ ఆదిశంకరభగవన్మూర్తిని 5—12—63 వ తేదీని ప్రతిష్ఠింప చేశారు.

భాష్యత్రయ శాంతి చేసిన వివిధ దేశ పండితులు అందరితో యీ ఉత్సవసందర్భంలో మూడు రోజులు అద్వైతసదస్సు జరిగింది. వాక్యార్థము లద్భుతంగా జరిగాయి.

ఈ మహోత్సవ ప్రశంసచేస్తూ శ్రీవారి సన్నిధానంలో శ్రీకల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు రచించిన శ్లోకపంచకం పఠింపబడింది.

ఈ సందర్భంలో రమారమి 80 మంది భాష్యవేత్తలకు ''సత్య మద్వైతం'' అనే రజత పాదుకల ముద్రలతో శాలువలు బహూకరింపబడినవి.

విశాఖ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు: —శ్రీ బాబులాల్

విశాఖపట్నం, డిసెంబరు 24:— ఇక్కడి మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగా శ్రీ బాబూలాల్ అనే ఫరీదాలజాహా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికయారు. (మ. వి)

తాడేపల్లిగూడెంలో ఎస్.ఎస్.ఎల్.సి. కేంద్రం

తాడేపల్లిగూడెం, డిశంబరు 23:— ''వచ్చే సంవత్సరం ఈస్కూలులో యస్. యస్. యల్. సి. కేంద్రం ఏర్పాటుకు తప్పక ప్రయత్నించగలను'' అని శ్రీ పి. రామమూర్తి (శాసనమండలి సభ్యుడు) ప్రభుత్వ బాలిక ఉన్నతపాఠశాల తల్లిదండ్రుల సంఘంవారి విజ్ఞప్తికి సమాధానంగా చెప్పారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీ డి. జి. విమలాబాయికి సెలక్షన్‌గ్రేడు ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షతవహిస్తూ పైవిధంగా అన్నారు.

శ్రీయుతులు వై. గోపాలస్వామి (ప్రధానోపాధ్యాయుడు, జిల్లాపరిషత్తు హయ్యరు సెకండరీ స్కూలు) పసల కృష్ణమూర్తి యర్దనపూడి సూర్యనారాయణమూర్తి, యం. శ్రీనివాసరావు, అటం పవనాశ్మాలరావు, శ్రీమతి శశిరేఖమ్మ మాట్లాడారు.

విద్యార్థినుల వైజ్ఞానిక ప్రదర్శనలు, జరిగినవి. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది.

హైదరాబాద్‌లో 'స్టేడియమ్'

హైదరాబాద్, డిసెంబర్ 26:—అయిదు లక్షల రూపాయల ఖర్చులో ఇక్కడ ఫతే మైదానుకు ఉత్తరాన 'ఇన్‌డోర్ స్టేడియమ్'ను నిర్మిస్తారు. రాష్ట్ర స్పోర్ట్స్ కౌన్సిల్ సోమవారం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

హత్యానేరానికి జీవిత ఖైదు

పచ్చలతాడిపర్రు కేసులో తీర్పు

నిడుబ్రోలు, డిసెంబరు 23:— ఇక్కడకు సమీపమందున్న పచ్చల తాడిపర్రు నివాసి పీకా మీరావమ్మ అనేస్త్రీని హత్యచేసిన నేరానికి, అదే గ్రామానికి చెందిన ముద్దాయి గోవతోటి అబ్రహామ్‌కు జీవితఖైదు విధిస్తూ గుంటూరుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి శనివారం తీర్పుచెప్పారు.

సాక్ష్యం మాఫీచేసినందుకు ఆరుమాసాలు, చనిపోయిన స్త్రీశరీరంపైనున్న నగలు అపహరించినందుకు మరొక ఆరుమాసాలు కఠిన శిక్షలు కూడా ముద్దాయికి జడ్జివిధించారు. శిక్షలన్నీ ఒకేకాలమందు జరగగాలని తీర్పులో జడ్జిపేర్కొన్నారు.

నేరవివరాలు: మీరావమ్మకు ముద్దాయితో అక్రమసంబంధం వుంటూవుండగా గోళ్లమూడిపాడు నివాసియైన రైతు ఒకనితో అక్రమ సంపర్కం పెంచుకుంది.

గోళ్లమూడిపాడు, ఆగస్టు 31 వ తేదీని మీరావమ్మ వెడుతూ వుండగా ఆమెను ముద్దాయి హత్యచేసి, శవాన్ని భూస్థాపితంచేశాడు.

క్రిందికోర్టులో ముద్దాయినేరం అంగీకరించాడుకాని, సెషన్సువిచారణలో అంగీకరించలేదు. శ్రీ కె. నరసింహారావు ప్రాసిక్యూషన్ నడిపారు.

ఈ కేసును పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ బి. వీరాస్వామి, పొన్నూరు సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ చుక్కపల్లి వెంకటేశ్వరరావు సాయంతో దర్యాప్తు చేసి నగలు స్వాధీనంచేసుకొని కేసుదాఖలుచేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ తాత్కాలిక రిజిస్ట్రారు డాక్టర్ ఎ. శ్రీరామదాస్

విశాఖపట్నం, డిసెంబరు 24:— ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగా వ్యవహరించేందుకు వలసిన అధికారాన్ని డాక్టరు ఎ. శ్రీరామదాసుకు సిండికేటు నిన్న సంక్రమింప చేసింది.

ఈ సభకు డాక్టరు ఎ. ఎల్. నారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ యం. ఎ. రాజగోపాల్ రిజిస్ట్రారు పదవిని స్వీకరించేవర్యంతం శ్రీ శ్రీరామదాస్ రిజిస్ట్రారుగా జనవరి 10 వ తేదీవరకు వ్యవహరిస్తారు.

లలితకళా సమితికి తాడేపల్లి గూడెం కౌన్సిల్ విరాళం

తాడేపల్లిగూడెం, డిశంబరు 23:— లలితకళా సమితికి రు. 800 — విరాళం మంజూరు చేస్తూ మునిసిపల్‌కౌన్సిల్ శ్రీయాదుపల్లి అప్పలస్వామి, (వైస్‌చైర్మన్)అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

సతీహిత సమితి, ఆదర్శ మహిళాసంస్థలకు చెరో రు. 500 —లు విరాళం మంజూరు చేసింది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కాకినాడ) వ్రాసిన మేరకు ఈ సంవత్సరమే పరిరక్షిత నీటిసరఫరా పద్ధతి అమలు జరుపుటకు తమ ఆధీనములో వుంచవలసిందని వ్రాసిన రు. 2,00,000—లు మినహాయించి రు. 50,000— (ప్రస్తుతం ఫిక్సిడ్ డిపాజిట్‌లో వున్నది) మంజూరు చేయుడమైనది.

ఖర్చుల పద్దుల ఆమోదం విషయం వచ్చినపుడు శ్రీ ఉన్నమట్ల అప్పారావు ఏ నెలఖర్చుల జాబితా ఆనెల సమావేశంకు తెచ్చే విధానం అత్యంత అవసరమన్నారు.

వైస్‌చైర్మన్, కమిషనరు ఏనెల వోచర్లు ఆనెల సమావేశంకు తెచ్చేందుకే ప్రయత్నించగలమని ఆవిధంగా అందుకు సంబంధించినవారికి ఆదేశమునిస్తున్నామని అన్నారు.

రు. 100—రామకృష్ణ మిషను (రాజమండ్రి) వారికి విరాళము మంజూరు చేస్తూ తీర్మానించారు.

1961—1962 సంవత్సరం పరిపాలనా నివేదిక పై ప్రభుత్వ అభిప్రాయంను అనుసరిస్తూ తీర్మానించారు. (మ. వి.)

శ్రీమతి ఎనిశెట్టి ఆదిలక్ష్మమ్మ మృతికి సంతాపం

రెంటచింతల, డిసెంబరు 23:— శ్రీ ఎనిసెట్టి రంగనాయకులు శ్రేష్ఠి (సిరాల) ధర్మపత్ని శ్రీమతి ఆదిలక్ష్మమ్మ దివంగతురాలయినవార్తవిని రెంటచింతలలో ఎనిసెట్టి రంగనాయకుల శ్రేష్ఠి మిడిల్ స్కూలులో శ్రీ పెరువాళ్ళ శేషయ్య అధ్యక్షతన సంతాపసభ జరిగింది. శ్రీ ఎనిసెట్టి రంగనాయకులుకు, వారి బంధువులకు సానుభూతి తెలుపుతూ శ్రీమతి ఆదిలక్ష్మమ్మ ఆత్మశాంతికి ప్రార్థన చేశారు. ఆనాడు రెంటచింతలలో అన్ని వ్యాపారసంస్థలు, మిడిల్ స్కూలు మూసివేయబడినవి.

హైద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం

నరసింహం కమిటీ నివేదిక పరిశీలనకు సంఘం ఏర్పాటు

హైదరాబాదు, డిసెంబరు 25:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిపాలనపై శ్రీ సి. నరసింహం కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించడానికి పదిమంది సభ్యులతో కూడిన ఒక తాత్కాలిక కమిటీని నిన్న జరిగిన కార్పొరేషన్ సమావేశం ఏర్పాటు చేసింది.

మేయర్, శ్రీ బనార్సీలాల్‌గుప్తా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తాత్కాలిక కమిటీలో సభ్యులు: శ్రీయుతులు బనార్సీలాల్ గుప్తా, వేదప్రకాశ్ దుశాజ్, రామమూర్తి నాయుడు, జయాచారి, ఎస్టీవన్ ప్రసాద్ జైస్వాల్, దేవేంద్రపురి గోస్వామి, ఎ. పి. ఆర్. రెడ్డి, కె. వి. పండరీనాథ్, మీర్జాజమీల్ అహమ్మద్ బేగ్, శ్రీమతి కుముదినీదేవి.

నరసింహం కమిటీ సిఫారసులను ఆధారం చేసుకుని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టానికి ఈ కమిటీ 1965 జనవరి మాసాంతంలోపల సవరణలను సూచిస్తుంది.

1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టానికి ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలను కార్పొరేషన్‌నుంచి నివేదికవచ్చేవరకు అమలు జరపకుండా ఉంచాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ నాయకుడు శ్రీ జయాచారి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కార్పొరేషన్ సర్వసభ్య సంఘం ఆమోదించింది.

కార్పొరేషన్ పౌర పరిపాలనను, ఆర్థిక పరిస్థితిని సమీక్షించి వాటిని అభివృద్ధి చేయడానికి సిఫారసులు చేసే నిమిత్తం 1958 లో నరసింహం కమిటీ నెలకొల్పబడినది. పరిపాలనలో మార్పులు కల్పించడానికి, కార్పొరేషన్ ఆదాయం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉండేటట్లు 1955 కార్పొరేషన్ చట్టానికి సవరణలను సూచించవలసిందిగా కూడా కమిటీ కోరబడినది.

మేయర్ హెచ్చరిక

తరుచుగా తనకు అభ్యంతరం కలుగుజేస్తున్నందుకు మజ్లిస్ నాయకుడు శ్రీ సలాఉద్దీన్ ఒవైసీని మేయర్ హెచ్చరించారు. శ్రీ ఒవైసీ తనపై చేసిన విమర్శలో కొన్ని భాగాలు అసభ్యంగా నున్నందున వాటిని తొలగించవలసిందిగా కార్యదర్శినిమేయర్ ఆదేశించారు.

కొంతమంది సభ్యులను కూర్చోవలసిందిగా మేయర్ ఆదేశించినందుకు శ్రీ ఒవైసీ ఆక్షేపణ తెలియజేశారు. మేయర్ అలా ఆదేశించడం సభ్యుల హోదాకు భంగకరమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ వేదప్రకాశ్ దుశాజ్ : ఇంజినీరింగ్‌లో, వైద్యంలో ప్రముఖులను సంప్రతించాలని చేసిన సూచనను ఆమోదించాలి. అటువంటి ప్రముఖుల సలహా కార్పొరేషన్‌కు ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ నరసింహం కమిటీ చేసిన సిఫారసులు కొన్ని కార్పొరేషన్‌కు లాభసాటిగా ఉన్నాయి.

కార్పొరేషన్ ఆదాయం హెచ్చించడానికి కమిటీ చేసిన సిఫారసులను పరిశీలించి అమలు పరచవలసిన అవసరం ఎంతైనా కలదు.

శ్రీ కె. వి. బి. నరసింహాచార్యులు(కాంగ్రెస్): జంటనగరాలలో పౌరపరిపాలనను సమర్థతతో నిర్వహించడానికి ప్రత్యేక కమిటీల సంఖ్యను తగ్గించాలని చేసిన సిఫారసును ఆమోదించాలి.

శ్రీ రాజయ్య (కాంగ్రెస్): వెనుకబడిన ప్రాంతాలలో సాంఘిక—ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడానికి పౌరసంస్థ అభిప్రాయాన్ని సేకరించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించాలి. ఈ దృష్ట్యా 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలి.

శ్రీ రామమూర్తినాయుడు (కాంగ్రెస్): కమిటీనివేదికలో చాలా మంచిసిఫారసులున్నాయి. అయితే మద్రాసు కార్పొరేషన్ పనిచేస్తున్న పద్ధతిని ఆధారం చేసుకుని చాలా సిఫారసులు చేయబడ్డాయి.

శ్రీ ఎం. ఆర్. శ్యామరావు, (కాంగ్రెస్): శ్రీ సిరాజుద్దీన్ (మజ్లిస్) కూడా సమావేశంలో ప్రసంగించారు.

ఉరవకొండకు స్పిన్నింగ్ మిల్లు

పరిశ్రమలమంత్రి వాగ్దానం

అనంతపురం, డిసెంబరు 25:— ఉరవకొండకు సహకార స్పిన్నింగ్‌మిల్లును కేటాయించగలరని, అందుకు కృషిచేయువచ్చుని. జిల్లా మార్కెటింగ్ సొసైటీ రాయబార వర్గానికి పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వాగ్దానం చేశారు.

ఈ మిల్లును స్థాపించాలని శ్రీ పి. రామాచార్లు ప్రభృతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆయిల్ టెక్నాలజీ సంస్థను మంత్రి సందర్శించారు.

చిన్న పారిశ్రామిక సంఘాలను ఏర్పాటు చేసుకోవలసిందిగా తనను కలసిన స్వర్ణకారులకు, పరిశ్రమలమంత్రి చెప్పారు.

చాటుగా పొగాకు రవాణా

వెంకటగిరిలో స్వాధీనం

వెంకటగిరి టవున్, డిసెంబరు 23:— కడప జిల్లానుండి వెంకటగిరికి దొంగతనంగా రవాణా చేయబడినట్లు అనుమానంపై యిక్కడి కటారి సిద్ధమ్మ ఇంటిలో దాచి ఉంచిన రెండు బారువుల (వేసికొనే) నాటు పొగాకును, గూడూరు కస్టమ్సు సెంట్రలు ఎక్సైజ్ ప్రివెంటివు ఇంటలిజెన్సు ఉద్యోగి శ్రీ బి. సరస్వతి, వెంకటగిరి రేంజి ఇన్‌స్పెక్టరు శ్రీ కమాల్ సింగ్, సిపాయిలు సైయద్ బాబా, చెల్లయ్య సహాయంతో 15 వ తేదీని స్వాధీన పరచుకొన్నారు.

స్వంతదార్లు ముందుకువచ్చి వారి హక్కును నిర్ధారణ చేసికొని కారణంగా ప్రివెంటివ్ ఉద్యోగి కేసు రిపోర్టుచేసి పొగాకును వెంకటగిరి రేంజి ఇన్‌స్పెక్టరు స్వాధీనంలో వుంచారు. ఇందువల్ల ప్రభుత్వానికి రు. 900—లు పన్ను వస్తుందని తెలుస్తున్నది. (మ. వి.)

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర

రాజానగరం, డిసెంబరు 23:— ''భావి తరాలకు ఆదర్శప్రాయంగా పురుషులకు, స్త్రీలకు తర్ఫీదు యివ్వడానికి ప్రాథమికోపాధ్యాయులు జాతికి మూలస్తంభాలుగా నవభారత పునర్నిర్మాణకృషిలో భాగస్వాములు కావాలి'' అని కోరుకొండలో కేంద్రోపాధ్యాయసంఘం సమావేశంలో, జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి పి. ఇ. హేమలత ఉపాధ్యాయులను ఉద్బోధించారు.

కోరుకొండ పంచాయతీసమితి విద్యావిస్తరణ అధికారి శ్రీ బొబ్బిలి జనార్దనరావు అధ్యక్షత వహించారు. బ్లాక్ ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు శ్రీ దేశాల గోవిందరాజులు స్వాగతం చెప్పారు.

శ్రీమతి హేమలత ఉపాధ్యాయులు వికేంద్రీకరణ విధానాలను సక్రమంగా అవగాహన చేసుకొంటూ సమితి ప్రజానీకానికి గ్రామస్థాయి రాయబారులుగా సహకారులు కావాలన్నారు.

సమావేశానికి స్థానిక హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ సి. ఎస్. ఆర్. కృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

కేంద్రోపాధ్యాయ సంఘకార్యదర్శి శ్రీ గొట్టుముక్కల వెంకటాచార్యులు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

రేడియో

శనివారం - డిసెంబరు 28
శక 1885 పుష్య 7

హైద్రాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీతశిక్షణ, 7—30 బృందగానం, 8—15 విజయవాడ వలె, 8—30 విజయవాడ వలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—40 సినిమా సంగీతం, 8—45 పరిచయము, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఉస్తాద్ హాఫీజ్ ఖాన్: సితార్, శరత్ చంద్ర ఆరోల్కర్ గాత్రం, 11—05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 9—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, 2—30 ప్రసార సమాప్తి, 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 8—55 హైదరాబాద్ ఎ వలె, 9—30 హైదరాబాద్ ఏ వలె, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీతశిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 దేశభక్తిగేయాలు, 8—30 హరికథ: శంకరరాయ నరసింహశాస్త్రి, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల, 1—30 భారతదేశం: వైభవం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం. 7—30 సంగీతోత్సవం, 8—40 లలిత సంగీతం, 9—25 పద్యపాట, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 చంద్రా సంపత్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—00 వాద్య సంగీతం, 7—30 చంద్రా సంపత్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—30 కదంబం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 టి. ఆర్. నాగేశ్వరన్. సాయంత్రం: 5—30 టి. వి. రత్నం, 6—00 విరామ సంగీతం, 7—30 మద్రాస్ బి వలె, 8—55 విరామ సంగీతం, 9—00 వేదమంత్ర గానం (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఏ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం

[మిగతా 7 వ కాలంలో]

(8 వ కాలం తరువాయి)

సంస్కృత కార్యక్రమం, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు), 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 సంగీతోత్సవం 9—30 1963 వ సంవత్సరంలో జరిగిన కార్యక్రమాలలో కొన్ని ఘట్టాలు.

ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలు

తాలూకా, జిల్లా కేంద్రాలలో ఏర్పాటు కావాలని సూచన

హైదరాబాద్, డిసెంబర్ 26:—తాలూకా, జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ ఆయుర్వేదడిస్పెన్సరీలను ఏర్పాటు చేయడం అవసరమని నిన్న ఇక్కడ దేశీయ వైద్యమండలి చీఫ్ అడ్వైజర్ డాక్టర్ కె. సత్యనారాయణస్వామి నొక్కి వక్కాణించారు.

ఆయుర్వేదాభివృద్ధిలో ఆసక్తిగలవారు, ప్రత్యేకంగా వైద్యులు ఎక్కువ వైద్యశాలలను నెలకొల్పి, ఆయుర్వేద వ్యాప్తికి కృషి చేయాలని ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

టెలిఫోన్ సలహాసంఘం

హైదరాబాద్, డిసెంబర్ 26:— టెలిఫోన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డి అధ్యక్షతన టెలిఫోన్‌సలహా సంఘాన్ని నియమించారు. శ్రీ వాసుదేవనాయక్, శ్రీ బకర్ ఆలీ మీర్జా, శ్రీ లోకనాథం, శ్రీమతి రోడామిస్త్రీ మరి నుగ్గురు సభ్యులు ఉన్నారు. శ్రీ టి. వి. రావు కార్యదర్శిగా పనిచేస్తారు.

'విజిలెన్సు సంస్థ'

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో ఒక 'విజిలెన్సు సంస్థ'ను ఏర్పాటుచేశారు. డిపార్టుమెంట్ సిబ్బంది అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను వారు పరిశీలిస్తారు. విజిలెన్స్ ఆఫీసర్‌గా శ్రీ ఏ. వి. రాయుడు వ్యవహరిస్తారు.

"SRMT"
ప్రొడక్టు
లారీలకు, బస్సులకు
మన్నికకు మేలైనవి
మాన్యుఫాక్చరర్స్:
శ్రీ రామదాసు మోటారు
ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ.

వీణా వాదన రీతులు: పాశ్చాత్య గతులు

—మ్యూజిక్ అకాడమీ గోష్ఠి వివరాలు

మద్రాసు, డిసెంబరు 23 :— మ్యూజిక్ అకాడమీ విద్వత్సభ తిరువనంతపురం ఆర్. ఎస్. మణిగారి ప్రార్థనాగానంతో ప్రారంభమయింది. హంసధ్వని రాగంలోని 'వాతాపి గణపతిం భజేహం', సురటిరాగంలోని నవగ్రహ కీర్తన—'అంగారక మాశ్రయామి' అనే ముత్తుస్వామి దీక్షితులవారి కీర్తనలను వారు గానం చేశారు.

వీణావాద్యం గురించి, ఆ మేళ పద్ధతుల చరిత్రను గురించి సంగీతవిద్వాన్ ఎస్. రామనాథన్‌గారు ప్రసంగించారు. ముఖ్యంగా రామామాత్యుల శుద్ధ మేళను గురించి, మధ్యమేళ వీణను గురించి చిత్రపటాల సహాయంతో వీణ మేరువుల స్వరస్థానముల వివరములను విశదీకరించారు.

రఘునాథమేళ వీణను గురించిన ముఖ్యమైన అంశాలు నిరూపించేందుకు ముందు శ్రీ కృష్ణదేవరాయల ఏలుబడిలోని సంగీత శాస్త్ర సమున్నత పురోగతిని గురించి చెప్పారు. రఘునాథ నాయకులు 1614— వరకు వున్నారు. వారి శిష్యులు గోవింద దీక్షితులు, వెంకటమఖి తండ్రి. రఘునాథుని 'వ' వీణకు మునుపున్న మంగొకి రెండు రకముల గురించి కొంత తెలుసుకొనవలసి వున్నది. రఘునాథుని వీణావాదన నిపుణులు, సంగీత సాహిత్యాలలో అపార పాండిత్యం గడించారు. అన్నిరాగాలను ఆలపింప యోగ్యమయిన 'వీణాం లఘూం వివిధ రాగపతిం' వీణను రఘునాథులు ఏర్పరిచినట్లు 'సంగీత సుధానిధి' అనే గ్రంథంలోని శ్లోకాలను చతుర్దండిప్రకాశికలోని ఉదాహరణంవల్ల తెలియవస్తున్నది. రఘునాథుని వలనువున్న శుద్ధమేళ వీణకు నాలుగుతంతులు, 6 మేరువులు. ఆద్యంస్వరము 'మ'. మధ్య స్థాయికే రాలేదు. ఇప్పటి వీణను శ్రుతిచేయు విధానం మధ్యమేళ వీణవలెనే వుంటుంది.

'శుద్ధ' మేళం అనే పేరు రావడానికి కారణాలున్నవి. రామాయణంలో, వేదాలలో వీణాప్రశస్తి కద్దు. భరతునికాలంలో వట్టి తంత్రులు మాత్రమే వుండినవి. విల్లుకు తీగలను కట్టేవారు. వాటిని ఓపెన్ స్ట్రింగ్స్ అంటారు. ఏమాండొలిన్ రీతిగా వుండినది. అప్పుడు స్వరస్థానాలను గుర్తు వేసుకొను వ్రేలి పలక ఏర్పడినది. ఒకే తాపునుండి లాగి ఇతర స్వరములను వాయించు పద్ధతి బహుకాలం నిమ్మలు వచ్చింది. 13వ శతాబ్దంలో శార్ఙ్గదేవుని వాద్యాధ్యాయమునందు ఇట్టి తీగెల వీణను వాయించే విధానం గురించి 'హస్తవ్యాపారాః' అని 'కరణము'లను విపులంగా వర్ణించారు. ప్రాచీన శిల్పాలలో ఇట్టి వాద్యాలను కంద్నార చూడగల్గడం ఒక శ్రేష్ఠమయిన నిదర్శనం. శ్రుతి వీణ స్వరాలను గురించి పరిశీలించుటకు, వాయించి వినిపించుటకు లాయకయిన స్వరవీణను విడిగా వర్ణించి వున్నారు. ఏ యే వ్రేలితో ఏ స్వరాలను వాయింప వీలున్నదన్న వివరములను 'కరణము' అను చేతులలో చెప్పినారు. ఆ రోజులలో మేరువులు లేని హార్పు లాంటిని 'సారిక' అన్నది —మేరిక— అంటే— 'ప్ర—ప్రసరణే' ముందుకు జరుపింప వీలగునది. ఆయా మేళములకు తగినట్లు మేరువులను మార్చి 'మేళవించు' కొనువారు. 'నాటకం మేళం బయిన విపంచిని దేశాక్షి రాగానికి మేళవింపమని' మనుచరిత్ర నాయకిని అడిగిన 'వాలారుస్' అను పద్యం సుప్రసిద్ధం. మునుపు కిన్నరి అన్న వాద్యమందు 'పర్వ' 'కణు' అను పేర్లతో మేరువును గద్ద ఎముకతో చిటికిన వ్రేలంత పొడవుగా ఏర్పరచేవారు. స్వరస్థానమందు లాగి కంపించిన 'క్రమిక' అను గమకము వచ్చునన్నారు. ఇట్టిది మేరువుగల వీణలోనే సాధ్యము. రత్నాకరంలోని 14 మేళముల వీణకు సారిక లుండినవనియు, తరువాత 'రుద్రవీణ' అను పేరు రఘునాథుని వీణకు వచ్చినది. ఆ కాలంలో వాద్యాన్ని అథోముఖంగా వెచ్చి, ధనుస్సుతో వాయించవలెను. నిశ్శంకుని 'సారంగం' 'సారంగి' వాద్యం కావచ్చునని డాక్టర్ రాఘవన్‌గారి అభిప్రాయం. సారంగమన్న బాణము అనవచ్చును. లేక శార్ఙ్గదేవుని పేర 'సారంగ'మని వున్ననూ సబబుగానే వున్నది. 13వ శతాబ్దంలో రత్నాకరకాలంలో 14 మేరువుల వీణ వచ్చింది. దీని వివరణను—రామామాత్యులు 'మ'ను ముఖ్యంగా గొన్న (నేటి షడ్జంతో సమానంగా వుండిన) శుద్ధమేళ వీణను వర్ణించారు. స్థాయి మరీ మంద్రము నందున్నది కాబట్టి—మధ్యస్థాయికి హెచ్చు ప్రయత్నము జరిగి మధ్యమేళ వీణ వచ్చినది. కాని, వాద విశేషముకై ఇట్టి మార్పు జరిగినదన్న మరింత సబబవుతుంది.

అమెరికా సమాచారశాఖ వారి యాజమాన్యంలో లాయిత్‌లాగో అను వాద్య ప్రదర్శన జరిగింది. శ్రీమతి మాతాబర్స్ పరిచయం చేశారు. పియానో, ఆర్గన్‌అనేవాద్యాల చేరిక ఇది. ప్రపంచ ఖ్యాతిగాంచిన వీరు భారతదేశంలో వాయించడం ఇదే ప్రథమం. తనుకు కర్ణాటక సంగీతంలో అభిలాష మెండన్నారు. ధ్యానానంద నిమగ్నులయి, అర్ధనిమీలిత నేత్రాలతో ఘనమయ భావములు ప్రస్ఫుటింపజేస్తూ ఆయన వాదనం. ఒక తనువులోని విషువారలపై ద్వైవిక మయిన ప్రభావాన్ని తెల్పింది. వాద్యంలోని హార్మోనియంలాంటి పూపిరికోళివి, చిన్న స్వరముల గుండీలు, ఇక పియానోలాంటి వ్రేలి స్వరముల బిళ్లలూ అన్నిటినీ అతి దక్షతతో వాయించారు. ఆ నాదంలోని కౌశలం వినువారల హృదయాలను ఆకర్షించింది. చిత్ర విచిత్ర కల్పనలతో నానావిధాలయిన సర్వసంచారాలు, నడకలు వారి సంగీత రచనలో విశిష్టమైనవి.

పాటను మనసులో అనుకుంటూ కళాకాంతులుగల ముఖంతో నాణాకయిన హావభావాలతో క్లిష్టమయిన సంచారాలను దక్షతతో సులభంగా వాయించే నేర్పు ఆదర్శప్రాయమయినది. వేలకొలది పర్యాయాలు ఆమంత్రణ చేసి, ఝుడిచేసి, కైవశము చేసుకొన్న ఆ వాద్య విధాన చతురత, వాద్యముపైని స్వాధీనత మెచ్చుకోతగినది. ఆ పద్ధతి తెలియకున్ననూ ఆ వాద నంచయమే హృదయాలను వశపరచుకోగలదు. చక్కని నడకగల్గి అశ్వధాటిగా నడచు చిన్న పాటలను పసిబాలురను చూపుతూ వారికై వాయించారు. శాంతి రసముగల కొన్ని మధుర విలంబ సంచారాలలో ద్వైవికభావం తొణికిసలాడుతుంది. తేనెటీగల ఝుంకారాన్ని అనుకరిస్తూ ఒక పాటను వాయించారు. 'కలకలా'రవమును చెవికి కట్టిన తర్వాత సంచారములు అతని నిపుణతకు మంచి నిదర్శనమయినవి.

అకార్డియన్ వాద్యం నూరు సంవత్సరాల చరిత్రగలది. పియానో, హార్మోనీ కలిపిన వాద్యం. పూర్వులువాద్యాలు హెచ్చు స్థాయిలో నడచునప్పుడు మంద్రస్థాయిలో 'సగాపా' (ఉంపన) అను తాళస్వరాల నడకతో నుండిన రచనలు 85 సంవత్సరములకు మునుపు కనిపెట్టినారు. ఒక గుండీ నొక్కిన 16 స్వరాలు పలుకును కాని ఏ స్వరాలు కావాలో వాటినే పలికించుటకు వీలుండలేదు. అందుకే 120 స్వరాల పలకగల హార్మోనీలాంటిది—దీనికి జోడించారు. స్థాయీ భేదములను బోర్డును చేయు నొక్కిన ఆ ధ్వనులే వేరు. ఆ వాద్యంలో తన రచనను వాయించారు. అమెరికన్ గాడిదను గురించిన ఒక హాస్యరచన ఆది. మైదానాలలోని గాడిద సంచారమును మనసు నందుంచుకొన్న రచన, దాని ఆవులింపు, దాని నడక, పశులకాపరి దానిని తోలడం తరువాత గాడిద త్వరగా నడువటం—ఇదంతా అమెరికన్ సంగీతపు నడకలతో వారి సంచార విశేషాలతో అమర్చినది. తానే వ్రాసిన పాట నొకదానిని కమ్మగా వాయించారు. హాస్యగాని అంత్యక్రియలు అని మరొకపాట వాయించారు. ఈ హాస్యగాడు అసలు పూలరంగడు. వచ్చే గూపులోని వారంత దీర్ఘంగా ఆలోచిస్తూ, నవ్వకున్నారేమీ అని అందరినీ పలుకరిస్తాడట. ఏ జవాబురాదు. తుద కది తన అంత్యక్రియకై జరిగిన తతంగమని తెలుసుకొనీ తన సహజమైన ఉల్లాసాన్ని వదలడట. అట్టివాని మనస్తత్వాన్ని విశదపరచే పాట అది.

విరామం తరువాత రవీంద్రనాథ ఠాగూరు గేయాలను వాయించిరి. బిసర్‌చాల్ గంగూ అనే హంసానంది రాగపు పాటను కమ్మగా వాయించిరి. 'యూహూ' అనే గేయం తనకు చాల నచ్చిందంటూ చక్కని నడకతో వాయించారు. సెప్టెంబరు మాసంలో పుష్పించు పూల రవళిని జ్ఞప్తిపరచు పాట శీతల కోరిక మేరకు వినిపించిరి. ఎంత చక్కని మనసు! ఎంత సౌలభ్యం! మానవ జాతి సముద్ధరణకు, ఆత్మవికాసానికి సంగీతం దివ్యసాధనకదా!

నాదప్రధానమయిన భాష ప్రపంచానికి అంతా అర్థమై, హృదయానంద మిస్తుంది. నిశ్చలమయిన మనోవృత్తి, 'శుద్ధమయిన మనసు సుస్వరము'లను యదేష్టంగా గడించుకున్న ఈ రస హృదయుని వాదన చొక్కమయిన ఒక నాదానుభూతిని శ్రోతలకు ఖండజేసింది. అమెరికా సమాచార శాఖ వారికి మదరాసు సంగీత విద్వాంసులు, రసికులు ఎంతో ఋణపడి వున్నారన్న అతిశయోక్తి లేదు. ఇట్టి సంస్కారికులతో విశ్వమానవ భ్రాతృత్వం — ప్రజల మనసులతో ఆత్మవరకూ శాశ్వతంగా నెలకొనగలదు. అమెరికా భారతదేశాల జాతీయ గీతాలతో వారి ప్రదర్శన ముగిసింది. అమెరికా భారతదేశాల మైత్రికిది అద్భుతమయిన దోహదం కాగలదు.

ఆదివారంనాటి చర్చ

మ్యూజిక్ అకాడమీవారి విద్వత్సభ సమావేశము విద్వాన్ బి. కృష్ణమూర్తిగారి గానంతో ప్రారంభమయింది. శ్రీ గణపతిని అనే సౌరాష్ట్ర రాగకీర్తనను, ముత్తుస్వామి దీక్షితుల నవగ్రహ కీర్తన—'చంద్రంభజ మానస'—(అసావేరి రాగం, మత్యతాళము) అనే కీర్తనను పాడినారు.

శ్రీ కుంభకోణం నారాయణస్వామయ్యరు 35 తాళాలకు సరిపోయే మృదంగం మొహరాలను గురించి ఉదహరించారు. శ్రీ ముడికొండాన్ వెంకట్రామయ్యరుగారు ఆ విషయాలను సభాసదులకు వివరించినారు. నారాయణస్వామి అయ్యరు శరభశాస్త్రులవారి బంధువులు. వారికి సహాయంగా మృదంగం వాయించినవారు ఆర్. రామన్‌గారు. అళగునంబి పిళ్లె, కుంభకోణం రంగు అయ్యంగార్లవద్ద నేర్చినవారు. చతురశ్ర మొహర, ఖండమొహరాలు, ఆయా గుణముల అక్షరాల—తాళములకు సప్పును. 4, 8, 16, 32, 5, 10, 20, 30— మొదలగునవి. మొహరా అన్నది ఒక్క కట్టుబాటులో అణగి అందంగా అమరిన అస్పష్టమయిన ఏర్పాటు. 2 ఆవృత్తములలో ముగిసి తగ్గింపుతో మొత్తం నాలుగు ఆ వృత్తములలో పూర్తి అవుతుంది. 'యతి' అన్నది తాళమునకు ఏర్పడిన తాళ ఛందస్సుకు సరిపడు ఒక విన్యాసము. శ్రోతోవహం, గోపుచ్ఛయతి—మొదలైనవి. 'మొహర' తరువాత—'ముక్తాయింపు' వాయించి మృదంగ ఆ వృత్తమును ముగించెదరు. 'తధిగిణతోం, ధిగిణతోం, గిణతోం, ణతోం, తోం' — అన్నది బేసి సంఖ్యల తాళములకు చక్కగా మొహరాలను అమర్చుటకు ఈ 'యతి' ప్రసారం చాల బాగుంటుంది. వినువారి కిట్టి గొడవలు కలవను అను మానము రాకుండునంత సులువుగా, లలితంగా అయి అందాలతో ఏర్పరచవచ్చును.

మృదంగంలో మిశ్ర ఝంపె తాళం ఒక కళ చాకములో అళగునంబిపిళ్లెగారు ఏర్పరచిన 'పిళ్లయారు కౌతువము'ను, వరుసలను వాయించిరి. కొనసించడం, వాద్యం, సరళి లాంటివి—అభ్యాసానికి శ్రేష్ఠములు. చతురశ్రజాతి మొహరా 35 తాళములలో అవు అక్షరములున్న తాళములకు నప్పుతాయి. గోపుచ్ఛయతి పలె తగ్గుతూ వచ్చు శబ్దాలు—వాయించి, వినిపించారు. వీటిలో సామాన్యంగా నాలుగు ఆవృత్తములు రావలెను. అదే సత్సంప్రదాయం. 3, 5 ఆవృత్తములు న్యాయవిరుద్ధం. ఇట్లే వరుసలు తాళఘాతాలకు, వృత్త అనువృత్తాల పోకడలకు అనువుగా కవడం వలె అమరివుంటాయి. అట్లే మూడు అక్షరాల త్రిశ్రమొహరా, ఖండ మత్యతాళానికి (12 అక్షరాల తాళానికి) సరిపోవునాని వాయించారు. ఇట్టిది కొంత అరుదనియే చెప్పవచ్చునన్నారు.

అట్లే ఖండమొహరా మిశ్ర ఝంపె తాళానికి 'సమయతి'లోవాయించినారు. మిశ్రజాతిమొహరా చతురశ్రజాతి ధ్రువతాళానికి శ్రోతోవహయతి—క్రమంగా హెచ్చు వరుసను—తోం, ణతోం, గిణతోం, ధిగిణతోం, తధిగిణతోం—పంటిది వాయించారు. 'సంకీర్ణ జాతి మొహరా, ఖండత్రిపుటతాళం, మిశ్రఅట—మొదలగు '9' అక్షరాల గుణాకరపు తాళాలకు సమంగా నప్పును. ఇది గోపుచ్ఛయతి రీతిగా అమరివున్నది. '11' అక్షరాల త్రిశ్రధ్రువం, సంకీర్ణరూపకం, మిశ్ర త్రిపుట తాళాలకు సరిపడు మొహరాలను వినిపించారు. ఇదియూ గోపుచ్ఛయతి రీతిగా నడిచింది.

23 అక్షరాల మిశ్రధ్రువం, సంకీర్ణత్రిపుట (13).

1. ఖండధ్రువతాళము.

సంకీర్ణధ్రువము 29 అక్షరాల తాళం. దీనికి బేసిని బేసి సంఖ్యగల తాళం. 35 తాళాలలో కెల్ల ఎక్కువ అక్షరసంఖ్యగలది. అటుతరువాత ద్వితాళ అవధానపు మొహరా ప్రదర్శించారు. మిశ్రచాపు ఒక చేతిలో, త్రిశ్రత్రిపుట తాళ మింకొక చేతిలో నడిపిస్తూ మూడుపాలలో మిశ్ర మొహరాను వినిపించారు. ఇదొక తాళ గారడీ. లయము దిట్టమగుటకు ఇట్టిది రూఢి చేసుకోవాలన్నవిపాట.

(2) త్రిశ్ర త్రిపుట, 2 కళచౌకము, చతురశ్ర త్రిపుట మిశ్ర చతురశ్రనడ—గతి 26—56.

ఇదీ కష్టసాధ్యమయిన అవధానం.

ఇట్టివి ప్రదర్శనకు పనికిరాకున్నను, పరిశోధనాదృష్టితో విద్వత్సభలలో చూపెట్టడానికి తగినవని శ్రీ వెంకట్రామయ్యరు అభిప్రాయపడినారు.

(3) ఖండ ఏకతాళం—ఖండచాపు.

డమరుక యతిలో మొహరా—మొదట పెద్దది, నడుమ కురుచ, తుది మరియు మొదటివలె పెద్దది—ఈ యతి నడక.

పాలఘాట్ మణిఅయ్యరుగారు మాట్లాడుతూ, ఇది చాల ప్రయాసే, బాగ నిర్వహించినారు. కాని, కచ్చేరికి పనికివచ్చే రీతి వేరు. అయినా దీనిని సాధించడం మంచిది. అయినా ఎవరికినాలు గుణగ్రహణ గానించుట ఉత్తమమన్నారు. సంగీత సాహిత్య విద్వాంసులు శ్రీ టి. వి. సుబ్రహ్మణ్యంగారు తంజావూరి సరస్వతీ మహాల్ తాళపత్ర గ్రంథాలలో తాము సేకరించిన అపూర్వ సంగీత రచనలను గురించి మరికొంత ముచ్చటించినారు. సంగీతానికి శాస్త్రపరిచయం, లక్షణజ్ఞానం అవసరమన్నారు. ముఖ్యంగా సంస్కృతం, తెలుగు బాగా తెలుసుకోవడం సంగీత విద్యార్థులకు తప్పనిసరి అన్నారు. నాటకాంతంవరకయినా నేర్చుకోవలెనన్నారు. జయదేవుని గీతగోవిందాన్ని అనుసరించిన గీతరాఘవం అనే సంగీత రచనాకావ్యము 17వ శతాబ్దంలో, 24 అష్టపదులలో ''విన్న భూపాలు''డను రాజు రచియించినాడట. సంక్షిప్తంగా రామాయణగాథను 24 అష్టపదులలో ఆయన ఇమిడ్చినారు. అష్టపదులశైలి, అక్షర రమ్యతను చక్కగా అనుకరించినట్లు కానవస్తుంది. అందులో ఋతువర్ణనాది అంతము లున్నవి. కావ్యము ఆరు సర్గలలో ముగిసింది. నేడు ప్రసిద్ధంగావున్న రాగాలలో పాటలు అమరివున్నవి. ఇదొక సంగీతకావ్యం. ఇది భక్తిరస ప్రధానం. ఇంకా ఇతర గీత సాహిత్యాలున్నవి. గీత సుందరమన్న కావ్యం. గీత శంకరం—ఇంకా అచ్చుకాలేదు. 'శివగీతి మాలిక', 'రామాభ్యుదయం' శిథిలావస్థలో నున్నవి. ఇందులోని శ్లోకాలు, ఎనిమిది చరణాలుగల పాటలు, సరళు కలవు. జయదేవుని పదజాలప్రభావాన్ని విశదపరచే శ్లోకాలను, పాటల సాహిత్యాన్ని ఆయన చదివి వినిపించారు. దీనిని రామాయణాష్టపదు లనవచ్చును. శ్లోకాలు రమ్యంగా వున్నవి.

అధికారాల వికేంద్రీకరణ

విద్యుచ్ఛక్తిబోర్డు కమిటీ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 26:— బోర్డు అకౌంట్ల పునర్వ్యవస్థీకరణకు వీలుగా శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ అధ్యక్షతన ఒక సంఘాన్ని ఎలెక్ట్రిసిటీ బోర్డు నియమించింది.

దిగువస్థాయిలలో ఎక్కువ అధికారాలనివ్వాలని సంఘం తనివేదికలో సూచించిందని కమిటీ ప్రతినిధులు నిన్న ఇక్కడ చెప్పారు. నివేదిక బోర్డుకు సమర్పించబడింది.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకుకూడా సిఫార్సులు ఉపకరిస్తవని, అధికారాల కేంద్రీకరణ ఫలితంగా అనవసర ఆలస్యం జరుగుతున్నదని ఆ ప్రతినిధిచెప్పారు.

అన్ని స్థాయిలలో పని త్వరితగతినిసాధించే బాధ్యతను పూర్తిగా ఇంజనీర్లకు అప్పగించాలని సంఘం సూచించింది.

ఈ సంఘంలో శ్రీ జి. ఏ. నరసింహారావు, శ్రీ సి. లక్ష్మీపతి, శ్రీ కె. వి. శ్రీనివాసరావు, శ్రీ పి. వి. ఆర్. రావు, శ్రీ నటరాజన్‌కూడాఉన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ కౌన్సిలర్ల రాకపోకల అలవెన్సు

చెల్లించేందుకు ముసాయిదా నిబంధనల ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 26:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్ల రాకపోకలకు అయేఖర్చు ఇచ్చేందుకు ముసాయిదా నిబంధనలు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటింపబడ్డాయి.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశానికి లేక స్థాయీసంఘం సమావేశానికి హాజరయిన ప్రతికౌన్సిలర్‌కు రోజుకు ఏదిరూపాయలు ఈనిబంధనల ప్రకారంచెల్లించబడతాయి. అయితే సమావేశం జరగడానికి నిర్ణీతసంఖ్యలో సభ్యులు హాజరవాలి. సమావేశం కొంత కార్యక్రమాన్ని నిర్వహించాలి.

ఒక నెలలో జరిగిన సమావేశాలకు హాజరయినందుకు కౌన్సిలర్లకు చెల్లించవలసి వచ్చే మొత్తం యాభై రూపాయలకు మించకూడదు.

ఈ నిబంధనలప్రకారం కౌన్సిలర్ల రాకపోకల ఖర్చుక్రింద అడ్వాన్సుగా ఎట్టిమొత్తం ఇవ్వబడదు.

కార్పొరేషన్ సమావేశానికి లేక స్థాయీ సంఘం సమావేశానికి, లేక అజమాయిషీకివెళ్లేందుకు కార్పొరేషన్ శకటాలను వారు వాడకూడదు.

కుమారి మణు బహెన్ ఖసకు నెహ్రూ రాక

గాంధీజీ మునిమనుమరాలు

బొంబాయి, డిసెంబర్ 25:— ప్రధాని శ్రీ నెహ్రూ నేడు మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో కలిసి గాంధీజీ మునిమనుమరాలు కుమారి మణుబహెన్ గాంధీఇనకు వెళ్లి సుమారు అరగంట గడిపారు.

గాంధీజీ స్మృతిచిహ్నాలుగా యింకా ఆమె అట్టేపెట్టిన వాటిలో తనకూ గాంధీజీకీ మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాల పుస్తకాలను చూసి కంటనీరు పెట్టుకొన్నారు.

గాంధీజీతో ఆమె గడిపిన సంవత్సరాలలో జరిగిన దైనందిన కార్యక్రమాన్ని గురించిన రికార్డును ప్రచురించడం మంచిదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మణుబహెన్ గాంధీకి సలహా యిచ్చారు.

ఎం. జి. ఎం. 40వ వార్షికోత్సవం

1964 లో అయిదుకోట్ల డాలర్ల ఖర్చుపై చిత్రనిర్మాణ కార్యక్రమం

కల్వర్‌సిటీ (హాలీవుడ్), డిశంబరు 25:— మెట్రోగోల్డ్విన్‌సంస్థ అధ్యక్షుడు రాబర్ట్ హెచ్. ఓ. బ్రియన్ వారంరోజులపాటుజరిగిన ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ 1964—65లోకంపెనీ అయిదుకోట్ల డాలర్లు ఖర్చుపెట్టి 36 చిత్రాలను నిర్మించడానికి సంకల్పించిందని అన్నారు.

1964 ఏప్రిల్‌లో 40వ వార్షికోత్సవం జరుగగలదని మెట్రో పిక్చర్సు, గోల్డ్విన్ ప్రొడక్షన్స్, లూయీ జి. మేయర్ ప్రొడక్షన్స్—ఈ మూడు ఏకం చెయ్యబడినవని అన్నారు.

3,000మంది సినీవారు స్టూడియోలో పని చేస్తున్నారని, ప్రపంచమంతటా 30,000మంది ఉద్యోగులున్నారని, 24మందిరచయితలు ఇప్పుడు 20 చిత్రాలకు కథలు, స్క్రీన్‌ప్లే వ్రాస్తున్నారని, 'కొటరేజ్' '36 గంటలు' 'ది ఓస్టిసేటివ్' 'ఎవ్విరిమాన్ షుడ్ హేవ్ వన్'—మున్నగు చిత్రాల నిర్మాణం ముందు ప్రారంభం కాగలదని కూడా ఆయన అన్నారు.

మెటల్, ఇంజనీరింగ్ నేషనల్ సమాఖ్య సభలు

హైదరాబాద్, డిసెంబర్ 26:— మెటల్ ఇంజనీరింగ్ నేషనల్ ఫెడరేషన్ సభలు హైదరాబాద్‌లో ఫిబ్రవరి ఒకటి, రెండు తేదీలలో జరుగుతాయని శ్రీ కె. ఎల్. మహేంద్ర తెలియజేశారు. ఫెడరేషన్ కార్యవర్గ సమావేశానికిహాజరై బొంబాయినుంచి ఆయనతిరిగివచ్చారు.

'వేజ్‌బోర్డు' నిర్మాణానికై ఆందోళనసాగించాలని కార్యవర్గం నిర్ణయించింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 25 :— జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గావున్న శ్రీ ఆర్. సి. దత్ కొత్తగా ఏర్పాటుచేసే కంపెనీ లా బోర్డులో ప్రధానపదవికి నియమించవచ్చునని తెలుస్తున్నది.

ఆయనకు అదనపు కార్యదర్శి హోదా ఇవ్వవచ్చును.

గ్రామపంచాయతీ కార్యాలయం, పిప్పర, ప. గో.

టెండరు ప్రకటన

ఈ దిగువ సుదహరించిన పనులు పూర్తిచేయుటకు సీలువేయబడిన టెండర్లు ది 3—1—1964 తేదీ మధ్యాహ్నము గం. 4—00 ల వరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే పంచాయతీ ఆఫీసువద్ద తీసికొనబడి అదేరోజున సాయంత్రము గం. 5—00 లకు టెండరుదారు సమక్షమున తెరువబడును.

1. టెండర్లు పిప్పర పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి పేర పంపవలెను.
2. ప్రతి టెండరుతోపాటు రూ. 2—50 చొప్పున యస్టిమేటు మొత్తమునకు ప్రథమ డిపాజిట్టు చెల్లించి రశీదు టెండరుతోపాటు జతపర్చవలెను.
3. ఏ టెండరుదారుని టెండరైనను యెట్టి కారణము తెలుపకయే నిరాకరించు అధికారము పంచాయతీకి గలదు.
4. అంగీకరించని టెండరుదారుని ప్రథమ డిపాజిట్టు అంగీకరించబడిన—కంట్రాక్టరు అగ్రిమెంటు వ్రాసిన తర్వాత యివ్వబడును.
5. అంగీకరించిన కంట్రాక్టరు — ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు నిర్ణయించిన ప్రకారము రూ. 1—50 స్టాంపుమీద అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.
6. సకాలములో చేరని టెండర్లు, ప్రథమ డిపాజిట్టు కట్టని టెండర్లు—1 వ షరతు ప్రకారము చిరునామా వగైరా సరిగా వ్రాయని టెండర్లు నిరాకరించబడును.
7. అంగీకరించిన కంట్రాక్టరు కట్టిన డిపాజిట్టు ఆడిటు అనంతరము యివ్వబడును.
8. తదితర వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

	పని వివరము.	యస్టిమేటు మొత్తం.
1	గద్రెలవారి వీధి (కె. యస్. రోడ్డునుంచి శ్రీ పిరపల్లి చిన రామన్న యింటివరకు) మెటలు చేయుట.. 556'—0×9'—0×0—4''.	రూ. 850—00
2	గౌతు లచ్చన్న రోడ్డు — మెటలుచేయుట. 550'—0×8'—0×0—6''.	రూ. 800—00
3	మాలవారివీధి మెటలుచేయుట. 1010'—0×8'—0×0—4''.	రూ. 1350—00
4	బొమ్మగంటివారి వీధి (బలువు సర్వన్న యింటివద్దనుంచి, చివరకు) మెటలు చేయుట 990'—0×9'—0×0—4''.	రూ. 1600—00
5	సీలివారివీధి — మెటలు చేయుట. 750'—0×8'—0×0—4''.	రూ. 1000—00
6	శ్మశానము రోడ్డు — (మంతెనవారి వీధి) మెటలుచేయుట 480'—0×8'—0×0—6''.	రూ. 950—00
7	చేకూరివారి సందు — క్వారీ రబ్బిసు చేయుట. 400'—0×9'—0×0—6''.	రూ. 650—00
8	రాజావారివీధి — క్వారీ రబ్బిసు చేయుట. 300'—0×12'—0×0—6''.	రూ. 700—00
	మొత్తము.	రూ 7900—00

షరా : ప్రస్తుతము పంచాయతీలో సొమ్ములేదు. ప్రథమ డిపాజిట్టు రూ. 197—50 కట్టి రశీదు పొందవలెను.

డి. అమృతరావు.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.





Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published atVijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS.
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఉదయం
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య
Regd. No. A-4
సంపుటి : 28 సంచిక : 345 విజయవాడ 29-12-1963 ఆదివారం 10 పేజీలు 13 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఆగిపోని గుండె

సిరాక్యూస్, డిసెంబర్ 28:— మర్మ్యుక్తిగుండె ఎలా పనిచేస్తుందో అని కొంటుంది. మానవుని అజేయతకు అదేలోటు. ఇప్పుడు సిరాక్యూస్ హృద్రోగ చికిత్సానిపుణుడైన డాక్టర్ హెరాల్డ్ క్లైష్కా (39) ప్లాస్టిక్‌తో హృదయ భాగాన్ని సృష్టించి మానవునికి ఆగిపోని గుండెను యివ్వాలని పరిశోధనలో దాని తుదిమెరుగులు దిద్దడంవరకు వచ్చారు. ఇందుకై 33,000 డాలర్ల గ్రాంటు ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గుండెలాగానే పుండే ఈ ప్లాస్టిక్‌గుండె ఒక కిలో బరువు తూగుతుంది. ఆరేళ్ల క్రితం తన తండ్రి హృద్రోగంతో మరణించగా ఈ పరిశోధనకు డాక్టర్ హెరాల్డ్ పూనుకున్నారు.

రాష్ట్రంలో బియ్యం ధరల కంట్రోలు ఉత్తర్వు అమలు

కృష్ణా, ఉభయగోదావరి, నిజామాబాద్, వరంగల్, నెల్లూరు జిల్లాలకు వెంటనే వర్తింపు

వివిధరకాలబియ్యం గరిష్ఠధరలు నిర్ణయిస్తూ గెజెట్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 28:— ఆంధ్రప్రదేశ్ బియ్యం ధరల కంట్రోలు ఉత్తర్వు (1963) నేడు ఇక్కడ గెజెట్‌లో ప్రకటింపబడింది.

ఈ ఉత్తర్వు కృష్ణా, ఉభయగోదావరులు, నిజామాబాదు, వరంగల్, నెల్లూరుజిల్లాలకు వర్తిస్తుంది.

మేలిరకం, ముతకరకం బియ్యం గరిష్ఠ అమ్మకం ధరలు ఈ ఉత్తర్వులో నిర్ణయింపబడినవి.

క్వింటాల్‌కు రు. 1.37 వంతున అదనంగా కొత్త సంచుల ధర నిర్ణయించ బడింది. పాకింగ్, మార్కింగ్, తూకము, రవాణా తదితరములకు క్వింటాల్‌కు యఫ్. ఒ. ఆర్. స్టేషన్‌లకు 72 న. పై. కొనుగోలుదారు గిడ్డంగికి సరసరి చేర్చే యెడల 67 న. పై. కూడా నిర్ణయింపబడింది.

ఈ క్రింద పేర్కొనబడిన విధంగా వివిధ రకాల బియ్యం క్వింటాల్ ధరలు నిర్ణయింప బడినవి: వడ్లకుసుమ రు. 48.23, ఢిల్లీ భోగం రు. 49.5, పన్నాలు రు. 49.57, సన్న కృష్ణకాటుకలు రు. 54.25, కిచ్లీ సాంబా రు. 55.59, బంగారు తీగలు రు. 60.28, ఇతర రకాలు రు. 48.23.

ముతకరకం బియ్యం ధరలు రు. 46.22 నుంచి రు. 42.21 వరకు వున్నాయి.

నెల్లూరు జిల్లాలో ఈ క్రిందివిధంగా ధరలు నిర్ణయింపబడినవి: మొలకొలుకులు రు. 56.93, ముతకరకాలు రు. 42.87 తెల్ల ఎరుపు, తెలుపు రు. 44.21.

ఈ ధరలు వెంటనే అమలులోకి వస్తాయి.

చిత్రజగత్తు!

ఈ టానిక్ దిగుమతి ఆగిపోయిందంతమాత్రాన ఆర్డర్లు పొడుచేసుకోడం దేనికి? మీ. తెన్నికావాలో చెప్పు; సాంపిల్ బాటిల్ ఒకటి ఇలా పారేయండి! వారంరోజుల్లో అవే బాటిల్స్ అంతకంతె చీప్‌గా సప్లైచేస్తాను!....

హైదరాబాద్‌లో టెలెక్స్ సర్వీసు

నాలుగునెలలలో ప్రవేశపెట్టే సూచన

హైదరాబాద్, డిసెంబరు 28:— హైదరాబాద్ నగరంలో ఆటోమాటిక్ టెలెక్స్‌సర్వీసు నాలుగునెలలలో ప్రవేశపెట్టి, ఆ తరువాత దానిని విజయవాడ, విశాఖపట్టణాలకు విస్తరింప జేస్తామని టెలిఫోన్ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఏ. వి. రాయుడు ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు.

శ్రీ రాయుడు నేడే న్యూఢిల్లీనుండి తిరిగి వచ్చారు. హైదరాబాద్‌లో టెలెక్స్‌సర్వీసు నెలకొల్పడానికిఅవసరమయిన అనుమతిని న్యూఢిల్లీలో పొందారు. ప్రస్తుతం టెలెక్స్‌సర్వీసు కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, అహమదాబాద్ పట్టణాలలో మాత్రం ఉంది.

ఈ సర్వీసువల్లలో లభిస్తుందనీ, ఎవరైనా మరొకరితో మాట్లాడినప్పుడు ఆ మాటలు టెలిప్రింటర్ రికార్డు చేస్తుందని చెప్పారు.

(7 వ కాలం తరువాయి)

జానికి నిప్పంటించారు. వారు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న ఒక హోటల్‌పై రాళ్ల వర్షం కురిపించారు. తరవాత సినిమాహాలును ధ్వంసంచేశారు.

అయినప్పటికీ జనసమూహంలో ఎక్కువ భాగంతి ప్రశాంతంగా చెదిరిపోయి జుమా మసీదు వద్దకు వెళ్లారు. శ్రీ మొహిద్దీన్ కారా అధ్యక్షతన అక్కడ ఒక పెద్ద సభ జరిగింది. ఇది ఇలా ఉండగా నగరంలో పూర్తిగా హర్తాల్ జరగడంతో నగర జీవితం యావత్తూ స్తంభించిపోయింది.

కర్ఫ్యూ విధింపు

రెసిడెన్సీ రోడ్డు ప్రాంతంలో ప్రజలు పెద్ద పెట్టున దౌర్జన్యచర్యలకు పూనుకున్నందున నేటి సాయంత్రం నగరంలో 14 గంటలపాటు కర్ఫ్యూవిధించబడింది. నేటి సాయంత్రం 7 గంటలనుండి కర్ఫ్యూ అమలులోకి వస్తుంది.

ప్రజలు అల్లర్లు జరిపిన సందర్భంగా పోలీసులు కాల్పులు జరిపి, ప్రజలను చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించిన అనంతరం జిల్లా మేజిస్ట్రేట్ కర్ఫ్యూవిధించారు.

తుపాకి కాల్పులలో ఒకరు మాత్రమే గాయపడ్డారని జిల్లా మేజిస్ట్రేట్ తెలియజేశారు. అయితే ముగ్గురు, నలుగురు గాయపడ్డారని అనధికార వర్గాలవారు అంటున్నారు.

ప్రజలు కొన్ని ప్రభుత్వ భవనాలను కూడ ధ్వంసం చేశారు. అరడజను మోటారు శకటాలను కాల్చి ధ్వంసంచేశారు.



గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్త శిరోజం దొంగిలింపబడిన శ్రీనగర్‌లోని హజ్రత్‌బాల్ మసీదు

ప్రఖ్యాత శాస్త్రవేత్త, రచయిత శ్రీ కంచి శేషగిరిరావు మృతి

మచిలీపట్నం, డిసెంబరు 28:— ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, నాటక రచయిత శ్రీ కంచి శేషగిరిరావు మొన్న గురువారంనాడు ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు.

ఆయన తమ పరిశోధనాలయంలో పనిచేస్తుంటూఉండగా ప్రమాదవశాత్తూ వళ్ళుకాలిందని, దానివల్లనే ఆయన మరణించాడని తెలుస్తున్నది.

శ్రీ శేషగిరిరావు వయస్సు 44. పంచదార తయారీలో ఒక నూతనవిధానాన్ని కనిపెట్టినందుకు వృథ్వీట్రస్ట్, ఇంటర్నేషనల్ వారిచే ఆయన ఒక బంగారు పతకం బహుమతిగా పొందారు. ఆయన వ్రాసిన 'మానవుని పరిణామం' అను గ్రంథానికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు బహుమతి యిచ్చారు. ఖగోళశాస్త్రం, మీద ఆయన రచించిన మరో గ్రంథం తెలుగుభాషా సమితివారి బహుమతి నందుకున్నది.

శ్రీ శేషగిరిరావు శాస్త్రంమీద పెక్కు గ్రంథాలు వ్రాశారు. తెలుగులో అనేక నాటకాలుకూడా రచించారు.

కావలికి మునిసిపాలిటీ

నెల్లూరు, డిసెంబర్ 28:— కావలి పంచాయతీని మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చెయ్యడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యిక్కడచెప్పారు. సర్వాయపాలెం,ఆముదలదిన్నె గ్రామాలు మునిసిపాలిటీ నుంచి మినహాయింపబడగలవు.

ఈ జిల్లాలో కావలి మూడవ మునిసిపాలిటీ. మిగిలినరెండూ నెల్లూరు, గూడూరు.

కావలిని మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసే విషయం అయిదేళ్లుగా ఆలోచనలోవుంది. కావలి జారిన్‌డిక్షన్ వివాదాస్పదవిషయంగా పరిణమించినందున దానిని మునిసిపాలిటీగా మార్చడం ఆలస్యమైంది.

సర్వాయపాలెం, ఆముదలదిన్నె గ్రామాలు రెంటిని మినహాయించడంతో వివాదం సమసిపోయింది.

సైప్రస్ సమీపంలో టర్కీ యుద్ధనౌకలు

చొచ్చుకువస్తున్నట్లు భద్రతాసంఘం సమావేశంలో సైప్రస్ ప్రతినిధి ఫిర్యాదు

న్యూయార్క్, డిసెంబర్ 28:— సైప్రస్ సముద్రతీరంవైపుకు టర్కీ యుద్ధనౌకలు చొచ్చుకు వస్తున్నవని, అవి తీరానికి 25 మైళ్ల దూరంలో ఉన్నట్లు తనకు సమాచారం అందినదని, సైప్రస్‌లో ప్రస్తుత యుద్ధవిరమణ పరిస్థితి యథాతథంగా కాపాడబడేటట్లు భద్రతాసంఘం తగుచర్యలు తీసుకోవాలని నిన్నరాత్రి భద్రతాసంఘం అత్యవసర సమావేశంలో ప్రసంగిస్తూ సైప్రస్ ప్రతినిధి విజ్ఞప్తి చేశారు.

సైప్రస్‌దీవికి తన యుద్ధనౌకలను పంపించగలనని టర్కీ బెదిరిస్తున్నట్లు సైప్రస్‌కావించిన ఆరోపణలను పరిశీలించడానికి నిన్నరాత్రి భద్రతాసంఘం అత్యవసరంగా సమావేశమైంది.

భద్రతాసంఘం సమావేశంలో సైప్రస్ ప్రతినిధి జెనస్ రొసిడెస్ ప్రసంగిస్తూ నౌకాబలాన్ని ప్రదర్శించి బెదిరించి లొంగదీసుకొనే 18 వ శతాబ్దపువిధానాన్ని టర్కీ అనుసరిస్తున్నదని, సైప్రస్ సముద్రతీరానికి 25 మైళ్ల దూరంలో టర్కీ నౌకలు పొడగట్టినట్లు సైప్రస్ విదేశాంగమంత్రి తనకు ఫోన్‌ద్వారా తెలియచేశారని, అటుపిమ్మట ఈ నౌకలు తమగమ్యాన్ని మరొకదిశకు మార్చుకొన్నట్లు తనకు సమాచారం అందిందని తెలియచేశారు.

యుద్ధనౌకలను తరలించగలమని టర్కీ కావించిన బెదిరింపులను గురించి చర్చించడానికి భద్రతాసంఘం అత్యవసరంగా సమావేశం కావాలని సైప్రస్ కోరడంవల్ల టర్కీ, తన యుద్ధనౌకల గమ్యాన్ని మార్చుకొన్నదేమో తెలియదని ఆయన అన్నారు.

టర్కీ యుద్ధనౌకలు సైప్రస్‌కు కనుచూపుమేరలో కాల్పులు సాగించినవని కూడా ఆయన తెలియచేశారు.

పిమ్మట భద్రతాసంఘం సమావేశంలో టర్కీ ప్రతినిధి కురల్ ప్రసంగిస్తూ సైప్రస్ దిశగా టర్కీ తన యుద్ధనావలను పంపిస్తున్నదనే ఆరోపణ నిజంకాదని, సైప్రస్‌లో టర్కీ ప్రజలపై తాను కావిస్తున్న అత్యాచారాలను కప్పిపుచ్చుకొనడానికే సైప్రస్ ఇలా ఆరోపిస్తున్నదని, కుదుటబడిన పరిస్థితులను అల్లకల్లోలం కావించడానికి సైప్రస్ ప్రయత్నిస్తున్నదని ప్రత్యారోపణ చేశారు.

సైప్రస్‌లో టర్కీ పౌరులను స్త్రీలు పిల్లలు అనే వివక్షణ లేకుండా సైప్రస్ ప్రభుత్వం హత్యకావిస్తున్నదని అన్నారు.

సైప్రస్ రాజ్యాంగంలో టర్కీజాతుల ప్రజలకు సంక్రమించిన హక్కులు ఇవ్వబడినట్లుగా సైప్రస్ ప్రభుత్వం టర్కీజాతుల ప్రజలకు చేబుతు న్నదని, వారిని మట్టుపెట్టడానికి కొందరికిపూర్తి స్వేచ్ఛ ఇచ్చినదని ఆయన ఆరోపించారు.

90 నిముషాలసేపు చర్చజరిగిన పిమ్మట సమావేశం వాయిదాపడింది. తిరిగి సమావేశం ఎప్పుడు ఏర్పాటు కాగలదో త్వరలోనే ప్రకటింపబడుతుంది.

ప్రాక్పశ్చిమ రాజ్య సంబంధాల అభివృద్ధి

అమెరికా కృషి చేయగలదని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

రాంచీ, టెక్సాస్, డిసెంబరు 28:— ప్రాక్పశ్చిమదేశాల సంబంధాలలో అభివృద్ధి సాధింపబడవచ్చునని. ఈ అభివృద్ధి సాధనకై అమెరికా తన శక్త్యానుసారం కృషి చేయగలదని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు.

లాటిన్ అమెరికా అభివృద్ధికై సహాయ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న థామస్ మాన్, అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి థామస్ మాన్, సహాయపడగలరని, ఆయన తన ప్రకటనలో తెలియచేశారు.

మెక్సికో ప్రెసిడెంటు మతీస్‌తో తాను ఫిబ్రవరి 21, 22 వ తేదీలో పామ్‌స్ప్రింగ్స్‌వద్ద సంభాషణలు జరపగలనని ఆయన ఎరుకపరిచారు.

తన ప్రభుత్వం తలపెట్టిన నూతన ఆర్థిక కార్యక్రమందృష్ట్యా, అమెరికాలోను, అమెరికా దూరప్రాంతాలలోను, వున్న అమెరికా సైనిక స్థావరాల సముచ్చయంతటినీ సమగ్రంగా పరిశీలించడానికి ఒకప్రత్యేకసంఘాన్ని నియమించవలసినదిగా రక్షణమంత్రి రాబర్ట్ మెక్నమారాను తాను ఆదేశించినట్లు ఆయన తెలియచేశారు.

నిన్న ఇచ్చటపత్రికావిలేఖరులగోష్ఠిలో ప్రెసిడెంటు జాన్సన్, వ్యవసాయమంత్రి శ్రీమన్ ఓర్విల్ ప్రీమన్ ప్రసంగిస్తూ, ఇటీవల బ్రస్సెల్స్‌లో జరిగిన కామన్ మార్కెట్టు మంత్రుల సమావేశంలో, సమిష్టిమార్కెట్టుతో అమెరికాప్రవేశం గురించి ప్రస్తావింపబడలేదని ప్రకటించారు.

రాష్ట్ర అసెంబ్లీకి ఉప ఎన్నికలు

వాయల్పాడు, కంకిపాడులలో ఫిబ్రవరి 16 న పోలింగ్

హైదరాబాద్, డిసెంబరు 28:— శాసనసభకు జరుగనున్న ఉపఎన్నికల సందర్భంగా వాయల్పాడు, కంకిపాడు నియోజకవర్గాలలో ఫిబ్రవరి 16 న, కల్యాణదుర్గ నియోజక వర్గంలో ఫిబ్రవరి 12 న పోలింగు జరుగుతుంది.

ఎన్నికల కార్యక్రమాన్ని భారత ఎన్నికల కమిషన్ ఆమోదించింది. ఈ మూడు నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలుచేయడానికి ఆఖరి తేదీ జనవరి 17, నామినేషన్ల పరిశీలన జనవరి 20, ఉపసంహరించుకొను ఆఖరు తేదీ జనవరి 23.

నదీజలాల సమస్య

నెహ్రూతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి చర్చ

బొంబాయి, డిసెంబర్ 28:— కృష్ణా—గోదావరి నదీజలాలు మైసూర్—మహారాష్ట్ర సరిహద్దు సమస్యలను గురించి ప్రధానమంత్రి నెహ్రూ ఇక్కడ ఉన్నప్పుడు వారితో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ చర్చించారు.

మహారాష్ట్ర వాదాన్ని సానుభూతితో ప్రధానమంత్రి విన్నారని, ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి శ్రీ నందాతో మాట్లాడి తగుచర్య తీసుకునేటట్లు చూడగలనని ఆయన హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

మరాఠీ భాషనుమాట్లాడే ప్రాంతాన్ని తనకొని ఉన్న ప్రాంతాలను మాత్రమే మహారాష్ట్రంలో విలీనం చేయాలని శ్రీ నెహ్రూకు తాను వివరించానని శ్రీ నాయక్ పత్రికా ప్రతినిధులకు నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ రాష్ట్రంలో ప్రస్తుతం అయిదుశాతం భూమిమాత్రమే సాగులో ఉన్నదని, నీటివనరులన్నిటిని పూర్తిగా వినియోగించుకున్నప్పటికీ మహారాష్ట్రంలో ఇరవై ఆరు శాతం భూమి మాత్రమే సాగులోకి రాగలదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు.

కొంకణ్ ఏమొకుండిన ప్రాంతాలలో సోనిలి [illegible] విద్యుదుత్పాదనకు నదీజలాలను వినియోగించడం అవసరమని ప్రధానమంత్రితో చర్చలలో శ్రీ నాయక్ నొక్కిచెప్పారు. అక్కడ ఖనిజ సంపద లేదని, భూమి ఎగుడుదిగుడని, అందువల్ల పారిశ్రామికంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధిచేసి తీరాలని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయమై కేంద్ర ఇరిగేషన్‌మంత్రికి నివేదిస్తానని శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రికి తెలియజేశారు.

శ్రీనగర్‌లో కర్ఫ్యూ విధింపు

అల్లర్లు; పోలీసు కాల్పులు

ప్రవక్త శిరోజం జాడ తెలిపేవారికి లక్ష రూపాయల బహుమతి

పరిస్థితిని అదుపులోకి తేవటానికి సర్వ సహాయం చేయగలమని శ్రీ నందా హామీ

శ్రీనగర్, డిసెంబరు 28:— శ్రీనగర్‌లో కోపోద్రిక్తులైన ప్రజలు నవనాగరికత ఉట్టిపడే రెసిడెన్సీరోడ్డు ప్రాంతంలో అంగళ్లు, ఆటోమొబైల్ షోరూంలు, రెండు సినిమాహాలులు, ఒక పోలీసుస్టేషన్‌లో కొంతభాగము నేడు దగ్ధంచేసి ధ్వంసంకావించిన కారణంగా వారిని అదుపులో పెట్టడానికి పోలీసులు కాల్పులు జరపవలసివచ్చింది.

శ్రీనగర్‌లో నేడు 14 గంటలపాటు కర్ఫ్యూ విధించబడింది.

ప్రవక్తమహమ్మద్ పవిత్రశిరోజం ఎక్కడున్నదీ కనుగొన్న వారికి, లేదా కనుగొనడంలో తోడ్పడినవారికి లక్షరూపాయలు బహుమానం ఇస్తామని కాశ్మీర్ప్రధాని శ్రీ షంషుద్దీన్ నేడు ప్రకటించారు.

దాల్ సరస్తీరంలోని హజ్రత్‌బాల్ వద్ద ముస్లిం మసీదులో చాలా కాలంగా ఉన్న ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజం మొన్నరాత్రినుంచీ కనుపించనందున శోకంతో ఆగ్రహావేశంతో ఉడికి పోతున్న ప్రజలు రెచ్చిపోయి రోడ్లమీద ట్రక్కులు, బస్సులు, కార్లు, ఫైర్‌ఇంజన్‌లను తగులబెట్టారు.

మసీదులోవున్న ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజం గురువారం రాత్రినుంచి కనుపించడం లేదు. ఇది ఏమైందో, ఎక్కడున్నదో, ఈ కిటుకు కనిపెట్టిన వ్యక్తికి జీవితాంతం, ఏటేటా అయిదువందల రూపాయలు బహుమతిఇస్తామని కూడా కాశ్మీర్ ప్రధాని ప్రకటించారు.

ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజం అపహరించడంపై కేంద్రప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం కేంద్రరహస్య పోలీసు శాఖకు చెందిన ఇద్దరు అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. వీరు ఇప్పటికే శ్రీనగర్‌కు వచ్చి దర్యాప్తు కొనసాగిస్తున్నారు కూడా.

ఆగ్రహావేశపూరితులైన ప్రజలు అల్లరులకు దిగిన కారణంగా పోలీసులు కాల్పులు జరిపారు. అయితే ఎక్కువగా గాలిలోకే కాల్చడం జరిగింది. పోలీసు కాల్పులలో ఒక్కరు మాత్రమే గాయపడ్డారని శ్రీనగర్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ నూర్ మహమ్మద్ తెలియజేశారు.

రెసిడెన్సీ రోడ్డు ప్రాంతంలో జనసమూహం పెక్కు దుకాణాలు ముట్టుగునని దగ్ధంచేసిన సందర్భంగా సాయుధ పోలీసు దళాలు రప్పించ బడినాయి. అల్లర్లు జరిగిన ప్రాంతంలో సాయుధ పోలీసులు కాపలా ఉన్నారు.

నగరంలో పూర్తి హర్తాల్

ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజం కనిపించని కారణంగా శ్రీనగర్‌లో రెండవరోజు — నేడుకూడా పూర్తిగా హర్తాల్ జరిగింది.

విపరీతమైన చలిలో కూడా ప్రజలు అనేకమంది పెద్దపెట్టున పూరేగింపులు జరుపుతూ హజ్రత్‌బాల్ మసీదువద్దకు వెళ్లారు. పూరేగింపులో చంటిబిడ్డలను చంకన ఎత్తుకున్న స్త్రీలు కూడా ఉన్నారు.

శ్రీనగర్‌లో నేడు టాక్సీలు, టాంగాలు, రోడ్లమీద ఇతర బండ్ల రాకపోకలు ఎక్కడి వక్కడ పూర్తిగా స్తంభించిపోయాయి.

ఇది ఇలా వుండగా కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, తాజా పరిణామాలను గురించి కాశ్మీర్ప్రధానిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనమూలంగా ఉత్పన్నమయిన పరిస్థితిని చక్కదిద్దడానికి సాధ్యమైన సహాయం యావత్తూ రాష్ట్రప్రభుత్వానికి అందజేయగలమని శ్రీ నందా తెలియజేసినట్లు విశ్వసింపబడుతున్నది.

ఆగ్రహావేశపూరితులైన ప్రజలు నేడు అల్లరులకు దిగడంతో శ్రీనగర్‌లో పరిస్థితి తీవ్రరూపం తాల్చింది.

అంతకుముందు ఈ ప్రజలను ఉద్దేశించి, మవుల్వీ ఫరూక్ మీర్‌వాయిజ్, పాకిస్థాన్‌కు అనుకూలమైన రాజకీయమహాసభ అధ్యక్షుడు మొహిద్దీన్ కారా ప్రసంగాలు చేశారు. ప్రజలు నల్లటివి, ఆకుపచ్చటివి జెండాలు ధరించి ముస్లిం మత నినాదాలు ఇచ్చారు.

రెసిడెన్సీ రోడ్డులో సినిమాహాలుకు ప్రజలు నిప్పంటించగా, దానిని చల్లార్చడానికి వచ్చిన అగ్నిమాపకయంత్రాలను కూడా జనం దగ్ధంచేశారు. ఒక ఫైర్ ఇంజన్‌ను ధ్వంసంచేశారు కూడా.

అంతకుముందు శోకతప్తహృదయులైన దాదాపు లక్షమంది ప్రజలు చరిత్రప్రసిద్ధిగాంచిన లాల్‌చౌక్‌లో గుమికూడారు. తరవాత ప్రదర్శకులు చిన్నచిన్నపూరేగింపులుగా బయలుదేరి నగరంలో పలుదిశలకు వెళ్లారు.

జాతీయమహాసభ ప్రధాన కార్యదర్శి బక్షీ అబ్దుల్ రషీద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడానికై యత్నించగా లాల్ చౌక్‌లో అల్లర్లు, దౌర్జన్యాలు చెలరేగినవని తెలుస్తున్నది. బక్షీ అబ్దుల్ రషీద్ కారులో ఎక్కి చౌక్‌వద్దకు రాగా జనసమూహంలో కొందరు

(మిగతా 1 వ కాలంలో)

శ్వేతవనితవలనుండి బయటపడిన భారత యువకుడు

ప్రిటోరియా, డిసెంబర్ 28:— శ్వేతవనిత, పోలీసులు కలసి అమాయకుడైన భారతీయుని ఇక్కడ వంచించబోయి మోసపోయారు.

22 ఏళ్ల భారతయువకుడు దక్షిణాఫ్రికా అవినీతిచట్టంక్రింద నేరంచేసినట్లు పోలీసులుతెచ్చిన అభియోగాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్. హిలే నిన్నకొట్టివేశారు. విభిన్నజాతియులమధ్య 'సెక్స్' సంబంధాన్ని ఈ చట్టంనిరోధిస్తుంది. ఈ చట్టంక్రింద కపటోపాయంతో స్త్రీని ఎరగాచూపి ఒకవ్యక్తిని ఆకర్షించబూనడం నా పదేళ్ల న్యాయమూర్తిపదవిలో తొలిసారి. ఇదే ఆఖరుసారి కావాలని ఆశిస్తున్నాను' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సుబికరమూసాగానీ అనే భారతీయునికి మేజిస్ట్రేటు విధించిన 9 నెలలశిక్షను కూడా న్యాయమూర్తి రద్దుచేశారు. ముందుగానే పోలీసులతో ఒప్పందేర్పాట్లు చేసుకుని ఈ శ్వేతవనిత అభ్యంతర ప్రదేశానికి రమ్మని అతనిని రొప్పెలకు పురికొల్పింది.

బెంగాల్ వృద్ధ మహిళ నేత్రదానం

అలహాబాద్, డిసెంబరు 28:— 70 ఏళ్ళ వయస్సుగల ఒక బెంగాలీ మహిళ డిసెంబరు 23 న మరణించినప్పుడు ఆమె కన్నులను తీసి, స్థానిక ప్రభుత్వం కంటి ఆసుపత్రిలోని ఒక డాక్టర్ ఇద్దరు అంధులకు జయప్రదంగా అమర్చారు.

మరణానికి పూర్వం నేత్రదానంచేస్తూ ఆమె వీలునామా వ్రాసింది.

ఒక కన్ను పదేళ్ళ బాలికకు, ఒక కన్ను 22 ఏళ్ళ యువకునకు అమర్చబడ్డాయి.

రాష్ట్రాల్లోకూడా అవినీతి దర్యాప్తు సంఘాలు

ఏర్పాటుచేయాలని ఢిల్లీలో జరిగిన హోంమంత్రుల సమావేశంలో అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:— కేంద్ర ఉద్యోగులలో అవినీతి దర్యాప్తుకు ఒక విచారణసంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి భారతప్రభుత్వం తీసుకొన్న చర్యలను నేడు యిక్కడ సమావేశమైన రాష్ట్ర ముఖ్యమంత్రులు, హోంమంత్రులు హర్షిస్తూ రాష్ట్రాలలోకూడా తగు మార్పులతో అట్టి విచారణ సంఘాలను ఏర్పాటుచేసికొనడానికి అంగీకరించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షతను వీరు నేడు రెండుసార్లు సమావేశమైనారు.

అవినీతిని నిర్మూలించి పరిపాలనను విశిష్టం చెయ్యడానికి కేంద్రం తలపెట్టిన ఈ చర్య వివరాలను తెలుసుకొని తాము కూడా తమరాష్ట్రాలలోయిటువంటిచర్యనే గైకొనే అభిప్రాయముతో కొందరు ముఖ్యమంత్రులు కోరినమీదటనే ఈ సమావేశం ఏర్పాటుచెయ్యబడింది.

ఈ అవినీతిసమస్యను ఎదుర్కొనడానికి శ్రీ నందా తీసుకున్న చర్యనుముఖ్యమంత్రులు హోంమంత్రులు ఆయనతో తాను జరిపిన చర్చల సందర్భంగా హర్షించారు.

రుచికి, ఆరోగ్యమునకు
బాలాజీ బ్రాండ్
మైదా - సూజీ - అట్టా
వాడండి! (రవ్వ) (గోధుమపిండి)
"పరిశుభ్రమగు గ్రానములకు ఉపయోగపడు గోధుమ తవుడు మరియు నూక దొరకును".
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్ర) లిమిటెడ్, తాడేపల్లి. (గుంటూరుజిల్లా)

B.B.C
బనియన్లు
తయారీ: శ్రీ బి. సుబ్బారావు, తెనాలి

తప్పిపోయినది

ఈ ఫోటోలో ఉన్నది ... సుమారు (40) ఏళ్ళ వయస్సు. 15 రోజుల క్రితం తప్పిపోయినది. ఎరుపు రాయి, జుట్టు లేదు. తెలిసినవారు ఈ క్రింది చిరునామాదారులలో ఎవరికైనా తెలియచేసి తగిన బహుమతి పొందగలరు.
వీరన్న స్టూడియో, విజయవాడ-2. ఫోన్: 799 అండ్ 2299.
దొలూరి వెంకటరమణ, రైస్ మర్చంటు, గరివిడి, తుని, (తూ. గోదావరి).

నారసింహా వేప్వాం
శ్రేష్ఠమైనది — మేహము, నిస్సాక, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలము, శక్తివృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50.
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి సుఖ విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

దక్షిణ రైల్వే
నోటీసు

అనకాపల్లి రైల్వేస్టేషనుచే సర్వుచేయబడు తోడవరం అవుట్ ఏజన్సీ తాత్కాలికంగా అన్ని విధములైన ట్రాఫిక్కుకు 1—1—64 నుంచి మూసివేయబడును. తరువాత డెలివరీకాక నిలిచిపోయిన కన్‌సైన్‌మెంట్లు ఏవైనా వున్నఎడల అవి అనకాపల్లి స్టేషనులో డెలివరీ చేయబడును.
డివిజనల్ సూపరింటెండెంటు.
విజయవాడ, 26—12—63

సొగసైన కురులు

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు, రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకొండి.
వీటో కంపెనీ, మద్రాసు !

R-20 TG

నోటీసు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఈక్రింది విసువ సామగ్రి టెండర్లుకు ''వున్నవి ఉన్నట్లుగా'' హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. స్టోర్సువద్ద లభించును.

1.	బ్యాటరీలు	3622
2.	రేడియేటర్లు	6235 కి. గ్రా.
3.	అల్యూమినియం స్క్రాప్	23800 కి. గ్రా.
4.	వేస్టు పేపరు	12250 కి. గ్రా.
5.	వాడిన యింజను ఆయిలు డ్రమ్ములో. (విజయవాడలో 84, గుంటూరులో 17 సహా).	466
6.	ఎనామిల్ వైర్ స్క్రాపు విజయవాడ వద్ద	140 కి. గ్రా.

ఖాళీ టెండరు ఫారములు ఒక్కొక్కదానికి రు. 5 — వంతున 10—1—64 నుంచి 15—1—64 వరకు హైదరాబాద్, ముషీరాబాద్, వర్క్సుజిఆఫీసర్ (జి) నుండి పొందవచ్చును సీల్డు టెండర్లు ఆయనకు 25—1—64 మ. 2—30 లోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు 25—1—64 మ. 3 గం. కు తెరువబడును. టెండరు దారులుగాని వారి ప్రతినిధులు గాని టెండరు తెరచుసమయమున హాజరు కావచ్చును.

వి. పి. రామారావు, ఐ. ఏ. ఎస్.
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ముషీరాబాద్, హైదరాబాద్.

శ్రీ శోభకృతనామసంవత్సర
మార్గశిర-పుష్య శుద్ధ చతుర్దశి
1963 డిసెంబరు 29, ఆదివారం
శుద్ధ చతుర్దశి రా. 7—11 వరకు
మృగశిర రా. 3—43 వరకు
వర్జ్యం తె. 10—23 ము. 12—2 వరకు

దేవతామూర్తి, దేవాలయం

దేవపూజార్హమైన ఏ లోక విగ్రహాన్నైనను చేసుకోదం ... కాని, అంతకంటె ఉత్తమమైన మూర్తి ఇదివరకే సిద్ధమైవుంది—మానవ శరీరం. అట్లే, దేవపూజార్హం మీరి దేవాలయం నిర్మించుకోవడం ... కాని, దానికంటె ఉత్తమదేవాలయం ఇదివరకే తయారైవున్నది—మానవ శరీరం.
— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 29, ఆదివారం

శ్రీ వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ

పూర్వ పశ్చిమ దక్షిణ సముద్రాలు కలిసిన కన్యాకుమారి అగ్రం వద, సముద్రమధ్యంలో, వివేకానందగుట్ట అని ప్రఖ్యాతినార్జించు కొన్న కొండపై, శ్రీ వివేకానంద స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేయించడానికి - తోడ్పడవలసిందిగా భారతప్రధాని శ్రీ నెహ్రూను, శ్రీ కామరాజ్‌నాడార్‌నూ అభ్యర్థిస్తూ మూడువందల మందికి పైగా పార్లమెంటు సభ్యులు మొన్న ఒక విజ్ఞాపన చేశారు.

శ్రీ వివేకానంద శత వార్షిక జయంత్యుత్సవాలను అఖిలభారత స్థాయిలో జరిపించి కన్యాకుమారిలో వివేకానందగుట్టపై విగ్రహ ప్రతిష్ఠాపన చేయించ దానికై శ్రీ మన్నాత్ పద్మనాభన్ అధ్యక్షతను ఏర్పడిన కమిటీ ఈ ప్రతిష్ఠాపన కార్యంకొరకు ఎంతో ధనం సేకరించి అన్ని సన్నాహాలూచేసింది. కాని, దురదృష్టవశాత్తూ ప్రతిష్ఠాపనకు పెద్ద అవరోధం ఏర్పడ్డంతో, భారతజాతికే తీరని ఆశాభంగం దాపురించేటట్టు ఉన్నది.

తరుణ వయస్సులోనే శ్రీ రామకృష్ణ పరమహంస దివ్యానుగ్రహంపొంది మహాజ్ఞానియై, బ్రహ్మచర్యంనుండే సన్యసించి, పరమ విరాగియై హిమాలయముల నుండి కన్యాకుమారివరకూ భారత దేశం పర్యటిస్తూ, భారతజనత దుస్థితిని కండారిగాంచి తపించిపోయి, ఆ వేదనాకుల హృదయంతో పైన పేర్కొన్న గుటను చేరుకొని ఉత్తరాభిముఖుడై దృష్టి సారిస్తూ, భారతమాత దివ్య స్వరూప సాక్షాత్కారం పొంది తదుపరి జీవిత కర్తవ్యం నిర్ణయించుకున్న వివేకానందుని చరిత్ర ఎల్లకాలాలవారికీ, ఎల్ల దేశాలవారికీ నిజంగా పులకింపజేయవలసినదే.

భారతదేశ అభ్యుదయం కోసం తపించిపోయినవాడు వివేకానందుడు. ప్రపంచానికంతకూ గురుపీఠం అధిష్ఠింపగల దాని జ్ఞానగరిమను దేశదేశాలలో అద్భుతావహంగా చాటిన మహామనీషి. సంకుచిత దృష్టితో ఆయనను హిందువనుకోడం పొరపాటు. వేదాంతమతాన్ని అన్ని మతాలనూ అంతర్భుక్తం చేసుకొన్న సార్వజనీన మతంగా ఆయన నిరూపించడంచేత, ఏ మతంతోనూ ఆయనకు విరోధం లేదు. గాంధిమహాత్మునికంటె మున్నుగా, దరిద్రనారాయణ సేవకు పరమపూజ్యతను చాటిన ప్రత్యేకమనత ఆయనదే. భారత సంస్కృతి పునరుజ్జీవనానికి, భావి వికాసానికి తన స్వల్ప జీవిత కాలంలోనూ ఆయన చేసినకృషి అద్వితీయం, అసాధారణం.

ఈ కారణాలచేత, కన్యాకుమారివద్దగల వివేకానంద గుట్టకు చారిత్రకంగా విశేష ప్రాధాన్యం ఏర్పడింది. ఉత్తరాభిముఖంగా భారతదేశాన్ని తిలకిస్తున్నట్టు అక్కడ ఆయన విగ్రహాన్ని నెలకొల్పడం అన్ని విధాలా సముచితమూ, అపేక్షణీయమూ అనడానికి సందేహం లేదు. కాని, ఎవరో కొందరు అజ్ఞానులు అక్కడ ఆత్మ... ప్రతిచిహ్నంగా లోగడ ఉంచిన ఫలకాన్ని ధ్వంసం చేసినారని, ఆ అభిప్రాయి తనానికి వెరచి ఇప్పుడు విగ్రహప్రతిష్ఠను నిరోధించడం సమంజసంగా లేదు.

భారత ప్రభుత్వంగాని, మద్రాసు ప్రభుత్వంగాని ధీరత్వంతో కార్యనిశ్చయం చేయవలసిన సందర్భమిది. విశాల దృష్టిలేని అల్పజ్ఞులు కొందరి ప్రాతికూల్యానికి లొంగిపోయి, భారతజాతికంతకూ ఉత్తేజకమై వెలయగల ఒక ఉత్తమకార్యాన్ని చేయక పోవడం భారతజాతికే మహాపచారం. జాతి శ్రేయస్సునువలక్షించి ప్రభుత్వం తెగువతో ఎన్ని పనులను చేయడంలేదు? సంకల్పించుకోవలెనే కాని, ఈ విగ్రహ ప్రతిష్ఠాపనకు తోడ్పడడం ఒక కష్టకార్యమా?

వచ్చేనెల 19 వ తేదీన మద్రాసు నగరంలో ఇట్టి విగ్రహ ప్రతిష్ఠాపనే ఒకటి జరగబోతున్నది. భారతప్రధానియే స్వయంగావచ్చి ఆ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. శ్రీ వివేకానందస్వామి జీవితచరిత్రలో మద్రాసు నగరానికొక విశిష్టస్థానం ఉండడంచేత ఇది ఎంతైనా సముచితమే. కాని, వివేకానంద గుట్టకుగల ప్రాముఖ్యం మరింత గొప్పది. అక్కడ విగ్రహ ప్రతిష్ఠ జరగడం అత్యంతావశ్యకం.

శ్రీ వివేకానందుడు స్థాపించిన రామకృష్ణమిషన్ ఉత్తములైన సన్యాసులద్వారా దేశంలో ఎన్నెన్నో సత్కార్యాలు చేస్తూ వున్నది. ఈ శతజయంత్యుత్సవాల సందర్భంగానైనా ఆ కార్యకలాపాలు మరింత దేశవ్యాప్తమయ్యేటట్టు చేసుకోడం చాలా అవసరం. విజయవాడలో వివేకానంద మందిరం వెలయింపజేసే శుభ సంకల్పం ఇచటి పెద్దలకు కలిగినందుకు మిక్కిలి సంతోషిస్తున్నాము. రెండు లక్షల రూపాయలు వ్యయంకాగలదని అంచనా వేయబడిన ఈ కార్యక్రమానికి ప్రజల సహకారం కూడా ఎంతో కావలసివున్నది. ఆత్మోద్ధరణకుపయుక్తమయ్యే ఈ ఉద్యమానికి ఎల్లరూ అమితోత్సాహంతో తప్పక చేయూత నివ్వగలరని ఆశిస్తున్నాము.

ఉప్పులూరి వెంకటకృష్ణయ్య 69 వ జయంతి

డాక్టర్ కె. ఎల్. రావు ప్రశంస

విజయవాడ, డిసెంబరు 27:— విజయవాడ ఖద్దరు సంస్థానం ధర్మకర్త స్వర్గీయ ఉప్పులూరి వెంకట కృష్ణయ్యగారి 69వ జయంత్యుత్సవము నేటి సాయంత్రం ఖద్దరుసంస్థానములో భారతప్రభుత్వజలవిద్యుత్ శాఖామాత్యులు డాక్టర్ కె. ఎల్. రావుఅధ్యక్షతన జరిగింది.

తొలుత డాక్టర్ రావు శ్రీ వెంకట కృష్ణయ్యతో తమకుగల పరిచయాన్ని వివరించి శ్రీ వెంకట కృష్ణయ్యగారి దేశభక్తికి ప్రతిభకు జోహారు లర్పించారు. వెంకటకృష్ణయ్య గొప్ప మేధావులని, నేటి పరిస్థితులలో వారి గాంధేయ ఆర్థిక సిద్ధాంతాలు దేశం ఆచరించాలని ఆయన అన్నారు.

శాసన సభ్యులు డా. టి. వి. యస్. చలపతిరావు తమ ప్రారంభోపన్యాసంలో శ్రీ వెంకట కృష్ణయ్య తాను నమ్మిన సిద్ధాంతాన్ని తమ కుటుంబసభ్యులపై ఆచరించి చూపించి దేశంలో ఏకైకధర్మకర్తృత్వ సంస్థగాఖద్దరు సంస్థానాన్నిరూపొందించారని అన్నారు.

శ్రీ ఉప్పులూరి మల్లికార్జునశర్మ ఖద్దరు సంస్థానంయొక్క సంక్షిప్తచరిత్రను తెలియజేశారు. శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణయ్య నిర్మాణకార్యక్రమాన్ని శ్రీ ఉప్పులూరిరామశాస్త్రి తమ నివేదికలో చదివి వినిపించారు.

ఆంధ్రదేశంలో సర్వోదయనిర్మాణ కార్యకర్తలకు వెంకటకృష్ణయ్యగారు నిజంగా ఆచార్యులుగా వుండేవారని, ఆయన ఇచ్చిన కార్యక్రమం ప్రకారం తామంతా నడిచేవారిమనీ శ్రీ సాధు సుబ్రహ్మణ్యం చెప్పారు.

శ్రీయుతులు మానికొండ సత్యనారాయణ శాస్త్రి, ఆలూరి లక్ష్మీనారాయణవెంకట కృష్ణయ్యగారితో తమకు గల పరిచయాన్ని వివరించారు. శ్రీ ఉప్పులూరి దశరథరామయ్య తాము వ్రాసిన వ్యాసం చదివారు.

★ రాజధాని విశేషాలు ★

— మా ప్రత్యేక ప్రతినిధి

గిరిజన సంక్షేమం-పరిశోధన శాఖ

గ్రామసంఘద్వారా ప్రగతిని సాధించాలని ఎన్ని విధాలో ప్రయత్నిస్తున్నది ప్రభుత్వం. అన్ని రంగాల్లో ముందడుగు వెయ్యాలనీ, సుభిక్షమైన దేశాన్నీ, శాంతిప్రదమైన ప్రజాజీవనాన్నీ రూపొందించాలని ఆశిస్తున్నది కూడా.

నగరాల, పట్టణాల అభివృద్ధికై అనేక రీతులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రామాలను స్వయంసమృద్ధిగా అభివృద్ధి పరచాలనే కోరిక కొంతవరకు కొనసాగుతున్నది. కాని, గ్రామాలు కాని గ్రామాల్లో ఏ సౌకర్యం లేక, తమకు తామై నిలిచిన గిరిజన ప్రజలు అనేక మంది ఉన్నారు. వారికికూడా అందరూ అనుభవించే సౌకర్యాలు, అందరూ అభ్యసించే విద్యా అందించవలసిన అవసరం ఎంతో వుంది.

ప్రభుత్వం దీనికిగాను ప్రత్యేకించి కృషి చేస్తున్నది. అనేక శాఖలు, చురుకుగా పనిచేస్తున్నాయి అన్ని గిరిజన ప్రాంతాల్లో. ఈ అనతి కాలంలో వీరుకూడా నాగరకప్రపంచంలో అడుగుపెట్టాలని ఆశిస్తున్నది ప్రభుత్వం.

అనాదిగా ఈ ప్రజలు,—సంఘానికిదూరంగా జీవిస్తున్నా, విద్యాగంధం ఎంతమాత్రం ఎరగని వారైనా, తమ తమ ఆచారాలను, ఆదర్శాలను ఏర్పరచుకోగలిగారు. ఆ ఆచారాలలో కొన్ని నాగరికులుకూడా నేర్చుకోతగిన అంతస్తుకు చెంది వుంటాయి. వారి వేషభూషణాలలో ఎంతోశిల్పం తొంగిచూస్తున్నది. వాటినిపరిశోధించి, చరిత్రకు పనికివచ్చే ఎన్నో ముఖ్యమైన విషయాలను సేకరించవచ్చు.

పరిశోధనా కేంద్రం కృషి

ఈ రెండు ఆదర్శాలను సాధించడంకోసం మన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ హైదరాబాదులో ఒక పరిశోధనా కేంద్రాన్ని స్థాపించింది. ఇది 1963 ఏప్రిల్ నెలనుంచి శ్రీ కమలా మనోహర్ ఆధిపత్యాన పనిచేస్తున్నది.

ఈ గిరిజన ప్రజలు నివసించే ప్రాంతంలో నియమితులయ్యే ఉద్యోగులకు ఈ పరిశోధనా కేంద్రం కొంతకాలం శిక్షణ ఇస్తుంది. ఆ ప్రజల సాంప్రదాయాలు, అభిరుచులు, వారి వారి భాషలూ మొదలైనవి అవగాహనం చేయడమే ఈ శిక్షణ ఆశయం. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు మూడుజట్లు తర్ఫీయతు పొందారి కొద్దికాలంలోనే.

ఇదిగాక సాంఘిక, ఆర్థిక విషయాలలో పరిశోధన ప్రారంభమైంది. కొన్ని బ్లాకులలో ముందుగా ఈ పరిశోధన జరుగుతుంది. కొద్ది రోజులలో వివరాలు ప్రకటించబడతాయి. 'సవర', 'నాయక్‌పోడ్' జాతులకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రకటించబోతున్నారు. ఇవి ఆ ప్రజలను గురించి తెలుసుకోదలచినవారికీ, వారి అభివృద్ధికి కృషిచేసే ఉద్యోగులకూ ఎంతో ఉపకరిస్తాయి.

కళాకేంద్రం, గ్రంథాలయం

ఈ కేంద్రంలో ఆటవిక జాతులను గురించి పరిశోధనలుచేసి పెద్దలు రచించిన గ్రంథాలు సుమారు 500 గల ఒక గ్రంథాలయశాఖ వుంది. ఈ శాఖకు చెందిన పత్రికలు అనేకం ఉన్నాయి.

ఇవిగాక, కళలకూ, పరిశ్రమలకూచెందినశాఖ ఒకటి ఉంది. ఈ జాతిప్రజల చిత్రాలు, శిల్పాలు అనేకం యిక్కడ తయారు చేయబడుతున్నాయి. ముఖ్యంగా చెంచు, కొండరెడ్డి జాతులవారి నమూనాలు ఈ కేంద్రంలోని శిల్పి తయారు చేశాడు. ఆ యా జాతుల ఆభరణాలు మొదలైనవికూడా ఇక్కడ చూడవచ్చు.

''ట్రైబల్'' అనే పేరుతో ఒక పత్రికను కూడా ఈ నెలలో విడుదల చెయ్యబోతున్నారు. 'శిక్షణ కార్యక్రమం', 'ఆటవిక జాతుల జనాభా' అనే పేరులతో రెండు చిన్న గ్రంథాలు కూడా వెలువడుతున్నాయని ఈ కేంద్ర అధికారి చెప్పారు. 29వ తేదీనుంచి ఈ కేంద్రంలో జరిగే సెమినార్ లో భారతదేశంలో పలుప్రాంతాలనుంచి ప్రఖ్యాత వ్యక్తులు వచ్చి పాల్గొంటున్నారు. ఈ చర్చలు గిరిజన సోదరులకు ఎంతో ఉపకరించేవిగా వుండవచ్చు. తెరచాటున ఉన్న వీరి జీవితాలను వెలుగులోకి తెచ్చేవిగా ఉండవచ్చు.

సాహిత్య అకాడమీ...ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ క్రొత్త సభ్యుల పట్టిక విడుదలైంది. ప్రభుత్వం నామినేట్ చేసిన వారిలో వెనుకటి పట్టీలో చాలామంది వున్నారు. శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, తుమ్మల సీతారామమూర్తి చౌదరి ప్రభృతులు క్రొత్త జాబితాలో లేరు. వీరిని వదలివేయడానికి కారణాలు తెలియవు. ''ఎప్పుడూ వారేనా?'' అనుకోవడానికి ఇదివరలో వున్నవారు ఇప్పుడూ చాలా మంది వున్నారు.

''చాలామంది పెద్దలు సమావేశాలకు రావడం కష్టంగా భావిస్తుండటంవల్ల వారిని ఎన్నుకోలేదు'' అని ఒక సభ్యుడు చెప్పారు. శతావధాని వేలూరి శివరామశాస్త్రి గారి విషయంలో కూడా ఇదే కారణమని ఆయన సూచించారు.

ఆస్థానకవిగారి సంగతి

వెనుకటిసారికూడా ఆస్థానకవిగారిని ఏకాడమీ ఎన్నుకోలేదు. పెద్దలువారిని రప్పించడంబాగుండదనే ఉద్దేశ్యంతోనే ఇది జరిగి ఉంటుందని కొందరన్నారు. అయినా వారు ఏకాడమీలో ఉంటే గౌరవంగా ఉంటుందనేమాట నిజం. నిజానికి రాష్ట్రంలో వుండే అన్ని సాహిత్య, సంగీత సంఘాలు వారికి సభ్యత్వ మివ్వడం, వారి పదవిని గౌరవించడం అవుతుంది. సాహిత్య అకాడమీ కౌన్సిలు కొందరు సభ్యుల్ని కోఆప్టు చేసుకునే అవకాశం వుంది. అలాగన్నా ఆస్థానకవిగారిని ఆహ్వానించడం సముచితమని అభిజ్ఞులు భావిస్తున్నారు.

కౌన్సిలు ముగ్గురు సభ్యుల్ని కోఆప్టు చేసుకునే అవకాశం వున్నట్లు తెలుస్తున్నది. గతసారి ఒక్కరినే కోఆప్టు చేసుకుని తక్కిన స్థానాలు అలాగే వుంచారు. ఈసారి చేర్చుకోతగిన పెద్దలు చాలామంది మిగిలి వున్నారు. ఉదాహరణకు బూర్గుల రామకృష్ణారావుగారు, వేదుల సత్యనారాయణగారు, కృష్ణశాస్త్రిగారు.

అకాడమీలో నాటక రచయితలకూ, కథకులకూ స్థానమే లేదు. ఆత్రేయ వంటి నాటక రచయితలు, మునిమాణిక్యం, కొడవటిగంటి వంటి కథకులు—సభ్యులలో ఉంటేకొంత క్రొత్తదనం కనుపించేది. ఆధునిక రచయితలలో శ్రీశ్రీ వంటి వారిని కూడా ఎన్నుకోలేదు. ఏమయినా ప్రాచీన భాషాసేవకే అకాడమీ ఎక్కువ ప్రాముఖ్యమిచ్చినట్లు [illegible] నిజమే ! కాని, ఆధునికాన్ని కూడా కలుపుకొని నడిస్తే, సమతూకంగా ఉండేది ప్రాతినిధ్యం. జనవరి 18, 19 వ తేదీలలో క్రొత్త సభ్యులు సమావేశం కాబోతున్నారు. అధ్యక్షుని ఎన్నిక, కార్యదర్శి ఎన్నిక జరుగుతుంది. ఈసారి కూడా గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగా ఉండటమనేది అందరూ హర్షించే విషయమే. కార్యదర్శి నియామకం కూడా వెనుకటి రీతిగానే జరుగవచ్చు. కాని, ఈ సందర్భంలో శ్రీయుతులు ఖండవల్లి లక్ష్మీరంజనం, అబ్బూరి రామకృష్ణరావు, మోటూరి సత్యనారాయణగారి పేర్లు అక్కడక్కడా, అప్పుడప్పుడూ వినవస్తున్నాయి. లక్ష్మీరంజనంగారివంటి పెద్దల్ని ఉపాధ్యక్షులుగా నియమించడం మంచిదని కొందరి అభిప్రాయం. కాని నియమావళిలో ఒకే ఉపాధ్యక్షుడూ, ఒకే కార్యదర్శి అని వున్నట్లు తెలుస్తున్నది. అకాడమీ కార్యకలాపాలు అభివృద్ధి చెందుతున్నాయి గనుక, మరొక ఉపాధ్యక్షుణ్ణీ కార్యదర్శినీ కూడా నియమించేందుకు నియమావళి సవరించడం మంచిది. అని కొందరు సూచిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కౌన్సిలు ఈ విషయా లన్నింటినీ సమాలోచించి, సముచితమైన నిర్ణయానికి రాగలదా?

ఫిలిం నిర్మాతలకు గ్రాంటులు

హైదరాబాదుల్లో ఫిలిము పరిశ్రమఅభివృద్ధి కావాలని, దానికి సదుపాయాలు ఆలోచించాలని ఒక ఉపసంఘం ఏర్పడినమాట అందరకూ తెలిసిందే! ఈ సంఘం ఇటీవల ఫిలిం ప్రముఖుల్ని కొందర్ని ఆహ్వానించి సమాలోచనలు జరిపింది.

అటుపిమ్మట కమిటీవారి అభిప్రాయానికి వచ్చినట్లు క్రొత్తగా ఫిలిములు నిర్మించే వారికి (గత మే నెలనుంచి) ఒక పెద్ద మొత్తాన్నే గ్రాంటుగా యివ్వదలచినట్లు తెలుస్తున్నది. అక్కినేని నాగేశ్వరరావుగారు రీటీవల ఇచ్చిన స్టేట్మెంటులో మద్రాసునుంచిఇక్కడకువచ్చిఫిలిములు తీయడంవల్ల సుమారు 75 వేల రూపాయలు నష్టం వస్తున్నదని సూచించారు. ఇందులో చాలాభాగం ప్రభుత్వం గ్రాంటు ఇవ్వవచ్చు ననుకొంటున్నారు.

ఇదిగాక, ప్రస్తుతం ఎసిచేస్తున్న సారథీస్టుడియోస్ వారికి కొంతమొత్తం అప్పుగా యివ్వడానికి క్రొత్త స్టూడియోలు నిర్మించేవారికి, ఎక్కువగా అప్పు యివ్వడానికీ, ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇక్కడకు వచ్చి నివాసం ఏర్పరచుకొనే ఫిలిం ప్రొడ్యూసర్లు, నటీనటులకు ఒక కాలనీ స్థాపించడానికి స్థలం ఏర్పాటు చెయ్యడానికూడా అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఇకనుంచి ప్రతి సంవత్సరం తెలుగు ఫిలిములకు మద్రాసులో గానివ్వండి, హైదరాబాదులో గానివ్వండి, ఎక్కడ తీసినా బహుమతులు ఇవ్వడానికూడా ఏర్పాట్లు జరుగుతున్నాయట. కమిటీ వారి సూచనలు త్వరలో వెలువడవచ్చు ననుకొంటున్నారు.

అన్ని స్కూళ్లలో యూనిఫారములు

అన్నిపాఠశాలల్లో యూనిఫారములు ఉండటం క్రమశిక్షణకూ, మనోవికాసానికీ, ఎంతో తోడ్పడుతుందనీ, అందుకు గాను ప్రయత్నించదలిచామనీ, రాష్ట్ర విద్యాశాఖాధికారి చెప్పారు. అవసరమైతే ఈ విషయం పరిశీలించడానికొక్క ఉపసంఘాన్ని నియమించగల మన్నారు. బీద విద్యార్థులు, విద్యార్థినులూ వాటిని సేకరించగలరా? అని ప్రశ్నించగా వాటికోసం అధికంగా ఖర్చు పెట్టవలసిన అవసరం ఏం వుంది? కొనుక్కునే దుస్తుల్లోనే రెండు జతల యూనిఫారములు కొనుక్కుంటారు అన్నా రాయన.

నగరంలో ప్రయివేటుపాఠశాలల్లోచాలాచోట్ల ఈ నిర్బంధం ఉంది. తక్కిన వాటికీ కూడా అమలు జరపడం జరుగవచ్చు. కాని, కొందరు బీద పిల్లలు బూట్లు కొనుక్కోవడం విషయంలో ఇబ్బంది పడుతున్నారని తెలుస్తున్నది. ఇటీవల నారాయణగూడా హైస్కూలు విద్యార్థులు బూట్లు కొనుక్కోలేని బీద విద్యార్థుల కోసం ఒక ఫండు ప్రారంభించారు. కనుక, యూనిఫారం నిర్బంధం చెయ్యడం విషయంలో కొంత సమాలోచన జరపడం అవసరం.

భారతీయ సంస్కృతి వికాస చరిత్ర రచన

అత్యవసరమని ప్రొఫెసర్ షేర్వాని సూచన

పూనా, డిసెంబరు 28:— భారత సంస్కృతి వికాసము, దాని చరిత్ర, వివిధకేంద్రాలలో అది ఎలా ప్రవర్ధిల్లినదీ పరిశోధించడానికి ఇతోధికంగా శ్రద్ధాసక్తులు కల్గి కృషిచేయవలసిందని భారత చారిత్రిక మహాసభ అధ్యక్షుడు ప్రొఫెసర్ హెచ్. కె. షేర్వానీ చరిత్రకారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రాచీనార్వాచీనయుగాలకుసేతువైన మధ్యయుగపు నాగరకత నిలచినిలిచి నేటి స్వతంత్ర భారతంలో స్వేచ్ఛావాయువులు మనం పీల్చడానికి అది దోహదమైనదని శ్రీ షేర్వానీ వివరించారు.

భారత చారిత్రిక మహాసభ రజతోత్సవాలకు శ్రీ షేర్వానీ అధ్యక్షత వహించారు. 'భారతీయ సంస్కృతి కేంద్రాలు' అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

మధ్యయుగంలోను, ఆధునికయుగపు తొలిరోజులలోను ఈ వివిధకేంద్రాలు భారతీయ సంస్కృతి వికాసానికి ఏవిధంగా దోహదంచేసినవో కనుగొని ఆ చారిత్రికాంశాలను సముద్ధరించవలసి ఉంటుందని అది అత్యవసరమని ప్రొఫెసర్ షేర్వానీ వక్కాణించారు.

'భారతప్రజల సంస్కృతి చరిత్రపట్ల శ్రద్ధ చూపడం ఇటీవలనే ప్రారంభమైనది. తొలినాళ్ళలో ఇట్టిశ్రద్ధచూపిన చాలామంది ఆంగ్లేయ చరిత్రకారులు భారతీయుల చరిత్రలో 'అంతుపొంతులేనిరాజవంశీకులవారసత్వాలు, యుద్ధాలు, హత్యలు, సామూహికమైన హత్యలు' తప్పమరేమీ కానలేకపోయారు. వారు కేవలం రాజకీయ దృక్పథంతో చరిత్ర రచించారు. భారతీయ చిత్ర, వాస్తు, శిల్ప, సాహిత్య, సంగీత, నృత్య కళలనువారు చాలవరకు నిర్లక్ష్యంచేశారు. దీనికి కారణం వారి వద్దనున్న సమాచారంలో ఈ విషయాలు లోపించి ఉండాలి. లేదా రాజవంశాల ఉన్నత, పతనదశలలోనే వారికి అనితరమైన శ్రద్ధ ఉండి ఉండాలి. మొదటలలోనట్లు ఆంగ్ల చరిత్రకారులు తృణీకారభావంతోనే వ్యవహరించారు. ఇక మెకాలే వంటివారు చారిత్రికంగా చూసినా ఏవిధంగా చూసినా మన సాహిత్యమంతా నిష్ఫలమైనదనే భావించారు' అని ప్రొఫెసర్ షేర్వానీ వివరించారు.

'మానవజీవితస్వభావం శాశ్వతమై కళలలోనే నెలకొని వుంటుంది. మరేరంగంలోను ఇంతగా మానవతాశీలం కానరాదు. రాజకీయవేత్తలు, అధికారదాహసంతప్తులు సర్వకాల సర్వావస్థలలోను యుద్ధాలుచేయవచ్చు. కాని మానవుని అంతరంగసౌందర్యాన్ని, భావనారీతిని క్షణికి పుచ్చుకుని ఆశలు, కాంక్షలు తీర్చిదిద్దగా శిల్ప, చిత్రలేఖనాది కళలు ఏర్పడతాయి. అత్యద్భుత వాస్తుకళాభూషితమైన దేవాలయాలు, మసీదులు ఇతరభవనాలు భారతీయులకు సర్వకారణమైన 'నానాత్వంలో ఏకత్వం' అనే సాంస్కృతిక జీవనవిధానానికి వెనుకనున్న సజీవమైన చారిత్రక చిహ్నాలు' అని శ్రీ షేర్వానీ వివరించారు.

వయోజనవిద్యా పుస్తకాలకు బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:— క్రొత్తగా చదువను, వ్రాయను నేర్చుకునేవారికి ఉపయోగపడే పుస్తకాల మూడవ పోటీలో బహుమతులను ఇవ్వడానికి ఏడు పుస్తకాలను కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది.

ఒక్కొక్క పుస్తకానికి దాదాపు రు. 1900 బహుమతిగా లభిస్తుంది. ఈ ఏడింటిలో నాలుగు హిందీవి, రెండు బెంగాలీవి, ఒక ఉర్దూభాష పుస్తకం ఉన్నవి.

బుడమేరు మళ్లింపు పథకం

కొంత ఖర్చుభరించడానికి రైల్వేఅధికారుల సంసిద్ధత

విజయవాడ, డిసెంబర్ 28:— బుడమేరు మళ్లింపు ప్రతిపాదనను గురించి ఇక్కడ రైల్వే అధికారులతో తాను చర్చించానని [illegible] ఇక్కడ కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు తెలియజేశారు.

రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజా, ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో డాక్టర్ రావు ప్రసంగిస్తూ విజయవాడ మార్షలింగ్‌యార్డుల విస్తరణకు రైల్వేశాఖ పెద్దపథకాన్ని రూపొందించిందని, ఈ విషయంలో బుడమేరు వరదలు చాలా ఇబ్బందులను కలిగిస్తున్నవని పేర్కొన్నారు. బుడమేరు మళ్లింపునకు ప్రభుత్వం ఒక పథకాన్నితేదలిస్తే, అందుకయే ఖర్చులో కొంత భరించగలమని రైల్వే అధికారులు తనకు తెలియజేశారని కేంద్రమంత్రి చెప్పారు.

దేశరక్షణకు పాక్ నౌకాదళం సర్వసన్నద్ధంగావుంది

పాక్ నౌకాదళసేనాని ప్రకటన

కరాచీ, డిసెంబరు 28:— పాకిస్తాన్‌ను రక్షించడంకోసం, పాకిస్తాన్ నౌకాబలం ''సర్వసన్నద్ధంగా'' వున్నదని పాక్ నౌకాదళ సేనాని వైస్ అడ్మిరల్ ఏ. ఆర్. ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ నౌకాదళం శక్తిసామర్థ్యాలలో పూర్తివిశ్వాసం కలదని అరేబియన్ సముద్రంలో ఇటీవలి విన్యాసాలలో పాక్ నౌకాదళం అద్భుతంగా తమ చాకచక్యాన్ని నిరూపించుకొన్నాయని ఆయన అన్నారు.

శ్రీ నిజలింగప్ప హైదరాబాద్ కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 28:— మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఢిల్లీనుంచి జనవరి ఒకటిన ఉదయం ఇక్కడకు విమానంలోవచ్చి, ఆరాత్రే తిరిగి విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

ఎక్సైజ్‌మంత్రి శ్రీ శివప్పారావు జనవరి 4 న భువనేశ్వర్‌కు బయలుదేరి వెడతారు. జనవరి 13 న తిరిగి ఇక్కడకువస్తారు.

మ్యూజిక్ అకాడమీ విద్వద్గోష్ఠి:

సంగీతంలో రసానుభవం

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

మదరాసు, డిసెంబరు 26:— మదరాసు మ్యూజిక్ అకాడమీ విద్వత్సభ, అధ్యక్షులు శ్రీ బూటలూరు కృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రార్థనాగానంతో ప్రారంభమయినది. తమ అభిమాన గోటువాద్యమును వాయిస్తూ వారు పాడినారు. నాట రాగాలాపనను క్లుప్తంగా, గంభీరంగా వాయించిరి. 'పమప' 'సరిగమ' అనే ప్రయోగాలను స్ఫురితంగా గోటు వాద్యంలో ఖచ్చితంగా వాయించినది ఎంతో విశిష్టంగా నుండినది. మంద్రస్థాయిలో హాయిగా నెమ్మదిగా గంభీరంగా రాగ సంచారములను వాయించునపుడు కల్గు రసానుభూతి మేల్మి అయినది. 'మహా గణపతే' అనే దీక్షితుల కీర్తనను వాయిస్తూ పాడిరి. సాహిత్యపు మిటుకులక్కగా నుండుటకు కంఠతః పాఠముచేసి రూఢి చేసుకున్న తరువాతనే వాద్యాలు వాయించుటకు వీలు పడుతుంది. ఇటీవల వాద్యాలను ప్రదర్శించే వారు వయొలిన్, వీణ, ఫ్లూటు, నాగస్వరం వాయించునపుడు కీర్తన 'యాస'ను ఉజ్జాగా జ్ఞాపకం ఉంచుకొని వాయించుట పరిపాటి అయినది. సాహిత్యపు దీర్ఘ హ్రస్వ అక్షరాల కూర్పు, అచ్చులు హల్లుల అమరిక, సంయుక్తాక్షరాల నొక్కు సాహిత్య భావానికి మాత్రమే కాక, సంగీతపు గమక విశేషములను విస్పష్టంగా, నిండుగా, వాయించుట కుపకరించును. సంగీత రచనల సాహిత్యంలోని నాద సంపద బాగా కుదురుటకు ఆ రచయితలకు సాహిత్యపాండిత్యంతోబాటు నాదరుచులకయిన ప్రత్యేకమయిన ఛవికూడా ఉండవలెను. వాద్యాలపై వాయించు కీర్తనను నోటిపాఠము చేసుకొనుట తప్పనిసరి. అఠాణా రాగాన్ని అందంగా ఆలాపన చేసిరి. ఆ వయస్సులో (69) అంత చక్కని పలుకును స్వాధీనపరచుకున్న సామర్థ్యము గణనీయం. ఆటు తరువాత దీక్షితులవారి 'బృహస్పతే' అనే నవగ్రహ కీర్తనను పాడిరి.

ఆటుతరువాత గోటు వాద్యాన్ని గురించిన అంశాన్ని గురించి సోదాహరణ ప్రసంగం కావించారు. ''బాగా కంఠతః రూఢిఅయిన తర్వాత ఈ వాద్యంలోని నాదం నాకు ఆకర్షణీయంగా ఉండినది. సంగతులు నోటి పాటలోవలె రెండుమూడు స్వరాల చేరికతోమాత్రమే లభించు స్వరస్థానాల 'నాదవిద్య మర్మమును' గాత్ర ధర్మము ననుసరించు రీతిగా కొన్ని సంగతులు, వీణకంటెను గోటులో బాగుగా నుండునని నా అభిప్రాయం'' అన్నారు.

''మొదలు స్వరావళులను నెళ్ళు వంచి సాధన చేయవలె. అప్పుడు వాద్యంపై అధికారం స్వతంత్రం కాలక్రమంగా ఏర్పడును. వివిధవిధము లందు మార్పులున్నవి. 'మెల్లినం, వళ్లినం 'ఘననదు' విధానములను గమనించుట ముఖ్యము. పా — పా అని గాత్రముల వలె జారుగా చేస్తినట్లు గోటు వాద్యంలో అట్లును. స్వరముల సంచారములను విడదీయక చేర్చి వాయించు నునుపు ఈ వాద్యమునందున్నది. శర జతి ఆహూతమయిన దాటుస్వరాలు 'సరిగరి సరిని—లాంటివి మితిమీరిన శ్రమకోర్చి సాధించవలసివుండును. కాలప్రమాణమును కొలత తగ్గించి ఆస ప్రధానములయిన 'నాదోపాసన' 'శోకనా' లాంటి కీర్తనలు ఈ వాద్యమునకు బాగుండును. సంగతులతో రమ్యముగా నుండి మధ్యను త్వరితగతులలో నడువతగిన 'దారిని తెలుసుకొంటి' లాంటి కీర్తనలు వాయించుట చాల కష్టసాధ్యమైన పని'' అన్నారు.

స్వరావళులను శుద్ధంగానుగమకయుక్తంగాను విడివిడిగా వాయించు రీతులను వాయించి చూపెట్టిరి. జంట వరుసల్లో స్ఫురితం 'సనిసా' వచ్చునట్లు వాయించిరి. ఇట్టివి రెండు మూడు కాలములందు వాయించుట చాల కష్టం. కాని ఫలమూ అంతకంతకు హెచ్చగును!

కళ్యాణి రాగ ఆలాపనము, అటుతాళ వర్ణమును మధ్యమ కాలముల వాయించిరి. శంకరాభరణ రాగాళ్ళాపనను గంభీరంగాలాగిన కాలప్రమాణంతో (తమిళులు అళిత్తముగా అని అందురు)వాయించిరి. గమకపుష్టికి, స్వరాలను (రి—గా—) కంపితముగా ప్రదర్శించు కాలవ్యవధిగల ఈ నిదానము రాగరసమును ఉద్దీపింప చేయుటకు ఎక్కువ అవకాశమిచ్చును. రాగ లాపనను చేయు వారిని ''ఏ దానము మేలు'' అని ప్రశ్నించిన వారి జవాబు— ''నిదానము'' అని చెప్పవచ్చును. కాని మధ్యమ కాలపు నడకలు, రవజాతి పిదురులు కూడ కలసి మెలసిన రాగసంచారముల కూర్పు విలంబా సంచారాలకు మెరుగుల నిచ్చి, శ్రోతలకు విసుగును రానివ్వక చక్కనిరాగభావ ప్రస్ఫుటతకు దోహదమిచ్చును. ఇట్టి ఆలాపనా పద్ధతి కర్ణాటక సంప్రదాయంలోని మేల్మి. [illegible] అప్పుడప్పుడు 'గాంధార' 'పంచమ' స్వరాలలో శ్రుతులను [illegible] నాదాన్ని [illegible] కల్గు, శ్రోత్రానందము చేసి, [illegible] మించి అత్యాదరా ప్రాకును. ఇట్టి [illegible] మనోధర్మ వైవిధ్యము రాగ మర్యాదలను [illegible] స్థాయిలోనుంచి శ్రోతలకు [illegible] ప్రత్యేక—శేష మయిన రసానుభూతి అందచేయును. దీనినే ''క్లాసిక్ [illegible]'' అందురు.

గాయకుని మూల వస్తువు 'నాదము' విచిత్రములయిన స్వరముల కూర్పుతో రాగ భావమును హృదయంగమంగా ఆలపించునప్పుడు తన నాద కవితారసాన్ని వినువారల కందించి, తాను మైమరచి, రసికులను పరవశమొనర్చును. ఇట్టి పారవశ్యమును చెందు 'అవస్థ' దైవికమయినది. ఇట్టిది సుసంప్రదాయమున లభించినట్లు తదితర రిక్తమయిన రెండవరకపు ప్రదర్శన అందు కలుగదు.

రెండవరకపు గారడీలో విస్మయం, భ్రాంతి కలుగును గాని, స్వరూప వివరణతో చేయు ఆలాపనలోని ఆత్మానందం లభించదు. ఇట్టి పరమ రహస్యాన్ని హిందుస్థానీ గాయకులు, వాద్య నిపుణులు బాగా గుర్తించడమే కాకుండా కష్టించిసాధించి ఒక్కొక్క ప్రదర్శనమునందూ స్వానుభవంగా వినిపిస్తారు. ఈ రాగ ప్రాధాన్యం, నాదపుష్టి, సుస్వర సమ్మేళనం మనపద్ధతిలో కూడా ఎంత అబ్బితే అంతకంతకు మన గానకళా ప్రదర్శనాలు 'రహిబుట్ట ఇంత్ర గాత్రముల రాల్పగరించు విపుల గాంధర్వం' అయి ప్రకాశిస్తుంది. ఇది నాదోపాసనచే లభించునే కాని పూరక కలుగదు. 'శంకరాచార్యం' అనే కీర్తనను వాయించి గోటు ప్రదర్శనను పూర్తి చేసినారు.

శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యయ్యరు 69 వ వయస్సున '3' కృతితో ధారాళంగా పాడగల—వీరి గాత్ర దర్పమును ప్రశంసించిరి. శ్రీ సెమ్మంగుడి శ్రీనివాసయ్యరుగా రిట్లా అన్నారు: ''నా గురువు శ్రీ తిరువిడమరుదూరు సఖా రామరావుగారి గోటు అద్భుత ప్రదర్శన విని యుంటిని. సఖా రామరావుగారి తండ్రి ఈ 'మహానాటక' వీణను కనిపెట్టిరి. దాని విశేషాలను సఖా రామరావు అద్భుతంగా వాయించేవారు. కల్యాణి వెంటనే శంకరాభరణం వాయించినా ఒక్కొక్క స్వరమునందు కల్యాణికి, శంకరాభరణానికి విడివిడిగా వచ్చు గమక విశేషాలను వివరంగా వాయించిరి. విద్యార్థులు ఇట్టి స్వరస్థాన విశేషాన్ని గమనించవలెను. చతుశ్రుతి రిషభం, అంతర గాంధారం అనేక రాగాలలో అనేక రీతులుగా వచ్చును. ఆ రాగానికి, ఆ స్వరానికి ఎట్టి కంపన, గమకం సబబో అవి ఎంతగానుకడ వలెనో అన్న మర్మములను చెవితో లక్ష్యములను విని, గీతములను, కీర్తనలను పరిశీలించి తెలుసుకోవలసినదే'' అని శ్రీనివాసయ్యరు హెచ్చరించిరి.

ఆటుతరువాత తిరువాలూరు శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయంలో సంప్రదాయంగా పాడ్డుటకై ఏర్పడిన పాటలను నాగస్వర విద్వాన్ చిన్నతంబి పిళ్ళేగారు కొన్ని పాడిరి. శ్రీ ముత్తుస్వామి దీక్షితుల తండ్రి రామస్వామి దీక్షితులు చేసిన అనేక వర్ణాలను, కీర్తనలను పాడిరి. సారంగ, శ్రీరంజని, సావేరి రాగములందలి వర్ణములు, ఇతర కీర్తనలు తెలుగులోనివి. తరువాత పొన్నాశం మొదలియారు రచించిన తమిళ కీర్తనలను కూడా పాడి వినిపించారు. పిమ్మట పరిషదు వరుస్తూ డాక్టర్ రాఘవన్, వీరు పాడినట్లు అపూర్వ వర్ణాలు కొన్ని మాత్రమే సంప్రదాయ ప్రదర్శనిలో అచ్చయినవనీ, వారి ఇతర పాఠాంతరాలను ముమ్మూర్తు జన్మమొందిన తిరువారూరి సంగీత కళాశాలలో విద్యార్థులకు నేర్పి శ్రీ చిన్నతంబి పిళ్ళేగారు గొప్ప సేవ చేయుచున్నారని రాఘవన్‌గారు సెల విచ్చిరి. వందన సమర్పణచేస్తూ శ్రీ టి. ఎల్. వెంకట్రామయ్యరు గారు తిరువాలూరు క్షేత్ర మహిమను తెలియజేశారు. 200 కీర్తనలు, ము. దీక్షితులు తిరువాలూరు త్యాగరాజ స్వామి ఆలయంలోని దేవతలను కీర్తించిరనీ, సుందరమూర్తి నాయన్మార్—అక్కడే వసించిరనీ, సంగీత త్రిమూర్తులను ఒక దశాబ్దంలో కన్న భూమాత తిరువాలూరు క్షేత్రమనీ వారన్నారు. ఆ కీర్తనలు, వర్ణాలు, దరువులు, మరవకుండా కాపాడిన చిన్నతంబి పిళ్ళేగారిని అభినందించారు. విద్యార్థులు ఈ వర్ణాలను కీర్తనలను శ్రద్ధగా పాఠం చేయవలెనని కోరారు.

శ్రీ కామరాజ్‌కు స్వాగత ఏర్పాట్లు

ఆముదాలవలస స్టేషన్‌లో సన్నాహాలు

హైదరాబాద్, డిసెంబర్ 27:—కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కామరాజ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, ఏ. పి. సి. సి., టి. ఎన్. సి. సి. అధ్యక్షులు ప్రత్యేక రైలులో భువనేశ్వర్‌కు వెడుతూ జనవరి అయిదున ఉదయం ఆరుగంటలకు ఆముదాలవలసలో ఆగుతారు.

అక్కడ నాయకులకు ఘనస్వాగతం ఇవ్వడానికి శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

ఆ సందర్భంగా ఆముదాలవలస రైలుస్టేషన్‌కు ప్రజలు విరివిగావచ్చి పాల్గొనాలని జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎల్. లక్ష్మణదాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోజు ఉదయం ఎనిమిదింటివరకు పలాస స్టేషన్‌లో రైలు కొంతసేపు ఆగుతుంది. అక్కడ కూడా నాయకులకు స్వాగతం ఇవ్వడానికి ప్రజలు రావాలనికోరార్లు.

పత్రికా రచయితలకు బొంబాయిలో పౌర సన్మానం

బొంబాయి, డిసెంబరు 28:— అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వార్షిక సభకు విచ్చేసిన ప్రతినిధులకు నిన్న ఇక్కడ మ్యునిసిపల్ కార్పొరేషన్ పౌరసన్మానం జరిపింది. బొంబాయి మేయర్ శ్రీ [illegible] సన్మానసభకు అధ్యక్షత వహించారు.

శ్రీభ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి ఉత్తర కైలాస ద్వారదర్శనం

విజయవాడ, డిసెంబరు 28:—విజయవాడ పాతశివాలయంలో డిసెంబర్ 29 వతేదీ ఆదివారం రాత్రి 2 గంటలనుండి శ్రీభ్రమరాంబమల్లేశ్వర స్వామి పంచామృతం, వివిధ ఫల రస పరిమళ ద్రవ్యాలతో అన్నాభిషేకాలు, బిల్వార్చన జరుగుతవి. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రమథగణసహితస్వామి ఉత్తరమహాకైలాస ద్వారదర్శనం, నగరోత్సవం జరుగుతవి.

శ్రీ కొమ్మన సీతారామయ్య మృతి

ఏలూరు, డిసెంబరు 25:— స్థానిక కో ఆపరేటివ్ గృహనిర్మాణసంఘం అధ్యక్షుడు, ఆడ్వకేటు, శ్రీ కొమ్మన సీతారామయ్య (58) హృద్రోగంవలన నిన్నయిక్కడ మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె వున్నారు.

బార్‌సంఘసభ్యులంతా ఆయన భౌతిక కాయాన్నిదర్శించి జోహారులర్పించారు. (ఏ. వి.)

భీమవరం రైస్ అండ్ ఆయిల్ మర్చంట్సు అసోసియేషన్ నూతన సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది: శ్రీ యస్. వి. నాగేశ్వరరావు కార్యదర్శి, శ్రీ వి. సత్యమోహనరావు కోశాధికారి.

విదేశ సహాయంతో పది కొత్త పరిశ్రమలు

సుమారు రు. 2 ½ కోట్లు పెట్టుబడులతో ప్రారంభించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28.— రు. 2 కోట్ల 48 లక్షల 6 వేల రూపాయలు వ్యయంకాగల పది కొత్త ప్రాజెక్టులను 70 లక్షల 30 వేల రూపాయలు విదేశ సహాయంతో నిర్మించడానికి గతనెల ఒప్పందం కుదిరినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

వీటిలో 7 ప్రాజెక్టులకు విదేశసంస్థలు స్వల్పమైన పెట్టుబడులు పెడతాయి తక్కువ వాటాలు కలిగివుంటాయి మిగిలిన మూడు ప్రాజెక్టులలోను విదేశసంస్థలకు ఎక్కువవాటాలు వుంటాయి.

కొత్తగా కుదిరిన ఈ ఒప్పందాల ప్రకారం ఇంజక్షన్ తయారుచేసే యంత్రాలు, ట్రాన్సిస్టర్లు, ఉక్కుషీట్లు, రోలర్ బేరింగులు, ఎయిర్ కూల్డ్ డీసెలు ఇంజన్లు, ఏకముఖ, బహుముఖ విద్యుత్ మీటర్లు, లింకోగ్రాఫ్ బార్లు, శానిటరీ వేరు, స్టెయిన్ లెస్ స్టీల్ నిర్మింపబడడానికి ఏరి ర్పాటులు ప్రారంభమవుతాయి.

ఈ పది ఒప్పందాలలోను, బ్రిటన్, పశ్చిమ జర్మనీలు చెరి నాలుగు ఒప్పందాలను చేసుకున్నవి బ్రిటిష్ సంస్థలు రు 2 52 మిలియన్లు, పశ్చిమజర్మనీ సంస్థలు రు 3 86 మిలియన్లు పెట్టుబడి పెడతాయి.

కొత్తగా విదేశ సంస్థలతో పది ఒప్పందాలు కుదరడమేకాక, ఇండియాలో తమ పెట్టుబడులను ఎక్కువ చేయడానికి విదేశ సంస్థలు అంగీకరించాయి. విదేశ సహాయాన్ని స్వీకరిస్తున్న ఇండియన్ కార్పొరేషన్లు అదనంగా రు.46 88 మిలియన్లు ఖర్చుపెట్టనున్నాయి. వీటికి విదేశ సంస్థలు రు. 8 38 మిలియన్లుసహాయం చేస్తాయి.

క్రీడాలోకం

డేవిస్ కప్పు టెన్నిస్ అమెరికా విజయం

అడిలైడ్, డిసెంబరు 28 — ఈ రోజు ఇక్కడ పూర్తయిన డేవిస్ కప్పు టెన్నిస్ అంతిమ పోటీలో అమెరికా ఆస్ట్రేలియాను 3—2 స్కోరుతో ఓడించి, డేవిస్ కప్పు గెల్చుకుంది 1958 తర్వాత అమెరికా వారి తొలివిజయం ఆస్ట్రేలియావారి తొలి ఓటమి ఇదే.

ఈ రోజు జరిగిన మొదటి పోటీలో ఎమర్సన్ (ఆస్ట్రేలియా) రాల్స్టన్ ను 4 సెట్లలో ఓడించి, స్కోరు 2—2 చేశాడు దీంతో, ఆఖరిపోటీ మీద విజయం ఆధారపడింది ఈ పోటీలో వింబుల్డన్ ఛాంపియన్ మెకిన్లే మీద యుఎస్.జైన ప్యాకంబీ ఆగవలసి ఉండింది అంతిమవిజయంలఅమెరికన్లు దేనిని అందరి అంచనా కాని, పోటీ ప్రారంభమయిన తర్వాత, విజయం ఎవ్వరిదో చెప్పడం కష్టమయింది మెకిన్లే కీ గెల్పు తిరగనీయకుండా, న్యాకంబీ విజృంభించాడు 12—10 స్కోరుతో మొదటి సెట్టు సాధించాడు. రెండవ సెట్టు మెకిన్లే సాధించటంతో మూడవసెట్టు మరింత పట్టుదలతో ప్రారంభమయింది మెకిన్లే మొదటిసర్వీసునే న్యూకంబీ చేజిక్కించుకొన్నాడు స్కోరు 4—2 అయింది ఇక్కడనుంచి మెకిన్లే విజృంభించాడు న్యూకంబీ ఆటస్తంభించింది విజయం అనుభవసీయుడైన మెకిన్లే కు దక్కినా, న్యూకంబీ సలిపిన పోరాటం వీరోచితమనే చెప్పాలి

స్కోరు: ఎమర్సన్ — రాల్స్టన్ 6—2 6—3, 3—6,

మెకిన్లే—న్యూకంబీ 10—12, 6—2, 9—7, 6—2.

రాబట్ కు చైనీస్ ప్రధాని ఆగమనం

జనవరిలో టునిసియా సందర్శనకు ఏర్పాటు

రాబట్, డిసెంబరు 27 — చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై మొరాకో సందర్శనకై నేడు యిక్కడకు అల్జీర్స్ నుంచి విమానంలో వచ్చారు

శ్రీ చౌ ఎన్—లై వచ్చే వారంలో రెండు రోజులపాటు టునిసియాను దర్శిస్తారని అల్జీర్స్ లోని టునిసియన్ చైనీస్ రాయబారికార్యాలయాలు నేడు ప్రకటించాయి. శ్రీ చౌ ఎన్—లై ఏ తేదీని టునిసియాను దర్శించేదీ ఆ తర్వాత నిర్ణయింపబడుతుంది.

టునిసియా దర్శించినప్పుడు శ్రీ చౌ ప్రెసిడెంట్ బౌర్గిబాతో సంభాషణలు జరుపుతారనీ, ఆ తర్వాత టునిసియా, చైనాలమధ్య దౌత్యసంబంధాలను ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటిస్తారని ఈ రాయబారి కార్యాలయాలు ప్రకటించాయి

భారతీయులకు ధ్యేయమూర్తి శ్రీ స్వామి వివేకానందుడు

శ్రీ స్వామి చిన్మయానంద ఉద్బోధ

విజయవాడ, డిసెంబరు 28 — భారతీయులకు ప్రస్తుతం సరియైన ధ్యేయంఏదీ లేకుండా ఉన్నదనీ, శ్రీ వివేకానందస్వామిని ధ్యేయమూర్తిగా ఉపాసించినట్లయితే భారతజాతి ఎంతో ఉత్తేజం పొంది అభ్యున్నతి గాంచగలదని శ్రీ స్వామి చిన్మయానంద నేడిచ్చట శ్రీ వివేకానంద శతజయంత్యుత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు గాంధీనగరంయమ్ కె సి పి వి హైస్కూలు ఆవరణలో స్వామి తపస్యానంద అధ్యక్షతన ఈ బహిరంగ సభ జరిగింది శ్రీ వివేకానందుడు కారణ జన్ముడనీ, హిందువులకే కాక దేశదేశాలవారికి ఆయన పరమపూజ్యుడయినాడనీ, అద్భుతమైన ఆకర్షణశక్తి ఆయన జీవితానికే కలదనీ, భారత అభ్యుదయాన్ని ఆయనఎంతగానో ఆశించారనీ ఆయన అన్నారు.

స్వరాజ్యం వచ్చిన తరువాత దేశం అనేక రంగాల్లో అభివృద్ధిచెందుతున్నట్లున్న మొత్తంమీద చూస్తే హీనస్థితికావస్తున్నదనీ జీవితం పట్ల లౌకికదృష్టి ప్రధానం కావడమే దీనికి కారణమనీ, ఇతర దేశాలకున్నట్లు మనకొక ఆదర్శం, ధ్యేయం లేకుండా పోయిందనీ, అట్టి పవుకూర్చగల ధ్యేయమూర్తి శ్రీ వివేకానందుడేననీ ఆయన వక్కాణించారు.

కన్యాకుమారివద్ద సముద్రంలో గుట్టపై కూర్చుండి భారతదేశంవైపు చూస్తూ ఆయన భారతమాత్పృవిరూపాన్ని దర్శించాడనీ, అట్టి గుట్టపై ఆయన శిలావిగ్రహం స్థాపించే ప్రయత్నాలకు అవరోధమేర్పడడం శోచనీయమనీ, ఇకమీదనైనా అవరోధం తొలగగలదని ఆశిస్తున్నాననీ అన్నారు. విజయవాడలో నేల కొనబోయే వివేకానందమందిరంలో ఆయన పాలరాతివిగ్రహాన్ని నెలకొల్పితే ప్రజల కది ఎంతైనా ఉత్తేజకరంకాగలదని సూచిస్తూ, అట్టి విగ్రహప్రతిష్ఠాపనకై తను చిన్మయామిషన్ పక్షాన వెయ్యి రూపాయలు విరాళం వాగ్దానం చేశారు.

పశ్చిమ బెంగాల్ లో కలరా ఉధృతం

శాసనసభలో మంత్రి ప్రకటన

కలకత్తా, డిసెంబరు 27 — గత రెండున్నర మాసాలలోను, పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కలరావ్యాధికిలోనై ఎయ్యిమందికి పైగా మరణించారని నేడు శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి పూరబీముఖర్జీ తెలియజేశారు

వెల్ కం క్రికెట్ టోర్నమెంటు

శుక్రవారం ఆటలో సదరన్ రైల్వేజట్టు గెలుపు

విజయవాడ, డిసెంబరు 27 — నేటు జరిగిన వెల్కం క్రికెట్ టోర్నమెంట్లో సదరన్ రైల్వే ఇన్స్టిట్యూట్ క్రికెట్ క్లబ్, విజయవాడ మచిలీపట్నం క్రికెట్ క్లబ్ పై 13 పరుగుల తేడాతో గొప్పగా ఆడి గెలుపొందారు. విజేతలకు రాష్ట్ర ఆటగాళ్లైన ఎ.టేల్, దేశికన్ల యొక్క బహుముఖ ప్రజ్ఞయు, పరాజితులలో చక్రవర్తి బౌలింగ్ ప్రేక్షకుల ప్రశంసలనందు కొన్నది స్కోరు

సదరన్ రైల్వే ఇన్స్టిట్యూట్.94 (బి ఆర్ ఎ.టేల్ 34, దేశికన్ 21, చక్రవర్తి 5కి 19, నారాయణరావు 3 కి 40)

మచిలీపట్నం క్రికెట్ క్లబ్ 81 (నారాయణరావు 16, ఏరదరాజన్ 4కి 28, ఎ.టేల్ 2కి 34, దేశికన్ 3 కి 13),

మాప్లాంగ్ వద్ద బంగారు నిక్షేపాలు

షిల్లాంగ్, డిసెంబరు 27 — ఇక్కడకు 15 మైళ్ళ దూరంలో గల మాఫ్లాంగ్ వద్ద బంగారంగల పెద్దపెద్ద రాళ్ళు కనుపించాయి ఈ ప్రాంతం ఖాసీ, జైన్టియా కొండ జిల్లాలో వుంది

ఈ కొండలలో పదిమైళ్ళ ప్రాంతంవరకూ బంగారు, రజత లోహాలు దొరకవచ్చునని విపుధులు అభిప్రాయపడుతున్నారు

నాస్సాం భూగర్భ పరిశోధనశాఖ ఇక్కడ పరిశోధనలు జరిపింది

మద్రాసు, డిసెంబరు 27 — శ్రీ కె కామరాజ్ రేపు సాయంత్రం ఢిల్లీ వెడతారు ఆయన అక్కడ జరిగే ఎ ఐ సి సి. వర్కింగ్ కమిటీ సమావేశాలకు హాజరై 1964 జనవరి 1 న తిరిగి యిక్కడకు వస్తారు.

పారిశ్రామిక సంస్థలలో వినియోగదార్ల స్టోర్స్

1964 ఫిబ్రవరి లోగా ఏర్పాటు కాకపోతే కేంద్రం తీవ్ర చర్యలను తీసుకునే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — మూడు వందలు, అంతకుమించిన పనివారలుగల పారిశ్రామిక సంస్థలలో వినియోగదారుల సహకార స్టోర్సు నెలకొల్పే పనిని 1964 ఫిబ్రవరి 29 లోగా పూర్తిచేయడానికి నిన్న ఇక్కడ త్రైపక్ష స్థాయి కార్మికసంఘం అంగీకరించింది

ఈ విషయంలో యాజమానులు వారి కర్తవ్యాన్ని నిర్వర్తించడం జరుగలేదని, ఈ స్టోర్సు ఏర్పాటును చట్టబద్ధం చేయడానికి వీలుగా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాలని కార్మికుల సంస్థల ప్రతినిధులు శ్రీ గాంగే, శ్రీ వాసవాదా సూచించారు

ఈరకం స్టోర్సును ఏర్పాటు చేయడానికి కార్మికులు సహృదయ ప్రోత్సాహంతో అంతగా ముందుకు రావడంలేదని యాజమాన్యాల ప్రతినిధులు వాదించారు చట్టబద్ధంగా నిర్బంధం చేయరాదని అభ్యంతరం తెలిపారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి శ్రీ నందా మాట్లాడుతూ వినియోగదార్ల స్టోర్సును ప్రారంభంతో నెలకొల్పాలని యజమానులను కోరారు. క్రమేపీ వాటిని సహకార స్టోర్సుగా మార్చవచ్చుని, సహకార స్టోర్సులో కార్మికులకు పరపతి సౌకర్యాలను కలుగ జేయాలని కూడా విజ్ఞప్తి చేశారు

1964 ఫిబ్రవరి 29 లోగా ఈ స్టోర్సును మిగిలిన పారిశ్రామిక సంస్థలు కూడా ఏర్పాటు చేయడానికి అవసరమ్యైలు తీసుకోని పక్షంలో, ఆ విషయంలో ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయడంగాని, చట్టబద్ధమైన ఏర్పాట్లు చేయడంగానీ చేయగలదని శ్రీ నందా చెప్పినట్లు తెలుస్తున్నది

మూడువందల పైచిలుకు పనివారలుగల రెండువేలకు పైగా పారిశ్రామిక సంస్థలలో నవంబరు ఆఖరువరకు యాభై అయిదుశాతం సంస్థలలో మాత్రమే ఈవిషయంలో చర్యలు తీసుకోవడం జరిగింది

గతఆగస్టునుంచి ప్రభుత్వ సంస్థలలోనూరు కొత్త సహకార స్టోర్సు స్థాపించారని శ్రీ నందా పేర్కొన్నారు.

అదనపుశిస్తుకు నిరసనగా సత్యాగ్రహ సన్నాహం

శ్రీకాకుళంజిల్లాలో శ్రీ వావిలాల ప్రభృతుల ఉద్బోధ

శ్రీకాకుళం, డిసెంబర్ 28 — అదనపు భూమిశిస్తుకు నిరసనగా సత్యాగ్రహోద్యమం పెద్దఎత్తున సాగించడానికి యిక్కడ నిన్న అడ్వొకేటు శ్రీ కె సుబ్బారావు అధ్యక్షతన సమావేశమైన కార్యకర్తలసంఘం పథకం రూపొందించింది.

శ్రీకాకుళంజిల్లాలోని అన్ని తాలూకాలలో నుంచి సత్యాగ్రహులను సమీకరించేయడానికి నిర్ణయించడమైనది జనవరి 15 వ తేదీకి సత్యాగ్రహులను చేర్చుకునే కార్యక్రమం పూర్తిచేయడానికి నిర్ణయింపబడింది.

అదనపుశిస్తును రద్దుచేయాలని, బంజరు భూములను వెంటనే పంచిపెట్టాలని కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు నిన్న పుదయం యిక్కడికి వచ్చారు. వారు ఈ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, సత్యాగ్రహోద్యమానికి రైతుప్రజానీకాన్ని ప్రబోధించారు

సాయంకాలం యిక్కడ ఏర్పాటు చెయ్యబడిన పెద్ద బహిరంగసభలో వారు ప్రసంగించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ బి. శివప్రసాదరావు (కమ్యూనిస్టు) అతిథులను సభ్యులకు పరిచయం చేశారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె సుబ్బారావు ప్రసంగిస్తూ ఆదనపుపన్ను పేదరైతులకు గొడ్డలిపెట్టు అన్నారు ఆయన శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని దుర్యోధనుని ప్రభుత్వంతో పోల్చారు ఒక గృహిణికి పురుడువస్తున్న సమయంలో ఒక ఉద్యోగి ఆస్తి జప్తు చేయాలని ఇంట్లోకి దుస్సాహసంతో ప్రవేశించిన సందర్భాన్ని ఆయన ఉదహరించారు.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య తన ప్రసంగంలో ప్రణాళికలపేరుతో యిప్పటికి 12 వందల కోట్లరూపాయలు బూడిదలోపోసిన పన్నీరయిందన్నారు ఇంతధనం వ్యయమైనా, నిరుద్యోగం, ధరల పెరుగుదల, దారిద్ర్యం, అవినీతి తగ్గకపోగా పెచ్చుపెరిగినవని ఆయన అన్నారు.

ప్లానింగ్ పేరుతో 36 కోట్లరూపాయలు లెక్కకురాకుండా పోయిన విషయాన్ని కూడా ఆయన ఉదహరించారు. ప్లానింగ్ పేరిట దుబారా అవుతున్న సొమ్మునుగూర్చి ప్రభుత్వం ఉపేక్షించిందని కూడా ఆయన స్పష్టీకరించారు

ఈ జిల్లాలో 26 లక్షలరూపాయల ఖర్చుతో నిర్మించిన సంకిలి వంతెన కూలిపోతే, అదెవరి తప్పుకాదని ప్రభుత్వంయిలువుగా సమాధానం చెప్పడని కూడా శ్రీ వావిలాల జ్ఞప్తికి తెచ్చారు. ఈ జిల్లాలోని నారాయణపురం ప్రాజెక్టుకు విపరీతంగా డబ్బుఖర్చుపెట్టడం, ప్రాజెక్టువల్ల ఆశించిన ఫలితం కొంచెమైనా కలగకపోవడంగూర్చి ఆయన ప్రస్తావించి, యిది ప్రభుత్వనిర్లక్ష్యవైఖరికి ఒకానొక నిదర్శనమన్నారు

రైతులు అదనపుశిస్తును భరించగలస్థితిలో లేరని ఆయన వక్కాణించారు. అదనపుశిస్తు అనువహించేయడంలో ప్రభుత్వ యంత్రాంగం అనుసరిస్తున్నపద్ధతి దారుణంగా వున్నదని చెప్పారు. పెద్దరైతులు పలుకుబడి వినియోగించి తప్పించుకోడానికీ, చిన్నరైతులు చితికిపోవడానికి వీలుగావున్నదన్నారు అదనపుపన్నుకు నిరసనగా సత్యాగ్రహోద్యమం సాగించడానికి యిదివరకె నిర్ణయింపబడి, అత్యయికపరిస్థితి కారణంగా తాత్కాలికంగా వాయిదా వేయబడినదని చెప్పారు

యు పి లోను, మధ్యప్రదేశ్ లోను ప్రభుత్వాలు రైతుల కష్టనిష్ఠూరాలను గ్రహించి, అదనపు శిస్తును ఉపసంహరించుకొన్నవన్నారు ఆ ప్రభుత్వాలను శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వమేల అనుసరించరాదని ఆయన యాటించారు. ఏమైనాసరే, ప్రభుత్వోద్యోగులువచ్చి అడిగినప్పుడు రైతులు అదనపుపన్నులు చెల్లించ నిరాకరించవలసిందేనని ఆయన ప్రబోధించారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — నాగాలాండ్ శాసనసభ ఎన్నికల తేదీలను ఎలెక్షన్ కమిషన్ పేర్కొన్నది జనవరి 10 పోలింగ్ ప్రారంభమై 18 కి పూర్తి అవుతాయి.

కార్మికులకు కుటుంబ పించను పథకం

ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, డిసెం. బ 27 — ఎంప్లాయీస్ అండ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండు చందాదారులైన కార్మికుల కుటుంబాలకు పింఛను ఇచ్చే ఒక పథకాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నది. కేంద్ర హోం, కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు తెలియజేశారు.

త్రైపాక్షిక కార్మిక స్థాయీసంఘం సమావేశంలో శ్రీ నందా ప్రసంగించారు ఈ ప్రతిపాదనలు పరిశీలనలో వున్నట్లు చెప్పారు.

ప్రావిడెంట్ ఫండ్ చందా రేటు 6¼ శాతం, ఆ తరువాత పెంచబడిన కొత్తరేటు 8 శాతానికి మధ్యగల తేడానుంచి ఒక ఫండును కల్పించడానికై ఈ ప్రతిపాదన చేయబడిందని, ఈ ఫండునుండి కనీస కుటుంబ పింఛను చెల్లించేటట్లు చూడవచ్చునని, కార్మికుని భార్య లేక పిల్లలకు చెల్లించబడుతుందని శ్రీ నందా వివరించారు

ఈ పథకానికి ఆదరణ ఇచ్చేటట్టు పిమ్మట దీనిని కార్మిక స్థాయీసంఘానికి లేదా భారత కార్మిక మహాసభకు సమర్పించబడగలదని ఆయన అన్నారు

ఇంకను మరియొక రాలీస్ ఉత్పత్తి!



రాలీస్ 16 ఎకాసిష్టు ఫాను

ఇండ్లలోను, పరిశ్రమలలోను వాడుటకు

దానికి రెండు—సంవత్సరముల గ్యారంటీ గలదు

తయారుచేయుటలో రాలీస్ వారి శ్రద్ధ వలన మీకు అద్భుతమైన ఫాను లభించును!

తయారుచేయువారు. రాలీఫాన్ లిమిటెడ్ ములుండ్, బొంబాయి—80

BI RFN 61

షెడ్యూల్డ్ కులాలకు ఉద్యోగాల సమస్య

—డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — ఉద్యోగాల విషయంలో షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు కలిగిన ప్రయోజనం ఏమంత ప్రోత్సాహకరంగాలేదని ఎంప్లాయ్ మెంట్, ట్రెయినింగ్ డైరెక్టొరేట్ జనరల్ నిర్వహించిన దర్యాప్తులో వ్యక్తమైనట్లు తెలుస్తున్నది

ఈ విషయాన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల దృష్టికి, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెచ్చారు.

ముఖ్యమంత్రులకు ఒకలేఖ వ్రాస్తూ ఈ వర్గాలకు ఉద్యోగాల రిజర్వేషన్ విషయంలో రాజ్యాంగం కనీస కోటాను పేర్కొనడం జరిగిందని, ఆ మేరకు కూడా సాధించడం జరుగలేదని డాక్టర్ రావ్ వివరించినట్టు తెలుస్తున్నది.

షెడ్యూల్డ్ కులాలకు, జాతులకు తగినంతగా ఉద్యోగాలు సమకూర్చడానికి ఇతోధిక ప్రయత్నాలు జరగాలని ముఖ్యమంత్రులకు నచ్చచెప్పడానికి డాక్టర్ రావు యత్నించారట.

1963 జూలై ఆఖరుకు పూర్తయిన సంవత్సరంలో ఆవర్గాలకు చెందిన 4,53,581 మంది తమపేర్లను ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజీలలో నమోదుచేయించుకున్నారని, అందులో 57,739 మందికి ఉద్యోగాలుసమకూర్చబడినవనిదర్యాప్తులో తేలిందట. ఆ ఏడాదిలో ఎక్స్చేంజీలు 16,998 ఖాళీలు షెడ్యూల్డు కులాలకు కేటాయించబడినట్టు ప్రకటించడం, అందులో 40 3 శాతం ఖాళీలలో మాత్రమేవారిని నియమించినట్టు కూడా వివరించబడింది షెడ్యూల్డ్ జాతులకు 7,165 ఉద్యోగాలు రిజర్వుచేయబడితే, 1,894 ఖాళీలనే భర్తీచేయడం జరిగిందట.

1963 జూలై 24 తేదీనాటికి ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజీలలోని రిజిస్టరులలో 3,07,133 షెడ్యూల్డుకులాలపేర్లు, 53,061 షెడ్యూల్డ్ జాతులపేర్లు నమోదై ఉన్నవి

పారిశ్రామిక సాంకేతికసంస్థలలో ఈ వర్గాలవారు విరివిగా చేరేందుకు ప్రత్యేకచర్యలను తీసుకోవాలని కూడా డాక్టర్ రావ్, ముఖ్యమంత్రులకు సూచించారు

సోషలిజంపై కాంగ్రెసు ప్రణాళిక

ముసాయిదాసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 28 — వివిధ ప్రదేశ కాంగ్రెసు కమిటీలు అందజేసిన సూచనల దృష్ట్యా సోషలిజంపై కాంగ్రెసు ప్రణాళికను నిన్నరాత్రి ముసాయిదాసంఘం పరిశీలించింది

ఈ సంఘంలో శ్రీ నందా, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ దేబర్ ఉన్నారు వీరు నేడుకూడా సమావేశమై ఒకముసాయిదా తీర్మానాన్ని రూపొందిస్తారు ఆ తీర్మానాన్ని ఆదివారం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పరిశీలించవలసి ఉన్నది

జైపూర్ తీర్మానాన్ని ఏ ఒక్క పి సి సి వ్యతిరేకించలేదని తెలుస్తున్నది. బ్యాంకులు జాతీయంచేసేవిషయంలో అన్ని పి. సి సి లు అభిప్రాయాలను తెలపలేదట. బ్యాంకు జాతీయకరణకు అనుకూలంగా హిందీవాట్లాడే రాష్ట్రాలలో శ్రీ మాలవియా పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారని తెలిసింది. దీనికి ప్రత్యామ్నాయ పద్ధతులనుగురించి అధిష్ఠానవర్గంలోని కొందరుసభ్యులు ప్రచారం చేస్తున్నారు.

ఇండియా మొరాకోల వర్తక ఒప్పందం

ఏటా 60 లక్షల డాలర్ల వస్తువులు ఎగుమతి దిగుమతులు

రాబట్, డిసెంబరు 28 — ఏటా 6 మిలియన్ల డాలర్లమేరకు ఇండియా మొరాకోల మధ్య పరస్పరం వర్తకం కొనసాగేవిధంగా నిన్న ఒడంబడిక కుదిరింది నిన్న ఇచ్చట భారత రాయబారి శ్రీ ఆచార్య, వాణిజ్య ఉపమంత్రి దనానీలు సంతకం కావించిన ఈ కొత్త ఒప్పందం ప్రకారం మొరాకో ఏటా ఇండియానుంచి ఫాస్ఫేటు ఇతర ఖనిజాలను దిగుమతి చేసుకొని, తేయాకు, వస్త్రాలు మున్నగువాటిని ఇండియాకు ఎగుమతి చేస్తుంది.

అరబ్ రాజ్యాధినేతలపై విమర్శలకు కయిరో పత్రికల స్వస్తి

కయిరో, డిసెంబర్ 28 — అరబ్ రాజ్యాధినేతలపైన, రాజులపైన విమర్శలు మాని వేయడానికి కయిరో పత్రికలు నిశ్చయించుకున్నాయి. జోర్డాన్ నది మళ్లింపుకు ఇజ్రాయల్ చేసుకున్న నిర్ణయాన్ని చర్చించడానికై ఏర్పాటు చేయబడిన కయిరో శిఖరాగ్ర సమావేశానికి తగిన వాతావరణం కల్పించడానికి కయిరో పత్రికలు నిశ్చయించుకున్నట్లు అధికార వార్తాపత్రిక 'ఆల్ అహ్రాం' ప్రకటించింది

ఈ శిఖరాగ్ర సమావేశం జయప్రదంకావించడానికి విమర్శల ఉద్యమాన్ని తక్షణం విరమించాలని కయిరోలోని పత్రికల సంపాదకులు సమావేశమై నిశ్చయించినట్లు 'ఆల్ అహ్రాం' పేర్కొన్నది

సౌదీ అరేబియా, మొరాకోలు మినహా మిగతా అరబ్ దేశాలన్నీ 'శిఖరాగ్ర' సమావేశానికి హాజరు కాగలవని తెలియజేశాయి.

'ఆల్ అహ్రాం' సంపాదకుడు శ్రీ మహమ్మద్ హసానియన్ హెకల్ 'శిఖరాగ్ర' సమావేశానికి ప్రెసిడెంట్ నాసర్ యిచ్చిన పిలుపునుగూర్చి వ్యాఖ్యానిస్తూ అరబ్ జాతి ఎదుర్కొనవలసిన బృహత్సమస్యకు అరబ్ దేశాల శక్తులన్నీ సమీకరించడమొక్కటే ఏరిష్కారమార్గమన్నారు ఇది ఈజిప్టు, ఇజ్రాయల్ దేశాల మధ్య పోరాటం మాత్రమే కాదని, ఇజ్రాయల్ ఏకాన ఇందులో అనేక ఇతరశక్తులు జోక్యం కల్పించుకొనే ప్రమాదం కలదన్నారు

మిటన్నిటిలోకి అతిప్రధానమైనా, ప్రమాదకరమైనదిఅమెరికా అని శ్రీ హెకల్ వ్రాశారు

మధ్యధరాసముద్రంలో అమెరికా సైన్యం నౌకాదళం, వివిధ్వాంతముల ప్రమాదకరమైనవి అవి ఇంకా అక్కడే నెలకొనివున్న బ్రిటిష్ స్థావరాల సాయంతో ఇందులో జోక్యం చేసుకొనడం తథ్యమని శ్రీ హెకల్ వివరించారు

బెంగుళూరు, డిసెంబరు 28 — 1960—61 లో కళాశాలలలో అమలుజరిపిన విద్యార్థులరు సుముసే అమలుపరచాలని, దీనిని హెచ్చించరాదని కోరుతూ, శాసనసభా భవనం ఎదుట కొందరు విద్యార్థులు నిరశనవ్రతంసాగిస్తున్నారు. ఆందోళనను విరమించవలసిందిగా ప్రభుత్వం కావించిన విజ్ఞప్తి తిరస్కరింపబడింది.

ఆ ఉద్యోగం నీకు ప్రీతికరమే కావచ్చు, కాని, నీవు దానికి అర్హుడివేనా?



హాయిగా, కడుపులో చల్ల కదలకుండా, ఏ చిన్న ప్రమాదాలకూ, ఒడిదుడుకులకూ లోనుగాకుండా - పరాకుగా నడుస్తూ, ఏ బస్సుక్రిందనో పడడం మినహాగా - సురక్షితమైన పట్నవాసపు జీవితం గడపడానికి అలవాటుపడ్డావా?

అయితే, ఈ ఉద్యోగం నీకు సరిపడదు!

లేక, నీలో ఉడుకు రక్తం, సాహసకృత్యాల్లో అభిలాష, విశాల ప్రపంచాన్ని చూడాలనే కోరిక, పరిశుభ్రమైన జీవితంమీద ఆసక్తి, ఉన్నాయా? ఏ ఒక్కరి దయాధర్మాల మీదనో కాకుండా, గత రెండు శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయిక విలువలమీదనే ఆధారపడి, ఉజ్జ్వల భవిష్యత్తు కల్గిన మంచి ఉద్యోగం మీద ఉందా నీ మనస్సు?

అయితే, ఆలస్యమెందుకు? ఇదే నీవు కోరుకుంటున్న ఉద్యోగం కావచ్చు! త్వరపడు!!

భారత సైనికదళంలో ఎమర్జెన్సీ కమిషన్లకి అర్హతలు:

1. 19—30 సం॥ మధ్య వయస్సుగల వారు,

గమనిక:— 1—1—61 నుండి గరిష్ఠ వయోపరిమితి 27 సం॥ మాత్రమే

2. ఇంటర్మీడియేటుగాని, దానితో సమానమైన మరి ఏ ఇతర పరీక్షలలోగాని ఉత్తీర్ణులైనవారు?

"ది ఎడ్జుటెంట్ జనరల్స్ బ్రాంచి, (డైరక్టర్ ఆఫ్ రిక్రూటింగ్), ఆర్మీ హెడ్క్వార్టర్సు, పోస్టు బాక్సు నం. 220, న్యూఢిల్లీ"

కి వెంటనే దరఖాస్తులు పంపండి

DA-63

సంగ్రహ ప్రకటనలు

వైద్యము

స్థూలకాయమా? డా. నూతన్‌కర్ "అంటీ ఫ్యాట్ పిల్స్" వాడి చక్కగా మార్పొందండి. ఏజెంట్లు కావలెను. Ramakant Bros, 430 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఔషధములు

క్షయ సంజీవి

శ్రీ క్షయవ్యాధి బాధితులకు నివారణ డా. ఎస్. శాస్త్రి కార్మా ఆర్. ఎం. పి. బ్రాహ్మణవీధి. పోస్టాఫీసు ఏదుట, విజయవాడ—1.

ఏజెంట్లు కావలెను

రబ్బరు స్టాంపులు

రబ్బరుస్టాంపులకు ఆర్డర్లు కావాలను చేయుటకు ఏజంట్లు కావలెను. జ్యోతి రబ్బర్‌స్టాంపు నిలయము, గుడివాడ, కృ. జిల్లా.

అమ్మకము

సెకండ్‌హేండ్ 16 ఎం. ఎం. బెల్ అండ్ హావెల్ (సైలెంటు) ప్రొజెక్టరు మంచి స్థితిలో వున్నది అన్ని పరికరములతో అమ్మబడును. వివరములకు : ప్రిన్సిపాల్, అమలాపురం కాలేజి, అమలాపురం.

అద్దెకు

జనతా రైసు మిల్లు అద్దెకు ఇవ్వబడును

తెనాలి వైహారా రోడ్డులో వర్కింగు ఆర్డరులోయున్న "జనతా రైసుమిల్లును" అద్దెకు యివ్వబడును. వివరములకు:

కె. విశ్వేశ్వరుడు,
జనతా రైసుమిల్లు, వైహారా రోడ్డు, తెనాలి.

మిల్లు అద్దెకు యివ్వబడును

గుంటూరు జిల్లా సిద్ధపోలులోని శ్రీ దుర్గా రైస్ మిల్లును, మిల్లు ఆవరణలో 2—1—'64 మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగముగా పాటద్వారా అద్దెకు యివ్వబడును. మిల్లుకు సప్లయర్లు, కోనలు, హోటాళులు అమర్చబడినవి. బాయిల్డు సెక్షను కూడా కలదు.

కావలెను

వైర్‌లెస్ ఆపరేటర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, పిస్సర్లు, ఉద్యోగులుగా ప్రవేశించు పొందుటకు మెట్రిక్యులేషన్‌కు సమానమైన విద్యార్హతగల స్త్రీ, పురుషుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. వెంటనే 125 నుండి 220 రూ. లు జీతములుగల ఉద్యోగము పొందవచ్చును. 25 న. పై. లు పంపిన ప్రాస్పెక్టసు, పూర్తి వివరములు పంపబడును: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

విద్యావిషయములు

COLLEGE OF ENGINEERING TECHNOLOGY.
Office: 5A, Egmore High Road, MADRAS-8.

దిగువ కోర్సులకు ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారము రు. 1 రొక్కముగ లేక మనియార్డరు లేక పోస్టల్ ఆర్డరు రూపేణా చెల్లించి డైరెక్టరు గారివద్దనుంచి పొందవచ్చును.

1. A.M.I.E. (India) EXAMINATION.
బి. ఇ., డిగ్రీకి సమానమైనదిగ ప్రభుత్వముచే గుర్తింపబడినది. చార్టర్డు ఇంజనీర్లు అగుటకు అపూర్వావకాశము. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి. గ్రాడ్యుయేట్లకు, డిప్లొమా హోల్డర్లకు కొద్ది కాలపు కోర్సు.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSES.
ఆటోమొబైలు ఇంజనీర్లు, అప్రెంటీసులు, ఓవర్సీయర్లు అగుటకు చక్కటి అవకాశం. ఎస్. ఎస్. ఎల్. సి., ప్యాసైనవారు, ఫెయిలైనవారు అర్హులు.

హాస్టలు వసతులు కలవు. జనవరి సెషనుకు విద్యార్థులు ఇప్పుడు చేర్చుకొనబడుచున్నారు.

డైరెక్టర్.

నోటీసు

హౌస్ రెంటు కంట్రోలరు కోర్టులో

బరంపురం, గంజాంజిల్లా.
హెచ్. ఆర్. సి. నం. 12 ఆఫ్ 63
ఉమ్మిడి సూర్యనారాయణ — అప్లికెంటు.
వి. మృత్యుంజయ, జనరల్ మేనేజరు, ఏ. ఎం. బి. సి. ఎక్స్‌ప్రెస్ పార్శెల్ సర్వీసు, రాజమండ్రి. — ఎదుటి పార్టీ.

పైవారు ఇంటి నుంచి ఎదుటిపార్టీని ఖాళీ చేయించుటకు ఒరిస్సా హౌస్‌రెంటు కంట్రోల్ ఆక్టు 1958, సెక్షన్ 7 (1) (i) క్రింద అప్లికెంటుచే దాఖలు చేయబడిన అప్లికేషను 3—1—64 తేదికి వాయిదా వేయబడియున్నందున, సదరు ఎదుటిపార్టీ, సదరు కోర్టులో స్వయంగాగాని, ప్రొసీడింగ్సు సంబంధించిన ముఖ్యప్రశ్నలకు జవాబు యివ్వగలిగిన, ఎదుటి పార్టీచే ప్రత్యేకంగా ఇన్‌స్ట్రక్టు చేయబడిన ప్లీడరుద్వారాగాని హాజరుకావలెనని యిందు మూలముగా సమను చేయబడుచున్నాడు. సదరు ఎదుటిపార్టీ తన డిఫెన్సుకు ఆధారంగా అన్ని డాక్యుమెంట్లు దాఖలు చేయవలెను. సదరు తేదీన ఎదుటిపార్టీ హాజరుకానిపక్షంలో ఆయన గైర్హాజరులో దావా విచారింపబడి తీర్మానింపబడును.

ఏపూరి రఘునాథన్,
పిటీషనరుతరపు అడ్వకేటు.

ఫ్యాక్టరీ అమ్మకం

పనిచేస్తున్న ఖండసారి (షుగర్) ఫ్యాక్టరీ వెంటనే అమ్మకానికి లభించును. వివరములకు : బాక్సు నం. 1965, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

అమ్మకము

వివిధరకముల ఉక్కు (స్క్రాపు) డిస్పోజలుకు విజయవాడ ఆంధ్రసిమెంట్ కంపెనీ లిమిటెడ్ ఆవరణలో లభించును. కొనదలచిన వారు అమ్మకానికున్న సామగ్రిని అచట చూచుకొని నిర్దిష్టమైన తమ ఆఫర్లను రకాలవారిగా 10—1—64 గాని అంతకులోపుగా గాని యివ్వవచ్చును. అంతిమకాగితాలు, అయుటయములో ఏవిధమైనను నిర్దిష్టమైన ప్రమాణములలో ఇవ్వబడునని భావించకూడదు. డిస్పోజలు, కంపెనీ యిష్టానుసారము జరుగును.

వైద్యము

దగ్గు, ఆయాసము, ఉబ్బసము, పాల ఉబ్బసము, కోరింత దగ్గులతో బాధపడకండి. డాక్టర్ కోల నిత్యానంద శాస్త్రి, ఆనంద ఆయుర్వేదిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అండ్ ఫార్మసీ, గాంధీనగర్, విజయవాడ—3 వారి అద్భుత మూలికా ఔషధము "విన్‌కాఫ్" (VINKAF) ను వాడి మీ బాధలను పోగొట్టుకొనుడు. సీసా 1—కి రు. 3—0 పోస్టేజీ రు. 1—50.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.
No. AA1-4962/63 Dated 23-12-63

శ్రీ వేంకటేశ్వర ప్రార్థనా మందిరంలో ఇంటర్నల్ ఎలక్ట్రిఫికేషన్ పనులకు సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుచే 18—1—64 సా. 4 గం. వరకు తీసుకొనబడును.

షెడ్యూలు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 4— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.

ఎ. శ్రీరామదాస్,
ఆక్టింగ్ రిజిస్ట్రారు,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

భట్టిప్రోలు పంచాయతీ

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, భట్టిప్రోలు పంచాయతీ కార్య నిర్వహణాధికారిచే దిగువ సుదహరించిన పనులు చేయుటకు ది. 9—1—'64 సాయంత్రం 4 గం. లకు సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు సాయంత్రం 4—30 గం. లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతరవివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. పంచాయతీ వీధులు మెటలింగు మరమ్మత్తులు చేయుట.
ఎస్టిమేటు మొత్తము రు. 17,780—
డిపాజిట్టు రు. 100—కిరు 5—లు.
2. భట్టిప్రోలు పంచాయతీకార్యాలయం ఆవరణలో స్టోర్సు షెడ్డు నిర్మాణం.
ఎస్టిమేటు మొత్తం రు. 3,300—
డిపాజిట్టు. రు. 165—
3. వీధి దీపములు సప్లయి చేయుట
డిపాజిటు రు. 20—
4. పంచాయతీ పబ్లిక్ హెల్తుసిబ్బందికి చెప్పులు సప్లయి చేయుట.
డిపాజిటు రు. 10—

కార్యనిర్వహణాధికారి.

నోటీసు

విశాఖపట్నంలో మెసర్సు ఈస్టు ఆంగ్లియా ప్లాస్టిక్సు ఇండియా లిమిటెడ్, H.O. 23 Camac Street Calcutta-16 వారునిర్మించబోయే ఫ్యాక్టరీ బిల్డింగులు వగయిరాల నిమిత్తం విశాఖపట్నం తాలూకా మలిగాడ గ్రామములో గల పాత సర్వే నెం. 86 ఏ, 86 బి, 93 (1 నుండి 6), 93 (3), 92 (ఏ), 86 ఎస్., 86 ఇ, 86 జి, 86 హెచ్., 86 (1), 44, 43 మరియు 37 లులు, వాటి సబ్ డివిజన్లు, పట్టా నెం. 15, 38, 36, 37, 45, 28, 24, 18, 17, 43, 46, 44, 41, 39, 20, 14, 49, 34, 48, 40, 7, 35, 53, 30, 47, 42, 31, 32, 33, 54, 53, 12, 10, 4, 5, 6, 12, 8, 11, 28, 26, టి. డి. 885 మరియు టి. డి. 885 మరియు టి. డి. 887 వగయిరా భూములను ఖరీదునకు క్రయం చేయు కొనుటకు నిశ్చయించు కొన్నందున పై సర్వే నెంబర్లు భూములకు ప్రస్తుతం పీసరీస్ మరియు టైటిల్ గల ఆసాముల వద్దనుండి కొనుటకు ఎవరికైనను ఎట్టి ఆక్షేపణ వున్నయెడల తే. 8—1—1964 లోగా కంపెనీ వారి లీగల్ ఏడ్వైజర్ అయిన శ్రీ కె. పరశురాం పాత్రుడు ఎడ్వకేటు, పాతపోస్టాఫీసువద్ద, విశాఖపట్నం—1, ఫోను 815 కు స్వయముగా గాని వ్రాతమూలకముగా గాని తెలియపరవలెను. లేనియెడల కంపెనీవారు పై గ్రామములో వున్న భూములను కొనుటకు ఎట్టి ఆక్షేపణలు లేవని నిర్ధారణ మయినదని అనుకోవడమగునని యిందుమూలముగా తెలియ జేయడమయినది.

కె. పరశురాం పాత్రుడు,
ఎడ్వకేటు.
విశాఖపట్నం—1, ది. 24—12—63.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
అబ్‌స్ట్రాక్టు

ధర్మాదాయములు — గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, మంగళగిరి గ్రామంలోని 'శ్రీ వైఖానసాచార్య నిలయం' అవకతవక నిర్వహణ — ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రకటించబడినది. ఆక్షేపణలు పరిశీలింపబడ్డాయి. 1951 హెచ్. ఆర్. అండ్ సి. ఇ. ఆక్టు నిబంధనలను వర్తింపచేస్తూ, తుది నోటిఫికేషన్ ప్రచురణ ఆర్డర్లు జారీ చేయబడినవి.

హోం (ఎండోమెంట్సు - 1) డిపార్టుమెంటు

జి.ఓ. ఎమ్. ఎస్. నం. 1945 తేది 21—10—63 దిగువ తెలిపినవి చదువబడ్డవి.

(1). జి. ఓ. ఎమ్ నం. 1932 హోం (ఎండోమెంట్సు 1) తేది 25—10—62.

(2) డి. కె. ధర్మయ్యనాయుడునుంచి పిటిషన్ తేది 23—1—63

3. డిప్యూటీ కమీషనరునుంచి హెచ్.ఆర్. అండ్ సి.ఇ. (ఏ) డిపార్టుమెంటు, జాబు నం. 23/61 తేది 15—2—63

4. కమీషనరునుంచి హెచ్. ఆర్. అండ్ సి. ఇ. (ఏ) డిపార్టుమెంటు జాబు నం. 26936 61/6 తేది 6—5—63

5. రివిన్యూ బోర్డునుండి రిఫరెన్సు నం. 2965/63/1 తేది 11—6—63.

ఉత్తరువు :—

25—10—62 తేది జి. ఓ. ఎమ్ నం. 1932 హోం (ఎండోమెంట్సు 1) లో, గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, మంగళగిరి గ్రామంలోని 'శ్రీ వైఖానసాచార్య నిలయం' అని వ్యవహరించబడే ధర్మాదాయమునకు 1951 హెచ్. ఆర్. అండ్ సి.ఇ. ఆక్టు నిబంధనలను దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయుటకు ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలుపుతూ, ఒక ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రకటించబడి, సదరు ఆక్టు నిబంధనలను దానిక్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింపజేసే ఉద్దేశ్యమునకు వ్యతిరేకంగా ధర్మాదాయములో ఇంటరెస్టు కలవారు కారణములను తెలుపవలసిందని కోరబడింది.

మంగళగిరిలోని శ్రీ డి. కె. ధర్మయ్యనాయుడు ఒక ఆక్షేపణ పిటీషను దాఖలు చేసినాడు. అది స్వతం, స్వతం బిల్డింగు, ఆస్తిమాత్రమే పరిమితమైనది ఉన్నది. ఆక్షేపణదారుని వాదం ఏమనగా, మొదట బిల్డింగు తనపేర 1949 లో రు. 4,000 కు తనఖాపెట్టబడిందనీ, ఓ. ఎస్. నం. 4/1955 లో తనఖా పత్రం ఆధారం మీద మైనరు కుమారుని ఆక్షేపణద్వారా కోర్టువారు ఫైనల్ డిక్రీ యిచ్చారనీ, డిక్రీ మొత్తం ప్రతివాది చెల్లింపనందున తాను బిల్డింగును కోర్టు వేలంలో రు. 4,000 కొన్నాననీ, దానిని తాను స్వాధీనం చేసుకున్న తరువాత తన ఖర్చుమీద ఇంప్రూవ్‌మెంట్లకు దాదాపు రూ. 7,000 ఖర్చు చేశాడనీ, ఆస్తి గురించి ఏ కోర్టులోనైనా అనుమీద విచారణ వర్తిస్తూ గవర్నమెంటువారు గెలిచే అవకాశాలు లేవనీ, వారు ఆయనకు ఖర్చులు కూడా చెల్లింపవలసి వస్తుందనీ, ఆయన తెలియజేసినాడు.

పై ఆక్షేపణలను గవర్నమెంటువారు జాగ్రత్తగా పరిశీలించినమీదట, ఆక్షేపణదారుని ఆక్షేపణ నిలువజాలదనీ, ప్రజల చందాలతో బిల్డింగు కొనబడిందనీ, పిటీషనరు తన కుమారునిపేర వీలునామా వ్రాయడానికి హక్కు లేదనీ, కుమారుడు ఆస్తిని కోర్టు వేలంద్వారా అమ్మివేశాడనీ, గవర్నమెంటు అభిప్రాయపడుతున్నది.

ధర్మాదాయము అవకతవకగా నిర్వహింపబడుతున్నదని ప్రభుత్వం నమ్ముతుందనీ, సదరు ధర్మాదాయం శ్రేయస్సుదృష్ట్యా, ఆంధ్రప్రదేశ్, (ఆంధ్రఏరియా) హెచ్.ఆర్. అండ్ సి.ఇ.ఆక్టు 1951 నిబంధనలను వాటిక్రింద చేయబడిన రూల్సును సదరు ధర్మాదాయములకు వర్తింపచేయడం అవసరమని గవర్నమెంటు నిర్ణయించింది.

ఆ ప్రకారం గుంటూరు జిల్లా — గుంటూరు తాలూకా — మంగళగిరి గ్రామంలోని 'శ్రీ వైఖానసాచార్య నిలయం' కు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హెచ్. ఆర్. అండ్ సి. ఇ. ఆక్టు 1951 నిబంధనలను వాటిక్రింద చేయబడిన రూల్సును వర్తింపచేస్తూ, గవర్నమెంటు ఆదేశిస్తున్నది.

ఈ ఆర్డరుతో జతపరచిన నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటింపబడుతున్నది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తరువునను, ఆయన పేరను జారీ చేయబడింది).

ఏ. ఆర్. గోపాలన్,
గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ,
(అసలు కాపీ)

అపెండిక్సు
నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారం గుంటూరుజిల్లా, గుంటూరు తాలూకా, మంగళగిరిలోని 'వైఖానసాచార్య నిలయం' అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో అవకతవకలు కలవని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు నివేదింపబడినందువల్లను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమంగా నిర్వహింపబడటం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణము ఉన్నందువల్లనూ,

1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూమత ధర్మాదాయసంస్థలచట్టం (1951 ఆక్టు 19) సెక్షను 3 సబ్ సెక్షను (1) నిబంధన ప్రకారం యిదివరకు ఒక నోటీసు ప్రకటింపబడినందువల్లనూ,

సదరు నోటీసు సంబంధించి చేసిన ఆక్షేపణలు ప్రభుత్వం పరిశీలించి, సదరు ఆక్షేపణలు చెల్లవని ఉద్దేశించినందువల్లనున్నూ,

సదరు ధర్మసంస్థనిర్వహణ శ్రేయస్సుదృష్ట్యా పై ఆక్టు నిబంధనలను దానిక్రింద చేయబడిన రూల్సును పై ధర్మసంస్థకు వర్తింపచేయవలసిన అవసరం ఏర్పడినట్లు ప్రభుత్వం సంతృప్తి చెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3 సబ్ సెక్షను (1) మూలంగా సంక్రమించిన అధికారం అనుసరించి పైన తెలిపిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనలను దానిక్రింద చేయబడిన రూల్సును ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందుమూలమున వర్తింపజేస్తున్నారు.

షెడ్యూలు

1. ప్రజలనుంచి చందాలను వసూలుచేసి చమళ్ళమూడి గ్రామంలోని శ్రీ శ్రీనివాసులు (శెట్టి) వెంకటరాఘవాచార్యులు స్వంతం బిల్డింగును కొన్నాడు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయములో జరుగు ఉత్సవ సందర్భములలో మంగళగిరి క్షేత్రానికి వచ్చే వైష్ణవ బ్రాహ్మణుల వైఖానస తెగవారికి స్వతంలో ఉచితంగా నివాసవసతి, భోజన సౌకర్యం కల్పించే సంకల్పానికి విరుద్ధంగా సదరు వెంకట రాఘవాచార్యులు కొంతకాలం ధర్మసత్రాన్ని పై ప్రయోజనాలకు ఉపయోగించి, తరువాత స్వంతం బిల్డింగును తన స్వంతంగా చేసుకున్నాడు.

2. సదరు లేటు శ్రీ వెంకటరాఘవాచార్యులు స్వార్థపరత్వంతో ట్రస్టు ఆస్తులను తన దత్తకుమారుడు శ్రీ వైఖానస రాఘవాచార్యులు పేర స్వతంబిల్డింగును వివిధ రిహార్కేషన్ నంబర్లలో వున్న యు. 6—62 సెంట్లు మెట్టభూమినీ, రెండు ఇండ్లను, వాటికి ఆనుకొని చమళ్ళమూడి గ్రామంలోవున్న ఖాళీస్థలమును 13—12—44 తేదీగల తన స్వంత వీలునామా రద్దుచేసి, వేరే వీలునామా వ్రాశాడు.

3. సదరు లేటు శ్రీ వెంకట రాఘవాచార్యులు ప్రజలు ఉదారంగా చందాలిచ్చి ధర్మాదాయమునకు ఎక్కువగా కారణభూతులైన ప్రజలు తనయందుంచిన విశ్వాసానికి, నమ్మకానికి ద్రోహంచేశాడు.

4. ధర్మాదాయ శ్రేయస్సునకు విరుద్ధంగా శ్రీ వెంకట రాఘవాచార్యులు దత్తత కుమారుడు శ్రీ వైఖానస రాఘవాచార్యులు స్వతం బిల్డింగును రు. 4000 ప్రతిఫలానికి తాకట్టు పెట్టాడు. అందుకోసం గుంటూరు డిస్ట్రిక్టు మున్సబు కోర్టు ఓ. ఎస్. నం. 4/55 ఫైలులో అతని మీద దావా వేయబడింది. తనఖా పెట్టుకున్న శ్రీ డి. కనకదుర్గయ్యనాయుడు స్వతం బిల్డింగును సదరు దావా డిక్రీక్రింద 22—7—58 తేదీన కోర్టు వేలంలో కొన్నాడు.

5. తత్ఫలితంగా శ్రీ వైఖానస రాఘవాచార్యులు పేర 1945 లో ట్రస్టు ఆస్తి అక్రమంగా వీలునామాద్వారా సంక్రమింపజేయబడి, అప్పటినుండి ట్రస్టు అవసులో లేకుండా పోయింది.

6. ట్రస్టు నిర్మాణమునకు ప్రజలనుంచి వసూలు చేసిన చందాలకు ఎట్టి లెక్కలు ఉంచలేదు. తరువాత కూడా స్వతం బిల్డింగునకు లెక్కలు లేనే లేవు.

(అసలు కాపీ)
సూపరింటెండెంటు.
Ad. 1935/63-

ఇంటికి వచ్చేటప్పుడు Parry's పారీస్ మిఠాయిలు మరచిపోవద్దు

ఎంతో రుచికరమైనవి
పారీస్
లెమన్ బార్లీ కోఫోవట్స్
తయారీ,
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు
JWT/PRS-2386

తయారుచేసినవారు :
భారత్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
ఏజంట్లు :
ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ., లిమిటెడ్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసు.

బాలాజీ మెహిదాడ
దర్దుచర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేటలాగు సలహా... ఉచితం.
జి.వి.రెడ్డి & కో రిజి
గోపాలపురం, పశ్చిమగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

సైనిక పాఠశాలలు

జన వసతి కలిగిన పబ్లిక్ పాఠశాలలు

కపుర్తల, కుంజ్‌పుర (పంజాబ్), చిత్తోడ్‌గర్ (రాజస్థాన్) జామ్‌నగర్ (గుజరాత్), సతారా (మహారాష్ట్ర), కోరుకొండ (ఆంధ్రప్రదేశ్) అమరావతినగర్ (మద్రాసు), తిరువనంతపురం (కేరళ), పాంచెట్‌హిల్ (పశ్చిమబెంగాల్), భువనేశ్వర్ (ఒరిస్సా), రేవా (మధ్యప్రదేశ్), బీజాపూర్ (మైసూరు), తిల్లైయా (బీహార్).

5, 6 తరగతులలో అడ్మిషన్ నిమిత్తం 1964 జనవరిలో ప్రారంభింపబడు సెషన్‌కు సప్లిమెంటరీ ఎంట్రెన్సు పరీక్ష.

1964 జనవరిలో 12—1—64 తేదీన ప్రారంభింపబడు సెషనుకు సైనిక్‌స్కూల్సులో ప్రవేశం నిమిత్తం ఆల్ ఇండియా సప్లిమెంటరీ ఎంట్రెన్సు పరీక్ష జరుగును. 2—1—64 తేదీనాటికి 9 మరియు 11 సం.ల మధ్య వయస్సులోవున్న బాలురు దరఖాస్తు చేయుటకు అర్హులు. ఈ సెషనులో ప్రవేశము ముఖ్యంగా 5 వ తరగతికి పరిమితమై వుంటుంది. కాని ఈ పరీక్షద్వారా 6 వ తరగతిలోవున్న కొద్ది ఖాళీలు భర్తీ చేయబడును. ప్రవేశపరీక్ష ఇండియా అంతటా నిర్ణీతమైన కేంద్రములలో జరుగుతుంది. వ్రాతపరీక్షలో నెగ్గిన బాలురు దరిమిలా తేదీనాడు మౌఖికపరీక్షకు హాజరుకావలసి ఉండును.

పాఠ్యక్రమము: సైనిక్‌స్కూల్సులో చక్కని విద్యాబోధన, బోర్డింగు సౌకర్యములు, మంచి నడవడికను పెంపొందించి శరీర సౌష్ఠవ శిక్షణ యివ్వడానికి అదనపు పాఠ్యేతర కార్యక్రమాలు కల్పింపబడతాయి. ఈ పాఠశాలలు బాలురను ఇండియన్ స్కూల్ సర్టిఫికేటు పరీక్షకు, నేషనల్ డిఫెన్సు అకాడమీ ప్రవేశ పరీక్షకు తయారుచేస్తాయి.

పాఠశాలల రుసుములు: బస, భోజనం, ట్యూషను, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీలు కలిపి ఏడాదికి రు. 1900— లేదా నెలకు రు. 200— వంతున పదినెలలు చెల్లించాలి. దుస్తులకు : మొదటి సంవత్సరం రు. 300. ఆ తరువాత ప్రతిసంవత్సరానికి రు. 150—లు. కాషన్‌మనీ డిపాజిట్టు రు. 150— ఈ సొమ్ము విద్యార్థి పాఠశాలనుండి వెళ్లిపోయేప్పుడు వాపసుచేయబడును. విద్యార్థి వ్యక్తిగత ఖర్చులకు సంవత్సరానికి రు. 100—

స్కాలర్‌షిప్పులు: సైనిక పాఠశాలలలో విద్యనిమిత్తం స్టేట్ ప్రభుత్వములచే ఉదారముగా స్కాలర్‌షిప్పు స్కీములు ఏర్పరుపబడ్డాయి. ప్రస్తుతము పనిచేస్తున్న — ఇదివరలో పనిచేసిన జె.సి.వోల మరియు ఇతరర్యాంకుల, మరియు నౌకా, వైమానిక శాఖలలో వాటికి సమానమైన ర్యాంకుల తాలూకు వారికొడుకులకు, ప్రవేశపరీక్ష ఫలితాలనుబట్టి, కేంద్ర ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులుకూడా లభించును. యూనియన్ప్రాంతములకు చెందిన బాలురకు ప్రత్యేకంగా ఉదారమైన స్కాలరుషిప్పులుకూడ కేంద్ర ప్రభుత్వం కల్పించింది.

దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసు, రు.—1 చెల్లించి అడ్మిషనుకావలసిన ప్రదేశంలోని సైనిక్ స్కూలు ప్రిన్సిపాల్సునుండి పొందవచ్చును.

కడపటి తేది: నిర్ణీతఫారములో దరఖాస్తులు ప్రిన్సిపాలుపేర రు.2—కు క్రాసుచేయబడిన పోస్టలు ఆర్డరుతోసహా ఆ యా ప్రిన్సిపాల్సుచే 4—1—64 వరకు తీసుకొనబడును.

ప్రిన్సిపాల్సు అడ్రసులు :

1. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, కపుర్తల.
2. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, కుంజపుర. (కర్నాల్)
3. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, చిత్తోర్‌గర్ (రాజస్థాన్).
4. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, జామ్‌నగర్ (గుజరాత్).
5. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, సతారా, (మహారాష్ట్ర).
6. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, రేవా (మధ్యప్రదేశ్).
7. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, తిరువనంతపురం (కేరళ).
8. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, భువనేశ్వర్, (ఒరిస్సా).
9. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, కోరుకొండ, పో.బా. నం. 33, విజయనగరం, (ఏ.పి).
10. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, పాంచెట్ హిల్, డిస్ట్రిక్టు పురులియా, (పశ్చిమ బెంగాల్).
11. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, అమరావతి నగర్, ఉడుమల్‌పేట తాలూకా, కోయంబత్తూరు, (మద్రాసు).
12. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, బీజాపూర్, (మైసూరు).
13. ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూలు, తిల్లైయా, (బీహార్).

Ad 1941/63-1.

ఆగ్నేయ రైల్వే
టెండర్లు

ఖుర్దారోడ్డు డివిజనుపైన విభిన్న స్టేషన్లలో చేతితో పనిచేయబడు ట్రయల్ గొయ్యి బావులను దింపుటకు సీలువేసిన టెండర్లు దిగువ తెల్పినవారిచే కోరబడుచున్నవి.

ధరావత్తు సొమ్ము: రు. 1,100—.

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసులో 20—1—64 తేది సా. 3 గం. లవరకు తీసుకొనబడి ఆ పిమ్మట కొద్దికాలములో బహిరంగముగా తెరువబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనబడవు) సెట్టు 1 కి రు. 5— (వాపసు ఇవ్వబడదు) నగదు చెల్లించి దిగువ తెల్పిన వారినుండి 8—1—64 తేదీనుండి పొందవచ్చును.

టెండరు ఫారములు, టెండర్లు తెరచు రోజున జారీ చేయబడవు. ధరావతుసొమ్ము లేకుండా పంపబడు ఏ టెండరుగాని నిరాకరింపబడవచ్చును.

డివిజనల్ ఇంజనీర్, కటక్.

గొప్ప వేలం అమ్మకము

బొంబాయి, సెంట్రల్ రైల్వే కంట్రోలర్, ఆఫ్ స్టోర్సువారి ఆజ్ఞ ప్రకారం క్రింద దిగువతెలిపిన స్టోర్సు 1963, డిసెంబరు 31 ఉ. 10—30 గంటలకు సికింద్రాబాద్, మెట్టుగూడ, జనరల్ స్టోర్సు డిపార్టుమెంటు వద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. 40/45 గాలన్ల ఖాళీ ఆయిల్ డ్రమ్ములు ఇనుపవి, మోటార్ ఆయిల్ టిన్నులు, కెరొసిన్ టిన్నులు, 4/6 గాలన్ల ఇనుపడ్రమ్ములు చేతి డ్రిల్లింగ్ మెషిన్లు, పీపాలు, ఆసిడ్‌కూజాలు నీటి కంటైనర్లు, కమెల్లాలు, బొక్కెనలు గుడ్డ ముక్కలు, టార్పాలిన్లు, బాల్‌బేరింగ్‌లు, సైకిల్ స్పేర్లు, మోటార్‌బ్యాటరీలు, మోటార్ భాగములు, కాన్వాసు, చెత్తకాగితము, రికార్డులు, సిమెంటు గన్నీ సంచులు, ఉక్కు స్క్రాప్, తుక్కు, వాక్యూమ్ హోస్ లేక పల్సటీ ఫెట్లు, పట్టాలు, ట్యూబులు, డగ్ స్ప్రింక్లు, ప్యాకెట్‌కట్టింగులు, ఉక్కుస్ప్రింగులుతోపూర్తియైనట్యూబులు, ఉక్కు స్లీపర్లు, తీగెతాడు, ఇనుప ప్రూవింగ్‌లు, బోరింగులు, పికప్ ఫైన్స్, గడియలు, పట్లు వగైరా వివరములు గల కేటలాగు దిగువ వారి నుండి పొందండి: మెసర్సు శంకర్ రామచంద్ర అండ్ బ్రదర్స్, 128, ఎం. జి. రోడ్డు, పూనా-1. ఫోన్:22508. తంతి. Furnishers

ఇప్పుడే చందాకట్టి బహుమతులు పొందండి

సోవియట్ భూమి

భారత-రష్యా మైత్రి పత్రిక

తగ్గింపు చందారేట్లు

	భారతీయభాషలు	ఆంగ్లము
మూడు సంవత్సరములు	రు. 8—00	రు. 10—00
రెండు సంవత్సరములు	రు. 6—00	రు. 7—50
ఒక సంవత్సరము	రు. 4—00	రు. 5—00

బహుమతులు

మూడు సంవత్సరముల చందా కట్టినవారికి:
1. "సోవియట్ భూమి" అని ఎంబాస్ చెయ్యబడిన రెండు రంగుల బాల్ పాయింట్ పెన్
2. ఒంటి రంగు బాల్‌పాయింట్ పెన్
3. టేబుల్ డైరీ
4. 1964, 1965 & 1966 కు క్యాలెండర్లు
5. "సోవియట్ కథానికల" పుస్తకం
6. యు. ఎస్. ఎస్. ఆర్. ను గురించిన బొగట్టా ఇచ్చే ఒక పుస్తకం

రెండు సంవత్సరముల చందా కట్టినవారికి:
1. "సోవియట్ భూమి" అని ఎంబాస్ చెయ్యబడిన రెండు రంగుల బాల్‌పాయింట్ పెన్
2. ఒంటిరంగు బాల్‌పాయింట్ పెన్
3. 1964, 1965 కు క్యాలెండరు
4. "సోవియట్ కథానికల" పుస్తకం

ఒక సంవత్సరపు చందా కట్టినవారికి :
1. "సోవియట్ భూమి" అని ఎంబాస్ చెయ్యబడిన రెండు రంగుల బాల్‌పాయింట్ పెన్
2. 1964 కు క్యాలెండరు

(బాల్‌పాయింట్ పెన్‌లు, డైరీలు ఏజన్సీ బహుమతులని దయచేసి తెలిసికోనండి)

గమనిక: క్యాలెండర్లు అవి ప్రచురించబడు ఆయాసంవత్సరాలలో పంపబడును. చిరునామాకు దయచేసి వెనుకటి చందానంబరు తప్పక తెల్పండి. చందాను మనియార్డరు ద్వారా పంపినవారికి బహుమతి వస్తువులు రిజిష్టర్డు పార్శెల్‌ద్వారా పంపబడును.

........చందాలను దిగువ అడ్రసుకు పంపండి........

సోవియట్ భూమి చందా ఏజన్సీ ఆఫీసు
(ఆర్. ఎస్. పదివేలు అండ్ కం..)
2/29, ఆదియప్పనాయకన్‌వీధి, మద్రాసు—1.

చిట్ టెండరు నోటీసు

నం. 3929 ఎం. తేది 20—12—63

దిగువ పనులకు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి విడివిడిగా సీలువేసిన టెండర్లు అచ్చు ఫారములో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూరుచే 23—1—64 మ. 3 గం. వరకు కోరబడుచున్నవి.

వ. నం.	పని వివరణ	ధరావతుసొమ్ము డిపాజిట్టు రు	షెడ్యూల్సు ఖరీదు రు.న.పై.	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు తీసుకొను కడపటి తేది	దిగువ తేదీలోగా షెడ్యూల్సు పంపుట	కంట్రాక్టు ఫారం	పూర్తి చేయ వలసిన కాలము
1	2	3	4	5	6	7	8
1.	మల్లాపురం గ్రామంవద్ద కి. మైలు 80—4—330 నుంచి ఎం 81—4—330 లో హై లెవెల్ మెయిన్ కెనాల్ త్రవ్వకం.	2,675	10—20	11—1—64	17—1—64	ఎఫ్.ఎస్.	15 నెలలు
2.	గొడిసెలపల్లి గ్రామంనుంచి కృష్ణాపురం గ్రామంకు బండ్ల మార్గమునకు మై. 82—3—535 వద్ద 'ఎల్' క్లాసు బ్రిడ్జి నిర్మాణం.	730	10—20	డిటో	డిటో	డిటో	12 నెలలు
3.	అంబాపురం నుంచి బళ్ళారి రోడ్డుకు బండ్ల మార్గమునకు మై. 85/0/50 వద్ద 'ఎల్' క్లాసు బ్రిడ్జి నిర్మాణము.	690	10—20	డిటో	డిటో	డిటో	12 నెలలు
4.	ఎర్రగుంట్ల నుంచి హొస్పూరుకు బండ్ల మార్గమునకు మై. 89—2—642 వద్ద 'ఎల్' క్లాసు బ్రిడ్జి నిర్మాణము.	690	10—20	డిటో	డిటో	డిటో	12 నెలలు
5.	కురవానివంకమీద హై లెవెల్ మెయిన్ కెనాలుకు మై. 100—1—642 వద్ద అక్విడక్ట్ నిర్మాణం.	5,100	20—40	డిటో	డిటో	డిటో	18 నెలలు
6.	ఎర్రగుంట్ల గ్రామంవద్ద కి మై. 89—1—32 నుంచి 89—5—549 లో హై లెవెల్ మెయిన్ కెనాల్ త్రవ్వకం.	3,250	10—20	డిటో	డిటో	డిటో	15 నెలలు

2. టెండర్లు 23—1—64 మ. 3—30 గం. కు తెరవబడును. ఆ సమయమున టెండరుదారులుగాని, వారి అధికారము పొందిన ఏజంట్లు గాని హాజరుకావచ్చును.

3. టెండర్లు నిర్ణీతఫారములో ఉండవలెను. సదరు ఫారములు దరఖాస్తుపైన పొందవచ్చును. అందుకుగాను సదరు ఖరీదు నగదుగా చెల్లించవలెను. లేదా చలాను దాఖలు చేయవలెను. సదరు సొమ్ము "P.W. III and Other Remittances in favour of the Executive Engineer, Special Division, Rayadrug" పద్దుకు పైన తెలిపిన కాలంలో అనంతపూర్, సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. ఎల్. సి. ఆఫీసువద్ద చెల్లించి, సదరు చలాను చూపించవలెను. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టిపరిస్థితులలోను వాపసుచేయబడదు.

4. టెండర్లతో ప్రకటిత పరిమాణంలో ధరావతుసొమ్ము, ఆయా ఐటముకు తెలిపినట్లు డిపాజిట్టు చెల్లించవలెను. సదరు సొమ్ము "రివిన్యూ డిపాజిట్సు" హెడ్‌క్రింద జమకట్టవలెను. టెండరుదారులు సదరు సొమ్ముకు డిమాండు డ్రాఫ్టు గాని, చెక్కుగాని అవి "మంచి" అని షెడ్యూల్డు బ్యాంకుచే వ్రాయబడినవి పైన తెలిపిన రాయదుర్గ, స్పెషల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపేర పంపవలయును.

5. ఐటం 1 మరియు 6 విషయములో హెచ్. ఎల్. సి. ఏరియా వెలుపలనుంచి హాజరైన లేబర్ వగైరాలు తప్పించి, మట్టిపని త్రవ్వకంలో అనుభవముగల కాంట్రాక్టర్లకు ప్రాధాన్య మివ్వబడును.

6. టెండరుదారులు ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్టు టెండరుకు జతపరిచి పంపవలెను. లేనియెడల టెండర్లు నిరాకరింపబడవచ్చును.

7. టెండరులో భాగంగాని, పూర్తిగాగాని ఎట్టికారణములు తెలుపకుండనే నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరుకు హక్కు కలదు.

[సం] పి. ఆర్. గోపాలకృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
టి. బి. పి. హెచ్. ఎల్. సి., సర్కిల్, అనంతపూర్.
Ad 1927/63-1.

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

బాణభట్టారకుని 'కాదంబరి' మహాకావ్యంలో ఉన్మత్తస్థాయినందుకొన్న అవస్థాచిత్రణ శిల్పం



గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీనుంచి

పిట్టల బెడద

పిట్టల కేమీ తెలుసు? ఏవి తళ్ళా, అన్నాతులా అనే విచక్షణ వాటి కెందుకు? హాయిగా గూళ్ళు కట్టుకొని కాపురం చెయ్యటం, గ్రుడ్లు పెట్టడం, పిల్లల్ని పెంచటం, స్వేచ్ఛగా తిరగటం వాటిపని. హింస్కుంటే పోతాయి కనుకనా?

ఆశ్రమం ఆస్పత్రిలో చిన్న పిట్టలు గూళ్ళు కట్టుకొని కాపురాలు మహాగొడవ చేస్తున్నాయి. ఆరోగ్యకరమైన ఆస్పత్రినంతా కళ్మలంచేస్తున్నాయి. స్వచ్ఛవనం కీచుకీచు మంటూ ఒకటేగోల. ఎక్కడ చూచినా రెట్టలే. నీముాల చూచినా గూళ్ళే. గూళ్ళలో గ్రుడ్లూ, పిల్లలున్నూ. ఆస్పత్రి అంతా అవి తెచ్చి పడేసే చెత్త చెదారంతో నిండిపోతున్నది.

ఆస్పత్రివ్యవహారాలు చూస్తున్న ప్రభాకర్‌జీకి ఈపిట్టల వ్యవహారం పెద్ద సమస్య అయింది. ఏమి చెయ్యాలన్నా అహింసాదీక్షకు అడ్డువస్తుందేమో నని సందేహం కలుగుతున్నది. ఆస్పత్రి రోగుల క్షేమానికి ఈ పిట్టలు అడ్డుగా కన్పిస్తున్నాయి. ఏమిచెయ్యటానికి పాలు పోవటంలేదు. అక్కడికీ, చూర్లుచేసే అహింసకు బాధకలుగకుండా చేయగలిగి నంత చేశారు. కాని పిట్టల బెడదకీరే తీరు కనిపించలేదు. ఇంతమంచింపరిచిచెయ్యాలన్నా 'అహింస పోటీటుదాయి' హిరాగినాని చేసేవింకనిపించలేదు.

ఆశ్రమవాసులు అనుదినం డైరీ వాసి బాపూజీకి పంపుతారుకదా? 22—8—46 తేదీన, బాపూజీకి పంపిన డైరీలో ఇలా వ్రాశారు:

"ఆస్పత్రిలో పిట్టలు చాలాగొడవ చేసేస్తున్నాయి. తెరిపిలేకుండా అరచి గోలచేస్తున్నాయి. ప్రతిచోటా రెట్టలువేస్తున్నాయి. మందులమీదా మంచాలమీద కూడా రెట్టలు వేస్తున్నాయి. చెత్తాచెదారంతో రెట్టలతో వరండాఅంతాఅస్యాం చేస్తున్నాయి. రోజూ వరండా పరిశుభ్రంగా కడిగినా మళ్ళీయథాప్రకారంగా తయారౌవుతున్నది. పిచ్చుకల గూళ్ళన్నీ తీసివేస్తున్నాము. గూళ్ళలో గ్రుడ్లుంటే అవి పిల్లలై ఎగిరిపోయే దాకా, పిల్లలుంటే అవి ఎగిరిపోయేదాకా ఆగి తీసి వేస్తున్నాము. అరచి, అల్లరిచేసి, పిట్టల్ని పారద్రోలడానికి ప్రయత్నించాము. గోడలపైన, నాలుగు మూలలా డి. డి. టి. కొట్టి చూచాము. కాని ప్రయోజనం కనిపించలేదు. అవి పోలేదు. కిషోరిలాల్‌మశ్రువాలా గారి సలహా అడిగాము. గోడల మీద నాలుగు మూలల నాలుగు పిల్లుల బొమ్మలు

(మిగతా 6 వ పేజీలో)

ప్రాశస్త్యచిత్రణమునగాని, వ్యక్తిచిత్రణమున గాని ప్రధానమైనదిది. అవస్థాచిత్రణమువలన వర్ణ్యమానవిషయముయొక్క తత్వము పఠితమనసున బాగుగా భాసించును. సర్వసాధారణముగా నిది పరిసరముపైగాని, ఒక పరిస్థితిపైగాని ఆధారపడియుండును. ఒక్కొక్కప్పుడు స్వరూప స్వభావ చిత్రణము లిందంతర్భవించును. ఇది బాహ్యాభ్యంతరభేదముచే ద్వివిధముగా నుండును. మనశ్శరీరములుగల వ్యక్తికైనను నీ రెండవస్థ లున్న అప్పుడూ. చేపట్టినవస్తువుయొక్క బహిరంతఃస్వరూపములు సమ్యక్పరిశీలనము చేయగల వేసగల కవులకు మాత్రమే సాధ్యపడునట్టి దిది. ఈ శిల్పమున సిద్ధహస్తుడు భట్టబాణుడు. ఇందుల కతని కాదంబరి సువిశాల లక్ష్యభూమి. ప్రకృతమందలి సందర్భములు కొన్ని మాత్రం వరముగా పరిశీలింతము:

శూద్రకుడు

సేనాంగమున ఆ ధరావల్లభుడు కులపర్వతముల నడుమ మేరువుకైవలె నరపతి సహస్రమధ్యవర్తియై వెలుగొందుచుండెను. 'అనేకరత్నాభరణ కిరణజాల కాంతిర్తావయుప'డతడు దిక్కు నిక్కుల నేము 'హరివిండ్లు' విరిసినట్లు వర్షర్తు దివసమువలె నుండెను. 'ఉన్మయూఖముఖకాంతి జయనిరాభిప్రపరతు' డైన చంద్రునివలెనున్న స్ఫాటికపారపీఠముపై వామపాద ముంచినాడు. 'ఇంద్రనీలమణికుట్టిమప్రభాసంపర్క శ్యామాయమానమున్మైన' తర్పసరణమయూఖములు 'ప్రణతరిపు నిశ్వాస మలినీకృత'ముల్మైనవా అన్నట్లుండెను. ఇంద్రనీలకేయూరయుగళము అతి చపలయైన రాజ్యలక్ష్మికి పాశబంధముల నిగళమున నట్లుండెను. ఈ ప్రకారముగా సాగిన దా బాహ్యావస్థాచిత్రణము. ఉపమా శైలూషి చాల వాలకములు చేసిన దిందు.

విలాసవతి

సంతానార్థము దీర్ఘకాలచింతాక్రాంతయై యున్న ఆవస్థితి నిట్లు వర్ణించినాడు కవి: ఆమె విషాదము చూచి పరిజనులును చింతాస్తిమిత దీనదృష్టులును, శోకమూకులునై యుండిరట. వృద్ధకాంత లామె నాశ్వాసించుచుండిరి. 'అవిరళాశ్రుబిందుపాతాక్లిన్నకృత దుకూల' 'అనలంకృత' 'వామకరతల వినిహిత ముఖకమల', 'అసంయుతాకులాలక', వివిధ 'పర్యంకికోపవిష్ట'యునై యుండిన దామె.

ఇక ఆమె 'గుర్విణ్యవస్థ:' పరమ్ములో ప్రవేశించిన ప్రతిబింబమువలె చంద్రు డామెగర్భమున ప్రవేశించెను. పారిజాతమునుచే నందనవనరాజివలె, కౌస్తుభమణిచే మధుసూదన వక్షఃస్థలమువలె ఆమె రాజించెను. గర్భచలనమున సంక్రమించిన ప్రభువుయొక్క ప్రతిబింబమును దర్పణశ్రీవలె ధరించిన దామె. దినదినప్రవర్ధమాన గర్భభారానయగు నామె 'పరిపీతసాగర సలిలభర మంథర'మ్మైన మేఘమాలవలె మందప్రచారయయ్యెను. మాటిమాటికి ఆవులింతలు తీయుచుండెను. నిట్టూర్పులు పుచ్చుచుండెను. అన్నపానాదులందలి ఆస్త నుజ్జగించెను. ఆమె వానకారువలె 'శ్యామాయమాన పయోధరముఖి' (ఇట పయోధర శబ్ద మున్లిష్టము). మౌక్తికపుష్పావళి గర్భ పాండుర. మరియొకచో దీర్ఘకాల విద్యా వ్యసనానంతరము ప్రియపుత్రుడు చంద్రాపీడుడు సందర్శింపవచ్చినప్పటి ఆమెస్థితి సమ్యగ్వర్ణితమైనది. 'ధవళకంచు కావన్నన్న శరీర' యైన అనేక శుద్ధాంతాంతర్వంశికల మధ్య నామె పాలకడలి తరగలచే పరివేష్టింపబడిన లక్ష్మీదేవి వలె నున్నదట. కథాశ్రవణాదిక గోష్ఠీకాలక్షేపములు చేయుచున్నది. ఉపరచిత స్త్రీవేష భారముచే అకటానికటముగా అలంకరించు కొన్న వర్షధరజనులచే (అడా మగా లేడా తెలియని మహాభాగులు) సంసేవింపబడుచున్నది. 'అనవరత విధూయమాన బాలవ్యజనకలాప'

రచన:
డా. యస్వీ జోగారావు

యామె. అనన్య దర్పణమున ప్రతిఫలించిన ఆమె ముఖప్రతిబింబము అర్కబింబమున ప్రవేశించిన శశిమండలమువలె నున్నదట! భట్టారకుని భావన అతిలోకసామాన్య మదియొక లక్షణ తూణీరము. ఈ మూడును బాహ్యావస్థా చిత్రణములే. మొదటి స్థితియందుమాత్ర మామె మనోగతవిషాదము సాకనూపినది.

మహాశ్వేత

పుండరీక విరహవిధుర యయ్యు పునస్సంగమ ప్రత్యాశతో కొట్టుమిట్టాడుచు ప్రతిపన్న పాశుపతవ్రతయై సిద్ధాశ్రమమున శివసన్నిధానమున వీణాగానము చేయుచున్నది మనస్విని మహాశ్వేత. ఆమె బహిరంతఃస్థితిని హృదయ దఘ్నముగా భావించినాడు భావితాంతఃకరణ శిరోమణి బాణభట్టారకుడు. "రతిమివ మదన దేహ నిమిత్తం హరప్రసాదనార్థ మాగృహీత హరారాధనాం" ఇనుమాట చాల సందర్భోచిత ముగ నున్నది. అప్పటికీ పుండరీకుడు విగతజీవుడై పోయినాడు. తళత్తళతారుణ్య నిష్ఫలయయ్యు ఆమె దృఢవ్రతయనుటను కవి చమత్కరించి నాడు. ఆమె యావన మామెను 'నిర్వికార వినీతవేష' డగు శిష్యునివలె ఉపాసించుచున్నదట! గంధర్వ విద్య ప్రత్యక్షమైనదా అనునట్లామె వీణా వాదనము చేయుచున్నది. ఆమె సంగీతమున కాకృష్టములై వన్యమృగములు లొంచెయిట్టును కొలువుదీరినవి. అయినను ఆమె "అనవస్త సదవృత్తి" వలె అద్వంద్వబద్ధబుద్ధివలె నిరాలంబ. దివ్యత్వమువలన అపరిజ్ఞాయమాన వయఃప్రమాణ యయ్యు ననుకొనుటకు 'అష్టాదశవర్షదేశీయ' వలె కన్పట్టుచున్నదట. ఇంత కంటె ఆ మహామనస్విని మనోవస్థా చిత్రణము రాణించిన సందర్భములు పరిశీలింతము. పుండరీక ప్రథమసమాగమమున విస్మితయై విస్మృత నిమేషయై చూపులతో హాతని లోకోత్తర రూపము నాపోశనమువట్టిన మహాశ్వేత నాటి తనమనోవికసనమును మాటలలో అనువదించుచు చంద్రాపీడునితో నిట్లన్నది: "మా మవిచారిత గుణదోషవిశేషే రూపైకపక్షపాతినవయౌవన సులభః కుసుమాయుధః కుసుమాసనమువ ఇవ మధుకరం పరవశా మకరోత్." రూపైకోసాయ మైన ఆమె చిత్తప్రవృత్తి యిట సువ్యక్తము. అంతేకాదు—

"పురస్తా దాకృష్య మాణేవ హృదయేన, పృష్ఠతః ప్రేర్యమాణేవ పుష్పధన్వనా కథమపి ముక్తప్రయత్న మాత్మాన మధారయమ్"— అనగా హృదయ మెట్టన్ను ముందునకు లాగు చున్నది. దానికి తోడు వెనుకతట్టనుండి నెట్టు చున్నాడు మన్మథుడు. ఇక నామె కప్రయత్నము గనే పాత్తికోడయ మగుచున్నది. "సాభిలాషం హృదయ మాఖ్యాతు కామ మివ స్ఫురిత ముఖ మథూల్ కుచయుగళమ్"— అనగా తన సాద యేదోచెళ్ళబోసికొనవలెనని కుతూహలపడుచున్న హృదయమువలె కుచయుగళము నిట్టవొడిచిన దట! చూచుక స్ఫురణమెంత సాభిప్రాయ రమణీయముగ చెప్పబడినది! ఇక పులకోద్గమమునకు ప్రస్తావనగా ఆకర్షణ కారణారోహణ క్రమ మొకటి చెప్పబడినది. భగవంతుడగు మహేశ్వరుని దుర్లంఘ్యశాసనము చేతను మధుమాసము యొక్క మదజననత చేతను, ఆ ప్రదేశ ప్రకృతి రామణీయకముచేతను, అభినవ యౌవనము యొక్క అవినయముచేతను, ఇంద్రియముల చపలస్వభావముచేతను, భవితవ్యతచేతను మన్మథు డామె ధైర్యమును సడలించెను. అంత "అభినవాగతం మదనం ప్రత్యుద్గత్ప్రునివ రోమోద్గమః ప్రాదురభవత్" — ఏ మా కల్పన! రోమోద్గమము అభినవాగతుడైన మన్మథునకు ప్రత్యుత్థానమువలె నున్నదట! జగదేక శృంగారకుడు కాళిదాసే యనుకొంటిమి. అతనిని మించిపోయినాడు బాణభట్టారకుడు. పుండరీకుడు పారిజాతకుసుమ మంజరిచే నామె నలంకరించినప్పుడు తత్కరతల స్పర్శవలన నేమైనదని? కుసుమ వతంస స్థానమున పుల కోద్గమమ్మైనది. ఆమె కపోలతల స్పర్శ సుఖముచే అతనిచేతి అక్షమాలికయు జారిపడినది. అక్కడి కది చెల్ల. ప్రతిచర్యకును తత్సమానము, ప్రత్యభిముఖము నగు ప్రతిఘాత ముండి తీరు నందురు. అది సరేకాని పాప మా సమయమునకే 'అమ్మగారు పిల్చుచున్నా' రని కబురు మోసుకొని వచ్చినది ఛత్రగ్రాహిణి. అంత మహాశ్వేత—

"కరిణీవ ప్రథమాంకుశపాతేన అనిచ్ఛయాపి కథం కథ మపి సమాకృష్య మాణా, తస్మాత్ జ్ఞావజ్ఞా మృత పంక మగ్నా మివ, కపోల పుంక కంటక జాలక లగ్నా మివ, మదనశర శలాక కీలితా మివ, సౌభాగ్య గుణస్యూతా మివ అతి కృచ్ఛ్రేణ దృష్టి మాకృష్య స్నాతు ముదచలమ్."

అదియొక చిత్రమ్మైన అనిష్ట కర్తవ్యము. అచని శయ్యాన్నైగ విగ్యము మాట యటుండ ఆ కరిణి, అంకుశము, పంకము, కంటక జాలము—మొదలగువానితో ప్రకృతసన్నివేశము నకు పరిపూర్ణరూపణ మప్పటి పాత్ర మనోవస్థా స్వరూపమును పఠిత కవింబముగా హృదయగోచరము సేయుచున్నది. అటనుండి కన్యాంతఃపురమునకేగిన మహాశ్వేత విరహవేదన— ఈ మధురవేదన మజా యెట్టిదోగాని, ఈ కవులేమి య్యింద్రజాలికులోగాని, నిజముగా చచ్చిన స్వజనము కొరకైన నంత విచారింపముగాని ఆ కవుల యూహనుండి యూడిపడిన ఉత్తమ నాయికా నాయకుల విరహవేదన మన గుండియలకు లగ్గలు పట్టును. మహాశ్వేత అంతఃపురమున ప్రవేశించిన దన్నమాటేకాని మరుక్షణమునుండి "కి మాగతాస్మి? కిం తత్రైవ స్థితాస్మి?..... కిం జాగర్మి? కిం సుప్తాస్మి? కిం రోదిమి? కిం న రోదిమి? అవిజ్ఞాత మదనవృత్తాంతాచ క్ష

(మిగతా 6 వ పేజీలో)



అలంపూరు మ్యూజియంలో మహిషాసుర మర్దని

మానవుని రోదసీయాత్ర

ప్రకృతి పరిశీలనంతో ప్రారంభమైన విజ్ఞానం ఈనాడు ప్రకృతినేధిక్కరించిసృష్టికి ప్రతిసృష్టి చేయగల స్థాయినందుకొంటున్నది. తన మనుగడను సంరక్షించుకునే తాపత్రయంతో మానవుడు ప్రకృతిరహస్యాలను కొల్లగొట్టడం మొదలుపెట్టాడు. పంచేంద్రియాల కందని జ్ఞానాన్ని సంపాదించడానికై యంత్రాలను నిర్మించాడు. యంత్రనిర్మాణం హెచ్చుతున్నకొద్దీ చేటిక్కుతున్న ప్రకృతి రహస్యాలసంఖ్య పెరుగుతూంది. ఈ విధంగా ప్రకృతిపై అధికారం వహించ డానికే మానవుడు ప్రయత్నిస్తున్నాడు.

మానవజీవితం సౌఖ్యవంతం చేసికోడానికై శక్తి వినియోగం అవసరమని గ్రహించిన మానవుడు ప్రకృతి శక్తులను స్వాభ్యుదయానికై ఉపయోగించే ప్రయత్నంలో నిమగ్నుడై యున్నాడు. గాలి శక్తిని గాలి మిల్లులద్వారా వినియోగించుకుంటున్నాడు. నీటి ఆవిరియొక్క వ్యాకోచకశక్తిని ఉపయోగించుకుంటూ యానవాహన సౌకర్యాలను పెంపొందించుకొన్నాడు. వ్యర్థంగా ప్రవహిస్తున్న జలపాతాలలోనూ, నదీజలాలలోనూ గల శక్తిని సద్వినియోగం చేయడానికై ఆనకట్టలు కట్టి, ప్రావాహిక శక్తిని విద్యుత్తుగా మార్చి కష్టపడుతున్నాడు. మానవ పురోగమనం వేగంగా సాగుతున్నది.

ఈ మధ్యవరకూ ఒక్క గురుత్వాకర్షణ బలం (gravitational force) మానవునికిలొంగకుండా వేధించింది. ఇప్పు డా బలాన్ని విజయవంతంగా ఎదుర్కొన్నాడు. దానిఫలితంగా రోదసీయాత్ర సాధ్యమవుతున్నది.

భూమి వస్తువులను ఆకర్షిస్తుంది. నిజానికి గురుత్వాకర్షణం సార్వత్రికమైన బలం. ఏ రెండు

శ్రీ వసంతరావు వెంకటరావు

వస్తువులైనా ఒకదాని నొకటి ఆకర్షించుకుంటాయి. భూమిపైనున్న వస్తువులతో పోల్చి చూస్తే భూమి ఎంతో పెద్దది. కాబట్టి, ఏ వస్తువును పైకి విసరినప్పటికీ అది భూమిచే ఆకర్షింపబడి క్రిందపడుతుంది. వస్తువుయొక్క వేగం హెచ్చినకొద్దీ అది పైకిపోయే దూరం హెచ్చుతుందేకాని, తుదకు ఆవస్తువు భూపతనం కాక తప్పదు. భూమికి దాదాపు రెండున్నర లక్షల మైళ్ళు దూరంలోనుండి చంద్రుడు భూమికి నిత్య ప్రదక్షిణాలు చేస్తున్నాడు. భూచంద్రులమధ్య భూమికి కొంతదూరంలో భూమియొక్క ఆకర్షణ తగ్గి, చంద్రుని ఆకర్షణ బలం హెచ్చుతుంది. ఆ ప్రదేశాన్ని దాటి పోయిన వస్తువు చంద్రాకర్షణకు లోనై చంద్రుని చేరుకుంటుంది. భూమినుండి రెండు లక్షల మైళ్ళు దాటితేకాని, చంద్రాకర్షణ క్షేత్రంలోవస్తువులు ప్రవేశించవు. అంతదూరం ప్రయాణం ఎట్లు చేయడ మన్నదే సమస్యగా ఇంతకాలం వేధించింది.

తారాజువ్వవంటి స్వయంచోదిత శస్త్రం దానిలో నున్న మందును బట్టి పైకెగురుతుంది. భూమ్యాకర్షణాన్ని ధిక్కరించడానికి అథమం సెకనుకి 5 మైళ్ళ వేగం అవసరమని లెక్క కట్టారు. అంటే గంటకు సుమారు పద్దెనిమిది వేలమైళ్ళ వేగంతో గమించిన అస్త్రం భూమి చుట్టూ ఒక కక్ష్య నేర్పరచుకొని ప్రదక్షిణాలు చేస్తూ ఉండగలదు. అంత వేగాన్ని కలిగించగల ఇంధనాలు ఈమధ్యవరకు సిద్ధించలేదు. ఆ కారణంచేత భూమిని విడిచి పోగల అవకాశం కలుగలేదు. కాని, రాకెట్లను నిర్మించి వాటి కనువైన ఇంధనాలను ఉపయోగించినప్పటినుండి భూమ్యాకర్షణశక్తి నెదిరించి సరియైన వేగంతో భూమి చుట్టూ తిరుగగల కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించడం సాధ్యమైంది. అట్టి ఉపగ్రహాలు భూమికి 150 నుండి కొన్ని వేలమైళ్ళ వరకు దూరంగల కక్ష్యలలో తిరుగుతున్నాయి.

భూమ్యాకర్షణబలం వస్తువులను భూతలం వైపు ఆకర్షిస్తుంది. ఒక వేగంతో తిరుగుతున్న వస్తువుమీద కేంద్రపరాఙ్ముఖబలం ప్రవర్తిస్తూ కేంద్రం నుండి దానిని దూరంగా తీసుకుని పోవ డానికి ప్రయత్నిస్తుంది. అంటే, భూమిచుట్టూ తిరిగే వస్తువులమీద ప్రవర్తించే బలం ముఖ్యంగా భూమినుండి దూరంగాపోడానికి ఆ వస్తువు ప్రయత్నభిన్నమై ఉంటుంది. భూకేంద్రాభిముఖంగా గురుత్వాకర్షణ బలమూ, భూకేంద్రంనుంచి దూరంగా తీసుకుపోయే పరాఙ్ముఖ బలమూ, ఒకదాని కొకటి సమానమైనప్పుడు ఆ వస్తువు భూమిచుట్టూకక్ష్యలోపరిభ్రమిస్తూఉంటుంది. అందుచేత అట్టి పరిమాణం గల పరాఙ్ముఖ బలాన్నికలిగించడానికి వస్తువును గంటకుసుమారు 18,000 మైళ్ళ వేగంతో ప్రయోగించాలి. ఆ వేగాని కే మాత్రం తక్కువైనా ఆ వస్తువు భూపతన మొందక తప్పదు. అట్టి వేగాన్ని రాకెట్లు సాధించినప్పటినుండి భూమ్యాకర్షణా[illegible] దాటి పైకి పోవడంలో విహరించేటి అవకాశం కలిగింది.

(మిగతా 7 వ పేజీలో)

కుటుంబ నియంత్రణం: ఒక సమీక్ష

"వరాసుజీవితము ఎందుకూ పనికిరానిది. కాని దానితో పరిత్యాగగలిగిం దేమయినా ఉన్నదా అంటే లేదనే చెప్పాలి" ఏండర్‌మాల్ లాక్సు అంటాడు.

ఈ విశాల విశ్వంలో ఏమూలనో ఒక మూల సగటున సెకండుకు ముగ్గురు వంతున కలిమాయలో పడి కేర్ కేర్‌మంటూ జీవులు క్రొత్త శరీరాలతో భూమిమీద పడుతున్నారు. వారిలో కొంతమంది ఎలుకపిల్లలంత ఉండి, ఎండి ముడుచుకుపోయి కడుపునిండా పాలు అందని స్థితిలో ఉన్నారు. అయినప్పటికీ చెప్పరానంత విలువ కలవా ప్రాణాలు. పొత్తిళ్లలో మెరిసిపోయే ఈ పాపలంతా ముద్దులు మూటకట్టి ఉంటారు. అందరూ ప్రేమాస్పదులే. అందరూ తలిదండ్రులకు అమూల్యబిడ్డలే. అయినప్పటికీ కళ్ళు తెరిచీ తెరవని పాపలు ప్రపంచం మొత్తం మీద కోట్లకొలదీ జన్మించుకొస్తూ ఉంటే అది ఒక పెద్ద సమస్య అయి, మానవులు ఎదుర్కొనవలసిన భయంకర సమస్యగా కనబడుతున్నది. సంవత్సరానికి నూటికి ఇద్దరువంతున అంటే పదిహేను సంవత్సరాల క్రింద ఉన్నదానికంటె రెట్టింపు అన్నమాట. మితిమీరిన జనాభాకూడా ఆటంబాంబుల యుద్ధంకంటె ప్రమాదకరమైనదని నేతలూ అధినేతలూ పదే పదే హెచ్చరిస్తున్నారు.

ప్రపంచమంతటా కూడా జనాభా పెరిగిపోతున్నది. ఈ సంవత్సరము పెరిగిన జనాభా ఇదివరకూ బ్రిటన్‌లో ఉన్నంత ఉన్నది. ఇప్పుడు పుట్టిన పాపాయిలు పెరిగి పెద్దవాళ్ళయి పెళ్ళిళ్ళు చేసుకునేకాలంనాటికి ప్రపంచ జనాభా ఇంచుమించు 6.2 మిలియన్ల వరకు పెరుగుతుందని అంచనా వేయబడ్డది. అంటే యింతుమించుగా ఇప్పుడు ఉన్న జనాభాకు రెట్టింపు అన్నమాట.

ఇప్పటి జనాభా పెరుగుదలనుబట్టి చూస్తే ఇంకా ఆరువందల సంవత్సరాలు ఇలాగే ఉంటుం దని జనాభా గణితకారులు అంచనా వేశారు. దానిప్రకారము ప్రతిమనిషికీ ఒక చదరపు గజము మాత్రమే నిలవటానికి స్థలము ఉంటుంది. 3,500 సంవత్సరాలకు జనాభా బరువు భూదేవి మొయ్యలేనిదవుతుంది. 6,000 సంవత్సరాల నాటికి మానవాళికి నిలవనీడలేకుండా పోతుంది. "అప్పుడు ప్రపంచమే ఒక పుట్టకురుపులా ఉంటుంది. ఆ పుట్టకురుపులో ఉండే సెల్ మనిషి అన్నమాట" అని ఉన్నతస్థాయిలో ఉన్న రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ ఆఫీసరు అన్నారు.

అయితే జనాభా పెరుగుదలవల్ల అన్ని దేశాలకూ ప్రమాదం లేదు. కాని దక్షిణ భూభా

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

గంలో ఉన్న బడుగుదేశాలలో ఎక్కడ ఆకలి, పేదరికమూ మానవ జీవితాలలో ప్రాధాన్యం వహిస్తాయో అక్కడ ప్రమాదము స్థావరమేర్పరచుకున్నట్టు తెలుస్తున్నది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో జనాభా సంవత్సరానికి 1.7 శాతం పెరుగుతున్నది. అక్కడ ప్రతివారము 60,000 క్రొత్త ఉద్యోగాలు అవసరమవుతున్నాయి. క్రొత్తగా కిండర్ గార్డెను స్కూళ్ళల్లో చేరటానికి వచ్చే ఒక మిలియను పిల్లలకు క్రొత్త స్కూళ్ళు స్థాపించి భవనాలు కట్టాలి. వీటితో అమెరికా సంయుక్త రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో మన భారతదేశము మరీ అధ్వాన్నంగా ఉన్నది. పుట్టిన ప్రతి ఇద్దరిలోనూ ఒకరు భిక్షాపాత్రతోనే జీవించవలసి ఉంటుంది. ఆ భిక్షాపాత్రలను తొలగించి వాటికి బదులుగా బ్రతుకు తెరువునుచూపించగల ఒక పనిముట్టును వారి చేతిలో పెట్టటానికి అమెరికా విశ్వ ప్రయత్నము చేస్తున్నది. దీనినే కీర్తిశేషులైన అమెరికా మాజీ అధ్యక్షులు కెన్నెడీగారి మాటలలో చెప్పాలంటే, "ఆర్థికంగా పడిపోయిన దేశాలవల్ల ప్రపంచ భద్రతకే తీరని నష్టము. ఆర్థికంగా బాగా ఉన్న దేశాలకు ముప్పు. అన్నిటికంటె చూస్తూ ఊరుకోవటము ఆత్మద్రోహము." ఈ ఉద్దేశ్యముతో అమెరికా 1950 నుండి 65.3 బిలియను పౌండ్ల ధనాన్ని వెనుకబడిఉన్న దేశాల అభ్యుదయము కొరకు ఖర్చుపెట్టింది. అయితే దీనివల్ల కలిగిన లాభం ఏమైనాఉన్నదా అని ప్రశ్నించుకుంటే పైకి ఎవరూ బేర్చి చెప్పక పోయినా మనలో మనము చెప్పుకోవటానికేం? మితిమీరి పెరుగుతున్న జనాభావల్ల ఇతరదేశాల నుండి వచ్చే ఆర్థికసహాయము కనబడకుండా అడుగంటిపోతున్నది — మహాసముద్రములో మంచినీటిబొట్టు మాదిరి.

భారతదేశానికి రెండు పంచవర్ష ప్రణాళికలకు 4.2 బిలియన్ పౌండ్ల విదేశసహాయము కావలసి వచ్చింది. అందువల్ల జాతీయాదాయము 8.9 బిలియను పౌండ్ల వరకూ పెరిగింది. కాని పెరిగిన జనాభా 85 మిలియన్లు. ఎక్కడి కేదరి? పేదరికంతో క్రుంగిపోతున్న దేశాలలో ప్రజల జీవన ప్రమాణము పెంచటానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ విపరీతంగా పెరిగిపోతున్న జనాభావల్ల విఫలమవుతున్నాయని వరల్డ్ బ్యాంకు అధ్యక్షుడు హెచ్చరిస్తున్నాడు. ఇంత ప్రపంచమునులోకి ఒక్క ఆశావాద మాత్రమే ఇప్పటి జీవనప్రమాణాలు నిలుపుకొగలుగుతామని చెప్పకలుగుతారు. మిగతావారి కెవరికీ నమ్మకము లేదు.

ప్రపంచ సమస్యలలో పిల్లల సమస్య ప్రధానమైనది జనాభా చర్చనీయాంశము అయింది.

సంతానము ఎంతమంది ఉంటే భాగ్యముంటుంది? ఈ సంతానము ఎప్పుడు కలిగితే బాగుంటుంది? ఈ రోజులలో పెళ్ళికాని పిల్లలు కూడా ఈ సమస్యలను గురించి చర్చించుకుని తమ భవిష్యజ్జీవితానికి బాటలను నిర్మించుకుంటున్నారు.

సంతానము కలగకపోవటము ఒక జబ్బుగా, శారీరకమయినలోపముగా ఋషులు దార్శనికులు [illegible]. అనపత్యత మహాదోష మంటారు సనాతనులు. బిడ్డపాపా లేకుంటే ఆహారము పెట్టరుట పీటమీదనుంచి లేచిపోయేవారు పూర్వము యోగులూ భోగులూ. సంతానవతికాని స్త్రీ చేతి వంట భుజించేవారు కారు [illegible].

మనదేశములో సంతానములో మగపిల్లవాడైనా కూడా ఒక విశిష్టత ఉన్నది. పున్నామ నరకము నుండి తండ్రిని తప్పించేవాడు పుత్రుడు. పుత్రులు లేనివారికి గతులు లేవని మనశాస్త్రాలు చెబుతున్నాయి. [illegible] దానాలలో కన్యాదానము మహాత్మ్యమున్నయినది. కన్యాదానముచేసి జన్మతరిస్తుంది. కనుక కొడుకూ ఉండాలి కూతురూ ఉండాలి. అయితే ఎంతమంది కొడుకులు? ఎంతమంది కూతుళ్ళు?

మన శాస్త్రాలలో ఒక కాయ కన్నవారిని కదళీవంధ్య అన్నారు. అరటిచెట్టు దాని జీవితములో ఒకగెల విడుస్తుంది. ఒకకాయనన్ని అయినప్పటికీ వంధ్యాదోషము దానిని విడదు. కాకి రెండు గ్రుడ్లు పెట్టినా వంధ్యత్వము పోదుకాబోలు! కాక వంధ్య అంటారు. ఒక కొడుకు కొడుకు కాదు — ఒక కన్ను కన్ను కాదంటారు. అంటే ఒకరికంటె ఎక్కువమంది కొడుకులు ఉండాలని అర్థము. అందుకే అష్టపుత్ర,పంచకన్యలు సంతానముగాబడయ అని పెదలు దీవిస్తూ ఉండేవారు.

సంతానము వరప్రసాదమని మనదేశములో చాలామందికి విశ్వాసము. కోరుకున్నంతమాత్రాన కలిగేది కాదు — అంతా భగవంతుని దయ అంటారు. ఈ సంతానము ఎంతమంది ఉండాలో ఆ దేవుడే మనిషికొక ప్రణాళిక రచించి ఉంచుతాడని మన విశ్వాసము. కనుక ఆవిషయములో మన ప్రమేయమేమీ లేదని మనభావన. ఈ తలంపులతో పదునాలుగు కాన్పులు కన్న తల్లులు కూడా ఉన్నారు.

ఇంట్లో పసిబిడ్డలు బోసినోటితో నవ్వు లొలకబోస్తూ ఉంటే ఎవరి కానందముగా ఉండదు? తప్పటడుగులు వేస్తూ పడుతూ ఉంటే ఎవరికి ముద్దుగా ఉండదు? ఊరీ ఊరని ఊరగాయవలె, వచ్చీరాని మాటలు అతి మధురంగా బిడ్డలు పలుకుతూ ఉంటే ఎవరి హృదయాలు ఉప్పొంగవు? బిడ్డలు బాగా చదువుకొని పెద్ద ఉద్యోగాలు చేస్తుంటే. ఎవరి హృదయాలు ఆనందించవు?

పేదవాడికి భారమయినా సామాన్యులకు బాల్యదశలో పిల్లలఖర్చులు భారమనిపించవు. పెరుగుతున్నకొద్దీ ఆ ఖర్చులను ఎవరూ కనలేకపోతారు. చదువులఖర్చులు, తిండి బట్టల ఖర్చులు కష్టమనిపిస్తాయి. ఆడపిల్లలపెళ్ళిళ్ళూ,వరకట్నాలూ బాధిస్తాయి. మంది ఎక్కువయితే మజ్జిగ పల్చ నయినట్లు బిడ్డలలో ఎక్కువమంది అయేసరికి కడుపునిండా పుష్టికరమయిన భోజనము పెట్ట లేని స్థితిలో తలిదండ్రులు ఉంటారు. బిడ్డలు పుట్టినప్పుడు ఎంత ఆనందిస్తారో పెంచటానికి అంత బాధపడతారు.

బిడ్డలను పోషించి, చదువు చెప్పించాలంటే రెక్కలు వచ్చేవరకూ కాపాడవలసిన బాధ్యత తలిదండ్రులది. బిడ్డలకు రెక్కలు రావాలంటే మధ్య తరగతివారిలో కనీసము ఇరవై ఏళ్ళున్నారావాలి. మెట్రిక్ చదివి ఏదో ఒక ఉద్యోగములో చేరిన వారి సంగతివేరు. ఏ గృహస్థు అయినా ఎంతమంది బిడ్డలను ఇరవై ఏళ్ళువచ్చేవరకూ పోషించగలడు? రైతులకు ఎప్పటికీ ఒకేపరిస్థితి. కాని ఉద్యోగులకు పద్దెనిమిదేళ్ళు దాటగానే పెన్షనుయిచ్చి (పధ

(మిగతా 7 వ పేజీలో)

భావసంకీర్తనము

చెప్పవే నీసూక్తి శేషిహి వేనోళ్ళా
ప్రామిన్కు ముప్పల పావకోళ్ళా ?—
పోల్చవే నీ దారి భూతాల పోకిళ్ళా ?
ఆదిమ ప్రకృతుల ఆనవాళ్ళా ?—
పల్కవే నీ రాక పాలవెల్లి కరుళ్ళా
విశ్వేశముఖ్యుల వేడికోళ్ళా ?—
చూపవే నీ మూర్తి చుక్కల పరవళ్ళా ?
రేపుమాపు వెలుంగు రిక్కజోళ్ళా ?—
సూక్తి దెలుపవైన సూరుల మెప్పింతు,
పోకజెప్పవైన బుధుల ప్రోతు,
రాక దెలుపవైన రక్తింతు భక్తుల
మూర్తి జూప కిడుదు ముక్తిని ప్రభూ.

ఒకనాడు కాదోయి! ఒక యేడు కాదోయి!
యెల్లకాలంబు నీ మున్నెల్టోయి!—
ఒక యూరుగాదోయి! ఒకపల్లె గాదోయి!
యెల్లలోకంబు నీ యిల్లటోయి!—
ఒకదృష్టి గాదోయి! ఒక పుష్టి గాదోయి!
యెల్ల సంసృష్టి నీ వల్లటోయి!—
ఒక తీరుగాదోయి! ఒక హేల గాదోయి!
యెల్లదృశ్యంబు నీ కలకలోయి!....
[illegible]
[illegible]
ఎచట దాగితివోయి! నీ [illegible]
దాసవరు [illegible], దండాల దలిగదే ప్రభూ!

కనవా దెవరయా! వినవా దెవరయా!
నీ మూర్తి, నీ కీర్తి నీవెకాక —
ఉనవా దెవరయా. [illegible]
నీ యింట, నీ పొంట నీవెకాక—
[illegible]
[illegible]

ఎఱుగువా రెవరయా! మరుగువా రెవరయా!
నీ మాయ, నీ చాయ నీవెకాక—
ఒరులు కనగరాక, పరులకు వినరాక,
ఎంతవారికైన నెరుగరాక,
ప్రకృతి వికృతిశయ్య బహుపరాకాష్ఠలో
ఉర కెంతకాలముండువు ప్రభూ!

ప్రకృతి మయుడవని భావించుటయెకాని
యెవన్ను నీవని యెఱుగవచ్చు ?—
త్రిగుణాత్మకుడవని తెల్పికొంటయెకాని,
యే గుణ మీవని యెఱుగవచ్చు ?—
మహితార్థమని యనుమానించుటయె కాని,
యే చాయ నీవని యెరుగవచ్చు ?
ఓంకార మీవని యూహించుటయెకాని,
యే యక్షరముగ ని న్నెఱుగవచ్చు?
వేదమ్మైనను నిను దెల్పలేదటన్న
ఆదియును నంత మెరుగని వాడవేల ?
నీ దయాలేశ మేదన్న నాదియున్న
భక్తి బ్రతుమిల్లి నీ సేవ బ్రతుకురు ప్రభూ!

శ్రుతి చెప్పికొనలేదు, మతి విప్పికొనబోదు
అది నీవు, ఇది నేను మొదలొ తుదియొ?—
[illegible] మనబోదు, కలనిక్కు మనలేదు
అది నీవు, ఇదినేను మొదలొ తుదియొ?—
[illegible] యనబోదు, అహ మేది యనలేదు.
అది నీవు, ఇది నేను మొదలొ తుదియొ?—
ఎరుక యేమనబోదు, మఱుకు నేమనలేదు
అది నీవు, ఇది నేను మొదలొ తుదియొ?—
[illegible]
భావ [illegible]
అది యిదియు నీవు నేనను అర్థమున్న
మొదలు తుదియగుట కొని నీకు మొక్కులు ప్రభూ!

— "కవిరాజహంస" శ్రీ బాలాంత్రపు వెంకటరావు



ప్రారంభమైనది

సౌందర్యవతిగా మంద యత్నించుచున్నారా? ఈ మధ్యకాలమందు చర్మ సౌందర్యం గురించి అత్యంత శ్రద్ధ నిశ్చయం కావాలి.

మీ చర్మ సౌందర్యము కోసం భారత దేశమందుగల, అద్భుతమైన జి-11*తో గూడిన ఒక్క లే సబ్బు లక్షలాది జనులు వాడిచూచి నమ్మినట్టి, సింథాల్ వాడుటకంటె ఇంకా ఎక్కువ శ్రద్ధ ఏమున్నది? చర్మ పొడలను, చమట దుర్గంధమును గలిగించునట్టి సామాన్యంగా చర్మముపైగల క్రిములను నిర్మూలించుటవల్ల సింథాల్ వ్యర్థంతమైన లోటులేని చర్మ సౌందర్యమును గలిగించును.

సంపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనగల, దుర్గంధమును తొలగించే, శమనకరమైన జి.11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

గోద్రెజ్ తలనూనెలో కూడా జి.11 వున్నది

*"జి.11.ఏమిటి?" అనే ఉచిత సలహా పుస్తకముకోసం 'గోద్రెజ్, బొంబాయి.12'కు వ్రాయండి.

*ఎస్. జివోడా కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు.



పొగను గలిగించే సబ్బు, దుర్గంధమును తొలగించును కూడా

Godrej గోద్రెజ్

సబ్బులలో ఉత్తమ నామము

GT.7. 9/63 (20 cm x 3) TEL

గాంధీ పథం
(ప్రభాకర్‌జీ డైరీ నుంచి)

[6 వ పేజీ తరువాయి]

ప్రేలాడ గట్టితే, పిట్టలు భయపడి అక్కడికి రాకపోవచ్చునని వారు సలహాచెప్పారు. ఈ పద్ధతి వల్ల కూడా పిట్టలు రాకుండా పోతాయనే నమ్మకం నాకైతే లేదు. వీటికిడద తీరాలంటే నా వట్టుకు నాకు రెండే ఉపాయాలు కనిపిస్తున్నాయి. Air gun (వట్టి తుపాకి) ప్రేల్చి, వాటిని భయపెట్టి పారద్రోలటం, దీనివల్ల కూడా ప్రయోజనం లేకపోతే, తుపాకితో కాల్చి చంపటం తుంచిది. శ్రీ పెన్ను తీసుకొని, ఆస్పత్రిలో ఒక తుపాకీ ఉంచితే తప్పేమిటి?''

డైరీలో ఈ వ్రాతక్రింద బాపూజీ ఇలా వ్రాశారు:

''పిట్టలను చంపటం అవసరమైతే చంపవలసిందే. తుపాకితో చంపటం అన్నిటికంటె మంచిదిగా కనిపిస్తుంది. కాని, మరొక సాధనం గూర్చి పూర్తిగా దర్యాప్తు చేయటం అవసరం.''

అహింసకు గీటురాయియైన బాపూజీ అలా వ్రాశారు. దర్యాప్తు చేసినా, వేరే సాధనం దొరక్కపోతే పిట్టల్ని తుపాకీతో చంపటమే మంచిదన్నారు. గాంధీజీ అహింస వట్టి సిద్ధాంతంకాదు, మానవజాతి అభ్యుదయమార్గమది. అందుచేతనే మానవుని ప్రక్రమాభ్యుదయానికి అడ్డువచ్చే సిద్ధాంతభాగాన్ని ఆయన త్రోసివేస్తారు.

ప్రశంస

బాపూజీ మనస్సు ఎంత సున్నితమైన త్రాసు వంటిదో ఈకథ తెలుసుకొన్న తర్వాత ఆయన తెలిపిన అభిప్రాయం చక్కగా తెలుస్తుంది. వల్లభ్రాము కరచిన ఒక యువకుని ప్రాణాలు ప్రభాకర్‌జీ కాపాడిన కథ ఇది. ఈ ఉదంతాన్ని గూర్చి రాజకుమారి అమృతకౌర్ వంటి పెద్దలు, ఆశ్రమవాసులు చాలామంది అప్పుడు మహాబలేశ్వరంలో ఉన్న బాపూజీకి వ్రాశారు. బాపూజీ 23—4—45 తేదీన ప్రభాకర్‌జీకి వ్రాసిన జాబులో ఈ విషయాన్నిగూర్చి ఒక్కవాక్యం మాత్రం వ్రాశారు. ఏమని? ''దేవేంద్ర విషయంలో నీవు చాలా సమయస్ఫూర్తితో పని చేశావు'' అని ఈ వ్యాఖ్యానానికి మూలమైన కథ ఇది:

ఖాదీవిద్యాలయం సేవాగ్రాం ఆశ్రమానికి దాదాపు మూడు ఫర్లాంగుల దూరాన ఉంది. అక్కడి విద్యార్థులు ప్రతిదినం ఒకగంట సేపు విద్యాలయావరణం పూడ్చి పరిశుభ్రం చేస్తారు. ఒకనాడు, ఇలా చేస్తూఉండే సమయంలో దేవేంద్ర అనే విద్యార్థి రోడ్డుక్రింది కాలువ బాగుచేస్తున్నాడు. ఎక్కడనుండో వల్లభ్రాము. అతణ్ణి కాటు వేసింది. దేవేంద్ర పామును చూచాడు. చాల పెద్దపాము! భయంతో తూలి క్రింద పడిపోయాడు. ఖాదీ విద్యాలయ విద్యార్థులంతా ఆతురతతో మూగారు. ఈ వార్త తాలిమా సంఘంలో, ఆశ్రమంలో, గ్రామంలో నిముషంలో ప్రాకిపోయింది. భయంతో, ఉద్రేకంతో ప్రజలు నాలుగువైపులనుంచి పరుగెత్తివచ్చారు. ఎవరినోటవిన్నా ఒకటేమాట ''పాము కరచి పడిపోయాడు, పాము కరచి పడిపోయాడు'' అని.

దేవేంద్రజీని ఆస్పత్రికి మోసుకువచ్చారు. పిన్నలేమిటి, పెద్దలేమిటి, ఆ పరిసరాల ప్రజలందరూ ఆస్పత్రిచుట్టూ చేరారు. అందరూ భయంతో వణికిపోతున్నారు. దేవేంద్ర స్పృహ లేకుండా పడివున్నాడు. ''మందివ్వండి, మందివ్వండి'' అంటూ ప్రభాకర్‌జీని అందరూ వత్తిడి చేస్తున్నారు. ప్రభాకర్‌జీ ముందుగా దేవేంద్రచేత పాలు తినిపించారు. ఈలోగా కొందరు పామును చంపి తెచ్చి చూపించారు. అదేమి పామో తెలుసుకున్నారు. గొప్ప వల్లభ్రాము. తెలిస్తే ప్రజలు మరీ భయపడతారు. ప్రభాకర్‌జీ చెప్పలేదు. దూరంగా పామును దాచిపెట్టించారు. చికిత్సకు ఉపక్రమించారు. కాని, అందరు భయగ్రస్తులయుండు ఆయనకు కూడా కాళ్లు చేతులాడలేదు. గుండె దిటవుచేసికొని పరమేశ్వరునిపై భారంవేసి సిరంజి చేతపట్టుకొన్నారు. స్టెరిలైజ్ చేస్తున్నారు.

ఈలోగా వార్ధా ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ సర్జనుకు అత్యావశ్యకంతో సమాచారం చేయటం కూడ జరిగింది.

ఆశ్రమప్రాంతంలో పాములు విశేషంగా ఉండటంచేత ఇలాటి అత్యవసరపరిస్థితి ఏదైనా కలుగవచ్చును. కాబట్టి ఆశ్రమం ఆస్పత్రిలో Anti-venom (విషము విరుగుడు) ఇంజక్షను మందు ఎల్లప్పుడూ సిద్ధంగాఉంటుంది. ఆనాడు ఒకే ట్యూబు ఉంది. అదికూడా తారీకు (గడువు) తీరిపోయిన ఇంజక్షనే. ఇంజక్షన్ నరాలోకి ఇవ్వాలి. తర్ఫీదు పొందినవారే ఇవ్వాలి. ప్రభాకర్‌జీ ఇది యేనాడూ పాటించలేదు. ఆట్యూబు ఆస్పత్రిలో పనిచేస్తున్న యాదవ్ కిచ్చారు. మూతకోసి తయారుచేయవలసిందన్నారు. ఈలోగా వందలకొలది జనం లోపలికి వచ్చి మూగారు. యాదవ్ వణికిపోతున్నాడు. ట్యూబ్ మూత తంపం కత్తుకతో కోస్తున్నాడు. ట్యూబ్ అతని చేతిలో చిటికిపోయింది. మందంతా క్రింద ఉప్పగిన్నెలో పడింది. సిరంజి స్టెరిలైజ్ చేసి, చేతులు కడుగుకొని వచ్చేసరికి ప్రభాకర్‌జీకి ఈ దృశ్యం కనిపించింది. ఇప్పు డేమి చెయ్యాలి? ధైర్యం కోల్పోతే ప్రయోజనం లేదు. తొణకకుండా, ఆ గిన్నెలో పడిపోయిన మందునే, మెల్లగా సిరంజిలోకి ఎక్కించారు. దేవేంద్రకు ఇంజక్షనిచ్చారు. తాను చేయవలసినదంతా చేశారు. ఇక ఈశ్వరేచ్ఛ!

దేవేంద్ర ఇరవైయేండ్ల యువకుడు. భయభ్రాంతులైన ప్రజలు చుట్టుమూగి ఆశతో అతనివంక చూస్తున్నారు. కొంచెంసేపటికి దేవేంద్ర కళ్ళుతెరచి చూచాడు. ప్రభాకర్‌జీ అతనికి ఎనిమా ఇచ్చారు. నీళ్ళతొట్టెలో కూర్చోబెట్టారు. మరికొంతసేపటికి దేవేంద్ర తేరుకున్నాడు.

ఇంతలో వార్ధానుంచి సివిల్ సర్జన్ వచ్చాడు. విపత్తు దాటిందని, వార్ధా తీసుకుపోయి తాను చేయవలసింది లేదని అన్నాడు.

ప్రజల ముఖాలపై ఆనందం వెల్లివిరిసింది. ఎవరినోట విన్నా అదే కథ. ఈ వృత్తాంతమే బాపూజీకి చాలామంది వ్రాశారు. అందుమీదట బాపూజీ వ్రాసిన వాక్య మది.

—శ్రీ ఉట్ల కొండయ్య



రావు సూర్జన్‌సింగు ఏనుగులు

రాజాస్థాన చిత్రశైలిలో 'బుండీ' చిత్రరీతి

రాజస్థానంలో వర్ధిల్లిన భారతీయచిత్రశైలి అతి గణనీయమైనది. ఈ శైలిలో మిళితమైన కళారీతులు అనేక శాఖోపశాఖలుగా రాజస్థానానికి చుట్టుపట్లనున్న చిన్న చిన్న ఆస్థానాలలో ఆయా రాజుల ఏలికలో పెంపొందుతూ వ్యాపించిపోయినవి. లోగడ నేను రాజపుత్ర కళాశైలికి పట్టుగొమ్మయైన కాంగ్డా చిత్రరీతిని గూర్చి ముచ్చటించాను. ఇప్పుడు నేను పేర్కొనబోయేది 'బుండి' సంస్థానంలో ప్రవర్ధమానమైన రాజపుత్రశైలిలో రచించబడిన చిత్రకళారీతినిగూర్చి.

ఈ బుండి సంస్థానం కోటా సంస్థానానికి అనుకొని ఉన్నది (ఇప్పుడు ఈ సంస్థానాలు ఉదాహరణకేగాని సంస్థానవిలీనీకరణతో అంతర్ధానమైనవి). ఈ సంస్థానాన్ని 'హారా' రాజపుత్రులు ఏలారు. మొగలాయీ పరిపాలనా సమయంలో బుండి ప్రాథమికచిత్రశైలి ఏర్పడింది. వారితకంగా, ఈ చిత్రరచన రావ్ సూర్జన్ సింగ్ సమయంలో జరిగింది. ఈరాజు, తన కోటను వోడిపోయి అక్బరుకు స్వాధీనపరచాడు. ఈరాజు మనుమడైన రావు రత్నసింగ్ జహంగీరుకు అత్యంతప్రియతముడట. అందువల్లనే జహంగీరు అనేక గౌరవనీయమైన బిరుదులను ప్రదానం చేశాడు. ఈరాజు అప్పటి బుండి సంస్థానాధీశులతోనూ, దక్కన్ నవాబులతోనూ మైత్రిని కలిపి చక్కని సంస్కృతిసామరస్యాన్ని కలుగజేశాడని చెబుతారు. ఆమార్గాన్నే రీతి ననుసరించి, రావు రత్నసింగ్ మనుమడు శత్రుసాల్ పట్టాభిషిక్తుడయ్యాడు. ఈరాజు ఏలికలో అనేకమంది చిత్రకారులు చిత్రరచన సాగించారు. అతడు రాజ్యాభిషిక్తుడయిన సమయంలోనే షాజహాను అతని సోదరుడయిన మాధవసింగ్‌కు కోటా సంస్థానాన్ని దానంచేశాడు. కోటా ఆస్థానం బుండి చిత్రరీతికి ఆవిర్భావ నెలవు అయిందనటానికి తార్కాణం. శత్రుశాల్ కొడుకైన భావాసింగ్‌నూ, మనుమడైన అనిరుద్ధ సింగ్‌నూ దక్కన్‌రాజ్యాన్ని ఆక్రమించుకోటానికి అనేకసార్లు దండెత్తారు. బుద్ధసింగ్ పాలనాసమయంలో కోటాధిపతి భీమసింగ్ బుండి సంస్థానాన్ని బలాత్కారంగా ఆక్రమించి, బుండి రాజ్యాధినేతని పలాయితుణ్ణి చేశాడు. ఆపిమ్మట భీమసింగ్ కుమారుడు అయిన ఉమ్మేదసింగ్ మరాటా సేన సహాయంతో బుండీకి విజయవంతగా తిరిగి రాగలిగాడు. అందువల్లనే బుండీపై మరాటా ప్రభావం ఎక్కువగా గోచరమవుతుంది. దర్మిలా ఈ ప్రభావం కోటా సంస్థానానికి కూడా ప్రాకింది. పందొమ్మిదవ శతాబ్దపు ప్రథమపాదంలో బ్రిటిషు ప్రభావం ఎక్కువయి, ఈ హారా రాజపుత్రరాజుల సంస్థానాలన్నీ బ్రిటిష్ పాలనలోనికి వచ్చినవి.

అసలు రాజపుత్ర చిత్రశైలిని గూర్చి స్వర్గీయ ఆనందకుమారస్వామి, అప్పటికి ఆయన సేకరించిన సామగ్రి ననుసరించి ఆయన రచించిన భారతీయ కళాగ్రంథంలో వివరించారు. అయితే అందులో ఆయన మిగతా వ్యక్తిగతమైన చిత్రరీతులను గూర్చి పేర్కొనుటకు అంత అవకాశం చిక్కలేదని చెప్పవచ్చును. ఎందుకంటే అప్పటికి రాజపుత్రశైలికి దోహదమిచ్చిన చిత్రరీతులను గూర్చిన వివరణ అంతగా తెలియరాకపోవడమే. ఇటీవలనే మిగతా చిత్రరీతులను గూర్చిన పరిశోధన సాగింది. దానిమూలకంగానే 'బుండి చిత్రరీతి' అనేది ఒకటి ఉందనీ, దానితో పాటు సమకాలికంగా మేవార్‌చిత్రరీతి, కోటా చిత్రరీతి ఆదిగా గలవి ఆయా సమయాలలో వర్ధిల్లినవనీ తెలుసుకోగలిగాము. నిజం చెప్పాలంటే ఆయా సంస్థానాలలో చిత్రరచన సాగించిన చిత్రకారులు వేరు వేరు కావటం మూలంగా వారి వారి వ్యక్తిగత విశేషాలను, వారి హస్తకౌశలంతో ఉట్టిపడేటట్లు, ఆయా చిత్రరీతులలో వివిధ రీతులను పొందుపరిచారు. అందువల్ల శైలి ఒకటైనా రీతి వేరు. అయినప్పటికీ అన్నిటికీ ఒక అవినాభావ సంబంధ మున్నది.

ఇక బుండి చిత్రరీతిలో రచించిన చక్కని ప్రతిష్ఠ చిత్రాలు కాశీలోని భారత కళాభవనంలో 'రాగామాలా' వర్ణనం చేస్తూ రచించినట్లు ప్రదర్శింపబడినవి. ఈ రాగమాలా చిత్రాలు కాక 'రాగదీపిక' అనే శీర్షిక క్రింద వచ్చే అభివర్ణన చిత్రాలుకూడా ఉన్నవి. ఈరెండూకాక అల్హాబాదులోని భారతపన్ను ప్రదర్శనశాలలో 'రాగిణీభైరవి'' అనే చిత్రంకూడా ఉంది. ఈ రాగిణీభైరవి చిత్రంలో కొంత బుండి చిత్రరీతి, కొంత మేవార్ చిత్రరీతి, మొగల్ చిత్రశైలికి అనుబంధంగా రచించినట్లు కానవస్తుంది. ప్రకృతి వర్ణనంలో మొగల్ శైలికిదగ్గరగా ఉన్నట్లుంది. ఆ స్త్రీమూర్తి వర్ణనంలో మేవార్ రీతి గోచరమవుతుంది. ఏమైనా వర్ణనసంవిధానంలోనూ, రేఖాగతిలోనూ పోలికలు కలవని మనం చెప్పవచ్చును. చిత్రరచనావిధానాన్నిబట్టి చూస్తే దీనిని రచించిన సమయం రావు రత్నసింగ్ హయాములోననీ, అది పదిహేడవశతాబ్దపు ప్రథమ భాగమని తేటతెల్లమవుతుంది.

ఈ చిత్రరచనా రీతియే క్రొత్త క్రొత్త మార్పులతో కాలానుగుణంగా బుండి సంస్థానంలో చిత్రకారులచే అవలంబింపబడినదని చెప్పవచ్చును. ప్రకృతి వర్ణన మెక్కువగా చేయటం, పక్షి, జంతువులూ మొదలైన జీవరాసులను విరివిగా చిత్రించటం, కొలనులోని నీటిని సుందరమైన రేఖలలో సుళ్ళు తిరిగిన రీతిని అభివర్ణించటం, ఆకాశభాగాన్ని అరుణరాగాన్ని తెలిపే ఎరుపురంగుతో నింపటం రాగిణీభైరవి చిత్రంలో ప్రస్ఫుటంగా

రచన:
శ్రీ వేలూరి రాధాకృష్ణ

కనిపించింది. 'రాగదీపిక' చిత్రాలలో నక్షత్రాలతో సన్న ముదురు నీలాకాశం వాటి ముందర కొట్టవచ్చినట్లు తెల్లటి భవనాల డోములూ, దర్మిలా పెంపొందిన బుండీచిత్రరీతి కానవస్తుంది. ఆ పురుషుల చిత్రాల అభివర్ణనంలో అక్బరు సమయంలోనూ, జహంగీరు సమయంలోనూ చిత్రకారులు రచించిన రీతి గోచరమవుతుంది.

దర్మిలా జరిగిన బుండి చిత్ర రచనకు సంబంధించిన రేఖాచిత్రాలు అనేకం భారతప్రదర్శనామందిరంలో పొందుపరచబడినవి. వీటికిపైన పేర్కొన్న రాగిణీభైరవి, రాగదీపికచిత్రాలకూ ఎంతో సంబంధం ఉన్నట్టు, ఆయా ప్రకృతి వర్ణనావిధానంలో తెలియ వస్తుంది. ఆ యా రేఖాచిత్రాలసమయాన్ని ఇదమిత్థంగా చెప్పవలసివస్తే పొంటనప్పటికీ ఆ చిత్రాలలో చూపిన విధానాన్ని బట్టి పరిశీలిస్తే వాటిని పదిహేడవ శతాబ్దపు మధ్యభాగంలోనని ఊహించి చెప్పవచ్చును. కలకత్తాలో పొందుపరచబడిన రాగమాలా చిత్రాలు మున్నెయ్యారున్నూ పద్దెనిమిదవ శతాబ్దపు ప్రథమభాగంలోనని తెలుస్తుంది. పైన అభివర్ణించిన రాగ దీపిక, రాగిణీ భైరవి, మిగతా రేఖా చిత్రాలతో ఈ రాగమాలా చిత్రాలను పోల్చిచూస్తే, ఈ సమయ నిర్ణయం చేయడం ఏమంత కష్టం కాదు.

తరువాత యిటీవలి వరకూ ప్రాథమికబుండి చిత్రరీతికి జమకట్టిన కొన్ని చిత్రాలను చూస్తే అవి పదిహేడవ శతాబ్దపుమధ్యభాగానికి చెందినట్లు కనిపిస్తుంది. మేవార్ చిత్రరీతి, బుండి చిత్రరీతి అతిచతురతతో ఇందులో మిళితం చేసినట్లు కానవస్తుంది. ఆ చిత్రాల పేర్లు: (1) భవనప్రాంగణపు ఆరామంలో వాయుకానాయకులు. (2) ప్రేమికుల చంద్రదర్శనం (3) ఉద్యానవనంలో కేలివిహారాజపుత్రి (4) అంగపరాజోద్యానవిహారం. ఈచిత్రాలన్నిటిలో స్త్రీపురుషుల చిత్రాలు మేవార్ విధానంలో అభివర్ణించినట్లూ, వర్ణసంవిధానంలోనూ ప్రకృతి వర్ణనలోనూ బుండీకి చెందిన విధానాన్ని అవలంబించినట్లూ చూడగానే కనిపిస్తుంది. ఆయా స్త్రీ పురుషుల ముఖాలు ఆకారంలో చిన్నవి, పృథ్వాకారం గలవిన్నీ, చెంపలవద్ద మందాన్ని తెలియజేసే ఛాయావర్ణం అభివర్ణింపబడింది. ఈ అభివర్ణనను బట్టి రంగంలోతును తెలియ జెయ్యటం జరిగిందని తేటతెల్లమేను. ముఖంలోని మెట్టపళ్లులనుకూడా ఇందుమూలంగా గ్రహించవచ్చును. ఇతర చిత్రరీతులలోవలె కేవలంపసుపుతల వర్ణనం కాక, నిమ్నోన్నతాలను, ఎక్కడ అవసరమైతే అక్కడ వర్ణసంవిధానంలో ఒకప్రత్యేక రీతిని అవలంబించినట్లు ఈ చిత్రాలను చూస్తే తెలుస్తుంది. ముఖాలకు ఇచ్చిన రంగు కూడా ఇతర చిత్రరీతులలోవలె కేవలం పసిమిఛాయ కాక, ఒక మెరుపుపైన జేగురురంగుతో పసిమిని కలిపితే ఎల్లావుంటుందో అల్లాంటిరంగు అని మనకు చూడగానే తెలుస్తుంది. మిగతా భాగానికి ఉపయోగించిన రంగులు కూడా ఎంతో పొందికా, చల్లదనమూ కలవని తెలుస్తుంది. ముదురుఆకుపచ్చరంగుగల చెట్లకూ, మొక్కలకూ, వాటిమధ్య తెల్లటి, పసుపురంగుపూలనుచూపటం వల్ల మొత్తంచిత్రానికే ఒక విశేషమైన అలంకరణ జరిగిందనిపిస్తుంది. నిజం చెప్పాలంటే, ఆయా ఉద్యానవనాలూ, ఆయా వన విహారాలూ, స్వయంగా ఆ ప్రకృతి శోభను వ్యక్తిగతంగా హృదయపూర్వకంగా అనుభవించి, అభివర్ణించి నట్లనిపిస్తుంది. ఆ విధంగా 18 వ శతాబ్దపు సగంవరకూ ఎంతో చక్కటి చిత్రరచన బుండి కోటాలలో జరిగింది. దర్మిలా రంగుల పొందికలో ఒకవిధమైన అసాధారణమైన మెరుపూ, అనేక విధాలైన రంగులు ఒకదానివెనుక మరియొకదానిని ఆకర్షణకై ఉపయోగించినట్లు అర్థమవుతుంది. క్రమంగా ముఖాలకు ఉపయోగించిన జేగురురంగును వదలి నారింజపండురంగుతో పసిమిని కలిపి వాడటం ప్రారంభం అయింది. ఆ తరువాత ఎరుపూ, నలుపూ, బంగారు వర్ణమూ, ఎక్కడపడితేఅక్కడ పురుషస్త్రీవస్త్రధారణలనుండి, నగలు అలంకారాలనుంచి, వస్తుసముదాయవర్ణనంవరకూకూడా విచ్చలవిడిగా వాడటం జరిగింది. అంతమాత్రానే నేమో, క్రమంగా సౌకుమార్యానికిబదులు మొరటుతనం ఆయా చిత్రాలలో వచ్చింది. చెట్టూ చేమని వర్ణించినప్పుడూ అసాధారణమైన అతిశయోక్తితో చూపటం జరిగింది. ఇందులో కూడ ఎక్కువ అప్రస్తుత ఆకర్షణ ఎక్కువయింది.

ఈ పరిస్థితి 18 వ శతాబ్దం మధ్యలో క్రమముగా మారి రంగులలో చల్లదనం, పొందికా, రేఖలలో ఎక్కువసౌకుమార్యం, ముక్కూ, మూతి తీరులలో సుందరతా, చిత్రకారులు తీసికొరాగలిగారు. ప్రకృతివర్ణనలో వృక్షతతులు ఎంతో పొందికతో అలంకరింపబడినవి. ఈ విధమైన చిత్రాలు బొంబాయి (ప్రిన్స్ ఆఫ్ వేల్స్) ప్రదర్శనశాలలో ప్రదర్శింపబడినవి. ఈ చిత్రాలను ప్రకటితం చేసినది మొదట, ఆచార్య కరల్‌ఖండేల్ వాలా. అతడు ప్రసిద్ధ కళావిమర్శకుడూ, చరిత్రకారుడూనున్నూ. అతను వర్ణించిన దానినిబట్టి, మహమద్‌షా, షా ఆలం పరిపాలనలోసాగిన మొగల్ చిత్రశైలికి వీటికి సంబంధం ఉన్నట్లు అర్థమవుతుంది. మొగల్‌చిత్రాలలోవలె రాత్రి దృశ్యాలు ఎంతో చాతుర్యంతో అభివర్ణించబడినవి. దూరం, దగ్గర భావంకూడా ఆయా ఛాయా వర్ణనంలో పురుషస్త్రీ చిత్రాలలో తెలిపింది. మచ్చుకే ముందున్న స్త్రీ లేక పురుషుణ్ణి ఎక్కువప్రాముఖ్యంలోనికి తీసికొరావలసి వచ్చినప్పుడు, ఆయా చిత్రాలమధ్య ఒక నల్లటి ఛాయను కల్పించి, అందుమూలంగా దూర విభేదాన్ని కల్పించారు. ఇదికూడా ఒక విశేషమేనని చెప్పాలి ఆనాటి కాలానికి.

ఆ తర్వాత, బుండి చిత్ర రీతిలో కూడా కొంత వ్యాపారసరళిని అవలంబించారా అనిపిస్తుంది దర్మిలా చిత్రాలను చూస్తే. అందులో పనితనం కొంచెం కుంటుపడి, చిత్రాలను కావలసిన భాగ్యవంతులకు అమ్మటంకోసం వారి వారి అభిరుచికి అనుకూలంగా రచించినట్లు కనపడుతుంది.

బుండి చిత్రరీతిలో మొత్తంమీద, రాజపుత్రశైలికి వినూతనత్వాన్ని కలుగజేయటానికి అన్నట్లు దక్కని చిత్రరీతీ, మేవార్ చిత్రరీతి, మొగలాయీ చిత్రరీతీ కొంతకొంతపాళ్ళల్లో మిళితంచేసి గంగాయమునాసరస్వతి సంగమంవలె పునీతత్వాన్ని కలుగజేశారు చిత్రకారులు. నిజంగా వారు ధన్యులు!

(ఇందులో కొన్ని చారిత్రక అంశాలు లలితకళావారి ప్రచురణలనుంచి అనుగుణంగా తీసికొనబడినవి.)

అంబికానుగ్రహం

: x :

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

అంబిక వాగీశ్వరి. ఆమె అనుగ్రహ మున్నవారు వశ్యవాక్కు సులభంగా సిద్ధిస్తుంది.

రూపం తవస్సురీతచంద్రమరీచి గౌర
మాలోక్యతే శిశిరవాగధిదైవతం యైః
నిస్సీమ సూక్తి రచనామృత నిర్భరిణ్య
స్తస్యాః ప్రకామమధురాః ప్రసరంతివాచః.

మహాకవులకు ఏకాలంలోనూ ఎనలేని గౌరవం ఉంటున్నది. దేశంలో ముప్పదిమూడుకోట్ల మంది జనం ఉన్నా ఇంతమందిలోనూ ఏ ఒక్కడంటె ఒక్కడే మహాకవి అవుతాడు. ఆ అదృష్టము కలుగడం ఆమె అనుగ్రహం. ఐతే ఒక్కొక్కకాలంలోనూ, అందరిచేతా మహాకవి అని అనిపించుకొన్నవాడు కాళిదాసు ఒక్కడే. ఆ మహాకవి నామధేయమే అతని అంబికా చరణదాసత్వాన్ని తెలుపుతున్నది.

కాళిదాసు రఘువంశ మనే కావ్యాన్ని వ్రాసినాడు. రఘువుకు ముందు దిలీపుడనే మహారాజు ఉండేవాడు. రఘువంశకథ ఈయనతోనే ప్రారంభమవుతుంది. దిలీపుడు, రఘువు, అజుడు, దశరథుడు, శ్రీరాముడు, కుశుడు, కుశుని పిదప వచ్చిన మహారాజుల చరిత్ర రఘువంశకావ్యంలో వ్రాయబడింది.

శ్రీరామచంద్రమూర్తి వైకుంఠానికి వెళ్ళిపోగానే జనమంతా ఆయన వియోగం భరించలేక సరయూనదిలో దిగిపోయారట. కుశునికి ఎక్కడలేని విరక్తి కల్గింది. అందుచేత ఆయన అయోధ్యను విడిచి, కుశావతి అనే పట్టణాన్ని నిర్మించి అక్కడ రాజ్యం చేస్తూవచ్చినాడు. కాని తన పెద్దలు ఇంతకాలం ఉండిన అయోధ్యా నగరపు — అధిష్ఠాన దేవతను మాత్రం మరచిపోక, కుశావతిలో మంత్రపూర్వకంగా ఆరాధిస్తూ వచ్చేవాడు. ఒకరోజు అంతఃపురంలో కుశమహారాజు నిద్రిస్తున్నాడు. అయోధ్యానగర అధిష్ఠాన దేవత మహారాజు పర్యంకమునకు ప్రక్కగా నిలబడి అతనికి దర్శనమిచ్చింది. కుశుడు హఠాత్తుగా లేచికూరుచుని ఈవిధంగా అంటాడు:

కా త్వం శుభే కస్య పరిగ్రహోవా
కిం వా మదభ్యాగమకారణం తే
ఆచక్ష్వ మత్వా వశినాం రఘూణాం
మనః పరస్త్రీవిముఖప్రవృత్తి.

''సర్వోత్తమగుణాలుగా కనపడుతున్నావు. నీ పేరేమి? ఎవని భార్యవు? రఘువంశములో పుట్టినవారికి స్త్రీని చూచినప్పటికినీ ఎంతటి ఏకాంతకాలమైనా మనశ్చలనం ఉండదుకదా! నీ వెందు కిక్కడకు వచ్చినావు? భయంలేక నిస్సందేహంగా బదులు చెప్పు.''

అపుడు అంబిక ఆతనిని చూచి బదులు చెప్పుతున్నది.

చిత్రద్విపాః పద్మవనావతీర్ణాః
కరేణుభి ర్దత్తమృణాళభంగాః
నఖాంకుశాఘాతవిభిన్నకుంభాః
సంరబ్ధసింహప్రహృతం వహంతి.

''కుశమహారాజా! నీవు అయోధ్యను వదలడం న్యాయంకాదు. నీపెద్దలుండిన నగరమది. అక్కడికి నీవు మరల తిరిగి రావాలి. నేను అయోధ్యాధిష్ఠాన దేవతను. నీవు వదలినదే అయోధ్య పాడుపడినది. మహోన్నత సౌధములతో, జనంతో ఒకప్పుడు కలకలలాడుతూ ఉండిన నగరము నిర్జనమై ఇపుడు బూజుపట్టినది. సౌధప్రాంగణములలో ప్రాత చిత్తరువులు వ్రాసినట్లు

యున్నవి. రెండు ఏనుగులు (ఆడమగజంట) ఒక తామరకొలనులో దిగియున్నట్లు వ్రాయబడిన చిత్తరువులో ఆడఏనుగు తామరతూడులను తన తొండముతో పెరికి మగఏనుగుపై తన ప్రేమను తెలుపుటకు వేయుచున్నది. అయోధ్యలో చిత్తరువులలో ఏనుగు లున్నవేకాని, నిజానికి లేకుండా పోయినవి.''

జనం నగరాన్ని విడిచి వెళ్ళితే, నగరం కళావిహీనకాక మరేమవుతుంది? అయోధ్యను నిర్జనంచేసి నీవు వెళ్ళటం బాగుకాదని కుశునికి అంబిక చెప్పగనే, తిరుగా కుశమహారాజు అయోధ్యకు వెళ్ళిపోయినాడట. అమెను ఆరాధిస్తూ వచ్చినందువల్ల అతనికి ఆమె దర్శనభాగ్యం అబ్బినది.

ఆచార్యులవారు ఎన్నో స్తోత్రగ్రంథాలను వ్రాసినారు. సౌందర్యలహరి, శివానందలహరి, భజగోవిందము, హరిమీడేస్తుతి, ప్రబోధసుధాకరము ఇత్యాదు లెన్నో వ్రాశారు. 'హరిమీడే' యున్న పదానికి 'హరిని నేను స్తుతిస్తున్నాను' అని అర్థం. ప్రబోధసుధాకర మనగా అజ్ఞానమును నివృత్తి చేసి జ్ఞానమును కల్గించునది అని అర్థము.

చేత శ్చంచలతాం విహాయ పురతః
సంధాయ కోటిద్వయం
తత్రైకత్ర నివేశయ సర్వవిషయా
నన్యత్ర చ శ్రీపతిం
విశ్రాంతి ర్హితమ ప్యహో క్వను తయో
ర్మధ్యే తదాలోచ్యతాం
యుక్త్యా వానుభవేన యత్ర పరమా
నందశ్చ తత్సేవ్యతామ్.

అనునది ప్రబోధసుధాకరములోనిది.

''ఓ మనసా! త్రాసుముల్లు పరిభ్రమించే విధంగా నీవు పరిభ్రమిస్తున్నావు. ఒక్కక్షణం నీ భ్రమణాన్ని ఆపి, నిలిచి యోచించిచూడు. నీ ఆశలనన్నిటినీ ప్రోగుచేసి త్రాసులో ఒకపంక పడవేయి. మరొకపంక శ్రీపతిని నిలుపుము. తులాభారం చేయి. ఏది విశేషమో నీకు అర్థం అవుతుంది. ఆశలన్నిటినీ ఒక్కచోట చేర్చి, ఇది వద్దు, ఇదీవద్దు అని ఒక్కటొక్కటే వదలివావంటే అదే మోక్షానికి మార్గం. మనస్సును ఏకాగ్రంచేసి, భక్తిచేసే చూడు. నీకు మోక్షం కరతలామలకం.''

మనమందరమూ సన్మార్గంలో ఉంటే అంబికానుగ్రహం తక్షణమే కల్గుతుంది. భక్తిని అభివృద్ధిచేసుకొంటూ ఏకార్యం చేస్తున్నా ఈశ్వర స్మరణ చేయుడం కర్తవ్యం.

—వి శా ఖ

అవస్థా చిత్రణ శిల్పం

(6 వ పేజీ తరువాయి)

గన్వామి? కిం శృణోమి? కిం పశ్యామి? కిమాలపామి? కిం కథయామి? కోస్య ప్రతీకారః?''—ఇట్లు వేలు ప్రశ్నలామెను పెన్నాడుతున్నవి. ఆమె యునికినే వెక్కిరించుచున్నవి. ఆ నొక్కిత్త మేడ యెక్కినది. సఖీజనమును విసర్జించినది. పరిజన ప్రవేశమును ద్వారమునందే అరికట్టినది. సర్వవ్యాపారములను కట్టిపెట్టినది. ఒంటరిగా సౌరభగండ్లకు కను లప్పగించి కూర్చుండినది. దిగంతములనుండి వచ్చెడి గాలిని, వన కుసుమ సౌరభమును, శకుని ధ్వనిని అతని వార్తకే యడుగుచుండును. అతనికొరకు తపఃపరిక్లేశమైన పాండగోరును. అతడు పరిగ్రహించినదువలన ముని వేషమునకు గ్రామ్యతాదోషము పోయినట్లు, తదాసుద్భవభవనయౌవనమునకు చారుత్వము సంభవించినట్లు, తత్ప్రవణ సంపర్కమున పారిజాత కుసుమమునకు మనోహరత్వము వచ్చినట్లు అధ్యారోపముగ భావించుకొనును. తాను ప్రియునికి దూతస్యమైనను సూర్యునికి పద్మిని, చంద్రునికి సాగరవేల, మేఘునికి మయూరివలె ''తన్మైవాభిముఖి''యై యున్నది. అట్లు ప్రియమైకతాన భావనావ్యగ్రమైన మహాశ్వేత మనోవస్థ నతివ్యాప్త నిపుణముగా చిత్రించి నాడు జాణకవి బాణభట్టు సుటులో అత్యుక్తి యేమున్నది? అదుపరి పుండరీకుని ప్రణయసందేశమును కామె పొందిన కౌతుకత్వరలు, కపింజలుడువచ్చి పుండరీకుని దుస్థితిగూర్చి చెప్పగా ఆమె పొందిన యార్తి, సిగతిజేపుడై పడియున్న ప్రియుని జూచి యామె విలపించిన తీరు, మొలక లెత్తుచున్నట్లు ప్రలపించిన తీరు, జలయంత్రములవలె కార్చిన కన్నీరు మరి అనంతర కథను విన మనస్కరించని విధమున వర్ణితమునైనవి. అంత సూర్యాస్తమయనిమిత్తమును ''శతత మహాశ్వేతా వృత్తాంతోపజాత శోక ఇవ సముత్సృష్ట దివసవ్యాపారో రవిరపి భగవానధోముఖతా మయాసీత్'' అని చమత్కరించి నాడుకవి. అంతేకాదు శిల్పదర్శనమును సింహావలోకన హేవాకముగల యతడు తత్కథాశ్రోతయగు చంద్రాపీడు నొక నిమిత్తమును చేసికొని సహృదయత గురించి మన కొక చక్కని పాఠము చెప్పినాడు. అసలు చంద్రాపీడు డెవడు? మనఃకారకుడగు చంద్రుని యవతారము. అంతవరకు ఏకప్రస్తుతిగా వచ్చు ఆ కథ వాకొట్టుటకు నెడమిచ్చు కదేకదీక్షగా వినుచుండిన చంద్రాపీడుడు మరి భరించలేక మహాశ్వేతతో నిట్లని నాడు: ''సాహసమ్మడ నగు నావలన మరల నీవు దుఃఖమును పొందితివి. ఈ కథ యిక చాలును తెమ్ము. నేను వినుట కశక్తుడనైతిని. పూర్వజ్ఞ దుఃఖగాథలుగడచిపోయినవైనప్పటికి మరల చెప్పబడునప్పుడు అనుభవముతో సమానముగా ఆవేదన కలిగించును. ఇది కర్మసాక్షియు, మనఃకారకుడు నైన సూర్యచంద్రులలో స్ఫురించిన అనుభూతి, అనుకంప. ఆమె చెలికత్తె తరళిక వరేసరి ''దుఃఖ సబ్రహ్మచారిణీ''యై పోయిన దట! వెన్నవంటి హృదయము, నేయివంటి కవిత నేర్పును గల మహాకవికి జోహారు!

మహాశ్వేత శైశవావస్థను, యౌవనావస్థను మనోహరముగా వర్ణించినాడు:

''పిత్రాభవనే బాలతయా కలమధురప్రలాపినీ వీణేవ గంధర్వాణా మంకాదంకం సంచరంతీ అవిదితస్నేహ శోకాయాస మనోహరం శైశవ మతివాహితవతి, క్రమేణ చ కృతం.....వపుషి వసంత ఇవ మధుమాసేన, మధుమాస ఇవ నవపల్లవేన, నవపల్లవ ఇవ కుసుమేన, కుసుమ ఇవ మధుకరేణ, మధుకర ఇవ మదవేన నవయౌవనేన పదమ్.''

ఆమె 'కలమధురప్రలాపిని' కావుటచే మహామానము. సంగీతశాస్త్రమునందెల్ల సనాతనప్రతిష్ఠకము, శ్రేష్ఠమైనది వీణ. అనలాగీతవిద్యా 'మహతీయ స్త్రీ' నియమాలమైనది నిలచిన జాతి గంధర్వజాతి. పర్యాయముగ సంగీతమునకు గాంధర్వమని పేరు గలదు. మహాశ్వేత గంధర్వబాలిక. గంధర్వ లనగా వీణావాదనానురక్తులు. అంక పీఠిక వీణ కొక స్థానము. బంధుమిత్రుల యొడ్లకు వెళ్ళునపుడు వారి పిల్లలను అందరు ముద్దులు మూటగట్టు చిట్టిపావలనాప్యాయముగా తొడపై కూర్చుండబెట్టుకొని ముద్దులాడుదురు. ''వీణేవ అంకాదంకం సంచరంతీ'' అనుటలో వింతయర్థ మిమిడియున్నది. ఆ శైశవ మవిదిత స్నేహ శోకాయాస మనోహరమనుట యథార్థ కథనము. అంతేకాదు, దానిని తరుముకొని వచ్చు యౌవనమున ఆ భావములెల్ల సువిదితము లగుననుట వ్యంగ్యము. మహాశ్వేత జీవితమున నిట్లే యైనది. నామె యౌవన వికాసక్రమసంపుమ్మీలనమున కవి యూడినవి నాలుగుమాటలేగాని బోలెడు భావమాధుర్యము గలవి. ఆ అల్పాక్షర సంయోజనమునందును ఆ క్రమము సరస్వతీ వీణావాదన స్వరారోహావక్రియవలె భాసించినది. వసంతమునంది వసంతసేనలు, లక్షమంది లకుములు లాస్యవిలాసములు సలిపి వెలయించి ట్లున్నది. ఆమె వీటలాడినను 'నవయౌవనయే.'

మరియెంత అందగాడోగాని యతడు, తన్నొకసరి చూచినంత అమాంతము మహాశ్వేత మనస్సులో మన్మథుని మేలుకొలిపినాడు. మహాశ్వేత అతనిని సమీపించి ''భగవాన్! సకల త్రిభువన దర్శనాభిరామా యాస్తనాకృతే లహస్యాః సదృశో యమలంకారః......వ్రజతు సఫలతాం జన్మ పారిజాతస్య'' అని అతని కర్ణావతంసమైన పారిజాత మంజరిని ప్రశంసించినది. ఆ ప్రశంసయొక చిమ్మన గ్రోవి మాత్రము. అందులో నున్నదామె మధురాశయ రసమే. నరసుడు, ఇంగితజ్ఞుడునైన పుండరీకు డామె వాంఛనును గమనించినాడు. అలస్యమేలందుల కని ''అయి కుతూహలిని! కి మనేన ప్రణ్డరియాసేన? యది రుచిత మరభి పరిమలా గృహ్యతామియ'' మ్మని తన తొడగడించిన ట్లా మంజరి నామె కర్ణభూషగా చేసినాడు. ఆమెకు పులకోద్గమమైనది. అయ్య చేతినుండి అక్షమాల జారిపడినది—జపతపాలకు 'స్వస్తి'యే మనూ అన్నట్లు. అట్లేయైనది. ఆ యింతా ఆమెదానిని గ్రహించి స్వీయ కంఠాభరణము చేసికొన్నది. హఠాత్తుగా తల్లి కడనుండి కబురువచ్చి ఆమె వెళ్ళవలసి వచ్చినది. పుండరీకునకు ధైర్యస్ఖలనమైనది. అది చూచి ప్రక్కనున్న మిత్రుడు కపింజలుడు ''ఇది క్షుద్రజన క్షుణ్ణమార్గము, నీవంటి వానికి తగదుసుమా!'' అని హెచ్చరించుచు, గర్జించుచు, అక్కడ పుండరీకు డొక చక్కని అభినయము చేసినాడు. అది కపింజలునకు కోపమునిపించనేను కాని యామెకే? తన కోపరి తాపమునిపించ వలెను. తెచ్చిపెట్టుకొన్న కోపముతో కంఠముగా ''ఇంతి!'' అని పిలిచినాడు. పిదప ''నా అక్ష మాల అక్కడపెట్టి మరీ కదులు'' అని హెచ్చరిక చేసినాడు. అప్పుడు మొగమెట్లు పెట్టినాడని! ''ప్రయత్న విరచిత భీషణ భ్రుకుటి భూషణ'' ముగ. కాని అది సత్యభావమ కోపముచే ''చుంబనాభిలాష స్ఫురితాధరము''పై నది. ఇట్లు చరవిరపరంపరగా అవస్థపై నవస్థను కల్పించి అందు పాల్గొను పాత్రలను చైతన్య పరిపుష్టిముగా ఆ యవస్థలను సజీవ సన్నివేశములుగా మలచినాడు మహాకవి.

అంత నవనీత దేహుడైన పుండరీకునకొని మారఘాతము సోకిన ఆ యవస్థ యెట్లుండునో చెప్పవలయునా? ''అద్యమి వాద్యస్య పూర్వమివాపరిచితమివ జన్మాంతర మివోపగతం రూపాంతరేణేవ పరిణతం ఆవిష్టమివ మహాభూతాధిష్ఠిత మివ గ్రహగ్రహీత మివోన్మత్తమివ ఛలితమివ అంధమివ బధిరమివ మూకమివ విలాసమయు మివ మదనమయు మివ పర్యాయత్తచిత్తస్మృతిం, పరాంకోటి మధిరూఢం మన్మథావేశస్య, అనభిజ్ఞేయ పూర్వాకారం''— పాపమిది అతని అవస్థ. మన్మథానే శరాంకోటి నధిరోహించిన అతని బహిరంతఃస్థితులు రెండును ఒక్కమారే సువ్యక్తములైనవి. అలంకారికుల మధ్య మన్మథావస్థలు పదియా, పండ్రెండాయని తర్జన భర్జనలు జరిగినవి. కాని ఆ విషయమై నానావస్థలు పడిన మహానుభావు డితడు. మహాశ్వేతను చూచుటయేమి దృఢమన్సంగ సంకల్పద్వవస్థల, అంకురిత పల్లవిత కోరకిత స్థితులనుభవించుటకు వచ్చుటేమి, ఆమె వెడలుటేమి, యూతనికి శివమెత్తుటయేమి—అన్నియు నొక్కపెట్టున పద్యోగప్పుముచే జరిగిపోయినవి. అనంతర విరహావస్థా చిత్రణమున పైసింకను జోకెందుకు పురాణమున్నది. ఈ ఉదాత్త గద్యశకలం వాక్యాసాంతవిన్యాసముము. ఇందలి శైలీ లాలిత్యము గమనింప దగినది. అవిలంబిత ప్రతితో సంగతులు వేసి, ద్రుతగతితో మద్దెలను వాయించి వాయించి విరవవేయు ముక్తాయింపు రేఖవంటి దిది. ఇట్లొనకవిన్యయమును వివిధ భావకావలంకమ్ముగ వర్ణించి వర్ణించి తదుత్కర్ష, తన కౌశల ప్రకర్ష తారస్థాయి నందునట్లు చివర ముక్తాయించుట బాణుని పరిపాటి.

మూర్తీభవద్భట్టబాణ మధుర భావనయామె. కాదంబరి కావ్య రసాంతఃకరణ యామె. మనఃకారకుడగు చంద్రుని (చంద్రాపీడుని మనస్సేమె.) 'వమలిఖములోనే రాయుచున్న' విన్నట్లు ప్రియుడగు చంద్రాపీడుని సన్నిధిలోనే పెరిగినాలయ్యే పోయినదికాను.—పాపకాలముగా విరహావేదన పడుట కామెకు సౌకర్యము లభించెను. అట్లే పడుచున్నది. ఆస్థితిలో నామెను చూచిన వారి కామె విరహసుఖ మనుభవించుచున్నట్లనిపించును గాని వేదనపడుచున్నట్లనిపించదు. మన్మథాగ్ని పుటపాక ప్రతికాశమై ఆమె నోయుగమెంత కృశాంగిగ ప్రకాశమాన శోభాయమానమగుచున్నది! అని యనిపించును. ఆమెను చూచి చంద్రాపీడు డేమనుకొన్నాడు మరి: ''అతిదుర్లభం మే హృదయమద్యాపి న శక్నోతి, భవతు పుష్పాసుభవే దేనాం నిపుణాలాపేన'' అని గదా యనుకొన్నాడు. ఉయితే ఉన్నమాట యనుకోవలెను గదా. పాప మామె విజయుగనే వాల బాధపడుచున్నది. ఆమె విరహావస్థా చిత్రణమున బాణుడొక చమత్కారమును చేసినాడు. అదేమన యొట్లుమకొన్నచంద్రాపీడుడే తన సహజసహృదయత్వ ముట్టిపడ పైకట్టనివాడామెతో: ''దేవి! జానామి కామరతం నిమిత్తకృత్య ప్రవృత్తోయ మనిరళ సంతాప తీవ్రోవ్యాధిః మతను! సత్యం న తథాత్వామేష వ్యథయతి యథాస్మాన్. ఇచ్ఛామి దేహదానేనాపిస్వస్థాం తభవతీంకర్తు'' మ్మని. ఇందుచివరి వాక్యాభిప్రాయము చిత్తగింపుడు. దేహదానము చేసియైన అమెను స్వస్థురాలిగా చేయగోరుచున్నాడట చంద్రాపీడుడు. దొడ్డ సహృదయుడు! ఏమి జీవకారుణ్య స్వభావము! ఆ దానము వంగతి చూడుడు. ఆ కులీ పూర్వమైనది. చిత్రగుప్తుని చిట్టాలో దీని దేమిఫలము వ్రాసి పెట్టియున్నదో గాని షోడశమహాదానముల పట్టిక నతిశయించిపోయిన దిది. తాను మనఃకారకుడు గనుక మాట వరుస కన్నాడేగాని చంద్రాపీడున కా దానము వలన అదనపు ఫలమేమియు సంక్రమించదు. అది ఉభయ తారక వ్రతమునకు సంబంధించినది. ఒకరి కిచ్చినందువల్ల తనకే తూనందము గలుగు మహాదాన మిదొక్కటే. అక్కడి కది చెల్లు. అమాట వరుసలో వింత చమత్కార మిమిడి యున్నది. ఆ విరహమున కదియే విరుగుడు. ఆ స్థితికదే ప్రతీకారము. ఆ వ్యాధికదే చికిత్స. ఈ చమత్కారము నిక్కడ ఉపక్షేపించుటలో బాణుడు సాధించిన దేమనగా ఆ అవస్థా స్వభావ తీవ్రత కతిపయా

స్థిరపరుపు సహితంవార్తుచుండా దివసములకుటరిపదినది

కాదంబరి పరిస్థితి యిప్పటి పరి యుద్దెన్న మహి యొక్క వివాహ మెన్నవలసి యున్నది. గంధర్వ నగరమున చంద్రాపీడునితో అనుభవయుక్తక వసంతకుసుమాకరంబున, పూర్ణచంద్రోదయముగ్గు సిద్ధమకరధ్వజముగ సాగిపోవుచుండగా చంద్రాపీడుడు తన రాజధానికి వెళ్ళిపోవలసి వచ్చినది. కతిపయ దినములు గడచెను. సన్నిధిలోనే విరహ సన్నిపాతమున పడిన కాదంబరి మరి ఆయెడబాటును తట్టుకొనగలదా? ఒక కమ్మని ప్రణయ సందేశమును పంపినది. అందామె మనోవస్థ ఎంత స్నిగ్ధప్రకృతి చిక్కదనముగ చిత్రించినదో చిత్తగింపుడు. ఎత్తుగడలోనే ''ఏమని సందేశము పంపుదును?'' అని సందేహము ప్రకటించినది, తదుపరి —

''నాకు నీవు అతి ప్రియుడవని యందునా? అది పునరుక్తి దోషమగును. పోని నీకు నేను ప్రియాత్మనందునా అది అడప్రశ్న. నీయందలి నాయనురాగము శ్లేష్మపరి ఘ్యుండునా అది వేశ్యాలాపము. నీవులేకున్న నేను బ్రతుకలేనందునా అది అనుభవవిరోధమగును. నన్ను మన్మథుడు పరితపింపజేయుచుండునా అది ఆత్మదోషోపాలంభమగును. నేను మన్మథుడు నీకు వ్రాసి యిచ్చితి 'పూసికత్తె' నందునా అది ఉపసర్పణోపాయమగును. నన్ను నీవు బలాత్కారముగా హరించితివందునా అది బంధకీదార్ష్ట్యమగును. పోనీ తప్పయముగా రావలె ఇదుటుదేరీ వత్తువందునా అది స్త్రీచాపలమగును. వెంటనే రావలసివదని యతం లవా అది సౌభాగ్య గర్వమగును. ఈ విరహవేదనుకాలు అనుభవింప యుందునా అది నిర్భక్తి నివేదన లాఘవమగును. ప్రత్యాఖ్యాన శంకచే సందేశము పంపకుందునా యనుకొందనన్న అది అబుద్ధిబోధమగును. అనపేక్షితవయ సేవకునిగా యని దారుణముగ దుఃఖించుచున్న దాన నందునా అది అతిప్రణయిత యగును. పోని నా మరణమువలన నీయెడ నాకెంత ప్రీతి యున్నదియు తెలిసికొనగలవందునా అది అసంభావ్యమే యగును''—ఇదీ ఆమె సందేశము.

సందేశము పంపినది సహృదయు పరమోదారహృదయుడు చంద్రాపీడునకు. అతడుత్తమ కోవిదుడు. మహామేధావి. అందుచే అతనికి, అందును ప్రియతమునిగా పంపిన సందేశమునందు అక్షరవిన్యాసమునకు అనుసరించియైనట్టి ఆకుమందవలెను అది తాత్కాలిక తదనుబంధ సందర్భమునకు తగినట్లుండవలెను. మహాభిజాత్య సంపన్న, ఉత్తమ ప్రణయినియు నగు కాదంబరి యొక్క ఆత్మగౌరవమునకు, ఔచిత్యమునకు తగినట్లుండవలెను. అట్లే యున్నది. ప్రతివాక్యమునందును ప్రత్యేకముగ ప్రస్ఫుటమైన అభిప్రాయము ఉన్నదను సంబంధగతమైన అభిప్రాయ సాకల్యముతో ఏకవాక్యత గలిగియున్నది. అనటలకు ''అలవి యలవి అవియల గాహల నందిం చిన విధమున'' చిన్న చిన్న వాక్యములచే నొక మహాభిప్రాయ స్వభావమును తెప్పార్చి తుటమై యున్నది. అప్పటి కప్పుడే విడిపోగు చంద్రాపీడుని సహవాసము చేసియుండుటచే కాదంబరి పట్టి ముద్దరాలుకాదు. మానసికముగా ఎదిగినది. ప్రౌఢత్వపు పొలిమేరల నడుగిడినది. సౌష్ఠవ ప్రాంగి వార్ధక్యమున మామ్మైన ఛాయ మనః ప్రవస్థానము.

కాదంబరి సందేశములోని పరమవాక్యమే బాణభట్టారకుని రచనకును భరతవాక్యముగు చిత్రము. అంతటితో అతడు సర్వసన్మైపోయెను యండున్న అతని కావ్యము సహృదయ హృదయముల్లై యున్నది. తండ్రికొడుకులాయే రారారసంపన్నము యున్నది.



ది వర్మా ఫార్మసీ ప్రైవేట్ లి. పూనా-2
6113 TEL

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయం మాత్రలు
నరములకుపటుత్వము, బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మీవిలాసరసము
క్షయ, శ్వాసకాసలు, ఉబ్బసము పోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
ఆలమూరుపోస్టు • తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాద్ బ్రాంచి 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్
సికింద్రాబాద్ బ్రాంచి 2317, హిమ్మత్‌నగర్ కోట్.

నిన్నా - నేడూ



మార్కాపురం పలక గనులు

బిరబిరా నెలకొంటున్న మరలు

వ్యవసాయం ఎంతగొప్పదైనా పరిశ్రమలు లేనిదే విస్తరించినప్పటికీ ఈ ప్రాంతం బాగు పడదు. ఈ విషయం [illegible] ఆర్థికాభివృద్ధి సంఘం 1949 లోనే సూచించింది.

“[illegible] అవాయం” సిద్ధాంతం అధి [illegible] కనబడుతున్నా, [illegible] పెరుగుతు [illegible]

మరి ప్రత్తిద్వారానే సర్జికల్ కాటన్—వైద్యంలో ఉపయోగించేదానిని—తయారుచేసే కర్మాగారం కూడా ఏర్పడితే మరింత బాగుండును. అందుకు తగిన గిరాకీ కూడా చాలా వున్నదంటున్నారు.

ఏమైనా ప్రస్తుతం ఇక్కడ నూలుమిల్లులు చాలానే వెలసినవి.

అలాంటివే ఆదోని కాటన్‌మిల్సు, ఆదోని స్పిన్నింగ్ అండ్ వీవింగ్‌మిల్సు, బకింగ్‌హాం అండ్ కర్నాటిక్ కంపెనీ నంద్యాల వద్దైలా పత్తిమీద ఆధారపడిన మిల్లులు బాగా పనిచేస్తున్నవి.

మరి తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్నూలులో వనస్పతి తయారు చేస్తున్నది. నూనె పరిశుద్ధం చేస్తున్నది. అందులో అనుషంగికంగా బట్టలసబ్బు కూడా ఇక్కడతయారు చేస్తున్నారు.

ఆదోని జిన్నింగ్ అండ్ ఆయిల్‌మిల్సు, అలీవీచ ద్ తోఫెందాస్ ఆయిల్‌మిల్సు ఆదవేనిలో ఈ వేరుసెనగపై ఆధారపడిన నూనె కర్మాగారాలుగా వెలకొనివున్నవి.

మరి పత్తిగింజలనూనె వర్తైరాలతో చాలా పరిశ్రమలు వెలకొనే అవకాశం ఉన్నది. ఇప్పుడు ఆదోని కాటన్‌సీడ్ ఇండస్ట్రీస్ అనే సంస్థ ఆదవేనిలో పాదుకొన్నది.

ఆదవేనిలోనే మరొక ఎరువుల ఫ్యాక్టరీ కూడా నెలకొని పనిచేస్తున్నది.

మరి విరివిగా సున్నపురాయి దొరుకుతుండడం మూలంగా బేతంచర్లదావున ఏర్పడిన పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (సిమెంట్‌నగర్) ఏర్పడి పనిచేస్తున్నది.

ప్రక్కనే కావలసినంత “లైమ్‌స్టోన్” దొరుకుతుంది. అక్కడినుంచి ఫ్యాక్టరీలోనికే ఆ రాయి వచ్చినట్టు విద్యుత్యంత్రాలపై ఏర్పాట్లు చేశారు.

ఇందులో రోజుకు—అంటే 24 గంటలకు 200, టన్నుల ప్రకారం సిమెంటు ఉత్పత్తి చేస్తున్నారు.

నిపుణులైతేనేమి, గుమాస్తాలైతేనేమి, మామూలు కార్మికులైతేనేమి మొత్తం ఇక్కడ 427 మంది పనిచేస్తున్నారు.

మార్కాపురం ఫ్యాక్టరీలో పలకలు నునుపుచేస్తున్న దృశ్యం

మొక్కలకే ఉన్న ఆశంతా” అన్నది ఆ “బోర్డు” వారు చెప్పినమాట.

అందులో అలాంటి పరిశ్రమలకు బాగా అవకాశంవున్న కర్నూలుజిల్లాకు ఈ మాట పూర్తిగా వర్తిస్తుంది. అనేక పరిశ్రమలకు కావలసిన ముడిసరుకు దొరికే తావిది.

హైదరాబాదులోని “చిన్నపరిశ్రమల సహాయక సంస్థ” వారు ఈ జిల్లాలో ఇప్పుడున్న పరిశ్రమలనుగూర్చి, కొత్తపరిశ్రమల కుండే అవకాశాలనుగూర్చి విచారణ జరిపించారు. ఉన్న వానినిగూర్చి వివరాలివ్వడమేకాక, కొత్తవానిని గూర్చి చాలా సూచనలు చేశారు.

అ వెంతైనా గమనార్హములైనవి. వాని నిర్మాణానికై కొత్తప్రయత్నాలుకూడా జరుగుతున్నవంటే సంతోషించవలసిన విషయ మది.

ఇక్కడ ఇనుపచూరు, సుద్దమన్ను, వనుపు ముద్ద, స్టీటైట్, బెరైట్స్, సున్నపురాయి, పలకరాయి మొదలైన ఖనిజాలు పుష్కలంగా దొరుకుతాయి. 1961 లో పై చెప్పినవన్నీ 1,05,726 టన్నులు ఎగుమతి అయినవని వాణిజ్య పరిశ్రమలశాఖవారు తెలియజేస్తున్నారు.

ఇప్పటికే పనిచేస్తున్న పెద్ద పరిశ్రమలు కొన్ని ఈ ప్రాంతానికి పెద్ద ఆదరువుగా నున్నవి.

ప్రధానంగా ఈ ప్రాంతంలో ప్రత్తి, వేరుసెనగ పండుతున్నవి. గనుక అందుకు సంబంధించినవి చాలానే వెలసినవి.

ఆదవేనిలోని రాయలసీమ మిల్సు చాలా పెద్దది. కోటిరూపాయల పెట్టుబడితో ఏర్పడిన కంపెనీ ఇది. వసూలైన వాటాధనం 29,78,400. తొలుత 12 వేల కదుర్లతో 1950 లో ఉత్పత్తి ఆరంభించారు. ఆరంభంలో 7,696 కదుళ్ళు పనిచేసేవి. ఇప్పటి కదుళ్ళ సంఖ్య 21,200. 1962 లో 15% డివిడెండ్లు కూడా పంచిపెట్టారు.

ఇంకో 4,800 కదుళ్ళు పనిచేసే ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు.

20, 26 నెంబరునూలు ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నారు. కొంత ఎగుమతి కూడా అవుతున్నది. దరిదాపులలో ప్రత్తిపంట అధికం కనుక చాలా అనుకూలంగా ఇలాంటి నూలుమిల్లులు ఇక్కడ ఏర్పడి పనిచేసే అవకాశం బాగాఉన్నది.

ఇందువుమూలంగానే ఈ పట్నంలో తర్వాత తర్వాత వరుసగా నూలుమిల్లులు ఆరంభమైనవి.



బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో రవాణాకు సిద్ధంగావున్న నాపరాయి

కర్నూలు జనజీవనం-4

ఒక కోటి పెట్టుబడితో ఆరంభమైన ఈ సంస్థ రెండుకోట్ల పెట్టుబడితో ఇప్పుడు నిర్మితమయింది. రోజుకు 300 టన్నులు ఉత్పత్తి చేయాలని చూస్తున్నారు. అయిదారు నెలల్లో ఈ విస్తరణ పూర్తికావచ్చునంటున్నారు.

ఏ యిబ్బందినా రింగ్‌గోలలూ, ఎటువంటివినా భూతీ, ఏటువంటివైనా యంత్రాలూ చెక్కిచెక్కా నమూనాలుగాకనులవిందుచేస్తూ నడుస్తున్న పరిశ్రమ ఇది.

ఇంకి కావలసిన ముడిసరుకులో నూటికి 96 వంతులు ప్రక్కనే చిక్కుతుంది. జిప్సం లాంటి నూటికి రెండువంతుల దిగుమతి నది కోయంబత్తూరునుంచి తెప్పించుకుంటున్నారు. బొగ్గు సింగరేణినుండి, కొంత బెంగాలునుంచి తెప్పించుకుంటున్నారు.

చక్కని కాలనీమొట్టా మొలకెత్తింది. కానీ ఇంకా చాలమంది కార్మికులకుమాత్రం ఇంకా కొన్ని పాకలూ అవే నివాసాలుగా నున్నవి. కార్మికులకోసం ఒక ప్రాథమిక పాఠశాలా, ఒక ఆసుపత్రీ వున్నవి. బేతంచర్లకు హైస్కూలు విద్యార్థులను వాన్లలో గొనిపోయే ఏర్పాటు చేశారు.

ఇది త్వరత్వరగా విరివిచెందగల సంస్థగా నున్నది.

ఇక చిన్నపరిశ్రమలు చాలానే వున్నవి. ఈ జిల్లాలో 114 ప్రత్తి జిన్నింగ్, వేరుసెనగ షెల్లింగ్ మిల్లు లున్నవి.

మరో 44 వేరుసెనగ నూనెమిల్లు లున్నవి. వీనిలో తయారయ్యే నూనెలో కొంత వనస్పతి ఉత్పత్తికై కర్నూలులోనే వాడకం అవుతున్నవి. మిగతాది ఎగుమతి అవుతున్నది. చెక్కను పశువుల మేతగా ఉపయోగిస్తున్నారు. మరో రెండు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్ట్ కర్మాగారాలూ ఉన్నవి.

91 పిండిమరలూ, ఆరుదాకా బట్టలసబ్బు తయారుచేసే ఫ్యాక్టరీలూ ఉన్నవి. 16 కలపను కోసే మిల్లు లున్నవి.

మరి మార్కాపురంలోనున్న పలకల ఫ్యాక్టరీలు మరొక పెద్ద—చిన్నపరిశ్రమగాపేర్కొన వచ్చును.

మార్కాపురంలో 18 వ్రాసుకునే (స్లేట్) పలకల ఫ్యాక్టరీ లున్నవి. గనులుమాత్రం అటు



రాయలసీమ మిల్స్ — ఆదోని

నాలుగయిదు మైళ్ళలోనున్న నెల్లూరుజిల్లా ప్రాంతంలో నున్నవి. అయినా అతి చేరువగనుక ఇక్కడే ఈ పరిశ్రమ బాగా పెరిగింది.

ఫ్యాక్టరీలు విద్యుత్పరికరాలతో నడుస్తున్నవి. ఒక్కొక్కటే పలకల గనులను లీజుకు తీసుకొనడం, అక్కడినుంచి త్రవ్వి కొనిరావడం ఏర్పాటు చేసుకుంటారు.

వాటిని వేరువేరు పలకలుగా తీసి, సైజుల వారీగా కోస్తారు. చదును చేస్తారు. ఆ తర్వాత పాలిష్ చేయడం దగ్గరనుంచి యంత్రాలద్వారా చేస్తున్నారు.



పాణ్యం సిమెంటుఫ్యాక్టరీ విస్తరణకు సిద్ధంగావున్న మిషనరీ

చట్రంపటుకు దిగుమతికిందే తెక్కు. వెల్లూరుప్రాంతంనుంచి ఆ కావలసిన సిల్వర్ ఓక్‌వుడ్ కోసిన పలకలు తెప్పించుకొని వాటితో చట్రం బిగిస్తారు. బి. యస్. సుభాను అనే కంపెనీలో వివరాలు చూశాము.

నూరుమంది పనిచేస్తున్నారు. మున్నూరు మంది గనులలో పనిచేస్తారు. అలా వారందరూ పనిచేయగా రోజుకు 6,000 పలకలుతయారవుతున్న విక్కడ.

ఇలాంటి ఫ్యాక్టరీలు 14 దాకా వున్నవి. మరి కొన్ని అటు ఇటూకాని చిన్నవి.

ఇవికాక కేవలం అన్నీ చేతితోనో ఏదో ఇంటిలో తీరుబడివేళల చేసుకొనే పనిగా నడుస్తున్నవి. కార్ఖానాలు 75 దాకా వున్నవన్నారు.

ఈ వూరి జనాభా 17,000. మరి ఈ పరిశ్రమమీదనే పదివేలదాకా ఆధారపడి జీవిస్తున్నారు.

ఈ వూరికి చెరువు వున్నది. దానిక్రింద పంటా అదీ బాగున్నది. అది మిగతావారికి ఆధారం.

మరి వప్పుసుద్దా తెల్లసుద్దా పొడిచేసేమిల్లులు మూడున్నవి. కర్నూలుజిల్లాలో. బొంబాయికీ కలకత్తాకూ ఈ ఖనిజాలను ఎగుమతి చేస్తున్నారు.

ఇలా ఉన్నవికాక, ఇంకెన్నో స్థాపించే వీలున్నది. ఈ విషయంలో సర్వేలూ అవీ జరిపిన పరిశ్రమల శాఖవారు కొన్ని సూచనలూ చేశారు.

ద్రోణాచలం, బనగానపల్లి ప్రాంతంలో కాల్షియం, కార్బొనేట్, ప్లాస్టర్ పైప్సు, శానిటరీవేర్, టాల్కంపౌడర్, మొసాయిల్ టైల్సు, కార్ఖానాలు అక్కడ దొరికే ఖనిజాలపై ఆధారపడి స్థాపింప వీలున్నది.

అలాగే ద్రోణాచలం, కర్నూలు, నంద్యాల, ఆదోని తాలూకాలలో సర్జికల్ కాటన్, వూల్ కార్డింగ్, నూలు మిల్లులు స్థాపించవచ్చును.

ఆదోని, ఆలూరు, పత్తికొండ, కర్నూలు, ద్రోణాచలం, నందికొట్కూరు, కోయిలకుంట్ల, ఆళ్ళగడ్డ, నంద్యాలలకు కలిపి పశ్వాహార సమాహారం, శుద్ధిచేసిన పత్తిగింజలనూనె, వెదురుబోర్డు, గడ్డినూనె ఇత్యాదులకు చెందిన పరిశ్రమలు కొన్ని నెలకొల్పవచ్చును.

వడ్రంగం, కమ్మరం లాంటివానికి శిక్షణ కేంద్రాలు కర్నూలులో పనిచేస్తున్నవి. వీటిలో కొందరికి శిక్షణకూడా ఇస్తున్నారు. కొన్ని తయారుచేయడమూ జరుగుతున్నది.

ద్రోణాచలంలోని పింగాణి పరిశ్రమలోనూ ఒక శిక్షణ కేంద్రం ఆ వస్తువుల తయారీతో పాటూ నడుస్తున్నవి.

నంద్యాలలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పాలిటెక్నిక్ హైస్కూలు నడుపుతున్నారన్నారు.

ఇక కొన్ని గ్రామీణ పరిశ్రమ కేంద్రాలూ అవీ నడుస్తున్నవి. ఎమ్మిగనూరులోని జోళ్ళ తయారీ కేంద్రంలాంటివీ కొన్నిచోట్లనున్నవి. కుట్టుపనివీ వున్నవి.

ఇక బొంతుచాపలూ, తుంగచాపలూ ఇలాటి చిన్నవేవో వున్నవి.

త్వరలోనే ఆదవేనిలో నెలకొననున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పోత ఇనుము ఫౌండరీ లాంటివి తొమ్మిదిదాకా ఏర్పడనున్నవి.

మొత్తంమీద ఇవికాక చక్కెర ఫ్యాక్టరీలాంటివి ఏర్పడాలన్న ఆసక్తి కానవస్తున్నది. నూలుమిల్లులకూ జతనం జరుగుతున్నది.

ఇలాంటివెన్నో ఏర్పడి, ఇప్పు డున్నవానితో పాటూ పనిచేసుకొనిపోతుంటే వ్యవసాయానికీ రంగం మాంచి అండా అవ్వుగా నుండి ఆర్థికంగా ఈ జిల్లా బాగాలభివృద్ధిచెందే అవకాశం ఎంతైనా వున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికూడా బాగా పెరిగి పంపకం విరివిగా సాగితే ఇంకెన్నైనా నెలకొనే వీలున్నది.

ఇందు కాస్తే ఆలస్యం కూడా జరుగకపోవచ్చు నని ఆశించవచ్చును.

—విద్వాన్ విశ్వం

కుటుంబ నియంత్రణం

[5 వ పేజీ తరువాయి]

త్యము ఇంట్లో కూర్చోబెట్టుతుంది. కనుక వారి సంతానము ఆ పరిమితిలోనే స్థైర్యకొనాలి. సాధారణముగా మన సంసారాలలో పెద్దకొడుకు ఇంటికి పెద్ద అంటారు. ఆ కుటుంబం మంచి చెడ్డలకు అతడే బాధ్యుడంటారు. ఆ ఉద్దేశ్యము తోనే చాలామంది పెద్ద కొడుకును అందరికంటె బాగా చదివించి అభివృద్ధిలోకి తీసుకువస్తారు. మధ్యములు తండ్రి హయాములో కొంత, అన్నల హయాములో కొంత చదువుకుని పైకి వస్తారు. కనిష్ఠులు అన్న వదినెల పాలపడతారు, లేక అక్కా బావల పాల్పడతారు. పూర్వము గృహస్థులు తల్లిదండ్రులు కన్న సంతానాన్ని తీసుకువచ్చి ఆ భారము వహించటానికి తల ఒగ్గేవారంటే అప్పటి ఆర్థిక పరిస్థితులు కొంతవరకూ కారణము. నాగరికత తెలుగువారికలవాటుపడమూ రెండవకారణము. అయినా అందరూ మర్యాదకు పాటుబడేవారు కారు. వానాహింసలూ పెట్టుతూ ఉండేవారు. తల్లిదండ్రులు లేని పిల్లలు అన్నల దగ్గర, అక్కలదగ్గర ఉంటూనానాబాధలుభరిస్తూ భారమయిన జీవితాలు బ్రతుకుతూ ఉండేవారు.

ఆర్థిక పరిస్థితులను అలాఉంచి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి చూచినట్లయితే పూర్వము గృహిణి పది కాన్పులు కన్నప్పటికీ తన దేహారోగ్యాన్ని నిలుపుకోగలిగిన దేహపటుత్వముకలదిగా ఉండేది. ఇప్పటి గృహిణివలె ఒక్క కాన్పుకే రక్తము పలచబడి, వెన్నెముక వంగిపోయి ఉండేది కాదు. ఇప్పటి గృహిణి అనారోగ్య పరిస్థితిలో సంతానాన్ని కంటున్నది. అటువంటి తల్లికి పుట్టిన బిడ్డలు బలహీనులుగా ఉంటున్నారు. తల్లి ఆరోగ్యాన్నీ, బిడ్డల ఆరోగ్యాన్నీ కాపాడాలంటే సంతానము పరిమితంగా ఉండాలి. ఆరోగ్యకరమయిన పరిస్థితులలో ఆరోగ్యకరమైన బిడ్డలను కనాలి.

ఆడా మగా కలిసి ఇద్దరు బిడ్డలు చాలని కొందరి అభిప్రాయము. ముగ్గురని కొందరూ, కాదు — నలుగురని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఒకటి నుండి నాలుగువరకూ ఎంత మంది సంతానముకావాలో నిర్ణయించుకోవలసిన వారు తల్లిదండ్రులు. సంతానములో ఆడపిల్లలు కావాలని కోరుకొనేవారు కొందరూ, మగపిల్లలు కావాలని కోరుకునేవారు కొందరూ ఉంటారు. మొదటి సంతానము ఏదయినా ఎవరూ ఏమనుకోరు. మొదటి సంతానము మగబిడ్డయితే రెండవకాన్పుకు ఆడపిల్లే కావాలని కోరుకుంటారు. రెండు కాన్పులకు ఒకేరకపు సంతానమయితే మూడవదానికయినా తమ కోరిక తీరాలని ఆశిస్తారు. మూడూ ఒకే రకపువయితే కోరిన సంతానము కలిగేవరకూ ఎదురుచూడాలని కొందరి ఉద్దేశ్యము. దీనివల్ల పరిమితి యొక్క ఉద్దేశ్యము దెబ్బతింటుంది.

వైద్య శాస్త్రజ్ఞులు వివాహమయిన తరువాత మొదటి సంతతి త్వరగా కలగాలనీ, రెండవదాని కొరకు త్వరపడవద్దనీ, మూడవ సంతానమును కూడనే కూడదనీ అంటున్నారు. ఈ మాట ఆదిలో దంపతులకు “ఏమిటేమిటి?” అని అనిపించినా తరువాత తరువాత జీవితములో చాలా సుఖముగా ఉంటుందని వైద్యుల అభిప్రాయము. ఆరోగ్యవంతమయిన సంతానము రెండో మూడో పరిమితిగా కలిగిన తరువాత నిరోధించినట్లయితే బిడ్డల చదువులకు గానీ, తల్లి ఆరోగ్యానికి గానీ, తొందర కలుగదు. ఏచదువు కావాలంటే ఆ చదువు చదివించటానికి తల్లిదండ్రులు ఒక పథకాన్ని తయారుచేసుకోవచ్చు. సంసారములో ఏ ఇబ్బందీ అనుకోకుండా విరుచుకొని మీదపడదు. అన్నీ వేసుకున్న పథకములో ఇమిడిపోతాయి. తండ్రి పెన్షను పుచ్చుకోకముందు బిడ్డల చదువులు ముగుస్తాయి. పెళ్ళి పేరంటాలు అయిపోతాయి. వాళ్ళకు రెక్కలు వస్తాయి. పెన్షను తీసుకుంటూ వయసు మీదపడిన తల్లిదండ్రులు ప్రశాంతముగా జీవితము గడపగలుగుతారు, వృద్ధాప్యములో మానసికవేదనను తగ్గించుకోవాలంటే కుటుంబములో శాంతికావాలి. మానసికవేదన లేకపోతే ఆరోగ్యము బాగా ఉంటుంది. ఆయుర్దాయముఅధికమవుతుంది. దోగాడుతూ, బోసినవ్వులు నవ్వుతూ బిడ్డలు తల్లులను ముద్దు చేస్తూ ఉంటే మధురాతి మధురంగా ఉంటుంది. ఆ మాధుర్యాన్ని నిలుపుకోవాలంటే సంతాన పరిమితి అవసరము.

అధిక సంతానము కూడదనుకునేవారు మూర్ఖంతరము లేక తిరిగి గర్భము ధరించడము తటస్థించితే మానసికంగా వ్యాకులపాటు చెందుతారు. కొందరుమందులుసేవించి గర్భవిచ్ఛిత్తి కలిగించుకుంటారు. అలాంటి సమయాలలో ఆరోగ్యము పోగొట్టుకున్న వారు కూడ ఉన్నారు. కొన్ని సందర్భములలో మందులచే గర్భవిచ్ఛిత్తి జరుగకపోగా గర్భస్థ పిండానికి హానికలిగి, కొంతభాగము దెబ్బతిని అవయవలోపముతో జనించిన బిడ్డలున్నారు. ఇటువంటివి అనేక రకాల అనుభవములు పొందిన వైద్యులు ఉన్నారు.

గర్భము కలిగిన తరువాత దాని నిర్మూలనకు ప్రయత్నాలుచేసిఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడముకంటెముందుగానేసంతాననిరోధమును అవలంబిస్తే చాలా ఉత్తమము. వైద్యులు సలహా ఇచ్చేదీ, అందరూ వాంఛించేదీ ఇదే.

గర్భనిరోధానికి వైద్యులు యిచ్చే సలహాలు మూడురకాలు: పురుషుడు ఆపరేషన్ చేయించుకోవడము ఒకటి. స్త్రీ ఆపరేషన్ చేయించుకోవటము రెండు. రబ్బరు సాధనలు ఉపయోగించటము మూడు. మాత్రలు వగైరా సాధనలు ఉన్నప్పటికీ ఆరోగ్యకరమైన పని నిరూపణ అయినవి ఈ మూడురకాలు అని తేలింది.

ఈ మూడింటిలో మొదటిదైన పురుషుల ఆపరేషను నిరపాయకరమయినది. కానీ, పురుషులు ఆపరేషను చేయించుకోవడానికి వెనుదీస్తున్నారు. ఆపరేషను చేయించుకున్నప్పటికీ సంతానము కలిగిన సందర్భాలు ఉన్నాయి. ఆపరేషను విజయవంతము కాలేదని కొన్ని కేసులు రుజువయ్యాయి. గర్భనిరోధము కాకపోగా, భార్యల ప్రవర్తనపట్ల శంక కలిగేవరకూ పరిస్థితులు దారితీశాయి.

రెండవది—స్త్రీలకు ఆపరేషను. ఇది మేజరు ఆపరేషను. ఈ ఆపరేషను అయినతరువాత గర్భధారణ జరుగదు.

మూడవది—రబ్బరుసాధనాలు ఉపయోగించటము. ఆపరేషనులవల్ల ఒకవిధంగా చూస్తే నష్టము కలుగడానికి అవకాశాలు ఉన్నాయి. ఏ కారణముచేతనయినా తిరిగి సంతానము పొందవలెనంటే అటువంటి అవసరముకలిగితే ఆపరేషను చేయించుకున్న స్త్రీ పురుషులకు సంతానప్రాప్తి కలుగదు. శాశ్వతముగా అందుకు అనర్హతను సంపాదించుకున్నట్లవుతుంది. రబ్బరు సాధనాల ఉపయోగమువల్ల తాత్కాలికముగా జన్మనిరోధము చేయడానికి వీలుకలుగుతుంది. కానీ, వీటి ఉపయోగాన్ని గురించిన శ్రద్ధలూ, జాగ్రత్తలూ చాలా ఉన్నాయి. వాటిని నీటితో మరగపెట్టుతూ ఉండాలి. చెడిపోకుండా టాల్కు పౌడరు చల్లి భద్రపరుస్తూ ఉండాలి. ఈ జాగ్రత్తలను తీసుకోవడానికి, పాటించడానికి పాటకజనులకు తగినన్ని అవకాశాలూ, వసతులూ ఉండవు. ఈ జాగ్రత్తలుపాటించనందువల్ల దోషానికి పుండ్లు కావడం జరుగవచ్చు. అన్నింటికీ జాగ్రత్త ముఖ్యము.

కుటుంబ నియంత్రణే కాకుండా జన్మనిరోధము చేయవలసిన పరిస్థితులు కొన్ని ఉన్నాయి. దీర్ఘవ్యాధులతో తీసుకునేభార్యాభర్తలూ, క్షయ వంటి శ్వాసకోశవ్యాధులు కలవారూ, గుండె జబ్బు కలవారూ, రక్తసంబంధమైన వ్యాధులు కలవారూ, సుఖవ్యాధులు కలవారూ, మూర్ఛరోగాలవారూ బిడ్డలను కనరాదు. పుట్టిన బిడ్డలు ఆరోగ్యవంతులుగా ఉండే అవకాశాలు తక్కువ.

“కుటుంబ నియంత్రణ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండడానికి వీలులేదు. కానీ, దాని నమలు పరచడంలో నే నందరితో ఏకీభవించ” నని మహాత్మాగాంధీ, హరిజనపత్రికలలో వ్యాసాలు వ్రాశారు. ఈ విషయాన్ని గురించి చర్చించవలసి వచ్చినప్పుడు గాంధీజీ వచనాలే ప్రమాణాలు అంటారు అనుభవజ్ఞులైన వైద్యులు. “ఆత్మ సంయమనము అన్నింటికంటే ఉత్తమమైనది. బ్రహ్మచర్యమువల్ల జన్మనిరోధమే కాకుండా ఆత్మకు ప్రకాశము కలుగుతుంది. ఉభయులు తాల్లాభము” అంటారు మహాత్మాగాంధీ.

ప్రపంచములో ఎప్పుడూ ప్రథమశ్రేణీ, ద్వితీయశ్రేణీ ఉండనే ఉన్నాయి. ప్రథమశ్రేణిని ఉత్తమాదర్శాలతో పొందవలసిఉంటుంది. ఉత్తమాదర్శాలు ఎప్పుడూ కఠినినియమాలతో కూడి ఉంటాయి. ఉత్తమాదర్శాలను బోధించిన మహాత్మాగాంధీజీకూడా మొదటిదిఆచరించడానికి కష్టముగాఉంటే, రెండవదానితో ప్రారంభించి ఆశయసిద్ధి పొందమని సెలవిచ్చారు. సిద్ధాంతాలను అంగీకరించటమంటూ జరిగితే సాధన చేయ డానికి మెట్లు ఉంటాయికదా !

మానవుని రోదసీయాత్ర

(5 వ పేజీ తరువాయి)

భూమిని పూర్తిగా విడిచిపోవాలంటే సెకెనుకి సుమారు 7 మైళ్ళ వేగం, అంటే, గంటకు దాదాపు 25,000 మైళ్ళ వేగంతో రాకెట్టు ప్రయాణించాలి. అట్టి రాకెట్టు భూమ్యాకర్షణాన్ని దాటిపోయి, సూర్యుని ఆకర్షణ క్షేత్రంలో పడి, కృత్రిమ గ్రహంగా సూర్యునిచుట్టూ తిరుగుతూ ఉంటుంది. అట్టి రాకెట్టు రోదసీ యాత్ర చేయడానికి చాలా అనుకూలమైంది.

“ఎక్స్‌ప్లొరర్”, మారినర్”, “వాస్టాక్”, “స్పుత్నిక్” వంటి రాకెట్లు అంతరిక్షంలో సంచరించి చంద్రలోకాన్ని దర్శించి, శుక్రగ్రహ సమీపాని కేగి, రోదసీ రహస్యాలను మన కెరిగించేయి. అయితే, మానవుడు రోదసీయాత్ర చేయాలంటే అనేక విషయాలను గమనించాలి. తను పీల్చే గాలిలో ప్రాణవాయు వుందికదా ! భూతలాన్ని విడిచి పైకి పోతున్న కొద్దీ గాలి పలుచనపడి ప్రాణవాయు పరిమాణం తగ్గిపోతుంది. సుమారు 5 మైళ్ళ ఎత్తునగల ప్రాణవాయువు మనిషి పీల్చడానికి చాలదు. ఇంకా పైకి పోయినకొద్దీ సిలిండర్లలో ప్రాణవాయువును వెసికొనిపోయి దానిని వినియోగించుకోవాలి.

నాభూమి నావరించిన వాతావరణం మూలంగా రోదసీ యాత్ర:—2 కృష్ణమూర్తి ఆకాశం నీలంగా కనుపిస్తుంది. సూర్యరశ్మిలో నున్న కిరణాలలో నీలి కిరణాలను గాలి అణువులు చింది ఆకాశానికి నీలిరంగును ఆపాదిస్తాయి. వాతావరణం మూలంగానే సంధ్యారాగం కలుగుతుంది. అట్టి వాతావరణాన్ని దాటి పైకిపోగానే ఆకాశం నల్లగా మాత్రమే కనిపిస్తుంది. పగటి వేళ సూర్యునితోపాటు నక్షత్రాలు కూడా కనిపిస్తాయి. వాటి కాంతి చూడడానికి వీలులేనంత దుర్నిరీక్ష్యంగా నుంటుంది. ఆ స్థితిలో పగలు రాత్రి అను భేదమే ఉండదు. రోదసీ యాత్రికుల కదొక విచిత్రమైన అనుభవం.

అన్నింటి కంటే ప్రమాదకరమైన పరిస్థితి మరొక టుంది. భూమ్యాకర్షణవల్ల “బరువు” అనుభావం కలుగుతూంది. నూరుపౌన్లబరువున్న మనిషి యొక్క శరీరంలో నున్న పదార్థం భూమిచే ఆకర్షింపబడి భారస్థితిని మనిషిఅనుభవిస్తున్నాడు. రాకెట్టులో పైకి ఎగసినకొద్దీ వేగాధిక్యం హెచ్చి శరీరభారం హెచ్చుతున్నట్లు అనుభవం కలుగుతుంది. ఆ విధంగా సుమారు ఆరేడింతలు తన శరీరం బరువెక్కినట్లు వానికి అనిపించవచ్చును. సెకెనుకి 5 మైళ్ళ వేగాన్ని అందుకొని రాకెట్టు కక్ష్యలో పడేసరికి భారమంతా ఒక్కసారి తీసేసినట్లవుతుంది. అప్పటినుంచి భూమికి ప్రదక్షిణాలు చేస్తున్నంతకాలమూ బరువులేని స్థితిలోనే వుంటాడు. ఆ స్థితిలో శరీరం కొత్త అనుభవాలు పొందుతుంది. దానిని తట్టుకోడానికై ముందు గానేఅట్టి పరిస్థితిని పరిశోధనాగారాలలో కల్పించి యాత్రికులను తరిఫీదు చేస్తారు. అట్టి అనుభవం మనకు నిత్యజీవితంలో కలుగదు. బస్సులలో ప్రయాణం చేస్తున్నప్పుడు ఎప్పుడైనా ఆ అనుభవం యొక్క ఛాయ మాత్రం పొడకట్టవచ్చును. భారరహిత పరిస్థితిని తట్టుకోలేకపోతే ప్రాణానికే ప్రమాదం, దాని కనువైన క్రమశిక్షణ పొందడం రోదసీ యాత్రికులకు చాలా అవసరం.

రాకెట్ల ప్రయోగానికిపూర్వం నభోమూర్తుల మండి వచ్చే శక్తిని యథాతథంగా పరిశీలించగలుగు అవకాశం లేకపోయింది. మనవాతావరణంలో నున్న గాలులు నక్షత్రశక్తిలో కొంతభాగాన్ని హరించడం చేత, నక్షత్రశక్తియొక్క సమగ్ర లక్షణాలు తెలుసుకోలేకపోయేవారము. నూరుమైళ్ళు దాటిపోయి అతి దీర్ఘకక్ష్యలలో భ్రమిస్తున్న రాకెట్లు కొన్ని వేల మైళ్ళ వరకు కూడా రోదసిలో ప్రయాణం చేస్తున్నాయి. అవి సంపాదించిన జ్ఞానం విశేషమైనదని చెప్పనక్కరలేదు.

సౌరమండల గ్రహాల విషయం రాకెట్లు సేకరిస్తున్న జ్ఞానం ముఖ్యమైనది. మనకతి సమీపంగానున్న శుక్రగ్రహం గురించి మన పరిశోధనలు అట్టే ఫలించలేదు. “మారినర్” అను రాకెట్టును ప్రయోగించగా, అది శుక్రునికి 21,000 మైళ్ళ దూరంనుండి శుక్రుని ఫోటోగ్రాపులను సేకరించి, వాటిని సాంకేతికంగా భూమికి పంపించింది. దట్టమైన మేఘాలతో ఆవరించబడిన శుక్రుని ఆయస్కాంత క్షేత్రం గురించి కాని, దాని ఆత్మభ్రమణకాలం గురించికాని, నికరంగా మనకు తెలియదు. ఆ లోపాన్ని చాలా వరకు మారినర్ తీర్చింది. అది సాంకేతికంగా పంపిన జ్ఞానాన్ని విజ్ఞులు బోధపరచుకుంటున్నారు.

చంద్రలోకాన్ని చేరుకునే విధానాలను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రలోకంలో గాలి లేదు. నీరు లేదు. అచ్చటి పగటి తాపక్రమానికీ, రాత్రి తాపక్రమానికీ ఎంతో వ్యత్యాసముంది. అక్కడ గురుత్వాకర్షణ తక్కువ. మనిషికి తేలిపోతున్నట్లు ఉంటుంది. అట్టి లోకంలో అడుగు పెట్టడం సాహసమే! కానీ, దానికి తగిన దుస్తులను, పరికరాలను ఏర్పాటు చేసికొంటున్నారు. అక్కడ ఉల్కాపాత ప్రమాదం చాలా ఎక్కువ.

కుజలోకంలో జీవు లుండవచ్చుననీ, వారు మనకంటే తెలివైనవారనీ, విజ్ఞాన లోకంలో ఒక అభిప్రాయ ముంది. రోదసీయానం వల్ల ఆ విషయం తేలవచ్చు. 1971 వ సంవత్సరంలో కుజుడు మనకు అతి సమీపానికి వస్తాడు. అప్పుడు పరిశీలనకు చాలా అనువుగా నుంటుంది. ఆ సమయాన్ని వినియోగించుకుని కుజుని విషయం మన జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.

ఇట్లు రోదసీ యాత్రవల్ల సాధించవలసిన ఫలితాలు ఎన్నెన్నో ఉన్నాయి. ఇతర గ్రహాలకు వలస పోవలసిన అవసరం వస్తే మానవులు నిర్భయంగా రోదసిలో ప్రయాణం చేయగలరు. ఒక దశాబ్దంలో మన జ్ఞానంఎంతగానో ఇనుమడించే అవకాశ ముంది.

(ఆకాశవాణి సౌజన్యంతో)

—వసంతరావు వేంకటరావు

దీర్ఘకాల జూలలకు దివ్యౌషధము
పరిణామచూలిహారి
250 రకముల శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు
అంబేశ్వర ఆయుర్వేదఫార్మసీ
మార్టేరు - ప.గోదావరి జిల్లా

రూపవాణి

'పూజాఫలం' చిత్రంలో సావిత్రి, నాగేశ్వరరావు

చిత్ర సమీక్ష:

★ గృహస్థి ★

నిర్మాణం: జెమినీ పిక్చర్స్.
నిర్మాత: శ్రీ ఎస్. ఎస్. వాసన్.
దర్శకుడు: కిశోర్‌సాహూ.
మాటలు: పండిట్ ముఖరాం.
పాటలు: షకీల్ బదయూనీ.
సంగీతం: రవి.
ఛాయాగ్రహణం: పి. ఎల్లప్ప.
కళ: సి. ఇ. బిస్స్.
నటీనటులు: అశోక్ కుమార్, మనోజ్ కుమార్, సుదేష్ కుమార్, కన్హైయాలాల్, జాగీర్దార్, నిరంజన్‌శర్మ, మాస్టర్ షాహిద్, రాజేష్ కుమార్, నిరూపారాయ్, రాజశ్రీ, లలితాపవార్, ఇంద్రాణీ ముఖర్జీ, పుష్పవల్లి, అచలా సచ్‌దేవ్, శశికళ, [illegible], కామిని, వందన మున్నగువారు.

పరిస్థితుల ప్రాబల్యంవల్లనో, దైవప్రేరణ వల్లనో, లోకంలో కొంతమందికి రెండేసి పనులు విరుద్ధంగా వుంటాయి. అవి బయటపడగానే కొందరు విమర్శించడానికి పూనుకొంటారు. కాని దాని కేమి కారణమో గ్రహించడానికి సహృదయంతో ప్రయత్నించలేరు. అదే 'గృహస్థి' చిత్రంలోని ఇతివృత్తం.

హరిశ్చంద్ర ఖన్నా (అశోక్‌కుమార్) ఢిల్లీలోని ఒక మోటార్ ఫ్యాక్టరీ యజమాని. వారానికి అయిదురోజులు ఢిల్లీలోవుంటూ రెండురోజులు భార్య మాయ (నిరూపారాయ్), పిల్లలు, వితంతు సోదరి జమున (లలితాపవార్), ఆమె అమాయకపుత్రరత్నంగున్న (మహమూద్) నివసిస్తున్న మీరట్‌కువచ్చి వారితో కులాసా కాలక్షేపం చేస్తూ వుంటాడు.

ఖన్నా తన పెద్ద కుమార్తె కమలను గోపాల్ కిచ్చి పెళ్ళిచేస్తాడు. గోపాల్ అప్పటికింకా మరొక నగరంలోని కాలేజీలో చదువుకొంటూవుంటాడు. గోపాల్ పెళ్లి అయిన ఒక సంవత్సరంవరకు భార్యను కలుసుకోకూడదని షరతుమీదనే గోపాల్ తండ్రి అవివాహంచేస్తాడు. కాని అతడుతండ్రికి తెలియకుండా ఆమెను రహస్యంగా కలుసుకొంటూనే వుంటాడు.

ఖన్నా రెండవ కుమార్తె కామిని ఆవూళ్లోనే ప్రొఫెసరుగా వుంటున్న ప్రేమ్ మాస్టర్‌కుమారుడు రవిని (సుదేష్ కుమార్) ప్రేమిస్తుంది.

మూడవ కుమార్తె కిరణ్ (రాజశ్రీ) ప్రిన్సిపాల్ కొడుకు మోహన్‌ను (మనోజ్ కుమార్) ప్రేమిస్తుంది.

జగ్గా (మెహమూద్) ప్రెస్ మాస్టర్ కుమార్తె రేఖ (శుభాఖోటే)ను ప్రేమిస్తాడు.

ఈ సంగతులన్నీ గ్రహించిన ఖన్నా సంతోషంతో వారినివారి వారి ప్రియులకిచ్చి పెళ్లిళ్లు చెయ్యడానికి నిశ్చయించుకొని, తాంబూలాలు పుచ్చుకొనడానికి శుక్రవారంనాడు తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తాడు.

అందరూ ఖన్నా రాకకు నిరీక్షిస్తున్న సమయంలో సుందర్ (మాస్టర్ షాహిద్) అనే పన్నెండేళ్ల బాలుడువచ్చి తన తండ్రిని చూడటానికి వచ్చానని చెబుతాడు.

తండ్రి ఎవరని అడిగితే ఖన్నాపేరు చెబుతాడు. తాంబూలాలు తీసుకొనడానికి వచ్చిన పెద్దలు—ఈ విచిత్ర పరిణామాన్ని చూసి ఖన్నా సంబంధాలు వినకుండానే చక్కాపోతారు.

భార్య మాయ, అక్కజమున, పిల్లలు విస్తుపోతారు. మాయతను కెవరికీ తెలియకుండా మరొకరిని పెళ్లిచేసుకొని పిల్లనుకన్న భర్తను చూసి క్రుద్ధురాలై ఆమెను చూడడానికి ఢిల్లీ వెడుతుంది.

అక్కడ అభార్యలేదు. ఆమె పిల్లలున్నారు. సుందర్‌అక్క, చెల్లెలుతమ్ముడూను. ''మా అమ్మ నాలుగేళ్లయి చనిపోయిందండీ.'' అంటుంది పెద్ద పిల్ల.

తల్లి ఫోటో చూపిస్తుంది. అది చూడంగానే మాయ నిశ్చేష్టురాలౌతుంది. ఆమె మరెవరో కాదు తనసోదరియే.

ఈ విపరీతమైన పరిణామానికి కారణమేమిటని భర్తను ప్రశ్నిస్తుంది.

భార్యవుండగా మరొకరినెందుకు పెళ్లి చేసుకొన్నావని గోపాల్ తండ్రి ప్రశ్నిస్తాడు.

ఈ ప్రశ్నలకు ఖన్నా చెప్పిన సమాధానం ఫ్లాష్‌బ్యాక్‌లో డైరెక్టర్ కిశోర్‌సాహూ అనుపమానంగా ప్రేక్షకులకు అడుగడుగునా ఉత్కంఠ హెచ్చుతూ చిత్రవిచిత్రమైన అనుభూతులు కలిగేవిధంగా చిత్రించారు.

ఖన్నాగా అశోక్‌కుమార్ నటన అద్భుతంగా వుంది. డబ్బుకోసంవచ్చిన సుందర్‌ను చూసి ఖన్నా—ఆవేశసమయంలో మాయ అకాలమెవరు అని ప్రశ్నించినప్పుడు— ఇలాగే అనేకసన్నివేశాలలో తన అభినయ వైదుష్యాన్ని ప్రదర్శించారు.

మాయగా నిరూపారాయ్, జమునగా లలితాపవార్‌ల నటన బాగుంది.

సుదేష్‌కుమార్, మనోజ్ కుమార్, ఇంద్రాణీ, ముఖర్జీ, రాజశ్రీ, [illegible], గజానన్‌జాగీర్దార్, తదితరులు తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు.

మహమూద్, శుభాఖోటేలు సమ్మిళితమైన హాస్యం అందించారు.

రాజశ్రీ నృత్యాలు రమణీయంగావున్నాయి.

రవి సంగీతం, నేపథ్యగానంకూడా మనోహరంగా వున్నాయి.

సాంకేతిక విలువలు ఉన్నతస్థాయిలోఉన్నాయి.

క్రయిమ్ చిత్రాలను మించిన సస్పెన్స్‌కల కుటుంబకథ. తప్పక చూడదగ్గ చిత్రం.

ఈస్టిండియావారిద్వారా విడుదలచెయ్యబడిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శ్రీనివాస్ మహల్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

—రాధాకృష్ణ

తెలుగు చిత్రాలు

అన్న ప్రొడక్షన్స్‌వారు 'ప్రభావతీ ప్రద్యుమ్న' చిత్రానికి డిసెంబరు 27వ తేదీన మెజస్టిక్ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిపినప్పటి నుంచి షూటింగ్ సాగిస్తున్నారు. శ్రీ ఎస్. వి. రంగారావు, రఘురామయ్య, హరనాథ్, ప్రభాకర రెడ్డి, జ్ఞానసులోచనరావు, అల్లు రామలింగయ్య, శారద, ఆదోనిలక్ష్మి—మున్నగువారు నటిస్తున్నారు. జమున, రేలంగి, గిరిజలకు కూడా ఇటీవలనే ఎన్నుకొన్నారు. శ్రీ వి. నాగయ్యనాయుడు దర్శకుడు. కథ పరశురామ్.

* * *

చంపకామాలినీ[illegible]వారి స్పై సస్పెన్స్ చిత్రం ''1972'' లో జోకర్ కమిషనరు ఇంటి సన్నివేశాన్ని చిత్రించారు. శ్రీ గుమ్మడి కమిషనరుగాను, శ్రీ ఎన్. టి. రామారావు, జమున గూఢచారులుగాను నటిస్తున్నారు. కాంతారావు, రమణారెడ్డి, సూర్యకాంతం, శారద, జయంతి, ధూళిపాళ, పేకేటి, రాజశ్రీ, అల్లు రామలింగయ్య కూడా నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ ఆరుద్ర, దాశరథి, సి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు. రహమాన్ ఛాయాగ్రాహకుడు. [illegible] సూర్యనారాయణ, కథ శ్రీ కె. వి. ఆచార్య, మాటలు: పినిసెట్టి, దర్శకుడు: శ్రీ పి. సుబ్రహ్మణ్యం.

శ్రీ ఎన్. టి. రామారావు తొలిసారిగా ద్విపాత్రాభినయం చేసే సురేష్ ప్రొడక్షన్సువారి 'రాముడు—భీముడు'అనే చిత్రంలో కుమారి జమున, ఎల్. విజయలక్ష్మి, రాజనాల, శాంతకుమారి, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, సూర్యకాంతం, జి. వరలక్ష్మి మున్నగువారుంటున్నారు. ఈ మధ్య శ్రీ మాధవపెద్ది పాడిన రెండు పద్యాలు రికార్డు చేశారు. శ్రీ డి. వి. నరసరాజు కథ, సంభాషణలు, శ్రీ పెండ్యాల సంగీతం సమకూర్చారు. శ్రీ తాపీ చాణక్య దర్శకుడు.

* * *

ఛాయాచిత్ర వారి తొలి చిత్రాన్ని శ్రీ కె. ప్రత్యగాత్మ డైరెక్టు చేస్తారు. శ్రీ ఎన్. టి. రామారావు ఈ చిత్రంలో నాయకుడుగా నటిస్తారు. శ్రీ ఎస్. రాజేశ్వరరావు మూడు పాటలకు, మిగిలిన పాటలకు శ్రీ టి. చలపతిరావు సంగీత దర్శకత్వం వహిస్తారు.

* * *

శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వంలో శ్రీ ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, జగ్గయ్య, గుమ్మడి, కన్నాంబ, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం, చదలవాడ, నాగయ్య, హేమలత మున్నగువారు నటించిన 'ఆత్మబలం' చిత్రం తుది మెరుగులు దిద్దుకొంటున్నది. ఆచార్య శ్రీ ఆత్రేయ మాటలు, పాటలు వ్రాశారు. శ్రీమతి పి. సుశీల, ఘంటసాల, కె. జమునారాణి పాటలు పాడారు. శ్రీ కె. వి. మహదేవన్ సంగీత దర్శకుడు. శ్రీ రేలంగి, గిరిజలపై చిత్రీకరించబడిన 'ఎన్నాళ్ళు కెన్నాళ్ళకు'అనేపాట హిట్‌సాంగ్ కావచ్చునని అనుకొంటున్నారు. ఈ పాటను కె. జమునారాణి, ఘంటసాల పాడారు.

* * *

[illegible] మూవీస్‌వారి '[illegible]'

(మిగతా 2 వ కాలంలో)

'అమృతవతి' చిత్రంలో ఇ.వి. సరోజ

హాలీవుడ్ కాలింగ్

ఆరాన్ రోజెన్‌బర్గ్ చిత్రం 'షాక్ ట్రీట్‌మెంట్'లో నటించడానికి నాలుగేళ్ల విరామానంతరం లారెన్ బాకాల్ హాలీవుడ్‌కు తిరిగివచ్చింది. కీర్తిశేషుడైన నటుడు హంఫ్రీ బోగార్ట్ సతి ఈమె. 14 ఏళ్లకుమారుడు, 11 ఏళ్ల కుమార్తె వున్నారు.

'బిడ్డలపెంపకం, ఇతర వృత్తులతో నాలుగేళ్లు సినీరంగంనుంచి తప్పుకోవలసి వచ్చింది. పైగా నాకునచ్చిన పాత్రలుకూడా దొరకలేదు'' అని ఆమె అంది. ఇప్పుడు ఈ ''షాక్‌ట్రీట్‌మెంట్'' చిత్రంలో ఆమెతోపాటు స్టువార్ట్ విట్‌మన్, కరోల్ లిన్లీ, రాడీ మెక్‌డొవెల్ నటిస్తున్నారు.

హంఫ్రీ బోగార్ట్ మరణానంతరం ఈమె జాసన్‌రాబర్ట్స్ జూనియర్‌ను పెళ్లిచేసుకొంది. ''నేను న్యూయార్క్‌లోనే వుంటూ చిత్రాలలో నటిస్తాను. వెనుకటికంటె యిప్పుడు ఇంకా ఎక్కువ కౌశలంతో నటించగలననే నావిశ్వాసం'' అని ఆమె అన్నది.

* * *

ఎడ్గార్ అలెన్‌పో చనిపోయి నూరుసంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆయన రచించిన కథలను హాలీవుడ్ నిర్మాతలు జయప్రదంగా చిత్రీకరించడంతోయిప్పుడు లక్షలాదిగా ప్రజలు ఆనందిస్తున్నారు. ఆయన కథలనుంచి నిర్మించిన ఆరుచిత్రాలు గత కొలదిసంవత్సరాలలోను 60 లక్షలపౌన్లు ఆర్జించాయి. ఇప్పుడు బ్రిటన్‌లోని ఆంగ్లో ఆమాల్గమేటెడ్ ఫిలిండిస్ట్రిబ్యూటర్స్‌తో కలిసి అమెరికన్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. ఈ చిత్రంలో విన్సెంట్ ప్రైస్, హాజెల్‌కోర్ట్, జీన్ ఆషర్‌లు నటిస్తున్నారు. 'హారర్' చిత్రాల నిర్మాణంలో అగ్రగణ్యుడైన రోజర్ కార్మెన్ ఈ చిత్రాన్ని డైరెక్టుచేస్తున్నాడు.

* * *

అందంగా కనిపించడం కోసం ప్రపంచం అంతటా స్త్రీలు ఎంత అవస్థ పడతారో ఇటలీలో తయారైన ఒక డాక్యుమెంటరీ చిత్రం వివరిస్తుంది. 'ఉమెన్ ఆఫ్ ది వరల్డ్'అనే ఈ చిత్రాన్ని గ్యారిటిలో జాకోపెటీ అనే డైరెక్టర్ నిర్మించాడు.

వందలాదిగా స్త్రీలు తమ చర్మాన్ని ఒలిపించి వేసుకొని కొన్ని వారాల పాటు నరకయాతనను సహిస్తూ కొత్త చర్మం కోసం నిరీక్షిస్తూ వుండడాన్ని—ఆతర్వాత నవనవలాడే కొత్తచర్మంతో అందాల రాశులుగా తయారు కావడాన్నిఈ చిత్రం నిరూపిస్తుంది.

అలా అందంకోసం చర్మచికిత్సపొందిన వారిలో నూరింట 80 శాతం విజయం పొందుతారు. 20 శాతం వైఫల్యం పొంది నప్పుడు ఆ పాత చర్మమే తిరిగి రావడమో లేకఆసుపత్రిలో చికిత్స అవసరమయ్యే కొత్త చిక్కులు ఏర్పడడమో జరుగు తుంది.

జపాన్‌లో శస్త్ర వైద్యులుఅక్కడి స్త్రీల కళ్ళుగుండ్రంగా కనిపించడం కోసం చికిత్సలు చెయ్యడాన్ని గమనిస్తాం.

ఈ చిత్రంలోనే దేశదేశాలలో స్త్రీలకు సంబంధించిన అపార సంప్రదాయాలు చిత్రీకరించబడ్డాయి. నాలుగు నెలల్లోతయారైన ఈ చిత్రంలో 39 దేశాలలోని ఆచార సంప్రదాయాలు చిత్రీకరించబడ్డాయి.



'గుడిగంటలు' చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

హిందీ చిత్రాలు

రాజకుమార్, కామినీకౌశల్, శుభాఖోటే, మహమూద్, రాగిణి, శశికళ, మదన్‌పూరి, టున్‌టున్ మున్నగువారితో డైరెక్టర్ త్రిలోక్ జెట్లీ 'గోదాన్' చిత్రం పూర్తిచేశారు. శ్రీ రవిశంకర్ ఈ చిత్రం సంగీత దర్శకుడు.

షమ్మీకపూర్, షర్మిలటాగూర్, నజీర్ హుస్సేన్, ధుమాల్, అనుపకుమార్, మదన్‌పూరి మున్నగువారితో శక్తి ఫిలింస్‌వారు 'కాశ్మీర్ కీ కలీ' చిత్రంపూర్తిచేశారు. శ్రీ శక్తిసామంత దర్శకుడు. శ్రీ ఓ.పి.నయ్యర్ సంగీతదర్శకుడు.

* * *

ఇండియన్ టాల్కీస్ అజీత్, ఇందిర, శ్యామ్, కుమార్, మున్నగువారు నటించిన భానుకళా మందిర్‌వారి 'కాలాఫోడా' చిత్రం ఈ నెలలో నవలతాఫిలింస్ (విజయవాడ) వారిద్వారా ఆంధ్ర, రాయలసీమలలో విడుదల కాబోతున్నది.

(3 వ కాలం తరువాయి)

చిత్రం షెడ్యూల్ అయింది. రీ రికార్డింగు కూడా పూర్తి అయింది. ధవళేశ్వరం, ముక్తేశ్వరం, కోటిపల్లి, నర్సాపురం, భద్రాచలం వద్ద ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణ జరిగిన ఈ చిత్రానికి శ్రీ ఆదుర్తి సుబ్బారావు, ముళ్ళపూడి వెంకటరమణ, ఆత్రేయ స్క్రీన్‌ప్లే వ్రాశారు. శ్రీ ఆత్రేయ మాటలు, పాటలు కూడా వ్రాశారు. శ్రీ కొసరాజు ఒక్క పాట వ్రాశారు. జమునారాణి పాడిన ''ముక్కుమీద కోపం'' అనే పాట ప్రేక్షకులను విశేషంగా రంజింప జేయవచ్చు.

హిందీలో విజయం పొందిన 'ఆర్తి' ఆధారంగా రంగా శ్రీ రాజరాజేశ్వరీ ఫిలింస్‌వారు జగ్గయ్య, కాంతారావు, చలం, నాగయ్య, రమణారెడ్డి, పేకేటి, మిక్కిలినేని, కృష్ణకుమారి, వాసంతి, శారద, సూర్యకాంతం మున్నగువారితో తెలుగు చిత్రం షూటింగ్ ప్రారంభించారు. శ్రీ సముద్రాల జూనియర్ సంభాషణలు, శ్రీ అశ్వత్థామ సంగీతం సమకూర్చుతున్నారు. శ్రీ కె.బి.నాగభూషణందర్శకుడు నిర్మాతకూడా.

'దాగుడుమూతలు' చిత్రంలో ఎన్. టి. రామారావు, శారద

విమానంకథ

(గత ఆదివారం సంచికతరువాయి)

ప్రయాణికులు కూర్చుండుటకు, సామానులు పెట్టటానికి, ఫ్యూసెలేజి మొదలైనవి విమానం ముఖ్యభాగములు. విమానం [illegible] ప్రయాణం చేయుటానికి [illegible].

ప్రొపెల్లరు విమానాల్ని [illegible] మైళ్ళ ప్రయాణం చేయవచ్చు. ఇంకా ఇంతకంటె ఎక్కువవేగంగా ప్రయాణం చేయుటానికి జెట్ విమానాలు వచ్చినవి. వీటిల్లో ఘంటకు నాలుగువేలమైళ్ళ వరకు ప్రయాణం చేయవచ్చు. వీటినే శబ్దం కంటె వేగంగా పోగల సూపర్ సోనిక్స్ అంటారు.

సూపర్ సోనిక్స్ విమానాల కమర్షే జెట్ ఇంజన్ల తయారీకి కారణభూతమైన యంత్రాన్ని గూడా పలువురు కనిపెట్టి అభివృద్ధిలోనికి తీసుకువచ్చారు. విమానం గురించి ఆలోచించకముందే ఈ జెట్ యంత్రాలను గూర్చి మానవుడు ఆలోచించాడు.

క్రీ. పూర్వం 150వ సంవత్సరంలో ఈజిప్టు దేశీయుడైన అలెగ్జాండర్ హీరో ''ఎయిలో పైల్''అనే ఆవిరి శక్తియుత మైన జెట్ యంత్రాన్ని కని పెట్టాడు. ఈ విధానం అంతగా బాగా పెరగలేదు. చాలా సంవత్సరాల వరకు ఇది వెలుగులోకి రాలేదు కూడా.

1680వ సంవత్సరంలో ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్‌కనిపెట్టిన చలనానికి సంబంధించిన చర్య 'ప్రతికార చర్య' అనే సిద్ధాంతం ఈ జెట్ యంత్రాలకు సంబంధించినదే. అప్పుడు న్యూటన్ మహాశయుడే ఈ సిద్ధాంతంపైనడిచే శకటాన్ని నిర్మించాడట.

ప్రయోగాత్మకమైన గాస్‌టర్బయిన్‌ను ఇటలీ ఇంజనీరైన బ్రాంకా 1629లో తయారు చేశాడు. కాని చాలా సంవత్సరాలవరకు ఇవి వెలుగులోకి రాలేదు. 1902 నుంచి 1920 వరకు అమెరికాలో శాన్ ఫోర్డ్—ఏ—మాస్ విశేషమైన కృషిచేసి జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ద్వారా ఈ టర్బైన్లను నిర్మింపజేసి వెలుగులోకి తెచ్చాడు. తరువాత జెట్‌యంత్రాలను విమానాలకు అమర్చే ఊహ కలిగి, దానిపైనకృషి సాగించారు. కొందరు. 1928లో మొదటిసారి గాస్‌టర్బైన్‌తో నిర్మించిన [illegible] విమానంలో మేజర్ ఆర్. ఆర్. [illegible] చాలా ఎత్తుకుపెళ్లి క్రొత్తప్రమాణాన్ని స్థాపించాడు.

కాని వీటిని విమానాలకు అమర్చి, ప్రయోజనవంతంగా ప్రయాణంచేసింది జర్మనీలో. హెంకెల్ విమాన నిర్మాణసంస్థలో తయారుచేయబడిన హె. యి. 178 ఈ జెట్ ఇంజనుద్వారా 1939 ఆగస్టు 27 వ తేదీన ప్రయోజనవంతముగా ప్రయాణంచేసింది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జర్మనీ ప్రభుత్వం దగ్గర దాదాపు 1,300 జెట్‌విమానాలు వున్నవట.

ఇంగ్లండులో డాక్టర్ ఏ.ఏ. గ్రిఫిత్ టర్బోజెట్‌ల మీద చాలా సిద్ధాంతాలు రూపొందించి 1926 లో బ్రిటిష్ ఎయిర్ మినిస్ట్రీకిసమర్పించాడు. 1927నుంచీ వీటిపై ప్రయోగాలు సాగించి 1930 లో మొదటిసారి పేటెంటు తీసుకున్నాడు. 1930నుంచి 1935 వరకు రాయల్ ఎయిర్ ఫోర్సు కాలేజీలోనున్న సర్ ఫ్రాంక్ విటిల్ ఈ యంత్రాలకు సంబంధించిన సిద్ధాంతాలను బ్రిటిష్ ఎయిర్‌మినిస్ట్రీకి సమర్పించాడు. కాని వాళ్లవల్ల సహాయమేమీ లభించక ఆర్. పి. విలియమ్సుతోనూ, జె.సి. టింకర్‌లింగ్‌తోనూ కలిసి 1936మార్చిలో పవర్ జెట్స్ సంస్థను స్థాపించాడు. నేటికి కూడా ఈ సంస్థ జెట్‌యంజన్ల తయారీలో విశేషమైన కృషిచేస్తున్నది.

రెండో ప్రపంచయుద్ధకాలంలో చేసుకున్న ఒడంబడిక ప్రకారం విటిల్ ఇంజన్లు 1941 అక్టోబరు ఒకటవ తేదీన ఇంగ్లండునుంచి అమెరికాకు వచ్చినవి. అప్పటినుంచీ, ఇంకా అంతకు ముందు నుంచీ సాగుతున్న ప్రయోగాలవల్ల అమెరికాలో వీటినిర్మాణంలో చాలా మార్పులువచ్చినవి. నేడు అమెరికాలో, బ్రిటన్లో, ఆస్ట్రేలియాలో, రష్యాలో, ఫ్రాన్స్, ఈజిప్టు, ఇండియాలలో ఈ యంత్రాలు తయారు చేసే ఫ్యాక్టరీలు స్థాపించబడ్డాయి.

ఈ యంత్రాలు అమర్చినవాటిని జెట్ విమానాలంటారు. వీటిని యుద్ధావసరాలకు గూఢచారి చర్యలకేకాకుండా ప్రయాణంచేయుటానికి ఉపయోగిస్తున్నారు. అమెరికాలో నిర్మించిన X—15 అనే రాకెట్ విమానం ఘంటకు 3,645మైళ్ళ వేగం సాధించింది.

విమానాలు యిప్పుడు బహుళప్రయోజనాలకు ఉపయోగపడుతున్నవి. ప్రతిదేశం విమానాలనిర్మిస్తున్నది. నిర్మించే శక్తిలేని దేశాలు ఇతర దేశాల నుంచి కొనుక్కుంటున్నవి. మన దేశంలో 1940 లో చిన్న తరహాలో బెంగుళూరునందు ప్రారంభించిన హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు చిన్న చిన్న గ్లైడర్లతో నిర్మాణం మొదలుపెట్టి నేడు సూపర్ సోనిక్కులను నిర్మిస్తున్నది. ఇలా ప్రతి చోటా విమానపరిశ్రమ అంతో ఇంతో అభివృద్ధిలోనికి వస్తున్నది. యాభై సంవత్సరాల్లో ఇంత ప్రగతిని సాధించిన ఈ విమానాలు ఇకముందు ఎంత ప్రగతిని సాధిస్తాయో!

—ఆర్. రాఘవయ్య, బెంగుళూరు

'అంతశ్రద్ధగా చూస్తాం దేవరిని చెప్మా?'

యలమంచిలి భార్గవీరాణి, విజయవాడ-3

మీకు తెలుసా?

1. ప్రతి సంవత్సరము జనవరి 1 నుండి మొదలగుటకు కారకు లెవరు? ఎందువలన?
2. ప్రపంచములో కెల్ల పొడవైన రోడ్ టన్నెల్ ఏది?
3. భూగోళముపై ఉత్తరార్ధముకంటే దక్షిణార్ధములో ఎక్కువ భూప్రదేశము కలదా?
4. ప్రపంచములోకెల్ల పెద్ద అగ్నిపర్వతము ఎచట నున్నది? దాని పేరేమి?
5. కృశ్చేవ్ పూర్తి పేరేమి?

(జవాబులకు చివరకాలం చూడుడు)

బాలవిహారం

పెర్సీ బైషీ షెల్లీ

భావనను మలచుకొన్న కల్పనాకౌశలమే కావ్యం. సత్యాన్ని వెలువరించి, ఉత్తమమైన,ఉదాత్తమైనపాత్రలచిత్రణతోకూడినఆదర్శమైన సాహిత్యానికి ఒక విశిష్టత వుంది. అది దివ్యమైనది. అది సర్వదర్శన సంగ్రహదర్పణము. ఒక విశాలమైన కాంతి, భావన, భావుకత ఆర్ద్రత వ్యక్తి నిజజీవితంలో, సమాజపు నిత్యజీవితంలో ప్రకాశింప జేయటం, ఉత్తమమైన సాహిత్యం యొక్క నిర్దుష్టప్రయోజనం. అందువలననే, సాహిత్యం అంతర్గత, బహిర్గత సౌందర్యసంపదకము. ఇలాంటి భావనలు కలిగి, అపూర్వమైన కావ్యసృష్టి గావించి, సాహిత్యచరిత్రలో, ఒక నిర్దుష్టమైన స్థానాన్ని సంపాదించుకున్న మహనీయ వ్యక్తి పెర్సీ బైషీ షెల్లీ.

1792 ఆగస్టు 4వ తారీఖున షెల్లీ ససెక్సులో గల వారెన్‌హామ్‌లో జన్మించాడు. ఆయన తండ్రిపేరు టిమోతీ షెల్లీ. బాల్యంలో షెల్లీ యిజిల్‌వర్తులో గల సయన్‌హౌస్ ఏకాడమీలో వుండి చదువుకునేవాడు. చిన్నతనంనుండీ షెల్లీ స్వీయ కల్పనాజగత్తులో విహరించేవాడు. చాలా ఆవేశమైన భావాలు ఆయనకు వుండేవి. తర్వాత షెల్లీ ఈటన్‌లో చదువుకున్నారు. అక్కడ అతనికి డాక్టర్ లిండ్‌తో పరిచయం, స్నేహం కలిగింది. ఒక సమయంలో డాక్టర్ లిండ్ షెల్లీని ప్రమాదకరమైన వ్యాధినుండి రక్షించారు.

1810లో, షెల్లీ ఆక్స్‌ఫర్డు యూనివర్శిటీ కాలేజీలో ప్రవేశించారు. అప్పటికే అతని హృదయంలో వింతశైలిలో రాసే మహాకవి జెఫ్రీజీ రచనలు ఒక స్థానం ఆక్రమించుకున్నాయి. మిస్‌హారియట్ గ్రోవ్‌ను ప్రేమించాడు షెల్లీ. కాని హారియట్‌కు వేరొకరితో పెండ్లి జరిగిపోయింది. ఆక్స్‌ఫర్డులో ఆయనకు థామస్ జాఫర్‌సన్ హాగ్ అనే సన్నిహిత స్నేహితుడు వుండేవాడు. షెల్లీ తత్వము ఆయనకు మతంమీద గలిగిన నిర్లిప్తత అతన్ని చాలా సంఘర్షణలకు గురిచేసింది. 1811లో ఆయన 'ది నెసెసిటీ ఆఫ్ ఎథీయిజమ్' అనే ఒక చిన్న పుస్తకాన్ని రాసి ప్రచురించారు. అందువలన ఆయనను కాలేజీనుండి [illegible] బహిష్కరించారు. ఆయన స్నేహితుడు హాగ్ షెల్లీ బహిష్కరణ విషయంలో కలుగజేసుకోగా అతన్ని కూడా వెళ్లగొట్టారు. మిత్రులిద్దరూ కలసి, ఆక్స్‌ఫర్డును విడిచి లండన్‌లో పోలండు వీధిలో ఒక గదిలో నివసించేవారు. కొంతకాలం తరువాత హాగ్ లా చదవడానికి యార్కుకు వెళ్లిపోయాడు.

షెల్లీకీ, ఆయన తండ్రికీ అభిప్రాయ భేదాలు వుండేవి. అందువలన షెల్లీ డబ్బుకు యిబ్బందులకు గురియౌతూ, చాల కష్టపడేవాడు. ఈ సంగతి వాండ్స్‌వర్తులో చదువు కొంటున్న అతని చెల్లెలు గ్రహించి తోటిసహాధ్యాయురాలితో తమ దగ్గరవున్న డబ్బును షెల్లీకి పంపించేవారు. అపుడే ఆయనకు చెల్లెళ్ళ సహాధ్యాయురాలైన మిస్‌హారియట్ వెస్టు బ్రూక్‌తో స్నేహం కలిగింది. మిస్ హారియట్ వెస్టుబ్రూక్ ఒక రిట్యైర్డు కాఫీహౌస్ ప్రొప్రయిటర్ రెండవ కుమార్తె. మొదటి కుమార్తె పేరు ఎలిజా. మిస్ హారియట్ వెస్టుబ్రూక్, షెల్లీ వుభయులూ ప్రేమించు కొన్నారు.

1811 ఆగస్టు 28 న మిస్ హారియట్ వెస్టుబ్రూక్, షెల్లీ ఈడెన్‌బర్గు పారిపోయి, అక్కడపెళ్లి చేసుకొన్నారు. షెల్లీ మేనమామ [illegible] పిల్‌ఫోల్డు షెల్లీ దంపతులకు ఆర్థికంగా చాలా సహాయం చేసేవాడు. వారు యార్కు, కిస్‌విక్, వేల్సు లైన్‌మౌత్—మొదలైన ప్రదేశాలలోనివసించారు యార్కులో బ్రూక్ సోదరి ఎలిజా షెల్లీ దంపతులతో కలసింది. అప్పటినుండి షెల్లీ జీవితంలో ఒడిదుడుకులు ప్రారంభమయ్యాయి.

1812 లైన్‌మౌత్‌లో ఆయన భూత భవిష్యద్వర్తమాన కాలాల్లోవుండే, సమగ్రమైన విశ్వయార్ని ఆధారంగా, ఆయన సునిశిత మేధాశక్తికీ, దర్పణంలాంటి 'క్వీన్‌మాబ్'అనే పద్య కావ్యాన్ని రాశారు. 1813 లో ఆయనకుఒక కుమార్తె కలిగింది. ఈడెన్‌బర్గులో జరిగిన వారి వివాహం చట్టసమ్మతమని తెలియజేయుటకు షెల్లీ దంపతులు 1814లో లండన్‌లో మళ్లీ పెళ్లిచేసుకున్నారు. ఎలిజా వెస్టుబ్రూక్ మూలంగా ఏర్పడిన గృహకలతలవల్ల షెల్లీదంపతులలో బేధాభిప్రాయాలు యేర్పడ్డాయి.షెల్లీకి మనశ్శాంతి శూన్యమయింది. షెల్లీకి విలియమ్ గాడ్‌విన్ రాసిన 'పొలిటికల్‌జస్టిస్'అనే పుస్తకం ఆతన్ని ఉత్తేజితుడ్ని చేసింది. ఆ పుస్తకాన్ని ఆయన ఈటన్‌లో వుండేటపుడే చదివాడు. తర్వాత షెల్లీ ఆయనతో ఉత్తరాలద్వారా పరిచయము సంపాదించు కున్నారు. గాడ్‌విన్ చాలా బీదవాడు. ఆయన ఆర్థికస్థితిని బాగు పరచడానికి షెల్లీ ప్రయత్నాలు చేశారు. అప్పుడే షెల్లీ గాడ్‌విన్ యింటికి తరచు వెళ్లడం ప్రారంభించాడు. గాడ్‌విన్‌కు మేరావుల్స్టన్ క్రాఫ్టు'అనే కూతురు వుంది. షెల్లీ, ఆమె ప్రేమించుకొన్నారు. షెల్లీ హారియట్‌తో విడాకులు కోరగా, హారియట్ అంగీకరించలేదు. విపరీతమైన మనోవ్యథ హారియట్‌ను జ్వరపీడితురాల్ని చేసింది. అప్పటికే ఆమె గర్భిణి. కొంతకాలం ఆమెకు అతను పరిచర్య చేశాడు.

1814 జూలై నెలలో, ఆయన మేరీతో ఫ్రాన్సు దేశం వెళ్లి పోయాడు. వారితోపాటుగా గాడ్‌విన్ మొదటి భార్యకు కలిగిన కూతురు జేన్‌క్లేర్‌మాంట్‌కూడాఅనుసరించింది. ట్రాయిస్ నుండి షెల్లీహారియట్‌ను స్విట్జర్‌లాండ్‌లో కలియమని ఉత్తరం వ్రాశారు. వారు ఆర్నెల్ల ఫ్రాన్సుదేశం తిరిగి లండన్ చేరుకున్నారు. తర్వాత ఆయన హారియట్‌ను కలుసుకున్నారు. ఆమెకు కొడుకు జన్మించాడు.

1815 లో, ఆయన తాతగారైన సర్ బైషీ షెల్లీ చనిపోయారు. అప్పులవాళ్ళ తగాదాలు, కోర్టువ్యవహారాలు, తండ్రి టిమోతీపరిష్కరించి, షెల్లీకి ప్రతిసంవత్సరం వెయ్యి పౌనులు కేటాయించారు. షెల్లీ భార్య హారియట్‌కు 200 పౌనులు తనకు వచ్చిన డబ్బులో ప్రతి సంవత్సరం యివ్వాలని కేటాయించాడు.

1815 లో షెల్లీ 'అలాస్టర్' అనే పద్యకావ్యం రాసి, మార్చి 1816 లో ప్రచురించారు. యిది గొప్ప పుస్తకం. 1816 జూన్ నెలలో షెల్లీ మేరీ లోను, పెర్సీతోను, క్లేర్‌మాంట్‌తోను జెనీవాకు వెళ్ళారు. స్విట్జర్లాండులోషెల్లీ లార్డ్ బైరన్ మహాకవి సహవాసియైనారు. వారిరువురికీ ఆర్ద్రత, భావుకత నిండిన హృదయభావాల సమన్వయంతో ఒకరి ప్రతిభను ఒకరు గుర్తించుకున్నారు. అప్పుడే షెల్లీ 'హైమ్ టు మాంట్ బ్లాంక్'మొదలైనపద్యాలు, 'హైమన్ టు యిన్‌టెలెక్చువల్ బ్యూటీ' అనే పద్యాలు రాశారు. షెల్లీ బైరను కోరికపైన మేరీకూడా ఒక 'ఫ్రాంకెన్‌స్టీన్' కథ రాసింది. 1816 ఆగస్టు నెలలో షెల్లీ కుటుంబము లండను తిరిగి వచ్చింది.

షెల్లీకి లేహంట్ అనే విమర్శకునితో పరిచయం కలిగింది. లేహంట్ షెల్లీ రచనలనుసునిశితమైన దృక్పథంతో సద్విమర్శ చేసేవాడు. డిసెంబరు నెలలో షెల్లీ భార్య హారియట్ హఠాత్తుగా చనిపోయింది. తర్వాత షెల్లీ మేరీని పెళ్లిచేసుకున్నాడు.హారియట్‌కు కలిగినసంతానంపై కోర్టు వారుషెల్లీకి గార్డియన్‌షిప్పు యివ్వడానికి నిరాకరించారు. ఆయనకు అందువలన కలిగిన బాధనూ, కోపాన్నీ వెళ్ళగక్కుతూ ఒకపెద్ద పద్యం రాసి న్యాయనిర్ణేతలకు పంపించారు.

1817 లో థేమ్సునదగ్గర మార్లో అనే ప్రదేశంలో యిల్లు తీసుకుని షెల్లీ నివసించేవారు. అక్కడే 'రివోల్ట్ ఆఫ్ యిస్లామ్' పూర్తిచేసి, 'రోజలిండ్ అండ్ హెలిన్' రాయటంమొదలుపెట్టారు. 'ప్రిన్సు అథానీస్' అనే ఖండికను కూడా ప్రచురించారు.

నిర్విరామమైన కృషి, వాతావరణంలో మార్పు వల్ల ఆయన అలసిపోయి జ్వరపీడితు డయ్యారు. డాక్టర్లు స్థలం మార్పు, విశ్రాంతి అవసరమని సలహా యిచ్చారు. అందువలన, అంతకు పూర్వమే చూడాలనుకుంటున్నయిటలీదేశానికి షెల్లీకుటుంబము, క్లేర్‌కుటుంబము 1818 లో బయలుదేరారు. వారు మిలాన్, లెగ్‌హారన్, ల్యూకా మొదలయిన పట్టణాలు తిరిగారు. క్లేర్‌మాంట్ తన బిడ్డను బైరన్‌మహాకవి వద్దకు పంపించివేసి, వారితో పర్యటించింది. క్లేరుకు, బైరనుకు మధ్య కలిగిన అభిప్రాయభేదాల్నిపోగొట్టాలని సామరస్యం కుదర్చాలని, బైరన్ వద్దకు రెండుసార్లు వెళ్ళాడు. బైరను జీవనవిధానం షెల్లీకి విస్మయం కలిగించింది. బైరన్‌కూ తనకూ జరిగిన సంభాషణలు, బైరను జీవన విధానాన్నీ, వెనిస్‌లో కలిగిన అనుభవాన్నీ షెల్లీ 'జూలియన్ అండ్ మదాలో' చిత్రించారు.

ఇటలీలో ఆయన ఒక నిర్ణీతమయిన ప్రదేశంలో వుండక, దేశమంతా తిరిగాడు. అప్పుడే ఆయన మేధాశక్తి పున్నమైన కీర్తిశిఖరాలు చేరుకున్నది. 1818 లో ఆయన గొప్పదైన 'ప్రొమిథ్యూస్ అన్ బౌండ్'ను రాయటం ప్రారంభించి, 1819 లో పూర్తిచేసి ప్రచురించారు. తర్వాత 'ది సెన్‌సీ' అనే పద్యాత్మకమైన నాటకాన్ని రాశారు. తర్వాత ఆయన పద్యకావ్యాలు రాయటంలో నిమగ్నమయ్యారు. 1819 లో 'ఓడ్ టు ది వెస్ట్ విండ్', 1820 లో 'ది క్లౌడ్' 'టు స్కైలార్క్', 'ది హైమన్ ఆఫ్ ది పాన్', 'అరెథూసా', 'సాంగ్స్ ఆఫ్ ది ప్రోసర్పైన్'— మొదలైనవి వ్రాశారు.

1820 లో ఆశ్రమంలో బంధించబడ్డ ఎమిలియావివానీని కలుసుకొనటం సంభవించింది. అపుడే ఆయన 'ఎపిప్సైకిడియన్' అనే పద్యాల్ని ఆధ్యాత్మికభావాలతో రాశారు. 1821 లో రోం నగరంలో మహాకవి 'కీట్సు' మరణవార్త ఆయనకు అధికమైన విచారాన్ని కలిగించింది. ఆ శోకతప్తహృదయంతో కీట్సు మరణాన్ని, అందువలన కలిగిన బాధను 'ఎడోనేస్' లో వెలువరించారు. కీట్సుకు, షెల్లీకి పరిచయం లేకపోయినా, కీట్సు సాహిత్యం, రచనలు,షెల్లీతో మహత్తరమైన అవినాభావసంబంధమైన ఆరాధనాభావాన్నికలిగించాయి. తర్వాత షెల్లీ గ్రీక్ స్వాతంత్ర్యపోరాటం,వాటిసంఘటనలవలన వుత్తేజితుడై 'హెల్లాస్' అనే పద్యనాటకాన్ని రాశారు.

ఇటలీలో, పిసాలోషెల్లీ, బైరనులు యిరుగుపొరుగున వుండేవారు. అపుడే ఆయనకు ఎడ్వర్డు విలియమ్సు, ఆయన భార్య జేన్, ఎడ్వర్డు జాన్ ట్రిలావెనీ మొదలయిన ప్రముఖవ్యక్తుల పరిచయం, స్నేహం కలిగింది. తర్వాత యీ ప్రముఖ వ్యక్తులేషెల్లీ జీవితచరిత్ర, ఆయనతో వారికి కలిగిన అనుభవాలు రచించారు. షెల్లీ, బైరన్, లేహంటు, లు కలిసి ఒక పత్రికను ప్రచురించి, వారి సంయుక్త రచనలు వెలుపరించాలని సంకల్పించుకున్నారు. పత్రికనుస్థాపించి, నిర్వహించడమంటే మాటలతోపనికాదు. షెల్లీడబ్బు మదుపు పెట్టడానికి నిశ్చయించాడు. కొంత డబ్బునుషెల్లీ లేహంటుకు పంపించి యిటలీ రమ్మన్నారు.

1822 వసంత ఋతువులో షెల్లీ కుటుంబము, విలియమ్సు కుటుంబము స్పెజ్జా అఖాతం వద్ద యిల్లు తీసుకున్నారు. వారి కార్యక్రమంలో సముద్రంమీద పడవ నడపడం అలవాటయింది. షెల్లీకి యీతరాదు. పడవ చుక్కాని చేతికిస్తే, ఆయన పుస్తకం చదువుకుంటూ, పడవ నడపడానికి ప్రయత్నించేవారు. వేసవికాలంలో ఆయన జీవితం గురించి చరమదశాపన్న గురించి యెక్కువగా ఆలోచించారు.

1822 జూన్ నెలలో లేహంట్ జినోవా వచ్చారు. విలియమ్సు,షెల్లీ లెగ్ హారన్ వరకూ సముద్రప్రయాణం చేసి, లేహంట్‌ను కలుసుకున్నారు. తర్వాత జూలై 8 వ 'పిసా' వెళ్లారు. అక్కడనుండి వాతావరణం బాగులేదని [illegible] చెబుతున్నా వినక, సముద్రంలో తిరిగి పడవమీద యింటికి పోదామని బయలుదేరారు. కానీ, దారి మధ్యలో తుపాను, పెనుగాలి సముద్రగర్భంలో ప్రజ్వలించింది. పదిరోజుల తరువాత 'వయారెగ్గియో' దగ్గర సముద్రపు వడ్డున, ఆయన మృతకళేబరం కనుగొనబడింది. ఆయన జేబులో సొఫొక్లీసు సంపుటం, రెండవదానిలో కీట్సు పద్యాలు తెరవబడి, మధ్యకు మడిచి వున్నాయి. ట్రిలావెనీ, లేహంట్, బైరన్, షెల్లీ దేహానికి అంత్యక్రియలు [illegible] జరిపారు.

—శ్రీ వేమకోటి సీతారామశాస్త్రి.
బరంపురం.

'సైరు కోతకు'

చిత్రకారుడు: బి. యోగనాథ్
విజయవాడ-3

సంభాషితాలు

అందమున్నది శరీరానికి మాత్రమే.
కోరికల కోరువాడు బిచ్చగాడు కాదు.
ప్రతి విషయానికి మొదలుంటుంది.
నీవు చూసినదంతా, అర్థం విన్న దంతా నిజం అని నమ్మబోకు.
మంచి ఎప్పుడూ చెడ్డకు ఎదురుగా వుంటుంది.
రెండు పిట్టలు పొదలో వుండటంకన్న, ఒక పిట్ట చేతిలో వుండడం మంచిది.
చెయ్యి కాలిన బిడ్డ నిప్పుదగ్గరకి పోదు.
మానడానికి సాధ్యం కానిది అనుభవించాలి.
చెప్పినది వినదలచనివాళ్ళకన్న చెవిటివాళ్ళు వేరే వాళ్ళు లేరు.
కుత్సితుడైన స్నేహితునికంటె శత్రువేమేలు.
తండ్రి ఛాయలలోనే కొడుకు.
అందరికీ స్నేహితుడైనవాడు, ఒక్కరికీ కాలేడు.
అద్దాల మేడలో నివసించువారు, రాళ్ళు రువ్వలేరు.
ఎప్పటికీ వేయకున్నప్పటికీ, కొంచెం ఆలస్యమయినా ఫరవాలేదు.
వినేవారు తమ గురించి వినడానికి ఇష్టపడరు.
ధనము ఉత్తమమైన సేవకుడు, అధముడైన గురువు.
వంటకము రుచి తింటేగాని తెలియదు.

ఆంగ్లమూలం:— వి. హెచ్. కోలిన్స్.
స్వేచ్ఛానువాదం:— సా.శివా. ఎం. ఏ., మదనపల్లె.

అనంతపురం బాలవిహారంశాఖ సమావేశం

8—12—63వ తేదీ వుదయం, కలంస్నేహితులు,బాలవిహారం సభ్యులూ శ్రీ యన్.ఏ.సత్తార్ అధ్యక్షతన లలితకళాపరిషత్తులో సమావేశమైనారు. మి: సి. వి. యల్. కృష్ణప్రార్థనతో సమావేశం ప్రారంభమైనది.

నేటి విద్యావిధానంగురించి శ్రీ గోపాలకృష్ణగారు,ప్రార్థనావశ్యకతగురించి మి:కె.యన్.శ్రీధర్, స్వర్గీయ కెన్నెడీనిగురించి మి. వెంకటేశ్వర్లు, శిల్పకళ గురించి శ్రీ సి. యస్. సత్యనారాయణగారు, భారతదేశపు ఎటువంటి పరిస్థితుల్లో జరిగిందాన్నిగురించి చౌదరిగారు మాట్లాడారు. చిరంజీవులు [illegible], వాసు,శర్మ గాంధీమహాత్ముని బుర్రకథ వినిపించారు. మి:[illegible], వెంకటేశ్వర్లు పాటలు పాడారు. జాతీయ గీతంతో సమావేశం ముగిసింది.

వచ్చే సంచికలో
పరిగి రాధాకృష్ణ,
'శాంతిశ్రీల గేయాలు'
బి యోగనాథ్ రచించిన
'వాత్సల్యం' కథ చదవండి

'' అంత సీరియస్‌గా చూస్తావెందుకమ్మా ! ''

చిరంజీవి రవిశేఖర్
విజయవాడ

'మీకు తెలుసా' కు జవాబులు

1. జూలియస్ సీజరు. రోమన్ కాన్సుల్స్ అధికారం స్వీకరించిన రోజు అది.
2. మెర్సీ టన్నెల్ (లివర్‌పూల్, బర్కెన్‌హెడ్)
3. లేదు.
4. హవాయి ద్వీపములో. హాలికేలా.
5. నికితా సెర్గియేవిచ్.

సేకరణ : ముళ్లపూడి
సత్యనారాయణరావు, విజయవాడ

తారాబలం-చంద్రబలం

29—12—1963 మొదలు 4—1—1964 వరకు

గ్రహస్థితి

(గ్రహస్థితి:మిథునంలో రాహువు. ధనుస్సులో సూర్యుడు బుధ, కుజ, కేతువులు. మకరంలో, శుక్ర, శనులు. మీనంలో, గురుడు. వృషభ రాశిని కర్కాటక సింహంలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూనెలు, వస్త్రములు—స్వల్ప తేజీ. బంగారు, వెండి నువులు — మందీ. వనువు — మందీ.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

కార్యభారం అధికం. మీ తొందరపాటువలన మాటలలో చేతలలో పొరపాట్లు రాగల సమయం. మనోనిబ్బరం. దూరదృష్టి అవసరం. వ్యవహారిక, ఆర్థిక, విషయాలలో ఎవరినీ అతిగా నమ్మవద్దు. శుభ, లాభాలకు తలచిన పనులు నిదానంగా అనుకూలిస్తాయి. వెంటనే ఫలితం లభించాలన్న ఉద్దేశ్యంలో వృథా ప్రయాసపడకండి. వ్యాపారం సామాన్యానుకూలంలో సాగిపోతుంది. అత్యాశకు పోకండి. ఉద్యోగాలలో మీపై అధికారులు కొంచెం దర్పం చూపిస్తుంటారు. ఓర్పుతో ముందుకు సాగిపోవాలి. పెద్దలతో వాదనలు పనికిరావు. ఎదురు చూస్తున్న ఆదాయం అందివచ్చి శుభ పుణ్యకార్యాలు నెరవేరుతవి.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా, రోహి, మృగ 1, 2 పా,)

మధ్యమధ్య ఏవో ఆలోచనలు ఆశలు, కల్పించుకొని మీ పనులకు భంగం కలిగించుకోవద్దు. లభించిన అవకాశాన్ని వినియోగించుకొని తృప్తిపడటం మంచిది. దైవాను గ్రహమున మీ పరిస్థితికి ఎట్టి లోపం రాదు. సంఘంలో మాట చలామణి మర్యాద మన్ననలు బాగుంటవి. కుటుంబ విషయాలలో కొన్ని కొరతలు కనుపిస్తున్నా అట్టివి ప్రత్యక్షంగా బాధించేవి మాత్రం కావు. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికందుతుంది. సౌకర్యములు సమకూరకున్నా సాధక బాధకాలు కొంతవరకు తీరుతవి. వృత్తి వ్యాపారాలలో కొంది అనుకూలత లభిస్తుంది. సంబంధంలేని వ్యవహారాలకు వ్యక్తులకు, వాదనలకు పోవ్యమైనంత దూరంగా ఉండటం మంచిది. ఏవిధమగు పెట్టుబడులు పెట్టవలదు.

మిథునం

(మృగ 3, 4, పా ఆరు, పున 1, 2, 3, పా.)

ఏవిషయంలోను తొందరపడి ఒక నిర్ణయానికి రాకూడదు. సమయోచితంగా వ్యవహరించడం మంచిది. ప్రస్తుతం వ్యవహారికంగా తీవ్రమగు పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. పోరుపాలకు ప్రతిజ్ఞలకు సమయం కాదు. నిదానంగా అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఒకదారికి వస్తవి. మీ న్యాయమార్గమే మీ విజయానికి తోడ్పడుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో, ధనాదాయ మార్గాలలో, విశేష ఫలితాన్ని ఆశించతగు సమయంకాదు. తలవని తలంపుగా ద్రవ్యం సమకూరుతుంది. ఎదురుచూస్తున్న ఆదాయం కూడా అందివచ్చి అవసరములు తీరుతవి. పిల్లల ఆరోగ్య విషయాలలో, ప్రయాణాలలో నిర్లక్ష్యం పనికిరాదు.

కర్కాటకం

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఎదురుచూడని మార్పులు ఎదుర్కోవలసిన సమస్యలు ఎప్పటికప్పుడు సిద్ధమౌచుంటవి. కార్యభారం పెరుగుతుంది. దేహాలస్యం లోపిస్తుంది. వ్యవహారికంగా కొంత శ్రమ తోచినా ముందు ముందు ఫలితం పొందగలమన్న ఆశలు కనుపిస్తుంటవి. అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతవి. నూతన వ్యాపార పరిశ్రమల గూర్చి పెట్టుబడుల రూపంలో ఋణభారం పెరుగుతుంది. ఉద్యోగంలో మాట చలామణి మర్యాద మన్ననలు బాగుంటవి. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికందక ఇబ్బందులు తీరుతవి. కుటుంబ విషయాలలో పరస్పర భేదాభిప్రాయాలున్నా మీ మాటకు ఎదురుండదు. 1, 2 తేదీలలో కార్యానుకూలం, శుభవార్తా శ్రవణం.

సింహం

(మఖ, పూఫ, ఉఫ 1 పా,)

పరస్పర స్నేహము బంధాలలో, మూతి విశ్వాసాలు, డబ్బును గూర్చిన విషయాలలో పొరపాటులు తగవు. సంబంధం లేకపోయినా కొన్ని సందర్భాలలో నిందలు మీ పైకి వస్తుంటవి. ఏ విషయంలోను తొందర పడతగు సమయం కాదు. కుటుంబంలో పిల్లల ఆరోగ్య కారణాలవల్ల అదనపు ఖర్చులు అధికమవుతవి. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగిపోతుంటవి. కవులు, గాయకులు బాగా రాణిస్తారు. సన్మానాలు కూడా లభించవచ్చు. శుభకార్యాలోచనలు కలిసిరాగల సూచనలున్నవి. అనవసరపరులను కొంచెం కనిపెట్టి ఉండటం అవసరం. రావలసిన ఆదాయం చేతికందు తుంది. బంధుమిత్రుల రాకపోకలతో, సుఖ సంతోష కార్యక్రమాలతో కాలం ప్రశాంతంగా సాగిపోతుంది.

కన్య

(ఉఫ 2, 3, 4, పా, హస్త, చిత్త 1, 2, పా)

మీ బుద్ధిబలంతో పరిస్థితులను అనుకూలంగా త్రిప్పుకొనకలుగుతారు. దైవికంగా జరిగే మార్పులు కొన్ని మీ అనుకూలతకు మార్గములవుతుంటవి. ప్రయాణ మూలక కార్యసిద్ధియును గొప్ప ధనలాభములను సమకూరుతవి. ఒకరిద్దరి స్నేహితులతో విరోధం రాగల సూచనలు సహితం లేకపోలేదు. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది తొందరలు తీరుతవి. బంధుమిత్రుల తాకిడి, ధనరాసంలో సాయపడటంవంటి బాధ్యతలు అధికం కావచ్చు. వృత్తి మార్గాలలో తోటివారి సహకారం లభిస్తుంది. తరచు గొప్పవారితో సమావేశాలు సంభవిస్తుంటవి, వ్యవహార రంగంలో అనుకూలం మీ మాటకు గౌరవం లభిస్తుంది.

తుల

(చిత్త 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా).

మీ సుహృద్భావమే కొన్ని చిక్కులకుమూలం అగుచుంటుంది. ఒక్కొక్కప్పుడు మీ సహాయ సంపదలను వాడుకుంటూ, చులకనగా మాట్లాడేవారుంటారు. అట్టివారిని గూర్చి మీ మనస్సుకు బాధ కల్పించుకోవద్దు. మీ న్యాయదృష్టి మీకు తోడ్పడుచు అన్ని విధాలా ముందుకు నడిపిస్తుంది. సంఘంలో మీ గొప్పతనాన్ని పదిమంది చెప్పుకుంటారు. గౌరవప్రదమైన కార్యక్రమాలు మీచే నిర్వహింపబడుతవి. సాహిత్య కృషి రాణిస్తుంది. శుభకార్య ప్రసంగాలు, ప్రయత్నాలు అనుకూలంగా సాగుతవి. వృత్తి మార్గాలలో కొంది అనుకూలత లభిస్తుంది. ప్రయాణ సూచనలున్నవి. ఎదురుచూస్తున్న ఆదాయం అందివచ్చి అవసరములు తీరుతవి.

వృశ్చికం

(విశా 4 పా, అనూ, జ్యేష్ఠ)

సందేహాలు మిమ్ము విడువవు. ఏ సందర్భం గానూ ముందుకు సాగనీయవు. కాని సాహసించి కార్యరంగంలోనికి దిగితే, స్వల్ప అనారోగ్యం, ధనలోపం మొదలగు కారణాలు ఏవీ మీ కార్యకలాపాలకు అడ్డురావు. మీ ఆలోచనలకు అనవసరములకు తోడ్పడు స్నేహం లభిస్తుంది. వృత్తి మార్గాలలో ఇంతకుముందు జారవిడచిన అవకాశాలన్నీ తిరిగి లభిస్తాయి. ఉద్యోగ వ్యాపారాలలో ప్రోత్సాహం. నూతనోద్యోగ ప్రయత్నములకు అనుకూలం లభిస్తుంది. కుటుంబంలో సామాన్య ఇబ్బందులను పెద్దవిగా చేసి యోచిస్తూ మీ మనస్సును వ్యాకులపరచుకోవద్దు. ఎదురు చూస్తున్న ఆదాయం చేతికంది మనశ్శాంతి లభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూ షా, ఉషా 1 పా).

దైవికంగా జరిగే మార్పులు కొన్ని మీ అనుకూలతకు అభివృద్ధికి మార్గములవుచుంటవి. వృత్తిమార్గాలలో తోటివారి సహాయం, అధికారుల ఆదరణ లభిస్తుంది. హోదా అధికారాలు పెరుగుతవి. వాటితో బాధ్యతలు ఆడంబరముల గూర్చిన ఖర్చులు కూడాపెరుగుతవి. క్రిందిఉద్యోగులతోనౌకరులతో కొన్ని పేచీలు వచ్చి సమసిపోతుంటవి. ఖర్చులంతు కలహాలకు దారితీసే సలహాలను పాటించకండి. వ్యాపారంలో అత్యాశకు పోక లభించిన అవకాశాన్ని వినియోగించుకొని తృప్తిపడటం మంచిది. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది తలచిన పనులు ప్రయాణాలు సక్రమంగా సాగుతవి. దైవకార్యాలు నెరవేరుతవి.

మకరం

(ఉషా 2, 4, 3 పా శ్రవ, ధని 1, 2 పా.)

అవకాశాన్ని ఆధారాన్ని చూసుకోకుండా ఎక్కువ ధనవ్యయంతో కాగల కార్యాలను తలపెట్టకండి. ఇతరుల సలహాలు పిహాయాలు నమ్మవలసిరావు. మీ శ్రమ ఫలితమే మీకు అక్కరకు వస్తుంది. ఉద్యోగంలో అధికారుల మెప్పును పొందుతారు. మంచి మార్పులు రాగల అవకాశాలున్నవి. వ్యాపారంలో నిదానం, జాగ్రత అవసరం. నౌకరులకు బాధ్యతగల విషయాలను అప్పగించవకండి. విరోధులను కొంచెం కనిపెట్టి ఉండటం మంచిది. నూతన మార్గాలలో ధనం లభించి తొందరలు తీరుతవి. కుటుంబ విషయాలలో సుఖం లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతవి. మీ ఆరోగ్యం అంత బాగుండదు. నిర్లక్ష్యం పనికిరాదు. ప్రయాణాలలో జాగ్రత అవసరం.

కుంభం

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా.)

మీ శక్తి సామర్థ్యముల వినియోగించి వృత్తి మార్గాలలో ముందుకు పోవలసిన సమయం. సాహసించి కార్యరంగంలోనికి దిగితే సాధ్యపడని కార్యం అంటూ ఉండదు. మీ శ్రమకు, మీ పెట్టుబడులకు, తగిన ప్రయోజనం పొందుతారు. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహకర మైన మార్పులు వస్తవి. మీ అభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. సంతోష సమస్యలు తొలగుతవి. ఆదాయం బాగుంటుంది. శుభాలకు శుభాలకు విరివిగా ఖర్చు చేస్తారు. బంధువుల వల్ల కొన్ని నిష్ఠుర ప్రసంగాలు రావచ్చు. ప్రయాణాలవల్ల కార్యసిద్ధి, ధనలాభం, గౌరవం లభిస్తుంది.

మీనం

(పూ భా 4 పా, ఉ భా, రేవతి)

మీ జాగ్రతవలన వ్యవహారికంగా రాబోవు ఇబ్బందులను ముందుగా తొలగించుకోకలుగుతారు. నూతన మార్గాలలో ధనాదాయ ప్రయత్నాలు అనుకూలించి మీ కార్యకలాపాలు ముందుకు సాగుతవి. భాగస్థులతో కలహప్రసంగాలు రాగల సూచనలున్నవి. ఓర్పు మిగుల అవసరం. రాజకీయ రంగంలో మీ సలహాలు అనుకూలిస్తవి. వృత్తి మార్గాలలో శ్రమతోస్తున్నా అందుకు తగిన ప్రయోజనం పొందకలుగుతారు. అంచనాలకు మించి ఖర్చు అవుతుంది. నూతన వ్యాపారానికి సంబంధించిన పనులు శుభకార్యాలోచనలు సముఖంగా కలసివస్తవి.

పుస్తక పరిచయం

సూక్తిముక్తావళి

ప్రాచీన గ్రంథములనుండి సూక్తులసంకలనము. సంకలనకర్త: పిహోధర జగన్మోహనరావు. ప్రచురణ: కాంచక్రం ప్రచురణలు: నత్తా రామేశ్వరం—వయా పెనుమంట్ర, పశ్చిమ గోదావరి జిల్లా.1/8 క్రౌను సైజులో 408 పుటలు—అట్టబయిండు: వెల ఆరున్నర రూపాయలు:

ప్రాచీన సంస్కృత సాహిత్యములో శ్రుతి స్మృతిపురాణేతిహాసములు, రామాయణభారత, భాగవతాది మహాకావ్యములు, భగవద్గీత, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రములు కావ్యనాటకచంపూ గ్రంథములు, నీతి వైరాగ్యశతకములు, చాటువులు మొదలైనవెన్నియోయున్నవి. పూర్వకాలములో ఈ కావ్యములలోని ముఖ్యశ్లోకములు విద్యార్థులకు కంఠస్థముగా వచ్చివుండేవి. ఈ కాలములో ఆ పరిపాటిపోయినది. సంస్కృతము తెలిసినవారే అరుదయి పోవుచున్నారు. ప్రాచీన కావ్యములలోను, గ్రంథములయందునను తెలిసిన అనేక విషయములు సర్వకాల దేశపాత్రలకును అన్వయించు నిత్య సత్య వచనములు. అట్టి వచనములు నేటి జీవిత వైవిధ్యమునకు నప్పునట్లు చెప్పుటకు, ఆచరణలో పెట్టుటకు ఎంతో అవకాశమున్నది. ప్రాచీన సంస్కృత సాహిత్యము కోను, శాస్త్రములలోను విశిష్టులైన కొందరి పండితులలోను మాత్రము విక్షిప్తమైయున్న ఈ సూక్తులను ఒక గ్రంథముగా సమకూర్చుడం మిక్కిలి ప్రశంసనీయము. నేటి పాఠకులకుఎంతో ఉపయోగకరము.

ప్రతి ఉదయము రేడియోలో 'సూక్తిముక్తావళి' విన్నపుడు, ఈ సూక్తులు గ్రంథరూపమున వెలువడిన బాగుండునని కొందరు శ్రోతలు అభిలషించుచు వచ్చారు. రేడియో సూక్తిముక్తావళి ప్రస్తుతపరిస్థితులలోని యుద్ధ సన్నద్ధతను హెచ్చుగా ఉద్బోధించేవిగా ఉన్నవి.వాటిప్రయోజనమువరిమితము.అట్లుకాక ఈ ప్రస్తుత గ్రంథములో అన్ని సమకాలీన విషయములకు సందర్భమునుబట్టి వినియోగించుటకు వీలయిన సూక్తులు 1250 శ్లోకముల రూపకముగా సేకరించి, వాని తెలుగు తాత్పర్యములతో కూడ చక్కగా వివరణచేస్తూ ప్రకటించినారు.సుమారు 60 ప్రాచీన గ్రంథములనుండి సంకలనముచేసిన ఈ శ్లోకములు12 అధ్యాయములుగా విభజించి (1) దేవతా ప్రార్థనము, (2) నీతిశాస్త్రము (3) ఆరోగ్యవిషయికములు (4) విద్యా విషయికములు (5) గృహస్థాశ్రమ ధర్మములు (6) ధర్మ విషయికములు (7) అర్థ వ్యవహారములు (8) స్త్రీ కామ వివాహ విషయికములు (9) రాజనీతిధర్మములు (10) సంస్కృతి సౌందర్యములు (11) మోక్ష సన్యాస ధర్మములు (12) పరిశిష్టము, అనుక్రమణికలతో విడివిడిగా ప్రచురించినారు. వీనిని చదివిన మన భారతీయ సంస్కృతిలోని ప్రధాన సూత్రములు తెలిసికొనుటకును, ఇతరులకు తెలియ జెప్పుటకును విశేషముగా ఉపయోగించును. ఈ సంకలనకర్త అవతారికలో తెలిపినట్లు భారతీయ విజ్ఞానములోని "గతమును తలచుకొని పొంగిపోవుటకు కాదు. భారతీయభావస్రోతస్వినిలో ఎట్టి మంచి యున్నదో దానిని ఆకళింపుచేసికొనుట కర్తవ్యము!" ఈ కర్తవ్యముగుర్తించియే ఈ సంకలనము ప్రచురించినారు. ముఖ్యముగా విదేశములకుపోవు విద్యార్థులు మున్నగువారు ఇతరులకు తెలుపుటకు,పఠించుటకు ఈ శ్లోకములు మిక్కిలి అనువైనవి.

ఈ సూక్తులు పండిత పామర రంజకముగా నుండుటయేగాక,మార్గదర్శకములుగానుండి జనులలో కర్తవ్యబుద్ధిని, ధర్మాభివ్యక్తిని యినుమడింపజేయుగలవు. ఇట్టి ప్రయోజనము నుద్దేశించియే ఈ సంకలనముచేసినారు జగన్మోహనరావుగారు.

ముందుగా గ్రంథముల అకారాది సూచిక నిచ్చి చివరశ్లోకానుక్రమణిక అకారాదిగా—గ్రంథములతోపాటు తెలిపియున్నారు.కావలసినశ్లోకము చూచుటకిది కరదీపికవలె యున్నది. ఇందలి తాత్పర్యము తెలిపినధోరణి, శైలి, భాష సరళముగాను,స్పష్టముగాను,సుబోధకముగానున్నది. ఉదాహరణకు మనమంతటను సామెతగా వాడుకొను శ్లోకము—

పుస్తకం వనితావిత్తం, పరహస్తగతం గతం

అథవా పునరాయాతిజీర్ణం భ్రష్టం చఖండశః.

పుస్తకము, తరుణి, ధనము తనచూడును మరొకరిదగ్గరకి పోయినచో తిరిగి రావు. ఒకవేళ తిరిగి వచ్చినను పుస్తకము చిరిగిపోయిన్నీ, స్త్రీ భ్రష్టురాలయిన్నీ,ధనముకొంచెం కొంచెంగాను వచ్చును.

అట్లే రామాయణమునుండి అందరికీ తెలిసినశ్లోకములు సీతాదేవివిగూర్చి రాముడన్నమాటలు, ధర్మరాజునిగూర్చి యే ఆర్యపుత్రుడా నను ఆడగిన మాటలు.

ఇయంగేహేలక్ష్మీరియమమృతవర్తిర్నయనయోః
అసావస్యాః స్పర్శో వపుషి బహుళ శ్చందనరసః
అయం బాహుః కంఠే శిశిరమసృణో మౌక్తికసరః
కిమస్యా న ప్రేయో యదిపరమసహ్యస్తు విరహః

ఈమె గృహమునకులక్ష్మి. కండ్లకు అమృతవర్తి. ఈమెస్పర్శ శరీరమునకు చందనసెలదివంటి అత్యంతసుఖావహము. ఈమె బాహులతికలు కంఠమునకు శిశిరమ్మృణముక్తాహారమైన మౌక్తికసరములు పెనవైచి నట్లున్నవి.ఈమెలోని సర్వమును అత్యంతానందదాయకమైనదే. ఇకవామె విషయమున అనిష్టమైనదేదైన వున్నదనిన అది ఆమెవిడబాటు ఒక్కటే!

ఇట్లే ఈ గ్రంథమున ఉల్లేఖించిన1250 శ్లోకములును తేటతెల్లమైన తాత్పర్యముతో విశదీకృతములై యున్నవి. ఇవన్నియును సంస్కృతములోనివి. ఇట్లే తెనుగు కావ్యములనుండికూడ సూక్తులను గ్రహించు వేయవచ్చును. ఇట్టి అమూల్యమైన 'సూక్తిముక్తావళి'ని తెనుగున పొందుపరచిన మహీధర జగన్మోహనరావుగారు, దీనిని ప్రకటించిన కాంచక్రం ప్రచురణల వెలగల వీరారెడ్డిగారు మిక్కిలి ప్రశంసనీయులు. గ్రంథాలయములలోను, పాఠశాలలలోను విధిగ ఉండవలసిన యీ పుస్తకము, విద్యార్థులు యువజనులు నిత్యము చూచుకొనుటకు కంఠస్థము చేసికొనుటకు వీలుగా కానుకగా నీయవలసిన ఈ గ్రంథము ప్రజాదరణ పొందగలదని అభిలషింప వచ్చును.

'సూక్తు'లను పేరున ఏవేవో సేకరించి—ఇంతకంటె ఎన్నోరెట్లు వ్యయ ప్రయాసలతో ఇంతకు నాలుగురెట్లు విలువపెట్టి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురించిన గ్రంథముకంటె ఈ పుస్తకము ఎన్నోరెట్లు ప్రయోజనకరము గాను, సకల జనరంజకముగాను ఉన్నది. దీనిని తీర్చి దిద్దిన యీ ప్రచురణకర్తలు, గ్రంథసంకలనకర్తలు అభినందనపాత్రులగుచున్నారు.

—శ్రీ వాత్సవ.

మధుర మాధవం

తొమ్మిది నాటికల గుచ్ఛము

రచన: డాక్టరు. (యస్వీ). జోగారావుగారు ప్రచురణ:(1963)అద్దేపల్లి అండ్ కో. రాజమహేంద్రవరము.

పేజీలు 213—వెల మూడు రూపాయలు.

"మధుర మాధవం"అన్నది మొదటినాటిక పేరు. గ్రంథమునకు ఆపేరు పెట్టినా, లోపల యింకో8 నాటికలున్నాయి. వీటిల్లో మూడింటిలో చిరపరిచితమయిన పౌరాణికపాత్రలు, సుపరిచితమయిన పట్టాలలో ప్రవేశించి, అవరిచితమయిన పద్ధతిలో వ్యవహరిస్తారు. అనగా, కృష్ణుడూ, రాధా, నారదుడూ, యమునాతీరం పోనూ, శకునీ, దుర్యోధనుడూ, కృష్ణుడూ, వగైరా పాత్రలు—దుర్యోధనుని మందిరము పోనూ—పసులుతూ—ప్రణయమూ, వేదాంతమూ, రాజనీతీ చర్చిస్తారు. అంటే—20వ శతాబ్దంలో విశాఖపట్టణంలో వారంతో వుండి వుంటే ఎట్లామాట్లాడేవారో అట్లా మాట్లాడతారు.

ఉదా:మొదటి నాటికలో

నారదుడు:బాగున్నది నీ వరస! నీవును వన్ను కన్నుకట్టుమున్నావన్నమాట—కృష్ణుడు మహాను భావుడు. వెన్నదొంగకూడాను. అయినవుడు మహాదొంగ యేల కాడు అన్నచో ఏమి సబబు?

రెండవ నాటికలో

శకుని: (గంటలు విని)అబ్బ! —పన్నెండు గంటలు—అర రాత్రమయిపోయినది !

యిక మూడవ పౌరాణిక నాటిక''విచిత్ర చిత్రగుప్తం''లో, చిత్రగుప్తుడుగారు, పాపుల వందరినీ కూడగట్టుకుని, ఒక సూక్ష్మమయిన రాజకీయతంత్రం పన్ని—యమధర్మరాజాసింహాసనాన్ని తను ఆక్రమించుకుంటాడు.

''కథానాయకుడు''—''మదన కామేశ్వరి'' అన్న నాటికల్లో జోగారావుగారి కల్పనాశక్తి శోభించింది. సాంఘికపాత్రలుగనుక సంభాషణలు కూడా స్వారస్యంగా వున్నాయి.

ఈ పుస్తకాన్ని శ్రీ కూర్మా గోపాలస్వామిగారు అంకితం స్వీకరించారు. తొలి పలుకు వ్రాస్తూ శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారు''యస్వీ జోగారావుగారి పాత్ర పోషణలుబాగున్నవి—హైలిలో ఉద్వేగం వుంది. ఆద్యంతమూ పొన్న రవ ధోరణి వుంది''అన్నారు.

—జగన్నాథ్

స్వీకారం

ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలి వారు ప్రచురించిన పుస్తకాలు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి సంపూర్ణ చరిత్ర
రచన: నాగశ్రీ, వెల: రు. 4—00.

సద్గురు శ్రీ సాయిబాబా చరిత్ర
రచన: నాగశ్రీ, వెల రు. 3—00.

గురుచరిత్ర అను సాయినాథ చరిత్ర
గ్రంథకర్త: వేమూరి వెంకటేశ్వరరావు వెల: రు. 3—00.

మాకియవెల్లీ-రాజనీతి:
అనువాదం : రోణంకి అప్పలస్వామి, వెల : రు. 2—75. సాహిత్య అకాడమీ, న్యాషనల్ వారి ప్రచురణ, సోల్‌డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్రప్రదేశ్ బుక్‌డిస్ట్రిబ్యూటర్సు: సికింద్రాబాదు.

గాడితప్పిన జీవితాలు:
(కథల సంపుటి) రచన : పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, ఖమ్మం మూల్యము : రు. 1—50.

కోటి విద్యలూ కూటికొరకే:
(సాంఘిక నాటకం) రచన : సీతంరాజు, వెల : ఒకరూపాయి, ప్రతులకు : అబ్బూరి సాహితీ మందిర్ 11 పనుమర్తి స్ట్రీట్, మద్రాసు—24.

ఎవరుదొంగ? కలిమి-లేమి:
(నాటికలు) రచన : రేడియో తాతయ్య, వెల : రు. 1—00. ప్రతులకు : తాతయ్య ప్రచురణలు 22 దివాన్ రామయ్యంగార్ రోడ్, పురశవాకం, మద్రాసు—7.

సిద్ధిలజ్జ:
బెంగాలీ మూలం : రవీంద్రనాథ్ మైత్ర తెలుగు అనువాదం : పన్నెపల్లి సూరి, వెల — రు. 3—00, ప్రతులకు : కవితా పబ్లికేషన్స్, విజయవాడ—2.

వేమనగీత
(ప్రథమ సహస్రము), నమూలము (తెలుగు మూలము) రచయితలు: తెలుగు మూలము: శ్రీ వేమనయోగి, సంస్కృతానువాదకులు: శ్రీరామ నృసింహకవులు గంధం శ్రీరామమూర్తి, ఇరింకి నరసింహమూర్తి. మూల్యము: రు. 4—00, ప్రకాశకులు: శ్రీరామ నృసింహ గ్రంథరత్నమాల, తోలేరు.

SREE VEMANAGEETA PRATHAMA SAHASRAM—Part I & II.
Original (Telugu) By VEMANA Sanskrit translation by: Gandham Srirama Murty and Irrinki Narasimhamurty; English translation by C. P. Brown, Publisher: Sri Rama Narasimna Grantha Ratnamala TOLERU.

శ్రీశైల మల్లికార్జున మాహాత్మ్యము
(హనుమారెడ్డి మల్లన్న) ఐదంకముల నాటకము, రచయిత: శ్రీ పైడి లక్ష్మయ్య, మూల్యము. రెండు రూపాయలు, శ్రీశైల దేవాలయ ప్రచురణము.

రణభేరి
సంపాదకులు: శ్రీ దాశరథి రంగాచార్యులు, వెల: రు. 5—, ప్రకాశకులు: చందా నారాయణ శ్రేష్ఠి, సికింద్రాబాద్.

శ్రీ కురుగంటి వ్యాసలహరి
(చారిత్రక వ్యాసములు) రచన: ఆచార్య కురుగంటి సీతారామయ్య, మూల్యము: రెండు న్నర రూపాయలు, ప్రతులకు: పిల్లలమర్రి వెంకట హనుమంతరావు, శారదాపీఠం, పట్టాభిపురం, గుంటూరు—4 లేదా, కురుగంటి కృష్ణమూర్తి డిప్యూటీ తహశీల్దార్, ఆత్మకూర్, మహబూబ్ నగర్ జిల్లా.

కల్పవల్లి
రెండవభాగము. రచయిత: కృత్తివెంటి వెంకటేశ్వరరావు, వెల: రు.1—50 ప్రతులకు: వెంకటేశ్వర గ్రంథమాల, గుడివాడ.

జలప్రళయం
గ్రంథకర్త:రావూరి భరద్వాజ,వెల:రు,2—00 ప్రతులకు: బాలసరస్వతీ బుక్‌డిపో, ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్, కర్నూలు.

ఆల్ చనలు-అనుభవములు
రచయిత: శ్రీ సుదర్శన, వెల: రు. 1—50, ప్రతులకు: శంకర్ పబ్లికేషన్స్, రాజమండ్రి,

పిశ్వవృతం
రచన: చింతా సూర్యప్రకాశరావు, అంతర్వేది పాలెం, వెల: ఒక రూపాయి.

త్యాగిధనులు
(సాంఘికనాటకం) రచన "యర్రంసెట్టి", వెల: రు. 1—50, ప్రతులకు: ఎ. వి. నరసింహారావు నాయుడు, మాచవరం, మచిలీపట్నం.

ఒకే రక్తం
(స్టేజిడ్రామా), రచన: జి. యల్. సత్యబాబు (శికూరు), వెల రు. 2—00, ప్రతులకు: ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలి.

ఆశిర లకలు
(చిన్న సింపోజియం), రచన: విద్యార్థి, వెల: 75 నయాపైసలు, ప్రతులకు: శంకర్ పబ్లికేషన్స్, 19—30 పట్టమట్టవారి వీధి, రాజమండ్రి—2.

స్రవంతి
సాహిత్య మాసపత్రిక, గిడుగు రామమూర్తి పంతులుగారి సంస్మరణ సంచిక, వెల: 35 న.పై. ప్రతులకు: దక్షిణభారత హిందీ ప్రచారసభ—ఆంధ్ర,959, ఖైరతాబాదు, హైదరాబాదు—4.

క్షయమానక ర్తవ్య నిర్ణయసంగ్రహం
గ్రంథకర్త: పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రి, జైగరంపేట, రాజమండ్రి—1.

శ్రీశైల విజ్ఞా శతి:
రచయిత్రి:బెల్లంకొండ కనకమ్మ,ప్రతులకు: బెల్లంకొండ రాఘవరావు, వెంకటరమణపురం, నరసరావుపేట.



బాక్‌లా
అజీర్తి, ఉదరవాయువు, విరుల్లో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల సీసా వెల రూ. 3/-.
దీ బాక్‌లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7



ప్రశస్తమైన బహు మన్నికైన లాంపుగ
మీరు బెంగాల్ లాంపుల్ని
ఆధారపడవచ్చును.

ఆంధ్రప్రదేశ్ కు సోల్ ఏజంట్లు
కె. ఏ. పరశురాం అండ్ కంపెనీ,
తింకరోడ్డు, హైదరాబాద్.

సుగ్గా ఇంజనీరింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్,
58. ఎం. ఎం. రోడ్డు, పహార్‌గంజ్, న్యూ ఢిల్లీ-1.
59, బెల్‌గాచియా రోడ్డు, కలకత్తా—37.

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. అది శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది. ఏ కొంచెమో అవసరముంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళ పేరు ప్రతిష్ట నమ్మకమైన అమృతాంజన్ కండరం నొప్పులకు, తలనొప్పికి, గుండె జలుబుకు ఇతర బాధలకు జలుబులకు నొప్పులకు అమోఘమైనది.

గాలి మార్పు నిత్యజీవితపు ఒత్తిడలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. ఎప్పుడూ ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తుంది. మోసం చేయడానికి వీలులేకుండా సీసా 'అబు' క్యాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

విశిష్టతకూడిన పని

కాదామరి, 50 సంవత్సరములకు పూర్వము టీవీయస్ వారు రోడ్డు రవాణాలో కాలు పెట్టారు. తమ అమూల్యమైన అనుభవంలో తాము చేయవలసినది అపూర్వమైన సాదరాభిమానములు కల్గిన కళాకారుని హస్తలాఘవముతో విశిష్టమైన పని అని తెలుసుకున్నారు.

రోడ్డు రవాణా సంస్థ నకాలంలో సరకులను బట్వాడా చేసి వ్యాపారాభివృద్ధికి సహకరిస్తూంది. సదరన్ రోడ్‌వేస్ వారు వ్యక్తిగతమైన సేవకు అనుభవ రీత్యా ఉత్తమమైన ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.



సదరన్ రోడ్‌వేస్ వారిచే మీ సరకులను పంపండి.
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై

అరబ్ నాయకుల శిఖరాగ్ర చర్చ

కయిరోలో జనవరి 13 నుంచి జరపాలని అరబ్ లీగ్ సూచన

కయిరో, డిసెంబరు 27:—అరబ్ రాజ్యాల నాయకులకు కయిరోలో జనవరి 13వ తేదీనుంచి తమ శిఖరాగ్రసమావేశాన్ని జరిపించవలసినదిగా అరబ్ లీగ్ అధికారికంగా సూచించింది. లీగ్ అసిస్టెంటు సెక్రటరీ జనరల్ డాక్టర్ సయ్యద్ నోఫల్ నేడు యీ విషయం ప్రకటించారు.

ప్రెసిడెంట్ నాసర్ కోరికపై కయిరోలో జరుగనున్న అరబ్ శిఖరాగ్రసభలో పాల్గొనడానికి మొరాకోరాజు హసన్ కయిరోకు వెళతారని మొరాకన్ విదేశాంగమంత్రి రెదాగ్వేదిరా నేడు ప్రకటించారు.

సోవియెట్ రష్యాకు 4 కోట్ల డాలర్ల మేరకు గోధుమల అమ్మకం

వాషింగ్టన్, డిసెంబరు 27:— సోవియట్ యూనియన్‌కు అమెరికానుంచి 40 మిలియన్ల డాలర్ల విలువకుమించి గోధుమలను విక్రయించడానికి, వ్యాపార సంస్థలకు అధికారరీత్యా అనుమతి ఇవ్వనున్నట్లు అమెరికా వాణిజ్య శాఖ నిన్న ప్రకటించింది.

సోవియట్ యూనియన్‌కు గోధుమల అమ్మకానికి సంబంధించి రెండు ప్రతిపాదనలు ప్రకటించబడినవని, ఒక్కొక్క అమ్మకం విలువ 20,320,000 డాలర్ల మేరకు ఉంటుందని వాణిజ్యశాఖ వెల్లడించింది. ఇంతకుమించి ఇతర వివరాలు ప్రకటించలేదు.

ప్రత్యేకమైన పరికరములతో, గొప్ప అనుభవముకల్గి సుశిక్షితులైన పనివారలతో 1964 జనవరి 1 వ తేదీ నుండి ప్రత్యేక తగ్గింపుపై మా అన్నిరకముల కార్లు "సర్వీసింగు" చేయగలమని ప్రకటించుటకు సంతసించుచున్నాము.

బస్సులకు రు. 10—00 లు. | కారు మరియు జీపులకు రు. 7—00 లు.
లారీలకు రు. 8—00 లు.

మా ఖాతాదారులు ఈ అవకాశాన్ని వుపయోగించుకొన గోరుచున్నాము.

వి. శేషగిరిరావు అండ్ సన్స్

టాటా మెర్సిడెస్ బెంజి డీలర్సు — టెల్కో సర్వీసింగ్ స్టేషన్.
బందరు రోడ్ : : విజయవాడ—2
ఫోను : 570 మరియు 2481. గ్రాము : TAMERBENZ.

మీ మోటారు వాహనము ఏ 'మేక్' అయినా సరే...

ఆస్టిన్
చెవర్‌లె CHEVROLET
డాడ్జ్
ఫార్గో FARGO
ఫియట్
హిల్‌మన్
హిందూస్తాన్
జీప్
లేలెండ్
మెర్సిడిస్
ప్లిమత్
స్టాండర్డ్

దానికి సరిపోయే స్టాండర్డ్ బ్యాటరీ లభిస్తుంది!



భారతదేశములో స్టాండర్డ్ ఎక్కువ రకముల బ్యాటరీలను తయారుచేస్తోంది!

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్, కాంజావాలా రోడ్ న్యూ ఢిల్లీ

డిస్ట్రిబ్యూటర్లు:
సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు—6.
మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు—6.
టి. సుందరం అయ్యంగారు అండ్ సన్స్ ప్రై. లి. మధురై, మరియు బ్రాంచీలు

పారిశ్రామికశాంతిని భంగపరిచేవారిపై తీవ్రమైన చర్య

శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 27:—పారిశ్రామిక శాంతిని భంగపరిచినా లేదా ప్రధానమైన పరిశ్రమలలో ఉత్పత్తిని కుంటుపరిచేకార్యకలాపాలకు పూనుకున్నా, అట్టి వారిపై చట్టరీత్యా కాని లేదా మరొక విధంగా కాని తీవ్రమైన చర్య తీసుకోబడుతుందని కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు త్రైపాక్షిక కార్మిక స్థాయీ సంఘానికి హెచ్చరించారు.

దేశం అత్యవసరపరిస్థితిలో ఉన్నదన్న విషయం, ఉత్పత్తిని నిఆటంకపరచడం ఏమాత్రం సహించబోమన్న విషయం గుర్తుంచుకోవలసిందిగా యజమానులను, కార్మికప్రతినిధులను ఆయన కోరారు. ఉత్పత్తిని మందగింపజేసినా లేదా తగ్గించినా తగిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమ్మె, పెద్దదికాని చిన్నదికాని జరిగినట్లయితే ఆ సవాలును కూడా ఎదుర్కోగలమని ఆయన అన్నారు. అయితే సమ్మె బెదిరింపు ఏదైనా ఉన్నట్లయితే దాని వెనకాల తగిన కారణం ఉండాలన్న విషయంగుర్తుంచుకోవలసిందిగా ఆయన రాష్ట్రప్రభుత్వాలను, యజమానులను కోరారు.

ఇక్కడ జరిగిన కార్మిక స్థాయీ సంఘం సమావేశానికి శ్రీ నందా కాక, కేంద్ర మంత్రులు శ్రీ హెచ్. సి. దాసప్ప, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మెహర్ చంద్‌ఖన్నా, శ్రీ కె. రఘురామయ్య, కార్మికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ జై సుక్‌లాల్ హాథీ, కార్మికశాఖ ఉపమంత్రులు శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్, శ్రీ ఆర్. కె. మాలవీయా, మద్రాసు బీహార్ ముఖ్యమంత్రులు శ్రీ యం. భక్తవత్సలం, కే. బి. సాహేలు హాజరైనారు.

అమెరికా, కంబోడియాల విభేదాలు

మకపాగల్ మధ్యవర్తిత్వానికి ఉభయదేశాల సమ్మతి

మనిలా, డిసెంబరు 27:—అమెరికా, కంబోడియాలమధ్య ఏర్పడ్డ విభేదాల పరిష్కారంలో తోడ్పడడానికి ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మకపాగల్ చేసిన ప్రతిపాదనను రెండు దేశాలు ఆమోదించాయని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీసాల్వడార్ లోపెజ్ నేడు పేర్కొన్నారు.

మనిలాలోని అమెరికన్ రాయబారితో తాను యింతకుముందే రెండుసార్లు సమావేశాలు జరిపాననీ, ఫ్నాంపెన్‌లోని ఫిలిప్పీన్స్‌రాయబారికంబోడియన్ ప్రభుత్వంతో సంప్రతింపులు సాగిస్తున్నారనీ శ్రీ లోపెజ్ అన్నారు.

మద్రాసు ఆంధ్ర మహిళాసభ యాత్రిక గృహప్రారంభోత్సవం

యాత్రికుల వసతికై సంస్థను నిర్వహించాలని ప్రభుత్వ సంకల్పం: రాజ్‌బహదూర్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) మద్రాసు, డిసెంబరు 26:— యాత్రికుల సౌకర్యార్థం, వసతిగృహాలను, హోటళ్లను నిర్వహించే నిమిత్తం ప్రభుత్వ సంస్థ నొకదానిని ఏర్పాటుచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని, త్వరలో అందుకు నిర్ణయం తీసుకుంటారనీ, కేంద్ర నౌకాయాన, విహార యాత్రల శాఖలమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ఇక్కడ ఆంధ్రమహిళాసభలో [అడయార్] యాత్రిక వసతిగృహ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూచెప్పారు.

సాంగ్లీరాణి శ్రీమతి సరస్వతీబాయ్ పట్వర్ధన్ ఈ వసతి గృహానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రమహిళాసభ సంస్థాపకురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ స్వాగతంచెప్తూ, కేంద్రప్రభుత్వం ఈ వసతి గృహానికి రూ. 150 వేలు యిచ్చారనీ, ఈ వసతిగృహంలో మహిళా యాత్రికులు, కుటుంబాలతో వచ్చేవారు, విదేశాలవారూ, మనదేశంవారూ కూడా మకాం చేయవచ్చునీ చెప్పారు.

శ్రీ రాజ్‌బహదూర్ ఇట్లా ప్రసంగించారు: విదేశీ యాత్రికులద్వారా ధనం లభిస్తుంది. ప్రస్తుతం విదేశీ ధనంలో 3.5 శాతం మాత్రమే యాత్రికులద్వారా లభిస్తున్నది. యాత్రికుల వలన ప్రపంచ దేశాలకు 700 కోట్ల డాలర్ల ఆదాయం వస్తున్నది. కానీ, భారతదేశానికి రూ. 20 కోట్ల డాలర్లు మాత్రమే లభిస్తున్నది. యాత్రికులను ఆకర్షించడానికి, వారికి తగు వసతులు కల్పించడానికి కృషి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినాము. కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫర్డ్ పరిశోధకసంస్థవారు భారతదేశానికివెళ్లే యాత్రికులలో 71 శాతం మళ్ళీ భారతదేశానికి వెళ్ళి చూడాలని వాంఛిస్తున్నారని, తేల్చారు. ఇది సంతోషకరమైన విషయం. కానీ, మిగతా 29 శాతం ఎందువలన మళ్ళీ రావడానికి ఉత్సహించటం లేదు అనేది విచారణీయాంశం. వీరిలో కొందరికి మన దేశంలోని పేదరికాన్ని చూడటం ఇష్టంలేదు. కొందరికి ప్రయాణ వసతులు, వాతావరణం, పరిశుభ్రస్థాయీ బాగాలేవు. కానీ మద్యనిషేధం వలన తమకు రావడం యిష్టంలేదు అని మాత్రం ఎవ్వరూ అనలే దనేది గమనార్హం. దక్షిణాన చాలాచోట్ల యాత్రికులకై విశ్రాంతి గృహాలు ఏర్పాటుచేశారు. మద్రాసునుంచి మహాబలిపురానికి సముద్రతీరంవెంట ఉన్న రోడ్డుపై విద్యుచ్ఛక్తి దీపాలను ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రమహిళాసభ చేస్తున్న సంఘసేవ ప్రశంసనీయమైనది. ఇటువంటి వసతిగృహాలను మధుర వద్దగానీ చోట్లకూడా నెలకొల్పాలి. కేంద్రప్రభుత్వ సహాయంకూడా లభిస్తుంది.

సాంగ్లీరాజా, మేయర్ శ్రీ శివశంకర్ మెహతా కూడా ప్రసంగించారు. శ్రీమతి ఎ. సి. కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

రాగిణి

(చిత్ర ప్రణయ సచిత్ర మాసపత్రిక)
ఎడిటర్ : వి. వి. నరసింహారావు
'చిత్ర' పత్రికా కార్యాలయం నుంచి జనవరి 1964 ఒకటవ తేదీన వెలువడుతోంది.

ప్రారంభ సంచికలో శీర్షికలు ధారావాహిక, కథలు, కొంత సచిత్రంగా ఉంటాయి. ప్రతిక ముఖచిత్రంతో, డెమ్మీ సైజులో 60 పేజీలు విడిప్రతి 60 న. పై.

ఏజెంట్లు 25% కమీషన్. వెంటనే పైకం పంపితే కాపీలు పంపబడును.

చిత్ర పబ్లికేషన్స్,
7, నాగేశ్వరరావు రోడ్,
మద్రాసు—17.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షికోత్సవములు

రాజమండ్రి తాలూకా, తంటికొండ శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షికోత్సవములు డి. 19—1—1964 నుండి 23—1—64 వరకు బ్రహ్మాండముగా జరుపబడును. గాన భక్తమహాశయులు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరింప కోరుచున్నాము.

తంటికొండ. ఇట్లు, ట్రస్టీ బోర్డు.

మార్గము : రాజమండ్రి, కాకినాడ, తుని నుండి గోకవరం బస్సులు ప్రతి గంటకు వుండును. అచ్చటనుండి 2 మైళ్ళు బస్సులు, రిక్షాలు వుండును.

క్షయవ్యాధి బాధితులకు శుభవార్త

క్షయ మరియు దగ్గు వ్యాధులను నివారించుటకు, "క్షయ సంజీవి" అను దివ్యౌషధమును అనేకమంది వాడి గుణమును పొందివున్నారు.

ఇప్పుడు బాధితుల సౌకర్యమునకై, మా డాక్టరుగారు స్వయముగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ, తూర్పు గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని ముఖ్య పట్టణములు త్వరలో పర్యటించనున్నారని తెలుపుటకు సంతసించుచున్నాము.

'క్షయసంజీవి' ఔషధ విక్రేతలు.
బ్రాహ్మణవీధి, పోస్టాఫీసు ఎదుట, విజయవాడ—1. ఆం. ప్ర.

సౌభాగ్యం కొరకు పెయింటు

మోడిలాక్ సింతెటిక్ ఎనామెల్

మీ ఆఫీసు, షాపు లేదా ఇల్లు అందంగాను, సౌభాగ్యంగాను కనబడటానికి పెయింట్ వేయించండి. మీరు మోడిలాక్ సింతెటిక్ ఎనామిల్‌తో పెయింట్ చేయిస్తే,

★ పై భాగం మృదువుగా ఉంటుంది.
★ దీర్ఘకాలం మనును
★ శాశ్వతంగా మెరుగు నిలుస్తుంది.

ఎక్కువ అందంగాను, సౌభాగ్యంగాను ఉండటానికి పెయింట్ చేయించండి.



మోడి పెయింట్ అండ్ వార్నిష్ వర్క్సు, మోడినగర్ (యు. పి.)
NEWFIELDS



1969 నాటికి దేశమంతటా గ్రామదాన ఉద్యమం

పూర్తిచేయాలని సర్వసేవాసంఘం తీర్మానం

సర్వోదయపురి, డిసెంబర్ 27:— గ్రామదాన ఉద్యమాన్ని దేశమంతటా విస్తృతంగా ప్రారంభించాలనీ, 1969 లోగా పూర్తిచేయాలనీ గత ఐదురోజులుగా ఇక్కడ సమావేశమౌతున్న సర్వసేవా సంఘ తీర్మానించింది.

ఈ సమావేశాలు నేటితో ముగిశాయి. అన్ని రాజకీయ పార్టీలు, సాంఘిక సేవాసంస్థలు స్థానిక సంస్థలు ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి సహకరించాలని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది. దేశంలోని వెనుకబడిన వర్గాల ప్రజల సాంఘిక ఆర్థికాభివృద్ధి సాధించడానికి శాంతియుతంగా వారి సమస్యలను పరిష్కరించాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

దేశంలో ప్రణాళికలను రూపొందించినవారు తమ లోపాలను గ్రహించారనీ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వాటిని సవరించడానికి ప్రయత్నిస్తున్నారనీ ఈ సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది. ప్రపంచంలో ఏర్పడినఉద్రిక్తతలు, క్లిష్టపరిస్థితులు తొలిగిపోయాయనీ, ప్రపంచ శాంతి ఏర్పడగలదనే ఆశ కనిపిస్తున్నదనీ ఈ సమావేశం పేర్కొన్నది.

అమెరికాలో అహింసాయుతంగా నీగ్రోలు జరుపుతున్న ఉద్యమంపట్ల ఈ సమావేశం సంతృప్తి ప్రకటించింది.

శ్రీ వినోబా భావే ప్రసంగం

వచ్చే మూడు సంవత్సరాలలోనూ దేశంలో ప్రజాస్వామిక సోషలిజం ఏర్పాటుచేయలేకపోతే భారత జాతీయ కాంగ్రెసు అదృశ్యమై పోగలదని సర్వోదయనాయకుడు ఆచార్య భావే నేడిక్కడ సర్వసేవాసంఘం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరికచేశారు.

ప్రజాస్వామ్య సోషలిజం శాంతియుతంగా నెలకొల్పడంపై ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇటీవల చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, అందులో విఫలమైతే వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసువిజయం సాధించలేదని ఆయనఅన్నారు.

దేశంలో గ్రామస్వరాజ్యం స్థాపించడంలో సర్వోదయకార్యకర్తలబాధ్యత ఎంతో కలదని సర్వోదయ నాయకుడు ఉద్ఘాటించారు. మహాత్మాగాంధి శతజయంతి ఉత్సవాలు 1969 లో జరిగేనాటికి గ్రామస్వరాజ్యం నెలకొల్పడానికి సర్వోదయ కార్యకర్తలు సమైక్యంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గోమియా ఫ్యాక్టరీలో సమ్మె విరమణ

పాట్నా, డిసెంబరు 28:— గోమియా ఆయుధసామగ్రి కర్మాగారంలో 7 రోజులనుంచి జరుగుతున్న కార్మికులసమ్మె నిన్న ఉపసంహరించబడింది. సమ్మెను విరమింపవలసినదిగా శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ కావించిన విజ్ఞప్తి ఫలించింది. సమ్మెసందర్భంలో 100 గురు కార్మికులు అరెస్టు చేయబడ్డారు.

పాకిస్తాన్ వింత ప్రచారం

ఛాకనాట్ ప్రాంతానికి సమితి పరిశీలకులు సకాలంలో వెళ్ళలేదట

ఢాకా, డిసెంబర్ 27:— ఆక్రమితకాశ్మీర్ ప్రత్యక్ష అజమాయిషీక్రింద, దాని పరిపాలనలో గల ఏ ప్రాంతాన్ని భారతదేశం ఆక్రమించుకొనడానికి ప్రయత్నించినా పాకిస్తాన్ వెంటనే తగు ప్రతిఘటనచర్యలు గైకొంటుందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విదేశాంగశాఖ ప్రతినిధి తన ప్రకటనలో కాశ్మీర్‌ను గురించి, యుద్ధవిరమణరేఖవద్దనున్న ఛాకనాట్ గ్రామాన్ని, పోలస్ గ్రామాన్ని భారతదేశం ఆక్రమించుకొనడానికి ప్రయత్నిస్తున్నదంటూ ఇటీవల పాకిస్తాన్‌చేసిన ఆరోపణలనుగురించి ప్రస్తావించి ఈ విషయం పేర్కొన్నారు.

పాక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు నిరాధారమైనవని మిత్రరాజ్యసమితి పరిశీలక బృందం ఇచ్చిన తీర్పు విషయాన్ని కూడా ప్రస్తావించి, మిత్రరాజ్యసమితి పరిశీలకులు ఆ ప్రాంతానికి వెళ్లడంలో ఆలస్యం చేశారని, భారతదేశం తన సేనలను ఉపసంహరించుకొన్న తర్వాతగాని వారు అక్కడికి వెళ్లలేదని తన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

ఎయిర్ మార్షల్ ఇంజనీర్

జనవరి 4 న కయిరోకు పయనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27:— భారత వైమానిక శాఖాధికారి ఎయిర్ మార్షల్ ఏ. ఎం. ఇంజనీర్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైమానిక శాఖాధికారి ఎయిర్ మార్షల్ సిద్కీ మహమద్ ఆహ్వానంపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను సందర్శిస్తున్నారు.

రెండేళ్ల క్రితం శ్రీ సిద్కీ ఇండియా దర్శించినపుడు ఈ ఆహ్వానం అందజేయబడింది.

శ్రీ ఇంజనీర్ జనవరి 4 వ తేదీన కయిరోకు వెళ్లి ఎనిమిదిరోజులు ఈజిప్టులో వుంటారు.



Printed and Published by S V SWAMY B.A on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED from VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి: 28 సంచిక: 347 విజయవాడ 31-12-1963 మంగళవారం 6 పేజీలు 8 న. పై.

Regd No. A-4

LIBRARY 30 DEC 1963 GUNTUR
802973

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఆటలో అపరంజి

లండన్, డిసెంబర్ 30 — హాంప్‌షైర్‌లోని బాసింగ్‌స్టోక్‌లో నాలుగేళ్ల బాలుడు క్రిస్టఫర్ ఫారెస్ట్ ఆటలాడుకుంటుండగా బంగారు నాణాలు కానవచ్చాయి. చిన్న గుంట త్రవ్వగా 150 పౌనుల ద్రవ్యం ఈ విధంగా దొరికింది. బంగారు గినీలు, అర్థ గినీలు దొరికిన నాణాలలో వున్నాయి. ఇవి మూడవజార్జి చక్రవర్తి కాలంనాటివి.

పి. యస్. పి. నుంచి వైదొలగడానికి శ్రీ అశోక్ మెహత వైముఖ్యం

పార్టీ కార్యవర్గం తీర్మానం సోషలిస్టు శక్తుల సమీకరణకు విఘాతం కలిగించగలదని స్పష్టీకరణ

శ్రీ మెహతా వైఖరిని సమర్థిస్తూ పార్టీ ప్రముఖ నాయకుల సంయుక్త ప్రకటన

బొంబాయి, డిసెంబర్ 30:— ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించినందుకు, శ్రీ అశోక్ మెహతా తన ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని, నేడిచ్చట ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

ఇట్టి తీర్మానాన్ని ఆమోదించవలసి వచ్చినందుకు పార్టీ కార్యనిర్వాహకవర్గం తన విచారాన్ని ప్రకటించింది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవిని శ్రీ అశోక్‌మెహతా స్వీకరించడం పార్టీ రాజకీయాల దృష్ట్యా ఎంతవరకు సమంజసమనే ప్రశ్నపై, కార్యవర్గం మూడురోజులపాటు చర్చించి, చివరకు, నేడు, పైవిధంగా తీర్మానించింది.

పార్టీ జాతీయ కార్యవర్గం కావించిన ఈతీర్మానానికి తాను కట్టుబడి వుండడం జరుగదోయని, శ్రీ అశోక్‌మెహతా ప్రకటించారు.

పార్టీ కార్యవర్గ తీర్మానం తనకెంతో విచారం కలిగించినదని, ముప్పదేండ్లుగా పార్టీలో పని చేసిన తనను పార్టీ పరిధినుంచి దూరం చేయడమే, ఈ తీర్మానోద్దేశమని, కాని అది పొసగదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

దేశం అనేక బృహత్తర సమస్యల నెదుర్కొంటున్నదని, అత్యవసర పరిస్థితులు ఈ జటిల సమస్యలలో ఒకటి అని, ఈ దశలో ఆర్థికాభ్యున్నతికి జరిగే సత్కృషి పుంజుకొనగించి, సాంఘిక [illegible]

మనం అత్యవసరంగా జరగాలని కాంక్షిస్తున్న పరివర్తనకు, అభివృద్ధికి కృతనిశ్చయంతో ప్రయత్నాలు చేయాలని, ఈ పునరుజ్జీవనోద్యమంలో ప్రజాసోషలిస్టుపార్టీ నిర్వహించవలసిన పాత్ర ఎంతైనా కలదని, కాని ప్రజాసోషలిస్టు పార్టీ తనకు తానై ఏకాకిగా, ఒంటెత్తు పోకడ అనుసరించడంవల్ల తన చారిత్రాత్మక బాధ్యతను నిర్వర్తించజాలదని, ఆయన వివరించారు.

పునరుజ్జీవనానికి ప్రయత్నిస్తున్న దేశంలోని సమస్త శక్తులను సంఘటిత పరచడం సోషలిస్టుశక్తిగా ప్రజాసోషలిస్టుపార్టీ కర్తవ్యమని ఆయన స్పష్టీకరించారు.

అయితే ప్రస్తుత పరిస్థితులు అన్నింటికి ప్రధానంగా కాంగ్రెస్ పార్టీయే, కారణమని వాదించడానికి అవకాశం కలదని, దేశంలో కాంగ్రెస్ వ్యతిరేకంగా తయారౌతున్న శక్తులు, ప్రజాస్వామిక, సోషలిస్టు శక్తులే, ఈ వాదనను పరిష్కరించుకొని కృషి చేయడం బాగానే వుంటుందని, కాని దురదృష్టవశాత్తు మన దేశంలో సోషలిజాన్ని ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులు ఎక్కువగా [illegible]

దేశంలో అత్యవసర పరిస్థితులు లేకుండా, సాధారణ పరిస్థితులలే నెలకొని వున్నట్లయితే, ప్రజాసోషలిస్టుపార్టీ ముమ్మరంగా బలం పెంపొందించుకోగలదనే ఆశతో, తనదారిని తాను ప్రత్యేకంగా ఏర్పరచుకోవడం సమంజసంగా వుంటుందని, కాని ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అట్టిది సాధ్యంకాదని, అంతేకాక ఈ ప్రమాదకర పరిస్థితులకు నిష్కృతిని సాధించాలని ఆయన ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాంగ్రెస్‌పార్టీకూడా, తన విధానాన్ని మార్చుకొని రూపుదిద్దుకొంటున్నదని, ప్రజాస్వామిక సోషలిజాన్ని సాధించాలనే సూత్రాన్ని కాంగ్రెస్‌పార్టీ రూపొందించుకోవడమే కాక, సోషలిస్టు శక్తులతో కలసి పనిచేయాలని వాంఛిస్తున్నదని, కాంగ్రెస్‌లో ప్రస్తుతం వున్న ఈ ధోరణిని ఎవరూ దాచుకోవడంలేదని, ఈ లక్షణం కాంగ్రెస్‌లో బాహాటంగానే కనిపిస్తున్నదని, ఆయన స్పష్టీకరించారు.

కాంగ్రెస్‌లో ద్యోతకమవుతున్న ఈ ధోరణిని, పరివర్తనను బలపరచి, సాంఘిక పరిణామాన్ని త్వరితంగా సాధించాలని తాను కావించే ప్రయత్నాలను ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం కుంటుపరుస్తున్నదని, నూతన రాజకీయ సాంఘిక శక్తులతో సఖ్యతకోసం కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నప్పుడు, ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు శక్తుల సమీకరణను బలపరచడానికి బదులు కాంగ్రెస్‌లో పుట్టిన ఈ శక్తులను గ్రుడ్డిగా ద్వేషించడం ఎప్పటికు దారితీస్తుందని ఆయన ప్రశ్నించారు.

ప్రస్తుతం, దేశానికి పరీక్షా సమయం వచ్చినట్లు ప్రజాసోషలిస్టుపార్టీ గుర్తిస్తున్నదని, ఈ పరీక్షా సమయంలో కొన్ని బాధ్యతలను స్వీకరించి, తన కర్తవ్యాన్ని నిర్వర్తించవలసినదిగా అభ్యర్థించబడినప్పుడు, ప్రజాసోషలిస్టుపార్టీ వాటిని మొండిగా ఎందుకు త్రోసిపుచ్చాలని ఆయన ప్రశ్నించారు.

తాను కావిస్తున్న ప్రయత్నాలవల్ల, తన అభ్యాలచట్టు పార్టీలో చాలమందికి సుహృద్భావం కలదనే సంగతి తనకూ, ప్రజాసోషలిస్టుపార్టీకి అవగతమే అని, తానొక కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ఉద్యుక్తుడనయాననీ, దానిని నెరవేర్చవలసినదే అని, దేశానికి అత్యవసరంగా కావలసిన సోషలిస్టు శక్తుల సమీకరణకు పార్టీలోని తన మిత్రులు, కాంగ్రెస్‌లోని మిత్రులు తనతో సహకరించగలరనే విశ్వాసం తనకున్నదని, ఆయన ప్రకటించారు.

రాగద్వేషాలతో, గర్వాతిశయంతో కూడుకొని వున్న రాజకీయాలు, సోషలిస్టు ఉద్యమ లక్ష్యాన్ని చెక్కుచెదరనీయజాలవనీ, ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం తనకిచ్చిన ఆదేశానికి, ఇదే తన సమాధానమని ఆయన ప్రకటించారు.

ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖుల ఖండన

బొంబాయి, డిసెంబరు 30:— శ్రీ అశోక్ మెహతా తనపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని, ప్రజాసోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గం నేడిచ్చట చేసిన తీర్మానంపట్ల ప్రజాసోష [illegible]

[మిగతా 3 వ పేజీలో]



గుడివాడ హోమియోపతి కళాశాల భవనాలకు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ సోమవారంనాడు ప్రారంభోత్సవం జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుటుంబరావు, రాష్ట్రమంత్రులు శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు

చిత్రాజగత్తు!

"ఇదివరకు మన చిన్నతనంలో కోసం సందులు అని ప్రత్యేకంగా వుండేవి కాబట్టి ఏ భయమూ లేక పోయేది. ఇప్పుడు ఇట్టాంటి బస్తీల కొత్త చీకటిపడ్డాకా. ఏ మూలకిపోవాలన్నా గుండెలు లబ లబా కొట్టుకుంటాయి..."

గ్రామీణ అభివృద్ధి ప్రణాళిక అమలుకు చర్యలు: జనవరి 2 న రాష్ట్ర మంత్రివర్గం చర్చ

హైదరాబాద్, డిసెంబరు 30 — జనవరి 2 న ఇక్కడ సమావేశం కానున్న రాష్ట్రమంత్రివర్గం చతుర్థ ప్రణాళికను గురించి-అందులో ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన విషయాలను గురించి చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

పథకాలను పరిశీలించడంలో ఇప్పుడు 14 పరిశీలక సంఘాలు నిమగ్నమై ఉన్నప్పటికీ, వాటిలో గ్రామీణ ప్రణాళికను పరిశీలిస్తున్న సంఘం మాత్రమే ఇంతవరకు తన నివేదికను అందజేసిందని ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

గ్రామీణ ప్రణాళిక జిల్లాల భావి స్వరూపాన్ని నిర్ణయిస్తుంది. పైగా ఈ నివేదిక జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితులద్వారా భవిష్యత్తులో సమగ్రమైన అభివృద్ధికి ప్రాతిపదికగా ఉంటుంది.

ఏమైనప్పటికీ దీనిని అమలుజరిపే విషయంలో భిన్నాభిప్రాయాలున్నట్లు కనుపిస్తున్నది.

సాధారణ ప్రణాళికలో అంతర్భాగంగాను, అనుబంధంగాను ఉండేటట్లు వివిధ పథకాలకు సంబంధించిన ప్రణాళికను తొలుత పంచాయతీ రాజ్ సంస్థలు రూపొందించవలసి ఉన్నదా లేక ప్రణాళిక పెట్టుబడి మొత్తం ప్రభుత్వంచే కేటాయింపబడి, తమ స్వంత పథకాలను రూపొందించుకోడానికి జిల్లాపరిషత్తులను, పంచాయతీలను అనుమతించాలా? అనే ఈ రెండు దృక్పథాలపైన ప్రభుత్వం ఇప్పుడు దృష్టిని కేంద్రీకరించింది.

పంచాయతీరాజ్ సంస్థలు పథకాలను రూపొందించాలని, అప్పుడు ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుందని, దీనివలన వేటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలో కూడా చెప్పడానికి కూడా ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలో చిన్ననీటి వనరులు, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ, సహకార, విస్తృత పథకాలు ఇంకా ఇతర సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు చేరి ఉంటాయి.

ప్రస్తుతం పంచాయతీరాజ్ సంస్థలు తమ స్వంత ఇంజనీరింగ్ సర్వీసులద్వారా ఆంధ్ర ప్రాంతంలో 200 ఎకరాల వరకు, తెలంగాణా ప్రాంతంలో 100 ఎకరాల వరకు ఆయకట్టుగల మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడం జరుగుతున్నది. ఈ పరిమితులకు మించిన పనులను పబ్లిక్‌వర్క్సుశాఖ స్వీకరిస్తుంది.

హైదరాబాద్ నగరంలో ముమ్మందు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి విషయమై



కీ. శే. పండిత గోపబంధుదాస్ స్మారకార్థం జనవరి 4వ తేదీన తపాలాశాఖ విడుదల చేయనున్న 15 నయాపైసల తపాలాబిళ్ల నకలు

శ్రీ బ్రహ్మానందరెడ్డి కమిటీ నివేదికను కూడా మంత్రివర్గం చర్చించవచ్చు.

ఆంధ్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఇక్కడ స్థిరపడిపోయి చలనచిత్రాలను తయారుచేయడానికి వీలుగా ఈ కమిటీ ఫిలిం ప్రొడ్యూసర్లకు, ఫిలిం స్టుడియోలకు అవసరమైన కొన్ని సూచనలు చేసింది.

ఇందుకుగాను ఆర్థిక సహాయం సుమారు రు. 10 లక్షలు. ఎట్టి సౌకర్యమైనాసరే లభ్యం చేయవలసినదని కమిటీ గట్టిగా సిఫార్సు చేసింది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:— పార్లమెంటు ఉభయ సభలు ఫిబ్రవరి 10 వ తేదీన సమావేశమవుతున్నాయి.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం లోకసభ సమావేశం మే 1 వ తేదీవరకు కొనసాగుతుంది. రాజ్యసభ మార్చి 13 వ తేదీన వాయిదా పడి, నాలుగువారాల అనంతరం తిరిగి సమావేశమవుతుంది.

అన్ని వైద్యవిధానాలకు మూడేళ్ల వరకు ఒకే పాఠ్య ప్రణాళిక

— మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుడివాడ, డిసెంబరు 30:— హోమియోపతిలో పోస్టు-గ్రాడ్యుయేట్ కోర్సు అవసరమని, దానిని రాష్ట్రప్రభుత్వం తనకు తానై ప్రారంభించాలని నేడిక్కడ కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ సూచించారు.

అన్ని పద్ధతుల వైద్య విద్యార్థులకు మొదటి మూడేళ్ళు ఒకే రీతిగా కోర్సు ఉండాలని, అనంతరం వారి అభిరుచికి అనుగుణంగా వైద్యపద్ధతిని అభ్యసించే అవకాశం వారికి కలుగజేయాలని చేసిన ఒక సూచనను కేంద్రమంత్రిణి సమర్థించారు.

హోమియోపతి ఆధునిక రోగ నిర్ణాయక విధానాలను అనుసరిస్తున్నదన్న డాక్టర్ కుటుంబరావు వివరణ సమంజసంగా నే కనిపిస్తున్నదన్నారు.

ఆంధ్ర ప్రావిన్షియల్ హోమియోపతి మెడికల్ కాలేజీ, ఆసుపత్రికై నిర్మించిన స్వామి వివేకానంద భవనాలకు కేంద్రమంత్రిణి ప్రారంభోత్సవం చేశారు. ఈ కళాశాలకు, హోమియో వైద్యానికి తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి డాక్టర్ ఎమ్. గుర్రాజు అని, ఆయన కృషి అపూర్వమైనది అని ఆమె కొనియాడారు.

వైద్య విద్యల బోధన సంగ్రహంగా చేయాలి. పై సూచనను శ్రద్ధగా పరిశీలించాలని, ఇందుకు హోమియో వైద్యులంతా సిద్ధంగా ఉన్నారో లేదో తనకు తెలపాలని, [illegible] అయితే ఒప్పుకోవడం ఇందుకు అంగీకరించారని తనకు తెలుసునని, యునానీ, ప్రకృతి వైద్యుల అభిప్రాయాలు ఎలాగుంటాయో తెలపాలని డాక్టర్ నయ్యర్ పేర్కొన్నారు.

వివిధ పద్ధతులలోగల సిద్ధాంతాలు చదువు పూర్తయిన తర్వాత, వారికి కావలసిన పద్ధతిని విద్యార్థులు అభ్యసించవచ్చని, అందుకే కష్టంగా ఉండదని ఆమె అన్నారు.

హోమియోపతి వైద్యాన్ని పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో వినియోగించుకునే వైద్యవిద్యాపద్ధతి పెంచవలెనని డాక్టర్ సుశీలానయ్యర్ అభిప్రాయపడ్డారు. రోగుల రోగ నిర్ణయం విషయంలో కళాశాలకు పరిసరాలలోని ఆసుపత్రులు సహాయపడేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆరోగ్యమంత్రికి ఆమె సూచించారు.

కళాశాలకు సంబంధించిన ఆసుపత్రిలో క్షయ వంటి కొన్ని వ్యాధులకు సంబంధించిన వార్డులు [illegible] తెలియజేయబడిందని, 'హెప్పటయిటిస్' వ్యాధిని హోమియో వైద్యంతో కుదర్చ గలిగితే, అది నిజంగా కొత్త సంగతే అన్నారు.

ప్రభుత్వంలో హోమియో వైద్యుల నియామకం రాష్ట్ర ప్రభుత్వాల చేతులలో ఉన్నదని, అయితే 'ప్రైవేట్ ప్రాక్టీస్' చాలా లాభసాటిగా ఉంటున్నందువలన చాలామంది డాక్టర్లు ప్రభుత్వానికి లభ్యపడడం లేదని అన్నారు. [illegible]

ఈ కళాశాలకు [illegible] రు. 35,000 ఇంకా ప్రభుత్వం [illegible] సంపూర్ణానికి కావలసిన మిగిలిన మొత్తాన్ని స్థా [illegible] కోవాలని డాక్టర్ నయ్యర్ పేర్కొన్నారు. ఇటువంటి సంస్థ

[మిగతా 3 వ పేజీలో]

కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టరు ఎమ్ గుర్రాజు

నికోసియాలో తటస్థ ప్రాంతం ఏర్పాటు

ఒప్పందం కుదిరినట్లు శ్రీ శాండ్స్ ప్రకటన

నికోసియా, డిసెంబరు 30:— నికోసియాలో యుద్ధవిరమణ రేఖ పొడుగునా తటస్థ మండలాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనకు గ్రీక్, టర్కిష్ నాయకులు అంగీకరించినట్లు బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ నేడు ఇక్కడ ప్రకటించారు.

తటస్థ ప్రాంతంనుంచి గ్రీక్, టర్కిష్ సైనికదళాల ఉపసంహరణ ప్రారంభమయిందని కూడా ఆయన అన్నారు. ఈ దళాల స్థానే బ్రిటిష్ దళాలు అక్కడ ఏర్పాటు చేయబడినాయి.

తటస్థ మండలం ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందంపై సైప్రస్ ప్రెసిడెంట్ మెకారియోస్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కుట్‌ఛుక్, గ్రీక్ ప్రతినిధుల సభ అధ్యక్షుడు శ్రీ గ్లాఫ్‌కోస్ క్లెరిడెస్, ప్రజాప్రతినిధుల సభలో టర్కిష్ సభ్యుల [illegible] శ్రీ రావుఫ్ డెంక్‌టాష్ సంతకాలు చేశారని శ్రీ శాండ్స్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఒప్పందంపై శ్రీ శాండ్స్‌కూడా సంతకం చేశారు.

సేనల ఉపసంహరణ కార్యక్రమం నేటి సాయంత్రానికి పూర్తికావచ్చునని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

శ్రీ శాండ్స్ ప్రతిపాదించిన సర్వ సమగ్ర ప్రణాళికలోని ఇతర అంశాలను గురించి చర్చించడానికి రాజకీయ సంఘం తిరిగి నేడు సమావేశమగునని కూడా వారు అన్నారు.

బ్యాంకుల జాతీయకరణకు ఇది సమయం కాదు

కాంగ్రెస్ కార్యవర్గసమావేశంలో ప్రజాస్వామ్య సోషలిజంపై చర్చలో టి. టి. కె. ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 30:— ప్రస్తుతం బ్యాంకుల జాతీయకరణ కూడదని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో జరిగిన చర్చలో పాల్గొంటూ సూచించారని తెలుస్తున్నది.

ప్రత్యేకాహ్వానంపై శ్రీ కృష్ణమాచారి ఈ సమావేశానికి హాజరయారు. బ్యాంకుల జాతీయకరణం ప్రణాళిక ఆధారంగా అభివృద్ధి చేయడని మంత్రి తెలియజేశారు.

బ్యాంకుల జాతీయకరణంవల్ల, హెచ్చునిధులను లఘుపరిశ్రమలకు, సహకార సంఘాలకు మళ్ళించడానికి వీలుకలుగుతుందని కొందరు వాదించారు. కాని అట్టి ఫలితాలు కలుగవని మంత్రి వివరించారని తెలుస్తున్నది.

కమర్షియల్ బ్యాంకులలో జరిగే అక్రమాలను అరికట్టడానికి బ్యాంకింగ్ కంపెనీల చట్టంలో ఇటీవలచేసిన సవరణలు చాలుననే అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

బ్యాంకుల జాతీయకరణ కూడదని ఎంత సకారణంగా ఆర్థికమంత్రి వివరించినా శ్రీ కృష్ణమీనన్ [illegible] ప్రతినిధులు బ్యాంకులను జాతీయంచేయాలని సూచించారు.

రక్షణమంత్రి శ్రీ చవాన్ కూడా బ్యాంకుల [illegible] ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు కొన్ని బ్యాంకుల జాతీయకరణకు అనుకూలంగా తీర్మానించాయని పేర్కొన్నారు.

ఇప్పుడు బ్యాంకులను ప్రభుత్వం తీసుకోవడం ఆత్మహత్యాతుల్యమని శ్రీ ఎస్. కె. పాటిల్ వక్కాణించారు. [illegible] విదేశి, స్వదేశి పెట్టుబడి దృష్ట్యా ఇది సమంజసంగా ఉండదని చెప్పారు.

ఈ విషయంపై వర్కింగ్‌కమిటీ సాధారణ చర్చను ముగించింది. అయితే ఎట్టి తుదినిర్ణయాన్ని ఇంకా చేయలేదు. వర్కింగ్‌కమిటీ వ్యక్తంచేసిన అభిప్రాయాల దృష్ట్యా ప్రజాస్వామ్య సోషలిజంపై తుదితీర్మానాన్ని రూపొందించవలసిందిగా ముసాయిదా కమిటీ ఆదేశింపబడింది.

ప్రజాస్వామ్యం-సోషలిజంపై అధికార తీర్మానం

రూపొందించడానికి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీచే సంఘం నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 30:— ప్రజాస్వామ్యం, సోషలిజంపై అధికార తీర్మానాన్ని రూపొందించడానికి [illegible] నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించింది. [illegible] సమావేశంలో సమగ్రమైన చర్చ [illegible] ముసాయిదా తీర్మానాన్ని అందజేస్తుంది.

తీర్మానం రూపొందించడానికై వర్కింగ్ కమిటీ నియమించిన సంఘంలో శ్రీ నెహ్రూ, శ్రీ వై. బి. చవాన్, శ్రీ జి. యల్. నందా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ యు. యన్. ఢేబర్, శ్రీ బిజూ పట్నాయక్‌లు ఉన్నారు. ఇద్దరు ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. డి. ఫి, శ్రీ జగన్నాథరావు చంద్రికి, సంఘానికి ఎక్స్—అఫీషియో సభ్యులుగా ఉంటారు.

ఎల్.ఐ.సి. పాలసీదార్లకు గృహనిర్మాణ పథకం

హైదరాబాద్ మున్నగు 26 నగరాలలో జనవరి నుంచి అమలు

బొంబాయి, డిసెంబరు 30:— జీవిత బీమా కార్పొరేషన్, జనవరి నెలనుంచి అమలు జరప నిశ్చయించుకొన్న "స్వంత గృహనిర్మాణ" పథకానుసారంగా దేశంలో 26 నగరాలలో కార్పొరేషన్ పాలసీదారులు [illegible] 40 [illegible] రు. 10 [illegible]

నేడిచ్చట పత్రికా విలేఖరుల సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కౌల్, ఈ పథకం వివరాలను తెలియజేశారు.

కార్పొరేషన్ ఇచ్చే అప్పుమీద ఏటాటికి 7½ వంతులు వడ్డీవుంటుందికాని, క్రమంతప్పకుండా చెల్లించేవారికి, వడ్డీమీద రిబేటు ఇవ్వబడుతుంది.

ఈ పథకం, హైదరాబాద్, గౌహతి, పాట్నా, ఢిల్లీ, అహమ్మదాబాద్, బరోడా, సూరత్, ఎర్నాకుళం, త్రివేండ్రం, భోపాల్, ఇండోర్, కోయంబత్తూర్, మద్రాస్, మధురై, బొంబాయి, నాగపూర్, పూనా, బెంగుళూర్, కటక్, అమృతసర్, చండీఘర్, జైపూర్, కాన్పూర్, లక్నో, గ్రేటర్ కలకత్తాలకు వర్తిస్తుంది.

చరిత్రాత్మకమైన ప్రప్రథమ విజయము.
ఇండియాలో మొట్టమొదటి సారి
ఆటోమటిక్ కిట్ కొరుగేటెడ్ కన్‌వెక్స్‌డు 2¾" లాతుల (Laths) రోలింగ్ షటర్లు. ఈ షటర్ల అందము. నిర్మాణము కన్నుల పండుగ.
నూతన సాంకేతిక అభివృద్ధితో సీల్ సెక్షన్ కిటికీలు. తలుపులు



PROPRIETOR: SHREE BANSIDHAR PRIVATE LIMITED
BANSIDHAR HOUSE, KANKARIA ROAD, AHMEDABAD

తయారుచేయువారు:
స్టీల్ - ఓ - స్టయిల్
ప్రొపయిటరు: శ్రీ బన్సీధర్ ప్రైవేట్ లిమిటెడ్,
బన్సీధర్ హౌస్, కంకారియా రోడ్డు,
ఫోన్: 51898. అహమ్మదాబాద్.
ప్రాతినిధ్యములేని ఏరియాలలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో నిరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College (A.P.V.) Jullundur City.

మహాశివరాత్రికి రామేశ్వర యాత్ర
కన్యాకుమారి, గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, శ్రీశైలం వగైరా
54 క్షేత్రములు. 35 రోజులు రు. 200/-
వివరములకు: సీతారామ యాత్రా స్పెషల్, తిరుపతి. చిత్తూరు జిల్లా.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50 పోస్టేజి రు. 1—61
COTTAGE INDUSTRY (P.N. 71) P.B. 1262, Jumna Road, Delhi.

అప్పులు

మేము తాకట్టు లేకుండా వెంటనే వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి
CITIZEN TRADERS (A.P.), BOMBAY-34.

చిట్ టెండరు నోటీసు

పంచాయతీ సమితి ఆఫీసు, జగ్గయ్యపేట

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పంచాయతీ సమితి యేరియాలోని ఈ దిగువ చూపబడిన పనికి సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి జగ్గయ్యపేట బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరుగారిచే ది. 9—1—64 తేదీన సాయంత్రం గం. 4—0 వరకు తీసికొనబడును. అదేరోజున సాయంత్రము గం. 4—30 లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు ఫారములు ది. 4—1—64 తేదీనుండి నిర్ణయించిన రుసుము చెల్లించి, సమితి ఆఫీసునుండి, ఆఫీసు చేయు కాలములో పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.
పెనుగంచిప్రోలునుండి ముచిలిపట్నం — హైదరాబాదు రోడ్డు మీదుగా వేదాద్రి పోవు రోడ్డును 3 మైలునుండి 11/1 వరకు మెటలింగు.
టెండరు ఫారము ఖరీదు రు. 10—20. ఎర్నెస్టు మని డిపాజిట్టు రు. 2000— పని పూర్తిచేయుటకు 4 మాసములు.
బ్లాక్ డెవలప్మెంటు ఆఫీసరు.

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

ప్రతిపక్షాలు అన్నీ కలవకపోయినా తీవ్రంగా నడుస్తుందని శ్రీ లచ్చన్న ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 30:— అదనపు భూమిశిస్తువల్ల నిరసన వహ చకం గా చేయదలచిన సత్యాగ్రహంతో ప్రతిపక్షాలు అన్నీ కలవకపోయినప్పటికీ ఉద్యమం మరింత తీవ్రంగా నడుస్తుందని ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న నేడుఇక్కడ తెలియజేశారు.

చాలా జిల్లాలలో పర్యటించి శ్రీ లచ్చన్న నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. స్వతంత్రపార్టీ కమ్యూనిస్టు పార్టీతో మాత్రం పొత్తు పెట్టుకోదని చెప్పారు. ప్రజాపార్టీ, సోషలిస్టు పార్టీ, రిపబ్లికన్ పార్టీ, జనసంఘం, స్వతంత్ర పార్టీతో కలుస్తాయన్నారు.

ముఖ్యమంత్రి దృక్పథంపట్ల శ్రీ లచ్చన్న విచారం వెలిబుచ్చారు. ప్రతిపక్షాలుచేస్తున్న ఆందోళనను ముఖ్యమంత్రి ఖండించారనీ అయితే రైతులలో అధిక సంఖ్యాకులు సత్యాగ్రహానికి అనుకూలురనీ శ్రీ లచ్చన్న తెలియజేశారు.

జనవరి 2, 3 తేదీలలో స్వతంత్రపార్టీ రాష్ట్ర కార్యవర్గం విజయవాడ సమావేశంలో అదనపు భూమిశిస్తు, బంజరుభూముల వ్యవహారం, 17వ సవరణబిల్లు, బంగారం నియంత్రణ—ఈ నాలుగు సమస్యలపై చర్చలు జరుపుతుందని శ్రీ లచ్చన్న పేర్కొన్నారు.

ఎయిర్ వైస్ మార్షల్ అర్జున్ సింగ్

హైదరాబాద్, డిసెంబర్ 30:— భారత వైమానికదళం సిబ్బంది వైస్ చీఫ్ ఎయిర్ వైస్ మార్షల్ అర్జున్‌సింగ్ నిన్న ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయనకు బేగంపేట విమానాశ్రయం వద్ద పలువురు వైమానికాధికారులు స్వాగతం చెప్పారు.

బస్సు ప్రమాదంలో 8మంది మృతి

అహ్మదాబాద్, డిసెంబరు 30:— ఇక్కడకు 13మైళ్ల దూరంలోగల సనంద్ వద్ద ఒక మోటారు లారీ గుజరాత్ స్టేట్ ట్రాన్సుపోర్టు బస్సుకు ఢీకొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది వ్యక్తులు మరణించారు.
ఈ ప్రమాదం నిన్న రాత్రి జరిగింది. ఈలో భయ్యంబస్సులు వున్నాయి.
ఈ బస్సులో జైనుల యాత్రాకేంద్ర శంకేశ్వర్‌కు వెళ్లే ప్రయాణీకులున్నారున్నది.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర మార్గశిర-పుష్య బహుళ పాడ్యమి
1963 డిసెంబరు 31, మంగళవారం
బహుళ పాడ్యమి: ప 3—7 వరకు
పునర్వసు రా. 1—9 వరకు
వర్జ్యం ప. 1—44 ము. 1—15 వరకు

అనుష్ఠాన మతము

నేనెల్లప్పుడు జ్ఞానమును స్థిరపరచుటకే అనుష్ఠాన మతము. దేహాత్మ భ్రాంతిని విడనాడుము. రెండువేల వైద్య శాలలు, ఏబదివేల రోడ్లు నిర్మించినను, మీ ఆత్మజ్ఞానము వెలుగని నాడు, ఈ పనులవలన మీకొరుగునదేమున్నది? — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 డిసెంబర్ 31, మంగళవారం

ప్రతిపక్షాల ప్రచారం

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరపవలసిందని ప్రజలను రెచ్చగొట్టుతూ ఐక్య కార్యాచరణ సంఘం పేరుతో కొందరు ప్రతిపక్షనాయకులు సాగిస్తున్న ప్రచారం ప్రమాదభూయిష్ఠమని వేరే చెప్పనక్కర లేదు.

పన్నులు విధించడంగానీ, వాటిని వసూలుచెయ్యడంగానీ అతి నిష్ఠురమైన పనులు. ఎంత సమర్థనీయమైనవైనా కొత్తపన్నులను విధించినప్పుడంతా, ప్రభుత్వపక్షం ఎంతోకొంత ప్రజల అసంతృప్తికిపాలుగాక తప్పదు. అందుచేత, గత్యంతరం లేకపోతేనే తప్ప, ప్రజాదరణను కాంక్షించే ఏ రాజకీయపక్షమైనా కోరికోరి ప్రజల అసంతృప్తిని చూరగొనడానికి సిద్ధపడదు.

అయితే, ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికీ, ప్రభుత్వ పక్షాన్ని అపకీర్తిపాలుచెయ్యడానికీ ప్రతిపక్షాల కింతకంటె చక్కని అవకాశం లభించదు. పన్నులు విధించినందుకు ప్రభుత్వాన్ని నిందించడం, సత్యాగ్రహానికి ప్రజలను రెచ్చగొట్టడం పరిపాలనాబాధ్యతలేని ప్రతిపక్షాలకు మరింత సులభం.

ఐక్య కార్యాచరణసంఘం పేరుతో ప్రతిపక్షనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేస్తున్న ప్రబోధం ఇటీదే.

విచక్షణలేకుండా ప్రభుత్వం విధించే పన్నులన్నిటినీ భరించగల స్థితిలో మనప్రజ లున్నారని మేమనడం లేదు. మితిమీరిన జీవనవ్యయంతో సామాన్య కుటుంబాలకు పూట గడవడమెంత కష్టమో మాకు తెలియకపోలేదు. మన రైతాంగం సుఖసంపదలతో తులదూగుతున్నదని మా వాదం కాదు.

నిజానికి, ప్రభుత్వ మీ అదనపు పన్నులను తలపెట్టినప్పుడు వాటిని విధించడంలో ప్రజల కష్టనిష్ఠురాలను గమనించాలనీ, 'బంగారపుగుడ్లకొరకై బాతును సంహరించే' సామెతగా పన్నువిధానాన్ని రూపొందించరాదనీ రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించినవారిలో మేమొకరిమే.

కాని, మొన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినట్టు భావితరాలవారి యోగక్షేమాన్ని కోరి మన రాష్ట్రంలో అమలు జరుపుకోవలసిన అభివృద్ధి పథకాల దృష్ట్యా మనమిప్పుడు కొంత త్యాగానికి సైతం సిద్ధపడడం తప్పనిసరి అయింది. తదనుగుణంగా అదనపుపన్నుల ప్రతిపాదన శాసనసభలో అధికసంఖ్యాకుల ఆమోదాన్ని పొందింది.

కాగా, ఇప్పుడు దానిని తిరగదోడమనడం, ఆ కారణంగా ప్రజలలో ప్రభుత్వంపై అయిష్టతను వ్యాపింప చెయ్యడం, సత్యాగ్రహం వగైరా ప్రతీకారచర్యలకు ప్రజలను పురికొల్పడంలో ప్రతిపక్షాలవారికి ప్రజలపైగల అనురాగంకంటె కాంగ్రెసుపక్షంపైగల ద్వేషమెక్కువే ద్యోతకమవుతున్నది.

రాజకీయ ప్రయోజనమే ఇందలి ప్రధానోద్దేశం కాకపోతే, ప్రతివిషయంలోనూ ఎడమొఖం పెడమొఖంగావుండే కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలు రెండూ చెట్టాపట్టాలు పట్టుకొని సత్యాగ్రహసంరంభానికి సిద్ధం కావడం ఎట్లా సంభవిస్తుంది? ఏనాడో తట్టలు తగలేసుకున్న చుట్టాలంతా ఒక్క పట్టున కాంగ్రెసు ప్రభుత్వంపై కత్తిదుయ్యడానికి సమాయత్తం కావడం ఎందుకు తటస్థిస్తుంది?

ప్రతిపక్ష నాయకులిటి ప్రచారాన్ని కొనసాగించడంలో వారి ప్రజానురాగమెంతో, పార్టీ ప్రయోజనమెంతో ఉచితానుచితమెరిగిన వారంతా గ్రహించగలరనే మా విశ్వాసం. అయినా, అవకాశవాదంతో అమాయిక ప్రజానీకాన్ని వంచించడానికి అవకాశమివ్వకుండా కాంగ్రెసువారు ప్రజలను ప్రబోధించడం అవసరం.

అంతేకాదు; అట్టి ప్రబోధానికి పూనుకొనడంతో పాటు, సర్వవిధాలా ప్రభుత్వ నిర్వహణలో దుబారాఖర్చులనుతగ్గించుకొనడం, అగ్రశ్రేణులలో అవినీతిచర్యలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడం, ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజాసంబంధాన్ని ప్రోత్సహించడం వాంఛనీయం.

ముఖ్యమంత్రి పరిపాలనాశాఖల బాధ్యతలను తగ్గించుకొని, ప్రజలతో సన్నిహితసంబంధాన్ని పెంపొందించుకోడానికి ప్రయత్నించడం శుభసూచకమే. కాని, అంతమాత్రానే అన్నీ కుదుటపడవు. ఇతర మంత్రులు తరుచుగా పర్యటనలు చెయ్యడం మానాలి. చిత్తశుద్ధితో వారు నిరాడంబర జీవితాలను అలవరచుకోవాలి. 'కామరాజు పథక' తత్వమిది అని తమ ఆచరణ ద్వారా ప్రజలకు నిరూపించాలి. ప్రతిపక్ష నాయకుల ప్రచారానికి అదే తగిన విరుగుడు.

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు

ఎన్నుకునేపద్ధతిని ప్రవేశపెట్టాలని కొందరి సభ్యుల సూచన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:— కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డును, ఏ. ఐ. సి. సి. ఎన్నుకోవాలని, ఇప్పటిలాగ కాంగ్రెసు అధ్యక్షుడు నియమించరాదని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలోని సీనియర్ సభ్యులు కొందరు అభిప్రాయపడుతున్నట్టున్నది.

కాంగ్రెసు నియమావళి ప్రకారం బోర్డులో సభ్యులను ఇంతవరకు నియమించడం జరుగుతున్నది.

ఈ సందర్భంగా మార్పును అభిలషిస్తున్న సభ్యులు భువనేశ్వర్ కాంగ్రెసు సభలో నియమావళికి సవరణను ప్రతిపాదించ వచ్చు. పార్టీ పునర్నిర్మాణంపై పాటిల్ నివేదికపై చర్చాసమయంలో ఈ సవరణ తేబడవచ్చు.

తూర్పు బెర్లిన్ దర్శించిన పశ్చిమబెర్లిన్ పౌరులు

క్రిస్మస్ పండుగ సందర్భంగా

బెర్లిన్, డిసెంబర్ 29:— క్రిస్మస్ పండుగ సందర్భంగా తూర్పుబెర్లిన్‌లోనిబంధుమిత్రులను పిలుసుకొనడానికి పశ్చిమ బెర్లిన్ పౌరులకు అనుమతించబడిన సందర్భంలోనేడు 80,000 మంది పశ్చిమబెర్లిన్ పౌరులు వెళ్లారని పశ్చిమ బెర్లిన్ పోలీసులు అన్నారు.

నేటిఉదయం 8.30కు తూర్పు బెర్లిన్ సందర్శనకు క్రిస్మస్ సందర్భంగా వెళ్లిన పశ్చిమ బెర్లిన్ పౌరులసంఖ్య మూడు లక్షలు దాటిందని తూర్పు జర్మన్ న్యూస్‌ఏజన్సీ అన్నది.

అల్లవరం నియోజకవర్గం పల్లపు గ్రామాలు

హైదరాబాద్, డిసెంబరు 30:— తూర్పు గోదావరిజిల్లాలోని అల్లవరం (రిజర్వు) నియోజకవర్గంలోని పల్లపుప్రాంత గ్రామాలను రెండవ పంటకు నీరు ఇచ్చే అదనపు ప్రాంతాలలో చేర్చుతూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయుమని శాసనసభ్యుడు శ్రీ సి. హెచ్. గంగిశెట్టి నిన్న ఒక ప్రకటనలో ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.

ఏలూరు, డిసెంబరు 30:— స్థానికమున్సిపాలిటీ స్పీడరుగా శ్రీ ఎస్. శేషగిరిరావు (అడ్వకేటు) 1964 జనవరి 4వ తేదీనుంచిమూడేళ్లకు నియమింప బడినట్లు తెలుస్తున్నది.

నేడే రమణ జయంతి!



శ్రీ రమణ మహర్షి

ఈనెల 31 వ తేదీ మంగళవారంనాడు భగవాన్ శ్రీ రమణ మహర్షి జన్మదినోత్సవం దేశమంతటా జరుపబడుతుంది. ఒక్కొక్క మహాపురుషుల జీవితం ప్రజలను ఒక్కొక్కవిధంగా పునీతుల్ని చేస్తుంది. కర్మమార్గావలంబకులు ఆదేకనిష్ఠతో నిష్కామ్యంగా భగవంతుని ఆరాధిస్తూ ప్రజలను భగవదున్ముఖులనుగా చేస్తున్నారు. భక్తిమార్గావలంబకులు భక్తిపరవశులై భజనలుచేస్తూ, దేవాలయాల నారాధిస్తూ ప్రజలను భక్తిపరులనుగా చేస్తున్నారు. జ్ఞానమార్గావలంబకులు మాత్రము "బాలోన్మత్త పిశాచవత్" అజ్ఞాతంగా ఉండి, లోకకల్యాణంకోసం ఆచర్య ప్రాయంగా జీవిస్తూ ఎక్కడో ఉంటారు. శ్రీ రమణభగవానులు ఈ మూడవ తరగతికి చెందిన వారు.

బాల్యమునందే అకస్మాత్తుగా జ్ఞానోదయము కలగటమూ, అరుణాచల క్షేత్రముచేరి, జీవితమంతయు అక్కడనే జీవన్ముక్తదశతో గడపటమూ, జ్ఞానమార్గాన్ని భక్తులకు ఆచరణరూపంలో అందజేయటమూ జరిగింది. అందరినీ సమాన దృష్టితో చూస్తూ, వారివారి పద్ధతులు మార్చుకొనవలసిన అవసరంలేకుండా 'నేనెవ్వరను'? అనే ఆత్మాన్వేషణ ప్రధానంగా సూచించుతూ ఉండేవారు. పామరజనులకు వారిమార్గము సులభంగా అర్థమయ్యేది. కాదు. అర్థమయినట్లు వారు మాత్రం ఆ మార్గాన్ని ఒదిలేవారు కారు.

"నే నెవరను" అనే విచారమార్గము అతి సులభంగా ఆచరించవచ్చునని భగవాన్ చెప్పేవారు. ప్రతిజీవి జన్మించినప్పుడు ఆనందస్వరూపుడే. జన్మించిన అనతికాలంలోనే ఆకలిబాధకలిగి రోదనం ద్వారా ఆ బాధను తెలియజేస్తాడు. ఆకలి తీరిన వెంటనే ఆనందంలో మునుగుడై పోతాడు. తరువాత వస్త్రధారణ, ఆ తర్వాత గృహనిర్మాణం, క్రమేపీ ఇతర వస్తువులయందు అభిరుచి కలుగుతుంది. కోరికలు హెచ్చుతవి. చుట్టూ సంసారం పెరుగుతుంది. సుఖ దుఃఖాలలో నిమగ్నుడౌతాడు. ధానితో ఈ మాయా ప్రపంచమే స్థిరమని నమ్మి తన సహజానందమైన స్వభావాన్ని మరచిపోతాడు. అందుకని శ్రీరమణ భగవానులు "నీ వెవరివో ముందు తెలుసుకో. నీవు అసలు ఆనందస్వరూపుడివి. అనవసరంగా ఈ సంసారాన్నంతా మీద వేసుకొని బాధపడుతున్నావు. అవన్నీ వదలివేసి నీవు నీవుగా ఉంటే ముక్తుడవవుతావు. మోక్షము నొందుతావు" అని ఎప్పుడూ చెప్తుండా ఉండేవారు. వారి జీవితం అంతా ఈ స్థితే. అనగా జీవన్ముక్తస్థితి. అనుచరులకు అనుక్షణం గోచరిస్తూ ఉండేది.

ఈ మార్గం—దాన్ని విచారమార్గం అనండి, జ్ఞానమార్గం అనండి అంత సులభసాధ్యమయితే ఎందుకు అందరూ అవలంబించరు అను ప్రశ్న తోచకమానదు. ఈ మార్గం అర్థంచేసుకొనటం ఎంత సులభమో ఆచరించటం అంత కష్టం. ప్రతి జీవికీ ముఖ్యంగా కావలసింది తినుటకు అహారము, కట్టుకొనుటకు వస్త్రము, నివసించుటకు గృహమున్నూ. ఈ మూడూ యిచ్చి ఏకాంతంగా ఉండమంటే ఎవరైనా ఉండగలరా? ఉండలేరు. జైలులో ఏకాంతశిక్ష అన్నిటికంటె కఠినమైన శిక్ష. ప్రతి జీవికీ పసితనంనుంచి కోరికలమీద కోరికలు దినదినం అభివృద్ధిచెందుతూ ఉంటవి. పెద్దయేటప్పటికి ఆ కోరికలకు అంతు ఉండకుండపోతుంది. ఆ కోరికలతోపాటు దుఃఖానికి కూడా అంతు ఉండదు. అందుకనే "కాసిన వంతః ఖలు భాగ్యవతః" అని పెద్ద లన్నారు. కరతలభిక్ష, తరుతలవాసము సన్యాసి యొక్క [illegible] వస్త్రప్రియందును ఆత్మలయందు నిమగ్నులై ఉండు మన్నారు. అదే సచ్చిదానందము. అదే బ్రహ్మము. ఇదంతా మనుజులకు ఎట్లు సాధ్యమో శ్రీరమణ భగవానులు నిరూపించి ముముక్షువులకు మార్గదర్శకులైనారు. ఎంతమంది ఈ రహస్యాన్ని గ్రహించారో, ఎంతమంది ఈమార్గాన్ని అవలంబించారో చెప్పలేముకాని—అసంఖ్యాకుల జీవితాలను కొద్దో, గొప్పో, సన్మార్గానికి వారు త్రిప్పినారు—అన్న సంగతి మట్టుకు నిస్సంశయం. అదేమహాపురుషుల కర్తవ్యం. అందుకే వారు జన్మిస్తారు. అటువంటివారి మహాజీవితాలను ఆదర్శంగా చేసుకొని, వారు నిరూపించిన మార్గాలను అనుసరించేటందుకే ఈ జన్మదినోత్సవాలు, ఈ జయంతులు.

—శ్రీ డి. ఎస్. శాస్త్రి

పట్టణాలలో మంచినీటి సరఫరా, డ్రైనేజిపథకాలు

కేంద్రం పెద్ద ప్రాజెక్టులను నిర్వహిస్తే రాష్ట్రప్రభుత్వం రు. 120 కోట్లు ఖర్చు చేయగలదని మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

మచిలీపట్నం, డిసెంబరు 30:— నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం నిర్వహించడానికి అంగీకరిస్తే రాష్ట్రంలోని పట్టణాలలో మంచి నీటి సరఫరా, డ్రైనేజి పథకాలఅమలుజరుపడానికి రు 120 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించగలదని రాష్ట్ర ప్రణాళికాశాఖమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

బందరు పురపాలక సంఘం మంత్రి గారికి సన్మానం చేసిన సందర్భంగా జవాబు చెప్తూ ఆయన పై సంగతి చెప్పారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. వి. గోపాలరావు నాయుడు సమర్పించిన సన్మాన పత్రంలో అ సమస్యలను గురించి ప్రస్తావించారు.

శాసనసభ్యుడు శ్రీ గంగిశెట్టి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 30.— లపులాపురంలోని మున్సిపల్, పరిషత్ హైస్కూళ్లలో వాల్లవఖారం విద్యార్థులకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు జారీచేయుమని ప్రధానోపాధ్యాయులను కోరుతూ శాసనసభ్యుడు శ్రీ సి. హెచ్. గంగిశెట్టి నిన్న ఒక ప్రకటనచేశారు.

డిసెంబరు 11వ తేదీనుంచి ప్రభుత్వ బాలికా మాధ్యమిక పాఠశాల హిందూ ఉన్నత పాఠశాల హిందూలు పెంచిన కారణంగా చాలా మంది ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లను కోరుతూ దరఖాస్తులు చేశారు.

పశ్చిమ గోదావరిలో చౌకడిపోల ప్రారంభం

ప్రభుత్వానికి కలెక్టరు అభ్యర్థన

ఏలూరు, డిసెంబరు 30:— పశ్చిమగోదావరిజిల్లాలో 70 చౌకడిపోలు ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతి నిమిత్తం అభ్యర్థన జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ లన్నారు.

ఏలూరుతో 22, తాడేపల్లిగూడెంలోఆరు, భీమవరంలో తొమ్మిది, నర్సాపురంఆరు, యింకా యితర చోట్ల యీ దుకాణాలు ప్రారంభింపబడగలవని 5425 టన్నుల బియ్యం సరఫరా నిమిత్తం అవసరం వుండగలదని తెలుస్తున్నది.

ఈ పద్ధతివలన బియ్యం ధరలు అదుపులోకి రాగలవని కలెక్టరు అన్నారు. మైసుమిల్లర్లు, చిల్లర వర్తకుల సంయుక్త సమావేశం యీ విషయంలో చర్చించే నిమిత్తం జరుగ గలదన్నారు.

హైదరాబాద్, డిసెంబరు 30:— ఇదివరకు గుంటూరు ప్రభుత్వఆస్పత్రి కాజువాల్టీ మెడికల్‌ఆఫీసరుగా పనిచేసిన డాక్టర్ ఎస్. సత్యవసంత రావును నవంబరు 6నుంచి డిస్మిస్‌చేసినట్లుగా ఆంధ్రప్రదేశ్ గెజెట్ నిన్న ప్రకటించింది.

మ్యూజిక్ అకాడమీ:

అపూర్వ లక్షణ గ్రంథం

విద్వద్గోష్ఠిలో ఆవిష్కరణ మహోత్సవం

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

మద్రాసు, డిసెంబరు 28:— మద్రాసు సంగీత విద్వత్సభ శ్రీమతి ఎల్. వసంతకుమారిగారి గానముతో ప్రారంభమయినది. ముత్తుస్వామి దీక్షితుల కీర్తనలు—సుబ్బు నిలువనే అనే ఒక నారాయణిరాగ కీర్తన, దివాకరతనుజం అనే నవగ్రహ కీర్తన పాడిరి.

"భారతీయ సంగీత నాటక అకాడమీవారు ఖర్చులనిచ్చి మద్రాసు మ్యూజిక్అకాడమీ సభ్యులకు పెద్దపనిని అప్పగిస్తున్నారు. సుబ్బరామదీక్షితులు అప్పుసిద్ధమయిన సంగీత లక్షణ, లక్ష్య గ్రంథము తెలుగులో అచ్చయినది. ఆ ప్రతులిప్పుడు దొరకడం చాల కష్టమే. అట్టి గ్రంథమును కొద్ది సవరణలతో అచ్చువేయు కార్యక్రమం ప్రశంసనీయము. వారి కృషిఫలితముగా మొదటి భాగము కొన్ని సంవత్సరములకు వెలువరించి యుండిరి. ఇప్పుడు రెండవ భాగము తయారయినది. దానిని వెలువరించగా సుమారు 504 పేజీలవరకు మూలములోని అంశములు అచ్చయియున్నవిపాటు. ఇక రెండు భాగములు అచ్చు కానున్నవి. నాలుగు భాగములు చేర్చి 20 రూపాయలు. విడిగా ఒక్కొక్కభాగము వెల 6 రూపాయలు. ఈ అపూర్వ గ్రంథము తమిళంలో అచ్చుకావడము సంగీతలోకానికి పెద్ద కానుకివ్వు" అని డాక్టర్ రాఘవన్‌గారు అన్నారు. వారి ప్రార్థన మేరకు శ్రీ టి. ఎల్. వెంకట్రామయ్యగారు ఈ పుస్తకాన్ని వెలువరించిరి. శ్రీ చిన్నస్వామిముదలియారు క్రితంశతాబ్దంలో సంగీత లక్షణలక్ష్యములసేకరణకుపూని మహోత్కృష్టఫలితములనిచ్చిరి. వారి ప్రేరణవల్లనూ ఎట్టయాపుర సంస్థానాధీశులు తమ సంస్థాన విద్వాంసులయిన సుబ్బరామదీక్షితులుగారికి తమకు తెలిసిన అన్ని రహస్యములను వివరముగా అచ్చువేసినట్లు వ్రాయించి, దానికి అగుఖర్చులను భరించి తమసంస్థానపు అచ్చు ఆఫీసులో తెలుగులో ప్రచురించిరి. ఇట్టి గ్రంథము తరువాతివారికి మూలాధారమయినది. వేంకటమఖి రచనములు, వర్ణాలు, గీతలు, ఉల్లాసాలు, రాగమాలికలు, వాగ్గేయకారుల జీవిత చరిత్ర, గమకముల వివరణ, దానిని తెల్పు గుర్తుల ప్రచురణ, లక్షణముల వివరించుటకు ఉపోద్ఘాతము, మన కర్ణాటకశాస్త్రమునకు సాటిలేని భొక్కసము" అని ఆ పుస్తకములోని అంశములను పొగడుతూ దానిని వెలువరించు సదవకాశము లభించినందుకు "సుబ్బరామ దీక్షితుల కుమారులవద్ద—అంబిదీక్షితులవద్ద—సంగీతము నేర్చిన నాకు ఎక్కువ తృప్తినిచ్చు చున్నది" అన్నారు శ్రీ టి.ఎల్. వెంకట్రామయ్యగారు. నిజంగా ఈ పుస్తకము రాగఖనిజమే యగును.

తరువాత కొన్ని అపూర్వకీర్తనలను పాడిరి. సంధ్యావందనం శ్రీనివాసరావు వారితో పాడిరి. కీర్తనలను విలంబకాలములో పాడి గమకపుష్టి గరిగిన శరీరసంపదము హిందుటయే సంగీతవిద్వాంసుల పరిపూర్ణత్వము. కీర్తనలను చిట్టనుముఖాముఖిగా పారము చేయుట అప్పుడు నేర్పించిరి. ఆర్ద్రదేశి రాగములో 'శ్రీ గిడేశాత్పరం', దేవగాంధారిలో 'పదాన్వేశ్వరం', దరుబారులో 'గమ', అల్లాంగాగల 'త్యాగరాజ దన్యం' కల్యాణిలో 'అభయాంబ', కేదార గౌళలో 'నీలోత్పలాంబికాయై' అన్న కీర్తనలు పాడి, వాటి రాగసంచారములను శ్రుతిస్మృతివాక్యముల ఆధారమును చక్కగా వివరించిరి.

శ్రీ కంచి కామకోటి పీఠాధీశులవద్ద సంస్థానవిద్వాంసులుగా ఉన్న శ్రీ వాంఛియం రామచంద్రన్‌గారు శ్రీ వాంఛియం సుబ్బరామయ్యరుగారి కీర్తనలను సంస్కృత, తెలుగు భాషలలో వినిపించిరి. వర్ణమెట్లు సంప్రదాయరాగము లయిన బేగడ, శహనలాంటి రాగములలో, మామూలు సంగీత ధోరణిలో అమరి ఉన్నవి.

మృదంగవిద్వాన్ శ్రీ తిన్నియం వెంకట్రామయ్యరుగారి శిష్యులు శ్రీమతి కుమారి సుగుణ అపూర్వతాళములందు అసాధారణమైన రూఢితో అవలీలగా ఏమాత్రము తొట్రుపాటు, అవకతవకలు లేక చక్కని మనోధర్మముతో పాడి, నిర్వహించి గురువుగారి ప్రదర్శనకు చక్కని నిదర్శనమునిచ్చిరి. 108 తాళములలో నొకటైన 'లక్ష్మీశ' తాళమునందును, శార్ఙ్గదేవుని 52 అపూర్వ తాళమునందు 10వ తాళమైన 'స్కంద' తాళము నందు ఒక కీర్తనను, పల్లవిని పాడిరి. లఘు, ద్రుతము, గురువు, ప్లుతం, కాకపాదములను, అంగములను జ్ఞాపకముంచుకొని ఏటో అప్పటిప్పు యేర్పాటు మేరకు పాడుట సాహసము. కాని అట్టి తాళముల అంగములను బాగా పరికించి, ధారాళమైన మనోధర్మముతోపాడుటకు నిజమైన లాఘవ జ్ఞానముండవలయును. ఈ ప్రదర్శనను శ్రీ పాలఘాటు మణి అయ్యరు, శ్రీ సెమ్మంగుడి శ్రీనివాస అయ్యరు మెచ్చుకున్నారు. 7 అంగములతో మొత్తము 40 అక్షరములు గలదిస్కందతాళము. ఎంచడము చాలకష్టము. అంగాలను బాగాజ్ఞాపకముంచుకొని ఏకాగ్రచిత్తులై పాడుట తప్పనిసరి.

ద్వితాళావధానరీతి

మద్రాసు మ్యూజిక్ అకాడమీ విద్వత్సభ 'శ్రీ శుక్రభగవతం' అనే దీక్షితులవారి నవగ్రహ కీర్తనగానంతో శుక్రవారంనాడు ప్రారంభమయింది. ఏరజరాగం, ఆటతాళంలో శ్రీమతి విజయలక్ష్మి నటరాజన్ ప్రార్థన చేశారు.

ద్వితాళ అవధానము

శ్రీ తిరుపతి నారాయణస్వామి అను వాగ్గేయకారులు ఇప్పటికి సుమారు నలుబది సంవత్సరాలకు మునుపు పరమపదించిరి. వారి శిష్యులు, మేనల్లుడు శ్రీ విద్యాల నరసింహులు నాయుడుగారు. వారు తాళప్రక్రియలందు అసాధారణమయిన సాధనచేసిన విద్వాంసులు. వారి శిష్యురాలే శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్. శ్రీ విద్యాల నరసింహులు నాయుడుగారివద్ద సంగీతం అభ్యసించిన శ్రీ చంద్రప్పగారు ఉదాహరణలను పాడిరి. ఆ విషయాన్ని శ్రీ నాయుడుగారు సభకు పరిచయం చేసిరి.

ద్వితాళావధానము అన్నది తాళసాధనలో ఒక ప్రత్యేకమయిన అంశం. ఇప్పుడు ఈ నడస్సులోనే అనేకులు ప్రదర్శించగా వినివుందురు. దానికి ఏకాగ్రత అవసరం. అందులో అవధానము ముఖ్యము. ఏకాగ్రతనే ఇట్టి ద్వితాళావధానము నిర్వహించుటయే విరళం. ఒక తాళమునందు చౌకతాళము, దాని సంఖ్యాక్షరములో దాని సుమ అక్షరముల సంఖ్యగల రెండవతాళాన్ని ఇంకొక తాళమునందు వేయుటకూ ఒకే సమయమందు ఒకే పల్లవిని రెండు తాళాలకూ సరిపోవునట్లు పాటే వేర్వనకు ద్వితాళావధానము అంటారు. ఇక ఆ తాళములు మామూలు చతురశ్ర నడకలో కాకుండా ఒక చేతితో త్రిశ్రనడక, మరొక చేతిలో ఖండ, మిశ్ర, చతురశ్ర నడకల తాళములందు అవధానము చేయుట మరీ కష్టము. ఇక ఆ పల్లవిని కాలము, మధ్యమకాలము, త్రిశ్రము, త్రికాలము అందు నడిపించుట ఎంత శ్రమసాధ్యమో చెప్పనవసరంలేదు. రెండు తాళములందలి అంగములకు అడ్డులగులు సంగతులను జాగ్రత్తగా సర్వలఘు చెడనివ్వక—కొందరివరకు రాగ భావమున్నూ శ్రుతిని కూడా గమనించి పాడుట్టినా—అట్టివారిని ఎంత మెచ్చుకున్నా తగును. ఆ ప్రయత్నాన్ని చంద్రప్పగారు శ్రీ నరసింహులు నాయుడుగారి శిక్షాబలంతో బాగా నిర్వహించారు. షణ్ముఖప్రియ 46 వ మేళమగు షడ్విధ మార్గిణి అనే మేళముతో (రాగములకు మనసొప్పదుములేదు!) పాడి, కాలం మధ్యమకాలం, త్రికాలములందు త్రిశ్రమందూ నిర్వహించి, కల్పనా స్వరాలు వేశారు. ఈ అవధానమునందు కుడిచేతితో నడచినది మిశ్ర జాతి ఝంపతాళము, రెండు కాలం చౌకము, చతురశ్ర నడక, ఎడమచేతిలో చతురశ్రజాతి త్రిపుట (ఆది) ఖండనడకలో నడచినది. ఇట్టి అవధానమునందు చూపరులు, శ్రోతలు కొంతకాలము కుడిచేతిని మరికొంత కాలము ఎడమచేతిని మాత్రమే గమనించినచో గాని ఈ అవధానపుగారడిని అర్థము చేసుకొనజాలరంటూ శ్రీ ముడికొండాన్ వెంకట్రామయ్యగారు సూచన మరొకసారి జ్ఞప్తికి వచ్చినది.

ఇది విశిష్టమయిన ఒక తాళంలో గారడీ. వారి వారి సామర్థ్యమును ప్రదర్శించుటకు పనికివచ్చిన సాధన. రసపోషణకు, చక్కని రాగభావ ప్రస్ఫుటనకు ఇది అంతేమి ఉపకరించదన్న మాట నిజమే.

శ్రీ వి. ఎల్. వేదగిరిగారు వయొలిన్ వాయించిరి. వీరాస్వామిగారు మృదంగం చక్కగా వాయించిరి. ఇట్టి పక్కవాయిద్యము లేకున్న ద్వితాళావధానం కత్తిమీది సాము, ఉదకు ఫాలో, చెడ్డో తెగకపోదు! ఇది పాడేవారికే గాని వాద్యములకు వీలుండదు. ఏ ఒక చేతిని మాత్రమో గమనించినవారికి చాలును. ఇట్టిసాధన లయ బాగా కుదుటుపడుటకు ఒక అధికారముగలవారు వరియయిన గురువువద్ద అభ్యసించవలయును. ఆ ప్రదర్శనను ప్రశంసిస్తూ పాడిన చంద్రప్పగారిని, వారికి నేర్పిన నరసింహులు నాయుడుగారిని శ్రీ ముడికొండాన్ వెంకట్రామయ్యరు గారు పొగడిరి. తాళమును తొడలు విరచుకొని పాడిన ప్రయోజనములేదు. చంద్రప్పగారుస్వాధీనముగా, హాయిగా గతి జాతి భేదాల విన్యాసంతో ఎక్కువ వాడుకలోలేని షడ్విధ మార్గిణి అనే రాగంలో పాడినది చాల పొగడతగినది అన్నారు.

ప్రక్క వాద్యం వాయించిన వేదగిరి, వీరాస్వామి గార్లను ప్రశంసించిరి. కే. శే. పళని సుబ్రహ్మణ్యంగారి జ్ఞాపక మొచ్చిన దన్నారు.

హిందూస్థానీ పద్ధతిలోని 'తోడి' (మన శుభ పంతువరాళి) రాగమును, దాని మార్పుల రాగ విశేషములను శ్రీయుత సుబ్బారావుగారు పాడి వీణను వాయిస్తూ వివరించిరి. మైసూరు వాస్తవ్యులు, కర్నాటక సంగీతము నభ్యసించిన వారు, నాగపూరు ప్రాంతమునందు వ్యవసాయశాఖ ఆఫీసరుగా నుండినవారు కాబట్టి, హిందూస్థానీ సంగీతమునందు కూడా చక్కని వ్యాసంగంచేసి ఆ రాగములందు వర్ణములను, కీర్తనలను, వాటి రాగ భావమును చెడనివ్వకచేసి కొంతవరకు తమ ప్రయత్నాలను పుస్తకరూపంగా ప్రజాలోకానికి కందజేసివున్నారు.

రెండు పద్ధతులందూ ప్రవేశమున్నవారి మనోవికాసములోని ప్రత్యేకత వీరి ధోరణిలో కానవచ్చును. హిందూస్థానీ రాగములలో కొంత పరిచయము పొందగోరు దాక్షిణాత్య విద్వాంసులకు వీరి వర్ణాలు, కీర్తనలు చాల మంచి సాధనలు. తాము నిర్మించిన ప్రత్యేకమయిన 'చిత్రవతీ వీణ'—ను వీరు ప్రదర్శించిరి. ఇందులో హిందూస్థానీ వారి 'విచిత్రవీణ' (గోటు)—మన సరస్వతి వీణ—రెండును కలిసినవి, బ్రిడ్జిని ఎక్కువ తక్కువచేసిన, గోటు—వీణ—విడిగా అబ్బును. 20 తోడి రాగము లున్నవి. హిందుస్థానీ, కర్నాటక పద్ధతులలో, చిన్న వ్యత్యాసలతో అనేక భకాలు ఇంచుమించు ఒకేలాగుండును. చిన్న ప్రయోగం తేడా పెద్ద రుచిని చెవికి అందజేయజాలదు.

(1) శుద్ధమధ్యము తోడి రాగాలు
(2) ప్రతి మధ్యమ తోడి రాగాలు
(3) రెండు మధ్యమాలు కల తోడిరాగాలు.
(4) మధ్యమము అసలులేని 'అ' మధ్యమ తోడి రాగాలు.

మొదటి బృందంలోనిది మన హనుమ తోడి. ఇందులో అన్నీ కోమలస్వరాలు. ఈ రాగము పుట్టుపూర్వోత్తరాలు 'తోడులు' అనబడు నీలగిరి కొండజాతులవారి పాటలనుండి సముద్ధరించిన రాగమట. హిందూస్థానీవారి తోడి పేరు. 'భైరవి' అని నేడు ప్రచారంలోనున్న మన తోడి రాగంలాంటి రాగానికి పూర్వం ఉత్తర హిందుస్థానీలో కూడ 'తోడి' అన్న పేరే వుండెను. కాని, కాలక్రమంగా ఉచ్చటు మన తోడి భాషాంగమై రంజకత్వానికి చ.రిషభము, కాకలి నైశికి నిషాదాలు రావడంవల్ల—భైరవి అయినది. మన పద్ధతిలోని 'భైరవి' వేరుకదా! రాగభావం వూహించుకోజాలని వారి గానం (కట్టెలోని చెరుకు పాకము!) రసరహితము. మొదట రాగభావము, దానికై ఏర్పడిన సంచారములను రూఢిచేసుకొని తరువాతగాని రాగాలాపన చేయుట ఉచితము కాదు.

మన తోడిరాగాన్ని వారు కొంత పాడి వినిపించిరి. 'కంగళిద్యాతకో' అనే శ్రీపాద రాయల కన్నడ పదము పాడిరి. విచిత్ర వీణలాంటి గోటువాద్యము మన తోడి రాగాలాపనను వాయించిరి. (సరిగమదానిస)—పంచమ వర్జితంగా పాడు రాగాన్ని శుద్ధతోడి అంటారు. ఇది పాడడం కష్టం—'మంద' అని పంచమాన్ని వదలవలెను. 'మ', 'ద' ప్రాముఖ్యమును వదలరాదు.

'దేశ తోడి' అంటే నాటురాగమా, పరాయి సీమనుంచి వచ్చిన రాగమా అన్నది నిష్కర్షగా చెప్పడం కష్టం. నా చిన్నతనమునందు 'రాజ వెడలె' అనే కీర్తనను హిందూస్థానీ ఫక్కీలో పాడిరి. ఆ బాణిని కొంత వినిపించిరి. సింధు భైరవి లాగుండును. దేశ తోడి అన్న హిందుస్థానీ దేశంలో ప్రచారంలో ఉన్న తోడి అని ఇందువల్ల తెలియును. పరాయి దేశమునుంచి వచ్చినది కాబట్టి మన రచయితలు 'దేశ పెద్దు' అనడంలేదా? ఇప్పుడు అట్టి దేశతోడి వాడుకపోయినది. లలిత తోడి అపూర్వమైనది.

హిందూస్థానీలోని తోడి—మనశుభపంతువరాళి. దానికి ప్రతిమధ్యమము ఎప్పుడువచ్చునో చెప్పనలవికాదు. ఆ 'మియాంకీ తోడి' అనబడే 'శుద్ధ' తోడి అచ్చంగా మన శుభపంతువరాళి వలె వుండును. ఆ రాగాలాపనను కొంతసేపు వాయించినారు. గుజ్జరీ తోడిలో పంచమముండదు. వారికి 'రిగరిగా' అన్న ప్రయోగం చాలా ముఖ్యం. శుద్ధమధ్యమతోడి, బిలావ్‌ఖానీ తోడి కలదు. ఇది చ. రిషభంలేని సింధుభైరవి. 'ని' ఉచ్చంగా, ఆకంపితంగా వుండును. ఇది మనదేశపు తోడికి చేరువగా నుండినది. తాన్‌సేనుని పుత్రుడు బిలాస్‌ఖాన్ ఏర్పరచిన దట ఈ రాగము. ఇది ఉదయరాగము. ఇవిగాక 'దేశి తోడి' కలదు. ఇది మన నటభైరవి, తోడి ఛాయలు సమ్మిశ్రముగానుండెను. దీని రూపము బోధపడటం కష్టం. 'పదమగరి—నిస (ని)—దాప నరినప — సా దాపగరిసా' అను ప్రయోగము లుండినవి. తాము వెలువరించిన 'రాగనిధి' అను పుస్తకంలో రెండుపద్ధతుల లోని రాగలక్షణాలూ వివరించినారు. ఆ పుస్తకంలోని రాగములను కొద్దిగా వాయించిరి. "జాతి భేదే రాగ భేదః" అన్న నియమంవల్ల మోహనలోని భూపాల్‌సుండి, దేశ్కార్, ఒడవ్ బిలావల్, జగత్కల్యాణ్ అను రూపాంతరాలు ఏర్పడును. 'మల్హార్' రాగ సంచయాలను వివరించినారు.

త్రిస్వర, చతుస్స్వర రాగా లున్నవి అంటూ వివరించిరి. దుర్గారాగంలో 'ప' లోపించిన 'భవాని' రాగ మగును. తన పుస్తకమునందలి ఈ రాగాలన్నింటిని వివరించియున్నానని తెలిపిరి. 'రేవతి' 'భైరాగి భైరవి' లాంటిది. 'మహతి' అన్నది 'శంకరి' అన్న రాగముతో సామ్యం అన్నారు.

ఈ 'రాగనిధి' చక్కని గ్రంథంగా రెండు పద్ధతులరాగాలను వివరించు చక్కని గ్రంథమని ప్రశంసించుచూ ఈ పుస్తకాన్ని వెలువరించవలని డాక్టర్ రాఘవన్ కోరిరి. అధ్యక్షులు బుదలూరు కృష్ణమూర్తి శాస్త్రిగారు సుబ్బారావుగారి రాగ లక్షణాభిరుచిని మెచ్చుకొనిరి. హిందూస్థానీ కర్నాటక పద్ధతుల రాగాలను బాగా వివరించే ఈ ప్రయత్నం చాల ఉపయోగకరమని శ్రీ ముడికొండాన్‌వెంకట్రామయ్యరు సెలవిచ్చిరి.

కొత్తరోడ్ల నిర్మాణానికి 80 వేలు మంజూరు

పరుమూరుసమితి శ్రద్ధ

(మన విలేఖరి)

[illegible], డిసెంబరు 30:— సమితి అధ్యక్షుడు శ్రీ [illegible] నారాయణ అధ్యక్షతను పరుమూరు సమితి సభ్యుల సమావేశం వరమూరులో ఇటీవల జరిగింది.

1963—64 సంవత్సరం బడ్జెటును, 1964—65 సంవత్సరం బడ్జెటు అంచనాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రివైజు బడ్జెట్టు రు 37,070తో ప్రారంభమై రు 33,850తో ముగుస్తున్నది. జమాఖర్చులు వరుసగా రు 8,20,130 రు 23,350 చూపబడినాయి.

వరమూరు, అడుసుమిల్లి, వంకాయలపాడు, అన్నంభొట్లువారిపాలెం, వీరన్నపాలెం గ్రామాలకు నీటి సరఫరాలు అమలు జరపడానికి పంచాయతీ సమితి నిర్ణయించింది.

కొత్తరోడ్ల నిర్మాణార్థం రు 80,000లు, ప్రాథమిక పాఠశాల భవననిర్మాణానికి 20 వేలు సమావేశం మంజూరు చేసింది.

నాగార్జున హరిజనవాడలోను, చింతగుంటపాలెంలోను రెండు పయోగాలు విద్యాకేంద్రాలు వరుసగా 24, 26 తేదీలలో సమితి ప్రారంభించింది.

బడ్జెట్టును శ్రీ ఏ. వి. కె. [illegible] రావు (ఎ. డి. ఓ. [illegible]).

పారిశ్రామిక శిక్షణ సంస్థల నిర్వహణ

విద్యాశాఖనుంచి కార్మికశాఖకు బదిలీ

హైదరాబాద్, డిసెంబరు 30:— ఇంతవరకూ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధ్వర్యాన పనిచేస్తున్న పారిశ్రామిక శిక్షణ సంస్థలు కార్మిక ఉపాధి సౌకర్యాల శాఖకు 1964 జనవరి 1నుంచి బదిలీ అవుతాయి.

అప్రెంటీసు చట్టానికి సంబంధించినసంబంధ కార్యవ్యవహారాలను కూడ అదేరోజునుంచి కార్మికశాఖకు బదిలీ చేస్తారు.

ప్రస్తుతం ఇక్కడ పర్యటన చేసినకేంద్ర ఉద్యోగశాఖ డైరెక్టర్ జనరల్ అబ్దుల్‌ఖాదర్, ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిల డైరెక్టర్ డాక్టర్ చెన్నా గారలు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారు.

ఆరుద్ర దర్శనం

కోయంబత్తూర్, డిసెంబర్ 30 :— 'ఆరుద్ర దర్శనం'నిమిత్తం ఈ ఉదయం 'పేరూర్'లోని శ్రీ పట్టీశ్వరర్ దేవాలయంలో వేలాది భక్తులు గుమి గూడారు.

లండన్ కళాకారుని మరణం

లండన్, డిసెంబర్ 30:— కవెంట్‌గార్డెన్ రాయల్ ఒపెరా కంపెనీ ఆర్కెస్ట్రా కండక్టర్ జాన్ ప్రెచ్చిట్ హొలింగ్స్‌వర్త్ నిన్న యిక్కడ మరణించారు.

విదేశ పెట్టుబడుల సమస్యపై మీనన్, పట్నాయక్‌ల వాగ్వాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 —

సోషలిజం స్వరూప స్వభావాలపైన, దాని సాధించే తీరుపైన నిన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో జరిగిన చర్చ సందర్భంలో నిశితమైన అభిప్రాయభేదం వచ్చింది

విదేశ ప్రయివేటు పెట్టుబడుల విషయంలో అతివాద వర్గానికి చెందిన మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, శ్రీ బి పట్నాయక్‌ల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు ఉన్నాయి.

మోటారు శకటాలు, విమానాలు వగైరా ప్రధానమైన పరిశ్రమలలో విదేశ పెట్టుబడులకు అవకాశం ఇవ్వడంలో తప్పేమీ లేదని శ్రీ పట్నాయక్ వాదించారు. మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ, ఇది పారిశ్రామిక విధానానికి సంబంధించిన తీర్మానానికే విరుద్ధమని వాదించారు

వినియోగ దారుల పరిశ్రమలను తీసుకోవాలని, ప్రధాన పరిశ్రమలలో ప్రయివేటు రంగానికి ఇతోధిక అవకాశాలు కల్పించాలని శ్రీ పట్నాయక్ చేసిన సూచన వివాదాస్పదంగా పరిణమించింది

హోంమంత్రి శ్రీ నందా చర్చలో పాల్గొంటూ ఇంకా జాతీయానికి సంబంధించిన కార్యక్రమాలపై తొందరపాటు పనికిరాదని, ఆలోచించుకుని చేయాలని హెచ్చరించినట్లు తెలుస్తున్నది

శ్రీ మురార్జీ, శ్రీ పాటిల్ చర్చలో పాల్గొంటూ ఇంతవరకు సాధించిన అభివృద్ధిని తగినంత కట్టుదిట్టం చేయవలసి ఉన్నందున ప్రభుత్వం కొత్త కార్యక్రమాలను చేపట్టరాదని నొక్కివక్కాణించారు.

అత్యంత వివాదాస్పదమైన బ్యాంకుల జాతీయకరణ సమస్యపై నేడు కమిటీ చర్చించలేదు

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నిన్నటి సమావేశంలో ప్రజాస్వామ్యం — సోషలిజంపై 6 గంటలసేపు చర్చించింది

భువనేశ్వర్ సభలో రూపొందించడానికి ప్రజాస్వామ్యం—సోషలిజంపై అందరికీ అంగీకారయోగ్యమైన ఒక తీర్మానాన్ని రూపొందించడమే ఈ చర్చల లక్ష్యం

(సమావేశానికి సంబంధించిన కొన్ని వివరాలను ఆంధ్రప్రభ నిన్ననే ప్రచురించింది. మిగతా వివరాలు ఈ దిగువ పొందుపరుస్తున్నాము —సం)

పదకొండు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు, కొందరు ప్రముఖ కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ ట్రేడ్‌యూనియన్ సంస్థలు వెలిబుచ్చిన అభిప్రాయాలతో వంద పేజీలుగల ఒక ప్రతి ప్రాతిపదికగా ప్రజాస్వామ్యం—సోషలిజంపై వర్కింగ్ కమిటీ చర్చించింది

నేడు చర్చించిన అంశాలలో వ్యవసాయ ఉత్పత్తి, ఆహారధాన్యాలలో ప్రభుత్వ వర్తకం, కొన్నిపరిశ్రమలపై ప్రభుత్వంఅదుపు, గ్రామీణ పారిశ్రామికీకరణ, పట్టణాలలో ఆస్తులపైన, ఆదాయంపైన గరిష్ఠ పరిమితి మున్నగునవి ఉన్నాయని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

కొన్ని వివాదాస్పదమైన అంశాలపై సభ్యులు స్వేచ్ఛగా దాపరికం లేకుండా చర్చించుకున్నారని తెలుస్తున్నది. కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కామరాజ్ కూడా చర్చలలో పాల్గొన్నారు

రేపు కూడా వర్కింగ్ కమిటీ సమావేశం జరిగిన తరువాత అధికార తీర్మానం ముసాయిదా తయారుకావచ్చు ముసాయిదా తీర్మానం చివర రోజు— మంగళవారం సమావేశంలో చర్చకు వస్తుంది. వర్కింగ్ కమిటీ చర్చించనున్న ఇతర విషయాలు కామరాజ్ పథకం నియమావళిసవరణలు అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం మొదలైనవి.

వర్కింగ్ కమిటి ప్రస్తావాలు ఆచారాన్ని తప్పి, కోఆప్టు చేసుకోబడిన, నామినేట్ చేయబడిన పాత ఏ. ఐ. సి. సి. సభ్యులను భువనేశ్వర్ వద్ద విషయ నిర్ణాయక సంఘ సమావేశాలలో పాల్గొనడానికి అనుమతించాలని నిర్ణయించింది.

భువనేశ్వర్‌వద్ద జనవరి 6 న జరుగనున్న విషయ నిర్ణాయక సంఘం సమావేశంలో చర్చనీయాంశాలు ఇవి:

1. నూతన కాంగ్రెస్ అధ్యక్షుని తొలిపలుకులు, 2 సంతాప తీర్మానాలు, 3 ప్రజాస్వామ్యం — సోషలిజంపై సారథ్యసంఘం తయారుచేసిన ముసాయిదా తీర్మానం పరిశీలన, 4 నియమావళి సవరణల పరిశీలన, 5. కామరాజ్ పథకంపై నివేదిక పరిశీలన, 6. అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం, 7 అనధికార తీర్మానాల పరిశీలన

వర్కింగ్ కమిటీకి ఏడుగురు సభ్యుల ఎన్నికకుగాను శ్రీ కె. కె షా రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమితులైనారు.

నేడు ప్రకటించబడిన ఎన్నికల షెడ్యూలు ఇది:

నామినేషన్లు జనవరి 7. పరిశీలన, ఉపసంహరణ జనవరి 8. పోలింగ్ అవసరమైతే జనవరి 9 న జరుగుతుంది.

నియమావళిప్రకారం వర్కింగ్ కమిటీలోని 1/3 వంతు సభ్యులు ఎన్నుకోబడతారు. తక్కిన పదముగ్గురు సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షునిచే నామినేట్ చేయబడతారు.

నేడు శ్రీ కె. కామరాజ్ ప్రకటించిన సారథ్య సంఘంలో 20 మంది సభ్యులు, 24 మంది ప్రత్యేకఆహ్వానితులు ఉన్నారు. వారి పేర్లు ఇవి

సభ్యులు: శ్రీ డి సంజీవయ్య, శ్రీ యు. యన్ ఢేబర్, శ్రీ యన్. సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ జగజీవన్ రామ్, శ్రీ హఫీజమహమ్మద్ ఇబ్రహిం, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, శ్రీ వై. బి చవన్, శ్రీ హరికృష్ణ మెహతాబ్, శ్రీ రామసుభగ్ సింగ్, శ్రీ సి. కె గోవిందన్ నాయర్, శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ జి రాజగోపాలన్, శ్రీ అతుల్యఘోష్, సర్దార్ దర్బారాసింగ్, శ్రీ కె కె షా, శ్రీ జగన్నాథరావుచంద్రికి

ప్రత్యేకాహ్వానితులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ జి ఎల్ నందా, శ్రీ వి కె కృష్ణమీనన్, శ్రీ సి సుబ్రహ్మణ్యం, శ్రీ సి బి గుప్తా, శ్రీ వి. పి. చాలిహా, శ్రీ కె బి సాహే, శ్రీ బి పట్నాయక్, శ్రీ బల్వంతరాయ్ మెహతా, శ్రీ ఆర్ శంకర్, శ్రీ డి పి మిశ్రా, సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, శ్రీ యస్ నిజలింగప్ప, శ్రీ యం భక్తవత్సలం, శ్రీ బిరేన్‌మిత్రా, శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ పి. సి సేన్, శ్రీ వై యస్ పరమార్, శ్రీ యం కోయిరెంగ్‌సింగ్ (మణిపూర్), శ్రీ ఆ గాబర్ట్, శ్రీ సమీంద్రసింగ్, శ్రీ బి యన్ ఝా, శ్రీ బిజూపట్నాయక్, శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్.

'ఛాంపియన్‌షిప్ పోటీలకు ముందు'



భారత కమ్యూనిస్టుపార్టీలో అతివాద, మితవాద వర్గాల కుమ్ములాట

సైప్రస్‌లో శాంతికి సప్తసూత్ర ప్రణాళిక

టర్కిష్, గ్రీక్ వర్గాలకు శ్రీ డంకన్ శాండ్స్ సూచన

నికోసియా, డిసెంబర్ 30 —

సైప్రస్‌లో శాంతియుత వాతావరణం నెలకొనడానికిగాను తీసుకోవలసిన చర్యలనుగూర్చి గ్రీక్, టర్కిష్ ప్రతినిధులతో నేటి తెల్లవారుఝామువరకు బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ చర్చలు జరిపారు

ఉభయ వర్గాలమధ్య గతవారమంతా జరిగిన సంఘర్షణలవల్ల పరిస్థితులు మరింత చెడకుండా శాంతియుత వాతావరణం నెలకొల్పి పరిస్థితులు మెరుగు పరచడానికై శ్రీ శాండ్స్ మొన్న యిక్కడకు వచ్చారు ఇటీవలి సంఘర్షణలవల్ల 300మందిదుర్మరణంపాలయినారు.

నిన్న జరిగిన సమావేశంలో కొత్తగా ఏర్పడిన రాజకీయ సామరస్య సాధక సంఘానికి తాము సప్తసూత్ర ప్రణాళిక ఒకటి సమర్పించామని శ్రీ డంకన్‌శాండ్స్ నిన్న విలేఖరులకు తెలియజేశారు

ఆయన సూత్రాలు యివి:

(1) నికోసియాలోని గ్రీక్, టర్కిష్ రంగాలలో యథేచ్ఛగా సంచరించడానికి బ్రిటిష్ గస్తీ దళాలకు స్వేచ్ఛ నివ్వడం.

(2) యుద్ధవిరమణ రేఖ కిరువైపులా ఉన్న చోట్లనుండి గ్రీక్ టర్కిష్ 'ఫైటర్ల'ను వెంటనే ఉపసంహరించి వాటిస్థానే బ్రిటిష్ దళాల నుంచి ఒక తటస్థమండలం ఏర్పాటు చేయడం

(3) నికోసియా ఉత్తర ప్రాంతమైన ఆమర్ఫిటానుంచి మృతులయిన టర్కిష్ సైనికుల శరీరాలను, క్షతగాత్రులను తొలగించాలి

(4) ఉభయ పక్షాలవారు యుద్ధ ఖైదీలను శరణార్థులను విడిచిపెట్టాలి

(5) గ్రీక్, టర్కిష్ రంగాల మధ్య తిరిగి టెలిఫోన్ సంబంధాలు నెలకొల్పుకోవాలి. నికోసియా, కైరోనియాల మధ్య ఫోన్ లైనులను బాగు చేసే గ్రీక్ నిపుణులకు రక్షణ కల్పించాలి

(6) టర్కిష్ రంగంలోపల, బయటతంతి, తపాలా సౌకర్యాలు తిరిగి నెలకొల్పాలి.

(7) సైప్రస్ ప్రసార కేంద్రం నుంచి తిరిగి యథాప్రకారం టర్కిష్ ప్రసారాలు కొనసాగించడం, ఉభయ భాషలలోను వార్తా ప్రసారం జరగాలి.

ఉభయపక్షాలు ఈ సూచనల పరిశీలనకు పూనుకున్నారని, సాధ్యమైనంత త్వరలోనే ఈ పరిశీలన పూర్తి చేయగలరని శ్రీ డంకన్ శాండ్స్ ప్రకటించారు.

ప్రజలలో ధైర్య విశ్వాసాలు కలిగించడమే తమ కర్తవ్యమని, వారు అందుకు సిద్ధంగా ఉండడం ఆనందకరంగా ఉన్నదని ఆయన వివరించారు

వైద్య విధానాలు

(1 వ పేజీ తరువాయి)

పురోభివృద్ధిపట్ల స్థానిక ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వంలగుశ్రద్ధవహించవలసిఉంటుందన్నారు

రోగ నిరోధక పథకాల నిమిత్తం కేంద్రం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నదన్నారు.

కళాశాల వ్యవస్థాపకుడు డాక్టర్ గుర్రాజు నిలువెత్తు చిత్రపటాన్ని డాక్టర్ సుశీలానయ్యర్ ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని శ్రీ జి. కోటేశ్వరరావు చిత్రించారు

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. కుటుంబరావు స్వాగతం చెప్పారు స్వామి వివేకానంద పేరుతో భవనాలను ఎందుకు పిలవవలసి వచ్చిందీ ఆయన వివరించారు

డాక్టర్ గుర్రాజు సేవలకు శ్రీ జి వి. లప్పారావు జోహార్లర్పించారు

కళాశాల సంఘాధ్యక్షుడు, ఎక్సైజ్‌మంత్రి శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ గుర్రాజు నిర్దిష్టమైన ఆశయంతో కృషిచేసిన ఆదర్శ వ్యక్తియని ప్రశంసించారు ఈ ఆయుర్వేద విధానాన్ని ప్రభుత్వం పోషించడానికి ఆరోగ్య మంత్రి కృషిచేయాలని కోరారు

సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ టి ఎస్ ప్రకాశరావు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు

రిజిస్ట్రార్ శ్రీ జి రామగోపాలరావు సంస్థ చరిత్రను వివరించారు

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ వై శివరావు ప్రసంగిస్తూ సాధ్యమైనమేరకు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఆర్థికంగా సహాయపడుతున్నవని, ఈ వైద్యం పేద ప్రజలకు బాగా అందుబాటులో ఉండగలదని చెప్పుచున్నా రన్నారు

శ్రీ జి ఎస్ ఆర్. ఆంజనేయులు వందన సమర్పణచేశారు.

కంబోడియాకు "ప్రప్రథమ నేస్తం"

చైనాయేనని ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

పారిస్, డిసెంబర్ 29 —స్వతంత్ర,తటస్థ కంబోడియా దేశానికి చైనా ప్రప్రథమమిత్రమని కంబోడియా అధినేత ప్రిన్స్ నరోత్తమ్ సిహనౌక్ అన్నట్లు నిన్న ఇక్కడ రేడియోలో వినిపించిన న్యూచైనా న్యూస్‌ఏజన్సీ ప్రకటన తెలుపుతున్నది

కంపోట్ రాష్ట్రంలో సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణంలో తోడ్పడిన చైనీస్ నిపుణులకు పతకాలు ప్రదానకరణకుజరిగినకార్యకలాపంలోనే శ్రీ సిహనౌక్ ఈ ప్రకటనచేశారు.

దేశంలో ప్రజల సమైక్యత, చైనా సమకూర్చిన 'అండదండలు' వల్లనే థాయ్‌లెండ్, దక్షిణ వియత్‌నామ్ అమెరికాలుతమపై ఎట్టిదురాక్రమణను జరపడానికి సాహసించలేక పోయినవని ప్రిన్స్‌సిహనౌక్ అన్నట్లు ఈ ప్రకటన వివరిస్తున్నది

చైనా 'యుద్ధ ధోరణిలో' వుందన్న 'సామ్రాజ్యవాద' అన్నా తాను అంగీకరింప జాలననీ, దీనికి చైనా ఇండియా సరిహద్దులోని తన సేనలను గత సంవత్సరం నవంబర్‌లో చైనా తనకుతానై ఉపసంహరించు కొనడమే తార్కాణమని ఆయన అన్నారు.

వ్యాపారిక పారిశ్రామిక రంగాలలో కంబోడియా ఆర్థిక పటిష్ఠత సంపాదించుకొనడంలోనేగాక సాంఘిక సంక్షేమం, ప్రజారోగ్య, విద్యా, రవాణా రంగాలలో అభివృద్ధి సాధనకు కూడా చైనా కంబోడియాకు బహు విధాలతోడ్పడిందని కూడా ప్రిన్స్ సిహనౌక్ అన్నారట.

చేతిబాంబు ప్రేలి 17 మందికి గాయాలు

కొలంబో, డిసెంబర్ 29:—కొలంబోమున్సిపల్‌కౌన్సిల్ కై ఎలక్షన్ ఫలితాలు నిన్నరాత్రి ప్రకటించబడిన వెంటనే ఒక గుంపుపైన రెండు చేతి బాంబులు ప్రేలడం ఫలితంగా 17 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

గాయపడినవారిలో ఒక పత్రిక ఫోటోగ్రాఫర్ కూడావున్నారు.

ఈ ఎన్నికలో యునైటెడ్ నేషనల్‌పార్టీ అభ్యర్థి గెలిచారు.

శ్రీమతి ఇందిరా గాంధీ

స్వదేశానికి పునరాగమనం

బొంబాయి, డిసెంబరు 30 — మూడు వారాలపాటు ఆఫ్రికన్ దేశాలలో పర్యటించిన పిదప శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు ఆమెతో బాటుగా ఆఫ్రికన్ దేశాలలో పర్యటించిన విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా నేడు భారతదేశానికి తిరిగి వచ్చారు

వారు ఇరువురూ జాంజిబార్‌లో, కెన్యా స్వాతంత్ర్య దినోత్సవాలలో భారత ప్రతినిధులుగా హాజరైనారు

శాంతాక్రజ్ విమానాశ్రయం వద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తమ పర్యటన చాలా సంతృప్తి కరంగానూ, ఉల్లాసంగానూ, వున్నదని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు

భారతదేశంపట్ల ప్రతిచోటా ఆదరణ, స్నేహం కనిపించాయని ఆమె అన్నారు

హైదరాబాద్, డిసెంబర్ 30 — ఆంధ్రప్రదేశ్ సంక్షిప్త లేఖకుల మహాసభ సుల్తాన్ బజారులోని వై ఎమ్ సి ఎ వద్ద జనవరి 12 వ జరుగుతుంది.

పూర్తి మద్యనిషేధం అమలుకు సర్వోదయ సమ్మేళనం అభ్యర్థన

సర్వోదయపురి (మధ్యప్రదేశ్) డిసెంబర్29 — హైదరాబాద్‌వద్ద జరిగిన మద్యనిషేధ కార్యకర్తల మహాసభ చేసిన నిర్ణయాలపట్ల 15 వ సర్వోదయ సమ్మేళనం నేడు హర్షాన్ని వెలిబుచ్చుతూ, సాధ్యమైనంత త్వరలో దేశమంతటా మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలని కోరింది.

సమ్మేళనం ఒక తీర్మానంచేస్తూ, గాంధి మహాత్ముని లక్ష్య సాధనకు, రాజ్యాంగంలో వివరించబడిన సూత్రాల సఫలతకు దేశమంతటా మద్యనిషేధం అమలుపరచడం అవసరమని తెలియజేసింది. గ్రామదాన, ఖాదీ, సహకార కార్యక్రమాలను పంచాయతీల, తదితర సంస్థల తాలూకు గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలతో సమైక్యతను, సమన్వయాన్ని సాధించాలన్న సర్వసేవా సంఘం పిలుపును సమ్మేళనం ధృవపరిచింది.

కార్యక్రమాలను చురుకుగా అమలుపరచడానికి సమ్మేళనం ప్రతి రాష్ట్రంలోను కొన్ని జిల్లాలను ఎన్నుకోడానికికూడానిర్ణయించుకున్నది

మూడేండ్ల తరవాత ఇప్పుడు సమ్మేళనానికి హాజరవుతున్న ఆచార్య వినోబాభావే జనవరి 2 వరకు రాయపూర్‌లోనే ఉంటారు. తరవాత వార్ధా జిల్లాలోని సేవాగ్రామ్‌కు తమ పాదయాత్ర కొనసాగిస్తారు.

మెహతా వైముఖ్యం

(1 వ పేజీ తరువాయి)

లిస్టుపార్టీకి చెందిన 15 గురు ప్రముఖ నాయకులు తమ తీవ్ర అసంతృప్తిని వ్యతిరేకతను వెల్లడిస్తూ నేడొక సంయుక్త ప్రకటన కావించారు

శ్రీ అశోక్‌మెహతాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలసినదిగా పార్టీ జాతీయకార్యవర్గం కావించిన తీర్మానం తమకెంతో బాధకలిగించినదని వారు ప్రకటించారు సంయుక్త ప్రకటన కావించినవారిలో పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రోహిత్‌దవే, గురుపాదస్వామి, ముల్కా గోవిందరెడ్డి, చంద్రశేఖర్, శాసనసభ్యులు శ్రీ ఈశ్వరభాయ్ దేశాయ్, జెండసింగ్, పింటో, కన్నన్, శివప్ప, శాసనమండలి సభ్యులు శ్రీ శివాజీ పాటిల్, హరీస్, డాక్టర్ శాంతిపాటిల్, డాక్టర్ దేశాయ్, దినేష్‌ఠాకూర్, కుంతేప్రభృతులున్నారు

పార్టీతో శ్రీ అశోక్‌మెహతాకుగల చిరకాల సంబంధాలదృష్ట్యా, ఈ సమస్యపై తుది నిర్ణయం చేసే బాధ్యతను పార్టీ జనరల్‌కౌన్సిల్‌కో మహాసభకో విడిచిపెట్టివుంటే యోగ్యంగా, వుండేదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

గ్రామదానప్రాంతాల అభివృద్ధికి రు. 1 కోటి

సర్వోదయపురి, డిసెంబర్ 30 —

గ్రామదానంద్వారా లభ్యపడే గ్రామాల అభివృద్ధికి సహాయపడేందుకు ఒక కోటిరూపాయలను ప్లానింగ్‌కమిషన్ కేటాయించిందని నిన్న ఇక్కడ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ తెలియజేశారు.

పదిహేనవ సర్వోదయ సమ్మేళన్ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమానికి గ్రామదాన ఉద్యమం ప్రాతిపదిక కావాలని, సామాజిక ప్రణాళికా ప్రాతిపదికగా గ్రామస్థులమధ్య భూమి, సంపద పంపిణీ జరుగని పక్షంలో గ్రామీణ కార్యక్రమాలు పురోభివృద్ధి సాధించజాలవని అన్నారు. సమాజంలోని తక్కువ ఆదాయంగల వర్గాలకు పంచాయతీరాజ్, సహకార ఉద్యమం ఏమంతగా సహాయపడనట్టు కనిపిస్తున్న దన్నారు

ఈ ఉద్యమానికి అన్నివిధాలా సహాయపడడానికి ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నవన్నారు. ఒక ఏడాది, లేదా ఆ దరిదాపులలో రాష్ట్ర ప్రభుత్వాలన్నీ గ్రామదాన శాసనాలను చేయగలవని ఆశిస్తున్నామన్నారు. గ్రామదాన ప్రాంతాలలో గ్రామీణ పనులకార్యక్రమాలను అమలుపర్చడానికి ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిందని చెప్పారు.

ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితులలో గమనించదగిన పురోభివృద్ధిని సాధించడానికి వీలుగా దేశంలో యాభై జిల్లాలలో గ్రామదాన ఉద్యమాన్ని ఇతోధికంగా కొనసాగించాలని శ్రీ శ్రీమన్నారాయణ్ సూచించారు

భూదాన్ ఉద్యమం విఫలమైనదన్న విమర్శ సరికాదని, అన్ని రాష్ట్రాలలో భూసంస్కరణల పని పూర్తయినప్పుడు, సుమారు పదిలక్షల ఎకరాల భూమి లభ్యపడవచ్చని, అయితే భూదాన ఉద్యమంద్వారా ఇప్పటికే పదిలక్షల ఎకరాలను ప్రజలకు పంపిణీచేయడం జరిగిందని వివరించారు.

చైనాలో అమలుపరిచిన "కమ్యూన్స్" పద్ధతి వ్యవసాయ ఉత్పత్తులను పెంచడంలో విఫలమైనదని, అటువంటివాటికంటె గ్రామదాన ఉద్యమం చాలా మిన్నయైనదని, ఈ ఉద్యమం సక్రమంగా కొనసాగితే, ఇండియాలోనే కాకుండా, ఆసియా ఆఫ్రికాదేశాలలోని గ్రామీణ ప్రాంతాలలో విప్లవాత్మకమైన మార్పులను తేవడానికి అన్నివిధాలా ఉపకరించగలదని శ్రీ శ్రీమన్నారాయణ్ స్పష్టీకరించారు.

ఇన్యా సరస్సులో పడవ ప్రమాదం

నలుగురు మార్వాడీ విద్యార్థుల మృతి

రంగూన్, డిసెంబరు 30.— ఇక్కడి టాగూర్ కళాశాలలో చదువుకుంటున్న నలుగురు భారతీయవిద్యార్థులు—అందరూ మార్వాడీ కులస్థులు—నిన్న మధ్యాహ్నం ఇన్యా సరస్సులో మునిగిపోయారు. విలాసంగా పడవలో ఆ సరస్సులో విహరింపబోగా పడవ తలక్రిందులై ఈ ప్రమాదం తటస్థించింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబరు 30:—

క్రితం క్లోజింగ్	33 64
నేటి ఓపెనింగ్	33 55

కెన్యా ప్రధాని కుమార్తె మార్గరెట్ కెన్యాటా

ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 — కెన్యా ప్రధానమంత్రి కుమార్తె కుమారి మార్గరెట్ కెన్యాటా నేటి మధ్యాహ్నం వచ్చారు కుమారి కెన్యాటా ఇక్కడ జరిగే అఖిలభారత మహిళా సమావేశంలో పాల్గొంటారు.

విమానాశ్రయంవద్ద అనేకమంది ప్రజలు ఆమెకు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

అఖిలభారత మహిళామహాసభ, తదితర సంస్థల తరపున ఆమెకు పూలమాలలు వేయబడ్డాయి కేంద్ర ప్రభుత్వం తరపున ప్రొటోకోల్ ప్రధానాధికారి శ్రీ ఎస్. కె బెనర్జీ స్వాగతం చెప్పారు

ఆమె వచ్చిన ప్రత్యేక విమానంలోనే శ్రీమతి ఇందిరాగాంధి, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ గారలు కూడా వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధికి కూడా అనేకమంది ప్రజలు, పార్లమెంటు సభ్యులూ పూలమాలలు వేశారు.

ఫ్లారిడా, డిసెంబర్ 30 — జాన్సన్‌విల్లిలోని ఒక హోటల్‌లో నిన్నజరిగిన అగ్నిప్రమాదంవల్ల 27 మంది మరణించారు

మొలలను అణచివేసే కొత్త విధానం
దురదను పోగొట్టి — త్వరితంగా నొప్పిని నివారించును.
ప్రప్రథమంగా, విజ్ఞానం ఒక కొత్త ఔషధమును కనిపెట్టినది దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెత్తురు కారుటను నిలిపి, నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. ...
ప్రిపరేషన్ హెచ్

పంజాబ్ ముఖ్యమంత్రిపై ఆరోపణల బహిరంగ విచారణ

దర్యాప్తు కమిషనర్ శ్రీ ఎస్.ఆర్.దాస్ ప్రకటన

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 30·— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ పై వచ్చిన ఆరోపణలను విచారించడానికి నియమితులైన శ్రీ ఎస్ ఆర్ దాస్ ఈ విచారణ బహిరంగంగా జరుగుతుందని నేడిక్కడ ప్రకటించారు ఐతే విచారణ జరిగే సమయంలో ప్రజలు ఉద్రిక్తులు అయికోర్టు(కమిషన్)లో శాంతికి భిన్నంగా ప్రవర్తించినట్లయితే ఏదశలోనైనా తననిర్ణయాన్నిమార్చుకోగలనని ఆయనఅన్నారు

దాస్ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం, నియమించింది పంజాబ్ ముఖ్యమంత్రిపై మాస్టర్ తారాసింగ్, సి హెచ్ దేవీలాల్, అబ్దుల్ ఘనీదార్ మొదలైన ప్రతిపక్ష నాయకులు కొన్ని ఆరోపణలు చేస్తూ రాష్ట్రపతికి గత జూలై 13 న ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

కమిషన్ నేడు మూడవసారి సమావేశమైంది బహిరంగ విచారణవల్ల ప్రజలకు ఆరోపణలు ఏమిటో, వాటికిగల సాక్ష్యాధారాలు ఏమిటో తెలుసుకునేందుకు వీలు వుంటుందని శ్రీ దాస్ అన్నారు.

బహిరంగ విచారణవల్ల తాను నివేదికలో వెల్లడించే విషయం ఏదైనప్పటికీ దానిని మెచ్చుకునేందుకు ప్రజలకు అవకాశం కలదని శ్రీ దాస్ అన్నారు.

మామూలుగా అపనిందలకు సంబంధించిన వ్యవహారం, వివాహసంబంధమైన వ్యవహారం, అవినీతికరమైన వ్యవహారం ఈ మూడు వ్యవహారాలకూ సంబంధించిన విచారణలను మాత్రం రహస్యంగా జరుపుతారని ఆయన అన్నారు

పోలీసు ఏదైనా అధికార రహస్యాలకు సంబంధించినవి, ప్రభుత్వ ప్రతిష్ఠను భంగపరిచే వ్యవహారాలూ అయితే రహస్యంగా విచారింపబడుతాయి. ఇక్కడ అలాంటి ప్రశ్న లేదు అని ఆయన అన్నారు

ప్రజల ఉద్రేకాలను రెచ్చగొట్టే విషయాలు కూడా రహస్యంగా విచారించబడుతాయని ఆయన అన్నారు నాకు తెలిసినంతవరకూ అలాంటిదేదీ ఇక్కడ కనిపించడంలేదు అని శ్రీ దాస్ అన్నారు

శ్రీ దాస్ ఈవిధంగా ప్రకటించగానే శ్రీ కైరాన్ న్యాయవాది శ్రీ జై గోపాల్ సేఠీ లేచి కొన్ని విచారణలు కేవలం పరస్పర నిందారోపణలే ధ్యాసాశయంగా వున్నవికూడావున్నాయని అన్నారు

ఈ కేసులోని వ్యక్తి ఒక రాష్ట్రానికిముఖ్యమంత్రి అంటూ ఆయనకు రక్షణ ఇవ్వడం గురించి న్యాయమూర్తి ఆలోచించవలసిన అగత్యం లేదా అని కూడా శ్రీ సేఠీ ప్రశ్నించారు

1958నుంచి 1963 వరకూ వివిధ దశలలో శ్రీ కైరాన్‌పై ఆరోపణలుచేయబడ్డాయి. ఇందులో కేవలం నీలాపనిందలు వేయడంతప్ప వేరే ప్రమేయం ఏదీ లేదు అంటూ,ఆ రోజా ప్రకటన అవసరం లేదని నేను కోరుతున్నాను ప్రజలు వచ్చి విచారణను గమనించడానికి అనుమతి ఇవ్వవచ్చునని శ్రీ సేఠీ అన్నారు

శ్రీ దాస్ దానిని నిరోధించడం నావల్ల కాదు అను కుంటాను విజ్ఞప్తిదార్ల న్యాయవాదులు తమ డాక్యుమెంట్ల జాబితాను దాఖలు చేయవలెనని కూడా కమిషన్ ఉత్తర్వులు చేసింది

శ్రీ దాస్ ఎవరైనా విజ్ఞప్తిదార్లు చండీఘర్ వెళ్లి డాక్యుమెంట్లను తనిఖీ చేయడానికి ఉద్దేశిస్తున్నారా?

విజ్ఞప్తి దార్ల న్యాయవాది శ్రీ వేదవ్యాస్ ఈ విషయంలో మేము వారి ఆఫీసులకు వెళ్లడానికి సాహసించము.

అన్ని
పనులకు
పనికివచ్చు
ఫోర్జింగ్ హామర్



ఎట్టుమానూర్ పవర్ హామర్
టి యు పి బరువు — 65 కి. గ్రా.
ఫోర్జింగ్ కెపాసిటి — 76 సెం మీ. దయా.
మెయిన్ బాడీ అంతా ఉక్కుతో తయారుచేయబడింది.
వెల్డెడ్‌స్ట్రక్చర్-హెవీషాక్, వైబ్రేషనుకు తట్టుకొనేట్లు రూపొందింపబడింది
ఉత్పత్తి చేసినవారు
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రొడక్షన్ సెంటర్
ఎట్టుమానూర్, కేరళ
మార్కెటింగు చేయువారు :
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
(మార్కెటింగ్ డివిజన్)
3/1 జాండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ—1
బొంబాయి—1 * కలకత్తా—14 * మద్రాసు—2
NEWFIELDS



కర్షకుని ఉత్తమ మిత్రము
సోవియట్ డీజెల్
ట్రాక్టర్లు
వ్యవసాయిక, పారిశ్రామిక పనులకు మిక్కిలి అనువైనది.
సోవియట్ తయారీ డీజెల్ ట్రాక్టర్లు ఎట్టి వాతావరణ పరిస్థితులలోనైనను పనిచెయ్యగల మిక్కిలి నమ్మకమైన, పొదుపైన మెషిన్లుగ ప్రపంచ విస్తృతమైన ప్రఖ్యాతి నందినవి. వీటిపైన నానాటికి హెచ్చుతున్న ప్రజాదరణ నిశ్చయముగ గమనించదగిన విషయము.
ఇప్పుడు లభిస్తున్న శ్రేణులు DT 14 B, 14 HP, DT 28, 28 HP. మరియు అనేక విశిష్టలక్షణాలు కలిగిన సరికొత్త బైలారస్ MTZ 50 PL 50 HP.
మమ్ము సంప్రదించండి—మా విజ్ఞానం మీ సేవార్పితం.
* అమ్మకానంతరపు సర్వీసు & విడిభాగములు
* ఉచిత ట్రాక్టర్ ట్రెయినింగ్‌స్కూలు & మొబైల్ వర్క్‌షాపులు
V/O TRAKTOROEXPORT MOSCOW, U.S.S.R.
తూర్పు ఇండియాకు, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు :
భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్
టవర్‌హౌస్, కలకత్తా-1. తంతి · BHARATSEED ఫోన్లు · 23-6571 (మూడులైన్లు)
కేంద్ర వర్క్‌షాపు, ట్రెయినింగ్ సెంటరు 8 బి. టి రోడ్డు, బెల్‌ఘేరియా 24 పరగణాలు (పశ్చిమ బెంగాల్)
డిస్ట్రిబ్యూటర్ : నవభారత్ అగ్రికల్చరల్ & కమర్షియల్ కార్పొరేషన్,
ప్రకాశం రోడ్డు, విజయవాడ

క్రీడాలోకం

మొదటి క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 30:— జనవరిలో మద్రాసులో ఇంగ్లండ్‌మీద ఆడవలసిన మొదటి క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టును ఎన్నిక చేశారు. వారి పేర్లు:

పటౌడీ నవాబ్ (కెప్టెన్), బోర్డే, నాదకర్ణి, జయసింహా, రంజానే, మెహ్రా, మంజ్రేకర్, కృపాల్‌సింగ్, ఇంజనీర్ (వికెట్‌కీపర్), సార్దేశాయి, దుర్రానీ. 12వ ఆటగాడు:సుర్తీ.

రిజర్వులు:కుందేరాన్, రాజిందర్‌పాల్.

ఈ జట్టులో కొన్ని విమర్శనీయమైన పేర్లు, లోపాలు కలవు. మనకు ఫాస్టుబౌలర్లే కొరవ. ఉన్న ఒకడైన రమాకాంత్ దేశాయిని ఎన్నికచేయకపోవడం కొట్టవచ్చినట్లు కన్పట్టుతుంది. ఎక్కువగా "స్లో" బౌలింగ్‌నిమీద ఆధారపడినారు. జయసింహాను "ఫాస్టు" బౌలర్‌గా ఉపయోగించే దల్చటం అంత సమంజసం కాదు. బాట్సుమెన్ లిస్టులో ఒకటి రెండు సవరణలు చేయదగును. మెహ్రాకు తోడ్పాటుగా కంట్రాక్టరు ఓపెనింగ్ బాట్సుమన్‌గా ఉన్నట్లయితే బాగుండేది. అధికారి, మిల్కాసింగ్ మొదలగు యువకులకు తరువాతి టెస్టులలో అవకాశ మివ్వవచ్చు.

మొదటి హాకీ టెస్టులో ఇండియా ఘనవిజయం

బొంబాయి, డిసెంబరు30:—నిన్న సాయంత్రము ఇచ్చట ఇంగ్లండ్—ఇండియాల మధ్య జరిగిన మొదటి హాకీటెస్టులో, ఇండియా 7—0 గోల్సుతో ఇంగ్లండ్‌ను ఓడించి ఘనవిజయం సాధించింది.

ఈ విజయానికి ముఖ్య కారకుడు సెంటర్ ఫార్వర్డ్ హర్బిందర్‌సింగ్. 7—0 గోల్సు పెద్ద తేడాయే అయినప్పటికీ, ఇండియాజట్టు తన శక్తిమేర ఆడలేదు. రెండవ టెస్టులో పూర్తిగా వేరు ఇండియా జట్టు ఇంగ్లండ్‌మీద గ్వాలియర్‌లో ఆడవలసి ఉంది. వారి ప్రదర్శనాన్నిబట్టి కాని, ఈ ఇంగ్లండు జట్టును గురించి ఏమీ చెప్పలేము.

ఇంగ్లండ్ గోలుకీపర్, కెప్టెన్ అయిన కాహిల్ బ్రహ్మాండంగా ఆడాడు. ఇతడుఎన్నో గోల్సు ఆపుచేశాడు. 7 గోల్సుకు తావిచ్చినప్పటికీ, ఈనాటి ఇతని ప్రతిభ ఎల్లరప్రశంసలందుకొంది.

ఇండియా ఫుట్‌బాల్ జట్టు విజయం

కౌలాలంపూర్, డిసెంబరు 30:— ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలలోపాల్గొనే అర్హత సంపాదించటానికై జరిగిన మరు పోటీలో, ఇండియాజట్టు సిలన్ జట్టును 7—0 స్కోరుతో తేలికగా ఓడించింది. (క్రిందటివారం మొదటి పోటీలో ఇండియా 5—3 స్కోరుతో గెల్చిన సంగతి కు తెలిసిందే). దీంతో, ఇండియా తదుపరి రౌండులో లెబనాన్‌మీద ఆడవలసిఉంది.మొదటిది బెరూట్‌లో మార్చిలో ఆడబడును.

మొదటిసారి పోటీకి, ఈ పోటీకి పోలికే లేదు. దాడులలో అప్పలరాజు, రక్షణలో కెప్టెన్ జర్నయిల్‌సింగ్ విజృంభణతో సిలన్ ఆటగాళ్ళు ఏమి చేయలేకపోయారు. ఈనాటి ఆటను బట్టి, యువకుడైన అప్పలరాజు (కైట్లేలు) ఇండియన్ ఆటగాళ్ళలో ముఖ్యుడుగా చాలకాలము రాణించగలడని చెప్పవచ్చు.

వెల్‌కం క్రికెట్ పోటీలో కృష్ణా సిమెంట్‌ కబ్ విజయం

విజయవాడ, డిసెంబరు 30:— విస్న స్టేడియం గౌండ్సులో కృష్ణా సిమెంట్‌క్లబ్ (తాడేపల్లి), లైఫ్ ఇన్సూరెన్సు క్లబ్ (మచిలీపట్నం)ల మధ్య జరిగిన పోటీలో సిమెంట్‌క్లబ్ జట్టు 140పరుగులతో తేలికగా విజయం సాధించింది.

టాస్ గెల్చినా, సిమెంట్ క్లబ్‌ను మొదటి బాటింగుకు పంపడం లైఫ్ ఇన్సూరెన్సు చేసిన పెద్ద పొరపాటయింది. సిమెంటుక్లబ్ బాట్స్‌మన్ షేనాయి 112 పరుగులను స్వల్పవ్యవధిలో ఛాటిలో సాధించాడు. ఏదెట్లున్ననూ, ఉభయుల ఫీల్డింగ్ చాల తగ్గుస్థాయిలో ఉండటం శోచనీయం.

దులీప్ క్రికెట్ ఫైనల్

న్యూఢిల్లీ, డిసెంబరు :30— నిన్న ఇచ్చట రెండవరోజు ఆట పూర్తయ్యేసరికి, పశ్చిమ—దక్షిణ మండలాల మధ్యజరుగుచున్న దులీప్ క్రికెట్ ఫైనలులో, దక్షిణమండలం తమ మొదటి ఇన్నింగ్సులో 331 పరుగులు చేశారు. పశ్చిమమండలం ఒకవికెట్టు నష్టపోకుండా 43 పరుగులు చేశారు.

దక్షిణమండలంస్కోరు చెప్పదగ్గదయినప్పటికీ, పశ్చిమమండలంలోగల చాలమంది పేరు గాంచిన బాట్సుమన్ ఉండడంవల్ల, ఈ స్కోరు ఆధిక్యతకు చాలకపోవచ్చు.

దక్షిణమండలం ఇన్నింగ్సులో, చెరియప్ప (72), మిల్కాసింగ్ (95)మహేందర్‌కుమార్ (43), కృపాల్‌సింగ్ (43 అవుటుకాలేదు)—వీరుబాగా ఆడారు. యం. సి. సి. జట్టుమీద ఎన్నికకు, మిల్కాసింగ్‌కు మంచి అవకాశం వచ్చింది—భాయముచెప్పవచ్చు. మూడవ రోజు వర్షంవల ఆటలేదు.

పశ్చిమఇండియా టెన్నిస్: మిశ్రా ఓటమి

బొంబాయి, డిసెంబరు 30:— వరుసగా సీడెడ్ ఆటగాళ్లను ఓడించి ఫైనల్సుకువచ్చిన హైదరాబాద్ యువకుడు ఎస్. పి. మిశ్రా పశ్చిమఇండియా ఛాంపియన్‌షిప్ ఫైనలులో యుగోస్లేవ్ ఆటగాడైన ప్రీయూర్‌మీద 6—4, 2—6, 4—6, 6—2, 2—6 స్కోరుతో ఓడిపోయాడు.

ప్రీయూర్ కూడా యువకుడే. భారతదేశ పర్యటనలో మొదటి పోటీలోనే ఇతడు విజయం సాధించుట మెచ్చుకోతగ్గది. మిశ్రా—ప్రీయూర్ల మధ్యచెప్పతగుతేడా ఎంతోలేదు. ప్రీయూర్ "ప్యాంబుహాండు" దిట్టమైనది.

ఫెడరల్ పరిపాలనా వ్యవస్థమార్చడంతగదు

—: x :—

రాజకీయనాయకులందరు ఇందుకై ఒప్పందం కుదుర్చుకోవాలని న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు సూచన

సేలం, డిసెంబరు 30 :—

ఫెడరల్‌పద్ధతి రాజ్యాంగం దేశపాలనా పటిష్ఠతకు వెన్నెముక వంటిది గనుక దేశంలోని వివిధ రాజకీయపక్షాల నాయకులు దానిని మార్చరాదని మౌలికంగా ఒక ఒప్పందానికి రావాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు సూచించారు.

ఇట్టి అంగీకారానికి రావడం చాలా అవసరమని, అది రాజకీయ నాయకుల కర్తవ్యమని కూడా 'భారత రాజ్యాంగంలో ఫెడరలిజం' అనే అంశంపై చేసిన ప్రసంగంలో శ్రీ సుబ్బారావు వక్కాణించారు.

ఫెడరల్ విధానంలోని లోపాలు తొలగించి చాలావరకు ఆ లోపాలవల్ల కలిగే కష్టనష్టాలకు తగు పరిష్కారాలు కూడా మన రాజ్యాంగ రచయితలు సూచించారని, కాని గత 15సంవత్సరాల మన పాలనలో అసలే బలహీనంగా ఉన్న రాష్ట్రాల హక్కులను, అధికారాలను మరింత దిగ్రొక్కడమే కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నదని న్యాయమూర్తి సుబ్బారావు వివరించారు.

డాక్టర్ సి. విజయరాఘవాచారి స్మారక గ్రంథాలయం హాల్‌లో న్యాయమూర్తి సుందరం చెట్టియార్ స్మారక ఉపన్యాసమిస్తూ శ్రీ సుబ్బారావు రాష్ట్రాల అధికారాలను, ప్రతిపత్తిని ఇలా అణగద్రొక్కడానికి ప్రధాన హేతువు ప్లానింగ్ కమిషన్‌కు ఆర్థికరంగంలోగల తిరుగులేని అధికారాలేనని పేర్కొన్నారు. ప్లానింగ్ కమిషన్‌ద్వారా కేంద్రప్రభుత్వం రాష్ట్రాల ప్రణాళికల పరిమితినే కాక వాటిని అమలు పరచడంలో కూడా జోక్యంకల్పించుకుని రాష్ట్ర పురోగతిని పరిమితం చేస్తున్న దన్నారు.

"ఈ మండలి ప్లానింగ్ కమిషన్‌కు అనుబంధంగా ఉన్నప్పుడే ప్రణాళిక లనేవి కేంద్రం చెప్పి చేయిస్తున్న నిర్బంధ ప్రణాళిక లనిపించుకునే స్థితి తప్పుతుంది. ముఖ్యమంత్రులకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ఉన్నప్పుడు కేంద్ర, రాష్ట్రాల మధ్య సంప్రతింపుల ఫలితంగా ప్రణాళికలు నిర్దేశింపబడి అమలుజరుగగలవు. అది ఫెడరల్ పాలనా సిద్ధాంతానికి అనుగుణం కాగలదు. ఈ కలయిక ఏ రూపం ధరించవలసినదీ, దానిని పటిష్ఠం చేయడానికి ఎట్టి చర్యలు తీసుకోవలసినదీ ఆలోచించడం ఆర్థిక, రాజకీయవేత్త లిరువురికీ చెందినపని. అయితే వివిధ రాష్ట్రాలలో అధికారంలోవున్న విభిన్న పక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక కొన్ని చిక్కులు లేర్పడవచ్చు. రెండవ విషయ మేమంటే, రాష్ట్రాలు తమ నిధులకోసం చాలవరకు కేంద్రంపై ఆధారపడి ఉన్నాయి. ఆర్థికంగా ఆధారపడి ఉండడంవల్ల రాజకీయంగా పరాధీనత అనివార్యమవుతుంది.

ఇక మూడవ విషయం: ఒకేపార్టీ అన్ని రాష్ట్రాలలోను అధికారంలో వున్నప్పుడు మధ్య మధ్య అధికారంలో లేకపోవడ మనేది యాదృచ్ఛికంగా జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వంపై అధికారం సరాసరిని చెలాయించడం జరుగుతుంది. అటువంటప్పుడు కేంద్రఅధీనం కాకమానవు రాష్ట్రాలు. ఇక రాజ్యాంగ సవరణలమూలాన అధికార సమత్వం కూడా తారుమారు అవుతూ ఉంటుంది. ఏ పార్టీకయినా తగిన మెజారిటీ వుంటే రాజ్యాంగాన్ని సులభంగా సవరించవచ్చు కూడా. రాజ్యాంగంలోని 3 వ నిబంధనక్రింద పార్లమెంటు రాష్ట్రాల సరిహద్దులను మార్చవేసి, నూతన రాష్ట్రాలను సృష్టించి ఫెడరల్ రాజ్యాంగ మూలసూత్రాన్ని సైతం తారుమారుచేయవచ్చు. రాజ్యాంగ రచనా సమయంలో ఏ సదుద్దేశ్యంతో నిబంధనల రచన జరిగినా వీటివల్ల నేడు ఒక ప్రమాదం వున్నది. ఏ రాష్ట్రంలో నయినా తనకు మెజారిటీ పోయి అధికారం యిస్తమైనప్పుడు భావిలో అధికారానికి వచ్చే ఏ ప్రభుత్వమైనా అధికారం విస్తృతంగా తాను పొందడానికి వీలుంటుంది. రాజ్యాంగ సవరణాధికారం పార్లమెంటుకు ఉండడంవల్ల అనేక నష్టాలు సంభవించగల అవకాశమున్నది'' అని న్యాయమూర్తి సుబ్బారావు వక్కాణించారు.

సికింద్రాబాద్ నూలువర్తక సంఘానికి కొత్త కార్యవర్గం

సికింద్రాబాదు, డిసెంబరు 26 :— సికింద్రాబాదు నూలు వర్తక సంఘం శ్రీ టి. ఓ. రయ్యు అధ్యక్షతను సమావేశమై సంఘానికి కార్యవర్గాన్ని ఎన్నుకొనడ మైనది.

శ్రీ ఎల్. వి. పటేల్ : అధ్యక్షులు : శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, కార్యదర్శి, శ్రీ డి. కనకయ్య, కోశాధికారి, శ్రీయుతులు సత్యనారాయణ, ఏ. బాబులాల్, ఏ. వెంకటసరసయ్య, దయసింగు, ఏ. వరపయ్య ఎ. నారాయణ సభ్యులు.

హైదరాబాద్‌లో పారిశ్రామిక ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 30:— అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సలహాసంఘం నిన్న ఇక్కడ సమావేశమై 1964 జనవరి 1 వ తేదీనుంచి హైదరాబాద్‌లో జరిగే వస్తుప్రదర్శనను ప్రతిరోజూ సాయంత్రం 3 గంటల నుంచి తెరవాలని నిర్ణయించారు.

పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీమతి తాయి లక్ష్మీమనోరంజనం మృతి

వర్సాపురం, డిసెంబర్ 30:— డాక్టరు తాయి సత్యనారాయణ సతీమణి శ్రీమతి తాయి లక్ష్మీ మనోరంజనం 26వ తేదీరాత్రి ముక్కోటి పర్వదినంనాడు స్వర్గస్థులయినారు. ఈమెకుభర్త, ఒక కుమారుడు గలరు. ఈమె తిరుపతి కొండలపై శాంతిజీ ధర్మంచేశారు. (మ. వి)

కాంగ్రెసు కమ్యూనిస్టు సఖ్యత

జనసంఘ అధ్యక్షుని విమర్శ

అహ్మదాబాద్, డిసెంబరు 30:—'కాంగ్రెసు—కమ్యూనిస్టుపొత్తు' ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి జాతీయశక్తులన్నీ సంఘటితం కావడం అవసరమని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ దేవప్రసాద్‌ఘోష్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలో ఏమాత్రం కాలయాపన జరగరాదనీ,దేశంపై అంధకారమేఘాలు ఆవరించకపూర్వమే తగుజాగ్రత్తలు తీసుకోవాలనీ ఆయన అన్నారు.

అఖిలభారత జనసంఘ 11 వ వార్షికసమావేశానికి అధ్యక్షతవహిస్తూ, ఇందుకు ప్రయోగాత్మకమైన కార్యక్రమాన్ని రెండువైపులనుంచి అమలుజరపాలని శ్రీ ఘోష్ విజ్ఞప్తిచేశారు.

జాతీయపార్టీలన్నీ శాసన సభలలోనూ, బయటకూడా అందరికీ ఆమోదయోగ్యమైన సమస్యలపై ఏకైక్యంగా కృషిచేయాలనిఆయన అన్నారు.

ఎన్నికల ఒప్పందాలద్వారా జాతీయపార్టీల అభిమానులవోట్లు చీలిపోకుండా చూడాలనీ, మైనారిటీవోట్లతో కాంగ్రెసు అధికారంలో రాకుండా చూడాలని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనా దురాక్రమణతత్వం పట్లగల తీవ్రవిద్వేష నిరసనభావంతో ఇండియాలో కమ్యూనిస్టులు ప్రజాహితజీవితంనుంచి పూర్తిగా తరిమివేయబడ్డారనీ, స్వభావికమైన ఆత్మరక్షణోద్దేశ్యంతోవారు నెహ్రూ ఒక్కడే రక్షకుడని ఆశ్రయించారనీఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ కూడా త్వరితగతిని వారిని ఆదుకుని రక్షించి తనశక్తికొద్దీ ప్రయత్నించి వారికి పునరావాసం కల్పించడానికి ప్రయత్నిస్తున్నారని శ్రీ ఘోష్ అన్నారు. చైనా దురాక్రమణను ఎదుర్కోనడంలో శ్రీ నెహ్రూ వృధాకాలయాపన చేస్తున్నారని జనసంఘనాయకుడు ఆరోపించారు.చైనానుతరిమివేయుటడంలో గట్టిసైనికచర్య ఏదీతీసుకోలేదనీ ఆయన అన్నారు.

కాలంగడచినకొద్దీ ప్రజలు చైనా దురాక్రమణను మరిచిపోతారని నెహ్రూ భావిస్తున్నారనీ 1949 లో కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపి ఆక్రమించుకున్నసమయంలో వలెనే ఇప్పుడూ ఆయన భావిస్తున్నారనీ శ్రీ ఘోష్ వివరించారు.

ఆక్రమిత కాశ్మీర్‌ను విముక్తిచేయాలని ప్రజలు వాంఛిస్తున్నా నెహ్రూప్రభుత్వం అందుకు కృషిచేయడంలేదు. ఇకచేయగలిగినదల్లా రాజ్యాంగంలోని 370 వ ఆర్టికిల్‌ను తొలగించడంద్వారా మిగిలిన కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనంచేయడమే ప్రభుత్వంచేయగలిగినదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌ప్రజలు గతసంవత్సరం పాకిస్తాన్, భారతదేశాలమధ్యజరిగినసంప్రదింపులవల్లభయపడుతున్నారు. ఇందులో ఏదో అంతిమనిర్ణయం జరగడం అవసరం అని ఆయన అన్నారు. జైపూర్ కాంగ్రెస్ ఆమోదించిన 'ప్రజాస్వామిక—సోషలిజం' తీర్మానాన్ని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యం—సోషలిజంఒకదాని ప్రక్కన ఒకటి ఇమడలేవని ఆయన అన్నారు.

పంచవర్ష ప్రణాళికలవల్ల మన అప్పులు పెరుగుతున్నాయనీ, నిరుద్యోగులు ఎక్కువవడం బీదవారు మరీబీదవారుకావడం గొప్పవారు మరీగొప్పవారు కావడం జరుగుతున్నదనీ ఆయన విమర్శించారు.

'గంజాయి అక్రమ రవాణా కేసు'

యు. పి. ముఖ్యమంత్రికి శ్రీ గౌతమ్ సూచన

లక్నో, డిసెంబర్29:—'గంజాయి అక్రమ రవాణాకేసు' ప్రాథమిక దర్యాప్తు వెంటనేపూర్తి చేయమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ కోరారు. ఈ కేసు సందర్భంగా వచ్చిన ఆరోపణలవల్ల కొందరు మంత్రుల పరిస్థితి విషమంగా తయారైనదనీ, వారిని ఆ పరిస్థితినుంచి రక్షించమనీ గౌతమ్ ఆమెను కోరారు.

శ్రీమతి కృపలానికి ఒక లేఖవ్రాస్తూ, ప్రాథమిక దర్యాప్తులో ఏదైనా కేసు ఉన్నదని తేలితే సుప్రీంకోర్టు న్యాయమూర్తి విచారణకు యావత్తు విషయాన్నీ పంపించాలనీ, లేకపోతే ఈ వ్యవహారాన్ని పూర్తిగా ఉపసంహరించుకొని మంత్రులు నిర్దోషులని ప్రకటించాలనీ ప్రజలలో మంత్రుల పట్ల ఎలాంటి సందేహాలువుండకుండా నివారించాలనీ ఆయన కోరారు.

శ్రీ గౌతమ్ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ కేసులో మంత్రులకు సంబంధంవున్నదని ప్రాథమిక విచారణలో తేలితే, ఆమంత్రులను, ఈ కేసు విచారణ పర్యవసానం తేలేటంతవరకూ అధికారంలోలేకుండా చేయాలని ముఖ్యమంత్రిని తాను కోరినట్లు కూడా చెప్పారు.

ప్రవక్త శిరోజం దొంగిలించడానికి కుట్ర

పార్లమెంటు సభ్యుడు శ్రీ శాంనానీ వివరణ

బెంగుళూరు, డిసెంబరు 30:— కాశ్మీర్ రాష్ట్రంలోను, బయటా అసంతృప్తి చెందిన వర్గాలు పన్నిన కుట్ర కారణంగా ప్రవక్త శిరోజం దొంగిలింపబడినదని నేషనల్ కాన్ఫరెన్సు ప్రముఖసభ్యుడు, కాశ్మీర్‌నుంచి ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యుడు శ్రీ సయ్యద్ నజీర్ హుస్సేన్‌శాంనానీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు. కాశ్మీర్‌లోను, ఇండియాలోను ముస్లిముల మత భావాలను కించపరచడానికి కొందరు ఈ పని చేశారనీ, కాశ్మీర్ భద్రతకు, సమైక్యతకు ఇండియాలో కాశ్మీర్ కలయికకు భంగం కలుగజేయడానికి ఈకుట్ర పన్నారనీ ఆయన వివరించారు.

విద్యాశాఖాధికారుల సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 30:— గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న విద్యాశాఖ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ల సమావేశం నిన్న పూర్తయింది.

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లెయ్య అధ్యక్షతవహించారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

తనిఖీలు, గ్రాంటుల పంపిణీ మొదలైన విషయాలను ఈ సమావేశం చర్చించింది.

జిల్లా విద్యాశాఖాధికారులు, ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్లు బాలికా పాఠశాలల తనిఖీ అధికారులు 20 జిల్లాలనుంచి ఈ సమావేశానికి హాజరైనారు.

ఇల్లు కన్నంవేసి రు. 2,115 లు చోరీ

యలమంచిలి, డిసెంబరు 30:— ఇక్కడి మెయిన్‌రోడ్డు ప్రక్కనున్న 'యలమంచిలి బ్రాంచి విజయనగరం కోఆపరేటివ్ మార్కెటింగు లిమిటెడ్ సొసైటీలో 22 వ తేదీ రాత్రి గదిగోడకు కన్నము పొడిచి లోపలప్రవేశించి కర్రపెట్టెలో నున్న నగదు రు. 1,781 లున్నూ, రు. 334లువిలువగలబట్టలున్నూవెరశిరు2.115లు దొంగిలింపబడెను. కొట్టులోనున్న యినుపపెట్టె కొంతవరకు పగులగొట్టబడింది. కాని స్వాధీనం కాలేదు.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

శ్టానిస్లావ్‌స్కీ శతజయంతి

హైదరాబాద్, డిసెంబరు 30:— మాస్కో ఆర్ట్ థియేటర్ ప్రఖ్యాత నటకుడు కాన్‌స్టాంటిన్ శ్టానిస్లావ్‌స్కీ శతజయంతి ఉత్సవాలు నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ఏడు సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో జరిగాయి.

శ్రీ ఎం. ఎఫ్. రహ్మాన్ అధ్యక్షత వహించారు. స్థానిక చిత్రకారుడు రచించిన శ్టానిస్లావ్‌స్కీ చిత్రపటాన్ని శ్రీ రహ్మాన్ ఆవిష్కరించారు.

శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, ప్రభృతులు శ్టానిస్లావ్‌స్కీ నటనాకౌశలాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ఇండియాలో పత్రికల స్వాతంత్ర్యం

—: x :—

పాట్నా గోష్ఠిలో కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా విశదీకరణ

పాట్నా, డిసెంబర్ 30:—

పత్రికలకు, పార్లమెంటుకూ మధ్య సర్వసాధారణంగా సంఘర్షణకు అవకాశంలేని పద్ధతిలోనే వాటి విధ్యుక్తధర్మాలు స్పష్టీకరించబడి ఉన్నవని నేడిక్కడ కేంద్ర సమాచారమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వక్కాణించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్రపై గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, పార్లమెంటుహక్కులను నిర్వచించవలసిన అవసరం ఏమీ లేదని తా నభిప్రాయ పడుతున్నానని, ఈ వ్యవహారాన్ని పార్లమెంట్ సభ్యుల అవగాహనకూ, సత్సంప్రదాయాలకూ వదిలిపెట్టడం మంచిదని శ్రీ సిన్హాపేర్కొన్నారు.

ఇండియాలో వార్తాపత్రికలు గరిష్ఠ స్థాయి స్వేచ్ఛను అనుభవిస్తున్నవని ఈ స్థితిని చూచి విదేశీజర్నలిస్టులు, పరిశీలకులు ఆశ్చర్య పడుతున్నారని, ఈదేశంలో పత్రికలు ప్రభుత్వ విధానాన్ని బహిరంగంగా విమర్శిస్తూ, తరుచు నిశితవ్యాఖ్యలను ప్రచురిస్తున్నవని,ఓటీవలనే వార్తాపత్రికలు మరింత స్వేచ్ఛగా వ్యవహరించ కలుగుతున్నవని మంత్రి పేర్కొన్నారు.

1947కు పూర్వం పత్రికల స్వాతంత్ర్య ప్రసక్తి అంతగా ఉత్పన్నం కాలేదన్నారు.

స్వాతంత్ర్య అవతరణ అనంతరం ఇండియాలో వార్తాపత్రికలపరిశ్రమ త్వరితగతిని పురోభివృద్ధి చెందుతున్నప్పటికి, పాశ్చాత్య దేశాలకంటె ఇండియా వెనుకబడేఉన్నదనాలని, అయితే భారతీయ పత్రికల సంఖ్య, ప్రాముఖ్యత క్రమేపీ పెరుగుతున్నదని, 1962 లో దిన పత్రికల, ఇతర పత్రికల మొత్తం సర్క్యులేషన్ క్రిందటి సంవత్సరంవాటికంటె రెట్టింపైనదని అన్నారు.

వార్తాపత్రికలు, ప్రభుత్వం మధ్య సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ, పత్రికల హక్కులను కించపరచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, పార్లమెంట్ అలా చేయదలిస్తే దేశశ్రేయస్సు దృష్ట్యా అట్టి నిర్బంధాలను విధించగలదని శ్రీ సిన్హావివరించారు. అట్టి నిర్బంధాలను అమలు పర్చడం న్యాయమేనని, ప్రతిప్రజాస్వామ్య ప్రభుత్వం అట్టిపని చేస్తుందని, వాటివల్ల పత్రికా స్వాతంత్ర్యానికి దెబ్బ తగలదనిఅను భవం వ్యక్తపరుస్తున్నదని కేంద్రమంత్రి అన్నారు.

ప్రకటనలు, ప్రత్యేక సదుపాయాల ద్వారా చిన్నవార్తాపత్రికలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, వర్కింగ్‌జర్నలిస్టులకు సరసమైన వేతనాలు ముట్టేటట్టు పార్లమెంట్ చట్టాన్ని చేసిందని శ్రీ సిన్హా చెప్పారు.

ఇతరపరిశ్రమలు లాగానే, వార్తాపత్రికల పరిశ్రమను కూడా క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదన్నారు.

ప్రజాస్వామ్యవ్యవస్థలో గుత్తాధిపత్యం ధోరణి శుభసూచకంకాదని, ఈ వైఖరికి తగుప్రోత్సాహం లభించరా దన్నదే ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టీకరించారు.

వ్యక్తులపై దుష్ప్రచారం సాగించే పత్రికలను మంత్రి నిశితంగా విమర్శించారు. ఈదురాచారాన్ని నిర్మూలించడానికి ప్రవర్తననియమావళిని పత్రికలు రూపొందించుకోవాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని అన్నారు. దేశంలో జర్నలిజం ప్రమాణాలను పెంపొందించడానికి ప్రెస్ కౌన్సిల్ తోడ్పడ గలదన్నారు.

అస్సామ్, జబల్‌పూర్‌లో సంభవించిన మత కలహాల వార్తల ప్రచురణ సందర్భంగా కొన్ని పత్రికలు అనుసరించిన 'అనుచిత' వైఖరిని గురించి ప్రస్తావిస్తూ, అటువంటిధోరణులను అరికట్టడానికి ప్రెస్ కౌన్సిల్ కట్టుదిట్టమైన చర్యలను తీసుకోగలదని ఆశిస్తున్నానన్నారు. 'చౌకబారు ఉద్రేకాలకు' తావిచ్చే వార్తాప్రచురణ ధోరణిని ఖండించారు.

గ్రామసీమలలో చదువుసంధ్యలు పెరుగుతూ ఉండడం దృష్ట్యా దేశ భాషాపత్రికలు, చిన్న వార్తా పత్రికలు దినదినాభివృద్ధి చెందడానికిమంచి అవకాశం కలదని శ్రీ సిన్హా చెప్పారు. వార్తాపత్రికల పట్ల గ్రామీణప్రజలు అధిక ఆసక్తిని చూపుతున్నందున సామాన్యుల సమస్యలపట్ల పత్రికలు ఎక్కువశ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

ఆత్యయికపరిస్థితిలో 'గణనీయమైన పాత్ర'ను వహించినందుకు వార్తాపత్రికలను శ్రీ సిన్హా అభినందించారు.

యుద్ధ భూయిష్ట ప్రపంచంలో మత బోధకుల పాత్ర

స్వామి మధ్వానంద వివరణ

కలకత్తా, డిశంబరు30:— యుద్ధపిపాసాపూరితమైన ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వం, ప్రేమసందేశాలను చాటిచెప్పాలని మతబోధకులకు రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి మధ్వానంద నిన్న ఇక్కడ అన్నారు.

స్వామి మధ్వానంద వివిధ మతాలకు సంబంధించిన పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం 8 రోజులు జరుగుతుంది.

స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు అయింది. అంతర్జాతీయ ప్రసిద్ధిగల అనేక మంది ప్రముఖులు హాజరు అవుతున్నారు.

ఆంధ్రాయూనివర్సిటీ ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

మొదటి సంవత్సరం

వాల్తేరు, డిసెంబరు 30:—1963 డిసెంబరులో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ మొదటి సంవత్సరం ఎం.బి.,బి.ఎస్. పరీక్షలలో ఉత్తీర్ణులయిన కొత్తపాతరెగ్యులేషన్‌విద్యార్థుల నెంబర్లు యీ క్రింద యీయబడినాయి.

New regulations

Part II: 143 45 47 49 50 52 to 62 64 to 72 74 to 78 80 to 84 86 87 88 90 91 95 96 97 98 201 to 11 13 to 17 19 20 22 24 25 26 28 to 33 35 36 39 to 47 49 50 51 52 54 to 59 61 62 64 to 69 71 73 to 77 80 81 84 87 90 91 92 93 98 300 01 04 06 07 08 11 12 13 14 16 to 31 34 35 36 38 39 40 41 43 45 47 50 51 52 54 to 68 70 71 72 74 75 76 77 82 88 to 96 98 99 400 02 04 05 06 07 11 12 13 16 17 19 20 22 23 25 26 28 29 30 31 32 34 38 to 43 46 48.

Old regulation

Part I: 722 only.

నూతన సంవత్సరంలో నిరాయుధీకరణ సాధనకు రష్యా దృఢ సంకల్పం

మాస్కో, డిసెంబరు 30—

1963 లో ఉత్పన్నమైన అంతరాతీయ సుహృద్భావం 1964 లో నిరాయుధీకరణకు ఇతోధికంగా తోడ్పడ గలదనే ఆశావిశ్వాసాలతో సోవియట్ యూనియన్ నూతన సంవత్సరంలో అడుగిడుతున్నది.

సోవియట్ చరిత్రలో 1963 కు విశిష్టమైన స్థానం వుంది. శాంతియుత సహజీవనమనే శ్రీ నికితా కృశ్చేవ్ విధానానికి విజయ చిహ్నంగా 1963 వ సంవత్సరం పరిగణింపబడుతుంది. విభక్త ప్రపంచంలో వివాదాల శాంతియుత పరిష్కారానికి ఇదే తగు విధానమన్న కృశ్చేవ్ విధానాని కీసంవత్సరం విజయం చేకూర్చిపెట్టింది. అణ్వస్త్రపరీక్షల పాక్షిక ఒప్పందానికి దారితీసిన మంచి వాతావరణాన్ని సృష్టించిన ఘనత 1963 కే దక్కింది. శాంతియుత సహజీవన విధానాన్ని పట్టుదలతో అనుసరించి నందువల్లనే ఈ ఒప్పందం కుదిరింది.

నిరాయుధీకరణ ముఖంగా అమెరికా, బ్రిటన్‌లతో కలసి సోవియెట్ యూనియన్ తీసుకున్న తొలిచర్య, ముఖ్యమైన చర్య ఈ ఒప్పందం కుదుర్చుకోనడమే. చైనీస్ నాయకులు తీవ్ర వ్యతిరిక్తతను ప్రకటిస్తుండగా, కమ్యూనిస్టు కూటమి తీవ్ర విభేదాలు పొడసూపి ఉండగా సోవియెట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకం చేయడంలో ఎంతో విలువ వుంది. ఇది కేవలం పశ్చిమరాజ్యాలకేదో మేలుచేయడానికి చేసుకున్న ఒప్పందం కాదు. కాలగతిననుసరించిచేసుకున్నఅత్యవసరఒప్పందం.

మాస్కో ఒప్పందం వల్ల కలిగిన సత్ఫలితాలు ప్రపంచమంతా అనుభవించింది. మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ దీనిని అనుసరించి రోదసీలోనికి అణ్వస్త్రాలను పంపవలదని సభ్య దేశాలన్నిటికీ సూచించింది.

సోవియెట్ — అమెరికా సంబంధాలను 1963 ఎంతగానో మెరుగుపరచింది. అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద నిరాయుధీకరణ సాధనకు ఇతర చర్యలు కూడా తీసుకొనడానికి 1963 లో చేసుకున్న ఒప్పందం దోహదం చేసింది.

ఈ సంతోషకరమైన సందర్భా లన్నిటిలో అతి విచారకర సంఘటన — ప్రెసిడెంట్ కెన్నెడీ దారుణ హత్య — సోవియెట్ ప్రజానీకాన్ని విచారసాగరంలో ముంచివేసింది. అతి నీచమైన ఈ దుశ్చర్య వల్ల కలిగిన దుఃఖాన్ని అమెరికనులతోపాటు సోవియెట్ ప్రజలు కూడా పంచుకున్నారు.

క్రెమ్లిన్, వైట్‌హౌస్‌ల మధ్య అత్యవసర టెలిఫోన్ సంబంధాలు నెలకొల్పుకొనడం కూడా 1963 లోనే జరిగింది. ప్రపంచాన్ని ఒక్క ఉదుటున అణ్వస్త్ర యుద్ధానికి దిగకుండా ఆపి ఉంచడానికే ఇది ఉద్దేశించబడింది.

17 వ సవరణబిల్లుపట్ల నిరసనగా సత్యాగ్రహం

శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 30:— పదిహేడవ సవరణబిల్లుపట్ల నిరసన సూచకంగా సత్యాగ్రహంచేయడానికి సిద్ధంగా ఉండాలని వరంగల్‌లో శనివారం స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ విజ్ఞాపన చేశారు.

బీదప్రజల ప్రాథమిక హక్కులను రక్షించడానికి స్వతంత్రపార్టీ కార్యకర్తలు ఎట్టి త్యాగాలనైనాసరే చేయడానికి సిద్ధంగాఉండాలని స్వతంత్ర పార్టీ నాయకుడు వివరించారు.

సత్యాగ్రహం చేయడానికి సిద్ధంగా మన్నామని తెలియజేస్తూ దీక్షాపత్రంపై ఈసందర్భంగా సంతకాలు చేశారు. శ్రీ కె. కాశీనాథం సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

ఆహారధాన్యాల వ్యాపారం

మహారాష్ట్రవ్యాపారస్థుల నిర్ణయం

బొంబాయి, డిసెంబర్ 30:— 1964 జనవరి ఒకటినుంచి ఆహారధాన్యాల కొనుగోలుకు గానీ, దిగుమతికిగానీ కొత్త ఏర్పాట్లు చేసుకోరాదని మహారాష్ట్ర ఆహారధాన్యాలవ్యాపారస్థుల సంఘాలు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

వారివద్ద ఇప్పుడున్న నిల్వలను ఒక నెలలో 'సరసమైన ధరలకు' విక్రయించి వేస్తారు.

ఆహారధాన్యాల వ్యాపారస్థులకు లైసెన్సుఇచ్చే ఉత్తర్వును అమలుపర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆచరణయోగ్యమైనది కాదని సభవారు ఆమోదించిన తీర్మానంలో వివరించబడింది.

ఢిల్లీకి ఇరాన్ రాకుమారి ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:— ఇరాన్ రాకుమారి అశ్‌రాజా పహ్లవి టెహరాన్‌నుంచి నేటి ఉదయం ఇక్కడకు విమానంలో వచ్చారు. ఇండియాలో రెండువారాలు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రభృతులు ఆమెకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఇంద్రజిత్ బహదూర్‌సింగ్

గాంగ్‌టక్, డిసెంబరు 30:— సిక్కిం, భూటాన్‌లలో భారతరాజకీయోద్యోగి శ్రీ ఇంద్రజిత్ బహదూర్‌సింగ్ నిన్న ఉదయం ఢిల్లీకి బయలుదేరారు. విదేశవ్యవహారాల ప్రచార విభాగ డైరెక్టరుపదవిని ఆయన స్వీకరిస్తారు. రాజకీయోద్యోగిగా శ్రీ అవతార్‌సింగ్ నియమితులయ్యారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్

1-1-64 నుంచి **10-2-64** వరకు

నాటక పోటీ

40 రోజులపాటు జరుగు ప్రదర్శన కాలంలో ఎగ్జిబిషన్ సొసైటీవారు తెలుగు, ఉర్దూ, హిందీలో నాటక పోటీ జరుపుతారు. ఇందులో పాల్గొన దలచిన డ్రామా ట్రూపులు 5—1—64 గాని అంతకు లోపుగాని ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సెక్రటరీని సంప్రదించవచ్చును.

టెండరు నోటీసు

తరకటూరు పంచాయతీ

కృష్ణాజిల్లా బందరు తాలూకా, తరకటూరు గ్రామ పంచాయతీలో యీ దిగువ సుదహరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ప్రెశిడెంటుగారిచేగాని, వారి అధికారము పొందిన మరియొకరిచేగాని ది 6—1—64 వ తేదీ సాయంత్రము 4 గంటలకు తీసికొనబడును. ఆదే రోజు సాయంత్రము 4—30 గంటలకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	తరకటూరుపాలెం కమ్మిలవారి వీధికి మెరకచేసి యిసుక పరచుట.	రు. 470—	రు. 23—50
2.	తరకటూరు పాలెంలో కోనవారివీధికి మెరకచేసి యిసుక పరచుట.	రు. 470—	రు. 23—50
3.	తరకటూరుపాలెం వల్లంరెడ్డి వారి వీధికి మెరక చేసి యిసుక పరచుట.	రు. 340—	రు. 17—00
4.	తరకటూరుపాలెం మాలపల్లె మెయిన్‌రోడ్డుకు మెరకచేసి యిసుకపరచుట.	రు. 570—	రు. 28—50
5.	తరకటూరుపాలెం మాలపల్లె జైలుప్రదేశము రోడ్డుకు మెరకచేసి యిసుకపరచుట.	రు. 400—	రు. 20—00
6.	తరకటూరు గాంధీనగరములో యెర్రపోతు దేవయ్య యింటినుండి పుంగరాల సుబ్రహ్మణ్యం యింటివరకుగల రోడ్డుకు రబ్బీషురోడ్డు వేయుట.	రు. 490—	రు. 24—50
7.	గాంధీనగరములో కంసాలివాని చెర్వుకు దక్షిణ వైపు ఆర్. సి. సి. పైపులు దింగించుట.	రు. 630—	రు. 31—50
8.	గాంధీనగరములో కంసాలివాని చెర్వుకు పుత్తరపు వైపు ఆర్. సి. సి. పైపులు దింగించుట.	రు. 630—	రు. 31—50
9.	ఒకటవ వార్డులో ప్రజలు దానపూర్వకముగా యిచ్చిన రోడ్డుకు రబ్బీషురోడ్డు వేయుట.	రు. 800—	రు. 40—00
10.	తరకటూరు కాజరోడ్డునుండి పుప్పాల పిచ్చియ్య యింటివరకుగల రోడ్డుకు రబ్బీషు వేయుట.	రు. 500—	రు. 25—00
11.	శేషం భావనయ్య యింటివద్దనుండి పామర్తి రామయ్య యింటివరకుగల రోడ్డుకు రబ్బీషు వేయుట.	రు. 490—	రు. 24—50
12.	శేషం నర్సయ్య యింటివద్దనుండి ముద్దినేని నాగభూషణం యింటివరకు గల రోడ్డుకు రబ్బీషు వేయుట.	రు. 850—	రు. 42—50
13.	కాట్రగడ్డ రెడ్డియ్య యింటివద్దనుండి జైలు ప్రదేశమువరకు గల రోడ్డుకు రబ్బీషువేయుట.	రు. 590	రు. 29—50

షరా:— ప్రస్తుతము పంచాయతీలో సొమ్ము లేదు.

(సం) జక్కా నాగేశ్వరరావు.
ప్రెశిడెంటు, తరకటూరు పంచాయతీ.

జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఈ దిగువ సుదహరించిన పనులకు శ్రీకాకుళం జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసుతో 24—1—1964 తేదీ సాయంకాలం 3 గంటలవరకు తీసుకోబడి ఆ దినముననే గం. 3—30 లకు తెరువబడును.

టెండర్లకు సంబంధించిన వివరములు, ఫారములు షెడ్యూళ్ళు వగైరాలు ఈ దిగువ 3 వ కాలములో సుదహరించిన పైకము "జిల్లా పరిషత్ జనరలుఫండ్సు, శ్రీకాకుళం" కు, 4 వ కాలములో సుదహరించిన పైకము "XII జనరల్ సేల్సుటాక్స్"కు జమకట్టి సదరు ట్రెజరీ చెలానులు జతపర్చి లిఖితపూర్వకముగా కోరినవారు 17—1—1964 వ తేదీనుండి 23-1-1964 వ తేదీవరకు పొందవచ్చును.

5 వ కాలములో సుదహరించిన పైకము "జిల్లాపరిషత్ జనరల్‌ఫండ్స్ "శ్రీకాకుళం"కు జమకట్టి ట్రెజరీచెలాను ప్రతి ఒక్కపనికి టెండరుతో జతపర్చవలెను.

వరుస నెంబరు	పని వివరము	టెండరు డాక్యుమెంటు ఖరీదు	సేల్సుటాక్సు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్టు	పనిపూర్తి చేయ వలసిన కాలము	టెండరు పద్ధతి
1	2	3	4	5	6	7
1.	బ్లాకు టాపింగ్ బొబ్బిలి వంతరం రోడ్డు మై. 4/0 నుండి 6/4 వరకు.	రూ.న.పై. 10—00	రూ.న.పై. 0—20	రూ.న.పై. 1500—00	12 నెలలు	లంపం
2.	బ్లాకు టాపింగ్ అలజంగి విలేజి రోడ్డు మై. 0/0 నుండి 1/1 వరకు.	10—00	0—20	925—00	12 నెలలు	రేటెడ్ లంపం
3.	అలజంగి సీతానగరం రోడ్డులో మై. 0/0 నుండి 7/2 వరకు మదుములు కట్టుట.	10—00	0—20	1050—00	12 నెలలు	రేటెడ్ లంపం
4.	కొర్లకోటనుండి వెదుళ్ల వలస వరకు రోడ్డు వేయుట.	10—00	0—20	1250—00	12 నెలలు	రేటెడ్ లంపం
5.	దూసినుండి కలివరం, లొగరాం, కొత్తవలస, చీమలవలస మీదుగా కొర్లకోట వరకు రోడ్డు వేయుట.	10—00	0—20	1500—00	12 నెలలు	రేటెడ్ లంపం రేటెడ్

ఎమ్. అల్తాఫ్ హుస్సేన్.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లాపరిషత్, శ్రీకాకుళం.

రేడియో

బుధవారం - జనవరి 1
శక 1885 పుష్య 11

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: ఏకాంతసేవ: (వేంకటేశ్వర కవుల రచనలనుండి), 6—55 మాక్తిముక్తావళి, శంఖ ప్రవచనాలు, 7—00 తె. వా., 7—15 ఆర్. అమృతవల్లి, 7—45 కమలాబాద్ పాతోడాల్: అయాల్, 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 ఆం టూర్ పాఠాలు. మధ్యాహ్నం: 1—00 మహిళాసమాజం, స్త్రీలకార్యక్రమము, మీరు కోరిన పాట, పల్లె మేలుకొలుపు వచ్చింది (సంగం, ముక్కు లోళ, 1—30 కమలాబాద్ పాతోడాల్ అయాల్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వార్తలు; 2—20 హైదరాబాద్ బి వార్తలు. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థులకు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వార్తలు, 8—45 లలితసంగీతం, 10—15 హైదరాబాద్ బి వార్తలు.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన. ఆర్. అన్నవల్లి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 9—25 వివిధ సంగీతం, 9—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే).

విజయవాడ - 357.1మీ

ఉదయం: 6—30 ఉషోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 మాక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం, కదంబ కార్యక్రమము, 7—30 కె. ప్రకాశరావు: వయొలిన్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, రంగస్థల నాటకములనుండి పాటలు: గద్య పఠనం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము: వెలుగుకొత్త వార్తలు, 7—30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 8—40 వాద్యబృందం, 9—25 పజిమాల, 9—45 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే), 10—35 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 అంత్యాక్షరి పాఠాలు, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీత మంజరి, సాయంత్రము: 5—30 వి. మీన: మీన, 6—00 విలయసంగీతం, 7—45 మద్రాస్ బి వార్తలు, 8—45 వాద్యగోష్ఠి, 9—00 తేవారం తిరుపుగళ్: విజయ విద్వాంసులు, 9—30 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ముక్కలు.)

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వార్తలు, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మణిప్రవాళం, రూపకం. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 సంగీతోత్సవం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 సంగీతోత్సవం.

నెల్లూరు అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకి రద్దుకు ఆలోచన

కమ్యూనిస్టులతీవ్రవిభేదాలుకారణంగా

నెల్లూరు, డిసెంబరు 29:— నెల్లూరు పట్టణ కమ్యూనిస్టులలోని విభేదాలు తీవ్ర రూపందాల్చి శృతిమించి రాగాన పడగా, కమ్యూనిస్టుపార్టీ పెత్తనంలోవున్ననెల్లూరు అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకిని రద్దు చేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

ఈ సందర్భంలో కో—ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు ఈ బోర్డును ఏల రద్దు చేయరాదో జనవరి 15వ తేదీలోగా సంజాయిషీ యివ్వవలసిందిగా బ్యాంకి డైరెక్టర్ల బోర్డుకు నోటీసు జారీ చేశారు.

డైరెక్టర్లలోని విభేదాలవల్ల బ్యాంకి వాటాదారుల శ్రేయస్సుకు భంగం కలుగుతున్నదని, బ్యాంకి వ్యవహారాల నిర్వహణకు డైరెక్టర్లు తరచు సమావేశం కావడం లేదని, ఒక్కొక్కప్పుడు కోరం లేక డైరెక్టర్ల సమావేశం జరగడంలేదని రిజిస్ట్రార్ ఆక్షేపించారు. ఇందువల్లబ్యాంకి నిర్వహణలో ప్రతిష్ఠంభన ఏర్పడిందని కూడా ఆయన అన్నారు.

బ్యాంకి ప్రెసిడెంటు, డైరెక్టర్లు చీటికి మాటికి కార్యదర్శి విధులలో జోక్యం కలుగజేసుకోవడంవల్ల బ్యాంకి అప్పులు వసూలు కాకుండాపోతున్నవని కూడా రిజిస్ట్రార్అన్నారు.

ఇదివరలో బ్యాంకి వద్ద సభ్య సమావేశం, కమ్యూనిస్టులలోని రెండువర్గాలమధ్య కలిగిన విభేదాలవల్ల గందరగోళంలో విచ్ఛిన్నమైన సంగతి ఆంధ్ర ప్రభ పాఠకులకువిదితమే.

రాష్ట్రానికి షావుకారు గుమాస్తాలచట్టం

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి విజ్ఞాపన

తెనాలి, డిసెంబరు 26:— గత మంగళవారం యిక్కడ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి తెనాలి పట్టణ వర్తక గుమాస్తాలసంఘం తరఫున శ్రీ ఎ. ఎస్. ఎన్. హనుమంతరావు (అధ్యక్షులు), శ్రీ గార్లపాటి సత్యనారాయణమూర్తి (ప్రధాన కార్యదర్శి) మెమోరాండం సమర్పించారు.

అందులో ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఏడు సంవత్సరాలైనా రాష్ట్రం మొత్తానికి వర్తించగల షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టం రాలేదని, అందువల్లత్వరలో రాష్ట్రం మొత్తానికి వర్తించే టట్లు ఒకే చట్టాన్ని చేయాలని, దానిలో గుమాస్తాలకు కనీసవేతనం, సెలవులు, బోనస్‌లు, ప్రావిడెంటు ఫండు, పనిచేయు వేళలు నిర్ణయించుటంగా నిర్ణయించబడాలని, సెక్షను 11, సబ్ సెక్షను 1 మంచిగుమాస్తాలకేని యజమానులకుప్రస్తుత మివ్వబడిన మినహాయింపు తక్షణం తొలగించాలని గుమాస్తాల ఆరోగ్యం, విశ్రాంతికోసం ప్రతి షాపు విధిగా వారానికి ఒకరోజు సెలవు ఇవ్వాలని కోరారు.

కుటుంబ నియంత్రణకు స్త్రీల బాధ్యత

పాలకొల్లు మహిళామండలి వార్షికోత్సవంలో ప్రబోధం

పాలకొల్లు, డిసెంబరు 26:— స్థానిక మహిళామండలి పంచమ వార్షికోత్సవం శ్రీ అత్మేష వారి ఆవరణంలో శ్రీమతి వి. కరుణారావుచే మూడు రోజులు నిర్వహింపబడింది.

ఉత్సవానికి హైదరాబాద్ నుండి శ్రీమతి డాక్టర్ సీత, (అసిస్టెంటు డైరెక్టర్, ఎం. సి. హెచ్). శ్రీమతి ప్రేమలతాగుప్త (ప్రెసిడెంటు కుటుంబ నియంత్రణ, ఆంధ్రప్రదేశ్), శ్రీమతి కె. అన్నపూర్ణాదేవి, శ్రీమతి పూటుకూరి లక్ష్మీకాంతమ్మ ఆహ్వానింపబడ్డారు. వారు కుటుంబ నియంత్రణ, మహిళల కార్యక్రమాన్ని గూర్చి ఉపన్యసించారు. కుటుంబ నియంత్రణకు స్త్రీలు బాధ్యత వహించాలని వారు నంబోధించారు.

మూడు రోజులు జరిగిన ఈ ఉత్సవం మొదటి రోజున "బాలల ఆరోగ్యప్రదర్శన" కార్యక్రమం జరుపబడింది. 204 మంది బాలలు పోటీలో పాల్గొన్నారు. డాక్టర్ సీత ఆధ్వర్యాన నిపుణులైన డాక్టర్లు బాలలనుపరీక్షించారు. ఆరోగ్యవంతులైన బాల బాలికలకు 15 బహుమతులుయివ్వబడినవి.

కుటుంబ నియంత్రణపై శ్రీమతి ప్రేమలతా గుప్త అధ్యక్షతన ప్రదర్శన ఏర్పాటు చెయ్యబడింది. డాక్టర్ సీత ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి ప్రేమలతాగుప్త కుటుంబ నియంత్రణ, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యం, దేశ ఆర్థిక ప్రయోజనాలు గూర్చి ఉపన్యసించారు. కుటుంబ నియంత్రణ, వాని ప్రయోగవిధములు, సాధనాలు, సమాజ సుఖ జీవితం, బాలల ఆరోగ్యాభివృద్ధి తీసికొనవలసిన శ్రద్ధ గురించి సుమారు 25 ఫిల్ములు అందరకు చూపబడినవి.

మహిళా మండలి బాలికల నృత్యప్రదర్శనము జరిగింది. ఆరోగ్య పోటీలలో గెలిచిన బాలబాలికలకు శ్రీమతి ప్రేమలతా గుప్త బహుమతులు పంచిపెట్టారు.

డాక్టర్ శ్రీమతిసీత స్త్రీలువిద్యనభ్యసించివారి బాలికలయొక్కగొప్పదనంలోకిదీసుకురావాలన్నారు.

మూడవ రోజున శ్రీమతి పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి కె. అన్నపూర్ణాదేవి, అధ్యక్షతను జరిగిన సభలో స్త్రీ అభ్యుదయమును గూర్చి ఉపన్యసించారు.

అతిథులుగా వచ్చినవారు ఈ కార్యక్రమము నిర్వహించిన మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వి. కరుణారావును అభినందించారు. కార్యదర్శిని శ్రీమతి గమిని పుణ్యవతి కార్యదర్శిని వివేదిక చదివారు. సహాయ కార్యదర్శిని శ్రీమతి సావ కుమలాంబ వందన సమర్పణ చేశారు.

కార్యవర్గం

పాలకొల్లు మహిళామండలి కార్యవర్గానికి దిగువ వారెన్నుకొనబడిరి. 1963—64 సంవత్సరమునకు ఎన్నుకోబడ్డవారు. శ్రీమతులు వి. కరుణారావు అధ్యక్షురాలు, సోదిన కుమలాంబ విద్వాన్ (హిందీ) ఉపాధ్యక్షురాలు, గమిని పుణ్యవతి కార్యదర్శిని, బంగారు సావిత్రి బాల (హిందీ విశారద) సంయుక్త కార్యదర్శిని, శ్రీమతులు బంగారు సరోజినీ దేవి, పంకాయల సరోజిని (మున్సిపల్ కౌన్సిలర్), కంచర్ల విజయ, దొండాడ లక్ష్మీనరసమ్మ, బంగారు చంద్రావతి, రేపాక సత్యవతి, రేపాక కేసరత్నం, మామిడి శకుంతల, బంగారు రాజేశ్వరీఅర్య, అడ్డేపల్లి రత్నమాల, వాకం రంగమణి సభ్యులు.

ఖాదీబోర్డుకు హెచ్చుధనం కేటాయింపు

అవకాశం కలదని పరిశీలకసంఘం అధ్యక్షుని అభిభాషణ

తుమ్మి, డిసెంబరు 27:— ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డువారు నిర్వహిస్తున్న వివిధ పరిశ్రమలను పరిశీలించి వాటి అభివృద్ధికి సూచనలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమించబడిన కమిటీ తెనాలి తాలూకాలో పెదరావూరు, ఎడ్లపల్లి, బుర్రిపాలెం గ్రామాలు యిటీవల సందర్శించింది.

కమిటీసభ్యులు శ్రీయుతులు సి. నరసింహం చైర్మన్, స్వామిరామానందతీర్థ (ఎం. పి.) ఎన్. ఆర్. వెంకటేశం, (మాజీ హైదరాబాదుమేయర్) శ్రీ బి. ఎల్. హోక్కు పరిశ్రమల శాఖ డైరెక్టరు డి. రంగరామానుజం, (ఎకనామిక్సు బ్యూరో డైరెక్టరు), ఎల్. ముత్తుకృష్ణ ఆర్థికశాఖ సలహాదారు), ఎల్. మాలకొండయ్య, ఖాదీ బోర్డు ఎగ్జిక్యూటివ్ఆఫీసరు), పి.రాఘవన్ (ఖాదీ బోర్డు జాయింట్ డైరెక్టర్), డి. నరసింహులు (అసిస్టెంటు డైరెక్టరు), వీరితోపాటు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. ఎల్. నారాయణగారు జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు పర్యటనలో పాల్గొన్నారు.

పెదరావూరు గ్రామంలో ఈ కమిటీ ఖాదీ బోర్డు నిర్వహిస్తున్న అంబర్ చరఖా పరిశ్రమల కేంద్రాలను, ఖాదీ ఉత్పత్తి కేంద్రాలను, ప్రత్తి జిన్నులను పరిశీలించింది. శ్రీ పాలడుగు రామకృష్ణయ్య (ఖాదీ బోర్డు సాంకేతిక అడ్వైజరు) శ్రీ కె. ఉమామహేశ్వరరావు (తెనాలి సమితి అధ్యక్షులు) పెదరావూరు కేంద్రములోను, తెనాలి సమితి ఏరియాలోను ఖాదీ బోర్డు క్రింద నిర్వహించబడుతున్న వివిధ పరిశ్రమలను గూర్చి చెప్పారు. పిమ్మట వారు ఎడ్లపల్లి గ్రామంలో సహకార తేనెపరిశ్రమ కేంద్రమును సందర్శించి కొల్లిపర బ్లాకులోని బుర్రిపాలెం గ్రామం వెళ్ళారు.

బుర్రిపాలెం గ్రామంలో శ్రీమతి కాకుమాని సరోజినిదేవి (పంచాయితీ అధ్యక్షురాలు) కార్యవర్గ సభ్యులకు స్వాగత మిచ్చారు. అక్కడ నిర్వహించబడుతున్న అంబర్ చరఖా పరిశ్రమాలయము, ఖద్దరు విక్రయశాల, సహకార పాల సరఫరా కేంద్రము, దంపుడుబియ్యం ఉత్పత్తి కేంద్రములను సందర్శించింది. దంపుడు బియ్యము కేంద్రమువద్ద మహిళా సంఘము యాజమాన్యమున సభ జరిగింది. కమిటీ సభ్యులకు మహిళాసంఘముతరపున శ్రీమతి రాజమ్మ సన్మానపత్రము సమర్పించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి. వెంకటాచిరెడ్డి (కొల్లిపర సమితి అధ్యక్షులు) కమిటీ సభ్యులను పరిచయం చేశారు.

శ్రీ ఆర్. ఎ. రామమోహనరావు (సమితి బి. డి. ఓ.) సమితిలో జరుగుతున్న కార్యకలాపాల వివేదికను సభ్యులకు అందజేశారు. శ్రీ నరసింహం సమాధానమిస్తూ మహిళాసంఘం నిర్వహిస్తున్న దంపుడు బియ్యం పరిశ్రమ, అంబర్ చరఖా కేంద్రాల కృషికివారు సంతృప్తి ప్రకటించారు. ఆంధ్రదేశంలో ఏప్రిల్ 24 ఆఖరు వరకు తాము వివిధజిల్లాలలో పర్యటించి, ప్రభుత్వం వారికి ఖాదీబోర్డు నిర్వహిస్తున్నపరిశ్రమల అభివృద్ధి మార్గాలతో రిపోర్టు అందజేయగలమని, యిప్పుడు ప్రభుత్వం ఖాదీ బోర్డుకు యిస్తున్న ఆరుకోట్ల ధనం 10 కోట్లకు పెంచుటకు అవకాశం కలదని, ఆంధ్రదేశంలో ప్రత్తిపంట యింకా మూడులక్షల ఎకరాలలో వేసినచో అదనంగా కొన్ని మిల్లులను కూడా స్థాపించి అధిక వస్త్రోత్పత్తికి ప్రభుత్వం చర్య తీసుకొనగలదనీ, జిన్నులు సహకార సంస్థల తరఫునగానీ, ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం వారుగాని స్థాపించుచో ప్రభుత్వం వద్దనుండి ద్రవ్యసహాయం ఋణ మూలరూపేణ లభించగలదని అన్నారు.

శ్రీ కె. విశ్వనాథం (సమితి సభ్యులు), వందన సమర్పణ గావించారు.

కమిటీ సభ్యులకు శ్రీ పుతుంబాక శ్రీరాములు (తుమ్మిసమితి అధ్యక్షులు), తుమ్మి సమితిలోని అభివృద్ధి కార్యక్రమాలపై రిపోర్టు సందజేశారు. శ్రీ ఆర్. కె. గాదిరాజు (గుంటూరు జిల్లా ప్రత్తిపంట వ్యవసాయదారుల సంఘ అధ్యక్షులు) సభ్యులకు తెనాలిలో వారి సంఘం తరపున మెమోరాండం సమర్పించారు.

వరంగల్‌లో మహిళాకళాశాల స్థాపనకు ప్రభుత్వ సైముఖ్యం

వరంగల్, డిసెంబరు 28:— వచ్చే సంవత్సరం వరంగల్‌లో మహిళా కళాశాల స్థాపించే ప్రతిపాదనకు ప్రభుత్వం తన అనుమతి తెలియజేసింది.

ఈ విషయమై మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి డాక్టర్ టి. లక్ష్మీనారాయణ మెడికల్ కాలేజీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో తెలియజేశారు.

కాలేజి స్థలం సేకరించడానికి ప్రభుత్వం కోగడ యిచ్చిన లక్ష రూపాయలు తిరిగి వసూలు చేసుకోకుండా వదులుకోవలసిందని కోరుతూ పాలకవర్గం తీర్మానించింది.

సీటుకు ఏడాదికి 760 రూపాయల చొప్పున 1961—62 సంవత్సరంలో ప్రభుత్వం తీసుకున్న సీట్లకు 65,600 రూపాయలు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

కాలేజి భవన నిర్మాణం పూర్తి చేయడానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందని తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని కోరుతూ మరొక తీర్మానం చేసింది.

బాలిక హరికథాగానం

విజయవాడ, డిసెంబరు 29:— విజయవాడ కొత్తసుల్లలో శ్రీవేంకటేశ్వరస్వామిఆలయ మండపంలో ధనుర్మాస శుభ సందర్భమున జనవరి 4వ తేదీ సాయంత్రం ఏడున్నర గంటలకు చిరంజీవి ఆర్. అన్నపూర్ణాదేవి(9)సుందరాకాండ హరికథా కాలక్షేపం జరుగుతుంది.

విజయవాడలోని శ్రీ కాంత్ ఆర్ట్ థియేటర్స్ తృతీయ వార్షికోత్సవం 1964 జనవరి 1వ తేదీ బుధవారం సాయంకాలం 5 గంటలకు ఏలూరురోడ్డు రామమందిరం ఎదురుగా మన్నె మూర్తి స్టూడియో ఆవరణలో జరుగును.

తెనాలిలో రెడ్‌క్రాస్ శత వార్షికోత్సవం

తెనాలి, డిసెంబర్ 28:— తెనాలిలో ఆరు రోజులుగా జరుగుతున్న రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవాలు నిన్నటితో ముగిసినవి.

ఉత్సవకార్యక్రమంలో భాగంగా రెడ్‌క్రాస్ వారు స్థానిక హాస్పిటల్‌కు వెళ్లి, అక్కడ రోగులకు పండ్లు పంచిపెట్టారు. పాఠశాలలవారి శిశువుల ప్రదర్శనం ఏర్పాటుచేశారు. కాఫీ, భోజన హోటళ్లకు వెళ్లి చూశారు. విద్యార్థులకు స్టేజి పోటీలు ఏర్పాటుచేశారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి అధ్యక్షతను నాగరాజమందిరంలో సభ జరిగింది. రెడ్‌క్రాస్ కార్యదర్శి శ్రీ ఆర్. రామిరెడ్డి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యక్రమాలను తెలియజేశారు.

గుంటూరుజిల్లాలో తేనెపరిశ్రమ

పరిశీలక బృందం తనిఖీ

తుమ్మి, డిసెంబరు 27:— ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు పరిశీలకబృందంవారు శ్రీ సి. నరసింహం నాయకత్వాన గుంటూరు జిల్లా పర్యటన సందర్భంలో తెనాలి తాలూకా ఎడ్లపల్లి గ్రామములో గుంటూరు జిల్లా తేనె పరిశ్రమ రైతు సంఘం ఆధ్వర్యాన శ్రీ లింగినేని వెంకట్రామయ్య తోటలో నడుపబడుతున్న తేనె పరిశ్రమ కేంద్రం సందర్శించారు.

అతిథులకు తేనెతో తయారు చేయబడిన పానీయం ఇవ్వబడింది. తేనె పరిశ్రమ సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి మానయ్య, కార్యదర్శి శ్రీ కర్నం రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీ రెడ్డి బత్తుల రామిరెడ్డి సభ్యులకు స్వాగత మిచ్చారు. తెనాలి తాలూకాలో 320 మంది తేనె పరిశ్రామికులు 783 తేనె పెట్టెలలో 9250 పౌనుల తేనె తయారు చేశారనీ, పౌను రు. 4 చొప్పున విక్రయించడంవల్ల ఆ పరిశ్రమలోని రైతులకు దాదాపు 40వేల రూపాయలుపాటుకు లభించినదని తెలిపారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (అగ్రికల్చరల్ కీపింగ్ ఫీల్డు మన్) తేనెపట్టు విధానం ప్రదర్శించారు. అధ్యక్షులు శ్రీ మీరయ్య మేలుజాతి రాణీలు తయారు చేయుటకు పర్యవేక్షణ (పరిశోధనా కేంద్రమును) స్థాపించవలసినదిగా ఖాదీ బోర్డు అధికారులను కోరారు. తేనె పెట్టె సుమారు రు. 90-ల వరకు పాలుకు రైతులకు ఆదాయము వస్తున్న దన్నారు.

పరిశీలకబృంద సభ్యులు తేనె పరిశ్రమ విధానము యెడల వారి సంతృప్తిని తెలిపి, పర్యవేక్షణ ఫారం మంజూరు చేయుటకు వాగ్దానం చేశారు. పిమ్మట సభ్యులు బుర్రిపాలెం గ్రామం వెళ్ళారు.

నెల్లూరుజిల్లాలో కొత్త పంచాయతీలు

హైదరాబాద్, డిసెంబరు 30:— 1964 జనవరి 1వ తేదీనుంచి నెల్లూరు జిల్లాలో మరొక తొమ్మిది పంచాయతీలు ఏర్పాటు చేయబడగలవని జిల్లాకలెక్టరు గెజెట్‌లో ప్రకటించారు. రామాపాలెం, అల్లూరుపాడు, వరగలి, కొత్తపాలెం, బూరిపెన్నిపాడు, అయ్యవారిపల్లి, తిమ్మారెడ్డిపల్లె, మన్నార్‌పోలూరు, లాటిపర్తిపాలెం గ్రామాల పంచాయతీలు ఆ రోజునుంచీఏర్పడగలవు.

టివియస్ వారిచే అమ్మబడే ఇవి మంచివి, నమ్మకమైనవి

టివియస్ వారు ప్రత్యక్షంగా ఉపయోగించి లాభకరమైనవని నిరూపించబడిన విడిభాగాలనే అమ్ముతారనే విషయము బస్ వ్యాపారస్థులు మోటారుకార్ల స్వంతదారులకు తెలిసినదే. ఏ యేటి కంటే ఆయేటు ఇతర బ్రాండులకంటె మీరు తయారుచేసే విడిభాగాలే ఎక్కువగా అమ్ముతా రున్నారంటే ఆశ్చర్యంలేదు. ■ మీ నిర్వహణ ఖర్చులను తగ్గించుకోండి. విశిష్టతకు పరీక్ష గావించబడి టివియస్‌వారిచే అమ్మబడే విడిభాగాలను పరికరాలను వాడండి.



ఈ ఆటో విడిభాగాలు ఎల్లతరబడి పరీక్ష చేయబడ్డాయి:

Standard Battery — స్టాండర్డ్ బ్యాటరీ
Springs and Leaves — స్ప్రింగులు & లీవులు
BORG & BECK Clutch Spares — బోర్గ్ & బెక్ క్లచ్ భాగాలు
MICO Fuel Injection Parts — మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ భాగాలు
Double ... Parts — ప్రెసిషన్ పార్ట్స్
Tie Rod Ends 'QHR' — టై రాడ్ ఎండ్స్
Franco Valves — ఫ్రాంకో వాల్వులు
HELLA Horns — హెల్లా హారన్స్
ROLON Timing Chains — రోలాన్ టైమింగ్ చెయినులు
KAP Auto Parts — కెఏపి ఆటో విడిభాగాలు
Fenner Fan Belts — ఫెన్నర్ ఫాన్ బెల్టులు
FRITZ Filter Elements — ఫ్రిట్జ్ ఫిల్టర్ ఎలిమెంట్స్
allite Bulbs — ఎలైట్ బల్బులు

టి.వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - సేలమ్ - కోయంబత్తూరు - త్రివేండ్రమ్.

TVS

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు - సికింద్రాబాద్ (8)

మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు

మీ ఇంటిని సంగీతముతో, వినోదముతో కలకలలాడేలా చేయుటకు ఈ సొగసైన నేషనల్ ఎక్కో

రేడియోలలో ఒక దానిని ఎంచుకోండి

నేడే ఒక నేషనల్-ఎక్కో రేడియోను కొనండి—మీ యింట్లో సంగీతము, వినోదము, ఆహ్లాదముల ఒక క్రొత్త ప్రపంచముగా మారుతుంది! రేడియోల నిర్మాణములో అనేక అభివృద్ధులను మొట్టమొదటగా కనిపెట్టిన ఇంజనీర్లచే తయారుచేయబడె నేషనల్-ఎక్కో సాధనలు శక్తివంతముగా పనిచేస్తాయి, నమ్మదగినవిగా ఉంటాయి. వీటితో అన్ని స్టేషనులను సులభముగా పెట్టుకొనవచ్చును. నేడే మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో డీలరును యీ రేడియోలను ఉచితముగా, పెట్టమని అడగండి!



మోడలు ఎ-778: ఎసి సెట్. 6 వాల్వులు, 8 బ్యాండులు. పొడవైన క్యాబిన్ సెట్. మోడలు బి-778: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు మరియు 8 ట్రాన్సిస్టర్లు. రు. 395.00

మోడలు యు-755: ఎసి/డిసి సెట్. 6 వాల్వులు, 8 బ్యాండులు. రు. 375.00

మోడలు యు-764: ఎసి/డిసి సెట్. బంగారు రంగు తాపడముతో అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 270.00

అన్ని ధరలు ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము

అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు దేశమంతటా 1000 మందికి పైగా అధికారముపొందిన డీలర్లు ఉన్నారు.

GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . పాట్నా
బెంగుళూరు . సికింద్రాబాదు

SWTGRA-1797

పాయకరావుపేట ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన

మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి

విశాఖపట్నం, డిసెంబరు 28 :— కమ్యూనిటి డెవలప్‌మెంటు బ్లాక్‌లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇప్పుడే మెడికల్ కాలేజీల నుంచి వారిని నియమించడం కంటె అనుభవజ్ఞులైన డాక్టర్లను నియమించడం మేలు అని ప్రణాళికా శాఖామాత్యులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పాయకరావుపేటలో సూచించారు.

డాక్టర్ల కొరత వల్ల రాష్ట్రంలో 90 పోస్టుల ఖాళీలను భర్తీ చేయడానికి వీలుకాకపోయిందని, ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలలో వలెకాక, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో డిగ్రీ ఉన్నవారినే మెడికల్ ఆఫీసర్లుగా నియమిస్తున్నామని చెప్పారు.

పాయకరావుపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసే సందర్భంలో మంత్రి పైన పేర్కొన్న విషయం చెప్పారు.

ఈ కేంద్రానికి పదివేల రూపాయలు విరాళమిచ్చిన శ్రీ చిల్లా శ్రీరామమూర్తికి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పూలమాల వేశారు.

సభకు విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు.

పాయకరావుపేట సమితి అధ్యక్షుడు శ్రీ సిహెచ్. రామారావు మంత్రికి స్వాగతం పలికారు. శ్రీ తోట రామస్వామి (తూర్పు గోదావరి జిల్లాపరిషత్ ఛైర్మన్), శ్రీమతి రామసుబ్బమ్మ ప్రసంగించారు.

శ్రీ కృష్ణంరాజు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి మంచినీటి సరఫరా పథకం

త్వరలో అమలుపరచాలని మునిసిపాలిటీకి ప్రభుత్వం సూచన

హైదరాబాద్, డిసెంబరు 30:— రాజమండ్రి, పిఠాపురం, నెల్లూరు, మండపేట, కాళహస్తి, కడప, ప్రొద్దుటూరు—పురపాలక సంఘాల 1961—62 పరిపాలన నివేదికలపై ప్రభుత్వసమీక్ష నిన్న ఇక్కడ ప్రకటింపబడినది.

రాజమండ్రి పురపాలక సంఘం ఆదాయం, 1961—62 లో రు. 19,87,596 లు. ఖర్చు రు. 18,47,958 లు.

రాజమండ్రి పురపాలక సంఘం నివేదికను పరిశీలిస్తూ ప్రభుత్వం మంచినీటి సరఫరా పథకాన్ని త్వరలో అమలుపరచవలసిందిగా సూచించింది.

పట్టణంలో పారిశుద్ధ్యాన్ని, మురుగునీటి పారుదలను సరిగా మునిసిపాలిటీ నిర్వహించడం లేదని ప్రభుత్వం విమర్శించింది. శిశు సంక్షేమానికి ప్రసూతికి చాలినన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం సూచించింది.

పిఠాపురం:— పిఠాపురం మునిసిపాలిటీ ఆదాయం రు. 223255 లు. ఖర్చు 260402 లు. చదువుకునే వయస్సు వచ్చిన పిల్లలందరూ పాఠశాలలకు వచ్చే ఏర్పాటు మునిసిపాలిటీ చేయాలనీ, పాఠశాలలకు స్వంత భవనాలను నిర్మించి పాఠశాల భవనాలకు ఏటేటా ఇచ్చే అద్దె ఖర్చు తొలగించాలనీ ప్రభుత్వం సూచించింది.

నెల్లూరు:— నెల్లూరు మునిసిపాలిటీ ఆదాయం రు. 13,84,886 లు. ఖర్చు రు. 11,91,900 లు. నెల్లూరు పురపాలక సంఘంపరిపాలన సక్రమంగానే ఉన్నదని ప్రభుత్వం అంగీకరించింది.

మండపేట:— 1961—62 లో ఈ మునిసిపాలిటీ ఆదాయం రు. 2,73,833 లు. ఖర్చు రు. 1,66,081 లు.

చిన్నల వసతులు యంత్రాంగాన్ని మునిసిపాలిటీ అభివృద్ధి చేయాలనీ, పట్టణాభివృద్ధికి పథకాలను అమలుపరచాలనీ ప్రభుత్వం సూచించింది.

వృత్తుల ఎన్నికలో యువకులకు అవసరమైన సలహాలు

హైదరాబాద్ గోష్ఠి సూచనలు

హైదరాబాద్, డిసెంబర్ 29:— వారివారి వృత్తులను, ఉద్యోగాలను ఎన్నుకోవడంలో అభ్యర్థులకు ఇచ్చే సలహాలు, సూచనలు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలద్వారా విస్తృతంగా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వున్నదని రాష్ట్ర కార్మిక, రవాణాశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న ఇక్కడ నొక్కిచెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలకు చెందిన వృత్తి ఎంపిక అధికారుల గోష్ఠిని శ్రీ గురుమూర్తి ప్రారంభించారు. ఈ గోష్ఠిని కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల ఆవరణలో 12 రోజులపాటు జరుగుతుంది.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ రక్షణ శాఖలో గల ఉద్యోగ అవకాశాలను గురించి ఎక్కువగా తెలియజేయడంవల్ల ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందని శ్రీ గురుమూర్తి అన్నారు.

కళాశాలలోనూ, ఉన్నత పాఠశాలలలోనూ విద్యార్థులకు ఈ అవకాశాలను వివరించేందుకు ప్రసంగాలు ఏర్పాటు చేయడంద్వారా రిక్రూట్‌మెంటు ఎక్కువగా జరిగేందుకు ప్రోత్సాహకరంగావుంటుందని శ్రీ గురుమూర్తి అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఎంప్లాయిమెంటు, ట్రైనింగు డైరెక్టరు—జనరల్ అబ్దుల్ ఖాదర్ ఈ గోష్ఠికి అధ్యక్షతవహించారు. యువకులకు వృత్తిని ఎంచుకునే సందర్భంగా సలహా యివ్వడము ఎంతో ముఖ్యమని అబ్దుల్ ఖాదర్ అన్నారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజెస్ డైరెక్టర్ డాక్టర్ చెన్నా, అంతర్జాతీయ కార్మికసంస్థకు చెందిన శ్రీ వి తింగ్, వృత్తి ఉద్యోగాలశాఖ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ ఖుద్దూస్, సాంకేతిక విద్యాశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ టి.ఆర్. దాస్ ప్రభృతులు ప్రసంగించారు. ఎస్.ఎ. అబ్బాస్ అభినందనలు తెలిపారు.

ఆరోగ్యప్రబోధకులుగా వైద్యులు వ్యవహరించాలి

మద్రాసుసభలో కేంద్ర ఆరోగ్యమంత్రి ఉద్బోధ

మద్రాసు, డిశంబర్ 30:— ప్రజారోగ్యప్రబోధకులుగా వైద్యులు వ్యవహరించడం అవసరమని నిన్న ఇక్కడ కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఉద్బోధించారు.

అఖిలభారత ముప్పైతొమ్మిదవ వైద్య మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ, అంటువ్యాధుల నిరోధానికిమొదటి మూడుప్రణాళికలలో అధికతరప్రాధాన్యం ఇవ్వబడిందని డాక్టర్ నయ్యర్ పేర్కొన్నారు.

ఆచారపు హానికరమైన కొన్ని అనారోగ్య పద్ధతులకు ప్రజలు స్వస్తిచెప్పేటట్టు చూడాలన్నారు. అభివృద్ధిప్రణాళికలలో పారిశుద్ధ్యానికీ, మంచినీటి పథకాలకు అధికతరప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

కుటుంబ నియంత్రణ ఆవసరాలనుగురించి ప్రధానంగా డాక్టర్లు ప్రజలకు నచ్చచెప్పడానికి యత్నించాలన్నారు.

సామాన్యమానవునికి అందుబాటులో ఉండే పుష్టికరమైన ఆహారవిషయమై ప్రజలలో ప్రచారం చేయడంద్వారా, శరీరపోషణ సమస్యను పరిష్కరించడానికి వీలుపడగలదన్నారు.

మలేరియా వ్యాధిని నిర్మూలించేపని దాదాపు పూర్తయిందన్నారు. మశూచి నిర్మూలనానికై తీవ్రమైన కృషి జరుగుతున్న దన్నారు.

డాక్టర్ సముద్దర్ అధ్యక్షోపన్యాసంచేశారు.

కాట్రు, కోటేశ్వరం గ్రామాలకు విద్యుత్ సరఫరా

స్థానికాధికారులకు మంత్రి శ్రీ కె.యల్. రావు ఉత్తరువులు

నిడదవోలు, డిసెంబరు28.—ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ (ఎం. ఎల్. ఏ.)తోను, విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, విజయవాడ డివిజనల్ఇంజనీర్‌తో నిడదవోలుకు వచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు, నిడదవోలుపంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. కాశీ విశ్వనాథం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎస్. వి. ఎస్.సూర్యనారాయణరాజు, పంచాయతీ సమితి సభ్యులు, విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన అసిస్టెంటు ఇంజనీర్లు శ్రీ జె. వి. నరసింగరావుకు స్వాగతమిచ్చారు.

శ్రీనరసింగరావు స్థానిక విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితులనుగురించి సాకల్యంగా తెలుసుకొన్న తర్వాత, ఈ బ్లాకు ఏరియాలోని తాడిమళ్ల కాట్రు, కోటేశ్వరం గ్రామాలకు గ్రామస్థులు కొంత సొమ్మును చెల్లించే పద్ధతిపైన విద్యుచ్ఛక్తి నివ్వడానికి అంగీకరించి, అందుకు అవసరమైన ఉత్తర్వులను అప్పటి కప్పుడు స్థానిక అధికారులకు యిచ్చారు. విద్యుచ్ఛక్తిలేని గ్రామాలలో వీధిదీపాలు పెట్టడానికి వీలుగా సర్వే చేయించి, అంచనాలను తయారు చేయించవలసినదిగా అసిస్టెంటు ఇంజనీరులకు చెప్పారు. తర్వాత నిడదవోలులోని సబ్ స్టేషన్‌ను పరిశీలించారు

లాభసాటి సేవింగ్సు స్కీము

రెకరింగ్ డిపాజిట్ స్కీము

ప్రత్యేక ప్రయోజనములు

★ ప్రతినెల రు. 5/- ల నుంచి 500/- ల వరకు మీరు రెకరింగ్ డిపాజిట్లు ప్రారంభించవచ్చును.

★ అటువంటి డిపాజిట్లకు కాలపరిమితి 12, 24, 36, 46, 60 నెలలు.

★ వాయిదాలు ఆలస్యమైతే పెనాల్టి ఉండదు.

చక్రవడ్డీ సాలుకు 4½% వరకు

వివరములకు దయచేసి మీ సమీపమునగల బ్రాంచిలో విచారించండి.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము: 1906)

సమగ్రమైన సర్వీసు — పూర్తి హామీ

రిజిష్టర్డు ఆఫీసు: మెంగుళూరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

వ్యాపార నిధులు రు. 55 కోట్లకు పైగా

ఉత్తమ కవిత్వ లక్షణాలు

శ్రీ సి. నారాయణరెడ్డి ప్రసంగం

విజయపురి, డిసెంబరు 26 :— "తాత్కాలికంగా బాగున్నదనిపించేది, ఉద్రేకాన్ని రెచ్చగొట్టేది ఉత్తమ కవిత్వం కాజాలదు. కవిత్వంలో వాడే మాటలు వినిపించకుండా కరిగిపోయినప్పుడు హృదయాలు పులకించిపోతాయి. అదే ఉత్తమ కవిత్వం" అన్నారు డాక్టరు సి. నారాయణరెడ్డి. నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితివారు యేర్పాటు చేసిన సభలో. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కవి మామూలు పుస్తకాలు చదవడం కంటె లోకాన్ని పఠించాలి, పరిశీలించాలి. ఉన్నదున్నట్లు గాక, అందంగా, ప్రజలజీవితాన్ని తీసుకుని భావనా రంజితంగా చెప్పినప్పుడే ఔచిత్యపు విలువలు పెరుగుతాయి. కవికి పరిశీలన, వూహాశక్తి, భావనా బలం తప్పకుండా ఉండాలి. ప్రబంధకవులు వూహాశక్తితో చేసిన అందమైన వర్ణనలు, దర్శన, శాశ్వతంగా నిలిచిపోయాయి. నిత్యజీవితంలో చెప్పినట్లు తేలికగా చెప్పటం కాక, మధురంగాను, మంజులంగాను, భావగర్భితంగాను చెప్పేదే కావ్యం."

అనంతరం ఆయన తన "నాగార్జునసాగర్" కావ్యంలోని రసవత్తర ఘట్టాలను చదివి వినిపించారు.

సమితి అధ్యక్షులు శ్రీ విపులుల వెంకటేశ్వర్లు అతిథులకు స్వాగత వచనాలు పలికారు. శ్రీ డి.ఎస్. రావు (డిప్యూటీడైరెక్టరు, టెక్నికల్ ట్రెయినింగు సెంటరు) అధ్యక్షత వహించారు.

సమితి కార్యదర్శి శ్రీ ఎస్. జె. నరసింహారావు నివేదికను సమర్పించారు. "ఆదర్శ నాట్యమండలి" వారు 'స్వయంవరం' నాటిక ప్రదర్శింపబడింది. శ్రీ ఎం. రంగాచారి ఉపాధ్యక్షులు వందన సమర్పణ గావించారు. జనగణమన జాతీయగీతగానంతో సభ ముగిసింది.

"రామాయణ కల్పవృక్ష" ప్రశస్తి

కాకినాడ సభలో ప్రసంగాలు

కాకినాడ, డిసెంబరు27:— "ఇంతవరకూ తెలుగువారికి రామాయణం సంస్కృతంలోనూ, భారతం తెలుగులోనూ మాత్రమే ఉన్నాయి. 'రామాయణ కల్పవృక్షం' అవతరించటంవల్ల ఇప్పుడా లోటుతీరింది. తెలుగులో దాదాపు మూడువందల రామాయణాలు వచ్చినా సంస్కృతంలో వాల్మీకి రామాయణంవలె, తెలుగులో శాశ్వతంగా నిలిచేది విశ్వనాథవారి 'రామాయణ కల్పవృక్ష' మొక్కటే—" అని గుంటూరు క్రైస్తవకళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ సూర్యం శ్రీ — కాకినాడ సాహిత్యలహరి ఆధ్వర్యమున జరిగిన విశ్వనాథ సన్మానసభలో ఉద్ఘాటించారు.

సభకు శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి అధ్యక్షతవహించారు. శ్రీ సూర్యం శ్రీ ఇంకా ఇలా చెప్పారు:

"రామాయణ కల్పవృక్షం తెలుగులో భారత భాగవతాలు చదివి అర్థం చేసుకోగలవారందరికీ అర్థం అవుతుంది. విశ్వనాథవారి శైలి 'పాషాణ పాకం' అనే మాటలలో అర్థం లేదు."

అధ్యక్షులు ప్రసంగిస్తూ "తెలుగు సాహిత్యానికి ప్రస్తుతం పతనస్థితి వచ్చింది. ప్రాచీన కావ్యాలు చదివి అర్థంచేసుకోవాలనే జిజ్ఞాస యువతరంవారిలో నశిస్తోంది. కేవలం అంత్యప్రాస మాత్రమే కవిత్వమనుకునే స్థితికి తెలుగు కవులు దిగజారిపోయారు. ఈ విపత్కర స్థితి నుంచి తెలుగువారిని రక్షించడానికి శ్రీ విశ్వనాథ ప్రయత్నిస్తున్నారు."

విజయవాడ కళాశాల సంస్కృతోపన్యాసకులు అష్టావధాని శ్రీ పేరాల భరతశర్మ, కల్పవృక్షమునందలి 'అహల్యాశాపవిమోచన ఘట్టము' ను రసవత్తరంగా, సవ్యాఖ్యానంగా గానంచేశారు.

'సాహిత్యలహరి' ఆధ్వర్యాన డిశంబరు23, 24, 25 తేదీలలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తమ రామాయణ కల్పవృక్షంలోని కొన్నిఘట్టాలను గానంచేశారు.

'సాహిత్యలహరి' కార్యదర్శి శ్రీ రామకృష్ణ భరద్వాజ శ్రీ సత్యనారాయణను రూ. 116 లు పట్టువస్త్రాలు బహూకరించారు.

అల్లవరం సమితికి ప్రారంభోత్సవం

అమలాపురం, డిసెంబర్ 29:— ఇచ్చటికి సమీపాన వున్న అల్లవరం గ్రామంలో మొన్న జిల్లా పరిషత్తధ్యక్షులు శ్రీ తోట రామస్వామి (ఎమ్. యల్. సి.) సదరు పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం చేశారు. రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ వి. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షతవహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ జె.వి.బి. రామర్సు సభికులకు స్వాగతం పలికారు. శ్రీరామస్వామికి స్వాగతపత్రం సమర్పించారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు బ్లాకు నివేదిక వినిపించారు.

శ్రీ రామస్వామి పంచాయతీఅధ్యక్షులు ఐకమత్యంతో పనిచేయవలెనని, ఎన్నికలలో అంతగొండితనాన్ని రూపుమాపవలెనని హితవుపలికారు. గ్రామాలలోని భూమి శిస్తు పూర్తిగా పంచాయతీల కొసగినచో, వీనికివలసిన ఆర్థిక స్తోమతులభించు నన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు యిప్పుడు సాగిస్తున్న భూమిశిస్తు తగ్గింపు ఆందోళనను గర్హించారు. పంచాయతీ రాజ్యము జయప్రదమగుటకు తోడ్పడవలెనని శ్రీ రామస్వామి ఉద్బోధించారు.

అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు పంచాయతీలు తమ వనరులను పెంచుకొనవలెనని సలహా యిచ్చారు. గ్రామాభివృద్ధి పనులకు ప్రత్యేకముగ వ్యవసాయ పన్నులు విధించుకొనవచ్చునన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో పోటీలు లేకుండా చేసుకొనుమని చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన ప్రతి పంచాయతీకి రు 5,000 చొప్పున బహుమతి వచ్చునని, ఆ సొమ్ము గ్రామాభివృద్ధి కొరకు వినియోగించు కొనవచ్చునని చెప్పారు.

శ్రీ నడింపల్లి రామభద్రరాజు ప్రతి గ్రామమందును గ్రామస్వరాజ్య మేర్పడాలన్నారు. గ్రామపంచాయతీకిని, ప్రభుత్వమునకు మధ్య యిట్టి పాలక సంఘములువుండరాదన్నారు. శ్రీయుతులు రామకృష్ణంరాజు, పి. గంగబ్బాయి కూడా ప్రసంగించారు. శ్రీ శేషాచలశర్మ వందన సమర్పణతో సభ ముగిసింది.

అంతకు పూర్వము సమితి అధ్యక్షులు శ్రీ జె. వి. బి. రామర్సు పరిషదధ్యక్షులు శ్రీ రామస్వామి గౌరవార్థము పేరూరులో తమ గృహమందు విందు చేశారు. (మ. వి.)

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, డిశంబరు 30:—

వెండి 1 కిలోగ్రాం	252 00
" చిల్లర 10 గ్రాములు	2-55

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమాన్	71-00
నెంబరు పీనట్సు	68-00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	173-00
తిరువత్తూరు ఆముదము ఎక్సు మద్రాసు గోడవున్	140-00
హోటన్‌స్వాన్	27-75
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎన్)	51-00
రాజా ఆరోవ్	49-75
వేరుశనగ కేక్	27-25

ప్రత్యేకమైన సమయాల్లో దివ్యమైనవి

మేక్రాపోలోస్

గోల్డ్-టిప్డ్

బ్రౌన్ పెర్‌ఫ్యూమ్డ్

సిగరెట్లు

డి. మేక్రాపోలో అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ

మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు

ఫిలిప్స్

సైకిల్ అవసరము

అందంగా ముద్దులొల్కే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్టు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్ల బట్టీ ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

PHILLIPS ఫిలిప్స్

టి. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు — మద్రాసు

IWT/TIC/PH-205a

పత్తి నరసింహారావు స్మారక క్రీడోత్సవం

విజేతలకు బహుమతిప్రదానం

సత్తెనపల్లి, డిసెంబరు 28 :— శ్రీ పత్తి నరసింహారావు (శ్రీనివాసరావు కుమారుడు) స్మృత్యర్థం ఇచట ఈ నెల 22 వ తేదీనుంచి 25 వరకు ఆంధ్రప్రదేశ్ ఆటలపోటీలు వైభవంగా జరిగినవి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు వందలమంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

చెడుగుడు, బాల్ బ్యాడ్‌మింటన్—అయిదుగురు, ఇరువురు, సైకిలు అతివేగం, నిదానం, మొదలగువాటిలో పోటీలు జరిగినవి.

దాదాపు 50 మందికి వెండికప్పులు, పతకములు. సర్టిఫికెట్లు యివ్వబడినవి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండు ఎక్విజిషన్) శ్రీ బి. ఎస్. ఎస్. మూర్తి పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. వి. కృష్ణమూర్తి (అసిస్టెంట్ ఇంజనీర్) జాతీయపతాకావిష్కరణ చేశారు. కార్యనిర్వాహకసంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీ అల్లపురెడ్డి ఆటల ప్రాధాన్యం గూర్చి చెప్పారు.

గెలుపొందిన వారు: చెడుగుడు పోటీలలో శ్రీ కొల్లా వెంకటనారాయణ సంస్థకు జెందిన గుడ్ లక్ టీము (పర్చూరు) ప్రథములు. సత్తెనపల్లి హైస్కూలు టీము—ద్వితీయ బహుమానం.

బాల్ బ్యాడ్‌మింటన్ (అయిదుగురు), గుంటూరు ఎన్.జి.జి ఓ. క్లబ్బు టీము—ప్రథమం. సత్తెనపల్లి పి.ఎన్.రావు మెమోరియల్ టీము—ద్వితీయం. బాల్ బాడ్‌మింటన్ డబుల్స్: విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ 'ఏ'—మొదటి స్థానము. 'బి'—రెండవ స్థానము.

సైకిలు వేగం పోటీలో శ్రీ సిహెచ్. వి. ఆర్. రాజు (మద్దిపూడి) ప్రథమ స్థానము, శ్రీ జేసుదాసు (సత్తెనపల్లి) — ద్వితీయ స్థానము. సైకిల్ స్లో రేసులో శ్రీ మస్తానసాహెబ్ (పొన్నూరు) మొదటివారు, శ్రీ ఖాసింసాహెబు రెండవస్థానం.

చెడుగుడులో శ్రీ కె. ఎల్. కాంతారావుకు, బ్యాడ్‌మింటన్‌లో శ్రీ మోహన (విజయవాడ)కు ప్రత్యేక బహుమతులు లభించినవి.

డాక్టర్ కె. రంగారావుచౌదరి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ శ్రీ కొడాలి వీరయ్య చౌదరి (తెనాలి) విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

ఆర్గనైజర్ శ్రీ పత్తి జగన్నాధరావు తన సోదరుడు స్వర్గీయ నరసింహారావుకు అభిమానమైన క్రీడలను వారి స్మారకచిహ్నంగా ప్రతి సంవత్సరం జరుపుటకు నిర్ణయం తీసుకోవడమైన దన్నారు.

గూడూరులో మరొక థియేటరు

గూడూరు, డిసెంబర్ 28:— ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యిక్కడ థియేటర్‌కు గురువారం ప్రారంభోత్సవంచేశారు. సభకు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ కోటరెడ్డి అధ్యక్షతవహించారు.

శ్రీ యం. సుందరరామరెడ్డి మంత్రికి సభికులకు స్వాగతంచెప్పారు.

శ్రీయుతులు పి. కోటరెడ్డి, పి. సిద్దయ్య నాయుడు (యం. యల్. ఏ), కె.యం. కోదండరామరెడ్డి (ఎడిటర్, మందాకిని) శ్రీ యం.సుందరరామరెడ్డి ప్రతిభా విశేషాలనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ బులుసు వెంకట రామమూర్తి పద్యాలు చదివారు.

మంత్రి తన ప్రసంగంలో సామాన్య పౌరునికి అధికాధికంగా సౌకర్యాలు కలుగుతుండడం సంతోషదాయకమన్నారు.

మల్లెమాల రైతుల మెమోరాండం

మల్లెమాల రైతులు మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి మెమొరాండం సమర్పించారు.

భైరవరం, మల్లెమాల గ్రామాల చెరువులకు నీరు సమృద్ధిగా రావడానికి వీలుగా మామిడికాల్వపై ఎత్తుగా డాం కట్టించవలసిందిగా రైతులుమెమొరాండంలో కోరారు. ఈ విషయమై వెంకటగిరిసమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి మంత్రితో మాట్లాడారు.

మంత్రి పి. డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో మాట్లాడి, రైతుల కోర్కెను నెరవేర్చగలనని మాటయిచ్చారు.

లారీ దున్నపోతును ఢీకొన్న సందర్భంలో ఒకని మృతి

యలమంచిలి, డిసెంబరు 28 :— 24 వ తేది అర్ధరాత్రి నరసన్నపేట తాలూకా, జతివాడ వాస్తవ్యుడు పశువుల బేరగాడు ఎగిరపు అప్పయ్య (38) యలమంచిలినుంచి పశువులను తోలుకొని తోడి బేరగాళ్లతో వెడుతుండగా వూరిబయట ఎదుటివైపునుంచి ఒక లారీవస్తూ బలిష్టమైన గొడుపోతును (రు. 500 కిమ్మతు) ఢీకొన్నది.

సదరు పోతు ప్రక్కనే ఎడుస్తున్న వెంకయ్య పై పడింది. అతడు క్రిందపడిపోయినాడు. అతనికి తలపైని తీవ్ర గాయము తగిలినది. పోతు స్పృహ తప్పి పడిపోయింది. అతనిని రాత్రి రెండు గంటలకు స్థానిక ప్రభుత్వ హాస్పిటలుకు చికిత్సకై తీసికొని రాగా కొంతసేపటికి చనిపోయినాడు.

పోతుచెంతనేవున్న పశువైద్యశాలకు చికిత్సకు ఉదయం తీసుకొనిరాగా ఉదయం అది కూడా చచ్చిపోయింది. లారీ ఆగకుండా వెళ్ళిపోయినందున దాని జాడ యింతవరకు తెలియలేదు. ఇన్‌చార్జిలో వున్న హెడ్ కానిస్టేబులు శ్రీ సిహెచ్ ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

డాక్టరు అచుతరామయ్య మృతికి సంతాపం

బందరు, డిసెంబరు 25 :— డాక్టరు రాళ్లపల్లి అచ్యుతరామయ్య అకాలమరణమునకు స్థానిక మహిళామండలి సంతాప తీర్మానం కావించింది. దుఃఖసముద్రంలో మునిగిన ఆయన పతి శ్రీమతి రాళ్ళపల్లి సీతమ్మకు, పుత్రికా పుత్రులకు, సోదరి శ్రీమతి నిరాకల సత్యవనాతమ్మ, పెంపుడుతల్లికి సానుభూతిని తెలియచేసింది.

తమ కుటుంబమునకు పెద్దదిక్కుగాఉన్న శ్రీమతి రాళ్ళపల్లి సత్యవతమ్మ పుత్రశోకముభరించజాలక మరణించినందుకు ఈ సభవారు తమ విచారముఆమె బంధువులకు తెలుపుతూ, ఆమె ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించారు.



డన్‌లప్ హైవే అతి బరువుతో ఎక్కువ మైళ్లు తిరగడానికి

మిక్కుటమైన బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే అవి సురక్షితంగా ప్రయాణాని కుపకరించగలవు. ఈ టైర్లు అరిగిన తర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు వేలకొలది మైళ్ల ప్రయాణాని కుపకరించగలవు.

డన్‌లప్ హైవే ఎక్కువ మైళ్లు ప్రయాణానికి

DGC.22 TE

Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.